ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, MADRAS

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఉదయం

ఆంధ్రప్రభ

★★ Regd. No. A-I

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

సంపుటి : 29 సంచిక : 52 విజయవాడ 3-3-1964 మంగళవారం 6 పేజీలు : 8 న. పై.

కె. వార్ గారి ఆయుర్వేద
మహాభృంగరాజ తైలము
వెంట్రుకలను రాలనీయదు
శిరసును చల్లగా నుంచును

కంచు యుగంనాటి దేవాలయం

అమాన్, మార్చి 2:—జోర్డాన్ పర్వతలోయలలో, కంచుయుగానికిచెందిన ఒక దేవాలయాన్ని ఇటీవల లైడన్ విశ్వవిద్యాలయ పురాతత్వ వస్తు పరిశోధక బృందం కనుగొన్నది. ఈ దేవాలయం భూకంపంవల్ల క్రీస్తుపూర్వము 1200 సంవత్సరంలో ధ్వంసమై ఉన్నట్లు కూడా వారు నిర్ధారించారు. కంచుయుగానికి చెందిన చక్కెరమిల్లుల అవశేషాలుసైతం వారి పరిశోధనవల్ల బయటపడ్డాయి.

మరింత వస్తువిక దృష్టితో బియ్యం సేకరణ ధరల నిర్ణయం

త్వరలోనే జరగగలదని లోకసభలో ఆహార శాఖా మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ ప్రకటన

బియ్యం మిల్లులను క్రమానుగతంగా జాతీయం చేసే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని వివరణ

లైసెన్సు పద్ధతిని కట్టుదిట్టం చేయడంద్వారా వ్యాపారాన్ని క్రమబద్ధం చేయడానికిఏర్పాట్లు

న్యూఢిల్లీ, మార్చి 2:—

బియ్యం సేకరణ ధరలను మరింత వాస్తవిక ప్రాతిపదికపై నిర్ణయించే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆహార, వ్యవసాయశాఖామంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడు లోకసభలో ప్రకటించారు.

బియ్యం సేకరణకు సంబంధించిన కొత్త ధరలను త్వరలోనే ప్రభుత్వం ప్రకటించగలదని సభ వారికి ఆయన హామీ యిచ్చారు.

ఆహార పరిస్థితిపై జరిగిన చర్చకు సమాధానం యిస్తూ పంటలు చేతికి రావడంతోనే గత అనేక సంవత్సరాలనుంచిఅమలులోఉంటూవచ్చినధరలకు అనుగుణ్యంగా బియ్యం సేకరణ ధరలను వాటి స్థాయికి తీసికొనిరావడానికే ఈ పునస్సమీక్ష తలపెట్టబడిందని ఆయన వివరించారు.

మంత్రి సమాధానానికి పూర్వం నాలుగు గంటలపాటు జరిగిన ఈ చర్చలో పెక్కుమంది సభ్యులు ఆహారధాన్యాల ధరలను అరికట్టడంలో ప్రభుత్వం ప్రదర్శించిన అశక్తతను గురించి తీవ్రంగా విమర్శించారు.

ఆహార ధాన్యాల వ్యాపారంలో అక్రమ లాభాలకు ఎగబడే వారిపైన, దొంగతనంగా సరుకు నిల్వ చేసే వారిపైన ప్రభుత్వం తీవ్రమైన చర్యలు గైకొనాలని సభ్యులు విజ్ఞప్తి చేశారు.

గోధుమ టోకు ధరలు గత కొద్ది రోజుల నుంచి తగ్గుముఖం పట్టినవని, మరికొన్నిరోజులలో చిల్లర ధరలలోకూడా దీని ప్రభావం కన్పించవచ్చునని శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు.

బియ్యం ధరలవిషయంలోకూడ కానవచ్చిన పెరుగుదలకూడా తిరుగుముఖం చూపిందని, ఇప్పుడు ధరలు నిలకడగా ఉన్నవని ఆయన అన్నారు. ప్రత్యేకించి పశ్చిమ బెంగాల్, ఒరిస్సాలలో బియ్యం ధరలు ఇంకా ... అన్నారు.

ఈ ధోరణిని ప్రోత్సహించడానికిగాను బియ్యం సేకరణ విషయంలో హెచ్చు లెవీ విధించినప్రాంతాలలో దాని ప్రమాణాన్ని కొంత తగ్గించడానికి ప్రభుత్వం సంకల్పించిందని శ్రీ సుబ్రహ్మణ్యం వివరించారు.

దేశంలో ఈ యేడాది మొత్తంమీద పంటల పరిస్థితి గత యేడాది కంటె సంతృప్తికరంగా ఉన్నదని లోగడ సభలో చేసినప్రకటనను శ్రీ స్వరణ్‌సింగ్ పునరుద్ఘాటించారు.

గోధుమ పంటను గురించి మాట్లాడుతూ శీతాకాలంలో విపరీతమైన మంచువల్లఉత్తర భారతంలో పంటలకు కొంత దెబ్బ తగిలిందని, దేశవాళీ గోధుమల ధరలు పెరగడానికి ఇది కొంతవరకు దారి తీసిందని ఆయన అన్నారు.

మంచు పరిస్థితుల వల్ల ధాన్యాల పంటలకు కూడా దెబ్బ తగిలిందని ఆయన అన్నారు.

ఆహార ధాన్యాల పరిస్థితిని ఎదుర్కొనడానికి, అదుపుకాని సమయాలలో ధరలలో కానవచ్చే ఒడి దుడుకులను అరికట్టి పంపిణీ విధానంలో క్రమ బద్ధమైన పద్ధతిని ప్రవేశ పెట్టడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్న

(మిగతా 3 వ పేజీలో)

చిత్రజగత్తు!

'అబ్బబ్బ! టి.టి.కె బడ్జెట్టు, బ్రహ్మానందరెడ్డి బడ్జెట్టు ... కొంతకాకపోతే కొంతైనా అర్థంఅయిందికానీ, నీ లెఖ్ఖలూ అస్సలు అర్థం లేదు!...

... ఉక్కు వస్తువులపై కంట్రోళ్ల రద్దు

మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 2:—

కొన్ని ఉక్కు వస్తువుల పంపిణీ పైనా, ధరలపైనా ఇదివరకు గల కంట్రోళ్లను నిన్నటినుంచి రద్దుచేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఐతే దుక్క ఇనుము, మూసలు, బిలెట్సు మొదలైనవాటిపైనా, టిన్‌బార్లు, షేట్లు, ఉక్కు ... మొదలైనవాటి పంపిణీ, ధరలపై మాత్రం ప్రస్తుతం లాగానే ఇంకా కంట్రోలు వుంటుంది.

ఈ కంట్రోలు తొలగింపు విషయమై నేడు లోకసభలో కేంద్ర ఉక్కు, భారీ ఇంజనీరింగ్ వ్యవహారాలమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఒక ప్రకటన చేశారు.

ప్రస్తుతం అమలులోవున్న ఉక్కు పంపిణీ విధానాన్ని పరిశీలించిన 'రాజ్' కమిటీ నివేదికపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటిస్తూ ఆకమిటీజాయింట్‌ప్లాంట్ కమిటీ ఏర్పాటుపై చేసిన సిఫారసును ప్రభుత్వం అంగీకరించినదని అన్నారు. కంట్రోలు వున్న రకాలు, లేని రకాల ఉక్కు ఉత్పత్తి వ్యవహారాలను ఈ కమిటీ ప్రధానంగా చూస్తుంది.

ఇంకా కంట్రోళ్ళు వున్న రకాల ఉక్కువస్తువులకు ఇచ్చే ఇండెంట్లకు కోటా సర్టిఫికేట్లు జత పరచాలని మంత్రి అన్నారు. వాటిధరలు పైనాన్సు బిల్లులో పొందుపరచబడిన విధంగా ఈ మార్పులతో వేరే ప్రకటించబడ్డాయి. కంట్రోలు తీసివేయబడిన రకాలు మొత్తం ఉత్పత్తిలో మూడింట రెండువంతులు వుంటాయి. వీటికి ప్రభుత్వం ధరలు నిర్ణయించదు. జాయింటు ప్లాంటుకమిటీ లిస్టు ధరలు, ఉత్పత్తి ధరలు ఎక్స్‌ట్రాలు ఎప్పటికప్పుడు ప్రకటిస్తుంది.

రాజ్ కమిటీ సిఫారసులననుసరించి ప్రభుత్వం ఏర్పాటుచేసే జాయింటు ప్లాంటు కమిటీలో ప్రధాన ఉత్పత్తిసంస్థల ప్రతినిధులు, రైల్వేల ప్రతినిధులు వుంటారు. ఇనుము, ఉక్కు కంట్రోలరు చైర్మన్‌గా వుంటారు. ఈ కమిటీ నేడు మొట్టమొదటిసారిగా సమావేశం అవుతున్నది.

శ్రీ భోగరాజు వెంకటరత్నం మృతి

మచిలీపట్నం, మార్చి 2:— కీ. శే. డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారి కుమారుడు శ్రీ వెంకటరత్నం నేటి ఉదయం యిక్కడ గుండె జబ్బువల్ల అకస్మాత్తుగ మరణించారు. వారు పదిహేనేళ్ళుగా చెన్నపురిలోస్థిరపడ్డారు. ఆయన ఛారిటబుల్ ... వారికి నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు, భార్య గలరు. చనిపోవు సమయమున వారి తమ్ముడు శ్రీ రాధాకృష్ణ దగ్గరనేయున్నారు. వారిరువురు నిన్న సాయంత్రమే హైదరాబాదు నుండి యిటకు వచ్చారు. కీ. శే. వెంకటరత్నంగారి పుత్రకళేబరాన్ని చెన్నపురికి తీసుకువెళ్ళారు.

కేంద్ర మంత్రివర్గంలో శాఖల పునర్విభజన

త్వరలోనే ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 2:— కేంద్రమంత్రివర్గంలోకొందరు జూనియర్‌మంత్రుల శాఖలు పునర్విభజింపబడగలవని, ఇద్దరు ఉపమంత్రులకు స్టేటుమంత్రులహోదా యివ్వబడగలదని తెలియవస్తున్నది.

సప్లయ్ శాఖమంత్రి శ్రీ జైసుకలాల్‌హాథీ, ఆర్థికశాఖలో వ్యయవిభాగస్టేటుమంత్రిగా బదిలీ చేయబడతారు.

సప్లయ్‌శాఖ ఉపమంత్రి శ్రీ జగన్నాథరావు, హోమ్‌శాఖలో హజర్నవిస్‌స్థానంలో స్టేటు మంత్రిగా, కార్మికఉపమంత్రి శ్రీ సి. పట్టాభిరామన్ న్యాయశాఖమంత్రిగా ప్రమోట్‌చేయబడతారు.

న్యాయశాఖ ఉపమంత్రి శ్రీ మిశ్రా, శ్రీ శ్యామనాథ్‌స్థానంలో సమాచార బ్రాడ్‌కాస్టింగ్ శాఖకు బదిలీచేయబడతారు.

త్రిపురలో పాకిస్తానీయుల అక్రమ ప్రవేశం

లోకసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 2:— త్రిపురలో అక్రమంగా ప్రవేశించిన పాకిస్తానీయులను తిరిగి వెళ్లిపోవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చేటప్పుడు, పూర్తి ఛోగట్టా సేకరించి ఒక నిర్ణయం చేయవలసినదిగా రాష్ట్రప్రభుత్వానికి కేంద్రం ఆదేశించినదని, నేడు లోకసభలో శ్రీ శాస్త్రి సమాధానమిచ్చారు.

అంతకుముందు శ్రీమతి లక్ష్మీమీనన్ ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, ఎంతమందిని తిరిగి వెళ్లిపోవలసినదిగా ప్రభుత్వం ఉత్తర్వుచేసినదీ, ఆ యా సందర్భాలనన్నింటినీ, న్యాయవాదుల సంఘం దర్యాప్తు చేసినదని, పాకిస్తాన్ పౌరసత్వంగలిగి, అక్రమంగా ప్రవేశించినవారినే ప్రభుత్వం వెళ్లిపోవలసినదిగా ఆదేశించినదేతప్ప, ఇతరులను కాదని, ఒక్కని విషయంలో పౌరసత్వం సందేహాస్పదంగా ఉన్నట్లు తేలిసదని వివరించారు.

ముందున్నవి మంచి రోజులు!

బడ్జెట్ సమావేశం తరువాత మంత్రివర్గ విస్తరణ జరుగగలదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు తెలియచేశారు

శ్రీ షేక్ అబ్దుల్లా విడుదల సమస్య

కాశ్మీర్ ప్రభుత్వమే నిర్ణయించగలదని లోకసభలో శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 1:—

శ్రీ షేక్ అబ్దుల్లా విడుదలకు సంబంధించిన సమస్యను కాశ్మీర్ ప్రభుత్వం గత కొన్ని నెలలుగా పరిశీలిస్తున్నదని, ఈ సమస్యను పరిశీలించవలసినది కాశ్మీర్ కొత్తప్రభుత్వమే అని, నిర్ణయం ఎలా ఉన్నప్పటికీ ఆ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి తెలియజేసుందని తాను భావిస్తున్నానని నేడు లోకసభలో మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ఒక ప్రశ్నకు సమాధానంగా వివరించారు.

భారతప్రభుత్వానికి, షేక్ అబ్దుల్లా ఒక లేఖ వ్రాసినమాట నిజమేనాఅని, దానిలో ఏ అంశాలున్నవని శ్రీ కామత్ ప్రశ్నించగా, ఉత్తరం చేరినమాట నిజమేనని, కాని ప్రజాక్షేమందృష్ట్యా ఉత్తరంలోని అంశాలు వెల్లడించడం మంచిది కాదని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి సమాధానమిచ్చారు.

అంతట ప్రధాని నెహ్రూ జోక్యంకలిగించుకొని, కాశ్మీర్‌లో మహమ్మద్ పవిత్రకేశం అపహరణానంతరం షేక్ అబ్దుల్లా, కేంద్రప్రభుత్వానికి ఉత్తరంవ్రాశారని, శిరోజ అపహరణం పట్ల ఆయన తన ఆందోళన ప్రకటించారని తెలియచేశారు.

ప్రధాని నెహ్రూ, శ్రీఅబ్దుల్లా లేఖాంశాలలో కొన్నింటిని సభ్యులకు తెలియచేయడం హర్షదాయకమని, కాని శ్రీ శాస్త్రి, ఈవిధంగా ఎరుకపరచడానికి ఎందుకు నిరాకరించారో అర్థం కావడంలేదని శ్రీ కామత్ వ్యాఖ్యానించారు.

శ్రీ షేక్ అబ్దుల్లా ఉత్తరం, కాశ్మీర్ ప్రధాని సాదిక్ ప్రకటనదృష్ట్యా, శ్రీ షేక్ అబ్దుల్లాను విడుదలచేసి, కాశ్మీర్‌లో రాజకీయసుస్థిరత నెలకొల్పే అంశాన్ని కేంద్రప్రభుత్వం పరిశీలిస్తున్నదా అని శ్రీ సింఘ్వీ ప్రశ్నించారు.

శ్రీ అబ్దుల్లా ఉత్తరం, శ్రీ సాదిక్ ప్రకటనలను పురస్కరించుకొని సభ్యులు చాలదూరం వెడుతున్నారని శ్రీ శాస్త్రి అన్నారు. శ్రీఅబ్దుల్లా విడుదలకు కాశ్మీర్ ప్రధాని శ్రీ సాదిక్ అనుకూలంగా ఉన్నట్లు శ్రీ సింఘ్వీ అర్థంచెప్పడంపట్ల కొందరు కాంగ్రెసుసభ్యులు ఆక్షేపణ తెలియచేశారు.

కాశ్మీర్ ప్రత్యేకప్రతిపత్తికి సంబంధించి రాజ్యాంగంలోని నిబంధనలను ప్రభుత్వంసవరించనున్నదా అని, అయితే అవి ఎలా జరగాలని ప్రభుత్వం వూహిస్తున్నదని శ్రీ సింఘ్వీ ప్రశ్నించారు.

ఈ ప్రశ్నకు ప్రస్తుతం ఎట్టిసందర్భం లేదని శ్రీ శాస్త్రి సమాధానమిచ్చారు.

కాశ్మీర్‌లో ఇటీవలి పరిణామాలదృష్ట్యా శ్రీ షేక్ అబ్దుల్లా విషయమై ''సంతోషకరమైన ఫలితా''లేమైనా చేకూర్చడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదా అని ప్రొఫెసర్ హీరేన్‌ముఖర్జీ అడిగారు. ''సంతోషకరమైన ఫలితాలు'' అనేమాటకు ఆయాసందర్భాలనుబట్టి అర్థం ఏర్పడుతుందని, కాగా ఇది అస్పష్టమైనదని స్పీకర్ అన్నారు.

తాను పాకిస్తాన్‌కు అనుకూలుడనని తనపై కావించబడిన ఆరోపణలు కేవలం నిరాధారమైనవని, తాను విడుదల అయినట్లయితే భారత ప్రభుత్వంతో సహకరించగలనని శ్రీ అబ్దుల్లా తనలేఖలో వ్రాశారట, నిజమేనాఅని, శ్రీ నాథ్‌పాయ్ ప్రశ్నించగా, మంత్రి సమాధానమియ్యలేదు.

శ్రీ షేక్ అబ్దుల్లా రూపొందించిన పద్ధతుల పై కాశ్మీర్ రాష్ట్రాన్ని విభజించాలని, బ్రిటన్,

(మిగతా 2 వ పేజీలో)

ప్రజాస్వామ్యాన్ని రైతులే సముద్ధరించాలి

బడ్జెట్‌పై చర్చలో ప్రసంగిస్తూ శ్రీ ఎల్. లక్ష్మణదాసు వివరణ

హైదరాబాద్, మార్చి 2:— బడ్జెట్‌పై నేడు అసెంబ్లీలో జరిగిన సాధారణచర్చలో ప్రభుత్వపక్షం ప్రతిపక్షంమధ్య వాదప్రతివాదాలు జరిగాయి.

శ్రీ ఏ. గోవిందరావు (సి. డి. ఎల్. ఎఫ్.) నేడు తిరిగి మాట్లాడారు.

''చట్టాలు ప్రజలకోసం రూపొందాయి. కాని ప్రజలు చట్టాలకోసం కాదు. నిర్బంధ డిపాజిట్ పథకాన్ని ప్రజలు నిరసించినందున దాన్ని ప్రభుత్వం రద్దుచేసింది. బంగారం కంట్రోలు ఉత్తర్వును సవరించడంలో అంతరార్థంకూడా ఇదే. అదనపుభూమిశిస్తుసుకూడా సవరించాలి'' అని వివరించారు.

శ్రీ కృష్ణమరాజ్, బహదూర్ ప్రసంగిస్తూ సత్యాగ్రహాన్ని దురాగ్రహమని అభివర్ణించారు. అదనపుభూమిశిస్తు సమస్యపై రిఫరెండం తీసుకుని ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకోమని సూచించారు.

విశాఖపట్నంలో ఉక్కుఫ్యాక్టరీ నెలకొల్పబడునున్నదని ఆర్థికమంత్రి బడ్జెట్ ప్రసంగంలో ప్రస్తావించారనీ, దీనిని గురించి ప్రభుత్వం శ్రద్ధవహించవలసి ఉంటుందనీ, లేనిచో రైత్వేమండలంపోయినటులేశక్తిపోగలదనిహెచ్చరించారు. వ్యవసాయక్షేత్రాలలో మజ్దూర్లకు హెచ్చువేతనం ఇవ్వాలన్నారు.

నిరుద్యోగసమస్యపై బడ్జెట్‌లో ప్రసక్తి లేదని రెండులక్షలకుపైగా నిరుద్యోగులుంటే ఇరవైఅయిదువేలమందికి ఉద్యోగాలు వస్తే సమస్య ఏమాత్రం పరిష్కరింపబడినటుల ఎంచరాదనీ విమర్శించారు.

శ్రీ ఎల్. లక్ష్మణదాసు (కాంగ్రెస్) ప్రసంగిస్తూ శ్రీ సంజీవరెడ్డి ముఖ్యమంత్రిపదవికి రాజీనామాఇచ్చినందుకు ప్రతిఆంధ్రుడు గర్వించవలసి ఉన్నదని చెప్పారు. ఈ చర్యను శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ గౌతు లచ్చన్నలే విమర్శించడం విచారకరమన్నారు.

''శ్రీ టంగుటూరు ప్రకాశం ముఖ్యమంత్రిగా, శ్రీ సంజీవరెడ్డి పార్టీనాయకుడుగా వ్యవహరించినప్పుడు చాలా సమస్యలు ఎదురయినవి. అప్పుడు శ్రీ లచ్చన్న, శ్రీ విశ్వనాథం మంత్రివర్గంలో సభ్యులు. అప్పుడు క్లిష్టపరిస్థితి లేదు. శ్రీ మాక్మిలన్ ప్రధానమంత్రిపదవికి రాజీనామా ఇచ్చినప్పుడుకూడా లార్డ్‌హ్యూమ్‌ను ఆయన నామినేటు చేశాడు. అందువలన శ్రీ సంజీవరెడ్డి శ్రీ బ్రహ్మానందరెడ్డిని నామినేట్ చేయడంలో ఏమీ ఎట్టి అసంగతంలేదు.

(మిగతా 3 వ పేజీలో)

మార్చి 22 న ప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ నూతన సభ్యుల సమావేశం

అధ్యక్షుని ఎన్నుకునే నిమిత్తం

హైదరాబాద్, మార్చి 2:—ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుణ్ణి, కార్యవర్గాన్ని, అఖిలభారత కాంగ్రెస్ కమిటీ సభ్యులను ఎన్నుకునే నిమిత్తం, కొత్తగా ఎన్నుకోబడిన ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుల తొలి సమావేశం మార్చి 22న గాంధీభవన్‌లోని ప్రకాశం హాలులో జరుగుతుంది.

ఈ విషయం ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ ఎం. వి. కృష్ణప్ప నేడొక ప్రకటన ద్వారా తెలియ జేశారు.

ప్రతిపక్ష సభ్యుల వాయిదా తీర్మానాలు పరిశీలన

స్పీకర్ చే వాయిదా

హైదరాబాదు, మార్చి 2:— అదనపు భూమిశిస్తుకు వ్యతిరేకంగా ఆందోళన సాగిస్తున్న సత్యాగ్రహులపైన లాఠీఛార్జి, రక్షణనిబంధనల దుర్వినియోగంపై ప్రతిపక్షనాయకుడు శ్రీ సుందరయ్య, ఇతర ప్రతిపక్షసభ్యులు ప్రతిపాదించిన వాయిదా తీర్మానాలపై పరిశీలనను స్పీకర్ రేపటికి వాయిదావేశారు.

ప్రశ్నోత్తరాల సమయం తరువాత సమాచారం యివ్వడానికి సిద్ధంగా వున్నారా అని స్పీకర్ ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. తనకు పూర్తిగా సమాచారం అందలేదని, రేపటికిసిద్ధంగా వుండగలనని ముఖ్యమంత్రి తెలియజేశారు. అన్నస్థితిలోవున్న ఆ సోదరుని చూడడానికై రేపు పెట్టుకొన్న ప్రయాణాన్ని మరొకరోజుకు నిలిపివేసుకుంటున్నానని శ్రీసుందరయ్యతెలియజేశారు.



జమ్మూ-కాశ్మీరు ప్రధానమంత్రిగా శ్రీ సాదిక్ చే సదర్-ఇ-రియాసత్ కరణ్‌సింగ్ ఫిబ్రవరి 28 వ తేదీన ప్రమాణం స్వీకరింపజేస్తున్న దృశ్యం

రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి పథకాలకుగాను 1.3 కోట్లు

కేంద్రంనుండి అదనంగా సహాయం లభించిందని మంత్రి శ్రీ సుబ్బారెడ్డి ప్రకటన

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాద్, మార్చి 2:—

రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి పథకాల నిమిత్తం అదనంగా అయిదు కోట్ల రూపాయల వరకు గ్రాంట్లను కోరగా, 1.3 కోట రూపాయల మేరకు మాత్రమే కేంద్రంనుండి అదనంగా ఆర్థిక సహాయం లభించిందని ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖలమంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి శాసనసభలో నేడు తెలియజేశారు.

కాంగ్రెస్‌సభ్యుడు శ్రీ భాట్టం శ్రీరామమూర్తి ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి శ్రీ సుబ్బారెడ్డి ఈ విషయాన్ని వెల్లడిచేశారు. దీనిపై సప్లిమెంటరీ ప్రశ్నలకు సమాధానమిస్తూ 1963—64లో గ్రామీణప్రాంతాలలో విద్యుచ్ఛక్తి పథకాలనిమిత్తం 9 కోట్ల రూపాయలు కేటాయించినప్పటికీ, వాస్తవానికి 12 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టామని మంత్రి ప్రకటించారు.

రేపల్లె, నిజామాబాదు రోడ్డుమీద సంగ తెరువు, తాటికాయలరేవువద్ద కాజ్‌వేలంతెనలను నిర్మించాలనే ప్రతిపాదన పరిశీలనలో కలదని కమ్యూనిస్టుసభ్యుడు శ్రీ కె. సత్యనారాయణ ప్రశ్నకు సమాధానంగా శ్రీసుబ్బారెడ్డి తెలియజేశారు. ఈ రెండువంతెనల నిర్మాణానికి రెండు లక్షల రూపాయలు అవసరమని అంచనాలు తయారుచేశామని మంత్రి ప్రకటించారు.

రేపల్లె—తుమ్మలరోడ్డు, రేపల్లె—అడవులదీవి రోడ్డుతోపాటు హైవేస్‌శాఖ క్రింద మరికొన్ని రోడ్లను స్వీకరించాలన్న ప్రతిపాదనను పరిశీలిస్తున్నామని మంత్రి తెలియజేశారు.

వరంగల్ రైల్వేస్టేషన్, గేటుమధ్య త్వరలోనే రైల్వేశాఖవారు వంతెన నిర్మాణాన్ని ప్రారంభించగలరని కమ్యూనిస్టుసభ్యుడు శ్రీ కె. రాఘవులు ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి శ్రీ సుబ్బారెడ్డి ప్రకటించారు.

తృతీయ ప్రణాళికా కాలంలో రోడ నిర్మాణం

తృతీయప్రణాళికా కాలంలో రాష్ట్రమంతటా 1,077 మైళ్లదూరం రోడ్లను నిర్మించాలని, యిందుకు 747.74 లక్షల రూపాయలవరకు ఖర్చుకాగలదని కాంగ్రెస్‌సభ్యుడు శ్రీ పోతుల గున్నయ్య ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి సుబ్బారెడ్డి తెలియజేశారు.

శ్రీ పి. వి. రమణ (కమ్యూనిస్టు) అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ అనకాపల్లి రైల్వేస్టేషన్ సమీపంలో విజయరామరాజుపేటవద్ద యిప్పుడున్న లెవెల్‌క్రాసింగ్ బదులు ఓవర్‌బ్రిడ్జిని నిర్మించాలనే ప్రతిపాదన కలదని పబ్లిక్ వర్క్సుమంత్రి వెల్లడిచేశారు.

దీనికి ఎనిమిదిలక్షల రూపాయలు ఖర్చుకాగలదని, వంతెన సమీపంలో రోడ్లనిర్మాణానికయ్యే ఖర్చుతో 27 శాతంవరకు మునిసిపాలిటి భరించగా, మిగిలిన ఖర్చును ప్రభుత్వం భరించగలదని మంత్రి అన్నారు.

తృతీయప్రణాళికలో నిర్మించాలని తలపెట్టిన రోడ్లు అవసరాలకు చాలవని, ద్వితీయప్రణాళిక కాలంలో మిగిలిపోయిన పథకాలను అమలుజరపడానికికూడా కేటాయించిన మొత్తం చాలదని పబ్లిక్‌వర్క్సుమంత్రి పేర్కొన్నారు. మునిసిపాలిటీ మొత్తంఖర్చును భరించడానికి అంగీకరించేపక్షంలో అనకాపల్లిలో ఓవర్‌బ్రిడ్జి నిర్మాణం గురించి ఆలోచించగలమని మంత్రి హామీ యిచ్చారు. ఈ విషయంలో అనకాపల్లి మునిసిపాలిటీ తీర్మానం అస్పష్టంగా కలదని అన్నారు.

గోదావరిజిల్లా ఎడమవైపున ఏలుగువల్లి గ్రామంచుట్టూ ఏరదకట్టను 1,16,500 రూపాయల ఖర్చుతో నిర్మించాలన్న ప్రతిపాదన కలదని కాంగ్రెస్‌సభ్యుడు శ్రీ యస్. నాగేశ్వరరావు ప్రశ్నకు సమాధానంగా మంత్రి తెలియజేశారు.

శ్రీ వీరరాఘవరావు ప్రశ్నకు సమాధానమిస్తూ తూర్పుగోదావరిజిల్లా ... తాలూకాలోని పెద్దపాలెం సమీపాన చెరువు మరమ్మత్తు నిమిత్తం ... రూపాయల ఖర్చుకాగల ప్రణాళిక ... రయినదని మంత్రి శ్రీ సుబ్బారెడ్డి తెలియజేశారు.

శ్రీ ఎల్. బాలకృష్ణయ్య (కాంగ్రెస్) ప్రశ్నకు సమాధానమిస్తూ చిత్తూరులో అద్దెగృహనిర్మాణ పథకంక్రింద ప్రభుత్వోద్యోగులనిమిత్తం ఇళ్ళను నిర్మించడానికై 1,31,850 రూపాయల ఖర్చుతో తయారుచేసిన పథకాన్ని ఆమోదించినట్లు మంత్రి ప్రకటించారు.

స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ పి. రాజగోపాలనాయుడు ప్రశ్నకు సమాధానమిస్తూ పోలీసుల పిల్లల విద్యాభ్యాసం నిమిత్తం ప్రత్యేకంగా ఆర్థిక సహాయం చేయుటలేదని, ఎస్. జి. హో.ల పిల్లలకుగల సౌకర్యాలు వీరికి వుండగలవని హోం మంత్రి శ్రీ మీర్‌అహమ్మద్ అలీఖాన్ అన్నారు. కాని ఇటీవల హైస్కూలు, కాలేజీలలో పోలీసుల పిల్లలకు మరికొన్ని సౌకర్యాలు కల్పించబడినవని తెలియజేశారు.

ఎస్టేటుగ్రామాల అధికార్ల జీతాలు

శ్రీ జి. వి. పీతాంబరరావు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ కడెంప్రాజెక్టుక్రింద భూములు, ఎరువుల కొనుగోలు నిమిత్తం మంజూరు చేసిన ఋణాలు ఎకరానికి 55 రూపాయల పరిమితివరకు రద్దుచేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు రెవిన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి తెలియజేశారు.

శ్రీసి.డి.నాయుడు (స్వతంత్రపార్టీ) ప్రశ్నకు సమాధానమిస్తూ తక్కావి ఋణాలను వసూలు చేసేసమయంలో ఋణాలను సరిగా చెల్లించని వారి విషయంలో ప్రత్యేకంగా పట్టాలు కావాలని కోరడం జరుగుతున్నట్లు తెలియజేశారు.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, ప్రభుత్వం స్వాధీనంచేసుకున్న ఎస్టేటుగ్రామాల అధికారులకు 1956 జూన్ నెలకుముందు రైత్వారీ గ్రామాధికారుల జీతాలను చెల్లించనవసరంలేదని ప్రభుత్వం చివరకు నిర్ణయించినట్లు రెవిన్యూమంత్రి తెలియజేశారు.

శ్రీరామమూర్తి అడిగిన మరొకప్రశ్నకు సమా

[మిగతా 2 వ పేజీలో]

కాశ్మీర్ సమస్యపై అమెరికా, బ్రిటన్‌ల కుట్ర

ఏడుగురు శాసనసభ్యుల ఖండన

హైదరాబాద్, మార్చి 2:—జంటనగరాలకు చెందిన 7 గురు కాంగ్రెసుశాసనసభ్యులు,కార్మిక నాయకులు నేడు కాశ్మీరు సమస్యపై అమెరికా, బ్రిటనులు పన్నిన కుట్రను ఖండించి, కాశ్మీరు భారతదేశంలోని అంతర్భాగమేనని ఉద్ఘాటించారు.

ఈ సంయుక్త ప్రకటనపై శ్రీయుతులు ఎర్రం సత్యనారాయణ,టి.అంజయ్య,కె.సీతయ్య గుప్త,జి.సంజీవరెడ్డి, ఆబూయూసఫ్,కె. ఎస్. నారాయణన్, సుమిత్రాదేవి, (శాసనసభ్యులు)శ్రీ జి. వెంకటస్వామి, టి. గోవిందసింగ్ (కార్మిక నాయకులు) గార్లు సంతకంచేశారు.

రైల్వే స్లీపర్లు
పెద్ద మొత్తాలు
హాజరు స్టాకుమంచి లభిస్తున్నవి.
బాక్సు నెం. 302, కేరాఫ్
ఆంధ్రప్రభ, మద్రాసు-2కు వ్రాయండి

కనిపించుటలేదు



ఆర్యా!
నా సోదరుడు మోపూరి నారాయణ (వయస్సు 18 సం. ఎత్తు సుమారు 5'6", చామనఛాయ) ఫిబ్రవరి 2 వ వ, ఇల్లువదలి వెళ్ళిపోయినాడు. తల్లిదండ్రులు వ్యసనములో అన్నపానీయములు వదలి కృశించుచున్నారు. ఎవరైనా అతని జాడ తెలియజేసినను, ఇంటికి తీసుకువచ్చినను, తగు రీతిని సత్కరించబడును.

మోపూరి వెంకటరెడ్డి బి. ఏ., ఖాజీకెట్టిపల్లె గ్రామం, మదనపల్లె పోస్టు.

వైద్యము
ఉచితము: బొల్లికి: ఉచితము:

బొల్లివ్యాధి కుదరదని చాలామంది అనుకుంటారు. కాని అది నిజం కాదు. మేము బాగా పాడిచూచి పరిశోధనచేసి తయారుచేసిన మందుతో కుదర్చగలము. 'శివ్రాత నాసక్' అను మందుతో కుదర్చబడును. శరీరం ఏభాగంలోఉన్న తెల్ల మచ్చలైనను పతువుగును. వేలాది యోగ్యతా పత్రములు కలవు. ఒక బుడ్డి మందు ఉచితంగా పంపబడును.

Manager,
SHREE LAKHANPHARMACY (1)
Po:-Lalbigha (GAYA)

ఆగ్నేయ రైల్వే
ఖుర్దారోడ్డువద్ద డివిజనల్ సిబ్బందికి అదనపు ఆఫీసు భాగా కొరకు ఇప్పుడున్న బిల్డింగు పైన 1 వ అంతస్తు నిర్మించుటకు కంట్రాక్టర్ల వద్దనుంచి టెండర్లు కోరబడుచున్నవి.

ధరావతు సొమ్ము రు. 2,000/—

టెండర్లు దిగువ తెల్పిన వారి ఆఫీసులో ది 30—3—1964 సా. 3 గం. ల వరకు తీసికొనబడి అప్పుడు బహిరంగముగా తెరువబడును.

పూర్తి వివరములతో టెండరు ఫారములు (ఒకరిని మరొకరికి మార్చుకొనకూడదు) సెట్టు 1 ఒక్కింటికి రు. 5— లు నగదున చెల్లించి (వాపసు ఇవ్వబడదు) దిగువ తెల్పినవారి ఆఫీసునుండి పొందవచ్చును.

[illegible] ఫారములు టెండర్లు తెరచురోజున ఇవ్వబడవు.

[illegible] తెలుపకుండనే ఏ టెండరు [illegible]వచ్చును.

చీఫ్ ఇంజనీర్, కటక్.

కొత్త మంత్రివర్గం గౌరవార్థం తెనాలిలో ఉత్సవం

తెనాలి, మార్చి 1:—శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నాయకత్వాన హైదరాబాదులో నూతన మంత్రివర్గ ప్రమాణస్వీకార సందర్భంగా ఇక్కడ ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేయబడినవి.

జిల్లా కాంగ్రెసు కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ శ్రీ వెనిగళ్ల సత్యనారాయణరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తరువాత అక్కడి నుండి మేళతాళములతో ఊరేగింపుగా బయలుదేరి మృతవీరుల స్మారక చిహ్నము వద్దకు వచ్చారు. అక్కడ ఆయన జాతీయపతాకా న్నెగురవేసి, భారతమాత విగ్రహానికి పూలమాల వేశారు. తెనాలిహోటలు మర్చంట్సు అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ ఆరుమళ్ల కోటయ్య ఊరేగింపులో పాల్గొన్నవారందరికీ తీపి మిఠాయి, ఫలహారములు పంచిపెట్టారు. శ్రీ పొట్టి శ్రీరాములు చౌకులో శ్రీరాములు విగ్రహానికి శ్రీ మన్నే సత్యనారాయణ (పంచాయతీ అధ్యక్షుడు, ఎడవల్లి) పూలమాల వేశారు. సత్యాగ్రహచౌకు వద్ద శ్రీ పద్మనాభుని కోటయ్య జెండా నెగురవేశారు. గాంధీ విగ్రహానికి శ్రీ మునగా శేషారావు పూలమాల వేశారు.

శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, సహస్రనామార్చనలు జరుపబడినవి. దేవస్థానం కమిటీ అధ్యక్షుడు శ్రీ పొగ్గు రామకోటయ్య, కార్యదర్శి శ్రీ కొత్తమాసు రామకోటేశ్వరరావు(మునిసిపల్ కౌన్సిలరు)వచ్చిన ప్రముఖులకు స్వాగతం పలికారు. పిల్లలకు మిఠాయి, పండ్లు పంచిపెట్టారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆయుష్షువకు విఘ్నంగా 54 కొట్లు పేల్చబడినవి. శ్రీయుతులు తుంగమూరి రాఘవయ్య, కుక్కల వీరయ్య, పిల్లి దావీదు, వంపని కోటయ్య(కౌన్సిలర్లు), పాలడుగు సాంబశివరావు(వంగం జాగర్లమూడి పంచాయతీ అధ్యక్షులు) మొదలగు ప్రముఖులు, వర్తకులు, కార్మికులు, కాంగ్రెసు కార్యకర్తలు ఉత్సాహంతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీయుతులు పద్మనాభుని చెంచయ్య, కొత్తమాసు మోహనరావులు తగిన ఏర్పాట్లుచేశారు. పరిసర గ్రామాలనుండి అనేకమంది ప్రజలు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. (మ.వి.)

కలకత్తానుంచి ఢిల్లీకి శ్రీ శాస్త్రి పయనం

కలకత్తా, మార్చి 2:— పోర్టు ఫోలియోలేని కేంద్రమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నగరంలో ఒకరోజు పర్యటనానంతరం నేటి ఉదయము ఢిల్లీకి బయల్దేరి వెళ్ళారు.

శ్రీ శోభకృతునామసంవత్సర
ఫాల్గుణ బహుళ పంచమి
1964 మార్చి 3, మంగళవారం
పంచమి: రా. 8—58 వరకు
స్వాతి: రా 9–25 వరకు
వర్జ్యం: రా. 3—35 నుంచి 5—12 వరకు

జడశాంతి

మానవునకు శాంతితృష్ణ ఉన్నది. కాని అతడు శాంతితోపాటు చంచలమైన మనస్సుకు, వ్యథితమైన హృదయానికి సంబంధించిన అనుభవాలకోసం కూడా వెంపరలాడుతున్నాడు. ఈ అనుభవపరంపర అతని మనస్సున కొక జ్వరం వంటిది. అతడు కోరే శాంతి ఒకవిధమైన జడత్వం. —శ్రీ అరవింద

ఆంధ్రప్రభ
1964 మార్చి 3, మంగళవారం

కేంద్ర బడ్జెటు

కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి నేర్పరితనంతో 1964–65 బడ్జెటును తయారు చేశారు. ఒకవైపున దేశ ఆర్థికాభివృద్ధికై అవసరమైన దోహదాలు కల్పిస్తూనే వేరొకవైపున తక్కువ ఆదాయాలవారిపైగల భారాన్ని తగించడానికి వారు చూపిన ప్రజ్ఞ ప్రశంసనీయం.

బడ్జెటు అంచనా ప్రకారం వచ్చేసంవత్సరం రివిన్యూఖాతాను కేంద్రప్రభుత్వాదాయం రు 2095 కోట్లు, వ్యయం రు 2041 కోట్లు అయినందున మిగులు రు 54 కోట్లు. కాని, పెట్టుబడి ఖాతాను కూడా లెఖ్కలోకి తీసుకున్నప్పుడు, ఈ మిగులు రు 176 కోట్ల లోటుగా మారుతున్నది. అయితే, పన్నుల విధానంలో కొత్తగా చేయబోతున్న సవరణల ఫలితంగా ఈ లోటు రు 86 కోట్లకు తగ్గుతుంది.

అంటే, పన్నుల సవరింపు ద్వారా ఎక్కువ ఆదాయాన్ని రాబట్టగలుగుతూనే ఆర్థికమంత్రి తక్కువ ఆదాయాలవారికి పదుపాయాలు కొన్ని చూపగలిగారు అనగా, ఈ భారం ఎక్కువ ఆదాయాలవారిపై ఎక్కువగా పడుతుందని అర్థం. అయితే ఇలా భారాన్ని అధికతర ఆదాయాలవారిపై మోపడంలో ఆర్థిక మంత్రి పారిశ్రామికాభివృద్ధికి అవరోధం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. పరిశ్రమలలో పెట్టుబడులకు విశేష ప్రోత్సాహం ఇవ్వబడింది.

నిర్బంధ డిపాజిట పథకాన్ని, అదికలాభాల పన్నును ఆర్థిక మంత్రి రద్దుచేసివేశారు. మొదటిది ఆదాయపు పన్ను చెల్లించే వారిలో క్రిందివరాలవారికి ఎక్కువ బాధాకరంకాగా, రెండవది పరిశ్రమలపై ఇతోధికంగా పెట్టుబడులకు ప్రతిబంధకంగా తయారైనసంగతి ఎల్లరెరిగిందే. ఇప్పుడు ఈ రెంటినీ రదుచేసినా. సాలుకు రు. 15 వేలకు మించిన ఆదాయంవారికిమాత్రం వర్తించే విధంగా క్రొత్తరకం డిపాజిటు పద్ధతినీ కంపెనీల అధిక లాభాల పన్నుకు బదులుగా సరాకు విధానాన్ని అమలుజరపదలచడం గమనించదగింది. ఈ విధించే సరాకు అధికలాభాల పన్నంత భారంగా ఉండదు.

ఉక్కు, అల్యూమినము వంటి లోహాలు, నేలబొగు, యంత్ర పరికరాలు, సిమెంటు, ఎరువులు, కాఫీ, తేయాకు, మొదలైన పరిశ్రమలకు ప్రోత్సాహం కల్పించే నిమిత్తమై పన్నులో రిబేటు ఇవ్వడానికి నిశ్చయించబడింది. పంచిన లాభాలకు, పంచని లాభాలకు భేదం చేసి, పంచిన లాభాలపై మాత్రమే అదనపుసుంకం విధించడంద్వారా పంచని లాభాలు పరిశ్రమాభివృద్ధికి వినియోగపడేటందుకు ప్రోత్సాహమిచ్చారు, ఇట్లే ఇతర పదుపాయాలుకూడ కొన్ని చేయబడాయి.

పెద్ద ఆదాయాలవారి ఖర్చులపై పన్ను అనేది ఇదివరలో రద్దుచేయబడింది. శ్రీ కృష్ణమాచారిగారు ఇప్పుడు దానిని తిరిగి ప్రవేశపెట్టారు. ఎస్టేటు డ్యూటీని 16 లక్షల విలువచేసే ఎస్టేటుకు కూడా వర్తించేలాగున విస్తరించజేశారు. అల్పేవిరాళాలపై పన్ను. పెట్టుబడి లాభాలపై పన్నులు కూడా పెరిగాయి. ఇదంతా సమాజంలో ఆర్థిక అసమానత్వాలను క్రమంగా తొలగించే ఉద్దేశ్యంతో చేయబడుతున్నదనేది వేరుగ చెప్పవలసిన పని లేదు.

ఆర్థిక అసమానత్వాలను తొలగించడమనేది చాల ముఖ్యంగా సాధించవలసిన లక్ష్యమే. అయితే ఈలక్ష్యం సాధించడంలో క్రింది తరగతులవారి ఆదాయం బాగా పెరిగేటట్లు చూచుకోవాలి. దేశంలో అన్ని రంగాలలోనూ ఉత్పత్తి కార్యక్రమాలు విరివిగా కొనసాగి దేశసంపత్తి పుష్కలంగా వృద్ధిపొందే పర్యంతం ఈ ఆశయం నెరవేరదు. ఏ పన్నువిధానమైనా ఈలక్ష్యానికి అనుగుణంగానే రూపొందాలి. శ్రీ కృష్ణమాచారి ఇది బాగా గుర్తించినట్లే భావించవచ్చు.

రక్షణవ్యయానికి రు 700 కోట్లు ఒకప్రక్క కేటాయిస్తూనే ప్రణాళికావ్యయానికి రు. 1500 కోట్లవరకూ సమకూర్చగలిగారు ఆర్థికమంత్రి. దీని ఫలితంగా ఉత్పత్తులు పెరిగి ధరలు అదుపులోకి రాగలవని ఆయనఆశయం. ప్రణాళికాలక్ష్యాలు అనుకున్నవి అనుకున్నట్లు సాధించబడినప్పుడే ఈ ప్రయోజనం నెరవేరుతుంది. దేశంలో లెక్కకు రాకుండా చాటుగా చలామణి అవుతున్న విస్తారమైన సొమ్మును బయటికి లాగడంలో ఆర్థిక మంత్రి తలపెటిన ప్రయత్నాలు కూడా విజయవంతం కావడం అవసరం. ఆర్థికమంత్రిగా శ్రీ కృష్ణమాచారి సాధించగల విజయాలన్నిటిలోకి మకుటాయమానమై వెలయజాలినదికూడా అదే

విద్యామంత్రిత్వశాఖలో విద్య, సైన్సు విభాగాల రద్దు

రాష్ట్రపతి ఉత్తరువు జారీ

న్యూఢిల్లీ, మార్చి 2:— ప్రస్తుతం విద్యామంత్రిత్వశాఖలో వున్న విద్య, విజ్ఞాన శాస్త్ర విభాగాలను రద్దుచేస్తూ రాష్ట్రపతి ఉత్తరువు ఒకటి వెలువడింది.

మంత్రిత్వశాఖ కార్యకలాపాలు త్వరితంగా సాగడానికి విద్యామంత్రి శ్రీ చాగ్లా తలపెట్టిన విధానానికి అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకోబడింది.

విద్యాశాఖలో కొన్ని విభాగాలక్రింద ఒక బృహత్ విస్తరణ ప్రణాళికను శ్రీ చాగ్లా తలపెట్టినట్లు తెలుస్తున్నది. సెకండరీ విద్యకై ప్రత్యేకవిధిని ఏర్పాటుచేయాలని ఆయన [illegible]పెట్టారు. స్వాతంత్ర్యానంతరం విద్యారంగంలో మొత్తంమీద వచ్చిన అభివృద్ధిని సమీక్షించడానికి యంత్రాంగాన్ని నెలకొల్పేవిషయం ఒకటి పరిశీలనలో వున్నట్లు, దీని ప్రతిపదికపై ఇదివరకే శ్రీ చాగ్లా అధ్యక్షతన ఏర్పడిన ఒక ఉన్నతాధికార బృందం ఒకటి విద్యారంగానికి సంబంధించిన నాలుగవ ప్రణాళికను ఆతరువాత వాటిని సిద్ధం చేయగలదని తెలుస్తున్నది. బడ్జెట్‌లో కొత్త పథకాలు ఏవీ లేనప్పటికీ తన మంత్రిత్వశాఖకు వలసిన గ్రాంటులగురించి శ్రీ చాగ్లా పార్లమెంటులో చర్చల సందర్భంగా పథకాలను రూపొందించవచ్చునని తెలుస్తున్నది.

ఈ లోపల ప్రస్తుతం విద్యామంత్రిత్వ శాఖలోవున్న విద్య, విజ్ఞాన శాస్త్ర విభాగాలను రద్దు చేయుడానికి శ్రీ చాగ్లా ప్రధాని ఆమోదాన్ని పొందారు.

ఈరెండువిభాగాలను నాలుగు నెలలక్రితం శ్రీ చాగ్లా కేంద్రమంత్రివర్గంలో చేరిన తర్వాత శాస్త్రీయ పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖను విద్యామంత్రిత్వ శాఖలో విలీనం చేసిన తరువాత స్థాపించడం జరిగింది.

షేక్ అబ్దుల్లా

[1 వ పేజీ తరువాయి]

అమెరికాలు ఇప్పుడు కొత్తగా ఒకప్రతిపాదన కావించుతున్నట్లు పత్రికలలో వెలువడిన వార్తలను భారతప్రభుత్వం చూచిందా అని శ్రీ హేమ్‌బారువా ప్రశ్నించారు.

సభలోఅడిగిన ప్రధానప్రశ్నకు దీనికి సంబంధమేమిటని స్పీకర్ దానిని త్రోసిపుచ్చారు.

ఈ ప్రశ్నకు ప్రధానప్రశ్నకు సంబంధం కలవగలదని చెబుతూ శ్రీ హేమ్‌బారువా ఇలా ప్రశ్నించారు: ''శ్రీ షేక్ అబ్దుల్లా పాయ్యిరాజాలూవేపుండడం బ్రిటన్ ప్రయోజనాలకు లాభదాయకమేకదా?''

మొదటిప్రశ్నను ఇలాత్రిప్పి అడిగినప్పటికీ, ప్రధానప్రశ్నకు దానికి సంబంధం లేకలేదని స్పీకర్ అన్నారు.

★ రాజధాని విశేషాలు ★

—మా ప్రత్యేక ప్రతినిధి

కొత్త ముఖ్యమంత్రికి సన్మానం

29వ తేదీన క్రొత్తముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు పదవీ స్వీకారం చేశారు. వెనుకటి మంత్రులు తప్ప క్రొత్తవారిని చేర్చుకోలేదు. ముఖ్యమంత్రిగా శ్రీ సంజీవరెడ్డిగారు నిర్వహించిన పోర్టు ఫోలియోలు బ్రహ్మానందరెడ్డిగారు తీసుకోవడం తప్ప...తక్కిన మార్పులులేవు.

క్రొత్తమంత్రుల నియామకాన్నిగురించి చాలా సందడి జరిగింది. చాలామంది ఎదురు చూశారు. కొందరు 29వ తేదీ ప్రమాణ స్వీకారం తథ్యమనుకొన్నారు కూడా. బ్రహ్మానందరెడ్డిగారు ఢిల్లీ వెళ్లిన తర్వాత—ప్రతిపక్షం నుంచి కూడా ఒకరిద్దరు ఖాయమనే వార్తలు కూడా వినిపించాయి. ఇలాటి ఆశాభావంతో ఎందరో ఎదురు చూస్తుండగా ఢిల్లీనుంచి మంత్రివర్గ విస్తరణ లేదనే వార్త వచ్చింది. ఒక్కసారిగా ఆ వార్త ప్రాకింది అన్నివర్గాలలో. 'ఇలా జరుగుతుంది అనుకోలేదే' అని విస్తుపోయారు. ఎంతో ఓపిక కావలసి వచ్చింది ఆ వార్తవిని తట్టుకోవడానికి.

బ్రహ్మానందరెడ్డిగారు తిరిగి వచ్చిన తర్వాత చేసిన ప్రకటనలో....ప్రస్తుతానికి విస్తరణ లేదనే మాట వినిపించింది. మంత్రివర్గ సంఖ్య 20కి మించలేదు అన్న మాట కూడా వారు వివరించారు. అందువల్ల బడ్జెట్టు సమావేశం పూర్తి అయిన తర్వాత తీరుబడిగా ఈ పనికిపూనుకొంటారనే సూచన దానిలో వుంది. అంతవరకూ మళ్లీ ఊహాగానాలుతప్పవు. ఉత్సుకతను అరికట్టుకోవడం అంత తేలిక పనికాదు...అయినా తప్పదు ఇలాటి సమయాల్లో.

సంజీవరెడ్డిగారు పదవి అప్పగిస్తూ—ఉదుపరి పాలనలో శాసన సభ్యులు, తోటిమంత్రులూ చూపిన సుహృద్భావానికి హర్షాన్ని వెలిబుచ్చారు. బ్రహ్మానందరెడ్డిగారిపట్ల కూడా అలాటిభావాన్నే పెంపొందించాలన్నారు. బ్రహ్మానందరెడ్డిగారి నాయకత్వంకూడా ఏకగ్రీవంగానే ఆమోదించబడింది. రెడ్డిగారు—పరిపాలనా విధానాల్లో ఆరితేరిన నాయకులు. వెనుక సంజీవరెడ్డిగారు కాంగ్రెసు అధ్యక్షులుగా వెళ్లినప్పుడు—బ్రహ్మానందరెడ్డిగారి పేరు—ముఖ్యమంత్రి పదవికి సూచించబడింది. కాని పార్టీలవల్ల అది నెరవేరలేదు. నేటికి వారు ముఖ్యమంత్రులయ్యే అవకాశం లభించింది. సంజీవరెడ్డిగారివద్ద పొందిన అనుభూతిని ఆధారం చేసుకుని వారు రాష్ట్రాన్ని చక్కటి పంథాలో నడిపించగలరని ఆశిస్తున్నారు.

సంజీవరెడ్డిగారికి ఫిలింసంస్థలసన్మానం

మార్చి 9వ తేదీన సారథీ స్టూడియోస్‌లో శ్రీ నీలం సంజీవరెడ్డిగారికి, ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారికి ఫిలిం పరిశ్రామిక వేత్తలు విజయవాడ, హైదరాబాద్ ఫిలిం చాంబర్స్ సారథీ స్టూడియోస్ కలసి ఈ ఘన సన్మానం ఏర్పాటు చేశారు. ఈ సభకు ఆల్ ఇండియా ఫిలిం చాంబర్ అధ్యక్షులు శ్రీ ఫుహాబాద్ ఖాన్‌గారు అధ్యక్షతవహిస్తున్నారు.

భారతదేశంలో మొట్ట మొదటుగా ఫిలిం పరిశ్రమకు ఆర్థికంగా సహాయాన్ని అందించడమనేది ఆంధ్ర రాష్ట్రంలో శ్రీ సంజీవరెడ్డిగారిముఖ్యమంత్రిత్వంలో జరిగింది. హైదరాబాద్‌లో స్టుడియోలు నెలకొల్పడానికి, ఎక్కువగాచిత్రాలు నిర్మించడానికి ఈ ప్రోత్సాహం యివ్వబడింది. ఆంధ్రరాష్ట్రంపారిశ్రామికంగాముందడుగువేయడానికి అనేక రీతుల ప్రయత్నిస్తుంది. ఫిలిం పరిశ్రమ కూడా ఒక ముఖ్య పరిశ్రమ. అంతేకాకుండా సాంస్కృతిక, వైజ్ఞానిక విషయాలకు దోహదం కల్పించే పరిశ్రమ.

అలాటి పరిశ్రమ మన రాష్ట్రంలో నామమాత్రంగా వుండటం చేత—దాని అభివృద్ధికి ప్రభుత్వం ఉదారంగా విరాళాలివ్వడానికీ, ఋణాలివ్వడానికీ, పరిశ్రమ స్థాపనకు వసతులకు స్థలమివ్వడానికీ అంగీకరించింది. ఈ సహకారంతో పరిశ్రమకు తగినంత ప్రోత్సాహం లభించింది. క్రొత్త స్టుడియోలు నిర్మాణానికి, క్రొత్త చిత్రాల నిర్మాణానికి ప్రయత్నాలు జరుగుతున్నవి. ముఖ్యమంత్రిగా వుండి — ఈ వదుపాయాలు కల్పించిన సంజీవరెడ్డిగారిని ఫిలిం అభివృద్ధి సంఘానికి చెయిర్‌మెన్‌గాను, ప్రస్తుత ముఖ్యమంత్రిగానూ వున్న బ్రహ్మానందరెడ్డిగారికి కృతజ్ఞత తెలియ జేయడం కోసం ఈ సన్మాన సభ ఏర్పాటు చేయబడింది.

సంగీత నాటక ఎకాడమీ

సంగీత నాటక ఎకాడమీ, 1957లో నెలకొల్పబడింది. ఆరు సంవత్సరాలు గడిచాయి. ఈ ఆరేండ్లూ శ్రీ బి. రామకృష్ణంరాజుగారు అధ్యక్షులుగావున్నారు. ఈ నెల 27వ తేదీన జరిగిన ఎన్నికల్లో అంతవరకూకార్యదర్శిగావున్న శ్రీపసల సూర్యచంద్రరావుగారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సారస్వత ఎకాడమీలో ఇలాగే గోపాలరెడ్డిగారిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. వార్షిక నిర్వాహక వర్గాన్ని ఎన్నుకునే హక్కుఅక్కడ రెడ్డిగారికి ఇచ్చినట్లే ఇక్కడ అధ్యక్షులకిచ్చారు. దాని మూలంగా ఎన్నికలు అంటూ...తగాదాలు లేకుండా ఏమీ లేకుండానే ఎన్నికలు జరిగే అవకాశం ఏర్పడింది. ఇది కొంతమేలు.

సారస్వత ఎకాడమీలో....కార్యక్రమాలుతేలికగా, చురుకుగాజరిగేందుకు కొన్ని ఉపసంఘాలను నియమించారు. ఆ పద్ధతే—ఇక్కడ కూడా అమలులోకి తేదలచినట్లు అధ్యక్షులు చెప్పారు. నిజానికి సారస్వత ఎకాడమీలో కన్న సంగీతనాటక ఎకాడమీలోఎక్కువముఖ్యశాఖలున్నాయి. నాటకం, సంగీతం, నృత్యం, ఇందులో పొందు పరచబడినాయి. మళ్లీ ఒక్కొక్కశాఖక్రింద అనేక ఉపశాఖలున్నాయి.

నాటకశాఖ—పరిశోధన

నాటకశాఖ తీసుకుందాం. నాటకాలు వ్రాయించడం, వేయించడం, నాటక సంఘాలకు గ్రాంటులివ్వడం, ఇతర ప్రాంతాలనుంచి నాటకాలను ఆహ్వానించి ప్రదర్శించడం, వారిని సన్మానించడం, మన నాటకకర్తల్ని, నటీనటుల్ని సన్మానించడం, వృద్ధులకు గౌరవ వేతనా లివ్వడం, వగైరా కార్యక్రమాలెన్నో వున్నాయి. ఇవిగాక రంగస్థలానికి సంబంధించిన వృత్తుల్ని ప్రోత్సహించడం, కొందరికి శిక్షణ యిప్పించడం, వీటికి సంబంధించిన గ్రంథాలు వ్రాయించటం, వివిధభాషలలో గల గ్రంథాలను సేకరించి,గ్రంథాలయం ఏర్పాటు చెయ్యడం, మొదలైన పనులుకూడా వున్నాయి.

డా. రామరాజుగారు సభలో ప్రసంగిస్తూ జానపద వాఙ్మయానికి సంబంధించిన వివరాలు సేకరించవలసిన అవసరాన్ని పేర్కొన్నారు. ఆర్. కృష్ణగారు ప్రసంగిస్తూ నటన, కళలకు సంబంధించిన వివరాలు సేకరించి అందజేయ్యడానికి ఒక పరిశోధనశాఖ అవసర మన్నారు. రామరాజుగారు ''నాటకకళను గ్రామాలలో ఎక్కువ ప్రచారం చెయ్యాలని చేసిన సూచనకు పరిశోధన అవసరమని పేర్కొన్నారు. ఇది ఉపయుక్తమైన బృహత్కార్యం.

ఇవిగాక, తోలుబొమ్మలాటలు, యక్షగానాలు, మొదలైన వాటిని ప్రోత్సహించవలసిన అవసరం ఎంతో వుంది. వీధినాటకాల పద్ధతి నశించిపోకుండా చూడటం ద్వారానే పల్లెలలో ఎక్కువగా ప్రచారంచేసే అవకాశం ఉంటుంది. భక్తికి సంబంధించిన నాటకాలు దేవాలయాలో ప్రదర్శించేందుకు ప్రయత్నిస్తున్నామని, ఇంకా ప్రయత్నించగలమనీ, దేవాలయ కమిషనర్ శ్రీ పైడి లక్ష్మయ్యగారు చెప్పారు.

రంగస్థలాన్ని మన స్థాయినుండి హైస్కూలు థియేటరు స్థాయివరకూ తీసుకుపోవడానికి ఎంతో కృషి చెయ్యవలసి ఉంటుంది. ఎకాడమీ ప్రథమంగా జరుపవలసిన కార్యక్రమాలలో ఆది ఒకటి.

కర్ణాట సంగీతం ఉత్తమశిక్షణ

సంగీతం విషయంలోకూడా చేయవలసిన కృషి అపరిమితం. కర్ణాటక సంగీత అభివృద్ధికి ఎకాడమీ సేవచేయువలసిన బాధ్యతను రాళ్ళపల్లివారు ఉద్బోధించారు. తమిళనాడులో వున్న ఉద్దండ పండితుల వద్దకు కొందరు సంగీతవిద్యార్థులనుపంపి వారికి కనీసం అయిదు వత్సరాలు తర్ఫీయత్ ఇప్పించడం అవసరమనీ, లేకపోతే మన రాష్ట్రంలో ఆ విద్యను కోల్పోయే పరిస్థితి రావచ్చునీ శ్రీ పినాకపాణిగారు హెచ్చరించారు. ప్రభుత్వం ఈ విషయంలో కొంత చర్య తీసుకుంటున్నదని అధ్యక్షులు తెలియజేశారు. కొన్ని గురుకులాలు ఎకాడమీ నడుపుతున్నమాట నిజమే! కాని, ఇతోధికంగా కర్ణాటక సంగీతానికి అవకాశం కల్పించవలసిన అవసరం వుందనేది అందరూ అంగీకరించిన విషయమే.

నృత్యాలు–కాపుపోషణ

నృత్యకళకూడ ఎకాడమీ బాధ్యతక్రిందే వుంది. ఈ విషయంలో ఎకాడమీ కొంత కృషి చేస్తుంది. వీరు ప్రోత్సహించి పంపిన నృత్య నికేతన్‌వారు ఉజ్జయినిలో స్వర్ణకలశం సంపాదించి అఖిలభారత ఖ్యాతి సంపాదించారు. నృత్యకళను గూర్చి ప్రసంగిస్తూ నటరాజ రామకృష్ణగారు యిలా అన్నారు:

''ప్రాచీన సాంప్రదాయాలు గల నర్తకులు దేశంలో చాలామంది వున్నారు. వారివద్ద అద్భుతమైన శాస్త్రం వుంది. అవి పరంపరగా వచ్చే విద్యలు. వ్రాసేవీ కావు, చూసేవి. వారిలో చాలామంది గతించిపోతున్నారు. నేనెంతో కాలంనుంచి వారి అభినయాన్ని ఫిలిం తియ్యాలని, వారి పాటల్ని రికార్డు చెయ్యాలనీ ఎకాడమీని కోరుతూ వచ్చాను. కాని, ఆ పని నెరవేరలేదు. ఉన్నవారి విషయంలోనైనా శ్రద్ధవహించితే శాస్త్రాన్ని ఉద్ధరించిన ట్లవుతుంది.''

హరికథలు—ఆదరణ

ఎకాడమీలో నాదస్వరవిద్వాంసుల పక్కన హరికథకుల పక్షాన ప్రాతినిధ్యం వుంది. హరికథకులకు ప్రాతినిధ్యం వహించిన శ్రీ పోతూరి మధుసూదన దాసుగారు ''అన్ని కళలకంటె తక్కువ సిబ్బందితో తక్కువ డబ్బుతో నిర్వహించే కళ హరికథ. హరికథకుల ఆదర్శం హరినామప్రచారం ఎవరూ కోరకుండానే హరికథకులుప్రచారంచేస్తూ వుంటారు. ఇలాటి ఎకాడమీలవంటివి మాకు చాలా వున్నాయి. అవి సప్తాహాలు, ఉత్సవాలు, మొదలైనవి. వాటిపోషణ మాకు కొంత ఉంది. అందదండలులేకుండానే ఆంధ్రదేశంలో అయిదు వందలమంది హరికథకు లున్నారు. వీరిలో యాభైమంది స్త్రీలు. మేము ఎకాడమీనుంచి ఎక్కువగా ఏమీ కోరం. మేము కోరేదల్లా మమ్మల్ని రికగ్నయిజుచెయ్యమని మాత్రమే. ఈ ఒక్క కోరికా మన్నిస్తే చాలు'' అని. ఈ శాస్త్రాన్ని పోషించవలసిన బాధ్యతకూడా ఎకాడమీకి వున్నమాట నిజం.

సంగీత నాటక ఎకాడమీ నిర్వహించవలసిన బాధ్యత అలవికానిదే అవుతుంది. కాని అన్నిరంగాల్లోకి ఒక్కసారే దుముకకుండా కొంతవరకు ప్రోగ్రాం నిర్ణయించుకొని క్రమశిక్షణానికి, సక్రమనిర్వహణకు పూనుకోవడమే కర్తవ్యం. ప్రభుత్వం ఈసారి గ్రాంటు లక్ష నుండి లక్షన్నరకు పెంచింది. రెండు లక్షలు చెయ్యవలసిందిగా ప్రభుత్వాన్ని కోరదలచుకున్నారు.

ఈ నిర్వహణకు సభ్యుల బాధ్యత ఎంతో వుంటుంది. వీటికి తోడు సభ్యులు కాని పెద్దల సహాయం కూడా అభ్యర్థించదలిచామని అధ్యక్షులు చెప్పడం సంతోషించవలసిన విషయం. ఆంధ్ర ప్రదేశ్ పక్షాన ఈ కార్యక్రమాలు నడుపవలసిన ఎకాడమీ మరింత సేవానిరతిని, కళాభిమానాన్ని ప్రదర్శించడానికి ప్రయత్నిస్తుందని ఆశిస్తున్నాం.

అన్నట్లు ఎకాడమీ ఫీజుల విషయంలో ఒక ఉపసంఘాన్ని నియమించడానికి నిశ్చయించింది. ఇది మరికొంత కార్యభారాన్ని అందించే మాట సత్యం.

'తూర్పు పాకిస్తాన్‌లో మత సామరస్య సాధన అవసరం'

కరాచీకి తిరిగి స్పష్టం చేసినట్టు రాజ్యసభలో శ్రీమతి లక్ష్మీమీనన్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 2:— తూర్పు పాకిస్తాన్‌లో మైనారిటీ వర్గాలకు చెందిన ప్రజలకు పునరావాస సౌకర్యాలను కల్పించి, మత సామరస్య పరిస్థితులను ఏర్పరచ వలసిందని పాకిస్తాన్‌కు తిరిగి అందజేసిన మరొక అధికార పత్రంలో భారత ప్రభుత్వం సూచించింది.

ఢిల్లీలోని పాకిస్తాన్ హైకమిషనర్‌కు ఇటీవలనే ఈ అధికారపత్రాన్ని అందజేశారు.

తూర్పుపాకిస్తాన్‌నుండి అస్సాంలోకి క్రైస్తవుల వలసపై రాజ్యసభలో విదేశవ్యవహారాలశాఖ స్టేట్‌మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ ఒక ప్రకటన చేశారు. గృహదహనాలు, దోపిడీలు, భూముల ఆక్రమణ పెద్దఎత్తున జరిగిన ఫలితంగానే క్రైస్తవులు తూర్పుపాకిస్తాన్‌నుండి అస్సాంలోకి వలసవచ్చారని, పాకిస్తాన్ పోలీసులు ఈ దోపిడీలకు తోడ్పడ్డారని శ్రీమతి లక్ష్మీమీనన్ వివరించారు.

తూర్పుపాకిస్తాన్ పరిస్థితిపై సమాచారం కావాలని కోరుతూ శ్రీ ఎ. డి. మణి ప్రతిపాదించిన తీర్మానానికి సమాధానంగా ప్రకటనచేస్తూ మైమెన్‌సింగ్‌జిల్లానుండి క్రైస్తవులు పెద్దఎత్తున అస్సాంకు వెళ్లినమాట నిజమేనని పాకిస్తాన్ ప్రెసిడెంట్, విదేశాంగమంత్రి స్వయంగా అంగీకరించారని శ్రీమతి లక్ష్మీమీనన్ అన్నారు.

విదేశ మిషనరీలు భారతీయ, విదేశ విలేఖరులకిచ్చిన ఇంటర్వ్యూలలో తెలియజేసిన వివరాలను ప్రస్తావించి, ఇండియాకు వచ్చిన క్రైస్తవులలో 20 వేలమంది రోమన్ క్యాథలిక్కులు. 15 వేలమంది బాప్టిస్టులు కలరని శ్రీమతి లక్ష్మీమీనన్ తెలియజేశారు.

ఇండియాకువస్తున్న శరణార్థులపై కాల్పులు గురించి ఇండియా నిరసన తెలియజేసినప్పటికీ, పాకిస్తాన్ దీనికి అంగీకరించలేదని అన్నారు.

తూర్పుపాకిస్తాన్ నరకయాతననుండిబయటపడిన శరణార్థులు దేశానికి అంతటికీ ఒక సమస్యఅని, వీరికి పునరావాస సౌకర్యాలను కల్పించడానికి శక్తికొలది కృషిచేయాలని అన్నారు.

శ్రీ ఎ. డి. మణి అడిగిన మరొకప్రశ్నకు సమాధానమిస్తూ పాకిస్తాన్‌కు పంపిన అనమ్మతిపత్రంలో ఈ వివరాలన్నీ కలవని అన్నారు.

ఏలూరు ఆఫీసర్ల క్లబ్ నూతన కార్యవర్గం

ఏలూరు, ఫిబ్రవరి 27:— ఇటీవల జరిగిన ఆఫీసర్ల క్లబ్ సర్వసభ్య సమావేశంలో దిగువ సుదహరించిన కార్యవర్గం ఎన్నుకోబడింది.

అధ్యక్షుడు : శ్రీ జి. ఆర్. నాయర్, కార్యదర్శి : శ్రీ పి. రాజగోపాలరావు, కోశాధికారి : శ్రీ ఎస్. నారాయణరావు. సభ్యులు : శ్రీ ఎం. వి. రమణారెడ్డి, డాక్టర్ టి. నారాయణరెడ్డి, శ్రీ ఎ. ఆర్. సత్యనారాయణరావు, డాక్టర్ ఆర్. వెంకటరావు, శ్రీ పి. ఆర్. శాస్త్రి, శ్రీ ఎస్. హరిమోహన్.

అధికారంలేని నాయకుడు

(ఆంధ్రప్రభవిలేఖరి)

హైదరాబాదు, మార్చి 2:— శ్రీ సంజీవరెడ్డి నేడు విలేఖరులతో మాట్లాడుతూ తాను అధికారంలేని నాయకుడనని చెప్పుకొన్నారు.

''ప్రస్తుతం నేను అధికారం లేని పోలీసు, దేవుడులేని దేవాలయం, అందచందాలులేని స్త్రీ, ప్రవాహోదకంలేని నదివంటివాడిని'' అని విలేఖరులగిల్డులో ప్రసంగిస్తూ శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

ప్రపంచ చరిత్రను తిరగ వ్రాయించడానికి చైనీస్ ప్రయత్నాలు

పెకింగ్, మార్చి 2:— ప్రపంచ చరిత్రను ''మార్క్సిస్టు, లెనినిస్టు'' దృక్పథంతో తిరిగి వ్రాయించడానికి చైనీస్ నాయకులు ప్రయత్నిస్తున్నారు. ఇటీవల పెకింగ్‌లో జరిగిన సాంఘిక తత్వశాస్త్రజ్ఞుల సమావేశంలో చైనా కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంత వ్యవహారాల నిపుణుడు చౌయాంగ్ ప్రసంగిస్తూ ''విదేశీయులు రచించిన ప్రపంచచరిత్ర''తో తృప్తిపడరాదని చైనీస్ చారిత్రిక వేత్తలను హెచ్చరించారు.

పాశ్చాత్య బూర్జువా రచయితలు, ఆధునిక రివిజనిస్టులు కలసి ప్రపంచచరిత్రకువక్రభాష్యాలు కల్పించారని, అందుచేత చైనీస్ రచయితలు నూతన దృక్పథంతోచరిత్రను తిరిగి వ్రాయాలని సూచించడం జరిగింది.

పాశ్చాత్య దేశాల రచయితలు గ్రంథాలేకాక, సోవియెట్ రచయితల దృక్పథాన్ని కూడా చైనీస్ నాయకులు వ్యతిరేకిస్తున్నారనన్నది దీనిలో స్పష్టమయినట్లు పరిశీలకులు భావిస్తున్నారు. దీనితో సిద్ధాంతరంగంలో చైనా, రష్యలమధ్య విభేదాలు బాహాటంగా బయటుపడినవని భవిస్తున్నారు.

చరిత్రను మార్క్సిస్టు పద్ధతిలో పరిశీలించే పద్ధతిని చైనీస్ రచయితలు, మేధావివర్గం వ్యతిరేకిస్తున్నట్లు, చౌయాంగ్ ఉపన్యాసంవల్ల స్పష్టమయింది.

ఉస్మానియా యూనివర్సిటీ ఎం. బి. బి. ఎస్. ఫైనల్‌పరీక్షలో ప్రథమస్థానం సంపాదించిన డాక్టర్ కల్లూరి ఇందిరాదేవి. ఈమెకు మెడిసిన్, సర్జరీలలో మూడు బంగారు పతకాలు కూడా లభించాయి. గత నెలలో జరిగిన స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నరు ఈ పతకాలు బహూకరించారు

రష్యన్ సర్కస్ ప్రమాదంపై న్యాయ విచారణకు ముఖ్యమంత్రి నిరాకరణ

పోలీసు కమిషనర్ చే విచారణ జరిపిస్తున్నట్లు వివరణ

హైదరాబాదు, మార్చి 2:— ఇటీవల నగరంలోని సోవియెట్ సర్కస్‌లో గ్యాలరీ కూలి, 200 మంది గాయపడిన సంఘటన గురించి విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదిక అందజేయవలసిందిగా నగర పోలీసుకమిషనరును ఆదేశించినట్లు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు రాష్ట్ర శాసనసభలో తెలిపారు.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు (పి. డి. యల్. ఎఫ్) ప్రవేశపెట్టిన ఒక కాల్ అటెన్షన్ తీర్మానానికి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రత్యుత్తరమిస్తూ ఈ చిన్న విషయంగురించి న్యాయవిచారణ జరపవలసిన అవసరంలేదని అన్నారు.

ముఖ్యమంత్రిగా ఆయన శాసనసభలో ప్రథమంగా ఈ ప్రకటన చేశారు.

ఫిబ్రవరి 16 వ తేదీన గ్యాలరీ కూలిపోయినప్పుడు తాను అక్కడే వున్నానని, ఈ ప్రమాదం జరగడానికిముందు సోవియెట్ సర్కస్ డైరెక్టరు తనతో మాట్లాడుతూ ఇక్కడి ఏర్పాట్లు బొంబాయిలోకంటె బాగున్నాయన్నారని ముఖ్యమంత్రి వివరించారు.

ప్రమాదం వాట్లేగానే దీపాలు ఆరిపోయాయి. ఏమిజరుగుతుందోనని అందరూ భయపడసాగారు. కాని ప్రజలు చాలా క్రమశిక్షణతో ప్రవర్తించి, గాయపడ్డవారిని వెంటనే ఆదుకున్నారని కూడా శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

చిన్న చిన్నగాయాలు తగిలినవారికి చికిత్స చేసి పంపారని, ఎముకలు విరిగినవారిని ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలో చేర్చారని, [illegible] ఉదయం [illegible], ఆరోగ్య, హోంశాఖలమంత్రులు వారిని చూడడానికి ఆసుపత్రికి వెళ్ళారనీ, ఆసుపత్రిలో చేర్చుకున్న [illegible] రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసిందని ముఖ్యమంత్రి అన్నారు.

ఆసుపత్రిలో ప్రవేశాన్ని కోరినవారికి అనుమతి ఇవ్వలేదన్న విషయాన్ని ముఖ్యమంత్రి ఖండించారు. గ్యాలరీ నిర్మాణం ఏర్పాట్లు సవ్యంగా లేవన్న విషయాన్ని కూడా ఆయన తిరస్కరించారు. దీని నిర్మాణంబాధ్యత పబ్లిక్ వర్క్సుశాఖదని, అది దానివిధిని సక్రమంగా నిర్వర్తించిందని, అదేస్థలాన్ని ఇదివరలో సర్కస్ ప్రదర్శనలకు వినియోగించడం జరిగిందని, గోషామహల్ స్టేడియం సర్కస్‌కు చాలా పెద్దదవుతుందనే ఉద్దేశంతో దానిని ఎన్నుకోలేదని ముఖ్యమంత్రి అన్నారు.

ఆయన గాయపడినవారికి సానుభూతిని తెలుపుతూ, ప్రమాదం సంభవించిన కొద్ది సేపటికే సర్కస్‌ను తిరిగి ప్రారంభించడంలో సోవియెట్ అధికారులు సహకరించినందుకు వారికి ఆయన కృతజ్ఞత తెలిపారు.

శ్రీ వెంకటేశ్వరరావు ఇంతకుముందు మాట్లాడుతూ సర్కస్‌గ్యాలరీ నిర్మాణం అస్తవ్యస్తంగా. వున్నదని, బాగా గాయాలు తగిలిన వారిని కొందరిని ఆసుపత్రిలో చేర్చుకోలేదని ఆరోపిస్తూ, ఈ సంఘటనపై న్యాయవిచారణ జరగాలని కోరారు.

''బ్రాడ్వే టైమ్స్'' పత్రికపై సభాహక్కుల తీర్మానం

మద్రాసు శాసన సభచే హక్కుల కమిటీకి నివేదన

మద్రాసు, మార్చి 2:— స్థానిక ఇంగ్లీషు రాజకీయ వార పత్రిక ''బ్రాడ్వే టైమ్స్'' పై సభా హక్కుల భంగం తీర్మానాన్ని గురించి సభా హక్కుల సంఘానికి శాసనసభ నేడు నివేదించింది. ఈ ప్రతిపాదనను ముఖ్యమంత్రి శ్రీభక్తవత్సలం ప్రవేశపెట్టారు. ''ప్రత్యుత్తరాల సమయం తదుపరి స్పీకర్ ప్రసంగిస్తూ ఆ పత్రిక ఈ సంవత్సరం జనవరి 24, ఫిబ్రవరి 2 వ తేదీ సంచికలలోని కొన్ని విషయాలను సభ్యుల దృష్టికి తెచ్చారు. జనవరి 17 వ తేదీన వారపత్రికలో ''మద్రాసు సచివాలయంలో డి. యం. కె. చీకటి గదులు'' అనే వ్యాసాన్ని గురించి సభాహక్కుల సంఘం చేసిన ప్రస్తావనను పై రెండు తేదీల పత్రికలలో ప్రస్తావించడం జరిగింది.

ఇటీవల ప్రచురితమైన ఈ వ్యాసంలో పత్రిక సంపాదకుడు సభాహక్కులకు, స్పీకర్ అధికారానికి హక్కుల సంఘానికి సంబంధించిన ప్రాథమిక ప్రశ్నలను ప్రస్తావించారని, ఇది విలంఘనకు విరుద్ధమని స్పీకర్ అన్నారు.

స్పీకర్ భావాలతో ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం ఏకీభవిస్తూ ఈ విషయాన్ని సభా హక్కుల సంఘానికి పదులుతూ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

అసెంబ్లీ గ్యాలరీ

'ఇవాళ అసెంబ్లీలో మార్పు ఏమిటో గమనించారా?'అని అడిగాడుప్రక్కనేవున్న మిత్రుడు. నిజమే.అలవాటు చొప్పున ఒకనిమిషంవరకూ మార్పు గమనించలేకపోయాను. ఒక నెల మారి కొత్తనెల వచ్చినా, ఒకటి రెండు రోజులు పాతనెల పేరుకే అలవాటుపడివుంటాము. అలాగేనేమో ఇదికూడా. ఒకమారు అసెంబ్లీహాలంతా కలయచూచాను. ఎక్కడా ఏమార్పూ కనిపించలేదు కాని ఒకచోటమాత్రం ఒక మార్పు కనిపించింది. అది ముఖ్యమంత్రి కూర్చునే సీటు. ఆ సీటులో మొన్నటివరకు శ్రీ సంజీవరెడ్డిగారు కనుపించేవారు. ఇవాళ అక్కడ శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు కనిపించారు. అతినామూలుగా, నిరాడంబరంగా ముఖ్యమంత్రి ఆసనాన్ని అధిష్టిస్తున్న రాజాగారు మార్పు యత్కించిత్‌కూడా కనుపించకుండా స్వగృహంలో చాపమీదనో లేక ఈజీచెయిర్‌లోనో కూర్చున్నంత 'ఈజ్'తో కూర్చున్న మాజీ ముఖ్యమంత్రి అగుపించారు.

శ్రీ సంజీవరెడ్డిగారు అసెంబ్లీలో లేకుండా వారు అసెంబ్లీహాలులో అగుపించకపోవడంవల్ల ఏదో కొంచెం వెలితిగా తోచినప్పటికీ ఆయన లేకపోవడంవల్లనే ఆయన మరింతగా ఉన్నారేమోనని అనిపించింది.

శ్రీ బ్రహ్మానందరెడ్డిగారిని చూచినప్పుడు నిజంగానే భరతునిలోని భక్తిశ్రద్ధాముద్ర గోచరించింది. అన్నగారు ఇంట్లో వుండరు. ఏదో పెద్దపనిమీద దూరదేశం వెళ్ళుతాడు. ఇంటి బాధ్యతలను తమ్ముడికి అప్పగించి వెళ్ళుతాడు. అన్నగారు దూరంగా వున్నా శ్రద్ధాసక్తులు సం తమ్ముడు ఎక్కడ ఏకాస్తలోపం వస్తుందో భరత రాకుమారునివలె అత్యంత భక్తిశ్రద్ధలతో బాధ్యతలను నిర్వర్తిస్తాడు. ఈ విధమైన భక్తి ముద్ర సహజశోభ శ్రీ బ్రహ్మానందరెడ్డిగారి వదనమండలంలో కనిపించింది.

ప్రశ్నోత్తరాల సమయం తరువాత బడ్జెట్ చర్చ కొనసాగింది. ప్రతిపక్ష సభ్యుడు శ్రీ కృష్ణగారు ఇవాళ బడ్జెట్ చర్చను పరిశీలిస్తూ చేసిన ప్రసంగంలో అధికార పక్షంపై అగ్నివర్షంవంటి విమర్శా వర్షం కురిపించారు. బ్రహ్మానందరెడ్డిగారి బడ్జెట్ 'స్టాండ్‌స్టిల్ బడ్జెట్' అనీ, 'స్టిల్‌బార్న్ చైల్డ్' అనీ ఆయన అన్నారు. అధికార వర్గంవారి ప్రజాస్వామ్యం 'స్లీపింగ్ డెమాక్రసీ' అని వర్ణించారు. అనంతపురంలో సెంట్రల్ జైల్ కట్టడంకూడా అభివృద్ధి కార్యక్రమమా అని ఆయన ప్రశ్నించారు దాదాపు అరగంటకు పైగా ఆయన చేసిన ప్రసంగం సభను స్తంభీభూతం చేసింది.

మరొక ప్రతిపక్ష సభ్యుడు శ్రీ గుం[illegible] నాపనయ్యగారు అంతకుముందు ప్రసంగిస్తూ మంత్రులు, పనులకోసం వచ్చే ప్రైవేటు [illegible] మధ్య బ్రోకర్లు ఉన్నారని విమర్శించారు.

ముఖ్యంగా ఇవాళ గమనించవలసిన సభలో తాంబూలచర్వణం [illegible] తాంబూలాలనుపరో [illegible] కూడా [illegible] తోపాటు సభలో [illegible]

రాష్ట్రంలో విద్యా

(1 వ పేజీ తరువాయి)

ధానమిస్తూ పరిపాలనాసంబంధమైన కారణాలవల్లతప్ప, పంచాయతీసమితి పరిధుల్లో చెందిన ఉపాధ్యాయులుస్వస్థానంకు సంవత్సరాలలోగా బదిలీచేయడం అయిదు — మే 1 వలి ప్లానింగ్, పంచాయతీరాజ్ డాక్టర్ చెన్నారెడ్డి [illegible] కూడా ఈవిధంగాఆదేశాలను [illegible] విశాఖపట్నంజిల్లాలో పంచాయతీసమితులు ఉపాధ్యాయులబదిలీ పెద్దఎత్తున 1963—64లో జరుగలేదని అన్నారు.

నిలయుంవంతవరకు ఉద్యోగాలు చేస్తున్న భార్యాభర్తలను ఒకేప్రాంతానికి బదిలీచేయాలని ప్రభుత్వం ఆదేశాలను యిచ్చిందని, విద్యాసంవత్సరంమధ్యలోనే బదిలీచేసినసందర్భాలు గురించి ప్రభుత్వానికి వెంటనే తెలియజేయాలని పంచాయతీరాజ్ సంస్థలను ఆదేశించామని అన్నారు. కాని యింతవరకు బదిలీల గురించి పంచాయతీరాజ్ సంస్థలు తెలియజేయలేదని అన్నారు.

గ్రామసేవకులు, సేవికలలో సరియైన వారిని పైపదవులకు ప్రమోట్‌చేయడానికి వీలుగా నిబంధనలను తయారుచేస్తున్నామని మంత్రి తెలియజేశారు. గ్రామసేవకుల ఉద్యోగాలను శాశ్వతంచేసి, వారికి పెన్షన్ సౌకర్యాలను సమకూర్చాలన్న ఆలోచనగలదని, పట్టభద్రులయిన గ్రామసేవకులకు నెలకు 100 రూపాయలకుపైగా యివ్వాలని నిర్ణయించామని, కాని కరువుభత్యంపెంచి, అదనంగా జీతాలు యివ్వాలన్న గ్రామసేవకుల ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలించడంసాధ్యంకాదని మంత్రి వివరించారు.

ప్రణాళికా విజయానికి పొదుపు పథకాలు

బొబ్బిలి,ఫిబ్రవరి29:—గ్రామాలస్థాయిలో పొదుపు ఉద్యమ ప్రచారం నిమిత్తం తెర్లాం పంచాయతీ సమితిలో సభ జరిగింది.

శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ శ్రీ యన్. కె. మురళీధరరావు ఉపన్యసిస్తూ ప్రణాళికా పొదుపుపథకాలద్వారా సేకరించిన డబ్బు ప్రణాళిక అవసరాల క్రిందనే వినియోగింపబడుతుందని చెప్పారు.

గ్రామ ప్రజలు రు. 2,045 లకు పొదుపు సర్టిఫికెట్లు కొన్నారు, కలెక్టర్, శ్రీ అలిబకేరి (పార్వతీపురం ఆర్. డి. ఓ.) శ్రీ జె. అప్పారావు (బి. డి. ఓ.) లతో కలిసి హరిజనుల వసతిగృహాన్ని సందర్శించారు. తరువాత హరిజనులకు, వెనుకబడిన జాతి పిల్లలకు బట్టలు పంచిపెట్టారు. తెర్లాం పంచాయతీ సమితి సమాచార కేంద్రాన్ని కూడా కలెక్టర్ సందర్శించారు.

న్యూఢిల్లీ, మార్చి 2:— మిగులునిధినుంచి రు 1,334.45 కోట్లు కేటాయించడానికి వీలిచ్చేబిల్లును నేడు రైల్వే ఉపమంత్రి శ్రీ రామస్వామి లోక్‌సభలో ప్రవేశపెట్టారు.

ఉద్యోగాల్లో తెలంగాణా వారికి రిజర్వేషన్

అయిదు సంవత్సరాల తరువాత వుండదని శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాద్, మార్చి 2'—

ప్రభుత్వోద్యోగాలలో తెలంగాణావారికి ఇక అయిదు సంవత్సరాల అనంతరం రిజర్వేషన్ పద్ధతి అమలులో వుండదని శ్రీ సంజీవరెడ్డి గత రాత్రి ప్రకటించారు.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల విలీనీకరణ దాదాపు సాధించ గలిగామని. ముఖ్యమంత్రిగా తాను వున్నకాలంలో ఎదుర్కొన్న సమస్య లన్నిటిలోను యిది క్లిష్టసమస్య అని మాజీ ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

హైదరాబాద్ ప్రెస్‌రిపోర్టర్స్ గిల్డువారు గతరాత్రి నూతన ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి గౌరవార్థం ఏర్పాటుచేసిన విందులో ప్రసంగిస్తూ, తగాదాలలో, తాను ఎప్పుడూ యిరుక్కొనవలసి రావడం తన దురదృష్టకరమని, 1953 లో అనేక యిబ్బందులు ఎదుర్కొన్నప్పుడు ఆంధ్రరాష్ట్రావతరణ జరిగిందని, సమస్యలన్నిటిని పరిష్కరించుకొనే నిమిత్తంగా వున్నవెంటనే 1956 లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడిందని శ్రీ సంజీవరెడ్డి పేర్కొన్నారు.

1956 లో ఆంధ్రప్రదేశ్ అవతరణతరువాత నూతన రాష్ట్రం అనేక సమస్యలను ఎదుర్కోవలసివచ్చిందని, తెలంగాణా, ఆంధ్రప్రాంతాల మధ్య పరస్పరం అనుమానాలు చాలవుండేవని, ఒక్కొకసమయంలో ఈ రెండుప్రాంతాలు పరశత్రువులవలె వ్యవహరించేవని అన్నారు.

శ్రీ సంజీవరెడ్డి యింకా యిలా అన్నారు: ''తెలంగాణా మిత్రులు ఆరోజుల్లో అనేక షరతులు విధించేవారు. ఈ షరతులు, కోర్కెలను ఆమోదించడంద్వారా వారి విశ్వాసాన్ని చూరగొనగలిగాము. తగాదా ఏర్పడిన ప్రతిసమయం లోను, శ్రీ కె. వి. రంగారెడ్డికి నివేదించిన పిమ్మట తెలంగాణాకు అనుకూలంగానే నిర్ణయం చేశాము.''

''హెచ్చుతోను, ప్రభుత్వస్థాయిలోను అనేక సమస్యలను నేను ఎదుర్కొన్నాను. క్రమంగా ఆలోని అన్నిసమస్యలు పైకొలగాయి. కొన్ని కల్పిత కీర్తి ప్రతిష్ఠలు సంపాదించినప్పు ఆంధ్రప్రదేశ్ ఏరాష్ట్రానికి తీసిపోదు.'' కక్షారాహిత్యానికి పేరుపొందిన ప్రస్తుతం ప్రజాశిక్షణతో వ్యవహరించి రాజ్యాంగబద్ధంగా వ్యవహరించే తెలుగువారు పేరుతెచ్చుకొన్నారు. అభివృద్ధిపరచుకోడానికి ఈ అవకాశం బాగా వినియోగించుకోవాలి.''

ముఖ్యమంత్రి పదవిని స్వీకరించిన బ్రహ్మానందరెడ్డి మంత్రులందరి ఆయన ఎప్పటిలాగా కాంగ్రెస్ శాసనసభ్యులు తనను బలపరచడమేకాక, సహకారాన్ని పొందగలుగుతారని ఆశిస్తున్నానన్నారు. అందరి స్వాభ్యుదయ సాధనకు శక్తికొలది కృషిచేయాలని, కాంగ్రెస్‌వాదులు ఈ విషయంలో బ్రహ్మానందరెడ్డికి సహకారాన్ని శ్రీ సంజీవరెడ్డి విజ్ఞప్తి చేశారు.

బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ పలుకుబడి వున్న పటిష్ఠమైన పరిపాలనలో పనిచేసిన అనుభవం సమైక్యత అవసరమని ప్రభుత్వోద్యోగుల సహకారం కూడా అవసరమని పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌కు ఉజ్వల భవిష్యత్తు కలదని, బృహత్తరమైన పథకాలకు, ప్రాజెక్టులకు ఇప్పుడే పునాదులు పడినవని, పరిస్థితిని కుదుట పరచుకోడానికి మరింతకృషి అవసరమని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

తాను ముఖ్యమంత్రిస్థానం అధిష్ఠించడానికి శ్రీ సంజీవరెడ్డి కారణమని, గత రెండుదశాబ్దాలలో తాము అతిసన్నిహితులుగా మెలిగామని అన్నారు. తమ ఇరువురిమధ్య సంబంధాలు కేవలం రాజకీయమైనవి మాత్రమేకాదని, ఇరువురు సోదరులవలె, చాల సన్నిహితంగా వుంటూ వచ్చామని అన్నారు. తనపట్ల ఆదరాభిమానాలు కనపరచినందుకు శ్రీ సంజీవరెడ్డికి కృతజ్ఞతలతెలియజేస్తూ, ఆయన సహాయ సహకారాలు లేనిదే ముఖ్యమంత్రి అయివుండేవాడిని కాదని అన్నారు.

అంతకుముందు గిల్డు అధ్యక్షుడు శ్రీ సి. వి. ఎన్. రావు, శ్రీ సంజీవరెడ్డి, శ్రీ బ్రహ్మానందరెడ్డిగార్లకు స్వాగతంచెప్పారు.

అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చ

(1 వ పేజీ తరువాయి)

చైనా దాడిజరిపిన కారణంగా మనదేశంలో కమ్యూనిస్టులకు ముఖంచెల్లడంలేదు. అందుచేత వారంతట వారుగా అదనపుభూమిశిస్తుపై ముందుకురాలేక ఉద్యమానికి సంబంధించినంత వరకు శ్రీ తెన్నేటివిశ్వనాథాన్ని నాయకునిగా ఎన్నుకున్నారు.

మనదేశంలో ప్రజాస్వామ్యాన్ని రైతులు మాత్రమే జయప్రదం కావించగలరని ప్రభుత్వానికి తెలుసు. ప్రజలపట్ల ప్రభుత్వానికి అత్యధిక గౌరవంకలదు. అయినా ప్రజలపై ప్రభుత్వం పన్నులు విధించక తప్పదు. అదనపుభూమిశిస్తు ఎందుకు వేయవలసివచ్చిందో కాంగ్రెస్‌వాదులు రైతులందరికీ వివరించిచెప్పారు. శిస్తు హెచ్చింపుకుగల కారణాలు రైతులకు సంతృప్తి కలిగించాయి.

కమ్యూనిస్టుల మాయలలో పడవద్దని శ్రీ విశ్వనాథంగారికి విజ్ఞాపన చేస్తున్నాను'' అని శ్రీ లక్ష్మణదాసు అన్నారు.

గ్రామోద్యోగులు పమ్మెవిరమించినందుకు శ్రీ లక్ష్మణదాసు వారిని ప్రశంసించారు. భూమిశిస్తు వసూలుచేయడం మందకొడిగా ఉన్నదని గ్రామోద్యోగిని బర్తరఫ్ చేయడం మంచిదికాదన్నారు. పన్నులవసూలు మందకొడిగా ఉన్నందున ఆదాయపుపన్ను ఆఫీసర్లపైనా, అమ్మకంపన్ను ఆఫీసర్లపైనా ఎట్టి చర్యతీసుకోవడంలేదనీ, అందుచేత ఈ కారణంగా గ్రామోద్యోగులపైన చర్యతీసుకోకూడదనీ ఆయన సూచించారు.

అదనపుభూమిశిస్తుపై సత్యాగ్రహాన్ని ప్రభుత్వం అంతగా పట్టించుకోవలసిన అవసరం లేదనీ, దీనికిబదులు రైతులయోగక్షేమాలను గురించి శ్రద్ధతీసుకోవాలనీ పేర్కొన్నారు.

నిధులకొరతవల్ల ఆగిపోయిన వంశధారా ప్రాజెక్టుపనిని పూర్తిచేయవలసిందిగా ఆయన విజ్ఞాపన చేశారు.

రైతుల ఆర్థికపరిస్థితిని పరిశీలించడానికి ప్రభుత్వం ఒకకమిషన్‌ను నియమించాలని సూచించారు.

శ్రీ వి. రామస్వామిరెడ్డి (కాంగ్రెస్) మాట్లాడుతూ ప్రతి పట్టణానికి ఒక అగ్నిమాపకస్టేషన్ ఉండాలని సూచించారు. కుమ్మరులకు అవశ్యాలు వెంకొట్టాలనీ, వృద్ధాప్యపెన్షన్ల పంపకానికి పరిమితులు సహాయపడేటట్లు చూడాలని, విద్యవిషయమై ప్రభుత్వం శ్రద్ధవహించాలని, విద్యాప్రమాణాలు ఇతర రాష్ట్రాలతో పోల్చిచూస్తే మన రాష్ట్రంలో చాలా తక్కువస్థాయిలో ఉన్నవనీ ఉపాధ్యాయులకు హెచ్చుజీతాలు ఇవ్వాలనీ, ప్రాథమికవిద్యను అభివృద్ధిచేయాలనీ ఆయన సూచించారు. పశుగణ సంక్షేమానికి క్రిందటి సంవత్సరంకంటె ఈ సంవత్సరం తక్కువ కేటాయించడం దురదృష్టకరమన్నారు. మద్యనిషేధం పట్ల బొంబాయి విధానాన్ని అమలుపరచాలని ఈ సభ్యుడు సూచించారు.

శ్రీ వజ్రవేలుచెట్టి (సి. డి. ఎల్. ఎఫ్.) మాట్లాడుతూ శ్రీ లక్ష్మణదాసు ప్రసంగాన్ని గురించి ప్రస్తావించారు. ''కొత్తమంత్రివర్గంలో సభ్యత్వానికి ఆశాతో ఈ ప్రసంగంద్వారా శ్రీ లక్ష్మణదాసు దరఖాస్తు పెట్టుకుంటున్నారు'' అని అన్నారు.

శ్రీ బి. శ్రీరామమూర్తి (కాంగ్రెస్)సభ్యుడు చేసిన ప్రసంగానికి ఉద్దేశాలు ఆపాదించడం సక్రమమా?

స్పీకరు: అలా ఆపాదించడం క్రమవిరుద్ధం.

శ్రీ చెట్టి: నేను సభ్యునకు ఉద్దేశాలు ఆపాదించలేదు. వారి ప్రసంగం సభ్యత్వానికి దరఖాస్తు పెట్టుకునేటట్లు నాకు అభిప్రాయం కలిగించినదని మాత్రం చెప్పాను.

స్పీకరు: మీ అభిప్రాయాన్ని మాత్రమే తెలుపుతున్నట్లయితే అంతవరకు అది సక్రమమే.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు: ఆసభ్యుడు తన మాటలను ఉపసంహరించుకోలేదు.

స్పీకరు: అట్లా ఉద్దేశించలేదని ఆయన చెప్పినప్పుడు అది ఉపసంహారణతో సమమే.

భూసంస్కరణలను ప్రవేశపెట్టాలని శ్రీ చెట్టి సూచించారు.

(మిగతా 8 వ కాలంలో)

పాఠశాలల భవన నిర్మాణానికి కేంద్రంనుండి రాష్ట్రాలకు ఋణం

ఈ ఏడాది బడ్జెట్‌లో రు. 4 కోట్లు కేటాయింపు

న్యూఢిల్లీ, మార్చి 1:—

గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత పాఠశాలా భవన నిర్మాణానికి ఉపాధ్యాయుల నివాస గృహాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వాలకు ఋణాలు ఇవ్వడానికి భారత ప్రభుత్వం నిర యించింది.

ఇందుకుగాను 1964—65 బడ్జెట్‌లో రు. 4 కోట్లు కేటాయించబడినవి.

విద్యామంత్రిత్వశాఖ రూపొందించిన ఈ పథకానికి ఆర్థికమంత్రిత్వశాఖతోను, ప్లానింగ్ కమిషనుతోను సంప్రతించిన మీదట తుదిరూపం యివ్వడం జరిగింది.

విద్యా మంత్రిత్వశాఖ ప్రతిపాదించిన షరతుల కంటె ఇంకా సులభమైన షరతులపై ఋణం యివ్వాలని రాష్ట్రాలు కేంద్రప్రభుత్వానికి సూచించాయి.

అనుబంధ కళాశాలలకు హాస్టల్సు నిర్మించే నిమిత్తం వాటికి గ్రాంట్ సహాయం చెయ్యడానికి వీలుగారాష్ట్రప్రభుత్వాలకుగాను ఋణాలక్రింద రు. 10 లక్షలు బడ్జెట్‌లో కేటాయించడం కూడ జరిగింది.

ప్రభుత్వం సంగీతాన్ని ప్రోత్సహించాలి

విజయవాడ సద్గురు సంగీతసభ ఉత్సవాలలో సూచన

విజయవాడ, మార్చి 1:— సంగీత నాటక అకాడమిని స్థాపించడం జరిగిందేకాని, సంగీతం అభివృద్ధికి చేయవలసినది ఇంకా చాలా ఉన్నదనీ, శాస్త్రీయ సంగీతానికి ఇతోధికంగా ప్రోత్సాహం చేకూరడం అవసరమనీ, రాష్ట్ర పరిశ్రమల శాఖామంత్రి డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య నేటి సాయంత్రం ఇక్కడ సద్గురు సంగీతసభ వారు ఏర్పాటు చేసిన త్యాగరాజ సంగీతోత్సవాలను ప్రారంభిస్తూ వక్కాణించారు.

ఆతరువాత సభకు అధ్యక్షత వహించిన 'ఆంధ్రప్రభ' ఎడిటర్ శ్రీ నీలంరాజు వెంకటశేషయ్య ప్రసంగిస్తూ, ప్రజలందరికీ శాస్త్రీయ సంగీతం పట్ల అభిరుచి కలిగించాలంటే సంగీత సభలకు ప్రోత్సాహ మివ్వడం మిక్కిలి అవసరమనీ, విద్యా సంస్థలలో సంగీతాన్ని ప్రవేశపెట్టాలనీ అభిభాషించారు.

ఆయన యింకా యిలా పేర్కొన్నారు: ''ఈ సభను శ్రీ సంజీవరెడ్డిగారు ప్రారంభించవలసి వున్నది. కాని, కారణాంతరాలవల్ల వారు రాలేదు. వారు ఇప్పుడు ముఖ్యమంత్రిగా లేకున్నా, అధికారయుతమైన ప్రధాన పదవిలోనే వున్నారు. ఆయన ప్రస్తుతం యిక్కడకు రాజాలకపోయినా, తల్చుకుంటే సంగీతోద్యమం అభివృద్ధికి ఆయన ఎంతైనా చేయవచ్చు''.

సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖవలె లలితకళల అభివృద్ధికి ఒక మంత్రిత్వశాఖ ఉండాలనీ, సద్గురు సంగీతసభవారు చేస్తున్న కృషి ప్రశంసనీయంగావున్నదనీసంగీతాన్నిఆస్వాదించగల శ్రోతలసంఖ్య ఇట్టి సభలవల్ల పెరుగుతూ ఉండడం ముదావహమనీ, ఆయన అన్నారు.

అనంతరం సుప్రసిద్ధ గాయకుడు శ్రీ మధురై మణిఅయ్యర్ గానపాటవంతో శ్రోతలను రంజింపచేశారు. శ్రీ ఎం. ఎస్. గోపాలకృష్ణన్ వయొలిన్, శ్రీ వెల్లూరు రామభద్రన్ మృదంగం, శ్రీ అన్నవరపు గోపాలం ఘటం వాయించారు.

తప్పుడు సమాచారం ఇచ్చిన ఉద్యోగిపై చర్య

తీసుకోవలసినదిగా వ్యవసాయ మంత్రికి స్పీకర్ ఆదేశం

హైదరాబాద్, మార్చి 2:—

న్యూసైంటిఫిక్ ఎగ్రికల్చరల్ ఇంప్లిమెంట్సు గొలిగుడాకు సంబంధించి శాసనసభలో అడిగిన ప్రశ్నకు సరియైన సమాధాన మివ్వనందుకు, దాని విషయం పరిశీలించి సమాధానం తయారుచేసిన ఉద్యోగిపై క్రమశిక్షణచర్య తీసికొనవలసిన దిగా స్పీకర్ శ్రీ మన్నారెడ్డి వ్యవసాయ మంత్రి శ్రీ బలరామిరెడ్డికి ఆదేశించారు.

ఈ విషయమై సమాచారాన్ని కప్పిపుచ్చు కొనడానికి ఎవరో ఒకరు ప్రయత్నించివుండవచ్చునని స్పీకరు పేర్కొన్నారు.

తాను కొత్తగా కనిపెట్టిన వ్యవసాయ పరికరాలకు ఆర్థికసహాయం చేయవలసినదిగా ఎగ్రికల్చరల్ ఇంప్లిమెంట్సు, ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టలేదని వ్యవసాయమంత్రి శ్రీ బలరామిరెడ్డి ఇండిపెండెంటుసభ్యుడు శ్రీ వావిలాల అడిగినప్రశ్నకు సమాధానమిచ్చారు.

దరఖాస్తు యివ్వబడినదని, ప్రభుత్వానికి, సదరుకంపెనీకి మధ్య ఉత్తరప్రత్యుత్తరాలు జరిగాయని, దరఖాస్తు అందలేదని మంత్రి చెప్పిన సమాధానం చాలవిడ్డూరంగా వున్నదని శ్రీ వావిలాల అన్నారు.

''అయితే మీరు వాకు వ్రాయండి. నే నా విషయం చూస్తాను''ని మంత్రి అనగా శ్రీ వావిలాల ''మళ్లీమీకెందుకు వేను వ్రాయాలి? ఈ అంశాన్ని గమనించవలసినదిగా నేను స్పీకర్‌ను అభ్యర్థిస్తున్నాను. ఇది చాలాతీవ్రమైన విషయం. ప్రభుత్వం కంపెనీకి జవాబులు వ్రాసింది. కాని ఇప్పుడు మంత్రి, అసలు దరఖాస్తే అందనట్లు చెప్తున్నారు. కంపెనీ పెట్టుకొన్న దరఖాస్తు, ఎవరికో కిట్టనట్టుంది'' అన్నారు.

అంతట ఈ అంశానికి సంబంధించిన ఉద్యోగిపై క్రమశిక్షణచర్య తీసుకొనవలసినదిగా స్పీకర్, మంత్రి శ్రీ బలరామిరెడ్డిని కోరారు. సమాధానం అబద్ధమైతే, తానుతప్పక ఆ ఉద్యోగిపై క్రమశిక్షణచర్యతీసుకొంటానని మంత్రితెలియజేశారు.

[8 వ కాలం తరువాయి]

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు: ముఖ్యమంత్రి పదవికి రాజీనామా ఇవ్వడం ద్వారా శ్రీ సంజీవరెడ్డి నూతన చరిత్రను సృష్టించారు. ఆయన ''బుద్ధికి బృహస్పతి''అంటే వ్యక్తి. నేనిలా చెపుతున్నానంటే మంత్రివర్గంలో సభ్యత్వాన్ని ఆశిస్తున్నానని ఎవరైనా ఆరోపిస్తే ఆరోపించవచ్చు. కాని నేను సత్యాన్ని మాత్రం చెపుతున్నాను.

''ప్రతాపరుద్రీయం'' ప్రస్తావన శ్రీ కాశీనాథుని గోపాలకృష్ణయ్య చేయడం దురదృష్టకరం.

కొత్తపన్నులు ఏవీ లేవు. ప్రజలకు ఎప్పో సౌకర్యాలు కల్పించడానికి ప్రతిపాదనలున్నవి. బకాయీలను సమర్థతతో వసూలుచేయడం ద్వారా సౌకర్యాలు కల్పించవచ్చు.

సత్యాగ్రహం విఫలమయితీరుతుందని ప్రతిపక్షానికి బాగా తెలుసు. ఎందుచేతనంటే రెండు వందలరూపాయలవరకు వడ్డీలేకుండా రైతులకు అప్పులు మంజూరుచేయడానికి బడ్జెట్‌లో అవకాశం కల్పించబడినది.

తక్కావి అప్పులు సకాలంలో రైతులకు వచ్చేటట్లు ప్రభుత్వం చూడాలని విజ్ఞాపన చేస్తున్నాను'' అని అన్నారు.

వృద్ధాప్యపెన్షన్లను త్వరితగతిలో మంజూరు చేయాలనీ, విద్యార్థులకు విద్యార్థివేతనాలు సకాలంలో అందేటట్లు నిబంధనలను మార్చాలనీ, ఉపాధ్యాయులకు సక్రమంగా జీతాలు చెల్లించాలనీ,మునిసిపల్ పాఠశాలలు సరిగా లేవనీ విజయవాడ మునిసిపాలిటీలో సాలుకు లక్షరూపాయల మేరకు నష్టంవస్తున్నదనీ, విజయవాడలో సత్యాగ్రహం సత్యాగ్రహంకాదనీ, అది''రాజకీయం''అనీ, ఇటువంటిచర్యలు దేశభక్తితో కూడినవని అనిపించుకోవనీ, పన్నులవిధింపుకు శ్రీ సుందరయ్య వ్యతిరేకమనీ, విదేశాలనుంచి అప్పులు తెచ్చుకోడానికి రాజాజీ వ్యతిరేకమనీ, అయితే దేశాభివృద్ధి కార్యక్రమాలకు ఇక డబ్బు ఎలా సంపాదించవలసి ఉంటుందనీ, ఉత్తరప్రదేశ్‌లో రద్దు చేసింది భూమి ''సెస్సు'' అనీ,అదనపుభూమిశిస్తు కాదనీ, ఆ సెస్సును మన రాష్ట్రం ప్రవేశపెట్టడంచేసి రనీ డాక్టరు వివరించారు.

''అనేక రంగాలలో శ్రీ సం[illegible] చరిత్రను సృష్టించారనీ, రైతులకు[illegible] చేసి శ్రీ బ్రహ్మానందరెడ్డి నూతనచరిత్రను సృష్టించాలని వాంఛిస్తున్నానని డాక్టర్ చలపతిరావు పేర్కొన్నారు.

శ్రీ జి.విశ్వనాథరెడ్డి (యు. డి. ఎఫ్) మాట్లాడుతూ, అదనపు భూమిశిస్తు మూడురెట్లు పెరిగిందనిఅన్నారు. శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ చట్టాన్ని సవరించాలని ఆయనకోరారు. ప్లానింగ్ శాఖ 'ఒక తపాలా ఆఫీసు' చేసే పనిచేస్తున్నది. కనుక దానిని రద్దు చేయాలని అన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు డాక్టర్లు లేకుండా ఉంటున్నవని విమర్శించారు.

ఎన్. జి. వోలకు కరువుభత్యం రు 5— లు పెంచడం బడ్జెట్‌లో సంతోషించదగ్గ విషయం అని ఆయన పేర్కొన్నారు.

శ్రీ కాకాని వెంకటరత్నం (కాంగ్రెసు)మాట్లాడుతూ, బాలికలకు ఉచితవిద్యా సౌకర్యం కల్పించడానికి బడ్జెట్‌లో ప్రతిపాదించడం హర్షదాయకమని అన్నారు. అయితే ఏడాదికి రు.1500 లకు మించని ఆదాయం కల బాలురకు కూడా ఉచితవిద్యా సౌకర్యం కలిగించాలని ఆయన సూచించారు.

తక్కావి ఋణాలు

రైతులకు ఋణాలు ఇవ్వడం హర్షించదగ్గ విషయమేనని అయితే 5 ఎకరాలు మాగాణి భూమి లేదా 10 ఎకరాలు మెట్టభూమిఉన్న రైతులందరికీ తక్కావి ఋణాలు ఇవ్వడం అవసరమని ఆయన తెలియజేశారు.

కుటుంబ నియంత్రణ విషయం ప్రస్తావిస్తూ శ్రీ కాకాని వెంకటరత్నం, మద్రాసు వలెనే మన రాష్ట్రం కూడా జనాభాను అదుపులో పెట్టడానికి గట్టిగా కృషిచేయాలని అన్నారు. కుటుంబ నియంత్రణ శిబిరాలను ఏర్పాటు చేయాలని చెప్పారు.

ఆర్. టి. సి. వ్యవహారాలు

మైనింగ్ కార్పొరేషన్, రోడ్డు రవాణాకార్పొరేషన్‌లు స్వతంత్ర ప్రతిపత్తిగలసంస్థలను పేరుతో కొన్ని అవకతవక పనులు చేస్తున్నవని శ్రీ వెంకటరత్నం ఆరోపించారు.

మైనింగ్ కార్పొరేషన్‌కొందరి కోసమే ఏర్పడినదాలేక ప్రజలందరిమేలు కోసం ఏర్పడినదా తానుతెలుసుకోగోరుతున్నానని ఆయన అన్నారు. కార్పొరేషన్ 'కుంభ కోణం' చేస్తున్నదనీ శ్రీ బ్రహ్మానందరెడ్డి దానిని తొలగించాలనీ కోరుతున్నారు. దీనివ్యవహారాలను గురించిముఖ్యమంత్రి, పంచాయత్ సంఘంతో సంప్రతించాలని అన్నారు.

ఆర్. టి. సి. వ్యవహారాలనుగురించిచెపుతూ శ్రీ వెంకటరత్నం, 217 కొత్త బస్సులు నడుపబడునున్నట్లు తెలియవచ్చింది. అని, అయితే400 బస్సులు పనిలేకుండా న్యూరిశే పడిఉన్నప్పుడు మరి ఏవిధంగా లాభం పొందవచ్చుననీ కార్పొరేషన్ ఆశిస్తున్నదని ఆయన ప్రశ్నించారు.

పశ్చిమ గోదావరిజిల్లానుంచి బస్సులను క్లీన్ చేసి బాగుచేయడానికి బళ్ళారి పంపుతున్నారనీ, విజయవాడలో ఒక వర్కుషాపును స్థాపించే విషయం ఎవరూ ఆలోచించడం లేదని ఆయన విమర్శించారు.

పాక్ విమానాలచే ఇండియా గగన తలం అతిక్రమణ

న్యూఢిల్లీ, మార్చి 2:— పాకిస్తాన్ విమానాలు, భారతదేశ గగనతలాన్ని అతిక్రమించడం భారతదేశాన్ని కవ్వించడానికే అని, దీనినిబట్టి సండియాకంటె పాకిస్తాన్‌కు విమానబలం ఎక్కువగా ఉన్నట్లు భావించనవసరం లేదని, నేడు లోకసభలో రక్షణమంత్రి శ్రీచవన్ ఒకప్రశ్నకు సమాధానమిచ్చారు.

మనం నిరసన తెలియచేసినంతమాత్రాన, పాకిస్తాన్, తనఉల్లంఘనచర్యలనువిరమించదని, పాక్ విమానాలు మన గగనతలాన్ని అధిగమించి వచ్చినప్పుడు వాటిని మన విమానాలు త్రిప్పి పంపడంవంటి చర్యలవల్లనే, ఈ ఉల్లంఘన చర్యలు ఆగిపోగలవని ఈ విషయాన్ని ప్రభుత్వం పరిశీలించగలదని ఆయన అన్నారు.

అంతకుముందు రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ డి. ఆర్. చవన్ ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, జనవరి 2 వ తేదీన పాక్ విమానాలు, మన ఆకాశపరిధిని అతిక్రమించినవని, అదే ఇప్పటికి ఆఖరుఉల్లంఘనమని, దీనికి మునుపు నిరసనతెలియజేశామని 1963 లో త్రిపుర సరిహద్దులవద్ద పాకిస్తాన్ విమానాలు 13 పర్యాయాలు అతిక్రమణ చర్యలు జరిపాయని అయిదు అతి క్రమణలకు ఇండియా తెలియజేసిన నిరసనలకు పాక్‌ప్రభుత్వము సమాధానమిస్తూ అట్టి చర్యలు తాను జరపనట్లు బుకాయించినదని వివరించారు.

ముఖ్యమంత్రి గౌరవార్థం గుంటూరు శాసనసభ్యుల విందు

హైదరాబాద్, మార్చి 2:—కాంగ్రెసు లెజిస్లేచరుపార్టీ నాయకుడు శ్రీ నీలం సంజీవరెడ్డి, ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగార్ల గౌరవార్థం గుంటూరు శాసనసభ్యులు శ్రీయుతులు చేబ్రోలు హనుమయ్య, శ్రీ ఎల్.లక్ష్మిరెడ్డి, గణపారావుస్వామిరెడ్డిగార్లు ఫతేమైదాన్‌క్లబ్బులో విందుచేశారు.

ఈ విందుకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగార్లు హాజరైనారు.

హైదరాబాద్, మార్చి 2:— మాజీరక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ మార్చిరవతేదీ ఎగ్జిబిషన్ గ్రౌండులో ఏర్పాటైన బహిరంగ సమావేశంలో 'కాశ్మీరు ప్రాంతీయ సమైక్యతను భంజించడానికి పశ్చిమరాజ్యాలు గూడుపుఠాణీ'అనే సమస్యపై ప్రసంగించగలరనీ, యీ సమావేశానికి శ్రీ నీలం సంజీవరెడ్డి అధ్యక్షత వహించగలరనీ. జాతీయ కాశ్మీర్ ఫ్రంట్ జనరల్ సెక్రటరీ శ్రీ. ఎం. ఎం. హషీమ్. ఎం. ఎల్.ఏ నేడిక్కడ ప్రకటించారు.

అస్సాంకు తూర్పుపాకిస్తాన్ శరణార్థులు

75 వేలమందివచ్చినట్లు శ్రీ చాలిహా ప్రకటన

గౌహతి, మార్చి 1:— తూర్పు పాకిస్తాన్ నుండి అస్సాంలోని గారోహిల్స్‌లో ప్రవేశించిన శరణార్థుల సంఖ్య యిప్పుడు 75 వేలకు దాటినదని, అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా నేడిక్కడ తెలియజేశారు.

కేంద్రమంత్రి శ్రీ మెహర్‌చంద్ ఖన్నా ఇక్కడికి వచ్చిన సందర్భంలో శ్రీ చాలిహా ఆయనతో మాట్లాడుతూ, సరిహద్దు అవతలనుండి రోజూ సగటున150కుటుంబాలు గారోహిల్సులో ప్రవేశిస్తున్నవని, వీరిలో సగంమంది క్రైస్తవులని తెలియజేశారు.

శ్రీ ఖన్నా, శ్రీ చాలిహా జరిపిన సంభాషణలకు పత్రికా విలేఖరులుకూడా హాజరైనారు.

ప్రవక్తకేశాపహరణ సందర్భంగా అరెస్టు అయినవారి విడుదల

జమ్ము, మార్చి 1:— హజ్రత్‌బాల్ దర్గా నుండి ప్రవక్త పవిత్ర శిరోజం అదృశ్యమైన సందర్భంలో అరెస్టు చెయ్యబడిన 14 మందిని కాశ్మీర్ ప్రభుత్వం విడుదల చేసింది.

కార్యాచరణసంఘం అధ్యక్షుడు మౌలానా ఫరూక్ నేటిరాత్రి యిక్కడ ఒక బహిరంగసభలో ఈ విషయం తెలియజేశారు.

కార్యాచరణసంఘం గట్టిగా కోరుతూ వచ్చిన విషయాలలో వీరిని విడుదల చేయాలన్న విషయం ఒకటి అని ఆయన అన్నారు.

భారత, పాకిస్తాన్‌లమధ్య జనాభామార్పిడి సిద్ధాంతం

అయూబ్‌ఖాన్ వ్యాఖ్య

ఢాకా, మార్చి 1:— భారత — పాకిస్తాన్‌ల మధ్య జనాభాను పరస్పరం మార్చుకోవాలన్న సిద్ధాంతాన్ని ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ నేడు త్రోసిపుచ్చారు.

ఈ సిద్ధాంతం వివేకరహితమైనదే కాగలదని ఆయన అభివర్ణించారు.

తూర్పు పాకిస్తాన్‌లో వారంరోజులు పర్యటించే నిమిత్తం ప్రెసిడెంట్ అయూబ్ నేడిక్కడికి వచ్చారు. రెండు దేశాలమధ్య జనాభాను మార్పిడి చేసుకోవాలన్న సిద్ధాంతం వివేకవంతమూ కాదు, సాధ్యమైనదీకాదు అని ఆయనఅన్నారు. దీనివలన పేదప్రజలకు మరింత దుస్థితిమాత్రమే కలుగగలదని చెప్పారు.

మతసమస్య విషయంలో మరి సరియైన పరిష్కారమార్గం మీ అభిప్రాయంలో ఏమిటని విలేఖరులు ప్రశ్నించగా వాస్తవం చెప్పాలంటే ఈ వ్యవహారాలు రెండుదేశాలలోను నివసించే వారికి సందేహాన్ని, మతోన్మాదం అటు ఇండియాకు, ఇటు పాకిస్తాన్‌కుకూడా క్షేమంకాదని ఆయన సమాధానం చెప్పారు

చైనాకు చౌ ఎన్-లై పునరాగమనం

పెకింగ్, మార్చి 1:— చైనీస్‌ప్రధాని శ్రీ చౌ ఎన్—లై, ఆయన బృందము బర్మా, పాకిస్తాన్, సింహళాలలో పర్యటించిన అనంతరం నేడుతిరిగి దక్షిణచైనాలోని కున్‌మింగ్‌కు చేరుకున్నారు.

1981 నాటికి దేశంలో నిరక్షరాస్యతా నిర్మూలనం

వయోజన విద్యాసభలో ఉపరాష్ట్రపతి హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 1:— వయోజన విద్యా పథకాలను రూపొందించడంలో ధైర్యంగా ముందంజవేయాలని, 1981 నాటికి దేశంలో నిరక్షరాస్యత నిర్మూలింపబడేటట్లుగా పెద్ద యెత్తున కార్యక్రమాలను అమలుజరపాలని, ఉపరాష్ట్రపతి శ్రీ జకీర్‌హుసేన్ ఇచట జరిగిన భారత వయోజన విద్యాసంఘరజతోత్సవ సమావేశానికి అధ్యక్షతవహిస్తూ అన్నారు.

ఎవరిపైనా నిందవేయడం నా ఉద్దేశ్యం కాదంటూనే ఉపరాష్ట్రపతి తృతీయపంచవర్ష ప్రణాళికాంతానికి కూడ వయోజనవిద్య తృప్తికరమైన అభివృద్ధిని సాధించలేదన్నారు.

వారంరోజులపాటు జరుగనున్న యీ రజతోత్సవ సమావేశాలను 23 గురు విదేశప్రతినిధులతో కలుపుకొని మొత్తం 300 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

మార్చి రెండవవారంలో తిరిగి కాశ్మీర్‌పై చర్చ

పాకిస్తాన్ భద్రతాసంఘాన్ని అభ్యర్థించనున్నదట

కరాచీ, మార్చి 1:— కాశ్మీర్‌సమస్యపై భద్రతాసంఘంలో తిరిగి మార్చి రెండవవారంలో చర్చజరపవలసినదిగా పాకిస్తాన్ భద్రతాసంఘాన్ని అభ్యర్థించనున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

పాకిస్తాన్ తిరిగి ఇట్టి అభ్యర్థనచేయనున్నట్లు సాధారణ అభిజ్ఞవర్గాలవారు భావిస్తున్నారని కరాచీ దినపత్రిక 'డాన్' నేడు తెలియజేసింది.

పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ భుట్టో ఈవిషయమై గతరాత్రి ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌తో చర్చలు జరిపారని కూడా 'డాన్' పత్రిక వివరించింది.

రెండువారాలక్రితం పాక్‌విదేశాంగమంత్రి శ్రీ భుట్టో కరాచీలో పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ కాశ్మీర్‌పై భద్రతాసంఘంచర్చ, నిరవధికంగా వాయిదాపడినట్లు పాకిస్తాన్ భావించడంలేదని, తను తనప్రభుత్వంతో సంప్రతించి తిరిగిరావడానికి వీలుగా తాత్కాలికంగా మాత్రమే వాయిదాపడినదని తెలియజేయడం జరిగింది.

మార్చి మొదట్లో తిరిగి చర్చజరపవలసినదిగా పాకిస్తాన్ కోరగలదని కూడా అప్పుడాయన సూచించారు.

దరల పెరుగుదలకు నిరసనగా ఆందోళన

ఉధృతం చేయక తప్పదని శ్రీ ఎస్. ఏ. డాంగే హెచ్చరిక

అల్వేయ్, మార్చి 1:— ''దేశవ్యాప్తంగా ఆందోళనను లేవదీయడం ద్వారా ధరల పెరుగుదలను పన్నుల భారానికి నిరసనగా అఖిల భారత ట్రేడ్‌యూనియన్‌కాంగ్రెస్‌ఒకమహోద్యమాన్ని ప్రారంభించింది'' అని ఎ. ఐ. టి. యు. సి. జనరల్ సెక్రటరీ శ్రీ ఎస్. ఏ. డాంగే కేరళ రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతూ అన్నారు.

''గత సెప్టెంబరులోజరిగిన మహా విజ్ఞాపన పత్ర సమర్పణ యాత్ర, గతవారం జరిగిన మూడు రోజుల నిరాహారదీక్షవంటి కొత్త ఆందోళన పద్ధతులను అవలంబించవలసివచ్చింది. ప్రజాభిప్రాయాన్ని ఈ ఆందోళనలో చేర్చడంలో ఆ ఉద్యమంలో తరువాతిదశ మొదలవుతుంది'' అని శ్రీడాంగేఅన్నారు.

బడ్జెట్టు సూచనలను ప్రస్తావిస్తూ శ్రీ డాంగే, మధ్యతరగతికి చెందిన ఏ కొద్దిమంది రాబడిపన్ను చెల్లించేవారిలో తప్ప, బీదలకుగాని, కార్మికులకుగాని యీ బడ్జెట్టువల్ల చేకూరిన సుఖ శాంతులు లేవు. ధరలు పెరుగుదలను అరికట్టే సూచనలు అంతకుముందే కనుపించడంలేదు. కనుక, ఈ ఆందోళనోద్యమాన్ని మరింత ఉధృతంగా కొనసాగించక తప్పదు అని శ్రీ డాంగే తమ అభిప్రాయాన్ని వివరించారు.

బొకారో ఫ్యాక్టరీ పట్ల రష్యన్ల ఆసక్తి

కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 2:—

ప్రభుత్వ రంగంలో బొకారో వద్ద నిర్మించదలచిన నాలవ ఉక్కు కర్మాగారంపట్ల సోవియెట్ యూనియన్ ఆసక్తి ప్రకటించిందని ఉక్కు వ్యవహారాల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు ఇక్కడ వెల్లడించారు.

పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ బ్రిటన్, ఫ్రాన్సులలోని యంత్ర పరికరాల సప్లయిదార్లుకూడా కొందరు బొకారో ఫ్యాక్టరీ పట్ల ఆసక్తి కనపరిచారని ఆయన అన్నారు.

అయితే యంత్ర పరికరాల సప్లయికి సంబంధించి ఈ రెండు దేశాలుకూడా ఇంత వరకు నిర్దిష్టమైనప్రతిపాదనలేవీ చేయలేదని ఆయన అన్నారు.

బొకారో కర్మాగారంపట్ల సోవియెట్ యూనియన్ కనపర్చిన ఆసక్తి ఎటువంటిదీ, ఏ రూపంలోసోవియెట్‌యూనియన్ తనసహకారాన్ని అందచేయడానికి శ్రద్ధ కనపరిచినదీ వివరాలు వెల్లడించడానికి శ్రీ సుబ్రహ్మణ్యంనిరాకరించారు.

జపాన్, యుగోస్లేవియా దేశాలు కూడా బొకారోపట్ల శ్రద్ధ కనపరిచాయి.

బొకారో ఫ్యాక్టరీ నిర్మాణంలో విదేశ పెట్టుబడుల భాగస్వామ్యానికి అవకాశం లేదని పునరుద్ఘాటిస్తూ ప్రభుత్వస్థాయిలో తగినన్ని విదేశ ఋణాలు లభ్యంకానిపక్షంలో విదేశాలనుంచి వ్యాపార ఋణాలను సంపాదించడానికి భారత ప్రభుత్వం సంప్రతింపులు సాగించవచ్చునని శ్రీ సుబ్రహ్మణ్యం వివరించారు. బొకారో ఫ్యాక్టరీపట్ల అమెరికా ప్రభుత్వం తిరిగి ఎటువంటి ఆసక్తి ప్రకటించలేదని ఆయన అన్నారు.

పారిస్‌లోమార్చివెలలోజరుగనున్న 'ఇండియా సహాయకదేశాల సంఘం' సమావేశంలో బొకారో ఫ్యాక్టరీకి సహాయం అందజేసే సమస్య బహుశా చర్చకు రాకపోవచ్చునని ఆయన అన్నారు.

సోమవారంనాడు సత్యాగ్రహం వివరాలు

హైదరాబాద్,మార్చి 2:—మహబూబ్‌నగర్ జిల్లాలోని నాగర్‌కర్నూలులో 100 మందిసత్యాగ్రహులపై పోలీసులు నేడు లాఠీచార్జి జరిపిన తర్వాత వారిని అరెస్టు చేశారని కార్యాచరణసమితి వార్తలు తెలుపుతున్నాయి.

దేవరకొండలో తొమ్మిదిమందిస్త్రీలు,అయిదుగురు పురుషులు సత్యాగ్రహం చేశారు. పెద్ద ఊరేగింపుకూడా జరిగింది.

నెల్లూరు జిల్లాలోని కొవ్వూరు నేడు కొత్తగా సత్యాగ్రహంలో పాల్గొన్నది. దాదాపు 30 మంది సత్యాగ్రహం జరిపారు. భువనగిరిలో 60 మంది తహసీల్‌దార్ కార్యాలయం ఎదుట ప్రదర్శనలు జరిపారు. సంగారెడ్డిలో సత్యాగ్రహం జరిపిన 19 మందిలోని 17 గురు అరెస్టు చేయబడ్డారు. వీరిలో పలుగురు స్త్రీలు.

వరంగల్‌లో ఫిబ్రవరి 29 వ తేదీనుంచి ఆరుగురు వ్యక్తులు సామూహిక పూర్వకంగా నిరాహారదీక్ష ప్రారంభించారు. పశ్చిమ గోదావరి జిల్లాలో చింతలపూడి, అవలి గ్రామాలలో సత్యాగ్రహం జరిగింది.రామన్నపేటలో 14 మంది, కర్నూలులో 10 మంది, మానుకోటలో 12 మంది సత్యాగ్రహం జరిపారు.

అఖిలపక్ష కార్యాచరణసమితి సమావేశం

హైదరాబాద్, మార్చి 2:— అదనపు భూమి శిస్తు చట్టాన్ని రద్దుచేయాలని, బంజరు భూముల పంపకాన్ని త్వరితగతిని సాగించాలని ఆందోళన సాగిస్తున్న అఖిలపక్ష కార్యాచరణ సమితి నిన్న ఇక్కడ సమావేశమై సత్యాగ్రహోద్యమాన్ని మరింత ఉధృతస్థాయిలో నిర్వహించడానికి నిర్ణయించింది.

శ్రీ తెన్నేటి విశ్వనాథం సమావేశానికి అధ్యక్షత వహించారు. సత్యాగ్రహోద్యమం సందర్భంగా ఇండియా రక్షణచట్టం నిబంధనలని ప్రభుత్వం అమలులోకి తెచ్చినందుకు కార్యాచరణ సమితి నిరసన ప్రకటించింది. కార్యాచరణ సమితి ఉద్దేశించిన ట్రంక్ టెలిఫోన్‌వార్తలు ప్రభుత్వ జోక్యం ఫలితంగా సక్రమంగా అందడంలేదని, ఇటువంటి జోక్యాన్ని అరికట్టడానికి కేంద్ర కమ్యూనికేషన్‌ల మంత్రి తగు చర్యలు గైకొనాలని సమావేశం విజ్ఞప్తి చేసింది.

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు కౌన్సిల్ కార్యదర్శి శ్రీ ఎన్. రాజశేఖరరెడ్డి, అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. సుందరయ్య, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ ఎమ్. బసవపున్నయ్య, శ్రీ పి. రాజేశ్వరరావు, తదితర కమ్యూనిస్టు నాయకులు, శాసనసభ్యులు, జిల్లా కార్యాచరణ సంఘాల నాయకులు సమావేశానికి హాజరైనారు.

కాంగ్రెస్ కార్యాచరణ సమితి కన్వీనరు శ్రీ వై. వి. కృష్ణారావు సమావేశం ఆరంభంలో సత్యాగ్రహోద్యమాన్ని గురించి సమీక్షించారు. 68 వేలమంది రైతులు, వ్యవసాయ కార్మికులు, స్త్రీలు, పురుషులతో సహా — ఇంతవరకు సత్యాగ్రహంలో పాల్గొన్నారని, దాదాపు 8 వేల మంది అరెస్టు చేయబడి, విడుదల చేయబడ్డారని ఆయన అన్నారు.

కార్యాచరణ సమితి ఒక తీర్మానం చేస్తూ, రాష్ట్రంలో సత్యాగ్రహోద్యమం ఇప్పుడు అన్ని జిల్లాలలోను 140 కేంద్రాలకు విస్తరించిందని, ప్రతిదినం దాదాపు 6 వేలమంది సత్యాగ్రహులు ఉద్యమంలో పాల్గొంటున్నారని పేర్కొన్నది.

శాసనసభ్యుడు శ్రీ టి. నాగిరెడ్డి బెయిల్‌ను నిరాకరించడంలో అనుసరించిన వైఖరిని ప్రశంసిస్తూ సత్యాగ్రహులెవ్వరూకూడా బెయిల్‌ను గాని, సెక్యూరిటీనిగాని అంగీకరించరాదని కార్యాచరణ సమితి ఆదేశించింది.

సత్యాగ్రహంలో పాల్గొన్నవారిపై పెక్కు చోట్ల లాఠీచార్జి జరిగినందుకు కమిటీ తన విచారాన్ని ప్రకటించింది. కొన్నిచోట్ల స్త్రీ సత్యాగ్రహులను అరెస్టుచేసిన తర్వాత వారిని కొట్టడం జరిగిందని, అరెస్టుచేసిన సత్యాగ్రహులకు సరిగ్గా తిండిపెట్టడం లేదని కమిటీ ఆరోపించింది.

అధికోత్పత్తికి ఆధునిక నీటి వనరులు అవసరం

శాస్త్రీయవిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని ఢిల్లీగోష్ఠిలో శ్రీ స్వరణ్‌సింగ్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, మార్చి 2:— ఎక్కువగా పంటలు పండించి,సత్ఫలితాలను సాధించడానికవసరమైన నీటిపారుదల సౌకర్యం అభివృద్ధికి ఆధునిక సాంకేతిక పరికరాలను శాస్త్రీయ విజ్ఞానాన్ని వినియోగించుకోవడం ముఖ్యమని ఆహార, వ్యవసాయ శాఖలమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడిక్కడ ఉద్ఘాటించారు.

తూర్పు, దక్షిణ ఆసియా ప్రాంతపు నీటిపారుదల సమస్యపై రెండువారాల గోష్ఠికి ఆయన ప్రారంభోత్సవం చేస్తూ మేలురకం విత్తనాలతోటు, పాతవిధానాలనే పట్టుకు వ్రేలాడడం రసాయనిక ఎరువులు మేలురకం సాధనాలతోపాటు పారుదల సౌకర్యాలు లభ్యం కాకపోవడంవల్లనే తూర్పు, దక్షిణ ఆసియా ప్రాంతంలో పంటల దిగుబడి చాలా స్వల్పంగా వుందని అన్నారు.

ఈ రెండు వారాల గోష్ఠిని భారత ప్రభుత్వం, అంతర్జాతీయాభివృద్ధి అమెరికా ఏజెన్సీలు సంయుక్తంగా ఏర్పాటు చేశాయి. ఈ గోష్ఠికి 9 దేశాలనుంచి 35 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

ఆహారసమస్య, జనాభా పెరుగుదల సమస్య ఈగోష్ఠికిహాజరైనఅన్నిదేశాలుఎదుర్కొంటున్న సమస్య అని, వ్యవసాయోత్పత్తులు పెంపొందడానికి విస్తృత వ్యవసాయపథకాలు అవసరమని ఆయన అభిభాషించారు.

భారత దేశంలో పంటలు క్రిందవున్న భూమిని పెంచడానికి అంతగా అవకాశంలేదు. కాని పంటలను ఇంకా ఎక్కువ పండించడానికి శక్తిని కేంద్రీకరించాలి. భారతదేశంలో నూటికి 70 మంది ఏదో విధంగా వ్యవసాయంమీదే ఆధారపడినవారు గనుక భారతదేశంలో వ్యవసాయాభివృద్ధికి ఎక్కువ ప్రాముఖ్యతవుంది అని శ్రీ స్వరణ్‌సింగ్ చెప్పారు.

మరొక రెండు దశాబ్దాలలో నీటి పారుదల సౌకర్యాలు దాదాపు 14 కోట్ల ఎకరాలకు లభించగలవని ఆయన వెల్లడించారు.

నీటిపారుదల సౌకర్యాలను వినియోగించుకోవడమే గాక భూసారాన్ని పరిరక్షించడం కూడ ఎంతో అవసరని ఆయన వక్కాణించారు.

నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖల కేంద్రమంత్రి డాక్టర్ కె. ఎల్. రావు ప్రసంగిస్తూ ప్రపంచంలో మూడింట రెండు వంతులకు సరిగ్గా ఆహారం లభించడం లేదని ప్రపంచంలో జీవించడానికి అవసరమైన ఆహారాన్ని చాలినంతగా సంపాదించడానికి నీటిపారుదల సౌకర్యాలే ప్రాథమికంగా అవసరమని, నీటిపారుదల సౌకర్యాలను కల్పించి వ్యవసాయ భూములు పరిమాణాన్ని రెట్టింపు చేయడంవల్ల ప్రపంచంలో ఆహార సమస్యలు పరిష్కరించ వచ్చునని అన్నారు.

నీటి సౌకర్యానికై నదీజలాలను డాములు, చెరువులు నిర్మించడంద్వారా ఆధీనంలో వుంచుకొనడం అవసరమని అన్నారు.

వరదలు మొదలైన ఉపద్రవాలనుంచి పంటలను రక్షించడం అవసరమని, వ్యవసాయ రంగంలో వలెనే ఇరిగేషన్ ఇంజనీరింగ్ లో కూడా పరిశోధన అవసరమని కూడా డాక్టర్ రావు అభిభాషించారు.

ప్రారంభంలో వ్యవసాయశాఖ కార్యదర్శి శ్రీ జి. ఆర్. కామత్ పఠికులకు స్వాగతం చెప్పారు.

మద్రాసు రాష్ట్రానికి మరిరెండువైద్యకళాశాలలు

చెంగల్పట్, కోయంబత్తూరులలో

మద్రాసు, మార్చి2:—రాష్ట్రంలోమరిరెండు వైద్య కళాశాలలను ప్రారంభించడానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతినిచ్చింది. చెంగల్పట్టులో ప్రారంభింపబడనున్న వైద్యకళాశాలలో బహుశః వచ్చేవిద్యాసంవత్సరంనుండి తరగతులు మొదలు కాగలవు.

రెండవకళాశాలకోయంబత్తూరులో స్థాపింపబడగలదని తెలుస్తున్నది.

స్వరణ్‌సింగ్ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

అట్టి చర్యలను శ్రీ స్వరణ్‌సింగ్ ఈ సందర్భంలో వెల్లడించారు.

లైసెన్సింగ్ నిబంధనలను మరింత కట్టుదిట్టం చేయడంద్వారా ఆహారధాన్యాల వ్యాపారాన్ని మరింత క్రమబద్ధం చేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన అన్నారు.

బియ్యంమిల్లులయాజమాన్యాన్ని క్రమానుగతంగా స్వాధీనం చేసుకునే విషయం కూడా ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని శ్రీ స్వరణ్‌సింగ్ చెప్పారు.

నిర్బంధ పొదుపు పథకం క్రింద కట్టిన సొమ్ము

అయిదేళ్ళ అనంతరం వాపసుయిస్తారట

న్యూఢిల్లీ, మార్చి 1:— నిర్బంధ పొదుపు పథకం క్రింద యిప్పటి కప్పుడే సొమ్ము చెల్లించిన వారికి వారు చెల్లించిన పైకం అయిదేళ్ళ తరువాత మాత్రమే తిరిగి చెల్లించబడగలదు.

సాలుకు రూ. 3,600 కాక, రూ. 4,000 రూపాయలు రాబడి గలవారికి మాత్రం యిందువల్ల ఆర్థికమంత్రి తనబడ్జెట్టులో ప్రసంగంలో సూచించినట్లు తక్షణ ప్రయోజనం కలిగించవచ్చును.

వచ్చే ఆర్థికసంవత్సరంనుండి నిర్బంధ పొదుపు పథకం ఉపసంహరింపబడినప్పటికీ, యీ చట్టం వర్తించే రాబడిపన్నుదారులు 1963—64 సంవత్సరానికి కూడా పైకం చెల్లించవలసి ఉంటుంది. అట్లు చెల్లించబడిన పైకం అయిదు సంవత్సరాల తర్వాత మాత్రమే వడ్డీతోసహా తిరిగి యివ్వబడుతుంది'' అని ఆర్థికమంత్రిత్వశాఖకు చెందిన ఉద్యోగి ఒకాయన వివరించారు.

బ్రిటన్‌నుంచి రు. 10కోట్ల వస్త్ర, యంత్ర సామగ్రి

దిగుమతికి స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 1:— బ్రిటన్ మంజూరు చేసిన ఋణం సొమ్ముతో స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ బ్రిటన్‌నుండి పదికోట్ల రూపాయలు ఖరీదు చేసేవస్త్ర యంత్ర సామగ్రిని దిగుమతి చేసుకోగలదు. ఈ యంత్రసామగ్రివల్ల దేశంలో 17 బట్టల మిల్లుల తక్షణ అవసరాలు తీరగలవు.

దేశీయ యంత్ర పరికరాలద్వారా వస్త్ర పరిశ్రమ తక్షణ అవసరాలను తీర్చడం అసాధ్యమని ప్రభుత్వం గుర్తించినందువల్లనే యీ విదేశ యంత్ర సామగ్రి దిగుమతికి అనుమతింపవలసి వచ్చినదని స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ ప్రతినిధి ఒకరు అన్నారు.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, మార్చి 2:—

నిన్నటి క్లోజింగ్	33.90
నేటి ఓపెనింగ్	33.83

పాక్-చైనా సన్నిహిత సంబంధాలపట్ల అమెరికా ఆందోళన

—జార్జిబాల్ ప్రకటన

వాషింగ్టన్, మార్చి 2:— చైనా, పాకిస్తాన్‌లమధ్య దినదినాభివృద్ధి పొందుతున్న స్నేహసంబంధాలపట్ల అమెరికా ఉపవిదేశాంగమంత్రి జార్జి బాల్ ఆందోళన ప్రకటించారు.

ఈ రెండుదేశాలమధ్య సంబంధాలను అమెరికా జాగ్రత్తగా పరిశీలిస్తున్నదని జార్జి బాల్ అన్నారు.

ఇంతవరకు చైనా, పాకిస్తాన్ సంబంధాలు సాంస్కృతిక, సాంకేతిక రంగాలకు మాత్రమే పరిమితమై వున్నవని, కాని యిటీవల ఈ రెండు దేశాల సంబంధాలలో వచ్చిన మార్పులుమాత్రం ఆందోళన కలిగిస్తున్నవని జార్జి బాల్ అన్నారు.

పెకింగ్‌తో పాకిస్తాన్ సన్నిహిత సంబంధాల పట్ల ఆందోళన తెలియచేయడానికై గత నెల ప్రెసిడెంట్ జాన్సన్‌తరఫున పాకిస్తాన్‌కు వెళ్లిన సంఘటనను ప్రస్తావించి, అమెరికాతో సంబంధాలకు నష్టంకలిగేవిధంగా పెకింగ్‌తో పాకిస్తాన్ సన్నిహిత సంబంధాలు పెట్టుకొనబోదను విశ్వాసాన్ని జార్జి బాల్ ప్రకటించారు. రక్షణకూటాలపట్ల తనకున్న బాధ్యతలను పాకిస్తాన్ విస్మరించబోదను విశ్వాసాన్ని వెల్లడిచేశారు.

"పాకిస్తాన్ యిప్పటికీ మాకు మిత్రదేశం. కమ్యూనిస్టు దురాక్రమణ ప్రమాదాన్ని ఎదుర్కొనుటలో ఆదేశానికి యిప్పుడూ తోడ్పడుతూనేవున్నాం" అని అన్నారు జార్జి బాల్.

భారతదేశంమాత్రమే తనకు ప్రధానశత్రువు క్రింద పరిగణిస్తున్న పాకిస్తాన్‌కు సైనిక సహాయం కొనసాగించడం ఎంతవరకు సమర్థనీయమని ప్రశ్నించగా, సోవియెట్ యూనియన్ కూడా తనకు ప్రధానశత్రువన్న విషయం పాకిస్తాన్‌కు తెలుసునని అన్నారు.

పాకిస్తాన్, అమెరికాలు రెండూ కమ్యూనిస్టు దురాక్రమణకు వ్యతిరేకంగా ఏర్పాటుచేసిన రక్షణకూటాలలో భాగస్వాములని, పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా చైనా దురాక్రమణకు ప్రయత్నించే పక్షంలో రక్షణకూటమి సహాయాన్ని అర్థించవచ్చునని జార్జి బాల్ తెలియజేశారు. రక్షణ కూటాలపట్ల తన బాధ్యతలను తప్పక నెరవేర్చగలమని పాకిస్తాన్ హామీయిచ్చినట్లు ఈ సందర్భంలో జార్జి బాల్ తెలియజేశారు.

"మైనారిటీ వర్గాలను హింసిస్తున్న పాకిస్తాన్‌ను అదుపులో పెట్టాలి"

ప్రపంచ రాజనీతికోవిదులకు పార్లమెంటుసభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 1:— "తమదేశంలోని అల్పసంఖ్యాకవర్గాలవారిపై పాకిస్తాన్ ప్రభుత్వం అవిరతంగా సాగిస్తున్న హింసాకాండను విరమించునట్లుగా పాకిస్తాన్‌కు నచ్చచెప్పాలి" అని ప్రముఖ పార్లమెంటుసభ్యులు పలువురు ప్రపంచ రాజనీతి కోవిదులకు ఒకసంయుక్త విజ్ఞప్తి చేశారు.

"అల్ప సంఖ్యాక వర్గాలవారిపై పాకిస్తాన్‌లో జరుగుచున్న అత్యాచారాలకు, దౌర్జన్యాలకు మానవతాదృష్ట్యా ప్రపంచ అంతఃకరణమెల్కొనవలసిన తరుణ మాసన్నమైనది. తమ దేశంలో అల్పసంఖ్యాకవర్గాల వారిని హతమార్చడమో లేక వారికి మత మిప్పించడమో అది యిది కుదరకపోతే వారిని దేశం నుండి వెడలగొట్టడమో పాకిస్తాన్ ప్రభుత్వం యొక్కయు, దానికి అనుబంధించిన సంస్థలయొక్కయు నిశ్చిత కార్యవిధానంగా కనుపడుతుంది.

ఇటీవల తమపై జరిగిన ఘాతుకహింసాకాండకు వెరచి పాకిస్తాన్‌నుండి వలసవెళ్ళిన కాందిశీక మహాకల్లోలిని యావత్ ప్రపంచానికి సంబంధించిన ముఖ్యమైన సమస్య. సమస్య ప్రపంచదృష్టిని ఆకర్షించి, ఆకట్టవలసినంత విస్పష్టంగా లేదు పరిస్థితులు తయారైనవి" అని వారు తమ విజ్ఞప్తిలో పేర్కొన్నారు.

ఈ విజ్ఞప్తిపై కాంగ్రెసు, పి. ఎస్. పి. స్వతంత్ర పార్లమెంటు సభ్యులు మొత్తం 31 మంది సంతకం చేశారు. ఈ సంతకం చేసిన వారిలో కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ కార్యదర్శి శ్రీ రఘునాథసింగ్, శ్రీ జి.ఎస్. పథిక్, మహావీర్ త్యాగి, హరికృష్ణ మెహతాబ్, కె. హనుమంతయ్య, రేణుకారే, గంగాశరణ్‌సిన్హా, సురేంద్రనాథ్ ద్వివేది, ఫ్రాంక్ ఆంథోనీ, ప్రకాశ్ వీర్‌శాస్త్రి, ఎం. ఎస్. ఆనే ప్రభృతులు కలరు.

ఈ మహామానవ సమస్యా పరిష్కారంలో సహకరించవలసినదిగా కోరుతూ యీ విజ్ఞప్తి ప్రపంచ రాజనీతి కోవిదులకు, మానవ సమాజ సేవాపరాయణులైన సంస్థలకు పంపబడినది.

ఈ విజ్ఞప్తిలో ఇంకా యీ క్రింది విషయాలు పేర్కొనబడినవి:

"లక్షమంది హిందువులేకాక, వేలాది క్రిస్టియనులు, బౌద్ధులు కూడా పాకిస్తాన్‌నుండి ప్రాణభయాలతో పారిపోయివచ్చి భారతదేశాన్ని పునరావాస సౌకర్యం కల్పించవలసిందని కోరుతున్నారు. అచట భారీయెత్తున జరుగుతున్న హత్యలు, దోపిడీలు, గృహదహనాలు, ఆస్తి అపహరణలు, స్త్రీలయెడ జరుగుచున్న మానభంగాలు భారత దేశానికి వలసవచ్చుటకన్న గత్యంతరం లేకుండా చేస్తున్నవి.

పాకిస్తాన్ సరిహద్దులమధ్య భారత దేశానికి వలస వచ్చుచున్న శరణార్థులపై పాకిస్తాన్ సైనికులు కావాలని నిర్దయంగా కాల్పులు జరిపి, అనేకమంది స్త్రీ, బాల వయోవృద్ధుల మరణానికి కారకులైనట్లు వార్తలు వస్తున్నవి. ఇదంతా పాకిస్తాన్ సైనిక నియంతృత్వ పరిపాలనా ఫలితం. పాకిస్తాన్‌లో న్యాయం నోరెత్తలేదు. పత్రికా స్వాతంత్ర్యం అడుగంటింది. ప్రజాభిప్రాయాన్ని ఉరితీశారు. పాకిస్తాన్ ప్రభుత్వం తరచు తన దేశంలో అల్పసంఖ్యాక వర్గాలపై చేయుచున్న విషప్రచార ఫలితంగానే యీ దారుణ మతకల్లోలాలు సంభవిస్తున్నాయి. మానవ సమాజంపై జరుగుతున్న యీ అత్యాచారాలను ప్రభుత్వం వేడుకలా ప్రోత్సహిస్తున్నది.

ప్రపంచమానవ సమాజంయొక్క సానుభూతి అనుకంప, యీ పీడిత అమాయిక ప్రజానీకంపై ఉవ్వెత్తుగా ప్రవహించడం సహజం.

ఇందువల్ల ఉత్పన్నమైన సమస్య చాలక్లిష్టమైనది. ఇది కేవలం స్థానికమైనదికాదు. యావత్ప్రపంచానికి, మానవసమాజానికిసంబంధించింది.

అఖిలభారత చేనేత సప్తాహం సందర్భంగా విజయవాడ ఆంధ్ర జింఖానాక్లబ్ గ్రౌండ్సులో ఏర్పాటుచేసిన చేనేతవస్త్ర ప్రదర్శనకు ఆంధ్రప్రదేశ్ సహకారసంఘాల రిజిస్ట్రారు శ్రీ ఎం. పి. పెరియప్ప ఆదివారంనాడు ప్రారంభోత్సవం చేశారు

వైద్య కళాశాలలకు ఆర్థిక సహాయం

ప్రభుత్వం పూర్తిగా సమకూర్చాలని డాక్టర్ సైన్యార్ సూచన

హైదరాబాద్, మార్చి, 2:— వైద్య కళాశాలకు సంపూర్ణ ఆర్థిక సహాయం ప్రభుత్వం చేయవలెనని, విద్యార్థులనుండి పెద్ద పెద్ద మొత్తాలను వైద్యకళాశాలలు వసూలుచేసే పద్ధతికి స్వస్తిచెప్పాలనీ కర్నల్ డాక్టర్ ఎం. జి. సైన్యార్ నిన్న ఇక్కడ సూచించారు.

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఆంధ్ర శాఖ) సప్తమ వార్షిక మహాసభకు కర్నల్ సైన్యార్ అధ్యక్షత వహించారు.

ఈ సంఘాధ్యక్ష పదవినుండి విరమిస్తున్న డాక్టర్ టి. కనకరాజ కర్నల్ సైన్యార్‌చే అధ్యక్ష పదవిని అలంకరింపజేశారు. తరువాత కర్నల్ తమ అధ్యక్షోపన్యాసంలో దాదాపు నాటికి యాజమాన్య వైద్యకళాశాలలు విద్యార్థులను పీడించి భారీమొత్తాలు వసూలుచేస్తున్నవని పేర్కొన్నారు.

"ఈ పద్ధతి డాక్టర్ల నైతికపరిస్థితిని దిగజారుస్తున్నది. దేశాభివృద్ధికిగాని, దేశభక్తికిగాని ఈ పట్టభద్రులు త్యాగాలుచేయాలని ప్రభుత్వం లేక ప్రజలు ఎట్లా ఆశించగలరు? వైద్యవిద్య నభ్యసించడానికి విపరీతంగా ఖర్చుపెట్టి వైద్యపట్టభద్రుల దృక్పథం విరుద్ధంగా ఉన్నప్పుడు దేశప్రజల ఆరోగ్యం ఎలా అభివృద్ధి కాగలదు?

"దేశంలో వైద్యుల కొరత ఉన్నది. ఈ వైద్యుల కొరత తీర్చడానికి వైద్యకళాశాలలో అయ్యే కళాశాల శక్తికిమించి విద్యార్థులనుచేర్చుకోవడం ఎన్నటికీ మంచిదికాదు. అదిగాక వైద్యకోర్సు కాలాన్ని ఆరునెలలో లేక ఒకసంవత్సరమో తగ్గించడం కూడా మంచిదికాదు."

రక్షణ అవసరాలకు ప్రత్యేక వైద్యకళాశాలలు

రక్షణ సర్వీసులలో డాక్టర్లకోసం రక్షణ వైద్యకళాశాలలు నెలకొల్పడం సముచితం. ఓ.టి.ఎస్. ప్రభుత్వహయాంలో ఇలా ప్రత్యేక వైద్యకళాశాలలు నెలకొల్పేవారు. అదిగాక బొంబాయిలో వలె ఉద్యోగశిక్షణపథకంక్రింద జనరల్ ప్రాక్టీషనర్లను నియమించవచ్చును. దీనివలన కూడా వైద్యులకొరత కొంతవరకుతీరగలదు" అని కర్నల్ సైన్యార్ సూచించారు.

నకిలీఔషధాల ఉత్పత్తిపట్ల, ఆహారపదార్థాల కల్తీకి అయిన ప్రచారం ప్రకటించారు. ఈ అక్రమపద్ధతిని అరికట్టడానికి ప్రభుత్వం తగుచర్యలు తీసుకోవడంలేదని చెప్పారు.

నకిలీమందుల ఉత్పత్తికి, ఆహారపదార్థాల కల్తీకి కారణభూతులైన వారిని హంతకులుగా, నేరస్థులుగా పరిగణించి వారికి తీవ్రమైన శిక్ష విధించాలని ఆయన సూచించారు.

గతసంవత్సరంలో రక్షణ సర్వీసులకు సంఘం చేసిన సహాయాన్ని కర్నల్ సైన్యార్ ప్రశంసించారు.

అంతకుముందు రాష్ట్ర గవర్నరు శ్రీ నగేశ్ ఈ మహాసభకు ప్రారంభోత్సవం జరిపారు. సంఘంసాధించిన అభివృద్ధిని గవర్నరు ప్రశంసించారు. ఈ సంఘానికి నలభై శాఖ లున్నాయి. పదివేలమందివరకు డాక్టర్లు సభ్యులుగా ఉన్నారు.

ఆరోగ్యమంత్రి ప్రశంస

ఈ సంఘంచేస్తున్న కృషిని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖమంత్రి శ్రీ ఎస్. ఆర్. వై. శివరామప్రసాద్ కొనియాడారు. వైద్యకళాశాలలో శిక్షణపొందుతున్న విద్యార్థులు తమ తమ కోర్సులను పూర్తిచేసేసరికి వైద్యుల కొరత తీరిపోగలదని చెప్పారు.

హైదరాబాద్ నగరంలో ఇటీవల రష్యన్ సర్కస్‌గ్యాలరీ కూలినపుడు ప్రభుత్వ, ప్రయివేటు డాక్టర్లు ఉభయులూ చేసిన సహాయంకృషిని మంత్రి అభినందించారు.

అంతకుముందు ఆహ్వానసంఘాధ్యక్షుడు డాక్టర్ ఎస్. టి. సత్యేల్కర్ అతిథులకు స్వాగతం చెప్పారు.

రాష్ట్రపతి రాధాకృష్ణన్, ఉపరాష్ట్రపతి జకీర్‌హుస్సేన్, ప్రధానమంత్రి నెహ్రూ ప్రభృతులు శుభాకాంక్షలు తెలుపుతూ సందేశాలు అందజేశారు.

ఈ సంవత్సరంలో భారత వైద్యులసంఘం సిటీబ్రాంచి చేసిన విశేషసేవకు చిహ్నంగా ఏ.వి. రత్నారు ఆ బ్రాంచికి రోలింగ్‌షీల్డ్ ప్రసాదించారు.

డాక్టర్ ఎల్. కె. భండారి అభినందనలు తెలిపారు.

రాజ్‌కుమారి అమృతకౌర్ మరణంపట్ల సమావేశం సంతాపాన్ని ప్రకటించింది. సమావేశం రెండునిమిషాలసేపు మౌనంపాటించింది.

"సాగర్ దీప్" నౌకకు ప్రారంభోత్సవం

మంత్రి శ్రీ రాజ్‌బహదూర్ చే

కలకత్తా, మార్చి 2:— సముద్రతీర ప్రాంతాల రక్షణలో భాగంగా అన్ని హంగులూ కలిగిన ఒక హెలికాప్టరును త్వరలో సంపాదించాలని కేంద్రప్రభుత్వం అనుకుంటున్నదని కేంద్ర రవాణా శాఖమంత్రి శ్రీ రాజ్‌బహదూర్ ఇక్కడ వెల్లడించారు.

ఈ హెలికాప్టరులో ఆధునికమైన నౌకా సహాయ పరికరాలు అన్నీ వుండగలవని ఆయన అన్నారు.

యుగోస్లావియానుంచి కొత్తగా వచ్చిన 'లైట్‌హవుస్ నౌక' 'ఎం. వి. సాగర్‌దీప్'కు ప్రారంభోత్సవం చేస్తూ మంత్రి పైవిషయాన్ని తెలియజేశారు.

'ఎం. వి. సాగర్‌దీప్' నౌకపై హెలికాప్టర్ సౌకర్యం కలదనీ, వాతావరణం సరిగా లేకపోయినా కూడా హెలికాప్టర్ ప్రయాణంచేసి 'లైట్‌హవుస్' సిబ్బందికి తోడ్పడగలదనిఆయనఅన్నారు.

సంగీత నాటక అకాడమీలో శ్రీ ఆనందానికి సభ్యత్వం

హైదరాబాద్, ఫిబ్రవరి 28:— సంగీత నాటక అకాడమీ జనరల్ కౌన్సిల్ శ్రీ పసల సూర్యచంద్రరావు అధ్యక్షతన నేడిచట సమావేశమై 1962—3 ఆడిట్ నివేదికను ఆమోదిస్తూ 1964—65 బడ్జెట్ సూచనలపై చర్చను వచ్చే సమావేశానికి వాయిదా వేసింది.

పై నెలలో అమెరికా వెళ్ళనున్న శ్రీ అక్కినేని నాగేశ్వరరావుకు వీడ్కోలు సన్మానం జరపడానికి కౌన్సిల్ తీర్మానించింది. చూరుకుగా పనులు సాగేందుకు వలసిన ఉపసంఘాల నియామకాన్ని గురించి చాలమంది సభ్యులు అనేక సూచనలు చేశారు. అకాడమీ సభ్యత్వాన్ని 'ఆంధ్రపత్రిక' సంపాదకులు శ్రీ శివలెంక శంభుప్రసాద్? వెంకటశేషయ్య నిరాకరించినందువల్ల ఆ స్థానంలో శ్రీ ఎం. ఆనందాన్ని ఎన్నుకున్నారు.

అకాడమీ నియమావళికి కౌన్సిల్ కొన్ని సవరణలను ఆమోదించింది. జనరల్ కౌన్సిల్ తిరిగి మార్చి 13 వ తేదీన సమావేశం జరుగును.

ప్రభుత్వ పరిశ్రమలలో విదేశ పెట్టుబడులకు స్థానం

కేంద్రం పరిశీలన

న్యూఢిల్లీ, మార్చి 2:— విద్యుచ్ఛక్తి పరికరాలవంటి యంత్రపరిశ్రమలలోను, పెట్రోలియమ్ రసాయనిక పరిశ్రమలలో విదేశపెట్టుబడులను అనుమతించే విషయమై భారత ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

వచ్చే అయిదు లేక పదిసంవత్సరాలలో విదేశాలకు ఋణాలను పెద్దఎత్తున చెల్లించవలసి వస్తుందున, చతుర్థప్రణాళిక కాలంలో విదేశ మారకం ఎక్కువగా అవసరమయినందున, విదేశ పెట్టుబడులను ఆహ్వానించాలనే ప్రతిపాదన వుంది.

ప్రభుత్వస్థాయిలో ఋణాలతోపాటు,—ప్రైవేటు పెట్టుబడులను కూడా కొన్ని ప్రభుత్వ పరిశ్రమలలోకి ఆహ్వానించడం అవసరమని కేంద్రప్రభుత్వం ఆలోచిస్తున్నది. కొచిన్ నూనెశుద్ధి కర్మాగారంలోను, ఆయిల్‌యిండియా సంస్థలోను విదేశపెట్టుబడులకు స్థానం కల్పించబడింది.

ప్రభుత్వ పరిశ్రమలలో విదేశపెట్టుబడిదారులకు తక్కువషేర్లను కల్పించడం 1956లో పార్లమెంటు ఆమోదించిన పారిశ్రామిక తీర్మానానికి విరుద్ధంకాదు. 1956 పారిశ్రామిక తీర్మానంలో ప్రైవేట్, ప్రభుత్వరంగాలలో నెలకొల్పవలసిన పరిశ్రమలను పేర్కొనడం జరిగింది.

దొంగచాటు డబ్బును వెలికితీయడానికి కృషి

ఫైనాన్సు బిల్లులో ప్రత్యేకంగా ఏర్పాటు

న్యూఢిల్లీ, మార్చి 2:— దొంగచాటుగ చెలామణిలోవున్న డబ్బును, బయటకురాబట్టడానికై లోకసభలో ప్రతిపాదించిన ఫైనాన్సు బిల్లులో ఒక నిబంధన చేర్చారు.

పన్నుచెల్లించేవారి ఆదాయం మదింపు లెక్కలలో చేరకుండా ఏదైనా కొంతమొత్తం నగ, ఆభరణాలుకాని, ఇతర ఆస్తులుకాని— వున్నట్లు బుజువయి, సరియైన సంజాయిషీ యివ్వనిపక్షంలో, ఆ మొత్తం, ఆస్తి ఆర్థిక సంవత్సరానికి చెందిన ఆదాయంలో భాగంగా ప్రభుత్వం పరిగణించగలదని ఈ నిబంధనలో స్పష్టంచేయబడింది.

ఫైనాన్సుబిల్లులో చేర్చిన నిబంధన అనుసరించి బ్యాంకుల లాకర్లలో దాచిన ధనాన్ని, ఆభరణాలను గురించి సోదాచేయడానికి కూడ అధికారం కల్పించబడింది.

కాశ్మీర్‌లో శాంతి భద్రతలకు కృషి

కాశ్మీర్ ప్రధాని సాదిక్ ప్రకటన

జమ్ము, మార్చి 2:— ఇండియా పాకిస్తాన్‌ల సమస్యలను పాకిస్తాన్ ప్రభుత్వం అనుసరిస్తున్న సైనికవైఖరిదృష్ట్యాకాక, మానవసంబంధాల దృష్ట్యా పరిశీలించవలసివున్నదని, నిన్నయిక్కడ కాశ్మీర్‌ప్రధాని సాదిక్, పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ పేర్కొన్నారు. మతసంఘర్షణలను రెచ్చగొట్టే దుష్టశక్తులు ఎప్పుడు ఉన్నప్పటికీ, అణచివేయాలని, ప్రజలకు ఏవిధంగాను అన్యాయంజరగకుండా ప్రజలందరికీ న్యాయం కలుగచేయడానికి తమ ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్రంలో శాంతిభద్రతలకు ప్రమాదకరంగా ప్రవర్తించేవారిని ప్రభుత్వం సహించదని ఆయన అన్నారు.

మధ్య అట్లాంటిక్ సముద్రంలో నౌకా ప్రమాదం

బోస్టన్, మార్చి 2:— లైబీరియాకు చెందిన 'ఆంఫిలాస్' అనే 15 వేల టన్నుల టాంకర్ నౌక మధ్య అట్లాంటిక్ సముద్రంలో నిన్న సంభవించిన తుపానులో బద్దలైపోయింది. ఈ నౌక సిబ్బంది ముప్పై ఒకరుగురిలోనూ ఇరువురు తప్ప తక్కినవారినందర్నీ రక్షణ నౌకలు రక్షించ కలిగాయి.

కెనడాకు చెందిన డిస్ట్రాయర్ నౌక 'అతబస్కను' 18 మందిని రక్షించింది. తక్కినవారు అంతకుముందు రక్షింపబడ్డారు. కాని అందులో ఒకరు చనిపోయారని. మరొకరు నౌకలోనుంచి బయటపడటానికి ప్రయత్నిస్తున్న సందర్భంలో మరణించారని తెలియవచ్చింది.

నౌగాంగ్ జిల్లాలో ఫిబ్రవరి 13 నాటి సంఘటన

అస్సాంశాసనసభలో ముఖ్యమంత్రి ప్రకటన

షిల్లాంగ్, మార్చి 2:— గతనెల 13 వ తేదీ రాత్రి నౌగాంగ్ జిల్లాలోని 'కర్బి సి' ప్రాంతంలో జరిగిన ఒక సంఘటన వివరాలను శనివారంనాడు అస్సాంరాష్ట్ర శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ విమలప్రసాద్ చాలిహా తెలియజేశారు.

అనేకమంది ముస్లింలు ఆరోజున దపుర్తన్య పూరితమైన నినాదాలను చేశారనీ ఆప్రాంతంలోని వరంతా పాకిస్తాన్‌నుంచి వచ్చిన ముస్లింలనీ ఆయన అన్నారు.

ఈ సంఘటన తర్వాత అనేకమందిని క్రి. ప్రొ. కోడ్ 144 వ సెక్షన్ క్రింద అరెస్టు చేయబడ్డారు.

ఈ విషయాన్ని ప్రతిపక్ష సభ్యుడు శ్రీ ఎస్. ఆర్. దాస్‌గుప్త ఒక అడ్జర్నమెంటు తీర్మానంద్వారా ప్రస్తావించారు.

అమెరికాలో జెట్ విమాన ప్రమాదం

విస్కాన్సిన్, మార్చి 2:— అమెరికావైమానికదళానికి చెందిన జెట్‌ఫైటర్ విమానం ఒకటి నిన్న కూలిపోయింది.

ఒక ఇంటిని డీకొని విమానం కూలిపోయిందని, అయితే విమానం సిబ్బంది బ్రతికియున్నదీ లేనిదీ తెలియలేదని తెలుస్తున్నది.

లారీ ప్రమాదంలో నలుగురికి గాయాలు

భద్రాచలం, మార్చి 2:— ఇక్కడకు ఆరు మైళ్ళ దూరంలో జరిగిన లారీ ప్రమాదంలో నలుగురు గాయపడ్డారు. వీరిలో ఒకరికి తీవ్రంగా గాయాలు తగిలినవి. ఈ లారీ తురుబాక వంతెనకు రోహం తీసికొని వెడుతున్నది.

వీరిని ప్రభుత్వ హాస్పిటల్‌లో చేర్చారు. వీరు కోలుకొంటున్నారు.

పొగమంచువల్ల డమ్‌డమ్‌లో విమానాల రాకపోకలకు ఆటంకం

కలకత్తా, మార్చి 2:— బాగా పొగమంచు పట్టినందువల్ల డమ్ డమ్ విమానాశ్రయంలో రెండవరోజుకూడా విమానాల రాకపోకలు నిలిచిపోయాయి.

ఉత్తర బెంగాల్, త్రిపుర, మణిపూర్, ఢిల్లీ, బొంబాయిలకు ఉదయం వెళ్లే ఇండియన్ ఎయిర్‌లైన్స్ సంస్థ విమానాలు రెండుగంటలు నిలిచిపోయాయి.

కలకత్తాకు రావలసిన ఎయిర్ మైల్ విమానాన్ని ఇక్కడికి ఎందమైళ్ళ దూరంలోవున్న పకాశాకు మళ్లించారు.

విద్యాసంస్థలకు అమ్మకం పన్ను మినహాయింపు

హైదరాబాద్, మార్చి 1:— విద్యాసంస్థలకు చెందిన హాస్టళ్ళు, కాంటీన్లు విద్యార్థులకు అమ్మే ఆహారపదార్థాలు, శీతల పానీయాలపై అమ్మకం పన్ను మినహాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

ఉరిశిక్ష అమలు

హైదరాబాద్, మార్చి 2:— లక్ష్మమ్మ అను 12 సంవత్సరాల బాలికను చంపివేసిన నేరారోపణపై, నెల్లూరు సెషన్సుజడ్జీ చే మరణశిక్ష విధించి హైకోర్టుచే ధ్రువపరచబడిన దువ్వూరు పోలం వాసుదేవుడు సందా సుబ్బరామయ్య అనే వ్యక్తిని రాజమండ్రి సెంట్రల్ జైలులో ఫిబ్రవరి 20 న ఉరితీశారు.

క్రైస్తవులుపాకిస్తాన్‌కు వలసవెళ్ళడం అబద్ధం

క్రైస్తవ సమాఖ్యచే పాక్ ప్రచారం ఖండన

న్యూఢిల్లీ, మార్చి 2:— భారతదేశంలోని క్రైస్తవులు మత హింసలకు గురి అవుతున్నారని, నాగభూమిలో చర్చిలను ధ్వంసం చేయడం భారతసైన్యం లక్ష్యమని పాకిస్తాన్ పత్రికలు, రేడియో చేస్తున్న ప్రచారం అసంబద్ధము, నిరాధారమైందని భారత జాతీయ క్రైస్తవ సమాఖ్య నిన్న ఇక్కడ తీవ్రంగా ఖండించింది.

ఈ సమాఖ్య ఒక తీర్మానం చేస్తూ క్రైస్తవ వలసదారులు పాకిస్తాన్‌కు తిరిగి వచ్చేస్తున్నారని ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్, పాకిస్తాన్ మంత్రి శ్రీ జడ్.ఎ. భుట్టోలు చేసినప్రకటనలు "కేవలం అసత్యాలు, అన్యాయంతో కూడుకొన్నవి, అప్రాధారిన పట్టించేవి" అని అభివర్ణించాయి.

"ప్రాచీనకాలంనుంచి కూడా అన్ని మత వర్గాలవారికి భారతదేశం స్వర్గతుల్యం. శ్రీ నెహ్రూ పాలనలో ఈ దేశం మత ప్రసక్తిలేని రాజ్యంగా మత సహనాన్ని ప్రదర్శిస్తూ, ఉన్నతాశయాలతో అలరారుతున్నది" అని కూడా ఆతీర్మానం వివరించింది.

వయోజన వోటింగ్‌కు పాక్ తిరస్కృతి

రావల్పిండి, మార్చి 2:— పాకిస్తాన్‌లో రానున్న అసెంబ్లీ ఎన్నికలలో, ప్రెసిడెంటు ఎన్నిక వోటింగ్‌హక్కు విషయమై నియోగ కమిషన్ సిఫారసు చేసినట్లు వయోజన వోటింగ్‌పైకాక, మౌలిక పంచాయతీల వోటింగ్‌ద్వారా జరుగగలదని పాకిస్తాన్ న్యాయశాఖమంత్రి శ్రీ ఖుర్షీద్ ప్రకటించారు.

శ్రీ బి. ఎస్. మూర్తి

హైదరాబాద్, మార్చి 2:— కేంద్రప్రభుత్వ సమాజాభివృద్ధి సహకారశాఖ ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి ఈ నెల 3 వ తేదీన న్యూఢిల్లీ నుంచి ఇక్కడకు వస్తారు.

అదే రోజున ఆయన రైలులో బయలుదేరి నిడదవోలు వెడతారు.

ఇంజనీరింగ్ పట్టభద్రులకు శాశ్వత ఉద్యోగాలు

రక్షణదళాలలో పనిచేసేవారికే ఇస్తామని మద్రాసు శాసనసభలో మంత్రి ప్రకటన

మద్రాసు, మార్చి 2:— రక్షణ దళాలలో పని చేయడానికి సుముఖత చూపని ఇంజనీరింగు పట్టభద్రులను శాశ్వతమైన ఉద్యోగాలలో నియమించరాదని మద్రాసు ప్రభుత్వం నిర్ణయించింది. నేడు రాష్ట్ర శాసనసభ ప్రశ్నల సమయంలో పరిశ్రమలమంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ ఈ విషయాన్ని తెలియజేశారు.

రాష్ట్రానికి 230 ఉద్యోగాలు కేటాయించగా 85 మంది అభ్యర్థులు మాత్రం ఇందుకు ముందుకు వచ్చారని మంత్రి చెప్పారు.

ఇంజనీరింగ్ ఉద్యోగావకాశాలపై వచ్చిన ఒక ప్రశ్నకు సమాధానంచెప్తూ, ఇంజనీరింగ్ పట్టభద్రులు కేవలం ఉద్యోగాలకు ప్రాకులాడక విదేశాలలోవలె స్వయంగాగాని సంయుక్తంగాగాని పరిశ్రమలు స్థాపించాలని ఆయన సలహా ఇచ్చారు.

చైనా, అమెరికాలమధ్య పాక్ మధ్యవర్తిత్వ ప్రతిపాదన

నిజంకాదని అయూబ్ ప్రకటన

ఢాకా, మార్చి 2:—అమెరికా, చైనాల మధ్య సంబంధాలను అభివృద్ధిపరచడానికై పాకిస్తాన్ మధ్యవర్తిత్వం నెరపగలదని తెలియజేసినట్లు వెలువడిన వార్తలను ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ ఖండించారు.

ఢాకా విమానాశ్రయంలో మాట్లాడుతూ ఇతరుల వ్యవహారాలలో జోక్యం కల్పించుకోవడం పాకిస్తాన్‌కు ఎంతమాత్రం యిష్టంలేదని అయూబ్‌ఖాన్ అన్నారు. అయితే ఉద్రిక్త పరిస్థితిని తగ్గించడానికి తమదేశం తోడ్పడగలదని అన్నారు.

విడుదలకై వేచి వుండండి.

ఆంధ్రప్రదేశ్ పంచాయత్ ఆక్టు 1964

అండ్ రూల్సు తెలుగులో

అధికారయుతమైన వివరణ

1964 ఏప్రిల్ మధ్యలో

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఛేంబర్ ఆఫ్ పంచాయతీరాజ్ చే

విడుదల చేయబడును.

కాపీలు అన్నిపంచాయితీలకు, పంచాయితీసమితులకు, జిల్లాపరిషత్తులకు పంపించడం జరుగుతుంది.

ఇతరులు కాపీలకు ముందుగా రిజర్వు చేసుకొనండి.

ఆఫీసు కార్యదర్శి,

స్టేట్ ఛేంబర్ ఆఫ్ పంచా

5—9—32/3 బషీర్‌బాగ్,

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

గ్యాంజి టాటా — మే 10, 1964

అనకాపల్లి స్టేషన్ రైలుహెడ్‌గా (సర్వింగ్‌స్టేషన్) చోడవరం టౌటుకు నిర్ణీతఫారములలో సీల్డు టెండర్లు కోరబడుతున్నవి.

రైల్వేవారిచే అప్పుడప్పుడు నోటీస్పై చేయబడిన ప్రకారం గౌట్ రిజిస్టర్డ్ పార్శిల్సు, ట్రాఫిక్ ఇన్వర్డుగాను, ఔట్‌వర్డుగాను నిర్వహింపబడును.

టెండరుఫారములు (ఒకరికి మరియొకరికి మార్పుకు వీలులేదు) డివిజనల్ సూపరింటెండెంట్ (కమర్షియల్ బ్రాంచి) దక్షిణరైల్వే, విజయవాడనుంచి పొందవచ్చును. ఇందుకు రు. 10 లు (వాపసు చేయబడదు) స్వయంగాగాని, మనీఆర్డరుద్వారాగాని డివిజనల్ పే: దక్షిణరైల్వే, విజయవాడకు చెల్లించి పదరురశీదు జతపరచి పంపవలెను.

1.	టెండరు ఫారములు జారీచేయుటకు కడపటి తేదీ	10—3—64 మ.
2.	ధరావత్తు సొమ్ము రు. 1,000 డివిజనల్‌పేమాస్టరు, దక్షిణరైల్వే, విజయవాడ—1 కి చెల్లించుటకు కడపటి తేదీ	21—3—64 మ.
3.	టెండర్లు తీసుకొనుటకు కడపటి తేదీ	25—3—64 మ.
4.	టెండర్లు తెరచుటకు కడపటితేదీ వేళ,	26—3—64 మ.

మిగతా వివరములు టెండరు ఫారములో చూచుకోనవచ్చును.

అనుమతిని

డివిజనల్ సూపరింటెండెంట

విజయవాడ, 26—2—64

1-3-64 నుండి 8-3-64 వరకు

దశమ అఖిలభారత చేనేత సప్తాహం దినములు

పేరొందిన

హైకో-ఫాబ్రిక్స్ నే కొనండి

రూపాయకు 10 న. పై. రిబేటు — అవకాశం ఉపయోగించుకోండి

హైదరాబాద్ (తెలంగాణా ఏరియా) లోని పేరొందిన చేనేత నిపుణులచే తయారుచేయబడిన సుప్రసిద్ధ వస్త్రములు, అందమైన అనేక రంగులలోను, డిజైనులలో మంచి ఫినిషింగులో నూ దొరకును.

ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మైసూర్ స్టేట్స్ అంతటా

మా అరవై డిపోలలోను

మా సిటీ ఎంపోరియములలో అనగా

* నారాయణగూడ * సుల్తాన్ బజార్ * చిక్కడపల్లి * నాంపల్లి * ఖైరతాబాద్
* సికింద్రాబాదులలోను దొరకును.

మా ఇంటర్ స్టేట్ డిపోలు

* 213 సి న్యూచార్నిరోడ్డు, బొంబాయి—4 * జి 34 కనాట్ సర్కస్, న్యూఢిల్లీ
* వెస్టరన్ ఎక్స్‌టెన్షన్ ఏరియా—కరోల్‌బాగ్, న్యూఢిల్లీ 124 గ్రే స్ట్రీట్ కలకత్తా—5 * 79 ఏ, శ్యాంప్రసాద్ ముఖర్జీరోడ్, కాళీఘాట్, కలకత్తా—
* 1092/ఏ రిలీఫ్ రోడ్, అహమ్మదాబాద్ * నాయీ బజార్, కటక్.

మా క్లాత్ గోడౌనులు

* 2—4—49 మహాత్మాగాంధీరోడ్డు, సికింద్రాబాద్ స్టేషన్ రోడ్డు, వరంగల్.

షరా: మా ఎంపోరియంలలో లాటరీ డ్రా మూలకంగా గెలుపొందిన దారులకు ప్రత్యేక బహుమతులు కూడ యివ్వబడును.

జారీ చేసినది

హైదరాబాద్ హాండ్‌లూం వీవర్సు సెంట్రల్ కో-ఆపరేటివ్ అసోసియేషన్ లిమిటెడ్, నారాయణగూడ, హైదరాబాద్ ఏ. పి.

ఫోన్ : 33017 అండ్ 33073 Grams: 'WEAVE'

సంగ్రహ ప్రకటనలు

విద్యా విషయములు

హోమియోపతి పోస్టుద్వారా నేర్చుకొని డి. హెచ్. డిప్లమా పొందండి:

ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి:

Hind Homoeopathic College, (A.P.), Sonepat, (Punjab).

కావలెను

విజయవాడలో హైజనిక్ సర్వీసునందు ప్రవేశించుటకు ఎస్. ఎస్. ఎల్. సి. చదివిన 18 నుండి 25 వయస్సుగల స్త్రీలుకావలెను.

వివరములకు:

పోస్టు నెం. 1977 కేరాఫ్ ఆంధ్రపత్రిక, విజయవాడ—3.

నోటీసు

గుంటూరు జిల్లా మార్టూరు పంచాయితీ సమితిలో పనులు చేయుటకు కంట్రాక్టరుగా సమితిలో నమోదు అగుటకు రు. 25—లు సమితి నిధులకు చెల్లించుచు అప్లికేషన్సు కోరడమైనది.

(సం) పి. వెంకటేశ్వరరావు, బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసరు, మార్టూరు.

టెండరు నోటీసులు

కుంకలమర్రు పంచాయితీ

బాపట్ల తాలూకా కుంకలమర్రు పంచాయితీ ఏరియాలో మట్టిరోడ్లు, గ్రావెల్‌రోడ్లు, రివిట్‌మెంట్‌పనులు, మరియు సిమెంటు తూములు కట్టుటకు సీలువేసిన టెండర్లు ది 12—3—64 సాయంత్రము 3 గంటలవరకు తీసుకొనబడును. అదేరోజు 3—30 గంటలకు హాజరైన టెండరర్ల సమక్షములో ఆయా టెండర్లు పరిష్కరించబడును. డిపాజిట్టు నూటికి రు. 5—00వంతున చెల్లించి రసీదు టెండరుకు జతపర్చవలెను. ఉత్తర విషయములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనేది.

(సం) జి కృష్ణారావు, కార్యనిర్వహణాధికారి,

మండపేట మునిసిపాలిటి

1964—65 సం. రం. నకు మండపేట మునిసిపాలిటీకి కావలసిన ఈ దిగువ నుదహరించిన అయిటమ్‌లు సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు ది 19—3—64 సాయంత్రం 4 గంటలవరకు శ్రీ కమీషనరు గారిచేగాని, వారి అధికారముపొందబడినవారిచేగాని తీసుకొనబడును. అదే రోజున సాయంత్రం 4—30 గంటలకు హాజరైన టెండరర్ల సమక్షములో టెండర్లు తెరువబడును. టెండరుఫారం తదితరవివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

1. స్టేషనరీ పార్టు 1— డిపాజిట్టు	రు.	100—00
పార్టు 2— పైపురైటింగు మరియు గెస్టెట్నరు సామానులు. డిపాజిట్టు	రు.	50—00
2. ప్రింటింగు మరియు బైండింగు. డిపాజిట్టు	రు.	25—00
3. తెల్ల కిరసనాయులు. డిపాజిట్టు	రు.	100—00
4. లైటింగు సామానులు. డిపాజిట్టు	రు.	50—00
5. ట్రాక్టరుకు కావలసిన ఆయిలు వగైరా. డిపాజిట్టు	రు.	50—00
6. కన్సెరు వెన్సీ సామానులు (బుట్టలు, చీపుళ్ళు వగైరా). డిపాజిట్టు	రు.	25—00
7. గొట్టాం నూతులకు పార్టులు. డిపాజిట్టు	రు.	100—00

(సం) వై. సుబ్రహ్మణ్యం, కమీషనరు.

పుస్తకములు

రాష్ట్రపతి రాధాకృష్ణన్ గారి భగవద్గీత తెలుగులో రు. 5.

వి. వి. అండ్ సన్సు, రామారావుపేట, కాకినాడ.

రాష్ట్రపతి రాధాకృష్ణన్‌గారి

తెలుగు గ్రంథములు

శ్రీ బులుసు వెంకటేశ్వర్లుగారి అనువాదములు

1. భారతీయ తత్త్వశాస్త్రము I భా. రు.	25
2. భగవద్గీత	5—00
3. నా సత్యాన్వేషణము	2—00
4. భారతీయ హృదయము	3—00
5. శ్రీ రామతీర్థస్వామి జీవితము	2—50
6. శ్రీ రామకృష్ణ, వివేకానంద రామతీర్థ జీవితోపదేశములు	2—50

వి. వి. అండ్ సన్స్, రామారావుపేట, కాకినాడ.

కావలెను

పనిచేస్తున్న సెకండ్‌హాండ్ బాయిలరు గంటకు 2,200 lbs. డెలివరీతో చ. అం. కు 170 lbs. స్టీం ఉత్పత్తి చేయగలది కావలెను. పూర్తి స్పెసిఫికేషన్సు, ధర, ఎక్కడ దొరికేది మొదలైన వివరములు తెలుపుతూ వెంటనే వ్రాయండి.

ఆంధ్ర సిమెంట్ కంపెనీ లిమిటెడ్, విజయవాడ—3.

టెండరు

విజయవాడ మునిసిపాలిటి

RC—F—6—24237/63

ఈ మునిసిపాలిటీకి 4 నుంచి 5 టన్నుల కెపాసిటీగల తగిన ట్రెయిలర్లతో 20 నుంచి 28 హా. ప. ట్రాక్టర్లు సప్లయి చేయుటకు నిర్ణీత ఫారములలో సీల్డు టెండర్లు 16—3—64 సా. 3 గం. వరకు కమీషనరుచే తీసుకొనబడి అదేరోజు సా. 4—30 గం. కు తెరువబడును. టెండరు ఫారములు రు. 6 లు మునిసిపల్ ట్రెజరీలో చెల్లించి 10—3—64 మ. 2 గం. వరకు మున్సిపలు హెల్తు ఆఫీసరు ఆఫీసునుంచి పొందవచ్చును. టెండరు డిపాజిట్టు, టెండర్లు దాఖలుచేసే నమూనా దిగువ విధముగా చెల్లించవలెను.

ట్రెయిలర్లతో కావలసిన ట్రాక్టర్లు 4 టెండరు డిపాజిట్టు: రూ. 3,500—

(సం) తె. సత్యనారాయణ, మునిసిపల్ యింజనీర్, అండ్ కమీషనర్ ఇన్‌ఛార్జి.

ప్రకటన

ఒంగోలు మునిసిపాలిటి

ఈ దిగువ నుదహరించిన గుత్తలను 1964—65 సం. లో ఫీజులు వసూలు చేసుకొను హక్కు వేలములు పురపాలకసంఘ భవనములో తే. 16—3—64 ది ఉదయం 11 గంటల నుండి శ్రీ మున్సిపలు కమీషనరుగారిచే బహిరంగ వేలము జరుపబడును. ఇందుకు సంబంధించిన ధరావత్తులు, ఉత్తర షరతులు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

1. మున్సిపలు మార్కెట్లలో జంతువధశాలలలో, బస్సుస్టాండ్లలో ఫీజువసూలుచేసుకొనుహక్కు.
2. పందిపెంట మున్సిపలు యేరియాలో ప్రోగుచేసుకొను హక్కు.
3. బస్‌స్టాండులోని క్యాంటీన్ షెడ్లు.
4. టోలుగేటు షెడ్డు
5. మార్కెట్టువద్దనున్న రూములు, జయరాం టాకీస్‌వద్ద మున్న 6 రూములు (3 సంవత్సరములు) వాడుకొనే హక్కు.

కమీషనరు.

రేడియో

బుధవారం - మార్చి 4
శక 1885 - ఫాల్గుణ 14

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6—45 భక్తిరంజని: వదావి బ్రహ్మేంద్ర కీర్తనలు, 6—55 సూక్తిముక్తావళి: కిరాతార్జునీయం, 7—00 తె. వా., 7—15 బి. రాజలక్ష్మి, 7—45 మొహమ్మద్ జీల్ హసన్: సితార్, 8—15 లలిత సంగీతం: బృందగానం, 8—30 వయొలిన్, మధ్యాహ్నం: 11—40 ఉన్నత పాఠశాలలకు కృష్ణుడు పాండవ పక్షపాతియా? చర్చ, 1—00 మహిళా సమాజం, పొదుపు: మదుపు ప్రసంగం, 1—30 వి. ఆర్. ఆఠవాలే: తుమ్రి, 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ బి వలె, 2—20 హైదరాబాద్ బి వలె, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ప్రస్తుతాంశం, 7—00 తె. వా., 7—30 హైదరాబాద్ బి వలె, 8—00 ప్రవాసి నాటిక, 8—30 మహమ్మద్ జీల్ హసన్: సితార్, 10—15 మహమ్మద్ జీల్ హసన్: సితార్.

హైదరాబాద్ - బి 89.42 మీ

మధ్యాహ్నం: 11—40 హైదరాబాద్ ఎ వలె, 12—10 బి. రాజలక్ష్మి, 2—00 వాతావరణ సూచన, కె. ఆర్. సుబ్రహ్మణ్య అయ్యర్, సాయంత్రం: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 కె. ఆర్. సుబ్రహ్మణ్య అయ్యర్, 8—00 హైదరాబాద్ ఎ వలె, 8—30 లయవిన్యాసం, 9—25 విరామ సంగీతము, 9—45 వయొలిన్.

విజయవాడ-357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 చతురంగం కదంబ కార్యక్రమము, 7—30 శిష్ట్లప్రభాకర కృష్ణమూర్తి శాస్త్రి, మధ్యాహ్నం: 11—30 రాష్ట్ర గానం, 12—10 వార్తలు — వ్యాఖ్యలు, 12—20 గానసుధ, 12—30 కార్మికుల కార్యక్రమము కుటుంబనియంత్రణ ప్రసంగం, 1—30 ఫిల్మ్ సంగీతం, 1—50 తె. వా., సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 నేటి విశేషము, 6—20 గ్రామస్థుల కార్యక్రమము గ్రామ రక్షణ—శ్రామికబ్యాంకులు, ప్రజల సహకారం ప్రసంగం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 డాక్యుమెంటరీ సమీక్ష, 7—40 విరామ సంగీతం, [illegible]5 లలిత సంగీతం, 8—30 వాద్య బృందం [illegible] వణివారం, 9—45 లలిత సంగీతం, శిష్ట్లప్రభాకర కృష్ణమూర్తి శాస్త్రి.

[illegible]న్ - ఎ 416.7 మీ

[illegible] 7—30 ఎస్. బాలచందర్: మధురగీతం, మధ్యాహ్నం: [illegible] పాఠశాలలకు, 1—30 [illegible] 50 వాతావరణ సూచన [illegible]: 5—30 వి. సుశీల, [illegible] 8—30 మద్రాస్ విరామ సంగీతం, 9—00 [illegible] (9—30 నుండి వరకు [illegible] గూడా), [illegible]: [illegible], సమర్పణ: [illegible] అయ్యర్, 9—45 ఎస్. మోహన [illegible], 10—30 వాతావరణ [illegible] సమాప్తి.

మద్రాస్ - బి 211.3 మీ

ఉదయం: 6—45 మద్రాస్ ఎ వలె, [illegible]—00 తె. వా., 7—15 వాద్యగోష్ఠి, మధ్యాహ్నం: 12—00 కార్మికుల కార్యక్రమం, 12—30 మద్రాస్ ఎ వలె, 1—00 కదంబం, 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధురగీతం, సాయంత్రం: 6—50 కదంబం, 7—00 తె. వా., 7—15 బృందగానం, 7—30 నెల్లికుప్పం పి. జి. రత్నప్ప, 7—45 స్వీయకవిత అనిసెట్టి సుబ్బారావు, 8—00 ప్రవాసినాటకం, 8—30 వి. సుశీల.

రేపల్లెలో సత్యాగ్రహం

రేపల్లె, మార్చి 1:—రేపల్లె నియోజకవర్గ శాసన సభ్యుడు శ్రీ కొరటాల సత్యనారాయణ నాయకత్వమున 5వ సత్యాగ్రహ దళం తాలూకా ఆఫీసువద్ద ఆదవపు శిస్తు రద్దు చేయుమని మొదలైన వివాదములతో, సత్యాగ్రహం జరిపినారు. ఇందులో ప్రజాపార్టీ శ్రీ వి. అచ్యుతరావు వున్నారు. (మ. వి.)

అమలాపురంలో

అమలాపురం, మార్చి 1:— అధికభూమి శిస్తు పన్నుకు నిరసనగా రిపబ్లికన్, కమ్యూనిస్టు పార్టీలకు చెందిన 72మంది స్థానికరెవిన్యూ డివిజనల్ ఆఫీసువద్ద శాంతంగా సత్యాగ్రహం చేశారు. ఈ దళాలకు నాయకులు శ్రీయుతులు ఆదినారాయణ, వై. రామస్వామి, జి. నారాయణ మూర్తి (పెదండరీదీ శిరివల్లె), పి. హెచ్. కృష్ణమూర్తి (భీమ్యేరు), కె. రామచంద్రరావు (దొత్తరమూడి) డి. తులసిరావు (భట్నవిల్లి).

అమలాపురము, ఫిబ్రవరి 28:— భూమిశిస్తు సత్యాగ్రహం సందర్భంలో 25 వ తేదిని 12 గురు "వలంటీర్లు" డిప్యూటీ కలెక్టరు ఆఫీసర్ యెదుట కొంతకాలం ప్రదర్శన జరిపి శాంతియుతముగ వెళ్లిపోయారు. (మ. వి)

శ్రీ పరుచూరు కృష్ణమూర్తి మృతి

రేపల్లె, ఫిబ్రవరి 28:—బేతపూడి వాస్తవ్యుడు (శ్రీ పరుచూరు) కృష్ణమూర్తి (54) కొంతకాలం నుంచి అస్వస్థతగావుండి మొన్న గుంటూరు ఆసుపత్రిలో మృతిచెందగా ఆయనను స్వగ్రామం తీసుకువచ్చి ఆయనకు దహన సంస్కారములు జరిపినారు. ఈయన లోగడ తాలూకా కాంగ్రెసు కార్యదర్శిగా పనిచేసినారు. ఈయనకు భార్య, ముగ్గురు మగ పిల్లలు, ఇద్దరు ఆడపిల్లలు వున్నారు.

'దేశసేవకు అవకాశాలు ప్రతి పౌరునికి కలవు'

గుంటూరు లయన్స్ క్లబ్‌లో వివరణ

గుంటూరు, ఫిబ్రవరి 29:— తమ శక్తికొలదీ దేశసేవ చేయగలిగే అవకాశాలు ప్రతివారు కల్పించుకోవాలని, అందుకు సంసిద్ధులయి వుండాలని అంతర్జాతీయ లయన్స్ క్లబ్ కౌన్సిలర్ శ్రీ ఎం. ఆర్. శాస్త్రి యిక్కడ ఉద్బోధించారు.

ఆయన మెడికల్ కాలేజీలో జరిగిన లయన్స్ క్లబ్ మూడవ ఛార్టర్ వార్షికోత్సవంలో ప్రసంగించారు.

ప్రారంభంలో క్లబ్ అధ్యక్షుడు శ్రీ మద్ది ప్రహ్లాద సుదర్శనం స్వాగతం చెప్పారు. క్లబ్ కార్యదర్శి శ్రీ బి. తాతయ్య చౌదరి నివేదిక చదివారు. క్లబ్ సభ్యులసంఖ్య త్వరలో 50 కి పెరుగగలదని, సంస్థ ఈ సంవత్సరం మహిళలకు కుట్టుపని శిక్షణ తరగతులు నిర్వహించిందని, ఉన్నత పాఠశాలల, కళాశాలల విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు యిచ్చిందని, ఎన్. సి. సి. లో ఉత్తమ కాడెట్లకు బహుమతులు యిచ్చిందని నివేదికలో పేర్కొన్నారు.

నిధి సేకరణోద్యమంలో ఎక్కువ సొమ్ము సేకరించగలిగిన శ్రీ ఎం. రంగనాధశౌరి (క్లబ్ ఉపాధ్యక్షుడు) కి ప్రత్యేక బహుమతి యివ్వబడింది.

జోనల్ చైర్మన్ శ్రీ కె. వి. గోపాలస్వామి ప్రసంగిస్తూ గుంటూరు క్లబ్ రీతుంతులతో కూడినదని అభివర్ణించారు.

కళాశాలల విద్యార్థినీ విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు యిచ్చినందుకు ఆయాకళాశాలల పాఠశాలల తరపున గుంటూరు హిందూ కళాశాల తాత్కాలిక ప్రిన్సిపాల్ శ్రీ ఫి. వి. రమణారావు, సెంటు జోసెఫ్ స్కూల్ ప్రిన్సిపాల్ కుమారి రాజేశ్వరి మాథ్యూస్ కృతజ్ఞత చెప్పారు. ఉపాధ్యక్షుడు శ్రీ ఒ. కె. వరదరావు వందన సమర్పణ చేశారు.

సంగీతనాటక సదస్సు

గుంటూరు జిల్లా సంగీత నాటక సదస్సు, సమాచార, పౌరసంబంధశాఖ ఆధ్వర్యాన "కాదండయ్య హాలులో రెండురోజులపాటు జరిగింది. సదస్సుకు జిల్లాజడ్జి శ్రీ ఎ. డి. వి. రెడ్డి అధ్యక్షత వహించారు. హిందూ కళాశాల తాత్కాలిక ప్రిన్సిపాల్ శ్రీ పి. వి. రమణారావు ప్రారంభోత్సవం చేశారు.

ఆయన ప్రసంగిస్తూ విద్యార్థులు స్వతంత్ర నాటకాలు రచించాలని వారే పోటీలను నిర్వహించాలని అందువల్ల వారిలో సృజనాత్మకశక్తి పెంపొందగలదని చెప్పారు. విద్యార్థులలో క్రమశిక్షణ అభివృద్ధి పరచడం మిక్కిలి అవసరమని శ్రీ ఎ. వి. రెడ్డి వక్కాణించారు.

దిగువ నుదహరించిన నాటకాలకు బహుమతులివ్వబడినవి:

వేటపాలెం బి. బి. హెచ్. స్కూలు ప్రదర్శించిన స్వతంత్రభారత్‌కు ప్రథమ బహుమతి మాచర్ల జడ్. పి. స్కూలు ప్రదర్శించిన 'జైహింద్'కు ద్వితీయ బహుమతి.

పాటపాటలంలో మొదటిబహుమతి నరసరావుపేట హార్ట్ హైస్కూలు సంపాదించింది. పొన్నూరు జడ్. పి. హైస్కూలుకు రెండవ బహుమతి లభించింది.

శ్రీ కొండూరు వెంకటేశ్వరరావు, శ్రీ ఆర్. జయప్రద జిల్లా జడ్జీలుగా నియమించబడిన సందర్భంగా గుంటూరు బార్ సంఘ కార్యవర్గం సమావేశమై నూతన జడ్జీలను అభినందిస్తూ తీర్మానం చేశారు.

తాటిపంచదార సిరప్ కేంద్రం ప్రారంభం

ఊనగట్లలో

నిడదవోలు, మార్చి 1:—నిడదవోలుసమీప గ్రామం ఊన గట్లలో అమ్మి గుంట చెరువువద్ద తాటి పంచదార సిరప్ కేంద్రానికి రాష్ట్ర తాటి బెల్లం సహకార పరిషత్ అధ్యక్షుడు శ్రీ డి. వి. చలపతి ప్రారంభోత్సవం చేశారు. తాటిబెల్లం పరిశ్రమలో ఊనగట్ల గ్రామంపేరు భారతదేశంలోనే చాలప్రాముఖ్యత వహించినదనీ, ఇక్కడ తాటి పంచదార తయారీకి కావలసిన సదుపాయాలు అన్ని వుండడం వల్ల రాష్ట్ర ఫెడరేషన్‌వారు ఇక్కడ రోజుకు ఒక టన్ను తాటి పంచదారను ఉత్పత్తి చేసేప్లాంటును నెలకొల్పుతున్నారనీ, ఆయన అన్నారు.

శ్రీ బొల్లారాజు, దొంగ ధర్మరాజు, తొర్లపాటి రామస్వామిగార్లు పంచాయతీప్రెసిడెంటు శ్రీ బూరుగుపల్లి సూరన్న, వారణాసి సుబ్బారావు అతిథులకు స్వాగతం చెప్పారు. రాష్ట్ర తాటి బెల్లం ఫెడరేషన్ డిప్యూటీరిజిస్ట్రారు—కార్యదర్శి శ్రీ కె. గిరిరెడ్డి, వి. శీతారామయ్య, పి. సుందరేశ్వరరావు, వి. సుబ్బారావుగార్లు, పంచదారప్లాంటు సూపరింటెండెంటు శ్రీ జి.వి. డేనియల్, రాష్ట్ర తాటి బెల్లం అర్గనైజరు శ్రీ ఎస్. పి. రామమూర్తి కూడ ప్రసంగించారు. (మ. వి.)

మంచిలి రైల్వేస్టేషన్‌కు విద్యుద్దీపాల సౌకర్యం

భీమవరం, ఫిబ్రవరి 28:— నిడదవోలు—నర్సాపూర్ సెక్షన్‌లోగల "మంచిలి" రైల్వే స్టేషన్‌లో క్రొత్తగా వేసిన విద్యుద్దీపాలకు దక్షిణ రైల్వే జోనల్ టైంటేబిల్ కమిటీ సభ్యుడు శ్రీ మద్దాల రాజారావునాయుడు 26 వ తేదీని ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు మంచిలి పంచాయతీ బోర్డు ప్రెసిడెంట్ శ్రీ భావరాయలుగారు అధ్యక్షత వహించారు. స్టేషన్‌లో అనేక సౌకర్యాలు కలుగజేయటానికి కృషిచేసి తోడ్పడిన శ్రీ రాజారావునాయుడుకు కృతజ్ఞత తెలియజేస్తూ స్టేషన్‌కు హైలెవెల్ ప్లాట్‌ఫారం, ప్లాట్‌ఫారం షెల్టర్, పాసింజరు హాలు వృద్ధి, స్టేషన్ రోడ్డు వెడల్పు కలుగజేయాలని శ్రీయుతులు పి. రామమూర్తి, వి. మార్కండేయులు, రామరాజు, శ్రీనాధవడయార్, ప్రసంగించారు. గ్రామస్థుల తరఫున శ్రీ పెన్మెడ శ్రీమన్నారాయణ సాగతపత్రం సమర్పించారు. శ్రీ నాయుడ్ (ఎ. ఎస్. పి.) వందన సమర్పణ చేశారు (మ. వి.)



గుంటూరు బాపూజీ కమిటీ హైస్కూలులో సిబ్బి ఆర్టిస్టులు కుమారి జమున, శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు, శ్రీ ఘంటసాలకు సన్మానం జరిగిన సందర్భంలో తీసిన ఫోటో

కొవ్వూరు మెహర్‌స్థాన్ పట్ల ఆస్ట్రేలియా నివాసిని శ్రద్ధ

కుమారి ఫిలిప్స్ సందర్శన

కొవ్వూరు, మార్చి 1:—ఇక్కడి మెహర్‌స్థాన్ ప్రథమ వార్షికోత్సవం, మెహర్ బాబా 70వ జన్మదినోత్సవం నాల్గు రోజులు వైభవంగా జరిగాయి. మెహర్‌బాబా బోధలనుగురించి శ్రీ జోగిమహర్షి ఆనందభారతి ప్రసంగించారు. మెహర్ బాబా ప్రశాంత ప్రభలు యుగయుగాలకు వెలుగు దివ్వెలని ఆయన ప్రవచించారు.

ఆస్ట్రేలియా నివాసి కుమారి ఫిలిప్పుయిక్కడి మెహర్‌స్థాన్ సందర్శింప వచ్చారు.

మెహర్‌స్థాన్ అతిథి గృహ నిర్మాణార్థం శ్రీ కోడూరి కృష్ణారావు విరాళ మిచ్చారు. ఆ గృహనికి కుమారి ఫిలిప్పు శంకు స్థాపనోత్సవం కావించారు. ఇక్కడి మెహర్‌స్థానును లక్ష్యాపాయలు వెచ్చించి శ్రీ కృష్ణారావు నిర్మించారు.

ఈ జన్మ దినోత్సవ శుభ సమయమందు కుమారి ఫిలిప్పు దీన దరిద్రులకు వస్త్రదానం చేశారు. దరిద్ర నారాయణ సమారాధన కూడా జరిగింది.

శ్రీయుతులు స్వామి సత్యప్రకాశ్, పి. రామలింగేశ్వరరావు, శంకర్ రామారావు ప్రభృతులు ప్రసంగించారు. బాలికలు 'మెహర్ లీలలు' అనే నాటకాన్ని ప్రదర్శించారు. బాబ సందేశం చదవబడింది. (మ. వి.)

తెనాలితాలూకా ప్రాథమికోపాధ్యాయుల సంఘ కార్యవర్గం

తెనాలి, ఫిబ్రవరి 29:— తెనాలితాలూకా ప్రైవేటుప్రాథమికోపాధ్యాయులసంఘ సర్వసభ్య సమావేశం ఇక్కడ రాష్ట్రసంఘాధ్యక్షులు శ్రీ లక్కవరం వీరభద్రరావు అధ్యక్షతన జరిగింది.

నూతన సంవత్సరానికి క్రొత్త కార్యవర్గం ఎన్నుకోబడింది:

శ్రీ వర్లు వెంకటరత్నమాణిక్యరావు—అధ్యక్షులు, శ్రీ పోలవరపు సత్యనారాయణరావు, శ్రీ కారె సుబ్రహ్మణ్యం—ఉపాధ్యక్షులు, శ్రీ వీలి కనకరామచంద్రరావు—ప్రధానకార్యదర్శి, శ్రీ రామచంద్ర అగర్వాలా, శ్రీ సయ్యద్‌వజీర్—సహాయకార్యదర్శులు, శ్రీ భీమరాజనారాయణరావు—కోశాధికారి, శ్రీ వీలి ముకుందరావు—ఎక్జిక్యూటివ్ మెంబరు. (మ. వి)

శ్రీ గుంటక నర్సయ్యపంతులుకు అభినందన గ్రంథ సమర్పణ

హైదరాబాద్, ఫిబ్రవరి 28:— చేనేత ఉద్యమ పితామహ శ్రీ గుంటక నర్సయ్య పంతులుకు అభినందన గ్రంథము, విద్యానిధి సమర్పణ శ్రీ బత్తిని పొట్టెన్న అధ్యక్షతలో జరిగింది. డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు చేనేత నాయకులు కార్యకర్తలు పెక్కుమంది సభలో పాల్గొన్నారు.

షష్ఠిపూర్తి ఉత్సవ కమిటీ అధ్యక్షులు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ సభాగతులకు స్వాగతం చెప్పారు.

శ్రీ నరసయ్యకు నూతన వస్త్రాలు అభివందన గ్రంథము బహూకరింపబడినవి. తర్వాత వివిధ సంస్థల తరుపున పుష్పహారాలుసమర్పింపబడినవి.

డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు, శ్రీ నరసయ్య చేనేత పరిశ్రమకు చేసిన సేవను ప్రశంసిస్తూ పెక్కు విషయాలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఇంకా, కేంద్ర చేనేత సహకారసంఘాధ్యక్షులు శ్రీ పవార్ విఠలరావు మాజీ ఎం. ఎల్. ఏ. శ్రీ రాంగోపాల్‌రెడ్డి, శ్రీ గంటి పున్నయ్య తదితరులు శ్రీ నరసయ్య పంతులు గుణగణాలను ప్రస్తుతించారు.

శ్రీ గుంటక నర్సయ్య పంతులు కృతజ్ఞత చెప్పారు.

బొబ్బిలిలో కాలేజీ వారికోత్సవం

బొబ్బిలి, ఫిబ్రవరి 28:— ఇక్కడ శ్రీ ఆర్. యస్. ఆర్. కె. రంగారావు కాలేజి రెండవ వార్షికోత్సవము జిల్లా కలెక్టర్ శ్రీ మురళీధరరావు అధ్యక్షతను జరిగింది. ప్రిన్సిపాల్ శ్రీ జి. సుబ్బిరెడ్డి కాలేజి సాంవత్సరిక నివేదికను చదివారు. విద్యార్థిసంఘం నివేదిక కాలేజి ప్లానింగ్ ఫోరం నివేదికను విద్యార్థిసంఘ ప్రెసిడెంటు శ్రీ వి. కె. అప్పారావు చదివారు.

శ్రీ వి. వి. నంగమేశ్వరరావు, శ్రీ వంగపండ లక్ష్మినాయుడు (కాలేజి తెలుగు లెక్చరరు) ప్రసంగించారు. కాలేజి కమిటీ ఉపాధ్యక్షుడు శ్రీ చెలికాని అచ్యుతరావు బహుమతులు పంచారు. విద్యార్థులచే నాటిక ప్రదర్శనలు జరిగాయి.

చరిత్రోపన్యాసకుడు శ్రీ చంద్రమవులి వందన సమర్పణ చేశారు. (మ. వి.)

'గ్రామీణ ప్రజలసేవ ఆంధ్రబ్యాంకుఆదర్శం'

జనరల్ మేనేజరు ప్రసంగం

పాలకొల్లు, మార్చి1:— ఆంధ్ర బ్యాంకు జనరల్ మేనేజరు శ్రీ టి. ఆర్. భగత్ యిక్కడకు వచ్చిన సందర్భంలో ఆయనకు స్థానికరైసు మిల్లర్లు, వర్తకసంఘం స్వాగతపత్రం సమర్పించారు. నూరు శాఖలతో 'ఏ' తరగతి బ్యాంకుగా వుండగలదని, ప్రస్తుతం బ్యాంకులలో డిపాజిట్లు 22 కోట్ల రూపాయల వరకు వున్నాయని ఆయన అన్నారు. బ్యాంకు వ్యవస్థాపకుడు స్వర్గీయ శ్రీ పట్టాభి సీతారామయ్య కృషికి ఆయన నమస్సులు అర్పించారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ చోడిశెట్టి సూర్యారావు(మున్సిపల్ చైర్మన్)అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ భూపతిరాజు రామచంద్రరాజు, వర్తక సంఘం అధ్యక్షుడు శ్రీ బొండాడ వెంకటరాజు గుప్త వర్తకులకు వలసిన సహాయ సంపత్తులను విరివిగా అందించాలని శ్రీ భగత్‌ను కోరారు.

గ్రామీణ ప్రజలసేవయే తమ బ్యాంకు ఆదర్శమనీ రెండవ పంటకు ఋణాలుస్వానికి బ్యాంకు శాఖ యీయాకలదని శ్రీ భగత్ అన్నారు. కొబ్బరికాయ, వేరుసెనగ వ స్త్రాల పైన బ్యాంకు ఋణాలు యీయ కలదని కూడా ఆయన వక్కాణించారు. పాలకొల్లు వర్తకుల వ్యాపార పద్ధతులను ఆయన అభినందించారు. శ్రీ ఒద్దేపల్లి నాగేశ్వరరావు కృతజ్ఞత చెప్పారు.

కేరళలో ఆంధ్రాబ్యాంకు

స్థాపనకు అనుమతి నిరాకరణ

(మన విలేఖరి)

నిడదవోలు, ఫిబ్రవరి 28:—ఆంధ్రబ్యాంక్ జనరల్ మేనేజర్ శ్రీ టి. ఆర్. భగవత్ 26వ తేదీని నిడదవోలు వచ్చారు. ఆ సందర్భంలో, ఆయన గౌరవార్థం నిడదవోలు రైసుమిల్లర్ల సంఘం విందు చేసింది.

ఈ సందర్భంలో జరిగిన సభకు పి. డబ్ల్యు. డి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ ఎ. సత్యనారాయణ అధ్యక్షత వహించారు. శ్రీ ఎస్. వి. వి. ఆర్. ఆంజనేయులు శ్రీ భగత్‌ను సభికులకు పరిచయం చేశారు. శ్రీ కొత్తపల్లి రామారావు, సరియైన బ్యాంకింగు సౌకర్యములు లేనందున వర్తకులు పడుతున్న యిబ్బందులను గురించి స్థానిక బ్యాంకు భవనం పెంపుదలను గురించి, దక్షిణాదిని కేరళలో స్థానికవర్తకుల సౌకర్యార్థం బ్యాంకు అవశ్యకతను గురించి చెప్పారు.

శ్రీ భగత్ మాట్లాడుతూ కేరళలలో ఆంధ్ర బ్యాంకు బ్రాంచిని పెట్టడానికి రిజర్వుబ్యాంకు అనుమతినివ్వలేదనీ, త్వరలో కలకత్తాలోనూ, కటక్‌లోను ఆంధ్రబ్యాంకు బ్రాంచిలను తెరుస్తున్నామనీ చెప్పారు. స్థానికంగా వర్తకులకు అవసరమైన బ్యాంకు సౌకర్యాలను ఎక్కువగా అందుబాటులో ఉండేటట్లు చూడగలమని వాగ్దానమిచ్చారు.

నరసరావుపేట బియ్యంవర్తకుల సంఘం కొత్త కార్యవర్గం

నర్సరావుపేట, ఫిబ్రవరి 28 :— నర్సరావుపేట బియ్యం వ్యాపారస్థుల సంఘం శ్రీ ఎస్. గోపాలరత్నం అధ్యక్షతన సమావేశమై, కార్యసభ్యులనుఎన్ను కొన్నది. అధ్యక్షుడు శ్రీ వి. ఆదినారాయణ, ఉపాధ్యక్షుడు శ్రీకొలిసెట్టి మహానంది, కార్యదర్శి కె. శివలక్ష్మి మహానంది, ఉపకార్యదర్శి శ్రీ కె. మల్లికార్జునరావు, కోశాధికారి యం. దేవరామలింగం.

మల్కిపురంలో మెహర్ బాబా జన్మదినోత్సవం

రాజోలు, ఫిబ్రవరి 29:— అవతార్ మెహర్ బాబా 70 వ జన్మదినోత్సవం మల్కిపురం మెహర్‌సెంటర్ ఆధ్వర్యమున ఎ. ఎస్. డి. టి. హైస్కూలు ఆవరణలో 25 వ తేదీని జరిగింది. స్కూలు గౌరవకార్యదర్శి శ్రీ మంగెన సత్యనారాయణమూర్తి సభకు అధ్యక్షత వహించారు. సెంటర్ అధ్యక్షుడు శ్రీ కొట్టి జగన్నాధరావు హెడ్మాష్టర్ శ్రీ ప్రయాగ సూర్యనారాయణమూర్తి, శ్రీ కె. శ్రీరామమూర్తి ప్రభృతులు ప్రసంగించారు.

డాక్టర్ సాలమన్‌కు అభినందనలు

చీరాల, ఫిబ్రవరి 28:— పేదలపాలిటి మిత్రుడు అని చెప్పుకొనే డాక్టర్ ఎ. వి. సాలమన్ 50 వ జన్మదినోత్సవ సందర్భంలో మిత్రులు, ఆయన నర్సింగ్‌హోమ్ సిబ్బంది ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఆసందర్భంలోనే ఆయన నిర్వహిస్తున్న "'నవ్‌డేస్కూలు" ఎనిమిదవ వార్షికోత్సవంకూడా జరుపబడింది. సభకు శ్రీ జోసెఫ్ అధ్యక్షత వహించారు. డాక్టర్ శ్రీమతి ఆర్. సి. సాలమన్ నవ్‌డేస్కూలు విద్యార్థులకు బహుమతులు పంచిపెట్టారు.

మంత్రిమండలిలో హరిజనులకు స్థానం

ముఖ్యమంత్రికి శ్రీ నాగప్పవిజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 1 :— హరిజనులకు, నిమ్నజాతులకు, వెనుకబడిన తరగతులకు కాంగ్రెసులెజిస్లేచరుపార్టీలో వారికిగలసంఖ్యాబలాన్ని ప్రాతిపదికగా తీసుకుని మంత్రిపదవులను కేటాయించాలని మాజీ పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎస్. నాగప్ప నిన్న ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డికి ఒక విజ్ఞప్తి అందజేశారు.

రాయలసీమ, సర్కారుల, తెలంగాణాప్రాంతాలకు ప్రాతినిధ్యం లభించేటట్టుగా ముగ్గురు హరిజనులను మంత్రిమండలిలో చేర్చుకోవలసిందిగా వారు ముఖ్యమంత్రిని కోరారు.

మోరిలో పశువుల ఆస్పత్రి నూతన భవన ప్రవేశోత్సవం

రాజోలు, ఫిబ్రవరి 28:— మోరిలో గ్రామాభ్యుదయ సంఘం ఆధ్వర్యమున నిర్మింపబడిన పశువుల ఆసుపత్రి నూతన భవన ప్రవేశోత్సవం రాజోలు పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ మంగెన వేణుగోపాలంచే 22 వ తేదీన పుదయం జరుపబడింది.

ఈ సందర్భంలో శ్రీ వేణుగోపాలం అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. శ్రీ యేనుముల సత్యనారాయణమూర్తి ఆదాయ వ్యయాలను వ్యక్తపరుస్తూ యీ భవన నిర్మాణమునకు రు. 18,000 వ్యయమయిందని చెప్పారు. ఆసుపత్రికి గల విశాలస్థలమునకు ప్రహరీ నిర్మాణమునకు ఆసుపత్రి అభివృద్ధికి సమితి సహాయాన్ని ఆయన అర్థించారు. శ్రీ సీతారామలింగేశ్వర స్వామి ఆలయం మేనేజింగ్ ట్రస్టీ శ్రీ జాన వీరభద్రయ్య గ్రామాభ్యుదయ సంఘ కృషిని ప్రశంసించారు. శ్రీయుతులు కుందేం సత్యనారాయణమూర్తి కొట్టి జగన్నాథరావు, యిదివరకిక్కడ పశువుల డాక్టర్‌గా పనిచేసిన శ్రీ [illegible] వెంకటరత్నం, శ్రీగోపరాజామందరరావు ప్రభృతులు ప్రసంగించారు. [illegible] డాక్టర్ శ్రీ వెంకటేశ్వరరావు ధన్యవాదా లర్పించారు.

గోవిందపుర గ్రంథాలయ భవన ప్రారంభోత్సవం

నర్సరావుపేట, ఫిబ్రవరి 28:— నాదెండ్ల పంచాయతీ సమితి గోవిందపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రంథాలయ భవనానికి జిల్లా కలెక్టర్ శ్రీ వి. శ్రీనివాసాచారి 24 వ తేదీన ప్రారంభోత్సవం చేశారు. రాజ్యసభ సభ్యులు, జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ కాసు వెంగళరెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

కలెక్టర్ శ్రీ శ్రీనివాసాచారి ప్రసంగిస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను గ్రామీణ ప్రజలు తెలుసుకొని ప్రభుత్వంతో సన్నిహిత సంబంధం ఏర్పరచుకోవడానికి గ్రంథాలయాలు సాధనాలని అన్నారు. శ్రీ ములుకుట్ల తిరుపతిరాయుడు వందన సమర్పణ చేశారు.

భీమనపల్లి పంచాయతీకి రు. 1000 లు బహుమతి

అమలాపురం, ఫిబ్రవరి 28:— ఉత్తమ పంచాయతీగా భీమనపల్లిగ్రామం ఎన్నికైన సందర్భంలో, భీమనపల్లి పంచాయతీ అధ్యక్షుడు శ్రీ పీరంగు కుక్కుటేశ్వరరావుకు, రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ వి. వెంకటేశ్వరరావు రు 1,000 ల చెక్కును అందజేశారు.

ఈ సందర్భంలో జరిగిన సమావేశానికి శ్రీ వి. వెంకటేశ్వరరావు అధ్యక్షతవహించారు. శ్రీ ఎ. సుబ్బారావు సభాగతులకు స్వాగతంచెప్పారు.

శ్రీ నూకల వెంకట రత్నం, శ్రీ ఫ్రాంక్లిన్, శ్రీ వి. జగన్నాధరావు, శ్రీ ఆకెళ్ళ సుబ్బారావు ప్రసంగించారు.

ప్రారంభంలో భీమనపల్లి పంచాయతీగ్రంథాలయంపై అంతస్థుకు రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ ప్రారంభోత్సవం చేశారు.

బట్టలు నూలు వర్తక సంఘం కార్యవర్గం

పాలకొల్లు, మార్చి 1:— పాలకొల్లు బట్టలు నూలువర్తకసంఘం 19 వ వార్షికోత్సవం శ్రీ అవ్వం నరసింహమూర్తి అధ్యక్షతన జరిగింది. శ్రీ అత్యం మామిళ్లయ్య వార్షికనివేదిక సమర్పించారు. శ్రీయుతులు బంగారు రామారావు, బంగారు చిననరసింహారావు, కారుమూరి రామగోపాల సుబ్రహ్మణ్యం తదితరులు ప్రసంగించారు.

నెం 16, 18 రుల రైలు కార్లు నరసాపురం వరకూ నడిపించాలని, పురపాలకసంఘాలకు అక్టాయిపన్ను విధించరాదని కోరుతూ తీర్మానించారు.

శ్రీయుతులు బంగారు రామారావు అధ్యక్షుడు, కారుమూరి రామగోపాల సుబ్రహ్మణ్యం ఉపాధ్యక్షుడు, అవ్వంమామిళ్లయ్య కార్యదర్శి, సాలన గంగరాజు, కారుమూరి సత్యనారాయణమూర్తి (సహాయకార్యదర్శులు) కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. బీదలకు వస్త్రదానం చేశారు. (మ. వి.)

తాటిపాకనుంచి జైనదేవుని తరలింపు?

(మన విలేఖరి)

రాజోలు, ఫిబ్రవరి 29:—రాజోలు తాలూకా తాటిపాక గ్రామంలో పూర్వకాలంనుండి వున్న జైన విగ్రహాన్ని యిప్పుడు కదిపి తీసుకునివెళ్ళాలనే సంకల్పం ప్రభుత్వానికి కలిగినట్లు తెలుస్తున్నది. జైనమత ప్రాబల్యం యీ ప్రాంతంలో వుండే దన్నదానికిది ప్రత్యేక తార్కాణంగా ఉంటున్నది.

ఈ విగ్రహం గ్రామమధ్యగా శ్రీ లక్కింసెట్టి వెం నర్సయ్య యింటి ప్రక్కనే వున్నది. యిది యెప్పటినుండి వున్నదనే ప్రశ్నకు జవాబు లేనేలేదు. కాగా క్రీస్తు పూర్వమే యిది ఆవిర్భవించి ఉంటుందనవచ్చును.

ఈ విగ్రహం నాభివద్దనుండి మాత్రమే కనుపిస్తున్నది. అది ఆరు అడుగులకు పైబడి వున్నది. భూమిలో మరొక ఆరు అడుగులు వుండవచ్చునంటున్నారు.

అధికారరీత్యా జరుగుతున్న దర్యాప్తునుబట్టి విగ్రహమును పైకి తీయుటకు పురాతత్త్వ పరిశోధకశాఖ కృషి సలుపవలసి యున్నదని తెలుస్తున్నది. బౌద్ధ సాంప్రదాయాలకు ప్రముఖస్థానంగా ప్రసిద్ధి కెక్కిన ఆదుర్రు వలెనే తాటిపాక కూడా జైనకాలంలో ఉన్నతస్థానం పొందిఉండవచ్చునన్న అభిప్రాయం ఆముఖవర్గాలలో లేకపోలేదు.

రాజమహేంద్రవరంలో ఏదో ఒక ముఖ్యస్థలంలో యీ విగ్రహమును అలంకరింపజేయాలనే అభిలాష ప్రభుత్వ పురాతత్త్వ శాఖకు కలిగివున్నట్లు చెబుతున్నారు. ఐతే, తరతరాలుగా, యుగ యుగాలుగా వున్న యీ విగ్రహమును పెకలించితీసుకొని వెళ్ళుటకు పౌరులు ఏమీ సుముఖంగా లేరు.

హిందూకళాశాల విద్యార్థిసంఘం ఆమంత్రణోత్సవం

బందరు, ఫిబ్రవరి 28:— హిందూకళాశాల విద్యార్థిసంఘ ఆమంత్రణోత్సవం కాలేజి ఆడిటోరియంలో జరిగింది.

సభకు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. గోరినాథ శాస్త్రి అధ్యక్షత వహించారు. శ్రీ కె. ఎస్. రామారావు బందరు డివిజన్ డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ ఆమంత్రణోపన్యాసం గావించారు.

విద్యార్థిసంఘ కార్యకలాపాలను అధ్యక్షులు స్థూలంగా సమీక్షించారు. సంఘం అధ్యక్షుడు శ్రీ ఎన్. గోపాలకృష్ణ స్వాగతం చెప్పారు. విద్యార్థులకు హితవాక్యాలు పలికారు. శ్రీ రామారావు తన ప్రసంగంలో ఎన్. సి. సి. వంటి శిక్షణ యువకులలో క్రమశిక్షణ అలవర్చటానికి ఎంతగానో తోడ్పడగలదన్నారు.

విద్యలోను, వర్తనలోను హెచ్చు ప్రమాణాలను సాధిస్తున్న హిందూకళాశాలతో సంబంధమున్న అందరినీ అభినందించారు. విద్యార్థిసంఘ ఉపాధ్యక్షుడు శ్రీ రేణుకయ్య ప్రసంగం అనంతరం కె. జయలక్ష్మి, బహుమతి ప్రదానం గావించారు.

ప్రారంభంలో సంఘ కార్యక్రమ నివేదిక ప్రవేశపెట్టిన కార్యదర్శి శ్రీ పి. సురేష్ వందన సమర్పణ గావించారు.

స్థానిక హిందూ (కాలేజి) హయ్యర్ సెకండరీ స్కూలు విద్యార్థిసంఘం ఆమంత్రణోత్సవము జరిగెను. శ్రీ ఎ. లక్ష్మణస్వామి, హెడ్‌మాష్టర్ అధ్యక్షత వహించగా శ్రీ పువ్వాడ శేషగిరిరావు ఆంధ్ర జాతీయ కళాశాలలో, [illegible], [illegible] లకు హితవాక్య పురస్సరమైన ప్రసంగం గావించారు. కుమారి జయలక్ష్మి మున్సిపల్ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని బహుమతి ప్రదానం గావించారు.

శ్రీ నూరిపెద్ది కృష్ణమూర్తి జన్మదినోత్సవం

విజయవాడ, ఫిబ్రవరి 27:—శ్రీ నూరిపెద్ది కృష్ణమూర్తి 58వ జన్మదినోత్సవం స్థానిక వెంకటేశ్వరాలయంలో, భగత్‌సింగ్ సేవాదళం ఆధ్వర్యాన శివరాత్రినాడు జరిగింది.

సభకు శ్రీ నూకల రమ్మారావు అధ్యక్షత వహించారు. కవిగా కాంగ్రెస్ సేవకుడుగా [illegible]కుడుగా శ్రీ నూరిపెద్ది కృష్ణమూర్తి సేవాతత్పరతను కొనియాడుతూ, శ్రీ లొల్ల దక్షిణామూర్తి ప్రసంగించారు.

భగత్‌సింగ్ సేవాదళం శ్రీ కృష్ణమూర్తికి నూతన వస్త్రాలు బహూకరించింది.

వివాహ మహోత్సవాలు

పెనుగొండ, ఫిబ్రవరి 28:— పశ్చిమ గోదావరిజిల్లా పెనుగొండ వాస్తవ్యులు శ్రీ వరకాల హనుమంత సూర్యనారాయణమూర్తి (కరణం) జ్యేష్ఠపుత్రుడు శ్రీ పి. ఎస్. ఎ. జి. కృష్ణమూర్తికి, ఏలూరు తాలూకా తిరుమలంపాలెం కాపురస్థులు శ్రీ భోగరాజు వెంకట సుబ్బారావు ద్వితీయపుత్రిక చిరంజీవి సౌభాగ్యవతి ఇందిరకు కన్యాదాత ఇంట 27 వుదయము వివాహం జరిగింది.

విజయవాడ, మార్చి 1:— శ్రీ దూబగుంట సుబ్రహ్మణ్యంగారికుమారుడు శ్రీభాస్కరరావుకూ శ్రీ పొడూరి బలరామమూర్తిగారి కుమార్తె వి. సౌ. అనసూయకూ నేటి ఉదయం ఇక్కడ వివాహం జరిగింది.

ఈపూరు, ఫిబ్రవరి 27:— మంచికలపూడి వాస్తవ్యులు శ్రీ వేదాంతం శ్రీనివాసాచారి కుమారుడు శ్రీ మోహనకృష్ణ ప్రసాద్‌కు, యీపూరు వాస్తవ్యులు శ్రీదేవయజనం వెంకట రమణాచార్యులు కుమార్తె చిరంజీవి సౌభాగ్యవతి సుమతి శాంతకుమారికి ఈపూరులో 21వ తేదీన వివాహం జరిగింది.

పాలకొల్లు, ఫిబ్రవరి 27:— పాలకొల్లు మాజీ చైర్మన్ శ్రీ బోళ్ల వెంకట సుబ్బారావు మేనకోడలు తాటిపాక వాస్తవ్యులు శ్రీ బిక్కిన సత్యనారాయణమూర్తి కుమార్తె చిరంజీవి సౌభాగ్యవతి శేషాచంద్రవతికి, కాకినాడ వాస్తవ్యులు డాక్టర్ యన్. నారాయణమూర్తికి అన్నవరంలో వివాహం జరిగింది.

జె ఇంజనీరింగ్ కార్మికుల తీర్మానం

హైదరాబాద్, మార్చి 2:— కలకత్తా ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికులకు సానుభూతిగా స్థానిక జె ఇంజనీరింగ్ వర్కుస్ పనివారు ఈనెల 9 వ లాంతనవు సమ్మె చేయాలని నిర్ణయించారు.

హైదరాబాదు నగరంలో సమావేశాలపై నిషేధం

నగరపోలీసు కమీషనరు ఉత్తరువు

హైదరాబాద్, మార్చి 1 :— సోమవారం ఉదయకాలంనుంచి శనివారం అర్ధరాత్రి వరకు రాష్ట్ర శాసనసభా ప్రాంతంలో 5 గురు కాని, అంతకు మించిగాని, సమావేశం కారాదని నగర పోలీస్ కమీషనర్ హైదరాబాదు నగర పోలీసు చట్టం 22వ సెక్షన్ (ఉప నిబంధన 3) క్రింద ఒక ఉత్తర్వు జారీ చేశారు. ఈ ఉత్తర్వు రాష్ట్ర ప్రదేశ్ శాసనసభా భవనాన్ని చుట్టుకొనియున్న ఒక అరమైలు మేరకు వర్తిస్తుంది.

మత, వైవాహిక, మరణములకు సంబంధించిన వూరేగింపులకు ఈ ఉత్తర్వులు వర్తించవు.

విజయవాడ రైల్వేడివిజన్ వినియోగదార్ల సలహాసంఘం

భీమవరం, ఫిబ్రవరి 28:— దక్షిణరైల్వే డివిజనల్ రైల్వే వినియోగదారుల సలహాసంఘం (విజయవాడ డివిజన్) కు క్రిందివారు సభ్యులుగా నియమితులైనారు.

శ్రీ మద్దాల రాజారావునాయుడు (వీరవాసరం) శ్రీ కురికేటి రామకృష్ణమూర్తి (నరసాపురం) శ్రీమతి మనోరమ (విజయవాడ), శ్రీ మద్ది సుదర్శనం (గుంటూరు), శ్రీ కె. సూర్యరాజు (అనకాపల్లి), శ్రీ యమ్. అరవిందం (రాజమండ్రి) శ్రీ పి. వి. సుబ్బారావు (నెల్లూరు), శ్రీ ఆట్లూరి వెంకటరామయ్య (విజయవాడ), శ్రీ ఎస్. రావు (మచిలీపట్నం), శ్రీ నాగవరపు శేషగిరిరావు (రాజమండ్రి), శ్రీ సుబ్బారావు (హైదరాబాద్).



6313 TEL



ప్రాతినిధ్యంలేని ప్రదేశాలలో స్టాకిస్టులు, ఏజంట్లు కావలెను.
రాజా నిట్టింగ్ కంపెనీ, పో. బా. నం. 24, తిరుపూర్, ద. భ.

దిస్కిన్స్ అండ్ లెదర్స్ ప్రైవేట్ లిమిటెడ్,
కోయంబత్తూరు—2.
మా రిజిస్టర్డు ఆఫీసును
పెరియ నాయకన్ పాళయం
శ్రీ రామకృష్ణ విద్యాలయ పోస్టు
కోయంబత్తూరు జిల్లా
యందున్న మా ఫ్యాక్టరీ ఆవరణకు మార్చుచున్నామని
ప్రకటించుచున్నాము.
టెలిఫోన్ నం.38 (పెరియ నాయకన్ పాళయం) తంతి: CHAMOIS కోయంబత్తూరు
ఇక ముందు మీరు పంపగల ఉత్తర ప్రత్యుత్తరాలన్నిటికి దయచేసి ఈ మా క్రొత్త అడ్రసును గమనించండి.

ఫోన్: 34109



శ్రీ వేంకటేశ్వర లాడ్జి
బోర్డింగ్, లాడ్జింగ్ అండ్ రెస్టారెంట్ (శాకాహారము)
రాజభవన్‌రోడ్డు, లక్డీకాపూల్, హైదరాబాద్—ఆం. ప్ర.
లాడ్జింగ్ సెక్షన్ క్రొత్తగా నిర్మింపబడిన అనేక అంతస్థుల భవనంలో ఉంది.
అన్ని గదులకు స్నానపుగదులు చేర్చబడ్డవి * ఎయిర్ కూల్డ్
* పూర్తిగాఫర్నిష్ చెయ్యబడ్డవి * కేంద్రస్థానంలో ఉంది * అన్ని ప్రభుత్వ కచేరీలకు, సెక్రెటేరియట్, ఏ. జి. ఆఫీసు, శాసనసభ వగైరాలకు మిక్కిలి సమీపంలో ఉంది.



దక్షిణాఫ్రికాకు వాణిజ్య వాహనాల రాకపోకలపై ఆఫ్రికన్ రాజ్యాల నిషేధం

విదేశాంగ మంత్రుల సమావేశం నిర్ణయం

లాగోస్, మార్చి 2:— దక్షిణాఫ్రికాతో వర్తకంచేస్తున్న ఆఫ్రికన్ విమానాలు, నౌకలపై నిషేధం విధిస్తూ నిన్న ఇచ్చట ముగిసిన ఆఫ్రికన్‌రాజ్యాల సమైక్య సాధక సంఘం విదేశాంగమంత్రుల సమావేశం తీర్మానించింది.

దక్షిణాఫ్రికాతో వాణిజ్యం చేయడానికి బయలుదేరే విమానాలను, నౌకలను తమదేశ ప్రాంతాలమీదుగా పోనీయరాదని ఆఫ్రికన్ రాజ్యాలకు ఈ సమావేశం విజ్ఞప్తి చేసింది. దక్షిణాఫ్రికానుంచి తమ ప్రాంతాలమీదుగా ఉత్తరప్రాంతాలకు వెళ్లే దక్షిణాఫ్రికా నౌకలకు, విమానాలకు ఎట్టి సౌకర్యం కలిగించరాదనికూడా తీర్మానించింది. అంతేకాక, దక్షిణాఫ్రికాతో వాణిజ్యసంబంధాలను ప్రోత్సహించరాదని సైతం సమావేశం నిశ్చయించుకున్నది.

దక్షిణాఫ్రికా ప్రభుత్వం అనుసరిస్తున్న జాతివిచక్షణవిధానానికి నిరసనగా ఈ ప్రతీకార చర్యలు తీసికొనడం అవసరమైనదని సమావేశం తన తీర్మానంలో పేర్కొన్నది.

ఆఫ్రికన్‌రాజ్యాల శిఖరాగ్ర సమావేశం కయిరోలో జరగాలని సమావేశం సూచించింది. ఆఫ్రికాలో సమైక్యత సాధించడానికి సమావేశంలో ఎంతో ఉత్సాహం వెల్లివిరిసినదని, అన్ని సమస్యలపై ఏకాభిప్రాయం వ్యక్తమైనదని సమావేశానంతరం ప్రకటింపబడింది.

ఆఫ్రికాదేశాలన్నీ ఒకేఒకవిధమైన తటస్థ విధానాన్ని అనుసరించాలనే అంశాన్ని, ఆఫ్రికా రాజ్యాల మహాసభ జరగవలసిన అవసరాన్ని సమావేశం చర్చించినట్లు ప్రకటన పేర్కొన్నది. ఈవిధమైన ఏర్పాటులవల్ల మిత్రరాజ్యసమితిలో ఆఫ్రికాదేశాలన్నీ ఒకేఒకవైఖరి అవలంబించడానికి వీలుకలుగుతుందని పేర్కొనబడింది.

ఆఫ్రికారాజ్యాల మహాసభ ఎక్కడ ఎప్పుడు జరగవలసివుంటుందీ నిర్ణయించడంపై ఆఫ్రికా రాజ్యాల విదేశాంగమంత్రుల సమావేశం తిరిగి ఎచ్చట ఎప్పుడు ఏర్పాటుచేయాలనే అంశం ఆధారపడివుంటుందని చెప్పబడింది.

ఇంజనీర్లు దేశాన్ని సౌభాగ్యవంతంగా తీర్చిదిద్దాలి

విద్యామంత్రి శ్రీ చాగ్లా ఉద్బోధ

బొంబాయి, మార్చి 2:— ఇంజనీర్లు తమ విజ్ఞానాన్ని దేశానికి అంకితంచేసి, దేశాన్ని సౌభాగ్యవంతంగా తీర్చిదిద్దాలి అని కేంద్ర విద్యామంత్రి శ్రీ యం. సి. చాగ్లా నిన్న ఇక్కడ ఉద్బోధించారు.

ఇక్కడికి 20 మైళ్లదూరంలో గల పవై వద్ద సోవియెట్ యూనియన్ సహకారంతో కేంద్రప్రభుత్వం ప్రారంభించిన టెక్నాలజీ సంస్థలో స్నాతకోపన్యాసంచేస్తూ, తమచుట్టూ వున్న భౌతిక, సాంఘిక పరిసరాలనుమార్చే మహత్తరశక్తి ఇంజనీర్ల చేతులలో వున్నదని శ్రీ చాగ్లా అభిభాషించారు.

ఈ స్నాతకోత్సవంలో సోవియెట్ ప్రభుత్వ ఉన్నత, సెకండరీ విద్యాశాఖామంత్రి ప్రొఫెసర్ వి. పి. ఎలుటిన్‌కు డాక్టర్ ఆఫ్ సైన్స్ గౌరవ పట్టాను ఇచ్చారు.

ఈ సంస్థ రసాయనిక ఇంజనీరింగ్‌లో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ ప్రథమంగా ఒక విద్యార్థికి ఇచ్చింది. 77 మంది విద్యార్థులకు మాస్టర్ ఆఫ్ టెక్నాలజీడిగ్రీ, 194 మందికి పట్టభద్రుల పట్టాలనిచ్చారు.

దేశాభివృద్ధికి విజ్ఞానశాస్త్రం, పరిశ్రమల సహకారం అత్యవసరమని, ఈ సంస్థ విద్యార్థులకు ఉత్తమవిద్యను గరపాలని, దేశంలో అభ్యమయ్యే వనరులను బాగా వినియోగించుకోవాలని, దేశానికి ప్రస్తుతం మానవకృషి అవసరమని, మానవ కృషి లేనివాడు ఎంతసంపదవున్నా నిరుపయోగమని శ్రీ చాగ్లా ఉద్ఘాటించారు.

ఢిల్లీలో బ్రిటిష్ హైకమిషన్ కార్యాలయం ముందు ప్రదర్శన

ట్రిక్ డీన్ ప్రసంగానికి నిరసనగా

మార్చి 2:— ఇటీవల కాశ్మీర్ భద్రతాసంఘంచర్చలో బ్రిటిష్ వైఖరికి నిరసనగా పెక్కుమంది ఢిల్లీ పౌరులు నిన్న ఇక్కడి బ్రిటిష్ హైకమిషన్ కార్యాలయం ముందు ప్రదర్శనలు జరిపారు.

ఈ ప్రదర్శనను ఢిల్లీపౌరుల కాశ్మీర్‌ఫ్రంట్ నిర్వహించింది.

తర్వాత ఫ్రంటుకన్వీనరు శ్రీ బలదేవ్‌శర్మ నాయకత్వాన ఒక ప్రతినిధివర్గం బ్రిటిష్ కమిషన్ కార్యాలయానికి వెళ్లి, భద్రతాసంఘంలో బ్రిటిష్‌ప్రతినిధి శ్రీ పాట్రిక్ డీన్ ప్రసంగానికి నిరసన తెలుపుతూ ఒక విజ్ఞాపనపత్రాన్ని సమర్పించింది.

బ్రిటిష్‌హైకమిషనర్ లేనందున ఈ ప్రతినిధివర్గం అక్కడి రాజకీయసలహాదారు శ్రీ డి.టి. ఓరియన్, బ్రిటిష్ సమాచారశాఖ ముఖ్యసంపాదకుడు శ్రీ చుడ్‌లైలను కలుసుకుంది.

విజ్ఞాపన పత్రంపై బ్రిటిష్ హైకమిషన్ ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ శ్రీ పాట్రిక్‌డీన్ ప్రసంగాన్ని సరిగ్గా ప్రకటించడం జరగలేదనీ, ఆయన భారత వ్యతిరేక దృక్పథాన్ని అవలంబించలేదని, కాశ్మీర్‌సమస్యపై ఇండియా, పాకిస్తాన్‌లకున్న రాజకీయవివాదం అపరిష్కృతంగా వుందని మాత్రమే అన్నారని, ఈ సమస్యను ఉభయ దేశాలు నిర్మాణాత్మకమైన సంప్రదింపులద్వారా పరిష్కరించుకోవాలని బ్రిటన్ మనస్ఫూర్తిగా ఆశిస్తున్నదని అన్నారు.

భారతదేశంలో కాశ్మీర్ సమస్యను గురించి బ్రిటిష్‌ప్రతినిధి సవాల్ చేయలేదు అని ఆ ప్రతినిధి అన్నారు.

మైసూరు బడ్జెట్‌కు రు 7 లక్షల లోటు

బెంగుళూరు, మార్చి 2:— మైసూరు ఆర్థికమంత్రి శ్రీ బి. డి. జెట్టి నేడు శాసనసభలో ప్రతిపాదించిన 1964—65 సంవత్సరం బడ్జెట్‌లో 7.01 లక్షల రూపాయల లోటును చూపించారు.

రానున్న ఆర్థికసంవత్సరంలో 111.06 కోట్ల రూపాయల ఆదాయం, 110.09 కోట్ల రూపాయలు ఖర్చు వుండగలదని అంచనా వేయబడింది.

300 రూపాయలలోపు బేసిక్ వేతనం గల ప్రభుత్వోద్యోగులందరికి నెలకు అయిదు రూపాయలవంతున కరువుభత్యాన్ని పెంచడానికి నిర్ణయించినట్లు శ్రీ జెట్టి తెలియజేశారు. నిస్సహాయ స్థితిలోవున్న వితంతు స్త్రీలకు పెన్షన్ సౌకర్యాన్ని కల్పించే విషయమై ఆలోచించగలమని శ్రీ జెట్టి అన్నారు.

కరువు భత్యాన్ని పెంచడంవల్ల అదనంగా 125 లక్షల రూపాయలు, వృద్ధాప్యపు పెన్షన్‌వల్ల 20 లక్షల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా వేయబడింది.

Printed and Published by S. V. SWAMY B.A., on behalf of Andhra Prabha Ltd. and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-2. Editor: NEELAMRAJU VENKATASESHAIAH



ఒంగోలు కళాశాలలో తెలుగు పండితులుగా పనిచేసి యిటీవల పదవీ విరమణచేసిన శ్రీ భారతుల మార్కండేయశర్మ వీడ్కోలు సందర్భమున ప్రిన్సిపాల్ శ్రీ కె. వి పున్నయ్య సన్మానపత్రం సమర్పించారు

పత్రికలలో జర్నలిస్టులుకాని పనివారలకు వేతన నిర్ణాయక సంఘం నియామకం

—లోకసభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 2:— వార్తా పత్రికల సంస్థలలో పనిచేసే జర్నలిస్టులు కాని పనివారికి జీతాలు నిర్ణయించేందుకు కేంద్ర ప్రభుత్వం నేడొక వేజ్‌బోర్డును ఏర్పాటుచేసింది. ఈ వేజ్‌బోర్డుకు శ్రీ జి. కె. షిండే అధ్యక్షుడుగా వుంటారు.

వర్కింగ్ జర్నలిస్టుల వేజ్‌బోర్డుకు కూడా శ్రీ షిండే అధ్యక్షుడుగా వున్నారు.

ఈ బోర్డులో ఇండిపెండెంటు సభ్యులుగా శ్రీసిద్ధేశ్వరప్రసాద్, ఎం.పి., శ్రీ పి. బ్రహ్మయ్య, శ్రీ పి. కె. రాయ్, పనివారల ప్రతినిధులు అమర్‌నాథ్ విద్యాలంకారం ఎం. పి., ఎన్. వై. కొల్హాట్కర్, యజమానుల ప్రతినిధులు శ్రీ నరేంద్ర తివారీ, శ్రీ పి. కె. రాయ్ గారలు వుంటారు.

ఈ వేజ్‌బోర్డు నియామకానికి సంబంధించిన ఫిబ్రవరి 25 వ తేదీనాటి ప్రభుత్వ ప్రకటన కాపీని నేడు లోకసభలో కేంద్ర కార్మికశాఖ డిప్యూటీమంత్రి శ్రీ సి. ఆర్. పట్టాభిరామన్ సమర్పించారు.

ఈ బోర్డు కేంద్రకార్యస్థానం ఇండోర్‌లో వుంటుంది. ఇందుకు సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలు చైర్మన్, సెంట్రల్ వేజ్‌బోర్డు ఫర్—నాన్ జర్నలిస్ట్స్, వైట్‌చర్చికాలనీ, రెసిడెన్సీ ఏరియా, ఇండోర్ (ఎం. పి.) అనే చిరునామాలో జరపాలి.

సైప్రస్ స్వాతంత్ర్యానికి సమితి పూచీపడాలి

'అల్ అహ్రాం' సూచన

కయిరో, మార్చి 1:— సైప్రస్ స్వాతంత్ర్యానికి మిత్రరాజ్యసమితి పూచీపడాలని ఆ సమస్యను ఎంత కష్టమైనది అయినా అది పరిష్కరించాలనీ కయిరోపత్రిక ''అల్ అహ్రాం'' ప్రకటించింది.

''సైప్రస్ స్వాతంత్ర్యానికి హామీయిచ్చే సమితి తీర్మానానికి టర్కీ ఎందుకు అభ్యంతరం చెబుతున్నదో అర్థం కావడంలేదు. టర్కీకి సమితి పట్ల విశ్వాసం లేకపోవాలి. లేదా సైప్రస్సులో ఉత్తర అట్లాంటిక్ రాజ్యాలు పెద్ద స్థావరం ఏర్పాటు చేసుకొనడానికి అది సహాయం చెయ్యాలని అయినా అది అభిలషిస్తూ వుండాలి'' అని ఆ పత్రిక వ్రాసింది.

దక్షిణ వియత్నాం ప్రభుత్వంపై కుట్ర

ఫ్రాన్స్‌పై దక్షిణవియత్నాం ప్రధాని ఆరోపణ

సైగాన్, మార్చి 2:— ఫ్రెంచిప్రభుత్వ తాబేదారులు, తనను హత్యచేయడానికి, తన ప్రభుత్వాన్ని కూలదోయడానికి కుట్రపన్నుతున్నట్లు దక్షిణవియత్నాం ప్రధాని ప్రకటించారు. ఈ కుట్రకు ఫ్రెంచి తాబేదారులు 14 లక్షల స్టెర్లింగ్‌లు కేటాయించారని, దక్షిణ వియత్నాంను తటస్థం చేయడానికి వలసపరిపాలకులు కమ్యూనిస్టులు ప్రయత్నిస్తున్నారని ఆయన అన్నారు.

'ముఖ్యమంత్రి స్థానంలో శ్రీ బ్రహ్మానందరెడ్డి'

హైదరాబాద్, మార్చి 2:— రాష్ట్ర శాసనసభలోని మొదటి బ్లాకులోగల ముందు వరుసలో వున్న ముఖ్యమంత్రి స్థానంలో నేడు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఆసీనులై ఆఫీసు ఫైళ్ళను చూసుకోవడం ప్రారంభించారు. ఇంతకుముందు శ్రీ సంజీవరెడ్డి అక్కడ కూర్చునేవారు.

ప్రశ్నల సమయం తరువాత శ్రీ సంజీవరెడ్డి శాసనసభలో ప్రవేశించారు. ఆయన ముఖ్యమంత్రి వెనుకగా మొదటి బ్లాకులోని మూడవ వరుసలో కూర్చున్నారు.

మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి కార్యక్రమం

హైదరాబాద్, మార్చి 2:— రాష్ట్ర ప్రణాళికా శాఖమంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి ఈనెల 5 వ తేదీన ఆర్మూర్ వెళ్లి తిరిగి అదేరోజున రాజధానికి చేరుకుంటారు.

సభలు-సమావేశాలు

విజయవాడలోని అవతార్ మెహర్ బాబా కేంద్రం ఆధ్వర్యాన బాబా 70 వ జన్మదినోత్సవం విన్నకోటవారి వీధిలో (విజయవాడ—1) శ్రీ చింతా సర్వారావుగారి యింట్లో 3—3—64 తేదీ సా.గం. 6—30 లకు జరుగుతుంది. శ్రీ కె. నారాయణరావు (అడ్వకేటు) ఏలూరు ప్రసంగిస్తా.

కొత్త ముఖ్యమంత్రి గౌరవార్థం తూ.గో.జిల్లా శాసనసభ్యులవిందు

హైదరాబాద్, మార్చి 1:— కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ నాయకుడు శ్రీ నీలం సంజీవరెడ్డి, కొత్త ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగార్లకు తక్కిన మంత్రులకు తూర్పుగోదావరిజిల్లా శాసనసభ్యులు ఇచట రిడ్జ్ హోటల్‌లో నేడు విందు చేశారు.

రెండేళ్ళకిత్రం శ్రీ నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడు కూడా యిట్లే తూర్పుగోదావరిజిల్లా శాసనసభ్యులు శ్రీ సంజీవరెడ్డి గౌరవార్థం విందు చేశారు.

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, శ్రీ జె. చొక్కారావు, శ్రీ శీలం సిద్ధారెడ్డి ప్రభృతులు ఈ విందుకుహాజరైనారు. శ్రీ వి.సత్యనారాయణమూర్తి, ఎం.వి.ఎస్. సుబ్బరాజు, శ్రీ కృష్ణంరాజు ప్రభృతులు అతిథులకు స్వాగత మిచ్చారు.

'భగవత్స్వరూపులు శ్రీ రమణ మహర్షి'

గుడివాడ సభలో శ్రీ గుణ్ణం సుబ్బరామయ్య భక్త్యంజలి

గుడివాడ, మార్చి 2:— అజ్ఞానంలో కొట్టుమిట్టాడుతున్న ప్రపంచంలో జ్ఞానజ్యోతి వెలిగించడానికి ఈ భువిపై అవతరించిన భగవంతుడే శ్రీ రమణమహర్షి అనీ, ''నేనెవడను!'' అనే ప్రశ్న ద్వారా ఆయన పర్యజనులకు సులభతరమైన మోక్షమార్గాన్ని చూపారని, సుప్రసిద్ధ రమణభక్తులు నిడుబ్రోలు కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ గుణ్ణం వెంకట సుబ్బరామయ్య స్థానిక భగవాన్ పూజా మండలి ఏర్పరచిన సభలో ప్రశంసించారు.

సభకు శ్రీ వేదం రామప్రభు అధ్యక్షత వహించారు. శ్రీ యుణుమంచలి సత్యనారాయణ స్వామి, శ్రీ రమణమహర్షి రచించిన గీతాలను గానంచేశారు.

శ్రీ సుబ్బరామయ్య ప్రసంగిస్తూ, శ్రీ రమణులు ఒక్కచూపుద్వారా ఆత్మజ్ఞానాన్ని అనుగ్రహించగలరనీ, ఆయన దర్శన మాత్రంతోనే అనేక మంది తమజీవిత దృక్పథాను మార్చుకున్నారని, శ్రీవారు ఎల్లప్పుడు స్వరూపనిష్ఠలోనే వుండేవారని, దేహస్ఫురణయేవారికి లేదని అందువలన శ్రీ రమణులు ఎప్పుడు అనుగ్రహపూర్వకంగానే వున్నారని, ఆయనను స్మరిస్తూ వారి బోధలను అనుసరించడమే రమణభక్తుల కర్తవ్యమని అన్నారు.

అధ్యక్షులు, ప్రసంగిస్తూ శ్రీ రమణుల జీవితం సర్వతోముఖమైనదని, ఇహలోక విజయాలకైనా శ్రీ రమణులు ఆదర్శమూర్తులేనని, శ్రీవారికరుణ, పశుపక్ష్యాదులపైకూడ ప్రవాహరూపంగా ప్రసరించిందని చెప్పారు.

ప్రతి రాష్ట్రంలోనూ ఒక సంస్కృత విశ్వవిద్యాలయం

ఏర్పాటు చేయాలని కలకత్తా సభలో శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి సూచన

కలకత్తా, మార్చి 2:— ప్రతి రాష్ట్రంలోనూ సంస్కృత భాషా ప్రచారానికి ఒక కళాశాల, ఒక విశ్వవిద్యాలయం వుండాలని కేంద్రమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నిన్న ఇక్కడ జరిగిన పశ్చిమబెంగాల్ సంస్కృత సాహిత్య సమ్మేళన్‌కు ప్రారంభోత్సవంచేస్తూ సూచించారు.

తాను వివిధరాష్ట్రాల ముఖ్యమంత్రులతో ఈ విషయమై చర్చించగలననీ వారు ఎంతవరకు సహాయంచేయగలరో తెలుసుకోగలననీ కూడా శ్రీ శాస్త్రి అన్నారు.

సంస్కృతకళాశాల, యూనివర్సిటీ లేని రాష్ట్రం అంటూ వుండరాదనికూడా ఆయన అన్నారు.

ప్రాచ్యభాష అయిన సంస్కృతాన్ని అభివృద్ధి చేయడానికీ, ప్రచారంలోకి తేవడానికీ, దేశంలో సంస్కృత పరిశోధనా సంస్థలు నెలకొల్పబడాలనీ, సంస్కృతభాషను బాగా ప్రచారంలోకి తీసుకురావడానికి తగిన సూచనలు చేయాలని శ్రీ శాస్త్రి వక్కాణించారు.

''సంస్కృతభాషను సులభతరంచేయాలి తద్వారా లక్షలాది పౌరులకు దానిని బోధించాలి.'' అని శ్రీ శాస్త్రి సూచించారు.

కేంద్రప్రభుత్వం తనవిధానానికి అనుగుణంగా సంస్కృతభాషా వ్యవహారాలబోర్డును ఏర్పాటుచేసిందనీ తాను ఢిల్లీవెళ్లిన తర్వాత ఆ బోర్డు సాధించినకృషి పరిశీలిస్తాననీ శ్రీ శాస్త్రి చెప్పారు. పాఠశాలలలో మామూలు పాఠ్యక్రమంలో సంస్కృతాన్ని బోధించాలని శ్రీ శాస్త్రి సూచించారు. ఐతే విద్యార్థులు ఇప్పటికే ఎక్కువభారాన్ని నిర్వహిస్తున్నందున సులభమైన పద్ధతులను ప్రవేశపెట్టాలనికూడా ఆయన అన్నారు.

బెంగాల్ సంస్కృతానికి మాతృభూమిఅనీ దానిపరిరక్షణకు ఈ రాష్ట్రం శ్రద్ధవహించాలని శ్రీ శాస్త్రి అన్నారు. మహామహోపాధ్యాయ శ్రీ కాళీపదతారకాచార్య ఈ సమ్మేళనానికి అధ్యక్షత వహించారు.

కలకత్తా హైకోర్టు మాజీ ప్రధానన్యాయమూర్తి శ్రీ రామప్రసాద్ ముఖర్జీ స్వాగతోపన్యాసం చదివారు.

జాతీయ పొదుపు దినోత్సవం

నిడదవోలు, ఫిబ్రవరి 29:— తాడిమళ్ళలో నిడదవోలు పంచాయతీ సమితి ఆధ్వర్యాన జాతీయ పొదుపు దినోత్సవం జరుపబడింది. పంచవర్ష ప్రణాళికా ఆర్గనైజర్ శ్రీ ప్రతివాది భయంకరాచార్యులు మాట్లాడుతూ, విద్యార్థులు అనవసర దుబారా తగ్గించి నిరాడంబర జీవితం గడపాలని చెప్పారు. నిడదవోలు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసర్ శ్రీ ఎన్. వి. వి. సూర్యనారాయణరాజు సేవింగ్సు ప్రణాళికలను గురించి చెప్పారు. సోషల్ ఎడ్యుకేషనల్ ఆర్గనైజర్ శ్రీ బి. హెచ్. సూర్యనారాయణ సభాగతులకు స్వాగతంచెప్పారు. శ్రీ కె. వెంకట్రావు వందన సమర్పణ చేశారు.

అద్భుత హాస్య కథలు

అద్భుత హాస్యకథలు అనే తెలుగు పుస్తకంలో బ్రహ్మాండంగా నవ్వుపుట్టించే చిన్న కథలు కొన్ని వందలున్నాయి. ప్రపంచ అన్ని దేశాలలోని గొప్ప హాస్యకథలన్నీ యిందున్నాయి. రచన: వి. యస్. మూర్తి, యం. ఏ. సంతోషం సగం బలం. నవ్వేవారికి రోగాలు రావు. జీవితంలో ఎవ్వరూ యివ్వలేని గొప్ప ఆనందాన్ని యీపుస్తకం మిస్తుంది. సంతోషం లేని జీవితం వృధా. కబుర్లమధ్య యీ చిన్న కథలు చెప్పి నవ్వించేవారిచుట్టూ పదిమంది చేరతారు. మరువలేరు, పలుకుబడి, స్నేహితులు ఎక్కువవగుతారు. ప్రతికథ గంటలకొంది నవ్విస్తుంది. వెంటనే కొనతగ్గది. వెల రూ. 3-50. పోస్టు ఖర్చులుచితం. దేశసేవ ప్రచురణలు, ఏలూరు, అంధ్రకువ్రాస్తే వి.పి. పోస్టులో మీకో పుస్తకం వచ్చును.

చేనేత సప్తాహము, విజయవాడ జింఖానా క్లబ్ గ్రౌండ్సులో

"కోప్ ఫాబ్రిక్స్"

చేనేత వస్త్ర ప్రదర్శనము-రూపాయకు 10 నయాపైసలు రిబేటు.

కార్యక్రమం:

3—3—64 మంగళవారం

రా. 7గం.నుంచి 8గం. బాలభారతి (శ్రీ బి.హెచ్.వై. శర్మ శిష్యురాలు) చే పిల్లలకార్యక్రమం

రా. 8 గం. నుంచి 9 గం. చీరాల నాట్యమండలిచే ''వెంకన్న కాపురం'' నాటకప్రదర్శనం.

రా. 9 గం. నుంచి 11 గం. కనగాల, ఆంధ్రనాటక కళాసమితిచే ''నిమిత్తమాత్రులు'' నాటక ప్రదర్శనము.





లిటిల్స్

గ్రైప్ వాటర్

పంటిబిడ్డలకు ఎడబిడ్డలకు తరచువచ్చే అజీర్ణము మొదలైన ఉదరవ్యాధులను నివారించును. ఉదరమును చక్కబెట్టుటతో పిల్లల ముఖము ఆనందంతో వికసింపజేయును.

తయారుచేయువారు.

లిటిల్స్ ఓరియంటల్ బాం అండ్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్, మద్రాసు-2.

సాహసోద్రేకము

జమ్షెడ్‌జీ నస్సర్వాన్‌జీ టాటా యొక్క
సాహసోద్రేకము ఆయన గుణాన్ని తీర్చి దిద్దినటులు.
ప్రతీ చర్యలోను కానవచ్చినది. మొట్టమొదటి
సారిగా బొంబాయిలో విద్యుచ్ఛక్తిని నెలకొల్పిన ఈయనే
నేడు భారత దేశంలో ఉత్పత్తి అయే విద్యుచ్ఛక్తిలో
ఆరవ భాగాన్ని సరఫరా చేసే జల విద్యుచ్ఛక్తి
ప్రణాళికలను స్థాపించారు. ఈ మానవుని జిజ్ఞాసయే
చలనచిత్ర యంత్రము భారతదేశం రావడానికి, దేశంలో
మొట్టమొదటి అప్లయిడ్ అండ్ ఫన్డమెంటల్ సై
సంస్థను బెంగుళూరులో స్థాపించడానికి దారితీసింది.
ఉక్కును దిగుమతి చేసుకోవడం మొదటివారిలో
ఈయనే తన దేశమునకు ఉక్కు పరిశ్రమని

''శక్తి, విజ్ఞాన పరిశోధన, ఉక్కు'' - ఇవి
పేరుతో ఎల్లప్పుడు సంబంధం కలిగి
ఆయనను ప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్
''ఏక మానవ ప్రణాళికా సంఘం'' అని

జమ్షెడ్‌జీ నస్సర్వాన్‌జీ టాటా
మార్చి 3, 1839 — మే 19, 1904

JWTTN 1519

The Tata Iron and Steel Company Limited

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, MADRAS
ఉదయం
THE LARGEST CIRCULATED TELUGU DAILY
ఆంధ్రప్రభ
ఎడిటర్: నీలంరాజు వెంకటశేషయ్య ౧౦౨౦౮౧
★★ Regd. No. A-4
సంపుటి : 29 సంచిక : 54   విజయవాడ   5-3-1964   గురువారం   6 పేజీలు : 8 న. పై.

'ఆంధ్రప్రభ' చందా వివరాలు

	అధికార విక్రయకర్తలగు ఏజెంట్లుగల ప్రదేశాలలో	పోస్టుద్వారా
	రూ. న.పై.	రూ. న.పై.
ఒక నెలకు	2—65	2—90
3 నెలలకు	7—75	8—65
6 నెలలకు	15—50	17—00
ఒక సంవత్సరానికి	31—00	34—00

ఇండియా ఊరగాయలకు సవూదీ అరేబియాలో గిరాకీ

లక్నో, మార్చి 4:— ఇండియా ఊరగాయలకూ, పచ్చళ్లకూ సవూదీ అరేబియాలో రోజురోజుకూ గిరాకీ పెరుగుతున్నది. రంజాన్ పండుగకుముందూ, హజ్ సమయంలోనూ వీటిగిరాకీ బాగావున్నదని ఉత్తరప్రదేశ్ పరిశ్రమలశాఖ ప్రతినిధి ఒకరు తెలియజేశారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం పండ్లతో తయారుచేసిన వస్తువుల ఎగుమతులను ప్రోత్సహించడానికి కొన్నిచర్యలు తీసుకుంటున్నది. ఉత్పత్తిదార్లకు టన్నుఒకటికి రెండువందల రూపాయల సబ్సిడీని ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయించింది.

కలకత్తా వద్ద భారత వైమానిక దళ విమానానికి ప్రమాదం

22 మంది వైమానికులతో హుగ్లీనదిలో కూలిపోయినట్లు కేంద్రప్రభుత్వం ప్రకటన



బయలుదేరిన అయిదు నిమిషాలకే జరిగిన ఈప్రమాదంలో అందరు మృతినొందినట్లువార్త

న్యూఢిల్లీ, మార్చి 4:—

భారత వైమానిక దళానికి చెందిన ఒక ఫెయిర్ చైల్డ్ ప్యాకెట్ విమానంనేటి ఉదయం కలకత్తా శివార్లలోని బారక్‌పూర్ విమానాశ్రయంవద్ద కూలిపోవడం ఫలితంగా 22 మంది వైమానికదళం సభ్యులు నిహతులైనారు. నిహతులైన వారిలో విమానం సిబ్బందికి చెందినవారు అయిదుగురు కూడా వున్నారు.

ఈ ప్రమాదాన్ని గురించి భారత ప్రభుత్వ రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ డి. ఆర్. చవన్ నేడు లోక్‌సభలో ఒక ప్రకటన చేస్తూ, ఆ ప్యాకెట్ విమానం నేటి ఉదయం 10—20 గంటలకు బారక్‌పూర్ విమానాశ్రయంనుండి బయలుదేరిన అయిదు నిముషాలకే హుగ్లీ నదిలో విమానాశ్రయానికి దక్షిణంగా సుమారు ఒకటిన్నర మైళ్ళ దూరంలో కూలిపోయిందని అన్నారు.

విమానంలో సిబ్బందికి చెందిన అయిదుగురు సహా వైమానిక దళం సభ్యులు 20 మంది వున్నారనీ, వీరుగాక యిద్దరు వాలుగవ తరగతి నౌకర్లు కూడా కలరని ఆయన అన్నారు.

విమానం బగ్‌డోగ్రాకు వెడుతున్నదట.

''ఇప్పటికి చేరిన సమాచారాన్ని బట్టి విమానంలో ఎవరూ బ్రతికి బయటపడలేదనే తెలుస్తున్నది. నదిలో మునిగి కొందరు మృతినొందిన వారిదేహాలను బయటకుతీయడానికి ప్రయత్నిస్తున్నారు కాని, యింతవరకు ఏవీ దొరకలేదు'' అని కూడా శ్రీ చవన్ అన్నారు.

భారత వైమానికదళం నియమాలకు అనుగుణంగా దర్యాప్తుకు ఉత్తర్వు చెయ్యబడిందని ఆయన చెప్పారు.

శ్రీ చవన్ ప్రకటనకు వెంబడినే పార్లమెంటు సభ్యులతోను, మరికొందరు నిపుణులతోను, ఒక ఉపసంఘం ఏర్పాటుచేసి ఈ విషయం దర్యాప్తు చేయించాలని పి.ఎస్.పి. సభ్యుడు శ్రీ హెచ్. వి. కామత్ కోరారు.

శ్రీ చవన్ సిబ్బంది పేర్లను మాత్రమే ప్రకటించారు. వైమానికదళం సభ్యుల ఇళ్ల పేర్లు మాత్రమే వున్నందున అసంపూర్తిగావున్న పేర్లను ప్రకటించడం మంచిది కాదని అన్నారు. సభ్యులు దీనితో ఏకీభవించారు.

నిహతులైనవారిలో ముగ్గురు వైమానికోద్యోగులు, 17 మంది వైమానికులు, ఇద్దరు సివిలియన్ ఉద్యోగులు వున్నారు.

గత 16 రోజులలోను భారతవైమానికదళ విమానాలు ప్రమాదానికి లోబడ్డానికి యిది రెండవసారి అని ప్రభుత్వం వెలువరించిన ప్రకటన తెలుపుతున్నది.

ఫిబ్రవరి మొదటితేదినుంచి ఒక మేజర్ జనరల్, ఒక బ్రిగేడియర్‌సహా 13 మంది పయనించిన ఒక ఇల్యూషిన్—1 విమానం జాడ ఇంతవరకు తెలియరాలేదు.

ఈ ఫెయిర్‌చెయిల్డ్‌ప్యాకెట్ విమానం సిబ్బందికి చెందిన అయిదుగురిపేర్లుయివి: స్క్వాడ్రన్ లీడర్, ఏ. ఏ. డెలివాస్, ఫ్లయింగ్ ఆఫీసర్ ఎస్. ఎస్. ఘోష్, ఫ్లైట్ ఆఫీసర్ టి. పి. పఠక్, వారంట్ ఆఫీసర్ వి. రామకృష్ణన్ (ఫ్లయిట్ ఇంజనీర్) సార్జెంట్ హెచ్. కె. శుక్లా (సిగ్నలర్)

వీరి బంధువులకు, ప్రయాణికుల బంధువులకు ఈ సంగతి తెలియజేయబడుతున్నదనీ, ప్రమాదానికి గల కారణాల దర్యాప్తుకు ఉత్తర్వు చెయ్యబడినదనీ కూడా ఈ ప్రకటన తెలియజేస్తున్నది.

మలేసియా శాంతి చర్చల వైఫల్యం

యుద్ధవిరమణ షరతులపై అంగీకారం కుదరకపోవడం మూలంగా

బ్యాంగ్‌కాక్, మార్చి 24 :— మలేసియన్ బోర్నియోలో యుద్ధ విరమణ షరతులపై సమాధానం కుదరనందున మలేసియా, ఇండొనీసియా, ఫిలిప్పీన్స్‌ల మధ్య శాంతి సంభాషణలు విఫలమైపోయినవని ఫిలిప్పీన్సు విదేశాంగమంత్రి శ్రీసాల్వడార్ లోపెజ్ నేటిరాత్రి ప్రకటించారు.

మూడు దేశాల విదేశాంగ మంత్రులమధ్య నిన్న రాత్రి రెండు గంటలసేపు జరిగిన సమావేశంతోనే యివి ప్రారంభమైనాయి.

మలేసియన్ బోర్నియో, ఇండొనేసియన్ గెరిల్లాల ఉనికిని గురించే ముఖ్యంగా వాదోపవాదాలు సాగాయి.

ఈ గెరిల్లాలను ఉపసంహరించడానికి బదులు ఇండొనీసియా వాటిని బలపరుస్తున్నదనే మలేసియా ఆరోపించింది.

మలేసియా వివాదంపై రాజకీయపరిష్కారం కుదిరే వరకు గెరిల్లాలు అక్కడ వుండవలసిందేనని ఇండొనీసియాఅన్నది. మలేసియాకలోని యులిస్టు రాజ్యాల చేతి కీలుబొమ్మ అని ఆరోపించింది కూడా.

కాశ్మీర్ సమస్యపై ప్రభుత్వ విధానం

మారబోదని ప్రధాని నెహ్రూ పునరుద్ఘాటన

(మన విలేఖరి)

న్యూఢిల్లీ, మార్చి 4:— జమ్ము, కాశ్మీర్‌లను భారతదేశంలో అంతర్భాగంగా పరిగణించాలన్న ప్రభుత్వం ప్రధాన విధానంలో మార్పేమీ వుండబోదని ప్రధాని శ్రీ నెహ్రూ నే డిక్కడ పేర్కొన్నారు.

పార్లమెంటులోని కాంగ్రెసుపార్టీ కార్యవర్గం సమావేశంలో ఆయన ఈ వైఖరిని పునరుద్ఘాటించారు. ఇటీవల జబ్బుపడి స్వాస్థ్యంకోలుకొన్న పిదప కార్యవర్గం సమావేశంలో ఆయన పాల్గొనడాని కిదే మొదలు.

అమెరికన్ ఉపవిదేశాంగమంత్రి శ్రీ ఫిలిప్ టాల్‌బోట్ భారతదేశ సందర్శన ఫలితంగా కాశ్మీర్‌విషయమై ప్రభుత్వవిధానం మారవచ్చు నన్న కొందరి భయసందేహాలను తీర్చడంకోసమే ప్రధాని చేసిన ప్రకటన నిర్దేశించబడింది.

కాశ్మీర్‌సమస్యపై యిప్పటి సందిగ్ధతను పూర్తిగా తొలగించి తిరుగులేని నిర్ణయానికి రావలసిందని కార్యవర్గంసభ్యులు ఆయనను కోరారు.

పాకిస్తాన్ కవ్వింపు చర్యలు ఎప్పుడు ఎక్కడ జరిగినప్పటికీ వెంటనే గట్టిగా ఎదుర్కొనవలసిన సమయం ఆసన్నమైనదని సభ్యులు అభిప్రాయపడ్డారు.

జమ్ము కాశ్మీర్‌ల కొత్త ప్రభుత్వం తమ రాష్ట్రాన్నికూడా దేశంలోని యితరరాష్ట్రాల సరసన నడిపించడానికి కృతనిశ్చయమై వున్నందుకు కార్యవర్గం సంతృప్తిని వెలిబుచ్చింది. రాజ్యాంగం 370 వ సూత్రం రద్దుచెయ్యడం విషయంలో రాష్ట్రప్రభుత్వమే పూనుకోవాలని కార్యవర్గం తలపోసింది.

ఆంధ్రప్రదేశ్ గవర్నరుగా పట్టం తానుపిళ్ళై

త్వరలోనే నియామకం సంభవం

('ఆంధ్రప్రభ' ప్రతినిధి)

ఢిల్లీ, మార్చి 4:— పంజాబ్ గవర్నరు శ్రీ పట్టం తానుపిళ్లై ఆంధ్రప్రదేశ్ గవర్నరుగా నియమించబడుతున్నట్లు తెలుస్తున్నది.

శ్రీ తానుపిళ్లై స్థానే పంజాబ్ గవర్నరుగా కేంద్ర మాజీ ఇరిగేషన్ మంత్రి శ్రీ హాఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం నియమితులౌతారు.

కాగా ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ గవర్నరు జనరల్ ఎస్. ఎమ్. శ్రీనగేష్ మైసూరు గవర్నరుగా బదిలీచేయబడతారు.

ఇలాగే శ్రీ బిష్ణురాంమేధీ స్థానే మద్రాసు గవర్నరుగా మైసూరు మహారాజా నియమించబడతారు.

పోతే బెంగాల్, మధ్యప్రదేశ్‌లకు కొత్త గవర్నర్ల నియామకంపై ప్రభుత్వం ఇంకా ఎట్టి నిర్ణయం తీసుకోలేదు. ప్రస్తుతం పశ్చిమ బెంగాల్‌గవర్నరుగావున్నకుమారిపద్మజానాయుడు, మధ్యప్రదేశ్ గవర్నరుగా వున్న శ్రీ హెచ్. వి. పటాస్కర్ త్వరలో పదవినుంచి విరమించవలసి వున్నది.

పంజాబ్, ఆంధ్రప్రదేశ్, మైసూరు, మద్రాసు రాష్ట్రాలకు కొత్త గవర్నర్ల నియామకంపై త్వరలోనే రాష్ట్రపతి భవనంనుంచి అధికారప్రకటన జరగగలదని తెలుస్తున్నది.

ప్రతిపక్షసభ్యుల వాయిదా తీర్మానాలకు స్పీకర్ తిరస్కృతి

శ్రీ సుందరయ్య వాడిన దూషణ పదజాలం రికార్డులనుండి తొలగింపు

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాద్, మార్చి 4:—

భూవసూళ్ళ శాసనమునకు వ్యతిరేకంగా ఆందోళన సాగిస్తున్న సత్యాగ్రహులపై పోలీసులు లాఠీచార్జిచేశారని శాంతియుతంగా కొనసాగుతున్న సత్యాగ్రహోద్యమాన్ని అణచివేయడానికి దేశరక్షణ నిబంధనలను ప్రభుత్వం వినియోగించుకుంటున్నదని ఆరోపిస్తూ సుందరయ్య, ఇతర ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించిన వాయిదా తీర్మానాలకు స్పీకర్ బి వి సుబ్బారెడ్డి అనుమతి నిరాకరించారు

మరొక రూలింగులో ప్రతిపక్ష సభ్యులుచేసిన చర్చలో వుపయోగించిన దూషణపదాన్ని రికార్డులనుంచి స్పీకర్ తొలగించారు.

సత్యాగ్రహులపట్ల పోలీసుల ప్రవర్తనపై [illegible] ప్రతిపక్ష సభ్యులు వాయిదా తీర్మానాలకు నోటీసు యిచ్చిన సమయంలో కాంగ్రెస్, ప్రతిపక్ష సభ్యుల మధ్య జరిగిన ఆలోచన, ప్రత్యాలోచనలపై స్పీకర్ నేడు మూడు రూలింగులు యిచ్చారు.

ప్రతిపక్షనాయకుడు శ్రీ సుందరయ్య, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ నాగిరెడ్డి, శ్రీ యన్. ప్రసాదరావు, శ్రీ ఏ. వెంకటేశ్వరరావు, శ్రీ కె. యన్. నరసింహారావు, శ్రీ పి. సత్యనారాయణరావు, శ్రీమతి ఆరుట్ల కమలాదేవిగార్లు వాయిదా తీర్మానాలకు యిచ్చిన నోటీసులపై 1,200 పదాలుగల రూలింగును స్పీకర్‌యిచ్చారు. రాష్ట్రంలో సత్యాగ్రహులపై జరిగిన లాఠీఛార్జి గురించి చర్చించాలని వాయిదా తీర్మానాలలో కోరడంజరిగింది. బంజరుభూముల పంపిణీ విషయంలో ప్రభుత్వం విఫలమయినదని కూడాతీర్మానాలలో ఆరోపించడం జరిగింది.

స్పీకర్ తన రూలింగులో ప్రతిపక్షసభ్యులు ప్రతిపాదించిన తీర్మానాలలో ఒకదానిలోమాత్రం ఏ యే ప్రాంతాలలో సత్యాగ్రహులపైలాఠీ ఛార్జి జరిగినది పేర్కొనడంజరిగినదని, మిగిలిన తీర్మానాలలో ఈ వివరాలు లేవని పేర్కొన్నారు.

వాయిదాతీర్మానాలకు నోటీసు యిచ్చిన సందర్భంగా నిన్ననే శ్రీ సుందరయ్య, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రభృతులు తమ తీర్మానాలకు అనుమతి కోరుతూనే అనేకవివరాలను చర్చించారని స్పీకర్ అన్నారు. సత్యాగ్రహోద్యమంలో పాల్గొనేవారి రక్షణవిషయం ముఖ్యం

[మిగతా ౨ వ పేజీలో]

ఆలమూరువద్ద గౌతమీ నదిపై నిర్మించబడుతున్న బ్రిడ్జితాలూకు దూలాలు కూలిపోయిన పిమ్మట దృశ్యాలు. ఈ ప్రమాదంలో ఏడుగురు మరణించారు.

కాశ్మీర్ యుద్ధవిరమణ రేఖపొడుగునా పాక్ సైన్యాల సంచలనం

త్రిపుర సరిహద్దువద్ద కూడా కందకాలు నిర్మించుకుంటున్నట్లు శ్రీ చవన్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 4:—

కాశ్మీర్ యుద్ధవిరమణ రేఖపొడవున, తమ వైపు పాకిస్తాన్ సైనికదళాలు కందకాలు త్రవ్వుకొంటున్నవని, బంకరు నిర్మించుకొంటున్నవని, యుద్ధవిరమణ రేఖకు కొన్ని ప్రాంతాలలో, ఫెని నది ప్రాంతంలో తమ గస్తీ స్థావరాలను కటుదిటం చేసుకొంటున్నదని రక్షణమంత్రి శ్రీ చవన్ నేడు లోకసభలో ప్రకటించారు.

కాశ్మీర్ యుద్ధవిరమణరేఖ పొడవున, తూర్పు పాకిస్తాన్—త్రిపుర సరిహద్దువద్ద ఫెనీనది ప్రాంతంలో పాకిస్తాన్ సైనికదళాలు భారీఎత్తున సైనికసన్నాహాలు కావిస్తున్నట్లు వెలువడిన వార్తలను పురస్కరించుకొని శ్రీ హేమ్ బారువా, మరి 11 మంది సభ్యులు నేడు లోకసభ సమావేశంలో కాల్‌అటెన్షన్ నోటీసు ప్రతిపాదించారు.

భద్రతాసంఘం సమావేశంలో కాశ్మీర్‌పై తిరిగి చర్చ రేకెత్తించడానికి పాకిస్తాన్ కావిస్తున్న ప్రయత్నాలకు, ఇప్పుడీ సైనిక సన్నాహాలకు సంబంధంకలదా అని సభ్యులు ప్రశ్నించగా, రక్షణమంత్రిత్వశాఖకు సంబంధించిన ప్రశ్నలకు మాత్రమే తాను సమాధానమివ్వగలనని శ్రీ చవన్ ప్రత్యుత్తరమిచ్చారు. కాని ఇదేప్రశ్నకు ఇంకొకసందర్భంలో ఆయన సమాధానమిస్తూ, భద్రతాసంఘంలో కాశ్మీర్‌సమస్య జీవచ్ఛవంకాకుండా, దానికి ప్రాణంపోయడానికే పాకిస్తాన్ ఈవిధంగా సైనికసన్నాహాలు కావిస్తున్నదని చెప్పారు.

పరిస్థితులను మనం జాగ్రత్తగా కనిపెట్టుతున్నామని, సరిహద్దులవద్ద ప్రమాదం సంభవించగలదని అనుమానం వున్న ప్రాంతాలలో మన రక్షణచర్యలు మరింత పటిష్టం చేయబడినవని ఆయన స్పష్టీకరించారు.

జమ్మూలో యుద్ధవిరమణరేఖకి దక్షిణంగా 20 మైళ్ళదూరంలోవున్న [illegible] అక్రమించుకొనడానికి పాకిస్తాన్ ప్రయత్నించింది, ఆయన తెలియచేశారు. ఇండియన్ పోలీసులు ఈ దురాక్రమణను నివారించడానికి

(మిగతా 2 వ పేజీలో

కాశ్మీర్ సమస్యపై తిరిగి భద్రతాసంఘంచర్చ

ఎప్పుడు జరిగేదీ తెలియదట

న్యూఢిల్లీ, మార్చి 4:— కాశ్మీర్‌సమస్యను గురించి చర్చించడానికి భద్రతాసంఘం తిరిగి ఎప్పుడు సమావేశం కాబోయేదీ తమకు తెలియదని భారతప్రభుత్వ విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నేడు అన్నారు.

ఒకవారంలో తిరిగి భద్రతాసంఘం సమావేశానికి పాకిస్తాన్ అభ్యర్థించినట్లు కరాచీలో వెలువడిన ఒక ప్రకటనను గురించి వ్యాఖ్యానించిన సందర్భంలోనే ఈ ప్రతినిధిపై విధంగా అన్నారు.

కాశ్మీర్‌విషయం చర్చించడంకోసం భద్రతాసంఘం మరొకసారి సమావేశంకాగల అవకాశాలనుగురించి పాకిస్తాన్ దాని సభ్యులతో సంప్రదిస్తున్నట్లు సమితిలాబీలలో వ్యాపించిన వార్తలు తెలుపుతున్నవని సమితి కార్యాలయంలోని పి. టి. ఐ. విలేఖరి వ్రాస్తున్నాడు.

6-3-64 నుండి
మ్యాటినీతో ప్రారంభం!
యువతీ యువకుల వినూత్న ప్రణయగాథ
మృదుమధుర సంగీతం
విజయవాడ - శ్రీ విజయ
గుంటూరు - లిటిల్ బిగ్ నాజ్
రాజమండ్రి - కృష్ణా
నగీనా ఫిలింస్ వారి
దుల్హా - దుల్హన్
రాజ్ కపూర్, సాధన, ఆగా, కె. యన్. సింగ్
సంగీతం : కల్యాణ్‌జీ ఆనంద్‌జీ
దర్శకత్వం : రవీంద్రదవే
వి. యస్. యస్. ఫిలింస్ రిలీజ్
SUVARNA.

చిత్రజగత్తు!



'నువ్వు శాకీగా తిరక్కపోతే... ఈ హోటల్ రేట్లు ఒక్కసారి పెంచే వారుకదా... సత్యాగ్రహం చెయ్యరాదూ...'

'ఓ...రోజుకో రూపాయి యిస్తే... నిరాహారదీక్ష చేస్తా.'



ప్రత్యేకతతో చేయువారు
గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి - 56
'భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ
GT. (P) 631 TL   Greens' Advtg.

ఎం. ఎస్. రౌండ్లు, ప్లాట్లు
హాజరు స్టాకునుంచి లభిస్తున్నవి.
వివరములకు :
వెంకటేశ్వర మెటల్ ఇండస్ట్రీస్,
1/3 నారాయణచెట్టి వీధి,
మద్రాసు—21

1. కాశీ, బదరీ, కాశ్మీర్, ద్వారకలు సంపూర్ణ ఉత్తరదేశ యాత్ర
2. సంపూర్ణ రామేశ్వర యాత్ర
3. స్పెషల్ ప్రోగ్రాం బదరీ, కాశ్మీర్ 30 రో. యాత్ర
వివరములకు :
సీతారాము యాత్రా స్పెషల్
తిరుపతి ఫోను నెం. 209.

ఆంధ్రప్రభ, విజయవాడ
ప్రకటన
మా ఆంధ్రప్రభ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, సన్‌డే స్టాండర్డ్, స్క్రీన్, ఆంధ్రప్రభ వారపత్రికలు తమ తాలూకాలో దిగువచోట్ల విక్రయించుటకు సెల్లింగ్ ఏజంట్లు కావలెను.

నల్లగొండ —	నల్లగొండ జిల్లా
చౌటుప్పల్ —	,,
రామన్నపేట —	,,
నకిరేకల్ —	,,

సర్క్యులేషన్ మేనేజరు



ఉన్మాద చికిత్స

ఒక రోజు మందు: నలుగు రోజులకు కలుగుటకు నెల రోజుల మందు వెల రు. 25/— పోస్టేజి వెల రు. 3/—
రాజవైద్య పం. మనోహర్‌లాల్ మిశ్రా
సూర్యవైద్యాలయం, ఆయుర్వేద చికిత్సాలయం, కోర్ట్ మైదాన్ ఖాన్, చార్మినార్
హైదరాబాద్—ఆం. ప్ర.

ఆంధ్రప్రదేశ్
పబ్లిక్ సర్వీస్ కమిషన్
Advertisement No. (41) 1963-'64.

పోస్టు—ప్రీ-యూనివర్సిటీ కోర్సు, పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులు కొనసాగించే నిమిత్తం పోటీ పరీక్షకు అడ్మిషనుకొరకు దరఖాస్తులు కోరబడుతూ 8—10—63 తేదీ దినపత్రికలలో ప్రచురింపబడిన కమిషన్ వారి ప్రకటన తరువాత ఇప్పుడు దిగువ తెలిపిన వ్యక్తుల అర్హతలుకలవారినుంచికూడ 20—3—64 సా. 5 గం. వరకు దరఖాస్తులు కోరబడుతున్నవి.

ప్రీ— యూనివర్సిటీకోర్సు ప్రవేశ పరీక్ష :—

(ఎ) 31—10—63 తేదీకి 16 సం. ల వయస్సు పూర్తిచేసినవారున్ను (అనగా 31—10—47 గాని అంతకు ముందుగాని జన్మించినవారు) మరియు పై ప్రకటనలోని షరతులను సంతృప్తి పరచినవారున్ను

(బి) 1963 మార్చి—ఏప్రిల్ కంటె ముందు జరిగిన ప్రీ యూనివర్సిటీ కోర్సులోగాని దానికి సమానమైన పరీక్షలోగాని మొదటి తరగతి గాని డివిజనుగాని పొందినవారు లేదా మొదటి తరగతి గాని డివిజను గాని లేనిచో మొత్తం 60% మార్కులు తెచ్చుకొని 2 వ తరువాయి 3 వ సం. రం డిగ్రీకోర్సులు చదువుతూ పై ప్రకటనలోని షరతులను సంతృప్తి పరచిన వారున్ను

డిగ్రీ ప్రమాణం పరీక్ష :—

1963 మార్చి—ఏప్రిల్ కంటె ముందుగా జరిగిన పస్టుడిగ్రీ పరీక్షలో మొదటి తరగతి గాని, డివిజన్‌గాని లేదా మొదటి తరగతి గాని డివిజన్‌గాని లేకుండ మొత్తం 60% మార్కులు తెచ్చుకొని పోస్టు గ్రాడ్యుయేటు కోర్సులు చదువుతూ పై ప్రకటనలోని ఇతర అర్హతలు, షరతులు సంతృప్తిపరచినవారున్ను

నోటు:— 1963 మార్చి—ఏప్రిల్‌లో జరిగిన సదరు పరీక్షలు ప్యాసైనవారికి ప్రాధాన్య మివ్వబడును.

ఇదివరకే దరఖాస్తు పెట్టుకొన్నవారు తిరిగి దరఖాస్తులు పంప నవసరంలేదు.

డిస్ట్రిబ్యూషన్‌కు యిప్పుడు లభించు స్కాలర్‌షిప్పుల సుమారు సంఖ్య దిగువ తెలుపబడినది.—
స్కాలర్‌షిప్పుల సంఖ్య

1. పోస్టు ప్రీ-యూనివర్సిటీ కోర్సు—211
2. పోస్టు—గ్రాడ్యుయేటు కోర్సు— 93

నోటు:— పై స్కాలర్‌షిప్పులలో పోస్టు—ప్రీ యూనివర్సిటీ కోర్సుక్రింద 47, పోస్టు—గ్రాడ్యుయేట్ కోర్సుక్రింద 49 ఆంధ్రప్రదేశ్‌కు చెందని స్టేట్ వెలుపల చదువుతున్న అభ్యర్థులకు, మిగతావి స్టేట్‌లోని ఇన్‌స్టిట్యూషనులో చదువుతున్నవారికి యివ్వబడును.

పూర్తి వివరములు, దరఖాస్తు ఫారము, హైదరాబాద్ — దక్కన్, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్‌కమిషన్ సెక్రెటరీనుంచి పొందవచ్చును. ఇందుకుగాను మెరిట్ స్కాలర్‌షిప్పు పోటీ పరీక్షకు దరఖాస్తు ఫారములు వగైరా వావత వని తెలుపుతూ లిఖిత పూర్వకముగా రిక్విజిషన్ పంపవలెను. స్వంత అడ్రసువ్రాసి 20 న. పై. సా ఇవులు అంటించిన 25×10 సె. మీ. కవరు రిక్విజిషనుకు జతపరచి పంపవలెను. సాదా కాగితముపై వ్రాసిన రిక్విజిషన్లు గమనింపబడవు.

శ్రీ శోభకృతునామసంవత్సర
ఫాల్గుణ బహుళ నవమి
1964 మార్చి 5, గురువారం
నక్షత్రం: రా. 12—58 వరకు
అవర్జ్యం: రా 2-26 వరకు
వర్జ్యం: లేదు.

మృత్యు కల్పన

జీవితం ఆత్మసంసిద్ధిని ఇంకా సాధించవలసి వున్నదని పదేపదే జ్ఞాపకం చెయ్యడానికే మృత్యువనేదానిని ప్రకృతి కల్పన చేసింది. మృత్యువు దాడిచెయ్యడమే లేకపోతే జీవి ఎప్పటికీ తన అపరిపూర్ణతలోనే బద్ధుడై వుండకతప్పదు. మృత్యువునే తరుముతున్న కారణంచేతనే అతడు పరిపూర్ణజీవితపు లక్ష్యాన్ని గుర్తించి అందుకొరకై తీవ్రంగా పరిశ్రమించడం జరుగుతున్నది. —శ్రీ అరవింద.

ఆంధ్రప్రభ
1964 మార్చి 5, గురువారం

నూతనాధ్యాయం

కాశ్మీరు చరిత్రలో నేడొక నూతనాధ్యాయం ప్రారంభమయిందని చెప్పవచ్చు. నూతన ప్రధాని శ్రీ సాదిక్ కాశ్మీరు జీవితంలో ఒక క్రొత్త పరివర్తనం తీసుకు రావాలని చిత్తశుద్ధితో గట్టిగా కృషిచేయ నారంభించాడు.

కడచిన పదిహేడు సంవత్సరాలనుంచీ కాశ్మీరుకు కొత్తగా స్వస్థతే లేకపోయింది. ఏవేవో చిక్కులతో ఎప్పటికప్పుడు అది సతమత మౌతూనేవుంది. ఒక రకం చిక్కు వదిలితే ఇంకొక రకం చిక్కువచ్చి తగుల్కొనే టప్పుడు స్వస్థత ఎలా వుంటుంది?

ఆదిలో పాకిస్తానీ దాడినుండి కాపాడుకోడానికి అబ్దుల్లా వంటి నాయకుల సహకారంతో భారతదేశంలో చేరితే, కొంత కాలానికి, ఆ అబ్దుల్లా కొన్ని చిక్కులు తెచ్చిపెట్టాడు. వాటిని తొలగించడానికి బక్షీ సాహెబ్ తోడ్పడినమాట నిజమేకాని. వాటికి బదులు తాను మరికొన్ని చిక్కులు కల్పించి పరిస్థితులను మరింత గందరగోళ పరిచాడు. వీటినికూడా విడదీస్తేనే తప్ప కాశ్మీరు ప్రజల జీవితం కుదుట పడే అవకాశంలేదు.

బక్షీ పరిపాలన చాల నిరంకుశంగా సాగిపోయింది. ప్రభుత్వ యంత్రాంగం అవినీతి నిలయమయింది. ప్రజలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు మృగ్యమైనాయి. ఈ వాతావరణంలో పాకిస్తానీ ఏజెంట్లు కుట్రలు ప్రోదిచేసుకోనారంభించాయి. కాశ్మీరు ప్రజకు పాకిస్తాన్‌పట్ల ఎట్టి అభిమానంలేదు. వారికి కావలసిన దెల్ల సుపరిపాలన.

అదృష్టవశాత్తూ బక్షీ సాహెబ్ మరీ అంతమొండివాడు కాలేదు. ప్రధాని నెహ్రూవట్ల అతనికి అపారమైన భక్తివిశ్వాసాలున్నాయి. అందుచేతనే కామరాజ్ పథకం అమలుజరిపే సందర్భంలో తన పదవికి రాజీనామా ఇచ్చి వైదొలిగాడు. అంతేకాదు. శ్రీ నెహ్రూ కోర్కె కారణంగానే తన అనుచరుడైన శ్రీ షంసుద్దీను కూడా పదవినుండి తొలగమని శ్రీ సాదిక్‌కు పటాభిషేకం చేసి అన్నివిధాలా అతనికి తోడ్పడుతానని హామీ ఇచ్చాడు.

శ్రీ నెహ్రూవట శ్రీ సాదిక్‌కు గల భక్తి విశ్వాసాలు ఇంకొక రకం. తనవ్యక్తిగతగుణ సంపత్తిచే శ్రీ నెహ్రూ నిండువిశ్వాసాన్ని చూరగొన్న అదృష్టశాలి అతడు. ఆ విశ్వాసం కారణంగానే నేడు కాశ్మీరుకు ప్రధానిగా అధికారం చేపట గలిగాడు. లేనిచో, కాశ్మీరు జాతీయమహాసభ లెజిస్లేచరు పార్టీలో అల్ప సంఖ్యాబలం మాత్రమే కలిగినవాడు పార్టీనాయకత్వానికి ఏకగ్రీవంగా ఎన్నికకావడం సంభవమా?

ఈ సందర్భాన్ని బాగా ఎరిగినవాడు కనుకనే శ్రీ సాదిక్ ప్రత్యేకశ్రద్ధతో అందరిని కూడగట్టుకొనివచ్చి కాశ్మీరు ప్రజాజీవితాన్ని నూతన పంథాలో నడిపించడానికి నడుముకట్టాడు. ప్రవక్త శిరోజాపహరణం దరిమిలా రాష్ట్రంలో సభలు, ఊరేగింపులు మున్నగువానిపై విధించబడిన నిషేధాలు తొలగించబడినాయి. మౌలానా మసూదీ మొదలైన నాయకులపై గల అంక్షలుసైతం ఉపసంహరించబడ్డాయి. రాష్ట్రమంతటా స్వేచ్ఛా వాతావరణం కల్పించబడింది.

ప్రభుత్వోద్యోగులు ఇదివరకు మంత్రుల దర్శనంచేసి వారికి సలాములు చెయ్యవలసిన విధి వుండేది. శ్రీ సాదిక్ ఇప్పుడా పద్ధతి తీసివేశాడు. నిర్భయంగా, నిష్పాక్షికంగా మీ ఉద్యోగ విధులను నిర్వర్తించండని ప్రభుత్వోద్యోగులందరికీ హెచ్చరిక చేశాడు. తమయందూ ప్రభుత్వముందూకూడ ప్రజలలో విశ్వాసం కుదురుకునేరీతిగా వ్యవహరించవలసిందని. అవినీతికి తావీయవలదని ఆదేశించాడు

కాశ్మీరు ప్రజాజీవితం భారత ప్రజాజీవితంలో అంతర్భాగమై పోవాలని అతని ఆశయం. ఇన్నాళ్ళూ కాశ్మీరు భారతదేశంతర్భాగమే అయినా, భారతదేశంలో తాను వేరింటికాపురం చేస్తున్నట్టుగా ఉండి. ఈ పరిస్థితి త్వరలో తొలగిపోవాలని శ్రీ సాదిక్ అభిలషిస్తున్నాడు. రాజ్యాంగచట్టంలో ఈ వేరుతనానికి అవకాశం కల్పించిన నిబంధనలను సవరింపజేసే విషయం విచారించడానికి భారత విద్యామంత్రి శ్రీ చాగాను తాను కోరబోతున్నట్టు అయన తెలియజేశాడు.

కాశ్మీరుదేశపు సదర్ ఇరియాసత్‌కు ఇకమీద నామమాత్రంగాకాక వాస్తవంగా గవర్నర్ హోదా తోటి ఇతర రాష్ట్ర గవర్నరులతో పాటుగా కల్పించడానికి నిశ్చయించబడింది. షేక్ అబ్దులా విడుదలకోసమై అందోళన చేస్తున్న మౌలానా మసూదీ ప్రభృతులుకూడా శ్రీ సాదిక్ పరిపాలనకు స్వాగతం పలకడం శుభసూచకం.

షేక్ అబ్దులా నిర్బంధంలో ఉంచబడి పదకొండు సంవత్సరాలయింది. అతనిలో ఇప్పుడు ఏటిమార్పులు వచ్చాయో తెలియదు. వెనుకటివిపరీతప్రవృత్తుల మందివిము క్తుడై భారతజాతీయజీవనంలో అంతర్భాగంగా కాశ్మీరు జాతీయజీవనాన్ని విలీనంచేసే కృషికి అతడు అంతరాయం కానిపక్షంలో, అతని విడుదలకు కూడా శ్రీ సాదిక్ మముఖుడుగానే ఉండవచ్చు. కాశ్మీరు భారత జాతీయజీవనంలో సమధికోత్సాహంతో పాల్గొనేసమయం అసన్నమయింది.

దుర్వార్త

గోదావరిపై ఆలమూరు వద్ద నిర్మించబడుతున్న వంతెన తాలూకు దూలాలు విరిగి, డివిజనల్ ఇంజనీరు శ్రీ దామోదరం నాయుడు, నవయుగ కన్‌స్ట్రక్షన్ సంస మేనేజింగు డైరెక్టర్ శ్రీ ఏ. యస్. రాజు, మరి అయిదుగురు దుర్మరణం పాలుగావటం అత్యంతవిషాదకరం. ఏమి దుర్విధి ఇది!

బాగా పరీక్షచేసి అమర్చిన దూలాలు ఎందుకు విరగవలసి వచ్చిందో తెలియదు. దీని విషయమై తగిన విచారణ జరిగి ఇటువంటి దుస్సంఘటనలు మరల జరగకుండే కట్టుదిట్టాలు చేయడం అవసరం. ఈ మధ్య భద్రాద్రివద్ద వంతెనదూలంకూడా ఇలాగే విరిగింది. ఇటివానివలన నిర్మాణమాలస్యం కావడం. విస్తారమైన ధననష్టం. దీనికి తోడు, ఇట్టి ప్రాణనష్టం వలన కలిగే లోటు అంచనా కట్టరానిది. విధి నిర్వహణంలో బలియైన వీరి కుటుంబాలకు మా సానుభూతి తెలియజేస్తున్నాము.

సెకండరీ విద్యావిధాన పునర్నిర్మాణానికి శ్రీ చాగ్లా పథకం

ప్లానింగ్ కమిషన్ అనుకూలంగా వున్నట్లు వార్త

న్యూఢిల్లీ, మార్చి 4:— దేశంలో సెకండరీ విద్యావిధానం పునర్నిర్మాణానికి కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా సమర్పించిన ఒక పథకానికి ప్లానింగ్ కమిషన్ అనుకూలంగా వున్నట్లు తెలిసింది.

ఈ పథకం అమలు జరపడానికి శ్రీ చాగ్లా రు. 20 కోట్లు ప్రత్యేకనిధి ఏర్పాటు చేయాలని కోరారు.

ఏప్రియల్ నెలలో జరిగే వివిధ రాష్ట్రాల విద్యామంత్రుల సమావేశంలో శ్రీ చాగ్లా ఈ పథకాన్ని చర్చిస్తారు.

ఒక విద్యార్థి కళాశాలలో ప్రవేశించే ముందు ఎన్ని సంవత్సరాలపాటు పాఠశాలలో చదవాలి అనే విషయంపైకూడా వచ్చే విద్యామంత్రుల సమావేశం చర్చిస్తుంది.

అనేకరాష్ట్రాలు ఈకాలం 11 సంవత్సరాలుగా వుండాలని అంగీకరించినా, మద్రాసు, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలు మాత్రం భిన్నాభిప్రాయం ప్రకటిస్తున్నాయి.

ధరల పెరుగుదలపట కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సభ్యుల ఆందోళన

న్యూఢిల్లీ, మార్చి 4:— నిన్నగిరిరాజ కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో బడ్జెట్ ప్రతిపాదనలపై సభ్యులు చర్చించారు.

దేశ ఆర్థిక పరిస్థితిపై ఆర్థికమంత్రి చేసిన సమీక్షను ఈ సమావేశంలో ప్రసంగించిన పలుగురు సభ్యులు ఏకగ్రీవంగా అంగీకరించారు. ఐతే ఆర్థికరంగంలో గల లోటు బాట్లను సవరించడానికి అవసరమైన ప్రతిపాదనలు బడ్జెట్‌లో ఏంతవరకు కలవనే విషయంమీద మాత్రం వారు ఏకీభవించలేదు.

అధికధరల పట్ల సభ్యులు తీవ్రంగా ఆందోళన వెలిబుచ్చారు. ఈధరలు తగ్గించడానికి సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

శ్రీయుతులు కమలనయన బజాజ్, డాక్టర్ ఎం. ఎం. సిద్దూ, కె. హనుమంతయ్య ఎన్. డి. పాటిల్, రామేశ్వర తాంతియాలు ఈ సమావేశంలో ప్రసంగించారు.

ఉపనాయకుడు శ్రీ ఎస్. ఎస్. ఘోష్ అధ్యక్షత వహించారు.

ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి, హోంమంత్రి శ్రీ జి. ఎల్. నందా, పోర్టు ఫోలియోలేని మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఈ సమావేశానికి హాజరైనారు.

దేశాభివృద్ధికి కావలసిన పరిశ్రమలకూ, ఇతర పరిశ్రమలకూ ఆర్థికమంత్రి చూపిన రాయితీలను స్థూలంగా సభ్యులు ఆమోదించినట్లు తెలిసింది. సిమెంటు మినహాయింపు సౌకర్యాన్ని ఇచ్చే పరిశ్రమలలో రసాయనిక పరిశ్రమలు, ఇంజనీరింగ్ పరిశ్రమలు, పంచదార, రవాణా పరిశ్రమలను కూడా చేర్చాలని కొందరు సూచించారు.

అభివృద్ధి చెందుతున్న ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా పన్నులపద్ధతిమార్పు చెందాలని కొందరు సభ్యులు కోరారు.

ప్రత్యక్షపన్నులను ఎక్కువ విధించాలి. పరోక్ష పన్నులు కేవలం నాటికి 29 శాతం మాత్రం వుంటున్నాయని కొందరు సభ్యులు అన్నారు.

ఎక్సైజ్ పన్నుల్లో కొన్ని మార్పులు వున్నప్పటికి అది చెప్పుకోతగినంత తక్కువగా లేదని, కొన్ని వస్తువులపై పన్ను తగ్గించడానికి శ్రద్ధ వహించాలని కూడా సభ్యులు సూచించారు.

మిత్రరాజ్య సమితి, మార్చి 4:— సైప్రస్ సమస్యపై గతరాత్రి భద్రతాసంఘం తిరిగి సమావేశమయినవెంటనేవాయిదాపడింది. భద్రతా సంఘం సభ్యులలో ప్రసంగించడానికి ఎవరు ముందుకురానందునసమావేశాన్ని వాయిదావేశారు.

పాక్ సైన్యాల సంచలనం

[1 వ పేజీ తరువాయి]

ముందుకు వెళ్లారని, మిత్రరాజ్యసమితి ప్రతినిధులకు వసనం పిర్యాదుచేశామని, సమితి ప్రతినిధులు జోక్యం కలిగించుకొన్నారని, కాని తుది పరిష్కారం కుదరలేదని ఆయన ఎరుకపరిచారు.

పాకిస్తాన్‌కు అమెరికా, తన జలాంతర్గాములను సప్లయ్‌చేస్తున్నదో లేదో, పాకిస్తాన్ సైనికులకు, నావికులకు శిక్షణ యిస్తున్నదో లేదో తనకు ప్రస్తుతం తెలియదని, శ్రీ బెనర్జీ అడిగిన ప్రశ్నకు రక్షణమంత్రి శ్రీ చవన్ సమాధానమిచ్చారు.

కాశ్మీర్ యుద్ధవిరమణశ్రేణి పొడవునా, త్రిపుర—తూర్పుపాకిస్తాన్ సరిహద్దువద్ద నేపి పటి ప్రాంతాలలో కందకాలు, బంకర్లు నిర్మిస్తున్న కొనసాగుతున్నట్లు, అప్పుడు పాకిస్తాన్ సైనికులు, సైనిక వాహనాలు సంచరిస్తున్నట్లు భారత ప్రభుత్వానికి సమాచారం అందినదనికూడా శ్రీ చవన్ వివరించారు.

పాకిస్తాన్ ప్రభుత్వం, గారోహిల్స్‌కు సంబంధించి అయిదువేల ప్రాంతంలోనున్న గిరిజనులను ఒక నిర్దిష్టకార్యక్రమంద్వారా, పూర్తిగా వెళ్లగొడుతున్న విషయం భారతప్రభుత్వానికి తెలుసునా అని, మతరీత్యా సిద్ధాంతరీత్యా అచ్చటి ప్రజలు పాకిస్తాన్‌కు చెందరుకనుకనే. పాక్ ప్రభుత్వం ఇట్టిచర్యకు తలపడినదికాదా అని, అచ్చట సైనికకేంద్రీకరణకు పాకిస్తాన్ ఆయత్తమవుతున్నది కాదా అని, ఒక సభ్యుడు ప్రశ్నించగా, సరిహద్దుకుచెందిన ఆ ప్రాంతం పరిస్థితులను ప్రభుత్వం చాలాజాగ్రత్తగా కనిపెట్టుతున్నదని శ్రీ చవన్ తెలియజేశారు.

చేపల ఎగుమతులకు ప్రభుత్వ సహాయం

మత్స్యపరిశ్రమకార్పొరేషన్ ప్రారంభిస్తున్నట్లు శాసనసభలో మంత్రి శ్రీ బలరామిరెడ్డి వివరణ

హైదరాబాద్, మార్చి 4:—

మత్స్య పరిశ్రమ కార్పొరేషన్‌ను [సముద్రంలోతులలో చేపలు పట్టడానికి] ప్రారంభించడం ద్వారానూ, ఒక ప్రైవేటు సంస్థకు సహాయం చేయడం ద్వారానూ విదేశాలకు చేపలను ఎగుమతి చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి నేడు శాసనసభ ప్రశ్నల సమయంలో శ్రీ పి. రాజగోపాలనాయుడు [స్వతంత్రపార్టీ] కు తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్‌నుంచి సింహళానికి రు. 15,00,000లు విలువగల ఎండుచేపలు సంవత్సరానికి ఎగుమతి అవుతున్నాయని కూడా ఆయన తెలియజేశారు.

ఇండియానుంచి దిగుమతులపై బర్మా, సింహళ ప్రభుత్వాలు ఎట్టి నిర్బంధాలూ విధించక పోయినా, అక్కడ ఎండుచేపల కేట్లు, భారతదేశంలో ఉత్పత్తి రేటుకన్న తగ్గిపోయాయని దానిఫలితంగా మన ఎగుమతులు తగ్గాయని మంత్రి వివరించారు.

శ్రీ కె. సత్యనారాయణ (సి. డి. ఎల్. ఎస్.) అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం చెప్తూ, నిజాంపట్నంలో (గుంటూరుజిల్లా రేపల్లె తాలూకా) ప్రారంభించిన చేపల భద్రతా కేంద్రం సంతృప్తికరంగా పనిచేయునందునా, మత్స్య పారిశ్రామికుల వద్ద నుంచి సక్రమైన ప్రోత్సాహం లభించనందునా మూసివేశామని మంత్రి చెప్పారు.

దస్తావేజులు వ్రాసేవారికి లైసెన్సులు

గ్రామాధికారులకు డాక్యుమెంట్లు వ్రాసేందుకు ఇచ్చే లైసెన్సులు వారికి సంబంధించిన గ్రామాలకు మాత్రమే పరిమితం కాగలవని శ్రీ భాట్టం శ్రీరామమూర్తి (కాం) అడిగిన ప్రశ్నకు సమాధానంగా రెవిన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి తెలియజేశారు.

గ్రామాధికారులకు సంవత్సరానికి రు. 25 లు ఫీజుగా నిర్ణయించబడిందని ఇతరులకు సబ్ డిస్ట్రిక్టుకు రు. 50 లు, తాలూకు రు. 75 లు, ఒకజిల్లాకన్న ఎక్కువ అయితే రు. 100 లు వసూలు చేయాలని, ఇప్పటికి ఏజి వమూలు చేస్తారని మంత్రి తెలియజేశారు.

గ్రామాధికారులకువారి గ్రామాలలోమాత్రమే దస్తావేజులు వ్రాయడానికి పరిమితం అయి వుంటుందని, ఇతరులకు సబ్ డిస్ట్రిక్టు, జిల్లా లేక జిల్లాలు ప్రత్యేకించబడి వుంటాయని మంత్రి తెలియజేశారు.

విశాఖపట్నం, తూర్పు గోదావరిజిల్లాలలో 'ముఠాదారి పద్ధతిని' రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినదని ఆదే సభ్యునికి మంత్రి తెలియజేశారు.

ముఠాదారి పద్ధతిని రద్దు చేయడానికి రాజ్యాంగం 5 వ షెడ్యూల్ననుసరించి గవర్నరు ఒక రెగ్యులేషన్‌ను జారీచేయవలసి వుంటుందని దానిని ఇప్పుడు రూపొందిస్తున్నారని త్వరలోనే దానిని ప్రకటించడానికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలియజేశారు.

ఈవిషయమై వచ్చిన అనుబంధ ప్రశ్నలకు సమాధానం చెప్తూ ఈవిషయంలో ఆలస్యం జరిగినదని అంగీకరించారు.

ప్రభుత్వం ఉత్తర్వులు గల దేవాలయాలకు 'తాసిదిక్' అలవెన్సులు చెల్లించబడుతున్నాయని శ్రీ టి. కె. ఆర్. శర్మ (ఎస్. డి.) కు మంత్రి తెలియజేశారు.

పాలిటెక్నిక్ ఉద్యోగులకు స్కాలర్ షిప్పులు

మెట్రిక్యులేషన్ చదివి ప్లానింగ్, అభివృద్ధి శాఖలలో విశేష కృషిచేసిన ఉద్యోగులు నాగపూరులో బి. ఎస్. సి., వ్యవసాయం కోర్సు చదివేందుకు కేంద్ర ప్రభుత్వం ఉపకార వేతనాలు ఇచ్చిందని, కాని వాటిని ఎవరూ వినియోగించుకోలేదని ప్రణాళికాశాఖ మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, శ్రీ ఎ. సర్వేశ్వరరావు (సి. డి. ఎల్. ఎస్.) కు తెలియజేశారు. అభ్యర్థుల అర్హతలకు సంబంధించిన వివరాలుపూర్తిగా సమయానికి రానందున సెలక్షన్ చేయడం సాధ్యం కాదని, చివరి నిమిషంలో నాగపూర్ వ్యవసాయ కళాశాల ప్రిన్సిపాల్ సెలక్షన్ విధానంలో మార్పులు చేశారని మంత్రి తెలియజేశారు.

ఆదర్శ గ్రామాలుగా ఎన్నికైన గ్రామాలలో 'ప్రతి కుటుంబానికి ఒక ప్రణాళిక' పథకం క్రింద అభివృద్ధి సౌకర్యాలు ప్రభుత్వం కలుగచేస్తున్నదని మంత్రిగారు శ్రీ పి. నారాయణరెడ్డి (స్వతంత్రపార్టీ) కి తెలియజేశారు.

గూడూరు వంతెన

నెల్లూరు జిల్లాలో జాతీయ రహదారిపై గూడూరువద్ద నిర్మించిన మల్లిలపు వంతెనకు రు. 11,22,694 ఖర్చు చేసినట్లు పబ్లిక్ వర్క్సుశాఖ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి శ్రీ కె. రామయ్యచౌదరి (కాం) కి తెలియజేశారు.

భద్రాచలం తాలూకాలో వంతెనల నిర్మాణం

భద్రాచలం తాలూకాలోని నందిగామ, మూరుమూరు, తోటపల్లి, చిప్పవరులపై వంతెనల నిర్మాణంపని చతుర్థ, పంచమ పంచవర్ష ప్రణాళికలలో నిధుల అవకాశాన్నిబట్టి చేపట్టబడుతుందని మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, మహ్మద్ తహసిల్ (సి. డి. ఎల్. ఎస్.) కు తెలియజేశారు. ఇందుకు ఒకొక్క వంతెనకు రు. 4 లక్షలు చొప్పున మూడు వంతెనలకు సొమ్ము కావలసివున్నదని ఆయన అన్నారు. సాంఘిక సంక్షేమ నిధులనుంచి వంతెనలు నిర్మించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని మంత్రి చెప్పారు.

ఎలక్ట్రిసిటీబోర్డు అత్యవసర సిబ్బంది

శ్రీ జి. రాఘవరావు (సి. డి. ఎల్. ఎస్.) అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్తూ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ బోర్డులో అత్యవసర సిబ్బందిగా 1962 జులై 1 నాటికి 7,836 మంది పనిచేస్తున్నారని, విజయవాడలో 2,128 మంది పున్నారని మంత్రి తెలియజేశారు.

అల్విన్సు ఫ్యాక్టరీ వర్క్సు కమిటీ

పారిశ్రామిక తగాదాల చట్టాన్ని అనుసరించి ఏర్పాటు చేయవలసిన వర్క్సు కమిటీని అల్విన్సు సంస్థ యజమానులు ఏర్పాటు చేయులేదని లేబరు ఆఫీసరు తెలియజేశారని కార్మికమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి, శ్రీ పి. సత్యనారాయణ (పి. డి. ఎల్. ఎస్.) కు తెలియజేశారు.

ఆ యజమానులపై ప్రాసిక్యూషన్ చర్యలు తీసుకునేందుకు లేబరు కమిషనరు అనుమతి కోరారని ప్రభుత్వం అనుమతిని ఇచ్చిందని మంత్రి తెలియజేశారు.

ఇంతలోగా అసంస్థ వర్క్సు కమిటీ పనిచేస్తున్నట్లు సాక్ష్యాధారాలు దాఖలు చేసిందని అందుచేత రికార్డుల పరిశీలన జరుగుతున్నదని మంత్రి తెలియజేశారు.

సరిహద్దులలో పాకిస్తానీల చర్యలు

జనవరిలో 25 సార్లు అతిక్రమణలు జరిగినట్లు వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 4:— పోయిన జనవరిలో ఇండియా, పాకిస్తాన్ సరిహద్దులలో 25 సార్లు అతిక్రమణలు జరిగినట్లు రాజస్థాన్, త్రిపుర, పంజాబు రాష్ట్రాలనుండి సమాచారం అందినదని విదేశవ్యవహారాలశాఖ స్టేట్‌మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ రాజ్యసభలో తెలియజేశారు. రాజస్థాన్ అనుకొనివున్న పాకిస్తాన్ సరిహద్దులో 13 సార్లు, పంజాబునుండి రెండుసార్లు, త్రిపురవద్ద 13 సార్లు అతిక్రమణలు జరిగినట్లు తెలిసిందని శ్రీమతి లక్ష్మీమీనన్ అన్నారు.

ముందున్నవి గడ్డురోజులు

అందుకై అందరు సమైక్యం కావడం ముఖ్యమని శ్రీ సంజీవరెడ్డి సూచన

(ఆంధ్రప్రభ విలేకరి) హైదరాబాద్, మార్చి 4:—

వచ్చే రెండుమూడు సంవత్సరాలలో దేశం అనేక సమస్యలను ఎదుర్కొనవలసి వున్నట్లు మొత్తంమీద యికముందు వున్నవన్నీ గడురోజులని తాను భావిస్తున్నానని మాజీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నిన్న తన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

తనకు వీడ్కోలు యివ్వడానికి, నూతన ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పడానికై సెక్రటేరియట్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన విందులో మాట్లాడుతూ భవిష్యత్తులో దేశం యిబ్బందుల పాలు కాకుండా చేయవలసిన బాధ్యత అధికారుల, అనధికారులపై కలదని శ్రీ సంజీవరెడ్డి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రిగా తాను వున్నకాలంలో సహకరించినందుకు కృతజ్ఞత తెలియజేశారు.

ప్రభుత్వోద్యోగుల యిబ్బందులకు, తాను బాధ్యుడని ఆరోపిస్తూ కొందరు వ్రాసిన ఆకాశరామన్న ఉత్తరలప్టు నిజాన్ని వెలిబుచ్చుతూ, నిన్న ఎవరో ఒకరు వ్రాసిన ఉత్తరంలో ఉద్యోగుల పదవీవిరమణ వయస్సును 58 సంవత్సరాలకు పెంచకపోవడానికి వెనుకటి ప్రభుత్వమే కారణమని విమర్శించారని పేర్కొన్నారు.

పదవీవిరమణ వయస్సును పెంచడంవల్ల కొత్తగా ఉద్యోగాలలోచేరే విషయంలోమార్పులు చేయవలసివస్తుందని, ఉపాధ్యాయుల విషయంలో పదవీవిరమణ వయస్సును పెంచడానికి అవకాశం కలదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు. ఉద్యోగుల పదవీవిరమణవయస్సు నిర్ణయించుటలో దక్షిణ రాష్ట్రాలంతటా ఒకేవిధానం అవసరమని అందుచేత దక్షిణప్రాంతీయమండలి సమావేశంలో దీనిని చర్చించిన తరువాత నిర్ణయం తీసికోవచ్చునని అన్నారు.

ప్రభుత్వోద్యోగులు తమ సమస్యలనేకాక, మొత్తం ప్రజలను దృష్టిలోపెట్టుకొని పరిశీలించాలని సూచించారు. దేశం రెండు మూడు సంవత్సరాలలో అనేక సమస్యలను ఎదుర్కోనే అవకాశం వున్నదని, గడ్డుసమస్యలను అధిగమించడానికై అందరు సమైక్యం కావడం అవసరమని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

దేశంలో ఉత్తమ ప్రజాస్వామిక సాంప్రదాయాలను నెలకొల్పడం జరుగుతున్నట్లు సంఘటనలు నిరూపిస్తున్నవని పేర్కొంటూ, శాశ్వతంగా ఉన్నతపదవులను నిర్వహించని అనధికారులు తమ తప్పిదాలను గుర్తించుకొని, అవసరమయితే బాహాటంగా పశ్చాత్తాపాన్ని వెలిబుచ్చడం జరుగుతున్నదని అన్నారు.

న్యాయశాఖ విషయంలో ఉత్తమ సాంప్రదాయాల పరిరక్షణకై ముఖ్యమంత్రి పదవిని వదలుకోవలసివచ్చినందుకు తనకు సంతోషంగా వున్నదని పేర్కొన్నారు.

సెక్రటేరియట్ ఉద్యోగులు తమ బాధ్యతలను చక్కగా నిర్వహిస్తూ నూతన ముఖ్యమంత్రికి పూర్తి సహకారాన్ని అందజేయాలని శ్రీ సంజీవరెడ్డి విజ్ఞప్తి చేశారు.

నూతన ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులకు పూర్తిన్యాయం చేకూరునట్లు చూడగలనని హామీయిచ్చారు ఉద్యోగుల విషయంలో కులాధికాక సామర్థ్యానికి, నిజాయితీకి ప్రాధాన్యం యివ్వగలనని, ఉద్యోగులపైనే అభివృద్ధి పథకాలను అమలు జరపడంలో ప్రభుత్వం ఆధారపడివున్నదని పేర్కొన్నారు.

శ్రీ సంజీవరెడ్డి పరిపాలనారంగంలో ప్రవేశపెట్టిన ఉన్నత సాంప్రదాయాలను పాటించడానికి కృషిచేయగలనని నూతన ముఖ్యమంత్రి హామీయిచ్చారు.

కదుపుభత్యం పెంచాలన్న నినాదంవల్ల ప్రయోజనం వుండదని, ధరల స్థిరీకరణకై వినియోగదార్ల సహకార సంస్థలను ఏర్పరచడం ముఖ్యమని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

అంతకుముందు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ యమ్.ఆర్.పాయ్ ప్రసంగిస్తూ రాష్ట్రంలో రాజకీయసుస్థిరత్వాన్ని చేకూర్చినందుకు శ్రీ సంజీవరెడ్డిని ప్రశంసించారు. నూతన ముఖ్యమంత్రికి పూర్తిగా సహకారం అందగలదని ఉద్యోగులతరఫున హామీయిచ్చారు.

దక్షిణాఫ్రికాలో నరక కూపం

జైలులో నిర్బంధితుల మరణం

జోహాన్సుబర్గు, మార్చి 4:— కారాగారంలో నిర్బంధింప బడిన ముగ్గురు ఆఫ్రికన్ రాజకీయ నాయకులు, తమ జైలు గదులలో చనిపోయినట్లు పోలీసులు ప్రకటించారు. అయితే వీరు ముగ్గురు ఆత్మహత్య కావించుకొన్నట్లు పోలీసులు చెబుతున్నారు.

నిర్బంధితులలో గుడిల్ అనే వ్యక్తిని పోలీసులు చితుక కొట్టారని, ఆయన రక్తం కక్కుకున్నారని, తత్ఫలితంగానే ఆయన చనిపోయారని, ఆయన న్యాయవాది ప్రకటించారు.

జైలులో నిర్బంధితుల సంగతిని, పోలీసులు హింసిస్తున్నారని, వీటిని పరిశీలించాలని అనేకమంది న్యాయశాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. కావాలంటేశాలమపరిశీలింప గలమనిఆయనఅన్నారు.

సరిహద్దు రాష్ట్రాలలో పాకిస్తానీయుల అక్రమ ప్రవేశం

న్యూఢిల్లీ, మార్చి 4:— సరిహద్దురాష్ట్రాలలోనికి కొత్తగా పాకిస్తానీయుల అక్రమప్రవేశం జరుగుతున్నమాట నిజమే అని, కాని ఇదివరకటికంటె ఇప్పుడు వీరిసంఖ్య తగ్గినదని, నేడు లోక్‌సభలో హోంశాఖ స్టేటుమంత్రి శ్రీ హాజర్నీస్ సభ్యుల ప్రశ్నలకు సమాధానంగా తెలియచేశారు.

కొత్తగా పాకిస్తానీయులు ప్రవేశించకుండా ప్రవేశించినవారిని కనుగొనడానికి తగుఏర్పాట్లు చేయబడినవని, 1963 జనవరినుంచి సెప్టెంబరువరకు 287 మంది పాకిస్తానీయులు ఇండియాలో ప్రవేశించారని ఆయన వివరించారు.

అక్రమంగా ప్రవేశించిన పాకిస్తానీయులందరిని, వెడలగొట్టాలని సభ్యులు చాలమంది కోరారు. అస్సాం, త్రిపురలలో 2 లక్షల 50 వేలమంది పాకిస్తానీయుల గుర్తింపు కార్యక్రమాన్ని నిర్వహించడానికి నియమించబడిన ఏడు ట్రిబ్యునల్‌లు చాలవని సభ్యులు సూచించారు.

ఎంతమంది పాకిస్తానీయులు అస్సాం, త్రిపురలలోనికి ప్రవేశించారో స్పష్టంగా చెప్పలేమని, ఇదివరకటి జనాభాలెక్కల ప్రకారం ఈ రెండు రాష్ట్రాలలో వీరిసంఖ్య 2½ లక్షలని తెలిసినదని శ్రీ నందా తెలియచేశారు.

అక్రమప్రవేశదారులను వెడలగొట్టడం ఎందుకొరకు కొనసాగుతున్నదని శ్రీ బారువా అనగా, ట్రిబ్యునల్ నియామకంవల్ల ఈపని త్వరగా కొనసాగడంలేదని శ్రీ నందా సమాధానమిచ్చారు.

శ్రీ సంజీవరెడ్డికి శ్రీ నందా ప్రశంసలు

హైదరాబాద్, మార్చి 4:— కేంద్ర హోం మంత్రి శ్రీ జి.ఎల్. నందా శ్రీ సంజీవరెడ్డినాయకత్వాన్ని విశేషంగా శ్లాఘించారు. శాసనసభ్యుడు కార్మికనాయకుడు అయిన శ్రీ టి. అంజయ్యకు ఆయన వ్రాసిన లేఖలో ఇలా అన్నారు: "నాకు శ్రీ సంజీవరెడ్డిపట్ల చాలా గౌరవం వుంది. ప్రభుత్వ పరిపాలనా రంగంలో ఉత్తమ సంప్రదాయాలను నెలకొల్పే నిమిత్తం ఆయన తన ఉన్నతపదవికి రాజీనామా యివ్వడంద్వారా ప్రజాభిమానాన్ని మరింతగా చూరగొన్నారు.

శ్రీ అంజయ్య ఈ విషయాన్ని నిన్న పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

సైగాన్, మార్చి 4:— కంబోడియన్ సరిహద్దువద్ద జరిగిన పోరాటంలో దక్షిణ వియత్నాం సైనికులు,100 మంది కమ్యూనిస్టు సైనికులను చంపినట్లు దక్షిణ వియత్నాం సైనిక కార్యాలయం ప్రకటించింది.

అసెంబ్లీ గ్యాలరీ

హైదరాబాద్, మార్చి 4:—

సత్యాగ్రహ సభల వేడిగాడ్పులు కాస్తతగ్గి, శాసనసభ ఇవాళ కొంచెం చల్లబడిందేమో అనిపించింది. ఎప్పటి మాదిరి మాటల ధోరణి, మామూలు వాతావరణం ఏర్పడింది. ప్రశ్నోత్తరాల సమయం లోను, అతరువాత ప్లానింగు పద్దులపై జరిగిన చర్చ సందర్భంలోను చర్చానరళి నిమ్మళంగా నడిచింది.

"అసభ్య పదజాల ప్రయోగం" విషయంలో ఇవాళ సభాధ్యక్షులు నిర్ణయం చెప్పారు. సభా మర్యాదకు భంగకరమైన మాటలను సభ్యులు సభలో ఉపయోగించడం మంచిదికాదని అంటూ నిన్న శ్రీ సుందరయ్యగారు తమ ప్రసంగ సందర్భంలో పేర్కొన్న 'ఒక పదాన్ని' సభ రికార్డుల నుండి తొలగించాలని, తొలగించవలసినదని ఆదేశించారని అధ్యక్షులు ఉత్తరువు ఇచ్చారు. ఈవిధమైన మాటలను, సభలో ఉపయోగిస్తే సభ పిల్లివాండ్ల గృహంగా మారిపోగలదని అధ్యక్షులు హెచ్చరించారు.

ప్లానింగు పద్దులపై జరిగిన చర్చలో, చిరు వెండవంటి చిరుచిరులాడే విమర్శలు వినిపించాయి. ప్రతిపక్ష సభ్యుల విమర్శలు ఎంతో, ఎందు వెన్నెల ప్రహించవలసి వుండవచ్చు, అయోమయపు విధానాన్ని ఎదిరించవలసి వుండవచ్చు, రాజ్యాంగం ఇరుకున అనేకానేక వైఫల్యాలు వున్నప్పటికీ, మన ముందువున్న ఆర్థికలోపాలను అయూఖాన్‌గారు దేశంకేదేవాకూ అంతో పోల్చారు ఒక ప్రతిపక్ష సభ్యులు. "బ్రిటిష్ పాలన, బంధుప్రీతి, ప్రభుత్వ కక్షలకు సంబంధించి, ఆశ్రిత పక్షపాతం అవకతవకలు," ఇటువంటి మాటలు విమర్శల పరంపరలో వినిపించాయి. ప్లానింగ్ మంత్రిగారి ప్రసంగం పున్నరోజున మొదలు పెట్టి పెక్కు సమయం జరిగాయి.

ప్రతిపక్ష ఉపనాయకురాలు శ్రీమతి అంట్ల కమలాదేవిగారు సొగసుగా మాట్లాడుతూరు. ఆమె ప్రసంగాలలో చక్కని లాజిక్, లాజిక్‌తోపాటు ఒక అభ్యుదయ మహిళకు ఉండదగినటువంటి థైర్యం, విస్మయపడమాటల ధోరణి కనిపిస్తాయి. బావుల త్రవ్వకం విషయంలో కనిపిస్తున్న గ్రామాలను చిన్నచూపు చూస్తున్నారని ఆమె విమర్శించారు.

మరొక ప్రతిపక్ష సభ్యులు శ్రీ గుంటూరు బాపనయ్యగారు చెప్పిన ఒక ఉదంతం చాలా చిత్రంగా వున్నది. ఇబ్రహీంపట్నం తాలూకాలోని ఎలిమినేడు అనే ఒక గ్రామంలో జరిగినదట ఈ సంఘటన. ఒకబడిపంతులు చక్కని బట్టలు వేసుకుని వస్తే చూడలేక ఒక సర్పంచ్ అతన్ని ఆలస్యంగా వచ్చాడని సాకుతో ఒకటి, రెండు, మూడు అని లెక్కపెడుతూ కొట్టాడట. ఇదేమి పంచాయితీ రాజ్యమని ప్రశ్నించారు శ్రీ బాపనయ్యగారు. మన స్త్రీసంక్షేమ కేంద్రాలలో, అనాథ బాల బాలికల శరణాలయాలలో మాతృహృదయం లేశమైనా కూడా కనుపించడంలేదని ఆయన విమర్శించారు. శ్రీ బాపనయ్యగారి ప్రసంగం వింటే, రామరాజ్యం అవుతుందనుకున్నా మన పంచాయతీ రాజ్యం ... మారుతూ వున్నదేమోననే శంకతలయెత్తుతుంది.

హల్దియా ప్రాజెక్టుకు ప్రపంచబ్యాంకు ఋణం

న్యూఢిల్లీ, మార్చి 4:— హల్దియా ... మొదటిదశను అమలుజరపడానికి అవసరమయిన విదేశమారకద్రవ్యం నిమిత్తం 14 కోట్ల రూపాయలు ఋణంగావాలని ప్రపంచ బ్యాంకును ఇండియా కోరింది. లోకసభలో నిన్న శ్రీ పి. శర్మ ప్రశ్నకు సమాధానంగా రవాణా సహాయమంత్రి శ్రీ రాజ్‌బహదూర్ తెలియజేశారు.

సోవియెట్, చైనాల సరిహద్దుసంఘర్షణలు

లేవని సోవియెట్ పార్లమెంటరీ రాయబారవర్గం నాయకుని ప్రకటన

మద్రాసు, మార్చి 4:— పదిమందిసభ్యులుగల సోవియెట్ పార్లమెంటరీ రాయబారవర్గం ఒకటి ఇక్కడకు వచ్చింది. ఈ రాయబారవర్గం నాయకుడు శ్రీ ఐ. వి. స్పిరిడనోవ్.

శ్రీ స్పిరిడనోవ్ పత్రికలవారితో మాట్లాడుతూ పాశ్చాత్య దేశాల పత్రికలలో ప్రకటించినట్లు రష్యా, చైనాలమధ్య సరిహద్దు ఉల్లంఘనలు ఏమీ లేవని, సరిహద్దులలోని కొన్ని ద్వీపాలలో చేపలుపట్టే హక్కుపైమాత్రం అతిక్రమణ జరిగినమాట నిజమేనని ఆయన అన్నారు.

సుప్రీం సోవియెట్ (పార్లమెంటు) ఎప్పుడూ ఒకరకమైన విదేశాంగవిధానమునే అవలంబిస్తుందని పార్లమెంటు సభ్యులు విభిన్నమైన అభిప్రాయాలు ప్రకటించవచ్చునని ఆయన వివరించారు.

మద్రాసుకు సంజీవయ్య రాక

మద్రాసు, మార్చి 4:— కేంద్ర కార్మికమంత్రి శ్రీ డి. సంజీవయ్య నేటి ఉదయం మద్రాసుకు విమానంలో వచ్చారు. ఉద్యోగుల ప్రావిడెంటుఫండు పథకానికి రేపు పుదుచ్చేరిలో ప్రారంభోత్సవం జరుపుతారు. కేంద్ర కార్మికశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ సి. ఆర్. పట్టాభిరామన్ కూడా మంత్రివెంట ఉన్నారు.

సద్గురు సంగీతసభ త్యాగరాజోత్సవాలు

విజయవాడ, మార్చి 4:— ఇక్కడి గాంధీనగరంలో సద్గురు సంగీతసభ త్యాగరాజోత్సవాలు 5 వ తేదీ కార్యక్రమం.

సా. గం. 5—55 లకు శ్రీ ముసిరి సుబ్రహ్మణ్య అయ్యర్ గాత్రం, శ్రీ టి. ఎస్. కృష్ణన్ వయొలిన్, శ్రీ పి. ఎస్. మురుగ భూపతి మృదంగం.

జిల్లాపరిషత్తు సిబ్బందికి పించను సౌకర్యాలు

రాష్ట్ర శాసనసభలో శ్రీ చెన్నారెడ్డి ప్రకటన

హైదరాబాద్, మార్చి 3:—

జిల్లాపరిషత్తులకు, పంచాయతీసమితులకు, పంచాయతీలకు చెందిన ఉద్యోగులందరికి పించన్ పథక ప్రయోజనాలను విస్తరింపచేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోందని ప్రణాళికా పంచాయతీరాజ్ మంత్రి శ్రీ చెన్నారెడ్డి నేడు రాష్ట్ర శాసనసభలో వెల్లడించారు.

ప్రణాళికా మంత్రి ఈ క్రింది అంశాలను తమ ప్రసంగంలో తెలియజేశారు.

"ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డులో సంప్రతించిన అనంతరం గ్రామీణ పరిశ్రమలకు నిధులను సమితుల ద్వారా అందజేయుడానికి ప్రభుత్వం నిర్ణయించింది. సమాజాభివృద్ధి కార్యక్రమం మొదలైనప్పటినుండి యీ పద్దుక్రింద యింతవరకు రూ. 32.48 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టింది. ఈ మొత్తంలో ప్రజలనుండి విరాళాలుగా సేకరించిన మొత్తం 9.48 కోట్ల రూపాయలు.

గ్రామాలకు మంచినీరు

ఇంకా నాటికి 59 గ్రామాలు నీటి సరఫరా వసతులు ఏర్పాటు కావలసి ఉన్నవి. తృతీయ ప్రణాళికపూర్తి అయ్యేలోగా రాష్ట్రంలో అన్ని గ్రామాలకు మంచినీటి వసతులను కల్పించడానికి నిర్ణయించడమైనది. ఈ నిర్ణయానికి అనుగుణంగా పంచాయతీలకు నీటి సరఫరా పథకాల కొరకు ఋణాలు, విరాళాలు మంజూరు చేయబడినవి. పిపిలు ఎన్నికలు తరువాత రాష్ట్రంలో మొత్తం 18,432 పంచాయితీలు ఏర్పాటు కాగలవు. పంచాయితీ అధ్యక్షులను, సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నే పంచాయితీలను ప్రోత్సహించు నిమిత్తం బహుమతులు నిచ్చే ఏర్పాటుచేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

క్రొత్త ఉద్యోగాలు

పంచాయితీరాజ్ సంస్థలలో పెక్కు ఉద్యోగాలను ఖాయం చేయడానికి ప్రభుత్వం నిశ్చయించింది. ఈ ఉద్దేశ్యంతోనే ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ ఇంజనీరింగ్‌సర్వీస్, పంచాయితీరాజ్ ఇంజనీరింగు సబార్డినేట్ సర్వీసులు ఏర్పాటు చేయబడినవి. గెజిటెడ్ ఉద్యోగులకు ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ సర్వీసును, ఇతర ఉద్యోగులకు ఎగ్జిక్యూటివ్ సబార్డినేట్ సర్వీస్, జనరల్ సబార్డినేట్ సర్వీస్‌లు త్వరలో ఏర్పాటు కానున్నవి. బ్లాకుల పునర్నిర్మాణం విషయమై ఏర్పాటు చేయబడిన సంఘంవారు అందచేసిన నివేదిక ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది.

స్వాతంత్ర్య సమరంపై పుస్తకాలు

రాష్ట్ర స్వాతంత్ర్యసమర చరిత్ర సంపుటాలలో మొదటి సంపుటం అచ్చులో ఉన్నది. రెండవ సంపుటాన్ని కార్యనిర్వాహక వర్గంవారు పరిశీలిస్తున్నారు. నాలుగవ సంపుటం తాలూకు పని 1964—65 సంవత్సరంలో ప్రారంభం కాగలదు. స్వాతంత్ర్య సమరంలో ఆంధ్రులో "ఎవరు ఎవరు" అనే సంపుటం తయారవుతుంది. ఇది పూర్తి కావడానికి ఒక సంవత్సరం పట్టవచ్చు. [illegible] శాఖకు 1964—65 సంవత్సరానికి 8.63 లక్షలు కేటాయించబడింది. [illegible] నిమిత్తం రూ. 6.58 లక్షలు కేటాయించబడింది.

45 కొత్త తీర్మానాలు

[illegible] చెప్పిన కోత తీర్మానాలను [illegible], శ్రీ చెన్నారెడ్డి యిలా అన్నారు:

[illegible] అధ్యక్షుల ఎన్నిక సరాసరి జరుగాలనే [illegible] ప్రభుత్వ పరిశీలనలో ఉంది. మద్రాసు [illegible] సేవకునకు గరిష్ఠ వేతనం [illegible] మాత్రమేకాగా, ఆంధ్రప్రదేశ్‌లో 120 అయి వున్నది.

[illegible] తీర్మానంపై శ్రీ వెంకటేశ్వరరావు (సి. డి. ఎల్. ఎప్) మాట్లాడుతూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు లేరు, మందులు లేవు అన్నారు. పంచాయితీరాజ్ వ్యవహారాలలో జోక్యంకలిగించుకునే అధికారం ప్రభుత్వానికి వుండరాదు. బ్లాకుల పునర్విభజనవల్ల పరిమాణం తగ్గినా వాటిపై అయ్యే ఖర్చుమాత్రం మామూలుగానే వుంది.

"పంచాయితీసమితులజీపులు ఎప్పుడుచూచినా హైదరాబాదు వీధుల్లోనే పరుగెత్తుతూ ఉంటాయి. ప్రతి వ్యవసాయ విస్తరణోద్యోగికీ అతని కీ ఉద్యోగం యిచ్చేముందు వ్యవసాయ కేంద్రంలో ఆరు నెలలపాటు శిక్షణ యివ్వాలి. రైతులను అర్థం చేసుకునే మనస్తత్వం అతనికి అలవడాలి."

ఆంధ్రప్రాంతంలో గ్రామాలు 1947 లో ఎట్లా ఉన్నాయో, యివాళా అట్లాగే ఉన్నాయని శ్రీ రాంగోపాల్‌రెడ్డి (నేషనల్ డెమోక్రట్) వివరించారు.

నర్సాపురంలో ఒక అసామీ పశువులను పంచాయితీ అధ్యక్షుడు బలాత్కారంగా స్వాధీనం చేసుకున్నాడనీ, ఆ విషయాన్ని కలెక్టరుకు తెలియజేయగా, ఆయన ఆ పంచాయితీ అధ్యక్షుని పదవి నుండి తొలగించవలసినదిగా వుత్తర్వులు పంపినప్పటికీ యింతవరకు ఎట్టి చర్యలు గైకొనబడలేదని శ్రీ విఠల్‌రెడ్డి (సి.డి.ఎల్.ఎప్) ఆరోపించారు.

బోనస్ కమిషన్ సిఫార్సులు

న్యూఢిల్లీ, మార్చి 3:—"అభ్యమానమగుదున్న మిగులు"లో నూటికి 60 వంతుల బోనస్‌కు కేటాయించాలి" అని నేడు పార్లమెంటులో కార్మిక శాఖఉపమంత్రి శ్రీ ఆర్. కె. మాలవీయా చే ప్రవేశ పెట్టబడిన బోనస్ కమిషన్ నివేదిక సిఫారసు చేస్తున్నది.

బోనస్ చెల్లింపుకు కనిష్ఠ - గరిష్ఠ, కనిష్ఠ పరిమితులను నిర్ణయించింది. పాలసరి మూలవేతనము కరువు భత్యం మొత్తములో నూటికి నాలుగువంతులు కనిష్ఠ పరిమితిగానూ, మొత్తం మంచి నూటికి 20 వంతులు గరిష్ఠ పరిమితిగానూ నిర్ణయింప బడింది.

బోనస్ మొత్తాన్ని నిర్ణయించడంలో మూలవేతనము, కరువు భత్యముల మధ్యగల విభేద పరిగణనను తొలగించాలనీ, మూలవేతనాన్నీ, కరువు భత్యాన్నీ రెంటినీ కలుపుకొనే బోనస్ నిర్ణయింపబడాలనీ కమిషన్ సూచించింది.

బొకారో ఉక్కు ఫ్యాక్టరీకి సహాయం

ఇండియా కోరితే రష్యా అనుకూలంగా ఆలోచించగలదట

(మన విలేఖరి)

మద్రాసు, మార్చి 3 :— రెండు వారాల క్రితం బొకారో ఉక్కుఫ్యాక్టరీ విషయంలో సోవియట్ యూనియన్ సహాయ సహకారాలను ఇండియా అర్థించలేదని, అటువంటి అభ్యర్థన జరిగితే అది అనుకూలంగా పరిశీలించబడగలదని ప్రస్తుతం భారత దేశాన్ని సందర్శిస్తున్న సోవియట్ పార్లమెంటరీ ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ ఐవన్ స్పిరిడినోవ్ అన్నారు.

సోవియట్ యూనియన్ బెల్‌గ్రేడ్‌లో జరిగిన తటస్థ రాజ్యాల సమావేశాన్ని సమర్థించిందని కూడా అన్నారు.

సప్తమ నౌకాదళ విస్తరణ పథకం వాయిదా

న్యూఢిల్లీ, మార్చి 3:— సప్తమ నౌకాదళానికి చెందిన కొన్ని నౌకలను హిందూ మహా సముద్రంలో పర్యవేక్షణ నిమిత్తం పంపడానికి సంబంధించిన ప్రతిపాదనను అమెరికా మరికొంతకాలం వాయిదా వేసినట్టు తెలుస్తున్నది.

ఈ యేడాది మేనెలలో ఈ నౌకలను హిందూ మహాసముద్రంలోకి పంపడానికి లోగడ నిర్ణయించారు.

సైప్రస్‌కు శాంతిరక్షణ సైన్యం

స్వీడన్‌కు ఉథాంట్ అభ్యర్థన

స్టాక్ హోం, మార్చి 3 :— సైప్రస్‌లో శాంతిరక్షణ దళం ఏర్పాటుకు సైనికులను పంపమని కోరుతూ ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ శ్రీ ఉథాంట్ అధికారపూర్వకంగా స్వీడన్‌ను కోరినట్లు ఒక స్వీడిష్ విదేశాంగశాఖ ప్రతినిధి నేడు అన్నారు.

శాంతిరక్షణదళం నిర్మాణంపై సమితి తీర్మానంపై ఎంతవరకు ఒడంబడిక కుదరగలదో చూసిన పిమ్మటనే ప్రభుత్వం ఏ నిర్ణయమైనా చెయ్యగలదని ఈ ప్రతినిధి అన్నారు.

శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ

సంగీతనాటక అకాడమీ ఉపాధ్యక్షుడుగా నియామకం

హైదరాబాద్, మార్చి 3:— ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ అధ్యక్షుడు శ్రీ పసల సూర్యచంద్రరావు, శ్రీ రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మగారిని అకాడమీ ఉపాధ్యక్షుడుగా నియమించారు.

శ్రీ శర్మ సంగీత, సాహిత్య రంగాలలో విశేషంగా కృషిచేశారు. సంగీత నాటక అకాడమీ ఏర్పడినానాటినుంచీ సభ్యుడుగా వుంటున్నారు.

ఆయన 1893 జనవరి 23 న అనంతపురం జిల్లా కల్యాణదుర్గం తాలూకా, రాళ్ళపల్లి గ్రామములో జన్మించారు. ఆయన తన తండ్రిగారైన శ్రీ కృష్ణమాచారిగారివద్ద సంస్కృతం, తెలుగు అభ్యసించారు. తర్వాత మైసూరు సంస్కృత కళాశాలలో ప్రముఖ పండితులవద్ద సంస్కృతం చదివారు. మైసూరుఆస్థానవిద్వాంసుడు శ్రీబిడారం కృష్ణప్ప వద్ద గాత్ర సంగీతం, వాయిద్య సంగీతాలు నేర్చారు. 1912 లో మైసూరు మహారాజా కళాశాలలో తెలుగు పండితుడుగా చేరారు. 1949 లో రిటైరు అయారు. తర్వాత తిరుపతి శ్రీ వెంకటేశ్వర ఓరియంటల్ కళాశాలలో సంగీతశాఖ రీడరుగా చేరారు. తాళ్ళపాక అన్నమాచార్య కీర్తనలు సంస్కరించేపనిలో విశేషంగా కృషిచేశారు. రెండు సంపుటాలను ప్రచురించారు. 1958 లో రిటైరు అయినారు.

కన్నడం, ప్రాకృత భాషలు విశేషంగా అభ్యసించారు. గాథా సప్తశతిసారము తర్జుమా చేశారు. వేమన, నాటకోపన్యాసములు, సారస్వత లోకము అనే తెలుగు గ్రంథాలు సాహిత్య వుత్తు జీవనకాలేగానకాలే అనే కన్నడ గ్రంథాలు అచ్చుదిలాలు. హైదరాబాద్‌లో జరిగిన కర్నాటక సంగీతగోష్ఠికి అధ్యక్షత వహించిన సందర్భంలో ఆయనకు ఇటీవల గాన కళా ప్రపూర్ణ బిరుదు ఇచ్చి సత్కరించారు.

ఆంధ్రప్రదేశ్‌లోని సాహిత్యసంగీతరంగాలలో గల గొప్పపండితులలో శ్రీ కృష్ణశర్మగారొకరు.

భద్రతా సంఘం సమావేశానికి పాక్ అభ్యర్థన

కరాచి, మార్చి 3 :— కాశ్మీర్ సమస్యపై తిరిగి చర్చ సాగించడానికి గాను భద్రతాసంఘం వారంరోజులలో సమావేశం కావాలని పాకిస్తాన్ నేడు విజ్ఞప్తి చేసింది.

ఒక విదేశాంగశాఖ ప్రతినిధిని పేర్కొంటూ వెలువడిన అధికార ప్రకటనలో ఈ విషయం వెల్లడించబడింది.

తన ప్రభుత్వంలోనే సంప్రదింపులు జరిపి తిరిగి న్యూయార్కు చేరుకుని ఈసికి కొంతవ్యవధి యివ్వవలసిందిగా పాక్ విదేశాంగమంత్రి చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని భద్రతాసంఘం సమావేశం ఫిబ్రవరి 17 వ తేదీన కొద్దిరోజుల పాటు వాయిదా వేయబడిందని, తిరిగి వారంరోజులలో కాశ్మీర్‌పై చర్చ కొనసాగించవలసిందిగా భద్రతా సంఘానికి పాక్ ప్రభుత్వం విజ్ఞప్తి చేసిందని ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

త్రిపురలో పాకిస్తానీల అక్రమ ప్రవేశం

ఇప్పటికీ జరుగుతూనే వున్నట్లు శ్రీమతి లక్ష్మీమీనన్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 3 :— భారత ప్రభుత్వ విదేశాంగశాఖ స్టేట్ మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ నేడు రాజ్యసభలో శ్రీ టి. ఎం. దాస్ గుప్తా ప్రశ్నకు లిఖితపూర్వకమైన సమాధానమిస్తూ, పాకిస్తాన్ యుద్ధవిరమణ సంధిని మన్నించడంలేదన్నారు. పాకిస్తానీ ప్రభుత్వోద్యోగులు, సైనికోద్యోగులు, త్రిపురలోని ఫెన్నీనదీ ముఖద్వార ప్రాంతంలో తమ అక్రమ ప్రవేశాలను కొనసాగిస్తూనే వున్నారని కూడా ఆమె అన్నారు.

1958 ఏప్రిల్‌లో పాకిస్తాన్ 'యథాపూర్వస్థితి' ఒడంబడికపై సంతకాలు జరిగిన పిదప ఫెన్నీనది ముఖద్వారం ప్రాంతంలో పాకిస్తాన్ ఉద్యోగులు అక్రమ ప్రవేశాలను కొనసాగించారని ఆమె అన్నది.

1962 లో పాకిస్తాన్ సైనికోద్యోగులు కూడా కనిపించడం ఒడంబడికకు వ్యతిరేకమని, ఆమె అన్నారు.

అయిదు మైళ్ళ భూభాగం విషయంలో వివాదం ఏర్పడ్డదనీ, ఈ ప్రాంతం నుంచి బయటకు వచ్చిన భారతీయుల సంఖ్య అక్కడ స్థిరపడడానికి వెళ్ళిన పాకిస్తానీల సంఖ్య సరిగా తెలియదని ఆమె అన్నారు.

ఫెన్నీనదినుంచి నీరుగాని, యిసుకగాని, చేపలుగాని, భారతీయులు తీసుకువెళుతూ ఉంటే వారిని యిబ్బంది పెట్టడం తూర్పు పాకిస్తాన్ రైఫిల్స్ సైనికులు ఆటంకాలు కలిగించడం కూడా జరిగిందని ప్రధాని నెహ్రూ లిఖితపూర్వకంగా జవాబిచ్చారు.

రాష్ట్రంలో చేనేత పరిశ్రమాభివృద్ధికి హెచ్చు కేటాయింపు

మంత్రి డాకర్ లక్ష్మీనరసయ్య సూచన

విజయవాడ, మార్చి 3:—ఆంధ్రప్రదేశ్‌లో చేనేత మగ్గాల సంఖ్య ఇతర చోట్ల కంటే చాల ఎక్కువని అయితే పరిశ్రమను కాపాడేందుకు ప్రస్తుతం కేటాయింపు చాల తక్కువగా ఉన్నదని కనీసం ఒకకోటిరూపాయలైనా రాష్ట్రంలో చేనేత పరిశ్రమకు కేటాయించడం అవసరమని పరిశ్రమల మంత్రి డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య మొన్న ఆదివారం ఇక్కడ చేనేత సప్తాహానికి ప్రారంభోత్సవం చేస్తూ తెలియ జేశారు.

ఆంధ్ర హేండ్‌లూమ్ వీవర్సు సొసైటీవారు ఆంధ్ర జింఖానా క్లబ్ గ్రౌండ్స్‌లో చేనేత వస్త్ర ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శన మళ్ళీ ఆది వారం వరకు కొనసాగుతుంది.

దేశంలో ఏర్పడిన అత్యవసర పరిస్థితివల్ల చేనేత పరిశ్రమాభివృద్ధికై కేటాయింపుతగ్గించబడినదని మంత్రి అన్నారు. రాష్ట్రంలో 30 లక్షలమంది చేనేత పారిశ్రామికులు కలరని వారికి పనులు కల్పించి, కనీసం వారిజీవనానికైనా లోటు రాకుండా ఉండేటట్లు ప్రభుత్వం చూడవలసి ఉన్నదని మంత్రి తెలియజేశారు.

తృతీయప్రణాళికా కాలంలో రాష్ట్రంలో మరో 6 సహకారనూలు మిల్లుల నెలకొల్ప బడగలవని, శ్రీకాకుళం జిల్లాలో ఒక మిల్లు స్థాపనకు అప్పుడే దరఖాస్తు కూడావచ్చినదని డాక్టర్ లక్ష్మీనరసయ్య వెల్లడించారు. పరిశ్రమ అభివృద్ధికి తాము శాయశక్తులా తోడ్పడగలమని మంత్రి హామీ ఇచ్చారు.

చేనేత పారిశ్రామికులసహకార సంఘం అధ్యక్షుడు శ్రీ రాపర్తి జగన్నాధరావుగారు, టికె, సహకార సంఘాల రిజిస్ట్రారుకు, తదితర ప్రముఖులకు స్వాగతం ఇచ్చారు. కుటీర పరిశ్రమల శాఖ ముఖ్యంగా చేనేత పరిశ్రమ ప్రాధాన్యతను గురించి ఆయన వివరించి చెప్పారు.

పరిశ్రమకై చేసిన ప్రణాళికా కేటాయింపులను వినియోగించుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని ఆయన అన్నారు.

సహకార సంఘాలరిజిస్ట్రారు శ్రీ ఎం. పి. కరియప్ప చేనేతవస్త్ర ప్రదర్శనానికి ప్రారంభోత్సవంచేశారు. చేనేతపరిశ్రమాభివృద్ధికి ప్రభుత్వము పెక్కు పథకాలను తలపెట్టినదని ఆయన తెలియ జేశారు.

చీరాల సహకార నూలు మిల్లుల అధ్యక్షుడు శ్రీ ప్రగడ కోటయ్యమాట్లాడుతూ మిన్నిటి మైన నూలు రకాలపై నూటికి పూరు పాళ్ళు సేల్ విధించినందుకు కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు.

రాజమండ్రి నూలు మిల్లు అధ్యక్షుడు శ్రీ దామెర్ల రమాకాంతరావు ఎం. ఎల్. సి. వందన సమర్పణ కావించారు.

నినీతార కుమారి ఎల్. విజయలక్ష్మి భరత నాట్య ప్రదర్శన జరిగింది.

చేనేత వస్త్ర ప్రదర్శన తొలివాడే వేలాది ప్రేక్షకులను ఆకర్షించింది.

ఆంధ్రలో శ్రీజయప్రకాశ్ పర్యటన

హైదరాబాద్, మార్చి 4:— ఇటీవల రాయపూర్ సర్వోదయ మహాసభలో నిర్ణయించిన ప్రకారం గ్రామదాన, ఖాదీ, శాంతిసేనల కార్యక్రమాలను విస్తృతం చేయడంకోసం శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ మార్చి 15 వ తేదీనుంచి 25 వ తేదీవరకు ఆంధ్రలో పర్యటిస్తారని ఆంధ్రప్రదేశ్ సర్వోదయమండలి కార్యదర్శి శ్రీ సి. వి. చారి తెలిపారు.

స్పీకర్ తిరస్కృతి

(1 వ పేజీ తరువాయి)

కాబట్టి ఆటు ప్రతిపక్ష సభ్యులు, శాంతిభద్రతలను కాపాడవలసిన బాధ్యత తమపై వున్నది కాబట్టి ప్రభుత్వపక్షం తరఫున వివరాలను వెల్లడిచేయకుండా సాధ్యంకాలేదని, కాని ఈ సందర్భంలో అనవసరంగా కొంతవరకు ఉద్రిక్త పరిస్థితి ఏర్పడిందని స్పీకర్ అన్నారు.

సత్యాగ్రహం ప్రారంభమయి నెలరోజులయినందున ప్రతిపక్ష సభ్యులు తమ తీర్మానాలలో ఉదహరించిన లాఠీఛార్జీలకు సంబంధించిన సంఘటనలు యిటీవల జరిగినవని చెప్పడానికి వీలులేదని స్పీకర్ అన్నారు.

ఇదికాక బడ్జెట్‌పై చర్చ 25 వతేదీ ప్రారంభమైనప్పటినుండి ప్రతిపక్ష సభ్యులు సత్యాగ్రహులపై పోలీసులలాఠీఛార్జి, మొదలైన సంఘటనల గురించి తమ ప్రసంగాలలోనే ఆరోపిస్తూ వచ్చారని, ఈ ఆరోపణలను ఒకనైపున ప్రభుత్వపక్షంతరపువారు తీవ్రంగా ఖండించడం జరిగిందని ఈవిధంగా పోలీసుల ప్రవర్తన గురించి ప్రభుత్వదృష్టికి తీసికొనిరావడానికి అవకాశం బాగా లభించిందని స్పీకర్‌తనరూలింగ్‌లో పేర్కొన్నారు.

బడ్జెట్‌పై చర్చసందర్భంలోను, వాయిదా తీర్మానాలను అనుమతించాలా లేదా అన్న సమస్యపై చర్చించేసమయంలోను ప్రతిపక్షాల ఆరోపణలను ఖండిస్తూ ముఖ్యమంత్రి వివరాలతో సమాధానం యిచ్చారని అందుచేత వాయిదా తీర్మానాల అవసరం లేదని స్పీకర్ త్రోసిపుచ్చారు.

రక్షణనిబంధనలను ప్రభుత్వం దుర్వినియోగపరుస్తున్నదని ఆరోపిస్తూ శ్రీ సుందరయ్య, శ్రీ కె. యల్. నరసింహారావు, శ్రీమతి ఆరుట్ల కమలాదేవి ప్రతిపాదించిన మరొక వాయిదా తీర్మానాన్ని కూడా స్పీకర్ త్రోసిపుచ్చారు. రక్షణ నిబంధనలక్రింద ప్రతిపక్ష డిప్యూటీ నాయకుడు శ్రీ టి.నాగిరెడ్డిని అరెస్టు చేసిప్రస్తుతం అనంతపురం జిల్లాలో నిర్బంధించారు.

అత్యవసరపరిస్థితి సమయంలో ప్రభుత్వ యుద్ధసన్నాహాలకు వ్యతిరేకమైన కార్యకలాపాలలో పాల్గొంటున్నవారిపై మాత్రమే దేశరక్షణ నిబంధనలను వినియోగిస్తారని, అదనపు భూమిశిస్తువంటి స్థానిక శాసనాలకు వ్యతిరేకంగా జరిగే ఆందోళనలలో పాల్గొనువారి విషయంలో ఈ నిబంధనలను వినియోగించరని శ్రీ సుందరయ్య తన తీర్మానంలో స్పష్టంచేశారు.

ముఖ్యమంత్రి తన సమాధానంలో రక్షణ నిబంధనలను శ్రీ నాగిరెడ్డి విషయంలోనేకాక, సత్యాగ్రహంలో పాల్గొంటున్న చాలమంది విషయంలో ఉపయోగించడం జరిగిందని పేర్కొన్నారు. రక్షణనిబంధనలను వినియోగించడంలో పోలీసు అధికారులకు స్వేచ్ఛగలదని అన్నారు.

స్పీకర్ తన అభిప్రాయాన్ని వివరిస్తూ రక్షణ నిబంధనలు అమలులో వుండగా మరొకచట్టం నిబంధనలక్రింద చర్యతీసికోవాలని ఆదేశించడం సాధ్యంకాదని, ఆ యా సంఘటనలపై ఏ యే చట్టాలక్రింద చర్యతీసికోవలసినదీ నిర్ణయించవలసిన బాధ్యత న్యాయస్థానాలపై మాత్రమే కలదని అన్నారు. ఇదికాక త్వరలోనే ఇది న్యాయస్థానాలలో విచారణకురానున్నందున ఈ వాయిదా తీర్మానాన్ని చర్చకు అనుమతించడం వీలుపడదని అన్నారు.

ప్రతిపక్ష నాయకుడు నిన్నటిరోజున చర్చలో ఉపయోగించిన దూషణపదం గురించి ప్రస్తావించి, సత్యాగ్రహుల విషయంలో పోలీసు అధికారులు ఈ దూషణపదాన్ని వాడినట్లు ఆయన పేర్కొన్నారని స్పీకర్ అన్నారు. న్యాయస్థానాల ముందుకాని, లేదా విచారణకమిటీలముందుగాని రికార్డు చేయడానికై అన్నిపదాలను వాడవచ్చునని, అసెంబ్లీలో ఈ పదాలను ఉపయోగించవలసిన అవసరంలేదని స్పీకర్ అన్నారు. ఇతరులు బయటవాడిన పదాలను అసెంబ్లీలో తిరిగి ఉపయోగించుటకు అనుమతిస్తే, శాసనసభలో యికముందు పరిస్థితి అల్లకల్లోలంగా తయారు కాగలదని, అందుచేత రికార్డులనుండి ప్రతిపక్ష నాయకుడు ఉపయోగించిన దూషణపదాన్ని తొలగిస్తున్నానని స్పీకర్ రూలింగ్ యిచ్చారు.

రూబీపై విచారణ: జ్యూరీ సభ్యుల ఎన్నిక

డల్లాస్, మార్చి 4:— అస్వాల్డ్‌ను హత్య చేసిన రూబీపై విచారణనిమిత్తం జ్యూరీసభ్యుల ఎన్నిక నిన్నటితో పూర్తి అయింది. శ్రీమతి లూయిస్ మలోనీ అను ఆమెను జ్యూరీలో సభ్యురాలుగా చేర్చుకొన్నారు. దీనితో 12 మందికి జ్యూరీలో సభ్యత్వం లభించింది.

రూబీ విచారణను తాత్కాలికంగా కొత్త జడ్జి నిర్వహిస్తారు.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, మార్చి 4:—

నిన్నటి క్లోజింగ్	33.63
నేటి ఓపెనింగ్	33.60

‘కొత్త బాణంకోసం అన్వేషణ’

కమ్యూనిస్టుపార్టీ అమ్ములపొదిలోనుంచి కేంద్ర ఆర్థికమంత్రి ఒకబాణాన్ని అపహరించారు!

నదీజలాల సమస్యను ప్రభుత్వం శ్రద్ధగా కనిపెడుతూనే ఉంటుంది

అసెంబ్లీలో మంత్రి శ్రీ సుబ్బారెడ్డి ప్రకటన

హైదరాబాద్, మార్చి 4:—

నదీజలాల వివాద సమస్యను, ప్రత్యేకించి వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ ప్రకటనలు చేసిన దృష్ట్యా, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత జాగరూకతతో గమనిస్తూ ఉన్నదని పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నేడు అసెంబ్లీలో ప్రకటించారు.

శ్రీ ఎస్. ప్రసాదరావు (పి. డి. ఎల్. ఎఫ్.) వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ, కృష్ణా—గోదావరిజలాల కేటాయింపుపై కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన తీర్పును తిరిగి కేంద్రప్రభుత్వం పరిశీలించినదీ లేనిదీ తెలిపే సమాచారం ఏదీ రాష్ట్రప్రభుత్వానికి అందలేదని మంత్రి చెప్పారు.

జలాలకేటాయింపుపై పార్లమెంటులో కేంద్రమంత్రి చేసిన ప్రకటనకు రాష్ట్రప్రభుత్వ అభిప్రాయాన్ని కేంద్రప్రభుత్వానికి అందజేయడం జరిగినదనీ, ఇటులనే మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు తమవ్యాఖ్యానాలను కేంద్రానికి పంపాయనీ, ఈ అభిప్రాయాలన్నిటినీ పరిశీలించి కేంద్రప్రభుత్వం తన భావాన్ని వ్యక్తంచేస్తుందని మంత్రి వివరించారు.

శ్రీయుతులు తెన్నేటి విశ్వనాథం, వావిలాల గోపాలకృష్ణయ్య, పి. రాజగోపాలనాయుడు, టి. కె. ఆర్. శర్మ, ఎస్. ప్రసాదరావు, ఆదితరులు వేసిన అనేక అనుబంధప్రశ్నలకు సమాధానమిస్తూ కాలవిలంబనవల్ల మనవంతు జలం పోగొట్టుకోగలమనే అభిప్రాయంతో మంత్రి ఏకీభవించలేదన్నారు. అసెంబ్లీలో పరిపూర్ణ సమాచారాన్ని మాత్రమే ప్రకటించగలనన్నారు.

ఈదశలో స్పీకరు శ్రీ సుబ్బారెడ్డి కలుగజేసుకుని ఈసమస్యపై ఎప్పటికప్పుడు పరిణామాలను ప్రభుత్వం తెలుసుకుంటూ ఉండాలనీ, నదీజలాల పంపకంలో ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరుగకుండా చూడాలనీ పేర్కొన్నారు.

రాష్ట్రప్రభుత్వం అతిజాగరూకతతో ఈవిషయంలో వ్యవహరిస్తున్నదనీ, మన రాష్ట్రానికి ఎట్టి అన్యాయం జరుగకుండా వేయికళ్లతో ప్రభుత్వం కనిపెడుతూ ఉంటుందనీ మంత్రి తెలియజేశారు.

రక్షణ నిబంధనలక్రింద నాగిరెడ్డి అరెస్టు

ముఖ్యమంత్రి సమర్థన

హైదరాబాద్, మార్చి 4:—ప్రతిపక్షడిప్యూటీ నాయకుడు శ్రీ టి. నాగిరెడ్డి అరెస్టు విషయంలో ప్రతిపక్షనాయకుడు శ్రీపి.సుందరయ్య నిన్న అసెంబ్లీలో అడ్జర్న్‌మెంట్ తీర్మాన ప్రతిపాదనకు అనుమతిని కోరుతూ ప్రభుత్వం భారత రక్షణ నిబంధనలలోని సెక్షన్‌లను దుర్వినియోగపరుస్తున్నదని, ప్రజల ఇబ్బందులను తీర్చడానికి ఉద్దేశించబడిన శాంతియుత సత్యాగ్రహోద్యమంలో భయోత్పాతం కలిగించడానికి ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు.

దీనికి సంబంధించిన వివరాలను ఆంధ్రప్రభ నిన్ననే ప్రకటించింది. మిగతా వివరాలను ఈ దిగువ పొందుపరుస్తున్నాము. — సం.)

శ్రీ భట్టం శ్రీరామమూర్తి: శ్రీ నాగిరెడ్డిని పోలీసులు అరెస్టుచేశారు. ఆకేసు కోర్టు విచారణకు రావచ్చు. కనుక ఆ విషయం చర్చించడానికి వీలులేదు. అది కోర్టు ధిక్కరణ కాగలదు.

శ్రీ సుందరయ్య: ఇదికోర్టు ధిక్కారం ఎలా అవుతుంది. ప్రజలు తమ యిబ్బందులను వ్యక్తీకరించుకొనడం విషయంలో భారతరక్షణ నిబంధనలు అమలు జరపడంపట్ల నేను అభ్యంతరం తెలుపుతున్నాను. ప్రభుత్వం తప్పు చర్య తీసుకొన్నది. దానిపట్ల ప్రజలకు కలిగిన అభిప్రాయాన్నే ఉద్యమం వ్యక్తీకరిస్తున్నది. అటువంటి ఉద్యమం విషయంలో చర్యతీసుకోవాలంటే మామూలు చట్టాలు వున్నవి. రక్షణ నిబంధనలను అమలు జరపబూనడం అభిలషణీయం.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: శ్రీ టి. నాగిరెడ్డి ఒక్కరే రక్షణ నిబంధనల క్రింద అరెస్టుకాలేదు. ఇంకా 80 మంది ఆ సెక్షనుల క్రిందనే అరెస్టయినారు.

స్పీకర్: శ్రీ నాగిరెడ్డి విషయంలోనే వాకు సంబంధం వుంది. అడ్జర్న్‌మెంటు తీర్మానం కూడా ఆయనను గురించే ప్రతిపాదించబడింది.

శ్రీ నాగిరెడ్డి ఫిబ్రవరి 26 వ తేదీని రెవెన్యూ కార్యాలయం వద్దకు వెళ్ళి రక్షణ నిబంధనలక్రింది అరెస్టయినారని ముఖ్యమంత్రి అన్నారు.

సెక్షన్ 35 (6) ఎం. ఒక వ్యక్తిగాని కొందరిని గాని, ప్రజలను గాని భూమిశిస్తు పన్నులుగాని వ్యవసాయ భూముల కౌలు మొత్తంగా చెల్లించడానికి నిరాకరించ వలసిందని లేదా ఆలస్యం చెయ్యవలసిందని ప్రోత్సహించే చర్యలకు పరిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. సత్యాగ్రహం ప్రారంభించిన కమ్యూనిస్టుపార్టీ పూరేగింపులు జరుపుతున్నదనీ, భూమిశిస్తు చెల్లింపునకు వ్యతిరేకంగా పార్టీ సభ్యులు ఉపన్యసిస్తున్నారనీ, వేర్వేరు కేంద్రాలలో పార్టీ శాఖలు కరపత్రాలు పంచిపెడుతున్నదనీ, యివి ప్రభుత్వం వద్ద వున్నవని ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పుడు తాను ఆవిషయాల జోలికి పోదలచలేదన్నారు. ఏమైనప్పటికి యివి అన్నీ స్పష్టంగా రక్షణ నిబంధన పర్యవేక్షణ క్రిందనే వస్తాయన్నారు.

రాష్ట్రంలో ఎక్కడైనా చౌర్యం, హత్య, కొట్లాట వంటివి జరిగితే ప్రభుత్వానికి వాటితో సంబంధం వుండదనీ, మామూలు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ క్రింద ఇతర చట్టాల క్రింద ఆ నేరాలు రాగలవనీ, అప్పుడు అధికారులు అవి ఏ సెక్షనులక్రింద వచ్చేదీ కనుగొన గలరనీ అన్నారు.

ఈ సందర్భమే వేరు అనీ, శ్రీ నాగిరెడ్డి 353 (ఐ.పి.సి.) ప్రభుత్వోద్యోగి తన ధర్మం నెరవేర్చకుండా అడ్డుపడడం (447 ఐ. పి. సి.) క్రిమినల్ ట్రెస్‌పాస్) 147 ఐ. పి. సి. (సంఘర్షణ) ఆరోపణల క్రింద కూడా ఆయన అరెస్టయినారని ముఖ్యమంత్రి అన్నారు. సత్యాగ్రహోద్యమానికి వ్యతిరేకంగా భయోత్పాతం కలిగించడానికి ప్రభుత్వం రక్షణ నిబంధనలను ఉపయోగించిందనేమాట సరియైనది కాదనీ అది అంతా వాస్తవికపరిస్థితులపైనే ఆధారపడివుంటుందనీ కూడ ముఖ్యమంత్రి అన్నారు.

సత్యాగ్రహం గాంధీజీ ప్రసాదించిన వజ్రాయుధం

దానికి కళంకం తీసుకురావద్దని ప్రతిపక్షాలకు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 4:—

సత్యాగ్రహానికి కళంకం తీసుకురావద్దనీ, ప్రజాస్వామ్య దేశంలో సత్యాగ్రహానికి లేక నిరాహార దీక్షకు స్థానం లేదనీ నేడు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య రాష్ట్ర శాసన మండలి సమావేశంలో బడ్జెట్‌పై సాధారణ చర్చలో పాల్గొంటూ ప్రతిపక్షాలకు విజ్ఞాపన చేశారు.

"సత్యాగ్రహం అనే అహింసాత్మక ఆయుధాన్ని గాంధీజీ మన దేశానికి ప్రసాదించారు. ఏ మహదాశయ సాధనకు మహాత్మా గాంధీ తమ జీవితాన్ని అంకితం చేశారో అట్టి మహదాశయాలకే ఆ వజ్రాయుధాన్ని ప్రయోగించాలి. ఈ వజ్రాయుధాన్ని, తగిన యోగ్యతలు, అధికారం గలవారే ప్రయోగించాలి.

వ్యక్తి సత్యాగ్రహం చేయుడానికి కాంగ్రెస్ పెద్దలను కొందరిని విడిచిపెట్టి, గాంధీజీ మరి కొందరిని ఎన్నుకున్న విషయం మీ అందరికీ తెలిసిన విషయమే.

సత్యాగ్రహులు హింసకు దిగరాదు. ఆదిగాక సత్యాగ్రహులకు హృదయ పవిత్రత ముఖ్యం. వారి ఆశయాలు ఆదర్శప్రాయంగా ఉండాలి" అని శ్రీ బ్రహ్మయ్య ఉద్ఘాటించారు.

విస్తృత ప్రాతిపదికపై బ్లాకుల పునర్వ్యవస్థీకరణ

ఉన్నతాధికారసంఘం సూచనలు

హైదరాబాద్, మార్చి 4:— ప్రస్తుతం 189 తాలూకాలలో ఉన్న 477 బ్లాకులను 290 వరకు తగ్గించాలని ఉన్నతాధికారసంఘం సూచించింది.

(ఈ సంఘం సూచనలకు సంబంధించిన కొన్ని వివరాలను ఆంధ్రప్రభ నిన్నే ప్రకటించింది.

మిగతా వివరాలను ఈ దిగువ పొందుపరుస్తున్నాము. —సం.)

కొత్తబ్లాకుల విస్తీర్ణం జనసంకీర్ణమైన ప్రాంతాలలో 300చ. మైళ్ళకుమించరాదనీ, మిగిలిన భాగములలో 500చ మైళ్ళకు మించరాదనీ, బ్లాక్ ప్రాంతంలో జనసంఖ్య 1, 1½ లక్షల మధ్య ఉండాలని సంఘం సూచించింది.

అయితే ప్రత్యేక సందర్భాలలో అవసరాన్నిబట్టి ఈ పరిమితులను సడలించుకోవచ్చునని కూడా తెలియ జేసింది.

బ్లాకుల పునర్నిర్మాణానికై తగు సూచనలు చేయడానికి శ్రీ ఎం. పి. పాయ్ అధ్యక్షతనప్రభుత్వము ఏర్పాటు చేసిన ఉన్నతాధికార సంఘం మరికొన్ని సూచనలు కూడా చేసింది.

ఒక తాలూకా లేక స్వతంత్రంగా ఉన్న సబ్—తాలూకా సరిహద్దును ఏ బ్లాక్ కూడా అతిక్రమిస్తూ వెళ్ళరాదన్న దృష్టితో సంఘం ప్రతి తాలూకాను మొత్తం బ్లాకులసంఖ్యలోనికి వాటివాటినిర్ణీత పరిమితులకుదగ్గరగా ఉండేటట్లు పునర్విభజన చేయాలని సిఫార్సు చేసింది.

తాలూకాలు లేక స్వతంత్రంగా ఉండే సబ్—తాలూకాలు నిర్ణీత పరిమితులకు ఎక్కువగా విస్తీర్ణం, జన సంఖ్య కలిగి ఉన్నప్పుడు వాటిని బ్లాకులుగా ఏర్పాటుచేసి, ఇతర బ్లాకులతో కలపకుండా ఉండేటట్లు చేయాలనికూడాసంఘం సూచించింది.

500 చదరపుమైళ్ళ విస్తీర్ణానికి మించిఉన్న 20 బ్లాకులను వాటి 'గ్రేడ్' ను పెంచాలని, బి. డి. ఓ. హోదానుకూడా డిప్యూటీ కలెక్టర్ హోదాకుపెంచడం అవసరమని, ఆయనకు తహశీల్దారు హోదాగల ఒక అసిస్టెంటు బి. డి. ఓ. ఉండాలని సంఘం తెలియ జేసింది.

తూర్పుగోదావరి జిల్లాలో 1.82లక్షల జనాభాను, 175 చ. మైళ్ళ విస్తీర్ణంతోను ఉన్న రాజోలు బ్లాకును మార్పు చేయరాదనికూడా సంఘం తెలియజేసింది.

శ్రీకాకుళం తాలూకాలోని కొన్నిటికి గాను రెండు బ్లాకులను సంఘం సిఫార్సుచేసింది.

గ్రామ సేవకుల, ఎక్స్‌టెన్షన్అధికారి ఉద్యోగాలు అలాగే కొనసాగాలని సూచించింది.ముఖ్యసేవికలు, గ్రామ సేవికలు కూడా అలాగే పని చేస్తూ ఉండాలని తెలియ జేసింది.

ఇప్పుడు ఒక్కొక్క బ్లాకుకు ఒక ఎక్స్‌టెన్షన్ ఆఫీసరు ఉంటున్నారు. కాగా ఇప్పుడు పునర్విభజన చేసే బ్లాకుల విషయంలో ప్రతిబ్లాకుకు ఒక ఆఫీసర్ ఉండాలని సంఘం అభిప్రాయపడింది.

ఇప్పుడున్న విధంగా ఇదే పద్ధతిలో మంత్రి వర్గ శాఖలకు సంబంధించిన సిబ్బంది ఉండాలనీ, మేనేజరు పదవిని పునరుద్ధరించాలని సంఘం తెలియ జేసింది.

పునర్విభజన చేయబడిన ప్రతి బ్లాకుకు, ఋణం కోసం పెట్టుకునే దరఖాస్తుల పరిశీలనకు, ఋణం బకాయీలు వసూళ్ళుచేయడానికి ఒక రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఉండాలని కూడా సంఘం సిఫార్సు చేసింది.

బావుల నిమిత్తం రు 50 వేలు మంజూరు

రైతులకు మద్నూర్ సమితి సాయం

నిజామాబాద్, మార్చి 4:— మద్నూర్ సమితి వ్యవసాయ, పశుపోషణశాఖల స్థాయీ సంఘం శ్రీ ఇంద్రకరణ్ రెడ్డి అధ్యక్షతన సమావేశమై బావుల నిర్మాణానికి రు. 50,000 ల మంజూరు చేసింది. ఆయిల్ ఇంజనులు, ఎలక్ట్రిక్ మోటార్లు పరికరాలను కూడా ఋణాలు మంజూరు చేయబడ్డాయి. హరిజనులకు ప్రాముఖ్యమిస్తూ బావులకు రు. 12,000 లు మంజూరు చేశారు.

మద్నూర్ పంచాయతీ సమితిలోని సడియంత్ గ్రామంలో 'కేర్' సంస్థ రూపొందించిన పద్యార్థులమధ్యాహ్న భోజన పథకానికి విద్యావిస్తరణాధికారి శ్రీ రాజేశ్వరరావు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ ఎం. ఎస్. రావు (ఎస్. ఇ. ఓ.) పథకం ఆశయాలను వివరించారు.

ప్రధానోపాధ్యాయుడు శ్రీ గోపాలాచారి వందన సమర్పణ చేశారు. (మ. వి.)

నేపాల్‌లో పాకిస్తాన్‌చే ఇండియా వ్యతిరేక ప్రచారం

ఖాట్మండు, మార్చి 4:— నేపాల్‌లో పాకిస్తాన్ భారతదేశానికి వ్యతిరేకంగా గుట్టు చప్పుడు కాకుండా నెమ్మదిగా ప్రచారం చేయడానికి ప్రారంభించింది. ఈ ప్రచారానికి నేపాల్ ప్రభుత్వం పాకిస్తాన్ వలలో పడినట్లు కనిపిస్తున్నది.

నేపాల్ పాకిస్తాన్‌ల మధ్య వాణిజ్య వస్తువులను తరలించడానికి ఇండియా ఆలస్యంగా అనుమతి యిస్తున్నదని, పాకిస్తాన్ వర్తకుడు కావించిన ప్రకటనను, నేపాల్ రేడియో ప్రసారం చేసింది. కాని ఇది పూర్తిగా అబద్ధం. పాకిస్తాన్ నుంచి నేపాల్‌కు వర్తకం నిమిత్తం ఇండియా మీదుగా వెళ్ళే వస్తువులను పరిశీలించి చేరవేయడానికి ఇండియా ప్రభుత్వం పశ్చిమబెంగాల్, తూర్పు పాకిస్తాన్ సరిహద్దులవద్ద రాధికాపూర్ అనే చోట కస్టమ్సు కార్యాలయాలను తెరచి, తగు సౌకర్యాలు కలిగించింది.

పుదుచ్చేరి శాసనసభ బడ్జెట్ సమావేశం

లెఫ్టినెంటు గవర్నరు శ్రీ శీలం ప్రసంగం

పుదుచ్చేరి, మార్చి 4:— వచ్చే ఏడాది పుదుచ్చేరి రాష్ట్రానికి రు. 168 లక్షల పెట్టుబడిని ప్రణాళికాసంఘం కేటాయించిందని లెఫ్టినెంట్ గవర్నరు శ్రీ ఎస్. ఎల్. శీలం నిన్న ఇక్కడ రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాన్ని ప్రారంభిస్తూ వెల్లడించారు.

రాష్ట్రంలో లోటుపాట్లను సవరించుకుని లక్ష్యాలను సాధించడానికి వచ్చే రెండు సంవత్సరాలలోను అభివృద్ధి కార్యక్రమాలను త్వరితగతిని కొనసాగించాలని నిర్ణయించినట్లు ఆయన తెలియజేశారు.

కళ్ళెక్కాల్‌లో గ్రామీణ పారిశ్రామిక ఎస్టేట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తన ప్రసంగంలో తెలియజేశారు.

ఎన్నికల అనంతరం నాగవిద్రోహుల దారుణ చర్యలు

హెచ్చినట్లు అసెంబ్లీలో గవర్నరు విష్ణుసహాయ్ వివరణ

కోహిమా, మార్చి 3:— కొత్తగా ఎన్నుకొనబడిన ప్రజాప్రతినిధులకు నిన్న నాగరాష్ట్రం అసెంబ్లీ తొలిసమావేశంలో గవర్నరు శ్రీ విష్ణుసహాయ్ అభినందనలు తెలిపారు.

తొలి సాధారణ ఎన్నికలు రాష్ట్రంలో శాంతియుతంగా క్రమవిధానంలో జరిగాయని, సాధారణ ఎన్నికలు జరిగిన పిమ్మట నాగవిద్రోహులు హత్య, అపహరణ మొదలగు విద్రోహచర్యలు మరింత హెచ్చుగా సాగించారని, ఎన్నికలు జయప్రదంగా జరిగినందుకు ఆగ్రహంతో ఈ విద్రోహచర్యలు జరిపారని, వీటిని అరికట్టడానికి భద్రతాచర్యలను ప్రభుత్వం తీసుకోవలసి వచ్చినదని, ఈ విద్రోహులకు పొరుగుదేశం పాకిస్తాన్ రక్షణ, సహాయం ఇవ్వడం విచారకరమని గవర్నరు తమ ప్రసంగంలో వివరించారు.

అధికధరలను ప్రభుత్వం అరికట్టలేకపోతున్నది

బడ్జెట్‌పై శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ మక్దుం విమర్శ

హైదరాబాద్, మార్చి 4:—

తియ్యని మాటలతో ప్రజల ఇబ్బందులను తీర్చడానికి ప్రయత్నిస్తే ప్రజలు ఇక ఎంతమాత్రం వాటితో సంతృప్తిపడరని, అధిక పన్నులు, ధరల పెరుగుదలలతో ప్రజలు అమితంగా బాధపడుతున్నారని నిన్న శాసనమండలి సమావేశంలో ప్రతిపక్షనాయకుడు శ్రీ మఖ్దుం మొహియుద్దీన్ 1964-65 బడ్జెట్ అంచనాలపై చర్చను ప్రారంభిస్తూ విమర్శించారు.

నిత్య జీవితావసర వస్తువులధరలు విపరీతంగా పెరిగిపోతున్నవనీ, వాటిని ప్రభుత్వం అరికట్టలేకపోతున్నదనీ అన్నారు.

రాష్ట్ర ఆర్థికపరిస్థితి సంతృప్తికరంగానే ఉన్నదని బడ్జెట్ ప్రసంగంలో వ్యక్తం చేయడం సబబుగా లేదనీ, ఒకవైపున కార్మిక అశాంతి, ఉత్పత్తి తగ్గడం, నిత్యావసరవస్తువుల ధరల పెరుగుదల ఉన్నవనీ, ఈ అంశాల నన్నిటినీ ఆర్థికమంత్రే అంగీకరించారని వివరించారు.

"నిత్యావసరవస్తువులపై కేంద్రం విచక్షణారహితంగా ఎక్సైజ్ పన్ను విధించడం, రాష్ట్రం అమ్మకంపన్నులు విధించడం, అదనపు భూమిశిస్తు విధించడం, ఇవన్నీ ప్రజలకు మరింత అసంతృప్తిని కలిగించాయి.

ప్రతిపక్షాలు సాగిస్తున్న సత్యాగ్రహానికి గల కారణాలను ప్రభుత్వం గమనించాలి.

ప్రతిపక్షాలు కోరుతున్నట్లు అదనపుభూమిశిస్తును ప్రభుత్వం రద్దుచేయాలి. బంజరు భూములను భూమిలేని బీదప్రజలకు పంచిపెట్టాలి.

ఆహారధాన్యాల వ్యాపారాన్ని నిర్వహించడానికి ప్రభుత్వం జాతీయ అభివృద్ధి మండలి సమక్షంలో అంగీకరించింది. దీనిని ఎందువలన నిర్వహించడంలేదని ఆశ్చర్యం కలుగుతున్నది" అన్నారు.

డాక్టర్ టి. కనకరాజు (కాంగ్రెస్) చర్చలో పాల్గొంటూ రాష్ట్రంలో ఆరోగ్యపరిస్థితిని సర్వే చేయడానికి ఒక కమిటీని నియమించాలని సూచించారు. డాక్టర్ లెజిస్లేటర్లు ఆకమిటీలో సభ్యులుగా ఉండాలనీ, వైద్యేతర అనధికార సభ్యులు ఆకమిటీకి సహాయపడాలనీ ఆయన వివరించారు.

వాలా వైద్య కళాశాలలలో "డీప్ ఎక్స్—రే", "ఔట్—పేషెంట్" శాఖ లేనందుకు విచారం వెలిబుచ్చారు.

రాజమహేంద్రవరంలో గోదావరి నదిపై రైలు—రోడ్డు బ్రిడ్జి నిర్మించడానికి కోటి రూపాయలు ఖర్చుచేయడానికి ప్రభుత్వము అంగీకరించినందుకు కొనియాడారు.

"విద్యా సంఘం నెలకొల్పాలి"

కాలవిలంబన జరగకుండా ఉండడానికి, విద్యా పాలనా సమర్థత అభివృద్ధి కావడానికి విద్యా సంఘాన్ని నెలకొల్పవలసిందిగా శ్రీ వి. పి. రాఘవాచారి సూచించారు. హైదరాబాద్ వ్యవసాయ సహకార సంఘాన్ని పునరుద్ధరించవలసిందిగా కోరారు.

ద్విసభ్యసంఘం ఉపాధ్యాయులకు హెచ్చుగా వ్యయం చేసినదనీ, డాక్టర్ డి. ఎస్. రెడ్డి కమిటీ సమర్పించిన నివేదికపరిశీలనను ప్రభుత్వం త్వరితగతిలో ముగించాలనీ, ఎయిడెడ్ కళాశాలలకు గ్రాంటులను ఉదారంగా మంజూరుచేసేందుకు చర్యలు తీసుకోవాలనీ సూచించారు.

శ్రీ సి హెచ్. శంకరరావు (కాంగ్రెస్) చర్చలో పాల్గొంటూ నల్గొండ జిల్లాలో వాడేపల్లి సమీపంలో రైలు — రోడ్డు బ్రిడ్జి నిర్మించాలని సూచించారు. ఈరోడ్డు చాలా ఇరుకుగా ఉన్నందున ప్రమాదాలు తరుచుగా జరుగుతున్నవని చెప్పారు.

నల్గొండలో కళాశాల భవనం రెండవ అంతస్తు నిర్మాణంలో జాప్యంపట్ల విచారం వెలిబుచ్చారు. పట్టణంలో ఉన్నత పాఠశాలలు చాలామట్టుకు అద్దెగృహాలలో ఉన్నవనీ, ఈ భవనాలస్థితి అధ్వాన్నంగా ఉన్నదనీ అన్నారు.

శ్రీ హరనాద్ ఖాన్‌షెర్వాణి చర్చలో పాల్గొంటూ నగరంలో కుతుబ్‌షాహి "మాన్యుమెంటు" రక్షణను కొనసాగించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. 1961 లో దీని రక్షణ ఉపసంహరింపబడినది.

నిర్బంధ ప్రాథమిక విద్యకు కేటాయించిన మొత్తం చాలినంతగా లేదని పేర్కొన్నారు. ఉరుదూభాషను అభివృద్ధి చేయాలన్నారు.

మెడికల్ డిప్యూటీ డైరెక్టరు

రాయలసీమ, తెలంగాణా, సర్కార్స్ ఈ మూడు ప్రాంతాలకు ఒక్కొక్క ప్రాంతానికి ఒక్కొక్క మెడికల్ డిప్యూటీ డైరెక్టర్‌ను నియమించాలని శ్రీ ఎం. వి. కృష్ణారెడ్డి చర్చలో పాల్గొంటూ సూచించారు.

వైద్యకళాశాలల నిర్వహణను ఒక సీనియర్ డిప్యూటీ డైరెక్టరుకు అప్పగించాలని సూచించారు.

నెల్లూరులో ఆసుపత్రి, మహిళా కళాశాల భవనాల నిర్మాణ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టాలని పేర్కొన్నారు.

ఆసుపత్రి భవనానికి మూడులక్షల రూపాయలు, మహిళా కళాశాల భవనానికి రెండు లక్షల రూపాయలు స్థానికప్రజలు ఉదారంగా విరాళాలను ప్రకటించారని చెప్పారు.

గ్రాంటుల విడుదలలో జాప్యం

శ్రీ పి. శ్రీరామమూర్తి చర్చలో పాల్గొంటూ ధరలను ప్రభుత్వం అరికట్టలేకపోయినదని అన్నారు. కరువుభత్యాన్ని హెచ్చించవలసిందిగ ఉపాధ్యాయులు చేస్తున్న ఆందోళనను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని చెప్పారు.

బడ్జెట్‌లో విద్యకు తగు ప్రాధాన్యం ఇవ్వలేదనీ, కేటాయింపులు తగ్గిపోతున్నవనీ, ఎయిడెడ్ పాఠశాలలకు గ్రాంటులను విడుదలచేయడంలో కాలవిలంబన జరుగుతున్నదనీ, తద్వారా ఉపాధ్యాయులకు జీతాలు ఇవ్వడంలో కాలవిలంబన జరుగుతున్నదనీ, కొన్ని పాఠశాలలలో ఉపాధ్యాయులకు ఆరునెలల వరకూ కూడా జీతాలు ఇవ్వడంలేదనీ విమర్శించారు.

సొంత రాష్ట్రానికి వినోబాజీ ఆగమనం

ముఖ్య మంత్రి శ్రీ నాయక్ నాయకత్వాన ఘనస్వాగతం

గోండియా, (మహారాష్ట్ర) మార్చి 4:— దేశంలో పాదయాత్ర చేస్తున్న భూదానోద్యమ నాయకుడు ఆచార్య వినోబాభావే నిన్న ఉదయం తమ సొంతరాష్ట్రం మహారాష్ట్రంలో ప్రవేశించారు.

మహారాష్ట్రానికి చెందిన ఇంగాండియా తాలూకా ఆంగాం గ్రామానికి నిన్న ఉదయం వినోబాజీ చేరుకున్నారు.

మధ్యప్రదేశ్ మహారాష్ట్రాల మధ్య సరిహద్దుగా బాగ్ నది ప్రవహిస్తున్నది. ఈ నదిపై వంతెనను దాటి వినోబాజీ మహారాష్ట్రంలో ప్రవేశించినప్పుడు దాదాపు ఏనిమిదివేలమంది ప్రజలు హృదయపూర్వకంగా సుస్వాగతం చెప్పారు. ఈ ప్రజానీకానికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నాయక్ నాయకత్వం వహించారు.

నది అవ్వలి ఒడ్డున మధ్యప్రదేశ్ ప్రజలు దాదాపు మూడువేలమంది మధ్యప్రదేశ్ విధానసభ డిప్యూటీ స్పీకరు శ్రీ శివాభ్యవ నాయకత్వాన వినోబాజీకి వీడ్కోలు చెప్పడానికి వచ్చారు.

గ్రామాధికారుల సమస్యల పరిష్కారం

నూతన ముఖ్యమంత్రికి శ్రీ వీరభద్రరావు విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 4:— గ్రామాధికారుల సర్వీసు పరిస్థితులను అభివృద్ధి చేస్తూ, వారి హోదా విషయంలో సందిగ్ధ పరిస్థితులను తొలగించాలని ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి ఆంధ్ర గ్రామోద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. వీరభద్రరావు నేడు విజ్ఞప్తి చేశారు.

గ్రామోద్యోగుల జీతాలు, స్కేళ్లు పెంచే ఉద్దేశంతో ఇప్పుడు వున్నవారిని తగ్గించాలని ప్రభుత్వం తీసుకోదలచిన చర్యలను గ్రామోద్యోగులు అంగీకరించ జాలరని ఆయన అన్నారు.

ఈ సమస్య బహుకాలంగా పరిష్కారంకాకుండా ఉన్నదనీ అందరికీ ఆమోదకరంగా పరిష్కరించే బాధ్యత కొత్త ముఖ్యమంత్రిపై వున్నదనీ శ్రీ వీరభద్రరావు అన్నారు.

ఉద్యోగాలనుండి తొలగించే విధానం అమలు జరపకుండా వుండే ప్రభుత్వంతో తమ సంఘం పూర్తిగా సహకరిస్తుందని ఆయన హామీఇచ్చారు.

ఏప్రియల్ 1 నుంచి సిబ్బంది నలభై సంఘాలను నియమిస్తూ ప్రభుత్వం తీసుకున్న చర్యలకు ఆయన కృతజ్ఞత తెలియజేశారు.

రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు చెందిన గ్రామోద్యోగుల సంఘాల ప్రతినిధుల సమావేశం ఒకటి ఏర్పాటు చేస్తున్నామనీ తమ సమస్యలకు సంబంధించినవిషయాలపై ఏకగ్రీవ నిర్ణయాలు తీసుకునేందుకు వీలుంటుందని శ్రీ వీరభద్రరావు అన్నారు.

ప్రధాని శ్రీ నెహ్రూతో శ్రీ పార్థసారధి సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 4:— పాకిస్తాన్‌లో ఇండియా హైకమీషనరుగా వున్న శ్రీ జి. పార్థసారథి నిన్న ప్రధానమంత్రి శ్రీ నెహ్రూను కలుసుకుని ఇటీవల చౌ ఎన్—లై కరాచీ వచ్చి వెళ్ళిన తర్వాత పరిస్థితులను వివరించారు.

శ్రీ పార్థసారధి విదేశాంగ వ్యవహారాల శాఖతో సంప్రదింపులనిమిత్తం ఇక్కడకు వచ్చారు. ఆయన శుక్రవారంనాడు పాకిస్తాన్‌కు వెడతారు.

పసుమర్తి వీరభద్రస్వామికి శాసనమండలి జోహార్లు

హైదరాబాద్, మార్చి 4:— శ్రీ పసుమర్తి వీరభద్రస్వామి (74) మృతిపట్ల సంతాపాన్ని తెలియజేస్తూ, ఆంధ్రప్రదేశ్ శాసనమండలి నిన్న ఒక తీర్మానాన్ని ఆమోదించింది. శ్రీ వీరభద్రస్వామి పూర్వం మద్రాసు శాసనమండలిలో సభ్యుడుగా వుండేవారు. ఆయన కాంగ్రెసు సంస్థలో అనేక పదవులను నిర్వహించారు. ఆయన విజయనగరంవద్దగల స్వగ్రామంలో ఇటీవల మరణించారు.

రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు.

శ్రీ ఎస్. పి. టి. వి. కూర్మాచార్యులు బలపరిచారు.

ప్రతిపక్ష నాయకుడు మఖ్దుం మొహియుద్దీన్, శ్రీమతి భారతీదేవి రంగా (స్వతంత్ర పార్టీ) ప్రభృతులు శ్రీ వీరభద్రస్వామికి జోహార్లు అర్పిస్తూ ప్రసంగించారు.

శాసనమండలి అధ్యక్షుడు శ్రీ మాడపాటి హనుమంతరావు ఉపన్యాసకులు చెప్పిన విషయాలతో ఏకీభవించారు. తర్వాత సభవారు కొన్ని నిమిషాలు మౌనం పాటించారు.

సిక్కిం ప్రభుత్వానికి ఇండియాను కాదని చైనా సందేశం

రాజ్యసభలో శ్రీమతి మీనన్ ధ్రువీకరణ

న్యూఢిల్లీ, మార్చి 4:— సిక్కింతో భారతదేశానికిగల ప్రత్యేక సంబంధాలు లెక్కచేయకుండా మహారాజా చనిపోయినప్పుడు సిక్కిం ప్రభుత్వానికి నేరుగా తన సంతాప సందేశాన్ని చైనా ప్రభుత్వం పంపినమాట నిజమేనని నిన్న రాజ్యసభలో విదేశాంగ వ్యవహారాలశాఖ స్టేట్ మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ ధ్రువపరిచారు.

ఈ విషయంలో చైనా అవలంబించిన పద్ధతి సరైనది కాదని భారతప్రభుత్వము గత డిశెంబరు 20 న ఒక లేఖ వ్రాసినదని, ఇంతవరకూ దానికి సమాధానం ఏదీ రాలేదని ఆమె తెలియజేశారు.

శ్రీ ఆర్. ఎస్. ఖండేకర్ అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం చెప్తూ సిక్కిం విదేశాంగ వ్యవహారాలకు భారతప్రభుత్వం బాధ్యత వహిస్తున్నందున చైనా ప్రభుత్వం తన సందేశాన్ని భారతప్రభుత్వము ద్వారా పంపించి వుండాల్సిందని ఆమె అన్నారు.

టెలిఫోన్ పరికరాల సంస్థతో కాంట్రాక్టు

లోకసభలో ప్రశ్నలకు శ్రీ ఎ కె. సేన్ సమాధానం

న్యూఢిల్లీ, మార్చి 3:— టెలిఫోను పరికరాల ఉత్పత్తి కొనుగోళ్లపై బెల్జియంకు చెందిన బెల్ టెలిఫోన్ ఉత్పత్తి సంస్థతో కుదుర్చుకున్న కాంట్రాక్టుపై నేడు లోకసభలో శ్రీహిమాచాజీ ఒక స్వల్పవ్యవధిప్రశ్నఅడిగారు. దానిమీదట కొంత చర్చజరిగింది.

ఈ సంస్థ ట్యునీషియాలో అమర్చిన కేబుల్సు సరైనవికావని కనుగొనబడిన విషయం ప్రభుత్వానికి తెలుసా అని శ్రీ దాజీ అడిగారు.

కేంద్ర తంతి తపాలాశాఖ మంత్రి శ్రీ ఎ. కె. సేన్ సమాధానం చెప్తూ ప్రభుత్వానికి అలాంటి సమాచారం ఏదీ అందలేదని అన్నారు.

ట్యునీషియాలో కేబుల్సు నిర్మాణంలో నియమింపబడిన కొందరు ఫ్రెంచి సాంకేతిక నిపుణులు గూఢచారి చర్యలు నిర్వహించారని కొన్ని ఆకాశరామన్న ఉత్తరాలు వచ్చాయని, వాటిని దర్యాప్తు చేయగా అందులో వాస్తవం లేదని తేలిందనీ, ఆతర్వాత వచ్చిన కొన్ని స్టేట్మెంటులకు సమాధానం చెప్తూ మంత్రి తెలియజేశారు.

చైనా, రష్యాల స్నేహం అవిచ్ఛిన్నమైనదట

చౌ ఎన్-లై ప్రకటన

లండన్, మార్చి 3:— ప్రపంచంలో ఎలాంటి తుఫానులు చెలరేగినప్పటికీ, చైనా, రష్యాల ప్రజల స్నేహసంబంధాలు అవిచ్ఛిన్నంగా ఉండగలవని చైనా ప్రధాని చౌ ఎన్—లై నిన్నరాత్రి టెలివిజన్ గోష్ఠిలో ప్రకటించారు.

ఇప్పటి చైనా అనే విషయంపై, అసోసియేటెడ్ టెలివిజన్ ఏర్పాటుచేసిన గోష్ఠిలో ప్రసంగిస్తూ, మార్క్సిజం, — లెనినిజంపై చైనా, రష్యా నాయకులకు ప్రధానంగా అభిప్రాయభేదాలు చాలకలవని, కాని చివరకి భేదాలు పరిష్కారం కాగలవని, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం బలపడగలదని ఆయన అన్నారు.

సోషలిస్టు దేశాల మధ్య—ముఖ్యంగా రష్యా చైనాల మధ్య—చీలికలు తెచ్చిపెట్టడానికి సామ్రాజ్యవాదులు ప్రయత్నిస్తున్నారని, కాని వారి ప్రయత్నాలు త్వరలోనే విఫలంకాగలవని ఆయన అన్నారు.

శ్రీ షంషుద్దీన్‌కు కొత్తపదవి

జమ్మూ, మార్చి 4:— కాశ్మీరు మాజీ ప్రధాని శ్రీ షంసుద్దీన్ మాజీ న్యాయశాఖ మంత్రి శ్రీ మహాజన్, నేషనల్ కాన్ఫరెన్సు లెజిస్లేచర్ పార్టీ ఉపనాయకులుగా నిన్న సాయంత్రం ఎన్నుకోబడ్డారు.

విదేశాలలో ఇండియాకు వ్యతిరేకంగా పాక ప్రచారం

ప్రతినిధివర్గాల పర్యటన

కరాచీ, మార్చి 4:— కాశ్మీర్‌పట్ల తన వైఖరికి బలం సంపాదించుకొనడంకోసం, పాకిస్తాన్ ప్రభుత్వం విదేశాలకు రెండు ప్రతినిధివర్గాలను పంపనున్నదని తెలియవస్తున్నది.

పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతానికి చెందిన మత నాయకుడు శ్రీ మీర్ వయిజ్ మహమ్మద్ యూసఫ్ నాయకత్వాన అయిదుగురితో ఒక ప్రతినిధివర్గం ఈనెల 7 వ తేదీన ఇచ్చటనుంచి బయలుదేరి, మొరాకో, అల్జీరియా, ట్యునీషియా, సూడాన్, ఐక్యఅరబ్ రిపబ్లిక్, సౌదీ అరేబియా, లెబనాన్, జోర్డాన్, ఇరాక్ మున్నగు ముస్లిం దేశాలలో పర్యటించ గలదని తెలియవచ్చింది.

ఐక్య అరబ్ రిపబ్లిక్‌లో మాజీ పాకిస్తాన్ రాయబారి క్వాజా షహబుద్దీన్, నాయకత్వాన మరొక ప్రతినిధివర్గం మలయేషియా, ఇండోనేసియా ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్, ఐవరీకోస్టు, ఘనా, నైజీరియా, మరికొన్ని దేశాలలో పర్యటిస్తుంది.

డెహ్రాడూన్ రైల్వేస్టేషన్‌లో జరిగిన ప్రేలుడు ప్రమాదంపై నివేదిక

న్యూఢిల్లీ, మార్చి 4:— డెహరాడూన్ రైల్వే స్టేషన్‌లో క్రిందటి జనవరి నెలలో ఒక వ్యాగన్‌లో సంభవించిన ప్రేలుడు ఏ పరిస్థితిలో జరిగినదీ విచారించడానికి నియమించిన కమిటీ నివేదిక అందజేసినదనీ, ఆ వ్యాగన్‌లో ఉన్న రెండుపెట్టెలలో మందుగుండుకు నిప్పు అంటుకున్నందున ఈ ప్రేలుడు సంభవించినట్లు నివేదించబడినదని నిన్న లోకసభలో ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేయబడినది. అయితే నిప్పు అంటుకోవడానికిగల కారణాన్ని మాత్రం కమిటీ నిర్ణయించలేకపోయింది.

తటస్థ రాజ్యాలసభపై ఇండోనేసియా వైఖరి

విదేశాంగమంత్రి వివరణ

కరాచి, మార్చి 4:— బెల్‌గ్రేడ్ పద్ధతి తటస్థ రాజ్యాల సమావేశాన్ని ఏర్పాటు చేయడంలో ముందుకు వచ్చిన ఇండోనేసియా, మరల అట్టి సమావేశాన్నేర్పాటు చేయాలనే ప్రయత్నాలను వమ్ము చేయడంలో నమ్మకం యుంచజాలదని, ఇండోనేసియా విదేశాంగమంత్రి డాక్టర్ సుబంద్రియో, పాకిస్తాన్ డాన్ పత్రిక విలేఖరికిచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

తటస్థరాజ్యాల సమావేశ లక్ష్యాలపట్ల అది జరిగే కాలంపట్ల ఇండోనేసియాకు అభిప్రాయభేదాలున్నప్పటికీ, ఈ నెలలో జరుగనున్న కొలంబో సమావేశానికి ఇండోనేసియా తన పరిశీలకుని పంపించగలదని ఆయన తెలియచేశారు.

కొలంబో సమావేశానికి హాజరయినప్పుడు ఆఫ్రో — ఆసియాదేశాల సమావేశ లక్ష్యాలను మనం తేట పరచాలని ఆయన అన్నారు. అభిప్రాయాలలో అనేక తీరులుగల తటస్థ రాజ్యాల మధ్య సమైక్యతకంటె, ఆఫ్రో — ఆసియా దేశాలమధ్య ఐక్యత ముఖ్యమని, వీటికి సమిష్టి రాజకీయ సమస్యలు కలవని, ఈ సమస్యలకు పరిష్కారం సాధించాలని ఆయన అన్నారు.

ఇండోనేసియా — పాకిస్తాన్‌ల సహకారం గురించి, కాశ్మీర్‌ను గురించి ఆయన ప్రస్తావించారని, కాశ్మీర్ సమస్యపరిష్కార ప్రయత్నాలపట్ల ఇండోనేసియాలో సానుభూతి కలదని, ఆయన అన్నారని, కాని అంతకుమించి వివరించడానికి ఆయన నిరాకరించారని డాన్ విలేఖరి పేర్కొన్నారు.

ప్రథమ బాండుంగ్ సమావేశ లక్ష్యాలను సాధించడానికి ఇండోనేసియా పాకిస్తాన్‌లు సహకరించుకోగలవని ఆయన ఆశించారు.

తామరకు లిచెన్‌సా

సుప్రసిద్ధమైన జర్మన్ నివారిణి
ప్రతిచోటా డాక్టర్లు సిఫారసు చేస్తారు
ఈ క్రిందివాటి నిరపాయకరమూ అమోఘమూ అగు శీఘ్రనివారిణి

- ■ పుళ్లు
- ■ కాలివ్రేళ్ల మధ్యకొచ్చిన పుళ్లు
- ■ మడమపగుళ్లు
- ■ చాకలి గజ్జి
- ■ మొటిమలు ఇంక ఇతర చర్మరోగములు

అసలు జర్మన్ సూత్రాన్ని అనుసరించి ఇండియాలో వీరిచే తయారు చేయబడును
ది డాలర్ కంపెనీ
337, తంబుచెట్టి స్ట్రీటు, మద్రాసు-1
పెద్ద కెమిస్టుల అందరివద్ద లభించగలదు

సంగ్రహ ప్రకటనలు

కావలెను

ఆలోపతిక్ మందులు తయారు చేయుటకు అర్హత కలిగిన ఒక కెమిస్టున్ను ఆర్డర్లు బుక్ చేయుటకు రిప్రజెంటేటివున్ను కావలయును. వివరములతో
దాశరథీ ఫార్మసీ, ప్రొద్దుటూరు, కడపజిల్లా, అడ్రెసుకు దరఖాస్తులు పంపండి.

ప్రకటన

హైదరాబాద్‌లో మీ పనులు సుళువుగాను, త్వరగాను, స్వల్పఖర్చులో మీరు రానక్కర లేకుండా చేసుకొనుటకు పోస్టుబాక్సు 169, హైదరాబాద్—1 తో సంప్రదించండి.

ఔషధములు

నారసింహ లేహ్యం

మేహ నిక్కాకలు హరించి, రక్త వీర్యవృద్ధిని చేయును. 20 తు. రు. 3—50 పోస్టేజి ప్రత్యేకం. పి.శి.వి. అండుకో, పెరిదేపి, నెల్లూరు జిల్లా.

అమ్మకము

వేసవి వసతిగృహము

చిత్తూరుజిల్లా, మదనపల్లె, సుభాష్‌చంద్ర బోసురోడ్డులో 11—118నెం. గృహము అమ్మబడును. (తూ. ప.) 20 అ. లు, (ఉ—ద) 66 అ.లు. ముందు బిడువు, వరండా, హాలు, 3 రూములు, వంటగది, స్నానపుగది, కక్కసు, మంచి నీటిబావి, వెనుక బిడువు, విద్యుచ్ఛక్తి కలదు. వివరములకు: 10—62 రిడింగ్‌రామ్ వీధి, మదనపల్లెకు వ్రాయండి.

టెండర్లు

ఆంధ్ర విశ్వవిద్యాలయం, వాల్తేరు.

నెం. AA1/8719/60 dated 24-2-64.

ఆంధ్ర యూనివర్సిటి కాంపస్‌లో గాంధి భవన్ నిర్మాణమునకు సీల్డు టెండర్లు 2—4—64 సా. 4 గం. వరకు వాల్తేరులోని ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రారుగారిచే తీసుకొనబడును.

షెడ్యూల్సు స్పెసిఫికేషనులు వాటి ఖరీదు క్రింద రు. 75— చెల్లించి దరఖాస్తు మీద రిజిస్ట్రారునుంచి పొందవచ్చును.

వి. ఎస్. సీతారామయ్య,
అసిస్టెంటు రిజిస్ట్రారు (అకౌంట్సు)

వాగులాపల్లి పంచాయతి

అనకాపల్లి తాలూకా, విశాఖపట్నంజిల్లా.

ఈ దిగువ తెల్పిన పనులకు టెండర్లు తే. 10—3—64 సాయంకాలం 4 గంటలవరకు వాగులాపల్లి పంచాయతీలో తీసుకొనబడును. ఇతరవివరములు ఆఫీసునుంచి పొందవచ్చును.

1. పంచాయతీ ఆఫీసు భవన నిర్మాణం.
యెస్టిమేటు. రు. 8,500—
డిపాజిట్టు రు. 425—

భీమిశెట్టి వెంకట సీతారామయ్య,
పంచాయతీ ప్రెసిడెంట్, వాగులాపల్లి.

వేలం నోటీసు

గుంటూరు మునిసిపాలిటి

ఈ దిగువ నుదహరించిన అయిటములయొక్క 1964—65 సంవత్సరములో ఫీజు వసూలుచేసుకునేహక్కు మరియు అద్దెం వేలములు 12—3—64 తేది గురువారము ఉదయము 9 గంటలనుండి మునిసిపల్ఆఫీసు ఆవరణములో కమిషనరుగారిచే బహిరంగముగా వేలమువేయబడును.

1. ఆర్. బి. వి. కె. కూరగాయలమార్కెటు అండ్ వెస్ట్‌లాకు మార్కెటులలో ఫీజువసూలు చేసుకునే హక్కు 1964—'65 సం
2. బండ్లస్టాండ్లలో ఫీజువసూలు చేసుకునే హక్కు —డిటో—
3. జంతువధశాల — మేకలు, గొర్రెలు, ఎద్దులు వగైరా కబేలాలో ఫీజువసూలుచేసుకునే హక్కు —డిటో—
4. జంతువధశాల — పందులు కబేలాలో ఫీజు వసూలు చేసుకునేహక్కు —డిటో—
5. మునిసిపల్ రోడ్లమీదనున్న చింతచెట్ల ఫలసాయము అనుభవించేహక్కు—డిటో—
6. మూగూటోలుగేట్లు షెడ్లలో అద్దెకు ఉండే హక్కు —డిటో—
7. గుజ్జనగుండ్ల చెరువులో చేపలు పట్టుకునే హక్కు —డిటో—
8. రావుబహద్దర్ జాలయ్య మార్కెటు వెనుక భాగములో 23 వ నంబరు కొట్టులో అద్దెకు ఉండేహక్కు 1—4—64 నుండి 31—3—66 వరకు.

పై పాటల షరతులు వగైరాలు ఆఫీసు పనిచేయువేళలందు తెలుసుకొనవచ్చును.

మహమ్మద్ బషీర్ అహమ్మద్,
కమీషనరు.

టెండరు నోటీసులు

పుత్తూరు బ్లాకు పెన్నూరు గ్రామమందు పంచాయతీ ఆఫీసు భవన నిర్మాణపు పనిచేయుటకు సీల్డు టెండర్లు యీ దిగువ సంతకము చేసిన వారిచే 16—3—64 వ తేదీ సాయంత్రము 3 గంటలవరకు తీసుకోబడును. అదేరోజు సాయంత్రము 4 గంటలకు సీల్డు టెండర్లు తెరువబడును. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

పంచాయతీ ఆఫీసు భవన నిర్మాణము.
ఎస్టిమేటు మొత్తం రు. 6,000—00
ధరావతు రు. 300—00

నెనూరు వెంకటరెడ్డి,
ప్రెసిడెంట్.

పత్తికొండ పంచాయతి

కర్నూలుజిల్లా

పత్తికొండ పంచాయతీలోని యీ క్రింద కనపరచిన పనిని చేయుటకు సీల్డు వేయబడిన టెండర్లు పంచాయతీ రిజిష్టరు కంట్రాక్టర్ల వద్దనుండి శ్రీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచేగాని వారి అనుమతి పొందినవారిచేగాని 10—3—64 తేదీ మంగళవారము సా. 3—30 గం. వరకు తీసుకొనబడును. సదరు టెండర్లు అదేరోజు సాయంత్రము 4—00 గంటలకు హాజరు అయిన కంట్రాక్టర్ల సమక్షమున తెరువబడును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు వచ్చి తెలుసుకొనవచ్చును.

1. పంచాయతీ ఆఫీసు భవనము కట్టించుట.
ఎస్టిమేటు. రు. 16,000—
ధరావతు మొత్తం రూ. 800—

(సం) పి. విశ్వనాథంశెట్టి, బి.ఏ.,
కార్యనిర్వాహక అధికారి.

మున్నంగి పంచాయతి

(తెనాలి తాలూకా)

ఈ దిగువ నుదహరించిన పనులకు గాను పంచాయతీ రిజిస్టర్డు కంట్రాక్టర్ల నుండి సీలు వేసిన టెండర్లు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే కాని వారి అనుమతి పొందినవారిచేగాని మున్నంగి గ్రామ పంచాయతీ ఆఫీసునందు 10—3—64 వ తేదీ సాయంత్రము 3—00 గంటలవరకు తీసుకొనబడి, 3—30 గంటలకు హాజరైయున్న టెండరుదార్ల సమక్షములో తెరువబడును. వివరములు పంచాయతీ ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

1. పంచాయతీ ఆఫీసు కాంపౌండు వాల్ నిర్మాణము.
యస్టిమేటు మొత్తము రు. 3,700—
డిపాజిటు మొత్తము. రు. 185—
2. రెండు పైపు కల్వర్టులను నిర్మించుట.
యస్టిమేటు మొత్తము రు. 1,200—
డిపాజిట్టు మొత్తము. రు. 60—

(సం) పి. సీతారామమూర్తి,
కార్యనిర్వాహణాధికారి.

పంచాయతీరాజ్ డిపార్టుమెంటు

ఆర్. బి.సి. 343/63 తేదీ 28-2-1964

ఈ దిగువ కనపరచిన పనులు చేయుటకు గాను సీలువేసిన టెండర్లు ది 16—3—1964 వ తేదీ సోమవారము సాయంకాలము 4 గంటలకు అంతర్వేదిపాలెం పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచేగాని లేక వారి అనుమతి పొందినవారిచే గాని తీసుకొనబడును. అదేరోజున 5 గంటలకు తెరువబడును. మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయుకాలములో తెలుసుకొనవచ్చును.

1. అంతర్వేదిపాలెం పంచాయతీ ఏరియాలోని మహమ్మదుపురంనందు శ్రీ గురుమూర్తిగారి యింటిదగ్గరనుండి కర్ణంగారి యింటి వరకూయున్న మెటలురోడ్డు తిరిగి మెటలు పోయుట.
ఎస్టిమేటుమొత్తము రు. 2600—00
కట్టవలసిన డిపాజిట్టు రు. 130—00
2. అంతర్వేదిపాలెం పంచాయతీ ఏరియాలోని అడ్డాలపాలెం కాలువగట్టుకు మరియు మామిడితోట కాలువకుమధ్య వుంత (మట్టి రోడ్డు) రిపేరిచేయుట.
ఎస్టిమేటు మొత్తము రు. 1500—00
కట్టవలసిన డిపాజిట్టు రు. 75—00

(సం) పి. కృష్ణమూర్తి,
ఎగ్జిక్యూటివు ఆఫీసరు,
అంతర్వేదిపాలెం పంచాయితి,
రాజోలు తాలూకా, తూ. గో. జిల్లా.

పాక్‌లో మైనారిటీలకు భద్రత లేనేలేదు

శరణార్థుల ప్రకటన

గౌహతి, మార్చి 4:— గారో పర్వత ప్రాంతాలలో వసతి కల్పింపబడిన శరణార్థులు, తాము తిరిగి పాకిస్తాన్‌కు వెళ్ళగోరడంలేదని, కేంద్ర పునరావాసశాఖ మంత్రి శ్రీ ఖన్నా, నిన్న యిచట తెలియచేశారు. ఆయన గారో పర్వత ప్రాంతాలకు వెళ్ళి అచ్చటి శరణార్థుల కష్టసుఖాలను తెలుసుకున్నారు.

శరణార్థులు వలస వస్తున్నప్పుడు తూర్పు పాకిస్తాన్ రైఫిల్ దళాలు ఎంత ఘోరంగా ప్రవర్తించినదీ శరణార్థులు తనకు వివరించారని, శరణార్థులకు అన్ని విధాల సహాయం కలుగజేయడానికి తాము కృతనిశ్చయులమై ఉన్నామని ఆయన తెలియచేశారు.

శరణార్థుల తరఫున ఒక ప్రతినిధివర్గం నిన్న అస్సాం ముఖ్యమంత్రి శ్రీ ఛాలియా, కేంద్ర మంత్రి శ్రీ ఖన్నాలను కలుసుకొని, తూర్పు పాకిస్తాన్‌లో విడిచిపెట్టబడిన శరణార్థుల ఆస్తులకు తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించే విషయమై భారత ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది.

తూర్పు పాకిస్తాన్‌లోని మైమెన్‌సింగ్ జిల్లాకు చెందిన 80 మైళ్ళ ప్రాంతాన్ని అడిగి పుచ్చుకొని గారోహిల్స్‌లో కలపాలని, శరణార్థుల ప్రతినిధివర్గం కోరింది.

తూర్పు పాకిస్తాన్‌నుంచి వలసవచ్చిన వారిలో, ప్రసిద్ధి పొందిన మిషనరీలలో ఒకరైన రెవరెండు గిరిష్ చిసిమ్ ఉన్నారు. మంత్రిని కలుసుకొన్న ప్రతినిధివర్గంలో ఆయన ముఖ్యుడు. పాకిస్తాన్ ప్రభుత్వంపట్ల తమకు పూర్తిగా విశ్వాసం సడలిపోయినదని, అచ్చట తమ ఆస్తిపాస్తులకు ప్రాణానికి భద్రత లేదని, ప్రతినిధివర్గం ప్రకటించింది. భారతదేశంలోనే తాము జీవించదలుచుకొన్నామని, భారతదేశంలోనే తమకు శాంతి కలదని వారన్నారు.

పాకిస్తాన్‌పట్ల భారత ప్రభుత్వం తన వైఖరిని పునరాలోచించి నిర్ణయించుకోవాలని వారు కోరారు.

హైదరాబాద్‌లో అఖిలభారత నృత్యోత్సవాలు

మార్చి 14 నుంచి 17 వరకూ సంగీతనాటక అకాడమీ ఏర్పాటు

హైదరాబాద్, మార్చి 4:— ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ, రవీంద్ర భారతి సంస్థల ఆధ్వర్యాన మార్చి 14 నుంచి 17 వరకూ నృత్య ప్రదర్శనోత్సవాలు గోష్ఠి కార్యక్రమాలు జరుగుతాయి.

సుమారు 200 ల మంది పండితులు, కళాకారులూ భారతదేశం నలుమూలలనుంచీ వస్తారు. ఇలాంటి ప్రదర్శన అకాడమీ తరుపున జరగటం ఇదే మొదటిసారి.

కూచిపూడి నాట్య ప్రవీణుడు శ్రీ వేదాంతం రాఘవయ్య ఉత్సవాలకు అధ్యక్షత వహిస్తారు.

శ్రీయుతులు ఇ. కృష్ణస్వామి అయ్యర్ (మద్రాసు), అమురిసింగ్ (మణిపూర్) శంభు మహరాజ్ (ఢిల్లీ), బందా కనకలింగేశ్వరరావు (విజయవాడ), నటరాజ రామకృష్ణ (హైదరాబాద్) మొదలగు ప్రముఖులు నాట్యవిషయాలపై వ్యాసాలు చదువుతారు.

ఈ క్రిందివారి నృత్య ప్రదర్శనలు జరుగుతాయి:

కూచిపూడి వెంకటరామా నాట్యమండలి (కూచిపూడి), శ్రీమతి టి. బాలసరస్వతి (మద్రాసు), కుమారి కమల (మద్రాసు), ఒరిస్సా సంగీత నాటక అకాడమీవారి బృందం, దమయంతి జోషి (బొంబాయి), బిర్జుమహరాజ్ (ఢిల్లీ), మణిపూర్ నృత్యం జవేరి సిస్టర్స్ (బొంబాయి), ఇంఫాల్ నృత్య కళాశాల, కేరళ కళామండలం, క్షేత్రజ్ఞ పదాభినయం, కుమారి కనకదుర్గ.

గోష్ఠి చివరి రోజున అఖిలభారత ఖ్యాతిగల కళాకారులందరికీ సన్మానం జరుగుతుంది.

ఈ సందర్భంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఈ క్రింది ప్రముఖులకు సన్మానం జరుగుతుంది. శ్రీ వేదాంతం రామకృష్ణయ్య (కూచిపూడి), చింతలకోటిజగన్నాధం (కోమటిపల్లి), హరి పున్నయ్య (కూచిపూడి), శ్రీమతి పందిరి వెంకటరత్నం (మండపేట), శ్రీమతి మద్దిరాల రాముడు (విశాఖపట్నం), శ్రీమతి అన్నాబత్తుల గురువెంకటరత్నం (ముమ్మిడివరం)

ఈ సందర్భంలో ఒక విశేష సంచికను ప్రకటిస్తారు.

హైదరాబాద్, మార్చి 4:— కమ్యూనిస్టు పార్టీకి చెందిన శాసనసభ్యులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, శ్రీ డి. సీతారామయ్యలు నిన్న దేశరక్షణ చట్టం నిబంధనల క్రింద అరెస్టు అయినట్లు నేడు స్పీకరు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి శాసనసభలో తెలియచేశారు.

నేడే చందా కట్టండి, చదవండి!

సోవియట్ భూమి

భారత-సోవియట్ మైత్రికి అంకితమైన సచిత్ర పక్ష పత్రిక

ఇంగ్లీషులోను, 12 భారతీయ భాషలలోను, నేపాలీలోను ప్రచురింపబడుతున్నది.

ఒక అందమైన రంగురంగుల క్యాలెండరు ఉచితంగా పొందండి మరియు ఆకర్షణీయమైన బహుమతులు కూడ పొందండి.





ప్రత్యేక తగ్గింపు రేట్లు

	భారతీయ భాష	ఇంగ్లీషు మరియు నేపాలీ ప్రతి
ఒక సంవత్సరం ..	రు. 4—00	రు. 5—0
రెండు సంవత్సరాలు ..	రు. 6—00	రు. 7—5
మూడు సంవత్సరాలు ..	రు. 8 00	రు.—10 0
విడి ప్రతి ..	..పైసా —25	పైసా —4

మీ ఏజెంటుద్వారాగాని, దిగువ తెల్పిన వారికి నేరుగాని చందా పంపండి:
మద్రాసులోని యు ఎస్ ఎస్ ఆర్ కాన్సలేట్ జనరల్ సమాచార శాఖ,
22—విజయరాఘవాచారి రోడ్డు, త్యాగరాయనగర్, మద్రాసు—17.
INTERADS

బంటుమిల్లి పంచాయతీ సమితి

Tender Notice No. ROC/3630/63

టెండరు నోటీసు

దీ. 9—3—64 వ తేదీ సాయంకాలము 4 గంటలకు ఈ దిగువ నుదహరించిన పనులకు టెండరు తీసుకొనబడి అదేరోజున 4—30 గంటలకు హాజరైన కంట్రాక్టర్ల సమక్షములో తెరువబడును. టెండరు ఫారములు డి. 4—3—64 నుండి కార్యాలయము పనిచేయు దినములలో మాత్రమే పనులకు ఎదురుగా చూపబడిన ఖరీదునకు విక్రయించబడును. పనులకు ఎదురుగా చూపబడిన డిపాజిట్టులను మనిఆర్డరు స్టేటుబ్యాంకులోగాని బంటుమిల్లి పంచాయతీ సమితి ఆఫీసులోగాని బంటుమిల్లి పంచాయతీసమితి ఫండ్సుకు జమకట్టి చెలానాలను ప్రతి యొక్క టెండరుకు జతపర్చవలెను. [illegible] ఏ ఒక్క టెండరైనను లేదా అన్ని టెండర్లైనను కారణము తెలుపకుండ త్రోసిపుచ్చుటకు బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసరువారికి అధికారముగలదు.

వ. నెం.	పని పేరు	ఎస్టిమేటు మొత్తము	పనిపూర్తి చేయుకాలం	ఏర్నెస్టుమని డిపాజిట్టు	టెండరు షెడ్యూల్ ఖరీదు
1	2	3	4	5	6
1.	ముంజులూరునుండి బోడగుంట రోడ్డుకు మెయిన్ టెనన్స్‌రిపేర్స్ చేయుటకుగాను మొత్తము రు. 2000— శాంక్షను చేయుటనుగూర్చి (63—64).	2,000—	25—[illegible]—64	45—	3—00
2.	నడుపూరు నుండి లంకల కలవగుంట రోడ్డుకు మెయిన్ టెనన్స్ చేయుటకుగాను.	1,900—	25—3—64	46—	3—00
3.	ముంజులూరు బోడగుంటరోడ్డు నుండి బ్రిపాడు పాపు రోడ్డునకు మెయిన్ టెనన్సు రిపేరు చేయుటకు (63—64 సం.)	800—	25—3—64	20—	3—00
4.	పెద్దపుత్తేడునుండి కమలాపురం పాపు రోడ్డును మెయిన్ టెనన్స్ చేయుటకుగాను (63—64 సం)	1,000—	25—3—64	25—	3—00
5.	నందిగామ గ్రామములో తోళ్ళు పరిశ్రమకు కావలసిన షెడ్డు నిర్మాణము, తోళ్ళు నానవేయు కొనుటకు తొట్టితోసహా నిర్మాణము చేయుటకు.	4,000—	25—[illegible]—64	100—	6—1[illegible]

(సం) యస్. ఏ. శ్రీనివాసరావు,
బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసరు.

రేడియో

శుక్రవారం - మార్చి 6
శక 1885 - పాల్గుణ 16

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6—45 భక్తిరంజని, దేవీస్తుతి, 6—55 సూక్తిముక్తావళి, ఖురాన్—ఇ—షరీఫ్ 7—00 తె. వా., 7—40 వీణాసంగీతం, 7—45 ఉత్తమరావ్ పాటిల్: ఖయాల్, 8—15 లలితసంగీతం: వి. వసంత, 8—30 సంగీతం, మధ్యాహ్నం: 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ బి వలె, 2—20 హైదరాబాద్ బి వలె, సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 వ్యవసాయాంశం, 7—00 తె. వా., 7—15 వాల్, ఖవ్వాలి, 7—30 హైదరాబాద్ వలె, 7—45 కర్నాటక సంగీత కచేరీ (మద్రాస్ నుండి రిలే), 9—30 కంటినిద్ర నాటిక, 9—45 ఉత్తమరావ్ పాటిల్: ఖయాల్.

హైదరాబాద్ - బి 89.42 మీ

మధ్యాహ్నం: 12—10 ఓ. తాయారమ్మ నేయుడు: నాదస్వరం, 2—00 వాతావరణ సూచన, బి. తాయారమ్మ నేయుడు: నాదస్వరం, సాయంత్రము: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 జయభేరి రూపకం (మద్రాస్ నుండి రిలే), 7—45 హైదరాబాద్ ఎ వలె, 9—25 వీణా సంగీతం, 9—30 హైదరాబాద్ ఎ వలె, 9—45 నాత్రసంగీతం.

విజయవాడ-357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 గాంధీమార్గము, 7—40 శ్రీ లక్ష్మీనారాయణ శాస్త్రి: వయొలిన్, మధ్యాహ్నం: 11—30 శాస్త్రీయగానం, 11—40 మాధ్యమిక పాఠశాలలకు, 12—10 ...లు—వ్యాఖ్యలు, 12—20 వాద్యసంగీతం, 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 వాణి, సీరియల్ మీద పెళ్ళిళ్ళు: గోష్టి, మందరభారతి—వస్త్ర విశ్వం 1—50 తె. వా., సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 నేటివిశేషం, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, గ్రామీణ రేడియోగోష్టి, సారవము—పచ్చిమొలకల పాడుక, ఎస్. అంజనేయులు నాయుడుతో పరిచయం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, చేనేత సప్తాహం ప్రసంగం, 7—30 జయభేరి రూపకం (మద్రాస్‌నుండి రిలే), 7—45 గీత కచేరీ (మద్రాస్‌నుండి రిలే), 9—25 ...హరి, 9—45 శ్రీ. లక్ష్మీనారాయణశాస్త్రి: వయొలిన్.

మద్రాస్ - ఎ 416.7 మీ

ఉదయం: 6—45 మంగళగానం, 7—00 ...అంజలి, 8—00 మధుర గీతం, మధ్యాహ్నం: 1—00 హిందూస్థానీ సంగీతం, డి. వి. ...ర, 1—30 గానమంజరి, 2—40 సంగీతం, 2—45 పాఠశాలలకు (తెలుగు) సాయంత్రము: మోహూరు ఎస్. కృష్ణమూర్తి, మద్రాస్ బి వలె, 8—55 వివిధ... 9—00 వాద్యగోష్టి, 9—15 ..., వెల్లిక్షి సమర్పణ: మద్రాస్ కేంద్ర సంగీతశాల, 9—45 సంగీతామృతం, ...నాదన్: వేణువు, 10—00 చిత్రగానం.

మద్రాస్ - బి 211.3 మీ

ఉదయం: 6—45 మద్రాస్ ఎ వలె, 7—00 తె. వా., 7—15 సంగీతరంజని, మధ్యాహ్నం: 12—00 కార్మికుల కార్యక్రమం, 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధుర గీతం, సాయంత్రము: 6—35 మోహూరు ఎస్. కృష్ణమూర్తి, 7—00 తె.వా., 7—15 సంగీతమాల, 7—30 జయభేరి రూపకం (తెలుగు), 7—45 టి. బృందం, టి. ముక్త, ఆర్. కె. వెంకటరామశాస్త్రి: వయొలిన్, కోయంబత్తూరు ఎస్. రామస్వామి: మృదంగం, 9—40 వీణా సంగీతం.

అధ్యక్షపదవి పునరుద్ధరణ కానేరదు

తెనాలి పంచాయతీదావాలో తీర్పు

పత్తిపల్లి, మార్చి 3:— పత్తిపల్లి గ్రామ పంచాయతీ ప్రెసిడెంట్ శ్రీ వెలుగూరి ...కోటేశ్వర్లు వరుసగా మూడు బోర్డు సమావేశములకు హాజరుకానందున ఆయన ప్రెసిడెంటు పదవి, సభ్యత్వం రెండు గోల్పోవటం జరిగినది. మెంబరు పదవిని పునరుద్ధరించవలసినదిగా కోరిన కారణంగా ఆ పదవిని బోర్డువారు పునరుద్ధరించటం జరిగినది.

పునరుద్ధరించినది ఒక్క మెంబరు పదవినేగాని ప్రెసిడెంట్ పదవి కాదని, ఈకారణంగా ప్రెసిడెంట్ విధులను నిర్వహించుటకు వీలు లేదని, అభ్యంతరం తెలుపుతూ శ్రీ ప్రభల ...కృష్ణమూర్తి ఇచటి కోర్టులో దావా వేశారు. ప్రెసిడెంట్ పదవి చెల్లనేరదని కోర్టు మునిసిఫ్ శ్రీ జి. చంద్రశేఖరం తీర్పు చెప్పారు.

వాది తరుపున శ్రీ ఎల్లపెద్ది నారాయణమూర్తి (పత్తిపల్లి) ప్రెసిడెంట్ తరపున శ్రీ ...యజ్ఞనారాయణ గుంటూరువాదించారు.

పెదపల్లికి ప్రత్యేక పంచాయతీ నిరాకరణ

...ంతోళ్ళుమునుండి పత్తిపల్లి పంచాయతీలో కలిసియున్న పెదపల్లి గ్రామమును విడదీసి ప్రత్యేక పంచాయతీని ఏర్పాటు చేయవలసినదిగా కొందరుఇంది చేసిన అభ్యర్థనలను పాటించకుండా యథాప్రకారం కలిసియుండుటకే ప్రభుత్వం అనుమతించినట్లు తెలియుచున్నది. (మ. వి.)

నెల్లూరులో వార్డుల పునర్విభజన

కౌన్సిల్ సమావేశంలో తీవ్ర వాక్కలహం

నెల్లూరుమార్చి, 2:— చైర్మన్ శ్రీ లక్ష్మణ గుప్త అధ్యక్షతన శనివారం జరిగిన స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో వార్డుల పునర్విభజన విషయమై ఒక సూత్రం రూపొందించారు.

చైర్మన్, వైస్‌చైర్మన్ శ్రీ పి. వి. సుబ్బారెడ్డి తక్కిన కౌన్సిలర్లతో వార్డుల విషయం సంప్రతించి, అవసరమైన సిఫారసులతో నివేదిక సిద్ధంచేసి ఈ సారి కౌన్సిల్ సమావేశంలో సమర్పించాలనేదే ఈ సూత్రం.

శ్రీ సుబ్బారెడ్డి వాయుకల్పాన అధికారపక్షములో, కొంతమంది ప్రతిపక్ష (కమ్యూనిస్టు) సభ్యుల వాదం ప్రతినిధి శ్రీ అనంతరామయ్య కమిటీని నియమించాలని ప్రతిపాదించిన సవరణతో వికేభవించగానేఒకవిధమైన అలజడి కలిగింది. ఉభయపక్షాల బలాబలాలలో విచిత్రమైన మార్పు కలిగింది. శ్రీ అనంతరామయ్య ప్రతిపాదించిన సవరణను, కమ్యూనిస్టుపార్టీలోని అతివాదవర్గం తీవ్రంగా వ్యతిరేకించింది.

చర్చలో చైర్మన్ కలుగజేసుకొని ప్రభుత్వం ఏదేవిధి హెచ్చరిస్తుండుకైనా వార్డుల పునర్విభజనవిషయంలో తుదినిర్ణయాలు జరగాలని చెబుతూ శ్రీ అనంతరామయ్య సవరణను ఖండించారు.

అధికారవర్గ సభ్యులు వైస్‌చైర్మన్, శ్రీ వేలూరు సుబ్బారాయుడు, చైర్మన్ వాదాన్ని అంగీకరించకపోగా శ్రీఅనంతరామయ్య ప్రతిపాదనను బలపరిచారు. అంతట కమ్యూనిస్టు అతివాది శ్రీ ఎస్. కాంతారావు చైర్మన్‌ను సమర్థిస్తూ కమిటీనియామకాన్ని వ్యతిరేకించారు.

అప్పుడు చైర్మన్‌కు శ్రీ వేలూరు సుబ్బారాయుడుకు వాక్కలహం తీవ్రంగా చెలరేగింది. శ్రీ వేలూరు సుబ్బారాయుడు వార్డుల పునర్విభజన విషయంలో కలుగుతున్న జాప్యాన్ని విమర్శిస్తూ, ఈ విషయంలో ఏదో "హోల్‌మాల్" పుట్టుట్లు అనుమానంగా ఉన్నదన్నారు.

శ్రీ పి. ఎల్. గుప్త, ఎల్లి పాడువుపాలులు ప్రయోగించవద్దని శ్రీసుబ్బారాయుడును హెచ్చరించారు.

శ్రీ అనంతరామయ్య తన సవరణను ఉపసంహరించుకున్న తరువాత, సమావేశాన్ని వాయిదా వేస్తూ కౌన్సిల్ తీర్మానించింది. 4వ తరగతి ఉద్యోగులకు ఉగాదిపండుగ సందర్భంలో బట్టలు పంచిపెట్టాలని శ్రీమతి లాజ్యలక్ష్మి ప్రతిపాదించిన తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదింపబడింది.

వెనుకబడిన తరగతులకు సదుపాయ పునరుద్ధరణ

అవసరమని అభ్యర్థన

తాడేపల్లిగూడెం,మార్చి3:— "ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, వెనుకనడిన తరగతులకు యింతవరకు యిస్తున్న విద్యా, ఉద్యోగాలలోని, ప్రత్యేక సౌకర్యాలు రద్దు చేసినందుకు తీవ్ర నిరసన తెలియజేస్తూ తక్షణం ఆ సదుపాయాలన్నిటిని, పునరుద్ధరించవలసినదని, కోరుతూ యితట సమావేశమయిన తాలూకా వెనుకపడిన తరగతుల సంఘ కార్య కర్తల సంఘం తీర్మానించింది.

సమావేశానికి శ్రీ దాసరి రాములు అధ్యక్షత వహించారు. ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ అల్లం మాణిక్యాలరావు వెనుక నడిన తరగతులవారిస్థితి గతులను గురించి మాట్లాడారు.

శ్రీ అంగలూరి సత్యాజీ వందనసమర్పణ చేశారు. (మ. వి.)

తాడేపల్లిగూడెం వంతెనకు మరమ్మతుల ఆవశ్యకత

తాడేపల్లిగూడెం, మార్చి 3:—కోడేరు—పలర్ల రోడ్డుమీద, ఏలూరుకాల్వపై నిర్మించిన వంతెన కిరువైపులఉన్న కాలిబాట ప్రస్తుతంపుయోగంలో లేకుండా పోయింది.

వివరాలు విచారించగా ఆకాలిబాట చెక్కలతో ఏర్పాటు చేయబడింది. ఈ మధ్య ఆ చెక్కలలో కొన్ని ఊడిపోయినవి. యీ విషయం హైవేను వారి దృష్టికి తీసుకువెళ్ళటంకూడ జరిగింది.

అయితే వాటిని తిరిగి అమర్చక, ముళ్లతో వున్న కొమ్మలు రెండువైపులావేసి నడవడానికి వీలు లేకుండా చేశారు.

ఈ దారి బాగుల ఖర్చు ఎవరు భరించాలిఅనేది హైవేను, మునిసిపాలిటీల మధ్య తేలక ఈ విధంగా పరిణమించిందని తెలుస్తున్నది.

ఆంధ్రబ్యాంకు కొత్తశాఖలు

తాడేపల్లిగూడెం, మార్చి 3:— "ప్రజల అవసరాలు తీర్చడమే మా లక్ష్యం. పారిశ్రామిక అభివృద్ధికి బ్యాంకింగ్ సంస్థలు ఎంతగానో సాయపడుతున్నాయి" అని శ్రీ టి. ఆర్. భగవత్ స్థానిక ఆంధ్రబ్యాంకుకువచ్చినసందర్భంగా జరిగిన సభలో అన్నారు. శ్రీ తుమ్మలపల్లి వీరభద్రరావు (ఆంధ్ర బ్యాంకి డైరెక్టర్ శాసనమండలి సభ్యుడు) సభకు అధ్యక్షతవహించారు. శ్రీ యం. వెంకట్రావు (ఆంధ్రబ్యాంకు ఏజంటు) స్వాగతం చెప్పారు.

శ్రీ భగవత్ ఈ శాఖ అభివృద్ధిని ప్రశంసించారు. స్థానికంగావున్న పేకీ హౌస్ సదుపాయాన్ని ప్రశంసించి, 1961 లో ప్రారంభించడం వలన యిటీవల రిజర్వుబ్యాంకు ఆదేశం యీ పేకీ హౌస్‌కు వర్తించదని అన్నారు.

ఇంతకుముందు బ్యాంకింగు సదుపాయంలేని ప్రాంతం అయిన చింతలపూడి (పశ్చిమగోదావరి) లో ఒక శాఖను త్వరలో ప్రారంభించ మన్నామని యిదే విధంగా కలకత్తా, కటక్, మధురై చిత్తూరులలోకూడ శాఖలు ప్రారంభింపబడునని, ప్రజలు, సిబ్బంది సహాకరించవలసిందని విజ్ఞప్తి చేశారు. (మ. వి.)

న్యూ ఢిల్లీ, మార్చి 4:— 1963 ఏప్రిల్ 1964 జనవరి నెలలమధ్య 100 మంది నాగా తిరుగుబాటుదారులు చంపివేయబడ్డారని, 135 మంది పట్టుబడ్డారని రక్షణమంత్రి శ్రీ చవన్ తెలియచేశారు.

ఇటీవల బెంగుళూరులోని "తెలుగు విజ్ఞానసమితి" ఉత్సవాలలో లలిత సంగీతం పాడిన శ్రీమతి. శ్రీ ఎస్. జగ్గారావు గారలు

ఆహార సమస్యా పరిష్కారానికి ట్రాక్టర్ల పరిశ్రమ అవసరం

రాష్ట్ర వ్యవసాయశాఖోద్యోగి సూచన

భీమవరం, మార్చి 3:— ఆహారోత్పాదక పరిశ్రమకు ఇతోధికంగా ట్రాక్టర్ల పరిశ్రమను ప్రోత్సహిస్తే, సాంద్ర వ్యవసాయ పథకం అమలుపరచి అధికోత్పత్తి సాధించడానికి సహాయకారి కాగలదని రాష్ట్ర వ్యవసాయశాఖ సంయుక్త డైరెక్టరు శ్రీ మహమ్మద్ కాశిం అహోవి నిన్న ఇక్కడ సూచించారు.

సాంద్ర వ్యవసాయపథకం క్రింద ఇక్కడ సాధింపబడుతున్న అభివృద్ధిని ఆయన సమీక్షించారు. ఈ సందర్భంలో జరిగిన సమావేశాన్ని యునైటెడ్ స్టేట్స్ విస్తరణ కార్యాధికారి భారత ప్రభుత్వ వ్యవసాయ విభుణుడు అంబుజ శ్రీ శేకర్ ప్రారంభించారు.

వక్తలు (ప్రజలు వ్యవసాయోత్పత్తి నిరూపి), వ్యవసాయరంగంలో జరుగుతున్న అభివృద్ధిని గూర్చి తెలుసుకోవాలని మహమ్మద్ అహోవి చెప్పారు. పంటధార, ప్రత్తి పంట వ్యవసాయ పరిశ్రమల అభివృద్ధికి ఎక్కువ ముడిపదార్థాలు అవసరమని ఆయన అన్నారు.

రష్యాలో ఉత్పత్తయ్యే ప్రత్తి కన్నా కృష్ణా జిల్లాలో పండుతున్న ప్రత్తి శ్రేష్ఠమైనదని, వ్యాపారస్తులు విరివిగా ప్రత్తిమిల్లులను, నూలుమిల్లులను స్థాపించాలని ఆయన సలహా ఇచ్చారు.

సమావేశానికి అధ్యక్షతవహించిన పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ శ్రీ జి.ఆర్. నాయర్ ప్రసంగిస్తూ వ్యవసాయోత్పత్తి శాస్త్రీయ పద్ధతిలో జరగాలని, వ్యాపారస్థులు రైతులు పరస్పరసహకారంతో యీ అభివృద్ధి సాధనకు కంకణబద్ధులయి శ్రమించాలని వక్కాణించారు.

ఆహారపదార్థాల ఉత్పత్తి అభివృద్ధిచెందినప్పటికీ ప్రతిసంవత్సరం 30 లక్షల టన్నుల ఆహారధాన్యాలుమనదేశం దిగుమతి చేసుకొంటున్నదన్నారు. గత 25 సంవత్సరాలలో జనసంఖ్య రెట్టింపు కాగలదని, అప్పుడు ఆహారసమస్య తీవ్రరూపం దాల్చి, వికటాట్టహాసం చేయకలదని కూడ శ్రీ శేకర్ హెచ్చరించారు.

కుర్తాళం పీఠాధిపతి ఒంగోలు సందర్శన

ఒంగోలు, మార్చి 1:— శ్రీ సిద్ధేశ్వర పీఠాధిపతులు (కుర్తాళం), జగద్గురు శ్రీ త్రివిక్రమ రామానంద భారతీస్వాములవారువరివార సమేతం యిచ్చటికి వచ్చారు.

శ్రీయుతులు కరువది పట్టాభిరామయ్య, పువ్వులపాటి సుబ్రహ్మణ్యం, తదితర భక్తబృందం స్వాములవారికి భిక్షలు సలిపి, సత్కరించారు. శ్రీయుతులు శ్రీరాముల శ్రీనివాసరావు, ముత్తులూరి సత్యనారాయణ, భీమరాజు నరసింహారావు స్వామికి పాద పూజలు జరిపారు.

శ్రీ కరువది పట్టాభిరామయ్య యింటివద్ద జరిగిన సభలో శ్రీ స్వామిజీ ప్రారబ్ధకర్మము, భక్తి, మొదలగు అంశములపై ఉపన్యసించారు.

శ్రీ బొడ్డపాటి సత్యనారాయణ ఉపన్యసిస్తూ సిద్ధేశ్వర పీఠము, సిద్ధ పురుషులగు శ్రీ మౌనానంద స్వామివారిచే స్థాపింపబడి మహోన్నతస్థితిలో నున్నదనియు, యీ పీఠమునకు అనుబంధముగా శ్రీ శంకర విద్యాలయం (బాపట్ల), శ్రీరామ పంచాయతన బ్రహ్మ విద్యాలయం (అనకాపల్లి) శ్రీ వేద పరిషద్ (విజయనగరం), శంకరమఠం (విజయవాడ), శ్రీ దత్తాత్రేయ శంకరమఠం (నెల్లూరు), స్వామివారి పర్యవేక్షణలో నిర్వహించబడుతున్నవని అన్నారు. శ్రీ చిల్లరభవాని శంకరరావుకూడ ప్రసంగించారు.

రాష్ట్ర ప్రయివేటు ఉపాధ్యాయ సంఘం ఎన్నికలు

విజయవాడ, మార్చి 2:— రాష్ట్ర ప్రయివేటు ఉపాధ్యాయసంఘ సర్వసభ్య సమావేశం యిటీవల శ్రీ అక్కవరం వీరభద్రరావు అధ్యక్షతన జరిగింది. వివిధ ప్రాంతాలనుంచి ఉపాధ్యాయులు వచ్చారు. సంఘం కృషిని, భవిష్యత్ కార్యక్రమాలనుగూర్చి అధ్యక్షులు మాట్లాడారు. జమా ఖర్చులు ఆమోదింపబడినవి. పిమ్మట కార్యవర్గం ఎన్నుకోబడింది:—

అధ్యక్షులు: శ్రీ అక్కవరం వీరభద్రరావు (విజయవాడ), ఉపాధ్యక్షులు: శ్రీయుతులు జొన్నలగడ్డ వేణుగోపాలరావు (విజయవాడ), పోలవరపు సత్యనారాయణ (యడ్లపల్లి) చదువుల కంబగిరిస్వామి (నంద్యాల), ప్రధాన కార్యదర్శి: శ్రీ యద్దనపూడి లక్ష్మీ నరసింహారావు (విజయవాడ), సహాయ కార్యదర్శులు: శ్రీయుతులు ఎన్. శంకరదేవ్ (విజయవాడ), శ్రీ వందిరాజు అప్పారావు (తెనాలి), కోశాధ్యక్షులు: శ్రీ జొన్నల మహంకాళిశాస్త్రి (విజయవాడ), స్పీకర్: శ్రీ పిలి శివకామచంద్రరావు (తెనాలి), డిప్యూటీ స్పీకర్: శ్రీ భట్ల వెంకయ్య (బ్రహ్మజీరావు) (గుడివాడ), అకౌంటెంట్: శ్రీ వేవెంద్ర లక్ష్మీనారాయణ (విజయవాడ) 40 మంది సభ్యులు.

మంచినీటి పథకానికి రు.60 వేలుమంజూరు

తూర్పుగోదావరిజిల్లా ఏలేశ్వరం గ్రామాభివృద్ధికి కృషి

రాజానగరం, మార్చి 3:— మంచినీటి సరఫరా కోసం ప్రత్తిపాడుసమితి (తూర్పుగోదావరి)లోని ఏలేశ్వరం గ్రామానికి రు.60,000లు కొంటి ఆశ్రమానికి రు 30,000 లు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మంజూరు చేసిందని బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ దేవరకొండ కృష్ణమూర్తి 'ఆంధ్రప్రభ' ప్రతినిధికి తెలియజేశారు.

తపాలా పార్సిల్ లో నల్లమందు రవాణా

రు. 6 వేల సరకు స్వాధీనం

ఒంగోలు, ఫిబ్రవరి29.— ఒంగోలుతాలూకా పెల్లూరుగ్రామ పోస్టాఫీసులో సెంట్రల్ ఎక్సైజ్ యిన్స్‌పెక్టర్లు జనాబ్ షేక్ అబ్బాస్, శ్రీ యస్. వరదరాజులు 3,755 కిలోగ్రాముల నల్లమందు పార్సెలును స్వాధీనము చేసుకొన్నారు.

ఈ పార్సెలు, యింకోడురునుండి, వాసేపల్లి పాడుకు పంపబడినట్లు చెప్పబడుచున్నది.

ఈ నల్లమందువిలువ సుమారు ఆరువేల రూపాయలు. పోలీసువారు దర్యాప్తు చేస్తున్నారు.

విశాఖపట్నంలో రు 900 ఆస్తి నష్టం

విశాఖపట్నం, మార్చి 3:— ఇక్కడ ప్రజలు ఎక్కువ నివసించే వెంకటేశ్వరమెట్ట—అల్లిపురం ప్రాంతంలో నిన్న అగ్నిప్రమాదం సంభవించగా రెండుగుడిసెలు దగ్ధమయాయి. సుమారు రు 900 ల ఆస్తినష్టమయినట్లు తెలుస్తున్నది.

వినురుగాలి వలనమంటలు వార్పడం కష్టమైనది. మంటలు ప్రక్క యిళ్ళకు వ్యాపించకుండా చేయడానికి అగ్నిమాపకదళం చాలాకష్ట పడవలసి వచ్చింది.

చీరాల గాజుఫ్యాక్టరీ కార్మికుల సమ్మె

చీరాల, మార్చి 3:— స్థానిక గౌరీశంకర్ గాజుఫ్యాక్టరీలో వారం రోజులనుంచి సమ్మె జరుగుతున్నది. వారం వారం బట్వాడా అమలు జరుపాలని కార్మికులు కోరుతూ, ప్రశాంతంగా సమ్మెసాగిస్తున్నారు.

ఫ్యాక్టరీ ప్రాంతంలో పోలీసు కాపలా వుంచబడింది.

జీవితభీమా ఆవశ్యకత

రాజోలు, మార్చి2:— రాజోలు తాలూకా రామరాజులంకలోఫిబ్రవరి20వతేదీనిజీవిత భీమా సంస్థ యాజమాన్యాన బహిరంగసభ యేర్పాటు చేయబడింది. రాజోలు పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ వంగెన వేణుగోపాలం అధ్యక్షత వహించారు. మల్కిపురం ఫీల్డు ఆఫీసరు శ్రీ ముప్పర్తి మహాలక్ష్మీప్రసాద్ స్వాగతం చెప్పారు. అసిస్టెంట్ బ్రాంచిమేనేజర్ శ్రీ దాట్ల సీతారామరాజు ప్రసంగిస్తూ జీవితభీమావల్ల ప్రతి కుటుంబానికి జీవితయాత్ర సుగమం కాగలదని, దీనిని తమ బాధ్యతగా ప్రతీ ఒక్కరూ గుర్తించాలని కోరారు. రామరాజులంక గ్రామ పంచాయతీ అధ్యక్షుడు శ్రీ కనుమూరి రంగరాజు జీవిత భీమా ప్రయోజనాలను పేర్కొని ప్రసంగించారు. తాలూకాలోని యితర ఫీల్డు ఆఫీసర్లు శ్రీయుతులు కటకంశెట్టి వీరాస్వామి, కె. జి. కృష్ణమూర్తి, డి. వి. సుబ్బారావు పాల్గొన్నారు. "జీవితభీమా సినిమా" ఉచిత ప్రదర్శన యిచ్చారు. శ్రీ పెండ్యాల శేషారావు కృతజ్ఞత చెప్పారు.

రామరాజు లంకలో యింతవరకు నూటికి తొంభై యిండ్లలోజీవితభీమాచేసినవారున్నారు. "భీమా గ్రామమని" త్వరలోనే రామరాజులంక ప్రకటింపబడనున్నదని తెలుస్తున్నది.

నెల్లూరు జిల్లా గ్రామాలకు రెమిషన్

శాసనసభలో రెవిన్యూమంత్రి వివరణ

హైదరాబాద్, మార్చి 4:— నెల్లూరుజిల్లా దర్శి తాలూకా గ్రామాలలో మాగాణి, మెట్ట పంటలు నష్టం అయిన గ్రామాలకు రెమిషన్ ఇవ్వడానికి నెల్లూరు జిల్లాకలెక్టరు చర్యలు తీసుకున్నారని నిన్న రాష్ట్ర శాసనసభలో రెవిన్యూమంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి ప్రకటించారు.

శ్రీ డి. వి. రమణారెడ్డి (కాంగ్రెస్) ప్రవేశపెట్టిన కాల్ అటెన్షన్ తీర్మానంపై ఒక ప్రకటనచేస్తూ విజయవాడ — గుంతకల్ రైల్వేలైను ప్రక్కన పశ్చిమవైపునగల 19 గ్రామాలు వర్షాభావంవల్ల బాగా దెబ్బతిన్నాయని రెవిన్యూమంత్రి తెలియజేశారు. వన్నెలకు సుమారు రు. 63,760 ల వరకూ రెమిషన్ ఇవ్వాలనీ, ఒక ఏడాదిపాటు ఆ గ్రామాలకు చెందిన ప్రాంతాలలో బకాయిల వసూళ్ళు వాయిదావేయాలని కలెక్టరు సిఫారసు చేశారని మంత్రి చెప్పారు.

మరొక 21 గ్రామాలలో మాగాణిపంట తక్కువ ఫలసాయం ఇవ్వడం, మెట్టపంట సగానికి మాత్రం దిగుబడి అవడం జరిగిందని తహసీల్దారును, ఆర్.డి.వోనూ రు.29,410ల వరకూ సీజనల్ రెమిషన్‌ను మంజూరు చేయాలని కలెక్టర్ సూచించారని మంత్రి తెలియజేశారు.

రేపల్లెలో ఫైర్‌స్టేషన్ ఆవశ్యకత

ప్రభుత్వానికి మునిసిపల్ కౌన్సిల్ అభ్యర్థన

రేపల్లె, మార్చి 3:— ఇక్కడ యీమధ్య అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయి. మొన్న జరిగిన కౌన్సిల్ సమావేశం రేపల్లెకు ఫైర్‌స్టేషన్ వెంటనే ఏర్పాటు చేయించవలని అట్లు వక్కి నెంటు స్టేషన్ పెట్టుటకు వీలుగానిచో కనీసం జూన్ నెలకు అయినా స్టేషన్ పెట్టించమని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది. సమావేశంకు కౌన్సిల్ చైర్మన్ శ్రీ నేతి వెంకటరమణ అధ్యక్షత వహించారు.

ఇప్పుడు మునిసిపాలిటీ ఆధీనంలోవున్న భవనాలను మునిసిపాలిటీకే ఇవ్వవలెనని కోరిన కోర్కెకు జిల్లాపరిషత్ (గుంటూరువారు) అంగీకరించలేదని తెలిపిన ప్రభుత్వ ఉత్తరువులమీద చర్చ జరిగి పునరాలోచించవలసినదిగా కోరుతూ తీర్మానించారు. (మ. వి.)

విజయవాడ చేనేత సప్తాహంలో ప్రేక్షకుల అసౌకర్యాలు

శ్రీ ఇంటూరి నారాయణరావు ప్రకటన

విజయవాడ, మార్చి 3:— శ్రీ ఇంటూరి నారాయణరావు యిలా ప్రకటిస్తున్నారు.

మార్చి ఒకటవ తేదీనుంచి ఎనిమిదవ తేదీ వరకు గాంధీనగరం జింఖానా క్లబ్ గ్రౌండ్సులో చేనేత సప్తాహం జరుపబడుతున్న విషయము అందరికీ విదితమే.

ఇక్కడ వినోద వైజ్ఞానిక ప్రదర్శనలుజరిగే ప్రదేశము సౌకర్యంగాలేదు. ముఖ్యంగా మహిళలు కూర్చునే వైపు చాలా అసౌకర్యంగా వున్నది. పిల్లలతో కుటుంబాలతోవచ్చిన వందలాదిమంది స్త్రీలుకూర్చుని ప్రదర్శనలు చూడపోతున్నారు. కాని వారు దూరవస్తే పిలవుతున్నారు.

స్త్రీల విభాగంలో పెండాలుకట్టి, వెంటనే వారికి తగు సౌకర్యం కల్పించాలి. మహిళలు కూర్చునేవైపు జనం త్రోసుకొని వెడుతున్నారు. సప్తాహం నిర్వాహకులు ఈ విషయంలో వెంటనే తగుచర్యలు తీసుకోగలరని ఆశిస్తాను.

వాసక్‌రాం కళాశాలలో శ్రీ అక్కినేనికి సన్మానం

హైదరాబాద్, మార్చి 4:— ప్రముఖ సినీనటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు అమెరికా వెడుతున్న సందర్భంగా వాసక్‌రామ్ భగవానుదాస్ కాలేజీలో ఒక అభినందన సభ జరిగింది. ప్రిన్సిపాల్ శ్రీ రామకృష్ణారావు, విద్యార్థిసంఘం అధ్యక్షుడు శ్రీ వెంకటరెడ్డి నాగేశ్వరరావు దంపతులకు స్వాగతం చెప్పారు.

కళాశాల తరుపున ఒక సన్మానపత్రం విగ్నేల్ వర్ణచిత్రం బహూకరించారు.

శ్రీ నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలియజేస్తూ తాను అమెరికా పట్టణములలో కన్న గ్రామసీమలలో ఎక్కువగా పర్యటించి విషయాలను తెలుసుకొనడానికి ప్రయత్నించగలనన్నారు.

డాక్టర్ నారాయణరెడ్డి ప్రసంగించారు.

శ్రీ సాగర్‌లాల్ గుప్త అధ్యక్షత వహించారు.

కైకలూరు పాఠశాల వార్షికోత్సవం

కైకలూరు, మార్చి 3:— కైకలూరు జిల్లా పరిషత్ పాఠశాల వార్షికోత్సవం పూర్వవిద్యార్థి డాక్టర్ కామినేని వెంకటేశ్వరరావు అధ్యక్షతను ఫిబ్రవరి 27 వ తేదీన జరిగింది.

కైకలూరు అసిస్టెంట్ సర్జను డాక్టరు కె. రామారావు పతాక ప్రతిష్ఠాపన గావించిరి. ప్రధానోపాధ్యాయుడు శ్రీ వి. రామబ్రహ్మం, విద్యార్థి నాయకుడు శ్రీ జి. పాండురంగరావు వార్షిక నివేదికలను చదివారు. డాక్టరు వెంకటేశ్వరరావు సతీమణి శ్రీమతి కమలారావు బహుమతిప్రదానం చేశారు. తర్వాత సాంస్కృతికకార్యక్రమంజరిగింది. శ్రీ నర్రా వెంకటేశ్వరరావు వందనసమర్పణ చేశారు.

అకివీడు, మార్చి 3:— ఇక్కడికి సమీపమందున్న ఏలూరుపాడు బ్రాంచిపోస్టాఫీసును ఫిబ్రవరి 19 వ తేదీన డిపార్టుమెంటల్ సబ్ ఆఫీసుగా మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు చేసింది. శ్రీ ఆర్. అరవాలరావు సబ్‌పోస్టుమాస్టరుగా నియమింపబడ్డారు. కోనలపల్లి, కాళ్ల, దొడ్డనపూడి, కాళ్లకూరు, జువ్వలపాలెం కలవపూడి, బ్రాంచి ఆఫీసులు ఈ సబ్ ఆఫీసుకు, అనుబంధం చేయబడినవి. (మ. వి.)

రు. 3000 ల ఆస్తి అగ్గిపాలు

పాత పొన్నూరులో

పొన్నూరు, మార్చి 3:— ఇక్కడ గత శనివారంరాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో పాత పొన్నూరులోని సీనియర్ బేసిక్‌స్కూలుకు చెందిన కొంతరికార్డు, చరఖాలు, కొంతసామాను తగులబడిపోయినవి. స్కూలుపాక ఒకటి కూడ దగ్ధమైనది. దీనివానుకొనియున్న రెండుపెద్ద గడ్డివాములు కూడ నష్టమైనవి.

గుంటూరునుండి వచ్చిన ఫైరుయింజను ఆదివారం మధ్యాహ్నంవరకు మంటలను ఆర్పుతునేయున్నది.

మొత్తంరు.3000 ల వరకు ఈ ప్రమాదంలో నష్టంసంభవించినది. ప్రమాదకారణం తెలియదు. (మ. వి.)

మొలలను అణచివేసే కొత్త విధానం

దురదను పోగొట్టి— త్వరితంగా నొప్పిని నివారించును

ప్రిపరేషన్ హెచ్



మిక్కిలి విస్తారంగా కొనబడుతున్న ఫాన్లు............

ఇండియా ఫాన్లు

మీ జీవితానికి హాయి నిస్తాయి

SYMBOL OF IEW SUPERIORITY

మా రకాలు: ఇండియా • రోటాన్ • బెహాలా • బెహాలా డీలక్స్ • బెహాలా స్పీడ్‌మాస్టర్ • కంఠక్ డీలక్స్ • కాబిన్ • పెడెస్టల్

ఇండియా ఎలెక్ట్రిక్ వర్క్స్ లిమిటెడ్

బెహాలా, కలకత్తా—34. ఫోన్: 45—4621 (8 లైన్లు)

మద్రాసు ఆఫీసు: 101/102 అర్మీనియన్‌వీధి, మద్రాసు—1.

బ్రాంచీలు: బొంబాయి, పాట్నా, ఢిల్లీ, కాన్పూరు.

కాఫీ బోర్డు ఫిల్టర్‌తో పూర్తి సువాసనగల కాఫీ



కేంద్ర ఆహార విజ్ఞానిక పరిశోధన సంస్థ రూపొందించిన పద్ధతి ప్రకారం తయారు చేయబడిన ఫిల్టర్. మీరు కాఫీని అతి తేలికగా తయారు చేసుకోటానికి వీలుగా—ప్రతిసారి అధికప్పటి కాఫీ అతి తక్కువ వ్యవధిలో మీరు తయారుచేసుకొన గలిగేటట్లు రూపొందించబడింది.

ఇదే జగ్ ఆకారంలో కింద వివరించబడిన రకాలు కలవు:—

4 కప్పుల కాఫీకి—	ఇత్తడి (నికెల్ పూత)	...	ధర రు. 28.35
	స్టెయిన్‌లెస్ స్టీల్	...	ధర రు. 45.00
8 కప్పుల కాఫీకి—	ఇత్తడి (నికెల్ పూత)	...	ధర రు. 30.00
	స్టెయిన్‌లెస్ స్టీల్	...	ధర రు. 31.75

స్థానిక పన్నులు అదనం

ఫిల్టర్ ఉపయోగించేటట్లు ఎలా

ఇండియా అంతటాగల ఇండియా కాఫీ డిపోలలోను కాఫీ హౌస్‌లలోను ఈ ఫిల్టర్ లభించును.

కాఫీబోర్డు, బెంగుళూరు.

ఆగ్నేయాసియా దేశాల ఆర్థికాభివృద్ధి

పరస్పర సహకారం అవసరమని శ్రీ శ్రీమన్నారాయణ్ సూచన

న్యూఢిల్లీ, మార్చి 4:—

దక్షిణ, ఆగ్నేయేసియా ప్రాంతందేశాలు, ఆర్థికాభ్యున్నతి సాధించడానికై పరస్పరం ధనసహాయం కావించుకొని అన్నివిధాల సహకరించుకొనవలెనని, ప్రణాళికాసంఘ సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ్ నిన్న ఇచ్చట పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ సూచించారు.

జాతీయార్థికరంగం ప్రతి విభాగంలోను ఆర్థిక స్వయం సమృద్ధిని ఏదేశాని కాదేశం తనంతట తానే సాధించడం, ఆస్టేకాలం కొనసాగదని ఆయన స్పష్టపరిచారు. ఈ వ్యవహారాలలో భారత ప్రభుత్వం మరింత చురుకుగా కృషి చేయాలని ఆయన అన్నారు.

ఇటీవల కౌలాలంపూర్‌లో జరిగిన ఆఫ్రో—ఆసియన్ దేశాల పునర్నిర్మాణ సభకు హాజరై, శ్రీ శ్రీమన్నారాయణ్ మొన్ననే ఇచ్చటకు తిరిగి వచ్చారు. ఆయన బాంకాక్, రంగూన్ నగరాలను సందర్శించారు.

భారతదేశ ప్రణాళికలపట్ల సమావేశానికి హాజరైన సభ్యులందరు ఎంతో శ్రద్ధవహించారని, ఇండియా ప్రణాళికా రచన సభ్యులతో మరింత సన్నిహిత సహకారాన్ని వారు అభిలషిస్తున్నారని ఆయన తెలియచేశారు.

బాంగ్‌కాక్‌లో తాను ఆసియా ఆర్థికమండలి దూరప్రాచ్య ఆర్థిక సమితుల సభ్యులతో సంభాషించానని, భారతదేశం ప్రణాళికల వల్ల గడించిన అనుభవాన్ని తాము గ్రహించాలని వారందరు ఉత్సాహపడ్డారని ఆయన పేర్కొన్నారు.

బర్మా ప్రభుత్వ ఆర్థిక విధానాలను తాను రంగూన్ వెళ్లినప్పుడు తెలుసుకున్నానని, బృహత్ప్రాతిపదికపై జాతీయకరణ విధానం ద్వారా బర్మా, శరవేగంతో పురోగమిస్తున్నదని, బ్యాంకులను, ఎగుమతి దిగుమతి వ్యాపారాన్ని, ఆహార ధాన్యాల వ్యాపారంతోసహా పెక్కు వ్యాపారాలను అనేక పరిశ్రమలను, ఇప్పటికే బర్మా జాతీయం చేసినదని ఆయన తెలియచేశారు.

ఇండియాలో బ్యాంకులను జాతీయకరణం చేయవలెననే సూచన గురించి ప్రస్తావిస్తూ, బర్మా అనుభవందృష్ట్యా, మనం జాగ్రత్తగా ఒక విధానాన్ననుసరించాలని, మొత్తంమీద అన్ని బ్యాంకులను జాతీయం చేయడంకంటె, ప్రైవేటు కమర్షియల్ బ్యాంకులపై కట్టుదిట్టమైన నిబంధనలను విధించి కంట్రోలు చేయాలని ఆయన సూచించారు.

త్వరితగతిని బర్మాలో జాతీయకరణ జరగడం వల్ల పెద్దఎత్తున నిరుద్యోగం ఏర్పడినదని, భారతదేశ వర్తకులు, గుమాస్తాలు, ఇతరోద్యోగులు చాలమంది ఇండియాకు తిరిగి రావలసిన పరిస్థితి ఏర్పడినదని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

Advertisement No. (40) 1963-64.

ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ యింజనీరింగు సబార్డినేట్ సర్వీసులో డైరెక్టు రిక్రూటుమెంటు ద్వారా నియమింపబడు 300 మంది సూపర్‌వైజర్ల ఉద్యోగములకు దరఖాస్తులు 2—4—64 సా. 5 గం. వరకు కోరబడుతున్నవి. 300 ఖాళీలలో, 130 ఖాళీలు ఆంధ్రప్రదేశ్‌లో విలీనమైన పూర్వపు హైదరాబాద్ స్టేటు ప్రాంతములలో 15 సం. లు గాని అంతకు హెచ్చుగాగాని నివాసమున్న భారతీయులచే భర్తీచేయబడును. అట్టివారు 1959 ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఎంప్లాయిమెంటు (Requirement as to resid...) రూల్సు క్రింద, మంజూరు చేయబడిన ఎలిజిబిలిటీ సర్టిఫికెటు దాఖలు చేయవలెను.

విద్యార్హతలు: దిగువ అర్హతలుగాని వాటికి సమానమైనవిగాని (ఇండియన్ లేదా విదేశపువి) కలిగివుండవలెను. (1) సెంట్రల్ యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్‌చే పరిగణింపబడిన యూనివర్సిటీ బి.ఇ. (సివిల్) డిగ్రీ (2) పరిగణింపబడిన ఇన్‌స్టిట్యూషన్ ఎల్. సి. ఇ. డిప్లమో.

నోటు: బి. ఇ. (సివిల్) డిగ్రీ హోల్డర్లు లభించనప్పుడే ఎల్. సి. ఇ. డిప్లమో హోల్డర్లు సెలెక్టు చేయబడుదురు.

వయస్సు: 1—7—64 నాటికి 18 సం. పైన 30 సం. లు లోపు.

గరిష్ఠ వయఃపరిమితి విషయంలో సౌకర్యం యివ్వబడిన వ్యక్తుల తరగతులు కమిషనువారి "Instructions etc. to Candidates" లో నిర్దేశింపబడినవి.

రుసుము: చెల్లించవలసిన రుసుము రు. 10 యుద్ధం సర్వీసు చేసినవారు (ఐ. ఎన్. ఏ. ఉద్యోగులుసహా) షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు, వెనుకబడిన తరగతులు, ఆదివాసులు వర్గాలకు చెందిన అభ్యర్థులు రుసుము చెల్లింప నవసరములేదు.

జీతము: ఈ ఉద్యోగములకు జీతం స్కేలు రు. 180—7½—210—10—280—15—400. జూనియర్ ఇంజనీర్లుగా నియమింపబడిన యింజనీరింగు డిగ్రీ హోల్డర్లకు జీతం స్కేలు రు. 250—15—400.

పూర్తి వివరములు, దరఖాస్తు ఫారము, హైదరాబాద్—దక్కన్, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్ సెక్రటరీనుంచి పొందవచ్చును. ఇందుకుగాను ఉద్యోగం పేరు తెలుపుతూ, లిఖిత పూర్వకముగా రిక్విజిషన్ పంపవలెను. స్వంత అడ్రసు వ్రాసి 20 న. పై. పోస్టేజి అంటించిన 25×10 సె. మీ. సైజు కవరున్నూ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌సర్వీస్ కమిషన్ అసిస్టెంట్ సెక్రెటరీకి చెల్లింపబడేటట్లు 50 న. పై. కు క్రాసుచేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరున్నూ రిక్విజిషనుకు జతపరచి పంపవలెను. సర్యైన ఫారములోలేని రిక్విజిషన్లు గమనింపబడవు.

నోటీసు

ఇందుమూలముగ నోటీసు ఇవ్వనదేమన దిగువ తెల్పిన పేర్లతో ఏర్పరచబడనున్న సంస్థలు తమపేరుకు "లిమిటెడ్" అను పదమును లేక "ప్రైవేట్ లిమిటెడ్" అను పదములుగాని చేర్చకుండ పరిమితబాధ్యత Limited Liability గల కంపెనీగ రిజిష్టరు చేయబడవచ్చునని ఆదేశించుటకై పెన్సుల్వారకు 1956, కంపెనీస్‌ఆక్టు యొక్క 25వ సెక్షన్ ననుసరించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునకు దరఖాస్తులు పంపబడినవి:—

1. శ్రీ వేంకటేశ్వర గ్రామోద్యోగ్ సంఘ్, పల్లవోలుగాడి పో. ఆ., వాయల్పాడు తాలూకా చిత్తూరు జిల్లా.
2. శ్రీనివాస అస్సోసియేషన్, గుట్టపాలెం (వయా) కలికిరి, చిత్తూరు జిల్లా.
3. గౌరీశంకర్ సోప్ వర్క్స్, చెరువు ముందర పల్లి, కలికిరి పో. ఆ., చిత్తూరుజిల్లా.
4. విజయలక్ష్మి అస్సోసియేషన్, నాయన చెరువుపల్లి, మర్రికుంటపల్లి పో. ఆ., చిత్తూరు జిల్లా.
5. బాలచంద్ర అస్సోసియేషన్, బయ్యారెడ్డి గారిపల్లి, తువ్వపల్లి పో. ఆ, చిత్తూరుజిల్లా.
6. రామకృష్ణ అస్సోసియేషన్, మహల్‌రాజుపల్లి, వాయల్పాడు తాలూకా, చిత్తూరు జిల్లా.
7. వాయల్పాడు తాలూకా ఖాదీ గ్రామోద్యోగ్ సంఘ్, పీలేరు, చిత్తూరు జిల్లా.
8. అనూరాధ సోపు అండ్ ఆయిల్ మేకింగ్ అస్సోసియేషన్, కలికిరి, రెడ్డివారిపల్లి.

2. ఈ కంపెనీల ప్రధాన లక్ష్యములు దిగువ తెల్పబడినవి:

1. ఈ ప్రాంతములో సోషలిస్ట్ పద్ధతి సమాజ స్థాపనయందు ఆసక్తిని పెంపొందించుటకై ఉద్దేశ్యముతోను, ఖాదీ, గ్రామ పరిశ్రమలను ఏర్పరచి, అభివృద్ధి పరచుటవల్ల, మరియు ఇట్టి కార్యకలాపములలో అధిక సంఖ్యలో పాల్గొనుటకు ప్రజలకు సహాయపడుట వల్ల, ఆరోగ్యవంతమైన ఆర్థిక జీవితానికై సమానావకాశాన్ని కల్పించడానికిన్ని ఖాదీ, గ్రామ పరిశ్రమల వ్యాపనకు ప్రత్యేక ప్రాధాన్యతతో సర్వోదయాదర్శాలను ప్రచారం చేయుట.

2. తలపెట్టబడిన ఈ కంపెనీల మెమొరాండం అండ్ ఆర్టికల్స్ ఆఫ్ అస్సోసియేషన్ కాపీ పైన ఇవ్వబడిన వీటి అడ్రెసులవద్ద చూచుకొనవచ్చును.

3. ఇందుమూలముగా నోటీసు ఇవ్వనదేమన ఈ దరఖాస్తులకు ఆక్షేపణలుగల ఏ వ్యక్తి, ఫరము, కంపెనీ లేక కార్పొరేషన్‌గాని అట్టి ఆక్షేపణలను ఈ నోటీసు ప్రచురణ తేదీ నుంచి ముప్పది దినములలోపల డిప్యూటీ సెక్రటరీ, ప్రభుత్వ పారిశ్రామికశాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, హైదరాబాద్ అడ్రెసుకు ఉత్తరం వ్రాయుటద్వారా ప్రభుత్వమునకు తెలియజేసుకొనవచ్చును.

దరఖాసుదార్ల పేర్లు

1. డి. హోబులరెడ్డి, పల్లవోలు.
2. ఆర్. నరసింహారెడ్డి, గుట్టపాలెం.
3. పి. సి. వీరయ్య, చెరువుముందరపల్లి.
4. టి. సిద్దారెడ్డి, నాయనచెరువుపల్లి.
5. ఎం. నరసింహారెడ్డి, బయ్యారెడ్డిగారిపల్లి.
6. ఎం. రామకృష్ణారెడ్డి, మహల్‌రాజుపల్లి.
7. టి. వి. చంద్రశేఖరరెడ్డి, సమితి అధ్యక్షుడు, పీలేరు.
8. ఆర్. ద్వారకనాథరెడ్డి, కలికిరి, రెడ్డివారిపల్లి.

వరదల నిరోధానికై తగు పథకాలు

కేంద్రమంత్రి డాకర్ కె. ఎల్. రావు వివరణ

న్యూఢిల్లీ, మార్చి 4:— అమలులో వున్న వరద నిరోధక చర్యలను పరిశీలించి, తగు మార్గాలను సూచించడానికై వివిధ రాష్ట్రాలకు చెందిన 10 మంది మంత్రులతో ఒక సంఘం నియమింప బడినట్లు కేంద్ర ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నిన్న యిచ్చట ఉత్తరప్రదేశ్‌కు చెందిన పార్లమెంటు సభ్యుల సమావేశంలో తెలియచేశారు.

ఈ కమిటీ, ఈ సంవత్సరం ఆఖరులోపున ఒక నివేదిక అందచేస్తుందని, కాగా వరదల నిరోధానికి నాల్గవ ప్రణాళికలో తగు పథకాలు చేర్చబడగలవని ఆయన పేర్కొన్నారు.

ఆసియా ఆర్థిక పరిస్థితులు

టెహరాన్ సభ సమీక్ష

టెహరాన్, మార్చి 4:— ఆసియా దూర ప్రాచ్య ఆర్థిక వ్యవహారాల సంఘం నిన్న యిచ్చట ఆసియా ఆర్థికపరిస్థితులను గురించి చర్చించింది. గతకొన్నేండ్లుగా తమదేశాలు సాధించిన పురోభివృద్ధి, ఆర్థిక సమస్యలను గురించి ప్రతినిధులు వివరించారు.

భారత ప్రతినిధి శ్రీ డి. కె. శ్రీనివాసాచార్ మాట్లాడుతూ ఉత్పత్తిని అధికం చేయడం అవసరమని సూచించారు. పాక్ ప్రతినిధిహుస్సేన్ ఆసియాదేశాల సమిష్టి మార్కెట్టు ఏర్పాటు సూచన పరిశీలించదగిన దన్నారు.

ఇండియా,రష్యాలమధ్య సాంస్కృతిక ఒప్పందం

1964-65 సంవత్సరంలో కార్యక్రమాలమేరకు కుదిరినవైనం

న్యూఢిల్లీ, మార్చి 3:— విజ్ఞానశాస్త్రం, ఉన్నతవిద్య, కళలు, చలనచిత్రాలు, క్రీడారంగాలలో 1964—65 సంవత్సరంలో పరస్పర సహకారం పెంపొందించే కార్యక్రమంమేరకు ఇండియా రష్యాలమధ్య ఒక ఒప్పందం కుదిరింది.

కేంద్ర విద్యామంత్రి శ్రీ యం. సి. చాగ్లా ప్రస్తుతం దేశంలో పర్యటిస్తున్న సోవియెట్ ప్రతినిధి వర్గంతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపారు. రష్యన్ ప్రతినిధి వర్గానికి శ్రీ యస్. కె. రొమనొవ్‌స్కీ నాయకుడు. ఒప్పందం ఈ రెండు దేశాలమధ్యవున్న 'స్నేహపూర్వక సుహృద్భావ సంబంధాలలో మంలోకమైలురాయి'' అని శ్రీ చాగ్లా వర్ణించారు.

భారతీయ ప్రజలతో స్నేహాన్ని సోవియెట్ ప్రజలు చాలా ఉన్నతంగా భావిస్తారని శ్రీ రొమనొవ్‌స్కీ అన్నారు.

సాంస్కృతిక ఒప్పందంక్రింద ఇండియా, రష్యాలమధ్య పరస్పరం జరుగుతున్న సాంస్కృతిక విజ్ఞాన శాస్త్ర కార్యక్రమాలను ఈ కొత్త ఒప్పందం మరింత పటిష్ఠం చేయగలదని రష్యన్ ప్రతినిధివర్గ నాయకుడు అన్నారు.

ఈ ఒప్పందం నిన్న ఇక్కడ కుదిరింది.

1964—65 సంవత్సరానికి కుదిరిన ఈ ఒప్పందం విజ్ఞానశాస్త్రం సాంకేతికశాస్త్రానికి ఎక్కువ ప్రాధాన్యత నిస్తుంది.

సోవియెట్‌యూనియన్‌లోని ఉన్నత విద్యా సంస్థలలో విద్యాభ్యాసానికి భారతదేశం 50మంది పోస్టుగ్రాడ్యుయేట్లను పంపుతుంది. బొంబాయిలోని టెక్నాలజీ సంస్థలో ఉన్నత టెక్నాలజీ కోర్సులలో విద్య గరపడానికి రష్యానుంచి ఐదుగురు నిపుణులు వస్తారు.

అంతేగాక ఇరుదేశాలలోని కొన్ని విశ్వవిద్యాలయాలమధ్య సంబంధాలు ఏర్పడుతాయి.

సోవియెట్ రష్యా సంపాదకులు, పత్రికా రచయితలు ఐదుగురు ప్రప్రథమంగా భారతదేశానికి ఈ సంవత్సరంలో వస్తారు. అలాగే ఇండియానుంచికూడా ఇట్టి బృందంఒకటి రష్యా వెళుతుంది.

కళాకారులు, బ్యాలట్ నర్తకుల బృందం కూడా ఒకటి రష్యానుంచి వస్తుంది. రెండు దేశాలు సినిమా ఫోటోగ్రాఫర్లు, ప్రదర్శనలు, రేడియో కార్యక్రమాలను కూడా పరస్పరం మార్చుకుంటాయి.

క్రీడారంగానికి సంబంధించిన 12 మంది సోవియెట్ మల్లయుద్ధప్రవీణులు భారతదేశానికి వస్తారు. ఇద్దరు టెన్నిసు ఆటగాళ్ళు, నలుగురు టేబిల్ టెన్నిసు ఆటగాళ్ళు భారత దేశం నుంచి రష్యాకు వెళతారు.

లైబ్రేరియన్లు, వైద్యపరిశోధకులు కూడా రష్యాలో పర్యటిస్తారు.

సాంస్కృతిక ఒప్పందం పనిచేసే విధానాన్ని సమీక్షించే ఇండో—సోవియెట్ సంయుక్త సంఘం ఇక్కడ సమావేశమై రష్యాలో సైన్సు డిగ్రీ అభ్యర్థులకిచ్చే డిప్లమోను, ఇండియాలో పి. హెచ్. డి. డిగ్రీకి సమానంగా ఆమోదించారు.

ఇంకా రెండు దేశాలలో ఇతర డిగ్రీలు, డిప్లమోల పరిగణన గురించి ఇంకా చర్చలు జరుగుతాయి.

రష్యా విదేశీ సాంస్కృతిక సంబంధాల సంఘం అధ్యక్షుడు శ్రీ రొమనొవ్‌స్కీ పత్రికల వారితో మాట్లాడుతూ గత సంవత్సరంతో పోల్చిచూస్తే ఈ కొత్త ఒప్పందంలో విద్యార్థుల, అధ్యాపకుల సాంస్కృతిక కార్యక్రమాల పరస్పర సహకారం బాగా పెంపొందగలదని, ఇండియా రష్యా సంబంధాలలో ఇదిమరొకఘట్టమవుతుందని అభివర్ణించారు.

గాబన్ రాజధానిలో కర్ఫ్యూ

లిబర్ విల్, మార్చి 3:— గాబన్ రాజధానిలో ప్రభుత్వ అనుకూల వర్గాలవారికి ప్రతికూల వర్గాలవారికీ మధ్య తీవ్రమైన సంఘర్షణలు చెలరేగటాన్ని పురస్కరించుకొని నగరం అంతటా నిన్నటినుంచి కర్ఫ్యూ విధించబడింది. ఆదివారం నాడు, నిన్న రోజంతా పెద్దయెత్తున ఈ సంఘర్షణలు చెలరేగాయి.

Printed and Published by S. V. SWAMY B.A. on behalf of Andhra Prabha Ltd. and Printed at Andhra Prabha Press and Published at V...awada-3. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

రాష్ట్రం తృతీయ ప్రణాళిక మూడవ సంవత్సరం పెట్టుబడి

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాదు, మార్చి 4:— ఆంధ్రప్రదేశ్ తృతీయ ప్రణాళిక మూడవ సంవత్సరానికి పెట్టుబడిని 58.50 కోట్ల రూపాయలకు ప్లానింగ్ కమిషన్ నిర్ణయించింది. రాష్ట్రప్రభుత్వం మాత్రం 58.50 కోట్లనుండి 63.86 కోట్ల రూపాయలకు ఈ పరిమితిని పెంచింది.

ప్లానింగ్‌కమిషన్ నిర్ణయించిన మొత్తం కాక రాష్ట్రప్రభుత్వం పెంచిన అదనపు మొత్తం 5.36 కోట్ల రూపాయలు తుంగభద్ర ఎగువకాలువ, పోచంపాడు విద్యుచ్ఛక్తి, చేనేత పరిశ్రమపథకాలనిమిత్తం అవసరం కాగలదు.

1963—64 సంవత్సరానికి సవరించిన అంచనాల ప్రకారం 63.86 కోట్లరూపాయలు ప్రణాళిక పథకాలకు కావలసివుండగా వివిధ ప్రభుత్వశాఖలు 63.78 కోట్ల రూపాయలమేరకు మాత్రమే అంచనాలను సమర్పించాయి. ఈవిధంగా ఎనిమిది లక్షల రూపాయల మిగులు చూపించడం జరిగింది. ఈ మొత్తాన్ని అవసరమైన వివిధశాఖలకు పంపిణీ చేస్తారు.

రైల్వేల నిబంధనావళిపై సుప్రీంకోర్టు తీర్పు

రాజ్యసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 3:— రైల్వేల నిబంధనావళిలో కొన్ని సెక్షన్లు చెల్లవని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుదృష్ట్యా కొందరు రైల్వే ఉద్యోగులను తిరిగి వారి ఉద్యోగాలలో నియమించడానికి వీలుగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసినదని నిన్న రాజ్యసభలో రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ షానవాజ్‌ఖాన్ తెలియజేశారు.

ఈ నిబంధనను అనుసరించి ఒక ఉద్యోగిని సంజాయిషీ ఇచ్చే అవకాశం ఇవ్వకుండానే తొలగించవచ్చు.

శ్రీ పి. కె. కుమారన్ అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం చెప్తూ 1953 జనవరి నుంచి 1963 డిశంబరు వరకూ రైల్వేలు 322 మంది శాశ్వత ఉద్యోగులను రైల్వే ఎస్టాబ్లిష్‌మెంట్ కోడ్‌లోని 146, 149 సెక్షన్లక్రింద తొలగించినట్లు చెప్పారు.

సుప్రీంకోర్టులో దాఖలుచేసిన అప్పీలుదార్లను తిరిగి ఉద్యోగాలలో చేర్చుకోమని ఉత్తర్వులు జారీ అయినాయనీ ఇతరులవిషయంలో పరిశీలిస్తున్నామనీ శ్రీ షానవాజ్‌ఖాన్ తెలియజేశారు.

ఈ విషయమై సుప్రీంకోర్టు తీర్పు స్పష్టముగా వున్నందున న్యాయశాఖను సంప్రదించవలసిన అవసరం ఏమిటో తెలుసుకోగోరుతున్నామని శ్రీ వాజ్‌పాయ్, శ్రీ నిరేన్‌ఘోష్, శ్రీ ఫరీద్ అన్సారీలు అడిగిన ప్రశ్నకు సమాధానంగా పై విషయాలు మంత్రి చెప్పారు.

అందులోగల చిక్కులదృష్ట్యా కొన్ని వివరణలు అవసరమని మంత్రి అన్నారు.

క్రీడాలోకం

జాతీయ ఫుట్‌బాల్ చాంపియన్ షిప్ బెంగాల్‌తో మద్రాసు డ్రా

మద్రాసు, మార్చి 4:— జాతీయ ఫుట్‌బాల్ చాంపియన్ షిప్స్‌లో, బెంగాల్ — మద్రాసుల మధ్య జరిగిన క్వార్టరు ఫైనలుపోటీ డ్రా (1—1) అయింది.

గతసంవత్సరం చాంపియన్లయిన బెంగాల్‌తో మద్రాసు డ్రా చేయుటం వింతగా కన్పించినా, ఈరోజు ఆటవైనంబట్టి వారు తేలికగా గెల్వాల్సింది. ఆట ప్రారంభంనుంచి, వేగంగా బంతిని నడుపుతూ, మద్రాసు ఫార్వర్డులు బంతిని గోలులోకి పలుమార్లు విసిరారు. అదృష్టం కలిసి రాలేదు. గోలుకీపర్ ముస్తాక్ కూడ ఆపలేని బంతులు గోలు ఫ్రేముకు తగిలి బయటకు పోయాయి.

నిన్న ఉత్తరప్రదేశ్‌మీద బెంగాల్ చూపిన ప్రతిభ ఈ నాడు మటుమాయ మయింది. వీరి ఆట క్రమపద్ధతిని పడనీయకుండ మద్రాస్ ఆటగాళ్లు బంతిని నేర్పుతో తప్పించారు.

18 వ నిముషములో ధనపతి గోలుచేసి, మద్రాసుకు ఆధిక్యత సంపాదించాడు. తర్వాత కొద్దినిముషాలలో మరి రెండుమూడు గోల్సు మద్రాసు చేయాల్సింది. పై చెప్పినట్లు జరిగింది ఈ తరుణాలలోనే.

విరామ సమయం తర్వాత, బెంగాల్ ఫార్వర్డు లైనులో మార్పులుచేసి ఆట ప్రారంభించారు. ప్రతిష్ఠ దెబ్బతిన గలదను భావం వారిలో పట్టుదలకు దారితీసింది. గోల్సు చేయటానికి యత్నం మీద, యత్నం చేయసాగారు. 16 వ నిముషంలో బెనర్జీ పంపిన బంతిని ఆరుముఖంనాగం అందుకొని, ఒక గోలు చేశాడు. దీనితో స్కోరు 1—1 అయింది. తర్వాత ఆట సమపాయీతో నడిచింది.

ఆఖరి క్షణంలో మద్రాస్ తత్తరపాటుగా ఒక గోలుచేసే అవకాశం వచ్చింది. మద్రాస్ ఫార్వర్డు శ్రీరాములు కొద్దిపాటిదూరంనుంచి బంతిని గోలులోనికి విసరలేక పోయాడు.

జట్లు:

బెంగాల్: ముస్తాఫా, (తంగరాజ్), ముస్తాక్, జర్నయిల్‌సింగ్, యం. బెనర్జీ, మజుందార్, సి. బెనర్జీ, ఎ. బోస్ (సిన్హా), ఎ. చక్రవర్తి, దీపుదాస్, ఎస్. నంది, ఆరుముఖనాగం.

మద్రాసు: జోతివేలు, వైతిలింగం, బాలగోపాల్, రధాకృష్ణన్, కుప్పుస్వామి, శ్రీనివాసులు, రాజమణి, థామస్, ధనపతి.

ఆఫ్రికా న్యూజిలాండ్ క్రికెట్

డునెడిన్ (న్యూజిలాండ్), మార్చి 4:— ఇచ్చట దక్షిణ ఆఫ్రికా — న్యూజిలాండ్‌ల మధ్య జరిగిన రెండవ క్రికెట్ టెస్టు పోటీ డ్రా అయింది.

విజయానికి రెండవ ఇన్నింగ్సులో 65 పరుగులు దక్షిణ ఆఫ్రికా చేయ్యాల్సి వచ్చింది. కాని వ్యవధి 26 నిముషాలే ఉంది. అప్పటికి వారు కడు వేగంతో పరుగులు చేయ్యాలని చూచారు. ఉన్న స్వల్ప వ్యవధిలో దక్షిణ ఆఫ్రికా 42 పరుగులు చేయటంతో ఆట ప్రేక్షకులకు కనువిందుగా ఉంది.

స్కోర్లు:

న్యూజిలాండ్: 149, 138.

దక్షిణ ఆఫ్రికా: 223, 42 (3 వికెట్లకు)

గోదావరిపై 'రైలు-రోడ్డు' వంతెన నిర్మాణం

రాష్ట్రశాసనమండలిలో శ్రీ సుబ్బారెడ్డి వివరణ

హైదరాబాద్, మార్చి 3:— రాజమహేంద్రవరంవద్ద గోదావరినదిపై రైలు — రోడ్డు వంతెన నిర్మాణ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టగలదని పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నేడు రాష్ట్ర శాసనసభలో వెల్లడించారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఐ. నరసింగరావు ప్రశ్నకు సమాధానంగా యీ పథకం ప్రారంభించడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతికి ఎదురు చూస్తున్నామనీ, వారు బహుశః త్వరలోనే ఆ అనుమతిని యివ్వగలరనీ శ్రీ సుబ్బారెడ్డి తెలియజేశారు.

ఒక్క రైలు వంతెననే నిర్మించాలనే కేంద్ర ప్రభుత్వ సూచనకు ప్రత్యామ్నాయంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి యీ రైలురోడువంతెన సూచన చేసిందనికూడ ఆయన అన్నారు.

తమ వాటా కోటి రూపాయలకు మించని పద్ధతిలో 18అడుగులవెడల్పుగలరైలు—రోడ్డు వంతెనను గోదావరిమీద నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కుతూహలపడుతున్నదని కమ్యూనికేషన్సు మంత్రిత్వ శాఖకు తెలియచేశామని కూడ శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు.

కడపజిల్లా కమలాపురం వద్ద పాపాఘ్ని నదిమీద 12 లక్షల ఖర్చుతో పెద్దయెత్తున వంతెన నిర్మించడానికి ఒక పథకం ప్రభుత్వం ముందున్నదని శ్రీ సుబ్బారెడ్డి శ్రీ ఆర్. సీతారామయ్యకు (కాంగ్రెసు) చెప్పారు.

విద్యుచ్ఛక్తి కార్యకలాపాలలోనూ,నిర్వహణలోను పొదుపుచేయాలని రాష్ట్ర విద్యుచ్ఛక్తి సంస్థలో నియమింపబడిన ప్రత్యేకోద్యోగి చేసిన సిఫార్సులు కేవలం సాంకేతిక స్వభావం కలవని కూడ శ్రీ సుబ్బారెడ్డి అన్నారు.

శ్రీ పి. వి. రాఘవరెడ్డి ప్రశ్నకు సమాధానం చెబుతూ శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి 1953—54 నుండి 1960—61 సం. వరకు రాష్ట్ర జాతీయ రహదారుల నిమిత్తం కేంద్రం రూ. 7,91,66,400 మంజూరు చేసిందన్నారు.

శ్రీకాకుళంజిల్లా గ్రామమునసబులు పనిని మంచగింప జేయడంవల్ల తాత్కాలికంగా వారిని పనినుండి తొలగించడమైనదని రెవెన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి శ్రీ ఎస్. టి. పి. వి. కూర్మాచార్యుల ప్రశ్నకు సమాధానంగా తెలియచేశారు.

శ్రీ పరశురామ్ నాయుడు

(మన విలేఖరి)

హైదరాబాద్, మార్చి 4:— ఇటీవల కాంగ్రెసు పార్టీలో చేరిన లెజిస్లేటివ్ కౌన్సిలు సభ్యుడు శ్రీ సి.హెచ్.పరశురామనాయుడు నిన్న కౌన్సిల్‌లో కాంగ్రెస్ బెంచీలలో తన స్థానంలో కూర్చున్నారు.

శరణార్థులుగా వచ్చిన విద్యార్థులకు సౌకర్యాలు

అస్సాం ప్రభుత్వం ఆదేశం

షిల్లాంగ్, మార్చి 4:— ఇటీవల తూర్పు పాకిస్తాన్ మత కల్లోలాలవల్ల అస్సాంకు వలస వచ్చిన శరణార్థుల పిల్లలకు, విద్యా సౌకర్యాలు కలుగజేయవలసినదిగా అస్సాం ప్రభుత్వం, రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు ఉత్తర్వు చేసింది. శరణార్థులుగా వచ్చిన విద్యార్థులనుంచి ప్రవేశరుసుము, విద్యారుసుము, బదిలీ సర్టిఫికెటు మున్నగునవి అవసరం లేకుండానే వారిని పాఠశాలలో చేర్చుకో వలసినదిగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది.

శరణార్థులుగా వచ్చిన విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలను కూడా అందచేయుడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని విద్యామంత్రి తెలియచేశారు.

చేనేత సప్తాహము, విజయవాడ జింఖానా క్లబ్ గ్రౌండ్సులో
"కోప్ ఫాబ్రిక్స్"
చేనేత వస్త్ర ప్రదర్శనము-రూపాయకు 10 నయాపైసలు రిబేటు.
కార్యక్రమం:
5—3—64. గురువారం, సా. 6 గం. నుంచి రా. 7 గం. విజయవాడ, కుమారి ఎం. శివపార్వతి, అండ్ బృందంచే "భరత నాట్యం", రా. 7 గం. నుంచి 8 గం. విజయవాడ శ్రీ నటరాజ సంసత్‌చే "జీవన సంధ్యలు" నాటక ప్రదర్శనము. [illegible] గం. నుంచి 11 గం. విజయవాడ, ఉదయలక్ష్మి నాట్యమండలిచే "శ్రీ కృష్ణ తులాభారం" నాటక ప్రదర్శనం.







ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, MADRAS

ఉదయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకటశేషయ్య

★ ★ Regd. No. ...

సంపుటి : 29 సంచిక : 55 విజయవాడ 6-3-1964 శుక్రవారం 6 పేజీలు : 8 న. పై.

'ఆంధ్రప్రభ' చందా వివరాలు

అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలో	రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై.
ఒక నెలకు	2—65	2—90
3 నెలలకు	7—75	8—65
6 నెలలకు	15—50	17—00
ఒక సంవత్సరానికి	31—00	34—00

ప్రపంచ జనాభా పెరుగుదల

లండన్, మార్చి 5:—మరి 36 ఏళ్ళకు, అనగా 2,000 సంవత్సరం వచ్చే నాటికి, ప్రపంచ జనాభా 600 కోట్లకు పెరిగి, ప్రస్తుత జనాభాకు రెట్టింపు అవుతుందని మిత్రరాజ్యసమితి నిపుణులొకరు నిన్న ఇక్కడ అంచనావేసి చెప్పారు. ప్రస్తుతం ప్రపంచంలో 50 కోట్లమంది ఆకలిబాధకు గురిఅవుతున్నారని, కనీసం మరొక నూరుకోట్లమందికి బలవర్ధకాహారం అభించడంలేదని ఆయన తెలిపారు.

ఆహారధాన్యాల ఉత్పత్తి విషయంలో ఆంధ్రప్రదేశ్ ముందంజ

ఈ యేడు 76 లక్షల టన్నుల పంట తేలగలదని శాసనసభలో వ్యవసాయమంత్రి ప్రకటన

కృష్ణాడెల్టా సమస్యల పరిష్కారకృషి సందర్భంగా 1964-65 లో తెనాలిలో వరి పరిశోధక కేంద్రాన్ని ప్రభుత్వం స్థాపించనున్నట్టు వెల్లడి

హైదరాబాద్, మార్చి 5:—

1964 లో ఆహారధాన్యాలు 1963 లో కంటె 10 లక్షల టన్నులు అదనంగా పండగలవని, అనగా 76 లక్షల టన్నుల ఆహారధాన్యాలు, చేతికి అందగలవని, నేడు శాసనసభలో వ్యవసాయమంత్రి శ్రీ బలరామిరెడి, తన శాఖలకు పద్దులను ప్రతిపాదిస్తూ తన ఆశాభావాన్ని ప్రకటించారు.

1964 లో మూనెగింజలు 12.30 లక్షల టన్నులు చెరుకు 8.55 లక్షల టన్నులు, ప్రత్తి 85 బేళ్ళు పండగలవనికూడా ఆయన అంచనావేశారు.

కృష్ణాడెల్టా ప్రాంతం సమస్యలను ఎదుర్కొనడానికి వరితెగుళ్ల నివారణకు,—1964—65 లో తెనాలిలో వరిపంటల పరిశోధన కేంద్రాన్ని నెలకొల్పగలమని ఆయన తెలియచేశారు.

రకరకాల జపాన్ పరివిత్తనాలతో మన రకాలను సమన్వయపరచి, మేలురకాల ధాన్యపు పంటలను పండించడానికి కృషి కొనసాగుతున్నదని, ఇప్పటికే పరిశోధన చాలపురోగమించి, ఫలితాలు చేకూర్చేదశలో నున్నదని ఆయన ఎరుకపరిచారు.

దాళ్వాపంటలకాలంలో, గోదావరి డెల్టా ప్రాంతంలో త్వరితగతిని పెరిగి పండే, కొత్త పద్ధతులకు ప్రయత్నాలు జరుగుతున్నవని, మారుటేరు, సామర్లకోటలలో పరిశోధనలు కొనసాగుతున్నవని ఆయన వివరించారు.

త్వరగా మొక్కలునాటి, అనేకరకాల పంటలు పండించడం పంటల చివరిదశలో నీటికొరత లేకుండా చేయడం, రెండులక్షల ఎకరాల ప్రాంతానికి ఈ కార్యక్రమాన్ని విస్తరించడం, ఈ పథకం లక్ష్యమని ఆయన తెలియచేశారు.

తృతీయప్రణాళికా కాలం ముగిసేసరికి, రాష్ట్రంలో 38.8 మిలియన్‌లవరకు జనాభా పెరుగుతుందని, ప్రజలకు 72 లక్షల టన్నులు ఆహారధాన్యాలు అవసరముంటుందని, అనాటికి 90.97 లక్షల టన్నుల ఆహారధాన్యాలు పండగలవని ఆయన లెక్కకట్టారు. ప్రస్తుత సంవత్సరంలో అభివృద్ధి పద్దులకు ప్రభుత్వం రు. 377 లక్షలు కేటాయించినదని, పరిశోధన, విద్య, విస్తరణ, ఇంజనీరింగ్‌లు ఈ అభివృద్ధి పద్దులక్రు ఖర్చుతాయని ఆయన అన్నారు.

జొన్నల పరిశోధన విస్తరింపబడినదని, మిశ్రమ జొన్నలు 25 రకాలు, ఎక్కువప్రాంతంలో పండింపబడుతున్నవని ఆయన అన్నారు. దక్కన్ హైబ్రిడ్ మొక్క రాష్ట్రంలో ఫలప్రదంగా అభివృద్ధి అయినదని, ఒక లక్ష ఎకరాలకు ఈ పంటను విస్తరింపచేయడం ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలియచేశారు.

''ఆదోని కప్ ప్రత్తి'' స్థానిక ముంగారి రకంకంటె ఉత్తమమైనదని, దీనివల్ల ఎకరానికి రైతుకు రు. 72లు ఎక్కువ రాబడి వస్తుందని, మూనెవిత్తనాలు ఎక్కువగానే పండాయని, 1964లో వేరుసెనగ, ఆముదంగింజలు మూటికి 30 వంతులు ఎక్కువ పండుతాయని ఆయన అన్నారు.

పొగాకుపండే ప్రాంతాలలో పొగాకు, మిర్చి చేతులుమార్పి పండించడంవల్ల, రెండూ బాగా పండాయని ఆయన తెలియచేశారు.

(మిగతా 3 వ పేజీలో)

ముఖ్యమంత్రి 'ముద్దుబిడ్డ'

హైదరాబాద్, మార్చి 5:—సంతానంలేనట్టి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి 'రవీంద్ర భారతి'ని తమ 'బిడ్డ'గా భావిస్తున్నారు.

నిన్న రవీంద్రభారతిలో తమకై ఏర్పాటుచేయబడిన ఒక సన్మానసభలో శ్రీ బ్రహ్మానందరెడ్డి సమాధానంఇస్తూ, లోగడ తాము ఆర్థికశాఖామాత్యులుగా ఉన్నప్పుడు నేషనల్ థియేటర్‌కు, స్పోర్ట్స్ స్టేడియంకు, ఇంకా ఇతరసంస్థలకు ధనసహాయం కల్పించే అవకాశం తమకు చిక్కినదని, ధైర్యంతో తాము అట్టి వైఖరిని అవలంబించగలిగామని తెలియజేశారు.

ముఖ్యమంత్రికి సంతానం లేనందున ఈ సంస్థనే తమ సంతానంగా భావిస్తున్నారు.

ఆసెంబ్లీ భవనంవద్ద పికెటింగ్

జాతీయ సత్యాగ్రహ సమితి ఆధ్వర్యం క్రింద

హైదరాబాద్, మార్చి 5:—కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ, జనసంఘం, రిపబ్లికన్ పార్టీలు కలిసిసమిష్టిగా ఏర్పాటు చేసిన జాతీయ సత్యాగ్రహ సమితి ఆధ్వర్యంక్రింద నేడు ఇక్కడ సత్యాగ్రహం ప్రారంభమయింది. అసెంబ్లీ భవనం ముందు ముగ్గురు సత్యాగ్రహులు పికెటింగ్ జరిపారు.

లోనికి ఎవర్నీ వెళ్లనీకుండా సత్యాగ్రహులు చేసిన ప్రయత్నాలు పోలీసుల జోక్యం వల్ల విఫలమైనాయి.

సత్యాగ్రహంలో పాల్గొన్న వారి పేర్లు ఇవి:

(మిగతా 3 వ పేజీలో)

షేక్ అబ్దుల్లా విడుదల స్యను జాగ్రత్తగా లోచించక తప్పదు

మాజీ ప్రధానితో సమావేశానంతరం శ్రీ నాథ్‌పాయ్ సూచన

జమ్మూ, మార్చి 5:—

షేక్ అబ్దుల్లాను విడుదల చెయ్యడం విషయమై చాలా జాగ్రతగా "ఆలోచించడం అవసరమని ప్రజాసోషలిస్టుపార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ నాథ్‌పాయ్ నేడు యిక్కడ జమ్మూ పత్రికా రచయతల సంఘం ఆయన గౌరవార్థం ఏర్పాటుచేసిన విందులో పేర్కొన్నారు.

కోర్టు ఆవరణలో నేతాను నిన్న షేక్ అబ్దుల్లాతో యాభై నిమిషాలపాటు సంభాషించానని, ఆయన నిష్కపటి అని అన్నారు.

షేక్ అబ్దుల్లా విడుదలకు సంబంధించి న్యాయ రీత్యాను, రాజకీయ రీత్యాను కూడా సాధక బాధకాలు కలవని, రాజకీయ సాధక బాధకాలను శ్రద్ధగా పరిశీలించాలన్న శ్రీ సాదిక్ అభిప్రాయంతో తాను ఏకీభవిస్తున్నానని శ్రీ నాథ్‌పాయ్ అన్నారు.

గత పది సంవత్సరాలుగా అధికారాన ఉన్నవారు ప్రవేశపెట్టిన దుసాంప్రదాయాలను అనుసరించడంలో కాశ్మీర్ క్రొత్త ప్రధాని చిత్తశుద్ధిని ప్రదర్శించారని, ఆయన ప్రజలశ్రేయస్సుకై కృషి చేసే ప్రభుత్వాన్ని ఏర్పాటుచెయ్యడంలో తన పార్టీ సర్వ విధాల సహకరించ గలదని శ్రీ నాథ్‌పాయ్ అన్నారు.

భద్రతా సంఘంలో పాకిస్తాన్ ఓటమికి కారణము శ్రీ చాగ్లా వక్తృత్వ ప్రతిభ కాదని, పాకిస్తాన్ పరిహద్దుల మీదుగా సాగించే దుష్ప్రచారాన్ని గమనించడానికి కాశ్మీర్ ప్రజలు నిరాకరించడమే కారణమని ఆయన అన్నారు.

మత ద్వేషం పురికొల్పి కల్లోలాన్ని రేపడానికి పాకిస్తాన్ చేసిన ప్రయత్నాలన్నిటినీ తిరస్కరించడం ద్వారా కాశ్మీర్ ప్రజలు ఇండియాపట్ల తమకు గల అచంచల విశ్వాసాన్ని ప్రకటించారని ఆయన అన్నారు.

శ్రీ నాథ్‌పాయ్ కాశ్మీర్ కార్యావరణ సంఘానికి చెందిన మౌలానా మసూది, మీర్‌వైజ్ ఫరూక్‌లను, ప్రేమ్‌నాథ్ డోగ్రానుకూడా కలుసుకొన్నారు. ప్రజల మధ్యసామరస్య సాధనకు వారు చేసిన కృషిని ఆయన ప్రశంసించారు కూడా.

ఇండోనేసియా మంత్రివర్గంలో కమ్యూనిస్టులకు స్థానం

జకార్తా, మార్చి 5:— ఇండోనేసియా మంత్రివర్గంలో వికమత్యం వున్నట్లయితే తనమంత్రివర్గంలో కమ్యూనిస్టులను చేర్చుకోడానికి ప్రెసిడెంటు సుకర్నో అంగీకరించినట్లు అధికార అంటారా వార్తాసంస్థ తెలుపుతున్నది.

జాతీయ, మత, కమ్యూనిస్టు వర్గాల వారందరికీ ప్రతిరంగంలో సమాన హక్కులను మూడేళ్ళ క్రిందట ప్రెసిడెంట్ సుకర్నో ప్రకటించినప్పటినుండి మంత్రి వర్గంలో కమ్యూనిస్టులను చేర్చుకునే విషయంతో తీవ్ర భేదాభిప్రాయాలు వచ్చాయి.

చిత్రజగత్తు!



'అయ్యా! పబ్లిషర్ గారూ! మీరు నాకు డబ్బు ఎగవేసినందుకు విచారించడంలేదు. మీవంటివారు ... రాజకీయరంగంలో వుండి ప్రజాసేవ చేయవలసిన మీరు... ఈ పుస్తకాలు అమ్ముకొంటున్నారే...అని నా బాధ !!'

ఆలమూరు వంతెన ప్రమాదంపై దర్యాప్తు

అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, మార్చి 5:—

తూర్పు గోదావరిజిలా ఆలమూరు వద్ద బ్రిడ్జి ప్రమాదం జరిగిన ప్రదేశానికి వెంటనే వెళ వలసినదిగా, తాను పబ్లిక్ వర్క్సు మంత్రిని కోరానని నేడు శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడి ప్రకటించారు.

ఈ ప్రమాదంలో ఒక డివిజనల్ ఇంజనీర్ 6 గురు వ్యక్తులు మరణించినట్లు మా పాఠకులకు విదితమే. ఈ ప్రమాదం ఎందుకు జరిగినది తెలుసుకొనడానికి ప్రయత్నించగలమని, అంతకు తప్ప దర్యాప్తుసంఘాన్ని నియమించేప్రశ్న లేనే లేదని ఆయన తెలియచేశారు. విచారణ జరిపిన పిమ్మట నివేదికను శాసనసభకు అందచేయగలమని ఆయన అన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రతిపాదించిన వాయిదా తీర్మానంపై ముఖ్యమంత్రి ఒకప్రకటనచేస్తూ, కేంద్రప్రభుత్వ డిప్యూటీ బ్రిడ్జి ఆఫీసరు, నేడిచ్చటకు రానున్నారని ఆయన వెంటనే ఆలమూరుకు వెళ్లగలరని తెలియచేశారు.

ఆలమూరుబ్రిడ్జి ప్రమాదంపై శ్రీ వావిలాల ప్రతిపాదించిన వాయిదాతీర్మానాన్ని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ అత్తులూరి సర్వేశ్వరరావు బలపరచిన కాల్ అటెన్షన్ నోటీసును, ముఖ్యమంత్రి ప్రకటనదృష్ట్యా స్పీకర్ త్రోసిపుచ్చారు.

ప్రమాదంలో చనిపోయినవారి కుటుంబాలకు శ్రీ బ్రహ్మానందరెడ్డి సానుభూతి తెలియచేస్తూ, చనిపోయినవారిలో శ్రీ దామోదరం నాయుడు కలరని, ఆయన ఎంతో మంచివారని అన్నారు. ఈనెల 25 వ తేదీ సాయంకాలం 6 గంటలకు డివిజనల్ ఆఫీసరు శ్రీ దామోదరం నాయుడు, తన స్నేహితుడు శ్రీ ఎస్. ఎస్. రాజుతో బ్రిడ్జివద్ద పనిని పరిశీలిస్తుండగా, వారు నిలుచున్న దూలం విరిగి నదిలో పడిపోయినదని ఈ దూలంతోపాటు 14 వ అంచెవద్దనున్న మూడు దూలాలు కూలిపోయినవని, లాంచింగ్ట్రస్ కూడా నదిలో పడిపోయినదని కాగా 5 గురు కార్మికులతోసహా మొత్తం 7 గురు చనిపోయారని గాయపడిన ముగ్గురు కార్మికులు కాకినాడలో చికిత్సపొందుతున్నారని వారికి ప్రమాదపరిస్థితి తప్పిపోయినదని ఆయన వివరించారు.

లాంచింగ్ట్రస్‌కు తోడ్పడుతున్న ట్రాలీలు జారిపోవడంవల్ల ఈ ప్రమాదం జరిగినట్లు కనిపిస్తున్నదని, అసలుకారణ మేమిటో దర్యాప్తు చేయవలసి వున్నదని, కేంద్రబ్రిడ్జిల డిప్యూటీ ఆఫీసరు, చీఫ్ ఇంజనీర్ నేడు ఆలమూరుకు వెళ్లి ప్రమాద కారణాలను దర్యాప్తు చేయగలరని ఆయన అన్నారు.

పుల్లీలు, క్రేన్‌లు లేకపోవడంవల్ల ఇలాంటి దుర్ఘటనలు జరగడం చాలదురదృష్టకరమని, ముందుముందు ప్రమాదాలు జరుగకుండా, ఈ లోపాలను సవరించుకోవాలని శ్రీ వావిలాల సూచించారు. ప్రమాదంలో చనిపోయినవారి కుటుంబాలకు సానుభూతి తెలియచేసినంత మాత్రాన చాలదని, మృతుల కుటుంబాలకు కొంతనష్టపరిహారం ఇవ్వాలని ఆయన సూచించారు.

శ్రీ అత్తులూరి సర్వేశ్వరరావు మాట్లాడుతూ, ఈ సంఘటనను పూర్తిగా దర్యాప్తు చేయడానికి ప్రభుత్వం పూనుకోవాలని, అనంతపురం ఇంజనీరింగ్‌కాలేజి భవనాలకు దూలాలు సరియైనవికావని, అవి ఇలాగే లోపభూయిష్టంగా ఉన్నాయని అన్నారు.

హైకోర్టులో ఎన్నికల పిటిషన్

హైదరాబాద్, మార్చి 5:— తాముదాఖలు చేసిన ఎన్నికల పిటిషన్‌ను కొట్టివేస్తూ ఎన్నికల ట్రిబ్యునల్ చెప్పినతీర్పుపై శ్రీ ఎస్. చంద్రశేఖర్ హైకోర్టులో చేసుకున్న అప్పీలుకు ప్రధాన న్యాయమూర్తి శ్రీ చంద్రారెడ్డి న్యాయమూర్తి శ్రీ కుమారయ్యగారలు దాఖలుచేసుకున్నారు.

రాష్ట్ర శాసనసభకు తాండూరు నియోజకవర్గంలో డాక్టర్ ఎం. చెన్నారెడ్డితో పోటీచేసి శ్రీ చంద్రశేఖర్ ఓడిపోయారు.

పిటిషన్ కాపీలు అటెస్టుచేయలేదనిచెప్తూ ఎన్నికల ట్రిబ్యునల్ ఎన్నికల పిటిషన్‌ను కొట్టివేసింది.

అప్పీలెంటు తరపున శ్రీ టి. ధనుర్భానుడు, శ్రీ ఎస్. సర్దార్ గారలు, డాక్టర్ చెన్నారెడ్డి తరపున శ్రీ బి. సి. జైన్, సి. పి. సారథి, శ్రీమతి జయశ్రీ సారథి గారలు వాదించారు.

సైప్రస్‌లో శాంతి రక్షణకు సైనికదళం

భద్రతాసంఘం ఏకగ్రీవ నిర్ణయం

న్యూయార్కు, మార్చి 5:—

సైప్రస్‌లో శాంతిరక్షణకొరకు సమితి, సైనికదళాన్ని నియమించడానికి, గ్రీక్, టర్కిష్, సైప్రియట్ల వివాదపరిష్కారానికై మధ్యవర్తిని నియమించడానికి భద్రతాసంఘం నిన్న నిర్ణయించింది. నిన్న జరిగిన వోటింగ్‌లో ఈ తీర్మానానికి అన్ని దేశాలు అనుకూలంగా వోటుచేశాయి.

ఈ నిర్ణయం ఏకగ్రీవంగా కానింపబడినదే అయినప్పటికీ, శాంతికి సంబంధించి తీర్మానంలో పేర్కొనబడిన ప్రధానాంశంపై, దానికిచెందిన పేరాపై ప్రత్యేకంగా వోటు తీసుకోవాలని సోవియటు ప్రతినిధి పట్టుపట్టారు. ఇట్టి శాంతి దళం ఏర్పాటుకు సోవియటు యూనియన్ వ్యతిరేకమే అయినప్పటికీ, ఈ శాంతిదళంవల్ల ప్రయోజనంకలదని సైప్రస్‌ప్రభుత్వం నమ్ముతున్నందున, మొత్తం తీర్మానానికి తాము వోటు వేయగలమని, కాని శాంతికి సంబంధించిన ముఖ్యమైన పేరాపై ప్రత్యేక వోటింగ్ జరగాలని ఆయన స్పష్టంచేశారు. అంతట ప్రత్యేకంగా వోటుతీసుకోగా, అనుకూలంగా 8 మంది వోటు వేశారు. ఎవరూ వ్యతిరేకించలేదు. రష్యా, ఫ్రాన్స్, జెకొస్లొవేకియాలు తటస్థంగా ఉండిపోయాయి.

సైప్రస్‌లో సమితి శాంతిసాధకదళం మూడు నెలలకుమించి ఉండరాదని, అనగా దీనిఅర్థం సైప్రస్ వివాదం ఈ గడువులోనే పరిష్కరింపబడాలని సోవియటు ప్రతినిధి డాక్టర్ ఫెడరెంకో తమవైఖరిని స్పష్టం చేయగా, సమితి కార్యదర్శి ఊథాంట్, ఆటుపిమ్మట కొంతసేపటికి తన వైఖరిని వివరిస్తూ తన అభిప్రాయంకూడా అదేనని ధ్రువపరిచారు.

తీర్మానంలో యివ్వబడిన మూడునెలల గడువుకుమించి శాంతిదళాలు సైప్రస్‌లో వుండడం అవసరమైనట్లయితే, భద్రతాసంఘం దానికి సంబంధించి మరొక తీర్మానం వేరే ఆమోదించవలసి వుంటుందని, సోవియటు ప్రతినిధి ఫెడరెంకో పేర్కొన్నారు.

సైప్రస్‌శాంతిరక్షణకు, భద్రతకు, ప్రాంతీయ సమైక్యత రక్షణకు, స్వాతంత్ర్యాన్ని కాపాడడానికి పంపబడుతున్న సమితిదళాలు, ఈ ఆశయాలకు భిన్నంగా ప్రవర్తించినట్లయితే, మొత్తం ఈ సమస్యను పునఃపరిశీలించవలసినదిగా భద్రతాసంఘాన్ని కోరడానికి తనకు హక్కు కలదని ఆయన స్పష్టీకరించారు. ఈ తీర్మానంలో కొన్నిలోపాలున్నప్పటికీ, అది తనకు ఉపకరించగలదని సైప్రస్ భావిస్తున్నదనే అంశాన్ని సోవియటు ప్రభుత్వం గుర్తించినదని, ఈ శాంతిదళాలు మూడునెలలకుమించి అచ్చట వుండరాదనే అంశంపట్ల తాము పట్టుదలచూపుతున్నామని, శాంతిదళంలో చేరనిదేశాలు, శాంతి దళానికి అచ్చటకాన్ను ఖర్చులను భరించనక్కరలేదని, ... సోవియటు ...

(మిగతా 3 వ పేజీలో)

సమితి ఆఫ్రో-ఆసియా—దక్షిణఆసియా ప్రాంతంలో నీటిపారుదల సమస్యలపై సదస్సుకు ఢిల్లీలో గత ఆదివారంనాడు కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రిసర్దార్ స్వరణ్‌సింగ్ ప్రారంభోత్సవం చేశారు

శ్రీ యూరీ గగారిన్

మాల్మో (స్వీడన్), మార్చి 5:—సోవియెట్ రోదసీ యాత్రికుడు యూరీ గగారిన్ నిన్న ఇక్కడ గల స్వీడిష్ డిపార్టుమెంటు స్టోరును దర్శించవలసివున్నది. కాని ఆస్టోరువున్న భవనంలో 'టైంబాంబు'ను వుంచారని తెలియవచ్చినందున ఆయన తనకార్యక్రమాన్ని వాయిదా వేసుకున్నారు.

ఆస్టోరుకు ఫోన్‌చేసి టెలిఫోన్ ఆపరేటరుతో ఎవరోపిలిచి ఆభవనంలో టైంబాంబును పెట్టినట్లుగా చెప్పారట.

ఆ దుకాణంలోని వారందర్నీ ఖాళీచేయించారు.

ఆతర్వాత పోలీసుల ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ అలాంటి టైంబాంబు ఏదీ కనిపించలేదనీ, టెలిఫోన్‌లో ఈవిషయం తెలియచేసిన వారి ఆచూకీ తెలియలేదనీ చెప్పారు.

పాక్ అత్యాచారాలను ప్రపంచానికి చాటిచెప్పాలి

రాజ్యసభలో పలువురు సభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 5:—

ఇటీవల తూర్పు పాకిస్తాన్‌నుంచి హిందూ, క్రైస్తవ అల్పసంఖ్యాక వర్గాల ప్రజలు విపరీతంగా వలస వస్తున్నందున పాకిస్తాన్ అల్పసంఖ్యాకవర్గాలవారిపట్ల అనుసరిస్తున్న విధానాన్ని మిత్రరాజ్యసమితికి నివేదించవలసిందని రాజ్యసభలోని అన్నిపార్టీల సభ్యులు నిన్న ప్రభుత్వాన్ని అభ్యర్థించారు

తూర్పుపాకిస్తాన్‌లో మతకల్లోలాలవల్ల ఏర్పడిన పరిస్థితిపై కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్‌గుప్తా చర్చను ప్రారంభిస్తూ, మతకల్లోలాలు, హింసాత్మక చర్యలను ప్రభుత్వవిధానంగా పరిగణిస్తున్న అయూబ్ పాలనలోని కుటిలనీతికి వ్యతిరేకంగా ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని మార్చడానికి ప్రభుత్వం తీవ్రతరోద్యమం కృషిచేయాలని అన్నారు.

సంఘసంఘంనాయకుడు శ్రీ వాజ్‌పేయి, కాంగ్రెసుసభ్యుడు శ్రీ జోసెఫ్ మాథ్యూ, పాకిస్తాన్, చైనాలమధ్య ఏర్పడిన అపవిత్రకరమైన మైత్రి శాంతిని ఛిన్నాభిన్నంచేసే ఉద్రేకపూరిత వాతావరణాన్ని భారతదేశంలో సృష్టిస్తున్నదని అన్నారు.

దేశీయాంగమంత్రి శ్రీ గుల్జారీలాల్‌నందా రేపుచర్చలో పాల్గొంటారు.

శ్రీ బషీర్‌హుస్సేన్ (కాంగ్రెసు) మాట్లాడుతూ పాకిస్తాన్ అత్యధికవర్గాలవారు అల్పసంఖ్యాక మతవర్గాలపై జరుపుతున్న అమానుష చర్యలను ప్రస్తావించి ప్రపంచాభిప్రాయాన్ని పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా మళ్ళించాలన్నారు.

ముస్లింలీగుసభ్యుడు శ్రీ సులేమాన్‌సెయిట్, కాంగ్రెసుసభ్యుడు శ్రీ ఎ. ఎం. తారిక్ ప్రభృతి గనుస్తూ, అల్పసంఖ్యాకవర్గాలపట్ల పాకిస్తాన్ అమానుషంగా ప్రవర్తించడం ఇస్లాంపేరుకు తీరని కళంకాన్ని ఆపాదించడమేగాక, సర్వమానవ జాతికి తీరని మహాపరాధంచేయడమేనని అన్నారు.

అక్కడి అల్పసంఖ్యాక వర్గాలవారి హక్కుల రక్షణకు భారతదేశం పాకిస్తాన్‌తో సమరానికి కూడా సన్నద్ధంగా వుండాలని శ్రీ తారిక్ అన్నారు.

శ్రీ గురుపాదస్వామి (పి. యస్. పి.), శ్రీ గోవిందరెడ్డి (కాంగ్రెసు) మాట్లాడుతూ పాకిస్తాన్‌పట్ల భారతదేశం ఒక దృఢమైనవిధానాన్ని అనుసరించాలని అన్నారు. తూర్పుపాకిస్తాన్ నుంచి ఇంకా అల్పసంఖ్యాకవర్గాలవారు వలసవస్తే పాకిస్తాన్ భూభాగాన్ని కోరేహక్కు భారతదేశానికి వున్నదని ప్రజాసోషలిస్టుపార్టీ సభ్యుడు అన్నారు.

భారతదేశం గనుక ఒక దృఢమైన విధానాన్ని అనుసరించకపోతే త్రిపురను పాకిస్తాన్ స్వాహా చేయగలదని శ్రీ రెడ్డి హెచ్చరించారు.

తూర్పు పాకిస్తాన్‌నుంచి వలసవచ్చే అల్పసంఖ్యాకవర్గాలకుఎట్టి అవరోధాలు కల్పించకూడదని, వారు ఎక్కడున్నా వారికి పునరావాసం కల్పించవలసిన నైతిక బాధ్యత ఉన్నదని శ్రీ భూపేష్ గుప్తా అభిభాషించారు.

ఈ వలస వచ్చేవారికి పునరావాస సౌకర్యాలు కల్పించే విషయాన్ని ఒక జాతీయ సమస్యగా పరిగణించాలని పలువురుసభ్యులు ప్రభుత్వాన్ని కోరారు.

భద్రాచల దేవాలయ పునరుద్ధరణ

శాసనసభలోమంత్రి శ్రీమతి సదాలక్ష్మి వివరణ

హైదరాబాద్, మార్చి 5:—

భద్రాచలంలోని దేవాలయం పునరుద్ధరణకు ప్రభుత్వం ఏమీ సొమ్మును కేటాయించలేదనీ, దేవాలయ పునరుద్ధరణ సంఘం రు. 17,82,278 లను అందుకు సేకరించినదని నేడు శాసనసభలో దేవాదాయ ధర్మాదాయ శాఖమంత్రి శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి ప్రకటించారు.

శ్రీ కె. బుచ్చయ్య అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం చెపుతూ, ఈ సొమ్ములో రు. 8,53,969 ప్రజలు విరాళంగా ఇచ్చినదనీ, రు. 9,28,30 లు ఇతర దేవాలయాల నిధులనుంచి విరాళంగా వచ్చిందనీ ఆమె తెలియజేశారు.

ఈ సొమ్ముతో జానకమ్మసత్రం అభివృద్ధి, చంద్రమవులి సదనం నిర్మాణం, శివాలయం నుంచి టి. టి. దేవస్థానంసత్రంవరకూ రోడ్డు నిర్మాణం, ఘాట్‌రోడ్డుమీద కల్వర్టు నిర్మాణం పూర్తిఅయినాయి.

కల్యాణమంటపం, శ్రీ రామాలయగర్భగృహం పునర్నిర్మాణం, ఆరాధనమండపం, మహామండపం, శ్రీ నరసింహస్వామి దేవాలయం అభివృద్ధి, రామదాసు ధ్యానమందిరం నిర్మాణం, కొత్తసత్రం నిర్మాణం, అన్నవరం దేవస్థానం సత్రం టి. టి. దేవస్థానం సత్రం నిర్మాణాలు చురుకుగా కొనసాగుతున్నాయని మంత్రిచెప్పారు.

రాష్ట్రప్రభుత్వం అఖిలభారత సర్వీసులకూ, రాష్ట్ర సర్వీసులకుచెందిన 60 మంది రిటైర్డు ఉద్యోగులకు వాణిజ్యసంస్థలలో ఉద్యోగాలు స్వీకరించడానికి అనుమతించినదని ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, శ్రీ కోదాటి రాజమల్లుకు తెలియజేశారు.

6-3-64 నుండి మ్యాటినీతో ప్రారంభం!

యువతీ యువకుల వినూత్న ప్రణయగాథ

మృదుమధుర సంగీతం

విజయవాడ - శ్రీ విజయ
గుంటూరు - లిటిల్ బిగ్ నాజ్
రాజమండ్రి - కృష్ణా

నగీనా ఫిలింస్ వారి

దుల్హా - దుల్హన్

రాజ్‌కపూర్, సాధన, ఆగా, కె. యన్. సింగ్

సంగీతం : కల్యాణ్‌జీ ఆనంద్‌జీ దర్శకత్వం : రవీంద్రదవే

ఏ. ఎస్. యస్. ఫిలింస్ రిలీజ్

SUVARNA.

కనబడుటలేదు

ఏ. నారసింహారెడ్డి 14 సం. పిల్లవాడు 17—2—1962 నుండి అగుపడుటలేదు. యితనివెంట సాహెబుహుస్సేన్ మరియు వరకాంతము నారసింహారెడ్డి అనుపిల్లవాండ్లు కూడ ఉన్నారు. వీరి ఆచూకి తెలిపినా లేకపట్టి తెచ్చినా ఖర్చులతో ఉచితముగా గౌరవించగలను.

ఇట్లు,
ఏనుగు లింగారెడ్డి,
చిట్యాల (వయా) ఎర్రాటపల్లి,
నల్లగొండజిల్లా.

ఆయుర్వేద పరీక్షలు

ఆంధ్ర ఆయుర్వేద బోర్డు పరీక్షలు 7వ బ్యాచి మే 30, 31 తేదీలలో జరుగును. వివరములకు రిజిస్ట్రారుకు వ్రాయండి.
సులభముగా ప్యాసగుటకు
ఆయుర్వేద పరీక్షల గైడు
చదవండి. జరిగిన 6 బ్యాచిల ప్రశ్న—సమాధానములు, సిలబసు ననుసరించి నోట్సు వ్రాయబడినది.
ప్రతివెల రు 6.00 పోస్టేజి అదనము:—
క్రియాకల్ప ఫార్మశీ అండ్ స్టోర్సు,
పోస్ట్ నం. 247—గాంధీనగరం. విజయవాడ—3





శస్త్రచికిత్స లేని దారి ఉందా? తీవ్రంగా దురద పుండా? మంటతో నెత్తురు పడుతుందా? అమోఘమైన చికిత్స ఎంతమాత్రము కాలయాపన చేయవద్దు! ఉపేక్షిస్తే తీవ్రమైన పరిస్థితులకు దారితీసి—కష్ట చికిత్స తప్పనిసరి కొంటుంది. సకాలంలో హెడెన్‌సాతో ఉపశమనం పొందండి. ఇది నమ్మకమైన జర్మను మూలశంక నివేదనము. 108 దేశాలలో వైద్యులు సిఫారసు చేస్తున్నారు. హెడెన్‌సా త్వరితంగా గుణాన్నిచ్చి బాధను దురదను శమించచేస్తుంది—నివేదనము ఎంతమాత్రము కష్టమనిపించదు. హెడెన్‌సాలో ఉండే అమోఘమైన ఔషధాలు సామర్థ్యంగా గుణాన్ని కలిగించి రక్తశంకలను ముడుచింప జేసి ఆరోగ్యకరమైన టిష్యూ రంధ్రాల ప్రవృద్ధికి సహకరిస్తుంది. గమనించండి. మూలశంకకు సకాలంలో హెడెన్‌సా చికిత్స చేసుకుంటే మున్ముందు కష్ట చికిత్స అవసర ముండదు!

హెడెన్‌సాలో మత్తును కల్గించే మందులు ఏమియు లేవు.

ఆధునిక జర్మన్ సూత్రాలకు అనుగుణంగా ఇండియాలో వీటిని తయారు చేయబడుతున్నది
ది డాలర్ కంపెనీ
337, తంబుచెట్టి స్ట్రీటు
మద్రాసు-1.
(ప్రసిద్ధి పొందిన కెమిస్టు లందరివద్ద లభిస్తుంది)
83-DOL-2TG

శ్రీ శోభకృతునామసంవత్సర
ఫాల్గుణ బహుళ అష్టమి
1964 మార్చి 6, శుక్రవారం
అష్టమి: రా. 3—8 వరకు
జ్యేష్ఠ: తె. 5-4 వరకు
వర్జ్యం: ఉ. 8—38 నుండి 10—24 వరకు

సొంత, అనంతాల సామరస్యం

స్థూలశరీర మొక్కటే మూస. కనుకనే మూసకుండే లోపాలు, పరిమితులు దాని కేర్పడ్డాయి. మనస్సు, ఆత్మ వానిలోనికి ప్రవహించి, వానిని విచ్ఛిన్న మొనర్చి, అంతకంతకు విశాలతరమైన పరిమితులుగా వానిని పునర్నిర్మించుకొంటూ, సొంతమైన యీ ఉపాధికి అనంతమైన తమ నిజతత్త్వంతో సామరస్యం క్రమేణా సాధించుకొవలసివున్నది. —శ్రీ అరవింద.

ఆంధ్రప్రభ
1964 మార్చి 6, శుక్రవారం

ఏది సత్యాగ్రహం?

సత్యాగ్రహం పేరట మన రాష్ట్రంలో ఇటీవల కొంత కాలంనుంచీ సాగుతూవున్న అలజడులనుగురించి రాష్ట్ర అసెంబ్లీలో మొన్న చాల తర్జన భర్జనలు జరిగాయి. ఈ ఉద్యమాన్ని నిక్కమైన సత్యాగ్రహంగా చెలామణీ చేసుకొనగోరి, శాంతియుతులైన సత్యాగ్రహులపట్ల పోలీసు అధికారులు దౌర్జన్యంగా ప్రవర్తిస్తున్నారంటూ నిందారోపణలు చేయడానికి తంటాలుపడ్డారు కొందరు ప్రతిపక్ష సభ్యులు. ఉద్యమం శాంతియుతంగా నడుస్తున్నంతవరకు ప్రభుత్వం ఏటి జోక్యం కల్పించుకొనదలచలేదనీ, శాంతికి భంగకరమైన ధోరణిలో ఉద్యమనిర్వాహకులు ప్రవర్తించినప్పుడు శాంతిభద్రతల రక్షణకోసం జోక్యం కల్పించుకోడం ప్రభుత్వ విధ్యుక్తధర్మమనీ ప్రభుత్వపక్ష సభ్యులు సమాధానాలు చెప్పారు.

యథార్థ మాలోచించిచూస్తే, ఈ ఉద్యమానికి సత్యాగ్రహ మనే పేరు ఎంతమాత్రం సరిపోదనేది సుస్పష్టమే. అయినా ఉద్యమనిర్వాహకులు దీనికి ఆపేరే తగిలించుకొన్నది లోకవంచన చెయ్యడానికితప్ప మరి దేనికీ కాదు. లోకోత్తరపురుషుడైన గాంధీమహాత్ముని సృష్టి ఈ సత్యాగ్రహ మనేది. స్వయంగా ఆయన ప్రయోగించి మెరుగులు దిద్ది అపూర్వమైన పవిత్రతను దీనికి సంపాదించిపెటారు. భారత ప్రజానీకానికి దీనిపట్ల అపారమైన గౌరవ మున్నది. కనుకనే, ఈ పేరుమీదుగా తమ ఉద్యమం కొనసాగిస్తే ఎక్కడలేని ప్రచారం దానికి కలుగుతుందని నేటి ఈ ఉద్యమప్రవర్తకుల ఆశ. కాని, లోకం తా మనుకున్నంత గ్రుడ్డిది కాదని వారికి తెలియదు.

సత్యాహింసలకు కట్టుపడి ఉండడం నేర్చుకుంటేతప్ప, ఎవ్వరూ సత్యాగ్రహి కానేరదని గాంధీజీ ఘంటాపథంగా చాటి చెప్పారు. సత్యసాధన, సత్యాన్వేషణ సత్యాగ్రహికి గొప్ప వ్రతం. తలపులో, మాటలో, చేతలో ఎవ్వరికీ అతడు హింస చెయ్యడు. ఏ ప్రతిఘటనోద్యమాన్నయినా అతడు ఆత్మనిగ్రహంతో కొనసాగిస్తాడు. ఎదిరిని తాను హింసించడానికి బదులు తానే ఎదిరిపెట్టే హింసను సహిస్తాడు. సత్యాగ్రహం ఇటి ఆత్మసంయమం ద్వారానే విజయపతాక నెగురవేసుందని ఆయన ఎంత విశ్వాసంతో చెప్పుతూ వచ్చారో అంత విశ్వాసంతోనే తన జీవితంలో దానిని అనుష్ఠించి చూపారు. అంతేకాక, భారత జాతినంతనూ ఆ సుశిక్షణలో ఆత్మసంస్కారం పొంది పురోగమించునట్లుకూడా చేశారు.

సత్యాగ్రహం నిక్కమైన సత్యాగ్రహ మనిపించుకోడానికి, సత్యాగ్రహంగా విజయసంసిద్ధి బడయడానికీ సత్యాగ్రహోద్యమ నాయకులూ, అనుయాయులూ ఎంతటి ఉత్తమ సంస్కారులై వుండాలో దీనినిబటి తెలుసుకోవచ్చు. అనుయాయులు మొదటో సామాన్యులే అయినా పరుసవేదివంటి నాయకుని సంస్కార మహిమచే వారు కూడా ఉత్తమ సంస్కారులుగా మారిపోవడం జరుగుతుంది. అనుయాయుల సంస్కార విహీనతచే ఉద్యమం పెడమార్గాన బడినప్పుడు ఉద్యమాన్ని గాంధీజీ ఉపసంహరించేవా డనేదికూడా మనకు తెలిసినదే. కాని, నేడు జరిగే ఈ కుహనా సత్యాగ్రహానికి అటి ఉదాత్త నాయకత్వం ఎక్కడఉన్నది?

ఎవరెంత కప్పిపుచ్చజూచినా, ఇది కమ్యూనిసుల ఉద్యమమనేది తేటతెలమే. వీరికీ, సత్యాగ్రహ తత్వానికీ బొత్తిగా చుక్కెదురు. సత్యమందు వీరికి విశ్వాసంలేదు. అహింసయందు నమ్మకం అంతకంటే మృగ్యం. అసత్యాలాపాలన్నా, హింసాద్రోహములన్నా వీరిది నల్లేరుపై బండినడక. వ్యక్తిగత దూషణలకు దిగకుండా సద్విమర్శలు చెయ్యడం వీరికి చేతగాదు. అహింసకు మూలకందమైన ప్రేమకు బదులు ద్వేషాన్ని వీరు ముఖ్యంగా ఉపాసిస్తారు. ఇటివారి నాయకత్వాన నడిచే ఉద్యమం మరేదైనా కావచ్చుగాని, సత్యాగ్రహం మాత్రం కాజాలదు. తెలిసి చేసే పనికనుక బయటికి వీ రీసంగతి ఒప్పుకోకపోయినా, లోకమైనా గ్రహించి ఈ ఉద్యమాన్ని యథాతథంగా అంచనా కట్టుకోడం అవసరం.

గాంధిమహాత్ముడు ప్రసాదించిన ఈ పరమ పవిత్ర సాధనకు కళంకం తెచ్చిపెట్టవద్దని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు రాష్ట్ర శాసనమండలి సమావేశంలో ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేశారు. కాని, వినిపించుకునే ధోరణిలో ప్రతిపక్షాలున్నాయా అనేదే సందేహం. కాంగ్రెసుపై దెబ్బతీయడానికి ఎప్పుడు ఏ అవకాశం దొరుకుతుందా అని కాచుకొని కూర్చోడమే వీరి పని. ముఖ్యంగా కమ్యూనిసులు అదనపుశిస్తు విధింపువలన ఏర్పడిన పరిస్థితిని తమ స్వార్థానికై వినియోగించుకొనగోరి ఈ ఉద్యమం లేవనెత్తారు. సాగినంత సాగకపోతేతప్ప, దీనిని వారు తమంతట తాము ఉపసంహరించుకుంటారనేది అసంభావ్యమే.

కమ్యూనిస్టుల బోల్షివిసు సిద్ధాంతానికీ, సత్యాగ్రహానికీ గల భేదాన్ని విశదీకరిస్తూ గాంధీజీ 'యంగ్ ఇండియా'లో వ్రాసిన ఈ క్రింది వాక్యాలు ప్రస్తుత సందర్భంలో శ్రద్ధగా మననం చేయదగినవి:

''బోల్షివిజం ఈనాటి భౌతికవాద నాగరికతలోంచి అనివార్యంగా ఉత్పన్నమైనది. జడమైన భౌతికతత్త్వోపాసనా ఫలితంగా భౌతికాభివృద్ధియే పరమలక్ష్యమన్న సిద్ధాంతానికది కారణభూతమయింది. జీవితంలోని ఉత్తమ సంస్కారాల స్పర్శే దానికి బొత్తిగా లేకుండాపోయింది. యిదేచ్ఛా భోగం బోల్షివిక్ పద్ధతికాగా, ఆత్మసంయమం సత్యాగ్రహ పద్ధతి. సాంఘికంగాకాని, రాజకీయంగాకాని, జీవితానికి ఏదుగడగా సత్యాగ్రహాన్ని భారతజాతి ఆమోదించేటట్టు నేను చేయగలిగితే, బోల్షివిక్ ప్రచారానికి భయపడవలసినపని ఎంతమాత్రమూ ఉండదు. సత్యాగ్రహ పద్ధతిని ఆమోదించవలసిందని భారతజాతిని నేను కోరుతున్నానంటే, ఏదో క్రొత్త పద్ధతిని ప్రవేశపెట్టబోతున్నా నన్నట్టు భావించవద్దు. మన జీవితాలకుపూర్వంనుంచీ ఏదుగడగా వుంటూవచ్చిన ధర్మానికే నేనొక క్రొత్తపేరు కల్పించాను. భౌతికతత్వం కంటె ఆత్మ గొప్పదనీ, పశుప్రవృత్తికంటె సత్యాహింసలు గొప్పవని వాటె ఈ ధర్మాన్ని మనం ఉల్లంఘించినట్టయితే, పవిత్రమైన ఈ భారతభూమియందు బోల్షివిజం తలనిరియుబోమకొని చెలరేగగలదని హెచ్చరిక చేస్తూవున్నాను.''

గాంధీమహాత్ముని ఈ హెచ్చరికను ఆంధ్ర ప్రజానీకం శ్రద్ధతో ఆలించి హృద్గతం చేసుకోవాలని ఆశిస్తున్నాము.

వివిధపక్షాల రాజకీయ ఒత్తిడులు లేనప్పుడే పరిపాలనలో పరిశుద్ధత

యు.పి. ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతా కృపలానీ వివరణ

లక్నో, మార్చి 5:— వివిధ రాజకీయపక్షాల సభ్యులనుండి వివిధమైన రాజకీయ ఒత్తిడులు లేకుండా ఉన్నట్లయితే రాష్ట్రంలో పరిపాలన మరింత పరిశుద్ధంగా ఉండగలదని ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతాకృపలానీ నిన్న విధాన్‌సభలో తెలియజేశారు.

రు. 2.19 కోట్లమేరకు సాధారణ పరిపాలనకు సంబంధించిన పద్దులపై నిన్న విధాన్‌సభలో ప్రవేశపెట్టబడిన కోతతీర్మానాన్ని వ్యతిరేకిస్తూ శ్రీమతికృపలానీ, పరిపాలనలో అవినీతిని గురించి సభ్యులు అతిగా మాట్లాడడం జరుగుతున్నదని అన్నారు. ఇలా విమర్శించే బదులు సభ్యులు జిల్లా అవినీతినిరోధక సంఘాలలో గట్టిగా పనిచేసి అవినీతికి ఒడిగట్టినవారి విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకరావడం మేలని ఆమె తెలియజేశారు. అవినీతి ఉన్నట్లయితే అట్టి సంఘటనలేవో నిర్దిష్టంగా పేర్కొని వాటిని ఋజువు పరచడం సభ్యుల కర్తవ్యమని, అలాంటిదిలేకుండా మంత్రులపై వూరికే ఆరోపణలు చేయడం వల్ల ప్రయోజనంలేదని ముఖ్యమంత్రి స్పష్టపరిచారు.

సమితి కార్యదర్శి పదవి

ఉథాంట్ ప్రకటన

న్యూయార్కు, మార్చి 4:— 1966 నాటికి సమితి కార్యదర్శిగా తన పదవీకాలం ముగియగలదని, తరువాత కార్యదర్శిపదవిని కొనసాగించాలనే అభిప్రాయం తనకు లేదని ఉథాంట్ ప్రకటించారు.

వార్సాకు ఫిన్లెండు ప్రెసిడెంటు రాక

వార్సా, మార్చి 4:— పోలిష్ ప్రెసిడెంటు ఆహ్వానాన్ని పురస్కరించుకొని, ఫిన్నిష్ ప్రెసిడెంటు ఉర్హో కెక్కొనెన్, పోలండులో వారం రోజులు పర్యటనకై నేడిచ్చటకు వచ్చారు.

తిరిగి చర్చ జరపవలసిన పరిస్థితి కాశ్మీర్‌లో ఏర్పడలేదు

భద్రతా సంఘానికి పాకిస్తాన్ అభ్యర్థనపట్ల ఇండియా వైఖరి

న్యూఢిల్లీ, మార్చి 5:— పాకిస్తాన్ కోరుతున్నట్లుగా కాశ్మీర్‌పై మరల చర్చజరపడానికి క్రొత్తగా అత్యవసరపరిస్థితి ఏదీ కాశ్మీర్‌లో ఏర్పడలేదని, కనుక పాకిస్తాన్ కోర్కెను సమర్థించడానికి ఎంతమాత్రం వీలులేదని ఇండియా భావిస్తున్నది.

పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ జడ్. ఏ. భుట్టో, మొన్న మంగళవారంనాడు కరాచీలో ఒక ప్రకటనచేస్తూ భద్రతాసంఘంలో తిరిగి ఒక వారంరోజులలో కాశ్మీర్‌పై చర్చజరిపించాలని తమప్రభుత్వం భద్రతాసంఘాన్ని కోరినట్లు తెలియజేశారు.

కాశ్మీర్ సమస్యపై భద్రతాసంఘంలో చర్చ జరిగి పట్టుమని ఒక నెలరోజులు కూడా కాలేదన్న సంగతి పాఠకులకు విదితమే.

ఫిబ్రవరి 17న జరిగిన భద్రతాసంఘం సమావేశం తాను తన ప్రభుత్వంతో సంప్రతించి రావడానికి వీలుగా కొద్దిరోజులు మాత్రమే వాయిదా వేయబడినదని కూడా శ్రీ భుట్టో తనవాదాన్ని సమర్థించుకోచూచారు. అయితే వాస్తవానికి భద్రతాసంఘం సమావేశంనిరవధికంగా వాయిదాపడింది.

తిరిగి చర్చజరిపించాలని భద్రతాసంఘాన్ని పాకిస్తాన్ కోరినట్లు న్యూయార్కునుంచి కాని, మరొకచోటినుంచికాని భారతప్రభుత్వానికి సమాచారం అందలేదని విదేశవ్యవహారాల ప్రతినిధి ఒకరు నిన్న తెలియజేశారు.

కాశ్మీర్ వివాదాన్ని తిరిగి భద్రతాసంఘంలో చర్చకువచ్చేటట్లు చేయడానికి పాకిస్తాన్ కనీసం మూడు, నాలుగు మాసాలు వేచిఉంటుందని అధికారవర్గాలవారు భావించడం జరిగింది.

గతనెలలో చర్చజరిగినప్పుడు భారతప్రతినిధివర్గ నాయకుడు శ్రీ ఎం. సి. చాగ్లా, పాకిస్తాన్ వాదం ఎంత దుర్బలమైనదో వాకచక్యంగా నిరూపించి చెప్పడం జరిగింది. మరి తిరిగి కరాచీ ఇట్టి అభ్యర్థన చేయడం అధికారవర్గాలవారికి విస్మయాన్ని కలిగించింది.

కాశ్మీర్ సమస్యపై మధ్యవర్తిత్వం

పాకిస్తాన్ క్రొత్త ప్రయత్నం

(మనవిలేఖరి)

వాషింగ్టన్, మార్చి, 4:— అమెరికన్ విదేశాంగ ఉపమంత్రి శ్రీ ఫిలిప్పు టాల్‌బాట్ ఈవారంలో ఇండియా పాకిస్తాన్‌లను సందర్శిస్తున్న సందర్భాన మధ్యవర్తిత్వానికి పాకిస్తాన్ క్రొత్తప్రయత్నం చెయ్యవచ్చునని తోస్తున్నది. అమెరికా కాశ్మీరు విషయంలో మధ్యవర్తిత్వానికి సుముఖంగావుంది. ఇటీవలి భద్రతాసంఘ సమావేశంలో మధ్యవర్తిత్వానికి 'సుహృద్భావసాధనకు' ఆట్టే తేడాలేదని నిరూపించడానికి ప్రయత్నించింది. అమెరికా కోరడంవల్లనే శ్రీ చౌ — ఎన్ లై రాకకు తాపంత ప్రాముఖ్యం యివ్వ లేదనిపాకిస్తాన్‌వారు అప్పుడే ప్రచారం ప్రారంభించారు.

1947లో ఒక తమాషావల్లనే కాశ్మీరును పాకిస్తాన్‌నష్టపడిందంటూ యిటీవల సంపాదకీయం వ్రాసిన 'న్యూయార్కు టైమ్సు' నేడు చాల కాలంఉత్తరహిందూస్థానంలో నివసించి అమెరికా తిరిగి వెళ్ళిన రెవరెండ్ జేమ్సు ఆల్టర్ అనేమిషనరీ వ్రాసిన లేఖను ప్రచురించింది.

దీనికి బదులుగా ఆక్షేపణచెబుతూ ఆలా అనడం పాకిస్తాన్ వాదాన్ని ఆమోదించడమేకాగలదన్నారు. పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్‌ల మధ్య సరిహద్దునుంచి ముస్లిమ్ కొండజాతులవారు కాశ్మీర్‌పై దాడి జరిపినపుడే అది ఇండియాకుచేరిందన్నారు.

అనవసరమైన అవాస్తవికమైన [illegible] దానికి సిద్ధపడక అమెరికా ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య పరస్పర విశ్వాసం పెంపొందించడానికి కృషి చెయ్యాలన్నారు.

బెస్తల నిజాయితీ

మద్రాసు, మార్చి 5:— నగరంలోని ముగ్గురు బెస్తవారు తమ నిజాయితీతో ఒక్కొకరు రెండువేల రూపాయల బహుమతిని సంపాదించిన ఉదంతం ఇక్కడ తెలియవచ్చింది. ఈ బెస్తవారు సముద్రంలో చేపలవేటకు వెళ్ళగా అక్కడ వారికి ఒకపెట్టె దొరికింది. అందులో 473 చేతి గడియారాలు, వజ్రాలు వున్నాయి. లక్షరూపాయల విలువచేసే వస్తువులున్న ఈ పెట్టెను వారు పోలీసులకు అందజేశారు. ఈ సంఘటన గతనవంబరులో జరిగింది.

భారతప్రభుత్వం ఈ ముగ్గురు బెస్తవారికి ఒక్కొకరికి రెండువేలరూపాయల నగదు బహుమతిని మంజూరు చేసింది. పోలీసు కమిషనర్ శ్రీ అరుళ్ ఈ నగదు బహుమతిని గతశనివారంనాడు బెస్తవారికి ఇచ్చారు.

'ముస్లింలు కానివారిని వెళ్లగొట్టడమే పాకిస్తాన్ ప్రభుత్వ విధానం'

శరణార్థులతో చర్చల అనంతరం కేంద్రమంత్రి ఖన్నా ప్రకటన

గౌహతి, మార్చి 5:— సరిహద్దు ప్రాంతాలలో కేవలం ముస్లింలు మాత్రమే నివసించాలని పాకిస్తాన్ ప్రభుత్వం ఒకవిధానంగా పెట్టుకున్నట్లు కనుపిస్తున్నదని కేంద్ర పునరావాస వ్యవహారాలమంత్రి నిన్న ఇక్కడ తెలియజేశారు.

ఒక్కముస్లింతప్ప, అక్కడ నివసించేతక్కిన హిందువులు, క్రైస్తవులు అందరినీ వెడలగొట్టడానికే పాకిస్తాన్ ప్రభుత్వం సంకల్పించుకున్నదని ఆయన అన్నారు.

శ్రీ ఖన్నా నిన్న ఇక్కడ ఒక పత్రికావిలేఖరుల సమావేశంలో ప్రసంగించారు.

తూర్పుపాకిస్తాన్‌నుంచి వచ్చిన శరణార్థులతో గత మూడురోజులుగా సుదీర్ఘమైన చర్చలు జరిపినపిమ్మట తాను పాకిస్తాన్ విధానం విషయంలో ఇట్టినిర్ణయానికి వచ్చానని ఆయన తెలియజేశారు.

భద్రతా సంఘానికి త్వరలోనే ఇండియా లేఖ

న్యూయార్కు, మార్చి 5:— ఇండియా పాకిస్తాన్ సమస్యను చర్చించడానికి భద్రతా సంఘం తిరిగి సమావేశం కావాలని పాకిస్తాన్ కావించిన ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ ఇండియా త్వరలోనే భద్రతాసంఘానికొక లేఖ వ్రాయగలదని తెలియవస్తున్నది. ఇండియా వ్యతిరేకించినప్పటికీ, పశ్చిమరాజ్యాలు అదనుచూచి, పాకిస్తాన్‌ను బలపరుచులాయి కనుక, భద్రతాసంఘం సమావేశం జరుగగలదని పి. టి. ఐ. విలేఖరి శ్రీ రాఘవన్ వూహిస్తున్నారు.

ప్రస్తుతం భద్రతాసంఘానికి అధ్యక్షుడుగా నున్న కొమింటాంగ్ చైనా ప్రతినిధి లియూ, ఇండియా, పాక్‌ల అభిప్రాయాలు తెలుసుకొన్నాక భద్రతాసంఘం సభ్యులతో సంప్రతిస్తారు.

పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ భుట్టో, వచ్చేవారం ఇచ్చటకువచ్చి బ్రిటన్, అమెరికా ప్రతినిధులతో మంతనాలు జరుపుతారు. భద్రతా సంఘ సమావేశం స్వల్పకాలవ్యవధితో వాయిదా పడినదని, కాగా ఆనాటి సమావేశంలో ఇకముందు జరుగనున్న సమావేశం ఒకభాగమేతప్ప, ప్రత్యేక సమావేశంకాదని, పాకిస్తాన్ వాదిస్తుందని, దీనిని బ్రిటన్, అమెరికాలు సమర్థిస్తాయని తెలియవచ్చింది. చైనా ప్రధాని చౌ ఎన్—లై, కాశ్మీర్ విషయంలో పాకిస్తాన్‌ను పూర్తిగా సమర్థించడం, బోడిద్దుకు పోట్లుమన్పినట్లు అయినదని, కాగా తనను బ్రిటన్, అమెరికాలు బలపరచకపోతే, తాను కమ్యూనిస్టు చైనాకు మరింతదగ్గరకు జరిగి కూర్చుంటానని పాకిస్తాన్, బ్రిటన్, అమెరికాలను బుకాయిస్తున్నదని ఎరుకపడుతున్నది.

పాకిస్తాన్‌లో తనకు సైనికస్థావరాలుఅవసరం కనుక, సోవియట్ యూనియన్, తీరా సమయానికి ఇండియాను బలపరుస్తూ వీటో ప్రయోగించదనే అభిప్రాయం తనకు ఏర్పడడం వల్ల అమెరికా పాకిస్తాన్‌ను బలపరుస్తుందట.

గుత్తాధికార ధోరణులపై విచారణకు కమిషన్

లోకసభలో చర్చ సందర్భంగా సభ్యుల భిన్నాభిప్రాయాలు

న్యూఢిల్లీ, మార్చి 5:—

సాధారణ బడ్జెట్‌పై నిన్న లోకసభలో తిరిగి చర్చ కొనసాగిన సందర్భంలో శ్రీ ఎస్. ఎం. బెనర్జీ (ఇండి) మాటాడుతూ బ్యాంకులను త్వరితగతిని జాతీయం చేయాలని, అన్ని ఎనుముల వ్యాపారకాన్ని ప్రభుత్వం నిర్వహించేపద్ధతిని ప్రవేశపెటాలని కోరారు.

నిర్బంధ పొదుపు పథకాన్ని రద్దుచేయుడం పట్ల శ్రీ బెనర్జీ తన హర్షాన్ని వెల్లిబుచ్చారు. అయితే ప్రజలుతాము డిపాజిట్ చేసినసొమ్మును తమ ఇష్టంవచ్చినపుడు తిరిగి తీసుకునే అవకాశం కల్పించాలని ఆయన సూచించారు.

గుత్తాధిపత్య ధోరణులు పెరిగిపోవడంపట్ల విచారణ జరపడానికి ఒకకమిషన్ నియమించడం సముచితమైనదిగా తన దృష్టికి తోచడంలేదనిఆయన అన్నారు. ఈ విషయంలో జస్టిస్ వివియన్‌బోస్, ప్రొఫెసర్ మహలనోబిస్‌ల అధ్యక్షత అనేక కమిషన్‌లు, సంఘాలు ఇప్పటికే పరిశీలన జరపడం జరిగినదని, వాస్తవాలు అంత స్పష్టంగా కనుపిస్తున్నప్పుడు మరల విచారణకు ఒక కమిషన్ నియమించవలసిన ఆగత్యం తనకు కనుపించడంలేదని ఆయన తెలియజేశారు.

శ్రీ ఆర్. ఆర్. మొరార్కా (కాంగ్రెస్) మాట్లాడుతూ, ఆర్థికమంత్రి బడ్జెట్‌ను రూపొందించడంలో మొత్తంమీద ప్రశంసనీయమైన చాకచక్యాన్నే ప్రదర్శించారని అన్నారు.

మరణసుంకం బాగా హెచ్చించడంపట్ల శ్రీ మొరార్కా తన అసమ్మతిని వ్యక్తపరిచారు. వినియోగదారులు వస్తువుల ఉత్పత్తిని పెంచడానికి ఆర్థికమంత్రి ఎట్టి నిర్దిష్టమైన ప్రతిపాదన చేయలేదని ఆయన అన్నారు. ప్రజానిధులను వినియోగించడంలో వృధావ్యయం బోలెడు అవుతున్నదని విమర్శించారు.

పి. ఎస్. పి. వర్గ నాయకుడు శ్రీ ఎస్. ఎన్. ద్వివేది మాట్లాడుతూ, పరిపాలనలో దుర్వ్యయాన్ని, ఉన్నతస్థానాలలో అవినీతిని తొలగించడానికి ప్రభుత్వం ఎట్టిచర్యలు తీసుకోకపోవడం వల్ల ప్రజాబాహుళ్యంలో నానాటికి వ్యతిరేకత పెరుగుతున్నదని తెలియజేశారు. అట్టిచర్యలు గైకొనకపో ప్రజానీకంలో అసంతృప్తి మిక్కుటమై అది ఏనాడో పెద్దపెట్టున బయటపడవచ్చునని, పన్నులు చెల్లించమని కూడా వారు చెప్పవచ్చునని హెచ్చరించారు.

రాష్ట్ర గవర్నర్ల పదవులు రద్దుచేయాలని కూడా శ్రీ ద్వివేదీ కోరారు. ఎన్నికలలో వోడిపోయిన కాంగ్రెస్‌వాదులు లేదా తమ రాష్ట్రాలలో రాజకీయాలనుండి విరమించినవారు ఎక్కువగా గవర్నర్‌పదవులలో ఉండడం జరుగుతున్నదని, ఇది అభిలషణీయంకాదని ఆయన అన్నారు.

బడ్జెట్‌లో ప్రతిపాదించిన కొన్ని చర్యలు గుత్తాధికార ధోరణులను మరింతగా బలపరుస్తున్నవని శ్రీ ద్వివేదీ విమర్శించారు.

శ్రీ సేట్ గోవిందదాస్ (కాంగ్రెస్) మాట్లాడుతూ బడ్జెట్ ప్రతిపాదనలపట్ల హర్షాన్ని వెలిబుచ్చారు.

డాక్టర్ ఎల్. ఎం. సింఘ్వీ (ఇండి) మాట్లాడుతూ గుత్తాధికారధోరణుల విషయంలో విచారణ జరపడానికి ఒక కమిషన్ ఏర్పాటు హర్షదాయకమేనని అన్నారు.

కంపెనీలాభాలపై సర్‌టాక్సును తగ్గించాలని, డివిడెండ్‌టాక్సును తొలగించాలని ఆయన కోరారు.

ద్రవ్యోల్బణాన్ని అరికట్టాలని, భయంకరంగా పెరిగిపోతున్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని ఆయన సూచించారు.

శ్రీ శంకరరావుమూర్ (కాంగ్రెస్), శ్రీ స్వామీ దాజీ (కమ్యూ), శ్రీ కమలనారాయణ్ బజాజ్ (కాంగ్రెస్), శ్రీ ఎం. ఎస్. అనే (కాంగ్రె), శ్రీ విజయరాజే (స్వతంత్ర), శ్రీ మానసింగ్ పటేల్ (కాంగ్రెస్) బడ్జెట్‌పై జరిగిన చర్చలో పాల్గొన్నారు.

రాజమండ్రిలో సత్యాగ్రహం

జిలా సత్యాగ్రహ సమితిచే

రాజమండ్రి, మార్చి 5:—పెద్దాపురంనుంచి శ్రీరాళ్ళపల్లి సూర్యనారాయణ, మురమండనుంచి శ్రీ ఈదర వెంకటరాయ చౌదరి, ఏలేశ్వరంనుంచి పర్లంకి సింహాచలం నేడు ఇక్కడ సబ్ కలెక్టర్ ఆఫీసువద్ద సత్యాగ్రహం చేశారు.

తూర్పు గోదావరిజిల్లా సత్యాగ్రహ సమితి అధ్వర్యాన మరొక సత్యాగ్రహ దళం వీరితో కలిసింది. వీరిలో శ్రీయుతులు శ్రీ పైండా వెంకటు నారాయణ(మాజీ యం. పి. కాకినాడ, ఈదర కొండలరావు (రాజానగరం పంచాయితీ అధ్యక్షుడు), వి. ఎల్. ఎన్. వెంకట రామయ్య (మున్సిపల్ జనసంఘ కౌన్సిలర్) శ్రీ పెండ్యాల సత్యం, శ్రీ బి. ఎన్.ఆర్. శర్మ కూడా వున్నారు. పోలీసు కావలా వుంచబడింది. (మ. వి)

మద్రాసుకు టాల్బట్ రాక

(మన విలేఖరి)

మద్రాసు, మార్చి 4:— అమెరికన్ విదేశాంగ ఉపమంత్రి (దూరప్రాచ్య వ్యవహారాలశాఖ) శ్రీ ఫిలిప్ టాల్బట్ కొలంబో నుంచి మార్చి ఆరవ తేదీన ఇక్కడికి వస్తారు. ఆనాడే త్రివేండ్రం నుంచి ఇండియాలోని అమెరికా రాయబారి శ్రీ చెస్టర్ బౌల్స్ వస్తారు.

ఉభయులు ఆ సాయంత్రం విమానంలో ఢిల్లీకి వెడతారు.

సభలు-సమావేశాలు

అవతార్ మెహర్‌బాబా 70వ జన్మదినోత్సవము రి 6—3—1964 వ తేదీ శుక్రవారము సాయంత్రము 6—30 గంటలకు సత్యనారాయణపురం వాగిరాలవారివీధిలోని శ్రీ కూనపురెడ్డి రామకృష్ణారావుగారి యింటిలో జరుగుతుంది. శ్రీ ఎవకా రామారావుగారు ఉపన్యసిస్తారు.

నదీజలాలపై లేనిపోని గడబిడ తగదు

మైసూరుమంత్రి హితవు

బెంగుళూరు, మార్చి 5:— నదీజలాల నేవిధంగా ఉపయోగించుకోవాలి, డామ్‌లు ఎచ్చట నిర్మించాలి. అనే సమస్యలను నిపుణులకు విడిచిపెట్టి అనవసరమైన వాదోపవాదాలకు స్వస్తి చెప్పవలసినదిగా నిన్న మైసూరు అసెంబ్లీలో చర్చకు సమాధానమిస్తూ ఇరిగేషన్‌మంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ ప్రతిపక్షాలకు సలహాయిచ్చారు.

కృష్ణానదిపై ఒకటి రెండు కోట్లు ఖర్చుకాగల ఆల్మట్టి, నారాయణపూర్ డామ్‌లకు సాంకేతికానుమతి లభించినదని, పునాదిరాయిత్వరలోనే వేయగలమని, కేంద్ర ఇరిగేషన్‌మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు త్వరలోనే ప్రాజెక్టుస్థలాలను చూస్తారని ఆయన అన్నారు.

విజ్ఞానశాస్త్రాలపై ఇంగ్లీషులో పాఠ్యగ్రంథాలు

ప్రాంతీయభాషలలో అనువాదానికి రాష్ట్రాలకు పంపుతున్నట్లు రాజ్యసభలో శ్రీ చాగ్లా ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 4:—

విజ్ఞానశాస్త్రాలకు సంబంధించిన పాఠ్యగ్రంథాలను ఇంగ్లీషులో ఒక ప్రత్యేకసంఘం తయారుచేస్తున్నదని వీటిని ప్రాంతీయభాషలలోనికి తర్జుమాచేయడానికి వివిధరాష్ట్రాలకు పంపడం జరుగుతున్నదని కేంద్రవిద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా నేడు రాజ్యసభలో తెలియజేశారు.

శ్రీ బి. ఎన్. భార్గవా అడిగినప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి విజ్ఞానశాస్త్రాలను హిందీ ద్వారా బోధించగలమా లేదా అన్నవిషయం చాల పెద్దప్రశ్న అని అన్నారు. మనకు అత్యున్నతమైన అత్యుత్తమ ఆంగ్లగ్రంథాలను తర్జుమాచేసి హిందీ పాఠ్యగ్రంథాలు రూపొందింపజేయడానికి కౌన్సిల్ శాయశక్తులా ప్రయత్నిస్తున్నాదని తెలియజేశారు. ప్రాంతీయభాషల గ్రంథాల ప్రచురణను ప్రభుత్వ[illegible] న్నదని [illegible] అన్నారు.

విజ్ఞానశాస్త్ర, సాంకేతికపరి[illegible] దించిన సంఘం కొన్ని నిఘంటువులను [illegible] చేసిందని, ఆదేపదజాలం హిందీవ్వ[illegible] యోగించినట్లయితే హిందీయావద్దారా[illegible] విధంగా ఉండగలదని ఆయన వివరించారు.

పాఠ్యగ్రంథాలలోని చిత్రాలు అన్నిభాషా గ్రంథాలలోను ఒకటిగా ఉండేటట్లుచేసి, తద్వారా చిత్రాలు లక్షలాదిగా ముద్రించడానికి గ్రంథాలు చౌకగా ఉండేటట్లుచూడడానికి ప్రయత్నిస్తున్నారా అని శ్రీ టి. ఎస్. ఏ. చెట్టియార్ ప్రశ్నించగా అందుకుమంత్రి, తాము ఈ సూచనను విద్యా మంత్రిత్వశాఖ గ్రంథాల తయారీ అధికారులకు తెలియపర్చగలమని అన్నారు.

విజ్ఞానశాస్త్ర విషయాలను విశ్వవిద్యాలయ స్థాయిలో నిరవధికంగా ఆంగ్లేయభాషలో బోధించడం ప్రభుత్వవిధానంకాదు కదా అని డాక్టర్ గోపాల్‌సింగ్ ప్రశ్నించారు.

శ్రీ చాగ్లా అందుకు సమాధానమిస్తూ విద్యార్థులకుఅత్యుత్తమమైనశాస్త్రవిద్యలభించేటట్లుచూడడమే భారతప్రభుత్వవిధానమని తెలియజేశారు. విజ్ఞానశాస్త్రవిద్య ఈనాడు ఇంగ్లీషుభాషలోనే లభిస్తున్నది కనుక మనం దానిని ఇంగ్లీషులోనే బోధించవలసి ఉన్నదని, అయితే దానిని భారతీయభాషలలో బోధించడానికి సాధ్యమయ్యే సమయం రాగలదని తాను ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

దొంగపాఠ్యగ్రంథాలు తయారు కాకుండా చూడడానికి ప్రభుత్వం ఏమిచర్యలు గైకొన్నదని డాక్టర్ శ్రీమతి సీతాపరమానంద్ ప్రశ్నించారు.

శ్రీ చాగ్లా సమాధానమిస్తూ పాఠ్యగ్రంథాల సమస్య చాలతీవ్రమైనదని అన్నారు. విద్య రాష్ట్రాలకు సంబంధించిన విషయమని, ఈ విషయంలో రాష్ట్రాలకు సలహా ఇవ్వగలమే కాని ఒత్తిడిచేయజాలమని ఆయన వివరించారు. రాష్ట్రాలకు అవసరమైన ధనం, నిఘంటువులు పాఠ్యగ్రంథాలు అందజేయగలమని, వాటిని సద్వినియోగం చేసుకోవలసినది రాష్ట్రాలేనని ఆయన స్పష్టంచేశారు.

శ్రీ గోరా ప్రకటన

హైదరాబాద్, మార్చి 5:— మార్చి 5వతేదీనుంచి జాతీయ సత్యాగ్రహసమితి ప్రారంభించే సత్యాగ్రహ ఉద్యమాన్ని హర్షిస్తూ శ్రీ గోరా నిన్న ఒక ప్రకటనచేశారు.

వాంకీ, (దక్షిణ రొడీషియా), మార్చి 5:— ఆఫ్రికా గని కార్మికులు సమ్మెచేస్తున్న వాంకీ బొగ్గు గనులవద్ద నిన్న పోలీసులు కాల్పులు జరిపారు. తత్ఫలితంగా సమ్మె నాయకుడు గాయపడ్డాడు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రాంతంలో మ్యూజియం

—అసెంబ్లీలో విద్యామంత్రి ప్రకటన

హైదరాబాద్, మార్చి 5:—

ఏలేశ్వరం త్రవ్వకాలలో బయట పడిన పురావస్తువులను ప్రదర్శించే నిమిత్తం నాగార్జునసాగర్ ప్రాంతంలో చక్కని మ్యూజియం నెలకొల్పడానికి ప్రభుత్వం సంకల్పించినదని విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు నేడు అసెంబ్లీలో శ్రీ పి. రాజగోపాలనాయుడు [స్వతంత్ర] వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రకటించారు.

కృష్ణానది ఎడమకట్టుకు అనుకుని హైదరాబాద్‌రోడ్డు, మ్యానర్క్యూట్‌హౌస్ ఆవరణ మధ్య మూడువేలచదరపుగజాలు దీనికిగాను నిర్ణయించామని, అయితే టౌన్‌షిప్‌కమిటీ ఇంకా దీనిని కేటాయించవలసిఉన్నదని మంత్రి వివరించారు.

శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్, శ్రీ ధాట్రం శ్రీరామమూర్తి (కాంగ్రెస్) వేసిన ప్రశ్నలకు సమాధానమిస్తూ బేసిక్‌విద్యపై ప్రతాపసింగ్ కైరాన్ కమిటి నివేదిక ప్రభుత్వానికి అందలేదని, బేసిక్‌విద్యే నేడు దేశానికి అవసరమని మంత్రి చెప్పారు.

అయితే అనుకున్నపద్ధతిలో బేసిక్ విద్యాపథకాన్ని జయప్రదంగా, అభివృద్ధికరంగా అమలు పరచడం జరగలేదని మంత్రి అంగీకరించారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదంగా అమలుజరపడాన్ని గురించి ప్రభుత్వం యోచిస్తున్నదని చెప్పారు.

సాహిత్య, సంగీత నాటక, లలితకళా అకాడమీలు

శ్రీ జి. పి. కొండయ్య (కాంగ్రెస్) వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ సాహిత్య, సంగీత నాటక, లలితకళ అకాడమీలు మూడు కలవనీ, ఒక్కొక్క అకాడమీకి ప్రభుత్వం సాలుకు లక్ష రూపాయలను మంజూరు చేస్తున్నదనీ, 1962—63 లో లలితకళా అకాడమీకి రు52,600లు గ్రాంటుమాత్రం ఒసంగబడినదనీ మంత్రి తెలియజేశారు.

శ్రీ ఏ. సర్వేశ్వరరావు: సాహిత్య అకాడమీ కార్యక్రమాలు నూటికియాభైవంతులమేరకైనా సాధింపబడలేదని విమర్శిస్తున్నారని ప్రభుత్వానికి తెలుసునా? ఈ విషయాన్ని గురించి వార్తాపత్రికలలో అనేకవ్యాసాలు ప్రకటింపబడ్డాయి.

మంత్రి: అవును. దానినిగురించినవిమర్శ ఉన్నది. అయితే అట్టివిమర్శ సాహిత్యరంగంలో సామాన్యమే. నేను ఒక్కటిమాత్రం చెప్పగలను. శ్రీ గోపాలరెడ్డి అధ్యక్షతను సాహిత్య అకాడమీ మంచి కృషిచేస్తున్నది.

రాష్ట్ర సైన్సు అకాడమీ

ఇటీవలనే నెలకొల్పబడిన రాష్ట్ర సైన్సు అకాడమీకి కేంద్రప్రభుత్వం ఆర్థికసహాయం చేయడానికి సంకల్పించనూలేదు, వాగ్దానం చేయనూలేదు అని విద్యామంత్రి అసెంబ్లీలో శ్రీ సర్వేశ్వరరావు, శ్రీ వావిలాలగోపాలకృష్ణయ్య వేసిన ప్రశ్నలకు సమాధానమిస్తూ చెప్పారు.

శ్రీ ఏ. రామచంద్రారెడ్డి (పి. డి. ఎల్. ఎఫ్) వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ సిర్‌పూర్ పేపర్‌మిల్లుల, సర్‌సిల్కు కంపెనీల నిర్వహణను 1953 మార్చి 3 వ తేదీన బిర్లా బ్రదర్స్‌కు అప్పగించడం జరిగిందనీ, సిర్‌పూర్‌మిల్లులలో ప్రభుత్వవాటా ధనం రు 33.64 లక్షలనీ, సర్‌సిల్కు కంపెనీలో ప్రభుత్వ వాటాధనం రు 18 లక్షలని పరిశ్రమలమంత్రి డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య తెలియజేశారు.

వెనుకబడిన కులాలు

శ్రీ పి. సత్యనారాయణ వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ ''అగముడియన్'' కులం ఆంధ్రప్రాంతంలో వెనుకబడిన కులంగా ఇంతకితమే ఎంచబడుతున్నదనీ, ''వస్స'' కులాన్ని షెడ్యూలుకులాల జాబితాలో చేర్చవలసిందిగా కేంద్రానికి సిఫారసుచేయడం జరిగినదని సాంఘిక సంక్షేమమంత్రి శ్రీ అప్పారావు తెలియజేశారు.

స్థలం, లేక, భవనాలు లేక రెంటి విలువ ననుసరించి మునిసిపల్ కౌన్సిల్ నిర్ణయించే తరగతుల నాధారంచేసుకుని ఆస్తిపన్ను విధించడానికి క్రిందటి నవంబరునెలలో ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ బిల్లులో అవకాశం కల్పించబడినదనిమునిసిపల్ పరిపాలన శాఖమంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య నేడుశాసనసభలో డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు వేసినప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు. ఈ క్లాజు అన్ని తరగతుల మునిసిపాలిటీలకు వర్తిస్తుంది.

అవినీతికి పాల్పడిన ఉద్యోగికి రక్షణ

పంచాయితీరాజ్ వ్యవహారాల మంత్రిపై శాసన సభలో ఆరోపణలు

హైదరాబాద్, మార్చి 4:— నేడు శాసనసభలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ విఠల్‌రెడ్డి నిన్నటి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, వైద్య కేంద్రాలలో ఔషధాలు లేనందువల్ల, అవి విస్తులమ్మిపోతున్నవన్నారు. ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ వందేమాతరం రామచంద్రరావు ప్రసంగిస్తూ ప్రజాస్వామ్యంపేరట చెప్పరాని దురాగతాలు జరుగుతున్నాయని, పంచాయతీ రాజ్ ప్రజాస్వామికమైనదని చెప్పబడుతున్నప్పటికీ, పంచాయతీరాజ్ మంత్రిని, పాకిస్తాన్‌కు చెందిన శ్రీ ఆయూబ్‌ఖాన్‌తో పరిపోల్చవచ్చునని ఆయన అన్నారు. ఆయన ఒకసారి ఒకానొక బి. డి. వోను ''దగుల్బాజీ'' అన్నారని, ఇలా అనడంవల్ల ఆయన్ని ఆయూబ్‌ఖాన్‌తో సరిపోల్చవచ్చునని శ్రీ రామచంద్రరావు తనమాటను సమర్థించుకొన్నారు.

పక్షుల అమ్మకం

మంత్రి పక్షులపెంపకపు క్షేత్రాన్ని వదులుతున్నారని, లాల్‌పేటలోని ప్లానింగ్‌శాఖకు పక్షులు విక్రయింపబడ్డాయని, తన నియోజకవర్గంలోని ప్రజల కష్టాలను తెలియచేయాలని తానెన్నిసార్లు ప్రయత్నించినా, మంత్రిదర్శనం లభ్యంకాలేదని ఆయన ఆరోపించారు.

ఒకవ్యక్తిపైగల అవినీతిచర్యల ఆరోపణలను విచారణచేసి కలెక్టరు అందచేసిన నివేదికను మంత్రి శాసనసభకు అందచేయలేదని, దీనికి కారణం ఆ వ్యక్తి మంత్రికి బంధువుకావడమే అని ఆయన అన్నారు.

అప్పుడు ఒక కాంగ్రెస్ సభ్యుడు: మంత్రిపై సభ్యుడు ఈవిధంగా ఆరోపణలు చేయవచ్చునా అని ఒక అభ్యంతరం లేవదీశారు.

కాంగ్రెసుసభ్యుడు శ్రీ భాగారెడ్డి ప్రసంగిస్తూ పంచాయతీరాజ్ విషయంలో ఆంధ్రప్రదేశ్ ఇతరరాష్ట్రాలకు ఆదర్శప్రాయం కాగలిగినదని, గ్రామప్రజల అభివృద్ధికి పంచాయతీరాజ్ చాలతోడ్పడిందని అన్నారు. కమ్యూనిస్టు సభ్యురాలు శ్రీమతి ఎ. కమలాదేవి మాట్లాడుతూ, లోపాలన్నింటికీ కేవలం మంత్రి ఒక్కరే కారణమని తా ననుకోనని, వయోజనవిద్యకు కేటాయించిన ధనం ఇతరత్రా ఖర్చుపెట్టబడుతున్నదని ఉపాధ్యాయినులుగా ముఖ్యసేవికలను నియమించాలని, మహిళాసంఘాలు, కార్యక్రమాలను ఏర్పాటుచేయాలని సూచించారు.

ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ వీరరాఘవరావు మాట్లాడుతూ, సమితుల అధ్యక్షులు చాలమంది కలెక్టర్ల ఉత్తర్వులను అమలుపరచడంలేదని, పంచాయతీ అధ్యక్షుల ఎన్నిక సరాసరి ఎన్నికలవల్ల జరగాలని సూచించారు. కాంగ్రెస్ సభ్యుడు శ్రీ విజయరంగారావు, పంచాయతీలలో అనవసరంగా ప్రభుత్వం జోక్యంకలిగించుకోరాదన్నారు. కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పి. వి. శివయ్య ప్రసంగిస్తూ సమితి ఉద్యోగులపై పూర్తి అజమాయిషీచేయుటకు సమితి అధ్యక్షులకు అవకాశం యివ్వడంవల్ల, ఉద్యోగులు, ఆ అధ్యక్షుల కనుసన్నలలో మెలగకతప్పని పరిస్థితి కలుగుతున్నదని అన్నారు. మానవశక్తిని వినియోగించడానికి పైలటు ప్రాజెక్టులు ప్రారంభమైనప్పటికీ, అవి చేస్తున్న పని హాస్యాస్పదం అని ఆయన విమర్శించారు.

కాంగ్రెస్‌సభ్యుడు శ్రీ రామయ్య చౌదరి ప్రసంగిస్తూ పంచాయతీ సమితుల అధ్యక్షులు, పాఠశాలోపాధ్యాయులపై, విద్యార్థులపై తమ అధికారాన్ని చలాయిస్తున్నారని అన్నారు. ఒక బి. డి. వోను మంత్రి ''దగుల్బాజీ'' అన్నట్లుగా కావించబడిన ఆరోపణ నిజంకాదని, అనాటి సమావేశానికి తాను అధ్యక్షతవహించానని, కనుక ఒకతెలుగు వారపత్రిక కావించిన ఆరోపణ అబద్ధమని ఆయన అన్నారు.

శ్రీ ఎస్. జగన్నాథం (స్వతంత్ర) తమ ప్రసంగంలో యిలా అన్నారు:

సమితితో సహకరించడంలేదు

విధానాలు, సమాచార వివరాలు, ముందువెనకలు అన్నీ ప్రభుత్వమే స్వయంగా నిర్ణయించడానికి పూనుకోవడంవల్ల పంచాయితీరాజ్ ద్వారా నిజమైన వికేంద్రీకరణ ప్రయోగం జరుగడం లేదు. ఏ పని ముందూ, ఏ పని వెనుక అనే విషయాన్ని నిర్ణయించే అధికారం సమితులకు, పంచాయితీలకే ఉండాలి. వ్యవసాయశాఖ తప్ప మరే ప్రభుత్వ శాఖ సమితుల కార్యకలాపాలతో తమ కార్యకలాపాలను సమన్వయించడంగాని, సహకరించడంగాని చేయడం లేదు.

ట్రైనింగు పొందని ఉపాధ్యాయులను నియమించే విషయంలో విద్యాశాఖవారు సమితులతో ఏమాత్రం సహకరించడం లేదు. ఒక పెద్ద పద్దుమండి మరొక పెద్ద పద్దుకు నిధుల తరలింపుకు ప్రభుత్వం అనుమతించాలి. అట్టి తరలింపును కోరుతూ, పెట్టిన దరఖాస్తులు వెంటనే మంజూరు కావడం లేదు. విస్తరణాధికారులు బ్లాక్ డెవలెప్‌మెంటు అధికారుల అదుపాజ్ఞలలో ఉండకపోవడంవల్ల ఎక్కడివక్కడగాగిపోతోంది. అదికాక చీటికి మాటికీ మార్పులను ఆదేశిస్తూ, వచ్చే ప్రభుత్వ ఉత్తరువులవల్ల కూడా పని మందగిస్తోంది. డబ్బు సకాలానికి అందకపోవడంవల్ల కూడా సమితులు అని పెట్టుకున్న లక్ష్యాలను చేరలేకపోతున్నాయి.

మూసారమ్‌పేట పంచాయితీ జీపు మరమ్మత్తు నిమిత్తం గత అయిదేండ్లలోనూ రూ. 12,000 ఖర్చైంది. ఇంకో రెండువేలు పెడితే క్రొత్త జీపే వచ్చేది. పదేళ్ళు కాకముందు జీపును పనికిరాదని తీర్మానించరాదని ఒక ప్రభుత్వ ఉత్తర్వు వుంది. అందువల్ల రూ. 12,000 ఖర్చుపెట్టినా సమితి వూగిసలాడే ఆతుకులబొంత జీపుతోనే కాలక్షేపం చేయాల్సి వచ్చింది. గ్రామీణ స్వచ్ఛంద సేవాదళం కాగితంమీద తప్ప మరెక్కడా కనపించడం లేదు. అందుకోసం కేటాయించిన నిధులను మంచినీటి సరఫరా పథకాలకు తరలించడం మంచిది.

హరిజనవాటికలు—మురికి కూపాలు

పంచాయితీరాజ్ పథకాలవల్ల చాల గ్రామాలకు ఉపశాఖలు అమరినమాట నిజమేనుగాని ఇప్పటికీ, యీ అభివృద్ధి హరిజనవాడల దగ్గరకు వచ్చేటప్పటికి చమత్కారంగా అదృశ్యమైపోయింది అని శ్రీ సి. గంగిసెట్టి (కాంగ్రెసు) చర్చలో పాల్గొంటూ అన్నారు. ఆయన యింకా యిలా అన్నారు:

''హరిజన వాటికలు యింకా మురికి కూపాలుగానే వుంటున్నాయి. పంచాయితీలను రెండుగా విభజించేటప్పుడు కేవలం జనాభా ప్రాతిపదికనేకాక ఆర్థిక సౌష్ఠవాన్ని కూడా దృష్టిలో ఉంచుకోవాలి. కొందరు స్వార్థపరుల సూచనలపై కొమరిగిరి పంచాయితీని విభజించడానికి తలపెట్టినట్లు తెలుస్తున్నది. ఈ ప్రయత్నాన్ని విరమించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆళ్ళవరం నియోజకవర్గంలో 5 వంతెనలు కడితే 38 గ్రామాలమధ్య చక్కని రాకపోకల సౌకర్యాలు ఏర్పడగలవు.

ప్రభుత్వ సమాచార సేకరణలో తప్పులు

''కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జరిపిన ఆర్థిక సాంఘిక రంగ ఫోటోగ్రాఫులన్నీ చాలవరకు తప్పులతడకలు. ఇందులో ఏ ఒక్కటీ గ్రామీణ ధరల సూచికను యివ్వలేదు. సమాజాభివృద్ధి కార్యక్రమం అంతా కొంతమంది గుత్తదారుల కైవసమైంది. డబ్బు మంజూరు కావడమే ఎంతో ఆలస్యంగాగాని జరుగదు. మంజూరైన డబ్బు సక్రమంగా పంపకం కాదు. మన వికేంద్రీకరణ కొత్తరకం భూస్వామ్యంగా తయారైంది. సిబ్బంది ఖర్చు తగ్గింపుకోసం బ్లాకుల సంఖ్యను తగ్గించాలని ప్రభుత్వం యిప్పటికైనా గుర్తించినందుకు నాకు చాలా ఆనందంగా ఉంది.'' అని స్వతంత్ర సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య చర్చలో పాల్గొంటూ అన్నారు.

చక్కెర ఫ్యాక్టరీలు - చక్కని రోడ్లు

''రాష్ట్రంలోని 18 చక్కెర ఫ్యాక్టరీలవల్ల పంచదార సెస్సు విధులకు రూ. 125 లక్షల రూపాయలు జమపడుతోంది. కానీ, ఫ్యాక్టరీ ప్రాంతంలో వేయవలసిన రోడ్లకోసం ప్రభుత్వం 40 లక్షల రూపాయలు మాత్రమే కేటాయించింది. ఇది చాలా తక్కువ మొత్తం. కనీసం 70 శాతమన్నా రోడ్ల నిర్మాణానికి కేటాయించాలి. రోడ్లు సరిగా లేకపోవడంవల్ల చెరుకు ఉత్పత్తిదారులు చాలా యిబ్బంది పడుతున్నారని కాంగ్రెసు సభ్యుడు శ్రీ కాకాని వెంకటరత్నం తమ ప్రసంగంలో తెలియజేశారు.

శ్రీ వెంకటరత్నం యింకా ఈ క్రింది విషయాలను ప్రభుత్వ దృష్టికి తెచ్చారు.

''పంచాయితీరాజ్ ఎన్నికల తేదీలలో మార్పు చేయరాదు. కాని, వోటరుల జాబితాలలో మార్పులు, చేర్పులు చేయడానికి ఒక కాలపరిమితి నిర్ణయించాలి. తృతీయ ప్రణాళికా కాలంలో మంచినీటి సరఫరా పథకాల క్రింద ప్రభుత్వం కనీసం ఒక కోటి రూపాయలు వెచ్చించాలి''

శ్రీ గుంటూరు బాపనయ్య (పి. డి. ఎల్. ఎఫ్) మాట్లాడుతూ, సమితులు డబ్బును దుర్వినియోగపరుస్తున్నాయని, ఆరోపించారు.

ఎక్కడో కొన్నిబావులకు సబ్సిడీలు యివ్వడం మినహాగా హరిజనాభివృద్ధి కార్యక్రమంబ్లాకుల స్థాయికిచేరలేదని కాంగ్రెసు సభ్యుడు శ్రీ వి. రామారావు విమర్శించారు.

కాంగ్రెసు సభ్యురాలు శ్రీమతి టి. శాంతాబాయి తమ ప్రసంగంలో యీ క్రింది అంశాలను పేర్కొన్నారు.

''రైతులకు ప్రభుత్వం సకాలంలో ఎరువులను అందించాలి. తరిఫీదు పొందలేదనే నెపంతో ఎస్. సి. ఓ. లుగా వేయబడిన కొందరు గ్రామసేవికలను ఉద్యోగాలనుంచి తొలగించారు. ఆ గ్రామసేవికలను శిక్షణ నిర్బంధమునుండి మినహాయింపు చేసి, తిరిగివారిఉద్యోగాలను వారికి యిప్పించాలి. బ్లాకు డెవలెప్‌మెంటు ఆఫీసరు ఉద్యోగాలలో సైతం స్త్రీలకు స్థానం కల్పించాలి''.

పేరుకుమాత్రమే వికేంద్రీకరణం

శ్రీ ఎస్. ప్రసాదరావు (పి. డి. ఎల్. ఎఫ్) చర్చలో పాల్గొంటూ ఇలా అన్నారు:

''పరిషత్తులను, సమితులను శాశ్వతంగా తమ గుప్పెట్లో ఉండేటట్లుగా కాంగ్రెసువారిచే పంచాయితీరాజ్ ఏర్పాటు చేయబడింది. వికేంద్రీకరణమనే ముసుగులో సర్వాధికారాలను ప్రభుత్వం తన గుప్పెటలో పెట్టుకుంటోంది. సమితిలను, అధ్యక్షులను సరాసరి ఎన్నుకున్నప్పుడుమాత్రమే యీ సంస్థలు నిజమైన ప్రజాస్వామిక సంస్థలుగా పనిచేయగలవు. ఈ పద్ధతివల్ల ప్రతిపక్షాల బలాబలాలు కూడా స్పష్టపడతాయి.

బ్లాకుల పునర్విభజన విషయమై హైపవర్ కమిషన్ వారు అందజేసిన నివేదికపై శాసనసభలో చర్చకు వీలు కల్పించాలి. ఈ పునర్విభజన అధికారపక్షానికి మాత్రమే లాభదాయకంగా ఉండకుండా చూడాలంటే అట్టి చర్చ అవసరం.

ఈ దశలో అసెంబ్లీ సమావేశం రేపు ఉదయం 8—30 గంటలకు వాయిదా పడింది.

శ్రీకాళరాత్రి మఖాఖ్య చండీయాగము

5—3—64 నుండి 12—3—64 వరకు విజయవాడ—3, హనుమానులపేటలోని శంకరమఠం ఆవరణలో కుర్తాళంపీఠాధిపతులు శ్రీశ్రీ జగద్గురు త్రివిక్రమరామానందభారతీస్వాముల వారిసన్నిధిని శ్రీశ్రీ సచ్చిదానందస్వాములువారు, శ్రీశ్రీ శివచిదానందసరస్వతీస్వాములవారు, శ్రీశ్రీ కామ రాజలక్ష్మీకాంతానందయోగీవారల పర్యవేక్షణ క్రింద శ్రీ కాళరాత్రి మఖాఖ్యచండీయాగము జరుగును. ప్రతిదినము పూజలు, ఉపన్యాసములు మున్నగుకార్యక్రమాలు ఏర్పాటుచేయబడినవి. ఎల్లరువిచ్చేయ ప్రార్థితులు.

న్యూయార్కు ప్రతి

న్యూయార్క్, మార్చి 5:—

నిన్నటి క్లోజింగ్	33.60
నేట ఓపెనింగ్	33.60

ఇండియాకు వలస రావడానికి మైనారిటీ వర్గాలకు ప్రోత్సాహం

భారత ప్రభుత్వంపై పాకిస్తాన్ నిందారోపణ

కరాచి, మార్చి 4:— తమదేశంనుంచి మైనారిటీవర్గాలవారు ఇండియాకు ఎక్కువగా వలస వచ్చేసదుపాయాలు చేస్తామని భారతప్రభుత్వం బాహాటంగా వాగ్దానాలు చేస్తున్నదని పాకిస్తాన్ ఇండియాను నిందించింది.

పాకిస్తాన్ విదేశాంగ కార్యాలయం యిక్కడి ఇండియా హైకమిషనర్‌లోని సహోదారు శ్రీ పి. ఎస్. కౌల్‌కు అందజేసిన సందేశంలోనే ఈ ఆరోపణ జరిగింది.

పాకిస్తాన్ ప్రభుత్వం ఎన్నిసార్లు ఆక్షేపణలు చెప్పిహెచ్చరించినప్పటికీ ఇండియా ''అవివేక'' విధానాలను అనుసరిస్తూనే వున్నదనీ, ఆ విధానాల ఫలితంగా మైనారిటీవర్గాలవారు అటు పాకిస్తాన్‌లోగాని యిటు ఇండియాలోగాని స్థిరపడే అవకాశం లేకపోతున్నదనీ ఈ సందేశం పేర్కొన్నది.

తూర్పుపాకిస్తాన్ రైఫుల్స్‌దళం సైనికులు ఫిబ్రవరి ఆరవతేదీని మైమన్‌సింగ్‌జిల్లానుంచి గారోహిల్స్‌లోకి పారిపోతున్న కొందరు నిర్వాసితులను నిర్దాక్షిణ్యంగా హతమార్చినందుకు భారతప్రభుత్వం ఫిబ్రవరి 13 న ఆక్షేపణ తెలిపింది. ఆ ఆక్షేపణ జవాబుగానే పాకిస్తాన్ ఈ ఆరోపణ చేసింది.

కాశ్మీరులో ప్రవేశించిన పాక్ దుండగులపై భారతదళం కాల్పులు

అయిదుగురు పాకిస్తానీల మృతి

న్యూఢిల్లీ, మార్చి 4:— కాశ్మీరులోని పెషీరాకు 12 మైళ్లదూరంలో ఉన్న జిబోడ్‌కాండూ ప్రాంతంలో అక్రమంగా సరిహద్దులుదాటి ప్రవేశించిన సాయుధపాకిస్తానీ దుండగులకు, భారత గస్తీదళానికి నేటిమధ్యాహ్నం జరిగిన కాల్పులలో ఏగురు పాకిస్తానీయులు మరణించారని యిచటకు చేరిన అధికారవార్తలు తెలుపుతున్నవి.

మిత్రరాజ్యసమితి ప్రతినిధి ఒకరు దర్యాప్తు నిమిత్తం కాల్పులు జరిగినతావుకు వెళ్లారు.

గన్నవరంవద్ద బేకన్ ఫ్యాక్టరీ

ఈ యేడాదినుంచి ఉత్పత్తి ప్రారంభించే సూచన

హైదరాబాద్, మార్చి5:— కృష్ణాజిల్లాలో గన్నవరంవద్ద స్థాపించబడిన పందిమాంసపు ఫ్యాక్టరీ ఈ యేడాదినుంచి ఉత్పత్తి ప్రారంభిస్తుంది.

రాష్ట్రంలో ఆరు పశువుల 'సీమెన్ బ్యాంకులు' నెలకొల్పబడ్డాయి. రెండేసి జిల్లాలకు కలిపి ఏర్పాటుచేసిన 150 కృత్రిమ గర్భోత్పత్తి కేంద్రాల అవసరాలను ఒక్కొక్క బ్యాంకు తీర్చుతుంది.

మేలిజాతి ఆంబోతులను ఉపయోగించడం ద్వారా ఆయా స్థానిక ప్రాంతాలలో మేలిరకం ఆవులు తయారయి పాల ఉత్పత్తి ఇతోధికంగా పెరిగింది.

కృష్ణాజిల్లానుంచి ప్రతియేటా 3 కోట్ల రూపాయల మేరకు నెయ్యి ఎగుమతి చేయబడుతున్నది.

రాష్ట్ర అసెంబ్లీలో పశుపోషణశాఖ పద్దును ప్రవేశపెడుతూ వ్యవసాయ మంత్రి శ్రీ బలరామిరెడ్డి ఈవిషయాలను వెల్లడించారు.

పశు సంపత్తిలో ఆంధ్రప్రదేశ్ నాల్గవ స్థానాన్ని ఆక్రమిస్తున్నది. గొర్రెల పెంపకంలో కూడ రాష్ట్రం ముందంజలో ఉన్నది.

ఇతర రాష్ట్రాలలోని సోదర రైతాంగంకంటె ఆంధ్రప్రదేశ్‌లోని రైతు పశుగణాన్ని పెంపొందించడంపట్ల ఎక్కువ శ్రద్ధ వహిస్తున్నాడు.

రాష్ట్రంలో సరాసరి పాల ఉత్పత్తి యథాప్రకారం తక్కువ స్థాయిలోనే ఉన్నది. తలసరి వినియోగం 5.4 ఔన్సులు. జాతీయప్రమాణం 4.76 ఔన్సులకంటె కొద్దిగా ఎక్కువ.

రాష్ట్రం మొత్తంపై పాల ఉత్పత్తి దాదాపు 1.55 మిలియన్ల టన్నులు.

రు. 227.30 లక్షల పెట్టుబడిలో రాష్ట్రంలో ఏడు పాడిపరిశ్రమ పథకాలు చేపట్టబడినవి. విజయవాడవద్ద తలపెట్టిన సమగ్ర పాలసరఫరా పథకం కార్యక్రమం చురుకుగా కొనసాగుతున్నది. ఆంధ్రప్రాంతంలోని క్షీరశీతల కేంద్రాలు వచ్చే సంవత్సరాంతానికి ఉత్పత్తిదశ చేరుకుంటాయి.

తెలంగాణాలో షాద్‌నగర్, కడ్తల్‌వద్ద నెలకొల్పిన రెండు శీతల కేంద్రాలు కూడా ఆ సమయానికి ఉత్పత్తిదశ చేరుకుంటాయి.

పశువుల మేతనిమిత్తం కొత్తరకం 'నేపియర్' గడ్డి ఉత్పత్తికి ప్రోత్సాహం ఇవ్వబడుతున్నది.

రాష్ట్ర సరిహద్దులకు 15 మైళ్ల లోపల ఒరిస్సా మధ్యప్రదేశ్ 'మహారాష్ట్ర'సరిహద్దులకు చుట్టూరా 10 మైళ్ల వ్యాసార్థంలో పశువులకు టీకాలువేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహించనున్నదని వ్యవసాయ మంత్రి ఈ సందర్భంలో పేర్కొన్నారు.

మూడవ సత్యాగ్రహసమితి

హైదరాబాద్, మార్చి 4:— సోషలిస్టు, ప్రజాసోషలిస్టుపార్టీల ప్రతినిధులు, కొందరు ఇండిపెండెంటుసభ్యులు నేడిక్కడ సమావేశమై మరొక సత్యాగ్రహ సమితిని ఏర్పాటుచేశారు. అదనపు భూమిశిస్తుకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా సత్యాగ్రహం జరపడానికి వీరికొత్తసమితిని ఏర్పాటుచేశారు.

శాసనసభ్యుడు శ్రీ టి. కె. ఆర్. శర్మ ఈ సమితికి కన్వీనరుగా ఎన్నికయ్యారు. శ్రీ వి. రామచంద్రరావు, శ్రీ వి. యస్. మహాదేవసింగ్ (హిందూ మజ్లిస్‌సభ), శ్రీ యం. రామచంద్రరావు (పి. యస్.పి.), శ్రీ బద్రీవిశాల్ (సోషలిస్టు) శ్రీ కె. జనార్దనరావు (రాష్ట్ర ప్రజాసోషలిస్టుపార్టీ అధ్యక్షులు) శ్రీ టి. రామమూర్తి (ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు) శ్రీ వి. ముకుందరెడ్డి, శ్రీబసవమానయ్య యిందులో సభ్యులు.

సమావేశానికి శ్రీ టి. కె. ఆర్. శర్మ అధ్యక్షత వహించారు. ఈ అదనపు భూమిశిస్తు వ్యతిరేక సత్యాగ్రహ సమితి మార్చి 8 వతేదీనసమావేశమై సత్యాగ్రహం ప్రారంభించే తేదీని, సత్యాగ్రహ విధానాన్ని నిర్ణయిస్తుంది.

ఆంధ్ర ముందంజ

(1 వ పేజీ తరువాయి)

వ్యవసాయవిద్యను గురించి ప్రస్తావిస్తూ కృష్ణాజిల్లా ఘంటసాలలో వ్యవసాయ పాఠశాల ఏర్పాటుకాగలదని, సూర్యాపేటలో ఇంకొక పాఠశాలను నెలకొల్పే విషయం ఆలోచనలో వున్నదని ఆయన ఎరుకపరిచారు.

రాష్ట్రంలో పరిశోధనల ఫలితాలను రైతులకు బోధపరచగలమని, ప్రభుత్వ విత్తనాల క్షేత్రాలసంఖ్య తగ్గింపబడినదని, రైతులకు మేలురకంవిత్తనాలివ్వడానికి ప్రతిజిల్లాలో ఒక బ్లాకు ఏర్పడిందని, పరిశుద్ధమైన విత్తనాలను ఉత్పత్తిచేసేవారికి ఇంపీరియల్ మణుగు విత్తనాలకు రెండురూపాయల లివ్వగలమని ఆయన తెలియచేశారు.

రాష్ట్రానికి కావలసినంతగా రసాయనిక ఎరువులు అందుతున్నాయని, రైతులకు సంతృప్తికరంగా సప్లయ్‌చేస్తున్నామని ఆయన అన్నారు. రసాయనిక ఎరువులను రైతులకుసప్లయ్‌చేసే బాధ్యత ఇప్పుడు జిల్లాకలెక్టర్లకు అప్పగించామని, సూపర్‌ఫాస్ఫేటుసప్లయ్ బాగున్నదని ఆయన తెలియచేశారు.

మేలురకం విత్తనాలు, వ్యవసాయ పరికరాలు, మందులు మున్నగువాటిని సప్లయ్‌చేయడానికి తరుగురాని విధంగా కోటిరూపాయల నిధిని ప్రభుత్వం ఏర్పాటుచేయగలదని, ఈ నిధి సమకూరేవరకు స్వల్పకాలిక ఋణంగా రు 25 లక్షలివ్వమని రాష్ట్రం కేంద్రాన్ని అడుగుతుందని ఆయన తెలియచేశారు. పంటలకుపట్టే చీడపురుగులను చంపడానికై మందులు సప్లయ్ చేయగలమని, దీనికి 40 లక్షలతో ఒక హెలికాప్టర్‌ను కొనగలమని ఆయన అన్నారు.

ఈఏడు ప్యాకేజిప్రోగ్రాము 150 బ్లాకులకు విస్తరింపబడుతుందని, తృతీయప్రణాళిక ఆఖరు నాటికి అన్నిబ్లాకులలో ఇవి ఏర్పడతాయని ఆయన అన్నారు.

పెద్ద వ్యవసాయ పథకాలు ఎక్కువగా అమలుజరుగగలవని, రైతులకు 50 శాతం సబ్సిడీయివ్వగలమని, తియ్యారింజ, మామిడి పండ్ల పంటలకు కూడా పోటీలు నిర్వహించి బహుమతులు ఇవ్వగలమని ఆయన తెలియచేశారు.

చర్చ వివరాలు

వ్యవసాయపద్దుపై నేడు శాసనసభలో జరిగిన చర్చ సందర్భంగాఅనేకసార్లు సభలో కోరం లేని విషయాన్ని సభ్యులు స్పీకరు దృష్టికి తీసుకు వచ్చారు. సభలో ఇకముందు కోరం లేకపోతే వాయిదా వేయబడగలదని స్పీకరు హెచ్చరించారు.

కోరం వున్న సమయాలలో కూడా సభ్యులు చాలా తక్కువ మంది హాజరైనారు.

పి. డి. ఎల్. ఎఫ్. సభ్యుడు శ్రీ ఎ. రామచంద్రారెడ్డి చర్చను ప్రారంభిస్తూ 1963 లో ఆహార ఉత్పత్తి చాలా విరుత్సాహంగా వున్నదని అన్నారు. తృతీయ ప్రణాళికాకాలంలో మిగిలిన రెండు సంవత్సరాలలోనూ 14.90 లక్షల టన్నులఆహారోత్పత్తిని ప్రభుత్వం సాధించగలదా అనే సందేహం కలుగుతున్నదని ఆయనఅన్నారు.

సభలో ఈ సమయంలో 23 మందిసభ్యులు వున్నారు. కోరంలేదు.

ఆహార పంటలు పండించే భూములు తగ్గిపోతున్నాయని శ్రీ ఎ. రామచంద్రారెడ్డి ఆరోపించారు. అలాగేఎకరాకు పంట దిగుబడి కూడా తగ్గిపోతున్నదనీ, నిత్యావసరవస్తువుల ధరలు గత సంవత్సరాలలో విపరీతంగా పెరిగి పోయాయని, దానికి కారణం రైతు ఉత్పత్తి చేసిన వస్తువులకు తగిన ధర రాకపోవడమేననీ, మంత్రిగారు ఈ సమస్యలను తన ప్రసంగంలో దాటవేశారని సభ్యుడు పేర్కొన్నారు.

గత సంవత్సరం వ్యవసాయానికి సంబంధించిన ముఖ్యమైన అంశాలపై చాలాతక్కువ సొమ్ము ఖర్చు చేశారని, తృతీయ ప్రణాళికా లక్ష్యం సాధించగలమనే మంత్రిగారి ఆశ ఫలించడానికి పోచంపాడు ప్రాజెక్టుకు సాంకేతిక అనుమతివచ్చేవుంటే బాగుండేదని ఆయన అన్నారు.

భూకమతాల గరిష్ఠ పరిమితి చట్టంఅమోదించబడే సందర్భంలో తమ పేరిటగాని, తమ బంధువుల పేరిటగాని బదలాయింపు చేసుకోవడం ద్వారానూ, రిజిష్టర్ చేయడంద్వారానూ అక్రమంగా వ్యవహరించారనీ, ప్రభుత్వం వారిపట్ల ఏదోవిధంగా ప్రోత్సాహకరంగా వ్యవహరించినదని ఆయన అన్నారు. నిజాం నవాబుకు ఎన్నో భూములు వున్నాయనీ, అవన్నీ ఉపయోగంలేకుండా వున్నాయనీ, వాటిని భూములు లేని రైతులకు పంచిపెట్టనగునని ఆయన చెప్పారు. నిజాంనవాబు తనభూములలో కొంతభాగం భూదానంక్రింద ఇచ్చినా వాటిని అడవులభూమి అనే కారణంగా ప్రభుత్వం తీసుకున్నదనీ అక్కడ అడవులు ఏమీ లేవనీ శ్రీరామచంద్రారెడ్డి తన ప్రసంగంలో అన్నారు.

అమలు జరపడానికి ఇష్టంలేని తీర్మానాలను కాంగ్రెసు ఇంకా ఎన్నాళ్ళుఆమోదిస్తుందని అని ఆయన ప్రశ్నించారు.

ఆహారధాన్యాలపై భువనేశ్వర్‌లో జరిగిన కాంగ్రెసు సమావేశం ఆమోదించిన తీర్మానాలను ప్రభుత్వం అమలుజరపాలని ఆయన అన్నారు.

మనకు వచ్చే ప్రతి ఆహార పదార్థం కల్తీదే లభిస్తున్నది. పెరుగుకూడా కల్తీచేస్తున్నారు. పోలీసులు, అపరాధపరిశోధక శాఖలు ఏమిచేస్తున్నాయని ఆయన ప్రశ్నించారు. ఈ శాఖలు కేవలం సత్యాగ్రహాన్ని ఎదుర్కోవడానికి మాత్రమే వున్నాయా అని తాను తెలుసుకోగోరుతున్నానని శ్రీ రెడ్డి అడిగారు.

కేంద్రప్రభుత్వం ఆహార ధాన్యాలు కావాలని కోరినప్పుడు ప్రభుత్వం మన రైతులవద్దనుంచి వాటిని సేకరించింది. అలాగే కేంద్రాన్ని మనకు కావలసిన వ్యవసాయ అవసరాలను సిమెంటును ఎందుకు కోరకూడదు అని ఆయన ప్రశ్నించారు.

శ్రీ జి. గంగిరెడ్డి (కాంగ్రెస్) మాట్లాడుతూ విత్తనాలు చల్లడానికి ముందు భూమిని పరీక్షించి ఆ భూమికి తగిన ఎరువులు వినియోగం చేసేట్లు ప్రభుత్వం చూడాలని అన్నారు.

నిర్మల్‌లో అన్యప్రాంతాలనుంచి దిగుమతి అయిన విత్తనాలు ఉపయోగించబడినవని, దాని ఫలితంగా పంట పూర్తిగా దెబ్బతిన్నదని, ఆయన అన్నారు. ఆశించిన ఫలితాలు సాధించాలంటే నిల్వ చేయబడిన విత్తనాలు వినియోగించడం కూడ మంచిది కాదు. విత్తనాల క్షేత్రాలు సక్రమంగా పనిచేయడం లేదని ఆయన విమర్శించారు. బజారులో 30 రూపాయలకు లభించే విత్తనాలను ప్రభుత్వం 40 రూపాయలకు అమ్మాలని చూస్తున్నదని, దీనిఫలితంగా సరుకు కొనేవారు లేక గిడ్డంగులలో నిల్వలు మురిగిపోతున్నవని ఆయన అన్నారు.

రైస్‌మిల్లుల జాతీయకరణ సమస్య

శ్రీ పి. రామగోపాలనాయుడు (స్వతంత్ర) ప్రసంగిస్తూ, ప్రభుత్వం యిటీవల రైస్‌మిల్లులను జాతీయం చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు కనిపిస్తున్నదని అయితే, దీనికి తగినంత కారణం కనిపించడం లేదని అన్నారు.

రైసుమిల్లర్లు రైతులనుంచి తక్కువ ధరకు ధాన్యాన్ని కొనుగోలుచేసి, హెచ్చు ధరలకు అమ్ముతున్నట్లు ప్రభుత్వం భావిస్తున్నట్లు తోస్తున్నదని, ఇది సరియైన అభిప్రాయం కాదని ఆయన అన్నారు.

బియ్యం నిల్వ లన్నింటినీ తన అదుపులోకి తీసుకోవాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు కనిపిస్తున్నది. దాని ఫలితంగా సంభవించే చిక్కులను ఎదుర్కొనడానికి ముందు మద్రాస్ రాష్ట్రాన్ని చూసి మనం గుణపాఠం నేర్చుకోవడం మంచిది. బియ్యం నిల్వలను అదుపులోకి తీసుకోవాలని యోచించడానికి బదులు అన్ని వస్తువుల ధరలను అదుపులో పెట్టడానికి ప్రభుత్వం యత్నించాలని ఆయన అన్నారు.

శ్రీ కె. సీతయ్యగుప్త (కాంగ్రెస్) మాట్లాడుతూ, ఆంధ్ర, తెలంగాణాలలో ధరల వ్యత్యాసాన్ని వివరించడానికి సమిష్టి మార్కెటింగ్ బిల్లును త్వరలో అమలుకు తీసుకోవాలని సూచించారు.

అన్నిరకాల వ్యవసాయ పరికరాల ధరలు పెరిగిపోయినవని ఆరోపిస్తూ, బియ్యం ధరలు మరింత పెరిగిపోయే ప్రమాదం సంభవించినట్లయితే దాన్ని ఎదుర్కొనే నిమిత్తం 'ప్రొక్యూర్‌మెంట్' ద్వారా సేకరించిన బియ్యాన్ని రాష్ట్రంలోనే నిల్వ చేయాలని ఆయన సూచించారు.

''కంట్రోళ్ళు అవినీతికి, నల్లబజారు వ్యాపారానికి దారి తీస్తాయి. ప్రభుత్వ యంత్రాంగంతో సహా అందరూ దొంగలుగా మారిపోతారు. ఆఖరికి శిక్ష విధించే న్యాయమూర్తి కూడా చీకటి బజారులో బియ్యం కొనవలసివస్తుంది'' అన్నారు ఆయన.

శ్రీ ఎం. వీరరాఘవరావు, (ఎస్. డి.) ఆహార ధాన్యాలకు కనీస ధరలు నిర్ణయించాలని, సూచించారు. వ్యవసాయ కార్మికులు హెచ్చుగా నివసిస్తున్న ప్రాంతాలలో చౌకడిపోలను నెలకొల్పడం ద్వారా వారికికూడా తగు సదుపాయాలు కల్పించాలని ఆయన సూచించారు.

శ్రీ బి. రామదేవ్ (కాంగ్రెస్) మాట్లాడుతూ గడచిన రెండు నెలలలోను జంట నగరాలలో ఆహార ధాన్యాల ధరలు బస్తాకు 15 రూపాయలు చొప్పున అధికంగా పెరిగినవని, ఈ పరిస్థితిని ఎదుర్కొనటానికి వినియోగదార్ల సహకార సంఘాలు, చౌకడిపోలను నెలకొల్పడం ఒక్కటే మార్గమని అన్నారు.

శ్రీ జె. మల్లారెడ్డి (యు. డి. ఎఫ్) సభలో కోరంలేని విషయాన్ని స్పీకర్ దృష్టికి తెచ్చారు.

ఎరువుల వినియోగంవల్ల కలిగే ప్రయోజనాలను గురించి రైతులకు విజ్ఞానాన్ని అందజేయడంలో ప్రభుత్వం తగిన చర్యలు గైకొనలేకపోయిందని ఆయన అన్నారు. దీనికిగాను పల్లెటూళ్ళలో ఎగ్జిబిషన్‌లు ఏర్పాటుచేయాలని ఆయన సూచించారు.

కొన్ని గ్రామాలలో కంపోస్టు గుంటలు త్రవ్వబడ్డాయి, కాని, రైతులు ఎవరూ వాటిపట్ల ఆశక్తి చూపలేదు. దీన్నిబట్టి ఎరువుల ప్రయోజనాలను రైతులకు తెలియజెప్పడానికి ఎగ్జిబిషన్‌లు ఏర్పాటు చేయడం ఎంత అవసరమో అవగతం కాగలదని ఆయన అన్నారు. పశువులకు టీకాలు వేసేనిమిత్తంకొన్నిగ్రామాలనుకలిపి ఒకకాంపౌండరును నియమించాలని, ఆరోగ్యవంతమైన కోళ్ళపెంపక కేంద్రాల అభివృద్ధి విషయంలో శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు.

మిర్చి ఉత్పత్తిని పెంచడానికి అవకాశం ఉన్నప్పటికీ, ఆ విషయంలో తగినంత శ్రద్ధ వహించడం జరుగలేదని ఆయన విమర్శించారు.

శ్రీ ఎ. రామారావు (కాంగ్రెసు) ఎరువుల సరఫరా కార్యక్రమాన్ని కంటోన్మెంటు ప్రాంతాలకు కూడా విస్తరింపజేయాలని సూచించారు.

ఈ సందర్భంలో సుల్తాన్ సలాఉద్దీన్ ఒవాసీ లేచి నుంచుని సభలో కోరంలేని విషయాన్ని మరొకసారి స్పీకరు దృష్టికి తెచ్చారు.

స్పీకర్: వచ్చేసారి ఇదేవిధంగా కోరం లేకపోయినట్లయితే, సభనువాయిదా వేయవలసి ఉంటుంది.

శ్రీ సి. బాలిరెడ్డి (యు. డి. ఎఫ్.) మాట్లాడుతూ, వ్యవసాయ కార్పొరేషన్ రైతులకు అవసరమైన వస్తువు లన్నింటినీ సరఫరా చేయాలని, అన్నారు. రైతులకు రక్షణనిమిత్తం పంటలు, పశువుల భీమా పథకాన్ని అమలులోకి తీసుకురావాలని సూచించారు. ప్రతి తాలూకాలోను వ్యవసాయపుపనులకు అవసరమయ్యే 'వర్క్‌షాపు'ను నెలకొల్పాలని, కూడా ఆయన సూచించారు.

శ్రీ పి. సింగయ్య (సి. డి. ఎల్. ఎఫ్). పొగాకు ఉత్పత్తి దార్లను పీడించటం జరుగుతున్నదని ఆరోపించారు.

శ్రీ దామోదరరెడ్డి (కాంగ్రెస్) సాంద్ర వ్యవసాయ విస్తరణ పథకం ఎటువంటి ఉపయోగం సాధించలేకపోయిందని విమర్శించారు.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు (సి. డి. ఎల్. ఎఫ్.) నేను మాట్లాడడానికి ఎంత వ్యవధి ఇచ్చారు?

స్పీకర్: పది నిమిషాలు.

సభ్యుడు: ప్రసంగాన్ని పూర్తి చేయడానికి ఈ వ్యవధి చాలదు. ఇవాళ ప్రసంగం ప్రారంభించి మర్నాడు దాన్ని కొనసాగించినట్లయితే ప్రసంగంలో క్రమానుబంధం ఉండక పోవచ్చునని భావిస్తున్నాను.

స్పీకర్: మొదట్లో ఇరవై నిమిషాలు వ్యవధి ఇద్దామని అనుకున్నాను. కాని, శ్రీ బాపనయ్యతో సంప్రతించిన తర్వాత పదినిమిషాలు వ్యవధి ఇవ్వ అని నిర్ణయించాను.

సభ్యుడు: సభలో కోరం ఉన్నదా?

స్పీకర్: ఇకమీరు మీ ప్రసంగాన్ని ప్రారంభిస్తే బాగుంటుంది.

ప్రస్తుతం జరుగుతున్నట్టు రైతులు అధికారుల చుట్టూ తిరగడానికి బదులు అధికారులే రైతుల దగ్గరకి వచ్చి వారి అవసరాలను గురించి తెలుసుకొన్న నాడే వ్యవసాయ రంగంలో గణనీయమైన ఫలితాలు సాధించ గలుగుతామని శ్రీ సర్వేశ్వరరావు అన్నారు.

తాడేపల్లిగూడెం ప్రాంతంలో రాత్రి సమయాలలో ఎరువుల అక్రమ రవాణా ఇంకా ఇప్పటికీ సాగుతూనే ఉన్నదనీ, ఈ అక్రమాన్ని సాగిస్తున్న వ్యక్తులు ప్రభుత్వ బంధువులు కావడంవల్ల దాన్ని నిరోధించడం ఇంతవరకు జరుగలేదని ఆయన ఆరోపించారు.

శాసనసభ అంతట రేపు ఉదయం 8—30 గంటలకు వాయిదావేయబడింది.

బడ్జెట్‌పై శాసనమండలిలో బుధవారంనాటి చర్చ

హైదరాబాద్, మార్చి 5:—

విజయవాడలో సత్యాగ్రహులు జరిపిన హింసాత్మక చర్యలను ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు నిన్న శాసనమండలిలో బడ్జెట్‌పై చర్చ సందర్భంలో నిరసించారు. కమ్యూనిస్టులు యునైటెడ్ ఫ్రంటుగా ఏర్పడడానికి కారణం వారికి ప్రజలలోపలుకుబడితగ్గడమేననిఆయనఅన్నారు.

ప్రస్తుతం జరుపుతున్న ఆందోళన ప్రజల కుద్దేశించబడిన అభివృద్ధి ప్రణాళికలను వెనుకబడేటట్లు చేసి, ప్రజలకు ఉపకారానికి బదులు అపకారం చేయడమేనని, కొందరు కాంగ్రెసువారు కూడా సత్యాగ్రహంలో చేరారన్న ఆరోపణ అసత్యమని, అంతేకాక, కొందరు సత్యాగ్రహులే కాంగ్రెసు పతాకాలను, ప్రజలను వినియోగించుకుంటున్నారని, కాంగ్రెసువారు గాని, కాంగ్రెసుపార్టీ సానుభూతిపరులుగాని సత్యాగ్రహంలో లేరని కూడా శ్రీ బ్రహ్మయ్య స్పష్టం చేశారు.

ఎట్టి కొత్త పన్నులు లేకుండా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను సుస్థిరం చేసేటట్లు బడ్జెటును ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రిని శ్రీ బ్రహ్మయ్యఅభినందించారు.

రాజమండ్రివద్ద గోదావరి నదిపై రైలు—రోడ్డు వంతెన నిర్మాణాన్ని చేపట్టడానికి ప్రభుత్వం చేస్తున్న కృషిని శ్రీ బ్రహ్మయ్య ప్రశంసిస్తూ, స్కూలు ఫైనలు వరకు బాలికలకు వలెనే బాలురకు కూడా ఉచిత విద్యా సౌకర్యాన్ని కలిగించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

స్వతంత్రపార్టీకి చెందిన శ్రీమతి భారతీదేవి రంగా సత్యాగ్రహాన్నిసమర్థిస్తూ మాట్లాడుతూ అదనపు భూమిశిస్తును రద్దు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయడానికి ప్రతిపక్షానికి సత్యాగ్రహం తప్పమరో త్రోవ లేదని అన్నారు.

పరిపాలనలోను, అభివృద్ధి పథకాలమీద ప్రభుత్వం అనవసరపు ఖర్చు చేస్తున్నదని ఆమె విమర్శించారు.

బాలికలకు స్కూలుఫైనలు వరకు ఉచిత విద్యా సౌకర్యాన్ని కలిగించినందుకు ప్రశంసిస్తూ, ఆ సౌకర్యాన్ని బాలురకుకూడా కలిగించాలని ఆమె అన్నారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఆరిఫుఖాన్ ఆదిలాబాద్ జిల్లాలో ప్రవేశపెట్టిన మెట్ట సాగుపథకం క్రింద ఇంకా ఎక్కువమంది ఉద్యోగులను నియమించాలని అన్నారు.

ఆ జిల్లాలో వట్టివాగు మైనరు నీటిపారుదల పథకాన్ని ప్రభుత్వం చేపట్టాలనీ, గ్రామాలకు విద్యుచ్ఛక్తిని సరఫరాచేయాలనీ, ఆయన సూచించారు.

శ్రీ ఎస్. రామచంద్రయ్య (పి.డి. ఎల్. ఎఫ్) కర్నూలు జిల్లా, ఆలూరు తాలూకాలలో అనావృష్టిని గురించి ఫిర్యాదుచేసి ధరలను తగ్గించడానికి ఆహారధాన్యాల వర్తకాన్ని ప్రభుత్వం చేపట్టాలన్నారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ డి. రమాకాంతరావు రసాయనిక వస్తువులను దిగుమతి చేసుకోడానికి చేనేత పనివారికి పర్మిట్లు ఇవ్వాలని, పత్తిపై ఎక్సైజ్‌పన్నును కేంద్రంరద్దుచేసేటట్లు ప్రభుత్వం చూడాలని, మార్కెటింగ్ సమాఖ్య ద్వారా పొగాకు మార్కెటింగు జరగడానికి ఏర్పాట్లు చేయాలని, అమెరికాకు చేనేతవస్త్రాల ఎగుమతులు తగ్గటానికిగల కారణాలను వివరించడానికి అక్కడికి ఒక ప్రతినిధివర్గాన్ని పంపాలని, రాష్ట్రంలో చేనేత సంఘాలకు ఇవ్వవలసిన 40 లక్షల రూపాయల రిబేటు బకాయిలను వెంటనే చెల్లించాలని, విజ్ఞప్తి చేశారు.

శ్రీ డి. ఎన్. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక స్థితిని మెరుగుపరిచినందుకు ముఖ్యమంత్రిని అభినందించారు. పరిశ్రమలకు ఇంకా ఎక్కువ ప్రాముఖ్యతను ఇవ్వాలని కూడా ఆయన అన్నారు.

ద్విసభ్య సంఘం ఉపాధ్యాయులకు ఎట్టి న్యాయం చేకూర్చలేదని, ఎయిడెడ్ కళాశాలలకు సహాయక గ్రాంట్లు యిచ్చే విషయం పరిశీలించిన శ్రీ డి. ఎస్. రెడ్డి కమిటీ సిఫార్సులను ఆమోదించాలని కూడా ఆయన అన్నారు.

ప్రజలకు కాలానుగుణంగా ఒకే విద్యావిధానాన్ని గురించి ఆలోచించాలని శ్రీ వెంకటశేషశాస్త్రి విజ్ఞప్తి చేశారు.

శ్రీ ఆదికేశవులు (కాంగ్రెసు) మాట్లాడుతూ, తిరుపతిలోని కళ్యాణి రిజర్వాయరు ప్రాజెక్టు పనిని త్వరితం చేయాలని, అది ఆ ప్రాంతం నీటి వసతికి సంబంధించిన బృహత్పథకమని, తిరుపతి వైద్య కళాశాలలోని అధ్యాపకులకు మంచి వేతనా లివ్వాలని, వారు ప్రైవేటుప్రాక్టీసు చేసుకోకుండా నిషేధించాలని అన్నారు.

విజయవాడలో మంచినీటి సౌకర్యాలు, ప్రజాధనం దుర్వ్యయంగురించి పరిశీలించాలని శ్రీ టి. ఎస్. రామారావు కోరారు.

విద్యుచ్ఛక్తి రేట్లు తగ్గించాలని, కొత్తగా నెలకొల్పనున్న దక్షిణ రైల్వే మండలం కేంద్ర కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్‌లో నెలకొల్పవలసిందిగా కేంద్రాన్ని ఒత్తిడి చేయాలనికూడా ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీ మద్దూరి సుబ్బారెడ్డి విద్యా సంస్థల భవనాల గ్రాంటులకు ఇంకా ఎక్కువ మొత్తాలను కేటాయించాలన్నారు.

శ్రీ గురవారెడ్డి (సి. డి ఎల్ ఎఫ్). సత్యాగ్రహాన్ని సమర్థిస్తూ, అదనపు భూమిశిస్తును రద్దు చేయాలని, బంజరు భూములనుత్వరగా పంచాలని అన్నారు.

సభ్యుల ప్రశ్నలకు మంత్రులుసమాధానం ఇవ్వడంలో జాప్యం

శాసనమండలిలో ప్రతిపక్షం విమర్శ

హైదరాబాద్, మార్చి 5:— సభ్యుల ప్రశ్నలకు మంత్రులు సమాధానం ఇవ్వడంలో కాలవిలంబన జరుగుతున్నదని శాసనమండలి సమావేశంలో నిన్న ప్రతిపక్షం విమర్శించింది.

పదహారునెలల క్రిందవేసిన ప్రశ్నకు సాంఘిక సంక్షేమ శాఖమంత్రి సమాధానం ఇస్తూండగా ఈ విషయాన్ని అధ్యక్షునిదృష్టికితీసుకువచ్చారు.

ఆఫీసులలో విచారణ జరపవలసి వచ్చినందున ఇంతకాలం పట్టినదని మంత్రిసమాధానమిచ్చారు.

ఈ ప్రశ్నవేసిన శ్రీ ఎ. గురువారెడ్డి (పి. డి. ఎల్. ఎఫ్.) అధ్యక్షుని దృష్టికి ఈ విషయాన్ని తీసుకువస్తూ, నిబంధనల ప్రకారం ప్రశ్నకు సమాధానాన్ని ఇరవై ఒక్కరోజులలో మంత్రి ఇచ్చేటట్లుగా చూడవలసిందిగా కోరారు.

ఇప్పుడు ప్రశ్నలకు సమాధానాలు వెంటనే మంత్రులు ఇస్తున్నారని అధ్యక్షుడు శ్రీ మాడపాటి హనుమంతరావు తెలియజేశారు.

సమాజాభివృద్ధికి రు. 6.42 కోట్లు

అసెంబ్లీ ఆమోదం

హైదరాబాద్, మార్చి 5:— సమాజాభివృద్ధి, తదితర అభివృద్ధి సంస్థలకు సంబంధించి నేడు శాసనసభ రు. 6.42 కోట్లు పద్దును ఆమోదించింది.

శాసనసభలో రెండురోజులు జరిగిన చర్చకు పంచాయతీరాజ్‌మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి సమాధానమిస్తూ ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించిన ఫిర్యాదులను రివ్యూకమిటీలు పరిశీలించగలవని, జిల్లాలలో సీటినిర్మాణానికి ప్రభుత్వం ఉత్తర్వు చేసినదని, కమిటీలో కలెక్టరు, పరిషత్ అధ్యక్షులు, జిల్లావిద్యాశాఖాధికారి కలరని, ఉపాధ్యాయుల ప్రతినిధికి కూడా యిందులో అవకాశంకలదని తెలియచేశారు. ప్రతివిషయంలో కాకపోయినా, కొన్ని సందర్భాలలో ఉపాధ్యాయుల బదిలీలు పాక్షిక దృష్టితో జరిగినవన్నది నిజమే అని ఆయన అంగీకరించారు.

సమాజవికాస కేంద్రాల కార్యక్రమంప్రకారం చాలకృషి జరుగవలసి ఉన్నదని, విస్తృత కార్యక్రమాలను అమలుపరచాలని ఆయన అన్నారు.

సత్యాగ్రహం

[1 వ పేజీ తరువాయి]

శ్రీ పి. నారాయణరెడ్డి, ఎమ్.ఎల్.ఎ., (స్వతంత్ర) టి. ఎన్. రామారావు(జనసంఘం), వి. ఎన్. రామమూర్తి(రిపబ్లికన్).

రాజ్యాంగం 17వ సవరణను, బంగారం కంట్రోలు ఉత్తర్వులను ఉపసంహరించాలని, ధరలను అదుపులో పెట్టాలని, అదనపు భూమిశిస్తు చట్టాన్ని రద్దు చేయాలని వీరు నినాదాలు చేశారు.

దీనికి ముందు సికింద్రాబాద్ నుంచి, హిమాయత్‌నగర్ నుంచి అసెంబ్లీ భవనం వద్దకు రెండు వూరేగింపులు వెళ్లాయి. పోలీసులు వారిని కొద్ది దూరంలోనే ఆపివేసి ముగ్గురు సత్యాగ్రహులను మాత్రం అసెంబ్లీ భవనం మెయిన్ గేటువద్దకు వెళ్లడానికి అనుమతించారు. శాసన సభ సమావేశం నేడు ముగిసిన పిమ్మట వారు వెళ్ళి పోయారు.

విజయవాడలో 5గురు అరెస్టు

విజయవాడ, మార్చి5:—జాతీయ సత్యాగ్రహ సమితి ఆధ్వర్యం క్రింద నేటి ఉదయం ఇక్కడ తాలూకా ఆఫీసు వద్ద సత్యాగ్రహ ప్రదర్శనలు జరిగాయి.

రైతులు భూమిశిస్తు చెల్లించరాదని సత్యాగ్రహులు నినాదాలు చేశారు. పోలీసులు ఈ సందర్భంలో అయిదుగురిని అరెస్టుచేసి రిమాండులో ఉంచారు.

తమ కోరికలను తెలియ జేస్తూ తాసిల్దారుకు ఒక మెమోరాండం సమర్పించడానికి ఈ అయిదుగురు సత్యాగ్రహులలో ఒకరికి పోలీసులు మొదట అవకాశం ఇచ్చారు. కాని భూమి శిస్తు చెల్లించవద్దని రైతులకు విజ్ఞప్తి చేస్తూ సత్యాగ్రహులు నినాదాలు చేయడంతో వారిని అరెస్టు చేయడం జరిగింది. దీనికి ముందు నగర వీధులలో సత్యాగ్రహులను పెద్ద వూరేగింపుతో తీసుకువెళ్లారు. జెండాలతో అలంకరించబడి రెండెడ్లబండ్లు సైకిళ్లు వూరేగింపు ముందు నడిచాయి. అదనపుభూమి శిస్తు చట్టానికి, రాజ్యాంగం 17వ సవరణకు వ్యతిరేకంగా జాతీయ సత్యాగ్రహసమితి అధ్వర్యాన ఇదే తొలిరోజు.

హైద్రాబాద్‌లో శ్రీ డి.సంజీవయ్య

హైదరాబాద్, మార్చి 5:—కేంద్రకార్మిక మంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడు మద్రాసునుంచి ఇక్కడకు వచ్చారు.

సైప్రస్ సమస్య

(1 వ పేజీ తరువాయి)

యూనియన్ ఈ తీర్మానానికి అనుకూలంగా వోటు చేస్తున్నదని ఆయన వివరించారు.

ఈ తీర్మానాన్ని బొలీవియా, బ్రెజిల్, ఐవరికోస్టు, మొరాకో, నార్వేలు కలిసి ప్రతిపాదించాయి. తీర్మానంలో ఒక పేరాగ్రాఫ్‌పట్ల ఫ్రాన్స్, జెకొస్లావేకియాలు అనుమానాలు వెలిబుచ్చాయి. కేవలం సమితి ప్రధాన కార్యదర్శికి సమస్త అధికారాలు ధారాదత్తంచేసి, భద్రతా సంఘం తన బాధ్యతను స్వీకరించడానికి వెనుకాడుతున్నదని ఫ్రాన్స్ ఆక్షేపించింది.

శాంతిదళం నాయకుని నియమించే అధికారాన్ని గ్రీసు, బ్రిటన్, టర్కీ, సైప్రస్‌లతో సంప్రతించి వివాదపరిష్కారానికై మధ్యవర్తిని నియమించే హక్కును సమితి ప్రధానకార్యదర్శికి ఈ తీర్మానం యిచ్చింది.

విజయవాడలో శ్రీ అక్కినేని పేరిట నాటక మందిరం

విజయవాడ, మార్చి 4:— ఇక్కడి హనుమంతరాయ గ్రంథాలయానికి కొత్తగానిర్మిస్తున్న భవనాలలో నాటకమందిరానికి శ్రీ అక్కినేని నాగేశ్వరరావు పేరును పెట్టనున్నారు. శ్రీ నాగేశ్వరరావు, ఆయన స్నేహితులు గ్రంథాలయ భవననిర్మాణానికి 30 వేల రూపాయలు విరాళ మిచ్చారు.

హనుమంతరాయ గ్రంథాలయం కార్యదర్శి శ్రీ పి. జి. శెట్టి నేడిక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ, ఈ విషయాన్ని వెల్లడించారు.

గ్రంథాలయ నూతన భవనాలలో నాలుగు భాగాలుంటాయని, వాటిలో ఒక నాటక మందిరం, ఒక గ్రంథాలయం, 16 మిల్లీమీటర్ల ప్రొజక్టరుతో ఒక బాలల మందిరం, రూఫ్ గార్డెను వుంటాయని శ్రీ శెట్టి తెలిపారు.

శ్రీమతి సూర్యకాంతం, ఆమె మిత్రులు గ్రంథాలయ నిర్మాణానికి 15 వేల రూపాయలు విరాళ మిచ్చారు. గ్రంథాలయానికి శ్రీమతి సూర్యకాంతం పేరు పెడతారు.

బాలల మందిరానికి శ్రీమతి సావిత్రి గణేశన్ పేరు పెడతారు. శ్రీమతి సావిత్రి, ఆమె మిత్రబృందం 25 వేల రూపాయలు విరాళం యిచ్చారు.

మార్చి 8 వ తేదీన వివిధసంస్థలచే సన్మానాలు

శ్రీ నాగేశ్వరరావు అమెరికా వెళుతున్న సందర్భంగా ఆయనను సన్మానించడానికి గ్రంథాలయ సంఘం నిశ్చయించిందనికూడా శ్రీ శెట్టి తెలిపారు.

శ్రీ అక్కినేని హైదరాబాదునుంచి కారులో. ఇక్కడకు ఆ రోజు ఉదయం 7 గంటలకు వస్తారు. ఉదయం 9 గంటలకు అలంకార్ థియేటర్‌లో ఆంధ్ర ఫిలిం వాణిజ్యమండలి ఆయనను సన్మానిస్తుంది. తరువాత 10—30 గంటలకు సాహు రంగ చౌకునుంచి శ్రీనివాసమహల్‌వరకు ఆయనను వూరేగిస్తారు. అక్కడ 11 గంటలకు విజయవాడ వాణిజ్యమండలి ఆయనను సన్మానిస్తుంది. ఒంటిగంటకు ఆంధ్ర ఫిల్ము వాణిజ్యమండలి విందు చేస్తుంది. సాయంత్రం 4 గంటలకు విజయా పిక్చర్సువారు ఫిల్ము వాణిజ్యమండలి భవనంలో శ్రీ అక్కినేని గౌరవార్థం తేనీటివిందు చేస్తారు. 4—30 గంటలకు మునిసిపల్ కార్యాలయంలో పౌర సన్మానం జరుగుతుంది. 5 గంటలకు ఇండో అమెరికన్ సాంస్కృతిక సంఘంవారు హోల్‌సేల్ బట్టల వర్తకుల సంఘంలో ఆయనను సన్మానిస్తారు. సాయంత్రం 6 గంటలకు విజయవాడ మెడికల్ అసోసియేషన్‌లో శ్రీ అక్కినేని రోటరీ క్లబ్బు నుద్దేశించి ప్రసంగిస్తారు. 6—30 గంటలకు అక్కడనుంచి హనుమంతరాయ గ్రంథాలయానికి వూరేగింపుతో వస్తారు. 7 గంటలకు గ్రంథాలయంలో బహిరంగ సన్మానం జరుగుతుంది. ఈ ఉత్సవంలో 150 సంఘాలు పాల్గొంటాయి. రాత్రి 9 గంటలకు రైస్‌మిల్లర్ల భవనంలో ఆహ్వానసంఘం శ్రీ అక్కినేనికి విందు చేస్తుంది.

ఈ సన్మానోత్సవా లన్నింటికీ ప్రణాళిక మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి అధ్యక్షత వహిస్తారు.

ధూమపానం దురలవాటు మాత్రమే

న్యూఢిల్లీ

''పొగత్రాగడం చెడుఅలవాటే కాక అది మానవుని ఆరోగ్యానికి ప్రమాద అనేసమస్యపై రాజ్యసభలో [illegible] కాలంలో వాదోపవాదాలు కొనసాగాయి. [illegible] భారతప్రభుత్వ ఆరోగ్యశాఖ [illegible] డాక్టర్ శ్రీ డి. ఎస్. రాజు ఒకప్రశ్నకు సమాధానమిస్తూ పొగత్రాగడంవల్ల కలిగేహానిని, పరిణామాలను ముఖ్యంగా పిన్నవయస్కులకు సంబంధించినంతవరకు అది తెచ్చిపెట్టగల అనర్థాలను ప్రభుత్వం గుర్తించకపోలేదని అన్నారు.

శ్రీ ఏ. ఎం. తరీక్ (కాంగ్రెస్) ఇలా అన్నారు: ''ఇది ఎవరివిషయంలోనైనా చెడ్డ అలవాటు కావచ్చు కాని అది ఆరోగ్యానికి హానికరమని మంత్రి ఎలా చెప్పగలరు? ప్రభుత్వం ఈ విషయంలో ఏమైనాదర్యాప్తు జరిపిందా?''

డాక్టర్ తనవాదాన్ని సమర్థిస్తూ పొగత్రాగడం వూపిరితిత్తులవ్యాధిని, తుదకు కాన్సరును కూడా తెచ్చిపెట్టగలదన్నారు.

శ్రీ పి. యస్. సప్రూ (కాంగ్రెస్) అదేపనిగా పొగత్రాగేవారు నూరేళ్లవరకు జీవించినవారు వున్నారుఅనివాదించారు.

కనీసము కొంతవయస్సు దాటేవరకైనా పొగత్రాగడాన్ని ప్రభుత్వం నిషేధించగలదా అని ప్రశ్నించగా ఉపమంత్రి లేదు అని జవాబిచ్చారు.

రాష్ట్రప్రభుత్వాలుఈసమస్యను పరిశీలిస్తున్నవన్నారు. దీనికిముందు శ్రీ బిరేన్‌రాయ్‌కి, మరి ముగ్గురికి జవాబిస్తూ డాక్టర్ లూథర్ టెర్రీ పరిశీలన ప్రాతిపదికగా అమెరికన్ ప్రభుత్వం ప్రకటించిన నివేదికను ప్రభుత్వం చూడలేదన్నారు.

కేంద్ర ఆరోగ్యసంస్థ ముఖ్యంగా బాల్యంలో పొగత్రాగడంలోని అనర్థాలను వివరిస్తూ, ఒక తీర్మానాన్ని ఆమోదించి తగుచర్యతీసుకోవలసినదిగా రాష్ట్రప్రభుత్వాలను కోరిందని ఆయన అన్నారు. ఆరోగ్య రక్షణావశ్యకతపై బోధన జరగాలని కూడా ఈ తీర్మానం సూచించిందట.

మితిమీరిన ధూమపానం అనర్థమనీ, అది మితంగావుంటే అంతయిబ్బందివుండదని అనుకోవచ్చునా అని ఒకసభ్యుడు ప్రశ్నించారు.

మితిమీరిన ధూమపానం తీవ్రవ్యాధులకు, తగుమాత్రం ధూమపానం తగుమాత్రం వ్యాధులకు దారితీయగలదు అని డాక్టర్ రాజు సమాధానమిచ్చారు. అది గుండెలకు, వూపిరితిత్తులకు మొత్తంమీద శరీరం అంతటికీ నష్టమేనని ఆయన అన్నారు.

భద్రతాసంఘానికి పాకిస్తాన్ అభ్యర్థన

న్యూయార్క్, మార్చి 4:— కాశ్మీర్ వివాదంపై సాధ్యమైనంత త్వరలో చర్చ జరుపడానికి భద్రతా సంఘాన్ని సమావేశపరచవలసిందని పాకిస్తాన్ నేడు సంఘం అధ్యక్షుని కోరింది.

సంగ్రహ ప్రకటనలు

కృతజ్ఞత

మా ... ఖీమశంకర కు (బి. కాం., అకౌంటెంటు, ... విజయవాడ—3) చి. సౌ. సుందరికి విజయవాడలో 22—2—64 శనివారం జరిగిన వివాహసందర్భమున స్వయముగా విచ్చేసినట్టియు, శుభసందేశములను పంపినట్టియు మా బంధువులకు, మిత్రులకు హృదయపూర్వక కృతజ్ఞతాభివందనములు అర్పిస్తూ వ్యక్తిగతముగా అందరికి వ్రాయడం సాధ్యంకానందున దీనినే మా కృతజ్ఞతగా స్వీకరించవలసిందిగా కోరుతున్నాము.

శ్రీ. రామమూర్తి దంపతులు,
రాజమండ్రి, 4—3—64.

వ్యాపారము

మంచిపాటి ... లకు:
నేషనల్ ప్రొడక్ట్స్ కం.,
186, ... స్ట్రీట్,
మధురై—1 (ద.ఇం.)

అప్పులు

వేము తాకట్టు లేకుండ వెలసరి వాయిదాలలో తీర్చబడునట్లు డబ్బు ఏర్పాటు చేసెదము. వివరములకు ఇంగ్లీషులోనే వ్రాయండి.

Citizen Trades (D. M.) Bombay-54.

విద్యా విషయము

HOMOEOPATHS RUSH IN FOR GOVERNMENT REGISTRATION

మా మెంబర్లను, ప్రైవేట్ అభ్యర్థులకు ఇందుమూలముగ తెలియజేయునదేమన హోమియోపతిలో గవర్నమెంటు రిజిస్ట్రేషన్ తిరిగి ఆరంభించబడినది. ఈ రిజిస్ట్రేషన్ హక్కు కొద్దికాలమువరకుమాత్రమే లభించును. గవర్నమెంటు రిజిస్ట్రేషన్ సర్టిఫికేటును పొందగోరువారు పూర్తివివరములకొరకు మాకు ఇంగ్లీషులో వ్రాయగోరెదము.

Director.
BHARAT HOMEO SYNDICATE,
Madurai-9.

అమ్మకము

ఆదోని మ్యునిసిపాలిటి

మార్కెట్లు, కబేళాగృహములు, కార్టుస్టాండు లారీస్టాండు, హెచ్. బి. స్థలం, దుకాణాలు, పాతబస్సుస్టాండులోని దుకాణపుగదులు వగైరాల యందు రుసుములు వసూలుచేసికొనుహక్కు యొక్క అమ్మకము 12—3—1964 ఉ. 10—00 గంటలనుండి ఆదోని, మ్యునిసిపల్ ఆఫీసునందు జరుపబడును. అమ్మకపు నిబంధనలు ... మ్యునిసిపల్ ఆఫీసునుండి ...

... రామమూర్తి, బి. ఏ.,
కమీషనర్.

కావలెను

... రూ. 120 నుండి ప్రారం... టెలిఫోను ఆపరేటర్లుగను, టెలి... లుగను వైర్‌లెస్ ఆపరేటర్లకోర్సులు ట్రయినింగ్ పొందునిమిత్తం పి.యు.సి., హెచ్. ఎస్. సి., ఎస్. ఎస్. ఎల్. సి., మెట్రిక్ పాస్ ఆర్ ఫెయిల్ విద్యార్థిని, విద్యార్థులు కావలెను. దరఖాస్తుఫారములకు, పూర్తివివరములకు 50 న. పై. ఎమ్. ఓ. పంపవలెను.

PRINCIPAL, U.T.T. COLLEGE
ARUNDELPET, IInd LINE,
GUNTUR-2.

వేలము నోటీసు

గూడూరు మునిసిపాలిటి

గూడూరు మున్సిపాలిటి తాలూకు బస్సు ..., బండ్లస్టాండు, మార్కెటు, స్లాటరు ..., మాంసపు అంగళ్ళు వగైరా గుత్తలు ...—65 సం. నకు కౌన్సిలువారిచే నిర్ణయించబడిన రేట్ల ప్రకారము రుసుములు వసూలు హక్కును బహిరంగముగా గూడూరు ... ఆఫీసులో తే 11—3—64 ది ... ము 10 గంటలనుండి వేలమువేయబడును. ...దారులు నోటిఫికేషను షరతులకు ... బడి వేలముపాట పాడవలెను. ఇతరవివరములు ఆఫీసు పనిచేయుకాలములో తెలుసుకొనవచ్చును.

(సం) ఎం. శ్రీరాములు, బి. ఏ.,
మున్సిపల్ కమీషనర్.

బహిరంగ వేలం

నరసరావుపేట మునిసిపాలిటి

1964—'65 సంవత్సరమునకు, అనగా ది. 1-4-1964 తేదీనుండి ది. 31—3—65 తేదీవరకు, ఈ మునిసిపాలిటీకిచెందిన 1. బండ్లదొడ్డిలో ఫీజు వసూలు చేసికొను హక్కు, 2. బండ్లదొడ్డిలో పెంట ప్రోగుచేసుకొనుహక్కు, 3. లింగంగుంట్లవద్ద మున్సిపల్ వ్యవసాయపు భూమును అనుభవించు హక్కులను ది 16—3—64 తేదీ సోమవారం మధ్యాహ్నము 2 గంటలకు, లేక అవసరమయ్యే యెడల, దరిమిలా ఆఫీసుపని చేయు కాలమందు, మున్సిపల్ కమీషనరు గారిచేగాని, వారి అనుమతి పొందిన వారిచేగాని మున్సిపల్ ఆఫీసులో బహిరంగముగా వేలం వేయబడును. షరతులు వగైరా వివరములకు ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

(సం) ఎం.ఎస్. వరప్రసాదరావు,
మున్సిపల్ కమిషనరు.

ప్రకటనలు

హైదరాబాద్‌లో మీ పనులు సులువుగాను, త్వరగాను, స్వల్పఖర్చులో మీరు రానక్కర లేకుండా చేసుకొనుటకు పోస్టుబాక్సు 169, హైదరాబాద్—1 తో సంప్రదించండి.

స్థాపితము - 1957

మంచి ఉద్యోగ అవకాశములు గల టెలిగ్రాఫిస్టులుగను, అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్లుగను, టెలిఫోన్ ఆపరేటర్లుగను ట్రయినింగ్ యివ్వబడును. పూర్తి వివరములు, దరఖాస్తు ఫారమునకు విద్యార్థులు తెలుపుచూ 10 న. పై. స్టాంపు పంపవలయును.

A. T. & W. T. COLLEGE,
Pothurivarithota, Guntur-1.

గూడూరు మునిసిపాలిటి

గూడూరు మునిసిపాలిటీకి ఈ క్రిందతెలిపిన వస్తువులు 1964—65 సం. నకు సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు 12—3—64 తేది సాయంత్రము 4 గంటలవరకు మునిసిపల్ ఆఫీసులో తీసుకొనబడును. ధరావత్తు, క్రింద తెలిపిన విధముగా చెల్లించి రశీదుతో జతపరచిన టెండర్లుమాత్రమే అంగీకరించబడును.

1. పశువులకు మేతసప్లయిచేయుట.
   ధరావత్తుమొత్తం రు 100—
2. పాకీపనిముట్లు సప్లయిచేయుట.
   ధరావత్తుమొత్తం రు. 100—
3. ట్రాక్టరుకు, మలేరియాకుకావలసినఆయిల్స్ సప్లయిచేయుట.
   ధరావత్తుమొత్తం రు. 100—
4. కిరసనాయిల్ దీపములకు కావలసిన వస్తువులు సప్లయిచేయుట.
   ధరావత్తుమొత్తం రు. 50—
5. వాటర్‌వర్క్సుకు కావలసిన వస్తువులు సప్లయిచేయుట.
   ధరావత్తుమొత్తం రు. 25—

(సం) ఎం. శ్రీరాములు, బి. ఏ.,
కమీషనరు.

టెండరు నోటీసులు

సత్తెనపల్లి పంచాయతీ సమితి
గుంటూరు జిల్లా
టెండరుగడువు పొడిగింపు

ది. 24—2—64 వ ఆంధ్రప్రభలో ప్రచురించబడిన సత్తెనపల్లి పంచాయతీ సమితి యేరియాలోని దమ్మాలపాటు వీరేజి రోడ్డు స్పెషల్ రిపేర్సుకు (భోగ్లవర పంచాయతీ లిమిట్సులో) చేయుటకు టెండర్లు తీసుకొనుటకు నిర్ణయించబడిన తేది. 2—3—64 నుండి ది. 12—3—64 నకు పొడిగించడమైనది. పదరు పనికి సంబంధించిన విషయములు సత్తెనపల్లి పంచాయతీ సమితి కార్యాలయము పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును. ప్రథమ ధరావత్తు రు. 350 లు టెండరు ఫారముల ఖరీదు రు. 5—10 లు. సత్తెనపల్లి పంచాయతీ సమితి జనరల్ ఫండ్సుకు జమకట్టవలయును. టెండరు ఫారములు ది. 9—3—64 నుండి ది. 11—3—64 వరకు ఆఫీసు వేళలలో పొందవచ్చును.

బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు,
సత్తెనపల్లి.

అమరావతి పంచాయతి
గుంటూరు తాలూకా

అమరావతి పంచాయతీలోని ఈ దిగువ మదహరించిన పనులు చేయుటకు సీలువేయబడిన టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచేగాని లేక వారి అనుమతి పొందినవారిచేగాని తే. 12-3-64 దిన సాయంకాలము 3 గం. వరకు పంచాయతీ ఆఫీసులో తీసుకొనబడును. పదరు టెండర్లు అదేరోజు సాయంకాలము 4 గం. లకు తెరువబడును. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొనవచ్చును.

1. 21 వ మైలురాయినుండి శ్రీ అమరేశ్వరస్వామి దేవాలయమువరకు మెటలురోడ్డు వేయుట.
   ఎస్టిమేటు. రు. 2,000—
   డిపాజిట్టు రు. 100—
2. మిట్టమీది రామాలయమువద్ద బావి నిర్మాణము.
   ఎస్టిమేటు. రు. 3,000—
   డిపాజిట్టు రు. 150—

(సం) ఎమ్. వెంకటరమణయ్య,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

బహిరంగ వేలము

చోడవరము పంచాయతీ

1964—65 వ సంవత్సరమునకు విశాఖపట్నం జిల్లా, చోడవరం పంచాయతీ యీ దిగువ మదహరించిన వాటిపై రుసుములు వసూలు చేసుకునే హక్కు, మరియు ఫలసాయము తీసుకునే హక్కుయున్నూ తే. 9—4—1964 దిని, మధ్యాహ్నం రెండు గంటలకు పంచాయతీ ఆఫీసు వద్ద ఈ క్రింద సంతకము చేసినవారిచేగాని, వారి అనుమతి పొందినవారిచేగాని, బహిరంగ వేలములో విక్రయించబడును. వేలం షరతులు, నోటిఫికేషను కాపీలు ఆఫీసుకు వ్రాసి పొందవచ్చును. ధరావత్తు పైకము ప్రతిఒక్కదానికి రూ. 25లు

1. రోజువారీ, మరియు వారపుసంత మార్కెట్ల రుసుములు.
2. బస్సుస్టాండు రుసుములు
3. బట్కాస్టాండులు.
4. బండ్ల తావులు
5. కబేళాలు
6. హెడ్ వాటరు వర్క్సుస్థలములోనున్న చెట్ల ఫలసాయము, గడ్డి కోసుకునే హక్కు.
7. కంపోస్టు, (ఎరువులు) అమ్మకము.

[సం] యస్. వి. రమణయ్య,
కార్యనిర్వాహక అధికారి.

కాలధర్మం

వినుకొండ ప్రముఖ వ్యాపారస్తులు ఆర్యవైశ్య వదాన్య సంఘాధ్యక్షులుగా 15 సం. లు పనిచేసిన గోదవర్తి యతిరాజయ్యశ్రేష్ఠి గారు 24—2—64 ఉదయం 4 గం. స్వర్గస్థులైరి. అన్ని వ్యాపారసంస్థలు ఆ రోజు కొట్లు మూసినారు. వీరికి ఒక కుమారుడు, నలుగురు కుమార్తెలు, మనుమలు, మునిమనవలు, కలరు. వీరి పెద్ద అల్లుడు శ్రీ కపిలవాయి ... రామారావు గారు నరసరావుపేట ఎస్ ఎస్.ఎన్. కాలేజీ కమిటీ వైస్ ప్రెసిడెంటు, ఏ. పి. సి. సి. మెంబరు.

కావలెను

రీటచింగ్ మరియు ఎన్‌లార్జిమెంట్సు, ఫినిషింగ్ చేతనైన వర్కరు కావలెను. మంచి జీతం యివ్వబడును.

కేరాఫ్ ఆంధ్రప్రభ ఏజంటు,
నర్సారావుపేట, గుంటూరు జిల్లా

బహిరంగ వేలము

పోలేకుర్రు పంచాయతి

ది. 9—3—64 తేదీ 11 గం. కాకినాడ తాలూకా,పోలేకుర్రు గ్రామపంచాయతీ ఆఫీసులో పంచాయతి తాలూకు తాళ్ళరేవు డైలీమార్కెట్టు 64—65 సం. నకు యిజారా వసూలు హక్కు బహిరంగ వేలము జరుపబడును.

2. తాళ్ళరేవు వీక్లీ మార్కెట్టు 64—65 సం. నకు యిజారా వసూలు హక్కు బహిరంగ వేలము జరుపబడును.

3. పంచాయతీ రబ్బిషు బహిరంగ వేలము జరుపబడును.

4. రీడింగురూము పత్రికలు 1—3—64 వరకు గలట్టివి బహిరంగ వేలము జరుపబడును.

5. పంచాయతీ చెర్వులలో చేపలు బహిరంగ వేలము వేయబడును.

మరియు తాళ్ళరేవు గ్రామములోని డస్ట్‌బిన్నులు క్లీను చేయుటకు 64—65 సం. నకు టెండర్లు 9—3—64 తేదీ 4 గంటల వరకు పంచాయతీ ప్రెసిడెంటువారికి దాఖలు చేయుటకు ప్రకటించడమైనది. పై వేలము అన్నియు పంచాయతీ ఆఫీసువద్ద ప్రెసిడెంటుగారి వలనగాని లేక వారిచే అధికార మివ్వబడినవారివలనగాని నిర్వహించబడును. యితర వివరము లన్నియు పంచాయతీ ఆఫీసులో తెలుసుకొనవలెను.

పుంగరాల సుబ్బారావు,
ప్రెసిడెంటు.

టెండరు నోటీసు

పూళ్ళ పంచాయతి

ఈ క్రిందివ తెలియపరచిన పనులకు సీలు వేసిన టెండర్లు పూళ్ళ పంచాయతీ ఎగ్జిక్యూటివు ఆఫీసరు గారిచే ది. 9—3—1964 వ తేదీ సాయంకాలం 4 గంటల వరకు తీసుకొనబడును. ఆరోజు సాయంకాలం గం. 4—15 ని. లకు అప్పుడు హాజరు కాబడిన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. కావలసినవివరములు ఆఫీసులో తెలుసుకోవచ్చును.

1. మార్కెట్టు షెడ్డు కట్టుటకు
   ఎస్టిమేటు మొత్తము రు. 1600—00
   డిపాజిట్టు రూ. 80—00
2. రెడ్డినాయుడుపేట చెర్వుగట్టునుండి కోలావారి రైసుమిల్లువర్కు గ్రావెలు వేయుటకు
   ఎస్టిమేటు మొత్తం రూ: 730—00
   డిపాజిట్టు రూ. 35—00
3. తోటవారి వీధి (శ్రీరామాలయంనుండి మ. మ. పురం రోడ్డువర్కు) మెటలు వేయుటకు
   ఎస్టిమేటు మొత్తం రూ. 500—00
   డిపాజిట్టు రూ: 25—00
4. వర్తినేడివారి సందు (శ్రీ కల్లి వెంకట రామారావుగారి యింటివర్కు) గ్రావెల్ వేయుటకు
   ఎస్టిమేటు మొత్తం రూ. 110—00
   డిపాజిట్టు రూ: 5—00
5. పడమటి హరిజనపేట రోడ్డుకు పైపుల వద్ద ఇరుప్రైపుల గోడలు కట్టుటకు
   ఎస్టిమేటు మొత్తం రూ. 320—00
   డిపాజిట్టు రూ. 15—00
6. పూళ్ళనుండి సదాశివపురం రోడ్డుకు మార్కెట్టువద్ద రివెటుమెంటు రేంపు కట్టుటకు
   ఎస్టిమేటు మొత్తం రూ. 1200—00
   డిపాజిట్టు రూ. 60—00
7. ములగాంవారి వీధి గ్రావెలు వేయుటకు
   ఎస్టిమేటు మొత్తం రూ 500—00
   డిపాజిట్టు రూ. 25—00
8. శ్రీ పి. రాములు యింటినుండి మరుగు దొడ్డి వర్కు గ్రావెలు వేయుటకు
   ఎస్టిమేటు మొత్తం రూ. 520—00
   డిపాజిట్టు రూ. 25—00
9. పడవలవారి వీధి (శ్రీ పి. సోములు యింటి నుండి శ్రీ బి. శేషగిరిరావు యింటివర్కు) గ్రావెలు వేయుట కు
   ఎస్టిమేటు మొత్తం రూ. 520—00
   డిపాజిట్టు రూ. 25—00
10. కలాలివీధి (మ. మ. పురం మెయిను రోడ్డునుండి మరుగు దొడ్డి వర్కు) గ్రావెలు వేయుటకు
    ఎస్టిమేటు మొత్తం రూ. 340—00
    డిపాజిట్టు రూ. 15—00
11. గొల్లలవీధి (శ్రీ ఆర్. కేశవరావు యింటి నుండి శ్రీ వి. వి. ఆర్. పార్థసారథి గారి పశువులశాల గేటువర్కు) గ్రావెలు వేయుటకు
    ఎస్టిమేటు మొత్తం రూ. 1060—00
    డిపాజిట్టు రూ. 55—00

(సం) శ వెంకటనారాయణ, బి. కాం.,
ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

పన్నుల భారాన్ని తగ్గించి, ధరలను అదుపులో పెట్టాలి

రెండవరోజు బడ్జెట్ చర్చలో పార్లమెంటు సభ్యుల సూచనలు

న్యూఢిల్లీ, మార్చి 4:— సామాన్య పౌరునకు పన్నులతగ్గింపు. పరిపాలనా వ్యయకర్తనము. ధరలను అదుపులో పెటడానికి తీవ్రచర్యలు మున్నగు విషయాలను నేడు లోకసభలో సాధారణబడ్జెట్ పై జరిగిన రెండవ రోజు చర్చలో పలువురు సభ్యులు ప్రభుత్వదృష్టికి తెచ్చారు.

ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి తలపెట్టిన 'గుత్తదారులసంఘం' ఆవశ్యకతపై భిన్నాభిప్రాయాలు ప్రకటించబడినవి. పాకిస్తాన్ శరణార్థుల పునరావాసమున్ను, పరిపాలనలో లంచగొండితనం మున్నగు విషయాలు కూడ చర్చలో ప్రసక్తమైనవి.

ప్రజాసోషలిస్టుపార్టీనాయకుడు శ్రీ ఎస్.ఎన్. ద్వివేది ఒరిస్సాలో ఉన్నతస్థాయిలలోని లంచగొండితనాన్నిగూర్చి ప్రస్తావించారు. ఒరిస్సా ముఖ్యమంత్రిపై జరిగిన ఆరోపణలను విచారించేందుకు ఒకసంఘాన్ని నియమించాలని ఆయన సూచించారు. భారీవ్యాపారులకు, కాంగ్రెసుపార్టీకి, ప్రభుత్వానికి మధ్యగల లాలూచీ లావాదేవీలను 'సిరాజుద్దీన్ వ్యవహారం' వెలుగులోకి తెచ్చిందని శ్రీ ద్వివేది అభిప్రాయపడ్డారు.

కాంగ్రెసుసభ్యుడు శ్రీ మురార్జీ బడ్జెటు ప్రతిపాదనను రూపొందించడంలో శ్రీ కృష్ణమాచారి ప్రదర్శించిన సర్వతోముఖ చాకచక్యాన్ని ప్రస్తుతించారు. అధికాదాయవర్గాలవారికి మేలు జరుగలేదనే వాదంలో ఆయన ఏకీభవించలేదు. పబ్లిక్ అకౌంట్సుకమిటీ, ఎస్టిమేట్సుకమిటీవారి నివేదికలను ప్రభుత్వం శ్రద్ధతో పరిశీలించి పరిపాలనలో ఎక్కడ దుబారా వుందో గుర్తించి, దానిని నివారించడానికి తగినచర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

పట్టి దర్పానికి, జోలుకుసంకేతంగా వున్న గవర్నరు పదవిని రద్దుచేయాలని శ్రీ ద్వివేది కోరారు.

కమ్యూనిస్టుసభ్యుడు శ్రీ దాజీ మాట్లాడుతూ సోషలిజానికి మనం యింకొంతకాలం దూరంలో ఉన్నామని బడ్జెటుసూచనలు సూచిస్తున్నా యన్నారు. ఈ సూచనలు ప్రభుత్వ పారిశ్రామికవిధానానికీ, ప్రణాళికా తత్వానికీ విరుద్ధంగా ఉన్నాయని శ్రీ దాజీ ఆరోపించారు.

'గుత్తదారులసంఘాన్ని' ఏర్పాటుచేయుటకు సూచన అసలు యీ గుత్తసమస్య శాశ్వతంగా బుట్టదాఖలుచేసేందుకు చేసేప్రయత్నమే. ఆర్థికమంత్రి విదేశీ ప్రైవేటు పెట్టుబడిదారులకు కల్పించిన వసరులు దేశానికి శ్రేయోదాయకములుకావు.

దేశంయొక్క వర్తమాన ఆర్థికస్థితిగతులను క్షుణ్ణంగా ఆకళించుకుని, వాటి పరిష్కారానికి నడుంకట్టిన ఆర్థికమంత్రిని రాజస్థాన్‌సభ్యుడు శ్రీ ఎల్. ఎం. సింఘ్వీ అభినందించారు. 'గుత్తసంఘం' ఏర్పాటు ...నకు శ్రీ సింఘ్వీ తమ అనుమతిని ప్రకటించారు.

టి. టి. కె. పన్నుల ప్రతిపాదనలపై లోకసభలో సభ్యుల విమర్శ

నిర్బంధపొదుపుపథకంరద్దుకు హర్షం

న్యూఢిల్లీ, మార్చి 4:— ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి కొత్తబడ్జెటులో ప్రతిపాదించిన ప్రత్యక్షపన్నులపై లోకసభలో నిన్న కాంగ్రెస్, ప్రతిపక్ష సభ్యుల మధ్య తీవ్రవాగ్వివాదాలు జరిగాయి. రానున్న ఆర్థికసంవత్సరంలో సాధారణ ప్రజలపై అదనంగా పన్నులభారాన్ని ఆర్థికమంత్రి విధించనందుకు సభ్యులు సంతృప్తి వెలిబుచ్చారు. కాని ఇప్పుడున్న పన్నులను తగ్గించడంద్వారా పన్నులభారాన్ని తగ్గించవలసివుందని వీరు సూచించారు.

నిర్బంధ పొదుపుపథకాన్ని రద్దుచేసినందుకు అన్ని రాజకీయపక్షాల సభ్యులు హర్షాన్ని వెలిబుచ్చారు.

నిన్న జరిగిన చర్చలో కమ్యూనిస్టు నాయకుడు శ్రీ గోపాలన్, స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ మసాని, శ్రీ రవీంద్రవర్మ (కాంగ్రెస్‌సభ్యుడు), జనసంఘం నాయకుడు శ్రీ యు. యమ్. త్రివేది వంటి హేమాహేమీలు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో సాధారణ ప్రజలకు "శుష్క వాగ్దానాలు" తప్ప మరేమీ లేవని, ఇదేసమయంలో ప్రైవేట్ పరిశ్రమలకు, విదేశపెట్టుబడులకు అనేకసౌకర్యాలను కల్పించడం జరిగిందని శ్రీ గోపాలన్ విమర్శించారు. సోషలిస్టు సమాజస్థాపన జరుగగలదని ప్రజలకు లేనిపోని ఆశలను కల్పించడం జరిగిందని శ్రీ గోపాలన్ అన్నారు.

పరోక్షపు పన్నులద్వారా సామాన్యప్రజల నుండి 25 కోట్ల రూపాయలవరకు వసూలు చేయడానికి నిర్ణయించినందుకు ఆర్థికమంత్రిని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీమసాని విమర్శించారు. వ్యక్తిగత ఆదాయాలపైన, కంపెనీలపైన పన్నులభారాన్ని పెంచడంద్వారా, పెట్టుబడి పెరిగేను ప్రభుత్వం నిరుత్సాహపరుస్తున్నదని శ్రీమసాని విమర్శించారు. సర్‌టాక్స్ బిల్లును, ఫైనాన్సుబిల్లును సెలక్టు కమిటీకి పంపాలని ఆయన సూచించారు.

ఆదాయంపన్నులో మార్పులవల్ల మధ్యతరగతివారికి కొంతమేలు జరిగినప్పటికీ, ద్రవ్యోల్బణ పరిస్థితివల్ల వారికి ఒరిగేదేమీ వుండదని అన్నారు.

గుత్తసంస్థలనిర్మూలనకై దర్యాప్తుసంఘాన్ని ఏర్పాటుచేయాలన్న ప్రతిపాదనను ప్రస్తావించి, దేశంలో గుత్తసంస్థలు మరింతబలపడడానికి ఈ ప్రతిపాదన అవకాశం కలిగించగలదని శ్రీ గోపాలన్ విమర్శించారు. స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీమసాని గుత్తసంస్థల దర్యాప్తుసంఘం ఏర్పాటు ప్రతిపాదనపట్ల హర్షాన్ని వెలిబుచ్చుతూనే, ప్రభుత్వరంగం గుత్తాధికారాన్నికూడా పరిశీలించాలని సూచించారు.

శ్రీ టి. టి. కె. బడ్జెట్ వాస్తవికంగా వున్నదని శ్రీరవీంద్రవర్మ ప్రశంసించారు. బడ్జెట్‌లో సోషలిజానికి సంబంధించిన అంశాలు ఏమీలేవని శ్రీ గోపాలన్ విమర్శించగా, మరణసుంకాలు, బహుమతులపన్నులను పెంచడం సోషలిస్టు సమాజస్థాపనకు తోడ్పడగలవని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ రవీంద్రవర్మ సమర్థించారు.

కాని మరియిద్దరు కాంగ్రెస్ సభ్యులు శ్రీ ఎ. సి. పరాశర్, శ్రీ ఆర్. కె. ఖాదిల్కర్ మాత్రం భువనేశ్వర్ కాంగ్రెస్ మహాసభలో పేర్కొన్న సోషలిజంసూత్రాలకు బడ్జెట్ ప్రతిపాదనలు విరుద్ధంగా వున్నవని విమర్శించారు.

సిరాజుద్దీన్‌పై మరొక ఆరోపణ

ప్రత్యేక న్యాయమూర్తి విచారణ

కలకత్తా, మార్చి 5:— ఒరిస్సా గనుల యజమాని శ్రీ సిరాజుద్దీన్‌పై మూడవ కేసు నిన్న ప్రత్యేక న్యాయస్థాన న్యాయమూర్తి శ్రీ లాలావద్ద విచారణకు వచ్చింది. శ్రీ సిరాజుద్దీన్ డిప్యూటీ కోల్‌కంట్రోలర్ డిక్రుజ్ లిద్దరు ఒకరికొకరు లంచాలు యిచ్చుకొన్నారనే ఆరోపణ క్రింద ఇద్దరికీ న్యాయమూర్తి సమనులు అందచేశారు.

1953—58 మధ్య డిప్యూటీ చీఫ్ మూవ...ంటెండెంటుగా ఉన్నప్పుడు శ్రీ డిక్రుజ్ మొత్తం 20 వేల రూపాయలు శ్రీ సిరాజుద్దీన్ వద్ద కప్పి తీసుకొన్నారని, అనేకసార్లు ద్రాఫ్టు ... స్వీకరించారని, ప్రత్యేక పోలీసుశాఖ ఆరోపించింది.

అంతేకాక ఆయనవద్ద అనుమానింపతగిన రు. 70 వేల సొమ్ముకలదని కూడా చెప్పబడింది.

కేసు విచారణ ఏప్రియల్ 7 వ తేదీకి వాయిదా పడింది.

"శ్రీ శాస్త్రికి, నాకు అభిప్రాయభేదాలు లేవు"

వదంతులపై శ్రీ నందా ఖండన

న్యూఢిల్లీ, మార్చి 5:— తనకు శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రికి అభిప్రాయభేదాలు తలెత్తినవని బయలుదేరిన పుకార్లు వట్టివని, శ్రీ గుల్జారీలాల్ నందా ఖండించారు. ఆయన శ్రీ శాస్త్రికొకలేఖ వ్రాస్తూ ప్రధానినెహ్రూ తరవాత, తాను ప్రధాని కావడానికి ప్రయత్నిస్తున్నట్లు పుట్టిన పుకార్లు కేవలం అబద్ధమని శ్రీ నందా అన్నారు.

ప్రధాని నెహ్రూ అనేక సంవత్సరాలపాటు భారతదేశానికి నాయకత్వంవహించాలని తానభిలషిస్తున్నానని ఆయన అన్నారు. తనకు శ్రీ శాస్త్రికి దశాబ్దాలతరబడిగావున్న స్నేహాన్ని ప్రస్తావిస్తూ, తా నన్నివిధాల శ్రీ శాస్త్రితో సహకరించగలనని శ్రీ నందా అన్నారు.

దేశాభివృద్ధికి శాయశక్తులా కృషిచేయడమే తన ధ్యేయమని, ఆయన అన్నారు. శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి కాశ్మీర్‌కు వెళ్లబోయేముందు శ్రీ నందా వ్రాసిన లేఖ ఆయనకు అందింది. శ్రీ శాస్త్రి శ్రీ నందాను కలుసుకొని ఆయనతో అనేక విషయాలు చర్చించారు.

శ్రీ నందా తాను వ్రాసిన ఉత్తరం నకళ్లను ప్రధాని నెహ్రూ, శ్రీ కామరాజ్, శ్రీమతి ఇందిరా గాంధి, శ్రీ కృష్ణమాచారి, శ్రీ సుబ్రహ్మణ్యములకు పంపించారు.

పత్రికలలో లాబీలో ఈసప్పై చేసిన పుకార్లు బయలుదేరడంవల్ల, శ్రీ నందా వాటిని ఖండిస్తూ ఈవిధంగా లేఖవ్రాశారు.

డ్రైనేజి ఇన్‌స్పెక్టర్ల హెచ్చింపు

హైదరాబాద్ పురపాలకసంఘం నిర్ణయం

హైదరాబాద్, మార్చి 4:— నగరంలోని స్వంత ఇండ్లకు యితోధికంగా మురుగునీటిపారుదల సౌకర్యాలను కల్పించే కార్యక్రమాన్ని పటిష్టంచేసేఉద్దేశ్యంతో హైదరాబాదు నగర పురపాలక సంఘం డ్రైనేజి ఇన్‌స్పెక్టర్ల సంఖ్యను హెచ్చించింది.

ఈ డ్రైనేజి ఇన్‌స్పెక్టర్లు నగరంలోని మురుగు కాలువ పారుదల సౌకర్యాలు లేని యిళ్ళను తనిఖీచేసి, మునిసిపాలిటీవారి మురుగు కాల్వకు 100 అడుగులలో ఇళ్ళను ఆ యింటి యజమాని, లేక, ఆ యింట కాపురమున్న ఆసామి పేరును డ్రైనేజివిభాగంఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకుతెలియజేరాలి. అప్పుడు యింజనీరు హైదరాబాద్ పురపాలక సంఘంలో చట్టం 302 నిబంధన క్రింద వారికి నోటీసులు జారీ చేస్తాడు.

డ్రైనేజి యిన్‌స్పెక్టర్లకు అవసరమైన సమాచారాన్ని అందించి, వారికి తోడ్పడవలసిందిగా పురపాలక సంఘ పౌరులను కోరుతోంది.

మైసూర్ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులుగా డాక్టర్ శ్రీమాలి నియామకం

బెంగుళూరు, మార్చి 4:— మాజీ కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె.ఎల్. శ్రీమాలి మైసూరు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌గా నియమితులయ్యారు. వీరిపదవిలో మూడేళ్లు ఉంటారు.

మైసూరు విద్యామంత్రి శ్రీ ఎస్. ఆర్. కంఠి నేడీ విషయాన్ని రాష్ట్ర శాసనసభలో వెల్లడిస్తూ, డాక్టర్ శ్రీమాలి మార్చి 15 వ తేదీ నుంచి తమ పదవిని స్వీకరిస్తారని అన్నారు.

రాష్ట్రంలో పంపిణీకి 8 వేల టన్నుల గోధుమలు

శాసనమండలిలో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రకటన

హైదరాబాద్, మార్చి 4:— కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి కేటాయించిన 8 వేల టన్నుల గోధుమలను చౌకధరలడిపోలద్వారా పంపిణీ చేయడానికి రాష్ట్రప్రభుత్వంఏర్పాటుచేసిందని ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నేడు రాష్ట్ర శాసనమండలిలో తెలిపారు.

గోధుమల వాడకాన్ని ప్రజలలో ప్రచారం చెయ్యడం ద్వారా బియ్యం ధరను తగ్గించడానికై పాఠశాలలలో మధ్యాహ్నం భోజనాలకు ఇచ్చే మొత్తంలో ... వంతును గోధుమలుగా ఇవ్వడానికి, హరిజన హాస్టళ్ళలో జొన్నలకు బదులు గోధుమలు వాడేటట్లు చేయడానికి నిర్ణయించారు.

తీర ప్రజానీకానికి రెండవరకం బియ్యాన్ని చౌకధరల డిపోలద్వారా పంపిణీ చేయడానికి ఒక పథకాన్ని సిద్ధం చేశారు. జొన్నపంట ఉత్పత్తిని అధికంచేసే దృక్పథంతో రాష్ట్రంలోని పది జిల్లాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు జరపటానికి ఉత్తరువులు జారీ చెయ్యబడ్డాయి.

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం రాత్రి కళాశాలలలో వున్న రెండేళ్ళ ప్రీ యూనివర్శిటీ కోర్సును ఒక సంవత్సరానికి తగ్గించే ప్రతిపాదన పరిశీలనలో ఉన్నదని విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు తెలిపారు.

శ్రీ ఎస్. టి. పి. వి. కూర్మాచార్యులు అడిగిన మరొక ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, సెకండరీ పాఠశాలలకు సమైక్య పాఠ్య ప్రణాళికను ప్రవేశపెట్టబోయే ముందు దానిని ప్రాంతీయ సంఘానికి సమర్పిస్తామని అన్నారు.

కాంగ్రెస్‌లెజిస్లేచర్‌పార్టీ సమావేశం

బ్లాకుల పునర్విభజనపై చర్చ

హైదరాబాద్, మార్చి 4:— హై పవర్ కమిటీవారు చేసిన సిఫార్సుల మేరకు ఇప్పుడు 447 బ్లాకులను, 290బ్లాకులుగా పునర్విభజించడాన్ని కాంగ్రెసు లెజిస్లేచరు పార్టీ నేడు చర్చించింది.

శాసనసభ నియోజక వర్గమే బ్లాకుకు ప్రాతిపదికగావుండాలని అత్యధికసంఖ్యాకులైన సభ్యులు సూచించారు.

హైపవరు కమిటీ వారు చేసిన సిఫార్సులను ప్రస్తుతానికి అమలు పరచి, ఆ మార్పులు ఆచరణలో అనుకూలంగా లేకపోతే బ్లాకులను తిరిగి నిర్మించుకోవాలని మరికొందరు సభ్యులు అభిప్రాయ పడ్డారు.

పంచాయతీ సమితి అధ్యక్షుని ఎన్నికకు ప్రాతిపదికగా వుండవలసిన ఎలక్టరల్ కాలేజీని, ఎన్నికపద్ధతి కూడా యీ సభవారు చర్చించారు. పంచాయతీసంఘ సభ్యులే ఎలక్టరల్‌కాలేజీలో ఉండాలని కొందరు అభిప్రాయ పడ్డారు. ఇప్పుడున్న పద్ధతినే కొనసాగించాలని మరి కొందరు అన్నారు.

ఎలక్టరల్ కాలేజీ పంచాయితీ సంఘ సభ్యులతో ఏర్పాటైతే పంచాయతీ అధ్యక్షుల యొక్కయు, పంచాయతీ సమితి అధ్యక్షుల యొక్కయు ఎన్నిక ఒక్కరోజునే జరిగే అవకాశ ముందని కొందరు సభ్యులు పేర్కొన్నారు.

తుది నిర్ణయాధికారాన్ని సభవారు మంత్రివర్గానికే వదిలారు. సభ్యులు వెల్లడించిన వివిధ అభిప్రాయాలు తాము తుది నిర్ణయానికి రావడంలో తోడ్పడగలవని ప్రణాళికా మంత్రి శ్రీ చెన్నారెడ్డి అన్నారు.

సభకు అధ్యక్షత వహించిన శ్రీ సంజీవరెడ్డి మార్చి పదవ తేదీ లోపుగా పార్టీ కార్యనిర్వాహక వర్గ సభ్యుల పేర్లను, కాంగ్రెసు లెజిస్లేచరు పార్టీనుండి పి. సి. సి. సభ్యుల పేర్లను ప్రకటించగలనని అన్నారు.





భారత ప్రభుత్వము
ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ

నెం. 6 (14) 63—డిఎస్‌పి(.) విశాఖపట్నం, సెంట్రల్ స్టోరేజి డిపోవద్దనున్న పనికిరాని గన్నీలు, పనికిరాని టార్పాలిన్లు, పనికిరాని వైర్ బకెట్లు, పనికిరాని తాళాలు, (Pad Locks) పనికిరాని వెదురుబావిలి, హూక్ ఐరన్, గన్నీ రాపర్లు వగైరా మద్రాసు సదరన్ రీజియన్, రీజినల్ డైరెక్టర్ (ఫుడ్) వారిచే విశాఖపట్నం, అసిస్టెంట్ డైరెక్టర్ (డిపో) వారి ఆఫీసువద్ద 9—3—64 ఉ. 11 గంటలకు వేలంలో అమ్మబడును. షరతులు, వేలంషరతు నిబంధనలు విశాఖపట్నం అసిస్టెంట్ డైరెక్టర్ (డిపో) వారి వద్దనుంచి ఉచితముగ పొందవచ్చును.

D.A-XIX (609)/63

పశువుల వేలము నోటీసు

మున్రాజాతికి చెందిన గేదెలు, పడ్డలు, దూడలు, ఒంగోలు ఆవులు, దూడలు సుమారు మొత్తం 45 ఏకిపేయబడిన పశువులు 8—3—64 ఆదివారం పుదయం 11—00 గంటలకు విశాఖపట్నం, హనుమంతవాక గవర్నమెంటు డైరీఫారం ఆవరణలో వేలమువేయబడును. వేలముపాడదలచినవారు రూ 50 —లు (అక్షరములా యాభై రూపాయలు) ధరావత్తు చెల్లించవలెను. వేలములో పశువులను కొనినవారు మొత్తంపైకము చెల్లించి ఫారము అధికారుల అనుమతిపై పశువులను తోలుకొని వెళ్లవలయును.

కారణము తెలుపకయే వేలముర్దుచేయుటకుగాని, నిలుపుటకుగాని సూపరింటెండెంటు వార్కి హక్కుగలదు. యితరవిషయములు, షరతులు సదరు ఆఫీసు పనిచేయుకాలములో తెలుసుకొనవచ్చును.

సూపరింటెండెంటు,
గవర్నమెంటు డైరీఫారం,
విశాఖపట్నం.
Ad. 314/64—1.

టెండరు నోటీసు
గవర్నమెంటు లైవ్‌స్టాకు ఫారం
పలమనేరు—చిత్తూరు జిల్లా.

చిత్తూరు జిల్లా పలమనేరు సమీపమునవున్న గవర్నమెంటు లైవ్‌స్టాకు ఫారము సూపరింటెండెంటు సదరు ఫారమునకు పశుగ్రాసము దావగైరా 1—4—64 మండి 31—3—65 వరకు సప్లై చేయుటకు సీలువేసిన టెండర్లను 21—3—64 తేదీ సాయంత్రము 2 గం. వరకు పుచ్చుకొనబడును.

టెండరు చేయదలచినవారు దరఖాస్తు ఫారము ఇతర వివరములను సదరు ఫారము సూపరింటెండెంట్ గారి ఆఫీసునుండి రూ. 5—10 న.పై. డబ్బు నేరుగా చెల్లించి గాని, మనియార్డరుద్వారాగాని చెల్లించి పొందవచ్చును.

టెండరు ఫారము యొక్క డబ్బు వాపసు ఇవ్వబడదు. మరియు టెండరు ఫారము మరి ఒకరికి చెల్లనేరవు.

వి. దశరథరామయ్య,
సూపరింటెండెంట్,
గవర్నమెంట్ లైవ్‌స్టాక్ ఫారం,
పలమనేరు— చిత్తూరుజిల్లా.
Ad.309/64—1.

రేడియో

శనివారం - మార్చి 7
శక 1885 - ఫాల్గుణ 17

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—30 బృందగానం, 7—45 సుగమ సంగీత్: ఉషా బింధు. మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము: పాండవ ఉద్యోగము, రంగస్థల నాటకమునుండి ఒక ఘట్టము, 1—00 రేడియోనాకళాశాం, కదంబ కార్యక్రమము, 1—30 సిహారిక: వాద్యచిత్రం, 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ బి వలె, 2—20 హైదరాబాద్ బి వలె, 3—30 బాలానందం కేలుగుర్రం—సీరియల్ కథ. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ప్రస్తుతాంశం, 7—00 తె. వా., 7—15 గీత్, ఘజల్, 7—40 చిత్రసీమ, 8—10 హైదరాబాద్ బి వలె, 8—40 వినోద సంగీతం, 8—45 పరిచయపత్రం, 9—30 అఖిల భారత సంగీత కార్యక్రమము: తాన్‌సేన్ ఉత్సవం (ఢిల్లీనుండి రిలే).

హైదరాబాద్ - బి 89.42 మీ

మధ్యాహ్నం: 12—30 హైదరాబాద్ ఎ వలె, 2—00 వాతావరణ సూచన, లలిత పంచవదన్, 3—30 హైదరాబాద్ ఎ వలె, సాయంత్రం 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—40 హైదరాబాద్ ఎ వలె, 8—00 లలిత పంచవదన్, 9—25 వినోద సంగీతం, 9—30 హైదరాబాద్ ఎ వలె.

విజయవాడ - 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—45 భక్తిరంజని: శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 సంగీత శిక్షణ, 7—30 వాద్యబృందము, 8—15 ప్రాంజలి, 8—30 ఎమ్. గోపాలాచారి. మధ్యాహ్నం: 1—30 వార్తలు—వ్యాఖ్యలు, 1—50 తె. వా., 2—00 బొమ్మరిల్లు, భామాధ్యేశ నాటిక. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 నేటి విశేషం, 6—20 గ్రామస్థుల కార్యక్రమము: గ్రామలక్ష్మి సంక్షేమ మహిళామండలి పరిచయము, కుటీర పరిశ్రమలు — లాభాలు ప్రసంగం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 పుస్తక సమీక్ష, 7—40 గానసుధ, 8—00 ఫిల్మ్ సంగీతం, 8—40 లలిత సంగీతం, 9—25 పల్లెపాట, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము: తాన్‌సేన్ ఉత్సవములనుండి కొన్ని ఘట్టాలు.

మద్రాస్ - ఎ 416.7 మీ

ఉదయం: 6—45 మంగళగానం, 7—05 వాద్య సంగీతం, 7—30 డి. సుకుమారి మేడయిల్, 8—00 మధురగీతం. మధ్యాహ్నం: 1—00 కదంబం, 1—30 గానమంజరి, 2—10 వాద్యగోష్ఠి, 2—25 ఉతుక్కాడు కె. రాజగోపాలన్, కె. ముత్తుకృష్ణన్. సాయంత్రం: 5—30 పిఠాపురం సత్యనారాయణ క్లారినెట్, 7—30 టి. కె. గోవిందరావు, చిట్టూర్ గోపాలకృష్ణన్: వయొలిన్, కె. ఆర్. చంద్రశేఖరన్: మృదంగం, టి.హెచ్. వినాయక్: ఘటం, 8—40 వాద్యగోష్ఠి, 9—00 చిత్రగానం, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము: తాన్‌సేన్ ఉత్సవం(ఢిల్లీనుండి రిలే), 11—00 వినోద సంగీతం, 11—05 తాన్‌సేన్ ఉత్సవము నుండి కొన్ని ఘట్టాలు.

మద్రాస్ - బి 211.3 మీ

ఉదయం: 6—45 మద్రాస్ ఎ వలె 7—00 తె. వా., 7—15 సుప్రభాతం సంస్కృత కార్యక్రమము, 7—30 మద్రాస్ ఎ వలె, మధ్యాహ్నం: 1—00 మద్రాస్ ఎ వలె, 1—40 గీతమంజరి, 1—50 తె. వా., సాయంత్రం: 6—35 పిఠాపురం సత్యనారాయణ: క్లారినెట్, 7—00 తె. వా., 7—15 సంగీతవాల, 8—30 డి.సుకుమారి మేడయిల్ 9—40 వినోద సంగీతం.

మహిళలలో సాంఘిక చైతన్యం ఆవశ్యకత

సాధనకు సంక్షేమ శాఖను విస్తృతం చేయాలని సూచన

నెల్లూరు, మార్చి 4:— మనదేశ జనసంఖ్యలో సగభాగమైన మహిళలలో ఇతోధికంగా సాంఘిక చైతన్యం సాధించేందుకు మహిళా సంక్షేమశాఖను ప్రభుత్వం బాగా విస్తృతం చేయాలని, స్థానిక కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ అధ్యక్షుడు శ్రీ ఆనం వెంకటరెడ్డి సూచించారు.

ఇక్కడ జిల్లాపరిషత్ ఆధ్వర్యాన మూడు రోజులు జరిగిన మహిళాసంక్షేమశాఖ ముఖ్య సేవికల, గ్రామసేవికల సదస్సు ఆమంత్రణోత్సవానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సదస్సుకు జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ ఎస్. చంద్రశేఖరరెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

అసంఖ్యాకంగావున్న స్త్రీసమస్యలతో పోల్చి చూస్తే, ప్రస్తుతం మహిళా సంక్షేమశాఖ నిర్వహిస్తున్న కార్యక్రమాలు ఆ సమస్యలను కించిత్తు యినా పరిష్కరింప లేకున్నాయని శ్రీ రెడ్డి వివరించారు. ఈ శాఖ నిర్దిష్టమైన కార్యక్రమం రూపొందించి తద్వారా పతితలకు నిరాశ్రితులకు పునరావాసం కల్పిస్తేనేగాని, సంఘంపునాదులను సహితం పెల్లగించివేయగల ఈ సమస్యల పరిష్కారం కానేరదని కూడ వక్కాణించారు.

ప్రభుత్వం ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ సంస్థలను, మహిళాసంఘాలను, జిల్లాస్థాయిలో స్థాపించి మద్రాసు, హైదరాబాదులలోవలె, అనాథలకు, వితంతువులకు, వికలాంగులకు, చేతిపనులలోను, వృత్తివిద్యలలోను శిక్షణయివ్వాలని కూడ శ్రీ రెడ్డి వక్కాణించారు.

కలెక్టర్ శ్రీ ఎం. వెంకటేశ్వరరావు ఉపన్యసిస్తూ, స్త్రీలు గ్రామాలకు హృదయపూర్వకమైన సేవచేయ్యాలని చెప్పారు. గ్రామీణ స్త్రీలతో కలసిమెలసి వారి సహకార సామరస్యాలను సంపాదించుకొనవలసిందని సలహాయిచ్చారు. వారికోరికలను సానుభూతితో పరిశీలించగలనని కలెక్టర్ హామీయిచ్చారు.

స్త్రీసంక్షేమ కార్యక్రమాలను గూర్చిన నివేదికను స్త్రీసంక్షేమసహాయోద్యోగిని కుమారి టి. సి. గోవిందమ్మ చదివారు. బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసర్లు, ముఖ్యసేవికలతోనూ గ్రామసేవికులతోనూ సహకరించడంలేదని, గ్రామీణ ప్రాంతాలలో స్త్రీసంక్షేమాభివృద్ధి హీనంగా వున్నదని ఆమె విమర్శించారు.

జిల్లాపరిషత్ కార్యదర్శి శ్రీ వి. సూర్యనారాయణ, కస్తూరిదేవి పారిశ్రామికపాఠశాల సూపరింటెండెంట్ కుమారి పి. వసుంధర, జిల్లా ప్రజాసంబంధశాఖాధికారి శ్రీ ఎం. రామిరెడ్డి, శ్రీ ఎం. చంద్రశేఖర్, డాక్టర్ పి. సి. ఆలంఖాన్, శ్రీ బి. స్వామిదాస్, శ్రీ కె. వెంకటాచలం ప్రభృతులు కూడ ప్రసంగించారు.

సదస్సుకు హాజరయిన ముఖ్యసేవికలు, గ్రామసేవికలు అయిదు బృందాలుగా ఏర్పడి తమ సమస్యలను చర్చించుకొన్నారు.

సంవత్సరానికోమారు మహిళామండలులు నిర్బంధ విహారయాత్రలు ఏర్పాటుచేయాలని, దీనికయ్యేఖర్చులో సగం ప్రభుత్వం భరించాలని, ప్రతిసమితి ప్రధాన కార్యాలయంలోనూ సంగీత శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటుచేయాలని, అందుకు కావలఖర్చును సాంఘికవిద్యానిధినుంచి కేటాయించాలని, మహిళామండలులు తీర్మానించాయి. యోగ్యతకలవారికికుట్టుమిషన్లనుసరఫరాచేయాలని మిషనుఖరీదులో నూటికి 75 వంతులు ప్రభుత్వం యివ్వాలని, కుట్టుపని ఉపాధ్యాయులవేతనం 50 రూపాయలకు పెంచాలని తీర్మానించారు. భర్తృపరిత్యక్తలకు, అనాథలకు, వితంతువులకు, దరిద్రులకు సంక్షేమశాఖ నిర్వహిస్తున్న రక్షణ గృహాలలో ఆవాసం కల్పించడానికి ముఖ్యసేవికకు కొన్ని అధికారాలివ్వాలని కూడా తీర్మానించారు.

గూడూరు ముఖ్యసేవిక కుమారి కె. సరస్వతి వందన సమర్పణ చేశారు.

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సమావేశం

నిజామాబాద్, మార్చి 4:— ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లాశాఖ సమావేశం ఇటీవల స్థానిక సివిల్ ఆస్పత్రిలో జరిగింది. జిల్లావైద్యశాఖాధికారి, సూపరింటెండెంట్ అయిన డాక్టర్ మహమ్మద్ ఘులాం నబి అధ్యక్షత వహించారు.

గతసమావేశ తీర్మానాలను గౌరవకార్యదర్శి డాక్టర్ ఎన్. వెంకటరావు చదువగా, సమావేశం వానిని ఆమోదించింది.

డాక్టర్ మహమ్మద్ ఘులాం నబి, డాక్టర్ పద్మారెడ్డి, డాక్టర్ భూమారెడ్డి, డాక్టర్ నరసింహారెడ్డి, డాక్టర్ అన్వరుద్దీన్, డాక్టర్ డేవిడ్‌లు కొన్ని వ్యాధులను, వాని చరిత్రలనుగూర్చి సోదాహరణంగా ప్రసంగించారు.

డాక్టర్ ఎస్. వెంకటరావు వందన సమర్పణ చేశారు. డాక్టర్ సైమన్ విందుచేశారు.

కార్మిక వివాదం

హైదరాబాద్, మార్చి 5:— నిజామాబాద్‌లోని బీడీఫ్యాక్టరీల యజమానులకూ పనివారికీ వచ్చిన తగదాను పరిష్కారం నిమిత్తం హైదరాబాద్‌లోని పారిశ్రామికవ్యాయస్థానానికి రాష్ట్ర ప్రభుత్వం పంపించింది.

శ్రీకాకుళం జిల్లాలో చౌక డిపోల ప్రారంభం

సరకును దాచరాదని వర్తకులకు కలెక్టరు హెచ్చరిక

శ్రీకాకుళం, మార్చి 4:— శ్రీకాకుళం జిల్లాలో తొమ్మిది చౌకడిపోలు నెలకొల్పబడ్డాయని, ఇంకా 13 డిపోలు నెలకొల్పబడతాయని, కలెక్టరు శ్రీ ఎన్. కె. మురళీధరరావు పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

ధరలు పెరుగుదలను అరికట్టడానికి, ఈ దుకాణాలు సహాయపడతాయని ఆయన అన్నారు.

ప్రతి ధాన్యం వర్తకుడు కొంత సెక్యూరిటీ డిపాజిట్టు చెల్లించాలని, ఆ విధంగా చెల్లించని వర్తకులు తమవద్ద మన్న నిలువలు ప్రకటించాలని వర్తకులకు ఉత్తర్వు లివ్వబడ్డాయని కూడా కలెక్టరు చెప్పారు.

అలా తమవద్ద ఉంటున్న నిల్వలను ప్రకటించక మరుగు పరచినట్లయితే, దేశరక్షణ చట్టం క్రింద అట్టివారిపై చర్యలు తీసుకోబడునికూడా కలెక్టరు హెచ్చరించారు.

విద్యార్థి ప్రతినిధి నిరశనవ్రత విరమణ

విశాఖపట్నం, మార్చి 4:— విద్యార్థి ప్రతినిధి శ్రీ ఎం. అంజనేయులు నిరశనవ్రతాన్ని నిన్న ఉదయం గం. 9—30 లకు విరమించినట్లు తెలిసింది. స్థానిక ఎ. వి. ఎన్. కాలేజీ విద్యార్థులు సుమారు 40 మంది రెండవ తేదీని యిక్కడ వైస్‌ఛాన్సలర్‌ను చూడగోరారు.

ఆనాటి సాయంత్రం ఆ విద్యార్థి ప్రతినిధులు ముగ్గురు వైస్ ఛాన్సలర్‌ను చూశారు. ఆ సమయంలో అక్కడ రిజిస్ట్రారుకూడా వున్నారు.

ఒకటవ పార్టులో, ఒక 'సబ్జక్టు'లో కాని, రెండవ పార్టులో రెండు 'సబ్జక్టుల'లో కాని, మొదటి సంవత్సరం డిగ్రీ కోర్సులో పరీక్ష విద్యార్థి తప్పిపోయినయెడల ఆ విద్యార్థి తిరిగి మొదటి సంవత్సరంలోనే వుండిపోకుండా రెండవ సంవత్సరం చదువుకునే సదుపాయాన్నికలిగించాలని వినతిపత్రం సమర్పించబడింది. వినతిపత్రంలోని మిగతా అభ్యర్థనలను చర్చించేందుకు అవసరమయిన ఆ యా సభలకు పంపవలెననికూడా కోరడమైనది.

అభ్యర్థనలు ఆ యా సభలకు పంపబడకలవని, కాని, ఫలితాల విషయంలో మాత్రం తా నెట్టి హామీని యివ్వజాలనని వైస్ ఛాన్సలర్ అన్నారని తెలియవచ్చింది.

కాగా విద్యార్థి ప్రతినిధి శ్రీ అంజనేయులు తన నిరశన వ్రతాన్ని విరమించారు.

వెనుకబడినవారిలో ఆరోగ్య పరిరక్షణ చింత

కలుగడానికి విద్యార్థులు దోహదం చెయ్యాలని నిజామాబాద్‌లో ఉద్బోధ

నిజామాబాద్, మార్చి 4:— స్థానిక గిర్రాజ్ ప్రభుత్వకళాశాలలోని సంఘసేవాదళం, వెనుకబడిన జాతులవారు నివసించే ముస్తైద్‌పురా ప్రాంతంలో ఇటీవల సంఘసేవా దినోత్సవం నిర్వహించింది.

కళాశాల అధ్యాపకులు శ్రీ వై. రాఘవయ్య, శ్రీ శోభనాద్రిశాస్త్రిల నాయకత్వాన విద్యార్థి స్వచ్ఛందసేవకులు ఆ ప్రాంతంలో ఆరోగ్య, పరిశుద్ధ్యకార్యాన్ని ప్రారంభించారు. స్వచ్ఛంద సేవకులు చూపినమార్గాన్ని తామూఅనుసరించాలనే కుతూహలం ప్రజలలో కలిగేవిధంగా వీరు ఆ ప్రాంతాన్ని ఫినైల్ మొదలగు క్రిమిసంహారకమందులుచల్లి చక్కగా పరిశుభ్రంచేశారు.

ఈ ఉత్సవంలో ముఖ్యఅతిథి అయిన డాక్టరు రంగనాథం ఉపన్యసిస్తూ కలరా, మలేరియా, మశూచివంటి వ్యాధులను కొన్నినిరోధకమార్గాల నుపయోగించి మనదేశంలో పూర్తిగా నిర్మూలించవచ్చునన్నారు. ఈ ప్రాంతంలో నివసించే సుమారు 100 మందికి శ్రీ రంగనాథం ఉచిత వైద్యసలహా, సహాయం కూడా చేశారు.

కళాశాల ప్రిన్స్‌పాల్ శ్రీ వై. సూర్యనారాయణమూర్తి తన ప్రసంగంలో సంఘంలోని దురదృష్టవంతులకూ దరిద్రులకు సేవచేయాలని, అప్పుడే ప్రజాస్వామికప్రభుత్వం ప్రజలకు సత్ఫలితా లీయకలదని విజ్ఞప్తి చేశారు.

సభకు అధ్యక్షత వహించిన నిజామాబాద్ బార్‌సంఘం అధ్యక్షుడు శ్రీ అనంతరెడ్డి బీద ప్రజలలో మానసికచైతన్యం కలగడానికి విద్యార్థులు దోహదం చెయ్యాలని, అప్పుడే ప్రభుత్వం, యితరసంస్థల సహాయం లేకుండావారుస్వయంగా తమనివాసాలను శుభ్రంగా వుంచుకోగలరని వక్కాణించారు.

సంఘసేవాదళం ఉపాధ్యక్షుడు శ్రీ వై. రాఘవయ్య వందనసమర్పణ చేశారు. (మ. వి)

శ్రీ పర్వతం వీరభద్రశర్మ కాలధర్మం

విజయవాడ, మార్చి 3:— స్థానిక న్యాయవాది శ్రీ పర్వతం వీరభద్రశర్మ (65) సత్యనారాయణపురంలో మొన్నరాత్రి 9గం.లకు కాలధర్మం చెందారు. ఆయనకు భార్య, ఇద్దరుకుమారులు, ఇద్దరుకుమార్తెలు, మనవలు, మనమరాండ్రు కలరు. ఆయన గౌరవార్థం నిన్న కోర్టులు కొంత సేపు వాయిదా వేయబడినవి.

ఇండో-సోవియెట్ మైత్రి అభేద్యమైనది

రాజమండ్రిలో రాయబార కార్యాలయోద్యోగి ప్రసంగం

రాజమండ్రి, మార్చి 4:— సోవియెట్‌రాయబార కార్యాలయ సాంస్కృతిక శాఖ కార్యదర్శి శ్రీ డిమిట్రి పోలోనోన్‌స్కి, ఆయన సతీమణి పోలోన్‌స్కాయాగలినా ఆంధ్రదేశ పర్యటన సందర్భంగా ఇక్కడి ధవళేశ్వరంలో వర్క్‌షాపులను ఆంధ్రపేపరుమిల్లును చూశారు. దామెర్ల రామారావు ఆర్ట్సు గ్యాలరీ, వీరేశలింగం పురమందిరం యింకా మరికొన్ని చారిత్రక స్థలాలు సందర్శించారు.

రాజమండ్రి మునిసిపల్‌హాలులో పౌరుల తరపున మునిసిపల్ చైర్మన్ శ్రీ నిడమర్తి వెంకటనరసింహం అధ్యక్షతను అతిథులకు సన్మానసభ జరిగింది. శ్రీ జి. ఎస్. బాలాజీదాసు స్వాగతం చెప్పారు. పౌరుల తరుపున చైర్మన్ శ్రీ నరసింహం ఇండో సోవియెట్ కల్చరల్ ఎసోసియేషన్ రాజమండ్రి శాఖ తరుపున శ్రీ ఏలూరి సూర్యారావు, పట్టణ యువజనసంఘం తరుపున శ్రీ ఏలూరి సీతారాం వారికి స్వాగత, సన్మాన పత్రాలు సమర్పించారు.

శ్రీపోలోన్‌స్కి తమకిచ్చిన ఘనస్వాగతానికి కృతజ్ఞత చెప్పారు.

ఆయన యిలా అన్నారు. ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక కేంద్రమైన యీ రాజమండ్రి మమ్మల్ని పులకిత గాత్రులను చేసింది. రాజమండ్రిలోని ప్రతిష్ఠలం ఆంధ్ర,భారత దేశాలకే గర్వకారణం కాదు. ప్రపంచ సాంస్కృతిక కేంద్రాలకు పరిగణిపేయం. ప్రసిద్ధ సంఘసంస్కర్త, విద్యావేత్త, అయిన శ్రీ వీరేశలింగం పంతులు, అలనాడు కొన్ని తెలుగులోకి అనువదించిన నన్నయ్య ప్రఖ్యాత చిత్రకరులు యీ మధ్యనే అస్తమించిన నటకళోపాసకుడు శ్రీ గిరికిపాటి రాజారావు ఇక్కడే యీ గడ్డమీదనే కళలకుకొత్త వెలుగులు సరికొత్త జిలుగులుతీర్చిదిద్దారని సదా వింటునే వున్నాము.

అలనాడు మీరు బ్రిటిష్ సామ్రాజ్య వాదాన్ని ఎదిరించి నిలిచి రక్తబలిదానం చేసి, స్వాతంత్ర్యం సంపాదించారు. మా 'జార్' నిరంకుశత్వానికి వ్యతిరేకించి పోరాడి వేలాది ప్రాణాలు బలిచేసి మేము స్వతంత్రులమయ్యాము. అంతేకాదు ప్రపంచశాంతికి నేడు మన రెండు దేశాలూ చేయి చేయి కలిపి కృషిచేస్తున్నాయి.

'పరస్పరం మనం మన స్థితిగతులను అర్థం చేసుకొంటున్నాము, మన సాంస్కృతిక సంబంధాలనుపెంపొందించుకొంటున్నాము. మీమిత్రత్వమే కాక సోదరత్వంకూడా పెరుగుతున్నది.మన రెండు దేశాల స్నేహ సౌభ్రాతృత్వములను ప్రపంచంలో ఏశక్తీ చెడగొట్టలేదు.

ప్రదేశ్ యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ జి. వి. నారాయణరావు శ్రీపోలోన్‌స్కీ ఉపన్యాసాన్ని తెలుగులోకి తర్జుమా చేశారు.

శ్రీమతిపోలోన్‌స్కాయాగలినా ''మేముశాంతిని కోరుతున్నాము'' అన్న గేయం శ్రావ్యంగా వినిపించారు.

అల్యూమినియం వర్కర్సు కోఆపరేటివ్ ఫ్యాక్టరీపోలోన్‌స్కి దంపతులకు శ్రీ చిట్టూరి ప్రభాకర చౌదరి అధ్యక్షతను సన్మానం జరిపారు. శ్రీయుతులు సుబ్బారావు చెల్లారావు వీరరాఘవమ్మ వెంకటరమణ ప్రభాకరచౌదరి సభలో పాల్గొన్నారు.

అల్యూమినియమ్ ఫ్యాక్టరీలో తయారైన గిన్నెలు పోలోన్‌స్కి దంపతులకు బహూకరించబడ్డాయి. శ్రీ పోలోన్‌స్కి మొదటి స్పుత్నిక్ నమూనాను స్థానిక ఇండో—సోవియెట్ కల్చరల్ కమిటీకి బహుమతి ఇచ్చారు.

రేణిగుంటలో సహకార చక్కెరమిల్లు

రెండేండ్లలో పని ప్రారంభమగునని ప్రత్యేకోద్యోగి ప్రకటన

తిరుపతి, మార్చి 4:— ఇక్కడికి సమీపమందున్న రేణిగుంటలో రెండేండ్లలో సహకార చక్కెర మిల్లు పని ప్రారంభింపకలదని చక్కెరమిల్లు ప్రత్యేకోద్యోగి శ్రీ ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం యిక్కడ గురువారం నాడు ప్రకటించారు.

ఈ మిల్లుస్థాపనకు రు. 150 లక్షల షేరుధనం వుండాలి. పరిశ్రమల ఆర్థికసహాయసంఘం నూరులక్షలు, రాష్ట్రప్రభుత్వం 25 లక్షలు, చెరకుపంటదార్లు రు 23 లక్షలు, యితరులు ఏడులక్షలు ధనాన్ని యివ్వకలరు. (మ. వి)

తణుకు పాలిటెక్నిక్ వార్షికోత్సవం

తణుకు, మార్చి 3:— తణుకు యస్. ఎమ్. వి. యమ్. పాలిటెక్నిక్ కాలేజి ఆరవ వార్షిక సమావేశం ఇటీవల కాలేజి ఆడిటోరియంలో జరిగింది. పశ్చిమగోదావరిజిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ యం. వెంకట రమణారెడ్డి అధ్యక్షత వహించారు.

ఏలూరు కాలేజి ప్రిన్సిపల్ శ్రీ డి. యస్. సుబ్రహ్మణ్యం (యం. ఎల్. సి.) సాంకేతిక విద్య ఆవశ్యకతను గూర్చి ప్రసంగించారు.

కాలేజి ప్రిన్సిపల్ శ్రీ వి. జి. మోహన్‌రాజ్ వార్షిక నివేదిక చదివారు. నూటికినూరుంజాలు కాలేజికి హాజరయిన 36 మంది విద్యార్థులలో మొదటి తరగతిలో ఉత్తీర్ణులైన 27 మందికి బహుమతులీయబడినాయి.

విద్యార్థిసంఘ కార్యదర్శి శ్రీ కె. రామకృష్ణంరాజు సంవత్సర కార్యక్రమాలను వివరించారు. విద్యార్థిసంఘ అధ్యక్షుడు శ్రీ వి. సుబ్బారావు వందన సమర్పణ చేశారు. (మ. వి.)

హిందూమహాసభ కార్యవర్గం

నిజామాబాద్, మార్చి 4:— హిందూ మహాసభ కార్యకర్తల సమావేశం ఒకటవతేదీన యిక్కడ జరిగింది. నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. అధ్యక్షుడు: శ్రీ ఓం ప్రకాష్ అగర్వాల్, ఉపాధ్యక్షుడు: శ్రీ విఠల్‌రావు హుండేకర్, ప్రధాన కార్యదర్శి: శ్రీ తిరంబక్‌రావు పథక్, సంయుక్త కార్యదర్శి: శ్రీ హకీం సత్యనారాయణ్, నిర్వహణకార్యదర్శి: శ్రీ విఠల్‌దాస్, కోశాధికారి: శ్రీ నరసింహులు. (మ. వి.)

నోటీసు

1964—65 లో గుంటూరు ఎలెక్ట్రికల్ యింజనీర్ (జనరల్) వారిచే ఇవ్వగలబడు ఎలెక్ట్రికల్ పనులు నిర్వహించడంలో ఉత్పన్నమయ్యే ఏవైనా సమస్యలు దిగువ సంతకందారుచే పరిశీలింపబడే నిమిత్తం గుంటూరులో 10/11—3—64 వ ఆంధ్రప్రదేశ్‌లోగల అందరురైసెన్సుడు ఎలెక్ట్రికల్ కంట్రాక్టర్ల సమావేశము జరుపబడుచున్నది.

ఇందుకు సంబంధించిన కంట్రాక్టర్లు సదరు డిపార్టుమెంటల్ యింజనీరింగ్ సిబ్బంది తప్పక హాజరై తమ సంపూర్ణసహకారము యువ్వవలసిందిగా కోరబడుచున్నారు.

(సం) వి. వి. దీక్షిత్,
ఎలెక్ట్రికల్ యింజనీర్ (జనరల్), గుంటూరు.

1. కాశీ, బదరీ, కాశ్మీర్, ద్వారకలు సంపూర్ణ ఉత్తరదేశ యాత్ర
2. సంపూర్ణ రామేశ్వర యాత్ర
3. స్పెషల్ ప్రోగ్రాం బదరీ, కాశ్మీర్ 30 రో. యాత్ర

వివరములకు:
సీతారామ యాత్రా స్పెషల్
తిరుపతి ఫోను నెం. 209.

ఆగ్నేయ రైల్వే
టెండరు

ఆగ్నేయరైల్వే, సంబల్‌పూర్—టిటిలాగర్ సెక్షన్‌నందు రు. 50,000 —లలోపు ఖరీదగు దిగువ పనులకు అనుభవముగల కంట్రాక్టర్లనుంచి నిర్ణీత ఫారములలో సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

కొత్త పనుల నిర్మాణము, వరుకుల సప్లయి, మరమ్మతులు మరియు మెయింటెనెన్స్ పనులు: (1)టిటిలాగర్ (మినహా) బాలాంగీర్(మినహా)ల మధ్య, (2) బాలాంగీర్ (సహా), బర్‌పాలి (మినహా)లమధ్య, (3) బర్‌పాలి(సహా) సంబల్‌పూర్ (మినహా)లమధ్య మరియు (4) సెన్‌వెంబడి, డిపోలవద్ద ఇసుక, మొరుము సప్లయి చేయుట.

ధరావతు సొమ్ము: అయిటంలు నం. (1) (2),(3), (4)కు వరుసను రు. 2,000— రు. 3,000—, రు2,500—, రు2,121.

పూర్తి వివరములతో టెండరు ఫారములు రు. 5— లు నగదుగ చెల్లించి దిగువ తెల్పినవారి ఆఫీసునుంచి పొందవచ్చును. టెండర్లు ఈ ఆఫీసునందు 31—3—1964 తేదీ మ. 2—30 గం. లకు బహిరంగముగ తెరువబడును.

డివిజనల్ ఇంజనీర్ (3)/వాల్తేరు డివిజన్.



చేనేత సప్తాహము
విజయవాడ జింఖానా క్లబ్ గ్రౌండ్సులో
"కోప్ ఫాబ్రిక్స్"
చేనేత వస్త్ర ప్రదర్శనము. రూపాయకు 10 నయాపైసలు రిబేటు.
కార్యక్రమం:
6—3—64 శుక్రవారం
రా. 8 గం. నుంచి 11 గం. విజయవాడ శ్రీ బి. వి. రంగారావు అండ్ బృందం వారిచే "హరిశ్చంద్ర" నాటక ప్రదర్శనం.

వైటాల్
వస్త్రాలను కన్ను చెదిరేటంత తెల్లగా చేస్తుంది

ఉత్పత్తిదారులు:
గుజరాత్ కెమికల్ ఇండస్ట్రీస్
ద్వారా (టి. పి. సైక్స్)



ఎంత దూరముగా ఉన్నా ఎడతెగని నీటి సరఫరా!

ఆటోమేటిక్‌గా పనిచేయును
ఓవర్ హెడ్ టాంక్ అవసరము లేదు

మీరు వర్తిమునకు ఎంత దూరముగా ఉన్నా, మైయర్స్, లేక వాస్ప్ పంపింగ్ సిస్టములను అమర్చుకొంటే సౌఖ్యముగా ఉండగలరు!

ఈ దిట్టమైన పంపులు అంతర్జాతీయ ప్రమాణములకు తగినట్లు యిప్పుడు భారతదేశములో తయారుచేయబడుతున్నాయి. ఒక పంపును అమర్చుకొని చూడండి, అది ఏళ్లతరబడి సామర్థ్యముగా, నమ్మకముగా పనిచేస్తుంది.

MYERS or WASP
మైయర్స్ లేక వాస్ప్
డీప్ వెల్ ఆటోమేటిక్ పంపులు

డీప్‌వెల్ పంపింగ్ మా ప్రత్యేకత
వాటర్‌సప్లయ్ స్పెషలిస్ట్స్‌ప్రైవేట్ లి.
330, తంబుచెట్టి వీధి, మద్రాసు.
హైదరాబాద్‌డిపో: 2670—74 ఘాన్‌మండిరోడ్డు, సికింద్రాబాద్. (ఏ.పి.)

మలబద్ధకాన్ని
సురక్షితంగా, నిశ్చయంగా
నివారించగలదు
బై-కోలేట్స్



ఇండియాలో ఉత్పత్తిచేసి డిస్ట్రిబ్యూట్ చేస్తున్నవారు
మార్టిన్ అండ్ హారిస్ (ప్రై) లిమిటెడ్.
రిజిస్టర్డ్ ఆఫీసు: మర్కెంటైల్ బిల్డింగ్స్, లాల్ బజార్, కలకత్తా-1.
బ్రాంచీలు — న్యూఢిల్లీ — మద్రాసు.




స్పర్శవల్ల నాణ్యతానిరూపణ!

వ్రేళ్లతో వస్త్రిని తాకుటవల్ల మీరు కొనే బట్ట నాణ్యత తెలుస్తుంది— అతి సున్నితం. వైట్ పెరల్ పంచ చిన్న ఉంగరంలో దొప్పించదగును అనిపించే మల్‌మల్ వంటి వస్త్రం. బట్ట నేతునకే మృదువైనది. వైట్ పెరల్ పంచలన్నియు అతి సున్నితం నిమిత్తం మెర్సిరైజ్ చేయబడినవి. వైట్ పెరల్ పంచలు... ధరించుటకు శృంగారకరం మరియు సుఖదాయకం. శ్రేష్ఠమైన ఈజిప్టియన్ దూది నుండి నిర్మితమైనవి.

ఇవి కూడా లభించును: పొక్కాల నిమిత్తం, సూపర్ ఫైన్ లాన్స్, గృహాలకోసం, కొత్త రంగులలోను రకములలోను సొగసైన ప్రింటులు

వైట్ పెరల్ పంచలు!

నిర్మాతలు:
ఆర్యోదయ స్పిన్నింగ్ మిల్స్
ది ఆర్యోదయ స్పిన్నింగ్ అండ్ వీవింగ్ కం. లిమిటెడ్,
మంగళ్‌దాస్ గ్రూప్ మిల్స్

మేలురకం బొగ్గు ధర హెచ్చింపు

పార్లమెంటులో మంత్రి సుబ్రహ్మణ్యం ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 4:— మేలురకం బొగ్గు ధరలను ముఖ్యంగా లోహ పరిశ్రమకు అవసరమైన బొగ్గు ధరను పెంచుతూ భారత ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వ నిర్ణయం మార్చి 3 వ తేదీ నుండి అమలులోకి వచ్చింది.

భారీ పరిశ్రమలమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం పార్లమెంట్ ఉభయ సభలలోను బొగ్గుధరలను పెంచుతూ ప్రకటన చేశారు.

బొగ్గు పరిశ్రమను ప్రోత్సహించేనిమిత్తం 1963 మే నెలలో ప్రభుత్వం నియమించిన కమిటీ సూచనలు అనుసరించి ప్రభుత్వం బొగ్గుధరను పెంచడానికి నిర్ణయించింది. ముఖ్యంగా మేలు రకం బొగ్గు ధరలను పెంచడానికి ప్రోత్సాహం ఇవ్వాలని ఈసంఘం సిఫార్సు చేసింది.

నాన్‌కుకింగ్ బొగ్గుధరను టన్నుకు రూపాయి యిరవై అయిదు నయాపైసలవంతున ప్రభుత్వము పెంచింది. బీహార్, బెంగాల్ రాష్ట్రాలలో ఎ. బి. గ్రేడ్ నానుకుకింగ్ బొగ్గు ధరనుఈ విధంగా పెంచడం జరిగింది. ఇదికాక ఇతర రకాల కోకు బొగ్గుధరను పెంచడానికి నిర్ణయించడం జరిగింది.

బొగ్గు ఉత్పత్తిని ప్రోత్సహించడానికై పరిశీలకసంఘం సిఫార్సులను స్థూలంగా ఆమోదించామని మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం తెలియ చేశారు.

శ్రీ భూపేశ్‌గుప్త రాజ్యసభ సభ్యత్వం

ఎసరు పెటడానికి కమ్యూనిస్టుపార్టీలో చైనా అనుకూలుర ప్రయత్నం

కలకత్తా, మార్చి 5:— కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేశ్‌గుప్త రాజ్యసభ సభ్యత్వం ఏప్రియల్ 2 వ తేదీతో రద్దు కానున్నది. కాని ఆయన తిరిగి రాజ్యసభకు ఎన్నుకొనబడకపోవచ్చు. పార్టీలో సిద్ధాంత అభిప్రాయభేదాలవల్ల ఆయన తీసుకున్న వైఖరిదృష్ట్యా, పశ్చిమబెంగాల్ కమ్యూనిస్టుపార్టీ, ఆయన్ని తిరిగి అభ్యర్థిగా నామినేటు చేయదని, పెకింగ్ అనుకూలవర్గం చేపుచేతలలోనున్న రాష్ట్రపార్టీ, శ్రీ భూపేష్ గుప్త సభ్యత్వానికి ఈవిధంగా ఎసరుపెట్టుతుందని తెలియవస్తున్నది.

పార్టీలో చైనా అనుకూలవర్గం, శ్రీభూపేష్ గుప్తను, రష్యాకు అనుకూలునిగా పరిగణిస్తున్నది, అనేక సమస్యలపై తమతో ఆయన కలసి రాలేదనే కారణంవల్ల ఆయనపట్ల కినుకవహించినదని ఎరుకపడుతున్నది.

శ్రీ గుప్తను, పార్టీలోని డాంగేవర్గం, తటస్థవాది అయిన జ్యోతిబసు అనుచరులు బలపరుస్తున్నారు. అయినప్పటికీ చైనా అనుకూలవర్గం తోడ్పాటులేనిదే, శ్రీ భూపేష్‌గుప్త రాజ్యసభకు ఎన్నుకోబడడం సాధ్యంకాదు. అభ్యర్థిని ఎన్నుకొనడానికై రాష్ట్రపార్టీ కార్యనిర్వాహకవర్గం ఈనెల 9 వ తేదీన ఇక్కట సమావేశం కానున్నది. నామినేషన్లు 11 వ తేదీన దాఖలు చేయవలసివుంది.

శ్రీ గుప్తను నామినేటు చేయవలసినదిగా కేంద్ర కార్యదర్శివర్గం రాష్ట్రపార్టీ కమిటీకి నిన్న ఫోన్‌ద్వారా ఆదేశించింది. పశ్చిమబెంగాల్ నుంచి రాజ్యసభకు ముగ్గురు కాంగ్రెస్‌సభ్యులు, ఒక కమ్యూనిస్టు, మరి ఒకరు రాజ్యసభకు ఎన్నిక కావలసివుంది. ఇండిపెండెంటువర్గాలు ఏకగ్రీవంగా ఒక సమర్థుని రాజ్యసభకు ఎన్నుకొనడానికి ప్రయత్నిస్తున్నాయి.

ట్రాన్స్‌వాల్ లో భారతీయ కుటుంబాలపై ఆంక్ష

దక్షిణాఫ్రికా ప్రభుత్వం పైశాచికచర్య

జోహన్స్‌బర్గ్, మార్చి 5:— ట్రాన్స్‌వాల్ లోని, వెంటర్స్‌డ్రాప్ ప్రాంతపు భారతీయ వర్తకుల కుటుంబాలను అచ్చటనుంచి వెళ్లిపోవలసినదిగా దక్షిణాఫ్రికా ప్రభుత్వం ఉత్తర్వు చేసింది. గ్రూపు ఏరియాల ఆక్టు ప్రకారం, దశలవారీగా ఈ రకమైనచర్య ప్రత్యేకించి భారతీయులపై అమలుజరుపబడుతున్నది. దక్షిణాఫ్రికాలో నివసిస్తున్న ఇతరదేశీయులను ఒక ప్రాంతంనుంచి ఇంకొకప్రాంతానికి తరలించి, వారిని చెల్లాచెదురు కావించడమే ఈచట్టం లక్ష్యం.

వెంటర్స్‌డ్రాప్‌ప్రాంతంలో నివసిస్తున్న వర్తకం చేసుకొంటున్న 15 కుటుంబాలు ఈ ఉత్తర్వువల్ల జీవనోపాధిని కోల్పోయి, తమవర్తకాన్ని శ్వేతజాతీయులకు అప్పగించవలసివస్తుంది.

సద్గురు సంగీత సభ సంగీతోత్సవం

విజయవాడ, మార్చి 5:— స్థానిక సద్గురు సంగీతసభలో జరుపుతున్న త్యాగరాజోత్సవాల 6 వ తేదీ కార్యక్రమం: సా గం 5—55 లకు శ్రీ నేదునూరి కృష్ణమూర్తి గాత్రం, శ్రీ టి. ఎస్. కృష్ణన్ వయోలిన్, శ్రీ సి. ఎస్. మురుగు భూపతి, మృదంగం, శ్రీ నిడుమోలు రాఘవయ్య ఘటం.

నాసర్ కుజాన్సన్ సందేశం

కయిరో, మార్చి 4:— అమెరికా ఉపవిదేశాంగమంత్రి ఫిలిప్ టాల్‌బోట్ నిన్న ప్రెసిడెంట్ జాన్సన్‌నుండి నాసర్‌కు ఒక సందేశాన్ని అందజేశారు.

టాల్‌బోట్ అరబ్‌రిపబ్లిక్ విదేశాంగమంత్రి మహమ్మద్ ఫాజీని కూడా కలుసుకొన్నారు. పశ్చిమాసియాలోని బ్రిటన్, అమెరికా సైనిక శిబిర అస్థులను గురించి చర్చించారని తెలుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ అధ్యక్షుడు శ్రీ పసల సూర్యచంద్రరావు

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ ఉపాధ్యక్షుడు శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ

లలితకళల అభివృద్ధికి ప్రభుత్వం సహాయం

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి హామీ

హైదరాబాద్, మార్చి 5:— రాష్ట్రంలో కళలకు, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రభుత్వం సంపూర్ణ సహాయం చేస్తుందని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నిన్న హామీ యిచ్చారు.

రాష్ట్రంలో ప్రతిపసిళా కళాశాలలోను నృత్య నాటకసంఘాలను ఏర్పాటుచేయాలని, ప్రతి చిన్న కార్యక్రమానికి మద్రాసు, కలకత్తా, తదితర ప్రాంతాలనుంచి కళాకారులను ఆహ్వానించావనే ధోరణిని ప్రోత్సహించకూడదని, ముఖ్యమంత్రి సూచించారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రి పదవిని అలంకరించినందుకు వారిని అభినందించడానికి నలందా సాంస్కృతిక సంఘం రవీంద్రభారతిలో సభ ఏర్పాటుచేసింది. ఈ సంఘానికి శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షుడు.

ఈ సభలో శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగించారు.

''ఆహార వస్త్రాలు సముపార్జించడంతోమానవుడు సంతృప్తిపడడు. ఏదో ఒక వినోదాన్ని మానవుడు వాంఛిస్తాడు. ఈ సందర్భంగా ప్రభుత్వం తన బాధ్యతలను నిర్వహించవలసిఉంది.

సంగీతం, నృత్యం, నాటకం, శిల్పం మొదలగు లలిత కళలన్నింటిలోను మనయువకులలో నిద్రాణస్థితిలో గొప్పప్రజ్ఞ కలదు. ఈ ప్రజ్ఞ బహిర్గతమయేటట్లు ప్రభుత్వం ప్రోత్సహించాలి,'' అని ముఖ్యమంత్రి వివరించారు.

సినీనటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు ఈ సభకు అధ్యక్షత వహించారు. శ్రీ బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రి పదవిని అలంకరించినందుకు కళాభిమానులందరికి సంతోషం కలిగినదని వక్కాణించారు. సాంస్కృతిక కార్యక్రమాలపట్ల శ్రీ బ్రహ్మానందరెడ్డికి ప్రత్యేక శ్రద్ధాసక్తులుగలవన్నారు. రాష్ట్రంలో ఫిలిం పరిశ్రమాభివృద్ధికి శ్రీ బ్రహ్మానందరెడ్డి అవకాశాలు కల్పించగలన్నారు.

సాంస్కృతికసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ సోమసుందరం ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పారు. డాక్టర్ దివాకర్ల వెంకటావధాని పంచరత్నాలు చదివారు. శ్రీ ఎ. ఎం. లోకేంద్రరావు అభినందనలు తెలిపారు.

నలందా సాంస్కృతిక సంఘం కళాకారులరమ్యమైన వినోద కార్యక్రమంతో సమావేశం ముగిసింది.

అదనపు భూమిశిస్తు వ్యతిరేక సత్యాగ్రహం

మార్చి 3 వ తేదీ వివరాలు

హైదరాబాద్, మార్చి 5:— అదనపుభూమి శిస్తుకు వ్యతిరేకంగా జరుగుతున్న సత్యాగ్రహం మార్చి 3న ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, వరంగల్, ఖమ్మం, మెదక్, కరీంనగర్, నల్గొండ, గుంటూరు, తూర్పుగోదావరి, అనంతపురం కృష్ణా, పశ్చిమగోదావరి, విశాఖపట్నం, శ్రీకాకుళం, నెల్లూరు, చిత్తూరు, కర్నూలు, కడపజిల్లాలలో, అనేక కేంద్రాలలో జరిగింది.

కలెక్టరు కార్యాలయాలవద్ద, తాలూకా ఆఫీసులవద్ద, ఆర్. టి. ఓ. కార్యాలయాలవద్ద సత్యాగ్రహులు నినాదాలుచేస్తూ పికెటింగ్ జరిపారు. వారిని అరెస్టుచేసి పోలీసు స్టేషన్‌కు తీసుకువెళ్ళి తరవాత విడుదల చేశారు.

ఖమ్మంలో 34 మందిని జిల్లాపరిషత్‌ఆఫీసు గేటుద్వారా కలెక్టరు ఆఫీసు పోర్టికోలో ప్రవేశించి కార్యాలయంలో బలవంతంగా ప్రవేశించడానికి ప్రయత్నించారు. వారిని భారతరక్షణ నిబంధనల క్రింద అరెస్టుచేసి మున్సిఫు మేజిస్ట్రేటు కోర్టుకు పంపారు. ఆయన వారిని మార్చి 10 వరకూ జ్యుడిషియల్ కస్టడీలో వుంచవలసినదిగా ఉత్తర్వులు జారీచేశారు.

"కోరికలు తీరేవరకు సత్యాగ్రహోద్యమాన్ని విరమించేది లేదు"

శ్రీ వై. వి. కృష్ణారావు ప్రకటన

హైదరాబాద్, మార్చి 4:— అదనపు భూమిశిస్తు చట్టాన్ని రద్దుచేసి, బంజరు భూముల పంపకాన్ని కొనసాగించేవరకూ సత్యాగ్రహం ఉపసంహరింపబడదని అఖిలపక్ష కార్యాచరణసంఘం కన్వీనరు శ్రీ వై. వి. కృష్ణారావు ప్రకటిస్తున్నారు.

బడ్జెట్‌పై జరిగిన సాధారణ చర్చకు కొత్త ముఖ్యమంత్రి యిచ్చిన సమాధానం పరిస్థితికి తగినట్లు లేదని శ్రీ కృష్ణారావు విచారం వెలిబుచ్చారు.

సత్యాగ్రహాన్ని ఉపసంహరించాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి చేసిన విజ్ఞాపనను ప్రస్తావిస్తూ అఖిలపక్ష కార్యాచరణసంఘం కోరుతున్న రెండు కోరికలను ప్రభుత్వం తీర్చే వంతవరకు సత్యాగ్రహం ఉపసంహరించాలనే ప్రశ్నే ఉదయించదని వివరించారు.

కార్యాచరణ సంఘం తీర్మానం ప్రకారం సత్యాగ్రహం మరింత తీవ్ర రూపంలో కొనసాగుతుందని శ్రీ కృష్ణారావు తెలియజేశారు.

హైదరాబాద్‌లో స్కూలు భవనాలకు ప్రారంభోత్సవం

మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావుచే

హైదరాబాద్, మార్చి 5:— నల్లగుంటలోని ఎస్. వి. ఇ. ఎస్. హైస్కూలు నూతన భవనాలకు రాష్ట్ర ఎక్సైజ్ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు ప్రారంభోత్సవం చేశారు.

శాసనసభ్యుడు శ్రీ దంటు భాస్కరరావు అధ్యక్షత వహించారు.

శ్రీ అప్పారావు ఉచిత పఠనమందిరం, ఓరియంటల్ పాఠశాలలు దర్శించారు. 'వివేకదీపిక' అనే పత్రికను ప్రారంభించారు.

పాఠశాలకృషిని మంత్రి ప్రశంసించారు.

శాసనసభ్యుడు శ్రీ భాస్కరరావు బహుమతులు పంచారు.

హైదరాబాద్, మార్చి 5:— కాశ్మీర్ సమస్యపై పశ్చిమరాజ్యాలు ప్రదర్శిస్తున్న వైఖరిని ఖండిస్తూ అఖిలభారత శాంతిసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ శ్రీనివాసలహోటీ నిన్న ఒక్క ప్రకటన చేశారు.

అక్కినేని సన్మానానికి హైదరాబాద్‌లో సన్నాహాలు

ఆహ్వానసంఘం ఏర్పాటు

హైదరాబాద్, మార్చి 5:— జంటనగరాలలోని పలువురు ప్రముఖులు ప్లానింగ్‌మంత్రి శ్రీ చెన్నారెడ్డి అధ్యక్షతను సమావేశమై అమెరికా వెళ్లనున్న శ్రీ అక్కినేని నాగేశ్వరరావుకు ఘనమైన సన్మానం చేయడానికి ఒక ఆహ్వాన సంఘం ఏర్పాటుచేశారు. ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షులు. డా. యం. చెన్నారెడ్డి ఉపాధ్యక్షులు. శ్రీయుతులు జయపాల్ రెడ్డి, పి. సాంబశివరావు, ఏ. ఆర్. కృష్ణ కార్యదర్శులు. శ్రీ ఏ. వి. ఆర్. కృష్ణమూర్తి కోశాధికారి.

మంత్రులు, ఫిలిం నిర్మాతలు, అధికారులు, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు, ఎకాడమీల అధ్యక్షులు, దినపత్రికల సంపాదకులు—మొదలైన పెద్దలతో కార్యనిర్వాహకవర్గం ఏర్పాటుచేయబడింది.

శ్రీయుతులు ఎం. ఆర్. అప్పారావు, పి. వి. నరసింహారావు, గొట్టిపాటి బ్రహ్మయ్య, పసల సూర్యచంద్రరావు, డి. మధుసూధనరావు, ఎం. ఆనందంగార్లు ఉపసంఘాల కన్వీనర్లు—జాయింటు సెక్రటరీలు స్టీరింగ్‌కమిటీ సభ్యులు. మంత్రి చెన్నారెడ్డిగారు అధ్యక్షులు.

సభాకార్యక్రమాలను సక్రమంగా నిర్వహించడంకోసం ఆరుఉపసంఘాలు నియమించబడ్డాయి. ఆహ్వానసంఘానికి శ్రీ పి. శ్రీరామశాస్త్రి కన్వీనరు.

15 వ తేదీన జరగబోయే ఈ సన్మాన మహోత్సవం నిజాం కాలేజిగ్రౌండులో జరుగుతుంది. రెసిడెన్సీనుంచి నిజాంకాలేజివరకూ పెద్ద వూరేగింపు ఏర్పాటు చేయబడింది.

కాంగ్రెస్ కార్యదర్శిగా శ్రీ మనేయెన్ నియమింపబడే సూచన

న్యూఢిల్లీ, మార్చి 5:— పార్లమెంటుసభ్యుడు శ్రీమనేయెన్, కాంగ్రెస్ కార్యదర్శిగా నియమింపబడవచ్చునని తెలియవస్తున్నది. ప్రధాన కార్యదర్శిగా శ్రీరాజగోపాలన్‌ను నియమించేటప్పుడు, మరి ఒకరినో ఇద్దరినో కార్యదర్శులుగా తాను నియమించగలనని శ్రీ కామరాజ్ సూచించారు. మూడవ కార్యదర్శి హిందీయేతర ప్రాంతాల వ్యక్తి నియమించబడవచ్చును. శ్రీ మనేయెన్ డార్జిలింగ్‌నుంచి ఎన్నికైన క్రిస్టియన్. అల్ప సంఖ్యాకవర్గానికిచెందిన ఈయన్ని కార్యదర్శిగా నియమించడం భావ్యమని తలంచబడుతున్నది. ఈ నియామకాన్ని గురించి శ్రీ కామరాజ్ నేడో రేపో ప్రకటించవచ్చును.

మార్చి 26 న అనధికార తీర్మానాలపై శాసనమండలి చర్చ

హైదరాబాద్, మార్చి 5:— రాష్ట్ర శాసనమండలి కార్యక్రమ సలహాసంఘంచేసిన నిర్ణయం ప్రకారం అనధికార తీర్మానాలను మార్చి 26 న శాసనమండలి చర్చిస్తుందని శాసనమండలి ఉపాధ్యక్షుడు శ్రీ జి. ఎస్. రాజు నిన్న ప్రకటించారు.

తూర్పు పాకిస్తాన్ శరణార్థులకు పునరావాస సౌకర్యాలు

వివిధ రాష్ట్రాలు తోడ్పడాలని ఎం. పి. ల అభ్యర్థన

న్యూఢిల్లీ, మార్చి 5:— తూర్పు పాకిస్తాన్ నుండి కొత్తగా వలసవచ్చేవారికి పశ్చిమబెంగాల్ రాష్ట్రేతర ప్రాంతాలలో పునరావాస సౌకర్యాలు కల్పించాలని పశ్చిమబెంగాల్ ప్రభుత్వం చేసిన నిర్ణయానికి ఆ రాష్ట్రానికిచెందిన పార్లమెంటు సభ్యులు, ఇంకా వివిధ రాష్ట్రాలకుచెందినపార్లమెంటు సభ్యులు నిన్న తమ ఆమోదాన్ని తెలియజేశారు.

పార్లమెంటు సభ్యులందరూ సమావేశమై పశ్చిమబెంగాల్ రాష్ట్రం జవాబా ఇప్పటికే పరాకాష్ఠనందుకున్నదని, అంచేత ఇకమీదట తూర్పు పాకిస్తాన్‌నుండి వచ్చే ఒక్క శరణార్థికి కూడా ఆ రాష్ట్రంలో పునరావాస సౌకర్యాలు కలిగించడం అసాధ్యంఅని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

శ్రీ అతుల్యఘోష్ అధ్యక్షతవహించిన ఈ సమావేశానికి హాజరైనవారిలో కేంద్ర వ్యాయ, తంతి, తపాలాశాఖమంత్రి శ్రీ అశోక్‌సేన్, పెట్రోలియం, రసాయనిక ద్రవ్యాలశాఖమంత్రి ప్రొఫెసర్ హుమయూన్ కబీర్ ప్రభృతులు ఉన్నారు.

సమావేశం ఒక తీర్మానం కూడా చేసింది. శరణార్థులకు పునరావాస సౌకర్యాలు కలిగించడంలో రాష్ట్రాలు పూర్తిగా సహకరించాలని, ఈ విషయంలో ముందుకురావాలని తీర్మానంలో వివిధ రాష్ట్రాలను అభ్యర్థించడం జరిగింది.

ఇది ఒక జాతీయసమస్య అని ప్రకటిస్తూ కేంద్రప్రభుత్వం ప్రదర్శించిన సానుభూతి వైఖరికి సమావేశం తన కృతజ్ఞతలు తెలియజేసింది. కొత్తగా వలసవస్తున్నవారికి పునరావాసం కల్పించడంలో కొన్ని రాష్ట్రాలు ఇప్పటికే సహాయం చేయడంపట్ల సమావేశం తనహర్షాన్ని వెలిబుచ్చింది.

యూనియన్ సర్వీసు కమిషన్ పరీక్షలలో హిందీ వినియోగం

హోంమంత్రి శ్రీ నందా హామీ

న్యూఢిల్లీ, మార్చి 4:— యూనియన్ పబ్లిక్ సర్వీసుకమిషన్ నిర్వహించే పరీక్షలు హిందీలో జరిపే విధానాన్ని అమలుచేసేముందు హిందీభాష మాట్లాడని రాష్ట్రాల ముఖ్యమంత్రుల అభిప్రాయాలను కేంద్రప్రభుత్వం తెలుసుకుంటుందని, నేడు లోకసభలో శ్రీ పి. వెంకటసుబ్బయ్య, మరికొందరు సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ కేంద్రహోంమంత్రి శ్రీ జి. ఎల్. నందా తెలియజేశారు. అంతకు ముందు శ్రీ వారియర్ అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం చెప్తూ ఈ విషయమై యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌తో సంప్రదింపులు ఇంకా జరుగుతున్నాయని హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ హజర్నవీస్ తెలియజేశారు. హిందీ భాష మాట్లాడని రాష్ట్రాల ప్రజల అభిప్రాయాలను కేంద్రప్రభుత్వం తెలుసుకుంటుందా? హిందీభాష మాట్లాడని రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ఒకటి ఏర్పాటుచేసి ఆ రాష్ట్రాల ప్రజల ప్రయోజనాలకు రక్షణకలుగ చేయబడుతుందా? అని శ్రీ వెంకటసుబ్బయ్య ప్రశ్నించారు.

ఆ విషయం ఆలోచనలో కలదని హోంమంత్రి తెలియజేశారు.

రాజ్యసభకు ప్రజాసోషలిస్టు పార్టీ అభ్యర్థులు

న్యూఢిల్లీ, మార్చి 5:— శ్రీ ఫరీద్ అన్సారీ, శ్రీ ముకుందగోవిందరెడ్డి, శ్రీ శిశిర్‌కుమార్‌లను రాజ్యసభకు ఏర్పడిన ఖాళీస్థానాలలో పోటీచేయడానికి తన అభ్యర్థులుగా ప్రజాసోషలిస్టుపార్టీ పార్లమెంట బోర్డు నియమించింది. శ్రీ అన్సారీ, శ్రీ రెడ్డి ప్రస్తుతం రాజ్యసభ సభ్యులు.

విపణి వీధి

మద్రాసు బులియన్ మార్కెట్

మద్రాసు, మార్చి 5:—

వెండి 1 కిలోగ్రాం	263—00
" చిల్లర 10 గ్రాములు	2—65

మద్రాసు మార్కెట్ ధరలు

వేరుశనగ కెర్నల్సు కోరమండల్ వాంటర్ పీటుకు	80—00
వేరుశనగనూనె ఎక్స్ట్రా మిల్లుతో మద్రాసు గోడవుల వద్ద	192—00
తిరువొత్తూరు ఆముదముఎక్సు మద్రాసు గోడవున్	160—00
కొబ్బరినూనె (16.06 కి.జి.ఎస్)	48—00
వేరుశనగ తెకు (72 కి.జి)	29—00

హనోయ్‌లో కొత్త భారత కాన్సల్ జనరల్

హనోయ్, మార్చి 5:— ఉత్తర వియత్నాంలో కొత్తగా నియమింపబడిన భారత కాన్సల్ జనరల్ శ్రీ ఆర్. యస్. చవన్ తమ పదవిని స్వీకరించడానికి ఇక్కడికి వచ్చారు.

ఈపదవికొన్ని నెలలనుంచి ఖాళీగావున్నది.

అంతర్జాతీయ యుద్ధవిరమణ సంఘం భారత అధ్యక్షుడు శ్రీ ఆర్. గోవర్ధన్ భార్యతో కూడా ఉత్తర వియత్నాంలో సుహృద్భావ పర్యటనకై సైగన్ నుండి వచ్చారు.

ఆంధ్రప్రభ, విజయవాడ
ప్రకటన

విశాఖపట్నం—1, నం 17—12మెయిన్ రోడు నందలి ఏజంటు శ్రీ ఏ. నరసింగరావు తమిళ దినపత్రిక 'దినమణి'కి కూడ అధికారం పొందిన ఏజంటుగా ఉన్నారు. చందాదారులుగా చేరదలచినవారు ఆయనను కలుసు కొనవచ్చును.

సర్క్యులేషన్ మేనేజరు

నూతన సమర్థత చేకూరుటకు
KAP AUTO PARTS
కే ఏ పి ఆటో భాగములు
A-2.

కనబడుటలేదు

నాయనా బాలచంద్రప్రసాద్

నీవు కనుపించకుండా వెళ్లిన ఆరురోజుల నుండిమాకు నిద్రాహారములు లేవు. మీ అమ్మ దిగులుపడినది. వెంటనే యింటికిరా. నీ ఆచూకీ తెలుపుము. వయస్సు 12 సం. యెరుపురంగు. ఫోర్తుఫారం చదువుచున్నాడు. ఆచూకీ తెలిపినవారికి ఘనంగా బహుమతి చేయబడును.

పొన్నూరు, (గుంటూరుజిల్లా) 4—3—64

(సం) భీమా రామమోహనరావు, ప్రొహిబిషన్ సబ్‌యిన్‌స్పెక్టరు

Printed and Published by S. V. SWAMY B.A., on behalf of AndhraPrabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-2. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, MADRAS

THE LARGEST CIRCULATED TELUGU DAILY

7.3.64

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య [illegible]

సంపుటి : 29 సంచిక : 56 విజయవాడ 7-3-1964 శనివారం 6 పేజీలు : 8 న. పై.

Regd. No. M-4

కొళాయి తిప్పితే వేడినీళ్లు
సికో
నీరు వేడిచేయు ఆటోమాటిక్ విద్యుత్ సాధని
తయారీ:
ది సౌత్ ఇండియన్ ఎక్స్‌పోర్టు కంపెనీ లిమిటెడ్
(ఇంగ్లండులో స్థాపితము సభ్యత్వపు బాధ్యతలు పరిమితము)
మద్రాసు-2

'ఖాన్' కాదు 'ఖన్నా'

రాయపూర్, మార్చి 6 :— కేంద్ర ప్రభుత్వ పునరావాసశాఖా మంత్రి శ్రీ మెహర్ చంద్ ఖన్నా ఇటీవల అస్సాంలోని గారో పర్వతాలకు వెళ్ళినప్పుడు అక్కడి తూర్పు పాకిస్తాన్ శరణార్థులు శ్రీ ఖన్నా పేరును 'ఖాన్'గా అపార్థం చేసుకొని కోపోద్రిక్తులై 'ఖాన్'ను తాము అభినందించబోమని, ఇప్పటికే 'ఖాన్'ల బాధలకు గురి అయ్యామని అన్నారట. ఆ తరువాత వారు తమదగ్గరకు వచ్చింది 'ఖాన్' కాదు 'ఖన్నా' అని తెలుసుకొని శాంతించారట. ఈ విచిత్ర దంతాన్ని శ్రీ ఖన్నాయే నిన్న ఇక్కడ వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి చతుర్థ ప్రణాళికలో రు. 1200 కోట్లు

కేటాయించవలసిందిగా కేంద్రాన్ని రాష్ట్రం అభ్యర్థించినట్లు మంత్రి శ్రీ చెన్నారెడ్డి ప్రకటన

తృతీయ ప్రణాళిక మిగతా కాలంలో రాష్ట్రంలో కొత్త పన్నులు విధించరాదని ప్రభుత్వం నిర్ణయించుకొన్నట్లు శాసనసభలో వివరణ

హైదరాబాద్, మార్చి 6:—

చతుర్థప్రణాళికా కాలంలో ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి మొత్తం రు. 1,200 కోట్లు వ్యయపరచవలెనని రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించినట్లు నేడు శాసనసభలో పంచాయతీరాజ్ మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి తెలియచేశారు.

ఈ మొత్తంలో ప్రైవేటు రంగంలో కనీసం రు. 220 కోట్లు, ప్రభుత్వ రంగంలో రు. 470 కోట్లు, కేంద్రప్రభుత్వ పరిశ్రమలలో రైల్వేలలో రు. 470 కోట్లు ఖర్చుపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించినదని ఆయన వివరించారు.

అయిదవ ప్రణాళిక ముగిసేలోపున ఆంధ్రప్రదేశ్‌లో తలసరి ఆదాయం దేశంలో తలసరి ఆదాయానికి చేరుకోజాలదని ఆయన అంగీకరించారు. తృతీయప్రణాళికకాలం ఆఖరుకు, ఆంధ్రప్రదేశ్‌లో తలసరి ఆదాయం రు. 320 లకు పెరిగినప్పటికీ అప్పటికి దేశంలో తలసరి ఆదాయం రు. 385 కు హెచ్చుతుందని, కాని నాల్గవ ప్రణాళికా కాలంలో రు. 1,200 కోట్లు ఖర్చుపెట్టితే, నాల్గవ ప్రణాళిక ముగిసేనాటికి మనరాష్ట్రంలో తలసరి ఆదాయం రు. 400 కు, అయిదవ ప్రణాళిక ముగిసేనాటికి రు 500 కు పెరుగుతుందని, అప్పటికి దేశం సగటు ఆదాయానికి ఇది సరిపోతుందని ఆయన పేర్కొన్నారు.

తృతీయప్రణాళికాకాలం మిగిలిన సంవత్సరాలలో రాష్ట్రంలో కొత్తగా పన్నులు వేయరాదని రాష్ట్రప్రభుత్వం భావిస్తున్నదని ఆయన తెలియజేశారు.

రాష్ట్రంలో సహజవనరులు, మానవశక్తి పూర్తిగా వినియోగించుకొనలేనిమాట నిజమే అని, వీలైనంతమేరకు మానవశక్తిని వినియోగించుకొనడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఆయన అన్నారు.

నాల్గవ ప్రణాళికలోని పథకాలను సిద్ధం చేయడానికి లోకనాథన్ కమిటీ నివేదికను ఆధారంగా స్వీకరించగలమని ఆయన తెలియచేశారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ తెన్నేటి చలపతిరావు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ లోకనాథన్ కమిటీ సిఫారసులను ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారుల సమావేశం పరిశీలించి, వాటిని అమలు చేయడానికి విధిపర్యవసానాలను ఆలోచించినదని, సిఫారసులకు సంబంధించిన ప్రభుత్వ నిర్వాహణ శాఖలు వీటిని ముందు పరిశీలించి, సమన్వయ సంఘాల సమావేశాలలో పిమ్మట పరిశీలన జరగడం అవసరమని భావింపబడినదని శ్రీ చెన్నారెడ్డి వివరించారు.

శ్రీ లోకనాథన్ కమిటీ సిఫారసులననుసరించి ప్రణాళికశాఖ, "ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ అభివృద్ధి", "వ్యవసాయోత్పత్తులవల్లరబడి" పాడి పరిశ్రమాభివృద్ధి మున్నగు విషయాలపై పత్రాలను రూపొందించినదని, ఇవి నాల్గవ ప్రణాళికాకాలంలో ఉపయోగపడగలవని, లోకనాథన్ కమిటీ సిఫారసులలో కొన్నిటిని వీలైన చోట్లల్లా తృతీయ ప్రణాళికాకాలంలోనే అమలుజరుపగలమని ఆయన అన్నారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వంకే పిచ్చయ్య ప్రశ్నకు సమాధానమిస్తూ విశాఖపట్నంజిల్లాలో 712 గ్రామాలలో త్రాగడానికి నీరు కొరతగా ఉన్నదని, ఈలోటు తీర్చడానికి రూ. 38.75 లక్షల ఖర్చు అవుతున్నదని ఆయన అన్నారు. కాంగ్రెస్ సభ్యుడు శ్రీ వెంకటరెడ్డి ప్రశ్నకు జవాబిస్తూ పంచాయతీ సమితులలో మేనేజర్

(మిగతా 3 వ పేజీలో)

చిత్రజగత్తు!

'అదికాదుగురూ! రాత్రి ...రెండు పెగ్గులు కాదు...నాలుగు పెగ్గులు బిగించినా కూడా.. రెండు వాక్యాలు రాయలేకపోయా! నువ్వు తెప్పించిన యీ సీసా ఫారిన్‌ది కాదు.. పుత్తునాటు సరుకు!'

భారీ పరిశ్రమలలో చౌక డిపోల నిర్వహణ

కార్మికులకు ఎంతైనా తోడ్పడగలవని శ్రీ సంజీవయ్య ఉద్ఘాటన

(మన విలేఖరి) హైదరాబాద్, మార్చి 6 :—

భారీపరిశ్రమల యజమానులు తమ పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు ఆహారధాన్యాలు, తదితర నిత్య జీవితావసర వస్తువులను అందజేసేనిమిత్తం చౌకడిపోలను నిర్వహించడం అవసరమని కేంద్ర కార్మికమంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడు ఇక్కడ ఉద్ఘాటించారు.

ఫ్యాక్టరీల చీఫ్ ఇనస్పెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్మికశాఖ అధికారులు, ఇనస్పెక్టర్ల సమావేశంలో శ్రీ సంజీవయ్య నేడు ప్రసంగించారు. రాష్ట్ర ఉత్పత్తి సాధకమండలి ఆధ్వర్యం క్రింద ఈ సమావేశం ఏర్పాటు చేయబడింది. రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి అధ్యక్షత వహించారు.

కేంద్ర ప్రభుత్వం ఈవిషయంపై పరిశ్రమల యజమానులకు ఇంతకుముందే తగు ఉత్తర్వులు పంపిందని, వారిలో నాటికి 60 మంది ఈ సూచనను అమలు పరిచారని శ్రీ సంజీవయ్య అన్నారు.

ఇంకా ఇప్పటికీ చౌక డిపోలు తెరవకుండా ఉన్న పరిశ్రమల యజమానులకు నచ్చచెప్పి త్వరలోనే వాటిని ప్రారంభించేటట్లు కార్మికశాఖ అధికారులు, ఇనస్పెక్టర్లు కృషి చేయాలని అధిక ధరలవల్ల కార్మికులు అనుభవిస్తున్న కష్టనష్టాలను నివారించడానికి ఈ డిపోలు ఎంతైనా తోడ్పడగలవని శ్రీ సంజీవయ్య అన్నారు.

పౌష్టికమైన తిండి, కట్టుబట్టలు లేక, పిల్లల చదువుల గురించి, వారి ఆరోగ్యాన్ని గురించి కార్మికులు అనునిత్యం బాధపడవలసిన పరిస్థితులలో వారు తమ శక్తిసంపత్తిని వినియోగించి పనిచేయడం దుస్తరమే అవుతుందని, వారినుంచి అటువంటిదాన్ని ఆశించడం కూడా పొరపాటే అవుతుందని ఆయన అన్నారు.

ఈ సందర్భంలో కార్మికశాఖ అధికార్లు, ఇనస్పెక్టర్లు నిర్వహించ వలసిన పాత్ర ఎంతైనా ప్రధానమైనదని, కార్మికులు, యజమానుల మధ్య వ్యత్యాసాన్ని తొలగించి, వారిని ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలకు ఒక పరిష్కారాన్ని సాధించవచ్చునని శ్రీ సంజీవయ్య ఉద్బోధించారు.

ఆత్యయిక పరిస్థితి ఏర్పడిన నాటినుంచి జాతీయ ఉత్పత్తి సాధక మండలి, రాష్ట్ర మండలులు ఈవిషయంలో సాగించిన కృషిని శ్రీ సంజీవయ్య అనేక విధాల ప్రశంసించారు. జాతీయ ఉత్పత్తుల పెంపుదల, కార్మికులు, యజమానుల మధ్య సత్సంబంధాల స్థాపన, మొదలైన విషయాలలో జాతీయ ఉత్పత్తి సాధక మండలి కార్మికశాఖఅధికారులకు, యజమానులు, కార్మికుల ప్రతినిధులకు శిక్షణ ఇచ్చిందని ఆయన అన్నారు.

ఆత్యయిక పరిస్థితిలోనే కాక, మామూలు సమయాలలో కూడా ఉత్పత్తులపెంపుదలపై కృషిచేయడం అత్యవసరం. సైనికుల అవసర

[మిగతా 3 వ పేజీలో]

ఆంధ్రప్రభ
క్రోధి నామసంవత్సర పంచాంగము
సుప్రసిద్ధ జ్యోతిష సిద్ధాంతి శ్రీ కె. యస్. రామమూర్తి శర్మగారిచే గుణింపబడిన పై పంచాంగములు అమ్మకమునకు సిద్ధంగా ఉన్నవి.
ప్రతి వెల 30 న. పై. మాత్రమే.
ప్రతులు మా ఏజంట్లవద్ద లభించును.
మేనేజరు,
ఆంధ్రప్రభ, విజయవాడ



'టగ్' నౌక "కృష్ణ"

విశాఖ పోర్టు ట్రస్టుకు కొత్త 'టగ్' నౌక

(ఆంధ్రప్రభ విలేఖరి)

విశాఖపట్నం, మార్చి 6:— బొంబాయిలోని మెజగాన్ డాక్సులో విశాఖపట్టణం, పోర్టు ట్రస్టు నిమిత్తం నిర్మించిన "కృష్ణ" అను "టగ్" నౌక నిన్ననే విశాఖపట్నం చేరింది. దీని నిర్మాణానికి 31 లక్షల రూపాయలు ఖర్చయింది. బొంబాయినుండి ఇది విశాఖ చేరడానికి 12 రోజులు పట్టింది.

పోర్టు ట్రస్టు అధ్యక్షుడు శ్రీ సి. ఆర్. రెడ్డి 'టగ్' నౌకపై వెళ్లి, బొంబాయినుండి యింతదూరం నౌకను తీసికొనివచ్చిన సిబ్బందిని ప్రశంసించారు.

"గోదావరి" అను పేరుతో మెజగాన్ డాక్సులో మరొక 'టగ్' నౌక నిర్మాణం కూడా చకచకా సాగిపోతూవున్నది. ఈ సంవత్సరం మే, జూన్ నెలలో ఈ నౌకను కూడా పోర్టు ట్రస్టుకు అప్పగిస్తారు.

ఇతర 'టగ్' నౌకలవలె కాక "కృష్ణ"లో సిబ్బంది, ఆఫీసర్లు నివసించడానికి కావలసిన సౌకర్యాలు వున్నాయి. వాణిజ్యనౌకశాఖవారి నిబంధనలకు అనుగుణంగా ఈ 'టగ్' నౌక నిర్మాణం జరిగింది. ఆధునిక అగ్నిమాపక పరికరాలు యిందులో అమర్చారు.

ఆహారోత్పత్తిలో నిర్ణీత లక్ష్యసాధన సాధ్యమే

వ్యవసాయశాఖపద్దులపై చర్చకుసమాధానం ఇస్తూ మంత్రి శ్రీ బలరామరెడ్డి స్పష్టీకరణ

హైదరాబాద్, మార్చి 6 :—

ఆహారోత్పత్తుల విషయంలో రాష్ట్రం నిర్ణయించుకున్న లక్ష్యాలు మనశక్తికి మించినవని కొందరుసభ్యులు భావించినప్పటికీ, ప్రణాళికాకాలంలో నిర్ణీతలక్ష్యాలను రాష్ట్రంసాధించగలదనే విశ్వాసాన్ని, ఆశాభావాన్ని వ్యవసాయశాఖమంత్రి శ్రీ ఎ. బలరామరెడ్డి నేటి ఉదయం శాసనసభలో వ్యక్తంచేశారు.

ఆహార, వ్యవసాయ శాఖ పద్దులపై జరిగిన చర్చకు మంత్రి సమాధానం ఇచ్చారు. రాష్ట్రం తన నిర్ణీతలక్ష్యాలకు ఏవిధంగా ముందంజవేస్తు కుంటూ వస్తున్నదీ మంత్రి అంకెలద్వారా తెలియజేశారు.

తృతీయప్రణాళికా లక్ష్యం 90.97 లక్షల టన్నులని, వివిధఇరిగేషన్‌పథకాలు అమలులోనికి రావడంద్వారాను, హెచ్చుపరపతిసౌకర్యాలను వినియోగించుకోడంద్వారాను, రసాయనిక ఎరువుల సరఫరా ద్వారాను ఈ లక్ష్యాలను సులభంగా అధిగమించవచ్చునని ఆయన అన్నారు. కొత్త ఇరిగేషన్ పథకాలక్రింద ఇంకా ఎక్కువ ప్రాంతాలు సాగులోనికి తేబడగలవని తెలియజేశారు.

ఎరువుల సరఫరా పరిస్థితి చాలమెరుగైందని, 1 లక్ష 50 వేలటన్నుల నిల్వలు ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వానికి కలవని, వచ్చేసంవత్సరాంతానికల్లా మొత్తం సరఫరాలు క్రమేణ పెరిగి 5 లక్షల టన్నులకు చేరుకోగలవని ఈ సంవత్సరంనిల్వలు దాదాపు 4 లక్షల టన్నులవరకు ఉండగలవని భావిస్తున్నామని మంత్రి వివరించారు.

ధరల పరిస్థితి

ధరలపరిస్థితిని గురించి ప్రస్తావిస్తూ శ్రీ బలరామిరెడ్డి, ఆహారధాన్యాలన్నీ—ముఖ్యంగాగోధుమలు, బియ్యం పెరిగినవని అంగీకరించారు.

గోధుమల ఉత్పత్తివిషయంలో ఆంధ్రప్రదేశ్ కొరత రాష్ట్రంగా ఉంటున్నదని, మధ్యప్రదేశ్, ఇంకా ఇతర రాష్ట్రాలపై ఆధారపడుతున్నదని ఆయన అన్నారు. ఉత్పత్తులను పెంచుకోడంద్వారా ఆ రాష్ట్రాలలో గోధుమ ధరలను అదుపులో పెట్టడం జరుగుతున్నదని, అయితే ఇటీవల శీతలపవనాలవల్ల అక్కడ పంట బాగా దెబ్బతిన్నట్లు తెలియవచ్చిందని వివరించారు. ఇక్కడనుంచి వాటి ధరలను అరికట్టేమార్గం లేదని ఆయన అన్నారు. ఇవన్నీ ఇలా ఉన్నప్పటికీ చౌకదుకాణాలద్వారాను, సహకారసంఘాలద్వారాను వినియోగదారుల ఇబ్బందులు తొలగించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని తెలియజేశారు.

అక్కుళ్ళరకంబియ్యానికి ఇతరప్రదేశాలలో కిలోధర రు. 0—56 ఎ. పైలు, రాజధానిలో కిలోధర రు. 0—60 నపై. లు ప్రభుత్వం నిర్ణయించిందని, ధరలను నిలకడగా ఉంచడంలో సహకరించవలసినదిగా వర్తకులనుకోరుతూ, సరఫరాల సిబ్బందిని ఈ విషయం పర్యవేక్షించవలసినదిగా ఆదేశించడం జరిగిందని, ఈ పథకం చక్కగా పనిచేయగలదనే భావిస్తున్నామని మంత్రి విశదపరిచారు.

అంతట డిప్యూటీ స్పీకర్ శ్రీ వాసుదేవనాయక్ రాజధానిలోని దుకాణాలలో తగినంతగా నిల్వలు లేవని తరచుఫిర్యాదులు వస్తున్నవని అన్నారు.

అందుకు మంత్రి రాజధానిలో ప్రజల అవసరాలు తీర్చడానికి తగినంతగా నిల్వలు త్వరలోనే పంపబడగలవని హామీ ఇచ్చారు.

రానున్న కొలదిరోజులలో మెదక్, వరంగల్, కరీంనగర్, ఇంకా ఇతరజిల్లాలలో కూడా ఇలాంటి ఏర్పాట్లే చేయనున్నామని అన్నారు.

మిల్లర్లు, వర్తకులు సక్రమంగా వ్యవహరించి న్యాయానికి బద్ధులై ఉంటారా అన్న సందేహం కొందరుసభ్యులు వెలిబుచ్చడాన్ని గురించికూడా మంత్రి ప్రస్తావించారు. చట్టానికి విరుద్ధంగా ప్రవర్తించినవారిపై కఠినమైనచర్యలు తీసు

[మిగతా 3 వ పేజీలో]

అత్యవసర పరిస్థితి రద్దు చేయడంసాధ్యంకాదు

—రాజ్యసభలో శ్రీ నందా పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, మార్చి 6:—

దేశానికి చైనీస్ దురాక్రమణ ప్రమాదం ఎప్పటివలెనే వున్నందున అత్యవసరపరిస్థితిని రద్దుచేయడం సాధ్యంకాదని రాజ్యసభలో నేడు హోంమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా స్పష్టంచేశారు.

సరిహద్దుప్రాంతాలకుమాత్రం అత్యవసర పరిస్థితిని పరిమితం చేయాలన్న సూచనను ఈ సందర్భంలో హోంమంత్రి నిరాకరించారు.

దేశంలో పరిస్థితి మెరుగయినందున, అత్యవసరపరిస్థితిని తొలగించాలని కోరుతూ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ భూపేష్‌గుప్త ప్రతిపాదించిన తీర్మానంపై చర్చలో జోక్యం కలిగించుకొని మాట్లాడుతూ, అత్యవసరపరిస్థితిని తీసివేసి, సరిహద్దు ప్రాంతాలలో పరిస్థితిని బట్టి తిరిగి విధించాలన్న సూచన "ప్రమాదకరమైనదని" హోంమంత్రి పేర్కొన్నారు.

సరిహద్దు ప్రాంతాలకుమాత్రమే అత్యవసర పరిస్థితి పరిమితంచేయాలన్నసూచన మంచిది కాదని, దేశసరిహద్దులలోమాత్రమే శత్రువును ఎదుర్కొనగలమనుకొనుట పొరపాటని అన్నారు. సరిహద్దులలో చైనీస్‌సేనలు పెద్దఎత్తున కేంద్రీకృతమయివున్నందున, భారతదేశంపై పెకింగ్‌కు దురాక్రమణలక్ష్యం మరికొనసాగుతున్నందున, దేశప్రజలందరూ రక్షణసన్నాహాలను త్వరితగతిని కొనసాగించవలసి వున్నదని హోంమంత్రి విజ్ఞప్తిచేశారు.

శ్రీ ఎ. బి. వాజపేయి ప్రశ్నకు సమాధానమిస్తూ చైనాపట్ల భారతప్రభుత్వవిధానంలో ఎట్టి మార్పురాలేదని, సరిహద్దువివాదంపై రెండుదేశాల మధ్యవున్న ప్రతిష్టంభన ఏమాత్రం సడలలేదని హోంమంత్రి స్పష్టంచేశారు.

సరిహద్దుసమస్యపై ఇండియా మొండిపట్టుదలతో వ్యవహరించబోదని లోకసభలో శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి చేసిన ప్రకటనను ప్రస్తావించి మొండిగా వ్యవహరించకపోవడం ఎప్పుడూ మంచిదేనని హోంమంత్రి వ్యాఖ్యానించారు.

కొలంబో ప్రతిపాదనలను ఆమోదించనిదే పెకింగ్‌తో సంభాషణలకు అంగీకరించబోమని భారతప్రభుత్వం హామీయివ్వాలని శ్రీ వాజపేయి తిరిగి ప్రశ్నించారు. దీనికి సమాధానమిస్తూ కొలంబో ప్రతిపాదనలను పూర్తిగా ఆమోదించాలని ఇండియా మొదటినుంచీ స్పష్టంచేస్తూ వచ్చిందని, పెకింగ్‌పై ఖరిలో మార్పువచ్చిన సూచనలు లేవని, చైనాపై ఖరిలో మార్పురానంతకాలం అప్రమత్తతతో వ్యవహరించవలసివుంటుందని శ్రీ నందా అన్నారు.

జమ్మూలో భారత సైనిక స్థానాలపై పాక్ కాల్పులు

ఆజాద్ కాశ్మీర్‌లో యుద్ధవిరమణ శ్రేణి వద్ద కందకాలు త్రవ్వుతున్నట్లు వార్త

న్యూఢిల్లీ, మార్చి 6:—

జమ్మూ ప్రాంతంలోని భారత సైనిక స్థానాలపై పాకిస్తానీ సేనలు నిన్న, నేటి ఉదయంకూడా కాల్పులు జరిపినట్లునేటిరాత్రి న్యూఢిల్లీ చేరిన సాధికార వార్తలు తెలుపుతున్నవి.

అంతర్జాతీయ సరిహద్దులో జమ్మూకు దక్షిణంగా సుమారు 20 మైళ్ళ దూరంలో గల శ్మశానవాటికకు ఎదురుగావున్న భారత సైనిక స్థానంపై పాకిస్తానీలు నిన్న ఉదయం 10 గంటలకొకసారి, సాయంత్రం నాలుగు గంటల కొకసారి కాల్పులు జరిపారు.

ఆ శ్మశానవాటిక ప్రాంతాన్ని ఆక్రమించుకొనడానికి పాకిస్తానీలు ప్రయత్నించారని రక్షణమంత్రి మార్చి నాలుగవ తేదీని పార్లమెంటులో ప్రకటించారు.

పాకిస్తానీలు ఆ ప్రాంతంలో కందకాలు త్రవ్వుకొంటున్నారనీ, బంకర్లు నిర్మించుకొంటున్నారని కూడా ఆలోచన ఆయన అన్నారు.

నిన్న రాత్రి సుమారు ఏడున్నర గంటలకు ఆ శ్మశానవాటికకు కొంచెం దూరంలోనుండే అన్మసపూర్‌వద్ద వున్న భారత సైనిక స్థానం పైన కూడా పాకిస్తానీలు కాల్పులు జరిపారని తెలుస్తున్నది.

ఆ రోజురాత్రే సుమారు తొమ్మిది గంటలకు బమున్‌చక్ అన్న చోట పాకిస్తానీలు కాల్పులు సాగించారు. అక్కడకు దగ్గరలోనే చామ్లియాల్‌వద్ద వున్న భారత సైనికస్థానం పైన కూడా పాకిస్తానీలు కాల్పులు జరిపినట్లు తెలియజేసింది.

ఈ కాల్పుల ఫలితంగా ఎందరు నష్టపడినదీ తెలియలేదు.

జమ్మూకు పడమటగా అంతర్జాతీయ సరిహద్దులో ఒక చోట పాకిస్తానీ శకటాలు కనిపించినవని కూడా తెలుస్తున్నది.

ఈసారి భారతప్రతినిధులు వెళ్లరు

కాశ్మీర్ సమస్యపై తిరిగి సమావేశం జరుపవలసినదిగా పాకిస్తాన్ చేసిన అభ్యర్థన పురస్కరించుకొని భద్రతా సంఘం అధ్యక్షుడు తిరిగి సమావేశం జరిపే పక్షంలో భారత ప్రభుత్వం తన మంత్రులనెవరినీ న్యూయార్కుకు పంపదలచుకోలేదని భారత ప్రభుత్వ విదేశాంగశాఖప్రతినిధి నేడు యిక్కడ పేర్కొన్నారు.

పాకిస్తాన్ కోరికపై భద్రతా సంఘాన్ని జరిపించడంలో కొన్ని అభ్యంతరాలు ఉన్నవని, ఏమైనప్పటికీ చర్చ జరిపించడానికే భద్రతాసంఘం నిశ్చయిస్తే, అందులో పాల్గొనడానికి యిప్పుడిప్పటికీ భారత ప్రభుత్వం తన మంత్రులను పంపబోదనీ, అసలు మరొక సమావేశం జరగవలసిన పనే లేదనీ ఈ ప్రతినిధి అన్నారు.

మరొక సమావేశానికి పాకిస్తాన్ చేసిన అభ్యర్థన పట్ల భారత ప్రభుత్వం వైఖరి త్వరలోనే భద్రతా సంఘం అధ్యక్షునకు తెలియ చేయగలదనీ కూడా ఈ ప్రతినిధి అన్నారు.

ఢిల్లీకి శ్రీ కరణ్‌సింగ్ పయనం

జమ్మూ, మార్చి6:— సదర్—ఇ—రియాసత్ డా. కరణ్‌సింగ్ కాశ్మీర్ పరిస్థితిని గురించి భారతప్రభుత్వ నాయకులతో సంప్రదించే నిమిత్తం నేడు యిక్కడ నుంచి ఢిల్లీకి బయలుదేరివెళ్లారు.

గత శుక్రవారం కొత్తమంత్రివర్గం అధికారానికి వచ్చినదిమొదలు కాశ్మీర్ రాజకీయరంగములో ఏర్పడిన అనుకూల వాతావరణాన్నిగురించి ఆయన కేంద్ర ప్రభుత్వానికి వివరించ గలరని కొంటున్నారు.

శ్రీ బక్షీ గులాం మహమ్మద్‌యింతకుముందే ఢిల్లీకివచ్చి వున్నారు. కాంగ్రెసు నాయకులతో కాశ్మీర్‌లోని రాజకీయ పరిస్థితులను గురించి చర్చిస్తున్నారు. ఉభయులు కాశ్మీర్‌కు మార్చి 9వ తేదీ లోపుగా తిరిగి వెళ్లి పోవచ్చునని కొంటున్నారు.

ఆజాద్ కాశ్మీర్ ప్రజలకు ఉత్తర్వు

ఆజాద్ కాశ్మీర్‌లో యుద్ధవిరమణ శ్రేణి పొడగున నివసిస్తున్న ప్రజల నందరిని ఖాళీచేసి ఇంకా లోపలగా పోవలసినదిగా పాకిస్తాన్ సైనికాధికారులు ఉత్తరువు చేశారు.

పూంచ్, మెంధర్, అక్నూర్, చంబ్ ప్రాంతాలలో నివసిస్తున్నప్రజలందరూ అప్పుడే ఎంపివేయ బడినారని, ఆ ప్రాంతాలలో పాకిస్తాన్ సైనికులు కందకాలు త్రవ్వుకొంటున్నారనీ, టాంకులను, సాయుధకవచ శకటాలను కూడా గొనివచ్చారనీ యిక్కడకు చేరుతున్న వార్తలు తెలుపుతున్నాయి.

కాశ్మీర్‌కు హోవార్డ్ షోరెస్ రాక

అమెరికన్ ఉపవిదేశాంగమంత్రి శ్రీ ఫిలిప్ టాల్బోట్ ఇండియా సందర్శనకై నేడు ఢిల్లీ వచ్చివున్న సందర్భంలో జమ్మూ కాశ్మీర్‌లోని పరిస్థితి స్వయంగా తెలుసుకొనడంకోసం ఢిల్లీలోని అమెరికన్ రాయబారి కార్యాలయంలోని ఒక సీనియర్ ఉద్యోగి హోవార్డ్ షోరెస్ నేడు శ్రీనగర్‌కు వచ్చారు.

శ్రీనగర్‌లోను, జమ్మూలోని పెక్కుమంది కాశ్మీర్‌నాయకులను కలుసుకొన్నారని, ప్రధాని శ్రీ జి. ఎం. సాదిక్‌ను, హోంమంత్రి శ్రీ డి. పి. థార్‌ను, అయూనాను మసూదీని, మౌలానా మీర్ ఫరూక్‌ను, ప్రేమనాథ్ డోగ్రాను, ప్లెబిసైట్ ఫ్రంటు నాయకులు కొందరిని ఆయన కలుసుకొన్నారు.

పాకిస్తాన్, చైనాల మైత్రిపట్ల ఢిల్లీ ఆందోళన

న్యూఢిల్లీ, మార్చి 6:—అమెరికా విదేశాంగ ఉపమంత్రి (పశ్చిమ ఆసియా, ఆగ్నేయఆసియాల వ్యవహారాలశాఖలు) శ్రీ ఫిలిప్ టాల్బోట్‌కు భారత ప్రభుత్వ ప్రతినిధులు పాకిస్తాన్ చైనాల మధ్య నానాటికీ హెచ్చుతున్న దోస్తీ పట్లతమకు కలిగిన ఆందోళనను వివరించ గలరని తెలుస్తున్నది.

శ్రీ టాల్బోట్ భారత విదేశాంగ కార్యాలయములో శ్రీ జి. ఎల్. నందాను, శ్రీ టి. టి. కృష్ణమాచారిని, శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రిని, శ్రీ వై. బి. చవాన్‌ను, విదేశాంగ శాఖకు చెందిన కొందరు సీనియర్ ఉద్యోగులను కలుసుకున్నప్పుడు దీనిని గురించి, యితర సమస్యలను గురించి చర్చించగలరని అనుకొంటున్నారు.

చైనా పాకిస్తాన్‌ల మధ్య హెచ్చుతున్న సాన్నిహిత్యంలోని సాధక బాధకాలను గురించి భారత ప్రభుత్వం వెలిబుచ్చుతున్న అభిప్రాయాలతో

(మిగతా 3 వ పేజీలో)

మిల్లర్లనుంచి 25 శాతం నిర్బంధ సేకరణ

ప్రభుత్వ ఉత్తర్వు వెంటనే అమలులోకి రాగలదని ప్రకటన

హైదరాబాద్, మార్చి 6:— రైస్ మిల్లర్ల వద్ద ఉన్న ధాన్యం నిల్వలనుంచి ప్రతిదినం వర ఆడించే బియ్యంలో, శేక లైసెన్స్ మిల్లర్లు కానివారినుంచి, లైసెన్స్ వ్యాపారస్తులు కానివారినుంచి అమ్మకానికి సేకరించిన సరుకులో 25 శాతం నిర్బంధ 'లెవీ'ని రాష్ట్ర ప్రభుత్వం నేడు ప్రకటించింది.

కేంద్ర ప్రభుత్వం ఇంతకుపూర్వమే ప్రకటించిన కంట్రోలురేట్ల ప్రకారం ఈ 'లెవీ' అమలు జరుగుతుంది.

1964 బియ్యం సేకరణ (లెవీ) కు సంబంధించిన ఈ ఉత్తర్వు కృష్ణా, పశ్చిమ గోదావరి, తూర్పుగోదావరి, గుంటూరు, నిజామాబాద్, వరంగల్, నెల్లూరు, మెదక్, మహబూబ్‌నగర్, కరీంనగర్, ఖమ్మం జిల్లాలకు వెంటనే వర్తిస్తుంది. లెవీ చెల్లించినట్లు సర్టిఫికెట్ చూపితేనే గాని ఎగుమతులు అనుమతించబడవు.

శ్రీ సంజీవయ్య ఢిల్లీకి పయనం

హైదరాబాద్, మార్చి 6:— కేంద్ర కార్మిక మంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడు ఇక్కడినుంచి తిరిగి ఢిల్లీ వెళ్లారు. హైదరాబాద్‌లో ఆయన ప్రావిడెంట్‌ఫండ్ కమిషనర్ కార్యాలయాన్ని సందర్శించారు.

హైదరాబాద్, మార్చి 6:— పబ్లిక్‌వర్క్స్ శాఖమంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నిన్న సాయంత్రం బయలుదేరి కాకినాడ సమీపంలోగల ఆలమూరు వెళ్ళారు.

రాజ్యసభకు ఆంధ్ర కాంగ్రెసు అభ్యర్థులు

న్యూఢిల్లీ, మార్చి 6:— రాజ్యసభకు ఏర్పడిన ఖాళీ స్థానాలలో, ఆంధ్రప్రదేశ్‌నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయడానికి కేంద్ర మంత్రి శ్రీ డి. సంజీవయ్యతోపాటు మరి ముగ్గురు నియమింపబడ్డారు. వారు శ్రీ నార్ల వెంకటేశ్వరరావు, శ్రీమతి యదువీర్, మిస్ మేరీ నాయుడు. శ్రీ వెంకటేశ్వరరావు, మిస్ మేరీ నాయుడు లిద్దరు, ప్రస్తుతం రాజ్యసభ సభ్యులు.

శ్రీ సంజీవయ్యచే రాజ్యసభకు నామినేషన్ దాఖలు

హైదరాబాద్, మార్చి 6:—కేంద్ర కార్మిక మంత్రి శ్రీ సంజీవయ్య నేడు రాష్ట్ర శాసనసభ నుంచి రాజ్య సభకు తమ నామినేషన్ దాఖలు చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, రెవిన్యూమంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి ఆయన పేరును ప్రతిపాదించారు.

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు వేలం నోటీసు

దిగువ వాటికి నల్లగొండ జిల్లా, విజయపురి నార్తు, నాగార్జునసాగర్ డాం, మెకానికల్ డివిజన్ నం. 3 హెవీ మెషినరీ యార్డు ఆవరణలో 25—3—64 తేదీ బహిరంగ వేలం జరుగును.

1. వివిధ సైజులలో పాత టైర్లు 200
2. పాత బ్యాటరీలు 70
3. పాతకాలి పీపాలు 50

టైర్లు, బ్యాటరీలు, పీపాలు, పై చోట ఆఫీసు రోజులలో ఉ. 10—30 నుంచి సా. 5 గం. వరకు తనిఖీ చూచుకొనవచ్చును.

అమ్మకం షరతులు, నిబంధనలు, రిక్విజిషన్ మీద, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మెకానికల్ డివిజన్ నం. 3 నాగార్జున సాగర్ డాం, విజయపురినార్తు, నల్లగొండజిల్లానుంచిపొందవచ్చును.

ఎగ్జిక్యూటివు ఇంజనీర్,
మెకానికల్ డివిజన్. నం. 3

ఆగ్నేయ రైల్వే
టెండరు

ఆగ్నేయరైల్వే, సంబల్‌పూర్—టిటిలాగర్ సెక్షన్‌నందు రు. 50,000 —లోపు ఖరీదుగు దిగువ పనులకు అనుభవముగల కంట్రాక్టర్లనుంచి నిర్ణీత ఫారములలో సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

కొత్త పనుల నిర్మాణము, సరుకుల సప్లయి, మరమ్మతులు మరియు మెయింటెనెన్స్ పనులు: (1) టిటిలాగర్ (మినహా) బాలాంగీర్(మినహా)ల మధ్య, (2) బాలాంగీర్ (సహా), బర్‌పాలి (మినహా)లమధ్య, (3) బర్‌పాలి(సహా) సంబల్‌పూర్ (మినహా)లమధ్య మరియు (4) సెవ్‌వెంబడి, డిపోలవద్ద ఇసుక, మొరుము సప్లయి చేయుట.

ధరావతు సొమ్ము: అయిటంలు నం. (1) (2),(3), (4)కు వరుసగా రు. 2,000—రు. 3,000—, రు2,500—, రు2,121.

పూర్తి వివరములతో టెండరు ఫారములు రు. 5— లు వగయిగ చెల్లించి దిగువ తెల్పినవారి ఆఫీసునుంచి పొందవచ్చును. టెండర్లు ఈ ఆఫీసునందు 31—3—1964 తేదీ మ. 2—30 గం. లకు బహిరంగముగ తెరువబడును. డివిజనల్ ఇంజనీర్ (3)/వాల్తేరు డివిజన్.

పౌర విమానాశ్రయం, విజయవాడ

విజయవాడ, పౌరవిమానాశ్రయంవద్ద దిగువ ప్లాట్ల గుత్తకు వేలం విజయవాడ, సివిల్ ఏరోడ్రోమ్, ఆఫీసర్ ఇన్—చార్జిగారి ఆఫీసు వద్ద 1964, మార్చి 10 ఉ. 11 గంటలకు జరుపబడును. గుత్త 1964, ఏప్రిల్ 1 నుంచి 3 సంవత్సరములకాలముపాటు యుండును. పాటలు పాలువరిపద్ధతిని, అనగా పాటదారు గుత్తపట్టుక్కు ప్రతి సంవత్సరారంభమున ఎంత చెల్లించ తయారైయున్నాడన్న దానిపై ఆధారపడి యుండును.

1. గడ్డికోసుకొనుహక్కులు (సుమారు 320 ఎకరములు)
2. సేద్యపుభూమి (సుమారు 43 ఎకరాల మెరకభూమి)
3. ఫలసాయమనుభవించుహక్కులు (ఎ) సుమారు 278 మామిడిచెట్లు (బి) 2400 తాటిచెట్లు.

అప్పటికప్పుడే పాట మొత్తమున 50%, పాట కొట్టివేయగనే చెగదువ వసూలుచేయబడును. మిగిలినది డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్, న్యూఢిల్లీవారి ఆమోదము పొందిన పిమ్మట చెల్లించవలెను. పాటనుగాని, అన్ని పాటలనుగాని కారణమునుతెల్పకయే నిరాకరించు హక్కును పీరు రిజర్వు చేసికొనియున్నారు. ఇతరట్ల్లోగెట్లా ఆఫీసుపనివేళల ఏదినమునపైనను ఉ. 11 గం నుంచి సా. 4 గంటలమధ్య పై ఆఫీసునుంచి పొందవచ్చును.

D.A. XVII (865)/63.

అమ్మకం నోటిఫికేషన్

ఇందుమూలమున తెలియపరచునదేమనగా ఈ డిపార్టుమెంటుకు చెందిన ''ఏరియల్‌హిచ్'' మార్షల్ నం. 14975 బహిరంగ వేలములో అసిస్టెంటు ఇంజనీర్ — (హైవేస్) విజయనగరం. వారిచే 25—3—64 ఉ. 11 గం.లకు విజయనగరం, అసిస్టెంట్ ఇంజనీరు (హైవేస్) ఆఫీసు ఆవరణలో అమ్మబడును.

రు.200— లో గవర్నమెంటు పేర ప్రారంభించబడును. పాటపెట్టదలచినవారు రు. 50— అసిస్టెంట్ ఇంజనీరు, హైవేస్ వారివద్ద వేలంలో పాల్గొనేముందు డిపాజిట్ చేయవలెను. గెలుపొందని పాటదారుల డిపాజిట్టు సొమ్ము వేలం అయిపోయినవెంటనే వాపసుచేయబడును.

ఎదరు ప్లాంటును విజయనగరం హైవేస్ స్టోర్సులో ఆఫీసు రోజులలో ఉ. 10—30 గం.నుండి సా. 5 గం.వరకు తనిఖీ చూచుకొనవచ్చును.

గెలుపొందిన పాటదారు తనపేర పాట కొట్టివేయబడిన వెంటనే పాట మొత్తములో 25 పర్సెంటు సొమ్ము చెల్లించి మిగతా పైకము అమ్మకం ఖాయం పరచిన 30 రోజులలో చెల్లించవలెను. ఎదరు విషయము ఆతనికి తెలియజేయబడును.

ఇతర వేలం షరతులు Appendix X of A.P.W.D. code విజయనగరం, అసిస్టెంటు ఇంజనీరు (హైవేసు) ఆఫీసులోని నోటీసు బోర్డుమీద చూచుకొన వచ్చును.

ఎస్. ఎస్. శాస్త్రి.
డివిజనలు ఇంజనీరు, (హైవేస్)
ఎ. అండ్ ఎం. డివిజన్, విజయవాడ.

Ad. 320/64-1.

శ్రీ శోభకృత్‌నామసంవత్సర

ఫాల్గుణ బహుళ నవమి

1964 మార్చి 7, శనివారం

బహుళనవమి: తె. 5—8 వరకు
మూల పూర్తి
వర్జ్యం: ప. 1—53 నుండి 3—39 వరకు
వర్జ్యం: తె. 5—43 మొదలు

స్వాతంత్ర్యం-సేవ

అంతులేని ఏకత్వం ఆత్మలో నిహితమై వున్నది. సమస్త ప్రకృతినీ కానరాకుండా అనుశాసించేదిఅదే. కనకనే, స్వాతంత్ర్యం ఆత్మధర్మం. ఆ ఆత్మయే అనేకత్వంలో తన ఇతరాత్మలతో క్రీడనిమిత్తం బద్ధికంగా సేవారూపంలో ఆత్మ సమర్పణం చేసుకొంటున్నది. సేవ ఆత్మయందలి ప్రేమధర్మం.

—శ్రీ అరవింద.

అంతర్వాణి

1964 మార్చి 7, శనివారం

శరణార్థుల సమస్య

కేంద్రప్రభుత్వ దేశ వ్యవహారాల మంత్రి శ్రీ నందా రాజ్యసభలో నుడివినటు, తూర్పుపాకిస్తాన్ నుండి భారతదేశానికి తండోపతండాలుగా వచ్చిపడే శరణార్థుల సమస్యకు పరిష్కార మార్గాలు రెండే. ఒకటి, మైనారిటీ వర్గాల రక్షణ బాధ్యతను పాకిస్తాన్ ప్రభుత్వం గుర్తించేటటుగా చేసి, తద్వారా వారికి అభయం కల్పించి తూర్పు పాకిస్తాన్‌లోనె వారు నిలిచిపోయేటటు చేయడం. రెండు, ఆ ప్రయత్నం విఫలమయ్యేపక్షంలో, భారతదేశానికి వచ్చిన శరణార్థుల కందరికీ ఆశ్రయమిచ్చి, ఇచటనే వారి మణజీవనానికి కావలసిన సహాయ సంపత్తులన్నీ ఒనగూర్చడం.

ఇందులో మొదటిది విజయవంతం అయ్యే అవకాశం బొత్తుగా కనిపించడం లేదు. ఏలనంటే, మైనారిటీవర్గాలను బుద్ధిపూర్వకంగా పనికట్టుకొని తరిమివేసున్నవారు వారి రక్షణ బాధ్యతను గుర్తించడంగాని, తగిన చర్యలద్వారా వారికి అభయం కల్పించడంగాని అసంభావ్యమే. ఈ మైనారిటీవర్గాల వలసలను భారతదేశమే కావాలని ప్రేరేపిస్తూ వున్నటు నిందారోపణం చెయ్యడం దక్క, పాకిస్తాన్ ప్రభుత్వం ఇంతవరకు ఈవిషయంలో కార్యసాధకమైన పని ఒక్కటీ చెయ్యలేదు. హిందువులేకాక వేలకు వేలు క్రైస్తవకుటుంబాలుకూడా ఇళ్ళూ వాకిళ్ళూ విడిచి భయభ్రాంతులై భారతదేశానికి పారిపోయి వచ్చారంటే, ఎంతటి హింసాకాండ దీనికంతకూ మూలమయిందో ఊహించుకోవచ్చు.

లూటీలు, గృహ దహనాలు విచ్చలవిడిగా సాగిపోయాయి. దుండగులు బలాత్కారంగా భూములను ఆక్రమించారు. ఈ అరాచకాన్ని నివారించడానికి ప్రభుత్వం ఏటి ప్రయత్నమూ చెయ్యలేదు. ఈ గందరగోళంలో ఎందరుస్త్రీలు అపహరించబడ్డారో తెలియదు. హృదయవిదారకమైన పరిస్థితి! భారతదేశానికి చేరుకున్న ఈ శరణార్థులెవ్వరూ తిరిగి పాకిస్తానుకు పోవడానికి ఇచ్చగించడం లేదంటే, తమ్ము పాకిస్తాన్ ప్రభుత్వం రక్షిసుందనే నమ్మకం బొత్తుగా లేకపోవడంవలనే. భారతదేశంలోని అస్సాం, త్రిపుర, పశ్చిమబెంగాల్ ప్రాంతాలలోనికి ఇంతవరకూ ఈ విధంగా వలసవచ్చినవారి సంఖ్య ఇంచుమించుగా ఒకలక్ష వుంటుందని అంచనా వేయబడింది.

మన భారతదేశంలోని మైనారిటీవర్గాల పరిస్థితులు దీనికి కేవలం భిన్నమైనవి. మెజారిటీ, మైనారిటీవర్గాలను సమాన దృష్టిలో చూస్తుంది ఇచటి ప్రభుత్వం. పాకిస్తాన్‌లో జరిగే దుర్ఘటనలలాంటివి సామాన్యంగా ఇచట జరగనే జరగవు. ఒకవేళ పాకిస్తాన్‌లో జరిగినదానికి ప్రతీకారంగా ఏదైనా జరిగితే, ప్రభుత్వం వెంటనే తన సర్వశక్తులూ వినియోగించి, దుండగుల నణచివేసి మైనారిటీవర్గాలకు అభయప్రదానం చేస్తుంది. మొన్న కలకత్తాలో జరిగినదే ఇందుకు ప్రబల తార్కాణం. భయభ్రాంతులై పాకిస్తానుకు వలసపోవాలనుకున్న ముసిములుకూడా తిరిగి మనస్సు మార్చుకొని ఇచటనే ఉండిపోగోరిన సందర్భాలు అనేకం. భారత, పాకిస్తానుల తారతమ్యాన్ని కొట్టవచ్చినట్టు చూపుతూవున్న యథార్థపరిస్థితులివి.

తూర్పు పాకిస్తాన్‌లో భారతదేశానికి అనుకొనివుండే గ్రామసీమలయం దెక్కడా ముస్లిములు కానివారు వుండరాదన్న విధానాన్ని పాకిస్తాన్ ప్రభుత్వం ఈనాడు అనుసరిస్తున్నటుగావుంది. ఈ వైపరీత్యాన్ని సమస్త ప్రపంచం గుర్తించేటటు చేయడం అత్యంత ఆవశ్యకం. మైనారిటీవరాల రక్షణ సమస్యను కేవలం ఆయాదేశాల అంతరంగిక సమస్యగా భావించడానికి వీలులేదు. ఇటి వికృతియావం ధరించినప్పుడది సమస్త ప్రపంచానికీ సంబంధించిన మానవత్వ సమస్యగానే విచారణీయం కాక తప్పదు. తూర్పుపాకిస్తానీ మైనారిటీవర్గా లనుభవించిన ఘోరయాతనలను గురించి తగిన విచారణ జరిపించడానికి మిత్రరాజ్యసమితి పూనుకొనేటటుచెయ్యడం ప్రస్తుత పరిస్థితిలో ఎంతైనా అవసరం.

మైనారిటీవర్గాలకు రక్షణఇవ్వజాలకపోయినమహాదోషిగా పాకిస్తాన్ ప్రపంచ సమ్ముఖాన అభిశంసించబడడంమాటఎలావున్నా, శరణార్థులై వచ్చిన ఆ వర్గాలను అన్నివిధాలా ఆదరించవలసిన బాధ్యత మనకున్నదనేది స్పష్టంగా కనిపిస్తూనేవున్నది. శ్రీ నందా చెప్పినటు, ఎట్టి వ్యయప్రయాసలకు లోనైనాసరే ఆ బాధ్యతను మనం తప్పక నిర్వర్తించి తీరవలసినదే.

నికోసియా సమీప గ్రామాలలో కాల్పులు

—ఒక టర్కిష్ జాతీయుని మృతి

నికోసియా, మార్చి 6:— నికోసియా ఉత్తర దిశ కిరేనియా పర్వతప్రాంత సమీప గ్రామాలలో ప్రారంభమయిన కాల్పులలో ఒక టర్కిష్ జాతీయుడు మరణించాడు. రెండుగ్రామాలలో కాల్పులు ప్రారంభమయినవని, రాజఫొగి అను గ్రామంలోమాత్రం గ్రీకు, టర్కిష్ జాతీయుల మధ్య శాంతిస్థాపనకు ఒక సమావేశం జరిగిందని బ్రిటిష్ సైనికాధికారి ప్రకటించారు.

నికోసియాలో గ్రీకు, టర్కిష్ జాతీయులు నివసిస్తున్నపేటలో గతరాత్రి బాంబుప్రేలుడు ఫలితంగా అయిదుగురు టర్కిష్‌జాతీయులకు గాయాలుతగిలాయి. టర్కిష్‌జాతీయులనాయకుడు రాష్, డెంగ్‌టాష్ కార్యాలయంవున్న భవనంలో టైంబాంబు ప్రేలుడువల్ల వీరికిగాయాలు తగిలినవని టర్కిష్ ప్రతినిధి తెలియచేశారు.

గ్రీకుజాతీయులకు చెందిన స్కూలుపిల్లలపై కొందరు టర్కిష్‌సాయుధులు చేయిచేసుకొనపోగా ఇద్దరుసైనికులు కాల్పులు జరిపారు. ఈ సందర్భంలో కాల్పులు సాగించవలసిందని బ్రిటిష్‌సైనికులకు ఉత్తరువు జారీచేశారు.

శాంతిదళాన్ని పంపడానికి ఉథాంట్ ఏర్పాట్లు

న్యూయార్కు, మార్చి 6:— సైప్రస్‌లో శాంతిరక్షణకై అంతర్జాతీయదళాన్ని పంపడానికి, మధ్యవర్తిని నియమించడానికి ఉథాంట్ ఏర్పాట్లుసాగిస్తున్నారు. గౌతమాలాకు చెందిన జోసెరోల్స్ బెన్నెటాను మధ్యవర్తిగా నియమించే అవకాశాలువున్నట్లు తెలుస్తున్నది.

అంతర్జాతీయ శాంతిదళం సేనానిగా భారతదేశానికి చెందిన లెఫ్టినెంట్ జనరల్ ప్రేమ్‌సింగ్ గియానీని నియమిస్తారు.

సైప్రస్ వ్యవహారంవల్ల మూసిరిసలవని వని వున్నందున బర్మా, ఇరాన్ దేశాలను దర్శించాలని అంతకుముందే నిర్ణయించుకొనే తన కార్యక్రమాన్ని ఉథాంట్ రద్దుచేసుకున్నారు. సోమవారంనాడే ఇరాక్‌కు ఉథాంట్ బయలుదేరవలసి వుంది. సమితికార్యదర్శిగా నియమించబడిన తరువాత ఉథాంట్ తనమాతృదేశమయిన బర్మాను యింతవరకు దర్శించలేదు.

సద్గురు సంగీతసభ త్యాగరాజోత్సవం

విజయవాడ, మార్చి 6:— ఇక్కడి జరుగుతున్న సద్గురు సంగీత సభ త్యాగరాజోత్సవాల ఏడవతేదీ కార్యక్రమం: సాయంత్రం 5—30 గంటలకు శ్రీ సంధ్యావందనం శ్రీనివాసరావు (మ్యూజిక్ ప్రొడ్యూసర్ ఆకాశవాణి, మద్రాసు): గాత్రం, శ్రీ ఖండదేవి అంగరస్వామి—వాయొలిన్, శ్రీ దండమూడి రామమోహనరావు (ఆకాశవాణి విజయవాడ) మృదంగం.

చేనేత అభివృద్ధికి కంకణం కట్టుకొన్న నాయకులు

ఆరువదిసంవత్సరాలనుఅతిక్రమించిచేనేతఉద్యమానికి పాటుపడుతూ వున్ననలుగురుపెద్దల షష్టిపూర్తి ఉత్సవముజరపటానికి పూనుకొనటం ఆంధ్రచేనేత కాంగ్రెస్‌కు అభిమాన విషయము. ఏదేశమైనా గ్రాసవాసోదైన్యాలు లేక సుభిక్షంగా వుండాలంటే వ్యవసాయం, వస్త్రపరిశ్రమ పుష్టిగా వుండాలి. ఒకటి ప్రాణపోషణ కుపకరిస్తే, మరొకటి మానరక్షణకు చేయూత నిస్తుంది.

చేనేత పరిశ్రమ అన్నది సమాజజీవితంలో వాస్తవానికి ద్వితీయస్థానాన్ని ఆక్రమించుకొనే ప్రధానవృత్తి. కాని యాంత్రికయుగంలో ఆ వృత్తికి దినదినం, అడుగడుగునా వాటిల్లుతున్న యిక్కట్లు, యిబ్బందులు అసంఖ్యాకాలు. వాటి నన్నిటిని అధిగమించి పురాతనమైన యీ వృత్తికి ఒకపరిపుష్టమైన రక్షణ కల్పించడం కోసం పాటుపడిన యీ నలుగురుపెద్దలను పరిచయంచేయడమే యీ నా వ్యాసముఖ్యోద్దేశం. చేనేతఉద్యమము యావదాంధ్రస్థాయిలో యింకా పరిపక్వంకాకపూర్వమే వారి వారి జిల్లాలలో స్వయంగా పూనుకొని, ప్రాంతీయంగా ఆసమస్యలు పరిష్కరించటానికి ప్రయత్నం చేస్తున్న యీ పెద్దలతో పరిచయం నాకు ఆ దినాలలో లభించింది. దీని కొక రాష్ట్రస్థాయినికల్పించడంనాటి వాలక్ష్యం. అలక్ష్యంతో అన్వేషిస్తూ, పయనిస్తున్నప్పుడు లభ్యమైన రత్నాలు యీ చేనేతనాయకులు. ఈ పెద్దల విశేషాలను స్థూలంగా యీ వ్యాసములో పరిచయంచేస్తా.

శ్రీ కాళిన బసవరాజు

శ్రీకాకుళంజిల్లాలోని సరసన్నపేటలోని సాధారణ చేనేత పారిశ్రామికకుటుంబములో వీరు జన్మించారు. చదువు ప్రాథమికపాఠశాలతోనే ఆగిపోవలసివచ్చింది. కారణము ఆర్థికపటిష్టత లేకపోవడమే. అట్లయిన తొలుదొల్తనుండి చేనేతవృత్తి వారి కుపకరించడము వారిలక్ష్యం. కావుననే రాష్ట్ర చేనేత కాంగ్రెస్ ఒకసంస్థగా రూపుదిద్దని రోజులలోనే 1937 లో అప్పటి పరిశ్రమలమంత్రి శ్రీ వి. వి. గిరి గారిని ఆహ్వానించి, ఆ జిల్లాలో ఒక చేనేతసభ జరిపించారు. నాలువడుకుటలో పంచినిపులు, 'ఆలిండియా స్పిన్నర్సు అసోసియేషన్'లో పనిచేశారు. ఆ జిల్లా చేనేతకాంగ్రెస్ కార్యదర్శిగావున్నారు. 1941లో రాష్ట్ర చేనేత సహకారసంఘములో ప్రవేశించి, యిప్పటివరకు డైరెక్టరుపదవిని నిర్వహిస్తున్నారు. 1960 నుండి 62 వరకు ఆంధ్రచేనేత సహకారసంఘానికి అధ్యక్షులుగా, అఖిలభారత చేనేతబోర్డుసభ్యులుగా వున్నారు. 1948 నుండి 1959 వరకు రాష్ట్ర చేనేత కాంగ్రెస్ అధ్యక్షపదవిని నిర్వహించారు. 1948 నుండి 1951 వరకుజరిగిన ఆయాజిల్లాలలోని ఆకలియాత్రలు సత్యాగ్రహములలో, విశేషించి మద్రాస్ సత్యాగ్రహములో ప్రముఖపాత్రను వహించారు. 1960—61 లో గుంటకల్లులోని ఆంధ్రసహకార నూలుమిల్లు అధ్యక్షులుగా వున్నారు. మద్రాస్, ఆంధ్ర, ఆంధ్రప్రదేశ్ చేనేత సహకారసంఘములలో సభ్యులుగా వున్నారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్లానింగ్‌కమిటీసభ్యులు. శ్రీకాకుళంజిల్లాలో సహకారరంగంలో నూలుమిల్లు స్థాపనకు కృషిచేస్తున్నారు.

శ్రీ గుర్రం మల్లయ్య

గుంటూరుజిల్లా మాచర్ల జన్మస్థానం మొదటినుండి జాతీయ ఉద్యమాల్లో పాల్గొన్న ప్రజాసేవకుడు. చేనేత నేతగానే గాక సుప్రసిద్ధ చిత్రలేఖకులుగా ఖ్యాతిగాంచినాడు. బందరు జాతీయకళాశాలలో వీరి విద్యార్థిజీవితం గడిచింది. రవీంద్ర కవీంద్రుని శాంతినికేతనంలో తమ చిత్రలేఖనకళకు మెరుగులు దిద్దుకొన్నారు. సుప్రసిద్ధజాతీయవాది, విద్వాంసులయిన శ్రీ కోలవెన్ను రామకోటేశ్వరరావుగారి సహాయోగంతో మాచర్లలో చిత్రకళాశాలను నిర్వహించారు. మనం నేడు నిర్మించుకొనుచున్న నాగార్జునసాగర్ ప్రారంభానికి కృషిసల్పిన ఖోస్లా కమిటీకి తోడ్పడిన ప్రముఖవ్యక్తి. నాగార్జున శిల్పాల ప్రతిలేఖనములను ప్రభుత్వముపూనుతో దిట్టపరచి ప్రధానప్రశంసలకు పాత్రుడైన శిల్పాచార్యుడు. ఇక చేనేతనేతగా జిల్లాలో అనేక ప్రధానపాత్రలను నిర్వహించి జిల్లాచేనేత కాంగ్రెస్‌కు 1948 నుండి 54 వరకు అధ్యక్షులుగా కూడా వున్నారు. రేపల్లె, గుంటూరు చేనేత సత్యాగ్రహాలకు నాయకత్వం వహించారు.

శ్రీ బట్టు కుమారస్వామి

జననం కృష్ణాజిల్లా పెడన గ్రామములోని ఉత్తమసంస్కారం గలిగిన కుటుంబంలో. తొలుదొల్తనుండి సాంఘికసేవయందు ఆసక్తిగల కుటుంబం యిది. విద్యావ్యాప్తియెడ కుమారస్వామిగారికి గల ఆసక్తి వారితండ్రిపేరుతో ఆ గ్రామములో హైస్కూలు స్థాపించుటకు ఉత్తేజపరిచింది. దీర్ఘకాలం కృష్ణాజిల్లా చేనేత కాంగ్రెస్ అధ్యక్షులుగా ఉన్నారు. మద్రాసు, ఆంధ్రచేనేత సహకారసంఘాలలో డైరెక్టరుగా పదవిని నిర్వహించారు. ప్రస్తుతం చీరాల సహకార నూలుమిల్లు డైరెక్టర్లలో ఒకరు. 1949—50 కృష్ణాజిల్లా చేనేత పారిశ్రామికుల ఆకలియాత్రను నడిపించారు. దేశంలో ఎప్పటూ లేనటువంటి నిరుద్యోగభత్యము పెడన చేనేత పారిశ్రామికులకు యిప్పించారు. అధికారుల అవసరం లేకుండా కరువులోజులలో చేనేతవారికి నూలుపంపిణీ చేయించారు.

శ్రీ ఆకురాతి లక్ష్మయ్య

గుంటూరు జిల్లాలోని భట్టిప్రోలు గ్రామంలో ఒకసాధారణ కుటుంబంలో జన్మించారు. వాస్తవానికి గుంటూరుజిల్లాకు సంబంధించినంతవరకు ఏ చేనేత ఉద్యమంగాని, ఏ ఆకలియాత్ర గాని, ఏ సత్యాగ్రహంగాని వీరులేకుండా నిర్వహింపబడలేదు. ఎట్టిసభల యేర్పాటుచేయాలన్నా లక్ష్మయ్యగారిదే ముందుపేరు. ఇక వంటక విషయంలో నలభీమపాకములు వీరిచేతిలో కరగి మరిగిపోయునాయి. గోవాడ కోటేశ్వరస్వామి దేవాలయంవద్ద మహాశివరాత్రినాడు ప్రతి సంవత్సరం అన్నసత్రం నిర్వహించడం వీరి ధర్మచింతనకు నిదర్శనం. రాష్ట్ర చేనేతకాంగ్రెస్ ఆజ్ఞలు శిరసావహించి సంపన్నంచేసే వీరసైనికుడు. ఎప్పుడూ కార్యదీక్ష, సేవాభావం వీరిలో తొణికిసలాడుతూ ఉంటాయి. జిల్లాచేనేత కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా, రేపల్లెతాలూకా చేనేత కాంగ్రెస్ అధ్యక్షులుగా పనిజేసి సేవజేస్తూ యున్నారు.

—శ్రీ ప్రగడ కోటయ్య

దక్షిణాఫ్రికా విముక్తికై రెండేళ్లలో యుద్ధం

పాన్-ఆఫ్రికన్ కాంగ్రెస్‌నాయకుని హెచ్చరిక

నైరోబి, మార్చి 6:— దక్షిణాఫ్రికాను విముక్తి చేయడానికి రెండేండ్లలో యుద్ధం ప్రారంభింపగలవుని, పాన్—ఆఫ్రికన్ కాంగ్రెస్ నాయకుడు పాట్రిక్ డంకన్, నిన్న యిక్కడ విద్యార్థుల సభలో ప్రసంగిస్తూ ప్రకటించారు. పాట్రిక్ దక్షిణాఫ్రికా మాజీ గవర్నర్ జనరల్ కుమారుడు.

ఈ యుద్ధం ప్రారంభమైనప్పుడు విద్యార్థులు మకుక్కువలూనుకుని కూర్చొనరాదని, ప్రపంచమంతటికీ సంబంధించిన ఈ యుద్ధం ఈ శతాబ్దంలో అత్యంతప్రధానమైనది కాగలదని ఆయన అన్నారు.

ఒరిస్సాలో వైద్యులులేని 113 వైద్యాలయాలు

భువనేశ్వర్, మార్చి 6:— ఒరిస్సాలో 113 ఆసుపత్రులు, డిస్పెన్సరీలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు డాక్టర్లు లేకుండానే నిర్వహించబడుతున్నాయని ఆరోగ్యమంత్రి శ్రీ పి. వి. జగన్నాథరావు నిన్న శాసనసభలో తెలిపారు.

అంతేగాక ఈ వైద్యసంస్థలలోని 43 సంస్థలలో రెండేళ్ళపైనుంచి, పది సంస్థలలో సంవత్సరం పైనుంచి, మరొక 49 సంస్థలలో ఆరునెలల నుంచి డాక్టర్లు లేకుండానే అవి నిర్వహించబడుతున్నాయని కూడా ఆయన అన్నారు.

లారీ ప్రమాదంలో ఇద్దరు స్త్రీల మరణం

బాపట్ల, మార్చి 5:— నరసాయపాలెం పొగాకు గేడింగుకు వెళ్లి వస్తున్న స్త్రీలు సుమారు 50 మంది ఒక లారీలో ప్రయాణం చేస్తుండగా దారికొమ్మమూరు కాలవగట్టు దగ్గర బోల్తాపడి అందులోని స్త్రీలందరూ కాలవలో కూరుకుని పోయారు.

4 సంవత్సరాల ఒకముహమ్మదీయస్త్రీ, 15 సంవత్సరాల బాలిక వెంటనే మరణించారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. (మ.వి)

పాకిస్తాన్ శరణార్థులకు సకలవిధాల సహాయం

కల్పించాలని ప్రజలకు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 6:—

తూర్పు పాకిస్తాన్‌నుంచి, అక్కడి భారత భూభాగాలనుంచి వచ్చే శరణార్థులకు సహాయం చేయవలసిందని కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం నిన్న దేశప్రజలకు, ముఖ్యంగా కాంగ్రెసు సంస్థలో సభ్యులకు ఒక విజ్ఞప్తి చేసింది.

ఈ సమస్యను గురించి చర్చించడానికి నిన్న ఇక్కడ జరిగిన కార్యవర్గ ప్రత్యేక సమావేశానికి పోర్టుఫోలియోలేని కేంద్ర మంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి, దేశీయాంగ శాఖ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందాలు కూడా హాజరయ్యారు.

ప్రతిరోజు తూర్పు పాకిస్తాన్ నుంచి దాదాపు మూడువేలమంది శరణార్థులు వస్తున్నట్లు ఈ సమావేశం భావించింది.

ఉపనాయకుడు శ్రీ యస్. యం. ఘోష్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ప్రత్యేకంగా ఆహ్వానింపబడిన శ్రీ అతుల్య ఘోష్ శరణార్థుల వలసవల్ల ఏర్పడే పరిస్థితిని వివరించి, ఇదొక జాతీయ సమస్య అన్నారు.

కేంద్రమంత్రి శ్రీ మెహర్‌చంద్ ఖన్నా ప్రకటన

రాయ్‌పూర్, మార్చి 6:— ఇటీవల అస్సాంలో పర్యటించి వచ్చిన కేంద్ర పునరావాసశాఖామంత్రి శ్రీ మెహర్‌చంద్ ఖన్నా నిన్న ఇక్కడ పత్రికల వారితోమాట్లాడుతూ ప్రస్తుత సూచనలనుబట్టి తూర్పుపాకిస్తాన్‌నుంచి భారతదేశానికి వలస వస్తున్న శరణార్థుల సంఖ్య పెరుగుతున్నదని, ఈ వెల్లువ ఇప్పటిలో ఆగే సూచనలేదని తెలిపారు.

తూర్పుపాకిస్తాన్‌నుంచి ఎన్నో కుటుంబాలు సరిహద్దులను దాటి గారో పర్వత శ్రేణులలోకీ, అస్సాంలోని ఇతర ప్రాంతాలకు వస్తున్నాయని కూడా శ్రీ ఖన్నా వివరించారు.

ఈ బృహత్ సమస్యను దేశం మొత్తంమీద ఎదుర్కొనడానికి కేంద్ర ప్రభుత్వయంత్రాంగం చాలా సమర్థవంతంగా కృషి చేస్తున్నదని శ్రీ ఖన్నా అన్నారు.

తూర్పు పాకిస్తాన్ నుంచి అస్సాంలోకి 75 వేలమంది పైగా శరణార్థులు ప్రవేశించారని, వారిలో చాలామంది కొండజాతులవారని, క్రైస్తవులని ఆయన చెప్పారు.

30 వేలకు పైగా శరణార్థుల కుటుంబాలు పశ్చిమ బెంగాల్‌లో ప్రవేశించాయని, అందులో 9 వేల కుటుంబాలను దండకారణ్య పునరావాస ప్రాజెక్టుకు పంపడం జరిగిందని పునరావాసశాఖ కేంద్రమంత్రి వివరించారు.

వలస వస్తున్న శరణార్థులను తరిమికొడుతూ తూర్పు పాకిస్తాన్ రైఫిల్ దళం కాల్పులు జరిపినట్లు అస్సాంలోని గారో కొండలలో తనకు కొందరు చెప్పారని ఆయన అన్నారు.

''పాకిస్తాన్ రైఫిల్ దళం కాల్పులవల్ల బాగా గాయపడిన పెక్కురిని నేను అస్సాంలోని తురా శిబిరంలో స్వయంగా చూశాను'' అని శ్రీ ఖన్నా చెప్పారు.

ఆయన ఒక ప్రశ్నకు సమాధాన మిస్తూ కలకత్తాకు ఇంకా ఎందరు శరణార్థులు వస్తారో తాను చెప్పలేనని, ఈ ప్రశ్నకు తూర్పు పాకిస్తాన్ మాత్రమే సమాధాన మివ్వగలదని, ఏది ఏమైనా ఈ శరణార్థుల వెల్లువ ఇంకా కొనసాగగలదని అభిభాషించారు.

తూర్పు పాకిస్తాన్‌లో అల్ప సంఖ్యాకవర్గాలవారిపట్ల ప్రవర్తన ఎంత ఘోరంగా, అమానుషంగా వున్నదంటే భారతదేశానికి వచ్చిన శరణార్థులెవ్వరూ తిరిగి తూర్పు పాకిస్తాన్‌కు వెళ్ళడానికిచ్చగించడంలేదని శ్రీ ఖన్నా తెలిపారు.

పశ్చిమ బెంగాల్‌కు వలస వచ్చిన వారిలో దాదాపు మూటికి 30 మంది పునరావాస సౌకర్యాన్ని కోరగా, వారిని దండకారణ్యానికి పంపడం జరిగిందని శ్రీ ఖన్నా అన్నారు.

25 వేల మంది శరణార్థులకు తమ రాష్ట్రంలో పునరావాసం కల్పించడానికి మధ్యప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించిందని, అలాగే మహారాష్ట్ర పదివేలమందికి, బీహార్ ఐదు వేలమందికి, ఆంధ్రప్రదేశ్ రెండువేలమందికి పునరావాస సౌకర్యం కల్పించడానికి అంగీకరించాయని శ్రీ ఖన్నా చెప్పారు.

శ్రీ ఖన్నా నిన్న కలకత్తానుంచి ఇక్కడకు వచ్చారు. ఆ తర్వాత ఆయన దండకారణ్య ప్రాజెక్టును చూడడానికి వెళ్ళారు.

కాశ్మీర్‌పై తిరిగి చర్చకు భద్రతా సంఘంలో పెక్కుమందిసభ్యుల వైముఖ్యం

న్యూయార్కు, మార్చి 6:—

కాశ్మీర్ సమస్యపై తిరిగి భద్రతాసంఘం సమావేశం జరుగవలెనన్న ప్రతిపాదనకు భద్రతాసంఘంప్రతినిధులలో ఎక్కువమంది అనుకూలంగా లేరని సమితి అధ్యక్షుడు కావించిన ప్రాథమిక సమాలోచనవల్ల తేటపడినట్లు నేడిచ్చట తెలియవచ్చినదని పి. టి. ఐ. విలేఖరి శ్రీ రాఘవన్ పేర్కొంటున్నారు.

అయితే పాకిస్తాన్ ప్రభుత్వం, 'కాదుకూడ' దని గట్టిపట్టుదల చూపినట్లయితే వచ్చేవారం కాని, లేదా ఆటుపిమ్మట కాని భద్రతాసంఘం సమావేశం జరగడానికి అవకాశంలేకపోలేదని, పాకిస్తాన్ ప్రభుత్వం సమావేశం జరగాలనిపట్టుపట్టదంతప్పదనిఅభిజ్ఞవర్గాలద్వారా ఎరుకపడుతున్నది. ఇంతకీ ఈవిషయం బ్రిటన్ అమెరికాల బుద్ధి ఎలావుంటే అలా మారుతుందని, సమావేశం అవసరం లేదని బ్రిటన్ అమెరికాలు వ్యతిరేకిస్తే తప్ప, మిగిలిన పాశ్చాత్యరాజ్యాలకు ఈ ప్రతిపాదనను కాదనే సత్తా లేదని అభిజ్ఞవర్గాలు భావిస్తున్నాయి. ఎలాగైనా సమావేశం జరిపించాలనే పూహతోనే పాకిస్తాన్‌ప్రభుత్వం అదను చూచుకొని, భద్రతాసంఘానికి కొమింటాంగ్ చైనా ప్రతినిధి అధ్యక్షుడుగా వుంటున్న ప్రస్తుత తరుణంలోనే, ఈ ప్రతిపాదన కావించినదని, ఆ ప్రతిపాదనను బ్రిటన్ అమెరికాలు బలపరచగలవని, కాగా దీపంవుండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలని, పాకిస్తాన్ ప్రతినిధి తొందరపడుతున్నాడని దౌత్య పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

కొలంబో, మార్చి 6:— ప్రభుత్వ విద్యుచ్ఛక్తి పనివారలు నిన్న మధ్యాహ్నం ప్రారంభించిన సమ్మె ఫలితంగా, సింహళ ప్రభుత్వం, దేశంలో అత్యయికపరిస్థితులు ఏర్పడినట్లు ప్రకటించింది.

కరాంగ్ వంతెన ప్రమాదంలో విదేశీ ప్రభుత్వం జోక్యం

సమాచారం లేదని శ్రీ నందా వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 5:— ఇంఫాల్—దిమాపూర్ రోడ్డుపైగల కరాంగ్ వంతెన కూలిపోవడంలో ఒక విదేశ ప్రభుత్వానికి జోక్యం వున్నదనే విషయాన్ని సూచించే సమాచారం ఏదీ లేదని నేడు రాజ్యసభలో శ్రీరామ్‌సహాయ్ అడిగినప్రశ్నకు దేశీయాంగమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా సమాధానమిచ్చారు.

ఈ వంతెనను మళ్ళీ బాగుచేశారని, యథాప్రకారం దానిపై రాకపోకలు జరుగుతున్నాయని కూడా ఆయన అన్నారు.

న్యూఢిల్లీ, మార్చి 5:— 1963 జూలై—డిశంబరు నెలలమధ్య కాలంలో ఇండియాలో కలరా వ్యాధివల్ల 11 వేల 300ల మందికిపైగా మరణించారు. అందులో మద్రాసు రాష్ట్రానికి చెందినవారు 4,168 మంది వున్నారు అని నిన్న రాజ్యసభలో ఆరోగ్యశాఖ ఉపమంత్రి శ్రీ డి.ఎస్. రాజు తెలిపారు.

సరిహద్దులలో సైన్యాల తరలించే సమస్యపై

—భారత ప్రభుత్వ వైఖరి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 6:—

సరిహద్దులలో మెక్‌మోహన్ రేఖవరకు సైన్యాన్ని తరలించే విషయమై సింహళ ప్రభుత్వానికి పంపిన ఒక సందేశంలో భారత ప్రభుత్వం తన వైఖరి ఏమిటో స్పష్టంచేసింది.

ఫిబ్రవరి 27 వ తేదీన స్వతంత్రపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ యమ్. మసానికి వ్రాసిన లేఖలో కేంద్రమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి సింహళ ప్రభుత్వానికి పంపిన లేఖను ఉదహరించారు.

మెక్‌మోహన్ రేఖ వరకు ఇండియా తన సైన్యాలను తరలించబోదని, ఈ విషయంలో తాను హామీ యిస్తున్నానని ప్రధాని నెహ్రూ యిచ్చిన హామీని ఉదహరిస్తూ సింహళ ప్రధాని సిరిమావో 1963 మార్చి 7 వ తేదీన చౌ ఎన్—లైకి వ్రాసిన లేఖను ప్రస్తావించి స్వతంత్ర పార్టీ కార్యదర్శి శ్రీ మసాని ఒక లేఖ వ్రాశారు. ఇందులో శ్రీమతి సిరిమావో లేఖ కాపీని కూడా శ్రీ మసానికి జతచేర్చి పంపారు.

1963 నవంబరులో సింహళ ప్రభుత్వం తన హైకమిషనర్‌ద్వారా దర్యాప్తు జరిపినప్పుడు భారత ప్రభుత్వం మెక్‌మోహన్ రేఖవరకు సైన్యాలను తరలించే విషయమై తన వైఖరిని వివరించిందని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి తన సమాధానంలో పేర్కొన్నారు.

శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి లేఖలోని వివరాలివి :

'సింహళ ప్రభుత్వానికి వివరణలో శ్రీమతి సిరిమావోతో ప్రధాని నెహ్రూ 1963 జనవరి 13 వ తేదీన జరిపిన సంభాషణలు గురించి ప్రస్తావించబడింది. మెక్‌మోహన్‌రేఖ వరకు సివిల్ పరిపాలనను విస్తరింపచేసినప్పటికీ, ప్రస్తుతానికి సైన్యాలను మెక్‌మోహన్ రేఖవరకు తరలించాలన్న ఆలోచన లేదని అంతమాత్రాన, ఈశాన్య సరిహద్దు ప్రాంతంలో సైన్యాలను తరలించే విషయమై ఎట్టి నిర్బంధాలకు భారత ప్రభుత్వం అంగీకరించబోదని ప్రధాని నెహ్రూ శ్రీమతి సిరిమావోకు స్పష్టం చేశారు. కొలంబో రాజ్యాల ప్రతిపాదనలను చైనా భారత ప్రభుత్వాలు ఆమోదించే విషయమై పరిశీలనలో వున్నప్పుడు 1963 జనవరి 13 వ తేదీన భారత ప్రభుత్వ వైఖరి గురించి ఈవిధంగా స్పష్టం చేయడం జరిగింది.''

''తరువాత అనేక మార్పులు జరిగాయి. ముఖ్యంగా కొలంబో ప్రతిపాదనలను ఎట్టి షరతులు లేకుండా ఆమోదించడానికై చైనా నిరాకరించింది. అందుచేత కొలంబో రాజ్యాలు సిఫార్సుచేసిన ప్రతిపాదనలో పేర్కొన్న రీతిగా, ఈశాన్య సరిహద్దు ప్రాంతంలో యుద్ధ విరమణ రేఖవరకు సైన్యాలను ఇండియా తరలించే విషయమై ఎట్టి నిర్బంధాలు లేవు. సైన్యాలను తరలించాలా లేదా అన్న సమస్యపై రక్షణ ఎత్తుగడల దృష్ట్యా నిర్ణయం తీసికోవలసిన బాధ్యత భారత సైనికాధికారులపై వుంచబడింది.''

''1963 నవంబరులో భారత ప్రభుత్వం అవసరమైన వివరణను అందజేసి వున్నందునా, ఈ సమస్యపై అదనంగా చర్చ తీసికోవలసిన అవసరంలేదని భావిస్తున్నాను.''

శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రికి, తనకు మధ్య నడచిన ఉత్తర ప్రత్యుత్తరాలను శ్రీ మసాని పత్రికలలో ప్రచురణార్థం విడుదల చేశారు. శ్రీ శాస్త్రి ఆమోదంతోనే ప్రకటనార్థం ఉత్తర ప్రత్యుత్తరాలను విడుదల చేస్తున్నట్లు తెలియజేశారు.

బెంగుళూరులో జరిగిన స్వతంత్రపార్టీ సమావేశంలో శ్రీమసాని చౌ ఎన్—లైకు శ్రీమతి సిరిమావో వ్రాసిన లేఖను గురించి ప్రస్తావించిన విషయం తెలిసినదే.

అధికోత్పత్తిని ప్రోత్సహించడమే కొత్తపన్నుల లక్ష్యం

బడ్జెట్ ప్రతిపాదనలపై ప్రభుత్వ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 6:— ఆర్థికమంత్రి టి. టి. కృష్ణమాచారి ప్రవేశపెట్టిన కొత్త పన్నుల ప్రతిపాదనలు, కొలక పరిశ్రమల వృద్ధికి తోడ్పడగలవని వ్యక్తిగతమైన ఆదాయాలను పొదుపుచేసుకొనడానికి వినియోగపడగలవని కొత్త బడ్జెట్ ప్రతిపాదనలను వివరిస్తూ నిన్నవిడుదలచేసిన ఒకఅధికారప్రకటనలో పేర్కొనబడింది. కొత్తగా విధించిన సర్‌టాక్స్, లాభాలు సంపాదిస్తున్న కంపెనీలకు మాత్రమే వర్తిస్తుంది. ఉదాహరణకు పన్నులు చెల్లించుముందుగనే నాలుగు లక్షల రూపాయలుపైగా ఆదాయంవున్న సందర్భాలలోను రిజర్వునిధి ఋణసేకరణద్వారా వున్న పెట్టుబడికాక మొత్తం పెట్టుబడులో 20 శాతం మించి లాభం వున్నప్పుడు మాత్రమే సర్‌చార్జి వర్తిస్తుంది.

అదనపు లాభాల పన్నుకంటే సర్‌టాక్స్ పన్నులభారం తక్కువగా వుండగలదని అధికారప్రకటనలో వివరించింది. సర్‌టాక్స్ విషయంలో కూడా కొన్ని కీలక పరిశ్రమలకు రిబేట్ సౌకర్యం వున్నందున మొత్తంమీద పరిశ్రమలపై పన్నుల భారం వుండదు.

సర్‌టాక్స్‌వల్ల కొత్త కంపెనీలపైన, చిన్న కంపెనీలపైన పన్నులభారం అగ్గిపోతుంది. అదనపు లాభాల పన్నుల పరిశ్రమల అభివృద్ధికి ఆటంకమని పరిశీలనలో తేలింది. అందుచేత అధికోత్పత్తి సాధనకై తగిన ప్రోత్సాహం యివ్వడానికి మార్గాంతరంగురించి అన్వేషణ జరిగింది. డివిడెండ్లపై పన్నులను విధించడానికి గల కారణాలను వివరిస్తూ పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన రిజర్వు నిధులను పెంపొందించడానికి ఈ కొత్త పన్నును ప్రతిపాదించడం జరిగిందని అధికార పత్రంలో పేర్కొనబడింది. కొత్త కంపెనీల విషయంలో ఈ పన్ను వర్తించదు.

కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలలో ఇతర సభ్యుల ప్రవేశ సమస్య

క్రమశిక్షణ చర్యల సంఘం రూలింగ్

న్యూఢిల్లీ, మార్చి 6:— అఖిలభారత కాంగ్రెసు కమిటీ, ముందుగా ఆమోదిస్తే తప్ప, రాష్ట్ర కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలలో ఇతర సభ్యులు చేరడం చెల్లనేరదని కాంగ్రెస్ క్రమశిక్షణ చర్యల సంఘం నేడు రూలింగ్ యిచ్చింది.

ఇటీవల పంజాబ్ కాంగ్రెస్ శాసనసభా పార్టీలో ఇతర సభ్యుల ప్రవేశంపై, ఈ సమస్య వుప్పుడు ఉత్పన్నమైనది. కాంగ్రెస్ శాసనసభా పక్షంనుంచి ఒక సభ్యునిపై క్రమశిక్షణ చర్య తీసుకొంటున్నప్పుడు, అతడు అంతకుముందు పార్టీకి రాజీనామా యిచ్చినప్పటికీ, క్రమశిక్షణ చర్య తీసుకోవాలని కమిటీ ఆదేశించింది. కమిటీ ఈనెల 24 వ తేదీన సమావేశమై, కొందరు సభ్యులపై క్రమశిక్షణ చర్యలను గురించి చర్చిస్తుంది.

శ్రీ చవన్‌కు అమెరికా ఆహ్వానం

న్యూఢిల్లీ, మార్చి 6:— రక్షణమంత్రి శ్రీ చవన్‌ను అమెరికాకు విచ్చేయవలసినదిగా అమెరికా ప్రభుత్వం ఆహ్వానించినదని, ఈ ఆహ్వానం కొంతకాలంక్రితమే అందినప్పటికీ, ఆయన పర్యటనకు సంబంధించిన కార్యక్రమాన్ని, లేదా ఆయనవెంట వెళ్లవలసిన వ్యక్తులనుగురించికాని, ఇంకా ఆలోచించలేదని, రక్షణశాఖ ప్రతినిధి తెలియచేశారు.

అయితే అమెరికా విదేశాంగ ఉపమంత్రి శ్రీ టాల్బట్ యిచ్చటకువచ్చివుంటున్న తరుణంలోనే శ్రీ చవన్, అమెరికా పర్యటన నిర్ణయింపబడగలదని వూహింపబడుతున్నది.

ఆలమూరు బ్రిడ్జిప్రమాదంపై శాసనమండలిలో మంత్రి ప్రకటన

హైదరాబాద్, మార్చి 6:— ఆలమూరు వద్ద సంభవించిన బ్రిడ్జిప్రమాదంపై పబ్లిక్ వర్క్సుశాఖామంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నిన్న శాసనమండలిలో ఒక ప్రకటన చేశారు.

సభలు-సమావేశాలు

అవతార్ మెహర్‌బాబా 70 వ జన్మదినోత్సవం శ్రీయుతులు ఎ. ఎస్. జగన్నాథ్, జి. రామారావు, పి. సుబ్బయ్య, పి. వెంకటేశ్వరరావుల అధ్వర్యాన విజయవాడ రామగోపాల్ సత్రంలో (రైల్వే స్టేషన్ దగ్గర) ఏడవతేదీ సాయంత్రం 6—30 గంటలకు జరుగుతుంది. శ్రీ సనకా రామారావు గారు ఉపన్యసిస్తారు.

కాశ్మీర్ విషయంలో సమస్య అనేదే లేదు

హైదరాబాదు బహిరంగసభలో శ్రీ కృష్ణమీనన్ పునరుద్ఘాటన

హైదరాబాద్, మార్చి 5:— కాశ్మీర్ విషయంలో అసలు ఏ సమస్యా లేనేలేదు. కర్నూలుగాని, ఒంగోలుగాని ఏవిధంగా మనదేశంలో ఒక భాగంగా ఉన్నాయో అదే విధంగా కాశ్మీరు కూడా మన దేశంలో అంతర్భాగమే' నని మాజీ కేంద్ర రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేటి రాత్రి ఇక్కడ పేర్కొన్నారు.

'మన సర్వసత్తాక ప్రతిపత్తిని వదులుకో వచ్చే పరిస్థితిలో ఎవరితోను రాయబారాలు ...పోము. ఎవరి మధ్యవర్తిత్వాన్ని ఆపేక్షించము'' అని ఆయన అన్నారు.

జాతీయ కాశ్మీర్ సభ ఆధ్వర్యాన గాంధిభవన్ ... జరిగిన సమావేశంలో ప్రసంగిస్తూ పాకిస్తాన్ ...ర్‌తో తాను దురాక్రమణ జరిపిన ప్రాంతాన్ని ...వేయ్యాలనీ, అది ముందు జరిగే వరకు ...విషయంలో సంభాషణలు జరిగే ప్రసక్తేవే ... శ్రీ మీనన్ అన్నారు.

పాకిస్తాన్ ధోరణిలో అవసరమైన మార్పులు ...వరకు, అది అంతర్జాతీయ ఒడంబడికలను ...ంచేవరకు కాశ్మీర్ విషయంలో పాకిస్తాన్ ...ముంగా వ్యవహరించగలదను కొనటానికి వీలు ... శ్రీ మీనన్ అన్నారు.

...మన జాతీయ విధానం దేశంలో సోషలిజం, ...లో శాంతి అనీ, తాము ఏసమయంలోను ...సైట్‌కు అంగీకరించి వుండలేదనీ, అది ...రాజ్య సమితిలోనేమి, ఇతరత్రా నేమి ...స్తాన్ చెబుతున్నది అంతర్జాతీయ అబద్ధమని ...మీనన్ అన్నారు.

వాకున్నదేదో నాది, నాకు లేనిదికూడా నాదే. నేను తీసుకొంటే అది నాదే అవుతుంది. ...వరైనా తీసుకొంటే దురాక్రమణ'' ధోరణిలో వారు వాదిస్తున్నారనీ ఆయన ...రు.

...కం ఎదుర్కొంటున్న ఆర్థిక స్థితులను ...స్తూ ఉత్పత్తి సంపదలు సక్రమంగా సాగే ...్ల చూస్తేగాని ధరలను అదుపులో వుంచ...మన్నారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన కాంగ్రెస్ ...స్లేచర్‌పార్టీ నాయకుడు శ్రీ ఎన్. సంజీవ... ప్రసంగిస్తూ యిప్పుడు కాశ్మీర్ విష...లో ఏ సమస్య లేదనీ, ఇండియాను చిక్కు... పెట్టాలనే అభిప్రాయం కలిగినపుడల్లా ...స్తాన్ ఈ సమస్యను పైకి తెస్తుందని ...రు.

...సభలో వున్నా లేకున్నా శ్రీ కృష్ణమీనన్ ...తిభావంతుడైన వ్యక్తి అని, కాశ్మీర్ ... బ్రహ్మానందరెడ్డి అన్నారు.

...రాజ్య సమితిలో పాకిస్తాన్ ఆంగ్లో, ...ప్రభుత్వాలు పదేపదే కాశ్మీర్ సమస్యను ...నికి ప్రయత్నించడం విచారకరమనీ, ...ఇండియానుంచి ఎవరూ విడదీయజాల...నాన్ వివరిస్తూ సమావేశం ఒక ఏకగ్రీవంగా ఆమోదించింది.

స్వాతంత్ర్య, ప్రజాస్వామ్య, సమైక్యతల రక్ష...కు ప్రజలు ఎంతటి త్యాగాలకైనా వెనుదీయ... తీర్మానం పేర్కొన్నది.

కార్మిక నాయకుడు శ్రీ రహమత్ అలీ నాయ...లకు స్వాగతమిచ్చారు. కాశ్మీర్ ఫ్రంట్ కార్య...ర్శి శ్రీ ఎం. ఎం. హషీం తీర్మానాన్ని ప్రతిపా...దించారు.

స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్‌చే పొగాకు కొనుగోలు

వ్యవసాయమంత్రి వివరణ

(మన విలేఖరి)

హైదరాబాద్, మార్చి 5:— రాష్ట్ర ప్రభుత్వం కోరికపై విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలో ఉత్పత్తి చేయబడే భీమ్లీరకం జనుపనారకు కేంద్ర ప్రభుత్వం కనీసధర నిర్ణయించింది. సహకార మార్కెటింగ్ సొసైటీల నుంచి స్టేట్ ట్రేడింగ్‌కార్పొరేషన్‌దాన్ని కొనుగోలుచేస్తుంది.

రాష్ట్ర అసెంబ్లీలో మార్కెటింగ్, గిడ్డంగుల పద్దుల క్రింద డిమాండ్లను ప్రవేశపెడుతూ వ్యవసాయమంత్రి ఈవిషయాన్ని వెల్లడించారు.

అంతర్జాతీయ మార్కెట్‌లో పోటీ చేయడానికి గాను అగ్మార్కు పద్ధతి ప్రకారం గ్రేడింగ్ జరిగిన తర్వాతనే పొగాకు ఉత్పత్తిదారులు సహకార సంఘాలద్వారా కొనుగోలుదార్లకు తమ సరుకును అమ్మేటట్లు ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని శ్రీ బలరామిరెడ్డి ఈ సందర్భంలో పేర్కొన్నారు.

ఉత్పత్తిదారుల స్థాయిలో వ్యవసాయ ఉత్పత్తులను గ్రేడింగ్ చేయడానికి మార్కెటింగ్ శాఖ ఒక పథకాన్ని రూపొందించిందని, ఈ పథకం క్రింద సరుకు అమ్మేటప్పుడు పొగాకును కూడా గ్రేడింగ్ చేయవచ్చునని ఆయన అన్నారు.

స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ పొగాకు మార్కెట్‌లో ప్రవేశపెట్టి, సహకార సంఘాల ద్వారా కొంత సరుకు కొనుగోలు చేయించి, రష్యా మొదలైన విదేశాలకు ఎగుమతి చేయించడానికి ప్రభుత్వం యోచిస్తున్నదని, ఈ సందర్భంలో కార్పొరేషన్‌కు తగువిధంగా నచ్చచెప్పడానికి ప్రయత్నిస్తున్నదని శ్రీ బలరామిరెడ్డి వివరించారు.

సోవియట్ యూనియన్ మార్కెట్‌లో ప్రవేశించినట్లయితే పొగాకు ఉత్పత్తిదారులు ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఇబ్బందులు చాల వరకు తొలగిపోగలవని మంత్రి ఆశాభావం వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్‌లో 2.45 లక్షల టన్నుల అరటిపండ్లు, 1.86 లక్షల టన్నుల నిమ్మ పండ్లు ఉత్పత్తి అవుతున్నాయి.

కేంద్రం ఆధ్వర్యం క్రింద నెలకొల్ప దలచిన పండ్ల ఎగుమతి కార్పొరేషన్ లో ఎక్స్ అఫిషియో డైరెక్టర్‌గా రాష్ట్ర ప్రభుత్వం మార్కెటింగ్ శాఖ డైరెక్టర్‌ను నామినేట్ చేసింది. ఆంధ్రప్రదేశ్, మైసూర్, మద్రాసు, కేరళ ప్రతినిధులు త్వరలోనే సమావేశమై సంప్రతింపులు సాగించిన తర్వాత కార్పొరేషన్ వ్యాపారం ప్రారంభిస్తుంది.

జాతీయ అకాడమీల కృషిపై సమీక్ష

డా. భాభా అధ్యక్షతన సంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, మార్చి5:—సాహిత్య అకాడమీ, సంగీత నాటక అకాడమీ, లలిత కళాఅకాడమీ, సాంస్కృతిక సంబంధాల ఇండియన్ కౌన్సిలు యివి స్థాపించబడి నప్పటినుండీ నేటి వరకు చేసిన కృషిని సమీక్షించడానికి కేంద్ర విద్యామంత్రిత్వశాఖ డా. హెచ్. జె. భాభా అధ్యక్షతక్రింద ముగ్గురు సభ్యులతో ఒక సంఘాన్ని నియమించింది.

శ్రీమతి కమలాదేవి చట్టోపాధ్యాయ, శ్రీ ఎం. ఎ. చిదంబరం గార్లు యిందులోని యితర సభ్యులు. విద్యామంత్రిత్వశాఖ డిప్యూటీ కార్యదర్శి శ్రీ బి. ఎన్. భరద్వాజ్ యీ సంఘానికి కార్యదర్శి. ఈ సంఘంవారు తమ నివేదికను మూడు మాసములలో సమర్పించ గలరు.

రాజమండ్రి పేపరుమిల్లు

జాయింట్ స్టాకు కంపెనీకి అప్పగించడానికి నిర్ణయం

హైదరాబాద్, మార్చి5:— రాజమండ్రిలోని ప్రభుత్వ పేపరు మిల్లును ఒక జాయింట్ స్టాకు కంపెనీకి అప్పగించ నున్నట్లును, దానిలో ప్రభుత్వం 51 శాతం వాటాలను కలిగివుండగలదని నేడు ఇక్కడ తెలియ వచ్చింది. ప్లానింగ్ కమిషన్ ఇచ్చిన సలహా దృష్ట్యా ఈనిర్ణయం గైకొనబడింది.

కాశ్మీర్ కొత్త డివిజనల్ కమిషనర్

జమ్ము, మార్చి5:—కాశ్మీర్ క్రొత్త డివిజనల్ కమిషనర్ శ్రీ ఎస్. ఎస్. బెనర్జీ నేడిచ్చటకు విచ్చేశారు. కాశ్మీర్‌లో తన ఉద్యోగ విధులపై ముఖ్యమంత్రి శ్రీ జి. ఎం. సాదిక్‌తో దీర్ఘ సంభాషణలు జరిపారు. వీరిరువురు కాశ్మీర్‌లోని శాంతి భద్రతల విషయం కూడ చర్చించారు.

శ్రీ బెనర్జీ రేపు శ్రీనగర్‌వెళ్ళి పదవీ స్వీకారం చేయగలరు.

కలకత్తా, మార్చి 5:—గత సంవత్సరంపశ్చిమ బెంగాల్‌లో 549 హత్యలు జరిగాయనీ,వారిలో 136 మంది స్త్రీలని రాష్ట్ర హోంమంత్రి శ్రీ అర్ధేందు శేఖర్ నిన్న శాసన సభలో ఒక లిఖిత పూర్వక సమాధానంలో తెలిపారు.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, మార్చి 6:—

నిన్నటి క్లోజింగ్	33.54
నేటి ఓపెనింగ్	33.52

ప్రైవేటు ఆపరేటర్లచే బస్‌సర్వీసుల నిర్వహణ

అసెంబ్లీలో మంత్రి శ్రీ గురుమూర్తి వివరణ

హైదరాబాద్, మార్చి 6:— రాష్ట్రంలో ప్రైవేట్‌బస్ ఆపరేటరు కొత్తరోడ్లను స్వయంగా ఏర్పాటుచేసి తరువాత బస్సు సర్వీసులను నడపడానికై వారికి అనుమతించే విషయంగురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నదని కార్మిక రవాణాశాఖలమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి నేడు శాసనసభలో ప్రకటించారు.

స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ పి. రాజగోపాల నాయుడు ప్రశ్నకు సమాధానంగా రవాణా మంత్రి పై విషయాన్ని తెలియజేశారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వుండే పిచ్చయ్య అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, హైదరాబాదు నగరంలో వివిధ భాషలకు చెందినవారు నివసిస్తున్నందున, ఇతర భాషలలోకంటె ఇంగ్లీషులో సైనుబోర్డులను వుంచడం మంచిదని రోడ్డు రవాణా కార్పొరేషన్ భావించిందని మంత్రి అన్నారు. అయితే సైనుబోర్డులన్నిటిని ఒకే పద్ధతిలో రూపొందించే విషయం గురించి రవాణా కార్పొరేషన్ ఆలోచిస్తున్నదని తెలుగు, హిందీ, ఇంగ్లీషులలోనేకాక, అవసరమయిన చోట్ల ఉర్దూలోకూడా సైనుబోర్డులను ఏర్పాటు చేయవచ్చునని అన్నారు.

వజీర్ సుల్తాన్ పొగాకు కంపెనీ కార్మిక సంఘం ఆఫీసు రికార్డుల ధ్వంసం గురించి దర్యాప్తును పూర్తిచేయవలసిందని పోలీసు ఇన్స్పెక్టరు జనరల్‌ను ఆదేశించినట్లు శ్రీ రామచంద్రరావు దేశపాండేకు మంత్రి తెలియజేశారు. గత సంవత్సరం అక్టోబరులో ప్రేలుడు సంభవించినప్పుడు కార్మిక సంఘం రికార్డులు కూడా ధ్వంసం కావడం జరిగింది.

శ్రీ పి. సత్యనారాయణ ప్రశ్నకు సమాధానమిస్తూ ఆడవి మాలుమిల్లులలో సహకార సంఘాలను ఏర్పాటుచేయలేదని, అక్కడ పనిచేసే ఆడపనివారి నిమిత్తం కాంటీన్ నెలకొల్పలేదని మంత్రి అన్నారు.

అవినీతి నిర్మూలనపై సమావేశం

శ్రీ నందాతో పార్లమెంటు సభ్యుల చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 5:— పరిపాలనలోను, రాజకీయాలలోను అవినీతి నిర్మూలనోద్యమ సందర్భంలో పార్లమెంటులోని వివిధ రాజకీయపక్షాల సభ్యులతో వారి సహకారాన్ని పొందే విషయమై నేడు హోంమంత్రి శ్రీ గుల్జారిలాల్ నందా చర్చలు జరిపారు.

ఇదివరలో హోంమంత్రికీ, పార్లమెంటు సభ్యులకూ మధ్యజరిగిన సంప్రతింపులు నేడు తిరిగి కొనసాగింపబడినవి. ప్రజల కష్టాలను ప్రభుత్వానికి నివేదించటంకోసం ఇటీవల ఏర్పాటు చేయబడిన అనధికార సంస్థ అయిన సంయుక్త సదాచారసమితితో రాజకీయపార్టీలు ఎంతవరకు సహకరించ గలుగుతాయనే ప్రధానమైన సమస్య నేటి చర్చలలో ఉదయించింది.

నేటి సమావేశానికి హాజరైన పార్లమెంటు సభ్యులలో శ్రీయుతులు ఆచార్య యన్. జి. రంగా, యం. ఆర్. మసానీ, (స్వతంత్ర), యస్. యన్. ద్వివేది (పి. యస్. పి.), ఫ్రాంక్ ఆంథోనీ, యన్. సి. చటర్జీ (స్వతంత్ర) వున్నారు. రైల్వేమంత్రి శ్రీ హెచ్. సి. దాసప్ప కూడా హాజరయారు.

ఈ సమితిలో రాజకీయాలతో సంబంధం గలవారి స్థానం వుండరాదని పార్లమెంటు సభ్యులు అందరూ తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ఈ సమితిలో ప్రధానంగా సాంఘిక, సంక్షేమ కార్యకర్తలు మాత్రమే వుండాలన్నారు. వేరుగా సమితితో పార్లమెంటు సభ్యులకు సంబంధం లేకపోయినప్పటికీ, పార్లమెంటు సభ్యులు అప్పుడప్పుడూ సమావేశమై అవినీతి నిర్మూలనకు అవసరమైన ప్రతిపాదనలకు నిర్దిష్టరూపం ఇచ్చే సందర్భంలో సహకరించవచ్చును.

ఈ సందర్భంలో పార్లమెంటు సభ్యులు తిరిగి సమావేశమవుతారు.

అధిక ధరలను అరికట్టడానికి నిజామాబాద్ పద్ధతి

అన్నిజిల్లాలు అవలంబించాలి

శ్రీ సీతయ్యగుప్త విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 5:— అధికధరలను అరికట్టడానికి నిజామాబాద్ జిల్లాలో పాటిస్తున్న పద్ధతిని ఇతర జిల్లాలలో ప్రత్యేకించి నగరంలో పాటించవలసిందిగా రాష్ట్ర ధాన్యం, గింజల వర్తకుల సంఘాధ్యక్షుడు శ్రీ సీతయ్యగుప్త నిన్న విజ్ఞాపన చేశారు.

శ్రీ సీతయ్యగుప్త, టోకువర్తకుల ప్రతినిధులు నిజామాబాద్‌జిల్లా వర్తకులను, జిల్లా కలెక్టరు శ్రీ రాంనాద్‌ను, పౌర సరఫరాల డైరెక్టరును సందర్శించారు.

సేకరణ ''లెవీ'' క్రింద ఇరవైశాతంస్థానిక అవసరాలకు అయిదుశాతం, హైదరాబాద్‌కు సరఫరా చేయడానికి పదిహేనుశాతం మిగిలిన అరవైశాతం వర్తకులు దక్షిణ మండలానికి స్వేచ్ఛగా ఎగుమతి చేసుకోడానికి, నిజామాబాద్ వర్తకులు ఏకగ్రీవంగా ఆమోదించేటట్లు చేయగలిగారు.

ప్రభుత్వ అడవులలో వేట నిషేధం

ఇంకో రెండు సంవత్సరాలపాటు పొడిగించాలని సలహాసంఘం సిఫారసు

హైదరాబాద్, మార్చి5:— ప్రభుత్వ అడవులలో ఇంకోరెండుసంవత్సరాలపాటు వేట జరుగకుండా ఆపాలని వన్యమృగసలహాసంఘం సిఫారసు చేసింది. అటవీ ప్రాంతంలో నేరాలలో చిక్కుకున్న మోటయాభై లారీలను కోర్టులు ప్రభుత్వానికి అప్పగించాయనీ, దొంగతనంగా ...రమేస్తున్న ఇరవైతొమ్మిదిటన్నుల చందనపు చెక్కను స్వాధీనపరుచుకోవడం జరిగినదనీ, దీని విలువ రు 1.69 లక్షలవరకు ఉంటుందని ...సంఘం వివరించింది.

జంటనగరాలలో కళాశాలల అధ్యాపకుల 'కోరికల దినం'

హైదరాబాద్, మార్చి 5:—ఉస్మానియా విశ్వ విద్యాలయ అనుబంధ కళాశాలల అధ్యాపకులు నేడు జంట నగరాలలో 'కోరికలదినం'ను పాటించారు.

న్యూ సైన్సు కాలేజి ఆవరణలో శ్రీ సయ్యద్ ...లీ అక్బర్ అధ్యక్షతను జరిగిన సమావేశంలో అనుబంధ కళాశాలల అధ్యాపకుల కోరికలపట్ల, ప్రభుత్వ నిర్లక్ష్యంపట్ల విచారాన్ని వ్యక్తపరుస్తూ తీర్మానించారు.

అనుబంధకళాశాలల గ్రాంటులకుసంబంధించి ఉస్మానియా విశ్వ విద్యాలయ వైస్—చాన్సలర్ శ్రీ డి. యస్. రెడ్డి నివేదికను ప్రభుత్వం ఆమోదించాలని కోరుతూ తీర్మానించారు.

ప్రభుత్వం చేత తమ కోరికలను ఆమోదింప చేసుకునేందుకు గాను ముందుగా విశ్వవిద్యాలయ అధ్యాపకులందరూ సమైక్యతను సాధించవలసిన ఆవశ్యకతను గూర్చి శాసన మండలి సభ్యుడు శ్రీ వి. పి. రాఘవాచారి ప్రసంగించారు.

వివేక వర్ధని కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ప్రభుత్వ అనుబంధ కళాశాలల గ్రాంటులను పెంచాలని అన్నారు. ...ముప్ పద్ధతిలో ఆందోళన జరగాలని ఆయన సలహా ఇచ్చారు.

శ్రీ కె. దత్తాత్రేయులు వందన సమర్పణ చేశారు.

తూర్పు పాకిస్తాన్ నుంచి లక్షమంది అల్పసంఖ్యాక వర్గాల ప్రజల గెంటివేత

పాక్ క్రూరవిధానంపై శ్రీ నందా నిశిత విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 5:— మైనారిటీ వర్గాలకు చెందిన ప్రజలను సుమారు లక్షమందిని తమ స్వస్థానాలనుంచి 'తరిమివేసిం'దని భారత ప్రభుత్వ హోంమంత్రి శ్రీ గుల్జారిలాల్ నందా నేడు పాకిస్తాన్‌ను నిందించారు.

తూర్పు పాకిస్తాన్‌లో మత కలహం మూలముగ ఉత్పన్నమవుతున్న పరిస్థితిని గురించి శ్రీ భూపేశ్ గుప్త ప్రతిపాదించిన తీర్మానంపై జరుగుతున్నచర్చలో జోక్యంపెట్టుకొని ఇండియా—పాకిస్తాన్‌లలో అల్ప సంఖ్యాక వర్గాలను తమ దేశానికి వచ్చివేయవలసినదిగా ప్రోత్సాహింప భవం పెడుతున్నట్లు పాకిస్తాన్ చేస్తున్న ఆరోపణ 'నిర్హేతుకమైనదని, క్రూరమైన'దని కూడా శ్రీ నందా అన్నారు.

నిజానికి అక్కడి మైనారిటీ వర్గాలవారు గెంటి వేయ బడుతున్నారనీ, త్రోసివేయబడుతున్నారనీ, వేటాడబడుతున్నారనీ, ఆయన అన్నారు.

తమకు తాజాగా అందిన అంకెలను బట్టి, పశ్చిమ బెంగాల్, త్రిపుర, అస్సాంలలో ప్రవేశించిన మైనారిటీ వర్గాలవారి సంఖ్య దగ్గరగా ఒక లక్ష వున్నారన్నారు. వీరిలో 35,000 మంది క్రైస్తవులు కూడా కలరనీ, వీరు గాక కొండం మీదుగా ఇంకా కొండలు అస్సాంకు వచ్చారని హోం మంత్రి అన్నారు.

తూర్పు పాకిస్తాన్ నుంచి ఇండియాకువచ్చిన ఈ నిర్వాసులకు పునరావాసం కల్పించడానికి ప్రభుత్వం శాయశక్తులా కృషిచేస్తున్నదనీ, అయితే వారు గౌరవంగా, సురక్షితంగా పాకిస్తాన్‌లో వుండడానికి అనుమతించబడేటట్లు చూడవలసిన బాధ్యత తమపై కలదని శ్రీ నందా అన్నారు.

పాకిస్తాన్‌లో మైనారిటీవర్గాలవారు ఎంతగా హింసించబడినప్పటికీ ఇండియాలోని ముస్లిములకెవరికి ఈషణ్మాత్రమైనా హాని సంభవించకుండా చూడవలసిన బాధ్యత తమపై కలదని ఆయన అన్నారు.

ఈ పరిస్థితి దేశంలో కొనసాగేటట్లు చూడడానికి ప్రభుత్వం సర్వ విధాలా దృఢంగా సంకల్పించుకొని వున్న దన్నారు. మనం ఈవిధంగా ప్రవర్తిస్తే దానికి తగు ఫలితం ఆ తర్వాత నైనా కనిపించక పోదన్నారు.

నిర్వాసులను స్థిర పరచడానికి ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలను వివరిస్తూ పశ్చిమ బెంగాల్‌కు వచ్చిన నిర్వాసులలో మూడింట ఒక వంతుమంది దండకారణ్యానికి పంపబడ్డారని అన్నారు.

నిర్వాసులకు పునరావాసం కల్పించే సమస్యను రాజకీయ దృక్పథంతో పరిశీలించవలదని ఆయన విజ్ఞాపన చేశారు కూడా.

చతుర్థ ప్రణాళికకు కేటాయింపు

[1 వ పేజీ తరువాయి]

ఉద్యోగాలను తిరిగి కల్పించాలనే ప్రతిపాదన, ఉన్నతాధికారుల కమిషన్ సిఫార్సులదృష్ట్యా ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని ఆయన తెలియజేశారు.

దొరువుల క్రింద సాగు

శ్రీపూలసుబ్బయ్యప్రశ్నకుసమాధానమిస్తూ, దొరువుల పీటిపల్లి సాగులవుతున్న భూములపై 1962 సెప్ రివిజన్ ఆక్టు, ఎ. పి. ల్యాండ్ రెవిన్యూ అదనపు ఎసెస్‌మెంట్ ఆక్టుల ప్రకారం పన్ను విధింపబడలేదని రెవిన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి తెలియజేశారు.

కరీంనగర్‌జిల్లా ఆరవల్లి పటేల్, పట్వారీలు భూమిపన్ను,దేశరక్షణ నిధి రు. 9,000 వరకు దుర్వినియోగంచేయగా, పట్వారీని సస్పెండ్ చేశామని ఈ విషయం దర్యాప్తు చేస్తున్నామని ఆయన చెప్పారు.

నల్గొండజిల్లా నబుడిగూడెం ఆనకట్ట సర్వే జరిగిందని, దీని నిర్మాణానికి రు. 14,400 కావాలని, అంచనాలు శాంక్షన్ అయాక, నిర్మాణం ప్రారంభంకాగలదని పల్లకొండయ్యకు మంత్రి తరపున వ్యవసాయమంత్రి శ్రీ బలరామరెడ్డి ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

అవినీతిని ప్రోత్సహించే పుస్తకాలు

అవినీతిని ప్రోత్సహించే అసభ్యకరమైన పుస్తకాలు విక్రయించబడకుండా, అప్పుడప్పుడు పోలీసులు చర్యలు తీసుకోగలరని ఇండియన్ పీనల్ కోడ్ 202 సెక్షన్‌ప్రకారం వీటిని అమ్మేవారిని ప్రాసిక్యూట్ చేయవలసినదిగా ప్రభుత్వం పోలీసులకు ఉత్తర్వుచేసినదని, ఇలాంటి గ్రంథాలను విక్రయించేవారిపైనే కాక, అద్దెకు ఇచ్చేవారిపై, ఇతరులకు ఇచ్చేవారిపై, అచ్చువేసేవారిపై, దగ్గర ఉంచుకొన్నవారిపై తగు చర్య తీసుకోవలసినదిగా ఆదేశించామని హోం మంత్రి శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీఅల్లూరి సర్వేశ్వరరావు ప్రశ్నకు సమాధానమిస్తూ తెలియజేశారు.

ఇటీవల పోలీసులు షాపులపై దాడిచేసి వేల కాపీ పుస్తకాలు స్వాధీనం చేసుకొన్నారని, 68 మందిని అరెస్టుచేశారని 72మందిపై కేసులు పెట్టారని, అసభ్యమైన పోస్టర్లను కూడా స్వాధీనం చేసుకొన్నారని ఆయన వివరించారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ పోతుల గున్నయ్య ప్రశ్నకు జవాబిస్తూ, కొన్ని జిల్లాలలో చెరకు పంటకు తెగుళ్ళు వచ్చినట్లు కనిపెట్టబడ్డదని, కాని నష్టం చాల స్వల్పమని వ్యవసాయ మంత్రి శ్రీ బలరామిరెడ్డి చెప్పారు. 1963 - 64 లో 44,745 ఎకరాలకు నేల రక్షణ పథకానికి రు. 30 లక్షలు కేటాయించామని ఆయన అన్నారు.

శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ రాష్ట్రంలో ప్రభుత్వం తీసుకొన్న అడవులను తిరిగి సెటిల్ చేయడానికి ప్రభుత్వం నిశ్చయించుకొన్నదని ఆయన చెప్పారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ గంట్లాన సూర్యనారాయణ ప్రశ్నకు సమాధానమిస్తూ విశాఖపట్నం సెంట్రల్ జైలుకు ఒక సలహా సంఘం నియమించి, దాని సిఫారసులన్నింటిని ప్రభుత్వం ఆమోదించినదని న్యాయశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు తెలియచేశారు.

మార్కెటింగ్ సొసైటీల అభివృద్ధికి జిల్లా, తాలూకా మార్కెటింగ్ సొసైటీల ప్రతినిధుల సలహాలను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని శ్రీ బలరామిరెడ్డి మరొక ప్రశ్నకు సమాధాన మిచ్చారు.

ఆహారోత్పత్తి లక్ష్యాలు

(1 వ పేజీ తరువాయి)

కుంటామని మంత్రి ప్రకటించారు. అలాంటి వారిని కఠినంగా శిక్షించడంలో ఎంతమాత్రం వెనుకాడబోమని, ప్రభుత్వం తనయావచ్ఛక్తిని, అధికారాన్ని ప్రయోగించి ధరలను అదుపులో పెడుతుందని ఆయన స్పష్టంచేశారు.

వాడకంధరలు పెరుగుతున్నప్పటికీ దాని వలన ఉత్పత్తిదారులకు ఎట్టిలాభమూ చేకూరడం లేదని మంత్రి పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వం నిర్ణయించిన బియ్యంసేకరణధర అవాస్తవికంగాను, లాభసాటి కానట్టిదిగాను ఉన్నదని అన్నారు. ధరను పెంచాలని రాష్ట్రప్రభుత్వంచేసిన అభ్యర్థనను కేంద్రం అంగీకరించి నందుకు వాడకంధర గరిష్ఠపరిమితినికూడా నిర్ణయించ దలచినందుకు మంత్రి, తమసంతోషాన్ని వెలిబుచ్చారు.

రైతులకు పరపతి సౌకర్యాలు

రైతులకు పరపతి సౌకర్యాలనుగురించి ప్రస్తావిస్తూ శ్రీ బలరామిరెడ్డి స్వల్పకాలిక, మధ్యకాలిక ఋణాలపరిమితి గతసంవత్సరం రు. 25 కోట్లకు హెచ్చించడం జరిగినదని, ప్రణాళికాంతానికి ఇది రు. 45 కోట్లకు పెరగగలదని తెలియజేశారు. అలాగే దీర్ఘకాలికఋణాలు కూడా ఈ యేడాది రు. 5.1 కోట్లకు పెంచబడినదని, ప్రణాళిక ఆఖరునాటికి ఇది రు. 6 కోట్లుకాగలదని అన్నారు. ఇవిగాక ఉత్పత్తిదారులకు ఎరువులకుగాను ఋణాలక్రింద స్వంతపూచీకత్తుపై రు. 250 వరకు రాష్ట్రప్రభుత్వం సౌకర్యం కల్గించినదని చెప్పారు.

సహకారసంస్థలకు డిపాజిట్లు తగినంతగా లేనప్పు కారణంపై వాటిద్వారా ఋణపరిమితి హెచ్చించడానికి రిజర్వుబ్యాంకు నిరాకరించినదని అందువలన 'క్వాజీ' ప్రభుత్వసంస్థలు తనమిగులు ధనాన్ని సహకారసంస్థలలో పెట్టుబడి పెట్టడానికి రాష్ట్రప్రభుత్వం అనుమతి ఇవ్వనిర్ణయించుకున్నదని మంత్రి వివరించారు.

బెల్లం పంచదార ధరలు

బెల్లంధర పడిపోయినదని, దానివలన ఉత్పత్తిదారులకు పెద్దదెబ్బతగిలినదనే ఫిర్యాదును గురించిమంత్రి ప్రస్తావించారు.

1962 ఫిబ్రవరి 1 వ తేదీనాటికి అనకాపల్లిలో బెల్లం ధర టన్ను రు. 28 చొప్పున ఉన్నదని, అదే 1963 ఫిబ్రవరి 1 నాటికి రు.54—80 ఉన్నదని,ఈఏడు రు. 55—50 చొప్పున ధర ఉన్నదని మంత్రి పేర్కొన్నారు.

''అనేక కారణాలవల్ల క్రిందటేడు బెల్లం ధర విపరీతంగా పెరిగింది. మరి ఇప్పుడు మనం ఆ ధరను ఆధారంగా తీసుకోరాదు. బెల్లం తయారు చేయడం లాభదాయకమని చెరకు ఉత్పత్తిదారునకు కనిపించింది. కంట్రోలు ఉత్తర్వువల్ల అతనికి ఏవిధంగాను దెబ్బతగలలేదు. చిత్తూరులో బెల్లం టన్ను రు. 68 చొప్పున హిందూపూర్‌లో రు. 80 చొప్పున అమ్ముతున్నది'' అన్నారు మంత్రి.

పంచదార ఉత్పత్తి క్రమేణా అభివృద్ధి కావడంపట్ల శ్రీ బలరామిరెడ్డి తమ సంతృప్తిని వ్యక్తపరిచారు. మునేరు 171 వేల టన్నుల పంచదార ఉత్పత్తి అయినదని, అలాంటిది ఈఏడాది 232వేల టన్నులు దిగుబడి కాగలదని అంచనా వేయబడిందని ఆయన అన్నారు.

మార్కెట్లను క్రమబద్ధంచేయడానికి ఒక సమగ్రమైన మార్కెటింగ్ బిల్లు తయారుగా ఉన్నదని, వ్యవధి ఉంటే ఈ సమావేశ సమయంలో శాసనసభలో తాము దానిని ప్రవేశపెట్టవచ్చునని తెలియజేశారు.

డిపార్టుమెంట్ ప్రతిపాదించిన కొన్ని షరతులను నెరవేర్చినట్లైతే కార్పొరేషన్ వారు చౌక దుకాణాలను నడపడానికి ప్రభుత్వం అనుమతించగలదని అంతేకాని ప్రస్తుత పద్ధతిలో చౌకదుకాణాలు నడపడాన్ని ఆమోదించబోమని ఆయన వివరించారు.

పొగాకు రైతుల యిబ్బందులు

పొగాకు రైతుల ఇబ్బందులను గురించి మంత్రి ప్రస్తావించారు. ప్రభుత్వ వాణిజ్యసంస్థ ప్రతినిధి ఒకరు గుంటూరు వెళ్లనున్నారని, ఎగుమతులకుగాను ఆ ప్రాంతంలోని పొగాకును కొనుగోలుచేసే విషయమై ఒక బేరాన్ని ఆయన పరిశీలించగలరని మంత్రి తెలియజేశారు. వ్యవసాయ శాఖవారు, పొగాకు కొనుగోలుదారులు హెచ్చరించినప్పటికీ కూడా రైతులు అదనంగా 85 వేల ఎకరాల భూమిలో పొగాకు వేయడమే ఇబ్బందులకు కారణమైందని ఆయన అన్నారు.

తక్కువ గ్రేడ్ పొగాకును తీసుకోడానికి రష్యా సమ్మతిస్తూనే ఉన్నదని, అయితే స్వంత సిబ్బంది లేని కారణంగా రష్యాకూడా 'మధ్య దళారుల' ద్వారానే కొనుగోలు చేయదలచడం విచారకరమని పేర్కొన్నారు.

విజయవాడలో పనిచేయడం మొదలు పెడుతున్న సమగ్ర పాలపథకంతో రాజధానిలో పాలసరఫరా పరిస్థితి అభివృద్ధి గాంచగలదని, నగరంలోని వివిధప్రదేశాలలో 500 పాలసరఫరా కేంద్రాలు తెరవడానికి సంకల్పించబడినదని తెలియజేశారు.

కోనసీమ (తూర్పు గోదావరి) లో మత్స్య పరిశ్రమాభివృద్ధికి ఒక బృహత్ ప్రణాళిక సంకల్పించబడినదని, దానికి రు. 46 లక్షలు వ్యయం కాగలదని అంచనావేయబడినదని మంత్రి శ్రీ బలరామరెడ్డి తెలియజేశారు. ఆ ప్రాంతంలో మత్స్య పరిశ్రమకు ఈ పథకం మిక్కిలి దోహదంచేయగలదని ఆయన అన్నారు.

పరిశోధన కార్యక్రమాన్ని ప్రస్తావించి వివిధ కేంద్రాలలో జరిగిన పనిని మంత్రి శ్లాఘించారు. అనకాపల్లి చెరకు పరిశోధనా కేంద్రంలో జరుగుతున్న అభివృద్ధిని ఆయన ప్రశంసించారు. అక్కడ పెంచుతున్న రకం చెరుకుకు విశేషమైన ఆదరణ లభిస్తున్నదని ఆయన అన్నారు. అలాగే మొక్కజొన్న విషయంలో కూడా కేంద్రం సహాయంతో కొత్తరకం విత్తనాలు ఉత్పత్తి చేయడం జరిగిందనీ ఈ ఏడు మిర్చి పరిశోధనాకేంద్రం స్థాపించబడుతుందని మంత్రి చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం పశువుల భీమా పద్ధతిని అమలు చేయనప్పటికీ కొన్ని ప్రైవేటు కంపెనీలు దానిని అమలు చేస్తున్నాయని మంత్రి చెప్పారు. పంటల భీమా పథకాన్ని అమలు జరిపేటందుకు అవసరమైన వివరాలను సేకరిస్తున్నామని మంత్రి తెలియజేశారు.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు (కమ్యూనిస్టు) తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ అధిక ఆహార ధాన్యాలు ఉత్పత్తి చేసేందుకు వ్యవసాయదారునికి ఇచ్చే సహాయ పథకాలను విస్తృత పరచాలన్నారు. వ్యవసాయం, విద్యా, ..., సహకార

[7 వ కాలం తరువాయి]

ట్యుటోరియల్ విద్యా సంస్థలను గుర్తించాలని కూడా ఆయన అన్నారు.

శ్రీ ఎం. ఆనందం (కాంగ్రెస్) రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయవలసిన అవసరాన్ని గురించి నొక్కి వక్కాణించారు. అదనపు భూమిశిస్తును సమర్థిస్తూ, దానికి వ్యతిరేకంగా సాగుతున్న సత్యాగ్రహానికి ఆయన విచారం వెలిబుచ్చారు.

బియ్యం, గోధుమల ధరలలో పెరుగుదల

నిజమేనని మంత్రి అంగీకారం

న్యూఢిల్లీ, మార్చి6:—ఆహారధాన్యాలధరలు ముఖ్యంగా బియ్యం, గోధుమల ధరలు ఫిబ్రవరి నెలలో కొంత పెరిగినమాట వాస్తవమేనని ప్లానింగ్ శాఖలో మంత్రి శ్రీ భగత్ నిన్న లోకసభలో తెలియజేశారు.

ముఖ్యంగా కొరతవల్లనే ధరలు పెరగడం జరిగిందని ఆయన అన్నారు. గోధుమలు చౌక దుకాణాలద్వారా పంపిణీ చేసేనిమిత్తం ప్రభుత్వం వాటిని పెద్ద మొత్తాలలో విడుదల చేసిందని కూడా ఆయన తెలియజేశారు.

తిరిగి మలేసియా శాంతి చర్చల వైఫల్యం

ఫిలిప్పీన్స్ విదేశాంగ మంత్రి ప్రకటన

బ్యాంగ్‌కాక్, మార్చి5:—మలేసియా శాంతి చర్చలు గత 24 గంటలలోను రెండవ సారిగావిఫలమై పోయినవని ఫిలిప్పీన్స్ విదేశాంగమంత్రి శ్రీ సాల్వడార్ లోపెజ్ నేటిరాత్రి ప్రకటించారు.

మలేషియా ఉప ప్రధాని శ్రీ టున్ అబ్దుల్ రజాక్, ఇండొనేసియన్ విదేశాంగమంత్రి డాక్టర్ సుబాండ్రియోతోను శ్రీ లోపెజ్ విడివిడిగా సంభాషణలు జరిపారు.

(1 వ పేజీ తరువాయి)

అమెరికన్ ప్రభుత్వం ఏకీభవించడం లేదు. పాకిస్తాన్ చైనీస్ పక్షంవైపు అంత ఎక్కువగా మొగ్గక పోవచ్చుననే అమెరికా యిప్పటికీ విశ్వసిస్తున్నది.

మద్రాసుకు రాగానే కాశ్మీర్ విషయమై తాము ఏ పథకాన్ని గొనిరావడం లేదని శ్రీ టాల్బట్ స్పష్టంగా చెప్పినప్పటికీ ఆ సమస్యను గురించి చర్చించడమేగాక, త్వరలో దానిని పరిష్కరించుకొనడమే తన అభిప్రాయమైనట్లు తెలియజేయగలరని కొంటున్నారు.

ఈ సమస్య తేలిపోతే ఇండియా పాకిస్తాన్‌లు తమ సాధన సంపత్తిని తమ ప్రజల సాంఘిక, ఆర్థికాభ్యుదయానికి వినియోగించే అవకాశముంటుందనే వాషింగ్టన్‌లో పెక్కుమంది అభిప్రాయపడుతున్నారు.

శ్రీ టాల్బట్ రేపు రక్షణమంత్రి విదేశాంగ శాఖస్టేట్ మంత్రి శ్రీమతి లక్ష్మీ మీనన్‌ను, శ్రీ ఎం. జె. దేశాయ్, శ్రీ వై. డి. గుండేవియా లను రేపు కలుసుకో నున్నారు.

ఆదివారం నాడు ఆయన శ్రీ టి. టి.కృష్ణమాచారిని, మరునాడు శ్రీ శాస్త్రిని, నందాలను కలుసుకొని, మంగళవారం నాడు పాకిస్తాన్‌కు వెడతారు.

విశ్వవిద్యాలయాలు ప్రజాభిమతానికి అనువుగా వుండాలి

శాసనసభలో విద్యామంత్రి

శ్రీ పి. వి. జి. రాజు ఉద్ఘాటన

హైదరాబాద్, మార్చి 6:— రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు ప్రజల అభిమతాలకు అనుగుణంగా వుండాలని విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు నేడు శాసనమండలిలో ఉద్ఘాటించారు.

తమ సర్వస్వతంత్రాధికారాన్ని నొక్కిచెబుతూ ''మా జోలికి రాకండి'' అనే విధానాన్ని అవలంబిస్తున్న కొన్ని విశ్వవిద్యాలయాల దృక్పథాన్ని ఆయన విమర్శించారు.

శ్రీ పి. వి. జి. రాజు ఆంధ్రవిశ్వవిద్యాలయం విషయం ప్రస్తావించి, ఆ విశ్వవిద్యాలయంపై ఆరోపణల విచారణసంఘంలో ఆర్థికశాఖ కార్యదర్శిని చేర్చడానికి, ప్రభుత్వ ప్రతిపాదనలను అది అంగీకరించినందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

విశ్వవిద్యాలయాలన్నీ ఒకే విధానాన్ని అనుసరించడం, తప్పులను సరిదిద్దుకోడానికి సంప్రదింపులకై ప్రభుత్వాన్ని విశ్వసించడం అవసరమని కూడా శ్రీ రాజు అభిభాషించారు.

యూనివర్శిటీపై చేసిన ఫిర్యాదులలో కొన్ని సరియైనవి కావచ్చు, కొన్ని సరియైనవి కాకపోవచ్చునని, అయితే ప్రభుత్వ విచారణకు యూనివర్శిటీ అభ్యంతరం ప్రకటించటం మాత్రం సరియైన విషయం కాదని ఆయన అన్నారు. కొత్త రిజిస్ట్రార్ నియామకంలో పరిస్థితులు చక్కబడగలవని మంత్రి ఆశాభావం వెల్లడించారు.

నాల్గవ ప్రణాళిక ఆరంభం నుంచి యూనివర్శిటీ పరీక్షలలో ఆంగ్లంలోగాని, ప్రాంతీయ భాషలోగాని సమాధానాలు వ్రాయడానికి విద్యార్థులకు ప్రభుత్వం అవకాశం యివ్వవచ్చునని మంత్రి సూచించారు. ప్రాంతీయ భాషలలో పాఠ్య గ్రంథాల రచనకు రాష్ట్ర ప్రభుత్వం నాల్గవ ప్రణాళికలో 50 లక్షల రూపాయలు కేటాయించగలదని ఆయన పేర్కొన్నారు.

పాఠశాలల జాతీయకరణ

పాఠశాలలను అన్ని స్థాయిలలోను జాతీయం చేయాలన్న వాదాన్ని విద్యామంత్రి అంగీకరించలేదు. విద్యా రంగంలో ప్రజల భాగస్వామ్యాన్ని ఆకర్షించడానికి వీలుగా ప్రైవేట్ ఏజన్సీలకు ఇతోధికమైన ప్రోత్సాహం యివ్వాలని, ప్రైవేటు సంస్థలు నిర్వహిస్తున్న కృషిప్రశంసనీయంగానే ఉన్నదని ఆయన అన్నారు.

రెడ్డి కమిటీ చేసిన సిఫార్సులను, ప్రభుత్వం సూత్రంగా ఆమోదించవచ్చునని మంత్రి సూచించారు. ఈ సిఫార్సులు అత్యంత విప్లవాత్మకంగా ఉన్నాయి. ఎయిడెడ్ కళాశాలల అధ్యాపకుల జీతాలలో లోటును ప్రభుత్వం మూడింట రెండు వంతులు గాక పూర్తిగా భరించాలన్నది ఆ సిఫార్సులలో ఒకటి.

యూనివర్శిటీ గ్రాంటు కమిషన్ పద్ధతిలో ప్రభుత్వం రాష్ట్రంలో ఒక కమిషన్‌ను ఏర్పాటు చేయవచ్చునని, నాల్గవ ప్రణాళికలో దీనికి సంబంధించిన ప్రతిపాదనలు పొందుపర్చ బడవచ్చునని మంత్రి సూచించారు.

రాష్ట్రంలోని మూడు యూనివర్శిటీల వైస్ ఛాన్సలర్లు, ప్రముఖ విద్యావేత్తలు, శాసన సభ్యులతోఒక కమిటీ ఏర్పాటుచేయబడుతుందనీ, పరీక్షా ఫలితాల ప్రమాణాలు పడిపోవడానికి గల కారణాలను గురించి వీరు దర్యాప్తు జరుపుతారని మంత్రి వివరించారు.

ఆత్యయిక పరిస్థితి కారణంగా విద్యాశాఖ కేటాయింపులలో 5 కోట్ల రూపాయిలవరకు చేసిన తగ్గింపు తిరిగి పునరుద్ధరించబడుతుందని విద్యామంత్రి సభ వారికి హామీ యిచ్చారు.

హిందూస్థాన్ నౌకానిర్మాణకేంద్రానికిసంబంధించిన కేటాయింపులను భవిష్యత్తులో కేంద్రం తగ్గించకుండా రాష్ట్ర ప్రభుత్వం జాగ్రత్త వహించాలని శ్రీ సోమయాజులు (ఎస్. పి.) హెచ్చరించారు.

రాష్ట్రంలోని అన్ని చిన్న రేవులను అభివృద్ధి పర్చడానికి ప్రభుత్వం తగు చర్యలు గైకొనాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో పరిశ్రమలను ప్రోత్సహించే విషయంలో తాను చేసిన కొన్ని సూచనలను ప్రభుత్వం ఆమోదించినందుకు ఆయన కృతజ్ఞత ప్రకటించారు.

హిందూస్థాన్‌నౌకానిర్మాణకేంద్రాన్నిఅభివృద్ధి పర్చడానికి ఒక ఐ. ఏ. ఎస్. అధికారిని ప్రభుత్వం నియమించాలని శ్రీ సోమయాజులు సూచించారు. ఈ విషయంపై కేంద్రాన్ని ఒప్పించడం కష్టమైన విషయం కాదని ఆయన అన్నారు.

సింహము నిబంధనలను సవరించినందుకు శ్రీ మహమ్మద్ అజాముద్దీన్ ప్రభుత్వానికి తన అభినందనలు తెలియ జేశారు. భారీ విద్యుచ్ఛక్తి పరికరాలు, సింథటిక్ మందుల ఫ్యాక్టరీలలో పనిచేసే నిమిత్తం అవసరమైన సాంకేతిక సిబ్బందికి ప్రభుత్వం శిక్షణ ఇవ్వాలని, నిరుద్యోగ నిర్మూలన పథకాలక్రిందకేటాయించినసొమ్మును ఇందు నిమిత్తం వినియోగించుకోవచ్చునని ఆయన అన్నారు.

శ్రీ డి.గోవిందరాజులు అదనపుభూమిశిస్తుకు వ్యతిరేకంగా సాగుతున్న సత్యాగ్రహాన్ని సమర్థించారు. పేద రైతులపై ఈ శిస్తు భరించలేని భారంగా ఉన్నదని పేర్కొంటూ, గ్రామీణ ప్రాంతాలలో స్త్రీ పురుష వివక్షత లేకుండా పోలీసులు లాఠీ చార్జి జరుపుతున్నారని ఆయన ఫిర్యాదు చేశారు. శ్రీ కె. రామచంద్రారెడ్డి (కాంగ్రెస్), శ్రీ పి. నరసింగరావు గార్లు అదనపు భూమి శిస్తును సమర్థించారు.

శ్రీ ఎ. సీతారామరెడ్డి అధికాహారోత్పత్తిని ప్రోత్సహించడానికిగాను రాష్ట్రంలో ఒక వ్యవసాయ బోర్డు నెలకొల్పాలని సూచించారు.

(మిగతా 8 వ కాలంలో)

కాలలు సమన్వయంతో కృషిచేసి వ్యవసాయ ఉత్పత్తులను పెంచాలని ఆయన అన్నారు.

రాష్ట్రంలోని గ్రామీణ పరపతి అవసరాలు రు. 20 కోట్లు గా మాత్రమే పేర్కొనడం జరిగింది. రు. 20 కోట్లు మాత్రమే అప్పుగా ఇవ్వారు. చాలామంది ఈ సౌకర్యాన్ని దుర్వినియోగం చేశారు. వారిపై తీవ్రంగా చర్య తీసుకోవాలి అని ఆయన అన్నారు.

కోత తీర్మానాలు వోటుకు పెట్టగా మూజువాణీ వోటుతో అవి వీగిపోయాయి. తర్వాత డిమాండును సభ ఆమోదించింది.

అసెంబ్లీ గ్యాలరీ

హైదరాబాద్, మార్చి6:— వ్యవసాయ రాష్ట్రంగా పేరు పొందిన మన రాష్ట్రంలో, ఇవాళ శాసనసభ సమావేశంలో, వ్యవసాయపద్దుపై చర్చ జరుగుతూ ఉన్నప్పుడు, కోరమ్‌లేని పరిస్థితి రెండు పర్యాయాలు ఏర్పడి చర్చకు అంతరాయం కలగడం చాలా విచిత్రమైన విషయం. అప్పుడు సభ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఉపాధ్యక్షులు, గంట మ్రోయించి హెచ్చరికచేయడం కూడా జరిగింది. ఈ సారి కోరమ్‌లేని పరిస్థితి ఏర్పడితే సభను వాయిదా వేస్తానని కూడా, ఆయన హెచ్చరించారు. వ్యవసాయం అభివృద్ధిపై మనంచూపుతున్నశ్రద్ధకు బహుశః ఇది చక్కని నిదర్శన కావచ్చు.

బడ్జెట్‌పై చర్చలు పరిసమాప్తమై, వివిధ శాఖల పద్దులపై చర్చలు ప్రారంభంకావడంతో, శాసన సభ సమావేశ సమయాలు కాస్త మందమందంగా నిస్తున్నాయి.

ఇవ్వాళ శాసన సభలో, ప్రశ్నోత్తరాల సమయంలో, పరిశ్రమలనుగురించిన ప్రస్తావన వచ్చి నప్పుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు చిరస్మరణీయమైన అప్పుతం వంటి ఒక సూక్తి చెప్పారు. గాంధీగారు మట్టినుండి బంగారంతీస్తే,మనంబంగారంనుండి మట్టిని తీస్తున్నామని ఆయన అన్నారు. అధికార పక్షం వారు ఒక్కసారైనా మననంచేసుకోవలసిన మాట ఇది. అయితే పాపం గాంధీగారు అక్కడ రాజఘాట్‌లో కాంక్రీటు సమాధిలో నిద్ర పోతున్నారు. ఆయన జ్ఞాపకం ఇంకా మనకు ఉన్నదా అనేదే ప్రశ్న.

అసెంబ్లీలో నేడుప్రశ్నోత్తరాలసమయంలో సాహిత్య అకాడమీని గురించిన ప్రస్తావన కూడా వచ్చింది. మన రాష్ట్ర సాహిత్య అకాడమీ సమస్య కూడా ఒక కాశ్మీర్ సమస్యలాగా అనిపిస్తుంది. సాహిత్య అకాడమీని గురించిన తీవ్రమైన విమర్శ ఉన్నమాట వాస్తవమేనని విద్యామంత్రిగారు అన్నారు. అయితే అకాడమీ బాగా పని చేస్తున్నదని, ఆందోళన అనవసరమని కూడా ఆయన అన్నారు. ఆందోళన ఉన్నదంటే ప్రశ్నలనేవి బయల్దేరుతాయి. సాహిత్య అకాడమీని గురించిన కొంత అసంతృప్తి ఉన్నదనీ, ప్రభుత్వంవారు నామినేట్ చేసిన సభ్యులు కూడా కొందరు ఉండడంవల్లను ప్రభుత్వం గ్రాంటులు ఇస్తూ ఉండడంవల్లను, యీ అసంతృప్తికి కారణాలు వివరించాలని సభ్యులు కోరుతారు.

కాని మంత్రిగారు మాత్రం మంచు గడ్డలపై జారినట్టుగా ఉండే వివరణలను తెలుపుతున్నారు. సాహిత్య అకాడమీ అంతఃపుర రహస్యాలేమిటో ఎవరికి తెలుస్తాయి?

అడవులలోమేకల ప్రొహిబిషన్,మన మద్య ప్రొహిబిషన్, ఒకే విధంగా ఉన్నాయని శ్రీ రాజగోపాలనాయుడుగారు విమర్శించారు. మేకలు అడవులలో మేయరాదని నిషేధం ఉన్నాఅదిసక్రమంగా అమలు కావడం లేదట. పూర్వమే యెక్కువగా చూచినా మేకలు ఎక్కువగా కనిపించేవి. ఇప్పుడు అవి కనుపించడంలేదు. అవి అటవీ పెంపకానికి తోడ్పడుతూ వున్నాయేమో బహుశః!

రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి

మంత్రి మీర్ అహమ్మద్ అలీఖాన్ సంతృప్తి

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాదు, మార్చి 6:— రాష్ట్రంలో శాంతిభద్రతల రక్షణలో ఎట్టిలోపంలేదని, ఇతర రాష్ట్రాలలో జరిగిన మతకల్లోలాల ప్రభావానికి ఆంధ్రప్రదేశ్ గురికాలేదని హోంమంత్రి మీర్ అహమ్మద్ అలీఖాన్ అసెంబ్లీలో తమ శాఖపద్దులను ప్రవేశపెడుతూ అన్నారు.

మీర్ అహమ్మద్ అలీఖాన్ 6.95 కోట్ల రూపాయిలమేరకు హోంశాఖపద్దులను అసెంబ్లీలో ప్రతిపాదించారు. గతసంవత్సరంకంటె కొద్దిగామాత్రమే హోంశాఖపద్దులను ఈసారి పెంచారు.

హోంశాఖ గతసంవత్సరం నిర్వహించినపని ప్రశంసనీయమైనదని, నేరపరిశోధనపద్ధతులను మెరుగుపరచడానికి, నేరనిరోధానికి మరికొంత కృషిజరుగుతున్నదని మీర్ అహమ్మద్‌అలీఖాన్ వివరించారు.

గతసంవత్సరం మొత్తంమీద హత్యలసంఖ్య తగ్గినట్లు హోంమంత్రి పరిశీలనలో తేలింది. రాష్ట్రమంతటా ఈ యేడాది 777 హత్యలు జరిగినవని, క్రిందటిసంవత్సరంలో 840హత్యలు జరిగినవని హోంమంత్రి పేర్కొన్నారు.

(1 వ పేజీ తరువాయి)

లను తీర్చడానికి పౌరులు ఆయా రంగాలలో ఉత్పత్తికృషి కొనసాగించాలని, మన స్వాతంత్ర్య పాటవం దీనిమీదనే ఆధారపడి ఉంటుందని శ్రీ సంజీవయ్య ఉద్ఘాటించారు.

రాష్ట్ర ఉత్పత్తి సాధకమండలి తన శిక్షణ కార్యక్రమాన్ని కొనసాగిస్తూ ఉత్పత్తి రంగంలో కార్మికులు సాంకేతిక ప్రావీణ్యాన్ని సంపాదించుకొనడానికి చేయూతనివ్వాలని, కార్మికులు, యజమానుల మధ్య సత్సంబంధాలు నెలకొల్పే విషయంలో కార్మికశాఖ అధికారులకు కూడా తోడ్పడాలని శ్రీ సంజీవయ్య సూచించారు.

సంగ్రహ ప్రకటనలు

సవరణ

చోడవరము పంచాయతీ

ఆంధ్రప్రభ 6వ తేదీ శుక్రవారం సంచికలో 4వ పేజీ రెండవ కాలంలోని చోడవరము పంచాయతీకి సంబంధించిన బహిరంగ వేలం ప్రకటన 5 వ పంక్తిలో వేలం తేదీ 9—4—1964 బదులు 9—3—1964 తేదీగా గమనించవలెను.

భద్రతాసంఘాన్ని గేలిచేయడానికే పాకిస్తాన్ ప్రతిపాదన

రాజకీయపరిశీలకుల వ్యాఖ్య

న్యూఢిల్లీ, మార్చి 6:— కాశ్మీర్‌సమస్యను తేల్చేందుకు సాధ్యమైనంత త్వరలో భద్రతాసంఘం సమావేశంకావాలని, పాకిస్తాన్ ప్రభుత్వం చేసిన ప్రతిపాదన, వింతగావున్నదని, భద్రతాసంఘాన్ని వెక్కిరించడానికేమో అన్నట్లు పాకిస్తాన్ పదేపదే ఇలా ప్రతిపాదిస్తున్నదని, ఇచ్చట రాజకీయవర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. గత 17 ఏళ్ళుగా భద్రతాసంఘం చర్చనీయాంశాలలో కాశ్మీర్‌సమస్య వుంటున్నదని, కాశ్మీర్‌లో ఏవో పరిస్థితులు ముంచుకువస్తున్నాయి అంటూ, పాకిస్తాన్ ప్రభుత్వం ప్రతిసారి 'గావుకేకలు' పెట్టుతూనే ఉన్నదని, కాశ్మీర్‌లో విపరీతపరిస్థితులు లేవని భద్రతాసంఘం భావించినందువల్లనే గతసారి సమావేశం ఎట్టి అభిప్రాయం ప్రకటించకుండా వాయిదాపడినదని, కాగా పాకిస్తాన్ ప్రభుత్వం పాతిసపాటనే ఇప్పిపిర్రు పాడుతుందని, రాజకీయపరిశీలకులు ప్రశ్నిస్తున్నారు.

బ్రిటిష్ సంస్థనుంచి వస్త్రాల మిల్లుయంత్రాల దిగుమతి

లోకసభలో మంత్రి శ్రీ కనుంగో వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 6:— వస్త్రాల మిల్లులకు అవసరమైన యంత్రాలను దిగుమతి చేసుకోడానికి భారతప్రభుత్వం ఒక బ్రిటిష్‌సంస్థతో సంప్రతింపులు జరుపుతున్నదనిపరిశ్రమలమంత్రి శ్రీ నిత్యానంద కనుంగో నేడు లోకసభలో వెల్లడించారు.

వస్త్రాల మిల్లుల యంత్రాల దిగుమతికై బ్రిటిష్‌సంస్థకు 10 కోట్లరూపాయల ఆర్డరును ఇచ్చారా అని శ్రీ ఓంకార్‌లాల్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆయన పై విషయాన్ని వెల్లడించారు.

అయితే శ్రీ కనుంగో ఎంతమొత్తం విలువగల యంత్రాలను కొనడానికి సంభాషణలు జరుగుతున్నదీ వెల్లడించలేదు.

వాల్దివియా, మార్చి 6:— చిలీలో అగ్నిపర్వతం ప్రేలడంవల్ల దూరానవున్న ఒక కొండ విరిగి 20 మంది చనిపోయారు.

జెనీవా విదేశ వాణిజ్య సదస్సు

భారత ప్రతినిధివర్గం

న్యూఢిల్లీ, మార్చి 6:— ఈనెల 23 నుంచి జూన్ 15 వరకు జెనీవాలో జరుగనున్న అంతర్జాతీయ వర్తక వాణిజ్య సమావేశానికి, ఇండియా ప్రతినిధివర్గం విదేశ వాణిజ్యశాఖ మంత్రి శ్రీ మనూభాయ్ షా నాయకత్వాన త్వరలో జెనీవాకు వెళ్ళనున్నది.

ప్రతినిధి వర్గంలో డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు, ప్రణాళికాశాఖ మంత్రి శ్రీ భగత్, శ్రీ ఆర్. కె. నెహ్రూ, శ్రీ నాథ్‌పాయ్, శ్రీ కె. పి. గోయెంకా ప్రభృతులు ఉన్నారు.

పశ్చిమబెంగాల్‌లో విద్యుచ్ఛక్తి కొరత

న్యూఢిల్లీ, మార్చి 5:—పశ్చిమ బెంగాల్‌లో విద్యుచ్ఛక్తి కొరత 1965కు తీరగలదని నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖ స్టేట్ మంత్రి డాక్టర్ కె. యల్. రావు నేడు లోకసభలో తెలిపారు.

వ్యవసాయఋణాలపై వడ్డీ రేటు తగ్గించే యోచన

ప్రతిపాదనల పరిశీలించడానికి రాష్ట్రాలు అంగీకరించినవని స్వరణ్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 6:— వ్యవసాయఋణాలపై వడ్డీరేట్లు తగ్గించాలన్న దృష్టితో ఆ విషయం పరిశీలించడానికి రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరించినవని కేంద్ర ఆహార, వ్యవసాయశాఖా మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ తమ మంత్రిత్వశాఖకు సంబంధించిన పార్లమెంటు సభ్యుల సంప్రతింపుల సంఘానికి నిన్న తెలియజేశారు.

వ్యవసాయ ఉత్పత్తి కార్యక్రమాలపై గత రెండునెలలలోను జరిగిన ప్రాంతీయ సమావేశాలలో తాము ఈసమస్యపై రాష్ట్రాలతో చర్చించామని ఈ సమావేశాలకు రిజర్వు బ్యాంకు ప్రతినిధులుకూడా హాజరైనారని ఆయన అన్నారు.

వ్యవసాయాభివృద్ధికై కేటాయించబడే నిధుల విషయంలో —ముఖ్యంగాసాంద్రవ్యవసాయానికై నిర్ణయించుకోబడిన జిల్లాలకు నిధులు కేటాయించే సందర్భంలో మరింత ఉదారమైన దృక్పథాన్నిఅవలంబించాలన్న విషయాన్ని స్వాగతంగా రిజర్వుబ్యాంకు అంగీకరించినదని శ్రీ సింగ్ చెప్పారు. దాంతోపాటు సహకారవ్యవస్థను ముఖ్యంగా కేంద్ర సహకారబ్యాంకులను, ప్రాథమిక సహకార సంస్థలను పునరుజ్జీవింపజేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలు వీలయినంత అధికంగా కృషిచేయవలసి ఉన్నదని కూడా ఆ వర్గాలలో సూచించడం జరిగిందని ఆయన వివరించారు. ఈ సందర్భంలో ఆదరణతో కూడిన ఒక సమగ్రమైన సహకార్యావరణపథకం రూపొందించబడుతున్నదని ఆయన అన్నారు.

ప్రస్తుతం ఉన్న వడ్డీరేట్లకు ఆటు రిజర్వు బ్యాంకుకు గాని ఇటు రాష్ట్రాల ముఖ్యమంత్రులకుగాని సుముఖంగాలేదని సర్దార్ స్వరణ్‌సింగ్ తెలియజేశారు. వడ్డీ రేట్లను రిజర్వుబ్యాంకు పరిశీలిస్తున్నదని, ఈ పరిశీలన ఫలితంగా రేట్లు తగ్గే అవకాశం కలదని భావించబడుతున్నదని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలకు తగు సలహాలు ఇవ్వబడగలవని కూడా ఆయన చెప్పారు.

సమితిలో చైనా సభ్యత్వానికి అమెరికా వ్యతిరేకత

విదేశాంగశాఖ ప్రకటన

వాషింగ్‌టన్, మార్చి 6:— సమితిలోను, సమితి ఉపసంఘాలలో కమ్యూనిస్టు చైనా సభ్యత్వాన్ని అమెరికా యికముందు కూడా ప్రతిఘటించగలదని అమెరికా విదేశాంగశాఖ ప్రకటించింది.

జెనీవాలో జరుగుతున్న ప్రపంచ ఆరోగ్యసంస్థ సమావేశంలో కమ్యూనిస్టు చైనాకు సభ్యత్వం ఇప్పించడానికి ఫ్రాన్సు సాగిస్తున్న ప్రయత్నాలపై వ్యాఖ్యానిస్తూ అమెరికా విదేశాంగశాఖ పై విధంగా పేర్కొన్నది.

బోర్నియో అడవులలో సాయుధ గెరిల్లాలు

వలంటీరేనని డాకర్ సుబాండ్రియో ప్రకటన

బాంకాక్, మార్చి 6:— బోర్నియో సరిహద్దులలోని అడవులలో దాగివున్న సాయుధ గెరిల్లాలు వలంటీర్లు మాత్రమేనని, చివరకు ప్రెసిడెంటు సుకర్నో ఆదేశించి నప్పటికీకూడా వారు అక్కడినుంచి ఉపసంహరించుకోరని ఇండోనేసియావిదేశాంగమంత్రి డాక్టర్ సుబాండ్రియో గతరాత్రి ఇక్కడ అన్నారు.

మలేసియా వివాదంపై ముగ్గురు విదేశాంగమంత్రుల సమావేశం విఫలమవడాన్నిగురించి ఆయన పత్రికలవారితో మాట్లాడుతూ వలంటీర్లు ఇండోనేసియా సైన్యం నుంచి వేరు పడి మలేసియాకు వ్యతిరేకంగా బోర్నియో తోపాటు పోరాడుతున్నారని, వారిపై తమకు ఏవిధమైన అధిపత్యంగాని, సంబంధంగాని లేదని డాక్టర్ సుబాండ్రియో చెప్పారు.

ఊథాంట్ ఇండియా పర్యటన వాయిదా

న్యూయార్కు, మార్చి 5:— మిత్రరాజ్యసమితి కార్యదర్శి ఊథాంట్ మార్చి ఏప్రిల్ మాసాలలో ఇండియాకు వెళ్లాలన్న తన నిర్ణయాన్ని వాయిదా వేసుకుంటున్నట్లు తెలుస్తున్నది. భారత ప్రభుత్వం ఆహ్వానాన్ని తాను ఆమోదించానని, కాని యింతవరకు తన పర్యటన తేదీని నిర్ణయించలేదని ఊథాంట్ అన్నారు.

సమితి కార్యాలయంలో పనిఒత్తిడి ఎక్కువగా వున్నందున ఫిబ్రవరిలో లాటిన్ అమెరికాకు తలపెట్టిన ప్రయాణాన్ని రద్దుచేసుకోవలసి వచ్చిందని ఊథాంట్ తెలియజేశారు.

దక్షిణ వియత్నాం పరిస్థితి నిరాశాజనకం కాదు

డీన్‌రస్క్ ప్రకటన

వాషింగ్‌టన్, మార్చి 4:— దక్షిణవియత్నాంలో పరిస్థితి క్లిష్టంగా వున్నప్పటికీ నిరాశాజనకంగామాత్రం లేదని అమెరికా విదేశాంగమంత్రి డీన్‌రస్క్ అమెరికా కాంగ్రెస్ సభలో ప్రకటించారు. కమ్యూనిస్టు గెరిల్లాలపై జరుగుతున్న పోరాటంలో చివరకు విజయం సాధించవచ్చునన్న ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు.

తరువాత విలేఖరులతో మాట్లాడుతూ వియత్నాం విషయంలో అమెరికా విధానం పటి [illegible] డీన్‌రస్క్ [illegible].

అస్సాం, చైనాలో భూభాగమని చిత్రించే పాఠ్యగ్రంథాల వాడకం

రాజ్యసభలో విద్యాశాఖ ఉపమంత్రి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 5:— అస్సాం చైనాలో భాగంగాచూపిన (వ్రాయబడిన) కొన్ని పాఠ్య గ్రంథాలు పశ్చిమ బెంగాల్‌లో వాడకంలోవున్న విషయాన్ని నేడు రాజ్యసభలో అనేకమందిసభ్యులు ప్రస్తావించి తమ ఆందోళనను వ్యక్తంచేశారు.

విద్యాశాఖ ఉపమంత్రి శ్రీ భక్తదర్శన్ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంనుంచి ఇందుకు సంబంధించిన వివరాలను తెలుసు కుంటున్నామనీ పశ్చిమ బెంగాల్ సెకండరీ విద్యాసంఘం ఆపుస్తకప్రచురణకర్తను ఇకముందు ఆ పుస్తకాన్ని ముద్రించవద్దని కోరిందనీ కూడా ఆయనఅన్నారు.

న్యూఢిల్లీనుంచి ప్రచురింపబడే ఒకవార్తాపత్రిక డిశంబరు 31న ప్రకటించిన వార్తను శ్రీ కృష్ణచంద్ర శ్రీ భక్త దర్శన్ దృష్టికి తీసుకు వచ్చారు. తాము ఈ విషయాన్ని గురించి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి వ్రాశామనీ జవాబుకు ఎదురు చూస్తున్నామనీ మంత్రిచెప్పారు.

శ్రీయుతులు అర్జున్ అరోరా ఎ.ఎం. తారిక్ వి. ఎం. బోర్డియాలు ఈ విషయంలో చర్య తీసుకోవడానికి ఇంత ఆలస్యం ఎందుకు జరిగినదన్నారు.

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంనుంచి జవాబు రాగానే తగినచర్యతీసుకుంటామని శ్రీ భక్తదర్శన్ చెప్పారు.

తంజావూరుజిల్లాలో నెల్లూరురకం ధాన్యం పండించాలి

మద్రాసు శాసనసభలో కొందరి సభ్యుల సూచన

మద్రాసు, మార్చి 6:— మద్రాసు రాష్ట్రంలో తరుచుగా నెల్లూరు రకం బియ్యం కొరత ఏర్పడుతున్నట్లు నిన్న రాష్ట్రశాసన సభలో పలువురు సభ్యులు తమ అసంతృప్తిని వెల్లడించారు.

బడ్జెట్టుపై చర్చ జరుగుతున్న సందర్భంలో పలువురు సభ్యులు ఈ రకం బియ్యాన్ని తంజావూరు జిల్లాలో పండించడానికి ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు.

పార్లమెంటు ఎదుట సోషలిస్టుపార్టీ ప్రదర్శనలు

ఈ నెల 13 వ తేదీ జరుగుతాయని శ్రీ రాజ్‌నారాయణ్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 5:— ఈ నెల 13 వ తేదీన భారత సోషలిస్టు పార్టీ పార్లమెంటు భవనం ఎదుట పెద్ద ఊరేగింపు ప్రదర్శనలను నిర్వహిస్తుందని ఆ పార్టీ అధ్యక్షుడు శ్రీ రాజ్ నారాయణ్‌సింగ్ నిన్న ఇక్కడ పత్రికావిలేఖరులకు తెలియజేశారు.

ఆ ప్రదర్శనలో దేశం నలుమూలల నుంచి వచ్చిన ఒక లక్షమంది ప్రజలు పాల్గొంటారనీ, డాక్టర్ రామమనోహర్ లోహియా నాయకత్వం వహిస్తారనీ ఆయన చెప్పారు.

నిత్యావసర వస్తువుల ధరలు అరికట్టాలని, ఆర్థికంగా లాభం చేకూరని భూములపై పన్ను విధించరాదని, బ్యాంకులను, పెద్దపరిశ్రమలను జాతీయంచేయాలని, లంచగొండితనాన్ని నిర్మూలించాలని, ఇంగ్లీషు భాషను తొలగించి ప్రాంతీయ భాషలను ప్రవేశ పెట్టాలని వారు కోరుతారు.

చేతిబాంబు విసరగా ఒకరి మరణం

జార్జిటౌన్‌లో సంఘటన

జార్జిటవున్, మార్చి 5:— ఒక గ్రామంనుంచి సమీపంలోగల చెరకు తోటకు ట్రక్కులో వెడుతున్న కార్మికులపై ఇక్కడ సమ్మెచేస్తున్న చక్కెర పరిశ్రమ కార్మికులు చేతిబాంబులు విసిరినందున ట్రక్కులో ఒకడు మరణించాడు. ఎనిమిదిమందికి గాయాలు తగిలాయి.

రెండుకార్మిక యూనియన్లమధ్యవచ్చిన వివాదం కారణంగా ఈ దుస్సంఘటన జరిగింది.

విపణివీధి

మద్రాసు బులియన్ మార్కెట్

మద్రాసు, మార్చి 6:

వెండి 1 కిలోగ్రాం	263—00
" చిల్లర 10 గ్రాములు	2—65

మద్రాసు మార్కెట్ ధరలు

వేరుశనగ కెర్నల్సు కోరమండల్ వాంటర్ పీటర్సు	80—00
వేరుశనగనూనె ఎక్సైజు పన్నుతో మద్రాసు గోడవును వద్ద	192—00
తిరువత్తూరు ఆముదముఎక్సు మద్రాసు గోడవున్	160—00
కొబ్బరినూనె (16.06 కె.జి.ఎస్)	49—00
[illegible] (7 వి కె.జి)	[illegible]—00

ధూమపానాన్ని నిరోధించడానికి ప్రభుత్వ చర్యలు

లోకసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 6:—ధూమపానాన్ని నిరోధించాలని కేంద్ర ప్రభుత్వం వాంఛిస్తున్నప్పటికీ సిగరెట్లమీద, సిగరెట్లు తయారుచేయడానికి ఉపయోగించే పొగాకుమీదా ప్రభుత్వానికి వచ్చే ఆదాయం పెరుగుతున్నదని ఆర్థికశాఖ స్టేట్ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ నేడు లోకసభలో తెలియజేశారు.

ఈ పెరుగుదల ఎక్సైజు సుంకంరేటు పెంచడం వల్లనేనని 1960—61లో రు 48 కోట్లుగావున్న ఈ పన్ను 1962—63లో రు 61 కోట్లకు పెరిగినదని ఆయన అన్నారు.

ధూమపానం నిరోధానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటో తెలుసుకోగోరుతూ శ్రీ హెచ్. సి. మధుర్(కాం) ప్రశ్నించారు.

ధూమపానంవల్ల కలిగేనష్టాలను వివరిస్తూ ప్రభుత్వం కరపత్రాలు ప్రచురించినదని శ్రీభగత్ తెలియజేశారు.

సారా త్రాగే దానికన్నాకూడా ధూమపానం ఎక్కువనష్టం కలుగచేస్తుందనిఆరోగ్యమంత్రి చెప్పిన అభిప్రాయంతో ఆర్థికశాఖ అంగీకరిస్తుందా అని శ్రీ మధుర్ ప్రశ్నించారు.

ఆరోగ్యశాఖమంత్రి చెప్పిన అభిప్రాయాలకు అనుగుణంగానే ఆర్థికశాఖ చర్యలు తీసుకుంటున్నదనీ ఈ విషయంలో ఆరోగ్యశాఖమంత్రిదే తుది నిర్ణయమనీ శ్రీ భగత్‌చెప్పారు.

శ్రీ హేంబారువా (పి. ఎస్. పి.) ఏకాంతంగా వుండేవారికి సిగరెట్ ఒక స్నేహితుడనీ ప్రభుత్వానికి వ్యతిరేకభావం ఎందుకనీ అన్నారు.

శ్రీ డి. సి. శర్మ (కాం) మాట్లాడుతూఅమెరికా, బ్రిటన్‌లలో మాదిరిగా ఇండియాలో ధూమపానానికి ఒకవ్యక్తి ఆదాయంలో ఎంతశాతం ఖర్చు చేస్తున్నాడో ప్రభుత్వంపరిశీలించవలెనని అన్నారు.

అలాంటి పరిశీలనలవల్ల ఏమీ ఉపయోగం వుండదని మంత్రి అన్నారు.

ఇండియాలో రష్యన్ సాహిత్యబోధనా సంస్థ

రష్యాచే త్వరలో ఏర్పాటు

న్యూఢిల్లీ, మార్చి 5:—రష్యన్‌భాష, రష్యన్ సాహిత్యాలను బోధించడానికై ఇండియాలో త్వరలోనే ఒకసంస్థ ప్రారంభింపబడవచ్చునేకాక, శాస్త్రరంగంలో రష్యా సాధించిన పురోభివృద్ధిని, విద్యార్థులకు తెలుపడానికి కూడా అవకాశం కలిగించబడగలదని తెలియవచ్చింది.

ఈ సంస్థను సోవియట్ యూనియన్, ఇండియాలో బృహత్ ప్రాతిపదికపై ప్రారంభించగలదని బొంబాయిలో సోవియటు సైన్సుశాఖ సహకారంతో నెలకొల్పబడిన సైన్సుసంస్థవలె, ఇది అన్నింటికన్నమిన్నగా వుంటుందని చెప్పబడుతున్నది.

ఇండియాలో పదిరోజుల పర్యటనకై వచ్చిన సోవియటు ఉన్నత విద్యాశాఖమంత్రి ఎలుటిన్‌కు భారతప్రభుత్వ విద్యామంత్రి శ్రీ చాగ్లా ఈ ప్రతిపాదన కావించారు.

వివిధ మంత్రిత్వశాఖల ఉప సంఘాల సంఖ్య

తగ్గించాలని రాజ్యసభలో సభ్యుల సూచన

న్యూఢిల్లీ, మార్చి 5:— వివిధ మంత్రిత్వశాఖలు ఏర్పాటుచేసిన ఉపసంఘాల, సలహాసంఘాల సంఖ్యను తగ్గించాలని నిన్న రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు సూచించారు.

ఆరోగ్యశాఖ డిప్యూటీమంత్రి డాక్టర్ డి. ఎస్. రాజు, ఆరోగ్యమంత్రిత్వశాఖలో 1964 జనవరి 1 నాటికి 50 సంఘాలు, నాలుగుసలహాసంస్థలు కలవని తెలియజేశారు.

ఇన్నిసంఘాలు చేసేపనిని పరిశీలించడానికి మంత్రిత్వశాఖలో ప్రత్యేకవిభాగం ఏదైనా ఉన్నదా అని, వీటిలో పనిచేస్తున్నసంఘాలు ఎన్ని అని శ్రీ అర్జున్ అరోరా ప్రశ్నించారు.

సంఘాలసంఖ్యను తగ్గించేవిషయం ఎల్లప్పుడూ దృష్టిలో ఉంచుకోడం జరుగుతుందని డాక్టర్ రాజు తెలియజేశారు.

హిందీ, ఇంగ్లీషుభాషలలోకి లోకసభ కార్యక్రమాల అనువాదం

వచ్చే సమావేశం నుంచి ప్రవేశ పెటబడగలదని స్పీకర్ వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 5:—లోకసభ కార్యక్రమాలను ఒకేసారి హిందీ, ఇంగ్లీషు భాషలలోకి అనువాదం చేసే పద్ధతిని వచ్చే సమావేశంనుంచి ప్రవేశ పెట్టడానికి ఏర్పాట్లు జరుగుతాయని స్పీకరు శ్రీ హుకుంసింగ్ నిన్న లోకసభలో తెలిపారు.

హిందీలోవేసే ప్రశ్నలకు ఇంగ్లీషు, హిందీలలో సమాధానాలిస్తున్నట్లే ఇంగ్లీషులో వేసే ప్రశ్నలకు హిందీలోకూడా సమాధానమివ్వాలని స్వామి రామేశ్వరానంద్ విజ్ఞప్తిచేయగా స్పీకరు పై విషయాన్ని వెల్లడించారు.

కోలారు గనులవద్ద కొత్త టంకశాల

న్యూఢిల్లీ, మార్చి 5:—కోలారు బంగారు గనులవద్ద ఒక కొత్త టంకశాల నెలకొల్పే ప్రతిపాదనవున్నట్లు ఆర్థికశాఖ స్టేట్‌మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ నిన్న రాజ్యసభలో శ్రీ యువ్. శ్రీరామరెడ్డికి చెప్పారు.

హైదరాబాదులోని టంకశాలాధిపతి వద్దనుంచి ప్రాజెక్టు నివేదిక అందిన తరువాతనే తుది నిర్ణయం [illegible] ఆయన అన్నారు.

కాస్టోఫిన్ కంపెనీ వారి

దగ్గుబిళ్ళలు

దగ్గులకు, బ్రాంకైటిస్, గొంతుమంటకు, రొమ్ము మరియు ఊపిరితిత్తుల బాధలకు. ఈ బిళ్ళలవల్ల రాత్రిళ్ళు సుఖనిద్ర నిశ్చయంగా చేకూరగలదు. ఆహ్లాదకరమైన రుచిగలది.

అన్ని మందుల షాపులలో లభించును.

కాస్టోఫిన్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, [illegible], కొంకాయా—18.

నాగార్జున సాగర్ ప్రాజెక్టు (డాం)

Tender Notice No. 27 TS/CC II dt. 29-2-64.

దిగువ పనులకు సీల్డు టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీర్ కన్‌స్ట్రక్షన్ సర్కిల్ నం. 2 నాగార్జున సాగర్ డాం, విజయపురి నార్తు, మిర్యాలగూడ తాలూకా, నల్లగొండ జిల్లా ఆంధ్రప్రదేశ్ వారిచే 15—4—64 సా. 4 గం.వరకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు, ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ గవర్నమెంటు లేదా ఏ యితర స్టేట్, ఏ తరగతి రిజిష్టర్డు కంట్రాక్టర్లనుండి తీసుకొనబడి, అదేరోజు సా. 4—15 గం. కు తెరువబడును.

టెండరు షెడ్యూల్సు, ఇతర డాక్యుమెంట్సు ఆయన ఆఫీసునుంచి ఆఫీసు వేళల 15—3—64 నుంచి 10—4—64 వరకు సెట్టు 1 కి రు. 25—50 చెల్లించి పొందవచ్చును.

వ. నెం.	పని పేరు	ధరావతు సొమ్ము డిపాజిట్టు	పూర్తిచేయవలసిన కాలము	కాంట్రాక్టు స్వభావము
	ఎలివేషన్+560 నుంచి 610—00 వరకు ఫిల్టర్సు పరచడం మరియు ఎడమ గర్భ డాం కు రాక్ ఫిల్ పార్మింగు	రు.		
1.	రీచ్ 1. సిహెచ్. 6+00 నుండి సిహెచ్ 21+00 వరకు	45,625	2 సం. లు	[illegible]
2.	రీచ్ 2. సిహెచ్ 21+00 నుండి సిహెచ్ 36—00 వరకు	44,000	2 సం. లు	[illegible]
3.	రీచ్ 3. సిహెచ్ 36+00 నుండి సిహెచ్ 62+00 వరకు	57,000	2 సం. లు	[illegible]

[సం] కే. రామబ్రహ్మం, సూపరింటెండింగ్ ఇంజనీర్, కన్‌స్ట్రక్షన్ సర్కిల్—2, ఎన్. ఎస్. డాం.



సంగ్రహ ప్రకటనలు

పుస్తకములు

సుప్రసిద్ధమైన పరిశ్రమదారులు 300 జపానీస్ హోం ఇండస్ట్రీస్ బుక్కు చదవండి రు 10— కే. మనూభాయ్ అండ్ కో, ఆనంద్ (ఎన్. జి).

సవరణ

దాలిపర్రు పంచాయతి

ఆంధ్రపత్రిక 2—3—64 తేదీ 4 వ పేజీ, 7, 8 కాలములలో ప్రచురించబడిన పై ప్రకటనలో 3 వ అయిటముకు (సతీదు చెరువు తవ్వుట) ఎస్టిమేటు రు 700 బదులు రు 2500 అని, 6 వ అయిటం తరువాత "5" వ అయిటం బదులు '7' వ అయిటం అనిచదువుకొనవలెను.

ఏజెంట్లు కావలెను

మూడ్సు వారికి రు. 20 ల కమీషనుమీద ఆర్డర్లు బుక్‌చెయ్యడానికి ఏజంట్లు సేల్సుమన్ కావలెను. పెట్టుబడి లేదు. రిస్కు లేదు. ఉచిత క్యాటలాగుకు వ్రాయండి.

MAHA ENTERPRISES (India), 73, Ghoga Street, Fort Bombay-1.

ప్రకటన

ప్రొద్దుటూరు మునిసిపాలిటి

1964—65 సం. కు ప్రొద్దుటూరు మునిసిపాలిటీలోని మార్కెట్టులు, బండ్లస్టాండు, అంతర్గతశాఖ వగైరాలలో ఫీజువసూలువేయు హక్కు [illegible]64 తేదీ మంగళవారం [illegible]కు మునిసిపల్ ఆఫీసులో మునిసిపల కమీషనరువారిచే బహిరంగముగా వేలమువేయబడును.

షరతులవివరములు షరతులు ఆఫీసు పనిచేయు కాలములందు మునిసిపల్ ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

(సం) సిపిన్ చంద్ర బి. పి., కమీషనర్.

టెండరు నోటీసులు

తాడిపత్రి మునిసిపాలిటి

క్రింది పనిచేయుటకుగాను 12-3-64 తేది (గురువారము) సాయంత్రము 4—00 గంటలవరకు కమీషనరుగారిచే సీలువేయుబడిన టెండర్లు తీసుకొనబడును. వచ్చిన టెండర్లను అదేరోజు సాయంత్రము 5 గంటలకుహాజరు అయిన టెండరుదార్లసమక్షములో తెరువబడును. ప్రతి టెండరుకు టెండరు ధరావత్తు చెల్లించి ఖరీదును జతపరచవలెను. షరతులు, వివరములు ఆఫీసు పనిచేయుకాలములో తెలుసుకొనవచ్చును.

1. గాంధీపార్కునుండి ఫోసమ్మదమురోడ్డు వరకు మైన్‌బజారురోడ్డుకు స్పెషల్ రిపేర్సుచేయుటకుగాను (తారువేయుట)
   ఎస్టిమేటుమొత్తం రు. 11,900 —
   చెల్లించవలసిన ధరావత్తు రు. 600 —

(Sd) P. V. RAMANAIAH, Commissioner.

పంచాయతి సమితి కార్యాలయం, పల్లపట్ల

Rc No. 4800/63-F dated 3-3-64.

ఈ క్రింద ఉదహరించిన పనికి పల్లపట్ల పంచాయతీ సమితిలో రిజిష్టరు అయిన కంట్రాక్టరులవద్దనుండి సీలువేసిన టెండర్లు ది. 17—3—64 వ తేదీ సాయంత్రము 3 గంటల వరకు తీసుకొనబడును. అదేరోజు సాయంత్రము 4 గంటలకు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు గారిచేగాని, వారిచేఅధికారము పొందిన మరొకరిచే గాని తెరువబడును.

టెండరు ఫారములు ఆఫీసు పనిచేయు కాలములో ది. 9—3—64 నుంచి 16—3—64 వరకు శలవుదినములు మినహాయించి, టెండరు ఫారము ఖరీదు మొత్తమును పల్లపట్ల పంచాయతీ సమితి జనరల్ ఫండ్సునకు కట్టవలెనని అప్లికేషనుతో జతపరచిపొందవచ్చును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకోవచ్చును.

1. కూచిపూడి ప్రస్తుంరోడ్డు 0/0 టు 3/6 వరకు ప్రత్యేక మరమ్మత్తులు.
   కంట్రాక్టు పద్ధతి : రేటెడ్
   టెండరు ఫారము ఖరీదు : రు. 2—04
   ప్రథమ ధరావత్తు : రు. 725

(సం) వి. నరసింహరావు, బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు.

కావలెను

విజయవాడలో 300 లేక 400 చ. గజములంటిస్థలము కావలెను. అమ్మదలచినవారు దయచేసి ఖరీదుతో పూర్తివివరములతో బాక్సు నెం 1979, కేరాఫ్ ఆంధ్రపత్రిక, విజయవాడకు వ్రాయండి.

మరు యేలపు నోటీసు

చిత్తూరు జిల్లా పుత్తూరు తాలూకా నగరి పంచాయితీయొక్క వారపుసంతలోని రుసుములు వసూలు చేసికొను హక్కు 1964—65 సంవత్సరమునకు 10—3—1964 తేది మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు మరు యేలము బహిరంగముగా వేయబడును. వివరములు ఆఫీసు పని చేయు వేళలందు అడిగి తెలుసుకొనవచ్చును.

నగరి పంచాయతీ, 3—3—1964. పి. నారాయణశెట్టి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

లారీల వేలం

ది 25—3—64 మధ్యాహ్నం 3 గం. లకు ది గుంటూరు జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ గుంటూరువారి స్వంత భవనములో ఎపిజి 2747, మరియు ఎపిజి 2748 నెంబర్లుగల (1956—57) మోడల్ 30.2 హెచ్. పి. హైదరాబాదు, అనంతపురం, ఇచ్ఛాపురం, మరియు పలమనూరు, వగైరా రూట్లకు పబ్లిక్ క్యారియర్ పర్మిట్లు గల రెండు మెర్సిడెస్ బెంజి లారీలనుమంచిస్థితిలో వేలము వేయుదురు. ఆఫీసుపనిచేయు ఎల్లవేళలయందులారీలను తనిఖీ చేసుకొనవచ్చును.

ఈ వేలములో పాల్గొను ప్రతి ఒక్కరు పాటషరతులు, డిపాజిట్టు వగైరా వివరములు ది గుంటూరు జిల్లాకోఆపరేటివు మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ పోస్టుబాక్సు నెం. 334 గుంటూరు 4—బిజినెస్ మేనేజరుగారివలన ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

(సం) వి. ఎస్. వెంకటేశ్వర్లు, బిజినెస్ మేనేజరు, ది గుంటూరు జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్, గుంటూరు.

వేలం నోటీసులు

అవిడి పంచాయతి

తూర్పుగోదావరిజిల్లా, కొత్తపేటతాలూకా, అవిడి పంచాయతీ ఆధీనమందున్న లక్ష్మీవారపు సంతలో రుసుము వసూలు చేసుకునే హక్కును ది. 17—2—64 తేదీని వేలం వేయగా సదరు పాటను ఖాయపర్చనందున తిరిగి ది18—3—64 తేదీ బుధవారము మధ్యాహ్నము 3 గంటలకు పంచాయతీ ఆఫీసువద్ద ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారిచేగాని, లేక వారి అధికారమును పొందిన మరియొకరిచేగాని, 1964—65 సం. నకు మరల బహిరంగ వేలము వెయ్యబడును. వేలంపాటలో పాల్గొనదలచినవారు రూ. 50 లు డిపాజిట్టు చెల్లించవలెను. వేలంపాట రూ. 1000 ల నుండి ప్రారంభించబడును. పాటషరతులు యితర వివరములు వగైరా ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొనవచ్చును.

(సం) సి. సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

విశాఖపట్నం మునిసిపాలిటి

ఇందుమూలమున సమస్తమైన వారికి తెలియజేయడ మేమనగా, 1964—65 సంవత్సరమునకు మార్కెట్లు, బండ్లదొడ్లు, హాకీ క్యారేజ్ స్టాండ్లు, కబేళాలలో రుసుము వసూలుచేసుకొనే హక్కు, టర్నరు పేటములో కిరాణా దుకాణము, ఇన్స్పెక్షన్ నడుపుకొనే హక్కు, మ్యునిసిపల్ స్థలములలో కొబ్బరిచెట్లు, మామిడి చెట్లు, తాటి చెట్ల యొక్క ఫలసాయము అనుభవించే హక్కు, పచ్చగడ్డి, కొనుకునే హక్కులను శ్రీ మ్యునిసిపల కమీషనరు గారిచే మ్యునిసిపల ఆఫీసులో తే. 17—3—64 ది. ఉదయము 10 గంటలకు, అవసరమైతే ఆ తర్వాత రోజులలోను బహిరంగముగా వేలము వేయబడును. వివరములు మ్యునిసిపల్ ఆఫీసులో తెలుసుకొనవచ్చును. మరియు వేలముపాటనులో కూడా ప్రకటించబడినది.

(సం) వి. రవీంద్రనాథ్, కమీషనరు.

ప్రకటనలు

నూజివీడు పంచాయతి సమితి

నూజివీడు పంచాయతీసమితి ఆఫీసుకు 1963—64 సం. కు యీ దిగువచెల్పిన ఫర్నీచరు సప్లయిచేయుటకు 13—3—64 తేదీన నూజివీడు బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసరుగారిచే సీల్డు టెండర్లు స్వీకరించబడును.

టెండరు డిపాజిట్టు మొత్తము రు. 75—00

1. మేజాబల్లలు—20—36''×24''×30'' చిన్నడ్రాయరులతో.
2. కుర్చీలు—25.
3. బెంజీలు—100—72''×12''×3''

(సం) టి. డి. ప్రభాకరరావు, బ్లాకుడెవలప్‌మెంటుఆఫీసరు, నూజివీడు.

నెల్లిమర్ల పంచాయతి

విశాఖపట్నం జిల్లా, విజయనగరం తాలూకా నెల్లిమర్ల పంచాయితీలో యీ దిగువ నుదహరించిన పనులు చేయుటకుగాను తే. 16—3—64 దీని మధ్యాహ్నము 4 గంటల వరకు నెల్లిమర్ల పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారిచేగాని, వారిచే అనుమతి పొందినవారిచే గాని, సీలు వేయబడిన టెండర్లు సదరు పంచాయితీ ఆఫీసువద్ద తీసుకొనబడి, అదేరోజున గం. 4—30 లకు హాజరుగానున్న కాంట్రాక్టరుల సమక్షములో తెరువబడును. షరతులు వగైరా వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

1. మజ్జాని పేటలో మేదవరి కల్వర్టు కట్టుటకు
   ఎస్టిమేటు మొత్తం రూ. 2,270
   కట్టవలసిన ధరావత్తు రూ. 115.
2. కొత్తపేటలో 3'×3' ఫోర్ వెంట్సుకల్వర్టు కట్టుటకు
   ఎస్టిమేటు మొత్తం : రూ. 1,500
   కట్టవలసిన ధరావత్తు : రూ. 75
3. పెట్లవారి మంచినీటి నూతికి ప్లాటుఫారం కాలువ, మరియు చిన్న చిన్న మరమ్మత్తులు చేయుటకు
   ఎస్టిమేటు మొత్తం : రూ. 780
   కట్టవలసిన ధరావత్తు : రూ. 40

(సం) వి. సత్యనారాయణ, ఎగ్జిక్యూటివు ఆఫీసరు

ఆంధ్రవిశ్వవిద్యాలయం, వాల్తేరు

రిజిష్టర్డు గ్రాడ్యుయేట్లుగా ఎన్‌రోల్‌మెంట

రాబోవు విద్యా సంవత్సరంలో అనగా 1964 జూలై 1 నుంచి 1965 జూన్ 30 వరకు, జరుగబోవు సెనేట్ ఎన్నికలలో పాల్గొనదలచిన అభ్యర్థులు వారి దరఖాస్తులను నిర్ణీత ఫారములో నిర్ణీత రుసుముతో రిజిష్టర్డు గ్రాడ్యుయేట్లుగా పేర్లు నమోదు చేయించుకొనుటకు రిజిస్ట్రారుకు 30—4—64 మించకుండా చేరునట్లు పంపవలెను. రిజిష్టరులో పేరు నమోదు చేయించుకొని, జీవిత పర్యంతం అందులో వుంచడానికి చెల్లించవలసిన రిజిస్ట్రేషన్ రుసుము రు. 5. రివిజన్ నిమిత్తం గ్రాడ్యుయేట్ల రిజిస్టరు 1—5—64 నుంచి 30—6—64 వరకు మూసివుంచబడును. ఆ కాలములో రుసుము చెల్లించిన వారు 1—7—64 తరువాత చెల్లించినట్లు పరిగణింపబడుదురు. అట్టివారు రాబోవు విద్యా సంవత్సరంలో జరుగు ఎన్నికలలో పాల్గొనుటకు అర్హత కలిగి ఉండరు.

గ్రాడ్యుయేట్ల రిజిష్టరులో పేర్లు నమోదు చేయించుకొనదలచినవారు స్వంత అడ్రెసు వ్రాసి, స్టాంపు అంటించిన కవరు జతపరుస్తూ, దరఖాస్తు పెట్టుకున్నమీదట వారికి ఒకదరఖాస్తు ఫారం సప్లయి చేయబడును.

దరఖాస్తు ఫారములు మొత్తముగా సప్లయి చేయబడవు.

రిజిష్టరులో పేర్లు నమోదైవున్న రిజిష్టర్డు గ్రాడ్యుయేట్లు సదరు కరెంటు రిజిష్టరులో ఎంట్రీల సవరణలకు, అడ్రెసుల మార్పులకు తమ దరఖాస్తులను రిజిస్ట్రారుకు 31—5—64 లోపల చేరునట్లు పంపవలెను.

అదనపు జాబితాతో రిజిష్టర్డు గ్రాడ్యుయేట్ల అచ్చు జాబితా కాపీఖరీదు రు 10. పోస్టేజి రు. 3—25 న. పై. కాపీలు రు. 13—25 న. పై. పంపి, స్పెషల్ ఆఫీసర్, ఏ. యు. ప్రెస్ నుండి పొందవచ్చును.

(అనువదిత)

ఎం. వి. రాజగోపాల్, రిజిస్ట్రారు, యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు, 25—2—64.

రేడియో

ఆదివారం - మార్చి 8
శక 1885 - ఫాల్గుణ 18

మద్రాస్ - ఎ 416.7 మీ-

ఉదయం: 6—45 మంగళగానం, 7—05 మానవు పాట, 7—30 చిత్రగానం, -15 పి. లీల, వి. ఎల్. వేదగిరి: వయొలిన్, ...ధం కృష్ణన్: మృదంగం, మధ్యాహ్నం: 12—30 కీర్తనమాల, 1—00 హిందుస్థానీ గీతం, 1—30 గానమంజరి, 2—25 సి. వి. ...మూర్తి, 3—00 సంగీతరూపకం (తెలుగు) సాయంత్రం: 5—30 ఎస్. ఎస్. బాలనారాయణమూర్తి, 6—00 ఏరావు సంగీతం, —30 పద్మా వరదన్: వీణ, 8—00 ఎస్. వి. బాలనారాయణమూర్తి, 8—55 వివిధ గీతాలు, 9—00 కడయనల్లూర్ ఎస్. వెంకటరమణ్, 9—45 సంగీతామృతం, లాల్గుడి జి. సుబ్రమణ్యన్, లాల్గుడి శ్రీమతి: వయొలిన్ యుగళం.

మద్రాస్ - బి 211.3 మీ

ఉదయం: 6—45 మద్రాస్ ఎ వలె, -00 తె. వా., 7—15 సంగీతమంజరి, -30 జి. ఎస్. దండపాణి: వీణ, 8—15 మద్రాస్ ఎ వలె, మధ్యాహ్నం: 10—45 ఆటలు, నిర్వహణ: సి. నాగేంద్ర ప్రసాద్, -00 వాద్యగోష్ఠి, 1—40 గీత మంజరి, -30 తె. వా., 2—00 మధురగీతం, సాయంత్రం: 6—35 శ్రోతలుకోరిన పాటలు, 7—00 వా., 7—15 క్లారినెట్: నిలయవిద్వాంసుడు, 7—45 మద్రాస్ ఎ వలె, 8—30 ...మ్మ వరదన్: వీణ

నడివామిలో కుళ్ళినశవం

బాపట్లసమీప గ్రామంలో

బాపట్ల, మార్చి 4:— ఇప్పటికి 6 వెళ్ళరంలోగల పూండ్లగ్రామానికి చెందిన శెట్టి సీతారామయ్య (40) అనే అతనిశవం నపూనికి మైలు దూరంలోవున్న అతనిపొలంలో వాములమధ్య శుక్రవారంనాడు దొరికింది. శవం వేడిపోయుంది.

శీపోల్సు అందగా బాపట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ. వీరాస్వామినాయుడు శవంవున్న స్థలానికి పంచాయితీచేశారు. శవం ఏమమచేతియుండుము, ఎడమకాలి వేళ్ళులేవు, శవాన్నిడాక్టరుకు పంపించారు.

విజారించగా చనిపోయినవ్యక్తి గతనెల 23వ న అతని పొలానికి నీళ్ళుపెట్టు కోడానికి వెళ్ళి తిరిగి యింటికి రానట్లు తెలిసింది. శ్రీ డిప్యూటి సూపరింటెండెంటు శ్రీ సి. హరిరావు శవం దొరికిన స్థలానికి వెళ్ళి విచారణజరిపి దర్యాప్తు చేస్తున్నారు. (మ. వి.)

బావుల పథకానికి రు 48 వేలు మంజూరు

-దెందులూరుసమితి-

ఏలూరు, మార్చి 4:— దెందులూరు పంచాయతీసమితి అయిదవ స్థాయీసంఘం సమితి ప్రెసిడెంటు శ్రీ వి. మల్లికార్జునరావు అధ్యక్షతను గతనెల 29 వ తేదీని సమావేశమై పోతునూరులో పాఠశాలభవన నిర్మాణానికి రు 7,500 మంజూరు చేసింది. ముదునూరు, గంగన్నగూడెం, విజయరాయిలలో 'కండక్టన్'ను నిరుమించాలని కూడా సమావేశంలో తీర్మానించారు.

కొత్తబావుల సబ్సిడీస్కీముక్రింద 24 మందికి రు 48,000 లు మంజూరు చేయుబడింది. పోతునూరిలోని రజకులకు రు 2,000 ల ఖర్చుతో శాలను నిర్మించాలని నిర్ణయించారు.

సమావేశానికి జిల్లాపంచాయతీ ఆఫీసర్ శ్రీ కె. వి. కృష్ణారావు, అసిస్టెంట్ ఇంజనీరు శ్రీ వి. మల్లికార్జునరావు, ప్రజాసంబంధ శాఖాధికారి శ్రీ ఎన్. గోపాలకృష్ణమూర్తి, శ్రీ డి. రామదాస్ ప్రభృతులు హాజరయారు.

కుటుంబనియంత్రణ

ధనిక దరిద్ర భేదం లేకుండా సర్వజనులు కుటుంబనియంత్రణ పద్ధతిని అవలంబించాలని, అందువల్ల దేశంలో ఆహారసమస్య పరిష్కారం కాగలదని, దేశం ఆర్థికాభివృద్ధి సాధించగలదని జిల్లాపరిషత్ ఛైర్మన్ శ్రీ ఎ. బాపినీడు ఇక్కడ చెప్పారు.

డాక్టర్ స్వామి రచించిన ''కుటుంబ నియంత్రణ'' గ్రంథాన్ని శ్రీ బాపినీడుకు కృతిసమర్పణ చేసిన సందర్భంలో ఆయన ప్రసంగించారు. ఈ గ్రంథంప్రతి జిల్లాలోని ప్రాథమిక ఉన్నతపాఠశాలలోనూ, కాలేజీలలోనూ లభ్యమయ్యేటందుపాయాలుచేస్తే, గ్రామీణ ప్రజలందరికి 'కుటుంబ నియంత్రణ'గూర్చి తెలుసుకోగల అవకాశం వుంటుందని ఛైర్మన్ అన్నారు.

సభకు కో-ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ కె. సూర్యనారాయణ అధ్యక్షత వహించారు.

శ్రీ ఎ. సోమసుందర్, శ్రీ రాంప్రసాద్ డాక్టరు టి. వెంకటేశ్వరరావు, శ్రీ కె. వెంకటరత్నం, డాక్టర్ స్వామి, శ్రీ బి.వి. నరసింహారావు సభలో పాల్గొన్నారు.

కాలేజీ వార్షికోత్సవం

స్థానిక సి. ఆర్. రెడ్డి కాలేజి వార్షికోత్సవం జిల్లాపరిషత్ ఛైర్మన్ శ్రీ ఎ. బాపినీడు అధ్యక్షతన జరిగింది. ప్రిన్సిపల్ శ్రీ డి. ఎస్. సుబ్రహ్మణ్యం (ఎం. ఎల్. సి.) నివేదిక చదివారు. శ్రీ ఎ. సూర్యనారాయణ ఆమంత్రణోపన్యాసం చేశారు.

విశాఖపట్నం, మార్చి 5:—మాజీ జిల్లా విద్యా శాఖాధికారి, విశాఖ ట్యుటోరియల్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ప్రక్కి వెంకట రమణయ్య మొన్నరాత్రి హృద్రోగంవల్ల మరణించారు.

తిరువూరులో శ్రీ ముళ్ళపూడి వెంకట్రాయ మెమోరియల్ పాలిటెక్నిక్ కాలేజీ వార్షికోత్సవం జరిగినప్పటి చిత్రం

వ్యవసాయానికి అధిక సొమ్ము కేటాయింపు

శాసనమండలిలో సభ్యుల హర్షం

హైదరాబాదు, మార్చి 5:— 1964—65 సంవత్సరపు బడ్జెటులో వ్యవసాయానికి ఎక్కువ సొమ్ము కేటాయించినందుకు శాసనమండలి సభ్యులు పలువురు బడ్జెటుపై మూడవనాటి చర్చలో పాల్గొంటూ నేడు తమ హర్షాన్ని వెలిబుచ్చారు.

వ్యవసాయరంగానికిఎక్కువ సొమ్ము కేటాయిస్తున్నప్పటికీ ఉత్పత్తి తక్కువగా ఉండటానికిగల కారణాలేమిటో విచారించేందుకు శాసన సభ్యులతోనూ, యితరులలోనూ ఒక విచారణ సంఘాన్ని నియమించ వలసిందని శ్రీ టి. వీరభద్రరావు (కాంగ్రెసు) ప్రభుత్వానికి ఒక సూచన చేశారు.

ఈ చర్చలో పాల్గొన్న పలువురు సభ్యులు రాష్ట్రంలో పారిశ్రామి కాభివృద్ధికి అధికతర ప్రాధాన్య మివ్వవలసిన అవసరాన్ని ఉద్ఘాటించారు.

''వ్యవసాయ, పరిశ్రమల అభివృద్ధులు రెండూ ఒకదానిప్రక్క ఒకటి సమంగా, క్రమంగా సాగాలి. పరిశ్రమాభివృద్ధికి తగు సూచనలు చేయడానికి ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించాలి'' అని శ్రీ డి. వి. సుబ్బారెడ్డి సూచించారు.

పరిపాలనలో పెరిగిపోతున్న లంచగొండితనాన్ని, అధికార జాప్యాన్ని పేర్కొని, యీ రెండు జబ్బులను నిర్మూలించు నిమిత్తం అఖిలపక్ష సంఘాన్ని ఏర్పాటు చేయవలసిందని కూడ యీ సభ్యుడు సూచించాడు. దేశంలో స్థానిక సంస్థల కొరకు ప్రత్యేకించి ఫైనాన్షియల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసే విషయాన్ని ప్రభుత్వం ఆలోచించ వలసి వుంటుందని కూడ ఆయన అన్నారు.

సత్యాగ్రహంపట్ల నిరసన

బడ్జెట్ సూచనలలోని సుగుణాలకు, మంచి ధోరణులకు శ్రీ పి. హెచ్. పరశురాం నాయుడు హర్షాన్ని వెలిబుచ్చుతూ ప్రభుత్వం వ్యవసాయానికి ఎక్కువ మొత్తాన్ని కేటాయించినందుకు తమ సంతృప్తిని వెల్లడించారు. శ్రీ నాయుడు ప్రతిపక్షాలు ప్రారంభించిన సత్యాగ్రహ ఉద్యమంపట్ల తమ తీవ్ర నిరసనను తెలియచేస్తూ, శాసనానికి వ్యతిరేకంగా సత్యాగ్రహం చేయడం ప్రజాస్వామిక సంప్రదాయ విరుద్ధ మన్నారు. మైనరు యిరిగేషన్ పనులకు ప్రాధాన్యం యివ్వవలసిన అవసరాన్ని పేర్కొంటూ ప్రభుత్వం సకాలంలో ఋణాలను మంజూరుచేసి, ఎరువులను క్రిమిసంహారక ద్రవ్యాలను రైతులకు పుష్కలంగా సరఫరా చేయవలసి వుంటుందని శ్రీ నాయుడు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఉపాధ్యాయులకు న్యాయం జరగాలి

''ఉపాధ్యాయులకు న్యాయం జరగాలి. ఇద్దరు సభ్యుల సంఘం ఉపాధ్యాయులకు న్యాయం చేయలేదు. విద్యార్థి — ఉపాధ్యాయుల నిష్పత్తి పెరుగుదల, తలబరువు పాఠ్య ప్రణాళికలు అశాస్త్రీయ పరీక్షా విధానం, అసమగ్ర పరికర సామగ్రి,పాఠశాలలకు కావలసిన స్థలాభావం వంటి వానివల్ల దేశంలో విద్యా ప్రమాణాలు నానాటికి అడుగంటిపోతున్నాయి'' 'అని శ్రీరామకృష్ణయ్య అన్నారు. బడ్జెట్ సూచనలలోగాని, ఆర్థిక మంత్రి ప్రసంగంలో గాని త్రిభాషా సూత్ర ప్రసక్తి లేనందుకు ఆయన విచారాన్ని వెలిబుచ్చుతూ, ప్రతి పాఠశాలకు ఒక మేనేజరును నియమించి, ప్రధానోపాధ్యాయుని కార్యభారాన్ని తగ్గించవలసిన అవసరాన్ని ఆయన ఉద్ఘాటించారు. అప్పుడుమాత్రమే ప్రధానోపాధ్యాయుడు తన శక్తిసామర్థ్యాలను పాఠశాలాభివృద్ధికి పూర్తిగా వినియోగించగలడని ఆయన అభిప్రాయపడ్డారు.

ప్రతిపక్షాల సత్యాగ్రహం పట్ల నిరసనను తెలియచేస్తూ గుంటూరు ఆసుపత్రిలో పడకల సంఖ్యను 900 కు పెంచవలసిందని శ్రీ షేక్ గాలిబ్ అన్నారు.

తెలుగు పండితుల జీతాలు

''ప్రాచ్యభాషా పట్టభద్రులగు తెలుగు పండితులను బి. ఇడి., ఎం. ఇడి. ఉపాధ్యాయులతో సమంగాపరిగణించి, వారిజీతాలను పెంచాలి. విద్యా శాఖకు నిరాశాలను తగ్గించడం శోచనీయం. సెకండరీ పాఠశాలలో సమగ్ర పాఠ్య ప్రణాళికను అమలు జరపడంలో ఆలస్యం చేయడం చాలా విచారించవలసిన సంగతి. అన్ని కళాశాలల్లోనూ యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ వారి స్కేళ్లను అమలుపరచాలి''. అని శ్రీ ఎస్.పి.టి.వి. కూర్మాచార్యులు చర్చలో పాల్గొంటూ అన్నారు. మాతృభాషద్వారా విద్యాబోధ జరగాలనే విషయాన్ని ప్రభుత్వం సూత్రప్రాయంగా ఆమోదించి నప్పటికీ, దానిని అమలు జరపడంలో విలంబం జరుగుతున్నందులకు ఆయన తమ విచారాన్ని వెలిబుచ్చారు. విజయనగరం మహారాజావారి సంస్కృత కళాశాలను సంస్కృత విశ్వవిద్యాలయ స్థాయికి పెంచవలసినదని శ్రీ ఆచార్యులవారు కోరారు. ఆయుర్వేద వైద్యాభివృద్ధికి తగు చర్యలు తీసుకోవలసిన అవసరాన్ని కూడ శ్రీ కూర్మాచార్యులవారు తమ ప్రసంగంలో ఉద్ఘాటించారు.

రైతులకు అదనపు వసతి సౌకర్యము కలిగించవలసినదిగా శ్రీ ఇ. లక్ష్మారెడ్డి, శ్రీ వి. సత్యనారాయణగార్లు ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

కొత్తరకం ప్రణాళికలు

ఈ పనులకోసం ఇంతమొత్తం కేటాయించి అని ఆర్థిక ప్రాతిపదికమీద ప్రణాళికలను రూపొందించడంకంటె, యింత వ్యవధిలో యీపనులు జరిగితీరాలి అని లక్ష్య సాధనాత్మకంగా ప్రణాళికలు రచించాలని శ్రీ మధాకరరావు సూచించారు. దేశంలోని యితర రాష్ట్రాలతోపాటు పురోగమించడానికి వీలుగా రాష్ట్రంలో పారిశ్రామికీకరణం శీఘ్రగతిని కొనసాగ వలసిన ఆవశ్యకతను శ్రీ మధాకరరావు పేర్కొన్నారు.

సెకండరీ పాఠశాలాస్థాయివరకు ఆడపిల్లలకు ఉచిత విద్యాసౌకర్యం కలిగించినందుకు శ్రీమతులు లాజరస్, ద్రోణంరాజు లక్ష్మీబాయమ్మగార్లు ప్రభుత్వాన్ని అభినందించారు.

శ్రీ ఇరని లింగయ్య వెనుకబడినజాతులకు గల ప్రత్యేక సదుపాయాలు యింకా కొంతకాలంపాటు యథాపూర్వంగా కొనసాగాలన్నారు.

అదనపు పన్ను రద్దు

శ్రీమతి సూర్యావతి (సి. డి. ఎల్. ఎఫ్.) చర్చలో పాల్గొంటూ యిలా అన్నారు. ''సత్యాగ్రహం జరపడంలో తప్పేమీ లేదు. అదనపు భూమిశిస్తును వెంటనే రద్దుచేయాలి. గ్రామీణ ప్రాంతాలలో అమాయక స్త్రీజనంమీద పోలీసులు చాలా దారుణంగా లాఠీచార్జి చేశారు''.

హైదరాబాద్ నుండి నెలూరు,కడప, అనంతపురాలకుసరాసరి బస్సులు

భీమవరం బస్సువేళలో మార్పు

హైదరాబాదు, మార్చి 5:— హైదరాబాదు నుండి నెల్లూరు, కడప, అనంతపురములకు మార్చి 10 నుండి సరాసరి బస్సులు వేయడంతో మరో మూడు జిల్లా ముఖ్య పట్టణాలకు రాష్ట్ర రాజధానితో సరాసరి రాకపోకల సంబంధం యేర్పడుతుంది. కాగా, నాలుగు జిల్లా ముఖ్య పట్టణాలు తప్ప మిగిలిన అన్ని జిల్లా ముఖ్యపట్టణాలకు హైదరాబాదు నగరంతో సరాసరి బస్సుసర్వీసు సంబంధం ఏర్పడినట్లే.

నెల్లూరు-హైదరాబాదు

నెల్లూరు బస్సు రాత్రి ఎక్స్ప్రెసుగా నడువగలదు. ప్రయాణకాలం 12 గంటల 30 నిముషాలు. బస్సుఛార్జీ రు. 15—00. నెల్లూరు బస్సు నాగార్జునసాగర్, మాచెర్ల, నరసరావుపేట, ఒంగోలు (అరగంట విశ్రాంతి) కావలి మీదుగా నెల్లూరు చేరుతుంది. హైదరాబాదునుండి రాత్రి 9 గంటలకు బయలుదేరిన బస్సు మరునాటి ఉదయం9—30 గంటలకు నెల్లూరుచేరగలదు. నెల్లూరునుండి సాయంత్రం 4—45 కు బయలుదేరినబస్సు, మరునాటి ఉదయం 5—15కు హైదరాబాదు చేరగలదు.

హైదరాబాదునుండి కడప, అనంతపురం బస్సులు పగటి ఎక్స్ప్రెస్సులుగా నడువగలవు. హైదరాబాదునుండి కడపకురూ. 13, హైదరాబాదునుండి అనంతపురానికి రూ. 11—00 చార్జీ అయివున్నది.

కడప-హైదరాబాదు

కడప బస్సు హైదరాబాదులో పగలు 10—30 కు బయలుదేరి రాత్రి 9—30 కు కడప చేరగలదు. ఈ బస్సు కర్నూలు, నంద్యాల, ఆళ్లగడ్డ, మైదుకూరుల మీదుగా ప్రయాణం చేయగలదు. కడపలో ఉదయం 7—30 కు బయలుదేరిన బస్సు సాయంత్రం 6—30 కు హైదరాబాదుకు చేరగలదు.

అనంతపురం-హైదరాబాదు

అనంతపురం బస్సు హైదరాబాదులో మధ్యాహ్నం 12 గంటలకు బయలుదేరి కర్నూల్, డోన్, గుత్తిల మీదుగా రాత్రి 9—40 కు అనంతపురం చేరగలదు. అనంతపురంలో ఉదయం 6 గంటలకు బయలుదేరిన బస్సు సాయంత్రం 3—40 కు హైదరాబాదు చేరగలదు.

భీమవరం-హైదరాబాదు

ప్రస్తుతం విజయవాడ, నిజామాబాదుల మధ్య నడుస్తున్న డీలక్సు బస్సు మార్చి 10 వ తేదీనుండి ప్రయాణీకులసౌకర్యార్థం విజయవాడ హైదరాబాదు బస్సుగా నడపడానికి ఆర్. టి. సి. నిశ్చయించింది. హైదరాబాదు—భీమవరం బస్సు హైదరాబాదులో ఉదయం 6—30 కు (2 గంటలు ముందుగా) బయలుదేరి సాయంత్రం 5—20 కు భీమవరం చేరగలదు.

హైదరాబాదు—తాడేపల్లిగూడెంబస్సు యిక నుండి హైదరాబాదు ఏలూరుల మధ్యనే నడుస్తుంది. హైదరాబాదులో ఉదయం 10—30 కు బయలుదేరిన బస్సు రాత్రి 7 గంటలకు ఏలూరు చేరుకోగలదు. ఏలూరులో ఉదయం 9 గంటలకు బయలుదేరిన బస్సు సాయంత్రం 5—30 కు హైదరాబాదు చేరగలదు.

నరసాపురం - హైదరాబాదు

ఏలూరు — తిరుపతి రాత్రి ఎక్స్ప్రెస్ సర్వీసును ఆర్. టి. సి. వారు రేపటినుండి నరసాపురం వరకు పొడిగించారు. నరసాపురంలో సాయంత్రం3—30కుబయలుదేరినబస్సు మరునాటిఉదయం7—15కు తిరుపతి చేరుకోగలదు. రాత్రి 7—30 తిరుపతిలో బయలుదేరిన బస్సు మరునాటిఉదయం 11 గంటలకు నరసాపురం చేరగలదు.ఈ బస్సు పాలకొల్లు, మారుటేరు, పెనుగొండలమీదుగా ప్రయాణం చేయగలదు. నరసాపురంనుండి తిరుపతికి బస్సుఛార్జీ రూ. 17—40.

జన్మస్థానంలో శ్రీ నాగేశ్వరరావుకు సన్మానం

గుడివాడ, మార్చి 4:— అమెరికా ప్రభుత్వం ఆహ్వానముపై శ్రీ అక్కినేని నాగేశ్వరరావు అమెరికా తదితరదేశాలలో పర్యటించడానికి వెడుతున్న సందర్భంలో వెంకటరాఘవపురం, రామాపురం, తుమ్మలపల్లి, వెన్ననపూడి, పెదపరివాడ, కుదరవల్లి, అరిపిరాల మున్నగు గ్రామ ప్రజలు ఆయనకు సన్మానం చేశారు.

ఈ సందర్భంగా వెన్ననపూడిజిల్లా పరిషత్ హైస్కూలులో శ్రీ కాజ వెంకట్రామయ్య అధ్యక్షతను సభజరిగింది.

శ్రీ యర్రోజు మాధవాచార్యులు సభను ప్రారంభిస్తూ తనస్వగ్రామం రామాపురం పరిసరాలలో ఆడుతూ పాడుతూ తిరిగిన నాగేశ్వరరావు ఆంధ్రప్రదేశ్, అఖిలభారతమేకాక ఖండాంతరాలలోకూడ ఆంధ్ర కళావైభవాన్ని చాటడానికి వెడుతున్నాడంటే చాలాసంతోషించతగ్గ విషయమనీ రాష్ట్రపతి మొదలు అఖిల ప్రజానీకంచేసిన సన్మానాల కంటె, స్వస్థానములో జరుగుతున్న యీసన్మానం చాల విశిష్టమైనదని అన్నారు.

శ్రీయుతులు గూడపాటి వీరప్రసాదరావు,కాకరాలశేషగిరిరావు,కావల్లి రాఘవరాజు, అట్లూరి సీతారామదాసు, కొప్పాక కృష్ణదాసు, అళ్ల ఈశ్వరరావు, యలమంచిలి వెంకటేశ్వరరావు, చెరుకూరి వెంకటేశ్వరరావు, శ్రీ నాగేశ్వరరావు దంపతులకు సన్మానపత్రాలు సమర్పించారు.

శ్రీయుతులు కోడూరు అచ్చయ్య, దురుసేటి వెంకట రామాచార్యులు, దుగ్గిరాల బలరామకృష్ణయ్య ప్రసంగిస్తూ శ్రీ నాగేశ్వరరావు ఖండాంతరాలలో మనదేశకీర్తి ప్రతిష్ఠలను పెంపొందించగల రన్నారు.

ఏనుగునెక్కి, కనకాభిషేకాలు చేయించుకొన్న వాటికంటే, తాను చిన్నతనంలో తిరుగాడిన చోట, మిత్రులు, బంధువులు, ఆత్మీయులు జరిపిన యీసన్మానం తనకు ఎంతో తృప్తిని ఆనందాన్ని చేకూర్చుచున్నదనీ, ఇది సన్మానంగా కాక, ఆశీర్వాదంగా స్వీకరించి, తాము తెలుగు నటుల ప్రతినిధిగా అమెరికాలో 60 రోజులు తదితర దేశాలలో 30 రోజులు పర్యటించగలనని కృతజ్ఞతా పూర్వకంగా శ్రీ నాగేశ్వరరావు వచించారు. (మ. వి.)

మచిలీపట్నంలో మెహెర్ బాబా జన్మదినోత్సవం

బందరు, మార్చి 3:— అవతార్ మెహెర్బాబా 70వ జన్మ దినోత్సవం బందరు మెహెర్ సెంటర్ యాజమాన్యాన, మెహెర్ పార్కులో ఆరు రోజులు జరిగింది. నగరసంకీర్తన, రథోత్సవం, పేదలకు అన్నదానం, ఉపన్యాసాలు, పాట కచేరిలు, భరత నాట్యము, హరికథలు,నాటకములు, పూజ భజనలు ఏర్పాటుచేయించబడినవి.

సన్నరకాల నూలుపై ఎక్సైజ్ పన్ను హెచ్చింపు

కేంద్రనిర్ణయంపై శ్రీ రమాకాంతరావు విమర్శ

హైదరాబాద్, మార్చి 5:— సన్నరకాల నూలుపై నూరు శాతం ఎక్సైజ్ పన్నును విధించాలని కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో చేసినప్రతిపాదనను రాజమండ్రి సహకార నూలు మిల్లు అధ్యక్షుడు, శాసన మండలి సభ్యుడు, అయిన శ్రీ దామెర్ల రమాకాంతారావు తీవ్రంగా విమర్శించారు.

ఈ పరిశ్రమ నిలబడటానికి కేంద్ర ప్రభుత్వం అప్పుడప్పుడుఆర్థిక సహాయం చేస్తున్నదనీ ఇప్పుడు ఇలాంటి నిర్ణయం చేయడం ఆశ్చర్యం కలిగించినదనీ శ్రీ రమాకాంతరావు ఈ సందర్భంలో చేసిన ఒక ప్రకటనలో అన్నారు.

చేనేత వారోత్సవాలు ప్రారంభించిన రోజునే ఈ నిర్ణయం వెలువడటం పెద్ద పిడుగు పడినట్లు అయిందని ఆయన అన్నారు.

ప్రముఖతార సావిత్రికి సన్మాన సన్నాహాలు

హైదరాబాద్,మార్చి 6:—ప్రముఖ సినీనటి శ్రీమతి సావిత్రీగణేశ్కు ఈ నెల 10వ తేదీన సుమారు 40 సంస్థల తరఫున రవీంద్ర భారతిలో సన్మానం జరుగుతుంది.

ఈ సంస్థలలో చాలావరకు మహిళల నిర్వహించేవి.

ఆనాటి సన్మాన సభకు శ్రీమతి రాజకుమారి శ్రీనగేశ్ అధ్యక్షత వహిస్తారు.

ప్రముఖనటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు ప్రారంభోత్సవంచేస్తారు. పద్మశ్రీ స్థానం నరసింహారావు శ్రీమతి సావిత్రికి 'నట శిరోమణి' బిరుదమిచ్చి సత్కరిస్తారు.

ఈ సన్మానం నిర్వహించే ఆహ్వానసంఘానికి రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి అధ్యక్షురాలుగా వున్నారు.

గుడివాడ కళాశాలలో 'ఒథెలో' నాటకప్రదర్శనం

గుడివాడ, మార్చి 4:— గుడివాడ శ్రీ అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో, ఆంధ్రసంగీత నాటక అకాడమీ, ఆంధ్రనాటకకళా పరిషత్తులచే నిర్వహింపబడుతున్న శిక్షణ తరగతులలో పాల్గొంటున్నవారు షేక్స్పియర్ ఒథెల్లో నాటకం ప్రదర్శించారు. డెస్డిమోనా, ఒథెల్లో, ఇయాగో పాత్రధారులు, శ్రీ పిరిపాటి నాగేశ్వరరావు, శ్రీ పిల్లలమర్రి మధుసూదనశర్మ, శ్రీ మోటూరు సుభాష్ చంద్రబోసు సామర్థ్యంతో నటించారు. నటులకు ప్రిన్సిపాల్ శ్రీ ఎ. యస్. త్యాగరాజ నటరాజ పతకాలను బహూకరించారు.

Sualin
సువాలిన్
దగ్గులు, జలుబులు
రొమ్ము పడిశములకు
Hamdard ఢిల్లీ—కాన్పూరు—పాట్నా

పూర్తిగా నమ్మదగిన జనతా
JANTA TORCH

ఎల్. ఐ. సి.
హెచ్చు
బోనసు
ప్రకటించడంతో...
నేడే
భీమా చేయండి...
క్రొత్త బోనసు రేట్లు:
పూర్తి జీవిత బీమాలు:
రు. 17.50 సాలుకి వెయ్యికి
ఎండోమెంటు బీమాలు:
రు. 14.00 సాలుకి వెయ్యికి
......మీరు జీవిత బీమా పట్టా తీసుకుందుకి ఆలోచిస్తూ వుంటే—ఆ పని నేడే చెయ్యండి. ఎందువల్లనంటే,
1964 మార్చి 31 తేదీలోగా లాభాలతోగల పట్టా తీసుకుంటే మరుసటి మదింపు సమయానికి 1963 ఏప్రిల్ 1 నుండి 1964 మార్చి 31 తేదీకి గల కాలానికి పూర్తి సంవత్సరం బోనసు వస్తుంది మీకు.
మీరు నేడే నిశ్చయించుకోవడం వల్ల, మీరు
● బోనసు ప్రయోజనాన్ని పొందుతారు
● వెంటనే మీ కుటుంబ భవిష్యత్తును కుదుట పరుస్తారు.
● ఎల్.ఐ.సి. పురోగతిలో భాగస్వాములౌతారు
1964 మార్చి 31 తేదీలోగా జీవిత బీమా పట్టా తీసుకోండి.
వెంటనే మీ ప్రతిపాదనను యివ్వడం వల్ల ఆఖరి క్షణం రద్దీని తప్పించుకొంటారు. పైగా సకాలంలో పట్టా జారీ అవుతుంది.
లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
ASP/LIC/SP/45 TEL

కాల గమనంతో శ్రేష్ఠత చేకూరుతుంది
■ పరిపూర్ణత మందగమని ■ ఒక శతాబ్దానికి పూర్వం—తలపాగా పురుషుల గౌరవానికి చిహ్నమైనప్పుడు, స్త్రీల వినమ్రతకు వారి మేలి ముసుగే చిహ్నమైన రోజుల్లో, జన్మించాయి ఫిన్‌లేవారి వస్త్రాలు ■ కాలం గతించింది, అభిరుచులు మారాయి. కాని ఫిన్‌లే వస్త్రాల నాణ్యత మాత్రం మారక ఉన్నతంగానే వుంది. ■ శ్రేష్ఠత అంతం లేనిది.
ఫిన్‌లే — సాంప్రదాయంలో శిద్ధహస్తులు.
ది ఫిన్‌లే గ్రూప్ ఆఫ్ మిల్స్

పండిత డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం ప్రైవేట్ లిమిటెడ్ మదరాసు-17

ఆంధ్రప్రభ, విజయవాడ ప్రకటన

విశాఖపట్టణం—1, నం 17—12మెయిన్ రోడు వుండలి వా ఏజెంటు శ్రీ ఏ. నరసింగరావు తమిళ దిన పత్రిక 'దినమణి'కి కూడ అధికారం పొందిన ఏజెంటుగా ఉన్నాడు. చందాదారులుగా చేరదలచినవారు ఆయనను కలుసు కొనవచ్చును.

పర్క్యులేషన్ మేనేజరు



ఛాతీ మరియు గొంతుగ నొప్పికి పెప్స్‌ను మీరు ఉనుకొండి

పెప్సును చప్పరించి, నొప్పిని నివారించే వర్ణను జరుపునట్టి అంతరి శమనకరమైన ఆవిరులను పొందండి. అవి గొంతుగ నొప్పి, బ్రాంకైటిస్ దగ్గు మరియు జలుబును గలిగించే క్రిములను చంపుటకు సహాయపడును. పెప్స్ త్వరగా నివారణను గలిగించును.

ఇందులో హానికరమైన ఓషధులు లేవు. పిల్లలకు సురక్షితంగా ఇవ్వవచ్చును. బ్రాంకైటిస్, గొంతుగ నొప్పి, పడిశెము, అధిక కఫము, జలుబులు మరియు దగ్గులను త్వరగానివారించును. మంచి వ్యాపారులందరివద్ద అమ్మబడును.

సిలు-ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.

ఆంధ్రప్రదేశ్‌కు సోల్ డిస్ట్రిబ్యూటర్లు: మెస్సర్స్, వినోద్ అండ్ కంపెనీ, హైదరాబాదు—12.

బొకారో ప్రాజెక్టుకు యంత్రపరికరాల సరఫరా సమస్య

రష్యానుండి స్పష్టమైన ప్రతిపాదన రాలేదని మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 5:— బొకారో ఉక్కు కర్మాగారానికి అవసరమైన ముఖ్యయంత్రపరికరాలలో ఎక్కువభాగం తానుసరఫరా చేయుగలనని తెలుపుతూ సోవియెట్ యూనియన్‌నుంచి ఎట్టి నిర్దిష్టమైన సమాచారం-రాలేదని, ఉక్కు, గనుల, భారీఇంజనీరింగ్ వ్యవహారాలమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు.

బొకారో ప్రాజెక్టువిషయమై అమెరికా కోపర్స్ సంస్థనుండి కూడా ఎట్టి ప్రతిపాదన అందలేదని మంత్రి తెలియజేశారు. శ్రీ అర్జున్ అరోరాఅడిగిన ప్రశ్నకుమంత్రిసమాధానంఇచ్చారు.

భారతీయసంస్థ అయిన దస్తూర్ అండ్ కంపెనీతో బొకారో ప్రాజెక్టువ్యవహారం కుదుర్చు కంపెనీతో బొకారో ప్రాజెక్టు వ్యవహారం కుదురు కోటంలో ఆలస్యం ఎందుకవుతున్నదని ప్రశ్నించగా అందుకు శ్రీ సుబ్రహ్మణ్యం, ఈ విషయమై సంప్రతింపులు జరుగుతున్నవని తెలియజేశారు.

— ప్రాజెక్టుకు అవసరమైన యంత్రపరికరాలన్నీ దేశంలో లభ్యంకావని, కొన్ని దిగుమతి చేసుకోవలసి ఉంటుందని మంత్రి అన్నారు.

కలకత్తాలో బియ్యంధరలు

ఒరిస్సా, పశ్చిమబెంగాల్ ప్రభుత్వాల నిర్ణయం

భువనేశ్వర్, మార్చి 5:— ఒరిస్సా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో మామూలుగా ఉత్పత్తి అయ్యే బియ్యం ధరలమధ్య వున్న వ్యత్యాసాన్ని తొలగించడానికి ఉభయ ప్రభుత్వాలూ నిర్ణయించాయి.

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి.సి. సేన్, ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిరేన్‌మిత్రాలు నిన్న ఉదయం ఈ సందర్భంలో సమావేశమైనారు.

గోరఖ్‌పూర్‌వద్ద ఘర్షణలలో ఇరువురి మరణం

గోరఖ్‌పూర్, మార్చి 5:—మెన్‌దవాల్‌పోలీసు సర్కిల్‌లోని పాఖాభిత్వా గ్రామంలో ఇటీవల రెండు మతాలకు చెందిన ప్రజలకు మధ్యజరిగిన కొట్లాటలలో ఇద్దరు మరణించారని, పలువురు గాయ పడ్డారని నిన్న ఇక్కడ తెలిసింది.

ఈ అల్లరుల సందర్భంగా కొన్ని ఇళ్ళను దోచుకుని, తగులబెట్టారని కూడా తెలుస్తున్నది.

ఇంతవరకు 70 మందిని అరెస్టు చేశారు. శాంతి భద్రతలకై రెండు పోలీసు దళాలను అక్కడ వుంచారు.

"గుత్త సంస్థలపై తీవ్ర చర్యలు అవసరం"

లోకసభలో పలువురు సభ్యుల సూచన: పన్నుల ప్రతిపాదనలకు తారకేశ్వరి సమర్థన

న్యూఢిల్లీ, మార్చి 6:— దేశంలో గుత్తసంస్థల పలుకుబడిని, సంపద కేంద్రీకరణను నిర్మూలించడానికి గట్టి చర్యలు తీసుకోవాలని నిన్న లోకసభలో బడ్జెట్‌పై చర్చలో పాల్గొన్న సభ్యులు సూచించారు.

సభ్యుల ప్రసంగాల అనంతరం ఆర్థికశాఖ డిప్యూటీమంత్రి శ్రీమతి తారకేశ్వరిసిన్హా మాట్లాడుతూ కొత్తపన్నుల ప్రతిపాదనలను సమర్థించారు.

కోలారువద్ద కొత్తగా టంకశాలను, భారీ పట్టి ప్రత్యేక యంత్ర పరికరాల ఫ్యాక్టరీని స్థాపించడానికి నిర్ణయించినట్లు శ్రీమతి తారకేశ్వరీ సిన్హా ఈ సందర్భంలో వెల్లడిచేశారు. కోలారు బంగారు గనులలో రిట్రెంచిమెంటు ఫలితంగా పనులనుండి తొలగించబడే వేయి మంది కార్మికులకు ఈ ఫ్యాక్టరీలలో ఉపాధి కల్పిస్తారు.

గుత్తసంస్థల పలుకుబడిని, సంపద కేంద్రీకరణను నిర్మూలించాలని నిన్న గట్టిగా వాదించిన వారిలో మాజీ మంత్రి శ్రీ కె. డి. మాలవీయా, సోషలిస్టు నాయకుడు శ్రీ రామమనోహర్ లోహియా, డి. యమ్. కె. ప్రతినిధి శ్రీ కె. మనోహరన్ వున్నారు.

శ్రీ మాలవీయా ప్రసంగిస్తూ, వర్తక రంగం మొదలుకొని అగ్గిపెట్టెల వరకు అన్ని పరిశ్రమలలోను గుత్తసంస్థల కంట్రోలుపెరుగుతున్నదని,విమర్శించారు. భారతీయగుత్త పెట్టుబడిదారులు 'అంతర్జాతీయ పెట్టుబడిదారులతో కలసి, దేశంలో ప్రత్యామ్నాయ ప్రభుత్వంవలె వ్యవహరించేవిధంగా తమ పలుకుబడిని పెంపొందించుకుంటున్నారని పేర్కొన్నారు.

నూతన బడ్జెట్‌లో భువనేశ్వర్ కాంగ్రెసు మహాసభ ఆశయాలు ప్రతిఫలించలేదని, వ్యవసాయరంగానికి ఇవ్వవలసిన ప్రాధాన్యత ఇవ్వలేదని శ్రీ మాలవీయా విమర్శించారు.

ప్రస్తుతం వున్న లోపాలను తొలగించి వచ్చే కొద్ది నెలలలో తిరిగి సవరించిన బడ్జెట్‌ను పార్లమెంటుకు సమర్పించాలని శ్రీ మాలవీయా సూచించారు. పారిశ్రామికరంగానికి బడ్జెట్ ప్రాధాన్యం ఇవ్వబడిందని, ఏవిధంగా చూసినప్పటికీ ఇది సోషలిస్టు బడ్జెట్ కానేరదని శ్రీ మాలవీయా స్పష్టంచేశారు. ప్రభుత్వ రంగంలోని పరిశ్రమలు లాభసాటిగా వుండడం లేదని ఆర్థిక మంత్రి చేసిన విమర్శను ప్రస్తావించి, ముఖ్యమైన వినియోగ వస్తువుల పరిశ్రమలను ప్రభుత్వరంగంలో చేర్చినప్పుడు లాభసాటిగా నిర్వహించడానికి వీలుండగలదని అన్నారు.

భారతీయ గుత్తపెట్టుబడిదారులు 'విదేశ పెట్టుబడిదారులతో' చేతులు కలిపి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమ పలుకుబడితో 'ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని' రూపొందించుకొంటున్నారని శ్రీ మాలవీయా విమర్శించారు. గుత్తపెట్టుబడి సంస్థల ప్రభావాన్ని అరికట్టడానికి తీవ్రచర్యలు అవసరమని ఆయన అన్నారు.

సోషలిస్టునాయకుడు శ్రీ రామమనోహర లోహియా ప్రసంగిస్తూ జాతీయసంపదలో ఎవరికి దొరికినది వారు కొల్లగొట్టడానికి అవకాశం కల్పించినందుకు ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ఒకవైపు గుత్తసంస్థల పలుకుబడి పెరుగుతూ వున్న సమయంలోనే 27 కోట్ల ప్రజలు రోజుకు మూడున్నర అణాల ఆదాయంతో జీవిస్తున్నారని పేర్కొన్నారు.

పెట్టుబడిదారులతో పరిష్వైన మంత్రులు

అధికోత్పత్తిసాధనకు అవసరమైన పరిస్థితిని దేశంలో ప్రభుత్వం కల్పించలేకపోయిందని, పెట్టుబడిదారులతో మంత్రులతోసహా రాజకీయ నాయకులు అందరు చేతులు కలిపినందున, దేశంలో అవినీతి పెచ్చు పెరుగుతున్నదని విమర్శించారు.

హోంమంత్రి శ్రీ నందా తన బంధువులలో ఒకరిని ముఖ్యమైన పదవిలో నియమించారని శ్రీ లోహియా చేసిన ఆరోపణపై కాంగ్రెస్ సభ్యులు అసమ్మతి తెలిపారు. 27 కోట్ల ప్రజలు రోజుకు మూడున్నర అణాల ఆదాయంతో జీవిస్తున్నారని వెనుక ఒకసారి చేసిన ఆరోపణలను పునరుద్ఘాటించారు. ప్రభుత్వ రంగంలో వ్యయ కర్తవ్యాన్ని ప్రోత్సహించాలని, అధిక ధరార్జనను అరికట్టాలని శ్రీ లోహియా సూచించారు.

డి. యమ్. కె. సభ్యుడు శ్రీ మనోహరన్ మాట్లాడుతూ, గుత్త సంస్థల నిర్మూలనకై నియమించనున్న దర్యాప్తు సంఘం వెనుకటి సంఘాలకంటె చేయగలిగినది ఏమీ వుండదని అన్నారు. వ్యవసాయ రంగాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని, శ్రీ మనోహరన్ విమర్శించారు.

ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రతిపాదనలను కాంగ్రెస్ సభ్యులు చాలమంది సమర్థించారు. శ్రీ డి. బసుమతారి, శ్రీమతి యశోదారెడ్డి, విజయనగరం మహారాజకుమార్ మొదలైన కాంగ్రెస్ సభ్యులు ప్రసంగించారు. బడ్జెట్‌లో సోషలిస్టు లక్షణాలు లేవన్న ప్రతిపక్ష సభ్యుల వాదనలను కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఆర్. యస్. పాండే ఖండించారు.

చర్చలో జోక్యం కలిగించుకొని శ్రీమతి తారకేశ్వరి సిన్హా ప్రసంగిస్తూ కొన్ని ప్రధానమైన పరిశ్రమలకు ఆర్థిక మంత్రి సౌకర్యాలు కల్పించారని పేర్కొన్నారు. కంపెనీలపై పన్నుల విధానంలో చేసిన మార్పులు మొత్తంమీద పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడగలవని కొత్త పన్నుల ప్రతిపాదనల ఫలితంగా పరిశ్రమలు తమ నిధులను పెట్టుబడిగా పెట్టుకోడానికి ఎక్కువ అవకాశాలు వుండగలవని అన్నారు.

సంపద పన్ను, ఖర్చుపన్ను విధించడంవల్ల ఎక్కువ ఆదాయం గల వర్గాలవారు దుబారా చేయడానికి అవకాశాలు తగ్గగలవని అన్నారు.

అత్యవసర వస్తువులపై పన్నులు విధించకపోవడంవల్ల సామాన్య ప్రజలకు సంతృప్తి కలిగించగలదని శ్రీమతి తారకేశ్వరి సిన్హా అన్నారు. తూర్పు పాకిస్తాన్ నుండి వచ్చిన శరణార్థులకు పునరావాస సౌకర్యాలు కల్పించవలసిన బాధ్యత కేంద్రంపై కలదని వివరించారు.

గుత్తసంస్థలకు అనుకూలమైన బడ్జెట్

శ్రీ కృష్ణమాచారి బడ్జెట్ గుత్త సంస్థలకు అనుకూలమని, బడ్జెట్‌ను బలపరచేవారు గుత్త సంస్థలను సమర్థించేవారు తప్ప మరెవరు కాదని బెంగాల్ ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ యన్. సి. చటర్జీ తీవ్రంగా విమర్శించారు. బడ్జెట్ మొత్తంమీద సంతృప్తికరంగా లేదని, తూర్పు పాకిస్తాన్‌లో నరకయాతనకు గురి అయి భారతదేశానికి వచ్చిన మైనారిటీవర్గాల ప్రజల దుస్థితి గురించి బడ్జెట్‌లో ప్రస్తావన లేదని అన్నారు.

ఢాకాలో అనుమతిపత్రాల నిమిత్తం క్యూలో నిలబడిన మైనారిటీ వర్గాల ప్రజలను భారత డిప్యూటీ కమీషనర్ కార్యాలయోద్యోగులు అవమానపరుస్తున్నారని అనుమతి పత్రాల నిమిత్తం చివరకు లంచాలను కూడా ఇవ్వవలసివస్తున్నదని పేర్కొన్నారు.

తూర్పు పాకిస్తాన్ శరణార్థుల దుస్థితిని వర్ణించినప్పుడు శ్రీ యస్. సి. చటర్జీ కంఠం ఆవేదనతో వణికిపోయింది. పాకిస్తాన్ ఏనాడో ఉల్లంఘించిన నెహ్రూ లియాకత్ అలీఖాన్ ఒడంబడికను రద్దుచేయాలని ఆయన సూచించారు.

శ్రీమతి యశోదారెడ్డి (ఆంధ్ర) ప్రసంగిస్తూ కిరోసిన్, అగ్గిపెట్టెలు, ఇతర నిత్యజీవితావసర వస్తువులపై ఎక్సైజ్ సుంకాలను తగ్గించివుంటే బాగుండేదని అన్నారు. అక్రాధికారులు వినియోగిస్తున్న కార్లపై సుంకాలు తగ్గించడాన్ని ఆమె వ్యతిరేకించారు. బ్లాక్‌మార్కెట్ వర్తకులపై కఠిన చర్యలు అవసరమని విజ్ఞప్తి చేశారు.

విజయనగరం మహారాజ కుమార్ (ఆంధ్ర) మాట్లాడుతూ శ్రీ టి. టి. కె. బడ్జెట్ బాగున్నదని ప్రశంసించారు. దేశానికి పాకిస్తాన్, చైనాల నుండి వున్న ప్రమాదాన్ని ప్రస్తావించి, ప్రజల శరీరదార్ఢ్యం పెంపొందించడానికి అవసరమైన చర్యలను తీసుకొనుటలో వెనుకాడరాదని సూచించారు.

సంస్కృత సాహిత్య సంపదను ప్రపంచానికి అందించాలి

బీహార్ గవర్నరు శ్రీ అనంతశయనం అయ్యంగార్ అభిభాషణ

హజరీబాగ్, మార్చి 5:—మానవ విజ్ఞానపు ప్రతిరంగంలో కాలానికి సంస్కృత సాహిత్య సంపదను వివిధ భారతీయ, ప్రపంచ భాషలలోకి అనువదించి ప్రపంచానికి అందివ్వడమే దేశంలోని సంస్కృత పండితుల ముఖ్యవిధి అని బీహార్ గవర్నరు శ్రీ అనంతశయనం అయ్యంగార్ నిన్న ఇక్కడ ఉద్ఘాటించారు.

సంస్కృత ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల గోష్ఠిని ఆయన ప్రారంభిస్తూ 'దాదాపు ప్రపంచంలోని ప్రతి దేశంలోకూడా సంస్కృతాన్ని అభ్యసించాలనే కాంక్ష వున్నది. కనుక మనం విదేశాలలో విశ్వ విద్యాలయాలు, కళాశాలలలో సంస్కృత శాఖలను నిర్వహించడానికి సులభంగా సంస్కృతభాషా పండితులను పంపవచ్చు' అన్నారు.

పలువురు విద్యార్థులను ఆకర్షించడానికి సంస్కృత సాహిత్యబోధనలో తేలిక విధానాలను చేపట్టాలని, సంస్కృతాన్ని వ్యాప్తం చేయుడానికి ఇట్టి గోష్ఠులు కృషి చేయాలని, బీహార్ ప్రభుత్వానికి ఇతర ఉపాధ్యాయుల పట్లవలెనే సంస్కృత భాషోపాధ్యాయుల సంక్షేమం పట్లకూడా ఆసక్తి వున్నదని శ్రీ అయ్యంగార్ చెప్పారు.

మాజీ సంస్థానాధీశుల ఆస్తుల నిర్వహణ

త్వరలోనే లోకసభలో బిలు ప్రతిపాదన

న్యూఢిల్లీ, మార్చి 5:—ఏవోకొన్ని కారణాలచేత తమ ఆస్తులను నిర్వహించుకోలేని మాజీ సంస్థానాధీశులను స్వాధీనంచేసుకునేందుకు ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశంలో ఒక కోర్టును గాని, కోర్టు ఆవ్ వార్డ్సును గాని ఏర్పాటుచేసేందుకు వీలు కలుగ చేసే బిల్లును ప్రవేశపెట్టాలనినిర్ణయించబడింది.

మనదేశంలో మాజీసంస్థానాలకు చెందినవారు ఇంకా 300 మంది వున్నారు.

ఈ బిల్లును అనుసరించి మాజీ సంస్థానాధిపతి మైనరుగా వుంటే ఆతని ఎస్టేటును కోర్టు ఆవ్ వార్డ్సు స్వాధీనం చేసుకునే అవకాశం వుంది.

దేశంలో కార్మికచట్టాల అమలు

కేంద్రమంత్రి శ్రీ సం. జీవయ్య వివరణ

న్యూఢిల్లీ, మార్చి 5:—మొత్తంమీద దేశంలోని ప్రైవేట్ పబ్లిక్‌రంగాలలో కార్మికచట్టాలు అమలుజరుగుతున్నాయని, వాటి అమలునుపర్యవేక్షించడానికి వివిధస్థాయిలలో త్రైపాక్షిక యంత్రాంగం వుందని కార్మిక, ఉద్యోగ శాఖల కేంద్రమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నిన్న ఇక్కడ ఉద్ఘాటించారు.

హాంగ్‌కాంగ్, ఇండోనేసియా, జపాన్, మలేసియా, ఫిలిప్పైన్స్ దేశాలకు చెందిన ట్రేడ్ యూనియన్ విద్యార్థులు శ్రీ సంజీవయ్య సందర్శించగా ఆయన పైవిధంగా అన్నారు. అంతర్జాతీయ స్వేచ్ఛా కార్మిక సంఘాల సమాఖ్య నిర్వహిస్తున్న శిక్షణ కోర్సులో పాల్గొనడానికి వీరు వచ్చారు.

భారీపరిశ్రమలసంస్థలలో ఒకటికన్నా ఎక్కువ ట్రేడ్ యూనియన్‌లు వుండటం మంచిదని, ఇందువల్ల వివిధకార్మిక సంఘాల నాయకులశక్తిని కార్మికులు నిర్ణయించగలరని శ్రీ సంజీవయ్య అన్నారు.

ఉపమంత్రి శ్రీ పి. ఆర్. పట్టాభిరామన్ మాట్లాడుతూ నిరుద్యోగనిర్మూలనకుప్రభుత్వం పెక్కుపథకాలను చేపట్టిందని అన్నారు.

మద్రాసులో పాముకాటు మందు ఉత్పత్తి

రెండేళ్ళలో ప్రారంభమవుతుందని అసెంబ్లీలో ఆరోగ్యమంత్రి వెల్లడి

మద్రాసు, మార్చి 5:— పాము కాటుకు మందును తయారుచేసే ఒక పరిశోధనాలయాన్ని నిర్మించే పథకాన్ని మద్రాసుప్రభుత్వం రూపొందించిందని ఆరోగ్యమంత్రి శ్రీ జోతి వెంకటాచలం నిన్న శాసనసభలో చెప్పారు.

ఈ మందును తయారుచేసే లేబొరేటరీకి గిండిలోని కింగ్ ఇన్‌స్టిట్యూట్ ఆవరణలో భవనాల నిర్మాణాన్ని ప్రభుత్వం ఆమోదించిందని, అవసరమైన ఉద్యోగాలను కూడా మంజూరు చేయడం జరిగిందని, రెండేళ్ళలోపల పాము కాటుమందు ఉత్పత్తి ప్రారంభమవుతుందని కూడా ఆయన వివరించారు.

భారతీయభాషలలో శ్రీ సుబ్రహ్మణ్య భారతి రచనల ప్రచురణ

న్యూఢిల్లీ, మార్చి 5:— ప్రముఖ కవి శ్రీ సుబ్రహ్మణ్యం భారతి పద్యాల సంకలనాన్ని తమిళ, తెలుగు, కన్నడ, మలయాళ భాషలలో సాహిత్య అకాడమీ ప్రచురించిందని కేంద్ర విద్యా మంత్రి శ్రీ యం. సి. ఛాగ్లా నిన్న లోకసభలో చెప్పారు.

హిందీ అనువాదం కూడా ప్రచురణకు సిద్ధంగా వుందని, ఎన్నిక చేసిన కొన్ని పద్యాలను ఇతర భారతీయ భాషలలోకి కూడా అనువదింప చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని కూడా ఆయన అన్నారు.

బ్రిటిష్ ప్రజల దంత ధావనపు అలవాటు

లండన్, మార్చి 5:— బ్రిటన్‌లో ప్రజలు సగటున వారానికి రెండు మూడుసార్లు మాత్రమే పళ్ళుతోముకుంటారని టూత్‌పేస్ట్ ఉత్పత్తిదారులు నిన్న ఇక్కడ వెల్లడించారు.

టూత్‌పేస్టుమీద ప్రస్తుతంవున్న 25 శాతం కొనుగోలుపన్నును రద్దుచేస్తే బ్రిటిష్ ప్రజలు మరికొన్నిసార్లు ఎక్కువగా పళ్ళుతోముకోగలరని లండన్ వాణిజ్యమండలికి చెందిన శ్రీ ఆర్. డబ్ల్యు. మర్ఫీ అన్నారు.

చేనేత సప్తాహము
విజయవాడ జింఖానా క్లబ్ గ్రౌండ్సులో
"కోప్ ఫాబ్రిక్స్"
చేనేత వస్త్ర ప్రదర్శనము-రూపాయకు 10 నయాపైసలు తగ్గింపు.
కార్యక్రమం:
7—3—64 శనివారము
రా. 7 గం. నుంచి 11 గం. విజయవాడ, శ్రీ అనూరాధ నాట్యమండలివారిచే "[illegible]" నాటకప్రదర్శనం.





మేలైన ఆహారపు విలువ కలిగినవి

దాలిమా బిస్కట్లు మీకు అదృష్టాన్ని కొని తేవచ్చును

మీరు కొనే కార్టన్‌లో ఒక బహుమతికూపను ఉండవచ్చును. దానిని మాకు పంపండి. మేము మీకొక భారత ప్రభుత్వపు రు. 5/-ల ప్రైజ్ బాండును కేవలం ఉచితంగా పంపుతాము. అది మీకు రు. 7,500/-ల వరకు గెలిచి పెట్టవచ్చును.

పాటియాలా బిస్కట్ మాన్యుఫాక్చరర్స్ ప్రైవేట్ లి., రాజ్‌పుర (పంజాబ్)

Sayways/PB/98

స్టాకిస్టులు: మెస్సర్స్. శాంత కిమర్షియల్ ఏజన్సీస్, మయూరం (తంజావూరు జిల్లా), మద్రాసు.
ఏరియా: తంజావూరు జిల్లా.

స్టాకిస్టులు మెస్సర్స్. షా నైన్‌మల్ జాటాజీజైన్, జనరల్ మర్చంట్సు, 71, తూర్పు-ఆవనిమూల వీధి, మదురై (మద్రాసు)
ఏరియా: మదురై (మద్రాసు).

స్టాకిస్టులు: మెస్సర్స్. షా హీరాలాల్ చంగన్‌రాజ్ అండ్ కంపెనీ, జనరల్ మర్చంట్సు, పేటా, సేలం (మద్రాసు)
నీలగిరి, కోయంబత్తూరు జిల్లాలకు డిస్ట్రిబ్యూటర్లు: మెస్సర్స్. ఎస్. ఒట్టాజీ బ్రాంచి. పెద్దబజారు వీధి, పోస్టు బాక్సు నెం. 7, కోయంబత్తూరు—1.
మెస్సర్స్. మరుత్ పాండ్యన్‌స్టోర్సు, కరైకుడి.



Printed and Published by S. V.SWAMY B.A. on behalf of AndhraPrabha Ltd. and Printed at Andhra Prabha Press and Published atVijayawada-2. Editor: NEELAMRAJUVENKATASESHAIAH.

8. 3. 64

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, MADRAS

(THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

Regd. No.

సంపుటి : 29 సంచిక : 57 విజయవాడ 8-3-1964 ఆదివారం 10 పేజీలు : 13 న. పై.



దైవభక్తుడుగా మారిన దొంగ

ఫ్రాంక్‌ఫర్ట్, మార్చి 7:— ఒకప్పుడు పేరు మోసిన ... 33 సంవత్సరాల జీవితంలోను 11 సంవత్సరాలు జైలుజీవితం గడిపిన వ్యక్తి—ఈనాడు దైవభక్తిని బోధిస్తున్నాడు. జైళ్లలోనివారు అతని ఉపన్యాసాలు శ్రద్ధగా వింటున్నారు. కారణం, అతడు తన ప్రసంగంలో భాషాప్రావీణ్యం చూపడు. శిక్షకులు నిత్యజీవితంలో వాడేభాషలో ప్రసంగిస్తాడు. ఉద్యోగరీత్యా వుండే "బోధకుల" ధోరణి అతనిలో లేదు. భారతదేశంలో కూడా ఇలాంటి ఉదాహరణ రామాయణం రచించిన వాల్మీకి. ఆయన వేటకాడు, దొంగ. కాని, చివరకు దైవభక్తుడుగా, మునిగా మార్పు చెందాడు.

నదీజలాలపై 1951 ఒప్పందం పూర్తిగా చెల్లితీరవలసినదే

అందుకు సంబంధించిన రాష్ట్రాలన్నీ దానికి కట్టుబడి ఉండాలని కేంద్రానికి ఆంధ్ర స్పష్టీకరణ

ఆయారాష్ట్రాలు కోరుతున్న అవసరాలుతీరగా గోదావరిలో మిగులునీరు ఉండదని వివరణ

కృష్ణకు గోదావరి జలాల మళ్లింపు అవకాశాల పరిశీలన పిదప రాష్ట్ర వైఖరి సమర్పణ

హైదరాబాద్, మార్చి 7:— గోదావరి నదిలో 75 శాతం నీటిపై ఆధారపడే పద్ధతిని, వివిధ రాష్ట్రాలు చెప్తున్న అవసరాలు తీర్చినపిదప పరీవాహక ప్రదేశంలో మిగులునీరు ఏమీ ఉండదు.

గోదావరి జలాలను కృష్ణానదికి మళ్లించడానికిగల అవకాశాలను గురించి పరిశీలించినపిదప ఈ విషయాన్ని రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి విస్పష్టం చేసింది.

కృష్ణ, గోదావరి జలాల విషయంలో కేంద్ర ఇరిగేషన్ మంత్రి చేసిన తాత్కాలిక కేటాయింపులపట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరినీమీటో వివరంగా వ్రాసి నేడు శాసనసభకు సమర్పించడం జరిగింది.

1951 ఒప్పందాన్ని ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్ జనరల్ పరిశీలించారని, అది పూర్తిగా చెల్లవలసినదేనని, అందుకు సంబంధించిన రాష్ట్రాలన్నీ ఒప్పందానికి కట్టుబడి ఉండాలన్ని ఆయన అభిప్రాయపడ్డారని కూడా తెలియజేయబడింది.

రాష్ట్ర ప్రభుత్వం ఇంకా ఈ క్రింది అభిప్రాయాలను వెలిబుచ్చింది:

"కేంద్రమంత్రి ప్రకటనలో 1951 ఒప్పందానికి మైసూరు అభ్యంతరం తెలిపిందని పేర్కొనడం జరిగింది. దానివలన ఉత్పన్నమైన పరిస్థితిని చక్కదిద్దడానికి కేంద్రమంత్రి నిరాకరించారు. కనుక కేంద్రమంత్రి ప్రకటనకు ఈ ప్రభుత్వం అభ్యంతరం తెలుపుతున్నది.

ఇంకా మరొక విషయం కూడా కేంద్ర ప్రభుత్వానికి విస్పష్టం చేయబడింది.

"ఒక సమావేశంలో, ఒక ముఖ్యమంత్రి హాజరయి ఉండగా ఆయనతో చర్చలుజరిపిన అనంతరం చేసుకున్న ఒప్పందం, ఏదో కొద్దిపాటి నిబంధనలతో ... ధృవీకరించబడినట్లు భావించిన విషయమై ఉండగా ఒప్పందానికి తుదిరూపం ఇవ్వలేదని ఇప్పుడు చెప్పడం ఎంత మాత్రం సమర్థనీయంగా లేదు. స్పష్టంగా విద్రోహంగా ఉన్నది.

"ఈరాష్ట్రంలో బహుకాలం క్రితం ప్రారంభించబడి ఇప్పుడు అమలులో ఉన్న ప్రాజెక్టులు ఇంతవరకూ ఏరీతిగా నదీజలాలను వినియోగించుకుంటూ వచ్చినవో ఇకముందు కూడా అదేరీతిగా జలాలను వినియోగించుకోవలసిఉన్నది. మొదటి పంచవర్ష ప్రణాళిక క్రింద, రెండవ, మూడవ పంచవర్ష ప్రణాళికల క్రిందను అమలు పరచడానికై చేపట్టిన ప్రాజెక్టులు, నదులలో 86 శాతం నీరు లభ్యం కాగలదను కుంటే ఆ పద్ధతిప్రకారం నీరు వినియోగించుకోవచ్చు. ఎంచాతనంటే 1951 ఒప్పందంలోని కేటాయింపుల ప్రకారమే ఈ ప్రాజెక్టులను రూపొందించడం, అమలుపరచడం జరిగింది. ఇకముందు అమలులోనికి వచ్చే ప్రాజెక్టుల విషయంలో 75 శాతం నీరు లభ్యం కాగలదను కునే పద్ధతిలో జలాలను వినియోగించుకోవచ్చు. అయితే దాని వలన ప్రస్తుతం అమలులో ఉన్న ప్రాజెక్టులకు ఎంతమాత్రం అంతరాయం కలుగరాదు. వాటికి పూర్తి రక్షణ కల్పించబడినట్లయితేనే పైన పేర్కొన్న విధంగా నదీజలాలను వినియోగించుకోడం సాధ్యమవుతుంది.

"గోదావరి జలాలలో ఒక్క మహారాష్ట్రకు తప్ప మరి ఏ ఇతర రాష్ట్రాలకు నిర్దిష్టమైన కేటాయింపులు చేయబడలేదు. మహారాష్ట్రకు వచ్చే 15 సంవత్సరాలలోను 400 ఘనపుటడుగులు

[మిగతా 2 వ పేజీలో]

'పూలజడ ఇవాళకాపోతే, రేపు వేసుకోరాదా! పూళ్లో పెద్ద సినిమాయాక్టర్‌కి సన్మానం! ఒక్క పువ్వు కూడా దొరకలేదు! అదీ నా తప్పేనా?....'

కాశ్మీర్ సమస్య పట్ల బ్రిటన్ అమెరికాల పాక్షిక భావం

—భారత ప్రభుత్వం ఆక్షేపణ

న్యూఢిల్లీ, మార్చి 7:— కాశ్మీర్ సమస్యను భద్రతాసంఘం చర్చించాలని పాకిస్తాన్ ఎప్పుడు ప్రతిపాదించినా బ్రిటన్, అమెరికాలు పాక్షిక వైఖరిని అనుసరిస్తూ వుండడంపట్ల భారతప్రభుత్వం తీవ్రమైన ఆక్షేపణ తెలిపినట్లు విదితమౌతున్నది.

కాశ్మీర్ సమస్య పై భద్రతా సంఘం జరిపే చర్చలో పాల్గొనడానికి భారత ప్రభుత్వంయిష్టపడినప్పటికీ ప్రచారంకోసం పాకిస్తాన్ భద్రతా సంఘాన్ని దుర్వినియోగం చేసుకోవడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని అధికారవర్గాలవారు అన్నారు.

తన కిష్టంవచ్చినప్పుడల్లా, భద్రతా సంఘాన్ని సమావేశ పరచడానికి వాయిదా వేయించడానికిత్రిగి తనకు కావలసినప్పుడు జరిపించడానికిపూర్తి అధికారాలు తనకున్నట్లు పాకిస్తాన్ యథేచ్ఛగా వ్యవహరించే మేరకు పశ్చిమ రాజ్యాలు దానికి అవకాశ మీయడం విచారకరమని యీ వర్గాలవారు అన్నారు.

"విశాఖ ఫ్లోర్ మిల్సు" వారి
ప్రఖ్యాతి చెందిన 'నాగలి బ్రాండ్'
మైదా, రవ్వా, ఆటా వస్తువులనే



ఎల్లప్పుడు వాడండి
Ground Flour
ఆఫీస్:
Phones: Office: 372 Mills: 749
విశాఖ ఫ్లోర్ మిల్సు,
అల్లూరి శీతారామరాజు రోడ్,
సూర్యాబాగ్, విశాఖపట్నం-2.

ఆంధ్రప్రభ
క్రోధి నామసంవత్సర పంచాంగము

సుప్రసిద్ధ జ్యోతిష సిద్ధాంతి శ్రీ కె. యస్. రామమూర్తి శర్మగారిచే గుణింపబడిన పై పంచాంగములు అమ్మకమునకు సిద్ధంగా ఉన్నవి.

ప్రతి వెల 30 న. పై. మాత్రమే.

ప్రతులు మా ఏజంట్లవద్ద లభించును.

మేనేజరు,
ఆంధ్రప్రభ, విజయవాడ

తూర్పు పాకిస్తాన్ సైనికుల కాల్పులను సంయుతం లెక్కపెట్టకుండా భారతదేశానికి తరలివచ్చిన ఒక శరణార్థుల కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు. వీరు అస్సాంలో ఒక ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందారు

ఇరిగేషన్ పథకాల కేటాయింపులో కోత

శాసనసభలో తన శాఖ డిమాండులను ప్రవేశపెడుతూ మంత్రి శ్రీ సుబ్బారెడ్డి వివరణ

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాద్, మార్చి 7:— ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా లేనందున, మరొకవైపు విద్యుచ్ఛక్తి పథకాలకు ప్రాధాన్యం యివ్వవలసివున్నందున 1964-65 లో ఇరిగేషన్ పథకాలకు ప్రణాళికలో నిర్ణయించిన పెట్టుబడిని 518 లక్షలనుండి 456.50 లక్షల రూపాయలకు తగ్గించడం జరిగిందని ఇరిగేషన్, విద్యుచ్ఛక్తిశాఖల మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి నేడు తెలియజేశారు.

తుంగభద్ర ఎగువకాలువ, పోచంపాడు ప్రాజెక్టుల ప్రాధాన్యం దృష్ట్యా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇరిగేషన్ పథకాల నిమిత్తం కేటాయించిన 395.19 లక్షల రూపాయలమొత్తాన్ని 542.7 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందని ఈ సంవత్సరాంతంలోగా 511.71 లక్షల రూపాయలను వినియోగించగలమని మంత్రి అన్నారు.

శాసనసభలో ఇరిగేషన్ డిమాండ్లను ప్రవేశపెడుతూ, ద్వితీయ ప్రణాళికాకాలంలో మిగిలిపోయిన పథకాలను పూర్తిచేయాలని కృషి చేస్తున్నామని కాని విద్యుచ్ఛక్తిపథకాల ప్రాధాన్యం దృష్ట్యాను మెలోకవైపు అత్యవసర పరిస్థితి ఫలితంగా వివిధ పథకాలకు ప్రణాళికలో నిర్ణయించిన లక్ష్యాలను సవరించవలసి వచ్చిందని అన్నారు.

పట్టిగడ్డ ప్రాజెక్టు, వరాహ రిజర్వాయర్, నల్లవాగు ప్రాజెక్టుకు, కోటిపల్లి వాగు ప్రాజెక్టు, లంకాసాగర్ ప్రాజెక్టులకు ప్లానింగ్ కమిషన్ సాంకేతిక అనుమతిని యిచ్చిందని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు.

వరద నిరోధక పథకాల క్రింద 22 లక్షల రూపాయలు కేటాయించామని ప్రభుత్వం, అమలుజరుపనున్న పథకాలలో గోదావరి వరద గట్లును పెంచడం, శారద, వరాహ, వంశధార, నాగావళి, వరద గట్లను మరమ్మత్తు చేయడం మొదలైనవి కలవని అన్నారు.

నాగార్జునసాగర్ నిర్మాణం

రాష్ట్రంలో అమలు జరుగుతున్న ఇరిగేషన్ పథకాలను ప్రస్తావించి, నాగార్జునసాగర్ డామ్‌లో 62 పంతులు, ప్రధానమైన కాల్వల త్రవ్వకంలో 39 పంతులు యింతవరకు పూర్తి అయినవని పేర్కొన్నారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణ వ్యయం 139.5 కోట్లకు పెరుగగలదని, ఈ మేరకు కేంద్రప్రభుత్వం ఆమోదం నిమిత్తం సవరించిన అంచనాలను రాష్ట్రప్రభుత్వం అందజేసిందని మంత్రి శ్రీ సుబ్బారెడ్డి అన్నారు. 1962—63 సంవత్సరాంతానికి 60 కోట్ల రూపాయల మేరకు నాగార్జునసాగర్‌కు ఖర్చయినదని, 1963—64 లో 10 కోట్లు కేటాయించామని, 1964 జనవరి నాటికి 9.28 కోట్ల రూపాయలమేరకు ఖర్చయినదని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆర్థిక సంవత్సరంలోనే నాగార్జునసాగర్ నిర్మాణ కార్యక్రమం కుంటుపడకుండా వుండడానికై అదనంగా 50 లక్షల రూపాయలను కేటాయించవలసిందని కేంద్రాన్ని కోరడమని రాష్ట్రంకూడా

(మిగతా 3 వ పేజీలో)

మార్చి 14,15 తేదీలలో జిల్లా కాంగ్రెస్ ఎన్నికలు

22 న పి. సి. సి. అధ్యక్షుని ఎన్నిక జరగాలని పి. ఆర్. ఓ. శ్రీ కృష్ణప్ప ప్రకటన

హైదరాబాద్, మార్చి 7:— ఇదివరలో నిర్ణయించినప్రకారం జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ, అధ్యక్ష ఎన్నికలను మార్చి 14 లేక 15 తేదీలలో నిర్వహించవలసిందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ రిటర్నింగ్ ఆఫీసరు శ్రీ ఎం. వి. కృష్ణప్ప అన్ని జిల్లాల రిటర్నింగ్ ఆఫీసర్లను ఆదేశించారు.

కొందరు జిల్లా రిటర్నింగు ఆఫీసర్లు ఉగాది పండుగ కారణంగా ఎన్నికలను వాయిదా వేయవలసిందని కోరినందున ఈ ఆదేశాలు ఇవ్వబడ్డాయి.

ఎన్నికలను వాయిదా వేయవలదని 14, లేక 15 తేదీలలో సౌకర్యాన్ని బట్టి ఏదో ఒక రోజున ఎన్నికలనునిర్వహించవలసిందని, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యాలయం ఎన్నికలు వాయిదా వేయవలసిందని కోరిన జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్లను, జిల్లా కాంగ్రెసు కమిటీలను టెలిగ్రాముద్వారా ఆదేశించింది.

మార్చి 22న తేదీన ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గం ఎన్నిక ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షు ఎన్నిక, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సభ్యుల ఎన్నిక జరుగవలసి వున్నందున ఈ ఎన్నికలు పూర్తి కావాలని వీటిని వాయిదా వేయరాదని ఆదేశంలో పేర్కొన్నారు.

పాకిస్తాన్ దుండగుల దాడి

బికనీర్, మార్చి 6:— ఫిబ్రవరి 9 వ తేదీన ఆభానసర్ సరిహద్దు గ్రామం యీవత్తూ పాకిస్తాన్ దుండగులచే దోచుకోబడిందని అధికారిక వార్త ఒకటి తెలియచేసింది.

పిఠాపురం మహారాజా అస్తమయం

పిఠాపురం, మార్చి 7:— "ఆంధ్రభోజ" శ్రీ రావు వేంకట కుమార మహిపతి సూర్యారావు బహదూర్ (పిఠాపురం మహారాజా) తమ 79 వ ఏట గత రాత్రి 9-30 గంటలకు ఇక్కడ పరమపదించారు.

ఆయన 1885 సంవత్సరం అక్టోబరు ఆయుదవ తేదీన జన్మించారు.

అనారోగ్యపడి గత ఏడుసంవత్సరాల నుంచి కోలుకుంటున్నారు.

శ్రీ రాజావారికి భార్య, ఇద్దరు పుత్రులు, ముగ్గురు కుమార్తెలు వున్నారు.

సంఘసంస్కారంలో, హరిజనోద్ధరణలో, ఆయన చేసిన కృషి అపారం. ఆంధ్రప్రాంతంలో బ్రహ్మసమాజ ప్రచారానికి ఆయన ఎనలేని దీక్ష వహించారు.

వర్ణాంతర వివాహాలను ఆయన ప్రోత్సహించారు. తమ కుటుంబంలోనే అట్టి వివాహాలను ముమ్ముందుగా ఆయన ప్రారంభించారు.

అనాథ శరణాలయాలు ఎన్నో స్థాపించారు. కాలేజీలను, హైస్కూళ్ళను, కాకినాడ, పిఠాపురం ప్రాంతాలలో చాలా స్థాపించారు. అంతే కాదు, 'సూర్యారాయ ఆంధ్ర నిఘంటువు' ప్రచురణకు వీరే మూలపురుషులు.

శ్రీ రాజావారి సారస్వతసేవావిశేషన్నిగుర్తించి ఆంధ్ర విశ్వకళాపరిషత్తు వీరికి 'డి. లిట్' డిగ్రీ నిచ్చి సన్మానించింది.

సాహిత్యపోషకులు వీరిని 'ఆంధ్రభోజుడు' అని ప్రశంసించి తన్మయులైనారు.

ఆంధ్ర మహిళాసభ (పిఠాపురం), ఆంధ్ర యూనివర్సిటీలోని సవతిగృహం (వాల్తేరు), కాకినాడలోని బ్రహ్మమందిరం (శ్రీ రాజావారి కీర్తి చంద్రికలను సదా వెదజల్లగలవు.

రాజావారి అస్తమయవార్త వినగానే పిఠాపురం శోకాదరిద్రాణమైనది. బండ్లు, రిక్షాలు తిరుగలేదు. కిర్లంపూడి చక్కెరమిల్లు సెలవు కృతి వహించింది. హైస్కూలు మూతబడి కనుతోడ్పింది. ఇతర అధికారసంస్థలు ఆయన గౌరవార్థం మూసివేయబడ్డాయి.

శ్రీ రాజావారిదేహాన్ని దర్శించడానికి ప్రజలు తండోపతండాలుగా వచ్చి జోహార్లర్పించారు. పిఠాపురమంతా కన్నీటికెరటమై విలపించింది.

పిఠాపురం తాలూకా అఖిలపక్షకార్యాచరణ సమితి ఆధ్వర్యాన సాగుతున్న సత్యాగ్రహం శ్రీ రాజావారినిర్యాణకారణంగా ఆపివేశారు.

సోషలిస్టు సమాజ నిర్మాణం అనివార్యం

భారత వాణిజ్యమండలుల సమాఖ్య వారి కసభలో శ్రీ నందా వివరణ

ఢిల్లీ, మార్చి 7:—ఇండియావంటి పేద దేశంలో సోషలిస్టు సమాజనిర్మాణం అనివార్యమని కేంద్ర హోంమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడిక్కడ స్పష్టంచేశారు. ఈ విషయంలో పబ్లిక్, ప్రయివేటు రంగాలు రెండూకూడా సహకరిస్తూ మొత్తం ప్రజానీకం సమష్టి శ్రేయోభివృద్ధికై కృషి చేయాలని ఆయన వివరించారు.

భారత వాణిజ్య మండలుల సమాఖ్య 37వ వార్షిక సమావేశానికి ప్రారంభోత్సవంచేస్తూ శ్రీ నందా పై విధంగా పేర్కొన్నారు.

ప్రధానినెహ్రూ ఒక సందేశం పంపిస్తూ, వాణిజ్య మండలుల సమాఖ్య మొత్తం భారతదేశ శ్రేయస్సును దృష్టిలో వుంచుకొని, ఆ లక్ష్యసాధనకై కృషి చేయగలదనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఈ సందేశాన్ని సభవారికి అధ్యక్షుడు శ్రీ భరత్‌రామ్ చదివి వినిపించారు.

దౌర్జన్యాలకు దిగితే చర్యతీసుకొనకతప్పదు

తనశాఖ పద్దులపై చర్చకు జవాబిస్తూ సత్యాగ్రహులకు హోంమంత్రి హెచ్చరిక

హైదరాబాద్, మార్చి 7:— దౌర్జన్యాలను ఎంతమాత్రం వహించబోమని. సత్యాగ్రహం కనుక హింసాత్మక రూపం దాల్చినట్లయితే తప్పక తగినచర్య తీసుకోగలమని హోంమంత్రి శ్రీ మీర్ అహమద్ అలీఖాన్ నేడు శాసనసభలో స్పష్టంచేశారు.

హోంశాఖకు సంబంధించిన పద్దులపై జరిగి న చర్చకు మంత్రి నేడు సమాధానం ఇచ్చారు.

ఆందోళన శాంతియుతంగా కొనసాగినంతవరకు, ప్రదర్శకులు ప్రాకారాలుదాటి లోపల ప్రవేశించడానికి ప్రయత్నించనంతవరకు, వారు హద్దుమీరి అల్లరిగా ప్రవర్తించనంతవరకు సత్యాగ్రహుల విషయంలో పోలీసులు జోక్యం కలిగించుకోబోరని హోంమంత్రి శాసనసభలో హామీఇచ్చారు.

సత్యాగ్రహులు పోలీసులను ఎంతో రెచ్చగొట్టి అవమానపరిచిన సందర్భాలు కూడా కలవని, అట్టి పరిస్థితిలో కూడా పోలీసులు గొప్ప నిగ్రహంతోను, హుందాతోను ప్రవర్తించారని, అయితే ప్రదర్శకులు క్రమశిక్షణారహితంగా హద్దుమీరి ప్రవర్తించినట్లయితే పరిపాలనా వ్యవహారాలకు భంగం కలుగుతుంది కనుక అప్పుడు పోలీసులు వారిని అదుపులో పెట్టవలసి వస్తుందని హోంమంత్రి అన్నారు.

"మార్చి 2 న 35 చోట్ల, మార్చి 3 న 21 చోట్ల, మార్చి 4 న 15 చోట్ల సత్యాగ్రహులు హింసాత్మకచర్యలకు దిగినట్లు వార్తలువచ్చాయి. పరిస్థితి ఇలా కొనసాగడానికి వీలులేదు. ఇది చాల చిత్రమైన పరిస్థితి. దౌర్జన్యచర్యలకు దిగినప్పుడు మాత్రం ప్రతిఘటించకతప్పదు. ప్రదర్శకులు పెద్దగా నినాదాలు ఇస్తూ, రకరకాల పద్ధతులలో కార్యాలయాలలోని ఉద్యోగుల కార్యకలాపాలకు భంగం కలిగిస్తూ వచ్చారు. అయినా పోలీసులు వారి విషయంలో జోక్యం కలిగించుకోక చాలలెక్క వోపికపట్టారు. ఇలా సాగడానికి వీల్లేదు'' అన్నారు శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్.

పోలీసుల విషయంలో కొంత అసమర్థత ఉన్నట్లు చెప్పబడుతున్నప్పటికీ రాష్ట్రంలో శాంతి, భద్రతలను కాపాడడంలో వారు శక్తివంతమైన పాత్రను నిర్వహించారని మంత్రి అన్నారు. చర్చాసమయంలో సభ్యులు చేసిన కొన్ని నిర్దిష్టమైన ఫిర్యాదుల విషయం విచారించి తగు చర్యలు తీసుకుంటామని హామీఇచ్చారు.

నేరపరిశోధనలోను, నేరస్తులను పట్టుకొవడంలోను కేంద్రప్రభుత్వం నివేదిక ప్రకారం ఆంధ్రప్రదేశ్ ద్వితీయస్థానం సంపాదించుకోగలిగినదని, మద్రాసువారే ప్రథమస్థానం అందుకొడానికి స్వల్పతేడాతో అవకాశం కోలుపోయిందని హోంమంత్రి తెలియజేశారు.

ప్రస్తుత ఆర్థికపరిస్థితిలో కానిస్టేబుళ్ళ ప్రయాణ అలవెన్సు రూల్సు సవరించడం సాధ్యం కాదని, పరిస్థితి మెరుగుపడినవెంటనే ఈ విషయాన్ని ప్రభుత్వం పరిశీలించగలదని ఆయన అన్నారు.

గుంటూరులో జూట్ మిల్లు 'లాక్ ఔటు'

శ్రీ భజరంగ్ సంస్థ యజమానుల ప్రకటన

గుంటూరు, మార్చి 7:— ఇక్కడి శ్రీ భజరంగ్ జూట్ మిల్లు యజమానులు మిల్లు 'లాక్ ఔటు' ప్రకటించారు.

ఇలా ప్రకటించడానికి గల కారణం మిల్లు కార్మికులు పనిలోకి రాకపోవడమే.

ఈ మిల్లులో పనిచేస్తున్న 14,000 మంది కార్మికులు సోమవారంనుంచి సమ్మె సాగిస్తున్నారు.

'వేజ్ కమిటీ సిఫార్సులను వెంటనే పూర్తిగా అమలు పరచా' లని కార్మికులు పట్టుబట్టారు.

కార్మికులంతా 24 గంటలలో పనిలో చేరాలని మిల్లు యజమానులు ప్రకటించారు.

మిల్లు కార్మికులు పనిలోకిరాలేదు. కాగా మిల్లు యజమానులు మిల్లును 'లాక్ ఔట్' చేసినట్లు ప్రకటించారు.

ఇంతవరకు సామరస్య సాధన ప్రయత్నాలేవీ జరగలేదు.

ప్రభుత్వం కూడా యీ వివాదంలో జోక్యం కల్పించుకోవడంలేదు.

ప్రధాని నెహ్రూకు సంపూర్ణ ఆరోగ్యం

శ్రీ నందా ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 7:— ప్రధాని నెహ్రూ పూర్తిగా కోలుకుని ఆరోగ్యవంతులువుతున్నారని, ఎప్పటివలె శక్తి ఉత్సాహాలను పొందుతున్నారని హోంమంత్రి శ్రీ నందా నేడిక్కడ భారత, వాణిజ్య, పరిశ్రమమండలులసమాఖ్య వార్షికసమావేశంలో తెలియజేశారు.

ఈ సమావేశంలో ఈ ఏడు ప్రధానినెహ్రూ ప్రసంగించే అవకాశంలేకపోయినందుకు శ్రీ నందా తన విచారాన్ని వ్యక్తపరిచారు.

ప్రధాని నెహ్రూ ఇప్పుడు పూర్తిగా ఆరోగ్యవంతులవుతున్నారని, తమ మామూలు పనులన్నీ చేసుకుంటున్నారని సభ్యుల హర్షధ్వానాలమధ్య శ్రీ నందా తెలియజేశారు.

ఇరాన్ ప్రధాని రాజీనామా

టెహరాన్, మార్చి 7:— ఇరాన్ ప్రధాని అస్సదొల్లా ఆలం నేడు తన పదవికి రాజీనామా ఇచ్చారు.

ఏజంట్లు కావలెను



ప్రభుత్వంచే పరీక్షింపబడినది
ఉత్తమమైన నాణ్యత ★ కట్టడములకు బలిష్ఠమైనది
ఆర్డర్ల మీద వెనువెంటనే శీఘ్రంగా డెలివరీ ఇవ్వబడును.
బి సి సి నీలగిరిస్ కెమికల్ కార్పొరేషన్
రిజిస్టర్డు.
కులితలై, తిరుచ్చిరాపల్లి జిల్లా.

రుచికి, ఆరోగ్యమునకు •
బాలాజీ బ్రాండ్
మైదా - సూజి - అట్టా
వాడండి! (రవ్వ) (గోధుమపిండి)
పశు గ్రాసమునకు ఉపయోగపడు
గోధుమ తవుడు మరియు నూక కొరకును.
తయారుచేయువారు:
ఈస్టు కోస్టు ఫ్లోర్ మిల్స్ (ప్ర) లిమిటెడ్, తాడిపత్రి.

1. కాశీ, బదరీ, కాశ్మీర్, ద్వారకల సంపూర్ణ ఉత్తరదేశ యాత్ర
2. సంపూర్ణ రామేశ్వర యాత్ర
3. స్పెషల్ ప్రోగ్రాం బదరీ, కాశ్మీర్ 30రో. యాత్ర

వివరములకు:
సీతారామ యాత్రా స్పెషల్
తిరుపతి ఫోను నెం. 209.

అకోర్డ్
క్రొత్త మోడల్ 8 ట్రాన్సిస్టర్సు 3 బ్యాండ్



ALSO ACE AKKORD TRANSISTOR Rs. 125/-
SINGH TRADING COMPANY

ఆగ్నేయ రైల్వే.

Tender Notice No. SER/MYD/10/64

సింహాచలం, వాల్తేరుల మధ్య 53 యూనిట్లు టైప్ 1 (రెండంతస్థులు), 112 యూనిట్లు టైప్ 2 (రెండంతస్థులు), 8 యూనిట్లు టైప్ 3 (రెండంతస్థులు), 4 యూనిట్లు టైప్ 4 (ఒకఅంతస్థు), 3 యూనిట్లు టైప్ 4 (స్పెషల్) ఒక అంతస్థు పర్మనెంటు సిబ్బంది క్వార్టర్ల నిర్మాణమునకు మరియు చిల్లర పనులు చేయుటకు అనుభవముగల కంట్రాక్టర్లనుంచి నిర్ణీతఫారములలో సీలువేసిన టెండర్లు దిగువ తెల్పినవారిచే కోరబడుచున్నవి.

టెండర్లు దిగువ తెల్పినవారిచే వారి ఆఫీసు నందు 26—3—1964 సా. 3—00 గం. ల వరకు తీసికొనబడి, అదే తేదీ సా. 3—30 గం. లకు తెరువబడును.

ధరావతు సొమ్ము రు. 16,218— లు.

పూర్తి వివరములతో టెండరు ఫారములు (ఒకరిని మరొకరికి మార్చుకొనరాదు) ... లు (వాపసు చేయబడదు) నగదుగ చెల్లించి 25—3—1964 వరకు ఆఫీసు పనివేళలలో ఏరోజునైనను దిగువ తెల్పినవారి నుంచి పొందవచ్చును. ఈ మొత్తము ఈ రైల్వే క్యాషియర్, గార్డెన్‌రీచ్, కలకత్తా—43 కు గాని, ఈ రైల్వేలోని ఏ స్టేషన్ మాస్టరుకు గాని స్వయముగాగాని, మనియార్డరుద్వారా గాని చెల్లించి ఆ రసీదును డాక్యుమెంట్ల నిమిత్తము కోరుతు ఆఫీసుకు పంపవలెను.

ఇంజనీర్-ఇన్-చీఫ్,
వాల్తేరు, ఆర్ ఎస్.

ఆగ్నేయ రైల్వే టెండర్లు

ఖుర్దా డివిజన్‌లోని దిగువ స్టేషన్లవద్ద "ఎ" క్లాస్ సైజు బాలెస్టు సప్లయి చేయుటకు కాంట్రాక్టర్లనుంచి టెండర్లు కోరబడుచున్నవి.

(1) జగన్నాథ్‌పూర్ — 3 లక్షల ఘ. అ. లు. (2) పూరీ — 1.5 లక్షల ఘ. అ. లు. (3) భువనేశ్వర్ — 5 లక్షల ఘ. అ. లు. మరియు (4) సఖిగోపాల్ — 1 లక్ష ఘ. అ. లు.

ధరావతుసొమ్ము నం. 1, 2, 3, 4 అంశములకు వరుసగా రు. 3,000— లు, రు. 1,500— లు, రు. 5,000— లు, రు. 1,000— లు.

టెండర్లు దిగువ తెల్పినవారి ఆఫీసునందు 2—4—64 సా. 3 గం. ల వరకు తీసికొనబడి అప్పుడు బహిరంగముగ తెరువబడును.

పూర్తి వివరములతో టెండరు ఫారములు (ఒకరిని మరొకరికి మార్చుకొనరాదు) సెట్టు 1 కి రు. 5— లు (వాపసు చేయబడదు) నగదు చెల్లించి దిగువ తెల్పినవారి ఆఫీసునుండి 23—3—64 నుంచి పొందవచ్చును.

టెండరు ఫారములు టెండర్లు తెరచు తేదీన జారీచేయబడవు. ధరావతుసొమ్ము లేకుండ పంపబడు టెండరు నిరాకరింప బడవచ్చును. ఒక్కొక్క అయిటముకు వేరువేరు టెండర్లు పంపవలెను.

డివిజనల్ యింజనీర్-కటక్.

సద్గురు సంగీతసభ త్యాగరాజోత్సవాలు

విజయవాడ, మార్చి 7:—ప్రస్తుతం జరుగుతున్న సద్గురు సంగీతసభ త్యాగరాజోత్సవాల ఎనిమిదవ తేదీ కార్యక్రమాలు: ఉదయం 6—45 గంటలకు నామసంకీర్తనం, 7—30 గంటలకు శ్రీమతి కె. పి. రమణమ్మ, భజన: శ్రీ కె. రాఘవయ్య, ఉదయం: 8—45 గంటలకు 'త్యాగరాజ చరిత' హరికాలక్షేపం, శ్రీ ములుకుట్ల సదాశివశాస్త్రి: శ్రీ కొక్కొండ సుబ్రహ్మణ్యం, వయొలిన్: శ్రీ కోపూరి ప్రణవమూర్తి, మృదంగం: శ్రీ కె. ఓ. జగన్నాథాచార్యులు ఘటం:

సాయంత్రం 5—30 గంటలకు శ్రీ టి. విశ్వనాథన్ (మద్రాసు) వేణువు: శ్రీ అందవిల్లి అలగరస్వామి వయొలిన్: శ్రీ వి. కమలాకరరావు, మృదంగం: శ్రీ వి. నాగరాజన్, కంజీరా: రాత్రి 9—15 గంటలకు శ్రీ డి. సుబ్బరామయ్య (బెంగుళూరు), గాత్రం: శ్రీ కొక్కొండ సుబ్రహ్మణ్యం: వయొలిన్: శ్రీ కొప్పిడి హనుమంతరావు, మృదంగం.

రంగూన్, మార్చి 6:— బర్మా పద్ధతిలో దేశంలో సోషలిస్టురాజ్యాన్నేర్పరచడానికి బర్మా ప్రభుత్వం అన్ని అపోహలను అధిగమించగలదని జనరల్ నేవిన్ ప్రకటించారు.

సభలు-సమావేశాలు

లబ్బార్ మెహెర్‌బాబా 70 వ జన్మదినోత్సవములు, 8 వ తేదీ ఆదివారం శ్రీ టి. మెహెర్ ప్రసాద్‌గారిచే జరుపబడును. రామమోహన లైబ్రరీహాల్ — సాయంత్రం గ. 6—30 లకు డాక్టర్ తంతర శ్రీరామారావు (ఏలూరు), శ్రీ అన్నాప్రగడ లక్ష్మీనారాయణగార్లు ఉపన్యసించెదరు.

శ్రీ శోభకృన్నామసంవత్సర
ఫాల్గుణ బహుళ దశమి
1964 మార్చి 8, ఆదివారం
బహుళ దశమి : పూర్తి
మూల: ఉ. 7—28 వరకు
వర్జ్యం: ఉ. 7—28 వరకు సా. 5—56 ల 7—40 వరకు.

జీవ వ్యవహారం

జీవుని ఆత్మధర్మమైన స్వాతంత్ర్యం శృంఖలాబద్ధమై, సేవ ప్రేమధర్మ ప్రేరితం కానప్పుడు, వస్తువుల విజతత్వం వక్రగతిని పొందుతుంది. ప్రపంచంలో జీవుని వ్యవహారాలు అసత్యమూలకము లవుతాయి. —శ్రీ అరవింద.

ఆంధ్రప్రభ
1964 మార్చి 8, ఆదివారం

బియ్యం ధరలు

రాష్ట్రంలో బియ్యం ధరలు అంతకంతకు విపరీతంగా పెరిగిపోతున్నాయి. వీటిని అరికట్టడానికి పటిష్ఠమైన చర్యలు ప్రభుత్వం వెంటనే గైకొనకపోతే, అనేక విషమ పరిస్థితులు తలయెత్తేమాట నిశ్చయం.

ప్రభుత్వాధికారులీమధ్య రాష్ట్రంలోని టోకు వ్యాపారస్థుల, చిల్లర వ్యాపారస్థుల ప్రతినిధులను ఒప్పించి, అక్కడ చిల్లరగా రాజధానిలో కిలో 60 న. పై. చొప్పున, ఇతర ప్రాంతాలలో 56 న. పై. చొప్పున అమ్మేటట్టు ఏర్పాటు చేశారని సూచించబడింది. కాని, ఈ ఒప్పందం అమలు జరుగుతున్న సూచన లెక్కడా కానరావు.

కొన్నిచోట్ల ఈ అక్కడ కిలో 95 న. పై. లకు కూడా అమ్మడం జరుగుతున్నదంటే, ఇప్పటికే పరిస్థితి ఎంత దారుణంగా ఉన్నదో ఊహించుకోవచ్చు. తగిన ప్రతిక్రియ దీనికి ప్రభుత్వం వెంటనే ఆలోచించడం అవసరం.

వ్యాపారస్థులను నష్టపోవలసిందని ఎవ్వరూ అనరు. వారు చేసే శ్రమకు తగిన ప్రతిఫలం వారికి ముట్టవలసినదే. కాని, అది విపరీత ప్రమాణం అందుకోరాదు. వ్యాపారస్థులు సముచిత ప్రమాణంలో తమ ప్రతిఫలాన్ని పరిమితం చేసుకున్నప్పుడే, వారి ఉనికి సమాజ శ్రేయస్సుకు అనుగుణమైన దవుతుంది.

బియ్యం ధర అటు ఉత్పత్తిదారులకూ ఇటు వాడకం దారులకూ న్యాయం చేకూర్చేదిగా వుండాలి వ్యవసాయపు ఖర్చులు గిట్టుబాటై, ఉత్పత్తికి అధికతర ప్రోత్సాహం కల్పించేదిగా ధర ఉండడం ఎంత అవసరమో, సామాన్యజనుల కొనుగోలుశక్తికి అందుబాటులో అది నిలువబడడంకూడా అంత అవసరమే. ఇటి సందర్భంలో, ఉభయులకూ సేతువు వంటివారైన వ్యాపారస్థులు బాధ్యతతో, సంయమంతో నిర్వహించవలసినపాత్ర ఎంతో ఉంటుంది.

పంటలు తగినంత పుష్కలంగా లేనప్పుడుగాని, కొరతలు ఏర్పడినప్పుడుగాని, ఈ బాధ్యత మరింత హెచ్చుతుంది. తమ లాభాలు మాత్రమే ప్రధానంగా ఎంచుకొని, వ్యాపారస్థులు ధరలను విపరీతంగా పెంచడానికే కృషిచేస్తే, అది ఎంతమాత్రమూ సమాజానికి శ్రేయస్కరం కానేరదు.

ఆర్థికశాస్త్రం నేడు చాలా అభివృద్ధి చెందింది. వ్యవసాయదారులకు ఏది గిట్టుబాటైన ధరో, వ్యాపారస్థులకు న్యాయంగా ముట్టదగిన ప్రతిఫలం ఎంతో, వాడకందారులకు ఏ ధర అందుబాటులో ఉంటుందో,– ఇదంతా నిపుణులైనవారు చక్కగా లెక్కగట్టడానికి వీలున్నది. వారి నిర్ణయాలు సక్రమంగా అమలు జరగాలంటే, వ్యాపారస్థుల సహకారం అందుకు ముఖ్యంగా అవసరం.

దేశంలోని బియ్యపు మిలులన్నీ జాతీయం చెయ్యాలన్న ఆలోచన బయలు దేరినది ఎందుకు? వ్యాపారస్థులీసహకారాన్ని సరిగా అందివ్వరన్న అపనమ్మకమే దీనికి కారణం. కాలగతిని బట్టి వ్యాపారస్థుల చిత్తవృత్తులు కూడా మారిపోవాలి. సోషలిస్టు సామాజిక వ్యవస్థలో తాము నిర్వహించగల పాత్రకూడా ఉన్నదని క్రియారూపంలో వారు రుజువు చేసుకోడం అత్యంతావశ్యకం.

రాష్ట్రంలో సరుకు తక్కువగా ఉండడాన్ని బట్టి ధరలను పెంచివేసే ప్రయత్నం వారెన్నడూ చేయరాదు. అటు ఉత్పత్తిదారునూ, ఇటు వాడకందారునూ,– ఇద్దరినీ ఒక కంట కనిపెట్టుతూనే సంయమంతో తమ వ్యాపారం వారు కొనసాగించవలసి వుంటుంది. వ్యవసాయదారుకు గిట్టుబాటైన ధర పైన ఒక నిర్ణీత ప్రమాణంలో లాభం పొందే అధికారం మాత్రమే వారికున్నది.

ధాన్య సేకరణకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ధర వ్యవసాయదారుకు గిట్టుబాటయ్యేటట్టుగా లేదని రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి నచ్చజెప్పగలిగిందని రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ బలరామిరెడ్డిగారు చెప్పారు. మంచిదే. దీనిని కొంచెంగా హెచ్చించినందువల్ల ఎటువంటి ప్రమాదమూ వుండనేరదు. మార్కెటు ధరను కొంత అదుపులోకి తేవడానికి కూడా అది సహాయకారి అవుతుంది.

ధాన్యసేకరణం ధరను కొంచెంగా హెచ్చించడంతో పాటు, మార్కెట్‌లో అమ్మకానికి ఒక గరిష్ఠ ధరను నిర్ణయించే ఆలోచన వున్నట్టు వ్యవసాయమంత్రి చెప్పారు. దానిని అతిక్రమించి వ్యాపారం చేసేవారిపై తీవ్రచర్యలు గైకొనబడుతవనికూడా వక్కాణించారు. వ్యాపారస్థులు సంయమంతో సామాజిక శ్రేయమాలోచించి వ్యాపారం చేసేటటయితే, ఏ చర్యలతోనూ పనివుండదు.

రాష్ట్ర మంతటా చౌకడిపోలు విరివిగా తెరిపించవలసిన అవసరం వున్నది. వీటికి సప్లయిలు పుష్కలంగా, అవిచ్ఛిన్నంగా జరిగే బాధ్యత కూడా ప్రభుత్వమే వహించాలి. మార్కెట్ ధరకూడా అప్పుడే లొంగుబాటుకు వస్తుంది. ఈ కార్యక్రమమంతా ఎంత త్వరగా అమలుజరిగితే అంత మంచిది. ఆలస్యం మహా ప్రమాదకరం.

కాశ్మీర్‌లో ఉద్రిక్తస్థితి కల్పించడానికి పాకిస్తాన్ ప్రయత్నం

యుద్ధవిరమణ రేఖవద్ద కాల్పులపై అభిజ్ఞవర్గాల భావన

న్యూఢిల్లీ, మార్చి 7:— కాశ్మీర్‌లో యుద్ధవిరమణ రేఖవద్ద మొన్న, నిన్న కూడా జరిగిన కాల్పుల సంఘటనలనుబట్టి చూస్తే పాకిస్తాన్, కాశ్మీర్‌లో "ఏదో ఉద్రిక్తపరిస్థితిని కల్పించి తద్వారా భద్రతాసంఘంలో తిరిగి చర్చ జరపవలెననే తనవాదన న్యాయమైనదేనని సమర్థించుకోడానికి ప్రయత్నిస్తున్నట్లు కనుపిస్తున్నదని అభిజ్ఞవర్గాలవారు భావిస్తున్నారు.

ఇప్పుడు ఉత్పన్న మవుతున్న ఈ పరిణామాలను గురించి యోచించే నిమిత్తం సీనియర్ మంత్రులు నిన్న సాయంత్రం ఇక్కడ సమావేశమైనారు. కేంద్రమంత్రిమండలి అత్యవసర సమస్యల పరిశీలకసంఘం నేడో, రేపో ఏర్పాటు చేయబడవచ్చునని తెలుస్తున్నది.

ఈ సంఘటనలకు సంబంధించిన తీవ్రతను గురించి ఈ సవాలును ఎదుర్కోడానికి తీసుకుంటున్న చర్యలను గురించి, అధికార వర్గాలలో ఎవరూ తక్కువగా అంచనావేసి చెప్పడంలేదు.

మద్రాసుకు శ్రీ కామరాజ్ రాక

మద్రాసు, మార్చి 7:— కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నిన్న సాయంకాలం ఢిల్లీనుంచి విమానంలో మద్రాసుకు వచ్చారు. కేరళలో శంకర్ మంత్రివర్గానికి వ్యతిరేక పరిణామాలు వచ్చినట్లు పత్రికలలో ప్రకటించిన వార్తలను గురించి తానేమీ వినలేదనీ, అందువల్ల వాటిపై ఎట్టి వ్యాఖ్యానం చేయలేననీ ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు.

అసెంబ్లీ గ్యాలరీ

"ఆంధ్రదేశంలో రోడ్లు "వైతాళికులు", యివి "వైతాళికరోడ్లు" అని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య నేడు శాసనసభలో అభిభాషించారు.

అంటే మన రాష్ట్రంలోని రోడ్లు, మనం కార్లలో వస్తున్నప్పుడు మనం ఎంత నిద్రలో వున్నా మనల్ని వైతాళికులవలె మేల్కొలుపుతాయట. మద్రాసు రాష్ట్రంనుంచి మనం ప్రయాణం చేస్తున్న కారు ఆంధ్రరాష్ట్రంలో ప్రవేశించిందని కొండి, మనం యిట్టే కనిపెట్టవచ్చునట ఆంధ్రరాష్ట్రంలో ప్రవేశించామని. వేరుగా సరిహద్దుబోర్డు చూడనవసరంలేదు. ఎందుకంటే మన కారు ఆంధ్రరాష్ట్ర సరిహద్దులో అడుగుపెట్టగానే ఒక్క కుదుపు కుదిపేస్తుంది మన లతుకుల గతుకుల వైతాళిక రోడ్లు" అన్నారు శ్రీ వావిలాల.

నీటి పారుదల, విద్యుచ్ఛక్తి, భవనాలు, కమ్యూనికేషన్ల పద్దులపై చర్చ సందర్భంలో ప్రసంగిస్తూ శ్రీ వావిలాల, మన రోడ్ల పరిస్థితి పై విధంగా పోల్చారు.

మరొక రాష్ట్రంనుంచి మన రాష్ట్రంలో ప్రవేశించగానే "మీరు మీ రాష్ట్రంలో ప్రవేశించారు" అని ఒక్క కుదుపు కుదిపి మనకు మేలుకొల్పు పలుకులు అప్పజెపుతాయి.

ఇవాళ శాసనసభలో నీటిపారుదల, విద్యుత్ పద్దులపై జరిగిన ప్రసంగాలలో ముఖ్యంగా, శ్రీ వావిలాల, డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు గార్ల ప్రసంగాలు ఎక్కువగా ఆకర్షించాయి.

ప్రాజెక్టుల అభివృద్ధికి ఇతోధిక కృషి చేయడం ఎంతైనా అవసరమని శ్రీ వావిలాల అన్నారు.

పెద్ద ప్రాజెక్టులను ప్రారంభించడం శ్రీఘ్ర పరిణామములను మేపడంవంటిదని ఈసడింపు దోరణి తగదని ఆయన అన్నారు.

డాక్టర్ చలపతిరావుగారి ప్రసంగం ఎంతో ఆత్మ పరిశీలనాత్మకంగా వుంది. అధికారపక్షం వారు తప్పక గమనించి తీరవలసిన ఎన్నో విశేషాలను శ్రీ చలపతిరావుగారు తమ ప్రసంగంలో పేర్కొన్నారు. విద్యుచ్ఛక్తిబోర్డు నిర్వహణను గూర్చి ప్రస్తావించి, మనం మనదేశంలో సంస్థానాలను రద్దు చేసినప్పటికి 'ఆటానమస్' బాడీలని పిలువబడే ఈ బోర్డులను సృష్టించి, ఈ బోర్డులకు కొత్త సంస్థలను సృష్టించామని డాక్టర్ గారు అన్నారు.

విద్యుచ్ఛక్తి రేట్లు పెంచడంవల్ల సామాన్య ప్రజలు చాలా యిబ్బంది పడుతూ వున్నారని శ్రీ చలపతిరావుగారు అన్నారు.

అలమూరు వంతెన ప్రమాద సంఘటనను గురించి ప్రస్తావిస్తూ, డాక్టరు గారు, సర్వత్రా వినిపిస్తున్న ఒక సందేహాన్ని వెలిబుచ్చారు. 'ఇప్పుడుమన దేశంలో తయారవుతూవున్న ఇసుకలో, సిమెంటులో కల్తీ కలుస్తూ వున్నదట. సిమెంటులో బూడిద కలుపుతూ వున్నారట. ఇక ఆ సిమెంటుతో కట్టిన ఇంట్లో నివసించేవారికి బూడిద కావలసినదే కదా!' అన్నారు.

విజయవాడలో కృష్ణ పోతేమాదూరులో జబ్బైనా పలికేదిక్కు లేదుట. కన్నాయింటులు ఫోనులో ఎన్నిసార్లు పిలిచినా 'ఫోన్ ఎంగేజ్డ్' గానే వుంటుందని డాక్టరుగారు అన్నారు.

వేసవి అగ్నిగుండంలో సామాన్య ప్రజలు కాస్త చల్లగా బతకడం కోసం అవసరం కనుక ఎలక్ట్రిసిటీ రేటులో రిబేటు యివ్వాలని ఆయన సూచించారు.

రవీంద్రభారతిలో శ్రీ నాగేశ్వరరావుకు సన్మానం

గుడివాడ, మార్చి 6:— శ్రీ అక్కినేని నాగేశ్వరరావు విదేశ పర్యటనకు వెడుతున్న సందర్భంలో రాజధాని నగరంలోని "రవీంద్రభారతి"లో ఆయనకు ఆంధ్రనాటక కళా పరిషత్ ఆధ్వర్యాన ఈ నెల 13వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు సన్మానం జరుగుతుంది.

హైదరాబాద్, మార్చి 7:— వ్యవసాయ మంత్రి శ్రీ బలరామిరెడ్డి మార్చి 7 వ తేదీన గుంటూరునుంచి నాగార్జునసాగర్ వెడతారు. మరునాడు అక్కడ ప్రభుత్వోద్యోగుల సహకార పరపతి సంఘ చౌకదుకాణానికి ప్రారంభోత్సవం జరిపి రాత్రికి హైదరాబాద్ చేరుకుంటారు.

"ప్రస్తుత సత్యాగ్రహం నైతికంగా ఎంతమాత్రం సమర్థనీయం కాదు"

శాసనమండలిలో ముఖ్యమంత్రి ఉద్ఘాటన

హైదరాబాదు, మార్చి 7:—

అదనపు భూమిశిస్తుకు వ్యతిరేకంగా, బంజరుభూములను వెంటనే పంచవలసిందిగా ప్రతిపక్షాలు సాగిస్తున్న సత్యాగ్రహాన్ని నైతికంగా సమర్థించడానికి ఏటికారణం కనుపించదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు శాసనమండలి సమావేశంలో పేర్కొన్నారు.

అయిదురోజులపాటు జరిగిన చర్చకు ముఖ్యమంత్రి అరవై నిమిషాలసేపు గట్టి సమాధానమిచ్చారు.

"అదనపు భూమిశిస్తును గురించి, బంజరు భూములను గురించి ఆదేపనిగా అసత్య వివరాలు తెలియజేస్తున్నారు. అదనపు భూమిశిస్తురూపంలో 10 కోట్ల రూపాయలు వసూలు కాగలవనీ, బంజరు భూములు నూటయాభై లక్షల ఎకరాలవరకు కలవనీ కమ్యూనిస్టుపార్టీ సభ్యులు ఎక్కడినుండి ఈ అంకెలను తేగలిగారో నాకు తెలియడంలేదు.

అదనపు భూమిశిస్తు ద్వారా 4.8 కోట్లు రాగలవు. కలెక్టర్లు వివరాలు అందజేశారు. జిల్లాలవారీ అంకెలు కూడా సిద్ధంగా ఉన్నాయి.

మొత్తం బంజరు భూమి ఏడు ఎనిమిదిలక్షల ఎకరాలవరకూ ఉంటుంది.

దాదాపు ఇరవై ఒక్క లక్షల ఎకరాలబంజరు భూమిని ప్రభుత్వంఇంతకుకితమే పంచిపెట్టింది. 150 లక్షల ఎకరాల బంజరు భూమి ఎక్కడ ఉంది? ప్రతిపక్ష సభ్యులు ఈ అంకెలను దేనిని ఆధారం చేసుకుని చెపుతున్నారు? బహుశా కొండలను, పర్వతాలను, గుట్టలను, మెట్టలను బంజరు భూములుగా ప్రతిపక్షాలు ఎంచి ఉండవచ్చు. ఇదికానిచో ఇరుగు పొరుగు రాష్ట్రాలకు చెందిన భూమికూడా బంజరు భూముల క్రింద చేర్చి ఉండవచ్చు (హర్షధ్వానాలు).

పెద్దరైతు, మధ్యరకం రైతు లేక చిన్నకారు రైతు సత్యాగ్రహంలో చేరలేదు. అందువలన దీనికి ప్రాతినిధ్యం ఎలా చేకూరగలదు? ఈ సత్యాగ్రహంలో చేరనందుకు రైతులను ప్రభుత్వం తరఫున, సభ తరఫున, హృదయపూర్వక అభినందనలు మేము తెలియజేస్తున్నాను' అన్నారు.

"పోలీసులు అత్యాచారాలు జరిపారని భయంకరంగా కమ్యూనిస్టు సభ్యులు మామూలుగానే ఆరోపిస్తున్నారు. మరీ అవసరమైన సందర్భాలలో మాత్రం కనీస బలాన్ని ప్రయోగించడం జరిగింది. సత్యాగ్రహులు అధికారులపై రెచ్చగొడుతున్నారు పోలీసులవరుసల మధ్యనుంచిరెవిన్యూ కార్యాలయాలలోకి సత్యాగ్రహులు చొచ్చుకుపోతున్నారు. ధౌర్జన్యాలకు దిగుతున్నారు.

సత్యాగ్రహులపట్ల పోలీసులు తగు చర్యలు ఏంతమాత్రం తీసుకొనడంలేదని ప్రజలు, శాసనసభ్యులు చాలామంది కూడా ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు.

పరిస్థితి ఇలా ఉండగా పోలీసులు ఇదిచేశారు, అది చేశారు అని అసత్య ఆరోపణలు చేయడం ఆశ్చర్యకరంగా ఉన్నది.

శ్రీ సదాశివన్:—

అనంతపురంలో సత్యాగ్రహులపై వరుసగా అయిదు రోజులు పోలీసులు లాఠీ, ప్రయోగం చేసి, వారిని నగరానికి ఇరవై మైళ్ళ దూరంలో విడిచిపెట్టారని నేను అధికార పూర్వకంగా చెపుతున్నాను.

ముఖ్యమంత్రి: అనేకసార్లు అసంగతి ఇక్కడ ప్రతిచోటా మీరు చెప్పినంత మాత్రంతో అది సత్యం కానేరదు. అదిమీ అభిలాషఅంటే నేను అర్థంచేసుకోగలను. (హర్షధ్వానాలు)

అదనపు భూమిశిస్తు క్రింద రు 4.8కోట్లు మాత్రమే అదాయం రాగలదనినేను గట్టిగా చెపుతున్నాను. ప్రతిపక్షం ఎక్కువవస్తుందని రుజువుచేస్తే ప్రభుత్వం ఆవిషయాన్ని తప్పకుండా తిరిగి పరిశీలిస్తుంది.

శ్రీ సుబ్బశాస్త్రి: నేను రుజువుచేస్తే మీరు దానిని పరిశీలిస్తారా?

ముఖ్యమంత్రి: దయచేసి నేను చెప్పేదిపూర్తిగా వినండి. ప్రభుత్వానికి వివరాలు అందాయనీ, బడ్జెట్ అంచనాలలో జిల్లావారీ వివరాలు ఉదహరింపబడ్డాయనీ, నేను చెప్పాను. ఇక నిరాధారంగా దానిని రుజువు చేస్తారు".

సత్యాగ్రహోద్యమాన్ని విరమించవలసిందని ప్రతిపక్షాలకు విజ్ఞప్తిచేస్తూ, ముఖ్యమంత్రి ఇలా అన్నారు:

"ఈ సత్యాగ్రహంవల్ల ఎవరికీ ఉపయోగం లేదు. రైతులకు అంతకంటే ప్రయోజనం లేదు. బడ్జెట్ రైతులకు అనుకూలంగా ఉంది. వ్యవసాయోత్పత్తులను పెంచడానికి రైతుల స్థితిని బాగుచేయడానికి బడ్జెట్‌లో అన్ని ప్రతిపాదనలు ఉద్దేశించబడ్డాయి."

"ప్రజలు ప్రభుత్వం నుండి ఎన్నో సదుపాయాలను కోరడం సహజం. ఆంధ్రరాష్ట్రం ఏర్పడినప్పటినుండి శ్రీ టంగుటూరి ప్రకాశం వంటి మహా నాయకుల ప్రజ్ఞావిశేషంవల్ల రాష్ట్రంలో సుస్థిర పాలన నెలకొన్నది."

"ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో అదనపు భూమిశిస్తు శాసనాలను ఉపసంహరించినట్లు ప్రతిపక్ష సభ్యులు ఉదహరిస్తున్నారు. కాని, ఈ రాష్ట్రాలలో ప్రణాళికా లక్ష్యాలను తగ్గించిన విషయం గురించి ప్రతిపక్ష సభ్యులు పేర్కొనలేదు. ఆంధ్రప్రదేశ్ విషయంలో మాత్రం ప్రణాళిక పెట్టుబడిని 290 నుండి 305 కోట్ల రూపాయలకు పెంచడం జరిగింది. బహుశా 315 కోట్ల రూపాయల వరకు ప్రణాళిక నిమిత్తం ఖర్చుపెట్టే అవకాశం వుంది."

సత్యాగ్రహమా? దురాగ్రహమా?

"ఇది సత్యాగ్రహమో, లేక దురాగ్రహమో తెలియదు. ఏమయినా ఈ ఆందోళన కొనసాగడం సమర్థనీయం కాదు. రైతుల పరిస్థితిని అభివృద్ధిపరచడం దీని లక్ష్యమయితే, అది పొరపాటు అవుతుంది. రైతులపై ఎక్కువ భారం ఉన్నదని దీనిని తొలగించడమే లక్ష్యమని చెప్పడంలో కూడా పసలేదు. ఈ కారణాలు సరియైనవి కానిచో ఇక్కడ సమాధానం చెబుతున్నాయి. అలాంటప్పుడు ఆందోళనకొనసాగడానికి కారణమేమిటి?

"కమ్యూనిస్టు పార్టీలోని అంతర్గత విభేదాలను పరిష్కరించుకునే నిమిత్తం సత్యాగ్రహాన్ని కొనసాగించడమే నిజమయితే, అంతకంటే దురదృష్టకరమైన విషయం మరొకటి లేదు.

బంజరు భూముల పంపకం గురించి ప్రస్తావించి, ప్రభుత్వం ఏదో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నవనీ, కాని వాస్తవానికి బంజరు భూములలో 70 వంతులు అక్రమంగా ఆక్రమించుకుని వ్యవసాయం సాగిస్తున్నట్లు వివరాలు చెబుతున్నవని, ముఖ్యమంత్రి అన్నారు. చట్ట విరుద్ధంగా ఆక్రమించుకొని సాగు చేస్తున్న వారికి పట్టాలు యివ్వడమా లేదా అన్నది యిప్పుడున్న ప్రశ్న అని ముఖ్యమంత్రి అన్నారు.

తెలంగాణాకు సంబంధించినంతవరకు గైరాన్ భూములను 10 నుండి అయిదు శాతానికి తగ్గించాలని, ప్రాంతీయ కమిటీ చేసిన సూచన పరిశీలనలో కలదని అన్నారు.

స్కూల్ ఫైనల్ వరకు ఉచిత విద్య

చతుర్థ ప్రణాళిక కాలంలో రాష్ట్రమంతటా స్కూలు ఫైనల్ వరకు ఉచిత విద్యను ప్రవేశపెట్టగలమని అన్నారు. తృతీయ ప్రణాళిక నాటికి రాష్ట్రంలో 535 మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కాగలదన్న ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

పంచదారఫ్యాక్టరీలను, నూలుమిల్లులను సహకార రంగంలో నెలకొల్పడం ప్రభుత్వ విధానమని ముఖ్యమంత్రి అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలను నెలకొల్పడానికి ప్రైవేటు పెట్టుబడిదారులుముందుకురావడం లేదని అన్నారు. అందుచేత పరిశ్రమల స్థాపన విషయంలో ప్రభుత్వరంగంపైనే ఆధారపడవలసి వస్తున్నదని అన్నారు.

చతుర్థ ప్రణాళిక కాలంలో అదనంగా రెండు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలను స్థాపించగలమని అప్పటికి రాష్ట్రంలో డాక్టర్ల కొరత ఉండదని ముఖ్యమంత్రి అన్నారు.

చైనాకు ఫ్రాన్సు గుర్తింపుపట్ల అమెరికా ఆందోళన

—శ్రీ డీన్‌రస్క్ ప్రకటన

వాషింగ్టన్, మార్చి 6:—

"ఫ్రాన్సు కమ్యూనిస్టు చైనాను గుర్తించడంవల్ల సంభవించనున్న పరిణామాల విషయమై అమెరికా ఆందోళన చెందుతూనే ఉన్నది" అని అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్‌రస్క్ నేడు పత్రికా విలేఖరుల సమావేశంలో మాటాడుతూ అన్నారు.

ఆయన యింకా యిలా అన్నారు. "ఇతర దేశాలు ఎన్నో కమ్యూనిస్టు చైనాను గుర్తించినవి. అలాగే యిప్పుడు ఫ్రాన్సు గుర్తించింది. అంతమాత్రానికి అమెరికా ఫ్రాన్సును వ్యతిరేకించనక్కరలేదు. అమెరికాకు ఉన్న సందేహమిల్లా ఒకటే. ఇరుగుపొరుగు రాజ్యాలపై తాము జరిపే దురాక్రమణను ఫ్రాన్సు ఆమోదించినట్లుగా కమ్యూనిస్టు చైనా అర్థంచేసుకుంటారనే అమెరికా భయమూ, ఆందోళనా. అంతేకాదు అట్టి దురాక్రమణ చర్యలను కొనసాగించడానికి ఫ్రాన్సు తమ్ము ప్రోత్సహిస్తున్నట్లు కూడా కమ్యూనిస్టు చైనా భావించినా ఆశ్చర్యంలేదు. వీటింగా అట్టి పరిణామమే సంభవిస్తే స్వేచ్ఛా ప్రపంచానికి పెను ముప్పు వాటిల్లినట్లే".

పాకిస్తాన్‌కు అమెరికన్ జలాంతర్గామి

వచ్చే నెలలో అమెరికన్ జలాంతర్గామి ఒకటి పాకిస్తాన్ ప్రభుత్వానికి అందచేయ బడగలదని కరాచీలోని యునైటెడ్ స్టేట్స్ దౌత్య కార్యాలయం తెలియచేస్తున్నది. మార్చి 5 వ తేదీన అమెరికా రక్షణమంత్రి రాబర్టు మెక్నమారా చేసిన ప్రకటనను ప్రస్తావిస్తూ దౌత్య కార్యాలయం యిలా అన్నది, "1964—65 సంవత్సరానికి సంబంధించిన పాకిస్తాన్‌కు అమెరికా సైనికసహాయ కార్యక్రమంలో శ్రీ మెక్నమారా చెప్పినట్లు జలాంతర్గామి ప్రసక్తి లేనిమాట నిజమే. కాని 1963 సంవత్సరపు సురక్షిత సహాయ కార్యక్రమంలో కేటాయించబడిన అమెరికన్ జలాంతర్గామి యింతవరకు పాకిస్తాన్ చేరలేదు. ఆ జలాంతర్గామి యీ నెలలో అమెరికాకు అందచేయబడగలదు."

త్రివేండ్రం, మార్చి 7:— ఈ ఏడాది కేరళఅడవులలో 29 ఏనుగులు పట్టుబడ్డాయి. వాటిని అమ్మగా 99,8000 రూపాయలు వచ్చాయి.

లోకసభలో బడ్జెట్‌పై సాధారణ చర్చ

వచ్చేవారం పూర్తికాగలదని ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 7:— బడ్జెట్‌పై సాధారణ చర్చ లోకసభలో వచ్చేవారం పూర్తి అవుతుందనీ, విద్యాశాఖ, పెట్రోలియం కెమికల్స్‌శాఖ పద్దులను వోటింగుకు తీసుకోవడం జరుగుతుందనీ నిన్న సభలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా ప్రకటించారు.

మిల్లు యజమానికి రు. 1,000 జుల్మానా

నకిలీబిల్లులు చూపిన నేరానికి

విజయనగరం, మార్చి 6:—లక్ష్మీనరసుకోట లోని రామలింగేశ్వర రైస్‌మిల్‌ను కమ్మర్షియల్ టాక్సు అఫీసరు శ్రీ ఎస్. కృష్ణమూర్తి, అసిస్టెంట్ కమ్మర్షియల్ టాక్సు ఆఫీసర్ శ్రీ వి.వి. రమణమూర్తి ఆకస్మాత్తుగా తనిఖీచేశారు.

ఈ సందర్భంలో మిల్లు యజమానిసరైన లెక్కలు చూపకుండా నకిలీ బిల్లులనుతయారుచేసి చూపుతున్నాడనే ఆరోపణపై అతనివద్దనుంచి 1,000 రూపాయలు జరిమానా అధికారులు వసూలు చేశారు.

నదీజలాల ఒప్పందం

(1 వ పేజీ తరువాయి)

నవు టడుగుల నీరు వినియోగించుకోడానికి అనుమతించబడింది. పోచంపాడుకు ఎగువనున్న ప్రాజెక్టులన్నీ మైసూరు, మహారాష్ట్రాలు కొనసాగించుకోవచ్చునని కేంద్ర మంత్రి తెలియజేశారు. ఒక్కసారిగా అన్నిటికీ అనుమతి ఇవ్వడం ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలకు చాలా భంగకరం.

"పోచంపాడు ప్రాజెక్టును (రెండవదశ) మహారాష్ట్ర నాలుగవ, అయిదవ ప్రణాళికలలో రూపొందించుకునే ప్రాజెక్టులతో సమానంగా చూడవలసి ఉంటుంది. శేషించిన జలాలను మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌ల మధ్య నిష్పత్తి ప్రకారం కేటాయించవలసి ఉంటుంది.

"తుంగభద్ర పరీవాహక ప్రదేశంలోని నీటిని మైసూరు వినియోగించుకునే విషయంలో 1944 ఒప్పందంలో పేర్కొన్న కేటాయింపులకే కచ్చితంగా పరిమితమై ఉండాలి. 600 శతకోటి ఘనపుటడుగులనీటిలోను శేషించిన భాగం కేంద్రమంత్రి ఇచ్చిన తాత్కాలిక 'అవార్డు' ప్రకారం తుంగభద్ర కాకుండా ఇతర ఉప పరీవాహక ప్రాంతంనుండి జలాలను వినియోగించుకోవలసి ఉంటుంది.

"శ్రీశైలం ప్రాజెక్టు మొదట వూహించుకున్న ప్రకారమే, ఎట్టి మార్పులు లేకుండా అమలుజరగడానికి అనుమతిఇవ్వవచ్చు. శ్రీశైలం, నాగార్జునసాగర్‌వద్ద కూడా అదనపు విద్యుచ్ఛక్తి ఉత్పాదనకు వీలుగా ఇది అమలు జరగవలసివున్నది.

"నాగార్జునసాగర్ ప్రాజెక్టు మొత్తంమీద ఆర్థికంగా పటిష్ఠమైనదిగానే ఉన్నది. ప్రాజెక్టు కొంతభాగం మాత్రమే అమలు పరిచినట్లయితే అది ఆర్థికంగా రాష్ట్రానికి పెద్దభారం అవుతుంది. అంతేకాక ఈ కారణంగా నాగార్జునసాగర్ రెండవదశకు అంతరాయం కలుగనివ్వరాదు.

"ఆంధ్రప్రదేశ్ ప్రధానంగా వ్యవసాయంపై ఆధారపడిన రాష్ట్రం. దేశంలో బియ్యం ఉత్పత్తి విషయంలో ప్రముఖపాత్ర వహిస్తున్నది. కనుక బియ్యానికి సంబంధించిన జాతీయ సంపదలో ఈ రాష్ట్రానికి గల సాధన సంపత్తిపైన ఎట్టి నిర్బంధాలనైనా విధించడం అవాంఛనీయమైన, అహితమైన చర్యయే కాగలదు."

రష్యాప్రధాని కృశ్చేవ్ మేలో కైరోసందర్శన

నైలునదిపై డామ్‌నిర్మాణసందర్భంలో ఉత్సవాలకు హాజరయే నిమిత్తం

కయిరో, మార్చి 7:—సోవియట్ ప్రధాని శ్రీ నికిటా కృశ్చేవ్ మేనెలలో కయిరో సందర్శింతమన్నారు.

నైలునదీ జలాలను మళ్ళించడానికై సోవియట్ ఆర్థిక, సాంకేతిక సహకారంతో యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ అధికారులు అశ్వాన్‌వద్ద ఒక బ్రహ్మాండమైన డామ్ నిర్మిస్తున్న సందర్భంగా జరిగే ఉత్సవాలకు సోవియట్ ప్రధాని హాజరవుతున్నారని ఇక్కడ అధికార వర్గాలవారు వెల్లడించారు.

నైలునదీ జలాలను మళ్ళించడానికై నిర్మింపబడుతున్న ఈ 'డామ్' ప్రపంచంలో కల్లా పెద్ద డామ్.

శ్రీ కృశ్చేవ్ కయిరో వెళ్ళే విషయంలో గతకొద్ది రోజులుగా మాస్కో, కయిరోల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు నడుస్తున్నవని కూడా ఇక్కడి అధికార వర్గాలవారు అన్నారు.

'డామ్, నిర్మాణం దాదాపు పూర్తికావస్తున్నది. పూర్తి అయినప్పుడు బ్రహ్మాండమైన నైలునదీ గమనం మారగలదు.

1960లో ప్రారంభించబడిన ఈ ఉన్నత డామ్ నిర్మాణ పథకం తొలిదశ పూర్తికావస్తు సందర్భంలో జరిగే ఉత్సవాలను శ్రీ కృశ్చేవ్ ప్రముఖంగా తిలకిస్తారు.

కయిరో వెళ్ళినప్పుడు శ్రీ కృశ్చేవ్ మరి ఏ ఇతర దేశాన్ని సందర్శించబోవడంలేదని అధికార వర్గాలవారు విశద పరిచారు.

చర్మ పరిశ్రమబోర్డును చట్టబద్ధం చేయడానికి కేంద్రప్రభుత్వ తిరస్కృతి

రాష్ట్ర అసెంబ్లీలో పరిశ్రమల మంత్రి వివరణ

హైదరాబాద్, మార్చి 7:—

చర్మపరిశ్రమ సలహాబోర్డును చట్టబద్ధమైనదిగా మార్చడానికి రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను కేంద్రప్రభుత్వం త్రోసిపుచ్చింది. ఈ పరిశ్రమ కేంద్రప్రభుత్వానికి చెందిన దనే కారణాన్ని కేంద్రప్రభుత్వం చూపించింది.

శ్రీ మహేంద్రనాథ్ (కాంగ్రెస్) వేసిన ప్రశ్నకు నేడు రాష్ట్ర అసెంబ్లీలో పరిశ్రమలమంత్రి డాక్టర్ లక్ష్మీనరసయ్య సమాధానమిస్తూ ఈ సంగతి తెలియజేశారు. అందుచేత అది చర్మపరిశ్రమ సలహాబోర్డుగానే ఉన్నదని చెప్పారు.

శ్రీ పి. గున్నయ్య (కాంగ్రెస్) వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఈనెలలో ఒక్కొక్కజిల్లాకు పదిహేనువేల రూపాయలకు తక్కువగాకుండా బోర్డు కేటాయించినదని చెప్పారు.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు వేసిన ప్రశ్నకుసమాధానమిస్తూ విజయవాడ మునిసిపల్ హద్దులలో రెండు వెలుపలరెండు పెద్ద పరిశ్రమలున్నాయని పారిశ్రామికనగరంలో 21 లఘు పరిశ్రమలున్నాయనీ, విజయవాడలో 107 లఘుపరిశ్రమ లున్నాయనీ, 106 వర్క్‌షాపు లున్నాయనీ, వీటన్నిటిలో 4,181 మంది పనిచేస్తున్నారని మంత్రి వివరించారు. వీటి మొత్తపు పెట్టుబడి అర్బు రు. 755 లక్షలు.

జాయింటుస్టాక్ కంపెనీలకు రు. 20 లక్షల వరకు, ఇతర కంపెనీలకు రు. 10 లక్షలవరకు దరఖాస్తులపై రాష్ట్ర ఆర్థిక కార్పొరేషన్ పరిశ్రమలకు అప్పులు ఇస్తుందనీ, రాష్ట్ర లఘుపరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్‌కూడా సహాయం చేస్తుందనీ మంత్రి తెలియజేశారు.

శ్రీ ఆయ్యపురెడ్డి (కాంగ్రెస్) వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ రాష్ట్రంలో 209 అంబర్ చరఖా కేంద్రాలున్నాయని మంత్రి తెలియజేశారు.

శ్రీ కె. రాజమల్లు (కాంగ్రెస్) వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ చేనేతాలక ఖాదీబోర్డు ఆఫీసును తిలక్‌రోడ్డునుంచి కాచిగూడకు మార్చడం జరిగినదనీ, అదిగాక వర్షాకాలంలో ఆ భవనంలో పనిచేయడానికి వీలుపడనందున కూడా ఆఫీసు మార్చడం జరిగినదని మంత్రి తెలియజేశారు. పాత భవనానికి అద్దె రు. 342 లు. కొత్తగా ఆఫీసు మార్చిన భవనానికి రు. 1,050 లు అని చెప్పారు. ఆఫీసు మార్పుదానికి మరొక కారణంకూడా కలదనీ, ఆ ఇంటి యజమాని ఇల్లుతను నివసించడానికే కావాలని కోరాడనీ మంత్రి చెప్పారు.

శ్రీ వావిలాల:— ఖాదీబోర్డు ఖాళీచేసిన వెంటనే ఆ ఇంట్లోకి సమాచారాభివృద్ధిశాఖ మార్చబడినది. యజమానే ఇంట్లో ఎందుచేత ప్రవేశించలేదు?

మంత్రి:— యజమాని మనస్సు మారి ఉండవచ్చు.

శ్రీ గుంటూరు బాపనయ్య:— ఇల్లు వర్షాకాలంలో పనికిరానప్పుడు, సాంఘిక సంక్షేమ శాఖకు దానిని ఎందుచేత కేటాయించాలి. ఆ శాఖ హరిజనులకు సంబంధించినది గనుక ఇంటో వర్షం పడుతున్నాదానిని హరిజనులకుకేటాయించవచ్చునని ప్రభుత్వం భావించిందా?

శ్రీ కె. రాజమల్లు (కాంగ్రెస్) ఖాదీ బోర్డు ప్రయోజనకరమైన పనులను నిర్వహించడంలేదు. ఈ సంగతి ప్రభుత్వానికి తెలును. ప్రభుత్వం బోర్డుసిబ్బందిని ఎందుచేత పెంచవలసివచ్చింది?

మంత్రి:— ఈ సంవత్సరం బోర్డు కార్యక్రమాలు హెచ్చాయి.

ఉద్యోగుల పర్సనల్ ఫైళ్ళు ఉంచేపద్ధతిని రద్దుచేయడం వాంఛనీయం కాదని ప్రభుత్వం భావించినదనీ, ఉద్యోగుల యోగ్యతాంశ సీనియర్ ఉద్యోగులు వ్యక్తంచేసిన అభిప్రాయాలు ఆ యా ఉద్యోగులు ఎటువంటివారో తెలిసికొనడానికి సహాయపడుతున్నవనీ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రీ పి. శ్యామసుందర్ (పి. డి. ఎల్. ఎఫ్) వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు (కమ్యూనిస్టు) అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, స్థానిక లైబ్రరీల సిబ్బందికి సర్వీస్ నిబంధనలను తయారు చేయడానికి ప్రావిడెంటు సౌకర్యాలను కల్పించడానికి వీలుగా ఆంధ్రప్రదేశ్ లైబ్రరీల చట్టాన్ని సవరించవలసి ఉంటుందని విద్యామంత్రి శ్రీ పి.వి.జి. రాజు అన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రశ్నకు సమాధానమిస్తూ, హైదరాబాదులోని మెథడిస్టు హైస్కూలునిధులను అక్రమంగా వినియోగించినట్లు 1961 ఫిబ్రవరిలోపరిశీలనవల్ల తెలిందనీ, ప్రస్తుతం యిది పరిశీలనలో కలదనీ, శ్రీ పి. వి. జి. రాజు అన్నారు. హైస్కూలు మేనేజిమెంటు హైకోర్టుకు అపీలుచేశారని, హైకోర్టు తీర్పుపై తిరిగి అపీలుచేసే విషయమై ఆలోచిస్తున్నామని మంత్రి అన్నారు.

శ్రీ పి. రాజగోపాలనాయుడు (స్వతంత్రపార్టీ) ప్రశ్నకు సమాధానమిస్తూ, రోడ్ల నిర్మాణానికై నిర్దేశించిన సిమెంటు బస్తాలలో కొంత సిమెంటు కనుపించలేదని, హైదరాబాదు మునిసిపల్ కమీషనర్ ఫిర్యాదు చేసినట్లు మంత్రి శ్రీ అలపాటి వెంకట్రామయ్య తెలియజేశారు. ప్రస్తుతం ఈ విషయం దర్యాప్తులో గలదని ఆయన అన్నారు.

సిమెంటు కొంత కనిపించనందున ఈ వ్యవహారంతో సంబంధం కల అసిస్టెంటు ఇంజనీరును సూపర్‌వైజరును సస్పెండు చేయాలని కార్పొరేషన్ ఉపసంఘంతీర్మానించిందని, ఈ తీర్మానం అనుసరించి వారిద్దరిని సస్పెండులో వుంచి దర్యాప్తు సాగిస్తున్నామని మంత్రి తెలియజేశారు.

1963—64 సంవత్సరానికి రాష్ట్రంలో మునిసిపాలిటీలలో 13 మునిసిపాలిటీలుమాత్రమే తమ బడ్జెట్లను ప్రభుత్వానికి అందజేసినవనీ, బడ్జెట్ ప్రతిపాదనలను ఆలస్యంగా అందజేసిన మునిసిపాలిటీలనుండి సంజాయిషీ కోరామనీ, మంత్రి అన్నారు. 1964—65 సంవత్సరం బడ్జెట్అంచనాలను నవంబరులోగా పంపాలని స్పష్టంగా ఆదేశాలను పంపినట్లు తెలియజేశారు.

శ్రీ పోతుల గున్నయ్య ప్రశ్నకు సమాధానమిస్తూ, 1962 జూన్‌నాటికి గృహనిర్మాణం బోర్డు కార్యకలాపాలు రాష్ట్రానికంతటికీ విస్తరింపచేస్తూ, ఉత్తరువులు చేసినప్పటికీ, ఇతర జిల్లాలలో ఇళ్ళనునిర్మించడానికి కొంతకాలం పట్టగలదని ప్రస్తుతానికి బోర్డు కార్యక్రమాలు జంట నగరాలకు మాత్రమే పరిమిత మయినవని మంత్రి తెలియజేశారు

విశాఖపట్నంలో పారిశుధ్య పనివారల నివాసం కాలనీని నిర్మించాలనే ఆలోచన కలదనీ, ప్రస్తుతం కేంద్రప్రభుత్వం పథకం 32 ఇళ్ళను నిర్మించడానికై 24 వేల రూపాయల సబ్సిడీ మునిసిపాలిటీకి మంజూరు చేశామని మంత్రి అన్నారు.

24 ఇళ్ళను నిర్మించడానికి టెండర్లను ఆహ్వానించామని, మిగిలిన ఎనిమిది గృహాలను 1964—65 లో నిర్మింపగలమని మంత్రి అన్నారు.

మీ వ్రాతకు ప్రత్యేకత నిచ్చునది
కృష్ణవేణి
'సూపర్-ట్రియో'


ఫోల్ సెల్లింగ్ ఏజంట్లు
నేషనల్ ప్రోడక్ట్స్ సిండికేట్
292, జి. టి. రోడ్, మద్రాసు-21
ఫోన్: 51569

డెక్-జోల్
నల్లులకు శత్రువు


శ్రీ వర్మా ఫార్మసి ప్రైవేట్ లి. పూనా-2

దీర్ఘకాల శూలలకు దివ్యౌషధము
పరిణామశూలహారి
250 రకముల శాస్త్రీయమైన ఆయుర్వేద జౌషధములకు
అంబేశ్వర ఆయుర్వేద ఫార్మసీ
మార్టేరు - ప. గో. జిల్లా ఆంధ్రప్రదేశ్
విజయవాడ: వెల్‌కం టాకీసువద్ద
తెనాలి బ్రాంచి: మెయిన్ రోడ్
వరంగల్ బ్రాంచి: ముఖరంజాహి రోడ్
వైజాగ్: ఎ. వి. ఎన్. కాలేజీ రోడ్
అనకాపల్లి బ్రాంచి: గుండాలవీధి

హైదరాబాద్, ఢిల్లీల మధ్య రైళ్లు

నడపాలని రాజ్యసభలో సూచన: అప్రోప్రియేషన్ బిలుపై చర్చ

న్యూఢిల్లీ, మార్చి 6:— రైల్వేశాఖ అప్రోప్రియేషన్ బిల్లుపై రాజ్యసభలో నిన్న అసమగ్రంగా చర్చ జరిగింది. లోకసభ అప్పుడే అప్రోప్రియేషన్ బిల్లును ఆమోదించింది.

నిన్న జరిగిన చర్చలో పాల్గొన్న సభ్యులు అందరు కొత్త రైలుమార్గాలను నిర్మించాలని, అదనంగా రైళ్లను ప్రవేశపెట్టాలని, తమ ప్రాంతాలలో ప్రయాణ సౌకర్యాలను పెంచాలని సూచించారు.

శ్రీ పి. కె. కుమారన్ (కమ్యూనిస్టు — ఆంధ్ర) ప్రసంగిస్తూ రైల్వే ఉద్యోగులకు చౌకడిపోలతోపాటు, కరువు భత్యాన్ని పెంచాలని సూచించారు. రైల్వే నిబంధనావళిని వివిధ ప్రాంతీయ భాషలలో అనువదించి ఉద్యోగులకు అందజేయాలని మరొక సూచన చేశారు.

శ్రీమతి అమ్మన్నరాజా (ఆంధ్ర—కాంగ్రెస్) మాట్లాడుతూ ఢిల్లీ హైదరాబాదుల మధ్య నేరుగా రైళ్లను ప్రవేశపెట్టాలని సూచన చేశారు. రైల్వే మండలాల పునర్నిర్మాణం చేయడం అవసరమని, దీనివల్ల రైల్వేశాఖ నిర్వహణ సామర్థ్యం పెరుగగలదని అన్నారు.

వీరుకాక మరి కొందరు సభ్యులు కూడా చర్చలో పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లో వ్యాయామ శిక్షకులకు యు. జి. సి. స్కేళ్లు

ప్రభుత్వం పరిశీలను దని కౌన్సిల్‌లో విద్యామంత్రి వెలడి

హైదరాబాద్, మార్చి 6:— ప్రభుత్వ కళాశాలల్లో పనిచేసే వ్యాయామ శిక్షణాధ్యాపకులకు (ఫిజికల్ డైరెక్టర్లు) యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ స్కేళ్లను వర్తింప జేసే విషయాన్ని ప్రభుత్వం యోచిస్తున్నదని విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు నేడు శాసన మండలిలో ప్రకటించారు.

శ్రీ ఎస్. పి. టి. వి. కూర్మాచార్యులు అడిగిన ప్రశ్నకు సమాధానంచెబుతూ మంత్రి ఈ విషయాన్ని వెల్లడించారు.

అదే సభ్యుడు అడిగిన మరొక ప్రశ్నకు సమాధానం చెబుతూ ఎ. వి. ఎన్. కాలేజీ ఉన్నతపాఠశాల అధ్యాపకులకు జీతాల బకాయిలను చెల్లించడానికి గాను కాలేజీ యాజమాన్య వర్గానికి 1963—64లో అడ్హాకు గ్రాంటు క్రింద ప్రభుత్వం 10 వేల రూపాయల సొమ్ము విడుదలచేసిందని విద్యామంత్రి పేర్కొన్నారు.

1963 ఏప్రిల్ నుంచి ఈ ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించబడలేదని శ్రీ కూర్మాచార్యులు అన్నారు.

శ్రీ వి. పి. రాఘవాచారి అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ గ్రాంట్ల సవరింపు నిబంధనలను తెలంగాణాలోని ఎయిడెడ్ పాఠశాలలకువర్తింపజేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందని విద్యామంత్రి వెల్లడించారు.

అదే సభ్యుడు అడిగిన మరొక ప్రశ్నకు సమాధానంచెప్తూ ఎయిడెడ్ కళాశాలకు సంబంధించిన గ్రాంట్ల నిబంధనల సవరణ కమిటీ నివేదికను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని మంత్రి తెలియజేశారు.

రవీంద్రభారతి ఖర్చులు

1963 సెప్టెంబర్ వరకు రవీంద్రభారతి నెలవారీ వ్యయం 15,58,125 రూపాయల మేరకు ఉన్నదని శ్రీ టి. ఎస్. రామారావుకు విద్యామంత్రి తెలియ జేశారు.

బుడమేరు, తమ్మిలేరు వరదల నిరోధానికి ప్రభుత్వం చర్యలు

శాసనమండలిలో మంత్రి సుబ్బారెడ్డి వివరణ

హైదరాబాద్, మార్చి 7:— పరిసర ప్రాంతాలకు వరద బెడద తప్పించునిమిత్తం విజయవాడలో కృష్ణలంకవద్ద 10 లక్షల రూపాయల వ్యయంతో ఒక పెద్ద వరదకటను నిర్మించే సూచన ఆలోచనలో ఉన్నదని ఇరిగేషన్ మంత్రి శ్రీ ఏ. పి. సుబ్బారెడ్డి నేడు రాష్ట్ర శాసనమండలిలో శ్రీ సి. సి. హెచ్ సుబ్బారావు అడిగిన ప్రశ్నకు సమాధానం చెపుతూ అన్నారు.

శ్రీ సుబ్బారెడ్డి ఇంకా ఇలా అన్నారు: ''ఈవిషయమై కేంద్ర జల విద్యుత్‌సంఘంతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నవి. ఒకకోటి 36లక్షల వ్యయంతో గోదావరికట్టల యెత్తును పెంచి, బలపరచే పథకం పూర్తయ్యింది కృష్ణానదికి కుడివైపున సీతానగరంనుండి వైకుంఠపురం వరకు వరదకట్టను పోసేపని కూడ పూర్తయ్యింది.

బుడమేరు రిజర్వాయర్ పథకం

''గోదావరి ఒడ్డు పొడవున రెండు లక్షల ఖర్చుతో తలపెట్టబడిన చిన్నచిన్న పనులుకూడ పూర్తయ్యినవి. ఈ రెండు నదులకు సంబంధించిన వరదనిరోధక కార్యక్రమమేదీ ప్రస్తుతం జరగడంలేదు. బుడమేరు రిజర్వాయరు పథకానికి 60 లక్షల రూపాయలు ఋణసహాయం అందించడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. ఈ వరదనిరోధక రిజర్వాయరుకురూ. 105.80 లక్షలు ఖర్చుకాగలదు. బుడమేరు మరలింపు పథకపు ఫలితాలు తెలిసేవరకు రాష్ట్ర ప్రభుత్వం యీ రిజర్వాయరుపథకాన్ని తాత్కాలికంగా ఆపుచేసింది.''

తమ్మిలేరు ఎర్రకాలువ రిజర్వాయర్

తమ్మిలేరు, ఎర్రకాలువ వచ్చే వరదలకు నివారించేందుకు క్రమంగా రూ. 180.37 లక్షలు, రూ. 57.769 లక్షల ఖర్చుతో రిజర్వాయరు పథకాలను అమలుపరచేందుకు సూచింపబడింది. కేంద్ర జలవిద్యుత్‌సంఘం వాటి సాంకేతిక అనుమతి నిమిత్తం యీ పథకాలపై పనిచేస్తున్నది. కేంద్ర అనుమతి లభించగానేయీపథకాలపై ప్రారంభంకాగలదు.'

బుడమేరు, తమ్మిలేరు వరద బాధ నివారణ కొరకు పైన పేర్కొన్నవి కాక యింకా యీ క్రింది పథకాలను ప్రభుత్వం చేపట్టింది.

రూ. 64.19 లక్షల ఖర్చుతో బుడమేరు మరలింపు కాలువ పథకం. ఈ పథకంపని పూర్తయ్యినది.

బుడమేరుకు యీ మరలింపు చోటునుండి కొల్లేరు వరస్సు వరకు రు. 35.06 లక్షల ఖర్చుతో వరదకట్టలనిర్మాణం జరుగుతున్నది. అట్లాగే తూర్పు తమ్మిలేటికి, పడమటి తమ్మిలేటికి వరదకట్టల నిర్మాణంపని పూర్తి కావస్తున్నది.

ధరల పెరుగుదలకు కేంద్రానిదే బాధ్యత

కేంద్ర శాఖ: ధరల నిరయ పధానంపై ముఖ్యమంత్రి విమర్శ

హైదరాబాద్, మార్చి 7:— ఆహారధాన్యాల ధరల పెరుగుదల ప్రభుత్వానికి ఆందోళన కలిగిస్తున్నమాట వాస్తవమేనని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి రాష్ట్ర శాసనమండలిలో బడ్జెటు చర్చలకు సమాధానమిస్తూ ఒప్పుకున్నారు.

''ధరల పెరుగుదల అనేది కేవలం రాష్ట్ర ప్రభుత్వం చేతుల్లోలేదు. ధరలను నిర్ణయించి ప్రొక్యూర్‌మెంట్ పరిమితిని నిర్దేశించి, వాటి కదలికను శాసించుచున్న కేంద్రానిదే యీ బాధ్యత. మనరాష్ట్రానికి సంబంధించినంతవరకు అటువాడకం దారుగాని; యిటు ఉత్పత్తి దారుగాని ఏ ఒక్కరూ సుఖంగా తృప్తిగా లేరు. నేటి బజారుధరతో ఏ మాత్రమూ పొందికా పొంతనా కానిలేదు. అవాస్తవిక ధరల నిర్ణయ విధానాన్ని గురించికేంద్రానికి మన వ్యవసాయమంత్రి అనేకపార్లు నొక్కి చెప్పారు. సగం సగం పనుల వల్లా, ఉపన్యాసాలు, ప్రసంగాలువల్ల పరిస్థితులు అదుపులోకి రావు. ధరల పెరుగుదలను ధైర్యంగా ఎదుర్కొని అరికట్టాలి'' అని ముఖ్యమంత్రి తమ సమాధానంలో అన్నారు.

కేంద్ర మంత్రులతో కాశ్మీర్‌పై చర్చ

ఫిలిప్ టాల్బట్ సూచన

న్యూఢిల్లీ, మార్చి6:— భారత ప్రభుత్వం మంత్రులతోను, ఉద్యోగులతోను చర్చించబోయే అంశాలలో కాశ్మీర్ ఒకటి అని అమెరికన్ విదేశాంగ ఉపమంత్రి శ్రీ ఫిలిప్ టాల్బట్ నేటి రాత్రి మద్రాసు నుంచి యిక్కడకు రాగానే పత్రికా ప్రతినిధులతో అన్నారు.

కాశ్మీర్ సమస్యాపరిష్కారం

శ్రీ డీన్ రస్క్ ఆశాభావం

వాషింగ్టన్, మార్చి 6:— కాశ్మీర్ విషయంలో తమ విభేధాలను తొలగించుకోవడం ద్వారా ఇండియా, పాకిస్తాన్‌లు తమ సంబంధాలను చక్కబరచుకోగలవనే తాను ఆశిస్తున్నానని అమెరికన్ విదేశాంగమంత్రి శ్రీ డీన్ రస్క్ నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో పేర్కొన్నారు.

కాశ్మీర్ ప్రజల అభిమతానికి అను గుణ్యంగా ఈ సమస్యను పరిష్కరించుకోవటానికి ఇండియా పాకిస్తాన్‌లు ముందుగా ప్రయత్నించాలని శ్రీ రస్క్ అన్నారు.

చైనీస్, ప్రధాని శ్రీ చౌ ఎన్—లై ఇటీవల పాకిస్తాన్‌ను సందర్శించడంవల్ల కాశ్మీర్ సమస్య పట్ల అమెరికా పెక్కు సంవత్సరాలుగా అవలంబిస్తున్న వైఖరి మారలేదన్నారు.

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య సన్నిహిత సహకారం పెంపొందే పక్షంలో ఆసియా ఉపఖండం అజేయమై అభ్యుదయం పొందగలదు కనుకనే అమెరికాకు ఈ పరిష్కారంపట్ల ప్రత్యేకమైన ఆసక్తి కలదని కూడా ఆయన అన్నారు.

ఇది జరగకపోతే ఉభయ దేశాలకు అమెరికా చేస్తున్న సహాయంవల్ల ప్రయోజనం వుండబోదని కూడా శ్రీ రస్క్ అన్నారు.

విద్యుచ్ఛక్తి, పబ్లిక్‌వర్క్సు పనివారి ఆందోళన కార్యక్రమం

శ్రీ మహదేవసింగ్ వివరణ

హైదరాబాద్, మార్చి 6:— విద్యుచ్ఛక్తి, పబ్లిక్‌వర్క్సు, వాటర్‌వర్క్సు శాఖలలో పని వారికో ర్కెలపట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరికి వ్యతిరేకంగా తాము జరిపే ఆందోళన కార్యక్రమం వివరాలను ప్రముఖ కార్మికనాయకుడు శ్రీ బి. ఎస్. మహదేవసింగ్ నేడు పత్రికలవారికి తెలియజేశారు. ఈ ఆందోళన అంచెలవారిగా కొనసాగించ బడుతుందని శ్రీ సింగ్ అన్నారు.

ప్రారంభంలో మార్చి 12 న 'ఆకలి దినోత్సవం, జరుపుతామనీ ఆరోజున పబ్లిక్‌వర్క్సు శాఖ మంత్రి ఇంటిముందు ఒక ప్రదర్శన జరుగుతుందనీ ఆయన అన్నారు.

ఆర్థికమంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అందరు ప్రభుత్వ ఉద్యోగులకూ కరువుభత్యంలో నెలకు ఐదురూపాయలు సదుపాయం కలుగ చేయబడిందని ఆర్థికశాఖ కార్యదర్శి జారీచేసిన సర్క్యులర్‌లో ప్రభుత్వ సంస్థలలోని పనివారిని దీనుంచి మినహాయించారనీఅంటే విద్యుచ్ఛక్తి, పబ్లిక్‌వర్క్సుశాఖ వర్క్సుషాపులు, వాటర్ వర్క్సు పనివారికి ఈ సదుపాయం వుండదని శ్రీ సింగ్ చెప్పారు.

రెండు సంవత్సరాల క్రిందట డియర్నెస్ అలవెన్సు ప్రభుత్వ ఉద్యోగుల మూలవేతనంతో కలిపినప్పటికీ ప్రభుత్వ పారిశ్రామిక సంస్థల పనివారికి మాత్రం ఆ సౌకర్యం అమలు జరగలేదనీ, ఆరోగ్యశాఖ పనివారు, తోటమాలీలు, ప్రభుత్వ ప్రింటింగ్ ప్రెస్సుల పనివారు ఈ సౌకర్యాన్ని అనుభవిస్తున్నారని శ్రీ సింగ్ తెలియజేశారు.

''గత రెండు సంవత్సరాలుగా మా కోర్కెల పరిష్కారానికి చేసిన కృషి అంతా విఫలం అయింది. రాష్ట్ర కార్మిక సలహా సంఘం కూడా ఈ సదుపాయాన్ని కలుగచేయమని సిఫారసు చేసింది'' అని శ్రీ సింగ్ వివరించారు.

స్టాఫ్‌నర్సు మిస్ మేరీ ఫారెస్సు

ఉత్తమ స్టాఫ్‌నర్సుగా బహుమతి

హైదరాబాద్, మార్చి 6:— ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలో స్టాఫ్‌నర్సుమిస్ మేరీఫ్లారెన్స్ ఉత్తమ స్టాఫ్‌నర్సుగా నిర్ణయించబడి ఆలిస్ జేవిస్ బహుమానాన్ని పొందారు.

మార్చి 1న హైదరాబాద్‌లోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో జరిగిన ఒక సభలో డాక్టర్ (శ్రీమతి) శాంతాబాయిసత్వాలేకర్ చే మిస్ మేరీ ఫ్లారెన్స్‌కు బహుమతి అందజేయబడింది.

ఉభయ శాసనసభలకు ముఖ్యమంత్రి నాయకత్వం

హైదరాబాదు, మార్చి 6:— రాష్ట్ర శాసనసభ, శాసనమండలి, రెంటిలోను ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నాయకుడుగా వ్యవహరిస్తారని నేడు అసాధారణ గెజెట్‌లో ప్రకటింపబడింది.

దినపూర్‌లో పాకిస్తాన్ హెలీకాప్టర్ విమానం

కలకత్తా, మార్చి 7:— పశ్చిమ దినపూర్ జిల్లాలో గంగారామ్‌పూర్ విమానాశ్రయంలో పాకిస్తాన్ హెలికాప్టర్ ఒకటి నిన్నదిగినమాట నిజమేనని పశ్చిమ బెంగాల్ పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ కె. యస్. దాస్‌గుప్త ధ్రువీకరించారు. హెలికాప్టర్‌లోని ప్రయాణీకులు తాము ఇండియాలో దిగినట్లు తెలియగానే, వెంటనే విమానం పాకిస్తాన్‌కి బయలుదేరి వెళ్ళింది.

నిన్న ఉదయం తొమ్మిది గంటలకుహెలికాప్టర్ విమానం గంగారామ్‌పూర్ విమానాశ్రయంలో దిగింది.

హెలికాప్టర్‌లోని పాకిస్తానీలు రహస్య సమాచారాన్ని సేకరించిన విషయం తమకు తెలియదని సభ్యుల ప్రశ్నలకు సమాధానంగా మంత్రి తెలియ జేశారు.

గ్రీస్‌రాజు పాల్ మృతి

ఏథెన్స్, మార్చి 6:— గ్రీస్ రాజు పాల్ నేడు తన 62 వ ఏట మృతిచెందినట్లు అధికారపూర్వకంగా ప్రకటించబడింది.

ఆయన మరణించినపుడు ప్రక్కనే వున్న రాణి ఫ్రెడెరికా స్పృహ తప్పి పడిపోయినట్లు ఆతర్వాత తెలియవచ్చింది.

గ్రీసు కొత్తరాజు కాన్‌స్టాంటైన్

ఏథెన్స్, మార్చి 7:— గ్రీసు రాజు పాల్ నిన్న ఉదయం మరణించడంతోనే యువరాజు కాన్‌స్టాంటైన్ గ్రీసుకు రాజుగా నిన్న ప్రకటించబడ్డారు.

గ్రీసు కొత్తరాజును పదిమూడవ కాన్‌స్టాంటైన్ అంటారు.

తనశాఖ కార్యకలాపాలపై అసెంబ్లీలో హోం మంత్రి వివరణ

హైదరాబాద్, మార్చి 7:— రాష్ట్ర హోం మంత్రి శ్రీ మీర్ అహమ్మద్ ఆలీఖాన్ నిన్న అసెంబ్లీలో తనశాఖ పద్దులను ప్రవేశపెడుతూ, రాష్ట్రంలో శాంతిభద్రతల రక్షణలో ఎట్టి లోపం లేదని తెల్పుతూ ఇంకా యీ క్రింది వివరాలను తెలియజేశారు:

గత సంవత్సరంలో 777 హత్యా సంఘటనలు జరిగాయి. కాగా, దీనికి పూర్వ సంవత్సరంలో 840 కేసులు రికార్డు చేశారు.

కడప జిల్లాలో 79, హైదరాబాద్ జిల్లాలో 25, కరీంనగర్ జిల్లాలో 32 కేసులు రికార్డు చేయ బడ్డాయి. కర్నూలు, విశాఖపట్టణం, చిత్తూరు, తూర్పు గోదావరి జిల్లాలలో హత్యల సంఖ్య తగ్గింది. మైసూర్, మహారాష్ట్రలకు చెందిన దొంగల ముఠాలు తెలంగాణా సరిహద్దు జిల్లాలలో సాగిస్తున్న బందిపోటు చర్యల ఫలితంగా రాష్ట్రంలో వాటి సంఖ్య 25 శాతం హెచ్చింది. రాష్ట్రంలో ఈ యేడాది మొత్తం 55 బందిపోటు దొంగతనాలు జరిగాయి.

దోపిడీల సంఖ్య 112 నుంచి 92 వరకు వరకు తగ్గింది. వరంగల్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలలో ఈ సంఘటనలు ఎక్కువగా జరిగాయి.

ఇళ్లలో చోరీలు, దొంగతనాలకు సంబంధించిన కేసులు 5,382 వరకు రికార్డు చేయ బడ్డాయి. కర్నూలు (361) విశాఖపట్టణం, దక్షిణ ప్రాంతం (167) మహబూబ్‌నగర్ (206) ఆదిలాబాద్ (146), దకడ (322,) కృష్ణా (441), అనంతపూర్ (320) జిల్లాలలో ఈ నేరాలుఎక్కువగా జరిగాయి.

మామూలు దొంగతనాల సంఖ్య కూడా బాగా హెచ్చింది. పశ్చిమ గోదావరిజిల్లాలో గత యేడాది ఇటువంటి నేరాలు 530 వరకు జరుగగా ఈ యేడాది 648వరకు జరిగాయి. విశాఖ (దక్షిణం) జిల్లాలో గత ఏడాది472 నేరాలు జరుగగా, ఈ ఏడాది 364 రికార్డు చేయబడ్డాయి. కృష్ణా జిల్లాలోగత యేడాది653కేసులురికార్డు చేయబడగా ఈయేడాది755, తూర్పు గోదావరిజిల్లాలోగత యేడాది 724 కేసులు రికార్డు చేయబడగా, ఈ యేడాది 800 కేసులు,రికార్డు చేయబడ్డాయి. రాష్ట్రం మొత్తంపై రికార్డు చేయబడిన ఈ నేరాలసంఖ్య 9,589. ఆ గడచిన సంవత్సరం కంటె 672 కేసులు ఎక్కువ.

నేర పరిశోధన

నేరాల పరిశోధన స్థాయి గత యేడాదికంటె 2.38 శాతం హెచ్చిందని మంత్రి తెలియజేశారు. డిసెంబరు మాసాంతానికి పరిశోధించబడిన నేరాల శాతం 63.08

సెక్యూరిటీ కేసుల సందర్భంగా 14,390 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేయ బడ్డాయి. 11,721 వ్యక్తుల వద్దనుంచి సత్ప్రవర్తన పూచీకత్తులు తీసుకోవడం జరిగింది.

రాష్ట్రంలో మొత్తం 1,232 దొమ్మీ సంఘటనలు జరిగాయి. గత యేడాది కంటె వీటి ఉధృతం కొంత తగ్గింది. అయినప్పటికీ దొమ్మీలకు ప్రసిద్ధి కెక్కిన కొన్ని జిల్లాలలో ఇంకావిషమసమస్యగానే ఉన్నదని మంత్రి అన్నారు.

పోలీసుల గృహనిర్మాణ పథకం

పోలీసుల గృహనిర్మాణపథకం క్రింద 1956—62 సంవత్సరాలలో 3,699 గృహాలు నిర్మించబడినవని శ్రీ మీర్ అహమ్మద్ ఆలీఖాన్ తెలియచేశారు.

యూసఫ్ గూడా వద్ద 317 గ్రాండ్ ఫ్లోర్ క్వార్టర్సు నిర్మాణం ఈ యేడాదిపూర్తి అయింది. ఆంధ్రప్రదేశ్‌లో సాయుధ స్పెషల్ పోలీసు మొదటి పటాలానికి ఈ క్వార్టర్సు ఇవ్వబడ్డాయి. ఆదే స్థలంలో మరొక 312 ఫస్ట్ ఫ్లోర్ క్వార్టర్సు నిర్మించడానికి మంజూరు చేయబడిందని దానికి సంబంధించిన కార్యక్రమం కొనసాగుతున్నదని మంత్రి తెలియజేశారు.

ఈ పథకం క్రింద కేంద్రప్రభుత్వం 29.5 లక్షల రూపాయలు మంజూరు చేసిందని, సయీదాబాద వద్ద 120 క్వార్టర్సు నిర్మించడానికి పోలీసు సూపరింటెండెంట్ నిమిత్తం నిజామాబాద్ లో ఒక భవనాన్ని కొనడానికి, అంబర్‌పేట వద్ద సాయుధ స్పెషల్ పోలీసుల నిమిత్తం క్వార్టర్సు నిర్మించడానికి ఈ నిధులనుంచి సొమ్ము వినియోగించబడుతుందని ఆయన వివరించారు.

దేశంలో వివిధ ప్రాంతాలలో జరిగిన ఆటల పోటీలలో ఆంధ్రప్రదేశ్ పోలీసులు సాధించిన విజయాలను గురించి కూడా మంత్రి వివరించారు.

శాసనమండలిలో ప్రతిపక్షసభ్యుల విమర్శ

మార్చి 27 కు సమావేశం వాయిదా

హైదరాబాద్, మార్చి 7: అనంతపురంలో శాంతియుతంగా సత్యాగ్రహంజరుపుతున్నవారిపై పోలీసులు ఐదురోజులపాటు అమానుషంగా లాఠీచార్జి చేశారని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఐ. సదాశివన్ నేడు శాసన మండలిలో తెలిపారు.

నెల రోజుల సత్యాగ్రహంలో 75 వేలమంది పైగా పాల్గొన్నారని, కమ్యూనిస్టుపార్టీ తనలో విభేదాలను కప్పిపుచ్చుకోడానికి ఈ ఉద్యమాన్ని ప్రారంభించినదనరాదని, ఈ ఉద్యమానికి ప్రాముఖ్యత లేదనరాదని, ఈ ఉద్యమ కార్యాచరణ సంఘం అధ్యక్షుడుగా శ్రీ తెన్నేటి నాయకులున్నారనడం అనుచితమని ఆయన అన్నారు.

ప్రస్తుత బడ్జెట్ నిర్జీవంగా నిరుత్సాహంగా వుందన్నారు.

ప్రతిపక్షం ఉపనాయకుడు శ్రీ ఆరుట్ల లక్ష్మీనరసింహారెడ్డి ఐదురోజుల చర్చముగిస్తూ పన్నుల భారమంతా ఎక్కువగా రైతుల పైనే పడిందన్నారు.

ఆహార పదార్థాల ఉత్పత్తి 70 లక్షల టన్నుల నుంచి 90 లక్షలటన్నులకు పెరుగగలదని వ్యవసాయమంత్రి అన్నారు. తృతీయ ప్రణాళికలో అదెలా సంభవమని శ్రీ నరసింహారెడ్డి అన్నారు.

శాసనమండలి అధ్యక్షులు శ్రీ యం. హనుమంతరావు సమావేశాన్ని మార్చి 27 వ తేదీకి వాయిదా వేశారు.

న్యూఢిల్లీ, మార్చి6:— రాజ్యసభ నాయకుడుగా భారత విద్యామంత్రి శ్రీ యం. సి. చాగ్లాను ప్రధాని నెహ్రూ నియమించారు.

ఇంతవరకు తాత్కాలిక నాయకుడుగా, సరఫరాలు, సాంకేతికాభివృద్ధి శాఖమంత్రి శ్రీ జైసుఖ్ లాల్ హాథీ వున్నారు.

ఇరిగేషన్ పథకాలపై సుబ్బారెడ్డి వివరణ

(1 వ పేజీ తరువాయి)

ఇతర పథకాలనుండి మిగిల్చిన మొత్తాన్ని 50 లక్షలవరకు దీనికి సమకూర్చ గలదని అన్నారు. ఈవిధంగా 1963—64 లో నాగార్జునసాగర్‌కి 11 కోట్ల రూపాయలు చేకూరగలవని అన్నారు.

1964—65 లో నాగార్జునసాగర్‌కి 16 కోట్లు కేటాయించినప్పటికీ కేంద్రం యిచ్చే సహాయం పరిమితిని 50 కోట్లనుండి అదనంగా మరి 12 కోట్ల రూపాయలవరకు పెంచవలసిందని ఢిల్లీని అర్థించామనిపేర్కొన్నారు.

తుంగభద్ర ఎగువ కాలువ పథకాన్ని ప్రస్తావించి, 1963 ఆఖరులోనే మధ్య పెన్నార్ ఉత్తర కాలువనుండి నీటిని వదలడం జరిగిందని, డబ్బు కొరతఫలితంగా తృతీయ ప్రణాళికలో నిర్ణయించిన పరిమితి మేరకు ఈపథకాన్నిపూర్తి చేయలేకపోయామని మంత్రి శ్రీ సుబ్బారెడ్డి అన్నారు. చతుర్థ ప్రణాళికాకాలంలో1967—68 నాటికి తుంగభద్ర ఎగువకాలువ పని పూర్తికాగలదని అన్నారు. ఎగువకాలువ ఖర్చు సవరించిన అంచనాల ప్రకారం 223.65 లక్షల రూపాయలు కాగా, బడ్జెట్‌లో 185 లక్షల రూపాయలు కేటాయించాము అన్నారు.

పోచంపాడు ప్రాజెక్టు

గతసంవత్సరం బడ్జెట్‌లోపోచంపాడు ప్రాజెక్టు నిమిత్తం కేటాయించిన 15 లక్షల రూపాయలను 100 లక్షల రూపాయలవరకు పెంచడం జరిగిందని కేంద్ర జలవిద్యుత్ సంఘం కోరిన సంజాయిషీలకు సమాధానాలు పంపినందున ప్రస్తుతం కేంద్రప్రభుత్వం సాంకేతిక అనుమతి కొరకు ఎదురు చూస్తున్నామనిపేర్కొన్నారు.

వంశధార ప్రాజెక్టుకు ఒక లక్ష రూపాయలు కేటాయించామని, నీరద బ్యారేజీపని ప్రారంభించామని శ్రీ సుబ్బారెడ్డి తెలియజేశారు. రాజోలుబండ స్కీము అమలు జరుగుతున్నదని 1965 మార్చి నాటికి 69 వ మైలునుండి 82 వ మైలువరకు కాలువ త్రవ్వకం పూర్తికాగలదని వివరించారు.

కడం డామ్ పునరుద్ధరణ కార్యక్రమం కొనసాగుతున్నదని ఈ సంవత్సరాంతానికి పని పూర్తికాగలదని వెల్లడించారు.

శ్రీ కామినేని ఈశ్వర్రావుకు 'అర్జున' బిరుదు

న్యూఢిల్లీ, మార్చి 7:— క్రీడారంగంలో విశిష్ట ప్రతిభావంతులైన ఏడుగురికి 1963 వ సంవత్సరానికి 'అర్జున'బిరుదు నివ్వడానికి నిర్ణయించారు. వీరిలో ఒక స్త్రీ కూడా వుంది.

వీరి పేర్లు: శ్రీ అశోక్‌సింగ్ మాలిక్ (గోల్ఫ్) మేజర్ టాకూర్ కిషన్‌సింగ్ (పోలో) శ్రీ అంథాక్యర్ (కుస్తీ), కుమారి స్టెఫీ డి సౌజా (ఆటలు) శ్రీ సుబీమల్ చునీ గోస్వామి (ఫుట్‌బాల్), శ్రీ కామినేని ఈశ్వరరావు (బరువు ఎత్తడం), శ్రీ చరణ్ జిత్‌సింగ్ (హాకీ)

ఒక్కొక సంవత్సరంలో క్రీడా రంగంలో విశిష్టమైనవారిని గౌరవించడానికిని 'అర్జునబిరుదం ప్రదానాన్ని 1961 లోప్రారంభించారు. 1963 వసంవత్సరం అర్జున బిరుదులనుఏప్రిల్ 2 వ తేదిన రాష్ట్రపతి భవనంలో ప్రత్యేకోత్సవం జరుగుతుంది. రాష్ట్రపతి బిరుద ప్రదానం చేస్తారు.

కొంచెంసేపు పని చేస్తేనే అలసిపోతున్నావా?
బోర్న్-విటా
త్రాగండి
బలము మరియు శక్తికోసం క్యాడ్‌బరీస్ బోర్న్-విటా
తయారు చేయువారు:
Cadbury's


నమ్మకంతో కొనండి
గోయెల్
నాణ్యతకు గ్యారంటి


GOEL STEEL WORKS.
RAILWAY ROAD, MEERUT (U.P.)

విడుదలకై వేచి వుండండి.
ఆంధ్రప్రదేశ్ పంచాయత్ ఆక్టు 1964
అండ్ రూల్సు తెలుగులో
అధికారయుతమైన వివరణ
1964 ఏప్రిల్ మధ్యలో
ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఛేంబర్ ఆఫ్ పంచాయతీరాజ్ చే
విడుదల చేయబడును.
కాపీలు అన్నిపంచాయితీలకు, పంచాయితీసమితులకు, జిల్లాపరిషత్తులకు సప్లయిచేయబడును.
ఇతరులు
తమ కాపీలను ముందుగా రిజర్వు చేసుకొనండి.
ఆఫీసు కార్యదర్శి,
స్టేట్ ఛేంబర్ ఆఫ్ పంచాయితీ రాజ్,
5—9—32/3 బషీర్‌బాగ్, హైదరాబాద్—29

సావిత్రి సౌందర్య రహస్యం
'లక్స్ నా చర్మసౌందర్యానికి దివ్యమైనది' అన్నది ఆమె

అతి సౌందర్య కారి-అమోఘమైన లక్స్ నురగ! నా చర్మమును మృదువుగాను, సొగసుగాను వుంచుచున్నది...పరిమళమైన లక్స్ వుండగా మరియొకటి, నాకెందుకు? మీకు కూడాను!
లక్స్ టాయిలెట్ సబ్బు
సినీమా తారలకు సౌందర్యమునిచ్చే శుద్ధమైన, సౌమ్యమగు సబ్బు
4 వానవెల్లి రంగులలోను, తెలుపులోను వున్నది.
LTS. 148-145 Te
హిందుస్థాన్ లీవర్ తయారీ

క్రొత్త
ప్రొటెక్స్ అన్నింటికి పనికివచ్చే టాల్కం పౌడరు. కుటుంబములోని వారందరూ వాడుటకు దివ్యమైనది

చక్కని సువాసన, సర్వప్రయోజనకరమైన మేలు రకం టాల్కు కలది ప్రొటెక్స్. స్నానాల తరువాత, ఎండ రోజులలోను కుటుంబంలో ప్రతి వారు వ్రాసుకోడానికి ఆదర్శ ప్రాయమైనది. అతి తక్కువ, చవక ధరకు పెద్ద డబ్బా నిండా వచ్చే ప్రొటెక్స్ కొనుక్కోండి.
ప్రొటెక్స్
అన్నింటికి పనికివచ్చే టాల్కం పౌడర్
WTP-8-7 TEL

సంగ్రహ ప్రకటనలు

కావలెను

మా జంపకాణాలకు, దుప్పట్లకు చిల్లర ఆర్డర్లు సేకరించుటకు మంచి కమీషన్‌మీద ఏజంట్లు కావలెను. అమృతం టెక్స్‌టైల్సు, భవాని వయా ఈరోడ్డు, ద. ఇం.

ప్రఖ్యాతి పొందిన మా ఆర్టు సిల్కు, కాటన్ జంపకాణాలకు, దుప్పట్లకు కమీషన్ ఏజంట్లు కావలెను. వివరములకు దిగువ అడ్రసుకు వ్రాయుండి.

ఏ-1 టెక్స్ టైల్స్,
భవాని పోస్టు (ద. ఇం.)

ఆంధ్రప్రదేశ్‌లో ఒక ఫ్లోర్ మిల్లుకు అనుభవంగల ఒక అకౌంటెంటు, ఇద్దరు అకౌంట్సు గుమాస్తాలు, ఫిట్టర్లు, ఫోర్‌మెన్ కావలెను. కనీసము 5 సం. ల అనుభవముగల వారే కావలసిన కనీసజీతం తెలుపుతూ యోగ్యతా పత్రములతో దరఖాస్తులను దిగువ అడ్రసుకు పంపండి. బాక్సు నం. 1980 కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ—3.

ఎలక్ట్రిక్ సామానులు

ఎల్లోరా, కె, ఫోస్లి పరికరములు, వీడి స్పేర్ బల్బులు, ట్యూబులైట్లు, అన్నిరకాల వైర్లు, ఫిట్టింగులు, షేడ్సు, మీ అవసరాలకు వ్రాయండి.

ఆర్. ఆర్. ట్రేడింగ్ కంపెనీ,
8, గోవిందప్పనాయుక్ వీధి, మద్రాసు—1.
A-2

వైద్యము

నమ్మకం యుందా? డా. సూరతేకర్ "ఆంటి స్టామక్ పెట్టు" వాడి చక్కగా మాట్లాడండి. అనేకులు లాభము పొందారు. Ramakant Bros. 460 Shanwarapeth Poona-2 ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయవలెను.

వ్యాపారము

ఫారపోర్స్ ప్రచారపు కాగితపు వినకర్తలకు, లావుజరుగ వ్రాయబడిన పోస్టర్లకు క్యాలెండర్స్ వోట్ పుస్తకాల అట్టలకు పేరొందిన వ్యాపారసంస్థ.

CALENDER PRESS,
P.B. No. 121, Sivakasi.

ఏజంట్లు కావలెను

అన్నివర్ణముల్ని డిజైన్లు కలిగిన, రకరకాల వాణిజ్యపు ఫాన్సీకాగితపు విక్రయాలకు కావలెను. ఏజంట్లు కావలెను.

...ANI COLOUR PRINTERS,
Muslim Middle Street, Sivakasi.

టెండరు నోటీసు

పాలకొల్లు మునిసిపాలిటి

దిగువ గుడ్డలు సప్లై చేయుటకు టెండర్లు 12—3—64 సా. 3 గం. వరకు పాలకొల్లు మునిసిపల్ కమీషనరుచే తీసుకొనబడి అదేరోజు సా. 4 గం. కు తెరవబడును.

1. ఖాకీ డ్రిల్లు (పాంట్సుకు, చిన్ని తయారి) 442 మీటర్లు.
2. ఖాకీ వాటి (షర్టింగు, డిటో) 520 మీటర్లు.
3. చక్కారంగు చీరలు. 6 గ. (40 నంబరు) 128.
4. తెల్లచీరలు 6 గ. డిటో. 6.
5. ఖాకీట్టుగుడ్డ — 122 మీటర్లు.

ప్రారంభ డిపాజిట్టు రు. 100—

(సం) సి. వి. శరకరరావు,
కమీషనరు.

టెండరు

ఆంధ్ర విశ్వవిద్యాలయము. వాల్తేరు

No. A.A. 1/1636/63 Dated 26-2-64

కొండప్పు ఏరియాలో టెలి ఫోనుకు హీటర్ సప్లయి, శానిటరి ఏర్పాట్లు చేయుటకు సీల్డు టెండర్లు వాల్తేరులోని ఆంధ్ర యూనివర్శిటీ రిజిస్ట్రారు గారిచే 28—3—64 సా. 4 గం. వరకు తీసుకొనబడును.

షెడ్యూల్సు స్పెసిఫికేషనులు, వాటి ఖరీదు క్రింద రు. 2 చెల్లించి, దరఖాస్తుమీద రిజిస్ట్రారు నుంచి పొందవచ్చును.

(సం) ఏ. ఎస్. సీతారామయ్య,
అసిస్టెంటు రిజిస్ట్రారు,
(అకౌంట్సు)

బిడ్ టెండరు నోటీసు

43. రెడ్డివారిపల్లె పంచాయతి (పులిచెర్ల)
చిత్తూరు జిల్లా

చంద్రగిరి తాలూకా 43 రెడ్డివారిపల్లె పంచాయతిలో ఈ క్రింద కనిన పనులను పూర్తిచేయుటకు సీలువేసిన టెండర్లు, ఈ దిగువ సంతకము చేసినవారిచే 12—3—64 వ తేదీ సాయంత్రం 3 గంటల వరకు తీసికొనబడి అదేరోజు సాయంత్రము 4—00 గంటలకు టెండరుదార్ల సమక్షమున తెరువబడును. ధరావత్తు లేని టెండర్లు ఆమోదింపబడవు. ఇతర విషయములు ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును.

1. పులిచెర్ల వారపు సంతకు మధ్య బండలు వేయుట.

ఎస్టిమేటు మొత్తం రు. 2,000—
కాంట్రాక్టు స్వభావము % పర్సంటేజి
ధరావత్తు సొమ్ముడిపాజిట్టు రు. 50—0
సెక్యూరిటి డిపాజిట్టు రు. 50—00
పనిపూర్తిచేయవలసినకాలము 15—4—64

వి. కృష్ణా రెడ్డి,
ప్రెసిడెంటు.

కావలెను

హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలలో వారి ప్రొడక్టుల అమ్మకం అభివృద్ధిపరచే నిమిత్తం సుప్రసిద్ధ వనస్పతి మాన్యుఫాక్చరింగు కంపెనీకి సేల్సు సరల్సు కావలెను. దరఖాస్తులు దిగువ అడ్రెసుకు పంపండి.

బాక్సు నెం. 1978, కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ —3

టెండరు నోటీసులు

గుమ్మలూరు పంచాయితి

నరసాపురం తాలూకా, గుమ్మలూరు పంచాయితీకి చెందిన ఈ దిగువ సుదహరించిన పనులు చేయుటకుగాను పంచాయితీ ఎగ్జిక్యూటివు ఆఫీసరు వారిచేగాని, వారిచే అనుమతి పొందిన వారిచేగాని, ది. 17—3—64 వ తేదీ సాయంకాలము గం. 3—00 వరకు సీలువేసిన టెండర్లు తీసుకొనబడును. మరియు అదేరోజు సాయంకాలము గం. 4—30 నిముషములకు హాజరు అయిన టెండరుదార్ల సమక్షములో టెండర్లు తెరువబడును. టెండర్లు పెట్టదలచినవారు పంచాయితీ రిజిష్టర్డు కంట్రాక్టరు అయివుండి నూటికి రూ. 5 లు చొ. న. డిపాజిట్టు కట్టి, సదరు రశీదు టెండరు దరఖాస్తుకు జతపరచవలెను. డిపాజిట్టు కట్టని టెండర్లు అంగీకరించబడవు. ఇతర టెండరు షరతులు వగైరా పంచాయితీ కార్యాలయము పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

పంచాయితీ ఏరియా యుందలి రోడ్లకు లిబ్బను వేయుట, మరియు మురుగు బోదెకు గోడలు కట్టుట.

ఎస్టిమేట్లు మొత్తం రూ. 6,000
కట్టవలసిన ధరావత్తు: రూ. 296

(సం) టి. రామకృష్ణారావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

నరసారావుపేట మునిసిపాలిటి

నరసారావుపేట మునిసిపాలిటికి 1964—65 సం. లో తచ్చు, శ్లేటుగు పనులు చేయుటానికి, సీల్డు టెండర్లు మున్సిపలు ఆఫీసులో 20—3—64 సా. 4 గం. వరకు తీసుకొనబడి, ఆదేరోజు సా. 4—30 గం.కు హాజరైన టెండరుదారుల సమక్షమున తెరువబడును. మునిసిపల్ టెండరులో ఒక రూపాయి చెల్లించి టెండరు ఫారము పొందవచ్చును.

(సం) ఎం. ఎస్. వరప్రసాదరావు,
కమీషనరు.

గుంతకల్లు మునిసిపాలిటి

మునిసిపల్ సిబ్బందికి యూనిఫారములకొరకు దిగువ తెల్పిన గుడ్డ సప్లయి చేయుటకు టెండర్లు మ్యునిసిపల్ కమీషనర్ గారికి 16—3—64 సా. 4 గం. ల లోపున చేరునట్లు కోరబడుచున్నవి. టెండరు డిపాజిట్టు రు. 100—లు ప్రతి టెండరుతోను చేర్చి పంపవలెను. టెండరు నిబంధనలు మ్యునిసిపల్ ఆఫీసునుండి పనిరోజులలో ఏరోజునవైనను రిక్విజిషన్ మీద పొంద వచ్చును. టెండర్లు 16—3—1964 సా. 4—30 గం. లకు తెరువబడును.

గుడ్డ పేరు.	కావలసిన షుమారు మొత్తము.
1. ఖాకీ కోటు	750 మీటర్లు
2. ఖాకీ డ్రిల్లు.	550 మీటర్లు
3. తెల్లడ్రిల్లు.	170 మీటర్లు

శాంపిలు టెండర్లతో చేర్చి పంపవలెను. సరుకులన్నియు గుంతకల్లు మ్యునిసిపల్ ఆఫీసుకు ఎఫ్. ఓ. ఆర్. గ ఉండవలెను. టెండరుదార్లు టెండరు అంగీకరింపబడినట్లు తెలియజేయబడిన తేదీనుంచి 10 దినముల లోపున సరుకులు సప్లయి చేయగలిగియుండవలెను.

(సం) వి. చంద్రశేఖర్,
కమీషనరు.

ఏలపు నోటీసు

పుత్తూరు పంచాయితి

పుత్తూరు పంచాయితి ఆధీనమునందుగల క్రింద సుదహరింపబడినవాటికి సుంకములు వసూలుచేసుకొను హక్కులను 1964—65వ సం. లకు అనగా 1—4—1964 నుండి 31—3—65 వరకు పుత్తూరు పంచాయితీ కార్యాలయములో 17—3—64 తేది మంగళవారము ఉదయం 10 గంటలకు బహిరంగముగా వేలము వేయబడును. వేలములో పాల్గొను వారు రు. 100/— ధరావత్తు చెల్లించి పాట పాడవలయును. ఈ పంచాయితీవారి 31—1—64 వ తేదీనాటి 132, 138 వ తీర్మానములందు ఆమోదించబడిన ఏలపు షరతులకులోబడి వేలములో పాల్గొనవలయును.

1. దినసరీ కూరగాయల మార్కెట్టు.
2. బస్సు స్టాండుకు రాగల మోటారులకు ఫీజ వసూలు చేయుట.
3. పశువుల మెట్టు.
4. స్లాటరు హౌసు ఫీజ వసూలు చేసుకొను హక్కు.
5. బస్సుస్టాండు స్టాల్సు పెట్టుకొనుటకు 1—4—64 నుండి 31—3—67 అనగా 3 సం. లకు.
6. ఆదే రోజున కుప్ప బండ్లకు (Rubbish carts) 1 నెల కూలిపంతున విద్యలను సప్లై చేయుటకు (అనగా పెద్దకుప్ప బండ్లకు రెండింటికి ప్రత్యేకముగా చిన్నకుప్ప బండికి ఒకటికిని) సీల్డు టెండరు మధ్యాహ్నం 5 గంటలవరకు తీసుకొనబడును. ఒక్కొక్క ఎద్దుకు రు. 50—ధరావత్తు కట్టి రశీదును జతపరచిన టెండర్లను తీసుకొనబడును.

(సం) యం. భాస్కర రెడ్డి,
కార్యనిర్వాహణాధికారి.

ప్రకటనలు

కనిగిరి పంచాయితి. నెల్లూరు జిల్లా

1964—65 సంవత్సరమునకు కనిగిరి పంచాయితి కూరగాయల మార్కెట్టు, బస్ స్టాండు, బండ్ల తొట్టి, మాంసపు మార్కెట్టు వేలం పాటలు తే. 16—3—1964 ది సోమవారం మధ్యాహ్నం 3 గంటలనుండి పంచాయితి ఆఫీసులో బహిరంగముగా యెగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే వేలం వేయబడును. మరియు ఆదే రోజున పుదయము 11—30 గంటలవరకు 1964—65 సంవత్సరమునకు సీలువేయబడిన టెండర్లు యీ దిగువనమోదు పరచిన ఆయిటములు సప్లయి చేయుటకు యెగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే తీసుకోబడి టెండర్లు హాజరైన టెండరుదార్ల సమక్షమున 11—45 గంటలకు (పుదయం) వారిచే తెరువబడును. వేలముల షరతులు, సప్లయులకు సంబంధించిన షరతులు పంచాయితీ ఆఫీసు పనిచేయుకాలములో తెలుసుకొనవచ్చును.

సప్లయులు:

1. సున్నము, 2. పేట్లు, 3. తవుడు 4. శ్లేటింగు సామానులు, 5. కిర్సనాయిలు. 6. స్టేషనరీ సామానులు, 7. పబ్లిక్ హెల్తు సామానులు.

(సం) కె. చక్రపాణి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

పాలకొల్లు మునిసిపాలిటి

పశ్చిమ గోదావరిజిల్లా, నర్సాపురం తాలూకా, పాలకొల్లు మునిసిపలు ఏరియాలో యీ దిగువ టి. ఎస్. నెంబరు హద్దులలో గల స్థలములను టవును ప్లానింగు డిటైల్డు స్కీము క్రింద ది. 23—9—63 తేదీ గల గవర్నమెంటు ఆర్డరు ఎం. ఎస్. నెంబరు 970 ఎం. ఎ. లో ఆంధ్రప్రదేశ్ టవును ప్లానింగు ఆక్టు 1920 Act VII of 1920 లోని 12 వ సెక్షను ప్రకారము తయారుచేసి, ప్రకటించి, మరియు దాఖలు చేయుటకు గాను శాంక్షను చేసియున్నారు.

డిటైల్డు టవును ప్లానింగు స్కీము నెంబరు 1 షెడ్యూలు.

ఉత్తరపు హద్దు:— టి. ఎస్. నెం. 19, 18, 17, 84, 88

తూర్పు హద్దు:— టి. ఎస్. నెం. 22, 23 (భాగము), 61, 62, 87, 81/3, 81/4, 83, 106.

దక్షిణపు పరిహద్దు:— టి. ఎస్. నెం. 108, 79, 78, 70.

పడమట హద్దు:— మున్సిపల్ సరిహద్దు.

డిటైల్డు టవును ప్లానింగు స్కీము నెంబరు 3 షెడ్యూలు.

ఉత్తరపు హద్దు:— టి. ఎస్. నెం. 383, 382, 381, 396, 563, 560, 557, 580.

తూర్పు హద్దు:— టి. ఎస్. నెం. 563, 560 557 (భాగము) 579, 593.

అన్ సర్వేయుడ్ స్థలము:

దక్షిణపు హద్దు:— టి. ఎస్. నెం. 408, 407 406, 595, 594. మరియు అన్ సర్వేయుడ్ స్థలము.

పడమట హద్దులు:— టి. ఎస్. నెం. 650, 551 అన్ సర్వేయుడ్ స్థలము 387, 330 (భాగము)

డిటైల్డు టవును ప్లానింగ్ స్కీమునెంబరు 4 షెడ్యూలు

ఉత్తరపు పరిహద్దు:— టి. ఎస్. నెం. 442, 441 అన్ సర్వేయుడ్ స్థలము 439 అన్ సర్వేయుడ్ స్థలము 524 అన్ సర్వేయుడ్ స్థలము 613 అన్ సర్వేయుడ్ స్థలము, 616 అన్ సర్వేయుడ్

తూర్పు సరిహద్దు:— టి. ఎస్. నెం. 641 645, 646, 647.

దక్షిణపు హద్దు:— టి. ఎస్. నెం. 652 651, 424, 421, 420, 419, 416 413 మరియు 412.

పడమట హద్దు:— టి. ఎస్. నెం. 228 మరియు 410

కమీషనరు.

మండవల్లి పంచాయతీ సమితి

కృష్ణాజిల్లా మండవల్లి పంచాయితీ సమితిలో నిర్వహించబడుచున్న లెదర్ టానింగ్ ప్రదర్శన మరియు శిక్షణ కేంద్రమునందు Tanning Demonstration cum training centre 10 మంది అభ్యర్థులు 11 నెలల కాలము లెదర్ టానింగులో శిక్షణ పొందుటకు గాను ఈ క్రింది వివరములతో అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. అభ్యర్థులు అప్లికేషను ఫారమును తెల్లకాగితముపై వ్రాసి పంపవచ్చును.

1. అభ్యర్థి పేరు, అడ్రసు, వృత్తి:
2. పుట్టినతేదీ, మరియు విద్యార్హతలు:
3. తండ్రి, లేక సంరక్షకుని పేరు, అడ్రసు, వృత్తి:
4. ఇతర అర్హతలు:

చర్మకార కుటుంబమునకు చెందీ, చర్మము పూనకము మరియు చర్మవస్తువులు తయారీలో ప్రవేశమున్న అభ్యర్థులకు ప్రత్యేకత చూపబడును.

పై కేంద్రమునందు లెదర్ టానింగ్‌తో పాటు చర్మవస్తువుల తయారీలో సౌకర్యములు కల్పించబడును. ట్రైనింగుకాలమునందు అభ్యర్థి ఒక్కొక్కరికి నెల 1 కి రూ. 25—00 లు చొప్పున స్టైపెండు చెల్లించబడును.

పై వివరములతో దరఖాస్తు లన్నియు ది. 25—3—64 నాటికి మండవల్లి పంచాయితి సమితి బ్లాకు డెవలెప్‌మెంటు ఆఫీసరుగారికి చేరవలయును.

ఇంటర్వ్యూకు పిలువబడిన అభ్యర్థులు వారి స్వంత ఖర్చులతో వారికి తెలిపిన తేదీ నందు మండవల్లి పంచాయితీ సమితి కార్యాలయమునందు హాజరు కావలెను.

బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు.

భద్రతాసంఘంలో కాశ్మీర్‌పై తిరిగి చర్చసమస్య

బ్రిటన్, అమెరికా రాయబారులతో భారతప్రభుత్వప్రతినిధి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 6:— బ్రిటిష్ హైకమిషనర్ సర్ పాల్‌గోర్‌బూత్, ఫ్రెంచి రాయబారి శ్రీ జీన్‌పాల్ గార్నియర్, మొరాకో రాయబారి శ్రీ అలిత్త్ బెనాని, అమెరికా రాయబార కార్యాలయానికి చెందిన శ్రీ జె. ఎస్. గ్రీన్‌గారలు ఐక్యరాజ్యసమితి భద్రతాసంఘంలో కాశ్మీరు సమస్యను పునస్సమీక్షించుకుని నేడు కామన్వెల్త్ కార్యదర్శి శ్రీ సి. ఎస్. ఝా విదేశవ్యవహారాలమంత్రిత్వశాఖ కార్యాలయంలో కలుసుకున్నారు.

పై నలుగురిలో మొదటి యిద్దరు, నాలుగవ వారు మొత్తం ముగ్గురు భద్రతాసంఘ శాశ్వత సభ్యులైన అయిదుగురిలోనూ ముగ్గురికి ప్రాతినిధ్యంవహిస్తున్నారు. మొరాకో తాత్కాలిక సభ్యత్వంగల దేశం. గత భద్రతాసమితి సమావేశంలో పాకిస్తాన్ మొరాకోద్వారానే తనతీర్మానాన్ని ప్రవేశపెట్టడానికి ప్రయత్నించింది.

కాశ్మీరుసమస్యపై చర్చను తిరిగి కొనసాగించాలని పాకిస్తాన్‌ప్రభుత్వం భద్రతాసంఘం అధ్యక్షునకు చేసిన అభ్యర్థనపై భారతప్రభుత్వ దృక్పథం యీ నలుగురికి వివరించబడినది.

భద్రతాసంఘంలో కాశ్మీరుపై చర్చ కొనసాగింపును భారతదేశం పూర్తిగా వ్యతిరేకిస్తున్నదనడం తప్పు. మరోచర్చవల్ల ప్రయోజనమేమీ ఉండదని మాత్రమే భారతప్రభుత్వ అభిప్రాయం. కాదుకూడ దవి చర్చకు అనుమతినివ్వడానికే భద్రతాసంఘం నిర్ణయించేపక్షంలో ఆ చర్చలో పాల్గొనడానికి భారతప్రభుత్వం ఎంతమాత్రము వెనుకాడదు.

గతసమావేశంలో శ్రీ ఎం. సి. చాగ్లా భారతప్రభుత్వ దృక్పథాన్ని అసందిగ్ధంగా, అమోఘంగా విశదీకరించారు. అంతవరకు భారతప్రభుత్వానికి మేలే చేకూరింది. భారతదేశంలో కాశ్మీరు విలీనీకరణ పూర్తియైనదని, పాతతీర్మానాలకు కాలదోషం పట్టిందని చాగ్లావాదంయొక్క సారాంశం. భారతప్రభుత్వం దానినుండి ఒక్క అడుగు వెనక్కు వేసేదిలేదు. పాకిస్తాన్ ఓటికిమాటికి కవ్వించి, బెదరిస్తున్నప్పటికీ ముఖాముఖి సంభాషణలకు భారతదేశం యిప్పటికీ సిద్ధంగానే వున్నదనే విషయం అనేకపర్యాయాలు స్పష్టీకరించబడింది.

పాకిస్తాన్ తనకు అవసరమైనప్పుడల్లా భద్రతాసంఘాన్ని భారతవిద్వేషప్రచారవేదికగా చేసుకోవడాన్ని భారతప్రభుత్వం హర్షించదు, సహించదు. భద్రతాసమితి పాకిస్తాన్ కూచొమంటే కూచుని, లెమ్మంటే లేచే దుస్థితికి వచ్చినట్లు కనిపిస్తున్నది. ఇంత అల్పవ్యవధిలో—ఉండులోనూ పార్లమెంటు సమావేశం జరుగుతుండగా— భారతమంత్రులు న్యాయవాదులకు బయలుదేరాలంటే సాధ్యంకాదు. పాకిస్తానుకు పార్లమెంటు వ్యవహారాలగొడవ తెలియదుకనుక యిందులోని సాధకబాధకాలు ఆ ప్రభుత్వానికి తెలియకపోవడం సహజం.

కనీసం బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సులకైనా యీ పరిజ్ఞానం ఉండియుండాలి. ప్రపంచాభిప్రాయాన్ని తనవైపుకు మళ్ళించుకునే నెపంతో లక్ష్యంతో ఓటికిమాటికి చిచ్చురేపి రాజకీయ తుపానులను కల్పించే పాకిస్తాన్ ఆడే ఆటకు తాళంవేయడమంటే భారతదేశానికి మహోత్సాహం కాదని కూడ యీ దేశాలవారికి తెలియని సంగతి కాదు.

లాల్‌బహదూర్ శాస్త్రితో సింహళ హైకమిషనర్ చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 6:— భారత—చైనా సరిహద్దు తగాదా, యింకా కొన్ని పరస్పర ప్రయోజనంగల సమస్యలు నేడు పోర్టు ఫోలియోలేని మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, భారతదేశంలోని సింహళ హైకమిషనరు శ్రీ హెచ్. ఎస్. అమరేసింఘలచే స్థూలంగా పర్యాలోచించబడినవి.

సింహళ ప్రతినిధి తమ ప్రభుత్వంనుండి శ్రీ శాస్త్రికి క్రొత్తసందేశం ఏదీ అందించలేదని, ఇటీవల కొలంబోలో సింహళ ప్రధాని శ్రీమతి బండారునాయకే, చైనా ప్రధాని చౌ ఎన్—లై ల మధ్య జరిగిన సంభాషణలపై యీ ఉభయులు ఒకరి అభిప్రాయాలను మరియొకరికి తెలియచేసుకున్నారని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

భారత—చైనా సరిహద్దు సమస్యాపరిష్కారానికి శ్రీమతి బండారునాయకే చేసిన సూచనలపై చైనా ప్రధాని పెకింగ్‌లోని తన సహచరులతో సంప్రతింపులు జరుపగలడని సింహళవార్తలు సూచిస్తున్నవి.

భారతదేశంవలెనే చైనాకూడ కొలంబో ప్రతిపాదనలను బేషరతుగా అంగీకరించినవాడే చైనా, భారత దేశాలమధ్య ముఖాముఖి సంభాషణలకు అవకాశం ఏర్పడగలదని భారతప్రభుత్వ నిశ్చితాభిప్రాయం.

సైనిక విసిర్ముక్తమైన లడక్ ప్రాంతంలో చైనా యింకా సైనికస్థావరాలను ఉంచడం రాజీ సంభాషణల ప్రారంభానికే ముఖ్యమైన ప్రతిబంధకంగా ఉంటున్నది. కొలంబో సూచనల ప్రకారం యీ సైనిక విసిర్ముక్తమండలంలో ఉభయదేశాలవారు పౌరస్థావరాలను మాత్రమే నెలకొల్పుకోవచ్చును. అయితే యీ పౌరస్థావరాలు ఎవరికి ఎన్ని ఉండాలి, ఎక్కడ ఉండాలి అనే విషయం ఉభయ ప్రభుత్వాలు బేషరతుగా కొలంబో సూచనలకు తమ అంగీకారాన్ని తెలియచేసిన పిమ్మటనే చర్చించబడాలి.

శ్రీ శాస్త్రితో సింహళ మాజీ గవర్నర్ జనరల్ చర్చ

న్యూఢిల్లీ, మార్చి 6:— సింహళం మాజీ గవర్నరు జనరల్ శ్రీ ఆలివర్ గుణతిలకే నేడు పోర్టుఫోలియోలేని కేంద్రమంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రిని కలుసుకున్నారు. చిన్నముకాంమీద ఢిల్లీకివచ్చిన శ్రీ ఆలివర్ రెండురోజులలో లండన్‌కు తిరిగివెళ్ళగలరు. ఉద్యోగవిరమణ చేసి తరువాత ఆయన లండనులోనే స్థిరపడ్డారు.

హైదరాబాద్, మార్చి 6:— ప్రఖ్యాత ఉరుదూ రచయితలు శ్రీ ఆదిల్ రషీద్, శ్రీ మహేంద్రనాథ్ నేటి ఉదయం బొంబాయి నుంచి ఇక్కడకు వచ్చారు. వారు ఇక్కడ ఐదు రోజులు వుంటారు.

రేడియో

సోమవారం - మార్చి 9
శక 1885 - ఫాల్గుణ 19

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6—45 భక్తిరంజని: పెద్దింటి కొండయ్య సిర్కిణ పదాలు, 6—55 సూక్తిముక్తావళి: కామందకం, 7—00 తె. వా., 7—15 ఎమ్. సుగుణమణి: వీణ, 8—15 లలితసంగీతం: బృందగానం, 8—30 సి. హెచ్. భీమశంకరరావు ఖయాల్, సుభాన్ ఖాన్: తబ్లా, మధ్యాహ్నం: 12—10 హైదరాబాద్ బి వలె, 1—00 సి. హెచ్. భీమశంకరరావు: ఖయాల్, సుభాన్‌ఖాన్: తబ్లా, 1—30 లలిత సంగీతం, 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ బి వలె, 2—20 హైదరాబాద్ బి వలె, సాయంత్రం: 6—00 స్థానికప్రకటనలు, 6—05 ప్రాం. వా., 6—15 ప్రస్తుతాంశం, 6—20 విజయ విపంచి కదంబ కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 క్యామీగీత్, 9—30 సి. హెచ్. భీమశంకరరావు: ఖయాల్, 9—45 రసమయు, వెంకటపార్వతీశ్వరకవులు, వైతాళికులు ప్రసంగం.

హైదరాబాద్ - బి 89.42 మీ

మధ్యాహ్నం: 12—10 జి. ఎస్. బాలసుబ్రహ్మణ్యం, 2—00 వాతావరణసూచన, మీనాక్షి రామనాధన్: సాయంత్రం: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 9—25 విరామ సంగీతం, 9—30 హైదరాబాద్ ఎ వలె.

విజయవాడ-357.1మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 చతురంగం కదంబ కార్యక్రమము, 7—30 ఎమ్. రాధాశ్రీహరి, మధ్యాహ్నం: 11—30 రాష్ట్రగానం, 12—10 వార్తలు—వ్యాఖ్యలు, 12—20 లలిత సంగీతం, 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 ఎమ్. రాధాశ్రీహరి, 1—30 ఫిల్మ్ సంగీతం, 1—50 తె. వా., సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాం. వా., 6—15 నేటివిశేషం, 6—20 గ్రామస్థుల కార్యక్రమము ప్రజాస్వామికము—పౌరుల బాధ్యత ప్రసంగము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 విజయవాడలో జరిగిన సంగీత కచేరీలనుండి కొన్ని ఘట్టాలు, 8—40 విజయవాడలో జరిగిన సంగీత కచేరీలనుండి కొన్ని ఘట్టాలు, 9—25 వాద్య బృందం, 10—00 అఖిలభారత రూపక కార్యక్రమము, లఘుపరిశ్రమలు.

మద్రాస్ - ఎ 416.7 మీ

ఉదయం: 6—45 మంగళ గానం, 7—05 వాద్య సంగీతం, 7—30 ఎ. ముత్తయ్య: వీణ, 8—00 మధురగీతం: మధ్యాహ్నం: 1—30 గానమంజరి: సాయంత్రం 5—30 ఎ. ముత్తయ్య: వీణ, 8—00 ముడికొండాన్ ఎల్. కృష్ణమూర్తి, 8—40 వాద్యసంగీతం, 9—00 కదంబం, 9—30 సి. వి. ధనలక్ష్మి: వయొలిన్ కల్యాణి రామనాథన్: మృదంగం.

మద్రాస్ - బి 211.3 మీ

ఉదయం: 6—45 మద్రాస్ ఎ వలె, 7—00 తె. వా., 7—15 వాద్యగోష్ఠి, 7—30 మద్రాస్ ఎ వలె, మధ్యాహ్నం: 1—00 కదంబం, 1—40 గీతమంజరి, 1—50 తె. వా., సాయంత్రం: 6—35 ముడికొండాన్ ఎల్. కృష్ణమూర్తి, 7—00 తె. వా., 7—15 సంగీతమాల, 7—30 తాళవాద్య కచేరి, 7—50 శ్రోతల పరిచయము, శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8—00 శ్రోతలు కోరిన పాటలు, 8—30 ఎస్. ఎల్. గానసరస్వతి, 9—30 మూడవతరగతి పెట్టె నాటిక, 9—45 రసమయం సాహిత్య కార్యక్రమము, 10—00 అఖిలభారత రూపక కార్యక్రమము లఘుపరిశ్రమలు.

వ్యవసాయ కార్మికుల కష్టనష్టాలు

శ్రీ సంజీవయ్యవద్దకు రాయబారం

హైదరాబాద్, మార్చి 6:— ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతులసమాఖ్య సభ్యులు నేడు కేంద్ర కార్మికమంత్రి శ్రీ సంజీవయ్యను కలిసికొని రాష్ట్రంలో వ్యవసాయ కార్మికుల కష్టనష్టాలను గురించి ఆయనకు తెలియజేశారు. ధరలు పెరుగుదలతో పోల్చిచూసినట్లయితే రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిన వేతనాలరేట్లు చాలా తక్కువగా ఉన్నవని, వ్యవసాయ కార్మికుల వేతనాలపరిస్థితిని సమగ్రంగా పరిశీలించి, తగిన సవరణలు చేయుడానికిగాను కేంద్రప్రభుత్వం ఒక కమిటీని నియమించాలని వారు అభ్యర్థించారు.

పారిశ్రామిక లక్ష్యాలలో ఏకీభావ సాధన

టెహరాన్ సమావేశం

ఆశయాలపై శ్రీ షా వివరణ

కలకత్తా, మార్చి 6:— పారిశ్రామికాభివృద్ధి విషయమై రేపటినుండి టెహరాన్‌లో అయిదురోజులపాటు జరుగనున్న దూరప్రాచ్య ఆర్థిక వ్యవహారాల ప్రాంతీయ సమావేశం పారిశ్రామికంగా అభివృద్ధిపొందినట్టియు, పొందవలసినట్టియు వివిధ దేశాలమధ్య అత్యధిక ఏకీభావాన్ని రూపొందించగలదని తాను ఆశిస్తున్నట్లు కేంద్ర అంతర్జాతీయ వాణిజ్య మంత్రి శ్రీ మనూభాయిషా నేటిరాత్రి యిక్కడ అన్నారు.

శ్రీ షా టెహరాన్‌లో జరుగనున్న దూరప్రాచ్య ఆర్థికవ్యవహార సంఘాల సమావేశానికి కలకత్తా మీదుగా వెళ్ళారు.

అట్టి ఏకీభావం అవసరమనీ, యిటీవల జరిగిన అనేక సమావేశాలలో క్రమక్రమంగా ఆ భావం రూపుకట్టుతున్నదనీ శ్రీ షా వివరించారు.

ప్రకటన

జిల్లా పరిషత్తు, నల్లగొండ

నల్లగొండజిల్లా పంచాయత్ సమితులలోను, జిల్లాపరిషత్‌లోను దిగువ ఉద్యోగములకు దరఖాస్తులు 13—3—64 సా. 5 గం. వరకు కోరబడుతున్నవి.

నం.	ఉద్యోగముపేరు.	ఖాళీలు	ప్రత్యేకించబడిన ఖాళీలు. షె.కు.	వె.త.	ఇ.త.	జీతము.	విద్యార్హతలు.
1	2	3	4	5	6	7	8
1.	బి. ఇడి., అసిస్టెంట్లు	17	3	7	7	130—250	బి. ఎ., బి. ఇడి., పరీక్ష [illegible]
2.	తెలుగు పండితులు, గ్రేడు ఒకటి.	50	8	20	22	130—250	బి. ఎ., బి. ఇడి., తెలుగులో లేక [illegible] బి. ఒ. ఎల్.
3.	హిందీ పండితులు, గ్రేడు రెండు.	55	9	22	24	80—150	హిందూస్థానీ ప్రచారసభవారి [illegible] లేక దానికి సమానమైన అర్హత.
4.	ఫిజికల్ ట్రెయినింగు ఇన్‌స్ట్రక్టర్లు.	17	3	7	7	80—150	ఫిజికల్ ఎడ్యుకేషన్ లోయర్ గ్రేడు.
5.	క్రాఫ్టు ఇన్‌స్ట్రక్టర్లు గ్రేడ్ రెండు.	18	3	7	8	80—135	హెచ్. ఎస్. సి. పూర్తిచేసి సిద్ధిపేట ఉపాధ్యాయ కాలేజి మాన్యువల్ ట్రైనింగ్ సర్టిఫికెట్టు లేక ప్రభుత్వంచే ఆమోదింపబడిన ఇతర సమాన అర్హత.
6.	సంగీత ఉపాధ్యాయినులు.	2	1	1	—	70—120	మూడవ ఫారమునందుత్తీర్ణత, ప్రభుత్వంచే ఆమోదింపబడిన సంస్థ యొక్క సంగీతపు సర్టిఫికెట్టు.
7.	ఫిజికల్ డైరెక్టర్.	1	—	1	—	180—375	బి. ఎ., లేక బి. ఎస్‌సి., లేక బి. కాం., లేక బి. ఒ. ఎల్. ఫిజికల్ ఎడ్యుకేషన్‌తో (హైయర్ గ్రేడు)
8.	లోయర్ డివిజన్ గుమాస్తాలు.	55	9	22	24	80—150	హెచ్. ఎస్. సి. లేక ఎస్. ఎస్. ఎల్. సి. లేక దానికి సమానమైన అర్హత.
9.	మాన్యువల్ ట్రైనింగ్ ఇన్‌స్ట్రక్టర్స్.	2	1	1	—	70—100	హెచ్. ఎస్. సి. లేక ఎస్. ఎస్. ఎల్. సి., మరియు ప్రభుత్వముచే ఆమోదింపబడిన మాన్యువల్ ట్రైనింగ్ సర్టిఫికెటు.
10.	సెకండరీ గ్రేడు టీచర్లు.	18	3	7	8	80—150	సెకండరీ గ్రేడు బేసిక్ ట్రైనింగ్‌యందు ఉత్తీర్ణత.
11.	ఎలిమెంటరీ గ్రేడు టీచర్లు.	5	1	2	2	65— 95	ఎలిమెంటరీ గ్రేడు ట్రైనింగులో ఉత్తీర్ణత.
12.	కార్పెంటరీ డిమాన్‌స్ట్రేటర్లు.	2	1	1	—	85—120	మూడవ ఫారములో ఉత్తీర్ణత మరియు ప్రభుత్వంచే ఆమోదంపొందిన ఇండస్ట్రియల్ స్కూల్‌లోగాని టెక్నికల్ ఇన్‌స్టిట్యూషనులో గాని కనీసము 3 సంవత్సరములు తక్కువ కాకుండ కార్పెంటరీలో శిక్షణ పొందినట్లు సర్టిఫికెట్టు.
13.	బ్లాక్‌స్మిత్ డిమాన్‌స్ట్రేటర్లు.	2	1	1	—	85—120	మూడవ ఫారమునందుత్తీర్ణత మరియు ప్రభుత్వముచే ఆమోదింపబడిన సంస్థలో లేక ఇతర ఇండస్ట్రియల్ స్కూల్‌లో కనీసము 3 సం. ల బ్లాక్‌స్మిత్ లేక జనరల్ మెకానిక్స్ సర్టిఫికెటు. లేక ఎస్. ఎస్. ఎల్. సి. తరువాత 18 నెలల బ్లాక్‌స్మిత్ లేక మెకానిక్స్ కోర్సు చదివి యుండవలెను.
14.	లెదర్‌గూడ్స్ డిమాన్‌స్ట్రేటర్లు.	2	1	1	—	85—120	ఎస్. ఎస్. ఎల్. సి. లేక దానికి సమానమైన పరీక్ష ప్యాసు. లెదర్ టెక్నాలజీలో డిప్లమా. ఈ కోర్సు కనీసము 3 సం. లదై లెదర్ గూడ్స్ మ్యానుఫాక్చరింగ్ ఉపభాగమై యుండవలెను. లేక ప్రభుత్వంచే ఆమోదింపబడిన సంస్థలో లెదర్‌గుడ్సు మ్యాన్యుఫాక్చరింగ్ సర్టిఫికెటు. కనీసము రెండు సం. శిక్షణ కోర్సు పొందినదై యుండవలెను.
15.	రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్.	2	1	1	—	90 ఫిక్సిడ్	ప్రభుత్వంచే ఆమోదింపబడిన ప్రాక్టీషనర్లై యుండవలెను. ఈ— క్లాస్ ప్రాక్టీషనర్లై వారి పేర్లను బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్‌నందు గాని లేక ఆయుర్వేదనందు గాని రిజిస్టరై యుండి ప్రభుత్వ ఆమోదంపొందిన టీచింగ్ సంస్థలయందు శిక్షణపొంది యుండవలెను. 'ఏ' తరగతి ప్రాక్టీషనర్లకు ప్రాధాన్యత యివ్వబడును.
16.	కంబళి నేత డిమాన్‌స్ట్రేటర్లు.	2	1	1	—	50— 85	మూడవ ఫారము గానీ దానికి సమానమైన పరీక్ష యందుగాని ఉత్తీర్ణత మరియు పరిశ్రమల డిపార్టుమెంటు నందుగాని లేక గుర్తింపబడిన సంస్థనుండి గాని ఉన్ని నేతలో గాని కంబళినేతలోగాని శిక్షణ పొందినట్లు సర్టిఫికెటు పొంది యుండవలెను. ఈ శిక్షణ కాలము 11 నెలలకు తక్కువగాకుండా యుండవలెను.
17.	మ్యాన్సర్‌పేటర్ మరియు పాటరీమేస్త్రీ.	2	1	1	—	50— 85	మూడవ ఫారము పరీక్షయందు ఉత్తీర్ణత పొందియుండవలెను. మరియు పరిశ్రమల డిపార్టుమెంటు నుండి గాని లేదా ప్రభుత్వముచే గుర్తింపబడిన సంస్థచేగాని యీ విషయంలో సర్టిఫికెటు పొంది యుండవలెను. ఈ శిక్షణకాలం 11 నెలలకు తక్కువ గాకుండా యుండవలెను.
18.	స్టెనోగ్రాఫర్	1	—	1	—	80—150	టైపురైటింగ్ లోయరు గ్రేడు మరియు షార్టుహాండ్ లోయరు గ్రేడు ప్యాసై యుండవలెను. షార్టుహాండ్ ప్యాసైనందుకు రు. 15—00 లు ప్రత్యేకముగా అలవెన్సు యివ్వబడును.

1. నియామకములన్నియు తాత్కాలికములు. అభ్యర్థులకు ముల్కీలై యుండి తెలుగు భాష బాగుగా వచ్చినవారై యుండవలెను. నోటిఫికేషను 1, 2, 4, 5, 6 అయిటములలో తెలిపిన ఉద్యోగములకు నాన్ ముల్కీ అభ్యర్థులు కూడ దరఖాస్తులు పంపవచ్చును.

2. వయఃపరిమితి: 18 సం. లు పైన 30 సం. లోపు.

3, ఎన్నుకోబడిన అభ్యర్థులకు ఖాళీ తీర్పడినప్పుడు నిర్ణయింపబడిన శిక్షణ పొందిన తరువాత ఉద్యోగము తీయబడును. పైన చూపిన అర్హతలు లేనివారినుండి దరఖాస్తులు స్వీకరింపబడవు.

4. దరఖాస్తులు సాదా కాగితంమీద దిగువ నమోనాలో ఉండవలెను.

... ...ఉద్యోగముకొరకు దరఖాస్తు.

1. దరఖాస్తుదారుని పేరు. 2. తండ్రి పేరు. 3. ప్రస్తుతపు చిరునామా. 4. శాశ్వతపు చిరునామా. 5. పుట్టినస్థలము, తేది. 6. విద్యార్హతలు, 7. గడచిన ఐదు సంవత్సరములలో ఒక సంవత్సరం కంటె మించి నివాసముండిన స్థలములు. 8. ఇదివరకు ఉద్యోగము చేసియున్నయెడల ఆ వివరములు.

5 దరఖాస్తులను జిల్లాపరిషద్ సెక్రటరీకి, కవరుమీద '......... ఉద్యోగమునకు దరఖాస్తు అని వ్రాసి పంపవలెను.

6 గజెటెడ్ ఆఫీసర్లచేగాని డిప్యూటీ తహశీలుదారు హోదాకు తక్కువకాని ఆఫీసరుచేగాని సక్రమంగా అటెస్టు చేయించిన యోగ్యతా పత్రముల కాపీలు మాత్రమే దరఖాస్తుకు జతపరచవలెను.

7 ప్రతి అభ్యర్థియు యీ క్రింద చూపబడిన జిల్లాపరిషత్తు పద్దునకు రూ. 5—00 (అయిదు రూపాయలు) స్టేట్ బ్యాంకులోగాని, ప్రభుత్వ ఖజానాలోగాని జిల్లాపరిషత్ ఫండుకు దిగువ హెడ్ క్రింద జమ చేయవలెను.

"T. Deposit and [illegible]es, Deposits not bearing interest. C-Other deposits accounts—Deposits of Local Funds Z. P. Nalgonda.

8 ఆవిధంగా చెల్లించిన సొమ్ముకు చలాను దరఖాస్తుతో జతపరిచి పంపవలెను. సదరు ఫీజ ఇండియన్ పోస్టల్ ఆర్డరుద్వారాగాని, మనియార్డరుద్వారాగాని, పోస్టేజి స్టాంపులుగాగాని పంపవచ్చును. షెడ్యూల్డు కులములు, తెగలు, వెనుకబడిన జాతులకు చెందినవారు రుసుము చెల్లించ నవసరములేదు. కాని అట్టి తెగలకు చెందినవారలమని తెలుపుకొనుటకు తహశీల్దారు గారినుండి గాని, సాంఘిక సంక్షేమాధికారినుండి గాని, లోక్‌సభ సభ్యులనుండి గాని లేక శాసనసభ్యులనుండి గాని పొందిన సర్టిఫికెటు దరఖాస్తుతో జతచేసి పంపవలెను.

9 ఇదివరకే ఉద్యోగముకొరకు యీ ఆఫీసులో దరఖాస్తు పెట్టుకొనిన వారు కూడా తిరిగి నిర్ణయించిన ఫారములో అవసరమైన రుసుముతో దరఖాస్తులను పెట్టుకొనవలెను.

10 కడపటి తేది తరువాతవచ్చిన దరఖాస్తులు వెంటనే నిరాకరించబడును.

11 అర్హతగల అభ్యర్థులు నల్లగొండ జిల్లా పరిషద్ ఆఫీసులో, డి. ఎస్. పి. ఎదుట ఇంటర్వ్యూకు తమ స్వంత ఖర్చులతో 17—3—64 ఉ. 10—30 గం. కు హాజరుకావలెను.

కార్యదర్శి.

కళా సాహిత్య విజ్ఞాన వేదిక

కావ్యనిర్మాణంలో ధ్వని, రీతిమార్గాలనుసరించిన భట్టహర్ష, శ్రీనాథమహాకవుల తారతమ్యం

శ్రీనాథ మహాకవి మహత్త్వం ఎక్కడుందో, ఆయన లోపం ఎక్కడుందో చాలామందికి తెలియదు. మహాకవుల రహస్యాలు అంతే. అవి తెలియటానికి ప్రతిభ కావాలి, పాండిత్యం కాదు. పాండిత్యం ఉండాలి, కానీ ప్రతిభకావాలి: ఇదీ సూక్ష్మం! ''శ్రీనాథుడు కవిసార్వభౌముడు. ఆయన కవిత్వము మృదుమధురమగా నుండును. సంస్కృతభూయిష్ఠమై ప్రౌఢముగా నలరారుచుండును'' అంటూ తెలివైనకథలు చెపితే ఏదో ప్రతిష్ఠ రావచ్చుగానీ, సత్యవేత్త అన్న గౌరవం రాదు. శ్రీనాథుడు శృంగారనైషధం అను పేరుతో భట్టహర్షుని నైషధీయ చరిత్రను ఆంధ్రీకరించాడు. కానీ మూలము యొక్క విశిష్ట లక్షణమేమిటంటే—అది ధ్వనిభూయిష్ఠము. ఈ మాట ప్రత్యక్షరసత్యము. ఆ కావ్యంలో ఈ లక్షణమే సర్వత్రా అనుస్యూతంగా ప్రవహిస్తూ ఉంటుంది. చాలామందికి ధ్వనిస్ఫూర్తి లేదు. ఉత్తమకవిత్వం కనుక దానిచేత సవాక్యపుష్టమై దానిలో రమిస్తూ ఉంటారు. అయితే ఎందుచేత ఈ ఆనందం? అంటే, కారణం కొందరు తెలియక చెప్పలేరు, కొందరు తెలియకపోయినా ఏదో చెపుతారు. కానీ తెలిసి చెప్పేవారు అరుదు. అట్టివారు అందుకే పుడతారు. మల్లినాథసూరి అట్టివాడు. శంకరభగవత్పాదులకు విద్యారణ్యస్వామి వారెట్లాగో ధ్వని మతాచార్యుడైన శ్రీ ఆనందవర్ధనాచార్యులవారికి మల్లినాథులవారు అట్లా. 'కువ్యాఖ్యా విషమూర్ఛితా' అని ఆయన ఉత్తమ

శ్రీ గుంటూరు శేషేంద్ర శర్మ

కావ్యాన్నిగురించి వాపోయినప్పుడు ఆయన తాత్పర్యం యిదే, చెప్పవలసింది చెప్పబడలేదని. ఉత్తమకవిత్వం ధ్వనిప్రధానం. వాల్మీకి కాళిదాసాదుల దగ్గరనుంచి అది అంతే. భట్టహర్ష కవీంద్రుని కవిత్వమూ అంతే. కనుకనే మల్లినాథులవారు విపులీకరిస్తున్నారు, చూడండి—''శ్రీమల్లినాథ విదుషా విదుషాం(?) ... తే నైషధ నైషధ ... వ్యాఖ్యా వ్యతేమ్ రసభావ గుణాలంకారదోష సద్ధ్వన్యలంకృతిరహస్యవిదాంముదే తత్.'' ''సద్ధ్వన్యలంకృతి రహస్య'' అన్నారు. అద్వైత సిద్ధాంత బుద్ధితో విద్యారణ్యులు వేద భాష్యాలు వేసినట్లు, మల్లినాథసూరి ధ్వనిస్ఫూర్తి కాళిదాసీయాది కవిత్వాగమభాష్యాలు వ్రాశా(రు).

...లో ఎక్కడెక్కడ ధ్వని ఉంటే సాధ్య ...వరకూ అక్కడంతా మల్లినాథుల ... రసధ్వని, ఇత్యలంకారే ణాలంకారధ్వనిః, ... రేణ వస్తు ధ్వనిః—అని యావిధంగా ... నా చెపుతూ, ఆయా ధ్వనివిశేషాల అక్కడ ... కూడా వివరించాడు. అందుచేతనే ఆయన తన అన్య వ్యాఖ్యలందువలె గాకుండా ఈ వ్యాఖ్యానానికి ప్రత్యేకించి ''సద్ధ్వన్యలంకృతి రహస్య విదాం ముదే తత్'' అన్నాడు. అయితే కొన్ని శ్లోకాల్లో ధ్వని ఉన్నప్పటికీ శ్లేష అనో, సమాసోక్తి అనో ఏదో చెప్పి సరిపుచ్చాడు, అంటే బాహ్యంమీద అతిశయమయిన బుద్ధి కుంఠితం కావచ్చు, తర్కాలానికి స్ఫురించకపోవచ్చు. అంతమాత్రాన అక్కడ ధ్వనిలేదని ఆయన అభిప్రాయంకాదు. లేక ఆయనకు అక్కడ ధ్వని ఉందని తెలిక కాదు. నేను ఉదాహరిస్తాను: ''గుణా నామస్తానీం'' శ్లోకం అట్లాంటిది. ''అవామా వామార్ధే'' ''నవ ఆ(?)'' అట్లాంటివే.

అయితే ఆంధ్రనైషధకర్త ఇట్టి ధ్వనిస్ఫూర్తితో మూలాన్ని అనువదించాడా? అవతారికలోగానీ, ఉపసంహారవాక్యాల్లోగానీ ఎక్కడా శ్రీనాథుడు ఈ మాట ఎత్తలేదు. ''భావం బువలక్షించియు, రసంబు పోషించియు'' ఇత్యాది అంటాడేగానీ ''సద్ధ్వన్యలంకృతిరహస్య''యిత్యాదివాక్కు రాలేదు. అందుచేతనే ధ్వని భూయిష్ఠమైన పాండురంగ మహాత్మ్యము వ్రాసిన తెనాలిరామకృష్ణుడు ఆంధ్రనైషధాన్నేగాక హర్షనైషధాన్నికూడా మార్గదర్శకంగా స్వీకరించియుంటాడని నారాయణమైన భావము. నవమాళికుడౌటచేత శ్రీనాథుడు మల్లినాథునివ్యాఖ్యానము స్వీకరించియుండడు. ఆయనకు నారాయణీయాది వ్యాఖ్యలు ప్రామాణికంగా చెల్లిఉంటాయి. కానీ మల్లినాథుడు పాండురంగ మహాత్మ్యకర్తకాలానికి ప్రామాణికవ్యాఖ్యాతగా సుప్రతిష్ఠితుడై ఉంటాడుగనుక, ఆయనే నైషధీయ ధ్వని ప్రత్యక్షంచేయుడంచేత పాండురంగ మహాత్మ్యకర్తకు ధ్వనిమార్గం ఆకర్షణీయమయింది. శ్రీనాథమహాకవి రీతిమార్గగామి. ధ్వని మార్గమునకు దూరగుడు. అందుచేతనే కొన్ని అత్యంత మహనీయమైన మూల శ్లోకాలు చెడిపాడు. కొన్ని అతిముఖ్యమైన శ్లోకాలు తెలిగించక వదిలివేశాడు.

చింతామణీ మంత్రము హర్షుడికి ప్రాప్తమయినది. కనుకనే దానిని వలకలో చెప్పింపాడు. ఇది ప్రసిద్ధము. శ్రీనాథుడు కూడా ''చింతామణీ మంత్ర చింతన ఫలంబును'' అనీ, ''చింతామణీమంత్రసిద్ధం దుపాధ్యాయు భట్టహర్షుండు'' అనీ, ''చింతామణీమంత్రచింతన పరుండు'' అనీ పేర్కొన్నాడు. అట్టి చింతామణీ మంత్రవిద్యనుగూర్చి చెప్పే మూలగ్రంథసందర్భం అమోఘంగా ఉంటుంది. ''అవామావామార్ధే సకల ముభయాకారఘటనాత్, ద్విధాభూతం రూపం భగవదభిధేయం భవతి యత్, తదంతర్మంత్రం మే స్మరహరమయం సేందు మమలం నిరాకారం శశ్వ జప నరపతే సిద్ధ్యతు సతే'' — సరస్వతి తానే అధిష్ఠానదేవత అయిన చింతామణీ మంత్రాన్ని నలుడికి ఉపదేశిస్తూ చెప్పిన శ్లోకం యిది. ఈసర్గ బహుశా శర్మతో ఎందరో చదివి ఉండరు అంటారు. కానీ యీ శ్లోకం యావన్నైషధశ్లోకాల్లో కొలికిపూసవంటి దని ఘంటాపథంగా చెపుతున్నాను. ఇందులో బ్రహ్మవిద్యారహస్యం నిక్షేపింపబడింది. దేవతామంత్రయంత్రములు వివక్షితమైనవి. ఇట్లా యిది అర్థచతురమయిన శ్లోకం మల్లినాథుడు ''దేవతామంత్రయంత్రాణాం త్రయాణా మపి ప్రకృతత్వాత్'' అనిమూడు అర్థములు ప్రకృతి మన్నాడు. కానీ నేను చెప్పిన బ్రహ్మవిద్యారహస్యమనే తురీయార్థము ధ్వనిమార్గైకగోచరము. ఈ విషయం వ్యాఖ్యానంలో లేదు. మూడు ప్రకృతార్థములు చెప్పి అందుచేత శ్లేషాలంకారః అన్నాడు. కానీ అప్రకృతార్థంకూడా అపాతంగా స్ఫురిస్తూ పరమరమణీయంగాఉంది. అయినప్పటికీ అది అప్రకృతార్థము. నలుడికి సరస్వతి ఉపదేశించినది పారమార్థికసిద్ధినొసగు చింతామణీమంత్రాన్ని గానీ, వైరాగ్యాన్ని కలిగించే బ్రహ్మవిద్య రహస్యము గాదు. ఇక ఆ బ్రహ్మవిద్యారహస్యధ్వని ఎట్లా ఉత్పన్నమవుతూ ఉందో చెపుతాను. 'అవామావామార్ధే'—అవామార్ధే దక్షిణభాగమందు పురుషుడు అనుటచేత వామా వామార్ధే అని చెప్పినట్లు అవుతుందికనుక వాచ్యంగా చెప్పలేదు. కనుక ఎడమవైపున స్త్రీ అని తాత్పర్యము. 'ఉభయాకారఘటనాత్ సకలం'—పురుషుడు, ప్రకృతి అను రెండు ఆకారములు కలిసితే సంపూర్ణముగా ఉన్నది. కలపకపోతే సంపూర్ణము కాదు. అంటే అవినాభావసంబంధము వివక్షితము. ఇది జగత్కారణమైన బ్రహ్మతత్త్వం. కానీ ఈ రూపం ద్విధాభూతం. అప్పుడు 'భగవదభిధేయం భవతి' ఆ తత్త్వానికి భగవంతు డని పేరు. అంటే వేదాంతశాస్త్రకారులు ఈశ్వరు డన్నారు. ఇది సగుణమయిన ఉపాస్యస్థితి. ఈ స్థితిలోనే 'అభిధేయం భవతి'—అనగా అనిర్వాచ్యమైన బ్రహ్మము నిర్వాచ్యమగును, అభిధేయమగును. అభిధాశక్తివలన గోచరించునది సగుణబ్రహ్మము. నిర్గుణబ్రహ్మము అభిధాతీతమై వ్యంజనామార్గైకగోచరమైనది. అది అంతర్మంత్రం. ''మంత్రం మంత్రాత్మకం తద్వత్ గోప్యంవా'' అని మల్లినాథుడు. మంత్రముకళి గోప్యముగా ఉండునది. ''యోవేద విహితం గుహ్యం'' అనీ మన మంత్రపుష్పం. మననాదిచేత (శ్రవణ మననాద్యైః) తెలిసికోనదగినదని యింకా తెలగవలసినది. అందుచేతనే నేను వ్యంజనామార్గైక గోచర మన్నాను. అంటే శ్రవణమనన నాద్యాదిమార్గమునవెళ్ళి, ద్విధాభూత రూపమై భగవంతుడైన సగుణబ్రహ్మము మహిసింపగా చిత్తము తదాకారాకారితమయి సమాధి దశ చేరును. అప్పుడు 'స్మరహరమయం'—స్మృతులు నశించును. స్మరహర—మయం అంటే తత్త్వమయం బహువ్రీహి—అనగా తాదాత్మ్యమును పొందును. అభేదస్థితి సిద్ధించును. అహం బ్రహ్మాస్మి యగును. ఈ స్మరహరసమాసమునకు సేందుం అమలం నిరాకారం విశేషణాలు. సేందుం అను శబ్దముచేత తురీయావస్థ వివక్షితము. మంత్ర శాస్త్రము న తురీయస్వరబిందువు తురీయావస్థ యనబడు అఖండసచ్చిదానంద ప్రదనిర్వికల్ప సమాధిస్థితికి సంకేతము. నిర్వికల్పస్థితి కనుక శ్లోకకారుడు అమలం అన్నాడు. అంటే నిర్వికారము. ఇట్టిది నిరాకారమే అవుతుంది. ఇదీ ఈ శ్లోకము చెప్పే బ్రహ్మవిద్యా రహస్యము. ఇది ప్రకృతార్థము కాదు. అయినప్పటికీ ప్రకృతమైన మంత్రశాస్త్రమున కన్న పరమమై, పరమరమణీయమై సకల విద్యాసముచ్చయపరమార్థమై అఖండసచ్చిదానందప్రతిపాదకమై ఒప్పునట్టి అర్థము కనుక ఆ అప్రకృతార్థమే ప్రధానమై ధ్వని అగును.

ఈ ప్రకృతార్థముల సంగతి: అవామా ''అవ ఓ కారేణ, మామాకారేణ— ప్రణవేన'' అని వ్యాఖ్య. అ—ఉ—మ కలిసి అవామ అంటే ఓం. ఓం అనే ప్రణవాక్షరం కుడివైపున ఉన్నది. ఈ అక్షరం పురుషుడు. ఎడమవైపున స్త్రీ అనగా శ్రీ అను అక్షరం ఉన్నది. అంటే ''వామా వామార్ధే—స్మరహర మయం, స్మర అను శబ్దాన్ని విధిరూపమైన క్రియగా తీసుకుంటేమిగిలినది హరమయం. ''హాకార రేఫాత్మకం'' హరు అని ఓ ప్రొ అతుంటి(?). ఇక సేందుం ''తత్తాతంత్ర ఇందుత్వ తాత్పర్యం ... సంబంధత్వాది సేందుం'' అని వ్యాఖ్య. అంటే హ ర్ణానికి ఈకార బిందువులు కలుస్తాయి. అప్పుడు హ, ర, ఈ, మ్ అనగా హ్రీం అవుతుంది. ఈ సేందుహరాక్షరము తదంతర్మంత్రం, పూర్వోక్త శర్వద్వితయముతో సన్నిహితమై ఉంటుంది అంటే ఓం హ్రీం శ్రీం. ఇది సకలం—కకార అకార సమేతము అనగా క్లీం. శబ్దార్థముగా వచ్చిన మంత్రము ఓం హ్రీం శ్రీం క్లీం. ఇదంతా మల్లినాథుడు చెప్పినదే. ఇక్కడ మల్లినాథుడు పారమేశ్వర మను మంత్రశాస్త్రమునుంచి ఒక శ్లోకం చెప్పాడు.

అందులో ఈ హ్రీ అన్నది ''బ్రహ్మాత్మకయ మంతరా'' అనబడింది. అంటే ఓం నిర్గుణబ్రహ్మము, హ్రీం సగుణబ్రహ్మము కనుక బ్రహ్మద్వితయము. అతీతం మధ్యేవస్థితము. ఇదే మంత్రశ్లోకంలో తదంతర్మంత్రంలో అంతః. ఇక యిక్కడ నేను చెప్పేది— నాగరలిపిలో ప్రణవాక్షరమునకు పైన బిందు సహిత రేఖ యుండును. దానినే పారమేశ్వరం '' తురీయ స్వర శీతాంశు రేఖాకార సమన్వితః'' అన్నది. తురీయస్వరశీతాంశురేఖాకార సమన్వితమైన ఓం అను ప్రణవాక్షరమే పరమేశ్వరుడు. అందుచేతనే హర్షభట్టు 'అవామావామార్ధే' అని సకలం అన్నాడు. అంటే సకలం. శీతాంశు రేఖకు ఆహ్లాదము పిచ్చు వెన్నెల ఎట్లాగో బిందుసహిత రేఖమునకు బిందువు అట్లా. అందుచేతనే బిందువును తురీయ స్వరబిందువు అనుట. ఆ బిందువు వెన్నెలవంటే బ్రహ్మానందస్థితికి సంకేతము. ఇట్టి స్వరూపమైన ఓం అను ప్రణవాక్షరమునే ఇందుకళాధరుడై, పద్మాసనాసీనుడై యోగముద్రాధరుడై ఉన్న పరమేశ్వరుడుగా

(మిగతా 9 వ పేజీలో)

వాకాడు బాలకృష్ణ సేవాక్షేత్రం భూగర్భంలోంచి వెలువడిన బుద్ధ విగ్రహం

భావసంకీర్తనము

దీనతలేని సన్మానంబు నొసగుము వక్రతలేని జీవనము నీయుము
భేదంబులేని సమాదరం బొసగుము క్రౌర్యతలేని వీక్షణము నీయుము
చలనంబులేని యైశ్వర్యంబు నొసగుము తర్కంబులేని ఉదార్య మీయుము
చింతాకులతలేని సిరిసంపదల నియ్యుము పైచ్యంబులేని బాంధవము నియ్యుము
శ్వాతవంబులేని సౌహృదం బొసగుము భంగగతులులేని భక్తినీయుము
స్వార్థపరతలేని జ్ఞానంబు నొసగుము వేరె యింక నేమి కోరుదు ప్రభు !

★

నా పాంతలేవంచు గోపగించు ఒకాని విశ్వాత్మ తంచు బోవింపనైతి
నన్ను జూడ పటంచు నవయుచుండు ఒకాని దివ్యదృష్టి పటంచు దీలియనైతి
నా నుతి విసవంచు వానజెందు ఒకాని కర్మసాక్షి పటంచు గావనైతి
నన్నుబోవ రావంచు వనటజెందు ఒకాని అఖిలరక్షకు డంచు నెరయనైతి
ఒంటి నే వని చింతిలుచుంటిగాని జంటవై యుండు వేరుగంగోలనైతి,
ఎరుగకే చేసికొంటి నెన్నెని తప్పు లిపుడు, క్షమియించి నన్ను కాపాడుము ప్రభు!

★

పూరిచ్చుకొను నేను, పూజలందుట నీవు, నానవల్ నమ్మబట్టి వదలదేమో ?
కృతులిచ్చుకొను నేను, కీర్తికెక్కుట నీవు కర్మఫలత్వంబు కదల దేమో ?
దుష్కృతులిచ్చుట నేను, మునిమాబగుట నీవు, సంచితార్థము కాలుకుంచ దేమో ?
అమృతాన్న మిడు నేను, ఆరగించుట నీవు, ప్రారబ్ధ మింతైన తీర దేమో ?
అఖిల మర్పించి భారంబు ననుభవింతు! అఖిలము భరించి, భరియింప నబ్బురంబు!
ఇచ్చుకొని త్యాగి కానైతి నేమొకానీ, పుచ్చుకొని, త్యాగివైతి నీ వున్నెము ప్రభు!

★

సేవింపలేనైతినో వెన్కజన్మాన బలిమిచ్చి కూర్చునీ భవమునందు
ధ్యానింపలేనైతినో నాటిజన్మాన వలికించి చూడు నీ భవమునందు
నుతియింపలేనైతినో తొంటిజన్మాన, పొడించుకొండు నీ భవమునందు
ప్రేమింపలేనైతినో మునుపు జన్మాన, వలపించినాడ నీ భవంబునందు
తప్పిపోయిన వనరంబు చొప్పు అరసి దయను గొనితెచ్చి మెగుణంబందజేయు తెట్టి
ప్రొదిగాపించు యజమానిపోల్కి నన్ను యెరుకపుట్టువు తెట్టి, యుష్మదెదు ప్రభు!

★

ఏరుదాటినతెప్ప నెవర్కైన దలతురా ? మున్నుదాటిన మేని గొప్ప యేల ?
బుణముదీరిన పత్ర మెవరైన జాతురా ? బరువుదింపిన గంప భార మేల ?
ఫలులు విచ్చిన పొద్దు నెవరైన గాంతురా ? పగలుదీరిన శత్రుబాధ యేల ?
యెరుకవచ్చిన మాయ నెవరైన బిత్తురా ? మది మాయ, మరకువ మాట యేల ?
ఉనురువోయిన తిత్తి నెంతురే యొక్కరైన అడుగుజారిన కుండతో నాట లేల ?
కర్మజీవత్వ మిక నాకు గట్టిపెట్టి ధర్మదైవత్వ మిప్పింప దప్పదు ప్రభు!

—శ్రీ బాలాంత్రపు వేంకటరావు

జాతీయవాది, దేశికోత్తముడు, మహాకవి శ్రీ భారతుల మార్కండేయశర్మ

''విశ్వకావ్యమైనది కవి యన్ఫ్రు(?)
విశ్వవాణి నా యీ యార్కంఠము
శాశ్వతముగ భావి విశ్వ మానవ
సహృదయతోగ్రహాణకిరి యనైడు''
—వల్మీకి.

రచన: **శ్రీ ధారా రామనాథశాస్త్రి**

ఇప్పటికీ నాలుగుదశాబ్దాలుగా జాతీయవిద్యా దేశికత్వం వహించి అటు సహృదయలోకానికీ యిటు విద్యార్థిలోకానికీ ఎడతెగని మేలుగుతూ నిత్యనవీనమైన విద్యాగవేషణాపథంలో అమూల్య రత్నాలను గాదెలకు పోసికొంటున్న విద్యావక్షపాతి శ్రీ భారతుల మార్కండేయ శర్మ. అజానుబాహువైన విగ్రహము గత జీవితంలోని శ్రమజశిలాకి దేహదార్ఢ్యానికి చిహ్నము. తెల్లగుబురుకనుబొమల వెనుక స్నేహార్ద్రలోచనలతో, రసపారవశ్యంతో వెలిగే కనీనికల దాగుడుమూతల జీవితమంతా త్రవ్వి తలకెత్తుకున్న విద్యావైదగ్ధ్యమునకు ఎల్లలు. ఆంధ్రదేశమున నలుమూలలా శిష్యకోటిస్నిగ్ధ హృదయాలలో స్థానమాక్రమించుకొని వెలుగుతున్న శ్రీ శర్మగారు ఒక విద్యాసంస్థ, ఒక రసప్రపం, ఒకమానవతా ఖని. స్వచ్ఛమైన అద్దరు ఉడుపులు తన గాంభీర్యదర్పాలకు వన్నెపెడుతుండగా, 'ఈ పెద్ద పండితు' ఒంగోలు పురవీథుల్లో అగపడిన శిష్యుని ఆర్ద్రంగా పలకరిస్తూ, స్నేహం చిలకరిస్తూ వేళ్ళే దృశ్యం తెలుగువాటి గురుశిష్యసంప్రదాయానికి సజీవ వ్యాఖ్యానం. కాని యీ చిక్కని చిరునవ్వుల వెనుక, ప్రశాంత గంభీరముద్రవెనుక ఎంతటి మానవతాగాథ ఉన్నదో, మరెంతటి త్యాగదీక్ష ఉన్నదో, ఇంకెంతటి విషాదభావచ్ఛాయ ఉన్నదో ఎవరి కెరుక?

శ్రీ శర్మగారు 1901లో జన్మించేనాటికి భారతీయ జీవనరంగంలో వివిధభాయలు వెలుగునీడలను క్రుమ్మరిస్తున్నవి. ఒకవైపున భారత స్వాతంత్ర్య దీక్ష, మరొకవైపున దేశీయవిద్యా పునరుజ్జీవన శిక్ష, ఇంకొకవైపున సంఘసంస్కరణేచ్ఛ భారతీయహృదయక్షేత్రాలలో త్రివేణీ సంగమం చెందినవి. శర్మగారి సమన్వయపూర్వకమైన వ్యక్తిత్వంలో ఈ మూడు ప్రభావాలూ త్రయీవిద్యవలె మేళవించినవి.

ప్రాచీన భారతీయ విద్యలకూ, గురుశిష్య సంబంధాలకూ పూర్తిగా రూపువెడని ఆనాళ్లలో శ్రీ శర్మగారు ఆంగ్లవిద్యావాసనలతోబాటు అప్పటి మహాపండితశ్రేణిలో మకుటాయమానులైన విద్యా బ్రహ్మశ్రీ లకడ విద్యామాధ కరులైనవారు. వెల్లంకి సుబ్బయ్య శాస్త్రిగారి కడ కావ్యములు, రామడుగు రామకృష్ణశాస్త్రిగారి యొద్ద బృహత్త్రయి, రుద్రాభట్ల రామశాస్త్రిగారి చెంగట కౌముది పరనుదీక్షతో అభ్యసించారు. విద్యాతృష్ణ జీవితాన్ని అంటిపెట్టుకొని ఉన్నది కాబోలును ఇటీవలి వృద్ధ్యంలో వారిమేనల్లుడైన వావిలాల వేంకటేశ్వరశాస్త్రిగారికడ అద్వైతవిద్యాగ్రహణం చేశారు. వ్యాకరణ తర్క మీమాంసాది శాస్త్రాలలోను, సంస్కృతాంగ్లభాషలలోను, హిందీ, బెంగాలీ, అరబ్బీ, పారసీకము, ఉరుదూ భాషలలోను ఎన్నదగిన పాండిత్యమును శ్రీ శర్మగారు ఆర్జించినారు. చదివిన ప్రత్యంశమును, ఎరిగిన ప్రతివర్ణమూ శాశ్వతంగా భద్రపరచుకొన్నారు. లోకవృత్తానుసారము, జీవిక కొరకు ఉభయభాషాప్రవీణ పట్టమును సంపాదించుకొన్నారు.

ఈ విద్యావైశద్యమువలన, ప్రవృత్తిచేత ఆచార్యత్వము వారికి సిద్ధించినది. వృత్తిచేత కూడా ఉపాధ్యాయులే అయినారు. 1924 నుండి 30 వరకు ఒంగోలు ఏ.బి.యం. హైస్కూలులోను, 30 నుండి 33 వరకు విశాఖ, బరంపురాల్లోను, 33 నుండి 54 వరకు మరలఒంగోలు పురపాలకోన్నతపాఠశాలలోను, 54 నుండి 63 వరకు స్థానిక సి.యస్.ఆర్. శర్మ కళాశాలలోను సంస్కృతాంధ్రాధ్యాపకపదవిని నిర్వహించారు. దాదాపు నలుబదేండ్ల యీ దేశికత్వంలో వారు విద్యాబోధనాపటిమవలన, శిష్యవాత్సల్యం వలన కీర్తిప్రతిష్ఠల నార్జించుకొన్నారు. ఎందరో బీదవిద్యార్థులను చేరదీసి, యథాశక్తి అన్న పానాదులొసగి విద్యాదానం చేశారు. ఈనాడు వారిశిష్యకోటి ఎక్కడ ఏ పరిస్థితులలో ఉన్నా ఆయనపేరు చెప్పగనే చేయెత్తి నమస్కరిస్తారు.

ఈ మాటలవల్ల వారిజీవితము కేవలము పాండిత్యప్రేరకమే యని తలపరాదు. ఇంత [illegible] నాళ్లనుండి ప్రౌఢనమ్మ పొడిమినాళ్ల వరకు కవిత్వశిల్పపు టంచులనుబట్టి నిరంతర కావ్య వల్లకీనిదానంతో తన్ను తాను మరచి పదు వరులను మురిపించినవారు శ్రీ శర్మగారు. స్వల్పాతిస్వల్ప రచనాసౌష్ఠవం చిక్కి దక్కకుండే తెల్లకప్పులమీది తెక్కి కవిత్వపు లాకా లాడుకున్న పలువురివలె ఆయన పేరు బహుజనశ్రుతము కాకపోవచ్చును. సామాన్యార్థంలో సన్మానాలు ఆయన పొందియుండకపోవచ్చును, కాని ఆయన కావ్యవాహిని శర్మందారికి వశి జనహృదయపులోతులను తొలచినది. ఈ వ్యాసమున నాయన కావ్యప్రస్థానము రేఖామాత్రముగానే సమీక్షింపబడును.

శ్రీ శర్మగారు ఆంధ్రసాహిత్యమున బహుప్రక్రియాసాధకులు. ఖండకావ్యములనుండి

శ్రీ శర్మగారు ఆంధ్ర సాహిత్యమున బహుప్రక్రియాసాధకులు. ఖండ కావ్యములనుండి మహా ప్రబంధము వరకు వారు పట్టినది బంగారము. నటన, తపస్విని, త్రివేణి, యుగవాణి, త్రిశీర్ష—మున్నగు ఖండకావ్యములు వారి భావశక్తికీ భావకళలకూ నిదర్శనములు. ఇవి భారతి—శారద, కవిత, కృష్ణాపత్రిక, పుష్పమాల, సాహితీ, మున్నగు పత్రికలలో ప్రచురితములై సహృదయానంద భాజనములైనవి. విరజ అనే చిన్న కావ్యమున 500 పద్యాలలో మధురభక్తి సంప్రదాయాన్ని చక్కగా చిత్రించారు. వల్మీకి కావ్యము వీరి జీవన వల్మీకి. బహుకాలము వీరి సంస్కారంలో భాగంగా నిలిచిపోయిన హేతువాద తత్త్వము, కవికి సహజంతో తటస్థించే సంఘర్షణాసమన్వయములు చక్కని ఆవేశంతో, తెలుగువారి చెవులకు తీయుండవాన్ని చవిచూపే మహాత్రా ఛందస్సులతో శిల్ప సమన్వితములుగా రూపొందినవి. వీరి ప్రౌఢ ప్రబంధము పదకొండాశ్వాసముల కుసుమ కాండము (వత్సచరిత). రెండు వేల పద్యాలను కలిగిన యీ మహా కావ్యము ప్రాచీన భారత చక్రవర్తి యగు వత్సరాజ జీవిత విశేషాలను, బౌద్ధ దర్శన రహస్యాలను కల్పిన విద్యాదౌషధము.

నవలా రచనమున అనేక సిద్ధాంతాలను, కథాశిల్పాలను, నిండైన తెనుగు పలుకుబడిని సాధించినవారు శ్రీశర్మగారు. నేషనల్ బుక్ ట్రస్ట్ ఆఫ్ ఇండియావారి ఆదేశాన జ్వాలాముఖి, సాహిత్య అకాడమీవారి పక్షాన వారి విటియా వీరు సర్వాంగ సుందరంగా అనువదించారు. స్వతంత్రములైన నవలల్లో బోధిశ్రీ, శైలపుడు, విజయదేవుడు, బుద్ధచరిత, మణిహారము—మున్నగునవి వీరి చారిత్రక పరిశోధనా జనితనుండి వెలువడిన నవలలు తీరిన జాతి రత్నములు. ఈ నవలల పఠించిన వారికి నవీన నవలా లక్షణమైన నవలాహ్లాదంతో బాటు చక్కని విజ్ఞానం కూడా చేకూరుతుంది. నాటిక, నాటక రచనమునలో వీరు సిద్ధహస్తులు. 'చంద్రగుప్త' నాటకం పుర ప్రదర్శితమై సామాజికుల మన్ననలందుకొన్నది. నాయకురాలు, నిర్వాణదరి, కృష్ణదేవరాయలు—మున్నగు నాటకములు చక్కని దృశ్య కావ్య శిల్పంతోను, సంభాషణావైచిత్రితోను, ఉత్తమ కవిత్వంతోను ప్రదర్శన యోగ్యమైనవి. దూతవాక్యము, ప్రతిమ (1949 ఆంధ్ర విశ్వవిద్యాలయము—ఇంటర్. పాఠ్యము) స్వప్న వాసవదత్తము—మొదలైన అనువాద నాటకములు వీరి పాండిత్యమునకు, తెనుగు పలుకుబడికి కమ్మదనమును పోషించిన అనువాద కౌశలమునకు నిదర్శనములు. సమకాలీన భారతస్వాతంత్ర్య రూపొందించిన నాటిక లనేకములు సుభాషచంద్ర, జితేంద్రనాథ్ బెనర్జీలలో భారత స్వాతంత్ర్య వీరులకు నివాళు లర్పించారు. విదేశీ నివారణ—అనే నాటికలో బ్రిటిష్ రాజ్యాలనిని ఎత్తిపొడిచారు. మాస్టర్ సి. పి. డి. అనే పరీక్షలలో హాస్యధోరణి చిలికించారు. ఇంతేకాక ప్రౌఢకావ్య శిల్పాధికారులైన శ్రీ శర్మగారు ఏడు పిసెల యాశ్వర్య(?), రేవన్‌తాత—మొదలైన బాల నవలలు, పిల్లలపాటలు రచించి బాలసాహిత్యాన్ని కూడా సుకుమార సుందరంగా రూపొందించారు.

పరభాషలపై శర్మగారి అధికారాన్ని లోకమునకు చాటించారు. ఉమర్‌ఖయామ్ రుబాయతులను, హాఫీజ్ పాపీలు, జలాలుద్దీన్ రూమీ మసనవీ, రవీంద్రుని ఊర్వశి, చిత్ర, మృత్యుకావ్యాలను మూల భాషలనుండి మధురంగా అనువదించారు. సంస్కృత భాషలో సమకాలీన జీవితాన్ని యింతకథానికలుగా వ్రాశారు. వారి యీ సేవ సాహిత్య దింబి ద్వారకాపీఠాధిపులైన జగద్గురు శ్రీశ్రీశ్రీ శంకరులు వారికి 'సాహిత్యాలంకార' బిరుదాన్ని ప్రసాదించారు.

బహుగ్రంథ పఠనాశక్తివల్ల, శర్మగారు సేకరించిన అనేకవిజ్ఞానవిషయాలు పరిశోధన గ్రంథములుగా రూపొందినవి. రూపకదృష్టి అను గ్రంథము భరతమునినుండినేటివరకుగల ప్రాక్ప్రతీచీ రంగస్థల చరిత్రము. కాణాదగౌతమీయ తర్కసంగ్రహసూత్రాలకు తేటతెనుగు. భారతీయ జీవన లహరి వాల్మీకి నుండి నేటివరకు భారతీయ సంస్కృతిగాథ. సాహిత్య మీమాంస ఆంధ్ర సాహిత్యముపై వాస్తవిక చరిత్ర. ఈ విమర్శనా గ్రంథములన్నీ యూనివర్సిటీ నియమాలచేత 'రిసెర్చి' అని పిలువబడినచో ఒక్కొక్కటి ఒక్క డాక్టరేట్ బిరుదము వారికి సంపాదించేదే. ఈ మొత్తము సాహిత్యమును వెలికితీసినచో కవిగా, నవలాకర్తగా, నాటకకర్తగా, విమర్శకునిగా, పరిశోధకునిగా శ్రీ శర్మగారి స్వారూప్యము వ్యక్తమగును. ముందే నేను మనవి చేసినట్లు ఇది రేఖామాత్రమైన సమీక్ష.

మిగతా 9 వ పేజీలో

మరాఠీ నవలా సాహిత్య పితామహుడు

హరి నారాయణ ఆప్టే



గత శతాబ్దపు చివరి దశాబ్దాలలో భారతీయత పొందిన పునర్వికాసానికి, నవజాగృతికి రాజకీయ వేత్తల, లేదా సంఘ సేవకుల కృషే కారణం కాదు. నిజానికి బంకించంద్రుడు, రవీంద్రుడు మొదలైన సాహిత్యకారులే యిందుకు ఎక్కువగా ప్రోదిచేశారనడం సమంజసం. అభ్యుదయ భావాలను వ్యాపింపజేసి, ప్రజా సామాన్యపు ఆలోచనా రీతులను తీర్చి దిద్దడంలో వీరు వహించిన పాత్ర అమోఘమైనది. ఇట్టి యుగనిర్మాతలలో మరాఠీ నవలా రచయిత, సాంఘిక సంస్కర్త అయిన హరి నారాయణ్ ఆప్టే ప్రథమ శ్రేణికి చెందిన మహనీయుడు. స్త్రీల హక్కుల కోసం ఎడతెగని పోరాటం సాగిస్తూ, ఉదారమైన ఆశయాలను ప్రజలలో వ్యాపింపజేసి, ఆప్టే తాను ఎన్నుకొన్న రంగంలో నాటిలేని మేటి అనిపించుకొన్నాడు. ఊరూరా మహారాష్ట్ర ప్రజలు ఆ మహనీయుని శతజయంత్యుత్సవాలను ఈ మార్చి 8 వ తేదీన కృతజ్ఞతాపూర్వకంగా జరుపుకొంటున్నారు.

హరి నారాయణ ఆప్టేకు వారిభావు ఆప్టే అని మారుపేరు. కవనం, నాటికలు, కథానికలు, నవలలవంటి వివిధ సాహిత్య ప్రక్రియలలోనూ రచనసాగించినా, ఆప్టే ప్రధానంగా నవలా కారుడు. మరాఠీ నవలా సాహిత్యానికి పితామహుడుగా ఆప్టే గణుతి కెక్కారు. చారిత్రకదృష్ట్యా మొట్టమొదటి మరాఠీ నవలను రచించిన వ్యక్తి ఈయనే అనడానికి వీలులేకపోయినా, మరాఠీ నవలా సాహిత్యానికి దృఢమైన పునాదులు నిర్మించిన ప్రథమ సాహితీవేత్త ఆప్టేయే అనడానికి అనుమానం లేదు. మరాఠీ నవలకు విశిష్టమైన రూపురేఖలు తీర్చిదిద్ది, దాని అభివృద్ధికి ఆప్టే మార్గదర్శకుడు అయినాడు. ఆప్టేకు పూర్వం వెలువడిన నవలలు చాలవరకు ప్రేమాయణాలుగా లేదా అన్యాపదేశమైనవిగా ఉండేవి. అట్టి ఊహాలోకాలనుండి నవలను భూమిమీదికి దింపి, సామాజిక లక్ష్యసాధనకు దాని నొక ఆయుధంగా ఆప్టే తీర్చిదిద్దారు. ఈ సాహిత్య ప్రక్రియను బహుజనాకర్షకంగా మలచి, తనతరంవారి దృక్పథాన్నీ, జీవన విధానాన్నీ తద్వారా మార్చివేయగలిగారు. స్త్రీలకుకూడా పురుషులతో సమానమైన హక్కులు ఉండాలని ఆప్టే ప్రజ్ఞత తెలిసినవాటి నుంచే వాదించడం మొదలు పెట్టారు. అట్టి నవలా సమాజాన్ని అవతరింపజేయడానికి దీక్షతో సాహిత్యరచన సాగించారు. పఠితను కేవలం వినోదింపజేసే ఉద్దేశ్యంతో ఆప్టే ఒక్క వాక్యంకూడా వ్రాయలేదనడం అతిశయోక్తి కాదు. పఠితకు మానసిక వికాసం కలిగించి ఉదారభావాలతో ఉద్దీపితుణ్ణి చేయడమే ఏకైక లక్ష్యంగా ఆప్టే సాహిత్య వ్యాసంగం నడిచింది. మహిళలను జాగృతపరచి వారికి స్వేచ్ఛాస్వాతంత్ర్యాలను కల్పించడం, ఆయన సాంఘిక నవలలకు పరమావధి. మహారాష్ట్రంలోని సమకాలీన మధ్యతరగతి కుటుంబాల సమస్యలను తన సాంఘికనవలల్లో ఇతివృత్తాలుగా తీసుకునేవారు. ఆప్టేలోని కళాకారుడు ఆప్టేలోని సాంఘిక సంస్కర్తకు ఎన్నడూ ఒదిగి ఉండేవాడు. ఆప్టే కళాదృష్టితో మాత్రమే వ్రాసిన నవలలంటూ బహుశా ఏమీ లేవనే చెప్పవచ్చును. కళ అనేది కేవలం వినోదాత్మకం కాజాలదని, ప్రబోధాత్మకమైనప్పుడే కళ కళ అనిపించుకుంటుందని, ఆయన ఒకసారి స్పష్టంచేశారు. ప్రజలఅంతఃకరణను మేలుకొల్పి తద్వారా సమాజాన్ని సంస్కరించడానికి నవలను ఒక పటిష్టమైన సాధనంగా ఆయన ప్రయోగించారు. ఈ కృషిలో ఆప్టే చాలవరకు కృత

(మిగతా 9 వ పేజీలో)

బెంగాల్ కెమికల్ వారి గోల్డెన్ ఆమ్లా



హెయిరాయిల్

పట్టువలె మృదువైన వెంట్రుకలకు సాటిలేని దాని నాణ్యతలను, ఆహ్లాదకరమైన మనోహర సువాసనను అది కురులకు అందచేకూర్చుటలో అనుమానమైనది

బెంగాల్ కెమికల్
కలకత్తా
బొంబాయి
కాన్పూరు

కాల్గేట్ టూత్ బ్రష్
మీ దంతములను ఎక్కువ
శుభ్రపరచునట్లుగా శక్తివంతముగా
తయారైనది!



★ మెత్తని ★ పెద్దలకు ★ చిన్నవారికి ★ పిల్లలకు ★ పసిపిల్లలకు
★ గట్టివి ★ ఓమోస్తరివి ★ మెత్తనివి
అంతేగాక డీలక్స్ ఆరోగ్యదాయకమైన ప్లాస్టిక్ పెట్టెలోగూడా లభించును.
శాశ్వతమైన శుద్ధిచేసిన నైలాన్ కుచ్చుల వలన ఇది బాగా మన్నుతుంది.

శ్రీ కామకోటి జగద్గురు దివ్య చరిత్ర

(గత ఆదివారం సంచిక తరువాయి)

శ్రీవారు వేదధర్మ ప్రచారానికి భక్తానుగ్రహానికి కుంభకోణంనుంచి 1919లో కాశీయాత్రకు బయలుదేరారు. అప్పటికి వారి వయస్సు 21 సం.లు. వారు 200 మంది సిబ్బంది, 30 ఎడ్లబండ్లు, ఒక ఏనుగు, ఒక గుర్రం, ఒంటె, ఆవులు, పశువులతో కాలినడకలోనే యాత్ర చేశారు. పల్లకీమాత్రం కూడా ఉండేది. మొట్టమొదట కుంభకోణం మఠంలో పూజాగృహదక్షిణభాగంలోఉన్న వినాయకుని పూజించి మఠారామంలో, బృందావనంలో సమాధిస్థితులయిన పూర్వాచార్యత్రయాన్ని ఆరాధించి యాత్రాప్రస్థాన మంగళాచారంగా దానాలుచేసి కావేరియందు 'భగవత్పడిత్తురై' అనే భగవత్ స్నానఘట్టంలోఉన్న ధర్మసత్రంలో యాత్ర మొదటిరోజు చంద్రమౌళీశ్వరపూజ చేశారు. ఆ ధర్మసత్రం డిప్యూటీ కలెక్టరు వి. దొరసామి అయ్యర్ కొడుకు వి. టి. స్వామినాథయ్యర్ ప్రయత్నంచేత నిర్మింపబడింది. స్వామినాథయ్యర్ శ్రీవారికి పాదపూజ, భిక్ష చేశారు. సుమారు నాల్గుమాసాలు కుంభకోణం పౌరులు శ్రీవారిని ఆరాధించారు.

ఆషాఢ పూర్ణిమను వ్యాసపూర్ణిమ అంటారు. వేదవిభాగంచేసి, జీవబ్రహ్మైక్యబోధకములయిన బ్రహ్మసూత్రములను, అష్టాదశ మహాపురాణములను రచించినవారు వేదవ్యాసులు. సాక్షాన్నారాయణావతారమే అది. వారినిపూజించే యీపూర్ణిమను బౌత్తరాహాలు గురుపూర్ణిమ అంటారు. వారినాడు విద్యాగురువులను పూజించి సత్కారంచేస్తారు. వ్యాసపూజచేసి చాతుర్మాస్యవ్రత సంకల్పం చేస్తారు సన్యాసులు. వారు ఆ నాల్గుమాసాలు వర్షాకాలంలో ఒకచోటనే ఉండాలి. సంచారంచేస్తే కాళ్ళక్రింద చిన్నచిన్న పురుగులు నశించిపోతాయి కాబట్టి అప్పుడు యతులకు సంచారం నిషేధింపబడింది. 'మాసోవై పక్షః' అన్న పక్షాన్నిబట్టి కామకోటి మఠంలో ఈ వ్రతం రెండునెలలే చేస్తున్నారు. (మాసము అనగా పక్షము 15 రోజులు అనే అర్థం యీ మాటలో ఉన్నది) ఈ చాతుర్మాస్య వ్రతం 1919 లో 'వేప్పత్తూర్' అనేచోట కావేరి ఉత్తరతీరంలో సంకల్పించారు. వ్యాసపూర్ణిమనాడు పెద్దమంటపం నిర్మించి అక్షతలు చేసి వెండిపీఠంమీద కృష్ణవిగ్రహం ప్రతిష్ఠించి ఆ ప్రక్కను దేవతలను ఋషులను గురుపరంపరలోని ఆచార్యులను నిమ్మకాయలయందు ఆవాహించి ప్రత్యేకంగా అందరికీ పూజచేస్తారు. గీత 10 అధ్యాయం 37 శ్లోకంలో ''...ఉహం వ్యాసః'' అని పరమాత్మచెప్పియున్నారు. ఈ కృష్ణవిగ్రహంలో వ్యాసార్చన చేయడం కామకోటి పీఠ సంప్రదాయం. ఆనాడు ప్రభువులు, భక్తులు కానుకలు పంపుట, దేవాలయములనుండి భగవత్ప్రసాదములు పంపుట ఆచారం. ఆ మర్యాదలన్నీ ఇక్కడ జరిగాయి. 1920 లో కుంభకోణంప్రక్కనఉన్న సిరుకళత్తూర్ గ్రామానికి దయచేయగా కన్నవాడి జమీందారి స్వాగత మిచ్చారు. అక్కడ కాశీయాత్ర ప్రథమవార్షికోత్సవం జరిగింది. తరువాత తిరువారూర్ క్షేత్రానికి వెళ్లి త్యాగరాజస్వామిని (శివమూర్తిని) ఆరాధించారు. 1920 లో మహోదయ పుణ్యకాలంలో ''ఆదిసేతువు'' అనబడే వేదారణ్యం దయచేసి సముద్రస్నానం చేశారు. అగస్త్యయాంపల్లి అనే గ్రామంలోఉన్న నీలాయతాక్షి అమ్మవారి దర్శించారు. అప్పుడే నీలలోచని పత్రికాధిపతి జి. సదాశివన్‌పిళ్లె ఆశువుగా శ్రీవారిపై కీర్తనలు రచించి గానంచేశారు. 1920 లో వ్యాసపూజ మాయవరంలో జరిగింది. ఇక్కడ దక్షిణామూర్తిస్వామివారి ఆలయం ఉన్నది. మయూరేశ్వరలింగం ఉన్నది. ఆనాడు 300 మంది బ్రహ్మచారులు ఇక్కడ వేదాధ్యయనం చేస్తున్న పాఠశాల ఉంది. ఇక్కడ ఉన్నప్పుడు 'ఇస్లామియర్' అనే ఒక మహమ్మదీయుడు శ్రీవారి దర్శనం చేశాడు. అతడు మహాజ్ఞాని, అంధుడు. మహావిద్వాంసుల సమక్షంలో అతనిని పిలిచి ''మీ మతంలో ఏమున్నదో చెప్పుము'' అన్నారు. అతడు, ''పెద్దల సన్నిధిలో ఏమి చెప్పగలను? అన్ని మతాలు దేవునిపొందే మార్గాన్నే తెల్పుతున్నాయి. మీలో ఆ దేవుని నేను చూస్తున్నాను. ప్రేమ యెక్కడ ఉన్నదో అక్కడ ఆ దైవం కనిపిస్తాడు.'' అని ఆ తురుష్కుడు ఆనందబాష్పాలు గురియించినాడు. అతని భక్తిని శ్రీవారు చాలా మెచ్చుకొన్నారు.

అనితాండవపురంలో ఆసంవత్సరం నవరాత్రులు జరిగాయి. 1920 ధనుర్మాసంలో సీర్కాళి ఏగి జ్ఞానసంబంధం అనే భక్తశిరోమణికి జ్ఞానక్షీరాన్ని యిచ్చిన ఉమాదేవిని దర్శించారు. అచటినుండి తిరువెంగాడి క్షేత్రానికేగి స్వేదారణ్యేశ్వరస్వామినిసేవించారు. అక్కడ నిర్వికల్ప సమాధిలో ఉన్న 57 వ ఆచార్యస్వామి పరమశివేంద్రస్వామివారి అధిష్ఠానాన్ని సేవించుకొన్నారు. ఈఆచార్యులే సదాశివబ్రహ్మేంద్రుల గురువులు.

ఆళ్వారులు కీర్తించిన వైష్ణవ దివ్యస్థలాలు 108. అందులో 12 దివ్యదేశాలు సిరికాళి తాలూకాలో ఉన్నవి. అవన్నీ దర్శించి కావేరీ సముద్ర సంగమంలో స్నానం చేశారు. 1921లో కావేరీ పుష్కరసమయం. కుంభకోణందగ్గర పట్టీశ్వరంలోని పాతశివాలయంలో మకాం చేశారు. 1919 లో కాశీయాత్రా సంకల్పం చేసిన తరువాత ఇంతవరకు కుంభకోణమఠానికి వచ్చియుండలేదు. అప్పుడు నల్లూర్ శివన్‌గారి అన్నదానం అమోఘంగా జరుగుతున్నది. పుష్కరంలో మహామహతటాకంలో స్నానంచేశారు. ఆ తటాకం మహామహిమ కలదట. అందులో రామభద్ర ఉడయార్‌కు చెప్పి ఆ తటాకంలో మంటప నిర్మాణం చేయించారు. దానికి ప్రారంభకంగా మఠంనుంచి 500 రూపాయలిచ్చినారు. ఆ పుష్కరానికి 200 మంది మహమ్మదీయ యువకులు రక్షకభటులుగా వచ్చినారు. పట్టీశ్వరానికి వారిని రప్పించి ఒక్కొక్కరితో విడివిడిగా మాటలాడి 'వెండికప్పు' బహూకరించారు. భూరిభోజనం పెట్టించారు. పంతులయ్యర్ అనే కాంగ్రెసునాయకుని యాజమాన్యంలో పుష్కరాలలో సేవచేసిన కాంగ్రెసు వాలంటీర్లకుకూడా వెండికప్పు బహూకరించారు. సుబ్రహ్మణ్యం శివన్ అనే కాంగ్రెసుభక్తుడు అనారోగ్యంతో ఉండికూడ శ్రీవారి దర్శనానికిరాగా అతనిని ముందుకు పిలిపించి ఆదరించారు. భారతభూమికి దాస్యవిముక్తి కావాలని దీక్షపట్టి కాషాయం ధరించి ఉన్నాడు అతడు. స్వామివారు తప్పక స్వాతంత్ర్యం వస్తుంది అని అనుగ్రహించారు. ఆ సంవత్సరం చాతుర్మాస్యం వ్యాసపూజ కుత్తాలం సమీపంలో కదిరామంగళంలో జరిగినవి. తరువాత తంజావూరుజిల్లా గ్రామాలలో సంచారం చేశారు.

పెల్లూరు గ్రామంలో ఒకసారి 200 మంది హరిజనులు స్నానాలుచేసి విభూతి ధరించి శ్రీవారిని దర్శించాలని వచ్చిరి. వెంటనే స్వామి పల్లకీదిగి వాళ్ల యజమానిని పిలిచి 'మీరు ఈ జనానికి కూలి వారి సరిగా ఇస్తున్నారా?' అని అడిగారు. వారు ఇస్తున్నామన్నారు. మీరు భగవంతుణ్ణి ఏలా ధ్యానంచేస్తున్నారని అడిగారు. కలరా, స్ఫోటకం వగైరాలు వచ్చినపుడు తమ తమ ఇలవేల్పు దేవతలను కొలుస్తామని, ఇళ్లువాకిళ్లు పరిశుద్ధంగా ఉంచుకొంటామని వాళ్లు అన్నారు. మఠాధికారులను పంపి నూతనవస్త్రాలు తెప్పించి వాళ్లందరికీ ఇప్పించారు. స్వామివారి అవ్యాజదయకు వాళ్లు ఆనందభరితులయారు. చాలాసేపు ప్రభువులను ఇక్కడ నిలిపినందుకు క్షమింపుడని వేడుకొన్నారు. స్వామివా రెక్కడికివెళ్లినా పల్లకి దిగి హరిజనులకు దర్శనం అనుగ్రహించి యోగక్షేమాలు కనుగొని ప్రసాదానుగ్రహం చేయడం అలవాటు.

కదిరామంగళంలో చాతుర్మాస్యం అయిన తరవాత నన్నిలం తాలూకా గ్రామాలకు విచ్చేశారు. అనతాండవపురం మొదలయిన 18 గ్రామాలలో మంచి ధనికులుఆచారశీలురుఅయిన వాత్తిమర్ వంశీయులు బ్రాహ్మణోత్తములున్నారు. వారు వివాహాదులలో విరివిగా వేదశాస్త్ర పండితులకు సత్కారం చేస్తూవుంటారు. 70 సం.రాలక్రితం తిరువాన్కూరులో పుదుక్కోటలో ఉద్యోగంచేసిన సర్ ఎ. శేషయ్యశాస్త్రి శ్రీవారి ఆజ్ఞతో మఠంలో 'శ్రీకార్యం' అనే పదవిని (మఠం మానేజరుపదవి అన్నమాట) నిర్వహించారు. కుంభకోణంలో అద్వైతసభను స్థాపించిన కోవేరి రాజపురం పాంబశివయ్యర్ ఈ వంశానికి చెందినవారే. వారు కుంభకోణంలో ముద్రణాలయంస్థాపించి అద్వైతసిద్ధి, సిద్ధి బ్రహ్మనందీయం, అప్పయ్యదీక్షితులవారి శివతత్త్వవివేకం— మొదలయిన గ్రంథాలను వెలుగులోకి తెచ్చినవారు. ఒక్కొక్క గ్రామంలో ఒక్కొక్క మాసం నివసించి ఆ వంశీయులను అందరినీ సంతృప్తిపరచారు.

మన్నారుగుడి ప్రాంతంలో శివభక్తుడైన రాజామొదలియారు పూవనూరుకు శ్రీవారిని ఆహ్వానించెను. అక్కడ పదిరోజులుండి 'తేవారం' అనే ప్రసిద్ధ శివస్తోత్రాలను చక్కగా పాడిన అక్కడి విద్యార్థులకు పట్టుపీతాంబరాలు ఇచ్చినారు. తేవారం పాడటంలో అపూరివారు జగత్ప్రసిద్ధి గడించారు. మన్నారుగుడిలో ఒక మాసం ఉండి అచట విద్యార్థులకు సదుపదేశం చేశారు.

వడువూరు అనే క్షేత్రంలో శ్రీ రామచంద్రమూర్తి దర్శనంచేసి అనేక గ్రామాలలో సంచరించి 1922 జూలై నెలలో అవుడయార్‌కోవెలకు విచ్చేశారు. చిత్తమల్లి జమీందారు నిత్యం శ్రీవారి సన్నిధిలోనే ఉండి సేవించారు. వారిపేరు సుబ్రహ్మణ్యయ్యర్. మహామహోపాధ్యాయ, మన్నారుగుడి రాజుశాస్త్రిగారు శిష్యులు. మంచి శాస్త్రపండితులు. 1922 లో అక్కడనే చాతుర్మాస్య వ్రతానుష్ఠానం చేశారు.

తిరుప్పెందురై అనేశివక్షేత్రం సుప్రసిద్ధం. అరిమర్దన పాండ్యుడు అనే రాజు తన ఆస్థానంలో శాస్త్రవాదనిపుణుడైన 'మాణిక్య వాచకర్' అనే వారిని తనకు ఒక చక్కని గుర్రాన్ని కొనుక్కొని రమ్మని మేలిమి బంగారు కాసులను ఇచ్చి పంపిరట. ఆయన ఆత్మనాథస్వామిని దర్శించి యొకకీర్తన పాడగా పరమశివుడు బ్రాహ్మణ రూపంలో దర్శనంఇచ్చి శివజ్ఞానబోధ చేసెనట. మాణిక్యవాచకర్ తనదగ్గిర బంగారాన్ని ఆలయనిర్మాణానికి సమర్పించెనట. ఆ ఆలయంలోని శిలాఫలక సౌందర్యం మరెక్కడా కనిపించదు. ఇది తిరువాడుదురై జమీందారీలో నిర్వహింపబడుతున్న క్షేత్రం. శ్రీవారు స్వామిని దర్శించి మాణిక్యవాచకర్ విగ్రహాన్ని తిలకించారు. బిల్వవనం కూడా చూచిరి. 8—9—1922 లో చాతుర్మాస్యం అక్కడ జరిగింది.

మొదటి రామేశ్వరయాత్ర

ఉప్పూరు దేవీపట్నంమీదుగా రామేశ్వరానికి యాత్రచేశారు. దక్షిణరైల్వే అధికారులు విధేయులై అన్నిసౌకర్యాలు కల్పించారు. రామలింగేశ్వరసన్నిధిలో దేవస్థాన మర్యాదలతో ఆలయాధికారులు స్వాగతం ఇచ్చారు. రామలింగేశ్వర లింగం ద్వాదశజ్యోతిర్లింగాలలో ఒకటి. 1922 కన్యామాసంలో రామసేతువునందు సైకతం గ్రహించారు. ఆ సైకతం భద్రం. ఆషాఢంలో 25—7—1934 లో అలహాబాద్ త్రివేణి సంగమంలో కలిపేదాకా శ్రీవారిపూజలోనే ఉన్నది. ధనుష్కోటిలో నవరాత్రములు జరిపి వేదసత్కారాలు చేశారు. త్రిదినం సముద్రస్నానం చేసి సుమారు పదివేల రూపాయలు దానాదులకు వినియోగించారు. 1918 మొదలు స్వామివారు ఖద్దరుతప్ప ధరింపలేదు. ధనుష్కోటిలో స్నానం చేస్తూ మిల్లుగుడ్డలు కట్టుకొన్నవారినందరిని ఆ గుడ్డలను సముద్రంలో పారవేయించి ఖద్దరు ధారణం చేయించారు. సుమారు 200 మందికి ఖద్దరువాపులు తెప్పించి యిచ్చినారు. గాంధీ నియమావళిలో ఖద్దరు ముఖ్యం. విదేశవస్త్రదహనం సంప్రదాయం అయింది. కాల్చడం కూడదు. సముద్రంలో అర్పణ చేయడం సాత్త్విక లక్షణం అని శ్రీవారి యభిప్రాయం. నాడు మొదలు ఖద్దరేధరిస్తామని మఠంవారు ప్రతిజ్ఞ చేశారు.

ఒక సదుపదేశం

కోడిక్కరై అనే చోట స్నానంచేసి స్వామి వస్తూఉండగా పెద్దపరివారంతో మిరాసిదారు ఒకాయనవచ్చారు. బీదలకువస్త్రదానంచేశారు. అప్పుడు బీదజనం గుంపుగావచ్చి వారినితొందర పెట్టారు. అరిచారు. ఒక భిక్షుకుడు స్వామి కనిపించకుండా అడ్డుగా నిలబడినాడు. మిరాసిదారు కోపంవచ్చి అతణ్ణి కొట్టినాడు. రక్తం కారింది. అప్పుడు స్వామి ఆ జమీందారుని చూచి ''జీవకారుణ్యం, శాంతం మొదలయిన లక్షణాలు అలవరుచుకో. శాస్త్రం చదువుకొనికూడా ఏమి ఈలాచేశావు'' అన్నారు. దెబ్బతిన్నవానికి వెంటనే చికిత్సచేయించారు. వెంటనే ఆ జమీందారు తప్పుచేశానని క్షమింపవేడుకొని శాంతుడై తరువాత సన్యాసంపుచ్చుకొని జ్ఞానియైనారు.

ది. 10—10—1922 కు రామనాథపురం దయచేశారు. రామనాథపురంరాజా శ్రీ ముత్తురామలింగసేతుపతి శ్రీవారినిపూజించారు. మానామధురై త్రోవలో శివగంగలో విజయరఘునాథ గౌరీవల్లభ దొరసింగదేవర్‌రాజాగారు భిక్షాదులు జరిగించారు. 28 వ తేదికి కాళయార్ కోవెలకు వెళ్లిరి. సంబందులు, సుందరుడు అనే ఆళ్వార్లలో చేరిన భక్తులు భగవత్సంకీర్తనం చేసిన స్థానం ఇది. మాణిక్యవాచకర్ జన్మస్థలం తిరువాద ఊరు వెళ్లిరి. తిరుక్కోట్టియూర్ మొదలైన వైష్ణవక్షేత్రాలను సేవించారు. నవంబరు 1 వ తేదీని తిరుప్పత్తూర్ విచ్చేశారు. ఇలయాతంగుడికి చేరుకొన్నారు.

12 నవంబరు 1922 లో మధురకు దయచేసి మీనాక్షి కల్యాణమంటపంలో దిగినారు. పౌరులు ఘనస్వాగతం ఇచ్చారు. మీనాక్షి సుందరేశ్వరుల సేవించారు. ఆలయమర్యాదలతో శ్రీవారికి స్వాగతం ఇవ్వబడింది. ఒకవేళ అక్కడ విత్వార్పనంచేసి అపూర్వ జనప్రవాహానికి దర్శనంఇచ్చి ఉపన్యాసరూపంలో సదుపదేశాలు చేశారు. రావుసాహెబు ఎస్. నటేశయ్యర్ సర్వసేవలుచేశారు. 1922 డిసెంబరు 12 కు తామ్రపర్ణీతీరానికి దయచేశారు. తిరుమంగళంనుంచి తిరునల్వేలిదాకా గ్రామాలలో సంచారంచేసి 11—2—1923 తేదీకి ఆదిశంకరులు భుజంగస్తోత్రాన్నిచేసిన తిరుచ్చెందూర్ క్షేత్రానికి విజయంచేసి షణ్ముఖనాథ దర్శనం చేశారు. అంబాసముద్రం, పాపనాశనం, తెంకాశి, తిరుక్కుత్తాలం, శంకరనారాయణకోవిల్ దర్శించారు.

''1923 లో మరల జంబుకేశ్వరంలో అమ్మవారికి తాటంక ప్రతిష్ఠకు శ్రీవారికాహ్వానం వచ్చింది. మధురమీదుగా ఏప్రిల్‌నెలలో తిరుచునాపల్లి చేరుకొనిరి. తిరుమయ్యం సత్రంలో మకాంచేశారు. కడియాపట్టి ముత్తయ్యచెట్టి స్వామిపూజకు బంగారుపళ్లెం కానుకచేసినాడు. విజయరఘునాథదొరగారు రాజమర్యాదలతో సహస్రపాదపూజ చేశారు. ఇక్కడికి ఇది రెండవసారి విజయంచేయడం. మునిసిపల్ చైర్మన్ ఎస్. జి. నటేశయ్యర్ తాటంకప్రతిష్ఠ మహోత్సవ కార్యదర్శిగా ఉండి ఆ వైభవాన్ని స్వయంగా ఇట్లు వర్ణించారు. ''వైస్రాయి వచ్చినప్పటికంటె విశేషమర్యాదలు శ్రీవారికి జరిగినవి. జనప్రవాహం 7 మైళ్ళున్నది. 7 పెట్లు నాదస్వరవిద్వాంసులు, 3 జతల బ్యాండ్, 4 ఏనుగులు, గుర్రాలు, 20 ఒంటెలు, శతచామరాదులు నగారాడక్కానౌబత్తు భజనలతో దంతపుపల్లకీలో శ్రీవారు ఊరేగినారు. ముందు నేనేపల్లకియెత్తినాను. సాయంకాలము 6 గంటలకు బయలుదేరి 10 గంటలకు మఠానికి శ్రీవారు చేరినారు. ఈ తాటంకప్రతిష్ఠ 20—9—1923న రుధిరోద్గారి చైత్రంలో జరిగింది. ఆండిప్పట్టి జమీందార్ దివాన్‌బహదూర్ పెత్తాచ్చిచెట్టియార్ విధేయులై యీఉత్సవాన్ని నడిపించారు. నల్లూర్ శివన్‌గారి అన్నదానం 7 రోజులు అఖండవైభవంగా రంగూన్‌రెడ్డి సత్రంలో జరిగింది. పండితులు, పామరులు, శైవులు, వైష్ణవులు, కాంగ్రెసువారు మితవాదులు, ఆస్తికులంతా అందు పాల్గొన్నారు.' మైసూరు కాంగ్రెసు నాయకుడు చెట్టూర్ అక్కడనే ఉన్నారు. శ్రీవారు ప్రసన్నముఖంతో దర్శనం ఇచ్చారు. జంబుకేశ్వరంలో ఆర్షవిద్యలకు ఒక విశ్వవిద్యాలయం స్థాపించాలి అన్నారు భక్తులు. శ్రీవారి ఆజ్ఞతో గురుకులం, వేదాంత పాఠశాల ఆరంభమైనాయి. శ్రీరంగం వాణీవిలాసప్రెస్సు యజమాని వాణీసుబ్రహ్మణ్యయ్యర్‌గారు ఆ నిర్వహణం చేస్తున్నారు. 'హిందూమెసేజ్' పత్రికలో వారు శ్రీవారినిగూర్చి వ్రాశారు. వేదశాస్త్ర విజ్ఞానసముద్రులయిన శ్రీవారు పాతక్రొత్త భావాలను సమన్వయం చేస్తూ నవనవ నాగరికజనుల హృదయాలను పల్లవింపచేస్తూ అద్భుతంగా ఉపన్యాసం చేశారు. పి. టి. శ్రీనివాసయ్యంగారు (ప్రిన్సిపాల్) పి. జి. సుందరేశశాస్త్రిగారు శ్రీవారు అమానుషప్రభావుని ప్రశంసించారు.

సదాశివ బ్రహ్మేంద్ర సమాధి దర్శనం

కృష్ణరాజపురంమీదుగా నెరూర్‌వెళ్లి సదాశివబ్రహ్మేంద్రుల సమాధిని దర్శించారు. సదాశివబ్రహ్మేంద్రుల జన్మస్థలం కుంభకోణం దగ్గర తిరువిశనల్లూర్. 57 వ కామకోటి పీఠాధీశ్వరులు శ్రీపరమశివేంద్రసరస్వతీస్వాములు వీరి జ్ఞానగురువులు. సదాశివులు ఆనందవనము దండవశెను, గురుమూర్తి చంద్రునిశెను అని ఉండిరి. సదాశివులు యోగసూత్రాలకు, బ్రహ్మసూత్రాలకు చక్కనివృత్తి వ్రాశారు. సిద్ధాంతకల్పవల్లి అనే గ్రంథం రచించారు. శివమానసపూజ, ఆత్మవిద్యావిలాసం మొదలయిన గ్రంథాలు సంస్కృత కీర్తనలు రచించి తమ అనుభూతిని వెలువరించినారు. కామకోటిగురుపరంపరాచరిత్రంగా గురురత్నమాలికను పంతరించారు. భారతదేశంలోని రాజులు కవులనుగూర్చి అందులో ప్రశంసలు వ్రాశారు. మఠసంబంధమైన పుస్తకంఅయినా అది దేశచరిత్రకు బాగా సహకరిస్తుంది. మహాతార్కికులయి, గురుకృపచేతమౌనధారులయి అవధూతలై, మహాయోగులై కావేరీగర్భంలో ఇసుకలో కూరుకొనిపోయి నిర్వికల్ప సమాధిలో ఉండి మరల బయటకు రప్పింపబడినారు. విజయగురునాథ తొండైమాన్ అనే పుదుక్కోటరాజావారు వారిని ఉపదేశం అడిగారు. వారికటాక్షం రాజామీదపడింది. ఇసుకమీద ఏమో వ్రాశారు, రాజాగారు అది మూటగట్టుకొన్నారు. దానిని ఆరాధించారు. పుదుక్కోట రాజకుటుంబం యొక్క మహాభ్యుదయంఅంతా వారికటాక్షం చేత వచ్చిందే. వారి యోగవిలాసం అద్భుతం. అనేకస్థలాలలో ఒక్కసారి తనరూపాన్ని చూపించేవారు. వారి నిర్యాణకథ ఆశ్చర్యకరం. వారిసమాధిమీద శివలింగం ప్రతిష్ఠితమైంది. అట్టి మహాయోగీంద్రుల సమాధిని శ్రీవారు దర్శించారు, పూజించారు. మాతృభూతేశ్వర దేవాలయనిర్మాణ సమయంలో సదాశివబ్రహ్మేంద్రులు ఉన్నారట.

నెరూర్ యాత్రలోనే 1923లో మళయాళ స్మార్తబ్రాహ్మణ బాలురు క్రైస్తవమతం తీసుకోవాలని తిరుచునాపల్లికి వచ్చిరి. అప్పుడు చైర్మన్ నటేశయ్యర్ పీఠానికి ఎట్లో ఆ పిల్లలను తీసుకొనివచ్చిరి. కురుమణిగ్రామంలో నదియొడ్డుకు రమ్మని ''మనమతంలోంచే మతాలన్నీ పుట్టినవి. వేదమార్గం, వేదవిశ్వాసం మనకు ధర్మం. అదే మన కృతార్థతకు కారణం'' అని బోధించారు. వారి మనస్సులు మారిపోయినవి. మతాంతర స్వీకారం విరమించుకొన్నారు.

— శ్రీ క. వేం. మ. దీక్షితులు

విజ్ఞప్తి

శ్రీ కంచికామకోటి జగద్గురు చంద్రశేఖరేంద్రసరస్వతీస్వామివారిచరిత్రము ఆంధ్రప్రభ ద్వారా మీరు చూస్తున్నారు. వారు 1931 లో కాశీయాత్రకుబయలుదేరిఆంధ్రదేశంలోవిజా రుకు వచ్చారు. 1938 లో తిరిగివస్తూ ఆంధ్రదేశానికి వచ్చారు. ఆ మార్గాలలో శ్రీవారు దర్శించిన క్షేత్రాలలో ఆంధ్రులు ఘనస్వాగతం ఇచ్చారు. దర్శనాదుల చేసికొన్నారు. ఆ వివరాలు తమిళచరిత్రములలో అంతగా చేరలేదు. ఇప్పుడు చేర్చే అవకాశం కల్గింది. కాన ఆ యా జిల్లాలలో గ్రామస్థులు పౌరులు శ్రీవారియందు తమకుగల భక్తిప్రవత్తులను పురస్కరించుకొని తాము పొందిన అనుభవాలను, చూచిన విశేషాలను సేకరించి వెంటనే తెలుపగోరుచున్నాము. వారి ఉపన్యాసాలు, ఫొటోలు, వారిని గూర్చిన గ్రంథాలు, కవిత్వాలు ఏముంటే అవి పంపవచ్చు.

ఇట్లు,
కల్లూరి వేంకట సుబ్రహ్మణ్య దీక్షితులు,
కేరాఫ్—ఎడిటర్, ఆంధ్రప్రభ,
విజయవాడ—3

అసమాన ప్రతిభాశాలి

మహోపాధ్యాయ ఆచంట వేంకటరాయ సాంఖ్యాయన శర్మ

శ్రీ దేవగుప్తాపు
విశ్వేశ్వరరావు

మహామేధావులు ఏనాటనో ఏ కాలాలకో ప్రాదుర్భవించి తమ కళాకౌశలములలో కొని పెదజల్లి సవిభావాలకు దోహదంచేసే అపూర్వ కళాఖండాలను విడిచిపెట్టి పోతూంటారు. అట్టి మేథావులలో ఆంధ్రజాతికి గర్వకారణంగా ఎన్నో కళలు అపూర్వరమణీయకళ్లతో మేళవించి అర్పించి దివంగతులైన శ్రీ ఆచంట వేం. సాంఖ్యాయనశర్మగారు మనకు చిరస్మరణీయులు. ఆయన మహోపాధ్యాయులు. అసాధారణ విషయపరిజ్ఞానముగల శ్రీమంతుడాయన. అతని భౌతిక జీవితంలో అతనికళాజీవితంలో ఆయన ఆధ్యాత్మికజీవితంలో సమత్వాన్ని సాధించుకొని ఉపదేశకుడుగా, వాజ్మిగా, కవిగా, విజ్ఞానవేత్తగా, జాతికి మార్గదర్శిగా భాసించిన ధన్యజీవి. అతని నిత్యజీవితంలోని ఎన్నో ఎన్నో వసంతాలు కవికోకిలలకు గానమాధుర్యాన్ని అలవరించాయి. అతనిభావమాధుర్యంలో వాన్నీ కతకుడూరంగాని కట్టుకథ లెన్నో ప్రస్ఫుటించాయి. సాంఖ్యాయనశర్మగారు నవ్వుల గని— చమత్కార ఖని—వివేక ధని. ఎన్నో భాషలలో అప్రతిమానపాండిత్యాన్ని సంపాదించి, సంపాదించిన విజ్ఞానాన్ని ఆంధ్రజాతికి పంచిపెట్టిన విద్యాదాత. జననం 1864: రక్తాక్షి ఆశ్వయుజ బహుళ పంచమి. మరణం 1933 జూలై 24 వ తేదీ. శ్రీకాకుళంజిల్లా పార్వతీపురం స్వస్థలం. వృత్తికి ప్లీడరు. మధ్యమధ్య జమీందారులకు మంత్రిత్వము (దివాన్‌గిరీ). అగర్భశ్రీమంతుడు. తండ్రి బాసిరాజు—తల్లి సాంబ.

ఇప్పటికి, ఎప్పటికీ మా ప్రాంతాలలో ఇంటింటా ఆయన గల్పికలూ, చమత్కారగాథలూ చెప్పుకుని ఆనందిస్తున్నారంటే ఆయన ఎంతటి ఉజ్జ్వలశాలియో వూహించవచ్చు. శ్రీ శర్మగారు విజ్ఞానరంగంలో శేముషీ దురంధరుడు. వృక్షశాస్త్రం, క్రిమిశాస్త్రం, భూగర్భశాస్త్రం, లోహశాస్త్రం, వైద్య శరీర శాస్త్రాలు, రసాయన భౌతిక శాస్త్రాలు, రాజ్యాంగాలు మొ. వాటిలో ప్రత్యేకకృషిచేసి, పరిశోధనలుచేసి విజయాలు సాధించిన విజ్ఞానవేత్త. శిల్పంలో, నృత్యసంగీతనాటక కవితా సమస్తలలితకళారంగాలలో ఆరితేరిన ప్రతిభాశాలి. అతని మేధస్సు ఒక మహాసముద్రము. ఆయన సమకాలికులైన మిత్రులు విక్రమదేవవర్మ, గిడుగు రామమూర్తి పంతులు, బుద్ధ శేషగిరిరావు, మారేపల్లి రామచంద్రకవి, పెటిరా లక్ష్మీనరసింహం, దేశోద్ధారక నాగేశ్వరరావు మల్లాది విశ్వనాథకవిరాజు మొదలగు మహాపండితులు భూషించేవారు. ఆయనతో గడిపిన కొన్ని క్షణాలు జీవితంలో మరవరాని ఆనందఘడియలుగా భావించేవారు వారు. విద్యాన్నదాతగా పేరుపొందిన శ్రీ శర్మగారింటికి ఎందరో మహాకవులు, మేథావులు, దూరప్రదేశాలనుంచికూడా వచ్చి, వారిసాహచర్యాన్ని అభిలషించి, అభినందించి వెళ్లేవారు. ఆయన ఆడే ప్రతిమాట ఒక మహాకావ్యం. ఆయన చెప్పిన ప్రతిసూక్తి వేదోక్తి. ఎన్నో కావ్యాలు, నాటకాలు రచించారు. పలు కాలికులెందరికో విజ్ఞానభిక్ష పెట్టారు. ఎన్నో సంస్థలకు జీవదానం చేశారు. వీటిలో ముఖ్యంగా ఆంధ్ర సాహిత్య పరిషత్తు, ఆంధ్ర భారతీతీర్థ, కవితాసమితి, ఆంధ్ర నాటకకళాపరిషత్తు శ్రీశర్మగారి ఆశీస్సుల నందుకొని అభివృద్ధిచెందినవి. ఎన్నో సాహిత్యకళాసంస్థలు ఉత్సవాలకు అధ్యక్షపీఠాన్ని అలంకరించి ఆయన చేసిన మహోపన్యాసాలు సాహిత్యజిజ్ఞాసువులకు మననార్హములైనవి. ఇవికాక, వివిధ వైజ్ఞానికకళావిషయాలపై ఆయన వ్యక్తీకరించిన భావాలు, వ్యాసాలు తెలుగుజాతికి అమూల్యమైన వారసత్వాలు.

ఆంధ్రదేశంలో గత అర్ధశతాబ్దిక్రిందట వెల్లివిరిసిన నవచైతన్యానికి ఆధారభూతులైన అతిరథ మహారథులు శ్రీ దేశోద్ధారక నాగేశ్వరరావు పంతులు, ముట్నూరి కృష్ణారావు, గిడుగు రామమూర్తిపంతులు, గురజాడ, మారేపల్లి రామచంద్రశాస్త్రి మొదలగువారికోవలో మన సాంఖ్యాయనశర్మ మణిపూసగా ప్రకాశించిన ప్రతిభావంతుడు. అతని వాక్చాతుర్యం, శరీరగాంభీర్యం, వేషధారణ విలక్షణమైనవి. ఆయన ఉన్నచోట తరంగాలుగా నవ్వులు ప్రతిధ్వనించేవి. ఉన్నపాటున ఏ పుస్తకంలో ఏ పుటలో ఏమి వ్రాశారో చెప్పగల అపూర్వధారణాశక్తి—ఆశువులో నిలుచున్నపాటున లక్ష్యలక్షణసమన్వయంతో, చమత్కృతితో పద్యాలు చెప్పడం— అతనికి అవలీల. బహుభాషలలో ప్రతిభారచయితల భావాలను ఆకళింపుచేసుకుని, వారివారి రచనావిశిష్టతలనుగూర్చి గంభీరోపన్యాసం చేయడంలో ఆయనశక్తి అనన్యసామాన్యం. ఒక వ్యక్తిలో ఇన్ని విలక్షణసంప్రదాయాలు, రసప్రవృత్తులు, కళావైదుష్యాలు సాహిత్యరీతులు విలసిల్లడం అపూర్వం. శ్రీ సాంఖ్యాయనశర్మగారు లోకాతీత అపూర్వవ్యక్తి. అతని ప్రతి రచనలోనూ ప్రతివాక్యంలోనూ నూతనత్వం గోచరిస్తుంది, రసం చిప్పిలితూ ఉంటుంది. ఆయన కవులకు మహాకవి. వైద్యులకు మహావైద్యుడు. శాస్త్రజ్ఞులలో అతీతుడు. నేటి అణుశాస్త్రాన్నిగూర్చి ఏనాడో ఆయన పరిశోధించి గ్రంథం రచించాడు. ఇట్టిమేథావి విజ్ఞాని యాంత్రికుడూ ఆంధ్రుడుగా 50 దీర్ఘవర్షాలు వివిధరంగాలలో అసమానప్రజ్ఞను ప్రదర్శించి ఆంధ్రజాతి మన్ననలకు పాత్రుడై చిరస్మరణీయుడైన ధన్యమూర్తి. ఆంగ్లసాహిత్యంలోని డా. జాన్సన్ మహాశయునితో పోల్చినా రీయన బహుముఖ వైదుష్యాన్నీయన సమకాలిక మహచరులూ, అభిమానులున్నూ.

ఈయన ప్రచురించిన రచనలలోని : సుధానిధి—మనోరమ—పార్థ పరాజయము, ఆదర్శ కలభకము. స్వతంత్ర నాటకాలు: విక్రమోర్వశీయము, ఉత్తరరామచరిత్రము. సంస్కృతానువాదాలు. రహస్యదర్పణము, వివిధ శాస్త్రీయ విషయాలపైన వ్యాసావళి. ఆంధ్ర పద్యావళి ఆయన ఖండకావ్యాల సంపుటి. 18 వ ఏట 10—6—1881 నాడు 'సుజన ప్రమోదిని, సాహిత్యపత్రికను ప్రారంభించెను. 1903 లో 'కల్పలత'ను ప్రారంభించి కొంతలోపే 1919 తిరిగి ప్రారంభించెను. 1906 లో కల్పలతలో ఇచ్చిన ఒక పద్యసమస్యవలననే వేంకటపార్వతీశ్వరులిద్దరూ జంటకవులయి— పిమ్మట విశేషసాహితీసేవ చేశారన్నది సాహిత్యప్రేమికులందరూ ఎంతో ముచ్చటగా చెప్పుకొనే చారిత్రాంశం. 1885 లో శతావధానం ప్రారంభించా రీయన. 1892 లో ఆంధ్రపద్యావళి పిమ్మట రహస్యదర్పణమూ ప్రకటించారు. 1923 లో గుంటూరుజిల్లా నండూరులో జరిగిన ఆరవ ఆంధ్ర సారస్వతసభలో ఈయనకు మహోపాధ్యాయబిరుదప్రదానము జరిగినది. 1924 లో ఉనుకులో జరిగిన నాటకకళాపరిషదధ్యక్షోపన్యాసం చాలా మెచ్చబడి శారద పత్రికలో 2 సంచికలలో పడినది. పిమ్మట విడదవోలు, పెదవేరుకూరు, తెనాలిలలో జరిగినసభలకు అధ్యక్షునిగా చేసిన మహోపన్యాసములు మిక్కిలి గణనకెక్కినవి. ఈయనవెరుగున్నవారిలో నేటి సాహితీప్రజాజీవనరంగంలో ఉన్నవారు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి, తల్లావఝుల శివశంకరస్వామి, కట్టి పూర్ణయ్య, విడుదవోలు వెంకటరావు, అనంతపంతుల రామలింగస్వామి, వక్కలంక అచ్యుతరావు, బూతక్కి వెంకటశేషయ్య, కొల్లూరి ధర్మారావు ప్రభృతులు. గతించినవారిలో ఇంకా ప్రముఖులు కోవ వెంకటరాయశర్మ, విడదవోలు సుందరరంపంతులు, ఉమారాలీశకవి, పూడిపెద్ది వెంకటరమణయ్య, తలిసెట్టి రామారావు, బళ్లారి టి. రాఘవ విశ్వనాథ కవిరాజు ప్రభృతులు.

ఆయన వ్రాసిన పద్యాలలో కొన్ని ఉదాహరణకు:—

(''బహిస్సర్వాకారప్రవణరమణీయం వ్యవహరన్'' అనే భవభూతి శ్లోకానికి తెలుగు)

''మనసెటులుండునో మంచి
మాటల చేతల చేత లోకరం
జన మొనరించుచున్ జనులు
స్వల్పపుదోషము శైనమా యగా
జనులను మోసపుచ్చి యొరు
చాడ్పున నేర్పరి తా దటన్నతై

(మిగతా 9 వ పేజీలో

B.B.C
బనియన్లు
మానేజరు: శ్రీ జి. సుబ్బారావు, తెనాలి.

సైనిక దళములో ఇంజనీర్స్ కోర్‌లో నేరుగా జూనియర్ కమిషన్

మొదట ఐదు సంవత్సరాలవరకు నేరుగా జూనియర్ కమిషన్ ఇచ్చే ఏర్పాటుతో కోర్ ఆఫ్ ఇంజనీర్స్‌లో జేరుటకై డిప్లొమా పొందిన వారినుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. పురుష అభ్యర్థులుమాత్రమే దీనికి అర్హులు.

వయఃపరిమితులు: ఉద్యోగములో చేర్చుకొనేటట్లు తాకీదు ఇచ్చిన తేదీ నాటికి 18 మరియు 30 సంవత్సరాల మధ్య వయస్సు వుండాలి.

అర్హత: అభ్యర్థి ఈ క్రింది అర్హతలు కలిగివుండాలి:—
(ఎ) సివిల్ ఇంజనీరింగ్‌లో ఓవర్‌సీయర్స్ డిప్లొమా, లేక
(బి) ఎలెక్ట్రికల్ మరియు మెకానికల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా, లేక
(సి) ప్రభుత్వముచే పరిగణింపబడిన సంస్థలో 3 సంవత్సరాల ఆర్కి... సంబంధించిన కోర్సులో ఉత్తీర్ణులై వుండాలి.

కేంద్ర ప్రభుత్వముక్రింద సబార్డినేటు ఉద్యోగాలలో చేరడానికి ఈ అర్హతలు [illegible] వస్తాయని ప్రభుత్వముచే పరిగణింపబడాలి.

ఎన్నిక, తర్ఫీదు, కమిషన్ ఇచ్చుట: దరఖాస్తులు ఈ క్రిందివారికి దాఖలుచేయవచ్చును:
కమేండెంట్, మద్రాస్ ఇంజనీర్ గ్రూపు అండ్ సెంటర్, బెంగుళూరు లేక
కమేండెంట్, బెంగాల్ ఇంజనీర్ గ్రూప్ అండ్ సెంటర్, రూర్కీ, లేక
కమేండెంట్, బొంబాయి ఇంజనీర్ గ్రూప్ అండ్ సెంటర్, కర్కీ.

అభ్యర్థులు తాము దరఖాస్తు పంపుకొనే అధికారివద్ద తాము తమ స్వంత ఖర్చులతో ఇంటర్‌వ్యూకి హాజరుకావాలి. ఎన్నుకొనబడి, వైద్యపరీక్ష రీత్యా అర్హులని నిర్ణయింపబడ్డ అభ్యర్థులు ఆరు నెలలవరకూ ప్రొబేషనుపై తర్ఫీదునివ్వబడతారు. వీరు విజయవంతముగా తర్ఫీదును లేక ప్రొబేషనును (ఏది తరువాతఅయితే అది) పూర్తి చేసినతరువాత జమేదారుగా గెజెటెడ్ హోదా పొందుతారు.

జీతభత్యాలు: ప్రారంభ జీతం నెలకురూ. 180 మరియు ఇతర అలవెన్సులు మరియు కన్సెషన్లు—ఉచిత రేషను, దుస్తులు, బసవసతి మరియు వైద్య చికిత్స, ముఖ్యమైనవి రెగ్యులర్ జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్లకు వర్తించినట్లే.

భావిలో అవకాశాలు: వారి వారి సేవలు ఇంకా కావలసినట్లైతే జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్లుగా నియమించబడినవారి సేవలు అవసరమైతే పొడిగించబడతాయి. వారు రెగ్యులరుగా నియమింపబడుటానికి, సైనిక దళములో కమిషన్లకై దరఖాస్తు చేయడానికి అర్హులై, వారి నియామకమునకు ఆలోచించబడుతుంది.

DA 63/559

వసంతకుసుమాకరము
మధుమేహము, అతిమూత్రవ్యాధులకు దివ్యౌషధము
పూర్ణచంద్రోదయం మాత్రలు
నరములకుపటుత్వము, బలము కలిగించును.
ఏకోత్తరవృద్ధిమహాలక్ష్మివిలాసరసము
క్షయ, శ్వాసకాసలు, ఉబ్బసముపోగొట్టును.
వేంకటేశ్వర ఆయుర్వేదనిలయం.
చింతలూరు
ఆలమూరుపోస్టు • తూర్పుగోదావరిజిల్లా..
ఆంధ్రదేశమంతటనుబ్రాంచిలు, ఏజన్సీలు కలవు.
హైదరాబాద్ బ్రాంచి 41-, సెంట్రల్ బ్యాంక్ బిల్డింగ్స్
సికింద్రాబాద్ బ్రాంచి 3517, హిస్సంగంజ్ రోడ్.

ఏపుగా పెరిగి
నిగనిగలాడే
సొగసైన కురులు
రీటా

ఒకరి శిరోజ సౌందర్యంచూచి మరొకరు ఇక ఎంతమాత్రం అసూయపడవలసిన అవసరం లేదు. రీటా వాడి మీ కురుల సౌభాగ్యాన్ని వృద్ధిచేసుకోండి.

6 ఔన్సులు లేదా 10 ఔన్సుల కొబ్బరినూనెలోగాని, నువ్వుల నూనెలోగాని, ఆవనూనెలోగాని రీటాను కలిపి క్రమం తప్పకుండా తలకు రాచుకోండి. మీ శిరోజాలు ఏపుగా, వొత్తుగా పెరిగి నిగనిగలాడుతూ మెత్తగా వుండవలెనంటే ఇంతకుమించి చేయవలసిందేమీలేదు.

రీటో కంపెనీ, మద్రాసు · బొంబాయి

R 24 TG

స్పా-వ్యాసం:

పారిశ్రామికంగా, వ్యావసాయికంగా నేటి నెల్లూరు మండలం ప్రగతి

కు రెక్కలువెల్నూరు మండలం ప్రశస్తి— వెడులక్యోక్తి కాదు. కాని మైకావ్యాపారం భంతో, నెల్లూరుమండలం యావ ఖ్యాతి యే కాదు, జగద్విఖ్యాతి గాంచినది. న్నుం పసడినగలు ధంస్తుంది ధరా తళతళ మైకా రేకుల మెరుస్తోంది రాణి''—యను, ''మైకా''రేడులకు సంపద తో పయనిస్తే 'బ్యాకులు' కలవట, భేకులతో పనిలేదట'' అని విక్రమసింహా ప్రాశస్త్యాన్ని గురించి గానంచేస్తూ అన్నాడు రు కవికుమారుడు 'ఉండేల'. మైకా ము చర్త్ర, ప్రపంచములోనే నెల్లూరు మమున ఒక ప్రత్యేకస్థానం కల్పించింది. ద్రుడు శత్రుసంహారార్థం ప్రయోగించి జలిపించగా వెలుగురేణువులు కొండలపై అభ్రకరూపములు దాచబడినవని ఆయు స్త్రం ఘోషిస్తున్నవి. మైకా ప్రకృతి కాలంలో కొన్ని లోహవస్తు సంయోగం ర్పడిన అపూర్వఖనిజమని ఆధునిక ము నిర్ధారిస్తున్నది.

కబంగార్యం అని పిలువబడుచుండిన యీ నికి కాతులాక్ అని అరబ్బీ భాషలోను, క్ అని హిందూస్థానీలోనూ, మైకో అను న్ పదముమండి ఇంగ్లీషులో మైకా అని, న్ భాషలో గ్లిమ్మర్ అని పిలువబడుచున్నది. నెల్లూరు జిల్లాలో లభ్యమయ్యే ఖనిజాలలో ప్రధానమైనది. దీనితర్వాత, ముడి ము, పలకలు జిల్లాలో లభ్యమయ్యే ముఖ్య ాలు. క్వైటేన్, ఫైనాక్లే, సున్నపుగుల్ల, నైట్, వెర్మికులైట్, జిప్సం, అణుఖనిజా సావటర్‌స్పార్, బెరిల్ యురేనియమ్ జిల్లాలో కొద్దిగా లభిస్తున్నవి.

మైకా ప్రాసెసింగులో ఒక దృశ్యం

మైకా రాపూరు, గూడూరు, ఆత్మకూరు కాలలో ఎక్కువగాను కావలి, ఉదయగిరి కాలో అక్కడక్కడా కొద్దిగా V ఆకారంలో, హారు తాలూకాలోని ఓజిలివద్ద ప్రారంభమై మైళ్ళు వెడల్పు, 80 మైళ్ళ పొడవున తో అభ్రకశ్రేణి ఏర్పడివుంది. సూళ్ళూరు తాలూకాలోని లోసనూరు, వెంబుబాక పరిసరాలలో ముడిఇనుము, పొదిలి, దర్శి కాలలో విస్తారంగా పలకలు, సూళ్ళూరుపేట కాలోని పులికాట్ సరస్సు ప్రాంతాన స్వలుగుల్ల, జిప్సం, క్వైటేన్, కియనైట్ డెంగు ఖనిజాలు స్వల్పముగా జిల్లాలోని మెట్ట ంతాలలో చెదురుగా లభ్యమవుతూ, నెల్లూరు లాం ''ఖనిజాల మ్యూజియం''గా ప్రఖ్యాతి సినది.

నెల్లూరు మండలంలో మొత్తం 206 అండాలు గనుల త్రవ్వకానికై ప్రభుత్వంచే కు ఇవ్వబడినవి కాని, యిందులో 90 ఖా ణాలలోనే గనుల త్రవ్వకం జరుగుతున్నది. గా కాటిల్లో పనిజరగడంలేదు. ఈ లో పలకల గనులు 7, ఇనుపగనులు 3, యున్నవి. ముడియినుము నే మద్రాసు ఓడరేవుద్వారా పబడుతున్నది. పలక చెక్కలు ని కాకొన్నపురమునకు గొంపో తయారుచేయబడుతున్నవి.

ప్రస్తుతం గూడూరు పట్టణంలో చేయబడి బ్రిటన్, అమెరికా, పశ్చిమ జర్మనీ, ఫ్రాన్సు, ఇటలీ, జకోస్లోవేకియా, ఇతర దేశాలకు విస్తారంగా ఎగుమతి డుచున్నది. మైకా విద్యుత్ వాహకము లంగా విద్యున్నిరోధాలకు(ఇన్సులేటర్లకు) కరమైంది. నేడు మైకా ప్రధానంగా క్, ఎలక్ట్రానిక్ పరిశ్రమలకు సంజీవి గగనవాహనౌకలు (రాకెట్లు) కు అత్యంతఉపయోగం కాని రంగులు, లకెట్లుకు దీని వుపయోగము పరిమితము.

మైకా ఉత్పత్తిలో ప్రపంచంలో ఇండియాకు అగ్రస్థానం వుంది. ప్రపంచ మొత్తం మైకా ఉత్పత్తిలో ఇండియాలో బీహారుతర్వాత నెల్లూరు మండలానిది ద్వితీయస్థానం. 1888 లో నెల్లూరు జిల్లాలో ఒక్కగనితో మైకా గని త్రవ్వకం ప్రారంభమై, 1957 లో 300 గనులవరకు పెరిగి, నేడు 55 గనులవరకే పరిమితమైంది. బీహారు మైకా పరిశ్రమ 111 ఏండ్ల టిదికాగా, నెల్లూరు మైకా పరిశ్రమకు 76 ండ్లు మాత్రమే నిండాయి. బీహారు మైకా ాలిటీ మంచిదై విలువనిస్తే, నెల్లూరు మైకా కా పెద్దదై నందువల్ల, ఎక్కువ విలువ ఏర్పంది. నెల్లూరు జిల్లాలో ఉత్తమజాతికి చెందిన స్కోవైట్, పచ్చ, రూబీ అభ్రకం లభ్యమవున్నది. మన దేశంలో మైకా ఉత్పత్తిలో ారు ప్రథమస్థానంలో వున్నా, విదేశీ మారక ద్రవ్య సముపార్జన విషయంలో మొదటినుండి నెల్లూరు మైకా విలువైనది. ఏటా నెల్లూరు జిల్లానుండి రెండుకోట్ల రూపాయల విలువగల మైకా విదేశాలకు ఎగుమతిచేయబడుతున్నది.

గత ఏడాది నెల్లూరు జిల్లాలో 8,334 టన్నుల మైకా ఉత్పత్తి జేయబడింది (ముడి యినుము 5128 టన్నులు, పలకలు 3892 టన్నులు, వెర్మికులైటు 301 టన్నులు, జిప్సం 150 టన్నులు క్వైటేన్ 130 టన్నులు, ఫైనాక్లే 60 టన్నులు గూడ లభ్యమైనవి). నెల్లూరులో లభ్యమయ్యే మైకా స్థానికంగా వినియోగపడడంలేదు. అందులో ప్రతి కొన్ను విదేశాలకు ఎగుమతిజేయబడి మనకు విస్తారంగా విదేశమారకద్రవ్యం సంపాదించిపెట్టేదే.

భూమిలోపల అడుగుభాగమున పుట్టే మైకి వచ్చే వెండి, బంగారు ఖనిజాల జాతి కోవకు జెందినది మైకా గావడంవల్ల, దీని త్రవ్వకం వ్యయప్రయాసలతో కూడినది. రాక్షసిబొగ్గు, సున్నం, జిప్సములవలె మైకా బోరింగుకు దొరకదు, కంటి కగపడదు, చేతి కందదు. మైకా కనుపించు ప్రదేశము నెల్లూరుజిల్లాలో రమారమి300 చ.దరపుమైళ్ళు విస్తరించివుంటుంది. మైకాసిరలు యీ జిల్లాలో ఉత్తర దక్షిణముగా వుంటూ, క్రిందకు పోను పోను వాయవ్య మూలకు క్రుంగుచున్నదని భూగర్భశాస్త్రజ్ఞుల అభిప్రాయం.

కొండలోవున్న మైకా ఎంత ఉన్నదీ ఊహకు అందదు. కొండలో చాలచోట్ల మైకా పొరలే వుండవు. మైకా రాతిలో, గులకలో, దంపుడులో కనపడుతుంటుంది. మంచి లక్షణాలు గల కొండ ఉన్నప్పటికీ ఉపయోగపడే మైకా ఉండదు. మైకా పడక పొలుమీద ఒక చోట, మూల ననుసరించి ఒకచోట, కుంగి మరొకచోట, పొలుమూలలేక వేరొకచోట, వంకర టింకరగా ఇంకొకచోట శాఖోపశాఖలుగా పోయి మరొకప్పుడు వక్రగతి నడుస్తుంది. ఒకప్పుడు అదృశ్యమై ఎక్కడో తేల్తుంది. అడుగు మేరలో మన మొకదారిపోతుంటే, దాని దొక దారి అవుతుంది. ఒకగని లక్షణాలు యింకొక దాని కుండవు. ప్రతిమైకాగని ఒక సమస్యయే. గనిలోని ప్రతి సొరంగము కూడ ఒక సమస్యగానే వుంటుందని అనుభవజ్ఞుల అభిప్రాయం. కొండలో ఎంత మైకా ఉన్నదీ రూఢిగాతెలియదు కాబట్టి మైకాగని వ్యాపారం ఒకవిధంగా జూదమే నవచ్చు.

మైకా వ్యాపారంలో మొదట ముడి మైకాగానే ఎగుమతి చేయబడుతుండినది. గాని నేడది గూడూరులోను, రాపూరు తాలూకాలో ఉటుకూరు, కలిచేడు, తుమ్మలతలుపూరు, చాగణం ప్రాంతాలలోనూ సుగనాడ ప్రాసెసింగ్ జేయబడుతూ వున్నది. ముడి మైకాను ఆయా ప్రమాణాలనుబట్టి ట్రిమ్మింగు, స్ప్లిట్టింగు, గేజింగ్ ప్రస్తుతం ఫ్యాక్టరీలలో కొనసాగిస్తున్నారు. మార్కెట్‌కు కావలసిన సైజులవారిగా కటింగ్ జేస్తారు.

యంత్రాలు రాక మునుపు మానవ శక్తితోనే రంధ్రాలు తొలిచి, మందు సహాయంతో కొండని ప్రేల్చి, రాతినుండి మైకాను విడదీయుచుండిరి. కాని యిప్పుడు 'కంప్రెస్సుడు' గాలితో పనిచేసే జాకీలు వచ్చియున్నందున స్వల్పవ్యవధిలో రంధ్రములువేసి, వచ్చినమట్టిని, మైకాను గనిపైభాగమునకు తీసికొని వచ్చుటకు బోకేజి యంత్రాలను వుపయోగిస్తున్నారు కాబట్టి గని త్రవ్వకం ఒక నెలలోనే వంద అడుగులక్రింద 800 అడుగుల పొడవు సొరంగం కొట్టడం సులభమైంది.

ప్రకృతి నైజమైనమైకాఖనిజసంపదనెల్లూరు జిల్లాలో అనంతం. జిల్లాలో మైకా డిపాజిట్లు లన్నీ పదివందేండ్లలో తరిగిపోవచ్చునని అభిప్రాయం ఒకటున్నది కాని, అది సరియైనదికాదని అనుభవజ్ఞులభావం. ఇప్పటికి కనుగొన్న మైకా ప్రదేశం బహుకొద్ది. పరిశోధించవలసిందిఎంతో వుంది. సమగ్రమైన భూగర్భ పరిశోధనను జరిపిస్తే, జిల్లాలోని మైకా డిపాజిట్లు ఎంతర్యము తేలుతుంది. మైకా మైనింగ్ ఒక విధంగా నిరంతరం పరిశోధించడంవల్లనే విజయవంత మౌతుంది.

నెల్లూరుజిల్లాలో మైకాగని వ్యాపారం— 1889లో హెచ్. ఇ. సార్జెంటుగారితో ప్రారంభమైంది. రాపూరు తాలూకాలోని ఇనుకుర్తి గ్రామంలో ''డి''మైన్‌ను సార్జెంటు త్రవ్వి బాగా లాభం సంపాదించారట. వీరే మరువూరులో ''రాక్‌ల్యాండ్స్'', ''న్యూలాండ్స్''— కలనగని, మైదేహి రామగనులను పనిజేసినట్లుంది.1819 నాటికే 30 గనులు ప్రారంభమైనవి.

మైకావ్యాపారంవైపు తొలుదొల్త ఆకర్షింపబడిన నెల్లూరుమండలీయుడు పెళ్లేటిరామిరెడ్డి (గూడూరు) అని అంటారు. కాని 1890 ప్రాంతాల్లోనే ఇందుకూరుపేట వాస్తవ్యుడు అంచూరు సుబ్బానాయుడు జోగిపల్లి దుక్క గనిలో ప్రారంభించి, సైదాపురం మొదలుపొదలకూరు వరకు మైకా గనుల ప్రదేశాలనుశోధించి చీర్లబోడు(నేటిషమైన్),తెల్లబోడు,పొలవాను, తలుపూరు ఇ. ఎఫ్. జి. గనులను త్రవ్వించారు. అవల'డి' గనిని స్వాధీన పర్చుకొని, పనిజేసి విశేషంగా లక్ష లార్జించారు. ఈ వ్యాపారంలో ఆనాడు కోటికి పడగ లెత్తినవారిలో సుబ్బానాయుడొకరని ప్రతీతి.ఇది నిజమో కాదోతెలియదు కానివారుఎగుమతిచేసిన పెద్దసైజు మైకాపలకలు కొన్ని లండన్‌మ్యూజియంలో నేటికిని గలవు.'డి' గనిలో 10 నుండి 15 అడుగులు పొడవున్న మైకా షీట్లు వచ్చినవట.

ఆ ప్రాంతమువనే వెంకటగిరి పూర్‌హాన్ శ్రోత్రియం కౌలుకు తీసుకొని, తిరువణ్ణామలై పి. ఆర్. కుప్పుస్వామి సోదరులు ప్రారంభించి, తర్వాత తవరర్లపాళైన ''కళ్యాణరావు''నేడుమాజీ వెంకటగిరి జమీందారీ కుటుంబికుల కామధేనువుగా వుంది.

1900ప్రాంతంలో నెల్లూరు పట్టణవాస్తవ్యుడు స్వర్గీయ రేబాల లక్ష్మీ నరసారెడ్డిగారు లక్ష్మీ నరసింహమైన్‌ను, మదరాసు వాస్తవ్యుడు ఖుదుస్ సాహెబ్‌సాహెబ్'షా' గనిని ప్రారంభించి లక్షలాది ధనమార్జించి శ్రీమంతులైరని ప్రతీతి. 1900 నుండి తర్వాతపదేండ్లవరకు నెల్లూరు మండల మైకాగని వ్యాపార రంగంలో అంచూరు సుబ్బానాయుడు, రేబాల లక్ష్మీనరసారెడ్డి, షా సాహెబ్‌ల మూర్తిత్రయం ఆధ్వర్యాన సువర్ణయుగం మహోజ్జ్వలంగా సాగింది. తర్వాతవాళ్ళ యుదేండ్లు ఎలిగన్,డెన్‌హామ్‌దొరలు నెల్లూరు మండల మైకాపరిశ్రమకు రూపు రేఖలుదిద్దారు. మొదటిప్రపంచయుద్ధానంతరమునుండిద్వితీయ ప్రపంచ సంగ్రామ ప్రారంభంవరకునెల్లూరు జిల్లా మైకా పరిశ్రమ ఒడిదుడుకులకు లోనై, మందకొడిగా సాగింది. కాని 1942 నుండి 1952వరకు పదేండ్లలో యీ పరిశ్రమ'మూడు పువ్వులు ఆరు కాయలు'గా వికసించింది. తెల్లబోడు, స్టాండర్డు మైకా కంపెనీలు, సిస్టులారు చంగారెడ్డిగార్ల ప్రవేశంతో పరిశ్రమకు ఒక రాచబాట ఏర్పడినది. ఆ రోజుల్లోనే గోగినేని వెంకట సుబ్బానాయుడు మైకా పరిశ్రమకు ఆధునిక రూపమిచ్చారు. 'షా''పల్లిమిట్ట' గనులు బంగారు పొంగు పొంగాయి. ఇవిగనవించి గూడూరును ముంచెత్తి లక్ష్మీ ప్రసన్నంజేశాయి. గూడూరు కళకళలాడింది. నెల్లూరుమండలంలో మకుటాయమానంగా శోభించింది.

ఇటీవల నెల్లూరు మండల మైకా పరిశ్రమలో స్తబ్ధత ఆవహించింది. నిరుత్సాహం ప్రబలింది. విదేశీ ఎగుమతులు ధారాళంగా ఉన్నప్పుడుఎన్నో గనులు(దాదాపు 300దాకా)పనిజేయడం, అది కొంచెం తగ్గగానే గనుల పనులు నిలిచిపోవడం, మైకా ఉత్పత్తి తగ్గి పోవడంశుు త్వరితంగా జరుగుతున్నది. ఒకనాడుప్రపంచంలోని మైకా ఉత్పత్తిలో నెల్లూరు మండల మైకా పరిశ్రమ 17½ శాతం సంతరించుకొన్న, తర్వాత 30 శాతం వరకు పెరిగి, నేడది 10 శాతమునకు దిగ జారడం విచార కరం.

ప్రస్తుతం 55 మైకా గనులు పనిజేసున్నట్లు లెక్కలున్నప్పటికీ, అందులో షుమారు 20 గనులే లాభదాయకంగా పనిజేస్తున్నవి.

మైకనైట్ ఫ్యాక్టరీ

మైకావ్యాపారంలో విస్తబ్ధతకు కారణం— దేశీయ మార్కెట్‌లేకపోవడమే. మైకా ముడి పదార్థం లభించే ప్రాంతములోనే పరిశ్రమాగారాలు నిర్మించి అముడిపరుకంతా ఉపయోగపడేటట్లు చేసినప్పుడే నెల్లూరు మండలంలోని మైకా పరిశ్రమ బాహుళ్యంగా వృద్ధి జెందే అవకాశంవుంది. ఈ ఆశయ సిద్ధికి ప్రథమసోపానంగా గూడూరుకు2 మైళ్ల దూరంలోని వెల్లటూరులో నెలకొల్పబడిన మైకనైట్ ఫ్యాక్టరీ వల్ల వ్యర్థమవుతుందనుకొన్న మైకా దుగ్గుకు గూడ కొంత వెల రాగలదని ఆసుకున్నారు.ఇలాంటి ఫ్యాక్టరీలే జిల్లాలో ఇంకా నెలకొల్పబడగలవని ఆశించారు. కాని దురదృష్టవశాత్తు ఆ ఒక్క ఫ్యాక్టరీకూడ తృప్తికరంగా పనిజేయలేకపోయింది. ఇటీవలనే ఇది మూసివేయబడినట్లు తెలుస్తున్నది. ఈ ఫ్యాక్టరీ భవిష్యత్తుగురించి, దాని యజమానులు, రాష్ట్రమైనింగు బోర్డువారి మధ్య సంప్రతింపులు జరుగుతున్నవి. రాజస్థాన్ లోవలెనే, దీనిని అభ్రకం ఇటుకల్నితయారుజేసే కర్మాగారంగా రూపొందించవచ్చు.

ప్రభుత్వానికి ఏటా రు 2 లక్షలను పైగా రాయల్టీలు చెల్లిస్తూ, దాదపు 24వేలమంది శ్రమ జీవులకు ఉపాధి కల్పిస్తూ, ఏటా రెండుకోట్ల రూపాయల విదేశీమారకద్రవ్యాన్ని సంపాదించి పెట్టే నెల్లూరుమండల మైకా పరిశ్రమకు ప్రభుత్వ పరంగా తగినంత సహాయము లేక పోవడము, శాస్త్రబద్ధంగాసమర్థవంతంగా నిర్వహింప బడకుండడం మిక్కిలి శోచనీయం ఈ పరిశ్రమ నేడు దుస్థితిలోవుంది. మైకాదుగు ఎగుమతిని నిషేధించడంద్వారా కేంద్ర ప్రభుత్వం యీ పరిశ్రమకు కొత్త సమస్యనుసృష్టించింది దాని స్వర్ణయుగం పునరావృతంకాకపోతే మానె గాని ఆ పరిశ్రమకు సుస్థిరతగల్పించడం ప్రభుత్వ ధర్మం.దేశంలో విద్యుత్ పరిశ్రమలువృద్ధిఅయి, దేశంపారిశ్రామికీకరణం త్వరంగా జరిగేకొలదీ, మైకాకు స్వదేశీ మార్కెట్టే లభ్యం కాగలదు. విదేశీ మార్కెట్ల దయా ధర్మాలమీద ఆధారపడ బనిలేదు. మంచిరోజులు ట్లు, నిజాయితీతో నడిస్తే ముమ్ముందు నెల్లూరు మైకా పరిశ్రమకు ఉజ్వల భవిష్యత్తు కలదు.



సిరమిక్ ఫ్యాక్టరీలో తయారైన సామగ్రి

సిరమిక్ ఫ్యాక్టరీలు

నెల్లూరుకు నూటఏనిమిదిమైళ్ళలో మద్రాస్ నగరం వివిధ రకాల పరిశ్రమలతో విరాజిల్లుతూ, అచట నిత్యజీవితం పచ్చతోరణంగా వుండుటను చూచిన కొందరు విద్యావంతులైన నెల్లూరు వణిక్ప్రముఖులు నెల్లూరు మండలపారిశ్రామికాభివృద్ధినిగురించి15ఏండ్ల క్రితమే గావించిన ఆలోచన ప్రతిఫలమే నెల్లూరు, గూడూరుల యందలి సిరమిక్ ఫ్యాక్టరీలు.

నెల్లూరులోని ఇండియన్‌సిరమిక్ ఫ్యాక్టరీ ప్రైవేటు యాజమాన్యంలో వుండగా,గూడూరు ఫ్యాక్టరీ ప్రభుత్వ యాజమాన్యంక్రింద నిర్వహింపబడుతున్నది. సిరమిక్‌ఫ్యాక్టరీమంచిలాభసాటి వ్యాపారం. నేడు అవి ఉత్పత్తిజేసే,ఇన్సులేటర్లు, శానిటరీవేర్, క్రోకరికి దేశంలో ఎంతైనా డిమాండు వుంది.

ఈ వ్యాపారానికి దేశంలో మంచి ప్రోత్సాహమున్నప్పటికీ, నెల్లూరు పట్టణము సమీపములోని ఇండియన్ సిరమిక్ ఫ్యాక్టరీ, ప్రభుత్వఉదాసీనతచే మూతబడియున్నది. దీనికి సరియు రాక్షసి బొగ్గును ప్రభుత్వం ఎప్పటికప్పుడు సరఫరా చేయనందువల్లనే ఆ ఫ్యాక్టరీ మూతబడిందని చెప్పవచ్చు.

నెల్లూరు ఫ్యాక్టరీ స్థాపింపబడిన కొంత కాలానికి గూడూరులో ప్రభుత్వపరంగా సిరమిక్ ఫ్యాక్టరీ, ఆ తర్వాతగ్లాస్ ఫ్యాక్టరీ నెలకొల్పబడి, నేడవి లాభసాటిగా సాగి పోతున్నవి. గూడూరు ఫ్యాక్టరీలో తయారయ్యే పింగాణిసామగ్రిలో క్రోకరీ చాల తక్కువ. అత్యధికభాగంశానిటరీవేర్, ఇన్సులేటర్లు అయివున్నవి. ప్రతి యేటా రు 1½ లక్షల విలువగల పింగాణి సామగ్రి ఆఫ్యాక్టరీలో ఉత్పత్తికాబడుతూ,దేశవ్యాప్తమైన మార్కెట్ లాకిర్యం కలిగి వున్నది.

దీనికి అనుబంధంగా గూడూరులో ఒక సిరమిక్ ఇన్‌స్టిట్యూట్—శిక్షణ కేంద్రం నెలకొల్పబడి యున్నది. ఏటా అనేకమంది విద్యార్థులిచ్చట శిక్షణ పొందుతున్నారు.

గ్లాస్‌ఫ్యాక్టరీలో అందాలు చిలికే వన్నెచిన్నెల గాజుసామగ్రి తయారౌతున్నది. దీనికి గూడ దేశంలో మంచి గిరాకీ వున్నట్లే.

ఈ చిన్న ఫ్యాక్టరీలు మినహాయిస్తే, నెల్లూరు మండల పారిశ్రామికీకరణకు,స్వాతంత్ర్యానంతరం పెద్ద ప్రయత్నమంటూ ఏమీ జరుగలేదు. ఎక్కువమంది ప్రజలదృష్టి నీటివసర్ల,పంటల యభివృద్ధివైపు మరలగా, నెల్లూరుజిల్లా పారిశ్రామికాభివృద్ధిని గురించి నిర్మాణాత్మకమైన ఆచరణయోగ్యమైన ఆలోచన శివ్వరూ చేయులేదు. ఇది నెల్లూరు మండలీయులలోపమే గాని ఎవరినీ నిందించి ప్రయోజనం లేదు.

ఇప్పుడిప్పుడే నెల్లూరుమండల పారిశ్రామికాభివృద్ధికి తీవ్రమైన ఆలోచనలు జరుగుతూ వున్నవి. వ్యక్తి యాజమాన్యమునవే నెల్లూరు నగరంలో పారిశ్రామిక వాడను నిర్మించుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ పథకం కొంత పురోభివృద్ధి చెందుతున్నట్లే.

ఇటీవలనే ''అట్టల ఫ్యాక్టరి''లను లఘువరిశ్రమ నెల్లూరు పట్టణపు తూర్పు శివల్లో నెలకొల్పబడిపురోభివృద్ధిగాంచుచున్నది—విద్యావంతులైన యువకుల యాజమాన్యాన.

రు60 లక్షల నిర్మాణ వ్యయంతో, 12 వేల కదుళ్ల ఉత్పత్తిశక్తితో నెల్లూరునందే ఒక నూలు మిల్లు, సహకారరంగమునర్వరలోనే నెలకొల్ప బడనున్నది. దీని నిర్మాణ యత్నం కార్య రూపం ధరిస్తున్నది.

ఈ విధముగనే, సహకారరంగమున ఒక కోటి చిల్లర రూపాయల పారిశ్రామిక పథకం—పంచదార ఫ్యాక్టరీ స్థాపనకు గూడ తీవ్ర ప్రయత్నాలు జరుగు చుండుట ముదావహం. ఇవన్నీ నెల్లూరు మండల అభ్యుదయానికిశుభోదయమే.

నెల్లూరు థర్మల్ స్టేషన్

పారిశ్రామిక వ్యవసాయాభివృద్ధికి విద్యుచ్ఛక్తి ఆవశ్యకతను గురించి వేరే చెప్పనక్కరలేదు. స్వరాజ్యానంతరం నెల్లూరుకు మూడు మైళ్లదూరములో కోవూరు గ్రామ సమీపంలో రేమెగావాట్ల విద్యుదుత్పత్తి కేంద్రం (థర్మల్‌స్టేషన్) ప్రాథమిక పద్ధతులలో నిర్మించబడింది. ఇది మాచ్‌ఖండ్ విద్యుత్ సరఫరాకు యీ ప్రాంతంలో సహాయక (ఫీడర్)విద్యుత్ కేంద్రంగా మాత్రమేవుండినది.

కాని గత ఏడాది దీని స్థానంలో 30 మెగావాట్లు లేక 30 వేల కిలోవాట్ల థర్మల్‌స్టేషన్ నిర్మాణం ప్రారంభించబడింది. ఈ విద్యుత్ పుత్పత్తి కేంద్రానికి, జపాన్‌లోని టోకియోలో గల హిటాషి లిమిటెడ్ వారు యెన్ క్రెడిట్ క్రింద యంత్రాలను సరఫరాజేశారు.

ఈ థర్మల్ కేంద్ర నిర్మాణ వ్యయం రు 3 కోట్ల 41 లక్షలు. అందులో యిప్పటికే రు 2 కోట్ల 56 లక్షల పని జరిగి పోయింది. దాదాపునిర్మాణంపూర్తి కావస్తున్న యీ థర్మల్ స్టేషన్, ప్రస్తుతానికి ఆంధ్ర ప్రదేశ్‌లో కెల్ల పెద్దది. ఈ ప్రాజెక్టుకు 34 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయగల టర్బోజనరేటరుకు గంటకు రెండు లక్షల పౌన్ల ఆవిరి శక్తి నివ్వగల రెండు పెద్ద బాయిలర్లు అమర్చ బడి వున్నవి. ఈ బాయిలర్లు హైప్రెషర్‌కలవి. ఈ యంత్రమంతా ఆటోమాటిక్‌గావడం గమనార్హం. ఇందు నిర్మాణమౌతున్న కూలింగ్ టవర్ ఎత్తు 300 అడుగులు. ఇంత గొప్పఎత్తు గల కూలింగ్ టవర్, దేశంలో మరెచ్చటాలేదు.

ఈ విద్యుదుత్పత్తికేంద్రం, ఇంగ్లాండులో ప్రత్యేక తర్ఫీదు పొందివచ్చిన విద్యుత్‌శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ వై. యస్.రావు అధ్వర్యాన అతివేగంగా నిర్మాణమవుతున్నది. జపాన్ హిటాషిసంస్థలో తర్ఫీదు పొందివచ్చిన 8 మంది భారతీయ ఇంజనీర్ల బృందం, 6 మంది జపాన్ సూపర్‌వైజింగ్ ఇంజనీర్లసలహాతో యీ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. దాదాపు వేయి మంది కూలీలు యీ ప్రాజెక్టు నిర్మాణంలోనిమగ్నులైవున్నారు.

ఈ ప్రాజెక్టుపనిషెడ్యూలు ప్రకారం శరవేగంతో జరుగుతున్నది. రెండు బాయిలర్ల నిర్మాణానికి సంబంధించిన పని పూర్తిఅయినది. టర్బో జనరేటర్‌కు సంబంధించిన పని ప్రస్తుతం వేగంగా జరుగుతున్నది. కూలింగ్ టవర్ పనిగూడ త్వరితగతిని జరుగుతూ, అది 170 అడుగుల ఎత్తుకు లేచి వున్నది. ఈ సంవత్సరాంతంలోగా నెల్లూరు థర్మల్ కేంద్రం ప్రారంభించబడి ఎల్ల కొల్లలుగావిద్యుత్తును సరఫరాచేసే అవకాశం కలదు.

నెల్లూరు నగరానికి ఉత్తరాభిముఖంగా గగనసీమలో విహరిస్తున్న టవర్‌తో కూడిన యీ థర్మల్ కేంద్రం, నా సీటుజాడన్నట్లుగా కనుపిస్తూ, నెల్లూరుకుశోభను సమకూర్చుతున్నది. నెల్లూరు పంట చేలకు,పరిశ్రమలకు యీ విద్యుదుత్పత్తి కేంద్రం ఒక వరప్రసాదంగా పరిణమించగలదు. ఈ కేంద్రంలో తయారయ్యే విద్యుచ్ఛక్తి నెల్లూరు మండలము, దాని పరిసర జిల్లాలకే గాక, యిచ్చట నుండివిజయవాడవరకు సరఫరా కాగల అవకాశమున్నది. ఇకపై నెల్లూరు—విజయవాడ మధ్య ప్రాంతానికి మాచ్‌ఖండ్ విద్యుచ్ఛక్తి సరఫరాకావసరంలేదు. మాచ్‌ఖండ్ విద్యుత్‌ను విజయవాడమీదుగా, అవసరమగుచో, తెలంగాణా ప్రాంతానికి అక్కడ మరలించుటకు నెల్లూరు థర్మల్ కేంద్రం దోహదం కల్పించగలదు.

స్వాతంత్ర్య ఛానుదయానంతరం ఇచ్చట మూడున్నరకోట్ల రూపాయలు వెచ్చించబడిన గొప్ప ప్రాజెక్టు ప్రప్రథమంగా యిదే. ఇది నెల్లూరు మండల విభాగ్యానికి పెన్నిధి వంటిది.

ప్రగతిపథంలో నెలూరుమండలం

వెనుక బడిన దేశ విభాగ్యానికి, విద్యా వ్యవసాయ రంగాలలో దాని పురోభివృద్ధియేప్రత్యక్ష నిదర్శనం. పారిశ్రామిక రంగంలో నెల్లూరు మండలం వెనుకబడివున్నా, విద్యా వ్యవసాయ రంగాలలో గణనీయమైన అభివృద్ధి జరిగిందని అంగీకరించక తప్పదు.

విద్యారంగము:నిర్బంధ ప్రాథమిక విద్య,మాధ్యమిక విద్య నెల్లూరు మండలంలో ఉరకలువేసింది. ఏవో కొన్నివారుమూలకుగ్రామాలలో తప్ప ప్రాథమిక పాఠశాలలేని గ్రామమంటూలేదు యీ మండలంలో. మొదటి, రెండవ, మూడవ పంచవర్ష ప్రణాళికల కాలంలో జిల్లాలో ప్రాథమిక పాఠశాలలు రెండువేలసంఖ్యకు పైగా ఏర్పడినవి. మిషన్, మున్సిపల్, జిల్లాపరిషత్‌మాధ్యమిక పాఠశాలలు 60 సంఖ్యకు పైబడివున్నవి. హైయ్యర్ ఎలిమెంటరీ స్కూళ్లు కూడా 53 వున్నవి. హైస్కూళ్లసంఖ్య80కి దాటింది. బహూళార్థ సాధక పాఠశాలలు జిల్లాలో 15గలవు. ఒక, బి. ఇడి. ట్రెయినింగ్ కళాశాల, ఒకబేసిక్ ట్రెయినింగ్‌స్కూలు, రెండు వావ్‌బేసిక్ ట్రెయినింగ్ బాలుర పాఠశాలలు, మరొక రెండువావ్ బేసిక్ ట్రెయినింగ్ బాలికల పాఠశాలలుగలవు. ఇవి నెల్లూరు జిల్లాలోని ప్రాథమిక సెకండరీ పాఠశాల విద్యావసరములను తీర్చుటకై ఉపాధ్యాయులకు చక్కని శిక్షణ గరపుతున్నవి.జిల్లాలో వయోజన పాఠశాలలు దాదాపు 400 కలవు.

నీటివసర్ల అభివృద్ధి

వ్యవసాయికంగా నెల్లూరు మండలము చాల వెనుకబడిన ప్రాంతము. నిరంతరముదుర్భిక్షానికి, అనావృష్టికి గురియౌతున్న ప్రాంతములు యీ జిల్లాలో మెండుగా నున్నవి. పెన్నానదిక్రింద నెల్లూరు డెల్టాను మినహాయిస్తే, జిల్లాలో అత్యధిక భాగం వర్షాధారంపై ఆధారపడిన చెరువులక్రింద, మోట బావులక్రింద సాగుజేయబడుతున్నదే. వర్షపాతంకూడ చెదురుగా వుంటున్నది. అందువల్ల దుర్భిక్షం నెల్లూరు మండల రైతాంగము నోచుకున్న నోముగా ఏర్పడి వున్నది.

క్షామదేవత వికటతాండవం నుండివిముక్తి గావించుటకై దాదాపు అనేక శతాబ్దాలతరబడి, నెల్లూరు మండల రైతాంగం నీటివసర్ల అభివృద్ధికై నిరంతరం—ఆందోళన సాగిస్తూనే వున్నది. నెల్లూరు మండలంలో ప్రవహించే నదీప్రవంతులకు సద్వినియోగం చేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూనే వున్నది. కాని వారి ఆందోళన పూర్తిగా ఫలించలేదు. అత్యధిక భాగం సముద్రం పాలవుతున్న పెన్నానదీ సవాహాన్ని బీడు భూములకు మరలించు సోమశిల ప్రాజెక్టు, నెల్లూరు మండలీయుల స్వప్నంగానే నేటికీ మిగిలిపోయింది. ఈ పథకం, నాల్గవ పణాళికలో, ఫలించేశుభ సూచనలు గోచరిస్తున్నవి. నాగార్జున సాగర్ రెండవ దశనిర్మాణం జరిగినప్పుడు, నెల్లూరు మండల ఉత్తర ఖండములో అత్యధిక భాగం మాగాణము సస్యశ్యామలం కాగల అవకాశాలు లేక పోలేదు.

రైతుల బాంధలను తీర్చుటకు, స్వరాజ్యసిద్ధి అనంతరమే యీజిల్లాలో ప్రభుత్వం కృషి జేసింది. ఆ కృషి ఫలమే—కందుకూరు తాలూకాలోని రాళ్లపాడు ప్రాజెక్టు. దీనినిర్మాణ వ్యయం రు 90 లక్షల 34వేలు. 11 వేల ఎకరాల మాగాణీభూములకు పారుదలవసతికల్గించింది. 1959 నాటికే నిర్మాణంపూర్తి అయి, నెల్లూరు జిల్లాలో అమలు జరిగిన పెద్ద తరిగెషన్ ప్రాజెక్టు ఇదొక్కటే.

ప్రథమ పంచవర్ష ప్రణాళికాంతానికి(1956 నాటికి)నెల్లూరు జిల్లాలో నిర్మాణం జరిగిన మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులలో ముఖ్యమైనవి— కనిగిరి తాలూకాలోని పిండువగండి రిజర్వాయరు, నక్కలగండి రిజర్వాయరు, కందుకూరు తాలూకాలో దిగువఉప్పుటేరు ఆనకట్టపథకం వీటిలో మొదటిది రు5లక్షలనిర్మాణవ్యయంతో,305ఎకరాలమాగాణీభూములకు1135మెట్టభూములకు నీటి పారుదలవసతి కలిగిస్తున్నది. రెండవది రు 11లక్షల 90వేల నిర్మాణవ్యయంతో1006 ఎకరాల మాగాణీభూములకు పారుదలవసతి కలిగించింది. మూడవది రు 10లక్షలవ్యయంతో 1896 ఎకరాలమాగాణీభూములకు నీటి పారుదల వసతి ఏర్పరచినది. రెండవ ప్రణాళికా కాలంలో ప్రారంభించబడిన — రు 26 లక్షల నిర్మాణవ్యయం, 5470 ఎకరాల మాగాణీ భూములకు నీటి పారుదల వసతి కల్పించేపాలేరు— బిట్రగుంట ఆనకట్ట పథకంపూర్తి కావస్తున్నది.

రెండవ ప్రణాళికాంతంలో రు 70 లక్షల నిర్మాణవ్యయంతో దదాపు 17035 ఎకరాల భూముల కు (వీటిలో అత్యధి భాగం నెల్లూరు తాలూకాలోని భూములు)స్థిరమైన పారుదల వసతి కల్పించే ''కనుపూరు కాల్వ పథకం''చేబట్టబడినది. సంగం ఆనకట్టవద్ద పెన్నానది నుండి యీ కాల్వప్రారంభమవుతుంది. ఈ పథకంపై ఇప్పటికి రు 61లక్షల ఖర్చుచేయబడినది. కాల్వ త్రవ్వకం పని చురుకుగా జరుగుతున్నది. ఈ సంవత్సరం మరొకరు 15లక్షలు యీ ప్రాజెక్టుపై ఖర్చు చేయ బడుతుంది.

ఇవే గాక, వడ్డిమడుగు, కంప సముద్రం, బొగ్గేరు ఆనకట్ట పథకం, మర్రిపల్లెవాగు మేకలేరు, మిడతవాగు, ఎలికేరు, వేగుమడుగు గుంటువల్లి, మూరెళ్ల, గుండ్లపర్తివాగు, తలకొండపాడు, దగదర్తి—రావర్లపాడుకాల్వ, పడమటి కంభంపాడు వంటివి—(రు 10లక్షల నిర్మాణవ్యయంలో వుని)—చిన్న నీటి వసరుల పథకాలు, నెల్లూరు మండలం మెట్ట ప్రాంతాలలో నిర్మాణంలో గలవు. ఇక లక్ష రూపాయల లోపు నిర్మాణ వ్యయంగల మైనర్ ఇరిగేషన్ పథకాలెన్నో అమలు జరుగుతున్నవి.

వ్యవసాయోత్పత్తుల పెరుగుదల

స్వరాజ్యసిద్ధికిపూర్వం నెల్లూరుమండలంలో వ్యవసాయోత్పత్తులు అల్పమే. నెల్లూరుమండలంలో వరి ధాన్యం ఎకరాకు 800 సోనులు, జొన్న ఎకరాకు 400సోనులు, రాగి 1200సోనులు, సజ్జ980 సోనులుమాత్రమే పంట పండేది. కాని పంచవర్ష ప్రణాళికలు అమలు జరుపబడి, రైతులు ఆధునాతన వ్యవసాయ పద్ధతులవలంభించినందువల్లను మేలిరకం విత్తనాలు, రసాయనిక ఎరువుల వాడకంపను,తెగుళ్ల నివారణ కృషివల్లను వ్యవసాయోత్పత్తులు బాగాపెరిగినవి. వరి ధాన్యం ఎకరాకు 1228 సోనులు, జొన్న ఎకరాకు449 సోనులుఉత్పత్తి పెరిగింది. సజ్జ, రాగి పంటలకుసంబంధించి ఆధునాతనవ్యవసాయ పద్ధతులు అమలు జరిగినందువల్లను, రసాయనిక ఎరువుల ఉపయోగంచేనందువల్లను రాగి ఎకరాకు 1092 సోన్ల, సజ్జ 798 సోన్లకు ఉత్పత్తి పడి పోయింది. ఈ పంటలవల్ల రైతులకు రాబడి గూడ చాల తక్కువే.

నెల్లూరు మండలములో నేడు వరిపంట 4,86,700ఎకరాలలోను,జొన్న4,48,000ఎకరాలలోను, సజ్జ 1,20,000 ఎకరాలలోను, రాగి 93,000 ఎకరాలలోను, కొర్ర 53వేల ఎకరాలలోను,మిర్చి 16వేల ఎకరాలలోను, వర్జీనియా పొగాకు 10 వేల ఎకరాలలోను సాగవుతున్నవి.

నెల్లూరు జిల్లాలో వరిపంట ముఖ్యమైనా 'మొలగొలుకులు''ధాన్యపుపంట కుంభలాభసాటి పంట. దీనికిమద్రాసు,మైసూరు,బొంబాయి రాష్ట్రాలలో మంచిగిరాకీ ఏర్పడివుంది. ఈధాన్యం పంటను మహాసూలు తర్వాత అక్టోబరు,నవంబర్ డిసెంబర్, జనవరి మాసాల వరకు విక్రయించు రైతులకు అధిక లాభమిస్తున్నది. ఈ ధాన్యానికి మంచి ధర పలుకుతున్నందువల్ల నెల్లూరు మండల రైతాంగం కూడ క్రమేణి అధికోత్పత్తికికృషిజేస్తున్నది. ఈ కృషి ఫలితం వల్లనే నెల్లూరు మండలములో వరి ధాన్యపుఉత్పత్తి 3,57,380 టన్నులకు పెరిగింది. మొదటి రెండు ప్రణాళికల కాలంలో వరిపంట ఉత్పత్తి 42 శాతం, మూడవ ప్రణాళిక మొదటిమూడేళ్లలో 30 శాతం వరిపంట ఉత్పత్తి పెరిగినది. ఇందుకు వ్యవసాయ రంగంలో ప్రవేశ పెట్టబడిన ప్యాకేజి పథకం దోహదమిచ్చింది.

ప్రస్తుతం జిల్లాలో జొన్న ఉత్పత్తి90,594 టన్నులు, సజ్జ ఉత్పత్తి 40,413 టన్నులు, రాగి ఉత్పత్తి 30,711టన్నులు, కొర్రఉత్పత్తి 13,585 టన్నులు, అరికపంట ఉత్పత్తి 26,385టన్నులు, మిర్చి ఉత్పత్తి 5,000 టన్నులు అని ప్రభుత్వ లెక్కలవల్లనే స్పష్టమౌతున్నది.

మండల ప్రజల అవసరాలకు2 లక్షల టన్నుల వరి ధాన్యం పరిపోగా, నెల్లూరుమండి పర్రుపాల రాష్ట్రాలకు 1,50,000టన్నుల వరిపంట, బియ్యంరూపంలో, ఎగుమతి చేయబడుతూ, మండల రైతాంగానికిలక్ష్మీ ప్రసన్నం కలుగజేస్తున్నది. దాదాపు2000 టన్నులు మిర్చి గుంటూరు మండలానికి ఎగుమతి చేయబడుతున్నది.

నెల్లూరు జిల్లాలో ఎక్కువభాగం భూములలో, మెట్ట సేద్యమే రైతులకుజీవనాధారం. జొన్న మొదలగు మెట్ట పంటలఉత్పత్తి తరుగుదల, ఒక విధంగా మండల వ్యవసాయరంగానికి నష్టమే. మెట్ట పంటలకు సంబంధించినంత రకం విత్తనాలు లేక పోవడం, మెట్ట ప్రాంతా రైతులలో రసాయనిక ఎరువుల వాడకంప్రయోజనం తెలియక పోవడం—యీ పంటల ఉత్పత్తితగ్గుదలకు ముఖ్యకారణం. ఈ లోపాన్ని నివారింప జేయుటకు, నెల్లూరు మండలంలో ఒక ''మిల్లెట్స్ రీసర్చి స్టేషన్''ను నెలకొల్పడంఅత్యావశ్యకం.

మొలగొలుకుల ధాన్యపుపంట సాగుబడి ఏడాదిలో 6½ నెలల పర్యంతం జరుగుతున్నది. నెల్లూరు జిల్లాలో వడి వర్షపాతమంతాజూన్ మధ్య కాలంనుండి సెప్టెంబరులోగా వాయవ్య ఋతుపవనాలవల్లనూ, అక్టోబరు నుండి డిసెంబరు మాసాంతంలోగా ఈశాన్య ఋతుపవనాలవల్లనూ ఏర్పడుతున్నది. కాని నెల్లూరుమండల రైతాంగందురదృష్టవశాత్తు అప్పట్లు, పదిపదిహేనేండ్లుగా సకాలంలో వర్షపాతంలేక, పంట ఒక ఏడు పండుతున్నది. మరుసటేడు ఎండుతూ నెల్లూరు మండలం అనూహ్యంగా అనావృష్టికి దుర్భిక్షానికి లోనవుతున్నది. 1952, 1955 1960, 1963 సంవత్సరాలలో నెల్లూరు జిల్లాలో అనావృష్టి తాండవించిన విషయంప్రజలకు విదితమే. ప్రకృతి విపర్యయం, నెల్లూరు జిల్లా రైతాంగానికి తీరని సమస్యగా మారినది.

ఈ పరిస్థితి నివారణకు శాస్త్రనిర్మాణాత్మక పరిష్కారం కనుగొనబడకపోతే, భూమిని నమ్ముకొన్నకృషీవలుజీవితం దుర్భరం కాగలదు.దీర్ఘకాలం వరిపంటకు ఐదుల స్వల్పవ్యవధి వరిపంట అయితే, అనావృష్టి ఏర్పడినారైతు నష్టపోవచ్చునసేఅభిప్రాయం ఒకటున్నది. కావున వ్యవసాయ శాస్త్రవేత్తలు, తగు పరిశోధన జరిపి,''ఈ వెన్నులుపసిడివగలుగురుండేదరారమ్మ'' అంటు నెల్లూరు మండలాన్నిదుర్భిక్షమున్నుండి కాపాడు

(మిగతా 9 వ పేజీలో)



పశువైద్యుల చేత ప్రత్యేకంగా సిఫార్సు చేయబడినది

సూపర్-మిన్‌డిఫ్

పశువులకు పుష్టికరమైన ఖనిజధాతువులుగల అదనపు ఆహారము

భారతదేశంలో ప్రధాన పాడికేంద్రాలలో వాడబడుతోంది

సూపర్ మిన్‌డిఫ్ పశువులు ఎక్కువ యీతలు యీనేలా చేస్తుంది. ఈతల మధ్యకాలము తక్కువ అయేలాచేస్తుంది.

సూపర్ మిన్‌డిఫ్ రోగాలను, క్రిమిబాధ్యాలను ప్రతిఘటించే శక్తిని పెంపొందిస్తుంది.

సూపర్ మిన్‌డిఫ్ ఎముకలను దృఢపరుస్తుంది.

సూపర్ మిన్‌డిఫ్ పాల ఉత్పత్తిని తప్పక పెంచుతుంది.

సూపర్-మిన్‌డిఫ్

భారత దేశమంతటా—కెమిస్టుల వద్దా—కోళ్లమేతనమ్మే దుకాణదారుల వద్దా 1, 10, 50 కిలోగ్రాముల పేకెట్లలో దొరుకుతుంది.

భారత దేశంలో ఉత్పత్తిదారులు:

Boots

బూట్స్ ప్యూర్ డ్రగ్ కం. (ఇండియా) ప్రైవేట్ లి.

రిజిష్టర్డు ఆఫీసు : 17, నికోల్ రోడ్, బొంబాయి.-1.

NATIONAL BSM 784

రూపవాణి

చిత్రసమీక్ష:

బంగారు తిమ్మరాజు

నిర్మాణం: గౌరీ ప్రొడక్షన్స్.
దర్శకత్వం: శ్రీ జి. విశ్వనాథం.
నిర్వహణ: శ్రీ ఎస్. భావనారాయణ.
మాటలు, పాటలు, శ్రీ ఆరుద్ర, వీటూరి.
సంగీతం: శ్రీ కోదండపాణి.
ఛాయ: వేణు.
నటీనటులు: శ్రీ కాంతారావు, రాజనాల, రాజశ్రీ, గీతాంజలి, అనూరాధ, మాలతి, సుజాత, బాలకృష్ణ, ప్రభాకర్ రెడ్డి, రామశర్మ, రాజబాబు, ఏ. వి. సుబ్బారావు మున్నగువారు.

విజయ సామ్రాజ్యాధిపతి దేవరాయలు శ్రీ వేంకటేశ్వరస్వామి భక్తుడు. ఆయనభార్య మీనాంబిక. మీనాంబిక సోదరుడు రఘుపతిరాయలు సతీసమేతంగా వస్తాడు. అతని రాజ్యంలో తాండవిస్తున్న క్షామాన్ని తొలగించమని స్వామిని కోరుతాడు దేవరాయలు.

స్వామి దాసరి వేషంలోవచ్చి అభీష్టంపొంది ఆశీర్వదిస్తాడు. బిడ్డపుడితేస్వామిపేరే పెడతానని మూడోఏట తలనీలాలు సమర్పిస్తానని చెబుతాడు. కాని ఆసంగతి తర్వాత అలక్ష్యం చేసి స్వామి ఆగ్రహానికి గురిఅవుతాడు.

బిడ్డ బంగారు తిమ్మరాజు (శ్రీ కాంతారావు) పేరుతో పెరుగుతూవుంటాడు. మేనమామ రఘుపతిరాయల కుమార్తె వాసవి (అనూరాధ)ను కలుసుకొని ప్రేమిస్తాడు.

భైరవోపాసకుడైన ఖండభైరవుడు (శ్రీ రాజనాల) వాసవిని భైరవ దేవునికి బలియివ్వడానికి తీసుకుపోతారు. తనను వలచిన యోగసుందరిని (రాజశ్రీ) మంచిచేసుకొని ఆమెవల్ల లనేక కష్టాలు పొందుతాడు. కాని వెంకటేశ్వరానుగ్రహం లేని కారణాన ఫలితం వుండదు.

చివరకు సర్పరూపంలో వున్న తండ్రి వ్రాట మేరకు తిమ్మరాజు తలనీలాలు సమర్పించి, భైరవుణ్ణి సంహరించి వాసవిని పెళ్లి చేసుకొంటాడు.

బంగారు తిమ్మరాజుగా శ్రీ కాంతారావు చక్కగా నటించారు. ఖండి భైరవుడుగా శ్రీ రాజనాల 'విలన్' పాత్ర నిర్వహణలో తన ప్రతిభను సువ్యక్తం చేశారు.

వాసవిగా అనూరాధ యోగసుందరి గా రాజశ్రీ నటన బాగుంది. వారి నృత్యాలున్నూ బాగున్నవి.

'రాగిణీవాలు తేలింపు దొరవని' 'బలేబలే బల్ బాగుంది' అన్న పాటలు హిట్స్ కావచ్చు.

పూర్ణా పిక్చర్స్ వారు విడుదల చేసిన ఈ జానపద చిత్రం యిప్పుడు విజయవాడలోని లక్ష్మీ టాకీస్‌లో ప్రదర్శింప బడుతూవుంది.

"బంగారు తిమ్మరాజు" చిత్రంలో అనూరాధ

"షికారి" చిత్రంలో అజిత్, హెలెన్

చిత్రసమీక్ష:

దుల్హా దుల్హన్

నిర్మాణం: నగీనా ఫిలిమ్సు
నిర్మాత, దర్శకుడు: శ్రీ రవీంద్రదేవ్.
కథ: ధ్రువ్ చటర్జీ.
స్క్రీన్ ప్లే: మాటలు: ఇంద్రరాజ్ ఆనంద్.
పాటలు: గుల్షాన్ బవరా, ఆనంద్ బక్షీ, ఫారూఖ్ ఇందీవర్.
సంగీతం: కల్యాణ్ జీ, ఆనంద్ జీ.
ఛాయ: ఎం. ఖల్లీయు. ముఖాదం,
శబ్దం: అల్లాఉద్దీన్
నటీనటులు: రాజకపూర్, సాధన, ఆఘా, కె. ఎన్. సింగ్, రాజ్ మెహరా, శ్యామ్ దుర్గ, మధుమతి, విశ్వమెహరా మున్నగువారు.

ఇది మామూలు అబ్బాయి, అమ్మాయిల కథే గాని, కథనం మాత్రం బహు ఆకర్షణీయంగా వుంది.

రాజకుమార్, (రాజకపూర్), బప్పీ (ఆఘా) ఇద్దరు మిత్రులు. ఆడపిల్లలతో ఎట్టి సంబంధం పెట్టుకోరాదని ఒక ఒప్పందం చేసుకున్న వీరు తమ మిత్రుని 'యజమాని' కుమార్తె రేఖ (సాధన) అనే భ్రమలో ఒక అమ్మాయికి ఆశ్రయం యిస్తారు.

క్రమంగా రాజ్ కుమార్, రేఖ ప్రేమించుకుంటారు. పెళ్ళికూడా చేసుకుంటారు. కాని, ప్రమాదంలో ఆమె మతి చలించింది. ఆమె తండ్రి ఒక జమీందారు. అతడు వచ్చి ఆమెను స్వగ్రామానికి తీసుకుపోతాడు. కాని, నిజానికి ఆమెపేరు చాంద్. తన కిష్టంలేని పెళ్ళిని తప్పించుకోవడానికి ఆమె పారిపోయి వస్తుంది. రాజ్ కుమార్ ఆమెను వెదుక్కొంటూ వెడతాడు. కాని, ఆమె గుర్తించదు. అతని గుండె పగిలిపోతుంది. కాని చివరకు వీరు ఏదోవిధంగా కలుసుకుంటేనేగాని కథ శుభాంతం కాదు కనుక, తిరిగి ఆమెకు జ్ఞాపకశక్తి వచ్చి అతడు, ఆమె, ఏకంకాగల సంఘటనలు సంభవిస్తాయి.

'రాన్‌డామ్ హార్వెస్ట్'లో కథానాయకుని మతి చలిస్తే, యిందులో నాయిక మతి చలించింది. మిగిలిన ధోరణి అంతా ఆ చిత్రంలాగే ఉంది.

మొదటి సగం మంచి హుషారుగా నడిచింది. అదే రెండవ సగంలో కూడా కొనసాగివుంటే చిత్రం మహాద్భుతమైన సుఖాంత చిత్రంగా రూపొందివుండేది. దర్శకుడు ద్వితీయార్ధంలో సన్నివేశాలను గంభీరంగా చిత్రీకరించాడు.

రాజ్ కుమార్‌గా రాజకపూర్ నటన బాగుంది. ఇటువంటి పాత్రలు ఆయనకు కొట్టిన పిండి కనక ఆయన మిత్రుడుగా ఆఘా చిత్రం పొడుగున సున్నితమైన హాస్యం అందించాడు.

రేఖగాను, చాంద్ గాను సాధన చక్కగా నటించింది. కె. ఎన్. సింగ్, రాజ్ మెహరా, వృద్ధుల మున్నగువారు తమ పాత్రలకు న్యాయం చేశారు.

కల్యాణ్ జీ, ఆనంద్‌జీల సంగీతం మొత్తం మీద ఆకర్షణీయంగా వుందని చెప్పవచ్చు. 'హంసే ఆజకే ప్యార్ కియా కిత్నా' అనేపాట హిట్ కావచ్చు.

చిత్రంలోని కొన్ని అసంబద్ధ సన్నివేశాలను అంతగా పట్టించుకోనవసరం లేకుంటే రాజకపూర్ నటనకోసం ఆఘా హాస్యం కోసం సాధన అందచందాల కోసం తప్పక చూడతగ్గ చిత్రం.

వి. ఎస్. ఎస్. ఫిలిమ్సువారు విడుదల చేసిన ఈ చిత్రం యిప్పుడు విజయవాడలోని విజయా టాకీస్‌లో ప్రదర్శింపబడుతూవుంది.

హిందీ చిత్రాలు

వాడియా మూవీటోన్‌వారి తొలి వర్ణచిత్రం 'తస్వీర్'లో ఫిరోజ్ ఖాన్, కల్పన ప్రధానభూమికలు నిర్వహిస్తున్నారు. ఈ చిత్రం షూటింగ్ ఫిబ్రవరి ఆయిదవతేదీని బొంబాయి బసంత్ స్టుడియోలో ప్రారంభమైంది.

జె. బి. హెచ్. వాడియా డైరెక్టు చేస్తున్న ఈ చిత్రంలో రాజ్ మెహరా, లలితాపవార్, రాజేంద్రనాథ్, సజ్జన్, సబీనా, నజీర్‌హుస్సేన్‌లు కూడా పాల్గొంటున్నారు. శ్రీ సి. రామచంద్ర సంగీతదర్శకుడు. డి. ఎన్. మధుక్ మాటలు, పాటలు వ్రాశారు. ఈ చిత్రానికి సంబంధించిన పెక్కు సన్నివేశాల షూటింగ్ కులూలోయలో జరుగుతుంటాయి.

•

గీతాంజలిపిక్చర్స్‌వారు తమ 'కోహినూర్' చిత్రాన్ని జూన్‌లో లండన్‌లోను ఆతర్వాత న్యూయార్క్, వాషింగ్టన్, బ్రిటిష్‌గయానాలలోను ప్రదర్శించబోతున్నారు. వహీదారహమాన్, బిశ్వజిత్‌లు ప్రధానభూమికలు నిర్వహించిన చిత్రమిది.

•

బృందావన్ పిక్చర్స్‌వారి 'కై సేకహూం' చిత్ర నిర్మాణం తుదిఘట్టాలలోవుంది. నందా, పృథ్విరాజ్, రహమాన్, మన్‌మోహన్‌కృష్ణ మున్నగువారు నటిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ ఆత్మారాం డైరెక్టు చేస్తున్నారు. శ్రీ వి. ఆర్. కె. మూర్తి ఛాయాగ్రహణ దర్శకుడు. శ్రీ ఎస్. డి. బర్మన్ సంగీత దర్శకుడు.

•

అశోక్‌కుమార్, భరత్‌భూషణ్, బి. సరోజాదేవి, చంద్రశేఖర్ మున్నగువారు ప్రధాన భూమికలు నిర్వహిస్తున్న 'దూజ్ కా చాంద్' చిత్రంలో పెక్కుసన్నివేశాలు గత 15 రోజులలోను అందేరీలోని ఫిల్మాలయాస్టుడియోలోను, బొట్‌డోర్స్‌లోను చిత్రీకరించబడ్డాయి. ఈ చిత్రాన్ని శ్రీ నితిన్‌బోస్ డైరెక్టుచేస్తున్నారు. శ్రీ భరత్‌భూషణే దర్శకుడు.

తెలుగు చిత్రాలు

శ్రీ ఆర్. ఆర్. పిక్చర్స్‌వారు తమిళంలో లోగడ నిర్మించిన 'పెరియయిడత్తు పెణ్' చిత్రాన్ని అనుసరించి తెలుగులో శ్రీ ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, నాగభూషణం, వాసంతి మున్నగువారితో ఒక చిత్రం నిర్మిస్తున్నారు.

ఆచార్య ఆత్రేయ మాటలు, శ్రీ దాశరథి, ఆత్రేయ పాటలు వ్రాస్తున్నారు. శ్రీ విశ్వనాథన్ రామమూర్తి సంగీత దర్శకులు. దర్శకుడు శ్రీ బి. ఎస్. మూర్తి.

•

రఘురాంపిక్చర్స్‌వారి 'కలవారి కోడలు' చిత్రం మార్చిలో విడుదలకానుంది.

ఈ చిత్రంలో శ్రీ ఎన్. టి. రామారావు, గీతాంజలి, గిరిజ, కృష్ణకుమారి, రమణారెడ్డి, చలం, ప్రభాకరరెడ్డి, పద్మనాభం మున్నగువారు నటించిన ఈ చిత్రానికి మాటలు శ్రీ వార్ష చిరంజీవి, పాటలు శ్రీ చిరంజీవి, ఆరుద్ర, నారాయణరెడ్డి, కొసరాజు వ్రాశారు. శ్రీ చలపతి రావు సంగీత దర్శకుడు. దర్శకుడు శ్రీ కె. హేమాంబరధరరావు.

•

కృష్ణకుమారి, రాజశ్రీ, జి. వరలక్ష్మి, అమరనాథ్, నాగభూషణం మున్నగువారితో జేపీ చిత్రాలయ అనేకోత్తమవంశ 'లక్ష్మీనారాయణ' అనేచిత్రం నిర్మిస్తున్నది. శ్రీరాజశ్రీ మాటలు, పాటలు వ్రాశారు. శ్రీ బాబూరావు సంగీత దర్శకుడు. శ్రీ మానాపురం అప్పారావుదర్శకుడు.

•

విశ్వశాంతివారు 'మారని మనసులు' చిత్రం నిర్మిస్తున్నారు. పద్మినీ ప్రియదర్శిని, దేవిక, కల్యాణకుమార్, నంబియార్లు నటించిన ఈ చిత్రానికి శ్రీధర్ దర్శకుడు. ముద్దిపట్లనూరి మాటలు, పద్మాది పాటలు రచించారు.

•

విఠల్ ప్రొడక్షన్స్‌వారి 'ఏడుగ్రహాల మహిమ' పూర్తికావచ్చింది. కాంతారావు, రాజనాల, గీతాంజలి, వాసంతి మున్నగువారు నటిస్తున్న చిత్రంయిది.

•

ఎన్. టి. రామారావు, గుమ్మడి, రమణారెడ్డి, సావిత్రి, దేవిక, రాజశ్రీ, జానకి, సూర్యకాంతం మున్నగువారితో శ్రీఫిలింస్‌వారు 'భక్తి లక్ష్మి' అనేచిత్రం నిర్మిస్తున్నారు. మహారథి మాటలు వ్రాశారు. ఏ. ఎం. రాజా సంగీత దర్శకుడు.

•

దేవిక, విజయలక్ష్మి, లీలావతి, హరనాథ్, బాలాజీ, జెమినీగణేశ్ మున్నగువారితో కనకలక్ష్మి వారు 'మాస్టారమ్మాయ్' అనేచిత్రం తయారు చేస్తున్నారు.

•

కాంతారావు, చలం, రేలంగి, కృష్ణకుమారి, గిరిజ, మున్నగువారితో శ్రీ సరస్వతీ మూవీస్ అండ్ శ్రీ వెంకటేశ్వరా పిలిమ్సువారు నిర్మిస్తున్న 'సింహాచల క్షేత్ర మహిమ' చిత్రం త్వరలో విడుదల కానుంది.

•

శ్రీ కె. హేమాంబరధరరావు దర్శకత్వం వహించిన 'కలవారి కోడలు' చిత్రం కూడా త్వరలో విడుదల కానున్నది. ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, గిరిజ, గీతాంజలి, మున్నగువారు నటించిన చిత్రమిది.

•

అనురూపావారు 'పల్నాటి వీరకథను' చిత్రంగా తీయనున్నారు. శ్రీమతి భానుమతి కథానాయిక, రచన శ్రీ సదాశివబ్రహ్మం.

•

శ్రీ ఎన్. టి. రామారావు, కాంతారావు, గుమ్మడి, రమణారెడ్డి, రాజశ్రీ మున్నగువారితో చందమామ ఫిలింస్ వారు 'దొరికితే దొంగలు' అనే చిత్రం నిర్మిస్తున్నారు. పి. సుబ్రహ్మణ్యం దర్శకుడు.

"బంగారు తిమ్మరాజు" చిత్రంలో శ్రీ కాంతారావు

"డాక్టర్ చక్రవర్తి" చిత్రంలో జగ్గయ్య, నాగేశ్వరరావు

చిత్రసమీక్ష:

షికారి

నిర్మాణం: ఈగల్ ఫిలిమ్సు.
నిర్మాత: శ్రీ ఎఫ్. సి. మెహరా
దర్శకుడు: శ్రీ మహమ్మద్ హుస్సేన్
స్క్రీన్ ప్లే, మాటలు: శ్రీ బ్రజేంద్ర గౌర్
కథ: శ్రీ సురిందర్ మెహరా
పాటలు: శ్రీ ఫరూక్ కైసర్, క్వామర్ జలాలాబాదీ.
ఛాయాగ్రహణం: శ్రీ కె. రమణలాల్, ఎవల్ అంజిరియా
సంగీతం: శ్రీ జి. ఎస్. కోహ్లి
నటీనటులు: రాగిణి, అజిత్, హెలెన్, కె. ఎన్. సింగ్, మదన్‌పూరీ, రణధీర్, టున్‌టున్, కమల్ మెహరా, మధుమతి, రాణి మున్నగువారు.

వైజ్ఞానికశాస్త్రం మానవాభ్యుదయానికా, వినాశానికా అన్నదే ప్రపంచం ఈనాడు ఎదుర్కొంటున్న ప్రథమ సమస్య. అగ్రరాజ్యాలు అటం బాంబు, హైడ్రోజన్‌బాంబు, రాకెట్లు తయారు చేస్తున్నది యింకా భీషణ మారణాస్త్రం నిర్మాణానికి పోటీ పడుతున్నది శాంతిస్థాపనకేనా? లేక మరింత కల్లోలపర్చడానికా?

ఉన్మాదియైన ఒక వైజ్ఞానిక శాస్త్రవేత్త దక్షిణ భారతదేశం అరణ్యాలలో ఒక పరిశోధనాలయం ఏర్పాటుచేసి, ఒక మలయన్ గొరిల్లాను 20 అడుగుల భీషణ రాకాసిగా రూపొందిస్తాడు. దానిపేరు ఒటాంగ్.

చిత్రం సర్కస్ దృశ్యాలతో ప్రారంభం అవుతుంది. ఆసర్కస్‌కు పోటీగా ఒక బస్ షో వస్తుంది. విశేష మందరిమణుల నృత్యం, ఆ ప్రదర్శనలో ప్రధానాకర్షణ. దీనివల్ల సర్కస్ రాబడి తగ్గుతుంది. అందుకోసం వారు 'ఒటాంగ్' ను గొనివస్తే రాబడి హెచ్చుగలదన్న ఆశతో మలబార్‌కు బయలుదేరుతారు.

సర్కస్ యజమానికి ఒక భాగస్వామి ఉంటాడు. (మదన్ పూరి) యజమాని కుమార్తె రీటాను (రాగిణి), అతడు ప్రేమిస్తూ ఉంటాడు. అతడు హఠాత్తుగా కథోచితంగా 'విలన్' గా మారిపోతాడు.

యజమాని కుమార్తె నీటిలో కొట్టుకుపోతూ ఉండగా ఒక మృగయావినోది (అజిత్) కాపాడతాడు. ఆ ఇద్దరిమధ్య ప్రథమ సందర్శనంలోనే ప్రణయోదయం మవుతుంది. ఒటాంగ్ కథానాయికను ఎత్తుకుని పోతుంది. మృగయావినోది అజిత్‌బాబు (అజిత్) తన మిత్రునితోను, అనుచరులతోను కలిసి వెదుకుతూ, ఆ పిచ్చి సైంటిస్టుతో (కె. ఎన్. సింగ్) తారసపడతారు.

ఆ సైంటిస్టును విలన్‌గా మధ్యలో మారిన మేనేజరును తుదకు ఒటాంగ్ గొరిల్లాను పరిమార్చి అజిత్ రీటాను పరిగ్రహించడంతో "ది ఎండ్" సాక్షాత్కరిస్తుంది తెరమీద.

ఈ చిత్రంలో ప్రధానాకర్షణ రమణలాల్, ఎవల్ అంజిరియాల వర్ణ ఛాయాగ్రహణం రెండవ ఆకర్షణ మలబార్ లోని సుందరమైన ప్రకృతి దృశ్యాలు మూడవది రాణి, మధుమతి, రాగిణి, హెలెన్‌ల నృత్యాలు. ఇవిగాక జనసామాన్యానికి హుషారు కలిగించే ముష్టియుద్ధాలు, తుపాకి కాల్పులు వగైరా చాలా వున్నాయి.

ప్రణయ దృశ్యాలలోకంటె కొట్లాట దృశ్యాలలో అజిత్ మంచి హుషారుగా నటించాడు. రాగిణి కథానాయికగా ఫర్వాలే దనిపించింది. బాగా నాట్యం చేసింది. కమల్ మెహరా అందించిన హాస్యం సున్నితంగా లేదు. మొత్తం మీద జనసామాన్యాన్ని ఆకర్షించగల ఈ చిత్రం నిర్మాతలకు డబ్బు బాగా సంపాదించి పెడుతుంది.

వెరైటీవారు విడుదల చేసిన ఈ చిత్రం యిప్పుడు విజయవాడలోని శేష్ మహల్‌లో ప్రదర్శించబడుతూ వుంది.

—రాధాకృష్ణ

విజయా టాకీస్‌లో 'ఢిల్లీ కథ'

మార్చి మొదటితేదీ ఆదివారం ఉదయం విజయవాడలోని విజయాటాకీస్‌లో 'ఢిల్లీ కథ' పిల్లల చిత్రం ప్రదర్శించబడింది.

కీర్తిశేషులైన మాజీ రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ బాల బాలికలకు ఢిల్లీ కథను చెప్పిన చిత్రం యిది. శ్రీ కేదార్‌శర్మ స్క్రిప్టు వ్రాశారు.

శ్రీరాజేంద్రకుమార్ దర్శకత్వంవహించారు.

వాసన్‌కు రాజ్యసభ సభ్యత్వం

ఫిలిం ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మాజీ అధ్యక్షుడు జెమినీ అధినేత శ్రీ ఎస్. ఎస్. వాసన్ రాజ్యసభ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

తిరుప్పావై

శ్రీ విల్లిపుత్తూరునందు అవతరించినటువంటి శ్రీ ఆండాళ్ పాడిన పాశురములకే "తిరుప్పావై" అని పేరు. "తిరు" అనగా సంపద్యుక్తమగు, పావై అనగా వ్రతము అని అర్థము. దేశము క్షామముచేత పీడింపబడుచుండ, వర్షముపడి, సౌభాగ్యవంతముగ నుండవలయునని కాత్యాయని వ్రతమును గోపికలు జరుపుచుండ, వారితోకలిసి ఆండాళును ఈవ్రతమునొనర్చెను. ఇదియే తిరుప్పావైకు మూలము. ఇట్లేవేరొకపేరును తిరుప్పావైకుగలదు. "తిరు" సంపద్యుక్తమగు "పావై" గండారపుబొమ్మవలె పరమ రమణీయమైన అలనామణి అను అర్థముకూడా వుండుటచే ఈ ప్రబంధమును ప్రసాదించినటువంటి పరమవిలక్షణురాలును, పరమపురుషునికి వల్లభియు, మనకువిరుపాధిక జననియునగు శ్రీ గోదాదేవికిని "తిరుప్పావై" అను పేరు కలిగినది. ఇదియునుగాక ఒక్కొక్కపాశురమునకుచివర "ఏలోర్ ఎమ్బావాయ్" అని పావై శబ్దము వచ్చు చుండుటచే దానికి "తిరు" చేర్చి ఈ ప్రబంధమునకు "తిరుప్పావై" అను వ్యవహారము పెద్దలు కలిగించిరనియు చెప్పుచున్నారు.

శ్రీ తిరుప్పావై దివ్య ప్రబంధము—మృదు మధుర, మంజుల, మంగళ తమంబగు ద్రావిడ భాషామయమైన ఉత్తమోత్తమ గ్రంథము. ఇదివేదములకెల్ల బీజభూతమై, స్మృతేతిహాసపురాణశాస్త్రములకు నాయకమణియై వుండుటయేగాక, లోకోత్తర చమత్కారజనకమగు వస్త్వలంకారరస పరిపోషక గుణరీతి వృత్త్యాది కావ్యగుణ భూషితమగు, ఉత్తమోత్తమమైన ధ్వనికావ్యము. ప్రత్యక్షరమందును, విశిష్టమగు రసభావములను స్ఫురించు చున్నందున, శ్రవణ మాత్రమునవే ఎట్టివారల హృదయములనైన ద్రవింపజేయుచున్న పరమసంమ్మోహనాస్త్రమీ దివ్యప్రబంధము. ఇందుండుస్వాపదేశార్థములు వర్ణనాతీతములు.

దక్షిణ భారతదేశమున పాండ్యదేశమందలి దివ్యదేశములలో ప్రసిద్ధిగాంచిన శ్రీ శ్రీవిల్లిపుత్తూరు అనునొక గ్రామముగలదు. ఆ గ్రామమందలి ఒక వైష్ణవ భక్తుడు విష్ణుచిత్తుడనియు, పెరియాళ్వార్ అనియు పిలువబడుచుండెను. ఇతడు బాల్యమునుండి విశిష్ట విద్యాసంపన్నుడు కాకపోయిననూ, సకల జగత్కారకుడైన శ్రీమన్నారాయణుని యందును తద్భక్తులందును, అధికభక్తి కలవాడగుటచేవృద్ధాశ్రమమందున వటపత్రశాయిస్వామి కుపాసించుచు నానావిధ పుష్పవృక్షములతో గూడిన యొక పుష్పోద్యానమును పెంచి, నిత్యమాదేవునికి తులసీ పుష్పమాలికలు గిట్టి మాలాకారునివలె సమర్పించు చుండెడివాడు.

పూర్వోత్తర చరిత్రగల విష్ణుచిత్తుడు పాండ్యరాజసభలో జయముపొంది వచ్చిన మరికొంత కాలమునకు ఆళ్వారుల వందనవనమునందు తులసీ వృక్షముక్రింద శ్రీ ఆండాళ్‌ను కనుగొనిరి విష్ణుచిత్తు డామెనుజూచి ప్రమోదభరితాంతరంగుడై యా బిడ్డ నింటికి గొనిపోయి పెంచుమని భార్య చేతి కిచ్చినాడు. ఆమెకు "గోదాదేవి" అని పేరుపెట్టెను.

చిన్న చిన్న నాటనుండియు ఆమెకు భగవద్భక్తి మెండుగ నుండెను. తనతండ్రి వటపత్రశాయికొరకు అమర్చిపెట్టిన కుసుమ మాలికలను మొదట తానొకపరి తన కొప్పుపై ధరించి బావిలో తన సౌందర్యమును చూచుకొని, తిరిగి ఆ పూల దండలను ఎప్పటి ఏలె తండ్రికి తెలియకుండ పూల సజ్జలో నుంచు చుండెను. వాదవు నికిగాను కట్టిన పుష్పహారములను ముందు తను ధరించి పిదప స్వామి కొసంగినందున "చూడి కొడుత్త నాచ్చియార్" అనియు పేరుగలదు. ఇట్లనేక దినములు జరుగగా ఒకనాడామె మాలికను కొప్పున చుట్టుకొనుట జనకుని కంటబడెను. అతిడామెను గని మిగుల చింతించి వృదువుగా మందలించెను.

వేరొక పుష్పములను స్వామికి సమర్పించగా ఆ దినమురాత్రి అతనికి స్వప్నమున సాక్షాత్కరించి స్వామిఇట్లు చెప్పెను. "ఓయీ ఆమెయొప్పురో నీ వెరుగనివాడ వగుటచే నిట్లొనర్చితివి. ఆమె లోకరక్షణార్థమై ఈ భూమియందిట్టి రూపముతో నవతరించిన లక్ష్మి. నీ భాగ్యవశమున నీకు లభించెను. ఇకనుండి నీవు కట్టు మాలికలను మొదటనామె కొప్పు నలంకరించి పిమ్మటనాకొసగుము. ఆమె దాల్చిన మాలికయే నాకు ప్రీతి" అప్పటినుండి విష్ణుచిత్తుడామెను దేవతామణిగా చూడ దొడగెను.

గోదాదేవి యవ్వనవతియై గోపికవలె కృష్ణునియందు అత్యంత అనురాగము బూని, గోపాంగనలు కాత్యాయని వ్రతము నాచరించిరని విని, యామెయు వారి ననుసరించి ధనుర్మాసములో ముప్పదిరోజులు వేకువజామునలేచి తోటి బాలికలతో స్నానముచేసి స్వామిని వివిధ పుష్పములతో సేవించుచు దినమునకొక్క గాథను (పాశురమును) ద్రావిడభాషలో రచించి స్వామి సన్నిధిని విన్నవించుచు వ్రతముచేసెను. ఈమెకు విష్ణుమూర్తియందు ప్రేమ కలదని తెలుసుకొని విష్ణుచిత్తుడు శ్రీరంగనాథుడు యుంగీకరించునాయని మిగుల చింతించుచుండెను. ఒక్కనాడు స్వామి విష్ణుచిత్తుని కలయందుకనిపించి శ్రీరంగమునకు తీసుకొనిరమ్ము, నీపుత్రికనువేను పాణిగ్రహణము చేసుకొనెదననిచెప్పెను. అంతట శ్రీరంగమునకు గోదాదేవిని తీసుకొనిపోవ అచటనామె రంగనాథునిచేపట్టినది. ఈ వ్రతము ధనుస్సంక్రాంతిమొదలు, మకరసంక్రాంతి వరకు చేసెదరు. ఈ వ్రత ఫలము వర్ణనాతీతము. దానములన్నింటి కంటెను, వ్రతములన్నింటి కంటెను యజ్ఞాది సమస్త కర్మల కంటెను, శ్రీ ధనుర్మాసవ్రతము శ్రేష్ఠతమమై సకల శుభకరమైనదనియు చెప్పుదురు. ఈ వ్రతము వియయములో నొకమాసము చేయవలెను. గోదాదేవినే రచింపబడిన పాశురములు ఈ తిరుప్పావై గ్రంథములో కలవు. ఈ తిరుప్పావై యందు ముప్పదిపాశురములు గలవు.

— ఎన్. లీల
విజయవాడ 2.

"ఈసారి చైనావాళ్లు వస్తే మేము రెడీ!"

వీరపనేని రామకృష్ణ, వీరపనేని విజయగోపాల్

బాలవినోదం

గిన్నోరీ రాణి

భారతదేశం శాంతిసభిలషించేదేశము. పూర్వం నుండి ఆదేశం సర్వప్రపంచానికి సత్యాహింసా సిద్ధాంతాలద్వారా శాంతి నుపదేశించింది. కాని సమయ మాసన్నమయినపుడు శత్రువునకు తగిన రీతిగ బుద్ధి చెప్పుటలో మనవీరులు వెనుకాడలేదు. ఈభావం నేటికీ మనదేశంలోని ప్రతిఅణువునా వ్యాపించి యుంది. గిన్నోరీరాణి శూరత్వం కూడా ఈ వీర పూలమాలలోని ఒక పుష్పమే.

ఢిల్లీని రాజధానిగ, భారతదేశాన్ని తమ దేశంగానే భావించి సర్వతోముఖంగా పరిపాలనగావించిన మొగలాయి సామ్రాజ్యము విచ్ఛిన్నమవుతున్న రోజులవి. పెక్కురు స్వతంత్ర రాజ్యాలను స్థాపించుకున్నారు. మధ్యప్రదేశ్‌లోని గిన్నోరీ కూడ ఒక చిన్నరాజ్యము. స్వాతంత్ర్యానికై తమ సర్వస్వాన్ని ఒడ్డుటకు పెద్దరాజ్యాలేకాక చిన్న రాజ్యాలుకూడ సిద్ధపడగలవు. గిన్నోరీకూడ తన స్వతంత్ర రక్షణకు సర్వస్వాన్ని బలి ఇచ్చింది.

స్వతంత్రులైన చిన్నరాజులు, సామ్రాజ్య వంతరించుటచే విజృంభించారు. చాంద్‌ఖా ఇటువంటివారిలోనివాడే. ఇతని దగ్గర పెద్దసైన్యం కలదు. ఇతనికి తమ పొరుగుదేశమైన గిన్నోరిని స్వాధీనపరచుకోవలెననే ఉద్దేశ్యంతో దానిపై దాడినల్పాడు.

గిన్నోరీ రాజు, వీరులైన తన సైనికులతో యుద్ధమైదానానికి వచ్చారు. వీరులైన గిన్నోరీ వారి అప్రతిమాన సాహసోపేత యుద్ధనైపుణ్యాన్ని చూచి చాంద్‌ఖా సైనికులు లేకపాలై తయారైపోయారు. కాని అవకాశం చూచుకొని వారు గిన్నోరీరాజును సంహరించారు. మిగిలిన గిన్నోరీ వీరులు వెనుదిరిగి వివారమనప్పుడైన ఈ విషయాన్ని తమరాణి కెరిగించారు.

గిన్నోరీరాణి భర్త మరణవార్తవిని దుఃఖసముద్రములో మునిగిపోయింది. పతిసహగమనం అవులలో వున్న రోజులవి. కాని తనపతి మరణ కారకుడగు చాంద్‌ఖామరణముచూచికాని తానుమరణించనని ప్రతిజ్ఞ బూనింది. వెంటనేతనసైనికులను ప్రోగుచేసికొని ఖాతో వీరోచితంగా పోరాడి అపజయాన్నిపొందింది. గిన్నోరీకోటనుకూడ రక్షించుకోలేకపోయింది.

గిన్నోరీరాణి తనసైన్యాలను తీసుకొని తమకున్న దుర్గాలలో దాగుకొనుచు ఖా సైనికులతో యుద్ధం కావిస్తూనేవున్నది. గిన్నోరీరాణి బతికున్నంతకాలం పొరుగుదేశంగా ఖాతనరాజ్యాన్ని సుస్థిరంగా, సురక్షితంగా ఉంచనీయదని భావించుకొని, ఆమెను వెంటాడి ఆమె ఆక్రమించుకున్న దుర్గాలన్నిటిని వశపరచుకోవటం మొదలెట్టాడు.

గిన్నోరీరాణి తుదకు కడపటి దుర్గముగల నర్మదానది తీరానికి చేరింది. వారు ఆదుర్గములో నివసిస్తూవుండటం తెలుసుకొని ఖాన్ ఆమెను యుద్ధానికి ఆహ్వానించెను. గిన్నోరీరాణి తన పతిమరణానికి తగిన బదులు తీర్చుకొనుటకు ఇదియే చిట్టచివరి అవకాశంగా భావించి, బాగా యోచించినతరువాత ఖానుకు ఒక జాబు వ్రాసి పంపింది.

"వీరుడగు చాంద్‌ఖాకు, మీరు గొప్ప వీరులని, మీ వీరత్వము చూచిన నేను గ్రహించితిని. అట్టి వీరునకు భార్యగావలెనని నాకు కోర్కెగలదు.

ఇట్లు,
గిన్నోరీరాణి"

ఉత్తరాన్ని చదువుకొన్న చాంద్‌ఖాకు సంతోషమధికమయ్యెను. ఇప్పుడు వీరులైన గిన్నోరీ ప్రజలు నివసించు సామ్రాజ్యమేకాక, నేడు నాకు గిన్నోరీ రాణి నా 'బీ బీ' కానున్నది అని సంతోషంతో ఉప్పొంగిపోయి తన అంగీకార సూచకాన్ని రాణికి తెల్పి, సైనికులను యుద్ధ సన్నాహాలమాని, వివాహ సన్నాహాలు కావింప వలసిందని ఆజ్ఞాపించాడు.

రాణి మరణ తప్ప హిందూ వివాహ పద్ధతి నకల మంగళకరమైనదనియు వివాహానికి వచ్చునపుడు ఈ జాబుతో పంపిన వస్త్రములనే ధరించి రావలయునని ప్రత్యుత్తరంవ్రాసి, కొన్ని వస్త్రాలనిచ్చి పంపింది.

నర్మదానదీ తీరానగల గిన్నోరీరాణీ దుర్గములో వివాహ ప్రయత్నాలు వైభవంగా జరుగుతున్నాయి. వలువైపుల పందిళ్లు కళకళలాడుతూ శోభాయమానంగా వున్నవి. చాంద్‌ఖా, రాణిపంపిన పెండ్లి వస్త్రాలనుధరించి, మధురమైన సన్నాయి వాయిద్యములతో ఆ దుర్గములో అడుగుపెట్టాడు. గిన్నోరీరాణి కూడ పెండ్లికుమార్తె వస్త్రములు ధరించి ఖాకు ఎదురుగ వచ్చి నిలబడింది.

ఖా, రాణి ఒకరి నొకరు పలకరించుకొన్నారు. ఇంతలో ఖాకు అమితంగా దాహం అగుటచే మంచి నీరు అడిగాడు. గిన్నోరీరాణి బంగారు గిన్నెలో పర్చుతుపోసి ఇచ్చింది. కాని ఖాకు దాహం తగ్గలేదు. బాధ ఎక్కువైంది. కట్టుకున్న వస్త్రాలు చింపిపారవేశాడు.

గిన్నోరీరాణి ఇదంతా చూచి మిక్కిలి రౌద్రరూపం ధరించింది.

"దుర్మార్గుడా! భగవంతునితలచుకో. నీ ఆయువు నిముసంలో నిర్మలమైన గాలిలో కలసిపోతాయి. ఈవస్త్రాలు స్వచ్ఛమైనవని తలంచి ధరించావా! నీవవ్యాయంగా గిన్నోరీ రాజ్యాన్నేనంపించినందుకు మేమిద్దరం ఒకటేకాక, గిన్నోరీరాణికూడ లభిస్తుందనే ఆశతో, గర్వంతో ముందు వెనుకలాలోచించకుండా ఈ వస్త్రాలను ధరించినందుకు నీకు తగిన ప్రాయశ్చిత్తమేజరిగింది. నేను పంపిన ఈ విషవస్త్రాలను ధరించుటచేతే నీ ప్రాణాలు పోటానికి సిద్ధంగావున్నాయి. దేవుడిని..." అని గిన్నోరీరాణి భయంకరంగా పల్కినపల్కులవలన మోసాన్ని గ్రహించిన ఖా పెద్దగా అరవసాగాడు. వెంటనే ఖా సైనికులు ఆయుధాలతో పైకివచ్చారు. అప్పటికే గిన్నోరీరాణి తన ప్రతిజ్ఞను నెరవేర్చుకొని స్వచ్ఛమైన, నిర్మలమైన నర్మదానదిలో కలసిపోయింది. తోడుగవచ్చిన రాణిదాసీలు దుర్గంలో పరచిన తుపాకీ మందుకు నిప్పంటించారు. జ్వాలలు ఆకాశాన్నంటుకొన్నాయి. అందులో ఖా తన సైనికులతో సహా మరణించాడు. ఆ మంటలలోనే గిన్నోరీరాణి దాసీలు ఆత్మార్పణం గావించుకొన్నారు.

ఎన్ని అపజయాలు సంభవించినా వాటినన్నింటిని ఎదుర్కొని, తన ప్రతిజ్ఞను నెరవేర్చుకొనుటయేగాక, తనకుగల ప్రతీకార వాంఛను స్వదేశ రక్షణాభావనను చాటుకొనిన వీరనారి గిన్నోరీరాణి చిరస్మరణీయురాలు.

(హిందీ నాటక ఆధారంగా)

—"మధు" అమరావతి

అంత ఆలోచన దేన్నిగురించో...

కె. వి. జయలక్ష్మి, విజయవాడ.

"లయ విన్యాసం" చిత్రకారుడు: వి. యోగనాథ్, విజయవాడ-2.

సుభాషితాలు

జ్ఞానముకంటెను గురుభక్తి యధికము.

ధనసద్భక్తులకు జాతి, విద్యా రూపకుల ధన క్రియాది భేదములులేవు ఏలనన వారందరు భగవంతుని స్వజనులు.

చెడు సాంగత్యములను అన్ని విధముల విడువుము.

విజయవాడ చేనేత వస్త్రోత్పత్తి ఉత్సవ సందర్భంగా భరతనాట్య ప్రదర్శనచే ప్రేక్షకుల మన్ననలు పొందిన వి. గద్దం సౌభాగ్యవాణి, విజయవాడ.

ప్రపంచపు వింతలు

గడియారపుముల్లులు తిరుగుతుండె వున్నట్లు కాలచక్రమూ తిరుగుతునే వుంటుంది. ఎంత వేగంగా సాగిపోతున్నదో, అంతకురెట్టింపు వేగంతో మానవుడు శాస్త్రీయంగా అభివృద్ధి చెందుతున్నాడు. క్రొత్త విషయాలను కనిపెట్టాలన్న కాంక్ష ఎక్కువైంది. మానవునిలోని శక్తి కూడా విజృంభించింది.

వీటి ఫలితంగా కొత్త కొత్త వస్తువులు వెలుగులోకి రావటం ప్రారంభించాయి. పాతవాటిని రోతగా ఎంచినవారంతా యీ క్రొత్తదనాన్ని అనుభవించి ఆస్వాదించటానికి ఎగబడుతున్నారు. ప్రపంచపు వింతలలోకూడా పాత క్రొత్తలు సించాయి. రెండువేల సంవత్సరాలక్రితం ఏడు వింతలను రూపుమాపి మరొక ఏడింటిని పేర్కొన్నారు. వీటినే యీనాడు "సెవెన్ వండర్స్ ఆఫ్ ది వరల్డ్" అని అంటారు.

మొదటిది రోమ్ నగరపు "కలోసియం". క్రీస్తుశకం 80 సంవత్సరపు ప్రాంతంలో ఈ దేశానికి ముఖ్య పట్టణమైన రోమ్ నగరము మూడు అంతస్థుల భవనాన్నొకదానిని నిర్మించారు. అది 615 అడుగుల పొడుగున 160 అడుగుల ఎత్తున వుండేది. నగరంలో గొప్ప గొప్ప పుత్సవాలు, సభలు, సమావేశాలు ఇక్కడే జరుగుతూ ఉండేవి. అక్కడ 50 వేల మంది ప్రజలు కూర్చొనటానికి వీలున్నది.

"చైనా గోడ" అనేపేరు వినేవుంటారు. ఇది కూడా ప్రపంచపు వింతలలో ఒకటి. శత్రువులనుండి రక్షించుకొనేందుకు క్రీస్తుపూర్వం 210లో నిర్మించారు. ఇది 1400 మైళ్ల పొడవు, 13 అడుగుల వెడల్పు, 20 అడుగుల ఎత్తు కలిగివుండేది. ఆకోటను చూచి సైనికులు భయపడి వెనక్కు వెళ్ళిపోతూ వుంటారు.

ఈజిప్టు దేశంలో "అలెగ్జాండ్రియా" నగరంలో పిరమిడ్లుకూడా ప్రపంచపు వింతలలో ఒక అంశంగా ప్రసిద్ధి కెక్కాయి.

ఇంగ్లాండుదేశంలో మరొక వింత వున్నది. హాక్ ప్రదేశంలో అవి గుండ్రని ఆకారంలో నిలకంగా ఏర్పడినవి. అవి చాలా అందంగా వుండేవి. వాటినే ఇంగ్లీషులో "స్టోన్ హెంజ్" అని పిలుస్తారు.

నేటి ప్రపంచవింతలలోఐదవది "పీసాబురుజు". ఇటలీ దేశంలో పీసాఅనే పట్టణంలో దీనిని నిర్మించారు. క్రీస్తుశకం 1174లో నిర్మించిన యీబురుజుకు ఎనిమిది అంతస్తులు వున్నాయి. ఇది గుండ్రని ఆకారంలో నేటికీ చెక్కు చెదరకుండా వున్నది. దీనిఎత్తు 180 అడుగులు. కాని 16 అడుగులవరకు వంగి ఉండవల్ల ఇది ఒక ప్రపంచవింతగా పేరుపొందింది. వంపుతిరిగినా భూమ్యాకర్షణ శక్తికి లోనైపడిపోవటానికి గురికాక పోవటమే ఇక్కడి వింత.

ఆరవప్రపంచవింత "సోపియా మసీదు". టర్కీ దేశంలో కాన్‌స్టాంటినోపిల్ అనే నగరంలో రోమ్ రాజ్యాధికారులు దీనిని ఒక దేవాలయంగా పూర్వం నిర్మించారు. అందులో ఎందరో దేవతలనువుంచి ఆరాధిస్తుండేవారు.

ఆ దేవాలయంలో వున్న సౌందర్యం ప్రజలకేకాక రాజులనుకూడా ఆశ్చర్యంలో ముంచివేసింది. ఆతరువాత కొంతకాలానికి టర్కీవారు అవనగరాన్ని ఆక్రమించుకొని యీ దేవాలయాన్ని మసీదుగా మార్చారు.

నాంకిన్ పట్టణములోవున్న "పింగాణిబురుజు" ప్రపంచ వింతలలోఒకటి. క్రీస్తుశకం 1413లో అప్పటి చైనా చక్రవర్తి యీపట్టణంలో తన తల్లి స్మారక చిహ్నంగాను, ఆమె శీలసూచనగాను తొమ్మిది అంతస్థుల భవనాన్నినిర్మించాడు. రెండు వందల అడుగుల ఎత్తున ఆ గోడలనిండా పచ్చని పింగాణి పలకలమర్చించారు. ఈభవనానికి ప్రపంచఖ్యాతి లభించిందని మనకు చరిత్ర తెలుపుతున్నది. ఘనంగా చైనాలో యీభవనంపట్ల ప్రజలు మంతా, భక్తి శ్రద్ధలతో వెలుగుతూ వుంటారు.

మహమ్మదీయ యుగంలో భారతదేశంలో నిర్మింపబడిన "తాజ్‌మహల్"ను సైతం మరొక ప్రపంచపు వింతగా గుర్తించాలని కొందరు నిశ్చయించారు. తాజ్ మహల్‌ను అందరు సందర్శించకపోయినా దీని పేరు వినని వారుండరు. ఇది తన భార్య ముంతాజ్ బేగం స్మారక చిహ్నంగా జహాంగీర్ ఆగ్రాలో కట్టించిన పాలరాతి భవనం.

—వాశిరాజు రంగారావు

ప్రేమ సహజమై, నిరపేక్షమై వుండినప్పుడు దుఃఖమనే కిరీటాన్ని ధరించి సుఖం మనవుని ఎదుట ప్రత్యక్షమవుతుంది. సుఖం అనుభవించేవారు అవశ్యం దుఃఖాన్నికూడ అనుభవింపవలెను.

యజమానివలె పనిచేయాలి, బానిసవలె కాదు. నిరంతరాయంగా పనిచేయండి., కానిబానిస వృత్తిని చేయవద్దు.

సేకరణ: సైయ్యద్ అబ్దుల్ సత్తార్
అనంతపురం.

తారాబలం-చంద్రబలం

8—3—1964 మొదలు 14—3—1964 వరకు

గ్రహస్థితి

మేషంలో శుక్రుడు. మిథునంలో రాహువు. ధనుస్సులో కేతువు. కుంభంలో శని. కుంభ, మీనాలలో సూర్య, బుధులు. మీనంలో గురుడు. ధనుర్మకర కుంభమీనాలతో చంద్రుడు.

వ్యాపార భవిష్యత్తు

ప్రత్తి, నూలు, వస్త్రములు : తేజీ.నూనెలు, విత్తనములు : విలుకడ.పసుపు : మందము.

మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

భారమైన పనులకు దిగకముందు ఇతరులతో మెలికవడియున్న వ్యవహారాలను స్పష్టంగా తెల్పుకొనటం మంచిది. డబ్బునుగూర్చిన విషయాలతో మోమోటాలు, మొహమాటాలు తగవు. వ్యాపారం అనుకూలంగా సాగుతుంది. అందినంతవరకు లాభాలను చేజిక్కించుకొని తృప్తిపడడం మంచిది. అత్యాశకుపోయి భారాన్ని పెంచుకోవద్దు. ఉద్యోగంలో అనవసరంతలను కొంచెం కనిపెట్టి ఉండాలి. ఆర్థికస్థితి బాగుంటుంది. విలువగల వస్తువులు కొంటారు. ప్రయాణాలు ప్రయోజనకరంగా సాగుతవి. సుఖసంతోషాలతో కుటుంబ విషయాలు సాగిపోతవి.

వృషభం

(కృత్తి 2, 3, 4 పా., రోహి., మృగ. 1,2పా.)

ఏదోవిధంగా ధనసంబంధమైన సాధకబాధకాలను తీర్చుకొని వ్యవస్థను సమకూర్చుకోవలయునన్న ఆలోచన ఆసక్తి అధికమవుతుంది. వాతావరణం అనుకూలిస్తుంది. ప్రయాణాలు సుముఖంగా సాగుతవి. భూ, గృహవసతులనుండి కొందరికి ఆదాయం సమకూరుతుంది. వృత్తిఉద్యోగాలలో జాగ్రత్తచూపవలసిన సమయం. కనపడని శత్రుత్వం కొంత పనిచేస్తుంది. చెప్పుడుమాటలు చెవికెక్కించుకొని అధికారులు మీయందు శంకాభావంతో ఉంటారు. అధికారులతో స్వతంత్రం కల్పించుకొని మాట్లాడతగు సమయంకాదు. వ్యాపారం లాభదాయకంగా సాగుతుంది. కుటుంబ విషయాలు ప్రశాంతంగా సాగిపోతవి. శుభకార్యాలోచనలు వెంటనే కొనసాగకపోవచ్చు.

మిథునం

(మృగ. 3, 4.పా., ఆర్ద్ర, పున. 1,2,3 పా.)

మీ ఓర్పుకు, శ్రమకు తగిన ఫలితం పొందకలుగుతారు. వ్యవహారానుకూలం మీ వాదనలకు బలం, న్యాయం సమకూరుతుంది. విరుద్ధభావం కలవారు కూడా ఈ సమయంలో మీవాదనను గౌరవించి మీతో అన్నివిధాలా సహకరిస్తారు. ఉద్యోగ, వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది. క్రొత్తమార్గాలను త్రొక్కి కొంత అభివృద్ధిని సాధించకలుగుతారు. ఋణధనంకొరకు చేయు ప్రయత్నాలలో అనుకూలత లభిస్తుంది. శుభకార్యాలోచనలు సుముఖంగా సాగుతవి. కుటుంబంలో పెద్దల ఆరోగ్యం కొంచెం లోపించవచ్చు. [illegible]

కర్కాటకం

(పునర్వసు 4 పా., పుష్యమి, ఆశ్లేష)

[illegible] రాజకీయ రంగాలలో ఏర్పడిన చిక్కులు క్రమంగా తొలగుతవి. పెద్దలవలన మీకు గౌరవం లభిస్తుంది. విద్వాంసులు తమ స్థితి తెలిసికొని చల్లగా తప్పుకొంటూంటారు. ఉద్యోగాలలో హోదా అధికారాలు పెరిగేసూచనలున్నవి. ప్రయత్నించవతగు సమయం. వెంటనే ఫలితం లభించకపోయినా మీ శ్రమ వృథాపోదు. వ్యాపారాభివృద్ధిని గూర్చిన ప్రయత్నాలు మరుకుగా సాగుతవి. ధనసంబంధమైన సర్దుబాట్లలో కొంతశ్రమ తోస్తుంది. ఏదోవిధంగా సమర్థించుకొంటూ ముందుకు పోకలుగుతారు. మీ ఆరోగ్యం శ్రద్ధగా చూచుకొంటుండాలి. కొందరు రక్తప్రసారదోషంవల్ల ఆకస్మిక వ్యాధులకు గురియగు అవకాశాలున్నవి. శుభపుణ్యకార్యాలు నెరవేరుతవి.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

అన్నిరకాల సమస్యలు ఏకంగావచ్చి మీ ఓర్పును. శక్తిని పరీక్షిస్తుంటవి. మహానిబ్బరం విగ్రహం అవసరం. దైవానుగ్రహమున వచ్చిన చిక్కులు వచ్చినట్లుగా సమసిపోతవి. ఖర్చులు పెరిగినా ధనలోపం కనుపించదు. మీ మంచితనమే మీకు తోడ్పడుతుంది. కోరినవాయిదం లభిస్తుంది. వృత్తి ఉద్యోగాలలో ఎదురుచూడని ఆటంకాలు, వ్యాపారంలో భాగస్థుల పేచీలు పెద్దవవుతుంటవి. స్థలచలనాది మార్పులవలన కలుగు ఇబ్బందులు తప్పకపోవచ్చు. అనారోగ్యములు తొలగి కుటుంబ విషయాలలో ప్రశాంతత లభిస్తుంది. ఆధ్యాత్మిక చింతనలో పుణ్యకార్యాలు చేస్తారు.

కన్య

(ఉత్తర 2, 3, 4 పా., హస్త, చిత్త 1,2పా.)

ప్రత్యక్షంగా జరిగే అపకారం లేకపోయినా, మనస్సుకు శాంతి, సుఖము అంటూ కనుపించదు. కుటుంబ విషయాలలో కొంత అసంతృప్తి తోస్తుంది. మీ ఆరోగ్యంకూడా అంత బాగుండదు. తలవనితలంపుగా ద్రవ్యము సమకూరి తొందరలు తీరుతవి. ప్రయాణ సన్నాహాలు చేస్తారు. ఉద్యోగ, వ్యాపారాలలో కొంది అనుకూలత లభిస్తుంది. వ్యవహారరంగంలో శ్రమ తోస్తుంది. పథ్యమైన సంతతివరకు రుణభారం పెరుగనీయకండి. యోచనలేకుండా ఇతరులతో ఏవిధమగు వాగ్దానములకు దిగవద్దు.

తుల

(చిత్త 3, 4 పా., స్వాతి, విశాఖ1, 2 ,3 పా.)

ముఖప్రీతిమాటలుచెప్పి మీవల్ల ధనసహాయం పొందజూచువారుంటారు. పాంథికంగా గౌరవప్రదమైన కాలం. గొప్పవారి ఆదరాభిమానాలు లభిస్తవి. దూరమందున్న బంధుమిత్రులనుంచి సంతోషవార్తలు అందుతవి. ఎక్కువ ధనవ్యయంతో కొగల కార్యాలను తలపెట్టుతారు. నూతనవ్యాపారాభివృద్ధినిగూర్చిన పనులలో అనుకూలత లభిస్తుంది. ఉద్యోగంలో అధికారం పెరిగే అవకాశాలున్నవి. ప్రయత్నించవతగు సమయం. కుటుంబంలో శుభకార్యాలోచనలలో ఒక నిర్ణయానికి రాకలుగుతారు. ప్రయాణమూలకకార్యసిద్ధి, ఋణధనలాభం.

వృశ్చికం

(విశాఖ 4 పా., అనూరాధ, జ్యేష్ఠ)

గ్రహబలం సామాన్యం. అవకాశం చూచుకోకుండా భారమైన పనులకు దిగకండి. మిత్రులవల్ల ప్రయోజనంకన్నా వ్యయప్రయాసలే అధికం. ఆరోగ్యం శ్రద్ధగాచూచుకొనుచుండాలి. ప్రయాణాలలో యంత్రములను వాహనములను వినియోగించుకొనుటలో జాగ్రతచూపవలసిన సమయం. వృత్తిమార్గాలలో విశేష ఫలితాన్ని ఆశించతగు సమయం కాదు. విరోధులను కనిపెట్టి ఉండాలి. దైవానుగ్రహమున ధనగౌరవాలకు లోపం రాదు. అనుకోనివిధంగా ఆదాయం సమకూరి అవసరములు తీరుతవి. బంధుమిత్రుల ఆదరణ లభిస్తుంది.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

ఈవారం మీ గ్రహస్థితి బాగుంది. [illegible] పనులు ప్రయాణాలు క్రమంగా నెరవేరుతవి. వృత్తికి సంబంధించిన కార్యకలాపాలలో ప్రోత్సాహం బాగుంటుంది. అధికారులతోకూడ పనులు అనుకూలంగా నెరవేరుతవి. వ్యవహారరంగంలో నలుగురినీ ఒకదారికితెచ్చి ఫలితం సాధిస్తారు. సంఘకార్యాలలో పాల్గొని సన్మానాలను అందుకొంటారు. సాహిత్యమార్గాలలో గౌరవధనలాభములు సమకూరుతవి. కుటుంబ విషయాలలో ప్రశాంతత లభిస్తుంది. ఇరుగుపొరుగువారితో కలహప్రసంగాలు రాగలసూచన ఉన్నవి.

మకరం

(ఉత్తరాషాఢ2,3,4పా.,శ్రవణం,ధనిష్ఠ 1,2పా.)

సంబంధంలేని పనులలో ఎంతమాత్రం జోక్యం పెట్టుకోవద్దు. హితవుగూర్చి చెప్పినా, అట్టిది వికటించి విరోధాలకు దారితీసే అవకాశాలున్నవి. మధ్యమధ్య మీ ఆరోగ్యం చోపిస్తుంటుంది. విఘ్నకష్టం పనికిరాదు. వృత్తివ్యాపారాలలో ముందు కన్నా మెరుగ్గా ఉంటుంది. కాని, అందుకు తగిన సంతృప్తి తోచదు. ఎప్పటికప్పుడు ధనసంబంధమైన ప్రత్యేక అవసరములు ఏర్పడుచు కొంచెం శ్రమ వస్తుంది. దైవానుగ్రహమున ఏదో విధంగా ద్రవ్యము సమకూరుచు అవసరములు గడుస్తుంటవి. అనారోగ్యములు తొలగి కుటుంబ విషయాలలో ప్రశాంతత లభిస్తుంది. శుభకార్యాలందుతవి. ప్రయాణాలు ప్రయోజనకరమవుతవి.

కుంభం

(ధనిష్ఠ 3,4పా.,శతభిషం,పూ.భా.1,2,3పా.)

అపుడపుడు మీ ఆరోగ్యంలో వచ్చేమార్పులు మీ ఉత్సాహానికి, ఉద్దేశ్యాలకు అడ్డువస్తుంటవి. ఆరంభించిన పనులను ఆపటమా, సాగించుటమా అన్న సందేహంలో పడవలసివస్తుంది. దైవానుగ్రహమున పరిస్థితులు అనుకూలించి తలచిన పనులు సక్రమంగా నెరవేరుతవి. నూతన మార్గాలలో ఆదాయం అందివచ్చి అవసరములు గడుస్తవి. వృత్తివ్యాపారాదులందును కొంది అనుకూలత లభిస్తుంది. అనుమానపరులను, విరోధులను కొంచెం కనిపెట్టి ఉండటం మంచిది. పరపతికి భంగం కలిగించే [illegible]. బంధుమిత్రుల రాకపోకలతో [illegible] కుటుంబ విషయాలు సుఖంగా సాగిపోతవి.

మీనం

(పూర్వాభాద్ర 4 పా. ఉత్తరాభాద్ర, రేవతి)

శక్తికిమించిన పనులు, ఆదాయానికి మించిన ఖర్చులు భరించటం భారంగా తోస్తుంది. ముందు ఫలితం పొందగలమన్న ఆశతో శ్రమను భరించకలుగుతారు. డబ్బునుగూర్చి చేయు ప్రయత్నాలు అనుకూలించి పైనున్న భారం కొంత తగ్గుతుంది. పెట్టుబడులు చాలనిలోపం వల్ల వ్యాపారం తృప్తికరంగా సాగదు. మీ నేర్పువల్ల స్వల్పలాభాలను సమకూర్చుకో కలుగుతారు. ఉద్యోగంలో సంబంధంలేని కార్యక్రమాలు మైబడుచు శ్రమపెరుగుతుంది. విరోధులను కొంచెం కనిపెట్టి ఉండటం మంచిది. అపుడపుడు స్వల్ప అనారోగ్యములు పొడచూపుచు కుటుంబ విషయాలు ప్రశాంతతకు భంగం కలిగిస్తవి.



ఆంధ్రప్రదేశ్‌కు సోల్ ఏజంటు
టి. ఏ. పరశురాం అండ్ కంపెనీ,
తిలకిరోడ్డు, హైదరాబాద్.

[illegible]
బాక్లా
[illegible]
384 గ్రాముల తులం వెల రూ. 3/- ఒకేసారి 3 డబ్బాలు కొంటే రూ. 8-50. [illegible]
ది బాక్లా ఔషధాలయం 149 మహాత్మా గాంధీ రోడ్, కలకత్తా-7

భట్టహర్ష, శ్రీనాథుల తారతమ్యం

[6 వ పేజీ తరువాయి]

చెప్తున్నారు. ఓ వితర్కార్థం (బ్రహ్మ—అని మాండూక్యోపనిషత్తు.

తర్వాత యంత్రపరమైన అర్థము. భగవదభిధేయం అన్నచోట భగవత్ అంటే యోనిస్వరూపం అనగా త్రికోణాకారము. ఉభయాకారఘటనాత్ — అంటే త్రికోణద్వయమేళనాత్, కనుక షట్కోణరూపమైన యంత్రము యొక్క మధ్యస్థానమున ఉన్నది. అట్టి హ్రీం వర్ణము నేను అని సరస్వతి నలుడికి చెప్పింది. సగుణబ్రహ్మను అట్లు జపించిన తుదకు బ్రహ్మైకస్థితి జెంది నిరాకారము సిద్ధించును. ఇది బ్రహ్మవిద్యావిషయమునందెట్లో మంత్రవిద్యావిషయమునకూడా అట్లే. ఉపాసకుడు లక్ష్యము సోహం బుద్ధితో ఉపాసించవలెను. మంత్రసిద్ధి కలిగిన దశలో ఉపాస్య ఉపాసకులు అభిన్నమగును. అందువలన చింతామణీ మంత్రోపాసనచేత ఉపాసకుడు సరస్వతియే అగును. ఇట్టి మహనీయశ్లోకంలో దేవతామంత్రయంత్రపరమైన మూడు అర్థములు ప్రకృతార్థములని చెప్పి అందుచేత 'ఉక్తశ్లేషాలంకారః అన్నాడు' మల్లినాథుడు. కాని బ్రహ్మవిద్యారూపాన్యరూపమైన ధ్వని ఉన్నదని నేను వెనక వివరించాను. ఈ విధంగా ఈ శ్లోకంలో చతుర్విధార్థాలు ఉన్నవి. ఈ చతుర్విధార్థములు చతుర్విధపురుషార్థములను ప్రతిపాదించును. యంత్ర మంత్ర మంత్రాధిదేవతలచేత ధర్మార్థకామములు సిద్ధించుచుండగా తురీయ పురుషార్థమైన మోక్షము బ్రహ్మవిద్యచేతనే ఘటిల్లుననివిశేషార్థస్ఫూర్తి. ధర్మార్థకామములు ఇహలోకసంబంధమైనవి. అవగా ప్రత్యక్షములు. మోక్షము పారమార్థికము. కనుక అది పరోక్షము. ప్రత్యక్షములు వాచ్యార్థములు, పరోక్షములు వ్యంగ్యార్థములు. శ్లోకములో లభించు అర్థములకుకూడా ఇదే అన్వయం. శ్లోకమంత శ్లిష్టబంధరమణీయము. పురుషార్థవివరణరూపమైన సాగుసుకూడా నేను వివరించినదే.

ఇంత విస్తారమైన అర్థము ఈ "అవామావార్ధే"లో ఉంది. గర్భమున రత్నరాసులు దాచుకున్న సముద్రమువంటిది ఆ శ్లోకం. అందుచేత యావన్నైషధ కావ్యానికి ఇది కౌలికి పూస అన్నాను. ఇంత బరువు పరువు ఈ కావ్యంలో మరేశ్లోకానికీ లేదు. నిత్యస్మరణీయము— ఎప్పుడూ కవిత సత్యాన్ని ప్రతిపాదించినప్పుడే, సత్యానికి దగ్గరగా వచ్చినప్పుడే ఉత్తమస్థితి పొందుతుంది. ఏ కవితనైనా వారే మనం ఉత్తమ కవితగా భావించి నప్పుడల్లా దాన్ని మనం పరిశీలిస్తే అది సత్యప్రతిపాదకంగానో, సత్యసన్నిహితంగానో ఉన్నదై తీరుతుంది. "ప్రమాణ మంతఃకరణప్రవృత్తయః" అంటే ఎందుకు మనం అట్లా గంతులేస్తున్నాం? దాన్ని లాగితే అది అక్కడికే పోతుంది., పోగలుగుతూ ఉంది. కనుకనే అజ్ఞానావరణమును తొలగించి, సద్ధర్మ ప్రకాశము కలిగించి, ఆత్మసాక్షాత్కారం చేస్తుంది. అదే ఆనందస్థితి. ఇట్టి హర్షుడు అపరశంకరుడు. నైషధమంతటా ఈఅద్వైత తేజఃపుంజాన్ని అభివ్యాప్తంచేశాడు. తత్త్వవిషయం యిట్లా ఉంటే రచనా విషయము అంతే. ఈఅవామా శ్లోకం ఎంత చిత్రమైనది! చెప్పకుండా దీన్ని సౌందర్యలహర్యాది శంకర శ్లోకాల్లో సమ్మిళితం చేసినట్లయితే ఏది శంకరుడిదో, ఏది హర్షుడిదో ఎవ్వరూ చెప్పలేరు. సరిగ్గా శంకరుడిలాగే శ్రీహర్షుడుకూడా [illegible] తీసుకున్నాడు., అట్లాగే చెప్పాడు. ఈ అభేద స్థితిలో ఎట్లా పోల్చుకోవాలో ఒక శంకరుడి శ్లోకం చూడండి: "శివశ్శక్త్యా యుక్తో" అని అంటాడు. అట్లాగే హర్షుడూ అవామావార్ధే అంటాడు. 'యది భవతి శక్తః ప్రభవితుం' అంటాడు శంకరుడు. సకల ఉభయాకార ఘటనాత్ అంటాడు హర్షుడు. శిల్పంలోని ఎత్తుగడలు, విరుపులు, నడకలు—అన్నీ అభిన్నములే. మరొక శంకర శ్లోకం., ధనుః పౌష్పం మౌర్వీ మధుకరమయీ! ఈచమత్కారం ఆనందించడానికి మానవులు చాలరు, దేవతలు కావాలి. ఇదీ కవిత్వం! ఈ అర్థసుధ అంతా మల్లినాథుడిలో లేదు. కాసింతఉంది. ఎంత ఉందో చెప్పాను. మిగిలినదంతా భగవదనుగ్రహంచేత నేను చెప్పినదే, అయినప్పటికీ నా గొప్పతనం ఏమీలేదని తాత్పర్యం.

ఇంత మహనీయమైన యీ శ్లోకాన్ని మన శ్రీనాథుడు తెలిగించిన పద్ధతి చూడండి: "[illegible] హిమరుక్కళాభరణమై సవ్యాపసవ్యార్ధ [illegible] ఏ కురి శ యేనిశ్చితిన్."— మూల శ్లోకంలో ఉత్పన్నమయ్యే బ్రహ్మవిద్యారూపిణి శబ్దశక్తి మూలార్థాని. దేవతాయంత్ర మంత్ర ప్రతిపాదకాల్పా త్రితయము శ్లేషచేత సిద్ధిస్తూ ఉంది. కనుక ఈ చతుర్విధార్థాలకూ ఆధారం శబ్దమే. ఆశబ్దాలు తొలగించి అన్యశబ్దాలు వాడితే ఈ నాలుగు అర్థాలురావు. మూల శ్లోకంలో ఈ క్రింది శబ్దాల ప్రయోగం [illegible] అవామావార్ధే, సకలం, [illegible] స్మరహార, సోఽయం.

అవామా రాకపోతే అను కలిసి [illegible] అన్న అర్థం రాదు. శ్రీనాథుని "సవ్యాప సవ్యార్ధ ముగ్మకి" సమాసం అందుకు ఎంతమాత్రము పనికిరాదు. తదం తర్మంత్రం స్మరహారమయం అనకపోతే ఓం శ్రీం అను వర్ణాలమధ్యఉన్న హ్రీం అనే అర్థంరాదు. శ్రీనాథుని "యొక మంత్రంబు మదీయమొప్పు" దానికి ముప్పు తెచ్చింది. హార శబ్దం రాకపోతే హకారం లే పోతున్నం అనే అర్థంరాదు. శ్రీనాథుని "కైవల్యై" అని వేయుటకు అనవసరము. "పెండు" రాకపోతే 'ఈ శాఖ బిందు సహితం' అనే అర్థంరాదు. శ్రీనాథుని "హిమరుక్కళాభరణమై" మూల ప్రయోగానికి మరణమే చెలగిన్ది. సకలం, భగవత్—అన్నరెండు మహాశబ్దాలు [illegible] శ్రీనాథుడి పద్యంలో [illegible] ప్రాణాలు చచ్చాయన్నమాట— ఈ విధంగా శ్రీనాథుడు తన ఆంధ్రానువాదంలో మూలశ్లోకాన్ని నిర్మూలం చేశాడు. ఆయనకు వ్యాఖ్యానం వ్రాసిన వేదం వెంకటరాయశాస్త్రిగారుకూడా ఆ వ్యాఖ్యానాన్ని అంతవిహ్రంగాన వ్రాశారు.

ప్రసిద్ధ కవులు తత్త్వవేత్తలు, శాస్త్రవేత్తలు, పరమార్థపరాయణులు. వారి వ్యాఖ్యాతలూ అట్టివారే. హర్షుడు ఖండన గ్రంథకారుడు, షట్తర్కచక్రవర్తి. ఆయన వ్యాఖ్యాత మల్లినాథ సూరి పదవాక్యప్రమాణ పారావార పారీణ [illegible] ధురీణ—ఇత్యాది. అందుచేత కవి ఎంత ఎత్తుకు ఎగురగలడో వ్యాఖ్యాత అంత ఎత్తుకు ఎగురుతాడు. వేంకటరాయశాస్త్రిగారో ఆంధ్ర మల్లినాథులే, కాని వారి ప్రతిభ పారస్థలపరిమితము. ఇదీ పూరా ఏమి తారతమ్యము. కాని శ్రీనాథుడు తక్కువవాడు కాదు. యావచ్ఛాస్త్ర పారావారాన్ని ఆపోశనం పట్టినవాడు. ఆయన నైషధంలోని సరస్వతీ స్తోత్ర దండకం ఒక్కటి చూడండి, నామాట విలువ తెలుస్తుంది. కవిత్వంలో సవ్యసాచి, యుగంధరుడు. అట్టి మహాపురుషుడు కూడా ఇక్కడ ఇట్లా చేశాడేమిటి అని ఆశ్చర్యం! చండప్రచండమైన క్షోణీమండలాన్ని రక్తంతో అభ్యంతం చేసిన భార్గవ రామావతారం కూడా శ్రీరామావతారం ముందు శక్తి కోల్పోయింది. అట్లాగే ఇక్కడ కూడా. ఇక్కడ శ్రీనాథ మహాకవికి వేసేదంబునా అపచారం చేసినంటే, ఈ ఉపహాసంచేత అది క్షాళితం అగుగాక!

మరొక అతిముఖ్యమైన శ్లోకాన్ని తెలిగించక వదలివేశాడు. అది యీ శ్లోకం: "గుణానామాస్థానం నృపతిలక నారీతివిదితాం, రసస్ఫీతామంతస్తవ చ తవ వృత్తే చ కవితుః; భవిత్రీ వైదర్భీ మధికంఠం రచయితుం, పరిరంభక్రీడా చరణ శరణామన్వహ మహం"— ఇది చింతామణీ మంత్రానికి ఫలశ్రుతి. అమంత్రం సంవత్సరంజపిస్తే నిరక్షర కుక్షికూడా అతిమనోహరమైన కవిత చెప్పుతాడు—అని సరస్వతి చెప్పుతుంది. ఉపాస్యోపాసకులకు అభేదం అయిన తర్వాత అదెంతపని! కాని ఇక్కడ చమత్కారం ఏమిటంటే, ఈ ఘట్టంలో వైదర్భిఅయిన దమయంతి నలుడ్ని వరించింది. అదెట్లు ఘటిల్లినది? సరస్వతి కృపావిశేషంచేత. (ఇక్కడ గ్రంథంలో కథ అన్వయించుకోవాలి) కనుక సరస్వతి కృపచేత నలుడికి రెండు లభించాయి. ఒకటి వనితారూపమైన వైదర్భి, రెండు కవితారూపమైన వైదర్భి. ఈ రెండు అర్థాలు వచ్చేటట్లుగా కవి ఒక శ్లోకం చెప్పాడు. ఇది ఏమి చమత్కారం. రెండూ ప్రకృతార్థాలు అని ఎప్పు. లేకపోతే చింతామణీ మంత్రోపదేశమే అప్రకృతార్థము. దమయంతీ లబ్ధి రూపకార్థాం. అందుచేత ప్రకృతార్థం— అనికూడా అనవచ్చు. సరస్వతి, 'ఇదే కాదు అదికూడా (దమయంతి) నా అనుగ్రహంచేతనే సిద్ధించింది.సుమా!' అని శ్లేషగా హెచ్చరిస్తున్నా ఉంది. అన్నట్లయితే ఆ అప్రస్తుతార్థం రమణీయం కనుక అది ధ్వని అవుతుంది. నా దృష్టి ధ్వని అనుట వైపుకె మొగ్గుతూ ఉంది. మల్లినాథుడు ఈ రెండు శ్లోకాల్లో శ్లేష ఉంటన్నాడేగానీ ధ్వని ఉండని లేదు. అంటేకే మనల్ని అనవద్దనలేదు. గుణానామాస్థానీలో శ్లేష ఉందనికూడా విష్పష్టంగా చెప్పలేదు. ఒక్కచోట "గుణానాంరూపాలంకారాణాందీనాం శ్లేష ప్రసాదాదీనాంచ" అని స్వల్పంగా అన్నాడే గానీ వ్యాఖ్యానాంతంలో ఇతిశ్లేషాలంకారః అని అనవలసినట్లు అనలేదు. కానీ ఇది పూర్తిగా శ్లేష కాదనీ ధ్వని అనీ నొక్కి చెప్పవచ్చును. కారణం, శ్లేషకు సాధిన శబ్దంలో రెండు భిన్నవస్తువులు ప్రతిపాదింపబడాలి. అప్పుడే శ్లేష. రాజు కువలయానందకరుడు అన్నచోట రాజ కువలయ శబ్దాలకు స్పష్టంగా భిన్నవస్తు ప్రతిపాదకలక్ష్యం ఉంది. కానీ యిక్కడ అట్లా కాదు. గుణరీతి రసాది శబ్దములు కావ్య మందు గానీ, దమయంతి యందుగానీ ప్రతిపాదించు విషయము ఒక్కటే. ఇది బహు సూక్ష్మమైన విషయం. శ్లేషలో వలె రెండు విషయములు కావు. జాగ్రతగా గుర్తించాలి. సరస్వతి, "సారస్వతమే కాదు దమయంతి కూడా నాకృపవల్లనే సిద్ధించింది, అది మరచిపోకుసుమా!" అని చేసే హెచ్చరిక యిక్కడ శబ్దములయొక్క ధ్వనన వ్యాపారమేగానీ శ్లేష వ్యాపారముకాదు. గ్రంథవిస్తరభీతిచేతనో శ్రమకోర్వలేకనో వ్యాఖ్యాత గ్రంథం దాటించివేశాడు. స్వల్పంగా అర్థవివరణ చేసి ముగిస్తాను. గుణానామాస్థానీ, గుణములకు ఆధారభూతమైనది—అంటే దమయంతికి గుణాలు కవితకు ప్రసాదాది గుణములు. నారీతి విదితాం, నారీయుతి విదితాం—ఉత్తమస్త్రీ అని దమయంతికి, నారీతివిదితాం అని కవిత్వపరంగా రీతులు. కవితకు. అంతః రసస్ఫీతాం, దమయంతి విషయంలో రసం రాగంగాను, కవిత విషయంలో శృంగారాది రసంగాను అర్థిస్తుంది. వృత్తేచకవితుః, కవిత విషయంలో కైశికీ ఆరభటి ఇత్యాది, దమయంతి విషయంలో చరితము. వైదర్భ్యం, కవితా వైదర్భికి, వనితా వైదర్భికి అన్వయిస్తుంది—సందర్భాన్ని బట్టి అత్యంత చమత్కార భరితమైన ఈ శ్లోకాన్ని శ్రీనాథుడు తెలిగించక "వైదర్భీవోలె కవితా వైదర్భి నరేంద్ర నీకు వశమయ్యెడు" అని చిన్న కందపద్యంతో వదలించుకున్నాడు.

ఇట్లా ఉంటాయి మహాకవుల రహస్యాలు.

మార్కండేయ శర్మ

(5 వ పేజీ తరువాయి)

శ్రీ శర్మగారిలో చిన్ననాటినుండి లోతుగా పాదుకొని నిల్చిన జాతీయ భావములు పల్లవించి పుష్పించి ఫలించినవి. కాని ఆ ఫలములు స్వార్థములు కావు. భారత జనతా భాగధేయములు. స్వాతంత్ర్య సంగ్రామ రంగమున శర్మగారొక ఉన్నత పాత్రను నిర్వహించినారు. 1920 నుండి 24 వరకు వివిధ రంగాలలో ముందుకురికారు. 1923లో అర్ధాంకిలో కారాగారవాసక్లేశాన్ని అనుభవించారు. శుల్కవ్యతిరేక నినాదాన్ని చేపట్టి గుంటూరులో మోతీలాల్ నెహ్రూ, వి. జె.పటేల్, మహాత్మాగాంధి, డాక్టర్ అన్సారి వంటిమహానాయకుల సమక్షాన ప్రదర్శనలో పాల్గొని బ్రిటిష్ దమననీతి ఫలితంగా లాఠీదెబ్బలు తిన్నారు. నాటికీ, నేటికీ యీ జాతీయ తత్త్వం వారి సంస్కారంలో భాగంగా నిలిచి పోయినది. 'రాజకీయ బాధితుల' వలె వారు అయిదెకరాల ఆస్తికి కనీసం దరఖాస్తు కూడా పంపివారుకారు. వారికీ చరిత్రలో మిగిలినది ఇద్దరు ధారణము, నిండైన జాతీయతాద్భుతము. 1921 నాటికి హిందీ ప్రచారము అఖిల భారతాదర్శంగా రూపొందకపూర్వమే వారి దృష్టి నాకర్షించినది. ఈ ప్రాంతమున ప్రేమీ మండలి, హిందీ ప్రచారకసమితి వారు స్థాపించి నిర్వహించి దక్షిణ భారత హిందీప్రచార సభవారి మెచ్చికోలును పొందారు. జాతీయ సమైక్యము అన్న ఇటీవలి నినాదం వారి దృష్టిని 1945లోనే ఆకర్షించినది. భారతీయ భాషలన్నిటికీ ఏకైక లిపిని వారు రూపొందించి అనేక జాతీయ ప్రదర్శనలలో బహూకృతులైనారు. ఆనాటి ఈ లిపిని మహాత్ముడికి పంపారు. కాని దానిని సాకల్యంగా పరిశీలించి ఆశీర్వదించక పూర్వమే మహాత్ములు స్వర్గస్థులైనారు.

క్రొత్త వివాదాలతో రూపము సంతరించుకొంటున్న భారతీయ సంఘమును సంస్కరించడములో మార్కండేయ శర్మగారిపాత్ర ఎన్నదగినది. హరిజన దేవాలయ ప్రవేశములో, విధవా వివాహములో, ఆయన సంఘ దురాచార నిర్మూలనమునకు చక్కని అవకాశమున్నదని గమనించారు. ఆ రంగాలలో శ్రమించారు. జబ్బపుత్తువమునుండి ధైర్యము, ఉత్సాహాదర్శనుసాధనములుగా ఆయన ఆయా ఉద్యమాల నెదిర్చిన 'పెద్ద మనుషుల'తో విరోధం తెచ్చుకొన్నారు. ఒక్క మాటలో ఈ ప్రాంతానికి చెందినసంస్కరణోద్యమానికి వారు పేరు మార్కండేయ శర్మ.

సాహిత్య సంఘములను స్థాపించి చైతన్యం వెల్లివిరియింప చేయడంవల్ల సంఘము అభివృద్ధి చెందుతుందని ఆయన విశ్వాసము. అనేక సాహిత్య సంస్థల సభ్యులుగా ఆయన విశ్వనాథ, తల్లావఝల శివశంకరులు, నాయనిసుబ్బారావు, రాయప్రోలు, వేదుల, దేవులపల్లి మున్నగు కవిపండితులకు పరమ మిత్రులు, ఆప్తులు కూడ. రాష్ట్రీయోపాధ్యాయ పండిత పరిషత్తు, యువకవి మండలి, ఒంగోలు లాలాకా కళాసమితి మున్నగు సంస్థలు శ్రీవారి సర్వతోముఖ సేవ అందు కొన్నవి. కార్యదీక్ష, స్నేహప్రవృత్తి మేళవించి వారి సంస్థలను చైతన్యము కూర్చి వారు.

జీవిత రంగమున నిన్నిపాత్రలు నిర్వహించిన శర్మగారు నాటక రంగమును సేవించుట వింత కాదు. తెనుగు దేశము పలు తావుల పలు నాటకములలో నటునిగా నాటక ప్రయోక్తగా వారు సహృదయులందరకు తలలోని నాలుక. విశ్వామిత్రుడు, భీముడు, అశ్వత్థామ వారి అభిమాన పాత్రలు. ఈ రంగమున వారి పరిచితులలో శ్రీయుతులు పద్మశ్రీ స్థానం, పీలంరాజు వెంకట శేషయ్య, సి. ఎస్. ఆర్. మున్నగువారు ప్రముఖులలో కొందరు. ప్రాచీనాయుర్వేద శాస్త్రమును మధించి కొన్ని యౌషధములను గూడ శ్రీ శర్మగారు తయారుచేసి వైద్యునిగా ధన్వంతరీ ప్రసాదము వలన జనసేవ నొనర్చినారు. ఈ విషయములన్నీ విపుల ప్రకరణాలు. తిరిగి కదలించిన డొంక కదలును.

ఇంతటి బహుముఖీనమైన సేవకు వారికి మిగిలిన ప్రతిఫలమును గురించి ఆలోచించినచో చక్కని మానవతా గాథ రూపొందును. యువకవిమండలి, కవి పండిత మండలి మిత్రులాయనను ప్రౌఢకవి యని మన్నించారు. సాహితీ సమితి వారు కవికులాభరణ యనిరి. రాష్ట్రీయోపాధ్యాయ పండిత పరిషత్తువారు అప్పటి ఆంధ్రస్థాన కవి శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారిచేత, అప్పటి మంత్రిణి అమ్మన్న రాజాగారి అధ్యక్షతన "కవి శేఖర"బిరుదముతో సమ్మానించిరి. ద్వారకా పీఠపుజగద్గురువులు 'సాహిత్యాలంకార' బిరుదము నొసగిరి. నలుబది యేండ్ల ఉపాధ్యాయ వృత్తి విశ్రాంతిని దయ చేసినది. వాణీదేవి నిండు పాండిత్యముతోబాటు పుట్టెడు దారిద్ర్యమును ప్రసాదించినది. అసంఖ్యాకులైన శిష్యులు మిత్రులు ఈ 'పెద్ద పండిట్' గారికి గౌరవముగా 'నమస్కారం మేష్టారూ'అను చుందురు. ఇన్ని యేండ్ల విద్యా సేవ మాటున, రచించిన శతాధిక గ్రంథముల చాటున స్పష్టాస్పష్టతల నడుమ పోరాడుచు ఈ వృద్ధాప్యమున మార్కండేయశర్మగారు జీవిత సంగ్రామమున కాలూది నిలచున్నారు. ఈ దేశకుని ఋణము, ఈ మహాకవి ఋణము, ఈ జాతీయవాది ఋణము తెనుగు జాతికి తీరవలెనన్న ప్రజాస్వామ్య ప్రభుత్వము వారిచే స్థాపింపబడిన అకాడమీలు శిష్యకోటి, ఈ ప్రాంతపు ప్రజలు, వారి జీవిత శేషము నైనను సుఖమయముగా నడచుటకు ఎవరు కల్పించవలసిన బాధ్యత లేదా మరి? లేనిచో ఈ మార్కండేయ శర్మ మానవతాగాథ ఎవరికి గౌరవ ప్రదము?

గ్రంథస్వీకారం

జాగృతి ప్రచురణలు :

1 వసంతసేన : సంస్కృత మూలం : శూద్రక మహాకవి, అను కరణ : ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి, వెల: సాధారణ ప్రతి రు.2—50, గ్రంథాలయ ప్రతి రు. 3—50.

2. ఉత్తిష్ఠత, జాగ్రత ! సంకలనం : ఏకనాథ్ రానడే, అనువాదం : శ్రీ'పాదరేణువు' మూల్యము 2 రూపాయలు. ప్రతులకు : జాగృతి ప్రచురణ, బకింగ్‌హాం పేట, విజయవాడ 2.

హరి నారాయణ ఆప్టే

(5 వ పేజీ తరువాయి)

కృత్యములు చాలిగారని కూడా చెప్పవచ్చును. మరాఠీ ఏలుబడిలోను, దురాచారాలనూ, తిన్నట్లున్నంత ప్రజల దృక్పథాన్ని నిష్పృత పరచడానికి ఆప్టే నవలలు అపారంగా తోడ్పడ్డాయి. ఆయన సాహిత్యకృషి వల్లనే ఉత్తరోత్తరా డి. కె. కర్వే వంటి సంఘ సంస్కర్తల ఉద్యమాలు ఫలించడానికి దేశంలో అనువైన వాతావరణం ఏర్పడింది.

ఆప్టే నవలలు ప్రబోధాత్మకమైనవి కావడం ఈ విధంగా చూస్తే గొప్ప సుగుణమే అయినా మరోవిధంగా వాటి బలహీనతకు కూడా ఇదే కారణం అని తోస్తుంది. సమాజంలోని ఏ చెడుగులను తాను ప్రతిఘటించదలిచాడో వాటిని ఆప్టే నిర్మొహమాటంగా చెప్ప వెంచాడేవాడు. అస్పష్టతకుగాని, అన్యాపదేశానికిగాని, ఆయన రచనలలో ఆయన తావిచ్చేవాడు కాదు. తన సిద్ధాంతాలను ఢంకామీద దెబ్బకొట్టి ప్రచారం చేయడానికే ఆయన రచనలు సాగించినప్పటికీ సాహిత్య స్థాయినుండి దిగజారకుండా మాత్రం ఆప్టే జాగ్రత్త పడేవాడు. ప్రబోధంతో పాటు కళ కూడా సమపాళంలో మేళవించి ఉంటుంది ఆయన రచనలలో. అయితే ఆప్టే దేశకాలాతీతమైన విశ్వజనీన సాహిత్యం సృష్టించలేదు. సమకాలీన సమస్యలకు అతీతుడై, ప్రాథమిక మానవ ఉద్వేగాలనూ, వాటి సంఘర్షణనూ, విశ్వరూపంలో చిత్రించడానికి ప్రయత్నించలేదు. ఆప్టే రచనలకు "పణ్ లక్షాత్ కోణ్ ఘేతో" అనేది మణిమకుటం వంటిది. ఒకవిధంగా హార్డీ "టెస్"కూ దీనికి చాలా దగ్గర పోలిక వుంది. దుఃఖమయమైన పాత్రలను సృష్టించడంలోనేమి, విశిష్టపరిశీలనలోనేమి, ఈ రెండూ ఒకదానికొకటి ఏమాత్రమూ తీసిపోవు. కాని టెస్‌లోని విశ్వజనీనత దీనిలో లోపించిందనేది నిజం. ఒక బ్రాహ్మణ బాలిక "యమున" ఆత్మకథ ఇది. పూర్వం కొన్నిఉపిక్త మధ్యతరగతి కుటుంబాలలో బాలికలు కేవలం దాసీలుగా చూడబడటం పరిపాటి. ఆ బాలికల గోడు వినే నాథుడు లేడు. అట్టి బాలికలకు ప్రతీక యమున. ఈ నవలలో పాత్రచిత్రణ అతి వాస్తవికంగా నిర్వహించబడింది. ఇదిసమకాలీన జీవితానికిమచ్చుమూర్తరూపా ప్రతిబింబం అనడంలో అతిశయోక్తి లేదు. నవలలోని పాత్రలు నడిచివచ్చి రోడ్డుమీద మనకు ఎదురైతే వారిని చూచి ఏమీ ఎవరమూ వింతపడం, అటువంటి వారు ఎందరో మనకు జీవితంలో తారసపడుతూ వుంటారు.

ఆప్టే పాత్రలలోనూ, సన్నివేశాలలోనూ, గొప్ప వైవిధ్యం కనుపిస్తుంది. దురాచార దుర్మార్గభరితమైన వాతావరణంలో అప్పుడప్పుడే బయలుదేరిన నేటిసుప నవయుగోదయపు అరుణకాంతులను ఆప్టే మనోహరంగా చిత్రించారు. రాతినికూడా కరిగించగల్గిన మృదు మధుర వచ్చరిత యమునది. కాని మామగారు "శంకర మామంజీ" హృదయం వజ్రకఠోరమైనది. ఉన్నత నైతిక ప్రమాణాల పేరుతో దయా దాక్షిణ్యాలకు హృదయంలో తావులేకుండా చేసుకున్న ధర్మాంధుడు ఆయన. ఇటువంటి భర్తను కోల్పోయిన కోడలి దుఃఖాన్ని అర్థంచేసుకోలేని పాషాణుడు. స్త్రీకి సహజమైన సౌకుమార్యాలను ఇవ్వడానికి నిరాకరించడమే కాకుండా ఆమె మానసిక వికాసాన్ని సైతం సహించలేని సంకుచితుడు. యమున ముండనం చేసి మూల కూర్చోపెట్టడమే తనకు విహితమైన వైదికధర్మమని అతని అభిప్రాయం. ఇటీవలి వరకు మన సమాజంలో ఇట్టి ధర్మాంధులకు, బర్బరులకు కొరత వుండేది కాదు. బాలవితంతువులను వారి భర్తల చితుల మీదే దహనంచేయడం ధర్మమని నమ్మే అట్టి [illegible] చేయుంచేవారు వీరు. ఇట్టి మూఢ ధర్మాంధులకు "శంకర్ మామంజీ" మారువటాని ప్రతిమూర్తి.

ఆప్టే శైలిలో ముఖ్య లక్షణాలు — ప్రసాద గుణం, ప్రవాహం. ఆప్టే ఏకకాలంలో అనేక నవలలను రచిస్తూ ఉండేవారు. ఆప్టే తాను మరణించేనాటికి సుమారు అరడజను నవలలు ఆయన మొదలుపెట్టినవి అసంపూర్ణంగా ఉండిపోయాయి. సాహిత్యవేత్తలలో వాల్టర్ స్కాట్ ఆయనకు ఆదర్శం. ఆయనవలెనే ఆప్టేకూడా మారుపేరుతో గొప్ప రచనలు చేసేవారు. తన మొదటినవలకు గొప్ప జనాదరణ లభించినప్పుడు పాఠకులకు రచయిత పేరు తెలియక తర్జిబ్బు పడడంచూసి, ఆప్టే కడుపుబ్బ నవ్వుకున్నారు.

సాహిత్యరంగంలోనేకాక, సమకాలీన సమాజ జీవితంలోకూడా ఆయన ప్రముఖపాత్రవహించేవారు. స్కాట్ వలెనే ఆప్టేకూడా తన స్వభాషలో చారిత్రక నవలాసాహిత్యానికి అంకురార్పణ చేశారు. "వేవర్లే" నవలలు ఆప్టేను ఉత్తేజపరిచాయి. స్కాట్ సరిహద్దు ప్రాంతాల చరిత్రను రచించడానికి పూనుకున్నట్లే ఆప్టేకూడ మరాఠా చరిత్రకు తన యథాశక్తిగా సేవ చేశారు. శివాజీ, తానాజీ, హైదరాలీ వంటి చారిత్రక వీరుల ప్రాచీన కాలపు వీరుల సాహసగాథలను చారిత్రిక సంఘటనలను విరివిగా సారస్వతరచనకు ఇతివృత్తాలుగా స్వీకరించారు. ఎప్పుడో కాలగర్భంలో కలిసిపోయిన అతిపురాతనఘట్టాలనుకూడా తన సునిశితదృష్టితో ఆవిష్కరించి, పరిశీలించి, క్రమంలోకి తెచ్చినట్లు ఆయనవర్ణించేవారు. విజయనగర సామ్రాజ్యపు అభ్యుదయ, పతనాలను వర్ణించడంలో ఎంతటి కుశలతను, వాస్తవికతను ప్రదర్శించారో చంద్రగుప్తుని ప్రాచీన యుగాన్ని చిత్రించడంలో కూడా ఆప్టే అంతటి ప్రతిభను ప్రదర్శించగలిగారు.

ఆప్టే నవలలు వర్ణనలతో నిండివుంటాయి. ఒక్కొక్కప్పుడు యివి కథకు అవసరమే అయినా, తరచుగా వాటి ప్రయోజనం కేవలం అలంకారం మాత్రమే. అవిభక్తకుటుంబాలలో తరచుగా పొడసూపే కలహాలూ, అసూయలూ, వర్ణించడంలో ఆయనకు ఆయనే సాటి. పాత్రపోషణలో ఆప్టే అందెవేసినవాడు. ఒక మనిషి మాట్లాడే తీరును లేదా, నడిచే పద్ధతిని రేఖామాత్రంగా చిత్రించి, దానితోనే తన పాత్రకు ఒక ప్రత్యేకతను ఆపాదించగల అద్భుతనైపుణ్యం ఆప్టేకి వెన్నతో పెట్టిన విద్య. ఆయన నవలలో ప్రతి వ్యక్తికీ ఒక విశిష్టమైన స్వభావం. ఒక ప్రత్యేకమైన స్వరం. ఉద్వేగంగా యమున మాట్లాడే మాటలు నిద్రపోతున్నప్పుడు కూడా మనసులో మెదిలి పాఠకుణ్ణి కలవరపెడతాయి. యమున సౌశీల్యం, సౌరభం, సాత్వికపరివేషం పాఠకుణ్ణి అద్భుత పరుస్తాయి. ఆమె ఇంద్రజాలంతో సమాజం కొత్తరూపు సంతరించుకున్నట్లు భాసిస్తుంది. ఎలాంటికష్టాలైనా కిమ్మనకుండ ఓర్చుకోగల్గిన మేరుధీరురాలు యమున. నవలలోని ఇతరపాత్రలకుకూడా వారి ప్రత్యేకమైన వ్యక్తిత్వాలు వున్నప్పటికీ, యమున కథకంతటికీ కీలకపూస వంటిది. ప్రధాన పాత్రతో ఇతరపాత్రలు చక్కగా కలిసిపోతాయి. నవల సాంతంగా పుష్టిగా ఎలాంటి ఏలోపం లేకుండా సాగిపోతుంది. ఆప్టే కథల్లడంలో గొప్ప నేర్పరే అయినా, అడుగడుగునా అవి ఉపకథలతో కూడి సుదీర్ఘమై చదువరికి కొంత శ్రమ కలిగిస్తాయి. అయితే, ఆయన కథలు సజీవమానవుల కవోష్ణనిశ్వాసాలతో, అనురాగ ద్వేషాలతో నిండిఉండటంవల్ల ఎక్కువ విసు గనిపించవు. ఇంద్రధనుస్సువలె ఊహలపర్యాలతో మానవ ప్రపంచాన్ని సర్వరమణీయంగా భాసిస్తుంది.

చారిత్రకనవలల్లో కూడా ఆప్టే తన పాత్రలలో యిలాగే లీనమైపోయి వాటితో అత్యంత ఆత్మీయమైన అనుబంధం ఏర్పాటుచేసుకుంటాడు. "చంద్రగుప్త" అనే నవలలో ఆప్టే ఈ తాదాత్మ్యశక్తి పరాకాష్ఠ నందుకొన్నది. మౌర్యకాలంలో చాణక్యుని చుట్టూ రాజకీయాలు ఏవిధంగా క్లిష్టతనమూ పరిణామాలతో పరిభ్రమిస్తూ వచ్చిందీ ఈ నవలలో చిత్రించబడింది. చారిత్రకనవలలు వ్రాయడంలో ఏదిరమైన పరిజ్ఞానంగాని, సంపూర్ణజ్ఞానంగాని ఆయన లక్ష్యంగా పెట్టుకోలేదు. "చంద్రగుప్త"లో అద్భుతమైన ఊహాశక్తి ద్యోతకం అవుతుంది. చారిత్రక పరిశోధన యింకా అప్పటికి శైశవదశలోనే ఉన్నా ఆప్టే గొప్ప "ద్రష్ట" కావడంవల్ల పూర్వకాలంనాటి పరిస్థితులనుకూడ ఆప్టే తన మనోనేత్రంతో యథాతథంగా అవలోకించి తన నవలల్లో ప్రతిబింబింపచేయగలిగాడు. ఉత్తరోత్తరా జరిగిన చారిత్రకపరిశోధనలవల్ల ఆయన ఊహాశక్తి ఎంతబలీయమైనదో రుజువైంది. "చంద్రగుప్త"చదువుతూ వున్నంతసేపూ నంద రాజుల రాజధాని పాటలీపుత్ర పురవీధులలో సంచరిస్తూ, రాజులనూ, రాణులనూ పలుకరిస్తూ, మంత్రులతో, బౌద్ధసన్యాసులతోముచ్చటిస్తున్నట్టూ, ప్రజలను ఆప్యాయంగా తానై పలుకరిస్తున్నట్టూ పాఠకుడికి అనిపిస్తుంది. ఎన తెగని కుట్రలతో, కుటిలరాజనీతితో నిండిఉండ వాటిసమాజంపాఠకునికికళ్ళముందు కనిపిస్తుంది. రాజకుటుంబంచేత పరిత్యక్తుడైన అనాథుడు చంద్రగుప్తుడికి మగధసామ్రాజ్యాధినేతగా పట్టం కడదామని శపథంపట్టిన చాణక్యుడు ఆప్టే నవలలో అచ్చంగా ఆ చారిత్రక మహాపురుషుని వలెనే రూపొందించాడు. అద్భుతమైన మేధ, ఎనలేని కార్యాతురత, నయగారపు దుర్నీతయంతో ఉట్టిపడుతూ ఈ పాత్ర పాఠకుని అభిమానాన్ని చూరగొంటుంది. చంద్రగుప్తుని వంటి చారిత్రికవ్యక్తును స్పందింపజేసిన ప్రేరణ లేవో అద్భుతంగా నిదానంచేసే పాఠకునికి వారివిద్యాంలోవలె ఆప్టే ఈ పట్టి చూపుతారు. మరాఠాలచరిత్ర ఇతివృత్తంగా రచించిన "ఉషఃకాల్" లో ఆప్టే ఇదివరకు వలె కేవలం తన వూహాశక్తిపైననే ఆధారపడవలసిన అవసరంలేకపోయింది. "బఖర్" లనే చారిత్రక పత్రాలు (ఇదికూడా చదువుకున్నతలో నిండినవే) "పోవాడా" అనే కథా గేయాలు కొంతవరకూ ఈ నవలా రచనలో ఆయనకు తోడ్పడ్డాయి. అదీకాక మరాఠాల చరిత్రకుపరిశోధకులు పూర్తిగా అప్పటికి ఆవిష్కరించలేకపోయినా, దాని స్వరూపం రేఖామాత్రంగా నైనా ఆప్టేకాలం నాటికిదృగ్గోచరం అయిందని చెప్పవచ్చును.

అయినా తనకు లభించిన స్వల్పమైన చారిత్రక ఆధారాలతోనే ఒక గొప్ప శకానికి ఆప్టే పూసగ్రుచ్చినట్లుగా చిత్రించారు. శివాజీ జనన కాలంనుండి దేశ కాల పరిస్థితులను "ఉషఃకాల్" చిత్రిస్తుంది. మరాఠీల శౌర్య ప్రతాపాలను హృద్యంగా ఉత్తేజకరంగా ఈ నవలలో రూపచిత్రణ చేశారు. శివాజీ జీవితచరిత్రతో నవలలు వ్రాయడం పూర్తయినతరువాత "మైసూర్ వాఘ్" అనే పేరుతో హైదరాలీనిగురించి అద్భుతమైన నవల సృష్టించారు. తరువాత "వజ్రాఘాత్" లో విజయనగరసామ్రాజ్య పతనాన్నివర్ణించారు. సారంగాయి గారెడీలు అద్భుత సాహసిక కృత్యాలతో నిండిన ఈ నవలలు పాఠకుడికి మోతాదు మించియున్నట్లు కనుపించవచ్చును. ఆప్టే చివరిదశలో వ్రాసిన నవలలు మరీ కాల్పనికంగావుండి, పాఠకుని కిటుస్నిన్నాస్తి చికిత్సను కల్పిస్తాయి. "చంద్రగుప్త"తో కనుగొనిన మంత్రశక్తి తరువాతి నవలలో పక్కన్నిగిరి పోయింది. "గడ ఆలాపణ్ సింహ్ గేలా" (కోట చేజిక్కింది, కాని,సిరుదు మరణించాడు)అనే మరో నవల పేర్కొనదగినది. ఆప్టే వ్రాసిన నవలల్లోకెల్లా ఇది చిన్నది. చక్కని కూర్పుతో, చక్కని సన్నివేశాలతో ఈ నవల ఉత్కంఠను రేకెత్తిస్తూ, చివరిదాకా ఏకబిగిని చదివించేస్తుంది. దీర్ఘ వర్ణనలతో, ఉపకథలతో, పాఠకుని దృష్టిని మళ్ళించకుండా కథానిర్మాణ శిల్పానికి ప్రధానం ఇవనిచ్చినట్లు ఈనవల వ్రాయబడింది. ఉదయభాన్ అనే దుష్టుడు ఇద్దరు రాజపుత్ర కన్యలను చెరపట్టడం దాంట్లో ఒక ఉపకథగా చేర్చబడినప్పటికీ, తానాజీ మాలుసరే, కొండణాను జయించడం అనే ప్రధాన కథతో ఇది చక్కగా మేళవించబడింది.

ఒక గొప్ప సాహసగాథ,రమణీయమైన ప్రేమగాథ జమిలిగా పెనవేసుకుని పోయిన అద్భుత నవల యిది. శరవేగంతో దూసుకునిపోయే శైలి, తటిద్వేగంతో కదిలిపోయే కథ, పాఠకుడికి చివరిదాకా గుండె గొంతుకలో కొట్టాడుతూ వుంటుంది. తీక్ష్ణమైన ప్రతిభతో నించిన ఈ నవలిక ఆప్టే వ్రాసిన దీర్ఘమయిన యితర నవలలను త్రోసిరాజంటుంది.

ఆప్టే నవలలు సాహిత్యప్రపంచంలో ఆదరాభిమానాల మరంగా నిలిచిపోతాయని ఆయనతరంవారే అనేకమంది గ్రహించగలిగారు. ఒకసారి ఎన్నికలలో ఓడిపోయిన సందర్భాన్ని పురస్కరించుకొని ఆయనకు గోఖలే వోదారుస్తూ, శాసనసభలోనూ, సభాసమండలులలోనూ, తమబోటి రాజకీయవేత్తలు చేసే కృషి ఆప్టే చేస్తున్న కృషిముందు కొరగానిదని లోకం తమనుమరచిపోయినా, నవలా రచయిత ఆప్టేను ఎన్నటికీ మరువదని అన్నారు. ఆప్టే కృతులలో ఇతివృత్తం కేవలం చారిత్రాత్మకమే అయినా, సమకాలీన సమస్యలే అయినా, వాటికి అతీతమైన ఏదో అనశ్వరశక్తి వాటిలో పుంజీభవించి యుల్లుంటుంది. కారణం ఆయన పాత్రలను కదిలించే ప్రేరణలు గంగానదివలె మానవ జీవితంలో అనాదినుంచి ప్రవహిస్తున్నవే. భారతదేశంలోని ఇతర ప్రాంతాల ప్రజలు కూడా ఆప్టేను గురించి, ఆయన రచనలను గురించి తెలుసుకోవడం అవసరం. ఆప్టే రచనలు పూర్వమహాకావ్యాలవలె ప్రామాణికమైనవి. వాటివలెనే ఇవికూడా ఇప్పుడు గ్రంథాలయ భూషణాలుగా మాత్రమే మిగిలిపోయాయి. వాటిని చదివే పాఠకులు చాలా సక్కుత్తుగానే కనుపిస్తారు. ఆధునిక పాఠకులకు ఆయన నవలలు ఆది అంతం లేని పద్మవ్యూహాలుగా తోచడంలో ఆశ్చర్యం లేదు. శాఖోపశాఖలుగా విస్తరించే అలాంటి నవలలను చదివే ఓపికగానీ, తీరికగానీ, నేటి పాఠకులకులేదు. కానీ, తీరిక చేసుకుని ఓపిక తెచ్చుకుని చదువగలిగితే ఆప్టే నవలలు అమూల్యమైన పెన్నిధులు. ఆప్టే నవలలలో కళ్ళు మిరిమిట్లు గొలిపే తళుకుబెళుకులుగాని, పెలుకులుగాని కనుపించవు. రచయిత అపారమైన మేధాసంపదకు చెక్కుచెదరని స్మారక చిహ్నాలు అవి. ఒక పురాతన యుగపు చిత్జ్యోతికి కట్టిన సాహిత్యచైత్యాలివి.

సాంఖ్యాయన శర్మ

(6 వ పేజీ తరువాయి)

తన పని చక్కబెట్టుకొను
దాల్చును బిమ్మట పరోమముద్రయున్."

"ఆటవెలదులన్న తేటగీతములన్న
మనసు కరగిపోవు మంచుపగిది
ఆటలేక తేటపాటలయు లేకున్న
వెలదు బున్న జాలు వేసరాలు.
(ఆటవెలదులు తేటగీతములు)

శ్రీ సాంఖ్యాయనశర్మగారికి పుత్రసంతతి లేదు. నేడు సహకారశాఖలో డిప్యూటీ రిజిస్ట్రారుగాచేసి రిటైరయిన శ్రీ పూటుకూరి గోపాలరావుగారి సతీమణి శ్రీ శర్మగారి మనుమరాలు. సంస్కృతాంధ్రములలో పండితులూ, కవి అయిన శ్రీ ఆచంట బాపిరాజు, బి.ఏ., గారు (విశాఖపట్నం) శర్మగారి తమ్మునికుమారులు, బహుకావ్యకర్తలు. వీరపూజ జాతిపురోభివృద్ధికి చాలముఖ్యమని, గతమెరుగని జాతికి మోక్షము లేదని వేరే చెప్పాలా ? సాంఖ్యాయనశర్మగారివంటి బహుముఖమేధావి, విజ్ఞాని జాతిచరిత్రలో చాలా అరుదుగా వస్తుంటారు. వారే జాతినాగరికత, సభ్యతాపరిమాణాలకు సరియైన ప్రతినిధులు. వారి ఔన్నత్యమే జాతికి వారసత్వం.

రేపు క్రోధి ఆశ్వయుజ బహుళ పంచమి ఆదివారం (25—10—1964) నాటికి ఈ కీర్తికాయుని 100 వ జన్మదినోత్సవము రానున్నది. గిడుగు, గురజాడల శతజయంతి ఇటీవలనే ఉత్సాహవైభవంగా చేసుకున్న ఆంధ్రులకు వారిసాటివిజ్ఞాని శర్మగారిచరిత్ర కొన్నత్యమూ మభోధకము కాబోదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమూ, వారిచే నడపబడుతున్న సాహిత్య, సంగీత నృత్య నాటకకళా అకాడమీలున్నూ ఆనాడు ఈ మహోపాధ్యాయుని శతజయంత్యుత్సవాన్ని యుక్తవైభవంతో జరిపించగలవనీ, ఇతర సాహిత్య, నాట్యకళా సంస్థలున్నూ ఆనా డీ పండుగను చేస్తారనీ ఈ రచయిత ఆశయం!

[7 వ పేజీ తరువాయి]

టకు, కృషి జరుప వలసిన ఆవశ్యకతయెంతైనా గలదు.

(ఈ శీర్షిక వ్యాసావళి విషయ సేకరణలో నాకు సహకరించిన పెద్దలకు, అధికారులకు నా నమస్కృతులు—)

—శ్రీ యన్ గోపాలకృష్ణయ్య





బియ్యం ధర పెరుగుదల

హైదరాబాద్, మార్చి6:— రాష్ట్రంలో బియ్యంధర రోజు రోజుకు పెరిగి పోతున్నది. పది రోజుల వ్యవధిలో ఈ పెరుగుదల 15 శాతాన్ని మించి పోయింది. ధరలు ఇంకా పెరిగిపోయే సూచనలు కనిపిస్తున్నాయి.

కాయ ధాన్యాలు, వంట నూనెలు, ఇతర అత్యవసర వస్తువుల ధరలు కూడ పది శాతం పెరిగాయి.

వ్యవసాయమంత్రి శ్రీ బలరామరెడ్డి విజ్ఞప్తిని పురస్కరించుకొని టోకు, చిల్లర, వ్యాపారస్థులు 'అక్కుళ్ల' చిల్లర అమ్మకం రేటు కిలో 60 నయాపైసల చొప్పున అంగీకరించినప్పటికి మార్కెట్‌లో ప్రస్తుతం ఉన్న రేటుకు దానికి పోలిక ఎక్కడ కనిపించడం లేదు. మార్కెట్‌లో ప్రస్తుతం 95 నయాపైసలు రేటు ఉన్నది.

పశ్చిమ బెంగాల్‌కు ఆర్థిక సహాయం

రాజ్యసభలో కేంద్రమంత్రి శ్రీ నందా వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 6:— ఇటీవలి ఎల్లర్ల బెంగాల్ అల్లరులలో నష్టపడ్డవారి పునరావాసానికి పశ్చిమబెంగాల్‌కు ఆర్థికసహాయంచేసే విషయం రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించినపిమ్మట పరిశీలించబడుతుందని దేశీయాంగమంత్రి శ్రీ నందా రాజ్యసభలో శ్రీ భూపేష్‌గుప్తా అడిగిన ప్రశ్నకు సమాధానంచెప్పారు.

దేశీయాంగశాఖలో మంత్రి శ్రీ హజర్నవీస్ అనుబంధప్రశ్నలకు ప్రత్యుత్తరమిస్తూ వారికి కావలసిన అవసరాలమేరకు పథకాలు సిద్ధమయ్యాయని, కేంద్రప్రభుత్వం రాష్ట్రానికి న్యాయమైన సహాయాన్నంతా చేస్తుందని అన్నారు.

బంగారం కంట్రోలు ఉత్తర్వు రద్దు సాధ్యంకాదు

ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మార్చి 7:— బంగారం కంట్రోలు ఉత్తర్వును రద్దుచేయాలనే ఒక సూచనను నిన్న ఇక్కడ పార్లమెంటు సంప్రతింపులసంఘం సమావేశంలో ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి త్రోసిపుచ్చారు.

మనదేశంలోనికి దొంగబంగారం చేరవేతను నిరోధించడం ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో చాల అవసరమని, దొంగ బంగారం రావడంవలన విదేశ మారక ద్రవ్య సాధనలో మనకు చాల ఇబ్బంది కలుగుతున్నదని, కనుక బంగారం కంట్రోలు ఉత్తర్వు అమలు పరచక తప్పదని శ్రీ కృష్ణమాచారి స్పష్టంచేశారు.

''అయితే ఇట్టిచర్య సత్ఫలితాలను సాధించడానికి సహజంగానే కొంతకాలం పడుతుంది. ఏమైనప్పటికీ బంగారం కంట్రోలు ఉత్తర్వు విధించబడి కొద్దికాలమే అయినా, ఈ స్వల్ప కాలంలోనే ప్రధాన లక్ష్యాలను అది సాధించ గలిగింది. ఉదాహరణకు దొంగబంగారం వ్యాపారం బాగా తగ్గిపోతున్న సూచనలు కానవస్తున్నాయి''. అని వివరించారు ఆర్థికమంత్రి.

ఈ సంవత్సరం ప్రారంభంనుంచి వెండి, బంగారాలధరలు కొంత పెరిగిన మాట వాస్తవమేనని శ్రీ కృష్ణమాచారి అంగీకరించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు ప్రభుత్వం జాగ్రత్తగా ఒకకంట కనిపెడుతూనే ఉన్నదని ఆయన అన్నారు. అవసరమైన తగిన సమయంలో ధరల పెరుగుదలను అరికట్టడానికి చర్యలు గైకొనబడగలవని ఆయన తెలియజేశారు.

''బంగారంధర గత డిసెంబరులో 10 గ్రాములు రు. 60లు ఉన్నది. 1964 జనవరిలో ధర రు. 69. 75 కు పెరిగింది. ఫిబ్రవరి 21 నాటికి ధర రు. 63లు ఉన్నది.

పెళ్ళిళ్ళతరుణంలో నగలకోసం ప్రజలు బంగారం ఎక్కువగా కొనడంవల్లను, అలాగే పంట వచ్చినపిమ్మట రైతులు బంగారం కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపడంవల్లను ధర కొంతపెరిగి ఉండవచ్చు''. అన్నారు ఆర్థిక మంత్రి.

విదేశ పెట్టుబడులు

విదేశ పెట్టుబడుల మూలంగా దేశంతాలూకు ప్రధాన ఆర్థిక ప్రయోజనాలు దెబ్బతినకుండా ప్రధాన ఆర్థిక ప్రయోజనాలు దెబ్బతినకుండా ప్రభుత్వం ఎప్పటికప్పుడు జాగ్రత్త వహిస్తూ వస్తున్నదని ఆర్థికమంత్రి వ్రాతపూర్వకమైన ఒకలేఖద్వారా, పార్లమెంటు సంప్రతింపుల సంఘం సభ్యులకు తెలియజేశారు.

కేవలం, వాణిజ్య, వ్యాపారాదులలోను ఆర్థిక లేక బ్యాంకింగ్ సంస్థలలోను ఈ విదేశ పెట్టుబడులను ప్రభుత్వం ఎంతమాత్రం అనుమతించడం లేదని ఈ రంగాలలో భారతీయ సంస్థలు అనేకం ఇప్పటికే నెలకొల్పబడిబాగావృద్ధి గాంచుట వలన, కనుక వీటిలో విదేశ పెట్టుబడులను ప్రోత్సహించవలసిన ఆగత్యం లేదని ఆయన అన్నారు.

కాఫీ, తేయాకు, రబ్బరు మున్నగు తోటల పెంపకం పరిశ్రమలో కూడా విదేశ పెట్టుబడులను ప్రభుత్వం అనుమతించడంలేదని ఆయన తెలియజేశారు.

ముఖ్యంగా, ప్రభుత్వ రంగంలో 6,7 భారీ పరిశ్రమలలో మాత్రమే ప్రభుత్వం విదేశపెట్టుబడులకు అవకాశం కల్పిస్తున్నదని ఆయనఅన్నారు.

నిన్న ఇక్కడ దాదాపు 90 నిముషాలసేపు పార్లమెంటు సంప్రతింపుల సంఘం సమావేశం జరిగింది. ముఖ్యంగా ధరల పెరుగుదల సమస్యను గురించి సభ్యులు శ్రద్ధగా పరిశీలించినట్లు తెలుస్తున్నది.

టోకు వ్యాపారంపై గట్టి కంట్రోళ్ళు విధించాలని కేంద్రప్రభుత్వం యోచిస్తున్నది. అయితే ఈ విషయంలో రాష్ట్రప్రభుత్వాలు పూర్తిగా సహకరిస్తే తప్ప లేనిచో ఇట్టి పథకం జయప్రదం కాదని ప్రభుత్వం అభిప్రాయ పడుతున్నది.

ధరలపెరుగుదలసమస్యకు ఉత్పత్తినిపెంచుకోడం ఒక్కటే పూర్తిగా పరిష్కారమార్గమని ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారి అభిప్రాయ పడుతున్నట్లు తెలుస్తున్నది. ఆహారంవిషయంలో ప్రజలు తమ అలవాట్లను మార్చుకోవాలని, క్రమశిక్షణను అలవరచుకోవాలని కూడా ఆర్థిక మంత్రి కోరారు.

నెల్లూరు స్టేషన్లో గుడ్సుబండికి అగ్నిప్రమాదం

నెల్లూరు, మార్చి 6:— గుడివాడ నుంచి కాలికట్టుకు ప్రత్యేకంగా బియ్యం తీసుకు వెడుతున్న ఒక ప్రత్యేక గుడ్సురైలు నేటిమధ్యాహ్నం నెల్లూరురైలుస్టేషన్ యార్డులో ప్రవేశిస్తుండగా అగ్నిప్రమాదానికి గురి అయినట్లు కనుగొనబడింది. మొదటి వ్యాగనుమీద గల టార్పాలినుకు నిప్పు అంటుకున్నది. మంటలు ఆ వ్యాగన్లోగల సరుకునూ, మరి రెండు వ్యాగన్లనూ ఆక్రమించగా రైలుస్టేషన్ సిబ్బంది గుడ్సును ఆపివేశారు. గుడ్సుసిబ్బంది టార్పాలిన్లనులాగివేసి మంటలు వ్యాపించకుండా చేశారు. ఫైరు ఇంజన్లు వచ్చి మంటలు ఆర్పివేశాయి.

ఈ ప్రమాదంలో రు. 15 వేల వరకూ నష్టం జరిగి వుంటుందని తెలుస్తున్నది.

బ్రహ్మానందరెడ్డితో సంజీవయ్య సమావేశం

హైదరాబాద్, మార్చి8:— కేంద్ర కార్మిక మంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడు ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిని కలిసికొని సంభాషణలు జరిపారు. అసెంబ్లీలోని ముఖ్యమంత్రి గదిలో ఈ సమావేశం జరిగింది. శ్రీ సంజీవరెడ్డి, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగార్లు కూడా ఆ సమయంలో అక్కడ ఉన్నారు.

పోలీసుశాఖ స్వేచ్ఛగా పనిచేయాలి

శాసనసభలో పలువురు సభ్యుల సూచనలు

హైదరాబాద్, మార్చి 7:— పోలీసుశాఖ పద్దుపై రాష్ట్ర శాసనసభలో నిన్న జరిగిన చర్చ సందర్భంగా ప్రభుత్వపక్షం, ప్రతిపక్షం సభ్యుల్లు ఇరువురూ పోలీసుశాఖ రాజకీయ ఒత్తిడులు ఏవీ వుండకుండా స్వతంత్రంగా వుండాలనే అభిప్రాయాన్ని ప్రకటించారు.

స. డి. ఎల్. ఎఫ్. సభ్యుడు శ్రీ ఎస్. ప్రసాదరావు చర్చను ప్రారంభిస్తూ పోలీసు పద్దును ప్రవేశపెట్టిన హోంశాఖ మంత్రి, అదనపు భూమిశిస్తుకు వ్యతిరేకంగా సత్యాగ్రహం జరుపుతున్న వారిపై పోలీసుల వైఖరిని గురించి ప్రస్తావించలేదని అన్నారు.

ప్రభుత్వం సత్యాగ్రహులపై పోలీసులను ఒక ఆయుధంగా ఉపయోగిస్తున్నదని ఆయన ఆరోపించారు.

వ్యవసాయ కార్మికులు తమ కనీస సౌకర్యాలను పొందలేకుండా వున్నారు. దానికి కారణం వారు పోలీసువారికి భయపడి ఒక సంఘంగా ఏర్పడలేకపోవడమే అని ఆయన ఆరోపించారు.

పోలీసులు ఎవర్నీ అనవసరంగా నిర్బంధించకుండా ప్రభుత్వం చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పోలీసులు అధికారంలో వున్న పార్టీకి అనుకూలంగా వుంటున్నారని ఆయన ఆరోపించారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ నరసారెడ్డి మాట్లాడుతూ సత్యాగ్రహులపై పోలీసులు దురుసుగా ప్రవర్తించారనే ఆరోపణను ప్రస్తావించి, సత్యాగ్రహులను ఎదుర్కోవడంలో పోలీసులు ప్రవర్తించిన తీరుకు వారిని అభినందించాలని అన్నారు.

తెలంగాణాలో చాలా పోలీసు స్టేషన్లకు స్వంత భవనాలు లేవు అని శ్రీ నరసారెడ్డి చెప్పారు.

ఏదైనా ఒక నేరం జరిగిన సందర్భంలో పోలీసులు నేరం జరిగిన స్థలానికి వెళ్లడానికి అనేరంలో ఆసక్తిగల పార్టీలు ఏర్పాటుచేసే రవాణా సౌకర్యాలను అంగీకరించరాదని ఆయన అన్నారు.

ఆదిలాబాద్ జిల్లాలో అనేకమంది బందిపోటు దొంగలు వున్నారనీ, అంతర్రాష్ట్రీయ దొంగల ముఠాలను నిరోధించడానికి అక్కడ తగిన పోలీసు సిబ్బంది లేరని ఆయన అన్నారు. పోలీసుల దర్యాప్తు విధానాలు విశిష్టంగా వుండాలన్నారు.

సుల్తాన్ సలా ఉద్దీన్ ఒవైసీ (మజ్లిస్) మాట్లాడుతూ మంత్రి తన ప్రసంగం కాపీలను ఉరుదులోకూడా అందచేసినందుకు అభినందించారు. హైదరాబాద్‌లో పూర్వం కష్టంలేకుండా జీవితం కొనసాగించడానికి వీలుండేదనీ ఇప్పుడు ప్రతిచోటా 'కేళీ మందిరాలు' ఎక్కువై పోయాయనీ, నేరాలకు అవి ఆటపట్టు అయినాయనీ ఆయన వివరించారు. సాంఘిక వ్యతిరేక శక్తులను పోలీసులు ప్రోత్సహిస్తున్నారనీ, ఎప్పుడో కొందరు నేరస్తులను పట్టుకొంటున్నారనీ ఆయన అన్నారు. చట్ట వ్యతిరేకులపై పోలీసుశాఖ చర్య తీసుకోవడంలేదని ఆయన చెప్పారు.

పోలీసు శాఖలో ప్రతిచోటా లంచగొండితనం వుంటున్నదనీ గూండాలు పోలీసుల చేతిలో వున్నారనీ ఆయన అన్నారు. పోలీసులపై రాజకీయ ఒత్తిడి ఎక్కువగా వుంటున్నదని ఆయన ఆరోపించారు. కొద్ది జీతం తెచ్చుకునే పోలీసు ఇన్‌స్పెక్టరు ఎంతో దర్జాగా జీవితం గడపటం తనకు ఆశ్చర్యంగా వుందని ఆయన చెప్పారు.

కాంగ్రెసువారు మీటింగులు పెట్టుకునే టప్పుడు లౌడ్‌స్పీకర్లు ఎంతసేపైనా ఉపయోగించుకో వచ్చుననీ, అదే మజ్లీసు కాని ఇతర ప్రతిపక్ష రాజకీయ పార్టీగాని మీటింగు పెట్టుకుంటే రాత్రి పదకొండు గంటల తర్వాత మైకులు ఉపయోగించుకో కూడదనీ, ప్రతిపక్షాలకు కూడా ఈ సమయాన్ని పెంచవలసినదిగా మంత్రికి విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ పి. గున్నయ్య ప్రసంగిస్తూ తన నియోజకవర్గంలో అనేకచోట్ల జూదం విపరీతంగా ఆడుతున్నా చర్య తీసుకోవడం లేదని అన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఇండి) మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ రాజ్యం పోలీసురాజ్యం అవుతున్నదా అనిపిస్తున్నదన్నారు. వ్యభిచార గృహాలు, జూదగృహాలు ప్రతిచోటా కనిపిస్తున్నాయనీ, పోలీసులు లంచాలు తీసుకుంటున్నారని ఆయన అన్నారు.

యు. డి. ఎఫ్. సభ్యుడు శ్రీ పి. బాలిరెడ్డి ప్రసంగిస్తూ అవినీతిపరులైన వారికి ఉన్నత పదవులు వస్తున్నాయనీ నిజాయితీపరులైనవారు అక్కడే వుంటున్నారనీ అన్నారు. కనీసం లంచగొండులైన పోలీసు అధికారులను కొందరినైనా శిక్షించాలని ఆయన అన్నారు.

పోలీసులు వివేకవంతంగా ప్రవర్తించాలని శ్రీ బాలిరెడ్డి అన్నారు.

శ్రీ నారాయణరెడ్డి (స్వతంత్రపార్టీ) ప్రసంగిస్తూ కడపజిల్లాలో నేరాలు బందిపోటు దొంగతనాలు పెరిగిపోతున్నాయని అన్నారు. ఇందుకు కారణం పోలీసులు శ్రద్ధగా పనిచేయక పోవడమే అని ఆయన వివరించారు.

శ్రీ అంతోనిరెడ్డి (కాం) మాట్లాడుతూ పోలీసులు జీవనదృక్పథం మార్చుకోవాలని అన్నారు. బ్రిటిష్ పరిపాలన పోయిన తర్వాత కాలం మారిందని ఆయన అన్నారు. పోలీసులు నేరస్తులపట్ల ఉపేక్షాభావంగా వుంటున్నారనే అనుమానం ప్రజలలో కలదని ఆయన చెప్పారు. ఆ నియోజకవర్గంలో పశువుల దొంగతనాలు ఎక్కువగాజరుగుతున్నాయని పోలీసులకు … ఏమీ చర్య తీసుకోవటంలేదనీ శ్రీ అంతోనిరెడ్డి పేర్కొన్నారు. పోలీసుకానిస్టేబిల్ జీతంతక్కువని వారు ఎవర్నీ ఎంతంగానూ, నిజాయితీగానూ వుండటానికి అది సహాయపడదని ఆయనచెప్పారు. కానిస్టేబిల్సు నగరాలకు పంపించినప్పుడు వారికి రావలసిన డియర్నెస్ అలవెన్సు పూర్తిగా క్లెయిమ్ చేసేందుకు అనుమతించడం లేదనీ ఆయన అన్నారు. ప్రతి పట్టణంలోనూ పోలీసు లైన్లలో విద్యుద్దీపాల ఏర్పాటుచేయాలనిఆయన అన్నారు. శ్రీ కె. రాఘవులు (సి. డి. ఎల్. ఎఫ్.) ఎంగిలలో ఎన్నో నేరాలు జరిగినప్పటికీ చర్య తీసుకోలేదని అన్నారు.

తారాపూర్‌వాలా కేసు విచారణ

న్యాయమూర్తి చే త్వరలో తీర్పు

హైదరాబాద్, మార్చి 6:— సెల్కో వాటాల అమ్మకంకేసులో ముద్దాయి పెట్టిన రెండు రివిజన్ పిటిషన్లపై హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కె. వి. ఎల్. నరసింహం తన తీర్పును రిజర్వు చేసుకొన్నారు.

నైజాం మాజీ ఆర్థిక కార్యదర్శి శ్రీ సి. దామోదరరెడ్డి, ఆర్థిక సలహాదారుడు శ్రీ ఖాన్ బహదూర్ తారాపూర్‌వాలాలపై రాష్ట్ర సి. ఐ. డి. శాఖ కొన్ని ఆరోపణలు చేస్తూ కేసు దాఖలు చేసింది.

తాతా ఇంజనీరింగ్ అండ్ లోకోమోటివ్ కంపెనీకి చెందిన 10640 వాటాలను నైజాముకు విక్రయింపడానికి ముద్దాయిలు రహస్య మంతనాలు కావించి కుట్రపన్నారని, దానివల్ల నైజాంకు ఒక నయాపైసా పెట్టుబడి పెట్టకుండా రు. 1.5 లక్షలు లభించిందని ఆరోపింపబడింది.

మొదట ఈ కేసును విచారణ కావించిన సిటీ మేజస్ట్రేట్, 1962 జూలైలో ఉభయ పక్షాల వాదనలు విని, ముద్దాయిల వాదనలు నిరాకరించి, ఇద్దరు ముద్దాయిలు దొంగ పత్రాలు ఉపయోగించి, మోసగించారని ఆరోపించారు.

దిగువకోర్టు యిచ్చిన ఆర్డరుపై ముద్దాయిలు రివిజన్ పిటిషన్లు దాఖలుచేసుకోగా, న్యాయమూర్తి శ్రీ నాయర్ వాటిని అనుమతింపగా అవి న్యాయమూర్తి శ్రీ నరసింహం పరిశీలనకువచ్చాయి. గతనెల18వతేదీనుంచి26వరకు 6 సార్లు విచారణజరిగింది. రెండవముద్దాయి న్యాయవాది శ్రీ కృష్ణమీనన్ కోరికపై విచారణ నిన్నటికి వాయిదా పడింది.

నిన్న శ్రీ కృష్ణమీనన్ తన వాదన ముగించారు.

వంశధార నదీజలాల వినియోగానికి పథకాలు

నేరడివద్ద బ్యారేజ్ నిర్మించనున్నట్లు మంత్రి శ్రీ ఎ.సి సుబ్బారెడ్డి ప్రకటన

హైదరాబాద్, మార్చి 6:— వంశధారా నదీజలాలను వ్యవసాయప్రయోజనాలకు సక్రమంగా వినియోగించుకునే నిమిత్తం నేరడివద్ద ఒకబ్యారేజ్ నిర్మాణంతోసహా మూడుపథకాలను ప్రభుత్వం ప్రతిపాదించింది.

ఈ పథకాలుపూర్తి అయినప్పుడు 26,400 ఎకరాలభూమి నీటిపారుదల సౌకర్యం లభించగలదు.

ఈ విషయం ఇరిగేషన్‌మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, నిన్న శాసనమండలిలో శ్రీ కూర్మా వార్యులు అడిగిన ఒకప్రశ్నకు సమాధానంఇస్తూ తెలియజేశారు.

బ్యారేజ్ నిర్మాణంకాక తక్కిన రెండుపథకాలు 'గొట్ట'వద్ద ఒకరిజర్వాయర్ నిర్మించడానికి, శ్రీకాకుళంజిల్లాలో పాతపట్నం తాలూకాలోని కడప … కాలువలనుండి ఒక 'బ్రాంచ్‌కెనాల్' త్రవ్వడానికి ఉద్దేశించబడినవి. రిజర్వాయర్‌వల్ల 2,50,300 ఎకరాలభూమి నీటిపారుదల క్రిందికి రాగలదు.

నేరడివద్ద బ్యారేజ్ నిర్మాణానికి అవసరమైన ప్రాథమిక పనులన్నీ పూర్తి అయినవని, కేంద్ర జల, విద్యుత్ కమిషన్‌నుండి సాంకేతిక అనుమతి మాత్రమే లభించవలసిఉన్నదని మంత్రి తెలియజేశారు.

తూర్పు పాకిస్తాన్‌లో క్రైస్తవులపై అత్యాచారాలు

పాక్ వైఖరిపట్ల ఆంధ్ర క్రైస్తవ సంక్షేమసంఘం ఆందోళన

హైదరాబాద్, మార్చి 6:— ఇటీవల తూర్పు పాకిస్తాన్‌లో క్రైస్తవులపైన, తదితర అల్పసంఖ్యాకవర్గాల ప్రజలపైన జరిగిన అత్యాచారాలపట్ల ఆంధ్రప్రదేశ్ క్రైస్తవ సంక్షేమ సంఘం తన తీవ్రమైన ఆందోళనను వ్యక్తపరిచింది.

ఆంధ్రప్రదేశ్ క్రైస్తవ సంక్షేమ సంఘం ఈ సందర్భంలో ఒక సమావేశం జరిపింది. తూర్పు పాకిస్తాన్‌లో పెక్కుమంది క్రైస్తవులు దుండగుల హత్యాకాండకు గురిఅయినారని, ఒక లక్షమందికిపైగా క్రైస్తవులు,ఇండియాకు తరిమివేయబడ్డారని సంఘంవారు పేర్కొన్నారు. ఇందుకు తమ తీవ్ర ఆక్షేపణను, ఆందోళనను ప్రకటించారు.

ఈ సంఘటనలను గురించి తీవ్రంగా యోచించవలసినదని,తగినవిధంగా చర్యతీసుకోవలసినదని ప్రపంచ క్రైస్తవ సమాజానికి సంఘం ఒక తీర్మానంద్వారా విజ్ఞప్తిచేసింది. తీర్మానం ప్రతులను పాశ్చాత్యదేశాల రాయబారులందరికీ పంపాలని కూడా సమావేశం నిర్ణయించింది.

బ్రహ్మానందరెడ్డి, సంజీవరెడ్డి గార్లకు కర్నూలు శాసనసభ్యుల విందు

హైదరాబాద్, మార్చి6:— ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికీ, కాంగ్రెసు శాసన సభా పార్టీ నాయకుడు శ్రీ సంజీవరెడ్డికి కర్నూలు జిల్లాకు చెందిన అన్ని పార్టీల శాసన సభ్యులు, శాసన మండలి ఆవరణలో నేడు విందు చేశారు.

ఈ విందుకు హాజరైన వారిలో ప్రదేశ్ కాంగ్రెస్‌అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, స్పీకర్ శ్రీ బి. వి.సుబ్బారెడ్డి, శాసనమండలి అధ్యక్షుడు శ్రీ మాడపాటి హనుమంతరావు, రాష్ట్ర మంత్రులు వున్నారు.

tik-20 టిక్-20 నల్లులను చంపును

గయగి రయజినన్
ఒక టాటా-ఫైసన్ ఉత్పత్తి
సోల్ డిస్ట్రిబ్యూటర్లు: రాలిస్ ఇండియా లిమిటెడ్

చేనేత సప్తాహము
విజయవాడ జింఖానా క్లబ్ గ్రౌండ్సులో
"కోప్ ఫాబ్రిక్స్"
చేనేత వస్త్ర ప్రదర్శనము-రూపాయకు 10 నయాపైసలు రిబేటు.
కార్యక్రమం:
8—3—64 ఆదివారం సా. 5—30గం.నుంచి రా. 7గం. బహిరంగసభ. రా. 7గం.నుంచి 9గం. విజయవాడ నృత్యకళానికేతన్ వారిచే ''నీలి నీడలు'' నాటకప్రదర్శనము. రా. 9 గం. నుంచి 11 గం. విజయవాడ ర.స.స. సమాఖ్య వారిచే ''కీర్తిశేషులు'' నాటకప్రదర్శనము.

ఐరన్ మాస్టర్

షూటు. చెప్పులు ధరించండి అన్నిచోట్లా అమ్మబడుచున్నవి
వివిధరంగులలో
తయారుచేసినవారు మెస్సర్స్. కాసినో షూ ఫ్యాక్టరీ తెంగుటూరు-2.
ఇండియా అంతటను, విదేశాలలోను ఏజంట్లు, స్టాకిస్టులు కావలెను
PARAMOUNT

ఎలక్ట్రిక్ ఫ్యానులు

• రొఖమునకును
• సులభ వాయిదాలపద్ధతిపైనను
• సరసమైన రేట్లకు దొరకును
వివరములకు:
… & కో (ప్రైవేట్) లిమిటెడ్
… పార్కు రోడ్, విజయవాడ-1

4 గంటలలో

నూతన యంత్రసాధనాలతో గ్యారంటీగా మీ ఫ్యూయల్ ఇంజెక్టర్ పంపులను కేలిబరేట్ చేసి, వాపిలులను కండిషన్‌లో పెట్టి ఇస్తాము.
(రాత్రి, పగలు, సెలవురోజులలోను పనిచేసి ఇస్తాము.)
డీసెల్ ఇంజనీరింగ్ కంపెనీ.
16-ఏ బ్యాంకు వీధి ఫోన్: 85496 మద్రాసు-2.
ఇంకను వివరాలకు:— సెంట్రల్ ఆటో మొబైల్స్.
7—ఏ. బ్యాంకు వీధి. మద్రాసు—2.

రుచికరమైన ఆహారమునకు
తుషార్ వనస్పతి
ఎ,డి విటమినులతో బలపరచబడినది

… ఇండస్ట్రీస్ లిమిటెడ్, కర్నూలు

బొల్లి మహాపాడ దర్దుచర్మవ్యాధులకు ప్రత్యేకచికిత్స
కేటలాగు సలహా… ఉచితం.
జి.వి.రెడ్డి & కో గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.
250 శాస్త్రీయ ఆయుర్వేద ఔషధములు లభించును

నడుం విరుగుతోంది

ప్లానిటాబ్‌తో కుటుంబ నియంత్రణం చేసికొనండి
PLANITAB CONTRACEPTIVE OVULES
నమ్మకమైనది • సులభమైనది • ఖర్చుతక్కువ
మీ డాక్టరును సంప్రదించండి.
లేదా వివరాలకు మాకు వ్రాయండి.
హింద్ కెమికల్సు లిమిటెడ్, కాన్పూరు.

పశువులు మరియు గొర్రెల వేలం
ఒనవాని ఎద్దనున్న ప్రభుత్వ లైవ్ స్టాక్ ఫారముకు చెందిన ముర్రాజాతి 20 గేదెలు 5 పడ్డలు, 4 దున్నలు, 10 దూడలు, హళ్లికారు జాతి 6 కోడెలు, 5 కోడెదూడలు, 5 ఆవుదూడలు వగైరా ఒళ్లారి, బళ్లారి X … మిశ్రమ జాతి, పొట్టేళ్లు, గొర్రెలు 22—3—64 వ తేది ఆదివారం ఉదయం 11 గంటలనుండి ఫారం ఆవరణములో వేలం వేయబడును. వేలంలో పాల్గొనదలచినవారు ముందుగా పశువులకు 100 రూపాయలు, గొర్రెలకు 25 రూపాయలు, ధరావత్తు చెల్లించి పాల్గొనవలెను. వేలంలో గెలుపొందినవారికి వేలం ముగిసిన వెంటనే ధరావత్తు వాపసుచేయబడును. వేలం షరతులు, పశువులు, గొర్రెల వివరములు ఫారం ఆఫీసు వద్దనుండి తెలుసుకొనవచ్చును. ఒనవాని ఫారం, ఆదవాని, యుమ్మిగనూరు బస్సు దారిలోయున్నది.
(సం) వి. నారాయణరావు,
సూపరింటెండెంటు,
ప్రభుత్వ పశువుల ఫారం (పి. ఒ.) ఒనవాని,
(వయా) యుమ్మిగనూరు,
ఆదవాని తాలూకా, కర్నూలుజిల్లా.
AD. 313/64-1.

శ్రీ శాంతి హనుమాన్
చిత్రపటములు అమ్మకమునకు సిద్ధముగా నున్నవి.

ఈ క్రింది అన్ని కంపెనీల ఫోటోసామాన్లు దొరకును.
యిల్ ఫర్డు
అగ్ఫా
గీవర్టు
కిపి
ఎడ్రాను
ఫొటో సామానులు టోకుగాను, చిల్లరగాను అమ్మబడును.
సైజు 20''×14''
కాపీ వెల: 1—00
12 కాపీలకు పోస్టేజి పుచితము
అన్నిపటముల షాపులలో దొరకును.
గట్టా వెంకటేశ్వర్లు
స్టాండర్డ్ అండ్ ఫోటో గూడ్సు డీలర్సు
గాంధీచౌకు, తెనాలి. ఫోన్ నెం. 289.
SUVARNA

మీ కేశముల సహజ సౌందర్యము కనపడేలా చేయుటకు
కాల్గేట్
పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ హెయిర్ ఆయిల్ ఉపయోగించండి

మీరు ఏ విధముగా తలదువ్వు కొన్నా, ఒత్తుగా మరియు ఎక్కువ అందముగా కేశములు పెరుగుదలకు కాల్గేట్ కేస్టర్ హెయిర్ ఆయిల్‌తో రోజూ మర్దనము చేయుట ఎంతో ముఖ్యము!
స్నానమునకు ముందు కాల్గేట్ కేస్టర్ హెయిర్ ఆయిల్‌తో రోజూ తలకు మరియు కేశములకు క్రమము తప్పకుండా మర్దనము చేయడము లక్షలాది కుటుంబములలో నేడు పరిపాటి అయింది. ఈ కేరిటైన వనితో జుత్తు ఒత్తుగా, పొడుగ్గా పెరుగుటకు, కేశములు నిగనిగలాడుతూ శోభను చేకూర్చుటను చూచుటలో మీ ఆనందమునకు అవధులు ఉండవు.
కాల్గేట్‌తో కనపడే మీ కేశముల సహజ సౌందర్యమును అందరూ మెచ్చుకొంటారు.
దాని మనోరంజకమైన పరిమళము మీ కుటుంబములో అందరికీ నచ్చుతుంది!
కాల్గేట్
పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ హెయిర్ ఆయిల్

బ్రిటానియా
గ్లేక్సో

శిశువు పెరిగేటప్పుడు అవసరమైన గ్లేక్సో బిస్కట్లను కూడా పెడితే మీ కుటుంబానికి విందులా వుంటుంది! పిల్లలకు, పెద్దవారికి మంచి పుష్టినిచ్చు ఫలహారం. టీ, కాఫీ వేళ మరే తల్లని పానీయాన్ని పుచ్చేటప్పుడూ గ్లేక్సో బిస్కట్లను తప్పక యివ్వండి.
బ్రిటానియా బిస్కట్లు

Printed and Published by S. V. SWAMY B.A. on behalf of AndhraPrabha Ltd. and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, MADRAS

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఉదయం

ఆంధ్రప్రభ

★ ★ Regd. N. A-4

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య ౪౦౨౦౯౬

సంపుటి : 29 సంచిక : 59 విజయవాడ 10-3-1964 మంగళవారం 6 పేజీలు : 8 న. పై.

'ఆంధ్రప్రభ' చందా వివరాలు

అధికార ఏజెంట్లున్న ప్రదేశాలలో	రు. న. పై.	పోస్టుద్వారా రు. న. పై.
ఒక నెలకు	2—65	2—90
3 నెలలకు	7—75	8—65
6 నెలలకు	15—50	17—00
ఒక సంవత్సరానికి	31—00	34—00

"కామ్రేడ్ ఇతం"

మాస్కో, మార్చి 9:— విప్లవానికి పూర్వం రష్యన్ ప్రజలు ఎవరైనా కొత్తవారిని గాని, పెద్దలను గాని, సంబోధించేటప్పుడు "అయ్యా", "అమ్మా" అని (రష్యన్ భాషలో సుదార్, సుదారినా) గౌరవ సూచకంగా ఉపయోగించే పదాలను తిరిగి వాడుకలోకి తేవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. సోవియట్ వార పత్రిక 'నెదేలియా,' ఇటీవల ఈ విషయంపై పాఠకుల అభిప్రాయాన్ని కోరగా హెచ్చుమంది ఈ మార్పును సమర్థించారు. పెద్దవారిని, అపరిచితులను సంబోధించేటపుడు 'కామ్రేడ్' పదాన్ని వినియోగించడం ఎబ్బెట్టుగా ఉన్నదని కూడా పాఠకులు తెలియ జేశారు.

మద్రాసు-హౌరా ఎక్స్‌ప్రెస్ ప్రమాదంలో 22 మంది మృతి

బౌద్‌పూర్ వద్ద ఆదివారం రాత్రి సంభవించిన దుస్సంఘటనలో మరొక 34 గురికి తీవ్రగాయాలు

రైల్వేబోర్డు సభ్యునితో సహా ఉన్నతాధికారులచే సహాయ కార్యక్రమం పర్యవేక్షణ

కటక్, మార్చి 9:—

ఆదివారం రాత్రి 11 30 గంటలకు మద్రాసు నుంచి హౌరా వెడుతున్న ఎక్స్‌ప్రెస్ రైలు బౌద్‌పూర్ స్టేషన్‌వద్ద ఒక గుడ్సు బండితో ఢీకొన్న కారణంగా జరిగిన ప్రమాదంలో ఇంతవరకూ 22 మంది మరణించారనీ, 34 మంది గాయపడ్డారనీ అధికారపూర్వకంగా తెలియజేయబడింది.

అగ్నేయరైల్వే డివిజనల్ సూపరింటెండెంటు శ్రీ ఎన్. దత్తా పై విషయం తెలియ చేశారు.

ఇదివరకు దొరికిన శవాలు ఏడుగాక మరో 13 శవాలను ప్రమాదం జరిగిన మూడవ తరగతి భోగీ శిధిలాలనుంచి బయటకు తీశారు.

ఆస్పత్రిలో చేర్చినవారిలో ఇరువురు తర్వాత మరణించారు.

గతరాత్రి 11—25 గంటలకు ఎక్స్‌ప్రెస్ గుడ్సుబండితో ఢీకొన్నది. ఈ ప్రమాదంలో మరణించినవారంతా మూడవతరగతి బోగీలోని వారే. తక్కిన కంపార్టుమెంట్లలోనివారు సురక్షితంగా వున్నారు.

సహాయకార్యక్రమాలు వేడంతా కొనసాగాయి. రెండు ఇంజన్లకు సంబంధించిన శిథిలాలను నేటి సాయంకాలం అయేటప్పటికి పూర్తిగా తొలగించివేశారు. ఈ రహదారిపై మామూలు రాకపోకలు వెంటనే ప్రారంభం అవుతాయి.

ప్రమాదానికి గురిఅయిన ఎక్స్‌ప్రెస్ హౌరా స్టేషన్‌కు నేడు సాయంత్రం 7—30 గంటలకు చేరింది. ఏతే అందులో కలకత్తా వైపు వెళ్ళే గాయపడిన ప్రయాణీకులు ఎవరూ రాలేదు. స్వల్పంగా గాయాలుతగిలినవారిని చికిత్సచేసి విడుదలచేశారు. మిగిలిన 34మందికి తీవ్రమైన గాయాలు తగిలాయి. వారిని ఖరగ్‌పూర్ తీసుకు వెళ్లారు.

చనిపోయినవారిలో రెండు ఇంజన్లకుచెందిన డ్రైవర్లు, ఒక ఫైర్‌మెన్, ఒక కళాసీ వున్నారు.

ప్రమాదం జరిగిన స్థలం అంతా బీభత్సంగా వుంది. మృతకళేబరాలతోనూ, చెల్లాచెదరైన బోగీ శిథిలాలతోనూ ఆ ప్రదేశం అంతా భయానకంగా వున్నదని ప్రయాణీకులు తెలియజేశారు.

ప్రమాదం జరిగిన సమయంలో చాలామంది ప్రయాణీకులు నిద్రపోతున్నారు. ఎక్స్‌ప్రెస్ రైలు ఇంజను గుడ్సు రైలుఇంజనుతో ఢీకొన్న కారణంగా విపరీతమైన కుదింపుతో పెద్ద శబ్దం అయింది. దాంతో వారికి నిద్ర మెళుకువ వచ్చింది.

రెండు రైళ్లకూచెందిన ఇంజన్లు పెద్దగా చెడిపోలేదని ఒక ప్రయాణీకుడు తెలియజేశాడు. బోగీమాత్రం తునాతునకలు అయింది. అయినప్పటికీ అందులోని ప్రయాణీకులు కొందరు స్వల్పగాయాలతో అదృష్టవశాత్తు బయట పడ్డారు.

రైల్వేభద్రత అదనపు కమీషనర్ శ్రీ హార్డు ప్రమాద కారణాలు దర్యాప్తు చేస్తారు.

రైల్వేబోర్డు సభ్యుడు శ్రీ క్రిపాల్‌సింగ్ ప్రమాదస్థలానికి వచ్చి సహాయ కార్యక్రమాలు పరిశీలించారు. ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న వారిని పరామర్శించారు. ప్రమాదంలో గాయపడినవారిక్కి, చనిపోయినవారి బంధువులకు ఆర్థిక సహాయం అందచేయడానికి చర్యలు తీసుకున్నారు.

చనిపోయినవారిలో ఎనిమిదిమందిని వారి బంధువులు గుర్తించారు. గాయపడినవారిని కలకత్తాకు తీసుకువచ్చారు.

గుర్తింపబడినవారిపేర్లు : 1. పి. గ్రిజిల్ (డౌన్ ఎక్స్‌ప్రెస్ డ్రైవరు), 2. ఎస్. సి. నాగ్ (గుడ్సుబండి డ్రైవరు), 3. షేక్ గఫర్ (గుడ్సుబండి ఫైర్‌మెన్), 4. ఎం. ఎస్. వాణి (గుడ్సుబండికళాసి) 5. కాళింది (భద్రక్‌వద్ద టాల్‌వాన్), 6. శంకర్‌దేవర, 7. నిరంజన్ పాధి, బాలసోర్, 8. అలిక్‌బ్రౌహ్ (పూరి).

రాజ్యసభలో రైల్వే శాఖ ఉపమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 9:— రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి రాజ్యసభలో నేడొక ప్రకటన చేస్తూ హౌరాకు 300 కిలోమీటర్లదూరంలో నిన్నరాత్రి మద్రాస్—హౌరా ఎక్స్‌ప్రెస్‌కు సంభవించిన ప్రమాదంలో ఏడుగురుచనిపోయారని, 36 మంది గాయపడ్డారని తెలియజేశారు. కుర్దా—ఖరగ్‌పూర్ సెక్షన్‌లో బౌద్‌పూర్ స్టేషన్‌వద్ద ఈ ఎక్స్‌ప్రెస్‌బండి ఒక గుడ్స్‌ట్రెయిన్‌కు గుద్దుకోవడంవల్ల ఈ ప్రమాదం సంభవించింది.

రెండు ట్రెయిన్‌లకు చెందిన డ్రైవర్లతో సహా నలుగురు రైల్వేసిబ్బంది ఈ ప్రమాదంలో చనిపోయారు. మిగతా ఇద్దరిలో ఒకరు గుడ్స్‌ట్రెయిన్‌కు చెందిన ఫైర్‌మన్, రెండవవ్యక్తి సెకండ్‌ఫైర్‌మన్.

గాయపడిన వారిలో 29మందిని భద్రక్ వద్దనున్న సివిల్ ఆసుపత్రిలో చేర్చారని, మిగతా ఏడుగురికి ప్రాథమిక చికిత్సజరుపబడిందని రైల్వే ఉపమంత్రి తెలియ జేశారు.

తాజా వార్తలను బట్టి సివిల్ ఆసుపత్రిలో చేర్చిన 29 మంది క్షతగాత్రులలోను ఇద్దరు విడుదలచేయబడ్డారనికూడా మంత్రి తెలియజేశారు. ప్రమాదానికి గురియైన ఎక్స్‌ప్రెస్ బండి శిధిలాలను పట్టాల మీదనుంచి ఇంకా పూర్తిగా తొలగింపలేదని, ప్రమాద స్థలానికి రిలీఫ్ ట్రెయిన్ పంపబడిందని ఆయన తెలియజేశారు.

చనిపోయినవారి కుటుంబాలకు, గాయపడిన వారికి తగు పరిహారం చెల్లించడానికి ఏర్పాట్లు జరుగుతున్నవని రైల్వే ఉపమంత్రి వివరించారు.

రైల్వేల భద్రతకు సంబంధించిన అడిషనల్ కమీషనర్ ఈ ప్రమాద కారణాలను గురించి రేపటి నుంచి దర్యాప్తు జరుపుతారు.

రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ షా నవాజ్‌ఖాన్ లోకసభలో కూడ ఈ ప్రమాదాన్ని గురించి ఒక ప్రకటన చేశారు.

సభ్యుల ప్రశ్నలకు సమాధానం చెపుతూ "ఇది చాల దురదృష్టకరమైన సంఘటన" అని, దీనికి బాధ్యులెవరో దర్యాప్తు పూర్తి అయిన తర్వాతగాని తేలదని శ్రీ షా నవాజ్ ఖాన్ అన్నారు.

చిత్రజగత్తు!

'మనవాడు రోజూ గొడుగు తీసుకు వస్తాడు కానీ .... ఒక్కనాడన్నా వేసుకోడేందుచేత?'
'గొడుగు తెచ్చేది వేసుకుందికి కాదుగా! ఆఫీసు సరుకులు బైటికి ఎగుమతి చెయ్యడానికి!!'

పారిస్‌లో మొరాకో కాన్సల్ జనరల్ హత్య

పారిస్, మార్చి 9:— పారిస్‌లోని మొరాకో కాన్సల్ జనరల్ శ్రీ బెన్‌రాది —తామి నేడు ఆయన కార్యాలయంలో హత్యచేయబడ్డారు. హంతకుడిని అరెస్టు చేశారు.

రాబా మహమ్మద్ బెన్ అబ్దుల్లా అనే ఒక వ్యక్తి ఆయనను వీపులో పొడిచాడు.

కాన్సల్ జనరల్ తన కార్యాలయం బయటకు పరుగెత్తుకుంటూవచ్చి మెట్లపై వాలిపోయారు. ఆస్పత్రికి తీసుకు వెళుతుండగా త్రోవలో ఆయన ప్రాణాలు వదిలారు.

హైదరాబాద్ కార్పొరేషన్ సమావేశంలో గందరగోళం

హైదరాబాద్, మార్చి 9:— నేడు జరిగిన హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశంలో గందరగోళం జరిగింది. ఒకమునిసిపల్ కౌన్సిలర్ కుటుంబంపై పోలీసులు జరిపిన అత్యాచారం విషయం ప్రస్తావనకు వచ్చిన సందర్భంలో ఒకకౌన్సిలర్‌మరొకకౌన్సిలర్‌పై కుర్చీని ఎత్తడం, దూషణగా మాట్లాడటం జరిగింది.

మేయరు సమావేశాన్ని రేపు మధ్యాహ్నం గంటల వరకూ వాయిదా వేశారు.

సమావేశం ప్రారంభం అయినప్పుడు కాంగ్రెసుపార్టీ నాయకుడు శ్రీ జయాచారి సమావేశాన్ని వాయిదావేయాలనే తీర్మానాన్ని ప్రతిపాదించారు. శ్రీ ఎం. ఆర్. శామారావు (కాంగ్రెసు) ఈ తీర్మానం బలపరిచారు.

కౌన్సిలరు కుటుంబంలోనిమహిళా సభ్యులపై పోలీసులు జరిపిన అత్యాచారం ఆరోపణ విషయం దర్యాప్తు జరపడంలో ప్రభుత్వం చేస్తున్న ఆలస్యానికి నిరసనగా సమావేశం వాయిదావేయాలని అంతకుముందు శ్రీ రామమూర్తి నాయుడు మేయరును కోరారు.

ఈ తీర్మానాన్ని మేయరు శ్రీ బనార్సీలాల్ గుప్త అనుమతించలేదు. ఈ విషయం కోర్టు ముందు వున్నందున దాను చర్చించడానికి అనుమతించనని ఆయన అన్నారు.

నిన్న జరిగిన కాంగ్రెసుపార్టీ సమావేశంలో ప్రభుత్వం ఈ విషయంలో చర్యతీసుకోనందుకు నిరసనగా నేటి కార్పొరేషన్ సమావేశంలో ఏవిధమైన కార్యక్రమం నిర్వహించకూడదని తీర్మానించారు. కొందరుసభ్యులు నల్లటిబాడ్జీలు ధరించి సమావేశానికి వచ్చారు.

ఫిబ్రవరి 25 న జరిగిన సర్వసభ్య సమావేశంలో పోలీసుల దురుసుప్రవర్తనకు ఆందోళన తెలియజేస్తూ తీర్మానించి ప్రభుత్వం దర్యాప్తు జరపాలని కోరిన సంగతి పాఠకులకు విదితమే.

నేటి సమావేశంలో సభ్యులు భిన్నాభిప్రాయాలు ప్రకటించారు.

శ్రీ రామమూర్తి నాయుడు తీర్మానం ఆమోదించమని మేయర్‌ను కోరారు. మేయరు దానిని అంగీకరించడానికి సిద్ధపడకపోయేటప్పటికి సభలో మేయరును బలపరిచే వారికీ రామమూర్తినాయుడ్నిబలపరిచేవారికీమధ్య ఆవేశాలు పెరిగాయి.

శ్రీ గులాం యాజ్దానీ (కాం) సమావేశం అరగంటసేపు వాయిదా వేసి తిరిగి ప్రారంభించవచ్చునని సూచించారు.

మేయరు సమావేశాన్ని వాయిదావేశారు. తర్వాత అరగంటకు తిరిగి సమావేశం ప్రారంభం అయినప్పుడు కొందరు సభ్యులు ఒకరిని ఒకరు దూషించుకున్నారు.

ఆంధ్రప్రభ
క్రోధి నామసంవత్సర పంచాంగము
సుప్రసిద్ధ జ్యోతిష సిద్ధాంతి శ్రీ కె. యస్. రామమూర్తి శర్మగారిచే గుణింపబడిన పై పంచాంగములు అమ్మకమునకు సిద్ధంగా ఉన్నవి.
ప్రతి వెల 30 న. పై. మాత్రమే.
ప్రతులు మా ఏజంట్లవద్ద లభించును.
మేనేజరు,
ఆంధ్రప్రభ, విజయవాడ



మద్రాసులో ఆదివారంనాడు కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎమ్. సి. చాగ్లా, ఉస్మానియా, అన్నామలై, మద్రాసు విశ్వ విద్యాలయాల వైస్ ఛాన్సలర్లు డాక్టర్ డి. ఎస్. రెడ్డిగారు, డాక్టర్ సి. పి. రామస్వామిఅయ్యర్, డాక్టర్ఏ. లక్ష్మణస్వామి మొదలియార్‌గార్లు కలుసుకొన్నప్పటి చిత్రం.

పోచంపాడు ప్రాజెక్టు క్రింద మరింత హెచ్చునీరు వినియోగం

కేంద్ర ప్రభుత్వం అంగీకరించినట్లు శాసన సభలో పబ్లిక్‌వర్క్స్ మంత్రి సుబ్బారెడ్డి ప్రకటన

హైదరాబాద్, మార్చి 9:—

పోచంపాడు ప్రాజెక్టుక్రింద పోనుపోను గరిష్ఠస్థాయిలో 100 శతకోట్ల ఘనపుటడుగుల నీటిని వినియోగించుకొనడానికి కేంద్రం అంగీకరించింది. ప్రస్తుతం కేంద్రం అంగీకరించిన పరిమితి 66 శతకోటి ఘనపుటడుగుల నీరు మాత్రమే.

పోచంపాడు, శ్రీశైలం ప్రాజెక్టులకు సాంకేతిక అనుమతి విషయాన్ని గురించి రాష్ట్ర అసెంబ్లీలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెపుతూ పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నేడు ఈవిషయాన్ని వెల్లడించారు.

శ్రీ ఎన్. వెంకటస్వామి (పి.డి. ఎఫ్.ఎఫ్.) అడిగిన ప్రశ్నకు సమాధానం చెపుతూ ఈ ప్రాజెక్టులకు సాంకేతిక అనుమతిని మంజూరుచేసే విషయానికి సంబంధించి కేంద్ర జల విద్యుత్ కమిషన్‌నుంచి త్వరలోనే అధికార ప్రకటన వెలువడగలదని శ్రీ సుబ్బారెడ్డి తెలియజేశారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: ఈ ప్రాజెక్టులకు సాంకేతిక అనుమతిని మంజూరు చేయడంలో అభ్యంతరం ఏమిటి? విజానికి ఇది ఏనాడో జరుగవలసి ఉన్నది.

మంత్రి: పోచంపాడు ప్రాజెక్టుకు సంబంధించిన ప్రధానమైన కాలువ వెడల్పును కొంత తగ్గించాలని కేంద్ర జలవిద్యుత్ సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి సలహాఇచ్చింది. కాని, రాష్ట్ర ఇంజనీర్లు కాలువ వెడల్పును తగ్గించడం మంచిది కాదని భావిస్తున్నారు. ఈ వివాదం ఫలితంగానే సాంకేతిక అనుమతి నిలిచిపోయింది. పోగా, శ్రీశైలం ప్రాజెక్టు విషయంలో 180 శతకోటి ఘనపు టడుగుల నీటిని వినియోగించుకొనడానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర జల విద్యుత్ సంఘానికి మధ్య ప్రస్తుతం ఉత్తర ప్రత్యుత్తరాలు కొనసాగుతున్నాయి.

ఇతర అనుబంధ ప్రశ్నలకు సమాధానం చెపుతూ పోచంపాడు ప్రాజెక్టు కాలువక్రింద పండించే పంటలు, తదితర వ్యవసాయ సంబంధమైన విషయాలను పరిశీలించే నిమిత్తం కేంద్ర జలవిద్యుత్ సంఘం ఒక కమిటీని నియమించిందని శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు. డామ్ విషయంలో అభ్యంతరాలు ఏమీ లేవు. నిర్మాణ కార్యక్రమాలు చురుకుగా సాగుతున్నాయి. సాంకేతిక అనుమతి మంజూరు కావడంలో ఆలస్యంవల్ల యే దశలో కూడ పని నిలిచిపోలేదని, ఆంధ్రప్రదేశ్ ఇంజనీర్లు ప్రస్తుతం ఈవిషయంపై ఢిల్లీలో చర్చలు జరుపుతున్నారని శ్రీ సుబ్బారెడ్డి వివరించారు.

శ్రీ ఎ. కె. గోపాలన్ నిరాహారదీక్ష

ఎర్నాకులం, మార్చి 9:— గతరాత్రినుంచి ఎర్నాకులం జిల్లా కిరితోడ్ రిజర్వు అడవుల ప్రాంతంలోనిశరణార్థులకోసం నిరాహార దీక్ష ప్రారంభించిన లోకసభలో కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్‌ను నేడు ఉదయం పోడు పుర్రఘాటు తీసుకు వెళ్ళారు.

గుడ్లవల్లేరు, మార్చి 9:— శ్రీ అట్లూరి శేషావతారం కుమారుడు శ్రీ ప్రేమచంద్‌కు, గుడ్లవల్లేరువాస్తవ్యుడు శ్రీ వల్లభనేని వెంకటశేషయ్య ద్వితీయపుత్రిక చిరంజీవి సౌభాగ్యవతి పద్మావతికి, గుడ్లవల్లేరులో ఏడవతేదీన వివాహం జరిగింది.

ప్రయాణీకులపై పెళ్లిపెద్ద కాల్పులు

ఫలితంగా ఒకరి మరణం, ముగురికి గాయాలు

కలకత్తా, మార్చి 9:— నేటి ఉదయం హౌరాకు సుమారు 26 మైళ్ళదూరంలో ఈస్టరన్ రైల్వేలో దానాపూర్—హౌరా ప్యాసింజరు షోరాఫులి స్టేషనులో వుండగా ఒక ప్రయాణీకుడు తోటి ప్రయాణీకులపై కాల్పులు జరపడంవల్ల ఒకరు మరణించారు. మరి ముగ్గురికి గాయాలు తగిలినవి.

తుపాకి ప్రేల్చిన మనిషి ఒక పెళ్ళివారి బృందానికి పెద్దఅనీ, పెళ్ళివారికోసం కేటాయింపబడిన రైలుపెట్టెలో యితరులు ఎక్కడంవల్ల అతనికి ఒళ్ళుతెలియని కోపంవచ్చి వారితో చాలాసేపు ఘర్షణపడి చివరకు తుపాకి పేల్చాడనితెలుస్తున్నది.

ఈ స్టేషనుగుండా వచ్చి పోవలసిన బండ్లను అచట చేరిన కోపోద్రిక్తమైన జనానికి వెరచి యితర మార్గాలకు మళ్లించారని తెలుస్తున్నది.

కాశ్మీర్‌లో శాంతిదళం రద్దు

రాష్ట్రప్రభుత్వ నిర్ణయం

శ్రీనగర్, మార్చి 9:— రాష్ట్రంలోని కాశ్మీర్ ప్రత్యేక పోలీసు శాంతి దళాన్ని వెంటనే రద్దుచేయడానికి జమ్మూ, కాశ్మీర్ ప్రభుత్వం నిర్ణయించినట్లు నేడిక్కడ అధికార పూర్వకంగా ప్రకటించారు.

ఈశాంతి దళాన్ని 1953 అక్టోబరులో నెలకొల్పారు. డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్‌కు సమానమైన హోదాగల 16 మంది కమాండెంటు అధికారులు ఈ దళంలో వున్నారు.

ఈ శాంతి దళంలోవున్న శారీరకంగా బలిష్టులైన వారందరికీ శిక్షణ ఇచ్చి వారిని రాష్ట్ర పోలీసు శాఖలో నియమిస్తారు.

శాంతిదళం ఉద్యోగులకు ఎట్టి నిర్దిష్ట బాధ్యతలు ఇవ్వకుండా ప్రభుత్వ నిధులను వారికి చెల్లించడం తగదని సంఘవిద్రోహ ప్రతిపక్షాల వారు విమర్శించారు.

రాష్ట్ర విద్యుచ్ఛక్తిబోర్డు ఆర్థిక నివేదిక

శాసనసభకు మంత్రి శ్రీ సుబ్బారెడ్డి సమర్పణ

హైదరాబాద్, మార్చి 9:— వర్తమాన సంవత్సరంలో నూరు గ్రామాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యం లభించగలదని రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షుడు శ్రీ జె. వి. నరసింగరావు తన వార్షిక నివేదికలో ప్రకటించారు.

1964—65 సంవత్సరపు వార్షిక ఆర్థిక నివేదికను విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నేడు శాసనసభ ముందు వుంచారు. ఆర్థిక పెట్టుబడి పనులకు రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు రు. 1804.930 లక్షలను సేకరించాలని ప్రతిపాదించింది. రు. 1259.642 లక్షలు ఆదాయం లభించగలదని అంచనావేయబడింది. సంవత్సరానికి వడ్డీ రు. 318.359 లక్షలు.

తుంగభద్ర హైడ్రో ఎలెక్ట్రిక్ స్టేషన్ (రెండవదశ) నెల్లూరు థర్మల్ స్టేషన్, గ్యాస్ టర్బోసెట్లు మొదలైనవాటి మూలంగా ఆదాయంలో పెరుగుదల కానవస్తున్నది.

తృతీయ పంచవర్ష ప్రణాళికలో విద్యుచ్ఛక్తికి కేటాయించిన సొమ్ము రు. 78.81 కోట్లకు పెరిగింది. అందులో పూర్ణభాగం రు. 60.95 కోట్లు.

తృతీయ పంచవర్ష ప్రణాళిక ప్రారంభంలో 213 మెగావాట్లు విద్యుచ్ఛక్తిఉత్పత్తికి అవకాశం వుండగా ప్రణాళికాకాలం ముగిసే నాటికి ఈ శక్తి 591.80 మెగావాట్లకు పెరుగుతుంది.

అదనపు ఉత్పత్తిశక్తికి కావలసిన ట్రాన్స్మిషన్, డిస్ట్రిబ్యూషన్ లైన్లను నెలకొల్పడానికి ఇందులో అవకాశం వుంది. పెద్ద ప్రాజెక్టుల మీద పని అనుకున్న ప్రకారం జరుగుతున్నది. హైదరాబాద్‌లో 10 మెగావాట్ల గాస్ టర్బో సెట్టు ఒకటి నెలకొల్పబడింది. ఈ సెట్టు జంట నగరాలలో విద్యుచ్ఛక్తి కొరతను కొంతవరకు తీరుస్తుందని శ్రీ నరసింగరావు తన నివేదికలో తెలియజేశారు.

అంతర్రాష్ట్ర ప్రాజెక్టులు తప్ప అన్ని ప్రాజెక్టులూ బోర్డు నిర్వహిస్తున్నది.

శ్రీ జె. వి. నరసింగరావు అధ్యక్షతన బోర్డు త్వరితగతిని అభివృద్ధి చెందుతున్నది.

బొంబాయివద్ద రైలు ప్రమాదం

పట్టాలు తప్పినందున నలుగురికి స్వల్పగాయాలు

బొంబాయి, మార్చి 9:— బొంబాయి—సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ రైలు నేటిమధ్యాహ్నం ఇక్కడికి సమీపంలో ఠాకుర్లీ కల్యాణ్ స్టేషన్ల మధ్య పట్టాలు తప్పిపోయినందున నలుగురు ప్రయాణీకులకు స్వల్ప గాయాలు తగిలాయని ఇక్కడి రైల్వే కేంద్ర కార్యాలయానికి చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది.

రైలు పెట్టెలు పట్టాలు తప్పినందువల్ల ఠాకుర్లీ, కళ్యాణ్ స్టేషన్ల మధ్య రైళ్ళ రాకపోకలకు ఆటంకం కలిగింది. ఆ రైలు విక్టోరియా టెర్మినస్‌లో 1—10 గంటలకు బయలు దేరిన తర్వాత 45 నిమిషాలకు ఈ ప్రమాదం వాటిల్లింది.

60 లక్షల టన్నుల ఆహారధాన్యాల నిల్వ

ప్రభుత్వ సంకల్పంపై రాజ్యసభలో మంత్రి శ్రీ ఏ. ఎమ్. థామస్ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 9:—

భారతప్రభుత్వం క్రమంగా 60 లక్షల టన్నుల ఆహారధాన్యాలను నిలువచేయడానికి సంకల్పించింది. ఇందులో 40 లక్షల టన్నుల గోధుమ, 20 లక్షల టన్నుల బియ్యం వుంటాయి. వీటిని నిలువ చేయడానికి, విడుదలచేయడానికి సరియైన సదుపాయాలు చేయబడుతున్నవి.

ఈ విషయాన్ని కేంద్ర ఆహారశాఖ మంత్రి శ్రీ ఏ. ఎం. థామస్ రాజ్యసభలో శ్రీ బాబూభాయ్ చినై అడిగిన ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

శ్రీ థామస్ ఇంకా ఇలా అన్నారు:—

"మనం పి. ఎల్. 480 చట్టం క్రింద గోధుమల దిగుమతిని ఎక్కువ చేస్తున్నాము. ప్రస్తుతం సుమారు నాలుగున్నర లక్షల టన్నులగోధుమ దిగుమతి అవుతున్నది. ఈ మొత్తాన్ని ప్రతినెల ఐదులక్షల మేరకు పెంచినట్లయితే క్రొత్తగా దిగుమతి చేసుకునే గోధుమతో మన ఆహార ధాన్యాల అవసరాలు తీరగలవు. అప్పుడు రిజర్వు చేసిన నిలువలను కదల్చవలసిన అవసరం వుండదు".

శ్రీ సీతారాం జైపూరియా అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ థామస్, స్థానికంగా సేకరించిన ధాన్యంలోనూ, దిగుమతి అయేధాన్యం తోనూ కూడా ఈ విధంగా నిలువచేయడం జరుగుతుందని, గోధుమలకు సంబంధించినంత వరకూ, అవి స్థానికంగా సేకరింపబడే అవకాశంలేదని అన్నారు.

"మన దేశంలో 110 లక్షల టన్నులగోధుమలు ఉత్పత్తి అవుతున్నాయి. 35 నుంచి 40 లక్షల టన్నుల వరకూ ప్రతిసంవత్సరం గోధుమలను దిగుమతి చేసుకుంటున్నాము. ప్రపంచంలోనే బియ్యం కొరతవుండటంవల్ల, మనకు విదేశీమారక ద్రవ్యానికి సంబంధించిన చిక్కులు వుండటంవల్లా, బియ్యం దిగుమతి చేసుకొనడానికి కొన్ని హద్దులున్నాయి. దిగుమతి చేసుకొనడంద్వారా, స్థానికంగా సేకరించడంద్వారా, ఆహారధాన్యాలను అధికంగా నిల్వ చేయడానికి ప్రభుత్వం సంకల్పించింది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలుకలసి పది లక్షల టన్నుల ఆహారధాన్యాలను సేకరించాలని అంచనా వేయబడింది" అని వివరించారు.

శ్రీ దయాభాయ్ పటేల్‌కు సమాధానమిస్తూ "ఆస్ట్రేలియా నుంచి దిగుమతి చేసుకుంటున్న 1.71 లక్షల టన్నుల గోధుమలు మొత్తం ఈ సంవత్సరం జూలై నెలాఖరులోగా మనకు చేరగల"వని శ్రీ థామస్ చెప్పారు.

చక్కెర కోటాల కేటాయింపు

శ్రీ సి. డి. పాండే అడిగిన మరొక ప్రశ్నకు సమాధానంగా, వివిధ జిల్లాలకు నిర్ణయింపబడిన కోటాప్రకారం పంచదారను కేటాయించవలసిందిగా రాష్ట్రాలకు ఉత్తర్వులు యివ్వడమైనది, చిల్లరవ్యాపారులకు ఇవ్వవలసిన కోటాను నిర్ణయించడం జరిగిందని, చౌకధరల డిపోలద్వారా పంచదారను కొనుగోలుదార్లకు పంచవలసిందిగా రాష్ట్రాలను కోరటం కూడా జరిగిందని, శ్రీ థామస్ వివరించారు.

పంచదార ఎగుమతికి ఏర్పాట్లు

అమెరికా, ఇతరదేశాలకు (ముఖ్యంగా జపానుకు) 2 లక్షల టన్నుల పంచదారను ఎగుమతి చేసే కాంట్రాక్టులు పునరుద్ధరింపబడినవని, థామస్, శ్రీ సీతారాం జైపూరియా ప్రశ్నకు వ్రాత పూర్వకమైన సమాధానంయిచ్చారు. ఈ విషయంలో ప్రభుత్వానికి కలిగిన లాభనష్టాలను, ఎగుమతులు పూర్తిఅయిన తరువాతతెలియగలవని శ్రీ థామస్ స్పష్టంచేశారు.

నెహ్రూతో టాల్బోట్ సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 9:— అమెరికా విదేశాంగ శాఖ సహాయ కార్యదర్శి శ్రీ ఫిలిప్స్ టాల్బోట్ ప్రధానమంత్రి శ్రీ నెహ్రూను ఆయన నగ్గివాంలో దర్శించి పదినిముషాలపాటు వారితో ఉన్నారు.

ప్రధాని నెహ్రూ యోగక్షేమాలు విచారించే నిమిత్తం యీ సమావేశం జరిగిందని ప్రకటించబడింది.

మద్రాస్ భూసంస్కరణల చట్టం చెల్లదు

సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, మార్చి9:—మద్రాసు భూసంస్కరణల చట్టం (కమతాల పరిమితి నిర్ణయం) భారత రాజ్యాంగంలోని 14 సూత్రానికి భిన్నంగా పక్షపాతబుద్ధిని ప్రదర్శిస్తున్నదని పేర్కొంటూ సుప్రీంకోర్టు నేడు దాన్ని త్రోసిపుచ్చింది.

కమతాల పరిమితి విధించడానికి, తద్వారా లభించే మిగులు భూమిని సర్దుబాటు ప్రభుత్వం వాటిని స్వాధీనపర్చుకొనడానికి, పరిహారం చెల్లించడానికి ఈ చట్టం ఉద్దేశింపబడింది.

కమతాల నిర్ణయం, నష్టపరిహారం చెల్లింపునకు సంబంధించి ఈ చట్టంలోని 5వసెక్షన్, 50వ సెక్షన్ రాజ్యాంగంలోని 14వ సూత్రానికి విరుద్ధంగా ఉన్నవని సుప్రీంకోర్టు తన తీర్పులో ప్రకటించింది.

దీనికి అనుగుణ్యంగా, శ్రీ ఎ. వి. కృష్ణస్వామి నాయుడు, తదితరులు కలిసి దాఖలు చేసిన ఆరు రిట్ పిటిషన్‌లను కోర్టు ఆమోదించింది.

అసెంబ్లీ వ్యవహారాల్లో ఇంగ్లీషు వాడకం

ముఖ్యమంత్రిచే బిల్లు ప్రతిపాదన

హైదరాబాద్, మార్చి 9:—ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభా వ్యవహారాలలో ఇంగ్లీషును కొనసాగించడానికై ఉద్దేశించబడిన ఒక బిల్లును ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నేడు రాష్ట్ర శాసన సభలో ప్రవేశపెట్టారు.

ఈ బిల్లు లక్ష్యాలను, దీనినిప్రవేశ పెట్టడంలో గల కారణాలను గురించి విపులంగాతెలుపుతూ ముఖ్యమంత్రి ఒక ప్రకటన చేశారు.

1965 జనవరి 25 తరువాత ఇంగ్లీషు భాషను కొనసాగించనట్లయితే రాష్ట్ర శాసన సభ వ్యవహారాలు నడపడంలో చిక్కులు ఉత్పన్నం కాగలవని ముఖ్యమంత్రి తమ ప్రకటనలో వివరించారు.

చైనా, రష్యా సరిహద్దు నిర్ణయ సంఘం

న్యూఢిల్లీ, మార్చి 9:— చైనా—రష్యా సరిహద్దులలో చైనావారు సరిహద్దులను అతిక్రమిస్తున్నచోట రెండు దేశాలమధ్య సరిహద్దుల నిర్ణయానికై చైనా రష్యా సంయుక్తసరిహద్దు నిర్ణాయకసంఘం ఒకటి ఇటీవలనెలకొల్పబడింది.

సోవియెట్ రష్యా పార్లమెంటరీ ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ వి. వి. స్పిరిడొనోవ్ నేడిక్కడ పత్రికా గోష్ఠిలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఈ విషయాన్ని వెల్లడించారు.

సరిహద్దు వివాదాల పరిష్కారానికి బలప్రయోగానికి తలపడకుండా వుండేందుకు ఒక అంతర్జాతీయ ఒప్పందం జరగాలని సోవియెట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్ ఇటీవల అన్నిరాజ్యాల అధినేతలకు చేసిన విజ్ఞప్తి ప్రాతిపదికపై ఈ సంఘం నెలకొల్పబడిందని శ్రీ స్పిరిడొనోవ్ వివరించారు.

సోవియెట్ సరిహద్దులను చైనా ఇదివరకు అతిక్రమిస్తూనే వున్నదని, ఈ అతిక్రమణ చర్యలు ఇటీవల మరీ ఎక్కువయ్యాయని ఆయన తెలిపారు.

PUBLIC APPOINTMENTS

ఆంధ్రప్రదేశ్ టెక్స్టు బుక్ ప్రెస్, హైదరాబాద్

(ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటుకు చెందిన గవర్నమెంటు కమర్షియల్ సంస్థ)

ఆయా అంశములకు ఎదుట తెలిపిన జీతం స్కేలులో దిగువ టెంపరరీ ఉద్యోగములకు దరఖాస్తులు హైదరాబాద్, ఏ. పి. టెక్స్టు బుక్ ప్రెస్, డైరెక్టరుచే కోరబడుచున్నవి. ఈ ఉద్యోగములు ప్రస్తుతమునకు తాత్కాలికములు. అయితే కొనసాగవచ్చును.

1. మోనోటైపు కీబోర్డు ఆపరేటర్లు: (2) జీతం: రు125—5—160—7½—220

అర్హతలు:

(1) ఇంగ్లీషు, తెలుగులో మంచి పరిజ్ఞానముండి 8వ తరగతి వరకు చదివి వుండవలెను.
(2) గంటకు 7,000 కరెక్టెడ్ ఎమ్సుకు తక్కువ కాకుండ స్పీడు కలిగివుండవలెను.
(3) కీబోర్డు ఫింగరింగు క్షుణ్ణంగా తెలిసివుండవలెను.
(4) మెకానిజంలో థియరిటికల్‌గాను, ప్రాక్టికల్‌గాను పరిజ్ఞానమున్ను కాస్టింగ్ మెషిన్ మ్యాట్రిక్సు కేసులో, ఫాంటు లిపిలేటౌటుకు సంబంధించిన పూర్తి పరిజ్ఞానమున్ను, లైనుకి మెజరు నిర్ణయించే ఫాంటు 'సెట్టు' గురించిన పరిజ్ఞానమున్ను కలిగివుండవలెను.
(5) 7 సం. లకు తక్కువకాకుండ ప్రత్యక్షానుభవము కలిగివుండవలెను.

మెషినుల మెకానిజం తెలిసినవారికి ప్రాధాన్యమివ్వబడును.

2. మోనో కాస్టర్లు (2) రు. 80—2—90—3—120.

(1) 8వ స్టాండర్డు వరకు చదివి వుండవలెను.
(2) మామూలు సర్దుబాటులు సహా కాస్టింగు బాగా తెలిసి వుండవలెను.
(3) పొట్టులు మార్చడం, మ్యాట్రిసెస్‌లు, మైక్రోమీటర్లు, బాడీవారి, సెట్‌వారి అడ్జస్ట్‌మెంటు, టైపు కాక్యులేషను, మోనోటైపు మెటల్ టెంపరేచరు మొదలైన వన్నీ తెలిసి వుండవలెను.
(4) 5 సం. లు ప్రత్యక్షానుభవము కలిగివుండవలెను.

3. సూపర్ కాస్టరుకు కాస్టర్ (1) రు. 100—135.

(1) 8వ స్టాండర్డు వరకు చదివి వుండవలెను.
(2) మామూలు సర్దుబాట్లు సహా కాస్టింగు గురించి తెలిసివుండవలెను.
(3) డిస్ప్లే పొట్లాలు సహా పొట్లాలను మార్చడం, సూపర్‌కాస్టర్ అన్ని భాగములు పనిచేసేవిధం మొదలైనవన్నీ తెలిసివుండవలెను
(4) కనీసము 6 సం. ల ప్రత్యక్షానుభవము కలిగి వుండవలెను.

4. మెషిన్ అటెండెంట్లు (3) రు. 55—70

(1) ఇంగ్లీషు, ప్రాంతీయభాష బాగా తెలిసివుండి 8వ తరగతి వరకు చదివివుండవలెను.
(2) కీ బోర్డులు, కాస్టర్లు పని చేసే విధము తెలిసివుండవలెను.
(3) 3 సం. లు ప్రత్యక్షానుభవము కలిగి వుండవలెను.

పై ఉద్యోగములలో దేనికైనా దరఖాస్తు చేయదలచినవారు నియామకపు తేదీకి 30 సం. లు మించి వయస్సు కలిగివుండకూడదు.

ఆయా రంగాలలో ప్రత్యక్షానుభవము కలిగివుండి, హెచ్చు విద్యార్హతలు కలవారికి ప్రాధాన్యమివ్వబడును. ఎక్కువ ప్రత్యేకత్యము గలవారి పై విద్యార్హతలు సడలించబడును. ఒకటి కంటె ఎక్కువ ఉద్యోగములకు దరఖాస్తు చేసేవారు అభ్యర్థి ఒక్కొక్క ఉద్యోగమునకు విడివిడిగా దరఖాస్తు పెట్టుకొనవలెను.

ఒక్కొక్క దరఖాస్తులో మిగతా ఉద్యోగముకు దరఖాస్తు చేసిన వివరములు తెలుపవలెను. పిలిచినప్పుడు అభ్యర్థులు ఇంటర్వ్యూ నిమిత్తం హైదరాబాదుకు తమ స్వంత ఖర్చులతో హాజరు కావలెను.

వయస్సు, అర్హతలు, అనుభవము సంబంధించిన సాక్ష్యాధారము ఇంటర్వ్యూ సమయంలో చూపవలెను. దరఖాస్తులు స్పష్టముగా చేతితో వ్రాసిగాని, టైపుచేసిగాని, పై భాగమున "ఏ.పి. టెక్స్టుబుక్ ప్రెస్, హైదరాబాదులో... ఉద్యోగమునకు దరఖాస్తు" అని దరఖాస్తు చేసిన ఉద్యోగం నిర్దిష్టంగా వ్రాయవలెను.

దరఖాస్తు చేసిన ఉద్యోగం పేరు, వయస్సు, అర్హతలు, అనుభవము మొదలైన వివరములతో దరఖాస్తులు దిగువ సంతకందారుకు (హైదరాబాదుకు మాత్రమే) 20—3—64 గాని, అంతకు లోపుగా గాని అందునట్లు పంపవలెను.

గవర్నమెంటు డిపార్టుమెంటులలో యిదివరకే పనిచేస్తున్నవారు దరఖాస్తులను వారి అధికారుల ద్వారా పంపవలెను. అట్టి ఉద్యోగుల విషయంలో వయస్సు వగైరా గురించిన నిబంధనలు సడలింపబడును.

ఎస్. నారాయణరావు,
డైరెక్టరు.

Ad. 323|64-1

కొలంబియాలో విమాన ప్రమాదం

న్యూయార్క్, మార్చి 9:— కొలంబియాలోగల బగోటాకు పశ్చిమంగా 18 మైళ్ళదూరంలో వాణిజ్యపు విమానం ఒకటి ప్రమాదవశాత్తూ కూలిపోయిందని, విమానంలో ఉన్న మొత్తం 25 మంది మరణించినట్లే కనుపిస్తున్నదని ఇక్కడ ఒక రేడియో కేంద్రం తెలియజేసింది.

ఈ విమానం కొలంబియా టెక్సాడర్ ఎయిర్‌లైన్స్‌కు చెందినదని కూడా రేడియో ప్రకటన తెలియజేసింది.

రాజాంలో చేనేత వారోత్సవం

రాజాం, మార్చి 8:— చేనేత వారోత్సవం క్రితటి మంగళవారం చేనేత సహకార సంఘం ఆవరణలో ఇక్కడ జరిగింది. సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ పి. వేణుగోపాలకృష్ణ ఉదయం పతాకావిష్కరణ మహోత్సవం జరిపారు. సాయంకాలం ఊరేగింపు జరిగింది. అనేకులు ఊరేగింపులో పాల్గొన్నారు. శ్రీ డి. మల్లయ్య, శ్రీ పి. నరసింహులు ప్రదర్శనను ప్రారంభించారు. పిల్లలకు మిఠాయి పంచి పెట్టారు. ఉత్సవం చక్కగా నెరవేరింది.

శ్రీ శోభకృతనామసంవత్సర
ఫాల్గుణ బహుళ ఏకాదశి
1964 మార్చి 10, మంగళవారం
బహుళ ఏకాదశి : ఉ. 7—59
ఉ. షా. ఉ. 11—21
వర్జ్యం: మ. 3—33 నుంచి 5—14 వరకు.

ఉభయాత్మకానుభూతి

స్వాతంత్ర్యం అనంతమైన ఏకత్వానుభూతిచే సిద్ధిస్తుంది. ఏకత్వమే మన నిజస్వరూపం. దాని మూల తత్వానుభవం మనయందే మనం పొందవచ్చు. కాని, దాని శీలాభివ్యక్తిని మాత్రం ఇతరులతోడి ఐక్యంద్వారా పొందగలుగుతాం. ప్రకృతిలో ఆత్మవిలసనం ఈ ఉభయాత్మకానుభూతిని సాధించడానికే. —శ్రీ అరవిందు.

ఆంధ్రప్రభ
1964 మార్చి 10, మంగళవారం

హిందీ భవితవ్యం

భారతదేశంలో హిందీ వివిధ రాష్ట్రాలమధ్య అనుబంధం పెంపొందించగల జాతీయభాషగా వర్ధిల్లాలంటే దక్షిణాదివారి ఐచ్ఛిక సహకారం వుండాలనీ, నిర్బంధపూర్వకంగా దానిని వారిపై విధించడంవల్ల ఏటి ప్రయోజనమూ వుండబోదనీ కేంద్ర విద్యామంత్రి శ్రీ చాగ్లా మొన్న మద్రాసులో పత్రికా విలేఖరుల గోష్ఠియందు సుస్పష్టం చెయ్యడం ముదావహం.

జాతీయభాషగా నిజానికి హిందీ గాంధీమహాత్మునివంటి నాయకాగ్రేసరులచే ఏనాడో నిర్దిష్టమై విపుల ప్రచారం పొందుతూ వచ్చింది. ఈనాడు దాని విషయమై అనుమానాలు బయలుదేరవలసిన పనేలేదు. కాని, స్వరాజ్యసిద్ధి అనంతరం ఉత్తరాది వారు కొందరు చూపిన తొందరపాటు కారణంగా దక్షిణాది వారిలో కొంత వ్యతిరేకభావం పెంపొంద నారంభించింది. దక్షిణాదివారిని కూడగట్టుకుంటూ ఈ లక్ష్యం సాధించాలన్న బాధ్యతను విస్మరించి, కేవలం శాసనాధికారంతో నిర్బంధంగా దానిని అమలుజరిపించాలని ప్రయత్నించడం వ్యతిరేకతకు ప్రేరకం కాక ఏమవుతుంది?

మన రాజ్యాంగచట్టంప్రకారం ఎప్పటికైనా హిందీకే ఈ పట్టాభిషేకం జరగవలసివుంది. అది న్యాయమే. కాని, ఏ ప్రాంతం వారికీ ఏటి ఇబ్బందులూ కలుగని విధంగా ఈ పరిణామాన్ని సాధించవలసి వుంటుంది. పూర్వసన్నాహమెంతో ఇందు నిమిత్తమై జరగాలి. దీనికి ఆయా రాష్ట్రాల సహకారం చాలా అవసరం. ఇదేమీ గుర్తించకుండా, శాసనమే సర్వార్థసాధకమనే ప్రవృత్తితో వ్యవహరించబూనితే, పరిస్థితులు ఎదురు తిరగడం అనివార్యం.

ఇంగ్లీషుకు త్వరగా ఉద్వాసన చెప్పి, హిందీకి స్థానం కల్పించాలని హిందీ దురభిమానులు కొందరు తొందరపడినకొద్దీ, అట్టి పరిణామం నివారించి ఇంగ్లీషును కొనసాగింప జెయ్యడానికి దక్షిణాదివారు తీవ్ర ప్రయత్నాలు చేశారు. ప్రధాని నెహ్రూ అనేక పర్యాయములు పార్లమెంటు చర్చలలో జోక్యంకల్పించుకొని దక్షిణాదివారి భయసంశయాలను పోగొట్టడానికై హామీ లివ్వవలసిన అవసరం కలుగుతూ వచ్చింది. 1965 తరువాతకూడా ఇంగ్లీషు హిందీతోపాటు అధికార భాషగా వ్యవహరించబడుతూ వుండగలదనే నిర్ణయం వాటి ఫలితమే.

అయితే, దక్షిణాదివారిలో హిందీపట వ్యతిరేకత ఎప్పటికైనా తొలగితీరాలి. అంతర్జాతీయ భాషగా ఇంగ్లీషును మనం విడనాడకుండా వున్నప్పటికీ, దేశంలోని వివిధ రాష్ట్రాలమధ్య అనుబంధం పెంపొందించేభాషగా హిందీకి మనం పూజ్యస్థానం ఇవ్వకతప్పదు. అలా ఇచ్చినప్పుడే మన జాతిని మనం గౌరవించుకొన్నవాళ్ళ మౌతాం. అయితే, ఈ శుభపరిణామానికి ఎల్లరూ ఇచ్ఛాపూర్వకంగా ఏకమత్యంతో కృషిచెయ్యాలి. నిర్బంధం ఎంతమాత్రమూ పనికిరాదు. వివిధ రాష్ట్రాలమధ్య ఈ ఏకమత్యం సాధించడానికే శ్రీ చాగ్లా ఇకమీద ప్రత్యేకశ్రద్ధ వహించేటట్టు కనిపిస్తున్నారు.

దక్షిణాది రాష్ట్రాలలో హిందీపట్ల ప్రబలిన వ్యతిరేకతను నెమ్మదిగా పోగొట్టుకుంటూ రావాలి హిందీపట అభిమానంతోపాటు, హిందీ వ్యాసంగంకూడా దక్షిణాది రాష్ట్రాలలో ఇతోధికంగా వృద్ధిపొందేటట్టుచెయ్యాలి. పాఠశాలలలో విద్యార్థులు మాతృభాష తరువాత ఇంగ్లీషు వలెనే హిందీనికూడా గట్టిగా అభ్యసించేటట్టు చేస్తే తప్ప, అనుకున్న లక్ష్యం సిద్ధించనేరదు. పాఠ్యప్రణాళికలో హిందీకి కూడా సంపూర్ణ ప్రాముఖ్యం ఇవ్వకపోతే ఆ భాషా పరిజ్ఞానం విద్యార్థులలో ఎలా వృద్ధిచెందుతుంది? తగిన శ్రద్ధ దానియందు ఉంచితే హిందీని తమ సొంత భాష చేసుకోడం కూడా దక్షిణాది విద్యార్థులకు ఏమంత కష్టంకాబోదు

హిందీ మాతృభాషయైన ఉత్తరాది వారితో పోటీలో దక్షిణాదివారు వెనుకబడి పడిపోతారేమోనని భయపడవలసిన పనిలేదు. అటువంటి పేచీలు కలుగకుండా తగిన కట్టుదిట్టాలు, కాపుదలలు ఎన్నియైనా చేసుకోవచ్చు కాని, హిందీపట వ్యతిరేక భావం వీడి, దక్షిణాదివారు హిందీని శ్రద్ధగా అభ్యసిస్తూ దానిని బాగా వశంచేసుకోడానికి ప్రయత్నించడం చాలా అవసరం.

విశ్వ విద్యాలయాలలో బోధనాభాషగా ఇంగ్లీషుకుగల స్థానాన్ని తప్పించడం ఇప్పట్లో సాధ్యమూ కాదు, శ్రేయస్కరమూ కాదనే మాట నిజమే. ఆధునికవిజ్ఞానానికి వాహకంగా ఇంగ్లీషు స్థాయిని హిందీ అందుకోడానికైనా ఇంకా చాలకాలం పట్టేమాట నిశ్చయం. కాని, అంతమాత్రాన హిందీని మనం నిర్లక్ష్యం చెయ్యడానికి వీలులేదు. ఎంత మక్కువతో మనమాతృభాషను అభ్యసిస్తున్నామో, అట్లే మనజాతీయ భాషగా మనం వరించుకొన్న హిందీనికూడా మనం నేర్చుకొని తీరాలి. ఇందుకు దేశమంతటా ఒక నిర్దిష్టమైన విధానాన్ని రూపొందించి అమలు జరిగించడం అవసరం. విశాలదృష్టిగల నేటి కేంద్ర విద్యామంత్రి కృషి ఫలితంగానైటి కార్యక్రమం త్వరలోనే రూపొంది సర్వత్రా అమలులోకి రాగలదని ఆశిస్తున్నాము.

వరిపంట అభివృద్ధికి కొత్త పద్ధతులు

ప్రవేశపెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వ యత్నం

హైదరాబాద్, మార్చి 9:—

వివిధ దేశాలలో వరిధాన్యం పండించే వ్యవసాయ పద్ధతులను ప్రయోగాత్మకంగా పరిశీలించి అధికోత్పత్తికి సహాయపడే పద్ధతిని ప్రవేశపెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది.

జపాను పద్ధతివల్ల హెచ్చు దిగుబడి కనుపిస్తున్నది. ఎకరానికి రెండు మూడు బస్తాలు ఇదివరకు కంటె జపాను పద్ధతిలో హెచ్చు పంట పండుతున్నదని వ్యవసాయశాఖ లెక్కలవల్ల తెలుస్తున్నది.

రాష్ట్ర శాసనసభలో వ్యవసాయ మంత్రి శ్రీ బలరామిరెడ్డి నేడు ఈ సంగతి తెలియజేశారు.

శ్రీ ఎన్. ప్రసాదరావు, శ్రీ కె. బుచ్చయ్య (సి. డి. ఎల్. ఎఫ్.) వేసిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ 1962—63 లో జపాను పద్ధతిలో 14.42 లక్షల ఎకరాలలో వరిధాన్యం పండించారని సగటున ఎకరానికి అయిదు మణుగుల ధాన్యం ఈ పద్ధతిలో హెచ్చుగా పండినదని, చైనా పద్ధతిలో కొన్ని కేంద్రాలలో వరి ప్రయోగాత్మకంగా పండించడం జరిగినదనీ, అయితే ఈ పద్ధతికి హెచ్చు ఖర్చు అవుతున్నదేగాని ఎద్పుకు తగ్గ దిగుబడి రావడంలేదనీ వివరించారు.

"వివిధ వ్యవసాయ పద్ధతులను భారత వ్యవసాయ పరిశోధనమండలి పరీక్షిస్తున్నది. జపాన్ పద్ధతిలో విరివిగా సాగు జరగాలని ప్రభుత్వం ఉత్సాహ పడుతున్నది. అయితే రైతులు మాత్రం ముందుకు రావడంలేదు" అని మంత్రి వివరించారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ బొటానికల్ గార్డెన్ నెలకొల్పడాన్ని గురించి కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం వ్రాయడం జరిగినదనీ దానికి సరైన స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయిస్తే అవిషయాన్ని అప్పుడు ఆలోచిస్తామనీ కేంద్ర ప్రభుత్వం సమాధాన మిచ్చినదనీ, హైదరాబాద్‌లో దీనికిగాను రెండు లేక మూడు వందల ఎకరాల భూమిని సేకరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదనీ మంత్రి తెలియజేశారు. అరకు లోయలోను, అదితర చోట్ల కూడా ఇట్టి వనాలను నెలకొల్పే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని మంత్రి చెప్పారు.

ఆయా స్థలాలను పరీక్షించడానికి నిపుణులను పంపిస్తానని కేంద్ర ప్రభుత్వం వాగ్దానం చేసినదని కూడా మంత్రి తెలియజేశారు.

శ్రీ కె. రామయ్య చౌదరి (కాంగ్రెస్) వేసిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ ఉదయగిరి కొండపై విశ్రాంతిభవనం పాడయిపోయినదనీ, తిరిగి దానిని పునరుద్ధరించాలనే ప్రతిపాదన ఏదీ లేదనీ మంత్రి పేర్కొన్నారు.

తిమ్మరాజుచెరువుక్రింద ఆయకట్టు

తూర్పు గోదావరి జిల్లాలో సిరిపురం గ్రామం వద్ద తిమ్మరాజు చెరువుక్రింద ఆయకట్టు భూమి తిరిగి వర్గీకరణ చేయాలనే సమస్య ప్రభుత్వ పరిశీలనలో వున్నదని రెవిన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి శ్రీ ఎం. వీరరాఘవరావు (ఎస్. డి.) వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు.

శ్రీ కె. గురుస్వామిరెడ్డి (సి. డి. ఎల్. ఎఫ్.) వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ 1962 జనవరి నుంచి 1963 ఆగస్టు వరకు నెల్లూరుజిల్లా కవిగిరి, కందుకూరు, పొదిలి, దర్శి తాలూకాలలో సంభవించిన అగ్నిప్రమాదాలలో 114 గ్రామాలు నష్టపడ్డాయని, తొమ్మిదిమంది మరణించారని, బాధితులకు ప్రభుత్వం రు. 55,895 లు సహాయం చేసినదనీ మంత్రి తెలియజేశారు.

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన చిన్నరేవుల అభివృద్ధిబోర్డు పని ప్రారంభించినదనీ, వాడరేవు అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వ సమాధానం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎదురు చూస్తున్నదనీ, పబ్లిక్‌వర్క్సుమంత్రి శ్రీ సుబ్బారెడ్డి శ్రీ పి. బాపయ్య (కాంగ్రెస్) వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు.

రాష్ట్రంలో ఇప్పుడు 57 అగ్నిమాపక స్టేషన్లు ఉన్నవని హోంమంత్రికి బదులు న్యాయశాఖ మంత్రి శ్రీ నరసింహారావు శ్రీ కె. అప్పలనాయుడికి, శ్రీ కె. ఏరారెడ్డికి సమాధానమిస్తూ చెప్పారు. రాష్ట్రంలో ప్రతితాలూకాకు ఒక అగ్నిమాపక స్టేషన్ నెలకొల్పాలని ప్రభుత్వం వాంఛిస్తున్నదని మంత్రి చెప్పారు.

అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ క్రిందటి సంవత్సరం అత్యావసర పరిస్థితివల్ల, నిధుల కొరతవల్ల కొత్తగా అగ్నిమాపక స్టేషన్లు నెలకొల్పడం జరగలేదని మంత్రి చెప్పారు.

శ్రీ ఎన్. ప్రసాదరావు (సి. డి. ఎల్. ఎఫ్.) వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఖమ్మంలో పనిచేస్తున్నప్పుడు శ్రీ హిందకిశోర్ అనే మున్‌సిఫ్ మేజిస్ట్రేటుపై వచ్చిన ఫిర్యాదుల విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని మంత్రి చెప్పారు.

వికలాంగులకు ఉద్యోగం

1963 లో ఎంప్లాయ్‌మెంటు ఎక్స్‌ఛేంజి ద్వారా రాష్ట్రంలో నూరుమంది వికలాంగులకు ఉద్యోగాలు ఇవ్వడం జరిగినదని కార్మికమంత్రి శ్రీ గురుమూర్తి శ్రీ కె. గురుస్వామి రెడ్డికి, శ్రీ ఎన్. వెంకటస్వామికి సమాధానమిస్తూ చెప్పారు.

శ్రీ పి. సుబ్బయ్య (సి. డి. ఎల్. ఎఫ్.) వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీశైలం ప్రాజెక్టు వద్ద ఎంప్లాయ్‌మెంటు ఎక్స్‌ఛేంజి నెలకొల్పాలనే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదనీ, కాని దానిపై నిర్ణయానికి కొంతకాలం పట్టవచ్చుననీ మంత్రి చెప్పారు.

శ్రీ బి.హెచ్. నాగభూషణరావు (యు. డి. ఎఫ్.) వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ వరంగల్‌లో ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకంలో 6,783 మంది కార్మికులు చేరారనీ పారిశ్రామిక ప్రాంతంలో దాదాపు యాభైమంచాలుండే ఆసుపత్రిని పథకంలో చేరిన కార్మికులకోసం నిర్మించాలనే ప్రతిపాదన కలదనీ మంత్రి చెప్పారు.

శ్రీ పి. సత్యనారాయణ (సి. డి. ఎల్. ఎఫ్.) వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ సింగరేణి గనులు ఎల్లందు గ్రూపులో 1963 జనవరి ఒకటవ తేదీనుంచి సెప్టెంబరు 30 వ తేదీ వరకు ఆరు దుస్సంఘటనలు సంభవించాయనిమంత్రిచెప్పారు.

అసెంబ్లీ గ్యాలరీ

కాస్త ఎండకొడినా ప్రారంభమై సాగిన శాసన సభ సమావేశం, ఇవాళ ప్రతి పక్షాల సభ్యుడు శ్రీ పి. కోటేశ్వరరావుగారి ప్రసంగంతో రెపరెప లాడింది.

మంత్రి శ్రీ సుబ్బారెడ్డిగారి శాఖలకు సంబంధించిన పద్దులపై చర్చలో ప్రసంగిస్తూ శ్రీ పి. కోటేశ్వరరావుగారు, శ్రీ సుబ్బారెడ్డిగారి శాఖ నిర్వహణను అతి నిశితంగా విమర్శించారు. శ్రీ సుబ్బారెడ్డిగారిశాఖ చాలా భారీ శాఖ అని అంటూ, 'మన ప్రభుత్వం ఒక పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ అనుకుంటే అందులో శ్రీ సుబ్బారెడ్డిగారిశాఖ ఒక ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ అనుకుందామా? అన్నట్టుగా వున్నదని' శ్రీ కోటేశ్వరరావుగారు అన్నారు.

74 కోట్లకు పైగా కేటాయింపు, అనేక శాఖోపశాఖలు, ఉద్యోగాలు, వీటి అన్నిటితో శ్రీ సుబ్బారెడ్డిగారి శాఖ ఒక మహాప్రపంచం వంటి దని శ్రీ కోటేశ్వరరావుగారు పోల్చారు. ఆయన నిర్వహణలో అవకతవకలవల్ల ఈ శాఖ పరిస్థితి మహాసముద్రంలో కూరుకొని 'నీళ్లో నీళ్లో' అని అల్లాడుతూ వున్నట్టుగా ఉన్నదని ఆయన విమర్శించారు. 'ఎస్టిమేట్లు వస్తే, టెక్నికల్ శాంక్షన్లురావు టెక్నికల్ శాంక్షన్లు వస్తే, ఎడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్లు రావు. అరణ్య రోదనం, చెవిటివారి ముందు శంఖం వూదినట్టుగావుంది'' అని కోటేశ్వరరావుగారు అన్నారు.

విద్యుచ్ఛక్తికోసంఅనేక'సైరవీ'లు చేయవలసి వస్తున్నదని శ్రీ పి. రామచంద్రారెడ్డిగారు అన్నారు. శ్రీ ఆంథోనిరెడ్డిగారు మాట్లాడుతూ, పి. డబ్ల్యు. డి. హైవేస్ శాఖలలో అవినీతి, లంచగొండితనం మొదలైన దురాచరణల గురించి ప్రస్తావనకు తెచ్చి, 'మంత్రి శ్రీ సుబ్బారెడ్డిగారు, ఈ విషయంలో 'షేక్—అప్' ఇవ్వాలని కోరారు. 'మంత్రి సుబ్బారెడ్డిగారు ఈ విషయంలో చాలా దృఢమైన మనిషి, శారీరకంగా, మానసికంగా కూడా. ఆయన ఈ 'షేక్—అప్' ఇస్తారని, ఇవ్వగలరని ఆశిస్తాను' అన్నారు శ్రీ ఆంథోని రెడ్డి.

రాష్ట్రంలో ప్రతిగ్రామం విద్యుద్దీపాలతో కళకళలాడాలని, అధికార పక్ష సభ్యులు, ప్రతిపక్షాల సభ్యులు కూడా విజ్ఞప్తి చేశారు.

డాక్టర్ బి. వి. ఎల్. నారాయణగారు మాట్లాడుతూ, ఎలక్ట్రిసిటీ కరెంట్ హెచ్చుతగ్గులవల్ల దీపాలు ఆరిపోవడం జరుగుతున్నదని, దీనివల్లముఖ్యంగా ఆస్పత్రులలో చాలా ఇబ్బందికి లోనుకావలసి వస్తున్నదని అన్నారు. ఒకసారి టేబిల్‌పై పేషంటును వుంచి ఆపరేషన్ చేయబోతుండగా కరెంటు పోయిందని ఆయన అన్నారు.

రాష్ట్రంలోని పెక్కు ప్రాంతాలలో వర్షాభావంవల్ల పంటలకు నష్టం

కొన్ని జిల్లాలలో శిస్తు రెమిషన్ గురించి పరిశీలిస్తున్నామని రెవిన్యూమంత్రి ప్రకటన

హైదరాబాదు, మార్చి 9:—

రాష్ట్రంలోని కొన్ని భాగాలలో-ముఖ్యంగా శ్రీకాకుళం, తూర్పు గోదావరి, నెల్లూరుజిల్లాలలోని ఎగువ తాలూకాలలోను కర్నూలు, వరంగల్, నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాలలోని కొన్ని ప్రాంతాలలోను వర్షాలు సమృద్ధిగా లేనందువల్ల నైతేనేమి, సకాలంలో కురవనందువల్ల నైతేనేమి ప్రధానంగా డెల్టాకాని ప్రాంతాలలో పంట దెబ్బతిని, ధాన్యం తగినంతగా లభ్యంకాలేదని రెవిన్యూమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి నేడు రాష్ట్ర శాసనసభలో తెలియజేశారు.

తాజాపరిస్థితిపై ఇందుకు సంబంధించిన జిల్లాల కలెక్టర్లనుండి ప్రభుత్వానికి ప్రత్యేక సమాచారం అందినదని ఆయన అన్నారు.

వర్షాభావంవల్ల పంటలు దెబ్బతినడంపైన, భూమిశిస్తువసూళ్ళు గట్టిగా కొనసాగిస్తూ ఉండడంవలన గలుగుతున్న ఇబ్బందులపై శ్రీ కె. నారాయణస్వామి (కాంగ్రెస్) ప్రవేశపెట్టిన 'కాల్ అటెన్షన్' తీర్మానంపై రెవిన్యూమంత్రి ఒక ప్రకటన చేశారు.

బావులసబ్సిడీ పథకంక్రింద లోగడ మంజూరు చేసినది కాక తూర్పుగోదావరి జిల్లాకు రు 1 లక్ష, 10 వేలు మంజూరు చేయబడినవని అదిగాక ఎగువప్రాంతాలలో వ్యవసాయకూలీలకు ఉపాధి కల్పించడం జరుగుతున్నదని మంత్రి తన ప్రకటనలో తెలియజేశారు.

వర్షాభావంవల్ల పంటలు పోడైనచోట్ల శిస్తురెమిషన్ ఇచ్చేవిషయమై తూర్పుగోదావరి, నెల్లూరు, వరంగల్ కలెక్టర్లనుండి కొన్ని ప్రతిపాదనలు అందినవనీ, వాటిని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన అన్నారు. నల్గొండ జిల్లాలో పంటలు దెబ్బతిన్నభాగాలలో ఖరీఫ్‌కిస్తీ వసూళ్ళు 1964 జూన్‌వరకు వాయిదా వేయబడినవని తెలియజేశారు.

శ్రీకాకుళం, కర్నూలు, మహబూబ్‌నగర్ కలెక్టర్లనుండి, శిస్తురెమిషన్ ప్రతిపాదనలు తుదిరూపంలో ఇంకా అందవలసి ఉన్నవని రెవిన్యూ మంత్రి తెలియజేశారు. ఈ వ్యవహారాలన్నిటిలోను ప్రభుత్వం ఉదారమైన దృష్టిని అవలంబిస్తున్నదని, పంటలు భారీఎత్తున దెబ్బతిన్న ప్రాంతాలలో ఎక్కువగా శిస్తురెమిషన్ మంజూరు చేయబడుతున్నదని వివరించారు.

భూమిశిస్తువసూళ్ళనుగురించిప్రస్తావిస్తూ శ్రీ రామచంద్రారెడ్డి, పంటలు దెబ్బతిని, రెమిషన్ ఇవ్వసంకల్పించుకున్న సందర్భాలలో రెమిషన్ విషయమై తుదిఉత్తర్వులు వచ్చేవరకు శిస్తువసూళ్ళు నిలిపివేయబడగలవని రెవిన్యూ మంత్రి అన్నారు.

వర్షాభావంవల్ల దెబ్బతిన్న ప్రాంతాలలో కలెక్టర్లు, వారి క్రింది ఉద్యోగులు వివక్షణ లేకుండా రైతులందరివద్ద కచ్చితంగా శిస్తువసూలుచేస్తారని భయపడవలసిన పనిలేదని కూడా శ్రీ రామచంద్రారెడ్డి తెలియజేశారు.

నెల్లూరుజిల్లాలోని పొదిలి తాలూకాను గురించి ప్రస్తావిస్తూ మంత్రి ఆ కలెక్టర్‌నుండి సమాచారాన్ని తెప్పించడంజరిగిందని అన్నారు. పొదిలి తాలూకాలో విస్వల్పమైన ప్రదేశాలలో తప్ప తక్కినచోట్ల పంటలు మామూలుగానే ఉండగలవని కందుకూరు ఆర్. డి. ఓ., తెలియజేసినట్లు కలెక్టర్‌నుండి సమాచారం వచ్చిందని మంత్రి తెలియజేశారు.

అంతకుముందు తన తీర్మానంపై ప్రసంగిస్తూ శ్రీ నారాయణస్వామి, వర్షాభావంవల్ల పొదిలిలో పంటలు దెబ్బతిన్నవని రైతులు చాల కష్టాలు ఎదుర్కొంటున్నారని అన్నారు.

"ఆక్ట్రాయ్ పన్ను రద్దు చేయాలి"

శ్రీ కె. ఎస్. దత్ సూచన

హైదరాబాద్, మార్చి 9:— ఆక్ట్రాయ్ పన్ను రద్దు చేయాలనీ, పంచాయతీ ప్రాంతంలో పరిశ్రమలకు పన్ను విధించేఅధికారాలను ఆయా పంచాయతీలకే అప్పగించే విధానం మంచిదికాదనీ ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పరిశ్రమ మండలుల సమాఖ్య 14వ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ అధ్యక్ష పదవినుంచి విరమించుకుంటున్న శ్రీ కె. ఎస్. దత్ శనివారంనాడు సూచించారు.

ఆక్ట్రాయ్ పన్నుకు మారుగా అమ్మకం పన్నుపై సర్‌చార్జి విధించి దానిని పరిహారంగా మునిసిపాలిటీలకు చెల్లించవలసిందిగా ఆయన సూచించారు. వీరి ప్రసంగములోని కొన్ని అంశాలు, సమావేశం ఇతర వివరాలు నిన్నటి ఆంధ్రపత్రికలో ప్రకటించబడ్డాయి.

అవతార్ మెహెర్‌బాబా 70 వ జన్మదినోత్సవములు శ్రీ కొప్పరపు వెంకటేశ్వర్లు అండ్ పేర్లచెంచునారాయణ, రెహమాన్‌పార్కు, విజయవాడ—3 లో, 10—3—64 వ తేదీని జరుగును. శ్రీ ఏనకారాపుశారావు ఉపన్యసిస్తారు.

ఏకజాతిగా దేశాన్ని ముందుకు నడపడమే మన ధ్యేయం

ప్రజాసమైక్యతకుగల ప్రతిబంధకాలను తొలగించాలని కాశ్మీర్ ప్రధాని ఉద్బోధ

జమ్మూ, మార్చి 9:—

ప్రజలమధ్య సంపూర్ణ సమైక్యతను సాధించుకోడంలో ఎదురవుతున్న ప్రతిబంధకాలన్నింటినీ తొలగించుకుని ఒకే ఒక జాతిగాదేశాన్ని ముందుకు తీసుకుపోవలసి ఉన్నదని కాశ్మీర్‌ప్రధాని శ్రీ జి. ఎం. సాదిక్ నిన్న ఇక్కడ ఉద్ఘాటించారు.

నిన్న యిక్కడ సిక్కు ప్రజలు ఏర్పాటుచేసిన ఒక సమావేశంలో కాశ్మీర్ ప్రధాని ప్రసంగించారు.

మత ప్రాతిపదికపై ఒక దేశాన్ని విభజించవచ్చునే సూత్రాన్ని పూర్తిగా గర్హించాలని, మనిషికీ మనిషికీ మధ్య సంఘర్షణలను, విభేదాలను సృష్టించడానికి బ్రిటిష్ ప్రభుత్వంకాలంలో అలాంటి అడ్డుగోడలు ఏవైనా నిర్మింపబడి ఉన్నట్లయితే వాటిని పూర్తిగాపడగొట్టి నేలమట్టం చేయాలని శ్రీ సాదిక్ వక్కాణించారు.

"మన ప్రజలను చిక్కులలో ఇరికించడానికి మన ఇరుగు పొరుగున ఉన్న వారు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే అట్టి ప్రయత్నాలన్నీ విఫలం కాక తప్పదు. కాగా అట్టి ప్రయత్నాలు మన సమైక్యతకు మత ప్రసక్తి లేనట్టి మన ఆదర్శ మార్గానికి ఎంతమాత్రం అడ్డురాకూడదు" అని సాదిక్ వివులీకరించారు.

భారతదేశంలోని అంతర్భాగంగానే కాశ్మీర్ సౌఖ్య వంతంగా, సౌభాగ్య వంతంగా వర్ధిల్లగలదని కూడా కాశ్మీర్ ప్రధాని తమ ఆశాభావాన్ని ప్రకటించారు.

కాశ్మీర్‌ను కైవసం చేసుకునేరోజు రాగలదట

ఆజాద్ కాశ్మీర్ అధ్యక్షుని వీరాలాపాలు

కరాచీ, మార్చి 9:— యుద్ధవిరమణ రేఖకు పాకిస్తాన్ వైపున ఉన్న కాశ్మీర్ ప్రజలకు, భారత ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతంలోనికిపులోగి మించి, అక్కడ భారత సామ్రాజ్య తత్వాన్ని అంతమొందించి తమ సహోదరులను కాపాడే శుభ దినం నేడో, రేపోరాగలదని పాకిస్తాన్ ఆధ్వర్యాన గల 'ఆజాద్ కాశ్మీర్' అధ్యక్షుడు కె. ఎం. ఖుర్షీ నిన్న యిక్కడ వీరాలాపాలు పలికాడు.

ఆజాద్ కాశ్మీర్‌లో దృఢకాయుడైన ప్రతి ఒక్కరినీ ఇందుకు సన్నద్ధం చెయడం జరుగుతున్నదని, వారికి సర్వ విధాలా శిక్షణ ఇవ్వబడుతున్నదని ఆయన తెలియజేశాడు.

వివాదాస్పదమైన కాశ్మీర్ ప్రాంతాన్నిబలాత్కారంగా లాక్కోడానికి ఇండియా ప్రయత్నిస్తున్నదని ఆరోపిస్తూ, ఖుర్షీ, కనుక కాశ్మీర్ విషయంలో శాంతియుతమైన పరిష్కారం కుదురుతుందని కాశ్మీరీలు ఎవరూ భావించరాదని కూడా ఆయన తెలియజేశారు.

ఆంధ్ర యూనివర్శిటీలో మెరైన్ ఇంజనీరింగు

1964-65 లో ప్రారంభించేందుకు అదనపు నిధుల మంజూరుకై అభ్యర్థన

(మన విలేఖరి) విశాఖపట్నం, మార్చి 9:—

నిపుణుల ప్రత్యేకసంఘం సిఫార్సుల ననుసరించి, మెకానికల్ ఇంజనీరింగుశాఖలో 'మెరైన్ ఇంజనీరింగ్' విభాగాన్ని ప్రారంభించాలంటే 1964-65 సాలుకు రెండులక్షల రూపాయలు అదనంగా యూనివర్సిటీకి కావలసివుంటుందని డాక్టరు పి. నరసింహారావు (ఆంధ్ర మెడికల్‌కాలేజీ ప్రిన్సిపాల్) అన్నారు.

ఇక్కడ శనివారం జరిగిన ఆంధ్ర యూనివర్సిటీ సెనేటు సమావేశంలో 1963—64 సాలు సవరింపబడిన బడ్జెటును, 1964—65 సాలు బడ్జెటు అంచనాలను ఆయన సమర్పించారు. ఆసందర్భంలో ఆయన పై విధంగా ప్రసంగించారు. రెవిన్యూ పద్దు క్రింద 7.62 లక్షల రూపాయలు లోటు సవరింపబడిన బడ్జెటులో చూపబడింది. పరీక్షల పద్దు క్రింద రాబడి 25.286 లక్షల రూపాయలు, ఖర్చు 17.537 లక్షల రూపాయలు చూపబడింది. కాగా మిగులు 7.749 లక్షల రూపాయలుండగలదు. ఫౌండేషన్ ఫండు వడ్డీ రూపేణ యూనివర్సిటీకి 1.72 లక్షల రూపాయలు రాగలవు. ముద్రణాలయం, ప్రచురణల వలన 7.356 లక్షల రూపాయలు రాబడి, 6.563 లక్షల రూపాయలు ఖర్చు వుండగలదు. కాగా మిగులు 79.300 లక్షల రూపాయ లుండును జనరల్ అక్కౌంటు (ఆర్డినరీ) పద్దులో లోటు అంచనా రు. 9,04,100— లు. రిజర్వు ఫండు పద్దులో లోటుఅంచనా రు. 8,84,345—లు. రు. 7,62,200, 1964—65 బడ్జెటులో లోటు వుండగలదని అంచనా వేయబడింది.

పరీక్షల పద్దువలన వచ్చే ఆదాయం గొప్పది. ముద్రణ, ప్రచురణలవలన కూడా ఆదాయం హెచ్చుగానే వుంటుంది. కాగా యీ రెండింటి వలన రాబడి పెరగవచ్చును.

అవసరం వెంబడిన, అదను దొరికినపుడెల్ల ఖర్చు తగ్గింప ప్రయత్నింపబడును అని శ్రీ నరసింహారావు అన్నారు.

యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ మంజూరు చేయకపోతే యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ కయే రికరింగ్, నాన్—రికరింగ్ ఖర్చులు తానే భరించగలనని 1960 లో రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. 1964—65 సాలుకు యీ ఖర్చు సుమారు 6.17 లక్షల రూపాయ లుండవచ్చును. ఈ నిధిని వెంటనే యివ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడమైంది.

ప్రస్తుత దేశరక్షణ అవసర దృష్ట్యా ఇంజనీరింగ్‌కోర్సుపరిమితి మూడేండ్లకు కుదింపబడింది. దీనినిమిత్తం సహాయాన్నందజేయ వలసిందని ప్రభుత్వాన్ని కోరడమైంది. ప్రభుత్వం వద్దనుంచి సమాధానం రావడంతోనే, ఆదాయ వ్యయాలకు, (రికరింగు, నాన్—రికరింగు) నిర్ణయింప బడగలదు.

ఇంజనీరింగులో మూడేండ్ల కోర్సును ప్రారంభించినందున తగిలేయావత్తు ఖర్చును యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ భరించడానికి అంగీకరించినందున యీ సందర్భంలో యూనివర్సిటీకి ఖర్చు వుండదని డాక్టరు నరసింహారావు వక్కాణించారు.

నాన్ రికరింగు క్రింద 5.87 లక్షల రూపాయలు, రికరింగు క్రింద రు. 74,000—లు (తన వాటా సంగ్రహం) యూనివర్సిటీకి యివ్వవలెనని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినందున 1964—65లో ఫార్మసీ ఇంటర్‌గ్రేడు కోర్సు నిమిత్తం నామకః పద్దులు మాత్రమేచూపబడినవని డాక్టరు నరసింహారావు అన్నారు.

ఆంధ్ర, వెంకటేశ్వర యూనివర్సిటీ ప్రాంతాలలో ఎస్. ఎస్. ఎల్. సి., ప్రీ యూనివర్సిటీ 'సెలక్షనుల' (పుస్తకాలు) అమ్మకం వలన అదనంగా 1.94 లక్షల రూపాయల ఆదాయం వచ్చింది. ఈ ఆదాయాన్ని ముద్రణాలయం, ప్రచురణల పద్దునుంచి 'రిజర్వు ఫండుకు' బదిలీ చేయబడింది. యూనివర్సిటీ ప్రచురించిన ఇంగ్లీషు పాఠ్య గ్రంథాలను కొన్నింటిని ఉస్మానియా యూనివర్సిటీకి రానున్న సాలులో సరఫరా చేయడానికి నిర్ణయం జరిగింది. ఇదికాక యూనివర్సిటీ ఆఫీసు యొక్క యితర శాఖల అచ్చుపనులను యిప్పుడు యూనివర్సిటీ ముద్రణాలయమే చేస్తున్నది. కనుక యికముందు దీనివలన బాగా ఆదాయం పెరిగి గత సంవత్సరం కంటె మిగులు కూడా పెరగవచ్చును అని కూడ డాక్టరు నరసింహారావు వక్కాణించారు.

యూనివర్సిటీ పరిపాలనా కార్యక్రమాల ఖర్చు కూడా రానురాను పెరిగిపోయింది. 1964—65 లో యీ ఖర్చు అదనంగా 2.47 లక్షల వరకు పెరగవచ్చును. జీతాల పెరుగుదల యొకటి యితర ఖర్చులు యీ పెరుగుదలకు కారణం 1961-62 లో యూనివర్సిటీ అభ్యర్థనను పురస్కరించుకొని ప్రభుత్వం రికరింగు గ్రాంటును పదిలక్షలకు పెంచింది. రెండవ ప్రణాళిక సందర్భంగా తగిలే రికరింగు ఖర్చుకు, యు. జి. సి. మంజూరు చేయగా యూనివర్సిటీ ప్రారంభించిన పథకాల విషయంలోను ఆయే ఖర్చుకు, యీ నిధినుంచి వెచ్చించడానికి అవకాశం కల్పింపబడలేదు. యూనివర్సిటీ ఇంజనీరింగుకాలేజీకి యూనివర్సిటీ భరించవలసిన రికరింగు ఖర్చుకు కూడా యీ నిధిని వినియోగింపరాదు. రికరింగు గ్రాంటును మరి కొంత పెంచవలసిందిగా యూనివర్సిటీ ప్రభుత్వాన్ని కోరింది. ఫలితం సుముఖంగా వుండగలదని ఆయన పలికారు.

రిజర్వు నిధులను గురించి డాక్టరు నరసింహారావు ప్రస్తావించారు. 1964—65 లో యీ పద్దు క్రింద బడ్జెటు అంచనా ప్రకారం 9.94 లక్షల రూపాయల నిలువ వుండగలదన్నారు. భవనాల 'డిప్రిషియేషన్ పద్దు' క్రింద 7.82 లక్షల రూపాయల నిలువ వుండగల దన్నారు. 'ఎక్విప్‌మెంటు' మార్పిడి నిధి క్రింద 3.87 లక్షల రూపాయల నిలువ వుండకలదని కూడ ఆయన అన్నారు.

తన బడ్జెటు ప్రసంగాన్ని ముగిస్తూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు, యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్‌కు సెనేటు కృతజ్ఞతలను డాక్టరు నరసింహారావు తెలియచేశారు. దేశంలో విద్యా వ్యాప్తి నిమిత్తం. సంక్షేమార్థం ఇతోధికంగా నిధులను మంజూరు చేయించాలని ఆయా అధికార్లను శ్రీ నరసింహారావు కోరారు.

తంజావూరుగ్రంథాలయం కేవలం ప్రైవేటు సంస్థ

దానిపై ఏ రాష్ట్రానికీ హక్కులేదని మాజీ కార్యదర్శి శ్రీ గోపాలన్ వివరణ

తంజావూరు, మార్చి 8:— తంజావూరు సరస్వతీ మహల్ గ్రంథాలయం అంతా ప్రైవేటుదని, అందులో భాగాన్ని కోరుతూ ఆంధ్రశాసనసభలో జరిగిన చర్చలు గ్రంథాలయ స్థాయి పట్ల అపార్థాలను కల్పించిందని, ఆ గ్రంథాలయం మాజీ ప్రధానకార్యదర్శి శ్రీ యస్. గోపాలన్ నేడిక్కడ అన్నారు.

తంజావూరు, మహారాష్ట్ర రాజకుటుంబాల మధ్య వచ్చిన సంపీణీ వివాదం సందర్భంలో కోర్టు ఇచ్చిన డిక్రీననుసరించి ఈ గ్రంథాలయాన్ని ఒకధర్మకర్తల సంఘం నిర్వహిస్తున్నదని ఆయన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడకపూర్వం గ్రంథాలయంలోని మహారాష్ట్ర లిఖిత పత్రాలను బొంబాయి ప్రభుత్వం తీసుకొనవచ్చా అనే సమస్య ఉత్పన్నమైనప్పుడు ధర్మకర్తలసంఘం ముఖ్య నిబంధనలకు ఆటంకం ఏర్పడగల దృష్ట్యా అందుకు అనుమతించలేదని శ్రీ గోపాలన్ అన్నారు.

తాను కార్యదర్శిగా వున్నప్పుడు లిఖిత ప్రతుల ప్రచురణకు మద్రాసు ప్రభుత్వం గ్రాంట్లు ఇచ్చిందని, ఇదంతా అప్పటి అవిభాజ్య మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ ఓ. పి. రామస్వామి రెడ్డియార్ ప్రోత్సాహంవల్ల జరిగిందని, ఆ ప్పుడు శ్రీ గోపాలరెడ్డి కూడా మంత్రిగా వుండి గ్రంథాలయంలో తెలుగు లిఖిత ప్రతుల ప్రచురణకు ఉత్సాహం చూపారని, కాని ఎప్పుడూ కూడా పుస్తకాలనుగాని, లిఖిత ప్రతులను గాని తీసుకువెళ్ళే ప్రతిపాదనరాలేదని శ్రీ గోపాలన్ వివరించారు.

వాణిజ్య నిర్వహణలో 3 ఏళ్ల శిక్షణ

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో క్రొత్తతరగతుల ప్రారంభం

హైదరాబాద్, మార్చి 8:— ఉస్మానియా విశ్వవిద్యాలయంలో వాణిజ్య నిర్వహణలో 3 ఏళ్ళ పార్టుటైం పోస్టు గ్రాడ్యుయేట్ తరగతులు ప్రవేశపెట్టబడినవి. విశ్వవిద్యాలయంతో పాటు విరాళం యివ్వడానికి యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ ఒప్పుకున్నది.

ఇంజనీరింగ్, టెక్నాలజీ, సైన్సు పట్టభద్రులు సాలీనా 20 మంది విద్యార్థులుగా చేర్చుకోబడగలరు.

చైనా—పాకిస్తాన్ విమానయాన ఒప్పందం

పెకింగ్‌లో సంతకాలు

పెకింగ్, మార్చి 9:— చైనా—పాకిస్తాన్ విమానయాన ఒడంబడికపై నిన్న ఇక్కడ సంతకాలు జరిగాయి.

చైనా—పాకిస్తాన్‌లమధ్య ఒక విమానయాన ఒడంబడిక చేసుకోవాలని లోగడ సంకల్పించబడింది. అలా సంకల్పించుకున్న ఒడంబడికపై ఈ రెండు దేశాల ప్రతినిధులు నిన్న యిక్కడ సంతకాలు చేశారని నవ చైనా వార్తాసంస్థ ప్రకటించింది.

పాకిస్తాన్, 'ఇంటర్నేషనల్ ఎయిర్ లైన్స్' తరపున శ్రీ ఎన్వర్‌జమాల్ ఒడంబడికపై సంతకం చేశారని కూడా నవచైనా వార్తాసంస్థ తెలియజేసింది.

వెయ్యి తెలుగు ప్రమాణ గ్రంథాలు

హైదరాబాద్, మార్చి 9:— తెలుగుప్రమాణగ్రంథాల నిర్ణయకమిటీ వెయ్యిగ్రంథాలను నిర్ణయించింది. వీటిలో వందగ్రంథాలు తప్పనిసరిగా ఉండాలని సూచించింది. వచ్చేసమావేశంలో మరికొన్ని పుస్తకాలు నిర్ణయింపబడతాయి.

నిన్న ఇక్కడ జరిగిన సమావేశానికి శ్రీ వావిలాలగోపాలకృష్ణయ్య అధ్యక్షత వహించారు. శ్రీ గిడుగుసీతాపతి, శ్రీ వెంకటావధాని, శ్రీ శ్రీనివాసరావు ప్రభృతులు సమావేశానికి హాజరయ్యారు. పీఠాపురంరాజా మరణంవల్ల అంతకు ముందు సమావేశం సంతాపాన్ని ప్రకటించింది.

నాంపెన్, మార్చి 9:— కంబోడియా తాటస్థ్యవిధానాన్ని గురించి చర్చింపేనిమిత్తం నాంపెన్‌లో నాల్గురాజ్యాల సమావేశాన్ని ఏర్పాటు చేయాలన్న తన ప్రతిపాదనపై అమెరికా, దక్షిణ వియత్నాం, థాయ్‌లాండు ప్రభుత్వాలమధ్య దాదాపు అంగీకారం కుదిరినందుకు కంబోడియా అధినేత ప్రిన్స్ సిహనౌక్ హర్షం ప్రకటించారు.

'చిత్రసీమకు మరికొంతకాలం సేవచేయ్యడమే నా అభిలాష''

వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయ సన్మానసభలో శ్రీ అక్కినేని ఉద్ఘాటన

(ఆంధ్రప్రభ ప్రతినిధి) విజయవాడ, మార్చి 7:—

'నూట పదకొండు చిత్రాలలో నటించి, ఇరవై సంవత్సరాలు సినిమారంగంలో కృషిచేసినతర్వాత ఇటీవల కొన్ని సంవత్సరాలుగా ఈ రంగం నుంచి విష్క్రమించుదామనే తలంపు నాకు కలుగుతూ వచ్చింది. కాని నేడు నాకు మీరుచేసిన ఈ సన్మానం చూస్తే ఇంకా కొన్ని సంవత్సరాలపాటు, మీరు నామీద ఆదరాభిమానాలు చూపుతున్నంతకాలం ఈ రంగాన్ని విడిచిపెటాలని అనిపించడంలేదు'' అని ప్రముఖ ఆంధ్ర ఫిలింనటుడు 'నటసమ్రాట్' శ్రీ అక్కినేని నాగేశ్వరరావు నేటిరాత్రి నాగేశ్వరరావు పార్కులో, వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయ కమిటీ, భవన నిర్మాణ సంఘముల ఆధ్వర్యాన జరిగిన బహిరంగ సభలో ఉద్ఘాటించారు.

ఈ సన్మానసభలో 150 నాటక సంఘముల ప్రతినిధులు ఆంధ్రదేశం నలుమూలలనుంచి వచ్చి యున్నారు.

ఈ సభకు అనేకవేలమంది ప్రజానీకం హాజరైనారు.

ప్లానింగ్‌మంత్రి శ్రీ ఎం. చెన్నారెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. వేద ఆశీస్సులతో సభ ప్రారంభం అయింది.

శ్రీ పచ్చిపులుసు వెంకటసుబ్బారావు శ్రీ నాగేశ్వరరావుకు గ్రంథాలయం కమిటీ తరుపున సన్మానపత్రం సమర్పించారు.

డాక్టర్ కె. జనాబాయి మంత్రి శ్రీ చెన్నారెడ్డికి సన్మానపత్రం సమర్పించారు.

నాగేశ్వరరావు దంపతులకు పలు సంఘాలవారు మాలన వస్త్రాలు, పూలమాలలు, సన్మానపత్రాలు మరికొన్ని బహుమతులు సమర్పించారు.

కళాకారుల తరుపున శ్రీ కొడాలి ఆదిశేషయ్య సన్మానపత్రం చదివారు.

శ్రీ రెంటాల గోపాలకృష్ణ, శ్రీ బందా కలింగేశ్వరరావు ప్రభృతులు నాగేశ్వరరావును అభినందించారు.

తనకు జరిగిన ఈ సన్మానానికి కృతజ్ఞతలు తెలుపుతూ శ్రీ నాగేశ్వరరావు ఇలా ప్రసంగించారు.

''జనసముద్రానికి నా నమస్కారములు. ఈ దెబ్బలు, పొరబాట్లు మీరు మన్నిస్తారని నాకు తెలుసు. అలాగే గత 20 సంవత్సరాలుగా మీరు మన్నిస్తూ వచ్చారు.

నాలు గైదు సంవత్సరాలుగా సినిమా జీవితం ముగించుదామని అనుకుంటూ వచ్చాను. 111 చిత్రాలలో నటించాక 20 సంవత్సరాలు ఈ రంగాన్ని సేవించిన తర్వాత 40 సంవత్సరాల వయస్సు వచ్చినందున ఈ రంగం విడిచిపెట్టి ఇతర రంగంలో ప్రవేశించాలని అనుకున్నాను.

నేటి ఉదయంనుంచీ మీరు నామీద చూపుతున్న అభిమానం నన్ను 20 సంవత్సరాల [illegible] ఎంతో ఉత్సాహం [illegible] రు నామీద ఎంతకాలం అభిమానం చూపిస్తూ వుంటాలో, అంతకాలం నటుడుగా వుండాలని అనుకుంటున్నాను. మీ ఆశీర్వాదబలం మీద నడవవలసినవాణ్ణి. అందుచేత ప్రజాభిప్రాయంప్రకారం నడవాలనుకుంటున్నాను. మీ నిర్ణయాలకు బద్ధుణ్ణిగా వుంటాను. ఈ సన్మానంవల్ల నా బాధ్యతలు పెరిగాయి. ఈరోజు కలిగిన ఉత్సాహంతో నేను అమెరికా వెళ్లి వస్తాను. నేను నాగేశ్వరరావుగా గాక కళాకారులందరి ప్రతినిధిగా అమెరికా వెడుతున్నాను. మనదేశ ప్రతిష్ఠకు భంగం కలుగకుండా వ్యవహరించి అక్కడనుంచి మంచిని తీసుకు వస్తాను. అక్కడ ఉన్నది చూడటం, కావలసింది తెలుసుకోవడం, మనల్ని గురించి వారు అడిగింది చెప్పడం ఇదే నావని. మన్ని ఇక్కడకు వచ్చిన తర్వాత ఒక పుస్తకంగా వ్రాస్తాను.

హైదరాబాద్‌లో ఫిలింపరిశ్రమ అభివృద్ధి

హైదరాబాద్‌లో ఫిలిం పరిశ్రమ అభివృద్ధికి, ప్రభుత్వం ఫిలింపరిశ్రమకు సహాయం చేయడానికి తాను ఒక్కడే బాధ్యుడు అని కొందరు అంటున్న విషయాన్ని ప్రస్తావించి శ్రీ నాగేశ్వరరావు ఇలా స్పష్టీకరించారు:

''నేను 1963 మేనెల చివరివారంలో హైదరాబాద్‌కు మకాం మార్చాను. రాష్ట్రప్రభుత్వం మే 3 వ తేదీన కొందరు మంత్రులతో ఫిలిం పరిశ్రమ అభివృద్ధికి కొన్ని సూచనలు చేసేందుకు ఒక ఉపసంఘాన్ని నియమించింది. అందుచేత ఈ విషయానికి నేను బాధ్యుణ్ణి అని చెప్పడం భావ్యంకాదు.

''హైదరాబాద్‌లో హిందీసినిమాలు నిర్మించాలనీ, మన నటులు హిందీ చిత్రాలలో పాల్గొనాలనీ శ్రీ సంజీవరెడ్డిగారూ, శ్రీ బ్రహ్మానందరెడ్డిగారూ చాలాసార్లు నాతో అన్నారు.

''హైదరాబాద్ రాజధానిలో ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన నాటినుంచీ హైదరాబాద్ ఫిలింపరిశ్రమను అభివృద్ధి చేయాలని డాక్టర్ చెన్నారెడ్డిగారు ఎంతో ప్రయత్నం చేస్తూవచ్చారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికోసం ఆంధ్ర ప్రభుత్వం ఫిలింపరిశ్రమకు సహాయం చేయాలని నిర్ణయించింది. ప్రజాభిరుచిని ప్రభుత్వం గ్రహించింది.

విజయవాడలో నాటకశాల

విజయవాడలో నాటకశాలను ఒకదానిని నిర్మించాలని తాను సంకల్పించిన విషయాన్ని ప్రస్తావించి శ్రీ నాగేశ్వరరావు ఇలా అన్నారు ''నటుడుగా నాకు నాటకరంగం కష్టసుఖాలు తెలుసును. ఇది నాజన్మస్థానం కాకపోయినా రాజకీయ రాజధాని అయిన ఈ వూళ్లో ఒకనాటకశాలను నిర్మించాలని అనుకున్నాను. ఆవిధంగా చేస్తే ఇతర పట్టణాలలో కూడా నాటకశాలలు నెలకొల్పబడుతాయని ఆశించాను. కాని ఆ పథకం జయప్రదం కావడానికి దోహదంచేసేబదులు కొందరు వ్యక్తులు అవాంతరాలు కల్పించారు. అందుచేత నాకు అది తీరని కోరికగానే నిల్చిపోయింది. ఆదుర్దా నన్ను పీడిస్తూ వచ్చింది. ఇక్కడి హనుమంతరాయ గ్రంథాలయ నిర్మాణానికి నాలంతట నేనే కొందరి మిత్రుల సహకారంతో సహాయం చేయడానికి ఈ పాలకవర్గం తీరికి వాసంపేర్ధతను వెల్లడించాను. ఇది నా కోసం చేస్తున్నాను. నాసంతృప్తి కోసం చేస్తున్నాను.

తర్వాత ఆయన పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

శ్రీ శాస్త్రి అభినందనలు తెలిపారు.

పౌర సన్మానం

విజయవాడ పురపాలకసంఘం శ్రీఅక్కినేని నాగేశ్వరరావుకూ, ప్లానింగ్‌మంత్రి డాక్టర్ చెన్నారెడ్డికీ నేటి సాయంత్రం పౌరసన్మానం చేసింది. చైర్మన్ శ్రీ ఎస్. ఎం. ఎ. ఖుద్దూస్ సన్మానపత్రాలు సమర్పించారు.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి ఈ సందర్భంలో ప్రసంగిస్తూ నగరంలోని రెండు భాగాలనూ కలిపేటందుకు వీలుగా ఇంద్రకీలాద్రిగుండ 'టన్నల్ మార్గాన్ని' నిర్మించేందుకు అవసరమైన సొమ్మును చతుర్థ ప్రణాళికలో ఇవ్వడానికి సాధ్యం కావచ్చునన్నారు. చతుర్థ ప్రణాళికలో జిల్లాపరిషత్తులకు, పంచాయతీలకు 125 కోట్ల రూపాయలను, మున్సిపాలిటీలకు 45 కోట్ల రూపాయలనూ కేటాయించినట్లు ఆయన చెప్పారు.

పురపాలకసంఘం సమర్పించిన సన్మానపత్రంలో శ్రీ నాగేశ్వరరావు దక్షిణభారత సినిమా నటులలో 'ఎవరెస్టు' శిఖరం వంటివాడని ప్రశంసించారు. ఆయనకు 'నటసామ్రాట్' బిరుదు ఎంతోతగివున్నదనిపేర్కొన్నారు. విజయవాడలో ఆడిటోరియం నిర్మాణ ఆవశ్యకతను కూడా ఈ సన్మానపత్రంలో పేర్కొన్నారు.

శ్రీ నాగేశ్వరరావు ఉచితరీతిని సమాధానం చెప్పారు.

రాత్రికి కృష్ణాజిల్లా రైసుమిల్లర్లభవనంలో అతిథేయసంఘం శ్రీ నాగేశ్వరరావు దంపతుల గౌరవార్థం విందు చేసింది.

విజయవాడ వాణిజ్య పరిశ్రమల మండలి

విజయవాడ వాణిజ్య పరిశ్రమల మండలి శ్రీ నాగేశ్వరరావు అభినందన సభను శ్రీనివాస మహల్‌లో ఏర్పాటుచేసింది. ఆ సమావేశానికి హాజరుకావడానికి శ్రీ నాగేశ్వరరావు దంపతులు మంత్రి డాక్టర్ చెన్నారెడ్డిగారితో కలిసి సావారంగం చౌకనుంచి పెద్ద వూరేగింపుగా వచ్చారు.

సన్మానసభకు మంత్రి శ్రీచెన్నారెడ్డి అధ్యక్షత వహించారు.

వాణిజ్య పరిశ్రమల మండలి అధ్యక్షుడు శ్రీ పచ్చిపులుసు వెంకటసుబ్బారావు స్వాగతం చెప్తూ, వ్యాపారరంగంలో శ్రీ నాగేశ్వరరావు ప్రవేశించడం హర్షణీయమైనవిషయమన్నారు. గన్నీ మేడర్సు, క్లాత్ మర్చంట్సు అసోసియేషన్, కిరాణా మర్చంట్సు అసోసియేషన్‌లు కూడా శ్రీ నాగేశ్వరరావుకు సన్మానపత్రాలు సమర్పించాయి.

శ్రీ నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలియజేస్తూ దేశ భవిష్యత్తు అవసరాలు, అభిరుచులు పరిగణనలోనికి తీసుకుని తాను వ్యాపారరంగంలో ప్రవేశించావన్నారు.

ఆంధ్ర ఫిలిం వాణిజ్య మండలి శ్రీ నాగేశ్వరరావు దంపతులకు మధ్యాహ్నం ఛేంబరు భవనంలో విందుచేసింది.

సాయంత్రం విజయా పిక్చర్సు సంస్థ అల్పాహార విందు చేసింది.

ఇండో-అమెరికన్ కల్చరల్ అసోసియేషన్ సన్మానం

విజయవాడ ఇండో — అమెరికన్ కల్చరల్ అసోసియేషన్ శ్రీ నాగేశ్వరరావుకు క్లాత్ మర్చంట్సు అసోసియేషన్ హాలులో సన్మానం చేసింది.

ఆ సంఘం అధ్యక్షుడు షరీఫ్ హుస్సేన్ అహ్మద్ సన్మానపత్రం సమర్పించారు.

డాక్టర్ చెన్నారెడ్డి అధ్యక్షత వహించారు.

రోటరీ క్లబ్‌లో

రోటరీక్లబ్ ఈ సందర్భాన్ని పురస్కరించుకుని నేడు ప్రత్యేక సమావేశాన్ని 'దుర్గాభవన్' హాలులో ఏర్పాటుచేసింది.

క్లబ్ అధ్యక్షుడు శ్రీ పాండురంగ గోపాలరావు షాస్‌బాగ్ స్వాగతం చెప్తూ, రోటరీ సంస్థ పుట్టిన అమెరికా దేశానికి శ్రీ నాగేశ్వరరావు భారత సంస్కృతి రాయబారిగా వెడుతున్న సందర్భంలో అభినందనలు తెలియజేశారు. రోటరీ సంస్థ ఆశయాలను ఆయన వివరించారు.

శ్రీ జి. కామరాజా శ్రీ నాగేశ్వరరావును పరిచయం చేశారు.

డాక్టర్ చెన్నారెడ్డి ఈ సమావేశంలో మాట్లాడుతూ కాశ్మీర్ సమస్య సమరస భావంతో పరిష్కరింపబడగలదనే ఆశాభావం ప్రకటించారు. శ్రీ నాగేశ్వరరావు అమెరికాలో మన దృక్పథం వివరించగలరనీ, అమెరికన భావాలను అవగాహన చేసుకోనిరాగలరనీ ఆయన అన్నారు.

శ్రీ నాగేశ్వరరావు తనకు జరిగిన గౌరవానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ తనకు చదువురాదనే బాధ లేదనీ, తాను యూనివర్సిటీలలో చదువుకోకపోయినా, డిగ్రీలు లేకపోయినా నేడు రోటరీ క్లబ్‌వంటి అంతర్జాతీయ సంస్థ శాఖ తనను ఆహ్వానించినదంటే కళారంగంలో తాను నేర్చుకున్న విద్యను గౌరవిస్తున్నదనే భావం తనకు కలుగుతున్నదనీ, కళారంగంలో 'తృప్తి' అనేది వుండదనీ, ఇతరులను 'సంతృప్తి' పరచడానికి నిరంతరం కృషి చేయవలసినదేనని ఆయన అన్నారు. కళారంగంలో సేవచేయడానికి 'ఏకాగ్రత' అవసరమని అన్నారు.

రోటరీక్లబ్‌వంటి సాంఘిక సేవా సంస్థలలో లాంఛనాలూ, నిబంధనలూ ఎక్కువగా వుంటూ వుంటాయనీ అందుచేత వాటిలో సభ్యుడుగా చేరలేకపోయాననీ శ్రీ నాగేశ్వరరావు అన్నారు. ''ఇలాంటిసంస్థలలో ప్రతివూరిలోనూ మా నటులలో ఎవరికో ఒకరికి సభ్యత్వం ఇవ్వడం ద్వారా వారికిగల సమస్యలను మీరు తెలుసుకునేందుకు అవకాశం వుండగలదని కొందరు సినిమా నటుల జీవితం అంటే ఏదో గులాబీ పూలపాన్పు అనుకుంటారనీ దానికి ముళ్లు చాలా వున్నాయనీ ఆయన తన ప్రసంగంలో వివరించారు.

రోటరీక్లబ్ అధ్యక్షుడు శ్రీ నాగేశ్వరరావు దంపతులకు 'శాంతికి పద్మసోపానాలు' అనే గ్రంథం బహూకరించారు.

శ్రీ మండలీక సత్యనారాయణ అభినందనలు తెలిపారు.

ఊరేగింపు

దుర్గాభవనంనుంచి బహిరంగసభ జరిగే వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయం వరకూ శ్రీ నాగేశ్వరరావుదంపతులను గొప్పవూరేగింపుతో అలంకరించిన జీపుపై తీసుకు వచ్చారు. ఈవూరేగింపు ఎంతో శోభాయమానంగానూ, కన్నులపండుగగానూసాగింది. విద్యుద్దీపాలు, విచిత్రవేషాలు సాము గరిడీల బృందాలు పాల్గొన్నాయి. కొన్నిచోట్ల స్త్రీలు 'హారతి' పట్టారు. రోడ్లకు ఇరువైపులా బారులు తీర్చి నిలబడిన జనసమూహం నాగేశ్వరరావు దంపతులకు జేజేలు పల్కింది. రోడ్లన్నీ తోరణాలతో అలంకరించారు.



భద్రాచలంలో కొత్తగా నిర్మించబడిన కళ్యాణమంటపం కుంభాభిషేకం ఇటీవల జరిగింది

నూతన కళ్యాణ మండప ప్రతిష్ఠ

భద్రాచలంలో

భద్రాచలం, మార్చి 9:— మూడుముప్పావు లక్షలరూపాయలవ్యయంతో ఉద్ధరణసంఘం వారి ఆధ్వర్యమున శిల్పినిపుణులచే నిర్మింపబడిన నూతన కళ్యాణమంటపప్రతిష్ఠ, కుంభాభిషేకం ఫాల్గుణబహుళపంచమిరోజున పాంచరాత్రోక్త విధానముగా మూడురోజులు జరిగింది.

ఉద్ధరణసంఘ ఉపాధ్యక్షులు (శ్రీ రామాలయ ఎగ్జిక్యూటివు అధికారి) శ్రీ మాదిరెడ్డి మాధవరావు దంపతులు యీ కార్యమును నిర్వహించారు.

శ్రీ గణపతిస్థపతి, శ్రీ అమరవాది వెంకట రామానుజాచార్యులు, శ్రీ పొడిచేటి శఠగోపాచార్యులు, వీరరాఘవాచార్యులు ఆగమవిధానం జరిపించినారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఆరవ ఏప్రిల్ తేదీని యీ నూతన కళ్యాణమంటప ప్రారంభోత్సవం జరుపుతారు.

అదేరోజున అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నాడార్, శ్రీ తిరుపతి—తిరుమలై దేవస్థాన సత్రానికి (మూడుమూరు 2 లక్షల వ్యయంతో కొండపై అతినైపుణ్యంగా నిర్మింపబడినది) ప్రారంభోత్సవం చేస్తారు.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అన్నవరంసత్రం ప్రారంభోత్సవం చేస్తారని తెలుస్తున్నది. (మం. వి)

ఆంధ్ర గవర్నర్‌గా థానుపిళ్లె నియామకం

న్యూఢిల్లీ, మార్చి 8:— ప్రస్తుతం మద్రాసు గవర్నరుగా వున్న శ్రీ విష్ణురాం మేధి స్థానంలో, మైసూరు గవర్నరుగా వున్న శ్రీ జయచామరాజ్ వడయార్‌ను నియమిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు జారీచేశారు.

ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ ఎస్. ఎమ్. శ్రీనగేష్‌ను మైసూరు గవర్నరుగా శ్రీ జయచామరాజా వడయార్ స్థానంలో నియమించారు. పంజాబ్ గవర్నరుగా వున్న శ్రీ పట్టంథాను పిళ్లెను ఆంధ్రప్రదేశ్ గవర్నరుగా శ్రీ నగేష్ స్థానంలో నియమించారు.

శ్రీ థానుపిళ్లె స్థానంలో పంజాబ్ గవర్నరుగా శ్రీహఫీజ్ మహమ్మద్ ఇబ్రాహింనియమితులౌతారు.

కేంద్ర హోంమంత్రికి సాదిక్ అభ్యర్థన

జమ్మూ, మార్చి 8 :— గత సంవత్సరం డిసెంబరులో జమ్మూలోని ఒకదేవాలయంనుంచి రామలక్ష్మణుల విగ్రహాల అపహరణ జరిగిన సందర్భంలో దర్యాప్తు చేసేనిమిత్తం ఒక సీనియర్ కేంద్ర రహస్య పోలీసు శాఖాధికారిని పంపవలసినదిగా కాశ్మీర్ ప్రధాని శ్రీ జి. ఎం. సాదిక్ కేంద్ర హోంమంత్రిని కోరారు.

ఈ సంగతిని ఆయనే నిన్న సాయంకాలం ఈ విగ్రహాలను తిరిగి సంపాదించడం విషయమై తనతో చర్చించడంకోసం వచ్చిన ఒక కార్యాచరణ సంఘం ప్రతినిధివర్గానికి తెలియజేశారు.

హైదరాబాద్‌లో కమ్యూనిటీ హాలుకు శంకుస్థాపన

పురపాలక సంఘానికి న్యాయశాఖామంత్రి హితవు

హైదరాబాదు, మార్చి 9:— నానాటికి పెరుగుతున్న జనాభారద్దీ సమస్యకు పరిష్కారమార్గంగా స్వయంసమృద్ధములైన ఉపనగరికలను రూపొందించి, వాటిని బహుముఖంగా పెంపొందించవలసినదని న్యాయశాఖామాత్యులు శ్రీ పి. వి. నరసింహారావుగారు మునిసిపల్ కార్పొరేషన్ వారికి ఒక సూచన చేశారు. అంబర్‌పేట లోని తిలక్‌నగర్‌లో కమ్యూనిటీహాలుకు శంకుస్థాపనచేస్తూ న్యాయశాఖామంత్రి పైవిధంగా అన్నారు.

ఆయన ప్రసంగంలో యింకాయిలాఅన్నారు: అనుదినం పెరుగుతున్న జనాభా, దాన్ని పురస్కరించుకుని తలాతోకా లేకుండా తయారగుతున్న గృహనిర్మాణం పురపరిపాలనాసంస్థ నెదుర్కొనే గడ్డు సమస్యలు. ఒకరీతి, నీతి లేకుండా యథేచ్ఛగా కాంపౌండులుకట్టడమేకాక, ఆ కాంపౌండులలో ఆరోగ్యదృష్ట్యా ప్రాణావసరమైన కనీసవసతులు కూడా లేకుండా కొన్ని యేళ్ళుగా నగరంలో గృహనిర్మాణం సాగిపోతున్నది. పాఠశాలా, వినోదక్షేత్రం, విపణి కేంద్రాది సకల సదుపాయాలతో ఒక నిర్ణీతక్రమంలో స్వయంసమృద్ధములైన ఉపనగరికలను నిర్మించడం చాల అవసరం.

ఇందువల్ల పౌరులకు ఆరోగ్యదాయకములైన గృహవసతులు లభింపగలవు. ప్రతియింటి ముందూ కాలిబాట నిమిత్తం 10, 12 అడుగుల ఖాళీప్రదేశం విధిగా ఉండేటట్లు చూడాలి. దేశంలోకల్లా నాలుగవ పెద్దనగరమైన హైదరాబాదును ఆ హోదాకుతగినస్థాయిలోకిఅభివృద్ధిపరచాలి. పురపాలక సంఘం తన పన్ను వసూలు సిబ్బందిని పటిష్టంచేసి ఒక దమ్మిడీ కూడ బకాయిపడకుండా కట్టుదిట్టంచేయాలి. రాబడిని పెంచడానికి వీలైన మార్గాలన్నిటినీ అన్వేషించాలి.''

కాంగ్రెసు మునిసిపల్‌పార్టీ నాయకుడు శ్రీ జయాచారి తక్కువ రాబడివర్గానికి చెందిన పేదసాదల ఉపయోగం నిమిత్తం ప్రధానంగా నగరంలోని పలుతావులలో యీ కమ్యూనిటీ హాలుల నిర్మాణం చేపట్టడమైనదనీ, బీదాబిక్కీ ఇక్కడచేరి తమతమ సమస్యలనుపరస్పరం చర్చించుకోవచ్చుననీ శ్రీ జయాచారి అన్నారు. నగరాన్ని రమణీయంగా రూపొందించడానికి కమీషనర్ తీసుకుంటున్న శ్రద్ధాసక్తులను ఆయన ప్రస్తుతించారు. అంబర్‌పేటలో నాలుగు కమ్యూనిటీహాలు లున్నాయి.

కార్పొరేషన్‌కు ఎక్కువ నిధులను మంజూరు చేయవలసిందని ప్రభుత్వానికి వచ్చుచెప్పడానికి నగర శాసనసభ్యులలోనూ, కార్పొరేషన్ సభ్యులతోనూ కూడిన ఒక రాయబారవర్గం పురపాలకశాఖామాత్యుని, ముఖ్యమంత్రిని కలుసుకోవాలని శ్రీ టి. అంజయ్య ఎం. ఎల్. ఏ. సూచించారు.

స్థాయీసంఘ సభ్యుడు శ్రీ పి. బలరామ్ మంత్రికి స్వాగతం చెప్పారు. బీదాబిక్కీ ఎక్కువగావుండే యీ నియోజకవర్గ యిబ్బందులను, అవసరాలను పేర్కొని, ఈ పరిస్థితులను చక్కదిద్దడానికి ఎక్కువడబ్బు కావాలని శ్రీ బలరామ్ అన్నారు. పురపాలకసంఘం యీ నియోజకవర్గంలో వివిధ పనులకొరకు రెండు లక్షల రూపాయలను మంజూరుచేసింది.

రాష్ట్రంలో భూమిశిస్తు వ్యతిరేక సత్యాగ్రహం

హైదరాబాద్, మార్చి 8 :— అదనపు భూమి శిస్తు వ్యతిరేక సత్యాగ్రహం నేడు 14 జిల్లాలలో 54 కేంద్రాలలో జరిగింది.

సత్యాగ్రహం ఖమ్మం, మెదక్, వరంగల్, మహబూబ్‌నగర్, నల్లగొండ, హైదరాబాద్, శ్రీకాకుళం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, నెల్లూరు, కర్నూలు, అనంతపురం, కడప జిల్లాలలో జరిగింది.

ఉద్యోగులు తమ కర్తవ్యాలను నిర్వహించకుండా అవరోధించడానికి మధిర తాలూకా ఆఫీసులో ప్రవేశించ సత్యాగ్రహులు పూనుకున్నందున ఐదుగురిని పోలీసులు భారత రక్షణ నిబంధనల ననుసరించి అరెస్టు చేశారు.

కొత్తగూడెం రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ కార్యాలయంలో ప్రవేశించి ఉద్యోగుల పనులకు ఆటంకం కలిగించిన సందర్భంగా 6 మంది సత్యాగ్రహులు భారత రక్షణ నిబంధనల ననుసరించి అరెస్టు చేయబడ్డారు.

ఖమ్మం కలెక్టరు ఆఫీసులో ప్రవేశించ నుద్దేశించి కార్యాలయంలో పనికి ఆటంకం కలిగించదలచిన 16 మంది సత్యాగ్రహులు కూడా భారత రక్షణ నిబంధనల ననుసరించి అరెస్టు చేయబడ్డారు.

ఎల్లందులో ఇద్దరు, జనగామలో ఆరుగురు కూడా రక్షణ నిబంధనలను అనుసరించి అరెస్టు చేయబడ్డారు.

ఆదనపు భూమిశిస్తు ఆదాయంపై ముఖ్యమంత్రి ప్రకటన

అధికార ప్రతినిధి వివరణ

హైదరాబాద్, మార్చి 9:— అదనపు భూమి శిస్తువల్ల వచ్చే ఆదాయం రు. 4.8 కోట్లకన్న ఎక్కువ వుండదనీ, బంజరు భూములలో అన్యాక్రాంతంగా జరిగేవ్యవసాయంపై శాసనం ఒకటి రూపొందించే విషయాన్ని, తెలంగాణాలో గైరాన్ భూమిని నూటికి 10 ఎకరాలనుంచి ఐదు ఎకరాలకు తగ్గించే విషయాన్ని గురించి ముఖ్యమంత్రి శాసనమండలిలో చేసిన సూచనకు రాజకీయ వర్గాలవారు హర్షాన్ని తెలియజేశారు.

ఈ ప్రకటనను చెప్పుకోతగినంత మినహాయింపుగా భావించవచ్చునని అధికార ప్రతినిధి నేడిక్కడ వివరించారు.

అఖిలపక్ష కార్యాచరణసంఘం దాన్నితీవ్రంగా పరిశీలించగలదనే ఆశాభావాన్ని ఆయన ప్రకటించారు. భూమిశిస్తు వసూలు మొత్తం జూన్‌లో గాని, జూలైలోగాని తెలియగలదనీ, అప్పుడు నికరమైన 'రిటర్నులు' పరిశీలించడానికి వీలుంటుందనీ ఆయన అన్నారు. కొంతమొత్తానికి డిమాండు జారీచేసినప్పుడు అదనపుభూమిశిస్తు ముఖ్యమంత్రి తెలియజేసినదానికన్న ఎక్కువ మొత్తంగా ఎందుకు వుంటుందని ఆయన ప్రశ్నించారు.

ఆదాయం రు. 4.8 కోట్లకన్న ఎక్కువగా వుండే ప్రతిపక్షాలు ఈ సమస్యను శాసన సభ జూలై సమావేశంలో లేవనెత్తవచ్చునని ఆ ప్రతినిధి అన్నారు. బంజరు భూమి గైరాన్ భూమి విషయంలో మంత్రివర్గ స్థాయిలో తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని ఆయన చెప్పారు. గైరాన్ భూమిని మరొక ఐదుశాతం తగ్గించే విషయం వచ్చేసారి మంత్రివర్గ సమావేశానికి వాయిదా వేయబడిందన్నారు.

కార్యాచరణ సమితి సత్యాగ్రహాన్ని త్వరలో విరమిస్తే ప్రభుత్వం తన నిర్ణయం త్వరగా తీసుకుంటుందని ఆ ప్రతినిధి చెప్పారు.

కౌలుదార్ల చట్టం సవరణ బిల్లు

శాసనసభలో రెవిన్యూమంత్రిచే ప్రతిపాదన

హైదరాబాద్, మార్చి 9:— ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రప్రాంతం) కౌలుదారిచట్టం 1956 ను సవరించే బిల్లును నేడు రాష్ట్ర శాసనసభలో రెవిన్యూమంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి ప్రవేశపెట్టారు.

ఆంధ్రప్రదేశ్ కౌలుదారీబిల్లు ఇప్పుడు ఉభయ శాసనసభల సెలక్టుకమిటీ ముందు వున్నది. 1964 మే31 లోగా అది చట్టంకాకపోవచ్చును. అందుచేత కౌలుదార్లకు పదవసెక్షన్‌లోని సబ్ సెక్షన్(2)ననుసరించి 1965 మే31 వరకూ ఒక సంవత్సరంపాటు రక్షణను పొడిగించే విషయం పరిశీలించడం అవసరమైందని అని రెవిన్యూ మంత్రి ప్రకటనలో పేర్కొన్నారు.

జాగీర్దారీల చట్టం సవరణబిల్లు

హైదరాబాద్, మార్చి 9:— ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా) జాగీర్దారీల చట్టం 1951 ని సవరించే ఒక బిల్లును రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి నేడు శాసనసభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు ఉమ్మడి మద్రాసు రాష్ట్రంనుంచిపూర్వపు హైదరాబాద్ రాష్ట్రానికి 1950, జనవరి 25 వ బదిలీ చేయబడిన కొన్ని జాగీర్లకు సంబంధించినది.

ఉన్మాది ఘాతుక చర్య

రేణిగుంట స్టేషన్‌లో 11 మందిని కత్తితో గాయపరచిన వైనం

హైదరాబాద్, మార్చి 9:— నిన్న అర్థరాత్రి రేణిగుంట రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫారంపై ఒక పిచ్చివాడు 9మంది ప్రయాణీకులను ఇరువురు రైల్వే రక్షణదళం పోలీసులను కత్తితో పొడిచి గాయపరిచినట్లు నేడిక్కడ రాష్ట్ర పోలీసు కేంద్ర కార్యాలయానికి తెలిసింది.

కడకు ఈ ఉన్మాది కత్తితో తాను కూడా పొడుచుకున్నాడు. కాని మరణించలేదు.

ఈ పిచ్చివాడు తల్లితో తిరుపతి వచ్చాడని, అర్థరాత్రి వున్నట్లుండి ఒక కత్తిని ఝళిపిస్తూ వీరావేశంతో తన ప్రక్కనవున్న తోటి రైలు ప్రయాణీకులను కొట్టసాగాడని ఇక్కడకు అందిన వార్తలుతెలుపుతున్నాయి. అయితేప్రయాణీకులకు చిన్న గాయాలు మాత్రమే తగిలాయి.

సైప్రస్‌లో శాశ్వత యుద్ధ విరమణకు ఒడంబడిక

నికోసియా, మార్చి 9:—

సైప్రస్‌లో శాశ్వతమైన, పరిపూర్ణమైన యుద్ధవిరమణకు ఒప్పందం కుదిరినదని, సైప్రస్ నాయకులు దీనికి అంగీకారం ప్రకటించారని సమష్టి శాంతి పర్యవేక్షక దళాలకు సంబంధించిన బ్రిటిష్ కమాండర్ మేజర్ జనరల్ 'మైక్' కార్వర్ నిన్నరాత్రి ఇక్కడ వెలడించారు.

కటిమావద్ద జరిగిన సమావేశంలో ఈ అంగీకారం కుదిరినట్లు ఆయన వివరించారు. సైప్రస్‌లో మిత్రరాజ్య సమితి దళాలకుచెందిన సర్వసేనాని జనరల్ ప్రేమ్‌సింగ్ గ్యానీ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

కటిమావద్ద కాల్పులలో ఏడుగురు సైప్రియట్ల మృతి

కటిమా వద్ద మొన్న శనివారంనాడు జరిగిన కాల్పులలో ఏడుగురు గ్రీకు సైప్రియట్లు చనిపోయారు. 30 మందికి పైగా గాయాలు తగిలాయి. ఈ కాల్పుల సందర్భంగా ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితిని చక్కదిద్దడానికిగాను జనరల్ ప్రేమ్‌సింగ్ గ్యానీ హెలికాప్టర్‌లో నిన్న కటిమాకు వెళ్లారు.

గ్రీక్ సైప్రియట్ మంత్రి శ్రీ పొలికార్ప్ యోర్గాడిస్ కూడా ఆయనవెంట వచ్చారు.

హెలికాప్టర్‌నుంచి వీరు ఉభయులు క్రిందికి దిగిగానే వెయ్యిమంది గ్రీకుసైప్రియట్లు వారిని చుట్టుముట్టి ''బ్రిటిష్‌వాళ్లు నశించాలి'' అని పెద్దపెట్టున నినాదాలు చేశారు.

తర్వాత గ్రీక్ సైప్రియట్‌నాయకులతోను, టర్కిష్ సైప్రియట్ నాయకులతోను, ఏర్పాటు చేయబడిన సంయుక్త సమావేశానికి జనరల్ ప్రేమ్‌సింగ్ గ్యానీ హాజరైనారు. హామీ ఖైదీలందర్నీ విడుదల చేయడానికి సమావేశంలో అంగీకారం కుదిరింది.

గ్రీక్ సైప్రియట్ ఖైదీల విడుదల

నికోసియా, మార్చి9:—కటిమాలో టర్కిష్ సైప్రియట్ల అధీనంలోవున్న 198 మంది గ్రీక్‌సైప్రియట్ ఖైదీలను నేటి ఉదయం విడుదల చేసినట్లు సైప్రస్ ప్రతినిధి ఒకరు ప్రకటించారు.

టర్కిష్ సైప్రియట్‌ల వద్ద ఇంకా మరొక 35 మంది గ్రీక్ సైప్రియట్లు ఖైదీలుగా ఉన్నారని, కటిమాలో మొన్న శనివారం నాడు జరిగిన సంఘర్షణలలో వారిని ఎత్తుకుపోయి ఖైదీలుగా నిర్బంధించడంజరిగిందని బ్రిటిష్ సైనిక ప్రతినిధి ఒకరు అన్నారు.

పశ్చిమ సైప్రస్‌లో భీషణ సమరం

నికోసియా, మార్చి9:— పశ్చిమ సైప్రస్‌లో పాఫోస్‌వద్ద నేటి ఉదయం తెల్లవారుజామున భీషణ సమరం చెలరేగినట్టు వార్తలు తెలుస్తున్నవి. టర్కిష్ సైప్రియట్లు మొదట దాడి ప్రారంభించినట్టు, దాన్ని పురస్కరించుకొని పోలీసులు ఎదురుదాడి సాగించినట్టు తెలుస్తున్నది.

ఈ ప్రాంతంలోనే గత శనివారంనాడు జరిగిన కాల్పులలో ఏడుగురు గ్రీక్ సైప్రియట్లు చనిపోయారు.

వార్సా, మార్చి9:— పోలెండ్ సంస్కృతి వ్యవహారాల శాఖామంత్రి శ్రీ ఏ. గలిన్‌స్కీ నేడు యిక్కడ నుంచి ఢిల్లీకి విమానంలో బయలుదేరి వెళ్లారు.

సైప్రస్‌కు సేనలు పంపలేము

ఊ థాంట్‌కు ఇండియా లేఖ

వాషింగ్టన్, మార్చి9:— సరిహద్దులలో చైనా—పాకిస్తాన్ ప్రమాదం కారణంగా సైప్రస్‌కు భారతదేశంనుంచి సైనికదళాలను పంపలేమని మిత్రరాజ్యసమితి కార్యదర్శి శ్రీ థాంట్‌కు భారత ప్రభుత్వం తెలియ జేసినట్లు కొలంబియా బ్రాడ్‌కాస్టింగ్ సంస్థ వెల్లడించింది.

బ్రిటన్‌పట్ల ప్రెసిడెంట్ మకారియోసుకు విశ్వాసంలేదని, సైప్రస్‌లో జాతి పరిరక్షణ నిమిత్తం మిత్రరాజ్య సమితి ఆధ్వర్యంక్రింద ఏర్పాటుచేయబడుతున్న సైనిక దళాలలో బ్రిటిష్ సేనల ప్రాబల్యాన్ని తొలగించాలని ఆయన ఆరాటపడుతున్నట్లు కూడా ఈసంస్థ వెల్లడించింది.

బొంబాయి శివార్లలో సంఘర్షణ

నలుగురి మృతి: 73 మందికిగాయాలు

బొంబాయి, మార్చి 8:— బొంబాయి శివార్లలోని జోగేశ్వరికి చేరువనే వున్న వంజ స్వాడి గ్రామంలో నేడు రెండు వర్గాలమధ్య చెలరేగిన సంఘర్షణలలో నలుగురు నిహతులైనారనీ, 73మందిగాయపడ్డారనీ, అందులోకొందరు తీవ్రంగా గాయపడ్డారనీ పోలీసు ఉద్యోగులు నేటిరాత్రి ప్రొద్దుపోయిన తర్వాత అన్నారు.

పరిస్థితి అదుపులోకి గొనిరాబడిందని కూడా వీరు అన్నారు.

భూస్వాములకు, రైతులకు మధ్య శిస్తువిషయంలో ఏర్పడిన విభేదాలను గురించి సేద్యం నివసించే పూరిళ్ళున్న ప్రాంతాలకు నీటిసరఫరా, ఇతర సౌకర్యాలను గురించి ఏర్పడిన తగాదాల సందర్భంగా ఉభయపక్షాలవారు లాఠీలు, రాళ్లు, స్వేచ్ఛగా ఉపయోగించుకొన్నారు.

కొన్ని పాకలు, రెండు గోశాలలు, ప్రభుత్వ యాజమాన్యంలోని ఆరే మిల్కుకాలనీలో కొన్ని గడ్డివేట్లు తగులబెట్టబడ్డాయి.

దేశరక్షణకు ఉపకరించే కథలు రచించాలి

మెదక్‌జిల్లా కలెక్టరు విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 8:— జిల్లాగేయ, నాటక పదమ్సకు మెదక్‌లో కలెక్టరు శ్రీ శాస్త్రి శనివారం అధ్యక్షత వహించారు. దేశరక్షణకు సంబంధించినకథలనువిరివిగా రచించాలనివిజ్ఞాపన చేశారు. జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల, రామాయంపేట బృందానికి శ్రీయోరాజ్యానికి తిరిగి మొదటి బహుమతి, సదాశివపేట బృందానికి రక్తతర్పణానికి రెండవబహుమతి వచ్చాయి. తూప్రాన్ బృందానికి గేయాలపోటీలో మొదటిబహుమతు వచ్చింది.





భారత ప్రభుత్వము
5-సంవత్సరాల వడ్డీలేని బహుమతి పత్రాలు, 1965
1964 మార్చి 2 వ తేదిన జరిగిన 15 వ క్వార్టర్లీ 'డ్రా' ఫలితాలు

రు. 100 విలువ

SERIES 'A'
RS. 25,000: 1 PRIZE
017530.
RS. 10,000: 2 PRIZES
088613 093340.
RS. 5,000: 5 PRIZES
027513 038795 078294 082582 094715
RS. 1,000: 12 PRIZES
003100 004294 022677 024354 024988
047437 048323 055938 067948 078756
086949 097167.
RS. 500: 20 PRIZES
007072 010080 014621 024617 025593
031017 036823 038070 039120 045450
059424 062301 062846 064850 065303
071618 083455 083796 085610 086660

SERIES 'B'
RS. 25,000: 1 PRIZE
041050.
Rs. 10,000: 2 PRIZES
039162 097558.
RS. 5,000: 5 PRIZES
003389 008515 057254 075561 079445
RS. 1,000: 12 PRIZES
009817 010116 014937 020129 021015
021758 031763 033813 073941 078033
088179 092631.
RS. 500: 20 PRIZES
002812 003864 006884 008189 042886
017231 018525 020073 020376 035827
041352 048574 076646 077239 089448
089979 093425 094097 094120 094488

SERIES 'C'
RS. 25,000: 1 PRIZE
017240.
RS. 10,000: 2 PRIZES
006538 074586.
RS. 5,000: 5 PRIZES
044420 046268 049328 057501 075706
RS. 1,000: 12 PRIZES
004402 013398 017674 029939 030233
046521 049312 053074 068916 069029
095203 097340.
RS. 500: 20 PRIZES
010306 018405 021105 028936 042433
044098 048656 055332 065255 069698
071174 072210 077985 079087 086347
086284 086735 088154 094099 097047.

SERIES 'D'
RS. 25,000: 1 PRIZE
088851.
RS. 10,000: 2 PRIZES
004088 037482.
RS. 5,000: 5 PRIZES
011197 041399 066757 068832 082818
RS. 1,000: 12 PRIZES
006109 007402 008485 019589 012432
015836 048930 060956 066652 076596
088305 089724.
RS. 500: 20 PRIZES
000737 001930 011282 011301 011613
023278 035241 030693 035635 035693
040946 045720 050834 051798 054674
056246 069391 077032 077811 098753.

SERIES 'E'
RS. 25,000: 1 PRIZE
008881.
RS. 10,000: 2 PRIZES
083477 097907.
RS. 5,000: 5 PRIZES
016960 032208 061302 063579 065734
RS. 1,000: 12 PRIZES
001877 007383 011614 021638 030887
035153 036113 063287 069626 070825
073127 083720.
RS. 500: 20 PRIZES
014410 017839 018201 018221 018379
020204 024120 040119 041870 050705
055122 055770 059173 059509 063581
069418 080292 083332 083780 086439

SERIES 'F'
RS. 25,000: 1 PRIZE
008970.
RS. 10,000: 2 PRIZES
011469 015847.
RS. 5,000: 5 PRIZES
079492 047301 049513 094856 098684
RS. 1,000: 12 PRIZES
020698 059713 063023 065776 066404
068089 069161 069874 072380 090896
096891 098419.
RS. 500: 20 PRIZES
000677 013076 031728 035025 039310
049749 052206 052588 054343 061042
064703 065862 071097 071821 072058
078081 079242 086432 087253 089751.

SERIES 'G'
RS. 25,000: 1 PRIZE
007424.
RS. 10,000: 2 PRIZES
008814 099049.
RS. 5,000: 5 PRIZES
005311 059529 067295 069806 081462
RS. 1,000: 12 PRIZES
007788 023670 028612 031319 035751
029070 049605 051048 070484 074847
078234 080051.
RS. 500: 20 PRIZES
016354 017242 026688 033320 048419
045547 048115 053225 053862 058645
063921 068876 076354 080115 084958
086757 094764 095868 096896 097675

SERIES 'H'
RS. 25,000: 1 PRIZE
011881.
RS. 10,000: 2 PRIZES
012750 076028.
RS. 5,000: 5 PRIZES
036930 057768 070099 078163 081855
RS. 1,000: 12 PRIZES
006388 022260 022526 029800 036058
037273 039463 054597 064056 067156
084384 090524.
RS. 500: 20 PRIZES
013967 014177 017073 020114 021366
026894 033164 045133 050896 055820
060174 065174 065382 067714 077077
078261 078755 090701 094294 094824.

SERIES 'J'
RS. 25,000: 1 PRIZE
022539.
RS. 10,000: 2 PRIZES
035898 057001.
RS. 5,000: 5 PRIZES
021205 051039 058555 081212 090869
RS. 1,000: 12 PRIZES
019642 027079 028337 043572 044424
053976 062571 073583 077273 084804
090632 093302.
RS. 500: 20 PRIZES
002569 004885 005681 006160 013672
021666 032541 032888 048682 051658
056540 061099 073084 073425 076842
079645 083423 086914 087962 091590

SERIES 'K'
RS. 25,000: 1 PRIZE
064125.
RS. 10,000: 2 PRIZES
003967 097057.
RS. 5,000: 5 PRIZES
001756 009414 055334 061511 071786
RS. 1,000: 12 PRIZES
004156 046432 050322 052992 052651
071531 071593 073638 076558 085968
090122 095090.
RS. 500: 20 PRIZES
001472 002268 011452 017046 019734
019797 020998 021933 023751 032134
039961 039991 047595 052829 060613
071529 073061 080234 086170 089093.

SERIES 'L'
RS. 25,000: 1 PRIZE
049789.
RS. 10,000: 2 PRIZES
061688 086497.
RS. 5,000: 5 PRIZES
006035 008975 020695 045967 096779
RS. 1,000: 12 PRIZES
018355 027863 032048 032794 034059
040155 043466 064542 072166 081454
090686 096777.
RS. 500: 20 PRIZES
007685 008896 009364 030769 033435
037513 039938 044553 047884 053073
054297 062986 063629 064300 077593
085127 087069 090181 094895 097754.

SERIES 'M'
RS. 25,000: 1 PRIZE
006011.
RS. 10,000: 2 PRIZES
008149 013275.
RS. 5,000: 5 PRIZES
000121 040936 061619 061757 092316
RS. 1,000: 12 PRIZES
001757 010071 024819 027227 030985
033501 035747 067456 070978 075450
090386 092137.
RS. 500: 20 PRIZES
000234 001260 003684 004599 009935
012181 014989 030715 036151 041198
049527 050807 073996 074163 075298
078319 078464 083364 094163 096184.

SERIES 'N'
RS. 25,000: 1 PRIZE
014950.
RS. 10,000: 2 PRIZES
022444 079342.
RS. 5,000: 5 PRIZES
000146 039639 055000 085215 096724
RS. 1,000: 12 PRIZES
001652 009933 017230 025417 029872
040905 041267 049146 066178 071477
084673 086162.
RS. 500: 20 PRIZES
006315 010283 016733 030133 032374
038486 042509 042613 044807 048258
062214 063564 065302 067860 074094
080067 087607 087896 090699 095781.

SERIES 'Q'
RS. 25,000: 1 PRIZE
026876.
RS. 10,000: 2 PRIZES
013807 090103.
RS. 5,000: 5 PRIZES
007769 038397 043832 060839 080373
RS. 1,000: 12 PRIZES
015073 022521 023339 025400 025447
029439 054467 050043 065150 077805
078756 087930.
RS. 500: 20 PRIZES
003650 007385 010871 021949 026104
028557 030217 034265 038639 041537
047008 047063 048704 058483 060860
070821 073369 081549 082394 084637

SERIES 'R'
Rs. 25,000: 1 PRIZE
078307.
Rs. 10,000: 2 PRIZES
003134 071701.
Rs. 5,000: 5 PRIZES
008690 009056 023644 027857 053593
Rs. 1,000: 12 PRIZES
000118 005151 005157 006600 008866
009109 009458 030856 039161 042319
004338.
Rs. 500: 20 PRIZES
000539 004144 004568 007649 008546
011798 015473 021863 024389 026683
027270 029973 040076 048431 050071
053916 063029 092222 092683 095535.

SERIES 'S'
Rs. 25,000: 1 PRIZE
004338.
Rs. 10,000: 2 PRIZES
014791 018613.
Rs. 5,000: 5 PRIZES
009315 017908 020606 028717 053507
Rs. 1,000: 12 PRIZES
007628 020890 022373 026930 027276
050174 055253 071606 076579 089217
096547 096550.
Rs. 500: 20 PRIZES
005393 009311 009811 021651 021944
022518 024880 025298 025859 026385
031561 032010 042724 045582 045975
049744 068178 069241 070756 079709.

SERIES 'T'
Rs. 25,000: 1 PRIZE
084336.
Rs. 10,000: 2 PRIZES
008672 092136.
Rs. 5,000: 5 PRIZES
013268 014827 021736 026129 063107
Rs. 1,000: 12 PRIZES
006385 011799 013034 019690 023094
037526 040382 049686 049862 071530
073230 097093.
Rs. 500: 20 PRIZES
022298 035094 037421 038918 049040
049288 053270 062651 062974 070991
074509 074519 075052 079322 080517
082994 084527 094807 095490 095578.

SERIES 'U'
Rs. 25,000: 1 PRIZE
039870.
Rs. 10,000: 2 PRIZES
032146 052227.
Rs. 5,000: 5 PRIZES
000509 019588 031801 072916 089765
Rs. 1,000: 12 PRIZES
002013 003267 012968 014454 044775
054392 054715 057839 058440 075186
080663 088064.
Rs. 500: 20 PRIZES
001530 003206 006777 009742 012581
014700 018247 020839 029794 031968
057258 060229 063577 071114 074793
084132 084421 085218 099629 099834.

SERIES 'V'
Rs. 25,000: 1 PRIZE
081554.
Rs. 10,000: 2 PRIZES
069658 083623.
Rs. 5,000: 5 PRIZES
043447 047990 061962 963600 094978
Rs. 1,000: 12 PRIZES
005180 009604 009689 014257 020373
021275 037795 053846 069484 073990
079931 094863.
Rs. 500: 20 PRIZES
005550 021756 022405 031829 039819
040471 042221 042783 043647 046499
046638 062878 063598 069266 071523
072829 080609 081080 084241 093222.

SERIES 'W'
Rs. 25,000: 1 PRIZE
017962.
Rs. 10,000: 2 PRIZES
012405 063753.
Rs. 5,000 5 PRIZES
011535 039294 058233 066815 096889
Rs. 1,000 12 PRIZES
008323 012856 013754 021992 033852
037544 043550 071342 071866 079958
085510 007497.
Rs. 500: 20 PRIZES
000242 001177 011666 015912 025595
026439 026930 039649 059541 060521
075824 078519 078556 081947 082460
085244 087045 092525 094541 095916.

329321 331742 337398 352220 354599
360685 363641 368118 370856 373013
375902 382668 383047 386185 388847
391930 404923 411993 420617 428055
428261 431338 433418 454643 457242
457806 457832 463448 464410 464903
479374 486656 498259 498316 503721
503603 510242 513756 514470 515595
517835 526384 527384 533794 538913
548428 550359 554745 557643 561218
563753 579821 580170 587479 598571
606256 613323 620761 641345 641447
643078 643371 646110 682333 686690
683398 688861 689583 692927 693412
714677 716742 726940 735340 737354
738014 738025 741301 742446 758728
772411 774815 780936 782720 784058
784276 784991 787693 789369 790376
791284 792188 794016 797407 800124
815897 828213 829869 833301 836655
839672 844411 857189 858772 864932
869971 875904 880001 883902 889322
890455 901622 901656 902867 903682
904145 911952 912725 913958 921590
930331 936153 936777 939081 942099
947258 949400 949545 953183 957191
962939 968661 974203 982748 987219
988301 988520 992307 995891 998044

395480 405620 416812 423761 425462
429484 430046 431251 434838 440872
441625 452002 457338 459830 461424
462144 462178 467128 469117 477382
477989 493636 496107 300061 512118
512893 519038 520162 527019 531372
531567 534953 542756 542977 550263
562378 566330 567684 569422 572932
592961 593039 593153 594028 602022
603033 608817 609590 617241 617706
617762 617767 619611 631214 631737
633569 644793 647914 651119 673504
675494 675981 677069 684805 684845
683251 688133 698861 697894 703240
711931 713280 718341 722514 725274
733633 735347 738390 741408 750597
759815 762588 765308 766337 767750
768490 771890 774579 780992 791795
794514 796454 796522 797382 799657
800460 801895 823913 823115 823352
833361 834816 836542 840754 840979
841195 845312 848248 849086 849928
853093 876015 876365 883757 886733
890421 891489 891614 903422 906839
915829 916373 921086 926304 935189
940124 941102 948950 952992 969869
971335 974181 975554 998589 998739

437059 442118 448800 448087 452266
458083 468325 469265 468584 490941
500665 502939 515411 517550 522373
524739 525217 531515 534944 538108
539080 544313 548216 550771 558160
560005 561786 565764 568067 570372
571039 578659 589024 612201 612487
619370 623227 623605 625880 627473
630782 641112 646161 646724 648218
649951 661258 651511 655027 669663
Rs. 50: 220 PRIZES
676513 682365 703246 709690 714664
715116 717322 718154 724569 724676
731348 751334 754385 765785 770806
777281 778929 784152 785467 791231
796265 796784 800082 802160 814129
821987 827147 831998 832720 848034
855630 858736 864327 867313 872484
874873 875018 875057 875194 876362
883443 883763 890770 893908 901313
906317 909169 909709 910421 912837
915474 919467 920092 921496 925392
929181 938256 942068 943657 961639
962320 967387 972553 977710 977757
985233 985964 988716 993096 994651

843074 844748 860621 883209 856507
863481 864640 864331 887747 890759
897069 903048 908435 915521 924275
931721 930096 938886 941698 942952
943792 946797 947879 957185 960624
961187 961783 962740 970636 976481
979365 979668 979019 981584 981746
990627 993367 993444 996720 997195

033498 566371 568439 626889 630084
730697 776357 780053 812698 873875
Rs. 500: 20 PRIZES
003028 031757 035153 136075 147612
236328 237965 290116 405939 445695
466570 578217 609497 628720 652419
740166 742080 777876 831843 988759
Rs. 100: 25 PRIZES
043582 045125 055130 179796 181433
324189 333465 376933 392697 411014
487602 500267 621416 635895 668747
684598 710897 811081 818802 832157
673944 876175 887654 975813 978767
Rs. 50: 220 PRIZES
022124 025316 033085 040756 041501
048746 060665 063153 066854 068176
079567 080114 088098 090035 091853
098533 100616 106530 123231 128058
130741 137273 137325 139317 144418
147214 147474 151971 160222 164627
165200 171139 176184 176236 181575
183483 183982 186599 190242 191423
196306 196586 198327 201712 226233
230745 233948 235669 240457 244732
245060 253618 262870 266789 267523
268869 274057 285596 289723 291150
300204 303893 316691 318617 325779
328096 329300 329301 329828 334660
340472 340943 347740 351430 355771
379449 382126 383503 387728 390269
397611 398708 406505 416358 425006
428761 423116 436028 436536 441730
443030 449796 454974 457407 461076
462056 464541 466045 468012 475320
463925 488582 494313 496712 498809
499556 507179 510176 519773 535253
542258 542423 551139 557339 559560
564061 568054 574401 577231 581414
581504 591499 595000 605649 617078
618765 628634 629996 638998 682276
632435 638587 643926 644131 644536
645703 647577 657876 660706 669578
671144 674574 680280 682198 683914
688871 691127 698619 711284 718277
738246 740885 745840 747035 750154
751092 754235 759572 761952 767618
771655 773724 773786 774988 778130
778433 779703 779869 781712 784021
793783 806334 810244 816638 826884
828222 830375 831166 834021 836832
837878 840505 843267 844167 854965
858537 876722 876928 883293 883541
890893 905688 906632 910856 935425
938107 938445 940351 942558 945351
946295 946345 952792 934974 956846
958277 960298 961308 966129 966557
970087 975714 980164 981807 981935
983709 984343 995588 996472 996881

117597 122871 123541 132384 1863
135675 136112 136127 1372
142266 152887 179739 1809
181674 198423 202429 2091
216359 218977 219978 2213
221597 230076 [illegible] 244978 2465
247249 249907 [illegible] 267937 2615
271246 275586 [illegible] 279770 2810
281157 284206 288436 292386 2968
302256 305443 306613 311489 3285
334775 339310 341890 346336 3495
353246 356631 361185 364746 3655
372890 378082 378899 393328 3980
396603 397287 404451 406472 4076
413944 415572 415870 416278 41751
417537 419967 420082 422122 43302
438475 450285 456079 460925 46153
472005 478219 487405 488676 49105
496295 513959 519609 523903 53061
536203 537688 538309 541379 54445
544850 549635 550640 550872 55831
558633 559243 564233 564650 56874
570063 571834 572217 572593 57697
577696 579765 583439 585366 59067
592752 594076 594516 605876 60598
606044 611782 613005 619217 62070
625794 628840 628874 638885 6439
644245 644762 651201 652614 6562
661677 675533 676692 678551 6855
686104 687590 688120 695025 6961
700033 701899 712350 713432 7187
724049 729379 731722 739532 7483
759203 759870 765432 768196 7800
781453 789403 790843 798251 8043
808043 810717 812139 816025 8167
817351 828713 832486 833096 8413
844823 856673 867385 873148 8799
883185 910033 917270 921512 9408
942206 946789 947829 950318 9528
953654 959392 961360 964969 9662
979435 983501 988446 992082

SERIES 'AB'
RS. 7,500: 1 PRIZE
648207
RS. 2,500: 2 PRIZES
212377 953078
Rs. 1,000—10 PRIZES
111704 138054 154542 386586 489812
536073 598598 622246 829414 847220
Rs. 500—20 PRIZES
076234 116434 136733 138626 276276
325984 339357 341456 453440 497028
531651 546313 565778 600795 614998
650995 799944 870757 898356 936617
Rs. 100—25 PRIZES
023357 048539 067267 071166 128596
125840 193244 229918 336453 350115
431418 479901 489156 570893 595084
639761 668769 816168 874766 875524
911330 934043 977431 935508 993251
Rs. 50—220 PRIZES
009347 010859 011127 013826 017985
019364 019993 021741 023840 024279
030780 031041 032118 036762 052450
053015 078969 080470 081483 084726
096857 099927 111181 121158 124706
137661 140987 151441 152992 157691
164062 166882 166287 166766 173033
201397 205782 210506 213908 214066
215560 216021 223641 237947 246114
247881 247927 250371 251774 253957
268748 271529 274339 276613 278419
281234 284664 290375 291765 294352
295245 297021 305426 308030 311410
327340 328548 333158 335006 337512
340000 340020 348895 350153 359834
356958 361950 362211 368962 369087
369472 374948 382074 384380 386855
391532 391598 399814 400278 403326
405796 415007 415204 419568 434198
443511 437655 449110 458358 462623
471088 471524 474085 476144 488219
496840 503470 505042 505549 506567
515164 516979 521169 522931 527531
529177 537722 542915 548620 545963
547139 555684 560820 577078 580736
589748 593855 595955 600341 602980
608743 611768 612410 615239 616818
617824 618784 619771 621101 621746
632511 639076 640784 649931 652159
654711 654797 664458 666506 673523
675075 683535 689784 692016 704735
709220 714583 718147 724981 725346
728617 737554 741396 743163 750648
765174 768847 784913 785584 804499
813241 815057 818546 818592 822778
824379 832377 834985 840442 848403
850717 852231 857965 858658 860701
863149 864524 866683 871570 887539
888912 892478 892686 897750 899111
900322 901812 901879 913809 916670
925716 928392 932767 932040 934509
937455 952934 960416 960807 961312
961843 965631 970361 973110 973742
975367 978830 984077 995126 998741

SERIES 'AC'
Rs. 7,500: 1 PRIZE
632060.
Rs. 2,500: 2 PRIZES
933244 949284.
Rs. 1,000: 10 PRIZES
111817 231999 352978 433452 441387
539890 747246 762691 799376 906918
Rs. 500: 20 PRIZES
109324 140035 169125 198473 211432
245586 312294 319752 355557 387737
390912 436284 596149 679333 683591
710982 786717 807380 819107 901323
Rs. 100: 25 PRIZES
001074 201996 209236 245799 282130
287050 295207 389355 552218 581277
604281 604673 607882 706377 730188
766639 773381 794269 821388 848883
882993 950088 963459 966477 987860
Rs. 50: 220 PRIZES
000688 003088 008983 010200 017972
018501 020368 033008 046278 050331
055530 056551 057353 058951 067170
070204 072327 075888 076055 083212
085182 091490 102019 112352 130337
133387 136597 139263 143503 157298
158648 166010 179963 182927 183310
187284 189217 189276 189323 189805
198069 199074 201350 205990 209904
213568 214077 218728 221979 224278
240346 242098 251747 252193 253773
275619 277111 278319 278561 282504
292532 294212 299643 303079 305117
310692 313488 313683 320886 334594
334707 336015 341379 348526 356019
358278 359354 368520 371380 380772
381187 381730 386436 386968 398686
403516 403660 403783 403897 405563
413911 421494 426545 427942 429782
431914 432894 433398 435146 436463
449815 454005 454034 456337 466022
468934 472417 475204 482500 490142
494852 499404 501321 502588 504509
510483 517521 525150 527320 529852
537802 538854 545302 554629 555540
555908 569678 570718 573758 577603
583611 592232 596001 607942 610058
614130 619303 620679 624714 630799
631941 632794 640524 642777 649052
649152 649499 650683 651767 654105
657169 660188 683853 688643 694333
695423 695782 698798 704064 721272
722224 734902 736539 745120 745395
754809 756309 756744 758440 766753
767625 768521 774084 775848 777195
779018 781409 783256 783952 786838
800138 803062 805676 806567 807632
811744 817966 823092 825919 831214
833895 838667 842234 855052 862117
880042 883601 884958 892901 897631
905130 939081 937300 938768 941894
945990 947893 950280 950820 950154
958215 953393 962571 967246 975775
981931 982871 986802 992099 995477

SERIES 'AE'
RS. 7,500: 1 PRIZE
034192
RS. 2,500: 2 PRIZES
048635 413475
RS. 1,000: 10 PRIZES
075097 240803 391823 422446 448089
639907 648965 729431 731843 830837
RS. 500: 20 PRIZES
019487 078946 093780 097101 168419
175729 181033 221786 245131 265518
390767 535200 608081 625379 747980
761975 795070 971147 980931 999543
RS. 100: 25 PRIZES
021978 041286 115665 119601 275467
331866 347357 367990 413033 442645
501433 532728 537444 557547 577997
625635 636062 658092 660062 835602
909431 915535 921021 959685 995965
RS. 50: 220 PRIZES
005266 010524 017895 020203 024530
031096 035058 035351 035327 038822
039687 041350 043697 045106 047359
048974 052815 058307 061900 063737
070296 082208 085558 088651 090239
093246 097129 099387 104946 111114
122548 131359 136247 136441 136631
150170 150303 154347 155129 158982
162343 173084 174141 177519 179559
187660 193960 196258 196920 197384
198031 199378 199952 204476 204734
210330 211332 212796 214967 215744
222458 224081 228402 230423 238449
239553 259436 262049 270216 286790
289325 297938 300202 302816 312279
314169 331927 334255 346265 347528
349595 354259 356635 352471 363027
369379 370398 378536 379028 392758
395195 395875 408519 414602 414665
420028 422945 426733 431117 432207
432750 434311 437170 438753 444032
447731 451031 451715 453298 453503
455778 463777 478476 478706 481991
493913 498924 499644 511372 512360
513647 516021 527089 527855 532423
533060 547621 547715 548496 554696
557036 565088 565568 577207 577709
580876 584868 588657 589706 889844
592617 593672 604246 623127 624400
631908 638041 638429 654806 654910
662906 664929 666036 672260 676989
694657 701951 706911 707706 710824
723031 726965 727501 728914 729807
738417 471777 750503 758706 757903
768629 772512 773423 781799 783574
784858 793473 794845 796398 798802
801918 805905 806939 808524 809105
814930 817737 818263 831467 833824
837823 842970 845991 847586 862844
863420 866090 867080 869421 869903
875239 880930 884956 893385 898435
900844 902632 921044 926549 936075
940844 950161 953348 960686 964644
979413 980896 [illegible] 989443 999810.

SERIES 'AF'
Rs. 7,500: 1 PRIZE
949507
Rs. 2,500: 2 PRIZES
040200 888203
Rs. 1,000: 10 PRIZES
084173 095153 102587 157040 193102
216714 253366 390351 578024 957777
Rs. 500: 20 PRIZES
004264 030940 181811 251678 261903
351857 389236 445165 461858 467942
533266 605935 622945 650512 662897
690849 694030 748408 769294 877030
Rs. 100: 25 PRIZES
077615 138327 158356 169254 197858
223022 224544 233473 240556 242926
244378 254074 279753 324763 325366
329895 360153 416225 444937 648598
565732 672159 816040 916900 964652
Rs. 50: 220 PRIZES
000337 000818 011286 014363 016477
024856 030373 040731 043820 063122
069531 091575 099304 100198 104952
105492 107569 121378 125231 133687
166669 175280 175602 178260 189585
193536 193788 195686 196861 205635
209733 212361 212872 221030 235940
242319 242603 246856 250259 255295
257509 261873 265724 268740 278397
279124 284697 285113 294344 303896
315847 317387 318672 324584 333855
334831 338093 339871 341478 348154
348529 348841 356381 358146 360917
365843 372154 376761 376980 381594
384833 389808 396853 398868 401021
406749 417064 417346 418244 422858
427061 428462 430436 432020 433011
436436 445714 446737 453107 462370
464616 466658 467502 463128 470929
471737 478417 487617 486208 510109
515654 517268 518703 523194 526636
529154 544330 553612 554608 555575
556285 571495 574041 578105 578604
587202 587054 588269 594252 595585
598734 611123 611281 613668 614665
622516 630704 636092 649011 652773
657070 659034 659732 666742 666759
681462 689515 694520 696455 698968
709092 709654 715264 716859 722817
733034 734456 739430 740858 743723
745737 745809 754185 755108 755340
761986 763020 763992 778159 778983
779310 781492 782039 788377 794079
794190 794874 795547 804058 805549
807865 809765 811499 814633 817127
822190 822717 831343 832103 830681
840181 840336 841801 846135 850626
858713 861035 861271 861360 863182
861776 868033 870138 872054 878759
874848 878544 878822 879307 882571
883889 890154 900355 903070 919228
925387 930418 927032 929292 932445
928546 942217 942508 947534 956710
961895 962762 979463 992718 995235

SERIES 'AH'
Rs. 7,500: 1 PRIZE
880821
Rs. 2,500: 2 PRIZES
149577 259455
Rs. 1,000: 10 PRIZES
132042 170117 287157 457575 486399
746193 769639 775241 801897 856693
Rs. 500: 20 PRIZES
022526 032889 140258 178797 227249
270372 285516 305392 336527 358628
417932 442117 450409 454380 491605
493397 793860 816303 929744 930353
Rs. 100: 25 PRIZES
080420 100641 104476 134126 167484
293957 302508 327186 372759 382133
385103 477134 488981 575245 683006
747522 764082 779800 826838 830394
855167 883412 901127 937642 944027
Rs. 50: 220 PRIZES
016871 016078 017895 024544 032341
035363 035529 037002 037842 055157
055060 058596 059199 061148 063442
075687 085543 085628 090019 100814
103088 111903 115189 116828 124430
125215 126400 132220 134753 139016
139220 150905 152235 152283 153975
157399 163779 164714 171652 171667
172658 176418 189038 194014 206880
208716 211152 212139 215017 219435
222602 226248 230350 235789 237444
240472 243629 247165 248404 255390
271693 273851 277305 285760 285815
288871 295865 305923 308407 313502
317640 322973 326169 334193 336379
343484 347090 347621 350519 365726
368232 373569 377834 382995 386106
390008 394872 401336 404273 411313
413669 414258 417389 429754 430015
432617 433029 436282 436809 440471
445353 448187 459297 460388 463779
469028 480089 486420 493437 498558
500086 501882 506147 507024 519021
520636 521463 522140 528472 531805
539579 544002 545803 551857 554253
558601 569618 570179 570622 576387
579952 581919 594489 603344 606494
607881 609289 609682 613035 617344
620862 621967 621995 627409 633395
636906 638518 639308 642911 644077
645670 650914 651519 654874 658311
673547 679609 685223 685441 686801
692559 694464 690935 700538 706100
708790 711909 725727 733291 742825
746165 747529 761685 766361 773879
778235 780939 783786 787132 793096
794196 796082 801225 810128 816511
825122 832973 834751 836917 843883
857370 851713 868079 870939 871620
880529 881105 883645 888734 899688
900597 905395 915546 918588 919633
920497 922902 928631 928888 929342
937693 946544 954751 972221 972917
977354 989045 990872 994521 999911

SERIES 'AJ'
Rs. 7,500—1 PRIZE
333812
Rs. 2,500—2 PRIZES
333241 740811
Rs. 1,000—10 PRIZES
215440 243914 270836 286011 478840
575926 503340 632742 711314 919715
Rs. 500—20 PRIZES
051044 072852 079654 102857 117453
145041 176805 181286 205353 248162
326818 359701 415685 539006 660113
703272 800812 874191 925635 951057
Rs. 100—25 PRIZES
011575 115947 231131 255105 278261
303456 330168 410500 411992 424936
455150 479306 527826 549551 574016
595924 630074 665570 670904 705384
723297 837594 850852 958637 968623
Rs. 50—220 PRIZES
002846 013335 014445 018851 019709
021258 024853 028764 030458 032779
035429 043202 050522 050713 051065
065978 067112 068294 068507 069453
077981 078881 080144 090216 095451
096428 096444 110598 114356 118642
122239 132954 133737 136539 137998
142457 147659 161464 161503 183156
180655 182513 190845 192848 195144
206972 210782 217346 220472
222074 222467 229204 231203 232955
236106 251617 254334 255694 257137
257160 263634 264014 265799 277271
278226 284663 286740 295189 296123
298473 300104 301366 302767 309564
311119 317445 322139 329637 334518
336743 350567 360061 360580 360621
390411 393948 395991 407582 409272
412648 419197 412914 421980 429832
420600 436150 437043 429747 442156
442522 445050 454751 461352 461531
466476 467226 467807 472469 472782
479416 482217 482730 483758 490956
492583 505469 509148 511140 515506
519185 519229 519437 524174 530694
534282 548176 548413 557945 560570
565154 565693 567539 570291 570716
573843 575576 582722 582898 594708
594839 601754 604022 620182 621249
624063 635451 638117 648438 648752
650003 656901 660706 666163 666931
671509 676850 680967 711063 723404
725185 725418 728044 731258 736996
749798 750936 752102 756508 762782
764187 766808 768370 769225 770579
772153 776616 786158 791674 792158
803916 808840 811603 813341 814957
814655 820180 838150 846562 846920
848841 851216 854793 856996 874822
886671 890295 891303 893808 899082
901805 910010 918593 919205 919200
929849 940827 941441 952851 952213
969078 969960 975041 978393 979637
985496 987299 996454 990862 999151

SERIES 'AK'
RS. 7,500: 1 PRIZE
051761
RS. 2,500: 2 PRIZES
677365 695733
RS. 1,000: 10 PRIZES
080920 278419 487740 562476 622050
664087 668289 680893 728114 838581
RS. 500: 20 PRIZES
012436 018818 065969 104491 116380
129497 153070 186486 228957 477237
541907 541982 556136 628586 655981
710090 741094 924450 938127 973948
RS. 100: 25 PRIZES
031011 041825 052497 075631 083635
147909 222344 239463 286418 321459
365603 389573 371444 389840 421018
507002 528569 532459 557979 570678
682379 695782 767754 836669 852892
RS. 50: 220 PRIZES
013514 017082 034309 040970 043658
057733 065944 063079 073869 077576
080501 089969 090721 096713 098252
100488 105195 107417 108228 121080
129032 132510 146900 150282 150769
155919 164414 168421 172478 176335
185961 190500 194220 194742 201446
206215 208762 212530 225595 226819
236696 237436 241475 247295 251114
255056 262394 263392 267670 269951
270632 271409 282221 282899 287999
296912 303038 306264 308571 309301
313600 317925 324780 328905 329670
332563 334301 340011 342469 348320
352590 353991 371784 382461 385622
387182 387469 398678 399290 400619
402232 402982 409787 410424 421062
423406 432264 436698 441134 441138
446793 450355 451118 460617 469455
478344 478021 478163 489388 493646
493881 510320 529807 540608 542133
542758 546259 547383 553683 558467
559858 566449 568726 570447 578235
581443 586871 591620 594063 594143
591718 605482 614089 621011 622634
624966 631943 632605 634489 644874
647662 661870 667482 671892 682180
689352 689683 694739 697279 698718
699095 699304 711603 714599 714896
717070 723012 723841 737391 737596
738050 743152 743658 747931 751326
752703 758677 764348 766930 767538
769745 780266 782771 784550 784828
796234 799158 799719 800059 800966
803261 805487 816171 819947 831660
832029 834380 839206 839036 839084

SERIES 'AL'
Rs. 7,500: 1 PRIZE
261831
Rs. 2,500: 2 PRIZES
074880 087773
Rs. 1,000: 10 PRIZES
037455 157910 184982 489447 543843
071037 767242 848454 922304 999872
Rs. 500: 20 PRIZES
116094 292962 367411 407521 417279
476030 482653 572434 581881 594880
655346 656128 733576 750736 790501
821163 838729 854196 917707 993795
Rs. 100: 25 PRIZES
063609 113711 119565 139147 172757
203061 293439 300692 317218 320267
487276 497539 501608 563545 603229
637095 662288 681103 739478 786489
853278 869163 887996 907433 945054
Rs. 50: 220 PRIZES
008395 014871 018059 024847 039482
042339 055404 059852 059923 059954
062615 062706 073905 082094 084679
089247 089803 092842 105678 106914
109850 111599 113975 122221 136321
141185 143166 143436 144221 151310
152297 154795 159188 167568 169221
178962 178987 180151 195418 196827
200797 205827 216169 216888 222574
224101 225317 228302 237158 240449
243417 244839 246286 249932 253973
255641 261762 262574 269698 272373
277988 278469 278894 281170 283159
288705 302139 303267 302872 305321
312661 313423 316273 317511 325596
327762 331325 334136 335166 342948
345569 365529 365971 368714 369594
369744 370201 372488 373257 381994
389067 389118 397234 400369 400913
408582 413792 416375 422058 423533
424821 429091 432814 435512 439168
441949 465239 466491 474105 477306
479220 486026 491339 495273 504952
504893 507297 513880 514554 536155
545803 546989 547623 551345 551577
605387 578927 586495 590409 591791
605089 606231 599422 600015 606670
607100 607149 619302 626746 629207
645609 648002 631287 652900 658336
672481 682754 686008 695700 696381
697720 698597 712100 713935 714909
719971 721297 721339 724716 725833
729510 729996 741330 743025 758098
766740 769555 782600 791013 791275
792853 797609 801144 801319 802014
804242 828557 834190 834317 841848
846325 846695 852674 862307 865896
871301 877786 878595 882645 893529
898193 899838 900260 903629 903913
905047 913465 920986 922731 939922
951809 953697 955597 956883 959322
962893 962999 964489 968977 969485
973974 973994 975264 980640 980725
982644 992420 998446 994646 997584

SERIES 'AM'
B 27 to 28 '68 B
Rs. 7,500/-: 1 PRIZE
515156
Rs. 2,500/-: 2 PRIZES
155032 451529
Rs. 1,000/-: 10 PRIZES
033638 098084 219683 230483 368591
466718 468720 526891 581986 984525
Rs. 500/-: 20 PRIZES
098371 137334 205428 278332 280439
288879 341622 401499 425799 428530
475597 585504 588459 714489 745284
795985 875499 876530 898904 935655
Rs. 100/-: 25 PRIZES
144575 158408 302415 307802 333413
355638 355672 405612 443111 516016
546821 570658 571232 575980 597460
632382 703190 728090 734173 744048
774317 819061 832979 872725 928227
Rs. 50/-: 220 PRIZES
000196 001798 010347 016580 017397
018973 025307 031876 034719 035476
038223 050457 050650 056336 058670
069367 070227 083902 092257 095216
097288 105124 113901 125174 126085
126882 127676 131086 132063 132135
134160 137337 138328 146276 150043
151109 151586 152772 159083 169131
174258 174963 182000 184522 188419
192252 206096 208284 210468 212054
212756 212862 214783 216417 219734
220560 230060 236206 237745 237747
240267 250786 251226 257912 260126
263340 263780 265812 279699 280581
288485 289722 299759 300712 301393
309277 313953 325992 326938 337268
340142 365339 366812 368188 374657
374871 380938 381267 382139 385745
393968 396328 404121 412336 415776
416432 422054 424062 424471 432476
435581 439353 446893 451517 465267
478751 479140 485707 491748 492154
495444 502312 507575 510160 510413
513083 518162 524842 526356 533567
524984 548270 556213 560127 562874
562979 565950 565999 568259 574991
582437 601778 605090 608176 616147
624063 635845 636673 638441 639089
641229 647174 650312 652640 653846
655307 656378 665293 673523 674660
677399 679942 685968 701318 705067
723791 724077 725712 732329 732943
733340 739035 739093 746543 746669
749095 752624 753663 758415 759059
763354 770278 771093 775741 781264
800128 802324 808350 811605 814683
820798 821396 828060 830428 837975
839877 840602 846789 847362 855273
857390 859853 863914 877948 878123
885625 893900 907267 909224 916234
918857 919383 919467 920252 927583
927827 929487 937068 942062 947617
950044 956616 956993 958741 963094
988681 967698 969818 992122 997179

SERIES 'AN'
RS. 7,500: 1 PRIZE
957693
RS. 2,500: 2 Prizes
184228 918000
RS. 1,000: 10 PRIZES
300125 387762 496294 506652 549346
358435 643186 676750 968930 991135
RS. 500: 20 PRIZES
228346 232328 239165 248324 305704
318262 398265 427481 444468 451973
377711 556887 581820 590303 600435
435776 838407 892155 932677 995016
RS. 100: 25 PRIZES
102609 114139 194785 219795 257393
314483 352108 404100 493973 551076
573785 663401 665701 692670 694984
733159 736159 738161 822344 841500
765725 838400 889795 899199 954185
RS. 50: 220 PRIZES
000913 001258 004642 013721 017560
019483 020835 027906 041373 042475
042625 045016 046880 054023 056600
057967 057956 062368 064526 072323
080707 087389 087977 093351 099905
110452 112238 125568 128973 130503
133648 137300 151147 155572 174068
174627 176006 176143 181897 184113
190336 200045 207778 209806 211735
214080 224209 229980 231519 236475
255819 263286 284344 288580 273865
280795 289813 281280 284395 286548
291279 291299 291884 308108 317024
320217 320236 322070 323464 338914
341639 359539 356478 359059 379758
388772 389925 391315 397648 401206
402201 405352 406190 413481 416030
416268 423561 426096 426706 440778
441366 446544 447603 448434 450361
464213 468523 468867 470547 475967
475436 476913 483950 484975 496332
502655 503789 505433 506041 507947
516167 522535 523171 525194 531473
532539 533590 533850 544009 548430
550639 554206 551779 555595 567880
571723 576226 577490 579574 582176
588576 601461 606896 606925 617609
621043 630210 630663 630908 634359
637132 637815 639345 642961 646817
651561 655889 659769 661219 663533
669456 669936 671821 672228 677093
678802 687604 699866 706103 723945
725057 737273 738179 739641 742710
747619 757068 758529 765509 763721
772061 787111 790031 793632 801647
802037 808663 805691 807603 808572
810130 812656 815822 821562 823305
835130 840461 844387 848210 853861
856672 858418 861503 861988 864161
864190 868501 869894 876247 877471
881386 883898 890528 902313 903212
905737 921049 927268 942744 951909
958793 958284 980578 970832 976109
979478 980218 980434 989852 994237

SERIES 'AP'
Rs. 7,500: 1 PRIZE
914803
Rs. 2,500: 2 PRIZES
842948 946000
Rs. 1,000: 10 PRIZES

SERIES 'AQ'
Rs. 7,500: 1 PRIZE
049606.
Rs. 2,500: 2 PRIZES
548968 937793.
Rs. 1,000: 10 PRIZES
155648 322209 322592 629094 656621
767220 780172 823291 826438 950537
Rs. 500: 20 PRIZES
034929 052666 054366 073966 149835
258939 272079 423547 429486 436937
488900 516400 576076 582680 676738
781423 805517 809192 812057 831545
Rs. 100: 25 PRIZES
009202 026808 204028 221367 226221
246492 283491 289165 304058 337940
373412 331657 434725 474959 522829
575856 616562 654973 794058 802848
884907 911797 961886 964890 973864
Rs. 50: 220 PRIZES
005818 013922 019209 026858 034946
036093 037785 039024 039372 040096
042278 044208 048742 048785 055743
056496 059233 070886 079900
083790 101354 105684 105981 115739
115920 116711 119668 126685 129571
132696 133473 135994 142143 144659
148263 148340 155946 163401 171969
179948 184396 185564 188526 189027
197983 205855 216334 224140 224217
227066 227488 230164 231691 235695
238205 242491 243460 250598 252105
255808 281862 291671 310445 321921
325353 335264 336413 345712 352231
365491 368084 372962 373467 377743
379051 380363 383085 385872 386413
386948 394766 398759 403417 413486
415863 417755 429202 433023 434531
435402 439303 439844 446196 447639
464147 464559 464581 469560 469587
474779 480060 480498 492426 493124
494186 494992 495027 500605 511322
519493 524308 526838 534113 535149
539757 540453 542856 544061 550154
555102 555355 561328 562955 564192
567270 568982 574654 581639 582049
585567 602368 603919 610243 614791
631619 636008 638055 647665 649289
651217 654535 654864 654394 657984
669422 667196 672332 680640 680269
683995 686575 692925 694088 697353
700244 706242 707183 709091 712733
717059 717317 726799 730431 745431
745815 749169 759836 760830 761419
764421 770222 771154 776833 781121
781653 782912 783738 784288 787600
787733 791223 792866 795459 811920
812828 820021 820772 820224 832478
838171 842187 857810 858797 860981
861106 861626 877405 900309 905153
911833 912153 916691 918925 926205
930342 930410 934141 937538 938610
938765 954664 969961 966117 972063
973808 981375 987750 987780 991520

SERIES 'AR'
Rs. 7,500: 1 PRIZE
812761
Rs. 2,500: 2 PRIZES
109762 771814
Rs. 1,000: 10 PRIZES
137298 156391 148838 309652 631027
639169 731496 797666 890992 991435
Rs. 500: 20 PRIZES
058060 068021 114981 136981 250322
353986 358713 481756 458456 525529
555790 654773 781227 855453 855607
869740 932747 932750 936090 989915
Rs. 100: 25 PRIZES
021284 035292 102743 175392 259502
271897 325010 459422 471176 521063
559448 577209 581467 602248 672810
675939 692641 697385 717234 737668
743892 752746 774460 909964 920235
Rs. 50: 220 PRIZES
009221 022783 023919 024001 024668
043784 048954 049587 052511 053092
062806 064183 066866 071526 072001
012764 075975 076108 085651 087213
059628 092426 092882 095571 108577
110709 116795 119104 127717 128500
128747 129717 130646 131989 150912
158371 159866 163817 166403 169063
177403 178456 179937 181620 189851
192404 193020 193301 193770 198615
200945 210013 214066 226765 237048
228513 235381 239745 240251 246552
250065 257474 278060 277035 284394
234814 288224 288819 292277 292531
299703 290791 304305 305083 308368
310796 312770 320583 326626 326981
330306 333460 336380 337718 338505
341890 344888 352006 358935 359474
366176 392510 393046 406157 410360
410621 442454 457107 460489 460906
464465 466975 472331 472702 476427
499091 499323 509313 514998 515808
517212 520023 521706 527154 536606
552856 554575 558768 568777 567673
568469 573633 575196 586651 600214
600248 601051 601327 606159 606291
606457 620373 621526 622409 624141
624301 628347 633215 635703 638004
640763 641650 644509 644887 645879
646506 650730 651014 651248 652298
657965 670812 671007 686050 687437
692158 693661 703837 707781 712802
713678 716298 720062 720606 721890
722951 725930 726849 741609 742578
744147 747612 752570 758217 762065
762949 763217 772503 773215 773481
774746 776831 780521 782864 785745
787784 806656 810549 819058 820435
823668 824614 835385 848792 851780
863168 864583 867607 872719 873036
876790 883394 883520 885324 885570
894512 895334 906525 914688 920425
924511 935181 960554 966823 968015
975260 976784 993102 994445 997205

SERIES 'AS'
Rs. 7,500: 1 PRIZE
758362
Rs. 2,500: 2 PRIZES
165772 416363
Rs. 1,000: 10 PRIZES
325931 343599 458385 469162 564161
629192 674150 689572 756430 871245
Rs. 500: 20 PRIZES
063304 069237 078977 091898 100537
109500 113315 170956 215658 405275
507092 511052 532594 539014 561555
751070 778075 786023 871845 978381
Rs. 100: 25 PRIZES
011718 084146 212164 265501 307200
383715 461511 506106 581133 693701
608057 640016 647605 653070 674675
677162 680361 734038 793424 834068
853918 891474 971409 973756 985923
Rs. 50: 220 PRIZES
006583 018626 022014 032368 034625
035613 041215 041797 044547 049405
050217 054724 067312 077115 079362
090175 097388 102004 112755 114190

SERIES 'AT'
RS. 7,500: 1 PRIZE
048918
RS. 2,500: 2 PRIZES
092204 566203
RS. 1,000: 10 PRIZES
031659 027523 078426 372785 526834
576229 611055 723385 747611 759984
RS. 500: 20 PRIZES
026026 055432 169150 232798 251893
272906 319473 374272 500650 508596
651936 659509 738962 735220 790282
801526 866023 915669 935427 948326
RS. 100: 25 PRIZES
035837 046591 081293 210945 264936
294341 311423 330944 466613 479176
537899 540168 551432 567908 630888
651005 694095 719652 723553 825416
866947 874675 926980 983273 997358
RS. 50: 220 PRIZES
018785 019003 023511 023653 024565
024940 028748 033656 034317 085612
037538 040680 041050 041478 049729
052752 057650 057671 068527 072448
074740 081004 083765 083850 101101
102867 111032 116668 117503 118214
128199 128315 135613 136434 144605
145076 146103 146498 153353 155946
156176 156720 163620 169219 172792
173854 174176 174796 176535 182757
194121 211129 227623 229568 230809
23903 232453 252309 253060 254531
261580 266915 270657 283924 286232
292160 293649 293997 296097 300342
305467 305756 306615 306789 310904
315864 320712 321412 323977 325365
325789 332413 338085 341418 341699
345610 357978 360762 367430 370681
373237 387913 391520 395875 406445
407321 416662 421640 425634 429340
430055 432979 438778 445166 449287
449348 451759 456413 457865 458039
458090 461222 463709 466003 466912
467481 467971 469255 473655 479471
481380 484305 485121 490927 497152
497896 499027 499332 500237 510121
512701 515429 518073 526953 529001
542251 548570 553950 567985 573003
583248 591449 593289 593438 593985
595411 602552 609378 627312 632462
632941 637679 639763 642096 645743
648981 649700 659562 656848 664850
669207 676893 679920 689563 695140
701607 701993 713609 718727 724515
734644 735903 736157 744153 755264
756686 759032 758791 761119 762130
775985 788328 790340 798226 800248
800906 811736 813100 813356 817807
823066 825609 827142 833170 837947
846745 848795 855209 868985 859133
863710 865125 874318 879332 902616
905779 906550 928221 928497 939450
945158 951927 956654 966178 970170
971226 976284 977811 981556 988354

SERIES 'AU'
B 43 to 44
Rs. 7,500/-: 1 PRIZE
071610
Rs. 2,500/-: 2 PRIZES
627064 726027
Rs. 1,000/-: 10 PRIZES
055201 100574 154948 209585 440567
477107 547738 715098 745740 993174
Rs. 500/-: 20 PRIZES
041483 068563 126237 143443 233927
243696 275918 317237 359414 392151
516247 528228 538548 546409 634423
782441 831018 832495 862928 910997
Rs. 100/-: 25 PRIZES
028762 050181 108598 117527 205826
221681 223237 374934 479023 622344
627393 634657 663648 689231 698239
751975 802123 809763 832197 842821
847160 998750 911517 932111 967728
Rs. 50/-: 220 PRIZES
003616 006016 007018 008469 014464
020833 030437 037515 066319 067638
038389 069794 070518 074371 078814
078956 080115 095885 102941 107119
117798 118966 126779 128285 131202
139750 139250 169474 169650 167853
169624 190469 191574 196195 196520
203668 204677 206578 218965 225136
226447 226952 233731 238217 238520
239044 242487 253283 255453 260385
268022 268645 277465 278128 279175
279276 284160 286099 306214 306513
308315 309111 317348 325057 327083
327094 329267 329967 333323 337812
335952 337613 339667 344699 347131
352701 353153 361628 370566 374123
382466 385044 385370 383166 391670
393425 407719 407939 408549 409120
423239 429152 434044 440312 443418
456451 458809 461445 469381 471292
478078 495278 495430 496467 510146
522675 526001 535183 538256 548315
545182 546415 547578 549260 550011
550599 553182 553886 554150 555127
569997 574513 575472 579655 581177
590751 614590 620017 621494 625892
631083 631952 632010 637538 645149
648780 649316 650308 651038 652344
658310 659210 659951 667092 672212
672477 674688 677666 678277 688204
689820 692479 695961 709153 712748
718653 725109 727745 728389 728747
729752 733747 735975 744157 746172
748162 748558 759008 759569 764793
773080 782519 783828 787527 789079
793349 800681 802929 805746 814423
829981 831415 841092 841421 843881
849122 852303 860415 864798 878033
895521 898784 907235 909920 913869
927453 938035 938932 939205 947010
952510 953509 953565 953619 957861
953258 958953 959684 963713 969351
975397 976273 978410 979773 984090
984841 988514 995488 995783 997822

SERIES 'AV'
Rs. 7,500: 1 PRIZE
521683
Rs. 2,500: 2 PRIZES
RS. 2,500/-: 2 PRIZES
248021 673583
RS. 1,000/-: 10 PRIZES
006957 109616 124183 155620 308610
381145 382921 543422 651857 962804
Rs. 500: 20 PRIZES
046431 065699 131913 148704 221869
236563 275102 400697 450000 469557
514693 542622 580022 629728 636839
722911 751826 861639 916308 992493
Rs. 100: 25 PRIZES
013146 053291 070729 080708 089207
104505 168727 223370 298222 292895
302357 387571 418679 473606 499120
515913 532777 628024 666892 716821
773462 799372 834677 899229 907485
Rs. 50: 220 PRIZES
001451 004395 005219 011329 013765
014447 016951 019016 036043 041004
042468 048181 059351 066827 057252
066326 066503 070181 072354 067799
083909 085795 085909 089407 098344
091819 099471 109771 120131 125592
129009 133716 135996 140270 146292
147237 150365 151164 166234 169531
171077 172296 173765 178080 179667
180897 187835 197360 199568 204528
205427 205618 212650 226676 233536
232574 234649 256190 256371 265692
273354 274382 284051 287770 289510
290323 298764 304748 306305 308809

రు. 5 విలువ

SERIES 'AA'
Rs. 7,500—1 PRIZE
918252
Rs. 2,500—2 PRIZES
088747 554937
Rs. 1,000—10 PRIZES
018128 302934 315778 475063 530228
587727 594243 725146 875042 965285
Rs. 500—20 PRIZES
021726 023172 024911 059277 180708
313141 341662 399855 410852 445738
453051 515857 527659 590354 615183
650789 664859 777099 812358 867171
Rs. 100—25 PRIZES
043252 137072 159578 167794 177512
218336 231502 244270 391221 449537
472162 598704 605937 686577 706803
725821 775417 784504 872576 930299
932108 935706 954586 955612 981587
Rs. 50—220 PRIZES
000478 000835 004841 011084 012854
039986 049255 049619 050761 051095
051168 053333 058018 068112 070993
081242 082434 098342 100003 101255
106695 113702 114518 116167 119935
122369 127069 127784 129419 136577
136652 140471 144701 147406 149117
152826 156453 158918 160081 167784
175715 177466 177838 180339 184969
187247 188590 189774 196391 200054
201273 201667 204801 205728 207943
209164 209728 218574 223848 226064
226691 226810 231178 270065 277029
277625 279785 280426 280465 291630
299340 310893 310997 316785 318030
318051 318295 318738 328302 329783

SERIES 'A D'
Rs. 7,500 — 1 PRIZE
132699
Rs. 2,500 — 2 PRIZES
637878 957617
Rs. 1,000 — 10 PRIZES
076595 233521 247049 301684 433981
463573 727618 753240 889530 906215
Rs. 500 — 20 PRIZES
033163 055252 090992 098544 119034
257323 268945 289720 303191 392353
475756 506473 593965 637331 663907
677824 734580 857121 995438 996138
Rs. 100: 25 PRIZES
008060 050060 065925 112308 204552
212537 231888 255024 265930 310713
393278 407291 436134 440056 466173
517002 539144 548011 661995 663741
684615 900611 939038 956760 990808
Rs. 50: 220 PRIZES
005753 012134 012937 015027 017880
020315 022304 032772 039506 047402
051570 059086 065657 075097 076495
079782 080693 085823 087631 089570
099440 101766 114508 117141 119527
121097 122675 123904 129881 131523
143035 155634 161697 163207 163458
166991 168269 171799 185603 187794
189782 198263 198292 200036 210207
234631 235137 236582 237567 246592
257890 267636 267710 270733 279151
280188 287904 294622 294642 301100
305337 360115 309629 312545 314665
319266 323714 326762 328244 331764
332319 336789 338343 342541 345842
347347 349987 351910 356537 357237
357380 360260 373938 386396 387595

SERIES 'AG'
Rs. 7,500 1 PRIZE
554967.
Rs. 2,500: 2 PRIZES
033830 862760.
Rs. 1,000: 10 PRIZES
002071 132187 148023 470313 478908
503081 555033 817206 958951 989566
Rs. 500: 20 PRIZES
001006 102379 154053 348287 362839
351475 386949 408194 433469 465931
505762 571958 606637 637468 680756
711641 817856 863749 921284 971372
Rs. 100: 25 PRIZES
002162 024747 108065 134084 140023
144630 165534 320285 334353 410255
433349 460778 468146 493355 558039
558671 566383 630245 632934 639811
667995 708944 815081 831935 839723
Rs. 50: 220 PRIZES
004322 010771 014961 015220 021899
023967 025678 036364 036473 044073
052811 052952 062240 068432 070643
075324 083395 089271 095518 098259
013005 106524 110706 116030 119327
120930 131169 136656 142393 143883
145618 150116 152287 152432 153335
157080 161938 162588 164909 165369
165977 168799 169213 174876 178627
182294 187006 192468 197681 206029
211120 214078 214239 215419 217953
222493 227330 228005 234890 239830
242560 245752 248040 248605 250204
253882 254928 268670 292710 296512
301658 305199 309328 312512 319716
329590 332602 333318 336707 337118
342819 344316 365064 370903 379702
388888 389875 390776 392289 398290
405983 408504 410260 411128 411273
414600 416482 419833 427112 434834

(మిగత 6 వ పేజీలో)

భారత ప్రభుత్వము- బహుమతి పత్రాలు 1965

(4 వ పేజీ తరువాయి)

330242 330760 331291 346588 349040
356793 373711 378715 383376 385066
388698 394213 404828 406404 422858
426106 432237 436331 439505 442143
459214 460349 461017 462901 466816
469697 475174 475652 481879 494453
494524 496860 497525 504033 506955
510838 515825 516671 519702 521318
522099 524608 528266 531501 537636
538452 540900 542877 549999 553650
557673 559441 563502 566242 569159
577277 577598 579748 580200 586358
597092 600988 601608 601729 602044
603197 611480 611560 614358 615267
621349 632121 642919 648312 657766
663611 666779 675044 681921 685268
686008 692712 693720 696750 697391
698303 704690 714563 719954 730975
731155 738100 745787 755946 757659
763594 763969 765593 772465 776336
779407 779517 779771 786951 813634
828773 829103 835272 841483 842321
847967 850019 856432 857466 859760
861190 864435 875892 876669 881255
883607 900404 912318 916270 923960
925791 928513 928740 933836 933865
935819 943467 947094 947513 950367
961143 963862 965693 970037 970511
973985 977942 978922 980701 982932
985619 985953 986612 987563 994347

SERIES 'AW'

RS. 7,500: 1 PRIZE
384079

RS. 2,500: 2 PRIZES
341659 885127

RS. 1,000: 10 PRIZES
056217 289373 344520 392492 407127
446111 607762 839993 956834 993443

RS. 500: 20 PRIZES
053010 168560 336539 344758 377869
417883 462705 468625 508865 586694
671090 706577 747395 763787 786490
833121 862661 864083 909603 940033

RS. 100: 25 PRIZES
055002 093771 094410 103296 212061
214757 260187 312554 352302 372190
416939 441962 476431 563095 574245
599955 673716 711803 733612 811840
847139 909175 937717 954233 986988

RS. 50: 220 PRIZES
003087 003907 011661 022383 036623
041689 043967 047808 056166 079643
083848 087508 091111 095253 099398
107253 110454 114586 119665 123412
125462 128083 130544 133778 139523
143660 148010 158387 161552 162080
163259 167565 168856 180872 186570
196740 197470 201971 207544 209945
220757 222391 238250 239199 240276
244878 249768 250241 257881 258401
272671 275654 277434 282061 295152
296249 301464 301810 304447 307129
309324 315856 318459 322038 322462
323364 324491 324928 325327 325849
326145 335220 348663 351259 355096
359334 364161 371584 372785 378146
379265 382895 390299 390654 397035
397048 397423 408687 410726 414530
414591 416863 417150 417578 424719
438103 450246 450439 [illegible] 453903
456253 460831 463048 470678 470867
471801 471851 476870 490669 491244
493457 498513 507160 516371 522374
526753 536705 538228 545095 547378
547620 548610 555444 561993 563530
564607 577050 579313 582740 586452
591189 592008 592065 596544 596803
599787 601977 602020 622318 628423
631430 644681 659914 661361 663851
666305 669748 673332 673758 675863
688438 692264 715037 716261 727547
727637 739104 744219 751775 752186
755178 756897 760587 765592 767012
771727 772003 774562 783696 788480
788702 798631 799190 800925 808143
809833 811988 812819 813508 818741
827006 835567 844797 864558 875053
882012 884743 898879 899091 906307
907640 918783 923952 927570 929330
933877 938646 939961 940016 940248
942471 945696 945722 948374 948824
948837 949569 951351 956886 957003
961247 963153 963377 963517 974338
975828 986177 989589 991279 992052

SERIES 'AX'

Rs. 7,500—1 PRIZE
089030

Rs. 2,500—2 PRIZES
028653 603560

Rs. 1,000—10 PRIZES
102146 163901 165206 219920 493353
504382 663787 718158 848469 945756

Rs. 500—20 PRIZES
094546 116691 127508 132013 216015
226624 304774 316817 331866 494611
569602 619793 686456 839053 845748
866239 953327 956765 970466 973608

Rs. 100—25 PRIZES
051530 067137 111772 133121 144809
163622 193284 194892 246759 251895
294065 337462 396970 409600 513355
547710 649420 678898 768105 777926
809963 823631 868603 879379 987023

Rs. 50—220 PRIZES
007039 017572 023477 027426 035016
036000 042653 045282 045601 056136
063901 066627 070003 073203 079766
081970 082701 088422 089399 092390
092644 098404 100095 109812 112189
112539 114754 121972 125435 129145
132744 140355 156546 165869 169757
171291 173493 178858 182706 191618
193711 201265 201876 202602 207983
210989 213483 217136 240961 245787
248691 252806 257256 260072 260954
261880 264758 295858 302103 311066
313241 316545 322323 328993 331831
332901 345925 352995 354877 357501
362400 362704 363469 373132 373736
375949 376000 381140 382775 385708
393928 395533 404433 405863 411281
414489 420527 423915 428069 430176
433224 434218 438267 439678 441985
454333 454827 455278 466023 466245
466430 466473 470753 473736 490765
494552 497058 499893 503434 506813
507076 509360 522180 525510 529780
538245 539148 545074 559039 562984
563087 563282 564057 565090 566097
567747 568625 573906 579867 582692
585379 595250 597581 612811 621604
622021 623566 644078 648545 656284
658290 660095 667464 673770 678558
689528 702558 707746 709733 711171
716704 718687 720865 722175 723620
726019 744311 744504 750253 752809
754847 765507 766392 768186 770277
771347 772761 777455 781153 785433
794831 805533 806116 808642 817634
823109 828723 829268 833691 836463
837212 838101 842818 847450 848455
859551 862070 863330 867471 881893
889534 890778 896926 897145 900144
903091 904394 906444 908002 916471
924340 939956 941780 941943 956558
960872 963470 964586 973656 975621
975669 975770 976350 980072 980982
981307 983862 990116 996317 997980

SERIES 'AY'

Rs. 7,500: 1 PRIZE
946363

Rs. 2,500: 2 PRIZES
244193 570494

Rs. 1,000: 10 PRIZES
061771 104166 184777 290061 345798
389404 467575 475750 577100 968675

Rs. 500: 20 PRIZES
015835 106996 117689 165618 190501
259868 412832 413371 419912 450385
474712 481849 509815 642066 647539
699785 756730 763439 842356 976891

Rs. 100: 25 PRIZES
167986 215882 254401 272953 284838
290609 293579 322925 330903 338445
358420 404110 569761 657079 756782
763763 769405 824350 851427 869063
877888 883742 907066 916766 940181

Rs. 50: 220 PRIZES
001342 002837 013796 013895 014364
016399 046823 048207 053933 057039
062849 063727 084920 085163 094141
095273 099172 105253 107885 109710
113758 119537 126920 127554 128365
133436 137128 139442 140902 148229
149040 162156 164087 175421 180951
181227 183390 194251 203540 232827
234561 236127 241624 245638 247546
253392 259464 269041 273706 276736
276998 290785 292153 294591 300799
303113 303269 304009 308405 311215
313209 316098 326253 330805 339603
340438 341589 341928 351498 362142
362430 362444 368989 370053 381764
384535 389188 390061 393094 397938
398486 404047 405259 413190 413295
425393 427103 427568 443874 449861
454499 461118 465500 465870 472838
476955 478451 479630 479817 485812
489167 491321 493102 494205 494709

509017 513508 518711 518982 517546
528919 531282 532696 541344 541390
544473 551286 563810 568822 580246
581900 583637 588262 593674 593961
597922 598033 602040 604490 607380
609170 615360 616677 623818 625964
627409 631783 632578 647209 648529
652188 654417 656063 656475 658188
676901 681297 682470 683216 684097
684146 686324 687548 688807 693733
697136 703056 703849 714960 717175
721803 727783 731597 738962 739893
741014 755047 755198 759654 762787
766451 768069 768890 769384 769491
776981 777681 777781 784333 788672
789500 804797 811654 816925 816980
820558 826555 854363 857728 862053
871752 874483 881230 886679 900866
905438 911840 916711 917584 919062
920387 921349 927511 938708 942772
944787 945392 949956 951807 955494
959620 961543 965765 970468 970502
972913 987159 987302 988512 992588

SERIES 'AZ'

Rs. 7,500: 1 PRIZE
677506.

Rs. 2,500: 2 PRIZES
396982 902188.

Rs. 1,000: 10 PRIZES
069329 080100 277627 351250 392634
495746 573922 624801 652981 980309

Rs. 500: 20 PRIZES
001228 099132 163094 163196 249969
326822 390570 424853 436394 443611
501808 528033 551734 663194 668734
768758 815938 942373 957068 989188

Rs. 100: 25 PRIZES
034842 079145 166425 189349 209343
309691 333775 334565 336550 358141
377148 416050 460176 472190 510497
521195 672004 716356 731835 772537
792836 837735 849917 986883 931090

Rs. 50: 220 PRIZES
014257 017342 031423 043099 044467
048533 054991 055043 059054 059396
062432 063545 066929 068282 077998
082982 084226 092936 101158 109185
109660 109790 114847 121206 123585
134223 134740 139442 144636 144896
153049 155543 159041 160772 174415
181204 181546 184961 187524 191540
198205 208018 214307 214534 216440
225393 226919 227369 236710 244324
245132 248233 251646 251839 254136
257146 257361 262691 267390 267802
269015 271528 273104 279190 298696
298761 308674 309134 313459 316577
319897 323839 328393 331992 338060
350992 363408 368087 379873 380274
381299 384848 385441 392047 392989
393479 394015 407596 409036 413701
421161 422101 422815 424904 431353
452118 453132 456199 476956 478951
479541 480527 489293 493491 494065
499337 511349 524693 528277 535039
537784 542018 552671 559780 559888
565485 568296 569412 573700 577494
587479 621235 622251 622460 623486
624829 631906 632937 635649 641060
641417 644445 662788 665387 669779
678524 686472 695663 704694 705297
709313 726618 726937 727014 728677
731405 734646 742858 742938 746210
751500 752767 757808 761320 762775
765618 766596 772614 775538 778812
786621 787097 792032 794165 795955
798366 804163 804617 827523 828507
838280 840110 840261 840471 842854
845719 850922 853225 853637 856171
865749 866743 869837 871523 872719
873128 878424 878834 885419 892522
892989 902951 902957 915036 915604
922252 939502 940721 942601 943928
945393 945721 947045 947766 950399
952926 962532 965317 971999 978551
979827 984382 985046 985619 986143
987750 993280 996746 996789 997156.

SERIES 'BA'

RS. 7,500: 1 PRIZE
265179

RS. 2,500: 2 PRIZES
815904 817284

RS. 1,000: 10 PRIZES
074827 092710 099311 160844 206325
355201 568054 589348 602723 846627

RS. 500: 20 PRIZES
040406 119975 144322 157162 211735
243403 266695 349754 503939 528631
585499 593143 606984 612624 623131
709596 722292 727118 [illegible] 790252

RS. 100: 25 PRIZES
007164 049199 053322 154140 157064
248543 288209 289131 292881 315222
329974 407097 434114 463159 546824
564962 629922 644877 665053 766466
775540 781629 796200 945738 961203

RS. 50: 220 PRIZES
000266 009240 011784 013843 020223
024688 026508 038339 043707 050417
051208 064387 065665 080015 087742
090129 094317 098535 099577 102919
107593 122491 126258 129462 131802
137615 142219 145790 145882 148909
151567 155069 159625 160540 162061
162356 164679 169825 171409 171833
179465 180232 181272 189208 191860
193278 200103 206788 211178 211746
212597 213128 218231 220099 220169
231393 237691 243393 248494 249886
250383 252465 253587 255702 255714
260157 262431 269494 285356 287123
298029 304724 308462 310135 313669
315774 317689 324963 326891 327133
335964 336091 336444 341306 347086
348623 369593 378028 385749 394301
397067 401972 403628 403797 405747
411461 418985 419362 423623 431717
443427 444203 446271 449333 454603
473373 489637 492616 494838 495874
501298 502361 509072 518786 523034
526590 527047 529506 541223 541885
545329 562934 565993 576739 578223
578599 580545 582303 582596 607107
608425 615231 619215 626372 628232
634363 638526 643571 643958 644891
645680 668010 671459 675631 699036
700682 709439 717201 722008 728085
728528 730399 730958 739621 740180
745909 761160 761345 761423 762282
767986 770971 772084 774535 775984
783891 784129 792848 794521 803253
807194 810191 818840 820463 820783
822444 832163 832819 832934 836183
839802 842327 857707 859339 859884
860474 862930 863726 866154 866656
872250 885783 891432 899104 908256
912364 918473 921329 921946 923101
923933 923971 928915 932712 935364
937086 939495 951910 953163 963673
967849 971557 979819 982169 982429
983820 990335 991023 991179 996477

సూచన: ప్రజల సౌకర్యం కోసం ఈ ఫలితాలు ప్రకటించబడినాయి. ఈ పట్టికలో సరియైన నంబరు ను ఇవ్వడానికి శక్తివంచన లేకుండా కృషి జరిగింది. అయినా భారత ప్రభుత్వపు గెజెట్‌లో ప్రకటించబడిన ఫలితాలు మాత్రమే బహుమతులు పొందడానికి ప్రమాణికమైనవిగా పరిగణించ బడుతాయి.

D.A.-63/564

రేడియో

బుధవారం - మార్చి 11
శక 1885 - ఫాల్గుణ 21

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6—45 భక్తిరంజని: అన్నమాచార్య కీర్తనలు, 6—55 సూక్తిముక్తావళి: భర్తృహరి సుభాషితం, 7—00 తె. వా., 7—15 ఎమ్. ఎల్. ప్రఫుల్ల, 7—45 ఆశాలతా కులకర్ణి: ఖయాల్, 8—15 లలితసంగీతం బృందగానం, 8—30 డి. శేషగిరిరావు: వయొలిన్, మధ్యాహ్నం: 11—40 ఉన్నత పాఠశాలలకు, సాహిత్యగోష్ఠి, 1—00 మహిళా సమాజం, కథానిక, 1—30 ఆశాలతా కులకర్ణి ఖయాల్, 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ ఎ వలె, 2—20 హైదరాబాద్ బి వలె, సాయంత్రము 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ప్రస్తుతాంశం, 7—00 తె. వా., 7—30 హైదరాబాద్ బి వలె, 8—00 నాటిక (మద్రాసునుండి రిలే), 8—45 ఆశాలతా కులకర్ణి, 10—15 ఆశాలతా కులకర్ణి. ఖయాల్.

హైదరాబాద్ - బి 89.42 మీ

ఉదయం: 6—30 హైదరాబాద్ ఎ వలె, 7—45 ప్రసార సమాప్తి, 8—00 హైదరాబాద్ ఎ వలె, 9—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి. మధ్యాహ్నం: 11—40 హైదరాబాద్ ఎ వలె, 12—10 ఈమని శంకర శాస్త్రి: వీణ, 12—30 హైదరాబాద్ ఎ వలె, 2—00 వాతావరణసూచన, ఎమ్.ఎల్. ప్రఫుల్ల. సాయంత్రము: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 డి. శేషగిరిరావు: వయొలిన్, 8—00 హైదరాబాద్ ఎ వలె, 8—45 ఎస్. ఎస్. శ్రీనివాసన్: వేణువు, 8—55 హైదరాబాద్ ఎ వలె, 9—25 వివిధసంగీతం, 9—30 హైదరాబాద్ ఎ వలె, 9—45 విజయవాడ ఎ వలె, 10—30 హైదరాబాద్ ఎ వలె, 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ-357.1మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 చతురంగం కదంబ కార్యక్రమం, 7—30 అన్నమాచార్య కీర్తనలు. మధ్యాహ్నం: 11—30 రాష్ట్రగానం, 12—10 వార్తలు—వ్యాఖ్యలు, 12—20 గానసుధ, 12—30 కార్మికుల కార్యక్రమము, పరాగతమైన భారత వర్షం: పంజాబ్ మధ్యయుగం, ప్రసంగం, 1—30 ఫిల్మ్‌సంగీతం, 1—50 తె. వా. సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు 6—15 నేటివిశేషం, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, వేరుశనగసాగు—కర్షకుని అనుభవాలు, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—45 లలితసంగీతం, 8—00 నాటిక (మద్రాసునుండి రిలే), 8—45 వాద్యబృందం, 9—00 ఆం. వా., 9—25 మణిమాల, 9—45 లలితసంగీతం, 10—00 అన్నమాచార్య సంకీర్తనలు.

మద్రాస్ - ఎ 416.7 మీ

ఉదయం: 6—45 మంగళగానం, 7—05 వాద్యసంగీతం, 7—30 రామ్నాడ్ కృష్ణన్, 8—00 మధురగీతం. మధ్యాహ్నం: 1—30 గానమంజరి, 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, సాయంత్రము: 5—30 పి. శైలక్ష్మి, 8—45 వాద్యసంగీతం, 9—45 ఇంజకుప్పడి పిచ్చైకణ్ణు సోదరులు: నాదస్వరం, 10—30 వాతావరణ సూచన,

మద్రాస్ - బి 211.3 మీ

ఉదయం: 6—45 మద్రాస్ ఎ వలె, 7—00 తె. వా., 7—15 వాద్యగోష్ఠి, మధ్యాహ్నం: 12—00 కార్మికుల కార్యక్రమము, 1—00 కదంబం, 1—40 గీతమంజరి, 1—50 తె. వా., సాయంత్రము: 6—50 కదంబం, 7—00 తె. వా., 7—15 బృందగానం, 7—30 కాంచీపురం పి. పి. జ్ఞానసుందరం, 7—45 కవితా పరోజిని ప్రసంగం, 8—00 ఇరియాన్ నాటిక, 8—30 కాంచీపురం పి. పి. జ్ఞానసుందరం. 10—35 ప్రసార సమాప్తి.

చిల్పికర్ గ్రామానికి సహకార ఇరిగేషన్ పథకం

ఖమ్మం, మార్చి 7:— మధిర తాలూకాలో చిల్పికర్ గ్రామంలో ఇరిగేషన్ సహకార పథకానికి జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ జలగం వెంగళరావు మొన్న ప్రారంభోత్సవం చేశారు.

ఈ పథకంవల్ల సుమారు రు.39,000—లు ఖర్చుతో వంద ఎకరాల భూమికి నీటిపారుదల సదుపాయం కలుగుతుంది. ఈ సందర్భంలో బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ ఆంజనేయ శాస్త్రి ప్రసంగించారు.

నర్సాపురం కాలేజీలో ఆమంత్రణోత్సవం

నర్సాపురం, మార్చి 7:— నర్సాపురం కళాశాల విద్యార్థిసంఘం కాలేజి ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీపాద గోపాలకృష్ణమూర్తి అధ్యక్షతన ఆమంత్రణోత్సవం జరిపింది.

స్థానిక సబ్ జడ్జి శ్రీ ఐ. ఎస్. గుప్త ఉపన్యసించారు. ప్రభుత్వ బాలికా ట్రెయినింగ్ స్కూలు ప్రధానోపాధ్యాయిని కుమారి ఎస్. సుశీలాబాయి బహుమతులు పంచారు

గుంటూరులో ప్రాంతీయ సంగీత నాటక పోటీలు

ఫలితాల వివరాలు

(మన విలేఖరి)

గుంటూరు, మార్చి7:—ప్రాంతీయ సంగీత నాటకపోటీలు స్థానిక ఏకా దండయ్య హాలులో రెండు రోజులు జరిగాయి. ఈ సందర్భంలో జరిగిన సభకు జిల్లా కలెక్టరు శ్రీ వి. శ్రీనివాసాచారి అధ్యక్షత వహించారు.

చిన్న తనంనుంచి విద్యార్థులలో ప్రదర్శనల పట్ల ఆసక్తి అభివృద్ధి చెందడానికియిట్టి నాటకపోటీలను జిల్లాలో ఉన్నత పాఠశాలలు ప్రోత్సహించాలని ఆయన సలహాయిచ్చారు.

జిల్లా ప్రజా సంబంధాల అధికారి శ్రీ జి. నరసింహామూర్తి స్వాగతం చెప్పారు.

బహుమతులు చిత్తూరు, నెల్లూరు,అనంతపురం, గుంటూరు జిల్లాల సంఘాలకు వచ్చాయి.

జిల్లాపరిషత్తు చైర్మన్ శ్రీ కె. వెంగళరెడ్డి యువపోటీ కార్యక్రమాలకు ప్రారంభోత్సవం చేశారు. విద్యార్థులలో నటనాశక్తిని యిటువంటి పోటీలద్వారా అభివృద్ధి చేయాలని విద్యాలయాధికారులను ఆయన కోరారు.

నాటకాలకున్యాయనిర్ణేతలుగా శ్రీయుతుల డాక్టరు అమరేశ్వరరావు, శ్రీ జి.మాధవరాయశర్మ, జె. వై. నారాయణ వ్యవహరించారు.

బహుమతుల వివరాలు:

నాటకాలు: మొదటిబహుమతి స్వతంత్ర భారత్(బి. బి. హెచ్. హెచ్. స్కూలు వేటపాలెం) ద్వితీయం: విజయ ప్రస్థానం: (ప్రభుత్వ సింగారి స్కూలు, గూడూరు). సంగీతం: ప్రథమం: హిందు హైస్కూలు నర్సరావుపేట. ద్వితీయం: జిల్లాపరిషత్తు హైస్కూలు, చిత్తూరు.

మెహెర్ కేంద్రం

ఇక్కడి చంద్రశేఖర నగరంలో మెహెర్ కేంద్రానికి భీమవరం కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఇ. లక్ష్మీనాథరావు ప్రారంభోత్సవం చేశారు.

కలెక్టరు పర్సనల్ అసిస్టెంటు శ్రీ పి. సుబ్బరామయ్య పతాకోత్సవంచేశారు.

మెహెర్ సందేశాలను గురించి శ్రీ మాజేటి రామమోహనరావు (విజయవాడ) ప్రసంగించారు.

హిందూకాలేజీ హైస్కూలులో జరిగిన సభలో శ్రీ లక్ష్మీనాథరావు ప్రసంగిస్తూ బాబా యెడల సంపూర్ణ విశ్వాసంతో ప్రజలు ప్రవర్తించాలని కోరారు.

ఈ సభకు జిల్లా పరిషత్తు ఎగ్జిక్యూటివు ఇంజనీరు శ్రీ యం. బి. జి. శాస్త్రి అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు పి. నరసింహశాస్త్రి, ఇ. వి. శేషాచారం టి. బాలయ్య ప్రభృతులు సభలో పాల్గొన్నారు. (మ. వి)

గుంటూరు మీదుగా రైళ్లను మరలించాలి

మున్సిపల్ కౌన్సిల్ విజ్ఞప్తి

గుంటూరు, మార్చి 6:— ఇప్పుడు మెయిన్ లైన్‌పైన నడుస్తున్న అన్ని రైలుబళ్ళను గుంటూరుమీదుగా మరలించేవయిమైన అధికారులకు వత్తిడిచేయడానికి ప్రతినిధివర్గాన్ని కేంద్ర రైల్వేమంత్రిత్వశాఖవద్దకు పంపాలని స్థానిక మున్సిపల్ కౌన్సిల్ తీర్మానించింది.

చైర్మన్ శ్రీ సి హెచ్. హనుమయ్య అధ్యక్షతన నిన్న జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఎడ్వొకేట్ శ్రీ వై. అబ్బయ్యను నేటినుంచి మూడు సంవత్సరాలు కౌన్సిల్ సలహాదారుగా నియమించారు.

తెనాలి లెవెల్ క్రాసింగ్‌వద్ద గ్రాండ్‌ట్రంక్ రోడ్డుపై ఓవర్‌బ్రిడ్జిగాని, అండర్ బ్రిడ్జిగాని నిర్మించాలని, గుంటూరును 'బి' తరగతి పట్టణంగాగుర్తించాలని కోరుతూ తీర్మానాలు చేశారు.

పంచాయతీ భవనాలకు ప్రారంభోత్సవం

తాడేపల్లిగూడెం, మార్చి 7:— కొత్తగా నిర్మించబడిన పంచాయతీ భవనాలకు పెంటపాడు పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ పనల సత్యనారాయణరావు నిన్న భవన ప్రవేశోత్సవం జరిపారు. ఈ సందర్భంలో జరిగిన సభకు ఉపాధ్యక్షుడు శ్రీ కొండ్రెడ్డి వీర్రాజు అధ్యక్షత వహించారు. ఈ భవనాలకు రు. 1,26,000—లు అంచనా వేయబడిందని, ప్రభుత్వం ఇచ్చిన రు. 25,000—లతో నాలుగెకరాల స్థలం కొనబడిందని శ్రీ ఎ. వెంకటేశ్వరరావు (బి. డి. ఓ.) అన్నారు.

రు. 70,000—అంచనాతో సమితి కార్యాలయ భవనం కూడా నిర్మింపబడుతున్నదని ఆయన అన్నారు. కుట్టుపని కేంద్రంలో సుశిక్షితులయిన 16 మంది మహిళలకు 'ఉషా' కుట్టు యంత్రాలను, యోగ్యతాపత్రాలను ఆయన బహూకరించారు.

బీదలకు అన్నదానం జరిగింది. (మ. వి.)

విజయవాడలో రష్యన్ ట్రాక్టర్ డ్రైవర్ల శిక్షణ తరగతులు ప్రారంభం

విజయవాడ, మార్చి8.—రష్యన్ ట్రాక్టర్ మెకానిక్స్, డ్రైవర్లశిక్షణ తరగతులు నవభారత్ వ్యవసాయ వాణిజ్య కార్పొరేషన్ ఆధ్వర్యంలో కృష్ణావారం కార్పొరేషన్ కార్యాలయం ఆవరణలో ప్రత్యేకంగా నిర్మించిన పెద్ద పెండాలులో ప్రారంభమయినాయి. రష్యానుంచి ప్రత్యేకంగా వచ్చిన ఇంజనీరు ఈ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నారు.

శ్రీ అడుసుమిల్లి రామచంద్రరావు శిక్షణ పొందడానికి వచ్చిన విద్యార్థులకు, రష్యన్ ఇంజనీర్‌కు సుస్వాగతం చెప్పారు. మన రాష్ట్రంలో ఇటువంటి శిక్షణ తరగతులు ఏర్పాటుచేయడం ఇదేమొదలు. దాదాపు 40 మంది విద్యార్థులు శిక్షణ తరగతులకు హాజరవుతున్నారు. నాలుగు వారాలపాటు శిక్షణ పొందుతారు. ఆంధ్రరైతాంగానికి ఇకముందు సుశిక్షితులైన మెకానిక్స్, డ్రైవర్లు దొరికి అధికోత్పత్తికి మరింత అవకాశం లభించ గలదు

'అల్లూరి సీతారామరాజు' నాటక ప్రదర్శన

రేపల్లె, మార్చి 3:—డాక్టరు రాజారావు ఆర్ట్సు అకాడమీ యిక్కడ ఆంధ్ర విప్లవవీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజు అమరగాథను ప్రదర్శించింది.

పై ప్రదర్శనాన్ని పురస్కరించుకుని ఓల్డు టవునులో డాక్టరు యస్. యస్. దీక్షితులు సన్మానసభ యేర్పాటుచేసినారు. పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ నేతి వెంకటరమణ సభకు అధ్యక్షత వహించారు.

డాక్టరు రాజారావు నాటకరంగానికి చేసిన కృషిని ఆయన త్యాగాన్ని గురించి శ్రీ దీక్షితులు వివరించి జోహార్లు అర్పించారు. ప్రదర్శనంలో పాల్గొన్న నటకుల ప్రతిభావిశేషాలను ప్రశంసించి సన్మానించారు.

శ్రీ కాండూరి సీతారామయ్య ప్రసంగిస్తూ కళను కాంచనంకొరకు వినియోగించక, కళను ఆరాధించి ఆత్మానుభూతిని పొందగలిగడమే ప్రధానమన్నారు.

నటకులలో శ్రీ కాకరాల సత్యనారాయణ, శ్రీ కె. వి. చలం, శ్రీ స్వామి తమ అకాడమీ కృషిని, వివరించి తమకు జరిపిన సన్మానమునకు కృతజ్ఞత చెప్పారు.

శ్రీ పి. శరభాచారికి భార్యా వియోగం

గుంటూరు, మార్చి 7:—ఇక్కడి జిల్లావిద్యాశాఖాధికారి శ్రీ పి. శరభాచారి భార్య శ్రీమతి సుందరమ్మ (45) ఆకస్మికంగా గురువారం మరణించారు.

శ్రీమతి సుందరమ్మకు భర్త, యిద్దరు కుమార్తెలు, కుమారుడువున్నారు (మ. వి)

పాఠశాల ఉద్ధారకునికి సన్మానం

ధూళిపూడిలో

రేపల్లె, మార్చి 3:— ధూళిపూడిలోని తడవర్తి భావయ్య ఉన్నత పాఠశాలకు దాదాపు 30 సంవత్సరాలు కరస్పాండెంటుగా వుండి ఆ పాఠశాల అభివృద్ధికి కృషిచేసి పదవీ విరమణ చేస్తున్న శ్రీ తడవర్తి సత్యనారాయణకు పాఠశాల ఉపాధ్యాయ బృందం సన్మానం మొన్న పాఠశాల భవనంలో జరిపారు.

శ్రీ తమ్మన మల్లికార్జునరావు, ఉన్నత పాఠశాల కరస్పాండెంటు శ్రీ మద్దుల వెంకటగిరిరావు సభకు అధ్యక్షత వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ మొదలి వెంకటసుబ్రహ్మణ్యశర్మ స్వాగతవచనాలు చెప్పారు.

కరస్పాండెంటుగా 30 సంవత్సరాలు అవిచ్ఛిన్నంగా శ్రీ సత్యనారాయణ స్కూలుకుచేసిన సేవను శ్రీ గిరిరావు ప్రశంసించారు. పాఠశాల తరపున శ్రీ సుబ్రహ్మణ్య శర్మకును, శ్రీ సత్యనారాయణకును నూతన వస్త్రాలు సమర్పించి జ్ఞాపక చిహ్నంగా కొన్ని కళాఖండాలను సమర్పించి ఘనమైన సన్మానంచేశారు.

శ్రీయుతులు కొంకిమళ్ల నాగభూషణరావు (బెజవాడ అడ్వకేటు) కాండూరి సీతారామయ్య, కె. దుర్గా శ్యామ్‌సుందర్, జి. వి. రాఘవయ్య, దాసరి పరిపూర్ణయ్య నాయుడు ప్రభృతులు శ్రీ సత్యనారాయణ సేవను ప్రశంసించారు.

కృతి సమర్పణ

శ్రీ మొదలి సుబ్రహ్మణ్యశర్మ స్వీయరచన సూక్తిపంచకములసేకావ్యాన్ని శ్రీసత్యనారాయణకు నూతన వస్త్రాలతో కృతియిచ్చారు. శ్రీ. సత్యనారాయణ కృతిని స్వీకరించి శ్రీశర్మకు నూతన వస్త్రాలతో సన్మానించారు.

చిత్రపటావిష్కరణ

ఈ పాఠశాలకు కొంతకాలం ఉపాధ్యక్షుడుగా పనిచేసి కీర్తిశేషులైన శ్రీ పరుచు బుచ్చిరాజు పంతులు చిత్రపటావిష్కరణను శ్రీ మంయునేని రాజగోపాలరావు చౌదరి చేశారు. ఉన్నతపాఠశాల కరెస్పాండెంటు శ్రీ తడవర్తి భాస్కరనారాయణ గుప్త, శ్రీ బుచ్చిరాజుపంతులు పాఠశాలకొనర్చిన సేవను, వారి జీవితవిశేషాలను వివరించి పాఠశాల అభివృద్ధికి అందరి సహకారాన్ని అర్థించారు.

శ్రీ బి. నారాయణమూర్తి గుప్త తడవర్తివారు యీ గ్రామంలో చేసిన ధర్మాలను, గ్రామ ప్రత్యేకతను వివరించి వందనాలు చెప్పారు.

మాజీ ప్రిన్స్‌పాల్ కుటుంబానికి పదివేల రూపాయలు సమర్పణ

స్వర్గీయ వి. సుబ్బారావు స్మారకసంపుటం విరాళం

గుంటూరు, మార్చి 7:— స్వర్గీయ వి. సుబ్బారావు (హిందూకాలేజీ ప్రిన్సిపాల్) 60వ జన్మదినోత్సవ సందర్భంలో పదివేల పదహారు రూపాయలనిధిని స్మారక సంపుటం ఆయన కుటుంబానికి బహూకరించింది. ఈ నిధిని శ్రీ సుబ్బారావు కుమారుడు శ్రీ భాస్కరరావు స్వీకరించారు.

ఈ సందర్భంగా ఏకా దండయ్య పంతులు హాలులో జరిగిన సభకు జిల్లా జడ్జి శ్రీ ఎ. డి. వి. రెడ్డి అధ్యక్షత వహించారు. పోలీసు సూపరింటెండెంట్ శ్రీ సి. యం. రాధాకృష్ణనాయర్ శ్రీ సుబ్బారావు చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

శ్రీ సుబ్బారావు కుటుంబానికి విద్యార్థులు సమర్పించదలచిన తమ తమ 'కానుక ధనం' క్రమంగా సమర్పించబడగలదని హిందూకాలేజీ కమిటీ అధ్యక్షుడు శ్రీ యం. హనుమంతరావు అన్నారు.

శ్రీయుతులు పి. వి. వరసింహారావు, పి. పరమేశ్వరరావు, ఆర్. అల్లప్ప, పి. వి. రమణారావు ప్రభృతులు కూడా ప్రసంగించారు. (మ. వి.)

నిడదవోలుకు రష్యా ఉద్యోగుల రాక

నిడదవోలు, మార్చి 5:— శ్రీ డిమిట్రీ పొలాన్‌స్కి దంపతులు యిక్కడకు వచ్చిన సందర్భంలో వారికి స్థానిక ఇండో—సోవియెట్ సాంస్కృతికశాఖ సన్మానం చేశారు. లింగమూర్తి ఆసుపత్రి ఆవరణలో బహిరంగసభ జరిగింది. శ్రీ గోపరాజు వెంకటానందం అధ్యక్షత వహించారు. శ్రీ డిమిట్రిపోలాన్‌స్కీ లెనిన్‌గ్రాడు యూనివర్సిటీలో స్వర్గీయ శ్రీమతి ఆదిలక్ష్మి అధ్యాపకత్వాన తెలుగు నభ్యసించారని, భారతీయ రచనలను రష్యా భాషలోనికి తర్జుమాచేసి ఇండో—సోవియెట్ సాంస్కృతిక సంబంధాలకు విశేషమైన కృషి చేశారని ఆయన అన్నారు.

స్థానిక ఇండో—సోవియెట్ సాంస్కృతిక సంఘం కార్యదర్శి శ్రీ కొంపెల్ల కామేశ్వరరావు రష్యను ప్రతినిధులకు సన్మానపత్రాన్ని సమర్పించారు. సంఘాధ్యక్షులైన డాక్టరు బి.వి.ఎల్.ఎన్. రాజు సోవియెట్ ప్రతినిధుల రాకచిహ్నంగా వారికి రెండు బహుమతులనిచ్చారు. శ్రీమతి చావునా, శ్రీమతి పోలాన్‌స్కాయా గలినాకు దంతపు పోడను బహూకరించారు. సన్మానాంతరం శ్రీ డిమిట్రిపోలాన్‌స్కీ యిలా అన్నారు.

'ఆంధ్రులు మావట్ల చూపిస్తున్న ఆదరానికి మేము మిక్కిలి కృతజ్ఞులము. భారతదేశం రష్యాదేశాలమధ్య గాఢమైన మైత్రి అలవడింది. అందుకే ఈ దేశాలమధ్య సాంస్కృతిక సంబంధాలు దృఢతరమవుతాయి.

రష్యాలోని మహిళల జీవితాన్నిగురించి శ్రీమతి గలినా ప్రసంగించారు.

'రష్యా దేశంలో మహిళలకు పురుషులతో బాటు సమాన హక్కులున్నాయి. మాదేశం సోషలిస్టు రాజ్యం కాకమునుపు వరకట్నాలు, ఘోషాలు నిరక్షరాస్యత ఉండేవి. తర్వాత ఇవన్నీ పోయాయి. అక్కడ అన్ని అభివృద్ధి కార్యక్రమాలలోను స్త్రీలు పాల్గొంటారు. వారిదే అన్ని రంగాలలోను ముందంజ. స్త్రీలతో సమంగా పోటీచేసి వివిధంగా వారికంటే ముందుకు వెళ్లాలి అనేది అక్కడి పురుషులకు పెద్ద సమస్య అయింది. మా ప్రభుత్వం స్త్రీలకు ఆర్థికంగా కూడా సహాయపడుతున్నది. పిల్లలు పుట్టబోయేముందు కొంత, పుట్టాక చదువు మొదలైన వాటికి, ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తోంది.

రష్యాలోని ఉపన్యాసాలను తెలుగులోకి శ్రీ శ్రీ. వి. నారాయణరావు అనువదించారు.

ఐహిక ప్రగతి, నైతిక అభ్యున్నతి

రెండూ అవసరమని డాక్టరు టి. రామచంద్రరావు ఉద్బోధ

గుంటూరు, మార్చి7:— 'మస్తిష్కాన్ని పెంచుకోగలిగినా, ఐహికంగా అభ్యుదయ పథంలో సాధించ కలిగినా, ఆధ్యాత్మికంగాను, నైతికంగాను మాత్రం, మానవుడు పురోగమించలేక పోతున్నాడు' అని స్థానిక ఆంధ్ర క్రిస్టియన్ కాలేజి వార్షికోత్సవ సభలో చీరాల కాలేజి ప్రిన్సిపాల్ డాక్టరు టి. రామచంద్రరావు ఉద్బోధించారు. ఈసభకు కలెక్టరు శ్రీ వి. శ్రీనివాసాచారి అధ్యక్షత వహించారు. సభాగతులకు శ్రీ యం. ఎల్. ఎస్. జాన్ స్వాగతం పలికారు.

కాలేజి కమిటీఅధ్యక్షుడు శ్రీ ఆర్. ఆర్.రావు యింతవరకు కాలేజి సాధించిన అభివృద్ధినిగూర్చి ప్రసంగించారు.

కాలేజి ప్రిన్సిపాల్ డాక్టరు జె. బి. విలియమ్సు వార్షిక నివేదిక చదివారు. (మ. వి.)

కేరళ సబ్బులు
శ్రేష్ఠతకు పెట్టిన పేరు
మీకు ప్రియమైన రకములు
కేరళ చందనము
కేరళ కోల్
కేరళ జెక్
కేరళ వాషింగ్ సోప్
కేరళ సేవింగు సబ్బు
కేరళ కొబ్బరి టాయిలెట్ సబ్బు
కేరళ సోప్ ఇన్‌స్టిట్యూట్, కాలికట్-1.
(కేరళ ప్రభుత్వ సంస్థ)
మద్రాసు నగరము, ఉత్తర ఆర్కాట్, చెంగల్పట్టు జిల్లాలకు., రాయలసీమ, ఉత్తర సర్కార్ ప్రాంతములకు., మైసూరు మార్గ రాష్ట్రాలకు ఏజెంట్లు:
నేషనల్ ప్రాడక్ట్స్ సిండికేట్,
292, టి. హెచ్. రోడ్, మద్రాసు-21.

సంగ్రహ ప్రకటనలు

అప్పులు

మేము తాకట్టు లేకుండ నెలసరి వాయిదాలతో తీర్చుదగునట్లు డబ్బు ఏర్పాటు చేసెదము. వివరములకు ఇంగ్లీషులోనే వ్రాయుండి.

Citizen Trades (D. M.) Bombay-54.

పుస్తకములు

సుప్రసిద్ధమైన పరిశ్రమదారులు 300 జపనీస్ హోం ఇండస్ట్రీస్ బుక్కు చదవండి రు 10— కే. మనూభాయ్ అండ్ కో, ఆనంద్ (ఎస్. జి).

అమ్మకము

"శ్రీంపో" (లీలిలు) కారు న్యూమోడలు బాడీ కట్టబడి, కండిషన్‌లో ఉన్నది సుమారు రు. 6,000—00 లు.

వివరములకు: యం. జి. టి., విజయవాడ—3, పోను: 190.

కావలెను

మా జంపకానాలకు, దుప్పట్లకు చిల్లర ఆర్డర్లు సేకరించుటకు మంచి కమీషన్‌మీద ఏజంట్లు కావలెను. అమృతం టెక్స్‌టైల్సు, భవాని వయా ఈరోడ్డు, ద. రం.

ఆంధ్రప్రదేశ్‌లో ఒక ఫ్లోర్ మిల్లుకు అనుభవంగల ఒక అకౌంటెంటు, ఇద్దరు అకౌంట్సు గుమస్తాలు, పిట్టర్లు, లోర్‌మెన్ కావలెను. కనీసము 5 సం. ల అనుభవముగలవారే కావలసిన కనీసజీతం తెలుపుతూ యోగ్యతాపత్రములతో దరఖాస్తులను దిగువ అడ్రెసుకు పంపండి. బాక్సు నం. 1980 కేరాఫ్ ఆంధ్రపత్రిక, విజయవాడ—3.

హైదరాబాద్,సికింద్రాబాద్ జంటనగరాలలో — వారి ప్రొడక్టుల అమ్మకం అభివృద్ధిపరచే నిమిత్తం సుప్రసిద్ధ వనస్పతి మాన్యుఫాక్చరింగు కంపెనీకి సేల్సు గర్లస్సు కావలెను. దరఖాస్తులు దిగువ అడ్రెసుకు పంపండి.

బాక్సు నెం. 1978, కేరాఫ్ ఆంధ్రపత్రిక, విజయవాడ —3

భూమి అమ్మకం

40 ఎ. పల్లం, 17 ఎ. మెట్ట. ఏక ప్రదేశం నైజాం సాగర్ క్రింద చెరుకు సాగు అయ్యే భూమి నైజాం షుగర్ ఫ్యాక్టరీకి 5 మైళ్ళు, బండసరా షుగర్ మిల్లుకు 1 మైలు. పల్లం ఎకరం 1 కి రూ. 2000—, మెట్ట ఎకరం 1 కి 800— మిగతా వివరములకు: దిగువ అడ్రెసుకు వ్రాసి తెలుసుకొనండి. మొహిద్దీన్ రజ్వీ,కేరాఫ్, —పి. పి. షా క్లాత్ మర్చంట్, [illegible] నిజామాబాదు

వేలము ప్రకటన

మార్కాపురం పంచాయతీ
(కర్నూలు జిల్లా.)

మార్కాపురం గ్రామ పంచాయతీకి సంబంధించిన యీ దిగువ సమోదు పరచిన వస్తువులను 1964—65వ సంవత్సరమునకు రుసుములు వసూలు చేసుకొను హక్కును 16—3—1964 వ తేది సోమవారము ఉదయము 9 గంటలు మొదలుకొని మార్కాపురం గ్రామ పంచాయతీ కార్యాలయమందు,కార్యనిర్వాహకోద్యోగిగారిచేగాని, వారిచే అనుమతి పొందిన వారిచేగాని బహిరంగముగా వేలము వేయబడును.

వేలము షరతులు వగైరాలు ఆఫీసు పనివేళ కాలమునందు తెలుసుకొనవచ్చును.

1. కూరగాయల దిన మార్కెట్టు ధరావత్తు రు. 100—
2. చేపల దినమార్కెట్టు ధరావతు రు. 50—
3. బస్సుస్టాండు. ధరావత్తు. రు. 100—
4. బండ్లమెట్టు. ధరావత్తు. రు 50—
5. జంతువధశాల (మాంసపు మార్కెట్టు) ధరావత్తు రు. 50—

(సం) టి. ఎస్. ఆర్. ఆంజనేయగుప్త, కార్యనిర్వాహకోద్యోగి.

ఏజంటు కావలెను

మా ఆకర్షణీయమైన అనేక రంగుల రెడీమేడ్ వాల్‌పోస్టర్లకు వివాహ ఆహ్వాన పత్రికలకు ఏజంట్లు కావలెను.

Paragon Litho Press Mfgrs:— Labels, Calendars, Wallposters, P.B. 87, Sivakasi.

మరు వేలంనోటీసు

మదనపల్లి మునిసిపాలిటి

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయుడమేమనగా, మదనపల్లి మునిసిపాలిటీ వారికి చెందిన సంతగేట్లు, బండ్లస్టేట్లు, కూరాంపు మార్కెట్టు, జంతువధశాల మొ. వాటిలో 1964—65 వ సం. లో గుత్త వసూలు హక్కు 12—3—64 (గురువారం) మధ్యాహ్నం3—00 గం. ల నుండి మదనపల్లి మునిసిపల్ ఆఫీసు వద్ద బహిరంగముగా వేలము వేయబడును. ఇతర విషయములు తెలుసుకొనగోరువారు మునిసిపల్ ఆఫీసు పనివేళల కాలములో వచ్చి తెలుసుకొనవచ్చును.

(సం) సి యస్. రాజశేఖరన్, కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరు.
4—3—64.

టెండరు నోటీసులు

కొత్తపేట పంచాయతీ ఆఫీసు

గుంటూరు జిల్లా, బాపట్ల తాలూకా కొత్తపేట గ్రామ పంచాయతీ ఆఫీసు భవనము కట్టుటకుగాను 15—3—64 ఉదయము 10 గంటలకు పంచాయతీ బోర్డు ప్రెసిడెంటుగారిచే సీల్డు టెండర్లు అందుకొనబడి అదేరోజు మధ్యాహ్నం 1 గంటకు హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. వివరములు ఆఫీసు పనివేళల కాలములో తెలుసుకొనవచ్చును.

ఎస్టిమేటు విలువ రూ. 4500—00.
డిపాజిటు విలువ రూ. 225—00.

[సం] గోగనబోయిన రెడ్డిస్వామి, ప్రెసిడెంటు.

కోరుకొల్లు గ్రామ పంచాయతీ

కైకలూరు తాలూకా కోరుకొల్లు గ్రామ పంచాయతీలో ఈదిగువతెలిపిన పనినిచేయుటకు సీలువేయబడిన టెండర్లు పంచాయతీ ప్రెసిడెంటుగారిచే ది 12—3—1964 తేది గురువారం పగలు 2 గంటలువరకు పంచాయతీ కార్యాలయములో తీసికొనబడును. పని వివరములు, టెండరు షరతులు పంచాయతీ ఆఫీసు నుండి తెలుసుకొనవచ్చును. డిపాజిట్టు చెల్లించనిదే టెండరు తీసికొనబడదు.

1. తుంపచిల్ల చెరువు మరమ్మతు. చెరువు త్రవ్వి చుట్టూ కట్టలుపోయుట.
   ఎస్టిమేటుమొత్తము. రు. 9,900 —
   టెండరుడిపాజిట్టు రు. 495 —

చన్నంశెట్టి పాండురంగారావు, ప్రెసిడెంటు.

పెదఅవుటపల్లి పంచాయతీ

కృష్ణాజిల్లా, గన్నవరంతాలూకా, పెదఅవుటపల్లి గ్రామపంచాయతీకి యీ దిగువ తెల్పిన వస్తువులు సప్లయిచేయుటకు ప్రభుత్వమువారిచే అప్రూవుచేయబడిన సంస్థలనుండి సీలువేసిన టెండర్లు ది 16—3—1964 వ తేదిసోమవారం సాయంత్రము 3—00 గంటల వరకు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచేగాని, వారి అనుమతి పొందినవారిచేగాని తీసుకొనబడును. ప్రతి టెండరుదారు నూటికి రు 5 లు చొప్పున ధరావతు చెల్లించి రశీదును టెండరుకు జతపర్చవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు అంగీకరించబడవు. మిగిలిన వివరములు ఆఫీసు పనివేళలందు తెలుసుకొనవచ్చును.

1. రక్షిమకార్టు—1. (స్పెసిమన్స్ పంపవలెను).
   ధరావతుమొత్తం రు. 40 —
2. ఉక్కు బిన్నులు—20 (36''×3'—00' సైజుగలవి).
   ధరావతుమొత్తం రు. 60 —
3. మంచినీటిచెర్వువద్ద హెచ్చరిక బోర్డులు సప్లయిచేయుట—2.

[సం] మూరం కోటేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ప్రకటన

మద్రాసు వచ్చినప్పుడు మైలాపూర్లో బసచెయండి. అత్యుత్తమమైన భోజనము, వసతి. బస్ హౌస్ రోడ్, ట్రిప్లికేన్, మద్రాసు—5.

విద్యా విషయములు

హోమియో: యూపతి పోస్టుద్వారా నేర్చుకొని ఎం. డి. హెచ్. డిప్లమా పొందండి: ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి: Hind Homoeopathic College, (A.P.), Sonepat, (Punjab).

ప్రకటన

రాజవొమ్మంగి పంచాయతీ సమితి

ది 23—3—1964 వ తేదీన తూర్పు గోదావరి జిల్లా, ఎల్లవరం తాలూకా, రాజవొమ్మంగి పంచాయతీ వారి ఆధీనమందున్న, రాజవొమ్మంగి, జడ్డంగి వారపు మార్కెట్లలోని 1964—65 వ సం.నకు రుసుములు వసూలు చేసుకొనేహక్కు పంచాయతీ సమితి కార్యాలయములో మధ్యాహ్నం 2—30 గంటలకు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు వారిచే గాని, వారిచే అధికారము:పొందినవారిచే గాని పాట వేయబడును. వివరములు పంచాయతీ సమితి కార్యాలయములో తెలుసుకొనవచ్చును.

(సం) వై. యస్. వెంకటేశ్వరాచారి, బ్లాకుడెవలప్‌మెంట్ ఆఫీసరు.

టెండర్లు

మానికొండ గ్రామపంచాయతీ

కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా మానికొండ గ్రామపంచాయతీ యీదిగువనుదహరించిన పనులు చేయుటకు రిజిష్టర్డు కంట్రాక్టర్లవద్ద నుండి సీలువేసిన టెండర్లు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే ది 16—3—1964 సం. రం. తేదీ సోమవారం 3—00 గంటలకు పంచాయతీ ఆఫీసునందు తీసుకొనబడును. అదేరోజున హాజరయిన టెండరుదార్ల సమక్షములో సాయంత్రము 4—00 గంటలకు తెరువబడును. డిపాజిట్టు కట్టని టెండర్లు, గాని, రశీదు జతపర్చని టెండర్లుగాని అంగీకరించబడవు. తదితర విషయములు ఆఫీసు పనివేళల కాలములో తెలుసుకొనవచ్చును.

1. రామమందిరం వీధి కిరువైపుల [illegible] సింగ్ వాలు కట్టుట.
   ఎస్టిమేటు. రు. 3,900—
   డిపాజిట్టు. రు. 200—
2. మానికొండ గ్రామ పశువుల ప్రత్యుత్పత్తి ఉపకేంద్రము (Key Village Sub Centre)నకు అస్పదాఖలా పశుదాణా సప్లయి చేయుటకు గాను.
   ఎస్టిమేటు. రు. 700—
   డిపాజిట్టు. రు. 35—

గమనిక: సదరు పనులు స్టేటు గవర్నమెంటు వారిచే అప్రూవుకాబడిన కంపెనీల నుండి మాత్రమే తీసికొనబడును. ముందుగా పంచాయితీ ఆఫీసువద్ద డెలివరీ చేయవలెను. డబ్బు చెక్కుద్వారా యివ్వబడును.

(సం) కె. శ్రీరామ్మూర్తి రాయుడు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

మార్కాపురం పంచాయతీ
(కర్నూలు జిల్లా)

మార్కాపురం పంచాయతీకి యీ క్రింది సమోదు పరచినవి సప్లయి చేయుటకుగాను,సీలు వేయబడిన టెండర్లు 19—3—1964 వ తేదీ సాయంత్రము 4 గంటలవరకు శ్రీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే పంచాయతీ కార్యాలయమందు తీసుకొనబడును. అదేరోజు సాయంత్రము 4—30 గం. లకు హాజరు అయిన వారియెదుట టెండర్లు పరిశీలించబడును. షరతులు, ఇతర వివరములు ఆఫీసు పనివేళలు కాలమందు తెలుసుకొనవచ్చును.

పంచాయతీపరిధిలో మైలా(Night Soil) మురికినీళ్ళు, కసవు జంతు కళేబరాలు తొలగుటకు ఎద్దులు మనుష్యులతో సహా సప్లయి చేయుటకు నెల 1—కి ఎంతకు సప్లయి చేయునది (1—4—1964 నుండి)

డిపాజిట్టు రు. 100—

(సం టి. యస్. ఆర్. ఆంజనేయగుప్త, కార్యనిర్వాహకోద్యోగి.

అనేక వ్యాధులమీద పనిచేయు
ఒకే దివ్యౌషధము

శివమాణిక్య ప్రసాద్ (Tablets)

అతిమూత్రం,దాహం, సుగరు (Diabetes), దగ్గు, ఆయాసం రోజులలోనే తగ్గించి, విశేష బలం చేయును.

మేహ పుచ్చులు, పుళ్ళు, చర్మవ్యాధులు 20 రోజులలో తగ్గును.

మూలశంక, పైల్సు, భగందరం, కీళ్ళనొప్పులు రోజులలో తగ్గును.

అజీర్ణం, మలబద్ధం పోవును.

ఈ మందు 12 సం. లు ప్రయాసపడి ఒకే మందు అనేక వ్యాధులమీద పనిచేయునట్లు తయారుచేయబడినది

హైదరాబాద్ :— 12—3—64 నుంచి 14 వరకు 3 రోజులు 1—2—50 గగన మహల్, దోమలగూడ, ఫోన్ నెం. 33065

విజయవాడ :— 17—3—64 నుండి 19 వరకు 3 రోజులు. చల్లంరాజు శేషయ్యగారి సత్రం, సామారంగం చౌక్.

తెనాలి:— 20—3—64 నుండి 21 వరకు 2 రోజులు. కన్యకాపరమేశ్వరి సత్రం.

గుంటూరు :— 22—3—64 నుంచి 23 వరకు 2 రోజులు. ఉడిపి శ్రీకృష్ణ లంచ్‌హోం, స్టేషను రోడ్డు.

ఏలూరు:— 25—3—64 నుంచి 26 వర్కు, 2 రోజులు. కేసరిబిల్లి అంజనేయులుగారి సత్రం.

రాజమండ్రి :— 27—3—64 నుండి 29 వర్కు 3రోజులు. 7—2—23 మైగ్రాం రోడ్.

కాకినాడ :— 31—3—64 నుండి 1 వర్కు 2 రోజులు. ద్వారక లంచ్ హోం, మెయిన్ రోడ్.

డా॥ పి. శివప్రసాద శాస్త్రి,
నోరిపారి ఇల్లు,
7—28—23, మైగ్రాం రోడ్డు,
రా జ మ ం డ్రి.

హైదరాబాదులో మరి రెండు కళాశాలలు

సిటీకాలేజీకి సైన్సు కళాశాల స్థాయి

హైదరాబాదు, మార్చి 8:— ఏప్రిలు ఒకటవతేదీనుండి, సిటీకాలేజి ప్రభుత్వయాజమాన్యం క్రిందకు వెళ్ళగలదు.

కాలేజీకి చెందిన ప్రయోగశాలలు, పరికరాలు, కలపసామాను, గ్రంథాలయం—మున్నగు అన్నిటితోసహా కాలేజీని ప్రభుత్వానికి అప్పగించడానికి విశ్వవిద్యాలయం అంగీకరించింది.

జంటనగరాలలో కళాశాలావిద్యను పెంపొందించునిమిత్తం హైదరాబాదులో ఒక ఆర్ట్సుకళాశాలను, ఒక సైన్సు కళాశాలను—మొత్తం రెండుకళాశాలలను ప్రారంభించడానికి ప్రభుత్వం నిశ్చయించింది.

యూనివర్సిటీకి అనుబంధింపబడిన, పి. యు. సి. వరకే బోధనావకాశం కలిగిన సిటీకాలేజి ప్రస్తుతానికి సైన్సుకళాశాలగా రూపొందగలదు. ఈ కళాశాల సిటీకాలేజి యేట్ హైస్కూలు భవనాలలోనే ఏర్పాటుచేయబడింది. ఇది ప్రభుత్వానికి చాలా అనుకూలం.

ఏలూరు న్యాయవాదికి రు. 70 వేల బహుమతి

కలకత్తా, మార్చి 8 :— 1963 రలీఫ్ వెల్ ఫేర్ అంబులెన్సు కోర్ కలకత్తావారి సహాయార్థం ఏర్పాటుచేయబడిన రాఫిల్ ప్రథమ బహుమతి రు. 70,000 లు 70 సంవత్సరాల వృద్ధుడు ఏలూరున్యాయవాది శ్రీ బి.నరసింహం గారికి వచ్చింది.

కలకత్తా సమాచారకేంద్రంలో ఏర్పాటుకాబడిన సభలో శ్రీమతి మధురాణి దత్తా (ఎం.ఎల్.ఏ.)చే బహుమతి ప్రదానం చేయబడింది.

డమాస్కస్, మార్చి 8:— సిరియన్ ప్రధాని మేజర్ జనరల్ అమీన్ అల్ హాఫీజ్ నేడు అరబ్ ప్రభుత్వాలనుద్దేశించి ఒక ప్రకటన చేస్తూ, అరబ్ రాజ్యాలలోని బ్రిటిష్ అమెరికన్ సైనిక స్థావరాలను ఎంతమాత్రం విలంబన లేకుండా నిస్సంకోచంగా రద్దుచెయ్యవలసిందని

సోవియెట్ వ్యవసాయ విధానంలో మార్పు

రైతులకు మరింత స్వేచ్ఛ లభించే అవకాశం

మాస్కో, మార్చి8:— సోవియెట్ యూనియన్‌లో రైతులు తమకు ఉత్తమమని తోచిన పంటలు పండించడానికి అవకాశం ఇస్తూ భవిష్యత్తులో వారికి ఇతోధికమైన స్వేచ్ఛకల్పించే సూచనలు కన్పిస్తున్నాయి. సోవియెట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్ ఫిబ్రవరి 28వ తేదీన మాస్కోలో ప్రముఖ వ్యవసాయ కార్యకర్తల సమావేశంలో చేసిన ప్రసంగంలో ఇటువంటి ఆశాభావం వ్యక్తమయింది.

శ్రీ కృశ్చేవ్ ప్రసంగాన్ని 'ప్రావ్దా' తదితర సోవియెట్ పత్రికలు నిన్న ప్రముఖంగా ప్రకటించాయి.

సోవియెట్ వ్యవసాయ విధానంలో మార్పు రావాలని, ఎటువంటి పంటలు పండించడం ఉత్తమమో రైతులే నిర్ణయించుకోనడానికి అవకాశం ఇస్తూ వారికి మరింత స్వేచ్ఛ కల్పించాలని శ్రీ కృశ్చేవ్ తమ ప్రసంగంలో పేర్కొన్నారు.

వ్యవసాయరంగంలో అమెరికన్‌లు అమలు చేస్తున్న కొన్ని పద్ధతులను ప్రశంసిస్తూ శ్రీ కృశ్చేవ్, నవుషి, వ్యవసాయ క్షేత్రాల పట్ల స్టాలిన్ అనుసరించిన విధానాన్ని నిశితంగా విమర్శించారు.

విదేశాలకు మరింత విరివిగా ఎగుమతులు సాగించడానికి కృషి జరగాలని చెపుతూ, కలప, పరిశ్రమ నిమిత్తం ఇటీవల కొనుగోలు చేసిన యంత్రాల ఫలితంగా సోవియెట్ యూనియన్ నుంచి సాలీనా జరిగే ఎగుమతులు 500మిలియన్ల డాలర్ల వరకు పెరుగగలవని శ్రీ కృశ్చేవ్ అన్నారు.

సోవియెట్ యూనియన్‌లో పనిపాట్లు లేకుండా సోమరులవలె తిరిగేవారిని తీవ్రంగావిమర్శిస్తూ సోవియెట్ పౌరులలో ప్రతి ఒక్కరు ఎంతెంత పనిచేసినదీ తెలుసుకొనడానికి 'లేబర్ ప్యాస్ పోర్టు' లను ప్రవేశపెట్టాలన్న ప్రతిపాదనను శ్రీ కృశ్చేవ్ సమర్థించారు.

(సోవియెట్ పత్రికలు ఇటువంటి చర్య చాలా అవసరమని ఇటీవల సూచించాయి. శ్రీ కృశ్చేవ్ యిప్పుడు దీన్ని సమర్థించడాన్నిబట్టి త్వరలోనే యిది చట్ట రూపం దాల్చవచ్చునని భావించబడుతున్నది.)

"పనిచేయనివారికి తిండి లేదు. కమ్యూనిస్టు పార్టీ ప్రబోధిస్తున్న ఈ సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టడానికి ఈ ప్యాసుపోర్టులు ఎంతైనా ఉపకరిస్తాయి" అని అన్నారు శ్రీ కృశ్చేవ్.

మద్రాసు హార్బరులో ఆకస్మిక సమ్మె

వెయ్యిమంది కార్మికులు పాల్గొన్న వైనం

మద్రాసు, మార్చి8:—నిన్న ఉదయం మద్రాసు పోర్టు ట్రస్టు ఎంప్లాయీస్ యూనియన్‌కు చెందిన వెయ్యిమంది కార్మికులు హఠాత్తుగా సమ్మె చేశారు. ముందు తెలియ పరచకుండా యీ సమ్మె జరిగినందున యీ చర్యకు కార్మికులు ఏ కారణంవల్ల పూనుకున్నారో తమకు తెలియదని, యీపనివల్ల హార్బరు పని కుంటుపడలేదని పోర్టు ట్రస్టు చైర్మన్ పత్రికా విలేఖరితో అన్నారు.

కొందరు పనివారిపై అధికారులు కక్షతో విధించిన శిక్షకు నిరసనగా యీ సమ్మె ఇంత ఆకస్మికంగా జరిగిందని యూనియన్ అధ్యక్షుడు శ్రీ ఎస్. పి. సి. ఆంతోనిపిళ్ళై పత్రికా విలేఖరులత అన్నారు.

దుర్గాపూర్ వద్ద సిమెంట్ ఫ్యాక్టరీ

కేంద్రప్రభుత్వ ఆలోచనలో ఉన్నట్లు పశ్చిమ బెంగాల్ మంత్రి వెల్లడి

కలకత్తా, మార్చి 8 :— దుర్గాపూర్ వద్ద 10 లక్షల టన్నుల సిమెంటు ఫ్యాక్టరీని స్థాపించే విషయం భారత ప్రభుత్వ ఆలోచనలో ఉన్నదని పశ్చిమబెంగాల్ పారిశ్రామిక మంత్రి శ్రీ తరుణ్ కాంతిఘోష్ నిన్న రాష్ట్ర శాసనసభలో వెల్లడించారు.

ఔషధ యంత్రాగారానికి శ్రీ కబీర్ చే శంకుస్థాపన

సాలీనా 25 కోట్లరూపాయలమందులు ఉత్పత్తి కాగలవని అంచనా

హృషీకేష్, మార్చి 8:— ఇచటకు సమీపములో క్రిమి సంహారక ఔషధోత్పత్తి యంత్రాగారానికి, పరిశోధన ప్రయోగ శాలకు కేంద్ర పెట్రోలియంఅండ్ కెమికల్స్‌మంత్రి శ్రీహుమయూన్ కబీర్ నేడు శంకు స్థాపన చేశారు. సోవియట్‌రష్యా సహాయంతో నిర్మించబడుతున్న యీ యంత్రాగారం వచ్చే సంవత్సరంలోఉత్పత్తి ప్రారంభించగలదు. దీని నిర్మాణానికి రు 22 కోట్లు ఖర్చు కాగలదు.

సాలీనా 300 టన్నుల మేరకు యీ యంత్రాగారం ఉత్పత్తి చేసేఔషధముల ఖరీదు రు25 కోట్లుండగలదని అంచనా. ఈ సందర్భంలో ప్రసంగిస్తూ శ్రీ కబీర్ యీ యంత్రాగార నిర్మాణానికి సోవియట్ రష్యా అందించిన సాంకేతిక, ఆర్థిక సహకారానికి కృతజ్ఞతతెలుపుతూ యీ యంత్రాగారం భారత—రష్యాస్నేహసంబంధ బాంధవ్యాలకు ప్రత్యక్ష రూపం కల్పన అని అన్నారు.

వంగపలి పంచాయతీకి వెయ్యిరూపాయల బహుమతి

హైదరాబాద్, మార్చి 8:— ఆలేర్ పంచాయతీ సమితిలో వంగపల్లి గ్రామ పంచాయితీ, బ్లాక్ స్థాయిలో ఉత్తమ పంచాయితీగా పరిగణించబడినది. ఆ పంచాయితీకి వెయ్యి రూపాయల నగదు బహుమతి ఇవ్వబడ... 1960 లో ఈ పంచాయతీ నెలకొల్పబడినది.

ప్రజలజీవనస్థాయి హెచ్చడానికి విద్యుచ్ఛక్తి ముఖ్యం

కేంద్ర మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు వివరణ

న్యూఢిల్లీ, మార్చి 9:—

దేశంలో ప్రజల జీవనస్థాయ అభివృద్ధికావడానికి గ్రామసీమకు విద్యుచ్ఛక్తి సరఫరా ముఖ్యమని కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నిన్న ఇక్కడ ఉద్ఘాటించారు

"ప్రస్తుత ప్రణాళికలో దాదాపు నూరు కోట్ల రూపాయిలనుమాత్రం విద్యుచ్ఛక్తి పథకాలకు కేటాయించడం జరిగింది. చతుర్థ ప్రణాళికలో ఈకేటాయింపు మూడువందల కోట్ల రూపాయలవరకు ఉండాలి. తద్వారా దాదాపు లక్ష గ్రామాలకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేయడానికి అవకాశం లభించగలదు," అని మంత్రి వివరించారు.

గ్రామసీమకు విద్యుచ్ఛక్తి సరఫరావిషయాన్ని గురించి చర్చించడానికి ఇక్కడ ఏర్పాటుచేసిన ఉన్నత స్థాయిసమావేశానికి మంత్రి అధ్యక్షత వహించారు.

ప్రత్యేకించి ఆయిదువేలనుంచి పదివేలు, అంతకుపైగా నున్నజనాభాగల పట్టణాలన్నిటికీ తృతీయప్రణాళికా కాలం అంతమయేసరికి విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలనీ, ఇప్పుడు పదివేలు అంతకుపైగా జనాభా ఉన్నపట్టణాలు దేశంలో 1,451 కలవనీ, వీటిలో 1,379 పట్టణాలకు ఇంతవరకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయడం జరిగినదనీ మంత్రి వివరించారు.

కేంద్ర వ్యవసాయమంత్రి డాక్టర్ రాం సుభాగ్‌సింగ్, కేంద్ర సహకారాభివృద్ధి, సహకార మంత్రి శ్రీ ఎస్. కె. డే., కేంద్ర సహకారాభివృద్ధి సహకారశాఖ డిప్యూటీమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి, పంజాబునీటిపారుదల, విద్యుచ్ఛక్తిమంత్రి శ్రీ రణ్‌బీరుసింగ్, బీహారునీటిపారుదల విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ ఎం. పి. సిన్హా, మైసూరు హోం మంత్రి శ్రీ ఆర్. ఎం. పాటిల్, ప్రణాళికా సంఘం సభ్యుడు శ్రీ టి. ఎస్. సింగ్, పార్లమెంటు సభ్యులు, రాష్ట్ర విద్యుచ్ఛక్తిబోర్డుల అధ్యక్షులు దాదాపు వందమంది ఈ సమావేశానికి హాజరయారు.

గ్రామసీమకువిద్యుచ్ఛక్తి సరఫరా చేయడంలో మరింత ధైర్యంతో జాతీయవిధానాన్ని అమలు పరచాలనీ, వచ్చేమూడు, లేక నాలుగుపంచవర్ష ప్రణాళికల కాలంలో అన్నిగ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా అయేటట్లు చూడాలనీ, ప్రాంతీయ వ్యత్యాసాలను తగ్గించాలనీ, వెనుకబడిన ప్రాంతాలకు ప్రాధాన్యం ఇవ్వాలనీ, చర్చలో పాల్గొన్నవారు సూచించారు.

ప్రతిఒక్కరు విద్యుచ్ఛక్తిని వాడుకునేందుకు వీలుగా విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి అయేఖర్చుతగ్గించేటట్లు చూడాలనీ, వెనుకబడిన ప్రాంతాలలో వినియోగానికి కొంత శాతంమేరకు విద్యుచ్ఛక్తిని రిజర్వుచేయాలనీ గ్రామసీమకు విద్యుచ్ఛక్తి సరఫరాకు చతుర్థప్రణాళికలో హెచ్చుమొత్తాన్ని కేటాయించాలనీ మరికొందరు చర్చలో పాల్గొంటూ సూచించారు.

ఇండియా ఆర్థికాభివృద్ధికి జపాన్ సహాయం

మున్ముందుకూడా కొనసాగగలదని జపాన్ రాయబారి హామీ

న్యూఢిల్లీ, మార్చి 8:— ఇండియా ఆర్థికాభివృద్ధికి జపాన్ ఇకముందుకూడా తోడ్పడుతూ ఉండగలదని జపాన్ రాయబారి డాక్టర్ కోటో మత్‌సుదైరా హామీ ఇచ్చారు.

భారతవాణిజ్య, పరిశ్రమల మండలి సమాఖ్య వారు నిన్న మధ్యాహ్నం ఇక్కడ ఏర్పాటుచేసిన ఒకవిందులో జపాన్ రాయబారి ప్రసంగించారు.

ఇండియా—జపాన్‌ల మధ్య ఇతోధికంగా వర్తకంఅభివృద్ధిపరుచుకోడమే తమ అభిమతమని ఆయన అన్నారు. ఒకదేశం ఆర్థికసౌష్ఠవానికి వర్తకాభివృద్ధి ముఖ్యమనికూడా ఆయన చెప్పారు.

"ఆసియా రాజ్యాల భావిసౌభాగ్యంపైననే జపాన్ భవిష్యత్తు ఎక్కువగా ఆధారపడి ఉన్నదనే విషయం మేం విశ్వసించాం.విదేశమైనా తనంతట తాను వర్థిల్లజాలదు. అభివృద్ధి చెందుతున్న దేశాలకు సహాయపడడం జపాన్ ప్రధాన లక్ష్యాలలో ఒకటి" అని జపాన్ రాయబారి వివరించారు.

జపాన్‌లోని ఒక నౌకానిర్మాణసంస్థ సహాయంతో కొచ్చిన్‌వద్ద రెండవ నౌకానిర్మాణ కేంద్రం నిర్మించబడగలదనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరిచారు.

ఇంతవరకు జపాన్, ఇండియాకు చేసిన సహాయాన్ని గురించి కూడా జపాన్ రాయబారి తన ప్రసంగంలో వివరంగా తెలియజేశారు.

కాశ్మీర్ మంత్రివర్గ విస్తరణ

శ్రీ నందాతో బక్షీ గులాం మహమ్మద్ చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 8:— జమ్మూకాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్సు అధ్యక్షుడు శ్రీ బక్షీగులాం మహమ్మద్ నిన్న కేంద్ర దేశీయాంగమంత్రిని కలుసుకున్నారు.

కాశ్మీర్ మంత్రివర్గంలో నేషనల్ కాన్ఫరెన్సు శాసన సభా పక్షానికి పూర్తి ప్రాతినిధ్యం లభింపచేసేవిషయమై వీరుచర్చించినట్లు తెలుస్తున్నది.

శ్రీ బక్షీ గులాం మహమ్మద్ యింతకు పూర్వమే ప్రధానినెహ్రూతోను, శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రితోను సంభాషణలు జరిపారు.

కాశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తి రద్దుపై సమాలోచనలు

న్యూఢిల్లీ, మార్చి 8:— భారతరాజ్యాంగ చట్టంలో కాశ్మీరుకు సంబంధించిన 370 వ నిబంధనలో పేర్కొనబడిన తాత్కాలిక ఏర్పాటు రద్దుకుసంబంధించిన అంశాలను కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ కార్యనిర్వాహకవర్గం వినచర్చించినట్లు తెలుస్తోంది.

ఈ సమావేశానికి ప్రత్యేక ఆహ్వానంపై హాజరైన నేషనల్ కాన్ఫరెన్సు అధ్యక్షుడు బక్షీగులాం మహమ్మద్ యీ క్రిందివిధంగా ప్రసంగించినట్లు తెలుస్తోంది.

"కాశ్మీరు ఎప్పుడూ భారతదేశంలోని ముఖ్యమైన అంతర్భాగమే. కాశ్మీరుపై భారతదేశానికిగల సార్వభౌమ అధికారం విషయమై మేము ఏట్టి సంభాషణలు, ఎవరితోనూ జరుపబోము. ఈ ప్రతిపత్తిని ఎవరూ తొలగించలేరు."

ఉత్తర అంగోలాలో విప్లవకారులకు తీవ్రనష్టాలు

లిస్బన్, మార్చి 8 :— ఉత్తర అంగోలాలో పోర్చుగీసు సేనలు విప్లవ కారుల స్థావరాలపై దాడులు జరిపి తీవ్రమైన నష్టాలు కలిగించినట్లు విప్లవకారుల మంచి బోలెడన్ని ఆయుధాలు వారు పట్టుకున్నట్లు రువాండా నుంచి వెలువడిన ఒక ప్రకటన తెలుపుతున్నది.

బ్రిటిష్‌గయానాకు కొత్త గవర్నర్

ప్రధాని చెడీ జగన్ ప్రతి తులచే ప్రమాణస్వీకారోత్సవంబహిష్కరణ

జార్జిటవున్, మార్చి 8 :— బ్రిటిష్ గయానా గవర్నరుగా సర్ రిచర్డ్ లాట్ పదవీ ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధాని చెడ్డీ జగన్, పార్లమెంటులోని ఆయన సహచర పార్టీసభ్యుల నిన్న హాజరుకాలేదు.

గవర్నరు పదవికి సర్ రిచర్డ్ లాట్ నియామకం సముచితంగా లేదని బ్రిటిష్ గయానాకు స్వాతంత్ర్యం లభించనున్న తరుణంలో గయానీస్ జాతీయుడినే ఆ పదవికి నియమించిఉంటే సముచితంగా ఉండేదని చెడ్డీ జగన్ ప్రభుత్వం అభ్యంతరం ప్రకటించింది.

ప్రతిపక్షనాయకుడు శ్రీ పోర్బ్స్‌బరన్ హామ్ కూడా ప్రమాణ స్వీకారోత్సవానికిహాజరుకాలేదు. రాకపోతేఆయనపార్టీ తరఫున లెజిస్లేటివ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకరు ఉత్సవంలో పాల్గొన్నారు.

బ్రిటిష్ గయానా గవర్నరుగా ప్రమాణం స్వీకరించిన సర్ రిచర్డ్ లాట్ లోగడ ఉత్తరరొడీషియా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు.

బ్రిటిష్‌గయానాలోకార్మికులసమ్మె

జార్జిటౌన్, మార్చి 8:— బ్రిటిష్‌గయానాలో చక్కెరఫ్యాక్టరీలలో పనిచేసే కార్మికుల సమ్మె ఫలితంగా దేశంలోని మొత్తం తొమ్మిది చక్కెర ఫ్యాక్టరీలలోను ప్రస్తుతం నాలుగు ఫ్యాక్టరీలుమాత్రమే పనిచేస్తున్నాయి. దేశంలో చక్కెర ఉత్పత్తి 12 వేల టన్నులవరకు పడిపోయింది. సమ్మెసందర్భంలో గృహదహనాలు, బాంబుప్రేలుడు సంఘటనలుకూడా జరిగాయి.

ఆ గ్నే య రై ల్వే

Tender Notice No. SER/MYD/10/64

సింహాచలం, వాల్తేరులో ఉన్న 3యూనిట్లు టైప్ 1 (రెండంతస్థులు), 112 యూనిట్లు టైప్ 2 (రెండంతస్థులు), 8 యూనిట్లు టైప్ 3 (రెండంతస్థులు), 4 యూనిట్లు టైప్4(ఒకఅంతస్థు),3 యూనిట్లు టైప్4 (స్పెషల్) ఒక అంతస్థు పర్మనెంటు సిబ్బంది క్వార్టర్ల నిర్మాణమునకు మరియు చిల్లర పనులు చేయుటకు అనుభవముగల కంట్రాక్టర్లనుంచి నిర్ణీతఫారముల్లో సీలువేసిన టెండర్లు దిగువ తెల్పినవారిచే కోరబడుచున్నవి.

టెండర్లు దిగువ తెల్పినవారిచే వారి ఆఫీసునందు 26—3—1964 సా. 3—00 గం. ల వరకు తీసికొనబడి, అదే తేదీ సా. 3—30 గం. లకు తెరువబడును.

ధరావతు సొమ్ము రు. 16,218—లు.

పూర్తి వివరములతో టెండరు ఫారములు (ఒకరివి మరొకరికి ఎవార్చుకొన గూడదు) రు. 5— లు (వాపసు చేయబడదు) వగదుగ చెల్లించి 25—3—1964 వరకు ఆఫీసు రోజులలో ఏరోజునైనను దిగువ తెల్పినవారి నుంచి పొందవచ్చును. ఈ మొత్తము ఈ రైల్వే చీఫ్ కాషియర్, గార్డెన్‌రీచ్, కలకత్తా—43 కు గాని, ఈ రైల్వేలోని ఏ స్టేషన్ మాస్టరుకు గాని స్వయముగాని, మనియార్డరుద్వారా గాని చెల్లించి ఆ రసీదును డాక్యుమెంట్ల నప్లయికొరకు ఈ ఆఫీసుకు పంపవలెను.

ఇంజనీర్-ఇన్-చీఫ్,
వాల్తేరు, ఆర్.ఎస్.

వైటాల్

వస్త్రాలను కన్ను చెదిరేటంత తెల్లగా చేస్తుంది

తయారీదారులు: గుజరాత్ కెమికల్ ఇండస్ట్రీస్ ద్వారా (టి. వి. రైల్వే)

త్యాళ్లూరు పంచాయతీ సమితి

టెండరు

ఆర్. సి. నెం. 348/64 అ

త్యాళ్లూరు పంచాయతీ సమితిలో దిగువ కనపరచిన పనులకుగాను ది 16—3—64 వ తేదీ సాయంత్రం 4 గంటలకు సీలువేసిన టెండర్లు పిలువబడుచున్నవి. తే. 12—3—64 నుండి 14—3—64వరకు టెండరు షెడ్యూల్సు పంచాయితీ సమితి ఆఫీసు త్యాళ్లూరులో లభించును. టెండరు షెడ్యూలు ఖరీదు ప్రథమ ధరావతు సత్తెనపల్లి సబ్ ట్రెజరీలో త్యాళ్లూరు పంచాయితీ సమితి నిధులకు జమకట్టి సదరు చలానాలను దాఖలు చేయవలెను. ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు, సాల్వెన్సీ సర్టిఫికెట్టు కూడా టెండరు షెడ్యూలుకు జతపరచవలెను.

క.సం.	పనిపేరు.	కంట్రాక్టు విధము	ప్రథమ ధరావతు	టెండరు షెడ్యూల్ ఖరీదు	కాలపరిమితి
			రు.	రు.	
1.	త్యాళ్లూరులో విస్తరణాధికార్లకు ట్విన్ క్వార్టర్సు నిర్మించుట.	L2	315—	5—10	31—3—64
2.	విద్యావిస్తరణాధికారికి సింగిల్ క్వార్టర్సు నిర్మించుట.	L2	157—	5—10	31—3—64
3.	త్యాళ్లూరులో కృత్రిమ గర్భాధారణ కేంద్రమును కట్టుటకు.	L2	150—	5—10	31—3—64

బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు,
త్యాళ్లూరు.

కా మ వ ర పు కో ట ప ం చా య తీ

టెండరు నోటీసు

పశ్చిమగోదావరిజిల్లా కామవరపుకోట పంచాయతీకి యీ దిగువనుదహరించిన పనులు పూర్తిచేయుటకు, వస్తువులు సప్లయిచేయుటకు సీల్డు టెండర్లు యీ పంచాయతీ యెగ్జిక్యూటివ్ ఆఫీసరుచేగాని, వారివల్ల అధికారము పొందిన మరియొకరిచేగాని ది 17—3—1964 వ తేదీసాయంత్రం గం 4—00 ల వరకుతీసుకొనబడును. ఆదేరోజు సాయంత్రం గం 4—15 ని.కు హాజరైన టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరవబడును. డిపాజిట్టు కట్టని టెండర్లు అంగీకరించబడవు. మిగతావివరములు ఆఫీసు పనిచేయుకాలములో తెలుసుకొనవచ్చును.

పరుసనెంబరు.	వివరములు.	ఎస్టిమేటుమొత్తం	కట్టవలసిన డిపాజిట్టు.
		రు.	రు.
1.	కామవరపుకోటలో ఖాజురుఖానిపేటకు గ్రావెల్‌రోడ్డు వేయుట, మరియుబ్రిడ్జిలు కట్టుట.	3,340 —	170 —
2.	పాతూరులోని ఎల్. ఎస్. సి. ఎస్. బిల్డింగునుండి పాతూరుచివరవరకు గ్రావెల్‌రోడ్డు ఫారంచేయుట.	2,140 —	110 —
3.	ఉప్పులవారివారిపెంటలో గ్రావెల్‌రోడ్డువేయుట.	360 —	20 —
4.	పరిమిశేషయ్య ఇంటినుండి తేవిలరామాలయుంవరకు గ్రావెల్‌రోడ్డు వేయుట.	1,000 —	50 —
5.	మంగలికుంటమండి చెందుపల్లరామమూర్తి యింటి ఖాళీస్థలంవర్కు గ్రావెల్‌రోడ్డుఫారంచేయుట.	420 —	20 —
6.	కొండగూడెం మాశిచ్చ డ్రైనుకట్టించుట.	280 —	15 —
7.	దక్షిణపుబజారురోడ్డుకు మెటలువేయుట.	700 —	35 —
8.	మేరలబజారురోడ్డుకు మెటలువేయుట.	750 —	40 —
9.	పి. వి. రమణారావుగారి యింటినుండి వాకలిపేట కల్వర్టువర్కు గ్రావెల్‌రోడ్డువేయుట	1,325 —	66 —
10.	తూర్పువీధిరోడ్డుకు మెటలువేయుట.	750 —	40 —
11.	జర్మనీతయారీ 400 కండిల్‌పవర్ గల మూడుగ్యాస్ లైట్లను సప్లయిచేయుట.		85 —
12.	వీధిలైటింగు నిమిత్తం కెల్లకిర్సనాయిల్, అగ్గిపెట్టెలు సప్లయిచేయుట.		20 —
13.	వీధిలైట్లనిమిత్తం 40 సిమెంటుస్తంభములను రిజిష్టర్డు కంపెనీనుండి సప్లయిచేయుట.		35 —
14.	పెద్దసైజ్ గ్రెజకంపెనీ బీరువాను సప్లయిచేయుట.		20 —

ఎం. డి. తా జు దీ న్,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

పురపాలక సంఘాలు సినిమాహాలులను నడపాలి

శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి సూచన

కాన్పూర్, మార్చి8:—తమ రాబడినిపెంపొందించుకోడానికి పురపాలక సంఘాలు, సినిమాహాలులను నడపడం, వ్యాపార భవనాలను నిర్మించడము వంటి లాభదాయకమైన పనులు చేపట్టవలసిందిగా పోర్టుఫోలియో లేని కేంద్రమంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి నిన్నఇచ్చట అఖిల భారత మేయరు సమితి 6 వ సమావేశంలో ప్రసంగిస్తూ సూచించారు.

స్థానికసంస్థల ఏర్పాటును గురించి, వాటి నిర్వహణకు వలసిన సొమ్మును సేకరించే విధానాలనుగురించి సిఫార్సులు చేయునిమిత్తం ఒక సంఘాన్ని నియమించాలని కూడా శ్రీ శాస్త్రి సూచించారు. ప్రస్తుతందేశంలోనిస్థానికసంస్థలు బొంబాయి నమూనాపై ఏర్పాటైనవి. ఈ బొంబాయి నమూనా బొంబాయిలో బాగా పనిచేస్తున్నప్పటికీ ఢిల్లీ, ఉత్తర ప్రదేశ్‌లలో యిది అంత తృప్తికరంగా పనిచేయడంలేదు.

మరొక పెరల్ ప్రాడక్టు

రైతులకు, పరిశ్రమదారులకు వరప్రసాదము

దిగువ వాటిని విసురుటకు

గోధుమలు
బార్లీ
కాఫీ
లేదా
పసుపు
సున్నము
బంకమట్టి
బొగ్గు
గ్రాఫైట్
కెమికల్స్
లేదా
చేపపొట్టు
ఎముకలపొడి



Pearl

పల్వరైజర్ మీ కాలమును డబ్బును, స్థలమును, పవరును ఆదా చేయును!

అది గంటకు 600 lbs. ఆహార పదార్థములను 1,000 lbs. ఖనిజములను విసరగలదు. దానిని అమర్చడం సులభం. ఆపరేటు చేయడం ఇంకా సులభం!

తయారు చేసినవారు: నార్తరన్ ఇంజనీరింగ్ కంపెనీ,

హోల్ డిస్ట్రిబ్యూటర్లు: Pearl ఎంటర్ ప్రైజెస్ ఇండియా (ప్రైవేట్) లిమిటెడ్,

425 ఇండస్ట్రియల్ ఏరియా - ఏ, లూథియానా - పంజాబ్

మీరు ఏ చోటును దర్శించాలన్నా
కారు మిమ్ముల
ఎక్కువ శీఘ్రంగా, సుఖంగా
తీసుకు వెళ్ళుతుంది

కార్లు సమకూర్చే సౌఖ్యాన్ని కోరే యాత్రికులు, కెనరా స్ప్రింగులపై నమ్మకంగా ఆధారపడతారు. రాజభవనాలకు ఆటపట్టయినజైపూర్‌వంటి పట్టణాన్ని సందర్శించటం ఉత్సాహకరమైన అనుభవం కాగలదు. మరి, రాజస్థాన్‌లో ప్రయాణాన్ని కెనరా స్ప్రింగులు అమర్చబడిన కారు నిజంగా ఆనందదాయకం చేస్తుంది. అదురుబెదురు లేక, కుదుపులులేక, అన్నిరోడ్లమీదా మెత్తగా పోవటం కెనరాను కారుప్రయాణ సౌఖ్యానికి కీలకం చేస్తున్నది.

దేశయాత్రను స్వదేశంలో కెనరాస్ప్రింగుల ద్వారా, సౌఖ్యోపేతంగా ప్రారంభించండి. అవి అంత శక్రమైనవి సార్థకమైనవి.

కెనరా స్ప్రింగులు

ది కెనరా వర్క్‌షాప్స్ లిమిటెడ్,

ఫ్యాక్టరీలు: మెంగుళూరు, నాగపూరు.

హవాయ్ మహల్, జైపూర్



CW-556-A

Printed and Published by S. V.SWAMY B.A. on behalf of Andhra Prabha Ltd. and Printed at AndhraPrabha Press and Published at Vijayawada-2. Editor: NEELAMRAJUVENKATASESHAIAH.

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, MADRAS

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఉదయం

ఆంధ్రప్రభ

★ ★ Regd. No. A-4

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య ౧౦౨౦౫౬

సంపుటి : 29 సంచిక : 62 విజయవాడ 13-3-1964 శుక్రవారం 8 పేజీలు : 8 న. పై.

'ఆంధ్రప్రభ' చందా వివరాలు

	అధికార ఏజంటుల్లో/ఏజెంట్లుగల ప్రదేశాల్లో రూ. న.పై.	పోస్టుద్వారా రూ. న.పై.
ఒక నెలకు	2—65	2—90
3 నెలలకు	7—75	8—65
6 నెలలకు	15—50	17—00
ఒక సంవత్సరానికి	31—00	34—00

ఆకర్షించే మత్స్యం

కాస్సెల్, మార్చి 11:— పశ్చిమ జర్మనీలో ఆర్తులైన ప్రజలకు సాయంచేసే సంక్షేమ సంఘాలు ఒక వింత పద్ధతి ప్రవేశపెట్టారు. 20 వేల వెండి చేపలను తయారుచేయించి, కష్టకాలంలోవున్న వీరివారికి ఒక్కొకటి ఇస్తారు. వారు దానిని తమ ఇంటికిటికీకి వ్రేలాడదీస్తారు. దయార్ద్రహృదయులైన ప్రజలు దానిని చూడగానే లోపలికివచ్చి తమకు చేతనైన సహాయం చేస్తారు.

కొలంబో ప్రతిపాదనలను చైనా బేషరతుగా ఆమోదిస్తేనే చర్చలు

ఆ వ్యవహారం యిక ముగిసినట్టుగానే భావించరాదని రాజ్యసభలో శ్రీ శాస్త్రి ప్రకటన

—: x :—

అవసరమని తోచిన పక్షంలో ఈ ప్రసక్తి విరమించడానికి వెనుదీయబోమని వివరణ

న్యూఢిల్లీ, మార్చి 12:—

భారత్ - చైనా సరిహద్దు సంఘర్షణపై జరిగిన కొలంబో ప్రతిపాదనలను బేషరతుగా ఆమోదించవలసినదిగా కొలంబో రాజ్యాలు చైనాకు నచ్చచెప్పగలిగినట్లయితే ఆ విషయాన్ని గురించి ఇంకా ఆలోచించడానికి మేము సిద్ధపడగలం" అని పోర్టుఫోలియోలేని కేంద్రమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నేడు పేర్కొన్నారు.

రాజ్యసభలో ఒక స్వల్ప వ్యవధి ప్రశ్నకు సమాధానమిస్తూ కొలంబో ప్రతిపాదనలకు చైనా యథాతథంగా అంగీకరించకపోయినంతమాత్రాన "ఆ వ్యవహారం యిక ముగిసినట్లే" నని భావించడం ఇండియాకు వివేకవంతమైన చర్యకాబోదనీ, ఆ ప్రతిపాదనల ఆమోదానికి గడువు నిర్ణయించాలనే సూచనకు కూడా తాను సుముఖుడను కానని శ్రీ శాస్త్రి అన్నారు.

"మనం ఇంకా కొన్నాళ్ళపాటు వేచి చూడవలసి వుంది. ఇక ఈ వ్యవహారం ముగిసినట్టుగానే భావించవలసిన పరిస్థితి ఏర్పడిన పక్షంలో భారత ప్రభుత్వం ఆవిధంగానే భావించి చర్య తీసుకొనడానికి సంకోచించబోదు. అయితే మనం అప్పుడు చేసిన పరిస్థితితో వడకుండా వుండడానికి వివేకంతో వర్తించవలసివుంటుంది" అని ఆయన అన్నారు.

దీనికిముందు విదేశాంగశాఖ స్టేట్ మంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ శ్రీ నిరేన్ ఘోష్ (కమ్యూనిస్టు, పశ్చిమ బెంగాల్)కు జవాబిస్తూ కొలంబో ప్రతిపాదనలను చైనా యథాతథంగా ఆమోదించాలన్న తన వైఖరిని విడనాడటం ఇండియాకు సాధ్యంకాదని అన్నారు.

చైనీస్ ప్రధాని బర్మా, సింహళాలను సందర్శించిన పిమ్మట కొలంబో ప్రతిపాదనల విషయంలో చైనా తన షరతులను వదులుకున్నట్లు ఏ సూచన జరుగలేదని కాగా, పరిస్థితి అంతకు ముందున్నట్లే ఉన్నది కాని, ఏ మార్పు జరుగలేదని శ్రీమతి లక్ష్మీమీనన్ అన్నారు.



'హలో బ్రదర్! సత్యాగ్రహం కూడా... కోటి సంతకాల్లాగే చల్లబడిపోయినట్టుందే ...'

'వేసవికాలం కదూ ... ఉష్ణం ... ఉష్ణేన శీతలం!!'

భారత ఫ్రెంచి ప్రతినిధివర్గాలు పరస్పర ఆసక్తిగల ఆర్థిక విషయాలపై సంభాషణలు జరుపుతున్నారు. మంగళవారంనుంచి జరుగుతున్న ఈ చర్చలలో భారత ప్రతినిధి వర్గానికి అంతర్జాతీయ వాణిజ్యశాఖ కార్యదర్శి శ్రీ డి. యస్. జోషి (ఎడమ చివర) ఫ్రెంచి ప్రతినిధివర్గానికి శ్రీ జీన్‌వాహల్ (కుడి చివర) నాయకత్వం వహిస్తున్నారు.

భట్టాచార్జీ అప్పీలు త్రోసివేత

ఢాకా, మార్చి 12:— ఢాకా సెంట్రల్ జైలులో 4 సంవత్సరాల శిక్ష అనుభవిస్తున్న భారత సైనికోద్యోగి లెఫ్టినెంట్ కర్నల్ భట్టాచార్జీ దాఖలుచేసుకున్న అప్పీలును పాకిస్తాన్ సుప్రీంకోర్టు నేడు త్రోసివేసింది.

టేక్‌చంద్ కమిటీ

న్యూఢిల్లీ, మార్చి 12:— మద్యనిషేధ వ్యవహారాలకు సంబంధించిన టేక్‌చంద్ కమిటీ గడువు మరొక నాలుగు నెలలు పొడిగించబడినట్టు తెలుస్తున్నది.

అయితే, కమిటీ తన నివేదికలో తొలిభాగానికి సంబంధించిన ప్రధానమైన సిఫార్సులను ఈ నెలాఖరులోగా సమర్పించవచ్చునని భావించబడుతున్నది.

నివేదిక ద్వితీయభాగాన్ని తర్వాత అందజేస్తారు. కమిటీ వివిధరాష్ట్రాలలో జరిపిన పర్యటనలో సేకరించిన సాక్ష్యసమాచారం, తదితర సమగ్రమైన వివరాలన్నీ ఈ భాగంలో పొందుపర్చబడి ఉంటాయి. ఈ కార్యక్రమాన్ని పూర్తిచేయుడానికి తగిన అవకాశం ఇవ్వడం కోసమే కమిటీ గడువు పొడిగించారు.

టేక్‌చంద్ కమిటీ నివేదించే సిఫార్సులను ప్రభుత్వం శీఘ్రగతిని అమలుపర్చగలదని హోంమంత్రి శ్రీ నందా ఇంతకుపూర్వమే ఒక ప్రకటనలో హామీ ఇచ్చి ఉన్నారు. టేక్‌చంద్ కమిటీ సిఫార్సులపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయం గైకొనే వరకు మద్యనిషేధవిధానాలలో ఎట్టి మార్పులు తలపెట్టబోమని భువనేశ్వర్ కాంగ్రెస్ మహాసభ సందర్భంలో వివిధరాష్ట్రాల ముఖ్యమంత్రులు అంగీకారం ప్రకటించిన విషయం కూడ పాఠకులకు విదితమే.

జమ్మూ సరిహద్దులో తాత్కాలికంగా కాల్పుల విరమణ

—లోకసభలో శ్రీ చవన్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 12:—

జమ్మూకు దక్షిణంగా 20 మైళ్ళదూరంలోని శ్మశానవాటిక ప్రాంతంలో పాకిస్తానీల కాల్పులు నిలిచిపోయినవని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ నేడు లోకసభలో పేర్కొన్నారు.

కాశ్మీర్‌లోని మిత్రరాజ్య సమితి సైనిక పరిశీలకులు చేసిన సూచనపై నిన్న జరిగిన తాత్కాలిక కాల్పుల విరమణ ఏర్పాటుకు పిమ్మటనే యిది సంభవించిందని ఆయన అన్నారు.

జమ్ము ప్రాంతంలోని భారత సైనిక స్థానాలపై పాకిస్తానీ సైనికుల కాల్పులను గురించి శ్రీ హేమ్‌బారువా మరి తొమ్మండుగురు యిచ్చిన కాల్ అటెన్షన్ నోటీసుకు సమాధాన మిచ్చిన సందర్భంలోనే ఆయన పై విధంగా అన్నారు.

దీనికిముందు రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన పార్లమెంటు సలహా సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ జమ్ము ప్రాంతంలో పాకిస్తానీలు రేపుతున్న సంఘర్షణలను చైనా పాకిస్తాన్‌ల పొత్తు దృష్ట్యానే గమనించాలని ఆయన చెప్పినట్లు వ్యక్తమవుతున్నది.

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య ఉద్రిక్తత, ద్వేషం వ్యాపింపజేయడానికి వీలుగా చైనా పాకిస్తాన్‌ను సాధనంగా వినియోగించుకొంటున్నదని శ్రీ చవన్ అన్నట్లు విదితమవుతున్నది.

జమ్ము ప్రాంతంలో ఎట్టి ప్రతిచర్యలు గైకొనబడుతున్నవని ప్రశ్నించగా పాకిస్తాన్ సైనికులు కాల్పులు జరిపినపుడల్లా భారత సైనికులు బదులుకాల్పులు జరుపుతున్నారని ఆయన అన్నారు. అయితే ఇండియా తన సహనం కోల్పోయి తనను కవ్వించడానికి అవకాశం యిస్తే పాకిస్తాన్, చైనాలు ఎన్నిన వ్యూహంలో ప్రవేశించడమే కాగలదని కూడా ఆయన అన్నట్లు వ్యక్తమవుతున్నది.

మార్చి 5, 6, 7, 10, 11 తేదీలలో భారత పౌరులెవరూ నష్టపడలేదనీ, మార్చి తొమ్మిదవ తేదీని ఇద్దరు పౌరులు నిహతులై ఒక బిడ్డ గాయపడ్డదని పాకిస్తాన్ నష్టాలు తెలియవని శ్రీ చవన్ అన్నారు.

పాకిస్తానీలు మార్చి 9 వ తేదీనుంచి భారీ మోర్టారులు, 25 పౌండ్ల ఫిరంగులు ఉపయోగిస్తున్నారనీ, ఆదిలో 2, మూడు అంగుళాల మోర్టార్లు, గ్రెనేడ్లు, మధ్యరకం మరతుపాకులు, తుపాకులు మాత్రమే ప్రయోగిస్తూ వచ్చారని అన్నారు.

మార్చి 4 వ తేదీనుంచి శ్మశానవాటిక ప్రాంతంలో కందకాలు త్రవ్వి, బంకర్లు నిర్మించి కొనడంద్వారా పాకిస్తాన్ సైనికులు దానిని ఆక్రమించుకొనడానికి ప్రయత్నిస్తున్నారనీ, అయితే టాంకులు, సాయుధ కవచశకటాలు పాకిస్తాన్ వైపున కనిపించలేదనీ రక్షణమంత్రి అన్నారు.

సమితి ప్రధాన సైనిక పరిశీలకుడు మార్చి ఏడవతేదీ ఉదయం ఆ ప్రాంతాన్ని దర్శించి భారతసేనానితో సంభాషించి, ఆ తర్వాత పాకిస్తాన్‌లోని సియాల్‌కోటకు వెళ్లారని కూడా శ్రీ చవన్ పేర్కొన్నారు.

శాశ్వతంగా కాల్పుల విరమణను సాధించడానికిగల అవకాశాలను పరిశీలిస్తున్న సమితి సైనిక పరిశీలకులు పరిశీలిస్తూనే తాత్కాలికంగా నిన్న ఉదయం 6—30 నుండి 12 గంటల వరకు కాల్పుల విరమణను సాధించి, ఆ ప్రాంతాన్ని పర్యటించి వచ్చారని శ్రీ చవన్ పేర్కొన్నారు. నిన్న రాత్రి 2—45 గంటలకు వారు భారత సైనికుల ప్రత్యక్షంగా అక్కడ మళ్లీ ఒక గ్రెనేడ్ విసిరారనీ, ఆ తర్వాత 15 నిమిషాలకు కాల్పులు ప్రారంభించారని నిన్న ఉదయం మూడు గంటల సేపు కాల్పులు సాగించారని కూడా రక్షణమంత్రి అన్నారు.

శ్రీ వై. బి. చవన్ 51వ జన్మదినం

న్యూఢిల్లీ, మార్చి 12:— రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ నేడు తమ 51 వ జన్మదినోత్సవాన్ని అత్యంతనిరాడంబరంగా జరుపుకున్నారు. మంత్రివర్గ సహచరులు, పార్లమెంటు సభ్యులు ఆయన నభినందించి తెలిపారు.

విద్యావిధానాల సమీక్షకు నిపుణుల సంఘం ఏర్పాటు

—: x :—

లోకసభలో విద్యామంత్రి శ్రీ చాగ్లా ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 12:—

దేశంలో ప్రస్తుతం అమలులో వున్న విద్యావిధానాలను గురించి సమగ్ర సమీక్ష జరపడానికి, జాతీయజీవన వ్యవస్థలో దాని పాత్రను పునర్నిర్వచించడానికి ఒక నిపుణుల పరిశీలకసంఘాన్ని నెలకొల్ప నిర్ణయించినట్లు విద్యామంత్రి శ్రీ యం. సి. చాగ్లా నేడు లోకసభలో వెల్లడించారు.

1964—65 సంవత్సరం విద్యా మంత్రిత్వ శాఖ పద్దులపై లోకసభలో జరిగిన చర్చను ముగిస్తూ విద్యామంత్రి ఈ విషయాన్ని వెల్లడించారు.

విదేశాలలోని కొద్దిమంది విద్యావేత్తలతో రూపొందించబడే ఈ నిపుణుల పరిశీలక సంఘం ప్రస్తుత, భవిష్యత్ విద్యావిధానాల పరిస్థితులను చిత్రిస్తుంది. మంత్రి ఈ ప్రకటన చేయగానే సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

"మనం వాస్తవమైన పురోభివృద్ధిని సాధించదలచుకుంటే" విద్య కేంద్ర, రాష్ట్రాల సమాన విషయం కావాలని శ్రీ చాగ్లా పునరుద్ఘాటించారు.

ఏ రాష్ట్రమైనా తన విధానాలను నిర్వహించలేని పక్షంలోనే కేంద్రం చేయూత ఇవ్వడంవల్ల రాష్ట్రాల అనుమతి తీసుకోవలసిన అవసరం కావడంలేదని ఆయన చెప్పారు.

అఖిలభారత విద్యా సర్వీసును సృష్టించడం విద్యను వాస్తవంగా ఒక జాతీయ విషయంగా చేయడానికి ఒక ముఖ్యారంభం అని ఆయన అభివర్ణించారు.

ఇటువంటి సర్వీసును నెలకొల్పడానికి ఎక్కువ రాష్ట్రాలు సిద్ధాంతరీత్యా అంగీకరించాయన్న శ్రీ చాగ్లా ప్రకటనకు సభ్యులు హర్షించారు.

వాషింగ్టన్, మార్చి 11:—పాకిస్తాన్‌కు జూన్ నెలలో ఒక జలాంతర్గామిని అరువుగా యిస్తున్నమాట నిజమేనని అమెరికన్ నౌకాశాఖ నేడు ధ్రువపరిచింది.

పరపబాధిత ప్రాంతాలలో రు. 50 లక్షల మేరకు శిస్తు రెమిషన్

—: x :—

కలెక్టర్ల ప్రతిపాదనలను ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలిస్తున్నట్టు రెవిన్యూమంత్రి వివరణ

హైదరాబాద్, మార్చి 12:—

కృష్ణ, గుంటూరు, విశాఖపట్నం జిల్లాలలో వరదబాధితుల సహాయార్థం ఈ సంవత్సరం రు. 21.71 లక్షల మేరకు శిస్తు రెమిషన్ ఇవ్వబడినదని, పశ్చిమగోదావరిలో రు. 17,98 లక్షల మేరకు రెమిషన్ మంజూరుచేసే ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని రెవిన్యూమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి నేడు శాసనసభలో తెలియజేశారు.

1963 లో భారీ వర్షాలకు గురియైన రైతులకు కూడా రెమిషన్ సదుపాయాలు కలిగించబడినవని, ఆ మొత్తం దాదాపు రు. 1.30 లక్షల మేరకు ఉండగలదని, అయితే ఈ మొత్తంలో విశాఖపట్నం జిల్లాకు కేటాయించిన రు. 1.50 లక్షలు చేరలేదని ఆయన అన్నారు.

పట్టాదారులకు నిర్బంధంగా 'ప్యాస్‌బుక్కు' పద్ధతిని ప్రవేశపెట్టి, దానిని సక్రమంగా కాపాడుకునేటట్లు శాసనబద్ధమైన బాధ్యతలను రెవిన్యూ అధికారులపైన, పట్టాదారులపైన ఉంచితే తప్ప దాని లక్ష్యం పరిపూర్ణంగా నెరవేరజాలదని రెవిన్యూబోర్డు స్పష్టం చేసింది.

రెవిన్యూశాఖ పరిపాలనపై రెవిన్యూమంత్రి శ్రీ ఎన్.రామచంద్రారెడ్డి ఒకప్రకటనసమర్పిస్తూ ఈ విషయం పేర్కొన్నారు. ఇందు నిమిత్తమై ప్రభుత్వం త్వరలో శాసనసభలో ఒక బిల్లు ప్రవేశపెట్టనున్నదని కూడా ఆయన తెలియజేశారు.

రెవిన్యూ మంత్రి వ్రాసిన పత్రం నేడు శాసనసభకు సమర్పించబడింది.

ఆదనపు భూమిశిస్తు చట్టాన్ని అమలుపరచడంలో ఉత్పన్నమైన అసంగతాలను గురించి ప్రస్తావిస్తూ, రెవిన్యూ మంత్రి, నీటివనరులను తరగతుల వారీగా నిర్ణయించే విషయమై చీఫ్‌ఇంజనీర్ (ఇరిగేషన్)తోను, రెవిన్యూబోర్డు తొలి సభ్యునితోను ఒక సంఘం ఏర్పాటు చేయబడినదని, వివాదాస్పదమైన అంశాలను ఆ సంఘం పరిశీలించి ఒక నివేదికను అందజేయగలదని వివరించారు.

రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోను కలిపి రు. 5.73 కోట్ల మేరకు శిస్తు బకాయీలు ఉన్నవని, అభివృద్ధి ప్రణాళికలను అమలుపరచడానికై నిధులను కేటాయించే నిమిత్తం ఈ బకాయీలను చాలవరకు వసూలు చేయవలసి ఉన్నదని, అందువల్ల 1964 జనవరి 1 నుంచి బకాయీల వసూళ్ళకు ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి ప్రారంభించినదని మంత్రి తెలిపారు.

(మిగతా 3 వ పేజీలో)

మరి 400 బస్తీలలో బ్యాంకింగ్ సౌకర్యాలు

స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్ ప్రకటన

బొంబాయి, మార్చి 12:— స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా తన శాఖల విస్తరణకు పంచవర్ష పథకాన్ని అమలుజరుపుతున్నది. ఈ పథకం క్రింద బస్తీలలో మరి400 బ్రాంచీలు నెలకొల్పబడతాయని ఆ బ్యాంక్ చైర్మన్ శ్రీ బి. వెంకటప్పయ్య నేడు ఇక్కడ విలేఖరులకు తెలియజేశారు.

గ్రామీణ కేంద్రాలలో వైద్యుడు రెండేళ్లు విధిగా పనిచేయాలి

—: x :—

ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్టు అసెంబ్లీలో ఆరోగ్యమంత్రి ప్రకటన

హైదరాబాదు మార్చి 12:—

వైద్య, ప్రజారోగ్య శాఖ పద్దులకు సంబంధించిన గ్రాంట్లను శాసనసభ నేడు ఆమోదించింది. కోత తీర్మానాలన్నీ మూజువాణీ వోటింగ్‌లో వీగిపోయాయి.

వైద్యశాఖ ప్రణాళికేతర ఖర్చుల నిమిత్తం గ్రాంట్లు రు.7,36,80,600 లు, ప్రజారోగ్య శాఖపద్దు క్రింద గ్రాంట్లు రు.3,03,4,5000లు.

ఈ పద్దులపై జరిగిన చర్చకు ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ ఎస్. ఆర్. వై. శివరామప్రసాద్ సమాధానం చెబుతూ, ఆరోగ్య కేంద్రాలలో వైద్యుల కొరత ఎక్కువగా ఉన్నమాట కాదనడానికి వీలులేని విషయమేనని, అయితే తగినంతమంది వైద్యులు లభించకపోవడంవల్లనే ఆ యా కేంద్రాలలో అవసరమైన సిబ్బందిని నియమించడానికి వీలుపడడం లేదని, సభ్యులు ఈ విషయాన్ని గమనించాలని చెప్పారు.

ప్రతివైద్యుడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అధమం రెండేండ్లపాటు పని చెయ్యాలని ఉత్తర్వులు జారీచేయబడినవని, ఏదైనా ఒక ఆసుపత్రిలో, ఆరోగ్యకేంద్రంలో ఇద్దరు, లేక ముగ్గురు వైద్యులుఉన్నట్లయితే, వారిలో ఒకరిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపాలని ఆదేశించబడిందని ఆరోగ్యమంత్రి వివరించారు.

వైద్యకళాశాలలో విద్యార్థుల అడ్మిషన్ల సంఖ్య హెచ్చిందని, ప్రాణభిక్ష పెట్టే ఔషధాల నిమిత్తం ఖర్చుపెట్టడానికి 15 లక్షల రూపాయలు కేటాయించబడినవని ఆరోగ్యమంత్రి చెప్పారు.

జీపులు కలిగిఉన్న ప్రాథమిక కేంద్రాలకు ఒక్కొక్కదానికి ప్రస్తుతం యిస్తున్న రు. 20 వేల గ్రాంటుకు బదులు రు. 21 వేలు గ్రాంటు యివ్వబడుతుందని, జీపులు లేని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రు. 24 వేలు గ్రాంటు యివ్వబడుతుందని ఆయన అన్నారు.

రాష్ట్రంలో శిశుజననాలస్థాయి చాలవరకు తగ్గిందని, జాతీయ స్థాయిలో (2 శాతం) పోల్చిచూసినట్లయితే పెరుగుదల 1.58 శాతంవరకు మాత్రమే ఉన్నదని మంత్రి అన్నారు.

కుటుంబ నియంత్రణం

కుటుంబ నియంత్రణాన్ని ఆచరణలో పెట్టడానికి డబ్బు రూపేణా ప్రోత్సాహం కలిగించాలన్న ప్రతిపాదనకు మంత్రి వ్యతిరేకత ప్రకటించారు. దీనివల్ల మధ్య దళారీలు కొందరు తయారై డబ్బు కాజేసే ప్రమాదం ఉన్నదని ఆయన అన్నారు. సంతానవిరోధానికి శస్త్రచికిత్స చేయించుకున్నట్లయితే డబ్బు లభిస్తుందని ప్రజలలో ప్రచారం చేసి, తద్వారా వచ్చే డబ్బులో ఈ దళారీలు ఎక్కువభాగం స్వాహా చేయవచ్చునని ఆయన అన్నారు. దీనికి బదులు కుటుంబ నియంత్రణం పట్ల ఆసక్తిగల వారికి అవసరమైన పరికరాలు కలుగజేయడం ఉత్తమమని ఆరోగ్య మంత్రి అన్నారు.

(మిగతా 4 వ పేజీలో)

భద్రతాసంఘంలో కాశ్మీరుపై తిరిగి చర్చకు నిర్ణయం

మార్చి 17 వ తేదీన సమావేశం జరుగగలదని అధికార ప్రకటన

మిత్రరాజ్యసమితి, మార్చి 12:—

పాకిస్తాన్ అభ్యర్థనను పురస్కరించుకొని కాశ్మీర్ సమస్యపై భద్రతాసంఘం వచ్చే మంగళవారంనాడు తిరిగి చర్చ ప్రారంభించగలదని అధికారరీత్యా నిన్నరాత్రి ఇక్కడ ప్రకటించారు.

కాశ్మీర్‌సమస్యపై భద్రతాసంఘం గతనెల 17 వ తేదీన ఎట్టినిర్ణయంగైకొన కుండానే చర్చ వాయిదావేసిన విషయం పాఠకులకువిదితమే.

ఈ సమస్యపై చర్చజరపడానికి భద్రతాసంఘం తిరిగి సమావేశం కావాలని పాకిస్తాన్ గతవారం విజ్ఞప్తి చేసింది. భారతప్రభుత్వం ఈ ప్రతిపాదనకు అనుమతి ప్రకటించింది.

భద్రతా సంఘానికి ఈనెల అధ్యక్షుడైన కొమింటాంగ్ చైనా ప్రతినిధి శ్రీ లియూ చియే సభ్యదేశాల ప్రతినిధులతో సమాలోచనలు జరిపిన అనంతరం వచ్చే మంగళవారంనాడు సమావేశం జరపడానికి ముహూర్తం నిర్ణయించారు.

భద్రతా సంఘాన్ని తిరిగి ఇప్పుడు సమావేశపర్చడానికి సోవియట్ యూనియన్, చెకోస్లోవేకియా దేశాలు వ్యతిరేకత ప్రకటించగా, బ్రిటన్, అమెరికా అదితర పశ్చిమ దేశాలు పాకిస్తాన్ అభ్యర్థనను బలపర్చినట్లు తెలుస్తున్నది.

శాసనసభలో మంత్రికి బదులుస్పీకర్ సమాధానం

హైదరాబాద్, మార్చి 12:— సభ్యులు సూచించిన ప్రతిపాదనకు, దాన్నిసంబంధించి పరిశీలిస్తామనే సమాధానం ఎప్పుడయిందని స్పీకరు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు శాసనసభలో అన్నారు.

శ్రీ శివరామప్రసాద్ సమాధానం ముగిసిన పిదప శ్రీ పి. రాజగోపాలనాయుడు (స్వతంత్ర) మాట్లాడుతూ విద్యార్థులు ఆస్పత్రిలో సగంమంది డాక్టర్లు అదేపనిగా గైరుహాజరవుతున్నారన్నారు.

ఇంతలో స్పీకరు కల్పించుకొని ఈ విషయం గురించి పరిశీలించగలమనిచెప్పి మంత్రి ఎట్టి హామీ ఇవ్వలేదని, ... మంత్రికి బదులు తానే సమాధానమిస్తున్నానని అన్నారు.

(స్థలాభావం వల్ల)

ఆంధ్రప్రభ

తెలుగు ఉగాది సంచిక

మామూలుగా ప్రతి ఆదివారం వెలువడు కళా, సాహిత్య విజ్ఞాన వేదికా అనుబంధముతో కలిపి, ఆంధ్రప్రభ తెలుగు దినపత్రిక 15-3-64 తేదీన 16 పేజీలతో వెలువడును.

కాపీ వెల 15 న. పై.

మేనేజరు.

అత్యుత్తమ మైనది...

జ్యోతి యూనిటిక్ పంపు! ఏ విధంగా చైనా పరిశోధించి చూచినా విద్యుత్ మైదానాలలో శ్రేష్ఠం-కార్యాచరణలో విశిష్టత మరియు విద్యుచ్ఛక్తి బిల్లులో అధిక ఆదాయం!

సైజు: 1" x 1" నుండి 8" x 6" వరకు. ... 38,000 ...

210 ...



Quality is our Creed

జ్యోతి లిమిటెడ్

బరోడా-3

JY-863-TL EVEREST

బ్రాంచి: 60 ఎ. రాష్ట్రపతి రోడ్డు, కింగ్స్‌వే, సికింద్రాబాద్, ఫో: 74605.

డిస్ట్రిబ్యూటర్లు: మెస్సర్స్. ఇండియన్ కమర్షియల్ కంపెనీ. (ప్రైవేట్) లిమిటెడ్, జీన్‌వాలా బిల్డింగు, మహాత్మాగాంధీరోడ్డు, సికింద్రాబాద్, ఫో: 73774.

వట్టివేరు చాపలు

వేసవిలో ఉపయోగించుడు.
అన్ని షాపులలోను దొరుకును.
పెనుపోతుల సూర్యనారాయణరావు,
సామర్లకోట.



తిరుమల - తిరుపతి దేవస్థానములు

అమ్మకపు ప్రకటన

తిరుమల తిరుపతి దేవస్థానములవారికి చెందిన ధార్మిక భుక్తములో ఉన్నట్టి అనంతపురం జిల్లా హిందూపురంతాలూకా గొండ్లదిన్నె గ్రామంలోని ఎ. 481—65 సెంట్లు మెరక భూములున్ను, ఆ సమీపపు గ్రామమైన చాగలూరు గ్రామంలోని ఎ. 2—11 సెంట్లు పల్లపు భూములున్ను, గొండ్లదిన్నె గ్రామంలో 1964 మార్చి 28 ఉ. 11 గం. మొదలు అవసరమైనచో తదుపరి దినములలో ప్రతిదినము ఉ. 11 గం. మొదలు అనుకూలమైన లాట్లలో యావత్తు భూములు అమ్ముడగువరకు ఇందునిమిత్తము వినియోగింపబడిన ఈ దేవస్థానములవారి ఆఫీసరుచే బహిరంగ వేలంలో అమ్మబడును. పాట పెట్ట దలచినవారు అమ్మకపు ఆఫీసరువద్ద ధరావతు సొమ్ము డిపాజిటు రు. 250— (రెండువందల ఏబది రూపాయలు మాత్రమే) చెల్లించవలెను. అమ్మకము ఇందుకు సంబంధించిన అధికారిచే ఖాయపరచబడుటకు లోబడియుండును. ఎగ్జిక్యూటివు ఆఫీసరు అన్నిటికన్న పెద్దమొత్తపు పాటను గాని, ఏ ఇతర పాటనుగాని ఎట్టి కారణమునూ తెల్పకయే నిరాకరించవచ్చును. అత్యధిక మొత్తపు పాటదారు ధరావత్తు సొమ్ము డిపాజిటుకు తోడు పాట ఖాయపరచబడిన వెంటనే పాటమొత్తమున సగము చెల్లించవలెను. సేల్ డీడ్ ఎగ్జిక్యూషన్ కొరకు స్టాంపు పేపర్ల ఖరీదును రిజిస్ట్రేషన్ చార్జీలను అమ్మకపు కొనుగోలుదారు భరించవలెను. అమ్మకపు ఇతర నిబంధనలు వేలం సమయమున ప్రకటింపబడును. పైన తెల్పబడిన ధరావతుసొమ్ము డిపాజిటును పెంచుటకు లేక తగ్గించుటకు సేల్ ఆఫీసర్ హక్కు కలిగియుండురు. అమ్మబడు లాట్ల వివరములు ఎగ్జిక్యూటివు ఆఫీసర్‌గారివద్ద రిక్విజిషన్‌మీద పొందవచ్చును.

తిరుపతి — వి. వరసింగరావు,
—3—64 ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.
తి. తి. దేవస్థానములు.

విశాఖపట్నం రేవు అభివృద్ధి అవకాశాలు

శ్రీ వెంకటేశ్వరన్ ప్రకటన

విశాఖపట్నం, మార్చి 12:— భారతదేశంలోని రేవులు 1970 వ సంవత్సరం నాటికి, 70 నుంచి 75 మిలియన్ టన్నుల బరువుగల వస్తువులను రవాణా చేయవలసి వుంటుందని, అందువలన మనదేశంలోని రేవుల అభివృద్ధి కార్యక్రమం కొనసాగిస్తూనే వుండాలని, కేంద్ర ప్రభుత్వం రేవుల అభివృద్ధిశాఖ సలహాదారు, శ్రీ పి. ఎ. వెంకటేశ్వరన్ ఇక్కడ వక్కాణించారు. ఇక్కడ నిన్న రాత్రి జరిగిన రోటరీక్లబ్ సమావేశంలో ఆయన ప్రసంగించారు.

విశాఖపట్నం రేవువద్ద 'మెకానికల్ లోడింగ్ ప్లాంటు' ఏర్పాటు జరిగిన తరువాత, ఆరేవుకు ఆరుమిలియన్ల టన్నుల ఇనుపఖనిజంతో సహా పదిమిలియన్ టన్నుల బరువుగల వస్తువులను రవాణాచేసే శక్తి లభించగలదని, ఇటువంటి 'మెకానికల్ లోడింగ్ ప్లాంటు' ను నిర్మించడం ఇదే ప్రథమమనీ శ్రీ వెంకటేశ్వరన్ పేర్కొన్నారు. మార్మగోవా రేవులో కూడా ఇటువంటి ప్లాంటునెలకొల్పబడగలదనికూడా ఆయనచెప్పారు.

ప్రస్తుతం విశాఖపట్నంలో వున్న జర్మన్ ప్రతినిధివర్గంవారి సహకారానికి ఆయన కృతజ్ఞత చెప్పారు.

మార్మగోవాలో స్థాపింపనున్న ప్లాంటుకు జపానువారే పెట్టుబడి పెట్టారని, 'లోడు' చేయబడే ప్రతి టన్ను ఖనిజానికి ఒక రూపాయి వారు తీసుకుంటారని, అందువలన 'ప్లాంటు' ఖరీదు వారికి గిట్టుబాటు కాగలదని ఆయన వివరించారు.

మనదేశంలో లభ్యమయ్యే ఇనుప ఖనిజానికి మంచి అమ్మకం సాధించి పెట్టగలమని జపాను వారు హామీ యిచ్చారనికూడా శ్రీ వెంకటేశ్వరన్ అన్నారు.

సమావేశానికి జపాన్ ప్రతినిధివర్గ సభ్యులు శ్రీ మసుమూ కురాటా, శ్రీ అనుసాటోమియాకే, శ్రీ ఎస్. ఇషికావా హాజరయినారు. విశాఖపట్నం పోర్టు ట్రస్టు చైర్మన్ శ్రీ సి. ఆర్. రెడ్డి, పోర్టు అధికారులు కూడా పాల్గొన్నారు.

నదీముఖాలు రేవుల నిర్మాణానికి అనువైన ప్రదేశాలు కావని అందువల్ల మొదట 'మహానంది' ముఖద్వారంలో నిర్మించదలచిన రేవును, కొందరు విదేశీనిపుణుల సూచనపై నదికి దక్షిణ భాగంలో నిర్మించడం జరుగుతున్నదని ఆయన అన్నారు. మంగుళూరు రేవు నేత్రావతి నది ఉత్తరభాగంలో నిర్మింపబడుతుందనికూడా ఆయన చెప్పారు.

భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత ఏర్పడిన 'మధ్యరకం రేవులఅభివృద్ధిసంఘం, సిఫారసులపై, ప్రభుత్వం టూటికోరన్, మంగుళూర్లు, పోర్బందర్, పారదీప్ రేవులను పెద్ద రేవులుగా మార్చే పథకాన్ని చేపట్టింది. ఇందులో మొదటి రెండు రేవులు కోటిరూపాయలఖర్చుతో ఈ సంవత్సరమే అభివృద్ధి చేయబడుతున్నాయి.

(మిగతా 4 వ కాలంలో)

శ్రీ శోభకృతనామసంవత్సరం
ఫాల్గుణ బహుళ చతుర్దశి
1964 మార్చి 13, శుక్రవారం
బహుళ చతుర్దశి: ఉ. 8—46 వరకు
శతభిషం ప. 1—41 వరకు
వర్జ్యం: రా. 8—3 నుంచి 9—38 వరకు

విలయంవెంటనే సృష్టి

ఒక గొప్ప విలయం నీవు చూడవలసివచ్చినప్పుడు ఒక గొప్ప సృష్టి ప్రారంభం కానున్నదనేదికూడా తెలుసుకో. విలయం అతిఘోరంగా వుండి, నీ మనస్సుకు చాలా బాధ కలిగించవచ్చు. కాని, దాని వెన్వెంటనే ఉదాత్తమైన సృష్టి జరుగగలదనే నిశ్చయంద్వారా ఆ బాధకు ఉపశమనం కల్గించు. ఈశ్వరు డుండేది అంతర్వాణిలోనే కాదు—సుడిగాలిలో, అగ్నిజ్వాలల్లోకూడా ఉన్నాడు. — శ్రీ అరవిందు.

ఆంధ్రప్రభ

1964 మార్చి 13, శుక్రవారం

ప్రాజెక్టుల నిర్మాణం

నాగార్జునసాగరంవంటి జాతీయ ప్రాధాన్యంగల ప్రాజెక్టులనిర్వహణను కేంద్రప్రభుత్వం చతుర్థ పంచవర్ష ప్రణాళికకాలంలో చేపటవచ్చునన్న ఆశాభావాన్ని రాష్ట్రీ ఇరిగేషన్, విద్యుచ్ఛక్తిశాఖల మంత్రి శ్రీ ఏ.సి. సుబ్బారెడ్డిగారు అసెంబ్లీలో జరిగిన చర్చ సందర్భంలో వెలిబుచ్చారు. కాని ఇది కేంద్రప్రభుత్వం ఆలోచనలో ఉన్నవిషయం. అప్పటికి దాని నిర్ణయం ఎటు మొగ్గుతుందో చెప్పలేము.

ఆ నిర్ణయం జరిగేలోపున, కపీసం మరొకసదుపాయం కల్పించవలసిందని రాష్ట్రప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. నాగార్జున సాగరం ప్రాజెక్టుకుగాను కేంద్రం ఇస్తూవున్న ఋణాలపై వడ్డీ బోలెడు రాష్ట్రప్రభుత్వం చెల్లించవలసివస్తున్నది. ఇలా చెల్లించిన వడ్డీ ముదరాఇప్పిస్తే తన కెంతో సహాయకారిగా వుండగలదని రాష్ట్రప్రభుత్వం ఆశ. కాని, కేంద్రప్రభుత్వం ఈ విషయాన్నికూడా ఇంకా ఆలోచనలోనే పడవేసి ఆపేపెటింది. ఎప్పటికి తేలుస్తుందో తెలియదు.

1966 జూన్ నాటికి నాగార్జునసాగరం ప్రాజెక్టుకింద రెండున్నర లక్షల యెకరాల భూమి సాగులోకి రాగలదని శ్రీ రెడ్డిగారు తెలియజేశారు. రు. 90 కోట్లు పెట్టుబడి పూర్తిఅయిన నాటికి 9 లక్షల ఎకరాలు సాగులోకి రాగలదని లోగడ అంచనా వేయబడిందనీ, ఇప్పటివరకూ వెచ్చించిన పెట్టుబడి రు. 72 కోట్లేననీ అన్నారాయన. ఏమైనప్పటికీ, ప్రాజెక్టు ఆయకట్టు క్రింద క్రొత్తభూమిని సాగుకు తెచ్చే కార్యక్రమం ఇంకా చురుకుగా సాగవలసివుంటుందనేది తేటతెల్లమే.

పోచంపాడు ప్రాజెక్టు విషయమై ప్లానింగ్‌కమిషన్ వైఖరి విజంగా ఆయోమయంగానే ఉంది. ఈ ప్రాజెక్టుకు కావలసిన నీరు 100 శతకోటిఘనపుటడుగులు. ప్రాజెక్టు [illegible] గోదావరిలో ఇతర రాష్ట్రాలవారు తమకు కావలసిననీరు వాడుకున్నప్పటికీ పోచంపాడుకు అవసరమైన నీరు మిగలనే మిగులుతుంది. అటి సందర్భంలో ప్రాజెక్టు కాల్వల వెడల్పుతగ్గించవలసిందనీ, పైగ్లా తరహాకూడా మార్చవలసిందనీ కోరడం ఆశ్చర్యకరమే. రాష్ట్రప్రభుత్వం ఈ విషయంలో గట్టిప్రయత్నం చేసి, ప్రాజెక్టు ఏవిధంగానూ సంకోచం పొందకుండేటటు జాగరూకత వహించడం అవసరం.

శ్రీశైలం ప్రాజెక్టుకూడా ఇటువంటి అంతరాయమే ఏదో వాటిల్లే సూచన శ్రీ సుబ్బారెడ్డిగారి ప్రసంగంలో ధ్వనించింది. ప్రాజెక్టు ఎత్తుతగ్గింపడానికి సుతరాము అంగీకరించబోమనిగట్టిగా హామీ ఇచ్చారు. ప్రాజెక్టులు అనుకున్నవి అనుకున్నట్టుగా నిర్మాణం కావడానికి రాష్ట్రీ ప్రభుత్వం అడుగడుగునా పోరాడవలసి వచ్చేటట్టే తోస్తున్నది. అయితే, ఈ పోరాటం కొనసాగించడంలో శ్రీ సుబ్బారెడ్డిగారు ఎంతమాత్రం వెనుకంజ వెయ్యరనే విశ్వసించవచ్చు.

రాష్ట్రంలోని 180 మెగావాట్ల విద్యుచ్ఛక్తి కొరతను కూడదీసుకోడానికై చతుర్థప్రణాళికలోని ప్రాజెక్టులను కొన్నిటిని తృతీయ ప్రణాళికలోనేప్రారంభించడానికి చేస్తున్న ప్రయత్నాలను గురించి ప్రస్తావించబడింది. విద్యుచ్ఛక్తి కొరత మన రాష్ట్రానికి ఎంత త్వరగా తీర్చగలిగితే అంత మంచిదనేసంగతి ఎల్లరికీ తెలిసిందే. అయితే, గ్రామసీమల వ్యావసాయిక, పారిశ్రామికాభివృద్ధికై విద్యుచ్ఛక్తి సరఫరా పథకాల విస్తరణకు ప్రాధాన్యమిచ్చేటప్పుడు. అలా సరఫరా అయిన విద్యుచ్ఛక్తి చక్కగా వినియోగానికి వచ్చేటట్టు చెయ్యడం కూడా అవసరం. ప్రస్తుతం ఇది సరిగా వినియోగపడడం లేదు.

ఆలమూరులో ఇటీవల సంభవించిన గోదావరివంతెన ప్రమాదాన్ని గురించి క్రొత్తవివరాలేవీ శ్రీ సుబ్బారెడ్డిగారు చెప్పలేకపోయారు. శ్రీ జి. ఏ. నరసింహారావుగారి అధ్యక్షతను ఒకకమిటీ నియుక్తమై దీనిని విచారించగలదని తెలియజేయబడింది. ప్రమాదానికి కారణాలు విపులంగా త్వరలో నిర్ధారణై భవిష్యత్తులో తిరిగి అట్టివి జరుగకుండా కట్టుదిట్టాలను రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధవహించి చేయగలుగుతుందని ఆశిస్తున్నాము.

రాష్ట్ర ప్రభుత్వాల పాఠ్యగ్రంథ ప్రచురణ విధానం వైఫల్యం

లోకసభలో విద్యాశాఖ పద్దుపై చర్చ సందర్భంలో ఆరోపణ

న్యూఢిల్లీ, మార్చి 11:— నేడు లోకసభలో విద్యాశాఖ పద్దులపై జరిగిన అసమగ్ర బడ్జెట్ చర్చలో రెండు అంశాలు స్పష్టమైనవి. విద్యను ఉభయాధికార విషయంగా (రాష్ట్రము, కేంద్రము) చేయాలని చాలమంది కోరడం మొదటిది. నూతన విద్యామంత్రి శ్రీ చాగ్లా దేశీయ విద్యావిధానానికి యితోధిక నిర్దిష్టలక్ష్యం, పరమార్థాలను ప్రసాదించాలని మరికొంత మంది సభ్యులు కోరడం రెండవది.

స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ ఎం. ఆర్. మసాని పాఠ్యపుస్తక ప్రచురణను ప్రభుత్వం చేపట్టడాన్ని నిశితంగా విమర్శించి, ఆ ప్రచురణలోని అవకతవకలను, అందువల్ల విద్యార్థులుపడే కష్టనష్టాలను వెల్లడి పేర్కొన్నారు. శ్రీ మసాని తమ ప్రసంగంలో యింకా యిలా అన్నారు:

''పాఠ్యపుస్తక ప్రచురణను ప్రభుత్వం గుత్తకొనడం చాలా ఘోరం. ప్రభుత్వంచే ప్రకటింపబడిన పాఠ్యపుస్తకాలలో గోచరించే ప్రమాణ పతనం చూస్తుంటే ప్రజలకు భయం కరవైన క్రొత్త సమస్య ఎదురవుతోంది. 1957 నుండి చాలా రాష్ట్ర ప్రభుత్వాలు పుస్తకాల ప్రచురణను చేపట్టినవి. అందువల్ల విద్యార్థుల సర్వతోముఖ బుద్ధివికాసం కుంటుపడే ప్రమాదం ఏర్పడుతుండగా, యీ మధ్యకాలంలోని మన అనుభవం ప్రభుత్వం యిందులో పూర్తిగా విఫలమైందని అసందిగ్ధంగా తెలియచేస్తోంది. ప్రభుత్వం ప్రచురించే పుస్తకాలన్నీ చాలవరకు నాసిరకం. పుస్తకం ఖరీదుమాత్రం చాల యెక్కువ. ఇంతాచేస్తే అవి విద్యార్థులకు సకాలంలో అందడమనేది చాలా అరుదు. రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించిన పాఠ్యపుస్తకాలు దొరకడంలేదని ఏటా ఒకపెద్ద గోల. నకిలీ, దొంగ పాఠ్య గ్రంథాలు ప్రచురణ దేశవ్యాప్తమైన అరిష్టంగా తయారైంది. పాఠ్యగ్రంథ ప్రచురణను ప్రభుత్వం చేపట్టడం వల్లనే యీ దౌర్భాగ్యదశ దాపురించింది. పాఠ్యపుస్తక ప్రచురణలో ప్రభుత్వ గుత్త విధానం అంతం కావాలి. పాఠ్యపుస్తకాలను ప్రచురించాలని ప్రభుత్వానికి నిజంగా అంత మోజేవుంటే ప్రైవేటు పుస్తక ప్రచురణ కర్తలతో పాటు పోటీగా ప్రచురించి, అందులోని కష్టసుఖాలను లాభనష్టాలకు చవిచూడవచ్చును.''

కేరళ కమ్యూనిస్టు ప్రతినిధి శ్రీ పి. కె. వాసుదేవన్ విద్యామంత్రిని అభినందిస్తూ యిలా అన్నారు. గత పదిహేనుఏళ్ళలోనూ విద్యా రంగంలో తలా తోకాలేని మార్పులు, చేర్పులూ ఎన్నో జరిగినవి. విద్యామంత్రిత్వశాఖ యీ పరిణామాలన్నిటినీ నిస్సహాయంగా గుడ్లప్పగించి చూస్తూ ఉండడంతప్ప వేరేమీ చేయలేకపోయింది. అట్టి శాఖకు మంత్రిత్వ బాధ్యతలను వహిస్తున్నానని శ్రీ చాగ్లా గుర్తుంచుకోవాలి. చదువుయొక్క బహిరంతర కార్యకలాపాలన్నీ జాతీయ ధ్యేయంగా పెట్టుకున్న సోషలిస్టు సమసమాజ నిర్మాణానికి అనుగుణంగా, అనుకూలంగా ఉండాలి. నేటికీ మన విద్యారంగాన్ని ఇక్ష్వాకులనాటి అభిప్రాయాలు, సిద్ధాంతాలు నిరంకుశంగా పరిపాలిస్తున్నాయి. మనం వాటికి స్వస్తి చెప్పాలిసిన తరుణం ఆసన్నమైంది. ఈనాడు ప్రపంచకంలో ఏం జరుగుతోందో తెలియని పురాణ పురుషులకు నేటి సమాజంలో స్థానంలేదు. వారికీ, వారి అభిప్రాయాలకూ కాలదోషం పట్టింది.

కళాశాలలను కేటాయించడంలో సైతం రాజకీయాలు పనిచేయడం శోచనీయం. విద్యాబోధనకు సాధనగా మనం ఉపయోగించే భాషకూ, నేటి విద్యాప్రమాణ ప్రమాణ పతనానికి దగ్గర సంబంధం వుంది. పాఠశాలలన్నిటిలోనూ ప్రాంతీయ భాషలే బోధనాభాషలుగా వున్నా, కళాశాలలలో మాత్రం యింకా యీ మార్పు స్ఫుటంగా గోచరించడంలేదు. ఇంకా చాల రాష్ట్రాలు 12 ఏళ్ల ఉన్నత పాఠశాల ప్రణాళికనూ, 3 ఏళ్ల డిగ్రీ తరగతులను అమలు చేయకపోవడం చాలా శోచనీయం. 6—14 మధ్యవయస్సువారి అందరికీ నిర్బంధ విద్యా విధానాన్ని అమలుచేయడంలో పని చురుకుగా సాగడంలేదు. కార్మికులకోసం సాయం కళాశాలలను విస్తరింపచేసి, వారికి ఇతోధిక విద్యాభ్యసన అవకాశాలను కల్పించాలి.

గత కొంతియేళ్లుగా రాష్ట్ర బడ్జెటులు విద్యాశాఖ కొరకు తక్కువసొమ్ము కేటాయించడం పట్ల బీహారు కాంగ్రెసు సభ్యుడు శ్రీ సిద్దేశ్వర ప్రసాద్ తమ విచారాన్ని వెలిబుచ్చారు. ''విద్యను కేంద్ర విషయంగా చేయాలి. శ్రీదా రాధాకృష్ణన్ కమిషన్ సూచించినట్లు కనీసం ఉభయాధికార విషయంగావన్నా చేయడం చాలా అవసరం. హిందీ వ్యాప్తి విషయంలో అనుకూల బాధ్యతను గుర్తెరిగి విద్యామంత్రిత్వ శాఖ మెలగాలి. సాంకేతిక, వైద్య విద్యలపై కూడ అధికారం కలిగి వుండేవిధంగా యూనివర్సిటీ గ్రాంట్సు కమిషనును పునర్నిర్మించాలి. యు. జి. సి. నమూనాలో సెకండరీ విద్యకు సైతం ఒక సంఘాన్ని నియమించాలి. ఉపాధ్యాయుల స్థితిగతులను మెరుగు పరచాలి. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయునికి కనీసం రూ. 100, కళాశాల ఉపాధ్యాయునికి కనీసం రూ. 300 నెలసరి జీతం ఉండాలి'' అని శ్రీ సిద్దేశ్వర ప్రసాద్ సూచించారు.

మద్రాసు కాంగ్రెసు సభ్యుడు శ్రీ పి. ముత్తయ్య మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో నైనా రాష్ట్ర ప్రభుత్వాలన్నీ ఉచిత నిర్బంధ విద్యావిధానం అమలుపరచక పోవడం చాలా శోచనీయమన్నారు. కేంద్రం విద్యకు కేటాయించే మొత్తాలు చాల తక్కువనీ, దేశంలోనుండి అవిద్యను తుడిచి పెట్టడానికి కావలసిన సొమ్మును పుష్కలంగా కేంద్రం మంజూరు చేయాలని కూడా ఆయన అన్నారు. విద్యాబోధనలో నైతిక, ఆధ్యాత్మిక దృక్పథాలకు ప్రాధాన్యం యివ్వాలని కూడా ఆయన సూచించారు. శ్రీప్రకాశ కమిటీ నివేదిక అమలుపరచవలసిందని ఆయన కోరారు.

నేటి మన విద్యావిధానానికి ఒక గమ్యమనీ. పురుషార్థమూ అంటూ కనపడటంలేదనీ, మొత్తం విధానాన్ని పూర్తిగా క్షాళనచేసి సరియైన దారిలో పెట్టాలని ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు సభ్యుడు శ్రీ మహాదేవ ప్రసాద్ అన్నారు.

ప్రభుత్వ వ్యవహారాలలో హిందీని ఉపయోగించవలసిన అవసరాన్ని క్రొత్త విద్యామంత్రి తోటి మంత్రులకు నొక్కి చెప్పాలని అనుకుంటున్నట్లు రాజస్థాన్ స్వతంత్ర సభ్యుడు శ్రీ కాశీరామ్‌గుప్తా అన్నారు.

విద్య కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమిష్టి బాధ్యతలో ఉండాలనే వాదాన్ని శ్రీ చంద్రభాన్ సింగ్ (మధ్యప్రదేశ్ కాంగ్రెసు) బలపరిచారు.

విద్యాసంఘసమావేశాలలో తరుచువిందుపిన్నదాలతో కాలక్షేపం జరగటం తన అనుభవమనీ, అవి నికరంగాచేసే పని చాల తక్కువనీ, మరి అయిదారేళ్లలో 'బేసిక్ విద్య' కాంగ్రెస్లోలో లీనమైపోగలదని పంజాబు జనసంఘ సభ్యుడు శ్రీ యుధ్‌వీర్‌సింగ్ చౌదరి అన్నారు.

శ్రీ ఎం. సి. చాగ్లా తన విద్యా విధానాలలో పరిపాలనా రంగంలో నూతన చైతన్యాన్ని, ఎన్నో ఉత్సాహాన్ని, రేకెత్తించగలరని శ్రీ అమర్‌నాథ్ విద్యాలంకార్ (పంజాబు — కాంగ్రెసు) ఆశించారు. పాఠ్యగ్రంథ ప్రచురణలో ప్రభుత్వం జోక్యం కలిగించుకోవడం వల్ల ఎన్నో అనర్థాలు కలిగినవని శ్రీ మసాని చేసిన ఆరోపణను శ్రీ విద్యాలంకార్ ఖండించారు.

విద్యాలయాల్లో ఆటపాటలకు కూడ తగిన స్థానం ఉండాలని (మైసూరు కాంగ్రెసు సభ్యుడు) శ్రీ జోకిమ్ ఆల్వా అన్నారు.

తృతీయ ప్రణాళికాంతానికి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల జీతాలను పెంచాలని అస్సాం కాంగ్రెసు సభ్యురాలు శ్రీమతి జ్యోత్స్నచంద్ర అన్నారు.

విద్యాశాఖపై చర్చ తిరిగి రేపు జరగగలదు.

కంబోడియా తాటస్థ్యంపై నాలుగురాజ్యాల సమావేశం ప్రతిపాదన ఉపసంహరణ

—ప్రిన్స్ సిహనౌక్ ప్రకటన

వాషింగ్టన్, మార్చి 12 :— కంబోడియా తాటస్థ్యాన్ని గురించి చర్చించేనిమిత్తం అమెరికా, థాయలాండ్, దక్షిణవియత్నామ్, కంబోడియాలతో నాలు రాజ్యాల సమావేశం జరగాలని లోగడ తాను చేసిన ప్రతిపాదనను ఉపసంహరించుకుంటున్నట్టు ప్రిన్స్ సిహనౌక్ నిన్న ప్రకటించారు.

ఈ ప్రతిపాదనను, అమెరికా, దాని ఉపగ్రహ రాజ్యాలు అంగీకరించడంలోని అంతర్యం తమకు అవగతమయిందని, ఇదేసమస్యపై జెనీవాలో 14 రాజ్యాల సమావేశం జరిగే అవకాశాన్ని నిరర్థకంగా వాయిదా వేయించడానికి ఇదికేవలం ఒక ఎత్తుగడతప్ప మరేమీకాదని ప్రిన్స్ సిహనౌక్ అన్నారు.

ఎ. ఎఫ్. పి. వార్తాసంస్థకు చేసిన ప్రకటనలో ప్రిన్స్ సిహనౌక్ ఇలా అన్నారు:

''నాల్గురాజ్యాల సమావేశానికి లోగడ మేము చేసిన ప్రతిపాదనను ఉపసంహరించుకుంటున్నాము. దక్షిణవియత్నామ్ ఆవలిభాగంతోను, లావోస్‌తోను ఇప్పుడు వ్యవహారం సాగించాలని నిశ్చయించుకొన్నాము. థాయ్‌లాండ్‌కు సంబంధించినంతవరకు మా పరిహద్దుల విషయంలో లోగడ జరిగిన అంతర్జాతీయ ఒప్పందాలు, నిర్ణయాలు ఇంకాఇప్పటికీ అమలులో ఉన్నవనే భావిస్తున్నాము.''

కంబోడియా పరిహద్దులవిషయంపై ఉత్తరవియత్నామ్ ప్రభుత్వంతో సంప్రతింపులు జరపడానికి, ఉభయదేశాలమధ్య నిర్యుద్ధ సంధి కుదుర్చుకొనడానికి త్వరలోనే కంబోడియా నుంచి ఒక ప్రతినిధివర్గం హనోయికి వెళ్లగలదని ప్రిన్స్ సిహనౌక్ అన్నారు.

ఈ సంప్రతింపులు విజయవంతమైనట్లయితే ఉత్తరవియత్నామ్‌ను తన ప్రభుత్వం గుర్తించి వెంటనే దౌత్యసంబంధాలు ఏర్పరచుకొంగలదని ఆయన ప్రకటించారు.

ఉత్తరవియత్నామ్ ప్రభుత్వంతో సత్సంబంధాలు నెలకొల్పు కొనడానికి సంబంధించిన కృషి విజయవంతమైన తర్వాత లావోస్‌లో పాథెట్ లావోదళాల అధీనంక్రిందనున్న ప్రాంతానికివెళ్లి కమ్యూనిస్టు అనుకూలనాయకుడైన ప్రిన్స్ సుఫానవాంగ్‌తో పెద్దమనిషి ఒప్పందం కుదుర్చుకొనడానికి ప్రయత్నిస్తామని ఆయన అన్నారు.

బ్రిటిష్, అమెరికన్ ఎంబసీలపై విద్యార్థుల దాడి వివరాలు

నాంపెన్, మార్చి 12:— కంబోడియా రాజధానిలో నిన్న వేలాదివిద్యార్థులు బ్రిటిష్, అమెరికన్ దౌత్యకార్యాలయాలపై జరిపిన దాడిలో విపరీతమైన నష్టాలు సంభవించాయి. విద్యార్థులు బ్రిటిష్ ఎంబసీకార్యాలయంలోకి దౌర్జన్యంగా చొచ్చుకొనివెళ్లిఆవరణంలో ఉన్న కార్లన్నిటిని తగులబెట్టారు. తర్వాత భవనంలోకి ప్రవేశించి నానా విధ్వంసం చేశారు. రాయబారి కార్యాలయం రెండవ అంతస్థులో ఉండడం వల్ల దానికి ఎటువంటినష్టం సంభవించలేదు. క్రింది భాగంలోని సామగ్రియావత్తు ధ్వంసం చేయబడింది. కాగితాలు తగులబెట్టబడ్డాయి.

అమెరికన్ రాయబారి కార్యాలయంవద్ద జెండాను తగులబెట్టి కంబోడియా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

దానికి సమీపంలోనే ఉన్న చైనీస్ దుకాణాన్ని కూడా ప్రదర్శకులు కొల్లగొట్టారు.

జిల్లాకాంగ్రెస్అధ్యక్షుల ఏకగ్రీవ ఎన్నిక

హైదరాబాద్, మార్చి 12:— జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల ఏకగ్రీవ ఎన్నిక సాధ్యమయినట్లు ప్రదేశ్ కాంగ్రెస్ ప్రతినిధి ఒకరు నిన్న తెలియజేశారు.

దిగువ నుదహరించినవారిని ఏకగ్రీవంగా ప్రతిపాదించారు: పశ్చిమ గోదావరి: శ్రీ అల్లూరి బాపినీడు. మహబూబ్‌నగర్: శ్రీ రామచంద్రరావు కల్యాణి. హైదరాబాద్‌జిల్లా: శ్రీ ఎస్. చెన్నారెడ్డి. మెదక్: శ్రీ జగపతిరావు. ఖమ్మం: శ్రీ కె. నరసయ్య. నల్గొండ: శ్రీ పురుషోత్తమరెడ్డి.

కడప జిల్లాకు ఆడ్‌హాక్ కమిటీ ఒకటి నియమింపబడుతుందని శ్రీ సిద్దారెడ్డి తెలియజేశారు.

కలెక్టరుపై హక్కుల తీర్మానానికి స్పీకర్ రూలింగ్ వాయిదా

హైదరాబాద్, మార్చి 12 :— పశ్చిమ గోదావరిజిల్లా కలెక్టరుపై ప్రవేశపెట్టిన సభాహక్కుల తీర్మానాన్ని గురించి తన రూలింగు రేపు ప్రకటిస్తానని స్పీకరు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు రాష్ట్ర అసెంబ్లీలో ప్రకటించారు.

నేడు రూలింగు యివ్వవలసిఉన్నదని, స్పీకరు దృష్టికి శ్రీ సుందరయ్య తీసుకురాగా రూలింగు వ్రాయడం ఇంకా పూర్తి కాలేదని, రేపు ప్రకటిస్తానని, స్పీకరు తెలియజేశారు.

[1 వ కాలం తరువాయి]

దేశానికి తూర్పు దిక్కున పెద్దరేవుగా విశాఖపట్నం రూపొందడానికి పెక్కు అవకాశాలు కలవని శ్రీ వెంకటేశ్వరన్ అన్నారు.

గౌరవ ప్రశ్నలకు సమాధాన రూపంలో 1920 వ సంవత్సరంనుంచి నేటి వరకు భారత రేవుల అభివృద్ధిని గురించి శ్రీ వెంకటేశ్వరన్ విశదీకరించారు. సమావేశానికి శ్రీ జి. ఎస్. కె. ఆర్య అధ్యక్షత వహించారు. డాక్టర్ కె. కృష్ణమూర్తి, శ్రీ కె. పరశురాం పాత్రుడు, శ్రీ ఎన్. సుబ్బారావు, శ్రీ కె. ఎస్. దత్ ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీశైల ప్రాంతంలో మూలికా పరిశోధనా కేంద్రం

అసెంబ్లీలో మంత్రి శివరామప్రసాద్ వివరణ

హైదరాబాద్, మార్చి 12:— వైద్య, ఔషధ సంబంధమైన మూలికల కోసం శ్రీశైలం పర్వతాలపై పరిశోధన జరపడానికి ఒక పరిశోధనా కేంద్రాన్ని నిర్మించే అవకాశాలను ప్రభుత్వం పరిశీలిస్తున్నదనీ, ఈమేరకు ఒక కమిటీని ఏర్పాటుచేసే విషయం కూడా పరిశీలనలో వున్నదని నిన్నటి శాసనసభ సమావేశంలో తమశాఖ పద్దును ప్రవేశపెడుతూ ఆరోగ్య, వైద్యశాఖ మంత్రి శ్రీ వై. శివరామప్రసాద్ విశదం చేశారు.

(ఆయన ప్రసంగంలోని ముఖ్య భాగాలను 'ఆంధ్రప్రభ' నిన్ననే ప్రకటించింది. మిగతా భాగాలను ఈ క్రింద పొందుపరుస్తున్నాము. — ఎడిటర్.)

తర్వాత 303.45 కోట్ల మేరకు ప్రజారోగ్యశాఖ పద్దును మంత్రి ప్రతిపాదించారు.

రెండుకోట్ల జనాభాగల ప్రాంతంలో మలేరియా వ్యాధి కనిన స్థాయికి వచ్చినట్టు ఆ ప్రాంతంలో పరిశీలన జరిపిన ఒక స్వతంత్ర సంఘం తృప్తిపడింది. 20.5 యూనిట్లు నుంచి ముందు దశ్లో కార్యక్రమాన్ని ఉపసంహరించడానికి కూడా ఈ సంఘం అనుమతించింది. మలేరియాస్థాయి పూర్తిగా నిర్మూలించబడలని అంటే ఈ యూనిట్లు ముమ్మందు పనిచేస్తాయి. ముందు దశ్లో కార్యక్రమాలు 130 లక్షల జనాభాస్న మరో 13.5 యూనిట్లలో కూడా కొనసాగుతాయి. ఈ కార్యక్రమం నిర్వహణకు ఈ సంవత్సరం 86.15 లక్షల రూపాయలను కేటాయించారు.

భారత ప్రభుత్వం నుంచి వచ్చే ఔషధాలు, క్రిమి సంహారక వస్తువులు, సామగ్రి ఈఖర్చులో చేరలేదు.

జాతీయఫైలేరియా కార్యక్రమం

ఫైలేరియాను అదుపులో వుంచడానికి తగు సాంకేతిక విధానాలను రూపొందించడానికి భారత ప్రభుత్వం ఇటీవల రాజమండ్రిలో ఒక పరిశోధనా — శిక్షణ కేంద్రాన్ని నెలకొల్పింది. బోదకాలు, ఫైలేరియాలను అదుపులో వుంచడానికి పురపాలక సంఘాలు, పంచాయతీలు అమలుజరిపే పథకాల కయ్యేవ్యయంలో మూడవ వంతు ఖర్చును గ్రాంటుగా ఇస్తూ ప్రభుత్వం సహాయం చేస్తున్నది. ఈ పథకం వల్ల రాష్ట్రంలో 31 పురపాలక సంఘాలు, 24 పంచాయతీలు లాభం పొందుతున్నాయి.

మశూచి నివారణ

భారత ప్రభుత్వం ఇచ్చే సహాయంతోను, జాతీయ కార్యక్రమం అందచేసే సహాయంతోను ఈ పథకాన్ని నిర్వహిస్తున్నారు. మూడవ ప్రణాళికాంతానికి ముందే పూర్తికాగలదని భావించబడుతున్న కార్యక్రమాన్ని కొనసాగించడానికి 1964—65 సంవత్సరానికి 25 లక్షల రూపాయలను కేటాయించారు.

ఇతర అంటువ్యాధుల వివరాలు

1963 సంవత్సరం మొదట్లో కలరావ్యాధి సమస్య అలాగేవుంది. ఆ సంవత్సరం మధ్యలో ఆ వ్యాధి కొంచెం ఎక్కువైంది. ఆ వ్యాధి సోకిన ప్రాంతాలలో పరిస్థితిని శక్తివంతంగా ఎదుర్కోవడానికి స్థానిక సంస్థలు, ఆరోగ్యశాఖ ఉద్యోగుల మామూలు కార్యక్రమాలన్నీ బాగా అమలు జరుపబడ్డాయి.

1959 సెప్టెంబరునుంచి నాలుగేళ్లవరకు కొంతించిన ప్లేగు వ్యాధి 1961 లో చిత్తూరు జిల్లాలో తల ఎత్తింది. ఇందుకు కారణం మైసూరు రాష్ట్రంలోని కోలార్ జిల్లా పరిసర ప్రాంతాలలో ప్లేగు వ్యాధి ఎక్కువకావడమే. మైసూరు, మద్రాసు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఈ వ్యాధి సహజ సమస్య అయినందున దీన్నిగురించి పూర్తిగా, తీవ్రంగా పరిశీలించడానికి భారత ప్రభుత్వం కొందరు ఉద్యోగులను, తన అధికారులలో ఒకరిని ఈ విషయంపై పరిశోధన జరపడానికి కోలార్‌కు పంపింది. ఈ మూడు రాష్ట్రాల మధ్య సమావేశాలు జరిగాయి. వ్యాధిని పూర్తిగా నిర్మూలించడానికై నిపుణులు తరుచుగా ఇస్తూ వచ్చిన సలహాలమేరకు నివారణ చర్యలు తీవ్రంగా అమలు జరుపబడ్డాయి.

కుటుంబ నియంత్రణ

నానాటికి పెరుగుతున్న జనాభా ప్రతి ఒక్కరికి ఒక సవాల్ అయింది. ఈ సమస్యను పరిష్కరించడానికి సత్వరం శక్తివంతమైన చర్యలను తీసుకోకపోతే తప్ప వివిధ రంగాలలో సాధిస్తున్న అభివృద్ధి పరిగణింపబడదు. ఇంతవరకూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 237 గ్రామీణ కుటుంబ నియంత్రణ చికిత్సా కేంద్రాలు, ప్రభుత్వ ఆస్పత్రులలో 63 పట్టణ కుటుంబ నియంత్రణ కేంద్రాలు పని చేస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స— వేసక్టమీ — తేలికగా జరిగేందుకు 5 సంచారక శస్త్ర చికిత్స యూనిట్లను విశాఖపట్నం, గుంటూరు, కర్నూలు, హైదరాబాద్, వరంగల్లులలో నెలకొల్పారు. కుటుంబ నియంత్రణకు సంబంధించిన వివిధ కార్యక్రమాలను త్వరితం చేయడానికి నూటికి నూరు శాతం గ్రాంటుతో 1964—65 సంవత్సరానికి 12.44 లక్షల రూపాయలను కేటాయించారు. సంతాన నిరోధక పరికరాలను సరఫరా చేసేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పటిష్ఠం చేయడానికి తగు చర్యలు తీసుకోబడ్డాయి. కుటుంబ నియంత్రణ విధానాన్ని బాగా ప్రచారం చేయడానికి ఎక్కువ శ్రద్ధ తీసుకోబడింది.

విస్తృత బలవర్ధకాహార కార్యక్రమం

బలవర్ధకాహారాన్ని ఎలా తయారు చేయాలో ప్రజలకు తెలియజెప్పడానికి వీలుగా ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్క పంచాయతీ సమితి చొప్పున 20 పంచాయతీ సమితులలో విస్తృత బలవర్ధకాహార కార్యక్రమాన్ని అమలుజరిపారు. యునిసెఫ్, ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఆహార వ్యవసాయ సంస్థల వంటి ప్రపంచ సంస్థలు, ప్రభుత్వ శాఖలు, స్థానిక సంస్థలు సమన్వయ సహకారంతో ఈ కార్యక్రమం అమలు జరుపబడింది. ఈ కార్యక్రమాన్ని 1964—65 సంవత్సరంలో పైన తెలిపిన సంస్థల సహకారంతో ఆచరణ పూర్వక బలవర్ధకాహార కార్యక్రమంగా అమలుజరుపుతారు.

వాటర్‌వర్క్సును మునిసిపల్ కార్పొరేషన్‌కు అప్పజెప్పే విషయం ప్రభుత్వ పరిశీలనలో వుంది.

రాష్ట్ర ఉపాధ్యాయసంఘం నివేదిక: విద్యాశాఖ మంత్రికి సమర్పణ

(మన విలేఖరి)

హైదరాబాద్, మార్చి 12:— రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నిర్వహించిన శిబిరం నివేదికను రాష్ట్ర విద్యాశాఖమంత్రి శ్రీ పి. వి. జి. రాజుకు గత శనివారంనాడు అందచేశారు.

హైస్కూల్సులో విద్యాప్రమాణాలను అభివృద్ధిచేయడానికి వీలైన కొన్ని సూచనలు ఈ నివేదికలో పొందుపరిచారు.

గత జూన్‌నెలలో ఈ శిబిరం నిర్వహింపబడింది. హెచ్. ఎస్. సి. పరీక్షలలో తక్కువశాతం ఫలితాలు రావడానికిగల కారణాలు పరిశీలించి, సూచనలు చేసేందుకు ఈ శిబిరం నిర్వహించబడింది.

ఈ నివేదికను రాష్ట్ర ఉపాధ్యాయసంఘం కార్యదర్శి శ్రీ కె. వి. యోగీంద్ర, శాసనమండలి సభ్యుడు శ్రీ వి. పి. రాఘవాచారి గారలు మంత్రికి అందచేశారు.

ఆరోగ్యశాఖ పద్దులపై చర్చ వివరాలు

హైదరాబాదు, మార్చి 11:— వైద్య, ప్రజారోగ్య గ్రాంటులపై చర్చ ప్రారంభిస్తూ స్వతంత్ర సభ్యుడు డా. టి.పి.ఎల్. నారాయణ ఆరోగ్యశాఖా మంత్రి ప్రసంగం మంచి ఔషధం లాగా వుందంటూ, వైద్య కళాశాలలలో రద్దీ నివారించాలని సూచించారు. ఆయన తమ ప్రసంగంలో యింకా యీ క్రింది అంశాలను స్పృశించారు. ఇతర రాష్ట్రాలలో వైద్య కళాశాలా పరీక్షలలో ఉత్తీర్ణులైనవారి శాతం చాలా యెక్కువ. మన రాష్ట్రంలో నూటికి 55 మంది మాత్రమే ఉత్తీర్ణు లవుతున్నారు. కేంద్ర పథకాన్ని అమలు జరపక పోవడంవల్ల కుటుంబ నియంత్రణంలో సైతం మన రాష్ట్రం చాలా వెనుకబడింది. రోజుకు 20 మందికి సంతాన నిరోధక చికిత్స చేసిన వైద్యునికి రూ. 100 లు యివ్వాలనికేంద్రంసూచించింది.కాని రాష్ట్రం ఆ సూచనను అమలు చేయడంలేదు. మధ్య తరగతి, పైతరగతివారే యీ చికిత్స చేయించుకుంటున్నారని తెలుస్తున్నది.కుటుంబ నియంత్రణను అమలు చేయడానికి తక్కువ తరగతులవారికి తగిన ప్రోత్సాహం యివ్వక పోవడంవల్లనే యిట్లు జరుగుతున్నది.

ఆ చికిత్స పొందిన బీదా టిక్కెనుండి రుసుము వసూలు చేయడం మరీ ఘోరం. కుటుంబ నియంత్రణకు ఒడంబడినవారికి ప్రభుత్వం ఉచిత చికిత్సా పరిచర్యలు, చక్కని వసతి సౌకర్యాలు కల్పిస్తే యీభావం బాగా వ్యాప్తిలోకి రాగలదు. ఇందుకొరకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారి సహాయాన్ని పొందవచ్చును. ప్రభుత్వంవారి వివిధ శాఖలమధ్య సామరస్య సహకారాలు లేకపోవడంవల్ల మలేరియా నిరోధక చర్యలు విఫలమైనాయి. నర్సులకోసం క్రొత్త కాలేజీని స్థాపించాలనిమంత్రిగారిప్రసంగంసూచిస్తున్నది. మద్రాసులో తర్ఫీదు పొందివచ్చిన 50 మంది నర్సుల ఆతిగతి ప్రభుత్వం ముందు తేలుక్కోవాలి. ఆక్సిజన్ సిలిండర్లు లేకపోవడంవల్ల శస్త్రచికిత్సలు వాయిదా పడుతున్నాయి. ఎక్స్‌రే యంత్రాల తాలూకు విడిభాగాలు దొరకడం గగనమై పోతున్నది. గుంటూరు ఆసుపత్రిలోని నర్సింగు సిబ్బంది చాలదు. ప్రసూతి విభాగాలకు సరిపోయేట్లుగా సిబ్బందిని పెంచాలి. మిషన్ ఆసుపత్రులపై పన్ను వేయకూడదు.

శ్రీమతి కుముదినీదేవి (కాంగ్రెసు) తమ ప్రసంగంలో యిలా అన్నారు: ''క్షయ రోగుల కోసం యిల్లిల్లూ గాలించాలి. ఆరోగ చిహ్నాలు కనిపించినవారిని వేరు చేయాలి. క్షయ ఆసుపత్రిలో 'బెడ్' దొరకాలంటే బ్రహ్మ ప్రళయమైపోతున్నది. టి. బి. ఆసుపత్రిలో వెంటనే ప్రవేశం కావాలంటే సైదీకావడానికి ప్రయత్నం చేయాలి అనుకుంటున్నారు. ఎన్నో కాన్సిలాలు పూరికే వుండిపోతున్నాయి. వాటన్నిటిలోనూ క్షయరోగి చికిత్సానుకూలమైన గృహవసతులను కల్పించవచ్చును. ఆసుపత్రులలో కావలసిన మందులు పుష్కలంగా దొరకడంలేదు. రోగ ప్రారంభదశలో రోగి ఆసుపత్రికి వెడితే యింటి దగ్గరవుండే మందు పుచ్చుకోమంటారు. అతడు ఎల్లా తిరిగి ఆసుపత్రికి వెళ్లేటప్పటికి రోగం బాగా ముదిరి, రోగి ఆసుపత్రిలో చేర్చుకోవడానికి వీలులేనిదశకు వస్తాడు. రోగ నిర్మూలనకు కృషిచేయుచున్న ప్రైవేటు సంస్థలకు విరాళాలివ్వాలి.''

శ్రీ పి. డి. నాయుడు స్వతంత్ర మాట్లాడుతూ యిలా అన్నారు. జిల్లా, తాలూకా కేంద్రాలకు వచ్చి చికిత్స పొందడం గ్రామస్థులకు సులభసాధ్యం కాదు. కనుక పెద్ద యెత్తున సంచారక ఆసుపత్రులను ఏర్పాటుచేయాలి.

గ్రామీణ ఆరోగ్య కేంద్రాలలో మందులూ, వైద్యులు సమృద్ధిగా లభించేట్లు చూడాలి. నగరప్రాంతాలలోని సౌకర్యాలను కల్పిస్తే వైద్యులు తమంతటామే పల్లెపట్టులకు బయలుదేరగలరు.

గ్రామీణ ప్రాంతాలలో నకిలీ వైద్యులు బ్రహ్మాండంగా వైద్యంమీద సంపాదిస్తున్నారు. ఇట్టి దొంగవైద్యులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

అవసరమైతే పోలియో వ్యాధి మందులను ప్రభుత్వం దిగుమతి చేసుకోవాలని, సంతాన నిరోధక చికిత్స చేయించుకొన్న పేదవారికి 20 లేక 25 రూపాయలను ఇవ్వాలని ఆయన అన్నారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ కాకాని వెంకటరత్నం మాట్లాడుతూ ప్రజారోగ్య పరిస్థితులు ఏమైనా బాగుపడే అవకాశం వుందా అని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లు లేరని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేయ నిరాకరించిన డాక్టర్లను శిక్షించడానికిమంత్రులు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.

కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు మంగళగిరివద్ద ఒకే క్షయవ్యాధి శానిటోరియం వుందని, అక్కడ కూడా వ్యాధిగ్రస్తులను చేర్చుకోడానికి ఎట్టి కారణం లేకుండానే డాక్టర్ నిరాకరించారని ఈ సభ్యుడు ఆరోపించారు.

అక్కడ ఆస్పత్రిలో ఒక పెద్ద జాబితా వుంటుంది. ఆ జాబితా ప్రకారం వ్యాధిగ్రస్తులను చేర్చుకుంటారు. ఒక్కొకరికి అవకాశంవచ్చేసరికి అతను మరణించేవుండవచ్చునని కూడా ఆయన అన్నారు.

విజయవాడలో ఆస్పత్రి నిర్మించే విషయం ఏమీ కాలేదని, కొన్ని సంవత్సరాలక్రిందట ఇందుకై నూరికరాల భూమిని కొన్నారని, ఈనాటికి కూడా ఆస్పత్రి నిర్మించలేదని, కాగా ముమ్మందు కూడా ఆస్పత్రి నిర్మించే సూచన లేనీ లేదని, 20 మైళ్ళలో వున్న గుంటూరులో ఒక పెద్ద ఆస్పత్రి వుండగా విజయవాడలో మళ్ళీ ఒకటి ఎందుకని వాదించడం అసంబద్ధమని శ్రీ కాకాని వెంకటరత్నం అన్నారు.

కనీసం ఈ సంవత్సరాంతానికైనా భవన నిర్మాణం జరిగేట్లు చూడవలసిందని ఆయన మంత్రికి విజ్ఞప్తి చేశారు. ప్రజారోగ్యశాఖ సాధించిన దానికి ఆయన ఆరోగ్య శాఖ మంత్రిని అభినందిస్తూ మన గ్రామ ప్రాంతాలలో ఆరోగ్యాన్నిగురించి ఆలోచించవలసిందని కూడా మంత్రిని కోరారు.

డాక్టర్ యం. రామగోపాల్‌రెడ్డి కుటుంబ నియంత్రణావశ్యకతను వక్కాణిస్తూ వ్యాధి చికిత్సకన్న, వ్యాధి నివారణకు ప్రభుత్వం ఎక్కువ ప్రాముఖ్యత నివ్వాలని సూచించారు.

తరువాత రేపు ఉదయం 8—30 గంటలకు సభ వాయిదా పడింది.

రెవిన్యూ పద్దులపై చర్చ వాయిదా

ఆయుర్వేదానికి ప్రోత్సాహం

హైదరాబాద్, మార్చి 12 :— రెవిన్యూ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి తన శాఖ పద్దులపై ప్రకటన చేయాలని లేదా, అదనపు భూమిశిస్తు వసూలు వివరాలను తెలియజేయాలని నేటి అసెంబ్లీ సమావేశంలో ప్రతిపక్ష సభ్యులు కోరినమీదట రెవిన్యూ పద్దులపై చర్చ రేపటికి వాయిదావేయబడింది.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : 1964—65 సంవత్సరం పద్దులను గూర్చి మంత్రి ఏమీ తెలియజేయలేదు.

మంత్రి : చర్చకు సమాధానంగా అన్ని విషయాలను చెప్పగలను.

శ్రీ తెన్నేటి : శాసనమండలిలో జరిగిన చర్చకు సమాధానంగా ముఖ్యమంత్రి అదనపు భూమిశిస్తుపై ఒకపత్రాన్నిపంచిపెట్టినట్లు తెలుస్తున్నది. మాకుకూడా ఆ పత్రం యిప్పించాలి.

మంత్రి : ముఖ్యమంత్రిపత్రం పంచిపెట్టిన విషయం నా కేమీ తెలియదు. నేనుకూడా ఆ సమావేశానికి హాజరయినాను.

వావిలాల : భూమిశిస్తును గూర్చి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు ఏం చెప్పారు?

తెన్నేటి : ఆయన చెప్పిన విషయాన్ని గూర్చిన పత్రం మాకు యిప్పిస్తే చర్చనీయాంశం దొరికినట్లవుతుంది.

వావిలాల : 1963—64 వ సంవత్సరం పరిపాలన నివేదికను సభలో చర్చించడానికి మంత్రి యిష్టపడతారా ?

మంత్రి: '1963—64 సంవత్సరం రెవిన్యూ శాఖ పరిపాలనలో 1964—65 ను గూర్చికూడా చాల వివరింపబడింది, దానిని గూర్చి తెలుసుకోవాలని సభ్యుడు కోరితే.'

పి. రాజగోపాలనాయుడు : చర్చకు చాలా వివరాలు కావలసి ఉంటుంది.

మంత్రి : ముఖ్యమంత్రి ఏ విధమైన పత్రాన్ని పంచిపెట్టలేదు. గత సంవత్సరం సభ్యులు కాలం దుబారా చెయ్యడం మానాలని చెప్పిన సూచనపై సమాధాన రూపంలో చర్చలో అన్ని విషయాలను చెప్పగలను. సభ్యులు వత్తిడి చేసినట్లయితే, ఇప్పుడే ప్రకటనచేయడానికి నేను సిద్ధంగానే వున్నాను.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు : గత సంవత్సరానికీ, యిప్పటికీ పరిస్థితులు మారాయి.

అదనపు భూమిశిస్తు వసూలు లెక్కలను సభ్యులకు సరఫరా చేసినట్లయితే, వారికి చర్చించే అవకాశం ఉంటుందని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అన్నారు.

మంత్రి : పునశ్చరణ లేకుండా చేయడమే నా ఉద్దేశ్యం.

తెన్నేటి : అదనపు భూమిశిస్తువలన వసూలు అయినది 4.80 కోట్ల రూపాయలని ముఖ్యమంత్రి చెప్పడానికి ప్రాతిపదిక ఏది ? వివిధమైన లెక్కలు చూపలేదు కదా ?

మంత్రి : నావద్ద లెక్కల వివరాలు ఉన్నాయి. కానీ, తాలూకాలుగా విభాగాలుగా విభజింపబడినవి ఇంకా వివరాలను చెప్పాలంటే [illegible] కుంటుంది. వివరాలు [illegible] శ్రమపడటంతప్ప ప్రయో[illegible]

తెన్నేటి : 4.80 కోట్లు [illegible] కూడినా యింకా ప్రయోజనం లేదం[illegible] శాసనసభ గ్రంథాలయంలో అదనపు భూమిశిస్తు లెక్కలపత్రాన్ని ఉంచాలని, తరువాత శాసనసభ్యులు అందరికి పంచాలనీ, అలా అయితే చర్చకు సిద్ధపడగలరనీ, స్పీకరు మంత్రికి సూచించారు.

సమావేశం రేపు ఉదయం 8—30 గంటలకు వాయిదాపడింది.

శాసనసభ ఎదుట సత్యాగ్రహం

జాతీయ సత్యాగ్రహసమితిచే

హైదరాబాద్, మార్చి 12:— జనసంఘ్‌కు చెందిన శ్రీ రాజా రామ్‌సింగ్ ఠాకూర్, మాధవరావు అనే ఇరువురు సభ్యులు, రిపబ్లికన్‌పార్టీకి చెందిన శ్రీ సదాశివరావు నేడు శాసనసభ ఎదుట జాతీయ సత్యాగ్రహసమితి తరపున సత్యాగ్రహం జరిపారు.

అంతకుముందు జరిగిన ఊరేగింపులో మూడువందలమంది ప్రదర్శకులు పాల్గొన్నారు. అందులో 20 మంది మహిళలువున్నారు. వారందర్నీ శాసనసభవద్ద నిలిపివేశారు.

విజయనగరంలోనూ, శ్రీకాకుళంలోనూ జాతీయ సత్యాగ్రహసమితివారు సత్యాగ్రహం చేశారు.

అసెంబ్లీ గ్యాలరీ

హైదరాబాద్, మార్చి 12:— ఇవాళ శాసనసభ ప్రశ్నోత్తరాల సమయం మంచి హుషారుగా సాగింది.

మన రాష్ట్రంలోని "నీరా విధానం" పై చర్చ చురుకుగా సాగింది. "ఇది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యమేకదా, ఎందుకు, అనవసరమైన ప్రశ్నల వల్ల లాభం ఏమిటి?" అన్నారు సభాధ్యక్షులు, శ్రీ వాసుదేవరావుగారు - అనే ఒక శాసన సభ్యుడు ప్రశ్న అడుగుతూవుండగా.

నీరాపేరు చెప్పి అసలు అమ్ముతున్నది కల్లు అని సభ్యులు కొందరు విమర్శించారు. ఈసభ్యుల విమర్శలు విన్నప్పుడు, మన మద్యనిషేధం పట్టి రజ్జుసర్పభ్రాంతివంటిదని అనిపించకపోదు. పూర్వం రాజగోపాలాచారిగారి మంత్రివర్గం రోజుల్లో మద్రాసులో ఒక శాసనసభ్యుడు నీరా సేవించి శాసనసభకు వచ్చాడట. అపస్మారకంలో పడ్డాడనీ శ్రీ వావిలాలగారు ఒక ఉదంతం చెప్పారు. మొత్తంమీద నీరాచర్చలో పాల్గొన్న సభ్యులలో ఎక్కువమంది మన మద్యనిషేధవిధానంవిఫలమైందని ధ్వనించారు—మంత్రిగారు, శ్రీ అప్పారావు మినహా. మద్యనిషేధ విధానం జయప్రదమైనదనే ప్రభుత్వం భావిస్తున్నదని అన్నారు. శ్రీ వావిలాలవారు, మరో రాష్ట్రానికి చెందిన ఒక శాసనసభ్యుని నీరాపాన ప్రస్తావన చేయడం సముచితంకాదని విద్యామంత్రి శ్రీ పి.వి.జి. రాజుగారు అభ్యంతరం చెప్పారు. శ్రీ వావిలాలవారు తమ రిమార్కును ఉపసంహరించుకోవాలని శ్రీ పి. వి.జి.రాజుగారు కోరారు. "నేను చెబుతున్నది వాస్తవం" అన్నారు శ్రీవావిలాల.

"వాస్తవం కాదు" అన్నారు విద్యామంత్రి. సభ్యుడు తన రిమార్కును రుజువుచెయ్యడం అవసరమని ఆయన అన్నారు.

నీరా చర్చకంటె మరింత హుషారుగా, ఘాటుగా సాగింది పోలవరం సీతారామస్వామిదేవాలయం ఎక్స్‌ట్రస్టీ వ్యవహారాన్ని గురించిన చర్చ. ప్రొహిబిషన్ మంత్రి ఎం. ఆర్. అప్పారావుగారు. దేవాదాయశాఖమంత్రి శ్రీమతి సదాలక్ష్మిగారు సభ్యుల ప్రశ్నలకు సమాధానాలు చెబుతున్నప్పుడు సభ మంచి ఉత్సాహంగా ఉంటుంది. శ్రీమతి సదాలక్ష్మిగారుచెప్పినదాన్నిబట్టిచూస్తే సీతారామస్వామి దేవాలయం మాజీ ట్రస్టీగారు మంచి పెంకిఘటంలాగా కనిపిస్తున్నారు. ప్రభుత్వంవారు ఎన్ని నోటీసులు పంపినా ఈయన రికార్డులు అప్పగించరట. ఇందుకోసం కేసుకోర్టులోకూడా నానుతూ వున్నదట. మాజీట్రస్టీగారు రికార్డులు అప్పగించకపోవడం మాత్రమే కాదు, అసలు ప్రభుత్వం పంపిన నోటీసులనే పుచ్చుకోరని శ్రీమతి సదాలక్ష్మిగారు అన్నారు. అతణ్ణి భారత రక్షణచట్టం నిబంధనలక్రింద అరెస్టు చెయ్యకూడదా అని శ్రీ సుందరయ్యగారు ప్రశ్నించారు. కోర్టులో కేసు దాఖలు చేశామని, ఆ యత్నాలు ఫలప్రదం కాకపోతే, ప్రాసిక్యూషనలను ప్రయోగించగలమని

...తం ఇతర పద్ధతుల్లో ప్రయో... రక్షణ చట్టం రూల్స్ ప్రయో... ...?" అన్నారు శ్రీ సుందరయ్య ...విద్యామంత్రి శ్రీ పి. వి. జి.రాజుగారు 'పాయింటు' చేసుకుని సమాధానం చెప్పగా, శ్రీవావిలాల గోపాల కృష్ణయ్యగారు "మంత్రిగారు ఎవరితరఫున సమాధానం యిస్తున్నారండి?" అని పాయింట్ ఆఫ్ ఆర్డర్ తీసుకుని వచ్చారు. మంత్రిగారు సమాధానం చెప్పడంలేదని, విషయ వివరణ చేస్తున్నారని సభాధ్యక్షులు అన్నారు.

ఈ వ్యవహారాన్ని యావత్తూ పునః పరిశీలన చేసి, వివరాన్ని సభకు సమర్పిస్తానని శ్రీమతి సదాలక్ష్మిగారు హామీ యిచ్చిన తరువాత, శ్రీవావిలాలవారు "ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లను ట్రస్టీలుగా ప్రభుత్వం నియమించవచ్చునా?" అని తిరిగి ప్రశ్నాతూణీరంలో చెయ్యిపెట్టినతరువాత సభాధ్యక్షులు, "మంత్రి సమాధానం యిచ్చే పరిస్థితిలో లేనట్టున్నాను" అన్నారు "అంటే మనం అంధకారంలో ఉన్నామన్నమాట" అన్నారు శ్రీ వావిలాల. "అవును మనం చీకట్లో ఉన్నాము" అని అన్నారు సభాధ్యక్షులు.

ప్రశ్నోత్తర సమయం తరువాత, మెడికల్ పద్దులపై కొందరు సభ్యులు మాట్లాడారు.

"మందులు లేని ఆస్పత్రులు, డాక్టర్లులేని వైద్యం, పడకలులేని రోగులు" యీ మూడు ముక్కలలో శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు మన రాష్ట్రంలోని వైద్య సహాయపరిస్థితిని వర్ణించారు.

• • •

హైదరాబాద్, మార్చి 11:—

చర్చా సమాధాన ప్రసంగాలు చేయడంలో ఇవాళ శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి 'డర్బీస్టీవ్' గెలిచారు. ఇవాళ శాసనసభలో ఒక సింహగర్జన వినిపించింది. అది శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారి గర్జన—మూడురోజులపాటు తన శాఖలపద్దులపై జరిగిన చర్చకు చెప్పిన సమాధానం.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారు ఒక మహోన్నత శైలాన వృక్షంలా అగుపిస్తారు. ఆయన ఇవాళ శాసనసభలో సమాధాన మిస్తూవుంటే ఒక తుఫాను వచ్చినట్టుగా వున్నది.

ఒకవిధమైన రాజఠీవి, గంభీరత ఆయన సమాధానశైలిలో కనిపించి, శ్రీ ప్రకాశంపంతులుగారి ఠీవిని గుర్తుకు తెచ్చాయి.

ప్రమోషన్లలో బంధుప్రియత్వం ఉన్నదని శ్రీ వావిలాల చేసిన విమర్శను ఖండిస్తూ, అలా ఋజువు చేయగలిగితే రాజీనామాచేయడానికి సిద్ధంగావున్నానని శ్రీసుబ్బారెడ్డిగారుసవాల్ చేశారు.

ఆతరువాత మంత్రిగారు ఒక మంచి మెరుపు తీగలాగ చెలుకుమనే విసురు విసిరారు. "నిజానిజాలు తెలియకుండా 'డర్బీస్టీవ్' వంటి రిమార్కులు చేయడంఅంత మంచిది కాదు" అని.

'సీపింగ్ రిమార్కులు' కు మంత్రిగారు 'డర్బీస్టీవ్' వంటి రిమార్కులు అనే పదాన్ని 'కాయిన్' చేయడం, అప్పుడు ఆక్షణంలో ఆయనకు ఆ ప్రయోగంస్ఫురణకు రావడం నిజంగా శ్రీ సుబ్బారెడ్డిగారి ప్రతిభకు ఒక ఎక్కని నిదర్శనం. శ్రీ సుబ్బారెడ్డిగారిలో మంచి చురకైన హాస్యం వుంది. ఆయన ఏ పెద్ద ప్రసంగం చేసినాఘాటైన మసాలా జోడిస్తారు. వంశధార, పోచంపాడు ప్రాజెక్టుల నిర్మాణ ప్రస్తావన వచ్చినప్పుడు 'గోకులాష్టమికి పీర్లపండక్కూ ముడిపెట్టినట్టుగా వున్నది, ప్లానింగ్ కమిషన్ సూచనలు' అని మంత్రిగారు చమత్కరించారు.

'క్రాప్ పాటరన్' పై ప్లానింగ్ కమిషన్ సూచనలు గురించి చమత్కరిస్తూ, 'పరి అంటే వృక్షాలనుకునేవారువున్నారేమో!' అన్నారుఆయన.

అంతకుముందు పశ్చిమ గోదావరి జిల్లాకలెక్టర్ గారి విషయాన్ని పురస్కరించుకుని శాసనసభలో ఒక చిన్న 'చర్చ తుఫాన్' రేగింది.

కలెక్టర్గారు కొందరు శాసనసభ్యులను ఒక సమావేశానికి ఆహ్వానించి వారిని అవమానించారని, శాసనసభ హక్కులకూ, గౌరవానికి భంగకరంగా ఆ కలెక్టర్గారి ప్రవర్తన వున్నదని, శ్రీ వంక సత్యనారాయణప్రభృతులు ఒక ప్రివిలేజి తీర్మానం తీసికొని వచ్చారు.

కలెక్టర్గారు ఆహ్వానితులైన శాసనసభ్యులు సమావేశంలో తీర్మానం ప్రవేశపెడతామంటే 'ఇది అసెంబ్లీకాదు' అని తుస్కారంగా అన్నారట. సభాధ్యక్షులు ఈవిషయంపై తమ రూలింగ్‌ను రేపటికి వాయిదావేశారు. కలెక్టర్గారి ఉదంతం విషయంలో, అధికార సభ్యులు, ప్రతిపక్ష సభ్యులు ఏకాభిప్రాయం చూపడం విశేషం.

ఇవాళ శాసనసభలో ఆరోగ్యశాఖ మంత్రిగారు తమ శాఖల పద్దులను సమర్పించిన తరువాత వాటిపై చర్చ ప్రారంభమైంది.

శ్రీ కాకానివెంకటరత్నంగారు మాట్లాడుతూ ఆస్పత్రులువుంటే నెలకొల్పడం జరుగుతున్నది కాని, ఆస్పత్రులలో డాక్టర్లుమాత్రం కనుపించడమే లేదని అన్నారు. ముఖ్యంగా క్షయరోగుల పరిస్థితి మరింతశోచనీయంగా వున్నదని ఆయన అన్నారు. క్షయరోగులకు ఆస్పత్రులలో 'సీటు' దొరకడం దుర్లభంగా వున్నదని, కొందరవుతే సీటు దొరికేలోగానే ...ఆయన అన్నారు.

ఇరిగేషన్ ప్రాజెక్టులపై ప్లానింగ్ కమిషన్ వైఖరి

ఆసెంబ్లీలో మంత్రి సుబ్బారెడ్డి వివరణ

హైదరాబాద్, మార్చి 12 :— రాష్ట్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తిశాఖా మంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి నిన్న తన శాఖ పద్దులపై అసెంబ్లీలో జరిగిన చర్చకు సమాధానమిస్తూ, ఇరిగేషన్‌ప్రాజెక్టులపట్ల ప్లానింగ్‌కమిషన్ వైఖరి ఒకోసారి తనకు విసుగుపుట్టిస్తున్నదని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు. పోచంపాడు గోదావరిపై చివరిప్రాజెక్టు అనీ దానికి కావలసిన 100 టి. ఎం సి.ల నీరూ ఎగువప్రాంతాలలో నీరును ఆ రాష్ట్రాలు ఉపయోగించుకున్నప్పటికీ లభించగలదనిఅన్నారు. కాని ప్లానింగ్‌కమిషన్ కాల్వలపొడవు తగ్గించమనీ, పంటల పద్ధతిని మార్చమనీ సూచించినదని శ్రీ సుబ్బారెడ్డి వివరించారు.

(మంత్రి సమాధానం కొంతవరకు 'ఆంధ్రప్రభ' నిన్ననే ప్రకటించింది. మిగతా వివరాలు ఈ దిగువ యివ్వబడినవి. — ఎడిటర్)

ప్లానింగ్‌కమిషన్‌లో వ్యవసాయం బాగా తెలిసిన అనుభవశాలురు వుంటే బాగుండేదని ఆయన అన్నారు. వారి సూచనలు చూస్తే తనకు అలా అనిపించినదనీ, ప్లానింగ్‌కమిషన్‌ను కేవలం విమర్శించే ఉద్దేశంతనకులేదనీ ఆయన అన్నారు. పోచంపాడునుగాని, వంశధారనుగాని దేనినో ఒకదానిని ఎన్నుకోవాలని కూడా ప్లానింగ్‌కమిషన్ ప్రత్యామ్నాయసూచన చేసిందని శ్రీ సుబ్బారెడ్డి తెలియజేశారు. ఆయన తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు: "రాష్ట్రప్రభుత్వం వంశధారను ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలకు ఉపయోగపడే ప్రాజెక్టుగా ప్రతిపాదించింది. కాని ప్లానింగ్ కమిషన్ అందుకు అడ్డుగా పై సూచన చేసింది. ఈ రెండుప్రాజెక్టులలో దేనినో ఒకదానిని ఎన్నుకోవడానికి ఏసంబంధంవుంది? ఇది గోకులాష్టమికి పీర్లపండుగతో (మొహరం) కలిపినట్లువుంది. రాష్ట్రప్రభుత్వం ఈరెండుప్రాజెక్టులూ కావలసినవాదాన్ని పునరుద్ఘాటించింది. వంశధారపై బ్యారేజి నిర్మాణంతప్పక జరుగుతుంది. ప్లానింగ్ కమిషన్ అంగీకరించేటట్లు నేను శక్తివంచన లేకుండా కృషిచేస్తాను. ఈసారి బడ్జెటులో కేటాయించిన ఒకలక్షరూపాయలు లాంఛనప్రాయమైనవి. ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభించగానే అందుకు అవసరమైన సొమ్మును ఇతర కేటాయింపులనుంచి అందచేయగలను".

ప్రమోషన్లు, ఉద్యోగాలు ఇవ్వడంలో బంధుపక్షపాతంవుంటున్నదనే ఆరోపణను ప్రస్తావించి, సమర్థవంతులైనవారికే ప్రమోషన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిశ్చయించినదనీ, సీనియారిటీగాక కష్టపడి పనిచేయడం, తెలివితేటలు, సజాయితీలకు ప్రాధాన్యత వుంటుందని ఆయన అన్నారు.

ప్రమోషన్ల విషయంలో వారి వారి సమర్థతలు రహస్యంగా పరిశీలించేందుకు 'ఒక కమిటీ' ఏర్పాటు చేయబడిందని మంత్రిఅన్నారు.

రాజీనామాకు సంసిద్ధత

తను రెండు సంవత్సరాలుగా మంత్రిపదవిలో వుంటున్న సమయంలో బంధుపక్షపాతం, అభిమానం కనపరచినట్లు ఏవైనా సందర్భాలు చూపిస్తే తాను రాజీనామా చేయగలనని ఆయన అన్నారు.

శ్రీవావిలాల గోపాలకృష్ణయ్య(ఇండి) ప్రమోషన్ల విషయాన్ని నిజాయితీగల వ్యక్తులతోకూడిన ఉన్నతాధికారంగల ట్రిబ్యునల్‌కు పంపాలన్నారు. మంత్రి తనప్రసంగాన్ని కొనసాగిస్తూ ప్రమోషన్లకు తాను వ్యక్తిగతంగా బాధ్యుడనుకానని, చీఫ్ ఇంజనీర్ ఆధ్యక్షతనఏర్పాటైన ఒక సంఘం నిర్ణయిస్తుందనీ అన్నారు. అనాలోచితంగా చేసే ఆరోపణలుతాను సహించననీ, విదేశాలకు ఉన్నత విద్యాభ్యాసంకోసం వెళ్ళే అభ్యర్థుల ఎన్నిక ఒక సంఘం చేస్తున్నదనీ మంత్రిఅన్నారు.

తుంగభద్ర హైలెవెల్ ఛానల్‌కు ఎక్కువ కేటాయింపులు ఇవ్వాలనిప్రతిపాదించబడిందనీ, తద్వారా చతుర్థ ప్రణాళికలో రెండవదశను ప్రారంభించవచ్చునని ఆయనఅన్నారు. ప్రాజెక్టుల నిర్మాణంలో జరుగుతున్న లోటుపాట్ల విషయం ప్రస్తావించి ఎంతజాగ్రత్తగా అజమాయిషీ చేస్తున్నప్పటికీ ప్రకృతి వైపరీత్యాలు వుంటూవుంటాయని అన్నారు.

శ్రీ ఎన్. ప్రసాదరావు (కమ్యూనిస్టు) మాట్లాడుతూ విజయవాడలోనూ, ఇతరప్రాంతాలలోనూ పనిచేయకుండావున్న థర్మల్ విద్యుత్‌కేంద్రాలను పనిచేయించాలని సూచించారు.

ఆతర్వాత కోత తీర్మానాలు వోటుకుపెట్టగా మూజువాణీవోటుతో వీగిపోయాయి.

శాసనసభ ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖ పద్దు ను ఆమోదించింది.

కొత్త యూనివర్సిటీ స్థాపన ఈ ప్రణాళికలో అసంభవం

విద్యాశాఖ గ్రాంటులలో హెచ్చు కోతలు కారణమని మంత్రి ప్రకటన

హైదరాబాద్, మార్చి 12 :— రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయాలకు సమానమైన గ్రాంటులు యివ్వడమే ప్రభుత్వ ఆశయమని, విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు నేటి అసెంబ్లీ సమావేశంలో ప్రకటించారు.

శ్రీ ఎ. పి. వజ్రవేలు (పి. డి. ఎల్. ఎఫ్.) ప్రశ్నకు సమాధానంగా విద్యామంత్రి 1962—63 వ సంవత్సరంలో ఉస్మానియా విశ్వవిద్యాలయానికి రు. 68,88,200 ల మొత్తం, ఆంధ్ర విశ్వవిద్యాలయానికిరు. 15,30,600ల మొత్తం, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి రు. 17,17,000 ల మొత్తం గ్రాంట్లు యివ్వబడినవని, 1961—62 వ సంవత్సరంలో ఈ మూడు విశ్వవిద్యాలయాలకు వరుసగా రు. 68,88,200 లు , రు. 15,30,600 లు, రు. 16,50,000 లు గ్రాంట్లు యివ్వబడినవని తెలియజేశారు.

గ్రాంటుల విషయంలో ప్రభుత్వం మూడు విశ్వవిద్యాలయాలకూ మధ్య విచక్షణ చూపడమెందుకని, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, మరి కొందరు సభ్యులు ప్రశ్నించారు.

ఆ యా యూనివర్శిటీల అవసరాలను బట్టి అక్కడ నిర్వహించవలసిన అభివృద్ధి కార్యక్రమాలనుబట్టి గ్రాంట్లుమంజూరు చేయబడతాయని శ్రీ పి. వి. జి. రాజు సమాధాన మిచ్చారు.

ఉస్మానియా యూనివర్శిటీ 11 అనుబంధ కళాశాలలను నిర్వహించవలసి ఉన్నదని, అదీకాక 1961—63సంవత్సరాలలో గ్రాంట్లుమంజూరు చేయబడినప్పుడు తాను విద్యాశాఖ మంత్రి కానని శ్రీ రాజు చెప్పారు.

శ్రీ ఎం. పిచ్చయ్య : శాసనసభ్యుల సూచనలను పరిశీలించి మూడు యూనివర్శిటీలకు సమానమైన ప్రాముఖ్యం ప్రభుత్వం ఎందుకివ్వకూడదు ?

మంత్రి : అవును. సాధ్యమైనంత వరకూ మూడు యూనివర్శిటీలకు సమాన గ్రాంటులు యివ్వడమే ప్రభుత్వాశయం.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు (సి. డి. ఎల్. ఎఫ్.) ప్రశ్నకు సమాధానంగా విద్యామంత్రి ప్రస్తుత సంవత్సరంలో ప్రభుత్వం కొత్త యూనివర్శిటీని గాని, కళాశాలను గాని, హైస్కూలును గాని, ప్రారంభించబోవటంలేదని చెప్పారు. విద్యాశాఖ గ్రాంటులలో కేంద్రప్రభుత్వం చేసిన గ్రాంటులే యిందుకు కారణమనీ, ప్రణాళికలో విద్యాశాఖ బడ్జెట్‌నుంచి ఐదుకోట్ల రూపాయలు పైగా కోత జరిగిందనీ, ఈ మొత్తం మంజూరు అయితే తప్ప ఏ కార్యక్రమమూ అమలు జరుపడానికి వీలులేదని మంత్రి తెలియజేశారు.

ఇంకా కొంత అధిక గ్రాంటు మంజూరు అయితే శాసనసభ్యులను సంప్రదించి పెక్కు కార్యక్రమాలను అమలు జరుపడానికి తాను సిద్ధంగా వున్నానని మంత్రి అన్నారు.

నాలుగవ విశ్వవిద్యాలయం నెలకొల్పే నిమిత్తం మూడవ ప్రణాళికలో కేటాయించిన రు. 10 లక్షల గ్రాంటుకూడారద్దయినట్లే నని చెబుతూ, బడ్జెట్టులో అయిదు కోట్ల కోత ఉన్నప్పుడు యీటువంటి పథకాలను అమలు పరచడం వీలెలాగవుతుందని మంత్రి ప్రశ్నించారు.

మాధ్యమిక, ఉన్నత పాఠశాలల భవనాల నిర్మాణం నిమిత్తం ఈ సంవత్సరం 20 లక్షల గ్రాంటు యివ్వబడిందనికూడా మంత్రి తెలియజేశారు.

ప్రీ యూనివర్సిటీ కోర్సుకు కొత్త సిలబస్

శ్రీ జి. సి. కొండయ్య అడిగిన మరొక ప్రశ్నకు సమాధానంగా శ్రీ పి. వి. జి. రాజు ఈ సంవత్సరం ప్రీ యూనివర్సిటీ కోర్సుకు ఆంధ్ర విశ్వవిద్యాలయం కొత్త పాఠ్య ప్రణాళికను తయారుచేసిందని, తక్కిన యూనివర్శిటీలు తమ స్వంత విధానాలనే అనుసరిస్తాయని చెప్పారు.

ప్రభుత్వ బహుళార్థ సాధక ఉన్నత పాఠశాలలలో బోధనాభాషగా ఇంగ్లీషును వచ్చే సంవత్సరంనుంచి ప్రవేశపెట్టే యోచన ప్రభుత్వానికి లేదని శ్రీ ఇ. అయ్యపురెడ్డి (కాంగ్రెస్) కి మంత్రి సమాధాన మిచ్చారు.

వృత్తివిద్యల నభ్యసించే విద్యార్థులు 486 మందికి 1961—62 సంవత్సరంలో రు. 3,79,000లు, 1962—63 వ సంవత్సరంలో రు. 3,01,200 లు ఋణాలు మంజూరు చేయబడ్డాయని శ్రీ ఎ. పి. వజ్రవేలుచెట్టికి మంత్రి చెప్పారు.

విజయవాడలో వైద్య కళాశాల

విజయవాడలో వైద్య కళాశాలను ప్రారంభించే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ ఎస్. ఆర్. వై. శివరామ ప్రసాద్ శ్రీ ఎ. సర్వేశ్వరరావు ప్రశ్నకు సమాధానం చెప్పారు.

రాష్ట్రప్రభుత్వం చేతిపనులసర్వేను చేపట్టిందని, ఇంకా అదిపూర్తికాలేదని, పరిశ్రమల మంత్రి శ్రీ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య శ్రీ పి. రాజగోపాల్ నాయుడు ప్రశ్నకు జవాబిచ్చారు.

శ్రీ పోతుల గున్నయ్య (కాంగ్రెస్) కు సమాధానంగా రాష్ట్రంలో ఏడుచేతిపనుల వస్తువిక్రయశాలలున్నాయని, 1962—63 వ సంవత్సరంలో రు. 34,20,000 ల విలువగల వస్తువులు విదేశాలలో అమ్ముడుపోయాయని, మంత్రి తెలియజేశారు. ప్రభుత్వంచే ఒకే పరిశ్రమ నిర్వహింపబడుతున్నదని (నిర్మల్ పరిశ్రమ), 1962—63 సంవత్సరంలో ఈ పరిశ్రమలో రు. 7,092 లు నష్టం కలిగిందని, మంత్రి అన్నారు.

హైదరాబాదులోని కుటీరపరిశ్రమల వస్తువిక్రయశాలవలన లాభాలు రాకపోగా ఈ విక్రయశాల నెలకొల్పడానికి సంవత్సరానికి రు. 59,115 లు ఖర్చవుతున్నదని, డాక్టర్ లక్ష్మీనరసయ్య శ్రీ అయ్యపురెడ్డికి సమాధాన మిచ్చారు.

నిజాంపంచదార ఫ్యాక్టరీ

నిజాం పంచదార ఫ్యాక్టరీ ఒక 'కార్బన్‌డై ఆక్సైడ్ ప్లాంటు'ను 1959 సంవత్సరంలో హైదరాబాద్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ నుండి రు. 4.59 లక్షలకు కొన్నదని ఈ నెలనుండి ప్లాంటు పని ప్రారంభించగలదని శ్రీ వజ్రవేలుచెట్టికి మంత్రి చెప్పారు.

ఆయన వేసిన మరొక ప్రశ్నకు సమాధానంగా మంత్రి 1961 లో నిజాం పంచదార ఫ్యాక్టరీ రు. 34,691 లు కోల్పోయిందని, ఆ నష్టం ఇంతవరకు భర్తీ కాలేదని మంత్రి తెలియజేశారు.

కొబ్బరిచెట్లనుంచి నీరా

మద్యనిషేధశాఖామంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు, శ్రీ వి. రామస్వామిరెడ్డి ప్రశ్నకు సమాధానం చెబుతూ, తాటిచెట్లనుండి కాక, కొబ్బరిచెట్లనుండి నీరా తయారుచేయడానికి అనుమతి యివ్వదల్చిందన్నారు.

నిషాబంది లోకకార్యక్షేత్రాలు

హైదరాబాద్, కోదాడ (నల్గొండజిల్లా) లలో 'నిషాబంది లోకకార్యక్షేత్రాలు, నిర్వహించడానికి రాష్ట్ర మద్యనిషేధమండలికి మొదటి వాయిదాగా రు. 5,000 మంజూరుచేయబడిందని ఈ రెండు కేంద్రాలు ప్రారంభించబడి పనిచేస్తున్నాయని శ్రీ రాజమల్లుకు మంత్రి చెప్పారు.

శ్రీ టేక్‌చంద్ నాయకత్వాన మద్యనిషేధ పరిశీలనబృందం మన రాష్ట్రంలో పర్యటించినప్పుడు మద్యనిషేధంపై తన అభిప్రాయాన్ని రాష్ట్ర ప్రభుత్వంవారికి తెలియజేయలేదనీ, ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న పరిస్థితిని పరిశీలించడానికే ఆ బృందం వచ్చిందనీ, శ్రీ రాజగోపాలనాయుడు ప్రశ్నకు శ్రీ ఎం. ఆర్. అప్పారావు జవాబిచ్చారు.

నీరా తయారీకి కొత్తయంత్రాలు

శ్రీ రాజమల్లు ప్రశ్నకు సమాధానంగా ప్రభుత్వానికి వున్న రెండు నీరా బట్టీలకు కొత్తయంత్రాలు కొనే విషయం ప్రభుత్వం పరిశీలిస్తున్నదని మంత్రి చెప్పారు.

ద్రాక్షారామం మునిసిపల్ కౌన్సిల్

శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రశ్నకు సమాధానమిస్తూ, ద్రాక్షారామం మునిసిపలు కౌన్సిలు సామర్థ్యంతో పనులను నిర్వహించలేకపోవడంవల్ల దానిని రద్దు చేయవలసివచ్చిందని, కౌన్సిల్‌కూడా రద్దు కావడానికి అంగీకరించిందని, మునిసిపలు పరిపాలనాశాఖ మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య చెప్పారు.

కొత్తగూడెంకు మునిసిపల్ కమిటీ

ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెంకు మునిసిపల్ కమిటీని గాని, పంచాయతీనిగాని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సంకల్పించిందని శ్రీ కె. బుచ్చయ్య (సి.డి.ఎల్.ఎఫ్.) కు మంత్రి చెప్పారు.

ఇండియాపై భుట్టో నిందారోపణలు

కరాచీ, మార్చి 11:— కాశ్మీర్ సమస్య పరిష్కారంపై తేలేదాని ఇండియా—పాకిస్తాన్ ఉపఖండంలో శాంతి నెలకొనజాలదని పాక్ విదేశాంగమంత్రి శ్రీ భుట్టో నిన్న ఇక్కడ హెచ్చరించారు.

కాశ్మీర్ సమస్యపై భద్రతాసంఘం తిరిగి సమావేశం కావలసిన అవసరాన్ని గురించి ఒత్తిడి తేవడానికిగాను లండన్‌మీదుగా, న్యూయార్కు వెళ్ళబోయేముందు తన గౌరవార్థం జరిగిన విందులో ప్రసంగిస్తూ శ్రీ భుట్టో పై విధంగా హెచ్చరించారు.

చైనా, పాకిస్తాన్‌లు రెండూ కలిసి తనకు ప్రమాదం తెచ్చిపెడుతున్నవని ప్రచారం చేసేందుకు భారతదేశాన్ని ఈ సందర్భంలో ఆయన విమర్శించారు కూడా.

భారతదేశంపై పాకిస్తాన్ ఎన్నడూ దురాక్రమణ జరపలేదని, పైపెచ్చు భారతదేశమే ఐదుసార్లు దురాక్రమణ జరిపిందని ఆయనఅన్నారు. ఈ ఆరోపణను వివరించడానికి మాత్రం ఆయన ప్రయత్నించలేదు.

పాకిస్తాన్ దురాక్రమణ జరుపుతుందని భారతదేశం భయ పడడానికి అవకాశం ఏమీ లేదని, కాశ్మీర్ సమస్య ఉత్పన్నమైన తర్వాత గత పదహారు సంవత్సరాలలోను పాకిస్తాన్ ఎన్నడూ కత్తి చేపట్టలేదని శ్రీ భుట్టోఅన్నారు.

కాశ్మీర్‌లో భారత భూభాగంపై పాకిస్తాన్ దురాక్రమణ జరిపిందని భారత ప్రభుత్వం ఆరోపించడం 'సాహసోపేతమైన' విషయమని ఆయన అన్నారు.

పాకిస్తాన్ దురాక్రమణ జరుపవచ్చునని భారతదేశం నిజంగా భయపడుతున్నట్లయితే, పాకిస్తాన్‌తో గౌరవపూర్వకమైన ఒప్పందం కుదుర్చుకోవడం మంచిదని ఆయన సలహా ఇచ్చారు కూడా.

భారత ప్రభుత్వం జాత్యహంకార విధానాన్ని, వచ్చిఇంపీరియలిస్టు విధానాలను అవలంబిస్తున్నదనికూడా ఆయన ఆరోపించారు.

అడ్వొకేట్-జనరల్ పదవి

ఇంకా ఏటీనిర్ణయం జరగలేదట

('ఆంధ్రప్రభ' విలేఖరి)

హైదరాబాద్, మార్చి 11:— రాష్ట్ర అడ్వొకేట్—జనరల్ నియామకంపై ఇంతవరకు ఎట్టి నిర్ణయం జరగలేదు.

ఈ సందర్భంలో శ్రీ పి. భుజంగరావు, శ్రీ బి. వి. సుబ్రహ్మణ్యం గార్ల పేర్లు ఎక్కువగా వినవస్తున్నవి.

ఇండియాకు బ్రిటిష్ సైనిక సహాయం తగ్గింపు

లండన్, మార్చి 11:— ఇండియాకుబ్రిటన్ చేయవలసిన సైనిక సహాయం విలువ 90 లక్షల పౌనులనుంచి 73,27,000 పౌనులకు తగ్గించివేయబడుతున్నట్లు కామన్‌వెల్త్ దేశాలకు, విదేశాలకు సంబంధించిన సివిల్ అంచనాలు తెల్పుతున్నవి.

న్యూయార్కు ప్రతి

న్యూయార్కు, మార్చి 12:—

క్రితం క్లోజింగ్	33.35
నేటి ఓపెనింగ్	33.25

స్వర్ణకారుల ఋణాలకు ఐదుకోట్ల రూపాయలు

1964-65 లో కేటాయించినట్లు కేంద్ర స్వర్ణ నియంత్రణ కమిషనరు వెల్లడి

మద్రాసు, మార్చి 12:— స్వర్ణకారుల పునరావాసానికి 1964—65 సంవత్సరంలో ఐదుకోట్ల రూపాయలను కేటాయించినట్లు కేంద్ర స్వర్ణ నియంత్రణ కమిషనర్ శ్రీ బి.పి. పాండే నేడిక్కడ వెల్లడించారు.

ఈ మొత్తాన్ని అప్పుల రూపేణ పంచుతారని, ఈ అప్పులను తిరిగి చెల్లించే కాల వ్యవధిని మూడునుంచి ఐదు సంవత్సరాలకు పెంచనున్నామని కూడా శ్రీ పాండే వివరించారు.

సువర్ణాభరణాలకు రాళ్ళు బిగించేవారు, మెరుగుపెట్టేవారు, వజ్రాలను కోసేవారు, ఇంకా ఇతర నిపుణులు తమ పనిని తిరిగి ప్రారంభించవచ్చునని, వీరి సహకారం లేనిదే స్వర్ణకారులు తమ వృత్తిని కొనసాగించలేరు గనుక ఇలా అనుమతించనున్నామని కూడా ఆయన తెలిపారు.

ఈ సౌలభ్యం మేరకు, ఈ పనివారికి లైసెన్సులు ఇవ్వడానికి వీలుగా బంగారు కంట్రోలు ఉత్తరువును సవరిస్తారని ఆయన పత్రికలవారికి తెలిపారు.

లైసెన్సులు వున్న స్వర్ణకారులు 24 కారెట్ల ప్రమాణం గల ఆలయ ఆభరణాలను దేవాలయాల ప్రాంగణాలలో తయారుచేయవచ్చు.

బంగారం కంట్రోలును సడలించే అవకాశాలను ఆయన తోసిపుచ్చారు.

వజ్రాలు, స్వర్ణ, రజిత, లోహ కార్మికుల సంఘం ఆయనకు ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పిస్తూ స్వర్ణకారులు తమవద్ద మూడు వందల గ్రాముల బంగారాన్ని వుంచుకోడానికి అనుమతించాలని కోరారు. ప్రస్తుతం స్వర్ణకారుల వద్ద 100 గ్రాముల బంగారం మాత్రమే వుండాలనే నిబంధనవుంది.

శిస్తు రెమిషన్

(1 వ పేజీ తరువాయి)

పత్రంలో పేర్కొన్నారు. 1964 ఫిబ్రవరి నాటికి బకాయీల వసూళ్ళ పరిస్థితిని గురించి కూడా ఆయన తెలియజేశారు.

జాయింటు పట్టాల రద్దు చట్టం ఇంకా 'పెండింగ్‌లో' ఉన్నందున పట్టాదారులకు 'ప్యాన్ పుస్తకాల' పద్ధతి ప్రవేశపెట్టబడినదనీ, ప్యాన్‌పుస్తకాలపద్ధతిని ప్రవేశపెట్టడం నిర్బంధం చేసి, దానిని సక్రమంగా నిర్వహించేటందుకు రెవిన్యూ అధికారులకు, పట్టాదారులకు చట్టబద్ధంగా బాధ్యత అప్పగించకపోతే దాని లక్ష్యం పరిపూర్ణంగా నెరవేరదు కనుక ఇందునిమిత్తం త్వరలో శాసనసభలో ఒక బిల్లు ప్రవేశపెట్టడం జరుగుతుందని మంత్రి తెలియజేశారు.

అదనపు భూమిశిస్తు అమలులోకి రావడం దృష్ట్యా శిస్తు రెమిషన్ నిబంధనలు ఉదారంగా ఉండాలని ప్రభుత్వం భావించినదని ఆయన అన్నారు.

1964—65 లో రైత్వారీ, ఇతర నికరాదాయం దాదాపు రు. 18 కోట్లు ఉండగలదని అంచనా వేయబడినట్లు ఆయన తెలియజేశారు.

ప్రభుత్వపు బంజరు భూములు పంపిణీ చేసే విధానాన్ని గురించి ప్రస్తావిస్తూ మంత్రి తన పత్రంలో, ఈ భూములు మన సైనికులకు పంచిపెట్టడం జరుగుతుందని, సైనిక సిబ్బంది అవసరాలు తీరిన పిదపనే శేషించిన భూములు భూములేని పేద ప్రజలకు పంచిపెట్టడం జరుగుతుందని విశదపరిచారు.

అక్రమంగా రైతులు నీటిపారుదల సౌకర్యాలను పొందిన భూములంపై విధించే జరిమానాలను మామూలు నీటి తీరువకంటె 10 రెట్లుకు తగ్గించడానికి కూడా ప్రభుత్వం నిర్ణయించినదని ఆయన తెలియజేశారు.

శిస్తు బకాయీలను వసూలు చేయడానికి ప్రత్యేక కార్యక్రమం ప్రారంభించామని ఈ సంవత్సరం వసూలు చేయవలసిన మొత్తం రు. 5,11,34,459 లకు గాను ఫిబ్రవరి 15 నాటికి రు. 1,30,62,185 లు వసూలు చేయబడినవని ఇంకా రు. 3,80,72,274 లు వసూలు కావలసి ఉన్నదని మంత్రి పేర్కొన్నారు.

మైనర్ ఇరిగేషన్ సాధన సంపత్తులకు మరమ్మత్తులు చేసుకోడానికి నెల్లూరు జిల్లాకు రు. 1,50,000 లు విశాఖపట్నానికి రు. 6 లక్షలు కేటాయించబడినవని, ప్రధాని జాతీయ సహాయ నిధినుండి రు. 15,000 లు అందినవని, ఆ మొత్తం 5 జిల్లాలలో వ్యయపరచబడినవని, గుంటూరు జిల్లాలో రు. 2.20 లక్షల మేరకు, కృష్ణాజిల్లాలో రు. 1 లక్ష మేరకు ప్రత్యేక ఋణాలు మంజూరు చేయబడినవని ఆయన తెలియజేశారు.

గ్రామాధికారుల సమస్యలు

గ్రామాధికారులకు సంబంధించిన సాధారణ స్వభావంకల ఫిర్యాదులన్నిటినీ 6 మాసాల కొకసారి లేదా ఏడాదికి మూడుసార్లు విని, వాటిని పరిష్కారంచేసే నిమిత్తం, స్థానిక ఆర్. డి. ఒ. లేక కలెక్టర్, స్థానిక గ్రామాధికారుల సంఘం ప్రతినిధులతో డివిజనల్, జిల్లా స్థాయిలలో 'డిపార్ట్‌మెంటల్ స్టాఫ్ కౌన్సిల్సు' ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సంకల్పించినదని కూడా రెవిన్యూ మంత్రి వెల్లడించారు.

చీకటిలో స్పీకర్

హైదరాబాద్, మార్చి 12:— "హియర్ అని చెప్పే ఆచారం పాటించడం, స్పీకరు చీకటిలో వుంచాలని కాబోలు!' అని స్పీకర్ శ్రీబి.వి. సుబ్బారెడ్డి నేటి అసెంబ్లీ సమావేశంలో చమత్కరించారు.

రెవెన్యూమంత్రి,సభ్యులకందజేసినది "1964—65 సంవత్సరం రెవెన్యూపద్దుల ప్రకటనకాదని 1963—64 సంవత్సరం రెవెన్యూ శాఖ పరిపాలన సమీక్ష' అని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, స్పీకర్ దృష్టికి తీసుకొని వచ్చినప్పుడు, సమాధానంగా ఆయన అలాఅన్నారు.

తనకు ఆసమీక్షా పత్రం యివ్వలేదని, ఇలా తనను చీకటిలో వుంచడం ద్వారా తనమనస్సు స్వచ్ఛంగా నిర్మలంగా వుండేలా తోడ్పడుటమేనని స్పీకర్ చమత్కరించినప్పుడు శాసనసభ నవ్వులతో నిండింది.

పాకిస్తాన్‌లో అల్పసంఖ్యాక వర్గాల ప్రజల దుస్థితిపై లోకసభలో శ్రీ ఖన్నా వివరణ

న్యూఢిల్లీ, మార్చి 12 :—

"70 లేక 80 వేలమంది శరణార్థులు తూర్పు పాకిస్తాన్‌నుండి భారతదేశానికి క్రొత్తగా తరలివస్తున్నారనే గాక, తూర్పు పాకిస్తాన్‌లో అల్పసంఖ్యాకవర్గానికి చెందినవారు స్త్రీగాని, బాలుడుగాని, వృద్ధుడుగాని - ఎవరికి భద్రత, రక్షణ అనేది లేదు" అని పునరావాసమంత్రి శ్రీ మెహర్‌చంద్ ఖన్నా చేసిన ప్రకటనను లోకసభ యావత్తూ నిశ్శబ్దంగా మ్రాన్పడి ఆలకించింది.

స్థానిక అధికారుల మద్దతుతో తూర్పు పాకిస్తాన్‌నుండి నెట్టివేయబడిన అల్పసంఖ్యాకవర్గాల వారి పునరావాస వసతి సౌకర్యం నిమిత్తం పాకిస్తాన్‌నుండి కొన్నిచదరపుమైళ్ళభూమిని ముదరా కోరవలసిందని పలన వచ్చిన క్రిస్టియన్ నాయకులు కొందరు తమకు సలహా యిచ్చారని శ్రీ ఖన్నా వెల్లడించారు.

భారతదేశానికివచ్చిన పాకిస్తాన్ అధికసంఖ్యాకవర్గంవారిని నిర్దయగా మనదేశపుపొలిమేరల అవతలకు నెట్టివేయవలసినదని, ఈదేశంలో ఉద్యోగాలు సంపాదించుకున్న పాకిస్తానీలను ఉద్యోగాలనుండి తొలగించి స్వదేశానికి సాగనంపవలసిందని, శ్రీ ఖన్నాను కలుసుకున్న కాందిశీకులు క్రిస్టియన్ మిషనరీలు అభ్యర్థించారు.

పి. ఎస్. పి. సభ్యుడు శ్రీ హేంబారువా యిచ్చిన అల్ప వ్యవధి ప్రశ్నపై తూర్పు పాకిస్తాన్ శరణార్థుల విషయం చర్చకు వచ్చింది.

పాకిస్తాన్‌జరిపిన దుండగాలవిషయమై ప్రపంచ అంతఃకరణను మేల్కొలపాలి. ఈ సమస్య ఎంతటి బృహద్రూపం దాల్చిందోకూడా ప్రపంచానికి వెల్లడి చేయాలి అని సభ్యులు అన్నప్పుడు శ్రీ ఖన్నా, సభ్యులు ఈ సూచనను విదేశాంగ వ్యవహారాల శాఖకు అందజేయాలి అన్నారు. దానిమీద సభలో ఒక చిన్న కలవరం బయలు దేరింది. కుపిత ప్రతిపక్ష సభ్యులు దానివిషాద యిప్పుడు సభలో విదేశాంగ వ్యవహారాల సభ్యులపై ప్రశ్నలకు సమాధానం చెప్పవచ్చు నన్నారు. ఏ మంత్రి సమాధానం చెబుతున్నప్పటికీ ప్రధాన మంత్రి నెహ్రూ అది తన శాఖకు సంబంధించిందైతే తనకు తెలిసిన అదనపు సమాచారాన్ని అందించేవారని శ్రీ హిరేన్ ముఖర్జీ, శ్రీ మహావీర్ త్యాగీ, శ్రీ ఎన్. జి. రంగా గారలు అన్నారు.

శరణార్థులతో నేను మాట్లాడిన దానినిబట్టి పలన వచ్చిన వారిలో ఒక్క పురుషున్నా పాకిస్తాన్‌కు పోవడానికి ఇష్టపడటంలేదని తెలిసిందని శ్రీ ఖన్నా అన్నారు.

కాందిశీకుల పునరావాసం నిమిత్తం, విదేశాల నుండి ద్రవ్యసేకరణకై ప్రభుత్వం ప్రయత్నిస్తుందా అని అడిగిన ప్రశ్నకు సమాధానంగా శ్రీ ఖన్నా "యింతవరకు 80,90 లక్షలమంది శరణార్థులకు పునరావాసం కల్పించబడింది. విదేశాలనుండి పిసరుమెత్తు సహాయం రాలేదు. నన్ను కలుసుకొన్న క్రిస్టియన్ మిషనరీలు కొందరు ఏదో సహాయం చేస్తామన్నారు. సరే శుభం అన్నాను నేను" అన్నారు.

దండకారణ్యంలో మానా శిబిరంలో కాందిశీకుల రద్దీ జాస్తిగా ఉన్నదనే ఆరోపణ దృష్ట్యా కాందిశీకుల పునరావాసానికి ప్రత్యామ్నాయపు ఏర్పాట్లు ఏమైనా జరుగుతున్నాయా అని శ్రీ హిరేన్‌ముఖర్జీ అడిగారు.

శ్రీ ఖన్నా—"తూర్పు పాకిస్తాన్‌నుండి పశ్చిమ బెంగాలుకు వచ్చిన శరణార్థుల సంఖ్య సుమారు 50 వేలుంటుంది. ఇందులో 15,000 మందిని దండకారణ్యంలోని మానాశిబిరానికి పంపారు. ఇంకా కొన్ని క్రొత్త శిబిరాలు ప్రారంభించవలసినదని అచట అధికారులకు చెప్పాను.

కాందిశీకుల నిమిత్తం శిబిరాలను ప్రారంభించవలసిందని చాలా రాష్ట్ర ప్రభుత్వాలను కోరాను. వారందరూ సామభావంతో వీరినైనంత ఎక్కువమంది కాందిశీకులకు పునరావాసం కల్పించగలమన్నారు.

ఆసుపత్రులలో తలపెట్టిన సమ్మె కమ్యూనిస్టుల ఎత్తుగడ

కార్మికమంత్రి శ్రీ బి వి గురుమూర్తి విమర్శ

హైదరాబాద్, మార్చి 12:— ఆస్పత్రి సర్వీసులలో ఆంధ్రప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ సంఘాలు ప్రారంభించాలనుకుంటున్న సమ్మెను కార్మికశాఖామంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి తీవ్రంగా విమర్శించారు.

రాష్ట్ర ఆరోగ్య, వైద్య ఉద్యోగుల సంఘం గాంధీ ఆస్పత్రిశాఖ ప్రథమవార్షిక మహాసభను ప్రారంభిస్తూ మంత్రి పై విధంగా అన్నారు.

పరిశ్రమలు, ఇతరరంగాల పురోభివృద్ధికి ఒక పటిష్టమైన ట్రేడ్‌యూనియన్‌ఉద్యమం అవసరమని, ఇది కార్మికుల స్థితిగతులనుకూడా మెరుగుపరచగలదని ఆయన అన్నారు.

భారతదేశంపై చైనా దండయాత్ర జరిపిన తర్వాత కమ్యూనిస్టులు తమ ప్రతిపత్తిని తిరిగి సంపాదించడానికే ఆంధ్రప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు ఈ సమ్మెను తలపెట్టిందని, ఇది వారి రాజకీయపు ఎత్తు అని, వైద్య ఆరోగ్య భారతీయ వైద్యశాఖలలో పనిచేసేవారు కమ్యూనిస్టులపట్ల అప్రమత్తులై వుండాలని శ్రీ గురుమూర్తి అన్నారు.

సభకు శ్రీ జి. వెంకటస్వామి అధ్యక్షత వహించారు. యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ కె. యం. ఖాన్ ప్రారంభంలో స్వాగతం చెప్పారు.

రాష్ట్రంలో కుటుంబ నియంత్రణ

హైదరాబాద్, మార్చి 12:— రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ వై. శివరామప్రసాద్ నేడు శాసనసభలో వైద్యశాఖ పద్దుపై జరిగిన చర్చకు సమాధానం ఇస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు జయప్రదం అయినవని చెప్పేందుకు శాసనసభ నియోజకవర్గాల సంఖ్యలో 13, పార్లమెంటరీ స్థానాలు రెండూ తగ్గడమే నిదర్శనమని పేర్కొన్నారు.

శ్రీ జె. మల్లారెడ్డి (యు. డి. ఎఫ్.) మాట్లాడుతూ నియోజకవర్గాల పునర్విభజన తర్వాత జనాభా పెరిగినందున మంత్రిగారు చెప్పినదాన్ని అంగీకరించడానికి వీలులేదన్నారు.

న్యూఢిల్లీ, మార్చి 12:— ఆహారధాన్యాలలో ప్రభుత్వ వ్యాపారంవలన 1962—63లో రు. 23. 95 కోట్లనష్టం వచ్చింది.

సినీతార సావిత్రికి 'నటీశిరోమణి' బిరుదు

హైదరాబాద్‌లో 40 మహిళా సమాజాల తరఫున ఘనసన్మానం

హైదరాబాద్, మార్చి 11:— ప్రముఖ సినీతార శ్రీమతి సావిత్రి గణేశన్‌కు బంజారాహిల్స్‌లోని 40 మహిళా సమాజాల తరఫున నిన్న ఘన సన్మానం జరిగింది.

శ్రీ గణేశన్, శ్రీమతి సావిత్రి గణేశన్‌లను యువతి మండలివద్దనుంచి విమానముపై ఎక్కించి ఊరేగింపుగా తీసుకువచ్చారు.

రవీంద్రభారతి ద్వారంవద్ద ఆడపడుచులు పూర్ణకుంభంతో స్వాగతమిచ్చారు.

ఈ సన్మానోత్సవానికి శ్రీమతి రాజకుమారి శ్రీనగేష్ అధ్యక్షత వహించారు. శ్రీమతి వై. సీతాకుమారిముఖ్య అతిథులనుపరిచయంచేశారు.

శ్రీ ఏ. నాగేశ్వరరావు వెండి తెరకు శ్రీమతి సావిత్రి సేవను గురించి, ఆమె నటనా వైదుష్యాన్ని గురించి, ప్రసంగించారు.

పద్మశ్రీ స్థానం నరసింహారావు ఈ ప్రముఖ సినీతారకు "నటి శిరోమణి" బిరుదప్రదానం చేశారు.

శ్రీ నరసింహారావు మాట్లాడుతూ శ్రీమతి భానుమతి, శ్రీమతి కన్నాంబ వంటి ప్రముఖ తారలను కూడా వారు వెండితెరకు చేసిన సేవను గౌరవ సూచకంగా సన్మానం చేయాలన్నారు.

పెక్కు సమాజాలవారు ఈ దంపతులను పుష్పమాలాలంకృతులను గావించారు.

ఆహ్వానసంఘం తరువున శ్రీమతి రాజకుమారి శ్రీనగేష్ ఒకశాలువను శ్రీమతి సావిత్రికిబహూకరించారు.

శ్రీ గణేశన్, శ్రీమతి సావిత్రి మాట్లాడుతూ తమకు ఈ అపూర్వ సన్మానం జరిపినందుకు కృతజ్ఞత తెలిపారు.

రుమేనియన్ నాయకులతో మావో సంభాషణలు

పెకింగు, మార్చి 12 :— చైనీస్ కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షులు మావో—సే—టుంగ్ నిన్న యిక్కడ రుమేనియా కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధివర్గ నాయకులతో స్నేహపూర్వకమైన సంప్రతింపులు జరిగినట్లు చైనీస్ పత్రికలు ప్రకటించాయి. రుమేనియా ప్రధాని శ్రీ ఇయాన్ గెయార్గీ మౌరెర్ ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించారు.

పెకింగ్ వచ్చిన తరువాత ఈ ప్రతినిధివర్గం ఛైర్మన్ మావోను కలుసుకోవడం యిదే ప్రథమం. ఛైర్మన్ మావో గత నెలరోజులుగా, ప్రజ లెవరికీ దర్శనం ఇవ్వడం లేదు. ఆయన అస్వస్థులుగా ఉన్నట్లు పుకార్లు వినవస్తున్నాయి. కాని, అధికారరీత్యా ధృవీకరించబడలేదు.

రుమేనియా ప్రతినిధులతో సంభాషణల అనంతరం వారిగౌరవార్థం శ్రీ మావో విందు జరిపారు.

చైనా, రుమేనియా దేశాలమధ్య సంబంధాలను గురించి చర్చించేనిమిత్తం రుమేనియా ప్రతినిధులు ఇక్కడికి వచ్చి తొమ్మిది రోజులయింది.

శ్రీ పటాస్కర్‌కు కొత్తపదవి

ఢిల్లీ మార్చి 11:— త్వరలో మధ్యప్రదేశ్ గవర్నరు పదవినుంచి విరమించనున్న శ్రీ హెచ్. వి. పటాస్కర్ నాలుగవ ఫైనాన్స్ కమిషన్ అధ్యక్షుడుగా నియమించబడవచ్చునని అనుకుంటున్నారు.

కేంద్ర ఫైనాన్సు శాఖకు చెందిన సమన్వయాకరణ విభాగం అడిషనల్ సెక్రటరీగా వున్న శ్రీ పి. సి. మాథ్యూ నాల్గవ ఫైనాన్సుకమిషన్‌లో సభ్యుడుగాను, దానికి కార్యదర్శిగాను పనిచేయ గలరట.

ఏ దృష్టిలోనైనా చూడండి....

అనుష్ఠానమే లెక్కలోకి వచ్చేది

ప్రీమియర్ టైర్లు దృఢమైన చిరకాలము మన్నే ట్రెడ్ రకములను గలిగియుండి అద్భుతంగా ఎక్కువ మైళ్ల నడక నిచ్చునని అంగీకరింపబడినవి. వీటి నిర్మాణంలో ప్రతి దశయందును నమ్మదగిన అత్యధిక శ్రేష్ఠతా పరిమాణమును నిబంధని వహించిన తీవ్రమైన శ్రద్ధకు ఫలితమే ఇది.

విదేశములందు శిక్షణ పొందిన భారతీయ మరియు విదేశీ సాంకేతిక నిపుణులు నిర్మాణంలో ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానమును ఉపయోగించారు. మా విదేశీ సహకారులు, ప్రపంచంలోని ముగ్గురు పెద్ద టైరు ఉత్పత్తిదార్లలో ఒకరైన, ప్రపంచమంతటా ప్లాంటులను కలిగియుండిన్న రేకే సాంకేతికంగా తోడ్పడినట్టి యునైటెడ్ స్టేట్సు రబ్బర్ కంపెనీ ఆఫ్ న్యూయార్కు. వారిచే నడుస్తున్న సాంకేతిక పరిజ్ఞానము సమకూర్చబడింది.

ప్రీమియర్ టైర్స



ప్రీమియర్ టైర్స లి.

డాక్టర్ ఎర్‌హార్డ్ భారత్ సందర్శన

న్యూఢిల్లీ, మార్చి 12:— ఇండియాను సందర్శించ వలసిందన్న భారత ప్రధాని శ్రీ నెహ్రూ ఆహ్వానాన్ని పశ్చిమజర్మనీ ఛాన్సెలర్ డాక్టర్ ఎర్‌హార్డ్ అంగీకరించినట్లు భారత విదేశాంగశాఖ ప్రకటించింది.

అయితే ఆయన ఎప్పుడు ఇండియాకు వచ్చేదీ ఆతర్వాత ఉభయత్రా వీలువెంబడిని నిర్ణయించ బడగలదట.

కృష్ణా-గోదావరి నదీ జలాల వివాదం

సాంకేతిక సాయిపరిశీలనలో వున్నట్లు డాకర్ కె. యల్. రావు ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 12:—ఆంధ్ర, మైసూరు, మహారాష్ట్రల మధ్య కృష్ణా, గోదావరీ నదీజలాల పంపిణీ విషయం సాంకేతికస్థాయి పరిశీలనలో వున్నది. కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నిన్న రాజ్యసభలో శ్రీ బాబూభాయ్ ఎం. చినాయ్‌కు తెలియజేశారు.

కంబోడియాకు బ్రిటన్ అధిక్షేపణ

లండన్, మార్చి 12:— కంబోడియా రాజధాని నాంపెన్‌లో విద్యార్థులు నిన్న బ్రిటిష్ దౌత్య కార్యాలయంపై దాడులు జరిపి విపరీతమైన నష్టం కలుగజేసినందుకు కంబోడియా ప్రభుత్వానికి బ్రిటన్ అధిక్షేపణ తెలియజేసింది.

ప్రభుత్వ ఆసుపత్రులలో అవినీతి: ప్రబలంగా ఉన్నదని అసెంబ్లీలో సభ్యుల విమర్శ

హైదరాబాద్, మార్చి 12:—

వైద్యశాఖపద్దులపై నేడు రాష్ట్రఅసెంబ్లీలో జరిగినచర్చసందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులను చేర్చుకోవడంలో, చికిత్స చేయడంలో అవినీతి హెచ్చుగా ఉన్నదని సూచింపబడినది.

శ్రీ పి. వీరభద్రరావు (కాంగ్రెస్): ప్రజారోగ్యమిండిపోతున్నారని ఆయన అన్నారు. జాతీ శాఖ సంచార వ్యాన్లవల్ల ప్రయోజనం కనుపించ ఆరోగ్యం అభివృద్ధి చేయాలనే ప్రభుత్వకోర్కె డంలేదు. ప్రతి ఇంటికి పెరుగు దొడ్డి ఏర్పాటుకార్యరూపం దాల్చాలన్నారు. అయేటందుకు ఆశాఖచర్య తీసుకోవాలి. మురికి ప్రాథమిక కేంద్రాలలో ఏత్తైన పరికరాలు పేటలను నిర్మూలించాలి. కుష్ఠువుల, బిచ్చలేకపోవడం మూలంగా జిల్లాఆస్పత్రులలో రద్దీ గాంధ్రవల్ల బాధ పెరిగి పోతున్నది. కుష్ఠువులుఎక్కువ అవుతున్నదని శ్రీ గోవిందరావు అన్నారు. తమ ఇళ్లమంచి బయటికి రాకుండా ఉండేందుకురాత్రిపూట కాపలాదారుని నియమించని కార బిల్లు ప్రవేశపెట్టాలి. రాజమహేంద్రవరంలో ఇంగా కసింకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మిషనరీలు నడుపుతున్న టి. బి. ఆసుపత్రిమంచి రు. 5 వేలు విలువగల మందులు పోయాయి. సేవ చేస్తున్నది. ప్రభుత్వం ఈ ఆసుపత్రికి అక్కడ వైద్యుడు కూడా లేడనీ, తగిన సిబ్బంది ఉదారంగా గ్రాంటులు మంజూరు చేయాలి. లేకపోవడంవల్ల చాలాకేంద్రాలు పనిచేయలేక పోతున్నాయని శ్రీ గోవిందరావు అన్నారు.

డాక్టర్ ఎస్. సత్యనారాయణ (ఎన్.డి.) ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్స్ ఆసుపత్రిలో పిల్లలచికిత్సా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. పిల్లలకు పునరావాస కేంద్రాలను నెలకొల్పాలి. మందుల పరిశోధన సంస్థను ఏర్పాటు చేయాలి.

విశాఖపట్నంలోని కింగ్‌జార్జి ఆస్పత్రిలో అవలంబిస్తున్న అవినీతికర విధానాలను ఆయన వివరించారు.

కలరా మనదేశంలోతప్ప ఇతర దేశాలలోనిర్మూలింపబడినది. టీకాలు వేయడమేగాక ఆరోగ్య విషయాలను ప్రజలకు తెలియజేయాలి.

పబ్లిక్ అక్కౌంట్సుకమిటీ తరుచుగా ఆస్పత్రిని సందర్శించడంద్వారా మందులను అమ్మడం మొదలైన దురాచారాలను మాన్పించవచ్చునని ఆయన సూచించారు. టి. బి. ఆస్పత్రులలో పనిచేసే వైద్యులకు 'ప్రమాద భీమాను'— ఏర్పాటు చేయాలన్నారు.

తర్వాత మంత్రి చర్చకు జవాబు చెప్పారు.

శ్రీ జి. రామారావు:(కమ్యూనిస్టు)గుడివాడలో ఆసుపత్రి నెలకొల్పి చాలారోజులయింది. దానిని అభివృద్ధి చేయాలి. ప్రసూతి కేసులు విర్వహించడానికి ప్రతినాలుగు అయిదు గ్రామాలకు ఒక మంత్రసానిని నియమించాలి. ఆహార పదార్థాలకల్తీ నిరోధించడానికి ప్రజారోగ్య చట్టాన్ని గట్టిగా అమలు పరచాలి. హోమియోపతీ కళాశాలకు తగు సహాయం చేయాలి. అలోపతి వైద్యులస్థాయిలోనే హోమియోపతి వైద్యులను ఉద్యోగాలలో నియమించాలి.

శ్రీ సలాఉద్దీన్ ఒవైసీ (మజ్లిస్): ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పటినుంచి రాజధానీనగరంలో వైద్య సౌకర్యాలు హెచ్చగలవని నగరవాసులు ఆసించారు. కాని జనాభా అనేకరెట్లు పెరిగినా వైద్యశాలలసంఖ్యమాత్రం హెచ్చలేదు. నగరం మధ్యలో స్థాపించిన ఫ్యాక్టరీలవల్ల వ్యాధులు అధికమవుతున్నాయి. దోమల నివారణకు చల్లేమందు నగరంలో వృధా అయిపోతున్నది. ఫలితంకనుపించడం లేదు.

శ్రీ జె. మల్లారెడ్డి (యు.డి.ఎఫ్): ప్రాథమిక వైద్య కేంద్రాలలో సాధారణంగా డాక్టర్లు ఉండడంలేదు. అయిదుసంవత్సరాలు సర్వీసులోఉండే హామీతో వైద్యవిద్యార్థులకు ప్రభుత్వం విద్యార్థి వేతనాలు మంజూరుచేయాలి. ఆయుర్వేదానికి ప్రభుత్వం పూర్తిగా సహాయంచేయడంలేదు. హోటళ్ళు పరిశుభ్రంగా లేనందున అంటువ్యాధులు వ్యాపిస్తున్నాయి. వైద్యకళాశాలలలో ప్రత్యేకించి ఉస్మానియా కళాశాలలో "షిఫ్ట్" పద్ధతి ప్రవేశపెట్టి విరివిగా విద్యార్థులను చేర్చుకోవాలి.

శ్రీ సి.గంగిసెట్టి (కాంగ్రెస్): అమలాపురం ఆసుపత్రిని హెడ్‌క్వార్టర్స్ ఆసుపత్రిస్థాయికి మార్చాలి.

శ్రీవానిలాల: (ఇండిపెండెంటు): మంచాల సంఖ్య హెచ్చించడానికి పద్దులలో అవకాశం కల్పించబడినది. కాని తదనుగుణంగా డాక్టర్లు, నర్సులసంఖ్య హెచ్చించడానికి అవకాశం కల్పించలేదు. తరుచుగా బదలాయించడంవల్ల సిబ్బందికి బాధ కలుగుతున్నది. వరంగల్‌లో ప్రజారోగ్యశాఖ ప్రాంతీయ డైరెక్టరు నగరం హెడ్ క్వార్టర్స్‌గా చేసుకుని తన విధుల నిర్వహణకు వరంగల్‌కు వెడుతూ ఉంటారని చెపుతున్నారు.

ఒంగోలులో రక్షణనిధి వసూళ్లలో దుర్వినియోగం జరిగినదని ఫిర్యాదుచేసిన వ్యక్తిని ప్రభుత్వం కక్షతో మరొకచోటికి బదలాయించింది. దోషులను రక్షించి నిర్దోషులను శిక్షించవద్దని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

కొంతమంది డాక్టర్లు ఒకమంత్రి లేక గవర్నరు ఆరోగ్యాన్ని పరీక్షిస్తూ ఉంటారనీ, వారిని మంత్రులడాక్టర్లుగా వర్ణిస్తున్నారనీ విచారించగా తెలిసింది. ఈపద్ధతి మంచిదికాదు. డాక్టరు లేని ఆసుపత్రులు దేనికి?

గుంటూరులో అంటువ్యాధి తగిలిన రోగులకు ఉద్దేశించిన బ్లాకును రెండు సంవత్సరాల నుంచీ ఉపయోగించడంలేదు.

ప్రతిజిల్లాఆసుపత్రిలోను "పంచకర్మ" అనే కేరళలో అమలులోనున్న పద్ధతిని ప్రవేశపెట్టాలి. ఇది చాలా ఉపయోగకారిగా ఉండగలదు.

శ్రీమతి శాంతాబాయ్ తాల్‌పాలికర్ (కాంగ్రెస్) మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గంలో ప్రసూతి కేంద్రం, కొన్ని ఆయుర్వేదిక్ వైద్యశాలలు స్థాపించాలని కోరారు.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు (కమ్యూ) గిరిజన ప్రాంతం గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలస్థాపనకు 10 వేలరూపాయలు విరాళం ఇవ్వాలనే నిబంధనను తొలగించాలన్నారు. వరంగల్‌లోని కాకతీయ మెడికల్ కాలేజీని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలనీ, సీటుకు 6 వేల రూపాయలు విరాళంగా వసూలుచేసే నిబంధనను రద్దుచేయాలనీ సూచించారు. ఆస్పత్రులలో పడకలు కేటాయించడానికి కొందరు అవినీతికి పాల్పడుతున్నారనీ, దానిని నిరోధించడానికి ప్రభుత్వం ఏంచేయాలనుకుంటున్నదో మంత్రిగారు శాసనసభకు తెలియజేయాలని ఆయన కోరారు. ప్రభుత్వ ఆస్పత్రులలో పనిచేసే వైద్యులు ప్రైవేటు ప్రాక్టీసు చేసుకోవడానికి అనుమతించకూడదని ఆయన సూచించారు.

డాక్టర్ కె. నాగన్న (కాం) ప్రభుత్వం అన్ని రకాల వైద్యవిధానాలనూ సామభావంతో పరిశీలించాలనీ, దేశీయ వైద్యవిధానం అభివృద్ధికి ప్రోత్సాహం ఇవ్వాలని అన్నారు.

శ్రీ ఎ. గోవిందరావు (కమ్యూ) చర్చను ముగిస్తూ రాష్ట్రంలో ఎక్కువ వైద్యసౌకర్యాలు కావాలన్నారు.

అత్యవసర పరిస్థితివల్ల వైద్యశాఖకు ప్రణాళికలో తగ్గించిన కేటాయింపులు తిరిగి ఇవ్వాలని ఆయన విజ్ఞప్తిచేశారు. ఏవిధమైన లంచం ఇవ్వకుండా ఆస్పత్రిలో ప్రవేశంపొంది చికిత్స పొందాలనిసామాన్యప్రజానీకం కన్నకలలుకలలుగానే

ఆరోగ్యమంత్రి ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

వరంగల్, గుంటూరు ఆసుపత్రులలో పడకల సంఖ్య హెచ్చించబడుతుందని, తృతీయ ప్రణాళికాంతానికి విజయవాడలో తలపెట్టిన ఆసుపత్రి నెలకొనేటట్లు చేయడానికి అన్నివిధాల కృషి జరుగగలదని ఆసుపత్రికి సంబంధించిన ప్లానులు, అంచనాలు తయారౌతున్నాయని మంత్రిహామీ యిచ్చారు.

గుంటూరు ఆసుపత్రిలో నర్సింగు సిబ్బంది చాలినంతగా లేదనే విషయాన్ని అంగీకరిస్తూ, పడకల సంఖ్య హెచ్చించడంతో అదనంగామరికొందరు నర్సులు నియమించవలసి వుంటుందని మంత్రి అన్నారు.

ప్రమాదాల సందర్భంలో ఇచ్చే టెలిగ్రాములకు తొలి ప్రాధాన్యం యివ్వాలనిడాక్టర్ వి. ఎల్. నారాయణ చేసిన సూచనను అంగీకరిస్తూ, టెలిగ్రాఫ్ శాఖ వారితో ఆ విషయంపై సంప్రతించగలవని మంత్రి చెప్పారు. గ్రామాలలో నాటువైద్యుల బెడద తప్పడం లేదు. కాని, వారు చేస్తున్న వైద్యం హానికరమైన ఫలితాలకు దారితీసినప్పుడే వారిపై చర్య గైకొనడానికి వీలు పడుతుందని ఆరోగ్యమంత్రి అన్నారు.

రాష్ట్రంలో పోలియోవ్యాధి క్రమేణా అంతరిస్తున్నదని, తిరిగి అది తలయెత్తే సూచనలు కనపడినట్లయితే, కెనడా నుంచి తిరిగి పోలియో వాక్సిన్ దిగుమతిచేసుకోవచ్చునని,మంత్రిఅన్నారు.

రాష్ట్రంలో క్షయవ్యాధి ఉధృతరూపం ధరిస్తున్నదని, ఈవ్యాధివల్ల బాధపడుతున్న రోగులకు ఆసుపత్రులలో ప్రవేశం దొరకటం దుర్లభమవుతున్నదని సభ్యులుచేసిన ఆరోపణలను గురించి ప్రస్తావిస్తూ, ఆసుపత్రులలో పడకల సంఖ్యకు మించి హెచ్చు రోగులు రావడంవల్లనే ఈ పరిస్థితి ఏర్పడుతున్నదని మంత్రి అన్నారు.

దంత వైద్యం

అన్ని జిల్లా ఆసుపత్రులలోను దంతవైద్య విభాగాలు ఏర్పాటు చేయబడినవని, రాజమండ్రి ఆసుపత్రిలో పడకల సంఖ్యను పెంచే అవకాశాన్ని ప్రభుత్వం పరిశీలించగలదని, ఆయన చెప్పారు.

ప్రజారోగ్య పరిరక్షణకు బడ్జెటులో చేయబడినకేటాయింపుతగినంతగా లేదనే విషయాన్ని అంగీకరిస్తూ,ప్రస్తుత పరిస్థితులలో అంతకంటె హెచ్చు సొమ్ము కేటాయించడానికి అవకాశం లేకపోయి ఉండవచ్చునని ఆయన అన్నారు. గుడివాడలోని హోమియో ఆసుపత్రికి గ్రాంటు హెచ్చించబడుతుందని ఆయన హామీ యిచ్చారు.

ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేసే డాక్టర్లు బైట విడిగా ప్రాక్టీసు చేసుకోవడానికి అనుమతి యివ్వబడిందని, కాని, ఆసుపత్రిలోనే వారు ఆ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ప్రభుత్వ దృష్టికి తెచ్చినట్లయితే వారిపై తగు చర్యలు గైకొనబడగలవని మంత్రి అన్నారు.

ఒక సభ్యుడు సూచించినట్లు డాక్టర్లకు స్టైపెండు ఇవ్వడానికి వీలులేదని మంత్రి చెప్పారు.

అమలాపురం ఆసుపత్రిలోని లేడీ డాక్టరును బదిలీ చేయడానికి తన సహచరుడైన డాక్టరుతో ఆమె కలిసి పనిచేయలేక పోవడమే కారణమని, ఈ సందర్భంలో లేడీ డాక్టరును అక్కడే ఉంచి మేల్ డాక్టరును మరొక చోటికి బదిలీ చేయడం న్యాయంగా కనపడేదికాదని మంత్రి అన్నారు.

పేదవారికి ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సౌకర్యాలు లభించనట్లు నిర్దిష్టంగా ఒక్క దృష్టాంతరమైనా ప్రభుత్వ దృష్టికితెచ్చినట్లైతేప్రభుత్వం తగు చర్యలు గైకొనగలదని ఆయనహామీ ఇచ్చారు.

మంత్రులకు, గవర్నర్‌కు వైద్య సేవ చేయుటానికి నియుక్తులైన డాక్టర్లు ప్రతిరోజూ మధ్యాహ్నం ఒంటిగంటకు గాని, ఆసుపత్రులకు రావడంలేదన్న ఆరోపణలను గురించి ప్రస్తావిస్తూ, మంత్రులకోసం వారిని ఎవరు నియమించారో తనకు తెలియదని, ఆరోగ్యమంత్రి అన్నారు. (సభలో హర్ష ధ్వానాలు). తానైతే ఎన్నడూ అస్వస్థతకు గురి కాలేదు కాబట్టి ఈ విషయం తనకు తెలియదని ఆయన అన్నారు.

ఆయుర్వేదానికి ప్రోత్సాహం

ఆయుర్వేద వైద్యానికి అన్నివిధాలైన ప్రోత్సాహం యివ్వబడుతుందని హామీ యిస్తూ, నరాల సంబంధమైన వ్యాధులకు కేరళ చికిత్సా విధానాన్ని తాను సమర్థించజాలనని మంత్రి అన్నారు.

విశాఖపట్టణం ఆసుపత్రిలో పడకలసంఖ్య 950 మాత్రమే అయినప్పటికీ, రోగులు 1200 మందికి పైగా ఉన్నారు. పడకలు ఆక్రమించిన వారు పోగా మిగతా రోగులు ఆసుపత్రి వరండాలలో కాలక్షేపం చేస్తున్నారు. ఈ ఏర్పాటు తోగులకోరికపై జరిగినదే.

పోలవరం సీతారామ స్వామి దేవాలయ వ్యవహారాలు

అసెంబ్లీలో చర్చ

హైదరాబాద్, మార్చి 12:— పశ్చిమ గోదావరిజిల్లా పోలవరంలో శ్రీ సీతారామస్వామి వారి ఆలయ మాజీ ధర్మకర్తనుండి రికార్డులను స్వాధీనపరచుకొనడంలోవెల్లడైన ప్రభుత్వ వైఫల్యం నేటి శాసనసభా సమావేశ ప్రశ్నలసమయంలో చర్చకువచ్చినప్పుడువ్యక్తులను నిర్బంధంలోకి తీసుకోపడంలో ప్రభుత్వ అధికారాలు ఎట్టివి అనే విషయం ప్రసక్తమైంది.

దేవాదాయ ధర్మాదాయ మంత్రి శ్రీమతి టి. ఎస్. సదాలక్ష్మి శ్రీ కె. బాబూరావు (సి. ఓ. ఎల్. ఎఫ్.) ప్రశ్నకుసమాధానంగా యిలాఅన్నారు: "మాజీ ధర్మకర్త అధీనంలో ఉన్న రికార్డులు లభ్యం కానందువలన శ్రీ సీతారామస్వామివారి ఆలయ భూముల కౌలు వివరాలు అందలేదు. పోలవరం వాస్తవ్యులు శ్రీ పి. సూర్యారావుగారి కోరికపై యీ విషయం విచారింపబడింది. సమీపంలో ఉన్న మరియొక దేవాలయ కార్యనిర్వహణోద్యోగి యీ దేవాలయానికి ధర్మకర్తగా నియమింపబడ్డారు. ఆయన మాజీధర్మకర్తపై తగు చర్యలు తీసుకుంటున్నారు.

ఇప్పటి కౌలుదారునుండి విడుదల ఉత్తరువు పొందిన తరువాత 1964 మార్చి నెలలో వేలంపాటద్వారా భూములను కౌలు కివ్వవలసినదని అదే గ్రామంలోని కొడమ్మదేవి గుడి ధర్మకర్తలు ఆదేశింపబడ్డారు. మాజీ ధర్మకర్తనుండి రికార్డులను స్వాధీన పరచుకొన్న తరువాత శ్రీ సీతారామస్వామివారి ఆలయ భూముల విషయమై అవసరమైన చర్య గైకొనబడును."

మంత్రి జవాబు చదవడం పూర్తియైన వెంటనే స్పీకరు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి యిలా అన్నారు: "మీరు చెప్పిన జవాబు మీకన్నా తృప్తికరంగా ఉందోలేదో నాకు తెలియదు. మాజీ ధర్మకర్తనుండి రికార్డుల స్వాధీన పరచుకోవడం తనకు చేతకాలేదని ప్రభుత్వం ఒప్పుకుంటున్న దవా దీని అర్థం?"

మంత్రి — రికార్డులను సంపాదించడం మాకు చేతకాలేదు. అందువల్ల న్యాయస్థానంలో అర్జీ దాఖలు చేసుకుంటున్నాము. మాజీధర్మకర్త ప్రభుత్వం యిచ్చిన నోటీసులను తీసుకోవడంలేదు తీసుకోవడంలేదు."

స్పీకరు — ప్రభుత్వం అంత చేతకాకుండా ఉన్నదని నేను అనుకోను. అవ్యక్తిని నిర్బంధంలోకి తీసుకుని ప్రభుత్వం రికార్డులను స్వాధీన పరచుకోలేదా?

శ్రీ పి. సుందరయ్య (ప్రతిపక్ష నాయకుడు): భారత రక్షణ నిబంధనల క్రింద ప్రభుత్వం మాజీ ధర్మకర్తను ఎందుకు నిర్బంధంలోకి తీసుకోలేదు? మమ్మల్ని (కమ్యూనిస్టులను) నిర్బంధంలోకి తీసుకోవడానికి అదే అస్త్రం ప్రయోగిస్తోంది కదా?

మంత్రి — ప్రభుత్వం న్యాయస్థానంలో అర్జీ దాఖలు చేసుకుంటోందని చెప్పనే చెప్పాను. మిగిలిన ప్రయత్నాలన్నీ విఫలమైతే చివరకు భారత రక్షణ నిబంధనలనే ఆశ్రయించవలసి వస్తుంది.

శ్రీ సుందరయ్య — అయితే ప్రభుత్వం యితరమార్గాలను ప్రయత్నించకుండానే, ఉత్తర్వ్యానికి భారత రక్షణ నిబంధనలను ప్రయోగించేది మామీదే నన్నమాట!

ఇంతలో విద్యామంత్రి శ్రీ పి.వి.జి.రాజు, లేచి ఏదో చెప్పబోయారు. శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య క్రమభంగ దోషాన్ని నిరూపిస్తూ విద్యామంత్రి ఎవరిపక్షాన సమాధానం చెబుతున్నారని అడిగారు.

స్పీకరు — శ్రీ రాజు ప్రశ్నకు సమాధానం చెప్పడంలేదు.

మాజీ ధర్మకర్త చర్య నేరమవుతుందా కాదా, నేరమైతే దాన్ని ఆధారంగా తీసుకుని ప్రభుత్వం అతనిని నిర్బంధంలోకి తీసుకోకూడదా? అని శ్రీసుందరయ్య, టి. కె. ఆర్. శర్మగార్లు అడిగారు.

శ్రీ పి. వి. జి. రాజు — ఈవిషయాన్ని న్యాయస్థానమే నిర్ణయించాలి.

స్పీకరు — నేను రాజుగారు న్యాయవాది అనుకోను.

శ్రీమతి సదాలక్ష్మి — ధర్మకర్తను తొలగించాము. రికార్డులను స్వాధీన పరచవలసిందిగా ఆయనకు తాకీదు పంపించాము. ప్రభుత్వం యీవిషయంలో ఔదాసీన్యం వహించి చేతులు ముడుచుకు కూర్చోలేదు.

శ్రీ సుందరయ్య — నా వాదం స్పష్టం. రికార్డులను స్వాధీన పరచనందుకు మాజీ ధర్మకర్తను ప్రభుత్వం ఎందుకు నిర్బంధించలేదు. ఆయనమీద తగు చర్యలు జరపడానికి ప్రభుత్వానికి హక్కు ఉన్నదా లేదా అనేదే నా ప్రశ్న.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి (కాంగ్రెసు): న్యాయమూర్తి సమక్షంలో తీర్మానించబడకుండా ఒక వ్యక్తిని నిర్బంధంలోకి తీసుకోవడంగాని, లేక ఏదేని చర్య తీసుకోవడంగాని ప్రభుత్వానికి అంత సులభం కాదు.

స్పీకరు — అయ్యా మీ మాటకు అడ్డం వచ్చినందుకు మన్నించాలి. ఇండియన్ పీనల్‌కోడ్‌లో అట్టి వ్యక్తులపై చర్య తీసుకోవడానికి అనుమతించే నిబంధన ఒకటి వుంది. అయినా మీరు మంత్రి తరపున వకాల్తా పుచ్చుకోలేదుగదా?

ఈ దశలో శ్రీమతి సదాలక్ష్మి యీ విషయాన్ని పునర్విచారించచేసి సభవారికి వివేదించగలనన్నారు.

శ్రీ వావిలాల — నాకు రెండు విషయాలు స్పష్టంగా తెలియాలి.మొదటిది మాజీధర్మకర్త భూములను వేలంద్వారానే కౌలు కివ్వాడా? అనేది కార్యనిర్వాహకోద్యోగులను ప్రభుత్వంధర్మకర్తలుగా నియమించవచ్చునా లేదా అనేది రెండోది.

స్పీకరు — ఈ ప్రశ్నకు సమాధానమివ్వగల స్థితిలో మంత్రి ఉన్నారనుకోను.

శ్రీ వావిలాల — అంటే మనం అంధకారంలో ఉన్నామన్నమాట. (నవ్వు)

స్పీకరు — అవును, మనం అంధకారంలోనే ఉన్నాము.

బొంబాయి, మార్చి 11:—ఎయిర్ ఇండియా వారు అమెరికానుండి క్రొత్త బోయింగ్ విమానాన్ని కొనుగోలు చేశారని, అది 1965 మేనెలలో వారి చేతికి రాగలదని ఎయిర్ ఇండియా ప్రతినిధి ఒకరు నిన్న చెప్పారు.

మద్యనిషేధ చట్టం జయాపజయాలు —రాష్ట్ర అసెంబ్లీలో వాగ్వివాదాలు

హైదరాబాదు మార్చి 12:—

నీరాను గురించి, మద్యనిషేదాన్ని గురించి నేడు అసెంబ్లీలో వేసిన ప్రశ్నలకు అబ్కారీ మద్యనిషేధ శాఖామంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు సమాధానం ఇస్తూండగా స్పీకరు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి కలుగజేసుకుని మద్యనిషేధం విఫలమయినదని వక్కాణించారు.

కాంగ్రెసుసభ్యుడు శ్రీ వాసుదేవరావుకు ఆయన ఇలా చెప్పారు:

"ఆటువంటి ప్రశ్నలన్నీ అడిగి ఏమిలాభం? ఏమి జరుగుతున్నదీ మనందరికీ తెలుసు. అవి నీరా దుకాణాలుకాదు, అవినీరా దుకాణాలేఅయితే వేలం పాటపాడడానికి ఒక్కడూ ముందుకురాడు. అవి మద్యం దుకాణాలుక బట్టే వేలం పాటకు వస్తున్నారు."

ప్రతిపక్ష నాయకుడు శ్రీ సుందరయ్య: మద్యనిషేధం పేరిట ప్రతినెలా పోలీసులు నిర్ణీత కోటాను పొందుతున్నారు. కల్లు ఎక్కడపడితే అక్కడే దొరుకుతున్నది. ఎందుచేత ప్రభుత్వం మద్యనిషేధ చట్టాన్ని రద్దు చేయకూడదు?

చాలామంది ఇతర సభ్యులు కూడా ఇదే భావాన్ని వ్యక్తంచేశారు. నీరా పేరుతో కల్లు అమ్ముతున్నారని విమర్శించారు.

స్పీకరు:— అది ప్రభుత్వ దృక్పథంపై ఆధారపడి ఉంటుంది.

మంత్రి: శ్రీ టేక్‌చంద్ నాయకత్వాన ఏర్పాటు చేయబడిన పరిశీలక బృందం తన నివేదికను అంద జేసిన అనంతరం అఖిలభారతస్థాయిలో ఈ సమస్యపై చర్చ జరుగుతుంది. మద్యనిషేధం విఫలమైనట్లు ప్రభుత్వం భావించడం లేదు.

శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు: మద్యనిషేధం సంపూర్తిగా విఫలమైనదని అసెంబ్లీ ఇప్పుడే అభిప్రాయపడుతూండగా విఫలంకాలేదని మంత్రి ఎందుచేత పునరుద్ఘాటిస్తున్నారు? సభ్యుల అభిప్రాయాలను ప్రభుత్వం పరిశీలించదని భావమా?

స్పీకరు: మద్యనిషేధం జయప్రదమయినదని మంత్రి నమ్ముతున్నారు. నేనేమి చేయగలను?

అవిభాజ్య మద్రాసు రాష్ట్రంలో ఒకసభ్యుడు నీరాపుచ్చుకుని సభలోనే పడిపోయాడని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య చెప్పగా విద్యామంత్రి శ్రీ పి. వి.జి.రాజు తీవ్రంగా ఇలా ఆక్షేపణ తెలియజేశారు.

"సమాధానం ఇవ్వడానికి ఒక సభ్యుడు హాజరుగా లేనప్పుడు అసభ్యునిగురించిన ఈవిమర్శ దూషణగా పరిగణింపబడుతుంది. ఈ విమర్శను శ్రీవావిలాల ఉపసంహరించుకోవాలి."

శ్రీవావిలాల: ఒకయథార్థ విషయాన్ని నేనెట్లు కాదనగలను?

శ్రీ పి. వి. జి. రాజు: అది యథార్థంకాదు.

శ్రీవావిలాల: అది యథార్థమే.

శ్రీ పి. వి. జి. రాజు: పొరుగు రాష్ట్ర అసెంబ్లీ సభ్యునిగురించి చేసిన ఈ ఆరోపణను రుజువు చేయించవలసినదిగా స్పీకరును అర్థిస్తున్నాను.

స్పీకరు: ఈ విషయాన్ని గురించి ఇంతే చెప్తాను.

"రాష్ట్రంలో అమ్మే నీరా దేశంలోకెల్లా మేలైనది"

శ్రీ శ్రీమన్నారాయణ్ ప్రశంస

హైదరాబాద్, మార్చి 12:—ఆంధ్రప్రదేశ్‌లో నీరా దేశంలోకెల్లా ఉత్తమమైనదని ప్రణాళికా సంఘం సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ్ తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

సెక్రటేరియెట్ ఆవరణలోను, అసెంబ్లీ ఆవరణలోను అమ్ముతున్న నీరా దుర్వాసన కొడుతున్నదనీ, మేలురకం నీరా అమ్మేటందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలనీ కొంతమంది సభ్యులు నేడు అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో సూచించగా అబ్కారీ, మద్య నిషేధం శాఖామంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు పైన ఉదహరించిన విషయాన్ని వెల్లడించారు.

ఇక్కడ అమ్మే నీరా ఉత్తమమైన దని శ్రీ శ్రీమన్నారాయణ్, ఇతరులు ప్రశంసించారని మంత్రి వివరించారు.

సమ్మె విరమణ

కలకత్తా, మార్చి 11:— పశ్చిమబెంగాల్ కార్మికమంత్రి శ్రీ విజయసింగ్‌నహార్ జోక్యం కలుగచేసుకోవడంవల్ల గత 18 రోజులనుండి జరుగుచున్న హౌరా పాకీపనివారి సమ్మె నిన్నటి నుండి విరమింపబడింది.

జీతపుస్కేళ్ళను పునఃపరిశీలించాలనీ, కరవు బత్తెమును అసలు జీతంలో కలిపివేయాలని ఆందోళనచేయుచూ ఫిబ్రవరి 22 నుండి 3 వేలమంది పురపాలకసంఘ కార్మికులు సమ్మె చేస్తున్నారు.

సంగ్రహ ప్రకటనలు

పుస్తకములు

నస్తుతికెక్కిన పరిశ్రమదారులు 300 జపనీస్ హోం ఇండస్ట్రీస్ బుక్కు చదవండి రు 10— శే. మనూభాయ్ అండ్ కో, ఆనంద్ (ఎస్. జి).

ఏజంట్లు కావలెను

స్కౌటులు, షర్టింగులకు ఏజంట్లు కావలెను రు. 500/— వరకు రాబడి. బహుమతులు అదనం. కాంపీల్సు ఉచితం.

JINDALLS, LUDHIANA.

ప్రకటన

తాడేపల్లి పంచాయతి

(గుంటూరు జిల్లా)

1964—65 సంవత్సరమునకు తాడేపల్లి పంచాయతీకి కావలసిన దిగువతెల్పిన సామానులు, సప్లయి చేయుటకు సీలువేయబడిన టెండర్లు పంచాయతీ కార్యాలయములో 23—3—64 తేది సా. 3 గంటలువరకు తీసుకొనబడును. అదే రోజు సా. 4 గంటలువరకు టెండర్లు తెరువబడును. టెండరు షెడ్యూలు ఫారములు ఫారము 1టికి రూ. 1—00 చెల్లించి పొందవచ్చును.

1. స్టేషనరీ సామానులు ధరావత్తు రూ. 30—00
2. సాధారణ లాంతరు సామానులు ధరావత్తు రూ 50—00
3. తెల్ల కిర్సనాయిలు అగ్గిపెట్టెలు ధరావత్తు రు. 20—00
4. కన్సర్వెన్సీ సామానులు ధరావత్తు రూ. 30—00
5. బట్టము బండికి, దున్నపోతును సప్లయి చేయుట. ధరావత్తు రూ. 20—00

మరియు 24—3—1964 తేదీ ఉదయం 11 గంటలనుండి దిగువ తెల్పిన అయిటములు బహిరంగముగా వేలము వేయబడును. పాట షరతులు తదితర వివరములు పంచాయితీ కార్యాలయమందు తెలుసుకొనవచ్చును.

1. పంచాయితీ పబ్లికు మార్కెట్టులో — 1964—65 సంవత్సరమునకు శీలువసూల్చేసుకొనే హక్కు. ధరావత్తు రూ. 100—
2. 1964—65 సం. తాటాకు, తుమ్మకాయ కోసుకునే హక్కు. ధరావత్తు. రూ 10—
3. 1963—64 సం. కంపోస్టు, పాకీ చెత్త ధరావత్తు. రూ. 10—
4. 1963—64 సం. పాతమ్యాగు పేపర్లు. ధరావత్తు. రూ. 10—

[సం] యస్. సుబ్రహ్మణ్యం, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

చిట్ టెండరు నోటీసు

పంచాయతి సమితి, రంగంపేట

దిగువ కనుపరచిన పనులకు సీలు వేసిన టెండర్లు నియమితమైన ఫారములలో తూర్పుగోదావరిజిల్లా పరిషత్తులో రిజిష్టరు కాబడిన కంట్రాక్టర్లవద్దనుండిరంగంపేట పంచాయతీ సమితి బ్లాకుడెవలప్‌మెంట్ ఆఫీసరుచే ది. 20-3-64 తేదీ సాయంత్రం 4 గంటల వరకు వారి ఆఫీసులో స్వీకరించబడి అదేరోజున సాయంత్రం 4-30 లకు టెండరుదార్లుగాని, వారి ఏజంట్లుగాని హాజరుపున్నవారి సమక్షమున టెండర్లు తెరువబడును. టెండరు చేయదలచినవారలకు టెండరు షెడ్యూల్సు ఫారములు రంగంపేట పంచాయతీ సమితి ఆఫీసులో ది. 15-3-64నుండి 19-3-64తేదీ వరకు ఆఫీసు పనిచేయు కాలమున పనికి ఎదురుగా చూపబడిన టెండరు షెడ్యూలు ఖరీదు రంగంపేట పంచాయతీసమితి ఫండ్సుకు స్టేటు బ్యాంకులో సదరు సొమ్ము జమకట్టి సదరు చలానుతోసహా దరఖాస్తు దాఖలుచేసి పొందవచ్చును. సదరు సొమ్ము ఎట్టి పరిస్థితులలోను వాపసు యివ్వబడదు.

ఎ. టెండరు తెరువబడు తేదీ ఏ కారణముచేతగాని, గవర్నమెంటువారిచే శలవుదినముగా పరిగణింపబడినయెడల, మరుసటి రోజున అదే టయిముకు టెండర్లు తీసుకొనబడును.

బి. ఏవిధమైన కారణములు తెలియజేయకుండగనే కొన్ని టెండర్లుగాని, అన్ని టెండర్లుగాని రద్దు చేయు అధికారము బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు కలిగియుండును. టెండరుదర్లు తెలియజేయు రేట్లు అన్నియు, రూపాయిలు, నయాపైసలలోను, వ్రాతమూలకముగాను, అంకెలలోను కూడా వ్రాయవలెను.

సి. ఇన్‌కంటాక్సు లేక సేల్సుటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్లు తప్పక జతపర్చవలెను. పనికి ప్రథమ ధరావత్తు సొమ్ము నేషనల్ డిఫెన్సు సర్టిఫికెట్లు రూపములో. కట్టి టెండరుతో జతపరచి కవరులోపెట్టి పనిపేర కవరుపైవ్రాసి దాఖలుచేయవలెను. చెక్కులు, బ్యాంకుడ్రాఫ్టులు క్యాషు రూపములో ధరావత్తు సొమ్ము ఎట్టి పరిస్థితులలోను తీసుకొనబడవు.

1. రంగంపేట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనము కట్టుటకు. టెండరు డాక్యుమెంటు ఖరీదు. రు. న. పై. 5—10 ప్రథమ ధరావత్తు సొమ్ము. రు. 400— పనిపూర్తిచేయు కాలం. 3 నెలలు కంట్రాక్టు విధం రేటెడ్ పద్ధతి

గొడవర్తి సుబ్బారావు, బ్లాకుడెవలప్‌మెంట్ ఆఫీసరు.

అమ్మకము

భూముల అమ్మకం

శ్రీకాకుళం జిల్లా శ్రీకాకుళం, శ్రీ వెంకటేశ్వర స్వామివారియొక్క శ్రీకాకుళంతాలూకా,పురుషోత్తమపురం మధురా, పెద్దపాలెం, గ్రామంలో యున్న సర్వే నెం. 1002, 1003 రు. గల జిరాయితి పల్లం భూములు య. 8—5 ట్లు, సదరు పెద్దపాలెం గ్రామంలో తే. 28.3.64 ది మధ్యాహ్నం గం. 3—00 లకు బహిరంగవేలములో అమ్మకము జరిపించబడును.

పాటదారులు ప్రథమ ధరావత్తుగా రు. 500 లు చెల్లించవలెను. పాట షరతులు యీ దిగువ సంతకము చేసినవారి ద్వారా తెలుసుకొన వచ్చును.

మూది వెంకటరమణారావు, హెరిడిటరీ ట్రస్టీ, శ్రీకాకుళం.

వేలము ప్రకటన

భట్టిప్రోలు పంచాయతి

భట్టిప్రోలు పంచాయతి ఏరియాలోని యీ దిగువ వేలంపాటలు ది. 28-3-64 తేదీ సాయంత్రము 3 గంటలకు భట్టిప్రోలు పంచాయతీ ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారిచే పంచాయతీ ఆఫీసులో బహిరంగముగా వేలం పెట్టబడును. పాటలలో పాల్గొనదలచినవారు ముందుగా ధరావత్తు చెల్లించి పాటలలో పాల్గొనవలెను. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవలెను.

1. 1964-65 సం. పకు కూరగాయల మార్కెట్టు వేలంపాట. చెల్లించవలసిన డిపాజిట్ రూ. 100
2. 1963-64సం.రపు కంపోస్టు వేలముపాట చెల్లించవలసిన డిపాజిట్టు.. రు. 25—
3. 1963-64 సం. రపు వార్తాపత్రికలు వేలముపాట. చెల్లించవలసిన డిపాజిట్టు రు. 10—

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

టెండరు నోటీసులు

మారుటూరు పంచాయతి

అనకాపల్లి తాలూకా మారుటూరు పంచాయితీ ఈ క్రింద వివరించిన పనులు చేయుటకు పంచాయితీ అధ్యక్షులుచే తే 16-3-64 సాయంత్రము 3 గం. వరకు సీలువేయబడిన టెండర్లు తీసుకొనబడి అదే దినము గం. 3—30 లకు హాజరయిన టెండరుదారులఎదుట తెరువబడును. మిగతావివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

1. జగ్గారాయుడు కోనేరు రిపేరు చేయుటకు మట్టి పని. ఎస్టిమేషను రు 5000 డిపాజిట్టు రు 250

ప్రెసిడెంటు

కాజ పంచాయతీ, కృష్ణాజిల్లా

దిగువ పనులు చేయించుటకు ఎస్టిమేటు మొత్తముపై నూటికి రూ. 5— డిపాజిటు చెల్లించి సీల్డు టెండర్లు ది 19-3-64 గురువారము సాయంకాలము గం 4—00లోగా దాఖలు చేసుకొనవలసినదిగా రిజిష్టర్డు కంట్రాక్టర్లను కోరడమైనది. టెండర్లు అదేరోజు సాయంత్రము గం. 4—30 లకు హాజరైన కంట్రాక్టర్ల సమక్షమున తెరువబడును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొనవచ్చును.

1. మేనేజరు మెయిన్ చానెలు పై 4/0 వద్ద కల్వర్టు కట్టుట. ఎస్టిమేటు. రు. 2,000—
2. పద్దారాయుడు తోట చెరువుకు రివెటుమెంటు వేయుట. ఎస్టిమేటు. రు. 1,100—

ఏ. జయరామారావు, ఎగ్జిక్యూటివు ఆఫీసరు

బెండపూడి పంచాయతి

తూర్పుగోదావరి జిల్లా బెండపూడి పంచాయతీ సమితి వారిచే 30-3-64 తేదీ సాయంత్రము4 గం. వరకు సీలువేయబడిన టెండర్లు 1964—65 సం. లో ఈదిగువ సుదహరించిన వస్తువులు సప్లయి చేయుటకు గాను తీసుకొనబడును. టెండరు ఫారములు రు. 5—10 న. పై. చెల్లించి ఆఫీసునుండి 28-3-64 వరకు పొందవచ్చును.

1. దావాయిపేట, ఎల్లాయిపేట, అద్దరిపేట గ్రామములలోని చేపల క్యూరింగు యార్డులకు. విలువ. రు. 5,000— ధరావత్తు. రు. 50—
2. బెండపూడి రూరలు కమ్యూనిటీవర్కుషాపుకు టేకు కలప సప్లయి చేయుట. విలువ. రు. 5,000— ధరావత్తు రు 50—
3. బెజవాడ, మంగళగిరి సిమ్మెంటు ఫ్యాక్టరీలనుండి సిమ్మెంటు తెచ్చుటకు. విలువ. రు. 5,000— ధరావత్తు . రు. 50—

[సం] వి. పెదకాపు, బ్లాకుడెవలప్‌మెంట్ ఆఫీసరు, బెండపూడి.

ప్రకటన

"పంచాయతి సర్పంచు"

(సంక్షిప్త గ్రామపంచాయితీ చట్టము). వెల. 3—00 పోస్టేజి అదనం.

గ్రామ పంచాయితీ సభ్యులసంఖ్యసభ్యులఎన్నిక, సభ్యుల కాలపరిమితి, సర్పంచు, ఉపసర్పంచులను ఎన్నుకొనుట, సర్పంచు, ఉపసర్పంచు, సభ్యుల అధికారములు, విధులు, పంచాయితీ సర్పంచులకు 60 సలహాలు యింకా అనేక విషయములు పొందుపర్చబడినవి. ప్రతి సభ్యునకు, సర్పంచుకు కల్పతరువు వంటిది. నేడే మీకాపీకి ఆర్డరుచేయుంతి

పంచాయితి లా ఆఫీసు (చట్టముల ప్రచురణ కర్తలు) గూటాల: పశ్చిమ గోదావరిజిల్లా.

టెండర్లు

ఆంధ్ర విశ్వవిద్యాలయము, వాల్తేరు

No. AA6/406/63 dated 5-3-64.

ఆంధ్ర యూనివర్సిటీ న్యూక్లియర్ కెమిస్ట్రీ డిపార్టుమెంటుకు ఫర్నిచరు సప్లయి చేసేనిమిత్తం సీల్డు టెండర్లు 20—3—64 సా. 4గం.వరకు వాల్తేరులోని ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రారు గారిచే కోరబడుతున్నవి. షెడ్యూల్సు, స్పెసిఫికేషనులు వాటి ఖరీదు క్రింద రు 10— చెల్లించి దరఖాస్తు మీద రిజిస్ట్రారునుండి పొందవచ్చును.

వి. ఎస్. సీతారామయ్య, అసిస్టెంటు రిజిస్ట్రారు (అకౌంట్సు) యూనివర్సిటీ ఆఫీసు. వాల్తేరు.

విజయవాడ ఆంధ్ర సిమ్మెంటు ఫ్యాక్టరీమండి సుమారు 62 టన్నుల సిమ్మెంటును లారీలద్వారా తుని మునిసిపల్ ఆఫీసు గోడవున్సుకు తీసుకొని వచ్చి నిలువచేసి వప్పచెప్పుటకు 16—3—64 తారీకు సాయంత్రం 4 గం. ల వరకు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు దారుడు రు. 100— లు ధరావత్తు కట్టి టెండరు దాఖలు చేసుకొనవలయును. సదరు ధరావత్తు మొత్తము సరుకు వప్పచెప్పినపిదప వాపసు చేయబడును. ఆర్డరు ఇచ్చినవారము దినములలోగా సిమ్మెంటు తీసికొనిరావలయును.

ది 16—3—64 వ తారీకున సాయంత్రము 4 గం. లకు మునిసిపల్ మ్యునిసిపాలిటీ దున్నపోతును మునిసిపల్ ఆఫీసులో బహిరంగంగా వేలము వేయబడును. కావలసిన వారు పాటలో పాల్గొనవచ్చును.

[సం] యస్. జె సుందరరావు, కమీషనరు

టెండరు ప్రకటన

సింగుపురం పంచాయతి

శ్రీకాకుళంజిల్లా శ్రీకాకుళం తాలూకా సింగుపురం పంచాయితీకి సంబంధించిన యీ దిగువ పనిచేయుటకు సీల్డు టెండర్లు సదరు పంచాయితీ అధ్యక్షులవారిచే తే 16-3-1964 తేదీ మధ్యాహ్నము 12 గం: వరకు పంచాయితీ ఆఫీసులో తీసుకొనబడును. సదరు టెండర్లు అదేరోజున సాయంకాలము 4 గం:లకు తెరువబడును. షెడ్యూలులో వివరించిన డిపాజిట్టు చెల్లించి రశీదు టెండరు దరఖాస్తుతో జతపరచవలెను. మిగతా వివరములు ఆఫీసు పనిచేయుకాలములో తెలుసుకొనవచ్చును. డిపాజిటు నగదు రూపములో మాత్రమే చెల్లించవలెను.

పంచాయితీ ఆఫీసు భవన నిర్మాణము. ఎస్టిమేటు డిపాజిటు మొత్తం. రూ. 10,000— రూ 500—

ప్రెసిడెంటు.

కావలెను

పురోన్నత పాఠశాల, రాజమండ్రి

Town High School Rajahmundry.

ప్రభుత్వ అర్హతలుగల ఒకరెండవగ్రేడుతెలుగు పండిట్ గవర్నమెంటుస్కేలు (రు. 80+10+8) స్కూలు కరస్పాండెంటుగార్కిదరఖాస్తు 15—3—64 లోగా పంపవలెను. నకలు రాజమండ్రి డి. ఇ. ఒ. గార్కి పంపవలెను.

కరెస్పాండెంటు.

అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీస్ లిమిటెడ్. కృష్ణా సిమెంటువర్క్సు

సెకండరీ గ్రేడు, టీచర్సు సర్టిఫికెట్టు కలిగి 2—3 సంవత్సరముల లోగడ అనుభవము కలిగిన యిద్దరు సెకండరీ గ్రేడు (రెండుండు టీచర్లు, 2/3 సంవత్సరముల లోగడ అనుభవము కలిగి హైయ్యర్గ్రేడు టీచర్స్ సర్టిఫికెట్టు కలిగిన యిద్దరు హైయ్యర్‌గ్రేడు (రెండుండు టీచర్లు, వర్క్సు) ప్రయిమరీ స్కూలుకు కావలెను.

సెకండరీ గ్రేడుటీచరుఒక ఉద్యోగం ఖాయమైనది. మిగతావిప్రస్తుతము తాత్కాలికము.

సెకండరీ గ్రేడు (రెండుండు టీచరుకు ప్రారంభ జీతము నెలకు రు80—లున్ను, హైయరుగ్రేడు (రెండుండు టీచరుకు రు—70—లున్ను యివ్వబడును. ఇతర సౌకర్యములు అనగా డి.ఏ. యింటి అద్దె అలవెన్సు, ఓవర్‌టైమ్ చేసినప్పుడు బోనసు వగైరా కలవు.

వయస్సు, అర్హతలు, అనుభవమువగైరా వివరములతో దరఖాస్తులు 23—3—64లోగా మేనేజరు, కృష్ణాసిమెంటువర్క్సు, పి.ఓ. కృష్ణా సిమెంటువర్క్సు, డిస్ట్రిక్టు గుంటూరుకు చేరవలెను.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్సుపోర్టు కా

టెండరు నోటీసు

హైదరాబాద్, సికింద్రాబాద్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్ తాలూకు బస్సుల వెలుపలి భాగంమీదను (1) బస్సు షెల్టర్సుమీదను ప్రకటనలు ప్రదర్శించే నిమిత్తం ప్రకటనలు సేకరించడానికి పబ్లిసిటీ ఏజంట్లనుంచి, అర్హులైన జేసులనుంచి సీల్డు టెండర్లు కోరబడుతున్నవి.

పై రెండు అయిటములకు ఒక్కొకదానికి విడివిడిగా టెండర్లు 20—3—64 మ. 12 గంటలు లోగా చేరులాగున హైదరాబాద్, గౌలిగూడ, ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. సెంట్రల్ డివిజన్, డివిజనల్ కంట్రోలరుకు పంపవలెను. టెండరు ఫారములు ఒక్కొక్కటి రు. 10— వంతున గౌలిగూడ, సెంట్రల్ డివిజన్, డివిజనల్ కంట్రోలరునుంచి పొందవచ్చును.

చీఫ్ ఎగిక్యూటివు ఆఫీసర్.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్

టెండరు నోటీసు

1964—65 లో కంట్రాక్టు పద్ధతిమీద బస్సు స్టేషన్లలో కాంటీనులు, బుక్‌స్టాల్సు కిళ్లీ దుకాణములు వగైరా నడుపుకొనడానికి నిర్ణీత ఫారములో సీల్డు టెండర్లు కోరబడుతున్నవి అభించగల వసతి వివరములు దిగువ యివ్వబడినవి.

సెంట్రల్ డివిజన్:

పిటిబస్సు స్టేషన్

(ఏ) రిఫ్రెష్‌మెంటు రూము (బి) బుక్‌స్టాలు.

పటన్‌చేరు బస్‌స్టాండు: టీ స్టాల్.

తెలంగాణా డివిజన్:

1. కాంటీనులు (ఏ) నిజామాబాద్ (బి) సంగారెడ్డి (సి) కరీంనగర్ (డి) వనపర్తి (ఇ) మెదక్ (ఎఫ్) నిజాంసాగర్.
2. బుక్-స్టాల్సు (ఏ) వనపర్తి (బి) సంగారెడ్డి (సి) మెదక్ (డి) హుస్నాబాద్ (ఇ) సిద్దిపేట.
3. కిళీ దుకాణములు (ఏ) కరీంనగర్ (బి) మెదక్.
4. ఫ్రూట్ స్టాల్సు: కరీంనగర్.

కృష్ణా డివిజన్:

1. కాంటీనులు (ఏ) గుడివాడ (బి) నూజివీడు (సి) జగ్గయ్యపేట (డి) మచిలీపట్టణం
2. బుక్-స్టాల్సు (ఏ) విజయవాడ (బి) గుడివాడ (సి) నూజివీడు.
3. ఫ్రూట్ స్టాల్సు (ఏ) విజయవాడ (బి) గుడివాడ (సి) నూజివీడు (డి) జగ్గయ్యపేట.
4. కిళీ షాపులు (ఏ) విజయవాడ (బి) గుడివాడ (సి) జగ్గయ్యపేట.

పశ్చిమ గోదావరి డివిజన్:

కొవ్వూరు బస్‌స్టాండు: కాంటీన్.

తాడేపల్లిగూడెం బస్‌స్టాండు (ఏ) కాంటీను (బి) బుక్‌స్టాలు (సి) ఫ్రూట్‌స్టాల్.

గుంటూరు డివిజన్:

వినుకొండ బస్‌స్టాండు కాంటీన్—కం—ఫ్రూట్ షాపు.

టెండరు ఫారములు ఒక్కొకదానికి రు. 5— చెల్లించి ఆయా డివిజనల్ కంట్రోలర్లనుంచిగాని ఆయా డిపోల సూపర్‌వైజర్సు—ఇన్—చార్జి నుంచిగాని పొందవచ్చును. పూర్తిచేసిన టెండర్లు 20—3—64 మ. 12—గం.లలోగా చేరులాగున ఆయా డివిజనల్ కంట్రోలరుకు పంపవలెను.

చీఫ్ ఎగ్జిక్యూటివు ఆఫీసర్.

సోషలిస్టు-పి.ఎస్.పి.ల విలీనం సమస్య

పి. ఎస్. పి. నాయకుల వైఖరిపట్ల సోషలిస్టుల అసంతృప్తి

న్యూఢిల్లీ, మార్చి 9:— సోషలిస్టు, ప్రజా సోషలిస్టుపార్టీలు విలీనం కావాలన్న ప్రతిపాదన విషయంలో ప్రజాసోషలిస్టుపార్టీ అగ్రనాయకులవైఖరి సోషలిస్టుపార్టీ వర్గాల వారికి కొంత అసంతృప్తి, ఆశాభంగము కలిగించినట్లు కనిపిస్తున్నది.

ఈ రెండుపార్టీలమధ్య కొన్నాళ్ళుగా కొంత సామరస్యపూర్వకమైన వాతావరణం కనుపిస్తూ వచ్చింది. అయితే ప్రభుత్వవిధానాలపట్ల నిరసన సూచకంగా 'జనవాణి' దినోత్సవాన్ని జరపాలని సోషలిస్టుపార్టీ నిర్ణయించుకుని అందుకు ఏర్పాట్లుచేస్తున్న సందర్భంలో, ఆ నిరసన దినోత్సవంలో పాల్గొనడానికి ప్రజాసోషలిస్టుపార్టీ వారు నిరాకరించిన కారణంగా, సోషలిస్టుపార్టీ వర్గాలలో ఇట్టి అసంతృప్తి, ఆశాభంగము కలిగినట్లు భావించబడుతున్నది.

రాజ్యసభకు తిరిగి ఎన్నికలు జరగనున్న సందర్భంలో కూడా సోషలిస్టు, ప్రజాసోషలిస్టుల మధ్య సహకారం, సామరస్యం, అవగాహన లోపించాయి.

ప్రజాసోషలిస్టు, సోషలిస్టుపార్టీలు విలీనం కావడానికి పి. ఎస్. పి. నాయకులు ఉత్సుకత, ఆసక్తి చూపడంలేదనిసోషలిస్టుపార్టీనాయకులలో ఒకరు నిన్న ఇక్కడ పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ తెలియజేశారు.

రష్యన్ పార్లమెంటు ప్రతినిధివర్గానికి

న్యూఢిల్లీ, మార్చి 9:— రాజ్యసభ అధ్యక్షుడు డాక్టర్ జకీర్‌హుస్సేన్, లోకసభస్పీకర్ సర్దార్ హుకుంసింగ్ గారలు కాన్‌స్టిట్యూషన్ క్లబ్బులో నేటిరాత్రి సోవియెట్ పార్లమెంటరీ ప్రతినిధివర్గానికి విందుచేశారు. ఈ విందుకు వివిధపార్టీలకు చెందిన ప్రముఖపార్లమెంటు సభ్యులు, తూర్పుయూరపియన్‌రాజ్యాలకుచెందిన రాయబారులు హాజరైనారు.

సోవియెట్ పార్లమెంటరీ ప్రతినిధివర్గంవారు భారతదేశంలో జరిపిన మూడువారాల పర్యటన పరిసమాప్తిని పురస్కరించుకుని యీ విందు ఏర్పాటుచేయబడింది. సోవియెట్ పార్లమెంట్ స్పీకరు శ్రీ స్పిరిడినోవ్ యీ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించారు. సోవియెట్ ప్రతినిధి వర్గానికి స్వాగతంచెబుతూ శ్రీ హుకుంసింగ్ భారతీయులు శాంతికాముకులనీ, ప్రపంచంలో అన్నిజాతులతోను సమరసంగా కలిసిమెలిసి జీవించాలని కోరేవారని సోవియెట్ ప్రతినిధివర్గం యీపాటికి గ్రహించి యుంటుందని అన్నారు.

శ్రీ హుకుంసింగ్ యింకా యిలా అన్నారు: "భారత ప్రజలకు సోవియెట్ యూనియన్‌పట్ల అపార సౌహార్ద, సౌభ్రాత్రాలున్నాయి. భారత ప్రజల జీవితప్రమాణాలను పెంచడానికి భారత ప్రభుత్వంశక్తివంచన లేకుండా పాటుపడుతున్నది. మహోద్యమ సాఫల్యానికి సోవియెట్ ప్రభుత్వం అందచేయుచున్న [illegible] సహకారాలకు మేము చాలా [illegible]"

సోవియెట్ పార్లమెంటరీ ప్రతినిధివర్గనాయకుడు శ్రీ స్పిరిడినోవ్ తమసమాధానప్రసంగంలో యిలా అన్నారు: "దేశం యొక్కడల సోవియెట్ యూనియన్‌పట్ల భారతప్రజలకుగల హృదయపూర్వక మైత్రీభావము, సోవియెట్ ప్రభుత్వం అనుసరిస్తున్న శాంతివిధానాలయెడ గల హర్షామోదాలు నాకుగోచరించినవి."

టెల్కో వాటాల అమ్మకం కేసు

హైదరాబాద్, మార్చి 11:— టెల్కో వాటాల అమ్మకంకేసులో లాయర్ శ్రీ హెచ్. సి. మహేంద్ర దాఖలుచేసిన క్రిమినల్ రివిజన్ పిటిషన్ ఫైలును, డివిజన్‌బెంచికి విచారణ నిమిత్తం పంపవలసిందిగా కోరుతూ, నిన్న హైకోర్టులో న్యాయమూర్తి శ్రీ కె. వి. యల్. నరసింహం ప్రధాన న్యాయమూర్తికి సమర్పించారు.

ఈ పిటిషన్ ప్రధాన న్యాయశాస్త్ర అంశానికి చెందినదని న్యాయమూర్తి పేర్కొన్నారు.

భారత గగనతలంపై పాక్ హెలికాప్టర్ అతిక్రమణ

లోకసభలో వాయిదా తీర్మానం ప్రతిపాదనకు ప్రతిపక్షసభ్యుల వైఫల్యం

న్యూఢిల్లీ, మార్చి 10:— పశ్చిమ బెంగాల్‌లోని భారత భూభాగంలో ఈనెల 6 వ తేదీన పాకిస్తాన్ హెలికాప్టర్ విమానం దిగిన సంఘటనమగురించి చర్చించేనిమిత్తం ప్రతిపక్ష సభ్యులు నిన్నలోకసభలో వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టడానికి చేసిన ప్రయత్నాలు విఫలమైనాయి.

వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టడానికి మొత్తం 50 మంది సభ్యులు దాన్ని బలపరచవలసి ఉండగా, ఈ తీర్మానానికి అంతమంది సభ్యులు లభించకపోవడంవల్ల దాన్ని ప్రతిపాదించే అవకాశం లేకపోయింది.

ఈ తీర్మానాన్ని బలపరుస్తూ దానిపై సంతకం చేసిన వారిలో ప్రొఫెసర్‌హిరేన్‌ముఖర్జీ, శ్రీ హెచ్. వి. కామత్, శ్రీ ప్రకాశ్ వీరశాస్త్రి ఉన్నారు.

రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ భారత భూభాగంలో పాకిస్తాన్ హెలికాప్టర్ దిగినమాట నిజమేనని అంగీకరిస్తూ, బహుశా పొరపాటువల్ల ఆ విమానం భారతభూభాగంలో దిగి ఉండవచ్చునని అన్నారు.

భారతగగనతలాన్ని విదేశీవిమానాలు అతిక్రమించకుండా దాన్ని పరిరక్షించడంలో ప్రభుత్వం విఫలమయిందని ఈ తీర్మానం ఆరోపిస్తున్నది.

'ప్రభుత్వం ఈవిషయంలో నిజంగానే విఫలమయింది' అని స్పీకర్ అడుగగా, 'హెలికాప్టర్ చాలా తక్కువ ఎత్తులో ఎగరడంవల్ల రాడార్ యంత్రంతో దానిని కనిపెట్టడం సాధ్యంకాలే' దని రక్షణమంత్రి సమాధాన మిచ్చారు.

ఈ హెలికాప్టర్ భారతభూభాగంలో దిగడం వైమానిక నిబంధనలను పాకిస్తాన్ అతిక్రమించడమే అయినప్పటికీ, ఇదివాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించదగిన విషయం కాదని శ్రీ చవన్ అన్నారు.

శ్రీ చవన్ తన ప్రకటనలో యిలా వివరించారు: 'పశ్చిమ బెంగాల్‌లోని దినాజ్‌పూర్ జిల్లా పోలీసు అధికారులద్వారా వచ్చిన సమాచారం ప్రకారం, ఒక పాకిస్తాన్ హెలికాప్టర్ గంగారాంపూర్‌లో దిగిందని, అది మొదట ఉదయం 9—20 గంటలకు ఒక పొలంలో దిగి వెంటనే వెళ్లిపోయిందని, రెండవసారి ఉదయం 9—27 గంటలకు ఫుట్‌బాల్ మైదానంలో దిగిందని తెలుస్తున్నది. ఈ రెండు ప్రదేశాలు ఒకదానికొకటి రెండుమైళ్లదూరంలోనూ, ఈశాన్య దిక్కున వున్న పాకిస్తాన్ సరిహద్దుకు ఎనిమిదిమైళ్ల దూరంలోనూ వున్నాయి.

ఈ రెండు ప్రదేశాలలోనూ హెలికాప్టర్‌లో వున్నవారు అక్కడి గ్రామీణులను ఆయా ప్రదేశాలు భారతదేశంలోనివా, పాకిస్తాన్‌లోనివా అని అడిగినట్లు తెలిసింది.

అందువలన వారు పొరపాటుగా భారత భూభాగంలో అడుగుపెట్టినట్లు అనిపిస్తున్నది. హెలికాప్టర్‌లో ముగ్గురు వున్నారని, హెలికాప్టర్‌పై 'పాకిస్తాన్ ఇంటర్‌నేషనల్' అని ఇంగ్లీషు లిపిలో వ్రాసివున్నదని ప్రత్యక్షంగా చూసిన స్థానికులు చెపుతున్నారు.'

లక్నోలో కమ్యూనిస్టుల ప్రదర్శనలు

లక్నో, మార్చి10:— నానాటికీ దిగజారుతున్న ప్రజల ఆర్థికస్థితికి నిరసనగా 10 వేల మందిపైచిలుకుజనం లక్నోవీధులలో ప్రదర్శనలు జరిపారు. కమ్యూనిస్టుపార్టీవారిచే ఏర్పాటుచేయబడిన యీ ప్రదర్శకులు అత్యవసర వస్తువుల ధరలను నూటికి 25 వంతులు తగ్గించాలనీ వేతనాలను నూటికి 25 వంతుల పెంచాలనీ కోరుతున్నారు.

ప్రదర్శక ప్రతినిధివర్గం ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతా కృపలానీ కలుసుకుని వారి కోరికల జాబితాను సమర్పించారు.

వీధులలో వూరేగింపులు, ప్రదర్శనలు జరిపిన తరువాత ప్రదర్శకులు విధానసభ ప్రాంతంలో పార్కులోసమావేశమైనారు. విధానసభా కమ్యూనిస్టు పక్షనాయకుడు శ్రీ జడ్. ఏ. అహమ్మద్, శ్రీ సర్జూపాండే ప్రభృతులు సమావేశమైనవారినుద్దేశించి ప్రసంగించారు.

పాకిస్తాన్ కాల్పులకు గురియైన గ్రామాలు

కాశ్మీర్ ప్రధాని ప్రభృతుల సందర్శన

జమ్మూ, మార్చి 12:— జమ్మూకు దక్షిణంగా 20 మైళ్ళదూరంలోని రామ్‌ఘర్ సరిహద్దు ప్రాంతంలోని చిరుగ్రామాలపై తమ్ము కవ్వించకుండానే పాకిస్తానీ బలాలు నిన్న ఉదయంకూడా కాల్పులు జరిపినట్లు యిక్కడకు చేరిన వార్తలు తెలుపుతున్నవి.

పాకిస్తాన్ బలాలు సాగించిన కాల్పుల ఫలితంగా తమ గ్రామాలు ధ్వంసమైపోవడంతో వేలాదిగా ప్రజలు తమ గ్రామాలనుంచి లేచివచ్చి జమ్మూ పఠాన్‌కోట రోడ్డుమీది బక్‌పూర్ వద్ద శిబిరాలు వేసుకొని వున్నారు.

పరిస్థితులను స్వయంగా గ్రహించడంకోసం కాశ్మీర్ ప్రధాని శ్రీ సాదిక్ బక్‌పూర్‌వద్ద మకాం చేస్తున్న ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ రాష్ట్రంలోని శాంతికాముకులైన ప్రజలపై కాల్పులకు పూనుకొన్న పాకిస్తాన్‌ను నిరసించారు.

సరిహద్దులో ఉద్రిక్తత, ఒత్తిడి కలిగించి, భద్రతాసంఘంలో కాశ్మీర్ సమస్యను తిరగతోడే ఉద్దేశంతోనే పాకిస్తాన్ కాల్పులు జరిపిందని శ్రీ సాదిక్ అన్నారు.

"పాకిస్తాన్ సాగిస్తున్న ఈ దుశ్చర్యలు విఫలం కాక తప్పదని నేను రూఢిగా చెప్పగలను" అని కాశ్మీర్ ప్రధాని అన్నారు.

పాకిస్తాన్ కాల్పుల మూలంగా బాధితులైన వారి కుటుంబాలకు, పిల్లలకు పాలడబ్బాలు, రేషన్లు యిచ్చి, వైద్య సహాయం సమకూర్చవలసినదిగా విద్యా, వైద్యశాఖలకు శ్రీ సాదిక్ ఉత్తరువు చేశారు.

సరిహద్దు ప్రాంతంలోని ప్రజల నైతిక స్థైర్యోత్సాహాలు ఉన్నతస్థాయిలో వున్నవని కూడా ఆయన అన్నారు.

ప్రధానిగాక మరి ముగ్గురు మంత్రులు కూడా ఆ ప్రాంతాన్ని సందర్శించారు.

పాకిస్తానీల కాల్పులపై హోంమంత్రి ప్రకటన

జమ్మూ, మార్చి 12:— జమ్మూ,పాకిస్తాన్ జిల్లా సియాల్‌కోటకు మధ్యగల రమ్‌ఘర్ ప్రాంతంలో పాకిస్తానీలు కవ్వించకుండానే జరిపిన కాల్పులపై కాశ్మీర్ హోంమంత్రి శ్రీ డి.పి. ధార్ రాష్ట్ర అసెంబ్లీ సమావేశంలో నిన్న ఒక ప్రకటనచేశారు.

కాల్పులు జరిగిన ప్రాంతాన్ని స్వయంగా చూసివచ్చిన శ్రీ ధార్ సోమవారం ఉదయం కాల్పులు జరిగినవనీ,మధ్యాహ్నం ఫిరంగికాల్పులు జరిగినవనీ, 10వతేదీనికూడా కాల్పులు కొనసాగినవనీ ఆయన అన్నారు.

సరిహద్దులోపల నాలుగువందల నుంచి ఆరు వేల గజాలవరకు వున్న లక్ష్యాలపైనే వారు కాల్పులు జరుపుతున్నారనీ ఒక చిన్న ఆడపిల్ల విహతురాలై, ఒక బిడ్డ గాయపడ్డదనీ ఆయన అన్నారు.

సరిహద్దులోని ప్రశాంతిని భంగపుచ్చికల్లోలం రేపడమే పాకిస్తాన్ కాల్పుల ఆంతర్యమైనట్లు కనిపిస్తుందని కూడా ఆయనఅన్నారు.

కాల్పులు జరిగిన శ్మశానవాటిక ప్రాంతం జమ్మూ, కాశ్మీర్ భూభాగమేనని రెవెన్యూ రికార్డులు తెలుపుతున్నవనీ, ఇండియాను పాలించిన బ్రిటిష్ ప్రభుత్వం 1915లోనే ఈనిర్ణయం చేసిందనీ, ఈ విషయాన్ని గురించి చర్చించడానికి తమ ఉద్యోగులు యిష్టపడినప్పటికీ పాకిస్తాన్ ఉద్యోగులు అంగీకరించలేదనీ కూడా శ్రీ ధార్ అన్నారు.

జమ్మూ రాష్ట్రంలో ప్రేలుడులు

గత రెండేళ్లలో 63 సంభవించినట్లు శ్రీ సాదిక్ వివరణ

జమ్మూ, మార్చి 12:— గతరెండుసంవత్సరాలలోను రాష్ట్రంలో 63 ప్రేలుడులు సంభవించినవని, వీటిఫలితంగా ఎనమండుగురు మృతి నొంది 15 మంది గాయపడ్డారనీ కాశ్మీర్ ప్రధాని శ్రీ ఎం. సాదిక్ రాష్ట్ర అసెంబ్లీలో నిన్న పేర్కొన్నారు.

ఈ ప్రేలుడులలో చనిపోయిన వారి కుటుంబాలకు, లేదా వికలాంగులైపోయినవారి కుటుంబాలకుఅయిదువేలరూపాయిలవంతునసహాయం చెయ్యబడిందని ఆయన అన్నారు.

షేక్ అబ్దుల్లా కుటుంబభృతిగా నెలకు వెయ్యిరూపాయిలు, మీర్జా అఫ్జల్‌బేగ్‌కు నెలకు 750 రూపాయలు యివ్వబడుతూవుండవిఆయన అన్నారు.

కాశ్మీర్ కుట్రకేసులోని యితర నిందితులకు కూడా అలవెన్సు లివ్వబడుతున్నవని ఆయన అన్నారు.

షేక్ అబ్దుల్లాకు యిప్పటికి 60 వేలరూపాయలు, మీర్జాబేగ్‌కు 32 వేలరూపాయలు యివ్వబడిందని, యివిగాక నిందితులు తమ ఉడుపులకు, పడకసౌకర్యానికి ద్రవ్యం తీసుకుంటున్నారనీ, షేక్అబ్దుల్లాదినవెచ్చానికిచ్చేమొత్తంలో క్రిందటి సంవత్సరం జూన్‌నెలవరకు దాచుకొన్న మొత్తం నాలుగువేలరూపాయిలు ఆయన కుటుంబానికి పంపబడిందనీ శ్రీ సాదిక్ అన్నారు.

షేక్ అబ్దుల్లాకు రోజుకు పదిరూపాయిలు అలవెన్సు యివ్వబడుతూవుంది.

కాశ్మీర్‌పై చర్చకు పాక్ యత్నాలు: రష్యా వైఖరి

లాహోర్, మార్చి 12:— కాశ్మీర్‌సమస్యను భద్రతాసంఘంలో తిరిగి చర్చకుపెట్టడానికి పాకిస్తాన్ చేస్తున్న ప్రయత్నాలపట్ల సోవియెట్ యూనియన్ వైఖరి భద్రతాసంఘసమావేశానికి ముందు పాకిస్తాన్ రష్యాను, ఇతరరాజ్యాలను సంప్రదించేతోరణిపైన ఆధారపడి వుంటుందని పాకిస్తాన్‌లోని సోవియెట్‌రాయబారి శ్రీ ఏ. ఇ. నెస్టెరెంకో నిన్నరాత్రి అన్నారు.

"ఆసియాలో సోవియెట్ విధానం" అనే అంశంపై పెషావర్‌లో నిన్నరాత్రి ప్రసంగించినపుడు సోవియెట్ యూనియన్ వీటో ప్రయోగావకాశాలమగురించి ప్రశ్నించగా సమాధానమీయడానికి ఆయన నిరాకరించారు.

క్రిందటి సంవత్సరంనుంచి సోవియెట్ యూనియన్, పాకిస్తాన్‌లమధ్యసంబంధాలు చక్కబడుతున్నవనీ, "కొంతమంది తలపోస్తున్నదానికంటె యింకాత్వరగా అవి అభివృద్ధి పొందగల"వని ఆయన అన్నారు.

పాకిస్తాన్ స్నేహాన్ని కోరుతున్నసమయంలో సోవియెట్‌యూనియన్ అమెరికా,బ్రిటన్‌లతోను, యితర దేశాలతోను తనకుగల సంబంధాలను వదులుకోవలసినదిగా కోరడంలేదు. అదేవిధంగా యితరదేశాలతో సోవియెట్ యూనియన్ తనకుగలసంబంధాలను వదలుకోవాలని పాకిస్తాన్ ఆశించరాదు" అని కూడా శ్రీ నెస్టెరెంకో అన్నారు.

పాకిస్తాన్‌లో చౌ ఎన్—లై యిటీవల సాగించిన పర్యటనను అన్యాపదేశంగా పేర్కొని కలోనియలిజంనుంచి ఆఫ్రేషియన్ రాజ్యాలు తమస్వాతంత్ర్యానికై సాగిస్తున్న సమరాన్ని సోవియెట్‌యూనియన్ సమర్థిస్తూవచ్చిందనీ, లోగడ టర్కీకి, తమ స్వాతంత్ర్యం సంపాదించుకొనడంలో ఇండియా పాకిస్తాన్‌లకు, సూయజ్ సమస్యపై అరబ్‌రిపబ్లిక్‌కు తోడ్పడినదని కూడా ఆయన అన్నారు.

అసెంబ్లీకి గృహనిర్మాణ బోర్డు కార్యక్రమం ప్రతి సమర్పణ

శ్రీ వావిలాల ఆక్షేపణ

హైదరాబాద్, మార్చి11:— 1963–64 గృహనిర్మాణబోర్డు కార్యక్రమంప్రతిని, ఆ సంవత్సరం బడ్జెట్ అంచనాలను, ప్రభుత్వం ఆమోదించిన రూపంలో సిబ్బంది షెడ్యూలు మునిసిపల్ పరిపాలన శాఖమంత్రి శ్రీ అలపాటి వెంకట్రామయ్య నిన్న అసెంబ్లీకి సమర్పించారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఇండిపెండెంటు) దీనికి అభ్యంతరం తెలిపారు. గృహనిర్మాణబోర్డు చట్టంప్రకారం 1964—65 కార్యక్రమాన్నిమంత్రి సమర్పించాలిగాని క్రిందటి సంవత్సరం కార్యక్రమాన్ని సమర్పించకూడదు అనీ, ఈ అంశం సభాహక్కులక్రిందికి వస్తుందనీ ఆయన వివరించారు.

ఈ విషయాన్ని గురించి విచారిస్తానని స్పీకరు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి తెలియజేశారు.

కమిటీలకు సభ్యులనుఎన్నుకోవాలనే తీర్మానాలకు సభ ఆమోదం

పబ్లిక్ అక్కౌంట్స్ కమిటీ, అంచనాల కమిటీ, హక్కులకమిటీ ఈ మూడుకమిటీలకు సభ్యులను అసెంబ్లీసభ్యులు ఎన్నుకోవాలని ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన మూడు ప్రభుత్వ తీర్మానాలను సభ ఆమోదించింది.

నామినేషన్లు దాఖలుచేయడానికి గడువు మార్చి 18 వ తేదీ, ఉపసంహరణకు గడువు మార్చి 21 వ తేదీ, ఎన్నికలకు మార్చి 25 వ తేదీని స్పీకరు నిర్ణయించారు.

శ్రీ దాట్ల అరెస్టు

శ్రీ ఎస్. ఆర్. దాట్ల (పి. డి. ఎఫ్.) పశ్చిమగోదావరిజిల్లా తణుకులో నిన్న అరెస్టు అయినట్లు ప్రశ్నోత్తరాల సమయం అయిన వెంటనే స్పీకరు నేడు అసెంబ్లీలో ప్రకటించారు.

మంగళగిరిలో హోటలు కార్మికులు సంఘం సమావేశమై కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకొంది. శ్రీయుతులు ఎ. శివరావు కృష్ణయ్య:—అధ్యక్షుడు, వి. కుప్పుస్వామి, ఉపాధ్యక్షుడు, పి. అర్జునరావు: కార్యదర్శి, వి. కృష్ణారావు: సంయుక్త కార్యదర్శి, యింకా అయిదుగురు సభ్యులు. కనీస వేతన చట్టాన్ని అమలు పరచవలసిందిగా ప్రభుత్వాన్ని సమావేశం కోరింది.

గొర్రిలపాడు గ్రామంలో అగ్నిబాధితులకుసహాయం

వెంటనే చేయాలని శ్రీ అచ్చన్న విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 10:— ఇచ్ఛాపురం తాలూకా గొర్రిలపాడుగ్రామాన్ని స్వతంత్ర పార్టీనాయకుడు శ్రీ గౌతు లచ్చన్న సందర్శించారు. ఫిబ్రవరి 23 వ తేదీన ఈ గ్రామంలో సంభవించిన అగ్నిప్రమాదంలో లక్షరూపాయలకుపైగా విలువగల ఆస్తినష్టం కలిగినదనీ, తొమ్మిదిపశువులు మరణించాయనీ, 175 ఇళ్ళుభస్మీపడిపోయాయనీ, ఒక మహిళకు, ఒక యువకునికి తీవ్రమైనగాయాలు తగిలాయనీ వారింకా ఆసుపత్రిలోనే ఉన్నారనీ ఆయన తెలియజేస్తున్నారు. బాధితులకు వెంటనే సహాయంచేయాలని విజ్ఞాపన చేస్తున్నారు.

గుడివాడలో దారుణ అగ్నిప్రమాదం

గుడివాడ, మార్చి 12 :— గుడివాడలోని రాజేంద్రనగర్ కాలనీ, వద్ద మొన్నరాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో ఒకపెద్ద జమునార బట్టీ, ఏడు,పూరి గుడిసెలూ మున్సిపలు ప్రాథమికపాఠశాల దగ్ధమైపోయాయి.

స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశంలో స్వర్ణకారులపై వృత్తిపన్ను ఉపసంహరించుకోవాలని తీర్మానించారు.

సిద్ధ, ఆయుర్వేద ఔషధాల ఉత్పత్తిలో సమాఖ్య ఏర్పాటు

న్యూఢిల్లీ, మార్చి 12:— దేశంలో వివిధ ప్రాంతాలకు చెందిన సిద్ధ, ఆయుర్వేద ఔషధాల ఉత్పత్తిదార్ల సంఘాలన్నిటినీ కలిపి విస్తృత ప్రాతిపదికపై ఇటీవల ఇక్కడ ఒకసమాఖ్య నెలకొల్పబడింది.

కేంద్ర ఆరోగ్యశాఖ ఉపమంత్రి డాక్టర్ డి. ఎస్. రాజు సమాఖ్యకు ప్రారంభోత్సవం జరుపుతూ దేశంలో ప్రస్తుతం సిద్ధ, ఆయుర్వేదఔషధాల ఉత్పత్తిదార్లు 244 పైగా ఉన్నారని, ప్రతియేటా 6 కోట్లరూపాయల విలువగల మందులు ఉత్పత్తిచేయబడుతున్నవని, కొత్తగా ఏర్పడిన ఈ సమాఖ్య ఔషధాల ప్రమాణాలను నెలకొల్పడంలో తనపై ఉన్నబాధ్యతను నిర్వర్తిస్తూ ప్రభుత్వంతో సహకరించ గలదని ఆశాభావం వెల్లడించారు.

నిజమైన, నమ్మదగిన మందులు దేశంలో రానురాను కొరవడిపోయి, వాటిస్థానే కల్తీమందులు రాజ్యంచేస్తున్నవిషయాన్ని డాక్టర్ రాజు ఈ సందర్భంలో గుర్తుకుతెచ్చారు.

ఆయుర్వేద ఔషధాల ప్రమాణాల నిర్ణయం

బహుముఖాలికా ప్రక్రియలతో తయారుచేసే ఔషధాలకు మేలికమైన ప్రమాణాలు నిర్ణయించే నిమిత్తం అసోసియేటెడ్ ఫార్మసీలను నెలకొల్పే విషయాన్ని గురించి ప్రభుత్వం యోచిస్తున్నదని డాక్టర్ రాజు వెల్లడించారు.

సిద్ధ, ఆయుర్వేద, యునానీ ఔషధాలను పరిక్షచేయడానికి, వాటికి ప్రమాణాలు నిర్ణయించడానికి ఒకపరిశోధనాలయాన్ని నెలకొల్పే విషయం కూడా ప్రభుత్వపరిశీలనలో కలదని ఆయన అన్నారు.

సమాఖ్య అధ్యక్షుడు శ్రీ జి. ఎ. పురాణిక్ ప్రసంగిస్తూ కస్తూరి, కుంకుమపువ్వు, లవంగాలు, దాల్చినచెక్క, సైంధవలవణం ఎండుద్రాక్ష మొదలైన ముడిపదార్థాలను సంపాదించడంలో ఆయుర్వేద పరిశ్రమ అనేక ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తున్నదని, ప్రభుత్వం ఈ విషయంలో తగుచేయూతనిచ్చి పరిశ్రమకు అవసరమైన ముడిపదార్థాలు లభించేటట్లు చూడాలని అభ్యర్థించారు.

ముగ్గురు రైల్వే ఉద్యోగుల అరెస్టు

మద్రాసు-హౌరా ఎక్స్‌ప్రెస్ ప్రమాదం సందర్భంలో

భువనేశ్వర్, మార్చి 11:— బాద్‌పూర్ రైల్వేస్టేషన్‌వద్ద గత ఆదివారంనాడు రాత్రి మద్రాసు—హౌరా ఎక్స్‌ప్రెస్‌కు జరిగిన ప్రమాదంసందర్భంగా పోలీసులు బాద్‌పూర్‌స్టేషన్ అసిస్టెంట్ స్టేషన్‌మాస్టర్, ఒక కాబిన్‌మెన్, మరొక రైల్వే ఉద్యోగిని స్వాధీనంలోకి తీసుకున్నారని నేడు ఇక్కడకు అధికారికంగా చేరిన సమాచారంవలన తెలుస్తున్నది.

బ్రిటిష్ ప్రతినిధి పాక్ పక్షపాత వైఖరి

నిరసన తెలియజేయలేదని రాజ్యసభలో శ్రీమతి మీనన్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 10:— భద్రతాసంఘంలో కాశ్మీర్‌పై చర్చజరిగిన సందర్భంగా బ్రిటన్ ప్రదర్శించిన పాకిస్తాన్ అనుకూల వైఖరిపట్ల భారతదేశం బ్రిటన్‌కు ఎట్టి నిరసన తెలుపలేదని విదేశాంగశాఖ స్టేట్ మంత్రి శ్రీమతి లక్ష్మీ మీనన్ నేడు రాజ్యసభలో శ్రీ ఏ. యం. తారిక్‌కు తెలిపారు.

అయితే లండన్‌లోని భారత హైకమిషనర్, ఇండియాలోని బ్రిటిష్ హైకమిషనర్‌ద్వారా బ్రిటిష్ ప్రభుత్వానికి మన ప్రభుత్వం తన నిరాశను వ్యక్తం చేసిందని ఆమె అన్నారు.

బ్రిటిష్ ప్రతినిధి ప్రసంగం, ఆయన భారత ప్రతినిధివర్గ నాయకునికి ఇచ్చిన హామీకి విరుద్ధంగా లేదా అని శ్రీ తారిక్ ప్రశ్నించగా, అటువంటి హామీ ఇచ్చినట్లు తనకు తెలియదని శ్రీమతి మీనన్ చెప్పారు.

పాకిస్తాన్ కోరికను పురస్కరించుకొని భద్రతాసంఘం కాశ్మీర్ సమస్యను చర్చించడానికి తిరిగి సమావేశమయ్యే విషయంలో భారత ప్రభుత్వం తన అభిప్రాయాన్ని భద్రతాసంఘానికి నివేదించిందా అని శ్రీ వాజపేయి ప్రశ్నించారు.

వెంటనే ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ కలుగజేసుకుని మన అభిప్రాయాలను భద్రతాసంఘానికి నివేదించామన్నారు.

కార్మికులపట్ల ప్రభుత్వం సానుభూతి

శాసనసభలో మంత్రి శ్రీ వి వి. గురుమూర్తి ప్రకటన

హైదరాబాద్, మార్చి 11:— ప్రభుత్వం కార్మికులపట్ల ఎప్పుడూ సానుభూతి చూపుతూనే వున్నదని, వారి సమస్యలను సాధ్యమైనంతవరకు పరిష్కరించడానికి అది కృషిచేస్తున్నదని కార్మిక, రవాణా శాఖల మంత్రి శ్రీ వి. వి. గురుమూర్తి నేడు శాసనసభలో ప్రకటించారు.

కరీంనగర్, నిజామాబాదులలో బీడీ కార్మికుల సమ్మె విషయమై కాంగ్రెసు సభ్యుడు శ్రీ జి. రాజారామ్, శ్రీ యిన్. మోహన్‌రావు (సి.డి.ఎఫ్.) ప్రవేశపెట్టిన కాల్ అటెన్షన్ తీర్మానంపై మంత్రి ప్రకటన చేస్తూ బీడీ కార్మికుల వేతనాలకు సంబంధించిన శాసనం కొంత లోపభూయిష్టంగా వుందని, వారి సమస్యం పరిష్కారానికి కార్మిక శాఖకు సంబంధించినంతవరకు ఎట్టి జాప్యం జరగడంలేదని అన్నారు.

నృత్య, సంగీతాలకు ఉన్నతశిక్షణ కేంద్రాలు

వచ్చేసంవత్సరంలో నెలకొల్పడానికి సంగీతనాటక అకాడమీ ప్రయత్నం

న్యూఢిల్లీ, మార్చి 12:— భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో నృత్య, సంగీతాలలో ఉన్నత శిక్షణ కేంద్రాలను 1964—65 లో ప్రారంభించే పథకాన్ని సంగీత నాటక అకాడమీ చేపట్టనున్నది.

భరతనాట్యం, కథక్, కథాకళి నృత్యాలకు, కర్ణాటక, హిందూస్తానీ సంగీతాలకు కళాశాలలను నెలకొల్పబోతున్నారు.

వచ్చే ఆర్థిక సంవత్సరంలో జాతీయ బృందసంగీతం, బృందనాట్యం, బృంద నాటకాలపై ఒక గోష్ఠిని నిర్వహించాలని కూడా అకాడమీ ఆలోచిస్తున్నది.

1963—64 లో వున్న 12.83 లక్షల రూపాయల బడ్జెటు మొత్తాన్ని వచ్చే సంవత్సరానికి 18.60 లక్షలకు పెంచారు.

సంగీతం, నృత్యం, నాటకాలకు సంబంధించిన సంస్థలకు, రాష్ట్ర అకాడమీలకు 1963—64 లో ఈ అకాడమీ రూ. రూ. 5,12,625 ల గ్రాంటులు నిచ్చింది.

భారతీయ నృత్య, సంగీత, జంత్ర వాద్యాల పుట్టు పూర్వోత్తరాలపట్ల ఆసక్తిగల వారికి ఒక పరిశోధనా కేంద్రంగా ఉపయోగపడేట్లు అకాడమీ మ్యూజియం, పుస్తకాల గ్రంథాలయం, ప్రముఖుల సంగీత రికార్డులను అభివృద్ధి చేస్తున్నది. ప్రముఖ సంగీత శాస్త్రజ్ఞుల జీవిత చరిత్రలు, డాక్యుమెంటరీ చిత్రాలు కూడా సిద్ధమవుతున్నాయి.

ఎన్.సి.సి.లో బాలబాలికల సంఖ్యా వివరాలు

రాజ్యసభలో రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 11:— దేశంలోసీనియర్ డివిజన్ యన్. సి. సి.లో 1,33,082 మంది బాలురు, 10,215 మంది బాలికలు వున్నారని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ నిన్న రాజ్యసభలో వెల్లడించారు.

ఈ సీనియర్ డివిజన్ యన్. సి. సి. లో అనుమతింపబడిన బాలురసంఖ్య 1,43,000, బాలికలసంఖ్య 13,500.

శ్రీ ఆర్. యస్. ఖండేకర్‌కు ఆయన లిఖిత పూర్వక సమాధానమిస్తూ, జూనియర్ డివిజన్ యన్. సి. సి.లో అనుమతింపబడినవారి సంఖ్య 2,74,450 కాగా,ప్రస్తుత సంఖ్య 2,16,298 అని, ఎ. సి. సి.లో అనుమతింపబడినవారిసంఖ్య 73,62,000 కాగా ప్రస్తుతంవున్నవారి సంఖ్య 46,900 అని, యన్. సి. సి. రైఫిల్స్‌లో 7,50,600 మంది బాలురు అనుమతింపబడగా వారిసంఖ్య ఇప్పుడు 6,63,398 కాగాలందులో 41,600 మంది బాలికలు అనుమతింపబడగా వారిసంఖ్య 30,533 మాత్రమే వున్నదని ఆయన తెలిపారు.

స్టెయిన్‌లెస్ స్టీల్‌లో
అనువస్తువులకు, కెమికల్ లేబరేటరీలకు కావలసిన వస్తుసామగ్రి
ఇంకా, అన్నిరకాల పారిశ్రామిక పోత సామగ్రి
యంత్ర భాగముల ఉత్పత్తి
వివరములకు వ్రాయండి:
మార్వాడీ వెల్డింగ్ ఫ్యాక్టరీ
కసర్‌హట్టా - హైదరాబాద్-2 (ఆం. ప్ర.)
తంతి: UTENSIL   ఫోన్: 41556
A.A.

మీకు నిజంగా మంచి టీ కావలెనంటే-కొనండి



ముడీస్ రాణి సుపీరియర్ డస్ట్ టీ
కమ్మని రుచిగలిగినది మరియు, ప్రతి ప్యాకెట్ లోనుంచి ఎక్కువ కప్పులు టీ తయారగును
ముడీస్ టీ త్రాగండి - సొమ్మును ఆదాచేసుకోండి



డన్‌లప్ హైవే అతిబరువుతో
ఎక్కువ మైళ్లు తిరగడానికి
మిక్కుటమైన బరువు మోస్తూ దూరభారం వెళ్లవలసిన ట్రక్కులకు డన్‌లప్ హైవే ట్రక్కు మరియు బస్ టైరులు వేసుకుంటే వాటి ట్రెడ్ మొదటిసారిగా అరిగే లోపునే చాలా ఎక్కువ దూరం ప్రయాణానికి ఉపకరించగలవు. ఈ టైర్లు అరిగిన తర్వాత మళ్లీ కొత్తవాటిలాగా అయ్యేటట్లు రీట్రెడ్ చేయడానికి అనువుగా కేసింగ్ వుంటుంది కనుక ఈ టైర్లు తిరిగి వేలకొలది మైళ్లు ప్రయాణాని కుపకరించగలవు.
డన్‌లప్ హైవే
ఎక్కువ మైళ్లు ప్రయాణానికి

పంటసమృద్ధి కోసం



కిర్లోస్కర్ ఎన్ డబ్లియు-2 పంపింగ్ సెట్లు.
కిర్లోస్కర్ బ్రదర్సు లిమిటెడ్.
338/2అండ్ 3, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్.
హెడ్డాఫీసు: కిర్లోస్కర్‌వాడి, జిల్లా: సాంగ్లి (మహారాష్ట్ర)

కవిత్వసృష్టి, శక్తి విభిన్న విషయాలు

విద్యుత్బోలు కళాశాల సభలో ప్రసంగం

(మన విలేఖరి)

విద్యుత్బోలు, మార్చి 8:— ''ప్రతిభాషకు ఒక సంప్రదాయము ఉంటుంది. దాన్ని యథాతథంగా అనుసరింప కలిగినవాడే మనం ఆభాషలో విష్ణాతులమైనట్లుగా భావించాలి'' అని గురువారం స్థానిక పి. బి. యస్. కళాశాల వార్షికోత్సవ సభలో ప్రసంగిస్తూ, శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులన్నారు. ఈసభకు డాక్టరు సిద్ధా చంద్రమౌళి అధ్యక్షత వహించారు. కళాశాలాధ్యక్షుడు శ్రీ జి. వి. సుబ్బరామయ్య స్వాగతం పలికారు.

శ్రీ నారాయణాచార్యులు గొప్ప పండితులు, విమర్శకులు అని, భారత ప్రభుత్వం ఆయనను ఘనంగా సన్మానించింది అని అధ్యక్షుడన్నారు. జైన బౌద్ధ మతాలను గురించి ఆయన పరిశోధనలు చేస్తున్నారన్నారు.

శ్రీమాన్ నారాయణాచార్యులు యిలా అన్నారు: కవిత్వం అనేది కవుల మానసిక ప్రవృత్తి ఆధారంగా భిన్నంగా ఉంటుంది. కవిత్వ సృష్టి, శక్తి వేరు వేరు విషయాలు, తిక్కన భారత పరసము నా కవిత్వ సృష్టికి మూలము. సరసపదజాలంతో ఉత్కృష్టమైన భావసంపదలో రసవిన్యాసమైన కావ్యమే రాణిస్తుంది. రామాయణ మహాకావ్యము అలాంటిదే. కవికుల తిలకుడుగా కీర్తించబడ్డ కాళిదాసు, వాల్మీకిని ''దోపిడి'' చేశాడు. తులసీదాసు వాల్మీకి చతుర్యాన్ని పుణికి పుచ్చుకొన్నాడు.

''విద్యారణ్యుడు సంస్కృత విద్యావ్యాప్తికి ఎంతో దోహదం చేశాడు. కృష్ణదేవరాయల కాలంలో తెనుగుభాష అభివృద్ధి చెందినట్లు, శ్రీకృష్ణదేవరాయల కాలములో కన్నడ సాహిత్య వ్యాప్తి జరిగినది. కుమారవ్యాసుడు కన్నడ భారత రచన సాగించాడు. అతని కవిత్వము ఉద్రేకపూరితముగా ఉంటుంది. తన భారతంలో కుమారవ్యాసుడు కర్ణునకు చాలా ప్రాధాన్యమిచ్చాడు. శ్రీహర్షుడు కుమారవ్యాసుని కవిత్వమును దొంగిలించి వాడు. వన్నయ విషయంలో నేను ఎక్కడో ఏదో అంటే వన్ను తెలుగువారు కాదన్నారు. అలా అనుకొంటే భారతమును కన్నడంలో వ్రాసిన పంపడు, కుమారవ్యాసుడు వీరంతా తెలుగువారే. వీరు పశ్చిమ చాళుక్యులను ఆశ్రయించినారు. నన్నయ్య తూర్పు చాళుక్యుల నాశ్రయించినాడు. పంపభారతంలో నాయకుడు అర్జునుడు. కృష్ణుని కథ ప్రాముఖ్యము వియ్యలేదు. నన్నయ్య పంప భారతమును అనుకరించాడంటే హాలాహలానికి కోసము. సంస్కృతం తరువాత అదాడు ప్రచారంలోనున్న సాహిత్య మిదియే. అనుకరణ దూష్యము కాదుకదా. పైగా అదొక కళకూడా. జ్ఞాతులైన పశ్చిమ చాళుక్యులను మాని తూర్పు చాళుక్యులు కూడా భారతంవకు పూనుకొన్నారు''.

ఈ కృష్ణదేవరాయల కాలంలో సాహిత్యమే కాదు, తక్కిన లలితకళలన్నీ మహోన్నతంగా ప్రవర్ధిల్లినవి. పెద్దన్న, రామరాజభూషణుడు, తెనాలి రామకృష్ణులు వంటివారు పోటీలు పడి ఉత్తమ కావ్యాలు సృజించారు. ఆనాటి కవులకు గల నర్మకళా పాండిత్యము వారి కావ్యంలో గోచరిస్తుంది''

శ్రీ పిముఖపాటి బుచ్చిరాయుడు ఆచార్యులను దుశ్శాలువలతో అలంకరించారు. రూ.116 లు బహూకరించారు. వివిధ పోటీలలో గెలిచిన విద్యార్థులకు ఆయన బహుమతులు యిచ్చారు.

అనంతరం విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన జరిగాయి. (మ. వి.)

నిజామాబాద్‌లో ఉద్యోగ అవకాశాలు

నిజామాబాద్, మార్చి 9:— పరిపాలనా సౌలభ్యంకోసం, సంగారెడ్డిలోని జిల్లా ఎంప్లాయ్‌మెంటు ఎక్స్చేంజిని నిజామాబాద్‌లోని ప్రాంతీయ ఎంప్లాయ్‌మెంటుఎక్స్చేంజి అజమాయిషీ క్రింద కును, కరీంనగర్‌లోని జిల్లాఎంప్లాయ్‌మెంటు ఎక్స్చేంజిని, వరంగల్ ప్రాంతీయ ఎంప్లాయ్‌మెంటు ఎక్స్చేంజి క్రిందకు తీసుకురాబడినాయి.

1963 వ సంవత్సరంలో జిల్లాలో ఉద్యోగ నిరుపాయస్థితి ఏమంత పెరుగుగా లేదని నిజామాబాద్ ప్రాంతీయ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజి లెక్కలనుబట్టి తెలుస్తున్నది.

ఈ సంస్థలో పేర్లునమోదుచేయించుకున్న వారి సంఖ్య, ఉద్యోగాలు లభించినవారిసంఖ్య 1962 వ సంవత్సరంలోవలెనే వున్నది.

1963 వ సంవత్సరంలో ప్రభుత్వరంగంలో ప్రయివేటురంగంలోకంటె ఎక్కువమందికి ఉద్యోగాలు లభించాయి.

రెవెన్యూ, తక్కావి బుణాలబాకీలు వసూలు కోసే ఉద్యమంక్రింద, రెవెన్యూశాఖలో గుమాస్తాలుగాను నాలుగవతరగతి ఉద్యోగులుగాను చాలామందికి ఉద్యోగాలు లభించాయి.

1962 డిసెంబరునాటికి ఉద్యోగాలు లభించని వారిసంఖ్య 2671 అయితే 1963 డిసెంబరుకు 3445. 1963 లో మూడుసార్లు ఎంప్లాయ్‌మెంటు మార్కెట్ రిపోర్టులు ప్రచురించబడ్డాయి.

ప్రభుత్వరంగంలో ఉద్యోగాలు లభించినవారు 96 మంది. ప్రయివేటురంగంలో ఉద్యోగాలు లభించినవారు 80 మంది. విపులులు, కానివారు చాలామంది పనిచేస్తున్న పోచంపాడు ప్రాజెక్టు జిల్లాలో అన్ని ప్రాజెక్టులలో కన్నపెద్దది. ఇదికాక నిజాం పంచదారఫ్యాక్టరీ (శక్కరనగర్) నిజామాబాద్ సహకార పంచదార ఫ్యాక్టరీ (జనంపేట), లు వచ్చేసంవత్సరంలో వివిధ పనివారలకు ఉద్యోగాలు సమకూర్చిపెట్టగలవు.(మ. వి)

ప్రధానోపాధ్యాయునికి వీడ్కోలు

విజయనగరం, మార్చి 8:— ఇక్కడి కస్పా మునిసిపలు హైస్కూలులో ప్రధానోపాధ్యాయునిచేసి పదవీవిరమణ చెస్తున్న శ్రీ కోటికలపూడి రాముకు మొన్న విద్యార్థిసంఘం ఉపాధ్యాయులం వీడ్కోలు సన్మానం జరిపారు.

శ్రీ ఎ. నరసింహమూర్తి, అధ్యక్షత వహించారు. విద్యార్థి సంఘం పక్షాన 500 రూపాయలు నిధి, సూత్ర వస్త్రాలు, రజత ఫలకం శ్రీ రామదాసుకు సమర్పింపబడ్డాయి. పెద్దలు శ్రీ నరసింహమూర్తి, నవాబ్ ప్రభాని

ఇటీవల చీరాలలోని వై. ఆర్. యస్. అండ్ వై. ఆర్. యస్ కాలేజి వార్షికోత్సవం సందర్భంలో చిత్రం. ఆంధ్ర లయోలా కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ డి గారన్ ప్రసంగిస్తున్న దృశ్యం

'కనుపూరు కాలువపథకం ఆవశ్యకత'

శ్రీ ఆనం వెంకటరెడ్డి ప్రకటన

నెల్లూరు, మార్చి 9:— కనుపూరు కాలువ పథకానికి తాను వ్యతిరేకంగా పని చేస్తున్నానని కొందరు స్వప్రయోజనపరులు సాగిస్తున్న విష ప్రచారాన్ని జిల్లా సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంకు అధ్యక్షుడు శ్రీ ఆనం వెంకటరెడ్డి ఖండించారు. ఇంతేకాక ఆ పథకం సాధనకు విరివిగా గ్రాంటులు మంజూరు చేసేందుకు ప్రభుత్వానికి నచ్చ చెబుతున్నానని కూడా ఆయన వక్కాణించారు.

ఈ పథకం పేరుతో బీదా బక్కా రైతులవద్ద యుకరాకు రూపాయి చొప్పున స్వప్రయోజనార్థం అక్రమంగా కొందరు వసూలు చేస్తున్న వద్ధతిని ఆయన ఖండించారు.

ఇక్కడకు 15 మైళ్ళలోవున్న కనుమూరులో జరిగిన సభలో శ్రీ వెంకటరెడ్డి ప్రసంగించారు. రు. 5,200— ఖర్చుతో నిర్మింపబడిన పంచాయతీ భవనానికి ఆయన ప్రవేశోత్సవం జరిపారు. సభకు శ్రీ వేమారెడ్డి వెంకురెడ్డి (ఎం. ఎల్. ఎ.) అధ్యక్షత వహించారు.

వెంకటాచలం సమితి అధ్యక్షుడు, శ్రీ రామిరెడ్డి దశరథరామిరెడ్డి ప్రారంభంలో స్వాగతం పలికారు. (మ. వి.)

వరంగల్ జిల్లాలో సాంద్ర వ్యవసాయ పథకం అభివృద్ధి

వరంగల్, మార్చి 7:— వరంగల్ జిల్లాలో నవరింపబడిన సాంద్ర వ్యవసాయ పథకం దిన దినాభివృద్ధి చెందుతున్నదని, ఎన్నికైన 12 పంచాయతీలలోని 236 గ్రామాలలో ఈ పథకంఅమలుపరచబడుతున్నదని జిల్లావ్యవసాయ శాఖాధికారి శ్రీ జి. ఎం. షరీఫ్ చెప్పారు.

1963—64 లో నాటికి 40 వంతులు పొలాలలో ఈ పద్ధతి వుపయోగించబడిందని, 1964—65 సంవత్సరంలో నాటికి 70 వంతుల భూమిని ఈపథకం ప్రకారం సాగుచేయాలని ప్రభుత్వం నిశ్చయించిందని కూడా ఆయన 'ఆంధ్రప్రభ' ప్రతినిధికి తెలియజేశారు. నాటికి 40 వంతులు భూమిలో వరి, జొన్న, మొక్కజొన్న, వేరుశనగ, ప్రత్తి—ఖరీఫ్, రాబీ పంటలుగా కూడా పండించబడుతున్నాయని ఆయన అన్నారు. మేరిపేడ, వర్ధాల్, వర్ధంపేట, హానవర్తి, నెక్కొండ, ములుగు బ్లాకు సమితులలో కూడా ఈ పథకం పూర్తిగా అమలు జరుగగలదు.

మేలురకం విత్తనాలను, ఎరువులను పంచి పెట్టే విషయం గూర్చి చెబుతూ ఇంతవరకూ 4,76,683టన్నులవరి, జొన్న, మొక్కజొన్న, వేరుశనగ, ప్రత్తి విత్తనాలు రైతులకు సరఫరా చేయబడినవని శ్రీ షరీఫ్ అన్నారు. మరివారు 46,36,162 టన్నుల ఎరువులు సరఫరా చేయబడ్డాయని రైతులకు రు. 7.85 లక్షలు బుణరూపంలో యివ్వబడిందని ఆయన చెప్పారు. వ్యవసాయ పరికరాలు, మొక్కల సంరక్షణ పరికరాలు,క్రిమిసంహారకమందులు,మేలురకంవిత్తనాల సరఫరాకు నవరింపబడిన సాంద్ర వ్యవసాయ పథకం క్రింద రు. 1,48,410 లు ఖర్చుపెట్టబడ్డాయి.

పి.ఆర్. క్లబ్ వార్షికోత్సవం

గుడివాడ మార్చి:—పి. ఆర్.క్లబ్ వార్షికోత్సవం యిటీవల జరిగింది. యీ క్రింది కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది. అధ్యక్షుడు: శ్రీ పొన్నలూరు కోటారెడ్డి, కార్యదర్శి: శ్రీ బి. వి. కృష్ణారెడ్డి, కోశాధికారి: శ్రీ పూడి వీర రాఘవయ్య సభ్యులు: శ్రీయుతులు నెలబల్లి సుబ్బారెడ్డి, యస్. వి. రత్నం, జి. కె. రెడ్డి, పమువులేటి వెంకట సుబ్బయ్య, యస్ బలరామయ్య సన్నపరెడ్డి కోదండరామరెడ్డి, కె.గోపీకృష్ణారెడ్డి.

క్రీడోత్సవాలలో నెగ్గినవారికి బహుమతులు పంచారు.

టెన్నిస్ డబుల్స్‌లో విన్నర్సు: మిస్టర్, పి. బాబూరావు, మదనగోపాల్ (ప్యాక్లిన్స్ రీడింగ్ రూము క్లబ్, నెల్లూరు).

రన్నర్సు అప్: శ్రీ నారాయణదాసు, జాలకృష్ణయ్య (వెంకటగిరి సంస్థానం క్రికెట్ క్లబ్, వెంకటగిరి).

టెన్నిస్ సింగిల్స్‌లో: విన్నర్: శ్రీ జి. శంకరరెడ్డి (పి. ఆర్. క్లబ్.) రన్నర్స్ అప్: శ్రీ పూడి వేణు గోపాలరావు (పి. ఆర్ క్లబ్).

కాంట్రాక్టు బ్రిడ్జి: విన్నర్సు: మిస్టర్‌బి.ఎస్. కన్నార్, శ్రీ దొడ్ల భాస్కరరెడ్డిలు(కాస్మ పాలిటన్ క్లబ్).

రన్నర్స్ అప్: శ్రీ వి. శంకరరెడ్డి, శ్రీ టి. కె. చారి (పి. ఆర్. క్లబ్).

క్లబ్ ప్రెసిడెంటు శ్రీ పొన్నలూరు కోటారెడ్డి క్లబ్‌కు మంచినీటి కొళాయిస్థాపనకు, కనెక్షన్ యిచ్చుటకయ్యే ఖర్చులన్నీ భరించారు. (మ. వి)

శ్రీ వై. శేషాచలం, విద్యార్థిసంఘం అధ్యక్ష కార్యదర్శులు శ్రీ రామదాసు గుణగణాలు కీర్తించారు.

ప్రతివచనం పలకటానికి ప్రయత్నించి శ్రీ రామదాసు గద్గదికతో శోకపూరిత వచనాలతో వక్తాలం వహించారు.

తిరుపతికొండ మెట్లపై మంచినీటి పంపులు

ఏర్పాటుచేయాలని ధర్మకర్తల నిర్ణయం

తిరుపతి, మార్చి 11:— తిరుపతి దేవస్థానాల ధర్మకర్తల సంఘం సమావేశం నిన్న జరిగింది.

తిరుపతి దేవస్థానం నిధులను రాష్ట్రేతర ప్రాంతాలకు వినియోగించే విషయంలో ప్రభుత్వం నిబంధనలు సడలించాలని, ధర్మకర్తల సంఘం రాష్ట్రప్రభుత్వాన్ని కోరింది. ఈ నిధుల వినియోగంపై రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల దేవస్థానం ఆశయాలకు విరుద్ధమైనవిగా భావింపబడుతున్నవి.

తిరుపతి కొండపైకి వెళ్ళే యాత్రికుల సౌకర్యార్థం, మెట్లపై మంచినీటి పంపులనుఏర్పాటు చేయాలని తీర్మానించారు.

ఇండ్లను స్వంతం చేసుకునే పథకంపై దాతల నుంచి విరాళాలను స్వీకరించ కూడదని కూడా ధర్మకర్తలు తీర్మానించారు.

చీరాల నటరాజకళాసమితి వార్షికోత్సవం

(మన విలేఖరి)

చీరాల, మార్చి 11 :— స్థానిక నటరాజకళా సమితి వప్తమవార్షికోత్సవం యీనెల7,8వ తేదీలలో శ్రీ జాగర్లమూడి శివరామప్రసాద్ అధ్యక్షతన జరిగింది.

శ్రీ అవిలేటి వెంకయ్య బృందం నాదస్వరం వాయించారు..

సాయంత్రం జరిగిన బహిరంగసభలో బాపట్ల కళాశాలఅధ్యాపకులు శ్రీ బొడ్డుపల్లి పురుషోత్తం పుపన్యసించారు..

ఎనిమిదవ తేదీన బాలికలకు సంగీత పోటీలు జరిగాయి.సాయంత్రం శ్రీ అనుభవానందస్వామి త్యాగరాజ నందపురి పుపన్యసించారు. సంగీత పోటీ విజేతలకు డాక్టర్ కె. భాస్కరమ్మ రజిత పాత్రలను బహుమతి ప్రదానంచేశారు.

సిమ్మటకుమారి శ్రీరంగం గోపాలరత్నంగాన కచేరి జరిగింది. శ్రీదత్తాడ పాండురంగరాజుపయుశీలం శ్రీ క్రొవ్విడి శివరాం మృదంగంవాయించారు.. కుమారి గోపాలరత్నంకు సమితి అధ్యక్షులు శ్రీ గంధిపీర రాఘవులు గుప్త నటరాజ షీల్డు యిచ్చి సన్మానించారు.

కార్యదర్శిపూటుకూరి ప్రభాకర్ వందన సమర్పణచేశారు.

రైల్వేస్టేషన్‌రోడ్డు వంతెనకు శంకుస్థాపన

సత్తెనపల్లి, మార్చి 3:—సత్తెనపల్లి రైల్వేస్టేషన్‌రోడ్డు నిర్మాణమునకు యీమధ్య గుంటూరుజిల్లా కలెక్టరు శ్రీ వింజమూరి శివరామారావు ప్రారంభోత్సవంచేశారు. ఈ సందర్భములో జరిగిన సభకు సత్తెనపల్లి పంచాయతీ సమితి ప్రెసిడెంటు శ్రీ మానుకొండ వరసింహారావు అధ్యక్షత వహించారు. డాక్టరు డిగాభద్రిరాజు కలెక్టరుకు పౌరసన్మానపత్రం సమర్పించారు.

పంచాయతీ ప్రెసిడెంటు శ్రీ వెలిగూరి వెంకటేశ్వర్లు వంతెనకోసం చేసిన కృషి, ఇంతవరకు ఫలించని కారణములను గురించి వివరించారు. కంట్రాక్టరు శ్రీ కొడాలి కృష్ణారావు చౌదరి మే నెలాఖరు నాటికి వంతెన పూర్తిచేయించి ఇస్తానని వాగ్దానం చేసినందుకు కలెక్టరు శంకుస్థాపన చేయుటయేగాక వంతెనకుత్సరలో ప్రారంభోత్సవంకూడా చేయుగలరని ఆశిస్తున్నానన్నారు.

పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ కె. వెంకటరెడ్డి వందన సమర్పణ చేశారు. (మ. వి)

ఒంగోలు కళాశాల వార్షికోత్సవం

ఒంగోలు, మార్చి 5:— ఒంగోలు పి. యస్. ఆర్.శర్మ కళాశాల వార్షికోత్సవం మార్చి రెండవ తేది శ్రీ ఆర్. వకేంకట్ (అడిషనల్‌సబ్ జడ్జి) అధ్యక్షతన జరిగింది.

జనాబ్ సయ్యద్ సామియుల్లా స్వాగతం చెప్పారు. ప్రిన్సిపాల్ శ్రీ కె. వి. పున్నయ్యనివేదిక చదివారు. చిట్టిగూడెం సంస్కృత కళాశాలకు చెందిన శ్రీ యస్. టి. జి. వరదాచారి ఆమంత్రణోపన్యాసం యిచ్చారు.

వినోద ప్రదర్శనల అనంతరం శ్రీ యం. వి. సుబ్బారావు (విద్యార్థి యూనియన్ కార్యదర్శి)వందన సమర్పణ చేశారు. (మ. వి)

ఒంగోలు సి. యస్. ఆర్. శర్మ కళాశాల ''శాంతరుద్రుడే'' యీనెల ఒకటవతేదిన జరిగింది.

సభకు జనాబ్ యం. ఎ. హకీమ్ (ప్రిన్సిపల్ సబ్‌జడ్జి) అధ్యక్షత వహించారు. శ్రీ దారా గోపాలశాస్త్రి (కాలేజికమిటీ అధ్యక్షుడు) స్వాగతం చెప్పారు. డాక్టర్ గంజాం రాఘవాచార్యులు కార్యదర్శి నివేదిక చదివారు. శ్రీ నాయుని వరసింహారావు నాయుడు ఉపన్యసించారు.

యీకాలేజికి విరాళములొసంగిన దాతల కుడ్యచిత్రములను శ్రీ కె. పి. మల్లికార్జునుడు (మచిలీపట్నం) ఆవిష్కరించారు.

కమీషనర్ శ్రీ గుంటూరు శేషేంద్రశర్మ, కళాశాలకు పదివేల రూపాయలు విరాళమొసగిన డాక్టర్ యం. వి యల్.నరసింహారావు దాతృత్వమును కొనియాడారు

వినోద ప్రదర్శనములు జరిగాయి. శ్రీ సి వి. యస్. శాస్త్రి వందన సమర్పణ గావించారు.

ఉపాధ్యాయుల కోర్కెలపై ప్రభుత్వ వైఖరి

రాష్ట్ర సంఘం ఆందోళన

హైదరాబాదు, మార్చి 10:— ఉపాధ్యాయుల కోర్కెలపట్ల ప్రభుత్వం చూపుతున్న ఉపేక్షా భావంపట్ల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ కార్యవర్గం తనఆందోళనను ప్రకటించింది.

నిన్న జరిగిన ఈ సమావేశానికి శ్రీ కె. రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు.

ప్రభుత్వం కరవు భత్యాన్ని రు. 5, 6 గాక పది రూపాయలకు పెంచాలని ఈ సమావేశం కోరింది. ఈ తాత్కాలిక సహాయం 1963 జూలై 1 నుంచి వుండాలనీ కరువుభత్యాన్ని జీవనవ్యయ సూచికను అనుసరించి ఇవ్వాలనీ ఈ సమావేశం విజ్ఞప్తి చేసింది.

ప్రభుత్వము, ఉద్యోగులు, ఆర్థిక వేత్తలతో కూడిన వేతన నిర్ణాయకసంఘాన్ని ఒక హైకోర్టు న్యాయమూర్తి అధ్యక్షతన ఏర్పాటు చేయాలని ఈ సమావేశం కోరింది. ఈ కమిటీ తన నివేదికను మూడు నెలలలోగా తయారు చేయాలని ఆదేశించాలని కూడా ఈ సమావేశం ప్రభుత్వాన్ని కోరింది.

పాఠశాలల పనిరోజులు 200 నుంచి 220 కి పెంచడాన్ని ఈ సమావేశం నిరసించింది.

రాష్ట్రంలోని వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులసమావేశాన్నిఏర్పాటుచేసి ఉపాధ్యాయులలో ఐకమత్యం సాధించడానికి కార్యవర్గం నిర్ణయించింది.

నిడదవోలులో ఆసుపత్రి వార్షికోత్సవం

నిడదవోలు, మార్చి 8:— ఇక్కడి లింగమూర్తి ఆసుపత్రి 19 వ వార్షికోత్సవం డాక్టరు సి. సాంబశివరావు (గుంటూరు) అధ్యక్షతను జరిగింది. మంగళూరులోని గవర్నమెంటు ''వెన్‌లాక్ ఆసుపత్రి'' గౌరవ వైద్యులును, కస్తూర్బా మెడికలు కాలేజి ప్రొఫెసరు డాక్టరు ఎం. శ్రీనివాసన్, వార్షికోత్సవ సభను ప్రారంభించారు. ఆసుపత్రి స్థాపకులు డాక్టరు బి. వి. ఎల్. ఎన్. రాజు వార్షిక నివేదిక చదివారు.

సభకు జిల్లా మెడికలు ఆఫీసరు డాక్టరు టి. నారాయణరెడ్డి, కాకినాడ మెడికలు కాలేజి డైరెక్టరు డాక్టరు ఎం. వి. కృష్ణారావు (వర్ధు) తులు సోవియెట్ రాయబార కార్యాలయ సాంస్కృతికశాఖకార్యదర్శి శ్రీమిత్రిపోలోవ్‌స్కీ దంపతులు హాజరయారు.

శంభుమూరు పంచాయతీ అధ్యక్షుడు శ్రీ దేవులపల్లి రామారావు, లింగమూర్తి ఆసుపత్రి స్పెషల్ వార్డుకు శంకుస్థాపన చేశారు.

వార్డు భవనానికి విరాళాలిచ్చిన శ్రీయుతులు దేవులపల్లి రామారావు (నందమూరు) దేవులపల్లి గోపాలకృష్ణమూర్తి (తిమ్మరాజుపాలెం), ఉజ్జిన వెంకన్న (నిడదవోలు) లకు డాక్టరు బి. వి. ఎల్. ఎన్. రాజు కృతజ్ఞత చెప్పారు.

శ్రీమతి పోలోవ్‌స్కయా గెలినా ఆసుపత్రి సిబ్బందికి బోనసులను పంచిపెట్టారు. శ్రీ గోపరాజు వెంకటానందం ఆసుపత్రిలో జరుగుచున్న చికిత్సా విధానాన్ని ప్రశంసిస్తూ మాట్లాడారు. శ్రీ పి. సత్యనారాయణమూర్తి ప్రశంసా పద్యాలను చదివారు.

డాక్టరు టి. నారాయణరెడ్డి (జిల్లా మెడికలు ఆఫీసరు) అధ్యక్షతను జిల్లావైద్యుల సమావేశం కూడా జరిగింది. డాక్టరు ఎం. శ్రీనివాసన్, డాక్టరు సి. సాంబశివరావు వివిధ చికిత్సలను గురించి ప్రసంగించారు. డాక్టరు బి. వి. ఎల్. ఎన్. రాజు ''ప్రపంచశాంతి ఉద్యమంలో వైద్యుల పాత్ర'' గురించి ప్రసంగించారు.

శ్రీ నటరాజ కళాసమితి ''చీకటి తెరలు'' నాటికను, రాఘవ కళానిలయం ''విధివిలాసం'' నాటికను ప్రదర్శించారు. శ్రీ వామన రంగారావు వ్యాయామ ప్రదర్శనం చేశారు(మ. వి.)

పెంటుజాన్ అంబ్యులెన్సు శిక్షణశిబిరం నిర్వహణ

రాజమండ్రి, మార్చి 5:— పెంటుజాన్ అంబ్యులెన్సు బ్రిగేడు ఏడవ వార్షికోత్సవశిక్షణ శిబిరం రెండవ సమావేశానికి నిన్న యిక్కడ ధవళేశ్వరంలో జిల్లా వైద్యాధికారి శ్రీ యం. ఇమాం ఉద్దీన్ ప్రారంభోత్సవం చేశారు.

రాజకీయాలకు దూరంగా వుంటూ భాష, కుల, మత ప్రసక్తి లేకుండా ప్రజాసేవ చేయుడానికి యీ శాఖఉద్యోగులంతా అవసరసమయాలలో సదా సిద్ధంగా వుండాలని ఆయన నొక్కి వక్కాణించారు.

ఆఫీసరు కమాండెంటు శ్రీ టి. ఎస్. రాధాకృష్ణన్ సభాగతులకు స్వాగతం పలికారు. ఈ రెండవ శిక్షణ శిబిర కార్యక్రమాలు 10వతేదీ వరకు జరుగకలవని, ప్రస్తుతం ఇక్కడ 200మంది ఉద్యోగులు శిక్షణ పొందుతున్నారని ఆయన అన్నారు.

జిల్లా రైల్వే వైద్యాధికారి డాక్టరు కె. రాఘవరావు(విజయవాడ) కృతజ్ఞతచెప్పారు. (మ. వి.)

కోయిలకుంట్ల క్రిమినల్ అప్పీలుకు హైకోర్టు అంగీకారం

క్రిందికోర్టు విధించిన శిక్ష రద్దు

హైదరాబాదు, మార్చి 11:— కోయిలకుంట్ల వాస్తవ్యులు ముక్కామల కృష్ణారెడ్డి, ఇంకో అయిదుగురు దాఖలు చేసిన క్రిమినల్ అప్పీలును హైకోర్టులో న్యాయమూర్తి శ్రీ జగన్మోహనరెడ్డి , న్యాయమూర్తి శ్రీ వెంకటేశం అంగీకరించారు. కర్నూలులో అడిషనల్ సెషన్స్ జడ్జి విధించిన యావజ్జీవ కారాగారవాస శిక్షను న్యాయమూర్తులు రద్దు చేశారు.

బాల అంకిరెడ్డి నిహత్య చేశారనే నేరం వీరిపై మోపబడినది. క్రిందికోర్టు వీరిని దోషులని భావించి యావజ్జీవకారాగారవాస శిక్ష విధించింది.

నిష్పాక్షిక దృష్టిలేని ఒక్క సాక్షి చెప్పిన విషయాలను ఆధారం చేసుకుని శిక్ష విధించడం జరిగినదనీ, సాక్ష్యం విరుద్ధాలతో కూడి ఉన్నదనీ న్యాయమూర్తులు భావించారు. అప్పీలును అంగీకరించారు. క్రిందికోర్టు విధించిన శిక్షను రద్దు చేశారు.

శ్రీ కె. జయచంద్రారెడ్డి, శ్రీ డి. రెడ్డన్న రెడ్డి అప్పీలుదార్ల తరపున. పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రభుత్వం తరపున కోర్టుకు హాజరయారు.

విశాఖలో ఆనరరీ బెంచికోర్టు ప్రారంభం

విశాఖపట్నం, మార్చి 11:—ఇక్కడ ఆనరరీ మేజిస్ట్రేట్‌బెంచికోర్టు నేటినుంచి ప్రారంభించబడుతున్నది. రాష్ట్ర హోంశాఖ. శ్రీ ఆర్. సత్యనారాయణను ఆనరరీ మేజిస్ట్రేటుల అధ్యక్షుడుగా నియమించింది.

నర్సరావుపేట కాలేజీ వార్షికోత్సవం

నర్సరావుపేట, మార్చి 6:— నర్సరావుపేట యస్. యస్. యన్. కళాశాల 14 వ వార్షికోత్సవ సందర్భములో గుంటూరు జిల్లా కలెక్టరు శ్రీ వి. శ్రీనివాసాచారి అధ్యక్షతన కళాశాల ఆడిటోరియంలో బహిరంగసభ జరిగింది.

ప్రిన్సిపాల్ ఐ.రంగనాయకులు వార్షిక నివేదిక చదువుతూ విశ్వవిద్యాలయ పరీక్షలలో తమ విద్యార్థులు ఎక్కువ శాతములో నెగ్గినట్లు ప్రకటించారు.

ఏ. సి. కాలేజి (గుంటూరు) లెక్చరరు శ్రీ జార్జి థామస్ ''నాగరికత, మానవత అనే హంశముపై ఉపన్యసించారు. శ్రీమతి కాసు శేషమ్మ కళాశాల నిర్వహించిన వివిధ పోటీలలో నెగ్గిన విద్యార్థులకు బహుమతులు పంచారు. (మ. వి.)

'ఆస్తికతలో నాస్తికత'

ఆత్మవికాసానికి ఆటంకమని శ్రీ పి. సీతారామబ్రహ్మం ప్రసంగం

(మన విలేఖరి)

చీరాల, మార్చి 5:— బాహ్యపరిస్థితులను చక్కదిద్దటంతోపాటు మానవస్వభావాన్ని సంస్కరించడానికి ప్రయత్నం జరిగితేనేగాని జీవిత సమస్యలు పరిష్కారం కాజాలవని గత ఆదివారం యిక్కడ సాంస్కృతి సమితి ఆధ్వర్యాన జరిగిన బహిరంగసభలో ఆంధ్రప్రభ ఉప సంపాదకులు శ్రీ పి. సీతారామబ్రహ్మం వక్కాణించారు. శ్రీ టేకుమళ్ల రామారావు అధ్యక్షతవహించారు.

శ్రీ సీతారామబ్రహ్మంయింకాలా చెప్పారు: ''ఐహిక జీవితానుభవమే జన్మకు సార్థక్యమని అనుకోవడమే నాస్తిక్యము. ప్రకృతిగాజనదృష్టి నాస్తిక్యానికి కొలబద్ద. ప్రయోజనసాధనకు ఒకప్పుడు సత్య సంధత వుపయోగి పడితే మరొకప్పుడు అసత్యం వుపయోగపడటం వుంటుంది. ఈ సూత్రంవల్ల మంచి, చెడు, నీతి అవినీతి సమాన విలువగలవే అవుతాయి.

''జీవితానికి అతీతమైన భగవంతునియందు విశ్వాసం లేకపోవడం చేతనే పుత్రమిత్రాదులు, తన ఆచరణకు పనికిరాక, పరోపదేశ పాండిత్యంగా పరిణమించాయి. ఈ ప్రయోజన దృష్టి భగవంతుని వుపాసనలో కూడ ప్రవేశించింది.

ఈశ్వర సంకల్పానుగుణం గాతాను నడవడానికి బదులు తనకోర్కెలను నెరవేర్చమని భగవంతుని పూజించడం నేర్చుకొన్నాడు.

మానవునికి సులభంగా దేవుని అందజేయాలని తాత్కాలికోపకరణంగా సూచింపబడినవుపాయాలన్నీ భగవంతుని మరుగు పరచడానికేనవి హేయపడినాయి. ఇదంతా ఆస్తిక్యరూపంలో కనపడే ప్రచ్ఛన్న నాస్తిక్యమే.

నాస్తిక్యం దేవుని మాటిగా నిరాకరిస్తుంది. మతవిధానాలు దేవుని మరుగు పరిచి తామే దేవుడని చెప్పుకొంటున్నాయి. ఈ విధంగాఒక వెంప నాస్తిక్యం, మరొకవెంపమతం, మానవుని ఆత్మవికాసాన్ని విరోధిస్తున్నాయి.ఈవుభయ విధానాల వల్ల మానవునికి అత్యంయిక పరిస్థితిఏర్పడింది. ఈ ఆపదనుంచి మానవకోటి రక్షణ పొందటం ముఖ్యకర్తవ్యం, సర్వజనీనము. ప్రగతి శీలము, అయిన ఆస్తిక్యాన్ని జీవితంలో సాటి మానవుల సంబంధబాంధవ్యాలతో నిరూపించడమే రక్షణకు ఏకైకమార్గము .

అధ్యక్షుడు వక్త ప్రతిపాదించిన జీవితదృక్పథాన్ని, ఆయనవువన్యాసవైఖరిని విశేషంగాప్రశంసించారు.

సమితి కార్యదర్శి శ్రీ చీరాల రామారావు వందన సమర్పణచేశారు.

మైనింగ ఇన్‌స్టిట్యూట్ వార్షికోత్సవం

కొత్తగూడెం, మార్చి 9:— స్థానిక ప్రభుత్వ మైనింగు ఇన్‌స్టిట్యూట్ వార్షికోత్సవం జరిగినది. శ్రీ బి. జి. ప్రథాన్ (డిప్యూటీ జనరలు మేనేజరు, సింగరేణికాలరీ కంపెనీ) అధ్యక్షత వహించారు. ప్రిన్సిపాలు శ్రీ జి. ఆ. కుంచూర్ ఆహ్వానించారు. యీ కళాశాలనుండి ఉత్తీర్ణులైన విద్యార్థులకు సింగరేణికాలరీ ఉద్యోగములు యిచ్చుటకుకంపెనీ తోడ్పడుతున్నందుకు ఆయన కంపెనీని అభినందించారు.

ప్రధానకార్యదర్శి శ్రీ యస్. యఫ్. ఆజీజ్ వార్షికనివేదిక సమర్పించారు. క్రీడారంగపు వార్షికనివేదిక శ్రీ కె. కె. శర్మ చదివారు,

ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు పంచబడినాయి. ''వర్‌గుండ్‌కర్ చాంపియన్‌షిప్పుషీల్డు'' విద్యార్థి డి. వి. రమణరెడ్డికి, ఉత్తమవిద్యార్థి బహుమతి యస్. యఫ్. అజీజ్‌నకు వచ్చినవి.

సహాయకార్యదర్శి సి. హెచ్. వెంకటేశ్వర్లు వందన సమర్పణ చేశారు.

విద్యార్థుల వినోదోత్సవాలు ''నాటికల ప్రదర్శన జరిగాయి. (మ. వి)

ఆంధ్ర మెడికల్ కాలేజీకి ప్రశంసలు

వార్షికసభలో

విశాఖపట్నం మార్చి 8:— ఇక్కడ ఆంధ్ర మెడికల్ కాలేజి 41 వ వార్షికోత్సవం జిల్లా కలెక్టర్ శ్రీ కె. జి. విద్యాసాగర్ అధ్యక్షతను మొన్న జరిగింది.

మొదటిరోజులలో యీ కాలేజి నెదుర్కొన్న సమస్యలగురించి,యింతవరకు యీ కాలేజి సాధించిన అభివృద్ధిని గూర్చి డాక్టరు అక్కరాజు సుబ్బారావు ప్రసంగించారు.

ఉపాధ్యక్షుడు డాక్టరు కె. కృష్ణమూర్తి సభాగతులకు స్వాగతం చెప్పారు. గత సంవత్సరంలో విద్యార్థులు, కాలేజి సాధించిన విశేషాలను గురించి డాక్టరు పి. నరసింహారావు నివేదిక చదివారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. వి. ఆదినారాయణరావు విద్యార్థిసంఘం కార్యకలాపాలు గూర్చి ప్రసంగించారు, వైస్-ఛాన్సలర్ సతి శ్రీమతి శేషమ్మ నారాయణ బహుమతులు పంచారు.

విద్యావ్యాసంగం సమాప్తి చేసుకొన్న విద్యార్థులకు వీడ్కోలుచెప్పి శుభాకాంక్షలను శ్రీ సి హెచ్. కొండలరావు వెలుకగా శ్రీ వై. వి. కృష్ణారావు కృతజ్ఞత చెప్పారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టరు బి. సుందరరామమూర్తి వందన సమర్పణ కావించారు.

విద్యార్థుల వినోద ప్రదర్శనలు జరిగాయి. (మ. వి)

ఏలేశ్వరంలో తారురోడ్ల నిర్మాణానికి రు. 30 వేలు మంజూరు

రాజానగరం ,మార్చి :— తూర్పు గోదావరి జిల్లా ప్రత్తిపాడు పంచాయతీ సమితిలోనిఏలేశ్వరం పంచాయతీ 1961—1962 సంవత్సరాంలో వరుసగా రెండుసార్లు ఉత్తమ పంచాయతీగా ఎన్నుకొబడి 2,000 రూపాయలు బహుమతి పొందింది.

ఈ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ ఎం. ఎస్. సోమయాజులు ఈ తోజ ''ఆంధ్రప్రభ'' విలేఖరితో మాట్లాడుతూ గ్రామంలో తారురోడ్ల నిర్మాణానికి 30 వేల రూపాయలు పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి20 వేల రూపాయలను పంచాయతీ మంజూరుచేసిందని తెలియ జేశారు.

అనకాపల్లి దివ్యజ్ఞాన సమాజం ప్రథమ వార్షికోత్సవం

అనకాపల్లి, మార్చి 10:— అనకాపల్లి దివ్యజ్ఞాన సమాజ ప్రథమ వార్షికోత్సవం ఈనెల 7, 8 తేదీలలో అంతర్జాతీయ దివ్యజ్ఞాన సమాజాధ్యక్షులు శ్రీ ఎన్. శ్రీరామ్‌గారి అధ్యక్షతన జరిగినది. శ్రీమంతులు ఎస్. భగీరథీ శ్రీరామ్, రాధాబర్నియర్‌లుమొదలైనవారు ప్రసంగించారు. అనంతరం కుమారి జయలక్ష్మి (విశాఖపట్నం) నృత్య ప్రదర్శన జరిగినది.



విశిష్టతకూడిన పని

కాదామర్రి, 50 సంవత్సరములకు పూర్వము టివియస్ వారు రోడ్డు రవాణాలో కాలు పెట్టారు. తమ అమూల్యమైన అనుభవంలో తాము చేయవలసినది అపూర్వమైన సాదరాభిమానములు కల్గిన కళాకారుని హస్తలాఘవముతో విశిష్టమైన పని అని తెలుసు కున్నారు.

రోడ్డు రవాణా సంస్థ సకాలంలో సరకులను బట్వాడా చేసి వ్యాపారాభివృద్ధికి వహాకరిస్తూంది. సదరన్ రోడ్‌వేస్ వారు వ్యక్తిగతమైన సేవకు అనుభవ రీత్యా ఉత్తమమైన ప్రత్యేక శ్రద్ధను వహిస్తారు.



TVS

సదరన్ రోడ్‌వేస్ వారిచే మీ సరకులను పంపండి.

సదరన్ రోడ్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్, మధురై

రేడియో

శనివారం - మార్చి 14
శక 1885 ఫాల్గుణ 24

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—30 లలిత సంగీతం, 7—45 సుగమ సంగీత్. మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము, 1—30 సితార్: వాద్యచిత్రం, 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ బి వలె, 2—20 హైదరాబాద్ బి వలె, 3—30 బాలానందం: ఉగాది కార్యక్రమము. సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ప్రస్తుతాంశం, 7—00 తె. వా., 7—15 ఫ్యామీగీత్, 7—40 చిత్రసీమ, 8—10 హైదరాబాద్ బి వలె, 8—40 విరామ సంగీతం, 8—45 పరిచయపత్రం, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము కే. శే. పన్నాలాల్ ఘోష్: వేణువు (ఢిల్లీనుండి రిలే).

హైదరాబాద్ - బి 89.42 మీ

మధ్యాహ్నం: 12—30 హైదరాబాద్ ఎ వలె, 2—00 వాతావరణసూచన, అర్. కనకవల్లి, 3—30 హైదరాబాద్ ఎ వలె. సాయంత్రం: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము ఉగాది శుభాకాంక్షలు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, 7—40 హైదరాబాద్ ఎ వలె, 8—00 ఆర్. కనకవల్లి, 9—25 విరామ సంగీతం, 9—30 హైదరాబాద్ ఎ వలె.

విజయవాడ-357.1మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—45 భక్తిరంజని: శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 సంగీతశిక్షణ, 7—30 వాద్యబృందము, 8—15 ప్రాంజలి, 8—30 ఓ. పలువలి. మధ్యాహ్నం: 1—00 రేడియో కళాశాల: కదంబ కార్యక్రమము, 1—30 వార్తలు — వ్యాఖ్యలు, 1—50 తె. వా., 2—00 బొమ్మరిల్లు—మన ఉత్తర పరిహద్దులు—సిక్కిం: రూపకం: సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 నేటి విశేషం, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, మైలవరం మహిళామండలి కార్యకలాపాలు, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, ఉగాది శుభాకాంక్షలు, 7—30 దేశం పిలుస్తున్నది— ఏకముత్యం వర్ధిల్లాలి: ప్రసంగం, 7—40 గానసుధ, 8—00 కల్పలత, 8—40 లలిత సంగీతం, 9—25 పల్లెపాట, 9—20 అఖిలభారత సంగీతకార్యక్రమము—కే. శే. పన్నాలాల్ ఘోష్: వేణువు (ఢిల్లీనుండి రిలే).

మద్రాసు - ఎ 416.7 మీ

ఉదయం: 6—45 మంగళగానం, 7—05 ... మధ్యాహ్నం: ... సనాతనం ... గీతమంజరి, 2— ... బృందగానం. సాయంత్రం: 6—30 ... విశ్వనాథరావు: వేణువు, 7—30 ఎస్. రామకృష్ణ—తిరుచ్చి బాలసుబ్రహ్మణ్యం: వయొలిన్, తంజావూరు ఉపేంద్రన్: మృదంగం, టి. ఆర్. హరిహరశర్మ: మోర్సింగ్, 8—40 వాద్య సంగీతం, 9—00 చిత్రగానం, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము కే. శే. పన్నాలాల్ ఘోష్: వేణువు (ఢిల్లీనుండి రిలే.)

మద్రాస్ - బి 211.3 మీ

ఉదయం: 6—45 మద్రాస్ ఎ వలె, 7—00 తె. వా., 7—15 సుప్రభాతం—సంస్కృత కార్యక్రమము, 7—30 మద్రాస్ ఎ వలె. మధ్యాహ్నం: 1—00 మద్రాస్ ఎ వలె, 1—40 గీతమంజరి. సాయంత్రం: 6—35 కే. విశ్వనాథరావు: వేణువు, 7—00 తె. వా., 7—15 సంగీతమాల, 8—30 భద్రాచల రామదాసకృతులు, 9—40 విరామసంగీతం.

వివాహ మహోత్సవాలు

శ్రీ యరకరాజు రామకృష్ణంరాజు (కాంగ్రెసు కార్యకర్త) ద్వితీయ కుమార్తె చిరంజీవి సౌభాగ్యవతి చెల్లాయమ్మను శేటు నాగరాజ వెంకటరాజుగారి షష్ఠ కుమారుడు సీతారామరాజుకు (ప్రొపంటరు, మురళీకృష్ణ ఇండస్ట్రీస్, విజయవాడ) ఇచ్చి తాడేపల్లిగూడెం తాలూకా బొమ్మిడి గ్రామంలో ఈనెల ఎనిమిదవ తేదీని వివాహం జరిగింది.

• • •

విజయవాడ, మార్చి 7:— శ్రీ అత్తలూరి సుబ్బయ్యగారి తృతీయపుత్రుడు శ్రీ గురుమూర్తి (టెలిప్రింటర్ ఆపరేటర్ ''ఆంధ్రపత్రిక'' విజయవాడ)కి, వినుకొండ వాస్తవ్యులు శ్రీ దేవకి సత్యనారాయణ తృతీయ పుత్రిక చిరంజీవి సౌభాగ్యవతి శేషి సరోజినికి అయిదవ తేదీన ఇదే తావులో వివాహం జరిగింది.

• • •

విశాఖపట్నం, మార్చి 7:— శ్రీ నిడుమోలు గోపాలకృష్ణమూర్తి తృతీయ సోదరుడు శ్రీ నాగేశ్వరరావుకు, స్వర్గీయ గోవిందరాజ అప్పన్నశాస్త్రి తృతీయపుత్రిక చిరంజీవిసౌభాగ్యవతి రత్నమాలకు ఇక్కడ ఫిబ్రవరి 29 వ తేదీన వివాహం జరిగింది.

• • •

విజయవాడ, మార్చి 11:— శ్రీ వల్లభనేని నారాయణరావుగారి కుమార్తె చిరంజీవి సౌభాగ్యవతి వీరరఘుసిలీలక్ష్మీకి, శ్రీ ముల్పూరు సుబ్బయ్యగారి పుత్రుడు శ్రీ సత్యనారాయణకూ ఈ నెల 5వ తేదీన ఇక్కడ వివాహం జరిగింది.

• • •

ఓలవరం, మార్చి 7:— శ్రీ బండి నరసింహారావు కుమార్తె చిరంజీవి సౌభాగ్యవతి బేబి సుశీలకు, విస్సాకోడేరు గ్రామ కాపురస్థులు శ్రీ వేశం వెంకట్రావు కుమారుడు శ్రీ నరసింహారావుకి (నానాజి) తాడేరులో మొన్న వివాహం జరిగింది. (మ. వి.)

• • •

మచిలీపట్నం, మార్చి 3:—శ్రీ అద్యులవిరించు పున్నయ్య కుమార్తె చిరంజీవి సౌభాగ్యవతి సీతాదేవికి శ్రీ బందా లక్ష్మీ నరసింహారావు కుమారుడు శ్రీ వెంకటనరసు (మురళి)కి మార్చి ఒకటవ తేదీన యిక్కడ వివాహం జరిగింది.

ప్రజారోగ్య రక్షణకు రు 90 వేలు మంజూరు

విశాఖ కౌన్సిల్ బడ్జెట్

(మన విలేఖరి)

విశాఖపట్నం, మార్చి 11:— ఇక్కడ ప్రజారోగ్య శాఖను సంస్కరించి అభివృద్ధి చేయుడానికి రు. 90,000 లు 1964—65 బడ్జెట్టులో మున్సిపాలిటీ కేటాయించింది.

1963—64 సవరించబడిన బడ్జెటును, 1964—65 బడ్జెటు అంచనాలను కమిషనరు దాఖలు చేశారు.

పట్టణంలోని పార్కులు, దీపాలు వగైరాలు అభివృద్ధి సౌకర్యార్థం నిధులు కేటాయించబడ్డాయి.

ఇక్కడి 'టర్నర్సు' సత్రంవద్ద గడియారం స్తంభం కట్టడానికి రు. 50,000— లు మంజూరు చేయడ మయింది.

పట్టణం 'స్టేడియం' నిమిత్తం రు. 50,000 గ్రాంటు రూపంలో యివ్వవలసిందని రాష్ట్ర క్రీడాసంఘాన్ని అభ్యర్థించాలి, తాను రు. 25,000— లు యివ్వడానికి మునిసిపాలిటీ నిర్ణయించింది.

రోడ్లు

1964—65 బడ్జెటులో రోడ్ల అభివృద్ధికి నాల్గు లక్షల రూపాయలు మాత్రమే కేటాయించడ మైంది.

తాటిపూడి రిజర్వాయర్

నాలుగుకోట్ల రూపాయల అంచనాతో ప్రారంభమయిన తాటిపూడి రిజర్వాయరు పథకం పూర్తికాగానే పారిశ్రామిక సంస్థలకు పుష్కలంగా నీరు సరఫరా చేస్తుంది. దీనివలన మునిసిపాలిటీకి ఆదాయం పెరుగుతుంది. కాగా యీ పథకం నిమిత్తమే, యింకా మురుగునీటి పథకం నిమిత్తం కౌన్సిల్ చేసిన అప్పులు తొందరలో తీరగలవు. ఈ తాటిపూడి పథకం నిమిత్తం ప్రభుత్వం రెండుకోట్ల రూపాయలను లోగడనే మునిసిపాలిటీకి మంజూరు చేసింది.

మురుగునీటి పథకం

మురుగునీటి పథకానికి 122.61 లక్షల రూపాయలు ఖర్చు కాగలదు. దీని నిర్మాణానికి అవసరమయిన సాంకేతిక, ప్రాథమిక పరిశోధనలన్నీ పూర్తి అయాయి.

అయితే ప్రభుత్వం మాత్రం దీని నిమిత్తం అప్పు యివ్వవలసి. కాగా యీ నిర్మాణం ఒకటికిలో జరుగదు. కొంతకొంతగానే నడుస్తుంది. పూర్తి అవడానికి చాలాయేండ్లు పట్టవచ్చును.

రు 1,73,200 లతో చేనేత కార్మికులగృహాలనిర్మాణం

మచిలీపట్నం సప్తాహసభలో ప్రకటన

మచిలీపట్నం, మార్చి 10:— బందరు సర్కిల్ చేనేత సహకార సంఘాల సమష్టి యాజమాన్యాన ఇక్కడ చేనేత సప్తాహం జరిగింది. చేనేత విక్రయ, ప్రదర్శన శాలలు ఏర్పాటు చేయబడ్డాయి.

శ్రీ కె. సుబ్రహ్మణ్యం (జిల్లాకలెక్టరు) సప్తాహానికి ప్రారంభోత్సవంచేస్తూ దేశంలో అత్యంత ప్రధానమైన నేత పరిశ్రమకు ఎప్పుడూ ప్రాముఖ్యం వున్నదని, ప్రభుత్వం ఈ పరిశ్రమకు సహాయం చేస్తూనే వున్నదని అన్నారు. శ్రీ సున్నపు ఎలమందయ్య (పెడన) స్వాగతం చెప్పారు. సభకు శ్రీ దామెర్ల రమాకాంతరావు (ఎం. ఎల్. సి.) అధ్యక్షత వహించారు.

చేనేత పరిశ్రమస్థితి గతులను శ్రీ కోటయ్య వివరించారు. శ్రీ విస్సకోట వెంకటస్వామినాయుడు కూడా ప్రసంగించారు. బందరు సర్కిల్ డెప్యూటీ రిజిస్ట్రారు శ్రీ రామారావు జమాఖర్చు వివరాలిచ్చారు.

ఈ సర్కిలులోగల 19 సొసైటీలకో ఆపరేటివ్ సేల్సు అండ్ ప్రొడక్షన్ సొసైటీలలో 2,497 మంది సభ్యులున్నారు. పెట్టుబడివాటా రు 3,85,085 లు సుమారు 5,000 మగ్గాలున్నాయి. వానిలో 2,497 మాత్రం సహకార పరిధిలోనికి తేబడినవి. సాలుసరి సగటుఉత్పత్తి 1,77,438 మీటర్లు.

ఈ సర్కిలులో నేతగాళ్ళనిమిత్తం 50 గృహాలు రు 1,73,200 లతో నిర్మించబడుతున్నాయి.

శ్రీ కట్టా అప్పయ్య వందనసమర్పణచేశారు.

ప్రాథమిక ఇరిగేషన్ పనులకు రు. 60 వేలు మంజూరు

ఏలూరు మార్చి 5:— చింతలపూడి తాలూకాలో ప్రాథమిక ఇరిగేషన్ పనులకురు 60,000 మంజూరు చేయబడిందని సమితి అధ్యక్షుడు శ్రీ అల్లూరి కృష్ణారావు (ఎం. ఎల్. ఏ.) ప్రకటించారు.

సుమారు 10,000 రూపాయల ఖర్చుతో నిర్మించబడిన ప్రాథమిక పాఠశాలభవనానికి ఆయన ప్రారంభోత్సవం చేశారు.

13 గ్రామాలలో వున్న ప్రాథమిక పాఠశాలల నిర్మాణానికి, మరమ్మత్తులకు రు 50,000 లు మంజూరు చేయబడిందని కూడా శ్రీ కృష్ణారావు అన్నారు.

సమితిలోనున్న 10 గ్రామాలకు వచ్చేసంవత్సరం విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడగలదని, అంచెలవారీ పద్ధతిలో సమితిలోని గ్రామాలన్నింటికి మంచి నీటి సరఫరా జరుగగలదని కూడా ఆయనచెప్పారు.

జిల్లా ప్రజా సంబంధశాఖాధికారి శ్రీ ఎన్. గోపాలకృష్ణమూర్తి, సాంద్ర వ్యవసాయపథకం క్రింద రైతులకు ప్రభుత్వం 225 లక్షలరూపాయల ఋణం యిచ్చి తగు సదుపాయాలు చేయడంవల్ల, పంట రాలుబడి నాటికి 28 వంతులు పెరిగిందని వివరించారు. రైతులు ఆదనపుభూమిశిస్తును చెల్లించి ప్రణాళిక విజయానికి తోడ్పడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అసిస్టెంటు ఇంజనీరు శ్రీ బి. మల్లికార్జునరావు, బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ పి. పి. చౌదరి, ఉప్పరపాడు అధ్యక్షుడు శ్రీ కె. గోపాలరావు కూడా ప్రసంగించారు.

శ్రీ కృష్ణారావు(ఎం. ఎల్. ఏ.) ప్రకాశరావుపాలెం, మారెళ్ళమూడిలలోని ప్రాథమిక పాఠశాలలకు ప్రారంభోత్సవం చేశారు.

పౌండరీక లక్ష్మీజయంతి క్రతు సందర్భంలో ఇటీవల బందరులో ఆయుర్వేద పండితులకు సన్మానం జరిగినప్పటి చిత్రం

బియ్యంధర తగ్గుదల: వర్తకుల ఆందోళన

శ్రీకాకుళం జిల్లాలో

శ్రీకాకుళం, మార్చి 11 :— శ్రీకాకుళం జిల్లా బియ్యంవర్తకుల సమావేశం నిన్న ఇక్కడ శ్రీ బి. రాజగోపాలరావు (ఎం. పి.) అధ్యక్షతను జరిగింది.

వడ్లు, బియ్యం ధరలు ఆకస్మికంగా తగ్గిపోవడంవల్ల నిలువలు, ఒక జిల్లానుంచి మరొక జిల్లాకు బియ్యం తీసుకుపోయే వ్యాపారం తారుమారయ్యాయని సమావేశంలో పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఒరిస్సా రాష్ట్రంలో వడ్లధర కొంచెం తక్కువగా ఉన్నదని, ఇక్కడ ఆకస్మికంగా ధరలు తగ్గించడంవల్ల నిలువ ధాన్యాన్ని ఒరిస్సాకు తరలించడం జరుగుతున్నదనికూడా సమావేశంలో పేర్కొన్నారు. రైతులు యిందువలన యిబ్బందులకు గురై, రాగల సంవత్సరంలో పంటలు దెబ్బ తినగలవు. ధరలు తగ్గిస్తూ కలెక్టరుచేసిన ఈ నిర్ణయం వల్లకూడా కొనడానికి బియ్యం లభించక ప్రజలు అల్లాడి పోగలరు. రోజు కూలీ తెచ్చుకునే వారికి చాలా హాని జరుగుతుంది.

బియ్యం సేకరణ ధరలను మార్పు చేయడానికి కేంద్రప్రభుత్వం ఆలోచిస్తున్నదని అందువల్ల ఉత్పత్తి దారులకు లాభాలు సమకూరగలవని లోక్ సభలో ఆహారశాఖ మంత్రి ప్రకటించిన విషయాన్ని గురించి సమావేశం చర్చించింది. ఇందువల్లనారుమూలనవున్న శ్రీకాకుళం జిల్లా చిల్లర బియ్యం వ్యాపారస్తునికి ప్రత్యక్ష హాని జరుగుతుందని ఈ విషయంపై చర్య తీసుకోడానికి కలెక్టర్ వద్దకు ప్రతినిధి వర్గాన్ని పంపాలని తీర్మానించారు.

బందరులో ఆయుర్వేద పండిత సన్మానం

మచిలీపట్నం, మార్చి 5:— ఇక్కడ జరుగుతున్న పౌండరీకలక్ష్మీ జయంతిక్రతు సందర్భంలో వైద్యశిక సంపాదకులను, శ్రీ రామమోహన ఆయుర్వేద ధర్మ వైద్యశాల ప్రధానచికిత్సకులును, ఆయువ శ్రీ వక్కవర్తుల నరసింహాచార్యులు (ఏ. ఆర్. ఏ. సి.) ను సుంటూరు వాస్తవ్యులు లలితభారతీపండిత, డివి లక్ష్మీనరసింహాచార్యులును పుర ప్రముఖులు సన్మానం చేశారు.

సన్మానసభకు హైదరాబాదు వాస్తవ్యులు పండిత వి. టి. వి. రామానుజస్వామి అధ్యక్షత వహించారు. శ్రీ నరసింహాచార్యులు బందరు పుర ప్రముఖులు గౌరవించి సన్మానం చుటయేగాక బిరుద ప్రధానమొనంగుట, ఆకార్యక్రమము తమ అధ్యక్షతలో జరుపుట మరింత ముదావహమన్నారు.

శ్రీ డివి లక్ష్మీ నరసింహాచార్యులు కవులు, పండితులు అగుటయేగాక ఆయుర్వేదమునందు గూడ పాండిత్య ప్రకర్షగలవారని బిరుదుప్రధానమునకు వీరన్నివిధముల తగియున్నారనియు, ఆయన వక్కాణించారు. శ్రీయుతులు జి. వి. అప్పలాచార్యులుఃయుం. శేషాచార్య ప్రభృతులు సన్మానితుల ప్రతిభా విశేషములగూర్చి ముచ్చటించారు.

శ్రీ లక్ష్మీవరలా సేవాసమితి పక్షమునను, శ్రీ వైకానఖసమ మండలిపక్షమునను, శ్రీ డి. సత్యనారాయణాచార్య (బి. ఏ. బి.యల్.) సన్మానితులకు సన్మానపత్రాలొసంగిరి. కాశ్మీర్ శాలువలు బహూకరించారు. శ్రీ నరసింహాచార్యులకు ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేదమహామండలి అధ్యక్షులు శ్రీ వి. టి. వి. రామానుజస్వామిజీ ''ప్రాణాచార్య'' భిషక్ సార్వభౌమ'' బిరుదులను శ్రీ డివి లక్ష్మీనరసింహాచార్యులుకు ''ఆర్షవాణీ సామ్రాజ్యసార్వభౌమ'' బిరుదును అందించేశారు.

సన్మానితులుకార్యకర్తలకుకృతజ్ఞతనుతెలియజేశారు. శ్రీ అంధ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రి కూడా ప్రసంగించారు.

పామర్రు పాఠశాల వార్షికోత్సవం

మచిలీపట్నం,, మార్చి 5:— పామర్రుజిల్లా పరిషత్ హైస్కూలు వార్షికోత్సవం పరిషత్ చైర్మన్ శ్రీ మాగంటి అంకినీడు అధ్యక్షతను జరిగింది. పామర్రు పంచాయితీ అధ్యక్షుడు శ్రీ తమ్మారెడ్డి జాతీయ పతాకను ప్రతిష్ఠించారు.

ప్రారంభంలో శ్రీ అరికెపూడి పూర్ణచంద్రరావు (హెడ్ మాష్టరు) అతిథులకు స్వాగతం చెప్పారు.

శ్రీ కొత్త సత్యనారాయణ చౌదరి, శ్రీ బి. వి. నరసింహారావు, శ్రీ కాకాని వరసింహారావు స్వీయకవితా గానంచేశారు. వారిని పాఠశాల పక్షాన మాల్యవస్త్రాలతో సత్కరించారు.

నర్సాపురం తాలూకాలో దశమ చేనేత సప్తాహం

పాలకొల్లు, మార్చి 5:—పది వ అఖిలభారత చేనేతసప్తాహోత్సవాలు నర్సాపురంతాలూకాలో కూడా జరిగాయి. డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ ఎం ఎస్ ఐ—డేవిడ్ అధ్యక్షతన సభజరిగింది. సహకారసంఘాల రిజిస్ట్రార్ శ్రీ యం. ఎ. వెంకటేశ్వరరావు సబ్ రిజిస్ట్రార్ శ్రీ యస్. ఎ. నరసింహం శ్రీ పి. పి. ఆ వాలుకూడా సభలో ప్రసంగించారు.

శ్రీ వై. కృష్ణారావు వందనసమర్పణచేశారు.

స్వీయపద్ధతి వర్తకులు వెంటనే గుర్తించాలి

కృష్ణాజిల్లా వాణిజ్యమండలి సన్మానసభలో శ్రీ రామాచార్ సూచన

మచిలీపట్నం, మార్చి 10:— ఆంధ్ర పారిశ్రామిక, వాణిజ్యమండలి నూతన అధ్యక్షుడు శ్రీ ఎస్. రామాచార్‌కు కృష్ణా వాణిజ్యమండలి ఇక్కడ సన్మానం శ్రీ ఎం. జగన్నాథరావు ప్రసంగిస్తూ వర్తకులవల్ల ఉత్పన్నమయే వివిధసమ... రానికి మండలి సహాయం అవసరమ... చేశారు.

తాను అధ్యక్షునిగా ఎన్నికైనందుకు పత్రమునన్మానమని, శ్రీ ... కృతజ్ఞతాపూర్వకంగా తెలియజేశారు.

స్వీయరాజ్యాన్ని సాధించడానికి అర్హత లున్న రాజకీయనాయకులు, భవిష్యత్తులో రా... పరిణామాలను గుర్తించకుండా త్వరపడి నిర్ణయాలు చేస్తున్నారని శ్రీ రామాచార్ విమర్శించారు. వర్తకులు కుంభకర్ణున్ని దీర్ఘనిద్రలో నుంచి మేల్కొని, పాశ్చాత్యదేశాలలోవలె తమ దేశంలో తమపాత్రను గుర్తింపజేసుకోవాలని, అప్పటివరకూ విముక్తి లేదని ఆయన వక్కాణించారు. శ్రీ అర్. డి. ఎల్. నరసింహమూర్తి వందన సమర్పణ చేశారు.

మంచినీటి సరఫరాకు రు. 79 వేలు మంజూరు

బాదంపూడి, ఉప్పాకపాడుగ్రామాలలో

ఏలూరు, మార్చి 5:— బాదంపూడి, ఉప్పాకపాడు గ్రామాలలో మంచి నీటి సరఫరా పథకానికి నల్లజర్ల పంచాయతీసమితి రు 79,000 మంజూరు చేసింది.

ఈ సందర్భంలో జరిగిన సమావేశానికిసమితి అధ్యక్షుడు శ్రీ అల్లూరి కృష్ణారావు (ఎం. ఎల్. ఏ.) అధ్యక్షత వహించారు.

తాడేపల్లి—కొమ్ముగూడెంబాటను పట్టిసాలెం వరకూ పొడిగించేందుకు జిల్లా పరిషత్ రు 30,000 లు వెంటనే మంజూరు చేయాలని సమావేశం విజ్ఞప్తి చేసింది. జిల్లా పరిషత్ అసిస్టెంటు ఇంజనీర్ శ్రీ జి. మల్లికార్జునరావు, జిల్లా ప్రజా సంబంధశాఖాధికారి శ్రీ ఎన్. గోపాలకృష్ణమూర్తి సమావేశానికి హాజరయినారు.

నల్లజర్లలో విత్తనాల స్టోర్‌కు శ్రీ డి. బావన్న శంకుస్థాపనచేశారు. సుమారు 10,000 రూపాయలు ఖర్చు కాగలదని అంచనా వేసిన ఈ స్టోర్ నిర్మాణం చురుకుగా సాగుతున్నది.

శ్రీకాకుళం జిల్లాలో గిరిజన సంక్షేమం

కలెక్టరుచే కార్యక్రమాల వివరణ

శ్రీకాకుళం, మార్చి 5:— జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. కె. మురళీధరరావు పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ దిగువ విషయాలను తెలియజేశారు.

''శ్రీకాకుళంలో గిరిజనుల సంఖ్య ఒకలక్ష. అందులో 71,000 మంది ప్రకటితమైన ఏజన్సీఏరియాలో నివసిస్తున్నారు. ఈ జిల్లాలో కేంద్ర ప్రభుత్వాధ్వర్యమున ఏడుకాలనీలు నిర్మించబడుతున్నాయి. 334 కుటుంబాలు స్థిరనివాసం ఏర్పరచుకున్నాయి.

పాలకొండ తాలూకాలో పొల్ల అనే గ్రామంలోను పాతపట్నం తాలూకాలో భామిని అనే గ్రామంలోనూ మరి రెండు కాలనీలు నిర్మించబడుతున్నాయి.

సీతంపేటలోను, సాలూరులోను రెండు సంచార వైద్య సహాయ కేంద్రాలు ఉన్నాయి. ప్రభుత్వ ఆస్పత్రులు కూడా నెలకొల్పబడ్డాయి. విద్యా విధానంలో కూడా చెప్పుకోతగ్గ అభివృద్ధి సాధింపబడ్డది. 137 ప్రాథమిక పాఠశాలలు 1962—63 లో ఏజన్సీ ప్రాంతంలో నెలకొల్పబడ్డాయి. వీనిలో 5,987 మంది గిరిజన బాలబాలికలు చదువుకుంటున్నారు.

1962—63లో గ్రామీణమంచినీటి పథకం క్రింద ఏజన్సీలో 22 పథకాలు అమలు జరుపబడి ... ములలో వున్నాయి. ... శ్లైక శ్రద్ధ చూపవు ... ప్రాంత ... కాములు కొన ... చేయబడు

...లకు సన్మానం

రాష్ట్ర చేనేత స్థానిక జీవ్‌ఖానా ఆవరణలో చేనేత వారోత్సవ సందర్భంగా శ్రీయుతులు గుర్రంవుల్లయ్య, కాసిన బసవరాజు, భట్టు కుమారస్వామి, అకురాతి లక్ష్మయ్యలకు షష్టిపూర్తి సన్మానాలు జరిగాయి.

ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీ అవుల గోపాలకృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. శ్రీ ప్రగడ కోటయ్య స్వాగతం చెప్పారు. చేనేత కాంగ్రెసువారి వివిధ సంస్థలు సన్మానితులకు నూతన వస్త్రాలు బహూకరించి సన్మానపత్రాలు సమర్పించారు.

చేనేత పరిశ్రమాభివృద్ధికి ఆ నాయకులు చేస్తున్న సేవను పలువురు ప్రశంసించారు.

నాయకుల పతివ్రతలకు కూడా యీ సందర్భంలో సన్మానాలు జరిగాయి.

సభకు రాష్ట్ర చేనేత కాంగ్రెసు సంఘం అధ్యక్షుడు శ్రీ అర్. జగన్నాథరావు హాజరయారు. (మ. వి.)

గుంటూరులో ప్రధాన ఉపాధ్యాయుల వార్షిక సమావేశం

విజయవాడ, మార్చి 10:— ఆంధ్రప్రదేశ్‌లోని సెకండరీపాఠశాలల ప్రధానోపాధ్యాయుల వార్షిక సమావేశం మార్చి 29 వ తేదీ ఆదివారం గుంటూరుహిందూకాలేజివద్దనున్న హైస్కూలులో జరుగగలదని, ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయులసంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. నరసింహారావు ప్రకటిస్తున్నారు.

సమావేశానికి గుంటూరు జిల్లాకలెక్టర్ శ్రీ వి. శ్రీనివాసాచారి ప్రారంభంచేస్తారు.

పిరాల వి. అర్. ఎస్., వై. అర్. ఎన్. కడాశాల ప్రిన్సిపాల్ శ్రీ బి. రామారావు అధ్యక్షత వహిస్తారు.

ఎన్. జి. వో ల వేతనం పదిరూపాయలు పెంచాలి

గుడివాడ సమావేశంలో అభ్యర్థన

గుడివాడ, మార్చి 5:— గుడివాడ తాలూకా నాన్‌గెజిటెడ్ ప్రభుత్వోద్యోగుల సర్వసభ్యసమావేశం రాష్ట్రసంఘం ఉపాధ్యక్షులు శ్రీ జి. బి. రాజారావు అధ్యక్షతన ఇక్కడ జరిగింది.

రాష్ట్ర సంఘాధ్యక్షుడు శ్రీ శ్రీరాములు ప్రసంగిస్తూ ప్రస్తుతం రాష్ట్ర ఎన్.జి.వో.ల ఉద్యోగ నిబంధనావళి హృదయ విదారకంగా వున్నదని, ప్రభుత్వం కరువుభత్యం తలా రు10 లు పెంచాలని అన్నారు.

రాష్ట్ర సంఘ సంక్షేమనిధికి తాలూకా సంఘాధ్యక్షులు శ్రీ కె. వరసింహారావు రూ: 116 లువిరాళమిచ్చారు. తాలూకాసంఘ కార్యదర్శి శ్రీ సత్యనారాయణ వందన సమర్పణ చేశారు.

రాజోలు తాలూకా భూమి తనఖాబ్యాంకు అధ్యక్షుడు

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు

రాజోలు, మార్చి 5:—రాజోలు తాలూకా భూమి తనఖాబ్యాంకు అధ్యక్షునిగా శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు (చింతలపల్లి) మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

మిగిలిన స్థానములకు శ్రీయుతులు వేడివర్ల వెంకటస్వామి (ఉపాధ్యక్షుడు) సాహ్నాడ వీరభద్ర విశ్వేశ్వరరావు (కోశాధికారి) మారిపెట్టి నరసింహారావు, గరిమెళ్ళ చిట్టెన్న, పైడిపర్తి వెంకట్రామదాస్, రుద్రరాజు భీమరాజు పోటీ లేకుండానే యెన్నికైనారు. అప్పుటిసికొనసివారి (నాన్—బారోయర్స్) నుండి శ్రీయుతులు నున్న నారాయణరావు, ఎనుముల బాపిరాజుకూడా ఏకగ్రీవముగా యెన్నుకొన్నబడ్డారు.

ప్యాన్ ! ప్యాన్ !! ప్యాన్ !!!

శ్రీ గిరిజా గైడ్

మూ స్తే ప్యాన్ !
కొం టే ఫస్ట్ మార్కు !!
చ ది వి తే బెస్ట్ మార్కు !!!

''శ్రీ గిరిజా గైడ్స్'' 3,4,5 తరగతులకు అన్ని సబ్జక్టులలో ప్రభుత్వ ప్రచురణలను ఎనుసరించి అత్యుత్తమమైనవి!
నేడే మీ ప్రతిని పొందండి

శ్రీ గిరిజా పబ్లికేషన్సు, విజయవాడ-1

ఈనాడు దేశానికి ఇంతకుముందెప్పుడూ లేనంత ఎక్కువ ఆహారం కావలెను. ఈ దేశపు రైతులకు ఇదొక సవాలు. ఈ సవాలుకు సమాధానం కిర్లోస్కర్ డీసెల్ ఇంజన్.

ప్రతి కిర్లోస్కర్ ఇంజన్ నమ్మకమైనది. నడుపుట సులభం. అమ్మకానంతరం సామర్థ్యమైన సర్వీస్ దీనికి మరింత లాభసాటియైన సదుపాయం. అది నమ్మకమైనది కూడా!

కిర్లోస్కర్ డీసెల్ ఇంజన్‌లను అమర్చుకొని ప్రజకు ఎక్కువ ఆహారమును పండించండి.

భారతదేశపు పొలముల- నుంచి ఎక్కువ ఆహారంకోసం...

కిర్లోస్కర్

డీసెల్ ఎంజిన్‌లు
3 హార్సు పవర్ నుంచి 15 హార్సు పవర్ వరకు



టైప్ AV 1 అండ్ JV 1 — 5 నుంచి 7·5 హార్సుపవర్ వరకు
టైప్ 1 M — 10 నుంచి 12 హార్సుపవర్ వరకు
టైప్ AV 2 అండ్ JV 2 — 10 నుంచి 15 హార్సుపవర్ వరకు

కిర్లోస్కర్ ఆయిల్ ఎంజిన్స్ లి.,
ఎల్ఫిన్‌స్టన్ రోడ్, పూనా-3 (ఇండియా)

DOM & BAY/KOEL/TL/143

తెలంగాణాకు అధికారము పొందిన డిస్ట్రిబ్యూటరు: గుంటి అండ్ కం., ప్రైవేట్ లిమిటెడ్, 128 మహాత్మా రోడ్డు ఉత్తరం, సికిందరాబాద్, హైదరాబాద్—3 (ఆం. ప్ర.). నెల్లూరు, చిత్తూరు జిల్లాలకు అధికారము పొందిన డిస్ట్రిబ్యూటరు: ఫారీ అండ్ కం., లిమిటెడ్, సికిందరాబాద్, హైదరాబాద్—3 (ఆం. ప్ర.) తెలంగాణా, నెల్లూరు, చిత్తూరు మినహా ఆంధ్రప్రదేశ్‌కు అధికారము పొందిన డిస్ట్రిబ్యూటర్లు: కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్, 888/2 అం రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్, హైదరాబాద్—3 (ఆం. ప్ర.)

మేలురకం కాఫీ గింజలతో తయారైంది
...శాస్త్రీయ పద్ధతిని వేచి పొడి చేయబడింది
...పరిశుద్ధమైనదని హామీ!





నాణ్యతకై ఎంచబడిన: దక్షిణాదిలో పండే ఒకటో రకం కాఫీ గింజలనే బ్రూక్ బాండ్ వారి నిపుణులు ఎంచుకుంటున్నారు. మరి మీరు కొనే కాఫీ మిక్కిలి శ్రేష్ఠమైందిగా వుంటుంది కదా!

మంచి సువాసన, కమ్మదనం వుండేలా వేచారు: నవీన శాస్త్రీయ పద్ధతిని వేచబడినందువలనే మీకు సాటిలేని రుచి, కమ్మదనం యిచ్చి తృప్తినిస్తోంది!

అత్యంత పరిశుద్ధతకై గాలిచొరలేని డబ్బాలలో భద్రపరచబడి: చేతితో తాకకుండా ఆరోగ్యప్రదమగు రీతిని గాలి చొరలేని డబ్బాలలో సీలు మార్చి కట్టి చేయు కట్టుంగాని రీతిని ప్యాక్ చేయబడి బ్రూక్ బాండ్ కాఫీ ఎంతో తాజాగా, రుచిగా కమ్మదనం అలాగే వుండేలా సీలు చేయబడింది.



సినిమా థియేటర్ అమ్మకము

రౌనఖ్ పిక్చర్ ప్యాలెస్, కడప

వెస్ట్రెక్స్ ఎక్విప్‌మెంటు, సౌండు సిస్టము కలిగి యున్నది.
ఇప్పుడు రన్నింగ్ కండిషన్‌లో ఉన్నది.
గుడ్‌విల్‌తో అమ్మబడును.

ఆఫర్లు 1964 మార్చి 22 లోపల కోరబడుతున్నవి.
వివరములకు దిగువ వారికి వ్రాయండి:

ఎస్. ఖాజా మియా,
మానేజింగ్ పార్ట్నర్,
రౌనఖ్ పిక్చర్ ప్యాలెస్, కడప.

కరీఫ్ పంటకు వెంటనే అవసర సౌకర్యాలు

రైతులకు కలుగజేయడానికి వ్యవసాయ ఉత్పత్తి వ్యవహారాలబోర్డు నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 12:— అధికంగా పంటలు పండించడానికి నిర్ణయించిన ప్రాంతాలలో కరీఫ్ పంటకు రైతులకు అవసరమైన సౌకర్యాలను కలుగజేయడానికి వెంటనే చర్య తీసుకోవాలని కేంద్ర ఆహార, వ్యవసాయమంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ అధ్యక్షతను నిన్న ఇక్కడ జరిగిన వ్యవసాయోత్పత్తి వ్యవహారాలబోర్డు సమావేశం నిర్ణయించింది.

కాలువద్వారా నీటి సరఫరా సౌకర్యం ఉన్నచోట్ల ఈ పంటకు నీటిని ముందుగా సరఫరా చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేయడానికి సమావేశం నిర్ణయించింది.

మలేరియా వ్యాధిని నిర్మూలించడానికి భారీ కార్యక్రమాలు ప్రవేశపెట్టినట్లు చేలకు పట్టే తెగుళ్ళను నిర్మూలించడానికి కూడా అట్టి కార్యక్రమాలు అమలుపరచడానికి సమావేశం నిర్ణయించింది.

వ్యవసాయమంత్రి డాక్టర్ రాం సుభగ్‌సింగ్ ఆహారమంత్రి శ్రీ థామస్, సమాజాభివృద్ధి సహకారమంత్రి శ్రీ ఎస్. కె. డే, నీటిపారుదల, విద్యుచ్ఛక్తి మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు, ప్రణాళికా మంత్రి శ్రీ భగత్, ప్రణాళికా సంఘం సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ్, సహకారశాఖ ఉపమంత్రి శ్రీ మిశ్రా ఈ సమావేశానికి హాజరయ్యారు.

రైతులకు పరపతి, విత్తనాలు, ఎరువులు, నీటి సౌకర్యాలు కలుగజేయడంలో ప్రాధాన్యం ఇవ్వాలని సర్దార్ స్వరణ్‌సింగ్ తెలియజేశారు.

మాజీ నేపాల్ ప్రధాని గృహ నిర్బంధం

అధికారవర్గాల వ్యాఖ్య

ఖాట్మండూ, మార్చి 11:— మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ కె. ఐ. సింగును నేపాలు ప్రభుత్వం దాదాపు గృహనిర్బంధంలో ఉంచింది.

రాజ్యాంగసమ్మతరాజరికాన్ని స్థాపించి, ప్రజాస్వామిక మూలహక్కులను సంపాదించుకొరకు గురువారంనుండి దేశవ్యాప్తంగా ఆందోళనోద్యమాన్ని ప్రారంభించగలనని డాక్టర్ సింగ్ ప్రకటించారు.

డాక్టర్ సింగ్, శ్రీ సూర్యప్రసాద్ ఉపాధ్యాయ, కోయిరాలా మంత్రివర్గంలో హోం మంత్రి, గార్డులు ఉన్నచుట్టూ పోలీసులు సదా దుస్తుల్లో కాపలా ఉన్నారు.

శ్రీ సింగ్ నేటి ప్రభుత్వంపై చేసిన ఆరోపణలపై వ్యాఖ్యానించడానికి అధికారవర్గాలు సుముఖంగాలేవు. శ్రీ సింగ్, ఉపాధ్యాయగారలు నిర్బంధంలోకి తీసుకోబడలేదని, వారి రాకపోకలను శ్రద్ధగా గమనించడంమాత్రమే జరుగుతోందని అధికారవర్గాలవారు అంటున్నారు.

దలైలామాచే ఆసియా దేశాల సందర్శన

శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 11:— కొన్ని ఇరుగు పొరుగు ఆసియా దేశాలను, బౌద్ధదేశాలను దలైలామా పర్యటించడానికి భారతప్రభుత్వానికి ఎట్టి ఆక్షేపణా లేదని పోర్టు ఫోలియోలేని మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నిన్న లోకసభలో తెలియచేశారు.

నిన్న తామిచ్చిన సమాధానంలోని పొరపాటును సరిదిద్దుతూ శ్రీ శాస్త్రి ఇలా అన్నారు: "మార్చి 6 వ తేదీన దలైలామా సోదరుడు గాయిల్‌సెతొండప్ విదేశాంగశాఖ కార్యదర్శిని కలుసుకుని దలైలామా సమీపాన బౌద్ధ ఆసియా దేశాలలో పర్యటించ కోరుతున్నారని తెలియచేశాడు. తానిమీద విదేశాంగశాఖ కార్యదర్శి వాటిలో కొన్ని దేశాలలో దలైలామా పర్యటించడానికి ప్రభుత్వమునకు యెట్టి అభ్యంతరములేదని తెలియచేశారు.

(శ్రీ శాస్త్రి నిన్నటి సమాధానంలో దలైలామా కొన్నిదేశాలను పర్యటించవలెనను కోరికను వెల్లడించినట్లు, అనుమతి తెలియదని చెప్పిన సంగతి ఈ సందర్భంలో గుర్తుంచుకోవాలి.)

నూతన సంవత్సర శుభాకాంక్షలు

దిగ్విజయమైన 2 వ వారం తప్పకచూడండి!

శ్రీ విజయ - విజయవాడ
నాజ్ లిటిల్ కిగ్ - గుంటూరు
కృష్ణా - రాజమండ్రి

జగీనా ఫిలిమ్స్‌వారి
దుల్హా దుల్హన్

రాజ్‌కపూర్. సాధన
ఆగా. కె. యన్. సింగ్.
సంగీతం: కల్యాణ్‌జీ ఆనంద్‌జీ
దర్శకత్వం: రవీంద్రదవే

త్వరలో విడుదల

దో బదన్ (ఈస్ట్‌మన్ కలర్ చిత్రం)
ఆశాపరేఖ్, మనోజ్
సంగీతం: రవి,
దర్శకత్వం: రాజ్ ఖోస్లా.

ట్రిప్ టు ది మూన్ (హిందీ)
దారాసింగ్
పద్మ (న్యూ సెంచ్)

ఐ. యస్. యూ. ఫిలిమ్స్ రిలీజ్. Suvarna



అ ఆ ఇ ఈ...

అక్షరాలు...తర్వాత మాటలు... ఆ తర్వాత వాక్యాలు

ప్రాంతి పిల్లలకు చదువు చెప్పడంలో సూక్ష్మమైన సున్నిత పద్ధతి. అంతటా బ్రహ్మాండమైన పథకాలు అమలు జరుగుతున్నాయి - విద్యారంగంలోను, యితరత్రాకూడా. ప్రజారోగ్యం, వ్యవసాయం, ఇంజినీరింగు, గృహనిర్మాణం - కొద్దిగా పేర్కొనాలంటే కోట్లాది ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచుటకు అనేక కార్యక్రమాలు అమలులో వున్నాయి.

ఎల్ ఐ సి కూడా యీ కార్యక్రమంలో ఒక ప్రధాన భాగమే. రోజుకు దాదాపు రు. 30 లక్షలు వివిధఆర్థిక రంగాలలో పెట్టుబడి పెట్టుతోంది. ఒక్క మాట జ్ఞాపకముంచుకోండి - మీరు బీమా చేసినప్పుడు లేదా మీరు ఇదివరకే పట్టాదారునిగా వున్నచో - మీ ప్రీమియములు రెండు విధాల సహాయపడుతున్నాయి, మొదట, మిమ్ము, మీ కుటుంబాన్ని రక్షించడంలోను, రెండవది, దేశం మొత్తంపై ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడంలోను.

మొత్తంగా కొన్ని ఎల్ ఐ సి పెట్టుబడులు

సిమెంటు	రు. 628 లక్షలు
నూలు వస్త్రాలు	రు. 1,216 లక్షలు
విద్యుచ్ఛక్తి	రు. 985 లక్షలు
ఇనుము, ఉక్కు	రు. 998 లక్షలు
ఆహార పానీయం, పొగాకు	రు. 128 లక్షలు
ప్రభుత్వ సెక్యూరిటీలు (కేంద్ర, రాష్ట్ర, మునిసిపల్, తదితర ఆమోదించిన సెక్యూరిటీలు)	రు. 44,824.49 లక్షలు

ఎల్ ఐ సి — ప్రగతి పథంలో బీమా సహవాసి

ASP/LIC-9 Tel

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, MADRAS
THE LARGEST CIRCULATED TELUGU DAILY
ఉదయం
ఆంధ్రప్రభ
ఎడిటర్: నీలంరాజు వెంకటశేషయ్య
సంపుటి: 29 సంచిక: 63 విజయవాడ 14-3-1964 శనివారం 6 పేజీలు: 8 న. పై.
Regd. No. A-4

వాల్‌టోన్
డిస్టెంపర్లు ఎమల్షన్ పెయింట్లు సింథెటిక్ పెయింట్లు
చందా పెయింట్లు
సౌత్ ఇండియాలో సోల్ డిస్ట్రిబ్యూటర్లు: ది సౌత్ ఇండియన్ ఎక్స్‌పోర్టు కంపెనీ లిమిటెడ్ (ఇంగ్లండులో స్థాపితము సభ్యత్వపు బాధ్యత పరిమితము)
ఫోను: 83628/9 మద్రాసు-2 తంతి: DIESELAGE

LIBRARY 15 MAR 1964 GUNTUR

ప్రపంచ ప్రదర్శన

న్యూయార్కు, మార్చి 13:— వచ్చేనెలలో యిక్కడ ప్రారంభం కానున్న ప్రపంచ ప్రదర్శనకు 1,25,00,000 టిక్కెట్లకుపైగా "అడ్వాన్సు బుకింగ్" జరిగింది. ఫిబ్రవరి మాసాంతానికి తక్కువధరలకు టిక్కెట్ల అమ్మకం ముగిసినప్పటికి 2,80,00,000 మంది టిక్కెట్లు కొన్నారు. 1939—40 ప్రదర్శనకుకూడా సరిగా యిన్ని టిక్కెట్లు అమ్మబడినవట.

ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీరాజ్ ఎన్నికల కార్యక్రమం

మార్చి 24 నుంచి 10 వారాలలో పూర్తికాగలదని అసెంబ్లీలో మంత్రి శ్రీ చెన్నారెడ్డి ప్రకటన

కైరాన్‌చే ప్రభుత్వ డాక్టర్ సేవల అక్రమ వినియోగం

పంజాబ్ ముఖ్యమంత్రిపై సరికొత్త ఆరోపణ

న్యూఢిల్లీ, మార్చి 13:— అధికార విధులు నిర్వహిస్తున్న ఒక ప్రభుత్వ డాక్టర్‌ను తీసుకునిపోయి 45 రోజులపాటు తన స్వంతానికి ఆయన సేవలను వినియోగించుకున్నాడని, నిబంధనల ప్రకారం ఎంతమాత్రం అధికారం లేకపోయినప్పటికీ పంజాబ్ ముఖ్యమంత్రి ఈ పని చేశాడని పిటిషన్‌దారులు నేడు శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్‌పై ఆరోపణలు చేశారు.

శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్, ప్రభుత్వాధికారాన్ని, ప్రభుత్వ యంత్రాంగాన్ని అక్రమంగా వినియోగించుకోడంద్వారా ద్రవ్యలాభం పొందడానికి ప్రయత్నించిన వాడేగాక నైతికంగా నేరం చేసినవాడేనని కూడా వారు ఆరోపించారు.

పిటిషన్ దారుల తరపు న్యాయవాది శ్రీ ఎ.

(మిగతా 3 వ పేజీలో)

నామినేషన్ల ఆఖరు తేదీ మే 18; మే 29 నుంచి జూన్ 6 వరకు ఐదు ఘట్టాలలో పోలింగు

1964 జనవరి 18 న అమలులో వున్న పంచాయతీలకే ముందుగా ఎన్నికలు

హైదరాబాదు మార్చి 13:— పంచాయతీ సంస్థల ఎన్నిక కార్యకలాపాలను గురించి శాసనసభలో యివ్వాళ పంచాయతీరాజ్ శాఖ మంత్రి డాక్టర్ యం. చెన్నారెడ్డి ప్రకటించారు.

ఓటర్ల ముసాయిదా జాబితా ప్రకటించబడిన తేదీ ఆగాయతు గ్రామపంచాయతీ ఎన్నిక కార్యక్రమాలు పదివారాలు జరుగుతాయి. నామినేషన్లు అందివ్వ తేదీ ఆగాయతు మరునాలుగు వారాలు జరుగగలవు.

1964 జనవరి 18 వ తేదీ నాటికి అమలులో వున్న పంచాయతీలకు మాత్రమే యీ ఎన్నికలు జరుగుతాయి. గ్రామాల సమీకరణ కార్యక్రమాలు ఎన్నికల తతంగం ముగిసిన పిమ్మటకాని జరుగదు.

ఈ కార్యక్రమం అమలు జరగడంవలన పంచాయతీల సంఖ్య తరుగుతుంది.

శ్రీకాకుళం జిల్లాలో 1345 పంచాయతీలలోను 335 తరిగిపోతాయి. అందుచేత వీటి విషయంలో ఆర్థికస్థాయి ప్రత్యేకంగా రు.500 లకు తగ్గించవలసి వచ్చింది.

ఈ విషయంలో రెండు శాసనసభలలోను జరిగిన చర్చలో ప్రస్తుతం ... ముందుకూడా వుండాలని, కొత్త పంచాయతీల ప్రారంభం విషయంలో ఆర్థికస్తోమతు ముఖ్యమని పరిగణించరాదని, జనాభా, ఉనికి యీ రెండే ప్రధానంగా చూడాలని చర్చజరిగింది.

ఈ సందర్భంలో జరిగిన అఖిలపక్ష ప్రతినిధుల సమావేశమ్మె చర్చించి యీ క్రింది నిర్ణయాలు చేశారు.

కొత్త పంచాయతీల అర్హతలు

(1) ఒకానొక గ్రామానికి మరొక ప్రాంతం రెండు కాని అంతకు తక్కువగాని కిలోమీటర్ల దూరంలో వుంటే ఆ ప్రాంతాన్ని 'గ్రామం' అని ప్రకటింపవచ్చును. అయితే యిలా విడబరిచిన తర్వాత మొదటి గ్రామం జనాభా వెయ్యికి తగ్గరాదు. (2) ఒక గ్రామానికి ఏదయినా ఒక ప్రాంతం రెండు కిలోమీటర్ల దూరంపైబడి వుంటే సదరు ప్రాంతాన్ని 'గ్రామం' అని ప్రకటించవచ్చు. అయితే యీ కొత్తగా ప్రకటింపబడిన గ్రామ జనాభా 500 కు తగ్గరాదు. మొదటి గ్రామ జనాభా 750 కి తగ్గరాదు. (3) ఇక షెడ్యూల్డు ప్రాంతాల విషయంలో ఒక గ్రామంనుంచి మరొక ప్రాంతం

(మిగతా 2 వ పేజీలో)

వచ్చే ఐదేండ్లలో ఇండియాకు అమెరికా సైనిక సహాయం

త్వరలో ఒక ఒప్పందం జరిగే అవకాశం; చర్చలకై ఏప్రిల్‌లో వాషింగ్టన్‌కు రక్షణ మంత్రి పయనం

న్యూఢిల్లీ, మార్చి 13:— భారత రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ వాషింగ్టన్ సందర్శించనున్న సందర్భంలో 1964-1968 మధ్య ఇండియాకు అమెరికా సైనికసహాయం విషయమై స్థూలంగా ఒక ఒప్పందం జరగవచ్చునని తెలుస్తున్నది.

రక్షణమంత్రి శ్రీ చవన్ ఏప్రిల్ 15 వ తేదీన లేదా ఒకటి రెండు రోజులు అటుఇటుగా న్యూఢిల్లీనుంచి బయలుదేరి వాషింగ్టన్ వెళ్ళనున్నారు. ఆయన అమెరికాలో దాదాపు 10 రోజులపాటు ఉండగలరని భావించబడుతున్నది.

రక్షణశాఖ కార్యదర్శి శ్రీ పి. వి. ఆర్. రావు నాయకత్వాన అధికారబృందం ఒకటి రక్షణమంత్రి బయలుదేరడానికి కొంచెం రోజులుముందుగానే వాషింగ్టన్ వెడుతుంది. రక్షణమంత్రికీ, అమెరికా ప్రభుత్వానికి మధ్య ఉన్నతస్థాయి చర్చలు జరగడానికి అవసరమైన వాతావరణాన్ని ఈ బృందం సృష్టిస్తుంది.

ఇండియా రక్షణాభివృద్ధికి సంబంధించిన పంచవర్ష ప్రణాళికను ఒకదానిని కూడా ఈ ప్రతినిధివర్గం వెంటతీసుకుపోతుంది. ఈ ప్రణాళికను అమలుపరచడానికై అమెరికా నుండి, ఇతర దేశాలనుండి ఇండియాకు కావలసిన సైనిక సహాయాన్ని గురించి దాని స్వరూప స్వభావాదులను గురించి వీరు తెలియజేస్తారు.

ఇప్పటినుంచి వచ్చే 5 ఏండ్లలోను, ఏడాదికి 50 మొదలు 60 మిలియన్ డాలర్లవరకు ఇండియాకు సైనికసహాయం లభించగలదని ఆశించవచ్చునని అమెరికా, భారత ప్రభుత్వానికి స్థూలంగా సూచించింది.

అమెరికా వెడుతున్న అధికార బృందంలో సైనిక, నౌకా, వైమానికశాఖల ప్రతినిధులు ఉంటారు. ఇండియాకు అవసరమైన నిర్దిష్ట ఆయుధ సహాయాన్ని గురించి వెంటనే తెలియజేయడానికి వీరు సిద్ధంగా ఉంటారు.

దేశంలో ఉత్పత్తి అయ్యే రక్షణ సంపదను పెంపొందించుకుని కనీసం ప్రధాన రక్షణ అవసరాలలో నైనా రానున్న 5 ఏండ్లలో దేశం స్వయం సమృద్ధిని సాధించుకోడానికి అవకాశం కల్పించ బడాలన్నదే భారత రక్షణ ప్రణాళికలోని ప్రధానాంశం.

ఇండియాకు మున్ముందు కావలసిన రక్షణ అవసరాలను గురించి భూతలింగం ప్రతినిధివర్గం గతసంవత్సరం అమెరికా ప్రభుత్వానికి ఒక 'మెమో రాండం' సమర్పించింది. అయితే

(మిగతా 3 వ పేజీలో)

చిత్రజగత్తు!

'ఇంతకీ ... ఉగాది ఇవాళా? రేపా?'
'న్యాయంగా రేపే కానీ, ఆదివారంనాడు పండగంటే ... మనం సెలవు నష్టపోతామని, ఆ సెలవిచ్చే మహానుభావుడు ఇవాళే యిచ్చేశాడు! అసలు, కొందరికి ఉగాది వచ్చేనెలలోట!!'

అదనపు భూమిశిస్తు విధింపు చట్టవిరుద్ధం

అసెంబ్లీలో శ్రీ తెన్నేటి నిశిత విమర్శ

హైదరాబాదు, మార్చి 13:— రెవిన్యూశాఖ పద్దులపై అసెంబ్లీలో నేడు జరిగిన చర్చలో అదనపు భూమిశిస్తుపై తీవ్రమైన విమర్శలు వినవచ్చాయి. చర్చ ప్రధానంగా ఈ విషయంమీదనే కేంద్రీకరించబడింది.

శ్రీ తెన్నేటి విశ్వనాథం చర్చను ప్రారంభిస్తూ అదనపు భూమిశిస్తు విధింపు "చట్టవిరుద్ధమైనదని, రాజ్యాంగ విరుద్ధమైనదని" అన్నారు.

సుప్రీంకోర్టు ఇచ్చిన ఒక తీర్పును ఈ సందర్భంలో ప్రస్తావిస్తూ, భూమిశిస్తు వసూలు చేయడానికి చట్టవిహితమైన అధికారం లేదని ఆయన అన్నారు. భారత రాజ్యాంగం నిర్దేశిస్తున్న ప్రకారం చట్టబద్ధమైన అధికారం లేకుండా ఎటువంటి పన్ను వసూలు చేయడానికి వీలులేదని ఆయన ఉద్ఘాటించారు. కాబట్టి శిస్తు విధింపు చట్టబద్ధం కావాలని ఆయన సూచించారు.

శ్రీ విశ్వనాథం తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఇలా అన్నారు. "జిల్లా అధికారులు తమకుగల

(మిగతా 3 వ పేజీలో)

రాజ్యసభ సభ్యులకు వీడ్కోలు

చైర్మన్ డాక్టర్ జాకీర్‌హుస్సేన్ చే

న్యూఢిల్లీ, మార్చి 13:— రాజ్యసభ చైర్మన్ డాక్టర్ జకీర్ హుస్సేన్ నేడు 79 మంది సభ్యులకు వీడ్కోలు చెప్పారు. రాజ్యసభలో వీరి సభ్యత్వకాలం ఏప్రిల్ నెలతో పూర్తి అవుతుంది.

రాజ్యసభ ప్రస్తుత సమావేశం వచ్చేవారంలో ఆఖరు ఆయేరోజున తాను హాజరు కావడానికి

(మిగతా 3 వ పేజీలో)

అసెంబ్లీకి పశ్చిమగోదావరి జిల్లా కలెక్టరు క్షమాపణ

సభాహక్కుల తీర్మానంపై ఎట్టి చర్య అవసరంలేదని స్పీకర్ ప్రకటన

హైదరాబాద్, మార్చి 13:— శాసనసభపట్ల, శాసనసభ సభ్యులపట్ల పశ్చిమ గోదావరిజిల్లా కలెక్టర్ ప్రవర్తనపై ప్రవేశపెటిన సభాహక్కుల తీర్మానాన్ని, కలెక్టర్ బేషరతుగా క్షమాపణ సమర్పించడంతో స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు త్రోసిపుచ్చారు.

సభా హక్కుల కమిటీ పరిశీలనకు నివేదించడానికి ఇది అన్నివిధాలా తగిన 'కేసు' అని తాను భావించానని, అయితే కలెక్టర్ బేషరతుగా క్షమాపణ సమర్పించడం దృష్ట్యా, ఈ వ్యవహారంపై ఇతర చర్యలు తీసుకోవలసిన అగత్యం లేదని స్పీకర్ తన రూలింగ్‌లో ప్రకటించారు.

స్పీకర్ తన రూలింగులో ఇలా అన్నారు: "జిల్లాలో రెండవ పంటకు అదనపు ప్రాంతాలను నిర్ణయించే విషయంపై దానికి సంబంధించిన నీటి సాగు వ్యవహారాలను గురించి చర్చించే నిమిత్తం జనవరి 9 వ తేదీ ఉదయం 11 గంటలకు పెంటపాడులో కలెక్టర్ ఒక సమావేశాన్ని ఏర్పాటుచేస్తూ, జిల్లాలోని పంచాయతీ సమితుల అధ్యక్షులను, శాసనసభ్యులను ఆహ్వానించారని, సమావేశానికి వచ్చినతర్వాత కలెక్టర్ శాసనసభ్యుల ఉనికిని సైతం గుర్తించకుండా, వారిలో ... కుండా, ఒక తాలూకా తర్వాత మరొక తాలూకాను గురించి నిర్ణయాలు చేసుకుంటూ వెళ్లారని, జిల్లాలో వరదదెబ్బతిన్న ప్రాంతాల గురించి, రెండవ పంటకు అదనంగా లభించగల నీటిని గురించి సభ్యులు సమాచారంకోరుతూ తీర్మానాలు ప్రతిపాదించడానికి యత్నించగా కలెక్టర్‌వారిని కూర్చోమని ఆజ్ఞాపించి దురుసుగా, అలక్ష్యంగా ప్రవర్తించారని, వారి ఇష్టం వచ్చినట్లు ప్రసంగాలు చేయడానికి లేదా తీర్మానాలు చేయడానికి ఇది అసెంబ్లీ కాదని పదేపదే అంటూ అవమానపర్చారని, దానితో సభ్యులకు అవమానం పుట్టి, నిరసనసూచకంగా సమావేశంనుంచి వాకౌట్ చేశారని, కలెక్టర్‌యొక్క ఈ ప్రవర్తన సభాహక్కులకు భంగకరమైనదని, కాబట్టి ఆయనపై తగు చర్యలు గైకొనాలని కోరుతూ 174 వ రూలు క్రింద శ్రీ వంక సత్యనారాయణ, శ్రీ ఎస్. ఆర్. దాట్ల, శ్రీ పడాల శ్యామసుందర రావు (సి.డి.ఎల్.ఎఫ్.) గార్లనుంచి ఒక నోటీసు, శ్రీ పరకాల శేషావతారం (కాంగ్రెస్) గారినుంచి విడిగా మరొక నోటీసు అందజేయబడ్డాయి.

"మార్చి 11 వ తేదీన ఈ వ్యవహారంపై సభలో జరిగిన చర్చలో పై నోటీసులు ఇచ్చిన సభ్యులు శ్రీ వంక సత్యనారాయణ, శ్రీ పరకాల శేషావతారం ... ఈ విషయాలను తిరిగి వివరించారు. నాటి ఇరిగేషన్ సమావేశంలో పాల్గొన్న ఇతర సభ్యులు శ్రీ శ్యామసుందరరావు, శ్రీ వాసు వెంకట్రామయ్య, శ్రీ ఆల్లూరి కృష్ణారావుగార్లు కూడా ఈ విషయాలన్నీ వాస్తవమని ప్రకటించారు.

"నోటీసులో పేర్కొనబడిన విషయాలను

(మిగతా 4 వ పేజీలో)

సామర్లకోట శ్రీ బసివిరెడ్డి ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో
16-3-64 సోమవారం రాత్రి 9-30 గం. లకు
ప్రఖ్యాత సినీతార
ఇ. వి. సరోజ అండ్ పార్టీ వారిచే
అద్భుత నృత్య ప్రదర్శనము
రేట్లు: రు. 4-00 2-00 1-00 లు.
మొదటి తరగతి టిక్కెట్లకు శ్రీ సరస్వతీ టాకీసులో అడ్వాన్సు బుకింగు 15-3-64 ఉదయం 9 గంటలనుండి ఇవ్వబడును.



ఆంధ్రప్రభ తెలుగు ఉగాది సంచిక

మామూలుగా ప్రతి ఆదివారం వెలువడు కళా, సాహిత్య విజ్ఞాన వేదికా అనుబంధముతో కలిపి, ఆంధ్రప్రభ తెలుగు దినపత్రిక 15-3-64 తేదీన 16 పేజీలతో వెలువడును.

కాపీ వెల 15 న. పై.

మేనేజరు.

మ్యాట్నీతో ప్రారంభం!

అమ్మకం నోటీసు

డిపార్టుమెంటలుగా తీసిన కలపలాట్లు 10,000 ఘ. అ. ల మహబూబాబాద్, డివిజనల్ ఫారెస్టుఆఫీసరుచే బహిరంగవేలముతో మహబూబాబాద్‌వద్ద 25—3—64 ఉ. 9 గంట. మున్నగుదరిమిలా రోజులలోను అమ్మబడును.

[సం] పి. సుందరేశన్,
డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు,
మహబూబాబాద్.

Ad. 357/64-1

విట్ టెండరు నోటీసు

హైవేసు డిపార్టుమెంటు-ఆంధ్రప్రదేశ్

శ్రీకాకుళంజిల్లాలోని గవర్నమెంటు రోడ్లకు 64—65వ. ము. మెయింటెనెన్సు పనులకు నిర్ణీతఫారములలో సీలువేసిన టెండర్లు శ్రీకాకుళం హైవేసు డివిజనల ఇంజనీరువారిచే వారిఆఫీసునందు 10—4—64 తేదీ శుక్రవారం మధ్యాహ్నము గం. 2 ల వరకు (ఐ.ఎస్.టి) తీసుకొనబడును. టెండర్లు అదేరోజున గం. 2—15 లకు (ఐ. ఎస్. టి.) తెరువబడును.

పనియొక్క వివరములు, ధరావతు సొమ్ము టెండరు ఫారముల ఖరీదు మొదలగువివరములు తే9—3—64దీ నుంచి డివిజను, సబ్ డివిజను సెక్షను ఆఫీసులలో నోటీసుబోర్డులందు చూచి తెలుసుకొనవలెను.

టెండరు ఫారములు, షెడ్యూలు స్పెసిఫికేషన్లు పెట్టు ఖరీదు అమ్మకపుపన్నుతోసహా ప్రతి పని కెదురుగా నుదహరించిన ప్రకారము శ్రీకాకుళం హైవేసు డివిజనల ఇంజనీరు వారిపేర "H.W. III O.R." పద్దునకు జమకట్టి చలానా జతపరుస్తూ దరఖాస్తుమీద ఆఫీసు పనిచేయు కాలములో తే: 1—4—64నుంచి తే 9—4—64 సాయంత్రము 5గం.ల వరకు శ్రీకాకుళం హైవేసు డివిజను మేనేజరుగారి నుంచి పొందవచ్చును. ఈ సొమ్ము యే పరిస్థితులలోనూ వాపసు ఇవ్వబడదు.

ప్రతిపని కెదురుగా నుదహరించినట్టి, టెండరుతో కట్టవలసిన ధరావతు సొమ్ము "రివిన్యూ డిపాజిట్లు" పద్దునకు శ్రీకాకుళంహైవేసు డివిజనలు ఇంజనీరువారిపేర గవర్నమెంటు ట్రెజరీలో జమకట్టి, సదరు చలానా మాత్రమే ప్రతి టెండరునకు జతపరచవలెను. ధరావతు సొమ్ము లొక్కటముగా గాని ఏ ఇతర రూపకముగా గాని అంగీకరించబడదు.

ఇవికంటాక్టర్ల ప్యారెన్సు సర్టిఫికేటుకూడా, టెండరుతో జతపర్చవలెను.

కంట్రాక్టు పద్ధతి:
లమ్సమ్, షెడ్యూలు.

(సం) అబ్దుల్ రహమాన్.
డివిజనలు ఇంజనీరు (హైవేసు)

Ad 316/64-1.

నోటిఫికేషన్

చిత్తూరుజిల్లా, పుత్తూరు తాలూకా, జగన్నాధపురం గ్రామంలో "శ్రీ పుల్లమరాజు వారి ధర్మముత్తు" అని వ్యవహరింపబడే ధర్మాదాయ నిర్వహణలో దిగువ షెడ్యూలులో వివరించిన ప్రకారం అవకతవకలు కలవని ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటుకు నివేదించబడినందువల్లనున్నూ,

సదరు ధర్మాదాయసంస్థ క్రమంగా నిర్వహింపబడటంలేదని, ప్రభుత్వం అభిప్రాయపడుటకు తగిన కారణములున్నందువల్లనున్నూ,

సదరుధర్మసంస్థ నిర్వహణ శ్రేయస్సుదృష్ట్యా 1951ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రఏరియా) హిందూ మతాదాయ దేవాదాయముల ఆక్టు (ఆక్టు 19 ఆఫ్ 1951) నిబంధనలన్నింటినీ, దానిక్రింద చేయబడిన రూల్సును వర్తింపచేయటం అవసరమని ప్రభుత్వం సంతృప్తిచెందినందువల్లనున్నూ,

సదరు చట్టం సెక్షను 3, సబ్‌సెక్షన్ (1) మూలంగా సంక్రమించిన అధికారం అనుసరించి పైన తెలిపిన ధర్మసంస్థకు పై చట్ట నిబంధనను, దానిక్రింద చేయబడిన రూల్సును, వర్తింపచేయుటకు ఆంధ్రప్రదేశ్ గవర్నరు ఉద్దేశించి యున్నందువల్లనున్నూ,

సదరు సబ్‌సెక్షన్ (1) నిబంధనం క్రింద ఇంతమూలమున తెలియ పరుచునదేమనగా, సదరు ధర్మాదాయ సంస్థకు సదరు ఆక్టును దానిక్రింద చేయబడిన రూల్సును, వర్తింపజేసే నిమిత్తం ఉద్దేశించిన నోటిఫికేషన్ ఎందుకు జారీచేయకూడదో, సదరు ధర్మాదాయ సంస్థలో ఆసక్తిగల వ్యక్తులు ఈ నోటిఫికేషన్ ఆంధ్రప్రదేశ్ గజెట్టులో ప్రకటించిన తేదీ నుంచి 2 నెలలలో కారణములు తెలుపవలసినది.

సదరు తేదీగాని ఆలోగాగాని హైదరాబాద్, హెూం (ఎండోమెంట్సు) డిపార్టుమెంటు, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ రెండవ సెక్రటరీకి చేరు విజ్ఞప్తులు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటుచే సక్రమంగా పరిశీలింపబడును.

షెడ్యూలు

1. దాత, కొండూరు వెంకటశివరాజు చనిపోయిన తరువాత ట్రస్టుబోర్డు నిర్మాణము కాలేదు. ట్రస్టుబోర్డు మీటింగులు జరుగలేదు.

దాత, శ్రీ కొండూరు వెంకటశివరాజు అధికారరహితంగా రు. 585—కు యు. 1—47 సెంట్ల భూమిని 25—10—40 తేదీ విక్రయ దస్తావేజు ద్వారా శ్రీరామ భజన మందిరం నిర్మాణంకోసం అమ్మియున్నాడు.

హిందూ దేవాదాయ ధర్మాదాయముల శాఖ స్పెషల్ ఆఫీసరు యెదుట యివ్వబడిన సాక్ష్యములబట్టి, దాతయే సదరు భజనమందిరం నిర్మించాడనీ, ట్రస్టుకు చెందిన సదరు భూమి విక్రయం గురించి సమాచారం ఆయన బుద్ధిపూర్వకంగానే వెల్లడిచేయక దాచి ఉంచాడనీ మేనేజరు శ్రీ పి. చంద్రరాజు చెప్పేఉన్నాడు.

మందిర నిర్మాణం సంబంధించిన లెక్కలు వుంచబడలేదు. హరిజన బాలుర హాస్టలుకు గూడ లెక్కలులేవు.

ట్రస్టీలు అధికారరహితంగా రెండు గ్రామాల తనఖాపెట్టి రు. 17,000 వరకు శ్రీమతి ధనలక్ష్మమ్మవద్దనుంచి అప్పు తెచ్చారు. సదరు రుణము తీర్చలేదు.

పూజ, భజన చాలకాలంనుంచి మందిరంలో నిలిపివేయబడ్డాయి.

Ad 349/64-1.

శ్రీ శోభకృత్‌నామసంవత్సరం

ఫాల్గుణ అమావాస్య
1964 మార్చి 14, శనివారం
అమావాస్య: ఉ. 8—2 వరకు
పూర్వాభాద్ర న. 1—30 వరకు
వర్జ్యం: రా. 10—52 నుంచి 12—26 వరకు

సృష్టిజరిగే విధానం

విలయమెంత బృహత్తరమైతే, సృష్టికి అవకాశాలు కూడా అంత విస్తృతంగా వుంటాయి. అయితే, విలయం సామాన్యంగా చాల దీర్ఘకాలం మందగతితో కొనసాగడంకద్దు. అలాగే సృష్టి కూడా పెక్కు అవరోధాలతో చాల నెమ్మదిగా జరుగుతూ వుండవచ్చు. కాని, సినిమా అద్భుత పడక, ఓపికతో శ్రద్ధగా కృషిచెయ్యి. ఈశ్వర విధానం, నీసంకల్పం విజయవంతములు కాక తప్పదన్న నిశ్చయం కలిగివుండు.

—శ్రీ అరవింద.

ఆంధ్రప్రభ
1964 మార్చి 14, శనివారం

విద్యావిధాన సమీక్ష

భారతదేశంలో ప్రస్తుతం అమలులో వున్న విద్యా విధానం గురించి క్షుణ్ణంగా పరిశీలన జరిపి అందలి మంచిచెడ్డలను విశ్లేషిస్తూ భవిష్యత్తులో చేయవలసిన సంస్కరణల విషయమై తగు సిఫారసులు చేయడానికి ఒక నిపుణుల సంఘాన్ని త్వరలో నియమించబోతున్నట్లు కేంద్ర విద్యా మంత్రి శ్రీ చాగ్లా మొన్న లోకసభలో ప్రకటించారు.

కేంద్ర విద్యామంత్రిగా అధికారం చేపటిన వెన్వెంటనే శ్రీ చాగ్లా లోగడ కేంద్ర విద్యా మంత్రిత్వశాఖచే నియమింపబడిన సుమారు 50 కమిటీలను ఒకపెటున రద్దుచేసిన సంగతి పాఠకులు మరచిపోయివుండరు. కమిటీల నియామకం ద్వారా కాలయాపనలను సహించే తత్వంకాదు శ్రీ చాగ్లాది. అటి సందర్భంలో ఆయన ఇప్పుడీ నిపుణుల సంఘాన్ని ఏల నియమిస్తున్నాడని ఎవరికైనా సందేహం కలుగడం సహజం.

కాని, ఇంచుక శ్రద్ధగా పరిశీలించి చూస్తే ఈ నిపుణుల సంఘ నియామకం ఎంత అవసరమైన విషయమో తేటతెల్లం కాకమానదు. విద్యా విధానం నేడు దేశంలో ఎన్ని విధాలుగా అభివృద్ధి చెందుతున్నట్లు కనిపిస్తున్నా చాల అయోమయస్థితిలోనే ఉన్నది. ఏ రాష్ట్రాని కారాష్ట్రం వేర్వేరు పుంతలు పటుతున్నాయి. సమన్వయపూర్వకంగా ఒక జాతీయ విధానాన్ని రూపొందించే అధికారం కేంద్రానికి లేదు. విద్యారంగంలో రాష్ట్రాలకు కొన్ని స్వతంత్రమైన అధికారాలున్నాయి.

విద్యావిషయంలో కేంద్రానికి కూడా రాష్ట్రాలతోపాటు సమానాధికారాలుండడం అవసరమని శ్రీ చాగ్లా అభిప్రాయపడుతున్నారు. అనగా విద్యను ఇప్పుడున్నటు కేవలం రాష్ట్రాలకు సంబంధించిన జాబితాలో గాక, కేంద్రానికి, రాష్టాలకూ ఉభయులకూ సంబంధించిన ఉమ్మడి జాబితాలో చేర్చాలని ఆయన ఆశయం. ఇలా చేసినందువల్ల విద్యావిధానంలో దేశమంతటికీ అనువర్తించే ఒక సమన్వయ పద్ధతిని రూపొందించడానికి వీలేర్పడుతుంది.

విద్యాలయాలలో ఇంగ్లీషు, హిందీ, మాతృభాష, బోధనా భాష-వీటికి సంబంధించిన ఏర్పాటుల విషయంలో వివిధరాష్ట్రాలలో వేర్వేరుగా ఉండడం ఆయా రాష్ట్రాల స్వేచ్ఛకు తార్కాణమైతేకావచ్చుగాని, తన్మూలంగా జాతీయలక్ష్యం ఎంతవరకు నెరవేరుతున్నదనేది విచారిస్తున్నవారు లేరు. విద్యాప్రమాణాలు పడిపోకుండా చూచుకొంటూ, జాతీయలక్ష్యాన్ని సాధించాలంటే, రాష్ట్రాలు కేవలం తమ యిచ్చవచ్చినమార్గమే పటకుండా కేంద్రంతో సహకరించి విశాల దృష్టితో సమన్వయపథాన పురోగమించడం అవసరం.

విద్యావిషయంలో కేంద్రం బాధ్యత కూడా గుర్తించబడినప్పుడు, కేంద్రసహాయసంపత్తులతో విద్యాభివృద్ధి పథకాలు మరింత విస్తృతంగా కొనసాగుతాయి. శ్రీ చాగ్లా నియమించబోయే నిపుణులసంఘం నేటి విద్యావిధానంలోని మంచి చెడలను, ముందుచేయదగిన సంస్కరణలను విపులంగా చర్చించేటప్పుడు ఈవిషయాలన్నీ సహజంగా చర్చకు రావలసే వుంటాయి.

జాతీయదృష్టిలోపించి, సంకుచిత దృష్టులు ప్రబలితే, విద్యావిధానం దెబ్బతింటుంది. విద్యాప్రమాణాలు క్షీణిస్తాయి. విద్యార్థుల జీవితాలే వక్రగతిని పట్టుతాయి. ఈ విపరిణామం విద్యార్థులతోపాటు దేశానికంతకూ మహానిరదాయకం కాక తప్పదు. దీనిని నివారించడానికి గట్టిప్రయత్నం జరగడం అవసరం.

శ్రీ చాగ్లా నియమించనున్న నిపుణుల సంఘంలో కొందరు విదేశీయప్రముఖులుసైతం ఉండగలరని సూచించబడింది. ఈ సంఘం త్వరలో నియమించబడి అచిరకాలంలోనే తన సిఫారసులను అందజేయగలదనీ, వాటి ననుసరించి ప్రభుత్వం గైకొనగల చర్యలద్వారా దేశంలోని విద్యావిధానానికి సముచితమైన లక్ష్యశుద్ధి ఏర్పడి విద్యా ప్రమాణాల అభివృద్ధికి అది చక్కని దోహదంగా పరిణమించగలదనీ ఆశిస్తున్నాము.

మహిళా సత్యాగ్రహులపట్ల అసభ్య ప్రవర్తన

శ్రీ సుందరయ్య తీర్మానాలపై స్పీకర్ రూలింగ్ వాయిదా

హైదరాబాదు, మార్చి 13:— మహిళా సత్యాగ్రహులపట్ల పోలీసుల అసభ్యప్రవర్తనను గురించి, అరెస్టుచేసిన సత్యాగ్రహులను నిర్బంధించిన జైళ్ళలోని అపరిశుభ్రపరిస్థితులను గురించి అసెంబ్లీలో ప్రతిపక్షనాయకుడు శ్రీ పి. సుందరయ్య, స్వతంత్రపార్టీ ఉపనాయకుడు శ్రీ పి.రాజగోపాలనాయుడు ప్రతిపాదించిన అడ్జర్నమెంటు తీర్మానాలపై తన రూలింగ్‌ను స్పీకర్ బి. వి. సుబ్బారెడ్డి సోమవారంనాటికి వాయిదా వేశారు.

న్యాయశాఖమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఒక ప్రకటనచేస్తూ ఈ తీర్మానాలలో పేర్కొనబడిన ప్రతిపాదనలు నిజంకావన్నారు.

తీర్మానాలలో పేర్కొనబడిన మూడుసంఘటనలనువివరిస్తూ మార్చి తొమ్మిదవతేదీ ఉదయం సుమారు ఎనిమిదిగంటలకు మహిళా జనసంఘానికి చెందిన సుమారు 12 మంది స్త్రీసత్యాగ్రహులు కార్లలోవచ్చి నిషేధపు ఉత్తరువుకు వ్యతిరేకంగా ఏకమై అదనపు భూమిపన్నులు మున్నగువ టికి వ్యతిరేకంగా నినాదాలు చేయసాగారని, శ్రీమతి రమాదేవి నాయకత్వంలో గేటుకు అడ్డంగా నిలబడి న్యాయమంత్రి కారుతోసహా లోపలికి వెళ్ళేకార్లను ఆపివేస్తూ వచ్చారని, ఆడపోలీసులేవారిని అరెస్టుచేసి గొనిపోయారనీ, మగపోలీసులుగాని, 'అసిస్టెంట్ పోలీసుకమీషనర్ గాని వారిని ముట్టుకొనేలేదనే అన్నారు.

ఫిబ్రవరి 29 వ తేదీని అనంతపురంలో వెంకటామమ్మ (వయస్సు 38)అనే స్త్రీసత్యాగ్రహిని కొట్టగా అమెస్పృహతప్పిపడిపోయినట్లు జరిగిన ఆరోపణను పేర్కొని ఆ రోజున అసలు అనంతపురంలో సత్యాగ్రహమే జరగలేదని, ఫిబ్రవరి 27 వ 20 వ తేదీ స్త్రీలుసహా సుమారు వందమంది అనంతపురం తాలూకా ఆఫీసు ఎదుట గుమిగూడినపుడు ఏడుగురు స్త్రీలు ఉద్యోగులని ఆటకాయిస్తూ వచ్చారనీ వారిని అరెస్టుచేసి అక్కడినుంచి తొలగించినపుడు మిగిలినవారు ముందుకు త్రోసుకురాగా పోలీసులు వారిని వెనుకకు నెట్టివేసినపుడు జరిగిన గందరగోళంలోవెంకటామమ్మ క్రిందపడిపోయి తానే లేచిందనీ, ఆతర్వాత ఎవరో ఆమెను ఆసుపత్రికి గొనిపోయారనీ, ఆమె స్పృహతప్పిపడిపోయినమాట నిజం కాదనీ మంత్రి అన్నారు.

ఇక అసెంబ్లీసభ్యుడు శ్రీ వి. కె. ఆదినారాయణరెడ్డి సోదరి శ్రీమతి వి. పార్వతమ్మ అరెస్టయి పటేల్‌జైయిలులో వుంచబడిందనీ, ఆమెవున్న గదిప్రక్కనే ఒకస్నానాలగది కలదనీ జైలులోని ఆడవారికి ప్రత్యేకంగా పాయిఖానా వున్నదనీ, ఇవన్నీ ఫినైల్‌తో కడిగి పరిశుభ్రంగా వుంచబడుతున్నవనీ, ఒకస్త్రీవార్డరుకూడా వుందనీ అన్నారు.

విచారణ జరగవలసి వున్నవారినీ ఒకగదిలో వుంచినట్లు తెలియగా వారిని ఇతరజైళ్లకు మార్చవలసినదిగా వుత్తరువులు చెయ్యబడినవని కూడా ఆయన అన్నారు.

అంతకుముందు తన తీర్మానంపై ప్రసంగిస్తూ శ్రీ సుందరయ్య ఇలా అన్నారు: "సత్యాగ్రహులను అరెస్టుకు వ్యతిరేకులుకారు. మహిళా సత్యాగ్రహులను గెంటడం అమానుషం. నాగరికుడు ఎవరూ దానిని సహించరు. ఇది మన శాసనసభముందు జరిగింది. మహిళా సత్యాగ్రహులను చేతులతోనూ లాఠీలతోనూ త్రోశారు. అనంతపురంలో పోలీసులు జరిపిన

[మిగతా 4 వ పేజీలో]

హైదరాబాదులో

అఖిల భారత నాట్యోత్సవాలు

[మార్చి 14 శనివారం నుంచి హైదరాబాదులో జరుగనున్న అఖిలభారత నాట్యోత్సవాలు, సదస్సు సందర్భాన్ని పురస్కరించుకొని అందు పాల్గొను కళావేత్తలు, కళాకారులు, ప్రదర్శింపబడు నర్తన రీతులను గూర్చి శ్రీ నటరాజ రామకృష్ణ రచించిన వ్యాసాన్ని ప్రకటిస్తున్నాము]

రచన:

శ్రీ నటరాజ రామకృష్ణ

భారతదేశానికి స్వాతంత్ర్యము సిద్ధించిన తరువాత — మన లలితకళలయొక్క విశిష్టతను గుర్తెరిగిన జాతీయప్రభుత్వము నృత్యము, సంగీతము, నాటకకళల అభివృద్ధికి సంగీత నాటక అకాడమీ—శిల్పము, చిత్రలేఖనముల ప్రోత్సహించుటకు లలితకళాఅకాడమీ, సాహిత్యరంగంలో కృషి సల్పుటకు సాహిత్య అకాడమీని స్థాపించారు.

యావద్భారతావనిలోని నృత్యసంప్రదాయాలను శాస్త్రీయుత, స్వరూపము, సంప్రదాయాలనుగూర్చి వివరములను సేకరించుటకు ప్రముఖ కళావేత్తలను, కళాకారులను ఒకచోట సమావేశపరచి వారి వారి సంప్రదాయాల విశిష్టతను తెల్పుటకుగాను ఢిల్లీలో సుమారు 8 సంవత్సరాల క్రిందట సెంట్రల్ సంగీత నాటక అకాడమీ వారు అఖిలభారత, నాట్యసదస్సు జరిపించారు. ఢిల్లీలో జరిగిన ఆ ఉత్సవాల్లో భారతదేశ మూల ప్రదేశాలనుండిగూడా కళాకారులు వేంచేశారు. మణిపురి, భరతనాట్యం, కథక్, కథకళి, ఒడిస్సి, కూచిపూడి ఇత్యాది సంప్రదాయాలకు తెందినవారందరూ సమావేశమై ప్రదర్శనలు జరిపారు. వారివారిపద్ధతుల విశిష్టతను తెల్పుతూ ఉపన్యసించారు. అసమయమందే—

"కూచిపూడి నాట్యం"— శాస్త్రీయమా? అశాస్త్రీయమా? — యీ చర్చ రావడం— సిమ్మట ఒక సంవత్సరం తరువాత స్థాపించబడిన ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ తరఫున హైదరాబాద్‌లో ఒక ప్రత్యేక కూచిపూడి నాట్య సదస్సు, ఆకళయొక్క శాస్త్రీయత లోకానికి నిరూపించుటకు ఏర్పాటుచేయడం జరిగింది. నాటినుండి "కూచిపూడిభాగవత సంప్రదాయం" —ఒక విశిష్ట కళాస్వరూపంగా గుర్తించబడి, ప్రభుత్వంచే ప్రజలచే ప్రోత్సహింపబడి, పోషింపబడుచున్న విషయం ఆంధ్ర పాఠకలోకానికి తెలిసినట్టిదే. అట్టి మహోత్సవాన్ని మరల భారతదేశం మొత్తంలో— ఒక ప్రత్యేక రాష్ట్రం వారు చేసే భాగ్యం ఆంధ్రకే లభించింది. ఇట్టి వుత్సవాలు సదస్సులు చేయుట ఎంత కష్టమో పెద్దలకు తెలియని విషయంగాదు. ధనము, సమయము, తగిన అంగబలం వుంటేగాని యిట్టి ఉత్సవాలు అఖిలభారతస్థాయిలో చేయుట చాలా చిక్కులతోగూడినట్టిదైనప్పటికి ఈకార్యమును సాధించుటకు ధైర్యముతో ముందుకువచ్చిన ఆంధ్రప్రదేశ్‌అకాడమీవారు అభినందనీయులు.

ఉత్సవాల కార్యక్రమాలు

ఉత్సవాలు రెండు విధాలుగా వుంటాయి.

(1) ప్రతిదినమూ ఉదయం — ప్రముఖులైన కళావేత్తలచే వారి వారి సంప్రదాయాల గూర్చిన ఉపన్యాసములు, దానికి సంబంధించిన నృత్యప్రదర్శనములు ప్రదర్శన వుండును.

ఇందు ప్రతి సంప్రదాయమునుగూర్చిన— వివరములు విపులంగా చర్చింపబడును గనుక — సామాన్యప్రజానీకానికిగూడా శాస్త్రీయకళల్లోని విశిష్టతను తెలిసికొనుటకు ఒక చక్కని అవకాశ ముండును. సామాన్య ప్రజలు నృత్యకళలను గూర్చి విపులంగా తెలిసికొని, ప్రదర్శనములజూచి ఆనందించుటకు అవకాశమేర్పడును.

(2) ప్రతిదినము సాయంత్రము వివిధ సంప్రదాయాలకు జెందిన ప్రదర్శనము లుండును—

ప్రదర్శనముల వివరాలు

ఉత్సవాల్లో పాల్గొనే బృందాలు:

(1) కూచిపూడి, (2) భరతనాట్యం, (3) ఒడిసి, (4) కథక్, (5) మణిపురి, (6) కథకళి.

పై సంప్రదాయాల గురించి వివరాలు:—

(1) కూచిపూడి భాగవతం:—

భారతదేశంలో అతి ప్రాచీనకాలంనుండి రెండు విధములైన నృత్యరీతులు అభివృద్ధి జెందిన,

(ఎ) పురుషులచే ప్రత్యేకంగా ఆరాధింపబడిన నృత్యరీతి—దీన్నే నాట్యమేళమని, భాగవతమేళమని అంటారు. వీరు మన పురాణ గాథలను నృత్యనాటకాలుగా వూరూరా వాడలా తిరుగుతూ ప్రదర్శించు కళాకారులు. దీనివల్ల కళలద్వారా మనమత ప్రచారము యెక్కువగా జరిగి సంస్కృతి వికాసానికి యెక్కువగా సహాయం చేకూరింది.

ఈ సంప్రదాయానికి జెందినవారే— ఆంధ్రలోని కూచిపూడి భాగవతులు, తమిళనాడులోని భాగవతమేళములవారు, మలబారులోని కథాకళి కళాకారులు, కర్నాటకలోని యక్షగానమువారు, ఒరిస్సాలోని సాక్షీనాట, అస్సాంలోని అంకియానట, హోజపాలి కళాకారులు, ఉత్తరప్రదేశ్‌లోని రామలీలా, నౌటంకి వర్తకులు మొదలైనవారు. ఈసంప్రదాయంలో స్త్రీలెవరూ పాల్గొనరు. పురుషులే స్త్రీపాత్రలు ధరింతురు — ఈ జట్టులు ముఖ్యంగా నృత్యనాటకాలనుమాత్రం ప్రదర్శింతురు.

(బి) స్త్రీలుమాత్రం ప్రత్యేకంగా పాల్గొనే నర్తనరీతి— దీన్నే నట్టువమేళమని పిలుస్తారు. ఆంధ్ర తమిళ కర్నాటక ప్రాంతాల్లో దేవదాసీలచే ప్రదర్శింపబడ్డ నర్తనవిద్య ఒరిస్సాలోని మహరి, ఒడిస్సీ నాట్యం, మలబారులోని మోహిని ఆట్టం, చాలావరకు ఉత్తరదేశంలోని 'కథక్', మహారాష్ట్ర లోని 'కళావంత్' నృత్యం, బెంగాలులోని 'ఖేంటా' లూ తరగతికి జెందినవే.

ఈ నాట్యానికి పురుషులు హంగుదారులుగా వుంటారు. స్త్రీలు కేళిక జరుపుతారు.

ఇది సాధారణంగా ఏకపాత్ర (సోలో) నాట్యంగా వుంటుంది.

కూచిపూడి భాగవత సంప్రదాయం యోగి సిద్ధేంద్రులవారిచే సుమారు మూడు వందల సంవత్సరాల క్రిందట స్థాపించబడిన నృత్యరీతిగా చెప్పవచ్చును. సిద్ధేంద్రులవారు గొప్ప కృష్ణభక్తుడు. ఆయన కృష్ణజీవితంలోని మధురాతి మధురమైన ఒక ఘట్టాన్ని సత్యభామా కృష్ణుల ప్రణయము, కలహము, వియోగము, విరహముల వర్ణనలకు అనువైన రీతిని యెంచి, భామా కలాపంరూపంలో వైష్ణవ మతప్రచారంతో కృష్ణ గాథను ప్రబోధించేశారు. కూచిపూడి బ్రాహ్మణపండితులు ఆ విద్య చేపట్టి నేటికి ఆ కళద్వారా ఆంధ్రలో సంస్కృతి వికాసము కల్గజేయు చున్నారు.

కూచిపూడి బృందంవారి ఉషాపరిణయం, భామాకలాపం ప్రదర్శనంతో 14 వ తారీఖున అఖిలభారత నాట్యోత్సవం ప్రారంభమవుతుంది.

శ్రీ వేంకటాచల నాట్యమండలి, కూచిపూడి వారు యిందు పాల్గొంటారు.

(2) భరతనాట్యము:—

దక్షిణాపథంలో శ్రీకూర్మంమొదలు కొని శ్రీరంగంవరకూ యావత్కర్ణాటక దేశంలో దేవదాసీలు ప్రదర్శించే కచ్చేరీ నాట్యమే ప్రస్తుత కాలంలో భరతనాట్యమనే పేరుతో పిలువబడుచున్న నృత్యరీతి. దీన్నే దాసిఆట, సదిర్, కర్నాటకం, కచ్చేరీ అనిగూడా పిలుస్తారు.

దేవదాసీలు ఆలయాల్లో ఆరాధన నాట్యాలు, కల్యాణమంటపాలవద్ద స్వామి కొలువైయుండగా, 'కేళిక' రాజస్థానాల్లో కచ్చేరీ ఆడేవారు.

నృత్తనృత్య అభినయాలు చక్కగా పోషింపబడుతూ ఒకేపాత్రపూర్తి ప్రదర్శనసౌష్టవానికి అనువైనవిధంగా రూపొందించబడినట్టి కళా ప్రదర్శనం—భరతనాట్యం.

ఈ ప్రదర్శనాల్లో ప్రఖ్యాత నర్తకీమణి శ్రీమతి బాలసరస్వతి, కుమారి కమల పాల్గొంటున్నారు.

(3) ఒడిస్సి:—

ఒరిస్సాదేశంలో జీవకళ లుట్టిపడుచున్నా, సుందర, సుకుమార ఆలయశిల్పసంపదపై ఆధారంతో అభివృద్ధి జెందిన కళారూపమే ఒడిస్సి. ఈ నాట్యానికి ఆలయాల్లో 'మహరి' నర్తకీమణులు చేసే నృత్యపూజకూ భేదమువుంది. ఈవిద్య కూడా దక్షిణదేశభరతనాట్యాన్ని చాలావరకు పోలివుంటుంది.

మరొక్క ముఖ్యవిషయం వీరియొక్క నాట్యంలో కళాకారులు గమనించగలరు.

వీరి సంగీతబాణి బెంగాల్ ఉత్తర హిందూస్థాన పద్ధతిలో మనకు వినిపించినా—

వీరి 'అడవు' పద్ధతి, 'తీరికల' తీరు— 'అభినయ' హస్తాలు దక్షిణాది ఫక్కీలో గోచరిస్తాయి. 11 వ శతాబ్దంలో జన్మించి— తన అష్టపదులలో రాధామాధవ ప్రణయ లీలవర్ణించి మధురభక్తి ఉపాసకుడైన తాను రాధగా పూరీ జగన్నాథులోని, జగన్నాథుని కృష్ణునిగా ఆరాధించి, ఆడి, పాడి, తన ఆర్ద్రంగీతే రాధామాధవలీల ఆడించి, జన్మతరించిన జయదేవమహాకవి నివసించిన పుణ్యభూమి ఒరిస్సా. ఆ సంప్రదాయాన్ని ప్రదర్శించేవారు ఒరిస్సా సంగీత నాటక అకాడమీ కళాకారులు.

(4) కథక్:—

మహమ్మదీయ ప్రభువుల ఆస్థానాలలో వారి ఆదరణలో పెరిగినట్టి నృత్యకళ 'కథక్' నృత్యం.

ఈ విద్య రెండు పద్ధతులుగా వుంది.

లక్నో ఘరానా—జైపూరు ఘరానా. లక్నో సంప్రదాయం యెక్కువగా మహమ్మదీయ ప్రభావంగలిగి అలరారుతుంది.

జైపూరు ఘరానాహైందవకళాకారుల్ని వికసింపజేస్తుంది.

ఈసంప్రదాయం మనం ముఖ్యంగా చూడవలసింది — వారు ప్రదర్శించే— వివిధ రకముల విధిలయల్లో ప్రదర్శించే పాద విన్యాసం.

మన నాట్యకళకు ఆదిదేవుడు నటరాజు— ఆయన ప్రదర్శించిన తాండవాల్లోని వివిధ చలనములు, చారులు, భ్రమరములు ప్లవనములు, కరణాంగ హార రేచకములే మన నృత్తనృత్యాలకు ఆధారము. దాన్ననుసరించే నృత్యంలో అడవు స్థానము, తీర్మానములు వృద్ధిచెందినట్లు పండితుల అభిప్రాయం.

పరమశివుడు వసంతోత్సవ సమయంలో జగన్మాత ప్రీత్యర్థం హిమాలయశిఖరాలపై 'శృంగనాట్యం' ప్రదర్శించాడు.— అందు వివిధ రకములైన హస్త పాదముల విన్యాసాలు జూపి, ముగిస్తూ వచ్చాడు. అదే నేటికాలపు జతి, తీరికపద్ధతి ఆధారమైనదని భరతార్ణవ మతము.

అదే విధాన— చిన్నికృష్ణుడు తన చిన్నారి పాదాలనున్న బంగారుమువ్వలను తీయగా పలికిస్తూ,

కాళీయుని మడుగునేచిన— సమయాన అతని శిరముపై నిలచి ఆనందంగా చేసిన ఆనంద నర్తనమే కథక్ సంప్రదాయానికిమూలమని అవిద్యలోతుల నెరిగిన విద్వాంసుల అభిప్రాయం.

[మిగతా 5 వ పేజీలో]

అబ్దుల్లా యమినీకి రెండేళ్ల ఖైదుశిక్ష

పాకిస్తాన్‌తరఫునగూఢచారిగావ్యవహరించిన నేరారోపణపై ఆలిపూర్ మేజిస్ట్రేటుతీర్పు

కలకత్తా, మార్చి 13:— పాకిస్తాన్ తరఫున గూఢచారిచర్యలు జరిపినందుకు ఆలీపూర్ మాజిస్ట్రేట్ శ్రీ ఎన్. సి. చౌదరి అబ్దులా యమినీకి నిన్న రెండేళ్ళ కఠినఖైదు, వెయ్యిరూపాయిల జరిమానా, అది చెల్లించని పక్షంలో మరి ఆరుమాసాల కఠినఖైదు విధించారు.

విదేశస్థుల చట్టంక్రింద మరి రెండేళ్ళ కఠినఖైదు, వెయ్యిరూపాయల జరిమానా, అది చెల్లించని పక్షంలో మరి ఆరుమాసాల కఠిన ఖైదు కూడా అతనికి విధించబడింది.

ప్రయాణానుమతి పత్రం (పాస్‌పోర్ట్) లేకుండా అతడు ఇండియాలో అక్రమంగా ప్రవేశించాడనే నేరం ఆరోపించబడింది.

యమినీ వయస్సు 36 సంవత్సరాలు. అతడు తననేరాలను అంగీకరించాడు.

ప్రాసిక్యూషన్‌వారు చెబుతున్నదానినిబట్టి ఇతడు కేరళదేశంనుంచి వచ్చి, పశ్చిమ పాకిస్తాన్‌లో ప్రచురించబడుతున్న 'ఖైబర్ మెయిల్' పత్రికలో కొంతకాలం పనిచేసి, ఆతర్వాత తూర్పు పాకిస్తాన్‌కు వెళ్లాడనీ, ఆలీపూర్‌లోని అడ్వొకేట్ షేక్ ఫర్హద్ హుస్సేన్, కృష్ణదాస్ ముఖర్జీ అనే ఆలీపూర్ జడ్జి కోర్టులోని క్లెర్కులతోపాటు 1962 నవంబర్‌లో కోర్టు ఆవరణలోనే అరెస్టయినాడనీ తెలుస్తున్నది.

వీరందరు పాకిస్తాన్ తరపున విద్రోహకచర్యలకు కుట్రచేసి పశ్చిమబెంగాల్‌భద్రతకు ముప్పు కలిగించడానికి ప్రయత్నించారని ఆరోపించబడింది.

తను నేరాన్ని అంగీకరించని షేక్ ఫర్హద్ హుస్సేన్, కృష్ణదాస్ ముఖర్జీల విషయంలో కేసు యింకా విచారణ జరుగుతూ వుంది.

పడవ ప్రమాదంలో ముగ్గురి మృతి

కలకత్తా, మార్చి 13:— నిన్న గంగానదిలో సంభవించిన పడవప్రమాదంలో ఇద్దరు కలకత్తా కష్టమ్సు అధికారులతోసహా ముగ్గురు మరణించారు. ఈ పడవలో ఏడుగురు ప్రయాణం చేస్తున్నారు. నలుగురుప్రయాణీకులు సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నారు. పడవ నడిపేవాడు ఒడ్డుకు చేరి పారిపోయినట్లు పోలీసులు తెలియజేశారు.

కేరళనుంచి రాజ్యసభకు ఎన్నికలు

5 మంది సభ్యుల నామినేషను

త్రివేండ్రం, మార్చి 13:— రాజ్యసభకు జరుగుతున్న ఉప ఎన్నికలలో ఇక్కడ దాఖలు అయిన నామినేషన్లు నిన్న పరిశీలనలో సక్రమంగా వున్నట్లు ప్రకటించారు.

ఈ ఎన్నికలలో శ్రీయుతులు సి. కె. గోవిందన్‌నాయర్ (కాంగ్రెస్) కె. దామోదరన్ (కమ్యూనిస్టు) ఎన్. గోపాలపిళ్లె, పళీ మహ్మద్ సేట్ (ఇండిపెండెంటు) శ్రీమతి ఆనీతాయిల్ (కాంగ్రెసు)లు పోటీచేస్తున్నారు.

ఉపసంహరణలకు ఆఖరురోజు మార్చి 16, అవసరమైతే మార్చి 25 న పోలింగు జరుగుతుంది.

న్యూఢిల్లీ, మార్చి 12:— భారత—రుమేనియాల మధ్య వర్తకం గతసంవత్సరంకంటె ఈ సంవత్సరం మూడురెట్లు అధికంగా జరగవచ్చు.

సభలు-సమావేశాలు

ది. 14—3—64 శనివారం అవతార్ మెహర్ బాబా 70 వ జన్మదినోత్సవం శ్రీ సోమిశెట్టి నరసింహారావు సోదరుల గృహమునందు రాజగోపాలాచారివీధి, గవర్నర్ పేట, విజయవాడలో సాయంకాలము గం. 6—30 లకు జరుగును. శ్రీ వి. వి. శ్రీమన్నారాయణమూర్తి ఎం. ఏ. బి. ఇడి., (కాలేజీ లెక్చరర్, భీమవరం) పున్యసించెదరు.

• • •

విజయవాడ, మార్చి 13:— విజయవాడలోని ప్రాథమిక, మాధ్యమిక కళాశాల ఉపాధ్యాయుల సమావేశము మార్చి 14 వ తేదీన సాయంత్రం, గం. 4—30 లకు గాంధీ నగరములోని ఎస్. కె. పి. పి. వి. హిందూ హైస్కూలులో జరుగుతుంది. శ్రీ వి. వి. కృష్ణారావు(లయోలాకాలేజి) అధ్యక్షత వహిస్తారు. శ్రీ ఉమామహేశ్వరరావు, శ్రీ పి. శ్రీరామమూర్తి ఎం. ఎల్. సి. ప్రస్తుత విద్యా సమస్యపై ప్రసంగిస్తారు.

• • •

ఆంధ్రమహాసభ, ఆంధ్రసంసత్, హిందూ కాలేజి హైస్కూలు ఉపాధ్యాయసంఘం సంయుక్త ఆధ్వర్యాన గుంటూరులో 15 వ తేదీ (ఉగాది) సాయంత్రం 4—30 గంటలకు సభజరుగుతుంది. శ్రీ గుమ్మడిదల వెంకట సుబ్బారావు అధ్యక్షత వహిస్తారు. శ్రీ చేబ్రోలు హనుమయ్య, శ్రీ కాశీకృష్ణాచార్య, శ్రీ పోలూరు వెంకటసుబ్బయ్య, శ్రీ బొప్పెల్లి సూర్యనారాయణ, శ్రీ జి. వి. పున్నయ్య, శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య, శ్రీ మల్లెల శ్రీరామమూర్తి, శ్రీ సి. హెచ్. బలరామమూర్తి, శ్రీ ఓటుమఖ్యరామచంద్రరావు ప్రభృతులు [illegible].

ఎన్నికల కార్యక్రమం

(1 వ పేజీ తరువాయి)

ఇందు కిలోమీటర్ల పైబడివుంటే దానిని 'గ్రామం' అని ప్రకటింపవచ్చును. అలా ప్రకటింపబడిన సదరు 'గ్రామ' జనాభా 300 లకు తగ్గరాదు.

(2) ఏదైనా ఒక ప్రాంతం గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరం పైబడి వుండి కాని జనాభా విషయంలో 500 కు తగ్గివున్నట్లయితేనూ, అట్టి ప్రాంతం కనుక మరొక గ్రామ ప్రాంతంలో కలిసివుండి, సదరు మరొక గ్రామ ప్రాంతం తన గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరానికి పైబడి వున్నట్లయితేను, యీరెండు ప్రాంతాలను కలిపి ఒక గ్రామంగా యీ చట్టం ప్రకారం రూపొందింపవచ్చును.

(3) అయితే యీ గ్రామాల పంచాయతీ అలా తన గ్రామ ప్రాంతాన్ని విడదీయరాదని ఏకగ్రీవంగా తీర్మానించినట్లయితే, సదరు విధంగా ఆ ప్రాంతాన్ని కమిషనరు విడదీయరాదు.

(4) పైన సూచించిన అర్హతజనాభా నియమాలు రెండేసి ప్రాంతాలు కలిపే సందర్భంలో కొరతగావున్నా ఆ ప్రాంతాలను రెంటిని కలిపి ఒక గ్రామంగా కమిషనరు ప్రకటింపవచ్చును. కాని యీ ప్రకటనను ప్రభుత్వం ఆమోదించాలి.

పై సూచనల ప్రకారం ఆయా ప్రాంతాలలో పంచాయతీల పునర్వ్యవస్థీకరణకు కలెక్టరులు పూనుకొంటున్నారు.

ఈ పునర్వ్యవస్థీకరణ వలన పంచాయతీల సంఖ్య యిప్పటికంటె 4,000 కు పైబడి పెరుగుతుంది. ఇట్టి పునర్వ్యవస్థీకరణ విధానాన్ని కొన్ని ప్రాంతాలలో నిరసించడం జరిగింది. ఆయా ప్రాంతాల కలెక్టర్లు అట్టి అభ్యంతరములకు భయాలకు తగిన కారణాలున్నాయేమో దర్యాప్తు జరిపి నివేదికలు అందచేయవలసిందిగా ఆదేశింపబడ్డారు.

అయితే యీ ప్రధాన సూత్రాలను అమలు జరుపడంలో తాము ఎదుర్కొంటున్న కష్టాలను కలెక్టర్లు ప్రభుత్వానికి తెలియచేశారు.

వర్షఋతువు ప్రారంభం కాకుండానే యీ పంచాయతీ ఎన్నికల కార్యకలాపాలుపూర్తి అవాలని ప్రభుత్వం అభిమతం. పిటీషనులు వచ్చే ఫిర్యాదులను, అభ్యర్థనలను పరిశీలించేందుకు యిప్పుడు అవకాశం లేదు. ఈ సందర్భంలో యిప్పుడు ఏమనయినా వ్యవధి చూసుకోకుండా తొందరగా తరిమి చేస్తే, చివరకు వ్యవహారం అవకతవకగా తయారయి వికటిస్తుందని డాక్టరు చెన్నారెడ్డి వక్కాణించారు. కాగా కొత్త చట్టం అమలులోకివచ్చిన 1964 జనవరి 18 వ తేదీనాటికి ఏ పంచాయతీలు అమలులో వున్నాయో వాటికే ఎన్నికలు జరుపాలని ప్రభుత్వం నిర్ణయించింది.

పంచాయతీల పునర్వ్యవస్థీకరణ కార్యకలాపాల విషయ సందర్భాలన్నీ ఎన్నికలుపూర్తయినతర్వాత సాకల్యంగా ప్రభుత్వం చర్చింపగలదని మంత్రి వాకొన్నారు.

ఎన్నికల కార్యక్రమం

ఎన్నికల కార్యక్రమం యీ క్రింద ప్రకటింపబడింది:

మార్చి 24: వోటర్ల ముసాయిదా జాబితా ప్రకటన.

ఏప్రిల్ 24: సవరణైన వోటర్ల జాబితా ప్రకటన.

మే 4: నియోజకవర్గాలుగా పంచాయతీల విభజనకు ఆఖరితేదీ.

మే 10: ఎన్నిక నోటీసుల ప్రకటన.

మే 18: నామినేషన్ల దాఖలు తేదీ.

మే 22: నామినేషన్ల పరిశీలన తేదీ.

సక్రమ నామినేషన్ల ప్రకటన:

(ఎ) మే 23:—అపీలు లేనివాటి ప్రకటన

(బి) మే 26: అపీలు ఉన్నవాటి ప్రకటన

మొత్తం పంచాయతీలన్నీ ఐదు భాగాలుగా కేటాయించ బడతాయి. ఎన్నిక కార్యక్రమాలు రోజ విడిచి రోజు అవగా, మే29, 31, జూన్ 2 4, 6, వ తేదీలలో పూర్తి అవుతాయి. వోట్లు వెయ్యడం ఉదయం ఎనిమిది గంటలనుండి 12 గంటల వరకు వుంటుంది. మధ్యాహ్నం గం. 2—30 లకు వోట్ల లెక్కింపు ప్రారంభమయి, సాయంత్రం గం. 4—30 లకు ఫలితాలు ప్రకటింపబడతాయి. సభ్యుల ప్రమాణ స్వీకరణ, సర్పంచ్, ఉప సర్పంచ్ ల ఎన్నికలు సాయంత్రం ఆరు గంటలకుపూర్తి కాగలవు.

ఇతర ప్రాంతాలలో జోనుకు ఆరు పంచాయతీలుంటే ఏజన్సీ ప్రాంతాలలో మూడు మాత్రమే వుంటాయి. ఒక పంచాయతీకి మరొక పంచాయతీ పోలింగు తేదీలమధ్య రెండు రోజులు వ్యవధి ఉంటుంది.

బ్లాకులరద్దు

జిల్లావారీగా బ్లాకులు యీ క్రింద సూచించిన విధంగా రద్దు చేయబడతాయి. శ్రీకాకుళం (10), విశాఖపట్నం (9), తూర్పుగోదావరి (10) పశ్చిమ గోదావరి (9), కృష్ణా (8) గుంటూరు (12) నెల్లూరు (9), చిత్తూరు (8), కడప (7) అనంతపురం (8) కర్నూలు (9), మహబూబ్‌నగర్ (8) హైదరాబాద్ (2) మెదక్ (6), నిజామాబాద్ (4), ఆదిలాబాద్ (4), కరీంనగర్ (7) వరంగల్ (5), ఖమ్మం (2), నల్గొండ (5)

(బ్రాకెట్లలో రద్దు చేయబడిన బ్లాకుల సంఖ్య యివ్వబడింది)

ఉన్నతాధికార సంఘం నివేదిక శాసనసభ చర్చించాలనే సూచనను డాక్టర్ చెన్నారెడ్డి త్రోసిపేశారు. అయితే, ఆ నివేదిక ప్రతులు పైవారం సభ్యులకందజేయబడునని, ప్రస్తుతం అవింకా తయారవలేదనీ, మంత్రి అన్నారు.

తన ప్రకటనపై వచ్చిన దర్యాప్తులకు సమాధానంగా ఆయా పార్టీ నాయకులతో చర్చించి ఆ యా విషయాలపై నిర్ణయాలు జరిగే సందర్భంలోనే సభ్యులంతా తనతో సహకరించవలసిందని మంత్రి వక్కాణించారు.

కమిటీ 290 బ్లాకులనే సిఫార్సు చేసిందనే విషయాన్ని మంత్రి అంగీకరించారు. అయితే, పునర్విభజన సందర్భంలో ఉత్పన్నమయిన వివిధ సమస్యల దృష్ట్యా, యీ అంకెను 306 కు పెంచాలని ప్రభుత్వం నిశ్చయించిందని, అలా చేయడం ఉచితమని కూడా ప్రభుత్వం భావించిందని ఆయన అన్నారు.

ఉన్నతాధికార సంఘం నివేదిక చర్చకు పెట్టాలని సభ్యులు వత్తిడి చేశారు. కార్యకలాపాల సలహాసంఘానికి విషయం తెలియజేయబడునని, అవకాశం ఉన్నట్లయితే, చర్చనీయాంశాల పట్టికలో యిదికూడా చేర్చబడగలదని డిప్యూటీ స్పీకరు శ్రీ వాసుదేవనాయక్ అన్నారు.

అసెంబ్లీ గ్యాలరీ

హైదరాబాద్, మార్చి 13:— పార్లమెంటరీ ప్రజాస్వామ్యరాజనీతిజ్ఞత పండిన [illegible] మేధావి శ్రీ తెన్నేటివిశ్వనాథంగారు. ఆయన శాసనసభలో మాట్లాడడానికి లేచి నిల్చున్నారంటే సభయావత్తూ చెవులారా ఉత్సుకత్వంతో ఎదురుచూస్తూ వుంటుంది.

శ్రీ విశ్వనాథంగారు ఇవ్వాళ శాసనసభలో రెవిన్యూపద్దులపై ప్రసంగించారు. పరిపూర్ణమైన విషయ పరిజ్ఞానం, తాను ఉద్రిక్తుడు కాకుండా శ్రోతలను ఉద్విగ్నులను చేసే ప్రసంగచమత్కారం, సమస్థాయిలోవిస్పష్ట మధురంగా వినిపించేకంఠస్వరం, బాగా పరిణతి చెందిన మెత్తని విమర్శలతో ప్రయోగించే అలివాణాక్కైన, నాగరికమైన విమర్శ—ఇవన్నీ శ్రీ విశ్వనాథంగారి ప్రసంగంలో తొణికిసలాడినవి.

సభయావత్తూ నిశ్శబ్దంగా ఆయన ప్రసంగాన్ని ఆలకించింది. ముఖ్యమంత్రి ప్రభృతులు శ్రద్ధతో ఆలకించారు.

"రెవిన్యూపద్దులను నేను హృదయపూర్వకంగా వ్యతిరేకిస్తున్నాను" అనే వాక్యంతో శ్రీ విశ్వనాథంగారు తమ ప్రసంగానికి నాంది వాక్యం పలికారు. జిల్లాలస్థాయిలో ప్రవేశపెట్టవలసిన అనేక పరిపాలనా సంస్కరణలను శ్రీ విశ్వనాథంగారు సూచించారు. జిల్లా అధికార్లకు చట్ట రీత్యావారికి దఖలుపడ్డ అధికారాలను ఆ చట్ట నిబంధనల పరిమితిలో ఉపయోగించడానికి స్వేచ్ఛవుండాలని, వారిపై ప్రభుత్వం ఒత్తిడులు పెట్టరాదని శ్రీ విశ్వనాథంగారు వాదించారు. ఆఫీసర్లపై శాసనసభ్యుల ఒత్తిడి ఉండరాదని, ఆఫీసర్లలో ఎక్కడ, ఏ పైవారిని 'డిస్‌ప్లీజ్' చేస్తే ఒడిదిలు తప్పవోనన్నభయం కనపిస్తున్నదని ఆయన అన్నారు. అదనపు శిస్తు చట్టం రాజ్యాంగరీత్యాను, లోగడ వాగ్దానాలరీత్యాను చెల్ల నేరదని సంఖ్యావివరాలను సోదహరణంగా నిరూపిస్తూ శ్రీ విశ్వనాథంగారు వాదించారు. అధికారుల అన్యాయాల విషయంలో, అక్రమాల విషయంలో సభ్యులు ఏదైనా ఆరోపణలు చేస్తే, మంత్రులు ప్రతివాటిని అర్థరహితమని జవాబులు చెప్పుకుంటూ పోతే అవన్నీ ఓ 'పిరమిడ్' గోపురంలాగా పెరిగిపోతాయని ఆయన అన్నారు. ఒకకొండవెక్కుతూ ఉన్నప్పుడు మనం మధ్యలో ఒకమాటు ప్రకృతి దృశ్యాన్ని అవలోకిస్తామనీ, అభ్యుదయ కృషిపథంలో ప్రయాణంచేస్తూ ముందుకు పోతూవున్నప్పుడు అవిధంగానే మనం మధ్యలోఆగి, ఒక్కమాటు పునఃపరిశీలన చేసుకోవడం అవసరమనీ శ్రీ విశ్వనాథంగారు సూచించారు. అదనపు శిస్తు చట్టంలోనే అవకతవకలు ఉన్నాయనీ, బడ్జెట్ అంచనాలలోనే అసందర్భాలు ఉన్నాయనీ శ్రీ విశ్వనాథంగారు సంఖ్యా వివర పూర్వకంగా వ్యాఖ్యానించారు. అదనపు శిస్తు తగ్గించమని ప్రచారంచెయ్యడం, ఎవరో తమ ప్రతిష్ఠకోసం చేస్తున్నారనే విమర్శకు సమాధానమిస్తూ, అధికారపక్షంవారు అదనపు శిస్తును తగ్గించి ప్రజాసాధిక ప్రతిష్ఠ సంపాదించుకోవాలని శ్రీ విశ్వనాథంగారు విజ్ఞప్తిచేశారు.

అంతకుముందు ఒక వాయిదా తీర్మానాన్ని పురస్కరించుకుని, స్త్రీ సత్యాగ్రహులపై పోలీసు అధికారుల "దురుసు ప్రవర్తన" కు సంబంధించిన చర్చ శాసనసభలో వేడిగా గ్రీష్మతాపంలాగా సాగింది. స్త్రీ సత్యాగ్రహులపట్ల పోలీసు అధికారుల ప్రవర్తన కొన్నిచోట్ల మానవత్వానికి చాలా దూరంగా ఉన్నదని ప్రతిపక్ష నాయకులు శ్రీ సుందరయ్యగారు విమర్శించారు. కొన్నిచోట్ల జైళ్లలో, స్త్రీ సత్యాగ్రహులకు స్నాన పానాదులకు కూడా సరిగా వసతి కల్పించడం లేదని ఆయన అన్నారు. రెండు మూడు రోజులకు ఒకసారి కూడా స్నానానికి వసతిలేని సంఘటనలను శ్రీ సుందరయ్యగారు ఉదాహరించారు. ఒక స్త్రీ సత్యాగ్రహిని ఒకపోలీసుఅధికారి వెనక్కునెడుతున్న ఒక ఫోటోను కూడా మరొక ప్రతిపక్ష సభ్యుడు శాసనసభలోనే న్యాయ, కారాగారశాఖ మంత్రి గారికి అందచేశారు. మంత్రిగారు ఈ ఆరోపణలకు సమాధానమిస్తూ, ఇవి నిరాధారమైన ఆరోపణలని అన్నారు.

భారతదేశం పట్ల బ్రిటన్‌కు 'శత్రు భావం' లేదు

కాశ్మీర్ సత్వరపరిష్కారమే తమ అభిమతమని శ్రీ పాల్ గోర్ బూత్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, మార్చి 13:— భారతదేశంపట్ల బ్రిటన్‌కు ఎటువంటి 'శత్రుభావం' లేదని బ్రిటిష్‌హైకమిషనర్ శ్రీ పాల్‌గోర్ బూత్ నిన్నరాత్రి ఇక్కడ అన్నారు.

ఢిల్లీ రోటరీక్లబ్ సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ పాల్‌గోర్‌బూత్ ఇండియా—పాకిస్తాన్ సంబంధాల విషమపరిస్థితి గురించి ప్రస్తావించి ఇలా అన్నారు (విషమపరిస్థితి అనే మాట ఆయన ప్రయోగించినదే):

"భారతదేశంపట్ల బ్రిటన్‌కు ఎటువంటి 'శత్రుభావం' లేదు. బ్రిటన్ ఎంతో స్నేహభావంతో వ్యవహరిస్తున్నది. ప్రస్తుతం ఏర్పడిన ప్రమాదభాయిష్ఠమైన వుద్రేకం త్వరితగతిని సమసిపోవాలని బ్రిటన్ అభిలషిస్తున్నది".

ఇండియా—పాకిస్తాన్‌లమధ్య దీర్ఘకాలంగా సాగుతున్న కాశ్మీర్‌వివాదం గౌరవపూర్వకంగా, ఉభయులకు అంగీకారయోగ్యమైన పద్ధతిలో త్వరితగతిని పరిష్కారంకావాలని బ్రిటన్ ఆశిస్తున్నదని కూడా ఆయన అన్నారు.

కాశ్మీర్‌సమస్యను గురించి యోచించినప్పుడు మిత్రరాజ్యసమితిలో సభ్యదేశంగా బ్రిటన్ సమితిలో ఇంతవరకూపూర్వం జరిగిన చర్చలను, తీర్మానాలను అలక్ష్యం చేయజాలదని శ్రీ పాల్ గోర్‌బూత్ అన్నారు.

ఢిల్లీలో నాయకులతో కాశ్మీర్‌ప్రధాని చర్చలు

ఢిల్లీ, మార్చి 12:— కాశ్మీర్ ప్రధాని శ్రీ గులాం మహమ్మద్ సాదిక్ ఈనాడు, తన రాష్ట్రాన్ని ఎదుర్కొంటున్న సమస్యలను గురించి ఇక్కడి నాయకులతో రెండవసారి సంప్రదింపులు జరిపారు.

ఆయన ప్రధాని మంత్రి, శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిని రెండవసారి కలుసుకున్నారు. రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్‌హుస్సేన్, హోంమంత్రి శ్రీ జి.ఎల్. నందాలను కూడా కాశ్మీర్ ప్రధాని కలుసుకొని వారితో సంభాషణలు జరిపారు.

కర్నూలు, అనంతపురంజిల్లాలలో అదనపు పోలీసుదళం ఏర్పాటు

హైదరాబాద్, మార్చి 13:— కర్నూలు జిల్లా కృష్ణగిరి పోలీసుస్టేషన్‌లో అదనపు పోలీసుదళాన్ని మరొక ఆరునెలలపాటు ప్రభుత్వం మంజూరుచేసింది. అక్కడి [illegible] గ్రామంలో ఇరుపక్షాల ప్రజల మధ్య కక్షలున్నందున ప్రభుత్వం ఈ అదనపు పోలీసుదళాన్ని మంజూరుచేసింది.

అనంతపురంజిల్లా తాడిపత్రి తాలూకా నారాయణరెడ్డిపల్లె గ్రామంలో కక్షలున్నందున ముచ్చుకోట పోలీసుస్టేషన్‌లో కూడా 12 నెలలపాటు అదనపు పోలీసుదళాన్ని ప్రభుత్వం నియమించింది.

[illegible] సదస్సులో [illegible] 11వ కేంద్ర ఆహారమంత్రి శ్రీ సి. ఎం. థామస్ ప్రసంగిస్తున్న దృశ్యం. కేంద్ర ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు (కుడి చివర) కూడా ఈ చిత్రంలో ఉన్నారు



బెంగాల్
ఇమ్యూనిటీవారు

విజయవాడ-1లో
11/19 రాంగోపాల్ రోడ్డునందు
తమ

విజయవాడ సేల్సు ఆఫీసు

ప్రారంభోత్సవ సందర్భమున
అభిమానులకు,
శ్రేయోభిలాషులకు
కృతజ్ఞతాభి వందనములు
అర్పిస్తున్నారు.

BIL

బెంగాల్ ఇమ్యూనిటీ
కంపెనీ లిమిటెడ్.
ఇమ్యూనిటీ హౌస్, కలకత్తా-13.

శ్రీ తెన్నేటి విమర్శ

(1వ పేజీ తరువాయి)

అధికారాలను అమలు జరిపేటందుకు అవకాశం ఇవ్వాలి. వారికి బదిలీ అవుతామనే భయం వుండకూడదు. కలెక్టర్లకు జిల్లా పరిషత్తులతో సంబంధం వుండకూడదు. ఉప్పేళ్ళు ఉన్నత అధికారులకు లంచం లేదనే ఆరోపణలు ఎక్కువగా వుంటున్నాయి. ఫిర్యాదులు పంపి చేస్తే భయపెడుతున్నారు. ఆరోపణలను పరిశీలించేందుకు పరిపాలనా సంబంధమైన ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలి.

అదనపు భూమిశిస్తును వ్యతిరేకిస్తూ ఆయన ఇంకా ఇలా అన్నారు: "మోటార్ వాహనాల చట్టాన్ని శాసనసభ ఆమోదించే సందర్భంలో కూడా ప్రతిపక్షం అందులోని కొన్ని క్లాజులు రాజ్యాంగవిరుద్ధంగా వున్నాయని చెప్పింది. ప్రభుత్వం దానికి అంగీకరించలేదు. హైకోర్టు, సుప్రీంకోర్టు ఆ క్లాజులు చట్టబద్ధంకావని ప్రకటించాయి. ప్రభుత్వం మోటారు యజమానులకు నష్టపరిహారం ఇవ్వవలసి వచ్చింది." "అదనపు భూమిశిస్తు విధించడం పూర్తిగా, రాజ్యాంగ వ్యతిరేకం. ప్రభుత్వం శ్వేతపత్రికలో అదనపు భూమిశిస్తువల్ల వచ్చే ఆదాయాన్ని తెలియజేస్తూ కొన్ని అంకెల వివరాలను ప్రకటించింది. ఈ ప్రకటన పూర్తిగా దబాయింపు చేయడమే. అందులోని అంకెలు తప్పుగా వున్నాయి."

"ఆంధ్రప్రదేశ్ ఏర్పడకముందు భూమిశిస్తు 18.75 శాతం పెరిగింది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత అది 37.50 శాతం పెరిగింది. 1962లో ప్రభుత్వం దానిని మాటికి మారుపొళ్ళు పెంచడానికి నిర్ణయించింది. ఇది అన్యాయం. ఇటీవలి సంవత్సరాలలో శిస్తు పెంచలేదనడం కూడా ప్రభుత్వానికి తగదు. ప్రభుత్వం చేసిన వాగ్దానాలకు ఇది పూర్తిగా వ్యతిరేకం. చట్టవ్యతిరేకం."

"పశ్చిమ గోదావరి జిల్లాలోని 26 లక్షలమంది భూకామందులలోనూ 22 లక్షలమందికి అదనపు ఉత్పత్తి రావడంలేదు. రాష్ట్రంలో ఎక్సైజు పన్నులు మొదటి ప్రణాళిక ప్రారంభంలో రు. 70 కోట్లు వుండేవి. ఇప్పుడు రు. 700 కోట్లు."

ప్రభుత్వం చెప్పే అంకెలను పరిశీలించడానికి సెలెక్టుకమిటీకి పంపించివేయాలని ఆయన సూచించారు.

తాను ఇటీవల నూజివీడు వెళ్లానని, రైతులకు అమ్మోనియాలో ఉప్పు కలుపుతున్నారనీ, ఎండ్రిన్‌లో కిరసనాయిలు కలుపుతున్నారనీ, సూపర్ ఫాస్ఫేటులో ముగ్గు కలుపుతున్నారనీ తెలిసిందని శ్రీ విశ్వనాథం చెప్పారు.

ప్రభుత్వం, సత్యాగ్రహం వ్యక్తిగతమైన ప్రతిష్ఠకు ప్రారంభించినట్లుగా చెప్పిందనీ, అదనపు భూమిశిస్తు రద్దుచేయాలని చెప్పినంత మాత్రాన కీర్తి పెరగదని, ప్రభుత్వం దానిని రద్దుచేసి పూర్తిగా కీర్తిని సంపాదించవచ్చునని ఆయన సూచించారు.

శ్రీ కృష్ణంరాజు బహదూర్ (కాంగ్రెసు) తన ప్రసంగంలో రైతులకు రెమిషన్లు తక్కావి ఋణాలు ఇతర ఋణాలు ఎక్కువ చేయబడ్డాయనీ, ప్రభుత్వం విధించిన అదనపు పన్నును రైతులు పూర్తిగా బలపరుస్తారనీ అన్నారు. కొందరు వ్యక్తులు రైతులకూ ప్రభుత్వానికి మధ్య తగాదాలు తేవడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు.

శ్రీ జి. సి. వెంకన్న (ఇండి) మాట్లాడుతూ అనంతపురంజిల్లాలో కొన్ని సంవత్సరాలుగా కరువు పరిస్థితులు వున్నట్లు రెవెన్యూమంత్రి అంగీకరించినా, బకాయిల వసూళ్లను కొనసాగిస్తున్నారనిఅన్నారు. పూర్తి నివేదిక అందేవరకూ జిల్లాలో భూములను స్వాధీనం చేసుకోవడాన్ని నిలుపుదల చేయమని ఆయన కోరారు.

శ్రీ టి. పాపారావు (కాంగ్రెసు) మాట్లాడుతూ తన నియోజకవర్గంలో రికార్డులు చెదలు కొట్టివేసినట్లు చెపుతున్నారనీ 'డిమాండ్లు' ఎవరికి తెలిసినట్లులేదనీ అన్నారు.

శ్రీ వి. సత్యనారాయణ (పి. డి. ఎల్. ఎఫ్) ప్రసంగిస్తూ భీమవరంలో జరిగిన సత్యాగ్రహంలో పాల్గొన్న 1,500 ల మందిలోనూ, 1,300 ల మంది కాంగ్రెసువారేనని అన్నారు. జాతీయ రక్షణనిధికి ఐదువేల రూపాయలను విరాళం చేసిన ఒక రైతును సత్యాగ్రహంలో పాల్గొన్నాడనే కారణంగా అరెస్టుచేశారని ఆయన చెప్పారు.

శ్రీమతి సుమిత్రాదేవి (కాం) మాట్లాడుతూ పెద్దరైతులూ, గ్రామాధికారులూకలసి చిన్న రైతును బాధిస్తున్నారని అన్నారు. జిల్లా, తాలూకా ఆఫీసర్లు స్వయంగా పరిశీలించిన మీదటనే భూములకు పట్టాలు ఇవ్వాలని ఆమె సూచించారు.

శ్రీ జె. పుల్లారెడ్డి (యు. డి. ఎఫ్) ప్రసంగిస్తూ పన్నువసూళ్లు ఇప్పట్లోవలె జనవరి నెలలోగాక, ఫిబ్రవరినెలలో జరగాలని సూచించారు.

శ్రీ నాగిరెడ్డి సుబ్బారెడ్డి (కాం) ప్రసంగిస్తూ ఇంకా ఎక్కువ ఉదారంగా రెమిషన్లు ఇవ్వాలని సూచించారు. బకాయిలు, చెల్లించవలసిన పన్నులు తెలియజేసే స్వయంపుస్తకాలు రైతులకు [illegible] చేరవేయాలని ఆయన అన్నారు.

శ్రీ టి. ఎల్. ఎస్. చౌదరి (పి. డి. ఎల్. ఎఫ్) ప్రసంగిస్తూ మామూలువందల రూపాయలు ఆదాయం,వచ్చే రైతు ఇరవైఆరురూపాయలు పన్నుగా చెల్లించవలసివస్తున్నదనీ మిగిలినది కుటుంబపోషణకు సరిపోదనీ అన్నారు.

శ్రీ కమాలుద్దీన్ అహ్మద్ (కాంగ్రెసు) ప్రస్తుతం అమలులోగల భూమిశిస్తు విధానం మార్చాలన్నారు. పెట్టుభూములపై పన్ను వేయడం తగదన్నారు.

డాక్టర్ ఎం. సామగోపాలరెడ్డి (ఎస్. డి.) ప్రసంగిస్తూ బకాయిల వసూళ్లకుగాను ప్రత్యేకం అమలుజరుపుతున్న విధానం నిలిపివేయా లన్నారు. పన్నుల ఎగవేతకు సంబంధించిన సమాచారం అందచేసేవారికి నూరురూపాయలు ఇవ్వాలని అన్నారు.

శ్రీ నావిలాల గోపాలకృష్ణయ్య (ఇండి) ప్రసంగం ప్రారంభించినతర్వాత సభ సోమవారం మధ్యాహ్నం మూడుగంటలకు వాయిదావేయబడింది.

హైదరాబాద్‌లో స్టుడియోల నిర్మాణానికి 60 దరఖాస్తులు

ప్రభుత్వానికి వచ్చినట్లు శ్రీ అక్కినేని సన్మాన సభలో ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, మార్చి 13:— హైదరాబాద్‌లో సినిమా స్టుడియోలను నిర్మించడానికి తమ సంసిద్ధతను తెలుపుతూ దాదాపు 60 మంది రాష్ట్రప్రభుత్వానికి దరఖాస్తులుపంపారని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేటి రాత్రి ఇక్కడ వెల్లడించారు.

అమెరికా వెళ్ళుతోన్న ప్రముఖ సినిమా నటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావును సన్మానించడానికి రవీంద్ర భారతిలో జరిగిన ఉత్సవానికి అధ్యక్షత వహిస్తూ ముఖ్యమంత్రి పై విషయాన్ని వెల్లడించారు. ఐదు సాంస్కృతిక, నాటక సంఘాలు ఈ సన్మానాన్ని ఏర్పాటు చేశాయి.

స్టుడియో నిర్మాతలకు సహాయం చేయబోయేముందు వారి శక్తిసామర్థ్యాలను ప్రభుత్వం పరిశీలిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో చలనచిత్ర పరిశ్రమాభివృద్ధికై హైదరాబాద్‌లో నిర్మించే ప్రతి స్టుడియోకు 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం, ఇక్కడ నిర్మించే ప్రతి చిత్రానికి 50 వేల రూపాయలను ఇవ్వగలమని ప్రభుత్వం ప్రకటించినప్పటి నుంచి, ఈ సహాయాన్ని కోరుతూ ప్రభుత్వానికి అసంఖ్యాకమైన లేఖలు వస్తున్నాయని ముఖ్యమంత్రి చెప్పారు. వీరందరికీ సహాయం చేసేట్లయితే, ఇక ఏ పని చేయడానికైనా ప్రభుత్వం దగ్గర డబ్బు వుండదని, దరఖాస్తుదారులందరికీ ప్రభుత్వంసహాయంచేయలేదని, దరఖాస్తులను అది జాగ్రత్తగా పరిశీలిస్తుందని ఆయన వివరించారు.

శ్రీ నాగేశ్వరరావు హైదరాబాద్‌లో స్థిరపడడంతో ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర పరిశ్రమలో [illegible] తెలుగు, ఉర్దూ, హిందీ చిత్రాలను హైదరాబాద్‌లో నిర్మించవచ్చునని, చలనచిత్ర పరిశ్రమకు ఇక్కడ ఉజ్జ్వల భవిష్యత్తు వుండగలదన్న ఆశాభావాన్ని ముఖ్యమంత్రి వెల్లడించారు.

రాజ్యసభ వీడ్కోలు

(1వ పేజీ తరువాయి)

వీలుపడని కారణంగా వారందరికీ తన శుభాకాంక్షలను తెలియజేస్తున్నానని డాక్టర్ జకీర్ హుస్సేన్ అన్నారు.

ప్రజాస్వామ్యం జయప్రదం కావాలంటే ఇతరులు చెప్పే అభిప్రాయంపట్ల ఓరిమి వుండాలనీ, దానిని అర్థం చేసుకునే శక్తి వుండాలని ఆయన అన్నారు. ఈ సభలో మనం సహకార, సమరస భావాలతో వ్యవహరించినందుకు నాకు చాలా సంతృప్తికరంగా వున్నదని డాక్టర్ జకీర్‌హుస్సేన్ అన్నారు. ఒకొక్క సందర్భంలో వ్యక్తిగత అభిప్రాయాలు, పట్టుదలలవల్ల ఉద్రిక్త వాతావరణం ఏర్పడినా సభా గౌరవానికి భంగం కలుగకుండా మనం జాగ్రత్త వహించామని ఆయన పేర్కొన్నారు.

సభానాయకుడు శ్రీ ఎం. సి. చాగ్లా ప్రసంగిస్తూ సభ్యులు తమ చర్చలలో ఉన్నతప్రమాణాలను పాటించారని అన్నారు. సభాధ్యక్షుడు చెప్పిన అంశాలతో ఏకీభవించారు. రిటైరు అవుతున్న సభ్యుల తరపున శ్రీ కె. సంతానం, డాక్టర్ ఎ. సుబ్బారావు, శ్రీమతి మాయాదేవి చెట్రి ప్రసంగించారు.

శ్రీ మైథిలీ శరణ్‌గుప్త సభ్యుల కావ్యగానం చేశారు.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, మార్చి 13:—

క్రితం క్లోజింగ్	33.35
నేటి ఓపెనింగ్	33.33

భువనేశ్వర్, మార్చి 13:— భూవసతిలేని కొండజాతులవారికి, హరిజనులకు, ఇతరులకు సాగుచేసుకోదగిన బంజరు భూములను పంచిపెట్టడానికి ఒరిస్సా ప్రభుత్వం నిర్ణయించింది. బంజరుభూముల సర్వే పూర్తిఅయినపిదప పంపకం జరుగుతుందని విద్యామంత్రి శ్రీ యస్. ఎ. మహంతి నేటి శాసనసభలో తెలిపారు.

అధికారభాషగా హిందీ వినియోగం

ముఖ్యమంత్రుల సభలో చర్చ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

న్యూఢిల్లీ, మార్చి 12:— హిందీని 1965 సెప్టెంబరునాటికి అధికార కార్యక్రమాలకు వినియోగించడానికి వీలుగా తీసుకోవలసిన సత్వర చర్యలను నేడిక్కడ జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో చర్చించారు.

హోంశాఖమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా అధ్యక్షత వహించారు.

ఈ మార్పును ఏవిధమైన ఇబ్బందులు లేకుండా క్రమంగా తీసుకురావడానికి వీలుగా ఈ అవధిని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది.

అఖిలభారత సర్వీసులకు జరిగే పరీక్షలలో హిందీభాషను వినియోగించడానికి ఈనిర్ణయం అమలు జరపడం సహేతుకంగా వున్నదని ముఖ్యమంత్రుల సమావేశం అంగీకరించింది.

అదేసమయంలో హిందీ మాతృభాషగా లేని వారి హక్కులకు రక్షణ కలిగించవలసిన అవసరాన్ని కూడా ఈ సమావేశం సూచించింది.

అన్నిప్రాంతాలనుంచి ఈ పరీక్షలకు హాజరయే అభ్యర్థులకు సమాన అవకాశాలు ఇవ్వడానికి [illegible] ఈ సమావేశం అభిప్రాయపడింది. ఇందుకు అనువుగా 'మోడరేషన్' పద్ధతిని మార్పుచేయాలని కూడా ముఖ్యమంత్రుల సమావేశం అభిప్రాయపడింది.

హిందీ ప్రచారానికి ప్లానింగ్ కమిషన్ ఎక్కువ సొమ్ము ఇవ్వాలని ముఖ్యమంత్రులు స్పష్టంగా కోరారు. వచ్చే ఫిబ్రవరినాటికి హిందీ భాషను ఎక్కువ వినియోగంలోకి తేవడానికి వారు అంగీకరించారు. ఈ మార్పు అమలుజరిగేందుకు ఎక్కువకాలం తీసుకోరాదని హోంమంత్రి విజ్ఞప్తి చేశారు.

ఆంధ్ర, మద్రాసు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తమ రాష్ట్రాలలో హిందీవ్యాప్తిని గురించి తెలియజేశారు.

ఈ సమావేశం, కేంద్రంలో ఏర్పాటు చేసిన విధంగానే రాష్ట్రాలలో కూడా నిఘాసంఘాలు ఏర్పాటుచేసే విషయాన్ని గురించి చర్చించింది. అవినీతి నిర్మూలన కార్యక్రమాలను అమలు చేయడంలో తీసుకోవలసిన జాగ్రత్తలను శ్రీ నందా వివరించారు. ఈ సంఘాలకు అధ్యక్షులను ఎన్నుకోవడంలో ఎంతో జాగ్రత్త వహించాలనీ, నిజాయితీ, ప్రజలలో పలుకుబడి ఉన్నత ప్రమాణాలుగల స్వతంత్రుణ్ణి నియమించాలని ఆయన సూచించారు.

పంజాబ్ ముఖ్యమంత్రిపై ఆరోపణలు

(1వ పేజీ తరువాయి)

ఆర్. లాల్ నేడు దాస్ కమిషన్‌ముందు, అభియోగం విచారణకు వచ్చిన సందర్భంలో వాదిస్తూ విచారణకు కమిషన్ నియమించబడిన తరవాత పంజాబ్ ముఖ్యమంత్రి ఈ విషయంలో తన ప్రవర్తనను సమర్థించుకుంటూ ఒక ఫైలులో ఒక వివరణ వ్రాసి పెట్టారని కూడా తెలియజేశారు. కమిషన్‌ముందు దాఖలు చేయబడిన ఆధార పత్రాలు సక్రమమైనవి కావని చెప్పడానికి ఇదొక ముఖ్య నిదర్శనమని కూడా ఆయన అన్నారు.

భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎస్. ఆర్. దాస్, పంజాబ్‌లోని కమ్యూనిస్టేతర ప్రతిపక్ష నాయకులు రాష్ట్రపతికి సమర్పించిన 'చార్జిషీట్' ప్రాతిపదికగా పంజాబ్ ముఖ్యమంత్రిపై విచారణ జరుపుతున్నారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ అబ్దుల్ ఘనీదార్ దాఖలుచేసిన అఫిడవిట్ ద్వారాను, లూధియానా వాస్తవ్యుడు శ్రీ దేవకీనందన్ తేర్, ప్రజల తరపున దాఖలుచేసిన అఫిడవిట్ ద్వారాను ముఖ్యమంత్రిపై వచ్చిన ఆరోపణలు బలపరచబడినాయి.

తనపై వచ్చిన ఆరోపణలను పెక్కింటిని ముఖ్యమంత్రి నిరాకరించడం జరిగింది.

శ్రీ ఎ.కె. గోపాలన్‌చే నిరాహారదీక్ష విరమణ

ఎర్నాకులం, మార్చి 12:— గత ఐదురోజులుగా నిరాహారదీక్ష కొనసాగిస్తున్న కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ నేటి సాయంత్రం తమ దీక్షను విరమించారు.

సైనిక సహాయం

(1వ పేజీ తరువాయి)

ఇండియా అభిప్రాయాలు విపరీతమైనవిగా ఉన్నట్లు భావించడం జరిగింది. తరవాత సవరించబడిన ప్రణాళికకూడా ఈ వ్యాఖ్యను లెక్కలోనికి తీసుకొని పరిశీలించడం జరిగింది.

ఇండియాకు కావలసిన సైనిక సహాయంలో [illegible] ఆయుధాల మొదలు ధ్వనివేగంతో పోయే విమానాలవరకు చేరివున్నాయి.

ధ్వనికంటె వేగంగాపోయే విమానాలు ఇండియాకు అవసరంలేదని అమెరికా ప్రభుత్వం భావిస్తున్నప్పటికీ, అమెరికా, కామన్వెల్తు సైనికులు పాల్గొన్న ఇటీవల సమష్టి శిక్షణవిన్యాసాల ఫలితంగా ఇవి చాల అవసరమని ఇండియా భావిస్తున్నది.

ఇప్పటికే ఇండియాకు వాగ్దానం చేయబడిన అమెరికా సైనిక సహాయం విషయంలో దానిని శీఘ్రగతిని అమలుపరచవలసిన ఆవశ్యకతను గురించి, ఇకముందు జరగవలసిన సరఫరాల విషయంలో ఒక నిర్దిష్టమైన కాలవ్యవధిని రూపొందించుకోవలసిన అవసరాన్ని గురించి భారత ప్రతినిధివర్గం అమెరికా అధికారులకు నచ్చచెప్పవచ్చునని భావించబడుతున్నది.

[illegible] ప్రణాళిక వాగ్దానాలలో చాలభాగం అమెరికా నెరవేర్చినదనే చెప్పవచ్చు. ఈ ప్రణాళిక ప్రకారం 60 మిలియన్ డాలర్లమేరకు సైనిక సహాయం చేయడానికి అమెరికా ప్రభుత్వం, అంతే విలువగల సహాయాన్ని అందజేయడానికి బ్రిటన్‌తోసహా కామన్వెల్తు దేశాలు అంగీకరించడం జరిగింది.

మఫత్‌లాల్
గ్రూప్
పాప్లిన్‌లు
షర్టింగులు

Aiyars MGSP 64 TEL

WELLWORTHY

వెల్‌వర్థీ పిస్టనులు మరియు
లైనరులు: పవర్-ప్యాక్
రింగులు మరియు పిన్నులు

[illegible]
విశిష్టకరమైన పరికరాలు




తయారుచేయువారు.
ఇండియా పిస్టన్స్
లిమిటెడ్, మద్రాసు
మద్రాసు, ఆంధ్రా, కేరళా మరియు
మైసూరు రాష్ట్రాలకు డిస్ట్రిబ్యూటర్లు:

మద్రాసు ఆటో సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు-బెంగుళూరు

తేలికైన ఆహారము బలము కలిగించును

డాలిమా బిస్కట్లు మీకు అదృష్టాన్ని కొనితేవచ్చును

మీరు కొనే కార్టన్‌లో ఒక బహుమతికూపను ఉండవచ్చును. దానిని మాకు పంపండి. మేము మీకొక భారత ప్రభుత్వపు రు. 5/-ల ప్రైజ్ బాండును కేవలం ఉచితంగా పంపుతాము. అది మీకు రు. 7500/-ల వరకు గెలిచి పెట్టవచ్చును.

పాటియాలా బిస్కట్ మాన్యుఫాక్చరర్స్ ప్రైవేట్ లి.,
రాజ్‌పుర (పంజాబ్)

స్టాకిస్టులు: మెసర్స్. కాంతి కమర్షియల్ ఏజన్సీస్, తుయారం (తంజావూరు జిల్లా), మద్రాసు ఏరియా. తంజావూరు జిల్లా.
స్టాకిస్టులు: మెసర్స్. షా నైన్‌మల్ [illegible], జనరల్ మర్చంట్సు, 71, తూర్పు ఆవనిమూల వీధి, మదురై (మద్రాసు) ఏరియా: మదురై (మద్రాసు).
స్టాకిస్టులు. మెసర్స్. షా సోగాలాల్ చంగన్‌రాజ్ అండ్ కంపెనీ, జనరల్ మర్చంట్సు, పేటా, సేలం (మద్రాసు) నీలగిరి, కోయంబత్తూరు జిల్లాలకు
డిస్ట్రిబ్యూటర్లు: మెసర్స్. ఎస్. ఒట్టాజీ బ్రాంచి. పెద్దబజారు వీధి, పోస్టు బాక్సు నం. 7, కోయంబత్తూరు-1.
మెసర్స్. మరుత్ పౌండ్సన్‌స్టోర్సు, కరైకుడి.

మరులు కొలిపే అందం...
కావాలంటే,

దొండపండువంటి
ముఖ వికాసం
దానికి తోడు
జుట్టు అందంగా
దువ్వుకోనడం.
ఈ రెంటికీ మీరు
ఆధారపడవలసింది...

ఆఫ్ఘన్ స్నో
సౌందర్య పోషకములు
ఇ. ఎస్. పటన్‌వాలా. బొంబాయి-77. (ఇండియా)........

పోస్టాఫీసు ముద్రలేని మనీ ఆర్డరు ఫారాలు

ఈనెల 31 వ తేదీ వరకు స్వీకరిస్తారని తంతి, తపాలాశాఖ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 12:— పోస్టాఫీసు ముద్ర లేని మనీఆర్డరు ఫారాలు మార్చి 31 వ తేదీ వరకు స్వీకరిస్తారని తంతితపాలశాఖ వెలువరించిన ఒక పత్రికాప్రకటన తెలుపుతున్నది.

మార్చి 1 వ తేదీనుంచి ఫారాలు ఒక్కొక్క దాన్ని ముఖాలు పైసలకు అమ్ముతున్నారు. ఈ ముఖాలు పైసలను మనీఆర్డరు చేసేటప్పుడు కమిషన్‌లో మినహాయిస్తారు. అయితే ఈ ఫారాలపై వాటిని అమ్మిన పోస్టాఫీసుతేదీముద్ర వుండాలి.

మార్చి 1 వ తేదీకి ముందు ప్రజలకు ఇచ్చిన ఫారాలు ముద్రలేకపోయినా స్వీకరిస్తారు.

అయితే ఇట్టి మనీఆర్డరు ఫారాలు వినియోగించినపుడు పూర్తి కమిషన్ చెల్లించాలని ఈ ప్రకటన తెలుపుతున్నది.

నిజాం వారసుడుగా ప్రిన్స్ ముఖరమ్ జా

భారతప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 12:— నిజాం నవాబు మనుమడు ప్రిన్స్ ముఖరమ్‌జాను నిజాం వారసునిగా పరిగణించడానికి భారతప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

తన కొడుకైన బేరార్ యువరాజుకు బదులు తన మనుమడిని తన వారసునిగా గుర్తించవలసిందని నిజాం నుంచి వచ్చిన విజ్ఞప్తిని పురస్కరించుకొని ఈ నిర్ణయం జరిగింది.

ఈ విషయంలో దేశీయాంగ మంత్రిత్వ శాఖ త్వరలో ఒక ప్రకటన చేస్తుంది.

అలహాబాదులో శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి

అలహాబాదు, మార్చి 13:— కేంద్రంలో పోర్టుఫోలియో లేని మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేటి ఉదయం ఢిల్లీనుంచి ఇక్కడకు వచ్చారు. ఆయన యిక్కడ రెండు రోజులు ఉంటారు.

ఆయనకు రైల్వే స్టేషనులో ఘనస్వాగతమొసంగ బడింది. ఆయన ఇక్కడ ఉండే రెండు రోజులలో ఒక స్థానిక కళాశాల స్వర్ణోత్సవాలకు హాజరవుతారు. తాను బసచేస్తున్న లోక సేవా మండలిలో జరిగే కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తారు.

శ్రీ కౌల్ మాస్కో ప్రయాణం

న్యూఢిల్లీ, మార్చి 12:— సోవియట్ యూనియన్‌లో భారత రాయబారి శ్రీ టి. ఎన్. కౌల్, తమ ప్రభుత్వంతో సంప్రతింపులు జరిపిన అనంతరం రేపు తిరిగి మాస్కో వెడుతున్నారు.

సమగ్ర దుకాణాల సిబ్బంది చట్టం

త్వరలో ప్రవేశపెట్టనున్నట్లు అసెంబ్లీలో కార్మికమంత్రి శ్రీ గురుమూర్తి ప్రకటన

హైదరాబాద్, మార్చి 13:— రాష్ట్రప్రభుత్వం దుకాణాలు సిబ్బందికి సంబంధించిన సమగ్ర చట్టాన్ని ప్రవేశ పెట్టడానికి సంకల్పించిందని, కార్మిక రవాణా శాఖమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి నేటి అసెంబ్లీసమావేశంలో ప్రకటించారు.

శ్రీ పి. సత్యనారాయణ ప్రశ్నకు సమాధానంగా కార్మికశాఖమంత్రి ఈ ప్రకటన చేస్తూ, మహాయిదాబిల్లుపై కేంద్రప్రభుత్వం చేసిన సూచనలుపరిశీలనలో వున్నాయని, సాధ్యమైనంత త్వరలో ఈ బిల్లు ప్రవేశపెట్టబడుతుందని అన్నారు.

శ్రేయోరాజ్యస్థాపనకు, పబ్లిక్‌సంస్థలన్నింటిలోనూ కనీసవేతనాలు అమలుజరపాలని ప్రభుత్వం ఉద్దేశ్యమని, శ్రీ బి. వి. గురుమూర్తి శ్రీ వావిలాలగోపాలకృష్ణయ్యకు తెలియచేశారు.

1961 ఫిబ్రవరిలో నిర్ణయింపబడిన కనీసవేతనాలు, పనినిబట్టి వేతనాలిచ్చేసంస్థలలో గాని, నిర్మాణం, రోడ్లు, భవనాల మరమ్మత్తులు వగైరాలలో గాని పనిచేసే వివిధ కార్మికులకు వర్తిస్తాయని మంత్రి అన్నారు.

కొన్నిప్రదేశాలలోని ఇరిగేషన్ శాఖలో పని చేసేవారికి వేతనాలపద్ధతి సక్రమంగా అమలు జరుగడంలేదని ఫిర్యాదులు అందుతున్నాయని, వీటినిఅమలుజరుపడానికిఅవసరమైన చర్యలు తీసుకోబడుతున్నాయని కూడా మంత్రి పేర్కొన్నారు. శ్రీ పిల్లలమర్రి వేంకటేశ్వర్లు (పి. డి. ఎల్. ఎఫ్.) ప్రశ్నకు సమాధానంగా రెవిన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి యిలా చెప్పారు:

1963—64 సంవత్సరంలో అభివృద్ధి సహాయంక్రింద రు 38,67,520 ఎంచన వేయబడింది. ఇప్పటివరకు అందులో రు14,061 లు సేకరింపబడ్డాయి.

పెద్దమందిసభ్యుల ప్రశ్నలకు సమాధానంగా మంత్రి, నీటిసరఫరా లేక జీర్ణమైనట్లలో వున్న భూములు, విరివిగా నీటిసరఫరా పొందినప్పుడుఅభివృద్ధిపన్నువసూలుచేయబడుతుందని, అంతేకాక మాగాణిభూమిగా మారిన మెట్టభూమి పైకూడా అభివృద్ధిపన్ను వసూలుచేయబడుతుందని వివరించారు.

హైదరాబాదు ఈనాములరద్దు చట్టంలో ఈనాములరద్దుకు సంబంధించిన అవకాశం పూర్తిగా అమలుపరచబడింది. అయితే రైత్వారీ పట్టాలు, పరిహారాల చెల్లింపు మొదలైనవి ఇంకా అమలులోనికి రాలేదు. వీటిసంబంధించి నంతవరకు శాసనసవరణలు వీటికి అగిన విధంగా జరగాలని, ఈ సవరింపు అవశ్యకతవలన ఈ చట్టానికి సంబంధించిన నిబంధనలు ఏమీ సిద్ధం కాలేదని వివరించారు.

పంచాయతీరాజ్

పంచాయతీలు, పంచాయతీసమితులు, జిల్లా పరిషత్తుల ~~…~~ ప్రచురించడంలేదని, పంచాయతీరాజ్ మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి శ్రీ పి. డి. నాయుడు (స్వతంత్ర)కు చెప్పారు.

మంచినీటి సరఫరా

విశాఖపట్నంలోని 18 మేజర్‌పంచాయతీలలో రెండింటికీ, శ్రీకాకుళంలోని 16 మేజర్ పంచాయతీలలో రెండింటికీ మంచినీటిసరఫరా పథకాలను ప్రభుత్వం మంజూరుచేసిందని, తక్కిన పంచాయతీలు పరిశీలనలో వున్నాయని, శ్రీ పోతుల గున్నయ్యప్రశ్నకు మంత్రి సమాధాన మిచ్చారు.

బాహుదా ప్రాజెక్టు

నాలుగవపంచవర్ష ప్రణాళికలో మదనపల్లి తాలూకాలోని 'బాహుదా' ప్రాజెక్టును చేపట్టే విషయం పరిశీలించాలని ప్రభుత్వం నిర్ణయించిందని పబ్లిక్‌వర్క్సుశాఖమంత్రి ఎ. సి. సుబ్బారెడ్డి, శ్రీ డి. సీతారామయ్య(సి.డి.ఎల్.ఎఫ్.)కు సమాధానమిచ్చారు.

వర్ణాంతర వివాహాలు

1963 వ సంవత్సరంలో రాష్ట్రంలో 18 వర్ణాంతర వివాహాలు రిజిష్టర్ కాబడ్డాయని, హోమ్‌మంత్రి శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్ శ్రీ ఎం. పిచ్చయ్య(సి. డి. ఎల్. ఎఫ్)కు జవాబు చెప్పారు.

వర్ణాంతర వివాహం చేసుకున్నవారికి ఉద్యోగాలలో యితరులకన్నా ప్రాముఖ్యంగాని, సహాయం గాని ప్రభుత్వం యివ్వదని ఆయన పెక్కుమంది సభ్యులకు సమాధానంగా చెప్పారు.

శ్రీ తెన్నేటి: వర్ణాంతర వివాహంచేసుకున్న వారి పిల్లలను ఏకులంగా పరిగణిస్తారు?

మంత్రి: నాకుతెలిసిన సమాచారాన్నిబట్టి, ఉద్యోగాలు యిచ్చేసందర్భంలో కులవివరాల ప్రసక్తిలేదు.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి: వర్ణాంతర వివాహాలు చేసుకున్నవారికి పిల్లలు కలగడంతథ్యం. వారికి ఒక కులంవుండాలికదా! (నవ్వు)

వర్ణాంతర వివాహాలు చేసుకున్నవారిలో విడాకులనుగూర్చి, వారి బంధువులు వారి కిచ్చేరక్షణను గూర్చిన వివరాలు మంత్రి చెప్పలేకపోయారు.

జంతు ప్రదర్శనశాల

జంతుప్రదర్శనశాల నిర్మాణం నిమిత్తం హైదరాబాద్‌లో మీర్‌ఆలంచెరువువద్ద 302 ఎకరాల 14 గుంటలస్థలం కేటాయింపబడిందనీ, యింతవరకు దీని నిర్మాణం నిమిత్తం 4,96,568 రూపాయలు ఖర్చుపెట్టబడిందనీ, వ్యవసాయమంత్రి తరఫున పబ్లిక్‌వర్క్సుశాఖమంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, శ్రీ పూల సుబ్బయ్యకు చెప్పారు. ఈ జంతుప్రదర్శనశాలలో 'బొటానికల్‌గార్డెన్స్'ను కూడా ఏర్పాటు చేసేవిషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని మంత్రి చెప్పారు.

ఖమ్మంజిల్లా బూర్గంపాడు తాలూకాలోని రవిగూడెం, కొత్తగూడెంలు గోదావరినదిలో మునిగిపోయే ప్రమాదాన్నిగూర్చి ప్రభుత్వం పరిశీలిస్తున్నదని, ఈ గ్రామాలు రక్షించడానికి శీఘ్రంగా చర్యలు తీసుకోబడగలవని, శ్రీ ఎన్. ప్రసాదరావు ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు.

ఉట్నూరు అడవిలో మహారాష్ట్రులు

మహారాష్ట్రనుంచి గిరిజనులు కొనివారు చాలామంది ఆదిలాబాద్‌జిల్లా ఉట్నూర్‌లోని రిజర్వు అడవికి అక్రమంగా వలసవస్తున్నారని, వారు ముందుగా తహసీల్‌దార్‌వద్ద గాని కలెక్టర్ వద్దగాని అనుమతి తీసుకోవడంలేదని, అక్కడ వున్న బీద గిరిజనులను నష్టపరచేవిధంగా వీరు భూమిని సేద్యంకూడా చేస్తున్నారని, వీరిపై కేసులుపెట్టబడి కోర్టులో విచారించడం జరిగిందని వ్యవసాయమంత్రి తరఫున శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి శ్రీ కె. భీమ్‌రావు (కాంగ్రెసు)కు చెప్పారు.

స్పీకర్ రూలింగ్ వాయిదా

[2 వ పేజీ తరువాయి]

లాఠీచార్జిపల్ల వెంకమ్మ అనే స్త్రీ గాయములతో స్పృహలేకుండా పడిపోయింది. ఈ సంఘటన గురించి నేడు కూడా నాకు ఫోన్ వచ్చింది. మహిళలపై లాఠీచార్జి జరపడం చాలా దారుణమైన కృత్యం.''

ఆయన ఇంకా ఇలా అన్నారు:

''శ్రీమతి వి. పార్వతమ్మలాంటి సత్యాగ్రహులను, అనారోగ్యకరమైన తాడిపత్రి సబ్—జైలులోవుంచారు. గదులలో ఫినాయిలు ఎప్పుడూ ఉపయోగించలేదు. శుభ్రంగాలేవు. వారికి స్నానాలకు సౌకర్యాలు లేవు. ఆ సౌకర్యాలు కలుగచేయడానికి యిబ్బందేమీ లేదని అధికారులు అన్నట్లు తెలిసింది. సత్యాగ్రహం చేసినప్పుడు ఈ కష్టాలన్నింటికీ సిద్ధపడాలని వారన్నట్లు తెలిసింది. అరెస్టు అయిన వ్యక్తులను నల్లులూ, దోమలూ వున్నగదులలో వుంచుతున్నారు. ఈ మండు వేసవికాలంలో ఒక గదిలో 20 మందిని వుంచుతున్నారు. ఇది అమానుష, అనాగరికచర్య. కేవలం తాము అధికారంలో వున్నంతమాత్రాన ప్రభుత్వం ఇలా ప్రవర్తించకూడదు.''

శ్రీ పి. రాజగోపాలనాయుడు తన ప్రసంగంలో ఇలా అన్నారు: ''మార్చి 9 వ అసెంబ్లీ గేటు వద్ద మహిళాసత్యాగ్రహులను ~~…~~ అరెస్టుచేశారు. దానిని గురించి ఫిర్యాదు చేయడంలేదు. మగ పోలీసులతోపాటు 7, 8 మంది ఆడపోలీసులు కూడా వున్నారు. వారు మహిళా సత్యాగ్రహులతో వ్యవహరించవచ్చును. కాని ఒక బాధ్యతగల పోలీసు అధికారి, అసిస్టెంటు కమిషనర్ హోదా వున్న వ్యక్తి స్త్రీలను భుజంపట్టి త్రోసి, కర్ర పెట్టి నెట్టాడు. ఇది చాలా అభ్యంతరకరం. మహిళా సత్యాగ్రహులపట్ల ఇలా వ్యవహరిస్తే ఇతర మహిళలు ఎవరూ సత్యాగ్రహం చేసేందుకు రారని ఊహాతః ప్రభుత్వం భావించవచ్చును. ఇలా భయానకంగా వ్యవహరించడం దురదృష్టకరం, అమానుషం.''

అనంతపురం సంఘటనను ప్రస్తావించి ఆయన ఇంకా ఇలా అన్నారు: ''శాంతిభద్రతలు కాపాడే నెపంతో పోలీసులు సత్యాగ్రహులను అరెస్టు చేస్తున్నారు. కష్టాలుపడటానికితప్ప జైలుకు ఎందుకు వచ్చారని అడుగుతున్నారు. నిజానికి పోలీసులు సత్యాగ్రహులను హింసిస్తున్నారు. అలాచేసి, వారు సత్యాగ్రహంలో ఇక ముందు చేరకుండా వుండడానికి నిరుత్సాహపరుస్తున్నారు. ఈ ప్రధానమైన సమస్యపై చర్చకు అవకాశం ఇవ్వాలని శ్రీ నాయుడు స్పీకరుకు విజ్ఞప్తిచేశారు.

అసిస్టెంటు పోలీసు కమిషనర్ శ్రీ రాఘవరెడ్డి మహిళలను అడ్డగించడానికి ప్రయత్నిస్తున్నట్లుగా కనిపించే ఫొటోపై న్యాయశాఖ మంత్రి ఒక ప్రకటన చేశారు. ఈ ఫొటోను స్పీకరు న్యాయశాఖమంత్రికి పంపారు.

ఆ ఫొటోను పరిశీలించిన తర్వాత పోలీసు అధికారి మహిళలను నెట్టుతున్నదీ లేనిదీ స్పష్టంగా తెలియడంలేదనీ ఊహాతః వారిని శాంతిగా వుండమని చెప్తూవుండవచ్చుననీ న్యాయశాఖమంత్రి చెప్పారు.

శ్రీ సుందరయ్య మరొక ఫొటోనుచూపిస్తూ ఆడపోలీసులు, మహిళా సత్యాగ్రహుల విషయంలో చర్య తీసుకున్నారని చెప్పేందుకు వీలులేదన్నారు. మంత్రి చెప్పిన ఇతర విషయాలను ఆయన సవాలు చేశారు.

జమ్మూ ప్రాంతంలో సమితి పరిశీలకులు

రక్షణకు భారతప్రభుత్వం హామీ

న్యూఢిల్లీ, మార్చి 13:— మార్చి 5 వ తేదీ నుండి పాకిస్తానీలు నిర్విరామంగా కాల్పులు సాగిస్తూ వచ్చిన జమ్మూ ప్రాంతంలోని అగ్రరంగంలో గల కందకాల వద్ద ఐక్యరాజ్యసమితి నియమించబడగు సమితి పరిశీలకుల క్షేమానికి ఇండియా హామీ యిచ్చినట్లు నిన్న యిక్కడ విశ్వసనీయంగా తెలుస్తున్నది.

జమ్మూ ప్రాంతంలోని అంతర్జాతీయ సరిహద్దు వద్ద అగ్రరంగాలలో గల కందకాలకు చేరువగ సమితిపరిశీలకులను వుంచడానికి వీలుగా సమితి సైనిక పరిశీలకుల నాయకుడు భారత ప్రభుత్వం నుండి ఈ హామీని కోరారు.

సమితి పరిశీలకులు కోరిన హామీని ఇండియా యివ్వగా పాకిస్తాన్ నిరాకరించింది. పాకిస్తాన్ నిరాకరణకు కారణాలు తెలియరాలేదు.

క్షమాపణ

(1 వ పేజీ తరువాయి)

బట్టి, సభలో సభ్యులు చేసిన ప్రకటనలనుబట్టి జనవరి 9 వ తేదీన జరిగిన ఇరిగేషన్ సమావేశంలోని వ్యవహారకాండ యావత్తు నిజమేనని స్పష్టమౌతున్నది. ''ప్రసంగాలు చేయడానికి ఇదేమీ అసెంబ్లీ కాదు'' అని చెపుతూ సభ్యులను కూర్చోవలసినదిగా కలెక్టర్ పదేపదే వారించాడు. ఈవిషయాలను శాసనసభలో వెల్లడించేటప్పుడు ఉపయోగించిన భాషలో భేదం తప్పించి, సభ్యులు చేసిన ప్రకటనలు నిజమైనవని, వాస్తవమైనవని, సరియైనవని భావించక పోవడానికి నాకు కారణం కనబడడంలేదు.

ప్రజలకష్టాలనుగురించి ఆయా అధికారులకు తెలియజేసే టప్పుడు శాసనసభ సభ్యుల ఎట్ల తగినంతగౌరవంతో వ్యవహరించవలసిందిగా ముఖ్యమంత్రి అధికారులందరికీ ఆదేశాలు ఇవ్వగలరని ఆశిస్తున్నానని స్పీకరు అన్నారు.

కలెక్టర్ స్పీకరుకు వ్రాసిన లేఖలో ఇలా పేర్కొన్నారు:

''జనవరి 9 వ తేదీన జరిగిన సభలో నా ప్రవర్తన శాసనసభ సభ్యులకు ఆగ్రహం కలిగించినందుకు నేను విచారిస్తున్నాను. హృదయపూర్వకంగా అందుకు నా విచారాన్ని ప్రకటిస్తూ, నాటి సమావేశంలో నా ప్రవర్తనకు బేషరతుగా క్షమాపణతెలుపుకుంటున్నాను. శాసనసభ సభ్యులయెడల అగౌరవంగా ప్రవర్తించాలని ఎన్నడూ నేను ఉద్దేశించలేదని సభ్యులకు గట్టిగా హామీ ఇస్తున్నాను.''

స్పీకరు తన రూలింగును ప్రకటించిన వెంటనే ప్రతిపక్ష నాయకుడు శ్రీ సుందరయ్య ప్రసంగిస్తూ ఇలా అన్నారు:

సభాహక్కులకు భంగంకలిగినట్లు ఈ కేసు రుజువు చేస్తున్నదని తాను భావించినట్లు స్పీకర్ ప్రకటించారు, కనుక దీన్ని హక్కుల కమిటీకి సమర్పించి ఉండవలసింది. కలెక్టరు బేషరతుగా క్షమార్పణ సమర్పించడందృష్ట్యా ఈ వ్యవహారాన్ని హక్కుల కమిటీకి సమర్పించడం లేదని స్పీకరు అన్నారు. కాని, కలెక్టరు వ్రాసిన లేఖ బేషరతుగా లేదు. ఇంతకు ముందు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖలో కలెక్టరు ఈవ్యవహారంఅంతటికీ నిజం కాదని త్రోసిపుచ్చారు. కలెక్టరు ఆ లేఖను ఇంతవరకు ఉపసంహరించుకోలేదు కూడా.

కలెక్టరు మొట్టమొదట వ్రాసిన లేఖలో సభ్యులకు ఆగ్రహం కలిగించే విధంగా తాను ప్రవర్తించినట్లు అనుకోవడం లేదని అన్నారు. ''ప్రజలు, లేక శాసనసభప్రతినిధులను అవమానపర్చడానికి తాను ప్రయత్నించినట్లు భావించడానికి నేను అవకాశం ఇచ్చిఉన్నట్లయితే, అందుకు నేను క్షమాపణలు తెలుపుకుంటున్నాను'' అని వ్రాశారు ఆయన. కలెక్టరు ఈమాటలను ఉపసంహరించుకోవలేదు. కాబట్టి బేషరతుగా క్షమాపణ చెప్పారన్న వాదం యిక్కడ నిలవడం లేదు. స్పీకరు లేక ముఖ్యమంత్రి తీవ్రవైఖరి అనుసరించడాన్ని పురస్కరించుకొని ఆయన క్షమాపణ చెప్పివుండవచ్చు.

''కాబట్టి ఈ వ్యవహారాన్ని హక్కుల కమిటీకి సమర్పించడం మంచిది. కలెక్టరు తాము చెప్పుకోవలసినది అక్కడే చెప్పుకోవచ్చు. కలెక్టరు సభ్యులను అవమానపర్చడమే కాక, శాసనసభ హక్కులకు భంగం కలిగించారు.

శ్రీ రాంగోపాలనాయుడు (స్వతంత్ర) ప్రసంగిస్తూ, ~~…~~ స్పష్టంగా రుజువు చేస్తున్నదీ, లేనిదీ స్పీకరు యోచించవచ్చునని అన్నారు.

స్పీకరు దానికి సమాధానం చెబుతూ, స్పీకరు రూలింగుపై ఎవరూ పాయింట్‌ఆఫ్ ఆర్డరు లేవనెత్తడానికి వీలులేదని అన్నారు.

శ్రీ సుందరయ్య ప్రసంగిస్తూ, ఇది పాయింట్ ఆఫ్ ఆర్డరు కాదని, నేరంజరిగినట్లుప్రత్యక్షంగా కనపడుతున్నట్లు స్పీకరు ఒకసారి ప్రకటించిన తర్వాతదాన్ని హక్కుల కమిటీకి ఎందుకు సమర్పించరాదని ప్రశ్నించారు.

శాసనసభ్యుడు న చెప్పినకథనాన్ని తానుపూర్తిగా విశ్వసిస్తున్నానని, కలెక్టరు కథనాన్ని తాము దృష్టిలోకి తీసుకోదల్చుకోలేదని ఆతడు బేషరతుగా క్షమాపణ చెప్పుకున్నాడు కనుక, ఈ విషయమై ఇతరచర్య లేమీ అవసరం లేదని తాము భావించినట్లు స్పీకరు చెప్పారు.

శ్రీ సుందరయ్య: కలెక్టరు తన తప్పు ఒప్పుకోలేదు.

స్పీకరు: దోషి ఎవరూ తన తప్పును ఒప్పుకోనడు.

శ్రీ సుందరయ్య: అయితే, అతనిపై చర్య తీసుకోవాలి.

స్పీకరు: బేషరతుగా క్షమాపణ చెప్పిన వ్యక్తిపట్ల కొంత ఔదార్యం ప్రదర్శిద్దాం.

శ్రీ సుందరయ్య: అధికారులు మాపట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని పదే పదే చెప్పినాను. వాళ్ళు చాలా గొప్పవాళ్ళమని అనుకుంటూ ఉంటారు. అటువంటివారిపై తీవ్రచర్యలు గైకొనాలి. వారిని ఆ విధంగా వదిలివేస్తే భవిష్యత్తులో వారి ప్రవర్తన బాగుపడుతుందని నమ్మకం ఎక్కడ ఉంది? ముఖ్యమంత్రి ఆదేశాలను కూడా వారు పాటించక పోవచ్చు. ఈ పరిస్థితి చివరికి ఎక్కడికి దారితీస్తుంది?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: సభ్యులపట్ల కలెక్టరు ప్రవర్తనపై స్పీకరు తమ రూలింగు ప్రకటించారు. కాని, శాసనసభపట్ల కలెక్టరు ప్రవర్తనను గురించి ఆయన రూలింగు ప్రకటించలేదు. ప్రధాన సమస్యశాసనసభ.

ఈ విషయంపై ఇంకా చాలా మంది సభ్యులు ప్రసంగించాలని అనుకున్నారు. కాని స్పీకరు వారికి అనుమతి యివ్వలేదు. తన రూలింగును మార్చజాలనని చెపుతూ, ఏజెండాలో తర్వాత అంశాన్ని ఎత్తుకోవాలని ఆదేశించారు.

పంజాబు ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం

ప్రతిపాదనకు శాసనసభ అనుమతి

చండీఘర్, మార్చి 13:— పంజాబు మంత్రివర్గంపై ప్రతిపక్ష అవిశ్వాస తీర్మానాన్ని చర్చించడానికి నేడు విధానసభ నిర్ణయించింది.

ఈ విశ్వాస రాహిత్య తీర్మానం ప్రజాతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ రామచంద్ర పేరుపై వున్నది. తీర్మానం పై చర్చించే తేదీని సభా నాయకుడు శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్‌తో సంప్రతించి నిర్ణయిస్తానని స్పీకరు అన్నారు.

వైటాల్

వస్త్రాలను కన్ను చెదిరేటంత తెల్లగా చేస్తుంది



ఉత్పత్తిదారులు గుజరాత్ కెమికల్ ఇండస్ట్రీస్ ద్వారా (టి. వి. శైలీ)

సామర్లకోట మునిసిపాలిటి

టెండరు నోటీసు

ది. 21—3—1964 వ తేదీ మధ్యాహ్నము 4 గంటలవరకూ సామర్లకోట మునిసిపల్ కమీషనర్‌గారిచేగాని, లేక వారి అనుమతి పొందినవారిచేగాని, యీ క్రింద పుదహరించిన పనులకు సీల్డు టెండర్లు తీసుకొనబడును. టెండరు ఫారములు మునిసిపల్ ఆఫీసులో రు. 0—25 న. పైసలు చెల్లించి పొందవలెను. సదరు టెండర్లు అప్పటికి హాజరైన కంట్రాక్టరుల యెదుట ఆరోజునే సాయంకాలం 4 గంటల 15 నిమిషములకు తెరువబడును. టెండరుషరతులు, మరియు ఇతర వివరములు ఆఫీసు పనివేళలందు తెలుసుకొనవచ్చును.

పని వివరము.	అంచనా మొత్తం.	డిపాజిట్టు.	పనిపూర్తి చేయుకాలం
1. గొల్లగూడెం రోడ్డుకు బి. టి. రెన్యూయల్ చేయుటకు.	రు. 4460—	రు. 223—	2 నెలలు
2. కటకంవారి మిల్లు వీధికి బి. టి. రెన్యూయల్ చేయుటకు.	రు. 4030—	రు. 202—	2 నెలలు
3. గోలివారి వీధికి బి. టి. రెన్యూయల్ చేయుటకు.	రు. 7300—	రు. 365—	3 నెలలు
4. గోలివారివీధిలో రామాలయము ఎదుట నున్న క్రాసు రోడ్డుకు పోవుచోట ఆర్. సి. సి. స్లాబులు కల్వర్టు కట్టుటకు.	రు. 230—	రు. 12—	ఒక నెల
5. బలుసుపేట రోడ్డు సిలమ్మ చెరువు రోడ్డు జంక్షన్ అభివృద్ధి చేయుటకు.	రు. 940—	రు. 47—	ఒక నెల
6. బొల్లవారి వీధిలో రిటైనింగు వాలు అభివృద్ధి చేయుటకు.	రు. 210—	రు. 11—	ఒక నెల
7. జగదీశ్వర ఆలయం వద్ద నున్న నూతికి మార్గము ఏర్పరచుటకై ఆర్. సి. సి. స్లాబు కల్వర్టు కట్టుటకు.	రు. 160—	రు. 13—	ఒక నెల
8. పిఠంవారి వీధి మరియు గోలివారివీధి జంక్షన్‌వద్ద స్లాబు కల్వర్టు మరియు రిటైనింగు వాలు అభివృద్ధిచేయుటకు	రు. 290—	రు. 14—	ఒక నెల
9. రథం షెడ్డు దగ్గర గోలివారి వీధికి పోవు పెద్దాపురం క్రాసు రోడ్డు మెటలింగు చేయుటకు.	రు. 1450—	రు. 72—	ఒక నెల
10. 17 వ వార్డు దేవాంగులవారి వీధిలో రిటైనింగు వాలు అభివృద్ధిచేయుటకు	రు. 240—	రు. 12—	ఒక నెల
11. టవును ఏరియాలోనున్న కల్వర్టులకు ఆర్. సి. సి. స్లాబులు సప్లయిచేసి, ఫిక్సింగు చేయుటకు.	రు. 330—	రు. 16—	ఒక నెల

పి హెచ్ సత్యనారాయణసింగ్, బి. ఏ.
కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసర్.

హిందూస్తాన్ మెషిన్ టూల్సు లిమిటెడ్.

హెచ్ ఎమ్ టి. వి.
సనత్ నగర్, హైదరాబాద్-18

~~No. HMT/AD/HYD/T/007~~

టెండరు నోటీసు

హైదరాబాద్, హిందూస్తాన్ మెషిన్‌టూల్స్ లిమిటెడ్‌వద్ద దిగువ పనులకు సీల్డు టెండర్లు అనుభవంగల ముందంజ కంట్రాక్టర్లనుంచి కోరబడుచున్నవి.

వ. నెం	పని పేరు	ఎస్టిమేటు ఖరీదు రు.	ధరావతు సొమ్ము రు.	టెండరు ఫారం ఖరీదు రు	పూర్తిచేయ వలసిన కాలం నెలలు	టెండరు తీసుకొనుటకు కడపటితేదీ
1	ప్రొడక్షన్ షాపు సివిల్ వర్క్సు నిర్మాణము	21.68 లక్షలు	10,000	25	8	10—4—1964 మ 3 గం.లకు
2.	ప్రొడక్షన్ షాపు నిర్మాణం — స్ట్రక్చరల్‌పనులు	28.44 ,,	10,000	25	8	,,
3.	అల్యూమినియం అస్బెస్టాస్‌తో వార్మ్ వైట్ గ్లేజింగ్‌సప్లయి, అమర్పకము.	3.67 ,,	5,000	15	3	,,
4.	కాంక్రీట్‌రోడ్స్ నిర్మాణము.	4.00 ,,	5,000	15	6	,,
5.	ట్రెయినింగ్ సెంటర్ నిర్మాణము.	3.60 ,,	5,000	15	6	,,
6	ప్లాంట్, సర్వీస్ బ్లాక్ నిర్మాణం.	14.00 ,,	10,000	25	8	,,
7	జనరల్ అండ్ టెక్నికల్ అడ్మినిస్ట్రేషన్ బిల్డింగు నిర్మాణము.	34.50 ,,	10,000	25	12	,,

టెండరుతో ధరావత్తు సొమ్ము నగదుగాని, ప్రభుత్వ ద్రావింగని, బ్యాంకర్సు పేఆర్డరు ద్వారాగాని పంపవలెను. చెక్కులు అంగీకరింపబడవు.

ధరావతు సొమ్ము గెలుపొందని కంట్రాక్టర్లకు వాపసు చేయబడును. గెలుపొందిన కంట్రాక్టరు విషయంలో ఈ సొమ్మునే పూర్తి అయ్యేంతకు కంపెనీవద్ద డిపాజిట్ చేయవలసిన సెక్యూరిటీ డిపాజిట్టుగా పరిగణింపబడును.

టెండర్లు హైదరాబాద్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, హెచ్.ఎం.టి. ట్రెయినింగుసెంటర్ సనత్‌నగర్‌వద్ద మా ఆఫీసునుంచి 17—3—64 లగాయతు 9—4—64 వరకు జారీచేయబడును. హెచ్. ఎం. టి. అన్ని ఆదివారములు సెలవు దినములు. డ్రాయింగులు పై ఆఫీసులో తనిఖీ చూచుకొనవచ్చును ఇతర వివరములు దిగువ చోట నుండి తెలుసుకొనవచ్చును.

1. హెచ్. ఎం టి. ఆఫీసు, సనత్‌నగర్, హెచ్. ఎం. టి. ట్రెయినింగ్ సెంటరు ఇండస్ట్రియల్ ఎస్టేట్, హైదరాబాద్.
2. చీఫ్ ఇంజనీర్, ప్రాజెక్టు ఆఫీసు, హెచ్. ఎం. టి., బెంగుళూరు.
3. శ్రీ ఎస్. హెచ్. గాడ్‌బోలే ఆఫీసు, ఆర్కిటెక్టు అండ్ టవున్ ప్లానర్, 65 మహాత్మా గాంధీరోడ్డు, మొదటిఅంతస్తు, బొంబాయి.
4. మెసర్సు వందా వర్కర్ అండ్ రాకర్, ఆఫీసు, ఆర్కిటెక్ట్సు, లెక్కు అవెన్యు, బ్రిగేడ్ రోడ్డు, బెంగుళూరు—1.

సీల్డుకవర్లలో టెండర్లు జాయింట్ జనరల్ మేనేజరు, హెచ్. ఎం. టి—వి, హైదరాబాదుకు మాత్రమే హైదరాబాద్, హెచ్. ఎం. టి. ట్రెయినింగ్ సెంటర్, సనత్‌నగర్‌వద్ద మా ఆఫీసులో 10—4—64 మ.3 గం. లోగా చేరవలెను. సదర టెండర్లు అదేరోజుకొంచెం సేపు తరువాత అచట హాజరైన టెండరుదారుల సమక్షమున తెరవబడును. ఏ టెండరునైనా అన్ని టెండర్లునుగాని ఎట్టి కారణములు తెలుపకుండనే నిరాకరించుటకు జాయింటు జనరల్ మేనేజరుకు హక్కుకలదు.

జాయింటు జనరల్ మేనేజరు.

సంగ్రహ ప్రకటనలు

అప్పులు

మేము తాకట్టు లేకుండ నెలసరి వాయిదాలలో తీర్చబడగునట్లు డబ్బు ఏర్పాటు చేసెదము. వివరములకు ఇంగ్లీషులోనే వ్రాయండి.

Citizen Trades (D. M.) Bombay-54.

ఏజెంట్లు కావలెను

మాక్సి వాచీలకు రు. 20 ల కమీషనుమీద ఆర్డర్లు బుక్‌చెయ్యడానికి ఏజంట్లు సేల్సుమన్ కావలెను. పెట్టుబడి లేదు. రిస్కు లేదు. ఉచిత క్యాటలాగుకు వ్రాయండి.

MARS ENTERPRISES (India)
62, Ghoga Street, Fort Bombay-1.

వైద్యము

ఉబ్బసం మందు

శివరాత్రి చిత్రకూట కొండ మూలిక 28—3—64. పూర్ణిమవాడు పాలపాయసం (క్షీరం)తో తీసికుంటే ఉబ్బసం, రొమ్మునడిశం దగ్గు, పూసిరాడకపోవటం మొదలైనవి నివారణ మగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.

Manager, Shri Mahatma Naga Baba, Ayurvedashram P.O., Chitrakot, U.P.

టెండరు నోటీసు

చింతాడ పంచాయతి

శ్రీకాకుళంజిల్లా, శ్రీకాకుళం తా. చింతాడ పంచాయతీకి సంబంధించిన ఈ దిగువ ~~…~~ సదరు పంచాయతీ అధ్యక్షుని వద్ద 16—3—64 తీ మధ్యాహ్నం గం. 12 ల వరకు పంచాయతీ ఆఫీసులో తీసుకొనబడును. సదరు టెండర్లు అదే రోజున 4 గం. లకుతెరువబడును. షెడ్యూలులో వివరించినడిపాజిట్లు చెల్లించి, రశీదు టెండరు దరఖాస్తుతో జతపర్చవలెను. మిగతా వివరములు ఆఫీసు పని కాలములో తెలుసుకొనవచ్చును. డిపాజిట్ మొత్తమును డబ్బు రూపమునందే చెల్లించవలెను.

1. పంచాయతీ ఆఫీసు భవన నిర్మాణము:
   ఎస్టిమేటు మొత్తం: రు. 10,000
   డిపాజిట్ మొత్తం రు. 500

అధ్యక్షుడు.

టెండరు

మా విశాఖపట్నం గోడౌనులలోవున్న ఒకసారి వాడిన ఖాళీపంచదార గోనెసంచులు (''ఏ'' ట్వెల్స్) 50,000 '' యాజ్ ఈజ్ వేరీజ్'' (AS IS WHERE IS) కండిషనులో కొనటకు సీల్డు టెండర్లు, ప్యారీ అండ్ కంపెనీ లిమిటెడ్, షిప్పింగ్ అండ్ ట్రాన్సుపోర్టు డిపార్టుమెంట్, పోస్టుబాక్సు నెం. 12, ''డేర్‌హౌస్'' మద్రాసు — 1, వారికి, సోమవారం 23—3—1964 తేదీలోగా అందవలెను.

టెండర్లు మొత్తం సంచులను కొనుటకు టెండర్లు పంపవచ్చును. కాని 25,000 సంచులకు తక్కువ టెండర్లు అంగీకరించబడవు.

టెండర్లు 100 సంచుల చొప్పున రేటు తెలియపరుస్తూ, రు. 1,000—లు ధరావత్తు నిమిత్తం మద్రాసు స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా మీద ప్యారీ అండ్ కంపెనీ లిమిటెడ్., మద్రాసు వారి పేర డ్రాఫ్టురూపములో పంపవలెను.

ఖాయమైన టెండరుదారు, ఖాయమైన 48 గంటలలోగా పూర్తి ఖరీదు చెల్లించి, సదరు గోనె సంచులు, 7 రోజులలోగా విశాఖపట్టణంలో మా గోడౌనులవద్ద డెలివరీ తీసుకొనవలెను. కట్టిన ధరావత్తు సొమ్ము అటుపైన వాపసుయివ్వబడును.

ఖాయమైన టెండరుదారు పూర్తిగా సొమ్ము చెల్లించునపుడు, అదనముగా సేల్సుటాక్సుకూడా చెల్లించి సదరు గోనెసంచులు డెలివరీ తీసుకొనవలెను.

పై విధముగా సొమ్ముచెల్లించి నిర్ణీతకాలములోగా సంచులు డెలివరీ తీసుకొనని యెడల లేక సోమవారం 30—3—1964 తేదీలోగా ఖాయమైన టెండరుదారు, తన టెండరును ఉపసంహరించుకొని నట్లయిన ధరావత్తు సొమ్ము ఫర్‌ఫిట్ చేయబడును సొమ్ము ఎంతమాత్రము వాపసు యివ్వబడదు.

గోనెసంచుల కండిషను గురించి ఏవిధమైన కంప్లయింటు అంగీకరించబడదు.

ఏవిధమైన కారణము చూపకయే, కంపెనీ వారు టెండర్లను అంగీకరించుట, అంగీకరించకపోవుటకు హక్కుకలిగియున్నారు.

ప్యారీ అండ్ కంపెనీ లిమిటెడ్.

EDUCATIONAL

మీ యింటినుండియే బైబిలును తెలుగు, ఇంగ్లీషు, తమిళములలో ఉచితముగాచదువవలెననిమాకువ్రాయండి. బైబిల్ కరస్పాండెన్స్ కోర్స్, 19 అనెక్స్, ఆస్పిరన్‌గార్డెన్స్, మద్రాసు—10.

కావలెను

మా భవాని జంపకానాలకు గిట్టే వాయిదాప్పట్లకు ఆర్డర్లు సంపాదించే నిమిత్తం కమీషన్ ఏజంట్లు కావలెను. జాబులు యింగ్లీషులో వ్రాయండి. నమోచరణ టెక్స్‌టైల్సు భవాని పోస్టు, (వయా) ఈరోడ్డు.

యానాదవోలు శ్రీ కొత్త అచ్యుతరామయ్య హయ్యర్ ఎలిమెంటరీ పాఠశాలలో పర్మనెంటు హిందీ పండిట్‌గా 'విశారద' విద్యార్హతలుకలిగిన హిందీ పండిట్ నెం1 కి రు. 30— చొ. పని చేయుటకు కావలెను. 20—3—64 తేదీ లోపల దరఖాస్తులు యీ దిగువ అడ్రసుకు పంపవలెను.

శ్రీ కొత్త బ్రహ్మన్న, మేనేజరు, శ్రీ కె. ఎ. యం. హయ్యర్ ఎలిమెంటరీస్కూలు, కొవ్వూరు తాలూకా, యానాదవోలు, పశ్చిమగోదావరి జిల్లా.

టెండరు నోటీసులు

పెనుగొండ పంచాయతీ

పెనుగొండ పంచాయతీకి ఈ క్రింద తెలిపిన వస్తువులు 1964—65 సం.నకు సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు 20—3—64 ~~…~~ యతీ ఆఫీసులో తీసుకొనబడును. సదరు టెండర్లు అదేరోజు సాయంకాలం 4—30 ~~…~~ దార్ల సముఖమున తెరువబడును. ధరావత్తు క్రింద తెలిపిన విధముగా చెల్లించి రశీదుతో జతపరచిన టెండర్లు మాత్రమే అంగీకరించబడును.

1. పశువులకు మేత, దానా సప్లయిచేయుట. ధరావత్తు మొత్తం రు. 150—
2. మలేరియా ''బి'' ఆయిలు సప్లయిచేయుట. ధరావత్తు మొత్తం రు. 25—
3. వెల్లకిరసనాయిలు సప్లయిచేయుట. ధరావత్తు మొత్తం రు. 25—

యితర వివరములన్నియు పంచాయతీ ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

(సం) కె. కృష్ణమూర్తి,
కార్యనిర్వాహకాధికారి, పెనుగొండ పంచాయతీ.

కాకినాడ మునిసిపాలిటి

ది. 1964—65 సం.నకు ఉలవలు, తవుడు, ఎట్టగడ్డి, పిల్లిపెసర, తెలగపిండి, ఉప్పు, మడకర్ర, మైలడబ్బాలు, సున్నపుగుల్ల, కన్సర్వెన్సీ సామానులు (మేదర, ఇనుము, జింకుషీటు వగైరాలు) సప్లయికి, పశువులకు నాడములు వేయుటకు, పబ్లిక్ హెల్తు సెక్షనులో కావలసిన రొట్టె, నబ్బులు, తువ్వాళ్ళు వగైరా సప్లయి చేయుటకున్నూ, తుక్కుబండ్లు మరమ్మతులు కావలసిన సామానులు సప్లయి చేయుటకున్నూ, సీలుటెండర్లు ఈ దిగువ సంతకముదారుచే మునిసిపల్ ఆఫీసులో 25—3—64 తేదీ సాయంత్రము 4 గంటలవరకు తీసుకొనబడును. గం. 4—30 లకు టెండరుదార సముఖమున తెరువబడును. టెండరు ఫారములు, షెడ్యూళ్లు ఒక్కొక్క అయిటమునకు రు. 1— చొ.నన్నూ. కాంట్రాక్ట్ సామానుల అయిటములకు, మైల డబ్బాలకున్నూ రు. 2—ల చొ.న చెల్లించి రశీదు పొందవచ్చును. ఇతర విషయములు ఆఫీసు వేళలలో మ్యునిసిపల్ హెల్తు ఆఫీసరునుండి పొందవచ్చును.

కమీషనరు.

వేలం నోటీసు

దొనకొండ [ఆర్. ఎస్.] పంచాయతి
నెల్లూరు జిల్లా.

1964—65 వ సంవత్సరమునకు నెల్లూరు జిల్లా, దొనకొండ (ఆర్. ఎస్.) పంచాయతీకి సంబంధించిన బస్‌స్టాండు, బండ్లమెట్టలు... ది.25—3—64 వ తేదీ మధ్యాహ్నము2 గంటలకు పంచాయితీ ఆఫీసులో సదరు పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారిచేగాని, లేదా వారి అనుమతి పొందినవారిచేగాని, వేలం వేయబడును. పైపాటకి రు. 50— ధరావత్తు కట్టవలయును. ధరావత్తు కట్టనిదే యెవరున్నూ పాటలో పాల్గొనరాదు. మిగతా వివరములు ఆఫీసుపనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

(సం) ఎస్. వెంకటాచలం.
ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

ప్రకటన

ఈ దిగువ మెంబర్లు తాలూకు గుంటూరు తాలూకా అమరావతి గ్రామములో గవర్నమెంటు వారి ఆర్థిక సహాయముతో యుండన్న స్థలముతో సహా ది అమరావతి బాపూజీనగర్ రూరల్ హౌసింగ్ కోఆపరేటివు సొసైటి లిమిటెడ్ నెం. ఎస్. 1437 తాలూకు లిక్విడేటరుగారు లోగడ కోర్టు వేలములో కొని వాటిని తిరిగి 30—3—64 వ 11 గంటలకు 1, 2, 3 ఐటములు, 31—3—64 వ 11 గంటలకు, 4 నుంచి 7 ఐటములు అమరావతి రహదారి బంగళావద్ద లిక్విడేటరుగారు వేలముజరుపుదురు.

1. శ్రీ వర్రా వెంకటేశ్వరరావు
2. శ్రీ అత్తోట సేతుమాధవరావు.
3. జలగంసెట్టి నాగభూషణం.

పై 3 అయిటములు 30—3—64 ఉ. 11 గంటలకు.

4. నూతలపాటి వెంకటసుబ్బారావు.
5. యెండూరి సుబ్బారావు.
6. ఆర్విమళ్ల నరసింహారావు.
7. గూడ పేరిరెడ్డి (వరకత్యాళ్లారు)

పై అయిటములు 31—3—64 ఉ. 11 గంటలకు.

పై వేలములో పాల్గొనగోరువారు పూర్తి వివరములకు లిక్విడేటరుగారితో వారి ఆఫీసులో సంప్రదించవచ్చును.

(సం) జి. కాలయ్య,
కోఆపరేటివు సబురిజిస్ట్రారు(జనరల్)గుంటూరు అండ్ లిక్విడేటరు, ది బాపూజీనగర్ రూరల్ హౌసింగ్ కోఆపరేటివుసొసైటి లిమిటెడ్, నెం. ఎస్. 1437 అమరావతి.
గుంటూరు సర్కిలు సహకార సంఘముడిప్యూటీ రిజిస్ట్రారువారి ఆఫీసు, రామన్నపేట 1 వ లైను, గుంటూరు.

టెండరు నోటీసులు

నరసరావుపేట మునిసిపాలిటి

1964—65 సం. నకు కావలసిన వస్తువులు సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు, ది. 23—3—64 తేది సోమవారము సాయంత్రము 4 గంటలలోగా ఈ క్రింద చూపబడిన ధరావత్తుసొమ్ము చెల్లించి శ్రీ కమీషనరువారికి దాఖలు చేయవలయును. టెండరు ఫారములు మునిసిపల్ ఆఫీసు పనిచేయు వేళలయందు 1—00 చెల్లించినయడల జారీచేయుబడును. ఇందుకు సంబంధించిన నిబంధనలు, వివరములు ఆఫీసుయందు పొందవచ్చును.

టెండరు వివరములు	ధరావత్తు
1. కన్సర్వెన్సీ వస్తువులు.	రు. 50—00
2. మిసిలేనియస్ వస్తువులు.	రు. 50—00
3. వాటరుసప్లయి వస్తువులు.	రు. 50—00
4. లైటింగు వస్తువులు.	రు. 25—00
5. డీసెలు ఆయిలు.	రు. 25—00

(సం.) ఎం. ఎస్. వరప్రసాదరావు.
కమీషనరు.

బెండపూడి పంచాయతీ సమితి

తూర్పు గోదావరిజిల్లా బెండపూడి పంచాయతీ సమితి సిబ్బంది గృహములను కట్టుటకు 23—3—64 వ తేదీ సాయంత్రము 3 గంటలవరకు సీలువేసిన టెండర్లు తీసుకొనబడును.

టెండరు ఫారములు సెట్టు 1 కి రూ. 5—10 న.పై. చెల్లించినయెడల సప్లయి చేయబడును.

టెండరు ధరావత్తుగా ఈ క్రింద తెలిపిన ఆయా పనుల కెదురుగా చూపిన మొత్తం తుని సబ్‌ట్రెజరీలో సమితి అక్కౌంటుకుగాని, బెండపూడి పంచాయతీ సమితి ఆఫీసులోగాని చెల్లించవలెను.

1. బెండపూడి గ్రామములో బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు క్వార్టర్సు కట్టుటకు. ధరావత్తు రు. 225—
2. బెండపూడి గ్రామములో వాల్సు విస్తరణాధికార్ల జంటక్వార్టర్సు కట్టుటకు. ధరావత్తు రు. 315— ఒక్కొక్కటికి.
3. బెండపూడి గ్రామములో ఒక విస్తరణాధికారి క్వార్టర్సు కట్టుటకు. ధరావత్తు రు. 157—50.
4. బెండపూడి గ్రామములో విలేజి లెవెలు వర్కరు క్వార్టర్సు కట్టుటకు. ధరావత్తు రు. 87—50.

ఇతర వివరములు బెండపూడి పంచాయతీ సమితి ఆఫీసునుండి తెలుసుకొనవచ్చును.

(సం) టి. పెదకాపు,
బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసరు, బెండపూడి.

రేడియో

ఆదివారం - మార్చి 15
శక 1885 - ఫాల్గుణ 25

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె.వా, 7—30 అమరవాణి, ఉగాది పంచాంగ శ్రవణం. 7—45 డి. శంకరాబాయ్: ఖయాల్, 8—00 పిల్లలకు పాటలు, మధ్యాహ్నము: 12—30 చిత్రలహరి, 1—00 రంగవల్లి నవవసంతా ప్వేయు కవిత, ఉగాది తీర్మానాలు ప్రసంగం, 1—50 తె. వా., 2—20 బాలవినోదం: పిల్లల కార్యక్రమం, 3—00 రేడియో నాటక సప్తాహం హరిదాసు: నాటిక, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ప్రసంగం, 6—20 నగరవాణి, ఉగాది ఆశయాలు, రూపకము, సాంఘిక కృషి ... గోష్ఠి, 7—00 తె. వా., 7—30 అభిజ్ఞానశాకుంతలం, 7—45 చిత్రసీమ, 8—25 విరామ సంగీతం, 8—30 శంకరాబాయ్: ఖయాల్.

హైదరాబాద్ - బి 89.42 మీ

ఉదయం: 8—30 వయొలిన్ త్రయం ఎం. కేశవరావు, నేలి శ్రీరామశర్మ, పి. కుప్పుస్వామి, వి. ఎస్. లక్ష్మీనారాయణన్: మృదంగం. మధ్యాహ్నము: 12—30 హైదరాబాద్ ఎ వలె, 2—10 టి. ఎస్. రాజరత్నం పిళ్ళై: నాదస్వరం, 2—20 హైదరాబాద్ ఎ వలె, సాయంత్రము: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 హైదరాబాద్ ఎ వలె, 8—30 మహిషాసుర మర్దని సంగీత రూపకమునుండి పాటలు, 9—25 విరామ సంగీతం.

విజయవాడ - 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—40 ఆం. వా., 6—45 భక్తిరంజని, శివపంచాక్షరీ నక్షత్రమాల, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 సంగీత శిక్షణ, 7—45 ఉగాది పాటలు, 8—15 ప్రాంజలి: పంచాంగ శ్రవణం, 8—30 పాలవెల్లి, 9—00 కవి సమ్మేళనము, మధ్యాహ్నం: 12—30 దొమాడ చిట్టిబాబు: వాదస్వరం. 1—50 తె. వా., సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు, 6—15 నేటి విశేషము, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, ఉగాది వేడుకలు రూపకము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—45 అయ విన్యాసం, దండమూడి రామమోహనరావు: మృదంగం, 8—00 సంవత్సరాది రూపకం, 8—40 ఫిల్మ్ సంగీతం, 9—25 ఈ నెల పాట, 9—45 వినవే వల్లవపాణి మువిపల్లె సుబ్రహ్మణ్యకవి, అధ్యాత్మ రామాయణ కీర్తనల ఆధారంతో వ్రాసిన సంగీత రూపకం,

మద్రాస్ - ఎ 416.7 మీ

ఉదయం: 6—45 మంగళగానం, 7—05 ఈ మాసపు పాట, 7—30 ఉగాది స్వాగత గీతావళి, 8—00 చిత్రగానం, మధ్యాహ్నము: 12—30 కుహిళాముండలి ఆంతాక్షరి సంగీత నాటిక, 1—30 గానమంజరి, 2—25 ఎ. డి. ఇందిర, 3—00 ఈశ్వర అల్లా తేరేనామ చారిత్రాత్మక నాటిక (తెలుగు) సాయంత్రము: 5—30 తిరువేంగ్రడం ఎస్. ఎస్. మణి భాగవతార్, 7—30 వి. లలిత: వీణ, 8—00 తిరువేంగ్రడం ఎస్. ఎస్. మణి భాగవతార్, 8—55 విరామ సంగీతం, 9—00 అన్నమాచార్య కృతులు, 9—45 భక్త గోపన్న: హరికథ, టి. ఎస్. సుబ్రహ్మణ్య భాగవతార్,

మద్రాస్ - బి 211.3 మీ

ఉదయం: 6—45 మద్రాసు ఎ వలె, 7—00 తె. వా., 7—15 సంగీత మంజరి, 7—30 మద్రాసు ఎ వలె, మధ్యాహ్నము: 10—30 ఆటవిడుపు ఉగాది ప్రత్యేక కార్యక్రమం, 1—00 వాద్యగోష్ఠి, 1—40 గీత మంజరి, 1—50 తె. వా, 2—00 మధురగీతం. 3—00 ఘరుర్త్వకుడి రాజగోపాలయ్యర్, సాయంత్రము: 6—35 శ్రోతలుకోరిన పాటలు, 7—00 తె. వా., 7—15 ముఖవీణ: విలయి విద్యాంసుడు, 7—45 మద్రాసు ఎ వలె, 8—30 వి. లలిత: వీణ. 10—35 శ్రీ కృష్ణార్జున యుద్ధం ...



నిపుణులైన వర్ణీయ ఎతిగిపది
పాండ్సు
... వైలాము గుండీలా ...
40, అర్మేనియన్ స్ట్రీట్, మద్రాసు—1.



సంపూర్ణమైన చర్మ ఆరోగ్యానికి!
నెకో
మొట్టమొదటి క్రిమిసంహార సబ్బు
పార్క్ డేవిస్ ఉత్పత్తి
MAS PD.382

అఖిల భారత నాట్యోత్సవాలు

[2వ పేజీ తరువాయి]

కనుకనే కథక్ నాట్యాన్ని 'నట్వరి' కథక్ అని కూడా అంటారు.

విధి యెలాగున్నా —

మనం భరతనాట్యం మొదలైన దక్షిణాది సంప్రదాయాల్లోని 'అడుగు' విన్యాసము జాచి నప్పుడు అందు గంభీరత, ఉన్నతగౌరవిస్తుంది— ఇవి శివుని గుణసంపత్తి.

'కథక్' వారి నృత్తములో ఉల్లాసము, ఆనందం వెల్లివిరుస్తుంది.

ఈ సంప్రదాయాన్ని ప్రదర్శించే వారు శ్రీమతి దమయంతిజోషి.

కోమలకరణంగా పాదవిన్యాసముల గజ్జి గాలితో తేలిపోవుచున్న పాదకమలములు గజ్జి, కృష్ణ గాథల—ముఖ్యంగా రాసక్రీడల రమ్యంగా ప్రదర్శించే నర్తన విద్యయే మణిపురి నృత్యం.

చైతన్యప్రభువు వంగదేశంలో పుట్టాడు— భక్తిమార్గాన ఆనాటి నృత్యగీతాల ఆరాధనతో భగవంతుని చేరగలమని ప్రబోధించేవాడు. ఆను ఆడి పాడి, కృష్ణభక్తి మాధుర్యం తానునుభవించి వంగదేశప్రజలకు అందించాడు. ఆ మాధుర్యాన్ని బెంగాల్, అస్సాము, మణిపుర ప్రజలు అనుభవించారు. కృష్ణమురళీగానానికి సన్నిహితులు అయ్యారు. అప్పటినుండీ వారు కృష్ణ గాథల నాడి పాడి జన్మతరిస్తున్నారు. అంతకు ముందువారు శైవ సిద్ధాంతాలను అనుసరించి జీవితాల్ని మలచుకొనియుండుటవల్ల నేటికీ నాటివిద్యలో శైవ సంప్రదాయానికి చెందిన గంభీరనాట్యాలు కూడా చూడగల్గుచున్నాను.

వంగదేశానికి ఒక ప్రత్యేక నృత్యసంప్రదాయం లేదు. మణిపుర నృత్యమే వంగదేశపు ఆట కూడా ప్రచారంలో వుంది.

వెన్నెలరాత్రి యమునానది పై కళత్రకేళులపై నున్న ఒక పూపొదరింట రాధ సర్వాలంకారశోభితయై కృష్ణునిరాకకు వేచియుండి— దూరాన కృష్ణుడు గోపికలతో నర్తనమాడుచున్నాడు రాధ మాటయే మరచి—ఆమె దూతిక నంపు తుంది, కృష్ణుజాడలరయ—చెలి స్వామిని గాంచి అరుదెంచి —

"శ్రీ రసవిహారే యమునా
తీరే—వసతి వనే వనమాలీ!"
"హేరాధే"

రాధకు తెలియజేస్తుంది. తాను రాసక్రీడలో కలియ చెలియతో కలిసి రాధ ఆట కేగుతుంది— గోపికా కృష్ణులు. ధృతలయతో, తన్మయత్వంతో నర్తనమాడుతుంటారు. మురళి తారస్థాయిలో పలుకుతుంది. రాధ ఆటకు చేరుతుంది. రాసక్రీడలో తాను చేరుతుంది. కాని—

అంతలో తెల్లవారి పోతుంది.
నర్తన మాగిపోతుంది.
రాధ కోర్కె కోర్కెగానే విరిచిపోతుంది.

ఇలా యెన్నో రాత్రులు కృష్ణుని 'రాసము' నర్తనమాడి మణిపుర స్త్రీలు, పురుషులు తమ జన్మం తరిస్తున్నారు.

శైవ సిద్ధాంతాలననుసరించి ప్రదర్శించు నాట్యాల్లో ముఖ్యమైంది 'లయహారోబా.'

ఈ మణిపురనాట్యాన్ని ప్రదర్శించుటకు మణిపురమునుండి ఒకబృందము బొంబాయి నుండి జవేరి సోదరీమణులు వస్తున్నారు.

(6) కథకళి:—

మలయాళ దేశానికి చెందిన - భాగవతసంప్రదాయము. కథకళి కూచిపూడి వారివలె వీరు గూడా నృత్యనాటకాలను ప్రదర్శిస్తారు. కాని ఈ నర్తకులు వాచికాభినయం ప్రదర్శించరు. వీరిది మూగనాట్యం. వెనుకనున్న పాటగాండ్రు పాడే పాటలకు నృత్య నృత్తాలు ప్రదర్శిస్తారు. వీరిదేశంలో స్త్రీలు ప్రత్యేకంగా ప్రదర్శించే నాట్యమే 'మోహిని అట్టం' ఇది భరతనాట్యాన్ని చాలావరకు పోలివుంటుంది. కూచిపూడి సంప్రదాయంలో స్త్రీపాత్ర ప్రాముఖ్యత వహించినట్లు ఈ సంప్రదాయంలో పురుషపాత్రలు యొక్కువగా ప్రాముఖ్యత గల్గివుంటాయి. బీభత్స, భయానక, రౌద్ర, వీర రసాల అభినయం చూడవలెనన్న ప్రత్యేకంగా కథకళి ప్రదర్శనం దర్శించాలి.

రెండు దశాబ్దముల క్రిందట— ఆదరించు వారు లేక కళాకారులు కళను మానుకొనుచున్న సమయాన వల్లత్తోల్ మహాకవి — ఈకళయొక్క విశిష్టతను తెలిసినవారై, కళకు విశిష్టప్రచారము గావించనెంచి కేరళకళామండలం స్థాపించారు. తద్వారా అనేక భారతీయ పాశ్చాత్య కళోపాసకులకు ఈకళ నభ్యసించుటకు అవకాశం కల్గింది. దేశవిదేశాల్లో ఈ కళకు కీర్తి చేకూరింది. పురుషుల నాట్యమైన కథకళి నభ్యసించి ప్రపంచరంగస్థలముపై ప్రదర్శించి, ప్రచారము చేసిన మొదట స్త్రీకళావేత్త—అమెరికా వారిమణి శ్రీమతి రాగిణిదేవి.

ఈ సంప్రదాయాన్ని ప్రదర్శించేవారు— నాట్యోత్సవాల్లో కేరళకళామండలం అభినయము— ప్రపంచంలో మరియే ప్రాంతంలోని కళాకారులూ అభివృద్ధి పరచపట్టి రసాభినయము — భారతీయులు అభివృద్ధిలోనికి తెచ్చారు. అందులో యూతద్వారదేశంలో— అభినయ విద్యలో ఆంధ్రులు సిద్ధహస్తులు.

క్షేత్రయ్య తన పదకవితతో భరత విద్యలో ఒక నూతన వికాసం కలిగించాడు. క్షేత్రయ్య నాటికరకూ అభినయం ఒక ప్రత్యేక కళగా వృద్ధిచెందినట్లు కనిపించదు.

అష్టవిధ నాయికలు, వారి చేష్టలు, శృంగారములు వివరసము తొలుకుతున్న — శృంగారము అదిరసముగా సాత్విక సంచారాలతో అలంకరించి ప్రదర్శించుటయే— అభినయము.

ఈ అభినయమును పూర్వపు దేవదాసీలు ఎందరో ప్రదర్శించేవారు.

చాటపర్రు బాలాత్రిపురసుందరి, ముండపేట మాణిక్యం, కాళహస్తి రాజమ్మ, బియ్యూరు శారద, మధురాంతకం రాధ, ఆండాళు, పుల్లంపేట మహాలక్ష్మి, బొబ్బిలి జీవరత్నం మొదలైనవారందరూ అభినయకళలో యెంతో పేరు సంపాదించారు.

ఒక్కొక్క నాయికకు చెందిన పదము తీసికొని అలంకార శాస్త్రంలోని శ్లోకాల ఆధారాలతో గంటలతరబడి ఆనాయికను పోషిస్తూ అభినయం ప్రదర్శించేవారు. వారందరూ నృత్య సంగీతాలనే గాక సంస్కృతాంధ్రముల చక్కగా చదివినవారు. అలంకారశాస్త్రం, రసశాస్త్రం ప్రత్యేకంగా అధ్యయనం చేసేవారు.

ఆ సంప్రదాయానికి చెందిన అభినయాన్ని

హైకోర్టులో కేసులో పిటిషన్ త్రోసివేత

హైదరాబాద్, మార్చి 13:— మాజీ ఆర్థిక కార్యదర్శి శ్రీ సి. దామోదరరెడ్డి, నైజాం ఆర్థికసలహాదారు శ్రీ పి. బి. తారాపూర్‌వాలాలపై హైదరాబాద్ అరవమేజిస్ట్రేట్ మోపిన అభియోగాలను రద్దు చేయవలసిందిగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో దాఖలుచేసిన పిటిషన్‌లను న్యాయమూర్తి శ్రీ కె. వి. యల్. నరసింహం త్రోసివేశారు.

ఎద్దుబండి లారీ ఢీకొని ఒకరి మరణం

మధుర, మార్చి 12:— ఇక్కడికి 9 మైళ్ల దూరంలోవున్న కప్పలూరువద్ద నేటి ఉదయం లారీతో ఎద్దులబండి ఒకటి ఢీకొన్న ఫలితంగా ఒకరు మరణించారు, పదిహేకరికి గాయాలు తగిలాయి.

అనుసరించి కుహారి కనకదుర్గ పదాలనభినయిస్తుంది. క్షేత్రయ్య, అన్నమాచార్య పదాలను, ఈమె ప్రత్యేకంగా అభినయించ్వారా ప్రదర్శిస్తుంది.

నటరాజ రామకృష్ణ—4 నిదర్శించారు.

పై వారుగాక — అస్సాంనుండి హోజ్‌పాల్, అంకియానాటసంప్రదాయ కళాకారుల్నీ— పిరైకేళ "చౌ" నర్తన బృందాన్ని కర్ణాటకదేశ 'యక్షగాన' బృందాలనూ గూడా అకాడమీ వారు ఆహ్వానించారు. కాని వారికి సమయము అనుకూలంగానందున రాలేకపోయారు.

ఆ సంప్రదాయాలగురించి గూడా కొంత తెలియజేస్తున్నాను.

అంకియానాట నర్తనం:— 14వ శతాబ్దంలో శంకరదేవ అనే గొప్పవైష్ణవ యతి కృష్ణభక్తిని ప్రచారంచేయదలచి ఈ నృత్య సంప్రదాయాన్ని స్థాపించినారు. ఈ మఠాధిపతులందరూ నృత్యసంగీతాల వారాధించుట ఒకవిధిగా ఏర్పాటుచేసి వారికి అన్నివిధాలా సౌకర్యాల నేర్పరచినారు. ఆ మఠానికి చెందినవారే యూ నాట్యం నాడుతారు. వారి నాట్యముగూడా కూచిపూడి: శ్రీ కృష్ణ కథకు సంబంధించిన భాగవత సంప్రదాయం.

"చౌ" నృత్యము:—

పిరైకేళా సంస్థానాధీశులచే పోషింపబడుటయేగాక, ఆరాధింపబడిన క్షత్రియ నృత్యనరళియే "చౌ" నృత్యం. ఇందు నర్తకులు నాట్యమాడునప్పుడు ముఖాలకు తొడుగులను ధరించి ఆడతారు.

యక్షగానము:—

కర్ణాటక ప్రాంతంలో ప్రచారంలోనున్న భాగవత మేళపద్ధతి యక్షగానమని పిలువబడుతుంది. ఈ సంప్రదాయానికి ఆంధ్రలోని యక్షగాన పద్ధతికి చాలా తేడా వుంది— ఆటలో అభినయంలో, పాటలో.

ఈ నర్తకులు కథకళి వారివలె పాడరు. వీరిది కూడా మూగనాట్యమే. వీరి ఆట కథకళికి కొంత దగ్గరగా వుంటుంది.

సదస్సు చర్చలో పాల్గొనే కళావేత్తలు:—

1. శ్రీ కృష్ణయ్యరు (మద్రాసు).

ఆంధ్రలో కళావంతుల సంఘ సంస్కరణోద్యమము, మద్రాసులో దేవదాసి బిల్లు ఈరెండు వచ్చినప్పుడు నాట్యమే కులవృత్తిగా గలవారెందరో నృత్యకళారాధన వ్యాసంగా నెంచి విరమించిన కాలంలో నాట్యకళయొక్క ఔన్నత్యాన్ని చాటుటకు తాను నృత్యాన్ని అభ్యసించి, గజ్జకట్టి నాట్యమాడి భరతకళయొక్క విశిష్టతను సమాజంలో ప్రచారం చేసిన ప్రముఖుల్లో ఒకరు శ్రీ కృష్ణయ్యరు గారు. కళా ప్రచారకులుగా ఆరాధకులుగా భరతనాట్యము మరుగుపడిపోకుండా సేవజేసినవారు. వారు భరతనాట్యంపై పేపరు చదువుతారు.

2. శ్రీ గురు ఆనాబీసింగు (మణిపూరు)— మణిపుర నృత్య కళలో అనుభవజ్ఞులై అనేక మంది కళాకారులను తయారుచేసినగురువర్యులు.

3. శ్రీ శంభుమహరాజ (లక్నో).—

శ్రీ శంభు మహరాజ, అబ్బాన్ మహరాజ, లచ్చుమహరాజ— ఈ ముగ్గురు సోదరులు. కథక్ నాట్యం (లక్నో ఘరానాకు) ముగ్గురు త్రిమూర్తుల వంటివారు. వీరితో అబ్బానమహరాజ చనిపోయారు. వారి కుమారుడే బ్రిజ్‌మోహన్ మహరాజగారు. శంభుమహరాజ కథక్ సంప్రదాయంలో విధులు. ఎందరో విద్యార్థులను తయారు చేశారు. ప్రస్తుతం ఢిల్లీలో భారతీయ కళాకేంద్రంలో అధ్యాపకులుగా వుంటున్నారు.

4. శ్రీ కళ్యాణ్‌పూర్‌కర్ (లక్నో) ఈయన లక్నో మోరిస్ కాలేజి ఆఫ్ మ్యూజిక్‌లో అధ్యాపకులుగా వుంటున్నారు. కథక్ సంప్రదాయాన్ని చక్కగా వెరిగినవారు.

5. శ్రీ పణిక్కర్ (కేరళ)—

కేరళ నృత్య సంప్రదాయాలను సంపూర్ణంగా అధ్యయనం చేసిన శాస్త్రవేత్తలు. వీరు మలయాళదేశంలోని నృత్యరీతులు, వాని స్వరూపముగూర్చి వివరింతురు.

6. శ్రీ బండా కనకలింగేశ్వరరావు (విజయవాడ)—

ఆంధ్రలో శ్రీ బండావారిని ప్రఖ్యాత నటులుగా తెలియని కళాహృదయులు లేరు. వారియొక్క నటనను గుర్తించి భారత ప్రభుత్వము వారికి అవార్డుగూడా (సంగీత నాటక అకాడమీ తరఫున) యిచ్చారు. ఆదరణ లేక మరుగుపడుతుండిన కూచిపూడి నాట్యకళా ప్రచారానికి అధిక సేవజేయుచున్న కళారాధకులు. కూచిపూడి నృత్యకళయొక్క విశిష్టతను ప్రపంచానికి చాటాలని కృషిచేయుచున్నవారు. కూచిపూడి నృత్యపాఠశాల నిర్మాణము కొరకు యెంతో పాటుపడుచున్నారు. వీరు కూచిపూడి నాట్యకళ యొక్క విశిష్టతను తెల్పుతూ ఉపన్యసిస్తారు.

7. శ్రీ నటరాజ రామకృష్ణ:—

నాట్యాచార్యునిగా, రచయితగా, నాట్యకళ ప్రచారకునిగా నర్తకునిగా నటరాజ రామకృష్ణ నెరుగనివారు ఆంధ్రలో అరుదు. వారు అనేక గ్రంథాలు రచన జేశారు. ప్రాచీన ఆంధ్రనర్తన రీతులు ప్రచారములోనికి తేవలెననే సంకల్పంతో హైదరాబాద్‌లో నృత్యనికేతనం స్థాపించి నడుపుతున్నారు. భారతదేశంలోని పలు ప్రాంతాలనుండి కళాకారులు వచ్చి నాట్యాన్ని అభ్యసిస్తున్నారు. వారి శిష్యబృందముతో తయారు చేసిన కాళిదా విరచిత "కుమార సంభవాని" అఖిలభారత పోటీల్లో ఈ సంవత్సరం మొదటి బహుమతి "స్వర్ణకలశం" లభించింది. వారు ఆంధ్రలోని దేవదాసీ నర్తనరీతులు గూర్చి ఉపన్యసిస్తారు.

ఆర్.టి.సి. తనిఖీ సిబ్బందికి ఓవర్ టైం జీతాలు

కార్మికమంత్రికి శ్రీ వేదుల ప్రభృతుల విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 12:— శ్రీ వేదుల జగన్నాథరావునాయకత్వాన ఒక రాయబారవర్గం రాష్ట్ర కార్మిక, రవాణాశాఖ మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తిని నేడు కలుసుకుని మాటారు కార్మికులు చట్టం నిబంధనలను, ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ అమలు చేయడంలేదని తెలియజేస్తూ ఒక విజ్ఞప్తిని సమర్పించారు.

టి. టి. ఐ. లకు, టి. ఐ. లకు, ఆఫీసు సిబ్బందికి, నిర్ణీతకాలంకన్న అదనంగా పనిచేసినా అదనపు వేతనాలు ఇవ్వడంలేదని వారు తెలియజేశారు. ఈ విధంగా పనిచేసే సిబ్బంది వెయ్యిమందికి పైగా వున్నారు.

ట్రాన్సుపోర్టు కార్పొరేషన్, ప్రభుత్వాన్ని చెక్కింగ్ సిబ్బందిని ఈ చట్టం నిబంధనలనుంచి మినహాయించ వలసినదిగా విజ్ఞప్తి చేసింది. ఇది వివక్షతతో కూడుకున్న చర్య అని రాయబార వర్గం మంత్రిగారికి తెలియజేసింది.

శాసనసభ్యుని విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 12:— అజాంజాహి మిల్సు కార్మిక సంఘం (వరంగల్) అధ్యక్షుడూ శాసనసభ్యుడూ అయిన శ్రీ బి. హెచ్. నాగభూషణరావు ఒక ప్రకటన చేస్తూ అజాంజాహి మిల్సు లాకౌట్ చట్టబద్ధంకాదన్నారు. ప్రభుత్వం జోక్యం కలుగజేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో వర్తకులకు అఖిలపక్ష కార్యాచరణ సంఘం విజ్ఞప్తి

మార్చి 20న హర్తాళ్ జరపవలసినదిగా అభ్యర్థన

హైదరాబాద్, మార్చి 12:— అదనపు భూమిశిస్తుకు వ్యతిరేకంగా జరుగుతున్న సత్యాగ్రహంపట్ల సానుభూతి సూచకంగా రాష్ట్రమంతటాగల వర్తక, వాణిజ్య వర్గాలవారు మార్చి 20న హర్తాళ్ జరుపవలసినదిగా అఖిలపక్ష కార్యాచరణ సంఘం అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం, కన్వీనర్ వై. వి. కృష్ణారావు నేడొక సంయుక్త ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

సత్యాగ్రహ ఉద్యమం సమాజంలోని అన్నివర్గాలవారి సానుభూతిని, అభిమానాన్ని చూరగొన్నదని వారు తమ ప్రకటనలో తెలియజేశారు. చెక్కుచోట్ల కార్మిక ప్రజలు నమ్మకశ్రతా దినాన్ని పాటించడం ద్వారా తమ సానుభూతిని వ్యక్తపరిచారని కూడా వారు పేర్కొన్నారు.

లింగంగుంట్ల రిక్రియేషన్ క్లబ్

లింగంగుంట్ల, మార్చి 12:— లింగంగుంట్ల పి. డబ్ల్యు. కాలనీలో నాగార్జునసాగర్ కెనాల్స్ రిక్రియేషన్ క్లబ్‌కు శ్రీ బి. గోపాలకృష్ణమూర్తి ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ ఎ. కె. రాజు అధ్యక్షుడుగానూ, శ్రీ పి. బాపన్న ఉపాధ్యక్షుడుగానూ, శ్రీ కె. నాగేశ్వరరావు కార్యదర్శిగానూ, శ్రీ ఎస్. మంజునాథ్, ఆటల విభాగం కార్యదర్శిగానూ, శ్రీ వి. రామచంద్రరావు కోశాధికారిగానూ ఎన్నికైనారు.

అభివృద్ధి సాధనకు సమన్వయకృషిఆవశ్యకత

డాక్టర్ రాం. కె. వేపా హితవు

కాకినాడ, మార్చి 12:— తూర్పు గోదావరి జిల్లా సమన్వయ సంఘ సమావేశం ఇటీవల రాజమండ్రిలో కలెక్టర్ శ్రీ రాం. కె. వేపా అధ్యక్షత జరిగింది.

వివిధ శాఖలలో అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించారు. అధికారులకు, బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసర్లకు మధ్య సమన్వయ సహకారాల అభివృద్ధికి అనుసరించవలసిన విధానాలనుగూర్చి చర్చించారు. సమన్వయ సమావేశంలో అధికారులందరూ విధిగా పాల్గొనాలని డాక్టర్ రాం. కె. వేపా విజ్ఞప్తి చేశారు. అలమూరు బ్రిడ్జి ప్రమాదంలో మృతిచెందిన ఇంజనీరు శ్రీ దామోదరం నాయుడుకు సంతాపసూచకంగా సభ్యులు రెండు నిముషాలు మౌనంవహించారు.

జిల్లా విద్యాశాఖాధికారిణి శ్రీమతి కె. సుబ్రహ్మణ్యేశ్వరి మాట్లాడుతూ, 1963—64 సంవత్సరంలో కాకినాడ ప్రాంతంలో 120 మంది ఉపాధ్యాయులను నియమించ వలసిందిగా ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందని, బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసర్లు త్వరలో టీచర్లను నియమించాలని కోరారు.

లోగడ మంజూరుచేసిన 285 బావులు కాక మరి 110 బావులకు కరవుప్రాంతానికి ప్రభుత్వం మంజూరుచేసిందని, యిందుకు రు. 1.1 లక్షలు సబ్సిడి మంజూరు చేయబడిందని కలెక్టర్ ప్రకటించారు. జిల్లాలోని పంచాయతీలన్నీ నూటికి మూరుపాళ్ళ పన్నులు వసూలు చేయుటానికూడా కలెక్టర్ చెప్పారు.

ఫ్రెంచి ప్రభుత్వపు స్కాలర్‌షిప్పులు 1964-65

ఫ్రెంచిభాష మరియు సాహిత్యము, ప్రాచ్యవిద్యాధ్యయనము, వేదాంతశాస్త్రము, సాంఘికశాస్త్రము, చరిత్ర, భూగోళము, అర్థికశాస్త్రము, న్యాయశాస్త్రము, విద్య, గణితశాస్త్రము, భౌతికశాస్త్రము లేక గణాంకశాస్త్రములలో పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యాభ్యాసము / పరిశోధన చేయుటకై 1964—65 విద్యా సంవత్సరమునకు ఫ్రెంచి ప్రభుత్వముచే నొసంగబడు ఐదు స్కాలర్‌షిప్పులకై దరఖాస్తులు కోరబడుచున్నవి.

కాలపరిమితి: 8 నుండి 9 నెలల వరకు, అయితే దీనిని రెండవ లేక మూడవ విద్యా సంవత్సరము వరకూ పొడిగించే అవకాశం వున్నది.

విలువ: నెలకు 430 ఫ్రాంకులు (సుమారు రూ 420) మరియు ఉచిత విద్యా బోధన, వైద్య సదుపాయము మరియు ఇంటిఖర్చు నెలకు 100 ఫ్రాంకులకు మించి వున్నప్పుడు ప్రత్యేకపు అలవెన్సు ఇస్తారు. రాను, పోను ఉచిత ప్రయాణం వసతి.

అర్హత: విశ్వవిద్యాలయాలలోను, కళాశాలలలోను అధ్యాపకులుగా పనిచేస్తున్న లేక పరిశోధన రంగములో ఉద్యోగము చేస్తున్న లేక విద్యనుసృష్టిస్తున్న యువకులై, ఆయా విషయములలో ప్రతిపాదింపబడిన అభ్యర్థులు దరఖాస్తు చేయుటానికి అర్హులు.

గడచిన ఐదు సంవత్సరాలలో విదేశాలలో వున్న అభ్యర్థులు వీటికి అర్హులు కారు.

వయస్సు: 1964 సెప్టెంబరు 1 వ తేదీనాటికి 30 సంవత్సరాల వయస్సుకు మించి వుండరాదు. ప్రత్యేక అర్హతలు కలిగిన అభ్యర్థుల విషయములో ఈ నియమము సడలింపబడుతుంది.

విద్యార్హతలు: ఆ ప్రత్యేక విషయములో కనీసం రెండవ తరగతి మాస్టర్స్ డిగ్రీ. ఫ్రెంచి భాషను వ్రాయుట, మాట్లాడుట బాగా తెలిసిన అభ్యర్థులకు ప్రాధాన్య మివ్వబడుతుంది. దరఖాస్తులు చేరవలసిన ఆఖరుతేదీ: 1964 మార్చి 30.

దరఖాస్తు ఫారములకు, ఇతర వివరములకు స్వంత చిరునామా కలిగిన (23 సెం.మీ. × 10 సెం.మీ.) స్టాంపులులేనికవరుతో ఈ క్రింది చిరునామాకు దరఖాస్తు చేయండి:

మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్, భారత ప్రభుత్వము
సెక్షన్ ఎస్. సి. హెచ్. 1, 'బి' బ్లాక్, న్యూఢిల్లీ—1

DA-63/566

'స్నో వైట్'

లాండ్రీ అడ్వయిజరీ సర్వీస్

వెద్ద, చిన్న లాండ్రీలకు
హోటళ్ళకు – ఆసుపత్రులకు – నౌకలకు
ప్రత్యేకించి
లాభకరమైన లాండ్రీ వ్యాపారంలో కొత్తగా చేరినవారికి

పూర్తి లాండ్రీ ప్లాంట్లను

ప్లాను చేసి
సప్లయి చేసి
నిర్మించిపెట్టుటలో నిపుణులు

లాండ్రీ ప్లానింగ్‌తో ఆదర్శం లోపికివచ్చే మాసిన గుడ్డలు ఉతుకు యంత్రంనుంచి ఇస్త్రీ తోసే వానికి, అవిమ్మట బట్టల స్టోరుకు లాండ్రీ ద్వారా నిరంతరంగా పడచుకీతిని లాండ్రీవని సాఫీగా సాగేట్లు ఏర్పాటు చెయ్యటం. కనీసపు కదలిక, కష్టంతో, సంపూర్ణమైన ఉత్పత్తిశాఖగ తయారగునట్లు యంత్రాలను ఏర్పరచవలెను.

ప్లానింగు దృష్ట్యా, యంత్రములు వెలకొల్పబడిన వెనువెంటనే అదా ఆరంభం కావలెను; కొవగోలు పెట్టుబడి ఖర్చు బహు కొద్దికాలంలోనే తిరిగి రాగలదని వందలాది నిర్మాణముల అనుభవం ఋజువు పరిచియున్నది.

స్నోవైట్ యంత్రములు శిక్షణ విషయంలో కనీసపు అవసరాలతో, నిపుణత నొందని పని వారిచే కులభంగా నడుపబడదగినట్లు డిజైను చేయబడినవి.

మా టెక్నికల్ రిప్రెజెంటేటివ్ సంతోషంగా మీవద్దకువచ్చి మీ లాండ్రీ సమస్యలను మీతో చర్చించగలరు. మేము మా సూచనలను మీ పరిశీలనకై మీకు ఏ విధమైన బాధ్యతయును లేకుండ పంపగలము.

Ask Jacks about it

విలియం జాక్స్ అండ్ కం. లిమిటెడ్,

నేషనల్ బ్యాంక్ బిల్డింగ్, ఫస్టులైన్ బీచి, మద్రాసు-1.

మా ప్రిన్సిపాల్స్ అయిన మెస్సర్స్. స్నో వైట్ లాండ్రీ అండ్ డ్రై క్లీనింగ్ ఇంజనీర్స్, న్యూఢిల్లీ (లాండ్రీ మెషిన్లు, డ్రై క్లీనింగ్ మెషిన్లు, హైడ్రో-ఎక్స్‌ట్రాక్టర్లు, ఇస్త్రీతోము మెషిన్లు, స్టీం ప్రెస్‌లు వగైరాల ఉత్పత్తిదార్లు) వారి సీనియర్ లాండ్రీ నిపుణులలో ఒకరైన శ్రీ ఆర్. జి. కురుప్ ఇప్పుడు మద్రాసులో ఉన్నారు. వీరిని మా ద్వారా కలుసుకొనవచ్చును. మీ ప్రత్యేకావసరాలకు అనువైన లాండ్రీ సెట్-అప్‌ను వీరు మీకు సంతోషపూర్వకంగా సూచించగలరు.

GAYWAYS/SE/686

1. కాశీ, బదరీ, కాశ్మీర్, ద్వారకలు సంపూర్ణ ఉత్తరదేశయాత్ర
2. సంపూర్ణ రామేశ్వర యాత్ర
3. స్పెషల్ ప్రోగ్రాం బదరీ, కాశ్మీర్ 30 రో. యాత్ర

వివరములకు:
సీతారామ యాత్రా స్పెషల్
తిరుపతి ఫోను నెం. 209.

పండిత డా. గోపాలాచార్యులవారి
ఓజామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ సమ్మెపట్ల ప్రభుత్వ వైఖరి

సమస్యలను ఈనెల 16 న కార్మిక మంత్రిత్వశాఖ చర్చించే సూచన

న్యూఢిల్లీ, మార్చి 12:— నిరాహారదీక్షలు, ప్రదర్శనలు పనులకు ఆలస్యంగా రావడంద్వారా కమ్యూనిస్టుల ఆధిపత్యానగల అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ప్రారంభించిన ఆందోళనను కేంద్ర కార్మికమంత్రిత్వశాఖ చాలాతీవ్రంగా పరిశీలిస్తున్నట్లు తెలుస్తున్నది. వీరి సమస్యను గురించి కార్మికమంత్రిత్వ శాఖ మార్చి 16 వ తేదీన పరిశీలిస్తుంది.

ఆందోళన చర్యలు దేశరక్షణ ప్రయత్నాలను నిష్ప్రయోజనం చేయగలవని కార్మికమంత్రిత్వ శాఖ భావిస్తున్నది.

మార్చి 16 వ తేదీన జరిగే పారిశ్రామిక ఒప్పందాల స్థాయీసంఘ సమావేశంలో ధరల స్థిరీకరణ, సమ్మెవిరమణ, దానిభవిష్యత్ కార్యక్రమం మొదలైన సవాళ్ళని చర్చిస్తారు. కేంద్ర కార్మికమంత్రి శ్రీ డి. సంజీవయ్య ఈ సమావేశానికి అధ్యక్షతవహిస్తారు.

భద్రావతి ఉక్కు కర్మాగారం

ఈనెలలో ఉత్పత్తి ప్రారంభించ వచ్చునని మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 12:— భద్రావతివద్ద 77 వేల టన్నుల ఉక్కును ఉత్పత్తి చేయడానికి నీలుగా నిర్మింపబడుతున్న ప్రాజెక్టు ఈ ఏడాదిలో ఉత్పత్తి ప్రారంభింపగలరని ఉక్కు, భారీ ఇంజనీరింగ్‌శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం, శ్రీ అర్జున్ అరోరాకు నేడు పార్లమెంటులో తెలియజేశారు.

మైసూరు ఐరన్ అండ్ స్టీల్ సంస్థ ఆస్ట్రియాలోని బోలర్సు సంస్థతో ఒక ఒప్పందం చేసుకున్నదని ఆయన అన్నారు. పరికరాలకు, ప్లాంటుకు 2.25 మిలియన్ డాలర్లను వారికి చెల్లించవలసివుంది అని ఆయన చెప్పారు.

వ్యవసాయ అవసరాలకై గ్రామాలకు హెచ్చు విద్యుచ్ఛక్తి సరఫరా

రాష్ట్రాలకు వెంటనే తగు ఆర్థిక సహాయం సమకూర్చడానికి కేంద్రం యోచన

న్యూఢిల్లీ, మార్చి 12:— దేశంలో ఆహారోత్పత్తిని అధికతరంచేసే నిమిత్తం వ్యవసాయ అవసరాలకు గాను గ్రామీణప్రాంతాలకు ఇతోధికంగా విద్యుచ్ఛక్తిని సరఫరా చేసే విషయంలో రాష్ట్రప్రభుత్వాలకు వెంటనే తగు ఆర్థిక సహాయాన్ని అందజేయడానికి కేంద్రం యోచిస్తున్నదని ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి వ్యవహారాల మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నిన్న ఇక్కడ సూచించారు.

విద్యుచ్ఛక్తి సర్వేకమిటీ సమావేశంలో ప్రసంగిస్తూ డాక్టర్ రావు ఈ విషయాన్ని వెల్లడించారు. విద్యుచ్ఛక్తి సర్వేకు సంబంధించినద్వితీయ వార్షిక నివేదికకు ఈ సమావేశంలో తుదిరూపం ఇవ్వబడుతుంది. కేంద్ర జల విద్యుత్ సంఘం సభ్యుడు శ్రీ కె. పి. ఎస్. నాయర్ సమావేశానికి అధ్యక్షత వహించారు. వివిధరాష్ట్రాల విద్యుచ్ఛక్తి బోర్డుల అధ్యక్షులు, చీఫ్ ఇంజనీర్లు, ప్రభుత్వ విద్యుచ్ఛక్తి సంస్థల ప్రైవేట్ సంస్థల ప్రతినిధులు, కేంద్ర ప్రభుత్వానికి చెందిన మంత్రులు సమావేశానికి హాజరైనారు. ఈ సమావేశం రెండురోజులపాటు జరుగుతుంది.

కార్మిక స్థాయీసంఘం సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 12:— పారిశ్రామిక శాంతి తీర్మానం అమలుకు ఏర్పాటు అయిన స్థాయీ సంఘం ఈనెల 16 వ ఇక్కడ సమావేశం అవుతుంది. ఈ సంఘంలో కార్మికులకు, యజమానులకూ సంబంధించిన అన్ని కేంద్ర సంఘాలకూ ప్రాతినిధ్యం వుంది.

కార్మిక మంత్రి శ్రీ సంజీవయ్య అధ్యక్షత వహిస్తారు.

నేపాల్‌కు పరిమిత సైనిక సహాయం

బ్రిటన్, అమెరికాల సంసిద్ధత

వాషింగ్టన్, మార్చి 13:— నేపాల్ తన సైనికబలగాన్ని ఆధునికపద్ధతులకు అనుగుణ్యంగా పునర్నిర్మించుకునే నిమిత్తం పరిమితమైన సైనిక సహాయాన్ని అందచేయడానికి బ్రిటన్, అమెరికాలు సంసిద్ధత ప్రకటించాయి.

అమెరికా విదేశాంగశాఖ నిన్న నొక ప్రకటనలో ఈవిషయాన్ని వెల్లడిస్తూ నేపాల్‌కు ప్రస్తుతం భారతదేశం ఇస్తున్న సహాయానికి అదనంగా ఈ సహాయం అందజేయబడుతుందని పేర్కొన్నది.

అయితే ఈ సహాయంక్రింద నేపాల్‌కు ఎటువంటి సైనిక సామగ్రి పంపబడేదీ వెల్లడించడానికి విదేశాంగశాఖ ప్రతినిధి నిరాకరించారు.

పరిమితమైన సైనికసహాయాన్ని అందజేయవలసినదిగా నేపాల్ ప్రభుత్వం ఇటీవల బ్రిటన్, అమెరికాలను కోరిందని, అటువంటి సహాయాన్ని అందజేయడానికి సూత్రరీత్యా అంగీకారం తెలియజేశామని, ప్రస్తుతం ఆవిషయంపై సంప్రదింపులు జరుగుతున్నవని పత్రికావిలేఖరులకు ఆయన చెప్పారు.

నేపాల్ విదేశాంగశాఖ ప్రకటన

ఖాట్మండూ, మార్చి 13:— నేపాల్ సైన్యాలకు ఆధునిక ఆయుధాలు, సైనిక సామగ్రి సమకూర్చుకునే విషయంలో తగు సహాయాన్ని అందజేయవలసినదిగా నేపాల్ ప్రభుత్వం ఇటీవల మిత్రదేశాలను కోరిందని, బ్రిటన్, అమెరికాలలో ప్రస్తుతం దీన్నిగురించి సంప్రదింపులు జరుగుతున్నవని నేపాల్ విదేశాంగశాఖ నిన్న నొక ప్రకటనలో పేర్కొన్నది.

పరిమితమైన సైనికసహాయాన్ని అందజేయడానికి బ్రిటన్, అమెరికాలు హామీ ఇచ్చినవని కూడా ఆ ప్రకటనలో వివరించబడింది.

నేపాల్ సైన్యాలకు శిక్షణ ఇచ్చే విషయంలో భారతదేశం చాలాకాలంగా సహాయం చేస్తున్నది. ఇప్పుడు కూడా అటువంటి సహాయం కొనసాగుతూనే ఉన్నది. నేపాలుకు అవసరమైన సైనిక సామగ్రి, ఆయుధాలు కూడా భారతదేశంనుంచి అందజేయబడుతున్నాయి.

నేపాల్ సైనిక దళాలలో హెచ్చుమంది గూర్ఖాలు. యుద్ధ నైపుణిలోను, ధైర్య సాహసాలలోను వీరి ఘనత జగత్ప్రసిద్ధమే.

ఆంధ్ర యూనివర్సిటీ

ఇంజనీరింగు పరీక్ష ఫలితాలు

వాల్తేరు, మార్చి 13:— 1963 డిసెంబరు 1964 జనవరిలలో జరిగిన ఇంజనీరింగు పరీక్షలలో ఈ క్రింది నెంబర్లవారు ఆయా పరీక్షలలో ఉత్తీర్ణులయారు:

PART I

Civil Engineering

WHOLE EXAMINATION: 2 7 14 15 19 21 24 26 33 35 41 44 46 47 50 52 53 58 61 and 62.
MATHEMATICS: 6 12 13 18 31 37 39 and 57.
STRENGTH OF MATERIALS AND THEORY OF STRUCTURES-I: 6 12 13 18 27 57 59 60 and 66.
HYDRAULICS: 6 8 12 13 31 54 57 59 60 63 65 68 and 69.
GEOLOGY: 6 8 12 13 18 27 31 54 57 59 63 and 68.
CIVIL ENGINEERING-I: 6 8 12 13 18 27 31 38 54 57 59 60 63 65 68 and 69.
CIVIL ENGINEERING-II: 8 13 18 27 31 54 57 59 60 63 and 65.
Surveying-I: 6 8 12 13 18 27 31 57 and 59.
STRUCTURAL ENG. DESIGN, AND DRAWING-I: 6 8 12 13 18 31 57 59 60 and 63.
ESTIMATING, QUANTITY, SURVEYINGS AND SPECIFICATIONS: 6 8 18 27 31 54 59 60 and 63.
The results of the candidates with registered Nos. 42 43 49 and 56 will be announced later.

Electrical Engineering

WHOLE EXAMINATION: 71 73 77 78 79 83 85 92 95 107 08 10 14 15 19 21 23 26 28 29 30 32 33 34 and 36.
METALLURGY: 75 75 81 84 85 104 17 18 24 27 35 38 and 39.
STRUCTURAL ENG. DESIGN, AND THEORY OF STRUCTURES-I: 70 75 81 84 86 90 91 93 99 104 17 18 24 27 35 38 and 39.
HYDRAULICS: 75 81 84 86 90 91 93 99 104 17 18 24 27 35 38 and 39.
MECHANICAL TECHNOLOGY-I: 70 75 81 84 86 90 91 93 99 104 17 18 24 27 35 38 and 39.
ENGINEERING ELECTRONICS-I: 70 81 84 90 91 99 104 17 18 24 and 38.
ELECTRICAL MACHINERY-I: 70 81 84 86 90 91 93 99 100 01 03 17 24 27 35 39 and 43.
METALLURGY: 70 75 81 84 86 90 91 93 99 104 17 18 24 27 35 38 and 39.
INDUSTRIAL ECONOMICS AND ADMN: ~~70-75~~ 90 93 99 100-A, 02 04 18 27 35 38 39 and 42.
ELECTRICAL DESIGN AND DRAWING-I: 70 75 81 84 86 90 91 93 99 104 17 18 24 27 35 36 and 39.
WORKSHOPS-I: 70 75 81 84 86 90 91 93 99 104 17 18 24 27 35 38 and 39.
The results of the candidates with registered Nos. 105 109 111 116 125 and 137 will be announced later.

Mechanical Engineering

WHOLE EXAMINATION: 145 to 54 56 57 58 60 62 63 65 72 74 75 76 78 79 80 81 83 85 87 89 91 94 97 98 200 01 03 04 06 07 08 10 11 16 20 23 25 30 33 34 36 39 40 41 42 45 49 50 52 53 55 57 58 60 61 64 67 69 and 70.
MATHEMATICS: 144 66 68 71 73 92 95 209 19 22 27 28 35 44 46 65 66 and 71.
STRENGTH OF MATERIALS AND THEORY OF STRUCTURES-I: 144 66 82 92 95 99 219 27 35 44 46 65 66 and 71.
HYDRAULICS: 144 66 92 95 209 22 28 and 65.
HEAT ENGINES-I: 166 73 209 19 22 27 28 35 44 46 66 and 271.
THEORY OF MECHANICS-I: 144 68 70 71 73 82 92 95 99 209 19 27 28 35 44 46 51 65 and 66.
FUELS, GAS PLANTS AND BOILERS: 144 66 68 70 71 73 82 92 95 209 19 22 24 27 28 35 44 46 51 65 66 and 71.
ELECTRICAL TECHNOLOGY-I: 144 66 68 70 73 82 92 95 209 19 22 24 27 28 35 44 46 51 65 and 66.
METALLURGY: 144 66 68 70 71 73 82 92 95 99 209 19 22 27 28 35 44 46 51 65 and 66.
MACHINE DRAWING AND DESIGN-I: 144 66 68 70 71 73 82 92 95 99 209 19 22 27 28 35 44 46 51 65 and 66.
WORKSHOPS-I: 144 66 68 70 71 73 82 92 95 99 209 19 22 27 28 35 44 46 51 65 and 66.
The results of the candidates with registered Nos. 226 229 231 237 254 259 262 263 and 268 will be announced later.

Tele-communication Engineering

WHOLE EXAMINATION: 272 75 76 81 82 83 84 89 92 94 96 and 97.
MATHEMATICS: 273 74 77 93 95 and 301.
STRENGTH OF MATERIALS AND THEORY OF STRUCTURES-I: 273 93 95 and 301.
ELECTRONIC ENG.: 277 and 301.
MECHANICAL TECHNOLOGY-I: 273 74 77 93 95 and 301.
ELECTRICAL TECHNOLOGY-I: 273 77 93 95 and 301
WIRE COMMUNICATION-I (TELEGRAPHY): 273 74 77 93 and 95.
METALLURGY: 273 74 77 93 95 and 301.
INDUSTRIAL ECONOMICS: 273 74 77 95 and 301.
ELECTRICAL DESIGN AND DRAWING-I: 273 74 77 93 and 95.
WORKSHOPS-I: 273 74 77 93 95 and 301.

PART II

Civil Engineering

FIRST CLASS WITH (HONOURS): 312 20 29 39 40 41 44 52 54 59 68 69 and 75.
FIRST CLASS: 315 18 21 31 38 47 48 50 55 67 76 and 79.
SECOND CLASS: 314 19 22 25 30 34 37 42 45 56 60 62 63 66 70 71 72 and 77.
STRENGTH OF MATERIALS AND THEORY OF STRUCTURES II: 304 06 07 09 11 43 53 and 61.
HYDRAULICS AND HYDRAULIC MACHINERY: 304 06 07 09 43 and 61.
SURVEYING II: 307 43 and 61.
IRRIGATION: 304 06 07 09 27 46 53 and 61.
SANITARY ENGG: 304 06 09 27 43 46 53 and 61.
STRUCTURAL ENGG: 304 06 07 09 11 27 43 and 46.
STRUCTURAL ENGG. AND DESIGN AND DRAWING II: 304 06 07 09 11 27 43 46 and 61.
DESIGN AND DRAWING (IRRIGATION AND SANITARY ENGG): 306 07 09 11 27 43 53 and 61.
PROJECT: 304 06 07 09 11 27 43 46 53 and 61.
The results of the candidates with registered Nos. 322 333 335 336 349 351 357 365 373 374 and 378 will be announced later.

Electrical Engineering

FIRST CLASS WITH (HONOURS): 381 82 83 88 91 92 96 99 400 03 05 07 08 10 13 23 27 32 33 35 41 42 43 45 46 and 47.
FIRST CLASS: 395 97 401 04 14 18 20 21 30 34 and 36.
SECOND CLASS: 385 86 98 406 19 22 26 31 37 and 44.
MECHANICAL TECHNOLOGY II: 380 84 89 93 402 11 16 25 29 and 38.
HYDRAULIC MACHINERY: 416 25 29 38 48 and 49.
ELECTRICAL MACHINERY II: 380 84 89 93 402 11 16 17 25 38 and 48.
ELECTRICAL POWER I: 380 84 89 93 402 11 16 25 29 and 49.
ELECTRICAL POWER II: 380 84 93 and 429.
WATER POWER ENGG: 380 84 89 93 402 11 16 17 25 29 38 and 48.
ELECTRICAL MEASUREMENTS: 380 84 89 93 402 11 16 17 25 29 and 38
ENGINEERING ELECTRONICS II: 380 84 89 93 402 11 16 17 25 29 38 and 48.
ELECTRICAL DESIGN AND DRAWING II: 380 84 89 93 402 11 16 17 25 29 38 48 and 49.
WORKSHOPS II: 380 84 89 93 402 11 16 17 25 29 38 48 and 49.
The results of the candidates with registered Nos. 418 and 428 will be announced later.

Mechanical Engineering

FIRST CLASS WITH (HONOURS): 450 52 54 55 58 63 64 68 69 70 71 72 80 81 82 83 86 91 98 501 03 04 05 06 08 09 12 13 14 16 19 20 23 25 27 and 28.
FIRST CLASS: 451 59 66 74 79 85 93 500 11 22 24 and 26.
SECOND CLASS: 515 only.
HYDRAULIC MACHINERY: 457 67 76 77 84 88 90 94 95 and 502.
HEAT ENGINES II: 457 61 62 67 75 76 77 84 88 90 94 95 and 502.
AUTOMOBILE ENGG: 457 60 61 62 67 75 76 77 84 88 90 94 95 and 502.
ELECTRICAL TECHNOLOGY II: 457 60 62 67 75 76 77 84 88 90 94 and 95.
WORKSHOP PRACTICAL AND MACHINE TOOLS: 457 60 61 62 67 75 76 77 84 88 90 94 95 and 502.
THEORY OF MACHINES II: 460 61 62 76 77 84 94 95 and 502.
ENGINEERING ECONOMICS: 460 61 62 67 75 76 90 94 95 and 502.
APPLIED ELECTRONICS: 457 60 61 62 67 76 77 84 88 90 94 95 97 502 and 529.
DESIGNING AND DRAWING II: 457 61 62 67 75 77 84 90 and 502.
WORKSHOP II: 457 60 61 62 67 75 76 77 84 88 90 94 95 and 502.
The results of the candidates with registed Nos. 499 507 and 518 will be announced later. The result of the candidate with registered No. 453 is withheld

Tele-communication Engineering

FIRST CLASS WITH (HONOURS). 533 534 and 543.
FIRST CLASS: 538 and 545.
SECONDCLASS: 540 only.
H. F. MEASUREMENTS: 530 531 539 and 542.
ELECTRONIC ENGG: 1.. 539 and 542.
RADIO COMMUNICATION-I: 530 531 539 and 542.
RADIO COMMUNICATION-II: 530 531 539 and 542.
WIRE COMMUNICATION (TELEPHONY): 530 and 538.
COMMUNICATION DESIGN AND DRAWING: 531 539 542 548 and 549.
ELECTRICAL TECHNOLOGY II: 530 531 539 542 and 548.
TRANSMISSION CIRCUITS: 530 531 539 and 548.
ADVANCED ELECTRONICS: 530 531 539 and 542.
WORKSHOPS II: 530 531 539 and 542.
The only Mechanical Engineering graduate appearing for "Tele-Communication Engineering" as additional branch has failed.

ధూమపానం దుష్పరిణామాలు

లోకసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 12:— ధూమపానంవల్ల వచ్చే దుష్పరిణామాలను గురించి అమెరికా ప్రభుత్వం తయారుచేయించిన నిపుణుల నివేదికప్రతి ప్రభుత్వానికి అందగానే దానిని ప్రభుత్వం పరిశీలిస్తుందని ఆరోగ్యశాఖ ఉపమంత్రి శ్రీ డి. యస్. రాజు నేడు లోకసభలో తెలిపారు.

శ్రీ యం. యల్. ద్వివేది ప్రభృతులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ, నివేదిక ప్రతిని సంపాదించడానికి తగుచర్యలు తీసుకోబడ్డాయని కూడా ఆయన అన్నారు.

ధూమపానం దుష్పరిణామాలు ప్రభుత్వానికి తెలుసని, ధూమపానంవల్ల ఊపిరితిత్తులలో కేన్సర్‌వ్యాధి వస్తుందని, దీనిని గురించి ప్రజలకు తెలియజెప్పడానికి ఆరోగ్యమంత్రిత్వశాఖ పెక్కుచర్యలు తీసుకుందని, పిల్లవాళ్లు పొగ త్రాగడాన్ని నిషేధిస్తూ కొన్ని రాష్ట్రప్రభుత్వాలు శాసనాలు కూడా చేశాయని ఆయన అన్నారు.

ఒక్క సిగరెట్టు త్రాగడంవల్ల మానవుని ఆయుర్దాయం 14 నిమిషాలు తగ్గుతుందనే విషయం భారతదేశంలో పరిస్థితులకు సరిపోతుందా అని శ్రీ పి. కె. భట్టాచార్య ప్రశ్నించారు.

ఎంత ఆయుర్దాయం తగ్గుతుందనే విషయం తనకు తెలియదుకాని, మొత్తంమీద ఆయుఃక్షీణం జరుగుతుందని మాత్రం తెలుసని ఉపమంత్రి అన్నారు.

దేశంలో పొగాకు ఉత్పత్తిని నిషేధించడానికి ప్రభుత్వం తీవ్రచర్యలేమైనా తీసుకుంటుందా అని శ్రీ జె. పి. జ్యోతిషి ప్రశ్నించగా, అది చాలా పెద్ద సమస్య అని శ్రీ రాజు అన్నారు.

జనరల్ చౌదరి

న్యూఢిల్లీ, మార్చి 12:— భారత సర్వసేనాని జనరల్ జె. యన్. చౌదరి మార్చి 16 వ తేదీన యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ సందర్శిస్తారు. అరబ్ రిపబ్లిక్ సర్వసేనాని లెఫ్టినెంట్ జనరల్ అలీ అమర్ ఆహ్వానంపై ఆయన అక్కడకు వెడుతున్నారు. తిరిగి వచ్చేటప్పుడు ఆయన గాజాలోని భారత సైనికదళాలను సందర్శిస్తారు. ఆయన మార్చి 25 న ఢిల్లీ తిరిగివస్తారు.

నేను అమెరికా వెళ్లే సందర్భములో
నన్ను ది 8-3-'64 న ఘనంగా సన్మానించిన
విజయవాడ పట్టణ పెద్దలందరికి
నా హృదయపూర్వక కృతజ్ఞతలు.

ముఖ్యంగా ఆంధ్రా ఫిలిం ఛాంబర్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ మరియు ఇండస్ట్రీస్, క్లాత్ మర్చంట్సు అసోసియేషన్, గన్నీ ట్రేడర్స్ అసోసియేషన్, కాఫీ మరియు కిరాణా మర్చంట్సు అసోసియేషన్, కొండాయి. కలర్ కంపెనీ బృందం, విజయా డిస్ట్రిబ్యూటర్సు, విజయవాడ మునిసిపల్ కౌన్సిల్, ఇండో - అమెరికన్ కల్చరల్ అసోసియేషన్, రోటరీ క్లబ్, వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయ పాలకవర్గము, 197 కళాకారులు, నటులు; నట సంస్థలు, విందుభోజనం ఏర్పాటుచేసిన పుర ప్రముఖులు, తదితర సంస్థలు, మా దంపతులను ఆదరించి ఆశీర్వదించినందులకు, ఈ సభలో పాల్గొని అచంచలమైన అభిమానాన్ని చూపిన అశేష ప్రజానీకానికి మా నమోవాకములు.

మీ
విధేయుడు
అక్కినేని నాగేశ్వరరావు.

ఆంధ్ర ప్రజానీకానికి ఉగాది అభినందనలు





Here's the Best buy in Cables

- BRAIDED & COMPOUNDED
- TOUGH RUBBER SHEATHED
- H.S.O.S. WEATHER-PROOF
- FLEXIBLES
- ARC WELDING
- TRAILING
- FLAME RETARDING
- AERIAL

MANUFACTURED IN TECHNICAL COLLABORATION WITH BRITAIN'S TOPNOTCH CABLE MAKERS ENFIELD CABLES LIMITED

Kotakite CABLES IN RUBBER & P.V.C.

ISI F.I.A. Approved on D.G.S. & D.'s Rate Contract.

ASIAN CABLES CORPORATION LIMITED
BOMBAY 1

Sole Distributors:
THE ASIAN MACHINERY & EQUIPMENT PVT. LTD.
Navsari Building, 240 Dr. Dadabhoy Naoroji Road, Bombay 1.

మద్రాసు, కేరళ, మైసూరు, ఆంధ్రప్రదేశ్ కు ఏజంట్లు :
భూపేంద్రకుమార్ అండ్ కంపెనీ 222, గోవిందప్పనాయకన్ వీధి, మద్రాసు—

Printed and Published by S. V.SWAMY B.A. on behalf of AndhraPrabha Ltd. and Printed at AndhraPrabha Press and Published atVijayawada-3. Editor: NEELAMRAJU VENKATASESHAYYA.

17. 3. 64

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, MADRAS

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకటశేషయ్య

కం 2048

సంపుటి : 29 సంచిక : 65 విజయవాడ 17-3-1964 మంగళవారం 6 పేజీలు : 8 న. పై.

Regd. No. 1.

కె. వార్మ్ గం. ఆయుర్వేద
మహాభృంగరాజ తైలము
వెండ్రుకలను రాలనీయదు
శిరస్సును చల్లగా నుంచును

టెలిఫోన్లు-సూక్ష్మ క్రిములు

లండన్, మార్చి 16 :— టెలిఫోన్లద్వారా ఎక్కువగా మాట్లాడేవారికి 'కొన్ని క్రిములద్వారా' అంటురోగాలు వ్యాపిస్తాయనే భయం ఏదీలేదని పరిశోధనల ద్వారా తేలింది. అమెరికన్ టెలిఫోన్ కార్పొరేషన్ ఇందుకోసం ప్రత్యేకంగా వైద్యశాస్త్ర నిపుణులను నియమించింది. విపరీతంగా అంటువ్యాధులుగలవారిని చాలాసేపు టెలిఫోన్లలో మాట్లాడించి, పాటలు పాడించారు. తర్వాత వాటిని పరిశీలించగా ఎవరికీ ఏవిధమైన అంటువ్యాధులూ సోకలేదు. మామూలుగా గాలిలో వుండే నిరపాయకరమైన సూక్ష్మ క్రిములుమాత్రమే టెలిఫోన్ గొట్టంమీద కూడా వుంటాయని తేలింది.

దేశంలో ప్రావిడెంట్ ఫండ్ చెల్లించే ప్రతివ్యక్తికి పెన్షన్ సదుపాయం

కేంద్రప్రభుత్వం ఒక పథకాన్ని గురించి యోచిస్తున్నట్టు రాజ్యసభలో శ్రీ కృష్ణమాచారి ప్రకటన

ధరల పెరుగుదల నిరోధానికి కీలకస్థానాలలో కట్టుదిట్టమైన కంట్రోళ్లు అత్యావసరమని

ఆర్థికమంత్రి పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, మార్చి 16 :— ప్రావిడెంట్ ఫండ్ చెల్లించే ప్రతి వ్యక్తికి పెన్షన్ పథకాన్ని వర్తింపచేసే విషయాన్ని గురించి ప్రభుత్వం యోచిస్తున్నదని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు ప్రకటించారు.

ప్రావిడెంట్ ఫండ్‌లో కొంతభాగాన్ని పెన్షన్ క్రింద కేటాయిస్తారు. ఈ పెన్షన్ పథకానికి ప్రభుత్వం తనవంతుకు కొంతసొమ్ము చెల్లించవడం తప్పనిసరి కాగలదని శ్రీ కృష్ణమాచారి అన్నారు.

రాజ్యసభలో బడ్జెట్‌పై జరిగిన చర్చకు సమాధానం చెబుతూ పెన్షన్ల చెల్లింపు నిమిత్తం ప్రావిడెంట్ ఫండ్ నిధులను పూర్తిగా తీసుకొనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని, ప్రావిడెంట్ ఫండ్ చెల్లించే ఉద్యోగి తాను రిటైర్ అయే సమయానికి అందులో కొంతసొమ్మును చేతుల్లోకి రావాలని ఆశిస్తాడు కనుక, కొంత భాగం మాత్రమే ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని ఆయన వివరించారు.

"స్వల్పం పుట్టిపై జీవితం చేసేవారికి కూడా ప్రావిడెంట్ ఫండ్ పథకాన్ని వర్తింపచేయడానికి ప్రభుత్వం సంకల్పించిందని" శ్రీ కృష్ణమాచారి ఈ సందర్భంలో ప్రకటించారు.

వర్తింప క్రమానికంతానికి 250 లక్షలమంది వ్యక్తులకు — కుటుంబాలతో కలసి దాదాపు 1250 లక్షల మంది ప్రజలకు — ఈ సాంఘిక భద్రతా ఏర్పాటువల్ల ప్రయోజనం సిద్ధించగలదని ప్రభుత్వం ఆశిస్తున్నదని ఆయన అన్నారు.

అధిక ధరలు

అధిక ధరలపట్ల శ్రీ కృష్ణమాచారి తీవ్రమైన ఆందోళన వ్యక్తపరిచారు. అయితే ఎక్సైజు సుంకాలలో ఎటువంటి తగ్గింపునకు అవకాశం లేదని ఆయన స్పష్టపరిచారు. దీనివల్ల వినియోగదారుకు లభించగల ప్రయోజనం ఏమీ ఉండదు. కేంద్ర ఎక్సైజ్ పన్నులలో కొన్నిటిని తగ్గించడం ద్వారా 20 కోట్ల రూపాయలు నష్టపోవడానికి తాను సిద్ధపడినప్పటికీ ప్రజలకు ఏమాత్రం లాభించదు ... శ్రీ కృష్ణమాచారి స్పష్టంచేశారు.

నానాటికీ పెరిగిపోతున్న ధరలను అదుపులో పెట్టడానికి కీలకస్థానాలలో ఏదో ఒక రూపంలో కట్టుదిట్టమైన ప్రభుత్వ కంట్రోలు అవసరమని ఆయన ప్రకటించారు. ఈ కంట్రోళ్ళు ప్రభుత్వ వ్యాపారం ద్వారా అమలుపర్చవచ్చు, లేదా సహకార సంఘాల ద్వారా గాని, లైసెన్సు వ్యాపారస్తుల కంట్రోలు వ్యాపారస్తుల ద్వారా గాని నిర్వహింపచేయవచ్చునని ఆయన వివరించారు.

బడ్జెట్ పెట్టుబడిదారీ వర్గాలకు లాభసాటిగా ఉన్నదన్న విమర్శలను శ్రీ కృష్ణమాచారి ఖండించారు. బడ్జెట్‌లో ఆస్తులపై విధించిన పన్నులు అత్యంత తీవ్రస్థాయిలో ఉన్నవని, ప్రపంచంలో మరే ఇతరదేశంలోకూడా ఇంత తీవ్రమైన పన్నులు ఉండకపోవచ్చునని, బడ్జెట్ పెట్టుబడిదారీ వర్గాలకు లాభసాటిగా ఉన్నదన్న విమర్శలో నిజానిజాలు దాన్నిబట్టి బుజువుకాగలవని ఆయన అన్నారు.

బడ్జెట్‌లో విదేశీ పెట్టుబడులకు ప్రోత్సాహం ఇవ్వడానికి సంబంధించిన అంశాలపై వచ్చిన విమర్శలను గురించి ప్రస్తావించి, ప్రభుత్వ ఆర్థిక విధానంలో ఇది ఎట్టి విధమైన మార్పును సూచించడంలేదు కనుక ఈ విమర్శలు నిలువజాలవని శ్రీ కృష్ణమాచారి ఉద్ఘాటించారు.

పరోక్ష పన్నులు

పరోక్ష పన్నులను గురించి మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న దేశాలలో ప్రత్యక్ష పన్నుల కంటె పరోక్ష పన్నులు హెచ్చుస్థాయిలో ఉండడం సహజమేనని, సోవియట్ యూనియన్‌లో సైతం ఆదాయాలపై పన్నును క్రమానుగతంగా రద్దుచేయడంతో ప్రత్యక్ష, పరోక్ష పన్నుల మధ్య వ్యత్యాసం మరింత ఎక్కువ కాగలదని ఆయన అన్నారు.

ఖాట్మండూలో శ్రీ కె. ఐ. సింగ్ నిర్బంధం

నేపాల్ మాజీప్రధాని

ఖాట్మండూ, మార్చి 16:— మార్చి 12వ తేదీనుంచి దేశవ్యాప్తంగా ఒక ఉద్యమాన్ని ప్రారంభించగలనని బెదిరించిన నేపాల్ మాజీ ప్రధాని డాక్టర్ కె. ఐ. సింగను నిన్నటినుంచి నిర్బంధంలోకి తీసుకొన్నారు. ఐతే ఆయనను ఇంకా గృహనిర్బంధంలోనే వుంచారు. డాక్టర్ సింగ్‌పై త్వరలోనే ఒక ట్రిబ్యునల్ విచారణ జరుపుతుందని భావిస్తున్నారు. ఈ ట్రిబ్యునల్‌లో ముగ్గురు సభ్యులు వుంటారు.

మాజీ మంత్రులు శ్రీ సూర్యప్రసాద్ ఉపాధ్యాయ, శ్రీ రామ్‌హరిశర్మ ఇంటిముందు గల పోలీసుకాపలా నిన్నటినుంచి తీసివేశారు.

దేశంలో పెట్టుబడ్డమైన రాజరికం ఏర్పాటు కావాలని, రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని, ప్రజాస్వామిక పౌరహక్కులు అమలు జరగాలని శ్రీ సింగ్ కోరుతున్నారు. పోలీసులు ఖాట్మండూ నగర పంచాయతీ సభ్యుడు శ్రీ రాజభంజరిని కూడా అరెస్టు చేశారు.

మలేసియాను విచ్ఛిన్నం చేయడానికే సుకర్నో దీక్ష

దేశంలో యువకులందరినీ స్వచ్ఛంద సేవకులుగా చేరవలసిందని సుకర్నో విజ్ఞప్తి

జకార్తా, మార్చి 16 :— మలేసియాను విచ్ఛిన్నంచేయడానికి వీలుగా దేశానికి సహాయం చేయడానికై ఇండొనీసియా యువకులు తమ పేర్లను వలంటీర్లుగా నమోదు చేయించుకోవాలని ప్రెసిడెంటు సుకర్నో నేడాదేశించారు.

"మలేసియా వివాద పరిష్కారం గురించి వాతో సంప్రతింపులు జరపడానికి తాను సిద్ధపడడంలేదని మలేసియా ప్రధాని శ్రీ టుంకూ అబ్దుల్ రహమాన్ వాకు స్పష్టం చేశారు" అని కూడా ప్రెసిడెంటు సుకర్నో వెల్లడించారు.

"ఆయన దేశంతో వైరంపై నికసహకరణను కూడా ప్రకటించారు.

"ఇండొనీసియా యువకులందరూ వలంటీర్లుగా పేరు నమోదు చేయించుకోవాలి. వారికి కేవలం యుద్ధరంగాని కనుగుణంగా మాత్రమే గాక, ఉత్పత్తుల అధికం చేయడానికి వీలుగ కూడా శిక్షణ ఇస్తాము" అని శ్రీ సుకర్నో అభిభాషించారు.

ఇక్కడి రాజభవనంలో 40 మంది రాజకీయ ప్రాంతీయ సైనికాధికారులు, దౌత్యప్రతినిధులు, విదేశీ పత్రికా విలేఖరుల నుద్దేశించి మాట్లాడుతూ ప్రెసిడెంటు సుకర్నో పైవిధంగా అన్నారు.

ఫ్లారిడాలో ఉపగ్రహ ప్రయోగం

పరిశీలన కార్యక్రమంలో భారతీయ శాస్త్రవేత్తలు పాలొనే సూచన

బొంబాయి, మార్చి 16:— రేపు ఫ్లారిడాలో ప్రయోగించబడే "రేడియోదర్పణం" ఉపగ్రహం పరిశీలన కార్యక్రమంలో ప్రపంచం అంతటినుంచి వెళ్ళిన శాస్త్రజ్ఞులతోబాటుగా భారతీయ శాస్త్రవేత్తలు కూడా పాల్గొంటారని నేడిక్కడ అధికార పూర్వకంగా తెలిసింది. ఈసారి జరిగే పరిశీలన చాలా అపూర్వమైనది. ఈ పరిశీలన కార్యక్రమాలలో 31 దేశాలవారు పాల్గొంటున్నారు.

ఈ అమెరికన్ ఉపగ్రహం భూమికిపైనుంచి 750 మైళ్ళ ఎత్తున గ్రహమార్గంలో తిరుగుతుంది. ఒకరాకెట్ ద్వారా దీనిని ప్రయోగిస్తారు. ఈ పరిశీలన కార్యక్రమాన్ని "ఐనోస్ఫియర్ బీకన్ పెట్ లైట్" అని పిలుస్తారు.

ఈ ప్రయోగ కాలంలో ప్రపంచంలోని 80 కేంద్రాలు ఈ ఉపగ్రహం పంపే సంజ్ఞలను స్వీకరిస్తాయి.

శ్రీ రాజ్ నారాయణ్ అరెస్టు

న్యూఢిల్లీ, మార్చి 16:— సోషలిస్టు పార్టీ ఛైర్మన్ శ్రీ రాజ్‌నారాయణ్ ను నిన్నరాత్రి బాగా పొద్దుపోయినతర్వాత, డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా ఇంట్లో పోలీసులు అరెస్టు చేశారు.

గతశుక్రవారంనాడు పార్లమెంటు ఎదుట జరిగిన ప్రదర్శనలకు ఇతర సోషలిస్టు నాయకులతోబాటుగా శ్రీ రాజ్‌నారాయణ్ నాయకత్వం వహించి, నిత్యావసర వస్తువుల ధరలను అరికట్టాలని కోరుతూ ప్రసంగించారు.

అరెస్టు జరిగిన సమయంలో డాక్టర్ లోహియా ఇంట్లో శ్రీ రాజ్‌నారాయణ్ మరికొందరితో కలసి ఒక సమావేశం జరుపుతున్నారు.

ఢాకాలో ప్రదర్శనలు

ఢాకా, మార్చి 16:— వయోజన వోటింగ్ ద్వారా ప్రత్యక్ష ఎన్నికలు జరగాలని కోరుతూ నిన్న స్థానిక స్టేడియంలో పెద్ద ప్రదర్శన జరిగింది. ఈ ప్రదర్శనలు ఒకవారం రోజులు జరుగుతాయి. శాసనసభాభవనంపై నా కాలేజీభవనంపైనా నల్ల జెండాలు ఎగురవేశారు.

గోవాలో రాజకీయ బాధితుల సత్యాగ్రహం

పంజిం, మార్చి 16:— రాజకీయ బాధితుల పట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరికి నిరసనగా నేటి ఉదయం ప్రభుత్వ సచివాలయం ఎదుట 50 మంది రాజకీయ బాధితులు 'సత్యాగ్రహం' ప్రారంభించారు.

సచివాలయ భవనానికి 200 గజాలదూరంలో వారు సత్యాగ్రహం జరుపుతున్నారు. ఈ సత్యాగ్రహం నేడంతా కొనసాగుతుంది.

రాజకీయ బాధితులకు ఏడువేల రూపాయల చొప్పున ఋణం తేలికవాయిదాలపై ఇవ్వాలని, వారి పిల్లలకు ఉచితంగా విద్యాబోధన గరపాలని, పని చేయలేనివారికి పింఛనులు, ప్రభుత్వోద్యోగాలలో రిజర్వేషన్లు ఇవ్వాలని వారు కోరుతున్నారు.

బాండుంగ్ వంటి సభకు చైనా హాజరైనా ప్రభుత్వ విధానం మారబోదు

—లోకసభలో శ్రీ నెహ్రూ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మార్చి 16:— బాండుంగ్ వంటి సమావేశాలకు చైనా హాజరయినంతమాత్రంతో ఈ విషయంలో మన నిర్ణయం మారబోయేది లేదని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడు లోకసభలో స్పష్టీకరించారు.

ప్రాథమిక సంభాషణలకు కొంతమంది అధికారులను పంపడానికి ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని తీవ్రంగా ప్రతిపక్షం విమర్శించిన అనంతరం వేసిన అనుబంధ ప్రశ్నలలో ప్రధానమంత్రి జోక్యం కలుగజేసుకున్నారు.

ఈ విధానాన్ని సంతృప్తిపరచే విధానమని శ్రీ హెచ్. వి. కామత్ (పి. ఎస్. పి.) పేర్కొన్నారు.

అన్నిటికన్నా ముఖ్యమైన ప్రధానమంత్రి ప్రజాస్వామ్య ప్రభుత్వ కార్యకలాపాలలో పాల్గొనడం ఆచారం కాదని శ్రీ రాంసేవక్ యాదవ్ (సోషలిస్టు) విమర్శించారు.

ఆఫ్రో ఆసియా దేశాల సమావేశం అంటున్నప్పుడు పాకిస్థాన్, చైనా ప్రభుత్వాలు పాల్గొనే సమావేశం ఉదయించవచ్చని, సమావేశం ఆఫ్రో ఆసియా దేశాలకే ఉద్దేశింపబడినది కాబట్టి చైనా పాకిస్థాన్ దేశాలు ఈ తరగతికిందికి రావని శ్రీ నెహ్రూ వివరించారు.

ఇది బాండుంగ్ వంటి సమావేశానికి చైనా ఆహ్వానింపబడేది, లేనిదీ స్పష్టపడలేదని చెప్పారు. చైనా ఆహ్వానింపబడితే ఆహ్వానింపబడవచ్చునని, ఇండియా ఆహ్వానింపబడిందనీ, అయితే ఈ ఆహ్వానానికి ఇంకా సమాధానం పంపలేదని, ప్రాథమిక సంభాషణలకు ఇండియా హాజరయితే కావచ్చునని ప్రధానమంత్రి వివరించారు.

అంతకుముందు విదేశవ్యవహారాల ఉపమంత్రి శ్రీ దినేశ్‌సింగ్ మాట్లాడుతూ సమావేశం రాయబారుల స్థాయిలో జరుగుతున్నదని చెప్పారు. అజెండాను నిర్ణయించడానికి సమావేశం జరిగినదని ప్రధానమంత్రి చెప్పారు.

బెల్‌గ్రేడ్ సమావేశానికి హాజరైన దేశాలు కొలంబోలో రాయబారుల సమావేశానికి హాజరవుతాయని, ఇరవై అయిదు దేశాలలో ఇరవై దేశాలు ఆహ్వానాన్ని అంగీకరించాయని అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ శ్రీ దినేశ్‌సింగ్ తెలియజేశారు.

శ్రీ హెచ్. వి. కామత్: — బాండుంగ్ తరహా సమావేశానికి ఇండొనీసియా ఇండియాను ఆహ్వానించిందా? ఆహ్వానిస్తే ప్రభుత్వం ఏమిచేయనున్నది?

శ్రీ దినేశ్‌సింగ్: — ప్రభుత్వానికి ఆహ్వానం వచ్చింది. అట్టి సమావేశాన్ని ప్రతిఘటించాలనే ప్రశ్నే ఉదయించదు.

కొన్ని క్లిష్టవిషయాలను పరిశీలించవలసిందిగా ప్రభుత్వం సమావేశాన్ని ఏర్పాటు చెయ్యనున్నదని కోరింది.

బాండుంగ్ తరహా సమావేశానికి ఇండియా కొంతమంది అధికారులను పంపుతుంది.

శ్రీ హేంబరువా: — చైనా పాకిస్థాన్ ప్రతినిధులతోకలసి ఇండియా ఒకచోట కూర్చుంటుందా?

శ్రీ దినేశ్‌సింగ్: — సమావేశంలో చైనా పాల్గొనడం ఇండియా పాల్గొనడంతో సంబంధం లేదు.

శ్రీ నెహ్రూ: — అవును, అది పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది.

శ్రీ కామత్: — "ఈ మాట్లాడేది ప్రధానమంత్రేనా ?"

శ్రీ ఎన్. జి. రంగా (స్వతంత్రపార్టీ) చైనా సమావేశానికి హాజరవుతున్నదీ లేనిదీ తెలుసుకోకుండానే సమావేశానికి హాజరయేందుకు ప్రభుత్వం అంగీకరించిందా ?

శ్రీ దినేశ్‌సింగ్: — సమస్య ఇదికాదు. చైనా కూడా ఆసియాలో ఒకదేశమే.

ఈ దశలో స్పీకరు ప్రధానమంత్రి చెప్పినది తిరిగి చెప్పారు.

శ్రీ కామత్: — ఇది చైనాకు లొంగిపోవడం వంటిదే.

రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీలో చీలికలు పెరుగుతున్న సూచన

రాజ్యసభకు ఇద్దరు కమ్యూనిస్టుఅభ్యర్థులు: అనధికార అభ్యర్థికి శ్రీ సుందరయ్య మద్దతు

హైదరాబాద్, మార్చి 16:— ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ అగ్రనాయకులమధ్య ఇంతవరకూ ముసుగులో గ్రుద్దులాటలుగా ఉన్న అభిప్రాయభేదాలు యీనాటికి బాహాటంగా రచ్చకెక్కినవి.

రాజ్యసభకు యిప్పుడు యిద్దరు కమ్యూనిస్టు అభ్యర్థులున్నారు. ఇందులో ఒకరు — శ్రీ బద్దం యెల్లారెడ్డి అధికారిక అభ్యర్థి. రెండవ అభ్యర్థి శ్రీ [illegible] హనుమంతరావు. శ్రీ సుందరయ్య ఎట్టి అంగీకరించడంతో ఆంధ్ర కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధికరుణ [illegible] అన్నారు.

ఆయన యింకా యిలా అన్నారు:

"ఇటీవల యిక్కడ జరిగిన కమ్యూనిస్టుపార్టీ స్టేట్ కౌన్సిల్ సమావేశానికి శ్రీ సుందరయ్య హాజరుకాలేదు. శ్రీ బద్దం యెల్లారెడ్డి అభ్యర్థిత్వం క్రమంగా ఉన్నట్లు తేలిన వెంటనే శ్రీ హనుమంతరావు తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకొనగలరని శ్రీ సుందరయ్య అప్పట్లో హామీయిచ్చారు.

'స్వల్పతలపెట్టినారు, యింకా కొంతమంది స్వతంత్రఅభ్యర్థులు యితరపి శ్రీ హనుమంతరావు బలపరుస్తున్నట్టు వాగ్దానంచేసియున్నారు. కనుక శ్రీ హనుమంతరావు తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకోవడంలేదని శ్రీ సుందరయ్య కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శికి సభ్యులకు యిప్పుడు తెలియజేశారు.

"కమ్యూనిస్టుపార్టీలో అధిక సంఖ్యాకులు అధికార అభ్యర్థి శ్రీ యెల్లారెడ్డికే వోటువేస్తారని, ఆయనే తప్పక గెలుస్తారని నా నమ్మకమే. శ్రీ యెల్లారెడ్డి ఏ ముఠాకు చెందినవాడుకాదు.

శ్రీ సుందరయ్య, శ్రీ హనుమంతరావుగార్లపై ఎట్టి చర్యలతీసుకోవాలి అనే విషయాన్ని స్టేట్ కౌన్సిల్ నిర్ణయించాలి. ఈ స్టేట్ కౌన్సిల్ సమావేశం ఎప్పుడు జరుగుతుందో అనే విషయం సత్యాగ్రహ ఉద్యమ పరిణామాలపై ఆధారపడి ఉంటుందని" అనికూడా ఆ ప్రతినిధి అన్నారు.

'ఏమోయ్! ఉగాది ఎలా వుంది ? . . .'

'నెల మధ్యలో రావడంవల్ల డబ్బులేక . . . . పంచదారకోటా సరిగా అందక . . . . కేవలం చప్ప చప్పగా వుంది !'

మద్రాసు మేయర్‌గా శ్రీ ఎస్. కృష్ణమూర్తి ఎన్నిక

మద్రాసు, మార్చి 16:— ద్రవిడమున్నేట్ర కళగం బలపరిచిన ఇండిపెండెంట్ శ్రీ ఎస్. కృష్ణమూర్తి నేడు మద్రాసు మేయర్‌గా ఎన్నికైనారు.

ఆయన తన ప్రత్యర్థి అయిన కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కె. ఎం. సుబ్రహ్మణ్యాన్ని ఓడించి మేయర్‌గా ఎన్నికైనారు. శ్రీ మూర్తికి 55 వోట్లు రాగా, శ్రీ సుబ్రహ్మణ్యానికి 40 వోట్లు వచ్చాయి.

ఆంధ్రనుంచి రాజ్యసభకు 12 మంది అభ్యర్థులు

హైదరాబాద్, మార్చి 16: —ఆంధ్రప్రదేశ్ నుండి రాజ్యసభకు ఖాళీయైన ఆరు స్థానాలకు 12 మంది అభ్యర్థులు పోటీచేస్తున్నారు. అభ్యర్థిత్వ ఉపసంహరణ గడువుకు నేడే చివరిరోజు.

శ్రీయుతులు ఎం. వి. భద్రం, ఆర్. నరసింహారావు, ఎస్. బాలకొండారెడ్డి, బెజవాడ పాపిరెడ్డిగార్లు తమ అభ్యర్థిత్వ పత్రములను ఉపసంహరించుకున్నారు.

పోటీ చేయుచున్న 12 గురిపేర్లుయివి: — శ్రీయుతులు డి. సంజీవయ్య (కేంద్ర కార్మిక మంత్రి), నార్ల వెంకటేశ్వరరావు, శ్రీమతి సీతా యుద్ధవీర్, కుమారి ఎమ్. ఎల్. మేరీనాయుడు (కాంగ్రెసు), శ్రీ బద్దం ఎల్లారెడ్డి, శ్రీ ఎం. హనుమంతరావు, (కమ్యూనిస్టులు), అతర్ రహమాన్, బి. ఎస్. మహదేవ్‌సింగ్, శ్యామసుందర్, అంబి సత్యం, వై. ఆదినారాయణరెడ్డి, శ. భవానీప్రసాద్ (స్వతంత్రులు).

మహిళా సత్యాగ్రహుల పట్ల అసభ్య ప్రవర్తన

వాయిదా తీర్మానాలకు స్పీకర్ తిరస్కృతి

హైదరాబాద్, మార్చి 16:— అదనపు భూమిశిస్తు ఎత్తివేతకు వ్యతిరేకంగా రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో శాంతియుతంగా సత్యాగ్రహం సాగించిన మహిళలపట్ల అసభ్యప్రవర్తనను గురించి, విచారణ జరగవలసివున్న స్త్రీ సత్యాగ్రహులు నిర్బంధించిన సబ్‌జైళ్లలో సౌకర్యాలు కూడా అధికారులు కల్పించకపోవడాన్ని గురించి చర్చించాలని కోరుతూ శ్రీ పి. సుందరయ్య, శ్రీ పి. రాజగోపాల్‌నాయుడుగార్లు నోటీసు ఇచ్చిన వాయిదా తీర్మానాలు సక్రమంగా లేవని పేర్కొంటూ స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు త్రోసిపుచ్చారు.

స్పీకర్ శ్రీ సుబ్బారెడ్డి తమ రూలింగ్‌ను ప్రకటిస్తూ ఇలా అన్నారు:

మార్చి 13 వ తేదీన అసెంబ్లీలో ఈవిషయంపై జరిగిన చర్చలో అదనపు భూమిశిస్తు చట్టానికి వ్యతిరేకంగా రాష్ట్రంలో సెలెక్టుకు పైగా సాగుతున్న సత్యాగ్రహంలో పాల్గొన్న స్త్రీ సత్యాగ్రహులపట్ల పోలీసులు అమానుషంగా ప్రవర్తించారని, ఆగామంగా వారిపై లాఠీ ప్రయోగం జరిపారని, అరెస్టుచేసిన ఖైదీలను నిర్బంధంలో ఉంచిన సబ్—జైళ్లలో (అండర్—ట్రయల్ ఖైదీలుగా) మామూలు ప్రాథమిక సౌకర్యాలు కూడ కల్పించలేదని, స్నానపానాదులకు సైతం దుర్భరమయిందని వాయిదాతీర్మానాలకు నోటీసు ఇచ్చిన యిద్దరు సభ్యులు పేర్కొన్నారు.

తమ ఆరోపణలను సమర్థిస్తూ ఈ ఇద్దరు సభ్యులు ప్రధానంగా రెండు సంఘటనలను ఉదాహరించారు. వీటిలో ఒకటి మార్చి 9 వ తేదీన అసెంబ్లీ గేటువద్ద జరిగిన సంఘటన. రెండవది ఫిబ్రవరి 29 వ తేదీన అనంతపూర్‌లో జరిగిన సంఘటన. ఈ రెండు సందర్భాలలోను స్త్రీ సత్యాగ్రహులపట్ల అసభ్యంగా ప్రవర్తించడం జరిగిందని వారు అన్నారు. తాడిపత్రి సబ్ జెయిల్‌లో 'అండర్ ట్రయల్' ఖైదీగా నిర్బంధంలో ఉంచబడిన మహిళాసత్యాగ్రహి శ్రీమతి పార్వతమ్మకు స్నానానికి నీరు, ఆడితర ప్రాథమిక సౌకర్యాలుకూడా కల్పించలేదని పేర్కొన్నారు.

న్యాయశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రభుత్వంతరఫున ప్రసంగిస్తూ ఈ ఆరోపణలు నిరాధారమైనవని ఖండించారు. మహిళా సత్యాగ్రహులపై పోలీసులు బలప్రయోగం జరపడమన్నది జరుగనే లేదని ఆయన అన్నారు.

న్యూఢిల్లీ, మార్చి 16:— చైనా ప్రభుత్వం క్రింద పనిచేస్తున్న భారతీయ దంపతుల విషయమై నేడు లోకసభలో శ్రీ హెచ్. వి. కామత్ సమాచారాన్ని కోరుతూ ప్రశ్నించారు. చైనాలో శ్రీ శర్మ, శ్రీమతి శర్మ అనేవారు పనిచేస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

యూనివర్సిటీ విద్యా ప్రమాణాల పరిశీలన

కమిషన్ ఏర్పాటుకు వైస్-ఛాన్సలర్లు సమ్మతించినట్టు అసెంబ్లీలో మంత్రి ప్రకటన

హైదరాబాద్, మార్చి 16:— రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో విద్యనుగురించి — ముఖ్యంగా మూడు విశ్వవిద్యాలయాలు అనుసరిస్తున్నటి పరీక్షాప్రమాణాలనుగురించి పరిశీలించడానికి ఆయాయూనివర్సిటీల ప్రతినిధులతోను, విద్యావేత్తలతోను, శాసనసభ్యులతోను ఒక కమిషన్‌ను నియమించనున్నట్లు విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు నేడు శాసనసభలో విద్యాశాఖపద్దులను ప్రవేశ పెడుతూ వెల్లడించారు.

ఇందుకు రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయాల వైస్-ఛాన్సలర్లు అంగీకరించారని కూడా ఆయన అన్నారు.

వాలుగవ ప్రణాళికా కాలంలో కొన్ని కళాశాలా కోర్సులలో తెలుగును బోధనా భాషగా ప్రవేశ పెట్టడానికి తీసుకోదగిన నిర్దిష్ట చర్యను గురించి పరిశీలించే నిమిత్తం ఈవేసవిలో ఒక సదస్సును ఏర్పాటు చేయడానికి కూడా సన్నాహాలు జరుగుతున్నవని ఆయన తెలియజేశారు.

రాష్ట్ర విద్యామంత్రి నేడు శాసనసభలో రు. 26,56,59,000 ల మేరకు విద్యాశాఖ పద్దులను ప్రవేశపెట్టారు.

రాష్ట్రమంతటాకూడా హైస్కూల్సు, హయ్యర్ సెకండరీ విద్యావిధానం ఒకే పద్ధతిలో అమలుపరచడానికి వీలుగా ఒక నిర్ణయం చేసే నిమిత్తంత్వరలో విద్యావేత్తల సమావేశం ఒకటి ఏర్పాటుచేయనున్నామనికూడా శ్రీ పి. వి. జి. రాజు వెల్లడించారు.

ఆంధ్ర, తెలంగాణాప్రాంతాలు రెంటిలోనూ, బాలికలు ప్రయివేటుగా సెకండరీ విద్యాబోర్డు పరీక్షలకు హాజరుకావడానికి అనుమతించాలని కూడా ఒక నిర్ణయం తీసుకోడం జరిగిందని ఆయన చెప్పారు.

సంస్కృత విద్య

సంస్కృత విద్యావిషయాలనుక్షుణ్ణంగా పరిశీలించి తగు సిఫారసులు చేసే నిమిత్తం విద్యాంసులతోను, నిపుణులతోను కూడిన ఒక సంఘాన్ని ఏర్పాటుచేయడానికి ప్రభుత్వం సంకల్పించిందని కూడా విద్యామంత్రి తెలియజేశారు.

పబ్లిక్ లైబ్రరీలు

చతుర్థ ప్రణాళికాకాలంలో పబ్లిక్ లైబ్రరీలకుగాను కేంద్రనిధి ఒకటి ఏర్పాటు చేయబడగలదనికూడా శ్రీ పి. వి. జి.రాజు అన్నారు.

రాష్ట్రంలోని టెక్నికల్ లైబ్రరీ అథారిటీ అభివృద్ధి పరిస్థితిని పరిశీలించడానికి ఒక సంఘాన్ని నియమించనున్నామని, వాటి సాధనసంపత్తులను అభివృద్ధి పరచడానికి అవసరమైన సూచనలను అతం ఘంవారు చేయగలరని ఆయన వివరించారు.

విద్యామంత్రి తమ శాఖ పద్దులను ప్రవేశపెడుతూచేసిన సుదీర్ఘమైన ప్రసంగంలో ప్రీ-యూనివర్సిటీ, ఎలిమెంటరీ-సెకండరీ, యూనివర్సిటీ, సాంకేతిక విద్యావిషయాలను గురించి, ఎన్. సి. సి. శిక్షణను గురించి, ఉపాధ్యాయ శిక్షణను గురించి, పబ్లిక్ లైబ్రరీలను గురించి, పురావస్తు పరిశోధన, పాఠ్యగ్రంథాలు, స్వాతంత్ర్యోద్యమ చరిత్ర, సంస్కృత మున్నగువాటిని గురించి విపులంగా చెప్పారు.

ప్రాథమిక విద్య

1964—65 లో ప్రాథమిక పాఠశాలల అదనంగా ఉపాధ్యాయులను నియమించే నిమిత్తం బడ్జెట్‌లో కేటాయింపులు జరగలేదని మంత్రి అన్నారు. అయితే పిల్లలను చేర్చుకోడాన్ని నిలిపివేసే ఉద్దేశం ఎంతమాత్రం లేదని, చదువు మానివేసిన పిల్లలను ఇప్పుడున్న పాఠశాలలో ఇబ్బంది అయినప్పటికీ చేర్చుకోడం జరుగుతుందని ఆయన స్పష్టపరిచారు. అదనంగా పిల్లలకుగాను అదనంగా ఉపాధ్యాయులను నియమించే నిమిత్తం అదనపునిధులను సమకూర్చుకోడం సాధ్యం కావచ్చునని ఆయన అన్నారు.

మొదట నిర్ణయించుకున్న కార్యక్రమ ప్రకారం అదనంగా 16 లక్షల మంది పిల్లలను చేర్చుకోవలసిఉన్నదని, అయితే తొలి మూడు సంవత్సరాలలోను — అనగా 1961—62, 1962—63, 1963—64 లో 6.64 లక్షలమంది పిల్లలను అదనంగా చేర్చుకోవడం జరిగిందని విద్యామంత్రి అన్నారు. ఇందులో ఒక్క 1961—62 లోనే 4.25 లక్షలమంది అదనంగా చేర్చుకోడం జరిగిందని, విద్యాశాఖ వారుచేసిన ప్రత్యేక కృషివల్ల ఆ ఏడాది ఇంతటి విజయాన్ని సాధించడం జరిగిందని ఆయన వివరించారు. విద్యకుగాను ప్రణాళికా కేటాయింపులు తగ్గించడంవల్లనే ఆతర్వాత సంవత్సరాలలో పిల్లలను చేర్చుకోడం తగ్గిపోవడానికి కారణమని అన్నారు. రానున్న సంవత్సరాలలో అదనంగా ఉపాధ్యాయుల నియామకానికి కేటాయింపులు లభించలేదు కనుక 1964—65 లో పిల్లలను అధికంగా చేర్చుకోడం తగినంతగా ఉండకపోవచ్చునని చెప్పారు.

1964—65 లో 6 మొదలు 8 వ తరగతి వరకు అదనంగా 53 వేలమంది పిల్లలను చేర్చుకోవాలని లక్ష్యంగా పెట్టుకోడం జరిగిందని, తృతీయ ప్రణాళికలో మిగిలిన రెండు సంవత్సరాలలోను హైస్కూళ్లలో ఇంకా అదనపు సిబ్బంది ఏర్పాటుకు కృషి జరుగగలదని మంత్రి అన్నారు.

ఆంధ్రనుంచి బియ్యం రవాణాపై నిర్బంధాల తొలగింపు

రాష్ట్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ బలరామిరెడ్డి ప్రకటన

మద్రాసు, మార్చి 16:— ఆంధ్రప్రదేశ్‌నుంచి బియ్యం రవాణాపై గల నిర్బంధాలను ప్రభుత్వం తొలగించినదనీ లెవీని 25 శాతానికి తగ్గించినదనీ ఆంధ్రప్రదేశ్ ఆహార, వ్యవసాయమంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి నిన్న ఇక్కడ ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ ఆహార, వ్యవసాయశాఖ మంత్రి ఢిల్లీనుంచి నిన్న ఇక్కడకు వచ్చారు. విమానాశ్రయంవద్ద పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఆంధ్రనుంచి ఎవరైనా మద్రాసుకు బియ్యం తీసుకురావచ్చునని, అడ్డంకులు లేవనీ అన్నారు.

గత సంవత్సరంతో పోల్చిచూస్తే ఆంధ్రలో బియ్యం ఉత్పత్తి పెరిగినప్పటికీ, బియ్యంధర నాటికి 15 శాతంలు పెరిగినదనీ ఈ ధర పెరుగుదల విషయం తీవ్రంగా ఆలోచించవలసిన సమస్య అని ఆయన అన్నారు.

పొగాకు వ్యాపారం

ఆంధ్రలో పొగాకు వ్యాపారం చిక్కులను ఎదుర్కొంటున్నదని ఆయన అన్నారు. పొగాకు వాడకంలో వచ్చిన మార్పులవల్ల దేశీయ, విదేశీయ కొనుగోలుదార్లు తక్కువరకం పొగాకు కొనుగోలు చేయడంజరుగుతున్నదనీ ఆ కారణంగా ఎక్కువరకం గేడు పొగాకు అమ్ముడుకావడం లేదనీ ఆయన తెలియజేశారు.

ఈ సమస్యను చర్చించినట్లు శ్రీ బలరామిరెడ్డి చెప్పారు. ఆంధ్రలో ఎక్కువరకం గేడు (ఫ్లూ క్యూర్డు) పొగాకు 85 వేల టన్నులు పండుతుందనీ, మైసూరులో 15 వేల టన్నులు పండుతుందనీ వ్యవసాయమంత్రి చెప్పారు.

ఏజంట్లు కావలెను

మద్రాసు ప్రభుత్వముచే ఆమోదింపబడి పరిశీలింపబడినది.



ఎల్లప్పుడూ కోయంబత్తూర్ హైడ్రాలిక్ సిమెంటును వాడండి.

ఇండెంటు మీద వెను వెంటనే పంపుటకు ఏర్పాటు చేయబడును, ఇతర వివరములకు దయచేసి వ్రాయండి :

కోయంబత్తూర్ హైడ్రాలిక్ సిమెంట్ కంపెనీ.

3, కీల పట్టం రోడ్డు, తెన్నూరు, తిరుచ్చి—1 (ద. ఇం.)

గమనిక : ఉత్తర ప్రత్యుత్తరములు ఇంగ్లీషులో వ్రాయండి.

PARAMOUNT.

STEAM PIPES

బాయిలర్ ట్యూబులు

ఫిట్టింగులు

M. J. PATEL & CO.,
177, Nagdevi St., Bombay-3
PHONE: 331816

అనేకవ్యాధులమీద పనిచేయు ఒకే దివ్యౌషధము

శివమాణిక్య ప్రసాద్ (Tablets)

80 బిళ్ళలు రు. 15/-

అతిమూత్రం, దాహం, సుగరు (Diabetes), దగ్గు, ఆయాసం రోజులలోనే తగ్గించి, విశేష బలం చేయును.

మేహ మచ్చలు, పుళ్ళు, చర్మవ్యాధులు 20 రోజులలో తగ్గును.

మూలశంక, సైనస్, భగందరం, కీళ్ళనొప్పులు రోజులలో తగ్గును.

అజీర్ణం, మలబద్ధం పోవును.

ఈ మందు 12 సం. లు ప్రయోగపడి ఒకే మందు అనేక వ్యాధులమీద పనిచేయునట్లు ఆయుర్వేదంలో కనుగొనబడినది.

విజయవాడ :— 17—3—64 నుండి 19 వరకు 3 రోజులు. వల్లంరాజు శేషయ్యగారి స్మృతం, సివారెంగం రోడ్.

తెనాలి:— 20—3—64 నుండి 21 వరకు 2 రోజులు. కన్యకాపరమేశ్వరి సత్రం.

గుంటూరు :— 22—3—64 నుంచి 23 వరకు 2 రోజులు. ఉడిపి శ్రీకృష్ణ లంచ్‌హోం, స్టేషను రోడ్డు.

ఏలూరు:— 25—3—64 నుంచి 26 వరకు. 2 రోజులు. కేసరిబిల్లి ఆంజనేయులుగారి సత్రం.

రాజమండ్రి :— 27—3—64 నుండి 29 వరకు 3 రోజులు. 7—2—23 మెయిన్ రోడ్

కాకినాడ :— 31—3—64 నుండి 1 వరకు 2 రోజులు. ద్వారక లంచ్ హోం, మెయిన్ రోడ్.

డా॥ పి. శివప్రసాద శాస్త్రి,
సోరివారి ఇల్లు,
7—28—23, మెయిన్ రోడ్డు,
రాజమండ్రి.

మైసూరు ఫారెస్టు డిపార్టుమెంటు

మైసూరు ఫారెస్టు డివిజన్

1964 ఫిబ్రవరి 22వ తేదీగల సంక్షిప్త ప్రకటన

ఇందుమూలముగ ప్రజలకు తెలియగలందులకు ప్రకటించనదేమనగా, దిగువ డిపోలో లభించు దిగువ తెల్పిన రకములు, మొత్తములు కలప అమ్మకపు తేదీలను మైసూరు డివిజనల్ ఫారెస్టు ఆఫీసరువారుగాని, వారిచే నియోగించబడు ఏ ఇతర ఆఫీసరుగాని దిగువ నిబంధనల క్రింద బహిరంగ వేలం అమ్మబడును.

అమ్మకము ప్రతిదినము ఉ. 10 గం. లకు ప్రారంభమగును.

డిపార్టుమెంటు టింబర్ డిపో యెరెహళ్ళి (రోడ్ పోస్టు)

అమ్మకపు తేది 25—3—64 మరియు 26—3—64.

టేకు: 30,000 ఘ. అ. లు.

ఇతర రకములు. 20,000 ఘ. అ. లు.

1. మైసూరు ముద్ర మొత్తములు ఇంకను మించవచ్చును.

2. అమ్మకపు వివరములు నిబంధనల వివరములు కార్యాలయమునుండి పొందవచ్చును. సవివర ప్రకటన ప్రతి మైసూరు, డివిజనల్ ఫారెస్టు ఆఫీసువద్ద ఆఫీసు రోజులలో ఆఫీసు వేళలందు పొందవచ్చును.

3. బాకీ పడినవారి కలప కూడ తిరిగి అమ్మబడును.

4. బాకీపడినవారు అమ్మకమునందు పాల్గొనకూడదు.

5. అమ్మకమున మొట్టమొదటి సారిగా పాల్గొనువారు తాము వారములుగా నివసించు కలిగియున్న జూరిస్‌డిక్షనులోని తాలూకా, గ్రామపంచాయితీ చైర్మన్, తాలూకా బోర్డు ప్రెసిడెంట్, మ్యునిసిపాలిటీ నోటిఫైడ్ ఏరియాలనుండి పొందిన ఐడెంటిఫికేషన్ సర్టిఫికెట్టును వేలము జరుపు ఆఫీసరువద్ద గాని, వారిచే అధికారము పొందిన ఏ ఇతర ఆఫీసరువద్ద గాని హాజరు పెట్టవలెను.

(సం) శ్రీ ఆర్. మహిన్ అర్బ్బే,
డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు,
మైసూరు డివిజను.

గుంటూరుజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు

శ్రీ రొండా నారపరెడ్డి

తెనాలి, మార్చి 16:— గుంటూరుజిల్లా కాంగ్రెస్ కమిటీ నిన్న ఇక్కడ సమావేశమై శ్రీ రొండా నారపరెడ్డి (ఒంగోలు) ని అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నది.

సమావేశానికి శ్రీ ఎం. పి. నర్సారెడ్డి అధ్యక్షత వహించారు.

మాజీ అధ్యక్షుడు శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణ శ్రీ నారపరెడ్డి పేరును ప్రతిపాదించగా, జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ కాసు వెంగళరెడ్డి బలపరిచారు.

తెనాలి తాలూకా కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ రావిపల్లి కోటేశ్వరరావు మృతికి సమావేశం సంతాపం ప్రకటించింది. (మ. వి.)

సభలు-సమావేశాలు

ది 17—3—64 మంగళవారం అవతార్ మెహర్‌బాబా 70 వ దివోత్సవం (ఆఖరిరోజు) శ్రీ పట్టపు రామారావు గృహం, భారతీనివాస్ గాంధీనగరం, విజయవాడ—3 నందు సాయంకాలం గం 6—30 లకు జరుగును. శ్రీ పసుమర్తి రామారావు ఉపన్యసించెదరు. మధ్యాహ్నము గం. 12 లకు శ్రీ కన్యకాపరమేశ్వరీ అన్నసత్రములో పేదలకు అన్నదానము జరుగును.

శ్రీ క్రోధినామ సంవత్సర

ఆధికచైత్ర శుద్ధ దవితి

1964 మార్చి 17, మంగళవారం

శుద్ధ ప్రవితి రా. 1—15 వరకు
అశ్విని ప. 10—40 వరకు
వర్జ్యం: ఉ 6—53 నుండి 8—24
రా.7—36 నుంచి 9—10 వరకు

మొదటి పాఠం

కాలం అనంతం. అందుచేత, తొందరపడవలసిన అవసరం ఈశ్వరునికి లేదు. తన లక్ష్యం గురించి, తన విజయం గురించి, ఎట్టి సంశయమూ లేనివా డాయన. అందుచేతనే, తన కృతిని నిర్దుష్టంగా రూపొందించుకోడానికి ముందు ఎన్నిసార్లయినా విచ్ఛిన్నం చేయగలడు. క్షమయే మనం నేర్చుకోవలసిన మొదటి పాఠం. అంటే ఆది తామసులకుండే అలసత్వం కాదు. శక్తిసంభరితమైన ప్రశాంతి.— శ్రీ అరవింద.

ఆంధ్రప్రభ

1964 మార్చి 17, మంగళవారం

ముఖ్యమంత్రి దీక్ష

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు ఉగాదినాడు ఆకాశవాణి ద్వారా ప్రజకు సందేశమిస్తూ, తమ పరిపాలన ఆశ్రిత పక్షపాతానికి తావీయక నిష్పాక్షికంగా, న్యాయదృష్టితో కొనసాగగలదని ప్రత్యేకించి హామీ ఇచ్చారు. ఉగాది శుభావసరాన ప్రజా నమ్మకంలో అయన గైకొన్న ప్రత్యేకదీక్షగా దీనిని మనం పరిగణించవచ్చు.

న్యాయం పాటిస్తాననీ, నిష్పాక్షికంగా వ్యవహరిస్తాననీ పరిపాటిగా అనడం వేరు, దానికొక ప్రత్యేక ప్రాముఖ్యమిచ్చి, ప్రత్యేక సన్నివేశంలో దానిని ఊది పలకడం వేరు. ముఖ్యమంత్రి ప్రసంగంలో ఈ ప్రత్యేకత గోచరిస్తున్నందువల్లనే దీని కొక విశేష్యం చేకూరిందని చెప్పవచ్చు. తమ ఆశయాను గుణంగా నిడచుకోడంలో ముఖ్యమంత్రి కృతార్థులై, ప్రతికూల నుండి సైతం ప్రశంసల నందుకొనే రీతిగా వ్యవహరించ గలుగునుగాక యని ఆశిస్తున్నాము.

రాష్ట్రంలో అమలు జరుగుతున్న ప్రణాళికలు ప్రజానీకానికి ఎంతవరకు ఉపయోగపడుతున్నాయి, అనే జిజ్ఞాస ముఖ్యమంత్రిలో బయలుదేరడం శుభసూచకం. ఈ విషయమై విచారణచేసి మదింపుకట్టడానికి ఒక సంఘాన్ని తాము నియమించబోతున్నట్టు ఆయన చెప్పారు. ప్రణాళికల అమలులో కానవచ్చే లోపాలను సరిదిద్ది ప్రజలకు వాటి పూర్తి ఫలితాలను అందివ్వడానికి ఈ కృషి ఎంతైనా తోడ్పడవచ్చు.

ఫలితాలను ఎప్పటికప్పుడు పరిచూచుకోకుండా ప్రణాళికలు ఊరక కొనసాగించుకుంటూ పోయినందువల ఏమీ ప్రయోజనముండదు. ఎంతో దుబారా అయిపోయిందనిగాని, పనులు చురుకుగా కొనసాగడం లేదనిగాని ఎప్పుడో కొన్నిఏండ్ల తిరువాత తెలుసుకొని విచారం వెలిబుచ్చితే ఏమి లాభం? కొన్ని సందర్భాలలో దుబారాలూ, అవిస్కాలు బహిరంగ రహస్యాలుగా సాగిపోతూవుంటాయి. నిక్కమైన పరిపాలనాదీక్ష వీటిని అరికట్ట డానికి ప్రత్యేక శ్రద్ధ వహించడం అత్యంతావశ్యకం.

రాష్ట్ర పునర్నిర్మాణ ప్రయత్నంలో ఎలవరాలవారూ నిర్మాణాత్మకంగా సహకరించి తమకు చేయూతనివ్వాలని శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు అరించారు. ఎల్లవర్గాలవారి కష్టనిష్ఠురాల నూ శ్రద్ధతో విచారించి వారికి వీలైనంతలో తోడ్పడే ఉందుకు ఆయన సర్వదా సంసిద్ధులై వుండడం ఇందుకు చాలా అవసరం. ఎదుటివారికి నచ్చజెప్పగల ఓపిక పాలిలో ప్రదర్శితమైనప్పుడే, వారు ఆశించిన సహకారం సులభసాధ్యమౌతుంది. అధికార దుర్వ్యవహర్త ప్రధానమైన తొందరపాటులు పనికిరావు

ఈ సందర్భంలో కేంద్ర మంత్రి శ్రీ లాల్‌బహదూరుశాస్త్రి అలహాబాదు యూనివర్సిటీ విద్యార్థుల సమావేశమందు మంత్రులను గురించి, ఉద్యోగులను గురించి చెప్పినమాటలు కూడా మననం చేయదగినవి. ప్రభుత్వాధినేతలు తమ విధానాలను అమలు జరిపించడంలో వినయంతో కూడిన దృఢవైఖరిని అవలంబించాలని ఆయన అన్నారు. అధికార పూర్వకమైన కార్యభారం పెరగడంతో పాటు వినయసంపత్తికూడా పెరిగినప్పుడే ప్రజాస్వామ్యం పత్పలితాల నిచ్చేదవుతుంది.

విధానాలను రూపొందించడం మంత్రుల బాధ్యత కాగా, వాటిని అమలుజరిపే బాధ్యత ఉద్యోగులదని చెప్తూ శ్రీ లాల్‌బహదూరుశాస్త్రి ఒక చక్కని సారాంశం నిరూపించారు. విధానాలను రూపొందించడంలో మంత్రుల కుండే హక్కును ఉద్యోగి భంగపరుపజాలరు. కాని, ఆ విధానాలను అమలు జరపడంలో ఉద్యోగుల కున్న హక్కును భంగపరచడానికి మాత్రం మంత్రులు సామాన్యంగా తయారవుతూవుంటారు. ఇది ఎంతమాత్రం మంచిది కాదనీ, అనవసరపు జోక్యాలు విరమించి మంత్రులు తమ విధానాల అమలు బాధ్యత ఉద్యోగులకు పూర్తిగా వదలి వెయ్యాలనీ ఆయన హెచ్చరిక.

ఉద్యోగుల బాధ్యతల్లో మంత్రులు జోక్యం కల్పించుకొనప్పుడు, ఉద్యోగులు బాధ్యతారహితంగా వ్యవహరిస్తారని భావించరాదు మంత్రులజోక్యం లేనప్పుడు వారి బాధ్యత మరింత పెరుగుతుంది. తాముచేసిన పనుల మంచి చెడల జవాబుదారీ వారిని మరింత జాగరూకతతో మెలగేటట్టు చేస్తుంది. పనులు చురుకుగా జరుగుతాయి. మనకు ముఖ్యంగా కావలసింది అదేకదా!

ప్రభుత్వ పరిపాలనలో ఇటీ సత్సంప్రదాయాలు విరివిగా అమలులోకి వచ్చినప్పుడేపిరాష్ట్రమైనా సత్వరాభ్యుదయం పొందుతుంది. శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు గైకొనే దీక్షలో ఇటువంటినయమానికి సైతం విశేష ప్రాధాన్యం ఉండగలదని ఆశిస్తున్నాము.

రాజాజీ కుమార్తెపై అత్యాచారం

రాజ్యసభలో ప్రస్తావన

న్యూఢిల్లీ, మార్చి 16:— శ్రీమాన్ సి. రాజగోపాలాచారి కుమార్తెపై ఇటీవల మద్రాసులో జరిగిన అత్యాచారాన్ని గురించి రాజ్యసభలో స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ దయాభాయ్ పటేల్ నేడు ప్రస్తావించారు. ఇలాంటి రాజకీయ ప్రేమేయంగల అత్యాచారాలవట్ల ప్రభుత్వం మౌనసాక్షి కూర్చోరాదని శ్రీ పటేల్ అన్నారు.

పంజాబ్ శాసనసభ్యుడు శ్రీ రామ్‌స్వరూప్ సింగ్‌పై జరిగిన అత్యాచారాన్ని ఈ సందర్భంలో ఆయన ప్రస్తావించి రాష్ట్రప్రభుత్వం శాంతిభద్రతలు నిర్వహించలేకపోతే కేంద్ర ప్రభుత్వానికికూడా పెద్దబాధ్యత వున్నదని అయన అన్నారు.

రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ శ్రీమతి వయొలెట్ ఆల్వా మాట్లాడుతూ, శ్రీ పటేల్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని అందుకు సంబంధించిన మంత్రిత్వశాఖ అభిప్రాయానికి పంపానని అన్నారు.

జర్నలిస్టులకు తాత్కాలిక సహాయం

వేతన నిర్ణయసంఘం పరిశీలించగలదని అశోక్ మెహతా ఆశాభావం

కాన్పూరు, మార్చి 16:— వర్కింగ్ జర్నలిస్టులకు, నాన్‌వర్కింగ్ జర్నలిస్టులకు ఏర్పాటుచేసిన వేతన నిర్ణయ సంఘంవారికి తాత్కాలికసహాయం ఇప్పించే విషయాన్ని సానుభూతితో ఆలోచించగలరని ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ అశోక్‌మెహతా నేడిక్కడ అన్నారు. ఉత్తరప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ కాన్పూరుశాఖ ఏర్పాటుచేసిన కొర్కొంటివోత్సవం సందర్భంగా మాట్లాడుతూ శ్రీ మెహతా పై విషయాన్ని చెప్పారు.

పత్రికా నిర్వహణలో గుత్త వ్యాపారం తొలగించాలని, ప్రెస్ కమిషన్ సిఫారసు చేసిన పద్ధతిలో ప్రెస్‌కౌన్సిల్ ఏర్పాటు చేయాలనీ, ప్రెస్‌ట్రస్ట్‌ఆఫ్ ఇండియాను పబ్లిక్ కార్పొరేషనుగా చేయాలనీ ఈ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.

శ్రీ అక్కినేనికి హైద్రాబాద్‌లో అఖండ సన్మానం

అమెరికా పర్యటనకు వెళుతున్న సందర్భంలో సముచితంగా వీడ్కోలు

హైదరాబాద్, మార్చి 16:— అమెరికాలో రెండునెలలపాటు పర్యటించడానికి నేడు బయలుదేరి వెళుతున్న ప్రముఖ సినీనటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావుకు వీడ్కోలు ఇవ్వడానికి నిన్నరాత్రి నిజాం కళాశాల గ్రౌండ్స్‌లో బ్రహ్మాండమైన బహిరంగసభ జరిగింది.

నాగేశ్వరరావు సన్మాన సమితి అధ్వర్యాన జరిగిన ఈ సభకు 50 వేలమంది పైగా ప్రజలు హాజరయ్యారు.

శాసనసభ నాయకుడు శ్రీ నీలం సంజీవరెడ్డి సభకు అధ్యక్షత వహించారు. శ్రీ అక్కినేని లోని విశిష్ట కళాకారుని సద్గుణాలను, మానవ సద్గుణాలను ఆయన ప్రశంసించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయానికి, ఇతర విద్యా సంస్థలకు విరాళాలిచ్చినఅధ్వాత శ్రీ అక్కినేనిని అమందరం గౌరవించ నారంభించామన్నారు.

ఆంధ్ర రాజధాని నగరంలో జరుగుతున్న ఈ బ్రహ్మాండమైన సభలు హైదరాబాద్‌లో ఆంధ్రత్వాన్ని ప్రవర్ధమంగా వెల్లివిరియ చేస్తున్నాయని, వేదికపై నుంచి తామందరూ తెలుగుతో మాట్లాడ గలుగుతున్నందుకు ఎంతో సంతోషంగా వుందని శ్రీ సంజీవరెడ్డి తమ ఆనందానుభూతిని వ్యక్తం చేశారు.

ఆహ్వాన సంఘం అధ్యక్షులు, ముఖ్యమంత్రి అయిన శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి స్వాగతమిస్తూ శ్రీ అక్కినేనిని అమెరికా ప్రభుత్వం ఆహ్వానించడం, రాష్ట్రానికి, దేశానికి కూడా ఎంతో గౌరవప్రదమైనదని, విద్యార్థులు ఈ ఉత్సవాన్ని ఇంత భారీ ఎత్తున నిర్వహించినందుకు తనకెంతో సంతోషంగా వుందని, ఏ ఉద్యమమైనా విజయవంతం కావాలంటే అందుకు విద్యార్థుల చేయూత ఎంతో అవసరమని అభిభాషించారు.

కుమారి గీతా చంద్రవశాలి సన్మాన పత్రం సమర్పించారు. డాక్టర్ జకీర్ హుస్సేన్, శ్రీ డి. సంజీవయ్య, జనరల్ యస్. యం. శ్రీ నగేష్, శ్రీ వి. వి. గిరి ప్రభృతులు పంపిన శుభ సందేశాలను శ్రీ పి. సాంబశివరావు చదివారు.

శ్రీ నాగేశ్వరరావును వంద సాంస్కృతిక సంఘాల ప్రతినిధులు పూలదండలతో ముంచెత్తారు. ఆయన సతి శ్రీమతి అన్నపూర్ణ కూడా హాజరయ్యారు.

హైదరాబాద్‌లోని అమెరికా సాంస్కృతిక కేంద్రం ప్రజా వ్యవహారాల అధికారి శ్రీ డొనాల్డ్ మేడిన్ మాట్లాడుతూ శ్రీ నాగేశ్వరరావు అమెరికా పర్యటన ఈ ఇరుదేశాల సంబంధ బాంధవ్యాలను మరింత సన్నిహితం చేయగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

పద్మశ్రీ స్థానం నరసింహారావు, ఉస్మానియా విద్యార్థి సంఘాధ్యక్షుడు శ్రీ జయపాల్‌రెడ్డి, శ్రీ కె. జగ్గయ్య, శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు, శ్రీమతి సావిత్రి గణేశన్, శ్రీమతి సూర్యకాంతం, మాట్లాడుతూ శ్రీ నాగేశ్వరరావులో వున్న విశిష్ట కళాకారుని సద్గుణాలను ప్రస్తుతించారు.

తనకు జరిగిన ఈ ఘన సన్మానానికి శ్రీ నాగేశ్వరరావు సమాధానమిస్తూ పెద్దల ఆశీర్వాదాల వల్లనే ఈనాడు తానింత వాడిని కాగలిగానని, వారి ఆశయాల మేరకు ఇంకా పైకి రావడానికి కృషి చేయగలనని, వారు చూపే ప్రేమాదరాలను నిలుపుకోగలనని అన్నారు.

సినీ నటి శ్రీమతి రాజసులోచన ఆకర్షణీయమైన నృత్యాలతో ఉత్సవం ముగిసింది.

ప్రారంభంలో శ్రీ నాగేశ్వరరావును, ఇతర సినీనటులను రెసిడెన్సీనుంచి బహిరంగసభ జరిగే చోటువరకు బ్రహ్మాండమైన వూరేగింపుతో తీసుకువచ్చారు.

కోల్-గ్యాసు ఉత్పాదన కేంద్రానికి ప్రారంభోత్సవం

విద్యామంత్రి శ్రీ ఛాగ్లాచే

ధన్‌బాద్, మార్చి 16:— ఇక్కడికి సమీపంలో నున్న జీల్గోరాలో కేంద్ర ఇంధనాల పరిశోధన సంస్థలో ప్రప్రథమ కోల్—గ్యాసు ఉత్పాదన కేంద్రానికి నిన్న కేంద్ర విద్యామంత్రి శ్రీ ఛాగ్లా లాంఛనప్రాయంగా ప్రారంభోత్సవం జరిపారు.

ఈ ప్లాంటు విలువ 35 లక్షల రూపాయలు. దీనిని పశ్చిమ జర్మనీనుంచి తెప్పించారు. టి. సి. ఎం. సహాయ పథకాన్ని అనుసరించి అమెరికా ప్రభుత్వం ఈ సొమ్మును ఇచ్చింది. ఈ కేంద్రం బొగ్గు నుంచి కోల్ నుంచి పట్టణాలలో ఉపయోగించే 'గ్యాస్' ను ఉత్పత్తి చేస్తుంది. ఇక్కడ కృత్రిమగ్యాస్ కూడా ఉత్పత్తి కాగలదు.

నాసిరకం బొగ్గు నిల్వలు దేశంలో చాలాచోట్ల వున్నాయి. వాటినిగ్యాస్‌గాతయారుచేయడం ఎంతో ఉపయోగకరం కాగలదు. దేశంలో వంటచెరకు పరిస్థితిని మెరుగుపర్చడమేగాక నాసిరకంబొగ్గు నుంచి ఉత్పత్తి అయే కృత్రిమ 'గ్యాస్' కృత్రిమ ఎరువులు, నూనెలు, రసాయనిక ద్రవ్యాలు ఉత్పత్తి పెరగడానికి ఎంతో తోడ్పడుతుంది.

ఈసభకు కేంద్ర ప్రభుత్వ భారీ ఇంజనీరింగ్ శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు.

శ్రీ ఛాగ్లా ఒక మీటను నొక్కడం ద్వారా ప్లాంటుకు ప్రారంభోత్సవం చేశారు.

అమెరికా రాయబారి కార్యాలయం, పరిశ్రమల విభాగం ఉద్యోగి శ్రీ జాన్ మెక్‌మాంచి లాంఛనప్రాయంగా ఈ ప్లాంటును అందజేశారు.

మహబూబ్‌నగర్, మార్చి 16:— మహబూబ్‌నగర్ జిల్లాలో తక్కావి బకాయిలు, రెవిన్యూ బకాయిలు రు. 14,72,032, రు. 4,09,274 మేరకు ప్రత్యేకంగా అమలుజరిపిన వసూళ్ల కార్యక్రమంలో వసూలు చేసినట్లు జిల్లాకలెక్టరు, శ్రీ జి. దస్తగిర్ కురేషీ ఇటీవల జరిగిన రెవిన్యూ అధికారుల సమావేశంలో ప్రకటించారు.

అస్సాంలో కేంద్ర మంత్రి శ్రీ నందా

రాష్ట్రంలో శరణార్థుల పరిస్థితి పరిశీలన

గౌహతి, మార్చి 16 :— కేంద్ర హోం మంత్రి శ్రీ గుల్జారీలాల్‌నందా ఢిల్లీనుంచి విమానంలో ఇక్కడికి నిన్న వచ్చారు. అయిదు రోజులపాటు రాష్ట్రంలో ఉంటారు.

కేంద్ర హోంశాఖ కార్యదర్శి, కేంద్ర పునరావాస వ్యవహారాల శాఖ ప్రతినిధి, భారత్ సేవక్ సమాజ్ సంయుక్త కార్యదర్శి శ్రీ చక్రధారి అగర్వాల్ కూడా కేంద్ర హోంమంత్రి వెంట వచ్చారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చాలిహా, ఇతర మంత్రులు, ఉద్యోగులు విమానాశ్రయం వద్ద కేంద్ర మంత్రికి స్వాగతం చెప్పారు.

హోం మంత్రి పదవిని స్వీకరించిన పిమ్మట శ్రీ నందా అస్సాంకు రావడం ఇదే మొదలు.

వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులను, సరిహద్దు సమీపంలోగల శరణార్థుల శిబిరాలను శ్రీ నందా సందర్శిస్తారు.

రాష్ట్ర గవర్నరులతోను, ముఖ్యమంత్రితోను, ఇతర మంత్రులతోను, సీనియర్ ఉద్యోగులతోను షిల్లాంగ్‌లో మార్చి 18 వ తేదీన శ్రీ నందా సంభాషణలు జరుపుతారు.

రాష్ట్రంలో సరిహద్దు గస్తీ స్థావరాలను కొన్నిటిని తనిఖీచేసిన పిమ్మట శ్రీ నందా మార్చి 21 వ ఢిల్లీకి తిరిగి వస్తారు.

అస్సాం ప్రదేశ్ కాంగ్రెస్ ప్రతినిధివర్గానికి హామీ

అస్సాంలోకి పాకిస్తానీయులు చాటుమాటుగా రావడాన్ని శాశ్వతంగా నిరోధించడానికి తగు చర్యలు తీసుకోబడతాయని కేంద్ర హోంమంత్రి శ్రీ నందా నిన్న ఇక్కడ అస్సాం ప్రదేశ్ కాంగ్రెస్ ప్రతినిధివర్గానికి హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది.

దొంగతనంగా అస్సాంలోకి వచ్చిన పాకిస్తానీయులను తిరిగి పంపించే పద్ధతిని గురించి కూడా పరిశీలింపబడుతుందని కేంద్ర మంత్రి హామీ ఇచ్చినట్లు ప్రతినిధివర్గ సభ్యు డొకరు పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

ఈ ప్రతినిధివర్గానికి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ శరత్‌చంద్ర సిన్హా నాయకత్వం వహించారు. కేంద్ర మంత్రికి ప్రతినిధివర్గం ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పించింది. దొంగతనంగా ప్రవేశించిన పాకిస్తానీయులను 1965 మార్చి 31 వ తేదీలోపల పంపివేయడానికి ఒక తేదీ నిర్ణయించాలని విజ్ఞాపన పత్రంలో సూచింపబడినది.

జిల్లా కాంగ్రెస్ కమిటి తాత్కాలిక అధ్యక్షుడు

శ్రీ ఎన్. చంద్రశేఖరరెడ్డి

నెల్లూరు, మార్చి 16:— జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ ఎన్. చంద్రశేఖరరెడ్డి, నెల్లూరు జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడుగా తాత్కాలికంగా ఎన్నుకోబడ్డారు.

నెల్లూరు జిల్లా కాంగ్రెసు కమిటీ, జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ పెనుబోలు సుబ్బయ్య అధ్యక్షతన నిన్న సమావేశమై ఈ ఎన్నిక నిర్వహించింది.

కార్యవర్గానికి ఈ క్రింది సభ్యులు ఎన్నికయారు: ఉపాధ్యక్షులు: శ్రీ పసుపులేటి సిద్దయ్య నాయుడు (ఎం. ఎల్. ఏ.) శ్రీ బి. వి. నరసింహులు నాయుడు, ప్రధాన కార్యదర్శి శ్రీ పులి వెంకటరెడ్డి; కార్యదర్శులు: శ్రీ ఎల్. వి. కృష్ణారెడ్డి (యువజనకాంగ్రెసుసంఘాలు) శ్రీ లవిసెట్టి వెంకటకృష్ణయ్య.

నూతన అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖరరెడ్డి, కమిటీల ఇతర సభ్యులను 'నామినేట్' చేసే అధికారం యివ్వాలని సమావేశం తీర్మానించింది.

నెల్లూరు జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శ్రీ ఆనం సంజీవరెడ్డి మాట్లాడుతూ పల్లికి పరుస్తున్నప్పుడు శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిలో జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షుని ఎన్నికవిషయమై సంప్రతించిన మీదట శ్రీ చంద్రశేఖరరెడ్డిని తాత్కాలికంగా అధ్యక్షపదవికి ఎన్నుకోవడం జరిగిందన్నారు కొన్ని అడ్‌హాక్ ఏర్పాట్లు చేయవలసివచ్చిందన్నారు.

శ్రీ పెనుబోలు సుబ్బయ్యచెట్టి కొత్త కార్యవర్గాన్ని అభినందిస్తూ మాజీ కార్యవర్గం సేవలను కొనియాడారు.

శ్రీయుతులు చంద్రశేఖరరెడ్డి, ఎల్. వి. కృష్ణారెడ్డి, లవిసెట్టి వెంకట కృష్ణయ్య, తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సభ్యులకు కృతజ్ఞత తెలియజేశారు.

శ్రీ ఆనం సంజీవరెడ్డి నెలకొల్పిన ఉన్నత ప్రమాణాలను నిలుపుకోన వలసిందిగా సభ్యులకు వారు విజ్ఞప్తి చేశారు.

నెల్లూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షపదవి నిర్వహించిన వారిలో ఒకరైన శ్రీ వనమాన్ పల్లి హనుమంతరావు మృతికి కాంగ్రెస్ కమిటీ సంతాపం ప్రకటించింది.

నెల్లూరు జిల్లా కాంగ్రెసు కమిటీ భవన నిర్మాణం త్వరలో పూర్తి చేయడానికి ప్రజల నుంచి విరాళాలు సేకరించవలసిందని శ్రీ ఆనం సంజీవరెడ్డి విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్, మార్చి 16:— మహబూబ్‌నగర్ పంచాయితీసమితికిచెందిన స్థాయిసంఘం (1) ఋణాలక్రిందా, నర్సరీక్రింద గత సంవత్సరం 44 వేల రూపాయలు మంజూరుచేసింది. వస్తున్నారు.

నాగవిద్రోహులకు పాక్ సహాయంపట్ల భారత ప్రభుత్వం వైఖరి

సమితిలో చర్చకుతేవడం ఇండియా అభిమతంకాదని శ్రీ నెహ్రూ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మార్చి 16. — నాగ విద్రోహులకు పాకిస్తాన్ అనేకవిధాల సహాయం చేస్తున్నదనే విషయాన్ని భద్రతాసంఘంలో చర్చకు తేవడం ఇండియా అభిమతం కాదని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో స్పష్టం చేశారు.

నాగ విద్రోహులకు పాకిస్తాన్ తోడ్పడడాన్ని గురించి భారతప్రభుత్వం భద్రతాసంఘంలో పిర్యాదుచేయాలని శ్రీ హేంబారువా సూచించగా ప్రధాని నెహ్రూ ఆ సూచనను తిరస్కరించారు. ఇలాంటి విషయాలలో ఇండియాకు లోగడ భద్రతాసంఘంలో కలిగిన అనుభవాలు అంత సంతోషదాయకంగా లేవని ఆయన అన్నారు.

అంతకుముందు శ్రీ యశపాల్‌సింగ్, మరో ఏడుగురు సభ్యులు, గత ఫిబ్రవరి 26 వ 600 మంది నాగవిద్రోహులు సరిహద్దుదాటి బర్మాలోనికి వెళ్లారన్నవార్తపై ఒక 'కాల్ అటెన్షన్ నోటీసు' ఇవ్వగా అందుకు విదేశవ్యవహారాల స్టేట్ మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ సమాధానమిస్తూ ప్రభుత్వానికి అందిన ఒక వార్తను బట్టి, గత సంవత్సరం డిసెంబరు నెలలో తూర్పు పాకిస్తాన్ నుండి తప్పించుకుని పోయిన నాగవిద్రోహుల ముఠా, తిరుగు ప్రయాణం చేస్తూ బర్మా చేరుకున్నట్లు తెలియవచ్చినదని అన్నారు.

ఈ ముఠాలో 560 మంది నాగవిద్రోహులున్నారని, పిరివద్ద రైఫిళ్లు, చిన్నతరహా మరతుపాకులు కలవని, మందుగుండు సామగ్రులు, పేలుడు పదార్థాలుకూడా వీరు వెంట తీసుకుని వెడుతున్నారని ఆమె తెలియజేశారు. వీరివద్ద భారత ద్రవ్యమేకాక, బర్మీయులనుండి కూడా పొందిన ధనం పుష్కలంగా ఉన్నట్లు తెలియవచ్చిందని ఆమె అన్నారు.

సభ్యుల 'కాల్ అటెన్షన్' నోటీసుకు ఇచ్చిన సమాధానంలో శ్రీమతి మీనన్, 600 మంది సాయుధులైన నాగవిద్రోహుల ముఠాతూర్పు పాకిస్తాన్‌నుండి బర్మామీదుగా భారత భూభాగంపైపుకు తిరిగివెడుతున్నట్లు ఒక వార్త వచ్చినప్పటికీ ఆనిమాచారం ఇంకా ధ్రువపడలేదని వివరించారు.

ఈ సమాచారం విషయం మన పరిసర ప్రభుత్వ సైన్యాలకు తెలుసుననీ, వారు చాల మెలకువతోనే ఉన్నారని అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటున్నారని శ్రీమతి మీనన్ సభ్యులకు హామీ ఇచ్చారు.

శ్రీ యశపాల్‌సింగ్ అడిగిన ఒక అనుబంధ ప్రశ్నకు జవాబిస్తూ ప్రధాని నెహ్రూ, నాగవిద్రోహులవిషయంలో అవసరమైన జాగ్రత్తలు తీసుకోడం జరుగుతున్నదని అంటూ నాగ పర్వత ప్రాంతంయొక్క ప్రత్యేక అననుకూల స్వభావంవల్ల నాగవిద్రోహుల ముఠాలు సరిహద్దు దాటివెళ్లడాన్ని నిరోధించడం ఎల్లవేళలా సాధ్యంకావడంలేదని తెలియజేశారు.

నాగవిద్రోహ నాయకుడు ఫిజో్ సంభాషణలు జరపడానికి భారతప్రభుత్వం సుముఖతను వెల్లడిస్తూ రావడంవలన, ఇట్టి వైఖరినిబట్టి భారతప్రభుత్వం తమపట్ల కొంత బలహీనతతున్నట్లు భావించుకుని నాగవిద్రోహులు తమ విద్రోహ చర్యలను మరింత ఉధృతంచేయడం జరుగుతున్నదా అని శ్రీ హెచ్. వి. కామత్ ప్రశ్నించారు.

అందుకు ప్రధాని నెహ్రూ సమాధానం చెపుతూ, సంభాషణలకై ఫిజోను ఆహ్వానించినది నాగభూమి ముఖ్యమంత్రి అని అంతేకాని భారత ప్రభుత్వం కాదని అన్నారు. ఏమైనప్పటికీ సంభాషణలకై సూచించబడిన షరతులు తనకు సమ్మతంగా లేనందున ఫిజో, ఇండియాకు రావడంలేదని శ్రీ నెహ్రూ తెలియజేశారు.

గోవాను మరొకరాష్ట్రంలో విలీనంచేసే సమస్య

మరికొన్ని సంవత్సరాలుపోవాలని శ్రీ నెహ్రూ పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, మార్చి 16:— గోవాను ఏరాష్ట్రంలోనైనా విలీనం చేసేవిషయమై యోచించడానికి మరికొన్ని సంవత్సరాలుఆగడం మంచిదని ప్రధాని నెహ్రూ నేడిక్కడ పునరుద్ఘాటించారు.

నేడు లోకసభలో శ్రీ హెచ్. సి. మాథుర్, తదితరులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ శ్రీ నెహ్రూ, విలీనం విషయమై న మనమిప్పుడు ఆలోచించడం మొదలుపెట్టినట్లయితే దానివలన అనేక చిక్కులు ఉత్పన్నం కాగలవని, గోవా ప్రజల దృష్టి తాము సాగిస్తున్న నిర్మాణాత్మకమైన కృషినుంచి మరొకవైపుకు మరలగలదని అన్నారు.

గోవా విలీనం విషయం ఆలోచించే తరుణం ఇది కాదని ఆయన చెప్పారు.

విలీనానికి అనుకూలం ప్రజలు తీర్పుఇచ్చారని శ్రీ మాథుర్ చేస్తున్న వాదనను గురించి ప్రస్తావిస్తూ శ్రీ నెహ్రూ, గోవాలో దాదాపు సగం మంది జనాభాకు ప్రాతినిధ్యంవహిస్తున్న ఒక బలమైన పక్షం, గోవా విలీనానికి వ్యతిరేకత తెలిపినదని వివరించారు. ఏమైనప్పటికీ ఈ విషయం యోచించడానికి మరికొన్ని సంవత్సరాలు గడవవలెనని ఆయన అన్నారు.

గోవాప్రజలకు ప్రభుత్వం చేసిన వాగ్దానాల మాట ఏమిటని శ్రీ మాథుర్ ప్రశ్నించగా, విదేశవ్యవహారాల స్టేట్‌మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ సమాధానం ఇస్తూ, గోవా మరొకరాష్ట్రంలో విలీనం కావడానికి అక్కడ అధికసంఖ్యాకులైన ప్రజలు సుముఖంగా లేరని స్పష్టపరిచారు.

గోవా విలీనం విషయమై యోచించడానికి సుమారు ఇంకా ఎన్ని సంవత్సరాలు వేచిఉండాలని డాక్టర్ ఎల్. ఎం. సింఘ్వి (ఇండి) ప్రశ్నించగా అందుకు ప్రధాని నెహ్రూ సమాధానం ఇస్తూ అందుకు 5 మొదలు 10 సంవత్సరాలు గడవవచ్చునని తెలియజేశారు.

జమ్మూ, మార్చి 16—జమ్మూలోని రాహోపుర్ ప్రాంతానికి చెందిన సరిహద్దు గ్రామాలలో ఈ నెల 5 నుంచి 10 వరకూ పాకిస్తాన్ జరిపిన కాల్పులమూలంగా ఖాళీచేసిన నాలుగు వేలమంది ప్రజలు తమ తమ ఇండ్లకు తిరిగి వస్తున్నారు.

పెకింగను ఫ్రాన్స్ గుర్తించడం వివేకవంతం కాదు

అమెరికా ప్రెసిడెంట్ జాన్సన్ వ్యాఖ్య

వాషింగ్టన్, మార్చి 16 :— కమ్యూనిస్టు చైనాను ఫ్రాన్స్ గుర్తించడం స్వేచ్ఛా ప్రపంచానికి, ఫ్రాన్స్‌కు వివేకవంతమైంది కాదని అమెరికా భావిస్తున్నట్లు ప్రెసిడెంటు జాన్సన్ ఇక్కడ ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో అన్నారు.

గంటసేపు జరిగిన ఈ టెలివిజన్ ఇంటర్వ్యూలో ఆయన పాల్గొంటూ విదేశాంగ విధానాల విషయంలో ప్రెసిడెంటు డిగోల్ ఇప్పటికన్నా ఇంకా ఎక్కువగా అమెరికాతో ఒప్పందానికి రావాలని కాంక్షిస్తున్నానన్నారు.

పెకింగ్ ప్రభుత్వాన్ని ఫ్రాన్స్ గుర్తించడాన్ని ప్రెసిడెంట్ జాన్సన్ ప్రస్తావించి "ఫ్రాన్స్‌కుగాని, ఇతరులకుగాని, స్వేచ్ఛా ప్రపంచానికిగాని ఇదంతా వివేకవంతమైన చర్యనిగా మేము భావించడంలేదు" అన్నారు.

"కాని అది ఫ్రాన్స్ విదేశాంగ విధానం. ఆ విషయం మాకు సంబంధించింది కాదు. ఆయన తన విజ్ఞతతో ఆ విధానాన్ని అనుసరించ నిర్ణయించారు. అది ఆయన నిర్ణయించుకోవలసిన విషయమే!' అని ప్రెసిడెంట్ జాన్సన్ అన్నారు.

కమ్యూనిస్టు చైనాను ఫ్రాన్స్ గుర్తించడంవల్ల మిత్రరాజ్య సమితిలోకి చైనా ప్రవేశించే అవకాశాలేమైనా పెంపొందాయా అని ప్రశ్నించగా శ్రీ జాన్సన్ ఇలా అన్నారు —

"చైనాకు సభ్యత్వం ఇచ్చే విషయంలో ఫ్రాన్స్ తన ఓటు వేస్తుందని మేమనుకోవడం లేదు. వారలా చేస్తారని నాకు నమ్మకంలేదు.

అఖిలభారత నృత్యోత్సవాలు

కూచిపూడినాట్యంపై గోష్ఠి

హైదరాబాద్, మార్చి 16:— అఖిలభారత నృత్యోత్సవాల సందర్భంగా ఇక్కడ జరుగుతున్న గోష్ఠి కార్యక్రమాలు నిన్న ఉదయం ప్రారంభం అయాయి. శ్రీ వేదాంతం రాఘవయ్య అధ్యక్షత వహించారు. శ్రీ బందా కనకలింగేశ్వరరావు 'కూచిపూడి నృత్యనాటకం' అనే విషయంపై వ్యాసం చదివారు. శ్రీ ప్రహ్లాదశర్మ 'పదాభినయం' ప్రదర్శన జరిపారు.

శ్రీ ధీరేంద్ర పట్నాయక్ ఒడిస్సీ నృత్యంపైనా, శ్రీమతి దమయంతి జోషి 'కథక్ నృత్యం'పైనా వ్యాసం చదివి ప్రదర్శనద్వారా వివరించారు. శ్రీ శంభు మహరాజ కథక్ నృత్యరీతులు వివరించారు. 8 సంవత్సరాలు వయస్సుగల కిషన్‌మహరాజ్ ప్రదర్శన జరిపారు.

అధ్యక్షుడు కూచిపూడి నాట్యంపై ప్రసంగించారు. శ్రీ బందా కనకలింగేశ్వరరావుచేస్తున్న కృషిని ప్రశంసించారు.

శ్రీమతి దమయంతి జోషి కథక్‌నృత్యం ప్రదర్శించారు. తర్వాత జవేరీ సోదరీమణులు మణిపురి నృత్యం ప్రదర్శించారు.

విద్యాశాఖబడ్జెట్ తగ్గింపు తిరిగి భర్తీచేసే సమస్య

హైదరాబాద్, మార్చి 16:— ఆర్థికశాఖ పరిస్థితి కారణంగా విద్యాశాఖకు కేటాయించిన మొత్తాల తగ్గింపును తిరిగి భర్తీ చేసే విషయాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తుందని ప్రణాళికలు, పంచాయతీ రాజ్య శాఖల మంత్రి డాక్టర్ యం. చెన్నారెడ్డి ఇటీవల తెలిపారు.

నిజామాబాద్ జిల్లాలో మొర్తాడ్‌వద్ద నిజామాబాద్ జిల్లా విద్యావిషయక సభను గతగురువారం నాడు ఆయన ప్రారంభిస్తూ విద్యాశాఖబడ్జెటు కోతవిషయం గురించి ఉపాధ్యాయసంఘాలు, శాసనమండలిలో వారి ప్రతినిధులు ఆందోళన జరిపినందున, ప్రజాభిప్రాయంకూడా ఇందుకు అనుకూలంగా వున్నందున ఈ సమస్యను ప్రభుత్వము తిరిగి పరిశీలిస్తున్నదని అన్నారు.

ఉపాధ్యాయులు తమ స్థితిగతులను పెంపొందించుకునేందుకు జరిపే ఆందోళనకు తాను వ్యతిరేకిని కానని అయితే ఆందోళన ఒక్కటే ఉపాధ్యాయసంఘాల ఆశయం కారాదని అయన ఉద్ఘాటించారు.

ఉపాధ్యాయసంఘం నిర్మాణాత్మకమైన సూచనలు చేసినట్లయితే జిల్లా పరిషత్తుల స్థాయిలో సిబ్బంది వ్యవహారాల పరిశీలక మండలి ఏర్పాటుచేసే ప్రతిపాదనను ప్రభుత్వం సానుభూతితో పరిశీలించగలదని ఆయన హామీ ఇచ్చారు.

రెండు రోజులు జరిగిన ఈ సభకు శాసనమండలి సభ్యుడు శ్రీ వి. పి. రాఘవాచారి అధ్యక్షత వహిస్తూ ఉపాధ్యాయులు పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించుకోవాలని అన్నారు.

నిజామాబాద్ జిల్లాశాఖ అధ్యక్షుడు శ్రీ రామచంద్రసింగ్ పిల్లలలో సద్గుణాలను పెంపొందించడంలో ఉపాధ్యాయులకు ఎంతో పాత్రవున్నదని, ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆదర్శప్రాయంగా వుండాలని అన్నారు. శ్రీయుతులు రామచంద్రారెడ్డి, కె. శ్రీనివాస, యస్. నారాయణ, శ్రీ చంద్రశేఖర్‌రెడ్డి కూడా ప్రసంగించారు. శ్రీ బి. మోహన్‌రెడ్డి సభికులకు స్వాగతమిచ్చారు. రెండవరోజుసభకు జిల్లాఅంతటినుంచి 350 మంది ప్రతినిధులు వచ్చారు. కరువుభత్యాన్ని 10 రూపాయలవరకు పెంచాలని తీర్మానించారు.

శ్రీ సుబ్రహ్మణ్యశర్మ నివేదిక సమర్పించారు. జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ సి. హెచ్. హనుమంతరెడ్డి వీడ్కోలు ప్రసంగం చేశారు.

ఈ సందర్భంలో జిల్లా కౌన్సిల్ సమావేశమై అధ్యక్షుడుగా శ్రీ జె. కొండలరావును, ఉపాధ్యక్షులను శ్రీయుతులు జి. యన్. దేశికాచారి, శ్రీ బలరామశాస్త్రి, కార్యదర్శిగా శ్రీ యన్. లక్ష్మీపతి, సంయుక్త కార్యదర్శులుగా శ్రీసుబ్రహ్మణ్యశర్మ, శ్రీశైలయ్య, కోశాధికారిగా శ్రీ బి. యం. దేవయ్య, ప్రజా సంబంధాల అధికారిగా శ్రీ ఆర్. రాఘవాచారిని ఎన్నుకున్నారు.

రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కె. వి. యోగేంద్ర మూర్తి 20 వ తేదీన విరసన దినం జరుపవలసిందిగా కోరారు.

కార్యదర్శి శ్రీ రాజారెడ్డి వందన సమర్పణ చేశారు.

పునర్వ్యవస్థీకరించిన పంచాయతీల ఎన్నికలు

ప్రస్తుత కార్యక్రమంలోనే జరగాలని సూచన

విశాఖపట్నం, మార్చి 16:— పంచాయతీ ఎన్నికలను గూర్చి మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి అసెంబ్లీలో చేసిన ప్రకటనపట్ల స్థానిక కాంగ్రెసు వర్గాలు హర్షం వెలిబుచ్చాయి. అయితే 1964 జనవరి 18 నాటికిచెందిన పంచాయతీలకు మాత్రమే ఈ ఎన్నికలు పరిమితమవడం సబబుకాదని వారు భావిస్తున్నారు.

పెందుర్తి మండల కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ పి. అప్పలనరసింహం యిక్కడ ప్రసంగిస్తూ జనవరి 18వ తేదీనుంచి ఈ మధ్యవరకు కొన్ని పంచాయతీలను, ఫ్రెష్ వ్యవస్థీకరించడం జరిగిందనీ, అటువంటి పంచాయతీ ఎన్నికలు జరగాలనీ, పునర్వ్యవస్థీకరించిన పంచాయతీల ఎన్నికలను నిలిపివేయాలని అన్నారు.

1964 జనవరి 18 వ తేదీ తరువాత పునర్వ్యవస్థీకరింపబడిన పంచాయతీల ఎన్నికలు ప్రస్తుత కార్యక్రమం క్రింద జరుగకపోతే, గ్రామీణ రాజకీయాలు కలుషితంకాగలవని, అప్పుడు కాంగ్రెసుకు లాభంచేకూరే బదులు నష్టం సంభవించగలదని ఆయన హెచ్చరించారు.

పాట్నాలో ఆంధ్రుల 'ఉగాది' వేడుకలు

పాట్నా, మార్చి 16:— నిన్న ఇక్కడి ఆంధ్రులు "ఉగాది" సంవత్సరాది పండుగను అభ్యంగనస్నానం చేసి, వేపపూత ఆరగించి ఆచారప్రకారం జరుపుకున్నారు.

పాట్నా ఆంధ్ర సాంస్కృతిక సంఘం పాట్నాలో తమ సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసింది. బీహార్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ వినోదానంద ఝా అత్యంత రమణీయంగా పుష్పాలంకృతమైన శ్రీ వేంకటేశ్వరునిచిత్రంముందు జ్యోతులను వెలిగించి ఈ కార్యక్రమాలకు ప్రారంభోత్సవం చేశారు.

కూచిపూడి 'ఉష'కు రూర్కెలాలో...

శ్రీ వేదాంతం సత్యనారాయణ సన్మానం

రూర్కెలా, మార్చి 14:— భారతప్రభుత్వ ఉక్కు కర్మాగార కేంద్రమైన రూర్కెలా నగరంలో, ప్రవాసాంధ్ర సమితి ఆధ్వర్యాన కూచిపూడి నాట్యమండలివారిచే యామధ్య "ఉషాపరిణయం" యక్షగానము ప్రదర్శింపబడింది. ఆంధ్రులు, ఆంధ్రేతరులు, కర్మాగారముఖ్యులు, పెక్కు విదేశీయులు గూడ ప్రదర్శనానికివచ్చారు.

ఆంధ్ర సంస్కృతి సంపదకు మచ్చుతునక అయిన కూచిపూడి నాట్యవిన్యాసాలకు ముఖ్యంగా రాష్ట్రపతిబహుమతి గ్రహీతలైన శ్రీ వేదాంతం సత్యనారాయణ శర్మ ఉషపాత్రధారణ చూచి ముగ్ధులయారు.

ఆంధ్రుల ఔన్నత్యమును సంస్కృతి వైభవమును, ప్రవాసాంధ్రతో చాటి, స్థానిక ఆంధ్ర సమితికి ఖ్యాతిదెచ్చిన కూచిపూడి నాట్యమండలినీ, దాని నిర్వాహకుడు శ్రీ చింతా కృష్ణమూర్తిని పలువురభినందించారు.

హైదరాబాద్ నగరం: ఫ్రెంచిరాయబారి ప్రశంస

హైదరాబాద్, మార్చి 16:— హైదరాబాద్ చాలా సుందరమైన నగరాలలో ఒకటని, ఇండియాలో ఫ్రెంచి రాయబారి జీన్‌పాల్ గార్నియర్ నిన్న ఇక్కడ అన్నారు.

ఫ్రెంచి కళాప్రదర్శనకు ప్రారంభోత్సవం చేస్తూ, ఎవరైనా ఫ్రెంచిదేశీయులు దక్కన్‌లో వున్నప్పుడు తమదేశంలో వున్నట్లుగానే భావిస్తారనీ తనకు ప్రెంచివరిత్ర, 1748 నాటి సంగతులు జ్ఞప్తికి వస్తున్నాయని ఆయన అన్నారు.

రెడ్‌క్రాస్ శతజయంతి

విశాఖపట్నం, మార్చి 14:— రెడ్‌క్రాస్ సంఘం జిల్లాశాఖ యిక్కడ సంస్థ శతజయంతి సందర్భంలో రెండు రోజులు వుత్సవాలు జరిపింది. వివిధ వస్తువులు చిత్రములతో ప్రదర్శనలు ఏర్పాటుచేయబడ్డాయి. ఈ ఉత్సవంలో జూనియర్‌శాఖ, యువకాయితర సాంఘిక సంస్థలు పాల్గొన్నాయి.

ఉత్సవాలకు కలెక్టరు శ్రీ కె. వి. విశ్వేశ్వర ప్రారంభోత్సవం చేశారు. శ్రీ కె. రఘురాజరావు (కోశాధికారి) స్వాగతం పలికారు. శ్రీ కంచర్ల శ్రీరామమూర్తి (యం. ఎల్. ఎ.) ప్రసంగించారు. శ్రీ బి. వి. శ్రీనివాసరావు కృతజ్ఞత చెప్పారు. (మ. వి.)

2 సంవత్సరాలు

ఆలస్యంగా చేరిన పోస్టు కార్డు

విజయవాడ, మార్చి 16 :— 1962 సంవత్సరం నవంబరు 20 వ తేదీని వ్రాసి ఆ తేదీన కైకలూరుజిల్లాలోని బ్రహ్మవరం పోస్టు ఆఫీసుపోస్టుచేయబడిన ఒక కార్డు ఈనెల 13వ తేదీన బకింగ్‌హామ్‌పేటలోని చిరునామాదారుకు చేరింది.

పైగా ఈ కార్డుమీద 1962 నవంబరు, 23 తేదీ బకింగ్‌హామ్‌పేట ముద్రకూడా వున్నది. ఈనెల 13 వ తేదీన ఈ కార్డును డెలివరీ చేసేటప్పుడు చిరునామాదారువద్ద రెండు పైసాలు అపరాధశుల్కం కూడా వసూలుచేశారు.

ఇంక్ అనకండి...
క్వింక్
అని అడగండి

అన్ని హోటళ్లలోను ప్రకాశవంతమైన రంగులలో అత్యుత్తమైనది. పెన్ను కాపాడే పార్కర్ సొల్వ్-X గల ఇంక్ ఇది ఒక్కటే.

పార్కర్ పెన్ కంపెనీ లిమిటెడ్
ఈ ఇంక్ ది పార్కర్ పెన్ కంపెనీ వారిది

కేరళలో ప్రారంభము
కూపర్ ఆయిల్ ఇంజన్లకు
మా విజయవాడ బ్రాంచి ప్రారంభం
హింద్ ఆటో ఇంజనీరింగ్ కంపెనీ,
రాష్ట్రపతిరోడ్డు, ఫోన్: 72535 సికింద్రాబాద్ (ఏ.పి.)
కూపర్ ఆయిల్ ఇంజన్లు - ఫియట్ కార్లు - డాడ్జి ట్రక్కులు,
మరియు ఎన్గ్రో ఎలెక్ట్రిక్ మోటార్లకు
ఆంధ్రప్రదేశ్‌లో సోల్ డిస్ట్రిబ్యూటర్లు.

లిటిల్స్
— గ్రైప్ వాటర్



చంటిబిడ్డలకు ఎదబిడ్డలకు తరచువచ్చే అజీర్ణము మొదలైన ఉదరవ్యాధులను నివారించును. ఉదరమును చక్కబెట్టుటతో పిల్లల ముఖము ఆనందంతో వికసింపజేయును.

తయారుచేయువారు.
లిటిల్స్ ఓరియంటల్ బాం అండ్ ఫార్మక్యూటికల్స్ లిమిటెడ్,
మద్రాసు-2.

గవర్నమెంట్ వూల్ ప్రాసెసింగ్ సెంటర్ విన్నమంగళం.

డర్గెల్, తివాసీ, దుప్పటి, పెల్టులకు కావలసిన అన్నిరకాల అన్నిచాయల శాస్త్రీయముగ ప్రాసెస్ చేయబడినఉన్ని, గొర్రె వెంట్రుకలకు

పొదుపైన రేట్లకు ప్రత్యేక సర్వీసు సదుపాయములు
కెమికల్ ట్రీట్‌మెంట్స్
ఆసిడ్ వాషింగ్
స్కౌరింగ్
బ్లీచింగ్
మాత్ ప్రూఫింగ్
ఆన్‌టి—మిల్‌డ్యు ట్రీట్‌మెంట్
ప్రకాశవంతమైన చాయలలో రంగువేయుట
మెషీన్ ప్రాసెసింగ్
ఓపెనింగ్
టీజింగ్
బ్లెండింగ్
కార్డింగ్

ఇతర వివరములకు
తయచేసి వ్రాయండి:
జనరల్ మానేజర్
వర్నమెంట్ వూల్ ప్రాసెసింగ్ సెంటర్, విన్నమంగళం,
అంబూర్ పోస్టు, ఉత్తరఆర్కాటు జిల్లా, మద్రాసు స్టేటు.



టెండరు నోటీసు
నర్సీపట్నం పంచాయతీ (విశాఖజిల్లా)

నర్సీపట్నం పంచాయతీ (విశాఖ జిల్లా) తాలూకు యీ దిగువ పనులకు చేయించుటకున్నూ, సామానులు సప్లయి చేయుటకున్నూ, సీలువేయబడిన టెండర్లు తే. 25—3—64 ది మధ్యాహ్నం 4 గంటలవరకూ యీ ఆఫీసులో దాఖలు చేసుకొనవలెను. అధిక షరతులు, వివరములు ఆఫీసు పనివేళలు కాలములో తెలుసుకొనవచ్చును.

వివరములు.	ఎస్టిమేటు మొత్తం.	చెల్లించవలసిన దరావత్తు.
8 వ వార్డులో పక్కా మురుగుబోద్దు కట్టించుటకు.	రూ. 4200—	రూ. 210—
4 వ వార్డులో మలబారు కాఫీహోటల్ అగ్గాయుతు రామస్వామి కోవిల వరకూ రోడ్డు వెటలింగు.	రూ. 1900—	రూ. 95—

సామాన్లు సప్లయి.	సామాన్ల నెంబరు.	
6'—0''×3'—0''×1'—6'' సైజు కలిగి 5 అరలుగల 4 గ్రాడేజ యినుప బీరువాలు సప్లయి చేయుట.	4	రూ. 40—
ఆర్. సి. సిమెంటు పైపులు 6'×1'—0'' Diametre గలవి.	20	రూ. 25—
ఆర్. సి. సిమ్మెంటు పైపులు 6'—1'×6'' Diametre గలవి.	20	రూ. 45—
ఆర్. సి. డస్టుబిన్సు — 3'×3' Diametre గలవి.	20	రూ. 45—
రేడియో పార్కు నిమిత్తం సిమెంటు బెంచీలు సప్లయి చేయుట 8'×0''×1'—6''×2'—0'' సైజు గలవి.	6	రూ. 15—

(సం) బి. గోపాలకృష్ణమూర్తి.
కార్యనిర్వాహాధికారి.

ప్రజాస్వామిక సోషలిస్టు సమాజ స్థాపన

కాంగ్రెస్ లక్ష్యమని ఢిల్లీ సన్మాన సభలో శ్రీ కామరాజ్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, మార్చి 16:—అజ్ఞానం, దరిద్రం—ఈ రెండింటినీ దేశంలోనుంచి వెళ్లగొట్టేటంతవరకూ కాంగ్రెసుపని పూర్తి అయినట్లుగా భావించరాదని, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్ నిన్న ఇక్కడ అన్నారు.

ఢిల్లీ ప్రదేశ్‌కాంగ్రెసుకమిటీ శ్రీ కామరాజ్ గౌరవార్థం ఏర్పాటు చేసిన పెద్ద బహిరంగ సభలో ప్రసంగిస్తూ, ప్రజాస్వామిక సోషలిస్టు వ్యవస్థకై కాంగ్రెసు పట్టుదలతో కృషిచేయాలని ఆయన అన్నారు.

ఈ ధ్యేయాన్ని సాధించడంతో దేశంలోగల ప్రజలంతా కాంగ్రెసుకు తోడ్పడాలని ఆయన అన్నారు.

ధనవంతులు తమ సొమ్మును సాంఘిక సంక్షేమానికి ఉపయోగపర్చాలని ఆయన అన్నారు.

అంతక్రముందు పెద్ద పూరేగింపు జరిగింది. ఢిల్లీ ప్రదేశ్‌కాంగ్రెసు అధ్యక్షుడు మీర్ ముష్తాక్ అహ్మద్ స్వాగతం చెప్పారు.

బేసిక్ ట్రైనింగ్ పాఠశాల వార్షికోత్సవం

మహబూబ్‌నగర్, మార్చి 16:— స్థానిక బేసిక్ ట్రైనింగ్‌స్కూలు వార్షికోత్సవం శ్రీమతి ఎం. రాష్‌కరన్ అధ్యక్షతన జరిగింది. శ్రీమతి కె. కృష్ణమూర్తి బహుమతులు పంచారు. ప్రధానోపాధ్యాయిని శ్రీమతి హేమంతావార్టిన్ నివేదిక చదివారు.

ఆస్వాల్డ్‌ను హత్య చేసిన జాక్ రూబీకి మరణశిక్ష

—డల్లాస్ న్యాయస్థానం తీర్పు

డల్లాస్ (టెక్సాస్) మార్చి 15:—

జాక్ రూబీ, ప్రెసిడెంట్ కెన్నెడీని హత్య చేసినట్లు చెప్పబడుతున్న లీ హార్వే ఆస్వాల్డ్‌ను, కార్పణ్యంతో ముందుగానే బాగా ఆలోచించుకొని హత్య గావించినట్లు నిన్న జ్యూరీ నిర్ణయించింది.

రూబీపై విద్యుచ్ఛక్తిపూరితమైన కుర్చీలో కూర్చోపెట్టడంద్వారా మరణదండన అమలు జరపాలని కూడా జ్యూరీ నిర్ణయించింది.

న్యాయస్థానం రూబీకి పై విధంగా మరణ శిక్షను విధించింది.

తన తీర్పును ప్రకటించడానికి ముందు ముద్దాయి తరఫు న్యాయవాది ఏమి దాఖలు చేసేదీ వేచి చూడదల్చుకున్నానని ఇంతకుపూర్వం న్యాయమూర్తి బ్రౌన్ పేర్కొన్నారు. తాను అప్పీలు చేయగలనని ముద్దాయి తరఫు న్యాయవాది తెలియజేశారు.

తీర్పును ప్రకటించిన పిమ్మట, "ఎవరూ ఎట్టి ప్రదర్శనం చేయరాదు. అందరూ నిశ్శబ్దంగా వుండాలి అని న్యాయమూర్తి ఆజ్ఞాపించారు. తమ తమ స్థానాలలోనే వుండాలనీ, ఎవరు కదలరాదని ఆయన హెచ్చరించారు.

న్యాయమూర్తి బ్రౌన్ తన తీర్పును నేటి మధ్యాహ్నం 12—22 గంటలకు (స్థానిక కాలమానం ప్రకటించారు.

అంతట, ముద్దాయి తరఫు ప్రధాన న్యాయవాది మెల్విన్ బెల్లీ టెలివిజన్ కెమేరాలపైపు తిరిగి "ఈన్యాయస్థానం కంగారూ న్యాయస్థానం వంటిదని ఖండించారు. మాన్నై బలవంతంగా రుద్దబడిన ఈ జ్యూరీని చూపించుకొని డల్లాస్ పౌరులు గర్విస్తారను కుంటాను అని బిగ్గరగా అన్నారు.

డల్లాస్‌లో నిష్పక్షికమైన జ్యూరీ తమకు లభించదనే కారణంతో విచారణను మరో చోటికి మార్పించాలని ప్రస్తుత విచారణకు పూర్వం శ్రీ బెల్లీ చేసిన ప్రయత్నం విఫలమైంది.

జ్యూరీ సభ్యులు రెండుగంటల 19 నిమిషాల సేపు మాత్రమే తమలో తాము చర్చించుకొన్న పిదప పై తీర్పు ప్రకటించబడింది.

తాము నిర్ణయానికి రావడంతోనే జ్యూరీ నాయకుడు మాక్స్ కాసీ (వయస్సు 35 ఏళ్ళు) తిన్నగా ముందుకు దృష్టి సారించి "మే ముకు తీర్పుకు వచ్చా మని న్యాయమూర్తి బ్రౌనుకు తెలియజేశారు.

అంతట, బెయిలిఫు డబ్ల్యు. డబ్ల్యు. మాబ్రా అయినవద్దనుంచి లిఖితపూర్వకంగా వున్న తీర్పును తీసుకునివెళ్ళి న్యాయమూర్తి బ్రౌనుకు అందజేయగా, న్యాయమూర్తి దానిని నిశ్శబ్దంగా కూర్చునివున్న ప్రేక్షకులకు చదివి వినిపించారు.

వీరేశలింగం జీవితంపై వార్తా చిత్రం

ఈ నెలాఖరులోగా విడుదల కాగలదని శాసనసభలో ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, మార్చి 16:—

స్వర్గీయ కందుకూరి వీరేశలింగంపంతులు జీవితాన్ని ఆయన సాగించిన కృషిని తెలియజేసే ఒక వార్తా చిత్రం ఈ నెలాఖరులోగా పూర్తిఅయి విడుదలచేయబడనున్నది.

ఈ విషయం నేడు రాష్ట్రఅసెంబ్లీలో ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వి. శ్రీకృష్ణ ప్రశ్నకు సమాధానం ఇస్తూ, ముఖ్యమంత్రి ఈ చలనచిత్రాన్ని నిర్మించే బాధ్యతను పూర్తిగా కేంద్ర సమాచార, బ్రాడ్‌కాస్టింగ్ మంత్రిత్వ శాఖ స్వీకరించినదని, ఇందుకు అయ్యేవ్యయం యావత్తూ కేంద్ర ప్రభుత్వమే భరించగలదని తెలియజేశారు.

1963—64 సంవత్సరం చలనచిత్రవిభాగం చలనచిత్ర నిర్మాణ కార్యక్రమంలో ఈచిత్రాన్ని చేర్చడం జరిగినదని ఆయన అన్నారు.

శ్రీ పి. సుందరయ్య ప్రశ్నకు సమాధానం ఇస్తూ, ముఖ్యమంత్రి శ్రీ వీరేశలింగం జ్ఞాపకార్థం ప్రత్యేక తపాలా బిళ్లలను విడుదల చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాన్ని మరల అభ్యర్థించగలదని హామీ ఇచ్చారు.

శ్రీ ఇ. అయ్యపురెడ్డికి (కాంగ్రెస్) సమాధానం ఇస్తూ శ్రీ బ్రహ్మానందరెడ్డి, రాష్ట్రంలో తయారయ్యే చలనచిత్రాలపై వినోదపుపన్ను తగ్గించే సంకల్పం ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో చలనచిత్రాల నిర్మాణాన్ని ప్రోత్సహించడం మంచిదన్న

విషయాన్ని సూత్రప్రాయంగా ప్రభుత్వం సమ్మతించినదని, ఈ సమస్యను మంత్రివర్గ ఉపసంఘం పరిశీలించినదని, సంఘం సిఫార్సుల ప్రాతిపదికపై శ్రీ సారధిస్టుడియోకు రు2.5 లక్షలు ఋణం ఇవ్వడానికి ప్రభుత్వం నిశ్చయించినదని, అలాగేమరిరెండు కొత్త స్టుడియోలకు రెండేండ్ల పాటు వడ్డీలేకుండా రు. 5 లక్షలు ఋణం ఇవ్వనున్నామని వివరించారు.

చలనచిత్ర పరిశ్రమకు 200 ఎకరాల భూమిని సంపాదించి, కేటాయించడం జరుగుతుందని ముఖ్యమంత్రి అన్నారు. ఇందుకు తగిన స్థలాలను సమాచార, ప్రజా సంబంధాలశాఖవారు పరిశ్రమ ప్రతినిధులతో సంప్రదించి ఎన్నుకోగలరని ఆయన తెలియజేశారు.

రాష్ట్రంలో తయారైన చలనచిత్రాలలో అర్హమైనవాటికి ఒక్కొక్కదానికి రు 50 వేలు సబ్సిడీకూడా ఇవ్వనున్నామని ఆయన అన్నారు.

హైదరాబాద్‌జిల్లా, తాండూర్ తాలూకాలోని పెద్దేముల్‌లో పోలీసువారి స్వాధీనంలో ఉన్న అంజమల్ మానెప్ప మరణించడంపై విచారణ జరపబడినదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రీ టి. నాగిరెడ్డికి (పి. డి. ఎల్. ఎఫ్) తెలియజేశారు. జనగాంగ్రామంలో జరిగిన చోరీసందర్భంగా మానెయ్యను అరెస్టుచేసి, నేరం అంగీకరించినట్లు అతనినుంచి వాఙ్మూలం తీసుకోడానికి పోలీసులు ఉత్తన్ని నానాహింసలు పెట్టటువలన అతని మరణానికి కారకులైనట్లు కావలసినంత సాక్ష్యాధారాలు కలవని విచారణ జరిపిన వికారాబాద్ సబ్ —డివిజనల్ మేజిస్ట్రేటు వ్యక్తపరిచారని, దీనికి సంబంధించిన ఇతరనేరస్థులను పట్టుకోడానికి ఈ 'కేసు' నేర పరిశోధకశాఖవారికి అప్పగించడం జరగవచ్చునని వివరించారు.

నేర పరిశోధకశాఖవారు కూడా ఇంకా దర్యాప్తు జరిపినమీదట, ఇందుకు సంబంధించిన పోలీసు అధికారులను శిక్షించడానికి అవసరమైన సమాచారం ఏదైనా లభ్యం కావచ్చునని ఆయనన్నారు.

ముఖ్యమంత్రి ఇలా సమాధానం ఇవ్వడంతో శ్రీ వావిలాల, శ్రీ సుందరయ్య, శ్రీ తెన్నేటి విశ్వనాథం, ఇంకా పలువురు సభ్యులు మరికొన్ని అనుబంధ ప్రశ్నలు వేయడానికి అవకాశం చిక్కింది. ఇందుకు సంబంధించిన పోలీసు కానిస్టేబిల్‌ను ఎందుకు 'సస్పెండ్' చేయలేదని వారు ప్రశ్నించారు. ఈ విషయంలో తమకు ఎట్టి సమాచారం లభ్యం కాలేదని సభ్యులు ఆరోపించారు. అంతట స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ సమాచారం అందజేయవలసినదిగా తాము ముఖ్యమంత్రిని బలవంతంచేయజాలమనిఅన్నారు.

'సస్పెన్షన్' లాంటిశాఖాపరచర్య ఎందుకు తీసుకోడం జరగలేదో తాము విచారించి తెలుసుకుంటామని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

శ్రీ జి. పి. కొండయ్యకు(కాంగ్రెస్) సమాధానమిస్తూ ముఖ్యమంత్రి నెల్లూరుజిల్లాలోని పైడాపురం పోలీసులకు భయపడి పారిపోతూ ఆసెతయిను 1962 డిసెంబరు 21 వ తేదీన పైడాపురంవద్దగల మైకాగనుల కార్మికసంక్షేమ నిధి వైద్యశాలలో మరణించిన మాట వాస్తవమేనని తెలియజేశారు. అయితే అతని మరణానికి పోలీసుల అక్రమప్రవర్తన లేక హింస కారణం కానేకాదని, 'ఎండ్రిన్' విషం తిన్నందువలన అతను చనిపోవడం జరిగిందని, విచారణవలన ఈ విషయం బయల్పడినదని ముఖ్యమంత్రి స్పష్టపరిచారు.

బూర్గంపాడు తాలూకా మనుగూరు గ్రామవాస్తవ్యుడు శ్రీ బి. బుచ్చి వెంకటపతిరాజు జాతీయ రక్షణనిధిసమాలుచేయడానికి అధికారం కలిగి ఉండలేదని, అతనుమొత్తం రు. 2500లుసమాలు చేశాడని, అందులో రు. 2000 లు మాత్రమే జమ కట్టడం జరిగిందని శేషించిన రు 500 ల విషయమై దర్యాప్తు జరుగుతున్నదని శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ ఎస్. ప్రసాదరావు (సి.డి. ఎల్.ఎఫ్)కు సమాధానం ఇస్తూ తెలియజేశారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యకు జవాబిస్తూ విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు రాష్ట్రంలోని ఉపాధ్యాయ శిక్షణాలయాలను, బోర్డింగ్‌హౌస్‌లలోను ఉండేవారికి 1964–65 సంవత్సరం మొదలు రు. 8 ల నుండి రు. 15 ల వరకు 'బోర్డింగ్' గ్రాంట్ పెంచనున్నామని తెలియజేశారు.

వరంగల్‌లోని కాకతీయవైద్య కళాశాలకు చెందిన 11 మంది విద్యార్థులను నగరంలోని ప్రభుత్వ కళాశాలలలోనికి బదిలీపిదప చేర్చుకోవలసినదిగా ప్రభుత్వం, ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని అభ్యర్థించినదని, అయితే విశ్వవిద్యాలయంవారు ఇందుకు సమ్మతించలేదని ఆరోగ్యశాఖ మంత్రితరఫున పరిశ్రమలమంత్రి డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య శ్రీ పి రాజగోపాల్ నాయుడికి తెలియజేశారు.

శ్రీ ఎ. పర్వేశ్వరరావుకు (సి.డి. ఎల్. ఎఫ్) సమాధానమిస్తూ పరిశ్రమలమంత్రి, జహీరాబాద్, మందసాలవద్ద సహకార పంచదార ఫ్యాక్టరీలను నెలకొల్పడానికై వచ్చిన దరఖాస్తులు లైసెన్సుల మంజూరు నిమిత్తం కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయబడినవని అన్నారు.

కోరం కొండలో పంచదార ఫ్యాక్టరీ నెలకొల్పే ప్రతిపాదన ప్రభుత్వం పరిశీలనలో లేదని ఆయన చెప్పారు.

శ్రీ పర్వేశ్వరరావుకు జవాబిస్తూ దేవాదాయ ధర్మాదాయమంత్రి శ్రీమతి టి. ఎస్. సదాలక్ష్మి, దక్షిణ భారతంలో అంతరరాష్ట్ర దొంగలముఠా ఒకటి చురుకుగా పనిచేస్తున్నదని, రాష్ట్రంలోని దేవాలయాలనుండి 83 విగ్రహాలను వారు దొంగిలించుకుని వెళ్ళారని, వాటిలో ఇంతవరకు 63 విగ్రహాలను తిరిగి చేజిక్కించుకున్నట్లు ఆమె అన్నారు.

ఆంధ్రప్రదేశ్ సాధించిన అపూర్వ ప్రగతి

శ్రీనెహ్రూ, రాధాకృష్ణన్‌ల ప్రశంస

న్యూఢిల్లీ, మార్చి 14:— భారత రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్, ప్రధానమంత్రి శ్రీ జవహర్లాల్ నెహ్రూ ఉభయులుగూడ గతపదియేళ్లలోనూ ఆంధ్రప్రదేశ్ సాధించిన బహుముఖ్య అభ్యుదయవికాసాలను ఎంతగానో శ్లాఘించారు.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడి పదియేళ్ళు పూర్తి అగుటను పురస్కరించుకుని సుప్రసిద్ధ పత్రికా రచయిత శ్రీ ఈశ్వరదత్ ప్రకటింప తలపెట్టిన ప్రత్యేకసంచికకుపంపిన తమ సందేశములలో భారత ఆధ్యక్షుడు, ప్రధానమంత్రి క్రిందివిధంగాఅన్నారు:

రాష్ట్రపతి తమ సందేశంలో యిలా అన్నారు. "పారిశ్రామిక, సాంస్కృతిక, సాంఘిక రంగములలో ఆంధ్రప్రదేశ్ చాలా విజయమైన అభివృద్ధిని సాధించింది. ఈ అభివృద్ధి కుంటుపడకుండా యిలాగే మనుష్యుందుకూడ కొనసాగగలదనీ, ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖ సభ్యతాపరిపక్వతమైన రాష్ట్రంగా రాణించగలదనీ గాఢమైన ఆకాంక్ష.

ప్రధానమంత్రి శ్రీ జవహర్లాల్ నెహ్రూ తమ సందేశంలో యిలా అన్నారు:

"చాలా విషయాల్లో ఆంధ్రప్రదేశ్ సాధించింది ప్రస్తుతి యోగ్యమైనది. అంతేకాదు., ఈ సాధించిన అభివృద్ధి ఆంధ్రప్రదేశ్ మునుముందు ఇంకా యెంతో అభివృద్ధిని సాధించగలదనే ఆశను పురిగొల్పడం అంతకంటె ముఖ్యమైన సంగతి.

ఈ సంచిక ఢిల్లీ, హైదరాబాదులనుండి ఒకేసార్యయము వెలువడుతుంది. తెలుగు సంవత్సరాది పండుగను పురస్కరించుకుని ప్రత్యేక సంచిక ప్రచురణవార్త నేడు ప్రకటించబడింది.

రబత్, మొరాకో, మార్చి 14:— గత జూలైలో హసన్‌రాజును హత్యచేయడానికి కుట్రపన్నారనే నేరంపై నేడిక్కడ 11 మందికి మరణదండన విధించబడింది.

శరణార్థులపై కాల్పులు: 8 మంది హిందువుల మరణం

పాకిస్తాన్ పోలీసుల దురాగతాలు

కలకత్తా, మార్చి 14:— తూర్పు పాకిస్తాన్ వివిధ ప్రాంతాలలో అల్లరులు మితిమీరడంవల్ల భారతదేశానికి వలసవచ్చే శరణార్థుల సంఖ్య యిటీవల చాలా యెక్కువైంది. ఒక్క శుక్రవారంనాడే 500 మంది శరణార్థులు భారత్‌లో ప్రవేశించారు. ప్రాణభయం సంత్రస్తులైన శరణార్థులసంఖ్య పోనుపోను, వావాటికీ పెరగడం తథ్యం. పాకిస్తాన్‌నుండి ఏక్షణంలో బయటపడదామా అని వారు వేచియున్నారు.

జెస్సూర్‌జిల్లాలో అనేక గ్రామాలలో ఎన్నో హిందువుల యిళ్ళు పరశురామప్రీతియైనవి. ఇతర జిల్లాలనుండి కూడా యిట్టి వార్తలే వినవస్తున్నాయి.

ఢాకాలోని భారత డిప్యూటీ హైకమిషనర్ వలస అనుమతిపత్రాలను ఉదారంగా పంచిపెడుతున్నప్పటికీ, శరణార్థుల తాకిడికి ఆయన తట్టుకోలేకుండా ఉన్నారు.

పారిపోతున్న శరణార్థులపై పాకిస్తానీయుల దుండగాలు, దురాగతాలు యథాపూర్వంగా సాగుతూనే ఉన్నవి. బీనపోల్ సరిహద్దువద్ద బుధవారంనాడురాత్రి భారతదేశానికి వలస వస్తున్న 60 మంది హిందువులను రైలు దింపి పాకిస్తాన్ పోలీసులు అత్యాచారాలు చేశారు. వారిలో పారిపోవ ప్రయత్నించినవారిపై కాల్పులు జరిపిన ఫలితంగా 8 మంది మరణించారు.

కాశ్మీరుకు లోటుబడ్జెట్

విద్య, వైద్య, వ్యవసాయాలకు ఇతోధిక ప్రాముఖ్యం

జమ్మూ, మార్చి 14:— 1964—65 సంవత్సరానికి కాశ్మీర్ బడ్జెట్‌ను రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ త్రిలోచన్‌దత్తా నేడిక్కడ రాష్ట్ర శాసనసభలో సమర్పించారు.

విద్య, వైద్య, ప్రజారోగ్య సౌకర్యాలు, వ్యవసాయం, నీటిసరఫరా పథకాలు, పారిశ్రామికాభివృద్ధి, ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి, పబ్లిక్‌వర్క్సు, మున్నగువాటికి బడ్జెట్‌లో ఇతోధికంగా కేటాయింపులు చేయబడినాయి.

1964—65 లో లడక్ అభివృద్ధికిగాను రు. 98.19 లక్షలు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది.

బడ్జెట్‌లో రెవిన్యూ ఆదాయం రు. 2384.96 లక్షలు, వ్యయం రు. 2504.28 లక్షలు చూపబడింది. కాగా రు. 119.32 లక్షలు లోటు కనుపిస్తున్నది. ఈ లోటును రు. 76 లక్షలమేరకు కొత్త పన్నులను విధించడం ద్వారా భర్తీ చేసుకోడం జరుగుతుంది.

దేశంలో కొత్తగా తొమ్మిది బొగ్గుగనులు

ధన్‌బాద్, మార్చి 14:— 'కోకింగ్ బొగ్గు' కొరతను తీర్చడానికి దేశంలోని వివిధ ప్రాంతాలలో కొత్తగా తొమ్మిది బొగ్గుగనులను ప్రారంభించడానికి జాతీయ బొగ్గు అభివృద్ధిసంస్థ సంకల్పించుకున్నది.

న్యూయార్కు ప్రతి

న్యూయార్కు, మార్చి 16:—

నిన్నటి క్లోజింగ్	33.30
నేటి ఓపెనింగ్	33.30

కోడం జరిగిందనీ, ఈ దొంగల ముఠాకు సంబంధించిన 10 మంది ఇప్పటివరకు అరెస్టు చేయబడ్డారని వివరించారు.

విశాఖపట్నంజిల్లాలో శృంగవరపుకోట సమీపానగల పున్నగిరియాత్రాక్షేత్రాన్ని అభివృద్ధిపరిచే సంకల్పం కలదని, పంచాయతి సమితి సహాయంతో అక్కడ ఒకరోడ్డు నిర్మించే యోచన కలదని, శ్రీ కె. అప్పలనాయుడుకు సమాధానం ఇస్తూ ఆమె తెలియజేశారు. అక్కడ దేవాలయ పునరుద్ధరణకై ఒక సంఘాన్ని నియమించడానికికూడా చర్యలు గైకొనబడుతున్నవని ఆమె అన్నారు.

మనస్సు
పాదులో నుంచి తప్పితే
ఉన్మాదం అవుతుంది

* వింతవేషం, వింత అలవాట్లు.
* పిచ్చిగా చూడడం.
* చింత, విచారం.
* జ్ఞాపకశక్తి నశించుట.
* ఆయోమయపు ఆలోచన
* ఆత్మనిగ్రహ రాహిత్యం
* విభ్రాంతి, మతి విభ్రమం.

ఇవన్నీ ఉన్మాద లక్షణాలు
వాటిని ప్రారంభంలోనే
అంతమొందించండి
వీరిని సంప్రదించండి.

కవిరాజ్ పండిత్ దుర్గాదత్తశర్మ.
వైద్య వాచస్పతి

NAVRATNA-KALPA PHARMACY,
JULLUNDUR CITY (India).
68

సంపూర్ణ ఉత్తరదేశ బ్రహ్మకపాళ కాశ్మీరుయాత్ర
50 రోజులు - 40 క్షేత్రములు - 7500 మైళ్లు
స్పెషల్ టూరిస్టు క్యారేజి

మాకు 1935 నుంచి యాత్రానుభవము కల్గి మా స్పెషల్ టూరిస్టు క్యారేజి ప్రతి సంవత్సరముకూడ బయలుదేరును. ఈ టూరిస్టు క్యారేజిలో రైల్వేరూల్సు ప్రకారముగా 40 టిక్కెట్లవారు మాత్రమే ప్రయాణం చేయవలసినదని రైల్వే ఆర్డరు. యాత్రలకు బయలుదేరే మహనీయులు ఇటువంటి సౌకర్యములు విచారించి ప్రయాణము చేయవలెను.

బయలుదేరు తేది: విజయవాడనుంచి 1—5—64 శుక్రవారము నిజవైశాఖ 5 లు మూలానక్షత్రమందు.

హరిద్వారమునుంచి జ్యోషిమఠము వరకు రాను—పోను, బస్సు, రెండుపూటలు భోజనముతోసహా విజయవాడ చేరువరకు రు. 475—00. బదరీయాత్ర లేకుండ రు. 400—0 రానుపోను బస్సుఛార్జీతో కాశ్మీరుయాత్రకు రు. 60 లు ఎక్కువగును. మా టూరిస్టు క్యారేజిలో భోజనము, స్నానమునకు గదులు, తంతితపాల సౌకర్యములు కల్గి, సెకండుక్లాసు ప్రయాణముకూడ నుండును. సింహాచలం, శ్రీకూర్మం, అరసవిల్లి, పూరిజగన్నాథము, కలకత్తా, గయ, కాశీ, ప్రయాగ, అయోధ్య, హరిద్వార్ బదరీనారాయణ, కాశ్మీరు, బ్యాకాకంగాల్‌డామ్, ఢిల్లీ, మథుర, ఆగ్ర, ఉదాయపురియున్నవి. బొంబాయి, పండరీపురము, హైదరాబాదు మీదుగా విజయవాడ చేరును. టిక్కెట్టు 1 కి రు. 50 లు ముందుగా చెల్లించి మీ సీటు రిజర్వు చేసికొనగలందులకు కోరుచున్నాము.

శ్రీ కనకదుర్గా మల్లేశ్వర యాత్రా సర్వీసు,
ఆర్గనైజర్: లంకా లక్ష్మీనారాయణగారు
రాంగోపాల్ ధర్మశాలవీధి, విజయవాడ—1.

సహాయకులు:

ముకు సీతారామయ్య	**నారాయణశెట్టి లక్ష్మీనారాయణ**
కరణం, పరిపల్లి గ్రామం పోస్టు, వాల్తేరు ఆర్. ఎస్., విశాఖపట్నముజిల్లా	ఆంధ్రప్రదేశ్

STRONG YET LIGHT — PRETREATED
PHOSPHATED AND STOVE ENAMELLED
FOR LASTING FINISH AND SEVERAL
IMPROVED FEATURES FOR SEATING COMFORT

అన్ని ముఖ్య కేంద్రాలలోను స్టాకిస్టులు అండ్ డిస్ట్రిబ్యూటర్లు
ప్రాతినిధ్యంలేని ప్రదేశాలకు ఏజన్సీకి దయచేసి వ్రాయండి:

INTER-CONTINENTAL EXPORTS
12-B, Netaji Subhas Road, Calcutta-1.



ట్రాఫిక్కు, రోడ్డు జనసమ్మర్దము త్వరగా పోవలసిన అవశ్యకత, అది శీఘ్రముగా పెరుగుతున్నకొలదీ ఈనాటి బండ్లు బయలుదేరి వెళ్ళడానికి సిద్ధంగా ఉండి, రోడ్డు మీద ప్రయాణం చేస్తూనే వుండవలెను.

బండ్లను నిలిపిపెట్టి ఉంచలేము! జనసమ్మర్దంగల సిటీలో ట్రాఫిక్ కంట్రోలు వద్ద ఆకుపచ్చ దీపం వెలిగినప్పుడుగాని ఈనాటి వ్యాపారస్థులు షెడ్యూలు ప్రకారం టైము నిర్ణయించుకున్నప్పుడుగాని బండ్లు త్వరగా ప్రయాణం చేస్తుండాలి.

అందువల్లనే టాటా మెర్సిడెజ్—బెంజ్, శక్తిమాన్, నిస్సాన్ ట్రక్కులు, అశోక్ లేలండ్ యింకను దేశరక్షణ సంస్థలు మొదలైన సుప్రసిద్ధ మాన్యుఫాక్చరర్లు తొలి ఎక్విప్‌మెంటుగా ఫినోలెక్సు పి. వి. సి. ఇన్సులేటెడ్ ఆటో కేబిల్సు వాడుతున్నారు.

Finolex cables are resistant to grease, oil and abrasion, fire and chemical fumes. They are virtually non-ageing in property and they are available in a range of colours that help easy identification of circuits

స్టాండింగ్ కమిటీ (ఎస్ అండ్ సి) ఆల్ ఇండియా స్టేట్ ట్రాన్సుపోర్టు అండర్ టేకింగ్సు కాన్ఫరెన్సు తో రేటు కంట్రాక్టుమీద

ఫినోలెక్సు పి. వి. సి. ఇన్సులేటెడ్ ఆటో కేబిల్సు కార్లు రెడీగా బయలుదేరేట్లు - ప్రయాణం చేస్తూండేట్లు చేయును

Manufactured by:
INDIAN CABLE INDUSTRIES
Bombay Poona Road, Pimpri, (Dist. Poona).
Adverts Fx 660

ఆటో కేబుల్సుకు డిస్ట్రిబ్యూటర్లు:
మద్రాసు ఆటో సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్, 37 మౌంట్‌రోడ్డు, మద్రాసు-2.

సంగ్రహ ప్రకటనలు

కనపడటంలేదు

మూతి హరిగోపాల్ తు :

నీవు ఈనెల 12 తేదీ రాత్రి ఇంటినుంచి వెళ్లి తిరిగిరాలేదు. మీ అమ్మ నీకోసం నిద్రాహారాలుమాని మంచం పట్టినది. అమ్మవిషయం నీకు తెలిసినదే గదా? వెంటనే రావలయును—

తండ్రి, ఎస్. కె. ఎస్. శర్మ, తెనాలి, మారిసుపేట, రావిపారి వీధి.

ప్రకటన

మద్రాసు వచ్చినప్పుడు వెల్లాండ్సులో బసచేయండి. అత్యుత్తమమైన భోజనము, వసతి. ఐస్ హౌస్ రోడ్, ట్రిప్లికేన్, మద్రాసు—5.

వ్యాపారము

వ్యాపారవ్యవహారపు కాగితపు వినకర్రలకు, ప్రాజరుగా ముద్రింపబడిన పోస్టర్లకు మ్యాడెంట్సునోట్ బుక్కుల అట్టలకు పేరొందిన వ్యాపారసంస్థ. వివరములకు:

CALENDER PRESS,
P.B. No. 121, Sivakasi.

పుస్తకములు

సుప్రసిద్ధమైన పరిశ్రమదారులు 300 జపానీస్ హెూం ఇండస్ట్రీస్ బుక్కు చదవండి రు 10— **కే. మనూభాయ్ అండ్ కో. ఆనంద్** (ఎస్. జి).

మోటారు మాన్యుయల్

మెకానికల్ భాగము రు. 6— ఎలెక్ట్రికల్ భాగము రు. 6, స్టీమ్ ఇంజన్ (డ్రైవింగ్ రు. 5, ఆయిల్ ఇంజన్ (డ్రైవింగ్ రు. 5, మెకానిక్స్ గైడ్ రు. 5, అన్నియు తెలుగు పుస్తకములు. **కోట యజ్ఞరామశర్మ** ఎం. ఇ., చింతగుంటపాలెం, బందరు పోస్టు (కృష్ణా జిల్లా).

వైద్యము

ఉబ్బసం మందు

రిజిస్టర్డ్ ఉబ్బసం హిమాలయన్ మూలికల్ల రసాయనంతో 28—3—64 పౌర్ణమినాడు పుచ్చుకుంటే ఉబ్బసం, రొమ్మురడిశం, పూసిరాడక పోవటం మొదలైనవి పూర్తిగా నయమగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.

Manager, Shri Mahatma Sidh Baba Seva Ashram,
P.O., Chitrakot. U.P.

పుస్తకములు

తెలుగులో కొత్త కాటేజి ఇండస్ట్రీస్ పుస్తకం. 100 వివిధ చిన్న తరహా లాభసాటి పరిశ్రమలు ఇవ్వబడ్డవి. 854 పేజీలు. రు 13— ఇంగ్లీషులో రు 12—50పోస్టేజి రు. 1—61

COTTAGE INDUSTRY (P. N. 88)
P.B. 1262, Jumna Road, Delhi.

వైద్యము

ఉబ్బసం మందు

రిజిస్టర్డు చిత్రకూట కొండ మూలిక 28—3—64. పూర్ణిమనాడు పాలపాయసం (క్షీరం) తో తీసికొంటే ఉబ్బసం, రొమ్మురడిశం దగ్గు, పూసిరాడకపోవటం మొదలైనవి నివారణ పొగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.

Manager, Shri Mahatma Naga Baba,
Ayurvedashram P.O., Chitrakot, U.P.

వేలం నోటీసు

ఇందుమూలముగ తెలియపరచునది దేమనగా కందుకూరు స్టేటుబ్యాంక్ ఆఫ్ ఇండియాలో కుదువ బెట్టిన దిగువ బంగారునగ బహిరంగవేలములో 28—3—64 సుమారు సా. 4 గం. కు బ్యాంకు ఆవరణలో అమ్మబడును. గెలుపొందిన పాటదారు వేలం ముగిసిన తరువాత పాట పూర్తి సొమ్ము డిపాజిట్టు చేసి, నగను తీసుకుపోవలెను. బంగారు నగ వివరములు :—

సుమారు 51 గ్రాముల తూకము గల ఒక మెడ గొలుసు.

(సం) **కే. వి. ఎన్. మూర్తి**, ఏజంటు, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, కందుకూరు.

టెండరు నోటీసు

భట్టిప్రోలు పంచాయతి

గుంటూరు జిల్లా రేపల్లె తాలూకా భట్టిప్రోలు పంచాయతీ కార్యనిర్వాహక అధికారి గారిచేగాని, లేక వారిచే అనుమతి పొందిన వారిచేగాని యీ దిగువ పుదహరించిన రోడ్డు పనులు చేయుటకు, కాంపౌండు గోడకట్టుటకు, మరియు మురుగు నీళ్ళ బండిని సప్లయి చేయుటకు—ది 25—3—64 వ తేదీ సాయంత్రం 4 గం. వరకు సీలువేయబడిన టెండర్లు తీసుకొనబడును. అదేరోజు సాయంత్రం 4—30 గం. లకు టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరువబడును. ఇతర విషయములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

1. అద్దేపల్లి మెయిన్ రోడ్డు రిపేరుచేయుట.
   ఎస్టిమేటు రు. 5,000—
   ధరావత్తు రూ. 250—
2. పంచాయతీ ఆఫీసు చుట్టూ కాంపౌండు గోడ కట్టుట, సెప్టిక్‌టాంకు శ్లేటిను స్నానాల గది మరియు నీటిపంపు వేయుట, పంచాయతీ ఆఫీసు ఆవరణలో వల్లమట్టితో మెరక వేయుట.
   ఎస్టిమేటు. రూ. 4,000—
   ధరావత్తు రూ. 200—
3. మురుగు నీళ్ళ బండిని సప్లయి చేయుట.
   ధరావత్తు. రూ. 50—

కార్యనిర్వాహక అధికారి.

ప్రకటన

మా తండ్రిగారు, శ్రీ అచల పరిపూర్ణ ఆవసరాల సుబ్బారావుగారు ది. 10—3—64 రాత్రి హైదరాబాదు ఉస్మానియా ఆస్పత్రిలో మమ్ము శోకసాగరమున ముంచి స్వర్గస్థులైనారు. వారు మండపేట మిడిల్‌స్కూలు హెడ్మాస్టరు చేసి రిటైరు అయినారు. వారి వయస్సు 72 సం.లు. వారి వియోగమునకు ఆయన భార్య, నలుగురు కుమారులు, కుమార్తె, పన్నెండుగురు మనుమలు, మునిమనుమరాలు విచారించుచున్నారు.

ఇట్లు వారిపుత్రులు,
అవసరాల రామకృష్ణారావు, జనార్దన శేషగిరిరావు, భద్రాద్రిరామారావు, లక్ష్మీజగన్నాథరావు.

నోటీసు

నేను కీ. శే. వనమా వెంకటరత్నంగారి దత్తపుత్రుడను. మా తండ్రిగారి ఆస్తిని విక్రయించి మా తల్లిగారైన వనమా అన్నపూర్ణమ్మగారు, గుంటూరుజిల్లా, రేపల్లె తాలూకా భట్టిప్రోలు గ్రామమున తంగిరాలవారి వీధిలోగల పెంకుటిల్లు ది. 22—5—1944 తేదీనకొని తన పేరిట రిజిస్టరు చేయించుకొని యున్నది. ఇట్టి ఆస్తిమీద మాతల్లిగారికి నాతో జాయింటు అధికారములు, హక్కులు కలవు.

ఇటీవల యీ జాయింటు ఆస్తిని అనగా యీ పైనచెప్పిన భట్టిప్రోలులోగల యింటిని మాతల్లిగారు స్వతంత్రించి అన్యాక్రాంతము చేయదలచినట్లు నాకు తెలియవచ్చినది.

కాన నాసమ్మతి లేనిది యీ ఆస్తిని ఎవరు తాకట్టుగాని, క్రయము గాని చేయరాదు. అట్టి విధముగా చేసినచో వారికి యీ ఆస్తిమీద ఎట్టి హక్కులు సంక్రమించవు. అన్ని కష్టనష్టములకు వారే బాధ్యులుకాగలరు.

వనమా లక్ష్మీనారాయణ, 2—3—64.

టెండరు నోటీసులు

విజయవాడ మునిసిపాలిటి

స్టేషనరీ సామానులు, ప్రింటింగు, బైండింగ్ లు 1964—65 సం.కు సప్లయి చేయడానికి సీల్డు టెండర్లు విజయవాడ మునిసిపల్ కమిషనరుగారిచే ది 24—3—1964 సాయంత్రం 3 గంటల వరకు ఆయన ఆఫీసులో తీసుకొనబడును. టెండర్లు అదేరోజున సాయంత్రం 4 గంటలకు హాజరైన టెండరర్ల సమక్షములో టెండర్లు తెరువబడును.

టెండరు ఫారము, షరతులు రూ 3—00లు చెల్లించి (ఏపరిస్థితిలోను వాపసు చేయబడదు) దరఖాస్తుమీద పొందవచ్చును.

కమీషనరు.

గూడవల్లి పంచాయతి

గుంటూరు జిల్లా రేపల్లె తాలూకా గూడవల్లి గ్రామపంచాయతీ యేరియాలో యీ దిగువ ఉదాహరించిన పనులు చేయుటకున్నూ, 1964—65 సంవత్సరమునకు తెల్ల కిరసనాయిలు, అగ్గిపెట్టెలు, సప్లయిచేయుటకు గాను, సదరు పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే ది 24—3—64 తేదీ సాయంత్రం 4—00 గంటలవరకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు 4—30 గంటలకు హాజరయిన టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరువబడును. తదితర వివరములు ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

1. గంగాయి చెరువు ఛానలు తూర్పుకట్టు రిపేరు చేయుట.
   ఎస్టిమేటు మొత్తం రు. 3,500—
   చెల్లించవలసిన ధరావతు రు. 175—
2. హరిజనుల స్మశానమునకు మట్టి తోలుట.
   ఎస్టిమేటు మొత్తం. రు. 400—
   చెల్లించవలసిన ధరావతు. రు. 20—
3. 1964—65 సంవత్సరమునకు తెల్లకిరసనాయిలు, అగ్గిపెట్టెలు సప్లయి చేయుట
   చెల్లించవలసిన ధరావత్తు రు. 25—

[సం.] **జి సుబ్బారావు**, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

వేటపాలెం పంచాయతి

గుంటూరుజిల్లా, బాపట్ల తాలూకా, వేటపాలెం పంచాయతీకి 1964—65 సంవత్సరమునకు పూడ్పు చెత్తబండ్లకు ఎద్దులను, డ్రైవర్లను సప్లయి చేయుటకు, స్టేషనరీ, లైటింగ్, ఆర్టికల్స్ కిరోసిన్ ఆయిలు సప్లయిచేయుటకు రోడ్ల పనులు చేయుటకు, ది 24—3—64 తేదీ సాయంత్రం 3 గంటలవరకు టెండర్లు వేటపాలెం పంచాయతీ కార్యనిర్వహణాధికారిగారిచేగాని, వారి అధికారము పొందిన వారిచేగాని తీసుకొనబడి ఆదే రోజు సాయంత్రం 3—30 గంటలకు తెరువబడును. టెండరు దారులు యీ క్రింద నుదహరించిన ప్రకారము ధరావత్తు చెల్లించి సదరు రశీదును టెండరుతో జతపరచవలయును. ధరావత్తు చెల్లించని టెండరుగాని, సకాలంలో రాని టెండరుగాని ఆమోదించబడదు. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

1. పూడ్పు చెత్తబండ్లకు ఎద్దులను, డ్రైవర్లను, సప్లయి చేయుట
   ధరావత్తు రు. 100—
2. స్టేషనరీ ఆర్టికల్స్ సప్లై చేయుట.
   ధరావత్తు రూ. 25—
3. లైటింగ్ ఆర్టికల్స్ సప్లై చేయుట.
   ధరావత్తు రూ. 25—
4. కిరోసిన్ సప్లైకి
   ధరావత్తు రూ. 15—
5. బండ్ల వీరాస్వామి యింటిమండి పూరి జయటివరకు వున్న రోడ్డు రిపేర్లు.
   ఎస్టిమేటు. రూ. 1,400—
   ధరావత్తు రూ. 70—

బి. కృష్ణసింగ్, కార్యనిర్వహణాధికారి

ఎవరు ఎంతగా జోక్యం కల్పించుకున్నా కాశ్మీర్ ఏనాడో పరిష్కారమైంది

—శ్రీ చాగ్లా విస్పష్ట ప్రకటన

కలకత్తా, మార్చి 16:—

సైప్రస్ విషయంలో తన ఒప్పందాన్ని బ్రిటన్ ఎంత పవిత్రంగా భావిస్తున్నదో, అలాగే కాశ్మీర్‌పై ఇండియా హక్కునుకూడా పవిత్రంగా ఎందుకు భావించదో తన కర్థంకాకుండా వుంధని కేంద్ర విద్యామంత్రి శ్రీ యం. సి. చాగ్లా నేడిక్కడ ఉద్ఘాటించారు.

ధన్‌బాద్‌నుంచి న్యూఢిల్లీకి వెళుతూ డమ్‌డమ్ విమానాశ్రయంలో ఆయన కొంతసేపు ఆగారు. బ్రిటిష్ పార్లమెంటు సభ్యుడు శ్రీ జె. హెచ్. ఆస్బర్న్ మొన్న ఇక్కడ వెల్లడించిన అభిప్రాయాలపై అడిగిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ చాగ్లా పై విధంగా చెప్పారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు :

''కాశ్మీర్‌పై ఇండియా హక్కును బ్రిటన్ ఎందుకంగీకరించదో నాకర్థంకాదు. మరి బ్రిటన్ మాత్రం తన సైప్రస్ ఒప్పందాన్ని పవిత్రంగా పరిగణిస్తున్నది. కాని అక్కడ ఒకరితో ఒకరు పోరాడుకుంటున్నారు. ఇండియాలో హిందువులు, ముస్లిములు ఎట్టి మతకక్షలు లేకుండా వున్నారు.

శ్రీ టార్బట్ పథకాన్ని గురించి ప్రస్తావించగా దాన్ని శ్రీ చాగ్లా త్రోసిపుచ్చి ''మధ్యలో ఎంతమంది జోక్యం కల్పించుకున్నప్పటికీ కాశ్మీర్ సమస్య ఏనాడో పరిష్కారమైందన్న సత్యాన్ని బ్రిటన్, ఇతరులు గుర్తించాలని నా ఆకాంక్ష!'' అన్నారు.

కాశ్మీర్‌పై చర్చలో పాల్గొనడానికి తాను మళ్ళీ వెళ్ళే ఉద్దేశంలేదని, ''నేనుఆయన పిలిచినప్పుడల్లా వెళ్లడానికి నే నాయన సేవకుణ్ణి కాదు. ఆయనక్కడకు వెళ్ళాలనుకోవచ్చు. కాని నేనాయన వెనకాలే మూటా—ముల్లే సర్దుకు వెళ్ళను'' అని శ్రీ చాగ్లా తన నిర్ణయాన్ని పునరుద్ఘాటించారు.

పాల్గొనడాలన్నో—ఒకదాన్ని అనుసరిస్తుంది.

అయితే ఇండియా ఈ మహాడింటిలో మొదటిమార్గాన్నే అనుసరించి, సమావేశాన్ని బహిష్కరించవచ్చునని నేడు లాబీవర్గాలలో వూహాగానాలు ప్రారంభమయ్యాయి. ఇట్టి వూహాగానానికి ఎటువంటి ఆధారం కూడా కనపించడంలేదు. దీనిపై వ్యాఖ్యానించడానికి, ఇండియావర్గాలు నిరాకరించాయి.

మే నెలకు ముందుగానే సమావేశం జరిగే పక్షంలో— ప్రస్తుతం జరుగుతూన్న ఏప్రిల్ మాసాంతంవరకూ జరిగే భారత పార్లమెంటు బడ్జెటు సమావేశందృష్ట్యా— భారతదేశం చర్చలో 'సముచితవిధంగా' పాల్గొనడం అసాధ్యమని శ్రీ చక్రవర్తి భద్రతాసంఘం అధ్యక్షునికి అప్పుడే స్పష్టం చేశారట కూడా.

'సముచితవిధంగా' అన్నమాటల్లో భావం స్పష్టంగా లేనందున చర్చలో ఇండియా పాల్గొనకపోవచ్చుననే వూహాగానానికి కొంత అవకాశం వుంది. ఈ మాటల్లోని అర్థంగతసమావేశంలో ప్రతినిధివర్గానికి నాయకత్వంవహించిన విద్యామంత్రి శ్రీ యం. సి. చాగ్లా ఈసారి ఇండియాకు ప్రాతినిధ్యం వహించరని, శ్రీ చక్రవర్తే ప్రాతినిధ్యంవహించగలరని సూచనగా తెలుస్తున్నది. కాని శాశ్వత ప్రతినిధిద్వారా చర్చలో పాల్గొనడం, నామమాత్రంగానే పూర్తిచర్చలో పాల్గొనేదానికి భిన్నంకాదు. అది నామమాత్రంగా జరుగుతున్నదే. అందువల్ల ఇలా పాల్గొనడాన్ని 'అసముచితమైనది'గా భావించడానికి వీల్లేదు.

భారతదేశం కేవలం ఒక పరిశీలకునిగానే సమావేశానికి హాజరుకాగల అవకాశం గణించదగ్గది కాదు. ఎందుకంటే ఇందువల్ల భారతదేశం మరింత ఇబ్బందులకు గురికావలసి వుంటుంది. ఈ చర్యవల్ల ఇండియావాదాన్ని వినకుండానే పాకిస్తాన్ ఆరోపణలను, దాని పశ్చిమరాజ్యాల మిత్రులు విశ్వసించే అవకాశాన్ని చేజేతులా కల్పించినట్లే అవుతుంది.

అటువంటి పరిస్థితి ఏర్పడేపక్షంలో, పాకిస్తాన్ అనుకూల ప్రతిపాదనలకు వ్యతిరేకంగా సోవియట్ రష్యా ఎట్టి తీవ్రవిధానాన్ని అనుసరించదలచుకున్నా అది కష్టసాధ్యమవుతుంది.

మరొకవైపు, ఇండియా చర్చలో పాల్గొన్నదంటే పశ్చిమరాజ్యాలవారి స్థితి మరింత అయోమయంగా వుంటుంది. గతనెలలో బ్రిటన్ ప్రతినిధి సర్ పాట్రిక్ డీన్, అమెరికా ప్రతినిధి శ్రీ అడ్లాయ్ స్టీవెన్సన్ చేసిన ప్రసంగాలకు భారతదేశం సమాధానం చెప్పగలిగేస్థితిలోనే వుంటుంది. కాని వారి విధానాలకు సమాధానం ఇచ్చే అవకాశం ఇండియాకు వుండకపోవచ్చు.

పాకిస్తాన్‌లో అల్పసంఖ్యాకవర్గాలపట్ల — ముఖ్యంగా తూర్పుపాకిస్తాన్‌లో వారిపట్ల అది అనుసరిస్తున్న విధానాలవైపు దృష్టిని మళ్ళించడానికి ఇండియా ప్రయత్నించవచ్చు.

ఇండియాకు చెకోస్లొవేకియా మద్దతు

న్యూఢిల్లీ, మార్చి 16:— కాశ్మీర్ సమస్య విషయంలో తమదేశం భారతదేశాన్నే సమర్థిస్తున్నదని ఇండియాలో చెకోస్లొవేకియా రాయబారి డాక్టర్ ఇవాన్ రోహల్—ఇర్కివ్ మొన్న ఇక్కడ చెప్పారు.

ఆయన మొన్న పత్రికా సమావేశంలో—పాల్గొంటూ ఒక ప్రకటనచేస్తూ కాశ్మీర్ సమస్యను సాకుగా తీసుకొని ''భారతదేశపు స్వతంత్ర ఆర్థిక, రాజకీయాభివృద్ధిని భగ్నం చేయాలని సామ్రాజ్యవాద, దురాక్రమణశక్తులు యత్నిస్తున్నాయి'' అన్నారు.

శ్రీ జె. హెచ్. ఆస్బర్న్ ప్రకటన

కలకత్తా, మార్చి 16:— ''కాశ్మీర్ సమస్య ఇండియాకు, మిత్రరాజ్య సమితికి ఎంత ముఖ్యమైందో బ్రిటన్‌కు కూడా అంతే ముఖ్యమైంది'' అని బ్రిటిష్ పార్లమెంటు సభ్యుడు శ్రీ జె. హెచ్. ఆస్బర్న్ మొన్న ఇక్కడ అన్నారు.

ఈ వివాద పరిష్కారానికి ఇండియా పాకిస్తాన్‌లకు ఆమోదయోగ్యమైన మార్గాన్ని అన్వేషించాలనే మేమెప్పుడూ కోరుతున్నామని ఆయన అన్నారు.

బ్రిటిష్ కామన్వెల్తు వ్యవహారాల మంత్రి శ్రీ డంకన్ శాండిస్ పార్లమెంటరీ ప్రైవేటు కార్యదర్శి అయిన శ్రీ ఆస్బర్న్ పత్రికలవారితో మాట్లాడుతూ సమస్యాపరిష్కారానికి అందులో జోక్యం లేనివారే తగునలహా ఇవ్వగలరని శ్రీ పాట్రిక్ డీన్ చేసిన వ్యాఖ్య కూడా అదేనని అన్నారు.

ఆయన సైప్రస్‌లో పరిస్థితిని ప్రస్తావించి దానిని కాశ్మీర్‌కు సమానమైన దానినిగా పోల్చారు. అదికూడా బ్రిటన్, మిత్రరాజ్య సమితులను ఒక క్లిష్టపరిస్థితిలో పడవేసిందని శ్రీ ఆస్బర్న్ అన్నారు.

తాను కొన్నిరోజులక్రితం లండన్‌నుంచి బయులుదేరేటప్పుడు కాశ్మీర్ వివాదం పరిష్కారమార్గం త్వరలో కుదరగలదనే ఆశించానని, కాని ఇప్పుడు ఇక్కడి వార్తాపత్రికలనుచూస్తుంటే పరిష్కారమార్గం కనుగొనడం ఇంకాకష్టసాధ్యంగా కనుపిస్తున్నదని కూడా శ్రీ ఆస్బర్న్ వివరించారు.

''కాశ్మీర్ సమస్య గురించిన చర్చలలో పాల్గొనడానికి నాకెట్టి అధికారంలేదు. కేవలం నేను చేసేదల్లా భారతదేశ నాయకుల అభిప్రాయాలను వినడమే''నని అన్నారాయన.

న్యూయార్క్‌కు శ్రీ భుట్టో పయనం

లండన్, మార్చి 16:— కాశ్మీర్ సమస్యపై మంగళవారం జరుగనున్న భద్రతాసంఘం సమావేశానికి హాజరయ్యే తన ప్రతినిధివర్గానికి నాయకత్వంవహించడానికై పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ జడ్. ఏ. భుట్టో నిన్న ఇక్కడినుంచి న్యూయార్కుకు వెళ్ళారు.

ఆయన లండన్‌లో మూడురోజులుండి,—బ్రిటన్ విదేశాంగమంత్రి శ్రీ ఆర్. ఏ. బట్లర్, కామన్వెల్తు వ్యవహారాల మంత్రి శ్రీ డంకన్ శాండిస్‌లతో చర్చలు జరిపారు.

సమితిలో ఊహాగానాలు

మిత్రరాజ్యసమితి, మార్చి 16:— కాశ్మీర్ సమస్యపై తిరిగి చర్చను ప్రారంభించడానికి భారతదేశం అభ్యంతరాలను తెలిపినప్పటికీ, భద్రతాసంఘం మంగళవారంనాడు సమావేశమయ్యేపక్షంలో భారతదేశం ఎట్టిచర్య తీసుకుంటుందనే విషయంపై నిన్న సమితి లాబీవర్గాలలో చర్చ జరిగిందని పి. టి. ఐ. విలేఖరి శ్రీ సి. రాఘవన్ వ్రాస్తున్నారు.

మంగళవారంనాడు సమావేశం జరిగేట్లయితే ఇండియాకున్న మూడు మార్గాలలో—సమావేశం వాయిదాను కోరడం, అది ఫలించనిపక్షంలో మిగతా సమావేశాలను బహిష్కరించడం లేక ఒక పరిశీలకునిద్వారా హాజరుకావడం లేక తన శాశ్వత ప్రతినిధి శ్రీ బి. యన్. చక్రవర్తిద్వారా

నేపాల్-పాకిస్తాన్ వాణిజ్యం

ఇండియాకు భంగకరంకాదని లోకసభలో శ్రీ శాస్త్రి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 16—నేపాల్—పాకిస్తాన్‌మధ్య వ్యాపారంనిమిత్తం రవాణా సౌకర్యాలు కల్పించడానికి భారత ప్రభుత్వం అంగీకరించడంవల్ల నేపాళ్తో ఇండియా జరిపే వాణిజ్యానికినష్టం వస్తుందని భావించడానికి వీలులేదని నేడు లోకసభలో పోర్టుఫోలియో లేని మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి కొంతమంది సభ్యులు వేసిన ప్రశ్నలకు సమాధానమిస్తూ చెప్పారు.

భారతభూభాగంమీదుగా నేపాల్ పాకిస్తాన్ దేశాలమధ్య వ్యాపారం జరిపే నిమిత్తం రవాణా సౌకర్యాలు ఇవ్వడానికి భారతప్రభుత్వం చేసిన నిర్ణయాన్నిగురించి సభ్యులు ప్రశ్నించగా మంత్రి పై న పేర్కొన్న సమాధానం ఇచ్చారు.

సైప్రస్‌కు సమితి సైనిక దళాల రాక

పరిస్థితి ప్రశాంతంగావున్నటు వార్త

నికోసియా, మార్చి 16:— కెనడా సైనిక దళాలు కొన్ని శనివారం రాత్రి చేరడంతో సైప్రస్‌లో ప్రశాంత పరిస్థితి ఏర్పడింది. గ్రీకు, టర్కిష్ సైప్రియట్లమధ్య ఎట్టి తీవ్ర సంఘటనలు జరగలేదు.

మిత్రరాజ్యసమితి శాంతిదళానికి చెందిన కొన్ని దళాలు, మరికొన్ని, కెనడా దళాలు నేటిరాత్రి రానున్నాయి. కెనడా సైనికదళాధిపతికల్నల్ ఎడ్వర్డ్ సైనిక దళాలకు కావలసిన ఏర్పాట్లను గురించి బ్రెజిల్ మేజర్—జనరల్ కార్లోస్ జేవిస్, బ్రిటన్ మేజర్—జనరల్ మైకేకార్వర్‌లతో విస్తృత సంభాషణలు జరపడంలో నిమగ్నమయ్యారు.

స్వీడన్, ఫిన్‌లాండు, ఐర్లెండు కూడ బ్రిటన్ కూడా సమితి సైన్యంలో పనిచేయడానికి తమ సేనలను పంపడానికి అంగీకరించింది.

శనివారం రాత్రి ఒక బ్రిటిష్ మిలిటరీ వాహనంపై ఎవరో కాల్పులు జరిపారు. నికోసియాకు నాలుగుమైళ్ళ దూరంలో జరిగిన ఈ కాల్పులలో ఒక బ్రిటిష్ సైనికుడు కొంచెం గాయపడ్డాడు.

ఈ కాల్పులు ఎవరు జరిపినదీ తెలియదని, ఇందుకై పోలీసులు తీవ్రంగా పరిశోధన జరుపుతున్నారని సైప్రస్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు.

వెంటనే చదవండి

విద్యుచ్ఛక్తి హోమ్నకదట. ప్రత్యేకంగా నప్పించే కొన్ని వందల చిన్న కదిలున్న పుస్తకం వెల రూ.3-50. చేతిపనులు - పరిశ్రమలకుపయోగించే వెన్నో సులభంగా చేసే మార్గాలు వెల రూ 3-50. ఉద్యోగదర్శిని:- అన్నిరకాల ఉద్యోగాలుపొందేమార్గాలు రూ5-00 అమ్మకరహస్యాలు:- లాభాలకు కాతాదారుల నెక్కువచేసే మార్గాలు వ్యాపారపద్ధతులు. రూ 6-00 ఆత్మజ్ఞానము:- శరీరానంతరం ఆత్మనుగురించిన గొప్ప కొత్తవిషయాలు. రూ 2-50. పోష్టుఖర్చులు ఉచితం క్రింది అడ్రసుకు వ్రాస్తే వి.పి.పోష్టులో పంపబడును

దేశసేవ ప్రచురణలు, ఏలూరు, A.P

దక్షిణ రైల్వే టెండరు నోటీసు

విజయవాడలో 16—4—64 నుంచి మూడు సంవత్సరములపాటు డిపార్టుమెంటల్‌గా నిర్వహింపబడుతున్న రిఫ్రెష్‌మెంట్ రూములలో పరిశుభ్రపరిచేపనికి సీల్డు టెండర్లు విజయవాడ దక్షిణరైల్వే, డివిజనల్ సూపరింటెండెంట్‌చే (కమర్షియల్) కోరబడుతున్నవి.

టెండర్లు నిర్ణీత టెండరు ఫారములలో సీల్డు కవర్లలో పంపవలెను. సదరు ఫారములు డివిజనల్ సూపరింటెండెంట్ (కమర్షియల్, దక్షిణ రైల్వే, విజయవాడ—1 నుంచి పొందవచ్చును. ఇందుకుగాను ఒకరూపాయి (ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు) డివిజనల్ పేమాస్టరు, దక్షిణరైల్వే. విజయవాడ—1కి టెండరు ఫారముల ఖరీదు క్రింద చెల్లించి సదరు రశీదు చూపించవలెను.

టెండరు ఫారములు జారీచేయుటకు కడపటి తేదీ. 26—3—64 మ. 3 గం.

ధరావతు సొమ్ము రు. 150— డివిజనల్ పేమాస్టరు, దక్షిణ రైల్వే, విజయవాడ—1కి చెల్లించుటకు కడపటి తేదీ 2—4—64 మ. 3 గం.

టెండర్లు తీసుకొను కడపటి తేదీ — 9—4—64 మ. 3 గం.

టెండర్లు తెరచు తేదీ, వేళ—10—4—64 మ. 3 గం.

మిగతా వివరములు టెండరు ఫారములలో చూచుకొనవచ్చును.

(అనుమతిని)

డివిజనల్ సూపరింటెండెంటు,
విజయవాడ, 13—3—64.

MEI

safe and dependable

AC MOTOR STARTERS

designed to meet the needs of specific industries and produced to rigid standards of quality. MEI AC Motor Starters have become the first choice of equipment manufacturers all over the country

Manufactured by
THE MYSORE ELECTRICAL INDUSTRIES LTD.
P.O. Box 601, Bangalore 1?

MEI safest for everything in electric power control.

Engineering-Fabrication, Sales & Service
I.A.E.C. (Hyderabad) PVT. LTD.
Barman Bldg., Gunfoundry, Hyderabad.
Associated Offices:
BOMBAY . MADRAS . DELHI . CALCUTTA . BANGALORE.

వొళ్లునొప్పినుంచి యాడైన నివారణ, పొందండి



అనాసిన్ చాలా గుణకారి, ఎందుకనగా అది మందుల కూడిక—అచ్చంగా వైద్యుని ఔషధ యోగంవంటిది—శీఘ్రంగా సంపూర్ణ నివారణ గలిగిస్తుంది.

- అనాసిన్‌లో, శీఘ్రంగా నొప్పిని పోగొట్టే అధిక నొప్పినివారక ఔషధం గలదు.
- అనాసిన్, జ్వరమును తగ్గించును.
- అనాసిన్, తలనొప్పిని కలిగించే సామాన్యకారణమైన నరముల బిగువును వదలించును.
- అనాసిన్, తరుచుగా నొప్పిని, జ్వరమును, అనుసరించే నీరసమును తొలగించును.

Registered User. GEOFFREY MANNERS & CO. LTD. 2 బిళ్లలు 13 న.పై. మాత్రమే

అనాసిన్

చాలా మేలైనది
ఎందుకనగా అది 4 విధాల చర్యజరుపును

ఇదిగో! ఓ క్రొత్తరకం ఫిలిప్స్ మేస్ట్రో

.... రెండు* నూత్న ఆకర్షణలుగల సాటిలేని రేడియో!

★ 'బై-క్యాప్' బ్యాండ్ స్ప్రెడింగ్— సూదిమొన తేడాలో కూడా సులభంగా ట్యూనింగు చేయవచ్చును

★ 'బ్యాండ్-విడ్త్' కంట్రోల్— ఏ ఆటంకాలు లేకుండా బాగా వినిపించేలా తోడ్పడుతుంది.



ఎంతో అభివృద్ధిపరచిన బ్యాండ్ స్ప్రెడింగ్‌వలన ప్రపంచంలో ఎక్కడున్న షార్ట్‌వేవ్ స్టేషనైనా సునాయాసంగా, సరిగ్గా దొరుకుతుంది.

సాటిలేని దీని 'బ్యాండ్ - విడ్త్' కంట్రోల్‌వల్ల రెండుస్టేషన్లు కలిసిపోయి గొణుకుతున్నట్లు వినిపించి చికాకుపర్చకుండా బాగా స్పష్టంగా వినిపిస్తుంది.

అనేక విధాల అభివృద్ధి పరచిన యీ క్రొత్తరకం మేస్ట్రోలో బై-ఆంప్లి ఏర్పాటు, డ్యాష్ బోర్డ్ వైపు డైయలు, అధునాతన లో - లైన్ వాల్‌నట్ క్యాబినెట్‌వంటి ప్రత్యేక నోవోసోనిక్ లక్షణాలు ఎన్నో వున్నాయి.

మోడల్ : బి6సిఎ37ఎ. ఎ. సి. కి మాత్రమే :
7 నోవల్ వాల్వులు ; 6 వేవ్ బ్యాండ్లు
ధర : రూ॥ 898/- ఎక్సైజు సుంకం చేర్చబడింది
(ఇతర పన్నులు అదనం)

ఫిలిప్స్ నోవోసోనిక్ రేడియో

PHILIPS

ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్.

స్వచ్ఛమైన శబ్దగ్రహణానికి **ఫిలిప్స్** అంటెన్నా ఔట్‌డోర్ ఏరియల్
వెల: రూ. 12.95లు (స్థానిక పన్నులు అదనము)

అధికారం పొందిన ఫిలిప్స్ రేడియో వర్తకులు ఆంధ్ర

చంద్రమోహన్ అండ్ కో., ట్రంక్ రోడ్డు, కడప.
సిని ఆర్ట్ ఎంటర్ ప్రైజెస్, రేడియో సేల్స్ & సర్వీసు, మదనపల్లి.
సిటి ఎంపోరియం, రేడియో డీలర్లు, రాష్ట్రపతి రోడ్డు, తణుకు (ప. గో. జిల్లా)
సిటి ఎంపోరియం, పవర్‌పేట, స్టేషన్ రోడ్డు, ఏలూరు (ప. గో. జిల్లా)
కె. యస్. కోనిగి అండ్ సన్స్, పాత బజార్, కర్నూలు.
మాడరన్ ఆటో స్టోర్సు, కాన్వెంట్ వీధి, విజయవాడ.
వైజాగ్ రేడియో కంపెనీ, మెయిన్ రోడ్డు, విశాఖపట్నం.
సాయినాథన్ అండ్ కో. ట్రంక్ రోడ్డు, నెల్లూరు.
విజయ అండ్ కో, మెయిన్ రోడ్డు, గుంటూరు.
వాసవి జనరల్ ట్రేడర్సు, పోస్టు బాక్సు నెం. 42, తిమ్మంచర్ల (ఏ. ఓ.) గుంతకల్లు.
నేషనల్ సౌండ్ ఇంజనీరింగ్ వర్క్స్, మెయిన్ రోడ్డు, కాకినాడ.

18. 3. 64

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, MADRAS

ఉదయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY

★★ Regd. No. A-4

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య ౮౦౨౦౬౧

సంపుటి : 29 సంచిక : 66 విజయవాడ 18-3-1964 బుధవారం 6 పేజీలు : 8 న. పై.

ఆంధ్రప్రభ చందా వివరాలు

	అధికార ఏజంట్ల ద్వారా (రూ. న.పై.)	పోస్టుద్వారా (రూ. న.పై.)
ఒక నెలకు	2—61	2—90
3 నెలకు	7—71	8—65
6 నెలకు	15—56	17—00
ఒక సంవత్సరానికి	31—00	34—00

బొటనవ్రేలు-చిటికెనవ్రేలు

న్యూయార్కు, మార్చి 17:— ఒక వ్యక్తికి బొటనవ్రేలు లేకపోతే అతడు ఏమీ చేయలేడు. అతడికి జీవితంలో ఎంతో లోటు ఏర్పడుతుంది. శస్త్ర వైద్యనిపుణులు లోగడ బొటనవ్రేళ్లు లేనివారికి చూపుడువ్రేలు తీసి ఉపయోగిస్తూ వుండేవారు. కాని ఇటీవల అమెరికాలో ఇందుకు చిటికెనవ్రేలును ఉపయోగించిన ఉదంతం ఒకటి తెలియవచ్చింది. అతే చిటికెనవ్రేలు బొటనవ్రేలుగా పూర్తిగా మారడానికి కనీసం తొమ్మిదినెలలు పడుతుంది. ఇతర వ్రేళ్ల కన్న చిటికెనవ్రేలును బొటనవ్రేలుగా అరికించడం తనకు ఇష్టమని ఈ శస్త్రచికిత్సచేసిన డాక్టర్ సలివాన్ అన్నారు.

'అదనపు భూమిశిస్తు శాసనం పునఃపరిశీలన జరుగబోదు'

రెవిన్యూపద్దుపై చర్చకు సమాధానమిస్తూ అసెంబ్లీలో మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ప్రకటన

అదనపుశిస్తు, నీటిపన్ను, సెస్సులవలన మొత్తం రు. 6.5 కోట్లు ఆదాయం చేకూరనున్నట్టు వివరణ

హైదరాబాద్, మార్చి 17:— అదనపు శిస్తు ప్రతిపాదనవల్ల, మొత్తం రు 4 80 కోట్లు కంటె ఎక్కువరాబడిరాదని, ఈ ప్రతిపాదనలను పునఃపరిశీలించే ప్రశ్నలేదని, నేడు శాసనసభలో రెవిన్యూమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి రెవిన్యూ పద్దులపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ స్పష్టంగా ప్రకటించారు.

అదనపుశిస్తువల్ల, నీటిపన్ను, సెస్‌లవల్ల రు. 6.5 కోట్లు రాగలదనీ, ఈ విషయాన్ని ప్రతిపక్ష నాయకుడు శ్రీ సుందరయ్య కూడా అంగీకరించారని ఆయన అన్నారు. కొన్నిచోట్ల మొదట విధింపబడిన శిస్తులు చాలతక్కువగా ఉన్నవని, మరికొన్నిచోట్ల యిది రెండు, నాలుగు రెట్లు ఎక్కువ వుండవచ్చునని రెవిన్యూలో సగటున నూటికి 58 వంతులు హెచ్చింపబడినదని ఆయన అన్నారు.

సెటిల్‌మెంటును పునఃపరిశీలించి, శిస్తుని తగ్గించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా అని శ్రీ సుందరయ్య అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్తూ ప్రభుత్వ డిమాండ్‌కంటె, అదనపు రెవిన్యూ వచ్చినట్లయితే, రైతులకు రిలీఫ్ కలిగించే అంశాన్ని పరిశీలించగలమని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఉభయ శాసనసభలకు వాగ్దానం కావించారని, ప్రతిపక్ష నాయకులు కోరినట్లయితే, తాను వారితో ఈ సమస్యను చర్చించగలనని ఆయన అన్నారు. సైనికులకు అవసరమైన రిజర్వేషన్‌లు చేసినపిమ్మట, ప్రభుత్వంతన బంజరుభూముల పంపకంవద్ద తిరిగి పునఃపరిశీలించగలదనిఆయనతెలియచేశారు.

ప్రతిపక్షసభ్యుల వాకౌట్

అదనపు శిస్తువల్ల ప్రభుత్వ వైఖరికి నిరసనగా కమ్యూనిస్టులు, సోషలిస్టు డెమొక్రాట్లు, స్వతంత్రపార్టీ సభ్యులు నేటి సమావేశంనుంచి నిష్క్రమించారు.

పిమ్మట స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, కోత తీర్మానాలను [illegible] పిమ్మట రెవిన్యూ డిమాండ్లను వోటింగ్‌కు పెట్టగా అవి ఆమోదింపబడ్డాయి.

డిమాండ్లపై జరిగిన చర్చకు సమాధానం చెప్తూ, సెటిల్‌మెంటు ఆక్టుకు చేర్చబడిన సవరణలవల్ల, రైతులకు రు.2 కోట్ల వరకు రిలీఫ్ కలిగినదని, చట్టంవల్ల ఉత్పన్నమైన అనేక వ్యత్యాసాలు సవరింపబడ్డాయని, మిగిలిన వ్యత్యాసాలను తొలగించడానికి, రెవిన్యూబోర్డు ప్రథమ సభ్యునితో, ఇద్దరు ప్రధాన ఇంజనీర్లతో ఒక కమిటీ ఏర్పాటుచేయబడినదని, నీటిపన్నుల విధింపులోగల వ్యత్యాసాలు తప్పక తొలగింపబడగలవని ఆయన వాగ్దానం కావించారు.

అదనపు భూమిశిస్తుకు వ్యతిరేకంగా గత కొన్నివారాలుగా జరుగుతున్న ఆందోళన, సబబైనది కాదని, న్యాయవిరుద్ధమైనదని, ఆయన అన్నారు. అదనపు భూమిశిస్తుకు నిరసనగానే ఈ ప్రదర్శనలు జరుగుతున్నవితప్ప, ప్రభుత్వ పరిపాలనను స్తంభింపచేయడానికి కాదని, ప్రతిపక్ష నాయకులు చెప్పుకొంటున్నారని, కాని ఈ ప్రదర్శనలు ప్రభుత్వ పరిపాలనను ప్రత్యక్షంగా స్తంభింపచేయకపోయినప్పటికీ, ప్రదర్శకుల చర్యలు, పరోక్షంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగించడంలేదా అని ఆయన ప్రశ్నించారు.

అదనపు భూమిశిస్తువల్ల జిల్లాలవారీగా ఎంత ఆదాయం వస్తున్నదీ, శాసనసభ్యులకు సమాచారం అందచేశామని, తాలూకాలవారీగా కావాలంటే లెక్కలను అందచేయగలమని, లెక్కలను సరిగా అంచనా వేయక, తబ్బిబ్బుపడడం మంచిదికాదని, సభ్యులు పునఃసవరింపబడిన అంచనాలపై కాక, వాస్తవిక విషయాలపై ఆధారపడాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

ప్రణాళికలను నిర్విఘ్నంగా కొనసాగించడానికి మన రాష్ట్రంలో అదనపు శిస్తు అవసరమైనదని, పన్నులేనట్లయితే రు. 313 కోట్ల మేరకు పథకాలను అమలుపరచాలని ప్రభుత్వం భావిస్తున్నదని ఆయన తెలియచేశారు. ప్రతిపక్ష సభ్యులు కేవలం శిస్తు హెచ్చింపబడిన సందర్భాన్నే ప్రస్తావించారుతప్ప, సౌకర్యాలు కలిగించబడిన అంశాలను పేర్కొనలేదని, నీటిపన్ను, సెస్సులవల్ల వచ్చే ఆదాయం ప్రభుత్వానికికాక, పంచాయతీలు, సమితులకు అందుతుందని ఆయన వివరించారు. పన్నుల విధింపులో గ్రేడ్‌ల పద్ధతి, అదనపుశిస్తుకు ప్రత్యామ్నాయంగా స్వీకరించాలని ప్రతిపక్ష సభ్యులు సూచించిన సూచనను ఆయన త్రోసిపుచ్చారు.

బంజరుభూమి కోటిఎకరాలు ఉన్నట్లు శ్రీ సుందరయ్య చెపుతున్నారని, ఆయనతో ఏకీభవించడానికి తన కభ్యంతరం లేదని, కాని పంచడానికి ఎన్ని ఎకరాల బంజరుభూమి కలదనేదే ప్రధానప్రశ్న అని ఆయన అన్నారు.

సైనికులకు ప్రాధాన్య మివ్వవలెననే తలంపుతో, అత్యవసరపరిస్థితి ఏర్పడినపిమ్మట, బంజరుల పంపకాన్ని ప్రభుత్వం నిలిపి వేసినదని, ప్రతిప్రాంతంలోను సైనికులకు బంజరులు మినహాయింపబడినపిమ్మట, ప్రభుత్వం తన బంజరు పంపకపు విధానాన్ని పునః పరిశీలించి, ఎంతమేరకు బంజరులను పంచవీలున్నదో ప్రకటించాలని శ్రీ సుందరయ్య కావించిన సూచనతో తాను ఏకీభవిస్తున్నాననీ ఆయన అన్నారు.

పట్టాదారులకు ప్యాసుబుక్కులను చట్టబద్ధం చేయడానికై వచ్చే సమావేశంలో బిల్లు ప్రతిపాదింపగలమని, పట్టాలులేకుండా భూములు

[మిగతా 2 వ పేజీలో]

చిత్రజగత్తు!

'సినిమా అబ్బాయ్! మా పిల్లల సినిమా ఎలా వుంది? ....'
'ఫర్వాలేదు, డబ్బులొస్తాయిగాని ... ఇటూ, అవేసినా బొమ్మగా లేవు! అదే కష్టం!'

తిరుపతి యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్‌పై సభాహక్కులతీర్మానం

కమిటీకి నివేదించడానికి అసెంబ్లీ ఆమోదం

హైదరాబాద్, మార్చి 17:— శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సెలర్ డాక్టరు గోవిందరాజులు లెజిస్లేటర్లపై చేసిన విమర్శ సభాహక్కులకు వ్యతిరేకంగా ఉన్నదని, ఆ విషయాన్ని హక్కుల కమిటీకి పంపవలసిందిగా శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేడు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఆమోదించింది.

ఈ విషయాన్ని సరాసరి హక్కుల కమిటీకి పంపవచ్చునా లేక అలా పంపబోయేముందు ఆ విషయాన్ని సభ చర్చించవచ్చునా, అనే విషయాన్నినిర్ణయించడానికి నిబంధనలు స్పష్టంగా తెలియజేయడంలేదని, ఈ విషయంపై తన అభిప్రాయాన్ని రేపు ప్రకటిస్తానని స్పీకరు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి వివరించారు.

లెజిస్లేటర్లను వైస్-ఛాన్సెలర్ విమర్శించినట్లు ''ఇండియన్ ఎక్స్‌ప్రెస్'' 3-3-64తేదీ సంచికలో ప్రకటింపబడినదని, ఆ విమర్శ సభాహక్కులకు వ్యతిరేకమని, శ్రీ తెన్నేటి విశ్వనాథం సభాహక్కులతీర్మానాన్ని ప్రవేశపెట్టారని ప్రశ్నోత్తరాలసమయం ముగియగానే స్పీకరు తెలియచేశారు. ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రకటించిన విషయాలను స్పీకరు ఇలా చదివారు:

''విద్యావిషయాలలో రాజకీయ నాయకుల ప్రస్తుత దృక్పథంలో మార్పు వచ్చేవరకు ప్రమాణాలు అభివృద్ధి కానేరవని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సెలర్ శ్రీ గోవిందరాజులు ఇక్కడ (తిరుపతి) శుక్రవారం పేర్కొన్నారు.

శ్రీ వేంకటేశ్వర వైద్య కళాశాల తృతీయ వార్షికోత్సవానికి శ్రీ గోవిందరాజులు అధ్యక్షత వహించారు.

''ఉన్నత ప్రమాణాలను సాధించడానికి అంతరాయం, సౌకర్యాలులేకపోవడం, ఉపకరణాలు లేకపోవడం కాదనీ, ఉన్నత ప్రమాణాలను సాధించాలనే వాంఛ ప్రజలలో లేకపోవడమే దీనికి కారణమనీ, ఏది మంచి విద్య, ఏది చెడ్డ విద్య అని ప్రజలకు తెలియజేయడం ద్వారా ప్రజలలో వాంఛను ఉద్భవింపజేయ వచ్చుననీ, ఈ విషయంలో ఉపాధ్యాయులు ప్రధానపాత్ర వహించగలరనీ విద్యా విషయాలలో ఉపాధ్యాయులు చెప్పేదానిని మరింతగా పరిగణించాలనీ శ్రీ గోవిందరాజులు చెప్పారు.

''విద్యా విషయాలలో రాజకీయవేత్తలు జోక్యం కలిగించుకునే ధోరణిని శ్రీ గోవిందరాజులు విమర్శించారు.

''భవిష్యత్తులో నెలకొల్పదలచిన వ్యవసాయ విశ్వవిద్యాలయం విషయాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. విశ్వవిద్యాలయం పాలక వర్గంలో అధిక సంఖ్యాకంగా లెజిస్లేటర్లు ఉండాలని అన్నిపార్టీలు ఏకీభవించాయనీ, ఈ రకపు దృక్పథం మారకపోతే విద్యా ప్రమాణాలు యథాతథంగాఉంటాయనీఆయనఅన్నారు.

ఈ తీర్మానంపై శ్రీ విశ్వనాథం ఇలా ప్రసంగించారు: శ్రీ గోవిందరాజులు పెద్దవారు. వ్యక్తిగతంగా ఆయనంటే నాకు విశేష గౌరవం. అంతటి పెద్దలే ఇలాంటి విమర్శచేసే పక్షంలో ఇక అసెంబ్లీ అంటే ప్రజలకు గౌరవం ఉండదు. ''విద్యా విషయాలలో రాజకీయ వేత్తలు జోక్యం కల్పించుకునే ధోరణి''పై ఆయనగారు చేసిన విమర్శ రాజకీయవేత్త అంటే చెడు భావం కలుగజేసేటట్లు ఉంది.

అదిగాక రాజకీయవేత్తలు (పొలిటీషియన్స్) అనే పద ప్రయోగం కూడా అంత మంచిగా ప్రయోగింపబడలేదు. లెజిస్లేటర్లకు బాధ్యత లేదనీ, అందుచేత విద్యా ప్రమాణాలు దిగజారి పోయినవనీ ధ్వనింపచేసేటట్లు ఆయన విమర్శించారు.

రాజ్యాంగం ప్రకారం అసెంబ్లీ అధికార సంస్థ. రాష్ట్రంలో 3.6 కోట్లమంది ప్రజలు అసెంబ్లీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సంస్థను గురించి గౌరవప్రదంగా మాట్లాడలేని వారు దానిని గురించి అసలు ప్రస్తావించకుండా ఉండడం మంచిది. కొన్ని విమర్శలు సభ హోదాను కించపరచేవిగా పరిణమిస్తాయి.

ఈ దశలో శ్రీ విశ్వనాథం ''సంపాదకునకు లేఖలు'' శీర్షికలో ఒక పత్రికలో తరువాత ప్రకటించిన ఒక లేఖను చదివారు. లెజిస్లేటర్లపై ఆక్షేపణకరమైన కొన్ని విమర్శలు ఆ లేఖలో ఉన్నవని ఆయన చెప్పారు. పెద్దలు చేసిన విమర్శలు, ఇటువంటి అనేక విమర్శలకు దోవతీస్తున్నాయన్నారు.

అంతట శ్రీ విశ్వనాథం సభా హక్కుల తీర్మానాన్ని హక్కుల కమిటీకి పంపేందుకు అనుజ్ఞ ఇవ్వవలసిందిగా సభను కోరారు. ప్రతిపక్ష సభ్యులు దీనిని బలపరిచారు. తీర్మానాన్ని ఆమోదించడానికి కావలసినవ్వే వోట్లకంటెమించి వోట్లు వచ్చాయనీ, తీర్మానం ఆమోదింపబడినదనీ స్పీకరు ప్రకటించారు.

ఈ విషయాన్ని సభ ఎప్పుడు చర్చించవలసిందీ నిర్ణయిస్తానని స్పీకరు చెప్పారు.

(మిగతా 2 వ పేజీలో)

రాజ్యసభలో గందరగోళం

కమ్యూనిస్టులపై కృష్ణమాచారి విమర్శలను పురస్కరించుకుని సభ్యులమధ్య వాగ్యుద్ధం

న్యూఢిల్లీ, మార్చి 17:— నిన్న ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి, కమ్యూనిస్టులను గురించి పలికిన వాక్యంగురించి నేటిపుదయం రాజ్యసభలో కమ్యూనిస్టు సభ్యులు కోపోద్రేకంతో నిరసన ప్రకటించడంతో సభలో 20 నిమిషాలసేపు గందరగోళం జరిగింది.

ఉపాధ్యక్షురాలు శ్రీమతి ఆల్వా, కమ్యూనిస్టు సభ్యులను ప్రశాంతంగా వుండవలసిందిగా కోరినప్పటికీ గడబిడ జరుగక తప్పలేదు. ఒకానొక దశలో కమ్యూనిస్టు, కాంగ్రెస్ సభ్యులు ఒకరినొకరు తీవ్రంగా విమర్శించుకోగా గందరగోళం జరిగినట్లయితే, సభను వాయిదా వేయగలనని శ్రీమతి ఆల్వా సభ్యులను హెచ్చరించవలసి వచ్చింది.

నిన్న ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి, కమ్యూనిస్టులను గురించి పలికిన వాక్యాలలో, అభ్యంతరకరమైనవేదీ లేదని, వాటిని రికార్డుల నుంచి తొలగించవలసిన అవసరం లేదని, శ్రీమతి ఆల్వాఅన్నారు. నిన్న కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ [illegible] నిస్టులవలె దేశద్రోహిని కానని, ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి అన్నట్లు [illegible] జ్ఞాపకమే.

ప్రభుత్వ సభ్యులు ప్రతిపక్ష సభ్యులు సభా గౌరవాన్ని కాపాడాలని, ఎవరు ఏమి మాట్లాడినా, ఆచి, తూచి, మాట్లాడాలని సభ్యులు ఎవరు రెచ్చగొట్టినప్పటికీ రెచ్చిపోరాదని ప్రభుత్వ పక్ష సభ్యులు మరింత ఓర్మి వహించాలని ఇకముందు ఇట్టివి సంభవించవని తానాశిస్తున్నానని శ్రీమతి ఆల్వా అన్నారు.

కమ్యూనిస్టు పార్టీ సభ్యులందరిని దేశద్రోహులుగా పేర్కొని, ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి, సభామర్యాదలను అతిక్రమించారని, ఆయన్ని సభనుండి నిష్క్రమింపచేయవలసినదిగానో, లేక తన దూషణ వాక్యాన్ని ఉపసంహరించుకోవాలనో, సభాధ్యక్షుడు ఆదేశించాలని, కమ్యూనిస్టు సభ్యుడు భూపేష్‌గుప్త గట్టిగాపట్టు పట్టడంతో కాంగ్రెస్,కమ్యూనిస్టు సభ్యులమధ్య వాగ్వివాదం చెలరేగింది.

కొంతసేపు వాగ్వివాదం జరిగినపిమ్మట శ్రీ గుప్త, ఆయన అనుయాయులు, సమావేశం నుంచి వాకౌట్ చేశారు.

కమ్యూనిస్టునాయకుడు శ్రీ భూపేష్ గుప్త, శ్రీ కృష్ణమాచారిపై కొన్నివిమర్శలు చేయగా కాంగ్రెస్‌సభ్యులు 'లేదు, లేదు' అంటూ గట్టిగా అరిచారు.

సభాహక్కుల తీర్మానం

శ్రీ గుప్త ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారిపై ఒక సభాహక్కుల తీర్మానాన్ని కూడా ప్రవేశపెట్టారు. తీర్మానంపై మాట్లాడడానికి శ్రీ గుప్త ప్రయత్నిస్తూ ఉండగా, ఉపాధ్యక్షురాలు శ్రీమతి వైలట్ ఆల్వా, తీర్మానం పూర్తి పాఠాన్ని చదవడానికి తనకు కొంతవ్యవధికావాలని అన్నారు. సభవారు [illegible] కావడానికిముందు కొద్ది నిమిషాలుమాత్రమే ఆయన [illegible] బడింది.

అంతట ఆర్థికశాఖ డిప్యూటీమంత్రి శ్రీమతి తారకేశ్వరిసిన్హా 'అప్రాప్రియేషన్‌బిల్లు'ను ప్రతిపాదించడం మొదలుపెట్టగా తిరిగి కమ్యూనిస్టు, కాంగ్రెస్ సభ్యులమధ్య వాగ్వాదం చెలరేగింది.

శ్రీ కృష్ణమాచారి కమ్యూనిస్టులనుగురించి అన్నట్టి దూషణవాక్యాన్ని ఆయన ఉపసంహరించుకొడమో లేదా ఆ మాటలను రికార్డునుండి తొలగించడమో జరిగితేతప్ప కమ్యూనిస్టులు పూరుకోరని కమ్యూనిస్టుసభ్యుడు డాక్టర్ సుబ్బారావు గట్టిగా అరిచారు.

ఇలా కొంతసేపు వాగ్వాదం జరిగిన అనంతరం శ్రీ గుప్త, ఆయన అనుయాయులు సభనుండి వాకౌట్ చేశారు వారు అలా సభనుండి నిష్క్రమిస్తూ అధికారపక్షంవారు చాల సర్వస్వతంత్రంగా ప్రవర్తిస్తున్నారని, చెప్పేది వినడం వారికి ఇష్టంలేదని అన్నారు. అప్పుడు కాంగ్రెస్‌సభ్యులు ''అయితే వెళ్ళండి, వెళ్ళండి!'' అంటూ బిగ్గరగా కేకలువేశారు.

శ్రీ భూపేష్‌గుప్త తన ప్రసంగంలో వాడిన కొన్నిపదాలను ఉపాధ్యక్షురాలు రికార్డునుండి తొలగించివేశారు.

అయితే ఈ గందరగోళం జరిగినప్పుడు ఆర్థికమంత్రి సభలో లేరు.

కమ్యూనిస్టు, కాంగ్రెస్ సభ్యులమధ్య వాగ్వాదం చెలరేగుతున్నసమయంలో ఇద్దరుపోలీసులు సభ్యులు శ్రీ పి. ఎల్. కురీల్, శ్రీ జి. మురహరి అనువారు కొన్నిసూచనలు చేయబోగా, వారి సూచనలు ఎవరూ పట్టించుకోనందున వారిరువురూ కూడా సభనుండి నిష్క్రమించారు.

శ్రీ కృష్ణమాచారిపై విమర్శ

శ్రీ దయాభాయ్‌పటేల్ (స్వతంత్ర), శ్రీ ఎ. బి. వాజపెయి (జనసంఘం) మాట్లాడుతూ సభామర్యాదకు భంగకరంగా నేటిఉదయం సభలో జరిగిన కొన్ని విమర్శలు, ఎంతమాత్రం అనుమతించదగినవి కావని, వాటిని రికార్డుల నుండి తొలగించడం అవసరమని సూచించారు.

ఇవాళ ఉదయం జరిగిన ప్రసంగాలను తాము సావకాశంగావినలేదని, అందువల్ల ఆ ప్రసంగాలను జాగ్రత్తగా పరిశీలించి తరువాత అభ్యంతరకరమైన మాటలు ఏవైనా ఉన్నట్లయితే వాటిని రికార్డులనుండి తొలగించివేయగలనని ఉపాధ్యక్షురాలు వివరించారు.

అతరువాత కొన్నినిముషాలకు కమ్యూనిస్టు సభ్యులు తిరిగి సభలోకి వచ్చి తమస్థానాలలో కూర్చున్నారు.

తరువాత 'అప్రాప్రియేషన్‌బిల్లు'పై మాట్లాడుతూ శ్రీ భూపేష్‌గుప్త, శ్రీ కృష్ణమాచారిని నిశితంగా విమర్శించారు. శ్రీ గుప్త అలా విమర్శిస్తున్నప్పుడు, వ్యక్తులనుగురించి కాక విధానాలపై మాట్లాడవలసినదని ఉపాధ్యక్షురాలు పదేపదే ఆయనను హెచ్చరించవలసివచ్చింది.

శ్రీ దేవన్‌చమన్‌లాల్, శ్రీ ఎ. ఎం. లింగమ్ (కాంగ్రెస్)లతోసహా కొందరుసభ్యులు 'పాయింట్ ఆఫ్ ఆర్డర్లు' తీసుకురావలసివచ్చింది. ఒక సభ్యుడు సభలో మాట్లాడుతున్నప్పుడు మరొక సభ్యునిపై వ్యక్తిగతమైన ఆరోపణలుచేయరాదని, సభానిబంధనలలో ఇది ఒకటి అని వారు అన్నారు.

మంత్రులు ఎప్పుడూ వ్యక్తిగత ఆరోపణలకు గురికాక తప్పదని శ్రీ గుప్త వాదించారు. శ్రీ ప్రొఫ్యూమో వ్యవహారం బ్రిటిష్ కామన్స్ సభలో చర్చించడం జరిగినదని ఆయన పేర్కొన్నారు.

మంత్రిపై ఒక అభిశంసన, లేక విశ్వాసరాహిత్య తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు మాత్రమే

(మిగతా 3 వ పేజీలో)

జమ్మూలో పాకిస్తాన్ సైనికుల కాల్పులు

భారతీయ సైనిక స్థావరాలపై

న్యూఢిల్లీ, మార్చి17:— జమ్మూలో నిన్న సాయంకాలం రాజౌరికి వాయువ్యంగా సుమారు ఆరుమైళ్ల దూరంలోని భారతీయ సైనిక స్థావరాలపై పాకిస్తాన్ సైనికులు యుద్ధవిరమణ రేఖమీదుగా కాల్పులు జరిపారని నేడు యిక్కడకు అధికారపూర్వకంగా చేరిన సమాచారం తెలుపుతున్నది.

సాయంకాలం ప్రారంభమైన కాల్పులు నిర్విరామంగా తెల్లవారు ఝామువరకు కొనసాగినవి. యుద్ధవిరమణ ఉల్లంఘన జరిగినట్లు సమితి పరిశీలకులకు ఫిర్యాదు చెయ్యబడింది.

ఇండియాకు బ్రిటన్ ఋణ సహాయం

16.7 కోట్ల రూపాయలు

న్యూఢిల్లీ, మార్చి 17:— ఇండియా తృతీయ పంచవర్ష ప్రణాళికకు బ్రిటన్ 16.7 కోట్ల రూపాయలను ఋణంగా యివ్వడానికి నిర్దేశించబడిన ఒడంబడికలపై నేడు యిక్కడ సంతకాలుజరిగాయి. ఈ మొత్తంలో 6.7 కోట్ల రూపాయలు ఇండియాకు బ్రిటన్ ఎగుమతులకు చెల్లించవలసిన బాకీ క్రింద, 6.7 కోట్ల రూపాయలు వేర్వేరు ప్రాజెక్టుల నిర్వహణకు, 3.5 కోట్ల రూపాయలు భోపాల్‌లోని భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీకి నిర్దేశించబడ్డాయి.

కేంద్రంచే ధాన్య సేకరణ ధరల సవరణ

ఆహారధాన్యాలచిల్లరధరలునిర్ణయించడానికి రాష్ట్రప్రభుత్వానికి అధికారమిచ్చే సూచన

హైదరాబాద్, మార్చి 17:— రాష్ట్రంలో ఆహారధాన్యాల చిల్లర ధరలను నిర్ణయించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఇస్తూ, కేంద్రప్రభుత్వం బియ్యం సేకరణ ధరను సవరించాలని ఆలోచిస్తున్నట్లుగా నేడిక్కడ తెలిసింది.

మార్కెట్‌ధరకు, బియ్యం ప్రొక్యూర్‌మెంటు ధరకూ సంబంధంలేదని రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి విజ్ఞప్తిచేసింది. ధరల విధానం సవరించబడనంతవరకూ ప్రొక్యూర్‌మెంట్ లక్ష్యాన్ని పూర్తిచేసేందుకు సాధ్యంకాదని కూడా రాష్ట్ర ప్రభుత్వం తెలియజేసింది.

చిల్లరధరలు నిర్ణయించే విషయంలో కేంద్రప్రభుత్వం తగిన అధికారం ఇస్తేగాని రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగానూ చర్యతీసుకునేందుకు వీలులేదు. చిల్లరధర మామూలుగా మార్కెట్ ధరల ప్రాతిపదికపై నిర్ణయిస్తారు.

ధరల నిర్ణయంలో జరుగుతున్న ఆలస్యం కారణంగా బియ్యం సేకరణ మందకొడిగా సాగుతున్నదనే అభిప్రాయం ఇక్కడ వున్నది. దాని ఫలితంగా మార్కెట్‌లో స్వేచ్ఛగా సరుకురావడం లేదు.

భూమిశిస్తు వ్యతిరేక ఉద్యమం:

సత్యాగ్రహం విరమించే సూచన

హైదరాబాద్, మార్చి 17:— ప్రజాపార్టీ కమ్యూనిస్టు పార్టీలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన కార్యాచరణసంఘం వారిచే ప్రారంభింపబడిన సత్యాగ్రహం అయిదు రోజులుగా కొనసాగుతున్న అదనపు భూమిశిస్తు వ్యతిరేక [illegible] సూచనలు [illegible]

సత్యాగ్రహ ఉద్యమం ప్రతిష్టంభనానికి మధ్య [illegible] చేశాయి.

అదనపు భూమిశిస్తు [illegible] శాసనసభలోపల [illegible] 'ఇంటరప్ట్' లేక, ముఖ్య[illegible] వలను గురించి ఇంకా స్పష్ట[illegible] కార్యాచరణసంఘంవారు [illegible] ఒక లేఖ వ్రాశారని తెలుస్తున్నది.

ముఖ్యమంత్రి చేసినసూచనకు కల్పించాలనీ, అంతేకాని, ప్రతిష్టంభనకూ అడ్డువచ్చేదిగా ఉండరాదనీ, కార్యాచరణసంఘం ముఖ్యమంత్రికి వ్రాసినట్లు తెలుస్తున్నది.

బంజరుభూముల విషయంలో ముఖ్యమంత్రి అభిప్రాయాన్ని కార్యాచరణసంఘం మొత్తంమీద అంగీకరించినట్లు కనిపిస్తున్నది. అదనపుభూమిశిస్తు రు.480 లక్షలు విధింపబడినట్లు ప్రభుత్వం చెపుతున్నది. ఇది రు. 680 లక్షల మేరకు ఉంటుందని కార్యాచరణసంఘంవారు అంటున్నారు. ఇందుకు ఇంకా వివరీకరణ అవసరంగా అగుపిస్తున్నది.

అంతకుముందు కార్యాచరణసంఘం [illegible] లెజిస్లేచర్‌పార్టీ నాయకుడు శ్రీ ఎన్. సంజీవ రెడ్డిని కలుసుకున్నారు.

హైదరాబాద్, మార్చి 17:— అదనపు భూమిశిస్తు మొత్తం రు.480 లక్షలకు [illegible] లేకుండా [illegible] చేయడం జరుగు[illegible] బంజరు భూములు, [illegible] లేనివారికి త్వరలో పంచిపెట్టడం జరుగుతుందని ముఖ్యమంత్రి చేసిన సూచనలలో [illegible] మార్పు ఉండరాదని, ఆ సూచన యథాతథంగానే ఉండగలదని అధికారప్రతినిధి ఒకరు నేడిక్కడ వివరించారు.

ఈ వైఖరిని ప్రభుత్వం ఏంతమాత్రం మార్చు కోదలచలేదని, వారి ప్రతిష్టకోసం ప్రాతిపదిక [illegible] ఈ ప్రతిపాదనను పరిశీలించవలసినది ప్రతిపక్షపార్టీలవారేనని ఆయన అన్నారు.

పొగాకు నిల్వలపై పరపతి సౌకర్యాలు

లోకసభలో వ్యవసాయమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 17:— పొగాకు ధరలు పడిపోకుండా చూడటానికి గిడ్డంగి, పరపతి సౌకర్యాలను విస్తృతం చేయనున్నట్లు కేంద్ర వ్యవసాయమంత్రి డాకరు రామ్ సుభాగ్‌సింగ్ నేడు లోకసభలో తెలియజేశారు.

పొగాకుధరలు విపరీతంగా పడిపోవడాన్ని గురించి నేడులోకసభలో స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ ఎన్. జి. రంగా ఒకస్వల్పవ్యవధి ప్రశ్నవేశారు. గుంటూరులోనూ, ఆంధ్రప్రదేశ్‌లోని ఇతర కోస్తాజిల్లాలలోనూ ఎక్కువగ్రేడు వర్జీనియా పొగాకు 4 వేల టన్నులవరకూ నిల్వవున్న కారణంగా మూడుకోట్ల రూపాయలవరకూ విదేశీమారకద్రవ్యం నష్టంవచ్చినమాట నిజమేనా అని ఆయన ప్రశ్నించారు. స్టేటు ట్రేడింగ్ కార్పొరేషన్ రైతులకు గిట్టుబాటు కానిధరకు పొగాకు అమ్మమని అడిగిన సంగతిని గురించి కూడా ఆయన ప్రశ్నించారు. జనవరి నెల మధ్యలో మార్కెట్‌లోకి వచ్చినప్పటికి వర్జీనియా పొగాకుతగినంత అమ్మకం లేకపోయిందని ఉత్పత్తిదార్లకూ, వ్యాపారులకూ మధ్య ధర విషయంలో ఒప్పందం కుదరకపోవడమే కారణమని డాక్టర్ రామ్‌సుభాగ్‌సింగ్ చెప్పారు.

విదేశాలలో పొగాకుకు 'గిరాకీ' గత సంవత్సరంలో లాగానే వున్నదని ఉత్పత్తిదార్లు వ్యాపారస్తులూ పరస్పరం సంతృప్తి కరమైన ఒప్పందం కుదుర్చుకుంటే విదేశీద్రవ్యమారకం ద్వారా వచ్చే ఆదాయం తగ్గదనీ ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కేంద్ర పొగాకు సంఘం రెండూ సంయుక్తంగా ఉత్పత్తిదార్లకూ వ్యాపారస్తులకూ మధ్య ఒప్పందాన్ని కుదర్చడానికి ప్రయత్నిస్తున్నారని డాక్టర్ రామ్‌సుభాగ్‌సింగ్ అన్నారు.

కేంద్ర గిడ్డంగుల కార్పొరేషన్ చట్టం,

(మిగతా 3 వ పేజీలో)

కాశ్మీర్ సమస్యపై భద్రతాసంఘం చర్చ

ఇండియా అభ్యర్థనకు అనుగుణంగా వాయిదా పడవచ్చు

ఐక్యరాజ్యసమితి, మార్చి 17:— ఇండియా పార్లమెంటు సమావేశం ముగిసేవరకు భద్రతా సంఘంలో కాశ్మీర్ చర్చను వాయిదా వేయాలన్న భారతదేశం విజ్ఞప్తిని పురస్కరించుకొని సమావేశాన్ని వాయిదా వేసేసూచనలు కానవస్తున్నాయి.

భారత ప్రతినిధి శ్రీ బి. ఎస్. చక్రవర్తి భద్రతా సంఘం అధ్యక్షునికోరిన మీదట ఆయన పెక్కుమంది సభ్యులతో సంప్రదించారు. మెజారిటీ సభ్యులు భారతదేశంవిజ్ఞప్తిపట్ల సుముఖంగా వున్నారు.

బ్రెజిల్ ప్రతినిధి శ్రీ కార్లస్ ఆల్ఫ్రెడ్ బెర్నార్డెస్ శ్రీ భుట్టోతో సంప్రదించిమీదట ఒక నిర్ణయం తీసుకుంటారు. శ్రీబెర్నార్డెస్ భద్రతాసంఘంలోని ఏడుగురు సభ్యులతో సమస్యా పరిష్కారానికై ఇండియా, పాకిస్తాన్‌లకు ఒక విజ్ఞప్తిచేయడానికి ఒక తీర్మానాన్ని ప్రతిపాదిస్తారు.

ఇండియా కోరిన విధంగా, చర్చను మేనెల వరకు వాయిదా వేయడానికి అమెరికా అంగీకరించవచ్చునని అభిజ్ఞవర్గాలవారు సూచించారు.

నిజానికి ఇండియా అసలు ఏ సమావేశాన్నీ కోరడంలేదు. ఏకారణాలవల్లనైనా క్రిందటి సమావేశంజరిగిందో ఆకారణాలు నిరాధారమైనవని ఋజువైనందున భద్రతాసంఘం నిరవధికంగా వాయిదా పడింది.

అయితేయిప్పుడు బ్రిటన్ అమెరికాలుపాకిస్తాన్‌కు అనుకూలంగా నేటి సమావేశానికి అంగీకరించినవి కనుక అవి ఇండియా అభ్యర్థనను మన్నించవచ్చు.

మేనెల వరకు కాశ్మీర్‌పై చర్చను వాయిదా వెయ్యవలసినదిగా భద్రతాసంఘం నేటి మధ్యాహ్నం సమావేశమైనప్పుడు ఇండియా ప్రతిపాదించగలదనీ ఒకవేళ అందుకు భద్రతాసంఘం అంగీకరించని పక్షాన ఈ సమావేశంలో పాల్గొనబోవచ్చుననీ తెలుస్తున్నది.

భద్రతాసంఘం నేటిమధ్యాహ్నం (ఇండియా కాలమానాన్ని బట్టి బుధవారం 1—30 గంటలకు) సమావేశం కావలసివుంది. పాకిస్తాన్‌విదేశాంగమంత్రి శ్రీజుల్ఫికర్‌అలీభుట్టో ముందుగా ప్రసంగించగలరని అనుకొంటున్నారు.

శ్రీ భుట్టో ప్రసంగానికి సిద్ధమవేళ ఇండియా వాయిదా ప్రతిపాదన చెయ్యవచ్చు. ఇండియా ప్రతిపాదనను చర్చించి వోటుకు పెట్టవలసినదిగా భద్రతాసంఘంసభ్యత్వ మంగల ఒకరాజ్యంకోరవచ్చు.

C. S. T. No. 2927 R. C. No. 19816 Phone: 147.

నూతన పద్ధతిని తయారుచేయబడినది! శ్రీఘ్రముగ గట్టిపడునది

పర్మిట్ అవసరంలేదు : సర్కారువారిచే పరిశీలించబడినది

P. H. C. CEMENT

కట్టడపుపనులకు మిక్కిలి శ్రేష్ఠమైనది

ఏజెంటు లేని ప్రతిచోట ఏజెంటు కావలెను



ప్రీమియర్ హైడ్రాలిక్ సిమెంటు కంపెనీ

No. 23 A. శ్రీనివాసపురం — తిరూరు.

ఆంధ్రప్రాంతాలకు:

M. K. NAIK,
KRISHNA TRADING COMPANY,
Bashir Bagh-Hyderabad.
Phone Res: 41420: Office: 36124.

దండకారణ్య - బొలంగీర్ - కిరిబురు రైల్వే ప్రాజెక్టు

Tender Notice No. BR/KB/57
dated 11-3-64

కొత్తవలస జిల్లా కొత్త రైల్వేలైను నిర్మాణ సందర్భమున ''మేజర్ బ్రిడ్జిల నిర్మాణముకొరకు (గర్డరులతో స్టీల్ వర్కు మినహా) 1-40' స్పాన్-2 నంబర్లు: 2×40+1×30'= 1 నం. మరియు మిస్‌లేనియస్ పనులు (రోడ్ డైవర్షన్ సంబంధించి) ఆరకులో 11 డిస్ట్రిక్టు పి.హెచ్. 1346.00 మరియు సి హెచ్. 234.00 మధ్య (మాచ్‌ఖండ్ రోడ్డు పద్మాపూర్ స్టేషన్ల మధ్య) అనుభవముగల కంట్రాక్టర్ల వద్దనుంచి సీలు వేయబడిన టెండర్లు నిర్ణీత ఫారములో కోరబడుచున్నవి. టెండర్లు దిగువ సంతకందారు ఆఫీసులో 13-4-64 సా. 3-00 గం. వరకు తీసికొనబడి అదే తేదీ సా. 3-30 గం. లకు తెరువబడును.

టెండరుతో చెల్లించవలసిన ధరావతు సొమ్ము రు 906—సెక్యూరిటీ డిపాజిట్టు రు 2,719.

కంట్రాక్టు నిబంధనలు వగైరాలతో టెండరు ఫారములు పెట్టె 1కి రూ 5—లు (అయిదు రూపాయలు మాత్రమే) (వాపసు చేయబడదు) చెల్లించి 14-4-64 వరకు ఆఫీసు దినము లలో ఏ దినమునైనను దిగువ సంతకముదారు ఆఫీసునుంచి పొందవచ్చును. ఈ మొత్తము చీఫ్ కాషియర్, డి. బి. కె. రైల్వే ప్రాజెక్టు, వాల్తేరు ఆర్. ఎస్.కు స్వయముగాగాని, మనియార్డరు ద్వారాగాని చెల్లించి పదరు రసీదును టెండరు డాక్యుమెంట్సు పత్రముల చేయబడుటకుగాను ఈ ఆఫీసుకు పంపవలెను.

డెప్యూటీ చీఫ్ ఇంజనీరు,
దండకారణ్య—బొలంగీర్—కిరిబురు రైల్వే ప్రాజెక్టు,
బొర్ర పి.ఆ. బొర్రా, విశాఖపట్నంజిల్లా.

టెండరు నోటీసు

కొర్కత్ర షుగర్ కాల. ఆంధ్ర పేపరుమిల్సు, రాజమండ్రి, ఆంధ్రప్రదేశ్.

రాజమండ్రి ఆంధ్రపేపరు మిల్లుకు — 1964—65 సంవత్సరమునకు కావలసిన (Stores) సామానులు సరఫరా చేయుటకును, మరియు మిల్లువద్ద, స్టేషనువద్ద కొన్ని పనులు చేయుటకును తేది 27-4-64 సాయంత్రము 5 గంటలవరకు సీలు (లక్కముద్ర) వేసిన టెండర్లు కోరబడుచున్నవి. సప్లయి చేయ వలసిన ముడిసరకుల వివరములను సప్లయి చేయవలసిన విధానములను మరియు ఇతర వివరములను జనరల్ మేనేజరు, ఆంధ్రపేపరు మిల్సు, రాజమండ్రి నుండి ప్రతి షెడ్యూలుకు రూ 2—04 న. పై. మనియార్డరుద్వారాగాని, స్వయముగాగాని చెల్లించి దరఖాస్తు ఫారములు పొందవచ్చును. చెల్లించిన సొమ్ము వాపసు చేయబడదు. టెండరుదారులు మనియార్డరు ఫారములో షెడ్యూలు నెంబరు, వివరములు, మని ఆర్డరుచేయు కారణము టెండరుదారు వ్రాయవలెను. సిద్ధముగా చెల్లించవలసినవి కోరబడిన సరుకుల సంకేతములు:

వివరము:
చిన కాగితములు, మొదటి పాతగోనెసంచులు, మరియు

కాస్టిక్ సోడా, గ్లాబర్‌సాల్టు, సున్నపురాయి, సోడియం సిలికేట్ బ్లీచింగు పౌడరు వగైరా.

3. పేపరు పరిశ్రమకు ఉపయోగపడే కలర్సు మరియు డైసు.

4. బేరింగు మరియు రివింగుసామానులు— హెస్సెలువ్ క్లాత్, పురికొస, గన్‌నీపు.

5. పంట చెరకు (సిరిమాను మరియు వూరు జాతి).

6. మెకానికల్ మరియు జనరల్ ఇంజనీరింగ్ సామానులు.

రోప్సు, ప్లాట్ బెల్టింగులు మరియు ఇతర పైపులు.

షాపు టూల్సు మరియు అప్లయన్స్.

జి. ఐ. పైపులు, ఫిట్టింగులు.

పికింగ్, జాయింటింగ్ సామానులు.

11 ఎలక్ట్రోడ్లు, వెల్డింగు పరికరములు.

12 ఎలక్ట్రికల్ సామానులు.

13 బాయిలర్ హౌస్ సామాన్లు.

14 స్టీమ్‌పైపు, ఫిట్టింగులు.

15 ...

16 బిల్డింగ్ సామానులు.

17 ... మరియు రోలర్ బేరింగులు.

18. గేజిలు మరియు థర్మామీటర్లు.

19. లారీలకు, వానులకు స్పేర్ పార్టులు.

20. పెయింట్సు మరియు వార్నీషులు.

2. 1964—65 సంవత్సరమునకు పేపరు మిల్లువద్ద చేయవలసిన పనుల షెడ్యూలు వివరములు:—

(1). రాజమండ్రి రైలు స్టేషనువద్ద వేగన్ల నుండి సామానులు దించుటకును, తిరిగి లారీలలో వేసుకుని చేయుటకును పేపరు బేల్సులను స్టేషను వద్ద వేగన్లలో నింపుటకు.

(2) పెదురు గోదావరి కోటిలింగాల రేవునుండి పేపరుమిల్లుకు చేర్చి నిర్ణయించిన స్థలములో లాటు కట్టుటకు, లారీలలో వచ్చు వెదురును మిల్లులో లాటుకట్టుటకు.

(3). కాల్చిన బొగ్గు, వెదురు దుమ్ము తొలగుటకు.

(4) హైదరాబాద్, సికింద్రాబాద్ నగరములందుగల గవర్నమెంటు ఆఫీసులనుండిన్ని, ఆంధ్రప్రదేశ్ మిగతా జిల్లాలందుగల గవర్నమెంటు ఆఫీసులనుండి చిత్తు కాగితముల సేకరణ చేయుటకు.

జనరల్ మేనేజర్,
ఆంధ్ర పేపరు మిల్సు, రాజమండ్రి,
ఎకి—360/64—1.

లక్ష్మీచంద్ చెల్లాని మృతికి సానుభూతి సభ

హైదరాబాద్, మార్చి 17 :— ప్రముఖ పార్శ్వకుడు, సాంఘిక సేవకుడు, దానధర్మ నిరతుడు అయిన శ్రీ లక్ష్మీచంద్ చెల్లాని మృతికి శోకారం, బంటనగరాలలోని జైన శ్రీ సంఘం మొన్న సానుభూతి సభ జరిపింది.

శ్రీ క్రోధినామ సంవత్సర

అధికచైత్ర శుద్ధ పంచమి
1964 మార్చి 18, బుధవారం
శుద్ధ పంచమి రా. 10—44 వరకు
భరణి ప. 9—00 వరకు
వర్జ్యం: రా 6—11 నుండి 9—41 వరకు

ఈశ్వర విధానాలు

అతిశయమైన సౌలోపూర్వదర్శనం వలె ఉన్నది ఇప్పటికీ మానవజాతి. కనుకనే ఈశ్వరుడు అందుకు తగిన కొలుపులు, సమ్మోటులు మొదలైనవి ఉపయోగించవలసి వస్తున్నది. ఉత్కృష్టతలోనికి తనను తాను రూపాంతరం చెందించుకొనే ప్రవృత్తి మానవజాతిలో అభివ్యక్తమై అందుకు సహకరించినకొలదీ, ఈశ్వరుని విధానముకూడా మృదుతరములై అవలీలగా లక్ష్యసిద్ధికి సాధకభూతములు కాగలుగుతాయి.

—శ్రీ అరవింద.

ఆంధ్రప్రభ

1964 మార్చి 18, బుధవారం

విద్యాప్రమాణాలు

ఆంధ్రప్రదేశంలోని విశ్వవిద్యాలయాలలోని విద్యాప్రమాణాలను గురించి, పరీక్షా ప్రమాణాలను గురించి పరిశీలన జరపడానికి ఆయా - యూనివర్సిటీల ప్రతినిధులతోను, విద్యావేత్తలతోను, శాసనసభ్యులతోను ఒక కమిషన్‌ను నియమించ బోతున్నట్లు విద్యామంత్రి శ్రీ పి వి.జి. రాజుగారు మొన్న శాసనసభలో ప్రకటించారు.

రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయాలూ ఈ విషయంలో ఇచ్చవచ్చినట్లు మూడు దారులలో పోక పంస్సరం కూడబలుక్కొని ఒక సమన్వయమార్గాన్ని అనుసరించడం అవసరమే. విశ్వవిద్యాలయాలు స్వపరిపాలనాధికారం గల సంస్థలుగదా అని, ఇందును గురించి ఏ కాభిప్రాయానికి రాకుండా వుండవలసిన ఆగత్యం ఎంతమాత్రమూలేదు. సమన్వయానికొక గటి ప్రయత్నం జరిగి తీరవలసినదే.

ఆంధ్రప్రదేశంలోని మూడు యూనివర్సిటీలూ మూడువిభిన్న ప్రాంతాలలో వెలసినప్పటికీ, ఒకే ఆంధ్రజాతి ఆశయాలను ప్రతిబింబించవలసివున్నవనేది మరువరాదు. మూడు యూనివర్సిటీలలో తయారైన విద్యార్థులు అటు దేశానికీ, ఇటు రాష్ట్రానికీ కూడా తమ తమ విజ్ఞానాలతో ఉపయోగపడవలసిన వారే. ఏ విశ్వవిద్యాలయానికుండే వైశిష్ట్యం దానికి ఉన్నప్పటికీ, ప్రమాణాలలో అంతరం ఉండడం మాత్రం అపేక్షణీయం కాదు.

ఈ అవసరాన్ని గుర్తించి నందువల్లనే మూడు విశ్వవిద్యాలయాల ఉపాధ్యాయులూ పైన పేర్కొన్న కమిషన్ ఏర్పాటుకు అంగీకరించారని భావించవలసి వున్నది. కమిషన్ ఏర్పాటైపరిశీలన ప్రారంభించినప్పుడు, హృదయపూర్వకమైన సహకారం దానికి వీరు అందివ్వగలరని మా ఆశిస్తున్నాము. ఏమైనప్పటికీ రాష్ట్రంలో విద్యాప్రమాణాలు భిన్నరీతులలో నెనప్పటికీ ఒకేస్థాయిలో ఉండేటట్టు శ్రద్ధతీసుకోడం అత్యంతావశ్యకం.

చతుర్థ పంచవర్షప్రణాళిక కాలంలో కొన్ని కళాశాలలయందు తెలుగును బోధనాభాషగా ప్రవేశపెటడానికి గైకొన దగిన చర్యలగురించి పరిశీలించడానికి ఒక సదస్సు త్వరలో ఏర్పాటు కాగలదనికూడా విద్యామంత్రి చెప్పారు. ఇట్టి ప్రయత్నాలు, ప్రయోగాలు తప్పక జరుగవలసినవే. అయితే ఇటే మార్పులవల్ల విద్యాప్రమాణాలు పడిపోతవనే భయానికి అవకాశం లేకుండా తగిన కటుదిటాలు జాగ్రత్తగా ఆలోచించి చేయడంకూడా అవసరం.

విశ్వవిద్యాలయ స్థాయిలో కూడా ప్రాంతీయభాష బోధనా భాషగా ఉపయోగించబడితే తప్ప ప్రాంతీయభాషకు పూర్ణవికాసం సిద్ధించదు. ప్రాంతీయభాష ఇంగ్లీషంత వికాసం ఇప్పుడు చెంది వుండనిమాట వాస్తవమే. కాని, కలకాలం దీనిని ఇట్టి అపరిపక్వస్థితిలోనే పడవేసి ఉండడానికి వీలులేదు. సునిశ్చితమైన చర్యల ద్వారా, ఈ వికాసం త్వరితగతిని చేకూరేటట్టు త్రికరణ శుద్ధిగా ప్రయత్నాలు జరిగితీరాలి.

ప్రాంతీయభాషలు బోధనాభాషలైనప్పుడు, భారతదేశంలోని విద్యార్థులు పరస్పరానుబంధంలేక ఎవరికివారే అన్నట్టు తయారౌతారేమో అని భయం కలుగడం సహజమే. కాని, ఈ భయాన్ని నివారించడానికే విద్యార్థుల ఇంగ్లీషు భాషా విజ్ఞానాన్ని మరింత శ్రద్ధతో వృద్ధిపొందించవలసిన అవసరం ఉన్నది. బోధనాభాషగా లేకపోయినా ఇంగ్లీషు ప్రత్యేకశ్రద్ధతో విద్యాలయాలలో అభ్యసించబడితే ఈ లోటు చాలవరకు సర్దుబాటు కాగలదనడానికి సందేహంలేదు.

అఖిలభారత స్థాయిలో అధికారభాషగా ఎప్పటికైనా హిందీయే సముచితస్థానాన్ని ఆక్రమించవలసివున్నది గనుక, విద్యాలయాల్లో హిందీకి కూడా ప్రత్యేకస్థానం కల్పించకతప్పదు. ప్రతి విద్యార్థి ప్రాంతీయభాష, హిందీ, ఇంగ్లీషు-ఈ మూడూ తప్పనిసరిగా అభ్యసించాలని నిర్దేశించబడినది ఇందుకోసమే. ఈ సూత్రాన్ని త్రికరణశుద్ధిగా అమలు జరపాలన్నట్టయితే మూడింటిలో ఏ ఒక్కభాషా బోధస్థాయిని దిగజారనివ్వరాదు. విద్యాప్రమాణాలుకూడా దీనిని అనుసరించే వుంటాయి.

ప్రాంతీయభాషను విశ్వవిద్యాలయాల స్థాయిలో కూడా బోధనాభాషగా ఉపయోగించే రోజు వచ్చినప్పుడు, విద్యార్థులకు ఇంగ్లీషు, హిందీ భాషల్లో విజ్ఞానం కూడా మరింత ఎక్కువగా పుటింపజేయ్యడానికి సదవకాశాలు ఏర్పడుతాయని విశ్వసించవచ్చు. అట్టి అవకాశాలు కల్పించడానికి ప్రత్యేక ప్రణాళికలను రూపొందించడం కూడా అవసరం. కేంద్రస్థాయిలో కేంద్ర విద్యామంత్రి శ్రీ చాగ్లా నియమించనున్న కమిషన్‌కూడా ఈ లక్ష్యసిద్ధికే ఉపాయాలు సూచించగలదని ఆశిస్తున్నాము.

భూమిశిస్తు శాసనం

(1 వ పేజీ తరువాయి)

దున్నుకొంటున్న రైతులను భూములనుంచి తొలగించబోమని, ముహాదారీ, ముల్కాకారీ పద్ధతులు రద్దుచేయబడగలవని, సర్వేలోని లోపాలను సవరించడానికి ఉద్యోగులు నియమించబడ్డారని ఆయన వివరించారు.

లా కమిషన్, ల్యాండ్‌రెవిన్యూకోడ్‌ను రూపొందించినదని, రెవిన్యూబోర్డు దానిని పరిశీలించడం పూర్తి అయినదని, దానిని ప్రభుత్వమిప్పుడు పరిశీలిస్తున్నదని ఆయన తెలియచేశారు. అదే విధంగా రెవిన్యూబోర్డు స్టాండింగ్ ఆర్డరులను సమైక్యపరచడానికి కృషిజరగగలదని, ఈనాము చట్టం సమైక్యపరచవలసి ఉన్నదని, తెలంగాణా చట్టంలోని కొన్ని సెక్షన్లను, సమైక్యబిలు ద్వారా అమలుపరచవలసి ఉన్నదని ఆయన అన్నారు.

గ్రామోద్యోగుల విషయంలో ఉన్నితన్ కమిటీ సిఫారసులను అమలుపరచడంలో ప్రభుత్వం వాంఛాప్యం చేసినమాట నిజమే అని, సిఫారసులను అమలుపరచినట్లయితే కలుగనున్న ఫలితాలను గురించి ప్రభుత్వం ఆలోచించవలసి రావడమే దీనికి కారణమని ఆయన అన్నారు.

అంతకుముందు శ్రీ సుందరయ్య తన ఉపన్యాసాన్ని ముగిస్తూ, అదనపు భూమిశిస్తు పట్ల ప్రభుత్వం తన ప్రతిష్ఠకోసం ప్రాకులాడక, రైతులకు ఎంతవరకు రిలీఫ్ ఇవ్వనున్నదో, ప్రకటించాలని కోరారు. మంత్రి సమాధానం చెప్పిన పిమ్మట నేషనల్ డెమొక్రాట్సు నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం, ఏ యే పద్ధతి నీటివనరుల క్రింద రాష్ట్రంలో ఎంత ఆయకట్టు సాగుఅవుతున్నదో ప్రభుత్వం తమకుసమాచారం అందచేయలేదని అన్నారు.

తిరుపతి యూనివర్సిటీ

(1 వ పేజీ తరువాయి)

శ్రీ సుందరయ్య: ఆ విషయాన్ని సభ చర్చించడానికి వీలులేదు. దానిని హక్కుల కమిటీకి నివేదించాలి. కమిటీ నివేదిక అందిన పిమ్మట సభ దానిని చర్చిస్తుంది.

అంతట స్పీకరు నిబంధనలను తిలకించారు. నిబంధనలు ఈ విషయంలో సుస్పష్టంగా లేవన్నారు. రేపు తన అభిప్రాయాన్ని ప్రకటిస్తానన్నారు.

శ్రీ తెన్నేటి: హక్కుల సంఘానికి నివేదించవలసిందిగా నా తీర్మానంలోనే ఉన్నది.

చాలామంది సభ్యులు: నిబంధనలు సుస్పష్టంగా లేనప్పుడు వాటిని ఎందుచేత సవరించకూడదు?

స్పీకరు: దీనికిగాను నిబంధనల కమిటీ అంతర్గతమే ఏర్పాటు చేయబడినది.

అమలులో వున్న మధ్యరకం నీటివనరులకే ప్రాధాన్యం

ఆ పిమ్మటనే కొత్తవి ప్రారంభింపబడగలవని శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ప్రకటన

హైదరాబాద్, మార్చి 17:—

ప్రస్తుతం అమలులోనున్న మధ్యరకం - ఇరిగేషన్ పథకాలు పూర్తిచేసిన తరువాతనే కొత్త మధ్యరకం పథకాలను చేపటడం ప్రభుత్వాశయమని, పెక్కు పంచవర్ష ప్రణాళికల కాలంవరకు పథకాలకన్న ఒక్క ప్రణాళికా కాలంలో పూర్తికాగల పథకాలనే ప్రారంభించగలనిమ, నేటి అసెంబ్లీ సమావేశంలో ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖలమంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ప్రకటించారు.

ఏలూరు, గుంటూరు, హైదరాబాద్‌లలో మూడు శాశ్వత పరిశోధన విభాగాలున్నాయని, శ్రీ భాట్టం శ్రీరామమూర్తి (కాంగ్రెస్) ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు.

ఇరిగేషన్, హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టులపై పరిశోధన జరపడానికి ప్రత్యేక శాశ్వత పరిశోధన కేంద్రాలను నెలకొల్పాలని, ఇందులో పరిశోధనారంగంలో తగినంత అనుభవంకల ఇంజనీరులను నియమించాలని, కేంద్ర ఇరిగేషన్‌బోర్డు సిఫారసు చేసిందని మంత్రి చెప్పారు.

ద్వారణపిగువాగు (దర్శితాలాకా) వద్ద డామ్ నిర్మించడానికి పరిశోధన జరిగిందని, ఇందుకు 9.61 లక్షల రూపాయల వ్యయం అంచనా వేయబడిందని, శ్రీ టి. చంచయ్యకు మంత్రి జవాబు చెప్పారు.

తమ్మిలేరు రిజర్వాయర్

పశ్చిమగోదావరిజిల్లా వాగిరెడ్డిగూడెంలోని తమ్మిలేరు రిజర్వాయర్ పథకానికి, కేంద్ర విద్యుచ్ఛక్తి, నీటిపారుదల కమిషన్ సాంకేతిక అనుమతి, రాష్ట్రప్రభుత్వ మంజూరు లభించనప్పటికీ, దానిని చేపట్టటం జరిగిందని కాని, గత సెప్టెంబరులో ఇరిగేషన్‌శాఖ చీఫ్‌ఇంజనీర్, ప్లానింగ్ కమిషన్ ఆమోదముగా, రాష్ట్రప్రభుత్వ మంజూరు లభించేవరకూ ఈ పథకంపై ఇకముందు ధనం వెచ్చించవద్దని ఆదేశించారని, అందువలన ప్రస్తుతం పని నిలుపు చేయబడిందని, 1963 వ సంవత్సరం సెప్టెంబరువరకు ఈ పథకంపై రు. 5,05,798 లు ఖర్చయిందని, మూడవ ప్రణాళికలో యీ పథకం పూర్తికాదని, మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి, శ్రీ పేట బాపయ్య (కాంగ్రెస్)కు చెప్పారు.

కంబగడ ప్రాజెక్టు

శ్రీకాకుళంజిల్లా సీతంపేట ఏజెన్సీ ఏరియాలోని కంబగడ్డ ప్రాథమిక ఇరిగేషన్ ప్రాజెక్టు అంచనా పూర్తయిందని, ఈ బుతువులోనే పని ప్రారంభించవలసిందిగా శ్రీకాకుళంజిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరును చీఫ్‌ఇంజనీర్ కోరారని శ్రీ ఎం. పిచ్చయ్య (సి. డి. ఎల్. ఎఫ్)కు మంత్రి సమాధానమిచ్చారు.

చంపావతిపై రిజర్వాయర్

శ్రీకాకుళంజిల్లా సాలూర్ తాలూకాలోని చంపావతినదిపై రిజర్వాయర్ నిర్మించడానికి ప్రాథమిక పరిశోధన పూర్తయిందని, యిందుకు రు. 35.88 లక్షలు అంచనా వేయబడిందని, ఈ రిజర్వాయర్‌వల్ల 6,600 ఎకరాలభూమికి నీటివసతి లభించగలదని శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి, శ్రీ టి. సన్యాసినాయుడు (కాంగ్రెసు)కు చెప్పారు.

కరా మరినదిపై వంతెన

తరువాత శ్రీ కె. భీమ్‌రావు (కాంగ్రెసు)కు సమాధానమిస్తూ, ఆసిఫాబాద్—ఉట్నూర్ రోడ్డువద్ద కరామరినదిపై వంతెన నిర్మాణం సంవత్సరంలోగా పూర్తికాగలదని, యిందుకు 2.27 లక్షల రూపాయల ఖర్చు అంచనా వేయబడిందని, ఈ నెలాఖరులోగా పని ప్రారంభించబడగలదని చెప్పారు.

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు మంత్రులు, ఉన్నతాధికారులు త్వరగా ప్రయాణంచేసే సౌకర్యంకోసం ఒక విమానాన్ని కొనాలని రాష్ట్రప్రభుత్వం సంకల్పించిందని, ఇటువంటి సౌకర్యం లేనందున 'సీలేరు'వంటి ప్రాంతాలను సందర్శించడానికి మూడు, నాలుగు రోజులు పడుతున్నదని, శ్రీ ఇ. అయ్యపురెడ్డికి మంత్రి జవాబు చెప్పారు.

శ్రీ వావిలాల: ఈరోజులలో అనేక విమాన ప్రమాదాలు జరుగుతున్నాయి. మన మంత్రులు ఉన్నతాధికారులు ఇటువంటి సాహసం చేయడం ఎందుకు ?

శ్రీ సుబ్బారెడ్డి: ప్రస్తుతం వున్నవాళ్ళు పోకపోతే, క్రొత్తవాళ్ళు ఎలా రాగలరు ?

బూరంపాడు పోలీసు సబ్-ఇన్‌స్పెక్టర్

శ్రీ ఎస్. ప్రసాదరావు, శ్రీ కె. బుచ్చయ్య (సి.డి. ఎల్.ఎఫ్.)ల ప్రశ్నకు సమాధానమిస్తూ హోమ్‌మంత్రి శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్, బూర్గంపాడు పోలీస్ సబ్‌ఇన్స్‌పెక్టర్‌పై చేయబడిన ఆరోపణలు నిరాధారమైనవిగా కనుగొని, ఆయనపై ఎట్టిచర్య తీసికోనలేదని చెప్పారు.

ఈ సమాధానంపై ప్రశ్నపరంపరలు కురిశాయి. పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు ఈ విషయంపై దర్యాప్తు జరిపారని మంత్రి చెప్పారు. ఈ సబ్‌ఇన్స్‌పెక్టర్ ఒకరిని ఎనిమిదవ తేదీన అరెస్టుచేసి, మేజిస్ట్రేట్‌వద్ద 10 వ తేదీన హాజరుపెట్టారని ఆరోపింపబడింది. కాని, ఆయన అరెస్టుచేసినది తొమ్మిదవతేదీ రాత్రని, మేజిస్ట్రేట్‌వద్ద హాజరుపెట్టినది 10 వ తేదీ ఉదయమని కనుగొనబడింది.

ఈ సంఘటన 1962 వ సంవత్సరంలో జరిగింది.

సబ్‌ఇన్స్‌పెక్టర్ ఆ వ్యక్తిని కొట్టి హింసించాడని, తాను ప్రత్యక్షంగా చూశానని శ్రీ బుచ్చయ్య అన్నారు.

సభ్యుడు చెప్పిన మాటను మంత్రి విశ్వసించి, సభ్యుల మర్యాద కాపాడాలని శ్రీ తెన్నేటి అన్నారు.

ఈ విషయం తిరిగి పరిశీలింపబడగలదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

రామవరంలో మున్సిఫ్ మేజిస్ట్రేట్‌కోర్టులో భద్రాచలం సబ్‌ఇన్స్‌పెక్టర్, సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌లపై ఫిర్యాదు దాఖలు చేయబడిందని మంత్రి ఈ సభ్యులకు చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో అమలులోనున్న కౌలు చట్టాలను క్రోడీకరించే కార్యక్రమాన్ని

(ప్రభుత్వం చేపట్టిందని, అయిదు సంపుటాలుగా వెలువరచబడే ఈ సంకలనంలోని మూడు సంపుటాలు యిప్పటికే ప్రచురింపబడ్డాయని, తక్కిన రెండూ సంవత్సరాంతంలోగా పూర్తికాగలవని న్యాయశాఖమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు శ్రీ పి. మహేంద్రనాథ్‌కు చెప్పారు.

శాసనాలను సమీకరించేపని, దీనితరువాత జరుగగలదని మంత్రి చెప్పారు.

పంటల బీమా

పంటల బీమాపథకాన్ని ప్రవేశపెట్టే అవకాశాలను పరిశీలించడానికి ప్రభుత్వం నియమించిన సంఘం తన నివేదికను ఒకనెలలో సమర్పించగలదని వ్యవసాయశాఖమంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి శ్రీ పి. బాలిరెడ్డికి చెప్పారు.

ఈలోగా, కేంద్రప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వానికి, 'ఇది దేశానికంతకూ చెందిన విషయమనీ, ఈ విషయమై పార్లమెంటులో శాసనం ప్రవేశపెట్టగలమని' తెలియజేసింది. కానీ, ఏ యే ప్రదేశాలలో, ఏ యే పంటలకు ఈ పథకం ప్రవేశపెట్టవచ్చునో రాష్ట్రసంఘం పరిశీలింపగలదు. ఈ పథకాన్ని వరి, జవార్, వేరుశనగ, ప్రత్తిపంటలకు ప్రవేశపెట్టాలని రాష్ట్రప్రభుత్వం సంకల్పించింది.

462 బస్సులకు మరమ్మత్తు

ఒక్కసారి 462 బస్సులు నడపటానికి వీలులేకుండా పోయినవని, ఈ విషయమై ఇటీవల జరిగిన ఒక సమావేశంలో పరిశీలింపబడిందని, రోడ్డురవాణా సంస్థ ఈ బస్సులన్నింటినీ మరమ్మత్తు చేయించి తిరిగి ప్రవేశపెట్టడానికి నిర్ణయించిందని, యిందువల్ల ప్రయాణ సౌకర్యాలు అభివృద్ధిచెందగలవని, కార్మిక, రవాణాశాఖల మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి శ్రీ పోతుల గున్నయ్యకు చెప్పారు.

ఒరిస్సాలోని బస్సు, లారీల ఆపరేటర్లు మన రాష్ట్రంతో చేసుకున్న పరస్పర ఒడంబడిక క్రింద చెల్లించిన పన్నులు యింతవరకు తిరిగి చెల్లింపబడలేదని, శ్రీకాకుళంజిల్లా కలెక్టర్ ఈ విషయంలో తీవ్రచర్య తీసుకుంటున్నారని మంత్రి శ్రీ గురుమూర్తి శ్రీ కిర్తిచంద్రదేవ్‌కు సమాధానమిచ్చారు.

కాశ్మీర్‌పై పాకిస్తాన్ దుష్ప్రచారం

—కాబూల్ రేడియో ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 17:—

తన వలసవిధానానికి, దురాక్రమణతత్వానికి అనుగుణంగా కాశ్మీర్ విషయంలో పాకిస్తాన్ అసంబద్ధమైన కట్టుకథలను ప్రచారం చేస్తున్నదని కాబూల్ రేడియో ప్రకటించింది.

పాకిస్తాన్ దుష్ప్రచారం గురించి కాబూల్ రేడియో తెలియజేస్తూ, ఈ దుష్ప్రచారంలో పాకిస్తాన్‌కు, దాని పశ్చిమ సైనికకూటాలవారు సహాయం చేస్తున్నట్లు వివరించింది.

ఈ సైనిక కూటాలతో కలిసి పాకిస్తాన్ కుట్రలకు దిగిందని, దురాక్రమణతత్వమే దాని విధానానికి మూలమని కాబూల్ రేడియో స్పష్టంచేసింది.

పాకిస్తాన్ తన సైనికదళాలను కాశ్మీర్‌లోకి 1947 లోనే కొండజాతులవారి వేషాలలో పంపిందని ఈ రేడియో వివరించింది.

ఫక్తూనిస్తాన్‌వారు కోరుతున్న స్వయంనిర్ణయాధికారం విషయంలో పాకిస్తాన్ దృక్పథాన్ని ప్రస్తావించి, ఫక్తూన్‌లకు స్వయంనిర్ణయాధికారాన్ని నిరాకరించిన పాకిస్తాన్, కాశ్మీర్ ప్రజల స్వయంనిర్ణయాధికారంకోసం ఎందుకు ప్రచారం చేస్తున్నదని కాబూల్ రేడియో ప్రశ్నించింది.

పాకిస్తాన్ అమానుషచర్యలపై గ్రంథం

''పారిపోతున్న శరణార్థులపై తూర్పుపాకిస్తాన్ రైఫిల్ దళాలవారు, అక్కడి సరిహద్దు దళాలవారు జరిపిన కాల్పులు, అమానుషచర్యలు, దారుణాలు, మానభంగాలను గురించి ఒక బృహత్‌గ్రంథం వ్రాయవచ్చు''నని భారత క్రైస్తవ సంఘాల ప్రతినిధి రెవరెండు యస్. ఎ. కిర్క్‌వుడ్ అన్నారు.

అస్సాంలో బాప్టిస్టువర్గాలకు, ప్రపంచ చర్చి సమాఖ్య, గారోపర్వత క్రైస్తవ సహాయక సంఘానికి చెందిన శ్రీ కిర్క్‌వుడ్ ఇటీవల గారో పర్వతాలలో జరిపిన సమీక్షాత్మక పరిశీలనా నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు.

ఆయన తమ నివేదికలో ఇంకా ఇలా అన్నారు: ''బాటీలు, కొండజాతి పడుచువారిని అక్కడి అధిక సంఖ్యాకవర్గాలవారు చెరచడం వంటి సంఘటనలు మామూలైనాయి. ఈ గారో పర్వతాలకు అసంఖ్యాకంగా శరణార్థుల భయాందోళనలకుగల కారణాలను గురించి ఎంతో వ్రాయవచ్చు.''

పాకిస్తానీయులచే నలుగురి భారతీయుల హత్య

జమ్మూ, మార్చి 17:— సరిహద్దు ప్రాంతముతో నివసించే హరిజన తెగకు చెందిన ప్రతినిధివర్గం ఒకటి నిన్న కాశ్మీర్ ప్రధాని శ్రీ జి. యం. సాదిక్‌ను కలుసుకొని నిన్న ఉదయం భాల్వాల్ సరిహద్దు గ్రామంవద్ద నలుగురిని పాకిస్తానీలు చంపివేసినందుకు తమ తీవ్ర ఆందోళనను వ్యక్తం చేశారు.

సరిహద్దులలోని ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి చర్య తీసుకోగలదని శ్రీ సాదిక్ ప్రతినిధివర్గానికి హామీ ఇచ్చారు.

రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ త్రిలోచనదత్తా, డిప్యూటీ కమిషనర్ శ్రీ టి. సి. కొత్వాల్ పరిస్థితిని పరిశీలించడానికి భాల్వాల్‌కు వెళ్ళారు.

ఢాకాలో ముస్లిం శరణార్థుల పరిస్థితి

ఢాకా, మార్చి 17:— కలకత్తా నుంచి నిన్న ఇక్కడకు వచ్చిన ముస్లిం శరణార్థుల పరిస్థితిని గురించి ''మార్నింగ్ న్యూస్'' అనే ఆంగ్ల వార్తాపత్రిక ''శరణార్థులు పాకిస్తాన్‌కు రావడంతో తమ జీవితానికే ముప్పు వాటిల్లే పెద్ద పొరపాటు చేశారని'' అన్నది.

ప్రభుత్వ విధానాలను సమర్థించే ఈ పత్రిక శరణార్థుల సంగతి నెవరూ పట్టించుకోలేదని అన్నది.

ఈ వార్తను ఆ పత్రిక మొదటి పేజీలో ప్రముఖంగా ప్రచురించింది.

తాము ఇండియా — పాకిస్తాన్‌లోని ముస్లిములందరూ పాకిస్తాన్‌లో వుండవచ్చుననే ఆశతో వచ్చామని, కాని తమ కలలు కరిగిపోయాయని శరణార్థులు తాము చేసిన పొరపాట్లను గురించి పరితపిస్తున్నట్లు ఈ పత్రిక వివరించింది.

సరిహద్దులలో పాకిస్తాన్ దుశ్చర్యలు

న్యూఢిల్లీ, మార్చి 17:— సరిహద్దులలో సంక్షోభ పరిస్థితిని సృష్టించడానికై పాకిస్తాన్ దుస్సంఘటనలను కల్పిస్తున్నదని విదేశాంగ వ్యవహారాల స్టేట్ మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ నిన్న లోక్‌సభలో తెలిపారు.

కాశ్మీర్‌లో నౌషేరా వద్ద మార్చి 4 వ తేదీన జరిగిన సంఘర్షణలలో 5 గురు మరణించినందున, ఆ విషయంలో ప్రభుత్వం ఎట్టి చర్య తీసుకుంటుందని శ్రీ పి. సి. బారువా ప్రశ్నించారు.

తోప్‌ఖానా కేసు పునర్విచారణ

"దోషి" నని నాలుగవముద్దాయి అంగీకారం

హైదరాబాద్, మార్చి 17:— తోప్‌ఖానా స్త్రీ అపహరణ కేసులో అయిదుగురు ముద్దాయిల పునర్విచారణ సికింద్రాబాద్‌లో మూడవ అసిస్టెంటు సెషన్సు జడ్జి శ్రీ ఏ. వెంకటయ్య సమక్షంలో నిన్న ప్రారంభమయింది. జడ్జి చదివి వినిపించిన నేరారోపణలను విని తాను దోషినని నాలుగవ ముద్దాయి సర్వార్ హుస్సేన్ అంగీకరించాడు.

శ్రీమతి రోషన్ ఖానూను క్రిందటి వేసవి కాలంలో ఒకటాక్సీలో రాంచంద్రసింగ్, మొయిన్, కిజర్ ఆలీ, సర్వార్ హుస్సేన్ అపహరించారనే నేరారోపణపై ఒక్కొక్కరికి అయిదు సంవత్సరాల కఠిన ఖైదు శిక్షను స్పెషల్ జడ్జి విధించారు. ముద్దాయిలు క్రిమినల్ రివిజన్ అప్పీలు దాఖలుచేయగా న్యాయమూర్తి శ్రీ మహమ్మద్ మీర్జా జ్యూరిస్‌డిక్షన్ అంశంపై కేసు పునర్విచారణ జరిపించాలని ఉత్తర్వు జారీ చేశారు. ముద్దాయిలను జామీనుమీద విడుదలచేయవలసినదిగా న్యాయమూర్తి ఆదేశించారు.

జడ్జి నిన్న నేరారోపణలను ముద్దాయిలకు ఒక్కొక్కరికి చదివి వినిపించారు. నలుగురు ముద్దాయిలు నిర్దోషుల మన్నారు. సర్వార్ దోషినని అంగీకరించాడు.

ఒకటవ ముద్దాయి తరఫు ప్లీడరు శ్రీ ఎ. కె. సిద్దికి వెంటనే ఒక పిటీషన్ దాఖలుచేశారు. నాలుగవ ముద్దాయిని ప్రాసిక్యూషన్ తిరగదీసింది గనుక అతనిని మిగిలిన ముద్దాయిల నుంచి విడదీయాలని పిటీషన్‌లో కోర్టును అర్థించారు.

ఈ పిటీషన్‌పై విచారణను జడ్జి నేటికి వాయిదా వేశారు.

శ్రీ షరీఫ్ మహమ్మద్, శ్రీ సత్యనారాయణ రెండవ, మూడవ, అయిదవ ముద్దాయిల తరపున వరుసగా కోర్టుకు హాజరయారు. శ్రీ వి. ఎస్. అశోక, శ్రీ రియాజ్—ఉల్—హసన్ హాషిమి ప్రభుత్వం తరపున ఫిర్యాది తరపున వాదించారు. సర్వార్‌హుస్సేన్ తరపున ప్లీడరు ఎవరూలేరు.

పంజాబ్ మంత్రివర్గంపై అవిశ్వాసతీర్మానం

చండీఘర్, మార్చి 17:— పంజాబ్‌మంత్రివర్గంపై ప్రతిపక్షంవారు ప్రతిపాదించిన అవిశ్వాసతీర్మానంపై మార్చి 19 వ తేదీనుంచి మూడురోజులపాటు చర్చించడానికి విధానసభ స్పీకరు శ్రీ ప్రబోధచంద్ర నిర్ణయించారు.

పంజాబ్ స్పీకరు రాజీనామా

చండీఘర్, మార్చి 17:— పంజాబ్ విధానసభ స్పీకరు శ్రీ ప్రబోధచంద్ర తన పదవికి రేపు రాజీనామా చేస్తారు.

కైరోకు జనరల్ చౌధురి పయనం

బొంబాయి, మార్చి 17:— భారత సర్వసేనాని జనరల్ జె. యన్. చౌధురి గిరాత్రి ఇక్కడనుంచి విమానంలో యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌లో వారంరోజులు పర్యటించేందుకు గాను కైరోకు బయలుదేరి వెళ్ళారు. ఆయన వెంట శ్రీమతి చౌధురి కూడా వున్నారు.

జనరల్ చౌధురి యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ ఆహ్వానంపై వెడుతున్నారు.

మేజర్ జనరల్ గేరా, బ్రిగేడియర్ యస్. యస్. అంటియా, లెఫ్టినెంట్ కర్నల్ గురుచరన్‌సింగ్, న్యూఢిల్లీలోని యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ రాయబార కార్యాలయంలో సైనిక సలహాదారు కర్నల్ సెల్తార్ కూడా జనరల్ చౌధురివెంట కైరో వెడుతున్నారు.

గ్రోమికో-కౌల్ సమావేశం

మాస్కో, మార్చి 17:— గత వారాంతంలో ఇండియానుంచి తిరిగివచ్చిన రష్యాలో భారత రాయబారి శ్రీ టి. యన్. కౌల్ నిన్న సోవియెట్ విదేశాంగ మంత్రి శ్రీ ఆండ్రీ గ్రోమికోను కలుసుకున్నారు.

వారిరువురూ అంతర్జాతీయ వ్యవహారాలను గూర్చి పరస్పరం ఆసక్తిగల విషయాలనుగూర్చి చర్చించినట్లు తెలుస్తున్నది.

కాశ్మీర్‌పై ఇండియాను బలపరచే రష్యా వైఖరిని శ్రీ గ్రోమికో పునరుద్ఘాటించినట్లు తెలుస్తున్నది.

ఆర్. టి. సి. బస్సు ఢీకొనగా ఒకని మృతి

డ్రయివర్ అరెస్టు

బాపట్ల, మార్చి 17:— రేగులగడ్డ ఆనందరావు (45) అను యీ గ్రామ వాస్తవ్యుడు గురువారం జమ్ములపాలెం వెడుతూ పుంతగా యిచ్చటకు మూడుమైళ్ళ దూరంలో ఆదే గ్రామంపైపు వెడుతున్న రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్ బస్సు అతనిని ఢీకొనగా వెంటనే మరణించాడు.

తాలూకా పోలీసు సబ్ యిన్స్‌పెక్టరు శ్రీ యస్. బలరాం, బస్సు డ్రయివరు షేక్ హుస్సేన్‌ను అరెస్టుచేసి బస్సును కస్టడీలోకి తీసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

రాష్ట్ర సమన్వయసంఘాల సమావేశాలు

న్యూఢిల్లీ, మార్చి 17:— మద్రాసు, కలకత్తా, అహ్మదాబాద్‌లలో జరిగే రాష్ట్ర సమన్వయ సంఘాల సమావేశాలకు కాంగ్రెసు అధిష్ఠానవర్గం సభ్యులైన శ్రీ మురార్జీ దేశాయ్, శ్రీ ఎస్. కె. పాటిల్, శ్రీ జగ్జీవన్ రామ్‌లు హాజరు అవుతారు.

కాంగ్రెసు సంస్థ, ప్రభుత్వ విభాగాల మధ్య సహకారం పెంపొందించడానికి ఈ సమన్వయ సంఘాలను గత సంవత్సరం పార్లమెంటరీ బోర్డు ఏర్పాటు చేసింది.

సాంఘిక, ఆర్థిక, వైరుధ్యాల పరిష్కారం అత్యవసరం

ఢిల్లీ సదస్సులో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఉద్ఘాటన

న్యూఢిల్లీ, మార్చి 17:—

సాంఘిక పరిపాలన ప్రజాస్వామిక విధానం, ఆర్థిక, సాంఘిక వైరుధ్యాలను పరిష్కరించి, సంక్షేమరాజ్య ఆదర్శం చెరవతు సామాన్యమానవుని తీసుకువెళ్ళక పోయినట్లయితే, ప్రజాస్వామ్యంపట్ల సామాన్యమానవునకు విశ్వాసం సడలిపోగలదని నిన్న ఇచ్చట వర్తమాన దేశాల సాంఘిక పరిపాలన పద్ధతిపై జరిగిన సదస్సును ప్రారంభిస్తూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ గజేంద్రగడ్కర్ హెచ్చరించారు.

వర్ధమాన దేశాలు, ప్రస్తుత కాలంలో ఎదుర్కొంటున్న సమస్య ఇదే అని, ఆధునిక యుగంలో సామాన్య పౌరుడే అధినేతగా మనం గుర్తించవలసి వున్నదని ఆయన వ్యాఖ్యానించారు.

వర్తమాన కాలంలో తా నెదుర్కొనవలసి వస్తున్న క్లిష్ట పరిస్థితులను త్వరితగతిని తొలగించుకోవాలని, కష్టాలన్నింటిని అధిగమించాలని సామాన్య పౌరుడు వాంఛిస్తున్నాడని, కనుక సాంఘిక, ఆర్థిక వైరుధ్యాలను ఏవిధంగా పరిష్కరించాలనే సవాల్‌ను, సాంఘిక పరిపాలన విధానం ఎదుర్కొనక తప్పదని ఆయన హెచ్చరించారు.

సాంఘిక పరిపాలన పద్ధతి జయప్రదం కావాలంటే, విలువలపట్ల మనకుగల దృక్పథం, మూలమట్టంగా మారితీరాలని, మానవ జీవిత విలువలను, రాజకీయాధికారం, ఎంతమాత్రం నిర్ధారించరాదని ఆయన వ్యాఖ్యానించారు.

ప్రస్తుతకాలంలో, విలువలపట్ల మనకుగల భావాలు, రాజకీయాధికారం చుట్టు గిరగిరబొంగరంవలె తిరుగుతున్నవని, ఈ పరిభ్రమణం వల్ల సాంఘిక పరిపాలన పద్ధతికి అవరోధ మేర్పడుతున్నదని ఆయన అన్నారు.

సాంఘిక పరిపాలన పద్ధతి, సాధించిన ఫలితాలను బట్టి, దాని బాగోగులను నిర్ణయించాలని, సాంఘిక పరిపాలనలో వివిధమైన పద్ధతి ఆచరింపబడుతున్నదనే అంశమే, దానినిజాయితీకి గీటురాయి అని ఆయన అన్నారు.

సాంఘిక పరిపాలన చిత్తశుద్ధితో కొనసాగడంవల్ల, శాసనసభలలో వివేకవంతమైన చట్టాలవల్ల సంక్షేమ రాజ్య లక్ష్యం నెరవేరగలదని, ప్రస్తుతకాలంలో నిరుపమానమైన, బాధ్యతాయుతమైన పరిపాలనమే సాంఘిక న్యాయాన్ని చేకూర్చగలదని ఆయన అన్నారు.

'దేశాభివృద్ధి దృష్ట్యా ప్రజలు అధిక ధరలను భరించాలి'

శ్రీ అశోక్ మెహతా విజ్ఞప్తి

లక్నో, మార్చి 16:— వచ్చే పది సంవత్సరాల కాలంలో అధికధరల ఒత్తిడిని ప్రజలు భరించవలసి ఉంటుందని ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ అశోక్‌మెహతా నిన్న ఇక్కడ తెలియజేశారు.

ఉత్తర ప్రదేశ్ శాసనసభ్యుల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ రక్షణ అవసరాలను తీర్చడానికి, పరిశ్రమలను అభివృద్ధిచేయడానికి ప్రజలు అధికధరలను భరించవలసివున్నదని వివరించారు.

ప్రతి పౌరుడు పొదుపరితనం నేర్చుకోవాలని, అలా నేర్చుకోనిచో ప్రణాళికల అవసరాలను బలవంతంగా వేయవలసి వస్తుందని, జనాభా పెరుగుదలను దేశాభివృద్ధి కార్యక్రమాలకు సన్నిహితసంబంధం ఉన్నదని, జనాభా పెరుగుదల ప్రకారం దేశాభివృద్ధి కార్యక్రమాలు అమలు జరపనిచో వాటు గైదు సంవత్సరాలలో మరింత క్లిష్టపరిస్థితి ఎదుర్కొనవలసివస్తుందని వివరించారు.

ఆంధ్రప్రదేశ్ గరిష్ఠకమతాల చట్టం

శాసనసభలో రెవెన్యూమంత్రి వివరణ

హైదరాబాద్, మార్చి 17:— ప్రదేశ్ గరిష్ఠ కమతాల చట్టం 12 ... అమలు జరగ ... రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ మాకెన రామచంద్రరెడ్డి నేడు శ్రీ ఎస్. ప్రసాదరావు (సి. డి. ఎల్. ఎఫ్.) అడిగిన ఒక ప్రశ్నకు వ్రాతమూలకంగా అందచేసిన సమాధానంలో తెలియజేశారు.

అదనపు భూములుగల యజమానులసంఖ్య, భూముల విస్తీర్ణం ఇంకా నిర్ణయించబడలేదని మంత్రి తెలియజేశారు. అదనపు భూమిని స్వాధీనం చేసుకోవడానికి తీసుకోవలసిన విధానం చట్టంలో కలదనీ దానిప్రకారం విభజనలు తయారు అయినాయని మంత్రి వివరించారు.

మధ్యపెన్నార్ ప్రాజెక్టు

శ్రీ వి. కె. ఆదినారాయణరెడ్డి (సి. డి. ఎల్. ఎఫ్.) అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంచెప్తూ, 1963 లో మధ్య పెన్నార్ ప్రాజెక్టు ఉత్తర కాల్వద్వారా 335 ఎకరాల భూమిసాగుక్రిందకు వచ్చినదని రాష్ట్ర ఇరిగేషన్‌మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి తెలియజేశారు, 1964 లో 8 వేల ఎకరాలను ఉత్తర కాల్వక్రింద, 21 వేల ఎకరాలు దక్షిణకాల్వక్రింద సాగుకు తేవాలని కార్యక్రమం నిర్ణయించినట్లుగా మంత్రి చెప్పారు. బ్లాకు షేపింగ్ పూర్తిఅయిందనీ, పిల్లకాల్వలు, పంటకాల్వలు త్రవ్వకం పని ప్రారంభించబడిందనీ, ఆయకట్టు అభివృద్ధికి ఋణాలు ఇవ్వబడ్డాయని మంత్రి తెలియజేశారు.

ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజీలు

రాష్ట్రంలో 22 ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజీలు వున్నాయని కార్మికశాఖ మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి శ్రీ సి. సుబ్బయ్య (సి. డి. ఎల్. ఎఫ్.)కు తెలియజేశారు.

శ్రీ చాకో కారువద్ద డైనమైట్ ప్రేలుడు

అలెప్పీలో సంఘటన

అలెప్పీ, మార్చి 16:— కేరళ మాజీ హోంమంత్రి శ్రీ పి. టి. చాకో నేడు కారుపై వెడుతుండగా 'డైనమైట్'తో కూడిన ఒకటపాకా ప్రేల్చడం జరిగింది.

కారుకు 10 గజాల ఎడంలో 'డైనమైట్' ప్రేలి కారుకు దెబ్బతగిలింది. అయితే శ్రీ చాకోకు మాత్రంఎట్టి ప్రమాదం సంభవించలేదు. ఆయన తప్పించుకోగలిగారు.

తన స్నేహితులు, అభిమానులు ఏర్పాటు చేసిన ఒక స్వాగతసన్మానసభకు హాజరయే నిమిత్తం శ్రీ చాకో నేడు తోటప్పళినుంచి అలెప్పీకి వెడుతుండగా అలెప్పీపొలిమేరలలో ఈ సంఘటన జరిగింది.

శ్రీ చాకో వ్యతిరేక ప్రదర్శకులు నల్లబాడ్జీలు ధరించి రోడ్డుపై బారులీరి నిలుచుని నల్ల జెండాలు వూపుతూ ప్రదర్శన జరిపారు. 'పి.టి. చాకో వెనక్కువెళ్ళాలి. శంకర్ పరిపాలన సాగాలి. చాకో అంతమొందాలి' అని వ్రాసినఅట్టలు వారు ధరించారు.

శ్రీ చాకో బొమ్మలనుకూడా ప్రదర్శకులు త్రోవలో వలుచోట్ల తగులబెట్టారు.

ఈ సంఘటనలనుగురించి వివరాలు వెల్లడించడానికి పోలీసులు నిరాకరించారు. ఎవరినీ అరెస్టు చేయుడంకూడా జరుగలేదు.

అసెంబ్లీ గ్యాలరీ

హైదరాబాద్, మార్చి 17:— ఇవ్వాళ శాసనసభలో డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు గారి ప్రసంగం వింటూవుంటే త్రివిక్రమావతార విశ్వరూపం జ్ఞాపకం వచ్చింది. అవధాని పద్ధతి ధారాశ్రావంగా కురిపించిన ఆయన వాగ్ధార సభలో ప్రగాఢ ముద్ర విడిచింది. ఆంధ్ర ప్రజల "మరపురాని ఒక మహావ్యక్తిని" శ్రీ ... గారు ఇవ్వాళ జ్ఞాపకం చేశారు. ఆ మహాపురుషుని జీవితచరిత్రను ఒక గ్రంథంగా ప్రచురించడం, ఫిల్మ్‌గా రూపొందించడం అవసరమని డాక్టర్‌గారు అత్యంత ఉద్వేగపూరితంగా వ్యక్తీకరించారు. ఆ మహావ్యక్తి స్వర్గీయ శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు. ఒక్క తన స్వరాష్ట్రమైన ఆంధ్రదేశాన్నేకాదు, యావత్ భారతావని దేశభక్తితో ప్రజ్వలింపచేసిన మహావ్యక్తి ప్రకాశం పంతులుగారు. ఆయన జీవితచరిత్రను ఒక బృహత్ గ్రంథంగా ప్రచురించడం ఎన్నడేమి, వెండితెరపై చిత్రీకరించడం చెయ్యడం ఎన్నడేమి, ఈ మహత్ కార్యాలే కనుక, మన ప్రస్తుత విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజుగారి హయాములోనే జరిగితే అది ఎంతో విశేషం! అనే డాక్టర్‌గారు అన్నట్టు అది ఎంత విశేషం!

జీతాలు సకాలంలో ఎప్పుడని బడిపంతుళ్ళ వాళ్ళను గురించి డాక్టర్‌గారు చెబుతూ 'ప్రపంచ కోపం ఒకప్పుడు, కన్నీరు మరొకప్పుడు' పెడుగుండాలే ఉంగినవి. నాలుగు నెలలుగా ఆ బడి జీతాలు ఎప్పుడని బడిపంతుళ్ళు ఉన్నారంట. వారు జనయాత్ర ఎలా గడుపారు?'' — అని ప్రశ్నించారు డాక్టర్‌గారు గద్గదస్వరంతో. విద్యాశాఖపద్దులపై చర్చలో ఆయన మాట్లాడారు.

"చివరి మాట ఏమంటారు?'' అని అడిగారు శ్రీ సుందరయ్యగారు. రెవిన్యూమంత్రి శ్రీ కాసుచంద్రారెడ్డిగారు రెవిన్యూపద్దులపై జరిగిన చర్చలో సుదీర్ఘ సమాధానం ఇచ్చిన తరువాత అడిగిన ప్రశ్న యిది.

శ్రీ కాసుచంద్రారెడ్డిగారు చాలా ప్రశాంతంగా, గంభీరంగా కనుపిస్తారు. ఆయన సమాధానం చెప్పేతీరుకూడా ఆయనవలెనే ప్రశాంతంగా, గంభీరంగా వుంటుంది.

"చివరమాట అంటూ ప్రపంచంలో ఏదీ వుండదు. ప్రపంచంలో ఏది అంత నిక్కచ్చిగా ఉండదు. ఆలోచన సాగుతూనే ఉంటుంది. మీరు, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య గారు, కొండేటి వెంకటేశ్వర్లుగారు నన్ను కలుస్తూనే వుంటారు. అనేక విషయాలు చర్చిస్తూనే వుంటాం. మీరు నాతోకాని, ఏ మంత్రిగారితో కాని, ఆయా విషయాలపై నా దృష్టికి తేవచ్చు.'' — అని సమాధానమిచ్చారు శ్రీ చంద్రారెడ్డిగారు.

[illegible] సుందరయ్యగారు అడిగిన ... "అయితే మీ చివరిమాట ఏమిటి?'' అనే ప్రశ్నకు రెవిన్యూమంత్రిగారి జవాబు యిది.

శ్రీ సుందరయ్యగారు, రెవిన్యూమంత్రిగారి సమాధానంపట్ల అసంతృప్తి సూచకంగా సభనుండి వాకౌట్ చేస్తున్నామని చెప్పినవెంటనే ప్రతిపక్షాలవారు వాకౌట్ చేశారు.

శ్రీ ఎ. సర్వేశ్వరరావుగారు ప్రతిపక్ష సభ్యులలో మరొకరైన యువకులలో ఒకరు. ఆయన ఇవ్వాళ శాసనసభలో విద్యాశాఖ పద్దులపై చర్చ సందర్భంలో ప్రసంగించారు. అకాడమీ నిర్వహణ వ్యవహారాన్ని, 'రవీంద్ర భారతి' నిర్వహణ వ్యవహారాన్ని, కళలవిషయాన్ని కూడా ఆయన తన ప్రసంగంలో ప్రస్తావనకు తెచ్చి ఏటి నిర్వహణ "మొఘల్ దర్బార్'' లాగా సాగుతూ వున్నదని, అకాడమీలలో "శిఖపట్ల గోత్రాలవారి' సిద్ధాంత రాద్ధాంతాలు జరుగుతూ వున్నవని అన్నారు. వీటినిర్వహణ ప్రయోజనకరంగా ఉండేట్లు చూడడం అవసరమన్నారు ఆయన.

శ్రీ ఆంథోనీరెడ్డిగారు మాట్లాడుతూ, త్రిక్కిరిసిన పాఠ్య ప్రణాళికలవల్ల విద్యార్థులకు పొగపట్టినట్టుగా వున్నదని, వారు పాఠ్య గ్రంథాలలోని సారాంశాన్ని జీర్ణంచేసుకోడానికి అవకాశం ఉండడంలేదని అన్నారు. పాఠ్య ప్రణాళికలను 'సింప్లిఫై' చేసే విషయాన్ని ఆలోచించాలని అన్నారు.

• • •

హైదరాబాద్, మార్చి 16:— ఉగాది వచ్చింది. వెళ్ళిపోయింది. రెండురోజులు శాసనసభ విశ్రాంతి తీసుకున్నది. ఆందోళనలు, ఆవేదనలు రెండురోజులపాటు కాస్త తీరిగ్గా విశ్రమించాయి. రకరకాల రుచుల ఇంద్రధనుస్సువంటి ఉగాదిపచ్చడిని చప్పరించి పండుగ వెళ్ళిన మరువాటి తీయని తిరుబాటుతో నిండుగా ఇవాళ శాసనసభ సమావేశం ప్రారంభమైంది.

ప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు ఒక ఉగాది శుభవార్త వినిపించారు — సంఘసంస్కరణకు పితామహుడు, సమాజంలోని చీకటి కోణాలలో ఆశాకిరణాలు వెలిగించిన జ్యోతిర్మూర్తి శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులుగారి జీవిత చరిత్రను మనం ఒక ఫిల్మురూపంలో చూడనున్నాము. కేంద్ర ప్రభుత్వమే ఈ బాధ్యతను నిర్వర్తిస్తూ వున్నది. వర్షాకాల ఆర్థిక సంవత్సరాంతం లోగానే, మనం శ్రీ వీరేశలింగం పంతులుగారి జీవన గంగాప్రవంతిలోని వివిధ పవిత్రఘట్టాలను వెండితెర వెలుగు నీడలలో తిలకించే అవకాశం వున్నది.

ఈ సందర్భంలోనే డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావుగారు ఆణిముత్యంవంటి ఒక అనుబంధ ప్రశ్న అడిగారు—ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారి జీవితాన్ని ఫిల్మురూపంలో చిత్రీకరించే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా అని. ముఖ్యమంత్రిగారు చెప్పినదాన్నిబట్టే ఇప్పుడు ఈ ప్రతిపాదన లేకున్నా, ఈ స్వప్నం ఫలించగలదని ఆశిద్దాము.

అంతకుముందు, పోలీసు కస్టడీలో ఒక వ్యక్తి మరణించిన సంఘటనను గురించిన ప్రశ్నను పురస్కరించుకుని శాసనసభలో కాస్త మాట ఎక్కువ ప్రశ్నలు కొన్ని వినిపించాయి.

ప్రశ్నోత్తరాల సమయంతరువాత రెవిన్యూ పద్దులపై చర్చ ప్రారంభమైంది. మొన్న తెలుగుతోటల శ్రీతం, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు ప్రారంభించిన ప్రసంగాన్ని ఇవాళ కొనసాగించారు.

ఉపమాలంకారప్రయోగంలో శ్రీ గోపాలకృష్ణయ్యగారు ఇవాళ ఒక మంచి ఫీట్ చేశారు. విక్రమార్కుని సింహాసనంపై కూర్చోగానే ఔదార్యం దానంత అదే వచ్చేది. కాని మన ప్రభుత్వ గద్దె విూదకూర్చోగానే సరిగ్గా ఇందుకు విరుద్ధంగాజరుగుతున్నది'' అన్నారు శ్రీ గోపాలకృష్ణయ్యగారు.

"అల్లుడా'' అని పిలిస్తే చాలట, బిట్టు రివచ్చేస్తుందట. మనప్రభుత్వంవారి మనస్తత్వాన్ని చూస్తే తన తాతగారు చెప్పిన ఈ కథ జ్ఞాపకం వస్తున్నదన్నారు శ్రీ వావిలాల. ప్రతిపక్ష నాయకుడు శ్రీ సుందరయ్యగారు మాట్లాడారు. ఆయన చాలా సూటిగా, నిరాడంబరంగా, స్పష్టంగా మాట్లాడతారు. ఎంతటి ఉద్వేగపూరిత విషయాన్ని చిత్రించవలసివచ్చినా చల్లగా నిర్వికారంగా ఉద్వేగంగా అప్పీలింగుగా చిత్రించగలరు. సరిహద్దులలో జావ్యాలను గురించి ప్రస్తావిస్తూ, ... దొంతరలు'' వున్నాయని, క్రిందినుంచి పై వరకు వున్న ఈ ''దొంతరలను'' నివారించాలని శ్రీ సుందరయ్యగారు అన్నారు.

విద్యాశాఖ కేటాయింపులకు సభ్యుల అసంతృప్తి

రాష్ట్ర అసెంబ్లీలో విమర్శ

హైదరాబాద్, మార్చి 17:—

విద్యాశాఖ పద్దులపై నేడు రాష్ట్ర అసెంబ్లీలో జరిగిన చర్చలో విద్యకు బడ్జెట్‌లో కేటాయించిన మొత్తం సరిపోయినంతగా లేదని సభ్యులు విమర్శించారు.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు (పి. డి. ఎల్. ఎఫ్) చర్చను ప్రారంభించారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్‌—ఛాన్సలర్ డాక్టర్ ఎ. ఎల్. నారాయణ ఆందోళనపడుతున్న విద్యార్థుల బాధలను నివారిస్తానని వాగ్దానం చేశారని, కాని అకడమిక్ కౌన్సిల్, వారి సూచనను త్రోసిపుచ్చినదనీ, ఈ విషయాన్ని ప్రభుత్వం పరిశీలించాలనీ సభ్యుడు సూచించారు.

ప్రాథమికవిద్యనుగూర్చి ఆయన ప్రస్తావిస్తూ తృతీయ ప్రణాళిక మూడు సంవత్సరాలలో ప్రభుత్వం తొమ్మిదివేల మూడువందల మంది ఉపాధ్యాయులను మాత్రం నియమించినదనీ, ప్రాథమికవిద్య విఫలమయేటట్లు కనిపిస్తున్నదనీ, అత్యవసరపరిస్థితిపేరిట కేటాయింపు పరిమితి తగ్గుతున్నదనీ విమర్శించారు.

బేసిక్ విద్యను కొత్తపద్ధతిలో ప్రవేశపెట్టాలని ఒరిస్సా ఒక పథకాన్ని రూపొందించినదనీ, మన ప్రభుత్వం దానిని పరిశీలిస్తున్నట్లు తెలుస్తున్నదనీ, ఫలితం ఇంకా తెలుసుకోవలసి ఉన్నదని శ్రీ సర్వేశ్వరరావు పేర్కొన్నారు.

విద్యావిధానమంటూ ఒకటి ప్రభుత్వానికి ఉన్నట్లు కనుపించడంలేదనీ, ప్రభుత్వ పాఠశాలలకంటె ప్రయివేటు పాఠశాలలు బాగా నిర్వహింపబడుతున్నాయని ప్రభుత్వం యోగ్యతా పత్రాన్ని ఇచ్చినదనీ, ఇదేతోరణిలో పరిగా నిర్వహింపబడని ప్రయివేటు పాఠశాలలను ప్రభుత్వం స్వాధీనపరుచుకుంటానని ప్రకటించినదనీ, ఈ విధానాన్ని గ్రహించడం కష్టంగా ఉన్నదని ఆయన విమర్శించారు.

ఉపాధ్యాయులపడుతున్న బాధలను ఆయన వివరించారు. ప్రభుత్వం ఏదో విన్నపలుచేస్తే సరిపోదని చెప్పారు. ఉద్యోగుల పెత్తనం, పరిపాలన విషయంలో కాలవిలంబన, తరుచుగా బదలాయింపులు, వీటివల్ల హెచ్చుబాధ కలుగుతున్నదని చెప్పారు.

ప్రయివేటు పాఠశాలలలో ఉపాధ్యాయులు పదవినుంచి విరమించే వయస్సు 60 సంవత్సరాలు కాగా, ప్రభుత్వ పాఠశాలలలో ఈ వయస్సు 55 సంవత్సరాలేనని పేర్కొన్నారు.

ఏలూరులో థియోసాఫికల్ పాఠశాలలో ఉపాధ్యాయులకు నాలుగునెలల జీతం అందలేదనీ, ప్రభుత్వం వెంటనే సహాయం చెయ్యాలనీ సూచించారు.

సెకండరీ విద్యాప్రమాణాలు

సెకండరీ విద్యా ప్రమాణాలు అంతకంతకు పడిపోతున్నవని శ్రీ సర్వేశ్వరరావు అన్నారు.

లోపం ఎక్కడున్నదో కనుగొనడానికి ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ, విచారణసంఘాలు చేసిన సిఫార్సులను అమలుపరచడం జరుగలేదని ఆయన తెలియజేశారు.

ఉపాధ్యాయుల — విద్యార్థుల నిష్పత్తి ఇప్పుడు చాల అసంగతంగా ఉన్నందున విద్యా ప్రమాణాలు పడిపోక తప్పదని ఆయన అన్నారు.

పాఠశాలలను జిల్లా పరిషత్తులకు అప్పగించడం వలన విద్యాభివృద్ధి దెబ్బతింటుందని, పాఠశాలలలో పనిగంటలు హెచ్చించినప్పుడు దాంతోపాటు తగు ప్రయోజనాలుకూడా చేకూరవలసి ఉన్నదని ఆయన అన్నారు. ప్రీ—వకేషనల్ ఉపాధ్యాయులు మ్యాన్యువల్ ఇన్‌స్ట్రక్టర్లు — చాలకాలంనుంచి పనిచేస్తున్న వారికి ఇటీవల నియమితులైనవారికంటె తక్కువవేతనాలు ఇవ్వబడుతున్నవని చెప్పారు.

''ముల్కీ'' లకు ఇప్పటివరకు చూపబడుతున్న ప్రాధాన్యతలు కనీసం జంటనగరాలలోనైనా అపుచేయడం అవసరమని శ్రీ సర్వేశ్వరరావు సూచించారు.

సాహిత్య ఎకాడమీ వారు తక్కువ ప్రయోజనం కల గ్రంథాలను ముద్రించి వాటికి చాల ఎక్కువ ధరలు పెడుతున్నారని ఆయన అన్నారు.

శ్రీ ఆంథోనీరెడ్డి (కాంగ్రెస్) మాట్లాడుతూ, 1957 లగాయతు మాధ్యమిక పాఠశాలల సంఖ్య పెరిగినదని అన్నారు. ఇప్పుడు ప్రతి జిల్లాకు ఒక 'పాలిటెక్నిక్' ఉన్నదని ఆయన తెలియజేశారు.

స్కాలర్‌షిప్‌లు ఇవ్వడంలో ఆర్థికంగా వెనుకబడి ఉన్నవారికి ప్రాధాన్యత యివ్వబడగలదని చేసిననిర్ణయాన్ని శ్రీ ఆంథోనీరెడ్డి ప్రశంసించారు.

ఎయిడెడ్ పాఠశాలలన్నింటినీ ప్రభుత్వం వశపరచుకోవాలన్న సూచనను ఆయన వ్యతిరేకించారు.

బడ్జెట్‌లో విద్యకై చాలినంతగా కేటాయింపు జరుగలేదని, బాలికలకై ప్రత్యేక పాఠశాలలు నెలకొల్పడం అవసరమని అది సాధ్యంకానిచోట బాలబాలికలు కలిసి చదువుకునే స్కూళ్ళలో వేరుచేయాలని ఆయన సచించారు. మాధ్యమిక పాఠశాలల సంఖ్యను హెచ్చించడంకంటె విద్యాప్రమాణాలను

అభివృద్ధిపరచే విషయాన్ని ప్రభుత్వం ఆలోచించడం మంచిదని ఆయన తెలియజేశారు.

ఒక్క ఇంగ్లీషులోనే కాక, తెలుగు లోనూ విద్యాప్రమాణాలు పడిపోయినవని, పాఠ్యప్రణాళిక బోలెడన్ని విషయాలతో 'కలగాపులగంగా' ఉండడమే ఇందుకు కారణమని, అంతాత, విద్యార్థి అదంతా చదవలేక పాఠ్యగ్రంథాలు చదవడానికి బదులు 'నోట్సు' లపై ఆధారపడుతున్నాడని శ్రీ ఆంథోనీరెడ్డి వివరించారు.

గ్రంథాలయ ఉద్యమంలో అభ్యున్నతి సాధింపబడినదని ఆయన ప్రశంసించారు.

వ్యాయామ శిక్షణ కళాశాలలలో పరిస్థితులు చాలా అధ్వాన్నంగా ఉన్నవని, పరికరాలు ఏమాత్రం బాగుండటం లేదని, భవనాలు చాలా చిన్నవని, ఆటస్థలాలు సరిపోయేటంత విశాలంగా లేవని ఆయన అన్నారు.

ఉపాధ్యాయులను తరచు బదిలీలు చేయరాదని శ్రీ ఎం. వీరరాఘవరావు (ఎస్. డి.) సూచించారు.

ఉపాధ్యాయుల జీతాలు

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు (కాంగ్రెస్) మాట్లాడుతూ, వరంగల్ ట్రెయినింగు స్కూలులో ఒక ఖాళీ ఉన్నప్పటికి అభ్యర్థికి ప్రవేశం నిరాకరించబడిందనీ, అతను ఆంధ్రకు చెందినవాడుకావడమే అందుకు కారణమని ఈ విషయం మంత్రిగారికి తెలియజేసినప్పటికి సమాధానం రాలేదని అన్నారు.

ఉపాధ్యాయులకు సకాలంలో జీతాలు అందడంలేదని, ఆయన ఆరోపించారు. శ్రీ పి. వి. జి. రాజు విద్యామంత్రి అయిన తరువాత కూడా తాము పెట్టుకున్న ఆశలన్నీ విఫలమైనవనీ, తమకు ఎంతో ఆశాభంగం కలిగినదని, ఆరు మాసాక్రితం అసెంబ్లీలో ఒక కాల్ అటెన్షన్ తీర్మానం ప్రవేశపెట్టబడినప్పటికీ ఉపాధ్యాయులకు సక్రమంగా జీతాలు అందడం లేదని డాక్టర్ చలపతిరావు వివరించారు. అసమర్థత, లేదా నిబంధనలలో ఉన్న దోషమే దీనికి కారణమని ఆయన అన్నారు.

మన రాష్ట్రంనుంచి ఉత్తీర్ణులైన ఐ. ఎ. ఎస్. అధికారులశాతం చాలతక్కువగా ఉన్నదంటే మన విద్యావిధానంలో లోపం ఉన్నట్లే కాగలదని ఆయన చెప్పారు.

విజయవాడలోని ఎస్. ఆర్. ఆర్. అండ్ సి. వి. ఆర్. కళాశాల పరిస్థితి, దానిని ప్రభుత్వం వశపరచుకున్న తరువాతకూడా అభివృద్ధి కాలేదని ఈ కళాశాలలో చేరే విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నదని ఆయన తెలియజేశారు. ప్రభుత్వం కళాశాలపట్ల తగినంత సానుభూతిని చూపడంలేదని ఆరోపిస్తూ, డాక్టర్ చలపతిరావు విజయవాడ నగరంలో వివిధ పాఠశాలలలో ఉత్తీర్ణులవుతున్న బాలబాలికలు ఏమి కావలెనని ప్రశ్నించారు. విజయవాడలో ఒక వ్యాయామవిద్యాకళాశాలను ప్రారంభించాలని కూడా ఆయన సూచించారు.

వయోజనవిద్యకు ఇంకాఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలనిసూచిస్తూ, డాక్టర్ చలపతిరావు అర్హతలు కానట్టి ఉపాధ్యాయులలో అయిదేండ్ల అనుభవం కలవారికి స్వల్పకాలిక శిక్షణ ఇవ్వాలని తెలియజేశారు.

శ్రీ ప్రకాశంపంతులు జీవితంపై ఒక సంచార చలనచిత్రాన్ని వెలువరించాలనిఆయన సూచించారు. కొన్నిపాఠశాలలలోను, కళాశాలలలోను, ప్రత్యేకమతం బోధించడం జరుగుతున్నదని, ఇది మంచిపద్ధతి కాదని ఆయన అన్నారు.

కళాశాలలలో తెలుగును బోధనా భాషగా ప్రవేశపెట్టే విషయమై చర్చించడానికి ఒక సదస్సును ఏర్పాటుచేయాలని తీసుకున్న నిర్ణయం పట్ల శ్రీ ఎ. నారాయణరెడ్డి (యు. డి. ఎఫ్.) తమ హర్షాన్ని వెలిబుచ్చారు.

తెలంగాణాలోని 5 జిల్లాలలో 'పాలిటెక్నిక్' లేదనీ, వరంగల్‌వద్ద కాకతీయ విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించే విషయం ప్రభుత్వం యోచించాలని ఆయన తెలియజేశారు. శిక్షణ పొందని ఉపాధ్యాయులకు శిక్షణపొందే కాలంలో జీతాలు యివ్వాలని కోరారు.

శ్రీ వజ్రవేలుచెట్టి (పి. డి. ఎల్. ఎఫ్.) మాట్లాడుతూ విద్యకు జరుగవలసిన కేటాయింపులను, విద్యుచ్ఛక్తి, ఇరిగేషన్‌లకు మళ్ళించడాన్ని విమర్శించారు, ఎలిమెంటరీ విద్యపట్ల చాల అశ్రద్ధ వహించడం జరుగుతున్నదని అన్నారు.

ప్రణాళికమూడేండ్లలోను పిల్లలను చేర్చుకోవడంలోను ఉపాధ్యాయులను నియమించడంలోను మనం నిర్దేశించుకున్న లక్ష్యాలలో 1/3 వంతు మాత్రమే నెరవేర్చడం జరిగిందని చెప్పారు. గుంటూరు జిల్లాలో ఒకచోట ఉపాధ్యాయులకు 21 మాసాల వరకు జీతాలు యివ్వడం జరుగలేదని ఆయన తెలియజేశారు.

అంతట సభ తిరిగి నేటి సాయంత్రం 4 గంటలకు వాయిదా పడింది.

రాజ్యసభలో గందరగోళం

(1 వ పేజీ తరువాయి)

ఆతని ప్రవర్తనగురించి ప్రశ్నించే అవకాశం సభ్యునికి ఉంటుందని శ్రీ చంద్రశేఖర్ (పి. ఎస్. పి.) తెలియజేశారు. మంత్రి అనుసరిస్తున్న ఒకవిధానాన్ని విమర్శించవచ్చుకాని, ఆయన ప్రవర్తనను విమర్శించరాదని ఆయన తెలియజేశారు.

అంతట శ్రీ గుప్తా ఏదో అభ్యంతరంచెప్ప బోగా శ్రీ చంద్రశేఖర్ వాదిస్తూ, ''శ్రీ గుప్తా కాంగ్రెసుసభ్యులలో ప్రవర్తించినట్లుగా నాతో ప్రవర్తించరని ఆశిస్తున్నాను. అలాంటి ఉపాయాలు నాదగ్గర పనికిరావు'' అని అన్నారు.

ఉపాధ్యక్షురాలు శ్రీమతి ఆల్వా మాట్లాడుతూ, శ్రీ చంద్రశేఖర్ చెప్పిన అంశంలో 'సారం' ఉన్నదని చెప్పారు. బిల్లుపై మాట్లాడ వలసినదని, అంతేకాని సభాధ్యక్షురాలును ఉద్దేశించి ప్రసంగించవలదని అవె, శ్రీ గుప్తాను కోరారు.

అంతట శ్రీ ఎస్. ఎం. లింగం (కాంగ్రెస్) మాట్లాడుతూ, నేటి ఉదయం సభలో చాల అసభ్యకరమైన ప్రసంగాలు జరిగినవని, శ్రీ గుప్తా, ఒక మంత్రిపై వ్యక్తిగత దూషణలకు ఒడిగట్టారని, ఇట్టి దూషణలను తమపార్టీ ఏంతమాత్రం సహించబోదని, సభాధ్యక్షులు ఆయనను అదుపులో పెట్టితే సరేసరి — లేదా తాము వాకౌట్ చేస్తామని తెలియజేశారు.

అంతట ఉపాధ్యక్షురాలు శ్రీమతి ఆల్వా శ్రీ గుప్తాను ఉద్దేశించి, ''సభా మర్యాద, గౌరవ ప్రతిష్ఠలు, సభ్యత, వీట్ల అర్థం ఏమిటో శ్రీ గుప్తాకుతెలుసుననేఅనుకుంటున్నాను. వీరాదుమా మాటలలోనే కాక, ప్రవర్తనలో కూడా సక్రమమైన వైఖరిని అవలంబించవలసి ఉన్నది'' అని తెలియజేశారు.

అప్పుడు శ్రీ గుప్తా సమాధానం ఇస్తూ, తనను దబాయిస్తే పూరుకోబోనని, 'మార్షల్' చేత గెంటివేయిస్తే, సభనుండి వెళ్ళిపోవడానికి తాను సిద్ధంగా ఉన్నానని తెలియజేశారు.

బిల్లుపై మాట్లాడవలసిందిగా శ్రీమతి ఆల్వా శ్రీ గుప్తాను తిరిగి కోరారు.

నేటి ఉదయం సభవారు సమావేశమైన వెంటనే శ్రీ కృష్ణమాచారి విన్నవించేసిన వ్యాఖ్యపై ఉపాధ్యక్షురాలు ఇచ్చిన రూలింగును పునఃపరిశీలనచేయాలని కోరారు. ఆర్థికమంత్రి దురుద్దేశంతో ప్రవర్తించారని కూడా శ్రీ గుప్తా వాదించారు.

సభావ్యవహారాలను జాగ్రత్తగా పరిశీలించిన పిదపనే రికార్డునుంచి తొలగించవలసినవి ఏవీ లేవని తాము ఉత్తర్వు చేశామని, ఉపాధ్యక్షురాలు సమాధానం చెప్పారు.

అంతట శ్రీ ఎం. ఎస్. గోవిందన్ నాయర్ (కమ్యూనిస్టు) జోక్యం కలిగించుకుని అలా అయితే పూరుకోమని అన్నారు.

కమ్యూనిస్టు సభ్యులు అందరూ లేచి కేకలు పెట్టడం ప్రారంభించగా, వారిని 'ఆర్డర్! ఆర్డర్!' అని ఉపాధ్యక్షురాలు హెచ్చరించవలసి వచ్చింది.

సోషలిస్టు సభ్యులు శ్రీ కురీల్, శ్రీ మురహరి కూడా కమ్యూనిస్టులతో కలిసి కేకలు పెట్టారు. కాంగ్రెసు సభ్యులు 'పాయింటు ఆఫ్ ఆర్డర్లు' లేవదీసినప్పటికీ, ఆ అరుపులలో గందరగోళంలో ఎవరికీ వినిపించలేదు.

తాము రూలింగు ఇచ్చామని, ఇక వివరణ ఏమి చెప్పినా వినేదిలేదని శ్రీమతి ఆల్వా తెలియజేశారు.

శ్రీ సి. డి. పాండే (కాంగ్రెస్) మాట్లాడుతూ, కమ్యూనిస్టుల ప్రవర్తనగురించి సభాధ్యక్షురాలి దృష్టికి తీసుకుని వచ్చారు. అప్పుడు కమ్యూనిస్టులు 'మాట్లాడవద్దు — అని మరల కేకలు పెట్టారు.

తమ రూలింగును సవాలు చేయరాదని ఉపాధ్యక్షురాలు కమ్యూనిస్టుసభ్యులకు తెలియజేశారు. ''రూలింగును మీరు పునః పరిశీలించవలసిందిగా మేం కోరుతున్నాం. కమ్యూనిస్టుపార్టీ ప్రతిపక్షం అన్నింటిలో పెద్దది. రాజ్యాంగం ప్రకారం యిక్కడ వ్యవహరిస్తున్నది. శ్రీ కృష్ణమాచారి కమ్యూనిస్టు వ్యతిరేకులలో ప్రముఖుడు. అయితే, సభా మర్యాదను కూడా పాటించక, అయన కమ్యూనిస్టులను గురించి దూషణవాక్యాలు పలికాడు'' అని శ్రీ గుప్తా తిరిగి వివరించారు.

శ్రీ కృష్ణమాచారి అన్నమాటలుపార్లమెంటరీ సంస్థలకు ఎంతమాత్రం గౌరవప్రదమైనవి కావు వికూడా ఆయన అన్నారు.

శ్రీ కృష్ణమాచారి వైఖరిని అన్నివిధాల తమపార్టీ ఎదుర్కొనగలదని ఆయన తెలియజేశారు. గుత్తాధికారులకు ప్రోత్సహించిన ఆర్థికమంత్రి దేశానికే పెద్ద 'ప్రమాదం' అని శ్రీ గుప్తా అభివర్ణించారు. అయితే, శ్రీ గుప్తా విమర్శలకు కాంగ్రెస్ సభ్యులు ఎప్పటి కప్పుడు అభ్యంతరం తెలుపుతూ వచ్చారు.

రాజ్యసభ నిరవధికంగా వాయిదా

నేడు రాజ్యసభలో ఇట్టి గందరగోళ పరిస్థితి ఏర్పడిన కారణంగా నిరవధికంగా సభవాయిదా వేయవలసి వచ్చింది.

అయితే, వాయిదాపడేముందు సభవారు 1963—64 సంవత్సరానికి రైల్వేలకు, కేంద్రప్రభుత్వానికి సంబంధించిన రెండు అప్రోప్రియేషన్ బిల్లులను సభవారు ఆమోదించి, వాటిని తిరిగి లోకసభకు పంపడం జరిగింది.

హైదరాబాద్, మార్చి 16:— ఆంధ్రప్రదేశ్ హరిజన, గిరిజన, క్రిస్టియన్, వెనుకబడినతరగతుల హాస్టల్ మేనేజర్ల సంఘ సాధారణ సభ్య సమావేశంలో మాజీమంత్రి శ్రీ వేముల కూర్మయ్యపై సంఘానికి తిరిగి అధ్యక్షులుగా యెన్నికైనారు.

చిలకలూరిపేటలో పొగాకు కార్మికులపై బాష్పవాయు ప్రయోగం

పోలీసులపై అల్లరిమూకలు రాళ్ళు విసిరిన వైనం

(మన విలేఖరి)

నర్సారావుపేట, మార్చి 17:— చిలకలూరిపేట కందిపళ్ళ రఘువయ్య అండ్ కంపెనీ వారికి చెందిన పొగాకు కంపెనీలో పనిచేస్తున్న కూలీలలోని 700 మందిని తీసివేసినందుకు నిరసనగా చిలకలూరిపేట పొగాకు కూలీసంఘం కార్యదర్శి శ్రీ అంబటి ఆంజనేయులు గత తొమ్మిది రోజులుగా నిరాహారదీక్ష కొనసాగిస్తున్నారు. కంపెనీవద్ద పోలీసు రక్షణ ఏర్పాటుచేయబడినది.

ఈరోజు మధ్యాహ్నం పోలీసులపై అప్పట చేరిన గుంపులు రాళ్ళు, సోడాసీసాలు విసిరినందున పోలీసులు బాష్పవాయు ప్రయోగంచేసి గుంపును చెదరగొట్టారు.

ఈ సందర్భంలో నర్సారావుపేట డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు సూర్యారావుగారికి స్వల్పంగా దెబ్బలు తగిలాయి. ఒక కానిస్టేబిలుకు తీవ్రమైన దెబ్బలు తగిలినందున గుంటూరు జనరల్ ఆస్పత్రికి పంపించారు. అంబటి ఆంజనేయులును అరెస్టుచేసి పోలీసు కస్టడీలో నర్సారావుపేట ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువచ్చి చేర్పించారు. నర్సారావుపేట టవున్ పోలీసుస్టేషన్ సీనియర్ సబ్‌—ఇన్‌స్పెక్టర్ శ్రీ శ్రీనివాసరావుగారు ఈ సందర్భంలో ప్రత్యేకడ్యూటీపై అక్కడ పని చేయుచున్నారు.

కలకత్తా ప్రాంతంలో మిల్లుకార్మికులపై అఘాయిత్యం

సోమవారం సంఘటనలో 17 మంది మృతి

కలకత్తా, మార్చి 17:— ఇక్కడ ఆరు మైళ్ళ దూరంలోగల బెల్‌ఘరియా ప్రాంతంలో కొందరు మిల్లు పనివారిపై ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కొందరు దాడిచేశారు. ఆ సందర్భంలో 17 మంది చనిపోయారు. 11 మంది గాయపడ్డారు.

కార్మికులు సుమారు నూరుమంది పనిలోకి వెడుతుండగా ఒక సినిమాహాలు దగ్గర వారిపై కొన్ని టపాకాయలను ఎవరో విసిరారు. దాంతో గందరగోళం ఏర్పడింది. కొందరు వ్యక్తులు ఈ సమయంలో కార్మికులపై పదునైన ఆయుధాలు ఉపయోగించి దాడిచేశారు. దాని ఫలితంగా 17 మంది మరణించారు. గాయపడినవారిని ఆస్పత్రిలో చికిత్సనిమిత్తం చేర్చారు.

శ్రీ పి. సి. సేన్ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఈ సంఘటనలో మరణించిన వారంతా మైనారిటీవర్గంవారని చెప్పారు.

రాష్ట్ర శాసనసభ ఈ సంఘటనలో మరణించిన వారికి సంతాపం తెలియజేసింది.

పొగాకు నిల్వల ఖరీదుకు రష్యా ప్రభుత్వ సంసిద్ధత

సంప్రదింపులు ప్రారంభమైనట్లు వార్త

హైదరాబాద్, మార్చి 17:— ఆంధ్రలో నిల్వవున్న లోగ్రేడు పొగాకును కొనడానికి రష్యా ప్రభుత్వం తనసంసిద్ధతను తెలియజేసినట్లు, ఇందుకు అవసరమైన సంప్రదింపులు ప్రారంభమైనట్లు నేడిక్కడ తెలిసింది.

గుంటూరు జిల్లాలో పేరుకు పోయిన పొగాకు నిల్వలు ప్రభుత్వానికి ఎక్కువ ఆందోళన కలిగిస్తున్నాయి. స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్‌ను, ఎగుమతుల మంత్రిత్వ శాఖను కూడా ఈ విషయంలో ప్రభుత్వం సహాయం కోరింది.

కేంద్ర వాణిజ్యమంత్రి శ్రీ మనూభాయ్‌షా లోగ్రేడు పొగాకుఉత్పత్తి చేయాలని వ్యవసాయదార్లకు సూచించారు.

పొగాకు వ్యవసాయం భూమిని బట్టీ, ఎర్రాను బట్టీ వుంటుంది.

పొగాకు నిల్వలు

(1 వ పేజీ తరువాయి)

వ్యాప్త గిడ్డంగుల కార్పొరేషన్ పట్టాలు నిచ్చే ఏర్పాటుచేసి, పొగాకు ఉత్పత్తిదారులు పొందిన బ్యాంకులలో గిడ్డంగుల రశీదులపై రుణాలు తెచ్చుకోవడానికి వీలుకల్పించవలసి ప్రతిపాదన ఉన్నదని ఆయన అన్నారు.

ప్రభుత్వం అసలు విషయాన్ని దాటవేయాలని ప్రయత్నిస్తున్నదనీ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయమంత్రి ఇటీవల ఢిల్లీవెళ్ళి పరిస్థితిని వివరించలేదని శ్రీ రంగా అన్నారు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయమంత్రి ఇటీవల ఢిల్లీవచ్చారని తాను అసలువిషయాన్ని చెబుతున్నాననే మాట నిజంకాదని డాక్టర్‌సింగ్ చెప్పారు.

తన గిడ్డంగులలో పొగాకు నిల్వలు వుంచితే వరిపడి సౌకర్యాలను కలుగచేస్తామని కేంద్రప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి హామీ ఇచ్చిందని శ్రీ రంగా అడిగారు.

అన్నివిషయాలు పరిశీలనలో కలవని వ్యవసాయమంత్రి చెప్పారు.

శ్రీమతి యశోదారెడ్డి (కాం.) వర్జీనియా పొగాకు ధరను కొద్దిగా తగ్గించాలని ప్రభుత్వం ప్రతిపాదించిందా?

డాక్టర్ సింగ్: జనవరిలో వున్నంత తక్కువ ధరలు ఇప్పుడు లేవు.

డాక్టర్ ఎల్. ఎమ్. సింఘ్వీ: గత సంవత్సరం వర్జీనియా పొగాకు క్వింటాలు రు. 285 నుంచి రు. 370 వరకూ వుండేది. ఈ ఏడు రు. 240 నుంచి 350 వరకూ వుంటున్నది.

అంతర్జాతీయ వాణిజ్యమంత్రి శ్రీ మనూభాయ్ షా మాట్లాడుతూ పొగాకు ఎగుమతులు వాడి ఎక్కువగా వున్నాయని అధికార ఋక్తంగా వెల్లడించారు. అంతకు ముందు సంవత్సరంకన్న గత సంవత్సరం ఎగుమతులు రు. 4.75 కోట్లు ఎక్కువగావున్నాయని ఆయన వెల్లడించారు. బాగావాడకంలోవున్న రకాలకన్న ఎక్కువ గ్రేడు రకాలనుఉత్పత్తిదార్లు పండించడం వల్ల చిక్కు ఏర్పడిందని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ భూకమతాల పరిమితి చట్టం పునః పరిశీలన

హైదరాబాద్, మార్చి 16:— సుప్రీం కోర్టు భూకమతాల పరిమితి చట్టం చెల్లనేరదని సుప్రీమ్ కోర్టు ఇచ్చిన తీర్పు దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ భూకమతాల గరిష్ఠ పరిమితి చట్టాన్ని పునః పరిశీలింపజేస్తున్నదని స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు రాష్ట్ర అసెంబ్లీలో పేర్కొన్నారు.

శ్రీ కె. రామచంద్రారెడ్డి (పి. డి. ఎల్. ఎఫ్.) అడిగిన ప్రశ్నకు సమాధానంగా శ్రీ సుబ్బారెడ్డి ఈవిషయాన్ని తెలియజేశారు.

అనాథస్త్రీలకు ప్రభుత్వ సహాయం

హైదరాబాద్, మార్చి 17:— ఎక్కువ విద్యలేని స్త్రీలకు, వికలాంగులైన వితంతువులకు, భర్తలచే విడిచివేయబడి ఇతర జీవనాధారంలేని స్త్రీలకూ చదువుకొనటానికి ఎక్కువగా సహాయాన్ని కుట్టు మిషను, గొర్రెలు, మేకలు, గేదెలు రూపంలో ఇస్తున్నట్టు విధానసభలో తెలియజేయబడింది.

అమెరికానుండి ఆహార ధాన్యాల దిగుమతి

క్రొత్త ఒడంబడికకు మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 16:— పి. ఎల్. 480 నిబంధనల క్రింద పెద్దయెత్తున అమెరికానుండి ఆహారధాన్యాలు దిగుమతి చేసుకోవడానికి భారత ప్రభుత్వం దృఢనిశ్చయం చేసుకుంది.

కేంద్ర మంత్రివర్గ ఆర్థిక వ్యవహారాలసంఘం నేడు ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ అధ్యక్షత క్రింద సమావేశమైనది. పి. ఎల్. 480 క్రింద ఏంత పరిమాణంలో ఆహారధాన్యాల దిగుమతి జరగాలి అనే విషయాన్ని యీ సమావేశం నిర్ణయించలేదు. నాల్గవ ప్రణాళికా కాలంలో దేశంలో ఆహారధాన్యాల కొరతవలన కలుగనున్న చిక్కులను తొలగించేనిమిత్తం ప్రభుత్వం యీ నిర్ణయానికి వచ్చింది. ఈ క్రొత్త ఒడంబడికకూడా వెనుకటిదానికి వలె వాలుగేళ్ళపాటు అమలులో ఉంటుంది.

ఈవిషయమై అమెరికన్ అధికారులతో సంప్రదింపుల నిమిత్తం కేంద్రఆహారమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ మే నెలలో వాషింగ్టన్‌కు వెళ్ళగలరు. భారత్‌కు అవసరమైతే పి. ఎల్. 480 క్రింద మరొక ఆహారధాన్య సరఫరా ఒడంబడికకు అమెరికా సుముఖంగా ఉన్నట్లు 1963 లో అప్పటి ఆహారమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ అమెరికా వెళ్ళినప్పుడు అమెరికన్ ప్రభుత్వం సూచించింది. కాని అప్పట్లో యిందుకు సంబంధించిన వివరాలు చర్చించబడలేదు.

శ్రీ స్వరణ్‌సింగ్ అమెరికా వెళ్ళినప్పుడు ప్రస్తుతం అమలులో ఉన్న ఒడంబడిక గడువును మరో సంవత్సరంపాటు పెంచవలసిందని కూడ అమెరికా ప్రభుత్వాన్ని కోరగలరు.

జమ్మూ ప్రాంతంపై పాకిస్తానీ రజాకార్లదాడి

భారత సైనికులచే ముగ్గురి వధ

ఢిల్లీ, మార్చి 16:— గత శనివారంనాడు జమ్మూలోని నౌషేరాకు వాయువ్యంగా దాదాపు 12 మైళ్ళ దూరంలో ఒకచోట పాకిస్తానీలు భారత భూభాగంలోనికిఅక్రమంగా ప్రవేశించిన సందర్భంలో వారికి, భారతసైనికులకు మధ్య జరిగిన కాల్పులలో ముగ్గురు పాకిస్తానీలు వధింపబడినట్లు నేడిక్కడకు చేరిన ఒక వార్త తెల్పుతున్నది.

ఆనాడు పాక్ సివిలియన్ల వెంట వచ్చిన ఒక ''రజాకార్ల'' దళం తొందరకాల్పులు సాగించింది. అంతట భారత సైనికులు ప్రతికాల్పులను జరుపగా వారు సరిహద్దునుదాటి పారిపోయారు.

ఇతర భాషలలో గ్రంథాలు జాతీయం చేయడం క్రమేణ సాధ్యపడగలదని ఆయన చెప్పారు. 1964—65 లో ప్రభుత్వముద్రణాలయానికి ఆస్ట్రేలియా, స్వీడన్‌లు కాగితాన్ని ఉచితంగా పంపనున్నవని అన్నారు.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, మార్చి 17:—

నిన్నటి క్లోజింగ్	33.43
నేటి ఓపెనింగ్	33.30

టూరింగు సినిమా అమ్మబడును

సింప్లెక్స్ ప్రొజెక్టరు (wide screen లెన్సుతో) 20 హెచ్. పి. యింజను, క్రొంపోరియా కేబుల వోలు, ఫర్నిచరు వగైరా సామగ్రులన్నీ కలిసి, రన్నింగులోవున్న సినిమా అమ్మబడును. వివరములకు: బాక్సు నెం. 1982. కేరాఫ్ ఆంధ్రప్రభ. విజయవాడ—3.

ప్రతిరోజూ పండ్లు కావాలి

• అరటి • మామిడి
• నారింజ • అనాస
• బత్తాయి • టొమాటో
• ద్రాక్ష • నిమ్మ

ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాద్ నగరంలో గల అత్యాధునికమైన మా పండ్ల రసాల ఫ్యాక్టరీకి ప్రతిరోజూ 5 టన్నుల మేలిరకం పండ్లు కావాలి. క్రమం తప్పకుండా, నమ్మకంగా పైన వివరించిన పండ్లలో ఏ రకానైనా మీరు సరఫరా చేయగలిగితే మీ తోటవద్ద వాటి ధర, మా ఫ్యాక్టరీకి చేర్చే అద్దెంతో సహా ధర తెలుపుతూ దయచేసి వెంటనే మాకు వ్రాయండి.

ఉత్సాహవంతులైన రైతులకు తోటలకు పెయడానికి మా సైత్యాలు. ఏతపుల్లు సరఫరా చేసే విషయంకూడా ఆలోచించగలము.

రాయ్ & సన్స్ ప్రైవేట్ లిమిటెడ్
8 ఎ, కానాట్ ప్లేస్, సెంట్రల్ వింగ్, న్యూ ఢిల్లీ.

ఆమూల్ పాల ఆహారమందున్న ఏడు విటమినుల ప్రభావం



ఆమూల్ పాల ఆహారములో యీ 7 విటమినులేగాక, క్రొవ్వు, పిండిపదార్థాలు, కాల్షియం, ఖనిజ లవణాలు పుష్కలముగా వున్నవి. ఆమూల్ శ్రేష్ఠమైన ఆహార విలువ కలిగినది. మీ బిడ్డకు ఎంతో మంచిది.

ఆమూల్ పాల ఆహారంలో మీ బిడ్డకు వలసిన 7 విటమినులు కలవు.

విజయ్

సరికొత్త నిర్మాణాన్ని సమర్పిస్తున్నాం



విజయ్ - ఆటోమేటిక్ ఇస్త్రీపెట్టె

ఉపయోగానికి సులువైన కొత్త ఇస్త్రీ పెట్టె (రిజిస్టర్డు నెం. 118443)

ఓటబుల్ రెడ్డి ఏజెన్సీస్ ధన్ బిల్డింగ్, మద్రాస్-2

విజయవాడలో జీతాలులేక బడిపంతుళ్ళ కటకట

ఎస్.కె.పి.వి.వి. హిందూ హైస్కూలు

విజయవాడ, మార్చి 17:— స్థానిక గాంధీ నగరంలోని యస్. కె. పి. వి. వి. హిందూ హైస్కూలు ఉపాధ్యాయుల సంఘం నిన్న స్కూలులో సమావేశమై 1963 డిశంబరు ఆగాయితు నేటి వరకు ఉపాధ్యాయులకు రావలసిన జీతాలను ఇవ్వనందున ఉత్పన్నమవుతున్న పరిస్థితులను గురించి చర్చించి తమ తీవ్ర ఆందోళనను ప్రకటించి జీతాలను వెంటనే ఇప్పించవలసిందిగా అధికారులను కోరుతూ తీర్మానించారు. 1961 నవంబరు ఆగాయితు జీతంతో కరువుభత్యం కలిపి ఇవ్వాలని లోగడ ప్రభుత్వం ఆదేశించింది. ఫలితంగా 17 నెలలకు రావలసిన తేడామొత్తం కూడా యింతవరకు ఉపాధ్యాయులకు యివ్వనందున ఈ విషయంలో కూడా వారు తమ ఆందోళనను వ్యక్తం చేశారు.

ప్రభుత్వ ట్రైనింగ్ కళాశాలలలో ప్రవేశానికి నిబంధనలు

హైదరాబాద్, మార్చి 17:— హైదరాబాద్, వరంగల్లులలోగల ప్రభుత్వ ట్రైనింగ్ కళాశాలలో ప్రవేశం పొందిన అభ్యర్థులంతా జిల్లాలలో 5 సంవత్సరాలపాటు పనిచేయవలసి వుంటుంది.

ఈ నిబంధనను అమలుజరపడానికి వీలుగా ఒక జీ. వోను నిన్న శాసనసభలో సమర్పించారు.

స్వతంత్రపార్టీ సభ్యత్వంనిబంధనలు

హైదరాబాద్, మార్చి 17:— బెంగుళూరులో ఇటీవల జరిగిన స్వతంత్రపార్టీ జాతీయ సమావేశంలో చేసిన నిర్ణయాన్ని అనుసరించి ఇకముందు పార్టీలో మూడురకాలైన సభ్యులు వుంటారని ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ కార్యదర్శి శ్రీ జి. హనుమంతరావు నిన్న ఇక్కడ ప్రకటించారు.

పార్టీ యూనిట్లు ఆమోదించితే, 18 సంవత్సరాలు, అంతకుపైబడినవారు ఎవరైనా పార్టీ ఆశయాలు అంగీకరిస్తే సభ్యులు కావచ్చును. తరువాత రెండురకాలలోనూ పార్టీ కార్యకర్తలు జీవితసభ్యులు వుంటారు.

పార్టీ కార్యకర్తలు, జీవిత సభ్యులు సంవత్సర చందా చెల్లిస్తూ, పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించగలమనిపూచీ ఇవ్వాలి. జూలై 31 లోగా వారు తమ దరఖాస్తులను పరిశీలనకు పంపాలి. కార్యకర్తలు సభ్యులుగా చేరినప్పుడు కార్డులు ఇస్తారు. వారు పార్టీ ఎన్నికలలో పాల్గొనడానికి అర్హులవుతారు.

దార్-ఉల్-సలాం కేసు

హైదరాబాద్, మార్చి 17:— భారత ప్రభుత్వ విదేశ వ్యవహారాలశాఖ పేర్కొన్న అభ్యంతరాల ననుసరించి ఆయా పత్రాలను దారు—ఉల్—సలాం—కేసులో నాలుగు పార్టీలు తిరిగి దాఖలు చేయవలసిందిగా హైదరాబాద్‌లో సిటీ సివిల్‌కోర్టు ఫస్టు అడిషనల్ ఛీఫ్ జడ్జి శ్రీ బి. రాంలాల్ కిషన్ నిన్న ఆదేశించారు.

యానాం విద్యార్థులకు ఆంధ్రప్రాంతంలోని కళాశాలలలో సీట్లు

హైదరాబాద్, మార్చి 17:— పుదుచ్చేరి ప్రభుత్వం ఎన్నుకున్న అభ్యర్థులను ఆంధ్రప్రాంతంలోని ప్రభుత్వ ట్రైనింగ్ కళాశాలలలో బి. ఇడి. కోర్సులో చేర్చుకుంటారు.

యానాంనుంచి వచ్చే అభ్యర్థుల ప్రవేశం విషయం కాకినాడ పి. ఆర్. గవర్నమెంటు కళాశాలలో, తూర్పు గోదావరిజిల్లాలోని ఇతర అభ్యర్థులతోబాటుగా పరిశీలిస్తారు.

ఈ పై సమాచారాన్ని నిన్న ఆంధ్రప్రదేశ్ శాసనసభలో అందచేశారు.

ఈ సంవత్సరం ప్రభుత్వ ఆర్ట్సు, సైన్సు కళాశాలలలోనూ, ట్రైనింగ్ కళాశాలలలోనూ విద్యార్థులను ఎన్నికచేయడానికి సెలక్షన్ కమిటీలు ఏర్పాటుచేయడంలేదని ఒక జి. వో తెలియజేస్తున్నది. నూటికి 16 సీట్లు షెడ్యూల్డు కులాలకు, 25 సీట్లు, షెడ్యూల్డు జాతులకు కేటాయించారు.

ఒరిస్సా స్వతంత్రపార్టీ సభ్యునిపై క్రమశిక్షణ చర్య

భువనేశ్వర్, మార్చి 17:— ఒరిస్సా స్వతంత్రపార్టీ నుంచి శ్రీ సత్యనారాయణమిశ్రాను తొలగిస్తూ, రాష్ట్ర స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ ఆర్. ఎన్. సింగ్‌దేవ్ ఉత్తర్వులు జారీ చేశారు.

శ్రీ సత్యనారాయణ రాజ్యసభకు ఇటీవల జరిగిన ఎన్నికలలో అధికార అభ్యర్థికి వ్యతిరేకంగా పోటీచేశారని నిన్నరాత్రి వెలువడిన ఒక పత్రికా ప్రకటన తెలియజేసింది.

సైప్రస్‌పై అవసరచర్యలకు టర్కీ ప్రభుత్వానికి పార్లమెంటుచే సర్వాధికారాలు సమర్పణ

అంకారా, మార్చి 17:— సైప్రస్‌లోకి అవసరమైతే సైనిక దళాలను చేరవేయడానికి టర్కీ పార్లమెంటు, ప్రభుత్వానికి అధికారమిచ్చింది. గతిరాత్రి జరిగిన పార్లమెంటు సంయుక్త రహస్యసమావేశంలో ఈ నిర్ణయం చేసినట్లు పార్లమెంటు ప్రతినిధి ఒకరు తెలిపారు.

దీనిని అందరూ ఏకగ్రీవంగా ఆమోదించారని, ఇందువల్ల గ్రీసుతో యుద్ధం సంభవించినా, ఉత్తర అట్లాంటిక్‌రాజ్యాలలో ఆగ్నేయప్రాంత వినాశనం చేయవలసి వచ్చినా కూడా యుద్ధానికి సన్నద్ధమయ్యే సర్వాధికారం ప్రభుత్వానికి వుంటుందని పార్లమెంటు వర్గాలు వివరించాయి.

సంయుక్త సమావేశంలో ఎన్నడూ రానన్ని వోట్లు ఈ సమావేశంలో వచ్చాయి. అవసరమైనప్పుడు సైప్రస్‌తో జోక్యం కలుగజేసుకోడానికి ప్రభుత్వానికి పూర్తి అధికారాన్ని ఇవ్వాలని 487 మంది ప్రతినిధులు, సెనెటర్లు వోటు చేశారని పార్లమెంటరీ ప్రతినిధి చెప్పాడించారు.

టర్కీ సేనలు సైప్రస్ కి దిగితే యుద్ధానికి దారితీయగలదని ఇటీవల గ్రీకు ప్రభుత్వం అధికార ప్రకటన చేసిన దృష్ట్యా, ఈ పరిస్థితి నెదుర్కొనడానికి అవసరమైన అధికారాన్ని ఇవ్వవలసిందని తాను పార్లమెంటు నడుగవలసివచ్చిందని టర్కీ ప్రధాని శ్రీ ఇస్మత్ ఇనోనూ అన్నారని ఈ ప్రతినిధి చెప్పారు.

సైప్రస్‌లో జోక్యం కలిగించుకోడానికి ఒక ఒప్పందంక్రింద ఇదివరకే ప్రభుత్వానికి రాజ్యాంగాధికారాలు వున్నాయి కాని యుద్ధానికి తలపడడానికి పార్లమెంటు ఆమోదముద్ర అవసరం.

పార్లమెంటు నిర్ణయం ప్రభుత్వం సైప్రసులో జోక్యం కల్పించుకోవాలనేఉత్తరువుకాదని, అవసరమైతే తగుచర్యను తీసుకోవడానికి ప్రభుత్వానికి కేవలం పూర్తి అధికారమివ్వడమేనని రాజకీయ పరిశీలకులు నొక్కిచెబుతున్నారు.

వోటింగుకు ముందు టర్కీ ప్రధాని శ్రీ ఇనోను, ఆయన మంత్రులు సైప్రస్‌విషయంలో టర్కీ విధానాన్ని ముఖ్యంగా గత శుక్రవారం రాత్రి సైనిక దళాలను సైప్రస్‌లో దింపడాన్ని ఉపసంహరించుకోడానికి దారి తీసిన పరిస్థితులను, వివరించి చెప్పారు.

సైప్రస్‌లో సమితి శాంతిదళం

మిత్రరాజ్యసమితి, మార్చి 17:— కెనడా నుంచి 200 మంది అధికారులు, సైనికులు సమితి శాంతిదళంలో పనిచేయడానికి సైప్రసుకు వచ్చినప్పటికీ మరోవారం వరకూ ఈ సైనికదళం అధికారికంగా నెలకొల్పబడదని సమితి ప్రతినిధి ఒకరు నిన్న తెలిపారు.

భారతదేశానికి చెందిన జనరల్ పి. యస్. గ్యాని సమితి దళానికి అధిపతి. ఆయనాకాంత దేశంలో వారంరోజులున్న పర్యాత మార్చి 20వ తేదీన సైప్రస్‌కు వస్తారు.

మిగిలిన 1100మంది గల కెనడా సైనికదళం సైప్రస్‌కు కొన్ని రోజులలో వస్తుంది. ఈ దళాలను విమానాలద్వారా తీసుకువస్తారు. ఈ కార్యక్రమం శని, ఆదివారలకు పూర్తి అవుతుంది. సామానులను మాత్రం సముద్రం ద్వారా పంపుతారు.

ఆయిల్‌కంపెనీ రిఫైనరీల విలీనీకరణ

లోకసభలో మంత్రి శ్రీ హుమయూన్‌కబీర్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 17:— ఇండియన్ ఆయిల్ కంపెనీ, ఇండియన్ రిఫైనరీలను విలీనం చేయడానికి ప్రభుత్వం నిశ్చయించుకొన్నట్లు నిన్న లోకసభలో పెట్రోలియంమంత్రి శ్రీ హుమయూన్‌కబీర్ తెలియజేశారు. నూనె సహజవాయువు కమిషన్, విదేశాలకు తన కార్యకలాపాలను విస్తరింపచేయగలదని, వచ్చేఏడాది ఏప్రిల్‌నుంచి కమిషన్‌కు శ్రీ నారుఖ్ అధ్యక్షులుగా పూర్తికాలాన్ని వినియోగించగలరని ఆయన వివరించారు.

పెట్రోలియం కెమికల్స్‌శాఖకు ప్రతిపాదించబడిన రు. 48.27 కోట్ల పద్దులను లోకసభ నిన్న ఆమోదించింది. విదేశీసామాన్ల పెనిలపై మనదేశం ఆధారపడరాదని, నూనె పరిశుద్ధి కర్మాగారాలు ఏర్పాటుచేయడంలో ఖర్చు తగ్గించాలని సభ్యులు కోరారు.

ఒరిస్సా ప్రభుత్వోద్యోగి ఆత్మహత్యా కారణాలు

దర్యాప్తు జరుపగలమని ముఖ్యమంత్రి హామీ

భువనేశ్వర్, మార్చి 17:— ఒరిస్సా రాష్ట్ర విద్యాశాఖాధికారి కార్యాలయంలో సైన్సు సలహాదారుగా వుంటున్న శ్రీ ఓంగధమిశ్రా ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలను రాష్ట్రప్రభుత్వ ప్రధానకార్యదర్శి దర్యాప్తుచేస్తారని నిన్న జరిగిన శాసనసభ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బిరేన్‌మిత్ర ప్రకటించారు.

ఈ విషయంపై వచ్చిన నాలుగు వాయిదా తీర్మానాలపై ఒకప్రకటనచేస్తూ, పోలీసుదర్యాప్తు పూర్తికాగానే ప్రధానకార్యదర్శి విచారణ ప్రారంభించగలరని ముఖ్యమంత్రి అన్నారు.

అధికారి తనను హింసించడంవల్లనూ, గౌరవహీనంగా చూడడంవల్లనూ ఆయన ఆత్మహత్య చేసుకుంటున్నట్లు ఒక లేఖలో వ్రాశారని వాయిదా తీర్మానాలను ప్రవేశపెట్టిన సభ్యులలో ఒకరు ఆరోపించారు.

శ్రీ ఓంగధమిశ్రా 1960 లో ప్రభుత్వానికి సమర్పించిన విజ్ఞప్తి పరిష్కారం కాకుండా పడివున్న విషయం వాస్తవమేనని ముఖ్యమంత్రి అంగీకరించారు.

హిందుస్తాన్ మెషిన్ టూల్సుఫ్యాక్టరీ

హైదరాబాద్ ప్రాజెక్టుకు మరికొంత భూమి స్వాధీనం

హైదరాబాద్, మార్చి 17:— బెంగుళూరులోని హిందుస్తాన్ మెషిన్ టూల్సు సంస్థ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఎస్. ఎం. పాటిల్‌కు పరిశ్రమల మంత్రి డిప్యూటీ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య 5.28 ఎకరాల భూమిని నిన్న ఉదయం స్వాధీనం చేశారు. ఇందుకు సంబంధించిన డాక్యుమెంట్లను కూడా మంత్రి శ్రీ పాటిల్‌కు సమర్పించారు. రాష్ట్రప్రభుత్వం ఇదివరకు 182 ఎకరాల భూమిని ఇచ్చింది. మొత్తం 800 ల ఎకరాలను ఉచితంగా ఇవ్వడానికి అంగీకరించింది. ఈ స్థలం సనత్‌నగర్ పారిశ్రామిక ప్రాంతం క్రిందకు వస్తుంది.

ఇక్కడ రు. 7.5 కోట్ల ఖర్చుతో నిర్మించే ప్రాజెక్టు 1965 అక్టోబరు నెలలో ఉత్పత్తి ప్రారంభిస్తుంది. మొదటి దశలో ఇక్కడ 3 వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయి. మొదటి దశ పూర్తి అయిన తర్వాత సంవత్సరానికి ఐదు కోట్ల రూపాయలు విలువగల యంత్రాలు ఇక్కడ ఉత్పత్తి కాగలవు.

హిందుస్థాన్ మెషిన్ టూల్సు కర్మాగారం దేశంలో ఏర్పాటు చేసిన ఫ్యాక్టరీలలో ఇది ఐదవది కాగలదు.

అఖిలభారత నృత్యోత్సవాలు

తమిళనాడులో నాట్యరీతులపై గోష్ఠి

హైదరాబాద్, మార్చి 17:— నృత్యోత్సవాల సందర్భంగా ఇక్కడ జరుగుతున్న నాట్యగోష్ఠిలో రెండవరోజు 'తమిళనాడులో భరతనాట్యం, శాస్త్రీయ రీతులు' అనే విషయంపై శ్రీమతి కమల ప్రదర్శనా పూర్వకంగా ప్రసంగించారు. మణిపూర్ నృత్యాలపై శ్రీ చంద్రాసింగ్ ప్రసంగించారు.

అధ్యక్షుడు శ్రీ వి. రాఘవయ్య ప్రసంగిస్తూ వివిధ రకాలయిన నాట్యరీతులు భిన్నంగా వున్నప్పటికీ, అన్నింటి ధ్యేయం ఒకటేనని అన్నారు. భరతనాట్యం, కూచిపూడి నాట్యం రెండూ సన్నిహితమైనవనీ, మణిపురి నాట్యం మంచి వాసనగల అందమైన పుష్పంవంటిదని ఆయన అన్నారు.

మెట్‌పల్లి తాలూకా చెర్వు మరమ్మతులు

శాసనసభ్యుని విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 16:— కరీంనగర్ జిల్లా మెట్‌పల్లి తాలూకాలోని వద్దాడ గ్రామం చెరువుకు చాలాసంవత్సరముల క్రిందట గండి పడిందని, ఇంతవరకు బాగుచేయించలేదని, శాసనసభ్యుడు శ్రీ ఎం. రామగోపాలరెడ్డి, పబ్లిక్ వర్క్సుశాఖమంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డిగార్లకు విజ్ఞప్తి చేశారు. ఈ చెర్వును బాగుచేస్తే వద్దాడతోనేగాక ఇతర అనేక గ్రామాలలో వేలాది ఎకరాలభూమి సాగుచేయవచ్చునని శ్రీ రామగోపాలరెడ్డి తెలియజేశారు. ఈ చెర్వు బాగుచేసేందుకు వెంటనే చర్యతీసుకోవాలని ఆయన మంత్రిని కోరారు.

సబ్ ఇన్‌స్పెక్టర్ హత్య

సేలం, మార్చి 16:— ధర్మపురి తాలూకా పప్పిరపట్టి గ్రామంలో మొన్న సాయంత్రం రహింతుల్లాఖాన్ (27) అనే సబిన్‌స్పెక్టర్‌ను హత్యచేశారు.

ఆయన దొంగఆస్తికోసం ఒక ఇంటిని సోదా చేస్తుండగా ఈ దారుణం జరిగింది.

సబిన్‌స్పెక్టరు వెంటవున్న రాజప్పన్ అనే పోలీసు కానిస్టేబిల్ హంతకునివద్దనుంచి ఆయుధాన్ని ఎంతో ప్రయత్నంమీద స్వాధీనం చేసుకున్నాడు. హంతకుడుతప్పించుకుపారిపోయాడు. కానిస్టేబిల్‌ను చికిత్సనిమిత్తం ఆస్పత్రిలో చేర్చారు.

నర్సింగ్‌ట్యూటర్ల కోర్కెలు

హైదరాబాద్, మార్చి 17:— నగరంలోని ఆస్పత్రులలో నర్సింగ్ ట్యూటర్లుగా పనిచేసే వారంతా సమావేశమై తమ హోదాను ఇతర రాష్ట్రాలలో వాటికి సమానంగా పెంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

తమ సర్వీసులను క్రమబద్ధం చేయాలని, నర్సింగ్ స్కూళ్ళలో సిబ్బందిని పెంచాలని కూడా వారు విజ్ఞప్తి చేశారు.

ఇరాక్ ప్రెసిడెంట్ పర్యటన

హైదరాబాద్, మార్చి 17:— ఇరాక్ అధ్యక్షుడు శ్రీ ఆరిఫ్ ఈనెల 29 వ తేదీన ఇక్కడకు వస్తారు. ఆయన ఇక్కడ రెండు రోజులుంటారు. సాలార్‌జంగ్ మ్యూజియం, చార్మినార్, మక్కా మసీదులను సందర్శిస్తారు.

హైదరాబాద్, మార్చి 17:— రాష్ట్ర ప్రభుత్వ ప్రెస్‌పనివారల సంఘం, మార్చి 20వ 'కోర్కెలదినం'గా పరిగణించాలని తీర్మానించింది.

క్రీడాలోకం

విజయనగరం టెన్నిసులో ఇషిగూర గెలుపు

విజయనగరం, మార్చి 17:— గతవారం నుంచి ఇచ్చట జరిగిన టెన్నిసు పోటీలలో, జపాన్ దేశీయుడైన ఇషిగూర సింగిల్సులోనూ, డబుల్సులోనూ గెల్చాడు.

సింగిల్స్ ఫైనల్సులో ఇషిగూర పోటి దేశీయుడైన పటనాబేను 4—6, 6—1, 6—4, 6—3 పోడించాడు. పోటీ సమపాయిలో నడిచింది. ఇషిగూర అనుభవం అతని విజయానికి ఎక్కువ సహాయపడింది.

డబుల్సులో ఇషిగూర, కోనిషి, బాలసుబ్రహ్మణ్యం, పటనాబేలను 6—2, 6—1, 6—1 స్కోరుతో తేలికగా పోడించారు. పటనాబే బాలసుబ్రహ్మణ్యంలకు కాంబినేషన్ కొత్త. బాలసుబ్రహ్మణ్యం వెగతావారికి సాటిరాకపోవడం వారు తేలికగా పోడిపోవడానికి మరొకకారణం.

శ్రీ యన్. కె. మురళీధరరావు (జిల్లా కలెక్టరు) అధ్యక్షతన జరిగిన మీటింగులో శ్రీమతి హనుమంతనాయుడు (డి. యస్. పి. భార్య) బహుమతులు ఇచ్చారు.

విజయనగరంలో జాతీయ ఛాంపియన్‌షిప్పు నిర్వహించే హంగులు కలవని, దానికి తను దోహదం అఖిలభారత టెన్నిసుసంఘం ఇవ్వాలని, సిటీక్లబ్ మెంబరయిన శ్రీ పి. వేణుగోపాల్ తన నివేదికలో ఉదహరించారు.

భారీఎత్తున ఏర్పాట్లుచేసి, తేదీలనుమార్చి భారత టెన్నిసు సంఘంనుంచిఆమోదం తెచ్చిన తర్వాత, అదే తేదీలలో డేవిస్‌కప్పు పోటీలను ఏర్పర్చటం శోచనీయమని వారు చెప్పారు. లేకపోతే, ఏర్పాటుప్రకారం ప్రేమజిత్‌లాల్, అక్తార్‌ఆలీ, మిశ్రాలు ఈపోటీలలో పాల్గొనే వారని ఆర్గనైజర్ల ఇబ్బందులు వారు గుర్తించాలని కూడా శ్రీ వేణుగోపాల్ చెప్పారు.

జాతీయ హాకీలో పంజాబ్ - రైల్వేల పోటీ నాలవసారి డ్రా

న్యూఢిల్లీ, మార్చి 17:— జాతీయ హాకీ ఛాంపియన్ షిప్పులో విన్నసాయంత్రం, పంజాబ్ — రైల్వేలమధ్య జరిగిన సెమీఫైనల్ పోటీ తిరిగి (0—0)తో డ్రా అయింది. ఇట్లు జరగటం ఇది నాల్గవసారి. మొదటి మూడు పోటీలతో 0—0, 0—0, 2—2 స్కోరులతో డ్రా అయింది.

మూడవసారి పోటీ ఎంతో బాగుంది. ఆ ఆటలోనే 4 గోల్సు చేయబడ్డాయి. ఆట ముగిసే ముందర, రైల్వేలఫార్వర్డు బల్బీర్‌సింగ్ గోలు చేయటంతో రైల్వేజట్టు వోటమి తప్పించుకుంది. నిన్నటి ఆటలోకూడా ఉభయజట్లు ఎంతో ఉత్సాహంతోను, పట్టుదలతోనూ ఆడారు. అందుచే మొన్నటంత రసవత్తరంగా లేకపోయినప్పటికీ నిన్నటి పోటీకూడా చూడముచ్చటగా ఉంది. ఇరువైపుల గోలుకీపర్లు రాజకుమార్(పంజాబ్), ఆనంద్‌కుమార్ (రైల్వేలు) చక్కటి సమయస్ఫూర్తితో గోల్సు కాకుండ చేశారు.

బుధవారం ఈ పోటీ తిరిగి జరుగుతుంది.

నల్గొండ, మార్చి 17:— నల్గొండలో 20 పడకలతో టి. బి. వార్డు నిర్మాణాన్ని ప్రారంభించారు. 'ఎక్సరే' ప్లాంటును కూడా ఏర్పాటు చేస్తారు. దీనికి నలభైవేల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా వేయబడింది.

7వ 45 రోజులు ఉత్తరదేశ యాత్ర.

బద్రి — కాశ్మీర్ — కాశీ — ద్వారక — అజ్మీరు — [illegible]

3 వ క్లాసు మరియు 1 వ క్లాసు స్పెషల్ క్యారేజిలు మద్రాసు [illegible]

24—4—64 అండ్ 1—5—64 వ [illegible]

3 వ తరగతి టిక్కెట్టు, 2 పూటల భోజనముతో బద్రి-కాశ్మీరు బస్సుచార్జీలతోసహా రు. [illegible]

1 వ తరగతి టిక్కెట్టు పై సౌకర్యములతోసహా రు. [illegible]

3 వ తరగతి టిక్కెట్టు, 2 పూటల భోజనముతో బద్రి — కాశ్మీరు బస్సు ఛార్జీలతోసహా (45 రోజులు) రు. 4[illegible]

1 వ క్లాసు టిక్కెట్టు సౌకర్యములతో (45 రోజులు) రు. [illegible]

వివరములకు : విజయ ట్రావెల్ సర్వీసు

2/585, పైక్రాఫ్ట్సు రోడ్, ట్రిప్లికేన్, మద్రాసు—5.

హోజైరీ ఉత్పత్తిదార్ల ప్రయోజనార్థము, గమనింపుడు!

మేము దిగువ డయామీటర్లలో నాజూకు, ముతక గాజ్‌ల ఇంటర్‌లాక్ మరియు సింకర్ (బాడీ) సాదా హోజైరీ బనియను గుడ్డను తయారు చేయుచున్నాము.

24 జి. ఇంటర్‌లాక్ గుడ్డ—16", 17", 18"మరియు 19" డయామీటర్లలో.

24 జి. సింకర్ బాడీ (సాదా) గుడ్డ—15",16" మరియు 17" డయామీటర్లలో.

20జి.ఇంటర్‌లాక్ గుడ్డ—13", 14",15" 16" మరియు 17" డయామీటర్లలో.

మీకు కావలసిన వాటికొరకు ధరలు, షరతులవివరములకొరకు వ్రాయండి:

శ్రీ కళ హోజైరీ అండ్ జనరల్ ఎంటర్‌ప్రైజెస్.

5/32, పంకజమిల్లు రోడ్డు, కోయంబత్తూరు—1 (దక్షిణ ఇండియా)

టెలిఫోన్: 4755 అండ్ 2578.

నాణ్యత, పోడిమిగల మిక్కిలి శాస్త్రీయమైన హైడ్రాలిక్ సిమెంటుకు ఏజంట్లు కావలెను

ఎస్. సి. సి. హైడ్రాలిక్ సిమెంటునే అడగండి. దక్షిణ ఇండియా అంతటా లభించును.

వివరములకు : పో. బా. నం. 701, సేలం-7.

Tel: add: ANCHOR Salem-7.

స్వర్ణ పంచాయతి

Roc No. 325/63/Dated 12-3-1964

టెండరు నోటీసు

గుంటూరుజిల్లా, బాపట్ల తాలూకా, స్వర్ణ పంచాయతీ ఏరియాలో ఈ దిగువ జు[illegible]చిన వివరములకు ది 23—3—1964 వ తేదీ సాయంత్రము 4 గంటలకు ఎగ్జిక్యూటివ్ [illegible] గారిచేగాని వారి అధికారము పొందిన వారిచేగాని, సీలువేయబడిన టెండర్లు తీసుకోబడును. అదేరోజు సాయంత్రము 4—30 గంటలకు టెండరుదార్ల సమక్షమున సదరు టెండర్లు తెరవబడును. టెండరు డిపాజిట్‌ను చెల్లించనిదే టెండర్లు స్వీకరింపబడవు. ఇతర [illegible] ఆఫీసుపనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

వ. నెం.	పని వివరము	ఎస్టిమేటు రు.	
1.	స్వర్ణ పంచాయతీ ఆఫీసు బిల్డింగు పెంపుదల మరియురిపేర్లు	17,000—	
2.	రంగప్పగారిగల్లి గ్రావెలురోడ్డు వేయుట.	2,000—	10[illegible]
3.	[illegible]		
4.	సిమెంటు పైపులు(విస్సనమేడువి) గవర్నమెంటువారి పుత్తరువులు పొందిన కంపెనీలు మాత్రము.	డయామీటరు—పొడవు—నెం. 1'—6"—6'—0"—20— 1'—0"—6'—0"—20—	10[illegible] 10[illegible]
5.	ఇనుప కుర్చీలు.	13 నెం.	1[illegible]

[సం] యం. భాస్కరరావు, బి. [illegible]

ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

మీ సామర్థ్యానికి తగిన వృత్తి ఏది?



తగినవాటిని ఎన్నికచేసుకొనడానికి ఇవి మీకు తోడ్పడతాయి

మీ కాపీలను (ఇంగ్లీషు లేక హిందీ) మీ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజినుండి మరియు ప్రభుత్వ వృత్తి శిక్షణాలయం నుండి గ్రహించండి

డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఎంప్లాయ్‌మెంట్ అండ్ ట్రెయినింగ్

భారత ప్రభుత్వము

సంగ్రహ ప్రకటనలు

కనపడుటలేదు

కర్నాటి యమూం కాశిరెడ్డి

దర్శి తాలూకా ఆఫీసు ట్రెజరీలో డబ్బు కట్టినావు. నీకు యిక గవర్నమెంటు బాధ ఏమీ లేదు. వెంటనే రావలెను. లేదా అడ్రెసు తెలిపేది. సోముగుర్వారెడ్డి.

వైద్యము

ఉబ్బసం మందు

రిజిష్టర్డ్ ఉబ్బసం హిమాలయన్ మూలికక్షీరపాయసంతో 28—3—64 పౌర్ణమినాడు పుచ్చుకుంటే ఉబ్బసం, రొమ్ముపడిశం, పూపిరాడకపోవటం మొదలైనవి పూర్తిగా నయమగుసు. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.

Manager, Shri Mahatma Sidh Baba Seva Ashram, P.O., Chitrakot, U.P.

కావలెను

[illegible]ములు విర్వహించేయడానికి వారి [illegible]లో రు. 300— [illegible] ప్రావిన్స్ [illegible]పై ఖర్చు కావలెను. [illegible] రు. [illegible] డిపాజిట్టు చేయలేనివారు దర[illegible] చేయునవసరం లేదు. రిప్లైరు అయిన [illegible] అర్జీలు. వివరములకు:

INSPECTOR MARSHALLS (India) PVT. LTD. 33, Mint Road, Fort, Bombay-1.

మెట్రిక్యులేషన్‌కు సరిసమానమైన విద్యార్హతలుగల స్త్రీ, పురుషులు మండి టెలిగ్రాఫిస్టులు, సిగ్నలర్స్, వైర్‌లెస్ ఆపరేటర్సు, టెలిఫోను ఆపరేటర్సుగా ట్రెయినింగ్‌పొందుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి. ట్రెయినింగు పూర్తి [illegible] టెలిగ్రాఫ్, టెలిఫోన్, రైల్వే వలగు శాఖలలో ఉద్యోగములు సంపాదింపవచ్చును. వివరములకు: 25 న. పై. పంపుడు.

సైన్సిట్యూట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్, ఇన్నీసుపేట, రాజమండ్రి—2.

రాజమండ్రిలోని వీరేశలింగం థీస్టిక్ హయ్యర్ సెకండరీ స్కూలుకు పూర్తి అర్హతలుగల గ్రాడ్యుయేటు లేదా (పోస్టు గ్రాడ్యుయేట్) హెడ్మాస్టరు కావలెను. జీతము, స్కేలు గవర్నమెంటు స్కేల్సు ప్రకారం ఇబడును. వయస్సు అనుభవము, అర్హతలు పేర జీతము తెలుపుతూ దరఖాస్తులు [illegible]-4—64 లోగా సెక్రటరీ అండ్ కరెస్పాండెంటుకు పంపి ఒకకాపీ రాజమండ్రి డి. ఇ. ఓ. కు పంపవలెను.

రాజమండ్రి వి. టి. హయ్యర్ సెకండరీ స్కూలుకు ఒక కరస్పాండెన్సుగుమాస్తా కావలెను. హయ్యర్ సెకండరీ స్కూలుని నిర్వహించడంలో అనుభవముకలిగియుండవలెను. వయస్సు అనుభవము, అర్హతలు కావలసిన జీతము తెలుపుతూ దరఖాస్తులు 31—4—64 లోగా సెక్రటరీ అండ్ కరెస్పాండెంటుకు పంపి ఒక కాపీ రాజమండ్రి డి. ఇ. ఓ. కు పంపవలెను.

టెండరు ప్రకటన

పొన్నెకల్లు పంచాయతి

గుంటూరుజిల్లా, గుంటూరు తాలూకా పొన్నెకల్లు గ్రామ పంచాయతీలో, యీ దిగువ పనికి, ఈపంచాయతీలో రిజిస్టరు కాంట్రాక్టరుల నుండి ది 27—3—64 శుక్రవారము, సాయంకాలము గం. 4—00 ల వరకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. అదే సాయంకాలము గం. 4—30 లకు హాజరైన టెండరుదార్ల సమక్షమున సీల్డు కవర్లు తెరువబడును. ఇతర వివరములు పంచాయతీ వేళలందు పొందవచ్చును.

1. గుంటూరు—అమరావతి అడ్డరోడ్డు నుండి—పొన్నెకల్లు గ్రామములోనికి వచ్చు (% నుండి [illegible]) రోడ్డు రిపేరు చేయుట. ఎస్టిమేటు విలువ. రు. 9,400— చెల్లించవలసిన ధరావతు రు. 470—

కార్యనిర్వహణాధికారి.

పుస్తకములు

మురారిశాచిత్రగుణప్రకాశిక1వభాగం1/8 డెమ్మి 200 పే. 56 చిత్రములు వెల పోస్టు ఖర్చులతో సహా రు. 5—00 ఎం. ఓ. చేసిన పోస్టుము ఆర్. బి. గా పంపబడును.

ము అ. పద్మనాభాచార్యులు, కురుమద్దాలి, కృష్ణాజిల్లా.

ట్రెయినింగ్

మంచి ఉద్యోగ అవకాశములు గల—టెలిగ్రఫిస్టులుగను, సిగ్నలర్లుగను, అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్లుగను, టెలిఫోన్ ఆపరేటర్లుగను ట్రెయినింగ్ యివ్వబడును. పూర్తి వివరములు, దరఖాస్తు ఫారమునకు విద్యార్థులు తెలుపుచూ 10 న. పై. స్టాంపు పంపవలయును.

A. T. & W. T. COLLEGE, Pothuriwarithota—Guntur-1. ESTD.—1957.

టెండరు

క్రొత్తపట్నం పంచాయతికి 400 కాండిల్ పవరుగల పెట్రోమాక్సు హాంగింగ్ లైట్లు సర్పాపురం రైల్వే స్టేషనులో డలివరి యిచ్చు పద్ధతిపై కొటేషన్సు ఈ పంచాయతి ఆఫీసునకు ది 25—3—64 తేదీలోగా చేరులాగున అన్ని వివరములతో కోరబడుచున్నవి.

శిష్టా పిచ్చయ్య, అధ్యక్షులు.

చంద్రాల గ్రామపంచాయతీ

క్రింది దిగువ పమోదుచేసిన పనికి సీలువేసిన టెండర్లు 20—3—64 తేదీనసాయంత్రము 3 గం. ల లోపుల విజయవాడ తాలూకా చంద్రాల గ్రామపంచాయతీ ప్రెసిడెంటు గారిచే తీసుకొనబడును. సదరు పనికిగాను టెండరు ఫారం 1 కి రు. 2.04 చొప్పున పంచాయతీ ప్రెసిడెంటు గార్కి చెల్లించి టెండరు ఫారములు ది. 19—3—64 తేదీలోపుల పొందవచ్చును.

చంద్రాల గ్రామములో రేడియో రూము మరియు రీడింగురూము కట్టుట.

ఎస్టిమేటు మొత్తం రూ. 5000—

డిపాజిట్టు మొత్తం రు. 250—

పూర్తి చేయవలసిన కాలము 2 మాసములు

టెండరు పద్ధతి పర్సెంటేజి పద్ధతి.

రాయల శీతారామయ్య, ప్రెసిడెంటు.

వేలం నోటీసులు

ఇందుమూలముగ తెలియపరచున దేమనగా కందుకూరు స్టేటుబ్యాంక్ ఆఫ్ ఇండియాలో కుదువ బెట్టిన దిగువ బంగారువగ బహిరంగవేలములో 28—3—64 సుమారు సా. 4 గం. కు బ్యాంకు ఆవరణలో అమ్మబడును. గెలుపొందిన పాటదారు వేలం ముగిసిన తరువాత పాట పూర్తి సొమ్ము డిపాజిట్టు చేసి, వగను తీసుకుపోవలెను. బంగారు వగ వివరములు :—

సుమారు 51 గ్రాముల తూకము గల ఒక మెడ గొలుసు.

(సం) కే. వి. ఎస్. మూర్తి, ఏజంటు, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, కందుకూరు.

పెదపాడు పంచాయతీ సమితి

ఏలూరు తాలూకా పెదపాడు పంచాయతీ యాజమాన్యమున గల పెనుమాక లంక ఎడ్లగాడి రేవులో ది. 1—4—64 తేదీ నుండి 31—3—65 తేదీ వరకు సుంకములు వసూలు చేసికొనుహక్కు ది 24—3—64 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు పెదపాడు బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరుగారిచే గాని వారిచే నియమింపబడినవారిచే గాని శ్రీపర్రు గ్రామములోని పత్రం వద్ద బహిరంగముగా వేలము వేయబడును. పాట షరతులు నిబంధనలు తెలియజేయు నోటీసు కేసులు ఈ సమితి ఆఫీసునందు ప్రచురణ చేయబడినవి. ఇంకను వివరములు తెలిసికొనగోరువారు ఈ ఆఫీసు పనిచేయువేళలయందు, ఆఫీసుకు వచ్చి తెలిసికొనవచ్చును.

వి. శ్రీరామమూర్తి, బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు.

వేలము

260 నం. లు. చెవ్రలెట్, ఫోర్డు, డాడ్జి, 3 టన్నుల 15 హం. వై. లారీలు, ఎమునిటి బస్సులు, వాటర్‌టాంకర్లు, టిప్పింగ్ ట్రక్కులు మాచ్‌లెస్, ట్రయంఫ్, బి. ఎస్. ఏ. మోటార్ సైకిళ్ళు, 4, 5 సబ్‌డిపో, వెహికల్‌డిపో ఆవడి వద్ద 25మరియు26—3—1964 న 10—30 గం ల మొదలు వేలము వేయబడును. (డిస్పోజల్స్ డైరెక్టరేట్) మద్రాస్, మద్రాసు—1.

ఏజంట్లు కావలెను

శాలువలు, షర్టింగులకు ఏజంట్లు కావలెను రు. 500/— వరకు రాబడి. బహుమతులు అదనం. శాంపిల్సు ఉచితం.

JINDALLS, LUDHIANA.

డెకిల్ ఎడ్జిడు ప్రెస్ ఆహ్వాన కార్డులు, బంగారు బార్డరు డెకిల్ ఎడ్జిడు కార్డులు, సరిక్రొత్తమాదిరి వివాహ ఆహ్వానపత్రపు బ్లాంకులు మావద్ద దొరకును.

కోరినవారికి శాంపిల్సు పంపబడును. ఏజంట్లు కావలెను. ఇంగ్లీషులో వ్రాయండి.

BHARATH TRADING COMPANY 3, Vendur Pillai Street Sivakasi (S.I.)

ప్రకటనలు

మీరు ఎక్కడయున్నారనేరే హైదరాబాద్‌లో మీ అన్ని పనులు త్వరగాను, సులువుగాను, స్వల్పఖర్చులోను జరిపించుకొనవచ్చును. కావలసిన విషయముల వివరములతో వెంటనే, బి రక్తరు పోస్టు బాక్సు నెం. 169, హైదరాబాద్ అని వ్రాయండి.

కృష్ణాజిల్లా నూజివీడులో వ్యాపారస్థులైన ''పెనుగొండ వెంకట సత్యరామమోహన రావుఅండ్ బదర్సు'' అను ఫరమును 4—3—64 తేదీనుండి డిసాల్వ్ కాబడినది. ఫరంయొక్క లావాదేవీలతో మాకు బాధ్యతలేదు.

1. పెనుగొండ వెంకట సత్య రామమోహనరావు.
2. పెనుగొండ విశ్వనాథం.

తాడేపల్లిగూడెము మునిసిపాలిటి

తాడేపల్లిగూడెం మునిసిపాలిటీవారి సంత మార్కెటు, రోజువారి మార్కెటు (టాడ్ మార్కెటు) లలో 1—4—1964 నుండి 31—3—65 వరకు రుసుములు వసూలు చేసికొను హక్కును 20—3—64 తేదీ పగలు 2 గంటల ఆగాయితు మునిసిపల్ కమీషనరుచే మునిసిపల్ ఆఫీసువద్ద బహిరంగముగా వేలం వేయబడును. పాటలో పాల్గొనదలచినవారు రు. 3,000—లు ముందుగా ధరావతు చెల్లించి పాల్గొనవలెను.

ఇతర విషయములు ఆఫీసు పనిచేయు వేళలలో ఆఫీసునుండి తెలిసికొనవచ్చును.

[సం] పి. బాలకృష్ణారావు, తేదీ 14—3—64. కమీషనరు.

నోటిఫికేషన్

కాకినాడ మునిసిపాలిటి

మునిసిపల్ అకౌంట్ కోడ్ 177 ఆర్టికల్ క్రింద కాకినాడ మునిసిపాలిటీ కమీషనరు నోటిఫికేషన్.

మార్కెట్లలోను, కార్టు స్టాండులలోను, జంతువధశాలలు వగైరాలలోను 1964—65 అఫీషియల్ సంవత్సరములో రుసుములు వసూలు చేసికొను హక్కు 27—3—64 ఉ. 9—30 గం. కును అవసరమైనచో దరిమిలా రోజులలోను కాకినాడ మునిసిపల్ ఆఫీసు వద్ద, బహిరంగ వేలములో, కాకినాడమునిసిపల్‌కౌన్సిలు ఎగ్జిక్యూటివ్ అథారిటీచే గాని అయినవల్ల అధికారం పొందిన వ్యక్తిచేగాని అమ్మబడును. షరతులు, డిపాజిట్టు, వగైరా సాల్వెన్సీ సర్టిఫికెట్లు వగైరా గురించిన సేల్ నోటిఫికేషను కాకినాడ మునిసిపల్ ఆఫీసునుంచి ఆఫీసు వేళలలో పొందవచ్చును.

(సం) కె రామకృష్ణయ్యచౌదరి, సెలెక్షన్ గ్రేడు కమీషనరు.

అజంజాహిమిల్లు కార్మికులకు బోనస్

సుప్రీంకో[illegible] తరువు

వరంగల్, మార్చి 16:— మార్చి 6 వ తేదీన అజంజాహి మిల్లు యజమానులచే 'అప్పీలు' కు ప్రత్యేక అనుమతిని కోరుతూ చేయబడిన అర్జీపై సుప్రీంకోర్టువారు అజంజాహి మిల్లు కార్మికులకు ... యజమానులు 15 రోజుల బోనసు చెల్లించవలసిందిగా ఉత్తరువుచేశారు. ప్రధాన న్యాయమూర్తి శ్రీ గజేంద్రగాడ్కర్ నాయకత్వం క్రింద సుప్రీంకోర్టు న్యాయమూర్తులు యీ ఉత్తరువు చేశారు.

అందమైన గృహములకు

Beaurer

బ్యూరర్ లైటింగ్ ఫిక్చర్లు




అలంకరణ మరియు వ్యాపార పు ఎలెక్ట్రిక్ ఫిటింగులలో మేము అత్యాధునికమైన రకములను ఇవ్వగలము

ఉత్పత్తిదార్లు: ఇంపీరియల్ ఎలక్ట్రిక్ అండ్ రేడియో వర్క్సు. మెంబరు: ఇంజనీరింగ్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్

హెడ్డాఫీసు 1811, చాంద్నీ చౌక్, ఢిల్లీ

షో రూమ్‌లు: 111, మౌంట్ రోడ్డు—మద్రాసు—2 బషీర్‌బాగ్, హైదరాబాద్ 70. ఫీట్ రోడ్డు, ఎర్నాకులం



మంచి కొరటెక్



బ్లేడులు తక్కువధర 4 న.పై మాత్రం అన్నిచోట్ల దొరకును

ఓరియంట్ కాస్మెటిక్సు ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు

ajanta OC 64-2 TG

'గిరిజనుల ప్రాథమిక హక్కులకు భంగం కలుగరాదు'

శాశ్వత ఇంజన్‌క్షన్ మంజూరు

రాజమండ్రి, మార్చి 14:— తమకు అనాది నుండి అనుభవభుక్తంలో వుంటున్న ఏజన్సీ అడవుల వస్తువుల, క్రయవిక్రయాది అధికారాలలో ప్రవేశం పెట్టకూడదని ఆంధ్ర షెడ్యూల్డు తరగతుల ఆర్థిక అభివృద్ధి సంఘం రంపచోడవరం మార్కెటింగు సహకార సంఘాలను ప్రభుత్వం ... ఇంజన్‌క్షన్ శాశ్వతంగా మంజూరుచేయవలసిందని కోరుతూ యిక్కడ జిల్లా కోర్టులో ముగ్గురు వాదులు లోగడ దావా దాఖలు చేశారు.

సదరు దావాను వాదుల కనుకూలంగా తీర్పు చెబుతూ, ప్రతివాదుల ఖర్చులు కూడా యివ్వాలని మంగళవారం కోర్టు తీర్పు చెప్పింది. శాశ్వత ఇన్‌జెక్షన్ కూడా మంజూరు చేయబడింది.

దావా వివరాలు: రంప ఏజన్సీలో అనాది నుంచీ స్థిర నివాసంగా ఉంటున్న వారికి, గిరిజనులకు చిల్లర అడవి వస్తువులను ఉచితంగా ఎట్టి అనుమతుల ప్రమేయం లేకుండా సేకరించుకొని విక్రయించుకొనేందుకు మద్రాసు ఫారెస్టు ఆక్టు ప్రకారం దాని నిబంధనల ననుసరించి సంపూర్ణ అధికారం ఉంది. ఇట్టి వస్తువులను ఆ గిరిజనులు తమ యిష్టం వచ్చినవారికి యిష్టం వచ్చినచోట నిరాటంకంగా ప్రత్యక్షంగా అమ్ముకొనేందుకు కూడా అధికారం ఉంది.

ఈ అధికారానికి భిన్నంగాను, విరుద్ధంగాను ప్రతివాదులు సరుకుకు ధరావాటిస్తూ, అవికే అతి చౌక ధరలకు విక్రయించాలని యింకా యితర వర్తకుల కెవరికి విక్రయించరాదని ప్రతివాదులు వాదులను(గిరిజనులను) నిర్బంధించడం మొదలు పెట్టారు. ఇట్టి ఏజన్సీ చిన్నవారు పంటపైన ప్రభుత్వానికెట్టి అధికారంలేదని, అట్టి సందర్భంలో ప్రభుత్వానికే లేని అధికారం ప్రతివాదుల కుండటం అసంభవమని కూడ వాదులు పేర్కొన్నారు.

చిన్నవారు ఏజన్సీ సరుకులను నిరాటంకంగా సేకరించుకొనేందుకు అమ్ముకొనేందుకు రంప ఏజన్సీ నివాసులకు ఎట్టి అధికారం లేదనీ, ఒకవేళ లోగడ ఎప్పుడైనా అలాంటి అధికారం వున్నా, 1950 రాజ్యాంగచట్టం అమలులోకి వచ్చిన తరువాత అట్టి అధికారం రద్దయిపోయిందని ప్రతివాదు లన్నారు.

మద్రాసు ఫారెస్టు చట్టం ప్రకారం రంప ఏజన్సీకి సంబంధించినంతవరకు ఆ చట్టం సంబంధమైన నిబంధనల ననుసరించి చిన్నవారు సరుకులను స్వేచ్ఛగా పర్మిట్లతో నిమిత్తం లేకుండా సేకరించుకుని, తమ యిష్టంవచ్చిన సంతలో నిరాటంకంగా అమ్ముకునేస్వేచ్ఛ సదరు రంప ఏజన్సీ ప్రజలకు సంపూర్ణాధికారం ఉందని అడిషనల్ జిల్లాజడ్జి శ్రీ ఎం. సత్యనారాయణ రావు తీర్పు చెప్పారు.

అట్టి గిరిజనుల అధికారంలో ప్రభుత్వం జోక్యం కల్పించుకొన్నచో ప్రతివాదుల ప్రాథమిక హక్కులకు భంగం కలిగించినట్లే కాగలదని కూడా ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రప్రభుత్వం యీ దావాలో పార్టీగా వుండనవసరం లేదని జడ్జి అన్నారు.

శ్రీ ఎం. వి. శాస్త్రి వాదుల తరఫున శ్రీ ఆర్. వెంకటేశ్వరరావు (ప్రభుత్వప్లీడరు) ప్రతివాదుల తరఫున వాదించారు.

చేనేత పరిశ్రమను పరిరక్షించాలి

చింతల కోడూరు సభలో సూచన

శ్రీకాకుళం, మార్చి 9:— అఖిలభారత సహకార చేనేత వారోత్సవాల సందర్భంగా యిక్కడికి సమీపంలోని చింతల కోడూరు గ్రామంలో మొన్న సభ జరిగింది. జిల్లా సహకార విద్యాప్రచారక్ శ్రీ వై. ఎస్. నరసింహారావు సభాధ్యక్షత వహిస్తూ కేంద్రబడ్జెట్టులో కేటాయించిన సొమ్ము చేనేతపరిశ్రమకు ఆశాజనకంగా కనిపించినా ఖర్చుకావడంలేదన్నారు రిబేటువల్ల ప్రజలెక్కువగా చేనేత బట్టలను కొంటున్నారని, మిల్లుబట్టపై సెస్సులు విధించి చేనేత పరిశ్రమను రక్షించాలని కూడా అన్నారు.

ఇదే సందర్భంలో సహకార సంఘాల కార్యదర్శులకు పదిరోజుల శిక్షణకార్యక్రమాన్ని శ్రీ రావు ప్రారంభోత్సవం చేశారు.

చింతల కోడూరు చేనేత సహకారసంఘ అధ్యక్షుడు శ్రీవాడుగుల జగన్నాధరావు కోఆపరేటివ్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎన్. అప్పారావు ప్రసంగించారు. సొసైటీ మేనేజర్ శ్రీ మోహనరావు వందనాలర్పించారు. (మ. వి.)

'పౌరాణిక రత్న' బిరుదు ప్రదానం

కాకినాడ, మార్చి 14:— కాకినాడ శ్రీ వేణుగోపాలస్వామి ఆలయములో ఒకటవతేదీ నుంచి ఎనిమిదవ తేదీ వరకు శ్రీ రామసాధన సప్తాహ మహోత్సవం జరిగింది. నామసంకీర్తన, గీతాపారాయణ, పురాణ ప్రవచన, పూజ జరిగాయి.

శ్రీ అవధూతేంద్ర స్వామి, శ్రీపుల్లా ప్రగడ రంగారావు, శ్రీ చిలుకూరి విశ్వనాథశాస్త్రి, శ్రీ బోధానందపురి మహరాజ్, శ్రీ తిరుమలపురి ఘళ్ళ వెంకటాచార్యులు, శ్రీ ఖండవల్లి వెంకట నరసదాసపాకయాజి ప్రభృతులు ఉపన్యసించారు.

శ్రీ మరిగండి లక్ష్మణాచార్య, శ్రీ అంబటిపూడి శివరామకృష్ణమూర్తి, శ్రీ జాటూరి రామదాసు, శ్రీరంగం ఆంజనేయులు ప్రభృతుల కథాకాలక్షేపం జరిగింది.

ఈ సందర్భంగా శ్రీపటమర్తి శ్రీరామమూర్తి శాస్త్రికి పౌర సన్మానం జరిగింది. ఈయన సుమారు మూడు మాసముల నుంచి 'తులసీ రామాయణం' పురాణ కాలక్షేపం చేస్తున్నారు.

శ్రీ తోపెల్ల కృష్ణబ్రహ్మశాస్త్రి శ్రీ చిలుకూరి పాపయ్యశాస్త్రి, పాలెపు వెంకటరత్నం, సన్మానితుని శ్లాఘించారు.

అవధూతేంద్రస్వామి శ్రీ శ్రీరామమూర్తి శాస్త్రికి 'పౌరాణిక రత్న' బిరుదప్రదానంచేశారు.

శ్రీ ఖండవల్లి వెంకట నరసయ్య, శ్రీ భాష్యం అప్పలాచార్యులు కూడా ప్రసంగించారు. శ్రీలంక వెంకటసుబ్బయ్య, శ్రీ కూచిభట్ల కోటేశ్వరరావు హరికథా కాలక్షేపం చేశారు. శ్రీ చిర్రావూరి అనంతపద్మనాభశాస్త్రి పురాణకాలక్షేపం జరిగింది.

శ్రీ రెడ్డి ఆదినారాయణమూర్తి వందన సమర్పణ చేశారు.

ఇటీవల రాజమండ్రిలోని లలితకళానికేతన్ వారిచే నిర్వహింపబడిన ప్రత్యేకనాటిక పోటీలలో ''కళాకార్''లో మధుపాత్ర ధరించిన సి.హెచ్. కబీర్‌దాస్(కూర్చున్నవారిలోమధ్య) ఉత్తమనటనకు బహుమతిపొందారు. మరూడు ప్రశంసాపత్రాలు పొందిన విజయవాడలోని సత్యకళా నికేతన్‌బృందము కూడా ఈ చిత్రంలో ఉన్నారు

కాంగ్రెసు పునః ఉజ్జీవితం కావాలి

కాకినాడ సభలో ఉద్ఘాటన

కాకినాడ, మార్చి 14:— 'ఆనాడు దేశ స్వాతంత్ర్యసముపార్జనార్థం, బ్రిటిష్ దౌర్జన్యం కెదురొడ్డి నిలిచి ప్రాణాలొడ్డిన వృద్ధ కాంగ్రెసు వీరులు 1947 తదనంతరం విస్మరింపబడ్డారు. స్వాతంత్ర్యం సిద్ధించిన పిమ్మట కాంగ్రెస్ పరిపాలన స్వార్థపరుల హస్తగతమైనది' అని ఈ జిల్లాలోని వృద్ధ కాంగ్రెసు వీరులు విమర్శించారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఉంటున్న సనాతన కాంగ్రెసు నాయకుల సమావేశం ఏర్పాటుచేయాలని, యిందునిమిత్తం ఏప్రిల్ ఏడవ తేదీని నాయకులంతా సమావేశం కావాలని, యిక్కడ మంగళవారం కళా వెంకటరావు భవనంలో జరిగిన తూర్పు గోదావరిజిల్లా సనాతన కాంగ్రెసు వృద్ధుల సభ జరిపి తీర్మానించారు.

నేటి కాంగ్రెసు సనాతన సత్సంప్రదాయ భ్రష్టమై నిరంకుశత్వ కళంకితమైపోయిందని, కాగా, దానిని పునరుజ్జీవింప జేయడానికి మార్గాన్వేషణ అత్యవసరమని కూడా సమావేశం నిర్ణయించింది.

ఈ సందర్భంలో 'ఎడ్ హాక్' కమిటీ ఒకటి ఏర్పడింది. ఇందులో శ్రీయుతులు ఎం. అప్పయ్య శాస్త్రి, పి. జగన్నాథరావు, కె. లింగరాజు, ఎన్. రామభద్రరాజు వున్నారు.

విద్యార్థులలో ఆధ్యాత్మిక చింతన ఆవశ్యకత

శ్రీకాకుళం పాలిటెక్నిక్ సంస్థసభలో కలెక్టర్ హితవు

శ్రీకాకుళం, మార్చి 10:— శ్రీకాకుళం గవర్నమెంట్ పాలిటెక్నిక్ మూడవ వార్షికోత్సవం ఇటీవల జరిగింది. సభకు కలెక్టరు శ్రీ ఎస్. కె. మురళీధరరావు అధ్యక్షత వహించారు. శ్రీ జి. హనుమంతనాయుడు(పోలీసుసూపరింటెండెంట్) ఉపన్యసించారు. శ్రీమతి విజయలక్ష్మి మురళీధరరావు బహుమతులు పంచిపెట్టారు.

ప్రిన్సిపాల్ శ్రీ పి. వీరరాజు తన నివేదికలో ఈ కాలేజివిద్యార్థి శ్రీ టి. భాస్కరరావు పైలెట్ ఆఫీసరుగా నియమింపబడినందుకు హర్షం వెలిబుచ్చారు.

విద్యార్థిసంఘం కార్యదర్శి శ్రీ జి. వి. రమణరావు, గేమ్సు కార్యదర్శి శ్రీ సి. హెచ్. ప్రసాదరావు కళల కార్యదర్శి శ్రీ ఎన్. ధనంజయరావు వార్షిక నివేదికలు చదివారు.

ఈ సందర్భంలో 'రాష్ట్రపతి పోలీసు షైర్ సర్వీసు మెడల్ పుచ్చుకొన్న పోలీసు సూపరింటెండెంటుకు ప్రిన్సిపాల్ కాలేజితరఫున సన్మానం చేశారు. శ్రీ హనుమంతునాయుడు కృతజ్ఞత తెలియచేస్తూ అన్ని రంగాలలోను పాలిటెక్నిక్ ముందంజవేసిందని, విద్యార్థులంతా దేశ రక్షణకు కృషిచేయాలన్నారు.

కలెక్టరు శ్రీ మురళీధరరావు, విద్యార్థులు ఆధ్యాత్మికచింతన అలవరచుకొని సత్యాన్వేషణకు ఉపక్రమించాలని ఉద్బోధించారు.

ఎన్. సి. సి.ఆఫీసరులెఫ్టినెంట్ వై.వి.పి. రావు ఎన్. సి. సి. బెటాలియన్‌లో ఈ పాలిటెక్నిక్ సంస్థకు ప్రథమ స్థానము లభించినదని చెప్పి ప్రిన్సిపాలుకు రోలింగ్ ట్రోఫీ అందచేశారు. రెండవ లెఫ్టినెంట్ శ్రీ కె. రామారావుకు ఉత్తమ కమాండరు బహుమతి లభించింది.

శ్రీ సి. హెచ్. ప్రసాదరావుకాలేజిగేమ్సు చాంపియన్ బహుమతిని సాధించారు.

శ్రీ జి. వి. రమణారావు వందన సమర్పణ చేశారు.

అమలాపురానికి హెడ్ పోస్టు ఆఫీసు

ఏప్రిల్ 1 వ తేదీనుంచి ప్రారంభం

అమలాపురం, మార్చి 10:— స్థానిక సబ్ పోస్టు ఆఫీసును ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి హెడ్‌ఆఫీసుగా మార్చుటకై భారత ప్రభుత్వ ఉత్తర్వులు వచ్చాయి.

దీనివలన కోనసీమలోని పోస్టల్ సదుపాయాలు హెచ్చుటయేగాక ఇంతవరకు బ్రాంచి ఆఫీసులుగా నున్న కొన్ని పోస్టాఫీసులు సబ్ ఆఫీసులుగ కూడ మారగలవు. (మ. వి.)

ముఖ్యసేవికల సదస్సు ముగింపు

కాకినాడ, మార్చి 14:— మహిళాసంక్షేమ శాఖ ఆధ్వర్యాన ఇక్కడ మూడు రోజులు జరిగిన ముఖ్య సేవికల సదస్సు బుధవారం ముగిసింది.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్ మాజీ చైర్మన్ శ్రీ సి.వివేకానందమూర్తి ఆమంత్రణోపన్యాసం చేశారు. జిల్లాపరిషత్తు కార్యదర్శి శ్రీ డి. పి. వెంకయ్య అధ్యక్షత వహించారు.

మహిళా సంక్షేమశాఖ ప్రాంతీయ సహాయ డైరెక్టర్ శ్రీమతి కృష్ణకుమారి ఎస్. రావు ప్రసంగించారు. శ్రీమతి చంద్రదేవి బహుమతి ప్రదానం చేశారు. శ్రీమతి ఐ. ఎ. ఎల్. సరోజిని (అసిస్టెంట్ ఉమెన్ వెల్ఫేర్ఆఫీసర్) వందన సమర్పణ చేశారు.

ఉత్తమ కథానికల సంపుటి ఆవశ్యకత

'ఆశాజ్యోతి' ఆవిష్కరణ సభలో సూచన

హైదరాబాద్, మార్చి 12:— శ్రీ చంద్రవెకౌళి రచించిన 'ఆశాజ్యోతి' కథానికల సంపుటిని నవ్యసాహితీసమితి ఆధ్వర్యాన ఇక్కడ ఎనిమిదవ తేదీన జరిగిన సభలో శ్రీ నిడదవోలు వెంకటరావు ఆవిష్కరించారు. సభకు శ్రీ పోతుకూచి సాంబశివరావు అధ్యక్షత వహించారు.

శ్రీ వెంకటరావు ప్రసంగిస్తూ పురాతన సాహిత్యంలోని కథానికా లక్షణాలు కొన్ని వివరించారు. సాంఘిక జీవనాన్ని చిత్రించే కథలు ఆకర్షణీయంగా వుంటాయన్నారు. తెలుగు సాహిత్యరంగంలో ప్రాథమిక దశనుంచి నేటివరకు వున్న వివిధ ఉత్తమకథలను సేకరించి ఒక సంపుటి వెలువర్చడం అవసరమని చెప్పారు.

ఉష శ్రీ ప్రసంగిస్తూ కథానికారచయిత సాధక బాధకాలను వివరించారు. కథానిక రచనలో ఔచిత్యానికి ప్రాధాన్యమివ్వాలన్నారు.

శ్రీ పోతుకూచి సాంబశివరావు చంద్రవెకౌళి కథలు వాస్తవికతాదృక్పథంకలిగివుంటాయన్నారు.

ఉత్తమమయిన కథానికా సంపుటి వెలువరించే బృహత్కార్యాన్ని నవ్యసాహితీ సమితి చేపట్టగలదని ఆంధ్రవిశ్వసాహితి అధ్వర్యాన ఉత్తమ తెలుగు కథానికలు ఆంగ్లంలోనికి తర్జుమా చేయబడి, శ్రీ బుర్రా వెంకట సుబ్రహ్మణ్యం సంపాదకత్వాన త్వరలో వెలువడగలదని చెప్పారు.

శ్రీ టి. వి. భద్రిరాజు వందనసమర్పణచేశారు.

అమెరికా రాయబారికి నెమళ్ళ బహూకరణ

వెంకటగిరి టౌన్, మార్చి 10:— శ్రీ ఎన్. మీరయ్య నిరంతర కృషిఫలితంగా ఇక్కడ వడుపబడే అడవిజాతికి చెందిన యానాదిబాలుర హాస్టలుకు 5 వ తేదీన అమెరికా రాయబారి శ్రీ చెస్టర్ బౌల్సు తరపున మద్రాసు కౌన్సలు శ్రీ జేమ్సు. ఇ. లీడరు వచ్చారు.

వసతిగృహంలో చదువుకొనే యానాది బాలురు సుహృద్భావ సూచకంగా భారతదేశ మిత్రుడైన శ్రీ బౌల్సుకు మన భారతీయ విహంగమములైన నెమళ్ళను మూడింటిని బహూకరించారు.

శ్రీ జేమ్సు ఇ. లీడరు తమదేశ రాయబారి తరఫున నెమళ్ళను తీసికొని ఈ బహూకరణ భారతదేశం, అమెరికాలమధ్య గల గాఢమైత్రికి సజీవ చిహ్నమని, వీటిని కొంతకాలము ఢిల్లీలోని రాయబారకార్యాలయంలో పెంచి ఆపిమ్మట వారి స్వదేశానికి పంపగలమని అన్నారు. (మ.వి.

జాతీయ హాకీ చాంపియన్ షిప్: పంజాబ్-రైల్వే డ్రా

న్యూఢిల్లీ, మార్చి 13:— జాతీయ హాకీ చాంపియన్ షిప్పులో, రైల్వే పంజాబుజట్టుల మధ్య జరిగిన మొదటి సెమీఫైనల్ పోటీ డ్రా అయింది.

ఉభయ జట్లు పేరుగాంచి, దేశంలో ప్రథమగణాలుగా ఎంచబడ్డవి. ఈ పోటీకూడా సమఘీయాలో జరిగింది. ఉభయుల రక్షణ శ్రేణులు బాగా ఉండటంచే, ఏ ఒక్కరూ గోలు చేయలేకపోయారు. రైల్వేల తరపునఆడిన ప్రిథిపాల్‌సింగ్ అందరిలో మిన్న అనిపించాడు. ఎంత ఒత్తిడిలోను చలనంలేకుండా కనుబడని వేగంతో బంతులను ఆపుచేశాడు. ఫార్వర్డులు దాడులు చేయడానికి బంతిని అందజేశాడు. ఒలింపిక్ జట్టులోనికి ఇతనిని ఎన్నికచేయకపోతే లోగడ మన పూర్వులే ఇందుకు కారణంక్రింద లెక్కకట్టాల్సి ఉంటుంది.

రైల్వే ఫార్వర్డుదళం పంజాబుకన్నా మెరుగు. అయితే, బంతులను తమంతట తామే గోలుదాకా తీసుకువెళ్ళాలనే వ్యామోహం ఒక లోపంగా పరిణమించింది. ఈ విషయంలో ముఖ్యంగా ఎర్మన్ రోషి. ఈ లోపంవల్ల ఆడిన మేరలో పంజాబు జట్టే మెరుగనిపించింది. పృథిపాల్‌సింగ్ ప్రతిభ వల్ల పీరు గోలు చేయలేక పోయారు.

ఈ పోటీ తిరిగి శనివారం జరుగుతుంది.

పొన్నూరులో పండిత సన్మానం

పొన్నూరు, మార్చి 9:— ఇక్కడి విభవన గ్రంథమండలి గత బుధవారంనాడు శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులను స్థానిక సంస్కృత కళాశాలలో సన్మానించింది. ఈ సన్మాన సభకు సంస్కృత కళాశాలాధ్యక్షుడు శ్రీ ప్రభాకర శ్రీకృష్ణభగవాన్ అధ్యక్షత వహించారు.

గ్రంథమండలి కార్యదర్శి డాక్టరు డి. వి. వి. ఆచార్య ఆచార్యులవారిని దుశ్శాలువతో సత్కరించి, గ్రంథమండలి వారి ప్రచురణల నర్పించి బహూకరించారు.

శ్రీ నారాయణాచార్యులు యిలా అన్నారు: ''శ్రీ విభవన గ్రంథమండలివారు ఆర్ష సంస్కృతిని, ఆంధ్రభాషలోనికి రూపొందించుట ముదావహము. మానవుని మనుగడకు ఆస్తికత యేనాటికైనా కారణము. దేశంలో నాస్తికత నానాటికి హెచ్చుపెరిగిపోతున్నది. ఆ నాస్తికత, ఆస్తికతగా మార్పు చేయుటయే నాధ్యేయము అదియే నాజీవిత లక్ష్యము. (మ. వి.)

వైద్య కళాశాలలకు తగినంత గ్రాంటు

ప్రభుత్వం మంజూరు చేయాలని కాకినాడ కాలేజీలో అభ్యర్థన

కాకినాడ, మార్చి 14:— కళాశాలలు నిర్వహించే పరీక్షలలో ఉత్తీర్ణులు కాలేకపోయినవారిలో చాలామంది నిత్య జీవితంలో ఎదురయ్యే పరీక్షలలో ఘన విజయం సంపాదించారని, ఓటమి అనునది విజయానికి ప్రథమ సోపానమనీ, మద్రాసు వైద్య కళాశాల పాథాలజీ అధ్యాపకుడు శ్రీ డి. గోవిందరెడ్డి యిక్కడ అభిభాషించారు.

స్థానిక రంగరాయ వైద్య కళాశాల వార్షికోత్సవంలో ఆయన ప్రసంగించారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వి. రామచంద్రరావు తన నివేదికలో, కళాశాలకు అనుబంధంగా వున్న హాస్పిటల్‌కు శస్త్రపరికరాల నిమిత్తం తగినంత గ్రాంటులు ప్రభుత్వం యివ్వడం లేదని, కళాశాలమాత్రం తనవంతు ధనాన్ని కేటాయించిందని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన బడ్జెట్టు అంచనాలో నయినా ఈ కళాశాలకు తగినంత గ్రాంటులివ్వాలని విజ్ఞప్తి చేశారు.

ఆధునాతన వైద్య సదుపాయాలకోసం ఈ కళాశాలకు అనుబంధించిన హాస్పిటల్‌కు వచ్చే అనేకమంది ప్రజలకు, ఈ కళాశాలకు, హాస్పిటల్‌కు ప్రభుత్వం న్యాయం చేకూర్చాలని ప్రిన్సిపాల్ అభ్యర్థించారు.

కళాశాల డైరెక్టర్ శ్రీ ఎ. వి. కృష్ణారావు ప్రసంగిస్తూ, వైద్యవిద్యార్థుల తల్లిదండ్రులు రు.50 లక్షలకు పైగా విరాళాలివ్వగా, కేంద్ర ప్రభుత్వం 20 లక్షలు యిచ్చిందని, కొందరు ప్రముఖులు అయిదు లక్షల రూపాయలు విరాళమిచ్చారని తెలియజేశారు.

ప్రభుత్వం వాగ్దానం చేసిన గ్రాంటులు త్వరలో మంజూరు కాగలవని ఆశిస్తున్నానని డైరెక్టర్ అన్నారు.

శ్రీ గోవిందరెడ్డి, అమెరికాలోని వైద్య సంస్థలను సందర్శించానని, ఇండియాలోగాని, అమెరికాలోగాని, ప్రతి కళాశాలకూ ఏవో లోపాలు వుండనే వున్నాయనీ, రంగరాయ కళాశాల ఈ విషయమై నిరుత్సాహ పడ నవసరం లేదని ప్రోత్సహించారు. శ్రీ సి. మాధవరావు, శ్రీ కె. రామమోహనరావు, డాక్టర్ పి. రామచంద్రరావు ప్రసంగించారు. కుమారి ఎస్. అహమ్మద్‌బీబీ బహుమతి ప్రదానంచేశారు.

డాక్టర్ డి. కమలాదేవి, డాక్టర్ బ్రహ్మానందరావులను ప్రతిభగల విద్యార్థులుగా పరిగణించి ప్రత్యేక బహుమతి యివ్వబడింది.

సినిమా థియేటర్ల నిబంధనల సడలింపు

విజయవాడ, మార్చి 14:— సినిమా థియేటర్లలో ప్రొజెక్షన్ ఎన్‌క్లోజర్‌లు వేస్టేట్ గ్లాస్‌స్క్రీన్ మెటల్‌షట్టర్లు ఏర్పాటు చెయ్యాలని, థియేటర్‌లోను వెలుపలా హైడ్రెంట్‌ను వుంచాలని, హైడ్రెంట్‌ల ప్రక్కనే 50 అడుగుల నిడివిగల హోసుపైపులను వుంచాలని, ఫైర్ఎస్కేప్, ఇనుపనిచ్చెనలువుండాలనిసూచించే ఆంధ్రప్రదేశ్ సినిమా(రెగ్యులేషన్) నిబంధనలలోని 61,77,78,79లు 1964 మార్చిరెండవ తేదీనుంచి మూడుమాసాలపాటు అమలుజరగకుండా తాత్కాలికంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మినహాయింపునిచ్చిందని ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ టి. ఆదినారాయణ వ్రాస్తున్నారు.

ఎంక్వయిరీ కమిటీలోని తమప్రతినిధిద్వారా శాశ్వతమైన మినహాయింపుకోసం కృషిచేస్తున్నామని, ప్రభుత్వం దీనికి అంగీకరించగలదనే ఆశిస్తున్నామనికూడా ఆయన తెలుపుతున్నారు

ఖమ్మంలో బాలికలవక్తృత్వపోటీ

ఖమ్మం, మార్చి 13:—స్థానిక ఆంధ్ర బాలికోన్నత పాఠశాలలో వక్తృత్వపోటీలు జరిగినవి. శ్రీ హీరాలాల్ మోరియా అధ్యక్షతవహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి ఆర్. కె. అనంతలక్ష్మి విద్యార్థినులు ప్రసంగ కుశలతను అలవర్చుకోవాలని, అందుకు ఈరకమైన పోటీలు తోడ్పడగలవని చెప్పారు. తెలుగు ఉపాధ్యాయిని శ్రీమతి సీతారామమ్మ విద్యార్థినులనుద్దేశిస్తూ వక్తృత్వపోటీలవల్ల విద్యార్థినులలో విషయ జిజ్ఞాస పెరుగుతుందనిఅన్నారు.

పోటీలకు న్యాయనిర్ణేతలుగా శ్రీయుతులు కె. మధుసూదనరావు, శివహరియా వ్యవహరించారు. ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు వరుసగా కుమారి జె. వి.విజయలక్ష్మి, కె. సీతకుమారి, యం. వి.యస్. విజయలక్ష్మిలకు లభించినవి. కుమారి పంచాక్షరికి ప్రత్యేకబహుమతి యివ్వబడింది.

రేడియో

గురువారం - మార్చి 19
శక 1885 - ఫాల్గుణ 29

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 ఈమాసపుపాట, 7—30 లలితసంగీతం, 7—45 రాధ, జయలక్ష్మి, మధ్యాహ్నం: 12—30 కార్మికులకార్యక్రమము, ఫ్యాక్టరీలో సంక్రమించే సాధారణ వ్యాధులు, ప్రసంగం, 1—30 లలితసంగీతం, 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ బి వలె, 2—20 హైదరాబాద్ బి వలె, 3—00 రేడియో నాటక సప్తాహం రాకుమారి ఛందాల నాటిక, సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ప్రస్తుతాంశం 7—00 తె. వా., 7—30 హైదరాబాద్ బి వలె, 7—45 రాగం, తానం పల్లవి (మద్రాస్ నుండి రిలే), 8—40 విరామసంగీతం, 8—45 వై. సత్యనారాయణ్: సితార్, మొహమ్మద్ సుభాన్‌ఖాన్: తబ్లా, 10—00 వై. సత్యనారాయణ్: సితార్, మొహమ్మద్ సుభాన్‌ఖాన్: తబ్లా.

హైదరాబాద్ - బి 89.42 మీ

మధ్యాహ్నం: 12—30 హైదరాబాద్ ఎ వలె, 1—00 జే. ఆంజనేయులు: వీణ, 1—30 హైదరాబాద్ ఎవలె, 2—00 వాతావరణసూచన జే. ఆంజనేయులు: వీణ, 3—00 హైదరాబాద్ ఎ వలె, సాయంత్రము: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 హిందీ సాహిత్య పరిచయము: భక్తి కావ్యాలు ప్రసంగం: ఉన్నవ రాజగోపాలకృష్ణయ్య, 7—40 విరామసంగీతం, 7—45 హైదరాబాద్ ఎ వలె, 8—45 ఆంధ్రదేశపు జానపద సంగీతం 8—50 హైదరాబాద్ ఎ వలె, 9—25 విరామ సంగీతం, 9—30 హైదరాబాద్ ఎ వలె, 11—35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి జనగణమన.

విజయవాడ-357.1మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—45 భక్తిరంజని: రంగరాజ ప్రబోధము, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 చతురంగం కదంబ కార్యక్రమం 7—30 టి. ఆర్. సుబ్రహ్మణ్యం, 8—15 ప్రాంజలి, 8—30 శిష్ట్లా గౌరీపతిశాస్త్రి: వీణ మధ్యాహ్నం: 1—00 శిష్ట్లా గౌరీపతిశాస్త్రి: వీణ, 1—30 ఫిల్మ్‌సంగీతం, 1—50 తె. వా., సాయంత్రము: 6—00 స్థానికప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 నేటి విశేషం, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, వాండ్‌బీబీ బుర్రకథ, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—40 విరామ సంగీతం, 7—45 రాగం, తానం పల్లవి (మద్రాస్ నుండి రిలే) 8—40 లలితసంగీతం, 9—25 లలితసంగీతం, 9—30 అఖిలభారత రూపక కార్యక్రమము, (ఢిల్లీనుండి రిలే), 10—00 సంగీత రూపకములనుండి పాటలు, భామకలాపం.

మద్రాస్ - ఎ 416.7 మీ

ఉదయం: 6—45 మంగళగానం, 7—05 వాద్యగోష్ఠి, 7—30 మద్రాస్ బాలకృష్ణ అయ్యర్: వయొలిన్, 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 1—00 మహిళామండలి, శివభారత ప్రశస్తి: షాజీ, శివాజీల పునస్సమాగమము: ప్రసంగం, వనితాలోకము — వార్తాసమీక్ష, 1—30 గానమంజరి, సాయంత్రము: 5—30 ఎస్. కె. దొరైస్వామిపిళ్ళై: నాదస్వరం, 7—00 పెంబుదివిళక్కం, 8—15 గీతమంజరి, 8—40 వాద్యసంగీతం, 9—00 ఎ. వేదనాయకి, 9—30 సంగీతామృతం, ఆర్. కె. శ్రీకంఠన్.

మద్రాస్ - బి 211.3 మీ

ఉదయం: 6—45 మద్రాస్ ఎ వలె, 7—00 తె. వా., 7—15 సంగీతమంజరి, 7—30 మద్రాస్ ఎ వలె, మధ్యాహ్నం: 1—00 కదంబం, 1—40 గీతమంజరి, 1—50 తె. వా., సాయంత్రము: 6—35 మద్రాస్ బాలకృష్ణ అయ్యర్, వయొలిన్, 7—00 తె. వా., 7—15 వేణువు, క్లారినెట్: నిలయవిద్వాంసులు, 7—30 ఎ. వేదనాయకి, 8—00 శ్రోతలుకోరిన పాటలు.

వివాహ మహోత్సవాలు

విజయనగరం, మార్చి 6:—వున్నాడ్ సెంట్రల్ స్టోరేజి డిపార్ట్‌మెంటు ఉద్యోగి శ్రీ కె. ఎల్. ఎన్. శర్మ సోదరి చిరంజీవి సౌభాగ్యవతి శ్యామలకు, శ్రీ ధర్భముళ్ళ రామమూర్తి కుమారుడు శ్రీ శివరామమూర్తికి ఇక్కడ వివాహం జరిగింది.

పిఠాపురం, మార్చి 5:— శ్రీ కొత్త కేశవరావు తృతీయపుత్రుడు శ్రీ వెంకట సుబ్బారావుకు, శ్రీ కంచర్ల వెంకటరాజా తృతీయ పుత్రిక చిరంజీవి సౌభాగ్యవతి లక్ష్మి అండాళ్‌కు ఒకటవతేదీన పిఠాపురంలో వివాహం జరిగింది.

పిఠాపురం, రైల్వేస్టేషను మాస్టరు శ్రీ గోపాల సత్యనారాయణమూర్తి కుమార్తె చిరంజీవి సౌభాగ్యవతి సత్యవతికి, విజయనగరం కాపురస్థులు శ్రీ పట్నేవు బుచ్చి వెంకటరమణ కుమారుడు శ్రీ భాస్కరరావుకు పిఠాపురంలో ఫిబ్రవరి 22వ తేదీన వివాహం జరిగింది.

రాజానగరం, మార్చి 5—రాజమండ్రితాలూకా ములకల్లంక కాపురస్థులు శ్రీ పాలచెర్ల సూర్యారావు కుమార్తె చిరంజీవి సౌభాగ్యవతి చిన్నరూపావతికి, నందరాడపుర వాస్తవ్యుడు శ్రీ అడుసుమిల్లి సర్వారాయుడు కుమారుడు శ్రీ సుబ్బారాయుడుకి, ములకల్లంకలో మార్చి ఒకటవ తేదీన వివాహం జరిగింది. (మ. వి)

రాజానగరం, మార్చి 9:— తూర్పుగోదావరి జిల్లా పెద్దాపురం వాస్తవ్యులు శ్రీ గుణ్ణం కాశీవిశ్వనాథం కుమార్తె చిరంజీవి సౌభాగ్యవతి కౌసల్యాదేవికి, రంగంపేట వాస్తవ్యులు శ్రీ మన్యం సత్యనారాయణ పుత్రుడు శ్రీ సీతారామంకు ఎనిమిదవతేదీన పెద్దాపురంలో వివాహం జరిగింది.

తాడేపల్లిగూడెం, మార్చి 7:— శ్రీ సామవేదం సత్యనారాయణ కుమార్తె చిరంజీవి సౌభాగ్యవతి సుబ్బలక్ష్మికి, గుడివాడ కాపురస్థులు శ్రీ వశెం వెంకటప్పయ్య కుమారుడు శ్రీ వెంకట సత్యనారాయణకు ౭ వ తేదీని వివాహం జరిగింది.

కాస్టోఫిన్ కంపెనీ వారి

దగ్గుబిళ్ళలు

దగ్గులకు, బ్రాంకైటిస్, గొంతుమంటకు రొమ్ము మరియు ఊపిరితిత్తుల బాధలకు. ఈ బిళ్ళలవల్ల రాత్రిళ్ళు సుఖనిద్ర నిశ్చయంగా చేకూరగలదు ఆహ్లాదకరమైన రుచిగలవి.

కెమిస్టులవద్ద జనరల్ మర్చంట్లవద్ద లభించును.

కాస్టోఫిన్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, పోర్ట్, బొంబాయి—18.

మీకు నమ్మకమైన నీలగిరితైలం కావాలంటే కేమిల్ బ్రాండువాడండి అది కల్తీలేనిది



పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవుచున్నదీ, మీ సరియైన చర్యను గురించి మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, మీ పరిస్థితి చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకుజయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, ఆకస్మాత్ ద్రవ్యలాభము మొదలగువానిని గురించి పూర్తిగా వ్రాసినవారిగా వ్రాసి రు. 1—25 న. పై. లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. ఛార్జీలు ప్రత్యేకం.) దుష్ట గ్రహములేవైనా ఉన్నయెడల శాంతిచేయువిధానంకూడా తెలుపగలము. వివరములు మాఫూలిపై పంపబడును. మేముపంపిన ఫోర్కాస్టు మీకు తృప్తిగాలేనియెడల పైకం వాపసుచేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

PT. DEV DUTT SHASTRI, RAJ JYOTHISHI (A.P.V.)
P.B. 86, JULLUNDUR CITY.

డీసెల్ యజమానులందరికి ప్రకటన

డీసెల్ ట్రక్ యజమానులందరికీ సంతోషపూర్వకముగా తెలియపరచుచేదేమనగా మా ఫ్యూయల్ ఇన్‌జెక్షన్ ఎక్విప్‌మెంట్ సర్వీస్ స్టేషనులో పంపుల ఓవర్‌హాలింగు, కాలిబ్రేషన్, నోసెల్సు రీ కండిషనింగు, కొత్తగా దిగుమతి చేయబడిన మెషినరీతో చేయబడును. మేము నోసెల్సును రీ కండిషన్ చేసినతరువాత అవి యిబ్బంది పెట్టకుండా పనిచేయగలవని పూచీ యివ్వగలము.

సారధి సర్వీస్ స్టేషన్

పోలీస్ క్వార్టర్సు ఎదుట (ఫీల్‌ఖానావద్ద)

గోషామహల్ రోడ్డు, హైదరాబాద్.

Confidence

హైడ్రో ఎక్స్ట్రాక్టర్లు

(సెంట్రిఫ్యూజ్)



మిల్లులకు, లాండ్రీలకు మరియు రసాయనిక పరిశ్రమలకు స్టెయిన్‌లెస్ స్టీల్ ...

స్పీడ్ కింగ్ 25

9, 18, 25, 50 మరియు 100 పౌండ్ల కెపాసిటీలలో లభిస్తున్నవి.

దక్షిణభారత సోల్ ఏజంట్లు:

విలియం జాక్స్ అండ్ కం. లిమిటెడ్.

నేషనల్ బ్యాంక్ బిల్డింగ్, ఫస్టులైన్ బీచి, మద్రాసు—1.

'స్పీడ్ కింగ్' హైడ్రో.ఎక్స్‌ట్రాక్టర్లు ఇండియాలో న్యూ వైట్ లాండ్రీ అండ్ డ్రైక్లీనింగ్ ఇంజనీర్స్, కన్నాట్ ప్లేస్, న్యూఢిల్లీ-1 చే తయారుచేయబడుచున్న.



CHAMPION

రిజిస్టర్డు

మా ట్రేడ్‌మార్కులను మరియు పేరును భ్రమింపజేయు అనుకరణలుగల బనియన్లు విస్తృతంగా మార్కెటుచేయబడుచున్నట్లు గమనింపబడినది. మా ట్రేడ్‌మార్కు హక్కులయొక్క ఇట్టి అతిక్రమణలపైన ఇదివరకే కఠిన చర్యలు తీసికొనబడినవి. ఇట్టి అనుకరణ సరుకులను అమ్మవద్దని డీలర్లను వారి మంచి కొరకే కోరుచున్నాము. చట్టప్రకారము చర్య ఫలితముగ డీలర్లుకూడ నష్టపడవలసివచ్చుచో అట్టి పరిణతికి మేము బాధ్యులముకా. ప్రజలు మా బనీనను కొనునప్పుడు అవి మా రిజిస్టర్డు ట్రేడ్‌మార్కు లేక మా పేరుగల లేబెల్సును కలిగియున్నట్లు గమనించ ప్రార్థితులు.

ఛాంపియన్ నిట్టింగ్ కంపెనీ,

పో. బా. నం. 42, తిరుపూరు.

TUBULAR POLES

అన్ని నిమిత్తములకు వేరు వేరు కొలతలు మరియు పొడవులు కలిగినవి.

బాంబే ట్యూబ్స్ & పోల్ కం.,

దారుఖానా, బొంబాయి-10

ఫోన్ : 40300 తంతి : "Tubespoles"

A-741

ఇండియా గవర్నమెంటు

ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ

మద్రాసు సిటీలో సెంట్రల్‌స్టోరేజి డిపోల వద్ద 26—4—64 నుంచిగాని గవర్నమెంటుచే నిర్ణయింపబడుతేదీనుంచిగాని రెండు సంవత్సరముల వరకు ఆహార ధాన్యములు, పిండి, పంచదార, ఫెర్టిలైజర్లు, యితర సరుకుల పనులు నిర్వహించే నిమిత్తం కూలి, రవాణా పనికిగాను టెండర్లు 9—4—64 సా. 4 గం. వరకు మద్రాసు—6, నం. 123 మౌంట్ రోడ్డు, దక్షిణ రీజియన్, రీజినల్ డైరెక్టరు (ఆహార శాఖ) వారిచే కోరబడుచున్నవి. ఎర్నెస్టు మనీ రు 7,53,000 (సుమారు) టెండరు ఫారములు ఖరీదు సెట్టు ఒకటికి రు 15— మిగతా వివరములు 21—3—64 తేదీ ఇండియన్ ట్రేడ్‌జర్నలు చూడవచ్చును.

రీజనల్ డైరెక్టరు

(ఆహారశాఖ) సదరన్ రీజియన్, మద్రాసు.

టెండరు నోటీసు

గవర్నమెంటు లైవ్‌స్టాకు ఫారం

చింతపల్లి, విశాఖపట్నం జిల్లా.

విశాఖపట్నంజిల్లా చింతపల్లిలోనున్న గవర్నమెంటు లైవ్‌స్టాకు ఫారం సూపరింటెండెంటు సదరు ఫారమునకు పశుగ్రాసము దానా వగైరా 1964—65 సంవత్సరమునకు సప్లయిచేయుటకు సీలువేసిన టెండర్లను ది 2—4—64 తేదీ సాయంత్రం 2—30ని వరకు పుచ్చుకొనబడును.

టెండరు వేయదలచినవారు దరఖాస్తు ఫారములు, ఇతరవివరములను, సదరు ఫారమునుండి టెండెంటుగారి ఆఫీసునుండి రు 5—10 పైలు నేరుగా చెల్లించిగాని, మనిఆర్డరు ద్వారాగాని చెల్లించి పొందవచ్చును.

టెండరు ఫారముయొక్క డబ్బు వాపసు ఇవ్వబడదు. మరియు టెండరు ఫారము వాపసు నీయబడదు.

సూపరింటెండెంటు,

ల్యూవెంటు లైవ్‌స్టాకు ఫారం,

చింతపల్లి, విశాఖజిల్లా.

D. 376/64-1.

టెండరు ప్రకటన

నాగార్జునసాగర్ ఎడమ కాలువ

ఆంధ్రప్రదేశ్

నాగార్జునసాగర్ ఎడమకాలువకు సంబంధించిన ఈ క్రింద ఇవ్వబడిన పనికి, రిజిష్టర్డు కంట్రాక్టరులనుండియు మరియు ఇంజనీరింగు సంస్థలనుండియు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. పూర్తి వివరములు, టెండరుపట్టికలు మొదలగునవి పబ్లిక్‌వర్క్సు శాఖ సూపరింటెండింగ్ ఇంజనీరు, నాగార్జునసాగర్ ఎడమకాలువ సర్కిల్ మిర్యాలగూడ కార్యాలయము నుండి సెట్టు ఒక్కటికి అమ్మకపు పన్నుతో సహా రూ: 35—70పై అండ్ అకౌంట్సు ఆఫీసరు మిర్యాలగూడ వారి పేరున డిమాండు డ్రాఫ్టు రూపములో చెల్లించి 1—4—64 తేదీ తరువాత కార్యాలయము పనిచేయు దినములలో ఉదయము 11—00గం. నుండి సాయంత్రం 4—30 వరకు పొందవచ్చును.

టెండరు పత్రముల కొరకు వచ్చు దరఖాస్తులు పై కార్యాలయమునకు 24—3—64 లోగా చేరవలయును. బ్యాంకు డ్రాఫ్టు లేనిచో దరఖాస్తులు రద్దు చేయబడును.

టెండర్లు 16—4—64తేదీ 3—00గం: వరకు స్వీకరింపబడి అదేరోజు సాయంత్రము 4—00 గం: వరకు తెరువబడును.

1. నాగార్జునసాగర్ ఎడమకాలువ పై లు 44తో మైలు 2313.70 వద్ద రెగ్యులేటరుకమ్ కార్టు బ్రిడ్జి కట్టడము.
పనిపూర్తి కావలసిన కాలము. 18 మాసములు.
ధరావతు ధనము. రూ: 7,824
కంట్రాక్టు పద్ధతి లంప్‌సమ్.
టెండర్లు ఇవ్వదలచినవారు ఈ క్రింద వివరింపబడిన పత్రములు దాఖలు చేయవలయును.
1. ఇన్‌కమ్‌టాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు.
2. టెండరు ఇచ్చినవారివద్ద పనిచేయుచున్న సిబ్బందిపట్టిక.
3. ఇదివరలో టెండరు పూర్తిచేసిన పనుల పట్టిక,వాటివిలువయు మరియు గడువు.
4. టెండరువద్ద పనిచేయుచున్న సాంకేతికనిపుణుల జాబితా.

టెండరుకై చెల్లించిన మూల్యము ఏ పరిస్థితులలో నైనను తిరిగి ఇవ్వబడదు.

[సం] ఆర్. జి. ఖోర్‌మాంకర్,

సూపరింటెండింగ్ ఇంజనీరు,

నాగార్జునసాగర్ కెనాల్సు సర్కిల్,

మిర్యాలగూడ (ఆం. ప్ర.)

శాసనసభలో రెవిన్యూపద్దులపైచర్చ

అదనపు భూమిశిసు విధింపుపై అనేకమంది సభ్యుల విమర్శ

హైదరాబాద్, మార్చి 16:— రెవిన్యూ పద్దులపై తన శుక్రవారంనాటి ప్రసంగాన్ని కొనసాగిస్తూ శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య యిలా అన్నారు:

''మధ్యప్రదేశ్ ప్రభుత్వం సర్చార్జీని తగ్గించగా, రాష్ట్ర ప్రభుత్వం అత్యయిక పరిస్థితి ఎప్పుడో అగ్నిపుకు సమ్మతించక పోవడం అన్యాయం. ఇబ్రహీంపట్నంలో ఒక నీటి యంత్రం కొరకు ఒక ధనికుడు విరాళంగా యిచ్చిన ఎల్లారెడ్డిగూడెం చందాలు వసూలు చేయబడినవి.''

గ్రామాధికారులవల్ల సాధారణ పౌరునకు లభించిన ప్రయోజనాన్ని లెక్కకట్టేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేయగలనని ముఖ్యమంత్రి చేసిన ప్రకటనను తమ హర్షాన్ని వెల్లిబుచ్చుతూ శ్రీ గోపాలకృష్ణయ్య ఆ కమిటీ నివేదిక అందేవరకూ అదనపు భూమిశిసును వసూలు చేయరాదన్నారు. తెలంగాణాలో పన్ను చెల్లింపుగడువును మార్చి 15 వరకు పెంచగలమని గత డిసెంబరులో రెవిన్యూమంత్రి వాగ్దానం చేసికూడా, అట్టి గడువును పెంచకపోవడం తెలంగాణాకు అన్యాయం చేసినట్లేనని శ్రీ గోపాలకృష్ణయ్య ఆరోపించారు. గ్రామోద్యోగులకోసం కేటాయించిన సొమ్ము విషయాన్ని ప్రస్తావిస్తూ, ఆసొమ్ము ఎలా వినియోగించబడుతుందో వివరింపబడలేదని శ్రీ వావిలాల అన్నారు. గ్రామోద్యోగులు ఉట్టి గుమాస్తాలుగా ఉంటారా లేక వారికి వారసత్వపు హక్కు ఉంటుందా అనే విషయం తెలియపలసి ఉందని కూడా శ్రీ వావిలాల అన్నారు.

పన్ను విధించే విషయంలో ప్రభుత్వానికి గల అధికారాన్ని తప్పుపట్టడానికి వీల్లేదని కాంగ్రెసు సభ్యుడు శ్రీ టి. వి. తాపువులు అన్నారు.

భూసారాన్ని లెక్కలోకి తీసుకోకుండా అదనపు భూమిశిసున్ను వసూలు చేయబడుతోందని శ్రీ కె. రామచంద్రారెడ్డి (సి. డి. ఎల్. ఎఫ్.) ఆరోపించారు.

మెదక్ జిల్లాలో పల్లపు సేద్యంమీద అదనపు పన్ను విధింపు లేదని, అసలు ఆ జిల్లాలో సస్యే తక్కువ అని, సత్యాగ్రహంలో పాల్గొనేవారు చాలామంది బంజరు భూముల పంపకాన్ని కోరేవారు మాత్రమేనని కాంగ్రెసుసభ్యుడు శ్రీ పి. రామచంద్రారెడ్డి అన్నారు.

స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ పి. రాజగోపాలనాయుడు చర్చలో పాల్గొంటూ యిలా అన్నారు: ''రైతు రామచంద్రారెడ్డిని ఒప్పించడం తేలిక. కాని 'మంత్రి రామచంద్రారెడ్డి'తో వాదించడం అసాధ్యంగా కనిపిస్తున్నది.

రైతులకు నాలుగువాయిదాలమీద శిస్తు చెల్లించే సౌకర్యం కలిగించాలని, పన్నులు చెల్లించలేనివారి పశువులను వేలం వేయరాదని ఉద్యోగులకు ప్రత్యేకఉత్తరువులుజారీచేయాలనీ శ్రీరాజగోపాలనాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న ముఖ్యమంత్రి, భారత ప్రధాని శ్రీ జవహర్లాల్ నెహ్రూ, శ్రీమతి ఇందిరాగాంధి గార్లను బహిరంగ సభలో అసభ్యమైన భాషలో నిందించారని కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎల్. లక్ష్మణదాస్ ఆరోపించారు.

శ్రీ పి. రాజగోపాల్‌నాయుడు (స్వతంత్ర) సభ్యుడు హాజరులో లేని సమయంలో ఆరోపణలు చేస్తే వాటిని ఖండించడం ఎట్లా?

శ్రీ లక్ష్మణదాస్ — ప్రభుత్వం ఈవిషయంలో ఎందుకు ఉదాసీనంగా ఉన్నదా అని శ్రీకాకుళం జిల్లా పౌరులు ఆశ్చర్యపోతున్నారు. అదనపు పన్నును రద్దు చేయడంవల్ల రైతుల పరిస్థితి మెరుగు గాదు. పంటలు దెబ్బతిన్నప్పుడు పన్ను అను తగ్గించాలి. ప్రభుత్వాన్ని, ప్రభుత్వ విధానాలను స్వతంత్రపార్టీవారు విమర్శించడంలో తప్పులేదు. కాని వారు వ్యక్తి నిందకు దిగరాదు. అదనపు పన్ను వసూలుకు వచ్చిన ప్రభుత్వోద్యోగులకు ''చీపుళ్లతో బుద్ధి చెప్పవలసింది''గా స్వతంత్రపార్టీవారు సూచించారని శ్రీలక్ష్మణదాస్ ఆరోపించారు.

ఉప్పుటేరు, కొల్లేరు పథకాలపై పనిని వెంటనే పూర్తిచేసి, వాటివల్ల ఏటా సంభవించు వచ్చే ముంపు ప్రమాదాన్ని నివారించవలసిందని, పన్నుల చెల్లింపులో మొదటిసారిగా తప్పుచేసిన రైతులను ఆ తప్పును సరిదిద్దుకోవడానికి మరో అవకాశం యివ్వవలసిందని కాంగ్రెసు సభ్యుడు శ్రీ టి. అప్పారావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

అదనపు భూమిశిసు చట్టం అమలు చేయడంలోని అవకతవకలను స్వతంత్రసభ్యుడు శ్రీ కె. ఆర్. శర్మ వివరించారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ జి. రామారావు తన ప్రసంగంలో యిలా అన్నారు: ''బంజరు భూముల పంపకం విషయంలో ప్రభుత్వం చెప్పే ప్రగల్భాలలో సరుకులేదు. ఇప్పటి యాథార్థ్య దూరములైన ఆకాశపురాణాలు. నిజానికి పెద్ద పెద్ద భూస్వాములే బంజరుభూములను ఆక్రమించుకుని పేరువేరు పేర్లతో సాగుచేస్తున్నారు. గ్రామోద్యోగులు బంజరు భూములకు పట్టాలు ఇచ్చుకోకూడదనిమాట నిజమేనైనా, వారు యితరుల పేర్లతో పట్టాలు పుట్టించి భూములను సాగు చేసుకుంటున్నారు.

లంబాడీల యిళ్లకోసం కేటాయించబడిన స్థలాన్ని కృష్ణాజిల్లా కలెక్టరు పి. ఏ. ఎస్. జి. ఒ. లకు దఖలు పరిచారని శ్రీ రామారావు ఆరోపించారు.

భద్రతా కార్యక్రమం క్రింద పౌరులను నిర్బంధించే విధులను రెవిన్యూ డివిజనల్ మాజిస్ట్రేటులనుండి సబు మాజిస్ట్రేటులకు బదిలీ చెయ్యాలని కాంగ్రెసు సభ్యుడు శ్రీ కె. రామచంద్రరావు అన్నారు.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు (కాంగ్రెసు) చర్చలో పాల్గొంటూ యిలా అన్నారు:

''విజయవాడ ముత్యాలంపాడు అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు, కుటుంబం ఒకటికి రూ. 150 చొప్పున ఋణాలు మంజూరు చేయాలని కోరుతూ చేసిన విజ్ఞప్తిని ప్రభుత్వం పునః పరిశీలించాలి. జిల్లాలను, తాలూకాలను కుదించి, చిన్నచిన్నవిగా, లేక ఎక్కువగా ఉండేటట్లు పునర్నిర్మించాలి. ఇందువలన పరిపాలనా పాటవం పెరుగగలదు. అదనపుఖర్చు ఏమీ ఉండదు. ఇప్పటి జిల్లాలను, తాలూకాలను అప్పటి సామ్రాజ్యవాదులు తమ స్వార్థ ప్రయోజన అనే కోసం అవిధంగా రూపొం

దించారు. అదనపు భూమిపన్ను అనంతరామన్ కమిటీ సిఫార్సులకు అనుగుణంగానే వున్నది.

నరసంపేట నియోజకవర్గంలోని పాకాల చెరువుక్రింది భూములపై పన్నును రెట్టింపు చేశారని, అపన్నులను వసూలుచేయుటానికి పోలీసుసహాయంతో కఠిన చర్యలను జరిపి రైతులను బలాత్కరించారని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పి. వెంకటేశ్వరరావు అన్నారు.

ఆంధ్ర ప్రాంతంలో ఈనాం రద్దు, తెలంగాణాకు కూడ వర్తింపచేయాలని, ఆంధ్ర తెలంగాణా జమాబందీ నిబంధనలను ఏకరూపం చేయాలని కాంగ్రెసుసభ్యుడు శ్రీ పి. మహేంద్రనాథ్ అన్నారు.

చర్చను ముగిస్తూ ప్రతిపక్షనాయకుడు శ్రీ పి. సుందరయ్య ఇలా అన్నారు: ''సత్యాగ్రహుల కోర్కెలకు సమాధానంగా ప్రభుత్వం ఏక రంగా ఏవిధా చేయలేకపోయింది. అదనపు భూమిశిస్తువల్ల రాబడి రు.4—80 కోట్లేనని ప్రభుత్వం యింకా వాదిస్తూనే వుంది. అదే నిజమైతే 1371 వ ఫసలీకి రూ. 14—80 కోట్లు, 1372 వ ఫసలీకి రూ. 21 కోట్లు రెవెన్యూ డిమాండు ఎట్లా పెరిగింది? రు. 6.0 కోట్లు అదనపు రాబడిస్పష్టంగా కనిపిస్తున్నది. ఈఅదనపుసొమ్మునెస్సులుసర్చార్జీలువచ్చిందని ప్రభుత్వం సమర్థించుకొంటున్నది. రూ. 4.80 కోట్లకు మించి రెవెన్యూ ఉన్నదా లేదా అనే విషయాన్ని సాంఘికవాతిలో పరిశీలించ గలనని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శాసనసభలోనూ, శాసనమండలిలోనూ కూడా హామీని యిచ్చి యున్నారు. ఈ ఆరున్నర కోట్లూ కాక మరో రెండుకోట్లు పెంచబడుతున్నది.

సత్యాగ్రహోద్యమంవల్ల ప్రభుత్వాన్ని స్తంభింపచెయ్యాలని కాని లేక ప్రభుత్వాన్ని పడగొట్టాలని కాని ప్రతిపక్షం యెన్నడూ తలపోయలేదు. అదనపు భూమిశిస్తు చట్టాన్ని సవరింప చేయడమే మా లక్ష్యం. ఆందోళకులకు రాజకీయ ప్రయోజన స్పృహ ఎంతమాత్రమూ లేదు. ప్రతిష్ఠకోసం పెనుగులాడడమనే ప్రశ్నేలేదు. గత 6 వారాలుగా ఉద్యమందికి పైగా యీ ఉద్యమంలో పాల్గొన్నారు. ఉద్యమం ప్రభుత్వమే ఒప్పుకున్నట్లు చాలా ప్రశాంతంగా నడుస్తున్నది.

ఇళ్లస్థలాల కేటాయింపు, బంజరు భూముల పంపకంపై ఎన్నో కౌలుతీర్మానాలు వచ్చాయి. ఈ తీర్మానాలు సభలో వీగిపోయినప్పటికీ సాక్షి మెంటులో పలె — ప్రతి కౌలుతీర్మానాన్ని పదిరంగం పరిశీలించి, అందువిషయమై ప్రభుత్వ అభిప్రాయాన్ని వివరీకరించాలి.

రెవిన్యూ నిబంధనలను సడలించమనడం వెట్టి బూటకం. అది రైతుల కళ్లనీళ్లు తుడవడంకోసం చేసిన గారడీ. బాధితులకు క్రొత్త అవకాశాలేమీ కల్పించబడలేదు. ఉద్యోగుల చేతుల్లో వచ్చేసరికి యీ కాసిని అవకాశాలు కూడా గాలిలో కర్పూరంలాగా హరించిపోతాయి. ఉన్నతన్ కమిటీ నివేదికను అమలుచేయగలమని 7 ఏడేళ్లగా గ్రామోద్యోగులను పూరిస్తూవున్నారు. అసలు ఆ నివేదిక యింతవరకు బైటపడలేదు. ఏళ్లు గడిచినా ఆ నివేదికలో ఏముందో ఎవరికీతెలియదు.

శిస్తు బకాయీలను బలాత్కరించి వసూలు చేస్తున్నారు. సైనికుల పేరుమీద బంజరు భూముల పంపకం ఆగిపోయింది. ఒక లక్ష మంది జవానులుంటారనుకుని వారికోసం 5 లక్షల యెకరాల భూమిని ప్రత్యేకించి, మిగిలిన బంజరు భూములను ఏల పంపకం చేయరాదు? ప్రభుత్వ నివేదికలనుబట్టి 75 లక్షల యెకరాల భూమి పంపకానికి యోగ్యమైనదని ఉన్నదనితెలుస్తున్నది. ఆ భూమిని పంచడం, పంచకపోవడం మంత్రి యిష్టానిష్టాలమీద ఆధారపడి వుందికాని, బంజరు భూమి విస్తీర్ణాన్ని మంత్రి కాదనలేదు.

సభ్యుని ప్రసంగంపూర్తి కాకుండానే లేచిపోయి సభ రేపు ఉదయం 8—30 కు వాయిదా పడింది.

సాహిత్య సంఘోద్ధరణకు పిఠాపురం రాజా కృషి

పిఠాపురం స్మారకసభలో ప్రముఖుల ప్రశంస

పిఠాపురం, మార్చి 17 :— ఆంధ్రభోజ, కళాప్రపూర్ణ బిరుదాంకితులు శ్రీ రావు వెంకట మహీపతి సూర్యారావు బహద్దరువారు పరమపదించిన ద్వాదశాహ సందర్భంగా నిన్న సాయంకాలం ఇచ్చట శ్రీ రాజావారి కోటలో, ప్రత్యేకంగా నిర్మించిన సభామండపంలో సంస్మరణసభ జరిగింది. ఆంధ్రసాహిత్య, సమాజవికాసానికి, పతిత జనోద్ధరణకు, విద్యాభివృద్ధికి శ్రీ రాజావారు కావించినసేవ నిరుపమానమైనదని, పలువురు ప్రముఖులు ప్రశంసిస్తూ శ్రీ రాజావారి జీవితఘట్టములను స్మరిస్తూ వారికి జోహారు లర్పించారు.

సభకు పదివేలమంది ప్రజలు విచ్చేసి శ్రీ రాజావారిపట్ల తమకుగల ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు. సభకు తూర్పుగోదావరి జిల్లా సెషన్స్‌జడ్జి శ్రీ బి. యస్. రామమోహనరావు అధ్యక్షత వహించారు. ప్రముఖ స్మార్తపండితులు శ్రీ రావూరి లచ్చన్న, సామవేద సార్వభౌమ వేదుల సూర్యనారాయణశాస్త్రి, సోమయాజులు ప్రభృతులు వేదపఠనం కావించారు. ఖురాన్ బైబిలు పఠనముల అనంతరం శ్రీ కంభంపాటి రామశాస్త్రి దేశం నలుమూలలనుంచి ప్రముఖులు పంపిన సందేశాలను చదివి వినిపించారు.

రాష్ట్రపతి రాధాకృష్ణన్, ఇందిరాగాంధి, శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, సర్. సి. పి. రామస్వామి అయ్యర్, శ్రీ సి. రాజగోపాలాచారి, సర్. కృష్ణయ్య, కేంద్రమంత్రి శ్రీ సంజీవయ్య, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు, ప్రభృతులు శ్రీ రాజావారి మరణంపట్ల తమ సంతాపాన్ని ప్రకటిస్తూ సానుభూతి సందేశాలను పంపించారు.

కవిపండితులనేకులు, తమ శ్రద్ధాంజలి ఘటిస్తూ మహారాజావారి సాహిత్యాభిమానాన్ని ఉగ్గడించారు. సుప్రసిద్ధ కవి, శ్రీ ఆపంత్స సోమసుందర్, మహాకవి శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి, మహారాజావారిని గురించి రచించిన పద్యములను గానంచేశారు. శ్రీ అల్లమరాజు సత్యనారాయణ శాస్త్రి, శ్రీ చిప్పాడ రామమూర్తి, కుమారి ఆనార్ ముప్పాల కవులు కవితాంజలి ఘటించారు.

అధ్యక్షులు తమ తొలిపలుకులలో ''శ్రీ రాజావారు అప్పదిగ్గజాలవంటి కవిపండితులను కాపాడి పరిపయం చేసిన మహానుభావులు. పానగంటి, చిలకమర్తి, కూచివంటి నరసింహ త్రయాని ఆంధ్రభాషకు ప్రసాదించిన కవి పోషకుడు. తెలుగుభాష సజీవంగా అంతరానంతకాలం వారి కీర్తి చిరస్థాయిగా వుంటుంది. వారి కృషి బహుముఖమైనది. వారి సంస్థానంలోని వారుమునాలగ్రామాలకు సహితం ప్రాథమిక పాఠశాలలను నెలకొల్పి అనేక వుస్తక విద్యాసంస్థలను స్థాపించి యిటు సర్కారు ఆంధ్రదేశంలోనేగాక, బెంగాలువంటి అన్యరాష్ట్రాలలోగూడా విద్యాప్రదాతగా చిరకీర్తి నార్జించిరి. అవాటి ఆంధ్రదేశానికి దేశమంచే పుట్టిగాడు, మనుజులని దివ్యసందేశము నిచ్చిన శ్రీ గురజాడ కవితావాణిని గుండెల్లో హత్తించుకొని బ్రహ్మసమాజ స్థాపనద్వారా, పతితజనోద్ధరణద్వారా, స్త్రీ విద్యావ్యాప్తిద్వారా ఎనలేని సేవజేసిరి. మహాత్మాగాంధి హరిజనోద్ధరణ కార్యక్రమాన్ని చేబట్టకపూర్వమే హరిజన హాస్టలు నెలకొల్పి కార్యాచరణద్వారా తమ దేశభక్తిని రుజువు చేసుకున్న మహనీయులు'' అని జోహార్లు అర్పించారు.

శాసనసభ్యులు, తూర్పుగోదావరిజిల్లాకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ రాజా వత్సవాయి కృష్ణంరాజు బహద్దూరు సభను ప్రారంభిస్తూ యిలా వక్కాణించారు. ''శ్రీ రాజావారు ఆంధ్రజ్యోతిని వెలిగించి జాతిని ఉద్ధరించి పింగళోశ్వరశాస్త్రి వంటి మహా వైణికుని ద్వారా యావత్ భారతదేశానికి ఖ్యాతి తెచ్చారు. ఈ సంస్మరణ సభా వేదికపై మహారాజావారి జ్యేష్ఠ పుత్రికా, పుత్రులు శ్రీ రాణీ మంజులాదేవి (మాజీ పార్లమెంటు సభ్యులు) శ్రీ రాజా గంగాధరరామారావు, సుప్రసిద్ధకవి గార్లు ఆసీనులవడం యీ సభా విశిష్టతను చాటుచున్నది''.

తర్కవేదాంత కేసరి బ్రహ్మశ్రీ వారణాసి సుబ్రహ్మణ్య శాస్త్రి తమ గంభీరోపన్యాసంలో యిట్లా అన్నారు:

''రాజావారు పోషించిన అనేక ప్రజాసంస్థలు తత్సంబంధ ప్రజాజీవితం క్షణ క్షణం వారి హృదయాన్ని మనకు జ్ఞప్తికి తెచ్చుచునేఉన్నవి. మానవ దేహికి పరివర్తనం తప్పదు. జరా మరణాదులు గూడా పరివర్తనములే. ఎట్టివారైనను శరీరములు విసర్జించవలసిందే. కాని గుణగణాదులచేతను, త్యాగమయ చరిత్రతోడను సంపాదించుకొన్న యిక్కాయములకు చ్యుతి, ప్రమాదము, హాని వుండనేరదు. వారి పోషణలో వృద్ధి చెందిన అనేకానేక అనితర సాధారణమైన వాటిలో ఆర్షశాస్త్ర సముద్ధరణ మొకమహోద్యమం. ఆంధ్రదేశంలో మిగిలిన ఆర్షవిద్యా నిపుణులైనవారిని జీవితాంతము ఏలోటు రాకుండ పోషించిరి. విజయదశమికి శాస్త్రవిద్యలో పరీక్షలేర్పరచి, బహుమానములు వార్షికములు యిచ్చుటద్వారా ఎంతో ప్రోత్సాహం కలిగించారు. శ్రీ పాద లక్ష్మీనరసింహశాస్త్రిగారు పీఠికాపుర సంస్థాన పండితులని తెలియగానే పండిత మదనమోహన మాలవ్యావంటి వారు స్వయంగా గొడుగుపట్టి సత్కరించారంటే శ్రీవారి విద్యాప్రోత్సాహం తెలుపుచున్నది.''

శ్రీ మాడభూషి భావనాచార్యులు మహారాజావారిపట్ల ప్రజలకు గల కృతజ్ఞతా హృదయాన్ని ప్రతిబింబించే తీర్మానాన్ని పఠించారు.

శాసనసభ్యులు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ ప్రసంగిస్తూ ''శ్రీ రాజావారు, పట్టాభిషిక్తులైన వెంటనే సామాన్య మానవుల అభివృద్ధికై అనేక సంస్థలను ప్రారంభించారు. దక్షిణాఫ్రికాలో గాంధీజీ, పతితజనోద్ధరణకోసం పాటుపడుతున్నప్పుడు మహారాజావారు దక్షిణాఫ్రికా భారతీయులకు ఇనాడు పదిహేనువేల రూపాయలు విరాళమిచ్చారు. యావదాంధ్ర ముస్లిం జాతీయుల తరుపున నేను శ్రీ రాజావార్కి జోహారులర్పిస్తున్నానన్నారు. సుప్రసిద్ధ రచయిత శ్రీ అవసరాల సూర్యారావు ప్రసంగిస్తూ, తమ కుటుంబీకులకు పిఠాపురం సంస్థానాధీశులకు నాలుగైదు తరములనుంచి సన్నిహితసంబంధము కలదని, భాగవతం పంపూకావ్యాన్ని రచించిన శ్రీ అవసరాల పద్మరాజు, దివంగతులైన శ్రీ రాజావారి ముత్తాతలైన సిలాద్రిరాయణింగారి ఆస్థానకవిగా వుండేవారని, పిఠాపురం సంస్థానం వల్ల అభివృద్ధికి వచ్చిన అనేక కుటుంబాలలో తమ కుటుంబమొకటి అని తలపని తలింపుగా రాజావారి సంస్మరణ సభలో పాల్గొనే అవకాశం కలగడం అదృష్టమని అన్నారు. రాజావారు శ్రీ కందుకూరి వీరేశలింగం, బ్రహ్మర్షి రఘుపతి వెంకటరత్నం నాయుడు వంటి కర్మిష్ఠులతో సాంఘిక సంస్కరణోద్యమానికి వెన్నెముకవలె నిలచారని, వారిఆదరణతో ఈశ్వరకాంతిలో వికసించిన సంస్కృతి పుష్పం పంటదని, ఆంధ్ర సారస్వత చరిత్రను రచించే చరిత్రకారులు ఆయుసును స్మరించక తప్పదని శ్రీ మహారాజావారి కంచు విగ్రహాన్ని ప్రతిష్ఠించి పురజనులు తమ గౌరవాభిమానాలను ప్రకటించాలని అభ్యర్థించారు.

శ్రీ పోలేటి అచ్యుతరామచంద్రమూర్తి ప్రసంగిస్తూ శ్రీ పిఠాపురం సంస్థానాధీశుల అభ్యుదయాన్ని గురించి వారి పితృపాదులు శ్రీ పార్వతీశకవులు రచించిన ఏకాంతసేవలోని ''శ్రీ విలాసంబుతో, చిద్విలాసం'' అనే గీతాన్ని చదివి వినిపించారు. తదనంతరం, పండల కాంగ్రెసు సంఘం సానుభూతి తీర్మానాన్ని దిట్టకవి శ్రీ వెంకటరామయ్య, జిల్లా హరిజనసంఘం తీర్మానాన్ని శ్రీ సాకా సూర్యచంద్రరావు, కాకినాడ కళాశాల ఉపాధ్యాయసంఘం తరుపున శ్రీ పి. వి. సూర్యారావు, శాసనసభ్యులు శ్రీ తిరుపతిరావు చదివారు. అధ్యక్షుని ఉపసంహార వాక్యాలతో, శ్రీ భావనాచారి వందన సమర్పణలో సంస్మరణసభ ముగిసింది.

సాహిత్య అకాడమీ బహుమతులు

1963-64 సంవత్సరానికి విరయించిన అంశాలు

హైదరాబాద్, మార్చి 17:—1963—64 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ఈ క్రింది అంశాలపై వచ్చిన ఉత్తమ రచనలకు ఒక్కొక్కదానికి 9 వేల రూపాయలు బహుమతి ఇవ్వడానికి నిర్ణయించినట్లు ప్రకటించింది.

1. తెలుగు సారస్వతాభివృద్ధికి ఆంధ్రేతరుల కృషి.
2. తంజావూరు తెలుగు కవులు : రఘునాథరాయలు, చేమకూర వెంకటకవి, ముద్దుపళని గార్లకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి.

అంతర్రాష్ట్రీయ వైజ్ఞానిక బృందాలు

హైదరాబాద్, మార్చి 17:— అంతర్రాష్ట్రీయ సాంస్కృతిక, వైజ్ఞానికదళాలపర్యటన కార్యక్రమాన్ని అనుసరించి ఇంతవరకూ మన రాష్ట్రంలో కేరళ, పంజాబ్, మధ్యప్రదేశ్, ఒరిస్సా, మణిపూర్ రాష్ట్రాల దళాలు పర్యటించాయి.

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన దళం పంజాబ్, మణిపూర్, అస్సాం, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో పర్యటించింది.

ప్రస్తుతం మన రాష్ట్రంలో పర్యటించుతున్న పశ్చిమ బెంగాల్ దళం మహబూబ్‌నగర్‌లో ఒక ప్రదర్శనను ఇచ్చింది. ఆదిలాబాద్‌లో 18 న, నిజామాబాద్‌లో 19 న, హైదరాబాద్‌లో 23 న, రాజమండ్రిలో 26 నా వారు తమ ప్రదర్శనలు ఇస్తారు.

ఆర్. టి. సి. లో హైద్రాబాద్ కార్పొరేషన్‌కు ప్రాతినిధ్యం

కలుగజేయవలసిందిగా ప్రభుత్వాన్ని అర్థిస్తూ సర్వసభ్యసమావేశం తీర్మానం

హైదరాబాద్, మార్చి 17:— రోడ్డురవాణా కార్పొరేషన్, గృహనిర్మాణ, విద్యుచ్ఛక్తి బోర్డులలో హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌కు ప్రాతినిధ్యం కలుగజేయవలసిందిగా ప్రభుత్వాన్ని మునిసిపల్ కార్పొరేషన్ విన్న అర్థించింది.

ఈ ఆశయసాధనకు ప్రభుత్వంతో సంభాషించవలసిందిగా ఒక తీర్మానంలో మునిసిపల్ కార్పొరేషన్, మేయర్‌ను కోరింది.

మేయర్ శ్రీ బనార్సీలాల్‌గుప్తా ఈ సమావేశానికి అధ్యక్షతవహించారు.

శ్రీ దేవేంద్రపురి గోస్వామి (స్వతంత్ర) ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

ఈ సూచన రెండు సంవత్సరాల క్రిందట చేయబడినా ప్రభుత్వం ఇంతవరకు దానిని గమనించలేదని శ్రీ వేదప్రకాశ్ దుసాజ్ (కాంగ్రెస్) పేర్కొన్నారు. నగర ఆసుపత్రులలో, పరిశ్రమలలో, విశ్వవిద్యాలయ సెనేట్‌లో, జంతు ప్రదర్శనశాలలో హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌కు ప్రాతినిధ్యం ఉండాలని సూచించారు.

శ్రీ కె. ఆర్. అబ్బయ్య (కాంగ్రెస్) ప్రసంగిస్తూ రైల్వే వినియోగదార్ల సలహాసంఘంలో కార్పొరేషన్‌కు ప్రాతినిధ్యం కలుగజేయాలన్నారు.

నిలోఫర్ కాస్పర్ ఆసుపత్రి వ్యవహారాలలో కార్పొరేషన్‌కు ప్రాతినిధ్యం కలుగజేసేటట్లు ప్రభుత్వం ఒక ప్రకటన చేసిందని శ్రీ బనార్సీలాల్ గుప్తా తెలియజేశారు.

ప్రత్యేక కమిటీలు

ప్రత్యేక కమిటీలు ఆ యా నివేదికలను త్వరితగతిలో సమర్పించాలని శ్రీ దేవేంద్రపురి గోస్వామి ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు. శ్రీ వేదప్రకాశ్ దుసాజ్ సూచించిన సవరణతో ఈ తీర్మానాన్ని కార్పొరేషన్ ఆమోదించింది.

శ్రీ గోస్వామి— కొన్ని ప్రత్యేక కమిటీలు శ్రద్ధతో తమవిధులను నిర్వహించడంలేదు. విధులను నిర్వహింపని కమిటీలపై అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టదలచాను.

శ్రీ వేదప్రకాశ్‌దుసాజ్:— ప్రత్యేక కమిటీలు శ్రద్ధతో, బాధ్యతతో పనిచేస్తున్నాయి. కమిటీలు త్వరగా నివేదికలను అందజేయాలనిసూచిస్తూ తీర్మానాన్ని ప్రవేశపెడితే దానిని నేను బలపరుస్తాను.

శ్రీ బి.ఎం. రాజ్ (కాంగ్రెస్) మాట్లాడుతూ శీఘ్రంగా నిర్ణయాలుచేసి, నివేదికలను సమర్పించడానికి గల కష్టాలను వివరించారు.

శ్రీ కె. వి. నరసింహాచార్యులు:— క్రిందటి నవంబరునెలలో పంపిన విషయాన్ని ఒక ప్రత్యేక కమిటీ ఇంతవరకు ఆలోచించలేదు. కానినివేదికలను ఆలస్యంగా అందజేస్తున్నప్పటికీ కమిటీలు మంచికృషి చేస్తున్నాయి.

మొజాంజాహీమార్కెట్‌వద్ద ''ఆటోసిగ్నల్'' (ట్రాఫిక్) లిపివేయాలని శ్రీ దేవేంద్రపురి గోస్వామి చేసిన సూచనను కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం త్రోసిపుచ్చింది.

నిత్యావసర వస్తువుల ధరలు నిర్ణయించాలని

మిత్రరాజ్యసమితి అధ్యక్షునికి శ్రీ హషీమ్ నిరసన

హైదరాబాద్, మార్చి 17:— దేశపరిరక్ష కాశ్మీర్ ఫ్రంట్ కార్యదర్శి, శాసనసభ్యుడు అయిన శ్రీ యం. యం. హషీమ్ మిత్రరాజ్య సమితిలో కాశ్మీర్‌పై చర్చను తిరిగి ప్రారంభిస్తున్నందుకు తమ తీవ్ర నిరసనను తెలుపుతూ సమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షునికి విన్న ఒక కేబిలు పంపారు.

కాశ్మీర్‌లో ప్రచ్ఛన్న యుద్ధాన్ని కల్పించే పాకిస్తాను కూటాలదుష్కృత్యాన్ని భారతదేశంలోని ఏడుకోట్ల మంది ముస్లిములు తీవ్రంగా నిరసిస్తున్నారని ఆయన అన్నారు.

మద్రాసు రాష్ట్రంలో దేవాలయాల పునరుద్ధరణ

మద్రాసు, మార్చి 16:— రాష్ట్రంలోని దేవాలయాల పునరుద్ధరణ కార్యక్రమం అమలు జరిగేముందు కేంద్రప్రభుత్వ పురావస్తుశాఖ లోను, మద్రాసు ప్రభుత్వ పురావస్తు ప్రత్యేకాధికారిలోను, ముందుగా సంప్రదించాలని రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందని నేడు శాసనసభ ప్రశ్నల కాలంలో ముఖ్యమంత్రి భక్తవత్సలం తెలియచేశారు.

నేను అమెరికా ప్రభుత్వ ఆహ్వానాన్ని స్వీకరించుకొని బయలుదేరి వెళ్లు సందర్భంలో నలు మూలలనుంచి నన్ను ఆశీర్వదిస్తూ శుభాకాంక్షలు అందజేసిన పెద్దలకు, అభిమానులకు, అశేషప్రజానీకానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు —

మీ

విధేయుడు

అక్కినేని నాగేశ్వరరావు



ఆంధ్రప్రదేశ్‌కు ఏజంట్లు: ఏ. పెరుమాళ్ చెట్టి అండ్ సన్స్, 5—9—275, మహాత్మాగాంధి రోడ్డు, హైదరాబాద్.





అనేకమంది దగ్గర వున్నది

అసంఖ్యాకులు కావాలనుకొనే క్రొత్తనమూనా

16" ఏ. సి. ఓరియంట్ ఆల్‌వర్సస్ పంకా

* క్రొత్త ప్రొపెల్లర్ టైపు బ్లేడ్లతో
* క్రొత్త సెంటర్ రింగుతో
* క్రొత్త క్రోమియం ప్లేటెడ్‌గార్డ్‌తో అలంకరించబడింది

సులభ వాయిదాల పద్ధతినికూడా కొనుక్కోవచ్చును.

రెండేళ్లు గ్యారంటీ

ఓరియంట్ జనరల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కలకత్తా-11

డిస్ట్రిబ్యూటర్లు:

హిందూస్తాన్ డీలర్స్ లిమిటెడ్, కెంపెగౌడరోడ్, బెంగుళూరు-9.

గ్రామ్: ''డీల్‌హింద్'' ఫోన్ : 70272, బ్రాంచీలు : 4—3—339, సుల్తాన్ బజార్, హైదరాబాదు—1. గ్రామ్: ''డీల్‌హింద్'' మరియు గాంధీనగర్ విజయవాడ—1. గ్రామ్: ''డీల్‌హింద్'', ఫోన్ : 291.

వాయిదాల కొనుగోలు (Hire purchase) పద్ధతిపైకూడ లభించును. షరతులకు ఈ క్రింది డీలర్లను సంప్రదించండి.

హిందూస్థాన్ డీలర్స్ ప్రైవేట్ లిమిటెడ్, కెంపెగౌడరోడ్, బెంగుళూరు—9, ఫోన్ : 70272, హైర్‌పర్చేజ్ ప్రమోటర్స్, ... ఫోన్ నెం. 44118.

Printed and Published by S. V. SWAMY B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

19.3.64

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, MADRAS

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య ౮౦౨౯౦

సంపుటి : 29 సంచిక : 67 విజయవాడ 19-3-1964 గురువారం 6 పేజీలు : 8 న. పై

ఆంధ్రప్రభ చందా వివరాలు

	అధికార విక్రయ ఏజెంట్లుగల ప్రదేశాలలో రూ. న.పై.	పోస్టుద్వారా రూ. న.పై.
ఒక నెలకు	2—65	2—90
3 నెలలకు	7—75	8—65
6 నెలలకు	15—50	17—00
ఒక సంవత్సరానికి	31—00	34—00

**

చంద్రలోకంలో ధూళిసముద్రం

వాషింగ్టన్, మార్చి 18 :— చంద్రలోకానికి యాత్ర వెళ్లేవారు అక్కడ కొన్ని విపత్కర పరిస్థితులను ఎదుర్కొనవలసి రావచ్చును. వారు చంద్రగోళం ఉపరితలంమీద వుండే ధూళిలో మునిగిపోయి అదృశ్యులు కావచ్చునో, స్టాటిక్ విద్యుచ్ఛక్తి ఆఘాతాలు ('షాక్‌లు') గురికావచ్చునని సంభవమని అమెరికన్ విమాన రోదసీ యాన సంస్థల సంఘానికి చెందిన అధికారి శ్రీ హోమర్ ఇ. నెవెల్ సెనేట్ ఉపసంఘంలో ప్రసంగిస్తూ విశదం చేశారు. చంద్రగోళం ఉపరితలంపై ధూళి ఎంతో లోతుగా వుంటుందని, అన్ని వస్తువులు దానిలో మునిగిపోయి అదృశ్యమై పోగలవని ఆయన వివరించారు.

అవసరమైతే యుద్ధ విరమణ రేఖ అతిక్రమణకు మనం సిద్ధమే

దేశ రక్షణకు తగు చర్యలను మన సైన్యం తీసుకొంటూనే వున్నదని శ్రీ నెహ్రూ ప్రకటన

యుద్ధ విరమణ రేఖను ఉల్లంఘించి వస్తున్న వారిని ఎప్పటికప్పుడు తరిమి కొడుతూనే వున్నామని లోకసభలో ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 18:— భారత సరిహద్దుల రక్షణకు అవసరమైతే మన సైనికదళాలు కాశ్మీరులో యుద్ధవిరమణ రేఖను అతిక్రమించ గలవని భారత ప్రధాని శ్రీ నెహ్రూ నేడు లోకసభలో సభ్యుల హర్షధ్వానాలమధ్య ప్రకటించారు.

శ్రీ హెమ్ బారువా అడిగిన అనుబంధ ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ నెహ్రూ పైవిధంగా తెలిపారు.

అంతకుముందు శ్రీ పి. ఆర్. చక్రవర్తి, మరొక 15 మంది సభ్యులు మార్చి 15 వ తేదీన జమ్మూవద్ద భల్వాల్ మహాల్‌లో సరిహద్దు గ్రామం సమీపాన పాకిస్తానీలు దాడి జరిపి నలుగురిని చంపి, కొందరిని తీవ్రంగా గాయపరచిన ఉదంతంపై ప్రవేశపెట్టిన కాల్ అటెన్షన్ తీర్మానంపై రక్షణ మంత్రి ఒక ప్రకటన చేశారు.

సమితి పరిశీలకులు యుద్ధ విరమణ శ్రేణిని పరిరక్షించలేకపోతే, యుద్ధ విరమణ శ్రేణిని అతిక్రమించి, ఆజాద్ కాశ్మీరును బలవంతంగా స్వాధీనం చేసుకోవడం ఇండియాకు తప్పనిసరి కాగలదన్న విషయాన్ని భారత ప్రభుత్వం సమితి పరిశీలకులకు నివేదించడానికి సిద్ధంగా వున్నదా అని శ్రీ బారువా ప్రశ్నించారు.

శ్రీ నెహ్రూ సమాధానమిస్తూ ఇదంతా తాను చెప్పజాలనని అన్నారు.

కాని ఆ సభ్యుడు జవాబుకోసం ఒత్తిడి చేయగా, యుద్ధవిరమణ రేఖను ఉల్లంఘించి వచ్చే వారిని నిరోధించి, తమ దేశాన్ని రక్షించుకోవడం ప్రజల విధ్యుక్త విధి అని, అది ఇప్పుడు జరుగుతూనే వున్నదని, వారు తరుచు వచ్చి కొంత కల్లోలాన్ని సృష్టిస్తున్నారని, వారిని తిప్పికొట్టడం జరుగుతూనేవున్నదని ప్రధాని చెప్పారు.

యుద్ధ విరమణ శ్రేణిని పరిరక్షించలేకపోతే ఇండియా తగు చర్యలు తీసుకోగలదన్న విషయాన్ని ప్రభుత్వం సమితికి నివేదించగలదా అని శ్రీ బారువా అడిగిన ప్రశ్న రెండవ భాగాన్ని గురించి స్పీకరు సూచించగా, శ్రీ నెహ్రూ ఇలా అన్నారు:

''యుద్ధ విరమణ రేఖవద్దకు వెళ్ళి, పాకిస్తాన్ ఆక్రమించుకున్న ప్రాంతాన్ని ఎదుర్కొనడానికి మనం సిద్ధంగాలేము. అయితే మన దేశ రక్షణకు అవసరమైతే యుద్ధవిరమణ శ్రేణిని కూడా అతిక్రమించగలం.''

రక్షణమంత్రి ప్రకటన

సరిహద్దు గ్రామంపై పాకిస్తానీలు జరిపిన దాడిని గురించి రక్షణమంత్రి శ్రీ చవాన్ ఒక ప్రకటన చేస్తూ, మార్చి 15 వ తేదీ రాత్రి దాదాపు 25 మంది పాకిస్తానీయులు ఆల్‌వార్ గ్రామానికి ఆగ్నేయ దిక్కుగా 16 మైళ్ళ దూరంలోను, అంతర్జాతీయ సరిహద్దురేఖకు భారతదేశం వైపున ఒకటిన్నర మైళ్ళ దూరంలో ఉన్న భల్వాల్ మహల్‌లో గ్రామంపై దాడి జరిపారని, ఈ దాడిలో … చేతి బాంబులు విసిరి …, పాకిస్తానీయులు అరగంటసేపు కాల్పులు జరిపారని వెల్లడించారు.

పదకొండు సంవత్సరాల బాలునితో సహా … గ్రామస్థులు ఈ కాల్పులలో చనిపోయారు. ముగ్గురికి గాయాలయ్యాయి. రెండు పశువులు కూడా చనిపోయాయి.

పాకిస్తాన్ జరిపిన ఈ సరిహద్దు అతిక్రమణను గురించి మిత్రరాజ్యసమితి సైనిక పరిశీలకులకు అధికారికంగా తెలియజేయడం జరిగిందని రక్షణ మంత్రి చెప్పారు.

కాల్పులు జరిగిన ప్రదేశంలో పాకిస్తాన్ ఆర్మీ … ఫ్యాక్టరీ గుర్తు కలిగిన 12 ఖాళీ ఆయుధాల పెట్టెలు దొరికాయి.

కొన్ని అనుబంధ ప్రశ్నలకు సమాధానం చెబుతూ, పాకిస్తానీయులు ఎత్తుకు పట్టుకుపోయిన ఒక భారతీయుని తలకు వందరూపాయలు బహుమతి యివ్వగలమని పాక్ ప్రభుత్వం ప్రకటించినట్లు వెలువడిన వార్తలకు సంబంధించిన ఎటువంటి సమాచారం తెలియలేదని శ్రీ చవాన్ అన్నారు.

దాడులు సాగిస్తున్న పాకిస్తానీయులను తిప్పికొట్టడానికి సరిహద్దులలో ఉన్న ప్రాంతాలలోని కొందరు వ్యక్తులకు అధికారులు ఆయుధాలు అందజేశారని సహాయమంత్రి శ్రీ విక్రమ్ ప్రసాద్‌కు తెలియజేశారు.

శ్రీ హెచ్. సి. కచ్వాయ్ (జనసంఘం) అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ, పాకిస్తాన్ దాడులలో మరణించినవారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసే విషయాన్ని గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నదని రక్షణమంత్రి చెప్పారు.

"ప్రధాని నెహ్రూ బాగా ఆరోగ్యంగావున్నారు"

డాక్టర్ సుశీలానయ్యర్ వివరణ

ఢిల్లీ, మార్చి 18:— ప్రధాని నెహ్రూ ఇటీవల అస్వస్థత చేయడానికి అనేకవారాలపూర్వం కంటె కూడా ఇప్పుడు బాగా ఆరోగ్యంగా వున్నారని కేంద్ర ఆరోగ్యశాఖమంత్రి డాక్టర్ సుశీలా నయ్యర్ నిన్న ఇక్కడ తెలియజేశారు.

… ఒక ప్రకటన గావిస్తూ, ఆయన ఇప్పుడు మునుపటివలెనే పరిపూర్ణ ఆరోగ్యవంతులై వున్నారని, అయితే ఇదివరకటివలె … కార్యక్రమాలలో పాల్గొనరాదని ఆయనకు సలహా యివ్వబడిందని ఆమె వివరించారు.

శ్రీ నెహ్రూ చాలా ఉత్సాహంగా వున్నారని, ఆయన తమ విధులను నిర్వర్తించలేకపోతున్నారని విదేశాల పత్రికలలో వెలువడుతున్న వార్తలు పూర్తిగా నిరాధారమైనవని విదేశయాత్రనుంచి తిరిగివచ్చిన డాక్టర్ నయ్యర్ స్పష్టంచేశారు.

ఆమె ఇంకా యిలా సెలవిచ్చారు:

''… ఇటీవల ఆయనకు జబ్బుచేయడానికి … వారాల పూర్వంకంటె కూడా ఇప్పుడు ఆయన బాగా ఆరోగ్యంగా వున్నారు. మాకు ఎంతో ఆనందం, ఆశ్చర్యం కలిగాయి.''

న్యూఢిల్లీ, మార్చి 18:— ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్‌హుస్సేన్ ఈ నెల 24 వ తేదీన కొచ్చిన్ హార్బరునుంచి బయలుదేరి లక్కదీవులు, అమీన్, మినికాయ్ దీవులలో ఆరురోజులపాటు పర్యటిస్తారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ గత ఆదివారంనాడు ఢిల్లీ కాంగ్రెస్‌సంఘం సన్మానం జరిపిన సందర్భంలో ఆయనను పూలమాలలతో … చిత్రం

జమ్మూకు ఈశాన్యంగా పాకిస్తానీల కొత్తదాడులు

ఒకస్థానంలో భారత్, పాకిస్తానీ గస్తీ సైనికదళాల సంఘర్షణ

న్యూఢిల్లీ, మార్చి 18:— జమ్మూకు ఈశాన్యంగావున్న అఖ్నూర్ ప్రాంతంలో పాకిస్తానీ సైనికులు మూడుచోట్ల మార్చి 17 వ తేదీ రాత్రి ప్రొద్దుపోయిన తర్వాత కొత్తగా దాడులు జరిపినట్లు నేటి సాయంకాలం న్యూఢిల్లీకి చేరినవార్తలు తెలుపుతున్నవి.

ఈ దాడులు జరిపిన ఒక పాకిస్తానీ బృందం ఒకభారతగస్తీ సైనికదళానికి తారసపడడంతో సంఘర్షణ జరిగింది. ఉభయపక్షాలమధ్య కాల్పులు సాగినవి. ఈ సంఘటన వివరాలు ఇంకా తెలియరాలేదు.

ఈ ప్రాంతంలో మొదటిదాడి మార్చి 15 వ తేదీరాత్రి జరిగింది. దీనిలో 25మంది సాయుధులైన పాకిస్తానీలు నలుగురుగ్రామస్థులను పరిమార్చి, ముగ్గురిని గాయపరిచారు.

యుద్ధవిరమణ సాధనకు చర్యలు

రావ్‌ఘర్ శ్మశానవాటిక ప్రాంతంలో ప్రస్తుతం నెలకొన్న యుద్ధ విరమణసంధి ఏర్పాట్లకొనసాగింపుద్వారా స్థిరపరచడానికి భారత పాకిస్తానీదళసేనాపతులు నిన్న జమ్మూలోని సుచేత్‌ఘర్‌వద్ద సమావేశమై నిర్ణయించుకొన్నారని తెలుస్తున్నది.

రావ్‌ఘర్ శ్మశానవాటిక ప్రాంతంలో ఉభయపక్షాలు బంకర్లను, కందకాలను మార్చి 19 వ తేదీలోగా ఖాళీచేయాలని ఈ సమావేశంలో నిర్ణయించబడింది.

తమ అంగరంగస్థావరాలలో ఇండియా పాకిస్తాన్‌లు చిన్నపోలీసుబలాలను వుంచుకోవాలని కూడా సమావేశంలో నిర్ణయించబడింది.

2 లక్షలటన్నుల పంచదార ఎగుమతి

న్యూఢిల్లీ, మార్చి 18:— దేశంలో పంచదార కొరతదృష్ట్యా, ప్రభుత్వం పంచదార ఎగుమతి విషయంలో ముందుజాగ్రత్తలు తీసుకొనదని, ఆహారశాఖమంత్రి శ్రీ ఎ. ఎం. థామస్ నిన్న లోకసభలో ప్రకటించారు.

కాశ్మీర్ సమస్య:

భద్రతాసంఘంలో చర్చ శుక్రవారానికి వాయిదా

ఇండియా దురాచర్యలవల్ల కాశ్మీర్‌లో తిరుగుబాటు చెలరేగిందని శ్రీ భుట్టో వింత ఆరోపణ

ఐక్యరాజ్యసమితి, మార్చి 18:— కాశ్మీర్ సమస్యపై చర్చను కొనసాగించాలా లేక భారతదేశం విజ్ఞప్తిని పురస్కరించుకొని చర్చను ఆరు వారాలపాటు వాయిదా వేయాలా అనే విషయాన్ని నిర్ణయించకుండానే భద్రతాసంఘం సమావేశాన్ని శుక్రవారంవరకూ వాయిదా వేశారు.

కాశ్మీర్ యుద్ధ విరమణరేఖవద్ద పరిస్థితి 'ఎన్నడూ లేనంత క్లిష్టంగా' వున్నదని, శాంతికి భంగం వాటిలే విధంగా పెచ్చు పెరిగిపోతున్న ఈ స్థితిని నివారించాలని పాకిస్తాన్ నిన్న భద్రతా సంఘానికి విజ్ఞప్తి చేసింది.

యుద్ధవిరమణ రేఖవద్ద సంక్షోభ పరిస్థితి నేర్పరచడానికి పాకిస్తాన్ ప్రయత్నించిందని, అయితే నెలకితం భద్రతా సంఘ సమావేశం వాయిదా పడ్డతర్వాత ఎట్టి కొత్త అవాంతర పరిస్థితి ఏర్పడలేదని ఇండియా అన్నది.

కాశ్మీర్ సమస్య పరిశీలనను మే మొదటి వారం వరకూ వాయిదా వేయాలని, అప్పుడు విదేశాంగమంత్రి శ్రీ యం. సి. చాగ్లా చర్చలో పాల్గొనడానికి అవకాశం వుంటుందని భారత ప్రతినిధి శ్రీ బి. యన్. చక్రవర్తి 11 మంది సభ్యులున్న కార్యవర్గ సంఘానికి విజ్ఞప్తి చేశారు.

పోయినసారి జరిగిన చర్చలో భారత ప్రతినిధివర్గానికి శ్రీ చాగ్లా నాయకత్వం నెరపడం సువిదితమే!

(మిగతా 2 వ పేజీలో)

కాశ్మీర్‌పై చర్చకు విపరీత పరిస్థితి ఏమీ ఏర్పడలేదు

భారతప్రతినిధి స్పష్టీకరణ

ఐక్యరాజ్యసమితి, మార్చి 18:— … భారత పార్లమెంటు … జరుగుతున్నందున, భారత … నాయకత్వం వహించవలసి … విదేశాంగమంత్రి …

(మిగతా 2 వ పేజీలో)

నాల్గవ ప్రణాళిక నాటికి పంచాయతీ సమితులకు ప్రాథమిక విద్య అప్పగింత

—అసెంబ్లీలో శ్రీ పి. వి. జి. రాజు ప్రకటన

హైదరాబాద్, మార్చి 18:— రాష్ట్రంలో ప్రాథమిక విద్యా నిర్వహణ బాధ్యత చతుర్థ ప్రణాళిక నాటికి పంచాయితీ సమితులకు అప్పగించ బడుతుందని విద్యాశాఖ మంత్రి శ్రీ పి వి. జి. రాజు నేడు శాసనసభలో ప్రకటించారు.

రాష్ట్ర శాసనసభలో విద్యాశాఖపద్దుపై జరిగిన చర్చకు సమాధానం చెబుతూ, ఇందుకు అవసరమైన ఆర్థిక స్తోమత ఆ నాటికి పంచాయతీ సమితులకు వుండగలదని ఆయన అన్నారు.

ఈ పద్ధతిని అమలు జరపడంద్వారా ప్రాథమిక విద్యావిధానంలో పెక్కుమార్పులు … విద్యామంత్రి తెలిపారు.

మొదటి తరగతినుంచి ఎనిమిదవ తరగతి వరకూ విద్యార్థుల సంఖ్య తగ్గిపోతున్న విషయం వాస్తవమేనని మంత్రి అంగీకరించారు. ప్రాథమిక విద్యాతరగతులకు హాజరైన తర్వాత చాలామంది … మంత్రి అన్నారు. … నిర్బంధ విధానం అవలంబించాలని మంత్రి అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు: ''ఉన్నత తరగతులలో ప్రవేశానికి వుంటున్న రద్దీని దృష్టిలో పెట్టుకు చూస్తే, ఇది ప్రభుత్వానికి వసతి సౌకర్యం మొదలైన కొత్త సమస్యలను సృష్టించేదిగావుంది. నిర్బంధ విధానం అసలు ధ్యేయాన్నే దెబ్బకొట్టవచ్చును. తగిన పరికరాలు, వసతులు లేని పాఠశాలలు, ఉపాధ్యాయుల కొరత మూలంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రుల ఉత్సాహం తగ్గుతున్నది. విద్యార్థికి ఏదో సంవత్సరం వచ్చేటప్పటికి — అంటే ఏదో తరగతికి వచ్చేటప్పటికి తల్లిదండ్రులు ఇంటి పనో, పొలంపనో అప్పగిస్తున్నారు. అందువలన విద్యార్థుల సంఖ్య తగ్గిపోతున్నది''. పద్ధతిలో మార్పువల్ల ఎక్కువమంది విద్యార్థులు పాఠశాలలకు హాజరు కాగలరనే ఆశాభావాన్ని ఆయన ప్రకటించారు.

ప్రణాళికలో రు. 15 కోట్లు … వచ్చే రెండు సంవత్సరాలలో … వల్ల ఏర్పడిన లోటును భర్తీచేయడానికి ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందని ఆయన అన్నారు.

అకాడమీల గ్రాంట్లు

అకాడమీలకు ఇస్తున్న గ్రాంట్లపై వచ్చిన విమర్శలను పేర్కొని అకాడమీలు ప్రభుత్వ జోక్యం లేనట్టి స్వతంత్రమైన సంస్థలన్నీ, నాటిలో ఆయా శాఖలలో ప్రతిభావంతులైన

[మిగతా 2 వ పేజీలో]

చిత్రజగత్తు!

'మన ప్రభుత్వం కుటుంబ నియంత్రణ ద్వారా జనాభాని ఏలాగూ తగ్గించలేదు! కాబట్టి, దేశంలోవున్న ప్రైవేటు ఆసుపత్రులన్నీ మూసేసి......రో...ఎంతో కూడా గవర్నమెంట్ ఆసుపత్రులలోనే చికిత్స పొందాలి అని ఒక శాసనం చేస్తే.....మనుషుల … తగ్గిపోతుంది!....'

కలకత్తాలో 25 గురు విద్యార్థుల అరెస్టు

కలకత్తా, మార్చి 18: తూర్పు కలకత్తా నార్కెల్‌డంగా ప్రాంతంలో ఇరువర్గాల విద్యార్థులమధ్య జరిగిన కొట్లాట సందర్భంలో నేడు ఉదయం పోలీసులు 25 గురిని అరెస్టు చేశారు.

గత జనవరిలో పోలీసుల కాల్పులవల్ల విద్యార్థి మరణించిన సంఘటనను విచారణచేయవలసిందిగా విద్యార్థులు నిరసన ప్రదర్శన జరిపారు. ఇతర కళాశాలల విద్యార్థులను సమ్మెలో చేరవలసినదిగా ప్రదర్శకులు కళాశాలలవద్ద ఆందోళనచేయగా అందుకు విరోధించిన విద్యార్థులకు, ప్రదర్శకులకు కొట్లాట ప్రారంభమైంది.

సంఘర్షణలో కొంతమంది విద్యార్థులు గాయపడ్డారు. … 25 మందిని … ఇదేవిధంగా విక్టోరియా కళాశాల, ప్రెసిడెంట్ కళాశాలలవద్ద నిరసన ప్రదర్శనలు జరిగాయి. ఇచట విద్యార్థులు పోలీసులపై రాళ్ళు విసరగా పోలీసులు లాఠీచార్జి చేశారు.

లోక్‌సభలో కోరంలేని స్థితి

న్యూఢిల్లీ, మార్చి 18 :— కోరం లేని కారణంగా లోకసభ సమావేశం నేడు నిర్ణీత కాలానికి 15 నిముషాలు ముందుగా వాయిదావేయబడింది.

పాకిస్తాన్ కోరికను మన్నించకుండావుండడానికి నిశ్చయించబడినదని, కనీసం ఒకసంవత్సరంవరకు చైనా జపాన్‌లమధ్య విమానాల సర్వీస్‌కు అవకాశం వుండకపోవచ్చునని తెలియవచ్చింది.

చైనాకు పయనించే పాకిస్తాన్ విమానాలు

జపాన్ అభ్యంతరం

టోకియో, మార్చి 18:— చైనాకు వారానికొకసారి పయనించే పాకిస్తాన్ బోయింగ్‌జెట్ విమానాలు టోకియోలోగాని, మరే జపనీస్ విమానాశ్రయంలోగాని దిగడానికి ఏపరిస్థితులలోను అనుమతించబడవని జపానీస్ ప్రభుత్వాధికారులు పాకిస్తాన్‌కు తిరిగి తెలియజేశారు.

ఢాకా, పెకింగ్, కాంటన్‌లకు మే రెండవతేదీ నుంచి విమానప్రయాణాలు ప్రారంభంకాగలవని కరాచీలోని పాకిస్తాన్ ఇంటర్నేషనల్ ఎయిర్ లైన్స్ నేడు ప్రకటించింది.

జపాన్ చైనాలో విమానయానం ఏర్పాట్లు చేసుకొన్నప్పటికీ పాకిస్తాన్ విమానాలు జపాన్‌లో దిగడానికి అనుమతించడంవిషయం ఆలోచించడానికి అవకాశం వున్నదని యిక్కడి పౌరవిమానశాఖాధికారులు అన్నారు.

పాకిస్తాన్ ఎయిర్‌లైన్స్‌కు ఇప్పుడు ఈ సౌకర్యం సమకూర్చడం ఉత్తర అంతర్జాతీయ పౌరవిమానసర్వీసులకంటె ఎక్కువ … కలిగించినట్లు కాగలదు ఇక ప్రస్తుతంలో

త్రిపుర, పాక్ సరిహద్దులో వివాదగ్రస్త ప్రాంతం

ఉమ్మడి తనిఖీకి ఇండియా అభ్యర్థన

న్యూఢిల్లీ, మార్చి 18:— తూర్పు పాకిస్తాన్, త్రిపుర సరిహద్దులోని వివాదగ్రస్త ప్రాంతాన్ని సమిష్టిగా తనిఖీ చెయ్యడానికి అనుమతించవలసిందని ఇండియా మరొకసారి పాకిస్తాన్‌ను కోరినట్లు భారత ప్రభుత్వ విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నేడు యిక్కడ చెప్పారు.

ఇండియాలోని పాకిస్తాన్ హైకమిషనర్ శ్రీ అర్షద్ హుస్సేన్ నిన్న విదేశాంగ కార్యాలయానికి పిలిపించబడినప్పుడు కామన్వెల్త్ కార్యదర్శి శ్రీ సి. ఎస్. ఝా ఈమేరకు ఒక ప్రతిపాదన అందజేశారు.

ఇండియా తొలిత ఈవిధంగా కోరినప్పుడు పాకిస్తాన్ తిరస్కరించింది.

సుమారు ఏడాదినుంచి పాకిస్తాన్ … చతురస్రమైళ్ళ ప్రాంతాన్ని ఆక్రమించుకొని వుండడంవల్లనే వివాదగ్రస్త ప్రాంతాన్ని ఇండియా పాకిస్తానీలు ఉమ్మడిగా తనిఖీచెయ్యవలసిన అవసరం ఏర్పడ్డది.

1958 లో ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య జరిగిన ఒక ''యథాస్థితి'' ఒడంబడిక ప్రకారం ఉభయపక్షాలు ఆ ప్రాంతంలో సైనికస్థావరాలను గాని, పోలీసు స్థావరాలనుగాని ఏర్పాటు చేసుకోకుండా ఉండడానికి అంగీకరించాయి.

ఆ ప్రాంతంలో గస్తీ తిరగడం, … నిషేధించబడినాయి.

అయితే తూర్పు పాకిస్తాన్ దక్షిణభాగంలో … సంవత్సరం … నదిపై ఆనకట్ట నిర్మించడంతో దాని చుట్టూవున్న ప్రాంతం జలమయమైపోయినందున పాకిస్తాన్ అక్కడి గ్రామస్థులను ఈ వివాదగ్రస్త ప్రాంతంలో స్థిరపరచింది.

ఇండియా అభ్యర్థనను ఆ ప్రభుత్వానికి అందజేయడానికి పాకిస్తాన్ హైకమిషనర్ వాగ్దానం చేశారు.

ఉన్మాద చికిత్స

ఒక రోజు మందు: ఏభై లాభిషు. కఠినమైన
పది రోజుల మందు: వెల రు. 25/— మెంటల్
ఆయిల్ వెల రు. 8/—
రాజవైద్య పం. మనోహర్‌లాల్ మిశ్రా
హాస్పిటల్ నిలయం, ఉన్మాద చికిత్సాలయం,
చౌక్ మైదాన్ ఖాన్, చార్‌మినార్
హైదరాబాద్—ఆం. ప్ర.

1956 కంపెనీస్ ఆక్టు విషయంలోను సంజీవి ప్రైవేట్ లిమిటెడ్, ఒంగోలు విషయంలోను

29—2—64 ఉ. 10 గం. కు జరిగిన అసాధారణ సర్వసభ్య సమావేశములో కంపెనీ మెంబర్లచే దిగువ ప్రత్యేక తీర్మానములు ప్యాసు చేయబడెను.

1. సంజీవి ప్రైవేటు లిమిటెడ్ కంపెనీని లిక్విడేటర్ల వాలంటరీ వైండింగ్ అప్ తోసికి తీసుకొనుటకు తీర్మానించబడ్డది.

2. శ్రీ జె. బి. వర్మను మొత్తం రు. 200 పారితోషికం మీద కంపెనీ లిక్విడేటరుగా నియమించుటకు తీర్మానించబడ్డది.

[సం] ఎస్. వి. సంజీవయ్య,
డైరెక్టర్ బోర్డు చైర్మన్

ఇండియన్ రైల్వేస్
దండకారణ్య—బొలాంగిర్—కిరిబురు రైల్వే ప్రాజెక్టులు

TENDER NOTICE No. KB 58/64
Dated 12-3-64

దిగువ సామగ్రి సప్లయిచేసి అమర్చుటకు అనుభవముగల కంట్రాక్టరుల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.
''కొత్త వలస—కిరిబురు రైల్వే లైన్ నిర్మాణం మీద వున్న 28 స్టేషన్లకు — స్టాండర్డు 3 డబుల్ వైర్ మల్టి అస్పెక్టు అప్పర్ క్వాడ్రెంటు సిగ్నలింగ్—ఎండ్ కాబిన్లతో—ఇంటర్ కాబిన్ స్లాటింగుతో కంప్లీటు, ఎం. ఎస్. ఫ్రేములు, ట్రెయిన్ కంట్రోల్ ఇన్‌స్ట్రుమెంట్లు (టోకెన్ ఇన్‌స్ట్రుమెంట్సు) బ్లాక్ వైర్ ఇన్‌స్ట్రుమెంట్స్ (ఇంటర్ వర్కు) మరియు ఎలెక్ట్రిక్ టెలిగ్రాఫ్ ఇన్‌స్ట్రుమెంట్సు (లైన్ వర్కు)''
సామగ్రి సప్లయిమాత్రమే టెండర్లు పరిగణింపబడవు.
టెండర్లు 22—6—64 మ. 3 గం. లు తీసుకొనబడి అదేరోజు మ. 3—30 గంటలకు దండకారణ్య ఆఫీసులో తెరవబడును. టెండరు డాక్యుమెంట్లు దిగువ సంతకందారు ఆఫీసునుండి ఆఫీసు రోజులలో 23—3—64 నుండి 20—6—64 వరకు పొందవచ్చును. ఇందుకుగాను రు. 25 (తిరిగి ఇవ్వబడని మొత్తం) చెల్లించవలెను.

చీఫ్ ఇంజనీర్, దండకారణ్య — (ప్రాజెక్టు),
సంతకం చేసినవారు
...
చెల్లించవలసిన సెక్యూరిటీ రు. 15,000—
అడ్మినిస్ట్రేటివు ఆఫీసరు,
దండకారణ్య—బొలాంగిర్—(ప్రాజెక్టు), వాల్తేరు ఆర్. ఎస్.

మంగా వలస దేశం హాల్లో

...ఫిలిప్పైన్లో విక్రమంగా ... మాట్లాడుతూ, ... ఖచ్చితమైన ... పరిస్థితిలో ...

... మార్చి 16:— ... 12 వ తేదీతో ... ఇంటలో ... శ్రీ ... అభివృద్ధి ... (మ. వి)

శ్రీ క్రోధినామ సంవత్సర
అధికచైత్ర శుద్ధ షష్ఠి
1964 మార్చి 19, గురువారం
శుద్ధ షష్ఠి రా 8—19 వరకు
కృత్తిక ప. 7—26 వరకు
వర్జ్యం: రా 10—16నుండి11—46 వరకు

మానవుడు, వానిప్రకృతి

ఆధ్యాత్మికంగా ఎదిరిపడి స్తంభించిపోవాలని మానవుడు అంగీకరించవలసినేకాని, సర్వమూ మారిపోతుంది. కాని, అతని శారీరక, మానసిక ప్రకృతి ఆ పరమధర్మానికి విధేయం కావాల్సిన తిరుగుబాటు చేస్తూవుంటుంది. మానవునకు తన లోపలయందే విపరీతమైన పుట్టుక. — శ్రీ అరవింద.

ఆంధ్రప్రభ

1964 మార్చి 19, గురువారం

విరమణమే కర్తవ్యం

అదినవు భూమికి పన్నుకు విరసనగా అఖిలపక్ష కార్యాచరణ సంఘం పేరుతో కమ్యూనిస్టు, ప్రజాపార్టీలు నిర్వహిస్తున్న ఆందోళన విరమించబడే సూచనలు కనిపిస్తున్నాయి: సంతోషం. దేశకాలం పరిస్థితులను గమనించకుండా, తమ ప్రయత్నం ఎటి వెర్రితలలు వెయ్యగలదో ఊహించుకో లేకుండా, రాష్ట్రవ్యాప్తంగా అశాంతిని రెచ్చగొట్టి, పరిపాలనను స్తంభింపజేసే విధంగా ఇటి ఉద్యమాన్ని అసలు తలపెట్టి ఉండరాదు.

రైతులపట్ల, ఒక్క రైతు లేమి, అడుగునపడిన ప్రజలందరి పట్లా సానుభూతిని ప్రదర్శించవలసిందే. వారి కష్ట నివారణకు సర విధాలా పాటుబడవలసిందే. ప్రభుత్వం చేసే తప్పులను సరిదిద్దవలసిందే అందుకై ప్రజాస్వామిక విధానాలలో సక్రమమైన, చట్టసమ్మతమైన మార్గాలన్నిటినీ అవలంబించవలసిందే.

కాని, పార్టీ ప్రయోజనాల నాశించి, ప్రభుత్వంపై అసహనాన్ని పెంచి, అరాచక పరిస్థితులకు దారితీయగల ఉద్యమాలను ప్రారంభించడం బాధ్యతాయుతులైన రాజకీయజ్ఞుల లక్షణంకాదు. ప్రజాస్వామ్య విధానాలపై ప్రజల విశ్వాసాలను పెంపొందించ కాలదు.

'సత్యాగ్రహ' మని పేరు పెట్టినంత మాత్రాన ఏ ఉద్యమమైనా శాంతియుతమూ, సత్య సంపన్నమూ కాగలదా? 'అఖిలపక్ష' మని పేర్కొన్నంత మాత్రం చేతనే అది ప్రజల మన్ననలను పొందగలదా?

ప్రత్యేకాలను రెచ్చగొట్టడం ఏమంత కష్టమైన పనికాదు. విశేషించి, పన్నుల మిషపై ప్రభుత్వంపట్ల ద్వేషాగ్నిని రగుల్కొల్పడానికి ఎక్కువ ప్రాగల్భ్యమక్కరలేదు. కాని, నిక్కమైన సత్యాగ్రహ నిర్వాహకులు నాయకులకేకాదు, అనుయాయులకు నైతం ఎంతో నిగ్రహం కావాలి. ఉద్యమ నిర్వాహకుల లక్ష్యం స్వార్థప్రేరితం కాకుండా వుండాలి. లక్ష్యలక్షణాలు రెండూ నిర్దుష్టమైనవిగా వుండాలి. అవి మారానపడినప్పుడు ఉద్యమాన్ని ఉపసంహరించగల సంయమనం, నైతికబలం లోపించకుండా వుండాలి.

అహింసలో, శాంతియుత పద్ధతులలో నేటి ఉద్యమ కర్తలకు అట్టి విశ్వాసమున్నదని మాటవరసకు అంగీకరించినా, ప్రస్తుత దేశపరిస్థితులు చట్ట విరుద్ధమైన ఇట్టి ఉద్యమ నిర్వాహణకు అనుకూలమైనవి ఎంతమాత్రం కావు.

చైనా దండయాత్రవల్ల తటస్థించిన ప్రమాదపరిస్థితి ఇంకా తొలగలేదు. ఉత్తర సరిహద్దులపై శత్రువు ఏక్షణాన ఎట్టి ఉపద్రవాన్ని తెచ్చిపెటగలదో ఊహించడానికే సాధ్యంకాదు.

చైనా సానుభూతిపరులుగా అనుమానించబడుతున్న వారెమి, పాకిస్తాన్ పట్ల అభిమాన ప్రేరితులై దేశద్రోహానికి సిద్ధపడుతున్నవారెమి ప్రత్యక్షంగానో, ప్రచ్ఛన్నంగానో ప్రజలలో, రాజకీయ పార్టీలలో కూడా అక్కడక్కడా లేకపోలేదు. ప్రజలూ, ప్రభుత్వం ఏకోన్ముఖంగా ప్రమాదాలను ఎదుర్కొనవలసిన తరుణంలో ఇటి విచ్ఛిన్నకర శక్తులవల్ల ఎంతటి ముప్పు వాటిల్లగలదో సులభంగా ఊహించవచ్చు.

సత్యాగ్రహమన్న పేరుతో ప్రజల అసహనాన్ని రెచ్చగొట్టి, ప్రభుత్వంపై ద్వేషానలాన్ని రగుల్కొల్పడానికిది సమయం కాదని ప్రాజ్ఞులైన వారికి ప్రత్యేకించి చెప్పనక్కరలేదు. దేశరక్షణ, దేశక్షేమాన్ని ఆశించి కొన్ని కష్ట నిష్ఠూరాలను భరించడానికైనా ప్రజలు సంసిద్ధులు కావలసిన సందర్భమిది.

రెవిన్యూ పద్దుపై అసెంబ్లీలో చర్చకు సమాధానమిస్తూ రెవిన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి చేసిన ప్రసంగంలో నేమి అంతకు ముందు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పినమాటలలో నేమి కొంత సమాధాన ధోరణి ద్యోతక మౌతున్నది. 'సత్యాగ్రహ' నాయకులు ప్రతిష్ఠానోద్యమాన్ని కట్టిపెట్టి సంప్రతింపులద్వారా, చట్టసమ్మతమైన పద్ధతులతో సమస్యలను పరిష్కరించుకొనడంవా, చవీయం, రాష్ట్రానికీ, దేశానికీకూడా ఈ విధానమే శ్రేయస్కరం. వ్యక్తిగతమైన స్వీయప్రతిష్ఠలుగాని, రాజకీయమైన పార్టీ ప్రయోజనాలు గాని ఇందుకు అడ్డురాబోవని ఆశిస్తున్నాము.

బోధనాభాషగా ప్రాంతీయ భాషలు

ముఖ్యమంత్రులు, విద్యామంత్రుల సభనిర్ణయాలే అమలు జరుపుతున్నట్లు విద్యామంత్రి శ్రీ చాగ్లా వివరణ

న్యూఢిల్లీ, మార్చి 18:— బోధనాభాషగా ప్రాంతీయ భాషలను చేపట్టే విధానాన్ని నెమ్మదిగా అనుసరించడానికి తాను విశ్వవిద్యాలయాలను ప్రోత్సహిస్తున్నట్లు వచ్చిన విమర్శలను కేంద్ర విద్యామంత్రి శ్రీ యం. సి. చాగ్లా నేడు లోక్‌సభలో త్రోసిపుచ్చారు.

శ్రీ హెచ్. మాథుర్ అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ, ముఖ్యమంత్రులు, విద్యామంత్రులసభ, జాతీయ సమైక్యతాసంఘం నిర్ణయించిన విధానాలనే తామమలు జరుపుతున్నట్లు అన్నారు.

ఇండియాసహాయక దేశాల సమావేశం

పారిస్‌లో ప్రారంభం

పారిస్, మార్చి 18:—'ఇండియా సహాయక దేశాల సంఘం' ప్రాథమిక సమావేశం ప్రపంచ బ్యాంక్ యూరోపియన్ కార్యాలయంవద్ద నిన్న ఉదయం ప్రారంభమైంది. 1961—66 సంవత్సరాల మధ్య తృతీయ ప్రణాళికాకాలంలో భారతదేశంలో జరిగిన ఆర్థికాభివృద్ధి, కార్యక్రమాలను ఈ సమావేశం సింహావలోకనం చేసింది. ప్రణాళికలో మిగిలిన సంవత్సరాలలో అమలు జరుపబోయే కార్యక్రమాలు పరిశీలించారు.

ఈ సమావేశంలో ఆస్ట్రియా, బెల్జియం, కెనడా, ఫ్రాన్సు, పశ్చిమ జర్మనీ, ఇటలీ, జపాన్, హాలెండ్, బ్రిటన్, అమెరికా దేశాలు, ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ సమావేశం 5 గంటలసేపు జరిగింది. సమావేశం తర్వాత భారత ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ 'చర్చలు బాగా సాగాయని' అన్నారు.

ధూమపానం అరికట్టడానికి సూచనలు

వాషింగ్టన్, మార్చి 18:— ధూమపానం చేయరాదని ఎంత ప్రచారంచేసినా, సిగరెట్ల కంపెనీల ప్రకటనలు పెరుగుతున్నంతవరకు ఎట్టి ప్రయోజనం వుండదని అమెరికా కేన్సర్ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ డబ్ల్యు. జి. స్కాట్ నిన్న ఇక్కడ ఫెడరల్ ట్రేడ్ కమిషన్‌కు చెప్పారు.

సిగరెట్ ప్యాకెట్ల ప్రకటనలలో ఆరోగ్య విషయక హెచ్చరికలు చేయాలన్న కమిషన్ ప్రతిపాదనను కూడా డాక్టర్ స్కాట్ అంగీకరించారు.

శ్రీ పాటిల్‌కు శస్త్రచికిత్స

బొంబాయి, మార్చి 18:— కేంద్రప్రభుత్వ మాజీమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్‌కు నిన్న ఇక్కడ శస్త్రచికిత్స జరిగింది. ఆయన ఇటీవల కొన్నాళ్లుగా ఒక కురుపులో బాధపడుతున్నారు. ప్రముఖ సర్జన్ డాక్టర్ ఆర్. ఎన్. కూపర్ ఈ శస్త్రచికిత్సను నిర్వహించారు.

భద్రతాసంఘానికి బయలుదేరిన యోధులు

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల పదవీ విరమణ వయస్సు

హెచ్చు, తగ్గు తరగతులకు వరుసగా 55, 60 ఏళ్లు వుండగలదని ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, మార్చి 18:— ఉన్నత స్థాయి ప్రభుత్వోద్యోగుల నిర్బంధ పదవీ విరమణవయస్సు 55 సంవత్సరాలనీ, చివరి స్థాయి ప్రభుత్వోద్యోగుల పదవీ విరమణ వయస్సు 60 సంవత్సరాలనీ, నేటి అసెంబ్లీ సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు.

ప్రాథమిక నిబంధన 56, హైదరాబాదు సివిల్‌సర్వీస్ నిబంధన 231 అనుసరించి, ప్రజల ఆదరాభిమానాల ప్రాతిపదికపై వారి పదవీకాలం పొడిగించబడే అవకాశాలున్నాయి.

పదవీకాలం పొడిగింపు

గత మూడు సంవత్సరాలలో 27 మందికి పదవీకాలం పొడిగించబడింది, వీరిలో నలుగురు ఐ. ఎ. ఎస్. ఆఫీసర్లు వలరని, పదవీవిరమణ వయస్సు 58 సంవత్సరాలకు పెంచే సాధారణ నిబంధన ననుసరించి యిలా చేయడం జరిగిందని, శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధాన మిచ్చారు. పదవీకాలం పొడిగించబడిన ముగ్గురు ఐ. ఎ. ఎస్. అధికారుల పేర్లను ముఖ్యమంత్రి ఉదహరించారు.

శ్రీ తెన్నేటి: వాలుగువారి పేర్లను వదిలివేయడమెందుకు? దయచేసి వారిపేరును కూడా ప్రకటించి పదవీకాలం పొడిగించిన కారణాలను వివరించండి.

ముఖ్యమంత్రి: వారు మన ప్రణాళికా కార్యదర్శి శ్రీ పి. నరసింహం.

శ్రీ తెన్నేటి: వారి పదవీకాలం ఎందువలన పొడిగించబడింది? అందుకేమైనా సాంకేతిక కారణాలు వున్నవా?

ముఖ్యమంత్రి:—సాంకేతిక కారణాలేం లేవు. కాని.....

శ్రీ తెన్నేటి: సాంకేతిక కారణాలు లేనియెడల యితర కారణాలనుగూర్చి మీరు చెప్పనవసరం లేదు.

ముఖ్యమంత్రి: ప్రభుత్వానికి ఆయన సేవ అవసరమని ప్రభుత్వం తలచింది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అడిగిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, ముఖ్యమంత్రి, హైకోర్టు సిబ్బందిపై అధికారం ప్రధాన న్యాయమూర్తికే కలదని, సిబ్బందిని హైకోర్టే కాని, పబ్లిక్‌సర్వీస్ కమిషన్ నియమించదని చెప్పారు.

అధికారులు, చివరితరగతి ఉద్యోగులను తమ యింటి పనులకు వినియోగించుకునే పద్ధతిని నిషేధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందని, ఈ ఉత్తర్వులను భంగపరచిన కొన్ని సంఘటనలు నాల్గవతరగతి ఉద్యోగుల సంఘం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసికొనిరాబడినవని, ఈ విషయాన్ని పరిశీలించవలసిందిగా ఆయా శాఖలను ప్రభుత్వం కోరిందని శ్రీ డి. సీతారామయ్య (సి. డి. ఎల్. ఎ)కు ముఖ్యమంత్రి సమాధానమిచ్చారు.

సర్కస్ ప్రదర్శనలకు వినోదంపన్ను రద్దు

రాష్ట్రంలోని వివిధ ప్రదేశాలలో జరిగే సర్కస్ ప్రదర్శనలపై వినోదంపన్ను మినహాయింపబడిందని శ్రీ భాట్టం శ్రీరామమూర్తికి ముఖ్యమంత్రి చెప్పారు.

శ్రీ ఎ. పి. వజ్రవేలుచెట్టి (సి. డి. ఎల్. ఎఫ్) అడిగిన ప్రశ్నకు సమాధానం చెపుతూ 1963 ఏప్రిల్ ఒకటవతేదీనాటికి 76.69 కోట్ల రూపాయలు బహిరంగమార్కెటు ఋణాల క్రింద ప్రభుత్వం ఋణపడివున్నదని ముఖ్యమంత్రి అన్నారు.

పూర్వపు హైదరాబాదు రాష్ట్రం నుంచి కేంద్ర ప్రభుత్వం 1956 వ సంవత్సరం అక్టోబరు 31 వ తేదీకి ముందు తీసికొన్న ఋణం 26.49 కోట్ల రూపాయలని, పూర్వపు హైదరాబాద్ రాష్ట్రంనుంచి కేంద్ర ప్రభుత్వం తీసుకొన్న 'బహిరంగమార్కెట్' ఋణాల 46.54 కోట్ల రూపాయలు రాష్ట్రాల పునర్విభజన చట్టంక్రింద ఆయా రాష్ట్రాలకు బదిలీ చేయబడినవని, ఈ ఋణాల మొత్తం 73.03 కోట్ల రూపాయలని, ఆ యా రాష్ట్రాలకు జనసంఖ్య ప్రాతిపదికపై కేటాయింపబడినవని ముఖ్యమంత్రి చెప్పారు.

కేర్ సంస్థ సరఫరాచేసే పదార్థాలు

బడిపిల్లలకు మధ్యాహ్న భోజన పథకంక్రింద 'కేర్' సంస్థ సరఫరాచేసే ఆహారపదార్థాలు సరిగా లేనట్లయితే, ప్రభుత్వం వాటిని నిరాకరించగలదని, విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు పెక్కుమంది సభ్యులకు హామీయిచ్చారు.

ఉపాధ్యాయులకు శిక్షణ

శిక్షితులుకాని ఉపాధ్యాయులకు శిక్షణకల్పించాలని ప్రభుత్వం సంకల్పించిందని, ముఖ్యంగా తెలంగాణాలోని శిక్షితులుకాని పెక్కుమంది ఉపాధ్యాయులకు శిక్షణ కల్పింపబడగలదని విద్యామంత్రి, శ్రీ టి. వి. ఎస్. చలపతిరావుకు చెప్పారు.

మహిళా ఉపాధ్యాయులకు నిరుద్యోగసమస్య లేదని, మహిళావిద్య జాతీయమండలి సిఫారసులను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని, ఆయన శ్రీ తెన్నేటి విశ్వనాథంకు జవాబిచ్చారు.

పాఠశాలలో హిందీభాష

పాఠశాలలలో ప్రథమ, ద్వితీయ, భాషలక్రింద నిర్బంధ హిందీబోధన జరుగుతువున్నదనీ, అందువలన 'హిందీ'ని అభిమాన విషయంగా ప్రవేశపెట్టడం అనవసరమని ప్రభుత్వం తలచిందని, కాని, హెచ్. ఎస్. సి. పరీక్షలో ఒకసారి ఉత్తీర్ణులయినతరువాత అదనపు అభిమాన విషయంగా 'హిందీ'ని తీసికొనవచ్చునని, శ్రీ రామచంద్రరావు దేశపాండేకి విద్యామంత్రి చెప్పారు.

శ్రీ ఆదిభట్ల శతజయంతి

రాష్ట్రస్థాయిలో పండిత ఆదిభట్ల నారాయణదాసు శతజయంత్యుత్సవం నిర్వహించడానికి ఒక కమిటీని ఏర్పరచాలని కొందరు శాసనసభ్యులు సమర్పించిన విజ్ఞాపనపత్రం ప్రభుత్వ పరిశీలనలో నున్నదని శ్రీ భాట్టం శ్రీరామమూర్తికి మంత్రి చెప్పారు.

స్వర్గీయ నారాయణదాసు మహామేధావి అని, విజ్ఞాపనపత్రం సమర్పించిన శాసనసభ్యుల కంటే ఆయన తనకు బాగా తెలుసుననీ, శ్రీ నారాయణదాసు శతజయంత్యుత్సవం తప్పకుండ జరుగగలదని మంత్రి హామీయిచ్చారు.

ఆంధ్రలో అణుశక్తి కేంద్ర స్థాపనకు అవకాశాలు

మద్రాసు, మైసూర్ రాష్ట్రాలలోని స్థలాలతోపాటు, మహబూబ్‌నగర్‌జిల్లా, సిద్దేశ్వరం ప్రాంతంలోని సోమశిలగ్రామంవద్దగల స్థలంలో కూడా అణుశక్తి కేంద్రం నెలకొల్పడానికిగల అవకాశాలను స్థలనిర్ణయ సంఘం పరిశీలించి ఆమోదించిందని, తరువాత మద్రాసురాష్ట్రంలోని మహాబలిపురంవద్దనున్న స్థలాన్ని అణుశక్తి కేంద్రం నిర్మాణానికి నిర్ణయించారని, అయినప్పటికీ, ఆంధ్రప్రదేశ్‌లోని స్థలం యింకా పరిశీలనలోనే వున్నదని పరిశ్రమలశాఖమంత్రి డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య శ్రీ కె. రామదాసుకు చెప్పారు.

1962 వ సంవత్సరంలో జూన్‌నెలలో ప్రభుత్వ ప్రెస్ ఉద్యోగుల సంఘం సమర్పించిన విజ్ఞాపనపత్రం పరిశీలనలోనున్నదని, శ్రీ వి. శ్రీకృష్ణ (కాంగ్రెస్)కు మంత్రి చెప్పారు.

ఈ విషయంలో యింత జాప్యంజరుగుటకు కారణమేమిటని ప్రతిపక్ష నాయకుడు శ్రీ సుందరయ్య ప్రభృతులు ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి కలుగజేసుకుని, డైరెక్టర్ ఆఫ్ ప్రింటింగ్ ప్రభుత్వానికి తాత్కాలిక నివేదికను సమర్పించగలరని, విజ్ఞాపనపత్రంలోని అంశాలపై ప్రభుత్వం యింతవరకూ ఏ యే చర్యలు తీసుకున్నదో మార్చి 28 వ తేదీలోగా అసెంబ్లీలో ప్రకటింపబడగలదని చెప్పారు.

రాజమండ్రి కాగితాలమిల్లు

రాజమండ్రి కాగితాలమిల్లుకు 1962—63 సంవత్సరంలో రు. 1,14,762 లు నష్టం కలిగిందని, మిల్లులో తయారయే చాలాభాగం కాగితాలను ప్రభుత్వంలోని వివిధ శాఖలు కొనుగోలు చేస్తున్నవని మంత్రి చెప్పారు.

మాజీపాలకుల భరణాల ఉపసంహరణ సమస్య

అట్టి ప్రతిపాదన లేదని లోకసభలో మంత్రి శ్రీ జె యల్ హాథీ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 18:— మాజీ సంస్థానాధీశ్వరులు, పాలకులకు ఇస్తున్న భరణాలను ఉపసంహరించేవిధంగా రాజ్యాంగాన్ని సవరించే ప్రతిపాదన ఏదీ లేదని దేశీయాంగ వ్యవహారాల స్టేట్‌మంత్రి శ్రీ జె. యల్. హాథీ నేడు లోకసభలో చెప్పారు.

అయితే ఇప్పుడున్న భరణాల మొత్తాన్ని తగ్గించాలని ప్రభుత్వం భావిస్తున్నదని, అది జరుగుతుందని ఆయన అన్నారు.

చండీఘర్, మార్చి 18:— పంజాబ్ శాసనసభ స్పీకరు శ్రీ ప్రబోధ్‌చంద్ర తన పదవికి రాజీనామా ఇచ్చినట్లు నేడు శాసనసభలో ప్రకటించారు.

(8 వ కాలం తరువాయి)

ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఇంకా ఇలా అన్నారు:

''సమావేశం వాయిదా తర్వాతకూడా యుద్ధవిరమణరేఖవద్ద క్లిష్టపరిస్థితిని ఏర్పరచడానికి పాకిస్తాన్ ప్రయత్నించింది. ఈ పరిస్థితిలో భద్రతాసంఘం పాకిస్తాన్ ప్రభుత్వం ఒత్తిడికి ఎందుకు లోనుకావాలో కారణం లేదు.

''భద్రతాసంఘం ఎజెండాలో విషయాల మేరకు ఏవిషయంపైనైనా భద్రతాసంఘం అధ్యక్షుడికిగాని, సభ్యులకు గాని సమావేశాన్ని ఏర్పాటుచేసే హక్కు వున్నదనే విషయాన్ని ఇండియా పూర్తిగా గుర్తించింది. అయితే ఈ హక్కును న్యాయసమ్మతంగా వినియోగించాలని అది భావిస్తున్నది. ఏ సమావేశాన్నయినా ఏర్పాటుచేయదలచుకుంటే అందుకు పాకిస్తాన్ ప్రభుత్వపు సౌకర్యమే అవసరం కాదు. భద్రతాసంఘం పాకిస్తాన్ సౌకర్యాన్ని ఒకసారి కాదు, రెండుసార్లు పరిశీలించింది. అటువంటప్పుడు ఇండియా సౌకర్యాన్ని కూడా లెక్కలోకి తీసుకోవాలని ఆసింపడం ఆశకు మించిందా? అని శ్రీ చక్రవర్తి ప్రశ్నించారు.

తూర్పు పాకిస్తాన్‌నుంచి ఇండియాకు పలసవస్తున్న శరణార్థుల సంగతి ఆయన ప్రస్తావించి ''ప్రతిరోజూ మూడువేలమంది శరణార్థులు వస్తున్నారు. ఈ పరిస్థితులవల్ల మా ప్రభుత్వం ఎంతో ఆందోళన పడుతున్నది. పాకిస్తాన్‌కు ఈ విషయం పట్టినట్లే కనిపించదు. దానికి కావలసిన దల్లా అల్ప సంఖ్యాకవర్గాలవారిని మరీ బాధపెట్టడం, కాశ్మీర్‌గురించి ఆందోళన కలగచేయడమే!'' అని అభిభాషించారు.

యోగిస్తున్నవని శ్రీ అయ్యపురెడ్డికి పరిశ్రమల మంత్రి చెప్పారు.

మిల్లు పాతలెక్కలలో కొత్తలెక్కలు వ్రాయబడినవని, కొనడానికివచ్చేవారికి లాభాలు చూపిస్తున్నారని, బాలెన్సుషీటులలో యిది కనబడుతున్నదనీ శ్రీ తెన్నేటి, శ్రీ వావిలాల, శ్రీ సుందరయ్య అన్నారు.

బాలెన్సుషీటులలోని లోపాలను కనుగొని, విషయమంతా సభముందుంచగలనని మంత్రి అన్నారు.

బొగ్గుకొరత

రాష్ట్రంలో వివిధ పరిశ్రమలకు, చిన్నతరహా పరిశ్రమలకు 1963 వ సంవత్సరం 800 వ్యాగన్ల 'కోక్' కావలసివచ్చిందని, కానీ, 321 వ్యాగన్లుమాత్రమే లభించిందని, మన దేశంలో 'కోక్' ఉత్పత్తి పరిమితమై ఉండడమే యిందుకు కారణమని పరిశ్రమలమంత్రి అన్నారు. నెలకు 50 వ్యాగన్లవరకూ కోటాను పెంచవలసిందిగా కోల్‌కంట్రోలరును పదేపదే అభ్యర్థించినప్పటికీ, ప్రయోజనం కలుగలేదని కూడా డాక్టరు టి. వి. ఎస్. చలపతిరావుకు మంత్రి జవాబు చెప్పారు.

మార్కాపురానికి మునిసిపాలిటీ

మార్కాపురం పంచాయితీని మున్సిపాలిటీగా మార్చడానికి ప్రభుత్వం సంకల్పించిందని మున్సిపల్ పరిపాలనశాఖమంత్రి శ్రీ అలపాటి వెంకట్రామయ్య శ్రీ పి. సుబ్బయ్య (సి. డి. ఎల్. ఎఫ్)కు చెప్పారు.

హైదరాబాద్‌లో నియోజకవర్గాల పునర్విభజన

1968 వ సంవత్సరంలో కార్పొరేషన్ ఎన్నికలు జరిగేలోగా హైదరాబాద్ నగరంలో మున్సిపల్ నియోజకవర్గాలను పునర్విభజించే విషయాన్ని పరిశీలించాలని ప్రభుత్వం సంకల్పించిందని శ్రీ బి. రామదేవ్ (కాంగ్రెస్)కు మంత్రి చెప్పారు.

భుట్టో వింత ఆరోపణ

(1 వ పేజీ తరువాయి)

పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ జుల్ఫికర్ అలీ భుట్టో నిన్న మళ్ళీ తన మామూలు ధోరణిలో ఇండియాపై ఆరోపణలు చేయ నారంభించి 'కాశ్మీర్ ప్రజలపై తన ఒడంబడికను ఇండియా నడలించే సూచన లేవీ కనుపించడంలేదని భద్రతా సంఘానికి నివేదించారు.

బ్రెజిల్ చేసిన సూచన ననుసరించి చర్చను కొనసాగించాలా లేక ఆరువారాల వరకూ వాయిదా వేయాలా అన్న విషయాన్ని నిర్ణయించకుండానే సమావేశాన్ని శుక్రవారానికి వాయిదా వేశారు.

భద్రతా సంఘం ఈనెల అధ్యక్షుడు, కొమింటాంగ్ చైనాకు చెందిన శ్రీ లీ చీ ప్రారంభంలో మాట్లాడుతూ చర్చను తిరిగి సాగించాలని పాకిస్తాన్ విజ్ఞప్తి చేసిందని, అందుకు భారత ప్రభుత్వం అభ్యంతరం తెలిపిందని అన్నారు.

''అసలు పెళ్ళిపెద్దలకే ఇలా విభిన్నాభిప్రాయాలున్నందున, ఈ విషయంపై భద్రతా సంఘం సభ్యులతో చర్చించడం మంచిదని భావించి, వారితో చర్చించిన పిదప సమావేశం ఈ సాయంత్రం ప్రారంభమైంది'' అని శ్రీ లీ అన్నారు.

శ్రీ భుట్టో, భారత ప్రతినిధి శ్రీ బి. యన్. చక్రవర్తి అప్పుడు సభలోనే వున్నారు. ఈ విషయంపై చర్చను శ్రీ భుట్టోయే ప్రారంభించారు.

ఇరుపక్షాలవారూ కట్టుబడి వుండవలసిన అంతర్జాతీయ ఒప్పందానికి విరుద్ధంగా కాశ్మీర్‌ను ఇండియన్ యూనియన్‌లో విలీనం చేయాలనే ఉద్దేశాన్ని భారతదేశం ప్రకటించడమే గత సమావేశానికి మూలమని, భారత ప్రభుత్వ ప్రకటన జమ్మూ, కాశ్మీర్ ప్రజలలో తీవ్ర ఆగ్రహావేశాలను రెచ్చగొట్టిందని, తత్ఫలితంగా ప్రత్యక్ష తిరుగుబాటు విజృంభించిందని ఆయన అన్నారు.

కాశ్మీర్‌లో పరిస్థితిని మరీ సంక్షుభితం చేసే ఎట్టి చర్యలకు దిగరాదని సమితి సభ్యులు ఇరుపక్షాలవారికి చేసిన విజ్ఞప్తిని శ్రీ భుట్టో ప్రస్తావించి ''ఈ విజ్ఞప్తిని భారత ప్రభుత్వం లక్ష్యపెట్టలేదని నేనెంతో బాధతో వెల్లడించవలసి వస్తున్నది. అంతేకాక ఇండియా పార్లమెంటులో విద్యామంత్రి ఫిబ్రవరి 24 వ తేదీన ఒక ప్రకటన చేస్తూ భద్రతాసంఘం సభ్యులు చేసిన విజ్ఞప్తికి అపార్థాలు కల్పించి, జమ్మూ—కాశ్మీర్‌ను భారతదేశంలో విలీనంచేయడానికి ఇంకా ముమ్మరంగా చర్యలు తీసుకోడానికి ఒక అంగీకారంగా ఆ విజ్ఞప్తికి వక్రభాష్యం చెప్పారు'' అని విమర్శించారు.

''గత సమావేశం ముగిసినప్పటినుంచి ఈ క్రింది మూడు విషయాలు గమనించదగ్గవి:—

మొదటిది: జమ్మూ—కాశ్మీర్ రాష్ట్రంలో నిరసనోద్యమం కొనసాగడం, రెండవది: కాశ్మీర్ ప్రజలపట్ల అనుసరిస్తున్న దమననీతిని భారత ప్రభుత్వం సడలించే సూచనలు లేకపోవడం, మూడవది: పాకిస్తాన్ సమితికి నివేదించిన అభ్యంతర చర్యలనే భారత ప్రభుత్వం కాశ్మీర్‌ను విలీనంచేయడానికి అనుసరించడం.

''అవిధంగా అక్కడి పరిస్థితిని శాంతపరచడానికి ఈ మధ్య వ్యవధిలో ఎట్టి సామరస్యం కుదరలేదు.''

గత సమావేశం జరిగినప్పటినుంచి కొన్ని ముఖ్యమైన పరిస్థితులేర్పడ్డాయని శ్రీ భుట్టో అన్నారు.

వాటిలో ఫిబ్రవరి రెండవతేదీన భారత పార్లమెంటులో దేశీయాంగ వ్యవహారాల మంత్రి ఒక ప్రకటనచేస్తూ ఇండియన్ యూనియన్‌లో ఇతర రాష్ట్రాలమాదిరి కాశ్మీరును చేరుచేసే విధానం 'త్వరలో అదృశ్యమవుతుం'దని అనడం గమనించదగిన విషయం.

''భారతదేశంలో ఏర్పడిన అభిప్రాయాలను త్రోసిపుచ్చి కాశ్మీర్‌లో కీలుబొమ్మలాంటి కొత్త ప్రధానిని నెలకొల్పా''రని శ్రీ భుట్టో అన్నారు.

''మిగతా భారతదేశంతో జమ్మూ—కాశ్మీర్‌ను సంపూర్ణంగా విలీనంచేయాలని కోరడంవల్లనే ఆయనను ఎన్నికచేశారు.

''కాశ్మీర్ జాతీయ పతాకం స్థానంలో భారత జాతీయ పతాకాన్ని ప్రవేశపెట్టాలనే ప్రతిపాదనను కూడా ''భారత ప్రభుత్వం చెప్పుచేతలలో వున్న ప్రభుత్వం'' ప్రవేశపెట్టింది.

''ముఖ్యమైన కీలక ఉద్యోగాలన్నిటిని కాశ్మీరీలు కానివారికి ఇచ్చారు.

''ఈ చర్యలన్నీ కూడా కాశ్మీర్‌ను ఇండియాలో విలీనంచేయడానికీ, జమ్మూ—కాశ్మీర్ ప్రజల ప్రతిపత్తిని సర్వనాశనంచేయడానికే ఉద్దేశించబడినాయి'' అని ఆయన ఆరోపించారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

''కాశ్మీర్ నాయకులను నిర్బంధంలో వుంచటం పట్ల ఎంతో వ్యతిరేకత చెలరేగింది. అక్కడి ప్రజలందరిని మూకుమ్మడిగా జైళ్ళలో వేయడాన్ని ఏమనం కళ్ళారా చూస్తున్నాం. ఇండియా చర్యలకన్నా మరేవీ పాకిస్తాన్‌కు క్రోధం కలిగించేవిగాను, సమితిని తృణీకరించేవిగాను వుండవు.

''కాశ్మీర్‌ను ఇండియన్ యూనియన్‌లో విలీనంచేయడానికి ఇండియా త్వరితగతిని సాగిపోతున్నది. ఈ మార్గంలో అడ్డు వచ్చినవారికి వ్యతిరేకంగా ఎట్టి చర్యలు తీసుకోడానికైనా అది వెనుకాడడంలేదు.''

ఆ తరువాత ఈ విషయంలో సమితి జోక్యం కలుగజేసుకోవాలని పాకిస్తాన్ అభ్యర్థించడానికి గల కారణాలను పేర్కొంటూ శ్రీ భుట్టో ఏకరువు పెట్టారు.

బాధ్యతగల భారత రాజకీయ నాయకులు, దేశంపై ప్రకటనలలో శాంతికి ముప్పువాటిల్లే మాటలు కానవస్తున్నాయని, భారత ప్రభుత్వ పునరావాసశాఖ మంత్రి ఇటీవల 'పాకిస్తాన్ భారతదేశపు ప్రథమ శత్రువు' అన్నారని, భారతదేశం పాకిస్తాన్ పాలిట 'సహాధీ స్థలం' కాగలదని భారత రక్షణ మంత్రి అన్నారని ఫిర్యాదుచేస్తూ అయితే ఈ బెదిరింపులకు పాకిస్తాన్ జంకదని శ్రీ భుట్టో అన్నారు.

ఆయన తన ప్రసంగంలో గురునానక్ శివాజీ అనుగురించి కూడా ప్రస్తావించారు.

''ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య సంప్రదింపులు పునఃప్రారంభంకావడం అవసరమని వాక్కుచెప్పడమే సమితి విధానాలలో ముఖ్యంగా కనుపిస్తున్నది. దీనిని పాకిస్తాన్ ఎన్నడూ త్రోసివేయజాలదు. త్రోసివేయదని నేను సమితికి జ్ఞాపకం చేస్తున్నాను.''

ఈ వివాదాన్ని సామరస్య పూర్వకంగా శాంతియుతంగా పరిష్కరించుకోడానికి, అన్ని పద్ధతులను చిత్తశుద్ధితో విధానాలను చేపట్టడానికి పాకిస్తాన్ ఎంతో ఆత్రుతపడుతున్నదని శ్రీ భుట్టో తిరిగి తన పాతపాట పాడారు.

1949 నుంచి ఇండియా, పాకిస్తాన్‌లమధ్య పెక్కుసార్లు ప్రత్యక్ష సంప్రదింపులు జరిగాయని, కాని అవన్నీ విఫలమవడానికి గల కారణాలను గుర్తుంచుకోవాలనీ, ఒక మధ్యవర్తి చర్చలను నిర్వహిస్తేతప్ప సామరస్యం కుదరదని, ఒక నిర్దిష్ట ప్రాతిపదికలేకుండా ఇరుపక్షాలకు సహకరించమనడం మధ్యవర్తిపై లేనిపోని భారం మోపడమేనని కూడా ఆయన అన్నారు.

కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి న్యాయం నిష్పాక్షికత విధానమొకటే శరణ్యమని పాకిస్తాన్ చెబుతూ వస్తున్నదని పాక్ విదేశాంగమంత్రి తన ప్రసంగపు పాటను తిరిగి వల్లించారు.

ఈ సమస్య కేవలం సరిహద్దు వివాదం కాదని ''ఇది దాదాపు 50 లక్షలమంది ప్రజల జీవితానికి, భవిష్యత్తుకు సంబంధించిన సమస్య'' అని, ఈసమస్య 16 సంవత్సరాలనాటిది కాక సరికొత్తదై వుంటే ప్రజాభిప్రాయ కనుగుణంగా భద్రతాసంఘం నిర్ణయించాలని, ఈ సమస్యకు సంబంధించిన ప్రాథమిక సత్యం ఏమంటే భారతదేశం ఆక్రమణను కాశ్మీర్ ప్రజలు అంగీకరించడంలేదని, అందువల్ల ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య ముఖ్య సమస్యలు పరిష్కారం కాకుండాయని, ఇండియా పాకిస్తాన్‌లమధ్య పరిస్థితి తిరిగి మెరుగుపరచడానికి సహకరించడానికైనా పాకిస్తాన్ తిరిగి భద్రతా సంఘానికి వచ్చిందని పాకిస్తాన్ విదేశాంగమంత్రి అన్నారు.

శ్రీ భుట్టో ప్రసంగానంతరం భారతప్రతినిధి శ్రీ బి. యన్. చక్రవర్తి పాకిస్తాన్ ఆరోపణలకు ప్రత్యుత్తరమిస్తూ సమావేశాన్ని మే 5 వ తేదీ వరకు వాయిదా వేయాలని ఒక విజ్ఞప్తి చేశారు.

ఈ విజ్ఞప్తిని చెకొస్లొవేకియా ప్రతినిధి ప్రొఫెసర్ రిరీహాజెక్ బలపరిచారు.

బ్రెజిల్ ప్రతినిధి కార్లోస్ ఎ. బెర్నార్డెస్ సమావేశాన్ని శుక్రవారంవరకూ వాయిదావేస్తే సభ్యులు ఈలోపల తీర్మానం గురించి పరిశీలించవచ్చునని సూచించారు. ఈ సూచనను పరిశీలించవలసిందని ఆయన ఇండియా, చెకొస్లొవేకియాలకు విజ్ఞప్తి చేశారు.

రష్యా ప్రతినిధి డాక్టర్ నికొలాయ్ ఫెడొరెంకో ఇండియా విజ్ఞప్తిని అంగీకరించాలని సమితికి విజ్ఞప్తి చేశారు.

ఇరుపక్షాలకూ న్యాయమైన సముచిత మార్గమని, గతసమావేశంలో చర్చను వాయిదావేయవలసిందన్న పాకిస్తాన్ విజ్ఞప్తిని అంగీకరించి కనుక ఈ సారి ఇండియా విజ్ఞప్తిని కూడా అంగీకరించాలని ఆయన అన్నారు.

భారత ప్రతినిధి స్పష్టీకరణ

(1 వ పేజీ తరువాయి)

యం. సి. చాగ్లా ఇక్కడకు రావాలని, అందువల్ల చర్చను మే మొదటివారంలో ఒక తేదీనాటికి వాయిదా వేయవలసిందని, భారతప్రభుత్వ శాశ్వత ప్రతినిధి శ్రీ బి. యన్. చక్రవర్తి నిన్న కాశ్మీర్ సమస్యను పరిశీలించడానికి తిరిగి సమావేశమైన భద్రతా సంఘాన్ని అభ్యర్థించారు.

ఈ వివాద పరిష్కారానికి నిర్మాణాత్మకమైన కృషిచేయడమే భద్రతాసంఘం ముఖ్యోద్యేశం కావాలని శ్రీ చక్రవర్తి ఉద్ఘాటించారు.

ఇందుకై ఇరుపక్షాల సహకారం లేకుండా నిర్మాణాత్మక పురోగమనం సాధ్యపడదుగనుక, ఈసమస్యను చర్చించడానికి భారతప్రభుత్వం ప్రత్యేకంగా నియమించిన మంత్రి ప్రాతినిధ్యం వహించడం అవసరమని భారత ప్రతినిధి నొక్కి చెప్పారు.

భద్రతాసంఘం నిర్మాణాత్మకమైన కృషి చేయదలచుకుంటే, విద్యామంత్రి ఈ చర్చలలో పాల్గొనడానికి వీలు కల్పించి, అతర్వాత వచ్చే ప్రతిపాదనలనుగాని సూచనలనుగాని పరిశీలించవలసివుంటుందని శ్రీ చక్రవర్తి స్పష్టంచేశారు.

''ఫిబ్రవరిలో భద్రతాసంఘం సమావేశం జరగడానికి అర్థంలేదు. అటువంటప్పుడు మళ్ళీ ఇంతలోనే సమావేశం కావలసిన అవసరం లేదు. మే మొదటివారంలో ఒకనాటికి ఈ చర్చకు వాయిదా వేయవలసిందిగా భద్రతా సంఘాన్ని కోరుతున్నాను'' అని ఆయన అభ్యర్థించారు.

శ్రీ చక్రవర్తి తమ ఉపన్యాసారంభంలో చర్చను వాయిదా వేయించటమే తన ప్రయత్నం గనుక, ఈ దశలో కాశ్మీర్ సమస్యకు సంబంధించిన విషయాల జోలికి వెళ్ళి సవివరాలతో చర్చలోకి ప్రవేశించడం తన ఉద్దేశం కాదని వివరించారు.

''జనవరి ఫిబ్రవరి నెలలో భద్రతాసంఘ సమావేశాన్ని పాకిస్తాన్ కోరింది. అందుకుసాకుగా కాశ్మీర్‌లో అత్యవసర పరిస్థితి ఏర్పడినట్లు అది చెప్పింది.

''ఫిబ్రవరి 17 వ తేదీన భద్రతాసంఘ సమావేశం వాయిదాను తాను కోరినప్పుడు ఈ అత్యయిక పరిస్థితి ఒక్కసారిగా మటుమాయమైందా అని ఘనతకెక్కిన విదేశాంగశాఖమంత్రి వర్యుని అడగ దలచాను. ఈ అత్యయిక పరిస్థితి ఏమిటో ఆయనకే ఇదమిద్ధంగా తెలియదు'' అని శ్రీ చక్రవర్తి అన్నారు.

''భద్రతా సంఘాన్ని అహంకార పూర్వకంగా పరిగణిస్తున్న పాక్ విదేశాంగమంత్రికి భద్రతాసంఘం తన అసమ్మతిని తెలుపుతుందని ఇండియా ఆశించిందని భారత ప్రతినిధి చెప్పారు.

''అనుకున్నట్లే సమయాన భద్రతాసంఘం సమావేశాన్ని ఆయన కోరి, భద్రతాసంఘం సభ్యుల సౌకర్యాన్ని గురించిగాని, భారత ప్రభుత్వాన్నిగాని సంప్రదించకుండానే తన ఇష్టప్రకారం సమావేశం వాయిదాను కోరారు.

''మరి ఇప్పుడు పాక్ విదేశాంగమంత్రి ప్రస్తుత సమావేశం ఏర్పరచడానికి గల కారణాన్ని ... శాంతికి ముప్పు వాటిల్లినట్లు కొన్ని వాదనలు ప్రవేశపెట్ట ప్రయత్నించారు.

''సైనిక పరిశీలకులు పరిశోధన జరిపి పాకిస్తాన్ ఫిర్యాదు చేసినట్లుగా నిర్దిష్ట ప్రాంతంలో భారతదేశం ఎట్టి సైనిక దళాలను కేంద్రీకరించలేదని, యుద్ధవిరమణ ఒప్పందానికి వ్యతిరేకంగా ఆ ప్రాంతంలో తన సైనికులనే పాకిస్తాన్ కేంద్రీకరించిందనే నిర్ణయానికి వచ్చింది. పాకిస్తాన్ ప్రభుత్వంచేసిన ఫిర్యాదులు అసంబద్ధమైనవి, నిరాధారమైనవి'' అని శ్రీ చక్రవర్తి ఉద్ఘాటించారు.

(మిగతా 6 వ కాలంలో)

నానావతి విడుదల

ప్రేమ్ అహూజాను హత్యచేసినందుకు యావజ్జీవిత ఖైదు ననుభవిస్తున్న మాజీ నౌకాదళోద్యోగి

(మన విలేఖరి) బొంబాయి, మార్చి 17:—

ప్రేమ్ అహూజా అనే బొంబాయి వ్యాపారస్థుని హత్యచేసిన నేరానికి యావజ్జీవిత జైలుశిక్ష ననుభవిస్తున్న భారత నౌకాదళం మాజీ ఉద్యోగి కె. ఎం. నానావతి విడుదలచేయబడారు.

భారత నౌకాదళానికి చెందిన ఐ. ఎన్. ఎస్. మైసూర్ నౌకలో రెండవ ప్రధానోద్యోగిగా పనిచేస్తున్న నానావతి ఆ శిక్షలో నాలుగు సంవత్సరాలు అనుభవించిన పిదప పూనాకు చేరువనున్న ఎరవాడ జైలునుంచి క్రిందటివారం విడుదల చెయ్యబడ్డారు.

నానావతి విడుదలను సాయుధబలాలు ముఖ్యంగా ప్రస్తుతసమయంలో హర్షించగలవని అధికారులు భావించినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

నానావతి సాంకేతికవిషయాలలో నిపుణుడనే సంగతి కామన్వెల్త్ అంతటా తెలిసిన విషయమే అయినందువల్ల ప్రస్తుతం రక్షణకు సంబంధించిన వ్యవహారాలలో ఆయన పరిజ్ఞానం దేశానికి ఎక్కువగా ఉపకరించవచ్చునన్న అభిప్రాయంతోనే విడుదలకు అధికారులు నిర్ణయించుకొన్నారని ఒక ప్రభుత్వప్రతినిధి మంగళవారంరాత్రి ప్రొద్దుపోయిన పిదప 'ఆంధ్రప్రభ' విలేఖరికి తెలియజేశారు.

1959 ఏప్రిల్ 22 వ తేదీని ప్రేమ్ అహూజా అనే వ్యాపారస్థుని నేపియన్ సీరోడ్డు (బొంబాయి) లోని ఆయన ఇంటికి వెళ్ళి తన భార్య విషయమై ఆరోపిస్తూ కాల్చి చంపివేసిన కొన్ని గంటలకే నానావతి పోలీసులకు లొంగిపోయారు.

అఖిలభారత నృత్యోత్సవాలు

'కథాకళిపై' గోష్ఠి

హైదరాబాద్, మార్చి 18:— అఖిలభారత నృత్యోత్సవాల సందర్భంగా ఇక్కడ జరుగుతున్న గోష్ఠి కార్యక్రమాలలో నిన్న కేరళ కళామండలం అధ్యక్షుడు శ్రీ కె. ఎన్. పిషారోటి 'కథాకళి—కేరళ నృత్యనాటిక' పై ప్రసంగించారు. కళామండలం కళాకారులు ప్రదర్శనలు ఇచ్చారు.

శ్రీ నటరాజ రామకృష్ణ తాను స్వయంగా ప్రదర్శనలు ఇస్తూ ఆంధ్రలో దేవదాసీ నృత్యరీతులు—అనే విషయంపై ప్రసంగించారు. రాధాకృష్ణ, జీవరత్నమ్మలుకూడా ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు.

శ్రీమతులు చిత్తజల్లు పెదవెంకటరత్నమ్మ అనే ఆంధురాలు గొల్లకలాపం చేసింది. శ్రీమతి అన్నాబత్తుల బుల్లివెంకటరత్నమ్మ 'అభినయ ప్రియ శ్లోకం' అభినయించారు. శ్రీమతి కళా [illegible] పాల్గొన్నారు.

అధ్యక్షుడు శ్రీ వి. రాఘవయ్య ప్రసంగిస్తూ ఈ గోష్ఠిలో ఆరురకాల నాట్యరీతులను తాను తిలకించానని, అవి అన్నీ శాస్త్రీయమైనవని తాను అభిప్రాయపడుతున్నానని అన్నారు.

సంగీత నాటక అకాడమీ, రవీంద్రభారతి సంస్థలు ఇలాంటి నృత్యోత్సవాలు, గోష్ఠి కార్యక్రమాలు ఏర్పాటు చేసినందుకు ఆయన అభినందించారు.

సినీనటుడు అక్కినేని అమెరికా యాత్ర

బేగంపేట విమానాశ్రయంలో వీడ్కోలు

హైదరాబాదు, మార్చి 17:— 60 రోజుల అమెరికా పర్యటనపై బొంబాయికి బయలుదేరిన సినీనటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావుకు నేటి రాత్రి బేగంపేట విమానాశ్రయంలో గొప్ప వీడ్కోలు యివ్వబడింది.

విమానం ఎక్కేముందు శ్రీ నాగేశ్వరరావు ఆంధ్రప్రభ విలేఖరితో మాట్లాడుతూ యిలా అన్నారు: ''బొంబాయి ఆంధ్ర మహాసభవారు రేపొక సన్మానసభ ఏర్పాటు చేశారు. నేను బొంబాయినుండి 19 వ తేదీ ఉదయం బయలుదేరి నాటి రాత్రికే వాషింగ్టన్ చేరుకుంటాను. మే 19 వ తేదీన అమెరికానుండి బయలుదేరి లండన్, జర్మనీ, ఫ్రాన్సు, రోము, జపాను, సింగపూరులను చూచుకొని జూన్ 20 వ తేదీనాటికి చెన్నపురి చేరగలను.''

నలుగురు కాంగ్రెసువాదులపై క్రమశిక్షణ చర్య

హైదరాబాదు, మార్చి 17:— సంస్థాగత యెన్నికలలో న్యాయస్థానాల జోక్యాన్ని కోరినందుకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య నేడు యీ క్రింది నలుగురు కాంగ్రెసువాదులను సంస్థనుండి తాత్కాలికంగా తొలగించారు.

క్రమశిక్షణ భంగకర్యలు జరిపినందులకై తమపై ఏల చర్యలు గైకొనరాదో తెలుపవలసిందిగా ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు యీ నలుగురు కాంగ్రెసువాదులకు నోటీసులు యిచ్చియున్నారు. ప్రదేశ్ అధ్యక్షుని ఉత్తరువుమేరకు కాంగ్రెసుసంస్థనుండి తాత్కాలికంగా తొలగింపబడిన నలుగురు కాంగ్రెసువాదుల పేర్లు యివి: బుద్దా జగన్నాథం, ఎంది కృష్ణమూర్తి (శ్రీకాకుళం), గాదిరాజు విజయరామరాజు (అమలాపురం, తూర్పు గోదావరిజిల్లా) వి. గాంధి (నూజివీడు, కృష్ణ జిల్లా).

కాశ్మీర్ ఉద్యోగులతరపున మీనన్

[illegible] మార్చి 17:— కాశ్మీర్ ప్రభుత్వం బర్తరఫ్ చేసిన 97 మంది ఉద్యోగుల తరపున కాశ్మీర్ హైకోర్టులో ఉచితంగా వాదించడానికి మాజీ భారత రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ అంగీకరించారు. మార్చి 23 వ తేదీనాటి విచారణలో ఆయన పాల్గొంటారు.

మార్చి 20 వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా హర్తాళ్

జాతీయ సత్యాగ్రహసమితి కన్వీనర్ ప్రకటన

హైదరాబాదు, మార్చి 17:— మార్చి 20వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా నిరసన దినాన్ని జరపడానికి జాతీయ సత్యాగ్రహ సమితి నిశ్చయించింది.

సమితి కన్వీనరు శ్రీ ఎ. లక్ష్మీనారాయణ నేడు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ యిలా అన్నారు. ''ప్రభుత్వ పన్నుల విధానానికీ, ధరలను అదుపులో పెట్టలేకపోవడానికి నిరసనగా దుకాణాలను మూసివేయడానికి దాదాపు అన్ని వర్తక సంఘాలు సమ్మతించడంవల్ల యీ హర్తాళ్ చాలా అపూర్వంగా, అమోఘంగా జరుగగలదు.''

సచివాలయ ఉద్యోగులు, ఎన్. జి. ఓ. లు, ఉపాధ్యాయులు, యింకా వివిధ ఉద్యోగ సంఘాలు ఆరోజునే నిరసనదినం జరపడానికి నిశ్చయించాయి. జాతీయ సత్యాగ్రహ సమితివారు నాటి సాయంత్రం నగరంలో పెద్ద ఊరేగింపు జరపగలరు. నగర జనసంఘ అధ్యక్షుడు, నగర కిరాణా వర్తకులసంఘ అధ్యక్షుడు అయిన శ్రీ చగన్‌లాల్ విజయవర్గీ చిల్లర దుకాణదారులంతా తమ దుకాణాలను పూర్తిగా మూసివేసి హర్తాళ్‌ను జయప్రదం చేయవలసిందని ఒక విజ్ఞప్తి చేశారు.

పి.వి.జి. రాజు ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

వారు నామినేట్ చేయబడతారని మంత్రి చెప్పారు.

నాలుగు అకాడమీల నిబంధనావళులలో ఏమైనా లోట్లు వుంటే సభ్యులతో చర్చించి వాటిని సవరించగలనని విద్యామంత్రి సుముఖతను వెల్లడించారు. అకాడమీలు జయప్రదంగా నిర్వహించబడటం వాటిని నిర్వహించే వ్యక్తులపై ఆధారపడి వుంటుందని, తనకు తెలిసినంతవరకూ వారు ఆయా రంగాలలో చాలా సమర్థులని శ్రీ రాజు తెలియజేశారు. రవీంద్రభారతిలో ఇటీవల నిర్వహించిన నృత్యోత్సవాలను ఆయన ప్రశంసించారు. అలాంటివి దేశంలో నిర్వహించడం ఇదే మొదటిసారి అని ఆయన అన్నారు.

సాంకేతిక విద్యారంగంలో ప్రైవేటు సంస్థలు పాల్గొనడాన్ని ప్రస్తావించి కడపలో పశ్చిమ జర్మనీ సహాయంతో కాలేజీ స్థాపించి పెంపొందించాలని ఆంథోని విషన్ చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు. ఎక్కువగా ప్రైవేటుసంస్థలు సాంకేతిక విద్యాభివృద్ధి కృషిలో పాల్గొనాలనే సూచనను ఆయన బలపరిచారు. ప్రత్యేకమైన సంస్థలకు ఎంతో అవకాశం కలదని ఆయన అన్నారు. రాష్ట్రంలోని సంస్థలకు సహాయంచేస్తున్న విదేశీ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం సదుపాయాన్ని ఏర్పాటు చేసేందుకు తోడ్పడుతున్న 'కేర్' సంస్థకు కృషిని ఆయన ప్రశంసించారు. ఈ పథకంలో లోపాలను గురించి కొందరు సభ్యులు చేసిన విమర్శలను ప్రస్తావించి కొన్ని సాధక బాధకాలు వుంటాయనీ పథకం యావత్తూ విమర్శించడానికి వీలులేదనీ అన్నారు.

ఉరుదూభాషకు ప్రోత్సాహం

ఉరుదూ భాషాబోధనకు తగినంత ప్రాధాన్యత ఇవ్వలేదని వచ్చిన అభిప్రాయాలను ప్రస్తావించి హైదరాబాద్ జిల్లాపరిషత్తు తనతో సంప్రదించి అదనపు ఉరుదూ సెక్షన్లు ఎలిమెంటరీ పాఠశాలలో ప్రారంభించడానికి ఏ విధమైన నిర్బంధాలు విధించరాదని ఉత్తర్వులు జారీచేసిన విషయాన్ని ఆయన వివరించారు. ఈ చర్య పూర్తిగా మైనారిటీల హక్కులకు [illegible] చెప్పారు.

ఇతర ప్రాంతాలలో పరిస్థితినిబట్టి పరిషత్తులు, సమితులు ఉరుదూ సెక్షన్ల ఏర్పాటు చేసేందుకు షరాలు, డిపాజిట్లు అడగవచ్చుననీ ఐతే ఇది శాశ్వతంగా వుండేది కాదనీ ఆర్థిక పరిస్థితి చక్కబడగానే ఆ పద్ధతి సవరిస్తుందనీ ఆయన చెప్పారు.

విశ్వవిద్యాలయాలపై విమర్శ

విశ్వవిద్యాలయ విద్యను గురించి ప్రస్తావిస్తూ ఇటీవల దీనిని గురించి పత్రికలలో, శాసనసభలో తీవ్రమైన విమర్శ జరుగుతున్నదని, విశ్వవిద్యాలయాలు విద్యార్థుల, విద్యార్థుల తల్లిదండ్రుల, సాంస్కృతికపరుల, శాసనసభ్యుల మన్ననలను చూరగొనలేకపోతున్నవని విమర్శింపబడుతున్నవని విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు అన్నారు. ప్రభుత్వం పరిస్థితిని జాగరూకతతో పరిశీలిస్తున్నదని, కాని తొందరపడి ఏటి చర్య గైకొనరాదని, అయితే తాను కావలసిన దానికంటె ఎక్కువ వోర్మి వహించడం పొరపాటుకు దారితీసినదేమో అని ఆయన అన్నారు.

జాతికి నాయకత్వంవహించగల విశ్వవిద్యాలయాలు, కాలస్వభావాన్ని అర్థంచేసుకొని ప్రజాభిరుచులకు అనుగుణంగా వ్యవహరించగలవనే ఆశాభావం తనకు కలదని, ప్రజల భావనలరీతి ఏవిధంగా వున్నదో శాసనసభలు, విశ్వవిద్యాలయాలు అర్థం చేసుకొనడంలో విఫలమైనట్లయితే, కాలానుగుణమైన మార్పులకు స్వాగతమివ్వకపోయినట్లయితే, ప్రజాస్వామికసంస్థలన్నింటికీ నష్టం వాటిల్లగలదని, విమర్శను సహించి, దానిని స్వీకరించడం ప్రజాస్వామిక సంప్రదాయమని, మహామేధావులతో, గొప్ప విద్యావేత్తలతో కూడుకొనివున్న విశ్వవిద్యాలయాలకు ప్రజాస్వామికసంస్థల విమర్శలను నిరాకరించడానికి హక్కులేదని ఆయన వక్కాణించారు.

రాష్ట్రంలో విశ్వవిద్యాలయాలన్నీ ఇప్పుడు డోకలేని స్థాయిలో వున్నవని, తెలంగాణాలో ఇదివరకు కొంత ఉద్రిక్తత ఉండేదని, కాని ఇప్పుడు ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకునంతోషకరమైన సుహృద్భావపూర్వకమైన సంబంధాలున్నవని ఆయన అన్నారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయపరిస్థితులను గురించి స్పష్టంగా చెప్పడం తనకు న్యాయం కాదని, 'చట్టాలను మార్చాలని' దర్యాప్తు జరగాలని, శాసనసభలో, శాసనసభ బయట అభ్యర్థింపబడుతున్నదని ఆయన పేర్కొన్నారు. వైస్‌ఛాన్సలర్లు తాము ప్రజల సేవకులమని జ్ఞాపకముంచుకోవలసి, చట్టాలవల్ల స్వతంత్ర ప్రతిపత్తి కలిగినప్పటికీ, వైస్ ఛాన్సలర్లు, శాసనసభలకంటె తామధికులమని భావించరాదని, గత యుగపు సంప్రదాయానికి చెందినప్పటికీ, ప్రస్తుత యుగలక్షణాన్ని వారు ఆకళించుకోవాలని, విమర్శలను ఎదుర్కొనడానికిసిద్ధంగావుండాలని, శాసనసభల, శాసనమండలుల వ్యవహారాలు కొనసాగుతున్న రీతికి అనుగుణంగా సెనేటు వ్యవహారాలను నడిపించాలని ఆయన అన్నారు.

త్వరలో నే కమిటీ

త్వరలో జరుగనున్న వైస్‌ఛాన్సలర్ల సమావేశంలో తాని విషయాలన్నింటిని చర్చించగలననీ, విశ్వవిద్యాలయాల వ్యవహారాల తీరును ఒక్కొక్కదానిగా ఒకపూట చర్చించక, కూలంకషంగా మూడు నాలుగురోజులు తీసుకొనవలసినదిగా వారికి తాను సలహా యివ్వగలనని, కాలస్వభావాన్ని అర్థంచేసుకొనగలిగినట్లయితే, యిది సులభంగా సాధింపబడగలదని, అప్పుడు విమర్శకులను సంతృప్తిపరచవచ్చునని ఆయన అన్నారు.

వివిధవిశ్వవిద్యాలయాలన్నింటిని పరిశీలించడానికి శాసనసభ్యులు, వైస్‌ఛాన్సలర్లతో ఒక కమిటీ త్వరలోనే నియమింపబడగలదని, ఆకమిటీ పరిశీలించవలసిన అంశాలపై పరిమితులు విధింపబడవని, పరీక్షలలో అనుసరింపబడుతున్న పద్ధతులను సైతం ఆకమిటీ పరిశీలించగలదని ఆయన తెలియజేశారు.

నాల్గవ ప్రణాళికలో కావలసిన పథకాలను తయారుచేయడానికి, ఒక కమిటీ నియమింపబడినదని, అది పనిచేస్తున్నదని, ప్లానింగ్ కమిషన్ ఆదేశానుసారం రానున్న మూడు నాలుగు ప్రణాళికా కాలాలలో విద్యావిధానాన్ని రూపొందించడానికొక పథకాన్ని ప్రభుత్వం తయారుచేయనున్నదని ఆయన ఎరుకపరిచారు.

బోధనాభాషగా తెలుగు

విశ్వవిద్యాలయస్థాయిలో తెలుగును బోధనాభాషగా ప్రవేశపెట్టడం మొదలు సంస్కరణ అని, ఇది వాయిదా వేయబడదని, విద్యార్థులు కొన్ని పరీక్షా పత్రాలకు తెలుగున సమాధానం వ్రాయడానికి ముగ్గురు వైస్‌ఛాన్సలర్లు అంగీకరించారని, అయితే ఇట్టి విద్యార్థులు ముందు తమ విద్యాజీవితంలో కొన్ని యిబ్బందుల నెదుర్కొనవలసివస్తుందని వారు తెలియజేశారని, కాని, పరీక్షలకు హాజరయే అభ్యర్థులు, వారి తల్లిదండ్రులు ఇష్టపడినట్లయితే, ఉద్యోగ పరిధులకు అంగీకరించినట్లయితే, ఆవిద్యార్థులు కొన్ని పరీక్షా పత్రాలకు సమాధానాలు తెలుగులోనే వ్రాయవచ్చునని ఆయన వివరించారు.

మూడవ ప్రణాళికా కాలంలో పాఠ్య గ్రంథాలను తెలుగున అనువదింపచేయడానికి, రాష్ట్ర ప్రభుత్వం రు. 50 లక్షలు కేటాయించినదని ఆయన తెలియజేశారు. విజయవాడలో శరీర వ్యాయామ కళాశాలను పునరుద్ధరించవలెననే ప్రతిపాదన కలదని, కళాశాలను అభివృద్ధి పరచడానికి వ్యక్తులు ముందుకు వచ్చినట్లయితే, దాని పునరుద్ధరణకు తాను సుముఖుడనై అని, త్వరలోనే కళాశాలకు ప్రిన్సిపాల్ నియమింపబడగలడని ఆయన ఎరుకపరిచారు.

రాష్ట్రంలో మహిళలకొక విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పాలని కొందరు కావించిన సూచనను గురించి ప్రస్తావిస్తూ ఇది హర్షించదగిన అభిప్రాయమే అయినప్పటికీ, తృతీయప్రణాళికాకాలంలో కొత్తగా పెక్కు విశ్వవిద్యాలయాలను నిర్మించడానికి ధనం లేదని, అదీకాక మహిళలకు ప్రత్యేకంగా విశ్వవిద్యాలయం స్థాపించ ఫలిసేంతటి విద్యార్థినులు లేరని, వారి సంఖ్య, వారి కళాశాలలు పెరిగినప్పుడు, వారికి ప్రత్యేకవిశ్వవిద్యాలయం ఏర్పాటును గురించి ఆలోచింపబడగలదని ఆయన తెలుపరిచారు.

ఉపాధ్యాయుల జీతాలను గురించి ప్రస్తావిస్తూ డి. పి. ఐ. కి కొందరు ఉపాధ్యాయులు సరాసరి విజ్ఞప్తిపత్రాన్ని అందచేసినట్లయితే, ఉపాధ్యాయులకు ఒకటో తేదీన అందడానికి ఏర్పాట్లు చేయబడగలవని ఆయన అన్నారు. కోతతీర్మానాలను తిరస్కరించిన పిమ్మట విద్యాశాఖ పద్దులను శాసనసభ ఆమోదించింది.

విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు, డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు ప్రసంగాన్ని ప్రస్తావిస్తూ ప్రైవేటు యాజమాన్యంక్రింద నున్న ఎస్.ఆర్.ఆర్., సి. వి. ఆర్. ప్రభుత్వ కళాశాలలను ప్రభుత్వంవారు తీసుకున్నారని, ధనాభావంవల్ల పెద్ద అభివృద్ధి పనులు లేవీ జరుగలేదని, అంగీకరించారు. నిజానికి ఎన్ని కళాశాలలకు అభివృద్ధి కార్యక్రమాలెన్నో అమలుజరుగవలసివున్నవి. చతుర్థ ప్రణాళికా కాలంలో ప్రభుత్వం యీ వివిధ కళాశాలల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టగలదనే ఆశాభావాన్ని శ్రీ రాజు వ్యక్తీకరించారు.

వరంగల్ ట్రెయినింగు కళాశాల

వరంగల్లులోని ట్రెయినింగు కళాశాలలో తెలంగాణా విద్యార్థులకు మాత్రమే స్థానం కలిగించాలని ఒక పద్ధతి ఏర్పాటైవుండనీ, కళాశాలలో సీట్లు ఖాళీగావుంటే తెలంగాణా ప్రాంతీయసంఘంవారి అనుమతిపొంది మాత్రమే యితరజిల్లాలవారికి సీట్లు యివ్వవచ్చుననీ విద్యామంత్రి వివరించారు.

అమలాపురం కళాశాల

అమలాపురం కళాశాల సైన్సు బ్లాకుకు సొమ్ము మంజూరువిషయాన్ని ప్రస్తావిస్తూ విద్యామంత్రి యిలా అన్నారు:

''భవన నిర్మాణంకోసం మేనేజిమెంటువారు 2 లక్షల రూపాయలు ఖర్చుపెట్టారనీ, మరొక 25,000 రూపాయలు తక్కువ కావడంవల్ల సైన్సుబ్లాకు నిర్మాణం పూర్తికాలేదని సభ్యుడు అన్నాడు. అదేకనుక నిజమైతే యిందులో ఏదోవమైన లోపం ఎక్కడో ఉండివుండాలి. ఇట్టి పెద్దపనులకు యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్‌వారిచ్చే విరాళాలకు ఆ కళాశాల అర్హత సంపాదించుకొని యుండాలి.

ఇందువిషయమై వివరంగా సమాచారాన్ని సేకరించగలను. ఇంతకు పూర్వమే సొమ్ము మంజూరై ఉంటే అది వారికి తప్పక అందచేయబడగలదు'' అని విద్యామంత్రి అన్నారు.

కుల, మత విచక్షణ లేని సాంఘిక సంక్షేమ విధానం

ప్రభుత్వం అమలు పరుస్తుందని అసెంబ్లీలో మంత్రి శ్రీ అప్పారావు ప్రకటన

హైదరాబాద్, మార్చి 18:—

సాంఘిక సంక్షేమశాఖ తయారుచేసిన ఇతర వెనుకబడిన తరగతుల జాబితాను 1964 ఏప్రిల్ ఒకటవ తేదీనుంచీ రద్దు చేయవలసినదిగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

ఇకముందు కులమతాలతో సంబంధంలేకుండా ఆ సౌకర్యాలు—లాభాలు సాలీనా ఆదాయం పదిహేనువందల రూపాయలకు తగ్గి ఉండే కుటుంబాలకు కలుగజేయబడతాయి.

షెడ్యూలు జాతుల, కులాల, తదితర వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం రు. 4,19,50,800 ల మేరకు పద్దులను సాంఘిక సంక్షేమశాఖ మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు నేడు అసెంబ్లీలో ప్రవేశపెడుతూ పై సంగతి పేర్కొన్న విషయాన్ని ప్రకటించారు.

1964—65 నుంచి వెనుకబడిన తరగతులకు విద్యార్థి వేతనాలు మంజూరుచేయడంలో కేంద్ర ప్రభుత్వ విధానాన్ని రాష్ట్రప్రభుత్వం అవలంబిస్తుందని, అంటే కులాల ప్రాతిపదికపైగాక ఆర్థిక పరిస్థితిని ఆధారంచేసుకొని విద్యార్థి వేతనాలు మంజూరు చేయబడతాయని మంత్రి వివరించారు.

షెడ్యూలు జాతుల, కులాల, తదితర వెనుకబడిన తరగతుల సాంఘిక, ఆర్థిక పరిస్థితులు అభివృద్ధికావలసిన అవసరంకలదని మంత్రి పేర్కొన్నారు. అయితే సోషలిస్టు నవ సమాజాన్ని స్థాపించి ఆదాయాలలో వ్యత్యాసాలను క్రమంగా తొలగించడానికి, పరిశ్రమలలో, వ్యవసాయ రంగంలో అధికోత్పత్తిని సాధించడానికి అవిరళ కృషి చేస్తున్నామని మంత్రి వివరించారు.

''ఏదో ఒక కులంలో జన్మించినందున ఎదురయే ప్రత్యేక అవరోధాలను కొంతకాలంలో తొలగించడానికి ప్రభుత్వం గట్టిగా ప్రయత్నిస్తుంది. ప్రభుత్వ విధానమే ఇది. సమానావకాశాలు, సమాజంలో సమగౌరవం అందరికీ కలుగజేయాలి. ఈ పరిస్థితి ఊహించినంత మాత్రంతోను, పథకాలు తయారు చేసినంత మాత్రంతోను నెలకొల్పబడదు. తరతరాల నుంచీ వస్తున్న ఈ వ్యత్యాసాలను తొలగించడానికి ప్రభుత్వం భగీరథ ప్రయత్నం చేయవలసి ఉంది.

హరిజన, గిరిజన సంక్షేమం

హరిజనులు, గిరిజనులు, సాంఘికంగా వెనుకబడిన అతిరథులపట్ల రాజ్యాంగంలో ఆదేశసూత్రాల రీత్యా ప్రత్యేక శ్రద్ధ వహించవలసి ఉన్నది. ఈ మహదాశయ సాధనకు బడ్జెట్‌లో తగిన మొత్తం కేటాయింపబడినది.

1957—58 లో సాంఘిక సంక్షేమానికి బడ్జెట్‌లో కేటాయించిన మొత్తం రు. 1,78,48,800 లు. ఇప్పుడు బడ్జెట్‌లో కేటాయించినమొత్తం రు.4,19,50,800లు. ఈ కేటాయింపును ఇంకా హెచ్చించడం వాంఛనీయమే. అంతేకాదు, సాధ్యంకూడాను. అయితే అత్యవసర పరిస్థితిలో అది సాధ్యపడడంలేదు.

ఆంధ్రప్రదేశ్ / ఆంధ్ర ప్రాంతంలో షెడ్యూలు ప్రాంతాలు శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, జిల్లాలలోను, తెలంగాణా ప్రాంతంలో ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం మహబూబ్‌నగర్ జిల్లాలలోను ఉన్నాయి. 1961 జనాభా లెక్కలప్రకారం షెడ్యూలు జాతుల జనాభా 13,24,368. షెడ్యూలు జాతులు నివసించే ప్రాంతం, 11,342 చదరపు మైళ్ళు.

కుటీర పరిశ్రమలు

కుటీరపరిశ్రమలకు, కాలనీలు ఏర్పాటుచేయడానికి, గృహాలు నిర్మించుకునేందుకు స్థలాలకు, ఉపాధి కల్పించే కేంద్రాలకు ఉద్దేశించిన కేటాయింపులలో కోత ప్రవేశపెట్టబడినది. వ్యవసాయ ప్రదర్శన విభాగాల పథకాలు, స్వచ్ఛంద సంస్థలకు సహాయం, గృహనిర్మాణానికి స్థలాలు మొదలగు పథకాలు ఆపివేయబడ్డాయి. వీటిని పంచాయతీ సమితులు చేపట్టలేదు. ఏజెన్సీ ప్రాంతాలలో బ్లాకులను నెలకొల్పలేదు. అందుచేత వీటిని ఆపివేయవలసివచ్చింది.

హెచ్చు కేటాయింపులు

కమ్యూనిటీహాల్స్, కాఫీతోటలు, గిరిజనుల సహకార ఆర్థిక, అభివృద్ధి కార్పొరేషన్, గిరిజనుల సాంస్కృతిక పరిశోధన, శిక్షణ సంస్థ మొదలగువాటికి కేటాయింపులు హెచ్చింపబడ్డాయి.

అనాథ మహిళా సంక్షేమానికి రు. 1,26000 లు, సాంఘిక సంక్షేమ సలహాబోర్డుకు రు. 31,700 లు, మహిళా సంక్షేమ శాఖలకు, ఏజెన్సీ ప్రాంతాలలో పునశ్చరణ తరగతులకు రు. 1,28,900 లు, రోగులకు సాంఘిక సహాయానికి రు. 5000 లు, స్త్రీసంక్షేమకేంద్రలకు రు. 3,71,200 లు, మహిళా జిల్లాశరణాలయాలకు రు. 52,100 లు కేటాయింపబడ్డాయి. 1964—65లో ఏడుబాలవిహారాలు ప్రారంభించబడతాయి.

తృతీయ ప్రణాళికలో వీటితోకలిసి బాలవిహారాలసంఖ్య ఇరవైఎనిమిది అవుతుంది'' అని మంత్రి తెలియజేశారు.

తృతీయ ప్రణాళికా కాలంలోనే షెడ్యూలు ప్రాంతాలలో బొంబాయి పద్ధతిలో అటవీ సహకార సంఘాలను ఏర్పాటుచేయాలని ప్రభుత్వం సంకల్పించినదనీ, దీనికిగాను కేంద్ర ప్రభుత్వం రు. 18.18 లక్షలు కేటాయించినదనీ, ఒక ప్రత్యేక ఆఫీసరు నియమింపబడ్డాడనీ, ఈ ఆఫీసరు అందజేసిన సవివర ప్రతిపాదనలు, ప్రభుత్వపరిశీలనలో ఉన్నాయని మంత్రిపేర్కొన్నారు.

మామూలు బడ్జెట్‌లో 1964—65 కి రు. 45.397 లక్షలు కేటాయించబడ్డాయనీ, షెడ్యూలుకులాలకు, తదితర వెనుకబడిన కులాలకు ప్రతిసంవత్సరం రు. 28 లక్షల కేటాయింపుగాక, పోస్ట్—మెట్రిక్ విద్యార్థివేతనాలకు రు.65.51 లక్షలు తృతీయప్రణాళికలో కేటాయింపబడినవని మంత్రి పేర్కొన్నారు.

చర్చ వివరాలు

షెడ్యూలు జాతుల, కులాల, తదితర వెనుకబడిన తరగతుల సంక్షేమంకోసం కేటాయించబడిన సొమ్ము రూ. 4,19,50,800 నిర్దిష్ట లక్ష్యసాధనకు చాల తక్కువ అని ప్రభుత్వ, ప్రభుత్వేతర సభ్యులు పలువురు రాష్ట్ర శాసనసభలో నేడు విమర్శించారు.

హరిజనవాడల సొమ్ము

శ్రీ జి. రామారావు (సి. డి. ఎల్. ఎస్.) చర్చను ప్రారంభిస్తూ యిలా అన్నారు. ''హరిజనులకూ, గిరిజనులకూ యిళ్ళు నిర్మించడానికి ప్రభుత్వం కేటాయించిన సొమ్ములో అత్యధిక భాగం కంట్రాక్టరులు మింగివేస్తారు. ఆ ప్రాంతంలో యెక్కడన్నా అంటువ్యాధి పొడసూపిందంటే మొట్టమొదటగా బలిఅయ్యేది యీ హరిజన గిరిజనవాడలే. స్వాతంత్ర్యం వచ్చినయిన్నేళ్ల తరువాతకూడ షెడ్యూలు జాతుల, కులాల, తెగలవారి స్థితిగతులు యథాపూర్వంగానేవున్నాయి. మనదేశంలోనే హరిజనులను విడిగా ఉంచడం యిప్పటికీ బాహాటంగా జరుగుతున్నప్పుడు ఇతర దేశాలవారు జాతివిచక్షణవిధానం అవలంబిస్తున్నారని మనం ఆడిపోసుకోవడంలో న్యాయంలేదు. పెద్దపెద్ద భూస్వాములు యీ విప్పుజాతుల వారి శ్రమను దోచుకుంటున్నారు.

హరిజన, గిరిజనులు చాలమంది వ్యవసాయ కూలీలు. వ్యవసాయ ఋణవిమోచన చట్టం వారికి వర్తించదు. కనుక అందువల్ల వారికి ఒరిగే దేమీ లేదు. ఇందుకల్లా ఒకటే మార్గం ఉంది. వీరికి భూములను మంజూరుచేసినప్పుడు మాత్రమే యీసమస్య పరిష్కారం కాగలదు.

వీరికి మార్చి నెలాఖరుకు ఉపకారవేతనాలను యిస్తున్నారు. ఇందువల్లవారికేమీ ప్రయోజనం ఉండదు.

కోటిరూపాయలు కేటాయించాలి

కాంగ్రెసు సభ్యుడు శ్రీ పోతుల గున్నయ్య మాట్లాడుతూ యిలా అన్నారు: ''హరిజన గిరిజన సంక్షేమంకోసం ప్రభుత్వం చేసే సహాయం మేదైనా జిల్లాస్థాయిలో జరగాలి. సంక్షేమ ప్రణాళికా కార్యక్రమ నిర్వాహణను పంచాయతీ సమితులకు అప్పగించరాదు. నేను ఇటీవల మద్రాసు హరిజన నాయకులను కలుసుకున్నాను. మద్రాసులోను, మన రాష్ట్రంలోను హరిజనుల కోసం జరిగే కృషిలోని తారతమ్యాలను చూసి ఆశ్చర్య పోయాను. ప్రభుత్వం హరిజనులను ప్రతిపక్షాలపాలు చేయరాదు. బడ్జెట్టులో వారికోసం ఒక కోటి రూపాయలు కేటాయించాలి. పాఠశాలలకు సొమ్ము మంజూరుచేయడంలో సైతం పక్షపాతం కనపిస్తున్నది. అది తప్పు. గ్రాంటులను అన్ని పాఠశాలలకు సమానంగాపంచాలి. హరిజనులకు 'సబ్సిడీ వసతిగృహం' నిర్మించే విషయంలో తగినంత శ్రద్ధ చూపడంలేదు. కొన్నియేళ్లుగా మన రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ సమితులు నెలకొల్పబడలేదు.''

హరిజనుల సాలుసరి ఆదాయం

శ్రీ డి. సీతారామయ్య (సి. డి. ఎల్. ఎస్.) చర్చలో పాల్గొంటూ యిలా అన్నారు. ''హరిజన గిరిజనుల సాలుసరి ఆదాయం 80 రూపాయలని లెక్కకట్టారు. సేద్యం చేసుకుందామంటే వారికి భూములు లేవు. అప్పుకావాలంటే రూపాయికి పావలావడ్డీ యిస్తేనేగాని వారికి డబ్బు పుట్టదు. రాయలసీమ, తెలంగాణాలలో వివరించిన గిరిజనుల దుస్థితి చాలా దారుణంగా, హృదయవిదారకంగా వుంది.

అస్పృశ్యతా నివారణ

కాంగ్రెసు సభ్యుడు శ్రీ కె. శాంతయ్య చట్టాలవల్ల అస్పృశ్యతను నివారించలేమన్నారు. అన్ని కులాలవారు, తెగలవారు ఏకపంక్తి భోజనానికి వీలుగా, 'కాస్మాపొలిటన్ హాస్టళ్లు, లను స్థాపించినప్పుడుమాత్రమే మనం యీ దురాచారాన్ని రూపుమాపగలము. విద్యార్థిపరీక్ష రుసుమును కూడ అందులోనుండే చెల్లించడానికి వీలుగా ఉపకారవేతనాలను నిర్ణయించాలని సభ్యుడు సూచించారు.

శ్రీ ఎం. వీరరాఘవయ్య యిలా అన్నారు: ''గిరిజనులు తమ పంటను స్వేచ్ఛగా అమ్ముకోవడాన్ని అటకాయించడానికి పోకిరీలు, దుండగీండ్రు నియోగించబడుతున్నారు. బజారులో అమ్ముకుంటే వచ్చే ధరకన్న యెక్కువ ధరకు గిరిజనుల ఉత్పత్తినంతా కొనడానికి గిరిజన సంక్షేమ కార్పొరేషన్ నిర్ణయించింది. కలెక్టర్లు, సాంఘిక సంక్షేమ అధికారులు, పంచాయతీ సమితులు కాక వెనుకబడిన జాతుల, కులాల సంక్షేమాన్ని ప్రధానంగా దృష్టిలో వుంచుకుని, వారి యోగక్షేమాలను విచారిస్తూ ఉండాలి. తూర్పుగోదావరి జిల్లాలో 48 తావులను ఏజెన్సీ ప్రాంతాలుగా ప్రకటించలేదు.''

న్యూయార్కు ప్రతి

న్యూయార్కు, మార్చి 17:—

నిన్నటి క్లోజింగ్	33.50
నేటి ఓపెనింగ్	33.60

[6 వ కాలం తరువాయి]

బ్రిటన్లో లిఖితమైన రాజ్యాంగం లేదు. కాని ఆ దేశప్రజలు అత్యున్నత స్థాయిలో ప్రజాస్వామ్యసూత్రాలను అనుసరిస్తున్నారు. మనదేశంలోకూడా ప్రజాస్వామ్య [illegible] అవసరం అన్నారు ఆర్థిక మంత్రి.

అసెంబ్లీ గ్యాలరీ

''అంతేలే పేదల గుండెలు—అశ్రువులే నిండిన కుండలు'' అన్నారు శ్రీ శ్రీ.

ఈ పాట విన్నప్పుడల్లా మనదేశంలోని జనులు, గిరిజనులు మనోవీధిలో మెదులుతారు. ఇవాళ శాసనసభలో శ్రీ పోతుల గున్నయ్యగారి ప్రసంగం విన్నప్పుడుకూడా పైపాట జ్ఞాపకం వచ్చింది.

సంఘం అట్టడుగున, చివరి మెట్టులలో ఉన్నారు హరిజనులు, ఎక్కడో దూరంగా—నాగరికలోకంనుండి దూరంగా విసిరికొట్టినట్లుగా ఉన్నారు గిరిజనులు. ఇవాళ శాసనసభలో శ్రీ పోతుల గున్నయ్యగారు మాట్లాడుతూ ఈ అభాగ్యుల జీవన విషాదవీణను వినిపించారు. శతాబ్దాలుగా సంఘపరిత్యక్తులుగా వున్న వీరి భావిభాగ్యోదయంకోసం ప్రభుత్వం వారు ఇతోధిక కృషి చేయడం ఎంతైనా అవసరమని ఆయన ఉద్వేగపూరితంగా విజ్ఞప్తిచేశారు.

పోతుల గున్నయ్యగారు విలక్షణ వ్యక్తి. ఆయన వేషకట్టును, తీరును అల్లంతదూరం నుంచి చూచినప్పుడు, ఆ కోటు, పై ఉత్తరీయం గాంధి టోపీతో వస్తున్న వ్యక్తి స్వర్గీయ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారేమోనని భ్రాంతి కలుగుతుంది.

అసలు శ్రీ గున్నయ్యగారు శాసనసభ సమక్షంలో ప్రసంగించే తీరు వేరు. ఆయన మాట్లాడే తీరు వింటూవుంటే మనరాష్ట్రంలోని గ్రామీణ ప్రజ అంతా అక్కడికి కదిలివచ్చి మాట్లాడుతూ వున్నదా ఏమిటి?' అని అనిపిస్తుంది.

మారుమూలగ్రామంలో, గ్రామీణ ప్రజలలో వుండే అమాయకత్వం, సూటిగా వున్నది ఉన్నట్టు ఆడిగే నిష్కపటత్వం గున్నయ్యగారి ప్రసంగంలో కనిపిస్తుంది.

శ్రీ గున్నయ్యగారు ఇవాళ సాంఘిక సంక్షేమ శాఖ పద్దులపై చర్చలో మాట్లాడారు. ఆయన హరిజనుల, గిరిజనుల దీనాతిదీన స్థితిని గురించి వివరిస్తూ వేదాంతంవంటి ఒక ముక్క అన్నారు. 'ఏడుకోట్లమంది ప్రజల మంచి చెడులు చూడటానికి పదహారు మంది మంత్రులు వున్నారు. వీరు విశాఖపట్నం, మద్రాసుల మధ్య విమానయానాలు చేయడం తప్ప మధ్యలో వున్న ప్రజల మంచిచెడులు పట్టించుకుంటూ వున్నట్టు లేదు' అన్నారు శ్రీ గున్నయ్య. ఒకమాటు శ్రీ గున్నయ్యగారు అనంతపురంవద్ద ఒక హరిజనకాలనీ సందర్శించారట. అక్కడ ఇల్లు లేదు. హరిజనుడు లేడు, సెంకు లేదు, అన్నారు—గున్నయ్యగారు మన రాష్ట్రంలోని హరిజనకాలనీల పరిస్థితిని వివరిస్తూ.

అంతకుముందు విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజుగారు విద్యాశాఖ పద్దులపై చర్చకు సమాధానం చెప్పారు. శ్రీ పి. వి. జి. రాజు చక్కని ఇంగ్లీషులో మాట్లాడతారు. ప్రాచ్య, పాశ్చాత్య సంస్కృతుల సమన్వయం, సమ్మేళనం ఆయన ప్రసంగ ధోరణిలో కానవస్తాయి. ఎంతటి క్లిష్టవిషయమైనా ఎంతో శాస్త్రబద్ధంగా వివరించి చెబుతారు ఆయన. ప్రతిపక్షాలవారు ఎంతటి నిశితవిమర్శల బాణ పరంపరలు విసిరినప్పటికీ తొణకకుండా బెణకకుండా శ్రీ రాజుగారు ధీమాగా జవాబిస్తారు. ముఖ్యంగా ఆయనలో కనుపించే మరో విశేషం, రాగద్వేషాలకు అతీతంగా వుండి ఒక సమస్యను అవగతం చేసుకోగలగడం. ఇవాళ విద్యామంత్రిగారు చెప్పిన సమాధానంలో ముఖ్యంగా ఈ విశేషమే కనుపించింది.

(మిగతా 5 వ కాలంలో)

తూర్పుపాకిస్తాన్ ర్థులకు పునరావాస సౌకర్యాలు

పార్లమెంటు కాంగ్రెసుపార్టీ సమావేశంలో ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 18:—

తూర్పు పాకిస్తాన్‌లోని ముస్లిమేతరులు అందరూ మన దేశానికి వలసవస్తే, అది మనకు క్లిష్టసమస్యగా పరిణమించగలదనీ, అక్కడ 90 లక్షలమంది హిందువులు ఉన్నారనీ ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నిన్న ఇక్కడ జరిగిన కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ సమావేశంలో అన్నారు.

తూర్పుపాకిస్తాన్‌లోని హిందువులు అంతా మనదేశంలోకి రావడాన్ని తాను ప్రోత్సహించననీ కూడా ఆయన ఈ సమావేశంలో స్పష్టంగా ప్రకటించారు.

వలసవచ్చేవారిసంఖ్య పెరిగిపోతున్న కారణంగా అనుమతిపత్రాలు అందరికీ సరఫరా అయేటట్లు చూసేందుకు ఢాకాలోని భారత రాయబారి కార్యాలయ సిబ్బందిని ఎక్కువ చేసినట్లు ఆయన చెప్పారు.

తూర్పుపాకిస్తాన్‌నుంచి వలసవచ్చేవారికందరికీ రక్షణకలిగించవలసిన ధర్మం ఇండియాకు కలదనీ, తూర్పుపాకిస్తాన్ నుంచి ఎంతమంది అల్పసంఖ్యాకులను వెడలగొట్టేదీ మనకు తెలియదనీ కాని అక్కడనుంచి వచ్చినవారిరందరికీ పునరావాస సౌకర్యాలు కలుగచేయవలసిన అవసరం మనకు వున్నదని శ్రీ నెహ్రూ ఉద్ఘాటించారు.

ఈ సమావేశం రెండుగంటలసేపు జరిగింది. ఎక్కువకాలం శరణార్థుల సమస్యపైనే చర్చ కొనసాగింది.

పాకిస్తాన్‌లో భారత హైకమిషనర్‌గావున్న శ్రీ జి. పార్థసారథీ నేడు ఇక్కడకు రాగలరనీ ఆయనతో చర్చించినపిదట ముందు తీసుకోవలసిన చర్యలపై నిర్ణయం తీసుకోబడుతుందనీ శ్రీ నెహ్రూ చెప్పారు.

ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి శ్రీ విజయానంద పట్నాయక్‌తో తాను శరణార్థుల పునరావాస సమస్యను గురించి చర్చించాననీ ఒరిస్సాలో వ్యవసాయానికి పనికివచ్చే భూమి తగినంతగా లేనందువల్ల వారికి పరిశ్రమలలోకూడా పునరావాస సౌకర్యాలు ఏర్పాటుచేయవలసిగునని ఆయన సూచించారనీ శ్రీ నెహ్రూ తెలియజేశారు.

తూర్పుపాకిస్తాన్ ప్రజలు ప్రజాస్వామిక ప్రభుత్వం నెలకొల్పబడాలని కోరుతున్నమాట వాస్తవమేనా అని శ్రీ మహావీర్‌త్యాగి ప్రశ్నించారు.

తూర్పుపాకిస్తాన్ రాష్ట్రం సమస్యగా పరిణమించిందనీ, పాకిస్తాన్ అధికారులు దానినిగురించి చాలా వ్యాకులపడుతున్నారనీ అందుచేత వారు ముస్లిమేతరులు అక్కడనుంచి వెళ్లిపోవడాన్ని ప్రోత్సహిస్తున్నారనీ శ్రీ నెహ్రూ చెప్పినట్లు తెలుస్తున్నది.

కేంద్రప్రభుత్వంలో పునరావాస సౌకర్యాల శాఖను నిర్వహిస్తున్న శ్రీ మెహర్‌చంద్ ఖన్నా ప్రసంగిస్తూ, తూర్పు పాకిస్తాన్‌నుంచి ఈసారి లక్షన్నరమంది ప్రజలు వలసవచ్చారనీ, ఇలా వలసరావడం దేశవిభజన జరిగినతర్వాత నాల్గవసారి అనీ అన్నారు. ఇంకా రోజురోజుకూ ఈ సంఖ్య పెరుగుతున్నదని ఆయన అన్నారు.

శరణార్థుల పునరావాస సమస్య జాతీయ సమస్యగా వుందనీ దానిని పరిష్కరించడంలో వివిధ రాష్ట్రప్రభుత్వాలు, ముఖ్యమంత్రులు సహకరిస్తున్నారని శ్రీ ఖన్నా అన్నారు.

మధ్యప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలు 25 వేల కుటుంబాలకు రక్షణ ఇవ్వడానికి అంగీకరించాయనీ, ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లు కూడా కొన్ని కుటుంబాలకు సౌకర్యాలు కలిగించగలమని వాగ్దానం చేశాయనీ ఆయన అన్నారు.

దండకారణ్యంలో పర్యటించిన శ్రీ పి. ఆర్. [illegible], గారోకొండ ప్రాంతంలో పర్యటించిన శ్రీమతి రేణుకాదేవి కూడా ప్రసంగించరు.

ఈసందర్భంలోనే రిటైరు అవుతున్న రాజ్యసభ సభ్యులను గురించి శ్రీ నెహ్రూ ప్రస్తావించటం.

రిటైరు అవుతున్న సభ్యులతరఫున శ్రీ ఎస్. డి. పాటిల్, పార్టీనాయకునికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ రేడియోతో అవ్యయానందం అనుభవించండి



మోడల్ హెచ్ ఆర్ 777ఎ/సి

★ ఆధునికమైన ప్లైవుడ్ పెట్టె —అత్యుత్తమంగా మెరుగుతో దిద్దబడింది —

★ విస్పష్టమైన శబ్దగ్రహణం. రు. 375/—

ఎక్సైజు డ్యూటీ రు. 40/—

స్థానిక పన్నులు అదనం.



తయారు చేసేవారు:

హార్వే రేడియో కార్పొరేషన్

21/44, శక్తినగర్, ఢిల్లీ—6

వాళ్లకేమి కావాలో తెలిసిన జనులు వాళ్ళు కొనేముందు ఈ గుర్తు కొరకు చూచుదురు!



బిన్నీ

నయలాన్ జార్జెట్ చీరలు,

టెరిలీన్ షర్టింగులు

బిన్నీ

శిల్క్ మిల్స్ కంపెనీ

ప్రైవేట్ లిమిటెడ్

12 దాదర్ రోడ్, బొంబాయి-14

వచ్చే రాజ్యసభ సమావేశం

ఏప్రిలు 21వ తేదీనుండి ప్రారంభం

న్యూఢిల్లీ, మార్చి 18:— రాజ్యసభ వచ్చే సమావేశం ఏప్రిలు 21 వ తేదీన ప్రారంభం కాగలదని తెలవబడుతున్నది. రాజ్యసభలోని 75 స్థానాలకు జరుగనున్న ద్వైవార్షిక ఎన్నికలు ఏప్రిల్ 2 వ తేదీనాటికి పూర్తికాగలవు.

లోకసభనుండి వచ్చే ఆర్థికబిల్లులు వగైరాలను చర్చించడానికి రాజ్యసభ బహుశః మే 8 వ తేదీవరకు సమావేశం కాగలదు.

కొవ్వూరు - భద్రాచలం ఎక్స్‌ప్రెస్ బస్సు

భద్రాచలం, మార్చి 17:— యాత్రికుల సౌకర్యార్థం రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ భద్రాచలం నుంచి కొవ్వూరుకు ఎక్స్‌ప్రెస్ బస్సును 12 వ తేదీనుంచి నడుపుతున్నది. ఈ బస్సు అశ్వారావుపేట, జంగారెడ్డిగూడెం, తల్లాడ, కొత్తగూడెంల మీదుగా వెడుతుంది. కొవ్వూరులో ఉదయం 7—15 గంటలక్కు బయలుదేరి భద్రాచలం 2—45 గంటలకు చేరుతుంది. భద్రాచలం నుంచి ఉదయం 9—30 గంటలకు ఒక బస్సు బయలుదేరి సాయంత్రం 5 గంటలకు కొవ్వూరు చేరుతుంది. టికెట్టు ఖరీదు 7 రూ. 60 నయాపైసలు.

లిబియాలో బ్రిటిష్, అమెరికన్ స్థావరాలు

బెంఘాజీ, లిబియా, మార్చి 17:— లిబియాలోని అమెరికా, బ్రిటన్ల స్థావరాలకు సంబంధించిన ఒడంబడికలను రద్దుచెయ్యడానికి లిబియన్ పార్లమెంటు నేడు ఏకగ్రీవంగా ఆమోదించి, రెండు రాజ్యాలతోను వాయిదాలాలు జరపడానికి ప్రభుత్వానికి నెలరోజులు గడువిచ్చింది.

హైదరాబాద్, మార్చి 17:— ఆంధ్రప్రదేశ్‌లోని కళాకారుల చిత్రాల తృతీయ ప్రదర్శనకు ఈనెల 20 వ తేదీన ఆంధ్ర సారస్వత పరిషత్తు హాలులో, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు.

తెలంగాణా ప్రాంతంలో విద్యాభివృద్ధికి ప్రాధాన్యం

అసెంబ్లీలో డాక్టర్ రాంగోపాల్ రెడ్డి సూచన

హైదరాబాద్, మార్చి 18 :— ఉన్నత పాఠశాలలలో విద్యాపద్ధతిని మార్చవలెనని శ్రీ కె. రాజమల్లు (కాంగ్రెసు) రాష్ట్ర అసెంబ్లీలో విద్యాశాఖ పద్దులపై విన్న సాయంకాలం తిరిగి ప్రారంభమైన చర్చలో పాల్గొంటూ సూచించారు. చాలా గ్రామాలలో అసలు పాఠశాలలే లేవని పేర్కొన్నారు.

డాక్టర్ ఎం. రాంగోపాల్‌రెడ్డి (ఎన్. డి.): తెలంగాణాలో చదువుకున్నవారు పదమూడు శాతానికి మించి లేరు. హరిజన పిల్లలలో నాలుగు అయిదు శాతం మాత్రమే విద్య నభ్యసిస్తున్నారు. ఐ. ఏ. ఎస్. పరీక్షలలో రాష్ట్రానికి 3.6 శాతానికి మించి విజయం చేకూరడంలేదు. ప్రాథమిక దశనుంచి విద్యపట్ల శ్రద్ధవహించాలి. ప్రాథమిక పాఠశాలలలో ఉపాధ్యాయినులను విరివిగా నియమిస్తే పరిస్థితి అభివృద్ధి కాగలదు.

శ్రీ టి. వి. రాఘవులు (కాంగ్రెసు) : విశ్వవిద్యాలయాల నిర్వహణలో ప్రభుత్వానికి జోక్యం ఉండాలి.

శ్రీ కె. సూర్యనారాయణ (ఎన్. డి.) మాట్లాడడానికి నిలబడగా స్పీకరు ఇలా చెప్పారు: మాట్లాడిన సభ్యులు సభనుంచి వెళ్ళిపో కూడదు. మాట్లాడిన పిమ్మట ప్రతి సభ్యుడు వెళ్ళిపోతే ఇక సభలో మాట్లాడవలసినవారే మిగిలిపోతారు. సభలో కోరం ఉండదు.

శ్రీ సూర్యనారాయణ (ఎన్.డి.): వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు ఇకముందు కూడా ఉండాలి. "బంట్రోతులను గుమాస్తాలను" తయారు చేయడానికి మాత్రం ప్రస్తుత విద్యా విధానం తోడ్పడుతున్నది.

శ్రీ కాకాని వెంకటరత్నం (కాంగ్రెసు) : ప్రాథమిక, సెకండరీ విద్యనుగురించి విద్యా మంత్రి అంతగా చెప్పలేదు. తృతీయ ప్రణాళికా కాలంకూడా అంతం కానున్నది. కాని విద్యారంగంలో సాధించిన అభివృద్ధి సంతృప్తికరంగా లేదు.

కృష్ణాజిల్లాలో వాలుగుచోట్ల పాఠశాలలు ఏర్పాటు చేస్తామని స్థానిక బోర్డులు మాట ఇచ్చాయి. అయితే గ్రామస్తులు కుర్చీలు, బల్లలు మొదలగు సామగ్రిని సరఫరా చేస్తే పాఠశాలలు నెలకొల్పుతామని వాగ్దానంచేశాయి. గన్నవరం తాలూకాలో ఒక గ్రామం పాఠశాల కావాలని కోరింది. సిబ్బంది జీతం, ఫర్నిచర్ ఖర్చు యిస్తే పాఠశాల నెలకొల్పబడుతుందని గ్రామస్తులకు తెలియజేయబడినది.

వీటన్నిటికి ప్రజలు డబ్బు ఇచ్చుకుంటే ఇక జిల్లాపరిషత్ లేక ప్రభుత్వం ఏమి చేస్తుంది?

ప్రతి సంవత్సరం గ్రంథాలయాలకు గ్రాంటు ఇవ్వాలి. తెలివితేటలనుబట్టి ఇచ్చే విద్యార్థి వేతనాల సంఖ్యను హెచ్చించాలి. సాంకేతిక విద్యకుకూడా కేటాయింపును హెచ్చించాలి.

శ్రీ ఎం. లక్ష్మణస్వామి (సి. డి. ఎల్. ఎఫ్.) కంకిపాడు నియోజకవర్గానికి ఒక కళాశాలను నెలకొల్పాలి. అక్కడ చాలాపాఠశాల లున్నాయి. రెండువేల జనాభా ఉన్న ప్రతి గ్రామంలో ఒక మాధ్యమిక పాఠశాలను నెలకొల్పాలి.

శ్రీ రామచంద్రరావు కళ్యాణ్ (కాంగ్రెసు): చాలా పాఠశాలలలో సైన్సు, లెక్కలు బోధించే ఉపాధ్యాయులు లేరు. సహవిద్యాసంస్థలలో విద్య నభ్యసించే బాలికలకు కూడా ఉచితంగా విద్యగరపుతారా?

ఉరుదుభాషపట్ల శ్రద్ధవహించడంలేదు

శ్రీ యస్. ఒవైసి (మజ్లిస్): మిషన్ పాఠశాలలలో ప్రవేశానికి విరాళాలు వసూలు చేస్తున్నారు. విరాళం ఇచ్చినా సీటు లభిస్తుందనే నమ్మకం లేదు. మెట్రిక్యులేషన్ పరీక్షకు చాలామంది బాలికలు హైదరాబాద్ నుంచి ఆలీఘర్‌కు వెడుతున్నారు. ఇక్కడ ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని విశ్వవిద్యాలయం సూచించింది. అయితే అభ్యర్థులకు ప్రభుత్వం వారివన్ని సౌకర్యాలను కలుగజేయడంలేదు. హైదరాబాద్ నగరంలో మరికొన్ని పాఠశాలలు అవసరం. కార్పొరేషన్ గ్రంథాలయ పెన్ను వసూలు చేస్తున్నది. గ్రంథాలయాలను నడుపుతున్నది. స్థానిక లైబ్రరీ అథారిటీని కార్పొరేషన్ ఆధ్వర్యంలోకి తీసుకోవాలి.

శ్రీ బి. హెచ్. నాగభూషణరావు (యు. డి. ఎఫ్.) : బహుళార్థ ఉన్నత పాఠశాలలలో కోర్సు పి. యు. సి. కోర్సుకంటె కష్టంగా ఉంది. దాని పాఠ్య ప్రణాళికను మార్చాలి. విజయవాడ, వరంగల్ పట్టణాలలో ఎం. ఏ., ఎం. ఎస్ సి., పరీక్షల కేంద్రాలను ఏర్పాటు చేయాలి.

శ్రీ పోతుల గున్నయ్య (కాంగ్రెసు)? నా నియోజకవర్గంలో పాఠశాలలలో ఉపాధ్యాయులు క్లాసులలో వార్తాపత్రికలు చదువుకుంటూ ఉంటారు. పిల్లలు ఆడుకుంటూ కాలం గడుపుతారు. ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. కాని ఇంతవరకు ఏట్టి చర్య తీసుకోలేదు.

శ్రీ జె. మల్లారెడ్డి (యు. డి. ఎఫ్.): తక్కువవ్యవధి బి. ఇడి. సర్టిఫికేటు కోర్సులు బోధనా ప్రమాణాలకు భంగకరంగా ఉన్నాయి. ప్రాథమిక దశనుంచి విద్యను సాంకేతిక ప్రాతిపదికపై నిర్వహించాలి.

శ్రీ కె. అప్పారావు (కాంగ్రెసు) చర్చలో పాల్గొంటూ విద్యా విస్తరణపట్ల ప్రత్యేకించి మాధ్యమిక, ఉన్నత పాఠశాలల సందర్భంగా, విద్యామంత్రి తీసుకుంటున్న శ్రద్ధను ప్రశంసించారు.

శ్రీ టి. కె. ఆర్. శర్మ (ఎన్. డి.) మాట్లాడుతూ అత్యవసర పరిస్థితి పేరిట విద్యాశాఖ కేటాయింపులను తగ్గించినందుకు విచారం వెలిబుచ్చారు.

ప్రతిపక్షనాయకుడు శ్రీ పి.సుందరయ్య:— ప్రజలకు నిజంగా విద్య అబ్బడానికి ఏడవ తరగతివరకు నిర్బంధ విద్యను అమలుపరచాలి. బాలికా విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలి. చదువుకునే బాలుర సంఖ్యతో పోల్చిచూస్తే బాలికల సంఖ్య చాలా తక్కువ. విద్యకు ప్రాధాన్యం ఇవ్వవలసి ఉండగా ఈ శాఖ కేటాయింపులో కోత కోయడం అన్యాయం. క్షంతవ్యంకాదు. విద్యాభివృద్ధి లేనిదే అభివృద్ధి పథకాలు ఫలప్రదం కానేరవు.

మూడవ తరగతినుంచి ఆంగ్లం, అయిదు, లేక ఆరవ తరగతినుంచి హిందీ ప్రవేశపెట్టడం వృథా. గుజరాత్ రాష్ట్రంలో ఇటీ

సెప్రస్‌కు కెనడా సైనికుల రాక

సమితి శాంతిసైన్యం తొలిజట్టుగా

నికోసియా, మార్చి 17:— సైప్రస్‌కు మిత్రరాజ్య సమితి శాంతి సైన్యంలోని తొలి జట్టుతో రెండు రాయల్ కెనడియన్ విమానాలు సైనికులతో నిన్న రాత్రి యిక్కడ దిగినవి.

ఇప్పుడు సైప్రస్‌లో ఒక కెనడియన్ సైనిక నివహం వున్నది. 22 వ కెనడియన్ పటాలానికి చెందిన ఈ నివహం యిక్కడ దిగగానే గ్రీక్ సైప్రియట్ ఉద్యోగులు, దౌత్య మంత్రులు, సమితి ఉద్యోగులు కలుసుకొన్నారు. సెలవులో వున్న సమితి సేనాని మేజర్ జనరల్ ప్రేమ్‌సింగ్ జ్ఞాని తరవున మేజర్ జనరల్ కార్లోస్ పావియా ఫాసెవ్ (బ్రెజిల్) కలుసుకొన్నారు.

ఈ విమానాలు స్టోర్సును, సామగ్రిని కూడా కొనివచ్చినవి.

భద్రతాసంఘానికి సైప్రస్ ఆక్షేపణ

మిత్రరాజ్యసమితి, న్యూయార్క్, మార్చి 17:— అవసరమైతే సైప్రస్‌లో సేనలనుదింపే అధికారాన్ని ప్రభుత్వానికివ్వడానికి టర్కిష్ పార్లమెంటు చేసిన నిర్ణయంపట్ల సైప్రస్ నిన్న భద్రతాసంఘానికి ఆక్షేపణ తెలిపింది.

తటస్థ రాజ్యాల ద్వితీయ సమావేశం

కొలంబోలో 23వ తేదీని సన్నాహక సమావేశం

(మన విలేఖరి)

మద్రాసు, మార్చి 17:— కొలంబోలో మార్చి 23 వ తేదీని రెండవ తటస్థరాజ్యాల సమావేశానికి సంబంధించిన సన్నాహకసమావేశం రాయబారుల స్థాయిని జరగగలదనీ, సింహళ ప్రధాని శ్రీమతి బండారనాయకే ఈ సమావేశాన్ని ప్రారంభిస్తారనీ తెలుస్తున్నది.

ఈ సన్నాహక సమావేశాన్ని గురించి ప్రధాని శ్రీ నెహ్రూతో సంప్రదింపులు జరిపే నిమిత్తం సింహళంలోని ఇండియా హైకమిషనర్ శ్రీ బి. కె. కపూర్ నేడు ఢిల్లీకి వెళ్లారు.

ఈ సమావేశంలో పాల్గొనే భారత ప్రతినిధులతో తాను శనివారంనాటికి తిరిగి రాగలనని ఆయన అన్నారు.

పాకిస్తానీయులచే నలుగురు భారతీయుల వధ

జమ్మూ శాసనసభలో చర్చ

జమ్మూ, మార్చి 17:— జమ్మూ జిల్లా ఆర్‌నూర్ తహసీల్‌లో భాల్వాల్ గ్రామంలో పాకిస్తానీయులు దాడిచేసి నలుగురు భారతీయులను చంపి, ఒక స్త్రీ, ఒక శిశువుతో సహా మరొక నలుగురిని గాయపరచిన సంఘటన నేడు జమ్మూ—కాశ్మీర్ శాసనసభలో చర్చకు వచ్చింది.

ఈ సంఘటనలో పాకిస్తానీయులు చాలా పశువులను వధించి, కొన్నిటని పాకిస్తాన్‌కు తోలుకు వెళ్ళారు.

జనసంఘ నాయకుడు శ్రీ ప్రేమ్‌నాథ్ డోగ్రా దీనిపై వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

స్పీకరు శ్రీ జి. యం. మీర్ రాజ్‌పురి దీని నంగీకరించలేదు. కాని ఇది ఎంతో ఆందోళన కలిగించే దారుణసంఘటన కనుక ప్రధానమంత్రి శ్రీ జి. యం. సాదిక్ రేపు ఒక ప్రకటన చేయగలరని సభకు హామీ ఇచ్చారు.

పాకిస్తానీలు జరిపిన దాడులలో మరణించిన వారి మృతకళేబరాలను గతరాత్రి ఇక్కడకు తీసుకువచ్చి తిరిగి భాల్వాల్‌కు తీసుకువెళ్ళి అంత్యక్రియలు జరిపారు.

అంతర్జాతీయ వాణిజ్యంలో అవరోధాలు

తొలగించడానికి ఇండియా కృషి

న్యూఢిల్లీ, మార్చి 17:— అంతర్జాతీయ వాణిజ్యంలో, బడుగు దేశాలను ఎదుర్కొంటున్న అవరోధాలను తొలగించవలసినదిగా, ఈనెల 23 వ తేదీన జెనీవాలో జరుగనున్న సమావేశంలో భారతదేశం గట్టిపట్టుదల చూపగలదని విన్నా ఇచ్చట కేంద్రమంత్రి శ్రీ మనూభాయి షా ప్రకటించారు. సుంకము. కోటా పరిమితులు దిగుమతుల లైసెన్సుల పద్ధతి సరిసమానంగా లేనందున, బడుగుదేశాలకంటె అభివృద్ధి అయిన దేశాలు ఎక్కువ లాభిస్తున్నవని ఆయన అన్నారు.

ఆప్షనల్ సబ్జెక్టుగా ఆంగ్ల భాషను ప్రవేశపెట్టారు.

ప్రతి ఉద్యోగిని, గుమాస్తా మొదలుపై ఉద్యోగివరకూ హిందీ అభ్యసించాలని నిర్బంధించడం సహేతుకంగాలేదు. ఈ సందర్భంగా తిరుగుబాటు వచ్చినా నాకు ఆశ్చర్యం కలుగదు.

బాలికలకు ఎస్. ఎస్. ఎల్. సి. వరకు విద్యార్థి వేతనాలు ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయించింది. స్పెషల్ ఫీజులు చెల్లించకుండా ఉండే సదుపాయాన్ని ప్రభుత్వం ఎందుచేత కల్పించకూడదు?

పరిపాలన తెలుగు భాషలో సాగినప్పుడే విశ్వవిద్యాలయాలలో కొన్ని సబ్జెక్టులలో తెలుగు బోధనా భాషగా ప్రవేశపెడితే సంతృప్తికరం ఫలితాలు కలుగగలవు.

ఆంధ్రయూనివర్శిటీ

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో నాకు అనుభవం కలదు. ఆ చిన్న రాజ్యంలో వైస్—ఛాన్సలర్ ఒక నియంతవలె వ్యవహరిస్తున్నట్లు నాకు కనుపించింది. విశ్వవిద్యాలయాలు నిరంకుశ సంస్థలుగా పరిణమించాయి. అవసరమైతే సెనేట్ నిబంధనావళిని మార్పించవలసినదిగా వైస్—ఛాన్సలర్ సూచించారు.

ఉద్యోగులను నియమించడంలో, ప్రమోషన్లలో, తదితర పరిపాలనా విషయాలలో యోగ్యతలను, నిబంధనలను పాటించడంలేదు. పక్షపాతం, అభిమానం ఇవే నిబంధనావళిగా కనుపిస్తున్నాయి.

మెదక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడుగా శ్రీ జగపతిరావు ఎన్నిక

హైదరాబాదు, మార్చి 17:— మెదక్‌జిల్లా కాంగ్రెసు సంఘ అధ్యక్షుడుగా శ్రీ జగపతిరావు నేడు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

శ్రీ జగపతిరావు పేరును ఎ. లింగయ్య ఎం. ఎల్. ఏ. ప్రతిపాదించగా, జిల్లాపరిషత్తు చైర్మన్ శ్రీ భాగారెడ్డి ఎం. ఎల్. ఏ. గారు బలపరిచారు.

ఇచటి గాంధీభవన్‌లో జరిగిన సభకు జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ విజయరంగరావు అధ్యక్షత వహించారు.

శ్రీ వి. బి. రాజు, శ్రీ జి. చొక్కారెడ్డి, ఏ. పి. సి. సి. కార్యదర్శి, ఏ. పి. సి. సి. ప్రదేశ్ అబ్జర్వర్ శ్రీ సిద్దారెడ్డి ఎం. ఎల్. సి. ప్రభృతులు ప్రత్యేక ఆహ్వానంపై యీ సభకు హాజరైనారు.

శ్రీకాకుళంజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు

ఏకగ్రీవంగా శ్రీ పాపారావు ఎన్నిక

శ్రీకాకుళం, మార్చి 18.— శ్రీకాకుళం జిల్లా జడ్జి ఆదేశానుసారం జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ బైరాగినాయుడు పర్యవేక్షణలో నిన్న యిక్కడ జరిగిన ఎన్నికలలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షపదవికి శ్రీతమ్మినేని పాపారావు ఎన్నికయినారు. ఆయన పేరును శ్రీ రాజగోపాలరావు (ఎం. పి.) ప్రతిపాదించగా, శ్రీ జి. పద్మనాభం బలపరిచారు.

హైదరాబాద్, మార్చి 18:— హైదరాబాద్‌నగర కాంగ్రెసుకమిటీకి కొత్తగా ఎన్నికైన సభ్యుల సమావేశం ఈనెల 20 న గాంధీభవన్‌లో జరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌సర్వీస్ కమిషన్

అడ్వర్‌టైజ్‌మెంటు నెం. (42) 1963-64

ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషనల్ సబార్డినేట్ సర్వీసులో డైరెక్టు రిక్రూటుమెంటు ద్వారా చేయబడు దిగువ ఉద్యోగములకు దరఖాస్తులు 16—4—64 సా. 5 గం. వరకు తీసుకోబడును.

ఉద్యోగం పేరు.	ఉద్యోగముల సంఖ్య. తెలంగాణా	అందరికీ.
1. ఫిజికల్ డైరెక్టర్ గ్రేడు—2.	3	3
2. ఫిజికల్ డైరెక్ట్రెస్ గ్రేడు—2.	3	1
మొత్తం	6	4

నోటు : తెలంగాణా ఏరియా క్రింద తెలిపిన ఖాళీలు, తెలంగాణా ఏరియాలో 15 సం. ల నివాసపు డామిసైల్ అర్హత కలిగివున్న అభ్యర్థులచే భర్తీ చేయబడును.

అర్హతలు:— దిగువఅర్హతలుగాని, వాటికి సమానమైన (ఇండియన్ లేదా విదేశపు) అర్హతలుగాని కలిగివుండవలెను. (1) స్టేటులోని యూనివర్సిటీ డిగ్రీ, (2) గుర్తించబడిన యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషనులో డిప్లమా లేదా హైదరాబాద్ ఫిజికల్ ఎడ్యుకేషన్, గవర్నమెంటు కాలేజిచే ఫిజికల్ ఎడ్యుకేషనులో గ్రాడ్యుయేట్లకు జారీచేయబడిన డిప్లమా లేదా, మద్రాసు, వై. ఎం. సి. ఏ. కాలేజీ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్, సైదాపేట, ఫిజికల్ ఎడ్యుకేషనులో డిప్లమా లేదా మద్రాసు గవర్నమెంటుచే స్త్రీల ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో జారీచేయబడిన డిప్లమా.

నోటు:— పై అర్హతలతోపాటు, టీచింగ్ డిగ్రీ కలిగివున్న వారికి ప్రాధాన్య మివ్వబడును.

వయస్సు:— 1—7—64 నాటికి 18 సం. పైన 35 సం. ల లోపు.

గరిష్ఠ వయఃపరిమితి విషయంలో సౌకర్యమివ్వబడిన వ్యక్తుల తరగతులు కమిషన్ "Instructions, etc., to candidates". లో నిర్దేశింపబడినవి.

రుసుము:— చెల్లించవలసిన రుసుము రు. 10— యుద్ధం సర్వీసు చేసినవారు (ఐ.ఎస్.సి. ఉద్యోగులు సహా) షెడ్యూల్డు కులాలకు, షెడ్యూల్డు తెగలకు, వెనుకబడిన తరగతులకు, ఆంధ్రప్రదేశ్ ఏజన్సీ ఏరియాలో ఆదిమ జాతులకుచెందిన అభ్యర్థులు రుసుము చెల్లించ నవసరము లేదు.

జీతము:—ఈ ఉద్యోగమునకు జీతం స్కేలు రు: 140—5—155—7½—200—10—250.

పూర్తి వివరములు, దరఖాస్తు ఫారము, ఉద్యోగంపేరు తెలుపుతూ, లిఖితపూర్వకమైన రిక్వెజిషన్ మీద, హైదరాబాద్—దక్కన్, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్‌కమిషన్, శక్రటరీనుంచి పొందవచ్చును. రిక్వెజిషనుతో, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, అసిస్టెంట్ శక్రటరీకి చెల్లించబడేట్లు 50 వ. పై. లకు క్రాసుచేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరున్ను, స్వంత అడ్రసు వ్రాసి 20 వ. పై. స్టాంపులు అంటించిన 25 సెం. మీ. × 10 సెం. మీ. పైజ కవరున్ను, జతపరచి పంపవలెను. సక్రమంగాలేని దరఖాస్తులు త్రోసిపుచ్చబడును.

సంగ్రహ ప్రకటనలు

వధువు కావలెను

మలేషియాలో నెలకు రు. 3000 రాబడితో వర్తమెంటు ఉద్యోగము, యితర ఆస్తులు కలిగిన 33 సం. ల యువకుని వివాహమాడుటకు తెలగ లేక కాపు కులమునకు చెంది, అందము, విద్య, సంస్కృతి గల వధువు కావలెను.

వివరములతో బాక్సు నం. 1983, కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ—3 కు వ్రాయుండి

వైద్యము

ఉబ్బసం మందు

రిజిస్టర్డు చిత్రకూట కొండ మూలిక 28—3—64. పూర్ణిమనాడు పాలపాయసం (క్షీరం)తో తీసికొంటే ఉబ్బసం, రొమ్ముపడిశం దగ్గు పూర్తిగా తగ్గిపోవుటు. మొదలైనవి నివారణ. హిందీ లేక ఇంగ్లీషులో వ్రాయండి

Manager, Shri Mahatma Naga Baba, Ayurvedashram P.O., Chitrakot, U.P

ఔషధములు

నారసింహ లేహ్యం

మేహ విక్రాంతులు హరించి, రక్త వీర్యవృద్ధిని చేయును. 20 తు. రు. 3—50 పోస్టేజీ ప్రత్యేకం. పి.శి.వి. అండుకో, పెరిదేపి, నెల్లూరు జిల్లా

ప్రకటనలు

లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

డివిజనల్ ఆఫీసు, మచిలీపట్నం

విజయనగరం వాస్తవ్యులు లేటు శ్రీ పులుకండం అప్పారావు గారి జీవితముపై నొసంగబడిన జీవిత భీమా పట్టా నెం. 76027041 పోయినదని తెలుపబడినందునను, నేటివరకును కోర్టువారివద్ద నుండి నిషేధపు ఉత్తర్వు ఏదీగా క్లెయిముదార్లు పొంది జారీచేయనందునను, ఈ తేదీ లగాయితు 15 రోజులలోపల ఎట్టి చట్టబద్ధమైన ఆక్షేపణ మాకు చేరని యెడల క్లెయిమును పై పట్టా క్రింది నావిసి పేర ... చేయబడును.

పి. యస్. సుందరం.
డివిజనల్ మేనేజర్.

వేలం పత్రం.

... జిల్లా చేబ్రోలు పంచాయతీ ... యీ దిగువ వుదహరించినవి — 1964—65 సం.లో సప్లయి చేయుటకై సీలువేయబడిన టెండర్లు శ్రీ ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారిచే ది. 25—3—1964 వ తేదీ సాయంకాలము 5 గంటలవరకు అందుకొనబడును. డిపాజిట్లు చెల్లించని టెండర్లు అంగీకరించబడవు. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలయందు తెలుసుకునేది.

	డిపాజిటు
శ్రీ సామానులు సప్లయి	రు. 25—
పెలుఆయిల్	రు. 25—
బ్లీచింగ్ పౌడర్	రు. 25—
... సామానులు.	రు. 25—
... బల్బులు 40 వాట్సు ... (బి) పిన్	రు. 25—

ఎ. సుబ్బారావు,
ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

... : 3585 హిందుస్థాన్ చిన్నకారు మాటన్న పాపిశెట్టి ఆదిశేషయ్య ... వారికి యుండు మూలముగా ... పరిపిన ... వది ఏమనగా మీరు మా ... 3585 కారును, మావద్ద ... చేసి పదరు సొమ్ము వాయిదాల ... రిజిస్టర్ నోటీసు ... మాకు గాని దొరకకుండా తిరుగుచు మా హైర్‌పర్చేజి ఎగ్రిమెంటు షరతులు సదరు ఏ. పి. జి. 3585 ను శీలుచేసి ... వద్ద నుంచి ఏవిధమైన సమాధానం ... మున్నా మేము యిచ్చిన రిజిస్టరు ... తీసుకొనవందువున్నా ది — ... 2—64 వ తేదీన బహిరంగ వేలము వేసినాము. వేలము వేసిన తరువాతకూడా ... రు నోటీసు పుచ్చుకొని యుండలేదు. ఈ ... వేలమువడిన వారంరోజులలోపుగా మాకు ... వద్ద గల వేలంపాడిన ఏ. పి. జి. 3585 చిన్న రిజిస్ట్రేషన్ సర్టిఫికేటు మాకు పంపవలెను రికార్డులకు డూప్లికేటు రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్లు తీసికొని వేలంపాడినవారి ... రు చేయుటకి యివ్వగలమని ఇందు ... తెలియపర్చటమైనది.

... ఫైనాన్సు కార్పొరేషన్
పెద్దబజారు,
3—5, గుంటూరు—1.

రేడియో

ట్రాన్సిస్టర్ రు. 68/— లకే

అన్ని ట్రాన్సిస్టర్లు గ్యారంటీగా జపాన్‌లో తయారు చెయ్యబడినవి. మీరు రోడ్డుమీద నడుస్తూ సంగీతం వినండి. పెద్ద రేడియోలాగ పలుకుతుంది. ఉచితమైన క్యాటలాగుకు ఇంగ్లీషులో వ్రాయండి : బాక్సు నం. 303, ఆంధ్రప్రభ, మద్రాసు—2.

టెండరు నోటీసులు

గుంటూరు మునిసిపాలిటీ

గుంటూరు మునిసిపాలిటీకి 1964—65 సం.కు కన్సర్వెన్సీ సామానులు, యుమపసామానులు, వాక్సినేషన్ వస్తువులు, సేత, నూనెలు, కాల్చిన సున్నం, ఆంటి—మలేరియా ఆపరేషన్ సామానులు, లెడ్‌లేని పెట్రోలు, సప్లయి చేయుటకు 28—3—64 సా. 3 గం. వరకు సీల్డు టెండర్లు కోరబడుతున్నవి. చేరిన టెండర్లు ఆదేరోజు సా. 4 గం.కు హాజరైన టెండరుదారుల సమక్షమున తెరవబడును. మిగతా వివరములు, మునిసిపల్ హెల్తాఫీసరు నుంచి పొందవచ్చును. టెండరు డాక్యుమెంట్లు ఒక్కొక్కదానికి రు. 1— చెల్లించి 24—3—64 వరకు ఆఫీసురోజులలో ప. 3 గం. వరకు మునిసిపల్ ఆఫీసునుంచి పొందవచ్చును.

(సం) కె. సత్యనారాయణ,
కమీషనరు జెలిగేటు.

చోడవరము పంచాయతీ

ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయునది యేమనగా చోడవరము పంచాయితీకి యీదిగువ పనులు చేయించుటకు సీలువేసిన టెండర్లు కార్య నిర్వాహకాధికారికి తే 25—3—64 సాయంత్రము 4—0 గంటలలోగా దాఖలు చేయువలెను. 100 కి రు 5—00 చొ: ఇనీషియల్ డిపాజిట్టు చెల్లించి రశీదుతో సహా దాఖలు చేయువలెను. డిపాజిట్టులేని టెండరు ఆమోదించబడదు.

1. పెంటవీధిరామకోవెలవద్దనుండి చినబజారు బంకను వరకు తారురోడ్డు వేయుటకు
   ఎస్టిమేటు మొత్తం రు. 4,500—
   చెల్లింపవలసిన డిపాజిట్టు రు. 225—00
2. అనకాపల్లి మాడుగుల రోడ్డునుండి మున్సిప బట్టీవరకు మట్టిరోడ్డు వేయుటకు.
   ఎస్టిమేటు మొత్తము రు: 1,000—
   చెల్లించవలసిన డిపాజిట్టు రు. 50—00
3. కూచివారి వంతు రోడ్డుకు సిమెంటు కాలువ కట్టించుటకు, గోడలు రిపేరు.
   ఎస్టిమేటు మొత్తము రు: 2,950—
   చెల్లించవలసిన డిపాజిట్టు రు: 145—00

షరా:— వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును. టెండర్లు ఆదేరోజున హాజరైనకంట్రాక్టర్లసమక్షమున సా. 4.30 గంటలకు విప్పబడును.

[సం] యస్. వి. రమణయ్య,
కార్యనిర్వాహకాధికారి.

బేతపూడి గ్రామ పంచాయతీ

గుంటూరు జిల్లా రేపల్లె తాలూకా బేతపూడి గ్రామ పంచాయతీ యేరియాలో యీ దిగువ కల్వర్టులు, రిడింగురూములు మొదలగు కట్టుబడి పనులు చేయుటకుపంచాయతీ ఆఫీసులో 24—3—64 తేదీ సాయంత్రం 4 గంటలకు సీల్డు టెండర్లు తీసుకొనబడును. అదేరోజు సాయంత్రం 5 గంటలకు టెండరుదార్ల సమక్షములో యీ దిగువ పంతకము చేసినవారిచే గాని లేక వారి అధికారము పొందిన వారిచేగాని తెరువబడును.

ధరావత్తు 100 కి రూ. 5—00 చొప్పున చెల్లించవలెను. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును. ప్రతి పనికి విడివిడిగా టెండర్లు వేయవలయును. టెండరు ఫారములు ఫారము 1 కి 2—00 లకు సప్లయి చేయబడును.

1. పుయ్యూరువారిపాలెం రోడ్డుకు రివిట్మెంటు వేయుట.
   ఎస్టిమేటు మొత్తం రూ. 600—
   ధరావత్తు రూ. 30—00.
2. బేతపూడి చావడిమీద కల్వర్టు కట్టుటకు.
   ఎస్టిమేటు మొత్తం రూ. 2400—
   ధరావత్తు రూ. 120—00.
3. హరిజన వాడలో రీడింగురూము కట్టుటకు.
   ఎస్టిమేటు మొత్తం రూ. 2900—
   ధరావత్తు రూ. 145—00.
4. వాడకాలువకు వంతెన కట్టుటకు.
   ఎస్టిమేటు మొత్తం రూ. 4,500
   ధరావత్తు రూ. 225—00.
5. హరిజన వాడలోని రేడియో రూముకు వరండా కట్టుటకు.
   ఎస్టిమేటు మొత్తం రూ. 600—
   ధరావత్తు రూ. 30—00.
6. సీలికాలువకు తూముల వంతెన కట్టుటకు.
   ఎస్టిమేటు మొత్తం రూ. 325—
   ధరావత్తు రూ. 17—00.

పరుమూరి వెంకటేశ్వరరావు
ప్రెసిడెంటు.

అప్పులు

మేము తాకట్టు లేకుండ తేలికైన నెలసరి వాయిదాలలో తీర్చునట్లు డబ్బు ఏర్పాటు చేసెదము. వివరములకు ఇంగ్లీషులో వ్రాయండి.

CITIZEN TRADERS (A.P.)
Bombay-54.

వేలం నోటీసులు

పోరుమామిళ్ళ పంచాయతీ

పోరుమామిళ్ళ పంచాయతీతాలూకు ఆబోతు కోడె అమ్మకం తేదీ 25—3—64 సా. 3 గం. నుండి పంచాయతీఆఫీసువద్ద సదరు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుచే బహిరంగవేలం వేయబడును. సవాలుదార్లు రు. 50—లు ధరావత్తు చెల్లించి సవాల్ చేయువలెను. మిగత వివరములు ఆఫీసులో తెలుసుకోవచ్చును.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.
13—3—64.

ఇందుమూలముగ తెలియపరచున దేమనగా కందుకూరు స్టేటుబ్యాంక్ ఆఫ్ ఇండియాలో కుదువ పెట్టిన దిగువ బంగారువగ బహిరంగవేలములో 28—3—64 సుమారు సా. 4 గం. కు బ్యాంకు ఆవరణలో అమ్మబడును. గెలుపొందిన పాటదారు వేలం ముగిసిన తరువాత పాట పూర్తి సొమ్ము డిపాజిట్టు చేసి, నగను తీసుకుపోవలెను.

బంగారు నగ వివరములు :—

సుమారు 51 గ్రాముల తూకము గల ఒక మెడ గొలుసు.

(సం) కే. వి. ఎస్. మూర్తి.
ఏజంటు,
స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, కందుకూరు.

విశాఖపట్నం తాలూకా డిటో జిల్లా శ్రీ సింహాచలం దేవస్థానం తాలూకు సుమారు (1) 30 యకరముల మామిడితోటలో (సింహాచలం స్టేషన్‌దరి) మామిడి, జీడిన్ని, (2) గోశాలతోట, (3) రామన్నచెర్వు తోట, (4) దిబ్బతోట, (5) వెంకటరమణమూర్తివారి కోవెలతోట, (6) పుద్యానవనం, (7) బుచ్చిరాజుపాలెం తోట, (8) పుల్లేటిధార తోటలో వున్న మామిడి, జీడి, పనస వగైరా ఫలం సన 1373 పసలీలో శీను కొనుటకు తే. 29—3—64 దీని మధ్యాహ్నం 4 గంటలకు దేవస్థానం ఆఫీసువద్ద బహిరంగ వేలం వేయించబడును. కావలసినవారు వేలం నోటీసులో పుదహరించిన ప్రథమ డిపాజిట్టు చెల్లించి వేలంలో పాల్గొనవచ్చును. వివరములు సింహాచలం దేవస్థానం ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

డి. ఎల్. ఎన్. రాజు,
కార్యనిర్వాహకులు,
సింహాచలం దేవస్థానం.

వేలం ప్రకటన

పశ్చిమగోదావరిజిల్లా అడిషనల్ జిల్లా కోర్టులో

E.A. 289/63 in E.P. 16/63 in O.S. 59/62 E.S.C.

వాది: శ్రీ పెన్మెత్స వెంకట రాఘవరాజా.
ప్రతివాదులు: శ్రీ మద్దుల చెంచువాసుపూర్ణ గోపాలరత్నం వగయిరా.

ఈ దిగువ ఉదహరించిన ఆస్తిని పూళ్ళ గ్రామములో వేలము అయ్యే ఆస్తివద్ద ది. — 6—4—1964 సం. రం. తేదీ పగలు 10 గంటలు లగాయతు సాయంత్రం 5 గంటలవరకు నాచే వేలము వేయుడవుగును. కావలసినవారు పాట పాడుకొనవచ్చును. వివరములు నాతో సంప్రదించి తెలుసుకొనవచ్చును.

వేలం అయ్యే ఆస్తి వివరం :

పశ్చిమ గోదావరిజిల్లా ఏలూరుతాలూకా భీమడోలు సబ్ రిజిస్ట్రారులో చేరిన పూళ్ళగ్రామములో ప్రతివాదుల హక్కు భుక్తములుగల జిరాయితీ మెరక ఆర్. ఎస్. నం. 99/3 యు. 2—27టున్నూ, ఆర్. ఎస్. నం. 98/3 పూరా యు 2—64 సెం. న్నూ. సదరు భూమిలోనున్న శ్రీ లక్ష్మీవెంకటసత్యనారాయణ రైస్‌అండ్‌ఆయిల్ మిల్లున్నూ, బాయిలరు, రన్నను స్టీము యింజను, యక్సుపెల్లర్లు రెండున్నూ పచ్చిబియ్యం, వుప్పుడుబియ్యం ఆడే మెషినరీ వగైరాలున్ను, షెడ్డులు, యితర కట్టడములు గల మిల్లు వగైరాలుకు హద్దులు:—

తూర్పు: కొత్తపల్లి సాహెరావుగారి భూమి.
పడమర: మద్దుల సానకాలరావుగారి భూమి.
దక్షిణం: జి. ఎన్. టి. రోడ్డు.
ఉత్తరం: రైల్వే లైను.

వాదిగారి కిమ్మతు. రు. 30,000—
అభినావాగారి కిమ్మతు. రు. 60,000—
శ్రీ కోర్టువారికిమ్మతు రు. 1,36,500—

పి. శామ్యూల్
కోర్టువారివలన నెయమింపబడిన రిశీవరు.
ఏలూరు, 14—3—1964.

పుస్తకములు

సుప్రసిద్ధమైన పరిశ్రమదారులు 300 జపానీస్ హోం ఇండస్ట్రీస్ బుక్కు చదవండి రు 10— కే. మనూభాయ్ అండ్ కో, ఆనంద్ (ఎస్. జి).

టెండరు నోటీసులు

సాలూరు మ్యునిసిపాలిటీ

1964—65 సం. నకు సాలూరు మ్యునిసిపాలిటీకి కావలసిన స్టేషనరీ, లైటింగు సామగ్రి, ప్రింటింగు, బైండింగు, ప్రజారోగ్యశాఖకు కావలసిన వస్తువులు, ట్రాక్టరుకు కావలసిన ఆయిల్స్, వాటరు వర్క్సుకు కావలసిన సామాన్లు మ్యునిసిపలు చెత్త, రోత బండ్లకు డ్రైవర్లు ఎద్దులు సప్లయిచేయుటకు, వాహనములు, బండ్లు నంబరుప్లేట్లు, సరఫరా చేయుటకు సీలువేసిన టెండర్లు కమీషనరు వారిచే తే. 25—3—64 దిసాయంత్రం 4—00 గం. ల వరకు సాలూరు మ్యునిసిపల్ ఆఫీసులో తీసుకొనబడును. టెండర్లు అదినమే సాయంకాలం 4—30 గం. లకు తెరువబడును. నోటిఫికేషన్ యొక్క షరతులు కావలసినసామగ్రి ధరావత్తు వివరములు మొదలగునవి ఆఫీసు పని చేయుకాలములో కనుగొనవచ్చును.

(సం) కె. వి. సుబ్రహ్మణ్యేశ్వరరావు
కమిషనరు,
సాలూరు మ్యునిసిపాలిటీ.

పలాస పంచాయతీ

శ్రీకాకుళం జిల్లా, పలాస పంచాయితీకిచెందిన ఈ దిగువ వుదహరించిన పక్కాడ్రయినులు పనులు చేయుటకు సీల్డు టెండర్లు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుచే తే. 25—3—64 ది. మధ్యాహ్నం 4 గం. వరకు తీసుకొనబడును. సదరు టెండర్లు అదేరోజున 5 గం. కు. తెరువబడును ఎస్టిమేటు విలువలో 5 శాతం డిపాజిటుచెల్లించి రశీదు టెండరుతో జతపరుచవలెను.

1. పెద్దవీధిలో
   ఎస్టిమేటు విలువ. రు. 400—
2. గుల్లవీధిలో,
   ఎస్టిమేటు విలువ రు 1,950—
3. ఉలాసపేటలో.
   ఎస్టిమేటు విలువ. రు 1,400—
4. గౌతమి వర్కింగ్‌హౌస్ రోడ్డులో.
   ఎస్టిమేటు విలువ. రు 1,420—
5. కాపు వీధిలో.
   ఎస్టిమేటు విలువ రు. 2,200—
6. పురుషోత్తపురంలో.
   ఎస్టిమేటు విలువ రు. 2,000—
7. అన్నపూర్ణ ఆశ్రమం వీధిలో.
   ఎస్టిమేటు విలువ. రు 1,900—

యస్. చంద్రశేఖరరావు
16—3—64ది. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ప్రకటన

మా క్లయింట్లు (1) బెన్నూరి కామోజినాగోజిరావుగారు (2) బెన్నూరి శివరవుగారలు యిచ్చిన instruction ప్రకారము తెలియజేయున దేమనగా,

మా క్లయింట్ల తండ్రిగారైన లేటు బెన్నూరి వెంకట్రామారావుపంతులుగారు ది. 15.8.43 దీన వ్రాయించిన రిజిష్టరు విల్లు ప్రకారము మా క్లయింట్ల సోదరుడైన బెన్నూరి వెంకట నరసింహారావు ప్రవర్తన సరిగాలేని కారణముచేత సదరు నరసింహారావు కివ్వబడిన ఆస్తులు ఆయన స్వాధీనపుచేయుటకు వీలులేదని, మా క్లయింట్ల తల్లిగారైన బెన్నూరి వెంకటరమణమ్మ గారిని ఎగ్జిక్యూటరుగా Appoint చేసి యున్నాము. సదరు రమణమ్మగారు ది. 23—12—58 కాలము చేసియున్నారు. ఆమె అనంతరము మా క్లయింట్ల సోదరుడు నరసింహారావు ఎస్టేటుకు మా క్లయింట్ల తండ్రిగారి విల్లు ప్రకారము మా క్లయింట్లు Executors గా వ్యవహరించుచున్నారు. మా క్లయింట్ల సోదరుడు నరసింహారావుకు మా క్లయింట్లతండ్రిగారు విల్లులో ఏర్పరచిన ఆస్తులను అన్యాక్రాంతము చేయుటకు గాని, యితరత్రా పరాధీనము చేయుటకుగాని ఎట్టి హక్కులు లేవు. ఇట్లుండగా సదరు మా క్లయింటు సోదరుడు బెన్నూరి వెంకట నరసింహారావు ఆస్తియందు తన కెట్టి హక్కులు లేకపోయినప్పటికీ మోసపు మాటలు చెప్పి ఆస్తిని అమ్మజూపుతున్నట్లు తెలియవచ్చినది. ఆస్తి అన్యాక్రాంతము లేమియున్ను చెల్లనేరవు. సదరు నరసింహారావు దుర్వ్యసనములకు లోనై తిరుగుచున్నాడు. అతను లోకులవద్ద ఎట్టి బాకీలు చేసినను ఆ బాకీలు నరసింహారావు ఎస్టేటును బెండు చేయనేరవని యిందుమూలముగా Executors అయిన మా క్లయింట్లు తెలియజేయుచున్నారు.

కాదంబి వెంకటపురుషోత్తమరావు.
అడ్వకేటు, గుడివాడ.

కలకత్తా ఫ్యాన్

మీ జీవితమంతా పనిచేసే



కలకత్తా ఫ్యాన్ వర్క్సు
ప్రైవేట్ లిమిటెడ్

హెడ్ ఆఫీసు :	సేల్స్ ఆఫీసు :
30, చౌరంగీ రోడ్,	19-బి, చౌరంగీ రోడ్,
కలకత్తా-16	కలకత్తా-13

IAEC ఆంధ్రరాష్ట్ర డిస్ట్రిబ్యూటర్లు: ఇండస్ట్రియల్ అండ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ కంపెనీ, (హైదరాబాద్) లిమిటెడ్, బొంబాయి, హైదరాబాద్.

SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, MADRAS ఉదయం ★★ Regd. No. A-4

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య ౬౦౭౦౯౧

సంపుటి : 29 సంచిక : 68 విజయవాడ 20-3-1964 శుక్రవారం 8 పేజీలు : 8 న. పై.

'ఆంధ్రప్రభ' చందా వివరాలు

	అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలో	పోస్టుద్వారా
	రు. న.పై.	రు. న.పై.
ఒక నెలకు	2—65	2—90
3 నెలలకు	7—75	8—65
6 నెలలకు	15—50	17—00
ఒక సంవత్సరానికి	31—00	34—00

20 కోట్ల ఏళ్లనాటి జలజంతువు

లండన్, మార్చి 19:—బ్రహ్మాండమైన ఒక జలజంతువు అస్థిపంజరానికి చెందినదని భావించబడుతున్న 30 అడుగుల పొడవుగల ఒక వెన్నెముక, శిలలున్న బరువున్న పుర్రె ఎస్సెక్స్ సముద్రతీరంలో అలలకు ఒడ్డుకు కొట్టుకువచ్చినవి. ఈ జలజంతువు 20 కోట్ల సంవత్సరాల క్రిందట ప్రారంభమైన మెసోజాయిక్ యుగానికి చెందింది. దీని పుర్రెకు పొడుగాటి ముక్కు, దంతాలకు రంధ్రాలు వున్నాయి. ఈ జలజంతువు పొడవు 70 అడుగులకుపైగా వుంటుందని భావిస్తున్నారు.

రాష్ట్రంలో బియ్యం సేకరణ ధర హెచ్చించడానికి కేంద్రం సమ్మతి

ఈ నిర్ణయం త్వరలోనే ప్రభుత్వానికి అందగలదని అసెంబ్లీలో శ్రీ బలరామిరెడ్డి ప్రకటన

—: x :—

ఒక జిల్లానుండి మరొక జిల్లాకు బియ్యం రవాణాపై నిర్బంధాలు విధించరాదని జిల్లాకలెక్టర్లకు ఆదేశించినట్లు వివరణ

హైదరాబాద్, మార్చి 19 —

బియ్యం సేకరణ ధరలను పెంచడానికి భారత ప్రభుత్వం అంగీకరించింది. ఈ నిర్ణయాన్ని గురించి రాష్ట్ర ప్రభుత్వానికి అతి త్వరలోనే తెలియజేయడం జరుగుతుంది

ఈ విషయం నేడు రాష్ట్ర శాసనసభలో ఆహార, వ్యవసాయశాఖమంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి ప్రశ్నోత్తరాలసమయంలో సభ్యులకు తెలియజేశారు.

రాష్ట్రంలో ఒకజిల్లానుంచి మరొకజిల్లాకు బియ్యం తీసుకువెళ్ళడంపై నిర్బంధాలు విధించరాదని తెలియజేస్తూ సివిల్‌సప్లయిస్ డైరెక్టర్‌కు, ఆయా జిల్లాకలెక్టర్లకు ప్రభుత్వం ఆదేశించినదని కూడా ఆయన చెప్పారు.

తూర్పుగోదావరినుంచి విశాఖపట్నం, ఖమ్మం జిల్లాలకు బియ్యం రవాణాచేయడాన్ని అనుమతించడంలేదని పలువురు సభ్యులు ఆరోపించారు.

ఇలాంటి ఆరోపణలు ఇంతకుముందు ప్రభుత్వానికి అందినవి. ఆ ప్రకారం కలెక్టర్లకు ఆదేశించడం జరిగినదని మంత్రి అన్నారు.

బియ్యం సేకరణధర చాలతక్కువగా వున్నదని మంత్రి అంగీకరించారు. దీనిని పెంచవలసినదిగా రాష్ట్రప్రభుత్వం కేంద్రాన్ని కోరినదన్నీ, ... పెంచడానికి ఆ జిల్లాల కలెక్టర్లకు అనుమతి ఇవ్వబడినదని శ్రీ బలరామిరెడ్డి వివరించారు.

వ్యవసాయపు వ్యయం పెరిగినందున భారత ప్రభుత్వం నిర్ణయించిన తక్కువ సేకరణ ధరలకు రైతులు తమ ఉత్పత్తులను అమ్మజాలకుండా ఉన్నారని ఆయన అన్నారు. స్వచ్ఛంద విపణిలో, అమ్మబడే బియ్యానికి ఉత్పత్తిదారుకు, వినియోగదారుకు న్యాయమైన ధరలు నిర్ణయించడానికి కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వబడినవని తెలియచేశారు.

ఎంరోక ప్రశ్నకు సమాధానమిస్తూ వ్యవసాయశాఖమంత్రి, పండ్లవ్యాపారసంస్థద్వారా ఆంధ్రప్రదేశ్‌నుండి అరటిపండ్లను ఎగుమతిచేసే ప్రతిపాదనలు త్వరలోనే కార్యరూపం తాల్చనున్నవని, మద్రాసులో మార్చి 30న జరగనున్న ఒక సమావేశంలో అందుకు సంబంధించిన నిర్దిష్టమైన చర్యలు గైకొనబడగలవని వివరించారు.

ఆశ్చర్యంగా వుందే! ఎప్పుడూ సినిమాహాలు ఆడవాళ్ళగేటుదగ్గర షికార్లుకొట్టే మూర్తిగాడు ... ఇవాళ దేవాలయానికి వచ్చాడే!....

అవినీతి నేరారోపణలపై ఉద్యోగుల బదలాయింపు

—రాష్ట్ర శాసనసభలో మంత్రి వివరణ

హైదరాబాద్, మార్చి 19:—

పశ్చిమ గోదావరిజిల్లాలో అయిదుగురు రెవిన్యూ తహసిల్‌దారను. ఒక హుజూర్ తహసిల్‌దారును. అవినీతి ఆరోపణలు వారిపై మోపబడినందున, 1963 మార్చి నెలలో దూరపు ప్రాంతాలకు బదలాయించడం జరిగినదనీ, ఈ ఆరోపణలను గురించి విచారణ జరుగుతున్నదనీ నేడు రాష్ట్రఅసెంబ్లీలో న్యాయశాఖమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య [ఇండిపెండెంటు] వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ వివరించారు.

ఆ జిల్లాలో సీనియర్ ఉద్యోగి, కలెక్టరుపైనే అవినీతి ఆరోపణ లుండగా తహసిల్‌దార్లనెందుచేత బదలాయించవలసి వచ్చిందనీ, సీనియర్ ఉద్యోగిపై ప్రభుత్వం ఎట్టి చర్య తీసుకున్నదనీ ప్రతిపక్ష నాయకుడు శ్రీ సుందరయ్య ప్రశ్నించారు.

శ్రీ నరసింహారావు : పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరుపై ఎట్టివ అవినీతి ఆరోపణలను నేను కప్పిపుచ్చడంలేదు. వాటినన్నిటిని గురించిన సమాచారాన్ని ఒకటి రెండురోజులలో రెవిన్యూ మంత్రి సభకు సమర్పిస్తారు.

దేవాడ గ్రామనాయకుడు

విశాఖపట్నం జిల్లా దేవాడ గ్రామనాయకుడు (హెడ్—మన్) గత పదిహేను సంవత్సరాల నుంచి జీతం పుచ్చుకోవడంలేదు.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి (కాంగ్రెసు) వేసిన ప్రశ్నకు రెవిన్యూ మంత్రి తరఫున న్యాయశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు సమాధానమిస్తూ ఈ సంగతి తెలియజేశారు. "మొదటినుండీ ఆ గ్రామంలో సిబ్బందికి జీతాలు లేవు. గౌరవ భృతి తీసుకుంటున్నారు. ఆ గ్రామంలో వచ్చిన కొన్ని ఫిర్యాదుల దృష్ట్యా జీతాలపై ఆ గ్రామంలో సిబ్బందిని ఏర్పాటు చేయాలనే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది,'' అని మంత్రి వివరించారు.

చెన్నూరు పంచాయతీఅధ్యక్షుని తొలగింపు ఉత్తర్వు

నిధులను దుర్వినియోగం చేసినందుకు బందరు తాలూకా చెన్నూరు పంచాయతీ అధ్యక్షుని తొలగిస్తూ బందరు రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు ఉత్తర్వులు జారీచేశారని ప్లానింగ్, పంచాయతీరాజ్ మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి శ్రీ జి. రామారావు వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు.

పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల గ్రేడులు

శ్రీ ఎస్. వెంకటస్వామి (సి. డి. ఎల్. ఎఫ్) వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ పంచాయతీలలో పనిచేస్తున్న ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల గ్రేడ్లన్నీ రెండుగా అంటే రు. 100—150, రు. 150—200 ల గ్రేడులుగా ... ప్రతిపాదన ప్రభుత్వపరిశీలనలో ఉన్నదని మంత్రి తెలియజేశారు.

కొయ్యూరు సమీపంలో ఆనకట

విశాఖపట్నంజిల్లా, చింతపల్లి తాలూకా కొయ్యూరుకు ఉత్తరంగా ముప్పాతికమైలు దూరంలో నున్న కొండవాగుకు ఆనకట్ట నిర్మించాలనే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి శ్రీ సిహెచ్. మల్లికార్జున (కాంగ్రెస్) వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు.

శ్రీ పి. వి. రమణ (సి. డి. ఎల్. ఎఫ్) వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ కడంప్రాజెక్టుకు కలిగిన నష్టంవల్ల 82.28 ఎకరాలలో ఇసుక మేటవేసినదనీ, 55 ఎకరాలలో ఇసుకను రైతులు తీసివేశారనీ మంత్రి తెలియజేశారు.

శ్రీ ఎ. దశావతారం (కాంగ్రెసు) వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ విశాఖపట్నం జిల్లా శారదానదిపైన రైవాడ ప్రాజెక్టును చేపట్టడానికి ప్రభుత్వం సంకల్పించినదని మంత్రి తెలియజేశారు.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తికి సమాధానమిస్తూ విజయనగరం తాలూకా గోస్తనీ నదినుంచి పెంటా శ్రీరామపురం కాలువ ద్వారా పెంటా శ్రీరామపురం గ్రామానికి, తాటిపూడి జలాశయాన్ని గోస్తనీనదిపై నిర్మించిన పిమ్మట కూడా, సాగు నీరు సరఫరా చేయబడుతుందని మంత్రి తెలియజేశారు. ఈ కాలువక్రింద మొత్తం ఆయకట్టు 5840 ఎకరాలు.

ఆదర్శ వ్యవసాయక్షేత్రాలు

స్థానిక పరిస్థితుల పరిశీలించి ఆదర్శ వ్యవసాయ క్షేత్రాల అవసరాల ననుసరించి పంచాయతీ సమితి స్థాయీ సంఘం బ్లాక్ బడ్జెటులో మొత్తాన్ని పంపిణీ చేస్తుందని వ్యవసాయ మంత్రి శ్రీ బలరామిరెడ్డి శ్రీ జి. కొండయ్య (కాంగ్రెసు) వేసినప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు.

శ్రీ ఎం. పిచ్చయ్య (సి. డి. ఎల్. ఎఫ్.) కు సమాధానమిస్తూ 1962—63 లో రాష్ట్రములో 30.౧ కోట్ల గుడ్ల ఉత్పత్తి అయినదనీ, రాష్ట్ర అవసరాలకు ఇవి సరిపోవనీ మంత్రి తెలియజేశారు.

[మిగతా 3 వ పేజీలో]

మన భూభాగంలో పాకిస్తానీల దాడి

12 మంది వధ

జమ్మూ, మార్చి 19:— భారత భూభాగంలోని పర్గ్వాల్ ప్రాంతంలో గ్రామస్థులతో జరిగి సంఘర్షణలలో 12 మంది సైగా సాయుధులైన పాకిస్తానీలు నిన్న మరణించినట్లు ఇక్కడకు చేరిన వార్తలు తెలుపుతున్నవి.

గత ఆదివారం అర్ధరాత్రి పాకిస్తానీలు కొందరు దాడిజరిపి ఏలుగురు భారతీయులను చంపిన భూభాగంలోనే ప్రాంతానికి 36 మైళ్ళ దూరంలోవున్న ఈ ప్రాంతంపై— సాయుధ దుండగులు దాడిజరిపారు.

దుండగులదాడిని పర్గ్వాల్ ప్రాంతంలోని గ్రామస్థులు ఎదుర్కొన్నారు. తత్ఫలితంగా ఇరుపక్షాలవారికి మధ్య కొంతసేపు కాల్పులు జరిగాయి.

ఈ సంఘర్షణలను గురించి అంతగా వివరాలందని వార్తల ప్రకారం వధింపబడిన పాకిస్తానీయులుగాక మిగిలినవారిని పాకిస్తానీభూభాగంలోకి ఆ గ్రామస్థులు తరిమితరిమికొట్టారని తెలుస్తున్నది.



అమెరికా రాయబారి సతీమణి శ్రీమతి బౌల్స్ న్యూఢిల్లీలో గత మంగళవారంనాడు అమెరికన్ పాఠశాలలో అవ్వాయ్ శిలావిగ్రహాన్ని ఆవిష్కరించారు

ముఖ్యమంత్రితో శ్రీ తెన్నేటి, శ్రీ సుందరయ్య ప్రభృతుల చర్చ

—: x :—

అదనపు భూమి శిస్తు వ్యతిరేక సత్యాగ్రహం సందర్భంగా

హైదరాబాద్, మార్చి19 :—అదనపుభూమిశిస్తు వ్యతిరేక సత్యాగ్రహం సందర్భంలో కార్యాచరణ సంఘం నాయకులు నేడు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిని కలుసుకున్నారు.

రెండు గంటల సేపు జరిగిన ఈ చర్చలలో కార్యాచరణసంఘం అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం, అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. సుందరయ్య, శ్రీ వై. వి. కృష్ణారావు, శ్రీ యస్. ప్రసాదరావు, శ్రీ బద్దం ఎల్లారెడ్డి, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, రెవిన్యూమంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

ఈ సంభాషణల అనంతరం ముఖ్యమంత్రిని పత్రికా విలేఖరులు కలుసుకోగా ఆయన ఈ సంభాషణలు నాకు సంతృప్తిని కలిగించాయి'' అని అన్నారు.

అన్ని రకాల సెస్సులు మినహాయించి అదనపు భూమిశిస్తు వలన వచ్చే ఆదాయం రు.4.80 కోట్లకు మించదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రీ తెన్నేటి విశ్వనాథంకుమారుల హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది.

ఆ మొత్తాన్ని మించి వసూలు అయే యెడల ఆ సందర్భంలో కలిగించే సదుపాయాలనివియం పునరాలోచించగలమని కూడా హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది.

బంజరు భూముల పంపిణీవిషయంలో స్థానికులకు అవసరమైన కేటాయింపులు జరిపిన అనంతరం మిగతాభూమి భూమిలేనివారికి కేటాయింపబడుతుందనికూడా ముఖ్యమంత్రి తెలియజేసినట్లు తెలుస్తున్నది.

ఈ సంభాషణలు గంగా కొనసాగుతాయి.

ప్రధాని నెహ్రూ ఆరోగ్యం 6 నెలల క్రితం కన్నా ఎంతో బాగున్నది

శ్రీమతి ఇందిరాగాంధి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 19:—ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఆరోగ్యం ఇప్పుడు ఆరునెలల క్రితం కంటే ఎంతో బాగున్నదని శ్రీమతి ఇందిరా గాంధి నిన్న మహిళా కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో చెప్పారు.

గత సంవత్సరం తాము ఆఫ్రికా పర్యటనకు వెళ్ళబోయేముందు ప్రధాని చాలా నీరసంగా వుండడం గమనించి, కనీసం వారానికొక రోజైనా పూర్తి విశ్రాంతితీసుకోవలసిందిగా కోరానని శ్రీమతి ఇందిరాగాంధి తెలిపారు.

డాక్టర్లు ఇప్పుడు ప్రధానినెహ్రూకు మూడు నిబంధనలు విధించారు. మొదటిది: రాత్రి భోజనానంతరం పనిచేయకూడదు. రెండవది: మధ్యాహ్న భోజనానంతరం కొంత విశ్రాంతి తీసుకోవాలి. మూడవది: వారానికొకరోజు పూర్తి విశ్రాంతి తీసుకోవాలి.

నల్గొండలో 100 పడకల ఆసుపత్రి

శ్రీ సంజీవరెడ్డిచే శంకుస్థాపన

హైదరాబాద్, మార్చి19 :—నల్లగొండలో 100 పడకల ఆసుపత్రికి సోమవారంనాడు శాసన సభలో కాంగ్రెసు పార్టీ నాయకుడు శ్రీ నీలం సంజీవరెడ్డి శంకుస్థాపన జరిపారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు అధ్యక్షత వహించిన ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఈ జిల్లా అభివృద్ధికి అనేక పథకాలు అమలు జరుపబడుతున్నవని అన్నారు.

అంతకుముందు అతిథులకు స్వాగతం చెబుతూ ఆరోగ్య శాఖామంత్రి శ్రీ వై. శివరామప్రసాద్, నూతన ఆసుపత్రినిర్మాణం అనంతరం ప్రస్తుత ఆసుపత్రిని మాతాశిశుచికిత్సా విభాగంగా రూపొందించటం జరుగుతుం దన్నారు.

అతిథులకు మునిసిపల్ ఛైర్మన్ శ్రీ టి. వెంకట నారాయణ పౌరసన్మానపత్రం సమర్పిస్తూ, నల్గొండకు రైల్వేలైను నిర్మించవలసిన ఆవశ్యకతను గూర్చి పేర్కొన్నారు.

కలెక్టర్ శ్రీ కె. బి. లాల్ ముఖ్యమంత్రికి, అతిథులకు స్వాగతం చెప్పారు.

వైద్యశాఖ డైరెక్టర్ డాక్టర్ తహార్ వందన సమర్పణ గావించారు.

శ్రీ కౌతా సుబ్బారావు కాలధర్మం

విజయవాడ, మార్చి19:—మూడు పర్యాయాలు విజయవాడ పురపాలక సంఘాధ్యక్షులుగా పని చేసి, శ్రీ కౌతా సుబ్బారావు నేటి మధ్యాహ్నం ... లోనివారి స్వగృహంలో ... యేళ్ల వయస్సులో ... చేశారు. వీరు శ్రీ పూర్ణానందంగారి కుమారులు.

ఈయన తమ తండ్రిగారిపేరిట ఇక్కడ ఒక ధర్మసత్రాన్ని నెలకొల్పారు. ప్రతిసంవత్సరం ... ఉత్సవాలు ... రాత్రి ఉత్సవాలను ఘనంగా చేసేవారు.

శ్రీ సుబ్బారావుగారికి ఒక కుమారుడు, ఒక కుమార్తె వున్నారు.

పంచాయతీల పునర్విభజన వాయిదా వేయడం తగదు

—: x :—

అవసరమైతే ఎన్నికలు వాయిదా వేయాలని అసెంబ్లీలో సభ్యుల సూచన

హైదరాబాద్, మార్చి 19:—

గ్రామ పంచాయతీలకు మొదట ఎన్నికలు పూర్తిఅయిన తర్వాతనే వాటి పునర్విభజన జరుగగలదని పంచాయతీరాజ్ వ్యవహారాలమంత్రి శ్రీ ఎమ్. చెన్నారెడ్డి మార్చి 13 వ తేదీన చేసిన ప్రకటనపట్ల శాసనసభలో ఉభయపక్షాలకు చెందిన పలువురు సభ్యులు నేడు పంచాయతీరాజ్‌పద్దులపై జరిగినచర్చలో అసమ్మతిప్రకటించారు.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు (సి. డి. ఎల్. ఎఫ్) చర్చను ప్రారంభిస్తూ, మంత్రి చేసిన ప్రకటన గ్రామ పంచాయతీల చట్టం లక్ష్యానికే విఘాతం కలిగించిందని విమర్శించారు. పంచాయతీ పరిపాలన చిన్న చిన్న గ్రామాలకు విస్తృతం కాలేదు. రిజర్వేషను అస్పష్టంగా ఉన్నాయని, బహుళ నియోజకవర్గాలవల కొత్తసమస్యలు ఉత్పన్నం కాగలవని ఆయన అన్నారు.

మంత్రిగారు పత్తిడికి తలఒగ్గినట్లు కనుపిస్తున్నది. పంచాయతీల పునర్విభజన కార్యక్రమాన్ని పూర్తి చేయడానికి ప్రభుత్వానికి ఎంత వ్యవధిఅవసరంకాగలదో తెలియజేయాలని ఆయన ప్రశ్నించారు. పునర్విభజనకు ముందు ఎన్నికలు జరిపించడం సముచితం కాదని, అవసరమైతే ఎన్నికలను వాయిదా వేయాలని ఆయన సూచించారు. గ్రామ పంచాయతీల నిర్మాణం పద్ధతిని పునః పరిశీలించవలసినదిగా మంత్రిగారిని ఆయన కోరారు.

ప్రధాని నెహ్రూతో శ్రీ పార్థసారథి సమావేశం

న్యూఢిల్లీ, మార్చి19:— పాకిస్తాన్‌లో ఇండియా హైకమిషనర్ శ్రీ జి. పార్థసారథి నేడు ప్రధాని శ్రీ నెహ్రూను, పోర్ట్‌ఫోలియో లేని మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రినికలుసుకొన్నారు.

డాకా నుంచి తిరిగి కరాచీకి వెళుతూ ఢిల్లీలో ఆగిన శ్రీ పార్థసారథి పాకిస్తాన్ నుంచిఇండియాకు వస్తున్న నిర్వాసితుల సమస్యను గురించి చర్చించి వుంటారని తెలుస్తున్నది.

రెండురోజులుగా ఢిల్లీలో వున్న శ్రీ జి.పార్థసారధి కామనవెల్త్ కార్యదర్శి శ్రీ సి. ఎస్. ఝా, విదేశాంగశాఖకార్యదర్శి శ్రీ ఎం. జె. దేశాయిని కూడా కలుసుకొన్నారు.

నదీజలాలపై మహారాష్ట్ర అభ్యర్థనకు కేంద్రం అసమ్మతి

—: x :—

ట్రిబ్యునల్ ఏర్పాటు సూచనకు ఢిల్లీ అంగీకరించలేదని శ్రీ కె. ఎల్. రావు వివరణ

న్యూఢిల్లీ, మార్చి 19:—

కృష్ణా- గోదావరి జలాల వివాదం విషయంలో ఒక 'ట్రిబ్యునల్'ను ఏర్పాటు చేయాలని మహారాష్ట్ర ప్రభుత్వం చేసిన సూచనకు భారత ప్రభుత్వం సమ్మతించలేదని కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖమంత్రి డాకరు కె. ఎల్. రావు నేడు లోకసభలో తెలియజేశారు.

వివాదాన్ని సంప్రతింపుల ద్వారా పరిష్కరించుకోవచ్చునని భావించడంచేతనే భారత ప్రభుత్వం మహారాష్ట్ర సూచనకు అంగీకరించలేదని ఆయన అన్నారు.

శ్రీ వాజ్‌పాయ్ శ్రీ ఎన్. ఎస్. నాధ్, శ్రీ సి. ఆర్. బసప్పలు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ డాక్టర్ రావు, ఈ వివాదం విషయంలో ఇంతవరకు ఒక తుది పరిష్కారం జరగలేదని స్పష్టంచేశారు.

శ్రీ ఎ.పి. జైన్ అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ డాక్టర్ రావు, వివాదం విషయంలో ఒక ట్రిబ్యునల్‌ను ఏర్పాటుచేసేముందు, ఆ విషయం సంప్రతింపులద్వారా పరిష్కారం అయ్యే అవకాశం లేదని కేంద్రాన్ని విశ్వసించేటట్లు చేయవలసి ఉంటుందని వివరించారు.

మహారాష్ట్ర నీటిపారుదల సౌకర్యాలకు అవసరమైన నీటిసరఫరా జరుగగలదని ప్రధానమంత్రి, హామీ ఇవ్వడం, తరవాత ఇరిగేషన్ మంత్రి దానిని పునరుద్ఘాటించడం జరిగినదని శ్రీ వాజ్‌పాయ్ అన్నారు. కృష్ణానుండి అధ్యయన్య మొత్తం నీటిలో అంతకుముందే కేటాయింపులు జరిగి ఉన్నప్పుడు మహారాష్ట్ర ఇరిగేషన్‌కొరకు అవసరమని కోరిన నీటిని సరఫరా చేయగలమని ప్రభుత్వం ఎలా హామీ ఇచ్చినదని ఆయన ప్రశ్నించారు.

అందుకు డాక్టర్ రావు సమాధానం ఇస్తూ కేటాయింపులో సర్దుబాట్లు చేసుకోడానికి కావలసినంత వీలున్నదని స్పష్టంచేశారు.

తుంగభద్రడాంవద్ద యంత్రాలు

తుంగభద్ర డామ్ స్థలం వద్ద రు. 79 లక్షల విలువగల యంత్రాలు వ్యర్థంగా పడి ఉన్నవనే ఆరోపణను డాక్టర్ రావు నేడు లోకసభలో ఖండించారు.

తుంగభద్ర డాం 1954 లో పూర్తి అయిందనీ, ప్రాజెక్టులో కొంత భాగంగా ఉంటున్న కాలువలు, ఉపనదులపై మరుకూగా పని సాగుతున్నదని ఆయన అన్నారు. ఇందుకుగాను ఇప్పుడు యంత్రాలు ఉపయోగించబడుతున్నవని, వీటి కిమ్మతు రు. 22 లక్షలు ఉంటుందని, రు. 18 లక్షల విలువగల యంత్ర పరికరాలు ఇతర ప్రాజెక్టులకు బదలాయింపు చేయబడినవని ఆయన వివరించారు.

సరిహద్దులలో పాక్ కాల్పులు

న్యూఢిల్లీ, మార్చి19:—రాజౌరికి నైరృతిగా 8 మైళ్ళ దూరంలో తారాకుండికి దక్షిణంగా భారత స్థానాలపై మార్చి 17 వ తేదీ రాత్రి పాక్ ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతంనుంచి పాకిస్తానీ సేనలు కాల్పులు జరిపినట్లు నేడు ఇక్కడకు చేరిన సమాచారం వలన తెలుస్తున్నది.

పాకిస్తానీలు రకరకాల మరతుపాకులను ఈ కాల్పులలో వినియోగించారనికూడా ఈ సమాచారం తెలుపుతున్నది.

ఈ కాల్పులకు సంబంధించిన జమ్మూలోని సైనికాధికారులు పంపే నివేదికకై ఎదురు చూస్తున్నారు.

పూంచ్ ప్రేలుళ్లలో పాక్ జోక్యం వుండివుండవచ్చు

లోకసభలో కేంద్రమంత్రి శ్రీ శాస్త్రి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 19:— ఇటీవల పూంచ్ ప్రాంతంలో సంభవించిన ప్రేలుళ్ళలో పాకిస్తాన్‌కు ప్రమేయం వుండి వుండవచ్చునని పోర్టుఫోలియో లేని కేంద్రమంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి నేడు లోకసభలో చెప్పారు.

పూంచ్‌లో ఇటీవల ప్రేలుడు సంఘటనల గురించి శ్రీ రాజేంద్రనాథ్ బారువా, మరొక 8 మంది సభ్యులు ప్రవేశ పెట్టిన కాల్ అటెన్షన్ తీర్మానంపై వచ్చిన అనుబంధ ప్రశ్నలకు శ్రీ శాస్త్రి సమాధానమిస్తూ పైవిధంగా అన్నారు.

శ్రీ ప్రకాశ్‌వీర్‌శాస్త్రి ప్రశ్నకు శ్రీ శాస్త్రి ప్రత్యుత్తరమిస్తూ ఇటీవల ప్రేలుడు సంఘటనల వలనఉన్న ఏర్పడిన పరిస్థితి ఎదుర్కొనడానికి కాశ్మీర్ ప్రభుత్వంతో కడు జాగ్రత్తతో వున్నదని అన్నారు.

ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వంరాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపింది. ముమ్ముందు ఎట్టి సంఘటనలైనా జరిగితే రాష్ట్ర ప్రభుత్వాధికారులకు అవసరమైతే కేంద్రం సహాయం చేయడానికి సిద్ధంగా వున్నదని కూడా ఆయన అన్నారు.

ఇంతకుముందు దేశీయాంగవ్యవహారాల స్టేట్ మంత్రి మార్చి 13,14 తేదీలలో పూంచ్‌లో డిప్యూటీ కమిషనరు కార్యాలయంలో జరిగిన ప్రేలుడులను దృష్టిపరుస్తూ, పూంచ్‌పట్టణంలో శాంతి కాపాడటం నెలకొల్పడం చేయడానికి ప్రయత్నాలు జరిగినవన్న విషయాన్ని తెలిపియున్నారు.

అట్టి ప్రేలుడులనునివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం సాధ్యమైన అన్ని చర్యలను తీసుకున్నదనీ, ఈ సంఘటనగురించి రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరుపుతున్నదనీ, ఈ సందర్భంగా ఇద్దరిని అరెస్టుచేశారని కూడా ఆయన తెలిపారు.

శ్రీయుత్. యం. సింహప్రశ్నకు శ్రీశాస్త్రి జవాబిస్తూ రాజకీయసమావేశాలు,జనవాక్యసేకరణ జరగాలనే వార్తలకీ ఈసంఘటనలలో జోక్యంవుందని తానుభావించడం లేదని, విచారణజరుగుతున్నందున ఈదశలో ఏసంగతి చెప్పడం కష్టమని చెప్పారు.

రాష్ట్రంలో పొగాకు నిల్వల విడుదల సమస్య

—: x :—

త్వరలో పరిష్కరింపబడుతుందని అసెంబ్లీలో మంత్రి శ్రీ బలరామిరెడ్డి ప్రకటన

హైదరాబాద్, మార్చి 19:—

రాష్ట్రంలో పొగాకు నిలవల సమస్య త్వరలో పరిష్కారం కానున్నది. సోవియట్ యూనియన్ ఇరవై అయిదువేల టన్నుల పొగాకు, జపాను, చెకోస్లొవేకియా, తదితర దేశాలు ఇంకో ఇరవై వేల టన్నుల పొగాకు కొనదలచాయి

వ్యవసాయమంత్రి శ్రీ బలరామిరెడ్డి ఈ సంగతినేడు రాష్ట్ర శాసనసభలో ప్రకటించారు. పరిశీలక బృందాన్ని ఈ సందర్భంగావిర్పాటు చేయడానికి కేంద్ర అంతర్జాతీయ వాణిజ్యశాఖమంత్రి అంగీకరించారనీ, కేంద్ర వాణిజ్యశాఖ, కేంద్ర ఆర్థికశాఖ, ప్లానింగ్‌కమిషన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధులు ఈ పరిశీలక బృందంలో సభ్యులుగా ఉంటారనీ, పొగాకుసమస్యకు ఈ బృందం శాశ్వత పరిష్కారాన్ని నిర్ణయిస్తుందనీ మంత్రి వివరించారు.

కేంద్ర అంతర్జాతీయ వాణిజ్యమంత్రి శ్రీ మనూభాయ్‌షాతోను, ప్రభుత్వ వాణిజ్య సంస్థ ఉద్యోగులతోను శ్రీ బలరామిరెడ్డి, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇటీవల ఢిల్లీలో పొగాకు సమస్యపై చర్చలు జరిపారు.

ఇతర మార్కెట్లలో పరిస్థితినిమెరుగుపరచి, తక్కువరకం పొగాకు విడుదల విషయాన్ని కూడా ఈ బృందం పరిశీలిస్తుందని అసెంబ్లీలోమంత్రి తెలియజేశారు.

సరసమైన ధరలను నిర్ణయించడానికి పొగాకు వ్యాపారంపై రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం లేదనీ, అత్యవసర వస్తువుల చట్టం క్రిందికి పొగాకును తీసుకురావాలని కేంద్రం రాష్ట్రానికి సూచించినదనీ, ఇది రైతులకుఎంత వరకు లాభిసాటో ప్రభుత్వం పరిశీలిస్తుందని మంత్రి వివరించారు.

రాష్ట్రంలో పొగాకు క్లిష్టపరిస్థితినిగురించి మంత్రి తెలియజేస్తూ ఈ సంవత్సరంఅదనంగా 80 వేలఎకరాలలో పొగ కుపండించారనీఅందువలన అధికోత్పత్తి విడుదల సమస్య ఎదురైనదనీ, ప్రభుత్వ వాణిజ్య సంస్థ పొగాకు కొనడానికిసిద్ధపడితే సమస్య తేలికగా పరిష్కరింప బడగలదనీ, మంత్రి వివరించారు.

సోవియట్ యూనియన్ ఈ సంవత్సరం ఇరవై అయిదువేల టన్నులపొగాకు కొంటుందనీ, ఇతర దేశాలు ఇంకో ఇరవై వేల టన్నులపొగాకు కొంటాయనీ, ఈ సందర్భంగా రాయబారాలు సాగుతున్నాయనీ, ప్రభుత్వ వాణిజ్య సంస్థద్వారా ఇంకో 2000ల టన్నుల పొగాకు సోవియట్ యూనియన్ కొనదలచినదనీ, రాష్ట్ర కేంద్ర గిడ్డంగులలో పొగాకు నిలవచేయడానికి నిబంధనల రీత్యా వీలుకాదనీ, అడ్వాన్సులు మంజూరు చేయడానికి కూడా వీలులేదనీ, ఈ సౌకర్యం కలుగ చేయడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించినదనీ, కొంతకాలం వేచియుంటే రైతులకు మంచిధరం గిట్టుబాటు అవుతుందనీ, ఇప్పటికే పరిస్థితి కొంతమెరుగైనదనీ, మంత్రి తెలియజేశారు.

అసెంబ్లీలో ఈ సమస్యపైముందుగాప్రస్తావించిన శ్రీ వావిలాల ఈ చర్యలను తీసుకుంటున్నందుకు ప్రభుత్వాన్ని అభినందించారు.

ఆంధ్రప్రభ, విజయవాడ

దిగువపేట్ల మా ఆంధ్రప్రభ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, సండే స్టాండర్డ్, ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలు, స్క్రీన్‌లను బాధ్యతమీద విక్రయించుటకు ఏజంట్లు కావలెను.

కొత్తపేట: తూ. గో. జిల్లా.
తేలప్రోలు: కృష్ణాజిల్లా
టెక్మాల్: మెదక్ జిల్లా
జోగిపేట: ,,
నారాయణ్‌ఖేడ్: ,,
చౌటుప్పల్: నల్లగొండజిల్లా
నెకిరికల్లు: ,,
ధర్మాబాద్: మహారాష్ట్ర

సర్క్యులేషన్ మేనేజరు.

టెండరు నోటీసు

మహబూబ్‌నగర్ జిల్లా గద్వాల్ తాలూకాలోని గ్రామములకు సర్వే డిమార్కేషన్ రాళ్ళను సప్లయిచేసే నిమిత్తం టెండర్లు.

1. మహబూబ్‌నగర్‌జిల్లా గద్వాల్ తాలూకాలోని గ్రామములకు దిగువ తెలిపిన వివరణ ప్రకారం సర్వే డిమార్కేషన్ రాళ్ళను సప్లయిచేసేనిమిత్తం సాదా కాగితంమీద సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

2. టెండర్లమీద "మహబూబ్‌నగర్ జిల్లా, గద్వాల్ తాలూకాలోని గ్రామములకు సర్వే డిమార్కేషన్ రాళ్లను సప్లయి చేసేందుకు టెండర్లు" అని సూపర్ స్క్రైబ్‌చేసి రిజిస్టరు పోస్టులో అక్నాలెడ్జిమెంటు డ్యూటీతో దిగువ సంతకందారు పేర అనగా శ్రీ ఎస్. సోమశేఖరశాస్త్రి పేర ఆయనకు 4—4—64 సా. 4 గం. లోగా చేరులాగున పంపవలెను. టెండర్లు ఆఫీసర్ ఇన్‌చార్జి ఆఫీసులో హాజరైన టెండరుదార్ల సమక్షమున అదేరోజు సా. 4—30 గం. కు తెరువబడును.

3. రాళ్ళు, గట్టి నల్లరాళ్ళయి వుండవలెను.

4. ఎట్టి కారణములు తెలుపకుండానే ఏ టెండరైనను, నిరాకరించుటకు ఆఫీసర్ — ఇన్‌చార్జి గారికి హక్కు కలదు.

5. టెండరుదారు రు. 1,000 డిపాజిట్టు గవర్నమెంటు ట్రెజరీలో "S. Deposits and advances— —Revenue advances -Earnest money Deposits" హెడ్ క్రింద చెల్లించి ఆదరు చలాను టెండరుతో జతపరచి పంపవలెను. గెలుపొందిన టెండరుదారు వర్కుతగనువులోగా అగ్రిమెంటు వ్రాసియివ్వనిమెడల సదరు డిపాజిట్టు జప్తు చేయబడును. గెలుపొందని టెండరుదారుల డిపాజిట్టు వాపసు చేయబడును.

6. గెలుపొందిన టెండరుదారు ఆఫీసర్—ఇన్‌చార్జితో లిఖిత పూర్వకముగా అగ్రిమెంటు చేసుకుని కంట్రాక్టు పనులు సక్రమంగా నిర్వర్తించే నిమిత్తం సగదు సెక్యూరిటీ క్రింద పోస్టాఫీసు సేవింగ్సు బ్యాంకులో రు. 1,000 లు డిపాజిట్టు చేయవలెను.

7. రాళ్ళను సప్లయి చేసినందుకు కంట్రాక్టరుకు సగదు అడ్వాన్సు ఇవ్వబడదు. సప్లయిచేసిన రాళ్ళకు సొమ్ము బిల్లుచెక్ చేసి ఆఫీసర్—ఇన్‌చార్జిచే ప్యాసు చేయబడిన తరువాత చెల్లించబడును.

8. అప్పుడప్పుడు ఆర్డరు యిచ్చిన తేదీ మొదలు ఒక నెలలోపల కావలసిన సంఖ్యలో గెలుపొందిన టెండరుదారు డిమార్కేషన్ రాళ్ళను సప్లయి చేయవలెను.

9. రాళ్ళను సప్లయిచేయుటకు రేటు టెండరులో మాటలలోను, అంకెలలోను తెలుపవలెను.

10. ఒక్కొక్క గ్రామములో సెంట్రల్ స్థలముదగ్గరనే, లేదా విలేజి డిపో అనబడు యితర స్థలములోగాని రాళ్ళను చేర్చే ఖర్చులో కలిపి రేటు తెలుపవలెను.

11. ప్రతి టెండరుదారు తన టెండరుకు గ్రామమునసబుచేగాని, ఎం. ఎల్. ఏ., లేదా ఎం.ఎల్.సి., వంటి బాధ్యతగల వ్యక్తులచేగాని యివ్వబడిన సాల్వెన్సీ సర్టిఫికెట్టును జతపరచి పంపవలెను.

12. టెండరుదారు తాను రళ్లను సప్లయి చేసే కెప్యాసిటీ చూపించు స్టేటుమెంటు టెండరుతో జతపరిచి పంపవలెను.

13. ఒకే సర్వే అయినకు ఒక కంట్రాక్టరునుగాని ఒకరికంటే ఎక్కువమంది కంట్రాక్టరులనుగాని ఎన్నుకునే హక్కు ఆఫీసర్ ఇన్‌చార్జికి కలదు.

14. పై 5, 11, 12 పేరాలలో తెలిపిన చలాను, సాల్వెన్సీ సర్టిఫికెట్టు, డేటా స్టేటుమెంటు జతపరచని టెండర్లు పరిశీలింపబడవు.

రాళ్ల వివరణ

1. 'ఏ' తరగతి రాళ్ళు (థియోడలైట్ రాళ్ళు), (Theodolite stones)

3'×9''×9'' సైజు చదునైన సర్ఫేసు రాళ్ళు ఒకవైపు బాణంగుర్తు, పొడవులో మూడవ వంతు కరకుగా స్క్వేర్ చేయబడి శీ అంగుళం ఉయాసమూటరులో ఒక అంగుళం లోతు సర్ఫేసు పై భాగం మధ్య డ్రిల్లింగ్ చేసిన రంధ్రము (plummet hole) తో.

2. 'బి' తరగతి రాళ్ళు (ఫీల్డు రాళ్ళు).

చదునైన 2'×6''×6' సర్ఫేసుగల ఫీల్డురాళ్ళు ఒక ప్రక్క బాణంగుర్తు పై మొదటి పొడవులో 1/3 భాగం కరకుగా స్క్వేర్ చేయబడిండి.

[సం] ఎస్. సోమశేఖరశాస్త్రి.
ఆఫీసర్—ఇన్—చార్జి.

Ad-368/64-1.

తుంబా రాకెట్ ప్రయోగకేంద్రాన్ని సమితి నిర్వహించాలి

అంతర్జాతీయ శాస్త్రజ్ఞులబృందం సిఫారసు

మిత్రరాజ్యసమితి, మార్చి 19:— శాంతియుత ప్రయోజనాలకై అంతరిక్షంలో పరిశోధనలకై నిర్మించబడిన కేరళలోని తుంబా రాకెట్ ప్రయోగ కేంద్రాన్ని మిత్రరాజ్యసమితి ఆధ్వర్యాన నిర్వహించాలని అంతర్జాతీయ శాస్త్రజ్ఞుల బృందం సిఫారసు చేసింది.

ఈ నిర్వహణను చేపట్టడంవల్ల దానికి ఆర్థిక, సాంకేతిక ఇతర సహాయాలు లభిస్తాయి.

శ్రీ క్రోధినామ సంవత్సర

అధికచైత్ర శుద్ధ సప్తమి
1964 మార్చి 20, శుక్రవారం
శుద్ధ సప్తమి సా. 5—55 వరకు
మృగశిర రా. 4—02 వరకు
వర్జ్యం: ప 10—54నుండి12—26 వరకు

ఆధ్యాత్మికత

ఆత్మ మన నిజతత్వం అపరిశుద్ధ స్థితిలో మనస్సు, శరీరం దానిని మరుగుపరిచే మాయ ముసుగులు. అవే పరిశుద్ధములైనప్పుడు దానిని ప్రకాశింపజేయగల [illegible]. ఆధ్యాత్మికంగా ఉండడం ఒక్కటే చాలదు. అందువలన కొందరుజీవులు పరలోకానికి తయారు కావడం మాత్రమే జరుగుతుంది. భూలోకం యథాస్థితిలోనే ఉండిపోతుంది. —శ్రీ అరవింద.

ఆంధ్రప్రభ

1964 మార్చి 20, శుక్రవారం

పొగాకు వ్యాపారంలో ప్రతిష్టంభన

మన దేశానికి విదేశీమారకద్రవ్యం సంపాదించి పెట్టే ముఖ్యమైన వ్యాపారపు పంటలలో పొగాకు ఒకటి. దేశం మొత్తం మీద పండే పొగాకు నూటికి 95 వంతులు మన ఆంధ్రదేశంలోనే పండుతుంది. ముఖ్యంగా గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాలు ఈ పంటకు ప్రసిద్ధి గన్నాయి.

అయితే, ఈ సంవత్సరం ఉత్పత్తిదారులకూ, వ్యాపారస్థులకూ ధర విషయంలో ఏకాభిప్రాయం కుదరనందున ఉత్పత్తి అయిన సరకులో దాదాపు సగం విడుదలగాక నిల్వఉండిపోయినటు తెలుస్తున్నది. ధరవిషయమై ఉభయులకూ రాజీకుదరకపోతే ఈ పరిస్థితి మున్ముందు చాల విషమంగా తయారుకావచ్చు.

ఉత్పత్తిదారులు పండించినది మేలురకం పొగాకనీ, వ్యాపారస్థులు తక్కువరకం పొగాకు కావాలంటున్నారనీ, మేలురకం పొగాకుకు విదేశ మార్కెట్‌లో గిరాకీ తగ్గిందనీ ఒకమాట వినిపిస్తున్నది. ఇదే నిజమైతే గిరాకీలేని మేలురకం పొగాకునే పండించడంలో అర్థంలేదు. మేలురకం పొగాకుకు గిరాకీ తగ్గుతున్న సంగతి ఉత్పత్తిదారులకు తెలియదా?

మేలురకం పొగాకుకు దానికి తగిన ధర ఇచ్చినప్పుడే గిట్టుబాటు అవుతుంది. తక్కువ ధర దానికి ఇస్తామంటే ఉత్పత్తిదారులు చాలా నష్టంపాలుకాక తప్పదు. ఇటువంటి పరిస్థితిలో నేడు నిల ఉండిపోయిన మేలురకం పొగాకు విడుదల సమస్య తీవ్రరూపం దాల్చడం సహజం. ఉత్పత్తిదారులకు, వ్యాపారస్థులకు ఏదో ఒకవిధంగా రాజీ కుదర్చడం ప్రస్తుతసందర్భంలో ఎంతైనా అవసరం.

పొగాకును ప్రభుత్వపు గిడంగులలో నిల్వచేసుకొని ఆ నిల్వలపై షెడ్యూలు బ్యాంకుల నుండి అడ్వాన్సులు తెచ్చుకొని దానికి ఉత్పత్తిదారులకు సౌకర్యం కల్పించదలచినటు కేంద్ర వ్యవసాయ మంత్రి డాకరు రామ్ సుభాగ్ సింగ్ చెప్పారు. పైన పేర్కొన్న రాజీ పరిష్కారంకుదిరే లోపున ఇటి సదుపాయం ఉత్పత్తిదారులకు ఏర్పాటు చేయడమనేది చాలా అవసరమే.

పొగాకు ఎగుమతి వ్యాపారాన్ని తూర్పుయూరపు దేశాలకు కూడా విస్తరింపజేసే చర్యలు కొన్ని తీసుకుంటున్నట్టు డాక్టరుసింగు చెప్పారు. మంచిదే. అయితే, ఆ దేశాలవారికి కావలసినది మేలురకం పొగాకు కాకపోతే ఇందువలన ప్రస్తుతం లాభించేది ఏమంత ఎక్కువగా ఉండదు. రష్యా ప్రభుత్వం భారత దేశం నుండి రెండువేలటన్నుల పొగాకు కొనడానికి ఇష్టపడుతున్నట్టు ప్రకటించబడింది. కాని, వారికి కావలసినది తక్కువ రకం పొగాకుగాని మేలురకానిదికాదు.

పొగాకుతో తయారయ్యేవస్తువుల ఉత్పత్తి విధానాలలోవచ్చిన మార్పులవల్ల విదేశాలలో ఇలా తక్కువరకం పొగాకుకు మాత్రమే గిరాకీ ఉంటున్నట్టయితే, మన ఉత్పత్తిదారులు మేలురకం పొగాకు ఉత్పత్తికే విశేషప్రాధాన్యమివ్వడంమంచిది కాదు. ప్రపంచ అవసరాలనుబట్టి తమ ఉత్పత్తి విధానాలనుకూడా తగినరీతిని ఇక మీదనైనా వీరు మార్చుకోక తప్పదు.

మేలురకం పొగాకు ఉత్పత్తి ఇక పూర్తిగా అంతరించిపోవలసిందేనా అంటే, అట్టి విపరీత పరిస్థితి ఏర్పడవలసిన పనిలేదు. మేలురకం పొగాకు పూర్తిగా ప్రయోజన రహితమైపోతుందని మేము అనుకోము. పరిశోధనలు జరిగిన కొలదీ నూతన ప్రయోజనాలు కూడా ఎన్నో బయట పడుతూవుంటాయి ఏమైనప్పటికీ ఆయారకాల పొగాకు ఉత్పత్తి అమ్మకానికి గల అవకాశాలను బట్టి పెంపొందవలెనేకాని ఇచ్ఛ వచ్చినట్టుగా జరగడానికి వీలు లేదు.

దేశానికి విదేశీమారకద్రవ్యం సంపాదించి పెట్టడంలో పొగాకు ప్రముఖపాత్ర వహిస్తూవున్నదిగనుక, దీనిని ఉత్పత్తి చేసేవారు నష్టాలపాలు కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్రద్ధతో తగిన చర్యలు ఎప్పటికప్పుడు తీసుకుంటూ వుండడం చాలా అవసరం. పొగాకు వ్యాపార పరిస్థితిలో ప్రస్తుతం ఏర్పడిన చిక్కును విడదీయడానికి కృషిచేయడంతో పాటు, ముందు ముందు ఇటువంటి చిక్కులు రాకుండా వుండగలందులకు తగిన కట్టుదిట్టాలు అమలు జరిపించడంకూడా అవశ్యకమే.

ఉపరాష్ట్రపతికి నికోబార్‌లో అఖండ స్వాగతం

న్యూఢిల్లీ, మార్చి 19:— ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్‌హుస్సేన్ నిన్న కార్‌నికోబారుకు వెళ్ళగానే ప్రజలు బ్రహ్మాండమైన స్వాగతం ఇచ్చారని ఇక్కడకు చేరిన వార్తలు తెలుపుతున్నవి.

అండమాన్, నికోబార్ దీవులలో పర్యటించడానికి ఆయన అక్కడకు వెళ్ళారు.

ఆయన విమానాశ్రయంలో దిగగానే, ప్రజలు సంతోషాతిరేకంతో హర్షధ్వానాలు చేశారు.

అక్కడి దీవులలో వున్న 14 గ్రామాలకు చెందిన 14 మంది ప్రతినిధులు ఉపరాష్ట్రపతికి స్వాగతమిచ్చినవారిలో వున్నారు.

ఆయన రాకసందర్భంగా పట్నం అంతా ఉత్సవరూపాన్ని సంతరించుకున్నది. నికోబార్ ప్రజలతరఫున బిషప్ రిచర్డ్ సన్ ఉపరాష్ట్రపతికి పూలమాల వేశారు.

ఉపరాష్ట్రపతి విమానాశ్రయంనుంచి వెళుతుంటే నికోబార్ ప్రజలు తమ ఆచార పూర్వకమైన దుస్తులు ధరించి మిన్నుముట్టే హర్షధ్వానాలుచేస్తూ స్వాగతం చెప్పారు.

డాక్టర్ జకీర్‌హుస్సేను కారులో ప్రభుత్వ అతిథిగృహానికి వెళ్ళారు.

మధ్యప్రదేశ్‌లో ప్రజాసోషలిస్టులు

సగంమంది కాంగ్రెసులో చేరే అవకాశం

భోపాల్, మార్చి 19:— కాంగ్రెస్‌నుండి సరియైన సమాధానం వచ్చేపక్షంలో మధ్యప్రదేశ్‌లోని ప్రజాసోషలిస్టులలో సగంమంది కాంగ్రెస్‌లో చేరగలరని పి. ఎస్. పి. ఛైర్మన్ అలవారు నిన్న ఇక్కడ తెలియజేశారు.

వచ్చే కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సమావేశం అనంతరం ఈ విషయమై కాంగ్రెస్‌నుంచి సుముఖంగా ఉండగలదనే తాము ఆశిస్తున్నామని ప్రజాసోషలిస్టుపర్లలవారు నిన్న ఇక్కడ 'ఆంధ్రప్రభ' ప్రతినిధితో మాట్లాడుతూ అన్నారు.

ఈ సందర్భంలో ప్రజాసోషలిస్టు కార్యకర్తలలో కొందరు శ్రీమతి ఇందిరాగాంధీతోసహా కాంగ్రెస్ అధిష్ఠానవర్గ సభ్యులను కొందరిని కలుసుకున్నారని కూడా వారు తెలియజేశారు.

నిన్న ఉదయం ఇక్కడ సుమారు 50 మంది ప్రజాసోషలిస్టు కార్యకర్తలు, శాసనసభ్యులు శ్రీ అశోకమెహతాను కలుసుకున్నారు.

దేశంలోని సోషలిస్టుశక్తులన్నీ తక్షణమే సమైక్యం కావలసిన అవసరం కలదని ఆయన వారికి తెలియజేసినట్టు భావించబడుతున్నది.

మద్రాసు, మార్చి 19:— కన్యాకుమారి అగ్రిపెద్ద శ్రీ రామకృష్ణ తపోవనంవారు శ్రీవివేకానందస్వామివిగ్రహాన్ని ప్రతిష్ఠించడానికి రాష్ట్రప్రభుత్వం అనుమతించినట్టు నేడు శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం తెలియజేశారు.

విషమంగా పరిణమిస్తున్న ఆహార సమస్య: పరిష్కార విధానం

ఆహారధాన్యాల కొరతను తీర్చేందుకై ప్రభుత్వం చాలాయేండ్లుగా కృషి చేస్తూన్నప్పటికీ సమస్య సమస్యగానే ఉండిపోయింది. ఇతోధికంగా సేద్యపునీటి వసతులు కల్పించడం, రైతులకు అప్పులు మంజూరు చేయడం, ఉత్పత్తి అయిన సరుకును కొనుగోలుకై కనీసపు ధర నిర్ణయించడం, ఆహారమండలాలు ఏర్పరచడంవంటి చర్యలు తీసుకుంటున్నప్పటికీ, ప్రభుత్వం దానిని పరిష్కరించలేక పోతున్నది. దీనికి గల కారణాలనూ, చిక్కులనూ, తొలగించుకునే మార్గాలనూ రచయిత యీ వ్యాసంలో పొందుపరిచారు.

—ఎడిటర్

రచన: శ్రీ సి. వి. హెచ్. రావు

ఇటీవలి లోక్‌సభ సమావేశంలోను దేశం మొత్తంమీద ఆహారసమస్య మళ్లీ తలెత్తింది. ఇది మనపాలిటి శాశ్వత సమస్యేమై కూర్చుంది. గడచిన కొద్ది ఏండ్లుగా వ్యావసాయిక ఉత్పత్తి సంవత్సరానికి నూటికిమూడున్నరవంతుల లెక్కన పెరిగినట్టు లెక్కలున్నాయి. ఐతే1960—61 సంవత్సరంలో 810 లక్షలటన్నులు ఉత్పత్తి కాగా, 1962—63లో తిరిగి 787 లక్షల టన్నులకు దిగజారిపోయింది. దీనిమూలంగా ఆహారధాన్యాల సరుకు చాలకపోవడం, ధరలువిపరీతంగా పెరిగిపోవడం జరుగుతున్నది. దీనికి తోడు జనసంఖ్య ఏడాదికి నూటికి2.3 వంతున గతరెండు మూడేండ్లుగా పెరుగుతూ రావడం వల్ల పరిస్థితి మరీ దుర్భరమైంది. ఒకవైపున ప్రభుత్వానికి, మరొకవైపున సామాన్య ప్రజలకూ కూడా యీ సమస్యపీడకల అయింది.

ఆహార ఉత్పత్తి

ఐతే ఏ సమస్య పరిష్కరించేందుకైనా కొంత కృషి కొంతనేర్పు కావాలి. సమస్యను నిశితంగా పరిశీలించి యీ కొరతకు గల కారణాలను ముందు నిర్ణయించాలి. దీనిమీదట తేలినదేమిటంటే, యీ సమస్యకు కారణం ఆహారధాన్యాల నిల్వలు తక్కువగా ఉండటమే ముఖ్య కారణం కాదు. ఎందుకంటే దేశంలో ఉత్పత్తి తక్కువైనంతమేరకేకాక ఇంకా ఎక్కువగా విదేశాల నుంచి ఆహారధాన్యాలు దిగుమతి చేసుకోవడం జరుగుతూనేఉంది. 1963లో పి. ఎల్. 480 ఒప్పందంప్రకారం ఈవిధంగా46 లక్షలటన్నుల ఆహారధాన్యాలు అమెరికానుంచి దిగుమతి చేయడం జరిగింది. ఐనప్పటికీ వీటన్నింటిప్రభావం ధరల పెరుగుదలపై ఎక్కువ కన్పించడంలేదు. మొత్తంమీద ఉత్పత్తి లోట్లతోబాటు విపరీతమైన ధరల పెరుగుదలవల్ల, ఆహార సమస్య మరింత గడ్డుసమస్యగా పరిణమించింది.

మరొక నిరుత్సాహకరమయిన విషయమేమిటంటే ఉత్పత్తి చెప్పుకోదగినంత ఉన్న ప్రాంతాలలోనూ, ఆహార మండలాలలోనూ కూడా ధరల పెరుగుదల కనిపిస్తూ ఉంది. ఉదాహరణకు దక్షిణమండలాన్ని తీసుకుందాం. ఆంధ్రప్రదేశ్‌లో వరి, తదితర ఆహారధాన్యాల ఉత్పత్తి 1960—61లో 63.19 లక్షల టన్నులు ఉండగా, 1962—63కు అది 66.52 లక్షల టన్నులకు పెరిగింది. మధ్యకాలంలో1961.62 లోను 67.34 లక్షలటన్నుల్లో రికార్డు అందుకుంది. ఐనప్పటికీ యీ రాష్ట్రంలో స్థానికంగా వివిధ ప్రాంతాలలో కొరత కనిపిస్తూనే ఉంది. ఈ సంవత్సరం మాసూళ్ళు అయినతరువాతకూడా ధరలు ఎక్కువగానే ఉండటం ఆశ్చర్యానికీ ఆందోళనకు కారణమవుతున్నది.

ధరల పెరుగుదల

ఈ పరిస్థితిలో పెరుగుతున్న ధరలు పెరిగినట్లుగానే ఉండటానికి కారణం ఆహారధాన్యాల విషయంలో సక్రమమైన పంపిణీ విధానం ఏర్పడకపోవడమేనని చెప్పవచ్చు. దీనిని క్రమబద్ధంచేసేందుకు ఇంతవరకు అవసరమైన ప్రయత్నాలు జరగలేదు. ప్రొక్యూర్‌మెంటు విషయంలోనూ, కనీసపుధరలు నిర్ణయించడం విషయంలోనూ తగిన విధానాన్ని నిర్ణయించే ప్రధాన బాధ్యత కేంద్రప్రభుత్వానిది. ఐతే కేంద్రానికి, రాష్ట్రాలకూ నడుమ సక్రమమయిన సమన్వయం యీ విషయంలో కుదరకపోవడం వల్ల పనులు ఆ విధానంలో విశృంఖలతోపించడం పనులసవ్యంగా సాగకపోవడం జరుగుతున్నది. దీనికితోడురాష్ట్రాలలోనే వివిధ ప్రభుత్వశాఖలమధ్య సమన్వయపద్ధతి ఇప్పటికీ కూడా లోపంగానేఉంది. ఆహార ఉత్పత్తి విషయంలో ఆహార ధాన్యాలపంపిణీ విషయంలో కేంద్రప్రభుత్వం జారీచేసే తాకీదులూ, సూచనలూ తరుచుగా మారుతూ ఉండడంవల్ల ప్రధానమైన కార్యక్రమాలను కూడా నిరంతరాయంగా కొంతకాలం కొనసాగించే అవకాశం లేకుండాపోతున్నది.

ఈ సందర్భంలో అన్నిటికంటే ఆహారోత్పత్తి సమస్యలు పరిశీలించడం అవసరం. 1962—63లో వ్యావసాయిక ఉత్పత్తిలో 233 లక్షల టన్నులు పడిపోయింది. అన్ని పంటలకంటే పెద్దగా దెబ్బతిన్నది వరిపంట. దానితరువాత గోధుమ. ఈ పరిస్థితులలో మొత్తంమీద 1965—66 కి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యం 1,000 లక్షల టన్నులూ సాధించడంలో కృతకృత్యులం అవుతామా అనే అనుమానంఅధికారంలోఉన్నవారికీ, దేశ ప్రజలలోనూ కూడా కలుగుతుండడంలో ఆశ్చర్యంలేదు.

అధికోత్పత్తి విధానాలు

1963—64 లో ఆర్థికమంత్రి, పార్లమెంటుకు సమర్పించిన ఆర్థిక విషయ నివేదికనుబట్టి వ్యవసాయాభివృద్ధి నిమిత్తం దేశం మొత్తంమీద మంచి విత్తనాలనూ, ఎక్కువగా రసాయనపు ఎరువులనూ, రైతులకు సహకార సంఘాలద్వారా రుణాలనూ, మరింత ఉపయోగకరమైన పనిముట్లనూ, క్రిమిసంహారక ఔషధాలనూ సరఫరా చేయడం జరిగినట్టు తెలుస్తున్నది. దేశంలో క్రమేపీ ఎక్కువగా ఏర్పాటవుతున్న పెద్ద, చిన్న నీటివసతుల వినియోగంలో కూడా 1955—56 సంవత్సరం కంటే 1963—64 నాటికి క్రమేపీ అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తున్నది. చిన్నతరహా నీటివసతులకూ మట్టిలో సారం దిగజారిపోకుండా జాగ్రత్త తీసుకునేందుకూ, పంట మార్పులకూ తగిన ఆర్థిక సహాయం చేసే నిమిత్తం కేంద్ర ప్రభుత్వం వివిధ రాష్ట్రాలకు ప్రత్యేకంగా నిధులను కేటాయించింది. నీటివల్ల సత్వర సత్ఫలితాలు కలుగగలవన్నమన ఉద్దేశంతో యీ కేటాయింపులు జరిగినట్టు మనకు తెలుసు.

ఐతే ఎన్నిరకాల సౌకర్యాలు కలిగించినప్పటికీ, ఆహారధాన్యాల ధరలు, వాటితోబాటు ప్రధాన జీవితావసరవస్తువుల ధరలు కూడా నానాటికీ పెరుగుతూన్నాయేకాని తరగడంలేదు. ఈ రెండు సమస్యలను పరిష్కరించేందుకు సత్వర చర్యలు తీసుకోవడం అవసరం. సమస్య తీవ్రమయినప్పుడు తాత్కాలికంగా ఏవో కొన్ని చర్యలు తీసుకోవడం, తీవ్రత కొంత తగ్గినతర్వాత మరల ఆ విషయం శ్రద్ధ చూపకపోవడంవల్ల యీ సమస్య ఒకవిధంగా శాశ్వతసమస్యలా ఐకూర్చుంటుంది. ఉత్పత్తిలక్ష్యమే ప్రధానంగా తీసుకున్నవాడు అందుకు తగిన సౌకర్యాలు, అవకాశాలు, సహాయం రైతులకు కల్పించాలి. అతను పండించిన పంటకు కనీసం ఇంత ఆదాయంవచ్చి తీరుతుందన్న నమ్మకం కలిగించాలి. అవసరమయిన సాధనసామగ్రి సర్దైన కాలానికి తగినంతగా సరఫరాచేయాలి. ఆ వృత్తికి సంబంధించిన ప్రధాన విషయాలలో ఆధునిక విజ్ఞానం నిరంతరం అందజేస్తూ ఉండాలి. తరతరాలుగా మన రైతులలో చాలామంది సంప్రదాయానికి బద్ధులై ఉన్నవారు కాబట్టి వారికి అభివృద్ధిమార్గాలను చూపించడం మన కర్తవ్యం. ఆ విధంగా జరిగినచోట్ల రైతులు వాటిని ఆదరణలో పెట్టడానికి ఉత్సాహం చూపడం చాలాచోట్ల మనంచూస్తున్నాం.

ఇది ఇలాఉండగా ఉత్పత్తిదారులలో కూడా ముఖ్యంగా పెద్దరైతులలో—ఒక చెడ్డ అలవాటు ఉంది. పంటలతయారయినతరువాత వారి అవసరాలకు పోను మిగిలినది విడుదలచేయకుండా నిల్వచేసుకుంటూ ఉంటారు. పూర్వకాలం ఇది మంచి అలవాటుగా ఉండినప్పటికీ, ఇప్పటి పరిస్థితులలో దానివల్ల దేశ, ప్రజాహితాలకు విరుద్ధంగా ఉంటున్నది. వారు అనుకున్నంత ఎక్కువధరవచ్చే వరకూ ఆహారధాన్యాలను అమ్మకానికి చూపరు. ఇటువంటప్పుడు ప్రొక్యూర్‌మెంటు ధరలనిర్ణయం విధానం సక్రమంగా అమలుజరిగినట్లయితే యీ అలవాటు వదలిపోతుంది. వీలయినంత ఎక్కువధర రాబట్టుకోవాలని ఆశించడంలో రైతులకు లాభకరంగా కొనుగోలుధరలు నిర్ణయించడం ఎంతఅవసరమో, వాటివల్ల వ్యవసాయదారులకు నేరుగా లాభం కలిగకుండా మధ్య వ్యాపార్తల జేబులు మాత్రం నిండకుండా చూడడం కూడా అంతే అవసరం. అందువల్ల పెరిగే ధరలు పెరుగుతూనే ఉన్నా రైతుల ఆర్థిక స్థితి అధమావస్థలోనే ఉంది.

ప్యాకేజీ పథకం

దీనికంతకీ చేయవలసిందేమిటంటే, అధిక ప్రయోజనకరమైన ఉత్పత్తి విధానాలను అనుసరించేందుకు తగిన విజ్ఞానం వారికి ప్రభుత్వ శాఖద్వారా అందజేయాలి. 'ప్యాకేజి పథకం', లోని సారాంశం ఇదే. దీనిని ఎక్కువ ప్రాంతాలలో ఆచరణలో పెట్టడంవల్ల, ఎక్కువపంటలు పండేందుకు దోహదంచేయడం అవుతుంది. ఈ పథకం నిమిత్తం వివిధ మార్గాలలో అదనంగా ఖర్చుచేయవలసివచ్చినా ఇతోధికమైన ఉత్పత్తి పెరుగుదలకు అది తప్పక దోహదకారి కాగలదు.

ఉత్పత్తి విషయం ఇలా ఉండగా తిండిగింజల

(మిగతా 8 వ పేజీలో)

తాజా ఢిల్లీ... ట్రంక్ భోగట్టా

ఈ వారంలో హైదరాబాద్ నగరంలో ఎక్కడవిన్నా.. మంత్రులను గురించిన ఆలోచనలే.. పాతమంత్రులంతా వుంటారా? లేదా? అనేది ఒకప్రక్క ఆలోచన. క్రొత్త వారెవరు వస్తారా? అనేది మరో ఆలోచన...

వీటిని గురించి ఎవరికి తోచిన వూహాగానాలు వారు చెయ్యడంజరుగుతున్నది. అసంబ్లీ క్వార్టర్సు ముందు పచ్చ గడ్డి మైదానంలో గుంపులు, గుంపులుగా కూర్చుని చర్చలు...

'పాత మంత్రులల్లో కూడా ఒకరిద్దరు మారే సూచనలున్నాయి..తప్పదు.ఆఇద్దరు ఎవరంటారా మీకు సాయంత్రం అయిదింటికల్లా చెపుతా... నిశితైన సమాచారం..తప్పకుండా కలుసుకోండి'' అని ఒకరు....

''పాతవారిలోమార్పులేమీవుండవంటున్నారే... పోస్తే ఒకరిద్దర్ని క్రొత్తవారిని వేస్తారట....లేకపోతే లేదట. ఇది గట్టి సమాచారమేనని ఒకాయన ఇందాక చెప్పాడే'' అని నిన్న పెద్దమనిషి అనడం....

''మీరవేమీ వినకండి.. తెలిసీ తెలియకుండా అనేకం చెపుతారు...మనకి సరాసరి ఢిల్లీనుంచి వస్తాయి.. కాకపోతే మధ్యే చిన్న మజిలీ వుంది. వార్తలు అక్కడ వాలి కొంచెం రెక్కలు విదిలించుకొని, మనదగ్గరికొచ్చేస్తాయి. నేచెప్పేది— హైదరాబాద్ లేటెస్టుకాదు...ఢిల్లీ లేటెస్టు.. తాజా ఢిల్లీ...ట్రంకాల్ భోగట్టా...'' అంటాడాయన.

మరోజట్టు ఇలా చెప్పుకొంటూ వుంటున్నది. 'ముగ్గురు కొత్తమంత్రులు తప్పరు. ఒక కాపు, ఒక రెడ్డి, ఒక హరిజన్. పేర్లు ఎప్పుడో తేలిపోయాయి. అది తెలియక చాలామంది — ఇంకా ప్రయత్నాలు చేస్తున్నారు పాపం. అందులో ఒకాయన అప్పుడే ఇంటికి తంతిపంపాడు. ''29 వ తేదిన ప్రమాణ స్వీకారం..ఆరోజున పిల్లలూ, నువ్వూ వచ్చెయ్యండి.. 30 వ తేది ఇల్లూ కారూ ఇచ్చేస్తారు... ఒక పది రోజులుండి మంత్రి హోదాతో మనం ఇంటికి వెడదాం....'' అని. వాళ్ళు వచ్చేస్తున్నారు...పేరు చెప్పకుగాని, మంచి మంత్రి... మనకక్కావలసినవాడూ, మర్యాదగలవాడూ. ఆర్థికశాఖకైతే వస్తుగా వుంటాడుగాని అయితే ఆయన అక్కరలేదంటున్నాడు. సహకారమంటే ఇష్టంట... సాంఘికక్షేమ శాఖ అంటే ఎంతో హుషారు.

గన్‌మాన్ బంగళా...కారు...

'నే చెప్పానాయన ... ''ఫలానా శాఖ అని అడగబోకండి.. ఏది ఇస్తే అదే చెయ్యొచ్చు. హోదా అన్నింటికీ ఒకటే మంచికారు...గన్‌మాన్...ఇద్దరు ముగ్గురు పి. ఏలు...బంగళా.. ఇవన్నీ సమానమే!...ఫైల్సు భేదం...సాయంత్రానికి ఇరవై ఫైళ్ళు సంతకాలు చెయొచ్చు''అని. ఆయనకూడా అవునౌ నిజమన్నాడు. ఒక మంత్రి ఖాయం. తక్కిన ఇద్దరూ రాత్రి ఏడింటికి లోపల తేలతారు—అంటా డాయన.

ఇద్దరు ప్రముఖులు కాఫీహోటల్లోకూర్చుని ''కడప మాటేమిటి అంట!...''అన్నా డొకాయన. ''కడపదాకా పోతావు?.. అనంతపురం ఖాళీ అయింది. అది అలా అట్టేపెట్టడమా!.. అనంతపురం ముఖ్యమంత్రుల స్థాన మనలు.. మామూలు మంత్రి అయినా లేకపోతే!...''

అవతల బల్లమీద వున్న మరో పెద్దమనిషి ఆ సంభాషణ ఆలకించి కడపా, అనంతపురం అంటూ లెక్కకడుతున్నారు. అలా అయితే తేలదసలు లెక్క...రాయలసీమ కెందరు? అని ఆలోచించండి. ఒకమంత్రిగారున్నారు..ఇంకొకరు రావాలి...వచ్చేస్తారు. అక్కడితో మీకోటా పూర్తి అవుతుంది. జిల్లాల లెక్కను పోతే...నల్లగొండకేరి? ఖమ్మం మెట్టుల కెవ్వడున్నారు? మహబూబ్‌నగర్‌కి లేరు. మెదక్‌కి లేరు. ఆదిలాబాద్ అసలు జీరో..

''అటు సర్కారుల్లోకిపోతే శ్రీకాకుళానికెక్కడున్నారు? ఉభయ గోదావరులకెవరున్నారు. గుంటూరు కిద్దరు పడిరి, కృష్ణకిద్దరుండిరి. హైదరాబాద్ నగరానికే నలుగురుండిరి! — అలా జిల్లాల లెక్కనుపోతే కుదురదు'' అన్నా రాయన.

గుమ్మంలో సోడాబుడి పగిలిందిట

అయితే కులాలలెక్కన మాత్రం కుదురుకుండేమిటి ? ఆరు రెడ్లు అయిదయ్యాయి. మళ్ళీ ఆరవుతాయి. తక్కిన వాళ్ళెంతమంది ఏరి? కాపులసీటు అసలు ఖాళీ. కనుక అదీ కుదురదు.. మంచి పలుకుబడీ, చురుకుతనం వున్నవాళ్లను వేస్తారుగాని, జిల్లాకోమంత్రి అనీ, కులానికో మంత్రి అని లెక్కకట్టుకొంటూ పస్తే ఏం కుదురుతుంది'' అని ఆయన గంభీరోపన్యాస మిచ్చారు.

శాసనసభ్యులగదులముందుజనం ఎక్కువయా రీవారంలో. ఏగదిముందైనా పదిమంది చేరితే ''ఏమిటి ఆగదిలో ఆయనపేరు వచ్చేసిందా!... లేకపోతే ఎందుకు చేరుతారు?'' అనుకోవడం కూడా జరిగింది. ఎవరి గదిముందో ఒక సోడా బుడ్డి పగిలింది. ఆశబ్దానికి అంతా చేరితే— ఆయనకు మంత్రి పదవి వచ్చిందేమోనని— కొందరు పరుగెత్తారట....

మామూలుగా మంచుని మాట్లాడే ఎం.ఎల్.ఏ. లు ఆగకుండా త్వరగా వెళ్ళిపోతుంటే— ''ఏమిటీయన నిలవడంలేదు...ఒకవేళ జాబితాలో పడలేదుగదా! అని విస్తుపోతున్నారు కూడా!

అదివిన్న మరో పెద్దమనిషి 'ఆయనకు మంత్రి పదవి రాదులెండి''.. మరో పదవి రాబోతున్నది. ఆ విషయంలో ఆయన వెడుతున్నారు.....తొందరగా వెళ్ళేవాళ్ళంతా మంత్రులవుతారంటే ఎలా!'' అని సంజాయిషీ చెప్పాడు.

మీరువచ్చితీరాలి సార్ !

కొందరు ఫలానివాళ్ళు మంత్రులయ్యే అవకాశంవుందని తెలిస్తే చాలు...ఎందుకైనా మంచిదని వాళ్ళదగ్గరికి వెళ్ళో, ఫోనుచేసో ముందుగానే థాంక్సు చెప్పేస్తున్నారు. ''అంత రూఢిగా చెప్పేస్తున్నారేమిటి? అవుతాడో, లేడో'' అని ఎవరన్నా అంటే''పోనిద్దురూ!అయితేమనమన్నమాటమళ్ళీ జ్ఞాపకం చేసి, కొంచెం మంచిగా మాట్లాడొచ్చు. లేకపోతే మనం కనపడంగదా! వచ్చిన చిక్కేమిటి? ఈ ధైర్యంతోనే సుమారు పదిమందికి థాంక్సు చెప్పేశాను అంటారు.

మొన్న ఒకాయన అసలు పేరే బయటకు రాని ఒక పెద్దమనిషితో ''మీరు రావాలిసార్! చాలా నిండుగా వుంటుంది మంత్రివర్గం. మీకున్న స్థాయి ఎవరికుంది సార్!... మీరు రావాలని మా అందరి అభిప్రాయం. నేనే సంగతి అందరికి చెపుతున్నా...'' అంటున్నాడు.

అవతల వ్యక్తి తెల్లముఖం వేసి చూస్తున్నాడు. ఒకవేళ ఎక్కడైనా తనపేరు వచ్చిందేమోనన్న ఆశ బయలుదేరిందాయనలో. మాద్దాం మీ మాట ప్రకారం అయితే....అయితే...'' అంటున్నాడు.—

'అయితే నాదో చిన్న రిక్వెస్టు సార్?''

ఆయన గారు అప్పుడే ఏదో శిఫార్సు అడుగుతున్నాడనుకొన్నాడు. ''ఏమిటి?'' అన్నాడు.

''ఫస్టున మీరు మా టీపార్టీకి రావాలిసార్.. స్మాల్ పార్టీ...ప్రామిస్ చెయ్యండి సార్'' అని చెయ్యి పట్టుకొన్నాడు.

ఆయనగారు ఏమంటాడు. సరే తప్పకుండా'' అన్నాడు.

అన్ని తెలుగులావీలు సార్ !

''రోజ్ గార్లండ్సార్...ఆల్ వైట్‌రోజెస్... సెంటులో ముంచివుంచుతాం... మీలాంటివారు వస్తుంటే..ఏంకావాలిసార్... అదృష్టం, మా అదృష్టం!....'' అన్నా డాయన.

ఇలాటి సంభాషణలు ఎన్నో వినవస్తున్నాయి. వీటిలో తొంభైతొమ్మిది పాళ్ళు వూహాగానాలు... ఏ ఒకటో కొంచెం ప్రచారంలో వున్న వార్త... ఇవన్నీ 29 వ తేదీతో ఆగిపోతాయి.

గ్రంథాలయాలకు 'బుక్ గ్రాంటు'

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఒక గ్రంథాలయాల గ్రాంటుల సందర్భంలో ఒక క్రొత్త పద్ధతి అమలులో పెట్టడానికి ఆలోచిస్తున్నట్టు తెలిసింది. గ్రంథాలయాలకిచ్చే గ్రాంటులలో కొంతభాగం తగ్గించి దానిక్రింద కొన్ని ఉత్తమమైన గ్రంథాలు కొని ఇవ్వాలని వారి సంకల్పం. బుక్‌గ్రాంటు అన్ని గ్రంథాలయాలు తప్పక స్వీకరించాలి.

దీనికిగాను ఒక ఉపసంఘం ఏర్పాటు చేయబడింది. దీనికి మంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావు అధ్యక్షుడు. శ్రీ పావులూరి గోపాలకృష్ణయ్య కన్వీనరు. డా. దివాకర్ల వెంకటావధాని, డా. గిడుగు సీతాపతి శ్రీయుతులు డి. రామానుజరావు, ఏ. శ్రీనివాసరావు (వేటపాలెం) గారలు సభ్యులు.

ముఖ్యంగా కేంద్ర రాష్ట్ర సాహిత్య ఎకాడమీల ప్రచురణలు, సదర్న్ ఇండియన్ బుక్‌ట్రస్ట్ ప్రచురణలు, బుక్‌గ్రాంటుక్రింద ఇవ్వబడతాయి. గ్రంథాలయాలకు మంచి గ్రంథాలు సమకూర్చడం, గవర్నమెంటు ప్రచురణలకు తగిన వినియోగం కల్పించడం — ఈ స్కీము సుభోద్దేశంగా భావించబడింది.

—రాపూరు

లేఖలు

సత్యాగ్రహాన్ని బలపరచేశాసన సభ్యులు రాజీనామా ఇవ్వాలి

ఆర్యా,

ఇప్పటికి దాదాపు ఏబది రోజుల నుంచి రాష్ట్రంలో అదనపు భూమిశిస్తు నిరసన సత్యాగ్రహం జరుగుతున్నది. ఈ సత్యాగ్రహంలో ఇప్పటికి 70 వేలమంది పాల్గొన్నట్టు సత్యాగ్రహ నిర్వాహకులు అంటున్నారు. ఒక్క రాష్ట్రంలో 70 వేలమంది పాల్గొంటె ప్రభుత్వం స్తంభించిపోయి ఉండవలసింది. అది జరగలేదు సరిగదా, రాష్ట్రంలోని ప్రజాజీవితంపై కూడ సత్యాగ్రహప్రభావం పెద్దగా కనబడడంలేదు. దీనికి కారణం సత్యాగ్రహానికి, సత్యాగ్రహుల ప్రవర్తనకు నైతికబలం లేకపోవడమే.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక ప్రక్క రైతులపై భూమిశిస్తునూ, మరొక ప్రక్క శాసనసభ్యుల జీతాలనూకూడా పెంచుతూ శాసనం చేసింది. అప్పుడుతాత్కాలికంగా ప్రతిపక్షాలశాసనసభ్యులుజీతాల పెంపుదలను నిరసించిఉండవచ్చు. అంతేగాని జీతంలో పెరిగిన మొత్తాన్ని వారు నిరాకరించలేదు. కాంగ్రెసు శాసనసభ్యులతోపాటు ప్రతిపక్షాల శాసనసభ్యులు కూడ మాటవరసకు వ్యతిరేకించినా ప్రస్తుతం అధికజీతం తీసుకుంటూనేవున్నారు. మాటలకూ, చేతలకూ సామరస్యంలేని వీరి ప్రవర్తనలో నైతికబలంలోపించింది. ప్రజలనుంచి పన్ను రూపంలో వచ్చిన ఖజానానుంచి తాము అధిక జీతాలు తీసుకుంటూ,రైతులపై పన్నులభారం ఎక్కువైందని చెప్పడంలో సబబు కనపడడంలేదు.

ప్రజాస్వామ్యంలో అధికసంఖ్యాక వర్గాల నిర్ణయం అమలుజరగక తప్పదు. అలా అని అల్పసంఖ్యాకవర్గాలు తమ అంతరాత్మను ఎదిరించుకోవాలనికాదు. మెజారిటీ నిర్ణయమిస్తే మైనారిటీ వ్యతిరేకింపదలచుకున్నప్పుడు మైనారిటీ మొదట చిత్తశుద్ధి ప్రదర్శించాలి. అసెంబ్లీలో కాంగ్రెసు పార్టీకి మెజారిటీ ఉండడంచేత అదనపు భూమిశిస్తుచట్టాన్ని నెగ్గించుకుంది. ప్రతిపక్షాలు మైనారిటీ అవడంచేత వారి సవరణలు వీగిపోయాయి. మైనారిటీ వ్యతిరేకించినా ఒకసారి నిర్ణయం అయిపోయిన తర్వాత శాసనసభ్యులందరూ ఆ నిర్ణయానికి బాధ్యులే.

ఆ విధంగా శాసనం ఆమోదింపబడినతర్వాత మైనారిటీలుగా ప్రతిపక్షాలుకూడా ఆ నిర్ణయానికి కట్టుబడి ఉండాలి.ఒకవేళ మైనారిటీ అంతరాత్మ 'మెజారిటీ' నిర్ణయాన్ని అంగీకరించలేనిపక్షంలో ముందు తను ఆ సంస్థనుంచి వైదొలగి తర్వాత ఆ నిర్ణయాన్ని వ్యతిరేకించాలి.అంటే అసెంబ్లీనుంచి ప్రతిపక్ష సభ్యులు రాజీనామా యిచ్చి పిమ్మట అసెంబ్లీ నిర్ణయాన్ని వ్యతిరేకించాలి. అలా చేయక ప్రజలకు అసెంబ్లీ నిర్ణయానికి వ్యతిరేకత కనబరుస్తూ, అసెంబ్లీ సభ్యులుగా అవకాశాలన్నీ పొందుతూ ''దుష్ట [illegible] ప్రతి పుట్టింది.

ప్రజాస్వామ్యంలో నైతికస్థాయిని కాపాడవలసిన బాధ్యత అందరిమీదా ఉంది. కనుక ప్రతిపక్షాలు నైతికధర్మాన్ని తప్పినప్పుడు వారి ఇది గుర్తుచేయడంకూడా ప్రజల కర్తవ్యమే. అందువలన సత్యాగ్రహాన్ని బలపరిచే సభ్యులు రాజీనామా యివ్వాలి.

గుళ్ళపల్లి రామబ్రహ్మం, కురుమద్దాలి.

కండగలవాడికే బస్సులో సీటు

ఆర్యా,

మా పశ్చిమ గోదావరిజిల్లాలోని బస్సులు జాతీయముచేసి మూడు సంవత్సరాలయినది. కాని రవాణా సౌకర్యాలు మాత్రము నానాటికీ తీసికట్టుగానే ఉన్నవి. తూర్పుగోదావరిజిల్లాలోని రవాణా సౌకర్యాలకీ, వీటికీ హస్తిమశకాంతరం భేదముంది. ఆ జిల్లాలోని ప్రయాణీకుల అదృష్టవశాత్తూ ప్రభుత్వం బస్సులను జాతీయం చేయలేదు. రామదాసు ట్రాన్స్ పోర్టు వంటి ప్రయివేటు సంస్థల ఆధ్వర్యంలో రవాణా సౌకర్యాలు అక్కడ ద్విగుణీకృతం అయాయి.

నేను దొడ్డిపట్ల వాస్తవ్యుడను. దొడ్డిపట్ల చాలాకాలంనుంచి మంచి ట్రాఫిక్ సెంటరుగా ఉంది. రోజుకు 4 లేక 5 వందలమంది ప్రయాణీకులుంటారు. అయినా మొత్తం 8 లేక 10 బస్సులకంటే బయలుదేరవు. అంటే సగం మందికిపైగా ప్రయాణాలు ఆపుకోవలసిందే. దొడ్డిపట్ల వచ్చు ప్రయాణీకుల స్థితికూడా ఇంతే. నేను ప్రతిరోజు సాయంకాలం నర్సాపురం నుంచి దొడ్డిపట్ల వస్తూవుంటాను. ఆశ్చర్యమేమిటంటే—గత మూడు సంవత్సరాలుగా నేను ఏ ఒక్కరోజూనా సకాలంలో ఇంటికిచేరలేదు. నరసాపురంలో బస్సు ముచ్చటకు ఒక్కసారైనా నియమిత కాలానికి బయలుదేరదు. పొరపాటున్న బయలుదేరినా గమ్యంచేరేదాకా నమ్మకంలేదు. కారణం—బస్సుల దుస్థితి. దానికి కారణం—డిపోల అధ్వాన్న పరిస్థితి. దానికి కారణం—అధికారుల అయోమయస్థితి.

పోతే, పాలకొల్లు బస్సుస్టాపులో తీర్థప్రజల సమావేశం. బస్సుకోసం ఈశ్వరప్రార్థన, అయిదారు గంటలకు ఒకబస్సు ఆగమనం! అంతవరకు బస్సుకోసం నిరీక్షించి నీరసించిన జీవాలకు కుస్తీపోటీ, ప్రాణాలకు తెగించి బస్సులో సీటుకోసం తోపులాట, చివరకు కండకలవాడిదే సీటు. తోపులాటలో బస్సు ఎక్కలేని దీనులు తిరోగమించవలసినదే. ఈ కోలాహలంలో జేబుదొంగల స్వైర విహారం లేకపోలేదు.

బస్సులో కాలబడ్డ ప్రయాణీకులను రవాణా అధికారులను, తద్వారా ప్రభుత్వాన్ని దూయబట్టువారు లేరు. ఇకనైనా ప్రభుత్వం ఈ విషయాన్ని గ్రహించి ఈ ప్రాంతంలో రవాణా సౌకర్యాలను పెంచేందుకు ప్రయత్నిస్తారని ఆశిస్తున్నాను.

చేగొండి వెంకట రామదాసునాయుడు, దొడ్డిపట్ల, ప. గో. జిల్లా.

ఇండస్ట్రియల్ ఎమర్జెన్సీ ట్రయినింగు విద్యార్థుల ఇక్కట్లు

ఆర్యా,

క్రిందటి సంవత్సరములో గవర్నమెంట్ ఆఫ్ [illegible] టెక్నికల్ ఎడ్యుకేషన్ [illegible] నవంబరులో ఆరుమాసములు ఇండస్ట్రియల్ కోర్సు (ఎమర్జెన్సీ) అని పెట్టినారు. అది ఎక్కువగా డిఫెన్సు విషయమై నెలకొల్పిరి. అందు దాదాపు ప్రతి ఇండస్ట్రియల్ ట్రయినింగ్ ఇన్‌స్టిట్యూట్ లోనూ మూడువందలమంది ట్రయినింగు అయి 99 శాతం కృతార్థులైరి. వారికి ప్రభుత్వము నేటివరకు ఒక ఎప్రంటిస్ కోర్సుకైనా పిలువలేదు.

తేది 4—1—1964 ఇండస్ట్రియల్ ట్రయినింగు విశాఖపట్నం—7 వారు నెం. ఇ. 1581/1963 ప్రకారము 14—1—64 తేదీని విశాఖపట్నమను ఇండస్ట్రియల్ ట్రయినింగు ఇన్‌స్టిట్యూట్‌లో ఇంటర్వ్యూకి రమ్మని ఎమర్జెన్సీ ట్రెయినింగ్ అయినవారినందరిని పిలిచినారు. ఇంటర్వ్యూలో సెలెక్టు అయినవారికి కోరాపుట్టి ఎయిరోయింజను ఫ్యాక్టరీలో ఒకటిన్నర సంవత్సరములు ఎప్రంటిసు ఇచ్చిన తదుపరి అయిదేండ్లు వారు చెప్పిన పనిచేయుటకు బాండ్రాసి ఇంటర్వ్యూకాలమందు జతపరచవలెనని ప్రతి ట్రయినీకి ఇంటర్వ్యూకార్డుతో బాండుఫారము జతపరచి పంపినారు. తీరా ఇంటర్వ్యూకి వెళ్ళగా కోరాపుట్టినుండి రిసీవింగ్ ఆఫీసరువచ్చి 18 మాసముల ట్రయినింగు ప్యాసయిన విద్యార్థులే కావలె. మీరు మేము ఇంటర్వ్యూ చేయము అని తిరిగి ఎమర్జెన్సీ ట్రెయినీలను పంపివేసినారు.

ఇన్‌స్టిట్యూట్‌కు, ఎంప్లాయిమెంటువారికి ఏమీ రూల్సు తెలియకుండగనే ఈ ఇంటర్వ్యూలు ఎమర్జెన్సీ ట్రయినీలకు పంపినారనడం సాహసమేకదా! ఎమర్జెన్సీ ట్రెయినింగు అయిన విద్యార్థులబాధలను ప్రభుత్వము గుర్తించివెంటనే మిగతా 12 నెలలు ట్రెయినింగు యిచ్చి పూర్తి సర్టిఫికెట్టు ఇచ్చి, ఆ 18 మాసముల వారితో సమాన అర్హులుగా చేయుటగాని, లేదా ప్రతి కంపెనీకి కూడా ఆరుమాసముల ట్రయినింగు అయిన విద్యార్థులకు ప్రతిదానియందు 18 మాసములవారితో కూడా చెల్లుకొనుటకు అవకాశము ప్రభుత్వము త్వరలో జారీచేయగలందులకు ట్రయినీల తరుపున కోరుతున్నాను.

తమిరి విశ్వనాథాచార్యులు, విజయనగరము.

భార్యాభర్తలకు ఒకేవూరిలో ఉద్యోగావకాశం

ఆర్యా,

భార్యా, భర్తలలో ఒకరొకచోట, మరొకరు మరొకచోట ఉద్యోగం చేస్తూన్న సందర్భాలలో ఇరువురు ఒకే వూళ్లో ఉద్యోగంచేసే అవకాశం కలిగించడం న్యాయమని కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి, అట్టి సౌకర్యం కలుగ జేస్తున్నవి.

ప్రయివేటు సంస్థలుకూడా ఆయా ఉద్యోగుల అభ్యర్థనపై, వారి సంస్థకు శాఖలు వున్న ప్రదేశాలకు బదిలీ చేస్తూండడం సర్వవిధాలా వాంఛనీయం.

శిష్ట్లా యజ్ఞనారాయణ.

నికోసియా, మార్చి 19:— నేటి ఉదయం ఇక్కడకు పశ్చిమంగా 40మైళ్ళదూరంలోవున్న టర్కిష్ సైప్రియట్ గ్రామం ఘాజివెరాన్ వద్ద పోరాటం ప్రజ్వలించినట్టు ఒక బ్రిటిష్ సైనిక ప్రతినిధి విశదంచేశాడు.

సంక్షేమ పథకాలకు మరింతగా గ్రాంట్లు

—: x :—

అవసరమని అసెంబ్లీలో సభ్యుల సూచనలు

హైదరాబాద్, మార్చి 19:— సంక్షేమ పథకాలకు తగినంతగా గ్రాంట్లు ఇవ్వవలసిన ఆవశ్యకతను గురించి నేడు శాసనసభలో ప్రభుత్వ, ప్రతిపక్ష సభ్యులు పలువురు నొక్కి చెప్పారు.

షెడ్యూలు జాతుల, కులాల, తదితర వెనుకబడిన తరగతుల సంక్షేమానికి నిన్న ప్రవేశపెట్టబడిన పద్దుపై నేడు కూడా చర్చ జరిగింది.

శ్రీ పి. రాజగోపాలనాయ్డు (స్వతంత్రపార్టీ) ఆటవీ సహకార సంఘాలు ఏర్పాటుచేసి అక్కడ గిరిజనులు ఉత్పత్తి చేసిన వస్తువులకు గిట్టుబాటయే ధరను హామీ ఇచ్చినందుకు హర్షాన్ని వెలిబుచ్చారు. ఈ సహకారసంస్థలద్వారా దళారీలు దోపిడీచేయడాన్ని నిరోధించమని ఆయన కోరారు. కుటీర పరిశ్రమలకై వెనుకబడిన తరగతులకు ఇవ్వడానికి చేసిన ప్రతిపాదన ప్రస్తావించి, అవి లాభదాయకంగా వుండటంలేదని సభ్యుడు అన్నారు. అందువేత లాభదాయకంగా వుండే కుటీరపరిశ్రమలకు సహాయం చేయాలనీ, జిల్లాకలెక్టర్లు స్కాలర్షిప్పులు మంజూరుచేసే విధానం కొనసాగాలనీ ఆయన అన్నారు.

శ్రీ సి. గంగిసెట్టి (కాం) మాట్లాడుతూ ఈ పద్దులో ఇండ్లస్థలాలకు జిల్లాకు రు. 1 లక్ష చొప్పున రు. 20 లక్షలు కేటాయించినట్లుగా పేర్కొన్నా, తూర్పుగోదావరిజిల్లాలో ఇండ్లస్థలం ఎక్కువఖరీదుగా వున్నందున ఈ సొమ్ము ఏవిధంగానూ చాలదని అన్నారు. 16 ఎకరాలుమాత్రమే లభ్యం అవుతుందనీ, 50 కుటుంబాలకన్న తక్కువ కుటుంబాలకు ఇండ్లస్థలాలు ఇవ్వవచ్చుననీ, అలాంటి జిల్లాలకు కేటాయింపు ఎక్కువగా వుండాలనీ సూచించారు. సాంఘిక సంక్షేమశాఖ నిర్వహిస్తున్న పాఠశాలల్లో తగిన పరికరాలు లేవనీ, తరగతులు చెట్లక్రింద, ఆరుబయట నిర్వహిస్తున్నారనీ శ్రీ గంగిసెట్టి పేర్కొన్నారు.

షెడ్యూలుజాతులకు కేటాయించిన సొమ్ము చాలాతక్కువగా వున్నదని శ్రీ జి. వెంకటేశ్వర్లు (కాం)అన్నారు. 13 లక్షలమంది గిరిజనులకు సరిపడేటట్లుగా వసతిగృహాలు ఎక్కువసంఖ్యలో నిర్మించాలని ఆయన కోరారు. జిల్లాకు ఐదు గృహాలు చొప్పున నిర్మించాలనిపద్దులో సూచించబడిందనీ, ఈ పద్ధతిలోఐతే గిరిజనులందరికీ గృహాలు నిర్మించడానికి ప్రభుత్వానికిఎంతోకాలం పడుతుందనీ, కనీసం ఏడాదికి 50 ఇండ్లు నిర్మించాలనీ శ్రీ వెంకటేశ్వర్లు సూచించారు. హరిజనులకు ఇండ్లస్థలాలు సేకరించడానికి కావలసిన అధికారం సాంఘిక సంక్షేమశాఖకు ఇవ్వాలని ఆయన అన్నారు. కృష్ణా, గుంటూరు, నెల్లూరు, అనంతపూర్ జిల్లాలలో గిరిజనులకు రిజర్వుచేసిన నియోజకవర్గాలు రద్దుచేసే ప్రతిపాదనవల్ల ఆ జిల్లాలోని గిరిజనుల సంక్షేమానికి దెబ్బతగులుతుందని ఆయన అన్నారు. ఆ నియోజకవర్గాలు రద్దుకాకుండా మంత్రివర్గం ప్రయత్నించాలని ఆయన అన్నారు.

రాష్ట్రంలో 264 వేల గిరిజన కుటుంబాలు వున్నాయనీ, వారందరికీ ఇండ్లు, బావులు సమకూర్చడానికిప్పుడు అమలుజరుగుతున్న పథకాల తీరుచూస్తే కనీసం వెయ్యిసంవత్సరాలైనా పడుతుందనీ, ఎన్ని శ్రీకాళికలు పూర్తికావాలో ఎవరికీ తెలియదని శ్రీ ఇ. సుబ్బారావు (కమ్యూ) అన్నారు. హరిజన హాస్టళ్లకుఇచ్చే బోర్డింగ్ గ్రాంటును పెంచాలని ఆయన అన్నారు.

వసతిగృహాలు

శ్రీ ఏసుపాదం(కాంగ్రెసు)తన ప్రసంగంలో యిలా అన్నారు.

ప్రభుత్వం నిర్వహించే వసతి గృహాలలోనే తలసరి భోజనపుఖర్చులు నెలకు 40 రూపాయలవుతుంటే, ప్రైవేటు వసతి గృహాలు 15 రూపాయలలోఎలానెలసరి భోజనవసతులుకల్పించగలవు? కనుక ప్రభుత్వం భోజనభృతులను పెంచాలి. వెనుకబడిన తరగతులకోసంఉపకారవేతనాల కేటాయింపుమాత్రం ఎదుగూ బొదుగూలేకుండాఒకమాదిరిగానేవుంది. ఉపకారవేతన యోగ్యులయిన అర్జీదారులసంఖ్య నానాటికి పెరుగుతున్నది. ఈ సొమ్ముకేటాయింపుకూడాతదనుగుణంగాపెంచాలి. ఏజన్సీప్రాంతీయులకిచ్చే చాలా సదుపాయాలు మా నియోజకవర్గంలోనివారికికూడా కలుగజేయాలి. స్త్రీ సంక్షేమ శాఖోద్యోగులదృష్టి యెంతవరకూ అగ్రవర్ణ స్త్రీల సంక్షేమం మీద తప్ప హరిజనవనితలమీదకు ప్రసరించదు.

యానాదుల అభివృద్ధి

శ్రీ వై. పెంచలయ్య(కాంగ్రెస్)మాట్లాడుతూ హరిజన, గిరిజన, నిమ్నజాతి, వెనుకబడిన కులాలవారి సంక్షేమ, ఆర్థికాభివృద్ధి నిమిత్తం ప్రభుత్వం తీసుకున్న వివిధ చర్యలను పేర్కొని 1936 నాటికీ, నేటికీ నెల్లూరు జిల్లా యానాదులు సాంఘికంగానూ, ఆర్థికంగానూ యెంతో పురోగతిని సాధించారని సోదాహరణంగా నిరూపించారు.

నత్తనడక పథకాలు

శ్రీమహమ్మద్ తహసిన్(కమ్యూనిస్టు)చర్చలో పాల్గొంటూ యిలా అన్నారు: బడ్జెట్‌లో పేర్కొనబడ్డ సంక్షేమపథకాల నత్తనడకచూస్తుంటే యింకో శతాబ్దంగడచిన గిరిజనులస్థితిగతులలో మార్పువచ్చేటట్లు కనిపించడంలేదు. ప్రభుత్వం యిప్పి పథకాలను అమలు పరచి వస్తేకే కళాశాలల్ నూ, ఉన్నత పాఠశాలల్ నూ చదువుకుంటున్న గిరిజనులను వ్రేళ్ళమీద లెక్కపెట్టవచ్చు. విశాఖపట్నంలోఏర్పాటైన గిరిజన అభివృద్ధి కార్పొరేషన్ తృప్తికరంగా పనిచేయడంలేదు. గిరిజనుల ఉత్పత్తులకు న్యాయమైన ధరలు రావడంలేదు. గిరిజన బ్లాకులసంక్షేమ పథకాల నిమిత్తం కేంద్రం పది లక్షల రూపాయలను ప్రత్యేకంగా మంజూరు చేసినప్పటికీ ఆ సొమ్ము ఒక్క బ్లాకులోకూడ వినియోగింపబడలేదు. భద్రాచలంలో ప్రారంభించిన బ్లాకులో ఎట్టి వసతులు లేవు.

సొమ్ము దుర్వినియోగం

ప్రభుత్వం యెంతో సొమ్ము ఖర్చుపెడుతున్నామని చెప్పినప్పటికీ, ఆ సొమ్ము సక్రమంగా ఖర్చు కావడంలేదని శ్రీ బి. జానకిరామ(కాంగ్రెసు) అభిప్రాయపడ్డారు. ''కరీం నగర్ జిల్లాలో యెంతో డబ్బు దుర్వినియోగపరచబడినసంగతి నాకు తెలుసు. హరిజన అభివృద్ధికి ప్యాకేజి స్కీములను అమలు చేయాలి'' అని కూడా శ్రీ జానకిరామ్ అన్నారు.

స్త్రీ సంక్షేమశాఖకృషి

శ్రీమతి సుమిత్రాదేవి(కాంగ్రెసు)తమప్రసంగంలో యిలా అన్నారు. ''హరిజన విద్యార్థులకు ఉపకార వేతనాలను సంపాదించే బాధ్యతను ప్రధానోపాధ్యాయులే వహించేటట్లుగా ఉత్తరువులు జారీచేయాలి. హరిజనులు సర్వసాధారణంగా నిరక్షరాస్యులు కావడంవల్ల సకాలంలో ఉపకారవేతనాలనిమిత్తం దరఖాస్తులు పంపడం వారికి తెలియదు. అందువల్ల ఉపకారవేతనాల నిమిత్తం కేటాయించిన సొమ్ము నిరుపయోగంగా నిలిచిపోతున్నది. హరిజనవసతిగృహాలకు భోజన సదుపాయాలు, విరాళాలు పెంచాలి. స్త్రీసంక్షేమశాఖవారు చేస్తున్న కృషి ప్రశంసనీయమైంది. ఈనాడు స్త్రీలలో విగతభర్తృకలకంటె విడాకు లివ్వబడినవారు, వదలివేయబడినవారు జాస్తి. అట్టి అనాథ స్త్రీ జన సముద్ధరణకోసం జరిగే కార్యకలాపాలు తప్పకుండా మెచ్చతగ్గవి. కొందరు సభ్యులు విమర్శించినట్లు స్త్రీ సంక్షేమ శాఖోద్యోగులు హరిజనవాడలకు వెళ్ళవలసిన అగత్యంలేదు. పట్నం చెరువుగృహంలోజరిగిన సంఘటన చాల శోచనీయం. అందుకు బాధ్యులైన కుర్రాళ్ళపైన ఆ శాఖోద్యోగులు ఏమైనా చర్యలు గైకొన్నదీ లేనిదీ తెలియదు.

దళారులకే కైంకర్యం

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వై. పెద్దయ్య యిలా అన్నారు: అసలు ఆయా పద్దుక్రింద మంజూరైన మొత్తాలే చల తక్కువ. ఆ కొద్దిలో మరికొన్ని మింగేదళారులు మరింత వుంది. కాగా వెనుకబడిన జాతుల సంక్షేమం నిమిత్తం నిజంగా ఖర్చు పడే సొమ్ముఅంతకంతకు నామమాత్రమైపోతున్నది. మధ్య దళారులు సొమ్మునంతా కైంకర్యంచేస్తున్నంతకాలం యెంతకు రెట్టింపు సొమ్ము మంజూరైనా ప్రయోజనం శూన్యం. సవంతి ఒకటికి ముప్పై 65 రూపాయలచొప్పునఖర్చుచేసి ప్రభుత్వంఏట్టి సంక్షేమాన్ని సాధించగలదో దురూహ్యంగా వుంది. హరిజనులకు యింటిస్థలాలను మంజూరు చేసే అధికారాన్ని జిల్లాపరిషత్తుల చేతులనుండి తొలగించి ప్రభుత్వమే తిరిగి చేపట్టాలి.

'ఉద్ధరింపు'దృక్పథానికిస్వస్తిచెప్పాలి

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (స్వతంత్ర సభ్యుడు) తన ప్రసంగంలో యిలా అన్నారు: హరిజనుల నేదో ఉద్ధరిస్తున్నామనే దృక్పథంతో ప్రభుత్వం ప్రవర్తించడం చాలా దురదృష్టకరం. వారికోసం కేటాయించబడిన 5 కోట్ల రూపాయలలోనూ కనీసం రెండు కోట్ల రూపాయలన్నా వారి నిమిత్తం ఖర్చు కాలేదు. అస్పృశ్యత నివారింపబడడానికి బదులు అంతకంతకు బలపడుతున్నది. ఇద్దరు హరిజనవైద్యులు వివాహం చేసుకోవా లనుకుంటే ఆ గ్రామస్థులు వారిని పట్టుకు కొట్టారు. ఇట్టిసంఘటనల దృష్ట్యా హరిజన పౌరస్వత్వాలురక్షింపబడుతున్నవని చెప్పగలమా?

షిల్లాంగ్‌కు శ్రీ నందా ఆగమనం

కొండజాతి నాయకులతో చర్చలు

షిల్లాంగ్, మార్చి 19:— కేంద్ర హోం మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా, న్యూఢిల్లీనుంచి విమానంలో నిన్న సాయంత్రం ఇక్కడికి వచ్చారు.

అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా కూడా ఆదే విమానంలో హోంమంత్రితోపాటు ఇక్కడికి వచ్చారు.

శ్రీ నందా వెంట కేంద్ర హోంశాఖ కార్యదర్శి శ్రీ వి. విశ్వనాథం కూడా ఉన్నారు.

అస్సాం, నాగాల్యాండ్ గవర్నర్ శ్రీ విష్ణు సహాయ ప్రభృతులు విమానాశ్రయంవద్ద హోం మంత్రికి స్వాగతం ఇచ్చారు.

శ్రీ నందా ఇక్కడికి వచ్చిన వెంటనే అస్సాం లోని కొండజిల్లాలన్నిటినీ కలిపి ఒక ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయాలని కోరుతున్న కొండజాతి నాయకులను కలుసుకుని వారితో చర్చలు జరిపారు.

అస్సాంలోని కొండప్రాంతాలైన జిల్లాలు అస్సాం రాష్ట్రంలోనే ఉంటూ ఇంకా ఎక్కువగా స్వతంత్రాధికారాలు కలిగి ఉండవచ్చునని ప్రధాని సూచన చేసిన సూచన వీరిచర్చలలో ప్రధానంగా ఉన్నట్లు తెలుస్తున్నది.

హోంమంత్రి వచ్చేశనివారం ఉదయంవరకు షిల్లాంగ్‌లోనే ఉంటారు. ఈలోగా ఆయన కొండజాతి ప్రజలకు చెందిన సంస్థల ప్రతినిధులను కలుసుకుంటారుకూడా.

విశాఖపట్నం పోర్టు కళాసీలసంఘం సమ్మె

ట్రస్టులో తమ ప్రతినిధిని చేర్చుకొననందుకు నిరసన

విశాఖపట్నం, మార్చి 19:—విశాఖపట్నం పోర్టు ట్రస్టులో తమ ప్రతినిధిని చేర్చుకోనందుకు నిరసన సూచకంగా నిన్న మధ్యాహ్నం మూడు గంటలకు పోర్టు కళాసీల సంఘంసమ్మె చేసింది. పోర్టుట్రస్టు ప్రారంభోత్సవం జరిగిన సమయానికే సమ్మెకూడా ప్రారంభమైంది.

ఈసమ్మె వలన ప్రస్తుతంరేవులోనున్న ఆరు నౌకలలోని పనులన్నీ నిలుపు చేయబడతాయని, కేంద్ర ఆహారశాఖకు, భిలాయ్‌ఉక్కు కర్మాగారానికి సంబంధించిన కొన్ని పనులు కూడా ఆగిపోగలవని సంఘం అధ్యక్షుడు శ్రీ పి. ఎం. నాయుడు అన్నారు.

శ్రీ నాయుడు తన పత్రికా ప్రకటనలో ఐ.ఎన్. టి.యు.సి.కి అనుబంధంగా వున్న ఈ సంస్థకు 9,800 మందికిపైగా సభ్యులున్నారని, ఈ సంఘం ప్రతినిధిని పోర్టు ట్రస్టులో చేర్చుకొనక పోవడం, పోర్టుకళాసీలు ఈ పథకానికి వ్యతిరేకులని అధికారులు చేసిన ఆరోపణఅనీ, ఆయన అన్నారు.

పోర్టుట్రస్టు ఛైర్మన్ శ్రీ సి.ఆర్. రెడ్డికి ఆయన పంపిన లేఖలో, ట్రస్టు ఏర్పాటుకు నిరసనగా తామీ సమ్మె చేయడంలేదని, కార్మికుల ప్రతినిధులనుట్రస్టీ ఆడ్‌హాక్ బోర్డులో సరి అయిన పద్ధతిలో నియమించలేదని, కేంద్రప్రభుత్వానికి తెలియ జేసేందుకే సమ్మె చేయుచున్నామనీ పేర్కొన్నారు.

పోర్టుట్రస్టు ప్రారంభోత్సవంపై శాసనసభ్యుని విమర్శ

విశాఖపట్నం, మార్చి 19:— 'ఫిబ్రవరి 29 వ తేదీనుంచి అమలులోనికి వచ్చిన విశాఖపట్నం పోర్టు ట్రస్టుకు నిన్న ప్రారంభోత్సవం జరిగినప్పుడు, స్థానిక శాసనసభ్యులను, ట్రస్టు ఛైర్మన్ ఆహ్వానించకపోవడం విచారకరం' అని శ్రీ కంచెర్ల శ్రీరామమూర్తి (ఎం. ఎల్. ఏ.) యిక్కడ అన్నారు.

పోర్టు ట్రస్టు ఏర్పడటమనునది, విశాఖపట్నం పోర్టు పరిపాలనలో పెద్ద మార్పు అనీ, శాసనసభ్యులనూ, పోర్టుతో సంబంధమున్న ప్రముఖులనూ ఈ ఉత్సవానికి పిలవడం సబబనీ శ్రీ శ్రీరామమూర్తి అన్నారు.

'నౌకా వాణిజ్యం'లో వున్న సభ్యులను కూడా ఆలస్యంగా ఆహ్వానించారనీ, పోర్టు అధికారులను సహితం వారు నిరసన తెలిపిన తరువాతనే పిలిచారనీ, ఆయన ఆరోపించారు.

ఇటువంటి ముఖ్యమైన ఉత్సవానికి తమను ఆహ్వానించనందుకు, తనుగాక 30 మంది యితర కాంగ్రెస్ మున్సిపల్ కౌన్సిలర్లుకూడా పోర్టు ట్రస్టు కార్యదర్శికి నిరసన తెలియజేశారని శ్రీ శ్రీరామమూర్తి అన్నారు.

బహుశా యిటువంటిది జరుగగలదని తలచి, ట్రస్టు ఛైర్మన్ శ్రీ సి. ఆర్. రెడ్డి ఉత్సవంలో చేసిన ప్రసంగంలో, ఈ ఉత్సవం చాలా త్వరగా జరిగిందని, అదీకాక ఉత్సవం మధ్యాహ్నం మూడుగంటలకు జరిగిందని అందువల్ల ఎక్కువ మంది ప్రేక్షకులను ఆహ్వానించడానికి వీలు కలుగలేదని అన్నారు.

కాశ్మీర్‌లో గల్లంతైన ఇల్యూషిన్ విమానం

పాకిస్థాన్‌లో కూలిపోయి వుండవచ్చునట

న్యూ ఢిల్లీ, మార్చి 19:— కాశ్మీర్‌లో ఫిబ్రవరి 17 వ తేదీనుంచి జాడతెలియకుండా పోయిన భారతవైమానికదళపు ఇల్యూషిన్ విమానం లాహోర్‌వద్ద చివరిసారిగా కనిపించిందనీ, పాకిస్థాన్ నుంచి వచ్చిన రేడియో సంకేతాలద్వారా తప్పుదారిని పట్టించబడిన ఆవిమానం పాకిస్థాన్ భూభాగంలో దిగివుండవచ్చో, లేక కూల్చివేయబడడమో జరిగివుండాలని పార్లమెంటులోని కాంగ్రెస్‌పార్టీ కార్యవర్గానికి అధికారరీత్యా తెలియజేయబడింది.

లావోస్ పోలీస్ దళాధికారి హత్య

వియంటియేన్, మార్చి 18:— లావోషియన్ మితవాదపక్షం రహస్య పోలీసుశాఖ అధికారి మేజర్ ప్రసూత్ నిన్న రాత్రి తన ఇంటిలో కూర్చొని ఉండగా, వీధిలోనుండి ఎవరో ఒక దుండగీడు పిస్టల్‌తో కాల్చి చంపివేశాడు.

కాకినాడలో బాలికలకు రైఫిల్ శిక్షణ

కాకినాడ, మార్చి 19:—పౌరరైఫిల్ శిక్షణ కేంద్రంలో స్థానిక పాలిటెక్నిక్‌కు చెందిన 30 మంది బాలికలు గత సోమవారం రైఫిల్ శిక్షణ విజయవంతంగా పూర్తి చేశారు.

కె. కస్తూరి, ఎం. స్వర్ణకుమారి, ఆర్.కాపరత్నమ్మ, జి.ఆదిలక్ష్మి, ఎన్. శాంతకుమారి ప్రథమస్థానం సంపాదించారు. ద్వితీయ, తృతీయస్థానాలు వరుసగా కె. నాగేశ్వరి, పి.భ్రమరాంబ సంపాదించారు.

తూర్పు గోదావరిజిల్లా పోలీసుసూపరింటెండెంటు శ్రీ సి. రాఘవేంద్రరావు కేడెట్లకు అభినందనలు చెప్పారు. (ఎ. పి)

సత్యాగ్రహులపట్ల ప్రభుత్వ వైఖరి

—: x :—

విజయవాడ సభలో శ్రీ లచ్చన్న విమర్శ

(ఆంధ్రప్రభ ప్రతినిధి) విజయవాడ, మార్చి 19 :— జాతీయ సత్యాగ్రహసమితి ఆధ్వర్యాన పికెటింగ్ జరపడానికి వచ్చిన సత్యాగ్రహులపై ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరిని సర్దార్ గౌతు లచ్చన్న నేడిక్కడ జరిగిన బహిరంగసభలో తీవ్రంగా విమర్శించారు.

కృష్ణాజిల్లా జాతీయ సత్యాగ్రహసమితి అధ్యక్షుని నేటి రాత్రి అన్సారీ పార్కులో జరిగిన బహిరంగ సభకు జనసంఘం నాయకుడు శ్రీ బాయన అప్పారావు అధ్యక్షత వహించారు.

శ్రీ బి. వెంకటేశ్వరరెడ్డి స్వాగతం చెప్పారు. బి. హరనాథ్ ప్రార్థనతో సభ ప్రారంభమైంది.

అధ్యక్షుడు తన ప్రసంగంలో దేశంలోని ప్రజలు స్వేచ్ఛగా జీవించే హక్కును కాంగ్రెసు ప్రభుత్వంహరించివేస్తున్నదని అన్నారు. సామాన్య ప్రజలు జీవించడం దుర్భరం అవుతున్నదనీ, ప్రజల పరిస్థితిని మెరుగుపరచడానికి జాతీయ సత్యాగ్రహసమితి ఈ సత్యాగ్రహాన్ని ప్రారంభించినదని ఆయన వివరించారు.

కృష్ణా జిల్లా సత్యాగ్రహ సమితి కన్వీనర్ శ్రీ కొఠారు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పన్నులు వసూలుచేసే సందర్భంలో గ్రామాలలో అధికారులు దురుసుగా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు.

సర్దార్ గౌతు లచ్చన్న తనప్రసంగంలో ఈనెల 5వ తేదీ నుంచీ జాతీయసత్యాగ్రహసమితి ప్రారంభించిన సత్యాగ్రహానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోను రోజు, రోజూ అధికప్రోత్సాహం లభిస్తున్నదని అన్నారు.

విజయవాడలో తాను ఈ రోజున సబ్ జైలును చూశాననీ, అక్కడ పరిస్థితులు చాలా దుర్భరంగా వున్నాయనీ శ్రీ లచ్చన్న వివరించారు. అక్కడ 24 గదులు వున్నాయనీ, 24 మందిని వుంచడానికి బదులుగా 174 మందిని వుంచారనీ, అందులో 41 మంది సత్యాగ్రహానికి సంబంధించినవారనీ శాసనసభ్యుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు కూడా స్థానికజైలులో వున్నారనీ, గదులన్నీ అపరిశుభ్రంగా వున్నాయనీ, శ్రీ లచ్చన్న తన ఉపన్యాసంలో పేర్కొన్నారు. సత్యాగ్రహులను అరెస్టు చేయకుండానూ, వారు చేసే విజ్ఞప్తులను అధికారులకు అందించడానికి వీలుకలుగచేయకుండానూ గేటువద్దనే పోలీసులు నెట్టివేయడం తగదని అది 'రౌడీజం'క్రిందకువస్తుందనీ ఆయన అన్నారు.

కాంగ్రెసునాయకులు ఎన్నికలసమయంలో ప్రజలకుయిచ్చిన వాగ్దానాలను పాటించడంలేదనీ, ఇలాంటివారు ప్రజాస్వామికవిధానాన్నిగురించి మాట్లాడటం విచిత్రంగావున్నదనీ శ్రీ లచ్చన్న ప్రశ్నించారు.

స్వర్ణ కారులకు బంగారం కంట్రోలు అమలు జరపడంవల్ల వృత్తులు పోవడమేగాక, సామాన్య మధ్యరకం ప్రజల ఆస్తులవిలువలు సగానికిసగం తగ్గిపోయాయని ఆయన విమర్శించారు.

17వ రాజ్యాంగసవరణను ప్రస్తావించి తనకు మెజారిటీ ఉన్నది కదా అని ప్రభుత్వం పదేపదే రాజ్యాంగాన్ని సవరించడం తగదని శ్రీ లచ్చన్న హెచ్చరిక చేశారు. ఈ సవరణ ప్రజల ప్రాథమికహక్కులకే భంగకరమని ఆయన అన్నారు.

ప్రభుత్వం ప్రణాళికలు అమలు చేసే తీరును ఆయన తన ప్రసంగంలో విమర్శించారు.

శ్రీ కొమరగిరి కృష్ణ మోహనరావుప్రభృతులు ఆ తర్వాత ప్రసంగించారు.

అసెంబ్లీ గ్యాలరీ

ఇవాళకూడా శాసనసభలో అథోజగత్ సహోదరుల ఆర్తవీణలస్వరమేళ వినిపించింది. హరిజనుల, గిరిజనుల జీవితాల చీకటికోనలలో వెలుగులకోసం కేటాయింపుల గవాక్షాన్ని మరింత విశాలంచేయాలని పట్టణాలలో బస్తీలలో నాగరికలోకంలో మాత్రమే విహరిస్తున్న సంక్షేమచకోరాన్ని మారుమూలపల్లెలలో, దూరదూరంగా ఒదిగి ఒదిగివున్న హరిజనులవాడలలో, అడవులలోని గిరిజనులలో కూడా విహరింపచేయాలని పలువురు శాసనసభ్యులు— వారవీరనీ వీరవారనీ అన్నిపార్టీలవారు విజ్ఞాపన చేశారు.

హరిజన విద్యార్థి వసతిగృహాలలో, హరిజన విద్యార్థికి ఇస్తున్నది నెలకు పదిహేను రూపాయలు మాత్రమేనట. అంటే రోజుకు అర్ధరూపాయికూడా పడలేదని, యువకుడైన విద్యార్థి రోజుకు అర్ధరూపాయితో గడపటం సాధ్యమేనా ? అని చాలామంది సభ్యులు ప్రశ్నించారు.

అర్ధరూపాయంటేమనకు ''200పైసలు'' కూడా సరిపోవుకదా, — వయస్సులో వున్న విద్యార్థికి అర్ధరూపాయి ఎలా సరిపోతుంది ? అని అడిగారు శాసనసభ్యురాలు శ్రీమతి సుమిత్రాదేవి.

శ్రీమతి సుమిత్రాదేవిగారు అచ్చంగా తెలంగాణా మహిళ. ఆమెను చూడగానే తెలంగాణా యువతి కళ్ళకు కట్టినట్లుగా వుంటుంది. అంతే కాదు, ఆమె తన ప్రసంగంలో తెలంగాణా జాను తెనుగు మాటికి మూరుపాళ్ళు నికార్సయిన తెలంగాణా తియ్యతెలుగు మాట్లాడతారు.

సంఘం అట్టడుగున మహాపాతాళంలో నివసిస్తూ, గత్యంతరం లేకుండావున్న నిరుపేద వర్గాలను హరిజనులనేమి, గిరిజనులనేమి, దళితజాతులవారినేమి, సముద్ధరించడం అత్యంత అవసరమని, వీరిపట్ల శీతకన్ను వేయడం తగదని ఆమె అన్నారు.

మన పరిపాలన నిర్వహణలోని దొంతరల పద్ధతికి అందువల్ల జరిగే జాప్యానికి ఆమె ఒక చక్కని ఉపమానం చెప్పారు. మన పరిపాలన గొళ్ళెం గొలుసులవలె గొలుసులుగొలుసులుగా వున్నదని ఈ లంకెలన్నిటికి మంత్రిగారు తాళం వేసి ఒక క్రమరూపం కల్పించడం అవసరమని శ్రీమతి సుమిత్రాదేవిగారు అన్నారు.

అనాథస్త్రీ పరిస్థితిని గురించి శ్రీమతి సుమిత్రాదేవిగారు మరింత చక్కగా చెప్పారు. ''ఇప్పుడు భర్తలుపోయిన ఆడవారి సంఖ్య కంటే, భర్తలు విడిచిపెట్టిన ఆడవారి సంఖ్య ఎక్కువవుతూవున్నది. వీరికి సంక్షేమం కల్పించడం చాలా అవసరంఅన్నారు ఆమె.

వావిలాల గోపాలకృష్ణయ్యగారు మాట్లాడుతూ ప్రారంభంలో, ఇటీవలే గతించినట్లైన ప్రసిద్ధ మానుషశాస్త్రవేత్త శ్రీ వెరియర్ ఎల్విన్‌ను సంస్మరించి ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు. శ్రీ ఎల్విన్‌గారు జనసంక్షేమం కోసం ఎంతో గొప్పకృషి చేసిన మహనీయుడు. 'యానాదుల' అతిదయనీయస్థితిని ఎర్నిస్తూ శ్రీ వావిలాలవారు ఒక ఉదంతం చెప్పారు. హోరుమని వర్షం కురుస్తూవున్నదట. 'యానాదుల' కొంపలో కాస్త వెచ్చగా ఉన్నచోటల్లా ఒక్క పొయ్యిదగ్గర మాత్రమేనట. అక్కడ తలపెట్టి ఆయన ముడుచుకొని పడుకొన్నారట. ముఖ్యా ఆ 'కుటీరజీవులు' పడుకొన్నారట. వావిలాల వారు మన రాష్ట్రంలోని హరిజనుల గిరిజనుల దళితజాతుల సంఘబాహ్యజీవుల జీవనపరిస్థితులు ఎర్నిస్తూవున్నప్పుడు, మనం చూడని, చూడలేని, మరో ఆంధ్రదేశం, మరోజీవితం కళ్ళకు కనుపించింది. ఒక అంధగవాక్షాన్ని తెరిచి ఆయన ఈ లోకాన్ని చూపారు. 'నరకం వేరే ఎక్కడాలేదు. ఇక్కడే వున్నది' అని ఒక పెద్దమనిషి అన్నమాట అప్పుడు నిజమే అని అనిపించింది.

రామ్‌ఘర్ వద్ద కాల్పుల విరమణ

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య ఒప్పందం

జమ్మూ, మార్చి 18:— జమ్మూకు 18 మైళ్ల దూరంలోని సుచేత్‌ఘర్ వద్ద భారత సైనికదళ నాయకుడు మేజర్ జనరల్ ఎం. ఎల్. థాపన్, పాకిస్తాన్‌దళనాయకుడు మేజర్ జనరల్ అక్బర్ ముకీమ్‌ఖాన్‌లు సమితి సైనిక పరిశీలకుల నాయకుడు జనరల్ మిహాబో ఆధ్వర్యాన నిన్న సమావేశమై నిన్న రామ్‌ఘర్ సమాధిప్రాంతంపై ఏర్పడిన వివాదం సందర్భంగా రాజీ కి వచ్చారు.

ఉభయపక్షాలు తమ సైనికులను సరిహద్దుకు 50 గజాలదూరక వెనుకకు ఉపసంహరించడానికి అంగీకరించాయి. రామ్‌ఘర్‌రంగంలో క్రిందటివారం పాకిస్తానీలు సాగించిన కాల్పుల ఫలితంగా అక్కడి గ్రామాలనుంచి ఖాళీచేసి వెళ్లిపోయిన సుమారు 4,000 మంది పౌరులు నేడు తమ నివాసాలకు తిరిగి వచ్చారు.

ఇండియా, పాకిస్తాన్‌ల సైనిక దళ నాయకులు తిరిగి మార్చి 26 వ తేదీని బ్రిగేడియర్ స్థాయిలో సియాల్‌కోట్ వద్ద సమావేశమై నిన్నటి సమావేశంలో అంగీకరించబడిన నిర్ణయాలను అమలు పరచడం విషయం పరిశీలిస్తారు.

ఉభయ పక్షాలకు చెందిన సమితి పరిశీలకులకూడా పాల్గొన్న ఈ సమావేశం ఏడు గంటల పాటు జరిగింది.

సమావేశంలో జమ్మూ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్, వెస్ట్ పాకిస్థాన్ రేంజర్స్ డైరెక్టర్ జనరల్ కూడా పాల్గొన్నారు.

అవినీతి నేరారోపణపై......

(1 వ పేజీ తరువాయి)

శ్రీ ఎ. పర్వేశ్వరరావు (స. డి. ఎల్. ఎఫ్.) వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ, బియ్యం ఎగుమతిపై అంతర్రాష్ట్ర అమ్మకం పన్ను రద్దుచేయవలసినదిగా రైసుమిల్లర్లు ప్రభుత్వాన్ని కోరారనీ, దీనిని పరిశీలించవలసినదిగా కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించినదనీ మంత్రి తెలియజేశారు.

ఉపయోగించనిశకటాలపై పన్ను వసూలుసమస్య

ఉపయోగించని శకటాలపై పన్ను వసూలు చేయకూడదనే సమస్యను ప్రభుత్వం పరిశీలిస్తున్నదనీ ఈ విషయాన్ని గురించి రాష్ట్ర మోటారు యూనియన్ల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రభుత్వానికి ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారని కార్మిక రవాణాశాఖల మంత్రి శ్రీ గురుమూర్తి శ్రీ ఎ. పర్వేశ్వరరావుకు సమాధాన మిస్తూ చెప్పారు.

మైసూరు హైకోర్టు రిటైర్డ్ జడ్జి ఆత్మహత్య

బెంగుళూరు, మార్చి 19:— మైసూరు హైకోర్టు రిటైర్డ్‌జడ్జి శ్రీ బి. వాసుదేవమూర్తి (61) మృతదేహాన్ని నిన్న ఆయన ఇంటివద్ద బావిలోనుంచి వెలికితీశారు.

విచారణ జరిపిన అనంతరం ఆయన ఆత్మహత్య చేసుకున్నారని పోలీసులు తెలిపారు.

ఆయన నగరంలోని పెక్కు సాంఘిక సంక్షేమ సంస్థలకు సేవచేశారు.

ఆయనకు భార్య,ముగ్గురు కొడుకులు, ఒక కూతురు వున్నారు.

కలకత్తాలో విద్యార్థుల సంఘర్షణలు

51 మంది అరెస్టు

కలకత్తా, మార్చి 18:— ఉత్తర, మధ్య కలకత్తా ప్రాంతాలలో పలుచోట్ల నేడు ప్రత్యర్థి వర్గాలకు చెందిన విద్యార్థులకు జరిగిన సంఘర్షణ సందర్భంలో పోలీసులు 51 మంది విద్యార్థులను అరెస్టుచేశారు.

పోలీసులకు, విద్యార్థులకుకూడా సంఘర్షణలు జరిగాయి.

గత జనవరిలో పోలీసుకాల్పులకుగురియై ఒక విద్యార్థి మరణించిన సంఘటనపై న్యాయవిచారణ జరపాలని కోరుతూ విద్యార్థులు పెద్దపెట్టున ప్రదర్శనలు జరిపారు.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్క్, మార్చి 19:—

నిన్నటి క్లోజింగ్ 33.48

నేడు ఓపెనింగ్ 33.60

గుంటూరు పొగాకు కార్మికుల నిరాహార దీక్ష

కాల్ అటెన్షన్ నోటీసుకు కార్మికమంత్రి జవాబు

హైదరాబాదు, మార్చి 18:— శ్రీ వి. శ్రీకృష్ణ, శ్రీ వంకా సత్యనారాయణ, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగార్లు తెచ్చిన కాల్ అటెన్షన్ నోటీసుకు సమాధానం యిస్తూ, కార్మిక మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి యిలా అన్నారు. ''గుంటూరు టొబాకో లిమిటెడ్ యజమానులచే పనినుండి తొలగింపబడిన 11 మంది కార్మికుల తరపున సానుభూతిగా ఫిబ్రవరి 25 వ తేదీ ఉదయం 6 గంటలనుండి ముగ్గురు వ్యక్తులు నిరాహారదీక్ష వైకొన్నారు. కార్మికశాఖ ఉద్యోగుల కృషి ఫలితంగా వారు తమ నిరాహార దీక్షను మార్చి 6 వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంటకు విరమించారు. ఉభయపక్షాలవారు శ్రీ వై. ఇ. ఎస్. ప్రకాశరావు, శ్రీ మంగల్‌దాస్‌గార్ల మధ్యవర్తిత్వ నిర్ణయానికి కట్టుబడడానికి అంగీకరించారు.''

నిన్న గుంటూరు కార్మికులపై జరిగిన కాల్పుల విషయమై సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి యీ విషయమై మార్చి 20 వ తేదీన ఒక ప్రకటన చేయగలనన్నారు.

శ్రీయుతులురామారావు,గుంటూరుబాపనయ్య కె. సత్యనారాయణ తెచ్చిన మరొక కాల్ అటెన్షన్ నోటీసుకు సమాధానంగా ముఖ్యమంత్రి యిలా అన్నారు: ''హైదరాబాదుజిల్లా ఇబ్రహీంపట్నంతాలూకా వెలిమినేడు గ్రామంలో హరిజనులపై జరిగిన సాంఘిక బహిష్కారమునకు సంబంధించిన తగాదా పరిష్కారమైనది. ఆ గ్రామంలోని వ్యవసాయదారులకూ, వ్యవసాయ కూలీలకూ మధ్య ఒప్పందం కుదిరింది. ఇచట కూలీలకు ధాన్యరూపంలో కూలీ యివ్వడంరివాజు. రాజకీయ ఆందోళన ఫలితంగా ఈ ఉభయుల మధ్య పొరపులు బయలుదేరినవి. దానిమీద గ్రామస్థులు యీ కార్మికులమీద సాంఘిక బహిష్కర ఆంక్షలు విధించారు. ఆవూళ్ళోని దుకాణదారులు కూలీలు తెచ్చినవాటిని కొనడానికి గాని, వారికి కావలసినవాటిని అమ్మడానికి గాని నిరాకరించారు. చాకలి, మంగళ్ళు వారి యిళ్లకు పోవడం మానేశారు. సబ్‌కలెక్టరు, పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్, తహసిల్‌దారు ఆవూరికి వెళ్లి ఆతగాదాను పరిష్కరించారు. ఇప్పుడా గ్రామం ఎట్టి ఒడుదుడుకులు లేకుండ ప్రశాంతంగా ఉంది.

ఉరవకొండ కరణాలపై ఒత్తిడి

పంటల అంచనాలను తారుమారు చేయవలసిందని ఉరవకొండ సబ్ తాలూకా గ్రామోద్యోగులపై రెవిన్యూ అధికారులు ఒత్తిడితెచ్చారని ఆరోపిస్తూ శ్రీ జి. సి. వెంకన్న (స్వతంత్ర) తెచ్చిన కాల్ అటెన్షన్ నోటీసును రెవెన్యూమంత్రి తరపున న్యాయశాఖా మంత్రి శ్రీ పి.వి. నరసింహారావు సమాధానం యిచ్చారు.

మంత్రి తమ సమాధానంలో సభ్యుడు చేసిన ఆరోపణ కేవలం నిరాధారమైనదని ఉద్ఘాటించారు. అడంగల్ లెక్కలలో కరణాలు నమోదు చేసిన లంకెలు చేసినవి చేసినట్లుగానే వున్నాయనీ, వానిని ఎవరూ దిద్దలేదనీ మంత్రి తమ ప్రకటనలో తెలియచేశారు.

నెహ్రూ రాజీనామా చేసినట్లు విదేశపత్రికల్లో అసత్య వార్తలు

ప్రధాని కార్యాలయ ప్రతినిధి ఖండన

న్యూఢిల్లీ, మార్చి 18 :— ప్రధాని శ్రీ నెహ్రూ రాజీనామా యిచ్చినట్లు కొన్ని విదేశ పత్రికలలో ప్రచురించబడినవార్తలు ''పూర్తిగా అబద్ధ''మని ప్రధాని కార్యాలయం ప్రతినిధి ఒకరు నేడు ప్రకటించారు.

వీటికి ఎంతమాత్రం ఆధారంలేదనికూడా ఈ ప్రతినిధి అన్నారు.

కయిరోకు క్రుశ్చేవ్ రాక

మేనెల రెండవవారంలో

కయిరో, మార్చి 18:— సోవియట్ ప్రధాని శ్రీ నికితా క్రుశ్చేవ్ మేనెల రెండవవారంలో కయిరోకు వచ్చి పదిరోజులుగాని ఒకపక్షంగానివుంటారని కయిరో రేడియో నేడు ప్రకటించింది.

శ్రీ క్రుశ్చేవ్ మేనెలలో వచ్చినపుడు అశ్వాన్ కద్ద నైల్‌నదీజలాల మళ్ళింపును గమనించగలరని కయిరో రేడియో అన్నది.

'నయాపైస' పేరు మార్పు

న్యూ ఢిల్లీ, మార్చి 18:— ఇంతవరకు 'నయాపైసలు' గా చెలామణి అగుచున్న నాణెములు యికముందు 'పైసలు' గా మాత్రమే పిలువబడగలవు. 'నయా' అను ఉపసర్గను తొలగించుటకు ఆర్థికమంత్రి చేసిన సూచనను నేడు ప్రభుత్వం ఆమోదించింది.

ఆమేరకు టంకసాలలకు ఉత్తరువులు జారీ చేయబడగలవు.

దిట్టమైన త్వరితమైన వెల్డింగ్ పనులకు.

పవర్‌ఆర్క్ వెల్డింగ్ ఎలెక్ట్రోడ్స్

మామూలు ఉపయోగమునకైన హెవీ-కోటెడ్ వెల్డింగ్ ఎలెక్ట్రోడ్స్ అమెరికాలోని వెల్డింగ్ సొసైటీవారి పారిభాషిక పత్రము క్రింద తయారుచేయబడు తున్నాయి. తయారీదారులు:

పవర్ కేబుల్స్ ప్రైవేట్ లిమిటెడ్
క్రి.వి. అమర్ బిల్డింగ్,
సర్ పి. ఎమ్. రోడ్, బొంబాయి-1

హ్యూలెట్స్ మిక్స్చర్
వాడి వెంటనే విముక్తి పొందండి

బిడ్డలను పోషించుకోడమేగాక ఇంటిపని కూడా చేస్తూ మీరు కష్టమైన రెండు బాధ్యతలను ఒకేసారి నిర్వహిస్తున్నారు. అలాంటప్పుడు అజీర్ణంవల్ల మీ దినచర్య చేసుకోలేక బాధపడటం దేనికి? హ్యూలెట్స్ మిక్స్చర్ తీసుకోండి. అది త్వరగా శాశ్వతమైన నివారణ నిస్తుంది. అది జీర్ణకోశం లోపలి భాగమున మరతకమైన పూతగా నేర్పడి అందరి చిరాకు కల్గించు ఆమ్లసారములను నిస్సారముచేసి ఆహారం సక్రమంగా జీర్ణమగుటకు తోడ్పడును.

హ్యూలెట్స్ మిక్స్చర్ పిల్లల జీర్ణాశయ బాధలకు కూడా చక్కగా పనిచేస్తుంది. అధికంగా విరేచనాలవుతుంటే వైద్య మందు చేర్చిన హ్యూలెట్స్ మిక్స్చర్‌ను తీసుకోండి.

హ్యూలెట్స్ మిక్స్చర్ జీర్ణశక్తికి తోడ్పడును.

సి.జె. హ్యూలెట్ & సన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
88/A నైనియప్ప నాయకన్ వీధి, మద్రాసు-3

JWT/CH-1930

sir?

ఆ సమస్య ఏమిటండీ?

బ్యాంకింగ్ సర్వీసులకు ఏమైనా సంబంధించినదైతే - ప్రత్యేకించి పరిశ్రమల లేక దిగుమతి - ఎగుమతి వ్యాపారాల అభివృద్ధికి సాయపడటానికి సంబంధించినదైతే మాతో సంప్రదించవలసినదిగా మా విన్నపం.

బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వ్యాపార, ఆర్థిక, వాణిజ్యాలలో 50 సంవత్సరాల పైబడిన అనుభవం కలిగియుంది - ఈ మా అనుభవం మా ఖాతాదార్ల వినియోగార్థమైయుంది.

ది
బ్యాంక్ ఆఫ్ ఇండియా
లిమిటెడ్.

జె డి. కనా...
జనరల్ మేనేజర్.

B/C/168

డాక్టర్లులేని ఆసుపత్రులు

లక్నో, మార్చి 19:— ఉత్తర ప్రదేశ్‌లో దాదాపు 303 ఆస్పత్రులలో డాక్టర్లు అనేవారు లేనేలేరు. ఈ ఆస్పత్రులలో కంపౌండర్లే పనిచేస్తున్నారు.

ఈ విషయం నిన్న రాష్ట్ర ఆరోగ్య మంత్రి శ్రీ డి. డి. ఖన్నా, రాష్ట్ర విధానసభలో ఒకసభ్యుని ప్రశ్నకు సమాధానమిస్తూ తెలియజేశారు. అయితే కంపౌండర్లే డాక్టర్లుగా వ్యవహరిస్తూ రోగులను పరీక్షచేసి మందులివ్వడమంటూ జరిగడంలేదని, ఈ ఆస్పత్రులు ఎక్కువగా గ్రామీణ ప్రాంతాలలోనే ఉన్నవని, రాష్ట్ర ఆరోగ్యశాఖ ఉపమంత్రి సభ్యుల ప్రశ్నలకు జవాబిస్తూ విస్పష్టంచేశారు. రాష్ట్రంలో బహుకాలంగా వైద్యుల కొరత ఉంటూవస్తున్నదని, వైద్యుల కొరత తీర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం చురుకుగాకృషిచేస్తున్నదనిఆయనఅన్నారు.

కాశ్మీర్ విమోచనకు ఇతర మార్గాలు

అనుసరించగలమని శ్రీ ఖుర్షిద్ బెదిరింపు

కరాచీ, మార్చి 18:— పాకిస్తాన్ కోరికపై కాశ్మీర్‌ను గురించి చర్చించడానికి భద్రతాసంఘం రేపు సమావేశం కానున్న సమయంలో ''ఆజాద్ కాశ్మీర్ ప్రెసిడెంటు'' కాశ్మీర్ విమోచనానికి ఇతర చర్యలను తీసుకోగలనని బెదిరించారు.

'మన మాతృభూమి విమోచనాన్ని సాధించడానికి పోరాడడం ఒక్కటే మార్గ' మని శ్రీ ఖుర్షీద్ అన్నారు.

హైదరాబాద్(సింధు) లోని అంతర్జాతీయ వ్యవహారాల సంస్థ సభ్యుల నుద్దేశించి ప్రసంగించిన సందర్భంలోనే ఆయన పై విధంగా అన్నారు.

దీనికి ఒకరోజుముందు కరాచీలో పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ సైనిక సైట్ లేని పక్షంలో యుద్ధ విరమణ శీఘ్రపుడజాల దన్నారు. అమాటనే ఆయన ఈ సమావేశంలో పునరుద్ఘాటించారు.

కాశ్మీర్ ప్రజల తరపున యుద్ధ విరమణ విషయంలో యిచ్చిన హామీని, యితర ఒప్పందాలను ఉపసంహరించుకోవలసిందిగా తన ప్రభుత్వం పాకిస్తాన్‌ను కోరిందని ఆయన అన్నారు.

మిత్రరాజ్యసమితివేర్వేరు రాజ్యాల సమస్యలను పరిష్కరించడానికి బదులు సంఘర్షణ పెచ్చు పెరిగే బీజాలను నాటుతున్నదనేతాను అభిప్రాయపడుతున్నానని కూడా శ్రీ ఖుర్షీద్ అన్నారు.

ఇండియా అనుసరిస్తున్న ఉదాసీన వైఖరి ఫలితంగా కాశ్మీర్ సమస్య పరిష్కారానికి జరిగే మధ్యవర్తిత్వం ప్రయత్నాలు విఫలం కాగలవనీ, ఇండియా కాశ్మీర్ ప్రజల స్వయం నిర్ణయాధికారానికి అంగీకరించ వలసి వుందనీ ఆయన అన్నారు. యుద్ధ విరమణ రేఖవిషయంలో యిచ్చివున్న హామీలను పాకిస్తాన్ ఉపసంహరించుకోనేపక్షంలో ''ఆజాద్ కాశ్మీర్ బలాలు అటో ఇటో తేల్చివేయగల'' వని ఆయన అన్నారు.

రాజస్థాన్ విధానసభలో గందరగోళం

డిప్యూటీ స్పీకర్ తీర్పుపట్ల ప్రతిపక్ష సభ్యుల అసమ్మతి

జైపూర్, మార్చి 18:— వివిధ పనులకు కేటాయించబడిన పద్దులపై చర్చ జరుగుతున్న సమయంలో రాజస్థాన విధానసభలో పెద్ద గందరగోళం జరిగింది.

జనసంఘ సభ్యుడు శ్రీ విజయసింగ్ రుగాలా స్థానికపరిపాలనామంత్రినుండి కోరిన ఒకానొక వివరణపై గందరగోళం మొదలైంది. ఇతర ప్రతిపక్ష సభ్యులుకూడానిలబడి వివరణనుకోరారు. దానిమీద డిప్యూటీ స్పీకరు కోతతీర్మానాలమీద దీర్ఘచర్చలకు అనుమతించబోతూ నిబంధనల 282 (1) నిబంధనను పేర్కొన్నారు.

డిప్యూటీ స్పీకరు తీర్పుతో తృప్తిపడని ప్రతిపక్షసభ్యులు తమ నిరసనను తెలియచేయ చొచ్చారు. సభాపతి హెచ్చరిస్తున్నా వినిపించుకోకుండా కాంగ్రెసుసభ్యులు, ప్రతిపక్ష సభ్యులు 10 నిమిషాలపాటు చేసినవివాదాలు ప్రతినినాదాలతో సభ దద్దరిల్లిపోయింది.

ఈ గందరగోళం డిప్యూటీస్పీకరు ఒక పద్దును వోటుకు పెట్టగా ప్రతిపక్ష సభ్యులు దానిని సవాలు చేశారు.

డివిజన్ గంట మోగినతరువాత కొందరు స్వతంత్రులు, పి. ఎస్. పి. సభ్యులు తప్ప మిగిలిన ప్రతిపక్ష సభ్యులంతా నిరసనగా బయటకి నడిచారు.

అండమాన్స్‌లో పర్యటనకై ఉపరాష్ట్రపతి పయనం

కలకత్తా, మార్చి 18:— ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుస్సేన్ నేటి ఉదయం ఇక్కడ నుంచి ఒక ప్రత్యేక విమానంలో కార్నికోబార్‌కు బయలుదేరి వెళ్ళారు.

ఆయన అండమాన్, నికోబార్ దీవులలో ఆరురోజులపాటు పర్యటించనున్నారు. ఈ దీవులకు డాక్టర్ హుస్సేన్ వెళ్ళడం ఇదే ప్రథమం.

డమ్‌డమ్ విమానాశ్రయంలో ఉపరాష్ట్రపతికి పశ్చిమబెంగాల్ వర్క్సుశాఖామంత్రి శ్రీ కె. ఎస్. దాస్‌గుప్త, గవర్నరు కార్యదర్శి శ్రీ ఎస్. కె. ముఖర్జీ, కేంద్ర, రాష్ట్ర ఉన్నతోద్యోగులు వీడ్కోలు చెప్పారు.

కైరోలో జనరల్ జె.యన్.చౌధురి

కైరో, మార్చి 19:— భారత సర్వసైన్యాధిపతి జనరల్ జె. యన్. చౌధురి నిన్న సమైక్య అరబ్‌రిపబ్లిక్ ఉపసైన్యాధ్యక్షుడు ఫీల్డ్ మార్షల్ అబ్దుల్ హకీమ్ అమీర్‌ను కలుసుకొని సంభాషణలు జరిపారు.

ఫీల్డ్‌మార్షల్ అమీర్ అహ్వానంపై భారత సైన్యాధ్యక్షుడు అరబ్‌రిపబ్లిక్‌లో వారంరోజులపాటు పర్యటిస్తున్నారు.

1964-65 లో భారత విమానదళం అభివృద్ధి

త్రివిధసాయుధబలాలను పటిష్ఠంచేయడానికి వచ్చేసంవత్సరం రు. 583 కోట్లుకేటాయింపు

న్యూఢిల్లీ, మార్చి 19:— భారత వైమానిక దళాన్ని వచ్చే ఆర్థికసంవత్సరంలో ఆధునిక పద్ధతుల ప్రకారం రూపొందించనున్నారని, 1964-65- బడ్జెట్‌లో భారత వైమానిక దళానికి కేటాయించిన 125 కోట్ల రూపాయలలో కొంత భాగాన్ని ఇందుకై ప్రత్యేకించనున్నారని నిన్న ఇక్కడ అధికారపూర్వకంగా తెలిపారు.

సైన్యానికి 583 కోట్ల రూపాయలను కేటాయించారు. అందులో కొంతభాగాన్ని పదాతి దళాలను పటిష్ఠం చేయడానికి, ఆధునిక రీతుల ప్రకారం తీర్చిదిద్దడానికి వెచ్చిస్తారు. ఈ మొత్తం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అంచనావేసిన వ్యయంకంటె 33 కోట్ల రూపాయలు ఎక్కువ.

భారత నౌకాదళంకోసం 23 కోట్ల రూపాయలను ఖర్చుచేస్తారు. పాతనౌకలస్థానంలో కొత్తవాటిని కొని నౌకాదళాన్ని పటిష్ఠం చేస్తారు.

భారత సైనిక, నౌకా, వైమానిక దళాల భారీ పనులకు, రక్షణావసరాలకు సంబంధించిన ఉత్పత్తులను పటిష్ఠంచేసి, విస్తృతం చేయడానికి వచ్చేసంవత్సరంలో కేంద్రప్రభుత్వానికి మరో 141 కోట్ల రూపాయలు వ్యయమవుతుంది. ఈ మొత్తం ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో ఖర్చుకన్నా 26 కోట్ల రూపాయలు ఎక్కువ.

పాకిస్తాన్‌కు సహాయాలను నిలిపివేయాలి

అమెరికా, బ్రిటన్‌లకు కైస్త్రవ శరణార్థుల విజ్ఞప్తి

("ఆంధ్రప్రభ" ప్రతినిధి)

రాయపూర్, మార్చి 19:— తూర్పు పాకిస్తాన్‌లో అల్ప సంఖ్యాక వర్గాలవారిని అమానుష హింసాకాండకు గురి చేస్తున్నారని అక్కడినుంచి పలస వచ్చిన 8 మంది శరణార్థులు తెలిపారు.

అమెరికా, బ్రిటన్‌లతోసహా పశ్చిమరాజ్యాలు అల్ప సంఖ్యాకవర్గాలపట్ల పాకిస్తాన్ విధానాన్ని ప్రతిఘటించాలని దానికిస్తున్న ఆర్థిక సైనిక సహాయాన్ని ఆపివేయాలని శరణార్థులువిజ్ఞప్తి చేశారు.

ఈ క్రైస్తవ శరణార్థులు దండకారణ్యం ప్రాజెక్టు లోహానా శిబిరానికి వెళుతూ బిలాస్‌పూర్‌జిల్లా అకల్తార రైలు స్టేషన్‌లో నిన్న పత్రికల వారితో మాట్లాడుతూ పై విషయం తెలిపారు.

ఆర్థిక సైనిక ఇతర సహాయాలు అందజేయడం వల్ల అమెరికా బ్రిటన్‌లు అల్పసంఖ్యాక వర్గాలపట్ల పాకిస్తాన్‌విధానాలను బలపరుస్తున్నాయని క్రైస్తవుల క్షేమం దృష్ట్యా ఎట్టకేలకు హరణం లేకుండ తామందజేస్తున్న సహాయాలను నిలిపి వేయవలసిందిగా అమెరికా బ్రిటన్‌లకు విజ్ఞప్తి చేయగలమని ఆ శరణార్థులు అన్నారు.

కాశ్మీర్ సమస్య:

ఇండియా, పాకిస్తాన్‌లతో భద్రతాసంఘ సభ్యుల చర్చలు

మిత్రరాజ్యసమితి, మార్చి 19:— భద్రతా సంఘంలోని బ్రెజిల్, కమ్యూనిస్టేతర సభ్యులు, శాశ్వత సభ్యత్వంలేనివారు కాశ్మీర్‌పై చర్చను మే 5 వ తేదీవరకు వాయిదావేయాలన్నఇండియా విజ్ఞప్తిని గురించి నిన్న ఇండియా, పాకిస్తాన్ లతో చర్చించారని పి. టి. ఐ. విలేఖరి శ్రీ సి. రాఘవన్ వ్రాస్తున్నారు.

అవసరమైతే భారతసేనలు కాశ్మీర్ యుద్ధ విరమణరేఖని అతిక్రమించగలవని ప్రధాని శ్రీ నెహ్రూ నిన్న లోకసభలో చేసిన ప్రకటన ఇక్కడి దౌత్యవర్గాలలో కొంత ఆందోళన కలిగించింది.

సహకారోద్యమానికి ప్రజల చేయూత

లేనిదే అది నమసిపోగలదని కేంద్ర మంత్రి శ్రీ యస్. కె. డే ఉద్ఘాటన

న్యూఢిల్లీ,మార్చి 19:— సహకారోద్యమం అంటె ప్రజల ఉద్యమమని, ప్రజల చేయూత లేకుంటే అది నమసిపోగలదని కేంద్ర సమాజాభివృద్ధి, సహకారశాఖలమంత్రి శ్రీ యస్. కె. డే నిన్న ఇక్కడ ఉద్ఘాటించారు.

సహకారోద్యమానికి సంబంధించిన సంపాదకుల నాలుగురోజుల గోష్ఠికి ఆయన ప్రారంభోత్సవం జరుపుతూ మాటలకన్నా క్రియచేసి చూపడం అవసరమని, మనం చెప్పే మాటలకన్నా వాస్తవంగా ఆచరించే చర్యలవల్లనే ఎక్కువ ప్రయోజనం చేకూరుతుందని, ఇందుకై సహకార ప్రచారయంత్రాన్ని వికేంద్రీకరణ చేసి ఆదినుంచి పునర్నిర్మించాలని అభిభాషించారు.

సహకారోద్యమ విషయాలు చూసే ప్రముఖ సంపాదకులు, రచయితలతో ఒక సంపాదక వర్గాన్ని ఏర్పాటుచేసి, ప్రచార కార్యక్రమాన్ని సాగించడానికి ఒక సహకార ముద్రణాలయాన్ని స్థాపించడం అవసరమని శ్రీ డే నొక్కిచెప్పారు.

భారతజాతీయ సహకారసంఘం ఏర్పాటు చేసిన ఈ గోష్ఠికి సహకార పత్రికలు, ఇతర పత్రికల సంపాదకులు వివిధ రాష్ట్రాలనుంచి వచ్చారు.

ఇండియా సహాయక దేశాల సమావేశం సమాప్తం

తిరిగి మే 24 న వాషింగ్టన్‌లో చర్చలు జరిపే సూచన

పారిస్, మార్చి 19:— రెండురోజులుగా ఇక్కడ జరిగిన ఇండియా సహాయక దేశాల సమావేశం నిన్న ముగిసింది. ఈ సమావేశం తిరిగి మే 24 వ తేదీన వాషింగ్టన్‌లో జరుగుతుంది. ఆ సమావేశంలో, సభ్యులు 1964—65 సంవత్సరానికి తాము చేయగల ఆర్థిక సహాయాన్నిగురించి నిర్దిష్టంగా ప్రకటిస్తారు.

ఈ వారంలో జరిగిన చర్చలలో ఖచ్చితమైన నిర్ణయాలు జరిగినట్లుగా అధికారపూర్వకంగా ఏమీ తెలియలేదు. ఐతే ఇకముందుకూడా ఇండియాకు సహాయం చేయాలని అంతా భావించినట్టు తెలిసింది.

1963—64 సంవత్సరంలో 12 మంది సభ్యులుగల ఈ సంస్థ 1,052 మిలియన్‌డాలర్ల సహాయాన్ని ఇండియాకు ఇవ్వాలని నిర్ణయించింది.

ఇకముందు కూడా సహాయం ఇవ్వాలనీ, ఆ సహాయం ఏదో ప్రత్యేకమైన ప్రాజెక్టులకు మాత్రం ఇచ్చేదిగా కూడా వుండాలనీ ఇండియా కోరుతున్నది.

తటస్థరాజ్యాలసభకు బర్మా హాజరుకాదట

కొలంబో సమావేశానికి భారత ప్రతినిధివర్గం రేపే పయనం

న్యూఢిల్లీ, మార్చి 19:— తటస్థ రాజ్యాల సమావేశంలో పాల్గొనడానికి బర్మా నిరాకరించిందని వచ్చిన వార్తలు ఇక్కడి అధికార వర్గాలను కలవరపెట్టాయి. అయితే బర్మా తన నిర్ణయాన్ని పునః పరిశీలించగలదని ఆశిస్తున్నారు.

బాండుంగ్ సమావేశంలో కూడా బర్మా పాల్గొనకపోవచ్చునని తెలుస్తున్నది.

మాలి, గినియాలు కూడా ఈ సభకు హాజరవడం పట్ల అనుమానాలు బయల్దేరాయి.

అంతకు బెల్‌గ్రేడ్‌లో జరిగిన ప్రథమ సన్నాహక సమావేశానికి హాజరైన 25 దేశాలలో 23 దేశాలు మాత్రమే మార్చి 23 వ తేదీన కొలంబోలో రాయబారుల స్థాయిలో జరుగనున్న తటస్థ రాజ్యాలసభ సన్నాహక సమావేశంలో పాల్గొంటాయన్నమాట.

ఈలోపల సింహళం, యుగోస్లావియాల ప్రతినిధులు శ్రీ రాజేశ్వరదయాళ్‌ను కలుసుకున్నారు.

కొలంబో సమావేశానికి వెళ్ళే భారత ప్రతినిధివర్గంలో శ్రీ దయాళ్ కూడా వుంటారు. ఇందులో సింహళంలోని భారత హైకమిషనరు, అరబ్ రిపబ్లిక్‌లో భారత రాయబారి శ్రీ అజీమ్ హుస్సేన్, విదేశాంగ మంత్రిత్వశాఖలో సమాచార ప్రసార శాఖల సంయుక్త కార్యదర్శి శ్రీ బహదూర్‌సింగ్ వుంటారు. ఈ ప్రతినిధివర్గం రేపు కొలంబోకు బయలుదేరుతుంది.

సెప్టెంబరు నెలలో జరుగనున్న తటస్థ రాజ్యాల ప్రభుత్వాధినేతల సమావేశానికి ముందు విదేశాంగ మంత్రుల సమావేశం జరగాలా లేదా అనే విషయాన్ని కొలంబో సమావేశం నిర్ణయిస్తుంది. సమావేశం విజయవంతం కావడానికి ఈ విధానాన్ని అంగీకరించాలని యుగోస్లావియా భావిస్తున్నది. విదేశాంగ మంత్రుల సమావేశం శిఖరాగ్ర సమావేశం వలె జరుగవచ్చునని కూడాఒక సూచన వుంది. విదేశాంగ మంత్రుల సమావేశం జరగాలనే పక్షంలో ఈ సమావేశం న్యూఢిల్లీలోగాని, బెల్‌గ్రేడ్‌లో గాని జరుగవచ్చు. అయితే తుది నిర్ణయం మాత్రం కొలంబో సన్నాహక సమావేశమే చేస్తుంది.

టెక్సాస్ గవర్నరును హత్యచేయగలమని బెదరింపు లేఖలు

డల్లాస్, మార్చి 19:— ప్రెసిడెంటుకెన్నెడీని హత్యచేసినట్లు భావించబడుతున్న లీ హార్వే ఆస్వాల్డ్‌ను చంపిన జాక్ రూబీకిడల్లాస్ న్యాయస్థానం గత శనివారం మరణశిక్ష విధించినప్పటి నుంచి తనను హత్యచేయగలమని బెదిరిస్తూ చాలా లేఖలు వచ్చాయని టెక్సాస్ గవర్నరు శ్రీ జాన్ కానెల్లీ నిన్న వెల్లడించారు.

గత నవంబరు 22 వ తేదీన ప్రెసిడెంట్ కెన్నెడీ హత్యకావించబడినపుడు శ్రీ కానెల్లీ ఆయనప్రక్కనే వున్నారు. శ్రీ కానెల్లీ కూడా ఆ సందర్భంలో తీవ్రంగా గాయపడ్డారు.

న్యూఢిల్లీ,మార్చి 19:—సాంఘిక,అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న గ్రాంట్లను రాష్ట్ర ప్రభుత్వాలు సక్రమంగా వినియోగిస్తున్నదీ లేనిదీ తనిఖీ చేయడానికి ఆడిటర్ జనరల్‌కు అవకాశం ఇవ్వాలని లోకసభకు చెందిన పబ్లిక్ అక్కౌంట్సు కమిటీ మరొకసారి కేంద్ర ఆర్థిక శాఖను కోరింది.

పార్లమెంటు ఆవరణలో సభ్యునకు ఆశ్రయ నిరాకరణ

తన నిర్ణయాన్ని సమర్థిస్తూ స్పీకరు వివరణ

న్యూఢిల్లీ, మార్చి 18 — నిన్న రాత్రి 7 గంటలు దాటిన పిమ్మట సోషలిస్టు సభ్యుడు శ్రీ మణిరాం బగ్రిని పార్లమెంటు కాపలావారు పార్లమెంటు భవనంలో ప్రవేశించకుండా అటకాయించడంతో సభా హక్కులభంగం ప్రసక్తి లేదని లోకసభ స్పీకరు శ్రీ హుకుంసింగ్ నేడు తమ నిర్ణయాన్ని తెలియజేశారు.

సోషలిస్టునాయకుడు శ్రీ రామసేవక్‌యాదవ్ తెచ్చిన సభాహక్కుల తీర్మానంపై తమ నిర్ణయాన్ని తెలియజేస్తూ శ్రీ హుకుంసింగ్ పై విధంగా అన్నారు.

ఇది న్యాయశాస్త్ర క్రమగతికి భంగం కలుగకుండా పార్లమెంటుసభ్యుల హక్కులను పరిరక్షించవలసిన ఘట్టం అని శ్రీ హుకుంసింగ్ అన్నారు.

144 వ సెక్షను క్రింద జారీచేయబడిన ఉత్తర్వును ఉల్లంఘించిన నేరాన్ని పురస్కరించుకొని శ్రీ బగ్రికోసం పోలీసులు వెదకుతున్నారు. శ్రీ బగ్రి పార్లమెంటుభవన ఆవరణలోతలదాచుకొని, సోమవారం సాయంత్రమూ, మంగళవారమూ అక్కడనే గడిపాడు. పార్లమెంటు భవనంలో ఒక ప్రక్క కాంగ్రెసు సభ్యుల సమావేశం జరుగుతుండగానే రాత్రి 7 గంటల తరువాత శ్రీ బగ్రికి పార్లమెంటుభవనంలో ప్రవేశించడానికి అనుమతి నిరాకరించబడిందని బగ్రీ తరఫువారి ఆక్షేపణ. ఇది సభా హక్కుల భంజకచర్య అనీ, ప్రతిపక్షానికి చెందిన సభ్యులపట్ల అన్యాయంగా ప్రవర్తించడమనీ వారి ఆరోపణ సారాంశం.

తన ఉత్తర్వువిూదనే శ్రీ బగ్రికి రాత్రి 7 గంటల తరువాత పార్లమెంటుభవనంలోకి అనుమతి నిరాకరించబడిందని చర్చా ప్రారంభంలో స్పీకరు సభవారికి తెలియజేశారు. పార్లమెంటు భవనంలో కాంగ్రెసు పార్టీ సభ్యుల సమావేశాలు తన విస్పష్ట అనుమతివిూద మాత్రమే జరుగుతున్నవనికూడ ఆయన తెలియజేశారు.

న్యాయశాస్త్రదృష్ట్యా దోషులైనవారికి ఆశ్రయమిచ్చే అధికారాన్ని పార్లమెంటు తనకు తాను ఆరోపించుకోరాదని శ్రీ మహావీర్‌త్యాగి, శ్రీమతి యశోదారెడ్డి, శ్రీ ఎన్. జి. రంగా, (స్వతంత్ర), శ్రీ ఫ్రాంక్ ఆంథోని,(స్వతంత్ర), గార్లు వాదించగా సోషలిస్టు, కమ్యూనిస్టు, పి. ఎస్. పి., జనసంఘ సభ్యులు అట్టి ఆశ్రయం పొందడానికి పార్లమెంటు సభ్యులకు హక్కున్నదని వాదించారు. సభాహక్కుల తీర్మానానికి ఉపబలకంగా శ్రీ రామమనోహర్ లోహియా బ్రిటన్‌పార్లమెంటువారి ఆచారాన్ని ఉదహరిస్తూనే ఆ ఆచారంవిూద తనకంత గౌరవాదరాలు లేవనికూడా వెల్లడించారు.

ఏ తరగతి నేరస్తులు పార్లమెంటును ఆశ్రయించి, శిక్షాస్మృతి నిబంధనల కతీతంగా వుండవచ్చునని తెలియజేయవలెనంటని శ్రీ మహావీర్ త్యాగి అన్నారు. న్యాయస్థానాలచే దోషీగా పరిగణింపబడినవారికి ఆశ్రయం ఇవ్వడం న్యాయాన్ని ధిక్కరించడం కాగలదని శ్రీ ఫ్రాంక్ ఆంథోని అన్నారు. ఇందులో అసలు సభాహక్కుల భంగ ప్రసక్తే లేదని స్వతంత్రపక్షనాయకుడు శ్రీ రంగా అన్నారు.

సోమవారంనుండి మంగళవారం రాత్రి ఏడు గంటల వరకు పార్లమెంటు ఆవరణలో కాలక్షేపం చేయడానికి తాను ఏ పరిస్థితులలో శ్రీ బగ్రిని అనుమతించవలసివచ్చిందీ స్పీకరు హుకుంసింగ్ వివరించారు. అంతేకాక, పార్లమెంటు భవన ఆవరణలో ఉత్పన్నతకాలం శ్రీ బగ్రికి ఏవిధమైన అసౌకర్యమూ కలుగకుండా చూడవలసిందని తాము ప్రత్యేకించి ఒక ఆదేశం యిచ్చానికూడా స్పీకరు వెల్లడించారు. తనవల్ల యిన్ని సౌకర్యాలు, వసతులు పొందిన శ్రీ బగ్రీ యివాళ యీ సభా హక్కుల తీర్మానం తేవడం చాలా అన్యాయమని స్పీకరు అభిప్రాయపడ్డారు.

స్పీకరు యింకా ఇలా అన్నారు:

''తప్పు చేసినవాడు ఆ తప్పుకు అనుభవించవలసిన శిక్షను అనుభవించకుండుటకు మనం సహకరించావుంటే ఈ సభ్యులకు గల గౌరవ హోదాలకే భంగం. అంతేకాదు, ప్రజలు సైతం మనకు యివ్వవలసిన గౌరవాన్ని యివ్వరు.''

దానిమీద శ్రీయాదవ్, శ్రీబగ్రీ ఆశయాన్ని యిలా వివరించారు:

''పోలీసుల బారినుండి తప్పించుకోవడంకోసం శ్రీ బగ్రీ పార్లమెంటుఆవరణలో ప్రవేశించలేదు. ఆయన చాలాసార్లు జైలుకు వెళ్ళారు. పార్లమెంటు సభ్యులకుగల హక్కులను ఉద్ఘాటించడంకోసమే ఆయన ఆ విధంగా చేశారు. శ్రీ బగ్రీ నేటి సాయంత్రం తనంత తానే పోలీసులకు స్వాధీనం కాగలరు.

శ్రీ మణిరాంబగ్రి నేటి మధ్యాహ్నం పార్లమెంటు ఆవరణనువిడిచి, బైటికివెళ్ళారు. సోమవారంనుండి శ్రీ బగ్రీ పార్లమెంటు ఆవరణలో తలదాచుకుంటున్నారు. ఈయనవిూద నిర్బంధ ఉత్తరువు ఒకటి అమలుకు వేచియున్నది.

తటస్థరాజ్యాల ద్వితీయ సభపై సంప్రతింపులు

కయిరో, మార్చి 18 :— మార్చి 23 వ తేదీని రెండవ తటస్థ రాజ్యాల మహా సభను గురించిన సన్నాహకసమావేశం కొలంబోలో ప్రారంభమైనప్పుడు తాము అనుసరించదగు వైఖరుల గురించి కొలంబో, కయిరో, బెల్‌గ్రేడ్, న్యూఢిల్లీలమధ్య సంప్రదింపులు చురుకుగా సాగుతున్నవి.

కయిరోలోని భారతీయరాయబారి శ్రీ అజీమ్ హుస్సేన్ అరబ్ రిపబ్లిక్ ప్రధాని శ్రీ అలీసబ్రీతోను, విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ హాఫీజ్ ఇస్మాయిల్‌తోను సంప్రతించిన మీదట నిన్నరాత్రి న్యూఢిల్లీవిూదుగా కొలంబోకు బయలుదేరి వెళ్ళారు.

యుగోస్లావ్ విదేశాంగశాఖకు చెందిన ఇద్దరు ఉన్నతోద్యోగులుకొలంబోకు విమానంలో వెళ్ళడానికి ముందుగా యిక్కడకు వచ్చే 24 గంటలలోను యిక్కడకురావచ్చు ననుకొంటున్నారు.

దేశభాషా పత్రికల అభివృద్ధికి అనధికార సంఘం

శ్రీ దివాకర్ అధ్యక్షతన ఏర్పడగలదని లోకసభలో శ్రీ సిన్హా ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 19:— కేంద్ర అరికశాఖఏర్పాటుచేసే 'గుత్తవ్యాపార ధోరణుల' పరిశీలక సంఘం పత్రికా పరిశ్రమలో గుత్తవ్యాపారాన్ని నిర్మూలించడానికి తగిన సలహాలు ఇవ్వమని కోరబడవచ్చునని, కేంద్ర రేడియో సమాచారశాఖమంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా నిన్న లోకసభలో తన శాఖపద్దుపై జరిగిన చర్చకు సమాధానం చెప్తూ తెలియజేశారు.

చిన్నపత్రికలు, దేశభాషాపత్రికలు అభివృద్ధి కావడానికి తోడ్పడేనిమిత్తం పార్లమెంటుసభ్యుడు శ్రీ ఆర్. ఆర్. దివాకర్ అధ్యక్షతన ఒక సంఘం నియమింపబడగలదని కూడా శ్రీ సిన్హా ప్రకటించారు.

పత్రికాపరిశ్రమ కొందరు వ్యక్తుల చేతులలోనే కేంద్రీకృతమవుతున్న ధోరణికి ఆయన ఆందోళన ప్రకటించారు. చిన్నపత్రికలు అభివృద్ధి చెందటంతోబాటుగా పెద్దపత్రికలు కూడా దేశంలో వుండాలని ఆయన అన్నారు.

త్వరలో ఏర్పడనున్న ప్రెస్‌కౌన్సిల్ పత్రికా పరిశ్రమలో గుత్తాధిపత్యంధోరణిని అరికట్టగలదనే ఆశాభావాన్ని ఆయన ప్రకటించారు. ప్రస్తుతం ఆలిండియా రేడియోను సర్వాధికారాలుగల సంస్థగా రూపొందించడం సాధ్యం కాదని ఆయన అన్నారు.

అత్యంత శక్తివంతమైన ట్రాన్స్‌మిటర్‌ను నెలకొల్పే విషయంలో 'వాయిస్ ఆఫ్ అమెరికా'తో జరిపిన చర్చలు ముగిసినవనీ అధికశక్తివంతమైన ట్రాన్స్మిటర్‌ను కొనడానికి పిలిచిన టెండర్లు మార్చి 24 వ తేదీన తెరువబడుతాయని మంత్రి ప్రకటించారు.

శ్రీ సిన్హా హాస్యధోరణిలో చలోక్తులు విసురుతూ ప్రసంగిస్తూ వుండగా సభవారు అప్పుడప్పుడూ హర్షధ్వానాలు చేశారు.

ఆయన సమాధానం ఇచ్చిన తర్వాత సభవారు కోతతీర్మానాలు త్రోసివేశారు. రు. 11.71 కోట్లమేరకు ఈ శాఖ పద్దును మూజువాణి వోటుతో ఆమోదించారు.

శ్రీ సిన్హా తనజవాబులో విదేశాలలో ఇండియా తరపున జరిగే ప్రచారంపై తనశాఖకు అధికారం లేదని అన్నారు. గారో కొండలలో పాకిస్థానీశరణార్థుల రాకకుసంబంధించిన 'న్యూస్‌రీలు'ను విదేశాల ఫొటోగ్రాఫర్లకన్న ముందుగానే ఇండియా తయారుచేసిందని ఇప్పుడు పూర్తి డాక్యుమెంటరీతయారవుతున్నదనీ అన్నారు.

పెద్దపత్రికలు నిర్వహించడానికి కోటి రూపాయలువరకూ కావలసివుంటుందనీ పారిశ్రామికవేత్తలుగాకపోతే, సహకార సంస్థలు, ట్రస్టులు ఇందుకు ముందుకురావాలనీ ఆయన అన్నారు.

ప్రభుత్వ ప్రకటనలనిచ్చే విధానం ఇంగ్లీషు పత్రికలకు అనుకూలంగావున్నదనే ఆరోపణలు ఆయన ఖండించారు.

శ్రీ మసానీ విమర్శ

అంతకుముందు ఈ పద్దుపై జరిగినచర్చలో మాట్లాడుతూ ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి శ్రీ విజయానంద పట్నాయక్ రేడియోలో ఒక వివాదాస్పదమైన ప్రసంగం చేశారని, దానికి ఒక రేడియో ఉద్యోగిని శిక్షించారని స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ ఎం. ఆర్. మసానీ ఫిర్యాదు చేశారు.

ముఖ్యమంత్రి తన స్క్రిప్టులో మరొక రాజకీయపార్టీపై విమర్శలు చేసినందున రేడియో ఉద్యోగి (ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్) అభ్యంతరం చెప్పినా, వినకుండా వాదించి అతణ్ణి ఒప్పించడం జరిగిందని స్వతంత్రపార్టీ సభ్యుడు ఆరోపించారు.

''పి. ఎస్. పి. నాయకుడు శ్రీ ఎస్. ఎస్. ద్వివేదీ తర్వాత తమపార్టీపై ముఖ్యమంత్రి చేసిన ఆరోపణలకు జవాబు ఇవ్వడానికి అవకాశం ఇమ్మని ఆలిండియా రేడియోకి వ్రాశారు. కాని దానికి అంగీకరించలేదు. వివాదాస్పదమైన విషయాలపై ప్రసంగాలు చేయరాదనే నిషేధాన్ని ఈసారి అమలుజరిపారు'' అని శ్రీ మసానీ అన్నారు.

శ్రీ సిద్దేశ్వరీప్రసాద్ (కాం) జాతీయసమైక్యతను పెంపొందించడానికి రేడియో సమాచార శాఖ ఎక్కువగా కృషిచేయాలని అన్నారు.

శ్రీ పి. ఎన్. బారుపాల్ (కాం) మాట్లాడుతూ జోధ్‌పూర్‌లో రేడియోకేంద్రం నెలకొల్పాలన్నారు.

కాస్మాస్-26 ఉపగ్రహం

రష్యా సరికొత్త ప్రయోగం

మాస్కో, మార్చి 18:— సోవియెట్ యూనియన్ నేడు కాస్మాస్—26 ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి ప్రయోగించినట్టు 'టాస్' వార్తాసంస్థ ప్రకటించింది.

భూమిచుట్టూరా ఉండే రేడియేషన్‌వలయా పరిసరవాతావరణానికి సంబంధించిన సమాచారాన్ని సేకరించడానికిసోవియెట్ యూనియన్ నిర్వహిస్తున్న కాస్మాస్ ఉపగ్రహ ప్రయోగ పరంపరలో ఇది సరికొత్తది.

చల్లగా వుండండి ... రెక్స్ దగ్గిరుంచుకోండి



మేంగో స్క్వాష్, ఆరెంజ్ స్క్వాష్, ఆరెంజ్ క్రష్, లెమన్ స్క్వాష్, లైమ్ జ్యూస్ కార్డియల్, లెమన్ బార్లీ, కోలా కాన్‌సెంట్రేట్, రోజ్ సిరప్, రేస్ప్‌బరీ సిరప్, పైన్ ఆపిల్ సిరప్ మరియు స్ట్రాబెరీ సిరప్.

'ఉచితము! రెక్స్ బాటిల్ యొక్క ఆరు మూతలకు బదులుగా అందమైన ఒక రెక్స్ ప్లాస్టిక్ పంప్ ఉచితముగా ఇవ్వబడును.

కార్న్ ప్రాడక్ట్స్ కొ. (ఇండియా) ప్రయివేట్ లి.

'బ్రోసెస్ట' ఆహార పదార్థముల కొరకు భారతదేశములో అగ్రగణ్యులు!

SI-CP.27 TEL.

నమ్మకమైన పనితనమునకు ఎల్. టి. - ఎల్. కె. LT-LK మోటార్ స్టార్టర్లు మీరు కొనగలిగే వాటిలో ఉత్తమమైనవి



టైప్ ఎమ్.ఎఫ్. 1, 15 ఆంపియర్స్, ఏయిర్ - బ్రేక్, పుష్ బటన్ నొక్కితే పనిచేసేది. మోటార్ స్టార్టర్లలో అండర్ - ఓల్టేజ్ రిలీజ్ అవసరములేని లేక ఉండకూడని పరిస్థితులలో వాడుటకు అనువైనది.

టైప్ ఎమ్. కె. 1, 15 ఆంపియర్స్, ఏయిర్ - బ్రేక్, సోలినోయిడ్, పుష్ - బటన్ నొక్కితే పనిచేసే ఆటోమేటిక్ మోటార్ స్టార్టరు.

స్విచ్‌గేర్ డివిజన్: లార్సెన్ & టూబ్రో లిమిటెడ్, బొంబాయి పి.ఒ. బాక్స్ 278. కలకత్తా పి.ఒ. బాక్స్ 619. మద్రాసు పోస్ట్ బ్యాగ్ 5247. న్యూ ఢిల్లీ పి.ఒ. బాక్స్ 323. బెంగుళూరు పి.ఒ. బాక్స్ 98. కొచ్చిన్ పి.ఒ. బాక్స్ 55. అహ్మదాబాదు పి.ఒ. బాక్స్ 283. హైదరాబాదు పి.ఒ. బాక్స్ 12. లక్నో పి.ఒ. బాక్స్ 149. భోపాల్ పి.ఒ. బాక్స్ 29.

అధికారం పొందిన స్టాకిస్టులు:

1. ఎల్లైట్ ట్రేడర్సు, 16 బ్రాడ్వే, మద్రాసు—1. 2. న్యూ ఈరా యింజనీరింగ్ కంపెనీ 1/11-డి, ఎర్రబాలు చెట్టి వీధి, పో. బా. నం. 1983, మద్రాసు—1. 3. యునైటెడ్ యింజనీరింగ్ కార్పొరేషన్, 147 రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్.

కాకినాడ మినహా ఆంధ్రప్రదేశ్‌లో మా బనియన్లను విక్రయించుటకు టోకు డీలర్లు కావలెను. ఇంగ్లీషులో వ్రాయండి:

GAJARAJ KNITTING COMPANY,
Devangapuram,
Tirupur, (Coimbatore Dt.)

ఎయిర్-కింగ్ ట్రాన్సిస్టర్

జపానుచే కనుగొనబడిన జేబు రేడియో. పెద్ద రేడియోలాగ పలుకుతుంది. అన్ని ట్రాన్సిస్టర్లు, స్పీకర్లు గ్యారంటీ. జపాను తయారీ. మీ ఇష్టప్రకారం ఎక్కడైనా సంగీతం, వార్తలు వగైరా వినండి. ప్రపంచమందలి ప్రతి స్టేషను స్పష్టంగా వినబడునట్లు

గ్యారంటీ. వెంటనే సిద్ధంగా పంపబడును. టార్చి సెల్‌తో పనిచేస్తుంది. అమూల్యమైనది, అందమైనది. తేలికైనది. సబ్బుపెట్టెమాదిరి చిన్నది. 3 సం. ల గ్యారంటీ. డీలక్ రకం No. AM 55 – వెల: రు. 45/50. వి. పి. పి. ఖర్చులు రు. 4. రేడియోకు లెదర్ కేసు రు. 5.

INDOJAP ARTS (A-49)
P.O. Box 1248 DELHI-6.

యూనివర్సల్ స్క్రూస్

మీ వేళ్ళ చివర వెలుగు

జీప్ చేతిలో ఉండగా మీ వెల్గుటా మీకట్లో ఉండరు. మీరు ఊహించగలవాటిలో మిక్కిలి భద్రమైన, నిశ్చయమైన, బలిష్టమైన, బహు అందమైన టార్చి. మేలురకపు ఇత్తడి తోను, ధగధగలాడే క్రోమియంతోను, తయారుచేయబడిన జీప్ ఆరాల తరబడి వెలుగుతుంది. ఆరు వేరువేరు సైజులలో లభిస్తున్నది.

మూలశంకకు త్వరగా నమ్మకమైన హెడన్‌సాతో చికిత్సను పొందండి -శస్త్రచికిత్స అవసరములేదు!

సహించలేని బాధ ఉందా? తీవ్రంగా దురద వుందా? మంటతో నెత్తురు పడుతుందా? ఆమోఘమైన చికిత్స ఎంతమాత్రము కాలయాపనచేయవద్దు! ఉపేక్షిస్తే తీవ్రమైన పరిస్థితులకు దారితీసి-శస్త్ర చికిత్స తప్పనిసరి అవుతుంది. సకాలంలో హెడెన్‌సాతో ఉపశమనాన్ని-పొందండి. ఇది నమ్మకమైన జర్మను మూలశంక విరేచనము. 108 దేశాలలో వైద్యులందరూ శిఫారసు చేస్తున్నారు. హెడెన్‌సా క్షేమంగా గుణాన్నిచ్చి బాధను దురదను శమింపజేస్తుంది-విరేచనము ఎంతమాత్రము కష్టమనిపించదు. హెడెన్‌సాలో ఉండే ఆమోఘమైన మందుల సామర్థ్యంగా గుదాన్ని కలిగించి శక్తి కంకలను ముకుళింప జేసి ఆరోగ్యకరమైన టిష్యూ రంధ్రాల ప్రవృద్ధికి సహకరిస్తుంది. గమనించండి. మూలశంకలకు సకాలంలో హెడెన్‌సా చికిత్స చేసుకుంటే ముమ్మందు శస్త్ర చికిత్స అవసరముండదు!

హెడెన్‌సాలో మత్తును కల్గించే మందులు ఏమియు లేవు.

అసలైన జర్మన్ సూత్రాలను అనుసరించి ఇండియాలో వీరిచే తయారు చేయబడుచున్నది.

ది డాలర్ కంపెనీ
337, తంబుచెట్టి స్ట్రీటు
మద్రాసు-1.

ప్రసిద్ధి పొందిన కెమిస్టు లందరివద్ద లభిస్తుంది.

3J-DOL-2TG

హైదరాబాద్‌లోని 'మిలటరీ లైన్సు' ఖాళీ ప్రతిపాదన

నిలుపుదలచేసినట్లు శాసనసభలో ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, మార్చి 18:— పూర్వం హైదరాబాద్ సైన్యంలో పనిచేసినవారినీ, ఇతరులనూ మిలటరీ లైన్సునుంచి ఖాళీచేయించే ప్రయత్నాలు ఏప్రియల్ 15 వరకూ నిలుపుదల చేయవలసినదిగా తాను జిల్లాకలెక్టరును కోరానని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు రాష్ట్ర శాసనసభలో తెలియజేశారు.

శ్రీ టి. కె. ఆర్. శర్మ, సుల్తాన్ సలాఉద్దీన్ ఒవాసీగారలు ప్రతిపాదించిన ఒక కాల్ అటెన్షన్ మోషన్‌పై ప్రసంగిస్తూ నగరంలో చంద్రాయణగుట్ట, మక్కా దర్వాజా, ఆసిఫ్‌నగర్‌ల వంటి వివిధ ప్రాంతాలలో గల మిలిటరీ లైన్సు కేంద్ర ప్రభుత్వ అనుగుణంగా మారాయనీ, ఫౌజీ సైనికులు, సివిల్ ఉద్యోగులు వాటిని ఆక్రమించుకునేందుకు తాత్కాలికంగా మాత్రమే అనుమతి ఇవ్వబడిందనీ ముఖ్యమంత్రి చెప్పారు.

అత్యవసర పరిస్థితి ఏర్పడిన తర్వాత అస్థలాలన్నీ రక్షణశాఖ ఉద్యోగుల నిమిత్తం కేంద్రప్రభుత్వం కావాలని కోరినదనీ, అందులో వుంటున్న రాష్ట్రప్రభుత్వోద్యోగులనందరినీ ఖాళీచేయించావాలనీ, మిగిలినవారిని ఖాళీచేయించడానికి భారత రక్షణ నిబంధనలు అమలు జరపవలసి వచ్చిందనీ ముఖ్యమంత్రి అన్నారు.

ఈ కాలనీలలో నివసించే వారి ప్రతినిధులతో ప్రభుత్వ ప్రధానకార్యదర్శి అనేక చర్చలు జరిపారనీ, ప్రత్యామ్నాయ గృహసౌకర్యాలు, రొక్కరూపంలో సహాయం తీసుకోవడానికి వారు మొదట అంగీకరించి తర్వాత దానిని కాదన్నారనీ ముఖ్యమంత్రి తెలియజేశారు. వారికి ఇండ్లను కేటాయించడంలో ప్రాధాన్యత ఇమ్మని హౌసింగ్ బోర్డును కోరారు.

మొదట్లో వారిని మార్చి 10 లోగా ఖాళీ చేయమని కోరబడింది. తర్వాత ఆగడువును మార్చి 15 దాకా పొడిగించారు. కేంద్రప్రభుత్వం వెంటనే ఈ గృహాలు తనకు కావాలని కోరుతున్నది. ఐనా ఈ ప్రతిపాదనను ఏప్రియల్ 15 దాకా నిలుపుదల చేయమని నేను జిల్లా కలెక్టరును కోరాను అని ముఖ్యమంత్రి చెప్పారు. అంతకుముందు శ్రీ శర్మ, శ్రీ ఒవాసి గారలు తమ తీర్మానాలపై ప్రసంగించారు.

ఐనంపూడి మురుగుకాల్వ వంతెనకు శంకుస్థాపన

మంత్రి శ్రీ శివరామప్రసాద్ చే

విజయవాడ, మార్చి 16:— భట్లపెనుమర్రు గ్రామం సమీపంలోవున్న ఐనంపూడి మురుగుకాల్వపై వంతెనకు ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ వై. శివరామప్రసాద్ నిన్న శంకుస్థాపనోత్సవం జరిపారు.

గడ్డి, జనుము వగైరా పశుగ్రాసాన్ని ముక్కలుక్రింద నరికే విద్యుత్ యంత్రానికి పాలకమీషనరు శ్రీ పి. ప్రభాకరరావు (ఐ. ఏ. ఎస్.) ప్రారంభోత్సవం చేశారు. ఈ యంత్రాన్ని రైతులు వినియోగించుకొని పశుగ్రాసం రద్దుక్రింద పోకుండా చూడవలసిందని ఆయన కోరారు. పాలసరఫరా పథకంక్రిందయుటుపంటియంత్రాలు యీ ప్రాంత గ్రామాల రైతుల వినియోగార్థం యింకా సరఫరా కాగలవని ఆయన అన్నారు.

జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ యం. అంకినీడు, పంచాయతీ సమితీ అధ్యక్షుడు శ్రీ వై. అంకినీడుప్రసాద్ (చల్లపల్లి), శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్య యీ సందర్భంలో జరిగిన సభలో ప్రసంగించారు. పాలసరఫరా పథకం ప్రత్యేకాధికారి డాక్టర్ డి. సంజీవరెడ్డి (విజయవాడ), ఆంధ్రరాష్ట్ర పాలసరఫరా పథకం సభ్యుడు శ్రీ పర్వతనేని వెంకటరత్నం, కూచిపూడి పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ వెంకటేశ్వరరావు సభలో పాల్గొన్నారు.

భట్లపెనుమర్రు పంచాయతీ అధ్యక్షుడు శ్రీ వెలసాని కుటుంబరావు విందు చేశారు.

ప్రజాస్వామ్య సాధనకు యువతీయువకుల కృషి

అవసరమని సూచన

సామర్లకోట, మార్చి 18:— పంచాయతీలలో ప్రజాస్వామ్యం సక్రమంగా సాగడానికి గ్రామీణ ప్రాంతాలలో వుంటున్న యువతీ యువకులంతా తమ ప్రాంత ఓటర్లను సుశిక్షితులుగాను, విధి నిర్వహణను గుర్తింపకలిగినవారుగాను, తయారుచేయడానికిపూనుకోవాలని స్థానిక వైద్యుడు డాక్టరు సి. ఎస్. రత్నరాజు వ్యాఖ్యానించారు. ఇక్కడి విస్తరణ శిక్షణ కేంద్రంలో మూడవ యువ శిక్షణ శిబిరానికి ఆయన ప్రారంభోత్సవం చేశారు.

ఈ శిబిరంలో జిల్లావ్యాప్తంగా గ్రామ ప్రాంతాలనుంచి వచ్చిన మహిళలు, ఉద్యోగేతరులు చేరారని ప్రిన్సిపాల్ శ్రీ ఎ. సోమయాజులు అన్నారు. కుమారి సీతామహాలక్ష్మి శ్రీ భక్తవత్సలంసభలో ప్రసంగించారు. (ఏ.ఏ.)

శ్రీ అబ్దుల్ సలాం మృతికి రాష్ట్ర శాసనసభ సంతాపం

హైదరాబాద్, మార్చి 18:— అవిభక్త మద్రాసు రాష్ట్రంలో శాసన సభ్యుడుగా పని చేసిన డాక్టర్ అబ్దుల్ సలాం (64) మృతికి రాష్ట్రశాసనసభ నేడు సంతాపాన్ని తెలియజేస్తూ ఒక తీర్మానం ఆమోదించింది.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ డాక్టర్ సలాం మార్చి 4 వ తేదీన మరణించరనీ, ఆయన నెల్లూరు జిల్లాలోని అనేక విద్యాసంస్థలతో సంబంధం వుండేదని అన్నారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. సుందరయ్య, నేషనల్ డెమోక్రాటిక్ పార్టీ నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం, యునైటెడ్ డెమోక్రాటిక్ ఫ్రంట్ నాయకుడు శ్రీ కె. వి. నారాయణరెడ్డి, స్వతంత్రపార్టీనాయకుడు శ్రీ పి. రాజగోపాలనాయుడు గారలు ప్రసంగించారు.

స్పీకరు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, ముఖ్యమంత్రి

రైల్వేల నిర్వహణలో ఉద్యోగుల బాధ్యత

సికిందరాబాద్ ఇన్‌స్టిట్యూట్ సభలో ప్రధానన్యాయమూర్తి శ్రీ చంద్రారెడ్డి ప్రసంగం

హైదరాబాద్, మార్చి 18:— భారత రైల్వేల ఇన్‌స్పెక్టర్ల శిక్షణకోర్సు పూర్తిచేసిన బృందానికి నిన్న సికిందరాబాద్‌లోని రైల్వేసిగ్నల్ ఇంజనీరింగ్, కమ్యూనికేషన్ల ఇన్‌స్టిట్యూట్ వద్ద ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో వీడ్కోలు ఇచ్చారు.

ఇక్కడ శిక్షణపొందిన అభ్యర్థులు భవిష్యత్తులో ఉద్యోగాలను పొందాలతోపాటు, విశ్వాసంతోనూ నిర్వహించాలని, నేర్చుకున్న విజ్ఞానాన్ని అవసరంవచ్చిన సందర్భాలలో ఉపయోగపర్చుకోవాలనీ శ్రీ చంద్రారెడ్డి తన ప్రసంగంలో అన్నారు. రైల్వేలలో ఇంజనీరింగ్, మెకానికల్ రిసెర్చి శాశ్వత ప్రాతిపదికపై నిర్వహించాలని ఆయన సలహా ఇచ్చారు.

రైల్వేలు ఎక్కువభారాన్ని నిర్వహిస్తున్నాయనీ, అడ్వాన్సు ఇంజనీరింగ్ తెలిసినవారి ఆవశ్యకత ఎంతైనా కలదనీ ఆయన అన్నారు.

ఈ సమావేశానికి రైల్వేబోర్డు ఉన్నతాధికార్లు పలువురు హాజరైనారు.

ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. వి. శ్రీనివాసన్ ప్రధాన న్యాయమూర్తికి స్వాగతంచెప్పారు. రైల్వేబోర్డు (ఇంజనీరింగ్) సభ్యుడు శ్రీ జి. పి. సహానీ వీడ్కోలు ప్రసంగంచేస్తూ రైల్వేలలో రద్దీ ఎక్కువైనదనీ, ఎలక్ట్రానిక్ పరికరాలు ఉపయోగించడం తప్పనిసరి యైనదనీ అన్నారు.

సిగ్నల్ ఇంజనీరింగ్ డైరెక్టరు శ్రీ ఎల్. సి. మొహీంద్ర, అదనపు సభ్యుడు శ్రీ ఎం. ఎ. కాదిర్ ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ రాజేశ్వరప్రసాద్‌శర్మ (సెంట్రల్ రైల్వే) యు. సుబ్రహ్మణ్యభట్ (సెంట్రల్ రైల్వే), జీవన్ చంద్రరాయ్ (ఆగ్నేయరైల్వే) లకు బహుమతులు ఇచ్చారు.

సీనియర్ లెక్చరర్ శ్రీ ఎం. బి. ఇస్రానీ అభినందనలు తెలిపారు.

'అదనపు శిస్తువిధానం సమంజసమే'

శ్రీ లుకలాపు లక్ష్మణదాసు సమర్థన

టెక్కలి, మార్చి 14:— "ఒకవంక స్వతంత్ర పార్టీ పెద్దలు తమ అనంగీకారమును తెల్పినప్పటికీ ఈ ప్రాంతంలో కిసాన్ సమ్మేళన పేరుతో సత్యాగ్రహము జరిపించుట చిత్రము అని శ్రీ లుకలాపు లక్ష్మణదాసు (యం. ఎల్. ఏ.) శ్రీకాకుళం కాంగ్రెసు అధ్యక్షుడు 11 వ తేదీన యిచట జరిగిన బహిరంగ సభలో విమర్శించారు. జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు (యం. ఎల్. ఏ.) సభకు అధ్యక్షత వహించారు.

పెద్దసెధి హరిజనులు, సంతా బొమ్మాళి చేనేత పారిశ్రామికులు, టెక్కలి ఖస్సారైతులు తరఫున శ్రీయుతులు రెయ్యి చంద్రయ్య, గింటు అప్పారావు, బాప పల్లేశ్వరరెడ్డి విజ్ఞాపనపత్రాలు సమర్పించారు.

అభివృద్ధి పనులకు ధనముండాలి. ధనంకోసం పన్నులు వేయాలి? ఐతే కొద్దిపాటి దుబారా ఖర్చు, పొరపాట్లు యుండిన యుండవచ్చును. అట్టివికూడ లేకుండ బహుగా జాగ్రత్తలు తీసుకొనబడవలెను. విమర్శ చేయుటకు యీ భారతభూమిని ప్రతివానికి స్వాతంత్ర్యము గలదు. కాగా, నిష్పక్షపాత దృక్పథము యీ విషయంలో అవసరం అని శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు (యం.ఎల్. ఏ.) అన్నారు.

శ్రీ లక్ష్మణదాసు యింకా యిలా అన్నారు: కమ్యూనిస్టులకు మనదేశమువుట్ల గల అభిప్రాయం అందరికీ తెలిసినదే. ఏ ముఖంతో ప్రజలపక్షాన కమ్యూనిస్టులు పోగలరు? నేరు మార్గం లేకనే "భూమిపన్ను పయూపై సయ్యనా కట్ట అగత్యంలేదు" కొండజాతీలను, అడవిలో వనసంపదను అనుభవించువారిని అడ్డేకు తెచ్చుకొని, కమ్యూనిస్టులు శ్లోగన్ల నినాదములు పల్కిస్తున్నారు. ప్రభుత్వము ఉపేక్ష చేస్తున్నదనుకొని భ్రమించవలదు. శాంతిభద్రతలకు ప్రమాదము వాటిల్లిన మిన్నకొనదు. ఒకే విమర్శలు, ప్రచారములకు మనభూమిని అడ్డంకులు లేవు—అవి శ్రుతిమించనంతవరకు దిగజారిపోకుండా, వ్యక్తిదూషణస్థాయికి దిగిపోకుండా యుండవలెను.

17 వ రాజ్యాంగ సవరణగూర్చి శ్రీ దాసు యిలా అన్నారు: "రెండు పొలాలు యిద్దరి చెందినవి. గ్రామమునకు రోడ్డు అవసరమని ఆగ్రామస్థులు ఏకకంఠంగా అర్థించిరి. మరి, తీరా రోడ్డు వేసేసరికి ఒకరు తన భూమిని వదలనంటే, ఇంకొకాయన తన పొలమును యివ్వనంటారు. మరి గ్రామస్థుల శ్రేయస్సుకై తలపెట్టబడిన రోడ్డు ఎలాగు వేయుడము. అందుకని, ప్రజాబాహుళ్యశ్రేయస్సుకై అవసరముగుచో ఆయా భూమి లేక భూములు ప్రభుత్వము స్వాధీనము చేసుకుని ప్రజల అభివృద్ధి కృషికై వినియోగించుటకే యీ 17 వ సవరణ చట్టము ఉద్దేశించబడింది. అంతేగాని, ప్రజల ఆస్తిపాస్తులు భూములు, అన్నీ స్వాధీనం చేసుకోడానికి కాదు. ఇది వినిర్మాణాత్మకకృషి. విధ్వంసము కాబోదు. దుష్ప్రచారములు విని ప్రజలు మోసపోరాదు.

శ్రీ బాప పల్లేశ్వరరెడ్డి కృతజ్ఞత చెప్పారు.

కళాకారులకు విందు

హైదరాబాద్, మార్చి 18:— అఖిలభారత నృత్యోత్సవాలలో పాల్గొన్న కళాకారులకు రాష్ట్ర విద్యాశాఖమంత్రి శ్రీ పి. వి. జి. రాజు నిన్న సాయంత్రం విందుచేశారు.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, వేదాంతం రాఘవయ్య, శంభుమహరాజ్ మొదలైనవారు ఈ విందుకు హాజరైనారు.

ఇతర సభ్యులు చెప్పిన అంశాలతో ఏకీభవిస్తూ ప్రసంగించారు.

సభ్యులు ఒక నిముషంపాటు లేచి నిలబడి మౌనం వహించి సంతాప తీర్మానం ఆమోదించారు.

చేతిపనులలో ప్రత్యేకించి పేద మహిళలకు శిక్షణ

ఇవ్వడం అవసరమని పరిశ్రమల మంత్రి డాక్టర్ లక్ష్మీనరసయ్య వివరణ

హైదరాబాద్, మార్చి 19:— చేతిపనులలోను, చేనేత పరిశ్రమలోను మహిళలకు ప్రత్యేకించి బీద స్త్రీలకు శిక్షణ ఇప్పించడం అవసరమని పరిశ్రమల మంత్రి డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య నిన్న ఇక్కడ సూచించారు.

ఇక్కడ ఆంధ్ర మహిళా సభ ఆవరణలో జరిగిన చేతిపనుల ప్రాంతీయ మహిళా శిక్షణ సంస్థలో తర్ఫీదు పొందిన ఆరవ జట్టు శిక్షితుల సభలో వీడ్కోలు సందేశాన్ని ఇస్తూ శిక్షణ పొందినవారు గ్రామ ప్రాంతాలకు వెళ్ళి అక్కడ పనిచేయడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉండాలని మంత్రి సూచించారు.

మహిళాసభ సాధించిన అభివృద్ధిని ప్రత్యేకించి, వివిధ ఉద్యోగాలలో చేరడానికి మహిళలకు శిక్షణ ఏర్పాటు చేయడంలో చేస్తున్న కృషిని మంత్రి ప్రశంసించారు.

శిక్షణ ఇచ్చేందుకు బీద స్త్రీలనే ఎన్నుకునే విధానాన్ని కూడా మంత్రి కొనియాడారు.

ఈ సంస్థకు ప్రభుత్వం ఇచ్చిన ఇరవై అయిదువేల రూపాయల అప్పులో సగం ప్రభుత్వం గ్రాంటుగా మంజూరు చేస్తుందని మంత్రి ప్రకటించారు. ఈ సంస్థ చేస్తున్న విశేష సేవ దృష్ట్యా భవిష్యత్తులో ఇంకా ఏమైనా అదనపు ఆర్థిక సహాయానికి ఉద్దేశించిన ప్రతిపాదనలను కూడా ప్రభుత్వం పరిశీలిస్తుందని మంత్రి హామీ యిచ్చారు.

ఆంధ్ర మహిళా సభ సంయుక్త కార్యదర్శి శ్రీమతి లీలాగౌరీ బాజీ, అంతకుముందు మంత్రికి స్వాగతం చెప్పారు. శ్రీమతి ఎస్. లక్ష్మీబాయ్ సమావేశానికి అధ్యక్షత వహించారు.

శిక్షణపొందినవారిని పాఠశాలలలో ఇన్‌స్ట్రక్టర్లుగా ప్రభుత్వం నియమించాలనీ, పంచాయతీ సమితులు కూడా వారిని నియమించాలనీ శ్రీమతి సుగుణమణి సూచించారు.

ఈ సంస్థ సూపరింటెండెంటు నివేదికను సమర్పించారు.

శాసనమండలి అధ్యక్షుడు శ్రీ ఎం. హనుమంతరావు కూడా ఈ సమావేశానికి హాజరైనారు.

సత్యాగ్రహాన్ని ఉపసంహరించాలనే అభిప్రాయం లేదు

శ్రీ తెన్నేటి వివరణ

హైదరాబాద్, మార్చి 19:— అదనపు భూమిశిస్తుకు వ్యతిరేకంగా సాగుతున్న ఉద్యమం ఉపసంహరింపబడుతుందనే అభిప్రాయం ఇంతవరకు లేదని ప్రజాపార్టీ—కమ్యూనిస్టుపార్టీ కార్యాచరణ సంఘాధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం నిన్న ఇక్కడ ప్రకటించారు.

అయితే కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ నాయకుడు శ్రీ నీలం సంజీవరెడ్డిని వారిలో కొందరు కలుసుకున్నారనీ, ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ఒక లేఖ వ్రాయడం జరిగినదనీ ఇంతవరకు అధికార సమాధానం ఏదీ రాలేదనీ, ప్రభుత్వం చెప్పుకోతగినంత సౌకర్యం కల్పించనిచో సత్యాగ్రహం మరింత తీవ్రంగా నడుస్తుందని ఆయన వివరించారు.

తిరుపతి యూనివర్సిటీ వైస్-ఛాన్సెలర్‌పై సభాహక్కుల తీర్మానం

హక్కుల కమిటీకి పంపడానికి శాసనసభ ఆమోదం

(మన విలేఖరి)

హైదరాబాద్, మార్చి 18:— శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ వైస్‌ఛాన్సెలర్ డాక్టర్ డి. గోవిందరాజులునాయుడుపై ప్రవేశపెట్టబడిన సభాహక్కుల తీర్మానాన్ని 'హక్కుల కమిటీకి' పంపడానికి నిర్ణయం ఐనట్లు డిప్యూటీ స్పీకరు శ్రీ వాసుదేవనాయక్ నేడు ప్రకటించారు.

తన తీర్మానాన్ని సభాహక్కుల కమిటీకి నివేదించాలని నేషనల్ డెమోక్రాట్ పక్షం నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం నేడు ఒక తీర్మానం ప్రవేశపెట్టగా, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఇండి) బలపరిచారు.

తర్వాత ఆ తీర్మానం వోటుకుపెట్టి, నెగ్గినట్లు ప్రకటించారు.

ఆఫీసర్ల క్లబ్ వార్షికోత్సవం

బాపట్ల, మార్చి 14:— బాపట్ల ఆఫీసర్ల క్లబ్బు వార్షికోత్సవం ఆదివారం నాడు జరిగింది. సభకు క్లబ్బు అధ్యక్షుడు డాక్టర్ కె. సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఆనాటి సమావేశానికి ముఖ్య ఉపన్యాసకులైన ఆచార్య శ్రీ యన్. వెంకట్రామన్ (స్థానిక కళాశాల ప్రిన్సిపాల్)కు స్వాగతం చెప్పారు. శ్రీ సత్యనారాయణ కార్యదర్శి నివేదికను చదివారు. శ్రీయుతులు గోవిందరావు, బూరా రాజు శేషగిరిరావులు ఆటల రిపోర్ట్ నివేదికలు చదివారు.

శ్రీ యన్. వెంకట్రామన్ మాట్లాడుతూ వివిధ దేశాలలో క్లబ్బులు వాటి సమాచారాను గూర్చి చెప్పారు. ప్రస్తుతం ఆర్థిక, సాంఘిక పరిస్థితులలో క్లబ్‌లు అవసరమన్నారు. ఆధ్యాత్మిక, నైతిక స్థాయి పడిపోతున్నదని అది సంఘానికి ప్రమాదకరంగా పరిణమించకలదని ఆయన నొక్కి వక్కాణించారు. తదనంతరం ఆటలలో గెలుపొందినవారికి ఆయన బహుమతి ప్రదానం చేశారు.

శ్రీ యం. అప్పలనాయుడు వేణుగానం చేశారు. క్లబ్ సభ్యులు "కుప్పుసెల్ల దొరికింది" నాటికను ప్రదర్శించారు. (మా. ఏ.)

రక్షణ విషయంలో దేశం సన్నద్ధత

కాంగ్రెస్ పార్లమెంటరీ కార్యవర్గం సభ్యులకు చవన్ హామీ

న్యూఢిల్లీ, మార్చి 19:— కాంగ్రెస్ పార్లమెంటరీ కార్యవర్గం సభ్యులు రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్‌తోను, పోర్టుఫోలియోలేని మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రితోను నూరు నిమిషాలపాటు రక్షణ విషయాలపై నిన్న సాయంకాలం చర్చ జరిపినప్పుడు దేశం రక్షణసన్నద్ధతను గురించి మరొకసారి శ్రీ చవన్ హామీయిచ్చినట్లు తెలుస్తున్నది.

ఈ సమావేశానికి ప్రధాని శ్రీ నెహ్రూ హాజరుకాలేదు. కార్యవర్గం సభ్యులు సుమారు 25 మంది హాజరైనారు. ఉపనాయకుడు శ్రీ ఎస్. ఎం. ఘోష్ అధ్యక్షత వహించారు.

పాకిస్తాన్ వైఖరి అనిశ్చితంగా వుండడంవల్లను నాగ తిరుగుబాటుదారుల చర్యలు తీవ్రరూపం ధరించడం వల్లను ఎట్టి పరిస్థితినైనా ఎదుర్కొనడానికి వీలుగా దేశం సన్నద్ధమై వుండేటట్లు చూడవలసినదిగా సభ్యులు మంత్రులను కోరినట్లు వ్యక్తమవుతున్నది.

కార్యవర్గం సభ్యులలో శ్రీ మహావీర్ త్యాగి కూడా పాల్గొన్నారు.

దేశం రక్షణలను బలపరచడానికి తీసుకొన్న చర్యలను శ్రీ చవన్ సభ్యులకు వివరించారు.

జమ్మూ కాశ్మీర్‌లతో యుద్ధవిరమణ రేఖ వద్ద పాకిస్తాన్ తెచ్చిపెడుతున్న ప్రమాదాన్ని గమనిస్తూ ఇండియా మిన్నకుండ జాలదంటూ ప్రధాని శ్రీ నెహ్రూ లోకసభలో చేసిన ప్రకటనను సభ్యులు హర్షించారు.

శ్రీ చవన్ రక్షణమంత్రిగా చేస్తున్న కృషిని కూడా వీరు ఉగ్గడించారు.

ఆర్థికమంత్రిపై శ్రీ భూపేష్‌గుప్త సవాలు

న్యూఢిల్లీ, మార్చి 18:— నిన్న రాజ్యసభ సమావేశంలోని 1963—64 'అప్రోప్రియేషన్ బిల్లు'పై చర్చసందర్భంగా ఆర్థికమంత్రి అనుసరిస్తున్న విధానాలను శ్రీ భూపేష్ గుప్త (కమ్యూనిస్టు) తీవ్రంగా విమర్శించారు.

మొన్న జరిగిన 'విషాదగాథ'ను పురస్కరించుకొని ఆర్థికశాఖ ఉపమంత్రిణి శ్రీమతి తారకేశ్వరీసిన్హా విజ్ఞప్తిచేసినప్పటికీ, శ్రీ భూపేష్ గుప్త ఆర్థికమంత్రిని సవాలుచేస్తూ 'దేశంలో గుత్తవ్యాపార మహాలక్షు చిన్నాంగా' ఆర్థికమంత్రిని అభివర్ణించి, తమపార్టీవారు ఆర్థికమంత్రితో పోర్నణకు సిద్ధమై వున్నారని అన్నారు.

ఆయన యిట్లు అంటున్నప్పుడు కాంగ్రెసు వారు వారించబోయారు. డిప్యూటీ చైర్మన్ అనేక హెచ్చరికలు కూడా చేశారు. అయినప్పటికీ శ్రీ భూపేష్‌గుప్త 'ముంద్రావ్యవహారాన్ని' ప్రస్తావించి, శ్రీ కృష్ణమాచారి మంత్రిగా వున్నంతకాలం, తాను ఈ వ్యవహారాన్నిగూర్చి సభకు, ప్రజలకు గుర్తుచేస్తూనే వుంటానని అన్నారు.

శ్రీ భూపేష్‌గుప్త గతచరిత్రను ప్రస్తావించి చర్చకు సంబంధించని విషయాలనుగూర్చి చెప్పడం సబబు కాదని ఉపమంత్రిణి అన్నారు.

ఆర్థికమంత్రి 'ఇండస్ట్రియల్ పాలసీ రిజల్యూషన్'కు విరుద్ధంగా ప్రవర్తించలేదని, ప్రధానమంత్రి కాబినెట్‌లోని ఇతరమంత్రుల ఆమోదం లేకుండా ఆయన ఏమీ చెయ్యలేదని శ్రీమతి తారకేశ్వరీ సిన్హా అన్నారు.

తరువాత 1963—64 అప్రోప్రియేషన్ బిల్లును, 1964—65 బిల్లును రాజ్యసభ లోకసభకు తిరిగి పంపించివేసింది.

మైసూరు శాసనసభనుండి ప్రతిపక్షసభ్యుల నిష్క్రమణ

బెంగుళూరు, మార్చి 18:— మైసూరు శాసనసభా సమావేశ కార్యక్రమం ప్రతిపక్ష సభ్యుల నిష్క్రమణం, గందరగోళంలో నేడు ఒక గంట సేపు ఆగిపోయింది.

గతవారం బడ్జెట్టు చర్చల సమయంలో శ్రీ బి. జె. లింగగౌర తమపై చేసిన ఆరోపణలకు సమాధానంయివ్వడానికి స్పీకరు శ్రీ బి. వైకుంఠ బలిజ శ్రీకడిలాల్ కుంజప్పకు అనుమతియిచ్చారు. దానికి తిరిగి సమాధానం యివ్వడానికి స్పీకరు శ్రీ గౌడకుకూడ అనుమతి నిచ్చారు.

శ్రీ పంజప్ప ప్రకటనకు శ్రీ గౌడ సమాధానం యివ్వకుండా చేయడానికి ప్రతిపక్ష సభ్యులు వ్యర్థ ప్రయత్నంచేసి, చివరకు శ్రీ గౌడ ప్రకటనలోని ఒక వాక్యంపట్ల నిరసనగా సభనుండి వెళ్ళిపోయారు.

కయిరోకు జనరల్ చౌధురి ఆగమనం

కయిరో, మార్చి 18:— భారత సైనిక యుద్ధతంత్ర కార్యాలయాధ్యక్షుడు జనరల్ జె. ఎన్. చౌధురి నిన్న ఉదయం ఇక్కడకు వచ్చారు. ఆయన యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌లో ఎనిమిదిరోజులపాటు సుహృద్భావపర్యటన జరుపుతారు.

యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ ఉపాధ్యక్షుడు, సాయుధబలాల డిప్యూటీ సుప్రీం కమాండరు అయిన ఫీల్డ్‌మార్షల్ హకీం అమర్ ఆహ్వానంపై ఇక్కడకు వచ్చిన జనరల్ చౌధురి ఈజిప్టులోగల సైనిక, వైమానిక, నౌకా స్థావరాలను సందర్శిస్తారు.

శ్రీ వెంకటేశ్వర, ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు

ఛాన్సలర్‌చే ఎన్నిక అనంతరం ఏప్రిల్ నెలలో పేర్ల ప్రకటన

హైదరాబాదు, మార్చి 18:— ముగ్గురు సభ్యుల ఎన్నిక సంఘంచే ప్రతిపాదింపబడిన అభ్యర్థుల జాబితానుండి ఛాన్సలర్ శ్రీ వెంకటేశ్వర, ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులను ఎన్నుకోగలరు.

ఉపాధ్యక్షులుగా ఎన్నుకోబడిన వారిపేర్లు ఏప్రిల్ నెలలో ప్రకటించబడగలవు.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ ఎన్నికలసంఘ సభ్యులు. డాక్టర్ ఏ. లక్ష్మణస్వామి మొదలియార్ (చైర్మన్), శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, సుప్రీం కోర్టు న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావుగార్లు.

ఉస్మానియా విశ్వవిద్యాలయ ఎన్నికల సంఘ సభ్యులు: డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి (చైర్మన్) న్యాయమూర్తి జగన్మోహనరెడ్డి, కర్ణాటక విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు శ్రీ పావటేగార్లు.

ఆయుర్వేదవైద్యులు తప్పక చదువతగినది

రోగనిదాన పరికరములు

ఆయుర్వేద సిద్ధాంతరీత్యా ఆధునిక పరికరముల ప్రయోజనము తెలుపుటకు "రోగ నిదానపరికరములు" అను గ్రంథము ప్రకటించితిమి. ప్రతి ఆయుర్వేద వైద్యుడు చదువవలెను.

థర్మామీటర్, ఫారన్‌హీట్ థర్మామీటర్, సెంటిగ్రేడ్ థర్మామీటర్, యూని—ఆరల్ స్టెతస్కోపు, బైనా—ఆరల్ స్టెతస్కోపు, స్ఫిగ్మోమానోమీటర్ (బ్లడ్‌ప్రెషర్) పరీక్ష, నాసల్ స్పెక్యులమ్, వాజినల్ స్పెక్యులమ్, ఇయర్ స్పెక్యులమ్, ఆరోస్కోపు, హెడ్‌లైట్, హెడ్‌మిరర్, ఎక్స్‌రే మొదలగు 25 యంత్రములు వినియోగించుకొను విధము చిత్రపటములతో సహా ముద్రింపబడినది. పై యంత్రములు ఆయుర్వేదరీత్యా సమన్వయ పరుపబడినవి. నేడే ప్రతికి ఆర్డరు పంపండి.

వెల: రు 2 లు. పోస్టేజి అదనము.

క్రియాకల్ప ఫార్మసీ అండ్ స్టోర్సు,
గాంధీనగరం - విజయవాడ-3.

ఇదిగో ఉత్తేజం కలిగించే మూడు రకాల హెచ్ జి ఇ సి రేడియోలు

మీ సమీపంలోగల డీలర్ వద్దకు వెళ్లి ఈ కొత్త హెచ్ జి ఇ సి రేడియో రకాలను, ఉత్తేజం కలిగించే అనేక ఇతర రకాలను చూడండి. అత్యంత సంతోషంతో వాటిని పెట్టి మీకు అతడు వినిపించగలడు.



హెచ్ ఆర్-3218 టి — అందమైన కొయ్య క్యాబినెట్‌తో చేయబడిన ఆల్-ట్రాన్సిస్టర్ 3 బ్యాండ్‌ల సూపర్ హెట్ రేడియో. ధర: రు. 375/-లు. ఎక్సయిజు సుంకం అదనం. ఇలాంటిదే హెచ్ ఆర్ 1206/2206 ఎసి లోను ఎసి/డిసి లోను కూడా రు. 310/-కే లభిస్తుంది. ఎక్సయిజు సుంకం అదనం.

హెచ్ ఆర్-2105 — 5 వాల్వులు కలిగివున్న ఎసి/డిసి సెట్టు. పియానో వేవ్ స్విచ్, మాజిక్ ఐ కలవు. అందంగాను, హాయిగాను వుండే ప్లాస్టిక్ క్యాబినెట్; అందరికీ అందుబాటులో వుండే ధర రు. 250/-లు. ఎక్సయిజు సుంకం అదనం.

హెచ్ ఆర్-196/296—4 బ్యాండ్‌లు కలిగివున్న ఎసి మరియు ఎసి/డిసి రేడియో. పియానో కీ బ్యాండ్ ఛేంజరుల్, మాజిక్ ఐ కలవు. 6 వాల్వులు కలిగివున్న ఈ సెట్‌కు కళ్లు జిగేలు గొలిపే బేక్‌లైట్ క్యాబినెట్ వున్నది. ధర రు. 375/-లు. ఎక్సయిజు సుంకం అదనం.

SABA (WEST GERMANY)

హిందూస్థాన్ జనరల్ ఎలెక్ట్రికల్ కార్పొరేషన్ లిమిటెడ్
థాపర్ హౌస్, 25, బ్రాబోర్న్ రోడ్, కలకత్తా-1
సేల్సు ఆఫీసులు: బొంబాయి: 33/35, న్యూ క్వీన్స్ రోడ్, బొంబాయి-4; మద్రాసు: 4, సుంకురామచెట్టి వీధి, మద్రాసు-1; న్యూ ఢిల్లీ: థాపర్ హౌస్, 124, జనపథ్, న్యూ ఢిల్లీ-1.

B/HGE-7 TEL



సంగ్రహ ప్రకటనలు

పోయినది

నాకు శ్రీ జి. నారాయణరావు వ్రాసియిచ్చిన రిజిష్టర్డు సెటిల్‌మెంటు దస్తావేజు పోయినది. తెచ్చియిచ్చినవారికి మంచి బహుమతి.

కె. వి. వెంకటసుబ్బయ్య,
కాంగ్రెసుఆఫీసురోడ్డు, విజయవాడ 16—3—64

అమ్మకము

ఫోర్డుసన్ స్టేషన్ వాగన్ 1949 మోడల్ మంచి స్థితిలో ఉన్నది అమ్మబడును. గ్యాలనుకు 30 మైళ్ళు నడుచును. రు. 3,500 మించిన ఆఫర్లు పరిశీలించబడును.

రావ్ సన్సు, బందరురోడ్డు, విజయవాడ.
ఫోన్ నం. 478

పుస్తకములు

తెలుగులో కొత్త కాటేజి ఇండస్ట్రీస్ పుస్తకం. దీనిలో వివిధ చిన్న తరహా లాభసాటి పరిశ్రమలు వివరించబడ్డవి. 854 పేజీలు. రు 13— ఇంగ్లీషులో రు 12—50పోస్టేజి రు. 1—61

COTTAGE INDUSTRY (P.N. 89)
P.B. 1262. Jumna Road. Delhi.

వ్యాపారము

వ్యాపారప్రచారపు కాగితపు విసనకర్రలకు, ప్రత్యేకంగా ముద్రించబడిన పోస్టర్లకు, స్టూడెంట్స్ నోట్‌బుక్కుల అట్టలకు పేరొందిన వ్యాపారసంస్థ. వివరములకు:

CALENDER PRESS,
P.B. No. 121, Sivakasi.

వైద్యము

ఉబ్బసం మందు

రిజిష్టర్డు చిత్రకూట కొండ మూలిక 28—3—64. పూర్ణిమనాడు పాలపాయసం (క్షీరం)తో తీసికొంటే ఉబ్బసం, దగ్గు మొదలైన దగ్గు పూర్తిగా పోయేటట్లు నివారణ మగును. వివరాలకు ఇంగ్లీషులో వ్రాయండి.

Manager, Shri Mahatma Naga Baba,
Ayurvedashram P.O. Chitrakot. U.P

నోటీసు

మండపేట మునిసిపాలిటి

1964—65 సంవత్సరంకు ఈ మునిసిపాలిటీకి గొర్రెలు, మేకలకు స్పేరు పార్టులు సప్లయి చేయుట కొరకు టెండర్లు తీసుకొను గడువు ది. 3—3—64 తేదీ ఆంధ్రప్రభలో ప్రచురింపబడిన ఆఖరు తేదీ ది. 24—3—64 తేదీ సాయంత్రము 4—00 గంటలవరకు పొడిగించడమైనది.

వై. సుబ్రమణ్యం,
కమీషనరు.

వేలం నోటీసులు

ఇందుమూలమున తెలియపరచునది దేమనగా కందుకూరు స్టేటుబ్యాంక్ ఆఫ్ ఇండియాలో కుదువ పెట్టిన దిగువ బంగారును బహిరంగవేలములో 28—3—64 సుమారు సా. 4 గం. కు బ్యాంకు ఆవరణలో అమ్మబడును. గెలుపొందిన పాటదారు వేలం ముగిసిన తరువాత పాట పూర్తి సొమ్ము డిపాజిట్టు చేసి, నగను తీసుకుపోవలెను. బంగారు నగ వివరములు :—

సుమారు 51 గ్రాముల తూకము గల ఒక మెడ గొలుసు.

(సం) కే. వి. ఎస్. మూర్తి,
ఏజంటు,
స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, కందుకూరు.

వధువు కావలెను

ఖమ్మంజిల్లాలో ఇంజినీరింగు సూపర్‌వైజరుగా నాలుగు సంవత్సరములనుండి పనిచేయుచున్న 26 సంవత్సరముల వయస్సు కలిగి, రు. 260 నెలకు జీతము సంపాదించుచు, మరియు ఇతర పిత్రార్జిత ఆస్తిపాస్తులు కలిగిన పద్మశాలి కులమునకు చెందిన యువకునకు అదే తెగకు చెందిన వ్యవసాయ, లేక పారిశ్రామిక గౌరవ కుటుంబమునకు చెందిన ఆంధ్ర, లేక తెలంగాణా జిల్లాలకు చెందిన, వయస్సు 16 మొదలు 20 సంవత్సరములలోపు, మాధ్యమిక విద్యకు తక్కువకాని ఉన్నత సాంప్రదాయముగల వధువు కావలెను. ఫోటో, మరియు కుటుంబ వివరములతో రిజిష్టర్డు పోస్టు ద్వారా ఆంధ్రప్రభ విలేఖరు, పోస్టు: యెర్రుపాలెం, ఖమ్మం జిల్లా అని వ్రాయవలయును. ఉత్తర ప్రత్యుత్తరములు, అన్ని విషయములు రహస్యముగా నుంచబడును.

ప్రకటన

పెనుకొండ డి॥ మునసబు కోర్టులో
OP 6/64

అర్జీదారురాలు : జి. అంజనమ్మ, పెనుకొండ అర్జీదారురాలు తనతల్లి లేటు గారసంజీవమ్మకు అనంతపురం జిల్లాపరిషత్తు నుండి రావలసిన Insurance Policy మొత్తం 1,019.50 ప్రావిడెంటుఫండు రు. 35—15 న. పై. బోనస్సు 145—75 అంతా 1,203—37 రూలు రాబట్టుకొనుటకు Succession certificate కొరకై అర్జీ దాఖలు చేసుకున్నది. ఇందుకు ఆక్షేపణ చేయదలచినవారు 23—3—64 తేదిన పై కోర్టులో తెలుపుకొనవచ్చునని ఇందువల్ల తెలుపడమైనది.

ఎం. ఎస్. రామకృష్ణ, బి. ఏ., బి. ఎల్.,
6—3—64 అడ్వోకేటు.,
పి. ఓ.. పెనుకొండ, (అనంతపురం జిల్లా)

ఏజంట్లు కావలెను

శాలువలు, షర్టింగులకు ఏజంట్లు కావలెను. రు. 500/— వరకు రాబడి. బహుమతులు అదనం. శాంపిళ్ళు ఉచితం.

JINDALLS. LUDHIANA.

డెకిల్ ఎడ్జిడు ప్రెస్ ఆహ్వానపు కార్డులు, బంగారు బార్డరు డెకిల్ ఎడ్జిడు కార్డులు, సరికొత్త మాదిరి వివాహ ఆహ్వానపత్రపు బ్లాంకులు మావద్ద దొరకును.

కోరినవారికి శాంపిళ్ళు పంపబడును.
ఏజంట్లు కావలెను.
ఇంగ్లీషులో వ్రాయండి.

BHARATH TRADING COMPANY
3, Vendur Pillai Street Sivakasi (S.I.)

టెండరు

ది. 22—2—64 న ఆంధ్రప్రభలో ప్రకటింపబడిన భద్రాచలం పంచాయతి సమితికి నూక్కాలు పరికరములు మరియు కుమ్మరి, కమ్మరి వ్యవసాయ పరికరములు చేయు వడ్రంగము, చర్మ పరిశ్రమల పనిముట్లు సప్లయి చేయుటకు టెండరు నోటీసు గడువు 23—3—64 2 గంటలవరకు పొడిగించడమైనది.

బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు.
భద్రాచలం.

టెండరు నోటీసులు

అనకాపల్లి మునిసిపాలిటి

దిగువవాటికి సీల్డు టెండర్లు 30—3—64 సా. 4 గం. వరకు కోరబడుతున్నవి.

1. మానెలు, మేత వస్తువులు అనగా, వరిగడ్డి, పులవలు, పొట్టు, వగైరా, సున్నం, కన్సర్వెన్సీ సామానులు.
2. స్టేషనరీ సామానులు
3. ప్రింటింగు పనులు
4. లైటింగు సామానులు

వివరములు టెండరు స్పెసిఫికేషను పని వేళలలో ఆఫీసునుంచి పొందవచ్చును.

[సం] శంకరరావు దేశాయ్,
కమీషనరు.

తెనాలి మునిసిపాలిటి

తెనాలి మునిసిపాలిటివారిచే మారీసుపేటలోని 6 డిపార్టుమెంటల్ బంక్సు స్టాల్సు కాంపిటెంటు ఆధారిటీవారి అమోదము పొందినప్పటి నుండి 31—3—65 వరకు గుత్త కిచ్చుటకు సీలు టెండర్లు శ్రీ కమీషనరు వారిచే 28—3—64 శనివారము సాయంత్రము 3—0 గంటలవరకు మునిసిపల్ ఆఫీసులో తీసుకొనబడును. సదరు టెండర్లు అదేరోజు సాయంత్రము 4—00 గంటలకు తెరువబడును.

గుంటూరు జిల్లా గెజెటులో ప్రకటించబడిన ది. 9—2—64 గల తెనాలి మునిసిపల్ సేల్ నోటిఫికేషన్‌లోని సాధారణ మరియు ప్రత్యేక షరతులకు లోబడి ఒక్కొక్క స్టాలునకు రు. 100— చొప్పున డిపాజిట్టు (ధరావతు) చెల్లించి టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు దినములలో పొందవచ్చును.

(సం) ఎస్. ఎం. ముర్తుజా,
మునిసిపల్ కమీషనరు.

ఒంగోలు మునిసిపాలిటి

ఈ క్రింది దిగువ సుదహరించిన, మోటారు ఆయిలు ఇంజను, మరియు పంపులు, నీటిని పంపు చేయుటకు, అద్దెకు ఇచ్చు పద్ధతిపై ఒక్కొక్కదానికి ప్రత్యేకముగా సీలువేసిన, టెండర్లు 30—3—64 తేది మధ్యాహ్నము 3—00 గంటలవరకు, మునిసిపల్ కమీషనరుగారిచే తీసుకొనబడును. టెండరు డిపాజిట్టుగా, నెలకు కోరబడే బాడుగపై రెండు శాతము సొమ్ము చెల్లించవలయును, లేనియెడల సదరు టెండర్లు అంగీకరించబడవు. సదరు ఇంజన్లు పంపులకు, సుమారు 4 నుండి 6 మాసముల వరకు పని ఉండును. టెండరు షరతులు, తదితరములు, మునిసిపల్ ఆఫీసు పనిచేయు కాలములో ఆఫీసు నుండి పొందవచ్చును. సదరు సామానులు, వారమురోజులలో సప్లయి చేయవలయును.

1. 20 హార్స్‌పవరు ఎలక్ట్రిక్ మోటారు 1500 ఆర్. పి. యమ్—1.
2. 20 హార్స్‌పవరు ఆయిలు ఇంజను వెర్టికల్ (బాండు 1500ఆర్.పి.యమ్.1
3. కిర్లోస్కర్‌కాని, మరి ఏ యితర కంపెనీదైన 250 అ. హెడ్‌కు నిముషమునకు 150 గాలన్లు డిస్‌చార్జియువ్వగల పంపు1.
4. కిర్లోస్కర్ కాని, మరి ఏ యితర కంపెనీదైన 150 అ. హెడ్‌కు నిముషమునకు 250 గాలన్లు డిస్‌చార్జి యువగలపంపు 1.

గుంటూరు శేషేంద్రశర్మ,
కమీషనరు.

దుగ్గిరాల పంచాయతి. గుంటూరుజిల్లా

ఈ క్రింది దిగువ సుదహరించిన పనులకు ది. 27—3—64 తేదీ సాయంత్రము 4 గం. వరకు సీల్డు టెండర్లుపంచాయతి ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారిచే తీసికొనబడి అదేరోజు సాయంత్రం 4—30 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షములో తెరువబడును. ప్రతి టెండరు దారు నిర్ణయించిన డిపాజిట్ చెల్లించిన రశీదును టెండరుతో జతపర్చవలెను. మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలిసికొనవచ్చును.

1. 1964—65 సం. మునకు పంచాయతికి కావలసిన స్టేషనరీ సామానులు సప్లయి చేయుట.
చెల్లించవలసిన డిపాజిట్ రు. 50—
2. 1964—65 సం. మునకు పంచాయతి రబ్బిష్ బండికి దున్నపోతును మరియు మనిషిని సప్లయి చేయుట.
చెల్లించవలసిన డిపాజిట్ రు. 50—

(సం) ఎస్. మహమ్మద్ అలీ,
ఎగ్జిక్యూటివు ఆఫీసరు,
దుగ్గిరాల పంచాయతి, గుంటూరు జిల్లా.



భట్లపెనుమర్రు గ్రామంలో ఇటీవల పంచాయతీ ప్రెసిడెంట్ శ్రీ కుటుంబరావుగారు ఆరోగ్యశాఖామంత్రి శ్రీ వై. శివరామప్రసాద్‌గారికి సన్మానపత్రం సమర్పిస్తున్న దృశ్యం

ధరల పెరుగుదల నివారణకు గట్టిచర్యలు

కార్మికశాఖ పద్దులపై చర్చ సందర్భంగా లోకసభలో పలువురు సభ్యుల సూచన

న్యూఢిల్లీ, మార్చి 19:—

ధరల పెరుగుదలను అరికట్టడానికి గట్టిచర్యలు తీసుకోవాలని నిన్న లోకసభలో కాంగ్రెస్‌సభ్యులు, ప్రతిపక్ష సభ్యులుకూడా సూచన చేశారు.

కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వశాఖ పద్దులపై నిన్న లోకసభలో జరిగిన చర్చ సందర్భంగా సభ్యులు ఈ సూచన చేశారు. అయితే చర్చ ఇంకా ముగియలేదు.

పశ్చిమ బెంగాల్ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ డి. భట్టాచార్య చర్చలో పాల్గొంటూ, ప్రభుత్వ రంగంలోను, ప్రయివేటు రంగంలోను కూడా పనిచేసే కార్మికుల వేతనాలు తక్షణం నూటికి 25 చొప్పున హెచ్చించనట్లయితే కార్మికులు సమ్మె చేయవలసివస్తుందని తెలియజేశారు.

భారత జాతీయ ట్రేడ్‌యూనియన్‌కాంగ్రెస్ నాయకుడు శ్రీ ఎ. పి. శర్మ మాట్లాడుతూ, పట్టణాలలో ఉండే జనాభాకు ప్రభుత్వ ధన సహాయంతో అత్యవసర వస్తువులను సరఫరా చేయాలని సూచించారు.

మరొక కార్మిక నాయకుడు శ్రీ పీటర్ అల్వారిన్ మాట్లాడుతూ, ఒక పరిశ్రమకు ఒక యూనియన్‌ను మాత్రమే లెక్కలోనికి తీసుకుని ప్రభుత్వం ఆ సిద్ధాంతానికి కట్టుబడి ఉండాలని తెలియజేశారు.

ఇంజనీరింగ్, బీడీ పరిశ్రమలకు వేతన నిర్ణాయక సంఘాలను నియమించాలని కూడా కొందరు సభ్యులు సూచించారు.

అంతకుముందు శ్రీ ఎ. పి. శర్మ (కాంగ్రెస్ బీహార్) తన ప్రసంగంలో, ధరల పెరుగుదలను తీవ్రంగా అరికట్టనట్లయితే దేశంలో క్లిష్ట పరిస్థితి ఏర్పడగలదని, దానివలన అటు ప్రభుత్వానికిగాని లేదా ఇటు కార్మికులకుగాని ఎట్టి ప్రయోజనం ఉండబోదని హెచ్చరించారు.

ప్రయివేటు పారిశ్రామిక సంస్థలలో ఏ కార్మిక శాసన విధానాల అనుసరించబడుతున్నవో అవే విధానాలు ప్రభుత్వ పరమైన పారిశ్రామిక సంస్థలలో — అనుసరించబడవలసి ఉన్నదని— కాగా ప్రభుత్వ పరమైన పారిశ్రామిక సంస్థలు పెక్కింటిలో — ముఖ్యంగా రైల్వేలలో ఇలా జరగడంలేదని, ప్రభుత్వం ఈ విషయాన్ని పరిశీలించాలని ఆయన కోరారు.

పారిశ్రామిక వివాదాలలో మధ్యవర్తి విచారణను రైల్వేబోర్డు స్థాయిలో అంగీకరించవలసినదిగా ప్రభుత్వం రైల్వే మంత్రిత్వశాఖకు సలహా ఇవ్వాలని కూడా శ్రీ శర్మ సూచించారు.

శ్రీ హరిచరణరాయ్ (ఇండి — బీహార్) మాట్లాడుతూ బీడీలను తయారుచేసే పరిశ్రమలో పనిచేసే కార్మికులకు ఒక వేతన నిర్ణాయక సంఘాన్ని నియమించాలని కోరారు.

దేశంలోని అనేక పరిశ్రమలలో కార్మిక చట్టాలు మన్నింపబడడంలేదని కూడా ఆయన ఆరోపించారు. పెద్ద పరిశ్రమలలో స్థానిక ప్రజలకు తగినంతగా ప్రాతినిధ్యం ఇవ్వబడడం లేదని ఆయన అన్నారు.

భారీ పరిశ్రమలు నెలకొల్పడం వలన అక్కడ నివాస సౌకర్యాలను కోల్పోయినవారికి తిరిగి పరిపూర్ణమైన పునరావాస సౌకర్యాలు కల్పించాలని కూడా శ్రీ రాయ్ కోరారు.

శ్రీ పీటర్ అల్వారిన్ (పి. ఎస్. పి. — గోవా) తన ప్రసంగంలో, అంతకంతకూ పెరిగిపోతున్న నిరుద్యోగసమస్యను అరికట్టడానికి కార్మికమంత్రి గట్టి చర్యలు తీసుకోవాలని సూచించారు.

శ్రీ కాశీనాథ్ పాండే (కాంగ్రెసు — మధ్యప్రదేశ్), చర్చలో పాల్గొంటూ మాట్లాడడం ప్రారంభించగానే సభ తిరిగి నేటికి వాయిదాపడింది.

సంక్షేమ రాజ్యంగా పాకిస్తాన్ మార్పునకు పథకాలు

పాక్ ముస్లింలీగ్ సూచనలు

రావల్పిండి, మార్చి 19:— సాధ్యమైనంత త్వరగా ఇస్లామ్ సిద్ధాంతాల కనుగుణంగా పాకిస్తాన్‌ను ఒక సంక్షేమ రాజ్యంగా రూపొందించడానికి కుదర్శించబడిన పథకాలను ముస్లిం లీగ్ అధికార పక్షం నిన్న సూచించింది.

కొరాన్ పద్ధతి ఆర్థిక వ్యవస్థను, పన్నులను కూడా ప్రవేశపెట్టాలని ఆది నిర్ణయించింది.

అధికార పక్షం కార్యక్రమాన్ని మొన్న ఒక పత్రికా సమావేశంలో ఆర్థిక మంత్రి శ్రీ మహమ్మద్ షోయబ్, పార్టీ కార్యదర్శి శ్రీ అబ్దుల్ వహీద్‌ఖాన్‌లు సంయుక్తంగా ప్రకటించారు.

భూఫ్వాల్ మూలో గ్రామంలో పాక్ హత్యాకాండ వివరాలు

శాసనసభలో కాశ్మీర్ ప్రధాని శ్రీ సాదిక్ వెల్లడి

జమ్మూ, మార్చి 19:— భూఫ్వాల్ మూలో గ్రామంలో గతఆదివారంనాడు పాకిస్తాని దుండగులు జరిపినదారుణ హత్యాకాండకు సంబంధించినవివరాలను కాశ్మీర్ ప్రధాని శ్రీ జి. యం. సాదిక్ నిన్న రాష్ట్ర శాసనసభలో వెల్లడించారు.

మార్చి 15వ తేదీ అర్ధరాత్రి తుపాకులు ధరించిన 20 మంది పాకిస్తానీయులు పర్గ్వాల్ ప్రాంతంలోని భూఫ్వాల్ మూలో గ్రామంలోని శ్రీ రాచ్‌పాల్ సింగ్ మిన్హాస్ ఇంటిపై దాడి చేశారు. ఈ దుండగులు కాల్పులు జరిపి, చేతి గ్రెనేడ్‌లను విసిరిన ఫలితంగా రాచ్‌పాల్ సింగ్ ఆయన 11 సంవత్సరాల కొడుకు మరణించారు. దుండగులు తిరిగి వెళుతూ వేరొక గ్రామానికి చెందిన మరొక ఇద్దరిని కూడా చంపారు. చంపివేసిన ఈ ఇరువురి తలలను ఖండించి, వాటిని రాజకులు తమతో తీసుకుపోయారు. అంతేగాక చాలా పశువులనుకూడా దుండగులు గాయ పరిచారు.

ఈ గ్రామం సరిహద్దులకు మైలుదూరంలో వుంది.

పాకిస్తాన్ దుండగులచే వధింపబడిన ఇరువురి మృతశరీరాలను తీసుకు వచ్చినవారికి ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణకు సత్వరచర్యలు తీసుకున్నామని, ముఖ్యంగా ఆ ప్రాంతంలో రక్షణ ఏర్పాట్లను మరింత పటిష్ఠం చేయడానికి తీసుకోవలసిన చర్యలనుగురించి ఆలోచిస్తున్నామని తాను, రెవెన్యూమంత్రి శ్రీ మీర్ ఖాసిమ్ హామీయిచ్చామని శ్రీ సాదిక్ అన్నారు.

ఈ హామీయిచ్చిన తరువాత ప్రజలు మృతుల శరీరాలను తీసుకుపోవాలని, కూడాలయింప చెప్పారు.

ఇట్టి సంఘటనలను అరికట్టడానికి పటిష్టమైన చర్యలు తీసుకోబడగలవని శ్రీ సాదిక్ సభకు హామీయిచ్చారు.

మరణించిన వారిపై ఆధారపడిన వారికి నష్టపరిహారాన్ని ప్రభుత్వం త్వరలో ఇవ్వనున్నట్లు కూడా ఆయన వెల్లడించారు.

శ్రీ గూడ కృషకవి నిర్యాణం

పెరవలి, మార్చి 19:— ప్రసిద్ధ గేయకవులు శ్రీ గూడ కృష్ణకవిగారు ఈ నెల 11వ తేదీన పెరవలిలో పరమపదించారు. వీరు బ్రహ్మవిద్యోపాసకులు. గురుకుల క్షేత్రంలో అస్పృగ్రహశాలలో ఉత్తమ సాధకులైనారు. తుదిదశలో ఆత్మారాములై బాహ్యమును గురించి విద్యాఫలమును పొందుటకు తమ భౌతికకాయమును వీడి దివిసీమయుక్షాన్ని పొందారు.

న్యూఢిల్లీ, మార్చి 19:— పారిశ్రామికవసరాలకు కొంత ఆల్కహాలును దిగుమతి చేసుకునే అవకాశాన్ని పరిశీలిస్తున్నట్లు పెట్రోలియం, రసాయనిక పదార్థాల స్టేట్ మంత్రి శ్రీ ఒ. వి. అలగేశన్ నిన్న లోకసభలో శ్రీ యశ్‌పాల్‌సింగ్‌కు చెప్పారు.

పంజాబ్ స్పీకరు రాజీనామా కారణాలు

శ్రీ ప్రబోధచంద్ర వివరణ

చండీఘర్, మార్చి 19:— పంజాబ్ ముఖ్యమంత్రిగాగాక, ప్రతాప్‌సింగ్ కైరాన్‌గా తనకు సహకారం ఇవ్వమని, నిబంధనలను వ్యతిరేకించమని తనను శ్రీ కైరాన్ కోరుతూవుండేవారనీ నిబంధనలకు వ్యతిరేకించిపోవడం కష్టసాధ్యమైన విషయమని తాను ఆయనతో అనేక్యసార్లు చెప్పాననీ, పంజాబ్ విధానసభ స్పీకరు పదవికి రాజీనామా చేసిన శ్రీ ప్రబోధచంద్ర నిన్న ఇక్కడ పత్రికా విలేఖరుల గోష్ఠిలో తెలియజేశారు. తనరాజీనామాకు దారితీసిన కారణాలను వివరిస్తూ శ్రీ కైరాన్ గొప్పయుక్తిపరుడైనందున అప్పుడప్పుడూ నిబంధనలను పాటించడంవల్ల తనకు నష్టం ఏమీ వుండదని అనుకునేవాడనీ— నెమ్మది నెమ్మదిగా పొగుడుతున్నట్లు కనిపిస్తూనే నన్ను పదవీభ్రష్టుణ్ణి చేయడానికి ప్రయత్నించాడనీ శ్రీ ప్రబోధచంద్ర వివరించారు.

కాంగ్రెసు అధిష్టానవర్గం నుంచి నాకు ఏవిధమైన ఆదేశం రాకపోయినా శ్రీ కైరాన్‌తో, ఇలాంటి క్లిష్టపరిస్థితులలో పదవిలో కొనసాగటం అవాంఛనీయమని భావించి రాజీనామా చేశానని ఆయన అన్నారు.

శాసనసభలో గందరగోళం

నిన్న శాసనసభలో ప్రశ్నల సమయం తర్వాత స్పీకరు శ్రీ ప్రబోధచంద్ర తనపదవికి రాజీనామా ఇచ్చినట్లు ప్రకటించి తమచేంబర్‌లోకి వెళ్లారు.

తరువాత శాసనసభలో గందరగోళంవల్ల కార్యక్రమాన్ని 55 నిమిషాలపాటు నిలిపివేయవలసివచ్చింది. ప్రతిపక్ష సభ్యులు ఒకరికన్న ముందు ఒకరు స్పీకరు రాజీనామా విషయమై సభలో ప్రస్తావించడానికి అనుమతిక రారు.

ముఖ్యమంత్రి, ప్రతిపక్షానికిచెందిన శ్రీ దేవీలాల్‌ను సభనుంచి బయటకు పంపమని కోరేలోగానే డిప్యూటీ స్పీకరు సభను అరగంట సేపు వాయిదావేశారు.

కంబోడియా తాటస్థ్యంపై జెనీవా సమావేశం

వారంరోజులలోపున జరగకపోతే తాను హాజరుకాబోనని సిహనౌక్ ప్రకటన

ఫెనోమ్‌పెన్, మార్చి 18:— కంబోడియా తటస్థ విధానంపై జెనీవా సమావేశం ఒక వారం లోపల జరగని పక్షంలో ఆ సమావేశానికి తన ప్రభుత్వం హాజరుకాదని కంబోడియారాజ్యాధినేత ప్రిన్స్ నరోదమ్ సిహనౌక్ నిన్న ఇక్కడ చెప్పారు.

"పాశ్చాత్య పశ్చిమ రాజ్యాలవారు మమ్మల్ని తాటస్థ్యం వుంచాలనుకుంటే వారు వెంటనే జెనీవాకు వెళ్ళక తప్పదు" అని ఆయన ఒకపత్రికా గోష్ఠిలో అన్నారు.

"నేను వారికి ఒక వారం అంటే సోమవారం వరకు వ్యవధి ఇచ్చాను. లేకుంటే ఆతర్వాత జరిగే సమావేశానికి కంబోడియా హాజరుకాదు. మాకు రక్షణాపేరాలను మేమే ఏర్పాటు చేసుకోగలం" అని ప్రిన్స్ నరోదమ్ సిహనౌక్ స్పష్టంచేశారు.

మొరార్జీ కేరళ రాష్ట్ర పర్యటన

త్రివేండ్రమ్, మార్చి 19:— కేరళ కాంగ్రెసు సంస్థను పటిష్ఠం చేయడానికి శ్రీ మొరార్జీ దేశాయ్ కేరళలో మూడురోజులు పర్యటించగలరు.

శ్రీ దేశాయ్ కాంగ్రెసు సేవకుల సమావేశంలో ప్రసంగించగలరనీ, ఏప్రిల 3 నుండి 5 వ తేదీ వరకు యిచట కాంగ్రెసు పార్టీవారిచే ఏర్పాటు చేయబడినసభలలో పాల్గొనగలరనీ కేరళకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. పి. మాధవన్‌నాయర్ పత్రికా విలేఖరులతో అన్నారు.

ఆఫ్రో - ఏషియన్ దేశాలకు 235 స్కాలర్‌షిప్పులు

న్యూఢిల్లీ, మార్చి 18:— ఉన్నతవిద్యాభ్యాసం కోసం భారతదేశం వచ్చిన ఆఫ్రికా విద్యార్థులకు అన్ని సదుపాయాలను కల్పించి, భారతవిద్యార్థులతో సమానంగా చూడటానికి ప్రభుత్వం శ్రద్ధతీసుకుంటున్నదని, కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా నేడు లోకసభలో శ్రీ హేమ్ బారువా ప్రశ్నకు సమాధానమిచ్చారు.

శ్రీ చాగ్లా సభముందుంచిన ఒక ప్రకటన ననుసరించి ఆఫ్రో — ఏషియన్‌దేశాలకు 1964—65 ఏ సంవత్సరంలో 235 స్కాలర్‌షిప్పులు మంజూరు చేయబడగలవు.

స్వర్ణకారులకు ఆదాయం సర్టిఫికేట్లు

తహశీల్‌దారు జారీచేయాలని ప్రభుత్వ ఆదేశం

హైదరాబాద్, మార్చి 19:— స్వర్ణకారుల రిజిష్టర్డు లేక గుర్తింపబడిన సంఘం అందజేసిన ఆదాయవివరాలను పరిశీలించిన తరువాత స్వర్ణకారులకు ఆదాయ సర్టిఫికేట్లను తహశీల్‌దార్లు జారీచేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

తహశీల్‌దార్లనుండి ఆదాయం సర్టిఫికేట్లు పొందడానికి స్వర్ణకారులు కష్టాలు పడవలసివస్తున్నదని స్వర్ణకారుల వృత్తిసంఘం చేసిన సిఫారసుపై ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని తీసుకుంది.

చిలకలూరుపేటలో పొగాకుకంపెనీ కార్మికుల సమ్మె

హింసాచర్యలకుదిగిన మూకపై బాష్పవాయు ప్రయోగం

హైదరాబాద్, మార్చి 19:— గుంటూరు జిల్లా చిలకలూరుపేటలో పొగాకుకంపెనీ ఆవరణలోకి సమ్మె చేయని కార్మికులు ప్రవేశిస్తూండగా సమ్మె చేస్తున్న కార్మికులు హింసా చర్యలకు దిగినందున పోలీసులు మంగళవారం బాష్పవాయువును ప్రయోగించవలసి వచ్చిందని తెలుస్తున్నది.

ఇరవై ఒక్కమందిని పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారనీ, అల్లరిజరిగిన ప్రాంతంలో క్రిమినల్ ప్రొసిజర్‌కోడ్ 144వ సెక్షను అమలులో పెట్టారని ఇక్కడి పోలీసు ప్రధాన కార్యాలయానికి విన్న అందినవార్త తెలుపుతున్నది.

మూడువేలమందికి పైగానున్న గుంపులోనివారు రువ్వినందునా, సోడాసీసాలు విసిరినందునా ఆరుగురు పోలీసులు గాయపడ్డారు.

కార్మికులను కొందరిని తగ్గించినందుకు నిరసన సూచకంగా నిరాహారదీక్ష చేస్తున్న కార్మికుల యూనియన్ కార్యదర్శి శ్రీ ఎ. ఆంజనేయులును నరసరావుపేట ఆసుపత్రికి తీసుకువెళ్ళారు. ఇండియన్ పీనల్‌కోడ్ 309 వ సెక్షన్ క్రింద ఆయనపై కేసు రిజిస్టరుచేశారు. జ్యుడిషియల్ కస్టడీలో రిమాండులో ఉంచారు.

వ్యాపారం తగ్గినందున 650 మంది కార్మికులను కంపెనీ తగ్గించివేసినదనీ, తగ్గించినవారిని పనిలో తిరిగి చేర్చుకోవలసినదిగా కోరుతూ కార్మికులు సమ్మె చేస్తున్నారనీ తెలుస్తున్నది.

గుడివాడ పంచాయతీసమితిలో సాంద్రవ్యవసాయ కార్యక్రమం విస్తరణ

హైదరాబాద్, మార్చి 19:— కృష్ణాజిల్లా గుడివాడ పంచాయతీసమితి ప్రాంతంలో 1964—65 ఖరీఫ్‌పంటకు డెబ్బదిశాతం విస్తీర్ణానికి సాంద్ర వ్యవసాయ కార్యక్రమాన్ని విస్తరింపచేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది.

పదహారు గ్రామాలలో ఇంతక్రితమే ఈకార్యక్రమం అమలులోఉంది. 1964—65లో ఇంకో పదహారు గ్రామాలకు ఈకార్యక్రమం ఏర్పాటు చేయబడుతుంది. ఈ కార్యక్రమాన్ని అమలు పరచడానికి ఇంకో వ్యవసాయ విస్తరణాధికారి ఏప్రిల్ నెలలో నియమింపబడతారు.

బొంబాయి, మార్చి 19:— బొంబాయిలోని కళాచౌడావద్ద టైటాయింపు సమ్మె చేస్తున్న 135 మంది ప్రజాసోషలిస్టుపార్టీ సోషలిస్టుపార్టీ వలంటీర్లను కొలబా పోలీసులు గతరాత్రి అరెస్టు చేశారు.

తెల్ల మచ్చలకు ఉచిత వైద్యము

శక్తివంతమైన మా ఆయుర్వేద ఔషధము SAMRAJU తెల్ల మచ్చలను కొద్ది రోజులలో తొలగించును. సాంఘిక సంక్షేమం కొరకు 1000 రోగులకు ఒక్కొక్క పాకెట్ ఉచితంగా యివ్వబడును. వెంటనే వ్రాయండి.

SHRI NATH CHIKITSALAYA (G),
P.O. Lal Bigha (Gaya).

బుహారీవారి బిరియాని

ఎల్లప్పుడూ శ్రమమాణం కలది. మరియు ఆరోగ్యకరమైనది

BUHARI HOTELS
MADRAS

70 & 35 రోజులు ఉత్తరదేశయాత్ర

కాశీ - బదరి - కాష్మీర్ - పంచద్వారకలు - సిమ్లా యాత్ర

3 వ తరగతి జనతా కారేజియున్ను, స్పెషల్ టూరిస్టు కారేజీలున్నూ తే. 29—4—64 అండ్ 14—5—64 లలో నెల్లూరు నుండి బయలుదేరును. టూరిస్టు క్యారేజ్ రైలుపార్టీ, 2 పూటలు భోజనము, ఉదయం కాఫీ, ఫలహారము. పంచద్వారకలు వెళ్ళు మీటరుగేజీ, చార్జీలతోసహా రు. 425/—
డిటో జనతా క్యారేజియందు రు. 375/—
స్పెషల్ ప్రోగ్రాం : 35 రోజులు టూరిస్టు క్యారేజియందు కాశీ, బదరీ, కాశ్మీరు యాత్రకు భోజనము, కాఫీ, ఫలహారముతోసహా రు. 350/—

వివరములకు: కె. కన్నయ్య, శ్రీ రంగనాథ యాత్రా స్పెషల్ సర్వీస్,
21/352, దాడివారివీధి, నెల్లూరు (ఎ. పి.)
కె. జి. బాబురెడియార్, 1/13, పళనియప్పన్‌వీధి, మద్రాసు-1.

పారిశ్రామిక నిమిత్తములకు నాణ్యమైన ఇత్తడి, రాగి, సీసం రేకులు ఆర్. సి. సి. జాయింట్లకు అన్ని సైజులలో రాగిరేకులు. అన్ని సైజుల అల్యూమినియం ఫ్లోరింగ్ స్ట్రిప్పులు. భోగటాలు కోరబడుచున్నవి.

వివరములకు వ్రాయండి :

మార్వాడీ వెల్డింగ్ ఫ్యాక్టరీ
కవర్‌హట్టా - హైదరాబాద్-2 (ఆం. ప్ర.)

తంతి: UTENSIL ఫోన్ : 41556.

A.A.

హోజైరీ ఉత్పత్తిదార్ల ప్రయోజనార్థము, గమనింపుకు!

మేము దిగువ డయామీటర్లలో నాజూకు, ముతక గాజ్ ల ఇంటర్‌లాక్ మరియు సింకర్ (బాడీ) సాదా హోజైరీ బనియను గుడ్డను తయారు చేయుచున్నాము:

24 జి. ఇంటర్‌లాక్ గుడ్డ—16", 17", 18" మరియు 19" డయామీటర్లలో.
24 జి. సింకర్ బాడీ (సాదా) గుడ్డ—15", 16" మరియు 17" డయామీటర్లలో.
20జి. ఇంటర్‌లాక్ గుడ్డ—13", 14", 15" 16" మరియు 17" డయామీటర్లలో.

మీకు కావలసిన వాటికొరకు ధరలు, షరతులవివరములకొరకు వ్రాయండి:

శ్రీ కళ హోజైరీ అండ్ జనరల్ ఎంటర్‌ప్రైజెస్.
5/32, పంకజమిల్లు రోడ్డు, కోయంబత్తూరు—1 (దక్షిణ ఇండియా)
టెలిఫోన్: 4755 అండ్ 2578.

OSB

రైల్వే ఎక్విప్‌మెంట్ మొబైల్ షో రూమ్

దిగుమతి చేయబడినట్టి లేదా దేశంలో సప్లయి తక్కువగ నున్నట్టి రైల్వే ఎక్విప్‌మెంట్ ఐటంల శాంపిళ్ళను కలిగి చక్రాలమీద ఉన్న ఒక మూడు కోచీల షోరూమ్ దిగువ స్టేషన్లలో ఉంచబడుచున్నది:

స్టేషను	నుంచి	వరకు
చిత్తూరు	28—3—64	30—3—64
[illegible]	[illegible]—64	1—4—64
అనంతపురం	3—4—64	4—4—64

ఈ షో రూమ్ ఆసక్తిగల పారిశ్రామికులకు, ఉత్పత్తిదార్ల కొంకు పైపడవలసినన్ని అన్ని పనిదినములలోను ఉ. 10 నుంచి సా. 5 గం. లవరకు తెరచియుంచబడును. ఈ మొబైల్ షో రూమ్ సాంకేతిక ప్రతినిధులచే నిర్వహింపబడుచున్నది. వీరు ప్రదర్శింపబడిన ఐటముల వివరములను ప్రేక్షకులకు బోధించగలరు.

"దిగుమతి చేయబడుచు లేక సప్లయితక్కువై అవసరమైన యున్న ముఖ్యమైన రైల్వే స్టోర్ల సుమారు అంచనాలు" అను పుస్తకము రైల్వే బోర్డు వారిచే ప్రచురింపబడినది ప్రతి 1కి రు. 2—50 న. పై. (అమ్మకపు పన్ను అదనము) లకు ఈ షో రూమ్‌లో అమ్మకమునకు లభిస్తున్నది.

సెక్రటరీ
రీజనల్ రైల్వే ఎక్విప్‌మెంట్ అడ్వయిజరీ కమిటీ, మద్రాసు
మరియు
కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్, దక్షిణరైల్వే, మద్రాసు చే జారీ చేయబడినది.



MAN. ASM. 3518 TEL

స్పర్శవల్ల నాణ్యతానిరూపణ!

వ్రేళ్లతో పట్టి చూచుటవల్ల మీరు కొనే బట్టల నాణ్యత తెలుస్తుంది— అతి సున్నితం. వైట్ పెరల్ పంచ చిన్న ఉంగరంలో దొప్పించనగును అనిపించే మఖమల్ వంటి సన్నని బట్ట పట్టువలె మృదువైనది. వైట్ పెరల్ పంచలన్నియు అతి సున్నితం నిమిత్తం మెర్సరైజ్ చేయబడినవి. వైట్ పెరల్ పంచలు... ధరించుటకు శృంగారకరం మరియు సుఖదాయకం. శ్రేష్ఠమైన ఈజిప్టియన్ దూది నుండి నిర్మితమైనవి.

ఇవి కూడా లభించును: చొక్కాల నిమిత్తం, సూపర్‌ఫైన్ లాన్స్, గృహిణీ కోసం, కొత్త రంగులలోను రకములలోను సొగసైన ప్రిన్ట్స్ ప్రింటులు

వైట్ పెరల్ పంచలు

నిర్మాతలు:
అరోద్యయ స్పిన్నింగ్ మిల్స్
ది అరోద్యయ స్పిన్నింగ్ అండ్ వీవింగ్ కం. లిమిటెడ్,
మంగల్‌దాస్ గ్రూప్ మిల్స్

రేడియో

శనివారం - మార్చి 21
శక 1886 - చైత్ర 1

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాతం, కార్యక్రమ వివరాలు, 6—55 సూక్తిముక్తావళి, 7—00 వర వా., 7—30 బృందగానం, 7—45 భజనమాల, మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము: చేనేత పర్గం పనివారితో పరిచయం, 1—00 రేడియో కళాశాల, ప్రశ్నోత్తర కార్యక్రమము, ఆటల సమీక్ష, 1—30 నిహారిక: వాద్యమైత్రి, విద్యుయిద్యాంసులు, 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ బి వలె, 2—20 హైదరాబాద్ బి వలె, 3—00 బాలానందం, సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు, 6—15 వనితా లోకం, 7—00 తె. వా., 7—30 హైదరాబాద్ బి వలె, 8—40 విరామసంగీతం, 8—45 పరిచయపత్రం, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము, అరియక్కుడి రామానుజ అయ్యంగార్ (ఢిల్లీనుండి రిలే).

హైదరాబాద్ - బి 89.42 మీ

మధ్యాహ్నం: 12—30 హైదరాబాద్ ఎ వలె, 2—00 వాతావరణ సూచన, ఎవ్. బాలమురళీకృష్ణ, 3—30 హైదరాబాద్ ఎ వలె, సాయంత్రము: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 రేడియో నాటకసప్తాహం కొండవీడు నాటిక, 9—25 విరామ సంగీతం, 9—30 హైదరాబాద్ ఎ వలె,

విజయవాడ-367.1మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార వివరాలు, 6—45 భక్తిరంజని, శ్రీ వేంకటేశ సుప్రభాతం, 6—55 సూక్తిముక్తావళి 7—00 వా., 7—15 సంగీత శిక్షణ, 7—30 వాద్యబృందము, 8—15 ప్రాంజలి, 8—30 ఎ. పార్థసారథి, మధ్యాహ్నం: 1—30 ... ఈ ప్యాటలు, 1—50 తె. వా., 2—00 కొమ్మరిల్లు మరుగువడిన త్యాగమూర్తులు ... : రూపకం, సాయంత్రం: 6—00 ... ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 15 నేటి విశేషం, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, పట్టణం మోజు నాటిక, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 8—40 లలితసంగీతం, 9—25 ... పాట, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము, అరియక్కుడి రామానుజ అయ్యంగార్ (ఢిల్లీనుండి రిలే).

మద్రాస్ - ఎ 416.7 మీ

ఉదయం: 6—45 మంగళవాద్యం, 7—05 వాద్యసంగీతం, 7—30 టి. రుక్మిణి, 8—00 ..., మధ్యాహ్నం: 1—00 కథాలాపం, 1—30 గానమంజరి, 2—10 వాద్యగోష్ఠి, 2—25 అనకాపల్లి ఎస్. గణేశన్, సాయంత్రము: 5—30 ఎస్. ఎల్. జానకిరామన్: క్లారినెట్, 7—30 మదురై ఎన్. కృష్ణన్, తిరుప్పాపులియూర్ వి. రాజం: వయొలిన్, ఎమ్. ఎల్. గణేశన్: మృదంగం, 8—40 వాద్యసంగీతం, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము, అరియక్కుడి రామానుజ అయ్యంగార్ (ఢిల్లీనుండి రిలే).

మద్రాస్ - బి 211.3 మీ

ఉదయం: 6—45 మద్రాస్ ఎ వలె, 7—00 ..., 7—15 సుప్రభాతం, మధ్యయుగంలో సంస్కృత కవిత: రామభద్ర దీక్షితుల జానకీ పరిణయం, ప్రసంగం, 7—30 మద్రాస్ ఎ వలె, మధ్యాహ్నం: 1—00 మద్రాస్ ఎ వలె, 1—40 గీతమంజరి, 1—50 తె. వా., సాయంత్రము: 6—35 ఎస్. ఎల్. జానకిరామన్: క్లారినెట్, 7—00 తె. వా., 7—15 సంగీతమాల, 8—00 మద్రాస్ ఎ వలె, 8—30 టి. రుక్మిణి.

తూర్పుగోదావరిజిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు

శ్రీ కృష్ణంరాజు

కాకినాడ, మార్చి 16:— జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ కె. సూర్యనారాయణ అధ్యక్షతన తూర్పు గోదావరి జిల్లాకాంగ్రెస్ కమిటీ నూతన కార్యవర్గం అధ్యక్షుని ఎన్నికకు నిన్న యిక్కడ సమావేశమైంది.

జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ తోట రామస్వామి, ప్రసంగిస్తూ, శ్రీ సంజీవరెడ్డి అధ్యక్షపదవికి శ్రీ వెంకట కృష్ణంరాజు పేరును సూచించారని చెప్పారు. పలువురు సభ్యులు పలువురి పేర్లను ప్రతిపాదించినప్పటికీ, శ్రీ సంజీవరెడ్డి, శ్రీ కృష్ణంరాజు పేరునే రూఢిపరచారని శ్రీ రామస్వామి అన్నారు. "హైదరాబాద్‌లో కూర్చుని జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలు జరిపించే ఈ విధానాన్ని స్థానిక కాంగ్రెస్ వర్గాలు ఆక్షేపిస్తున్నాయి. కానీ, మూకలమధ్య ఎన్నికలు జరపడం సాధ్యంకానిపని" అనికూడా శ్రీరామస్వామి అన్నారు. సభ్యులను సంప్రతించకుండా హైదరాబాద్‌లో యిట్టి నిర్ణయం చేసినందుకు వారికి ఆయన క్షమాపణ చెబుతూ, ఈ పద్ధతిని సభ్యులు పూర్తిగా వ్యతిరేకిస్తే, వచ్చే సంవత్సరం నుంచి యిటువంటి ఎన్నికలు జరుగకుండా చూడగలమని శ్రీ రామస్వామి అన్నారు.

తరువాత లాంఛనపూర్వకంగా ఎన్నికలు జరిగాయి. శ్రీ కృష్ణంరాజు అధ్యక్షుడుగా ఎన్నికైనట్లు ప్రకటించారు.

శ్రీ రామస్వామి సభ్యులను "మూకలు"గా పరిగణించడం సమంజసం కాదని, ఎన్నికైన జిల్లా కాంగ్రెస్ సభ్యులు 'మూకలు'గా పరిగణించబడినప్పుడు, ఈ దేశంలో ప్రజాస్వామ్యమే ప్రశ్నార్థకంగా తయారవుతుందని శ్రీ సత్యనారాయణ వివరించారు.

'మూక' అన్నప్పుడు 'జనసందోహం' అని తాను అభిప్రాయపడ్డానని, సభ్యులను అవమాన పరచడం తన ఉద్దేశ్యం కాదని శ్రీ రామస్వామి క్షమాపణ చెప్పారు.

తూర్పుగోదావరిజిల్లా స్వర్ణకారులకు ఉపాధికల్పన

దరఖాస్తులకు గడువు మార్చి 20

(మన విలేఖరి)

కాకినాడ, మార్చి 18:— వృత్తులు కోల్పోయిన స్వర్ణకారులకు ఉపాధికల్పన నిమిత్తం ఏర్పడిన జిల్లా సంఘంలో శ్రీయుతులు తోట రామస్వామి (జిల్లాపరిషత్తు చైర్మన్) డి. పి. వెంకయ్య (పరిషత్తు కార్యదర్శి), డి. ప్రకాశరావు (అఖిలభారత పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు), - సిహెచ్. వి. సీతారామయ్య (పరిశ్రమల డైరెక్టరు) శ్రీ మహావిష్ణు (ఉద్యోగాల ఎక్స్చేంజి అధికారి) వున్నారు.

వీరంతా జిల్లా పరిషత్తు కార్యాలయంలో సోమవారం సమావేశమై, వృత్తులు కోల్పోయిన స్వర్ణకారులకు తలా రు. 50 లు చొప్పున నూరుమందికి ఋణాలుయివ్వాలని, 50 కుట్టు మిషనులను 50 కుటుంబాలకు సరఫరా చేయాలని తీర్మానించారు.

దరఖాస్తులు మార్చి 20 వ తేదీలోపున జిల్లాపరిషత్తు కార్యదర్శికి పంపుకోవాలి. ఈయన జిల్లా స్వర్ణకార ఉపాధి కల్పన సంఘం కార్యదర్శిగా కూడా పనిచేస్తారు. మార్చి 22 వ తేదీని రాజమండ్రిలో పరిశ్రమల అసిస్టెంటు డైరెక్టరు, శ్రీ డి. ఎస్. ప్రకాశరావు దరఖాస్తులను పరిశీలిస్తారు. ఆయా కుటుంబాలను కూడ స్వయంగా చూస్తారు. మార్చి 30 వ తేదీని ఫలితాలు ప్రకటింపబడి సౌకర్యాలు అందచేయబడకలవు.

పశ్చిమగోదావరి పరిషత్తుచే రు. 62,500 - మంజూరు

ఏలూరు, మార్చి 18:— జిల్లాపరిషత్తు స్థాయీ సంఘం నిన్న సమావేశమై జిల్లాపరిషత్తు హైస్కూలు భవన నిర్మాణం పూర్తి చేయుటకు రు. 32,000 లు మంజూరు చేసింది. సమావేశానికి కలెక్టరు శ్రీ జి. ఆర్. నాయర్ అధ్యక్షత వహించారు. గుండుగొలను, కాకరపర్రు, ఖండవల్లి హైస్కూళ్లలో సెప్టిక్ పాయిఖానాల నిర్మాణానికి రు. 11,000 లు, తణుకు పంచాయతీలోని బస్సు స్టాండువద్ద ఎత్తు నీటి టాంకు నిమిత్తం రు. 20,000లు, మహాలక్ష్మి చెరువు చుట్టూ తీగవేసేందుకు రు. 10,000 లు మంజూరు చేసింది.

జిల్లాలోని చిన్నకారు సీటివనరుల పనులకు రు. 6.70.00 మంజూరు చేసింది.

స్వర్ణకారులకు ఉపాధి

జిల్లాలోని స్వర్ణకారులకు ఉపాధి కల్పించే నిమిత్తం రు. 62,500 లు మంజూరు చేయబడినాయి. రు. 500 లు చొప్పున ఋణాలు, కుట్టు మిషన్లు ఆ కుటుంబాలకు యివ్వబడగలవు.

పరిషత్తు భవనాభివృద్ధికి రు. 30,000 లు రు. 44,000 లు సాంద్ర ఎరువుల పథకం నిమిత్తం మంజూరు చేయబడాయి. (మ. వి.)

వ్యవసాయ పట్టభద్రులకు జీతాలు

రు. 200 నుంచి 230 కి పెంచబడునని మంత్రి ఎ. బలరామరెడ్డి ప్రకటన

తిరుపతి, మార్చి 18:— రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా వుంటున్న వ్యవసాయ పట్టభద్రుల కనిష్ఠవేతనం నెలకు రు. 200లు నుంచి రు. 230లకు వృద్ధిచేయబడునని స్థానిక వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల వార్షికోత్సవంలో ప్రసంగిస్తూ వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎ. బలరామరెడ్డి సోమవారం ప్రకటించారు.

నిరుద్యోగ సమస్య నేడు వ్యవసాయ పట్టభద్రులను ఎదుర్కొంటున్నదని కాగా కరీంనగర్‌లో వ్యవసాయ కళాశాల స్థాపించాలనే ప్రతిపాదనను— రెండులక్షల రూపాయలు విరాళంగా యివ్వబడకలవని అంటున్నా—జాగ్రత్తతో ప్రభుత్వము పరిశీలిస్తున్నదని మంత్రి వచించారు.

ఎమ్మిగనూరు వ్యవసాయ పాఠశాల

వ్యవసాయ కుటుంబంలోంచి వచ్చే బాలురకు నెలకు రు. 30 నుంచి 40 వరకు ప్రభుత్వం యిస్తానంటున్నా ఎమ్మిగనూరు వ్యవసాయ పాఠశాలలో విద్యార్థులసంఖ్య అసంతృప్తికరంగా వుంటున్నదని ఆయన అన్నారు. ఈ విద్యాలయం సంవత్సరంవుండే విద్యాకాలపరిమితి ఆరునెలలకు తగ్గింపబడిందని కూడా ఆయన అన్నారు. ఇలాంటి విద్యాలయాలను ఘంటశాల, సూర్యాపేటలలో ప్రారంభించాలని ప్రభుత్వం అనుకొన్నదని, కాని యిప్పుడు బాగా వెనుకాడవలసి వచ్చిందని ఆయన సెలవిచ్చారు.

ఈ సందర్భంలో జరిగినసభకు వ్యవసాయశాఖ డైరెక్టరు శ్రీ డి. విశ్వనాథరెడ్డి అధ్యక్షత వహించారు. కాలేజి సిబ్బందికి రెండు మూడేండ్లలో వసతి సౌకర్యం లభింపకలదని ఆయన అన్నారు.

శ్రీ పి. కృష్ణమూర్తి ప్రార్థన చేశారు. ప్రిన్సిపాల్ వార్షికనివేదిక చదివారు. రాష్ట్ర వ్యవసాయ యూనివర్సిటీ ప్రత్యేకాధికారి శ్రీ శ్రీరాములు బహుమతి ప్రదానం చేశారు.

విద్యార్థుల నాటకప్రదర్శనలో పాల్గొన్న శ్రీ జి. వి. సత్యనారాయణ, శ్రీ పేరయ్యశాస్త్రి వరుసగా ప్రథమ, ద్వితీయ నటులుగా ఎన్నికయారు.

శ్రీ ఎ. సూర్యనారాయణమూర్తి వందన సమర్పణ కావించారు.

కాచీగూడాలో అగ్నిప్రమాదం

హైదరాబాద్, వ మార్చి 18:— కాచీగూడా క్రాస్‌రోడ్స్‌వద్ద నిన్న సాయంత్రం సంభవించిన అగ్నిప్రమాదంలో 15 తాటాకుఇండ్లు దగ్ధమైనాయి. 18 కుటుంబాలవారు నిర్వాసులైనారు.

అగ్నిమాపకదళం వారు వెంటనేవచ్చి మంటలను ఆర్పివేశారు.

మైసూరు, మార్చి 18:— కేంద్ర మాజీ విద్యాశాఖామంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి మైసూరు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ పదవిని స్వీకరించారు.

రేపల్లెలో ... టివల శ్రీ మొదలి వేంకట సుబ్రహ్మణ్యశర్మ తాను రచించిన "సూక్తి పంచకము" కావ్యమును శ్రీ తటవర్తి సత్యనారాయణకు కృతిసమర్పణ గావిస్తున్న దృశ్యం

గుంటూరులో పొగాకు నిలువలు

కొనాలని రాష్ట్రవ్యాపార సంస్థకు ప్రభుత్వం సూచన

తిరుపతి, మార్చి 18:— గుంటూరు పొగాకు వ్యవసాయదారులవద్ద యిప్పుడు నిలువపడిపోయిన సరకుదానున్న సంవత్సరంలో అయినా విడుదల అయ్యే అవకాశంవుండవచ్చును కనుక ఆసరకును కొని నిలువ వుంచవలెనని రాష్ట్రప్రభుత్వం రాష్ట్ర వర్తకసంస్థను కోరిందని వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎ. బలరామరెడ్డి సోమవారం ఇక్కడ వక్కాణించారు.

ఈ ప్రతిపాదనను రాష్ట్ర వర్తకసంఘం పరిశీలిస్తున్నది. సంస్థ సమాధానంకోసం ప్రభుత్వం ఎదురుచూస్తున్నది.

అలా వీలుకాకపోయినా సరకును కొనేందుకు సందర్భపడనిచో గుంటూరు వ్యవసాయదారులకు ప్రస్తుతం ఆర్థిక సాయం చేయాలని వర్తక సంఘాన్ని కోరడమైంది. ఈ సందర్భంలో అంతర్జాతీయ వర్తకశాఖ కేంద్రమంత్రి శ్రీ మనుభాయ్‌షాతో న్యూఢిల్లీలో శ్రీ బలరామరెడ్డి సంప్రదించారు. (మ. వి.)

అనంతపురంలో రాజశేఖర రెడ్డి ప్రభృతుల నిరాహారదీక్ష

నేటినుంచీ ప్రారంభం

అనంతపురం, మార్చి 18:— ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డి, శాసనమండలి సభ్యుడు శ్రీ సదాశివన్‌గార్లు మరొక 11 మంది రైతులతో కలిసి నేటి ఉదయం ఇక్కడ గల తాలూకా ఆఫీసువద్ద నిరాహారదీక్ష ప్రారంభించారు. వీరు తమ దీక్షను మూడురోజులు కొనసాగిస్తారు.

అదనపు భూమిశిస్తు చట్టానికి వ్యతిరేకంగా వీరు ఈ దీక్షను ప్రారంభించారు. అంతకు ముందు ఊరేగింపు జరిగింది.

నిడుబ్రోలులో పశువుల సంత

నిడుబ్రోలు, మార్చి 12:— ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పశుసంవర్ధకశాఖ యాజమాన్యాన గుంటూరుజిల్లా మోదుకూరు గ్రామంలోని ప్రభుత్వ పశువైద్యశాల ఆవరణలో గత శుక్రవారం ఒంగోలుజాతి "పశువుల సంత" జరిగింది. పశుసంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టరు డాక్టర్ సూర్యప్రకాశరావు, ఫారమ్ స్పెషల్‌ఆఫీసరు డాక్టర్ యం. కామేశ్వరరావు, గుంటూరుజిల్లా వెటర్నరీ ఆఫీసరు డాక్టర్ కె. నారాయణరావు, ఒంగోలులైవ్‌స్టాకు ఆఫీసరు డాక్టర్ జి. ఉమామహేశ్వరరావు ప్రభృతులు పాల్గొన్నారు.

ఈ సంతలో నాగార్జునసాగర్ 'ఫారం' కొరకు ఆరు ఆవులను, నల్లగొండజిల్లాలోని గ్రామీణ విస్తరణ కేంద్రానికి ఎనిమిది ఆంబోతుగిత్తలను కొనడం జరిగింది.

ఇక్కడ రు 60 వేలతో నిర్మింపబడిన వైద్యశాల దినదిన ప్రవర్ధమానమౌతుందని శ్రీ కామేశ్వరరావు అన్నారు. డాక్టర్ సూర్యప్రకాశరావు, డాక్టర్ యం. వై. ఎల్. నరసింహారావు ప్రసంగించారు.

తరువాత పశువైద్యశాల కమిటీ కార్యదర్శి శ్రీ గుత్తికొండ రవిరెడ్డి విందుచేశారు.

విజయవాడలో ఆటలపోటీలు

విజయవాడ, మార్చి 18:— సివిల్, క్రిమినల్ కోర్టుల క్లబ్ ఆధ్వర్యాన విజయవాడ సివిల్ కోర్టుల ఆవరణలో బ్యాడ్‌మింటన్, వాలీబాల్, చెడుగుడు, టగ్‌ఆఫ్‌వార్ మొదలైన ఆటల పోటీలు ఉగాదినాడు జరిగాయి.

ఈ సందర్భంలో జరిగిన సభకు విజయవాడ ప్రిన్సిపల్ సబార్డినేటు జడ్జి శ్రీ జి. ఎస్. శాస్త్రి అధ్యక్షత వహించారు. రిటైర్డు సబ్ జడ్జి శ్రీ ఎస్. సత్యనారాయణ బహుమతులు పంచారు.

బ్యాడ్‌మింటన్ చెడుగుడు పోటీలలో ప్రథమ బహుమతిని సబ్‌కోర్టు సాధించగా వాలీబాల్, టగ్ ఆఫ్‌వార్ పోటీలలో ప్రథమ బహుమతి మున్సిఫ్ కోర్టుకు లభించింది.

పాలకొండలో ఆయుర్వేద వైద్యుల సమావేశం

పాలకొండ, మార్చి 13:— శ్రీకాకుళంజిల్లాలో పర్యటిస్తున్న విజయవాడ ఆంధ్ర ఆయుర్వేద పరిషత్ నాయకులు శ్రీయుతులు కె. విష్ణువర్ధనరావు, గూడూరి నమశ్శివాయ, ఉండవల్లి కృష్ణమూర్తి, ముదిగొండ గోపాలరావు వదపతేదీన పాలకొండకు వచ్చారు.

పాలకొండ తాలూకా ఆంధ్రఆయుర్వేద పరిషత్ విద్వత్‌వైద్యసంఘ సభ్యులు వారికి స్వాగతమిచ్చారు. వైద్యవిద్వాన్ శ్రీ వెంకటరావు అధ్యక్షత వహించారు. పిమ్మట వారు ఆంధ్ర ఆయుర్వేద పరిషత్ కార్యక్రమములు ఆయుర్వేదాభివృద్ధి మార్గములను గూర్చి ఉపన్యసించారు. శ్రీ ... కోదండరావు సన్మానపత్రం సమర్పించారు శ్రీ ... ధర్మపురి దామబ్రహ్మం ప్రసంగించారు. శ్రీ ... దామోదరయ్య వందన సమర్పణచేశారు.

ఆంధ్రోద్యమ పునరుద్ధరణ ఆవశ్యకత

'గోష్ఠి' సంపాదకుని సూచన

గుంటూరు, మార్చి 19:— ఆంధ్ర మహాసభ, ఆంధ్ర సంసత్, హిందూకాలేజీ ఉపాధ్యాయ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో, స్థానిక హిందూకాలేజీ హైస్కూలులో, 'గోష్ఠి' సంపాదకుడు శ్రీ జి. వి. సుబ్బారావు (అమలాపురం) అధ్యక్షతను సభ జరిగింది.

ఆంధ్రమహాసభ, తెలంగాణా మహాసభ, విశాలాంధ్రమహాసభ, ఆంధ్రమహాజనసభ వగైరాలు సమగ్రసంఘం ఒకటి స్థాపించుకొని, ఆంధ్ర ప్రజలకు సంబంధించిన రాజకీయేతర విషయాలపై సమగ్ర నిర్ణయాలను జరపావి విర్ణయించారు.

దీనినిమిత్తం శ్రీయుతులు జి. వి. సుబ్బారావు, టి. హయగ్రీవాచారి, శిలం సిద్ధారెడ్డి, యం. శ్రీరామమూర్తి, జి. వి. పున్నయ్యశాస్త్రి (కన్వీనరు) లతో సంఘం ఏర్పడింది.

ఆంధ్రోద్యమ సమగ్రచరిత్రను సేకరించి ప్రకటించాలని సభ నిర్ణయించింది.

సభకు హిందూకాలేజీ హైస్కూలుకమిటీ అధ్యక్షుడు శ్రీ టి. నాగభూషణం అధ్యక్షత వహించారు.

మద్రాసు, అమెరికా యింకా యితర ప్రాంతాలవారు ఆంధ్రచరిత్రవంటి విషయాలను గూర్చి పరిశీలనలు జరుపుతూవుండగా మనప్రభుత్వము, యూనివర్సిటీలు యీ విషయాలను పట్టించుకొనడమేలేదని శ్రీ సుబ్బారావు విమర్శించారు. ప్రవాసాంధ్రుల యోగక్షేమాలు విస్మరింపబడరాదని కూడ ఆయన హెచ్చరించారు. ఉగాదిని ఆంధ్రోత్సవంగా జరుపుకోవాలన్నారు.

శ్రీ వై. బలరామమూర్తి (విశాలాంధ్ర), ప్రతిపాదనను సమర్పించి బలపరచారు.

శ్రీయుతులు వి. సూర్యనారాయణప్రయాగ శేషాద్రిశాస్త్రి, మొక్కపాటి నరసింహశాస్త్రి, చింతా రాధాకృష్ణమూర్తి (కూచిపూడి) చొప్పున సూర్యనారాయణ అవధానులకు శాలువలు బహూకరింపబడినాయి.

శ్రీ పోలూరు వెంకటసుబ్బయ్య సిద్ధాంతి, శ్రీ ... నాగకోటేశ్వరరావు సభలో పాల్గొన్నారు.

'సత్యమేవ జయతే'

కాకినాడలో పిల్లల ఫిలింప్రదర్శన

కాకినాడ, మార్చి 17:— జిల్లావ్యాప్తంగా జరుగనున్న 'సత్యమేవజయతే' పిల్లల ఫిలిం ప్రదర్శనకు గతశనివారం స్థానిక మినర్వాటాకీలో శ్రీ దంటు భాస్కరరావు (ఎం. ఎల్. ఎ.) ప్రారంభోత్సవంచేశారు.

పి. ఆర్. కళాశాల మాజీప్రిన్సిపాల్ శ్రీ పి. శ్రీరామం, శ్రీ ఐ. భోగారావు ప్రసంగించారు. ప్రభుత్వం పిల్లల ఫిలిం సంఘంచైర్మన్‌గా శ్రీ బెజవాడ గోపాలరెడ్డిని నియమించింది. 1955 లో నెలకొల్పబడిన ఈ పిల్లల ఫిలింసంఘం యింతవరకు 35 ఫిలింలను తయారుచేసింది. పిల్లల మనస్సులలో శాశ్వతముద్రవేయడానికి 'పంచతంత్రం'లోని కథలు ఫిలింతీస్తున్నారు. శ్రీ శ్రీనివాసరావు వందన సమర్పణ చేశారు. ఎందరో పిల్లలు ఈ ప్రదర్శన చూశారు.

తిరుపతిలో అన్నమాచార్యోత్సవాలు

తిరుపతి, మార్చి 18:— ఇక్కడ అయిదు రోజులుగా జరుగుతున్న తాళ్ళపాక అన్నమాచార్యోత్సవాలు శనివారం ముగిశాయి. 'కర్తనలలో', పల్లవి, అనుపల్లవి, చరణం అనే విభాగాలను ప్రవేశపెట్టిన కీర్తి తాళ్ళపాకవారికే దక్కిందని శనివారంనాటి సభలో ప్రసంగిస్తూ మద్రాసు సంగీత కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ పి. సాంబమూర్తి వక్కాణించారు.

ఈ కీర్తనలుపాడే సనాతన సాంప్రదాయ విధానాలను సేకరింపవలసిన అవసరం వుందని కూడా ఆయన వచించారు.

నన్నయ జయంతి

పూర్వ గ్రంథాలకూ పఠించాలనే అభిలాష విద్యార్థిలోకంలో సన్నగిల్లుతున్న కారణాలను పండితులంతా అన్వేషించాలని వెంకటేశ్వర యూనివర్సిటీ ఉపాధ్యక్షుడు, యిక్కడి ఓరియంటల్ కాలేజీలో ఆదివారం జరిగిన నన్నయజయంతి సభలో ప్రసంగిస్తూ అన్నారు.

ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. నాగయ్య స్వాగతం పలికారు. శ్రీయుతులు జె. చెన్నారెడ్డి, పి. బాలకృష్ణమూర్తి, ఇ. గోపాలకృష్ణమాచార్య సభలో పాల్గొన్నారు.

చిత్రాడలో సంతాపసభ

చిత్రాడ, మార్చి 14:— పిఠాపురం మహారాజా శ్రీ రావు వెంకటకుమార మహీపతి సూర్యారావు బహద్దూర్ మరణానికి చిత్రాడ పంచాయతీ తన గాఢసంతాపాన్ని ప్రకటిస్తూ ఆయన కుటుంబానికి సానుభూతిని తెలియచేసింది.

నెల్లూరు స్వర్ణకారులకు ఉపాధి కల్పన

సక్రమంగా జరగడంలేదని ముఖ్యమంత్రికి వినతి

హైదరాబాద్, మార్చి 19:— అప్పులు, కుట్టుమిషనులు లభించడంలో తా మెదుర్కొంటున్న కష్టనష్టాలను గురించి నెల్లూరు స్వర్ణకారులు ముఖ్యమంత్రికి విజ్ఞాపనపత్రం సమర్పించుకొన్నారు.

సక్రమంగా రిజిస్టరయిన తమ జిల్లా యూనియన్ చెప్పుకోదలచిన విషయాలను చెప్పుకోనీయడం లేదని, స్వర్ణకారుల కిందరికుండా పలోకరికి సదుపాయాలు అందజేయబడుతున్నాయనీ, దరఖాస్తులు పెట్టుకోవాలని స్వర్ణకారేతరులు ప్రోత్సహింపబడుతున్నారనీ, విజ్ఞాపనలో ఆరోపించబడింది. ఈ విషయమై దర్యాప్తు జరపాలని, అంతవరకు అప్పులు, కుట్టుయంత్రాలిచ్చే కార్యక్రమాన్ని ఆపుచేయించాలని కూడ స్వర్ణకారులు కోరారు.

కోర్కెలను సానుభూతితో ముఖ్యమంత్రి విన్నారు.

'సుప్రభాతం' పోటీఫలితాలు

విజయవాడ, మార్చి 18:— తిరుమల-తిరుపతిదేవస్థానం సమాచారకేంద్రం విజయవాడ శాఖ ఆధ్వర్యాన ఇక్కడ జరిగిన 'సుప్రభాతం' పఠన పోటీలలో కుమారి విజయమూరి సుబ్బలక్ష్మికి ప్రథమ బహుమతి, కుమారి చల్లా కల్పవల్లికి ద్వితీయ బహుమతి, కుమారి పి. పద్మజ, నాగరత్నంలకు తృతీయబహుమతి లభించాయి. శ్రీ త్రివిక్రమ రామానంద భారతి బహుమతులు పంచిపెట్టారు. చైర్మన్ శ్రీ ఎం. వి. శివశర్మ వందన సమర్పణ చేశారు.

విశాఖజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు

శ్రీ రాజా సాగి సూర్యనారాయణరాజు

విశాఖపట్నం, మార్చి 17:— శ్రీ రాజాసాగి సూర్యనారాయణరాజు విశాఖ జిల్లాకాంగ్రెసు అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నుకోబడ్డారు. ఈ క్రిందివారు జిల్లాకాంగ్రెసు కార్యవర్గానికి ఏకగ్రీవంగా ఎన్నుకోబడినట్లు, జిల్లా ఎన్నికల ఉద్యోగి శ్రీ చిట్టిరాజు ప్రకటించారు. శ్రీయుతులు కంచర్ల శ్రీరామమూర్తి (యం. ఎల్. ఎ.), పి. వి. కృష్ణమూర్తిరాజు (ఉపాధ్యక్షులు), శ్రీ ఇలపకుర్తి సత్యనారాయణ (యం. ఎల్. ఎ.), ప్రధానకార్యదర్శి, శ్రీయుతులు ఆరాధ్యుల అప్పారావు, వీసం సన్యాసినాయుడు (యం. ఎల్. ఎ.), కార్యదర్శులు: శ్రీయుతులు భాట్టం శ్రీరామమూర్తి (యం. ఎల్. ఎ), కె. వి. ఎన్. పద్మనాభరాజు, ఎ. అప్పన్నదొర (యం. ఎల్. సి.), పి. మనవాల్లయ్యనాయుడు, మిస్సుల సూర్యనారాయణమూర్తి (యం. పి.), దేవూరు కొండలరావు (యం. ఎల్. ఎ.), రాజాసాగి సీతారామరాజు, జి. కృష్ణనాయుడు, ఎ. సన్యాసినాయుడు, యు. ఎ. ఎస్. ఎన్. రాజు, వి. గోపాలభూపతివర్మ, కొయ్య అప్పలరాజు సభ్యులు (ఎ. వి)

సామర్లకోట, మార్చి 18:— జిల్లాకాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికయిన శ్రీ రాజా వత్సవాయి వెంకటకృష్ణంరాజు బహద్దర్ (యం. ఎల్. ఏ., లుని) గౌరవార్థం యిక్కడికి సమీపమందున్న వేటపాలెంలో గ్రామపురోభివృద్ధి సంఘం విందుచేసి సన్మానించారు. (ఎ. వి.)



ప్రీమియర్ ఎలెక్ట్రిక్ మోటార్లు
3 ఫేజు 1 నుంచి 20 హెచ్. పి.
సింగిల్ ఫేజు ¼ నుంచి 2 హెచ్. పి.
ప్రీమియర్ పంపులు 1" నుంచి 6".
ప్రీమియర్ స్టార్టర్లు, స్విచ్‌లుకూడ మావద్ద వున్నవి.

the 'SNOWHITE' Laundry Advisory Service

"స్నోవైట్" లాండ్రీ అడ్వయిజరీ సర్వీస్

పెద్ద, చిన్న లాండ్రీలకు
హోటళ్ళకు – ఆసుపత్రులకు – నౌకలకు
ముఖ్యముగ
లాభకరమైన లాండ్రి వ్యాపారంలో కొత్తగా చేరినవారికి
పూర్తి లాండ్రీ ప్లాంట్లను
ప్లాను చేసి
సప్లయిచేసి
నిర్మించిపెట్టుటలో ప్రత్యేకత వహించియున్నారు



లాండ్రి ప్లానింగ్‌తో ఆదర్శంలోనికివచ్చే మాసిన గుడ్డలు ఉతుకు యంత్రంనుంచి ఇస్త్రీ తోసేవానికి, అపిమ్మట చలవబట్టల స్టోరుకు లాండ్రీ ద్వారా నిరంతరంగా నడచురీతిని లాండ్రీపని సాఫీగా సాగేట్లు ఏర్పాటు చెయ్యడం. కనీసపు కదలిక, కష్టంతో సంపూర్ణమైన ఉత్పత్తికాభిగ తయారగునట్లు యంత్రాలను ఏర్పరచవలెను.

ప్లానింగ్ దృష్ట్యా యంత్రములు నెలకొల్పబడిన వెనువెంటనే అదా ఆరంభం కావలెను; కొనుగోలు పెట్టబడి ఖర్చు బహుకొద్దికాలంలోనే తిరిగి రాగలదని వందలాది నిర్మాణముల అనుభవం ఋజువుపరచియున్నది.

స్నోవైట్ యంత్రములు శిక్షణ విషయంలో కనీసపు అవసరాలతో, నిపుణతనొందని పనివారిచే సులభంగా నడుపబడదగినట్లు డిజైను చేయబడినవి.

మా టెక్నికల్ రిప్రెజెంటేటివు సంతోషంగా మీవద్దకువచ్చి మీ లాండ్రీ సమస్యలను మీతో చర్చించగలడు. మేము మా సూచనలను మీ పరిశీలనకై మీకు ఏవిధమైన బాధ్యతయును లేకుండ పంపగలము.

Ask Jacks about it

William Jacks & Co. Ltd.
National Bank Building, First Line Beach, Madras-1

Mr. R. G. Kurup, one of the senior Laundry Experts of our Principals, M/s Snowhite Laundry and Drycleaning Engineers, New Delhi (manufacturers of Laundry Machines, Drycleaning Machines, Hydro-Extractors, Ironing Machines, Steam Presses etc.) is at Madras these days and can be contacted through us. He will be pleased to suggest you a suitable laundry set-up to meet your specific requirements.

GAYWAYS/SE/686

విజయవాడ - శేష్ మహల్
గుంటూరు - నాజ్ లిటిల్ ఫ్లవర్ థియేటర్
రాజమండ్రి - విజయ టాకీస్

బాలచిత్రకారునికి బహుముఖ ప్రశంసలు

చిరంజీవి అప్పారావుకు

రాజమండ్రి, మార్చి 19—శ్రీ దామెర్ల రామారావు మెమోరియల్ ఆర్ట్‌గాలరీలో చిరంజీవి ఎస్. అప్పారావు చిత్రాల ప్రదర్శనను రాజమండ్రి మునిసిపల్ కమిషనర్ శ్రీ శాకార్‌లాల్ ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ దామెర్ల వెంకట్రావు స్వాగతం చెప్పారు.

చిరంజీవి అప్పారావును సభాగ్రాలకు పరిచయం చేస్తూ "ఇతనులిని అయిదవ ఏటనుంచే చిత్రరచనలో అభిరుచికలిగివుండి స్వర్గీయ వెంకట్రావు చిత్రకళ నభ్యసించాడనీ, సాంప్రదాయ దృశ్య చిత్రాలను అద్భుతంగా చిత్రించడమేకాక నవీన చిత్రకళలో కూడా ఉన్నతి స్థాయికి చెందిన చిత్రాలను చిత్రించాడనీ, మైసూరు, ఢిల్లీ, మొదలయిన ప్రదేశాలలో ఈ బాలుని చిత్రాలు అనేక బహుమతులందుకున్నవనీ" ఆయన చెప్పారు.

చిరంజీవి అప్పారావ వయస్సు 12 సంవత్సరాలు, ఇతడు స్థానిక మునిసిపల్ హైస్కూలు విద్యార్థి.

శ్రీ శాకార్ ప్రసంగిస్తూ ఈ చిరంజీవి చిన్నవయస్సులోనే ప్రతిభావంతంగా చిత్రరచన చేయ గలిగినందుకు అభినందించారు.

శ్రీ కవి కొండల రామచంద్రమూర్తి వందన సమర్పణచేశారు.

ఇండియా ఋణభారం

న్యూఢిల్లీ, మార్చి 18:—1963 మార్చి నాటికి ఇండియా ఋణభారం రు 7,621 కోట్లు గావున్నట్లు పబ్లిక్ అక్కౌంట్సుకమిటీ ఇటీవల విడుదలచేసిన నివేదికలో తెలియచేసింది. ఇందులో మార్కెట్టులో వున్నఋణాలు రు—రు 2,871 కోట్లు కూడా ఇమిడివున్నాయి.

పశుగ్రాసముల టెండరు నోటీసు

గుంటూరుకు సమీపములోనున్న లాం గవర్నమెంటు లైవ్‌స్టాకు ఫారం లాం ఫారం పోస్టు గుంటూరుజిల్లా 1964—65 సంవత్సరమునకు కావలసిన పశుగ్రాసములు సప్లయి చేయుటకు టెండర్లు కోరబడుచున్నవి.

కనుక, సప్లయి చేయుదలచినవారు ది. 25—3—64 బుధవారం 2 గం. వరకు టెండర్లు దాఖలు చేయవచ్చును. టెండర్ల షరతులు పశు గ్రాసముల వివరములు రెండు టెండరు ఫారములు కలిపిన సెట్టు 1 కి రూ. 5—10 (ఐదు రూపాయల పది నయాపైసలు) లాం గవర్నమెంటు పశువుల ఫారం సూపర్నెంటుగారి ఆఫీసులో చెల్లించి పొందవచ్చును.

టెండర్లు పెట్టదలచినవారు ఆ యా పశుగ్రాసములు అమ్ముటకు లైసెన్సు పొందిన వారుగా నుండవలయును. టెండరు ఫారములను ట్రాన్స్ఫరు చేసుకొనుటకు వీలులేదు.

వి. వెంకటేశ్వరరావు,
Superintendent
Govt. Live Stock Farm,
LAM, P.O. Guntur Dt.
AD 388/64-1

నోటీసు

Quotations No. 5990/RWS/DB/62, dated 10-3-64.

తూర్పు గోదావరిజిల్లా వివిధ గ్రామాలలో ఆర్. డబ్ల్యు. ఎస్. స్కీములకుసదరున్న అంపద్ధ అమర్పకం చేయుడం సహా ఎలెక్ట్రిక్ మోటార్ పంపుసెట్లు 3 హా. ప. నుంచి 10 హా. ప. సప్లయి చేయుటకు, మరియు జి.ఐ., సి.ఐ. పైపులు స్పెషల్సు ⅛'' డ. నుంచి 6'' డ (అనగా) ⅛'', 3/4'', 1'', 2'', 2½'', 3'', 4'', 5'', 6'' వరకుసప్లయి చేయుటకు సీల్డు కొటేషనులు రిజిస్టర్డు డీలర్సునుండి కోరబడుతున్నవి. కావలసిన పంపుసెట్లు నంబరు సంఖ్య25 నుంచి30. కొటేషనులు ఈ ఆఫీసుకు 26—3—64 గాని, అంతకు లోపుగాగాని చేరవలెను. వేదరు గడువు తరువాత చేరు కొటేషనులు పరిశీలింపబడవు. అంగీకరింపబడిన టెండరు దారులు సామానులు 31—3—64 లోగా సప్లయి చేయవలెను.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
జిల్లా పరిషత్తు, కాకినాడ.



ఖమ్మంజిల్లా కాంగ్రెస్ సంఘానికి ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీ లక్కినేని నరసయ్యగారు [ఎడమనుండి] శ్రీ శీలం సిద్దారెడ్డి (జిల్లాకాంగ్రెస్ పూర్వాధ్యక్షులు] శ్రీ లక్కినేని నరసయ్య [జి. కాం అధ్యక్షుడు] శ్రీ జలగం వెంగళరావు [జిల్లాపరిషల్ అధ్యక్షులు]

ఒంగోలుకు పుష్కలంగా మంచినీటి సరఫరా

ఏప్రిల్ 15 వ తేదీనుంచి పథకం అమలు జరుగగలదట

ఒంగోలు, మార్చి 19:—

వేసవిలో నీటికొరతవల్ల ఇక్కడి ప్రజలు ఇబ్బందిపడకుండా, పుష్కలంగా నీరు సరఫరాచేసే నిమిత్తం, ప్రాథమిక నీటి సరఫరా పథకం రూపొందింప బడింది. ఈ పథకం ఏప్రిల్ 15 వతేది నుంచి అమలులోనికి రాగలదు.

ప్రజారోగ్యశాఖ సూపరింటెండింగు ఇంజనీరు, గుంటూరుజిల్లా కలెక్టరు శ్రీ వి. శ్రీనివాసాచార్యులు, యితర అధికారులు, యిటీవల ఒంగోలు పరిస్థితులు గ్రహించి ఈ పథకాన్ని రూపొందించి, దానికగు ఖర్చు అంచనాను స్థానిక మునిసిపాలిటీకి పంపారు. ఈ పథకం ప్రకారం ఏప్రిల్ 15 వ తేదీనుంచి ఒంగోలులోని వీధి పంపులకు నీరు సరఫరా చెయ్యవలసి యున్నది.

మొన్న శ్రీ వరదా నారాయణరావు (మునిసిపల్ చైర్మన్) అధ్యక్షతన మునిసిపల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఆరు అంగుళముల గొట్టములు, (మెయిన్‌లైన్‌నుండి కనెక్టు చేయుటకు), కొనుటకు రు. 13 వేలు, గుండ్లకమ్మనది ఒడ్డున రంగారావుచెర్వువద్ద నెలకొల్పనున్న రెండు యింజన్లు కొనడానికి రు. 32 వేలు వేసవిలో కాగల ఖర్చులకు తొమ్మిదివేల రూపాయలు మొత్తము 54 వేల రూపాయలు కౌన్సిల్ మంజూరుచేసింది.

ఒంగోలు మునిసిపాలిటీ హోదాను రెండవ గ్రేడునుంచి పెంచాలని మునిసిపల్ పరిపాలనా శాఖ డైరెక్టరు పంపిన ప్రతిపాదనను కౌన్సిల్ ఆమోదించలేదు.

నాలుగవ ప్రణాళికలో చేర్చవలసిన పనులను గూర్చి కమిషనరు శ్రీ గుంటూరు శేషేంద్రశర్మ నోటును కౌన్సిల్ ఆమోదించింది. దుమ్ములేని రోడ్లకు రు. లక్షా ఏభై వేలు, మురుగునీటి పథకానికి లక్షా 68 వేలు, తక్కువ జీతాలు తెచ్చుకునేవారికి 32 యిళ్ళు నిర్మించడానికి రెండులక్షల 56 వేల రూపాయలు, డీజిల్ ఆయిల్ యింజను, రోడ్డురోలరుకు రు. 65 వేలు, మూతలేని మురుగుకాలవలకు రు. 5 వేలు, కొత్తరోడ్ల నిర్మాణమునకు రు. 50 వేలు ఈ నోటులోని ముఖ్యాంశములు.

నీలంరాజుపేటలో సబ్ ఇన్‌స్పెక్టరు కాల్పులు

ఒకరికి గాయాలు

హైదరాబాద్, మార్చి 19:— విశాఖపట్నం జిల్లా నీలంరాజుపేటలో శనివారం భోగాపురం సబ్‌ఇన్‌స్పెక్టరు జరిపిన కాల్పులలో ఒకడు గాయపడినట్లు నిన్న ఇక్కడికి చేరిన వార్త తెలుపుతున్నది.

బందిపోటుదొంగలని చెప్పబడేవారికోసం, అపహరింపబడిన సొమ్ముకోసం సబ్‌ఇన్‌స్పెక్టరు గాలించడానికి వెళ్ళగా గ్రామస్థులు తిరగబడ్డారనీ, ప్రమాదం వస్తుందనే భయంతో ఇన్‌స్పెక్టరు కాల్పులు జరిపాడనీ తెలుస్తున్నది.

మైసూరు శాసనసభలో వాకౌటు

బెంగుళూరు, మార్చి 19:— మైసూరు శాసనసభలో నిన్న కొంత గందరగోళం జరిగింది. దాని ఫలితంగా సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగింది. ప్రతిపక్ష సభ్యులు వాకౌటు చేశారు.

స్పీకరు శ్రీ బి. వైకుంఠ బాలిగా, మాజీ మంత్రి శ్రీ కడిదాల్ మంజప్పపై, బడ్జెటు చర్చ సందర్భంగా ఒక సభ్యుడు చేసిన ఆరోపణలకు శ్రీ మంజప్ప సమాధానం ఇవ్వడానికి అనుమతించారు. అలాగే శ్రీ మంజప్పపై ఆరోపణలు చేసిన శ్రీ బి. జె. లింగగౌడకు కూడా తిరిగి సమాధానం ఇవ్వడానికి స్పీకరు అనుమతించారు. శ్రీ గౌడ ప్రకటనలోని యుక్తాయుక్తాలను ప్రశ్నిస్తూ సభ్యులు వాకౌటుచేశారు.

ఫ్రాన్సులో 60 లక్షలమంది సమ్మె

పారిస్, మార్చి 19:— జీతాలు తగ్గినందుకు నిరసనగా ఫ్రాన్సులో 60 లక్షలమంది నిన్న సమ్మెచేసిన కారణంగా ఎక్కడి పనులు అక్కడ నిలిచిపోయాయి.

తపాలాసర్వీసు, రైళ్ళు, నీటిసరఫరా, గ్యాసు, విద్యుచ్ఛక్తి సరఫరాలు నిలిచిపోయాయి. పాఠశాలలన్నీ ఖాళీగా కనుపించాయి.

వేలాది కార్మికులు పారిస్‌లోనూ, పరిసర ప్రాంతాలలోనూ ఇండ్లవద్దనే వుండిపోయారు. కొంతమంది సైనికశకటాలలోనూ, ప్రైవేటు వాహనాలలోనూ పనిలోకివచ్చారు.

ఇండియాకు అమెరికా సహాయం

46 వేల టన్నుల ఆహారధాన్యాల పంపడానికి నిర్ణయం

వాషింగ్టన్, మార్చి 19:— అమెరికా అంతర్జాతీయ సహాయసంస్థ ఉత్తర భారతదేశంలోని కరువుప్రాంతాలకు 46,000 టన్నుల అమెరికా ఆహారధాన్యాలను పంపుతున్నట్లు ప్రకటించింది.

అమెరికా వ్యవసాయ ఉత్పత్తులలో అదనంగా వున్న నిల్వలనుంచి 21 వేల టన్నుల గోధుమలు, 25 వేల టన్నుల పశుగ్రాసం ఇదివరకే రాజస్థాన్‌లో పంపిణీ చేసినట్లు ఆ సంస్థ ప్రకటించింది.

ఆహార సమస్య

[2 వ పేజీ తరువాయి]

పంపిణీ విషయంలో తగు శ్రద్ధ తీసుకోకపోయినట్లయితే పరిస్థితి ఏమాత్రం మెరుగుకాదు. ఈ విషయంలో అభిప్రాయభేదానికి ఎంత మాత్రం తావులేదు. కేంద్ర ఆర్థిక, ఆహారశాఖామంత్రులు, ప్లానింగ్ కమిషన్ అందరూ పంపిణీవిధానంలో కట్టుదిట్టాలు అవసరమని అంగీకరిస్తున్నారు. కాని వేరుగా కంట్రోళ్ళ విధింపువల్లనో, లేక ఇతరవిధాల కట్టుదిట్టాలు చేయుడంవల్లనో యీ ఉద్దేశం నెరవేరుతుందని విషయం ఆలోచించాలి.

సక్రమమయిన పంపిణీకి సహకారసంస్థలను ఏజెంట్లుగా వియమించవచ్చునది అంగీకార యోగ్యమయిన విషయం. ఐతే యీ సహకార సంస్థలు కేవలం పేరుకోనే గాక ప్రవర్తనలో కూడా సహకార పద్ధతులకు అనుగుణంగా పనిచేయవలసి ఉంది. ఇంతవరకూ టోకు వ్యాపారస్థులు నిర్వహించేపనిని ఇప్పుడు సహకార సంఘాలు నిర్వహించాలి. చిల్లర అమ్మకాలకు ఒకవైపున సహకార వినియోగదార్ల సంస్థలు, మరొకవైపున చౌకధర దుకాణాలు పనిచేయాలి. కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన వినియోగదారుల సహకార సంఘాల పథకంమేరకు ఆంధ్రప్రదేశ్ లోను, ఇతర రాష్ట్రాలలోను కొన్ని సంస్థలు స్థాపించబడి పనిజరుగుతున్నప్పటికీ వాటి నిర్వహణ ఎంతవరకు సరియైన పద్ధతులపై నడుస్తున్నదీ చెప్పడం కష్టం. మద్రాసులోని ట్రిప్లికేన్ అర్బన్ సహకార స్టోర్సు సంస్థవంటి అనుభవ సంస్థలు దేశం మొత్తంమీద ప్రస్తుతం కొద్దిగా ఉన్నాయి. అటువంటి సంస్థలను నడిపే అనుభవజ్ఞానం ఇతర సంస్థలు సంపాదించాలి.

తొందరపడి చౌకదుకాణాలు ముందు తెరవడం, కొంతకాలం తరవాత మళ్లీ వాటిని మూసివేయుడం సరైన పద్ధతి కాదు. ప్రత్యేకించి కొన్ని దుకాణాలు ఎల్లప్పటికీ పనిచేస్తూంటేనే స్థానికంగా ఇతర దుకాణాలపై కూడా కొంత ప్రభావాన్ని కనబరుస్తాయి. ఐతే, యీ చౌక దుకాణాలను నిర్వహించేవారు అక్రమ విధానాలు అవలంబించినప్పుడు మాత్రం తీవ్రమైన చర్యలు తీసుకోవడం అవసరం.

ప్రొక్యూర్‌మెంట్ విధానం

ప్రొక్యూర్‌మెంటు విషయంలో ముఖ్యంగా 20, 25 ఎకరాల భూవసతిగల పెద్దరైతుల దగ్గరనుంచి నిర్బంధంగా వసూలు చేయుక తప్పదు. దురదృష్టవశాత్తు పెద్దరైతులేకొంతమంది పంటను అమ్మకానికి లేకుండా ధరలు పెరిగేందుకు కారణమవుతున్నారు. వారి స్వప్రయోజన కృషివల్ల దేశం నష్టపోతున్నదని వారు గ్రహించడంఅవసరం. వారట్లు గ్రహించి, ధాన్యపు నిల్వలను అమ్మకానికి చూపిస్తున్నయితే ప్రభుత్వం నేరుగా ఆహారధాన్యాల వర్తకం మొదలు పెట్టి దేశంలో పెరుగుతూన్న ఆందోళన అరికట్టడానికి వీలవుతుంది.

ఆహారసమస్యపై పైనచేసిన యీ పరిశీలనవల్ల ఒక విషయం వెల్లడి అవుతుంది. అది ఆహార ఉత్పత్తి, ఆహారధాన్యాల పంపిణీలకు సంబంధించిన విధానాలమధ్య సన్నిహితమయిన సంబంధం అవసరమని తెలుస్తుంది. ఈ రెండు విధానాలూ సుసంఘటితంగా పనిచేయుస్తూ, ఉన్నతాధికారసంస్థ ఏదయినా పర్యవేక్షణచేస్తూ ఉండడం అవసరం. కేంద్రప్రభుత్వం, వ్యవసాయికఉత్పత్తి సంఘం ఒకదానిని నియమించింది. ఇటువంటి సంఘాలే అన్ని రాష్ట్రాలలో కూడా రూపొందిన నాడు యీ రెండు విధానాలమధ్య సమన్వయం సాధించగలుగుతాము. ఇప్పుడు మనం యీ సందర్భంలో ఎదుర్కొంటున్న చాలా సమస్యలు పరిష్కారమవుతాయి.

(కాపీరైటు:—ఇండియా న్యూస్ అండ్ ఫీచర్ ఎలయన్స్).

కాశ్మీర్ బడ్జెట్ ప్రతిపాదనలపట్ల శ్రీ బక్షీ హర్షం

జమ్మూ, మార్చి 19:—1964—65 సంవత్సరానికి కాశ్మీర్ ప్రభుత్వపు బడ్జెట్ ప్రతిపాదనలపట్ల హర్షం వెలిబుచ్చుతూ కాశ్మీర్ మాజీ ప్రధాని శ్రీ బక్షీగులాం మహమ్మద్, కాశ్మీర్ ప్రధాని శ్రీ జి. ఎం. సాదిక్‌ను, ఆయన ప్రభుత్వాన్ని అభినందించారు.

నిన్న రాష్ట్రశాసనసభలో బడ్జెట్‌పై జరిగిన సాధారణచర్చలో మాజీప్రధాని శ్రీ బక్షీ పాల్గొన్నారు.

రాష్ట్ర సరిహద్దులో పాకిస్తాన్ అంతకంతకూ ఉధృతంగా సాగిస్తున్న విద్రోహచర్యలను అరికట్టడంలో శ్రీ సాదిక్ మరింత కఠినచర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. కొంతకాలంగా పాకిస్తాన్ విద్రోహచర్యలు మితిమీరిపోతున్నవనీ కాల్పులు, ప్రేలుళ్ళు, మానవహత్యలకు పాకిస్తాన్ ఒడిగట్టుతున్నదని, సరిహద్దు పరిస్థితినిగురించి చర్చించడానికి కమాండర్లు, బ్రిగేడియర్లు, సీనియర్ పోలీసు అధికారుల సమావేశం ఒకదానిని ఏర్పాటు చేయాలని ఆయన తెలియజేశారు.

భారతదేశపునర్నిర్మాణ కార్యక్రమాలు

మహిళలు విరివిగా పాల్గొనాలని శ్రీ కామరాజ్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 19:— భారతదేశాన్ని శక్తివంతంగా రూపొందించడానికి జరుగుతున్న కృషిలో మహిళలు ఎక్కువగా పాల్గొనాలని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్ నిన్న ఇక్కడ విజ్ఞప్తి చేశారు.

ఎ. ఐ. సి. సి. కార్యాలయంలో జరిగిన మహిళా కార్యకర్తల సభలో ప్రసంగిస్తూ స్వాతంత్ర్య పోరాటంలో మహిళల పాత్రను ప్రశంసించారు. అలాంటి ఉత్సాహాన్నే దేశ పునర్నిర్మాణ కార్యక్రమాలలో మహిళలు చూపాలని ఆయన ఈ సభలో విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశాన్ని ఎ. ఐ. సి. సి. మహిళా విభాగం ఏర్పాటు చేసింది. పార్లమెంటులోని మహిళా సభ్యులు, సాంఘిక కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధీ అధ్యక్షత వహించారు.

పాకిస్తాన్ శరణార్థులకు పంపే నిమిత్తం మహిళలు తమ తమ ప్రాంతాలలో వస్త్రాలు, వంట సామగ్రి, పాలపొడి, ఆహార ధాన్యాలు, మందులు సేకరించవలని ఆమె విజ్ఞప్తి చేశారు. విరాళాలను ఎ. ఐ. సి. సి. మహిళా విభాగానికిగాని రాష్ట్రపతి భవనంలో ఏర్పాటైన సిటిజన్స్ సెంట్రల్ కౌన్సిల్‌కు గాని పంపవలని ఆమె కోరారు.

తూర్పుపాకిస్తాన్ శరణార్థుల సౌకర్యాలు

పరిశీలనకు ఉన్నతాధికారసంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, మార్చి 19:— తూర్పు పాకిస్తాన్ నుంచి వలస వస్తున్న శరణార్థుల పునరావాస సౌకర్యాలను పరిశీలించే నిమిత్తం కేంద్ర మంత్రులు, శ్రీయుతులు లాల్‌బహదూర్ శాస్త్రి, సర్దార్ స్వరణ్‌సింగ్, మెహర్‌చంద్ ఖన్నాగారలతో ఒక ఉన్నతాధికార సంఘం నిన్న ఏర్పాటు చేశారు.

కేంద్ర మంత్రిమండలి పునరావాస వ్యవహారాల ఉపసంఘం నిన్న ఇక్కడ సమావేశమై ఈ సంఘం ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.

ఉపాధ్యాయుల శిక్షణకు కరస్పాండెన్సు కోర్సు

ప్రభుత్వ పరిశీలనలో వున్నట్లు విద్యామంత్రి శ్రీ చాగ్లా వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 19:— ఉపాధ్యాయుల శిక్షణకై కరస్పాండెన్సు కోర్సును ప్రవేశపెట్టే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని కేంద్ర విద్యామంత్రి శ్రీ యం. సి. చాగ్లా నిన్న ఇక్కడ తెలిపారు.

అఖిలభారత సెకండరీ ఉపాధ్యాయులసమాఖ్య ఏన గౌరవార్థం ఏర్పాటుచేసిన సభలో శ్రీ చాగ్లా ప్రసంగిస్తూ పైవిధంగా అన్నారు.

దేశంలో నానాటికీ పెంపొందుతున్న ఉపాధ్యాయుల అవసరాన్ని కరస్పాండెన్సుకోర్సు తీర్చగలదని, హయ్యర్ సెకండరీలో ఉత్తీర్ణులైన వారిలో సగంమంది సైన్సు, టెక్నాలజీలలో ఉన్నతవిద్యాభ్యాసం చేస్తారుగనుక హయ్యర్ సెకండరీవిద్యలో ఉన్నతప్రమాణాలు ముఖ్యమని, దేశాభివృద్ధి సైన్సు, టెక్నాలజీలమీదే ఆధారపడిందని శ్రీ చాగ్లా ఉద్ఘాటించారు.

ఉపాధ్యాయుల ప్రాచీన ప్రాభవన్ని పునరుద్ధరించాలని, వారి ఆర్థికస్థితిగతులను పెంపొందించడంకన్నా అనకు ప్రియమైంది లేదని ఆయన అభిభాషించారు.

సమితికి బకాయిలు చెల్లించడానికి రష్యా తిరస్కృతి

ఐక్యరాజ్యసమితి, మార్చి 19:— కాంగోలో సమితి కార్యకలాపాలకైన వ్యయంలో తన బకాయిలను చెల్లించకూడదని సమితిలో సోవియట్ రష్యాప్రతినిధివర్గం నిర్ణయించుకున్నట్లు మొన్న రాత్రి ఇక్కడ తెలిసింది.

ఈ సమస్యా పరిష్కారానికి అమెరికాతో ఉద్దేశించబడిన చర్చలలో పాల్గొడాన్ని రష్యా ప్రతినిధివర్గం ఉపసంహరించుకున్నది.

సాంకేతిక ప్రయోగశాల స్థాపనకు డిపాజిట్లు చెల్లించండి

దేశంలో పరిశ్రమలకు కేంద్రమంత్రి శ్రీ కనుంగో విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 19:— 25 లక్షల రూపాయలతో సాంకేతిక లేబొరెటరీని నెలకొల్పడానికి భారత ప్రమాణాల సంస్థ ఉచిత వడ్డీ డిపాజిట్లను చెల్లించవలసిందని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ నిత్యానంద కనుంగో నిన్న దేశంలోని పరిశ్రమలకు ఒక విజ్ఞప్తి చేశారు.

సంస్థ అధ్యక్షులైన శ్రీ కనుంగో ఇక్కడ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ ఉత్పత్తుల సరియైనదని ధృవపరిచే పథకం క్రింద మరింత పురోభివృద్ధి సాధనకు ఒక ప్రమాణ నిర్ణాయక కేంద్రాన్ని నెలకొల్పడం అవసరమన్నారు.

ప్రస్తుతం ఈ సంస్థ దేశంలో ప్రైవేట్, పబ్లిక్ ప్రయోగ శాలలో పరీక్షలు జరిగిన తరువాత ఉత్పత్తుల ప్రమాణాలనునిర్ణయిస్తున్నది.

అక్రమంగా వలసవచ్చిన ముస్లిమ్‌లచే అస్సాంలో అడవుల దురాక్రమణ

గౌహతి, మార్చి 19:—తూర్పు పాకిస్తాన్ నుంచి అక్రమంగా వలస వచ్చి ప్రస్తుతం అస్సాంలో నివసిస్తున్నవెక్కుమంది ముస్లిములు అస్సాంలో కొండజాతి తెగ వారికి ప్రత్యేకించబడిన అడవులను బలవంతంగా ఆక్రమించు కుంటున్నారు. ఈ చర్యలు పాకిస్తాన్‌నుంచి ఆక్రమంగా వలసవచ్చినవారు చట్ట విరుద్ధంగా ఆక్రమించుకున్న ఈ ప్రాంతాలలో స్థిరపడి పోవడానికి ప్రోత్సహిస్తున్నాయి.

ఈ సమాచారాన్ని శ్రీ ధారింధర్ బసుమతారి (యం. పి.) అస్సాం కొండజాతి సంఘం అధ్యక్షుడు శ్రీ హరిచంద్రపెగూ (ఎం. ఎల్. ఎ.) లు కేంద్రమంత్రి శ్రీనందాకునిన్న అందజేశారు.

ఈ విషయంపిన్న శ్రీ నందా ఆశ్చర్యం వ్యక్తంచేస్తూ, దీన్ని గురించి వెంటనే విచారించి పూర్తి సమాచారాన్ని అందజేయవలసిందనిరాష్ట్ర ముఖ్యమంత్రిని ఆదేశించారని శ్రీ బసుమతారి ప్రభృతుల వారికి తెలిపారు.

అద్భుతమైన 3 వ వారం
శ్రీ విజయ - విజయవాడ
NAGINA
RAJKAPOOR - SADHANA
Dulha Dulhan
PRODUCED & DIRECTED BY RAVINDRA DAVE - MUSIC KALYANJI ANANDJI
నగీనా ఫిలిమ్స్ వారి
దుల్హా దుల్హన్
నేడే చూడండి!
విక్టరీ - కర్నూలు
21.3.64 నుండి
న్యూటాకీ - నెల్లూరు
త్వరలో:
విజయ - విశాఖపట్టణం
—పి. యస్. యు. డిస్ట్రిబ్యూటర్స్





Printed and Published by S. V.SWAMY B.A. on behalf of AndhraPrabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-2. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, MADRAS
ఉదయం
THE LARGEST CIRCULATED TELUGU DAILY
* * Regd. No.
ఆంధ్రప్రభ
ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య
సంపుటి : 29 సంచిక : 69 విజయవాడ 21-3-1964 శనివారం 6 పేజీలు : 8 న. పై.



'ఆస్పిరిన్' ప్రభావం

లండన్, మార్చి 20:— ఇరువురు డచ్చి వైద్య పరిశోధకులు 'ఆస్పిరిన్' ఔషధ ప్రభావం పట్ల సందేహాన్ని వ్యక్తంచేశారు. ఈ మందు ఎట్టి నొప్పులనైనా నివారించగలదని ప్రపంచ ప్రసిద్ధి గాంచింది. గర్భిణీ స్త్రీలు ఈ మందును ఎక్కువగా తీసుకుంటే గర్భస్థ శిశువుకు అపాయం వాటిల్లుతుందని ఇపుడీ పరిశోధకులు భావిస్తున్నారు. దీనిని వీరు గర్భం దాల్చిన జంతువులకు వాడగా గర్భస్థ జంతువులు మరణించాయట. ఆ జంతువులకు వాడినంత మోతాదులో మందును వాడితే మానవులైనా చనిపోగలరని, అయితే 'ఆస్పిరిన్'ను తక్కిన మందులవలెనే మరీ అవసరమైతేనే వాడాలని బ్రిటిష్ నిపుణులు అంటున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఇతోధికంగా భారీపరిశ్రమల స్థాపనకు అవకాశం

కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థించినట్లు అసెంబ్లీలో డాక్టర్ ఎం.ఎస్. లక్ష్మీనరసయ్య ప్రకటన

: x :

రాష్ట్రంలో పారిశ్రామికంగా గమనార్హమైన అభివృద్ధి కానవస్తున్నదని తనశాఖ పద్దులను ప్రవేశపెడుతూ పరిశ్రమలమంత్రి వివరణ

హైదరాబాద్, మార్చి 20:—

కేంద్రం సంకల్పించుకున్న భారీపరిశ్రమలలో ఎక్కువభాగం ఆంధ్రప్రదేశ్‌లో నెలకొల్పవలసినదిగా రాష్ట్రప్రభుత్వం కేంద్రాన్ని కోరింది.

ఇలా నెలకొల్పడంవలన అనుబంధంగావుండే చిన్నపరిశ్రమలుకూడా అభివృద్ధి అయి, పారిశ్రామికంగా వెనుకబడివున్న ఈ రాష్ట్రంలో ఒకానొక పారిశ్రామిక వాతావరణం ఉత్పన్నం కాగలదనికూడా రాష్ట్రం కేంద్రానికి తెలియజేసింది.

పరిశ్రమలశాఖ పద్దులను నేడు శాసనసభలో ప్రవేశపెడుతూ పరిశ్రమలమంత్రి డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య పరిశ్రమలపై విధానానికి సంబంధించిన ఒక ప్రకటన చేశారు. పరిశ్రమలక్రింద రు. 2,13,93,700 ల మేరకు, పారిశ్రామిక అభివృద్ధికిగాను మొత్తం పెట్టుబడిక్రింద రు. 3,69,06,600 ల మేరకు పరిశ్రమలమంత్రి నేడు శాసనసభలో పద్దులను ప్రవేశపెట్టారు. రాష్ట్రంలో పారిశ్రామిక కార్యకలాపాలలో గమనార్హమైన అభివృద్ధి కానవస్తున్నదని, జరుగుతున్న సంవత్సరంలో ఇంకా అభివృద్ధి కాగలదోరణి కనుపిస్తున్నదని ఆయన అన్నారు. అయితే తాము ఆశించినంతగా కార్యసాధన జరగలేదని ఆయన అంగీకరించారు. అనివార్యమైన [illegible] కారణమని అన్నారు.

రాష్ట్రంలో పారిశ్రామిక కార్యకలాపాలను మరింతగా అభివృద్ధిపరచుకోడానికి వీలుగా ఇంతవరకు సాధించిన అభివృద్ధిని గురించి సమీక్షించుకొని, అంచనాలు వేసుకొనడం జరగగలదని ఆయన తెలియజేశారు. ఈ పని ఆర్థికపరిశోధనకు సంబంధించిన జాతీయ సమితికి అప్పగించబడినదని, వారినుండి నివేదిక అందిన వెంటనే పరిస్థితిని చక్కదిద్దుకోడానికి అవసరమైన చర్యలు తీసుకోగలమని ఆయన అన్నారు.

మూడవ పంచవర్ష ప్రణాళికలో పరిశ్రమలకుగాను రు. 1,672.18 లక్షలు కేటాయించడం జరిగినదని, ఇందులో రు. 561.72 లక్షలు మొదటి, రెండు సంవత్సరాల కాలంలోను వినియోగించామని, ప్రస్తుత సంవత్సరంలో [illegible] వచ్చునని, 1964—65 సంవత్సరానికి రు. 328.01 లక్షలు కేటాయింపు జరిగినదని మంత్రి వివరించారు.

రెండు భారీపరిశ్రమలు

ఔషధాలఫ్యాక్టరీ, భారీ విద్యుత్పరికరాల కర్మాగారం ఏర్పాటు విషయంలో ఇంతవరకు చాలచక్కటి అభివృద్ధిని సాధించామని, ఇవికాక హిందూస్తాన్ యంత్రపరికరాల 5 వ విభాగాన్ని, రక్షణ ఎలెక్ట్రానిక్ ఫ్యాక్టరీని రాష్ట్రంలో నెలకొల్పడానికి కేంద్రప్రభుత్వం నిర్ణయించినదని ఆయన తెలియజేశారు. ఈ ప్రాజెక్టులకుగాను అవసరమైన భూమిని సేకరించడం ఇప్పటికే జరిగిందని అన్నారు. ఈ రెండు ప్రాజెక్టులకు రు. 85 కోట్ల ఖర్చుతో పని త్వరలోనే ప్రారంభించబడగలదని చెప్పారు. ఈ రెండు భారీ పరిశ్రమలకు అనుబంధంగా చిన్నపరిశ్రమలు అభివృద్ధి కాగల అవకాశాలను గురించి పరిశీలించడానికి, ఒక నివేదికను అందజేయడానికి అధికారుల బృందం ఒకదానిని భోపాల్, బెంగుళూర్ లకు పంపామని కూడా మంత్రి తెలియజేశారు.

రక్షణపరిశోధనకు, అభివృద్ధికి సంబంధించిన పరిశోధనాలయం, రక్షణకు సంబంధించిన లోహపరిశోధనాలయం హైదరాబాద్‌వద్ద ఏర్పాటు చేయడానికి కూడా భారతప్రభుత్వం నిర్ణయించినదని మంత్రి వెల్లడించారు. ఈ సంస్థలకుగాను అవసరమైన భూమి ఉచితంగా

[మిగతా 2 వ పేజీలో]

చిత్రజగత్తు!

'ఇదిగో, వేసవికాలం వచ్చేసింది! కాబట్టి, ఇచ్చే డబ్బులు సరిపోవు! అసలే ఎండలు! పైగా ఆఫీసులో నీళ్ళు దొరకవు! కాబట్టి, రెండు సోడాలన్నా తాగాలి! అ..' [illegible] ...కు వెళ్ళండి!'

...తీసంస్థల సిబ్బందికి పెన్షన్ నిబంధనల సడలింపు

: x :

ప్రైవేట్ కళాశాలలవిషయంలో డి. ఎస్. రెడ్డి సిఫార్సులకు రాష్ట్రమంత్రివర్గం ఆమోదం

హైదరాబాద్, మార్చి 20 :—

పంచాయతీలు, పంచాయతీసమితులు, జిల్లాపరిషత్తుల సిబ్బందికి సంబంధించిన పెన్షన్ నిబంధనలను సరళతరం చేయడానికి రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది.

దీని ఫలితంగా అవసరమయ్యే అదనపు ఖర్చులో 50 శాతాన్ని ప్రభుత్వం భరిస్తుందని అధికార ప్రతినిధి ఒకరు నేడు యిక్కడ వివరించారు.

మంత్రివర్గం గైకొన్న యితర నిర్ణయాలు యివి :

కేంద్ర — రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ లలో కొత్తగా మరి రెండు వస్తువులకు పొగాకు, ఉన్నే గిడ్డంగి సదుపాయాలు కల్పించడానికి మంత్రివర్గం నిర్ణయించింది. ఇంతవరకు ఎరువులు, విత్తనాలు వ్యవసాయ పనిముట్లు, మొదలైన వ్యవసాయ వస్తువులకు మాత్రమే ఈ సదుపాయాలుకల్పించబడుతున్నాయి.ఇప్పుడు కొత్తగా ఈ రెండు వస్తువులను కూడా జాబితాలో చేర్చారు.

బంగారం కంట్రోలు అధికారిని ప్రభుత్వం నియమిస్తుంది. పూర్తికాలం పనిచేసే ప్రాతిపదికపై ఈ అధికారిని నియమిస్తారు.

వృత్తులు కోల్పోయిన స్వర్ణకారులకు వ్యక్తిగతంగా యిచ్చే ఋణం పరిమితి (అవసరమైన స్యూరిటీలతో) రు.500 ల నుంచి రు.3,000 వరకు హెచ్చించబడుతుంది.

నిరుద్యోగులుగాఉన్న స్వర్ణకారులకు మంజూరు చేసిన ఇతర సదుపాయాలు యివి :

పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ కళాశాలలలో వెనుకబడిన తరగతుల నిమిత్తం రిజర్వుచేసిన 25 శాతం సీట్లలోను నిరుద్యోగులైన స్వర్ణకారుల కుమారులకు మూడుశాతం సీట్లు కేటాయింపు. పారిశ్రామిక శిక్షణ సంస్థలలో స్వర్ణకారుల పిల్లలకు వయఃపరిమితిలో పది సంవత్సరాల మినహాయింపుసౌకర్యంతోసహాసీట్లు5శాతంకేటాయింపు

హైదరాబాద్ కెమికల్, ఫెర్టిలైజర్సుఫ్యాక్టరీ హైదరాబాద్ స్టేట్‌బ్యాంకు నుంచి [illegible] తీసుకొనడానికి రాష్ట్ర ప్రభుత్వం రు 10లక్షలు గ్యారంటీ ఇచ్చింది. నేత సహకార మిల్లు లకు స్టేట్ బ్యాంక్‌నుంచి అప్పు తీసుకొనడానికి ఒక యేడాది పాటు రు 3 లక్షలు గ్యారంటీ ఇచ్చింది.

చక్కెర పంపిణీ నిమిత్తం కేంద్రం ఆధ్వర్యంక్రింద హైదరాబాద్‌లో నెలకొల్పబడిన వినియోగదార సహకారసంఘానికి హైదరాబాద్ స్టేట్ బ్యాంకునుంచి అప్పు తీసుకునే నిమిత్తం రు 10 లక్షల రూపాయలు గ్యారంటీ ఇచ్చింది.

ఎయిడెడ్ కళాశాలలకు సహాయం అందజేయడానికి సంబంధించిన డి. ఎస్. రెడ్డి నివేదికను మంత్రివర్గం ఆమోదించింది.

[మిగతా 3 వ పేజీలో]

జమ్మూవద్ద పాక్ కాల్పులు

న్యూఢిల్లీ, మార్చి 20:—జమ్మూకు నైఋతి దిక్కుగా కొద్ది మైళ్ళ దూరంలో అంతర్జాతీయ సరిహద్దు రేఖపై నున్న సుచేత్‌ఘర్‌కు సమీపంలో మార్చి 18 వ తేదీ రాత్రి భారత గస్తీదళంపై ముగ్గురు పాకిస్తానీయులు కాల్పులు జరిపినట్లు నేడు ఇక్కడ తెలియవచ్చింది.

యుద్ధ విరమణ చర్యలకు సంబంధించి దీనికి ఒకరోజు ముందు భారత, పాకిస్తానీసైనికాధికారులమధ్య ఈ ప్రాంతంలోనే చర్చలు జరిగాయి. రాంఘర్ వద్ద స్మశానవాటిక ప్రాంతంలో లోగడ జరిగిన కాల్పులను పురస్కరించుకొని ఈ సంభాషణలు జరిగిన విషయం పాఠకులకు విదితమే.

భారత సరిహద్దు గస్తీదళాలు ఎదురు కాల్పులు జరుపగా పాకిస్తానీయులు తమపరిహద్దులలోకి పారిపోయారు. ఈ కాల్పులలో ఒక పాకిస్తానీయుడు మరణించాడు.

పాకిస్తానీయులు చీకట్లో రహస్యంగా భారత భూభాగంలోకి ప్రవేశించారని, సరిహద్దు పోలీసులు అటకాయించగా వారు కాల్పులు జరిపారని తెలుస్తున్నది.

మార్చి 5,11 తేదీలలో రామ్‌ఘర్‌వద్ద శ్మశానవాటిక ప్రాంతంలో జరిగిన కాల్పులలో అధమం 10 మంది పాకిస్తానీయులు చనిపోయివుండవచ్చునని, చాలామంది గాయపడ్డారని తాజా వార్తలు తెలుపు తున్నాయి.

ఈ లోగా, మార్చి 17వ తేదీన భారత పాకిస్తాన్ సైనికాధికారుల మధ్య జరిగిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని అమలుపర్చడానికి ఏర్పాట్లు జరుగుతున్నవి.

న్యూఢిల్లీ, మార్చి 20:— అమెరికా రాయబారి శ్రీ చెస్టర్‌బౌల్స్ తన ప్రభుత్వంతో సంప్రదింపులకై మార్చి 26 వ తేదీన వాషింగ్టన్‌కి బయలుదేరి వెళుతున్నారు.

ఇండియా అవసరాలను గురించి, ఇండియా అమెరికా సంబంధాలను గురించి ఆయన ప్రెసిడెంట్ లిండన్ జాన్సన్‌తో మాట్లాడతారు.



కేంద్ర హోంమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా, గత సోమవారంనాడు గారో కొండలప్రాంతంలో తూర్పు పాకిస్తాన్‌నుంచి వచ్చిన శరణార్థులకై ఏర్పాటుచేయబడిన శిబిరాన్ని సందర్శించారు

భూముల స్వాధీనచట్టం సవరించే యోచన

: x :

కేంద్రానికి ఈ విషయం తెలియజేసినట్టు రాష్ట్ర అసెంబ్లీలో మంత్రి ప్రకటన

హైదరాబాద్, మార్చి 20:—

భూముల స్వాధీనచట్టం సవరించబడవచ్చునని ఎక్సైజ్, మద్య నిషేధ వ్యవహారాలమంత్రి శ్రీ ఎమ్. ఆర్. అప్పారావు నేడు అసెంబ్లీలో సూచించారు.

వెనుకబడ్డ కులాలు, జాతుల సంక్షేమానికి సంబంధించినపద్దుపై జరిగినచర్చకు సమాధానం చెపుతూ ఈసవరణ ప్రతిపాదననుగురించి కేంద్రానికి తెలియజేశామని మంత్రి అన్నారు.

ఈపద్దు క్రింద చేసిన కేటాయింపు చాలినంతగా లేదన్న విషయాన్ని అంగీకరిస్తూ ప్రస్తుత ఆత్యాయకపరిస్థితిలో అంతకుమించి అవకాశం లేదని, 19[illegible]8లో కోటి రూపాయలకు మించి కొంత ఎక్కువ ఖర్చు పెట్టగా, ప్రస్తుతవ్యయం 4కోట రూపాయలకు హెచ్చించబడిందని మంత్రి వివరించారు.

గ్రాంట్లలో 25 శాతం సొమ్ముమాత్రమే తక్కువ తరగతులవారికి లభిస్తున్నదన్న ఆరోపణలోని నిజానిజాలను పరిశీలించడానికి ఒక కమిటీ నియమించబడిందని, మార్చి 27వ తేదీన ఈ కమిటీ సమావేశమౌతుందని మంత్రి తెలియజేశారు.

హరిజన వసతి గృహాలు

హరిజన వసతి గృహాలు గణనీయమైన అభ్యుదయాన్ని సాధించినవని చెపుతూ రాష్ట్రంలో ప్రస్తుతం ప్రభుత్వ యాజమాన్యం క్రింద 180 వసతి గృహాలు, ప్రైవేట్ యాజమాన్యం క్రింద 880 వసతి గృహాలు నడుపబడుతున్నవని మంత్రి వివరించారు. మొత్తం 113వేల స్కాలర్‌షిప్పులు మంజూరు చేయబడ్డాయి. జిలా పరిషత్తులుచేసేపని వీటి పంపిణీ కార్యక్రమాన్ని అజమాయిషీ చేయడం మాత్రమే. స్కాలర్‌షిప్పుల పంపిణీలోపక్షపాతం చూపబడుతున్నదనే ఆరోపణకు ఆధారం లేదు. స్కాలర్‌షిప్పులు ఇవ్వడంలో ఒకయేడు ఆలస్యంమాత్రం జరిగింది. వెనుకబడినతనాన్ని నిర్వచించడానికి ఆర్థికపరిస్థితిని ప్రాతిపదికగా తీసుకోవాలని నిర్ణయం జరిగింది కనుక అన్ని తరగతుల వారికి కలిసి 'కాస్మోపొలిటన్ హాస్టల్స్' నిర్మించవలసిన అగత్యం లేదని మంత్రి అన్నారు.

పేదవర్గాలవారికి న్యాయసహాయం అందజేసే విషయంపై కలెక్టర్‌లకు తగు అధికారాలు ఇవ్వబడ్డాయి. ఈ సందర్భంలో తగు సలహాలు ఇవ్వడానికి జిల్లాస్థాయిలో ఒక కమిటీ ఏర్పాటు చేయబడింది. సాలుసరి ఆదాయం 15 వందల రూపాయలకంటె ఎక్కువలేని (గ్రామీణప్రజలకు), జంటనగరాలలో 2వేల రూపాయలకు మించి సాలీనా ఆదాయంలేనివారికి ఈ సహాయం అందజేయబడుతుంది.

పనివారిని ఆలక్ష్యంచేయడం జరుగుతున్నదన్నఆరోపణలను ఖండిస్తూ వారిసంక్షేమం నిమిత్తం కేంద్రం 22.74 లక్షలరూపాయలు కేటాయించిందని మంత్రి తెలియజేశారు.

ఋణ విమోచన చట్టాన్ని హరిజనులకు వర్తింపచేయడానికి గల అవకాశాలను ప్రభుత్వం పరిశీలించగలదని ఆయన హామీ యిచ్చారు. ఉద్యోగాలవిషయంలో ఈ తరగతులకు ఉద్దేశించిన రిజర్వేషన్ ఏర్పాటు సక్రమంగా అమలుజరుగకపోయినట్లయితే ప్రభుత్వం తీవ్రమైన చర్యలు గైకొంటుందని ఆయన అన్నారు.

అస్పృశ్యతా నివారణ

రాష్ట్రంలో అస్పృశ్యతకు సంబంధించిన సంఘటనలు అక్కడక్కడ చెదురుమదురుగా మాత్రం కనిపిస్తున్నాయి. దానికి బాధ్యులైన వారిని

[మిగతా 3 వ పేజీలో]

ఎక్సైజు బకాయిల పెరుగుదలను ప్రభుత్వం అనుమతించదు

: x :

శాసనసభలో మంత్రి శ్రీ అప్పారావు ప్రకటన

హైదరాబాద్, మార్చి 20:—

రాష్ట్రంలో ఎక్సైజు బకాయిలు పేరుకుపోవడానికి ప్రభుత్వం అనుమతించదని, రాష్ట్ర ఎక్సైజ్ మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు నేడు శాసనసభలో ప్రకటించారు.

ఇందుకు అవసరమైన నిబంధనలు మార్పు చేయబడ్డాయనీ, అడ్వాన్సుగా నాలుగు నెలల సొమ్ము తీసుకుంటామనీ ఆయన అన్నారు.

శ్రీయుతులు తెన్నేటి విశ్వనాథం, టి. కె.ఆర్. శర్మ, పి. వి. కృష్ణా రెడ్డి, ఎ. సర్వేశ్వరరావుగారలు అడిగిన స్వల్ప వ్యవధి ప్రశ్నకు సమాధానం చెప్తూ, 1963 ఆగస్టు చివరివారంలో హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలలో అబ్కారీ వేలాలు వేయబడ్డాయని మంత్రి చెప్పారు. బకాయిలు పేరుకుపోవడంవల్ల రెవెన్యూ(ఎక్సైజ్)బోర్డు 1960—61 తర్వాత నుంచి బాకీలలోవున్న వారిని వేలాలలో పాల్గొనడానికి అనుమతించరాదని నిర్ణయించిందని మంత్రి తెలియజేశారు. ఈ వేలాలు నిర్వహించిన ఎక్సైజు శాఖ డిప్యూటీ కమిషనర్ ఈ విషయాన్ని వేలం ప్రారంభించే ముందుగా బోర్డు ఆదేశించిన ప్రకారం తెలియజేశారని మంత్రి చెప్పారు.

డిప్యూటీ కమిషనర్‌చే ఎన్నిక చేయబడిన పాటదార్లు ఒక కూటంగా ఏర్పడి పాటను పదిలక్షలకు తగ్గించినట్లు ప్రభుత్వ దృష్టికి తేబడినదనీ 1963—64 లో అద్దెలు 1962—63 కన్న ఒక లక్షరూపాయలు ఎక్కువగా వున్నందున అందుకు సంబంధించిన అధికారిపై చర్య తీసుకునే ప్రశ్న ఉత్పన్నం కాదని మంత్రి చెప్పారు. కొందరు వ్యక్తులు ఈ విషయంలో హైకోర్టులో 'రిట్' దాఖలు చేసినందున ఈ విషయం చర్చించడానికి వీలు లేనిది అవుతుందని మంత్రి అన్నారు.

ఈ జవాబుపై సభ్యులు అనేక సప్లిమెంటరీ ప్రశ్నలు వేశారు.

శ్రీ తెన్నేటి : కోర్టు విచారణలో వున్న విషయం అయితే ప్రశ్నను అనుమతించకుండా వుండాల్సింది. కొంతమంది వ్యక్తులకు అన్యాయం జరిగినట్లు, కొందరిపట్ల పక్షపాతం చూపించినట్లూ స్పష్టంగా తెలుస్తున్నది.

మంత్రి : పక్షపాతం అనేదిలేదు. ప్రభుత్వానికి ఎక్కువ సొమ్ము ఎలా రాబట్టడమా

[మిగతా 2 వ పేజీలో]

రాయ్‌పూర్‌లో ప్రశాంతి

కర్ఫ్యూ తొలగింపు

భోపాల్, మార్చి 20 :— నిన్న విధ్వంసక చర్యలు, కత్తిపోటు సంఘటనలు జరిగిన రాయ్‌పూర్ ప్రాంతంలో పరిస్థితి నేటి ఉదయానికి చక్కబడినట్లు యిక్కడకు అధికారపూర్వకంగా చేరిన సమాచారం తెలుపుతున్నది.

పరిస్థితి చక్కబడడంవల్ల నిన్న సాయంత్రం నాలుగు గంటలనుంచి నేటి ఉదయం ఏడు గంటల వరకు విధించబడిన కర్ఫ్యూ రద్దు చెయ్యబడింది. బజారులలో దుకాణాలు, పాఠశాలలు మామూలుగా తెరవబడినవి. అసలు అల్లరి ప్రారంభమైన జనపనారమిల్లు నేడు తిరిగిపనిచేస్తున్నది.

నిన్నటి సంఘర్షణలలో అల్పసంఖ్యాక వర్గాలవారు ఏడుగురు మరణించారు. నలుగురు గాయపడారు.

ఈ సంఘర్షణల సందర్భంగా పోలీసులు సుమారు 30 మందిని అరెస్టుచేశారు.

ఇదే సమయంలో శాంతి రక్షణకు అల్పసంఖ్యాకవర్గాలకు రక్షణ యివ్వడానికి చర్యలు గైకొనబడుతున్నవి. సాయుధపోలీసుదళం పిలిపించబడింది. పోలీసులకు సహాయం చేసే నిమిత్తం హోం గార్డులనుకూడా పిలిపించబడ్డారు.

రూర్కెలాసంఘర్షణలలో 28 మంది మరణం: 59 మందికి గాయాలు

నాలుగుపట్టణాలలో 144వ సెక్షను అమలు

భువనేశ్వర్, మార్చి 20 :—

రూర్కెలాలో జరిగిన సంఘర్షణలలో 28 మంది నిహతులైనారనీ, 59 మంది గాయపడారనీ నేటి రాత్రి ఎనిమిదిగంటలకు రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యాలయానికి చేరిన వార్తలు తెలుపుతున్నవి.

ఈ మరణాలు, గాయాలు ఎక్కువగా కత్తిపోట్ల మూలంగానే సంభవించినవనీ, గాయపడినవారు ఆసుపత్రికి చేర్చబడినారనీ ఈ వార్తలు తెలుపుతున్నవి.

విధ్వంసకచర్యలు జరిగిన సంఘటనలు తొమ్మిది, దోపిడీలు, జరిగిన సంఘటనలు పదకొండు—నేటి సాయంత్రానికి జరిగినవనీ, రూర్కెలాలో పరిస్థితి 'క్లిష్టం'గా వుందనీ ఈ వార్తలు తెలుపుతున్నవి.

ముఖ్యంగా పాత రూర్కెలా పట్టణం, ఇంజనీరింగు కళాశాల ప్రాంతం, రూర్కెలా ఉక్కు ఫ్యాక్టరీ ప్రాంతంలోని 15వ సెక్టర్లు ఎక్కువగా నష్టపడినవట.

పెక్కుచోట్ల ఉద్రిక్త స్థితి

రూర్కెలా, ఝుర్సుగూడా, బ్రజరాజనగర్ లలో మామూలు పరిస్థితులను నెలకొల్పడంలో ప్రభుత్వానికి తోడ్పడే నిమిత్తం సైనికులను పంపవలసిందిగా ఒరిస్సా ప్రభుత్వం కేంద్రప్రభుత్వాన్ని కోరినట్లు ఒక ప్రభుత్వ ప్రతినిధి నేడు యిక్కడ పేర్కొన్నారు.

ఈ ప్రాంతాలలో ఉద్రిక్తత వ్యాపించివున్నదని ఈ ప్రతినిధి అన్నారు.

సంబల్పూర్ డిప్యూటీ కమిషనరు ఝర్సుగూడ పట్టణంలో నేటి ఉదయం 9—30 నుంచి 24 గంటల పాటు కర్ఫ్యూ విధించినట్లు అధికారపూర్వకంగా తెలియవచ్చింది.

రూర్కెలా స్టేషన్ మీదుగా ఒక నిర్వాసితుల ప్రత్యేక రైలు మానా శిబిరానికి వెళ్ళిన తర్వాత కొందరు జరిపిన దాడి ఫలితంగా ఒకరు మరణించారని, ఎనమండుగురు గాయపడ్డారనీ తెలుస్తున్నది.

నేటి మధ్యాహ్నం యిక్కడకు అధికారపూర్వకంగా చేరిన వార్తలను బట్టి ఝర్సుగూడా, బ్రజరాజనగర్, రూర్కెలా పట్టణాలలో విధ్వంసకచర్యలు చెదురుగా జరిగినవని విదితమౌతున్నది.

రూర్కెలాలో ఒక కత్తిపోటు సంఘటన జరిగినదనికూడా నేటి ఉదయం తెలియవచ్చింది. తూర్పుపాకిస్తాన్ శరణార్థులపట్ల సానుభూతి సూచనగా సంబల్పూర్‌లో ఘుండర్ నగర్‌లో నేడు హర్తాల్ జరిగింది.

ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బీరేన్‌మిత్ర, హోంమంత్రి శ్రీ నీలమణిరౌత్‌రాయ్‌లు నేడు రాష్ట్ర అసెంబ్లీలోని ప్రతిపక్ష నాయకులతో ఈ పరిస్థితిని గురించి సుదీర్ఘమైన చర్చలు జరిపారు.

ఈ చర్చలలో పాల్గొన్నవారిలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఆర్. ఎన్. సింగ్‌దేవ్, పి. ఎస్. పి. వర్గం నాయకుడు శ్రీ ప్రసన్నకుమార్ దాస్, కమ్యూనిస్టు వర్గం నాయకుడు శ్రీ గంగాధర్ పరుక్రేలు కూడా వున్నారు.

తమ సైనికసహాయం కల్లోలితప్రాంతాలకు నేటి రాత్రి రాగలదని సైన్యాధికారులు రాష్ట్రప్రభుత్వానికి తెలియజేసినట్లు అధికార వర్గాలవారు తెలుపుతున్నారు.

62 మంది 'గూండా'లు రూర్కెలాలో నిర్బంధించబడినట్లు అధికారపూర్వకంగా నేడు తెలియవస్తున్నది.

ఝర్సుగూడలో నేటి ఉదయం కొన్ని కత్తిపోటు సంఘటనలు జరిగినవనికూడా వార్తవచ్చినది.

రాష్ట్ర అసెంబ్లీ సభ్యులలో కొందరు శాంతి నెలకొల్పడంలో జిల్లా అధికారులకు తోడ్పడే నిమిత్తం కల్లోలితప్రాంతాలకు బయలు దేరి వెళ్ళారు.

రూర్కెలా, ఝుర్సుగూడా, బ్రజరాజనగర్, రాజగంగ్‌పూర్‌లలో 144వ సెక్షను ప్రకారంగా అయిదుగురికంటె ఎక్కువమంది సమావేశంకావడం, ఆయుధాలు ధరించి తిరగడం నిషేధించబడినట్లు తాజా అధికారవార్తలు తెలుపుతున్నవి.

ముఖ్యమంత్రి శ్రీ బిరేన్‌మిత్ర నేటి ఉదయం కల్లోలిత ప్రాంతాలను విమానంమీద వెళ్ళి దర్శించాలను కొన్నారు. కాని ఆ తర్వాత ప్రధాన కార్యాలయంలోనే వుండి టెలిఫోన్ ద్వారాను, వైర్లెస్‌ద్వారాను ఆదేశాలివ్వడానికి నిశ్చయించుకొన్నారు.

పాతపట్టణంలోని 'జల్డా' ప్రాంతంలో గుంపును చెదరగొట్టడానికి పోలీసులు కాల్పులు జరిపారని, అయితే కాల్పుల ఫలితంగా ఎవరూ నష్టపడలేదనీ తెలుస్తున్నది.

పట్టణంలోని మరొక ప్రాంతంలో గుంపును చెదరగొట్టడానికి బాష్పవాయువును ప్రయోగించారనికూడా తెలియవస్తున్నది.

యుద్ధవిరమణరేఖను అతిక్రమిస్తే ఏంచేయాలో తమకు తెలుసునట

: x :

ప్రధాని నెహ్రూ ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ ప్రెసిడెంట్ అయూబ్ ప్రగల్భాలు

కరాచీ, మార్చి 20 :—

కాశ్మీర్ సమస్యపై ప్రస్తుతం భద్రతాసంఘంలో జరగనున్న చర్చను మేనెలదాకా వాయిదా వేయడానికి ఇండియా చేస్తున్న ప్రయత్నాలపట్ల పాకిస్తాన్ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ నిన్న ఇక్కడ తన వ్యతిరేకతను వెల్లడించారు.

భారత — పాకిస్తాన్‌ల మధ్య ఏర్పడి ఉన్న కాశ్మీర్ వివాదాన్ని పరిష్కరించడానికై తాను జోక్యంకలిగించుకుని కృషిచేయగలనని ప్రెసిడెంట్ డిగోల్ తన సంసిద్ధతను తెలియజేశారన్న విషయం పాకిస్తాన్ కేమీ తెలియదని కూడా ఆయన అన్నారు.

ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ నిన్న ఇక్కడ, పాకిస్తాన్‌లో ఉండే విదేశ పత్రికావిలేఖరుల గోష్ఠిలో మాటాడుతూ పై విషయాలను తెలియజేశారు.

చైనాతో పాకిస్తాన్‌కు గల సంబంధాలు ఏమిటో ఈపాటికి అమెరికా పూర్తిగా గ్రహించి ఉండవచ్చునని, ఈ సంవత్సరం తాను చైనా—వెళ్ళడంలేదని, పర్యటన కార్యక్రమం ఏదీ తలపెట్ట లేదని ఆయన అన్నారు.

రష్యాతో ఎట్టివైనా సంబంధాలను పెట్టుకొనడమే పాకిస్తాన్ అభిమతమని కూడా ప్రెసిడెంట్ అయూబ్ తెలియజేశారు. పరస్పరాభివృద్ధికై ఆఫ్రికా — ఆసియా దేశాల ఆర్థిక వ్యవహారాల సమావేశం ఒకటి ఏర్పాటుచేయాలని పాకిస్తాన్ కోరుతున్నదని కూడా ఆయన పునరుద్ఘాటించారు.

పాక్ — అమెరికా సంబంధాలు ఇప్పుడు మెరుగైనవా అని విలేఖరులు ప్రశ్నించగా, అయినవనే తాము భావిస్తున్నామని, చైనాపట్ల పాకిస్తాన్ వైఖరి ఏమిటో కూడా ఈపాటికి అమెరికా బాగా గ్రహించి ఉండవచ్చునని అనుకుంటున్నామని ప్రెసిడెంట్ అయూబ్ వివరించారు.

తమ పొరుగున పెద్ద దేశంగా ఉంటున్న చైనాతో సత్సంబంధాలను కలిగి ఉండడమే

(మిగతా 2 వ పేజీలో)

శ్రీ అవసరాల సూర్యారావు కాలధర్మం

విజయవాడ, మార్చి 20 :— "ఆంధ్రప్రభ" లో ఉప సంపాదకులుగా పనిచేస్తున్న శ్రీ అవసరాల సూర్యారావు నేటిరాత్రి గం. 10 లకు ఇక్కడ గాంధీనగరంలో స్వర్గస్థులైనారని తెలియజేయుటకు మిక్కిలి విచారిస్తున్నాము. ఆయన సాహిత్యరంగంలో విశేష సేవ చేశారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

"ఎల్లాటి వీర చరిత్రము" ద్విపద కావ్యమునకు సంపాదకత్వం వహించారు. మహాకవి గురజాడ అప్పారావుగారి రచనలను కూర్చారు.

ఏజెంట్లు కావలెను
G.I.C.H. సిమెంటు
గవర్నమెంటువారిచే పరిశీలింపబడినది
అన్నివిధాలైన కట్టడపు పనులకు మిక్కిలి శ్రేష్ఠమైనది.
నమ్మకమైనది ! సరసమైన ధర !
వివరాలకు :
G. I. C. H. సిమెంటు కంపెనీ
17, [illegible]
కరూరు (తిరుచ్చి జిల్లా)

కాఫీ బోర్డు
బెంగుళూరు

1964, ఏప్రిల్ నెలకు పూల్ కాఫీ అమ్మకపు, బహిరంగ పూల్ కాఫీ వేలముల, పొడిక అమ్మకముల ప్రోగ్రాము.

పూల్ కాఫీ అమ్మకము, బహిరంగ పూల్ కాఫీ వేలము, పొడిక కాఫీ అమ్మకములు 1964 ఏప్రిల్ నెలలో దిగువ తెల్పిన చోట్లలో ఆయా వాటికెదురుగ తెల్పబడిన తేదీలలో జరుపబడును.

పూల్ కాఫీ అమ్మకములు

1. విజయవాడ	10—4—64
2. మైసూరు	21—4—64
3. కోయంబత్తూరు	30—4—64

బహిరంగ పూల్ కాఫీ వేలములు 1964 ఏప్రిల్‌లో బహిరంగ కాఫీ వేలము ఉండదు.

పొడిక కాఫీ అమ్మకములు

1. విజయవాడ	9—4—64
2. గుంటూరు	13—4—64
3. మద్రాసు	16—4—64
4. బెంగుళూరు	17—4—64
5. కొట్టాయం	17—4—64
6. తిరుచ్చి	16—4—64
7. తంజావూరు	18—4—64
8. మధురై	25—4—64
9. పాలంకోట	27—4—64
10. ఆదోని	27—4—64
11. బళ్ళారి	29—4—64
12. ఢిల్లీ	30—4—64
13. కలకత్తా	30—4—64
14. బొంబాయి	30—4—64

ఫలితముల ప్రకటన తేదీని గురించిన వివరములు అమ్మకపు కేంద్రముల వద్ద నోటీసు బోర్డులలో తెలుపబడును.

జి. ఎస్. శ్రీనివాసన్,
చీఫ్ కాఫీ మార్కెటింగ్ ఆఫీసరు.

ఇండియన్ సెంట్రల్ ఆయిల్ సీడ్స్ కమిటీ

ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్ నందలి ఈ కమిటీ సెక్రటేరియట్‌లో దిగువ తెల్పిన ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. స్టెటిస్టిషియన్: జీతం రు. 325—15—475—ఇబి—20—575. అర్హతలు (1) ముఖ్యమైనవి: స్టాటిస్టిక్సులో పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లొమా మెయినింగుతో మాథమెటిక్సులో గాని, స్టాటిస్టిక్సులోగాని మొదటి తరగతి లేక రెండవతరగతి బాచిలర్ డిగ్రీ లేదా స్టాటిస్టిక్సులో మంచి మాస్టర్ డిగ్రీ, (2) వాంఛనీయము:—వ్యవసాయక స్టాటిస్టిక్సులో పరిశోధన జరిపినట్లు మరియు స్టాటిస్టికల్ సమస్యలను చేపట్టుటలో చొరవయున్నట్లున్ను, సాక్ష్యాధారము, (బి) వ్యవసాయక ప్రయోగములను ఈ శాంపిల్ సర్వేలను ప్లాను చేయుటలోను, వాటి పరిశీలనలోను అనుభవము.

వయస్సు:— 35 సంవత్సరముల లోపు.

2. పబ్లిసిటీ అసిస్టెంట్: జీతం: రు. 210—10—290—15—320—ఇబి—15—425. అర్హతలు:— పబ్లిసిటీ పనిలో అనుభవము కలిగి వ్యవసాయములేక సైన్సునందు కనీసము రెండవతరగతి బి. యస్. సి. వయస్సు: 25 సంవత్సరములు (పూర్వానుభవము వగైరా లతో ఆధారణమైన అర్హతలుగల అభ్యర్థుల పట్ల సడలింపబడవచ్చును).

ఉద్యోగమునకు కేంద్రప్రభుత్వపు రేట్లను పూరుసరించి అలవెన్సులు కలవు. తగియున్న అభ్యర్థులకు హెచ్చయిన ఆరంభవేతన మివ్వబడవచ్చును. ఈ కమిటీ సర్వీసు పెన్షనబులేనిది. కమిటీయొక్క ప్రావిడెంటు ఫండు సదుపాయము కలదు. ఈ కమిటీ భారతప్రభుత్వ ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖ వారి పరిపాలనా కంట్రోలుక్రింద చట్టరీత్యా నిర్మితమైన సంస్థ (Statutory Body) అయియున్నది.

దరఖాస్తులు నిర్ణీతఫారములో, సెక్రటరీ, ఇండియన్ సెంట్రల్ ఆయిల్‌సీడ్సు కమిటీ, 'కృష్ణభవన్', లిబర్టీ సినిమాదగ్గర, హిమయత్‌నగర్, హైదరాబాద్—29 (ఆం. ప్ర.) కు పంపవలెను. దరఖాస్తుతో క్రాసుచేయబడిన ఇండియన్ పోస్టల్ ఆర్డరు రూపేణా నిర్ణీత దరఖాస్తు రుసుము పంపవలెను. నిర్ణీత దరఖాస్తు రుసుము స్టాటిస్టిషియన్ ఉద్యోగమునకు రు. 7—50 న. పై. పబ్లిసిటీ అసిస్టెంట్ ఉద్యోగమునకు రు. 5 (షెడ్యూల్డు కులముల/తెగల అభ్యర్థులకు ఇవి వరుసగా రు. 1—87 న. పై. మరియు రు. 1—25 న. పై.) నిర్ణీత దరఖాస్తు ఫారములు పంపగోరుచు వ్రాయువారు తమ లిఖిత అభ్యర్థనతో 45 న. పై. పోస్టేజీ స్టాంపులు అంటించి స్వవిలాసము వ్రాసిన 9"×4" సైజు కవరును చేర్చి పంపవలెను. ఇదివరకే ఉద్యోగములోనున్న అభ్యర్థులు తమ యజమానులద్వారా దరఖాస్తు చేయవలెను. ఇంటర్వ్యూకు పిలువబడిన అభ్యర్థులు కమిటీ రూల్సు ప్రకారము రాను పోను తృతీయశ్రేణి రైల్వేఛార్జి చెల్లింపబడెదరు.

DA-XXIII(1279)/63

ఎక్సైజు బకాయిలు

(1 వ పేజీ తరువాయి)

అనేదే ఆశయం. ఐనా మీరు చెప్పిన సూచనలు పరిశీలిస్తాను.

పి. మందరయ్య : 1960—61 సంవత్సరం వారినే మినహాయించడం ఎందుకు, తర్వాత వారిని వదిలివేయడం ఎందుకు? ఇది స్పష్టంగా పక్షపాతమైన ధోరణిని తెలుపుతున్నది.

మంత్రి : పక్షపాతం అనేదిలేదు. మీరు ఏమి చేయమంటారు ?

శ్రీ మందరయ్య : 1960—61 తర్వాత సంవత్సరాలలోని బాకీదార వద్దనుంచి కూడా బాకీలు వసూలు చేయండి. వారు చెల్లించకపోతే జైలులో వుంచండి. అందరు కంట్రాక్టర్లను సమానంగా చూడండి.

శ్రీ క్రోధినామ సంవత్సర
అధికచైత్ర శుద్ధ అష్టమి
1964 మార్చి 21, శనివారం
శుద్ధ అష్టమి సా. 3—33 వరకు
ఆర్ద్ర రా. 2—28 వరకు
వర్జ్యం: ప 11—52నుండి 1—22 వరకు

మానవజాతి పరివర్తన

మతాలన్నీ అనేకమంది జీవుల ఉద్ధరణకు తోడ్పడ్డాయి. కాని, మానవజాతిలో ఆధ్యాత్మిక పరివర్తన కలిగించడంమాత్రం ఇంతవరకు ఏమతానికీ సాధ్యంకాలేదు. ఈ పరివర్తనకు కావలసినది మత సంప్రదాయాలూ సిద్ధాంతాలూ కావు. సర్వసమగ్రమైన సుస్థిరసాధన అవసరం. —శ్రీ అరవింద.

ఆంధ్రప్రభ

1964 మార్చి 21, శనివారం

బియ్యం ధరలు

రాష్ట్రంలో బియ్యం సేకరణధర హెచ్చించడానికి కేంద్రప్రభుత్వం సమ్మతించిందని వ్యవసాయశాఖమంత్రి శ్రీ బలరామిరెడ్డిగారు రాష్ట్ర శాసనసభలో తెలియజేశారు. ఇదమిత్థంగా ఈ హెచ్చింపు ఎంత త్వరగా నిర్ణీతమై అమలులోకి వస్తే దేశానికి అంతమంచిది.

కేంద్ర ప్రభుత్వం లోగడ నిర్ణయించిన సేకరణ ధర బొత్తుగా తక్కువగా వుండడం చేత ఉత్పత్తిదారులకది ప్రస్తుత పరిస్థితులలో గిట్టుబాటు కానేరదని అనుభవజ్ఞులు లెక్కలు వేసి చెపుతున్నారు. ఇట్టి సందర్భంలో సేకరణధర పెంచడానికి వీలులేదని పట్టుదల చూపడం దేశశ్రేయస్సుకు ఎంతమాత్రం దోహదం కానేరదు.

ఇందులో ఇంకొక చిక్కు కూడా వచ్చింది. ఈ తక్కువ ధరకు నిర్బంధంగా లెవీ మిల్లర్ల నుండి రాష్ట్రప్రభుత్వం వసూలు చెయ్యడంవల్ల ఇందులో వచ్చే నష్టాన్ని కూడదీసుకోడానికి మిల్లర్లు మిగతా సరకు ధరను తప్పనిసరిగా పెంచవలసి వస్తున్నది. నేడు రాష్ట్రంలోని స్వచ్ఛంద విపణిలో ధరలు విపరీతంగా పెరగడానికి ఇదికూడా ఒక ముఖ్యకారణమని అంగీకరించక తప్పరు.

ఇందులో మరొక మెలిక ఏమిటంటే, బియ్యం సేకరణ ధర అంటూ నిర్ణయించబడిందే కాని, ధాన్యం ధరపై ఏవిధమైన అదుపులేదు. మార్కెట్‌లో ధాన్యాన్ని మిల్లరు ఎక్కువధర పెట్టి కొని బియ్యం ఆడించి ప్రభుత్వం నిర్ణయించిన తక్కువ ధరకు లెవీ చెల్లిస్తూ ఆ నష్టాన్ని తక్కిన సరకుపై కూడదీసుకోవలసి రావడంతో మార్కెట్ ధరలు మరింతగా తారాపథమంటుతున్నాయి. లెవీ పద్ధతి లేకుండా వుంటే ఈ విపర్యయం ఇంతగా వుండేది కాదు.

లెవీ పద్ధతి అనివార్యమయ్యే పక్షంలో సేకరణ ధరనైనా హెచ్చించి ఈ వ్యత్యాసాన్ని తగ్గించకపోతే పరిస్థితి ఎంతమాత్రం చక్కబడదు. అంతేగాక ఈ సేకరణధర ఉత్పత్తిదారుల వ్యవసాయపు ఖర్చులకు అనుగుణంగాలేదని తేలుతూవున్నప్పుడు, దీనిపై ఇంకా మీనమేషాలు లెక్కిస్తూ కూర్చోడం అపాయకరం.

ధాన్యానికి కూడా ప్రభుత్వం గరిష్ఠ, కనిష్ఠధరలనుఅటు ఉత్పత్తిదారులకూ, ఇటు వినియోగదారులకూ హానికరం కాకుండే పద్ధతిలో సకాలంలో నిర్ణయించి మార్కెట్ ధోరణులు ఆ హద్దులను మీరకుండేటట్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోడం అవసరం. మార్కెట్ ధరలను కంట్రోలులో పెట్టలేని ప్రభుత్వ విధానాలు పరిపాలనా పటిష్ఠతకు ఎంతమాత్రం నిదర్శనములు కాజాలవు.

గత సంవత్సరం దేశంలో ఆహార పదార్థాల ఉత్పత్తి అనేక కారణాలవల్ల కొంతతగ్గిన మాట వాస్తవమే కాని, అది అవకాశంగా తీసుకొని ఉత్పత్తిదారులు సరకు మార్కెట్టుకు విడుదల చెయ్యక ఎక్కువ ధరల కోసమై దాచిపెట్టడం దేశానికి శ్రేయస్కరంకాదు. పెద్దపెద్ద భూస్వాములలో ఈ విధమైన ప్రవృత్తిని అరికటవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ధరలు విపరీతంగా పెరగడానికి ఇది కూడా ఒక ముఖ్యకారణమే.

నేటి అత్యవసర పరిస్థితిలో విపరీతాలకు పోకుండ జాతీయ శ్రేయస్సు నాలోచించి ప్రవర్తించవలసిన బాధ్యత ఇటు వ్యాపారస్థులమీదనే కాక అటు పెద్ద భూస్వాములమీదకూడా ఉంటుంది. సరకు దాయడం, ధరలు పెరిగేటటు చెయ్యడం నిశ్చయంగా దేశద్రోహమే దాగిన సరకు మార్కెట్‌లోకి వచ్చేటటు చెయ్యడానికి తీసుకోవలసిన చర్యలను ప్రభుత్వం తీసుకోడం అవసరం.

దేశంలో కొద్దిపాటి ఆహార ధాన్యాలకొరత అంత ప్రమాదకరం కాకపోయినా, ఆ కొరతను అవకాశంగా తీసుకొని చెలరేగే సంఘవిద్రోహప్రవృత్తి అత్యంత ప్రమాదకరం. అధికోత్పత్తి కార్యక్రమాలను మరింత దీక్షతో కొనసాగింప జెయ్యడంతోపాటు విదేశాలనుండి విరివిగా ఆహార ధాన్యాలను దిగుమతి చేయించడం కూడా జరిగితే తప్ప, ఈ విపత్కర వాతావరణంలోంచి బయటపడలేము.

ప్రభుత్వం నిర్ణయించిన సేకరణ ధరకూ, మార్కెట్‌ధరకూ విపరీత వ్యత్యాసం ఉండరాదు. ఉన్నటయితే ప్రభుత్వవిధానం విఫలమయిందని అర్థం. ఇది గుర్తించి, సముచితమైన చర్యలద్వారా వ్యత్యాసాన్ని త్వరితగతిని తగ్గించుకుంటూ రాగలిగినదే పరియైన ప్రభుత్వం.

అయూబ్ ప్రగల్భాలు

(1 వ పేజీ తరువాయి)

పాకిస్తాన్ అభిమతమని, ఈ సందర్భంలో జరిగిన సరిహద్దు ఏర్పాట్ల ఒడంబడిక ఆ ప్రాంతంలోగల ఉద్రిక్త పరిస్థితిని చాలవరకు చక్కపరిచినదని ఆయన అన్నారు.

ఇండియాకు అమెరికా ఆయుధ సహాయం చేయడాన్ని ప్రెసిడెంట్ అయూబ్ విమర్శించారు. ఇండియా ఈ ఆయుధ సహాయాన్ని భారత భూభాగంలో గల ముస్లింలను తూర్పు పాకిస్తాన్‌లోనికి తరిమివేయడానికే ఉపయోగిస్తున్నదని ఆయన ఆరోపించారు.

అమెరికా ఉపవిదేశాంగ మంత్రి శ్రీ ఫిలిప్స్ టాల్‌బట్‌తో తాము జరిపిన సంభాషణలపై ఎట్టి వ్యాఖ్యానమూ చేయడానికి ప్రెసిడెంట్ అయూబ్ నిరాకరించారు.

భద్రతాసంఘం ఎట్టి తీర్మానాలు చేయడానికి వీలులేకుండా చేసేనిమిత్తమే కాశ్మీర్ సమస్యపై భద్రతా సంఘంలో చర్చను వాయిదా వేయాలని ఇండియా కోరుతున్నదని, ఒకవైపు అలా కోరుతూనే ఇండియా మరొకవైపు తన వశంలో ఉన్న కాశ్మీర్ భాగాన్ని భారత యూనియన్‌లో పూర్తిగా కలిపివేసుకోడానికి ప్రయత్నిస్తున్నదని పాకిస్తాన్ ప్రెసిడెంట్ ఆరోపించారు.

అవసరమైతే యుద్ధవిరమణ శ్రేణిని ఇండియా అతిక్రమించగలదని శ్రీ నెహ్రూ చేసిన ప్రకటన విషయం ప్రస్తావిస్తూ ప్రెసిడెంట్ అయూబ్, "అలాంటప్పుడు ఏంచేయాలో మాకు తెలుసు. చెప్పడం సులభమే కాని చేయడం కష్టం" అని అన్నారు.

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రెసిడెంట్ అయూబ్ రష్యాతో సత్సంబంధాలను ఏర్పరచుకోడమే పాకిస్తాన్ అభిమతమని, అయితే ఈ విషయంలో ఇంకా నిర్దిష్టమైన ఫలితాలను సాధించడం జరగలేదని వివరించారు.

కాశ్మీర్ సమస్యపై భద్రతా సంఘంలో చర్చ సందర్భంగా ఇండియాను సమర్థిస్తూ వస్తున్న రష్యా వైఖరిని గురించి ప్రశ్నించగా అందుకు ప్రెసిడెంట్ అయూబ్ "రష్యన్లకు ఇప్పటికైనా విసుగెత్తి ఉండవచ్చు. తమను ఇండియా ఉపయోగించుకుంటున్నదన్న విషయం ఇప్పటికైనా వారు గ్రహించకపోరు." అని సమాధానం ఇచ్చారు.

కాంగ్రెసు లెజిస్లేచర్‌పార్టీకి సభ్యుల బకాయిలు

60 మందిచే చెల్లింపు

హైదరాబాద్, మార్చి 20:— కాంగ్రెసు లెజిస్లేచర్‌పార్టీకి ఇవ్వవలసిన బకాయిలను 60 మంది సభ్యులు గత పదిరోజులలోనూ తీర్చివేశారు.

ఈ బకాయిలు తీర్చినవారిలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, మరొక తొమ్మిదిమంది మంత్రులు కూడా వున్నారు. ఇంకా నలుగురు మంత్రులూ, 169 మంది శాసనసభ్యులూ తమ బకాయిలను తీర్చవలసి వున్నారు.

మంత్రి లక్ష్మీనరసయ్య ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

లభ్యమయ్యేటట్లు చేయడానికి రాష్ట్రప్రభుత్వం సంకల్పించుకున్నదని ఆయన అన్నారు.

10 లక్షల టన్నుల ఉత్పాదకశక్తిగల ఒక ఉక్కుకర్మాగారాన్ని కూడా విశాఖపట్నంవద్ద నెలకొల్పడానికి, అందుకుగాను ప్రారంభదశలో రు. 200 కోట్లు పెట్టుబడిగా పెట్టి దర్మిలా రు. 600 కోట్లవరకు హెచ్చించడానికి కేంద్రం సంకల్పించుకోవాలని కూడా రాష్ట్రప్రభుత్వం ఆశిస్తున్నదని అన్నారు.

సింగరేణి ప్రాంతంలో, గనుల త్రవ్వకం పరికరాలను తయారుచేసే ఒక కర్మాగారాన్ని నెలకొల్పే అవకాశాలను గురించి కూడా కేంద్రం పరిశీలిస్తున్నదని మంత్రి తెలియజేశారు.

ఉప్పల్‌వద్ద 700 ఎకరాలపై చిలుకు, మౌలాలివద్ద మరో 200 ఎకరాలపై చిలుకు భూమిని సంపాదించడంద్వారా రాష్ట్రంలో మధ్యతరహా, లఘుపరిశ్రమల అభివృద్ధికి అవసరమైన వాతావరణాన్ని సృష్టించడానికి రాష్ట్రప్రభుత్వం కృషిచేస్తున్నదని పరిశ్రమలమంత్రి పేర్కొన్నారు.

పరిశ్రమలకుగాను విద్యుచ్ఛక్తి సరఫరా రేట్లలో తగ్గింపునదుపాయాలు కలిగించడానికి ప్రభుత్వం ఒక పథకాన్ని రూపొందించినదని అన్నారు.

రాష్ట్రంలో పలురకాల పరిశ్రమల స్థాపనకు అనేకమంది మండి లైసెన్సులకై దరఖాస్తులు అందినవని, వాటిలో ముఖ్యంగా మరనాగళ్ళు, వెల్డింగ్ ఎలెక్ట్రోడ్‌లు, ఎ. సి. ఎస్. ఆర్. కండక్టర్లు, అల్యూమినియంరాడ్‌లు మున్నగునవి తయారుచేయడానికి ఉద్దేశించిన పరిశ్రమలని ఆయన తెలియజేశారు.

నూలుమిల్లులు

నెల్లూరు, తూర్పుగోదావరి, చిత్తూరు, కడప, ఆదిలాబాద్, కృష్ణాజిల్లాలలో నూలుమిల్లులు నెలకొల్పడానికి అఖిలభారత చేనేత బోర్డునుండి, ఇతర సదుపాయాలనుండి నిధులు లభ్యంకాగలవని, ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు కేంద్రానికి పంపడం జరిగినదని డాక్టర్ లక్ష్మీనరసయ్య వివరించారు.

సహకారంగా చెరకు సరఫరానిమిత్తం, తక్కువ వ్యయంతో పంచదార ఉత్పత్తిని అభివృద్ధిపరిచే నిమిత్తం సహకార పంచదార ఫ్యాక్టరీల సమస్యను పరిశీలించి తగుచర్యలు తీసుకోడానికి, సికిందరాబాద్ రేంజిప్రాంతీయ సంయుక్త రిజిస్ట్రార్‌ను, సహకార పంచదార ఫ్యాక్టరీల ప్రత్యేకాధికారిగా ప్రభుత్వం నియమించినదని ఆయన తెలియజేశారు.

రాజమండ్రి కాగితంమిలు

రాజమండ్రిలోని ఆంధ్ర పేపర్‌మిల్సు నిర్వహణను ఒక జాయింట్—స్టాక్ కంపెనీకి అప్పగించడానికి ప్రభుత్వం నిర్ణయించినదని, ఇందులో 1/3 వంతు పెట్టుబడి ప్రభుత్వం కలిగిఉంటుందని మంత్రి వక్కాణించారు.

సింగరేణి బొగ్గుగనుల కంపెనీ 1963 మార్చి ఆఖరునాటికి తన నిర్ణీత లక్ష్యాలకుమించి ఉత్పత్తిని సాధించినదని, తృతీయ ప్రణాళిక ఆఖరునాటికి నిర్ణీతలక్ష్యం 6.10 మిలియన్ టన్నుల ఉత్పత్తిని సాధించగలదని ఆసుకుంటున్నామని, ఈ కంపెనీకి కేంద్రంనుండి ఋణరూపంలో రు. 350 లక్షలు లభించినవని పరిశ్రమలమంత్రి విశదపరిచారు.

వరంగల్‌లోని ఆజాంజాహి మిల్సును మరింతగా అభివృద్ధిపరచడానికి కూడా ప్రతిపాదనలు కలవని ఆయన అన్నారు.

సత్వర పారిశ్రామికీకరణను సాధించుకునే కార్యక్రమంలో లఘుపరిశ్రమల అభివృద్ధి అనునది అంతర్భాగంగా ఉన్నదని కూడా మంత్రి చెప్పారు. లఘుపరిశ్రమలను అభివృద్ధిపరచుకోవలసిన ఆవశ్యకతను గురించి విపులీకరిస్తూ మంత్రి, వీటి అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం తైకొన్న పెక్కుచర్యలను గురించి వివరించారు.

ఖాదీ, గ్రామపరిశ్రమలబోర్డు

ఖాదీ గ్రామపరిశ్రమల బోర్డును గురించి ప్రస్తావిస్తూ డాక్టర్ లక్ష్మీనరసయ్య, ఖాదీ ఉత్పత్తిని, గ్రామపరిశ్రమలను ఇతోధికంగా అభివృద్ధిపరిచి, తద్వారా గ్రామీణప్రాంతాలలో ఇతోధికంగా ఉపాధిసౌకర్యాలను కల్పించడం ప్రభుత్వం విధానంగా పెట్టుకున్నదని అన్నారు.

ఈ లక్ష్యసాధనలో ఖాదీబోర్డు చాల ఉపయోగకరమైన సేవ చేస్తున్నదని ఆయన ప్రశంసించారు. బోర్డుకుగాను 1964—65 సంవత్సరానికి రు. 2.5 కోట్లు కేటాయించబడినవని చెప్పారు.

చేతి పరిశ్రమలు

చేతిపరిశ్రమలను గురించి ప్రస్తావిస్తూ పరిశ్రమలమంత్రి, ఇప్పుడు ఏడు 'సేల్స్ ఎంపోరియమ్'లు ఉన్నవని, వీటికితోడుగా జిల్లాపరిషత్తుల క్రింద ఇంకా ఎక్కువగా 'సేల్స్ ఎంపోరియమ్'లు ఏర్పాటుచేయడానికి ప్రభుత్వం సంకల్పించుకున్నదని తెలియజేశారు.

చేతివస్తువులు ఇంకా శ్రేష్ఠమైనవిగా తయారుచేయించి ఎగుమతులను అభివృద్ధి పరచుకోడానికి కృషిజరుగుతున్నదని ఆయన అన్నారు.

ఖనిజసంపద

గనుల, భూగర్భశాస్త్ర పరిశోధన విభాగాన్ని గురించి చెపుతూ మంత్రి, రాష్ట్రంలో మరింతగా పరిశోధనలు జరిపి ఖనిజసంపదను సక్రమమైన పద్ధతిలో అభివృద్ధిపరచుకోడానికి రు. 13 లక్షలు వెచ్చించడానికి ప్రభుత్వం సంకల్పించుకున్నదని చెప్పారు.

బంగారం, రాగి, మైకా మున్నగువాటిని కనుగొనడానికై పరిశోధనలు జరపబడుతున్నవని పేర్కొన్నారు.

రాష్ట్రంలో ఖనిజసంపద ఉత్పత్తివిలువ గత 5 ఏండ్లలోను రు. 6 కోట్ల 75 లక్షల 70 వేల నుండి రు. 7 కోట్లకు పెరిగినదని ఆయన తెలియజేశారు.

ఖమ్మం జిల్లాలోని బోనకల్లువద్ద ఒక సిమెంటు ఫ్యాక్టరీని నెలకొల్పడానికి కొఠారీ లంప్ కంపెనీతో ఒక ఒప్పందం కుదిరినదని, ఈ ఫ్యాక్టరీలో రోజుకు 600 టన్నులు సిమెంట్ ఉత్పత్తి కాగలదని మంత్రి చెప్పారు.

రాష్ట్రంలో ఏడాదికి 6 లక్షల టన్నుల సిమెంట్ కావలసి ఉన్నదని, కేంద్రం 2,90,250 టన్నులు మాత్రమే కేటాయించినదని, సరఫరా పరిస్థితి త్వరలో మెరుగుపడగలదని ఆశిస్తున్నామని ఆయన వివరించారు.

1964—65 సంవత్సరంలో వివిధ పరిశ్రమలకు ఈ క్రిందివిధంగా కేటాయింపులు జరిగినవి: భారీ, మధ్యతరహా పరిశ్రమలకు రు. 130 లక్షలు. లఘుపరిశ్రమలకు రు. 43.21 లక్షలు. పారిశ్రామిక సహకార సంస్థలకు రు. 2.41 లక్షలు. తోళ్ళపరిశ్రమకు రు. 13.06 లక్షలు. పారిశ్రామిక ఎస్టేట్‌లకు రు. 57.54 లక్షలు. చేతిపరిశ్రమలకు రు. 3.97 లక్షలు. పట్టు పరిశ్రమకు రు. 2.61 లక్షలు. పీచుపరిశ్రమకు రు. 1.16 లక్షలు. ఖాదీ, గ్రామపరిశ్రమలకు రు. 1.04 లక్షలు. ఖనిజాభివృద్ధికి రు. 13 లక్షలు. చేనేత పరిశ్రమకు రు. 60.01 లక్షలు.

ప్రభుత్వపరంగా ఉంటున్న వివిధ వాణిజ్య సంస్థల, సహకార నూలుమిల్లుల, పంచదార ఫ్యాక్టరీల అభ్యున్నతిని గురించి కూడా మంత్రి డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య వివరించారు.

పి. సి. సి. కి 15 మంది శాసనసభ్యులు

పార్టీనాయకుడు శ్రీ సంజీవరెడ్డిచే నియామకం

హైదరాబాద్, మార్చి 20:— లెజిస్లేచర్ కాంగ్రెసు పార్టీ నాయకుడు శ్రీ ఎన్. సంజీవరెడ్డి ప్రదేశ్ కాంగ్రెసు కమిటీకి 12 మంది ఎం. ఎల్. ఏలను, ముగ్గురు ఎం. ఎల్. సి. లను నామినేట్ చేశారు. వీరిలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి టి. ఎస్. సదాలక్ష్మితో సహా ముగ్గురు మహిళలు ఉన్నారు.

శ్రీ సంజీవరెడ్డి నామినేట్ చేసిన వారిపేర్లు ఇవి : శ్రీ టి. సన్యాసినాయుడు వైజాగ్, శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి పశ్చిమ గోదావరి, శ్రీ జి. వెంకటేశ్వర్లు కృష్ణా (షెడ్యూల్డ్ తెగలు), శ్రీ అల్లం కృష్ణయ్య నెల్లూరు (షెడ్యూల్డ్ కులాలు), శ్రీ జి. సి. కొండయ్య నెల్లూరు, డి. నారాయణరెడ్డి కడప, శ్రీ కందుల ఓబులరెడ్డి కర్నూలు, శ్రీమతి సదాలక్ష్మి నిజామాబాద్ (షెడ్యూల్డ్ కులాలు), శ్రీమతి శాంతాబాయి మహబూబ్‌నగర్, శ్రీమతి రోడా మిస్త్రీ హైదరాబాద్, శ్రీ కె. ఎస్. నారాయణ సికింద్రాబాద్ (వెనుకబడిన తరగతులు), శ్రీ బి. రాములు కరీంనగర్ (వెనుకబడిన తరగతులు), శ్రీ పి. నరసింహారావు కరీంనగర్, శ్రీ బి. రామ్‌దేవ్ హైదరాబాద్ (వెనుకబడిన తరగతులు).

ఈశాన్యప్రాంతీయ విద్యుచ్ఛక్తి బోర్డు

ఏర్పాటుకు అస్సాం, మణిపూర్, త్రిపుర, నేఫా ప్రాంతాల సమ్మతి

న్యూఢిల్లీ, మార్చి 20:— ఈశాన్య ప్రాంతములో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి, సరఫరాల నిమిత్తం ఈశాన్య ప్రాంతీయ విద్యుచ్ఛక్తి బోర్డు ఒకటి ఏర్పాటు చేయడానికి అస్సాం, మణిపూర్, త్రిపుర, ఈశాన్య సరిహద్దు ఏజన్సీ ప్రాంతాలు అంగీకరించాయి.

ఈ విషయం అధికార పత్రికా ప్రకటన ఒకటి తెలియజేసింది. ఇలా ఏర్పాటు చేయబడుతున్న ప్రాంతీయ విద్యుచ్ఛక్తి బోర్డులలో ఇది నాల్గవది అని, పశ్చిమ ప్రాంతానికి త్వరలోనే అయిదవ బోర్డు కూడా ఒకటి ఏర్పాటు చేయబడనున్నదని పత్రికా ప్రకటన వివరించింది.

ఇప్పటివరకు ఏర్పాటైన ఉన్న మూడు ప్రాంతీయ విద్యుచ్ఛక్తి బోర్డులు ఇవి : దక్షిణ ప్రాంతీయ విద్యుచ్ఛక్తి బోర్డు — మద్రాసు, ఆంధ్ర, మైసూరు, కేరళ. ఉత్తర ప్రాంతీయ విద్యుచ్ఛక్తి బోర్డు — జమ్మూ — కాశ్మీర్, హిమాచల ప్రదేశ్, పంజాబ్, ఢిల్లీ, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్‌లు. తూర్పు ప్రాంతీయ విద్యుచ్ఛక్తి బోర్డు—పశ్చిమ బెంగాల్, బీహార్, ఒరిస్సాలు.

మైనింగ్ కార్పొరేషన్ వార్షిక నివేదిక

పరిశ్రమల మంత్రిచే శాసనసభకు సమర్పణ

హైదరాబాద్, మార్చి 20:— ఆంధ్రప్రదేశ్ మైనింగ్ కార్పొరేషన్ వార్షిక నివేదిక (మార్చి, 1963) ను శాసనసభకు రాష్ట్ర పరిశ్రమలమంత్రి డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య నేడు సమర్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ నివేదికను (1961—62) రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి నిన్న సమర్పించారు.

ఆర్థికబాధల నివారణకు వ్యావసాయిక పారిశ్రామిక వ్యవస్థ

శ్రీ అశోక్‌మెహతా వివరణ

న్యూఢిల్లీ, మార్చి 20:— దేశంలో ఆర్థికసంబంధమైన కష్టనష్టాల నదిగమించడానికి కడసారిగా 'వ్యావసాయిక పారిశ్రామిక వ్యవస్థ'ను నెలకొల్పాలన్న అభిప్రాయాన్ని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు శ్రీ అశోక్‌మెహతా వ్యక్తంచేశారు.

భారత్ కృషిక్ సమాజ్‌కు చెందిన వ్యవసాయదారులుమండలి 16 వ సమావేశాన్ని శ్రీ మెహతా నిన్న ఇక్కడ ప్రారంభిస్తూ పైవిధంగాఅన్నారు.

మే నెలలో కృశ్చేవ్ కయిరో సందర్శన

కయిరో, మార్చి 20:— సోవియెట్ ప్రధాని శ్రీ నికిటా కృశ్చేవ్ ప్రెసిడెంట్ నాసర్ ఆహ్వానంపై వచ్చే మేనెలలో యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌ను సందర్శించనున్నారని, అస్వాన్ డామ్ ప్రథమదశ నిర్మాణం పూర్తికానున్న సందర్భంగా జరిగే ఉత్సవాలకు హాజరు కానున్నారని నిన్నరాత్రి ఇక్కడ ఒక అధికార ప్రకటన తెలియజేసింది.

నిరుద్యోగ సమస్యా పరిష్కారానికి గట్టి చర్యలు

కార్మికశాఖ పద్దులపై లోకసభలో చర్చసందర్భంగా సభ్యుల సూచన

న్యూఢిల్లీ, మార్చి 20 :— కార్మిక, ఉపాధి శాఖ పద్దులపై నిన్న లోకసభలో చర్చను కొనసాగిస్తూ శ్రీ కాశీనాథ్ పాండే (కాంగ్రెసు — యు. పి.), ట్రేడ్‌యూనియన్‌ల సంఖ్య అంతకంతకూ పెరిగిపోవడంవలన కార్మిక ప్రయోజనాలకు ఎంతో హాని జరుగుతున్నదని అన్నారు.

వీటి సంఖ్య ఇంతగా పెరిగిపోవడాన్ని నిరోధించడానికి వివిధ కార్మికసంస్థల మధ్య ఏదో ఒక ఒప్పందం కుదరాలని ఆయన సూచించారు.

రవాణా, విద్యుచ్ఛక్తి, ఇంజనీరింగ్‌లాంటి పరిశ్రమలకు వేతన నిర్ణాయక సంఘాల నియామకం అవసరమని ఆయన కోరారు.

శ్రీ ఎ. ఎన్. విద్యాలంకార్ (కాంగ్రెసు) మాట్లాడుతూ, కార్మిక విధానాన్ని అవసరమైతే శాసనబద్ధం చేయడం ద్వారానైనా గట్టిగా అమలుపరచాలని, సాధారణ కార్మికుడు కూడా సాంఘిక గౌరవ ప్రతిపత్తులు అనుభవించేటట్లు దేశంలో ఒక నూతన వాతావరణం సృష్టించబడాలని తెలియజేశారు.

శ్రీ పి. కె. ఘోష్ (స్వతంత్ర — బీహార్) మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు న్యాయమైన కరువుభత్యం ఉండాలన్న సూచనను సమర్థించారు.

జీవనవ్యయ ప్రమాణ సూచికను సరిదిద్దాలని కూడా ఆయన సూచించారు.

శ్రీ పి. ఆర్. చక్రవర్తి (కాంగ్రెస్ — బీహార్) మాట్లాడుతూ, వ్యవసాయ కార్మికుల విషయంలో కార్మికమంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.

శ్రీ శివమూర్తిస్వామి (ఇండి—మైసూరు) మాట్లాడుతూ, వ్యవసాయ కార్మికుల పరిస్థితి మెరుగుపరచడానికి ప్రభుత్వం శ్రద్ధవహించాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ వి.బి. గాంధి (కాంగ్రెసు—మహారాష్ట్ర) మాట్లాడుతూ, ధరల పెరుగుదలను అరికట్టడానికి ఇంకా ఎక్కువగా చౌక దుకాణాలను తెరవాలని, పంపిణీపై కంట్రోల్సు విధించాలని సూచించారు.

శ్రీ ఎ. శంకర్ అల్వా (కాంగ్రెసు — మైసూరు) ధరలను అదుపులో పెట్టడం అవసరమని, శ్రీ కచ్వాయ్, ఇతోధికంగా ఉద్యోగావకాశాలు కల్పించాలని కోరారు.

డాక్టర్ ఎల్.ఎం. సింఘ్వి(ఇండి—రాజస్థాన్) మాట్లాడుతూ నిరుద్యోగ సమస్య అంతకంతకూ పెరిగిపోయి భయంకరమైన సమస్యగా తయారవుతున్నదని, ఒక ఎంతమాత్రం జాగు లేకుండా దనిని పరిష్కరించడానికి గట్టి ప్రయత్నం జరగాలని తెలియజేశారు.

గ్రామీణ ప్రాంతాలలో పనులు, గ్రామీణ పారిశ్రామిక కార్యక్రమాలు ఎంతవరకు అభ్యున్నతిగాంచినదీ పరీక్షించడానికి ఒక ప్రత్యేకసంఘాన్ని నియమించాలని కూడా ఆయన సూచించారు. పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలలో ఉద్యోగ సలహా శాఖలను ప్రారంభించాలనికూడా ఆయన సలహా ఇచ్చారు.

శ్రీమతి వి. విమలాదేవి (కమ్యూ—ఆంధ్రప్రదేశ్) మాట్లాడుతూ, మహిళా కార్మికుల ఉద్యోగ పరిస్థితులు మెరుగు పరచడానికి ప్రభుత్వం శ్రద్ధవహించాలని, ఈ విషయంలో తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిశ్రమలలోను, కాఫీ, తేయాకు మున్నగు తోటలలోను పనిచేసే మహిళా కార్మికులకు, మగవారితోపాటు సమానమైన జీతాలు ఇవ్వాలని ఆమె కోరారు.

ఆంధ్రలో రెండు జనపనార మిల్లులలో జనపనార కార్మికులకై నియమింపబడిన వేజ్ బోర్డు తీర్పులను అమలుపరచడం జరగలేదని ఆమె ఫిర్యాదుచేశారు.

పరిశ్రమలలో కార్మికుల జీతాలు అభివృద్ధి పరచడానికి చర్యలు తీసుకోవాలని శ్రీ బి. ఎన్. నందా (సోషలిస్టు—బీహార్) అన్నారు.

అంతట కార్మిక మంత్రి, తన శాఖ పద్దులపై జరిగిన చర్చకుసమాధానం ఇచ్చారు.

కాశ్మీర్ సమస్య ప్రపంచశాంతికి సవాల్

అమెరికా, బ్రిటన్‌ల వైఖరిపట్ల నేపాలీపత్రిక తీవ్రవిమర్శ

ఖాట్మండు, మార్చి 20:—కాశ్మీర్ సమస్యను సజీవంగా వుంచి, పాకిస్తాన్‌ను బలపరుస్తున్న అమెరికా, బ్రిటన్‌లను 'స్వతంత్ర సమాచార్' అనే స్వతంత్ర నేపాలీ పత్రిక నిన్న తీవ్రంగా విమర్శించింది.

ఈ పత్రిక "ప్రపంచ శాంతికి సవాల్" అనే శీర్షికతో సంపాదకీయం వ్రాస్తూ "ఈ రెండుదేశాలుకూడా కాశ్మీర్ సమస్యను పరిష్కారమవడానికి అంగీకరించడంలేదు. కాని దాన్ని ప్రపంచ శాంతికొక సవాలుగా చిత్రించడానికి ప్రయత్నిస్తున్నాయి. ఇది వారి ప్రవర్తనవల్ల తెలుస్తున్నది" అన్నది.

ఆ పత్రిక ఇంకా ఇలా వ్రాసింది :

"భారతదేశంలో అంతర్భాగంగా వున్న కాశ్మీర్‌లో మూడుసార్లు జనరల్ ఎన్నికలు జరిగినవి. కాశ్మీర్‌లో ఎన్నికైన సభ్యులు కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగమని ముక్తకంఠంతో లిఖితపూర్వకంగా, మౌఖికంగా — చాటిచెప్పారు."

"ఇండియాపై పరోక్షంగా వత్తిడి తీసుకువచ్చి, పాకిస్తాన్‌ను సమర్థిస్తూ అమెరికా, చైనాలు ఒకేచోట చేరినాయి."

గుడివాడ రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం

గుడివాడ, మార్చి 16:— స్థానిక రోటరీ క్లబ్‌కు కొత్త కార్యవర్గం ఎన్నికలు జరిగాయి. అధ్యక్షుడు: శ్రీ పి. వి. కుటుంబరావు, ఉపాధ్యక్షుడు: శ్రీ ఉప్పలపాటి వీరభద్రరావు, కార్యదర్శి: శ్రీ యస్. భాస్కరరావు, ట్రెజరర్: శ్రీమది మోహనరావు, బులెటిన్ ఎడిటర్: శ్రీ టి. పి. పురుషోత్తమరావు. (మ. ప్ర)

లేఖలు

మున్సిపాలిటీల కొత్త బిల్లులో ఇళ్ళపన్నుల పద్ధతి

అయ్యా,

మన రాష్ట్రములో ఇప్పుడు అమలులో ఉన్న మునిసిపాలిటీల చట్టాన్ని ప్రభుత్వము మార్చదలచి, ఒక బిల్లును తయారు చేసి ప్రజాభిప్రాయ సేకరణకు పంపింది. ఈ బిల్లులో ఇళ్ళ పన్నుల విషయంలో ఒక ముఖ్యమైన మార్పు చేయదలచారు. ఇప్పటి వరకు ఇళ్ళ అద్దె విలువ మీద పన్ను వేస్తున్నారు. కాని ఈ బిల్లులో తలపెట్టిన మార్పు ప్రకారం ఇకమీదటఇంటి విలువపైనే పన్ను విధింప బడుతుంది. ఈ మార్పుకు కారణ మున్నది.

మన రాష్ట్రములో ముఖ్యముగా కొన్ని కోస్తా పట్టణాలలో పన్నుల భారము పెరిగి పోయింది. అద్దె విలువమీద ఇప్పుడు మాటికి 25 రూపాయల పన్ను వేస్తున్నారు. అంటే సంవత్సరమునకు 3 నెలల అద్దె పురపాలక సంఘమునకు పన్ను క్రింద చెల్లించవలసి యున్నది. దీనిని మించి పన్నుల శాతము పెంచుటకు వీలులేదు. ఇది చాలక అనేక పట్టణములలో ఆశ్ళకు లేనిపోనిఅద్దె విలువలు అంటగట్టి, ఆ విలువమీద దారుణముగా పన్నులు వేయుటను మొదలపెట్టారు. ప్రజలలో తీవ్రమైన ఆందోళన అసంతృప్తి బయలు దేరినవి. అధికారులు విధించిన పన్నులను ప్రజా ప్రతినిధులతో గూడిన పురపాలక సంఘ అపీలు కమిటీలు తగ్గిస్తే, వాటి అపీలు అధికారములు రద్దు చేసింది మన ప్రజా ప్రభుత్వము.

చివరకు ఈ వ్యవహారములు కోర్టు దాకాపోయినవి. మన హైకోర్టు ఇళ్ళ పన్నులు పెంచే విధానాన్ని తీవ్రముగా విమర్శించింది. అధికారులు తమ ఇష్టంవచ్చినట్లు పన్నులు పెంచుటకువీలులేదని, ఇళ్ళ అద్దె విలువను రెంట్ కంట్రోల్ ఆక్టును దృష్టిలో ఉంచుకొనే నిర్ణయించాలని, మన హైకోర్టు డివిజను బెంచి పద్మరాజు (జయా) సామర్లకోట(1960) ఆంధ్రవీక్లీ రిపోర్టు 63 అనే కేసులో తీర్పు చెప్పింది. ఈ తీర్పు తదనంతరము క్రింది కోర్టులు కూడ అనేకసందర్భములలో పెంచినఇళ్ళపన్నులను రద్దు చేసినవి. దాంతో ప్రభుత్వము, పురపాలక సంఘముల ఆట కట్టి నిరంకుశముగా పన్నులు పెంచే అవకాశము అంతరించింది.

కాబట్టే, తమకు ఆటంకముగా యున్న ప్రస్తుత విధానాన్ని ఈ బిల్లులో ప్రభుత్వము మార్పు చేయదలచిందని అంటే, తమ ఇష్టం వచ్చినట్లు పన్నులు వేసే అధికారము ప్రభుత్వమునకు తిరిగి వస్తుంది. హైకోర్టు తీర్పులను తప్పు కొనుట కిది యొక ఎత్తు. అధికారులు పన్నులు ఎంత పెంచితే ప్రభుత్వమువారినంత సమర్థులుగా ఎంచుతుంది. కాబట్టి విపరీతముగా పన్నులు పెంచి, అధికారులు తమ సమర్థతను నిరూపించ జూచుకొనుట సహజము. ప్రజలు బాధ పడకుండ ఏదో మార్గము ఉండి తీరాలి.

ఇంగ్లాండులో మరణ సుంకముల చట్టములో, ఉపాయముతో ఒక చిన్న కిటుకు పెట్టారు. అధికారులు ఆస్తి విలువ ఎంతకు నిర్ణయిస్తారో అంతకు దాని వారసుడు అమ్ముటకు సిద్ధ పడితే, ప్రభుత్వము తప్పక కొని తీరాలి. దీనివల్ల ఆస్తి విలువ నిర్ణయించుటలో అధికారులు తొందరపడరు. లేక పోతే నిజమైన విలువకు మించిన ధరకు ప్రభుత్వము అనవసరంగా కొనవలసివస్తుంది. అటువంటి ప్రొవిజన్ ఈ బిల్లులో ఉండుట చాల ముఖ్యము.

పరిమి వెంకట రమణరావు, అడ్వకేటు.
తెనాలి.

బియ్యంధర పెరుగుదల నివారణకు సూచనలు

అయ్యా,

మిల్లర్లవద్దనుండి గత డిసెంబరు మాసము నుండి 40 శాతం బియ్యం ప్రభుత్వం సేకరిస్తున్నది. ఆ అధికార్లు సరుకును చూచిన తరువాత అప్పుడు రైల్వే యిండెంటు ప్రభుత్వం వారి 40 శాతంకు ఎగుమతిచేసే నిమిత్తం పర్మిషన్ఇస్తున్నారు. అయితే సేకరింపబడగా మిగిలిన60శాతం సరుకు మిల్లులో నిలువయుంచవలసివస్తున్నది. ఎందుచేతనంటే ప్రభుత్వము సేకరించిన 40 శాతం బియ్యం ఎగుమతి ఆయేవరకు మిగిలిన 60 శాతం ఏవిధముగాను ఎగుమతి చేయుటకు కాని, లోకలు మార్కెట్టులో అమ్ముకొనుటకు కాని మిల్లర్లకు అధికారంలేదు.

అట్లు ప్రభుత్వము వారి సరకు ఎగుమతి అయ్యేసరికి దాదాపు 20 రోజులు పడుతున్నది. ఆ తరువాత తమ తాలూకు 60 శాతంకు మిల్లర్లు యిండెంట్లు పెట్టవలసి యున్నది. అట్లు యిండెంట్లు పెట్టిన 20 రోజులకు కాని ఎగుమతి నిమిత్తం వేగను దొరకటంలేదు. అంటే మిల్లరు 100 బస్తాలు ధాన్యంకొంటే అవి బియ్యంగా తయారు చేసిన సుమారు రెండు మాసమునకు కాని కొనుగోలు దారునకు అందుటలేదు. ఇలాగా సరకు రవాణా స్తంభించుట వల్ల విపరీతమయిన ధరలు పెరగటానికి కారణం అవుతున్నది.

ప్రస్తుతం 30 శాతం సేకరిస్తున్నారు. అంతమాత్రంచేత ఏమీ మార్పురాదు. మిల్లరు ఇవ్వవలసినది 40శాతంఅయినా, అంతకు తక్కువైనా సేకరణ అధికార్లకు మిల్లర్లు సరకు చూపించి కేటాయించిన తక్షణం మిల్లరులతాలూకు కొరతలా బియ్యంకు వెంటనే రవాణాకు పరిమిట్టుయిచ్చి వేయాలి. లేనియెడల రవాణా స్తంభించి ధరలు పెరిగిపోయి విపరీతముయిన మార్పులు రాకమానవు.

కోస్తా జిల్లాలలో అన్ని మెరక తాలూకాలలోను వర్షాభావంవల్ల పూర్తిగా పంటలు దెబ్బతిన్నాయి. బియ్యం కొరత వచ్చింది. కనుక సేకరణ విధానంలో మార్పు అవసరం.

దాళ్వాపంట వచ్చేవరకు సేకరణ విధానం రద్దుచేయాలి. అక్కుళ్ళు బియ్యమును సేకరణ నుండి రద్దుచెయ్యాలి. దాళ్వా పంటలో వడ్లర్లు, బంగారు తీగలువంటి పంట రానున్నది. ఆ బియ్యము యితర రాష్ట్రములవారు తప్ప రాష్ట్రములో ప్రజలు ఉపయోగించరు గాన సేకరణ చేయవచ్చు. సేకరించి అక్కుళ్ళు బియ్యం లాంటివి చౌకడిపోద్వారా వెంటనే అమ్మించాలి.

ఫలానా తీవ్రవరిణా... సంబంధించకతప్పదు. యీ విపరీతధరలవల్ల అన్నీ వర్గములు అసంతృప్తి చెందుతున్నారు.

చిలుకూరి నరసింహమూర్తి, తాడేపల్లిగూడెం.

సత్తెనపల్లిలో అగ్నిమాపక కేంద్రం

అయ్యా,

చుట్టుప్రక్కల దాదాపు వందగ్రామాలకు కూడలియై తాలూకాకు ప్రధాన కేంద్రమైన సత్తెనపల్లిలో అగ్నిమాపకయంత్రములను నిలువచేసి చుట్టుప్రక్కల గ్రామాలలో జరుగు అగ్నిప్రమాదములను నివారించవలసినదిగా యెంతో కాలమునుండి ఈ ప్రాంతపుప్రజలు ఆందోళన చేయుచున్నప్పటికీ ప్రభుత్వమువారికి పట్టినట్లు లేదు. వేసవికాలం పూర్తిగా ప్రవేశించకముందే ఈ ప్రాంతములో అగ్నిప్రమాదాలు ఆరంభమైనవి. గత 15 రోజులలో సొకాలవారి అచ్చంపేట గ్రామాలలో అగ్నిప్రమాదం జరిగి కొన్నివేలరూపాయల నష్టంజరిగినట్లు తెలియుచున్నది.ఆయాగ్రామాలనుండి సత్తెనపల్లి వచ్చి ఇచటికి 21మైళ్ళదూరంలోనున్న గుంటూరుకు టెలిఫోన్‌చేసి ఆయంత్రముతో సహావారు అగ్నిప్రమాద స్థలమునకు వెళ్ళునప్పటికి ఆయంత్రం యొక్క ఉపయోగంలేకుండా అంతా బుగ్గిపాలై బూడిద కనుపిస్తుంది. సాధారణంగా వేసవికాలంలో అగ్నిప్రమాదాలు యెక్కువగా జరుగుతూ ఉండుట అందరికీ తెలిసిన విషయమే కాబట్టి ఒక అగ్నిమాపక యంత్రమును కనీసం ఈ వేసవి కాలంలోనైనా ఇచట ఉంచే ఏర్పాటుచేయుంచవలయునని ప్రభుత్వమునూ కోరుచున్నాను.

కె. వీరయ్య చౌదరి, (సత్తెనపల్లి)

యం.ఎల్.ఎ.ల పిచ్చి కర్తవ్యం

అయ్యా,

ప్రజాస్వామ్య సోషలిజమే నా లక్ష్యమంటున్న ఏ పార్టీ ప్రభుత్వమయినా తన పరిపాలనా చర్యలు అదనుకాలంగా ఉన్నప్పుడే ప్రజలు వారి మాటలను విశ్వసిస్తారు.

ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నాళ్ళనుండో రోజురోజుకు ధరలు పెరిగిపోతున్నాయని, అందుకు తమ జీతాలు పెంచుమని కోరుతూ ఆందోళన చేస్తూనే వస్తున్నారు. ఇకపోతే ప్రజలను ఏయేటికాయేడు ప్రత్యక్ష పన్నులయితేనేమి పరోక్షపు పన్నులయితే నేమి విధిస్తూ ఉన్నందుకు తట్టుకోలేక గోల చేస్తూనే ఉన్నారు.

ఎవరి కోరికలు తీర్చలేదుసరిగదా ప్రణాళికలు, అత్యవసర పరిస్థితులు, పేరిట వారినుండి దేశరక్షణకని, పొదుపుకని రకరకాలుగా తిరిగి వసూలు చేస్తున్నారు.

అయితే, జీతం రు. 150—
పెంచారు.
పోను,
ఎంతో
అయిపోతున్నా చర్య తీసుకోక అధికవన్నులు ప్రజలనుండి వసూలు చేయడానికి సాహసించడం ఎంతవరకు వ్యాయమో ఆలోచించమనిప్రచారంచేస్తున్నారు.అయితే,కాంగ్రెస్ ఎం. ఎల్. ఏ. లు ప్రజలముందుకు పోయి ప్రభుత్వ చర్యలను సమర్థించే ప్రయత్నాలు చేయలేకపోతున్నారంటే వీరి పెంపుజీతాలు గూర్చి ప్రజలు ప్రశ్నిస్తారనే అనుమానముతో నేమో వారు ఆ ప్రసక్తే మానుకున్నారు. ఈ ఎం. ఎల్. ఏ. ల జీతాలు పెంపువలన రేపు రాబోవు ఎన్నికలలో హెచ్చుమంది పోటీచేయడం, విజయంకోసం ఎన్నికలలో ఎక్కువగా పెట్టుబడి పెట్టడం వగయిరా కొత్తపరిణామాలు వస్తాయి.

అందుచేత ఈ ఎం. ఎల్. ఏ. ల పెంపు జీతాలు రద్దు చేసి, అయిదెకరాల భూమిగలవారిపై హెచ్చువన్నులు రద్దుచేయడం సముచితం. ఇందుకు కాంగ్రెస్ శాసనసభ్యులు ఎవరూ ముందుకు రాకపోతే అధికవన్నులు నిరసిస్తున్న ఇతరపార్టీల శాసనసభ్యులయినా యీ హెచ్చు జీతాలకు ఆశపడక, వాటిని తిరస్కరించి, ఆదర్శప్రాయులగుదురని విశ్వసించుచున్నాను.

యు. వెంకటరెడ్డి, పొన్నమండ్ర.

మూలపాడులో తపాలాసౌకర్యం

అయ్యా,

మూలపాడు విజయవాడకు పశ్చిమంగా 14 మైళ్ళదూరంలోవుంది. ఆ వూరి బ్రాంచి పోస్టాఫీస్ గొల్లపూడి సబ్ పోస్టాఫీసుకు చెందింది. సాయంకాలం మూలపాడునుంచివిజయవాడకు పోయే టపాను మెయిల్ బస్సులో గొల్లపూడిలో సాయం కాలం 7 గంటలకు దింపుతారు. అది మరునాడు సాయం కాలంవరకూ గొల్లపూడిలో ఆగిపోయి మరునాడు రాత్రికి విజయవాడ చేరుతుంది. ఆ విధంగా మూలపాడు నుంచి వుత్తరాలు వగైరా విజయవాడకు మూడవనాడుగాని చేరవు. ఇది చాలా అసౌకర్యం. కనుక పోస్టల్ అధికారులు ఈ విషయం శ్రద్ధగా గమనించి ఈ అసౌకర్యం వెంటనే తొలగిస్తారని నమ్ముతున్నాను.

యన్. సి. వెంకటాచార్యులు,
మూలపాడు,కృష్ణాజిల్లా.

కూరగాయలమీద అక్రమ పన్నులు వసూలు

అయ్యా,

నేను ఫిబ్రవరి 25 రాత్రి 9 గంటలకు విజయవాడ కూరగాయలమార్కెట్టుకు 10 బస్తాల క్యాబేజీ లారీమీద వేసుకుని పొరంకినుంచి బయలుదేరినాను. చెక్‌పోస్టువారు విలిపి పన్ను కట్టవలెనన్నారు. కూరగాయలమీద పన్నులేదు అన్నాను. ఆయన యిష్టంవచ్చినట్లు మాట్లాడారు. 10 బస్తాలకు రు. 5 లు పన్ను వసూలు చేశారు.

ప్రభుత్వం వెంటనే ఈవిధమైనఅక్రమవన్ను వసూలును అరికట్టవలసిందని కోరుతున్నాను.

కర్నపూడి వెంకటేశ్వరరావు,
(పొరంకి)

సమ్మెలు, ఉద్యమాలవల్ల ధరలు తగ్గబోవు

కార్మికులలో ఐక్యతను విచ్ఛిన్నంచేసే వర్గాలకు శ్రీ సంజీవయ్య తీవ్ర హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 19:—

చైనా దండయాత్ర సమయంలో కార్మికులలో ఆవిర్భవించిన పరిపూర్ణమైన సమైక్యతను విచ్ఛిన్నం చేయడానికి దేశంలోని ట్రేడ్ యూనియన్ వర్గాలలో ఒకవర్గం ప్రయత్నాలు సాగిస్తున్నదని కేంద్ర కార్మికమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నేడు ఆరోపించారు.

ధరల పెరుగుదలను విరోధించడానికి సమ్మెలు, ఉత్పత్తి కార్యక్రమాన్ని మందగింపజేసే చర్యలు ఏవిధంగాకూడా తోడ్పడజాలవని ఈ సందర్భంలో ఆయన హెచ్చరించారు.

కార్మిక, ఉపాధి శాఖలపద్దులపై జరిగిన చర్చ సమాధానంయిస్తూ, క్రమశిక్షణ నిబంధనావళిని పాటించకుండా త్రైపాక్షిక ఒడంబడికలకు వ్యతిరేకంగా చేసే ట్రేడ్‌యూనియన్‌లకు, అటువంటి ఒప్పందాలద్వారా సంక్రమించే ఐచ్ఛిక మధ్యవర్తిత్వం మొదలైన సదుపాయాలు పొందే హక్కు ఉండదని ఆయన అన్నారు.

[illegible]నెలక్రితం కేంద్ర కార్మిక మంత్రిత్వ [శాఖ]ను స్వీకరించినతర్వాత తొలిసారిగా నేడు [ఉప]న్యాసం గావిస్తూ, పారిశ్రామిక రంగంలో శాంతిని పరిరక్షించాలని ధరలపెరుగుదల[ను] [illegible]ం, తదితర ప్రధానమైన విషయాలపై [నిర్మా]ణాత్మకమైన సూచనలు చేయాలని కార్మికులను ఆయన విజ్ఞప్తి చేశారు.

[ధర]ల పెరుగుదలను అరికట్టే విషయంలో [ప్రభు]త్వంలోని తమ సహచరులతో సంప్రదించి, తగు చర్యగైకొనడానికి పట్టుదలతో కృషి చేయగలనని శ్రీ సంజీవయ్య పునరుద్ఘాటించారు.

"సమ్మెలు, ఉద్యమాలవల సాధించేది ఏమీ లేదు. పై పెచ్చు ధరలు మరింత పెరుగుతాయి" అని అన్నారు ఆయన.

వేతన సంఘాలు

ఇంజనీరింగు, రసాయనాలు, ఎరువుల ఫ్యాక్టరీలలో పనిచేసే కార్మికులకు, ఓడ రేవులలోని కార్మికులకు వేతనాల సంఘాలను ఏర్పాటుచేసే విషయాన్ని ప్రభుత్వం శ్రద్ధతో పరిశీలిస్తున్నదని శ్రీ సంజీవయ్య ప్రకటించారు.

పెక్కు రాష్ట్రాలలో కార్మికుల రోజువారీ కనీస వేతనం రూపాయికంటె తక్కువగా ఉన్నందుకు శ్రీ సంజీవయ్య విచారం వెల్లడించారు.

ఈ విషయాన్ని గురించి రాష్ట్రాలతో సంప్రదించి, కనీసవేతనం అధమం రూపాయికి తక్కువ కాకుండా ఉండేటట్లు తగు చర్యలు గైకొనగలనని సభవారికి ఆయన హామీ ఇచ్చారు.

వ్యవసాయ కార్మికులకుకూడా కనీసవేతనాలను అమలుపరచాలని రాష్ట్ర ప్రభుత్వాలను కోరగల[ను] [illegible]రు. [illegible]లని, కరువు [illegible] భత్యాలని, [illegible] గురించి [illegible] ప్రమాణాలను [illegible] స్థాయి సూచిక రూపొందించబడం కార్మికసాయకులు ఆ యా దుకాణాలకు [illegible] అంకెలనుసరిపోల్చ దల్చుకున్నట్లయితే, [ప్రభు]త్వానికి అందుకు అభ్యంతరంలేదని, అయితే, [ఆ] సందర్భంలో గణాంక వివరాలను సేకరించేఅధికారులకు మాత్రం వారు అడ్డుతగల[రాదని] శ్రీ సంజీవయ్య అన్నారు.

[క]రువుభత్యాన్ని జీవనవ్యయసూచికతో జతపరచే విషయాన్ని ప్రభుత్వం మాత్రతీవ్రంగా [పరి]శీలించిందని కార్మికమంత్రి ప్రకటించారు.

కుటుంబ పెన్షన్ పథకం

ప్రావిడెంటు ఫండునుంచి కుటుంబ పెన్షన్ ఏర్పాటు, వృద్ధులకు, అశక్తులకు సదుపాయాల కల్పన, మొదలైన సాంఘిక భద్రతాచర్యలకు సంబంధించి ప్రభుత్వపరిశీలనలో ఉన్న పథకాల వివరాలనుకూడా శ్రీ సంజీవయ్య తమ ప్రసంగంలో వెల్లడించారు.

బొగ్గుగని కార్మికుల వంకే మనసంఘాన్ని స్వతంత్రాధికారసంస్థగా రూపొందించడానికి బొగ్గుగని కార్మికులకు అదనంగా ఆసుపత్రులు 30 వేల గృహాలు నిర్మించడానికి, అఖిల భారత గనుల అభివృద్ధి సంఘాన్ని ఏర్పాటుచేయడంతో పాటు కార్మికులకు అవసరమైన రకరకాల సదుపాయాలు కల్పించే నిమిత్తం గనులు, వేతనాలచట్టం ఫ్యాక్టరీ తదితర చట్టాలను సవరించడానికి ప్రభుత్వ పరిశీలనలో ఉన్న ప్రతిపాదనల గురించికూడా ఈ సందర్భంలో ఆయన ప్రస్తావించారు. బొగ్గుగనులు, తదితర పరిశ్రమలలో పనిచేసేకార్మికులకు నేషనల్ సేఫ్టీ అవార్డు నిమిత్తం ప్రభుత్వం ప్రతి [illegible] రూపాయలు కేటాయించగలదని శ్రీ సంజీవయ్య వెల్లడించారు.

ప్రావిడెంటుఫండు చెల్లించేవారికి కుటుంబ పెన్షను ఏర్పాటుచేసే పథకాన్ని గురించి వివరిస్తూ ఆర్థిక, కార్మిక మంత్రిత్వ శాఖలకు చెందిన కమిషన్ అధికారుల బృందం దీనికి తుది మెరుగులు దిద్దుతున్నదని, ఈ పథకం క్రింద ప్రావిడెంటుఫండుచెల్లించేవ్యక్తి అకాలమరణానికి గురి అయిన సందర్భంలో అతని భార్యకు, బిడ్డలకు నెలకు 25 రూపాయల చొప్పున పెన్షను చెల్లించబడుతుందని శ్రీ సంజీవయ్య వివరించారు.

కార్మికుడు రిటైరు అయిన తర్వాత ప్రావిడెంటుఫండులో అతనికి ఎంత కనీస మొత్తం చెల్లించాలనే విషయాన్ని అధికారుల బృందం ప్రధానంగా పరిశీలిస్తున్నదని, ఈ పథకం త్వరలోనే అమలుకు రాగలదని ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

(ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి ఈవారం రాజ్యసభలో ఈ పథకాన్ని గురించి వెల్లడిస్తూ పెన్షన్ నిధిలో కొంతభాగం ప్రావిడెంటుఫండు నుంచి తీసుకొనబడుతుందని, ప్రభుత్వం కూడా పెన్షన్ నిధికి తన వంతుకు కొంత సొమ్ము చెల్లిస్తుందని ప్రకటించిన విషయం పాఠకులకు విదితమే.)

సాంఘిక సంక్షేమ పథకాల నిర్వహణకు తన మంత్రిత్వశాఖలో ఒక ప్రత్యేక విభాగం నెలకొల్పబడుతుందని శ్రీ సంజీవయ్య ప్రకటించారు.

జీవనోపాధిమార్గాలు లేక దుస్థితిలో ఉన్న స్త్రీలు, పిల్లలకు సహాయ సదుపాయాలు కల్పించడానికి-ఉద్దేశించిన పథకం రాష్ట్రప్రభుత్వాల పరిశీలనకు పంపబడిందని శ్రీ సంజీవయ్య తెలియజేశారు.

కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ గత ఏడాది చివరి భాగంలో రూపొందించిన ఈ పథకం క్రింద ప్రత్యేక సహాయనిధి ఒకటి ఏర్పాటు చేయబడుతుంది. ఇందులో 25 శాతం సొమ్ము పంచాయతీలు, పురపాలక సంఘాలు తదితర స్థానిక సంస్థల నుంచి విరాళాల రూపంలో వసూలు చేయబడుతుంది. మిగతా సొమ్మును స్థానిక ప్రజలు భరిస్తూ చేయాలి. ఈపథకం నిర్వహణకు అయ్యే ఖర్చులు రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తాయి.

ఇంజనీరింగు పరిశ్రమలలో పనిచేసే సిబ్బంది వేతనాల సంఘాన్ని ఏర్పాటు చేసే విషయంపై త్వరలోనే ప్రభుత్వం నిర్ణయం గైకొనగలదని శ్రీ సంజీవయ్య ప్రకటించారు. దీనికి సంబంధించిన పరిశీలక బృందం ప్రస్తుతం దేశంలో వివిధ ప్రాంతాలలో పర్యటిస్తున్నదని, ఈ నెలాఖరు నాటికి వారు తమ నివేదికను సమర్పించవచ్చునని, ప్రభుత్వం దీన్ని పరిశీలించిన తర్వాత వెంటనే ఒక నిర్ణయం గైకొనగలదని ఆయన అన్నారు.

నెహ్రూ ప్రకటన స్పష్టమైన బెదిరింపట

సమితికిపాకిస్తాన్ ఫిర్యాదు

ఐక్యరాజ్యసమితి, మార్చి 20:— భారతదేశ రక్షణకు అవసరమైతే కాశ్మీర్ యుద్ధవిరమణ రేఖను భారతసేనలు అతిక్రమించగలవని ప్రధాని శ్రీ నెహ్రూ చేసిన ప్రకటనను 'కాశ్మీర్‌పై ఇండియా దురాక్రమణను కొనసాగించే స్పష్టమైన బెదిరింపు'గా తాను భావిస్తున్నట్లు పాకిస్తాన్ నిన్న భద్రతాసంఘానికి ఒక లేఖలో నివేదించింది.

పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ జుల్ఫికర్ అలీ భుట్టో తమ లేఖలో "ఈ బెదిరింపును సరిగ్గా, శక్తివంతంగా ఎదుర్కొనడానికి అవసరమయ్యే ఎట్టి చర్యలనైనా తీసుకోవడం సత్వరవిధిగా మేము భావిస్తున్నామని భద్రతా సంఘానికి తెలియజేయదలచాం" అన్నారు.

శ్రీ నెహ్రూ పార్లమెంటులో చేసిన ప్రకటనలో 'అవసరమైతేతప్ప భారతదేశం యుద్ధవిరమణరేఖను అతిక్రమింప' దనడానికి ఎక్కువ ప్రాముఖ్యత లేదని శ్రీ భుట్టో అన్నారు.

ఎందుకంటే కాశ్మీర్‌ను తన భూభాగంగా ఇండియా పరిగణిస్తున్నది. అవసరమైతే అనే పదాన్ని యుద్ధవిరమణరేఖ అతిక్రమణకు కేవలం ఒక వంకగా తీసుకున్నది. కనుక యుద్ధవిరమణ రేఖను ఉల్లంఘించడమే దాని ఉద్దేశం గనుక 'అవసరమైతే' అనే దానికి ప్రాధాన్యత ఇవ్వనవసరం లేదు" అని శ్రీ భుట్టో ఆరోపించారు.

నైరోబీ, మార్చి 20:— ఉగాండానుంచి దక్షిణాఫ్రికాకు ఎగుమతులను నిషేధిస్తూ ఉగాండా ప్రెసిడెంటు సర్ ఎడ్వర్డ్ ముటేసా ఒక ప్రకటన జారీచేశారు.

1966 నాటికి విద్యుచ్ఛక్తి రేట్లు తగ్గే సూచన

శాసనసభలో శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి ప్రకటన

హైదరాబాద్, మార్చి 20:—

తృతీయ ప్రణాళిక ముగిసేనాటికి విద్యుచ్ఛక్తి రేట్లు తగ్గవచ్చుననీ అప్పటికి రాష్ట్రంలో 500 కిలోవాట్ల విద్యుచ్ఛక్తిఉత్పత్తికాగలదని భావించబడుతున్నదనీ, రాష్ట్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖమంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి నిన్న శాసనసభలో అన్నారు.

విద్యుచ్ఛక్తిబోర్డు ఆర్థిక నివేదికపై జరిగిన చర్చకు సమాధానం చెప్తూ శ్రీ సుబ్బారెడ్డి పై విషయాన్ని ప్రకటించారు. విద్యుచ్ఛక్తిబోర్డుకు ఆర్థికసలహాదారు వుండవలసిన అవసరం గురించి మాట్లాడుతూ, అలాంటి అధికారం అవసరం లేదని తాను వ్యక్తిగతంగా అభిప్రాయపడుతున్నానని ఆయన అన్నారు. బ్రిటిష్ పరిపాలనద్వారా మనకు ఇలాంటి సంప్రదాయాలు వచ్చాయనీ, పరిపాలనాపద్ధతి [illegible] అవి కొనసాగుతూ వుంటాయని ఆయన చెప్పారు.

నిజాంనవాబు భవనాలకు ఉచితంగా విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికై జారీఅయిన ఫర్మానా యొక్క వాస్తవికతనుపరిశీలిస్తున్నామనీ ప్రభుత్వంబిల్లులవసూలువిషయంలో ఎట్టివిక్కటతను చూపదని ఆయన అన్నారు.

పరిసర రాష్ట్రాలలోకన్న మనరాష్ట్రంలో కొద్ది ఎక్కువగా విద్యుచ్ఛక్తిరేట్లు వున్నమాట వాస్తవమేననీ, విద్యుచ్ఛక్తికొరత మూలంగా రేట్లు పెంచడం బోర్డుకు తప్పనిసరి అయిందనీ మంత్రి అన్నారు. శ్రీ ఎల్. వెంకటకృష్ణయ్యర్ ఆధ్యక్షులుగా జిల్లాలో విద్యుచ్ఛక్తి కనెక్షన్ల కోసం వచ్చిన దరఖాస్తులు పరిశీలించడానికి ఒక కమిటీ ఏర్పాటైనదనీ, మార్చి 1 నుంచి ఆ కమిటీ సిఫారసులు అమలులోకి వచ్చాయని మంత్రి తెలియజేశారు.

సిబ్బందికి రక్షణలేదు

శ్రీ స్వర్ణ వేమయ్య(కమ్యూ)మాట్లాడుతూ బోర్డుసర్వీసులో వున్న సిబ్బందికి రక్షణలేదని అన్నారు. సమితిలో జాప్యానికి బోర్డు ఆర్థిక సలహాదారుడే బాధ్యత అనీ, సర్వీసు కనెక్షన్ల విషయమై సరైన సమాచారం రావడంలేదనీ శ్రీ వేమయ్య అన్నారు. విజయవాడలోని బోర్డు కార్యాలయం అధ్వాన్న పరిస్థితులలో వున్నదన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఇండి) మామూలు ప్రజలు బిల్లులు చెల్లించకపోతే విద్యుచ్ఛక్తిని నిలిపివేస్తారనీ, నైజాం నవాబుతో పెద్ద పెద్ద మొత్తాలు బకాయిపడినా చర్య తీసుకోవడంలేదనీ విమర్శించారు.

నదీజలాల వివాదంపై మూడు నెలల్లో తీర్పు

మహారాష్ట్ర పార్లమెంటు సభ్యులకు కేంద్ర మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు హామీ

న్యూఢిల్లీ, మార్చి 20:—

కృష్ణా, గోదావరి నదీజలాల వివాదం ఇంకొక మూడు నెలలలో పరిష్కారం కానున్నది.

ఈ వ్యవధిలోపలగాని, 1964 చివరకుగాని ఈ వివాదం విషయంలో తాను తుదితీర్పు ఇవ్వగలనని మహారాష్ట్ర పార్లమెంటు సభ్యులకు కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తిశాఖామంత్రి డాక్టర్ కె. యల్. రావు హామీ ఇచ్చారు.

దీనితో కృష్ణా, గోదావరి నదీజలాల కేటాయింపు విషయంపై మహారాష్ట్ర, మైసూరు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య ఎంతోకాలంగా చెలరేగుతూవచ్చిన వివాదాలు సమసిపోగలవు. ఇది పరిష్కారం కావడంతో మూడు రాష్ట్రాలలో గల పెక్కు నీటిపారుదల, విద్యుచ్ఛక్తి పథకాలు కూడా సాగిపోగలవు.

మహారాష్ట్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖలమంత్రి శ్రీ యస్. బి. చవన్ ఇటీవల ఇక్కడికి వచ్చినపుడు మహారాష్ట్ర పార్లమెంటు సభ్యులతోను, డాక్టర్ కె. యల్. రావుతోను తన రాష్ట్రంలో నీటిపారుదల, విద్యుచ్ఛక్తి పథకాల అభివృద్ధికి సంబంధించిన వివిధ విషయాలను చర్చించారు.

రాష్ట్రప్రభుత్వం పథకాలను త్వరగా ఆమోదించవలసిందని ఆయన కేంద్రాన్ని కోరారట. భీమ, ఘోడ్, ఇంకా ఇతర ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదంకోసం మహారాష్ట్ర ఎదురుచూస్తున్నది.

కృష్ణానది జలాల [illegible]లోవున్న ప్రాజెక్టులపై 10 నివేదికలను మహారాష్ట్ర రెండునెలలలో సమర్పించనున్నది. ఈ ప్రాజెక్టులన్నిటికి 15 వేల 4 వందల [illegible] గుల వీరుకావల. (వా పెస్)

మంత్రివర్గ నిర్ణయం

(1వ పేజీ తరువాయి)

నివేదికలోని ప్రధానమైన సిఫార్సులు ఇవి: అధ్యాపకులకు యూనివర్శిటీ(గ్రాంట్స్) కమిషన్ స్కేళ్ళు, శాస్త్రీయ పరికరాల నిమిత్తం హెచ్చు గ్రాంట్లు.

అధ్యాపక సిబ్బందికి, ఇతర సిబ్బందికి ప్రభుత్వం నూటికి నూరుపాళ్ళ సబ్సిడీ ఇస్తుంది. ఈ యేడాది క్రొత్తగా ప్రారంభించిన ఆరు మైనర్ కళాశాలలకు ప్రస్తుతసంవత్సరంలో విద్యార్థికి 15 రూపాయల చొప్పున, వచ్చే యేడాది నుంచి విద్యార్థికి 5 రూపాయలచొప్పున గ్రాంటు ఇవ్వబడుతుంది. ఈ గ్రాంట్ల క్రింద ప్రస్తుత సంవత్సరంలో 8.3లక్షల రూపాయలు, వచ్చే సంవత్సరంలో 9.6లక్షల రూపాయలుఇవ్వబడతాయి.

గిరిజన బ్లాకులలోని పంచాయతీ సమితులకు గిరిజనులు మాత్రమే అధ్యక్షులుగా నిర్ణయించబడతారు.

ఈ సందర్భంలో ప్రభుత్వం అవసరమైన ఉత్తర్వులు జారీ చేస్తుంది.

నిడుబ్రోలు, మార్చి 20:— అదనపుభూమి శిస్తుకు నిరసనగా కమ్యూనిస్టుల జట్టు ఒకటి శ్రీ కొల్ల వెంకయ్య (యం. పి.) శ్రీ బోడు [illegible] (తాలూకా వ్యవసాయ కార్మికసంఘం) నాయకత్వాన పొన్నూరు డిప్యూటీ తహశీల్దారు ఆఫీసువద్ద సత్యాగ్రహం చేశారు. ఆ పిమ్మట గాంధీమైదానంలో సభ జరిగింది. (మ. వి.)

ఉద్యోగుల సమస్యల విచారణకు అధికారి

రాష్ట్ర సంక్షేమాధికారిని నియమించినట్లు శాసనసభలో ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, మార్చి 20:—

రాష్ట్రంలో ప్రభుత్వోద్యోగుల కష్టనష్టాలను గురించి విచారించడానికి రాష్ట్ర సంక్షేమాధికారిని నియమించినట్లు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు రాష్ట్రశాసనసభలో తెలిపారు.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు (సి. డి. యల్. యఫ్.) అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ, రాష్ట్రంలోని నాన్—గెజిటెడ్ ఉద్యోగుల సమస్యలను గురించి రాష్ట్ర సంక్షేమాధికారి శ్రీ యం. లోకనాథం విచారించగలరన్నారు. వివిధ శాఖల ప్రతినిధులు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్స్‌లో వివరించిన కేసులను ఈ అధికారి వెంటనే చేపట్టగలరని కూడా ఆయన చెప్పారు.

1963 లో రాష్ట్ర సంక్షేమాధికారి వద్దకు 84 కేసులు రాగా 38 కేసులు పరిష్కరింపబడినవని, 1964 లో వచ్చిన పది కేసులు పరిశీలనలో వున్నాయని, పని అంతా అనధికారికంగా జరుగుతుందని ముఖ్యమంత్రి వివరించారు.

ఆ సభ్యుడే అడిగిన దానికి ముఖ్యమంత్రి సమాధానమిస్తూ, పరిపాలనా నిర్వహణను పర్యవేక్షించడానికి, ప్రజల బాధలను వెంటనే నివారించడానికి 'అంబడ్స్‌మెన్' వంటి సంస్థను నెలకొల్పే విషయం ఇంకా భారత ప్రభుత్వ పరిశీలనలో వున్నదని, అధికారుల స్థాయిలో అవినీతిని ఎదుర్కొనడానికి పరిశీలక సంఘాన్ని భారత ప్రభుత్వం నెలకొల్పిందని తెలిపారు.

ఈ విషయాలను గురించి విచారించడానికి రాష్ట్ర ప్రభుత్వం అధికారులతోను, అనధికారులతోను ఒక సంఘాన్ని నెలకొల్పగలదని ముఖ్యమంత్రి చెప్పారు.

ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రవేశించే తెలంగాణా వారికి నిర్ణీత వయోపరిమితిని 5 సంవత్సరాలవరకూ సడలించే విధానాన్ని 1963 ఏప్రిల్ 1 వ తేదీ నుంచి ఆపివేసిందని, ఈ వయో పరిమితి సౌకర్యాన్ని మళ్ళీ కల్పించవలసిందిగా ప్రాంతీయ సంఘం ప్రభుత్వాన్ని కోరిందని, ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో వున్నదని శ్రీ యస్. ప్రసాదరావు (సి. డి. యల్. యఫ్.)కు ముఖ్యమంత్రి చెప్పారు.

1963 డిసెంబరులో సచివాలయ,సచివాలయేతర ఉద్యోగులకు సెకండ్ లాంగ్వేజ్ పరీక్షను నిర్వహించారని, ప్రశ్నాపత్రం చాలా కష్టంగా వున్నదని ప్రతినిధివర్గం చేసిన విజ్ఞప్తిని సివిల్ సర్వీసుల జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ చర్చించారని, ఈ విషయాన్ని గురించి పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు వ్రాశామని శ్రీ యస్. వెంకటస్వామి (సి. డి. యల్. యఫ్.) కి ముఖ్యమంత్రి తెలిపారు.

కరువుభత్యాన్ని అధికం చేయాలన్న పింఛనుదార్ల విజ్ఞప్తిని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రీ పూళ్ళ సుబ్బయ్యకు చెప్పారు.

శ్రీ సర్వేశ్వరరావుకుముఖ్యమంత్రి సమాధానమిస్తూ అంగవైకల్యం కలిగిన వారికి ఆర్థిక సహాయం చేసేందుకు ఎట్టి ప్రత్యేక పథకం ప్రభుత్వ పరిశీలనలో లేదని, 65 సంవత్సరాల పైబడ్డ వికలాంగులు, వితంతువులు కూడా వృద్ధాప్యపు పింఛనులకు అర్హులని అయితే వికలాంగులైన వారి విషయంలో 65 సంవత్సరాల వయఃపరిమితి 60 సంవత్సరాలకు తగ్గించబడిందని, అటివారికి కృత్రిమ అవయవాలను ఇవ్వడం జరుగుతుందని వివరించారు.

ఆంధ్రప్రదేశ్‌లో స్వాతంత్ర్య సంగ్రామ చరిత్ర

శ్రీ కుడిపూడి సూర్యనారాయణ ప్రశ్నకు విద్యాశాఖ మంత్రి శ్రీ పి. వి. జి. రాజు సమాధానమిస్తూ ఆంధ్ర ప్రాంతానికి సంబంధించిన "ఆంధ్రప్రదేశ్‌లో స్వాతంత్ర్యసంగ్రామచరిత్ర" మొదటి మూడు సంపుటాలు ప్రొఫెసర్ మామిడిపూడి వెంకట రంగయ్య సంపాదకత్వాన తయారవుతున్నాయని, తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన నాలుగవ సంపుటం ఈ నెలాఖరుకు పూర్తికాగలదని, అయితే వాటి ప్రచురణకు కనీసం ఒక సంవత్సరం పడుతుందని తెలిపారు.

పెక్కు అనుబంధ ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ ఈ సంపుటాల కవసరమైన విషయమంతా జైలురికార్డులు, జిల్లా కాంగ్రెసు కమిటీలు, రాష్ట్ర కాంగ్రెసు కమిటీ మినిట్ పుస్తకాలనుంచి సేకరించబడిందని అన్నారు.

శ్రీ వావిలాల: అయితే అది కాంగ్రెసు స్వాతంత్ర్యోద్యమ చరిత్రేనా?

శ్రీ పి. వి. జి. రాజు: ఈ సభలో సభ్యులంతా 1947 కు ముందు కాంగ్రెసులో వున్నారని భావిస్తున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం: ఈవిషయంలో మమ్మల్నెవరూ సంప్రదించలేదు. ఆ సంపుటాలు ప్రామాణికంగా వుండవచ్చుగాని, సమగ్రంగా వుండవు.

శ్రీ పి. వి. జి. రాజు: స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని సజీవులైన పెద్దలలో శ్రీ తెన్నేటి ఒకరు. నేను ప్రొఫెసర్ వెంకటరంగయ్యగారికి విషయం చెబుతాను. ఎందుకంటే ఇప్పటికే సేకరించిన సమాచారాన్ని సరిదిద్దుకోవచ్చు.

తరువాత పలువురు సభ్యులు ప్రశ్నలు వేయగా ముఖ్యమంత్రి కలుగజేసుకుని ఈ సందర్భంగా అవసరమైన ప్రామాణికసమాచారమంతా కాంగ్రెసు కమిటీలవద్ద వున్నదని అన్నారు. స్పీకరు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ఈ సంపుటాల బాధ్యత వహిస్తున్నవారు అన్నివర్గాల నుంచి సమాచారాన్ని సేకరించగలరనే నమ్మకం తన కున్నదన్నారు.

మెడికల్ విశ్వవిద్యాలయం

మెడికల్ విశ్వవిద్యాలయం స్థాపనోద్దేశం ప్రభుత్వానికున్నదని అయితే దానికెట్టి రూపం ఇవ్వబడలేదని ఆరోగ్యశాఖామాత్యులు శ్రీ యస్. ఆర్. వై. శివరామప్రసాద్ శ్రీ సర్వేశ్వరరావుకు చెప్పారు.

శ్రీ సర్వేశ్వరరావు అడిగిన ప్రశ్నకు పరిశ్రమలమంత్రి డాక్టర్ యం. యన్. లక్ష్మీనరసయ్య సమాధానమిస్తూ విజయవాడలోని ఆంధ్రచేనేత పనివారి సహకార సంఘం, హైదరాబాద్ చేనేత కేంద్ర సహకార సంఘాల విలీనానికి సంబంధించిన అన్నిసమస్యల విషయంలో అంగీకారయోగ్యమైన నిర్ణయాలకు సంబంధించిన ప్రాథమిక తుది నిర్ణయాలు చేయడానికి చురుకుగా చర్యలు సాగుతున్నాయని అన్నారు.

సహజ వాయువుల సంఘం తూర్పుగోదావరి పశ్చిమగోదావరి, కృష్ణాజిల్లాలలో పెట్రోలియం కోసం సర్వేజరిపిందని, అయితే ఫలితాలు ప్రోత్సాహపూర్వకంగా లేవని ఆయన ఆదే సభ్యునకు తెలిపారు.

విజయవాడ పురపాలకసంఘం

అజిత్‌సింగ్‌నగర్‌ను విజయవాడ మునిసిపాలిటీలో గత డిసెంబరు 26 వ తేదీన కలిపినట్లు మునిసిపల్ వ్యవహారాలమంత్రి శ్రీ అలపాటి వెంకట్రామయ్య శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావుకు చెప్పారు.

రాష్ట్రంలో ఏడు జిల్లాలలోని 17 మేజర్ పంచాయతీలు ఈ సంవత్సరం మునిసిపాలిటీలుగా మార్చబడగలవని ఆయన శ్రీ పోతుల గున్నయ్యకు తెలిపారు.

శ్రీ వావిలాల ప్రశ్నకు శ్రీ వెంకట్రామయ్య సమాధానమిస్తూ అర్హతగల కార్మికులు ఇళ్ళ కేటాయింపులు కోరినందున రాష్ట్రంలోని పారిశ్రామిక గృహాలలో 785 ఇళ్ళను అనర్హులైనవారికి కేటాయించామని, ఇంకా 626 ఇళ్ళు ఖాళీగా వున్నాయని తెలిపారు.

ప్రైవేట్ కంపెనీలచే నీటిసరఫరా పథకాలు

శ్రీ పి. వి. రమణ (సి. డి. యల్. యఫ్) ప్రశ్నకు శ్రీ అలపాటి సమాధానమిస్తూ మునిసిపాలిటీలలో నీటిసరఫరా పథకాలను ప్రైవేటు కంపెనీలకు అప్పగించి, పథకాలను ప్రైవేటు కంపెనీలు నిర్వహించే విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టనున్నదని, ఆంధ్రప్రదేశ్‌లో ప్రైవేట్ వాటర్‌వర్క్స్ పథకాన్ని చేపట్టడానికి అలహాబాద్ కంట్రాక్టర్లు సంసిద్ధంగా వున్నారని దీనిని ప్రయోగాత్మకంగా ఏదో ఒక మునిసిపాలిటీలో ప్రవేశపెట్టనున్నామని, సంస్థలు వివరించిన నిబంధనలు మొదలైనవాటిని ప్రజారోగ్యశాఖ చీఫ్ఇంజనీరు పరిశీలిస్తున్నారని ఆయనవద్దనుంచి నివేదిక రావాలని అన్నారు.

తిరుపతిలో ప్రమాదాలు

తిరుపతి — తిరుమల ఘాట్‌రోడ్డుపై 1962—63 లో ఆరు బస్సుప్రమాదాలు జరిగినవని, 1963—64 లో మరొక ఆరు ప్రమాదాలు వాటిల్లాయని, ముగ్గురు మరణించారని, 1961—62 వివరాలు లభ్యంకాలేదని దేవాలయాలమంత్రి శ్రీమతి టి. యన్. సదాలక్ష్మి శ్రీ మారంరెడ్డికి తెలిపారు.

శ్రీ వావిలాల: 1961—62 సంవత్సరంలో సమాచారం ప్రభుత్వానికి చేరకపోవడంలో ఆర్థం ఏమిటి ?

స్పీకరు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి మంత్రితో "మీ సమాధానం నాకు తృప్తికరంగా లేదు. 1961—62లో సమాచారాన్ని మీరెలాగ్రహించలేకపోయారు ? మీరు టెలిఫోన్‌చేస్తైనా ఆ విషయం తెలుసుకోవలసింది" అన్నారు.

ఆతర్వాత అనుబంధ ప్రశ్నలకు కూడా అమె సమాధానం ఇవ్వలేకపోయేసరికి స్పీకరు ఇలా అన్నారు:—"ఏ ప్రశ్నకూ మీవద్ద సమాచారం వుండదు. మనుషులు మరణించా రన్నపుడు నష్టపరిహారాన్ని గురించి సభ్యులడుగవచ్చని మీ రూహించుకోవాలి."

రంగూన్‌లో ప్రయివేట్ వ్యాపారం జాతీయం

రంగూన్, మార్చి 19:—బర్మీస్ విప్లవ ప్రభుత్వం నేడు రంగూన్‌నగరంలోని ప్రయివేటు యాజమాన్యంలోగల టోకు వ్యాపారసంస్థలను, గిడ్డంగులను, దుకాణాలను జాతీయం చేసినట్లు రేడియోలో ప్రకటించబడింది.

దేశంలోని పెట్టుబడిదారులు, విదేశ పెట్టుబడిదారులు వారి తాబేదారులు ప్రభుత్వయాజమాన్యంలోని దుకాణాలనుంచి సరకుకొని, నిల్వచేసి, బ్లాక్ మార్కెట్‌లో అమ్మడానికి కుట్ర చేస్తున్నందున జాతీయంచెయ్యడంతప్ప ప్రభుత్వానికి మరొకమార్గం లేకపోయిందని అధికారపూర్వకంగా రేడియోలో ప్రకటించబడింది.

కార్నికోబార్‌లో ఉపరాష్ట్రపతికి 5 వేలమంది ప్రజల ఘనస్వాగతం

కార్నికోబార్,మార్చి20:—భారతఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్ హుస్సేన్ నిన్న ఉదయం ఇక్కడొక పడవల పోటీని సందర్శించరాగా 5వేల మంది నికోబార్ ప్రజలు కొబ్బరి తోటలలో తమ పనులను వదలివచ్చి నేత్రోత్సవంగా అఖండ స్వాగతమిచ్చారు.

కొండజాతి తెగలవారు పాల్గొన్న పడవల పందెంలో గెలుపొందినవారికి ఉపరాష్ట్రపతిపేరట ఆయన ఒక ట్రోఫీని బహూకరించారు.

ఆయన తమ రెండవరోజు పర్యటనలో హయ్యర్ సెకండరీ పాఠశాలను, వినిమయదారుల సహకార విక్రయశాలను సందర్శించారు. ఆయన ఇక్కడ ఒక గ్రామాన్నికూడా సందర్శించారు.

న్యూయార్కు ప్రతి

న్యూయార్కు, మార్చి 20:—

నిన్నటి క్లోజింగ్	33.52
నేటి ఓపెనింగ్	33.45

విజయవాడలో హర్తాళ్

అదనపుభూమిశిస్తు వ్యతిరేక సత్యాగ్రహానికి సానుభూతిగా

విజయవాడ, మార్చి 20:— అదనపు భూమిశిస్తుచట్టం రద్దుచేయాలనీ, బంజరు పంపిణీ చేయాలనీ, నిత్యావసరవస్తువుల ధరల పెరుగుదలను అరికట్టాలనీ కోరుతూ అఖిలపక్ష కార్యాచరణసంఘం 47 రోజుల క్రిందట ప్రారంభించిన సత్యాగ్రహానికి సానుభూతిగా నేడు విజయవాడలో హర్తాళ్ జరిగింది.

మార్చి 5 వ తేదీనుంచి సత్యాగ్రహం జరుపుతున్న జాతీయ సత్యాగ్రహసమితి కూడా నేడు పూర్తిగా హర్తాళ్ చేయమని పిలుపునిచ్చింది.

కాఫీహోటళ్ళు, ఫ్యాక్టరీలు, పచారీ దుకాణాలు, మార్కెట్లు అన్నీ మూసివేశారు.

రిక్షాలు కూడా తిరగటం మానివేసినందున పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులూ, కొత్తగా సామానులతో వచ్చిన ప్రయాణీకులూ, ఆస్పత్రికి వెళ్ళే రోగులూ విపరీతంగా బాధపడ్డారు.

సిటీబస్సులు మాత్రం తిరుగుతున్నాయి.

భీమవరంలో

భీమవరం, మార్చి 20 :— అఖిలపక్ష కార్యాచరణ కమిటీ ఆదేశానుసారం ఇక్కడ తాలూకా ఆఫీసు బయట అధిక పన్నుల రద్దుకు, బంజరు భూముల పంపకానికి శ్రీయుతులు భూపతిరాజు విజయకుమార్ (సుబ్బరాజుగారి కుమారుడు), ఏలబండి పోలిసెట్టి, బోడపాటి వాయుడు, పళ్ళంరాజు బుచ్చిరామయ్య నిరాహార దీక్ష ప్రారంభించారు. వీరి ఉద్యమాన్ని బలపరుచుటకుగాను స్థానిక వాణిజ్య మండలి, కిరాణా వర్తక సంఘాలు అధ్వర్యాన పట్టణంలోని దుకాణాలన్నీ మూసివేయబడ్డాయి. వీరి ఉద్యమాన్ని బలపరుస్తూ, వారి సంఘాల తరఫున తీర్మానాలు చేశారు.

శ్రీకాకుళంలో హర్తాళ్ సన్నాహ వైఫల్యం

శ్రీకాకుళం, మార్చి 20:— అదనపు భూమి శిస్తుకు నిరసనగా యిక్కడ కమ్యూనిస్టులు ప్రారంభింపదలచిన హర్తాళ్ యివాళ పూర్తిగా విఫలమయింది.

దుకాణాలన్నీ కట్టివేయవలసిందని యిక్కడి వర్తకులను కొందరు కమ్యూనిస్టులు ఒత్తిడి చేయటం ప్రారంభించారు.

జిల్లాకాంగ్రెసు ఉపాధ్యక్షుడు శ్రీ ఇప్పిలి జోగారావు హుటాహుటిని మరికొందరితోకూడ బజారుకుపోయి, దుకాణాలను మూయవద్దని కమ్యూనిస్టులకు భయపడనవసరం లేదని నచ్చజెప్పి, పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరుకు వర్తమానం పంపగా, ఆయన వెంటనే ప్రత్యేక సాయుధ దళాలతో వచ్చారు. మూసిన దుకాణాలను వర్తకులు తెరిచారు.

ఆంధ్ర వర్తకసంఘం, హర్తాళ్‌లో పాల్గొనవలదని వర్తకులకాదేశించిందని కూడ తెలియవచ్చింది. (మ. వి.)

తాడేపల్లిగూడెంలో

తాడేపల్లిగూడెం, మార్చి 20:— అదనపు భూమిశిస్తుకు నిరసనగా నిరశనవ్రతం సాగిస్తున్న శ్రీయుతులు ప్రత్తి శేషయ్య, కపర్దే, పి. గాంధీరాజు, డి. విరాటరాజు, సిహెచ్. జానకి, పి. భీమరాజు, పి. సత్తిరాజులను బలపరుస్తూ పట్టణంలో నేడుపూర్తిహర్తాళ్ జరిగింది.

తణుకులో

తణుకు, మార్చి 20:— అదనపు భూమిశిస్తుకు నిరసనగా యిక్కడ పూర్తిహర్తాళ్ జరిగింది. దుకాణాలన్నీ మూయబడినాయి. రిక్షాలు నడవలేదు. అయిదుగురు మండల కాంగ్రెసు సభ్యులుమాత్రం తమ షాపులను తెరిచారు.

భూముల స్వాధీనచట్టం

[1వ పేజీ తరువాయి]

కనుగొనడం జరిగితే అస్పృశ్యతా నివారణ చట్టం క్రింద ప్రభుత్వం తగు చర్యలు గైకొనగలదని మంత్రి అన్నారు.

ఒక నెల రోజులలోపల సాంఘికసంక్షేమ బోర్డు ఏర్పాటుచేయబడుతుందని, కాబట్టి జిల్లా స్థాయిలో సంక్షేమసంఘాలను ఏర్పాటు చేయవలసిన అగత్యం లేదని మంత్రి తెలియజేశారు.

వర్ణాంతర వివాహాలు

హరిజనబాలికను వివాహం చేసుకున్న బ్రాహ్మణ యువకునికి హరిజనులకు లభించే సదుపాయాలన్నీ అందజేయడానికి గల అవకాశాలను ప్రభుత్వం పరిశీలిస్తుంది.

గిరిజన అభివృద్ధికార్పొరేషన్‌కు పాలు పరిసబ్సిడీక్రింద 20 లక్షల రూపాయలు ఇవ్వబడుతున్నాయన్న ఆరోపణను ఖండిస్తూ, కార్పొరేషన్ '20 షాహుకార్లు' చేసేపని చేస్తున్నదని, మంత్రి అన్నారు. మధ్యదళారీలను తొలగించడానికిగాను కార్పొరేషన్ గుత్త ప్రాతిపదికపై కొనుగోళ్ళుచేస్తున్నదని, వ్యాపారస్తులకు అవకాశమిచ్చినట్టయితేగిరిజనులను దోపిడీ చేయడానికి అవకాశం ఇచ్చినట్లే అవుతుందని ఆయన వివరించారు.

కార్పొరేషన్ తనవంతుకు 27 శాతంలాభం తీసుకుంటుం దనడం పొరపాటు. వస్తువును బట్టి లాభాలపరిమితిలో వ్యత్యాసం ఉంటుంది. అయితే ఏ వస్తువుపైకూడా ఇంత హెచ్చుశాతం లాభం తీసుకోవడంలేదని మంత్రి వివరించారు. గిరిజనులు తాము పండించిన సరుకులు దూర ప్రాంతాలకు తీసుకువెళ్ళవలసిన ఇబ్బందిలేకుండా కార్పొరేషన్ వివిధగ్రామాలకు వెళ్ళి ఈ సరుకును కొనుగోలు చేస్తుంది.

నాల్గవప్రణాళికనాటికి రాష్ట్రంలో అధమం వెయ్యి ఎకరాలలో కాఫీపంట పండగలదని ఆశిస్తున్నానని మంత్రి అన్నారు.

కోతతీర్మానాలన్నీ మూజువాణీ వోటింగులో వీగిపోయాయి. శ్రీ జి. బాపనయ్య(సి. డి. ఎల్. ఎఫ్.) ప్రతిపాదించిన కోతతీర్మానంపై మాత్రం వోటింగు జరిగి, 21—19 వోట్లతో అది వీగిపోయింది.

దక్షిణాఫ్రికా నిష్క్రమణ

జెనీవా, మార్చి 20 :— ప్రపంచ ఆరోగ్య సంస్థ సమావేశం చర్చలలో దక్షిణాఫ్రికాకు వోటు హక్కును మినహాయించాలన్న ప్రతిపాదన ఆమోదించబడిన తర్వాత దక్షిణాఫ్రికా ప్రతినిధివర్గం నిన్న సభనుంచి నిష్క్రమించింది. దక్షిణాఫ్రికా వర్ణ వివక్షత ననుసరిస్తున్నందున సమావేశం ఈ తీర్మానం చేసింది.

సమితుల పునర్విభజన ప్రతిపాదనలకై కలెక్టర్లకుఆదేశం

పంచాయతీ ఎన్నికలను వాయిదావేయడం జరగదని మంత్రి శ్రీ చెన్నారెడ్డి ఉద్ఘాటన

హైదరాబాద్, మార్చి 19:—

మంత్రివర్గ నిర్ణయానుగుణంగా హైపవరుకమిటీవారిచే చేయబడిన సూచనలను మూలప్రాతిపదికగా తీసుకొని [illegible], పరస్పర అనుగమ్యతను దృష్టిలో ఉంచుకుని సమితుల పునర్విభజనకు సూచనలను పంపవలసిందిగా కలెక్టరులు ఆదేశింపబడినారని ప్రణాళికా పంచాయతీరాజ్ మంత్రి డాక్టరు ఎం. చెన్నారెడ్డి నేటిసాయంత్రం శాసనసభలో ప్రకటించారు.

మార్చి 13 వ తేదీన శాసనసభలో పంచాయతీ ఎన్నికలపై చేయబడిన ప్రకటనపై రెండు గంటలసేపు జరిగిన చర్చ అనంతరం శ్రీ చెన్నారెడ్డి పై ప్రకటన చేశారు.

జనవరి 18 వ తేదీన ఉన్నప్రకారం పంచాయతీ ఎన్నికలు జరపాలని నిర్ణయించడంలోగానీ, పంచాయతీలపునర్వ్యవస్థీకరణను వాయిదావేయాలని నిర్ణయించడంలోగానీ, ప్రభుత్వానికి ఎట్టి రాజకీయ కారణాలు గాని ఉద్దేశ్యాలుగానీ లేవని పంచాయతీరాజ్ మంత్రి శ్రీ చెన్నారెడ్డి స్పష్టీకరించారు.

శ్రీ చెన్నారెడ్డి తమ ప్రకటనలో యింకా ఇలా అన్నారు:

"పునర్వ్యవస్థీకరణ శాశ్వతంగా వాయిదా పడిందనడం అసత్యం. క్రొత్త పంచాయతీ రాజ్ సంస్థలు ఏర్పాటు కావడం పూర్తికాగానే పునర్వ్యవస్థీకరణకార్యక్రమాన్ని చేపట గలం.

ఒక ప్రకటన ద్వారా కొత్త గ్రామాలను పేర్కొనడానికి, పంచాయతులను స్థాపించడానికి యీ చట్టం క్రింద కమిషనరుకు అధికారం ఉంది.

కొత్త పంచాయతులను పునర్వ్యవస్థీకరించి అప్పుడు ఎన్నికలు జరుపడంలోని కష్టనష్టాలను మంత్రి వివరించారు.

తమకు ప్రత్యేకించి పంచాయతులు లేవని కొన్ని గ్రామాలు నిరుత్సాహపడినట్లయితే, పునర్వ్యవస్థీకరణవల్ల కొత్త కల్లోలాలు, కక్షలు బయలుదేరి ఉండేవి. ఎన్నికలు న్యాయంగాజరుగాలనే ఏకైక లక్ష్యం తోనే పునర్వ్యవస్థీకరణ కార్యక్రమం వాయిదా వేయబడిందని పంచాయతీ రాజ్ మంత్రి ఉద్ఘాటించారు.

ఎన్నికలు వర్షా కాలంలోపుగా పూర్తి కావాలని నిర్ణయాన్ని విశదీకరిస్తూ మంత్రి యిలా అన్నారు:

"పరిషత్తులయొక్క, సమితులయొక్క ఆయుఃపరిమితిని మూడేళ్ళనుంచి అయిదేళ్ళకు పొడిగించినప్పుడు ప్రజాభిప్రాయనాడినిదానవటువులుగా ఉండేందుకు పంచాయతీఎన్నికలకు మధ్యంతరంగా జరపాలని ప్రభుత్వం భావించింది. కనుక, పంచాయతీ ఎన్నికలవాయిదా అసాంతరాలకుకాక, ప్రభుత్వపథకభంజకంకూడ కాగలదు. కనుక ఎన్నికలను పంచాయతీ పునర్వ్యవస్థీకరణ జరిగేవరకు వాయిదా వేయడం అసంభవం."

బ్లాకుల సంఖ్యను తగ్గించడంవల్లచాలా సొమ్ము ఆదా కాగలదనీ, ఆలా ఆదాయైన సొమ్ముతో ఎన్నో కొత్తరోడ్లు నిర్మించవచ్చునని మంత్రి అన్నారు. బ్లాకుల తగ్గింపువల మిగిలిపోయే అదనపు సిబ్బందిని ఉపాధ్యాయ పదవులవంటి యితరఖాళీలను నింపడానికి ప్రభుత్వం నిశ్చయించిందనికూడ మంత్రి వెల్లడించారు.

పంచాయతీ ఎన్నిక జరిగినసనాడే సమితి అధ్యక్షుని ఎన్నిక కూడా జరగడం తనకు వ్యక్తిగతంగా అభిమతమనీ, అనుభవ దృష్ట్యా యీ విషయం పరిశీలన దశలో ఉండటంవల్ల దీనిని చట్టంలో ఉటంకించడానికి వీలులేకపోయిందనీ మంత్రి చెప్పారు. బ్లాకుల సంఖ్య తగ్గడంవల్ల సమాజాభివృద్ధి నిమిత్తం కేంద్రమిచ్చే సహాయంలో ఎటి తగ్గింపు వుండదని కూడ మంత్రి అన్నారు.

చర్చ వివరాలు

శ్రీ ఎం. సిద్దయ్య (పి. డి. ఎల్. ఎఫ్) ప్రసంగిస్తూ, ఒక గ్రామ పంచాయతీలో ఒకటికంటె ఎక్కువ గ్రామాలు చేరిఉన్న పక్షంలో 'సర్‌పంచ్' గా ఎన్నుకోబడిన వ్యక్తి సదరు గ్రామాలవారందరికీ పరిచితుడు కాకపోవచ్చునని, దీనివల్ల పన్నులు వసూలుచేయడం అతనికి కష్టమౌతుందని సూచించారు. కాబట్టి కొత్తచట్టాన్ని ఎన్నికలకు ముందుగానే అమలు పర్చాలని ఆయన కోరారు.

శ్రీ కె. అప్పారావు (కాంగ్రెసు) ప్రసంగిస్తూ, పంచాయతీ గ్రామాల విభజన లేక విలీనీకరణ నిమిత్తం ఒక స్థలానికి, మరొక స్థలానికి మధ్య గల దూరాన్ని లెక్కగట్టడంలో ప్రభుత్వం ఏదు-వంటి సూత్రాన్ని అనుసరించినదీ తెలియజేయాలని కోరారు.

పంచాయతీల గ్రూపింగు పద్ధతిని వ్యతిరేకిస్తూ, ఏర్పాటుచేసుకొనడానికి అవసరమైన జనాభా కలిగి ఆర్థికస్తోమతు తగినంతగాలేని, చిన్న చిన్న గ్రామాలకు ప్రభుత్వం సహాయం చేయాలని సభ్యుడు విజ్ఞప్తి చేశారు.

మంత్రి హఠాత్తుగా చేసిన ఈ ప్రకటన ప్రజలకు ఆశ్చర్యం కలిగించిందని శ్రీ రామచంద్రరావు దేశపాండే (స్వతంత్ర) అన్నారు.

పాత పంచాయతీలకు మొదట ఎన్నికలు జరపాలన్న నిర్ణయాన్ని శ్రీ సన్యాసినాయుడు (కాంగ్రెస్) సమర్థించారు. ప్రతి గ్రామంలోను ముఠాలు పెచ్చుపెరిగినవని, వాటిని పునర్విభజించడంవల్ల ఈ చీలికలు మరింత రెచ్చిపోయే ప్రమాదం ఉన్నది కనుకనే ప్రభుత్వం ఈ నిర్ణయం గైకొనినట్లు కనిపిస్తున్నదని ఆయన అన్నారు.

శ్రీ ఎం. వీరరాఘవరావు (ఎస్. డి.) ప్రసంగిస్తూ తరుచు మార్పులు తలపెట్టడంవల్ల ప్రభుత్వ ప్రతిష్ఠ దెబ్బతినగలదని విమర్శించారు.

పునర్విభజన తర్వాతనే ఎన్నికలు జరపాలని, అవసరమైతే ఎన్నికలువాయిదా వేయాలని శ్రీ కె. ఎల్. నరసింహారావు (పి. డి. ఎల్. ఎఫ్.) సూచించారు.

మంత్రి ప్రకటించిన నిర్ణయం ఆశ్చర్యం కలిగించిందని, పునర్విభజన కార్యక్రమం పూర్తి అయ్యేవరకు ఎన్నికలు వాయిదా వేయాలని శ్రీ సి. వాసుదేవరావు (కాంగ్రెస్) సూచించారు.

శ్రీ జె. మల్లారెడ్డి (యు. డి. ఎఫ్.) ప్రసంగిస్తూ, ప్రత్యక్ష ఎన్నికల ద్వారానే వికేంద్రీకరణ సాధించగలమనే విషయాన్ని మంత్రి [illegible]చిన తర్వాత హఠాత్తుగా ఇటువంటి మార్పు జరగడం దురదృష్టకరమైన విషయం అన్నారు.

శ్రీ ఎస్. వెంకటేశ్వర్లు (కాంగ్రెసు) మంత్రి నిర్ణయాన్ని సమర్థించారు. పంచాయతీల పునర్విభజనతో ప్రతి ఒక్క గ్రామానికి సంబంధించిన సమస్యలు, డిమాండ్లు ద్విగుణీకృతం కాగలవని ఉదాహరణకి రోడ్లనిర్మాణం విషయంలో కూడా ఒక గ్రామం ప్రత్యేకించి ఒక రోడ్డు కావాలని కోరితే మరొక గ్రామం మరొక రోడ్డుకోసం పట్టు పట్టే పరిస్థితి ఏర్పడుతుందని ఆయన అన్నారు.

శ్రీ ఎం. రామగోపాలరెడ్డి (ఎస్. డి.) ప్రసంగిస్తూ, కొత్త పద్ధతుల ప్రకారం పంచాయతీలను పునర్నిర్మించడానికి కృషిచేయగలమని కొత్త బిల్లును శాసనసభ ఆమోదించే సమయంలో మంత్రివాగ్దానంచేశారని, ఆ వాగ్దానాన్ని అమలులో పెట్టడం సముచితమని ఉద్ఘాటించారు. పంచాయతీల పునర్విభజనకార్యక్రమాన్ని వాయిదావేసి జనవరి 18 వ తేదీ నాటికి అమలులో ఉన్న పాత పంచాయతీలకు ఎన్నికలు జరిపించడానికి నిర్ణయించడం ఈ కార్యక్రమాన్ని తోసిరాజనడమే కాగలదని ఆయన అన్నారు.

పంచాయతీ సమితుల పునర్విభజన లేక పునర్వ్యవస్థీకరణ కష్టతరమైన పని కాదని, ప్రభుత్వం తలచుకుంటే సులభంగా దాన్ని నెరవేర్చగలదని ఆయన అన్నారు.

శ్రీ సి హెచ్. బాలిరెడ్డి (యు. డి. ఎఫ్.) ప్రసంగిస్తూ, గ్రామాలనుచిన్నచిన్నవిగాపునర్విభజించి, పంచాయతీలను ఏర్పాటు చేయడంవల్ల ముఠా తత్వం పెచ్చుపెరిగిపోయే ప్రమాదం తొలగగలదని అన్నారు. పంచాయతీల పునర్విభజన కార్యక్రమాన్ని వాయిదావేసే ప్రతిపాదనను ఆయన సమర్థించారు. సమితుల సంఖ్యను తగ్గించాలన్న ప్రతిపాదనను కూడా ఆయన బలపరిచారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఇండిపెండెంటు) ప్రసంగిస్తూ, సమితుల పునర్విభజన ప్రతిపాదనఫలితంగా సమితులకు భవనాల నిర్మాణం, సిబ్బంది, మొదలైన ఏర్పాట్లకు సంబంధించిన వ్యయాన్ని కొంత తగ్గించుకోవడానికి వీలు పడుతుందని అన్నారు. అయితే, సమితులలో రికరింగ్, నాన్ రికరింగ్ పద్దులపై వ్యయకర్తృత్వం వల్ల ప్రభుత్వ ఖజానాకు మిగిలేదేమీ ఉండదని ఆయన అన్నారు. సమితుల పునర్విభజనకు సంబంధించి ఉన్నతాధికారసంఘం సిఫార్సులను అమలు పర్చడంలో మంత్రుల జిల్లాలకు, ఇతర జిల్లాలకు వ్యత్యాసం ఉన్నట్లు కనిపిస్తున్నదని, పంచాయతీల పునర్విభజన కార్యక్రమాన్ని వాయిదావేయడం వల్ల ఇప్పుడు అధికారంలో ఉన్నవారి చేతుల్లో అధికారాన్ని కొనసాగింపచేయడానికే అది దారితీయగలదని ఆయన అన్నారు.

అంతట మంత్రి సమాధానంతో చర్చ ముగిసింది.

కొలంబో సమావేశానికి ప్రతినిధివర్గాలు రాక

కొలంబో, మార్చి 20:— ఈనెల 23 వ తేదీన ఇక్కడ ప్రారంభంకానున్న తటస్థరాజ్యాల సభ సన్నాహక సమావేశానికి బర్మా, మాలి, ఈక్వెడార్‌లుతప్ప ఆహ్వానింపబడిన మిగతా అన్ని రాజ్యాలు హాజరుకానున్నవి. ఈ సమావేశం రాయబారులస్థాయిలో జరుగుతుంది.

సమావేశానికి హాజరుకావడానికి ప్రతినిధివర్గాలు రానారంభించాయి. ప్రప్రథమంగా ఆఫ్ఘనిస్తాన్ ప్రతినిధివర్గం వచ్చింది. ఇంకా పెక్కుదేశాలు న్యూఢిల్లీలోని తమ రాయబారులతో ఈ సభకు ప్రాతినిధ్యం వహిస్తాయి.

సన్నాహక సమావేశం మార్చి 23 వ తేదీ సోమవారంనాడు సింహళ ప్రధాని శ్రీమతి భండారనాయకే ప్రారంభోపన్యాసంతో ఆరంభమవుతుంది. వారంరోజులపాటు జరిగే ఈ సమావేశం శిఖరాగ్రసభ ఎజెండాను రూపొందించడానికి విదేశాంగమంత్రుల సమావేశం అవసరమా లేదా అనే విషయాన్ని నిర్ణయిస్తుంది.

భారత ప్రతినిధివర్గానికి సింహళంలో ఇండియా హైకమిషనరు శ్రీ బి. కె. కపూర్ నాయకత్వంవహిస్తారు. కైరోలో రాయబారి శ్రీ మొహమ్మద్ అజీమ్ హుస్సేన్, విదేశాంగ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఇంద్రజిత్ బహదూర్‌సింగ్, శ్రీ కృష్ణన్ శ్రీనివాసన్, శ్రీ అక్బర్ ఖలీల్ భారతప్రతినిధివర్గ సభ్యులు.

సరిహద్దులలో రహదారుల నిర్మాణం

త్వరితగతిని జరగాలని విలియం సన్ సంగ్మా సూచన

షిల్లాంగ్, మార్చి 20:— అస్సాం, తూర్పుపాకిస్తాన్ సరిహద్దులలో ఏడుమైళ్ళ విస్తీర్ణం వరకూ మైదానాలు లేకుండా చేయాలని, తూర్పుపాకిస్తాన్ తన ప్రాంతంలో ఆలాచేస్తున్నదని అస్సాం శాసనసభలో కొండనాయకుల మహాసభ వర్గం నాయకుడు కెప్టెన్ విలియం సన్ సంగ్మా సూచించారు.

బడ్జెటుపై జరిగిన చర్చను ప్రారంభిస్తూ, సరిహద్దు ప్రాంతాలలో రహదారుల నిర్మాణం త్వరితంగా జరగాలనీ, రక్షణదళాలను పటిష్ఠం చేయాలనీ ఆయన సూచించారు.

అస్సాంలోని వివిధ రాజకీయ ప్రతినిధులతో శ్రీ నందా చర్చలు

షిల్లాంగ్, మార్చి 20:— కేంద్ర హోం మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా, నిన్నటి రోజంతా ఇక్కడ వివిధ రాజకీయ పక్షాల ప్రతినిధులను, అస్సాంలోని కొండజాతి నాయకులను కలుసుకుని వారితో చర్చలు జరిపారు.

సరిహద్దులో కొన్ని ప్రాంతాలలో రక్షణ నిమిత్తం అక్కడ పౌరులను ఖాళీ చేయించి అక్కడ సైనిక కాపలాను ఏర్పాటుచేయవలసిన అవసరం కలదని, అలాగే ఇప్పుడున్న రోడ్డు రవాణా సౌకర్యాలకు తోడుగా మరికొన్ని కొత్త రోడ్లు నిర్మించవలసి ఉన్నదని శ్రీ నందా, అస్సాం కాంగ్రెస్ అసెంబ్లీ పార్టీకి తెలియ జేసినట్లు భావించబడుతున్నది.

కాంగ్రెస్ అసెంబ్లీ పార్టీవారు సమర్పించిన ఒక మెమోరాండానికి సమాధానం ఇస్తూ శ్రీ నందా, కొందరు సూచించినట్లుగా ముస్లిం ప్రజలు గల ప్రాంతాలను ఖాళీచేయించాలనే వాదనను తాము సమర్థించజాలమని తెలియ జేశారు. భారత రాజ్యాంగం ప్రకారం ముసింలు కూడా తక్కిన పౌరులతో సమానులేనని ఆయన స్పష్టం చేశారు.

శాసనసభలో ప్రశ్నలకు సమాధానాలు

ముఖ్యమంత్రికి సమాచారం అందని వైనం

హైదరాబాద్, మార్చి 20:— ముఖ్యమంత్రి వద్ద సరైన సమాచారం అభ్యంగాలేనందున నేడు అజెండాలోగల మూడు ప్రశ్నలను స్పీకర్ ఒకటి రెండురోజులవరకూ వాయిదావేశారు.

ఈ ప్రశ్నలు తెలుగు సైపుర్వైజర్లు, అధికారులపై అవినీతి, నిధులసంపుటాలకు సంబంధించినవి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: (ఇండి) ఐతే ముఖ్యమంత్రికికూడా సమాచారం అందడం లేదని తెలుస్తున్నది. ఇందువల్ల పరిపాలన ఎలా జరుగుతున్నదీ మనకు అర్థం అవుతుంది.

స్పీకరు: కారణాలు ఏవైనా కావచ్చును. వాటికి జవాబులుమాత్రం రేపో, ఎల్లుండో చెప్తారు.

అంతకుముందు స్పీకరు, తిరుమల—తిరుపతి దేవస్థానం ఘాటురోడ్డుమీద జరుగుతున్న ప్రమాదాల వివరాలను గురించి సమాచారం తెలియలేదని చెప్పినందుకు దేవాదాయ ధర్మాదాయమంత్రి శ్రీమతి సదాలక్ష్మిని మందలించారు.

సైప్రస్ కల్లోలం: ఫూజివెరన్‌వద్ద పోరు విరమణ

బ్రిటిష్, గ్రీకు, టర్కిష్ గస్తీదళం కృషి ఫలితంగా

నికోసియా, మార్చి 19:— ఇక్కడికి పశ్చిమంగా 40 మైళ్ళ దూరంలోని ఫూజివెరన్ అనే టర్కిష్ సైప్రియట్ గ్రామంలో పది రోజులకు పిమ్మట నేడు తిరిగి తీవ్రమైన సంఘర్షణలు చెలరేగినపుడు బ్రిటిష్, టర్కిష్, గ్రీక్ ప్రతినిధులు గల ఒక గస్తీ సైనిక దళం పోరు విరమణను సాధించింది.

బ్రిటిష్ పేరాషూట్ సైనికులు ఇప్పటికీ ఆ గ్రామంలో వున్నారు.

కనీసం యిద్దరు గ్రీక్ సైప్రియట్ పోలీసులు గాయపడివుంటారని ఒక సైప్రస్ ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

ప్రభుత్వ సైనికులపై భారీ ఆయుధాలతో కాల్పులు జరిగినవని ఈ ప్రతినిధి అన్నారు.

వేలాదిగా గ్రీక్ సైప్రియట్లు బజూకాలతోను, మోర్టారులతోను, భారీ ఆటోమేటిక్ ఆయుధాలతోను దాడిజరిపారని ఒక టర్కిష్ సైప్రియట్ ప్రతినిధి అన్నారు.

సమితి ప్రతినిధి సీనార్ పియర్ పినెల్లి, బ్రిటిష్ యుద్ధవిరమణ సాధక సైనిక దళాధికారి మేజర్ జనరల్ మైక్ కార్వర్‌లు ఈ గ్రామానికి కాల్పుల విరమణపై రాయబారాలు జరుగుతున్న సమయంలో వెళ్లారని బ్రిటిష్ సైనిక ప్రతినిధి అన్నాడు.

ఫూజివెరన్‌కు నైరుతి దిశనున్న ఖలోఖోరియో అనే టర్కిష్ సైప్రియట్ గ్రామంలోకూడా పోరు జరుగుతున్నట్లు వార్తలు వచ్చినవని ఒక బ్రిటిష్ సైనిక ప్రతినిధి అన్నారు.

ఇతర వివరాలు ఏవీ తెలియు లేదు.

ఫూజివెరన్ దగ్గర జరిగిన సంఘర్షణలో పదిగురు సైనికులు గాయపడినట్లు సైప్రస్ ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

ప్రభుత్వ సైనికులు టర్కిష్ సైప్రియట్లను ఫూజివెరన్ గ్రామంవద్ద మోర్చాల నుంచి తొలగించి, 'అక్రమంగా'తమవద్ద వుంచుకొన్న ఆయుధాలను అప్పగించవలసినదిగా కోరిన మీదటనే పోరు జరిగిందని ఒక సైప్రస్ ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

టర్కిష్ సైప్రియట్లు మోర్చాలనుంచి తొలగించడానికి ఒప్పుకున్నా ఆయుధాలను అప్పగించ నిరాకరించారనీ, ఆ తర్వాత ప్రభుత్వ సైనికులపై పెద్ద ఎత్తున కాల్పులు సాగినవనీ ఈ ప్రతినిధి అన్నారు.

గిరిజన కుటుంబాలకు గృహ వసతి పథకాలు

ప్రభుత్వం కేటాయించిన సొమ్ము చాలదని శాసనసభలో శ్రీ మేఘనాథ్ సూచన

హైదరాబాద్, మార్చి 20:— గిరిజనులకు, హరిజనులకు గృహవసతి సౌకర్యాల నిమిత్తం కేటాయించిన సొమ్ము చాలదని సాంఘిక సంక్షేమ శాఖ పద్దుపై జరిగిన చర్చను కొనసాగిస్తూ కాంగ్రెసు సభ్యుడు శ్రీ మేఘనాథ్ నేడు శాసనసభలో అన్నారు.

శ్రీ ఎం. కేశవ్‌నాయక్ (కాం) మాట్లాడుతూ శాసనసభలో హరిజనులకు, గిరిజనులకు జనాభాకు తగిన ప్రాతినిధ్యం లేదని అన్నారు. విద్యా సౌకర్యాలు పెంచమని ఆయన కోరారు.

శ్రీ కె. రాఘవులు (కమ్యూ) రాష్ట్ర ఆదాయంలో ఎక్కువ మొత్తాలను అభివృద్ధిలో వున్నవారి సంక్షేమానికి ఖర్చు అయిందనీ, గిరిజనులకు సంక్షేమ కార్యక్రమాలు చాలా తక్కువగా వున్నాయనీ, పాఠశాలలు ప్రసూతి శిశు సంక్షేమ కేంద్రాలు, వైద్య కేంద్రాలు ఎక్కువగా నెలకొల్పాలని ఆయన అన్నారు.

శ్రీ జి. ధర్మనాయు (కాం) ప్రసంగిస్తూ విశాఖపట్నంలోని గిరిజన అభివృద్ధి కార్పొరేషన్ గిరిజనులకు తగిన న్యాయం చేకూర్చలేకపోయిందని అన్నారు.

ప. శ్రీ కె. భీమారావు (కాం) మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని హాస్టళ్ళు, పాఠశాలలపై అజమాయిషీ వుండటంలేదని ఫిర్యాదుచేశారు. అదిలాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్ ప్రాంతంలోని పాఠశాలలలో తెలుగును బోధనా భాషగా ప్రవేశపెట్టాలని కోరారు. బెల్లంపల్లిలో హరిజన హాస్టలును నెలకొల్పాలని ఆయన కోరారు.

శ్రీ స్వర వేమయ్య (కమ్యూ) మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ శాఖకు ప్రత్యేక మంత్రిత్వశాఖ వుండాలని అన్నారు. శ్రీ సంజీవరెడ్డి హయాంలో సాంఘిక సంక్షేమ సలహా సంఘం ఒక్కసారికూడా సమావేశంకాలేదని అన్నారు.

ఆయన, శ్రీ ఎం. ఆర్. అప్పారావు చేస్తున్న కృషిని అభినందించారు.

హరిజనులపట్ల ప్రభుత్వ వైఖరిని ఆయన విమర్శించారు. కేబినెట్ హోదాగల హరిజన మంత్రిని నియమించాల్సివున్నదనీ, సర్వీసు కమిషన్‌లో ఖాళీ వున్న స్థానంలో హరిజనుని నియమించాలనీ ఆయన అన్నారు.

పద్దుకు శాసనసభ ఆమోదం

అటు తర్వాత చర్చకు మంత్రి జవాబు చెప్పారు. సభవారు రు. 4,19,00,800 ల మేరకు సాంఘిక సంక్షేమ శాఖ పద్దును ఆమోదించారు.

గురువారంనాటి చర్చ

ఏజెన్సీ ప్రాంతాలు గిరిజన అభివృద్ధి కార్పొరేషన్‌వారి గుప్పెటలో చిక్కుకుపోయాయి. గిరిజనులు తాము ఉత్పత్తి చేసిన దానిని తమ ఇష్టం వచ్చినట్లు అమ్ముకోడానికి వీలులేదు. స్త్రీ సంక్షేమ కేంద్రాల నిర్వహణ చాలా అసంతృప్తికరంగా వుంది. ఆ కేంద్రాలమీద పేటకొలది ఆరోపణలు. వీటి కార్యకలాపాలు హరిజనవాడల పొలిమేరలచాయలకుకూడా పోవు. యానాదులకు నివాసయోగ్యములైన కొంపలు లేవు. గిరిజనులసంగతి మరీ అధోగతిగా వుంది. ఎక్కడ చూచినా భూస్వాములు వారిని అణగద్రొక్కుతున్నారు.

కాంగ్రెసుసభ్యుడు శ్రీ టి. బాలకృష్ణయ్య భూకమతాల గరిష్ఠపరిమితి పథకము, కౌలుదారీ చట్టమూ సరిగా అమలు జరగడంలేదని ఆక్షేపించారు. దున్నేవానికి భూమి దక్కడం లేదు.

చాలా చోట హరిజనులు ప్రైవేటుస లాలలో కాపురం వుంటున్నారు. వారికి యిళ్ళస్థలాలు యివ్వబడలేదు. వారికి ఆరికన్యాయం సమకూరాలి— అని కూడ తమప్రసంగంలో అన్నారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం తమ ప్రసంగంలో యీ క్రింది విషయాలను తెలియ జేశారు. "గత ఏడెనిమిది ఏళ్ళలోను హరిజనులకు గృహవసతులకోసం కొన్నివందల దరఖాస్తులు ప్రభుత్వానికి వెళ్ళినవి. కాని దమ్మిడీ ఎత్తు పని జరుగలేదు. నా నియోజకవర్గంలో జనుల నిమిత్తం నా చేతులతో నేను ఎన్నో దరఖాస్తులను స్వయంగా జిల్లా పరిషద్ధ్యక్షునికి యిచ్చాను. హరిజనసంక్షేమనిధులు ఖర్చు కాకుండా నిలవవుండి పోయాయియంటే ఇందుకు ఎవరిని తప్పుపట్టాలో తెలియడంలేదు. మానవతాదృష్టిలో హరిజనపునరావాసానికి పథకాలను రూపొందించాలి. గిరిజనఅభివృద్ధి కార్పొరేషన్ గుత్తాధికారసంస్థగా రూపొందింది. గిరిజనుల స్థితి గతులను మెరుగుపరచడానికి ఉద్దేశించబడిన సంస్థ— వాస్తవానికి వారి స్థితిగతులను మరింత విషమింపజేసింది. ఇది పుట్టినప్పటినుండి చిన్న తరగతి చేతివనులవారు, వర్తకులు విశేషంగా నష్టపడుతున్నారు. ఇందువల కార్పొరేషన్ ప్రధానఆశయమే దెబ్బ తింటున్నది. ప్రారంభించేముందు కేంద్రం యీ సంస్థను ఆకాశానికి ఎత్తింది. ఈ కార్పొరేషన్ గిరిజనులవద్ద సరుకులను చౌకగా కొని, దానిమీద నూటికి 27 వంతులు లాభం చూసుకుని అమ్ముకుంటున్నది.

చింతపండు వగైరా వస్తువులను గిరిజనులు బజారుకు పట్టుకు వెళ్ళడానికి వీలు లేదు. బజారుకు వెడితే వాటిని అధికారులు స్వాధీనపరచుకుంటున్నారు. మామూలు వ్యాపారస్తులకంటె గిరిజనులకు యెక్కువ ముట్టేటట్లు చూడడం కార్పొరేషన్ లక్ష్యం."

కాఫీ పథకాన్ని ప్రస్తావిస్తూ శ్రీ విశ్వనాథం యిలా అన్నారు: "మన రాష్ట్రంలో ఏజెన్సీ ప్రాంతంలో 2 లక్షల యెకరాలభూమివుందని నేను కాఫీ బోర్డువారికి చెప్పాను. అందులో 30, 40 వేల యెకరాలను అటవీశాఖనుండి తీసుకుని కాఫీ సైరుచేయవచ్చును. దీని కయ్యే ఖర్చునంతా భరించడానికి కేంద్రం సుముఖంగా వుంది. రాష్ట్రప్రభుత్వం చేయవలసిందల్లా ఆ భూమిని వారికి దాఖలుపరచడం మాత్రమే. గిరిజనఉద్ధరణ నిమిత్తం యీ పథకంయొక్క వ్యాప్తి కుంచించబడింది. "రెండు వేల యెకరాలు మాత్రమే యిందుకోసం కేటాయించబడింది. ఈ పథకాన్ని ఫలప్రదం చేయాలంటే యీ కాస్తభూమి చాలదు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ కె. రాజమలు చర్చలో పాల్గొంటూ యిలా అన్నారు: "రెండుకోట్ల వెనుకబడిన కులాలవారికీ, మరిరెండు కోట్ల వెనుకబడిన గిరిజనులకు యీ కేటాయించిన 5 కోట్ల రూపాయలు రోజు కొక నయాపైసవంతున కూడా గిట్టదు. బడ్జెటునిండా ప్రజాస్వామికసోషలిజం నినాదాలు పుష్కలంగా కనిపించినా, వినిపించినా లోపలికి వెళ్ళినకొద్దీ ఆటు ప్రజాస్వామ్యమూ కనుపించదు, సోషలిజమూ వినిపించదు. నిరుటి బడ్జెట్టుకూ, దీనికీ పెద తేడా యేమీ లేదు. హరిజన, గిరిజన సంక్షేమం నిమిత్తం పుష్కలంగా సొమ్ము మంజూరుచేసి,అది సక్రమంగాఖర్చుఅయ్యేటట్టు చూడాలి."

గిరిజనులలో బాల్యవివాహాలు

శ్రీ జె. మల్లారెడ్డి (యు. డి. ఎఫ్.)పద్దును సమర్థిస్తూ, కేటాయించిన సొమ్ము చాలదని అభిప్రాయపడుతూ యింకా యిలా అన్నారు:—

"సాంఘిక సంక్షేమోద్యోగులు జిల్లా కేంద్రాలలోపాతుకుపోయారు.'గ్రామాలకువెళ్ళడమంటే వారికి భయం.' బాల్య వివాహ నిషేధచట్టం అమల్లో ఉన్నప్పటికీ గిరిజనప్రాంతాలలో బాల్య వివాహాలు జరుగుతూనే ఉన్నాయి. వారిలో విద్యాకులు దొరకడం కూడా చాలా కష్టమైన విషయం. గిరిజన పరిశోధక కేంద్రకృషి ఫలితాలను వెల్లడిచేయాలి. గిరిజనులలో కుటుంబ నియంత్రణపథకాన్ని బాగా ప్రచారం చేయాలి."

హరిజన సంక్షేమానికి యింకా ఎక్కువ సొమ్ము కావాలని కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఇ. బసప్ప కోరారు.

సాంఘిక సంక్షేమ శాఖోద్యోగులకు గిరిజనుల సంగతి సందర్భాలు బొత్తిగా తెలియవనీ, ఖమ్మం జిల్లాలో షెడ్యూల్డు కులాలవారికొరకు ఏమీ జరుగలేదని శ్రీ కె. బుచ్చయ్య (సి. డి. ఎల్. ఎఫ్) అన్నారు.

శ్రీ జి. మల్లికార్జునరావు (కాంగ్రెసు) తమ ప్రసంగంలో యిలా అన్నారు:—

"హరిజనులకు ఇళ్ళస్థలాలు యివ్వలేదు. గిరిజనులను అడవులోనే ఉంచకూడదు. వారికి వృత్తులు కల్పించాలి. వారిని పట్టణాలకు, నగరాలకు తీసుకువచ్చి కాయకష్టానికి ఉపయోగించుకోవాలి. ఆంధ్రప్రాంతంలోని లంబాడీల కున్న వసతి సౌకర్యాలు తెలంగాణా ప్రాంతంవారికి లేవు. షెడ్యూల్డుకులాల విద్యార్థులకిచ్చే నెలవారీ భోజన భృతులను రూ. 15 నుండి రూ. 20 కి పెంచాలి. హరిజన సంక్షేమ కార్యక్రమాన్ని ప్రభుత్వమే స్వయంగా చేపటావలిగాని సమితులకు అప్పగించరాదు.

పార్లమెంటులోనే షెడ్యూల్డు కులాలవారికి రిజర్వేషను లున్నప్పుడు జిల్లా పరిషత్తులలో సైతం వారికి కొన్ని స్థానాలు కేటాయించాలి, గోండులకు తెలుగు నేర్పించాలనీ కాంగ్రెసు సభ్యుడు శ్రీ జి. గంగారెడ్డి అన్నారు.

ఇళ్ళస్థలాలు లేని హరిజనులను కనీసం ప్రభుత్వం పోరంబోకులనైనా ఆక్రమించుకోనివ్వడం లేదనీ, వారు ఆక్రమించిన స్థలాలను ఖాళీ చేయవలసిందిగా ఉత్తర్వులు జారీచేయబడినవనీ, భోజనభృతిని కనీసం నెలకు 25 రూపాయలకు పెంచాలనీ, శ్రీ టి. చంచయ్య (సి. డి. ఎల్. ఎఫ్) అన్నారు.

హరిజనులకు బంజరుభూములు

హరిజన వసతి గృహాలను ప్రభుత్వం పేదల వసతి గృహాలుగా మార్చ నిశ్చయించినట యితే, వాటిలో కనీసం నూటికి 50 సీట్లు హరిజనులకు కేటాయించాలని కాంగ్రెసుసభ్యుడు శ్రీ ఆర్. నరసింహాచార్యులు కోరారు. హరిజనులకు బంజరు భూములను పెంచే పథకాన్ని ప్రభుత్వం సానుభూతితో పరిశీలించాలి. ఉపకారవేతనాలు హరిజన విద్యార్థులకు సకాలంలో అందేటట్లు చూడాలి. ఇంకా చాలాచోట హరిజనులకు దేవాలయాలలో ప్రవేశం లభించడంలేదు. ప్రభుత్వం యీ విషయం విచారించాలనికూడా సభ్యుడు ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

హరిజన, గిరిజన సంక్షేమానికి కేటాయించిన నిధులు చాలవనీ, హరిజన ఉద్ధరణవల్ల మాత్రమే అస్పృశ్యత నివారింపబడకలదనీ, హరిజనులకు బంజరు భూములు పంచిపెటాలనీ, స్వతంత్ర సభ్యుడు శ్రీ జి. సి. వెంకన్న సూచించారు.

"రామెసెస్ బావి"

లెనిన్‌గ్రాడ్, మార్చి 20:— ఒక ఈజిప్టు బావి పేరును 120 సంవత్సరాలు కృషిచేసిన తరువాత రష్యా పురాశిల్ప వస్తు పరిశోధకులు కనుగొన్నట్లు సోవియెట్ వార్తాసంస్థ "టాస్" ప్రకటించింది.

బాగా చెరిగిపోయిన శాసనం, ఫారో బొమ్మ వున్న శిలాఫలకపు చిన్న చిన్న ముక్కలన్నిటినీ ఈ పరిశోధకులు ఒక చోట చేర్చి క్రీస్తుకు పూర్వం 1300 సంవత్సరాలనాడు 67 సంవత్సరాలపాటు పరిపాలించిన రెండవ రామెసెస్ చక్రవర్తి పేరును ఈ బావికి పెట్టారని కనుగొనగలిగారు. ఆశ్వాన్‌డామ్ రిజర్వాయరు ప్రాంతంలో బయల్పడిన ఈ బావి సోవియెట్ రష్యా 1961—63 లో కనుగొన్న ముఖ్య విశేషమని లెనిన్‌గ్రాడ్ పురాశిల్ప వస్తు సంస్థ డైరెక్టరు తెలిపారు.

గత శతాబ్దం మధ్యలో ఫ్రెంచి పురాతత్వ శాస్త్రజ్ఞులు శిలా నిర్మితమైన ఈ బావి గోడపైగల ఒక శాసనపు ఖండికను ప్రథమంగా కనుగొన్నారు.

నెలకు 20 బాంబర్లను నాశనం చేయాలి

నిరాయుధీకరణ సభలో రష్యాకు అమెరికా ప్రతిపాదన

జెనీవా, మార్చి 20:— బి—47 అమెరికన్ బాంబర్లను, టియు—16 రష్యా బాంబర్లను సరిసమానంగా పరస్పరం నాశనం చేయాలని అమెరికా నిన్న ఒక ప్రతిపాదనను రష్యాకు అందజేసింది.

ఇక్కడ జరుగుతున్న 17 రాజ్యాల నిరాయుధీకరణ సభలో అమెరికా ప్రతినిధి శ్రీ యాండ్రియన్ ఫిషర్ "ఈ బాంబర్లను ఇరుపక్షాలు నెలకు 20 చొప్పున విధ్వంసం చేయా"లని ప్రతిపాదించారు.

"ఈ లెక్కన మేమీ విధ్వంసక కార్యక్రమాన్ని మూడుసంవత్సరాలవరకు సాగించడానికి సిద్ధంగా వున్నాం."

అల్పసంఖ్యాక వర్గాలపై పాక్ దారుణచర్యలు

బర్మాపత్రికలలో ప్రచురణ

రంగూన్, మార్చి 20:— బర్మాలోని ఐదు ప్రముఖ వార్తాపత్రికలు తూర్పుపాకిస్తాన్ నుంచి క్రైస్తవ, హిందూ శరణార్థులు తుపాకి గుళ్ళ దెబ్బలకు గురియై, భారతదేశంలోకి వస్తున్న చిత్రాలను ప్రకటించాయి.

'నేషన్' అనే పత్రిక ఒక చిత్రం వివరణలో ఇలా వ్రాసింది: "గత నెలాఖరునుంచి జనవరి 80 వేలమందిపైగా శరణార్థులు—35 వేల మంది క్రైస్తవులతోసహా—అస్సాంకువచ్చారు. ఆదేపనిగా సాగిస్తున్న లూటీలు, మానభంగాలు, హత్యలు మొదలైనవారి దారుణ కిరాతక చర్యలకు తాళలేక నిరాశానిస్పృహలతో శరణార్థులు వచ్చారు. "నరకకూపంగా" వున్న అక్కడికి తిరిగివెళ్లేకంటే ఇండియాలో పునరావాస సౌకర్యం లభించేవరకూ కొంచెం బాధపడడమే మంచిదని వారు వచ్చారు."

అలాగే 'ఓకే' అనే పత్రిక తన వివరణలో ఇలా వ్రాసింది. "అల్పసంఖ్యాకవర్గాలను పారద్రోలడమే పాకిస్తాన్ విధానం. అందుకే అదిలా చేస్తున్నది. పాకిస్తాన్ అల్పసంఖ్యాకవర్గాలు ఈవిధమైన హింసాకాండకు గురికావడం ఇది మొదటిసారికాదు."

"తాంత్రికయజ్ఞం"పై శ్రీ నెహ్రూ విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 18:— వింధ్యాచల్‌లో ప్రధాని నెహ్రూకు వ్యతిరేకంగా 'తాంత్రిక యజ్ఞం' జరిగినట్లు కొన్ని పత్రికలు ప్రకటించిన వార్తలను శ్రీ నెహ్రూ "అసంభవమైనవి, కొంటెతనంతో కూడినవి" అని వర్ణించారు.

నిన్న జరిగిన కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో శ్రీమతి తారకేశ్వరీ సిన్హా ఈవిషయం ప్రస్తావించి, ఈ యజ్ఞం నిర్వహించడంలో తన పేరును కూడా కలిపారని, యీ వార్తలు 'అల్పమైనవి, ద్వేషంతో కూడినవి. మర్యాద హద్దులను సహితం పాటించనివి' అని ఆమె విమర్శించారు.

తరువాత శ్రీమతి సిన్హా ఇలా అన్నారు: 'నేను గతనెలలో నా కుమారుని 'ముండన్' ఉత్సవం చేయడానికి వింధ్యాచల్ వెళ్ళాను. నాకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో యీ వార్తలు కూడా ఒక భాగంకావచ్చును.'

శ్రీమతి తారకేశ్వరీసిన్హా శ్రీ నెహ్రూను నిన్న ఉదయం కలుసుకొన్నారనీ, ఈ వార్త ఆయనకు ఆశ్చర్యమూ, విచారమూ కూడా కలిగించిందనీ, ఇటువంటి వార్తలు వివేకవంతులు నమ్మజాలరని అన్నారని ఒక ప్రతినిధి అన్నారు.

నిజాయతీలేని వార్తలను ప్రచురించడం తప్పనీ, స్త్రీలపై యిటువంటి దుష్ప్రచారం చేయడం విచారకరమనీ శ్రీ నెహ్రూఅన్నారు.

'మనదేశంలో పత్రికా స్వాతంత్ర్యం వుంది. కొన్ని వింతవార్తలు అప్పుడప్పుడు ప్రచురితమతూ వుంటాయి' అని కూడా శ్రీ నెహ్రూ అన్నారు.

ఈ వార్తలు ప్రచురింపబడటానికి ఆధారాలు కనుగొనవలసిందిగా పెక్కుమందిసభ్యులు అభ్యర్థించారు.

పండిత డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం ప్రైవేట్ లిమిటెడ్
మదరాసు-17

దక్షిణ రైల్వే

నం. 20/12 మరియు 11/19 ఎక్స్‌ప్రెస్‌లమీద కొచ్చిన్ హార్బర్ టెర్మినస్—బొంబాయి వి.టి. మధ్య త్రూ కారేజి సర్వీసు, నం. 11 మరియు 12 బొంబాయి—మద్రాస్ ఎక్స్‌ప్రెస్‌లమీద గుంతకల్లు—బొంబాయి వి.టి. మధ్య స్లీపుకోచి సర్వీసు.

1—4—64 నుంచి నం. 20/12 మరియు 11/19 ఎక్స్‌ప్రెస్‌లమీద ఒకటవ మరియు మూడవతరగతి బై—కాంపోజిట్ త్రూ కారేజితో, కొచ్చిన్ హార్బర్ టర్మినస్ బొంబాయ్ వి. టి. సర్వీసు వారమునకు మూడు దినముల నుంచి నాలుగుదినములకు పెంచబడును. మరియు గుంతకల్లు—బొంబాయి వి.టి. మధ్య ఒకటవ మరియు మూడవ తరగతి బై—కాంపోజిట్ స్లీప్‌కోచ్ సర్వీసు ఇప్పుడు వారమునకు 4 దినములు నడచుచున్నవి. 1—4—64 నుంచి వారమునకు 3 దినములు మాత్రమే నడచును. ఇట్లు సవరింపబడిన ఇకముందు నడచు దినములు దిగువ తెల్పబడినవి.

1. కొచ్చిన్ హార్బర్ టెర్మినస్—బొంబాయి వి. టి. బై—కాంపోజిట్ త్రూ కోచిసర్వీసు:

కొచ్చిన్ హార్బర్ టెర్మినస్‌నుంచి నం. 20 ఎక్స్‌ప్రెస్ మీద ఆదివారములు, సోమవారములు, గురువారములు, శనివారములు.

ఆరోక్కోణం నుంచి నం. 12 ఎక్స్‌ప్రెస్‌మీద సోమవారములు, మంగళవారములు, శుక్రవారములు, ఆదివారములు.

2. బొంబాయి వి. టి. — కొచ్చిన్ హార్బర్ టెర్మినస్ బై—కాంపోజిట్ త్రూ కోచి సర్వీసు.

బొంబాయి వి. టి. నుంచి నం. 11 ఎక్స్‌ప్రెస్ మీద ఆదివారములు, మంగళవారములు గురువారములు, శుక్రవారములు.

ఆరోక్కోణంనుంచి నం. 19 ఎక్స్‌ప్రెస్‌మీద సోమవారములు, బుధవారములు, శుక్రవారములు, శనివారములు.

3. గుంతకల్లు—బొంబాయి వి. టి. బై—కాంపోజిట్ స్లీపుకోచి సర్వీసు:

గుంతకల్లు నుంచి నం. 12 ఎక్స్‌ప్రెస్‌మీద బుధవారములు, గురువారములు, శనివారములు.

4. బొంబాయి—గుంతకల్లు బై—కాంపోజిట్ స్లీపుకోచి సర్వీసు:

బొంబాయి వి. టి. నుంచి నం. 11 ఎక్స్‌ప్రెస్ మీద సోమవారములు, బుధవారములు, శనివారములు.

చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంటు.
మద్రాసు, 16—3—64.

మెంగుళూరు మరియు ట్యూటికోరిన్ హార్బరు ప్రాజెక్టు
సెంట్రల్ డిజైన్స్ ఆరనైజేషన్ మద్రాసు-1.

(భారత ప్రభుత్వము, రవాణా మంత్రిత్వశాఖ)

ఆరుగురు సెక్షన్ ఆఫీసరు కావలెను. ఉద్యోగములు కేవలము తాత్కాలికమైనవి. జీతము: రు. 180—10—290—ఇ బి—15—380 ఆపైన కేంద్రప్రభుత్వపు రూల్సుప్రకారం మామూలు అలవెన్సులు. ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లకు ఈ స్కేలులో నెలకు రు. 240— ప్రారంభజీతము అనుమతింపబడును. ప్రత్యేకమైన ఉన్నతార్హతలు కలిగియున్నవారి విషయమున హెచ్చు ప్రారంభజీతము గమనించబడును. వయసు 21, 28 సంవత్సరాలమధ్య. ప్రభుత్వోద్యోగులకు సడలింపబడవచ్చును. అభ్యర్థులు భారతదేశ పౌరులై యుండాలి. అర్హతలు: ఒక పరిగణింపబడిన యూనివర్సిటీయొక్క బి.యి., లేక సమానమైన డిగ్రీ, లేక సివిల్ ఇంజనీరింగ్‌లో భారతప్రభుత్వంచే పరిగణింపబడిన డిప్లమా.

దరఖాస్తులు దిగువ వివరములు కలిగినవై "సూపరింటెండింగ్ ఇంజనీర్, సెంట్రల్ డిజైన్సు ఆర్గనైజేషన్, మద్రాసు పోర్టు ట్రస్టు ఆఫీసు బిల్డింగ్, మద్రాసు—1 కి పదవిపేరు మాత్రమే అడ్రసు చేసే వారికి 31—3—64 దాటకుండ చేరునట్లు పంపవలెను. (ఏ). పేరు, (బి). అడ్రసు, (సి). పుట్టినతేదీ, (డి). అర్హత పరీక్ష ప్యాసయిన సంవత్సరముతో సహా, (ఇ). అనుభవ స్వభావపు సరైన వివరములు, (ఎఫ్). అంగీకరించగల కనీసజీతము, (జి). యోగ్యతా పత్రములు (ఎటెస్టు చేయబడిన కాపీలను చేర్చి పంపవలెను) మరియు (హెచ్.) ఇందుకు సంబంధించిన ఏవైన ఇతర వివరములు. ఇప్పటికే సర్వీసులోవున్న అభ్యర్థులు తమ ప్రస్తుత యజమానులద్వారా దరఖాస్తు చేయవలెను. ఇంటర్వ్యూకు పిలువబడినఅభ్యర్థులు అందుకుతమసొంత ఖర్చుమీద హాజరగుటకు సిద్ధపడియుండవలెను.

DA-XVII(911)/63

SIM-SIM PADLOCK
బలిష్ఠతకు & భద్రతకు


ఓరియంట్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్
5, ఓఖ్లా ఇండస్ట్రియల్ ఎస్టేట్, న్యూ ఢిల్లీ—
INTERAD

సంగ్రహ ప్రకటనలు

కావలెను

సిగ్నల్లర్ల ట్రెయినింగుకు అభ్యర్థులు కావలెను. బస ఉచితము. నెలసరి ఉచిత వేతనము, రైల్వే ఫేర్ సదుపాయములు. స్టాంపులు పంపుచు ఇంగ్లీషులో వ్రాయండి.

Principal, Modern Railway Telegraph College, Ambala City.

అమ్మకము

వరంగల్లు రైల్వేస్టేషను ఎదురుగా ఇండస్ట్రియల్ ఏరియాలో అనేక ప్లాట్లు, గోడవులు కలిగి కాంపౌండు గోడతోవున్న సుమారు 25,000 చ. గ. భూమి అమ్మబడును. జి.ఎం. హౌస్, ఫోన్ నం. 34248, పోలీస్ టవున్ ఎదుట, నిలోఫర్, హైదరాబాద్, లేదా రూం నం. 1 ఆనంద్‌లాడ్జి, హనుమకొండ.

వేలం ప్రకటన

భీమవరం మునిసిపాలిటీ

భీమవరం మునిసిపాలిటీకి చెందిన మార్కెట్టు, కార్టు అండ్ జట్కా స్టాండులు, జంతువధశాలలో 1964—65 సంవత్సరమునకు రుసుములు వసూలుచేయు గుత్త హక్కు 26—3—64 వ తేదీ ఉదయం గం.9 ల నుండి మునిసిపల్ కమీషనరు గారిచేగాని, వారిచే నియమింపబడిన మరియెవరిచేనైనా సమగాని, మునిసిపల్ ఆఫీసు ఆవరణలో బహిరంగముగా వేలం వేయబడును. వేలం షరతులు తెలుసుకొనగోరువారు ఆఫీసు పనిచేయువేళలలో ఆఫీసునందు తెలుసుకొనవచ్చును.

సయ్యద్ హుస్సేన్,
కమిషనరు.
దీ. 18—3—64.

బహిరంగ ప్రకటన

ప్రజల్లారి దృష్టి కి ప్రత్యేకించి లోహపుపాత్ర సామగ్రిలో వ్యవహరించుచున్నవారి దృష్టి కి తెల్పున దేమన, బాబూలాల్ షా, వరళ్ మెహతా, వరళ్ భికాభాయ్ అనుపేరుగల ఒకవ్యక్తి మా ప్రతినిధిని అబద్ధముగ వ్యవహరించుచు, దుకాణదార్లవద్ద నుంచి మాపేర ఆర్డరు బుక్ చేయుచు, అడ్వాన్సులు తీసుకొనుచున్నాడు. మాకు ఇట్టి ఏజంటు లేడు. ఇట్టి దగాగురించి జాగ్రత్తగ నుండవలసినదిగకోరుచున్నాము. సదరు వ్యక్తితో జరుపబడు ఎట్టి లావాదేవికిని మేము బాధ్యులముగాము.

మెహతా మెటల్ మార్ట్,
ఇత్తడి, రాగి వర్తకులు,
317, రవివార్‌పేట, పూనా—2.

ప్రకటన

నాక్కల్లయింటు గారు, విశాఖపట్నం కా. రిటైర్డు డిస్ట్రిక్టు మెడికల్ ఆఫీసరు, సంకులేటు అప్పన్నగారి కు. డాక్టర్ యన్. రామారావు గారికి ఔరసుడు గాని, దత్తుడుగాని కుమార్తెలేక్కు, దౌహిత్రులు మాత్రం గలరన్ని, నాక్కల్లయింటుగారి చరస్థిరాస్తులు, భూములు, నివేశనములు, విశాఖపట్టణం, లలితా కాలనీలో డోరు నెం 29—6—3 రు గల డాబాయిల్లు వగైరాలు వారి స్వార్జితములన్ని,అందుల యితరులకెవ్వరికి ఎట్టి హక్కు అనుభవములు లేవన్ని స్పష్టపర్చడమైనది. వేరొక చిట్టు లేటు అప్పలస్వామిగారి కు. పాపారావు అను ఆయన నాక్కల్లయింటుగారి భార్యాయొక్క మేనల్లుడు మాత్రం అయివుండిన్ని, నాక్కల్లయింటు యింటి పేరు పెట్టుకొని తిరుగుచున్నట్లు తెలియచున్నది. సదరు పాపారావుగారికి నాక్కల్లయింటు ఆస్తులయందుయెవ్విధమైనహక్కుగాని,వాటితో ఎట్టిసంబంధముగాని లేదు. నాక్కల్లయింటు యింటిలో యితరులకు అద్దెకివిగాని, మరి ఏవిధముగాని ప్రవేశపెట్టుటకు అతడికి హక్కులేదు. అట్టివారిది అక్రమ ప్రవేశమగుటచేతవారిపై నాక్కల్లయింటుచర్యలు చేయడమగును. సదరు పాపారావుకు యితరులు అలిగాగాని, నాక్కల్లయింటుగారి యింటిపైని గాని,యితరాస్తులపై గాని యెట్టి అప్పులిచ్చినప్పటికి అవి నాక్కల్లయింటుగారిని గాని, వారి ఆస్తులనుగాని ఎంతమాత్రం బంధించనేరవు. సదరు పాపారావు గారితో వ్యవహరించే వారి లాభ నష్టములు, తమవేగాని వాటితో నాక్కల్లయింటుగారికి ఎంతమాత్రం సంబంధములేదని యిందువలనుముగా తెల్పడమైనది.

వడిమిమంటి వెంకటసూర్యనారాయణ—
విశాఖపట్నం—2, స్వామి,
తే. 3—3—1964. ఎడ్వకేటు.

టెండరు నోటీసు

ప్రొద్దుటూరు మునిసిపాలిటీ

20 గ్యాలన్ల కెపాసిటీ కలిగి, బలిష్ఠమైన 16 గాజ్ ఎం. ఎస్. షీటతో చెయ్యబడి,రెండు హౌండిల్సు కలిగిన ఆశుద్ధపు డ్రమ్ములు 24 నం. లు సప్లయిచేయుటకు 26—3—64 సా. 4 గం. వరకు సీలు టెండరు కోరబడుచున్నవి. టెండర్లు అదే తేదీ సా. 4—30 గం. లకు తెరువబడును.

(సం) బిపిన్‌చంద్ర,
కమీషనరు.
10—3—64.

కావలెను

మన్నికగల మాసిల్కు అండ్ కాటన్ జంపకానాలకు, గట్టిచాయ దుప్పటకు ఆర్డర్లు సంపాదించేనిమిత్తం ఏజంట్లు కావలెను. వివరములకు దిగువ అడ్రెసుకు వ్రాయండి.

శ్రీ బాలకృష్ణ టెక్స్‌టైల్సు,
భవాని పోస్టు, (వయా) ఈరోడ్, ద. ఇం.

ఒదిలీ వేతగాండ్రు కావలెను

నూలు మిల్లులలో 4, 5 సంవత్సరములు లేక సిల్కు మిలులలో 2, 3 సంవత్సరములు పవరు మగ్గములమీద అనుభవముకల నేతగాండ్రు తమ దరఖాస్తులను పోస్టుద్వారా గాని, లేక వ్యయముగాగాని సర్టిఫికెట్లతోసహా పంపుకొనవచ్చును. తరువాత వారు మగ్గములమీద నేతపని పరీక్షయందు నెగ్గవలయును.

మేనేజరు,
సిర్‌సిల్కు లిమిటెడ్, సిర్‌పూర్ కాగజ్‌నగర్.

వైద్యము

ఉబ్బసం మందు

రిజిస్టర్డు ఉబ్బసం హిమాలయన్ మూలికల్ క్రిరపాయనంతో 28—3—64 పౌర్ణమినాడు పుచ్చుకుం టేఉబ్బసం,రొమ్మువడిశం,పూపిరాడకపోవటం మొదలైనవి పూర్తిగా నయమగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.

Manager, Shri Mahatma Sidh Baba Seva Ashram, P.O., Chitrakot U.P.

వేలం నోటీసులు

ఇందుమూలముగ తెలియపరచునది దేమనగా కందుకూరు స్టేటుబ్యాంక్ ఆఫ్ ఇండియాలో కుదువ పెట్టిన దిగువ బంగారునగ బహిరంగవేలములో 28—3—64 సుమారు సా. 4 గం. కు బ్యాంకు ఆవరణలో అమ్మబడును. గెలుపొందిన పాటదారు వేలం ముగిసిన తరువాత పాట పూర్తి సొమ్ము డిపాజిట్టు చేసి, నగను తీసుకుపోవలెను. బంగారు నగ వివరములు:—

సుమారు 51 గ్రాముల తూకము గల ఒక మెడ గొలుసు.

(సం) కే. ఏ. ఎన్. మూర్తి,
ఏజంటు,
స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, కందుకూరు.

ప్రకటనలు

విశాఖపట్నం తాలూకా డిటో జిల్లా శ్రీ సింహాచలం దేవస్థానం తాలూకు సుమారు (1) 30 యకరముల మామిడితోటలో (సింహాచలం స్టేషన్‌దరి) మామిడి, జీడిన్ని,(2) గోశాలతోట, (3) రామన్నచెర్వు తోట, (4) దిబ్బతోట, (5) వెంకటరమణమూర్తివారి కోనేటితోట, (6) వుద్యానవనం, (7) బుచ్చిరాజుపాలెం తోట, (8) పుల్లేటిధార తోటలలో వున్న మామిడి, జీడి, పనస వగైరా ఫలం సం 1373 ఫసలీలో తీసుకొనుటకు తే. 29—3—64 దీని మధ్యాహ్నం 4 గంటలకు దేవస్థానం ఆఫీసువద్ద బహిరంగ వేలం వేయించబడును. కావలసినవారు వేలం నోటీసులో పురాహరించిన ప్రథమ డిపాజిట్టు చెల్లించి వేలంలో పాల్గొనవచ్చును. వివరములు సింహాచలం దేవస్థానం ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

డి. ఎల్. ఎన్. రాజు,
కార్యనిర్వాహకులు,
సింహాచలం దేవస్థానం.

జంషడ్‌పూర్‌లో అల్లరులు

ఆరుగురి అరెస్టు

జంషెడ్‌పూర్, మార్చి 19:— నేటి మధ్యాహ్నం తరువాత జరిగిన సంఘర్షణలలో పోలీసులు ఆరుగురిని అరెస్టు చేశారు.

సుమారు 400 మంది—వున్న ఒక గుంపు రోడ్డ ప్రక్కదుకాణాలకు నిప్పుపెట్టడానికి ప్రయత్నించడంతో కల్లోలం ప్రారంభమైందని పోలీసులు అన్నారు.

ఈసంగతితెలియగానే పోలీసులు హుటాహుటి అక్కడకు వెళ్ళారు. గుంపులో కొందరు రాళ్ళు రువ్వడం ఫలితంగా ఒక సబిన్స్‌పెక్టరు సహా ముగ్గురు గాయపడ్డారు. బర్మా మైన్స్‌బజారు ప్రాంతంలో సుమారు 50 మంది రోడ్డ ప్రక్క వున్న దుకాణాలను తగులబెటారు. వెంటనే పోలీసులు వచ్చి గుంపును చెదరగొటి అగ్నిమాపక దళానికిసాయంచేశారు. ఆరుగురుఆరెస్టయినారు.

రాత్రికి పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చిందని జంషెడ్‌పూర్ పోలీసు సూపరింటెండెంట్ ప్రకటించారు.

చిలకలూరిపేటలో 144 సెక్షను అమలు

పోలీసులపై పొగాకు కంపెనీ కార్మికుల దౌర్జన్యం, 35 మంది అరెస్టు

నరసరావుపేట, మార్చి 20:—

చిలకలూరుపేటలో కందిమళ్ళ రాఘవయ్య. రామమూర్తి పొగాకు కంపెనీలోని కార్మికసమస్య పరిస్థితి తీవ్రతరమైనందున, సమావేశాలను నిషేధిస్తూ, చిలుకలూరు పేట పంచాయతీప్రాంతంలో 17 వ తేదీనుంచి 144 వ సెక్షను అమలులో పెట్టబడింది.

మొత్తం కార్మికులు 2,400 మందిలోనూ 700 మంది స్త్రీలను పనిలోనుంచి తొలగించివేశారు. ఈ చర్యకు నిరసనగా శ్రీ అంబటి ఆంజనేయులు 11 రోజులనుంచి నిరాహారదీక్ష వహిస్తున్నారు. పోలీసు బందోబస్తు చేయబడింది.

కంపెనీ 15 వ తేదీనుంచి 17 వ తేదీవరకూ మూసివేయబడింది. ఒక గుమస్తాను కంపెనీలోనికి వెళ్ళనీయకుండా అవరోధించగా కార్మికులకు పోలీసులు హెచ్చరికలు చేశారు. అప్పుడు కార్మికులు పోలీసులపై రాళ్ళు విసిరారు. ఒక హెడ్‌కానిస్టేబిల్‌కు, 10 మంది కానిస్టేబిల్‌లకు గాయాలు తగిలాయి. పోలీసులు కార్మికులపై బాష్పవాయువు ప్రయోగించి 35 మందిని అరెస్టు చేశారు.

శ్రీ కె. జె. విశ్వనాథం (ఆర్. డి. ఓ.), శ్రీ ఆర్. కోటేశ్వరరావు (తహసీల్దారు) శీఘ్రమే అక్కడికి వెళ్ళి, పరిస్థితిని అదుపులోనికి తేవడానికి 144 సెక్షను అమలు పెడుతూ ఉత్తర్వులు జారీచేశారు.

ఇతర పొగాకు కంపెనీలలోని మొత్తం 30,000 లమంది కార్మికులచే సమ్మెచేయించడానికి, పట్టణంలో హర్తాళ్ జరిపించడానికి కమ్యూనిస్టులు చేసిన కృషి విఫలమయేలా పోలీసులు చర్యతీసికొన్నారు. 18 వ తేదీన పరిస్థితి ప్రశాంతంగా వున్నది. సుమారు ఆరోజున 800 మంది కార్మికులు, 'కందిమళ్ళ కంపెనీ'లో ప్రవేశించారు.

శ్రీ అంబటి ఆంజనేయులును అరెస్టు చేసి, నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలలోవుంచారు.

శ్రీ పియరీ శాలింగర్ రాజీనామా

ప్రెసిడెంట్ జాన్సన్ అంగీకారం

వాషింగ్టన్, మార్చి 20:— వైట్‌హౌస్ ప్రెస్ కార్యదర్శి శ్రీ పియరీ శాలింగర్ రాజీనామాను ఆమోదించినట్లు ప్రెసిడెంట్ జాన్సన్ నిన్న ప్రకటించారు.

శ్రీ శాలింగర్, విదేశాంగ మంత్రి శ్రీ డీన్ రస్క్ ప్రభుత్వంనుంచి వెళ్ళిపోగలరని ఒక అమెరికన్ బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీ వార్త, ఈ ప్రకటన ఒకేసారి వెలువడాయి.

శ్రీ రస్క్ నవంబరు తర్వాత రాజీనామా చేయగలరన్న ఈ వార్తపై విదేశాంగ వ్యవహారాల సహాయ కార్యదర్శి శ్రీ రాబర్ట్ మానింగ్ వ్యాఖ్యానిస్తూ 'ఆయన కటువంటి ఉద్దేశం ఏదీ లేదు' అన్నారు.

వివాహమహోత్సవం

విజయనగరం, మార్చి 17:— శ్రీ ఆర్. ఆర్. కృష్ణన్ (ప్రొప్రైటర్ వసంతవిహార్) జ్యేష్ఠపుత్రిక చిరంజీవి సౌభాగ్యవతి నారాయణి అమ్మకు శ్రీ ఆర్. ఎస్. నరసింహన్ సోదరుడు శ్రీ రామలింగంకు 15 వ తేదీన విజయనగరంలో వివాహం జరిగింది.

దక్షిణ రైల్వే

Tender Notice No. 3/CN/BZA/1964 of 18-3-1964.

దిగువ పనులకు విడివిడిగా సీలువేసిన టెండర్లు ఆ యా అయిటములకు యెదురుగా నున్న తేదీలలో మ. 1 గం. వరకు విజయవాడ—1, దక్షిణ రైల్వే, కన్‌స్ట్రక్షన్, డిప్యూటీ చీఫ్ యింజనీరుచే కోరబడుతున్నవి.

వరుస నం.	పని వివరణ	పని సుమారు వగదు విలువ రు.	ధరావతు సొమ్ము రు.	పని పూర్తి చేయవలసిన గడువు
	విజయవాడ - వాల్తేరు సెక్షనులో తుని, గోపాలపట్టణం బ్లాకుమధ్య జంట మార్గముల నిర్మాణం.			
1.	రేగుపాలెం (సహా) యెల్లమంచిలి (సహా) స్టేషన మధ్య — ఫైనల్ బాలస్టింగు— 1½" సైజు గట్టి నల్లరాయి బాలస్టు సప్లయి.	1,99,680	4,992	6 నె
	విజయవాడ-వాల్తేరు సెక్షనులో సామర్లకోట, హంసవరం మధ్య జంటమార్గముల నిర్మాణం.			
2.	మల్లవరం (సహా) అన్నవరం (సహా) స్టేషన్ల మధ్య — ఇనీషియల్ బాలస్టింగు — మూరం బాలస్టు మరియు 1" సైజు గట్టి నల్లరాయి బాలస్టు సప్లయి.	1,50,000	3,750	4 నె
	విజయవాడ-మచిలీపట్టణం బ్రాడ్ గేజిలోనికి మార్పుటు.			
3.	గుడివాడ — మచిలీపట్టణం స్టేషన మధ్య ఫైనల్ బాలస్టింగుకు గుడివాడ జంక్‌న్ వద్ద (మైలు 539/3—4) 2" సైజు గట్టి రాతి బాలస్టు సప్లయి.	1,81,500	4,538	5 నె

టెండరు ఫారముల ఖరీదు రు. 10-20 న.పై. (పదిరూపాయిల ఇరవై నయాపైసలుమాత్రమే)

టెండరు ఫారములు జారీచేయుటకు కడపటి తేదీ	14—4—64
ధరావతు సొమ్ము డిపాజిటుకు కడపటి తేదీ	14—4—64
టెండర్లు తీసుకొనుటకు కడపటి తేదీ	16—4—64
టెండర్లు తెరచు తేదీ	16—4—64

పైన తెలిపిన ప్రకారం ధరావతు సొమ్ము ముందుగా విజయవాడ, దక్షిణ రైల్వే, డివిజనల్ క్యాషియరు, పేమాస్టరుకు పైన తెలిపిన తేదీ మ. 12 గం. లోపల చెల్లించవలెను.

టెండర్లు పైన తెలిపిన తేదీ మ. 2—30 గం. కు తెరవబడును.

టెండరుతో ఇన్‌కంటాక్సు కి యరెన్సు సర్టిఫికెటు తప్పక జతపరిచి పంపవలెను. ఇదివరకు ముందుగా పంపివున్నయెడల అది ఏ పనికొరకు పంపబడినదో సదరు రిఫరెన్సు తెలుపవలెను.

మిగతా వివరములు, టెండరుఫారములు (ఒకరివి మరియొకరికి మార్చుకొనుటకు వీలులేనివి) ఒక్కొక్క సెటు ఖరీదు క్రింద రు. 10—20 న.పై. విజయవాడ—1, దక్షిణరైల్వే, డివిజనల్ పేమాస్టరుకు గాని, దక్షిణరైల్వే తాలూకు ఏ స్టేషన్ మాస్టరుకుగాని చెల్లించి (ఈ సొమ్ము వాపసు చేయబడదు) సదరు రశీదు చూపించినమీదట పైన తెలిపిన తేదీ మ. 12—00 గం. లోగా విజయవాడ—దక్షిణ రైల్వే, కన్‌స్ట్రక్షన్, డిప్యూటీ చీఫ్ యింజనీరు ఆఫీసునుండి పొందవచ్చును. టెండరు ఫారముల ఖరీదు క్రింద చెల్లింపబడు సొమ్ము సదాసరి విజయవాడ—కన్‌స్ట్రక్షన్, డిప్యూటీ చీఫ్ యింజనీరుచే తీసుకొనబడదు.

రేడియో

ఆదివారం - మార్చి 22
శక 1886 - చైత్ర 2

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాతం, కార్యక్రమ వివరం, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—45 బిస్మిల్లాఖాన్: శహనాయ్, —15 లలితసంగీతం, బృందగానం, 8—30 ...రావు కాదంబరి, 8—45 పిల్లలకుపాటలు, —00 వాతావరణ సూచన, బచ్చెంకేలియే, మధ్యాహ్నం: 12—30 చిత్రజగత్, 1—00 ...గపల్లి కర్మదేవి సాహసం నాటిక, 1—50 ...వా., 2—20 బాలవినోదం నక్షత్రదర్శనం ...పంగం, 3—00 విరక్షిణ నాటిక, సాయం ...6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ప్రస్తుతాంశం, —20 నగరవాణి మిరాలంజ్యో రూపకం, —00 తె. వా., 7—45 చిత్రసమీ, 8—25 ...సంగీతం, 8—30 కె. జి. గిండే, 9—45 ...భాద్ బి వలె.

హైదరాబాద్ - 389.42 మీ

ఉదయం: 8—30 వి. అంకయ్య, ఎ. పుల్లి ...నశర్మ: వయొలిన్, ఎస్. వెంకటరమణ: ...మృదంగం, మధ్యాహ్నం: 12—30 హైదరాబాద్ ...వలె, 2—10 టి. ఎస్. రాజరత్నం పిళ్లె: ...నాదస్వరం, 2—20 హైదరాబాద్ ఎ వలె, సాయంత్రము: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 8—30 'భావోద్వేడు' సంగీతరూపకములనుండి ...పాటలు, 9—25 విరామ సంగీతం, 9—45 ...సంగీతామృతం, ఈమని శంకరశాస్త్రి: వీణ.

విజయవాడ - 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ...సార విశేషాలు, 6—45 భక్తిరంజని: వెంకటాద్రిస్వామి కీర్తనలు, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 ...సంగీతశిక్షణ, 7—30 అమరవాణి భావస్వరూపక రచనా...విధానం, ప్రసంగం, 7—45 త్యాగరాజకృతి నిరూపణముపాధ్యాయులు: ఎమ్. ఎస్. బాలసుబ్రహ్మణ్యశర్మ, 8—15 'ప్రాంజలి', 8—30 పాలవెల్లి, దారువుబండి నాటిక. మధ్యాహ్నము: 12—30 కె. కృష్ణమాచార్యులు: వయొలిన్, 1—50 తె. వా., సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 నేటివిశేషం, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, శ్రీరామజననం హరికథ ...పము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 సాంస్కృతిక సదస్సు సమీక్ష, 7—45 మిట్ట డొడ్డి సత్యవతి, 8—30 ఫిల్మ్‌సంగీతం, 9—25 ఈనెలపాట, 9—45 లలితసంగీతం: వి. సరస్వతి, 10—00 ...కృష్ణమాచార్యులు: వయొలిన్.

...స్ - 416.7 మీ

...మంగళగానం, 7—05 ...చిత్రగానం, 8—15: ...స్వామి నాయకర్ ... నాగరాజన్: మృదంగం మధ్యాహ్నము: 12—30 కీర్తనలు, 1—00 హిందూస్థానీ సంగీతం, ఫయాజ్ ఖాన్ 1—30 గానమంజరి, 1—40 హిం. వా., 2—10 దేశభక్తి పాటల్, 2—25 టి. ఆర్. అంబుజలక్ష్మి: సాయంత్రము: 5—30 కె. సుబ్రహ్మణ్యం: వీణ, 7—30 కె. సుబ్రహ్మణ్యం: వీణ, 8—00 పూవనూర్ ఎస్. రామమూర్తి, 8—55 విరామ సంగీతం, 9—45 సంగీతామృతం.

మద్రాస్ - బి 211.3 మీ

ఉదయం: 6—45 మద్రాస్ ఎ వలె, 7—0 తె. వా., 7—15 సంగీతమంజరి, 7—30 కె. ఆర్. గణపతి: వేణువు, 8—15 మద్రాస్ ఎ వలె, మధ్యాహ్నం: 10—45 ఆటవిడుపు, 1—00 వాద్యగోష్ఠి, 1—40 గీతమంజరి, 1—50 తె. వా., 2—00 మధురగీతం, సాయంత్రము: 6—35 శ్రోతలకోరినపాటలు 7—00 తె. వా., 7—15 క్లారినెట్, వీణ: నిలయ విద్వాంసులు.

నెల్లూరుజిల్లాలో విద్యాభివృద్ధి

నెల్లూరు, మార్చి 18:— నెల్లూరు జిల్లాలో గత సంవత్సరం కన్న రెండు రెట్లు అధికంగా హయ్యర్ సెకండరీ మల్టీ పర్పస్ స్కూలు పరీక్షలకు ఈ సంవత్సరం విద్యార్థులు హాజరయినారు.

నెల్లూరు విద్యా జిల్లాలో ఈ సంవత్సరం మూడు క్రొత్త పాఠశాలలు నెలకొల్పబడినవి. అయినా, ఈ సంవత్సరం ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షకు హాజరయిన విద్యార్థులు గత సంవత్సరం కన్నా తక్కువ సంఖ్యలో ఉన్నారు.

నెల్లూరు జిల్లాలోని 31 ఉన్నత పాఠశాలల నుంచి ప్రస్తుతం (మార్చి 17 నుంచి 23 వరకు) జరుగుతున్న ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలకు 1763 మంది బాలబాలికలు హాజరయినారు. గత సంవత్సరం 2,040 మంది హాజరయినారు. హయ్యరు సెకండరీ పరీక్షకు ఈ సంవత్సరం ఎనిమిది పాఠశాలలనుండి 677 మంది హాజరయినారు.

ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలు నెల్లూరుజిల్లాలోని 11 కేంద్రాలలో జరుగుతున్నాయి. హెచ్. ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలు అయిదు కేంద్రాలలో జరుగుతున్నాయి.

ఒంగోలులో సంగీతకచేరి

ఒంగోలు, మార్చి 19 :— ఇటీవల స్థానిక పి. వి. ఆర్. సెకండరీ స్కూలుకు శ్రీ వి. నారాయణరావు (కరీంనగర్ వాస్తవ్యుడు) హిందూస్థానీ సంగీత కచేరి జరిగింది.

ఒంగోలులోని సంగీత విద్వాంసులు శ్రీ నారాయణ రావును సన్మానించారు. సభకు శ్రీ విశ్వనాథ సత్యనారాయణ అధ్యక్షత వహించారు. శ్రీయుతులు ఎం. వి. ఎస్. శర్మ, నేలభట్ల రంగనాయక శర్మ గాయకుని ప్రశంసించారు.

ఆంధ్రలో ఆహారధాన్యాల అధికోత్పత్తి

ఏటా 6 లక్షల టన్నులు ఎగుమతి చేస్తున్నదని మంత్రి ప్రకటన

వరంగల్, మార్చి 19 :— నగరాలను అందంగా రూపొందించడానికి ప్రజలకు అవసరమైన వసతులు కల్పించాలని, ఉపాయాలు కలుగజేయడానికి, మునిసిపల్ కౌన్సిలు కృషితో ప్రజలు సహకరించాలని, వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి హనుమకొండ వెయ్యి స్తంభాల దేవాలయం వద్ద కొత్తగా నిర్మించబడిన పుష్పోద్యానవనానికి మొన్న ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు.

జంటనగరాల తరువాత ప్రఖ్యాతి వహించిన నగరంగా పరిగణించబడే ఈ వరంగల్ నగరాభివృద్ధికి ప్రతి పౌరుడూ బాధ్యత వహించి కృషి చేయాలనికూడా ఆయన అన్నారు.

ఆహార సమస్యను గూర్చి ప్రస్తావిస్తూ, శ్రీ బలరామిరెడ్డి, ఆంధ్రప్రదేశ్ ఆహార ధాన్యాలను అధికంగా ఉత్పత్తి చేస్తున్నదనీ, ఏటా ఆరు లక్షల టన్నుల ఆహార ధాన్యాలను ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నదని చెప్పారు. భారతదేశం ఆహారోత్పత్తి విషయంలో స్వయం సమృద్ధి కలిగి వున్నప్పటికీ విదేశాలనుంచీ ఆహారధాన్యాలు దిగుమతి చేసుకుంటున్నదని, ఈ సమస్య నాలుగైదు సంవత్సరాలలో నాగార్జునసాగర్ మొదటి దశ పూర్తి అయ్యేటప్పటికి పరిష్కరింపబడగలదని ఆయన అన్నారు.

దేశంలో ఆహార ధాన్యాల కొరత నాలుగు లక్షల టన్నులనీ, నాగార్జునసాగర్ మొదటి దశ పూర్తి చేయడానికి కేంద్రం 70 కోట్ల రూపాయలు ఇస్తే అదనంగా ఆరు లక్షల ఎకరాల భూమి సేద్యం చేయడానికి వీలవుతుందనీ, అప్పుడు అవసరమైన ఆహార ధాన్యాలన్నీ ఉత్పత్తి చేయడానికి వీలవుతుందని, మంత్రి వివరించారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు కొరకు వెచ్చించిన ధనం చిన్నతరహా నీటి వసరులకు ఉపయోగించిన ట్లయితే, అధికంగా ఆహార ధాన్యాలు ఉత్పత్తి అయివుండేవనే అభిప్రాయం మంత్రి ప్రకటించారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిధులవిషయం మంజూరు చేసే విషయాన్ని కేంద్రం సానుభూతితో పరిశీలించాలని కూడా మంత్రి అన్నారు.

చిన్న తరహా బియ్యం వర్తకులు ధరలు పెంచి, ప్రభుత్వం తీసుకునే చర్యలకు గురి కాకూడదని మంత్రి హెచ్చరించారు. సభకు రెవిన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు. ఆయన ప్రసంగిస్తూ, అదనపు భూమిశిస్తు సత్యాగ్రహం సదుద్దేశ్యంతో కూడినది కాదనీ, ప్రభుత్వం విషయంలో ప్రజలు క్రమశిక్షణతో ప్రవర్తించాలనీ అన్నారు.

ప్రారంభంలో వరంగల్ చైర్మన్ శ్రీ ఉమారెడ్డి సభ్యులకు స్వాగతం చెప్పారు. శ్రీ పి. మోహనరావు వందన సమర్పణ చేశారు. తరువాత శ్రీ రామచంద్రారెడ్డి హనుమకొండలోని ఉన్నత పాఠశాల వార్షికోత్సవ సభలో ప్రసంగించారు.

గుడివాడలో సస్యరక్షణ పథకం

గుడివాడ, మార్చి 19:— బంటుమిల్లి పంచాయతీ సమితిలోని బంటుమిల్లి, చినపాండ్రక, పెందుర్రు మునిపెడ, చెరుకుమిల్లి, నిడిపూడి, కోమల్లపూడి, కృత్తివెన్ను మున్నగు తొమ్మిది గ్రామాలలో దాళ్వావరి పంట సుమారు 5000 ఎకరాలలో సస్యరక్షణ కార్యక్రమం, వ్యవసాయశాఖ పర్యవేక్షణక్రింద జరుపబడుచున్నది.

ఇందుకుగాను కేంద్ర ప్రభుత్వం సస్యరక్షణకు కావలసిన మందులకు రూ 1,15000 లు మంజూరు చేసింది.

ఇది మన దేశంలో చేయుచున్న ప్రథమ పరిశోధన. ఈ పరిశోధనలో వరి విత్తనములకు ఎగ్రసాన్ జి. యన్. మందు కలుపుటకు, వరినారు పోసిన తర్వాత 15 రోజులలో తెగులు నివారణకు ఎండ్రిన్ చల్లుట, నారు మడిపోసిన పిదప 28 వ రోజున 'డిడిటి 50%' 'కాపర్ ఫంగిసైడ్' మందులు కలిపిచల్లుట, వరి నారు పూడ్చుటకు ముందు 'డి.డి.టి' లో ముంచి నాటుట, పూడ్చుటయినపిదప 30 రోజులకు రెండవసారి 'ఎండ్రిన్' చల్లుట, ఎలుకలనుచంపుటకు ఆహారంలో మందు పెట్టుట, మున్నగు కార్యక్రమములుగలవు. ఇప్పటికి యీ కార్యక్రమాలన్నీ యీ ప్రాంతంలో పూర్తికాబడినవి. ఎండ్రిన్ చల్లుటకు కేంద్రప్రభుత్వం ఒక 'బీవర్' విమానమును సరఫరాచేసింది. రెండవసారి ఎండ్రిన్ చల్లు కార్యక్రమం యీనెల 18 వతేదీ నుండి ఆరురోజులు జరుగుతుంది.

ఈపథకం ఉపయోగాలను రైతులు గ్రహించగలిగారు. గుడివాడ సస్యరక్షణోద్యోగి శ్రీ జి. యం. శర్మ సిబ్బందితో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

శ్రీ మార్కండేయ శర్మకు రు 2116 బహూకరణ

ఒంగోలు, మార్చి 19 :— శ్రీ భారతుల మార్కండేయశర్మకు స్థానిక పి. వి. ఆర్. స్కూలులో పౌర సన్మానం జరిగింది. సభకు శ్రీ కోట విశ్వనాథం అధ్యక్షత వహించారు.

శ్రీ గుంటూరు శేషేంద్రశర్మ (మునిసిపలు కమీషనరు) శ్రీ మార్కండేయశర్మ కవిత ప్రతిభను ప్రశంసించారు. తరువాత వివేక వర్ధనీ కళాసమితి యాజమాన్యాన శ్రీ శర్మ రచించిన 'విష్ణుగుప్తుడు' (చాణక్య) నాటకం ప్రదర్శించబడింది.

శ్రీ శర్మకు పొందూరు ఖద్దరు వస్త్రములు, రు. 2,116 లు బహూకరించబడినాయి.

రేపల్లెలో ఎక్స్‌రేప్లాంటు

(మన విలేఖరి)

రేపల్లె, మార్చి 11:— రేపల్లెలో యక్సురేప్లాంటుకు, గుంటూరు మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టరు బి. చలపతి నాయుడు (యం. యస్.) నిన్న కె. యస్. ఆర్. సత్రంలో ప్రారంభోత్సవం చేశారు. శ్రీ నేరెళ్ల వెంకటేశ్వరరావు స్వాగతం చెప్పారు.

జాతీయ సత్యాగ్రహసమితి అధ్వర్యాన ఇటీవల హైదరాబాద్‌లో సత్యాగ్రహం నిర్వహింపబడినప్పటి చిత్రం

బాలలకు ప్రత్యేక చిత్రాల ఆవశ్యకత

తీయడానికి ప్రభుత్వమే పూనుకోవాలని అభ్యర్థన

రాజమండ్రి, మార్చి 16:— శ్రీ నాగదేవి పిక్చర్‌పాలస్‌లో పిల్లల చిత్రోత్సవాన్ని ప్రారంభం చేస్తూ జిల్లా జడ్జి శ్రీ బి. ఎస్. రామమోహనరావు ''12 ఏళ్ల లోపుపిల్లల మనసులపై సినిమా ప్రభావం ఎక్కువగా కనబడుతున్నందున అటి పిల్లలు ఏ సినిమాపడితే ఆ సినిమా చూడకుండా నిషేధించాలని మొన్న ఇక్కడ అన్నారు. సౌశీల్యం క్రమశిక్షణ పెంపొందింపచేసేందుకు అయ్యేందుకు ఉపయోగపడే చిత్రాలను బాలలనిమిత్తం ప్రభుత్వమే తయారుచేసి విరివిగా వారికి చూపాలి'' అని చెప్పారు. శ్రీమతి పోరి చంద్రమతి సదస్సులకు స్వాగతం చెప్పారు.

జిల్లా యువజనకాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ఎం. వి. ఎస్. పాపాజీరావు లాభాలు లేకపోయినా థియేటర్ యజమానులు మంచి బాలల చిత్రాలను చూపించి నూతన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని చెబుతూ శ్రీ నాగదేవి పిక్చర్‌పాలస్‌వారు రాజమండ్రి బాలబాలికల పురోభివృద్ధికి తోడ్పడే చిత్రాలను ప్రదర్శించడానికి పూనుకొన్నందున వారిని పట్టణయువజనుల తరఫున అభినందించారు. శ్రీ బాలరాజమూర్తి వందన సమర్పణ గావించారు.

తర్వాత కేంద్రప్రభుత్వం నిర్మించిన కొన్ని బాలల చిత్రాలను ప్రదర్శించారు. (మ. వి)

తెనాలి మునిసిపాలిటి ఎన్నికల కార్యక్రమం

తెనాలి, మార్చి 17:— ఇక్కడి మునిసిపల్ కౌన్సిలుచే, 7,11 వార్డుల క్యాజువల్ ఎన్నికలు యీ దిగువతేదీల ప్రకారము జరుపుటకు నిర్ణయించడమైంది:

నామినేషను దాఖలుచేయుటకు: మార్చి 24, 25 తేదీలు సాయంత్రం రెండు గంటలనుండి 4 గంటల వరకు 26 మార్చి ఉదయం 11—0 గంటల నుంచి సాయంత్రం 5—0 గంటలవరకు. నామినేషన్ల పరిశీలన: మార్చి 28 వతేదీ. నామినేషన్ల ఉపసంహరణ: డిపాజిట్టు పోగొట్టు కొనకుండా 30 వ తేదీ సా. 3—0 గం. డిపాజిటు పోగొట్టు కొని ఏప్రిల్ ఏడవతేదీ సా. 5—0 గంటలలోపు.

వాలిడ్ నామినేషన్ల లిస్టు పబ్లికేషన్: అప్పీళ్ళు లేనియెడల ఏప్రిల్ రెండవతేదీ, అప్పీళ్ళు ఉన్నయెడల 6 వ తేదీ.

పోలింగు ఏప్రిల్ 2 వ తేదీ. ఓట్ల లెక్కింపు 22 వ తేదీ.

ఒంగోలులో పొగాకు 'గ్రేడింగ్ హాలు'కు ప్రారంభోత్సవం

ఒంగోలు, మార్చి 17:— గుంటూరుజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రొండా నారపరెడ్డి యిటీవల, గుంటూరుజిల్లా పొగాకు ఉత్పత్తి, క్యూరర సహకారసంస గ్రేడింగుహాలుకు ప్రారంభోత్సవంచేశారు.

రైతుపండించే పొగాకుకు, సరియైన ధర రాబట్టుటకు యీ సహకారసంస్థ ముందుకు వచ్చినందుకు ఆయన అభినందించారు. శ్రీయుతులు ఆర్. వి. యస్. రావు (సీనియర్ మార్కెటింగ్ ఆఫీసరు), యీ సంస వలన, మధ్య దళారీలకు లాభాలుతగ్గి నేరుగారైతులకే లాభం చేకూరగలదన్నారు.

శ్రీ పి. రామనాథరావు (అసిస్టెంటు టొబాకో ఎక్స్టెన్షన్ ఆఫీసరు), శ్రీ టి. చక్రారెడ్డి ప్రసంగించారు.

యలమంచిలి ప్రాంతీయ పాఠశాలల వార్షికోత్సవం

యలమంచిలి, మార్చి 12:— ప్రాంతీయ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల వార్షికోత్సవాలు యలమంచిలి హైస్కూల్ తొమ్మిదవ తేదీ సెకండరీ పాఠశాలలో జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ రాజాసాగి సీతారామరాజు అధ్యక్షతన జరిగాయి. తాలూకాలోని బాలబాలికల పాఠశాలలు (రాయవరం, ధర్మవరం, ధార్లపూడి, నక్కపల్లి పాయకరావు పేట) ఉన్నత పాఠశాలలు పాల్గొన్నాయి. ఉదయం యలమంచిలి పంచాయతీ అధ్యక్షుడు శ్రీ ఓరుగంటి కేశవరావు జండా ప్రతిష్ఠగావించి సాంఘిక, వైజ్ఞానిక ప్రదర్శనలకు ప్రారంభోత్సవం గావించారు.

సభకు జిల్లాపరిషత్ కార్యదర్శి జనాబ్ అదిక బేగ్, ఉపకార్యదర్శి శ్రీ కే. వి. రామారావు హాజరయినారు. యీ సందర్భమున శ్రీ పీసం సన్యాసి నాయుడు (ఎమ్. ఎల్. ఎ) శ్రీ ఆర్. పి. శర్మ, శ్రీ పి. రాములు, శ్రీ రేగులగడ్డ సూర్యనారాయణ, ప్రసంగించారు. వినోద ప్రదర్శనములు జరిగాయి. ఎక్కువమంది ఉత్తీర్ణులైన నక్కపల్లి పాఠశాలకు షీల్డు బహూకరింపబడింది. సమితి అధ్యక్షుడు శ్రీ పూటకూటి రామస్వామి నాయుడు బహుమతి ప్రదానం చేశారు. శ్రీ ఆర్. పి. శర్మ అభినందనలు చెప్పారు.

కాకినాడ అనాథశరణాలయాన్ని ప్రభుత్వం నిర్వహించాలి

పిఠాపురంమహారాజా సంతాపసభలో విజ్ఞప్తి

కాకినాడ, మార్చి 19:— కళలకు, సంస్కృతి సాహిత్యాలకు హరిజనోద్ధరణకు స్వర్గీయ పిఠాపురం మహారాజా చేసిన నిరుపమానసేవను, స్థానిక పి. ఆర్. జి. కళాశాలలో గత మంగళవారం జరిగిన సంతాప సభలో పలువురు ప్రస్తుతించారు.

ఈ కళాశాల వ్యవస్థాపకులు, అనాథ శరణాలయం మున్నగు సంస్థలను నెలకొల్పిన సంఘసేవకులు అయిన మహారాజా శ్రీ రావు వేంకట కుమార మహీపతి సూర్యారావు బహద్దరు జీవిత విశేషాలనుగూర్చి శ్రీయుతులు దంటు భాస్కరరావు డాక్టర్ ఎం. వి. కృష్ణారావు, వి. ఎస్. ఆర్. కీర్తి, సి. హెచ్. పాపయ్యశాస్త్రి, కె. సత్యనారాయణశర్మ, కె. శఠగోపన్, ఎం. సత్యనారాయణమూర్తి, బచ్చు సన్యాసిరావు, జ్ఞానానందకవి, ఎం. మీరయ్య, పి. సీతారామమూర్తి, కుమారిసీత, ప్రసంగించారు. ఈ సభకు మహారాజా కుమారుడు శ్రీ ఆర్. వి. ఎం. జి. రామారావు, కుమార్తె రాణి మంజులాదేవి, మనుమడు శ్రీ ఎం. ఎం. కె. అప్పారావు హాజరయినారు.

మహారాజాచే నెలకొల్పబడిన అనాథ శరణాలయాన్ని ప్రభుత్వం నిర్వహించాలని సభలో విజ్ఞప్తి చేశారు.

విజయనగరంలో త్యాగరాజ ఆరాధనోత్సవం

విజయనగరం, మార్చి 12:— స్థానిక ప్రభుత్వమహారాజా సంగీతకళాశాలలో త్యాగరాజ ఆరాధనోత్సవం రెండురోజులు జరిగింది. తొలినాటిసభకు పద్మశ్రీ ద్వారం అధ్యక్షత వహించి, సనాతన సంగీతసంప్రదాయంలో, గురుకులవాసం విశిష్టత, ప్రత్యేకతలను వివరించారు.

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ భావనారాయణరావు స్వాగతంచెప్పారు. త్యాగబ్రహ్మ సంగీత తత్వంగూర్చి కళాశాల అధ్యాపకులు శ్రీ చావలి కృష్ణమూర్తి ప్రసంగించారు.

రెండవనాడు పద్మశ్రీ ద్వారం కచేరి జరిగింది.

ఆయుర్వేద వైద్యుల సదస్సు

విజయనగరంతాలూకా ఆయుర్వేదవైద్యుల సదస్సు ఇక్కడ జరిగింది. శ్రీయుతులు కంభంమెట్టు విష్ణువర్ధనరావు, గూడూరు నమశ్శివాయ, ముదిగొండ గోపాలరావు, ఉండవిల్లి కృష్ణమూర్తి పాల్గొన్నారు. శ్రీ వంతుల ఉమామహేశ్వరరావు స్వాగతం పలికారు. రాష్ట్ర ఆయుర్వేద ఉద్యమానికి కొంత నిధి సమర్పించబడింది.

ఆయుర్వేద వైద్యవిధానం అభ్యున్నతి మార్గాన్వేషణపై చర్చజరిగింది.

శ్రీ ఎన్. వి. ఎల్. సూర్యనారాయణమూర్తి వందన సమర్పణచేశారు.

మంగళగిరి శ్రీలక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 18 వ తేదీనుంచి యీ నెల 14 వ తేదీవరకు జరిగాయి. విజయవాడ విజయా డిస్ట్రిబ్యూషన్ మానేజరు శ్రీ డి. సత్యనారాయణచే సంవత్సరాది పుత్సవం జరుపబడింది. అర్చకులకు పరిచారకులకు నూతన వస్త్రములు పురస్కరింపబడినవి.

సభలు-సమావేశాలు

ఆయుర్వేద అకాడమీ వార్షికోత్సవం

ఆయుర్వేద అకాడమీ (విజయవాడ) చతుర్థ వార్షికోత్సవం ఈనెల 22న తేదీన అబ్బీపేటలోని అకాడమీ భవనంలో శాసనసభ సభ్యులు డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు అధ్యక్షతన జరుగుతుంది. ప్లానింగ్ కమిషన్ సలహాదారు పండిత శివశర్మ ప్రభృతులు పాల్గొంటారు.

•

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ అధ్యక్షులు శ్రీ పసల సూర్యచంద్రరావుకు తాడేపల్లిగూడెంలోని ప్రభాత్ టాకీస్‌లో ది 24—3—64 మంగళవారం సన్మానం జరుగును. ఈసన్మానసభలో ప్రముఖసినిమానటులు శ్రీ చిత్తూరు నాగయ్య, శ్రీ రేలంగి వెంకట్రామయ్య, ప్రముఖ రేడియో విద్వాంసులు, నాదస్వర విద్వాంసులు పాల్గొందురు అని ఆహ్వానసంఘం కార్యదర్శి శ్రీ పాలేటి వెంకటస్వామి వ్రాస్తున్నారు.

•

నిడదవోలులోని నటరాజ నాట్యమండలివార్షికోత్సవం 29—3—1964 వ తేదీని సమిశ్రగూడెంలోని దాసర్తి రామన్న ఆవరణయందు జరుగగలదు. సభకు శ్రీ అత్తిలి సత్యనారాయణరావు అధ్యక్షతవహిస్తారు. శ్రీ గోపరాజు వెంకటానందం ప్రారంభోత్సవం చేస్తారు. ''చీకటి తెరలు'' నాటక ప్రదర్శనం, శ్రీ గన్నిసెట్టి వెంకటేశ్వరరావుకు సన్మానం జరుగుతుంది. (మ. వి)

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ స్వర్ణోత్సవాలు

విజయవాడలో ఈనెల 22 వ తేదీన

విజయవాడ, మార్చి 19:— ఇండియన్ మెడికల్ అసోసియేషన్ స్వర్ణోత్సవాలు ఈనెల 22వ తేదీన విజయవాడలో రైస్‌మిల్లర్ల అసోసియేషన్ హాలులో జరుగుతాయి. ఈ సందర్భంగా డాక్టర్ ఎల్లాప్రగడ సుబ్బారావు స్మారకోపన్యాసం, ఒక గోష్ఠి జరుగుతవి. భారత ప్రభుత్వ ఆరోగ్యశాఖ మంత్రి శ్రీమతి సుశీలానయ్యర్ ఉత్సవాలను ప్రారంభిస్తారు. కృష్ణాజిల్లా మెడికల్ ఆఫీసరు డాక్టర్ హెచ్. యం. రావు అధ్యక్షత వహిస్తారు.

ఆయుర్వేద పరిషత్తు కృషికి అభినందనలు

పిఠాపురంలో

పిఠాపురం, మార్చి 18:— ఆంధ్ర ఆయుర్వేద పరిషత్తు మహాసభ యీమధ్య యిక్కడి సూర్యభవనంలో వైద్యరాజ పాలంకి సూర్యనారాయణకవి అధ్యక్షతను జరిగింది. వైద్యమార్తాండ శ్రీ పాలంకి సూర్యనారాయణమూర్తి సభను ప్రారంభిస్తూ, ఆయుర్వేదఫార్మసీలవార్కి, ఆయుర్వేదవైద్యులకు ప్రభుత్వచట్ట ములవల కలుగుచున్న యిబ్బందులనుగురించి మాటాడారు.

ఆయుర్వేదపరిషత్తు భవన నిర్మాణమునకు ధనసహాయం చేయవలసిందిగా సభ్యులను అధ్యక్షులు కోరారు. పరీక్ష కార్యదర్శి శ్రీ విష్ణువర్ధనరావు పరిషత్తు ప్రధాన కార్యదర్శి గూడూరు నమశ్శివాయ ఆంధ్ర ఆయుర్వేద పరిషత్తు కార్యక్రమాలను గురించి ప్రసంగించారు. శ్రీయుతులు ముదిగొండ గోపాలరావు, ఫుండవిల్లి క్రిష్ణమూర్తి, ఆకొండి రాజారావు ప్రభృతులు కూడా ప్రశంసావాక్యాలు పలికారు. (మ. వి)

కనిగిరిలో పాఠశాలకు ప్రారంభోత్సవం

నెల్లూరు, మార్చి 19 :— సాంఘిక విద్య, సంస్కృతి సంఘం యాజమాన్యాన కనిగిరిలో నెలకొల్పిన రవీంద్ర ప్రాథమిక పాఠశాలకు జిల్లా పరిషత్తు చేర్మన్ శ్రీ ఎన్. చంద్రశేఖరరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. సభకు శ్రీ ఆనం వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీ వి. ఎం. భాస్కరరావు స్వాగతం చెప్పారు.

శ్రీ ఆనం వెంకటరెడ్డి కనిగిరి క్రిష్టియన్ పాలెంలో 'రేడియో రూం' కు కనిగిరి పంచాయితీ సమితి నెహ్రూ పిల్లల పార్కుకు శంకుస్థాపన చేశారు.

శ్రీ ఎన్. రాజశేఖరరెడ్డి అధ్యక్షతన మొన్న రాత్రి కనిగిరిలో బహిరంగ సభ జరిగింది. శ్రీ వి. శ్రీరామమూర్తి, శ్రీ శ్రీనివాసులు, శ్రీ బి. పి. పుల్లయ్య, శ్రీ వి. అయ్యపురెడ్డి, శ్రీ బి. రామసుబ్బారెడ్డి, శ్రీ వై. సంగియ్య ప్రసంగించారు. శ్రీ జి. అంజనేయులు వందన సమర్పణ చేశారు. శ్రీ వి. వి. కొండయ్య విందు చేశారు.

వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు

శ్రీ వి వెంకటరెడ్డి ఎన్నిక

వరంగల్, మార్చి 19:— వరంగల్ జిల్లా కాంగ్రెస్‌కమిటీ సర్వసభ్య సమావేశం మొన్న సాయంత్రం శ్రీ ఎ. బలరామిరెడ్డి అధ్యక్షతన జరిగింది.

జిల్లాకాంగ్రెసు అధ్యక్షుడుగా శ్రీ వి. వెంకటరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఆయన పేరును చైర్మన్ శ్రీ పి. ధర్మారెడ్డి ప్రతిపాదించారు.

తరువాత రెవిన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి, ప్రాంతీయకమిటీ చైర్మన్ శ్రీ హయగ్రీవాచారి, శ్రీ బలరామిరెడ్డి, శ్రీ వెంకటరెడ్డిని అభినందించారు.

ఎగాజి జిల్లాకాంగ్రెసు కార్యదర్శి శ్రీ డి. మాధవరావు మృతికి సంతాపం ప్రకటిస్తూ సమావేశంతీర్మానంచేసింది. అధ్యక్షునికి కార్యవర్గం ఎన్నుకునే అధికారంయిస్తూ కూడా సమావేశం తీర్మానం చేసింది.

పిఠాపురం మహారాజా స్మారకసభ

పిఠాపురం, మార్చి 16 :— 'ఆంధ్రభోజ' పిఠాపురం మహారాజా శ్రీ రావు వెంకటకుమార మహీపతి సూర్యారావు బహదూర్ స్మారకసభ యిక్కడ ఎని మిదవ తేదీన జరిగింది.

శ్రీ మహారాజా పండితులేగాక, క్రీడాభిలాషులు అఖిలభారత టెన్నిసు ఎసోసియేషన్‌కు ఎనలేని 'సహాయము చేశారని, అధ్యక్షుడు పేర్కొన్నారు 'సర్వమానవతను సమాజానికి అందించి, మతాల మధ్య అడ్డుగోడలు తొలగించిన మహామనీషి మహారాజావారు'' అని శ్రీ హుసేన్ షా అన్నారు.

శ్రీయుతులు వాడ్రేవు వెంకటరమణరావు, మారేమళ్ళ తిరుపతిరావు, పేకేటి తమ్మిరాజు, వడ్డాది సూర్యనారాయణ, వి. రాములు, మొగిలి సూర్యారావు, దిట్టకవి వెంకట్రామయ్య, సాగిరాజు సత్యన్నారాయణరాజు, ప్రసంగించారు. పిఠాపురం మహారాజా, మహాత్మాగాంధి, పొట్టిశ్రీరాములువంటి ధన్యజీవుల శ్రేణిలోనివారని మానవ శ్రేయో జీవిత పరమార్థముగా తలచారని పేర్కొన్నారు. శ్రీ మాడభూషి భావనాచార్యులు, కూడా ప్రసంగించారు.

''మహారాజా వర్ణాంతర వివాహములు, హరిజనసేవ, పేదలకు స్త్రీలకు ఉచిత విద్యా సౌకర్యములు కల్పించారు. రాజమండ్రిలో అనాథశరణాలయాలు, కాకినాడ, పిఠాపురంలలో విద్యాసంస్థలను నెలకొల్పారు. హైందవ మతానికి మకుటాయమానమైన బ్రహ్మసమాజ జీవిత దృక్పథాన్ని ఆంధ్రదేశములో ప్రజ్వలింపజేసూ కాకినాడలో బ్రహ్మోపాసన మందిర కళాఖండాన్ని నిర్మించారు. విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ సంగీత శ్రోతగా కలకత్తానుంచి పిఠాపురం విచ్చేసి కొంతకాలము వారితో గడిపారు'' అని శ్లాఘించారు. 9వ తేదీని ఉ. 9 గంటలకు శ్రీమహారాజావారిజ్యేష్ఠపుత్రులు శ్రీ రావు వెంకట మహీపతి గంగాధరరామారావు బహద్దరు స్వర్గీయ మహారాజావారి అపరకర్మ నిమిత్తం కోటనుంచి పాదగయాక్షేత్రమునకుపాదచారులై వెళ్ళారు. వారి వెనుక వేలాది ప్రజలు మహారాజా ఎడల భక్తి ప్రపత్తులతో నడిచివెళ్ళారు.

కుటుంబ నియంత్రణమ్

(సంతాన నిరోధిని)

ఆయుర్వేదరీత్యా తయారు చేయబడిన నమ్మకమైన మందు. వరుసగా 3 మాసములు సేవించిన గర్భమురాదు. 3 మాసములకు రు 17లు పోస్టేజ్ వేరు.

అన్ని వివరములకు

క్రియాకల్ప ఫార్మసీ అండ్ స్టోర్సు (రిజిష్టర్డు)

గాంధీనగరం విజయవాడ.3.

మఫత్‌లాల్ గ్రూప్ సూటింగులు

వల్ల సర్వాదా
మీ వస్త్రధారణ అతి శృంగారకరం

న్యూ శోరక్ (శోరక్) అహమదాబాద్ • న్యూ శోరక్, నడియాద్ • స్టాండర్డ్, బొంబాయి • స్టాండర్డ్ (న్యూచైనా), బొంబాయి • స్టాండర్డ్ దేవాస్ • పాన్సూన్, బొంబాయి • సాసూన్ (న్యూ యూనియన్) బొంబాయి • సూరత్ కాటన్, సూరత్ • మఫత్‌లాల్ ఫైన్, నవసారి.

ముచ్చటైన ఉంగరాల జుత్తు రహస్యం

కాస్టొరాల్

మంచి సువాసనగల ఆముదం

ది కలకత్తా కెమికల్ కం. లి.
కలకత్తా-29.

CASP-ITL-63

స్థానిక అమ్మకముల ఆఫీసు: 5/149. బ్రాడ్వే, మద్రాసు — 1.

అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షుల చిత్రపటము

1885 నుండి 1964 వరకు



శ్రీ కె. కామరాజు

1964 సంవత్సరం నూతన కాంగ్రెస్ అధ్యక్షుడు



కీ. శే. జాన్ కెనడీ

విశ్వవిఖ్యాత మహాపురుషుడు స్వాతంత్ర్య ప్రియుడు అయిన అమెరికా ప్రెసిడెంటు

ఈ మూడు రకాల చిత్రములు మావద్ద 14"×20" సైజులో ఆఫ్‌సెట్ ఎనిమిది రంగుల ప్రింటింగులో ఈ క్రింది ధరలకు లభించును.

అరవైముగ్గురు కాంగ్రెసు అధ్యక్షులుగల చిత్రపటం 1కి వెల 1.00
1964 కాంగ్రెసుఅధ్యక్షుడు శ్రీ కె. కామరాజుచిత్రపటం 1కి వెల 0.75
అమెరికా అధ్యక్షుడు కీ. శే. జాన్ కెనడీ చిత్రపటం 1కి వెల 0.75

మూడు చిత్రములకు పోస్టేజి 0—80 న. పై. అదనం.

పబ్లిషర్సు: **వినోద బాల**

హోల్‌సేల్ వ్యాపారస్తులు: పిక్చర్సు కాలెండర్సు, స్టూడెంట్ నోట్‌బుక్కు, పేపర్సు అండ్ మేరేజి ఇన్విటేషన్సు.

మెయిన్‌రోడు, రాజమండ్రి-1.

బొంబాయిలో రెండువర్గాలమధ్య కొట్లాట

పోలీసుల కాల్పులు

బొంబాయి, మార్చి 20:— బొంబాయిలోని కామాటిపురా ప్రాంతంలో నిన్నరాత్రి రెండు వర్గాల ప్రజల మధ్య జరిగిన కొట్లాట సందర్భంగా గుంపులను చెదరగొట్టడానికి పోలీసులు కాల్పులు జరపవల్సివచ్చింది.

ఈ ఘర్షణలో రాళ్ళు, సీసాలు, ఇటిక ముక్కలు విచ్చలవిడిగా వాడారు. పోలీసులు వచ్చినతర్వాత పరిస్థితి అదుపులోకి వచ్చింది.

పోలీసు కమీషనర్ శ్రీ ఎస్. ఎం. బిజిడుల్లా పత్రికలవారితో మాట్లాడుతూ తాము సంఘర్షణ జరిగిన ప్రాంతాన్ని చూసివచ్చామని, అర్ధరాత్రి తర్వాత 46 మందిని నిర్బంధంలోకి తీసుకున్నామని చెప్పారు.

పోలీసులు మట్టిగుట్టపై కాల్పులు జరిపారని, ఆ శబ్దంవిని అక్కడ గుంపు చెల్లాచెదరై పోయారనీ ఎవరూ గాయపడలేదనీ కూడా ఆయన తెలియజేశారు.

సాయుధులైన పోలీసులను ఆ ప్రాంతంలో పహరావుంచారు.

బొంబాయిలో సోషలిస్టు సత్యాగ్రహుల నిర్బంధం

బొంబాయి, మార్చి 20:— కౌన్సిల్‌హాలుకు ఎదురుగా మెయిన్‌రోడ్డుపైన బైఠాయించిన 75 మంది సోషలిస్టు, ప్రజాసోషలిస్టు కార్యకర్తలను నిన్నసాయంత్రం పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు. గతఐదురోజులుగా నిత్యావసరవస్తువుల ధరల పెరుగుదలను అరికట్టాలని కోరుతూ ఈ రెండుపార్టీలు ఆందోళన జరుపుతున్నాయి.

కొత్తగూడెంలో ఆరోగ్యవారం

కొత్తగూడెం, మార్చి19:— ఇక్కడజరుగుతున్న ఆరోగ్యవార ప్రదర్శనకు సింగరేణి కాలరీస్ ఎడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ శ్రీ ఎల్.ఆర్. శర్మ గతఆదివారం ప్రారంభోత్సవం చేశారు. ఆరోగ్యం, పరిశుభ్రత, గృహపరికరాలకు సంబంధించిన 154 'స్టాల్సు' యిందులో వున్నాయి. ఆరోగ్యవంతులైన శిశువులకు పరిశుభ్రమైన గృహాలకు బహుమతులు ఇవ్వబడతాయి. (ఏ. పి.)

నోటిఫికేషన్

1949 సీవర్డు ఆర్టిలరీ ప్రాక్టీసు ఆక్టు (సెంట్రల్ ఆక్టు 8 ఆఫ్ 1949) సెక్షన్ 3, సబ్‌సెక్షన్ (1) వల్ల సంక్రమింపబడిన అధికారము ననుసరించి, దిగువ షెడ్యూలులో నిర్దేశించిన ఏరియాలో సీవర్డు ఆర్టిలరీ ప్రాక్టీసు 27—3—64 నుంచి ప్రారంభమై 29—3—64 అంతమయ్యే కాలమునందు రాత్రింబగళ్ళు జరుపుకొనుటకు ముందుముందుగా ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు అధికారమిస్తున్నారు.

షెడ్యూలు

సీవర్డు ఆర్టిలరీ ప్రాక్టీసుకు అధికారం యివ్వబడిన సముద్రం, దానికి ఆనుకొనివున్న తీరము ఏరియా దిగువ వివరింపబడినది.

(a) **LAND AREA**

The whole of land area enclosed within the Coastal Battery at Maharanipet, Visakhapatnam-2.

(b) **SEA AREA**

On the West: By a straight line drawn from Visakhapatnam Battery at long. 83 degrees, 18', 24" Lat. 17 degrees, 42' 03" to a point in south westerly direction at long. 83 degrees, 18', 07" Lat. 17 degrees 41', 30".

On the South: By a straight line drawn from a point at 83 degrees, 18', 07" Lat. 17 degrees 41', 30" to a point in the southerly direction at long. 83 degrees, 18', 07" Lat. 17 degrees, 30', 30".

On the East: By a straight line drawn from a point at 83 degrees, 18', 07" Lat. 17 degrees, 30', 30" to a point in north eastern direction at long 83 degrees, 30', 18" Lat. 17 degrees, 34', 04".

On the North: By a straight line drawn from a point at long 83 degrees, 30', 18" Lat. 17 degrees 34' 04" to a point in northerly direction at long 83 degrees, 32' 04' Lat. 17 degrees, 46', 54".



ఆంధ్ర ప్రదేశ్ ... ఏజెంట్లు
మెస్సర్స్. వినోద్ అండ్ కంపెనీ,
హైదరాబాదు—12.

ముఖ్యమంత్రి ఇంటి ముందు గోరాజీ పికెటింగ్ వాయిదా

ఏప్రిలు 4వ తేదీన కాంగ్రెసు అధ్యక్షునితో సమావేశం ఏర్పాటు

హైదరాబాద్, మార్చి 19 — ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి గృహంవద్ద గోరాజీచే రేపటినుంచి ప్రారంభం కావలసిన పికెటింగ్ వాయిదా పడింది.

అధికార దర్పాన్ని, డాబులను విడిచి సామాన్య పౌరునివలె ముఖ్యమంత్రి కూడా చిన్న యింటికి మారాలనే విషయాన్ని ఆయన దృష్టికి తెచ్చు కొరకు పికెటింగు ఉద్దేశించబడింది.

తాను యింతకుముందు వ్రాసిన జాబులకు సమాధానంగా ముఖ్యమంత్రి తనకు వ్రాసిన లేఖలను పురస్కరించుకుని పికెటింగు వాయిదా వేయడమైనదని గోరా అన్నారు. ఏప్రిలు నాలుగవ తేదీన విజయవాడలో తనను, (ముఖ్యమంత్రిని) కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌ను కలుసుకొనవలసిందిగా ముఖ్యమంత్రి తమ లేఖలో సూచించారు.

ఈ విషయంలో గోరాజీ చేయుచున్న కృషిని, ఆయన ఆశయమైన శిష్టాచారాన్ని ముఖ్యమంత్రి తమ లేఖలో ప్రశంసాపూర్వకంగా ఆమోదించారు.

అధికారదర్పాన్ని, డాబులను పరిత్యజించడనికి, తద్వారా యితరులకుమార్గదర్శకులు కావడానికి, శ్రీ సంజీవరెడ్డి, బ్రహ్మానందరెడ్డి గార్లు చాలా సుముఖంగా ఉన్నారనే విశ్వాసం తనకు కుదిరిందని శ్రీ రామచంద్రరావు అన్నారు. ఆ విశ్వాసాన్ని పురస్కరించుకునే తాను ఏప్రిలు 4 వ తేదీన విజయవాడలో శ్రీ బ్రహ్మానందరెడ్డి సమక్షమున శ్రీ కామరాజ్‌ను కలుసుకోవడనికి ఒప్పుకున్నానని కూడా శ్రీ రామచంద్రరావు అన్నారు. శ్రీ కామరాజ్‌తో చర్చించడంవల్ల యీ విషయమై ఒక జాతీయవిధానాన్ని రూపొందించే అవకాశం లభించగలదని కూడా గోరా అభిప్రాయపడారు.

గాంధీపథంలో నిరాడంబరంగా జీవితంగడపడానికి ప్రశస్తికెక్కిన శ్రీకామరాజ్, శ్రీదేబర్‌లవంటి నాయకులకు కాంగ్రెసు మంత్రులు తమ్ము ఎన్నుకున్న సామాన్యపౌరులవలె నిరాడంబరంగా జీవించడానికి ఆమోదించడంలో ఎటి కష్టమూ, ఆశ్చర్యమూ ఉండరాదు.

శాసనసభ్యులకంటె మంత్రులు ఎక్కువ జీతాలు పుచ్చుకోవడన్ని గోరా వ్యతిరేకిస్తున్నారు. మంత్రుల కుటుంబాలకయ్యే అదనపు ఖర్చును ప్రభుత్వం భరించడానికి శ్రీ గోరాకు ఎటి ఆక్షేపణ లేదు. జీతాలుమాత్రం శాసనసభ్యులతో సమంగా మాత్రమే ఉండలి.

ఏప్రిలు 4వ తేదీన విజయవాడక శ్రీ కామరాజ్, శ్రీ బ్రహ్మానందరెడ్డి గార్లతో చర్చించవలసిన విషయాలను నిర్ణయించవడానికిమార్చి 22 వ తేదీన సత్యాగ్రహసమితి పడమటలో సమావేశం కాగలదు.

సత్యాగ్రహోద్యమానికి రాష్ట్రంలోని ప్రతిపక్షాలు యిస్తున్న రాజకీయ మద్దతును శ్రీ గోపరాజు రామచంద్రరావు నిరసించారు.

శ్రీ రాజేశ్వరదయాళ్‌తో యుగోస్లావియా, సింహళ ప్రతినిధుల చర్చలు

తటస్థరాజ్యాలసభ సన్నాహక సమావేశం ఏర్పాట్లగురించి

న్యూఢిల్లీ, మార్చి 19:— యుగోస్లావియా, సింహళదేశాల ప్రతినిధులు నిన్న విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ రాజేశ్వరదయాళ్‌ను కలుసుకున్నపుడు కొలంబోలో రాయబారులస్థాయిలో జరుగనున్న తటస్థరాజ్యాలసభ సన్నాహక సమావేశం ఏర్పాట్లను గురించి చర్చించినట్లు తెలుస్తున్నది.

యుగొస్లావియా రాయబారి డాక్టర్ రాడివజ్ యువవిక్, సింహళం హైకమిషనర్ శ్రీ అపార సింఘేలు శ్రీ దయాళ్‌ను విడివిడిగా కలుసుకున్నారు.

మొరాకో రాయబారినిన్న కామన్వెల్తు వ్యవహారాల కార్యదర్శి శ్రీ సి. యస్. జాను కలుసుకున్నారు.

న్యూయార్కునుంచి వచ్చిన వార్తలనుబట్టి ఈ సమావేశానికొక ప్రాముఖ్యత వున్నట్లు తెలుస్తున్నది. ఎందుకంటే భద్రతాసంఘంలో శాశ్వత సభ్యత్వంలేని మొరాకో ప్రస్తుత భద్రతా సంఘ సమావేశంలో పాకిస్తాన్ అనుకూలమైన వైఖరి నవలంబించనున్నదని న్యూయార్కు వార్తలు తెలుపుతున్నవి.

పుదుచ్చేరి శాసనసభలో ప్రతిపక్షం వాకౌటు

పుదుచ్చేరి, మార్చి20:— శాసనసభ బయట బుధవారంనాడు జరిగిన ఒక సంఘటనపైన శాసనసభలో చర్చజరగాలని ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి. సుబ్బయ్య తెచ్చిన వాయిదా తీర్మానాన్ని స్పీకరు నిన్న త్రోసివేశారు. స్పీకరు ప్రకటన చేయగానే ప్రతిపక్షంలోని 10 మంది సభ్యులూ నిరసన తెలియజేస్తూ సభనుంచి వాకౌటు చేశారు.

ప్రభుత్వంపై ప్రతిపక్షం ప్రవేశపెట్టిన అవిశ్వాసతీర్మానం వోటింగు సందర్భంలో ప్రభుత్వ పక్షమైన కాంగ్రెసుపార్టీ ప్రతిపక్ష సభ్యులపై సాంఘిక వ్యతిరేకశక్తులను ఉసిగొల్పి, బెదిరించి గూండాచర్యలు జరిపించినదని ఈ వాయిదా తీర్మానంలో పేర్కొనబడింది.

విపణి వీధి

మద్రాసు, మార్చి20:—

వెండి 1 కిలోగ్రాం	261—00
,, చిల్లర 10 గ్రాములు	2—65
వేరుశనగ కెర్నల్సు కోరమండల్	81—00
హంటర్ సీనట్సు	
వేరుశనగనూనె ఎక్సు జజమున్నుల	
మద్రాసు గోడవునుడెలివరి	196—00
తిరువణ్ణామలై ...	
మద్రాసు గోడవున్	155—00
కొబ్బరినూనె(16.06 కె.జి.ఎస్)	47—50
వేరుశనగ కేకు)72 కె.జి)	29—00

కాకినాడలో శిశువైద్య కేంద్రం స్థాపనకు సన్నాహాలు

ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో తూర్పుగోదావరికి బృహత్పథకం

(మన విలేఖరి) కాకినాడ, మార్చి 20 :— ప్రపంచ ఆరోగ్యసంస్థ మాతా శిశుశాఖ రీజినల్ సలహాదారు డాకరు ఎ యం. గడే, ఉస్మానియా మెడికల్‌కళాశాల శిశువైద్య అధ్యాపకుడు డాకరు హరిశ్చంద్ర, ప్రపంచ ఆరోగ్యసంస ఆదేశంపైన తూర్పుగోదావరిజిల్లాలో శిశువైద్యాభివృద్ధికి బృహత్పథకం అమలు జరిపే విషయమై పరిశీలించడానికి బుధవారం ఇక్కడకు వచ్చారు.

ఈ ప్రతినిధివర్గం యీ సందర్భంలో ఇక్కడి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని, ప్రసూతి కేంద్రాలను, శిశు విహారాలను దర్శించారు.

ఇక్కడి జగన్నాయకపురంలోవున్న బాలల, 'ఆనందవిహార్'ను చూచి సంతృప్తిచెందారు.

డాక్టరు సి. రాజేశ్వరి,(ప్రొఫెసర్), డాక్టరు ఎల్లభరావు(ప్రొఫెసర్), డాక్టర్ పి. ఎస్. రావు (ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్), శ్రీ దంటు భాస్కరరావు (యం. ఎల్. ఏ.), ప్రతినిధుల బృందంలో వున్నారు.

పోస్టు గ్రాడ్యుయేట్లకు శిశుచికిత్సలో శిక్షణ కార్యకలాపాల నిమిత్తమూ శిశువులకు ప్రత్యేక ఆస్పత్రి స్థాపించేందుకును ఉచితంగా స్థలం యివ్వబడగలదని శ్రీ భాస్కరరావు అన్నారు. ఈ స్థలం యిక్కడకు రెండు మైళ్ళలోవున్న సర్పవరం గ్రామంలో, కాకినాడ—సామర్లకోట రోడ్డువిూద వుంది. ప్రతినిధులుయీస్థలాన్ని తాత్కాలికంగా అంగీకరిస్తూ శ్రీ భాస్కరరావును విరివిగా అభినందించారు. ఇక్కడ రెడ్‌క్రాసు నిర్వహిస్తున్న శిశుసంక్షేమ కేంద్రాలుకూడా ప్రతినిధుల అభినందనలను చూరగొన్నాయి. శిశుచికిత్స విభాగానికి అదనంగా ఉపాధ్యాయులను వేయగలమని రంగరాయ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టరు వి. రామచంద్రరావు వాకొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలోని శిశుచికిత్సా విభాగం గౌరవ వైద్యాధికారి డాక్టరు దిగుమర్తి గోపాలస్వామి ప్రతినిధి వర్గానికి స్వాగతం పలికి కాకినాడ పట్టణాన్ని పరిచయం చేశారు. ఆయా విషయాలలో పట్టణం ప్రత్యేకతను బృందానికి విపులీకరించారు.

ప్రసూతి కేంద్రాలు, శిశుఆరోగ్య కేంద్రాలు యీరెండూ సమైక్యం కాకతప్పదనీ అప్పుడు ప్రసూతి చికిత్స రోగనివారణాది కార్యకలాపాలు రెండూ చక్కగా నిర్వహింపబడకలవనీ ప్రతినిధివర్గం పేర్కొంది.

ఈ బృహత్పథకం అమలులోకి రావడంతోనే వైద్య విద్యార్థులు ప్రసూతి శిశు కేంద్రాలను తరుచు చూస్తూవుంటారు. ఈ పనికోసం రెండు 'వ్యాన్లు' ప్రత్యేకంగా వుంటాయి. ప్రపంచ ఆరోగ్యసంస్థ యీ కార్యకలాపాల నిమిత్తం 8,000 డాలర్లు కూడా యిస్తుంది. అవసరమైన మందులు, వైద్యపరికరాలు అంతర్జాతీయ శిశుసంరక్షణ నిధినుంచి కాకినాడ, అమలాపురం, రాజమండ్రిలలో అభివృద్ధి చేయబడనున్న మాతా శిశుఆరోగ్య కేంద్రాలకు లభించకలవు.

"బియ్యంధరలు తగ్గించాలి"

విజయవాడ సమావేశంలో ఉన్నతాధికారుల విజ్ఞప్తి

విజయవాడ, మార్చి 19:— బియ్యం వర్తకులు తమలాభాలనుతగ్గించుకొని, ధరలనుతగ్గించవలసిందని, ఇక్కడ జరిగిన ఉన్నతస్థాయి అధికారుల సమావేశంలో విజ్ఞప్తిచేశారు.

చిల్లర బియ్యం వర్తకులు తమ ప్రాంతాలలోని టోకువర్తకులవద్ద, మిల్లు యజమానులవద్ద తమపేర్లను రిజిస్టర్ చేయించుకునే లైసెన్సులపద్ధతిని ప్రవేశపెట్టాలని ప్రభుత్వంనిశ్చయించింది. కమర్షియల్‌టాక్సు ఆఫీసరు లైసెన్సులుజారీచేయగా, కలెక్టర్‌వీనిని అమలులో పెట్టగలరు. ఈ క్రొత్త ఉత్తర్వుప్రకారం, ప్రభుత్వం 'లెవీ' క్రింద 25 శాతం బియ్యం సేకరిస్తుంది, మిగతాబియ్యాన్ని వర్తకులు బహిరంగమార్కెట్‌లో అమ్మవచ్చును లేదా, దక్షిణ మండలంలో యితర రాష్ట్రాలకు ఎగుమతి చేయవచ్చును.

ఈ సమావేశానికి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరులు,రెవెన్యూబోర్డుద్వితీయసభ్యుడు శ్రీ ఎం. టి. రాజు, రెవెన్యూబోర్డు చతుర్థ సభ్యుడు, శ్రీ వి. రాజేశ్వరరావు, సివిల్‌సరఫరాల డైరెక్టర్ శ్రీ ఎం. గోపాలకృష్ణ హాజరయినారు.

లైసెన్సులపద్ధతివలన తమకు కలిగే కష్టాలను వర్తకులు వివరించారు.

అధికారులు వారి విజ్ఞప్తులను జాగ్రత్తగా విని, సందేహాలను తీర్చారని తెలుస్తున్నది.

సమావేశానంతరం రెండు మూడువారాలలో ధరలు తగ్గగలవనే ఆశాభావాన్ని శ్రీ రాజేశ్వరరావు వ్యక్తంచేశారు.

బియ్యంధరలపట్ల శ్రీకాకుళంజిల్లా కాంగ్రెస్ కమిటీ ఆందోళన

(శ్రీకాకుళం, మార్చి 19:— శ్రీకాకుళం జిల్లా కాంగ్రెసుకమిటీ సమావేశం శ్రీ బి. రాజగోపాలరావు (ఎం. పి.) అధ్యక్షతన జరిగింది.

ఖరీఫ్ పంటలలో అధికోత్పత్తి సాధించి జిల్లాకు బహుమతిని సాధించిపెట్టిన రైతులను సమావేశం అభినందించింది. బియ్యం ధరలను పంటలు పూర్తి అయిన మూడునెలల తరువాత అకస్మాత్తుగా నిర్ణయించడంపట్ల సమావేశం ఆందోళన వ్యక్తపరిచింది. బియ్యాల క్వింటాల్ 49 రూపాయలు నిర్ణయించడంవల్ల, వడ్లధర22 రూపాయలకు తగ్గిందని, అందువల్ల సామాన్య రైతుకు పెట్టుబడికి సరిపోయే ధర కూడా రాదని సమావేశం పేర్కొన్నది. ఈ కారణాలవల్ల రైతు తక్కువభూమిలో వడ్లను పండించవలసిరాగలదనీ, అప్పుడు వడ్లఉత్పత్తి తగ్గుతుందనీ వీరు సూచించారు.

రైతులపైనా, చిన్నతరహా వర్తకులపైనా భారత రక్షణచట్టాన్ని ప్రయోగించగలమని బెదిరించడం, కంట్రోలు అమలులోపెట్టడం, వాటిని దుర్వినియోగం చేయడమేనని సమావేశం విమర్శించింది.

శీఘ్రమే ఈ పరిస్థితులను అవగతంచేసుకొని న్యాయం చేకూర్చవలసిందని ప్రభుత్వాన్ని కోరారు.

జీతాలు పెంచాలని పొగాకుకార్మికుల అభ్యర్థన

విజయవాడ, మార్చి 16:— కృష్ణా జిల్లా జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ కౌన్సిల్ విజయవాడ, కార్యాలయంలో నేషనల్ టొబాకో మజ్దూర్‌సంఘ కార్యవర్గ సమావేశం 12 వ తేదీన జరిగింది. సంఘ అధ్యక్షులు శ్రీ పాములపాటి రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు.

కార్మికులకు జీతభత్యములు పెంచవలసిందని యజమానులను కోరుతూతీర్మానించారు. మరొక తీర్మానంలో ఎనిమిది గంటలు అదనపు పనిచేస్తున్న కార్మికులకు "అధికవేతనం" మంజూరుచేయాలని కోరుతూ కూడా తీర్మానించారు.

నేషనల్ టొబాకో కంపెనీవద్ద ఒక చౌకడిపో ప్రారంభించాలని కలెక్టరునుకోరుతూ తీర్మానించారు.

శ్రీకాకుళంలో ప్రాథమిక పాఠశాలకు శంకుస్థాపన

(శ్రీకాకుళం, మార్చి 19:— పాతశ్రీకాకుళం మునిసిపల్‌వార్డులో ప్రాథమిక పాఠశాలకు శ్రీ బి. రాజగోపాలరావు (ఎం.పి) నేడు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంలో జరిగిన సభకు మునిసిపల్ చైర్మన్ శ్రీ పి. సూర్యనారాయణ అధ్యక్షతవహించారు. వైస్ చైర్మన్ శ్రీ సూర్యలింగం స్వాగతం చెప్పారు. శ్రీ డి. గణపతిరావు ప్రసంగించారు.

స్కూళ్ళవంటి కొన్ని పరిమితమైన సంస్థలు నిర్మించడానికి కమీషనర్‌కు అధికారం వున్నదని, కౌన్సిల్ సహకారంతో మరికొన్ని పాఠశాలలు కమీషనర్ అమలుజరపాలని శ్రీ రాజగోపాలరావు అన్నారు. కమీషనర్ శ్రీ మహమ్మద్ అహమ్మద్ వందన సమర్పణ చేశారు.

ప్రశాంతి విద్వన్మహాసభ

నాయుడుపేటలో సత్యసాయిబాబా సంకీర్తన

(ఆంధ్రప్రభవిలేఖరి)

వెంకటగిరిటవున్, మార్చి 16:—నెల్లూరు జిల్లా ద్వితీయ ప్రశాంతి విద్వన్మహాసభ నాయుడుపేట శ్రీ శివ—విష్ణు ఆలయ ప్రాంగణంలో, 10, 11 వ తేదీలలో వెంకటగిరి కుమార రాజా అధ్యక్షతన జరిగింది. ప్రశాంతి విద్వన్మహాసభ ఆశయాలను గురించి తెలియజేస్తూ మానవులు శాంతి సౌఖ్యములుకొరకు—వేదములు రామాయణ—మహాభారత పురాణములలోని నీతిని అర్థంచేసుకొని నియమాలను పాటించాలని ఆయన అన్నారు. అవతారపురుషులైన శ్రీ సత్యసాయిభగవానులను పూజించవలసినదిగా కోరినారు.

నెల్లూరుజిల్లా,శాఖ కార్యదర్శి శ్రీ పి. సుబ్బరామయ్య శ్రీ సత్యసాయిబాబా దివ్యసందేశాన్ని వినిపించారు. శ్రీ విద్వన్మహాసభ కేంద్రకార్యదర్శి శ్రీ కల్లూరి వీరభద్రశాస్త్రి హిందూ శాస్త్రముల గొప్పదనాన్నిగూర్చి ప్రశాంతి విద్వన్మహాసభ ఆశయాలనుగురించి మాట్లాడారు. శ్రీ సాంబమూర్తి భాగవతార్ 'భక్త ప్రహ్లాద' హరికథా కాలక్షేపం జరిగింది.

మరునాడు నామసంకీర్తనం జరిగింది. శ్రీయుతులుదీపాలపిచ్చయ్యశాస్త్రి(వెంకటగిరి), శ్రీ కుప్పా వెంకటచలపతి అవధాన్లు ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ పి. సుబ్బరామయ్యనాయుడు, శ్రీ ముప్పాళ్ళసుబ్బారెడ్డి కృతజ్ఞతలు చెప్పారు. శ్రీ అంజయ్యపార్టీ నాదస్వరకచ్చేరి జరిగింది.

ప్రతివార్డుకు చౌకడిపోల ఆవశ్యకత

రాజమండ్రి, మార్చి 16:— రాజమండ్రి పట్టణ యువజనసంఘ కార్యనిర్వాహకవర్గం నిన్నరాత్రి అజయ్ ఉచితపఠనమందిరంలో శ్రీ ఏలూరి సీతారాం అధ్యక్షతను సమావేశమయి అదనపు భూమిశిస్తు తగ్గాలనీ బంజరుభూములను పేదలకు పంచాలని సత్యాగ్రహుల పట కొన్నిచోట్ల పోలీసులు దురుసుగా వ్యవహరించటాన్ని గర్హిస్తూమూ తీర్మానించారు.

ప్రభుత్వం, పట్టణంలో ఏర్పాటుచేసిన అయిదు చౌకబియ్యండిపోలలో బియ్యంపంపిణీ సక్రమంగా జరగటంలేనందున ప్రతివార్డుకి ఒక చౌకబియ్యండిపో అయినా కనీసంపెట్టాలని కిలోగ్రాంబియ్యమూ 48 నయాపైసలకే అమ్మేలాగున చూచేందుకు ఒకప్రత్యేక ఉద్యోగిని నియమించాలని కూడ కోరుతూ తీర్మానించారు.

రాజమండ్రిలోని రెండవనెంబరు పేటబస్సు రూటు ప్రకారం కడియంలో బయలుదేరి మునిసిపల్ కాలనీమీదుగా రాజాసైకిల్ ఇండస్ట్రీస్ వరకూ వెళ్లేట్టుచూడాలనీ కూడ కోరారు. రాజమండ్రి మునిసిపల్ స్టేడియంలో బహిరంగ రంగస్థలాన్ని నిర్మించాలనీ మునిసిపల్‌కౌన్సిలు లోగడచేసిన తీర్మానం ప్రకారం ఇన్నీసుపేటలో పబ్లిక్‌హైస్కూలు స్థాపించాలనీ తీర్మానించారు.

కుమారి వింజమూరి సుబ్బలక్ష్మి విజయవాడలో జరిగిన శ్రీ వెంకటేశ్వర సుప్రభాతం పిల్లల పోటీలో ప్రథమ బహుమతి పొందింది

పార్లమెంటు సభ్యులకు రక్షణ

పోలీసుల అదనపు బందోబస్తుచర్యలు

(మన విలేఖరి)

న్యూఢిల్లీ, మార్చి 19 :— ఢిల్లీలో పార్లమెంటు సభ్యులు నివసించే ఉత్తర, దక్షిణ అవెన్యూలలో పోలీసు బందోబస్తు తీవ్రం చెయ్యబడింది. ఎనిమిది, పదేసి ఇళ్ళకు ఒకరు చొప్పున పోలీసులు అహర్నిశలు కాపలావుండే ఏర్పాటు కొత్తగా జరిగింది.

తరచు దొంగతనాలు, అప్పుడప్పుడు బెదిరింపులు జరుగుతూవున్నట్లు ఫిర్యాదులురావడం హోం మంత్రిత్వశాఖ ఈ ఏర్పాటు చేసింది.

భూమిశిస్తు వ్యతిరేక సత్యాగ్రహం

మార్చి 18 వ తేదీ వివరాలు

హైదరాబాద్, మార్చి 20:— అదనపు భూమిశిస్తు చట్టానికి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఆందోళన నిన్న 52 కేంద్రాలలో జరిగింది.

ప్రదర్శకులు ఊరేగింపులు, ఆఫీసుల ముందు పికెటింగ్ జరిపి ఉద్యోగులు కార్యాలయాలలో ప్రవేశించ కుండా, అడగించారు.

భారత రక్షణ నిబంధనలక్రింద 38 మంది వ్యక్తులను అరెస్టు చేసి రిమాండులో వుంచారు.

జాతీయ సత్యాగ్రహ సమితి వరంగల్, విశాఖ, తూర్పు గోదావరి జిల్లాలలో సత్యాగ్రహం జరిపింది.

అనంతపురంలో ప్రదర్శకులపై బాష్పవాయుప్రయోగం

అనంతపురం, మార్చి20:— అదనపుభూమి శిస్తుచట్టానికి వ్యతిరేకంగా జరుగుతున్న 'సత్యాగ్రహం' సందర్భంగా ప్రదర్శకుల గుంపును చెదరగొట్టడానికి నిన్న ఉదయం పోలీసులు బాష్పవాయు ప్రయోగం చేశారు.

పోలీసు నిర్బంధంలోవున్న సత్యాగ్రహులను సబ్‌జైలునుంచి, జిల్లాకోర్టుకు తీసుకువెడుతుండగా ప్రదర్శకులు విరోధించారని ఆరోపించబడింది.

ఆంధ్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ రాజశేఖరరెడ్డి, శాసనమండలి సభ్యుడు శ్రీ బి. సదాశివన్‌గారలు మరొక 11 మందితోకలసి బుధవారంనుంచి నిరాహారదీక్ష కొనసాగిస్తున్నారు.

మహారాష్ట్రకు శ్రీ కె. ఎల్. రావు హామీ

మహారాష్ట్రశాసనసభలో ఇరిగేషన్‌మంత్రి వివరణ

బొంబాయి, మార్చి 19 :— "ఇప్పుడు జరుగుతున్న రాజీ సంభాషణలు విఫలమైనప్పుడు మాత్రమే కృష్ణా గోదావరీ జలాల తగాదాను మధ్యవర్తి పరిష్కారానికి నివేదించే ప్రశ్న ఉదయిస్తుంది" అని మహారాష్ట్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ ఎస్. బి. చవన్ నేడు రాష్ట్ర శాసనసభలో అన్నారు.

కేంద్ర యిరిగేషన్, విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ కె.ఎల్. రావు యీ సంవత్సరాంతంలోగా కేంద్రం యీ తగాదాపరిష్కారానికి ఒక మార్గం రూపొందించగలదని హామీ యిచ్చారనీ, దానినిబట్టి రాష్ట్రప్రభుత్వం మధ్యవర్తిత్వపరిష్కారాన్ని కోరడం అనే విషయం ఉత్పన్నం కాదనీ శ్రీ చవన్ వివరించారు.

మహారాష్ట్ర శాసనసభలో ఇరిగేషను పద్దులపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ శ్రీ ఎస్. బి. చవన్ పై విధంగా అన్నారు.

కోరుకొండ ప్రాథమికోపాధ్యాయ సంఘం వార్షికోత్సవం

రాజానగరం, మార్చి 16:— తూర్పుగోదావరిజిల్లా, కోరుకొండ పంచాయతీసమితి ప్రాథమికోపాధ్యాయసంఘం తృతీయవార్షికోత్సవం మార్చి 12 వ తేదీన, కోరుకొండ సమితి అధ్యక్షుడు శ్రీ పుల్లి సత్యనారాయణమూర్తి అధ్యక్షతన స్థానిక జిల్లాపరిషత్ హైస్కూల్‌లో జరిగింది.

బ్లాక్ ఉపాధ్యాయసంఘం అధ్యక్షులు శ్రీ దేశాల గోవిందరాజులు సదస్సులకు స్వాగతం చెప్పారు.

యూనియన్ కార్యదర్శి శ్రీ పులి వెంకటరెడ్డి వారి నివేదిక చదివారు.

కోరుకొండ బి. డి. ఓ. శ్రీ మహమ్మద్ జియాపుల్లా సభను ప్రారంభిస్తూ సాంఘిక, నైతిక విలువలను పెంపొందిస్తూ దేశకల్యాణానికి, జాతీయసమైక్యతకు ఉపాధ్యాయులు కృషిచేయాలని అన్నారు.

కోరుకొండలో నాలుగుదశాబ్దాలనుండి విద్యాభివృద్ధికి విశేషకృషిచేసి, ఉపాధ్యాయుడుగా రాష్ట్రపతి జాతీయబహుమతిని పొందిన శ్రీ కోరెపల్లి వీరన్నదొరకి, శ్రీ మంరెడ్డి వెంకటానాయ్యలకు ఈ సందర్భంలో సన్మానం జరిగింది.

రాష్ట్ర కళాశాలలలో విద్యార్థులసంఖ్య వివరాలు

శాసనసభలో మంత్రివివరణ

హైదరాబాద్, మార్చి 19:—రాష్ట్రంలోని ఆర్ట్సు కళాశాలలలో 1962—63 సంవత్సరంలో 6,879 మంది బాలురు, 7184 మంది బాలికలు, హైస్కూళ్ళలో 12,622 మంది బాలురు, 2,566 మంది బాలికలు చదివారని నేడు శాసనసభలో శ్రీ ఒ.తియ్యపురెడ్డి (కాంగ్రెసు) అడిగిన ఒక ప్రశ్నకు విద్యాశాఖమంత్రి శ్రీ పి.వి.జి. రాజు నేడు వ్రాతమూలకంగా అందజేసిన సమాధానంలో తెలియజేశారు.

పట్టభద్రులైనవారికి ఉద్యోగాల కొరత ఇంకా తీరలేదనీ, రాష్ట్ర తృతీయ ప్రణాళికలో 11 లక్షల మందికి ఉద్యోగాలు లభ్యం కాగల అవకాశం ఏర్పాటుచేయబడిందనీ, అత్యవసర పరిస్థితివల్ల ప్రణాళికఅమలులో చేసిన మార్పులదృష్ట్యా ఈలక్ష్యం సాధించడానికి అవకాశంవుండేదీ లేనిదీ ఇంకా తెలియలేదని విద్యామంత్రి చెప్పారు.

ప్రభుత్వ పెట్టుబడులు

పరిశ్రమలమంత్రి డాక్టర్ ఎం. ఎన్.లక్ష్మీనరసయ్య,శ్రీ పి. వజ్రవేలుచెట్టి (సి.డి.ఎల్.ఎఫ్.)అడిగిన ఒకప్రశ్నకు సమాధానంగా లిక్విడేషన్లో వున్న 8 జాయింటుస్టాక్ కంపెనీలలో ప్రభుత్వం పెట్టుబడులు వున్నట్లు తెలియజేశారు.

విశాఖపట్నం శీతలగిడ్డంగి

విశాఖపట్నంలోని శీతలగిడ్డంగిలో సొర చేపలు,రొయ్యలు మొదలైన పలురకాలు నిల్వచేస్తున్నట్లు వ్యవసాయమంత్రి శ్రీ ఎ.బలరామిరెడ్డి శ్రీ ఎం. వచ్చయ్య (సి. డి. ఎల్. ఎఫ్) కు తెలియజేశారు.

ఎక్కువగా చేపలను స్థానికంగా అమ్ముతున్నారనీ, కొన్నింటిని కటక్, కలకత్తామార్కెట్లకు ఎగుమతి చేస్తున్నారని మంత్రి చెప్పారు. ఇందుకు కావలసిన మంచుగడ్డను అక్కడ ఏర్పాటు చేసిన మంచుఉత్పత్తి కేంద్రంనుంచి సరఫరాచేస్తున్నారనికూడా ఆయన తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ లో పొగాకుపంట

ఆంధ్రప్రదేశ్‌లో పొగాకుపంట1962—63 సంవత్సరంలో 2,55,294 ఎకరాలలో వేయబడిందనీ, 1,66,925 టన్నులు ఉత్పత్తి అయిందనీ, విదేశాలకు 52,520 టన్నులు ఎగుమతి అయిందనీ మంత్రి ఆదే సభ్యునికి తెలియజేశారు.

విజయవాడలో తిరుమల తిరుపతి సమాచార కేంద్రం మార్పు

విజయవాడ, మార్చి 16:— ఇక్కడి "తిరుమల తిరుపతిదేవస్థానములసమాచారకేంద్రము" హనుమాన్‌పేటనుండి గవర్నరుపేటలో మ్యూజియమ్‌రోడ్డు లోని లక్ష్మీనివాసభవనానికి మార్చబడినది. యింతటినుండి పట్టణవాసులు కొత్త చిరునామాకువచ్చి కావలసిన సమాచారము బడయ ప్రార్థన.

నేను అమెరికా తదితర దేశాలకు బయలు దేరే సందర్భంలో ప్రేమాభిమానాలతో నన్ను ఆశీర్వదిస్తూ శుభాకాంక్షలు పంపిన పెద్దలకు, అభిమానులకు, అశేష ప్రజానీకానికి, ముఖ్యముగా నిర్మాతలకు, సాటి కళాకారులకు, సాంకేతిక నిపుణులకు, డిస్ట్రిబ్యూటర్లకు, ఎగ్జిబిటర్లకు, సినిమా ప్రపంచపు పెద్దలందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు.

మీ
విధేయుడు
అక్కినేని నాగేశ్వరరావు

విజయవంతమైన 2 వ వారం
శ్రీనివాస - విజయవాడ, కుమారి - రాజమండ్రి



శాంసన్ (ఈస్ట్‌మన్ కలర్)
దారాసింగ్, అమిత, ఫిరోజ్, బి. యమ్. వ్యాస్, ముంతాజ్
సంగీతం : చిత్రగుప్త దర్శకత్వం : నానాభాయ్‌భట్
27-3-64 నుండి పూర్ణా - విశాఖపట్టణం. —పూర్ణా ప్రొడక్షన్స్ రిలీజ్

RF రఘురామ్ ఫిలిమ్స్
కలవారికోడలు 2 వ వారం
నిర్మాత * దర్శకుడు కె. హేమాంబరధరరావు



VIJAYA PUBLIC

Printed and Published by S. V.SWAMY B.A. on behalf of AndhraPrabha Ltd. and ...ted at A... Prabha Press and Published atVijayawada-2. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

22. 3. 64

ANDHRA PRABHA, VIJAYAWADA

SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, MADRAS

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఉదయం

ఆంధ్రప్రభ

★★ Regd. No. A-4

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

సంపుటి : 29 సంచిక : 70 విజయవాడ 22-3-1964 ఆదివారం 10 పేజీలు : 13 న. పై.



వివాహానికి వింత పందెం

కొలోన్, మార్చి 21:— పవ్వులాట పందెములు చివరకు పెద్ద ఖర్చుకు దారితీయుగలవు. వెల్‌బర్గ్ మేయరు హాన్స్ హోటో బవుమర్‌తో అతని మిత్రులు వేసిన పందెము అంతే అయింది. ఈతని వయస్సు 37. ఆ పట్టణం జనాభా 50 వేలు. ఈ మేయరు ఒక సంవత్సరంలో పెళ్లి చేసుకుంటానని, లేకపోతే పట్టణ ప్రజలకు 1450 చదరపు గజాల కేక్ (రొట్టె) చేయించి పంచిపెట్టా అని ఒక మిత్రునితో పందెము వేశాడు. కాని, పందెం ఓడిపోయాడు. పట్టణంలో ఇంటింటికి ఒక ముక్క చొప్పున పంపినా, ఈ కేక్ తరగలేదు. అనాధశరణాలయాలకు, వృద్ధుల గృహాలకు, పాఠశాలలకు ఈ కేక్ ముక్కలు పంపినా ఇంకా తరగలేదు. (యు. పి. ఐ.)

చతుర్థ ప్రణాళికలో పూర్తిచేయగలిగినట్టి ప్రాజెక్టులనే చేపట్టాలి

రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం ఆదేశంపై అసెంబ్లీలో ఇరిగేషన్ మంత్రి శ్రీ సుబ్బారెడ్డి ప్రకటన

సాంకేతిక అనుమతి లభించడంతోనే వంశధారకు గొట్టవద్ద రిజర్వాయరు నిర్మాణం పని ప్రారంభం కాగలదని వివరణ

హైదరాబాద్, మార్చి 21:— నాలవ ప్రణాళికలో పూర్తిచేయగలిగినటి ఇరిగేషన్ ప్రాజెకులను మాత్రమే చేపట్ట వలసినదిగా భారత ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

అంతేకాని నాలుగవ ప్రణాళికలో కొన్ని ప్రాజెక్టులు చేపట్టి, అవి పూర్తిచేయజాలక వాటిని అయిదవ ప్రణాళికలో కూడా కొనసాగించేపద్ధతిని అనుసరించవద్దని కూడా రాష్ట్రానికి కేంద్రం తెలియజేసింది.

ఈ విషయం రాష్ట్ర ఇరిగేషన్‌మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నేడు శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో వెల్లడించారు.

వంశధార రిజర్వాయర్ స్కీము

వంశధారలాంటి వివిధ పథకాలను గురించి యోచించేటప్పుడు రాష్ట్ర ప్రభుత్వం వివిధ అంశాలను పరిశీలించవలసి ఉన్నదని, ముఖ్యంగా వాటిని సాధ్యమైనంత త్వరలో పూర్తిచేసే విషయం ఆలోచించవలసి ఉన్నదని మంత్రి తెలియజేశారు.

శ్రీ తమ్మినేని పాపారావు మున్నగువారి ప్రశ్నలకు సమాధానం ఇస్తూ, మంత్రి వంశధార రిజర్వాయరుస్కీమ్ మూడవ పంచవర్ష ప్రణాళికలో చేర్చడం జరిగినదని, దీనికి సంబంధించిన ప్లానులు, అంచెనాలు కేంద్ర జల, విద్యుచ్ఛక్తి కమిషన్‌కు పంపబడినవని, సాంకేతిక సంబంధమైన వ్యాఖ్యలతో కమిషన్‌నుంచి సమాధానం రావడం, వాటికి తిరిగి జవాబు పంపడం కూడా జరిగిందని, ఆ తరవాత మళ్లీ కమిషన్‌నుంచి వచ్చిన వ్యాఖ్యలు ఇప్పుడు చీఫ్‌ఇంజనీరు కార్యాలయంలో పరిశీలించబడుతున్నవని, పరిశీలన పూర్తికాగానే వాటికి జవాబు పంపబడగలదని మంత్రి శ్రీ సుబ్బారెడ్డి వివరించారు.

ఈ ప్రాజెక్టుకు సంబంధించిన తుది ఒప్పందాలు అంతరాష్ట్ర సమావేశంలో ఒరిస్సా ప్రభుత్వంతో చేసుకొనడం జరిగిందని శ్రీ సుబ్బారెడ్డి తెలియజేశారు.

రిజర్వాయర్ స్థలానికిగాను 'గొట్ట' అను ప్రదేశాన్ని నిర్ణయించుకోడం కూడా జరిగినదని, దీనివలన ఒరిస్సా సరిహద్దులో 150 ఎకరాల భూమిమాత్రమే జలంలో మునిగిపోగలదని ఆయన అన్నారు.

గొట్ట రిజర్వాయర్ .... ఇప్పుడు ప్రథమదశ నిర్మాణంలో ఉన్నదని చెప్పారు.

కేంద్ర జల, విద్యుచ్ఛక్తి కమిషన్‌నుండి సాంకేతిక అనుమతి లభించిన వెంటనే గొట్ట రిజర్వాయర్‌పని చేపట్టడం జరుగుతుందని ఆయన స్పష్టంచేశారు. గొట్టరిజర్వాయర్ స్కీమ్‌కుగాను రు. 12.06 కోట్లు, నేరడి బ్యారేజి పథకానికిగాను రు. 1.79కోట్లు అంచెనా వేయబడినదని అన్నారు.

శ్రీ పోతుల గుర్నయ్య : గొట్టస్కీమ్‌కు వచ్చే ఏప్రిల్ లేక మే నెలలో శంకుస్థాపన చేస్తామని ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శ్రీ సంజీవరెడ్డి వాగ్దానం చేశారు. మరి ఆ వాగ్దానాన్ని మంత్రి నెరవేరుస్తారా ?

మంత్రి : ఆ వాగ్దానం సంగతి నా కేమీ తెలియదు. అట్టిది ఫైళ్ళలో ఏమీలేదు.

శ్రీ ఎల్. లక్ష్మణదాస్ : రిజర్వాయరు నిర్మాణానికి రు. 12 కోట్లు ఖర్చు అవుతుంది. అందు

[మిగతా 3 వ పేజీలో]

చిత్రజగత్తు!



'ఇంతకీ ఈ కొత్త సంవత్సరం ఎలా వుంటుందిటా?......'

'యుద్ధభయం బాగా ఉంది! మన ప్రభుత్వం ఈ సంవత్సరం నిరసనపత్రాలు, తీవ్రనిరసన పత్రాలు....ఎక్కువగా ఖర్చు చేస్తుంది!!'

పారిశ్రామికాభివృద్ధి సాధనకు చర్యలు

—కేంద్రమంత్రి శ్రీ కనుంగో హామీ

న్యూఢిల్లీ, మార్చి 21:— కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ నిత్యానందకనుంగో పరిశ్రమల సలహా మండలి సార్వత్యసంఘం సమావేశంలో మాటాడుతూ స్వామినాథన్, రావు కమిటీల నివేదికలపై త్వరలో నిర్ణయంతీసికొనగలమని పారిశ్రామికవేత్తలకు హామీయిచ్చారు.

పరిశ్రమల స్థాపనకు అవసరమైన నిబంధనలను సడలించే నిమిత్తం ఏర్పాటుచేసిన స్వామినాథన్ కమిటీ యిటీవలనే తననివేదికను సమర్పించిందని, కమిటీ యిదివరకే తాత్కాలికనివేదికలో సూచించిన సిఫారసులలో చాలభాగం ప్రభుత్వం ఆమోదించిందని శ్రీ కనుంగో అన్నారు.

విదేశీసహాయాన్ని పరిశ్రమలు వినియోగించుటలో కలుగుతున్న జాప్యాన్ని నివారించే విషయమై తీసికోవలసిన చర్యలు గురించి రావు కమిటీ పరిశీలించింది. రావు కమిటీ సిఫార్సులను ప్రభుత్వం సానుభూతితో పరిశీలించగలదని హామీ యిచ్చారు.

ఈ సంవత్సరం బడ్జెట్‌లో పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడగల అనేక అంశాలు కలవని శ్రీ కనుంగో అన్నారు. దేశంలో పారిశ్రామికోత్పత్తిని ప్రస్తావించి మొత్తంమీద పరిస్థితి సంతృప్తికరమని అన్నారు. కాని తృతీయప్రణాళికలో నిర్ణయించిన లక్ష్యాలకంటె పారిశ్రామికాభివృద్ధి వేగం తక్కువని అన్నారు.

ఉక్కు, మిశ్రమ లోహం, అల్యూమినియమ్, రాగి, దుక్క ఇనుము, పోత ఉక్కు, ఎరువులు, ట్యూస్‌ప్రింట్, సిమెంటు, మాలు వంటి ప్రధాన పరిశ్రమలలో ప్రణాళికలో నిర్ణయించిన లక్ష్యాలను అందుకొనడం కష్టమని అన్నారు. పారిశ్రామికాభివృద్ధికి వున్న అవరోధాలలో విదేశ మారకంసమస్యయొక్కటేముఖ్యమైనదనిఅన్నారు.

ఇటీవల జరిగిన భారత సహాయక దేశాలను ప్రస్తావించి, 1964—65 లో ఇండియా అభివృద్ధి ప్రణాళికలకు చాలినంతసహాయం అందగలదన్న ఆశాభావాన్ని శ్రీ కనుంగో వెలిబుచ్చారు.

పారిశ్రామికాభివృద్ధిని సాధించడానికి ప్రభుత్వ చేతనయినంత కృషిచేయగలదని, కాని ప్రైవేట్ రంగంపైకూడా పరిశ్రమల అభివృద్ధిపరచే బాధ్యత కొంత కలదని అన్నారు.

రూర్కెలాకు సేనల రాక

శాంతిభద్రతలపునస్థాపనకై పట్టణవీధులలో గస్తీ

భువనేశ్వర్, మార్చి 21:— రూర్కెలాలో శాంతి, భద్రతల పునస్థాపనలో సివిల్ అధికారులకు సాయపడేనిమిత్తం నేటి ఉదయం సైనికదళాలు వచ్చిచేరాయి.

ఈ నగరంలోని ఉక్కుకర్మాగారప్రాంతంలోను, సివిల్‌ప్రాంతంలోను నిన్న అల్లరులు, దోపిడీలు, గృహదహనాలు, చెలరేగిన సంగతి పాటకులకు విదితమే.

సైనికదళాలు రూర్కెలాకు చేరిన వెంటనే సైనికశకటాలలో పట్టణవీధులలో గస్తీతిరగడం ప్రారంభించినవని ఒరిస్సా హోంమంత్రి నేటి ఉదయం ఇక్కడ పత్రికా విలేఖరులకు విశదం చేశారు. ఈ చర్యతో అక్కడ పరిస్థితి మెరుగైందని ఆయన వివరించారు.

ఝరుసుగుడా, బ్రజ్‌రాజ్‌నగర్‌లలో పరిస్థితి "ప్రశాంతంగా" వున్నదనీ, అక్కడ తిరిగి ఎట్టి సంఘటనలు జరిగినట్లు వార్తలు రాలేదని హోం మంత్రి పేర్కొన్నారు.

సంబల్‌పూర్‌లో నిన్నరాత్రి ఒక చిన్నసంఘటన జరిగినట్లు తెలుస్తున్నది.

జమ్మూ, మార్చి 20 :— కొన్ని రోజుల క్రితం జమ్మూ పాకిస్థాన్ సరిహద్దులో పాకిస్థానీ కాల్పులకు గురియైన రా ఘర్ ప్రాంతంలో తిరిగి శాంతి నెలకొన్నట్లు యిక్కడకు చేరిన వార్తలు తెలుపుతున్నాయి.

రుచికి, ఆరోగ్యమునకు •

బాలాజి బ్రాండ్

మైదా - సూజి - అట్టా

వాడండి! (రవ్వ) (గోధుమపిండి)

పశు గ్రాసమునకు ఉపయోగపడు గోధుమ తవుడు మరియు నూక దొరకును.

ఉప్పల కోట్ల ఫ్లోర్ మిల్స్ (ప్రై) లిమిటెడ్, తాడపత్రి.

వర్తమాన రాజకీయాల వైఖరులు

కాశ్మీర్ సమస్యపై చర్చ మే 5వ తేదీకి వాయిదా

భద్రతాసంఘంలో ఇండియావిజ్ఞప్తికి సమర్థన

మిత్రరాజ్యసమితి, మార్చి 21 :— కాశ్మీర్‌పై చర్చను మిత్రరాజ్యసమితి భద్రతాసంఘం నిన్న మే 5 వ తేదీకి వాయిదా వేసింది. భద్రతాసంఘం నిన్న రాత్రి 8-20 గంటలకు (గ్రీన్విచ్ కాలమానం) సమావేశమైంది.

మే 5 వ తేదీ వరకు చర్చను వాయిదా వేయాలన్న ఇండియా విజ్ఞప్తిని బ్రాజిల్ ప్రతినిధి శ్రీ కార్లొస్ ఆల్ఫ్రెడో బెర్నార్డెజ్ బలపరుస్తూ, కాశ్మీర్‌లో రాజకీయ, సైనిక పరిణామాలు మారినా, తీవ్రరూపం దాల్చినా, ఈ లోపలే చర్చను భద్రతాసంఘం తిరిగి ఏర్పాటు చేయవచ్చునని అన్నారు.

సమావేశానికి పాకిస్థాన్ విదేశాంగమంత్రి హాజరయ్యారు.

శాంతికి, అంతరాతీయభద్రతకు భంగం కలిగేవిధంగాను కాశ్మీర్‌లో పరిస్థితులను మరీ తీవ్రరూపం దాల్చేట్లు చేయడానికి ఎట్టి చర్యలకు దిగవద్దని ఇండియా పాకిస్థాన్‌లను శ్రీ బెర్నార్డెజ్ కోరారు.

తమవివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవడానికి ఈ ఆరు వారాల విరామాన్ని ఇండియా పాకిస్థాన్‌లు సద్వినియోగం చేసుకోగలవన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు.

బ్రాజిల్ ప్రతినిధి అభిప్రాయాలతో మొరాకో, నార్వే, అమెరికా, ఐవరీకోస్టు, బ్రిటన్, బొలీవియా, ఫ్రాన్స్‌లు ఏకీభవిస్తూ ఆ ప్రతిపాదనను బలపరిచాయి.

చెకొస్లోవేకియా ప్రతినిధి ప్రొఫెసర్ హాజెక్ మాటాడుతూ చర్చనువాయిదావేయడంవల్ల ఇరుదేశాలమధ్య కొంత పరస్పర అంగీకారం కుదరగలదనే ఉద్దేశంతో తాను గతమంగళవారం వాయిదా ప్రతిపాదన చేశామన్నారు.

సోవియెట్ ప్రతినిధి డాక్టర్ నికొలాయ్ ఫెడరెంకో మాటాడుతూ పాకిస్థాన్ విజ్ఞప్తిని అంగీకరించినటే ఇండియా విజ్ఞప్తిని కూడా అంగీకరించాలని తామిదివరకే భద్రతాసంఘానికి విజ్ఞప్తిచేశామని, చెకొస్లోవేకియా ప్రతిపాదనపట్ల తమవైఖరిని కూడా స్పష్టంచేశామని, ఇండియా విజ్ఞప్తిని అంగీకరించనట యితే అది చాలా అన్యాయంగా వుంటుందని, ఇండియా విజ్ఞప్తిని భద్రతాసంఘం అంగీకరించాలని తమ ప్రతినిధివర్గం భావిస్తున్నదని అన్నారు.

చైనా ప్రతినిధి శ్రీ తీ కూడా పెక్కురు సభ్యులు ఆమోదించిన బ్రాజిల్ ప్రతినిధివర్గం అభిప్రాయంతో ఏకీభవిస్తున్నామన్నారు.

తర్వాత పాకిస్థాన్ ప్రతినిధి శ్రీ భుట్టో మాటాడుతూ బ్రాజిల్ ప్రతినిధి ప్రతిపాదించిన విజ్ఞప్తిని పాకిస్థాన్ జాగ్రత్తగా గమనించిందని, కాశ్మీర్‌లో పరిస్థితి చాలా తీవ్రంగా వున్నదని, సభ్యులుచేసిన విజ్ఞప్తిని కాదని ఇండియా అక్కడ పరిస్థితులను మరీక్లిష్టంగా తయారుచేసేట్లు యితే భద్రతాసంఘం సమావేశాన్ని వాయిదా వేసిన తేదీకి లోపలే జరపాలని పాకిస్థాన్ ఒత్తిడి చేయువలసి వుంటుందని అన్నారు.

ఇటువంటి పరిస్థితి ఏర్పడదని, అక్కడి పరిస్థితిని సమితి జాగ్రత్తగా పరిశీలించగలదని తామాశిస్తున్నామని కూడా ఆయన అన్నారు.

శ్రీ చక్రవర్తి ప్రసంగం

భారతప్రతినిధి శ్రీ చక్రవర్తి ప్రసంగిస్తూ తమ ఇబ్బందులను పరిశీలించి మే 5 వ తేదీవరకు చర్చను వాయిదా వేయడానికంగీకరించిన భద్రతాసంఘ సభ్యులకు కృతజ్ఞత తెలిపారు.

సభ్యులు చేసిన విజ్ఞప్తులలో భా.. లు తనకు

(మిగతా 2 వ పేజీలో)

అయూబ్‌కు ప్రధాని నెహ్రూ సందేశం

మత సామరస్య సాధనకు విజ్ఞప్తి

(ఆంధ్రప్రభ విలేఖరి)

న్యూఢిల్లీ, మార్చి 21:— ఇండియా పాకిస్థాన్ సంబంధాలలో నానాటికి విషమిస్తున్న పరిస్థితి మరింత తీవ్రరూపం ధరించకుండ అరికట్టే నిమిత్తం ప్రధాని నెహ్రూ స్వయంగా చొరవ తీసుకొని ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌కు లేఖ వ్రాశారని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

భారత ఉపఖండంలో మత కల్లోలాల వల్ల రాగల తీవ్రపరిణామాలకు ఆందోళనవెలిబుచ్చుతూ రెండు దేశాల ప్రభుత్వాలు స్వయంగాను, ఉమ్మడిగాను మత సామరస్య సాధనకు అవసరమైన చర్యలు తీసికోవాలని శ్రీ నెహ్రూ విజ్ఞప్తి చేశారని కూడా తెలుస్తున్నది.

పాకిస్థాన్‌లోని భారత హైకమిషనర్ శ్రీ జి. పార్థసారథి ద్వారా శ్రీ నెహ్రూ అయూబ్‌ఖాన్‌కు ఈ సందేశాన్ని పంపారు. ఢిల్లీలో భారత ప్రభుత్వంతో సంప్రతింపులు జరిపిన పిమ్మట గురువారంనాడు శ్రీ జి. పార్థసారథి కరాచీకిబయలుదేరి వెళ్లారు.

అయితే అయూబ్‌ఖాన్‌తో సమావేశాన్ని కాని ఇండియా పాకిస్థాన్‌ల మధ్య ఏస్థాయిలో నయినా సంభాషణలు కాని జరపాలని ప్రధాని నెహ్రూ సూచించినదీ లేనిదీ తెలియదు.

కాశ్మీర్ వివాదంపై మే అయిదు వరకు భద్రతాసంఘం సమావేశం వాయిదాపడినందున రెండు దేశాలలోను ప్రశాంతవాతావరణాన్ని నెలకొల్పడానికి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రధాని తన అభిలాషను వెలిబుచ్చినట్లు తెలుస్తున్నది.

భారత ఉపఖండంలో మత సామరస్య సాధనకు సమష్టిగా విజ్ఞప్తిచేయాలన్న ప్రెసిడెంట్ రాధాకృష్ణన్ విజ్ఞప్తిని పాకిస్థాన్ యిప్పటికే నిర్లక్ష్యం చేసివున్నందున, ప్రధాని నెహ్రూ లేఖ పట్ల పాకిస్థాన్ సుముఖత వెలిబుచ్చే అవకాశం కలదని పరిశీలకులు భావిస్తున్నారు. రెండుదేశాల హోంశాఖల మంత్రులు సమావేశమై మైనారిటీ వర్గాల ప్రజలలో విశ్వాసం పెంపొందించడానికి చర్యలు తీసికోవాలన్న ఇండియా సూచనను కూడా పాకిస్థాన్ ఖాతరు చేయలేదు.

సోవియెట్ అధికారులచే అమెరికన్ వైమానికోద్యోగి విడుదల

బెర్లిన్, మార్చి 21:— మార్చి 10 వ తేదీన తూర్పు జర్మనీలో సోవియెట్ ఫైటర్ విమానం కూల్చివేసిన అమెరికా విమానంలోని ఉద్యోగి లెఫ్టినెంట్ హెరాల్డ్ వెల్ష్‌ను నేడు విడుదలచేశారు. సరిహద్దు సమీపంలో వదిలిపెట్టిన వెల్ష్‌ను తీసికొని రావడానికి ఒక అంబ్యులెన్సు కారును అమెరికన్ అధికారులు పంపారు.

అమెరికన్ విమానాన్ని కూల్చివేసినప్పుడు వెల్ష్‌కు గాయాలు తగిలాయి. ఇతను కాక మరి ఇరువురు వైమానికోద్యోగులు కూడా సోవియెట్ అధికారుల నిర్బంధంలో వున్నట్లు తెలుస్తున్నది.

ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల నిలుపుదల

విజయవాడ డిస్ట్రిక్ట్ మున్సిఫ్ ఉత్తరువు

విజయవాడ, మార్చి 21:— మార్చి 22 వ తేదీన జరుగనున్న ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎన్నికలను తాత్కాలికంగా నిలుపుదలచేస్తూ, విజయవాడ డిస్ట్రిక్టు మున్సిఫ్‌మహమ్మద్ అబ్దుల్ జాదులా సిద్దికీ నేడు ఉత్తర్వు చేశారు.

విజయవాడకు చెందిన శ్రీ తొత్తడి చినసత్యనారాయణ పెట్టుకున్న దరఖాస్తు పరిశీలనపూర్తి అయ్యేవరకు 22 వ తేదీన గాని, ఆ తరువాత కాని, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక సభ్యుల ఎన్నిక జరుగరాదని డిస్ట్రిక్టు మున్సిఫ్ ఉత్తర్వు చేశారు.

విజయవాడ పట్టణ నియోజకవర్గంనుండి కాంగ్రెసు ఎన్నికలు జరిగే వరకు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎన్నికలు శాశ్వతంగానిలుపుదల చేయాలని శ్రీ తొత్తడి చినసత్యనారాయణ తన దరఖాస్తులో అర్థించారు. విజయవాడ కాంగ్రెస్ ఎన్నికలు వాయిదా వేసినందున ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి తాను మరికొందరు పోటీ చేయడానికి వీలులేకుండా పోయిందని, తమకు నచ్చిన వ్యక్తిని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పోటీ లేకుండా ఎన్నిక కావడానికి వీలుగా ప్రతివాదులు విజయవాడ కాంగ్రెస్ ఎన్నికలను కుత్సితబుద్ధితో వాయిదావేయించారని శ్రీ చినసత్యనారాయణ తన దరఖాస్తులో ఆరోపించారు.

ఈ దరఖాస్తును పురస్కరించుకొని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక సభ్యులఎన్నికను మార్చి 22 వ తేదీన గాని, ఆ తరువాతగాని నిర్వహించరాదని ప్రదేశ్ కాంగ్రెసు రిటర్నింగు ఆఫీసరు శ్రీ కృష్ణ ప్పను, ప్రదేశ్‌కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బ్రహ్మయ్యను, జిల్లా రిటర్నింగు ఆఫీసరు శ్రీ గారపాటి చినకనకయ్యను డిస్ట్రిక్టు మున్సిఫ్ ఆదేశించారు.

దరఖాస్తుదారుని తరుపున న్యాయవాదులు శ్రీ ఎం. వి. శివశర్మ, శ్రీ డి. వి. దాసు కోర్టుకు హాజరయ్యారు.

శ్రీ పియరీ శాలింగర్ స్థానంలో శ్రీ జార్జి రీడీ నియామకం

వాషింగ్టన్, మార్చి 21:— శ్రీ పియరీ శాలింగర్ రాజీనామా చేసిన వైట్‌హౌస్ ప్రెస్ కార్యదర్శి పదవిలో శ్రీ జార్జి రీడీని నియమించారు. శ్రీ రీడీ నిన్న పదవిని స్వీకరించారు. ఆరడుగుల 3 అంగుళాల ఎత్తుగల శ్రీ రీడీ పత్రికా విలేఖరిగా పనిచేస్తూ ప్రెసిడెంట్ జాన్సన్‌కు పరిచయుపయ్యారు. 1960 లో శ్రీ జాన్సన్ వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన పిదప శ్రీ జార్జి రీడీ ఆయన ప్రత్యేక సహాయదారుడుగా నియమించబడ్డారు.

వారణాశిలో రాజేంద్రబాబుఘాట్

వారణాశి, మార్చి 21:— గంగానదీతీరానగల చారిత్రాత్మక "ఘోరాఘాట్"కు స్వర్గీయ రాజేంద్రప్రసాద్ గౌరవార్థం "రాజేంద్రబాబుఘాట్" పేరును పెట్టడానికి వారణాశి నగర పాలకసంఘం నిర్ణయించింది.

ఈ ఘాట్ నూతఅభివృద్ధి చేయడానికి ప్రస్తుత బడ్జెటులో లక్షరూపాయలను కేటాయించారు.

కాశ్మీర్ సరిహద్దు గ్రామంపై తిరిగి పాకిస్థానీల దాడి

న్యూఢిల్లీ, మార్చి 21 :— కాశ్మీర్ సరిహద్దులలో ఛాల్యాల్ మాలా అను భారతీయ గ్రామంపై 19 వ తేదీన 15 మంది సాయుధులైన పాకిస్థానీలు దాడిచేశారని, భారతీయ గస్తీదళం తిరిగి కాల్పులు జరిపినందున వారు పారిపోయారని తెలియవచ్చింది.

గత నాలుగురోజులలోను ఈ గ్రామంపై పోలీసులు దాడిజరపడం ఇది రెండవసారి. మార్చి 15 వ తేదీన మొదటి దాడి జరిగింది. ఆ సందర్భంలో 25 మంది పాకిస్థానీలు గ్రెనేడ్లతో దాడిచేసి నలుగురు గ్రామీణులను చంపివేశారు.

ఛాల్యాల్‌మాలా గ్రామం అక్‌నూర్ ప్రాంతసమీపంలో ఉంది. ఈ ప్రాంతంలో పాకిస్థానీలు కందకాలు త్రవ్వుతున్నట్లు తెలుస్తున్నది.

త్రివేండ్రం, మార్చి 21 :— త్రివేండ్రం సమీపంలో నేడు పిడుగుపాటువల్ల నలుగురు మరణించారు. చనిపోయినవారిలో భార్యాభర్తలున్నారు. వీ రిద్దరూ చనిపోయినా వీరి తాలూకు ఏడుగురు పిల్లలు సురక్షితంగా ఉన్నారు.

నేటి మధ్యాహ్నం త్రివేండ్రం నగరప్రాంతంలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది.

జంషెడ్పూర్ అల్లరులలో 31 మంది మృతి

—పట్టణంలో కర్ఫ్యూ విధింపు

పాట్నా, మార్చి 21 :— ఉక్కు పరిశ్రమ స్థావరమైన జంషెడ్పూరు పట్టణంలో నిన్న ప్రారంభమైన సంఘటనలను పురస్కరించుకొని సాగిన కత్తిపోటులు, గృహదహన ప్రయత్నాలు మున్నగు వాటి ఫలితంగా నేటి తెల్లవారుజాము రెండుగంటలయేసరికి మొత్తం 31మంది మరణించినట్లు నేటి ఉదయం ఇక్కడ అధికారరీత్యా తెలియవచ్చినది.

నిన్న ఈ పట్టణంలో రాత్రి 9—0 గంటల నుంచి ఉదయం 5—0 గంటలవరకు విధించబడిన కర్ఫ్యూ రేపుకూడా కొనసాగించబడుతుంది.

లోకసభలో యాత్రైలాఅల్లర్ల ప్రస్తావన

న్యూఢిల్లీ, మార్చి 21:— రూర్కెలాలో నిన్న జరిగిన సంఘర్షణలను గురించి శ్రీ యన్. జి. రంగా (స్వతంత్ర) నేడు లోకసభలో రక్షణ డిమాండులపై చర్చకు ముందు ప్రస్తావించారు.

"విశాఖ ఫ్లోర్ మిల్సు" వారి

ప్రఖ్యాతి చెందిన 'నాగలి బ్రాండ్'

మైదా, రవ్వా, ఆటా వస్తువులనే



ఎల్లప్పుడు వాడండి

Grams: Flour | ఆఫీస్ : | Phones: Office: 749 Mills: 372

విశాఖ ఫ్లోర్ మిల్సు,

అల్లూరి సీతారామరాజు రోడ్,

సూర్యాబాగ్, విశాఖపట్నం-2.



B.B.C
బనియన్లు
శ్రీ పి. సుబ్బారావు

వైద్యము
ఉచితము! బొల్లికి! ఉచితము!
బొల్లివ్యాధి కుదరదని చాలామంది అనుకుంటారు. కాని అది నిజంకాదు. మేము బాగా వాడిచూచి పరిశోధనచేసి తయారుచేసిన మందుతో కుదర్చగలము. 'శివాత్రనాక్' అను మందుతో కుదర్చబడును. శరీరం ఏ భాగంలో ఉన్న తెల్ల మచ్చ కైనను నివారించబడును. వేలాది యోగ్యతాపత్రములు కలవు. ఒక బాటిల్ పొందు ఉచితంగా పంపబడును.
Manager.
LAKHANPHARMACY (1)
Po:—Lalbigha (GAYA)

ఖాస్ జనతా
కిరోసిన్ కుక్కర్
వంట బాగా
తేలికగా చేసుకోండి
ది ఓరియంటల్ మెటల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్
77. లా అలార్ స్ట్రీట్, కలకత్తా-13.
KALPANA-T8.

అది కొత్తది!
అది విశిష్టమైనది!
సువాసన
ఫెనైల్
రీగల్ ఫానిజెరం

బంగళాలు, భోజనశాలలు, హోటళ్ళు, పబ్లిక్ రవాణాబండ్లు, థియేటర్లు, బస్సు గదులు, వర్కింగ్ హాలులు, వగైరాల లోపలి భాగములకు వాడుటకు ఆహ్లాదకరమైన పరిమళముగల అంటువ్యాధినివారక ద్రవము, పటువైన క్రిమిహారిణి, పరిశుభ్రపరచునది. ఆహ్లాదకరము ప్రశాంతమునైన వాతావరణానికి దీనిని నేడే వాడి చూడండి.

750 ఎం. ఎల్ (24 ఔ) సీసాలలోను, 4 లీటర్ (మ్యాకాపు టిన్నులలోను, 20 లీటర్ డమ్ములలోను లభిస్తున్నది.

ధరలు సరసము:
ప్రతి ... డిస్ట్రిబ్యూటర్లు కావలెను.

వివరములకు:
కృష్ణా, గోదావరి జిల్లాలకు డిస్ట్రిబ్యూటర్లు:
మెసర్స్. శేఖర్ ఎంటర్ ప్రైజెస్
బ్రహ్మంపేట, శేకర్ జమీందార్‌వీధి,
విజయవాడ-2. ఏలూరు.

ఉత్పత్తిదారు:
రీగల్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్,
మద్రాసు—14.

రీ-టెండరు నోటీసు

స్త్రీలు, పిల్లల ప్రభుత్వ విక్టోరియా ఆసుపత్రి, విశాఖపట్నం.

విశాఖపట్నంలోని స్త్రీలు, పిల్లల ప్రభుత్వ విక్టోరియా ఆసుపత్రికి తే. 1—5—1964 నుంచి 31—3—1965 వరకు ఒక సంవత్సరకాలానికి కావలసిన ఆహారపదార్థములు, ఇతర సామానులు సప్లయి చేసేనిమిత్తం సీల్డుటెండర్లు డూప్లికేటులో స్త్రీలు, పిల్లల ప్రభుత్వ విక్టోరియా ఆసుపత్రి సూపరింటెండెంట్‌గారిచే వారి ఆఫీసులో తే. 30—4—1964 దీ సోమవారం మధ్యాహ్నం రెండుగంటలవరకు తీసుకొనబడును. ఆస్పత్రికి కావలసిన ఆహారపదార్థములు ఒకటవ గ్రూపులో ఇడ్లీలు, రెండవ గ్రూపులో వెన్న, పరియకాలోలుగునుండి ఆరు గ్రూపులలోయున్న పదార్థములు ప్రతి ఒక్క గ్రూపుకు టెండరు షరతుల కాపీలు కావలసిన సామానుల షెడ్యూలు, రెండు టెండరు ఫారములు ఆస్పత్రి సూపరింటెండెంటు ఆఫీసునుండి పొందవచ్చును. ప్రతి ఒక్క గ్రూపుకు ఫారములు వగైరాలకు రూ. 5—లు (ఐదురూపాయలు) చెల్లించవలయును. సదరు రుసుము ప్రత్యేక చలానుద్వారా రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియాలోగాని, స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియా, ఏ బ్రాంచిలోనైనా గాని, గవర్నమెంటు ట్రెజరీలోగాని ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు ... XXIII మెడికల్ జె. మిస్‌లేనియస్ ... క్రింద చెల్లించి సదరు చలాను ... ఫారములు పొందుటకు దాఖలుచేసే దరకాస్తుతో జతపరచి, పంపవలెను. టెండరు ఫారము ప్రతిసెట్టుకు పది నయాపైసలు ... ఫారములు ... సప్లయి చేసుకొనవలెను. ఆస్పత్రి ఆఫీసువద్ద నగదుగా ... స్వీకరించబడును.

...—10—1963 వ తేదీగాని, తరువాత ... ఆఫీసుదారు గారి నుండి పొందిన సాల్వెన్సీ సర్టిఫికేట్టును టెండరు ఫారముతో జతపర్చి పంపవలెను. ఆ సర్టిఫికేటు నకలుకాపీ ఏ ఒక గెజిటెడ్ ఆఫీసరుచేత ఎటెస్టు చేయించియైనా పంపవలెను. సేల్సుటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు ఇన్‌కంటాక్సు వెరిఫికేషన్ సర్టిఫికేటు సర్టిఫికేటు ఫారములలో తీసుకొని అవి కూడా టెండరు ఫారములతో జతపరచి పంపవలెను.

(సం) సి. వి. రమణి,
సూపరింటెండెంట్,
స్త్రీలు, పిల్లల ప్రభుత్వ విక్టోరియా ఆసుపత్రి, విశాఖపట్నం.
Ad. 402/64-1.

శ్రీ క్రోధినామ సంవత్సర
అధికచైత్ర శుద్ధ నవమి
1964 మార్చి 22, ఆదివారం
శుద్ధ నవమి ఏ. 1—22 వరకు
పునర్వసు రా. 1—6 వరకు
వర్జ్యం: వ 1—47నుండి 3—17 వరకు

ఆధ్యాత్మిక విప్లవం

ప్రపంచంలో ఇప్పుడు మనం చూచేవిప్లవాలు భౌతిక, నైతికాది లక్ష్యములతో ప్రేరితమైనవి మాత్రమే. ఆధ్యాత్మిక లక్ష్య ప్రేరితమైన విప్లవమింకా జరగవలసి వున్నది. దానికి సంబంధించిన కొంటాలుమాత్రం అక్కడక్కడ లేచి మనకు కనిపిస్తూ వుంటాయి. భావి యుగంలో మానవజాతి ప్రగతిస్వరూపాన్ని నిర్ణయిస్తుంది ఆధ్యాత్మిక విప్లవం.

—శ్రీ అరవింద.

ఆంధ్రప్రభ
1964 మార్చి 22, ఆదివారం

ప్రతీకార విధానం ఇది కాదు!

పదహారు సంవత్సరాల క్రిందటి దేశ విభజనంనాటి ఘోర సంఘటనలను బోలినవి తిరిగి ఈ పవిత్రావనిలో ప్రత్యక్షం కావలసినదేనా? అహింసాయోగ విష్ణలో ఆత్మబలిదానం సమర్పించిన గాంధీ మహాత్ముని జగత్ప్రసిద్ధ నౌకాళీయాత్ర సందేశాలు అప్పుడే మరుగున పడిపోయాయా?

భారతదేశంలోని కలకత్తా, రూర్కెలా, రాయఘడ్, బొంబాయి, వంటి ప్రాంతాలలో మైనారిటీ వర్గాలపై ఈ వారంలో జరుపబడిన అత్యాచారాల వార్తలు వింటూవుంటే, హృదయం చాల సంక్షోభించి పోతున్నది. మతప్రమేయం లేని సెక్యులర్‌రాజ్యాంగాన్ని రూపొందించుకొని అమలు జరుపుతూ విశాలదృష్టికి పేరొందిన మన దేశంలోనేనా ఇంకా ఇటువంటి వైపరీత్యాలు జరగవలసినవి?

ఇంతకంటె ఘోరమైన సంఘటనలే అవతల తూర్పు పాకిస్థాన్‌లో జరుగుతున్నమాట వాస్తవమే. ఒక్క హిందువులకేకాక, మైనారిటీ వర్గాలకు చెందిన క్రైస్తవులు, బౌద్ధులు మున్నగువారికి కూడా అచట రక్షణఅనేది లేకుండాపోయింది. వేలకువేలు కుటుంబాలు అటు అస్సాముకూ, ఇటు పశ్చిమ బెంగాలుకూ భయార్తితో వచ్చి చేరుకుంటున్నాయి. తూర్పు పాకిస్తాన్ దుండగుల చేతులలో వారెటి యమయాతనలకు గురి అయివుంటారో తేలికగా నే ఊహించుకోవచ్చు.

పాకిస్తాన్ ప్రభుత్వం పనికట్టుకొని ఈ దుండగులను ఇట్టి అకృత్యాలకు ప్రేరేపించిందనడానికి సందేహంలేదు. కాశ్మీరు సమస్య తానను కొన్న విధంగా పరిష్కారమయ్యే అవకాశం గోచరించడం లేదన్న అక్కసు కొద్దీ, ఎక్కడపడితే అక్కడ కల్లోలాలు పుట్టించడమే పనిగా పెట్టుకొన్నది పాకిస్తాన్ ప్రభుత్వం. కాశ్మీరులో యుద్ధవిరమణ రేఖవద్ద చీటికీ మాటికీ జరుపుతూవున్న కవ్వింపు చర్యలూ, తూర్పు పాకిస్తాన్‌లో మైనారిటీ వర్గాలపై ఈ దౌర్జన్యాలూ ఈ కుత్సిత తంత్రంలోని భాగాలే.

యుద్ధవిరమణరేఖ వద్ద పాకిస్తానీ కవ్వింపు చర్యలకు మన సైనిక దళాలే తగిన సమాధానమివ్వడానికి సిద్ధంగా వున్నాయి. తూర్పుపాకిస్తాన్‌నుండి శరణార్థులై వచ్చిన వేలకొలది కుటుంబాలకు ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహారు, ఒరిస్సా, మహారాష్ట్ర మున్నగు ప్రాంతాలలో స్థిర నివాససౌకర్యాలు కల్పించడానికి ఏర్పాటులన్నీ హుటాహుటిని జరుగుతున్నాయి. ఈ కర్తవ్యాలను మనం సక్రమంగా నిర్వహించడమే పాకిస్తానుకు మనం ప్రస్తుతం గట్టిగా ఇవ్వవలసిన సమాధానం.

అయితే, పాకిస్తాన్ వాంఛించేది ఇదికాదు. భారతదేశంలో కూడా కల్లోలాలు పుట్టాలని దాని కోరిక. తూర్పు పాకిస్తాన్‌లో మైనారిటీ వర్గాలపై జరిగిన హింసాకాండ వంటిదే భారతదేశంలోని మైనారిటీ వర్గాలపైకూడ జరిగితే దానికి కన్నులపండుగ. హింసల పాలయ్యేది తమ మతస్థులేననేది దానికి తెలుసు. అయితేనేమి? తమ మతస్థులు ఏ యాతనల పాలైనా భారతదేశాన్ని అది దోసుకోడానికి మాత్రం తనకు మంచిఅవకాశం లభిస్తుంది. మతకలహాలకు భారతదేశం పాకిస్తానుకు తీసిపోదని లోకానికి రుజువు చెయ్యడమే దానికి కావాలి.

పాకిస్తాన్ పన్నిన ఈ కుటిల తంత్రంలో భారతీయులు ఎంతమాత్రమూ పడకుండావుంటే ఎంతో బాగుండేది. కాని, దురదృష్టవశాత్తూ పైన పేర్కొన్న స్థలాలలో మైనారిటీ వర్గాలపై అత్యాచారాలు జరగడం తప్పలేదు. ఈ సంగతి తలచుకొన్న కొలదీ చాల బాధగా ఉంటుంది. తూర్పు పాకిస్తాన్‌లో హిందువులు మొదలైన వారిపై జరిగిన హింసాకాండకు ఈ భారతీయ ప్రాంతాలలోని ముస్లిములు ఎంతమాత్రం బాధ్యులు కారు. అయినా, కేవలం ముస్లిములన్న హేతువుచేత ఆ అమాయకులను కొందరు దుండగులు హింసించడం జరిగింది. తూర్పు పాకిస్తాన్‌లో హిందువులపై జరిగిన హింసకు ఇదే ప్రతీకారమని వారి ఉద్దేశం కాని, ఎన్నివిధాల ఆలోచించినా ఇది ప్రతీకారం ఎట్లవుతుందో బోధపడడంలేదు. భారతదేశంలో కూడా ఇలాంటి సంఘటనలను జరగనివ్వడం పాకిస్తాన్ కుటిలనీతిని సఫలం చెయ్యడమే అవుతుందిగాని పాకిస్తాన్‌కు ప్రతీకారం చెయ్యడం ఎన్నటికీ కానేరదు. పాకిస్తాన్‌కు ప్రతిక్రియ ప్రభుత్వం స్థాయిలో మాత్రమే జరగవలసివుంటుంది. అందుకు భారత ప్రభుత్వానికి భారతీయ పౌరులు సంయమంతో తగిన సహకారం అందివ్వడమే కావలసినది.

రూర్కెలాలో పరిస్థితులను అదుపులోకి తీసుకు రావడానికి సైనికదళాలను పిలిపించవలసి వచ్చింది. ఇంతటితోనైనా ఇటి దుష్సంఘటనలు భారతభూమిలో శమించి పోగలవని ఆశిస్తున్నాము. దుండగుల పట్ల ప్రభుత్వం కఠినచర్యలు వెంటనే తీసుకుంటేతప్ప, వీరి ఆకతాయితనం అదుపులోనికిరాదు. లాజావాద్రలను బటి జంషెడ్పూరుకు కూడా ఈ దావాగ్ని వ్యాపించినటు తెలుస్తున్నది. ప్రభుత్వం సహస్రాక్షి, సహస్ర బాహువునై ఈ చిచ్చులను వెంటనే పూర్తిగా చల్లార్చివెయ్యడం అవసరం.

సాంస్కృతిక అకాడమీలకు ప్రభుత్వ అదనపు సహాయం

లలితకళా అకాడమీ వార్షిక ప్రదర్శన సమావేశంలో ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, మార్చి 20.—

ప్రభుత్వం మంజూరుచేసే సొమ్ము నిజంగా కళారాధకులను ప్రోత్సహించుటకే వినియోగపడేటట్లయితే మరికొన్ని లక్షల రూపాయలు సాంస్కృతిక అకాడమీలమీద వెచ్చించడం ప్రభుత్వం బరువుగాను, భారంగాను భావించదు అని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేటిరాత్రి ఆంధ్ర సారస్వత పరిషన్మందిరంలో లలితకళా అకాడమీవారి వార్షిక ప్రదర్శనను ప్రారంభిస్తూ అన్నారు.

"వివిధ ప్రాజెక్టుల నిమిత్తం కోట్లకుకోట్లు వెచ్చించే ప్రభుత్వం సారస్వత, నృత్య, నాటక, సంగీత, చిత్రలేఖనాది లలితకళలపై మరికొంత సొమ్మును తేలిగ్గా వెచ్చించగలదు. ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రభుత్వంపైన వివిధకళలను అనేక మార్గాలలో ప్రోత్సహించవలసినబాధ్యత ఉంది. ఆ దృష్టితోనే మనరాష్ట్రంలో సాహిత్యసంగీత నాటక, లలితకళా, విజ్ఞాన అకాడమీలు నెలకొల్పబడినవి. ఇవికాక క్రీడాసమితికూడ మరియొక అకాడమీ.

యువతీయువకులలో శమీగర్భనిక్షిప్తస్నిగ్ధమై వున్న సృజనాత్మకశక్తిని యీ అకాడమీలు మేల్కొలపాలి. అట్టి ప్రోత్సాహం లభించకపోతే ఒకస్థాయికిచేరినతరువాత యీ శక్తియుల కరుచుకుపోయిగుంటపూలువూయడం ప్రారంభిస్తుంది. ఆంధ్రప్రదేశ్‌కు కళారంగంలోకీర్తిప్రతిష్ఠలు సమకూరాలంటే కళారాధకులలో వున్ననిజమైన విలువను, భావనాశక్తిని గుర్తించి అది బహుముఖంగా వికసించి, పరిమళించడానికివలయు అవకాశాలను ఎంతటి కష్టనష్టాలకైనా, త్యాగానికైనా వెనుదీయక కల్పించాలి."

కళారాధకులకు నగదుగాను, ఉపకారవేతన రూపంలోను బహుమతుల నియ్యడాన్ని శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్లాఘించారు. మన రాష్ట్ర కళాబృందాలను ఇతర రాష్ట్రములలో ప్రదర్శించి, యితర రాష్ట్రములవారి కళాసృష్టి ప్రదర్శనములను మనరాష్ట్రంలో ఏర్పాటుచేయవలసి వుంటుందని ముఖ్యమంత్రి సూచించారు.

ప్రదర్శనలో ఉత్తమమైనదిగా ఎన్నికైన ''పడవలు'' అనేతైలవర్ణచిత్రాన్ని రచించిన శ్రీ ఎ. రహీం హైదరాబాదుకు ముఖ్యమంత్రి అకాడమీ తరవున స్వర్ణపతకాన్ని బహూకరించారు.

శ్రీ వాసుదేవపాత్రల్, పి. గౌరీశంకర్, నరేంద్రరావ్, వి. హనుమంతరావు, తహర్ అహమ్మద్, కె. శేషగిరిరావు, ఎం. ఎ. కరీమ్, ఎం.అజీజ్,కుమారి దాశరథిమధుర్ గార్లకు కూడా బహుమతు లివ్వబడినవి.

అకాడమీ కార్యదర్శి శ్రీ ఎల్. ఎన్. గుప్త బహుమతి ప్రదాన పత్రికలను చదివారు.

సభాప్రారంభంలో లలితకళా అకాడమీ అధ్యక్షులు శ్రీ ... సదస్యులకూ స్వాగతంచెప్పారు.

వందన సమర్పణచేస్తూ ఎల్. ఎన్. గుప్త మేలోగాని జూన్‌లోగాని బొంబాయి, బరోడా, ఇండోరులలో ఆంధ్ర లలితకళా అకాడమీవారి తరవున ప్రదర్శనము ఏర్పాటుచేయబడినవనీ, మద్రాసు, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కళారాధకుల రచన లిచట ప్రదర్శింపబడగలవని వెల్లడించారు.

మధ్యప్రదేశ్ అసెంబ్లీలో పి. ఎస్. పి. సభ్యుల వాకౌట్

భోపాల్, మార్చి 21:— మధ్యప్రదేశ్ అసెంబ్లీలోని ప్రజాసోషలిస్టుపార్టీ సభ్యులు శ్రీ పి.పి. తెవారీ నాయకత్వాన నిన్న సభనుంచి వాకౌట్ చేశారు.

పి. ఎస్. పి. సభ్యులకు స్పీకర్ చాల తక్కువ వ్యవధి కేటాయించినందుకు నిరసనగావారు ఇలా సభనుంచి నిష్క్రమించారు.

స్పీకర్, జనసంఘం, తదితరపార్టీల సభ్యులకు ఎక్కువవ్యవధి కేటాయిస్తున్నారని కూడా వారు ఆరోపించారు.

విద్యాశాఖ పద్దులపై చర్చజరుగుతున్నసందర్భంలో శ్రీ తెవారీ ఒక 'పాయింట్ ఆఫ్ ఆర్డర్'ను లేవగా, అవిషయం తరవాత ఆలోచిస్తామని ఇప్పుడు వ్యవధిలేదని స్పీకర్ తెలియజేయడం జరిగింది. ఇందుకునిరసనగా పి. యస్. పి. సభ్యులు సభనుంచి నిష్క్రమించారు.

జయపూర్‌కు శ్రీ కామరాజ్ ఆగమనం

క్షామబాధిత ప్రాంతాలలో పర్యటించే నిమిత్తం

జయపూర్, మార్చి 21:— రాజస్థాన్‌లో క్షామానికి గురియైన ప్రాంతాలలో నాలుగు రోజులపాటు పర్యటించేనిమిత్తం కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్ నిన్న మధ్యాహ్నం ఢిల్లీ నుంచి ఇక్కడికి వచ్చారు.

విమానాశ్రయంవద్ద ఆయనకు ఘనస్వాగతం ఇవ్వబడింది. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా, ఆయన మంత్రివర్గ సహచరులు ప్రదేశ్‌కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ హెచ్. జోషి ప్రభృతులు విమానాశ్రయంవద్ద హాజరై శ్రీ కామరాజ్‌కు స్వాగతం ఇచ్చారు.

తరవాత కాంగ్రెస్ అధ్యక్షుడు కారులో ముఖ్యమంత్రి నివాసభవనానికి వెళ్ళారు.

యెమెన్ ప్రెసిడెంట్‌కు శ్రీ కృశ్చేవ్ స్వాగతం

మాస్కో, మార్చి 21:— యెమెన్ ప్రెసిడెంట్ అబ్దుల్లా అల్ సలాల్ నిన్న తాష్కెంట్ నుంచి నల్లసముద్రతీరంలోని కజీపీకి వచ్చినప్పుడు ఆయనకు సోవియెట్ ప్రధాని కృశ్చేవ్ స్వాగతమిచ్చినట్టు సోవియెట్ వార్తాసంస్థ ''టాస్'' ప్రకటించింది. శ్రీ కృశ్చేవ్ ప్రస్తుతం కజీపీలో వున్నారు.

పొగాకు కార్మికులపై లాఠీచార్జీకి ఎ. ఐ. టి. యు. సి. నిరసన

హైదరాబాద్, మార్చి 20:— గుంటూరు జిల్లా చిలకలూరిపేటలోని పొగాకు ఫ్యాక్టరీ కార్మికులపై పోలీసులు లాఠీచార్జి చేసినందుకు ఇక్కడ ఎ.ఐ.టి.యు. సి. నిరసన ప్రకటించింది.

స్త్రీ పురుష భేదంలేకుండా కార్మికులపై ... లాఠీచార్జి ... సింపదగ్గ విషయమని ఎ. ఐ. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. సత్యనారాయణరెడ్డి అన్నారు.

శ్రీ పోతిన వెంకయ్యచౌదరి మృతి

చీరాల, మార్చి 20:— ఇక్కడికి సమీపాన వున్న కారంచేడులో శ్రీ పోతిన వెంకయ్యచౌదరి(62) మంగళవారం కాలధర్మం చెందారు. ఈయన రాజకీయ బాధితుడు, జిల్లాకాంగ్రెసు గ్రామ పంచాయతీలలో సభ్యుడు. పెక్కు దానధర్మాలు చేశారు. (మ. వి.)

సభలు-సమావేశాలు

భారతీయ వేద, విజ్ఞాన, ధర్మపరిషత్తు మహాసభ

విజయవాడ, మార్చి 21:— ఈ నెల 22 వ తేదీ ఆదివారం సాయంత్రం 5 గంటలకు ఓరియంటల్‌కాలేజీ(గవర్నరుపేట, కాళేశ్వరరావు వీధి) బిల్డింగ్‌నందు శ్రీ తటవర్తి వెంకటరత్నం రాజయోగిగారు ప్రాణాయామసిద్ధి, గాయత్రీ మంత్రరహస్యము, బ్రహ్మోపదేశము, ఆర్షేయ—ఉపనిషద్ధర్మ రహస్యము, ఆత్మజ్ఞత అను విషయములనుగూర్చి ప్రసంగింతురు. ''ఉపన్యాస చక్రవర్తి'' శ్రీ ప్రభాకర ఉమామహేశ్వర పండితులు అధ్యక్షత వహింతురు.

ఆంధ్రా ప్రొవిన్షియల్ హోమియోపతిక్ మెడికల్‌కాలేజి పూర్వవిద్యార్థుల సర్వసభ్యసమావేశం ఈ నెల 22 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు గుడివాడ కాలేజి ఆవరణలో జరుగుతుంది. నూతన కార్యవర్గ ఎన్నికలు జరుగగలవు.

శ్రీ పరమహంస పరివ్రాజకాచార్య శ్రీ రామానంద స్వామివారు, ''ప్రాణాయామం—యోగాభ్యాసం'' గురించి, విజయవాడ, బీసెంట్‌రోడ్డులోని కళ్యాణమండపంలో, 22 వ తేదీ ఆదివారం సాయంత్రం 4—30 నుండి ఉపన్యసించెదరు.

"కాశ్మీర్ సమస్యపై శ్రీ టాల్బాట్ చర్చించలేదు"

లోకసభలో ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, మార్చి 21:— అమెరికా ప్రభుత్వ సహాయ కార్యదర్శి శ్రీ ఫిలిప్స్ టాల్బాట్ ఇటీవల భారత ప్రభుత్వంతో జరిపిన సంభాషణలలో కాశ్మీర్‌కు సంబంధించిన ఏ ప్రతిపాదనమూ అందజేయలేదని, నిన్న లోకసభ సమావేశంలో ప్రధాని శ్రీ నెహ్రూ చెప్పారు.

డాక్టర్ రామమనోహర్ లోహియా అడిగిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, శ్రీ నెహ్రూ ఇండియాలోని అమెరికా రాయబారికూడా 'కాశ్మీర్ సమస్యపై' ఏ విధమైన పథకాన్నిగూర్చి చర్చించలేదని అన్నారు.

శ్రీ టాల్బాట్ అమెరికాప్రభుత్వపు ముఖ్యాధికారి కాదని ఆయన తనను చూడడానికికాక, అమెరికా రాయబార కార్యాలయాన్ని తనిఖీ చేయడానికి వచ్చారని శ్రీ నెహ్రూ అన్నారు.

శ్రీ టాల్బాట్‌ను కలుసుకోవాలనే కుతూహలం తనకు కలుగలేదనీ, పర్యాటకోసం ఆయన తనను కలుసుకోవలెయిందు నిముషాలకాలం సంభాషించి వెళ్ళిపోయారని శ్రీ నెహ్రూ అన్నారు.

శ్రీ హెచ్. సి. మాథుర్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా పాకిస్తాన్‌చైనాల సహకారంగూర్చి అమెరికా చాలా విచారించిందని, ఆ విషయంలో వారేమి చేయుచున్నారో తనకు తెలియదని ప్రధాని అన్నారు.

పాకిస్తాన్,చైనాల 'అపవిత్ర సంబంధం' పట్ల విచారాన్ని వెలిబుచ్చినప్పుడు చైనా ప్రభావంనుంచి పాకిస్తాన్‌ను తప్పించే ఉద్దేశ్యమేదైనా అమెరికాప్రభుత్వానికి వున్నట్లు శ్రీ టాల్బాట్ తెలియజేశారా? అని శ్రీ హెచ్. వి. కామత్ అడిగిన ప్రశ్నకు శ్రీ టాల్బాట్ తమ ప్రభుత్వ సిద్ధాంతాలను గూర్చి ఏ విధమైన హామీ యివ్వలేదని, భారత ప్రభుత్వం ఆయనకు తెలియజేసిన విషయాలన్నీ తమ ప్రభుత్వానికి తెలియజేయగలనని మాత్రమే ఆయన చెప్పారని శ్రీ నెహ్రూ అన్నారు.

అమెరికా రాయబారి భారత ప్రధానితో కాశ్మీర్ విభజనపై ఒక పథకాన్ని గూర్చి చర్చించినట్లు ఆయన శ్రీ ఎన్. సి. చటర్జీకి వ్రాసిన లేఖలో పేర్కొన్నారని, 'ఈ పథకాన్ని గూర్చి శ్రీ టాల్బాట్ వివరించారా ?' అని శ్రీ నాథ్ పాయ్ అడుగగా, తనకు తెలిసినంతవరకూ అటువంటి దేమీ జరుగలేదని, మామూలుగా చాలా విషయాలను గూర్చి తాను రాయబారితో మాట్లాడినట్లు మాత్రమే శ్రీ చటర్జీకి వ్రాశాననీ, కాశ్మీర్ సమస్యపై ఖచ్చితమైన పథకమేదీ లేదనీ అన్నారు.

కాశ్మీర్‌చర్చ వాయిదా

(1 వ పేజీ తరువాయి)

సరిగ్గా అర్థంకాలేదని, అయితే భద్రతాసంఘానికి దాని ఇష్టంవచ్చినప్పుడు సమావేశాన్ని ఏర్పాటుచేసే హక్కు ... చిందని ఆయన అన్నారు.

ఏమైనా ప్రత్యేకనిబంధనలు విధిస్తే వాయిదా వేసిన తేదీకన్నా ముందుగానేచర్చను ఏర్పాటు చేయించడానికిఅవసరమైన పరిస్థితులను సృష్టించడానికి పాకిస్తాన్‌కు అవకాశం ఇచ్చినట్లే అవుతుందన్న విషయాన్ని భద్రతాసంఘం గుర్తించిందా? అని శ్రీ చక్రవర్తి ప్రశ్నించారు.

జనవరిలో భద్రతాసంఘం సమావేశాన్ని ఏర్పాటు చేయించడానికి అది ఒకసంఘటనను సృష్టించిందని, కాని సమితి సైనిక పరిశీలకులు పూర్తిగా పాకిస్తాన్‌పైనే నిందారోపణ చేశారని భారతప్రతినిధి అన్నారు.

''జమ్ము కాశ్మీర్‌ను ఇండియన్ యూనియన్‌లోవిలీనంచేయడానికి ప్రయత్నిస్తూ అక్కడి పరిస్థితిని క్లిష్టంగా తయారుచేయడానికి ఇండియా ప్రయత్నిస్తున్నదని పాకిస్తాన్ అన్నది.

''ఆ రాష్ట్రం ఇండియాలో అంతర్భాగం. దానిపై పాకిస్తాన్ హక్కునుగాని, మాప్రాంత భూభాగంలో తనకుతోచినరీతిలో భారతసార్వభౌమాధికారానికి వ్యతిరేకంగా రాజ్యాంగంలో మార్పులుచేసే భద్రతాసంఘం హక్కునుగాని ఇండియా అంగీకరించదు'' అని ఉద్ఘాటించారు శ్రీ చక్రవర్తి.

ఈ పరిస్థితిలో తాను సృష్ట చేయదలిచానని, ముఖ్యంగా శ్రీ భుట్టో ప్రకటనపై అపార్థాలు రాకుండా వుండడానికి ఈ పరిస్థితిని వివరించానని శ్రీ చక్రవర్తి అభిభాషించారు.

అధ్యక్షుడు శ్రీ సీ పి (చైనా) మాట్లాడుతూ ''పరిస్థితుల దృష్ట్యా ఇండియా, పాకిస్తాన్‌ల ప్రతినిధులు ప్రసంగించడానికి అవకాశ మిచ్చాను. చెకొస్లొవేకియా ప్రతినిధి ప్రతిపాదించినరీతిగా ఈ చర్చను వాయిదా వేయడానికి నేనంగీకరిస్తున్నాను. కాని మరోవైపు ఈ విషయం భద్రతా సంఘంసభ్యుల చేతులలోనే వుంది'' అన్నారు.

తరువాత శ్రీ భుట్టో మాట్లాడుతూ కాశ్మీర్‌లో పరిస్థితిని క్లిష్టం చేయడానికి పాకిస్తాన్ కొన్నిచర్యలు తీసుకోవచ్చునని భారత ప్రతినిధి ఆరోపించడాన్ని ఖండిస్తూ, ''అక్కడి పరిస్థితిని విషమం చేయడానికి పాకిస్తాన్ ఎప్పుడూ ఎటి చర్యతీసుకోలేదు. తద్భిన్నంగా మేమే మిత్రరాజ్యసమితికి సభ్యులుగా వచ్చాము. అదిగనుక సహాయంచేయదలచుకుంటే జమ్మూ, కాశ్మీర్‌లో పరిస్థితిని క్లిష్టంచేయడానికి పాకిస్తాన్ ఎటి చర్యలకు దిగదని సమితికి నేను హామీ ఇస్తాను'' అన్నారు.

అలాగే ఇండియా కూడా హామీ ఇవ్వాలని పాక్ విదేశాంగమంత్రి అన్నారు.

తిరిగి చక్రవర్తి ఇలా అన్నారు: ''అపార్థాలకు అవకాశాలు లేకుండా నేనొక ప్రకటన చేశాను. యుద్ధవిరమణ రేఖవద్ద పరిస్థితిని క్లిష్టంచేయడానికి మేమెట్టిచర్యలకూ దిగలేదు. దాన్నిగురించి ఇక హామీ ఇవ్వనవసరంలేదు.

''కాని అవసరమైతేనే నా హామీని ఇస్తున్నాను. మేమింతవరకూ ఎట్టిచర్యలకు దిగలేదు. ఇకముందుకూడా దిగబోము. కాశ్మీర్‌లో మేము అవసరమనిభావిస్తే రాజ్యాంగవిధానం ప్రకారం ప్రవర్తించమనే హామీని మాత్రం నేను సమితికి ఇవ్వలేదు'' అని భారతప్రతినిధి శ్రీ చక్రవర్తి ముగించారు.

ఆతర్వాత అధ్యక్షులు చర్చను మే 5 వ తేదీకి వాయిదావేశారు.

రక్షణశాఖ కేటాయింపుల వినియోగంపై విమర్శ

దేశరక్షణపట్ల ప్రభుత్వం తగుశ్రద్ధ చూపలేదని లోకసభలో ఆరోపణలు

న్యూఢిల్లీ, మార్చి 21:—

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రక్షణవ్యయంక్రింద వినియోగించడానికై పార్లమెంటు ఆమోదించిన మొత్తం అంతటినీ వెచ్చించడంలో రక్షణమంత్రిత్వశాఖ విఫలమైనదని నిన్న లోకసభలో పలువురు సభ్యులు విమర్శించారు.

గతసంవత్సరంలో రక్షణవ్యయానికిగాను మొత్తం రు. 901 కోట్లు పార్లమెంటు ఆమోదించింది. ఈ మొత్తంలో రు. 853 కోట్లు ఈ నెలాఖరువరకు వెచ్చించవలసి ఉన్నది.

ప్రతిపక్ష సభ్యులు శ్రీమతి రేణుచక్రవర్తి (కమ్యూనిస్టు), శ్రీ ఎన్. జి. రంగా (స్వతంత్ర), శ్రీ శ్యాంలాల్‌శరప్ (కాంగ్రెస్) ప్రభృతులు మాట్లాడుతూ రక్షణమంత్రిత్వశాఖ నిమిత్తం ఆమోదించినమొత్తాలను వినియోగించుకోడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.

శ్రీ ఎన్. జి. రంగా మాట్లాడుతూ, ఒకప్రక్కన పాకిస్తానీదాడులు పదేపదే జరుగుతున్నప్పటికీ, మరొకవైపు చైనీస్ ప్రమాదం తొలగిపోకుండా ఉంటూనే ఉన్నప్పటికీ రక్షణవ్యవహారాల విషయంలో ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా 'నిద్రపోతున్నదని' తీవ్రంగా విమర్శించారు.

కాంగ్రెసు సభ్యుల విమర్శ

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యదర్శులలో ఒకరు శ్రీ రఘునాథ్‌సింగ్ మాట్లాడుతూ, కొంత సూక్ష్మంగా విమర్శచేశారు. ఇట్టి వైఖరి వలన ప్రజలలో విముఖత ఏర్పడగలదని ఆయన అన్నారు.

నేఫాలో చైనీస్‌సైన్యాలు ఖాళీచేసిన ప్రాంతాలలోనికి భారతసేనలను పంపడం జరగదని సింహళ ప్రధానికి శ్రీ నెహ్రూ హామీ ఇచ్చారని చెప్పబడే విషయాన్ని గురించి ప్రస్తావిస్తూ శ్రీ రంగా, ఇలాంటి హామీనే వారి ఒకరు ఇచ్చి ఉన్నట్లయితే వారిని ఒకదేశద్రోహి అని పిలవడం జరిగేదని అన్నారు.

ఇటీవల సంభవిస్తూ వచ్చిన భారత విమాన ప్రమాదాలను గురించి, కాశ్మీర్‌లో విమాన ప్రమాదం, హెలికాప్టర్ నష్టం, ఇల్యూషిన్ విమానం అదృశ్యం కావడం — వీటన్నిగురించి కూడా శ్రీమతి చక్రవర్తి, శ్రీరంగాలు తమ ప్రసంగాలలో విమర్శించారు. రవాణాపరిశోధక శాఖ సరిగా పనిచేస్తూ ఉన్నట్లయితే ఇట్టివి జరిగేవికావని వారు అన్నారు.

రక్షణమంత్రిత్వశాఖ నిర్వహణను తాము హర్షించజాలకుండా ఉన్నామని కూడా స్వతంత్ర పార్టీనాయకులు అన్నారు.

ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు

గతసంవత్సరంలో పథకం రూపొందించుకున్న ... నెలకొల్పడంలో కూడా అభ్యున్నతి చాల మందంగా ఉన్నదనిచెపుతూ సభ్యులు తమ ఆశాభంగాన్ని వ్యక్తపరిచారు.

కాంగ్రెస్‌సభ్యుడు శ్రీ రఘునాథ్‌సింగ్ తమ ప్రసంగంలో అణుశక్తి వినియోగం విషయంలో శాంతియుత విధానాన్ని మనం మార్చుకోవలసి ఉన్నదని, దేశాన్ని సంపూర్ణంగా పరిరక్షించుకోడానికి అణ్వస్త్రాలను అభివృద్ధి పరచుకోవలసి ఉన్నదని తెలియజేశారు.

దేశంలో సూపర్‌సానిక్ (ధ్వనికంటె వేగంగా పోయే) విమానాలను సత్వరం ఉత్పత్తిచేసుకోవాలని కూడా సభ్యులు సూచించారు.

అసెంబ్లీ గ్యాలరీ

రాజులు, రాజభోజాలు, జమీందారులు, దర్పరులు, కవి పండితగాయక సదస్సులు, దేవాలయ ప్రాంగణాలు, దేవదాసీనృత్యాలు — అంతాలు గడిచిపోయినవి. కానీ, చరిత్రలో, సంస్కృతి రంగంలో జమీందారులు, రాజులు, మహారాజులు నిర్వహించిన అభ్యుదయసేవాఘట్టాన్ని మాటుకు మరిచిపోలేము.

ఇవాళ శాసనసభలో సభ్యులు యావన్మంది స్వర్గీయ శ్రీ పిఠాపురం మహారాజావారి దివ్యమూర్తిని సంస్మరించి శ్రద్ధాంజలి ఘటించినప్పుడు ఎవరో చెప్పరాని తీయని బంగారుకాలపు మహాపథంలో జాలిజాలిగా చిరుమబ్బుతునకలవలె మెదలినవి.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు శ్రీ రాజావారి స్మృతిపట్ల సంతాపం వెలిబుచ్చుతూ తీర్మానాన్ని ప్రతిపాదించారు. ఆయన గద్గద అశ్రుపూరిత కంఠస్వరంతో, శ్రీ రాజావారు మన రాష్ట్రానికి చేసిన అమూల్యసేవను ఉగ్గడిస్తూ జోహార్లు సమర్పించారు.

శ్రీ రాజావారు పూర్ణపురుషులు. ఆంధ్రదేశపునరుజ్జీవన వైతాళికులలో శ్రీ రాజావారు ఒకరు. శ్రీ రాజా రామమోహనరాయ్, కందుకూరి వీరేశలింగం పంతులు, సర్ ఆర్. వెంకటరత్నంనాయుడు మొదలైన మహనీయుల సంస్కరణజ్యోతులను శ్రీ రాజావారు ఆంధ్రరాష్ట్రంలో కార్తికదీపాలవలె వెలిగించారు.

ఈవిధంగా ముఖ్యమంత్రి ప్రభృతులు,కొంత సభ్యులు శ్రీవారికి జోహార్లు అర్పించారు. అస్పృశ్యతా నివారణకు, కవి పండితపోషణకు, విద్యాసంస్థల అభ్యున్నతికి శ్రీ రాజావారు చేసినసేవ అమోఘమైనదని శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు ప్రస్తుతించారు. ప్రతిపక్షనాయకులు శ్రీ పి. సుందరయ్యగారు శ్రీ రాజావారికి జోహార్లు అర్పిస్తూ, శ్రీ రాజావారు తమహయాములో ప్రారంభించిన సూర్యరాయ ఆంధ్రనిఘంటువు బృహత్కార్యక్రమాన్ని పూర్తిచేసే బాధ్యతను మన ప్రస్తుత ప్రభుత్వం చేపట్టాలని సూచించారు. ... శ్రీ రాజావారి 70 సంవత్సరాల జీవితం సాంఘిక అభ్యుదయానికే అంకితమైనదని శ్రీ సుందరయ్యగారు ప్రస్తుతించారు.

శ్రీ వీరేశలింగంపంతులుగారు, సర్ ఆర్. వెంకటరత్నంనాయుడుగారు సంఘసంస్కరణకు ఆత్మవంటి వారైతే శ్రీ రాజావారు సంఘసంస్కరణకు శరీరంవంటివారని, వీరేశలింగం ప్రభృతుల ఆదర్శాలను ఆచరణలో పెట్టిన మహనీయవ్యక్తి అని శ్రీ తెన్నేటివిశ్వనాథంగారు అభివర్ణించారు. శ్రీ రాజావారు ఆంధ్రభోజుడు అని అంటే అది అతిశయోక్తి కాబోదని, హరిజనవసతిగృహాలకేని, స్త్రీల ఉచితవిద్యకోసమేని శ్రీ రాజావారు ఎంతో విరాళమిచ్చి అమూల్యసేవచేశారని శ్రీ వావిలాలగోపాలకృష్ణయ్యగారు ప్రశంసించారు.

''గొప్పపండితుడు, సాధుశీలుడు, అత్యున్నత నైతికస్థాయికి చిహ్నం '' అని విద్యాశాఖామాత్యులు శ్రీ పి. వి. జి. రాజు శ్రీ రాజావారి గుణగణాలను అభివర్ణించారు.

ముఖ్యంగా శ్రీ రాజావారి కడపటి రోజులను గురించి శ్రీ పి. వి. జి. రాజుగారు చెబుతూవున్నప్పుడు సభలో యావత్తు జాలిజాలిగా కరుణప్రకంపనలు కలిగినవి. కడపటి రోజులలో రాజావారు ఆఖరుకు తిండిలేని రోజులు కూడా గడపవలసివచ్చిందని విద్యాశాఖామాత్యులు చెప్పినప్పుడు, ధర్మరాజాది చక్రవర్తులు హరిశ్చంద్రాది మూర్ధాభిషిక్తులు అనుభవించిన కష్టాలు జ్ఞాపకం వచ్చినవి. శ్రీ గంటికామయ్య అనే సభ్యుడవుతే నిజంగానే కన్నీరు మాటిమాటికీ అడ్డువచ్చి తమప్రసంగాన్ని మధ్యలో అప్పుడప్పుడు ఆపుచేయవలసివచ్చింది. ప్రతిమాటకు కన్నీరు అడ్డు వచ్చింది. ''మా హరిజనులకవుతే శ్రీ రాజావారు తండ్రి. ఆయన మా తండ్రి'' అన్నారు, శ్రీ గంటికామయ్య అశ్రురుద్ధ కంఠస్వరంతో.

ఆతరువాత పరిశ్రమలశాఖపద్దులపై చర్చ జరిగింది. శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు ఇవాళ చిరస్మరణీయమైన ఉపన్యాసం చేశారు.

అడుగడుగునా అలంకారాలతో కూడిన ఆయనప్రసంగంఒక మహాకావ్యంలాగ వినిపించింది.

ప్రజారాజ్యరథం సక్రమపథంలో సాగిపోవాలంటే, ప్రభుత్వంవారు ప్రతిపక్షంవారి పలుకునుకూడా తీసుకోవడం అవసరమని, లేకపోతే దొంగఎత్తున తీసుకుపోయిన బందీలాగ డొంకలు పట్టవలసిన ప్రమాదం వున్నదని శ్రీ విశ్వనాథంగారు హెచ్చరించారు. ప్రభుత్వంవారు ఏర్పాటు చేసే బోర్డులలో ప్రతిపక్షంవారికి కూడా ప్రాతినిధ్యం వుండాలని, ఏదైనా ఒక మాట చెప్పినప్పుడు ఆ మాట చెల్లేమాటగా వుండాలని, బరువులేని మాటలు చెప్పరాదని శ్రీ విశ్వనాథంగారు హితవుచెప్పారు. ప్రభుత్వానికే శ్రేయస్కరమని శ్రీ విశ్వనాథంగారు ఒక విచిత్రమైన ప్రశ్న అడిగారు. జంటనగరాలలోని ఒక హోటల్లో ఒకపెద్ద మనిషి ఉన్నాడట. అతగాడు ఎప్పుడూ ఆ హోటల్‌లోనే తిష్ఠవేసి ఉంటాడట. పరిశ్రమలశాఖకు సంబంధించిన పనులు చేసిపెడతానని వారికీ వీరికీ చెబుతూ జీవిక గడపటమే అతగాడి నిత్యవృత్తి అట. అవుతే ఇతగాడు ఈ శాఖతో ఏవిధంగానూ సంబంధంలేనివ్యక్తి అట. ఈ భోగట్టాను మంత్రిగారు దర్యాప్తు విచారిస్తే బాగుంటుందని శ్రీ విశ్వనాథంగారు కోరారు. అప్పుడు ''అంతా మిథ్య తలంచి చూచిన'' అని ఒక కవిచెప్పిన పద్యపాదం జ్ఞాపకం వచ్చింది.

కరాచీకి ఇరాక్ ప్రెసిడెంట్ ఆగమనం

కరాచి, మార్చి 21:— ఇరాక్ ప్రెసిడెంట్ ఫీల్డ్‌మార్షల్ అబ్దుల్ సలాం అరీఫ్ పాకిస్తాన్‌లో అధికారహోదాలో ఆరురోజులపాటు పర్యటించేనిమిత్తం నిన్న ఇక్కడకు వచ్చారు. విమానాశ్రయంలో ప్రెసిడెంట్ అరీఫ్‌కు పాకిస్తాన్ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ స్వాగతమిచ్చారు.

స్వాగతం చెబుతూ, ఇరాక్ పాకిస్తాన్‌ల మధ్య ఇస్లాం మతసంబంధమైన శాశ్వత అనుబంధం నెలకొని వున్నదని ప్రెసిడెంట్ అయూబ్ పేర్కొన్నారు. విమానాశ్రయంనుంచికరాచీనగరంలోనికి పోయే రోడ్డు ఉభయదేశాల జెండాలతోరణాలతోను, ఆర్చీలతోను అలంకరించబడింది. కొని ఆర్చీలపై ''ముస్లిం ప్రపంచానికి ఇరాక్, పాకిస్తాన్‌లు మూలస్తంభాలు'' అని లిఖించబడివున్నది. మరొక ఆర్చీమీద ''ఇరాక్, పాకిస్తాన్‌లు పాలస్తీనా, కాశ్మీర్‌ల విషయంలో ధర్మాన్నిసాధిస్తున్నాయి'' అని వ్రాయబడివున్నది. విమానాశ్రయంనుంచి నగరంలోనికి ఇద్దరు ప్రెసిడెంట్‌లూ కారులో ఊరేగుతూ వచ్చారు.

ఇద్దరు ప్రెసిడెంట్‌లూ ఇవాళ తమ ఉభయదేశాలకు సంబంధించిన సమస్యలను గురించి సంభాషణలు ప్రారంభిస్తారు.

ఇండియా-అరబ్ రిపబ్లిక్ నౌకా సర్వీసు

ఒడంబడికపై సంతకాలు

ఢిల్లీ, మార్చి 21:— ఇండియా, యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌ల మధ్య నౌకాసర్వీసు ఏర్పాటుపై జరిగిన ఒడంబడికపై నిన్న ఇక్కడ సంతకాలు జరిగాయి.

ఉభయదేశాల ప్రతినిధులు సంతకాలుపెట్టిన ఈ సమావేశానికి భారత రవాణాశాఖమంత్రి శ్రీ రాజ్‌బహదూర్, ఢిల్లీలోని అరబ్ రిపబ్లిక్ రాయబారి శ్రీ అహమ్మద్ హాసన్ ఎల్—ఫెకీ కూడా హాజరైనారు.

నెల్లూరు, మార్చి 21:— ఇక్కడ రిక్షాలు, చిన్నకారు వర్తకులు నిన్న హర్తాల్‌జరిపారు. చిన్నబజారు, స్టోన్‌హౌస్‌పేట, మునిసిపల్ మార్కెట్టులోవున్న దుకాణాలు కట్టివేశారు. పెద్దబజారులో ఇంచు మించు షాపులన్నీ పనిచేశాయి. (మ. వి.)

జమ్మూవద్ద పూర్తిగా యుద్ధవిరమణ

తుది దశకూడా అమలులోకి వచ్చినట్లేనని లోకసభలో రక్షణమంత్రి శ్రీ చవన్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 21:—

జమ్మూ సరిహద్దులలోని రామ్‌పూర్ ప్రాంతంలో ఇండియా - పాకిస్తాన్ యుద్ధవిరమణ ఒప్పందం మొదటి రెండుదశలు అమలు జరుపబడాయని, తుది మూడవదశను నేడు అమలుజరుపనున్నారని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ నేడు లోకసభలో తెలిపారు.

ఈ వారారంభంలో కమాండరస్థాయి సమావేశంలో కుదిరిన యుద్ధ విరమణ ఒప్పందం నిబంధనలను అమలుజరుపుతున్నారా అని శ్రీ డి. సి. శర్మ ప్రశ్నించగా రక్షణమంత్రి పైవిధంగా తెలిపారు.

పాకిస్తాన్ వివాదం లేవదీసిన శ్మశానవాటిక ప్రాంతంలో బంకర్లు, అగ్రశ్రేణి కందకాలను ఖాళీచేయడం మొదటి రెండుదశలలో ముఖ్యవిషయాలని, మూడవదశ ప్రకారం మార్చి 21 వ తేదీన ఇరుపక్షాలవారు తమ రక్షణసనులను, భారీ ఆయుధాలను నాలుగునుంచి ఆరుమైళ్ళ అవతలవరకూ ఖాళీచేస్తారని శ్రీ చవన్ వృషీకరించారు.

ఇంతకుముందు డాక్టర్ యల్. సింఘ్వీ అడిగిన అల్పవ్యవధిప్రశ్నకు శ్రీ చవన్ ప్రత్యుత్తరమిస్తూ ఆప్రాంతంలో మార్చి 11 వ తేదీనుంచి కాల్పులు జరగడం లేదన్నారు. అయితే ఇరుపక్షాల కమాండర్ల సమావేశానంతరం ఒక కాల్పుల సంఘటన జరిగిందని కూడా రక్షణమంత్రి తెలిపారు.

యుద్ధవిరమణ ఏర్పాట్లను సక్రమంగా అమలు జరుపుతున్నారో లేదో అనేవిషయాన్ని పరిశీలించడానికి ఇరుపక్షాల కమాండర్లు పరస్పర పర్యవేక్షణ జరుపవలెనున్నదా అని శ్రీ యస్. జి. రంగా ప్రశ్నించారు.

శ్రీ చవన్ సమాధానమిస్తూ సైనికోద్యోగులు దాదాపు వందగదరపుమైళ్ళ ప్రాంతాన్ని ఖాళీచేయవలసి వుంటుందని, పాకిస్తాన్ తన భాగంలో రెండుసైనికదళాల నుంచుకోవచ్చునని, ఇండియా పోలీసుదళాల నుంచగలదని వివరిస్తూ, భారతసైనికాధికారులను పాకిస్తాన్ తన భూభాగంలోకి రానివ్వని పక్షంలో ఇండియా కూడా తన భూభాగంలోకి పాక్ సైనికాధికారులను రానివ్వదని స్పష్టంచేశారు. అయితే యుద్ధవిరమణ నిబంధనలు సక్రమంగా అమలుజరుగుతున్నాయా లేదా అనేవిషయాన్ని చూడవలసినబాధ్యత మిత్రరాజ్యసమితి పరిశీలకులదేనని రక్షణమంత్రి తెలిపారు.

అమెరికా పాకిస్తాన్‌కు అందజేస్తున్న ఆయుధాలను అది ఇండియాపై ఉపయోగించదని అమెరికా ప్రభుత్వం తన రాయబారి ద్వారా భారత ప్రధానికిచ్చిన హామీకి విరుద్ధంగా, పాకిస్తాన్ అమెరికా ఆయుధాలను వాడుతున్నట్టు వచ్చిన వార్తలు నిజమేనా అని శ్రీ హేమ్‌బారువా ప్రశ్నించారు.

ఈ విషయం తనకు విశ్వసనీయవర్గాలద్వారానే తెలిసిందన్నారు.

శ్రీ చవన్ ప్రత్యుత్తరమిస్తూ పాకిస్తాన్ సైనికులు వాడుతున్న ఆయుధాలు, మందుగుండు సామగ్రి అమెరికా సరఫరా చేసినవనే విషయం గురించి తనకెటి సమాచారం అందలేదన్నారు.

ఆయన మరికొన్ని ప్రశ్నలకు జవాబిస్తూ, శ్మశానవాటిక ప్రాంతంలో ఒక గ్రెనేడ్‌పై పాకిస్తాన్ మేజరు ఒకరు కాలువేయగా అది పేలి ఆయన తీవ్రంగా గాయపడ్డట్టు పత్రికలలో వచ్చిన వార్తలను ధ్రువపరచారు.

శ్రీ అవసరాల సూర్యారావుకు అంత్యక్రియలు

విజయవాడ, మార్చి 21:— శ్రీ అవసరాల సూర్యారావు భౌతికదేహానికి నేటిమధ్యాహ్నం ఇక్కడ అంత్యక్రియలు జరిగాయి.

ఆంధ్రప్రభ, విశాలాంధ్ర పత్రికల సంపాదకవర్గాల తరపున, వివిధ సంస్థల తరపున శ్రీ సూర్యారావు భౌతికదేహంపై పుష్పగుచ్ఛాలు ఉంచబడినాయి. పలువురు మిత్రులు, సాహితీవేత్తలు ఈ అంత్యక్రియలకు హాజరైనారు.

జీవిత విశేషాలు

శ్రీఅవసరాల సూర్యారావు 1922లో తూర్పుగోదావరిజిల్లా పిఠాపురంతాలూకా పండూరులో జన్మించారు. పట్టభద్రుడు, కథకుడు, కవి, నాటకకర్త, విమర్శకులు. విశాలాంధ్ర దినపత్రికలో సహాయ సంపాదకులుగాపనిచేశారు. ఆంధ్రప్రభలో సహాయ సంపాదకులుగా పనిచేస్తూ నిన్న ఆకస్మికంగా మృతిచెందారు.

ఆకాశ దీపాలు (కథల సంపుటి) పంజరం (నాటకం)అను వ్రాశారు. మహాకవి గురజాడ రచనల సంకలనకర్త, వల్లాట వీరచరిత్ర పరిష్కృత గ్రంథానికి శ్రీ పింగళి లక్ష్మీకాంతం గారికి సహాయకులుగా పనిచేశారు.

వీరు ఆంధ్ర అభ్యుదయ రచయితల సంఘ కార్యనిర్వాహక సభ్యులు.

వీరు రచించిన 'పంజరం' నాటకం ఆంధ్రనాటకకళాపరిషత్తు పోటీలలో ఉత్తమరచనగా బహుమతిని అందుకుని, పలుచోట్ల జయప్రదంగా ప్రదర్శించబడినది. గురజాడ రచనలను సంకలనం చేయడంలో వీరు దీర్ఘకాలం కృషిచేసి, ఎన్నో నూతన విషయాలను వెలుగులోనికి తీసుకువచ్చారు.

నిడుదవోలులో సంతాపం

నిడుదవోలు, మార్చి 21:— ఆంధ్రప్రభ ఉపసంపాదకుడు, ప్రసిద్ధ రచయిత అయిన శ్రీ అవసరాల సూర్యారావు అకాల మరణవార్త వినగానే యిక్కడి రచయితల సంఘం శ్రీ రంగాచార్యుల అధ్యక్షతను నేడు సమావేశమయి శ్రీ సూర్యారావు ఆంధ్ర సారస్వతానికి చేసిన ఎనలేని సేవను సంస్మరించి, ఆయన మృతికి తన గాఢసంతాపాన్ని ప్రకటించి ఆయన కుటుంబానికి సానుభూతితెలియచేస్తూ తీర్మానించింది.

7 వేల పాకిస్తానీయులపై దేశ బహిష్కరణ ఉత్తరువు

తేజ్‌పూర్, మార్చి 20:— అస్సాంలో నివసించుచున్న 7 వేలమంది పాకిస్తానీలకు దేశాన్ని విడిచిపోవలసిందిగా గత కొలది వారాలలోను ఉత్తరువులు జారీచేయబడినట్లు యిచ్చట అధికారికంగా తెలిసింది.

అక్రమంగా మనదేశంలో ప్రవేశించినవారిని నిర్ణయించేందుకు యిటీవల ఒక ప్రత్యేకోద్యోగి నియమింపబడ్డాడు. చాలమంది యితర పాకిస్తానీలు తమంత తామే దేశాన్ని విడిచివెళ్ళిపోయినట్లు కూడా తెలియుచున్నది.

శ్రీ సుబ్బారెడ్డి ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

కని శ్రీకాకుళంజిల్లా శాసనసభ్యులు ముఖ్యమంత్రిని, ఛీఫ్‌ఇంజనీర్‌ను ఒక విషయం పరిశీలించవలసినదిగా అభ్యర్థించారు. రు. 4 కోట్ల ఖర్చుతో 2.5 లక్ష ఎకరాల భూమిని సాగులోనికి తేవడానికి వీలయ్యే బ్యారేజిని మాత్రమే నిర్మించవలసినదని వారు కోరారు. మరి ఈ ప్రతిపాదన విషయం ఏమైంది ?

అందుకు మంత్రి సమాధానం ఇస్తూ తొలిదశలో బ్యారేజిని, రెండవదశలో రిజర్వాయర్‌ను చేపట్టవచ్చునని తెలియజేశారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రశ్నకు సమాధానం ఇస్తూ శ్రీ సుబ్బారెడ్డి, విశాఖపట్నం జిల్లాలోని చోడవరం తాలూకాలో అప్పలరాజుపురం మళ్ళింపు కాలువక్రింద 600 ఎకరాలు ఆయకట్టు ఏర్పడగలదని, దీనివలన రెండుగ్రామాల భూములకు సౌకర్యం లభించగలదని వివరించారు. ఈ (డాప్‌)కుగాను ఇప్పటికే కొంతధనం వెచ్చించబడినదని ఆయన అన్నారు.

శ్రీ సిహెచ్. మల్లిఖార్జున (కాంగ్రెస్) అడిగిన ప్రశ్నకు వ్యవసాయమంత్రి తరపున శ్రీ సుబ్బారెడ్డి సమాధానం ఇస్తూ, విశాఖపట్నం జిల్లాలో చింతపల్లి ప్రాంతంలోగల భూసార సంరక్షణశాఖ ఇంజనీర్ అవినీతిచర్యలకు ఒడిగట్టుతున్నాడని ఆరోపిస్తూ చింతపల్లి నియోజకవర్గం ఎం. ఎల్. ఏ., ఒక పిటిషన్ అందజేశారని, ఆ విషయం ఇప్పుడు విచారణలో ఉన్నదని విశదపరిచారు.

శ్రీ పి. సత్యనారాయణకు (సి. డి. ఎల్. ఎఫ్) సమాధానమిస్తూ కార్మికశాఖమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి, రాష్ట్రంలోని 78 ఫ్యాక్టరీలు, కార్మిక సంక్షేమ అధికారులను నియమించినవని ఏడు ఫ్యాక్టరీలు — రామకృష్ణ సిమెంట్స్ మాచెర్ల, ఆముదాలవలస సహకార,పారిశ్రామిక సంఘం, నవభారత్‌ఎంటర్‌ప్రైజస్‌గుంటూరు, పబ్లిక్‌వర్క్సుశాఖ వర్కుషాపులు సీతానగరం, చోడవరం సహకార వ్యవసాయ, పారిశ్రామిక సంస, ఆంధ్ర సహకార నూలుమిలు గుంటకల్, నేషనల్ టొబాకో కంపెనీ గుంటూరు,—సీటికి కార్మిక సంక్షేమ అధికారులను నియమించలేదని తెలియజేశారు.

శ్రీ పి. సుబ్బయ్య (సి. డి. ఎల్. ఎఫ్)కు జవాబిస్తూ కార్మికశాఖమంత్రి, 1963 అక్టోబరు—డిసెంబరు కాలంలో రాష్ట్రంలోని ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజిలముందు పట్టభద్రులుకానివారు 5516 మంది, పట్టభద్రులు 1090 మంది, పోస్టుగ్రాడ్యుయేట్‌లు 197 మంది హాజరైనారని, వీరిలో పట్టభద్రులు కానివారికి 1306 మందికి పట్టభద్రులకు 421 మందికి, పోస్టుగ్రాడ్యుయేట్‌లకు 15 మందికి ఉద్యోగాలు లభించినవని విశదపరిచారు.

రాజకీయబాధితులకు భూములపంపిణీ

రాష్ట్రంలో రాజకీయ బాధితుల కోర్కెలను పొందుపరుస్తూ, ఒక మెమోరాండం ప్రభుత్వానికి అందినదని, ప్రస్తుతం దానిని పరిశీలిస్తున్నామని శ్రీ ఎ. సర్వేశ్వరరావు ప్రశ్నకు సమాధానంగా రెవిన్యూమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి తెలియజేశారు. స్వాతంత్ర్యపోరాటం రోజులలో జైళ్ళకు వెళ్ళిన వారికి ప్రాధాన్యం యివ్వాలని, రాజకీయబాధితుల సహాయార్థం ప్రత్యేకంగా సిబ్బందిని నియమించాలని ఈ మెమోరాండంలో అర్థించినట్లు మంత్రి తెలియజేశారు.

ఆంధ్రప్రాంతంలో ఒకటిరెండు జిల్లాలలో తప్ప మిగిలిన జిల్లాలలో రాజకీయబాధితులకు భూములపంపిణీ పూర్తి అయినదని, తెలంగాణాలో ఈ కార్యక్రమంపూర్తికాలేదని రెవిన్యూమంత్రి అన్నారు. రాజకీయ బాధితు లందరు ఒకే రకమైన భూమిని ఎక్కువగా కోరటం వల్ల భూముల పంపిణీ పూర్తిచేయుటలో యిబ్బంది కలుగుతున్నదని అన్నారు.

కొందరు రాజకీయబాధితులు డబ్బు రూపంలో సహాయంకావాలని దరఖాస్తులు పెట్టుకున్నారని, యిలాంటి దరఖాస్తులను కేంద్రం ఆమోదంనిమిత్తం పంపుతున్నామని మంత్రి పేర్కొన్నారు. కొందరు రాజకీయ బాధితులు తమకు కేటాయించిన భూములను యితరులకు అమ్మివేస్తున్నారనీ, భూములు అమ్మకంపై నిర్బంధాలు ఏవీ లేవని రెవిన్యూ మంత్రి పేర్కొన్నారు.

వెనుకబడిన ప్రాంతాలలో బావుల త్రవ్వకం

వెనుక బడిన ప్రాంతాలలో ఎక్కువ బావుల త్రవ్వకానికి అనుమతించే విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నదని ప్లానింగుమంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కె. గురుస్వామిరెడ్డి ప్రశ్నకు సమాధానమిస్తూ, తెలియజేశారు. వివిధ పంచాయతీ సమితులు కోరిన బావుల త్రవ్వకం కార్యక్రమాలను ప్రణాళికలో చేర్చడం జరిగిందని అన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, 1963 — 64 సంవత్సరానికి 55.27 కోట్ల రూపాయల మేరకు ప్రణాళిక పెట్టుబడిని నిర్ణయించారని, యిందులో వ్యవసాయోత్పత్తులకు 1.51కోట్ల రూపాయలు, మైనర్ ఇరిగేషన్ పథకాలకు 4.17 కోట్ల రూపాయలు కేటాయించామని మంత్రి తెలియజేశారు. తరువాత పది జిల్లాలలో సాంద్రతరవ్యవసాయ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టేనిమిత్తం 40 లక్షలరూపాయలను, మైనర్ ఇరిగేషన్ కార్యక్రమాల నిమిత్తం 2.83 కోట్ల రూపాయలను భారతప్రభుత్వం కేటాయించిందని తెలియజేశారు. వ్యవసాయోత్పత్తులను పెంచే నిమిత్తం వివిధ కార్యక్రమాలమధ్య సమన్వయ సాధనకై రాష్ట్ర స్థాయిలోను, సెక్రటేరియట్ జిల్లా సమితి,పంచాయతీలస్థాయిలోను కమిటీలను ఏర్పరచాలన్న శ్రీ రాం సుభాగ్‌సింగ్ కమిటీ సూచన పరిశీలనలో కలదని మంత్రి అన్నారు.

అత్యవసరపరిస్థితి ఫలితంగా రాష్ట్ర ప్రణాళికలో కోత విధించామని, తృతీయ ప్రణాళిక నాలుగవ సంవత్సరంలో 72 కోట్లరూపాయలను ఖర్చుపెట్టాలని నిర్ణయించామని శ్రీ ప్రసాదరావు ప్రశ్నకు సమాధానంగా మంత్రి శ్రీ చెన్నారెడ్డి తెలియజేశారు.

శ్రీ పి.పర్వతరెడ్డి ప్రశ్నకు సమాధానమిస్తూ, వర్షాభావ ప్రాంతాలలో ఇరిగేషను బావుల త్రవ్వకానికై ప్రత్యేకంగా గ్రాంట్లను మంజూరు చేస్తున్నామని, 1963–64 లో 1.60 లక్షల రూపాయలవరకుకేటాయించామనిమంత్రిపేర్కొన్నార

జమ్మూలో రాయ్‌పూర్ వద్ద ప్రేలుడు

ఇదరు సమితి పరిశీలకులకు, ఒక పాక్ ఉద్యోగికి తీవ్రంగా గాయాలు

జమ్మూ, మార్చి 21:— జమ్మూలోని రాంపూర్ సమాధి ప్రాంతంవద్ద నిన్న సంభవించిన గ్రెనేడ్ ప్రేలుడు ఫలితంగా యిదరు సమితి పరిశీలకులు, ఒక పాకిస్తాన్ సైనికోద్యోగి తీవ్రంగా గాయపడినట్లు యిక్కడకు చేరిన వార్తలు తెలుపుతున్నవి. రాంపూర్ ప్రాంతంలో నిన్నభారత,పాకిస్తాన్ సైనికదళ నాయకులమధ్య కుదిరిన 'కాల్పుల విరమణ' ఒప్పందాన్ని సరిపరచడానికి వీలుగా తగు చర్యలను తీసుకోవడంకోసమే ఈ పరిశీలకులు వెళ్ళారు.

వీరు గుడారాలు వేసుకున్నచోట ఒక గ్రెనేడ్ ప్రేలుడులో పరిశీలకులతోపాటు చర్చల నిమిత్తం వచ్చిన ఒక పాకిస్తానీ సైనికోద్యోగికి కూడా గాయాలు తగిలినవి.

సమితి పరిశీలకులు భారతీయ ఆసుపత్రిలో చికిత్స పొందుతునారు.

మద్రాసులో బియ్యం సేకరణధర హెచ్చింపు

మద్రాసు, మార్చి 21 :— బియ్యం సేకరణ ధరను మణుగుకు రెండు రూపాయల వరకు పెంచాలన్న మద్రాసు ప్రభుత్వ సూచనను కేంద్రప్రభుత్వం ఆమోదించింది. ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలంకు కేంద్ర ఆహారశాఖ డిప్యూటీమంత్రి శ్రీ ఎ. ఎం. థామస్ ఈ నిర్ణయాన్ని తెలియజేశారు.

బియ్యం సేకరణధర విషయంలో ప్రభుత్వం వాస్తవిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని వ్యవహరించగలదని శ్రీ థామస్ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ అన్నారు.

మార్కెట్ ధరకు, సేకరణ ధరకు వ్యత్యాసం వున్నప్పుడు ప్రభుత్వసేకరణవల్ల కోల్పోయిన నష్టాన్ని పూడ్చుకోడానికై వినియోగదారులు చెల్లించవలసిన ధరావత్తు పెంచడం జరుగుతుందని శ్రీ థామస్ అన్నారు.

సత్యాగ్రహం కొనసాగుతుందట

హైదరాబాద్, మార్చి 20 :— అదనపు భూమిశిస్తు చట్టం క్రింద 480 లక్షల రూపాయలకు మించి వసూలుచేయబోమని ముఖ్యమంత్రి చేసిన ప్రకటన సంతృప్తికరంగా లేదని, కాబట్టి సత్యాగ్రహంయథారీతి కొనసాగుతుందని, సంయుక్త కార్యాచరణ సమితి కన్వీనరు శ్రీ వై. వి. కృష్ణారావు నేడు ఇక్కడ అన్నారు.

సంప్రతింపులు విఫలం కావడానికి గల కారణాలను వివరిస్తూ, అదనపు భూమిశిస్తును తగ్గించడానికి సంబంధించి ముఖ్యమంత్రి తన ప్రకటనలో ఎటువంటిసూచనకూడా చేయలేదని, రైతుల ప్రస్తుత ఆర్థిక స్థితిగతులను పరిశీలించేనిమిత్తం ఒక కమిటీని నియమించ డానికికూడా ఆయన అంగీకరించలేదని శ్రీ కృష్ణారావు అన్నారు.

బంజరు భూముల పంపిణీవిషయంలో ప్రభుత్వం వైఖరి కొంత మారినమాట వాస్తవమే. కాని, అత్యంత ప్రధానమైన అదనపు భూమిశిస్తు విషయంలో తన వైఖరిని మార్చుకొనడానికి గల అవకాశాన్ని ప్రభుత్వం వినియోగించుకొనలేకపోయిందని ఆయన అన్నారు.

చిలకలూరిపేట పొగాకు కార్మికుల వివాదం

పరిష్కారానికి తగుచర్యలు గైకొనగలమని మంత్రిహామీ

హైదరాబాద్, మార్చి 20:— పొగాకు పరిశ్రమ ఇప్పుడు క్లిష్టదశలో వున్నదని రాష్ట్ర కార్మిక, రవాణాశాఖ మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి నేడు శాసనసభలో ప్రకటించారు.

చిలకలూరిపేటలోని కె. రామమూర్తి అండ్ కో లో కార్మికులతొలగింపుపై గంటసేపు జరిగిన చర్చకు సమాధానం చెప్తుతూ ప్రస్తుతం పొగాకు పరిశ్రమ ఎదుర్కొంటున్న పరిస్థితిని దృష్టిలో వుంచుకుని ఈ సమస్యను చూడాలని మంత్రి అన్నారు. "మన పొగాకును కొనడానికి బ్రిటన్ నిరాకరించిన కారణంగా ఈ కంపెనీ క్లిష్టపరిస్థితికి గురి అయింది. చిలకలూరిపేటలో జరిగింది పారిశ్రామిక అశాంతిమాత్రమే కాదు. మార్చి 9 వ తేదీన పనివారు సమ్మెచేశారు. ఒక కార్మికుడు నిరాహారదీక్ష వహించాడు. సమ్మెను వ్యతిరేకించిన కార్మికులు పనిలోకి వెళ్ళడానికి ప్రయత్నించగా వారిని నిరోధిస్తూ దౌర్జన్యంజరిగింది. సోడాసీసాలు ప్రయోగించారు. పోలీసులు జోక్యం చేసుకుంటే వారికి గాయాలు తగిలాయి. ఐనా వారు చాలా ఓర్పుతో వ్యవహరించారు" అని మంత్రి అన్నారు. కార్మికులపై లాఠీచార్జి జరిగినమాట వాస్తవంకాదనీ, బాష్పవాయు ప్రయోగంమాత్రం జరిగిందనీ, శాంతి భద్రతలనుకాపాడటం అవసరమయినందున పోలీసులు జోక్యంచేసుకున్నారని మంత్రి చెప్పారు.

కార్మికశాఖ అధికారులు అక్కడికివెళ్ళి కార్మికులతో చర్చలు జరిపారు. మాటిమాటికీ ఈ విధంగానిరసనవ్రతాలు సాగిస్తున్నందుకు విచారం వెల్లడిస్తూ—పారిశ్రామికరంగంలోశాంతిపరిరక్షణకు సంబంధించి కొన్ని తీర్మానాలు చేయబడ్డాయని, కార్మికులకు, పరిశ్రమల యజమానులకు వివాదాలు సంభవించిన సందర్భంలో వాటిని అనుసరించడం సముచితమని మంత్రి అన్నారు.

కార్మికులపట్ల ప్రభుత్వం అలక్ష్యంగా, ఉదాసీనంగా వ్యవహరిస్తున్నదనడం సరియైన విషయం కాదు. ప్రభుత్వం మధ్యవర్తిగా పనిచేయాలి. కాబట్టి రాజీ పూర్వకమైన ధోరణిలో అది వ్యవహరించవలసివుంటుంది. ఒత్తిడివల్ల లేక నిర్బంధంవల్ల ప్రయోజనం లేదు.

కార్మికశాఖ స్వప్రయోజనపరులైన పెట్టుబడిదార్ల ఆజ్ఞాపాలనంలో నడుస్తున్నదన్నఆరోపణను ఖండిస్తూ, కార్మిక ప్రయోజనాలను రక్షించడం ఒక్కటే కార్మికశాఖ లక్ష్యమని, దీనికి భిన్నంగా ఆలోచించే సాహసానికి ఎవరూ కూడా పాల్పడలేరని మంత్రి అన్నారు.

పరిస్థితిని చక్కదిద్దడానికి దోహదం ఇవ్వగల పక్షంలో చిలకలూరిపేటకు కార్మికశాఖ కమిషనర్‌ను ప్రభుత్వం పంపగలదని మంత్రి గురుమూర్తి హామీ యిచ్చారు.

కంపెనీలో తిరిగి మామూలు పరిస్థితి నెలకొన్న తర్వాత కార్మికులను తిరిగి పనిలోనికిచేర్చుకొనగలరని కూడా మంత్రి ఈ సందర్భంలో హామీ యిచ్చారు.

వస్తున్న వార్తలనుబట్టి ట్రేడ్‌యూనియన్ల మధ్య పోటీలు, అంతర్విభేదాలు ఈ క్లిష్ట పరిస్థితికి కొంత దోహదం ఇచ్చి వుండవచ్చునని తెలుస్తున్నదని మంత్రి అన్నారు.

శ్రీ పి.సుందరయ్య:—చేయవలసినపని ఎటువంటిదైనప్పటికీ దాన్ని అందరికీ సమానంగా పంచాలని పనివేళలనుతగ్గించవలసిన అవసరం ఏర్పడినప్పటికీ కూడా అక్కడి కార్మికులు కోరుతున్నారు. వారి కోరికను యజమానులుఎందుకు లక్ష్యం చేయలేదు.

మంత్రి:యజమానులు సహేతుకంగా వ్యవహరించేటట్లు చేయడానికి కృషి జరుగుతుంది. కార్మిక శాఖ కమిషనర్‌ను ప్రభుత్వం అక్కడికి పంపిస్తుంది.

శ్రీ కృష్ణ (సి.డి.ఎల్.ఎఫ్.):అక్కడఉన్న పోటీ కార్మికసంస్థ యజమానులు ఏర్పాటుచేసినదే.

తనకు తెలిసినంతవరకు ఈ వివాదంలో బోనస్ సమస్య లేదని,ఒకవేళ అదిఅపరిష్కృతంగా నిలిచిఉంటే ప్రభుత్వం ఆ విషయాన్ని పరిశీలించగలదని మంత్రి అన్నారు. అరెస్టుచేయబడిన కార్మికులను విడుదలచేయాలన్న విషయాన్ని ప్రస్తావించి వారిని యేసెక్షను క్రింద అరెస్టు చేసినదీ దాన్నిబట్టే వారివిడుదల ఆధారపడిఉందని మంత్రి అన్నారు. పొగాకు వివాదాన్ని ఉభయపక్షాలకు అంగీకారయోగ్యమైన పరిష్కర్తద్వారా పరిష్కరించుకోవచ్చు.

కార్మికులు కోరుతున్న ప్రకారం పనిని అందరికీ సమానంగా పంచడానికి యజమానులుఅంగీకరించేటట్లు ప్రభుత్వం కృషిచేయగలదని, వివాదపరిష్కారానికి ఉభయపక్షాలకు ఆమోదయోగ్యమైన పరిష్కర్తను ఎన్నుకునేనిమిత్తం కార్మికుల ప్రతినిధులతో సమావేశానికి తమతరఫున ఇద్దరు ప్రతినిధులను పంపడానికి కూడా యాజమాన్యవర్గం అంగీకరించేటట్లు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని మంత్రి అన్నారు.

దీనికి మునుపు శ్రీ పి. సుందరయ్య చర్చను ప్రారంభిస్తూ రిట్రెంచ్ చేయబడిన కార్మికులను వెంటనే పనిలోనికి తీసుకోవాలని, అరెస్టుచేయబడినవారిని విడుదలచేయాలని కోరారు. ఈ వివాదాన్ని పురస్కరించుకొని కార్మికులపై కక్షతో వారికి నష్టం కలుగజేసే చర్యలకు యజమానులు పాల్పడకుండా ప్రభుత్వం చూడాలని, కార్మికులపై కేసులను ఉపసంహరించాలని కూడా ఆయన కోరారు.

శ్రీ కృష్ణ (సి. డి. ఎల్. ఎఫ్) మాట్లాడుతూ కార్మికశాఖ అధికారులు కొందరు యజమానులకు మద్దతు ఇచ్చి వారిపక్షాన వ్యవహరిస్తుంటారని ఆరోపించారు.

ప్రభుత్వం వెంటనే జోక్యం కల్పించుకొని కార్మికులను కాపాడాలని శ్రీ ఇ. సుబ్బారావు (సి.డి. ఎల్. ఎఫ్.) కోరారు.

శ్రీ జి. బాపనయ్య (సి. డి. ఎల్. ఎఫ్.) ప్రసంగిస్తూ పారిశ్రామిక చట్టాలన్నీ యజమానులకే అనుకూలంగా ఉన్నవని, చిలకలూరిపేట వివాదంలో ప్రభుత్వం జోక్యం కల్పించుకోవాలని కోరారు.

ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రస్తుత కార్మిక విధానం ధనికవర్గాలకు సహాయంచేయువానికి అనుగుణంగా రూపొందించబడిందని, [illegible] శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య విమర్శించారు. కార్మిక శాఖ కమిషనర్‌ను చిలకలూరిపేటకు పంపినదీ లేనిదీ తెలియ జేయాలని ఆయన కోరారు.

శ్రీ ఎన్. వెంకటేశ్వర్లు (కాంగ్రెసు) ప్రసంగిస్తూ చిలకలూరిపేటలోని కె. రామమూర్తి కంపెనీలో పనిచేసే కార్మికులకు అన్యాయం జరిగిందని, బోనస్, తదితర సౌకర్యాలు సదుపాయాలుకూడా వారికి లభించడంలేదని అన్నారు.

త్రైపక్షసంప్రతింపుల ద్వారానే కార్మికులకు న్యాయంచేకూరగలదని శ్రీ పి. సత్యనారాయణ (సి. డి. ఎల్. ఎఫ్.)అన్నారు. పారిశ్రామిక వివాదం ఉత్పన్నమైనప్పుడు పోలీసులను పిలవడం మంచిది కాదు.

పత్రికా ప్రతినిధులతో అయూబ్ సమావేశం

భారత పత్రికా ప్రతినిధులను ఆహ్వానించలేదట

కరాచీ, మార్చి 20 :— పాకిస్తాన్‌లోని విదేశ పత్రికా ప్రతినిధులతో మాత్రమే ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ నిన్న జరిపిన సమావేశానికి భారతీయ పత్రికా ప్రతినిధులు ఆహ్వానించబడలేదు.

బ్రిటిష్, అమెరికన్, జర్మన్ పత్రికా ప్రతినిధులు గాక, ఈ సమావేశానికి సోవియట్ వార్తాసంస్థ టాస్ ప్రతినిధులు, న్యూ చైనా న్యూస్ ఏజన్సీ ప్రతినిధులు కూడా ఆహ్వానించబడ్డారు.

రావల్పిండిలోని భారతీయ పత్రికా ప్రతినిధులు యిదేవిధంగా చైనీస్‌ప్రధాని శ్రీ చౌ ఎన్ లై యిటీవల పాకిస్తాన్ సందర్శించినప్పుడు ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ పత్రికాప్రతినిధులతో జరిపిన సమావేశానికి కూడా ఆహ్వానించబడలేదు.

పాకిస్తాన్‌లోని భారత పత్రికా ప్రతినిధులను పత్రికా సమావేశాలకు సంబంధించినంతవరకు పాకిస్తాన్ ప్రభుత్వం ''విదేశ విలేఖరులుగా'' పరిగణిస్తుందో ఏమో పరిశీలకులకు స్పష్టంకాలేదు.

''మేము ఏ కోవకు చెందుతాము ?'' అని ఒక భారతీయ పత్రికా ప్రతినిధి పాకిస్తాన్ ప్రభుత్వ సమాచార శాఖకు చెందిన ఒక ఉద్యోగిని ప్రశ్నించారు.

పాకిస్తాన్‌లోని భారత పత్రికా ప్రతినిధులను సమావేశాలకు ఆహ్వానించరాదనే నిర్ణయం యిటీవలనే గైకొనబడినటు తెలుస్తున్నది.

ఒక వార్తాసంస్థకు మూడు పత్రికలకు ప్రతినిధులుగా రావల్పిండిలో ఒక భారతీయుడు, కరాచీలో ముగ్గురు భారతీయులు ఉన్నారు.

కొంచెంసేపు పని చేస్తేనే అలసిపోతున్నారా?
బోర్న్-విటా త్రాగండి
బలము మరియు శక్తికోసం క్యాడ్‌బరీస్ బోర్న్-విటా
తయారు చేయువారు : Cadbury's

కుటుంబ నియంత్రణమ్
(సంతాన నిరోధిని)
ఆయుర్వేదరీత్యా తయారు చేయబడిన నమ్మకమైన మందు. వరుసగా 3 మాసములు సేవించిన గర్భమురాదు. 3 మాసములకు రు 17లు. పోస్టేజివేరు.
అన్ని వివరములకు
క్రియాకల్ప ఫార్మశీ అండ్ స్టోర్సు (రిజిష్టర్డు)
గాంధీనగరం విజయవాడ.3.

విడుదలకై వేచి వుండండి.
ఆంధ్రప్రదేశ్ పంచాయత్ ఆక్టు 1964
అండ్ రూల్సు తెలుగులో
అధికారయుతమైన వివరణ
1964 ఏప్రిల్ మధ్యలో
ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఛేంబర్ ఆఫ్ పంచాయతీరాజ్‌చే
విడుదల చేయబడును.
కాపీలు అన్నిపంచాయితీలకు, పంచాయితీసమితులకు, జిల్లాపరిషత్తులకు సప్లయిచేయబడును.
ఇతరులు
తమ కాపీలను ముందుగా రిజర్వు చేసుకొనండి.
ఆఫీసు కార్యదర్శి,
స్టేట్ చేంబర్ ఆఫ్ పంచాయితీ రాజ్,
5—9—32/3 బషీర్‌బాగ్, హైదరాబాద్—29

ఉన్నత శాస్త్రపద్ధతులతో తయారు చేయబడిన ఉత్తమమైన హైడ్రాలిక్ సిమెంటుకు
ఏజెంట్లు కావలెను


నాణ్యతకు, పోడిమికి వీరి కోరుకొనదగినది.
S. C. C. HYDRAULIC CEMENT
దక్షిణ ఇండియా అంతటా దొరుకుచున్నది.
వివరములకు:
పో. బా. నం. 701, సేలం-7.
తంతి: అడ్రసు ANCHOR, SALEM-7.

WELLWORTHY
వెల్‌వర్దీ పిస్టనులు మరియు లైనరులు: పవర్-ప్యాక్ రింగులు మరియు పిన్నులు
ట్రాక్టర్లు మరియు స్టేషనరీ ఇంజనులకు విశిష్టకరమైన పరికరాలు

తయారుచేయువారు:
ఇండియా పిస్టన్స్ లిమిటెడ్, మద్రాసు.
మద్రాసు, ఆంధ్రా, కేరళా మరియు మైసూరు రాష్ట్రాలకు డిస్ట్రిబ్యూటర్లు,
మద్రాసు ఆటో సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు - బెంగుళూరు
JWT/TVS/MAS/1964

అట్లాస్
ఇప్పుడు ప్రతిదినం
1000
సైకిళ్ళకు పైన తయారుచేస్తున్నది

భారత ఉపాధ్యక్షులు వారు ఇటీవల అట్లాస్ ఫ్యాక్టరీని సందర్శించినప్పుడు 18 వ లక్ష సైకిలు బహూకరించబడినది
అట్లాస్ సైకిల్సువారు 18 లక్షల పైబడి సైకిళ్లను పూర్తిచేసినట్లు సగర్వంగా ప్రకటిస్తున్నారు. అట్లాస్, ఈస్టరన్ స్టార్, ఆక్మీ, పోలార్, పెలికన్ సైకిళ్ల మన్నికకు, మెరుపైన తీరుకు, చురుకుదనానికి, బలిష్టతకు, వేగంగా, సున్నితంగాపరుగిడటానికి పేరొందినవి. అట్లాస్ బైసికిళ్లు ఉత్తమ రకపు ఉక్కుతో తయారుచెయ్యబడ్డవి. బ్రిటిష్ మరియు భారతీయ టెక్నీషియన్ల అజమాయిషీ క్రింద పకడ్‌బందీగ నిర్మింపబడినవి.
Atlas
వేటి సాటిలేని మేటి బైసికిల్
ది అట్లాస్ సైకిల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్. సోనేపట్, ఢిల్లీ దగ్గర
కాంటీన్ స్టోర్స్ డిపార్టుమెంటుద్వారా సాయుధ దళాలకు సైకిళ్లు సప్లయిదార్లు.

చెమటకాయలనుండి వెంటనే ఉపశమనము పొందుటకు
జాన్సన్స్
ప్రిక్లీ హీట్
సబ్బు మరియు పౌడరు

జాన్సన్స్ ప్రిక్లీ హీట్ సబ్బు: రోగ క్రిములను అడ్డును. చెమటకాయల వలన కలుగు బాధకు కారణమైన, చర్మముమీది సూక్ష్మరంధ్రములు మూసుకొని పోవుటను అడ్డును. దీనిని వాడితే మీరు చల్లగా, సౌఖ్యముగా, ఉత్సాహముగా ఉంటారు!
జాన్సన్స్ ప్రిక్లీ హీట్ పౌడరు: సౌమ్యమైనది. నిశ్చయముగా గుణము కలిగిస్తుంది. తేలికైన సువాసనగలది. చెమటకాయలనుండి వెంటనే ఉపశమనము కలిగిస్తుంది. ఎండలలో మీరు చల్లగా, హాయిగా ఉండేలా చేస్తుంది!

జాన్సన్ & జాన్సన్
ఆఫ్ ఇండియా లిమిటెడ్
JWT(I) 1031


బ్రిటానియా
గోల్డెన్ పఫ్

బ్రిటానియా వారే ప్రత్యేకంగా తయారుచేసే యీ గోల్డెన్ పఫ్ బిస్కట్లు తాజాగా కరకరలాడుతూ వుండి పుష్టినిచ్చును. కాఫీ, టీ, త్రాగేటప్పుడు సేవించుటకు అనువైనవి. జామ్, వెన్న, జామ్ములతో కూడ సేవించవచ్చును. రుచి చూడండి — నోట్లో కరిగిపోతాయి. నేడే కొనండి. కమ్మగా రుచిగా వుండే యీ తాజా బ్రిటానియా గోల్డెన్ పఫ్ బిస్కట్లను సేవించి ఆనందించండి.
బ్రిటానియా బిస్కట్లు
JWTBC 5910

ఖాస్ జనతా
కిరోసిన్ కుక్కర్
వంట బాగా
తేలికగా చేసుకోండి
ది ఓరియంటల్ మెటల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్
77, బాజార్ స్ట్రీట్, కలకత్తా-1.
KALPANA-TE

బొల్లి మహాపాడు
దీర్ఘచర్మవ్యాధులకు
ప్రత్యేకచికిత్స
కేటలాగు సలహా ఉచితం.
జి.వి. రెడ్డి & కో రిజి
గోపాలపురం,
తూర్పుగోదావరి జిల్లా.
250 శాస్త్రీయ ఆయుర్వేద ఔషధములు లభించును

టార్పాలిన్లు
100% వాటర్ ప్రూఫ్ టార్పాలిన్లు
అన్ని సైజులలో దొరకును.
పెనుపోతుల సూర్యనారాయణరావు,
సామర్లకోట (ఈ.గో.)

నోటీసు

Quotations No. 5990/RWS/DB/62, dated 10-3-64.

తూర్పు గోదావరిజిల్లా వివిధ గ్రామాలలో ఆర్.డబ్ల్యు.ఎస్. స్కీములకు సరఫరా అవసరమగు అమర్చుటకు వీలుగా సిమెంటు ఎలెక్ట్రిక్ మోటార్ పంపుసెట్లు 3 హా. ప. నుంచి 10 హా. ప. సప్లయి చేయుటకు, మరియు జి.ఐ., సి.ఐ. పైపులు స్పెషలు 1/2'' డ. నుంచి 6'' డ (అనగా) 1/2'', 3/4'', 1'', 2'', 2 1/2'', 3'', 4'', 5'', 6'' వరకున్నవి సప్లయి చేయుటకు సీల్డు కొటేషనులు రిజిష్టర్డు తపాలాద్వారా కోరబడుచున్నవి. కావలసిన పంపుసెట్లనుమారు సంఖ్య 25 నుంచి 30. కొటేషనులు ఈ ఆఫీసుకు 26—3—64 గాని, అంతకు లోపుగాగాని చేరవలెను. పదరు గడువు తరువాత చేరు కొటేషనులు పరిశీలింపబడవు. అంగీకరింపబడిన టెండరు దారులు సామానులు 31—3—64 లోగా సప్లయి చేయవలెను.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
[illegible]



ది వక్సా ఫార్మసి ప్రైవేట్ లి. పూనా-2
643 TEL

పిఠాపురం మహారాజుకు శాసనసభ శ్రద్ధాంజలి

—: x :—

సూర్యరాయాంధ్ర నిఘంటువును ప్రభుత్వం పూర్తిచేయించాలని సభ్యుల అభ్యర్థన

హైదరాబాదు, మార్చి 21:—

ఆంధ్రప్రదేశ్ శాసనసభ నేడు స్వర్గీయ పిఠాపురం మహారాజాకు అపార ప్రశంసలతో శ్రద్ధాంజలి ఘటించింది.

"రాష్ట్రంలోని జమీందారులందరి కన్న పిఠాపురం మహారాజా పెద్ద వారు. అయితేనేమి, ఆయనకు అంతిమ దినాలలో తిండికికూడా డబ్బు కరువైపోయింది. ఆయన చేసిన అపారమైన సేవను, సంఘం గుర్తించి ఋణంతీర్చుకొలేక పోవడం విచారకరం. సంఘం కొన్ని రంగాలలో శీఘ్రంగా పురోగమిస్తున్నప్పటికీ, కొన్ని అవసరమైనజీవన ధర్మాలను విస్మరిస్తున్నది. ఆయన సేవలను గుర్తించి, కనీసం ఆయన అసంపూర్ణంగా వదిలిన సూర్యరాయాంధ్ర నిఘంటువునయినా పూర్తి చేయాలి." అన్నారు విద్యామంత్రి శ్రీ పి. వి. జి రాజు.

సభ ప్రారంభంలో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, శ్రీ సూర్యారావుబహద్దూర్ స్మృతికి సంతాప తీర్మానం ప్రతిపాదిస్తూ, 'ఆయన అభిజాత్య మద్రాసు రాష్ట్ర శాసన మండలిపత్యులు. హరిజనోద్ధరణకు స్త్రీలలో విద్యావ్యాప్తికి అసామాన్య కృషిసల్పారు. 'దేవదాసి' పుత్రికలను చేరదీసి స్త్రీలకు వివాహ సదుపాయం కల్పించారు. ఆయన కొంత కాలం ఆంధ్రవిశ్వవిద్యాలయం 'ప్రో ఛాన్సలర్'గా వున్నారు. 'సూర్యరాయాంధ్రనిఘంటువు' ఏడు సంపుటాలను పూర్తిచేసిన సాహిత్యప్రియుడు వివిధసంస్థలకు దాదాపు 30 లక్షలరూపాయల వరకు విరాళమిచ్చిన దానశీలి'' అన్నారు.

''ఆంధ్రోద్యమపునరుజ్జీవనంలో ముఖ్యపాత్ర వహించిన శీలి పిఠాపురం మహారాజావారు'' అని శ్రీ పుచ్చలపల్లిసుందరయ్య శ్లాఘించారు.

తరువాత శ్రీ తెన్నేటి విశ్వనాథం, 'విజయ నగరం పిఠాపురం సంస్థానాలు కళలను సాహిత్యాన్ని విరివిగా ప్రోత్సహించేవి. పిఠాపురం మహారాజా ఆంధ్రసంస్కృతి ప్రగతి సాధించారు. రాష్ట్రంలో బ్రహ్మసమాజం ఆశయాలను విరివిగా ప్రచారం చేశారు. తూర్పుగోదావరిజిల్లాలో ఆయన వలన సహాయం పొందని సంస్థలుతక్కువ'' అని ప్రశంసించారు.

''పిఠాపురం మహారాజా వివిధరంగాలలో కృషి చేశారు. తన పిల్లలకు వర్ణాంతర వివాహాలు చేసిన సంఘసంస్కర్త. శ్రీకృష్ణదేవరాయల తరువాత కళలను, సాహిత్యాన్ని పోషించినవారు శ్రీ పిఠాపురం మహారాజా. ఆయన మరణంవల్ల ఏర్పడిన లోటు పూరించలేనిది. అసంపూర్తిగా వుండిపోయిన పనులను యిప్పుడు ప్రభుత్వం చేపట్టాలి'' అని శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామా రావు అన్నారు.

''రాష్ట్రంలో కళాశాల లేనప్పుడు మహారాజా వారు కాకినాడలో పి. ఆర్. కళాశాల స్థాపించారు తెలుగులో నిఘంటువులేనప్పుడు ఆయనసూర్యరాయాంధ్రనిఘంటువు ప్రచురించారు. ఆంధ్రసాహిత్య పరిషత్తునూ, తెలుగులో టైపురైటర్‌నూ ఆయన ప్రోత్సహించారు' అని శ్రీ వావిలాలగోపాల కృష్ణయ్య కొనియాడారు.

హరిజనులు మహారాజావారిని అపరకన్నతండ్రిగా భావించాలని, అస్పృశ్యతా నివారణకూ, హరిజన వసతి గృహాల నిర్మాణానికీ ఆయన ఎంతో కృషి చేశారని శ్రీ గంటి కామయ్య గద్గదకంఠంతో అన్నారు.

శ్రీపి.బాలిరెడ్డి, శ్రీపి. రాజగోపాలనాయుడు, స్పీకర్ శ్రీ బి.వి. సుబ్బారెడ్డి కూడా మహారాజాను స్మరిస్తూ ప్రసంగించారు.

తరువాత సంతాప సూచకంగా సభ్యులంతా ఒక నిముషంసేపు మౌనం వహించారు.

వ్యావసాయిక విశ్వ విద్యాలయ చట్టం సవరణ బిలు

ఆవశ్యకతను వివరిస్తూ శాసనసభలో వ్యవసాయమంత్రి వివరణ

హైదరాబాదు, మార్చి 20:— తాత్కాలిక పద్ధతిపై ఉద్యోగులను నియమించే అధికారాన్ని ఉపాధ్యక్షునకు కలుగచేయు నిమిత్తం యీ సవరణ తేబడింది అని నేడు రాష్ట్ర శాసన సభలో వ్యావసాయిక విశ్వవిద్యాలయ (సవరణ) చట్టం ప్రవేశపెట్టడానికి అనుమతి కోరుతూ వ్యవసాయమంత్రి శ్రీ బలరామిరెడ్డి అన్నారు.

ఉపాధ్యక్షునకు ఉద్యోగ నియామకాధికారాన్ని సంక్రమింపచేయుడమే యీ సవరణచట్టం యొక్క లక్ష్యం. చట్టములోని 4వ నిబంధన ఉపాధ్యక్షునకు ఒక ఉద్యోగిని తాత్కాలికంగా నియమించే అధికారాన్ని యిస్తుయున్నది. కాని ఉపాధ్యక్షుడు తన్ను తానే లేక ఉద్యోగిగా నియమించుకోవడం ఆ చట్టంలో ఉదే శింపబడలేదు. అందువలన యీ సవరణ అవసరమైంది.

ఉద్యోగుల నియామకాధికారాన్ని పూర్తిగా ఉపాధ్యక్షునికే ప్రభుత్వం దఖలుపరుస్తున్నదని ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి.సుందరయ్య అన్నారు.

చట్టంలోని, ఆ నిబంధన తాత్కాలిక నియామకాలకు సంబంధించినదిమాత్రమే. ఈ చట్టం అమలులోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో మూడు విశ్వవిద్యాలయాలకూ అనుబంధింపబడియున్న వ్యావసాయిక, పశువైద్య కళాశాలలు మానేజిమెంట్‌బోర్డు, అకాడమిక్ కౌన్సిలు ఏర్పాటు కాకుండానే వ్యవసాయ విశ్వవిద్యాలయ అధీనంలోకి రాగలవు. చట్టం అమలులోకి వచ్చిన తరువాత మాత్రమే మానేజిమెంట్ బోర్డుకు సభ్యుల యెన్నిక జరుపడానికి వీలగుతుంది. అని శ్రీ బలరామిరెడ్డి వివరించారు.

ఈ బిల్లును ప్రవేశపెట్టడానికి అంతతొందరేమి వచ్చిందని అడుగుతూ శ్రీ సుందరయ్య వచ్చే సమావేశంలో బిల్లును ప్రవేశపెట్టవచ్చునని సూచించారు.

ఇది చాలా అవసరమైన విషయం కనుక యీ సమావేశంలోనే యీ బిల్లును ప్రవేశపెట్టవలసి వచ్చిందని శ్రీ బలరామిరెడ్డి అన్నారు. [illegible] పెట్టే ఆచారంలేదని శ్రీసుందరయ్యఆక్షేపించారు.

ఈ బిలు యీ సమావేశంలో చర్చకు రాదగినంత అవసరమైందని భావించినప్పుడు యీ విషయాన్ని కార్యక్రమ సలహాసంఘం ఎదుట ఎందుకు ఉంచలేదని ఆక్షేపిస్తూ, అలా చేసి వుంటే సదాచారాన్ని మన్నించినట్లయ్యేదని నేషనల్ డెమోక్రటిక్ నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం అన్నారు.

ఫిలింపరిశ్రమ జాతీయకరణకు ప్రభుత్వం వైముఖ్యం

లోకసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 21:— చలనచిత్ర పరిశ్రమను జాతీయంచేసే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని సమాచార, బ్రాడ్‌కాస్టింగ్ శాఖ ఉపమంత్రి శ్రీ షామ్‌నాథ్ నిన్న లోకసభలోవిస్పష్టంచేశారు.

అయితే ఫిలింపరిశ్రమ చాల సక్రమమైన దశలో లేదన్న విషయం మంత్రి అంగీకరించారు. ఫిలింనిర్మాణంకూడా ఉన్నత ప్రమాణాలలో లేదని ఆయన అన్నారు.

అయితే ఈ లోపాలన్నీ కూడా ఫిలిం పరిశ్రమను జాతీయం చేసినంత మాత్రాన తొలగిపోవని మంత్రి వివరించారు.

చలనచిత్ర పరిశ్రమను జాతీయం చేయాలని శ్రీ ఆర్. జి. దూబే (కాంగ్రెసు) ఒక అనధికార తీర్మానం ప్రవేశపెట్టిన సందర్భంలోమంత్రి మాట్లాడుతూ ఈ విషయంలో ప్రభుత్వ వైఖరిని గురించి స్పష్టపరిచారు.

సరిహద్దులలో ప్రజలకు గుర్తింపు పత్రాలు

ఇవ్వాలని కేంద్రమంత్రి శ్రీ నందా వివరణ

షిలాంగ్, మార్చి 21:— ప్రజల భద్రత దృష్ట్యా అస్సాంలో సరిహద్దు ప్రాంతాల ప్రజలకు గుర్తింపు పత్రాలు ఇవ్వడం అవసరమని కేంద్రదేశీయాంగమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేటి ఉదయం ఇక్కడ అన్నారు. కాశ్మీరులో సరిహద్దు లలో ప్రజలు 2 లక్షల 50 వేల మంది తమంతట తామే గుర్తింపు పత్రాలను తీసుకువెళ్ళారని కూడా ఆయన ఉదాహరించారు.

ఇక్కడ నాలుగు రోజుల పర్యటనానంతరం న్యూఢిల్లీ కి బయలుదేరి వెడుతున్న సందర్భంలో శ్రీ నందా పత్రికల వారితో మాట్లాడుతూ పైవిధంగా అన్నారు.

ఋణాలకై ప్రభుత్వానికి మునిసిపాలిటీల విజ్ఞప్తి

హైదరాబాదు, మార్చి 20:— విజయవాడ, చిత్తూరు, విశాఖపట్నం టవున్‌ప్లానింగ్ ట్రస్టులతోసహా మొత్తం 8 పురపాలకసంఘాలు భూమిని కొని, దానిని యిళ్ళస్థలాలుగా రూపొందించు నిమిత్తం ప్రభుత్వంనుండి ఋణాలను కోరినవి.

ఆయిళ్ళస్థలాలను పురపాలకసంఘాలు లాభమూలేదు, నష్టమూలేదు అనే ప్రాతిపదికపై విక్రయింపగలవని గెజెటు ప్రకటన తెలియచేయుచున్నది.

ఋణం కోరిన పురపాలక సంఘాలు, కోరబడిన ఋణం మొత్తం ఈ దిగువ యివ్వబడినవి. ఏలూరు—రూ. 55,000, నరసరావుపేట—రూ. 40,000, నెల్లూరు—రూ. [illegible], [illegible]—రూ. [illegible], మదనపల్లి—రూ. 20,000, చిత్తూరు—రూ. 40,000, విజయవాడ—రూ. 75,000 విశాఖపట్నం టవున్‌ప్లానింగ్‌ట్రస్టు రూ. 5లక్షలు.

తెలంగాణాలోని నిర్మల్, కాగజ్‌నగర్ ఖమ్మం, పురపాలకసంఘాలు క్రమంగా రూ. 17,000, 33,000, 33,000 రూపాయలు ఋణాన్ని కోరినవి. ఈ సొమ్ముతో బీదాబిక్కికిగృహవసతులను కల్పించడంవీరిలక్ష్యం.



4 గంటలలో
నూతన యంత్రసాధనాలతో గ్యారంటీగా మీ ఫ్యూయల్ ఇంజెక్టర్ పంపులను కేలిబరేట్ చేసి, వాటిని కండిషన్‌లో పెట్టి ఇస్తాము.
(గ్యా[illegible])
డీసెల్ ఇంజనీరింగ్ కంపెనీ.
16-ఏ బ్యాంకు వీధి ఫోన్: 85496 మద్రాసు-2.
ఇతర వివరాలకు:— **సెంట్రల్ ఆటో మొబైల్స్**
7—ఏ, బ్యాంకు వీధి, మద్రాసు—2.

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

టెండరు నోటీసు

దిగువ పనులకు డూప్లికేటులో సీల్డు టెండరు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గారికి తాది 8—4—1964 సా. 4—00 గం.ల లోపున చేరునటు కోరబడుచున్నవి. ఇతర వివరములు తిరుపతి దేవస్థానముల సివిల్ ఇంజనీరుగారివద్దనుంచి పొందవచ్చును.

వరుస నం.	పనిపేరు	అంచనా మొత్తం రు.	ధరావతు సొమ్ము డిపాజిట్టు రు.	పనిపూర్తి చేయవలసిన కాలము	టెండర్లు డాక్యుమెంట్లు ఖరీదు రు.
1.	తిరుపతి ఎస్. వి. డబ్ల్యు. కాలేజి వద్ద హెల్తు సెంటరుకై ఒక బిల్డింగు నిర్మాణము.	84,000	ఆరంభడిపాజిట్టు 1790 తరువాత డిపాజిట్టు 1790	6 నెలలు	5/—
2.	ఎస్. వి. ఆర్ట్సు కాలేజి నుంచి కపిలతీర్థం వరకు నల్లటి పైపూత తిరిగి వేయుట.	21,000	980/—	3 నెలలు	2/—
3.	% నుంచి 2/0 ఫ్లాట్ రోడ్డు వరకు —డిటో—	43,000	1170/—	3 నెలలు	2/—
4.	కె. టి. నుంచి అలిపిరి రోడ్డు వరకు —డిటో—	21,000	990/—	3 నెలలు	2/—
5.	తిరుపతి ఎస్.వి. ఆర్ట్సు కాలేజి హాస్టలుకు వంటశాల నిర్మాణము (2 సం. లు)	ఒక్కొక్కటి 24,000	బాకు 1 కి 1290/—	4 నెలలు	5/—
6.	తిరుపతి సంగీత కళాశాలకు తూర్పున కంకరరోడు వేయుట	23,000	1090/—	2 నెలలు	2/—
7.	% నుంచి 6/0 వరకు ఫూట్‌రోడ్డు మెయిన్ టెనెన్సు	10,500	410/—	3 నెలలు	2/—
8.	తిరుపతి టి.టి.డే., రవాణా శాఖకు స్టోర్సు బిల్డింగ్ నిర్మాణము.	54,000	1750/—	4 నెలలు	5/—
9.	తిరుపతివద్ద దేవస్థానం పి.డబ్ల్యు. డి. పొర్సులో గోడౌన్‌నిర్మాణం.	27,700	1300/—	4 నెలలు	5/—
10.	తిరుపతి ఎస్. వి. డబ్ల్యు. కాలేజికి బహిరంగ థియేటరు నిర్మాణము.	50,000	ఆరంభ డిపాజిట్టు 1025/— తరువాత డిపాజిట్టు 1025/—	4 నెలలు	5/—
11.	తిరుపతి, ఎస్. వి. డబ్ల్యు. కాలేజిలోని హెూంసైన్సు బిల్డింగుకు చేర్పు సర్వీసున్యాలు [illegible]	48,000	ఆరంభ డిపాజిట్టు [illegible] తరువాత డిపాజిట్టు 1015/—	4 నెలలు	5/—

(సం.) వి. నరసింగరావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

పాకిస్తాన్‌కు చైనా సహాయ సంపత్తి

—: x :—

అవసరమైతేస్వీకరించగలమని భుట్టోప్రకటన

మిత్రరాజ్యసమితి, మార్చి 11:—

కాశ్మీర్ యుద్ధవిరమణరేఖ పొడవునా ఇండియా దురాక్రమణను త్రిప్పికొట్టడానికి కమ్యూనిస్టు చైనా సహాయం అవసరమని భావించినట్లయితే ఆ సహాయాన్ని తమ ప్రభుత్వం స్వీకరించగలదని పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ జుల్ఫికర్ ఆలీభుట్టో శుక్రవారం నాడు ఇక్కడ సూచించారు.

మిత్రరాజ్య సమితి పత్రికావిలేఖరుల సంఘం చేసిన విందులో ఒక ప్రశ్నకు శ్రీ భుట్టో సమాధానమిస్తూ పై ప్రకటనచేశారు. భారత దేశ రక్షణకు అవసరమయ్యే పక్షంలో ఇండియా సైనిక దళాలు కాశ్మీర్ యుద్ధ విరమణ రేఖను అతిక్రమించగలవని ప్రధాని శ్రీ నెహ్రూ లోక్ సభలో చేసిన ప్రకటనను శ్రీ భుట్టో ప్రస్తావించి ''భారతదేశం అటువంటి సాహసానికి దిగితే మేమా దురాక్రమణను శక్తివంతంగా ఎదుర్కొని అణిచివేయగలం'' అని నొక్కిచెప్పారు.

దురాక్రమణను పాకిస్తాన్ ఒంటరిగానే ఎదుర్కొనగలదని, ఆయన అంటూ మిత్రరాజ్య సమితి పాకిస్తాన్‌నే బలపరుస్తుందని, అద్వారా ప్రపంచాభిప్రాయంకూడా తమ కనుకూలంగా వుండగలదన్న నమ్మకాన్ని ప్రకటించారు.

కమ్యూనిస్టు చైనా సహాయం గురించి ప్రశ్నించగా శ్రీ భుట్టో 'ఇండియా దురాక్రమణను త్రిప్పికొట్టడానికి పాకిస్తాన్ అన్నిచర్యలను తీసుకొనగలదని' సమాధానమిచ్చారు.

వేరొక ప్రశ్నకు పాకిస్తాన్ విదేశాంగమంత్రి ప్రత్యుత్తరమిస్తూ ఆజాద్‌కాశ్మీర్‌కుస్వాతంత్ర్యం ఇచ్చే అవకాశాన్ని తాను తోసిపుచ్చలేదని, ఏం జరుగుతుందో వేచిచూడాలని, అన్నిసమస్యలకు పరిష్కారమార్గాన్ని కనుగొనలేమని అన్నారు.

ఎవరైనా పిలిస్తే బాండుంగ్ సమావేశానికి పాకిస్తాన్ హాజరుకాగలదని ఆయనచెబుతూ, బెల్గ్రేడ్‌మాదిరి తటస్థరాజ్యాలసభకు పాకిస్తాన్ హాజరు కాజాలదని ''ఒకేసారి అటువ విధానాన్ని, ఏదో ఒక కూటమిలో చేరేవిధానాన్ని అవలంబించే కళలో పాకిస్తాన్ ఇంకా సిద్ధహస్తురాలు కాలేదు''ని వెటకారంగా అన్నారు.

శ్రీ నెహ్రూ ప్రకటనను ఆయన ప్రస్తావించి ''ఇటువంటివన్నీ మా కిదివరకే తెలుసు. ఈ బెదిరింపును మేము గమనించకుండా వుండలేదు. దేన్నైనా ఎదుర్కోనకుండా వుండం''

ఇండియా ఎట్టిదాడి చేసినప్పటికీ దాన్ని ఎదుర్కోవడానికి పాకిస్తాన్ సర్వసన్నద్ధంగా వుందని కూడా ఆయన చెప్పారు.

కాశ్మీర్‌పై తిరిగి ప్రారంభమైన భద్రతా సంఘం చర్చకుముందు ఆసియాలో ముఖ్యంగా ఇండియా పాకిస్తాన్‌లమధ్య పరిస్థితులనుగురించి ప్రశ్నించగా, మిత్రరాజ్యసమితి మరింత జోక్యం కలుగజేసుకోవలసినంతగా పరిస్థితులు విషమించాయని, శాంతిపరిరక్షణ సమితి ముఖ్యపాత్ర అని శ్రీ భుట్టో అన్నారు. ఈ కారణాలవల్లనే పాకిస్తాన్ సమితికి రావలసివచ్చిందని,సమితి ఒక్కటేశాంతిని పరిరక్షించగలదని పాకిస్తాన్ విశ్వసిస్తున్నదని పాక్ విదేశాంగమంత్రి వివరించారు.

''అందువలనే గతంలోమేమిక్కడకు వచ్చాం. అంతేకాదు న్యాయమైన ఒకపరిష్కారమార్గం కుదిరేవరకూ మేము సమితికి, భద్రతాసంఘానికి వస్తూనే వుంటాము.''

ఈ విషయాన్ని ప్రపంచ న్యాయస్థానానికి నివేదించాలని పాకిస్తాన్ అనుకుంటున్నదా అనే ప్రశ్నకు శ్రీ భుట్టో జవాబిస్తూ కాశ్మీర్ వివాద పరిష్కారానికి శాంతియుతప్రతిపాదనలన్నీ ఇంకా పూర్తి కాలేదన్నభావాన్ని వ్యక్తంచేశారు.

''మా పొరుగువారు మమ్మల్ని బెదిరిస్తున్న విధంగా'' పొరుగువారిపై దురాక్రమణచేసే ఉదేశం పాకిస్తాన్‌కులేదని, శ్రీ భుట్టో అన్నారు.

కమ్యూనిస్టుచైనాతో పాకిస్తాన్ సన్నిహితం కావటంవల్ల ఆగ్నేయాసియా ఒప్పందం రాజ్యాల సహాయంగాని, సమితిలోని పశ్చిమరాజ్యాల సహాయంగాని తగ్గిందా అనే ప్రశ్నకు శ్రీ భుట్టో ప్రత్యుత్తరమిస్తూ, భద్రతాసంఘం సభ్యులు చేసిన ప్రకటనలు పాకిస్తాన్‌కు అసంతృప్తి కలిగించలేదన్నారు.

సంగ్రహ ప్రకటనలు

కనబడుటలేదు

షష్ఠీప్రసన్‌ణా—11 సం. బాలిక. చామనచాయ. పొట్టి. ఈ నెల 2 నుంచి కనపడటంలేదు. జాడ తెలిపినవారికి మంచి బహుమతి యివ్వబడును.

అబ్దుల్ సత్తార్, కనగాల పోస్టు, రేపల్లె తా.

వైద్యము

నమ్మ యుండా? డా. నూరతేకర్ "అంటీ స్వామలే పెట్టు" వాడి త్వరగా వాపూ తుండి. ఆత్మీయులు [illegible]. Ramakant Bros, 480 Bhanwarapeth Poona-2 ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయవలెను.

ఎలెక్ట్రిక్ సామానులు

సరసమైన ఎలెక్ట్రిక్ సామానులకు మమ్మల్ని సంప్రతించండి. నాణ్యమైన సరకులు, సరసమైన ధరలకు లభిస్తాయి.

ఆర్. ఆర్. ట్రేడింగ్ కంపెనీ,
8, గోవిందప్పనాయక్ వీధి, మద్రాసు—1.
A-4

పుస్తకములు

ప్రఖ్యాతివహించిన పరిశ్రమదారులు 300 జపానీస్ హేండ్ ఇండ స్ట్రీస్ పుస్తకం వెలరుండి రు. 10— **కే మనూభాయ్ అండ్ కో ఆనంద్** (ఎస్. జ.)

ఏజంట్లు కావలెను

స్టౌలువలు, పర్చింగులకు ఏజంట్లు కావలెను. రు. 500/— వరకు రాబడి. బహుమతులు అదనం. కొంపిల్లు ఉచితం.

JINDALLS, LUDHIANA.

వేలం నోటీసులు

కందుకూరు స్టేటుబ్యాంక్ ఆఫ్ ఇండియాలో కుదువ పెట్టిన దిగువ బంగారునగ బహిరంగవేలంలో 28—3—64 సుమారు సా. 4 గం. కు బ్యాంకు ఆవరణలో అమ్మబడును. గెలుపొందిన పాటదారు వేలం ముగిసిన తరువాత పాట పూర్తి సొమ్ము డిపాజిట్టు చేసి, నగను తీసుకుపోవలెను. బంగారు నగ వివరములు:—

సుమారు 51 గ్రాముల తూకము గల ఒక మెడ గొలుసు.

(సం) కే. వి. ఎన్. మూర్తి,
ఏజంటు,
స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, కందుకూరు

కావలెను

పెలికమ్యూనికేషన్‌కు సరిసమానమైన విద్యార్హతలుగల స్త్రీ, పురుషుల నుండి టెలిగ్రాఫిస్టులు, సిగ్నలర్స్, వైర్‌లెస్ ఆపరేటర్లు, టెలిఫోను ఆపరేటర్లుగా ట్రెయినింగ్‌పొందుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి. ట్రెయినింగు పూర్తిచేసినవారు టెలిగ్రాఫ్, టెలిఫోన్, రైల్వే మొదలగు శాఖలలో ఉద్యోగములు సంపాదింపవచ్చును. వివరములకు 25 న. పై. పంపుడు.

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్,
ఇన్నీసుపేట, రాజమండ్రి—2.

వధువు కావలెను

ఖమ్మంజిల్లాలో ఇంజనీరింగు సూపర్‌వైజరుగా నాలుగు సంవత్సరములనుండి పనిచేయుచున్న 26 సంవత్సరముల వయస్సు కలిగి, రు. 260 నెలకు జీతము సంపాదించుచు, మరియు స్థిర స్థిరాస్థి జంగమ ఆస్తిపాస్తులు కలిగిన పద్మశాలి కులమునకు చెందిన యువకునకు అదే తెగకు చెందిన వ్యవసాయ, లేక పారిశ్రామిక గౌరవ కుటుంబమునకు చెందిన ఆంధ్ర, లేక తెలంగాణా జిల్లాలకు చెందిన, వయస్సు 16 మొదలు 20 సంవత్సరములలోపు, మాధ్యమిక విద్యకు తక్కువకాని ఉన్నత సాంప్రదాయముగల వధువు కావలెను. ఫోటో, మరియు కుటుంబ వివరములతో రిజిష్టర్డు పోస్టు ద్వారా ఆంధ్రపత్రిక విశేషం, పోస్టు: యర్రుపాలెం, ఖమ్మం జిల్లా అని వ్రాయవలయును. ఉత్తర ప్రత్యుత్తరములు, అన్ని విషయములు రహస్యముగా నుంచబడును.

ఆమ్మకము

తెనాలిలో డ్రై క్లీనింగు షాపు, ఫర్నిచరు, మిషనరీతో సహా అమ్మబడును. వివరములకు దిగువ అడ్రెసుకు వ్రాసి తెలుసుకొనవచ్చును.

టిప్‌టాప్,
స్టేషన్ రోడ్డు, గుంటూరు.

సైకిళ్లు

ఎయిర్‌కింగ్ సైకిళ్ళు వాయిదాల మీద కొనండి. ఇప్పుడు రు. 60 లు ఆ పైన నెలకు రు. 20 ల చొప్పున 7 నెలలు ఇంగ్లీషులో మాత్రమే వ్రాయండి.

UNITED INDUSTRIES (101).
BOMBAY-54

యంత్ర పరికరములు

ఆటోమొటివ్‌లకు, ట్రక్కులకు డీజెల్ ఇంజనుకు, క్రిమెన్స్ క్వాలిటీ పిస్టన్లు లభిస్తున్నవి. మద్రాసు స్టేట్ ట్రాన్సుపోర్టు కు పెట్రోలు జీప్ పిస్టన్లను సప్లయిచేయువారు. వివరములకు:

KRIMENS PISTONS, P.B. 80,
PONDICHERRY-1

టెండర్లు

సత్యనారాయణమూర్తి లారీ సైజుడు కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, వీరవాసరం, ప. గో. జిల్లా. ఫోన్ 21.

వీరవాసరంలో లైసెన్సులు నడపటానికి పవరు నిమిత్తం సామగ్రి సప్లయిచేసే 11 కే. వి. 100 కే. వి. ఏ. ట్రాన్సుఫార్మర్ సబ్‌స్టేషన్ నిర్మించుటకు కొటేషనులు ఎలెక్ట్రికల్ కంట్రాక్టరుల నుంచి కోరబడుతున్నవి. కొటేషనులు యివ్వదలచినవారు మిగతా వివరములను దిగువ సంతకం దారునుండి పొందవచ్చును. కొటేషనులు— 26—3—64 వరకు తీసుకొనబడును.

ఎస్. రామానుజాచారి.
కార్యదర్శి.

టెండరు నోటీసులు

అడవులదీవి పంచాయతి

రేపల్లె తాలూకా అడవులదీవి గ్రామ పంచాయతీ యీ క్రింది అసంపూర్తి పనులు చేయుటకు సీలువేయబడిన కవరు టెండరు యీ క్రింది సంతకము చేసినవారిచే 30—3—64 తేదీ సోమవారము సాయంత్రము 3—00 గంటలకు తీసుకొనబడును. నాటికి రూ. 5— లు ధరావతు ముందుగా చెల్లించవలెను. దాఖలైన టెండరు అదేరోజు సాయంత్రము తెరువబడును మిగిలిన వివరములు ఆఫీసు పనివేళల తెలుసుకొనవలెను.

1. రేపల్లె రోడ్డునుండి భట్టిప్రోలు డొంకను పర్మ దండుబాటు డొంకలో మట్టిరోడ్డు ఫారం చేయుట.
ఎస్టిమేటు. రూ. 1850—
చేయవలసిన పని రూ. 600—
2. రేపల్లె రోడ్డు నుండి పాలిమేరవరకు కూచిన పూడి మురు కాలవవెంట మట్టి రోడ్డు ఫారము చేయుట.
ఎస్టిమేటు. రూ. 1950—
చేయవలసిన పని రూ. 1600—

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

విశాఖపట్టణం మునిసిపాలిటి

దీనికి అంటుముకు సీల్డు టెండర్లు దిగువ సంతకందారుచే 26—3—64 ప. 3 గం. వరకు మునిసిపల్ ఆఫీసులో తీసుకొనబడి అదే రోజు ప. 3—30 గం. కు హాజరైన టెండరుదారుల సమక్షమున తెరువబడును. టెండరుదారులు డీసెల్ లారీ ప్లానులతోపూర్తి స్పెసిఫికేషనులను తెలుపవలెను. టెండరు డిపాజిటు రు. 500— మునిసిపల్ ట్రెజరీలో చెల్లించి పదరుచలాను టెండరుడాక్యుమెంట్లుతో జతపరచి పంపవలెను.

1. డీసెల్ లారీ టాటా మెర్సిడెస్ బెంజి లేదా డాడ్జి — డీసెల్ సప్లయి, డెలివరీ.

సప్లయి చేయవలసిన గడువు—ఒక నెల. షరా:— టెండరుదారు యింజను హార్సుపవరు, డీసెల్‌లారీ యితర వివరములు, ప్లానులు వగైరా తెలుపవలెను.

(సం) వి. రవీంద్రనాథ్
మునిసిపల్ కమిషనరు.

కావలెను

ఫిట్‌మన్సు (లండన్), క్రైపు, షార్టు హాండు కామర్సు జాబ్ (4 పరీక్షలకు దరఖాస్తులు 15—4—64 వరకు తీసుకొనబడును. వివరములకు 25 న. పై.

క్రైపు, షార్టు హాండు, హిందీయందు ఉత్తమ శిక్షణ యివ్వబడును. స్త్రీలకు ప్రత్యేక శాఖ.

ది మోడరన్ టైపు ఇన్‌స్టిట్యూట్,
రాముగ్‌పాల్ వీధి, విజయవాడ —1

టెండరు ప్రకటన

పలివెల పంచాయతి

తూర్పుగోదావరిజిల్లా కొత్తపేట తాలూకా పలివెల పంచాయతీ ఏరియాలోని కోతులు, కొండముచ్చులను పట్టుకొని దూర ప్రదేశములో వదలిపెట్టుటకు 4—4—1964 తేదీ మధ్యాహ్నం గం. 4 లవరకు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే సీలు టెండరు స్వీకరింపబడునని యిందుమూలముగా ప్రకటించడమైనది. టెండరు డిపాజిటు రు. 50 లు. దాఖలుకాబడ టెండరు సదరు తేదీ సాయంకాలం గం. 5 లకు హాజరుగావున్న టెండరరు సమక్షమున తెరువబడును. మిగత వివరములు, షరతులు ఆఫీసు పనివేయు కాలంలో పలివెల పంచాయతి ఆఫీసులో తెలుసుకోనవచ్చును.

(సం) జి. జోసెఫ్,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

టెండరు నోటీసు

రాయపూడి పంచాయతి

గుంటూరు తాలూకా, రాయపూడి గ్రామ పంచాయితీ ఏరియాలో యీ క్రింద ఉదహరించబడిన ఎప్పి మేట దాఖలా పర్మిను పూర్తి చేయుటకు సీల్డు టెండరు తా. 30—3—64 తేదీ సాయంత్రం 4 గంటలకు ప్రెసిడెంటుగారిద్వారా తీసుకొనబడును. ఆ రోజునే 5 గంటలకు తెరువబడును.

ఎప్పిమేట వివరము: నెం 243 లు 256. 63—64 సం.

ఎప్పిమేట్ల మొత్తము: రూ. 4,645—00
ధరావతు: రూ. 232—50

మిగతా వివరములు పంచాయితీ ఆఫీసు తెరచియుండు కాలములో తెలుసుకొనవచ్చును. డిపాజిటు చెల్లించని టెండరు ఆమోదించబడవు.

(సం) యమ్ శ్రీనాథ్ చౌదరి,
ప్రెసిడెంటు.

ప్రకటనలు

టెక్కలి పంచాయతి

టెక్కలి పంచాయితీ (శ్రీకాకుళం జిల్లా) రోజువారి మార్కెటు లోగల కొటమ, తే. 1-4-64 నుండి 3 (మూడు) సంవత్సరములకు లీజుకుగాను తే. 26-3-64 మధ్యాహ్నం 2 గంటలనుండి పంచాయతీ కార్యాలయమువద్ద బహిరంగముగా పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే గాని లేదా వారి అనుమతి పొందినవారిచే గాని వేలం వేయబడును. వేలంపాట షరతులు ఆఫీసు పనివేయుకాలములో తెలుసుకొనవచ్చును.

(సం) ఎం. వి. గోపాలస్వామి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

నా భర్తగారైన శ్రీ కారుమూరి వీరవెంకట సత్యనారాయణరావుగారు ఇప్పటికి సుమారు తొమ్మిది మాసములనుండి మతిస్థిమితముకలేక ఉంటూ యున్నారు. ఆటి సితి గత నాలుగు మాసముల నుండి ఎక్కువగా ఉంటూయున్నది. ఈ అవకాశమును చూచుకొని ఆయనవల ఇతరులు, ఆస్తులను గురించి దస్తావేజులున్ను, ప్రామిసరీ నోట్లు వగైరాలున్ను (వ్రాయించుకుంటున్నట్లు నన్ను, ప్రాయించుకొనుటకు ప్రయత్నములో ఉన్నటు నన్ను నాకు తెలియుచున్నది. నాకు వెంకట్రామ సత్యానంద హరగోపాల సుబ్రహ్మణ్యేశ్వరరావు అనే మైనర కుమారుడు వున్నాడు. మైనరు కుమారునకు నాభర్తగారు సంరక్షకుడుగా వ్యవహరించుటకు తగినస్థితిలో లేరు. ఈ కారణములవల నా భర్తగారిచే ఎవరు ఎటి దస్తావేజులు కాని, ప్రాంశరీనోటు గాని ఇదితర కాగితములుగాని వ్రాయించుకున్నప్పటికీ అవి చెల్లనేరవనిన్నీ వాటినిగురించి తగు చర్యలు జరుపబడుననిన్నీ తెలిసికొనగలరు.

కారుమూరి సత్యవతి.
తాడేపల్లి గూడెం, 22—3—64.

హైదరాబాద్ నగర కాంగ్రెసుకమిటీఅధ్యక్షులు

శ్రీ ఎర్రం సత్యనారాయణ ఏకగ్రీవ ఎన్నిక

హైదరాబాద్, మార్చి 20:— నేడు గాంధి భవన్‌లో జరిగిన క్రొత్త సర్వసభ్య సమావేశంలో శ్రీ ఎర్రం సత్యనారాయణ ఎం. ఎల్. సి. హైదరాబాదుసిటీ కాంగ్రెసు కమిటీకి ఏకగ్రీవంగా అధ్యక్షులుగా యెన్నికైనారు.

పూర్వపు హైదరాబాదు నగర కాంగ్రెసు కమిటీ, సికిందరాబాదు కాంగ్రెసు కమిటీ లీనీకరణానంతరం యీ క్రొత్త నగర కాంగ్రెస్ కమిటీ ఏర్పాటైంది.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుకమిటీ జనరలు కార్యదర్శి, హైదరాబాదు నగర డి. ఆర్. వో. అయిన శ్రీ జె. సి. చొక్కారావు నేటి సమావేశానికి అధ్యక్షతవహించి, యెన్నిక కార్యక్రమాన్ని నిర్వహించారు.

అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ సత్యనారాయణను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అభినందించారు.

ఇప్పుడుంటున్నదానిలో 'ఎగ్జిబిషన్ కేఫ్' నూతన భవనానికి జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ జలగం వెంగళరావు ప్రారంభోత్సవంచేశారు. హైదరాబాద్ శ్రీ కోటేశ్వరరావు స్వాగతం చెప్పారు. జిల్లాసెషన్సుజడ్జి శ్రీ గోవిందరాజులునాయుడు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ లక్కినేని నరసయ్య జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నిక అయిన సందర్భంలో శ్రీ అరిపెల్లిబాలకృష్ణయ్య విందుచేశారు.



విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, పోస్టు మాచవరం, విజయవాడ-2
విశాలాంధ్ర బుక్ హౌస్, సుల్తాన్ బజార్, హైదరాబాద్.
న్యూ సెంచరీ బుక్ హౌస్, 10 వెస్టు టవర్ స్ట్రీట్, మదురై.
న్యూ సెంచరీ బుక్ హౌస్, సింగారతోప్, తిరుచిరాపల్లి-8.
న్యూ సెంచరీ బుక్ హౌస్, (ప్రై) లిమిటెడ్,
6, నల్లతంబిచెట్టి వీధి, మౌంట్‌రోడ్డు, మద్రాసు-2.
షోరూం: 6/30, మౌంట్‌రోడ్డు, మద్రాసు-2.
న్యూ సెంచరీ బుక్ హౌస్ (ప్రై) లిమిటెడ్,
19/43, బిగ్‌బజార్ వీధి, కోయంబత్తూరు.

రూపవాణి

చిత్ర సమీక్ష:

* జిద్దీ *

నిర్మాణం: ప్రమోద్ ఫిలింస్
నిర్మాత, దర్శకుడు: శ్రీ ప్రమోద్ చక్రవర్తి
కథ: శ్రీ శచిన్ భౌమిక్
మాటలు: శ్రీ ఆగా జానీకాశ్మీరీ
పాటలు: శ్రీ హస్రత్ జైపూరీ
ఛాయాగ్రహణం: శ్రీ వి. కె. మూర్తి
సంగీతం: శ్రీ ఎస్. డి. బర్మన్
-నటీనటులు : జయ్ ముఖర్జీ, ఆశా పరేక్, మెహమూద్, ధుమాల్, రాజ మెహ్రా, శుభాకోటే, మున్నగువారు.

నేత్రోత్సవం చేసే ఛాయాగ్రహణం, ఏర్పా సౌందర్యం, చక్కని సంభాషణలు, ఉల్లాసం కలిగించే సంగీతం, ఈ చిత్రంలోని ఆకర్షణలు.

అశోక (జయ్ ముఖర్జీ) జడ్జీగారి అబ్బాయి. ఒక ప్లాంటేషన్ మేనేజర్ కుమార్తె ఆశా (ఆశా ఫరేఖ్) ఫోటోను చూసి ప్రేమిస్తాడు. ఆమెను కలుసుకోవడానికి ఉదకమండలం వెడతాడు. అక్కడ ఆమె తండ్రివద్ద మేనేజరుగా ఉద్యోగం సంపాదిస్తాడు.

అయితే, ఆశా అతని శషభిషలకు లొంగదు. ఎలాగైనా ఆ ఉద్యోగం వూంచే వంచి వేయాలని ప్రయత్నిస్తుంది. కానీ, ఆ ప్రయత్నాలు ఫలించవు.

ఆశకు ఒక చెల్లెలుంటుంది. అశోక్ ఆమెను ప్రేమిస్తున్నట్లు నటించటానికి పూనుకోవడం ద్వారా ఆమెలో అసూయ రేకెత్తిస్తాడు. అప్పుడు ఆశ అశోక్‌ను ప్రేమిస్తుంది. కానీ, నిజానికి ఆమె ఆ తోటల యజమాని కూతురు కాదని, అతని స్నేహితుని కుమార్తె అని, ఆ స్నేహితుడు జైలు శిక్ష అనుభవించినవాడని బయటపడుతుంది. అశోక్ తండ్రికి ఆ కేసు సంగతి జ్ఞాపకం వస్తుంది. ఇక ఆ అమ్మాయిని పెళ్లి చేసుకోవడానికి వీలులేదని శాసిస్తాడు ఆయన. అశోక్ తండ్రిని ధిక్కరిస్తాడు. ఆశ ఆత్మహత్య చేసుకోబోతున్న సమయంలో అశోక్ రక్షిస్తాడు. చివరకు జడ్జి గారి వివాహానికి సమ్మతిస్తాడు. కథ ''శుభ మంగళం'' తో ముగుస్తుంది.

కథలో కొన్ని సన్నివేశాలు ఒకింత 'వెలితిగా' తోచినప్పటికీ ఆగా జానీ కాశ్మీరు సంభాషణలలోని చమత్కృతి, శ్రీ బర్మన్ సంగీతం, సుందర ప్రకృతి దృశ్యాలు, ఆ లోపాన్ని కప్పిపుచ్చుతాయి.

జయ ముఖర్జీ, ఆశాఫరేఖ్‌ల నటన బాగుంది. మెహమూద్, ధుమాల్, శుభాఖోటేలు హాస్యం అందించారు. శ్రీ బర్మన్ బాణీలు కూర్చిన కొన్ని పాటలు బాగున్నాయి.

జడ్జీగా ఉల్హాస్, తోటల యజమాని మహేంద్రగా సజమోహర్ తదితరులు తమ పాత్రలకు న్యాయం చేశారు.

ఇష్టిండియా వారు విడుదల చేసిన ఈ చిత్రం ఇప్పుడు విజయవాడ సరస్వతీటాకీస్‌లో ప్రదర్శింపబడుతోంది.

సినిమా డైరీ

శ్రీ బి. బలరామిరెడ్డి వెలువరించిన ''సినిమా డైరీ 1964'' మా కార్యాలయం చేరింది. నటీ నటుల చిత్రాలు, సినిమాటోగ్రాఫ్ ఆర్టు, నటీనటుల, దర్శకుల, నిర్మాతల, సాంకేతిక నిపుణుల డిస్ట్రిబ్యూటర్ల చిరునామాలు ఇంకా సినిమా పరిశ్రమకు సంబంధించిన వివరాలు అనేకం కలవు. క్రౌన్‌సైజులో 170 పేజీలు. మూల్యం రెండు రూపాయలు. ప్రచురించినది. శ్రీ బి. బలరామిరెడ్డి, 25 వెంకట్ సెకండ్ స్ట్రీట్, మద్రాసు—17.



'గురుభక్తి' పిల్లలచిత్రంలో ఒక సన్నివేశం

హాలివుడ్ కాలింగ్

లివర్పూల్‌లో నలుగురు బాలగాయకులున్నారు. వీరికి 'ది బీటిల్స్' అనిపేరు. వీరి వేషధారణ, వీరి 'మెర్సీబిట్' సంగీతం విపరీతంగా జనాన్ని ముఖ్యంగా యువతీయువకులను ఆకర్షిస్తున్నది. వీరితో ఔట్‌డోర్ దృశ్యాలు చిత్రీకరించడానికి ఎక్కడకు వెళ్ళినా జనం, ముఖ్యంగా యువతీ యువకులు చుట్టుముట్టి గందరగోళం చెయ్యకుండా నిర్మాతలు తగిన బందోబస్తు చర్యలు తీసుకొంటున్నారు.

ఈ చిత్రంలో విల్‌ఫ్రెడ్ బ్రాంబెల్ అనే హాస్య నటుడు కూడా పాల్గొంటాడు. ఏడువారాలలో చిత్రనిర్మాణం పూర్తి చెయ్యడానికి నిర్మాతలు సంకల్పించారు. జూన్ నెలలో వీరు ఆస్ట్రేలియాకు వెడతారు. ఈమధ్యనే అమెరికా పర్యటననుంచి తిరిగి వచ్చారు.

కెనడాలోకూడా వీరి పాటలు, నృత్యం ప్రజలను ఉర్రూతలూగించాయి.

'దేశద్రోహులు' చిత్రంలో జానకి

'రాముడు-భీముడు' చిత్రంలో రేలంగి, గిరిజ, రమణారెడ్డి

తెలుగు చిత్రాలు

అశ్వరాజ్ వారు 'శ్రీ సత్యనారాయణమహాత్మ్యం' చిత్రం నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో శ్రీ ఎన్. టి. రామారావు, కాంతారావు, రేలంగి, ప్రభాకర రెడ్డి, చలం, రమణారెడ్డి, కృష్ణకుమారి, గిరిజ, సూర్యకళ మున్నగువారు నటిస్తున్నారు. శ్రీ రజనీకాంత్ దర్శకుడు.

• • •

పద్మినీపిక్చర్స్‌వారు ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించిన 'కర్ణ' చిత్రం త్వరలోనే విడుదల కానుంది. శ్రీ ఎన్. టి. రామారావు, శివాజీగణేశన్, ప్రభాకరరెడ్డి, శోభన్‌బాబు, సావిత్రి, దేవిక, ఎం. వి. రాజమ్మ మున్నగువారు నటిస్తున్నారు.

• • •

శ్రీ ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి ప్రధాన పాత్రధారులుగా శ్రీ ఆర్. ఆర్. పిక్చర్స్ వారు ''పెద్ద ఇంటిఅమ్మాయి'' చిత్రం నిర్మిస్తున్నారు.

• • •

భరణీవారి 'వివాహ బంధం' చిత్రంలో నటి నిర్మాత, దర్శకురాలు, గాయనీమణి, రచయిత్రి శ్రీమతి పి. భానుమతి శ్రీ పి. బి. శ్రీనివాస్‌తో ఒక యుగళగీతం పాడింది. శ్రీమతి భానుమతితో పాటు ఈచిత్రంలో శ్రీ ఎన్. టి. రామారావు,

(మిగతా 4 వ కాలంలో)

కమలశ్రీ ఫిలింసువారి 'ధనలక్ష్మి' చిత్రం రికార్డింగ్ సందర్భాన తీసిన చిత్రం. శ్రీ ఎన్. టి. రామారావు. శ్రీ త్రివిక్రమరావు. గంగ్వాల్‌గార్లను చూడవచ్చు

'అమరశిల్పి జక్కన్న' చిత్రంలో నాగేశ్వరరావు

శ్రీ విజయాలో పిల్లలచిత్రం

శ్రీ విజయాలో పిల్లల చిత్రం ది 22.3.64 ఆదివారము ఉదయం 9—30గంటలకు భారత [illegible] ఆధ్వర్యమున బాలల చలన చిత్ర [illegible] వారిచే నిర్మింపబడిన బాలల చిత్రం. 'రాజా—చిలుక' (తెలుగు) ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేసింది.

బాలలను వెంట తీసుకొని వచ్చిన ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉచిత ప్రవేశము. బాలలకు, [illegible] 0—12

''వాగుడుమూతలు'' చిత్రంలో పద్మనాభం, శారద

(2 వ కాలం తరువాయి)

బాలయ్య, ప్రభాకరరెడ్డి, పద్మనాభం, మున్నగువారు పాల్గొంటున్నారు. బెంగాలీ చిత్రం ఆధారంగా తయారవుతున్న ఈ చిత్రాన్ని శ్రీ పి. రామకృష్ణ డైరెక్టు చేస్తున్నారు. శ్రీ పిచ్చేశ్వర రావు రచయిత.

• • •

అనుపమవారి 'ఉయ్యాల జంపాల' చిత్రంలో మూడవపాట యిటీవలనే శ్రీ బాలమురళీకృష్ణ పాడగా సంగీతదర్శకుడు శ్రీ పెండ్యాల పర్యవేక్షణలో రికార్డు చేయబడింది. శ్రీ పినిసెట్టి కథకుడు, ఆయనే మాటలు వ్రాశారు. దర్శకనిర్మాత శ్రీ తిలక్. జగ్గయ్య, జమున, సూర్యకాంతం, గుమ్మడి, రమణారెడ్డి, చలం, చదలవాడ మున్నగువారు నటిస్తున్న చిత్రమిది.

• • •

సురేష్ ప్రొడక్షన్స్‌వారి 'రాముడు భీముడు' చిత్రం తుది ఘట్టాల షూటింగు జరుగుతూ వుంది. శ్రీ ఎన్. టి. రామారావు, జమున, ఎస్.వి. రంగారావు, రాజనాల, శాంతకుమారి, రేలంగి, రమణారెడ్డి, ఖుష్బేంద్రమణి, మున్నగువారు నటిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ తాపీ చాణక్య డైరెక్టు చేస్తున్నారు.

హంపీ శిథిలాలు

ఈ శీర్షిక రెండవ భాగంలో ఏనుగుల శాల వరకు చెప్పి నిలిపినాను. ఏనుగులశాల. తరువాత చూడవలసినది రక్షకులనివాసము. సదుపాయకండు కవాన్ని కలిగిచూడ ముచ్చటగా వుంది. ఈ ఏనుగుల శాలకు కొద్ది దూరంలో దప్తర్‌ఖానా కలదు. రాజునకు సంబంధించిన వ్యక్తులు ఇచ్చట రాచకార్యముల నిర్వహించెడరు. అబ్దుర్ రజాక్ వర్ణించిన విధంగా ఈ భవనం 60×20అడుగు లుండెనని తెలియుచున్నది.

దసరా దిబ్బకు వుత్తరదిశలో ద్వారబంధము కలదు. ఒకే రాతిలో చెక్కబడిన ఈ ద్వారం అతిమనోహరముగా రమ్యంగావుంది. పది అడుగులు పొడుగు, మూడడుగులు వెడల్పు, ఎనిమిదిఅంగుళములు మందము కలదు. ఈ ద్వారమునకు కొద్ది దూరంలో నీళ్ళ నిల్వ చేయుటానికి పెద్ద రిజర్వాయరు కలదు. ఇది నల్లటి రాతితో చేయబడి వలభై ఒకటిన్నర అడుగుల పొడవు, మూడడుగులు వెడల్పు, రెండుమూక్కాలు అడుగులలోతు కలిగియున్నది. ఇది సామాన్యముగా గుర్రములు, ఏనుగులు నీళ్ళు త్రాగడానికి ఉపయోగించెడివారని మనము ఊహింపవచ్చును.

త్వాత చూడవలసినది మహారాజసందర్శనభవనము. ఈ ప్రాసాదములోనే మన కవులకు సన్మానము జరిగినట్లు తెలియుచున్నది. అల్లసాని పెద్దనామాత్యులు తమ తమ బహుమతులను, కృష్ణదేవరాయలవద్దనుండి ఇచటనే గ్రహించినారు. ఈ భవనములో నిలబడితే కవిసమ్మానము, తెనాలి రామకృష్ణుని చమత్కృతులు మన కళ్లకు కన్పడును. దీనికి సమీపంలోనే భూ గృహము కలదు. కొందరు దీనిని దేవాలయ మని అందురు. కారణం మధ్యనున్న చిన్నటి గృహము (గర్భ గృహము)నకు చుట్టూ ప్రదక్షిణ మార్గము కలదు. కాని 'ఇది బహిరహస్యాలోచనమందిరముగా ఉపయోగింపబడి వుంటుంది. ఆనాడు రాజులు మంత్రులు దేశ రక్షణ ఇత్యాది విషయముల గురించి రహస్యముగా చర్చించెడివారు. దీనికి సమీపంలోనే టంకసాల కలదు. విజయనగర రాజుల కాలములో చలామణిలో వున్న అన్ని బంగారుశిత్యాది నాణెములు ఇచ్చట తయారయ్యేడివి. అబ్దుర్ రజాక్ వర్ణనప్రకారము ఇట మూడు రకములైన నాణెములను తయారుచేసెడివారు. వరాహ లేక పగోడా, ప్రతప్, మరియు పణం. ఇప్పటికీ ఈ పరిసర ప్రాంతములలో నాణెములు మనకు లభించుచున్నవి. నేను 1962 సెప్టెంబరులో ఇచటికి వెళ్లినప్పుడు, నాకొక్క నాణెము లభించినది. నాణెములను సమకూర్చువారు శ్రమిస్తే ఫలితం దక్కుతుందని నా ఆశ. తరువాత మనల నిట్టే ఆకర్షించేది దశరా దిబ్బ. ఇది 80 అడుగుల చతురస్రము. ఇరవై రెండు అడుగుల ఎత్తు కలిగి, చిత్ర శిల్ప కళా వైభవముతో విలసిల్లుచున్నది. దీనికే ఇంకొకపేరు మహర్నవమి దిబ్బ. దశరా ఉత్సవములు ఇచట బ్రహ్మాండముగా జరుగుచుండెడివని తెలియుచున్నది. 'పేయాస్' అనే యాత్రికుడు దీనిని విజయభవన మంటాడు. కృష్ణదేవరాయలు ప్రతాపరుద్ర గజపతిని ఓడించిన తర్వాత దీనిని కట్టినాడు. (క్రీ. శ. 1513) కొన్ని కొన్ని శిల్పములు బేలూర్, హళేబీడ్ ఆలయములను కూడ మించినవని చెప్పవచ్చును. అబ్దుర్ రజాక్, పేయాస్, ఇరువురు ఈ వేడుకలను బ్రహ్మాండముగ వర్ణించినారు. ఈ ఉత్సవములు సామాన్యముగ సెప్టెంబరు 12వ తేది మొదలగును.

ఆ రోజు ఉదయమే రాజు, మొట్టమొదట దేవుని సందర్శిస్తారు. వేదపాఠశాస్త్రపఠనం నిర్విఘ్నంగా సాగిపోతూవుంటుంది. తరువాత మహారాజు 24 ఎనుములు, 150 గొర్రెల వధను చూసి ఆనందిస్తాడు. తర్వాత పెద్ద భవనమును ప్రవేశించును. సుఖాసీనుడు కాగానే చేరువలోనున్న బ్రాహ్మణోత్తములు 10కాని 12 కాని రోజా పుష్పములు చల్లుదురు. తరువాత భవనమునంతయును చుట్టును. పిమ్మట భవనపు మధ్యలో నున్న అగ్నిలో పుడిని చల్లును. ముత్యములు, వజ్రములునుండి ఈ పుడిని తయారుచేయుదురు. అటుపిమ్మట అశ్వదళాధిపతులు ఇతరులు తమ వందనములు ప్రకటింతురు.

మూడు గంటలనుండి నాట్యములు, జంతు విన్యాసములు తదితర కార్యక్రమములు జరుగును. ఇలాగ వసంతోత్సవములు తొమ్మిది రోజులు జరుగును.

రాణి మందిరమునకు కొద్ది దూరంలో హంపీకి పోయే మార్గములో ప్రజల స్నానమందిరము (పబ్లిక్ బాత్) కలదు. 300 అడుగులు పొడుగు, 90 అడుగులు వెడల్పు, 8 అడుగుల లోతు కలిగియున్నది.

కమలాపూర్‌కు చేరువలోనే శ్రీ కృష్ణదేవరాయల విగ్రహము కలదు. దీనిని 1—4—1941 సంవత్సరం సొండూరు మహారాజా యస్వంతరావ్ హిందూరావ్ గోర్పడేగారు ఆవిష్కరించారు.

ఇవియే కాక అనెగొందిలో అనేకమైన కట్టడములు కలవు. గ్రంథ విస్తరణ భీతిచే వాటిని వివరింపకున్నాను. వ్యాసం ముగించే ముందు ఒకటి రెండు మాటలు—శిథిలాలను దర్శించినప్పుడు వాటిని నాశనము చేయకుండా వుంచుట మన బాధ్యత. వీటినిసందర్శించినవారు

(మిగతా 8 వ కాలంలో)

ట్రైసికిల్ పందేనికి మాబాబు సిద్ధం!



చిరంజీవులు అద్దేపల్లి ప్రసాద్, అద్దేపల్లి సుజాత

బాలవిహారం

హెలికాప్టర్ కథ

రచన:
శ్రీ ఆర్. రాఘవయ్య
(హిందుస్తాన్ ఎయిర్‌క్రాఫ్ట్, బెంగుళూరు)

ఆకాశంలో ప్రయాణంచేయటానికి ఇప్పుడు 'విమానం ఎక్కువగా ఉపయోగపడుతున్నది. దీనిని పెద్ద పెద్ద పనులకే ఉపయోగించవచ్చు గాని, చిన్న చిన్నపనులకు ఉపయోగించటానికి వీలుకాదు. 'విమానం పైకిఎగిరి వెళ్లటానికిగాని, పైనుంచి దిగి రావడానికిగాని చాల పొడవు వెడల్పు గల్గిన గట్టి ప్రదేశంఉండాలి. విమానాలకేకాకుండా వీటిలో ప్రయాణంచేసే ఓడలకు, స్టీమర్లకు, నేలమీద ప్రయాణంచేసే రైళ్లు, మోటార్లు, బండ్లు మొదలైనవాటికి



1. లియొనార్డో డావిన్సీ విధానం 1483

ఏదోఒక మార్గంఉండాలి, లేకుంటే ప్రయాణం చేయలేవు. అట్లాకాకుండా ఏ మార్గమూలేకుండా ఎగరటానికి ఎక్కువ ప్రదేశం ఆక్రమించకుండా, ఆకాశంలో ఉన్నచోటనే కొద్దిసేపు నిలబడి ఉండగలుగుటే నిలువుగా ఆకాశంలోకి గాని, సమతలంగాముందుకు గాని ప్రయాణం చేయటానికి 'హెలికాప్టర్ ఉపయోగపడుతుంది. ఇది ఉన్నచోటనుండేపైకెగురుతుంది. కాబట్టి పై భాగములో పైకి లాక్కుపోయే శక్తి ఉండాలి. విమానం ముందుకు పోవటానికి నిలువుగా (వెర్టికల్) తిరిగే ప్రొపెల్లర్లున్నట్లే అట్లాగే పైకిపోయేశక్తి పైన సమతలంగా (హారిజంటల్) తిరిగే ప్రొపెల్లర్లవల్ల వస్తుంది, వీటిని 'తిరిగే రెక్కలు, (రోటార్ వింగ్స్) అంటారు. దీనిపై జరిగిన ప్రయత్నాలు ప్రయోగాలే 'హెలికాప్టర్' చరిత్ర.

విమానాలపై ప్రయోగాలు జరుగుతున్న కాలంలోనే ఈ హెలికాప్టర్లని కూడా, చాలామంది ప్రయోగాలు చేసి అభివృద్ధిలోనికి తెచ్చారు.

దీని జనకుడు ఇటలీదేశీయుడైన 'లియొనార్డో డావిన్సీ' ఆయన 1483వ సంవత్సరంలో 'ఏరియల్ స్క్రూ' అనే ఉన్నచోటనుండి నిలువుగా పైకి వెళ్లి ప్రయాణం చేయటానికి ఉపయోగపడే సాధనాన్ని చిత్రించి, దాన్నిగూర్చి వివరించాడు. ఇదే మొట్ట మొదటి 'హెలికాప్టర్' రూపం.

15వ. శతాబ్దంలో రూపకల్పనచేసుకున్న ఈ సాధనాన్ని, తిరిగి 18వ. శతాబ్దంవరకు ఎవరూ తలపెట్టలేదు. ఈ శతాబ్దంలో ఇంగ్లండులోనూ ఫ్రాన్స్‌లోనూ, రెండుచోట్ల ఈ విధానంపై ప్రయత్నాలు జరిగినవి.

1768వ. సంవత్సరం ఫ్రాన్స్‌లో 'పాంక్టన్' అనే ఆయనపైన వివరించిన ప్రకారం పైకి



2. పెట్రోవిస్కీ, వాన్‌కార్మెన్‌లు నిర్మించిన హెలికాప్టర్ — 1916

ముందుకూ పోవటానికి వీలయేలా 'టెరోఫోర్' అనేసాధనాన్ని నిర్మించాడు. కాని దానివల్ల ప్రయోజనం కలగలేదు.

1784లో ఫ్రెంచివానులే అయిన లానాయ్ బీన్వెన్యూ అనే వారిద్దరూ కలిసి నాలుగు పక్షి ఈకలను ప్రొపెల్లరులాగా కట్టినవాటిని రెంటిని ఒక కర్రకు క్రింది భాగంలో పై భాగంలో అమర్చి క్రింది ప్రొపెల్లరుకు పైభాగంలో స్ప్రింగ్‌నమర్చి ఎగురవేశారు. యంత్ర సహాయం లేకుండా గాలికంటె బరువైన గాలిలో ఎగురవేసిన మొదటి సాధనం ఇదే!

బ్రిటిష్‌ఎయిరో నాటికల్ పితామహుడని పేరుపొందిన జార్జికాయ్‌లే 1796లో 'ట్వైనీస్ ఫ్లయింగ్‌టాప్' అనే హెలికాప్టర్ సిద్ధాంతాలు కల్గిన సాధనాన్ని నిర్మించాడు. తన ప్రయోగాలు చాలాకాలంవరకుచేసి ఎన్నో సిద్ధాంతాలు రూపొందించాడు. 1842 ఇంగ్లండులోనే డబ్ల్యు హెచ్. ఫిలిప్ అనేఆయన ఆవిరిశక్తితో కూడిన హెలికాప్టర్‌నునిర్మించి, వీటిని ఆవిరిశక్తితోకూడా తయారుచేయటానికి దారిచూపాడు. 1843లో కాయ్‌లే, ఆవిరిశక్తితో తయారుచేసిన 'ఏరియల్ కారేజి నలభై సెకండ్లపాటు గాలిలో నిలబడ గలిగింది.

1877లో ఇటలీ వాసియైన ఎన్రికో ఫోర్లానిని ఆవిరిశక్తితోనే నిర్మించినసాధనం నలభై అడుగులు పైకివెళ్లి 20 సెకండ్లుపాటు నిలబడ కలిగింది. 1904 ఫ్రాన్స్‌లో రేనార్డ్ అనే ఆయనకూడా ఒక సాధనం నిర్మించాడు.., ఇది కూడా కొద్దిదూరం ఎగిరింది.

అమెరికాలో ఇంతకుముందు ఈ విధానంపై ప్రయత్నాలు చేయలేదు. 1905వ సంవత్సరం 'బెర్లినర్ అనే ఆయన ప్రయత్నాలు ప్రారంభించి 1908లో ఎనభై హార్సుపవర్ కల్గిన యంత్రంతో ఒక సాధనాన్ని నిర్మించారు. ఇదితన బరువును మాత్రమే మోయగల్గివున్నా పైకెగరలేకపోయింది.

1907వ. సంవత్సరం వచ్చేసరికి ఫ్రాన్స్‌లో రెండుచోట్ల ప్రయోగాలు మొదలైనవి. ఒకచోట పాల్‌కార్ను, వేరొకచోట 'బ్రీగట్ సోదరులు కృషి చేశారు. పాల్‌కార్నుసాధనం ఒకదానిపైన ఒకటి, రెండు ప్రొపెల్లర్లు కల్గినది. ఇంతకుముందు సాధనాలు పైలట్ లేకుండా ఎగురవేశారు. బ్రీగట్ సోదరులైన లూయిస్ బ్రీగట్‌చార్లెస్ బ్రీగట్‌లుకలిసి నిర్మించినది, దాన్ని ఆడుపులో పెట్టటానికి ఉన్న పైలట్‌తోసహా 1907సెప్టెంబరు, 29వ తారీఖునభూమినుండి కొంతఎత్తు పైకి లేచింది.

1909వ. సంవత్సరం రష్యాలో 'సికొరస్కీ అనే ఆయన ఈ విధానంపై శ్రద్ధ తీసుకొని, చాలా సిద్ధాంతాలు రూపొందించాడు. 1909 మొదటిసారి ఒక హెలికాప్టర్‌ను నిర్మించాడు. కాని ప్రయోజనంకలగలేదు. 1910లో రెండవదానిని నిర్మించాడు. ఇదిభూమి నొదలి కొద్ది దూరం పైకివెళ్లింది. ఈయన కొన్నాళ్ళకు రష్యా వదలిపెట్టి, అమెరికావెళ్లి అక్కడే స్థిరపడిపోయి, చాలా ప్రయోగాలు సాగించి, నూతన విధానాలు రూపొందించి, హెలికాప్టర్లను నిర్మించి, క్రొత్త రికార్డులను స్థాపించి 'హెలికాప్టర్ చరిత్రలో సుస్థిరస్థానాన్ని సంపాదించుకున్నాడు ఈయన 1938లో నిర్మించినవి. యస్. 300 అనే పేరుగల హెలికాప్టర్ అంతకుముందున్న రికార్డులన్నింటినీ అధిగమించి ప్రతివారికీ హెలికాప్టర్లమీద శ్రద్ధ కలిగేట్లు చేసింది.

1915లో ఫ్రాన్స్‌లో పాసెన్, రోయల్లీ అనేవారు ఒక్కటే బ్లేడు కల్గిన ప్రొపెల్లరుతో ఒక దానిని, నిర్మించారు: కాని ఆశించిన ఫలితం కలగలేదు.



3. జువాన్-డెలాకీర్వా నిర్మించిన మొదటి ఆటోగిరో— 1922

పెట్రోవిస్కీ, వాన్‌కార్మన్ అనే యిరువురు ఆస్ట్రియావాసులు 1916లో, నూట ఇరవై హార్సుపవరు గల్గిన మూడు ఇంజన్లతో నిర్మించిన హెలికాప్టర్ భూమినుండి చాలాసార్లు పైకి ఎగిరి దాదాపు ఒక ఘంటకాలం పనిచేయ కలిగింది.

1920వ సంవత్సరం వచ్చేసరికల్లా ప్రయోగాలు చేస్తున్నవాళ్ళకు ఆశించిన ఫలితంలభించి ఇంకా కొంచెం శ్రద్ధకలిగి 'హెలికాప్టర్' వెలుగులోకి రావడం మొదలుపెట్టింది. ఈ సంవత్సరం ప్రారంభంలో అమెరికాలో హెచ్—ఏ—బెర్లినర్‌జార్జి—డిబోథర్ జెట్‌లు, స్పెయిన్‌లో ఇంజనీర్దైన సెనర్—డాన్—జువన్—డె—లాకీర్వా మార్క్విస్‌పీటర్‌పెస్కరా ఫ్రాన్స్‌లో ఎటిన్నీఓచిమిచన్‌లు ప్రయోగాలు సాగించారు.

స్పెయిన్‌లో ప్రయోగాలు ప్రారంభించిన కీర్వా మొట్టమొదట హెలికాప్టర్లమీద శ్రద్ధ తీసుకొని. తరువాత ఇంకో విధానంపై దృష్టి నిల్పి ప్రయోగాలు సాగించాడు. ఈయన విమానాల కున్నట్లు ముందువైపున నిలువుగా తిరిగే ప్రొపెల్లర్లను, హెలికాప్టర్ లాగా పై భాగంలో సమతలంగాతిరిగే ప్రొపెల్లర్లను కల్గి, 'ఆటోగిరో' అని పిలువబడే వాటిని నిర్మించాడు. 1922లో వరుసగా నాలుగింటిని నిర్మించాడు. మొదటి మూడుకూడా ఆశించిన ఫలితాన్నివ్వలేదు. నాలుగవది కొద్ది ఫలితాన్నిచ్చింది. ఆసంవత్సరమే ఐదో 'ఆటోగిరో'ను కూడా నిర్మించాడు. ఇది మాత్రం 1923, జనవరి 31వ తారీఖున మాడ్రిడ్ విమానాశ్రయంలో ప్రయోగించగా, పైకెగిరి కొద్దిదూరం ప్రయాణంచేసింది.

1925లో కీర్వా ఇంగ్లాండు ఆహ్వానించబడ్డాడు. 1926లో 'గ్లాస్కో'లోని 'జెలండ్ జి. వియర్' అనే పారిశ్రామిక సంస్థ ధన సహాయంపై 'కీర్వా ఆటోగిరో' కంపెనీ స్థాపించి వీటిని చాలా అభివృద్ధిలోనికితెచ్చాడు. కొన్నాళ్లకు ఇంగ్లాండులో 'రాయల్ ఎయిర్‌ఫోర్సు'కూడా ఈ 'ఆటోగిరో'లపై శ్రద్ధ తీసికొని వీటిని చాలా వెలుగులోనికి తెచ్చింది.

అమెరికాలోని బెర్లినర్ 1920, 23వ. సంవత్సరంలోపల పేరు పేరు సిద్ధాంతాల ప్రకారం రెండు హెలికాప్టర్లను నిర్మించాడు. ఈయనకంటె ప్రయోజనవంతమైన వాటిని జె. డి. బోథర్ జెట్ నిర్మించాడు. అమెరికా సంయుక్తరాష్ట్రాల ఎయిర్‌ఫోర్సుకోసమై 1923లో మూట ఎనభై హార్సుపవరుగల్గి, ముగ్గురు ప్రయాణీకులను మోయ గల్గినవాటిని నిర్మించాడు.

స్పెయిన్‌లో కీర్వ తరువాత చెప్పుకోతగ్గవాడు పెస్కారా. ఈయన 1920—26 సంవత్సరాల మధ్య చాలా రకాలు నిర్మించాడు. ఫ్రాన్సులోని ఓచిమిచన్ మొట్ట మొదట ఒక హెలికాప్టర్‌ను నిర్మించి దానికిపై భాగంలో ఒక బెలూన్‌కూడ వ్రేళ్లాడ గట్టాడు. 1924లో నిర్మించినది ఒకటి అధికారుల సమక్షంలో ఎగురవేయబడి మంచి ఖ్యాతిని పొందింది.

1925లో హాలెండ్‌లో వాన్ బామ్‌హేవర్ అనే ఆయన బ్రిటిష్ ఎయిర్ మినిస్ట్రీ ఏర్పర్చిన బహుమానం పోటీకి ఒక్కటే బ్లేడుగల రోటారు గల్గి, తోకవద్ద ప్రత్యేకమైన నిలువుగ తిరిగే ప్రొపెల్లరుఅమర్చి ఒకదానిని నిర్మించాడు.

1930వ సంవత్సరం ఇటలీలో డి. అస్కానియో నిర్మించిన హెలికాప్టర్ అధికారపూర్వక రికార్డులను కొన్నింటిని స్థాపించింది. అదే సంవత్సరం బెల్జియమ్‌లో 'ఫ్లోరైనిన్' అనే ఆయన నిర్మించి, వాటిని బ్రిటన్‌లో పేటెంటు చేయించాడు.

1907లో ప్రయోగాలు చేసిన బ్రీగట్ మళ్లీ వీటిపై శ్రద్ధ తీసికొని 1935లో 350 హార్సుపవరు గల్గిన యంత్రం అమర్చి పెద్ద హెలికాప్టర్‌ను నిర్మించాడు. ఇది తన బరువునే మోయలేకపోయింది., కాని 'హెలికాప్టర్ నిర్మాతలకు మంచిదారిని చూపింది.

జర్మనీలో హాయిన్‌రిచ్‌ఫోకే వీటినిమంచి ఖ్యాతిలోనికి తీసుకువచ్చాడు. 1937లోఈయన నిర్మించినది: 1 ఘంట 20ని.49 సెకండ్లలో సుమారు 143 మైళ్లు ప్రయాణంచేసి అంతకుముందున్న ప్రపంచ రికార్డులన్నింటినీ అధిగమించి నూతన రికార్డును స్థాపించింది.

ఈలా ఇవి ముందు ముందు వెలుగులోకి వచ్చి అనుకున్న ప్రయోజనం లభిస్తున్న తరువాత చాలా దేశాలు వీటి నిర్మాణంపై శ్రద్ధ తీసికొని ఫ్యాక్టరీలు స్థాపించినవి. 'సికొరస్కీ' నిర్మించిన హెలికాప్టర్ మే 1942లో అమెరికాలోని బ్రిడ్జ్‌పోర్టునుండి, డేటన్‌కు ప్రయాణంచేసి, మొట్ట మొదటగా అంతర్ పట్టణ ప్రయాణంచేసిన ఖ్యాతిని దక్కించుకుంది. ఆస్ట్రియాలో వీటిని నిర్మిస్తున్న 'డాన్‌హాఫ్' కంపెనీ 1943లో జెట్ యంత్రాలనువాడి ఉపయోగంలోకితెచ్చారు. అమెరికాలోని 'బెల్' కంపెనీకి 1946లో వ్యాపారపు లైసెన్సు అమెరికా ప్రభుత్వంఇచ్చింది. బ్రిటన్‌లోని సెయిరీ ఏవియేషన్ కంపెనీ 'ఒక' 'గెరొడైన్'ను నిర్మించి 1948 జూన్ 8వతేదీన ప్రపంచ రికార్డును స్థాపించింది.

సికొరస్కీ విధానంపై తయారు చేయబడిన ఎక్స్. హెచ్. 39 హెలికాప్టర్ 1954 ఆగస్టులో ఘంటకు 156 మైళ్లు ప్రయాణంచేసి నూతన రికార్డును స్థాపించింది. అదే సంవత్సరం అక్టోబరులో 24,500 అడుగులు ఎత్తుకువెళ్లి ఎత్తులో కూడా ప్రపంచరికార్డు స్థాపించింది.

వీటివల్ల చాలా ప్రయోజనాలున్నవి. ఇవి కొద్ది ఖాళీస్థలంనుంచి ఎగురగలవు, కొద్ది ఖాళీస్థలంలో దిగగలవు. గాలిలో ఒకేచోట కొద్దిసేపు నిలబడి వుండగలవు. నీళ్లలోకూడా ఈదగలవు. వరద ప్రమాద ప్రాంతాల్లో జనుల రక్షణకు, కొండప్రాంతాలు, అడవి ప్రాంతాల్లోవున్న జనుల



4. నేటి హెలికాప్టర్

రక్షణకు, కొండప్రాంతాలు, అడవిప్రాంతాల్లో వున్న సైనికులకు సరుకులు, యుద్ధ సామగ్రి, ఆహారపదార్థాలు మొదలైనవి అందించటానికి, సముద్రాల్లో ప్రమాద పరిస్థితులలోవున్న ఓడలకు సహాయాన్నందించటానికి చాలా ఉపయోగపడతవి.

ఒక్కొసారి మిడతలు పెద్ద పెద్ద గుంపులుగా వచ్చి పంటలు పాడుచేస్తున్నాయ్! అట్టి సమయాల్లో వాటిని పారద్రోలటం కష్టం! మామూలుగా సాధ్యంకాదు., కాని హెలికాప్టర్లవల్ల వాటిని, కీటకబాధ కల్గినప్పుడు మందులు చల్లటానికి! పెద్ద పెద్ద పట్టణాల్లో ప్రయాణాలకు ఇవి ఉపయోగ పడతవి.

నేడు ప్రపంచంలో అమెరికా, రష్యా ఇంగ్లాండు, ఫ్రాన్స్, జర్మనీ మొదలైనదేశాలు వీటి నిర్మాణంలో శ్రద్ధతీసికొని నూతన విధానాలు సృష్టించి నిర్మిస్తున్నవి. ఫ్రాన్స్ ప్రభుత్వంతో మనదేశం చేసుకున్న ఒడంబడిక ప్రకారం ఇవి మనదేశంలో కూడా తయారు చేయటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయ్! ప్రయోజనకారి అయిన ఈ హెలికాప్టర్ ఇంకా అభివృద్ధిలోకి రావాలని ఆశిద్దాం!

సుభాషితాలు

ఎవరయితే, పొగడబడినను, నిందించబడినను, చెక్కుచెదరక శాంతముగాను, పరిపూర్ణముగాను
వరయితే పొగడబడినను, నిందించబడినను,
చెక్కు చెదరక శాంతముగను, పరిపూర్ణముయిన
ప్రశాంతతతో వుందురో వారే నాకు యిష్టులు.

—డి. నాగశంకర్, గుడివాడ.

ముద్దులు మూటకట్టే ఆ అమాయకపు చూపులు!

ఎహోషువా, విజయవాడ.

[5 వ కాలం తరువాయి]

కంట తడిపెట్టక మానరు. ఈ మూడుభాగములను వ్రాయుటలో నాకు ఏర్పడిన శ్రీప్యారీస్ సుగానందం. ఎమ్. ఏ., బి. టి. గారికి కృతజ్ఞతలతో అంకితమిస్తున్నాను.

—ఎస్. శ్రీపతినాయుడు, ఎం. ఏ.,

శ్రీ కామకోటి జగద్గురు దివ్య చరిత్ర

[గత ఆదివారం సంచిక తరువాయి]

సముద్రాలుదాటిన భారతీయ నాగరికము-పరిశోధన

ఇండొనీషియా అనబడే జావా, బాలి దీవులలో భారతీయ నాగరికత వెలకొన్న సంగతులను తెలిపే రీతిలో నిలిచి ఉంది. "Rapples History of Java" అనే ఆంగ్ల గ్రంథం రెండు సంపుటాలలో 2000 పేజీలలో అచ్చుపడింది. అందులో అనేక విషయాలు భారతదేశము నాగరికమునకు సంబంధించిన విశేష లున్నవి. పెక్కుమంది పాశ్చాత్యులు మనచరిత్రను పరిశోధించియున్నారు. వారిసేవలు మరువరానిది. అది మన ప్రసిద్ధిచెందగూడదని శ్రీవారి యభిప్రాయము. పాలించిన తమిళులు తూర్పుదీవులను జయించి అచట భారతీయధర్మాన్ని వ్యాపింపజేసియుండిరి. లేదా ఆరవదేశమే అందాకా వ్యాపించియున్నట్లు తోస్తుంది. అప్పటి వినాయకుడు, అంబిక, శివుడు, విష్ణువు మొదలయిన దేవతల విగ్రహాలు ఈనాటికీ కనిపిస్తున్నాయి. శైవ వైష్ణవ మతాలు అక్కడ యీనాడు అంతరించి ఇస్లాం మతము వ్యాపించింది. బాలిదీవిలో మాత్రం భారతీయులు నేడు తమ మతమును గోల్పోలేదని తెలియుచున్నది. జావాద్వీపంలో కూడా జనులపేర్లు మన దేవతలపేర్లుగానే ఉన్నవి. వారి నాటకములు, కథలు భారత రామాయణాదుల అనుకరణములుగానే ఉంటున్నవి. పెక్కు సంవత్సరములు శ్రీవారు విశేషములనుగూర్చి పరిశోధించారు. ఆ దేశము డచ్‌వారివశంలో ఉండేది. ఈమధ్యనే స్వతంత్రత గల్గి ఇండొనేషియా అనే పేరుతో రాణిస్తున్నది. శ్రీవారి కా దేశంలోని ఆచారాదులనుగూర్చి తెలిసికోవాలని కుతూహలం గలదు. హాలెండులో ప్రకటింపబడిన యాదీవుల చరిత్రములన్నిటిని ఆ ప్రభుత్వం మఠానికి పంపించింది. స్వామివారి శిష్యులు గణిమ్మా పెక్కులు జాబులు వచ్చినవి. "ది జావా" అనే మాసపత్రికను డచ్చిప్రభుత్వం మఠానికి పంపుతూఉండేది. 20 సంవత్సరాలకు ముందు జావాపుత్రికమండలి మదరాసులో అడయారులో ప్రదర్శనం చేసింది. రామాయణ భారత కథానాటకములనే వారు నటించి శ్రీ స్వామివారి అనుగ్రహం పొందారు. పత్కారాలు పొందినారు. మతప్రతినిధులైన మైలాపూర్ వెంకటరమణ వైద్యశాల పండితులు కె. జి. శర్మ వారిద్వారా శ్రీవారి ఛాయాచిత్రాలు వారికి బహూకరింపబడ్డాయి. వారు శ్రీ స్వామివారిని తమదేశాని కాహ్వానించారు. కాని అర్థమైన ఆచారాన్నిబట్టి వా రేగుట అసంభవం. ఆ దేశంలోని హిందూ బౌద్ధ పురాతనాలయాలు ఉన్న ప్రతిష్ఠాల్ని గురించి స్వామి బాగా తెలిసికొన్నారు. సముద్రయానమునకు సంబంధించి తామస్‌కుక్ అండ్ కంపెనీవారు జావాకు సంబంధపడియున్న చారిత్రక ప్రకటనలను పంపి ఆదేశానికి విజయంచేసేపక్షంలో అచట శ్రీవారు మకాంచేయడానికి సంబంధించిన అన్ని యేర్పాటులను ప్రయాణవసతులను కల్పించుటకు విన్నవించిరి.

ఆగమశిల్ప పరిశీలన

పుదుక్కోట ప్రాంతంలో సిద్ధన్నవాసల్, కొర్రామల గుండండాల్‌కోవిల్, కుడుమియా మల, తిరుగోకర్ణం, తిరుమయం మున్నగు గుహాలయాలు ఎన్నో ఉన్నవి. సిద్ధన్నవాసల్ గుహయొక్క పైకప్పులో తామరపువ్వుల కొలనుని నృత్యంచేస్తున్న నాట్యకత్తెల ఆకారాలు చిత్రవర్ణాలతో చక్కగా చిత్రించబడినవి. అవి వేయిసంవత్సరాలకుముందు పాలకులుగా ఉన్న పల్లవరాజుల కాలంలోని జైన నాగరికతను తెలిపేవి. ఆ చిత్రాలను శ్రీవారు పరిశోధించారు. నార్తామలగుహాలయంలోనిచిత్రాలు హిందూ జైన నాగరిక మిశ్రమంగా ఉన్నాయి. కుడుమియామల శివాలయంలో, తిరుమయం శివాలయంలో సంగీతశాస్త్రం శిలలమీద చెక్కబడింది. మహేంద్రవర్మకాలంలో ఇది జరిగింది. తిరుగోకర్ణ గుహాలయం శిల్పం ప్రాచీనమైనది. తిరుమయంలో రాతిలో పళ్లికొండ పెరుమాళ్ విగ్రహం చాలా అందంగా చెక్కబడింది. అక్కడ శివాలయంలో ఉన్న లింగోద్భవ మూర్తి యందము మరెక్కడా లేదు. 1924 సం. ఉత్తరార్ధంలో ఈ యాలయ శిల్పాలను శ్రీవారు చూచారు. శిలాశాసనాలు పరిశోధించారు. నార్తామలసిద్ధన్నవాసలలో కొండమీద నీటిమడుగులలో నీరు యంత్రములచే తోడించి అడుగునఉన్న లింగాలను శ్రీవారు దర్శించి, వానికి అభిషేకార్చనలు జరిపించిరి. పుదుక్కోట సంస్థానాధికారి కడియాపట్టు తి. నా. ముత్తయ్యశెట్టిగారు స్వాములను సేవించుకొన్నారు. బాల్యంనుంచి శిల్పం చిత్రకళ అంటే శ్రీవారికి ఆదరం ఉండేది.

అనంతంలోని పుస్తకగ్రంథాలు, ప్రాచీనకావ్యాలు, తేవారం, తిరువాచకం, తిరుక్కురల్, ఆళ్వారుల దివ్యప్రబంధాలు, పెరియపురాణం, శివలీలాపురాణం మొదలయినవానిని బాగా పరిశీలించారు. అంతంతశ్రద్ధప్రముఖమైన రహస్యాలను కనిపెట్టినారు. ఆకాలంలో మహామహోపాధ్యాయులు ఉ. వే. స్వామినాథయ్యరు పుద్దులయినా గంటలకాలం తమిళవాఙ్మయ విశేషాలను శ్రీవారికెరుకపరుస్తూ ఉండేవారు. తమిళంలో వివిధ భావగర్భితంగా వారు చమత్కరిస్తూ మాటలాడేవారట. అట్టివారుకూడా శ్రీవారు తెలుపరించే నాతనబావాల ఆశ్చర్యపడి తమిళభాషా దేవత అవతారమని శ్రీవారిని కొనియాడేవారట. ఇట్టి అవతారసమయంలో తా నున్నానని, ధన్యుడనని యనేవారట. వారు మకరకంఠిపెద్దరుద్రాక్షమాల ధరించి వచ్చేవారు. స్వాములశివపూజా వైభవం చూచి ఆనందబాష్పముల నించుచు ధ్యానంలో నిమగ్నులై యుండేవారు. 65 వ ఆచార్యులు శ్రీమహాదేవేంద్రసరస్వతిస్వాముల శివపూజా క్రమం తాను 18సం. యీడులో చూచినది అట్లే నేడు చూస్తున్నానని అనేవారట. తమ తమిళ ప్రవంగములకు ప్రోత్సాహం ఇచ్చి విద్వాంసులు తనను గౌరవించిన వివరం స్వీయచరిత్రలో వారు పేర్కొన్నారు. వారికి శ్రీవారు 'దాక్షిణాత్య కళానిధి' అనే బిరుదును, జోడు కాశ్మీర్ శాలువలను బహూకరించారు. ఆ విశేషాలు అమితానందంతో "ఎన్ చరిత్రం" 23 పుటలో ప్రకటించబడ్డది.

శ్రీవారు శెట్టినాడు సంచారంచేసి 1925 లో ఇళయాత్తంగుడిలో చాతుర్మాస్యం సంకల్పించిరి. అప్పుడే శృంగేరిజగద్గురువులైన శ్రీ చంద్రశేఖర భారతీ స్వాములవారు 5 మైళ్ళ దూరంలో కుంరక్కుడిలో చాతుర్మాస్యవ్రతం జరుపుచుండిరి. ఉభయమఠములకు పరస్పర భక్తి బృందంద్వారా ఉభయులూ పరస్పరక్షేమసమాచారము అడిగి తెలుసుకొనుచుండిరి. క్రోధన సం.లో (14—1—26) సంభవించిన సూర్యగ్రహణానికి శ్రీవారు రాజామఠమువద్ద సేతు సముద్రస్నానం చేసిరి. కడియాపట్టిలో మెండుగా దివాన్ బహదూర్ తి. నా. ముత్తయ్యశెట్టిగారికి 'ధర్మభూషణ' అను బిరుదునిచ్చి సన్మానించిరి. ఆ సమావేశానికి మహామహోపాధ్యాయ దాక్షిణాత్యకళానిధి స్వామినాథయ్యర్ అధ్యక్షత వహించెను. తిరువరుట్ప అనే 1500 పుటల గ్రంథాన్ని ప్రచురించి వీరు ఉచితముగావంచి పెట్టారట.

మధుర దేవాలయ ధర్మకర్తలుగాఉన్న వైద్యనాథం రామనాథంశెట్టిగారు శివభక్తులు. ఆచారశీలురు. తేవారము, తిరువాచకం, తిరుప్పుగళు మొదలగు గ్రంథాలను బాగా విమర్శించినవారు. ఉపదేశించినవారు. నాస్తికులుపెట్టు బాధలను ఎదిరించి, ఒకభక్తదళమును కూర్చి భక్తిప్రచారం చేశారు. శ్రీవారియుపన్యాసములు విని, ఆనంద భరితులై, వారికి పురోగింపు ఏర్పాటుచేసిరి. తామే శ్రీవారి పల్లకిని వహించిరి. అందురు పద్యములు చెప్పిరి. వారికి పట్టుపీతాంబరమును దయచేసిరి. సంస్కృత తమిళ భాషలలో మహా పండితులైన కదిరేశన్‌చెట్టిగారికికూడా అట్లే గౌరవించిరి.

1926 ఫిబ్రవరి 2 వ తేదిన అణ్ణామలై చెట్టిగారు, కానాడు కొత్తానుకువచ్చి శ్రీవారిదర్శనం చేశారు. బ్రాహ్మణులు మిక్కిలి బీదస్థితిలో ఉన్నారని, వరకట్నములు దానికి కారణం అని, ఈ దుస్థితి మాపుటకు ఒక ప్రణాళిక శ్రీవారు ఏర్పరిస్తే తాను ఆర్థికసహాయం కల్పిస్తానని ఆయన అన్నారు. గురువులఅధిష్ఠానస్థానమైన ఇళయాత్తంగుడిలో మహాపాఠశాల ఉండిరి. అచట అణ్ణామలైచెట్టిగారు జీర్ణదేవాలయోద్ధరణ చేశారు (1939 లో కుంభాభిషేకం జరిగింది). వేదపాఠశాల ప్రతిష్ఠింపబడింది. ఇపటి విష్ణు దేవాలయంలో దశావతారచిత్రాలు చెక్కబడ్డవి. గురుదేవుల అధిష్ఠానంలో ప్రహరీగోడలు పెట్టి పనిలి ఒల్పించారు. ఏటేటా ఫాల్గుణ అమావాస్య గురువుల ఆరాధన జరుగుతూ ఉంటుంది.

కాంగ్రెసు అధ్యక్షుడు

శ్రీఎస్. సత్యమూర్తి జాతీయమహా సభాధ్యక్షులై యుండెను. డాక్టర్ యు. రామారావు ప్రభృతులు ఎన్నికలకు నిల్చి శ్రీవారి అనుగ్రహాన్ని కోరిరి. ప్రజావిశ్వాసం చూరగొన్న నాయకులు అప్పుడు జయంపొందుతారని, వారు ప్రజలకు, భగవంతునికి సేవచేస్తూ ఉండాలని స్వామివారన్నారు. రాంపురంలో ఉండగా పిందావ్రతాధిపతి ఏ. రంగస్వామిఅయ్యంగారు, తంజావూరు ఆ. సూర్యనారాయణయ్యరుగారు, శ్రీవారికి స్వాతంత్ర్యోద్యమ విశేషాలు అప్పుడప్పుడు విన్నవిస్తూ ఉండిరి.

గాంధిమహాత్ముని సత్యాగ్రహాన్నిగూర్చి కొన్ని సందేహాలను స్వామివారివల్ల పొందుటకు వారు వచ్చియుండిరి. శ్రీవారుపత్రికలలో విషాలు తెలిపిన సత్యాన్ని దాచక ప్రకటించవలసిందని, భగవద్విశ్వాసన్ని యే స్థితిలోను పోగొట్టుకొరాదని చెప్పారు.

1926 లో పుదుక్కోట ప్రాంతంలో సంచరిస్తుండగా, ఒక మహమ్మదీయభక్తుడు వారి పల్లకివెంటముద్దు మైళ్ళు వెంబడించెను. శ్రీవారతని పిలిచి ప్రశ్న చేసిరి. తాను వ్రాసినపద్యము, ఒక పూలహారం, పండ్లు, పటికబెల్లం, అత్తరు శ్రీవారిపాదాలవెంత సమర్పించెను. పద్యములను చదవమని ఆజ్ఞాపింపగా వాతడు కన్నులబాష్పములు గారియుచు పఠించి, "నా కనులకుస్వామివారు పరమ సుందరమూర్తిగా కన్పిస్తున్నారు. లోకపాకములు తెంచుకొనుటకు విశ్వాంతరంగ దర్శనం చాలును. ఏకాంత దర్శనంకోరి మీ పల్లకి వెంటబడ్డాను" అని మైమరచి ఆత డేడ్చెను. శ్రీవారు అతనిని అనుగ్రహించి పంపిరి.

సేట్ జమ్నాలాల్ బజాజ్

1926 లో జంబుకేశ్వరంలో శ్రీవారుండగా కాంగ్రెసు నాయకులు సేట్ జమ్నాలాల్ బజాజ్ గారు దర్శనానికి వచ్చారు. తిరుచ్చిలో నాయకులైన డాక్టర్ టి. వి. స్వామినాథశాస్త్రులుద్వారా మఠాధికారులకు విన్నవించుకొన్నారు. వారుమ్మా వకీలు వి. జయరామయ్యర్‌మున్నగువారు స్వామివారున్న మేడమీదికేగిరి. స్వాములవా రింకా ఎవరైనా వచ్చియున్నారా ? అని ప్రశ్నించ, రాజాజీ వచ్చి మేడక్రింద నున్నట్లు వారం తెల్పిరి. వారినిగూడ మీదికి పిలిపించిరి. యథావిధిగా అందరనూ వందనములు చేసిరి. మీరు వచ్చియు క్రిందనే యున్నా రేమని రాజాజీని స్వామివా రడుగగా, స్నానముచేసిమీదట దర్శనంచేయాలని అనుకొన్నా నని వారు బదులు చెప్పిరి. దేశసేవా దీక్షలో నున్నవారికి శరీరశుద్ధి అవకాశ ముండదనియు, శుద్ధాంతరంగం కలిగిన రాజాజీని బోలినవా రేసమయంలైనా వాగ్వుద్ధకు వచ్చుట కర్హులే యని పలికిరి. అనంతరం శ్రీలు రాజగోపాలాచార్యులుగారు సంభాషణములో పాల్గొనిరి. స్వతంత్రయుద్ధము, హిందీ ప్రచారము, ఖద్దరు, గాంధీగారి దేశసేవ, వీనినిగురించిన వివరముల నడిగారి. దీర్ఘసంభాషణములు జరిగెను. నాయకులు వారి లౌకికాధ్యాత్మికజ్ఞానవైభవానికి అచ్చెరువు పడిరి. ఖద్దరు ప్రచారానికి శ్రీవారు వేయి రూపాయలు దయచేసిరి.

1926 జూలైలో ఉడయార్‌పాళెమునకు విచ్చేసిరి. ఆ సంస్థానం తంజావూరు మహారాష్ట్ర రాజుల క్రింద ఒక సేనాస్థావరంగా ఉండేది. దాని అధికారు లంబున నాయకులు సేనాధిపతులుగా నుండిరి. పిదప వారే సామంతరాజుల స్థాయికి వచ్చి జమీందార్లుగా వ్యవహరింపబడిరి. వారు కంచి కామాక్షీదేవి భక్తులు. కావుననే వారిపేర్లు కచ్చి చిన్నపల్లవున్, కచ్చియు పరంగపున్ ఇత్యాదిగా కంచి నామాన్ని కలిగి యుండేవి. ఈ సంస్థానాధీశులు సంగీత కళాప్రియులు. 70 సం. ల పూర్వము ఘనం కృష్ణయ్యర్ అనేమహా విద్వాంసు డీ సంస్థానంలోనే ఉండెనట. తమిళ కీర్తనకర్త అతడు. కుంభకోణం శ్రీరంగపాణి మీదనే ఎక్కువగా కీర్తనలు చెప్పినాడు.

కంచిలో బంగారు కామాక్షియుండే ఆలయం ఇప్పుడు ఖాళీగా నున్నది. అలాగే మహమ్మదీయుల దాడికి వెరచి ఆ విగ్రహాన్ని తంజావూరు చేర్చే ముందు కొంతకాలం ఉడయార్‌పాళెం సంస్థానంలో ఉంది. అక్కడి ఆలయంకూడా యిప్పుడు [illegible] వారు ఆమెలో తంజావూరు ఏలిన యేగిరి. సంగీత రత్నత్రయంలో చేరిన శ్యామాశాస్త్రులు ఈ కుటుంబానికి చెందినవారట! వీరు కామాక్షిపై చెప్పిన కీర్తనలు ప్రసిద్ధములు. నేటికిని ఆ ఉడయార్‌పాళెం జమీందార్లు కామాక్షికి భక్తులై సేవచేస్తున్నారు. వ్యాకోక యేనుగును, రెండు గుర్రములను, ఒక యేనుగు, కొన్ని పాలపు ఆవులు స్వామివారికి అర్పించారు. శ్రీవా రచ్చటికివచ్చిన తరువాత అనావృష్టి, క్షామబాధలు పోయి, ఆ ప్రాంతమంతా సుభిక్షం అయింది.

1926 లో నవరాత్రులు పులియూరులో నాచ్చియప్పచెట్టిగారి సత్రంలో జరిగాయి. శ్రీవారి తండ్రిగారియొద్ద చదువుకొన్న ఒక భక్తురాలు అనలాంటికాదేవినారి విరాజ చదువు పద్యములు రచించి పఠించినది. ఆ వృద్ధురాలు బాల్యం శ్రీవారి నెరింగిన దగుటచే వారి ప్రస్తుత తేజోవైభవం చూచి ఆనందబాష్పములు గురిసినది.

శ్రీవారు పుదుచ్చేరికి వచ్చినప్పుడెల్ల ఫ్రెంచి ప్రభుత్వం ఘనస్వాగతం ఇస్తుండెది. 1926 లో అట్టి వైభవం జరిగింది. ఫ్రెంచి గవర్నరు దంపతులు షైర్‌మన్, మేయరు మున్నగు ఐరోపీయనుద్యోగులు వచ్చి భారతీయ సంప్రదాయానుగుణంగా స్వాములవారికి వందనం చేశారు. వారికందరికిని విభూతంగా దర్శనం ఇచ్చిరి. ఇంతకు 20 సం. ల ముందు దక్షిణదేశంలోని దివ్య క్షేత్రాలలోఉన్న రథములు చాలా పురాతనావస్థలో నిలిచిపోయినవి. దీనికి కారకుడు ఒక శిల్పియని, అతడు మతమునందున్నలవి, నాస్తికుడొకడని యనేకవిధాల వదంతి యున్నది. ఒకజనమునకునిదీనిక్ జైలులో పెట్టిరి. తుదకు వాడు ఒక పిచ్చివాడని తేలింది. మొత్తమ్ము దాక్షిణాత్యశిల్పకళ కిది యొక తీరని నష్టం. తిరువారూర్ త్యాగరాజస్వామి పూరేగే రథం చాలా ఉన్నతమైనది. "తిరువారూరురథం చక్కని" అనే వాడుక కూడా ఉన్నదట. ఆ రథం దాదాపు ఒక వెలపాటు దగ్ధమపుటానే ఉండెనట. శ్రీవారు తిరిగి రథనిర్మాణం చేయించాలని సంకల్పించారు. ఒక శ్రీముఖం రు. 101 రూపాయలతో ఆ కార్యక్రమం ఆరంభం చేశారు. "సుబ్బరాయ వాద్యార్" అనే పురోహితుడు ఆకార్యంలో పూనుకొని శ్రీవారి యాజ్ఞాబలంతో ఆ నిర్మాణం పూర్తిచేసెను. ఆయన శ్రీ నారాయణబ్రహ్మేంద్రులనే పేర సన్యాసం తీసుకుని భగవత్కైంకర్యం చేస్తూనే 1948 జనవరి 10 వ తేదిన మరణించారు. వనంలో అనవరతద్ధిగా కూర్చున్నవారు కూర్చున్నట్లే త్యాగేశా ! అని పిలుస్తూ, సిద్ధిపొందినారు.

పూర్వాచార్యులకు బృందావన ప్రతిష్ఠ అద్భుత సంఘటన

విళుప్పురానికి దక్షిణంగాఉన్న కిండమూర్ రయిల్ స్టేషనుకు తూర్పున వడవాంబల మను చిన్న గ్రామంలో కామకోటి పీఠాచార్యులలో 58వ ఆచార్యులై యుండిన ఆత్మబోధేంద్రసరస్వతీ స్వాములవారి సమాధియందు బృందావన ప్రతిష్ఠ చేయించిరి. ఈఆచార్యులవారు పుణ్యక్షేత్రములన్నియు యాత్రచేసి 52 సం. ముల పీఠము నధిష్ఠించియుండి కాశిలో పెక్కు సంవత్సరములు వసించిరట. వారిసమాధిస్థలం గుర్తించుటకు ఆనవాళ్ళు ఏవీను లేకపోయినవట. శ్రీవారు స్వయంగా అచట తోటలు, పొలములు త్రొక్కి చూచి, తుదకు వారి సమాధిస్థానాన్ని గుర్తించి, [illegible] అయినను శ్రీవారు ఇంకను త్రవ్వవలసినదిగా ఆజ్ఞ చేసిరి. కొంతలోతులో కపాలసి కనిపించెను. కుమారమంగళం పిరంబమూర్తిశాస్త్రి అను వైదికవిప్రుడు త్రవ్వుతూ త్రవ్వుతూ శరీరం మరచి నేల కొరిగెను. కొంతసేపటికి స్మృతివచ్చి 'నిలుపుడు, నిలుపుడు' అని కేకవైచెను. 'ఒక కాషాయవస్త్రము ధరించి, చేతిలోదండముదాల్చి, నుదుట విభూతి పూసికొని, మెడలో రుద్రాక్షమాల వేసికొని ఒక సన్యాసి భూగర్భాంతరాలు ఒక విచిత్రమైన వెలుగునిండుగా సాక్షాత్కరించినట్లును, వారి యెదుటవేలకొలది బ్రాహ్మణులుఉపనిషత్పారాయణము చేస్తున్నట్లును నేను చూచాను. వారు ఉపనిషత్పారాయణమును ఆపవలసినదిగా ఆజ్ఞ చేశారు. ఆదినిని నేను 'ఆపండి ఆపండి' అని అరచినాను. పైగా 'త్రవ్వవద్దు, త్రవ్వవద్దు' అని అంటూ వారు పలికిన పలుకులు నేను విన్నాను. ఆ రూపము రానురాను చిన్నదై నా చూపులకు దాక్కొనది. వారివెనుక 'సదాశివం సదాశివం' అని ఎవరో జపం చేస్తున్న ధ్వనిమాత్రం విన్నాను' అని తన యనుభవాన్ని ఆయన వివరించి చెప్పెరు. గ్రామస్థులీ సంఘటనకు ఆశ్చర్యపడి, ఆ స్థలాన్ని మఠానికి యిచ్చివేశారు. అక్కడ ఒక రెడ్డిగారి పర్యవేక్షణతో ఒక బృందావనాన్ని నిర్మాణంచేసి యిచ్చారు. సన్యాసుల శరీరాలను సమాధిచేసి దానిపై ఒక కట్టడం నిర్మించి తులసిచెట్టు నాటడం, ఆ మొక్క ఏపుగా వచ్చుగా ఎప్పుడూ ఉండేటట్లు చూడటం ఇది ఆచారం. దాన్ని బృందావనం అంటారు. అలాగు నిర్మాణం కూడాచేసి శివలింగప్రతిష్ఠ కూడా చేస్తారు దాన్నిఅధిష్ఠానం అంటారు. 1927 జనవరి 17 తేదీన శ్రీవారేయీ బృందావన ప్రతిష్ఠ చేశారు.

కొంకణ దేశ యాత్ర

శ్రీ కడయూరు వృద్ధాచలం మొదలైనచోట్ల సంచారం చేసి, సేలం జిల్లాలో 1927 మార్చి 31 వ తేదికి ప్రవేశించారు. ఒక మహమ్మదీయుడు సంస్కృత భాషలో శ్రీవారిమీద శ్లోకములు వ్రాసి శివలింగ రూపంలోను, రథబంధంగాను ఆ శ్లోకాక్షరాలను వ్రాసి వారివి దర్శించి ఆశ్లోకార్థ తాత్పర్యాలను వివరించెను. మా పూర్వులు సంస్కృత భాషా పాండిత్యం కలవారు. మా తండ్రియొద్దనే ఈ భాషను అభ్యసించితిని. కాని వారి కెవ్వరికీని లభించని భాగ్యం ఈనాడు నాకు పట్టినది. ఇది శ్రీవారికి సమర్పితం అయిందని ఆనందబాష్పాలతో నమస్కారం చేశాడు ఆ ముస్లిం భక్తుడు. నీ వంశపరంపరా ప్రాప్తమైన యీ కళను పోషించుకొనుట శ్రేయస్కరమని తెలిపి అతనికి శుభాశంసనం చేశారు స్వామివారు.

తరువాత మెట్టూరు డాము నిర్మాణము చూచుటకు దయచేశారు. అచటఇంజనీర్లు ఇతర ఉద్యోగులు భక్తితో శ్రీవారివెంట నున్నారు. ఆ నిర్మాణం లోకోపకారం అగుగాక అని స్వామి ఆశీర్వదించారు. సరింజపేటదగ్గర కొండయొక్క మైసూరురాష్ట్రంనుంచి కావేరినది అవతరించి దక్షిణ దేశానికి వచ్చిన ఆ ప్రకృతి రామణీయకాన్ని దిలకించారు. సుమారు 20 మంది పరివారంతో ఉదయంబయలుదేరి ఆ కొండ యెక్కారు. కూడా ఉన్నవారు ఎండదెబ్బకు సొమ్మసిల్లగా దగ్గరి పల్లెనుంచి కబ్బురసీళ్ళు, విస్సాపళ్లు రసం, కలకండ పచ్చిరాలు తెప్పించి వారికి శీతలోపచారాలు చేయించారు. తరువాత కొండ దిగినారు.

1927 డిసెంబర్ 26 వ తేదీకి కోయంబటూరు చేరినారు. శ్రీ శృంగేరి శంకరమఠంలో శ్రీవారు విడిదిచేశారు. అచట పౌరులు ఘనస్వాగతం ఇచ్చారు. ద్రవిడభాషలో హరిహర భేదం మొదలైన విషయంమీద స్వాములు ఉపన్యాసం చేశారు. ఆరునెలలనుంచి అక్కడ వర్షాలు లేకుండెను. స్వాములు అగిపనం ఫల్ల వర్షాలు కురిసి దేశం చల్లబడింది. తరువాత కేరళంలో ప్రవేశించి పాలఘాటులో ఒక మాసం ఉన్నారు. ఆ పట్టణంలో సుమారు 18 అగ్రహారాలున్నవి. అచట డాక్టరు శంకరనారాయణయ్యరు ప్రభృతులు శ్రీవారిని సేవించిరి. కొల్లంగోడు రాజాగారి ప్రార్థనతో కొల్లంగోడుకు స్వామివారు దయచేశారు. మలయాళములో ప్రవేశించిన కొంది రోజులలోనే శ్రీవారు మలయాళభాషలో మధురంగా మాట్లాడగల్గిరి. అది మాతృభాషగా గలవారికంటెను ఎక్కువ స్వభావసిద్ధంగా ఉండెను. 1927 లో కలకోడులో వ్యాసపూజ జరిగింది.

పాలై అనే స్థలము [కరగంగా తీర్థము]

కేరళం పరశురామునివారిచే ఉద్ధరించబడిన దేశం. అన్యదేశీయులు ఇందు ప్రవేశించరాదని, ప్రవేశిస్తే పాపం వస్తుందని పరశురామునివారు శాపం యిచ్చారట. శ్రీరాముడు వనవాసం చేసినప్పుడు కేరళం పరిసరాల్లోని పాక్కాట్‌యార్ అను నదిలో స్నానంచేసి, ఆ నది అవలియొడ్డున నిలబడి ఇవతలియొడ్డునున్న లక్ష్మణుని తన వద్దకు రమ్మనెనట. అవలియొడ్డున ప్రవేశించరాదను పరశురామునివారి ఆజ్ఞ జ్ఞాపకమున్న లక్ష్మణస్వామి అన్నగారి ఆజ్ఞను పాటించలేదు. పరశురామశాపం ఆయనకు జ్ఞాపకం చేశాడు. గంగాస్నానంచేస్తే తప్ప ఆ దోషం పోదట. 14 సంవత్సరాలుపూర్తి అయితేతప్ప గంగాస్నానం సాధ్యపడదు. అందాకా యీ పాపం భరించుట కిష్టంలేక రామచంద్రమూర్తి ఒక బాణంతో అచటి ఒక శిలాఫలకాన్ని భేదించిరి. అందుండి గంగోదకం పొంగింది. ఆ ధారలో రాముడు స్నానం చేసి శాపవిముక్తుడయ్యెను. శ్రీవారా ధారలో స్నానం చేసిరి. రామబాణాన్నిదగ్ధమైన ఆ శిలనల్లగా నేటికీని అక్కడ ఉన్నది. శ్రీరాములవారు గంగా తీర్థము వచ్చుటకి రప్పించుటచే పరశురామునివారి శాపం తీరిపోయింది.

శ్రీవారు పాలఘాటులో నుండగా, మదరాసు న్యాయవాది టి. ఎ. కృష్ణస్వామి అయ్యర్ భజన సంఘంతో స్వాముల దర్శనం చేసి, భజన చేయించిరి. ఆ భజనయొక్క మాధుర్యమధుర నిస్సానికి ఆనందించి స్వామివారు వారికి కాశ్మీర శాలువను అనుగ్రహించారు. 'తిరుప్పుగళ్ మణి' అని వారికి బిరుదమును ఇచ్చారు.

గాంధీ మహాత్ముడు

1927 లో గాంధీగారు దక్షిణదేశానికి వచ్చారు. అప్పుడు శ్రీవారు మత రాజకీయాలలో

(మిగతా 9 వ పేజీలో)

ఆంధ్ర నాయకమణులు :

రాజా శ్రీ పానుగంటి రామారాయణింగారు

తెలంగాణా లోని పానుగల్లు దుర్గము చరిత్ర ప్రసిద్ధి గలది. ఈ ప్రాంతమునలో కాకతీయ రాజుల కాలములోను, తర్వాతను విఖ్యాతముండు డీనవెలమవారు కొందరు పానుగల్లుగ్రామమును ధరించిరి. 1565 సం. జరిగిన రాక్షసితంగడి యుద్ధానంతర మా ప్రాంతమునుండి వీరు కాళహస్తి ప్రాంతములకు వలసపోయినట్లు కనబడుచున్నది. కాళహస్తి సంస్థానమును వెలమ ప్రభువులు పాలించుచు వచ్చిరి. వారికి ముఖ్యబంధువులైన పానుగంటివారును అచటనే యుండి వారికి దేశరక్షణ, పాలన కార్యములందు తోడ్పడుచు వచ్చిరి. ఆ పానుగల్లు వంశములో మన రామారాయణింగారు 1883 లో జన్మించిరి. ఈయన సోదరుడగు పార్థసారథి రాయణింగారు పానుగల్లు జమీందారుగా పేర్వడసిరి. రామారాయణింగారు 1910 సం. నాటికి పట్టభద్రు లయ్యెను. తన దీక్షసౌముచేత నితడు 1913 నాటికి ఎం. ఏ. పరీక్షలో ఉత్తీర్ణు డయ్యెను. ఈయన యప్పటినుండి రాజకీయములలో ప్రవేశించి, ముందుగా జమీందార్ల తరఫున స్టేట్ కౌన్సిలు లెజిస్లేషన్ కు ఎన్నుకోబడి, 3 సం. లు దానిలో సమర్థతతో పనిచేసెను. మదరాసులో నివసించుచు, నూతనముగా అప్పుడే ఏర్పడిన జస్టిసు పార్టీకి నాయకుడై 1917 లో అధ్యక్షుడై ప్రసిద్ధికి వచ్చెను. ఆ పార్టీకి ముఖ్యనాయకులలో టి. ఎం. నాయరుగారును, పి. టి. త్యాగరాయచెట్టిగారును వుండేవారు.

జస్టిసుపార్టీ తరపున నీయన ఏర్పడిన ఆమలుపరచిన మాంటేగు సంస్కరణముల ప్రకారము మదరాసు శాసనసభా సభ్యుడుగా 1920 లో ఎన్నుకోబడెను. ఈయన 1920 లో మదరాసు రాజధానికి ప్రధానమంత్రి అయ్యెను. అప్పటినుండి వరుసగా నీయన 1926 వరకు ప్రజలకనుకూలములైన యనేక శాసనములను గావించి తన విధ్యుక్త ధర్మములను ప్రజలందరు మెచ్చుకొనునట్లుగా నొనరించెను. అప్పటివరకు సాధారణముగా నన్ని యుద్యోగములును బ్రాహ్మణులే చేయుచు వచ్చిరి. స్వల్ప సంఖ్యాకులు మాత్రమే యితరు లుండిరి. అందుచే జనసంఖ్యలో నూటికి తొంబది మంది పైగాయున్న బ్రాహ్మణేతరులకన్యాయము జరుగుచున్నదని గ్రహించి, యప్పటినుండి వారికి ఆ నిష్పత్తి ప్రకారము ఉద్యోగము లను కేటాయించిరి. దీనిని ఆనాటి గవర్నరు కూడ అంగీకరించెను. వీరి కాలములోనే ఆదిమాంధ్రులకు ప్రత్యేక సౌకర్యములు కలుగజేయబడెను. వారి యభివృద్ధికై పలు ప్రయత్నములు జరిగినవి. ప్రజారోగ్యము విషయమై ప్రత్యేకశ్రద్ధ తీసుకొబడి, ఆ పనులు వృద్ధిచేయబడెను. అప్పటివరకు యేవిధమైన ప్రభుత్వ ప్రోత్సాహము లేక దేశీయవైద్యము చాలిమాన్యస్థితిలో నుండి [illegible] విద్యను నేర్పుటకై యొక కళాశాలను నిర్మించి జేసిరి. అప్పటికి మన దేశములో నుండిన దేవాలయములు, ధర్మాదాయములు చాలవరకు ఆలన పాలన లేక ఆదాయమంతయు దుబారా యగుట యేగాక, పనులు సరిగా నెరవేర్పుటలో అర్చకులు, ధర్మకర్తలు ఉదాసీనభావముతో మెలగుచువచ్చిరి. కొన్నిచోట్ల భూము లన్యాక్రాంతము లయ్యెను. అభివృద్ధికార్యము లంతే ఎటాత్రము జరుగకుండెను. ఉత్సవాదులు సైతము సరిగా జరుగకుండెను. వీనిని తూముటకు ప్రత్యేకాధికారులు లేనందున నెట్లు జరుగుచున్నవో గ్రహించి, వెంటనే శాసనసభలో నొక శాసనము ప్రవేశపెట్టిరి. మతవిషయమునందులో జోక్యము పెట్టుకొనుచున్నారని కొందరు బ్రాహ్మణసభ్యులు, వారి యనుచరులు దీనిని తీవ్రముగా నెదిర్చి ప్రతిఘటించిరి. చివరకీ శాసనము కాకపోయినను దానిమందే మెజారిటీ సభ్యుల సహకారముతో దానిని శాసనరూపముగా చేయగల్గిరి. దానిపై మరియొకసారి వచ్చిన చర్చలో దానిపై నూరు సవరణలు ప్రతిపాదించినను, వాని నన్నిటిని ధైర్యముతో నెదిర్చియా శాసనమును త్వరలో ధ్రువపరచిరి. ఆ శాసనములకు వచ్చిన సమ్మటి సనేక దేవాలయములు వృద్ధికివచ్చెను. అర్చకులు, ధర్మకర్తలు మేల్కాంచి తమపనులు తక్రమముగా నిర్వర్తింపజొచ్చిరి. అట్లు చేయనివారిని తొలగించి క్రొత్తవారిని నియమించుచుండిరి. వ్రతములనిర్వహణాదులు క్రమపరచిరి. దానికి ప్రత్యేక బోర్డు ఏర్పరచిరి. ఈ రీతిగా వీరు దేవాలయ ధర్మాదాయ చట్టమును గావించి, వాని యభివృద్ధికారకులైరి. ఈయన యొనర్చుచు వచ్చిన ప్రజాసేవను నాటి బ్రిటిషు ప్రభుత్వ గవర్నరుగారి పలువిధ ప్రశంసలకు కారణమయ్యెను.

వీరు ప్రధానిగా నున్నకాలమందే యుతక్రపక్కా కాంగ్రెసువారుగాంధీమహాత్ముని యుద్బోధం కారణముగా 1921 లో గుంటూరు జిల్లాలో పన్నుల నిరాకరణాది సహాయనిరాకరణములను గావించుచుండిరి. రాష్ట్రమంతట విశ్లే యుండెను. అయినను మేరుగంభీరముతో నీయన తన పాలన నిర్వహించుచునే వచ్చిరి. ఈయన పాలనాకాలమందే 1923 లో ఆంధ్ర విశ్వవిద్యాలయ మేర్పడెను. ఈయన బాల విమర్శక పాత హృదయుడుగను, వక్తృనాదిగను, వ్యాయామశీలిగను పేరొందెను. క్లిష్ట సమయములలో బ్రిటిషు ప్రభుత్వమునకు బాసటగానుండి, దేశములో సంస్కరణములను ప్రజల కందించి, సహాయము చేయుటలో వీరి పార్టీవారు ప్రజలకు, పాలితులకు మధ్యవర్తులుగా నుండిరి. స్వరాజ్యవిషయమున వీరు మితవాదులుగనే మెలంగిరి. జనసుపిరిసేవ నిష్కళంకమైనదని చెప్పవచ్చును. 1926 సం. వరకు వీరు ప్రధానామాత్యులుగా నుండిరి.

వీరి సేవలకు సంతోషించి ప్రభుత్వమువారీయనకు 1918 లో దివాన్ బహాదర్ బిరుదమును, 1922 లో రాజబిరుదమును, 1926 లో సర్ (కె. సి. ఐ. ఇ.) బిరుదమును యిచ్చి గౌరవించిరి. వీరికి ఉర్లిపాలెం, పిఠాపురం, వెంకటగిరి, బొబ్బిలి మున్నగు సంస్థానపాలకులందరు బాంధవులై యున్నారు.

రామారాయణింగారు ఆనాటి ప్రజలకు [illegible] పాలకులలో గూడ మేటియై 1928 సం. లో చనిపోయెను. ఆయన యుద్భవించిన యొరవడులే కాంగ్రెసుహయాములోకూడ నిప్పటికి నుండుటవల్ల (ఉద్యోగ విషయములేమి, దేవాలయాది పరిపాలనలేమి) ఆ పార్టీవారి దేశసేవను వ్యక్తీకరించుచున్నవి. దేశీయ వైద్యాదులు గూడ నిశ్లే యున్నవి. సత్కార్యాచరణముల రాజకీయపార్టీల కతీతములుగదా! ఆంధ్రరాష్ట్ర సంపాదనకుకూడ రామారాయణింగారు సుముఖులుగనే యుండిరనిగూడ తెలియుచున్నది.

వరాయి ప్రభుత్వ పానెలో గల నాయకమణులలో వీ రొకరనవచ్చును.

—శ్రీ కొత్తభావయ్య చౌదరి



బాక్లా

అజీర్ణం, ఉదరశూల, పిరుదులో నొప్పి, పుల్లత్రేపులు, కడుపుబ్బు, కడుపులో త్రిప్పుట, ఆకలి లేమి, కడుపులో మంట, అతిసారము మొదలగు వాటిని అమోఘంగా పరిచేస్తుంది.

384 గ్రాముల సీసా వెల రూ. 3/-. ఒకేసారి 3 సీసాలు కొంటే [illegible]

ది బాక్లా ఔషధాలయం 148 మహాత్మా గాంధీ రోడ్, కలకత్తా-7



స్టేన్స్ కాఫీ

"ఏరి కోరిన దక్షిణాది సరుకు"

ఒక శతాబ్దం పైబడి నాణ్యతకు పేరొందిన స్టేన్స్ కాఫీ గృహోపయోగానికై తయారుచెయ్యబడింది. మీ రెప్పుడు సేవించినా ఇది మీకు ఆహ్లాదకరమైన పానీయం.

అత్యంత శ్రేష్ఠమై సర్వత్రా సుప్రసిద్ధమైన స్టేన్స్ యదార్థంగా విశ్వసనీయమైన కాఫీకి పెట్టినపేరు.

Stanes*

- శుద్ధమైన ఇండియన్ కాఫీ
- ఫ్రెంచి కాఫీ

సంపూర్తియైన సంతృప్తికి స్టేన్స్‌ను తప్పక సేవించండి:



* ఇప్పుడు ఆకర్షణీయమైన 2కి. గ్రా. ల మరియు 400 గ్రా. ల పొడుము పైకాలో లభిస్తున్నది.

యునైటెడ్ కాఫీ సప్లై కంపెనీ లిమిటెడ్

పోస్టుబాక్సు నెం. 12, కోయంబత్తూరు

శాఖలు : (1) [illegible], మైలాపూర్, మద్రాసు—4.
(2) మెడర్స్. శాఖాయ్, 154, నరసింహం పెద్దరోడ్డు, వేపేరి, మద్రాసు—7.

పసిపాపలు, బిడ్డల కడుపునొప్పులను శీఘ్రంగా పోగొట్టును

బెంగాల్ కెమికల్ వారి

గ్రైప్ మిక్శ్చర్

ఉపయుక్తమైన వాయుహర ఔషధములు చేరియున్నది. పసిపాపలు బిడ్డల శీఘ్రకోశ సంబంధమైన ఒడిదుడుకులకు తక్కువరమును. మత్తు మందులుగాని అపాయకర ద్రవ్యములుగాని లేవు.

బెంగాల్ కెమికల్

కలకత్తా · బొంబాయి కాన్పూరు

కళా సాహిత్య విజ్ఞాన వేదిక

'కొండమాటు'గ్రామంలో లభించిన అమూల్య శిల్పఖండాల విశిష్టత

గుంటూరు — మాచర్ల రోడ్డుమీద పిడుగురాళ్ళు అనే వూరు వుంది. ఆ ప్రక్కనే కొండమాటు అనేఒక చిన్నగ్రామంవుంది. ప్రక్కనే వున్న ఒక కొండ గుట్టమీద, ఒక వదరపు రాతి కట్టడం కనిపిస్తుంది. నాగార్జున కొండమీద బౌద్ధ మండపాలకూ దీనికీ దగ్గర పోలిక కనిపిస్తుంది. ఈ వ్యాసంలో ప్రచురించిన విగ్రహాల పలక పైన చెప్పిన కట్టడంలో దొరికింది. బహుశః ఈ పలక ఆ కట్టడంలో ప్రతిష్ఠించి వుంటారు.

ఇది 1.5 మీటర్ల పొడవు, 0.61 మీటర్ల వెడల్పు గల తెల్లరాతి పలక. దీనిలో ఆరు విగ్రహాలున్నాయి. ఆభరణాల్నిబట్టీ, కిరీటాల్నిబట్టీ యివి ఇక్ష్వాకులకాలంనాటి (3వ శతాబ్దంలో) నాగార్జునకొండ చిత్రాలతో పోల్చదగి వున్నాయి.. ఎడమనుంచి కుడికి ఈ చిత్రాలను పరిశీలిద్దాం..

ఎడమ ప్రక్కన వున్న మొదటిచిత్రం అభంగపద్ధతిలో వుంది. కుడిచెయ్యి చెరుకు విల్లుమీద మోపివుంది. ఎడమ చేతిలో మకరధ్వజం వుంది. తరువాతచిత్రంసమభంగముద్రలోవుంది

శ్రీ మహమ్మద్ అబ్దుల్ వహీద్‌ఖాన్
(పురాతత్వశాఖ డైరెక్టరు, హైదరాబాదు)

కుడిచెయ్యి అభయముద్రలో వుంది. శంఖంగల ఎడమచెయ్యి కట్యవలంబిత పద్ధతిలో వుంది. తలమీది కిరీటం అమరావతి, నాగార్జునకొండలలో గల బౌద్ధ శిల్పాలలో ఇంద్రుడు ధరించిన కిరీట మకుటాన్ని పోలివుంది.

మూడవ చిత్రంలో కాళ్ళు దట్టించి నిలచిన సింహమూర్తి కనిపిస్తాడు. పొట్ట పళ్ళు లేవు. వక్షస్థలంమీద వైష్ణవ లక్షణమైన శ్రీవత్స లాంఛనం వుంది. లక్ష్మీ శ్రీవత్సంలో నివసిస్తుందనే సత్యాన్ని స్ఫురింప చేస్తున్నది అలంకారం. (విష్ణు శ్రీవత్సలాంఛన వక్షా). ఇక్ష్వాకు, చాళుక్య యుగారంభ చిత్రాలలో సూచించబడిన ''నందిపాదానికి'' ఈ శ్రీవత్సానికి దగ్గర పోలికలున్నాయి. ఈ సింహరాజు - వామదక్షిణ హస్తాల్లో విష్ణుచిహ్నాలైన గదాచక్రాలున్నాయి.

[illegible] గిరిజా, [illegible] అనే రెండు పద్ధతులున్నాయి. మొదటి రూపం—ఉత్కుటిక స్థితిలో పద్మాసనాసీనమై వుంటుంది. వాలుగు కాళ్ళుసరిఅయిన స్థితిలో కట్టివుండి యోగపట్టమనే పట్టికాళ్ళనూ, పీఠమూ చుట్టి వుంటుంది. శ్రీటి.ఎ. గోపీనాథ్ రావు చెప్పిన వ్యాఖ్యానాన్నిబట్టి కొండగుహలోనుంచి వెలువడి రావడంవల్ల గిరిజా నారసింహ అనే నామం వచ్చింది. స్థూణ నారసింహ అనగా స్తంభంలోనుంచి ఉద్భవించిన స్వరూపం.

ఈ చిత్రంలోగల నారసింహమూర్తికి గదా, చక్రాలు ధరించిన రెండు హస్తాలే వుండటం వల్ల ఎక్కువగా వ్యూహరూపాన్నే వర్ణించదలచినట్లు తోస్తున్నది. మెడ ఎత్తున ఏర్పరచిన రెండు హస్తాలు మాత్రం అవతార భావాన్ని అందిస్తున్నాయి. మామూలుగానారసింహమూర్తి అవతారం మానవ శరీరానికి కేసరి శిరస్సు కలిపి రూపొందించబడుతుంది. ఇలాటి స్వరూపాలే.. పంచరాత్రంలో వైఖానస ఆగమాలలోనూ, శిల్పరత్నంలోనూ సూచించబడ్డాయి. ఇవి నిలబడి, కూర్చుని వుండటమనేది కద్దు. ఈ పలకలో గల రూపాన్నిబట్టి నాల్గవ శతాబ్దంలో...అవతార చిహ్నాలు స్ఫూర్తికోసంగాక, స్ఫురణకుమాత్రమే సూచించబడేవని అర్థమవుతుంది. రాను రాను భయంకరాకృతికి ప్రాముఖ్యం ఇచ్చినట్లు బాదామీ, శైవ శిల్పాలలోనూ — రాష్ట్రకూటులనాటి ఎల్లోరా శిల్పాలలోను సాక్ష్యం లభిస్తుంది. అయితే ఈ చిత్రాలలోగల విచిత్ర నారసింహ రూపాన్ని చిత్రించిన శిల్పి దేన్ని ఆధారం చేసుకొన్నాడో మాత్రం తెలియదు.

ఈ చిత్రానికి ఎడమ ప్రక్కన త్రిభంగముద్రలో రెండు చేతులా మురళి ధరించి నిలిచిన చిత్రం వుంది. కుడిచెయ్యి కట్యవలంబిత భంగిమలో వుంది. దీనికి ప్రక్కగావున్న చిత్రం ఒక చేతిలో ద్రాక్షాపాత్ర ధరించివుంది. చివరిచిత్రం కుడిచేత ఖడ్గం ధరించివుంది. రెండో చేతిలో డాలు కనిపిస్తున్నది. ఈఖడ్గం అజంతా చిత్రాలలో కనిపించే గోర్జాకుపైకి దగ్గరగావుంది. పలకమీదగల శిల్పాలనుబట్టి చూస్తే (ఒకవైపు రెండూ, ఒకవైపు మూడు శిల్పాలుండటంవల్ల) కుడివైపున పలక పగిలి వుంటుందని అర్థమవుతుంది శిల్పి నారసింహ విగ్రహానికి ఇటు అటు మూడేసి శిల్పాలు సృష్టించి సమానమైన పొందికనూ, అందాన్నీ చేకూర్చివుంటాడు శిల్పకళ దృష్ట్యా ఈ విగ్రహాలకు సంబంధించిన పరిశోధన చేద్దాం.

నాల్గవ శతాబ్దారంభంలో భక్తిమార్గం విస్తరిల్లి వైష్ణవ సాంప్రదాయం సర్వతోముఖాభివృద్ధి చెందివుంటుంది. కృష్ణుడూ ఆయన వంశీకులు దేవతల స్థితికి తేబడి పూజార్హులుగా భావించబడ్డారు. వైష్ణవ సాంప్రదాయం ప్రకారం — శ్రీవిష్ణువు, పాంచవ్యూహ, విభవ, అంతర్యామి, అర్చన పద్ధతిలలో పూజింపబడుతూవుండేవాడు. పాంచదివ్యాత్మ, నారాయణ. ఈరూపాలు పరాత్మ, పరవాసు దేవులుగా భావించబడ్డారు. వ్యూహపద్ధతి కూడా చాలావ్యాప్తిలోకి వచ్చింది. సంకర్షణ, ప్రద్యుమ్న, అనిరుద్ధ, సాంబ తెగలుకూడా వచ్చి వైష్ణవ సాంప్రదాయంలో కలిశాయి. వీరినే 'పంచ వీరులు' అంటారు. కాని కొంతకాలానికి 'సాంబులు తప్పుకొన్నారు. ఈ మతప్రయోక్తలు వీరరవాన్ని మహాలపురుషునికి అలంబనగా జేశారు. వ్యూహాకు విభవ భావాన్ని అనగా అవతార భావాన్ని కల్పించారు. ఈ చిత్రంలో ఈ మత దేవతల మిశ్రమ స్వరూపాలు గోచరిస్తాయి.

చెరుకువిల్లు ధరించిన మొదటి శిల్పం మన్మథునివలె చిత్రించబడింది. ఇతగాడు రుక్మిణీ గర్భాన జనించిన ప్రద్యుమ్నుడు— శ్రీకృష్ణుని ప్రథమ పుత్రుడు. శంఖంగల రెండో చిత్రం— విష్ణుమూర్తి! వరాహమిహిరుని బృహత్ సంహితలోని వర్ణనకే చిత్రం సరిపోతుంది (ద్విభుజస్యతు శాంతికరో, దక్షిణహస్తొపరశ్చ శంఖధరః).

మూడవ చిత్రమైన నారసింహ శిల్పం కేవల రూపంలోవుంది. పోతే నాల్గవ చిత్రాన్ని గుర్తించడంలో కొంత ఇబ్బంది వుంది. వాసుదేవుడు—రామునివలె బాణం, ధనస్సు ధరించినట్లెక్కడా లేదు. కాని మురళివల్ల అతడు కృష్ణుడని తెలుస్తున్నది. వైఖానసాగమంలో కృష్ణుడు క్రీడాయష్టి (మురళి) కుడిచేతిలో ధరించి వుంటాడనీ, ఎడమచెయ్యి మోచేతి ఎత్తుకు మడిచి వుంటుందనీ, తక్కిన లక్షణాలన్నీ రాముని పోలివుంటాయనీ వర్ణించబడివుంది. ''దక్షిణేన హస్తేన క్రీడాయష్టి ధరం, వామోద్యతకరో కూర్పరహిక్కు సూత్రాత్ అధస్తాత్ అఖోర్ధ్వ కర మాన్యత్ సర్వం— రాఘవస్యోక్త మార్గేణ''—

దీన్నిబట్టి కృష్ణుడుకూడా ధనుస్సు చేపట్టి వుండవచ్చునని తెలుస్తున్నది. హిందూశిల్పశాస్త్రరీత్యా కృష్ణుడు ఎనిమిదిచేతులతో వర్ణించబడినప్పుడు ఒక చేతిలో ధనుస్సు వున్నట్లుగా బెంకాశిలోని మదనగోపాలవిగ్రహం కనిపిస్తున్నది. శ్రీగోపీనాథ్ హిందూ ఐకొనోగ్రఫీ అనే గ్రంథంలో దశ హస్తాలుగల మదన గోపాలమూర్తి వర్ణన ఉటంకించాడు.

''రక్తవర్ణో దశభుజో సర్వాలంకార భూషితః శంఖ చక్ర గదా పద్మ పాశ!
అంకుశ సుమా సుగాన్ ఇక్షు కోదండమ్,
అన్యాభ్యాం వాదయన్ వేణు మాదరాత్
(పాంచరాత్ర)

పలకలో అయిదవ చిత్రం సంకర్షణుడై వుండాలి. ఈయన పానపాత్రతో వుండటం వర్ణించబడింది. భాగవతపురాణంలో సంకర్షణ (బలదేవుడు) త్రాగిన మత్తులో కాళింది (యమున) శిరోజాలు పట్టుకొని ఈడ్చినట్లు వ్రాయబడింది. తర్వాత బలదేవుణ్ణి త్రాగుబోతుతనం స్ఫురించే, ఎర్రటినేత్రాలతో వర్ణించడం కూడా కద్దు. బృహత్సంహితలో బలదేవుని ఇలా వర్ణించారు: హలాపానమద విభ్రమలోచనశ్చ కర్తవ్య బిభ్రత్ కుండల మేకం శంఖేందు [illegible] 'గౌంతను:' కనుక ఈ చిత్రాన్ని బలదేవుడుగా భావించవచ్చు.

బలదేవుని ప్రక్కవున్న చిత్రం వాసుదేవుని మనుమడైన అనిరుద్ధుడు. గోపీనాథ్ గారివర్ణన ప్రకారం కుడిచేతిలో ఖడ్గం, ఎడమ చేతిలో డాలు వుంటాయి.

హానుపార్శ్వే అనిరుద్ధం ద్విభుజం. ఖడ్గ ఖేటక ధరం'' (వైఖానసాగమ)

పోతే ఈ వరుసలో ఒకచిత్రం పోయినట్లు భావిస్తున్నాం. అదిజాంబవతీసుతుడైన సాంబుడై వుండవచ్చు. ఈవర్ణనలనుబట్టి —వాసుదేవ సంకర్షణ, ప్రద్యుమ్న, అనిరుద్ధ ప్రభృతులు పంచవీరులుగా ఆకాలంలో సముద్రప్రాంతంలో ఆంధ్రులు పూజిస్తూవున్నట్లు తెలుస్తున్నది.

1882 లో జనరల్ కన్నింగ్ హామ్ మధుర సమీపంలోవున్న మోర అనేచోట ఒక నూతికట్టడంలో వున్న ఒక శాసనాన్ని సంపాదించాడు. దీనిలో పంచవీరులు ఆలయాల్లో చిత్రింపబడినట్లు వర్ణించబడింది. బహుశః ఆదిలో ఇవి భాగవత ఆలయాల్లో ప్రతిష్ఠించబడివుండవచ్చు. మధురప్రాంతంనుంచి బయలుదేరిన భక్తి పద్ధతి ఆంధ్రప్రాంతానికి వచ్చి నాల్గవ శతాబ్దంలో ఈ పంచవీరపూజ ఇక్కడ ప్రారంభమై వుండవచ్చు. ఆకాలంలో ప్రజానీకాన్ని వైష్ణవసాంప్రదాయం బాగా ఆకర్షించివుండవచ్చు.

ఈచిత్రాలు ఇక్ష్వాకుయుగాంతానికి చెందిన శిల్పచాతుర్యాన్ని అందుకొని వుంటాయి. కిరీటం, మకర కుండలం, భుజకీర్తులు, మెడలో గొలుసులు కిరీటములు ఇవన్నీ ఇక్ష్వాకుని సాంప్రదాయానికి చెందినవే! విష్ణుమూర్తి ధరించిన కిరీటమకుటం— ఇంద్రుడూ, బౌద్ధయుగంలో శాక్యుడు ధరించిన పెక్‌కాప్ వంటి కిరీటంనుంచి వచ్చినదే అనిపిస్తున్నది. మకరధ్వజం మొదలైనవి కూడా ఆ తెగకు చెందినవే.

ఈ శిల్పాల — ప్రాముఖ్యం ఆయా కాలాన్ని బట్టీ, పరిస్థితుల్నిబట్టీ వుంటుంది. ఈ పరిశోధనవల్ల తేలే దేమంటే — ఆంధ్రదేశాన్ని ప్రాంతం ఆదిలో అంటే — ఇక్ష్వాకుల పతనం వరకు బౌద్ధమతానికి అంటిపెట్టుకొని వుంది. పల్లవ బృహత్ ఫలాయనులు ఆనందగోత్రులు, అభీరులు—వీరి కాలంలో వృద్ధిపొందిన బౌద్ధమతం క్రమంగా వెనక్కి తగ్గి వైష్ణవ, శైవ సాంప్రదాయాలను అలంబనం చేసుకొని హైందవ మతం వృద్ధి పొందింది. హిందూమత వైభవాన్ని పునరుద్ధరించాలనే ఆసక్తి కొందరిలో కలిగివుంటుంది. మనం పరిశీలించే శిల్పం ఆ సమయంలో ఆకాంక్ష ప్రజాభిప్రాయాన్ని మతాభిమానాన్ని ప్రతిబింబింపచేసేదిగా చిత్రించబడివుండాలి. పంచవీర, పంచవ్యూహ, దశావతార సాంప్రదాయాలు ప్రజానీకంలో పాదుకొల్పబడివుండాలి. కాని ఆనాటి శిల్పశాస్త్రానికి సంబంధించిన వివరాలేమీ మనకు లభ్యం కాకపోవడం ఆశ్చర్యకరం.

శిల్పశాస్త్ర విద్యలు మొదలైనవి 4 వ శతాబ్దంలో ఆరంభమై వుంటాయనుకోవడంలో (మిగతా 9 వ పేజీలో)

భీష్మ ఏకాదశి

[కీర్తిశేషులైన కళాప్రపూర్ణ డాక్టరు చిలుకూరి నారాయణ రావుగారి నోట్సు నుంచి]

మార్గశిరశుద్ధ ఏకాదశి గీతైకాదశి కాదు. అది శరతల్పైకాదశి.

అనాడు నెలలు పూర్ణిమాంకములు.

ఆశ్వయుజ పూర్ణిమతో ఆశ్వయుజ మాసాంతము. ఆనాడు రేవతీ, అశ్వనీ నక్షత్రములు రెండున్ను ఉన్నవి. ఆశ్వయుజ బ. పూర్ణిమకు కౌముదమని పేరు. శరత్పూర్ణిమాజ్యోత్స్నకే కౌముది అనిపేరు.

తరువాత కార్తికమాసము, కృష్ణపక్షము. ఈ కృష్ణపక్ష అష్టమినాడు కృష్ణుడు మరి 7 దినములలో అమావాస్య రాబోతున్నదని చెప్పినాడు. ఈ కృష్ణపక్ష పాడ్యమినాడు, భరణి కృత్తిక, రోహిణీ, మృగశిర, ఆర్ద్ర—ఈ పంచకూటము కలిగినది. అట్లే విదియనాడు కృత్తిక, రోహిణి, మృగశిర, ఆర్ద్ర, పునర్వసు, ఈ పంచకూటము కలిగినది. ఈ కృష్ణపక్ష అమావాస్యనాడు పూర్వాషాఢ నక్షత్రము. ఆ అమావాస్యనాడే పాండవ కౌరవ సేనలు యుద్ధభూమికి బయలుదేరినవి.

తరువాత కార్తిక శుక్లపక్షము. ఈ శుక్లపక్ష త్రయోదశినాడు భారతయుద్ధ మారంభమయినది. అప్పటినుండి భీష్ముడు 10 దినములును, ద్రోణుడు 5 దినములును, కర్ణుడు రెండుదినములును, శల్యుడు ఒక పగలును, అశ్వత్థామ ఒక రాత్రియు యుద్ధము చేసినారు. అందుచేత భీష్ముడు మార్గశిర కృష్ణపక్ష సప్తమినాడు పడిపోయినాడు. అష్టమినాడు ద్రోణుడు సేనాధిపతి అయినాడు. అతడు ద్వాదశినాడు పడినాడు. కర్ణుడు త్రయోదశినాడు సేనానాయకుడై చతుర్దశినాడు పడిపోయినాడు. మరునటిదినము అమావాస్యనాడు పగలు శల్యుడు యుద్ధముచేసి మరణించెను, ఆ మధ్యాహ్నమే, భీమ దుర్యోధనుల గదాయుద్ధము, దుర్యోధనుని ఊరుభంగము జరిగినది. ఆరాత్రి అశ్వత్థామ సౌప్తికవధ చేసినాడు. దానితో భారతయుద్ధము ముగిసినది.

భారతయుద్ధము కార్తిక శుక్లత్రయోదశినాడు ఆరంభమైనది కాబట్టి, అర్జునునికి భగవద్గీతోపదేశముకూడ ఆనాడే కలిగినది. కాబట్టి కార్తిక శుక్ల ఏకాదశికాని, మార్గశిర కృష్ణ ఏకాదశికాని గీతైకాదశి కాదు. భీష్ముడు మార్గశిర కృష్ణ సప్తమినాడు పడిపోయినాడు. ఆతరువాత ఏకాదశినాడు శరపంజరముపై చేరినాడు. కాబట్టి మార్గశిర కృష్ణఏకాదశి (మిగతా 9 వ పేజీలో)

భావసంకీర్తనము

వాయుబీజమువెట్టి, మాసుగుట్టించితి, చిగురులో దానిని జిడుమనైతి
గొనవు దీవలువెట్టి, కొనలుసాగించితి, పూవులో దానిని బుణుకనైతి
మరుల యాకులబెట్టి, పరువుబట్టించితి, పిందెలో వానిని బేల్పనైతి
కర్మఫలాలిచ్చి, కడుపునిండించితి, తొలుతనే వానిని దుంపనైతి
జన్మవృక్షంబో, మాయబీజంబో ముందు తెలియకుండగ జీవుల త్రిప్పుచుంటి
ఏది విలాసంబో? ప్రకృతియో యెరుగనేర ఇట్టి యింద్రజాలములు నీకెటికి ప్రభు !

★

మెయిపీడుదాక నీ మేలెంచుకొనుచుండు, సద్గోష్ఠి యిచ్చినజాలు నాకు
బ్రదికినదాక నీ భజనసేయుచునుండు, సద్భక్తి యిచ్చినజాలు నాకు
జీవించుదాక నీ చింతసేయుచునుండు, సత్సూత్రులిచ్చిన, జాలు నాకు
కనుమూయుదాక నీ ఘనతనెంచుచునుండు, సద్గతులిచ్చిన జాలు నాకు
అవల— అవ్వల ని న్నేమి యడిగికొండు, కొంచె మడిగితినని కోపగించుకోనక!
యిష్టమున్నది యిచ్చి, న న్నెట్టులైన నేలు, మావిచివలలు నీ కేటికి ప్రభు!

★

దాసనాటకంలో ధ్వనియించు నిదియేమి? శ్రుతినాకానందనంతు తులరవళి
తాపసాశ్రమముల, వ్యాపించు నిదియేమి? పేదవల్కల క్రొవ్విరుల తావి
యోగీంద్రమనములలో నుదయించు నిదియేమి? నిగమశాఖామువిభిగద్దగల వెల్గు
ఉపనిషద్భువుల నొరయున దిదియేమి? వేదాంతసత్పథ విధుని కాంతి
దివ్యధామమందు తేలున దిదియేమి? శాంతిపథము నిత్యసత్యపథము
ఆత్మపదము, సచ్చిదానంద పదమని, బ్రహ్మవాదు తెలుకపరతురు ప్రభు!

★

సౌవర్ణశైలేంద్ర! వరసనిర దిలిపై, నీయంఘ్రులకు బాద్యమీయనిమ్ము
సంతాన తరులాజ! సత్కల్పవల్లిపై, నీకరశాఖల బాకనిమ్ము
శ్యామలఘనమూర్తి! పంచలాంతికనై, నీయురస్థలి క్రీడసేయనిమ్ము
[illegible] నీ గుణమహత్వా నెగడనిమ్ము
విశ్వగాయక! నీ దివ్యనీల ప్రాణము, [illegible] శ్రుతి పరిపాలనిగుచుచు,—
యోగరూప నిత్యానందరాగహరి, నిన్ను దేలింపనిమ్ము మన్నింపుము ప్రభు!

★

చిన్నివెన్నెలపువ్వు సిగపువ్వు నీదైన, సుమగవెన్నెల పువ్వు ముఖవునాది
తొలివలపు ముత్యాల త్రోశంబు నీదైన, గోవవుదీపల చేతి గొలుసునాది
అందాలరతనాల హారంబునీదైన, మెరుగు తెన్నెల బన్నసరమునాది
నీరెండ నిగ్గులంటీర్కా నీదైన దంశె నపిలాంబరంబునాది
చెదని వెల్గు నీది, విడని చీకటి నాది, ఎరుక నీది, మరపు మెరుకనాది,
నీకు నేను ప్రకృతి లోకము, నీ కృపాలోకమొకటె నాకు లోకము ప్రభు !

—శ్రీ బాలాంత్రపు వేంకటరావు

గాంధర్వ దంపతి [విరూపాక్ష దేవాలయం] లినోకట్ — వేలూరి రాధాకృష్ణ

తిక్కన సోమయాజి ప్రతిపాదించిన హరిహర నాథతత్త్వము

శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనం

తిక్కబ్రహ్మ తన యాంధ్రమహాభారతమును హరిహరనాథదేవుని సంబోధించి చెప్పిన విషయము అందరును ఎరిగినదే. మనము ఆరాధించే దేవతలుముప్పదిమూడుకోట్లని లోకంలోవాడుక. నిజానికి ముప్పదిమూడు కోట్ల దేవతలనే వ్యవహారం ఎట్లా వచ్చినదో ఆలోచించాలి. సరే, ఈ సంఖ్య చాలనట్లు తిక్కన సోమయాజిగారు మరొక దేవుని సృష్టించవలసిన అవసరమేమి వచ్చినది. పైగా, మన ప్రాచీనులు విచిత్రమైన కల్పనలుచేసినారో సింపగల భావపల్లవము (ఇది శబ్ద పల్లవమువంటిది అనుకొనుడు.) కలవారు. వేర్వేరుదేవతలకుభార్యలైన, వేర్వేరుస్త్రీ మూర్తులనుకూడా ఒకటించుకొని ఆరాధించినవారు. దీనితో ఆగక స్త్రీ పురుష మూర్తులను ఒకే దేహమునందు సంసృష్టిచేస్తే ఎట్లాఉంటుందో చూడవలెనని అర్ధనారీశ్వరుని కల్పించుకొని ఎంతో ఆనందపడ్డారు. ఇంతవరకూ బాగానే ఉన్నది. ప్రకృతిపురుషుల సమైక్యతను సూచించడానికి అర్ధనారీశ్వరుణ్ణి సృష్టించారనుకొందాము. అయితే తిక్కన చేసినకల్పన ఏమంత రసవంతంగా ఉంది? ఇద్దరు పురుష దైవతములను కలిపి ఒకమూర్తిని చేశాడుకదా.ఇద్దరు స్త్రీమూర్తులను కలిపినామనము హర్షించేవాళ్ళము. మనలోని శృంగారరస సమారాధన ప్రీతికి ఇది పెద్ద ఆఘాతంగా ఉంది. ఇట్టి వికారమైన కల్పన మహాకవి ఎందుకు చేసినట్లు?

దీనితత్త్వము తెలియాలంటేపెద్ద గ్రంథమే వ్రాయాలి. ప్రకృతానికి కొన్ని ప్రశ్నలు వేసుకొని, మార్గప్రాయంగా వాటికి సమాధానాలు చెప్పుకొని సంతృప్తిపడదాము.

1. తిక్కనకాలమునకు ముందు ఆంధ్రదేశమునందుండిన మత సాంఘికభావము లెట్టివి? అతని కన్నులముందు జరుగుచుండిన పరివర్తనమెట్టిది?
2. వ్యక్తిగతముగా ఈ కవియొక్క మత ధార్మిక ప్రవృత్తి యెట్టిది?
3. అతడు తలపెట్టిన సంస్కారప్రణాళిక మెట్టిది. దీనికి ప్రాతిపదికలెక్కడ మన్నవి?
4. హరిహరనాథ స్వరూపము. ఉపారంతర్యము?
5. తిక్కన వేదాంతభావములను పోషించుటకు ఆధారము ?.
6. తిక్కన సోమయాజి ధ్యేయమేమి.

ఇట్లు ప్రశ్నపరంపరను సృష్టించుకొని సమాధానములను మనమే వెతుక్కోవాలి— తమ్ముకొని విరించిన అనుకొన్నట్లు. వీటిల్లో 6 వ ప్రశ్న ముందు రావలసినది. తిక్కన సోమయాజి తాత్త్విక భావములను తెలిసికొనుటకు ఆధారములు లేవి. శాంతి పర్వము మొదలైనవి అందుచేత? కాదు. అవి వేద వ్యాసమునీంద్రుని భావములు. వానిని తిక్కనమార్చియుండడు. విపులం పరిశోధనము మీద కాని అది తేలదు. ఇక మిగిలిన ఆధారము ఆంధ్ర మహాభారతము యొక్క పదునేను పర్వముల అశ్వాసారంభసమాప్తులయందు మహాకవి వ్రాసిన సంబోధనపద్యములు. విరాటపర్వ ప్రస్తావనయందు నడిచిన పద్యము [illegible] షష్ఠ్యంత పద్యములు. ఇది యూధారసామగ్రి.

మన ప్రశ్నల్లో మొదటిదానికి సమాధానము నన్నయభట్టు మహాభారత రచనకు పూనుకొనుటకు ముందు దేశమునందుండిన వాతావరణమును గుర్తుంచుకోవాలి. ఈ కాలంలో బౌద్ధ, జైనమతాలు 'పెరిగి విరిగిని' అన్న దశకు గురి అయినాయి. వీనిని కొంతవరకు చిత్తుచేసినది యాగ ప్రధానమైన కర్మమార్గము. నన్నయగారి కిది అత్యంత ప్రీతి పాత్రమైనట్టులో స్తుంది. చాళుక్య యుగంలోనే కర్మమార్గము అనుసరింపజేని వాళ్ళు మతభోషియమైన భక్తిమార్గం చేపట్టారు. క్రమంగా చాళుక్య, చోళ యుగంలో ఇది పేరుదన్ని ప్రాపై పూచికొని వైరితలు వెయ్యడి మొదలుపెట్టింది. శివ కేశవులు రెండు మహాపర్వాలుగా ఏర్పడ కత్తులు దూసుకొని నిలబడ్డారు. అసలు ఈ శివకేశవులనే వారు ముప్పదిమూడుకోట్ల దేవతలను దిగతొక్కిన తాము పైకి ఎట్లా రాగలిగినారు ? అనేది ఒక పెద్దప్రశ్న. వైనీ మన్నవాలు, రక్తపాతాలు, నియంతల అర్బాటాలు మనకొక్క ముందర మనము చూస్తున్నాము. కాని అధ్యాత్మిక ప్రపంచంలో కూడా ఇటువంటివి జరిగి ఉంటాయా? ఎట్లాప్పటికి తిక్కన సోమయాజి ఈవిధంగా బద్ధవైరంగా నిలబడిన భక్తవర్గం పడుమ విలబడి శాంతించండి! శాంతించండి! అని మృదు మంద్రధ్వనిలో పలికినవాడు.

మన రెండవప్రశ్న, తిక్కన్న మతధార్మిక ప్రవృత్తి. వీరు వంశముచేత సాధారణశైవులు ఈయన తండ్రి సాంగవేదవేది. ఈయన స్వయము గి పరమవైదికుడు. కర్మిష్ఠి. యజ్ఞముచేసి సోమయాజియైనాడు. ఈయనకు కృతియొసగబడిన దశకుమార చరిత్రలో తిక్కన యొక్క వైదిక జీవితము విశేషంగా ప్రశంసింపబడింది. విరాటపర్వపీఠికలోని 'వైదికమార్గ ని[illegible]మగు వర్తనము'' అను పద్యము వలన తిక్కన ధార్మిక చిత్తవృత్తి ప్రస్ఫుటము అవుతుంది. వైదికమార్గ మయాయిత్వము, వేదమువలని భక్తి, అత్మసమ్మోదమునకు హేతువైన జ్ఞానము, లౌకికముగా కావ్యారాధనము— ఇవి దానిముఖ్యలక్షణాలు. అనగాకర్మము, జ్ఞానము భక్తి సత్కావ్యనిషేవణము ఇవి ఆయన జీవితమునకు వెలుగుబాటలు.

పై వానిలో మూడవప్రశ్న. తనకన్నులయెదుట సమీపభూతకాలమునందును పరతత్త్వము పేర వివాదములు రక్తపాతము వరకు వ్యాపించుటచూచి చిత్తఖేదము పొందినవాడు తిక్కన. అందుచేత నిజతత్త్వమెట్టిదో దాని చెప్పదలచినవాడు. దీనికై తానొక మూడవ మార్గము కల్పించి, ఒక నూతన మతప్రవక్త కావలెనను పేరాస ఆయనకులేదు. వైదికమై సనాతనమైన ధార్మిక మార్గము ఉండనేయున్నది. అది 'ఏకం సద్విప్రాబహుధావదంతి' మున్నగు శాశ్వతసత్య వాక్యములలో ప్రతిపాదింపబడియేఉంది. అయితే రజస్తమోగుణములచే అది తాత్కాలికముగా అవృతమై 'అప్పటం జ్ఞానమే తేన' అన్నట్లు మరుగు పడినది. ఈ యజ్ఞానావరణమును, ఈయనదానిను తొలగిస్తే సత్య జ్ఞానము భాసిస్తుంది. లోకము శాంతివిలయము అవుతుంది. తిక్కనగారిది అప్పుడటిద్వైత మార్గము.

నాల్గవ ప్రశ్న కిడుచున్నది. కడుదీర్ఘసమాధానము కోరునది. ''శ్రీయన గౌరినాబరగుచెల్వకు'' అనే నాంది పద్యంలోనే అది అటుంబాంబుగా దట్టించి దట్టించి కూరబడింది. నాకు తెలిసంతవరకు అది యద్వైతమత ప్రాతిపదికగా తోచింది. పర తత్త్వము ఒక్కటే ఒకటే. అ బ్రహ్మసృష్టి నిర్మాణ వాంఛ కలదై ప్రకృతిని అలంకించెను. ఆ ప్రకృతికే 'శ్రీ' యనియు 'గౌరి' యనియు పేర్లు. ఈదశయందు వారు రూపాపహితమైన నిర్గుణతత్త్వమునాకారమై 'హరిహరంబగు రూపము' దాల్చినది. దానినే భక్తులు శివుడు విష్ణువు అంటారు. వేదవాక్యము ప్రకారము శివకేశవులు ఒక్క తత్త్వమే. పేర్లు రెండుకానిపదార్థం ఒక్కటే. పోవి ప్రకృతి— పురుషుడు అనేరెండుమహా పదార్థాలైనా ఒప్పుకోవలెనా లేదా? సాంఖ్యులు భావించినట్లు, తిక్కన సోమయాజి భావనలో అక్కడకూడా రెండుపదార్థాలు లేవు. ఒక్కటే పదార్థము. సత్యము. అదియే బ్రహ్మము. పరతత్త్వము.

ఈ మహాసత్యమునే బాదరాయణ మహర్షి ప్రతిపాదించినట్లు తిక్కనతలచెను. అద్వైతము పేరు చెప్పగానేమనము ఆదిశంకరులను స్మరిస్తాము. చిత్రమేమిటంటే తిక్కన సోమయాజి శంకరాచార్యులని పేర్కొనలేదు. వేద వ్యాసుని, బాదరాయణుని మాత్రమే స్మరించి (మిగతా 9 వ పేజీలో)

ప్రగతి పథంలో— మన పంచవర్ష ప్రణాళికలు

వెనుకటి చరిత్ర తిరగవేస్తే—మానవులు ఎంతో సంకుచితంగా స్వార్థంగా వుండేవారో అర్థమవుతుంది. సంఘం అనాగరికస్థితినుంచి క్రమ పరిణామం చెందుతూ వచ్చినమాట నిజమే! కాని ఆ అనాగరికస్థితిలోనే వుండిపోవటం అసాధ్యమైన పని. స్వార్థాన్ని దూసివేసి, సాంఘిక క్షేమానికి పాటుపడవలసిన యుగం అవతరించింది.

మూడో ప్రపంచ సంగ్రామమంటూ వస్తే.. ప్రపంచం కొద్ది గంటల్లో రద్దయి పోతుంది. ఇది హైడ్రోజన్‌బాంబు యుగమనేది అన్ని దేశాలవారు గుర్తించారు. కనుక శాంతిస్థాపనకు పాటుపడవలసిన ఆవశ్యకత అన్నిదేశాలకూ ఏర్పడింది. దారిద్ర్యంతో బాధలతో కృంగి,కృశించిపోయే దేశాలు కొన్ని వున్నంతకాలం ప్రపంచశాంతి అనేది ఎండమావుల వంటిదే అవుతుంది. ఈ సత్యాన్ని అగ్రరాజ్యాలు కూడా గ్రహించినాయి. అందువల్లనే రష్యా, అమెరికా మొదలైనరాజ్యాలు ఇతర దేశాల అభివృద్ధికి అవసరమైన ఆర్థిక సహాయం చెయ్యి దానికి పూనుకొన్నాయి. ఈ పునరుజ్జీవనపథకానికి ప్రణాళికలు ఎంతో అవసరం.

ప్లానింగ్ కార్యక్రమం

నియంతల పరిపాలనక్రిందా—ప్రజాస్వామ్యములో ప్రణాళికలు నిర్వహించబడవచ్చు. భారత దేశం ప్రపంచంలోకల్లా పెద్ద ప్రజాస్వామ్యం. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రణాళికలను అమలు జరుపుతున్న రాజ్యాలలో భారతదేశానిదే అగ్రతాంబూలం. దీనివల్లనే ప్రపంచంలో మన దేశానికి అంతులేని గౌరవం లభించింది. అవిద్య వ్యాపించిన దేశంలో ఆర్థికస్తోమతులేని రాజ్యలో ప్రణాళికలను నెగ్గేరుపై బండిగా నడిపించడం కష్టతరమైన విషయం. సంస్థానాల రద్దుసమస్య, కాందిశీకుల పునరావాసం, ఆహార స్వయంసమృద్ధి ఇత్యాదులు మొదటి పంచవర్ష ప్రణాళికలో మనకుగడ్డు సమస్యలైనాయి.

రెండవ ప్రణాళికలో ఆహారసమస్యను కొంతెం మెరుగుపరిచాం...పరిశ్రమలమీద దృష్టి ప్రస

శ్రీ యం.ఆర్.అప్పారావు
[ఎక్సైజ్ శాఖామాత్యులు]

రింప చెయ్యకలిగాం. ఆహార స్వయంసమృద్ధి, వ్యవసాయోత్పత్తులు, ఉక్కు, బొగ్గు, రసాయనికపదార్థాల సృష్టికి అవసరమైన యంత్రాలు, వీటి ఉత్పత్తి మొదలైనవి మూడో ప్రణాళిక లక్ష్యాలు. వీటిని నిర్వహించడానికి అధికంగా పన్నులు వేయవలసిన అవసర మేర్పడింది. ప్రజలు బీదవారుగనుక...అధికపన్నులు బరువుగా భావించవచ్చు. కాని మనదేశంలో విధించినపన్నులు..బర్మా సింహళం మొదలైన దేశాలతో పోలిస్తే తక్కువే!

సాధించిన విజయాలు

గతపదిహేనుసంవత్సరాలలో మనంసాధించిన విజయాలు గమనిద్దాం... 1951—61 లో వ్యవసాయోత్పత్తి 36 వంతులు పెరిగింది. గత 15 వత్సరాలలో పారిశ్రామికోత్పత్తి 140శాతం బొగ్గు, 103 శాతం ఉక్కు, 322 శాతం, సిమ్మెంటు, 431 శాతం, యంత్రపరికరాలు, 182 శాతం,మోటార్లు వగైరాలు 758శాతం, సైకిళ్ళు 1962 శాతం, తేయాకు 33 శాతం వస్త్రాలు 16 శాతం, రేయాన్,నైలాన్‌లు, 2700 శాతం, విద్యుచ్ఛక్తి 4575 మిలియన్ల నుంచి 21,723 మిలియన్లకిలోవాట్లవరకూ, వాగన్ల ఎగుమతి 6.4 మిలియన్లనుంచి 10 మిలియన్లవరకూ, షిప్పింగ్ ఎగుమతి 8.6 మిలియన్లనుంచి 16 మిలియన్ల వరకూ, రవాణా వాహనాలు 82,000 నుంచి 1,70,000 వరకూ పెరిగాయి.

నేషనల్ ఇన్‌కమ్, 54శాతం పెరిగింది. కాని జనాభా30.6% పెరిగింది. వైద్యసౌకర్యాలవల్ల, శిశుపోషణ, గర్భవతులరక్షణవల్ల జనాభా పెరిగే అవకాశం లభించింది. వయఃపరిమాణ 1931 లో 23 వత్సరాలైతే ఇప్పుడు 42 వత్సరాలు. గతశతాబ్దిలో ఇండియా జనాభా 77 మిలియన్లు అంటే—సోవియట్ రష్యానుమినహాయించి యూరపులో వి ఇతరదేశాన్నితీసుకొన్నా ఆ జనాభాకంటె ఈ పెరుగుదల అధికం. ప్రపంచ భూభాగంలో 2.4% భూభాగంగల భారతదేశం—ప్రపంచ జనాభాలో 15 శాతం జనాభా కలిగివుంది.

దేశాభివృద్ధికి అత్యవసరమైన విద్య—నిర్బంధవిధానంగా 1961 లో ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభించబడింది. పంచాయితీరాజ్, కమ్యూనిటీ డెవలప్‌మెంటు ఉద్యమాలు 1952 లో ప్రారంభించబడి...దేశాన్ని అభివృద్ధిపరచవలసిన బాధ్యతనూ శ్రద్ధనూ ప్రజలకు అప్పగించబడింది. ఎన్. ఈ. యస్. ఉద్యమం దేశమొత్తంమీద 5200 బ్లాకులకు చెందిన 557,000 గ్రామాలలో ఏర్పాటుచేయబడింది. ఋణాలకు, వ్యాపారానికి, విద్యకు, పరిశ్రమలకూ సంబంధించిన సహకారసంస్థలు 2,20,000 ప్రారంభించబడినాయి. కళలకు దోహదమిచ్చే సహకారసంస్థలు కూడా రూపొందినాయి.

అత్యయిక పరిస్థితి

అత్యయికపరిస్థితి కారణంగా శ్రమశాంకులు నెలకొల్పబడ్డాయి. మనదేశంలో 20 కోట్ల మంది శక్తివంతులైన ప్రజ లున్నారు. వీరు సంవత్సరానికి పన్నెండురోజులు ఉచితసేవ చెయ్యాలి. లేదా ఆ శ్రమకు సరిపడిన సొమ్ము ఇవ్వవచ్చు. ఈ శ్రమదానంతో...చేపల కొలనులు, పళ్ళ, కూరగాయలతోటలు, అడవులపెంపకం మొదలైన కార్యక్రమాలు ఏర్పాటుచెయ్యవచ్చు. ఇలాగే విలేజివాలంటీరుదళాలు కూడా నెలకొల్పారు.

వీరుచేయవలసినపనిలో ముఖ్యమైంది—ప్రజలకు దేశాన్నిగురించి సరిఅయిన వివరాలు తెలియచేయడం —దొంగవార్తలు ప్రచారంలోకి రాకుండా చేసి, ప్రజలలో నైతికప్రవృత్తిని ప్రగాఢం చెయ్యడం. గ్రామరక్షణ కార్యక్రమం అన్నిటికన్న ముఖ్యమైంది. యువకులక్లబ్‌లు, మహిళా మండలులూ స్థాపించి—వాటి ద్వారా దేశరక్షణకు అవసరమైన పనులు చేయించవచ్చు.

వీటి అన్నిటితో మనం విజయం సాధించాం. ప్రణాళికలు సక్రమంగా నిర్వహించబడాలంటే— (మిగతా 9 వ పేజీలో)



క్రీ. శ. 4 వ శతాబ్దంలో లభించిన నరసింహమూర్తి శిల్పం

ఆరిస్టాటిల్ : కావ్యమీమాంస

శ్రీ వేమూరి శ్రీరాములు

పురాణమునకు, విషాదాంత నాటకమునకు (1) విస్తృతిలో (2) ఛందస్సులో భేదము లున్నవి. విషాదాంత నాటకమున - కుండదగు విస్తృతినిగురించి యిదివరలో చెప్పితిమి. దీనిలోని యితివృత్తమంతయు ఒక్కసారిగా సాకల్యముగ గ్రహింప వీలగునదై యుండవలెను. ఇట్లనుటకు పురాణములకంటె నాటకములు సంగ్రహము ప్రాయములుగా నుండవలెను. కావ్యవిస్తృతి పరువుగా కొన్ని విషాదాంత నాటకములను ఒక్కసారిగా వినగలుగునంతదిగా నుండవలెను. పురాణ ప్రాచుర్యమును విస్తరింపుటకు నవకాశ మున్నది. ఒక్కసారిగ అనేక ప్రదేశముల జరుగు కార్యములను నాటకములో ప్రదర్శింప వీలులేదు. రంగస్థలమునం గల పాత్రలకు సంబంధించిన విషయములే ప్రదర్శింప వీలగును. పురాణము వర్ణనాత్మకము గావున ఒక్కసారి అనేక ప్రదేశములందు జరుగు ననేక కార్యముల వర్ణింప వీలగును. కాని యివి ఆ కావ్యవస్తువునకు సంబంధించినవై యుండవలెను. దీనివల్ల పురాణ కావ్యవిస్తృతి హెచ్చగును. దాని ఘనత యు హెచ్చగును. మరియు అనేక విషయముల నందు చేర్చుటకు వీలగుటచే, దాని వలన కలుగు ఆ నందము హెచ్చును. ఒకటే విధమైన విషయములు హెచ్చైనయెడల విషాదాంత నాటకము విసుగు జనింపజేయును. (2) పురాణ ఛందస్సు అను ప్రత్యేక ఛందస్సును పురాణకవులు వాడుదురు. మరొక ఛందస్సు వారికి గిట్టదు. పురాణ ఛందస్సు చాల గొప్పది. పురాణముల నితర ఛందస్సులలో వ్రాసినయెడల నవి పేలవ మగును. అన్యదేశములును, రూపకాలంకారములును, పురాణములకే తగియున్నవి. పురాణ కావ్య ప్రాశస్త్యము దాని ఛందస్సు వల్లనే కలుగుచున్న దనవచ్చును. ఇతర కావ్యములలో యీ ఛందస్సు అన్యదేశ్యములు, రూపకము లంతగా పొందికగ నుండవు. ఆరోహణ ఛందస్సు జీవితమును, దాని చైతన్యమును ప్రదర్శించును. అవరోహణ ఛందస్సు నృత్యమున కనుకూలించును. కారిమన్ వ్రాసినట్లు ఎవరైనను అనేక ఛందస్సులలో పురాణమును రచించిన యెడల, అది మరింత అసంబద్ధముగ నుండును. కావుననే ఎవరైనను విపుల కావ్యమును పురాణ ఛందస్సులో తప్ప వ్రాయరు. అనగా, పురాణమునకుస్వతస్సిద్ధముగా ఆ ఛందస్సే అనుకూలించును.

హోమరన్నింటను సిద్ధహస్తుడే. కవి, తన కావ్యములో నెంతవరకు పాల్గొనవచ్చునో ఆయనకే తెలియును. కవి తన కావ్యములో నొక పాత్ర కాడు, తాను స్వయముగ నేమియు మ చెప్ప రాదు. అనగా, అతడు తానే యనుకరించడు. ఇతర కవులు తమ కావ్యములలో పాత్రలవలె ముందుకు వచ్చి తమ ప్రత్యేకాభిప్రాయములను కొద్దిపాటిగ నైనను నెరుక పరతురు. కాని, హోమరు నాందీవాక్యానంతరము ఒకవిలక్షణమైన పాత్రను ప్రవేశపెట్టి తాను విరమించుకొనును.

విషాదాంతనాటకమున అద్భుతరస ముండవలెను. జరుగ వీలుపడనిదానిని జరిగినట్లు ప్రదర్శించుటలో అద్భుతరస ముండును. ఇది విషాదాంత నాటకములో కంటె పురాణములలో నెక్కువగ వీలగును. ఇందులోని పాత్రలు మన కెదుట లేకపోవుట వలననే యీ వీలు చిక్కును. తన స్నేహితుని చంపెనని క్రోధావేశమున ఎకిలీస్, ట్రాయి రాజకుమారుడగు హెక్టారును తరుమును: అతడు యితర గ్రీకుల వాగుడని సంజ్ఞ చేయును: వారు నిలచి యీ దృశ్యమును చూచుచుందురు: మొదలగు సన్నివేశములు నాటకరంగమున రసభంగమును సూచించును. కాని పురాణమున యిట్టి సన్నివేశములు సాధ్యపడును. ఫీ అందు హాస్యాస్పదములు కావు. మన మొక కథ నితరులకు జెప్పునప్పుడు అద్భుత విషయముల నెన్నింటినో చేర్చి చెప్పుచు ఆనందమును కలుగజేయుదుము.

సరియైన పద్ధతిలో అసత్యమును కల్పించుటయెట్లో, హోమరు చక్కగా బోధించెను. అది 'భావికము'అనబడును. ఒక విషయము జరిగెను. అది కారణముగ మరొకటి జరిగెను. ఈ రెండవ విషయము మాత్రమే జరిగినయెడల మొదటిది జరిగియుండుననుట నిజము కాదు. ఒక విషయము సత్యమైనయెడల తర్వాత ఇంకొక విషయము జరిగిన యిది మొదటి సత్యమైన విషయ ఫలితమనుట సమంజసము కాదు. ఆ విషయము నొకదాని తర్వాత రెండవది జరిగిన దనవచ్చును. కాని, ఒక విషయము సత్యమని మనకు తెలియుటచే దానికన్న ముందుగ జరిగినదానికి కారణమని మనము తప్పుగ నూహింతుము. ఇట్టి భావికము ఒడెస్సీలోని 'బాత్—స్టోరీ' లో గలదు.

మనకు నమ్మకములేని జరుగగల క్రియకంటె, జరుగ వీలులేని దైనను, జరుగగలదను నమ్మకమును కుదుర్చకలిగినవేరొక క్రియయే మెరుగు. జరుగుటకు వీలులేని క్రియలు కథలో నుండ రాదు. కాని ఆ క్రియ కావ్యమున కవసరమైన యెడల నది కథలో గాక, దాని వెలుపల నుండవలెను. ఇట్లు ఒడిపస్‌లో లెయుస్ చావును గురించిన విషయములు నాయకునికి తెలియవు. కాని, 'ఎలెక్ట్రా'లో పిథియన్ క్రీడలను గురించిన విషయములు, 'మిసియన్సు' లో ఒక పాత్ర 'టెగియా' నుండి 'మిసియా' వరకును ఒక్క మాటకూడ పలుకకుండగనే వచ్చెనను విషయము కథలోనే యున్నవి.

(1) లెయుస్,ఒడిపస్‌యొక్క తండ్రి. తెలియక కుమారుడు తన తండ్రినే చంపి, తల్లిని వివాహమాడును. ఈ విషయ మెరిగిన తరువాత అతడు కండ్లు పొడుచుకొనును. ఆమె ఆత్మహత్య గావించుకొనును. (2)ఎలెక్ట్రా, ఒరెస్టిస్‌యొక్క చెలియలు. హంతకురాలగు తల్లివద్దనే యుండును. ఒరెస్టిస్ చనిపోయెనని విని తానే తన తల్లిని,ఆమె విటకానిని చంప నిశ్చయించుకొనెను. ఇంతలో ఒరెస్టిస్ అచ్చటకు వచ్చును. తన్నెరుక పరచుకొనును. ఇద్దరును కలసి తల్లిని, ఆమె విటకానిని వధింతురు. ఇట్టి విషయములు కథాభాగములుగ నుండుట కూడదనివి. ఈ విధముగ కథ తొలగించిన కథ వెడిపోవుననుట పరిహాసకము. ఈ విధముగ కథ అల్లుటే తప్పు. వీనిలో జరుగుట కవకాశము లేని విషయములు స్పష్టముగ కన్పడుచునే యుండును. ఇట్టి యితివృత్తమునుతీసికొను కవిహాస్యాస్పదుడగును. అతనికి కళానైపుణ్యము లేదని తేలును. ఒడెస్సీ కథ హోమరుకంటె తక్కువకవిచేతిలో పడియుండినచో, యులిసిస్ తన దేశతీరమునకు జేరుటలో గల జరుగ వీలులేని విషయములు జుగుప్సాకరము లయ్యెడివి. తన కళానైపుణ్యముచే హోమరు వానిని కప్పివేసెను. పాత్రలయొక్క శీలనిరూపణముగాని,భావోద్వేగముగాని లేనప్పుడు వాక్యరచనలో గల పదముల కూర్పు, అందలి ఘనతయును ఉపయోగపడును. శీల నిరూపణము, భావము నున్నచోట అలంకార భూయిష్టమైన పదజాల ప్రయోగము, వానిని మరుగు పరచును.

కొన్ని సమస్యలు, వాని పరిష్కారమార్గములు: ఇవి యెన్ని, ఎట్టివి, ఏల యేర్పడినవను విషయములను చర్చించుదము. కవి, చిత్రకారునివలె అనుకరించువాడుగావున, అతడు విషయములను మూడు పద్ధతులలో వర్ణింపవచ్చును. కొన్ని విషయములు ఇదివర కున్నరీతినిగాని, యిప్పుడు ఉన్నరీతినిగాని, లేక అవి యుట్లున్నవని, యుట్లుండియుండునని, యుట్లుండవలెనని లేక, యూహించిన రీతినిగాని కవి వర్ణించును. 2. దీనినంతను కవి, వాక్యములలో నిమిడ్చి చెప్పును. అతని వాక్యములలో అన్యదేశ్యములు రూపకములు, పదనియమములు, పదచ్ఛేదములు, పద దీర్ఘీకరణములు, పదహ్రస్వీకరణములు నుండవచ్చును. ఇట్టి వతని కళకు అవసరములై అలంకరణములై యుండును. 3. రాజకీయ గ్రంథములందున్న స్పష్టత, కావ్యముల లోను, ఇతర కళలలోను ఉండుటకు వీలులేదు. కావ్యములలో రెండు విధములైన దోషము లుండవచ్చును. ఇందొకటి కావ్యసంబంధమైనది, రెండవది కావ్యానుబంధమైనది. కవియొక్క విషయమును నిర్దిష్టముగ వర్ణింపవలెనని పూని, తన వర్ణనా పద్ధతివల్ల తన భావమును ప్రకటింపలేని యెడల అతని కళయందు లోప మున్నదనవచ్చును. కాని ఒకవిషయము నతడు వర్ణించిన— గుర్రము తన కుడికాళ్ళను ముందుకు త్రోసి పరుగెత్తును—అది శాస్త్రసంబంధమైన తప్పుగాని, అతని కళలో లోపము కాదు. కాన దీనిని కళా దోషముగ నెంచరాదు.

సమస్యలు—విమర్శనములు—వీని పరిష్కారమార్గములలో ననుసరించదగిన సూత్రము లివి యనవచ్చును. (1) కవి తాను వర్ణించు విషయములలో జరుగవీలులేనివి యుండిన అది దోషమే యగును. కాని, ఆ దోషములు కవితా కళను పోషించి, అందమును చేకూర్చిన యెడల సమర్థనీయములే. అట్టివియున్న భాగము లెంతో రమణీయముగ నుండి ఆశ్చర్యజనకము లగును: దీనికి ఉదాహరణము ''హెక్టారును తరుముట'' అయియున్నది. శాస్త్రసంబంధమైన దోషము లేకయే కళను పోషింప వీలున్నప్పుడు అట్టి దోషముండుట గర్హ్యమే. ఏ వర్ణనయైనను నిర్దుష్టముగ నుండవలెనుగదా. ఆడులేడికి కొమ్ములుండవని తెలియకపోవుట పెద్ద దోషము కాదు. ఆడి లేడియో, మరొకటో యని అనుమానము గలుగజేయు వర్ణనము మాత్రము కవిత్వలోపమనక తప్పదు. (2) కవి చేసిన వర్ణన, సత్యదూరమను విమర్శకు సమాధాన మిది. కవి వర్ణించునది ఉన్న దున్నట్లు కాదు, అది యుండవలెనని యూహించినరీతి యనవచ్చును. మనుష్యులుండవలసిన రీతిని సొఫోకిల్సు మనుష్యు లున్నరీతిని యురిపిడీస్ వర్ణించిరి. వర్ణన అసత్యమైనది యుండవలెనని ననుకొన్నరీతియు గానియెడల అది ఆనాటి ప్రజోద్దేశ్య మనవచ్చును. క్జెనోఫెన్సు— ఇతడు సంచారకవి. ప్రకృతిని గురించి వేదాంత విషయకమగు కావ్యములు వ్రాసెను. అన్నట్లు దేవతలను గురించిన కథ లసత్యములు. అయినను ఆ కథలు జనబాహుళ్యాభిప్రాయములు. కవిత్వములోని యితరవర్ణనలు సత్యమునకంటె మిన్నయని కాదు. అప్పటి వాస్తవస్థితి యనవచ్చును. ''వారు సిడులను నేలపై మోపి, బల్లెములను నిటారుగా నిలబెట్టిరి'' అను వర్ణన ఆ కాలమున ఆయుధ గ్రహణ పద్ధతియై యుండవచ్చును. ఇప్పుడును ఇల్లీరియను లిట్లే తమ బల్లెములను పట్టుకొందురు. కావ్యములో చెప్పబడునది, చేయబడునది నైతికముగా సరియైనదా యను విషయమును వివరించునప్పుడు ఆ వాక్యముయొక్కగాని,ఆ చేష్టయొక్కగాని గుణములేగాక, అది చెప్పిన దెవరు? ఆ చేసిన దెవరు? ఎవరికి చెప్పెను ? ఎవరిపై ఆ చర్య జరుపబడెను? అది చెప్పుటవలన, చేయుటవలన ఎక్కువ సత్ప్రయోజనమును సాధించెనా? ఏదేని మహరిష్టమును తప్పించెనా?— అను విషయములను గ్రహించవలెను.

ఇతర విషయములు కవి వాడినభాషకు సంబంధించినవి. (1) కవి వాడిన పదముల కతని అనుకున్నయర్థము వేరై యుండవచ్చును. (2) కొన్ని పదములు ధ్వని ప్రధానములై యుండవచ్చును. (3) అతని ఏదోవ్యాకరణ వేరై యుండవచ్చును. (4)వాక్యములోని విరామస్థానములు, మన మనుకున్నవి కాక, వేరై యుండవచ్చును. (5) కొన్ని పదముల అర్థ మస్పష్టమై యుండవచ్చును. (6) అతని కాలమున కొన్ని పదముల కర్థము వేరై యుండవచ్చును. అందువల్ల మన కా పదములు వ్యర్థముగ, దోషములుగ కన్పడవచ్చును.

అసంభావ్యవిషయమును కవి వర్ణించెనను విమర్శకు సమాధాన మిది:—(1) కవిత్వమున కది అవసరమై, ఆ కావ్యమున కది సొగసు గూర్పవచ్చును. అతని కాలమున నది సంభావ్యమై యుండవచ్చును. మరియు అసంభావ్య విషయము జరిగెడునది యని విశ్వసనీయముగా వర్ణితమైన యెడలనమ్మికను పుట్టించలేనట్లు వర్ణించబడిన సంభావ్యవిషయము కన్నను శ్రేష్ఠముగదా! మరియు కవులు ఉన్నదానిని సుద్దతముగ వర్ణింతురు. (2) జరుగుట కవకాశములేని విషయమును కవివర్ణించెనను విమర్శకు సమాధానము లేకపోలేదు. అట్టిది ఆ కాలమున సమర్థనీయమై యుండవచ్చును. మరియు అదినిజముగ అవకాశము లేనిది కాకపోవచ్చును. (3) కవిత్వములో విరుద్ధభావములుగ కొన్ని కన్పడవచ్చును. వానిని విరుద్ధభావములని, సత్యదూరములని విమర్శించుటకు ముందు ఆ భావములు వాదప్రతివాదపరము లేమో విచారింపవలెను. ఆ విరుద్ధభావము లొకే సందర్భములోనివా? అవి విరుద్ధము లగుటకు కారణము లేవైయుండును ? అని విచారించవలెను.

కాని, యితివృత్తములో జరుగ వీలులేని విషయము లుండరాదు: పాత్రపోషణములో దోషములుండరాదు. ఇట్టివానివల్ల ఘన ప్రయోజనమును సాధించగలిగిన యెడల నివియు సమర్థనీయములే యనవచ్చును. మీడియా నాటకములో ఈజియస్ ప్రవేశము, ఒరెస్టిస్ నాటకములో మినిలాస్ నైచ్యమును ఇట్టివి. (ఈజియస్, థీస్యూసునకు తండ్రి. థీస్యూసు తండ్రివద్దకు వచ్చువరకును, ఈజియస్ మీడియా స్వాధీనములో నుండును. చివరకు తన కుమారుడు వృషభాకార రాక్షసుని దునుముటకు బోయి, తిరిగి వచ్చుట లేదని సముద్రమునబడి చచ్చును).

ఉత్తమమైన అనుకరణము, విషాదాంత నాటకమా, లేక పురాణకావ్యమా అను ప్రశ్న గలదు. తక్కువదైన కళ ఉత్కృష్టమై నాగరికులకు మాత్రమే ఆనందదాయకమైనయెడల అందరికిని ఆనంద మిచ్చునది అల్పకళ యని వాదింపవచ్చును. ప్రేక్షకులకు తన కళ అర్థమౌ కాదని యెంచి, దానికి మరికొన్ని విషయములను, కొందరు కవులు చేర్చుదురు. ఇట్లు చేర్చబడునవి: గుండ్రని బిళ్ళలను విసరనప్పుడు వాద్యగాండ్రు సంచరించుట, వారు నాయకుని లాగుటయును. విషాదాంత నాటకము లిట్టివని హేళనగా క్రొత్త నటులను జూచి ప్రాతవా రందురు. కాలిప్పిడస్ తన నటనను మితిమీరి చేయుటచే మిన్నిస్కస్ అతనిని కోతి యని పిలిచెడివాడు. ఇట్లే పిండారస్‌ను గురించియు అభిప్రాయ ముండెడిది. ప్రాత నటులు క్రొత్తవారి విషయ మెట్టి హేయాభిప్రాయము గలవారో, పురాణ కావ్యములకును, విషాదాంత నాటకములకును గల పోలికయు నిట్టిదే. పాత్రాభినయము లేని పురాణకావ్యము నాగరికుల నాకర్షించుననియు అభిప్రాయ మున్నది. ఇది సత్యమైనచో, విషాదాంత నాటకములు తక్కువ జాతివే యనవచ్చును. దీనికి సమాధాన మిదే.

1. ఇట్లనుట, నాటకకళను నిందించుట గాదు: నటకులను నిందించుట యగును. పురాణకావ్యపఠకుడు మితిమీరి అభినయింపవచ్చును. సొసిస్ట్రేటస్, సంగీతపు పోటీలలో నాసిథియస్ ఇట్లే అభినయించెడువాడు. నటన హేయమైనదనుటకు వీలులేదు. నృత్యకళ చాల గొప్పదియేగదా. నీచకులవారి అభినయము హేయముగ నుండవచ్చును. (కాలిపిడిస్ మొదలగువారి అభినయ మిట్టిది) అందువల్లనే వారు గర్హింపబడిరి. మరియు స్త్రీపాత్రధారులు నాగరిక స్త్రీలవలె నటించలేకపోవుట మరొక లోటు. విషాదాంత నాటక పఠనము నాట్యాభినయము లేకయే దానికి సంబంధించిన రసముల నుద్భవింపచేయగలదు. చక్కనినాటకములను చదివినప్పు డీసత్యము గోచరించును. కావున అన్ని విషయములలోను పురాణ కావ్యములకన్న విషాదాంత నాటకములు ఉత్కృష్టమైనవి. ఇందు పాత్రాభినయ మంత గొప్పగ లేకపోయినను, అది యొక లోటు కాదు.

మరియు (1) పురాణ కావ్యములోని విషయము లన్నియు విషాదాంత నాటకములో నుండును. మరియు పురాణ కావ్య ఛందస్సులోనే నాటకమును వ్రాయవచ్చును. సంగీతము, దృశ్యములును కలిసి నాటకము నెక్కువ రసవంతము చేయును. (2) దానిలోని దృశ్యములను చదివినను, చూచినను, అవి మన కండ్లకు కట్టినట్లుండును. (3) విషాదాంత నాటకానుకరణము కావ్యమంత విపులముగ నుండ నవసరములేకయే, దాని ఫలితముల నందింపగలదు. క్లుప్తీకరణమువల్ల గలుగు ఆనందము విపులీకరణమువల్ల రాదు. సొఫోకిల్సు వ్రాసిన ఒడిపస్ నాటకము ఇలియడ్ అంతగ విపులీకరింపబడిన దాని ప్రయోజనము నందజాలదు. (4) విషాదాంత నాటక కథలోవలె పురాణ కావ్యకథయందు ఐక్యత లేదు. అందువల్లనే ఒక పురాణకావ్య మెన్నో విషాదాంత నాటకములకుతగినన్నియితివృత్తములీయగలదు: కావున ఐక్యతగల కథను పురాణకావ్యముగ వ్రాసిన యెడల, అది చిక్కిరి క్లుప్తమై పోవును. లేక దానిని విపులీకరించిన అది నిస్సార మగును. పురాణ కావ్యకథలో ననేక చర్య లుండుటవలన దానికి ఐక్యతను సాధించుటకు వీలులేదు. ఇలియడ్ ఒడెస్సీలలో చాలభాగము లున్నవి. ప్రతి భాగమును పెద్దదియే. అయినను,హోమరు వ్రాసిన ఈ రెండు కావ్యములందును వీలగునంతవరకు ఐక్యత సాధింపబడినది.

విషాదాంతనాటక ముత్కృష్టమైనది. పురాణ కావ్యముగాని, నాటకముగాని, దానికి సంబంధించిన ప్రత్యేకానందమును కలిగించును. ఈ విషయములో విషాదాంత నాటకమే గొప్పదనుటకు సందియములేదు. నాటకకళయేఉత్కృష్టమైనది.

విషాదాంత నాటకమును గురించియు 'పురాణ కావ్యమును గురించియు వాని ప్రత్యేక లక్షణములు, వానిలోని భాగములు, వానిలో జొప్పడు దోషములు, విమర్శకులయొక్క సమస్యలు, వానికి తగిన సమాధానములు చర్చించడమైనది.

పుస్తక పరిచయం

సర్వసిద్ధాంత సౌరభం

(అష్టమ సంపుటము)

కర్త : శ్రీ అనుభవానంద స్వాములవారు. ఇది వైష్ణవ ఖండము. ద్వితీయ భాగము. వైష్ణవ సిద్ధాంతము. ప్రకాశకులు : అనుభవానంద గ్రంథమాల. బాపట్ల, గుంటూరుజిల్లా, మరియు భీమునిపట్నం, విశాఖపట్నం జిల్లా. మూల్యం : రు. 3—25 లు. 1/8 క్రౌను. పుటలు 310.

అనాదికాలంనుంచి భారతభూమిలో మూడు భావప్రవంతులు ప్రవహిస్తున్నవి. ఒకటికృష్ణతత్త్వం అంతశ్చైతన్యంగా ఉన్న యమునా ప్రవాహం. ఇంకొకటి శివతత్త్వం అంతశ్చైతన్యంగాఉన్న గంగా ప్రవాహం. మూడవది హరిహర జీవాత్మ, పరమాత్మాదివిభిన్న తత్త్వాలకు అద్వైతాన్ని సాధించిన కేవల స్వరూపమే అంతశ్చైతన్యంగా ధరించిన సరస్వతీ ప్రవాహం. ఇవి మూడూ మూడుగా స్థూలంగా ప్రవహిస్తున్నా మూడింటికీఐక్యస్థానం అయిన త్రివేణీ సంగమ తీర్థంలో పుణ్యాత్ములు మునిగి ఆనందతరంగాలలో తేలిఆడుకొంటూరు. వారి ఆటలను, పాటలను సంగ్రహించి సంతరించిన వివిధ వాసనా శబలితమైన గ్రంథ సౌరభం. 'గంధవహి' అనే ఒక జాతి సంపెంగ ఉన్నది. అది ఎవరు ఏ పుష్ప వాసనను భావించి దానిని వాసనచూస్తే, ఆ పుష్ప వాసననే అది వెలువరిస్తూ ఉంటుంది. అలాగే యీ గ్రంథం ఒక ప్రవాహరూపమైన వచన ధోరణిలో ప్రాకృతిచి సిద్ధాంతాలను శ్రమించి సేకరించికొని తన రూపుదిద్దుకొన్నది. దృఢ సమాధి నుంచి వ్యుత్థానం చేసినవారు ఈ పరిమళాన్ని వినోదంగా ఆస్వాదించవచ్చు. కాని, అభ్యాసకులు మాత్రం దీనిజోలికిపోతే ఆ వివిధ భావసంకులతలో ఎటు కొట్టుకొని పోతారో చెప్పడం కష్టం. మొత్తం ఎవరైనానిగ్రహంతో బడువలసిన గ్రంథంయిది. ఇందు స్వాములవారుపడిన శ్రమ గొప్పది.

ఆంధ్ర సాహితీ సార్వభౌముడు

రచయిత : శ్రీ దేవరపల్లి వెంకటకృష్ణారెడ్డి వెల రూ. 1—15 లు. ఉలవపాడు, నెల్లూరు జిల్లా. ఆంధ్రభాషలో ప్రౌఢతర కావ్యసంతతికి నాయకమణి ఆముక్తమాల్యద. శ్రీకృష్ణదేవ రాయలు దీనికి కర్త అనుట ప్రసిద్ధము. ప్రసిద్ధ వార్తలను కొందరు తలక్రిందులుచేసి చెప్పడం వల్ల ఏదో ఒక క్రొత్త విషయం చెప్పినట్లుఅయి, క్రొత్త కీర్తి వస్తుం దనుకొంటారు. రాజరాజ నరేంద్రుని గూర్చిన ఒక శాసనంలో ''రచయామాస భారతం'' అని ఉన్నదట. ఇంకేముంది ? భారతం నన్నయ వ్రాయలేదు, నరేంద్రుడు వ్రాశారన్నారు ఒకాయన. ఈలాగే ఆముక్తమాల్యద పెద్దన్న వ్రాశారు, రాయలు వ్రాయలేదని ఒక వాదం లేవదీశారు. దీనిమీద జరిగిన తర్జన, భర్జనలు అన్నీ తలకెక్కించుకొని శ్రీ రెడ్డిగారు చాలా శ్రమపడ్డారు. కొందరికి ఈ ప్రతిస్తవిమీద సరదా ఉంటుంది. సత్యాన్ని చెప్పడానికైనా ఎంత శ్రమపడవలసి వస్తుందో ఈ గ్రంథంలో వీరుపడిన శ్రమవల్ల తెలుస్తుంది. ఇరదులో పడిన శ్రమ ఆముక్తమాల్యదలోని కవితా మాధుర్యాన్ని వెల్లడించడంలోకూడా పొంది శ్రీ రెడ్డిగారు ఇతోధికభాషాసేవచేయుదురుగాక. ఆముక్తమాల్యదా కర్తృత్వం రాయలవారిదేఅని వీరు నిరూపించిన రీతి, సేకరించిన సామగ్రి, అత్యుత్తమం.

శ్రావణ చరిత్ర

కృతికర్త : శ్రీ విద్వాన్ అంబటి సుబ్బరాయ గుప్త, ఎం. ఏ., బి. ఓ. ఎల్., బి. ఇడి., 7–1వ వీధి, అక్బరాబాద్, మద్రాసు 24 — మూల్యం రు. 3—00

రామాయణంలో దశరథునికాపాదికారణంగా శ్రావణుని కథ ఉన్నది. ఇతివృత్తం చాలా చిన్నది. దీనికి వెనుక ముందులుగా కొంత సొంతకల్పన కలిపి గుప్తాగారీ పుస్తకం వ్రాశారు. ఆంధ్ర ప్రభుత్వాస్థానకవిమొదలుఆంధ్రపత్రికాపండితులయిన శ్రీగణపతిశాస్త్రిగారివరకు దీనిని చాలా మెచ్చుకున్నారు. అసలు కవి ''అర్థశైథిల్యము పద్యమును హృద్యముగా నడిపించు లయయు ముఖ్యాంశములుగా రచింపబడిన కావ్యముగుటచే నిందు సంధులు శకటరేఫాను స్వారాది ఛందో వ్యాకరణపు ముడులందు కొంత మడి వదలుట అనివార్యమైనది'' అన్నారు. ఆవిధంగామడి వదలి వ్రాసిన తమ కావ్యంలో అర్థశైథిల్యము పద్యమును హృద్యముగా నడిపించే లయ'' ఉన్నదని మడికట్టుకుని వ్రాసిన కావ్యాలలో అవి ఉండవని చెప్పినట్లయింది. ఇది ఆలోచింపతగిన విషయం. ''ముందు మీరు మహాకవులు కాగలరని మీ రచన సూచన చేయుచున్నది'' అని వేలూరు శివరామ శాస్త్రిగారు అన్నమాట మచ్చుకు యథార్థం.

నవవిధ భక్తులు

కర్త :: శ్రీరామశరణ్ కుందుర్తి వెంకటనరసయ్య, వెల రు. 2—50. ప్రతులకు శ్రీరామ శరణ్ మందిరం, బుద్ధాం. (నావప్రయాగ),

''కథాసంకీర్త్యకేశవ్'' అనగా కలిలో సంకీర్తనం చేసి తరింపవచ్చునని సంప్రదాయ వచనం. భక్తి ప్రచారం విరివిగా చేస్తున్న ఈ గ్రంథకర్త భాగవతాది ప్రమాణగ్రంథాలద్వారా శ్రవణం, కీర్తనం, స్మరణం, పాదసేవనం, అర్చనం, వందనం,దాస్యం,సఖ్యంఆత్మనివేదనం,అనేతొమ్మిది విధాలయిన భక్తిసాధనలను ఈ గ్రంథంలో తేటవచనంలోచక్కగావివరించారు. స్త్రీలుబాలురు కూడా తప్పక చదువతగిన గ్రంథం. ఆచరణలో పెట్టదగిన విషయాలు చాలా యిందులో ఒకచోటికి చేర్చబడినవి.

—శ్రీ క. వేం. సు. దీక్షితులు

కలిసిన జీవితాలు

నవల గుజరాతీమూలం: పన్నాలాల్ పటేల్. తెలుగు అనువాదం:వేమూరి ఆంజనేయశర్మ. ప్రకాశకులు:ఆంధ్రబుక్ హౌస్,సుల్తాన్ బజారు, హైదరాబాదు. మూల్యం:రు 5—00లు.

గుజరాత్ ప్రాంతపు గ్రామాలలో జీవితం ఒకరకం. అయినప్పటికీ మన ఆంధ్రంలో గ్రామాల జీవితానికి, గుజరాత్ గ్రామాల జీవితానికి చాల పోలికలున్నాయి. అందరు గ్రామస్థులూ కష్టించి పనిచేస్తారు. గ్రామంలో అందరి సుఖ దుఃఖాలనూ అందరూ పంచుకుంటారు. అయినప్పటికీ అనేక వంతులూ, వైషమ్యాలు వారి జీవితాలను కలుషితం, కష్టతరం కూడ చేస్తూ ఉంటాయి. గ్రామాలల్లో అన్నింటినీ మించిన విశేషము అవిద్య. అందుచేత అనేక మూఢ నమ్మకాలు వారిని సహజంగానే పీడిస్తుంటాయి. అంతేకాదు. కొందరు స్వార్థపరులు ఈ మూఢనమ్మకాలనే ఆసరాగా చేసుకొని, తమ శత్రువులను సాధించుకొంటుంటారు కూడ. వీటన్నింటినీ మించి, సామాన్య గ్రామస్థులలో నిష్కల్మషహృదయం, అల్ప సంతోషం స్పష్టంగా గోచరిస్తుంది.

ఇటువంటి సంపూర్ణగ్రామ జీవితాన్ని, శ్రీ పన్నాలాల్ పటేలుగారు తన 'కలిసిన జీవితాలు' అను నవలలో చిత్రించారు. పేరు ననుసరించి ఈ నవలను సుఖాంతంఅని అనుకోవచ్చు. కాని కాన్జీభాయి, జీవుల ప్రేమ ఒక విషాదగాథ. కులాలు వేరవ్వనందువల్ల ఇద్దరూ పెండ్లి చేసుకోలేకపోతారు. జీవి, కాన్జీ ప్రోద్బలంతోనే భగత్‌జీని పెండ్లి చేసుకుంటుంది. జీవితం దుర్భరంఅయి, ఆత్మహత్యకు పూనుకుంటుంది. విషం కలిపిన రొట్టెలను భగత్‌జీ తిని చస్తాడు. జీవి జీవితం మరింత భరింపరానిదౌతుంది. చివరకు కాన్జీ మన పురాణాలల్లో దేవుడిలాగవచ్చి, జీర్ణించిపోయిన జీవిని తనతో పట్టణం తీసుక వెళతాడు.

ఈ నవలలో గుజరాతీ గ్రామ జీవితంపొంపునా చిత్రిస్తున్నప్పటికీ, మనలను కదలించే విషాదఛాయలు అడుగడుగునా గోచరిస్తూనే ఉంటాయి. రసవంతమయిన నవల 'కలిసిన జీవితాలు' తెనుగు అనువాదంలోని శైలిని కూడ సరళమయిం, తగినట్లుంది. సాహిత్య అకాడమి వారు, ప్రోత్సహించి, అనువదించిన ఈ నవల చదువ తగినది.

అర్ధానికి ఆటూ ఇటూ

చిన్న కథల సంపుటి. రచన:కనక్‌ప్రవాసి. ప్రకాశకులు: సాహిత్యగౌతమి, రాజమండ్రి, మూల్యం:ఒకరూపాయి.

చిన్నకథల రచన అతి ప్రాచీన కళ అనేచెప్పాలి. గౌతముని జాతక కథలు పంచతంత్రం ఈ కళకు చెందినవే. కాని పూర్వపుకథలన్నీ నీతిప్రాధాన్యములు. నేటి కవుల కథలలో నీతి బోధకు అంత ప్రాధాన్యం లేదు. తనకు తోచిన జీవితసత్యం నగ్నంగానూ, సూటిగానూ చదువరులకు ఎరుక పరచడమే నేటి కవి ఉద్దేశం. ఈ సత్యములలో నీతి ఉండవచ్చు, లేకపోవచ్చు. కాని సత్యప్రదర్శనమే ఈ నాటి కవి ముఖ్యోద్దేశం.

శ్రీ కనక్ ప్రవాసి ఇటువంటి నేటి కవుల కోవకు చెందిన వాడని చెప్పవచ్చు. ''అర్ధానికి ఆటూ ఇటూ'' అన్న ఈ చిన్న గ్రంథంలో అయిదు కథ లున్నాయి. ఒక దృక్కోణంనుంచి ఆలోచిస్తే, ప్రతికథా ఒక నగ్న సత్యమే. అర్ధానికి ఆటూ ఇటూ, అన్న ప్రథమ కథలో, తాను అపేక్షతో పెంచిన మేనల్లుడు ద్రోహం చేశాడని మేనమామగారు వాపోవడం ఎంతో సహజంగా ఉంటుంది. అలాగే, రెండవకథలో ఎన్నడూ ఒక ఎయ్యాణీపై దానం చేయలేని ధర్మప్రభువులను మనం నిత్యం సందర్శిస్తూనే ఉంటాము. ఆత్మేడితంలో, కాలేజీ లెక్చరరుగా సత్యన్నారాయణ పడే అవస్థలన్నీ, ప్రతీ విద్యార్థికీ, లెక్చరరుకూ నిత్యానుభవాలే. ఇంతలో ఉంది, అనే కథలో వెంకటరావుగారు ఇంట్లో పడే అవస్థలు సామాన్య గృహస్థులందరూ ఎరిగినవే. ఇంక సినిమా కథలోని కోతలరాయుడిలాంటి వాళ్ళు కూడ అతి సామాన్యమే.

చిన్న కథలు రచించడంలో శ్రీ కనక్‌ప్రవాసి సిద్ధహస్తుడని ఈ గ్రంథం అనిపించకమానదు. ఈ కథలన్నీ సూటిగా, పటిష్ఠంగా, వర్ణనీయంగా తలతోసూ రసవంతంగా ఉన్నాయి. శ్రీకనక్ ప్రవాసిగారి శైలిలో, సొంపు ఉంది. చదువ తగిన గ్రంథం, 'అర్ధానికి ఆటూ ఇటూ'.

వినోదిని

చిన్న కథల సంపుటి. మూలం: విశ్వకవి రవీంద్రనాథ టాగూరు. తెలుగు అనుసరణ: శ్రీమతి రసమహోదేవి, ప్రకాశకులు : చేతన సాహితి బకింగుహామ్ పేట, విజయవాడ. మూల్యం: సాదా ప్రతి: రూ. 2—50.

విశ్వకవి రవీంద్రనాథ టాగూర్ రచనలను గురించి ఎరుగనివారు నేడు సామాన్యంగా ఉండరు. మానవ హృదయ విశ్వమును అనంతముగా శోధించిన మహాకవులలో ఆయనగారొక్కరు. నేడు ఆయనగారి కవితలు దాదాపు అన్ని భాషలలోకి కూడా అనువదింపబడినవి. అలా అనేకమంది రచయితలు ఆయనగారి కవితలను కథలను మన తెనుగులోకి కూడా అనువదించారు.

'వినోదిని' అను ఈ చిన్న గ్రంథమందు, వినోదినితోపాటు, మరి ఏడు కథలను, శ్రీమతి రసమహోదేవిగారు అనువదించి ప్రచురించారు. అన్ని కథలూ చాలరసవంతమయినవి. ఇందులో ఏ సంశయమూ లేదు.

రవీంద్రనాథ టాగూరు గారి రచనలను మన భాషలోకి అనువదించిన కవులు ఎందరో ఉన్నారు. కాని శ్రీమతి రసమహోదేవిగారి రచనయందు ఒక ప్రత్యేక లక్షణం ఉంది. ఆమెగారిరచనలు, అనువాదములని కాని, అనుసరణలనికాని అనిపించవు. రచన అతి సరళమై ఆకథలన్నీ ఆమె గర్భంలోనే జనించి వికాసమొందినరీతినే గోచరిస్తాయి. అన్నింటినీ మించిన విషయం, ఆమె రవీంద్రుని ఛాయలను కోల్పోలేదు. ఆమెశైలి కూడా ఆహా ఛాయ గర్భితంగా వుంటుంది. రవీంద్రుడుద్దేశించిన పరమ హృదయ శోధన ఈమెగారి రచనలో స్పష్టం. ఈ పుస్తకం చదివిన తర్వాత, ఈమెగారు మరికొన్నిరవీంద్ర నాథ్ టాగూరు గారి కథలను అనువదించిన ఎడల,మన భాషకు మరికొంత సేవ తప్పక కలుగునని ఆశిస్తున్నాము.

చక్కటి చిన్న పుస్తకం ''వినోదిని'' అందరూ చదువ తగినది.

మన్మథ రాజ్యం

నవల. మూలం:లూయీ చార్లెస్ రాయర్ తెలుగు అనువాదం: శ్రీ. దేశపతిరావు. ఎం. ఎ. ప్రకాశకులు:అన్నపూర్ణాపబ్లిషర్సు, విజయవాడ. మూల్యం:రూ 2—50లు.

కవులందరికీ ఒక ఆశయం సహజం. మానవునికి మానవ నిజ స్వరూపం ఎరుక పరచాలి. మానవుడు తన్ను తాను ఎరుగ గలిగిన నాడే, లోకం బాగు పడగలదనేభావం అనేక కవులకుంటుంది. మానవుని అంతర్యం ద్విముఖం. దైవత్వం, దానవత్వం ఈ రెండూ మానవుడిలో ఉన్నాయి. ఈ రెంటి సంపూర్ణతే మానవ జీవితం అని కూడ చెప్పవచ్చు. ఈ నైజం మానవునికి ఎరుక పరచడానికి ఆదినుంచి అన్ని దేశాల్లో అనేకమంది కవులు అనేక గ్రంథాలు రచించారు.

లూయీ చార్లెస్ రాయర్ కూడ ఒక కవే. మానవాంతర్యంలోని రాక్షసత్వం ప్రదర్శించడానికి ఆయన 'మన్మథ రాజ్యం'అను ఈ నవలలో సంకల్పించారు. అది రెండవ ప్రపంచయుద్ధపు రోజులు. జర్మనీలో హిట్లరు, అతని అనుయాయులు ఒక ఉత్తమ జాతిని సృష్టించాలని సంకల్పిస్తారు. నీతులు, నియమాలు వారిని బాధించవు. అంతే కాదు. వారికి మానవ హృదయంతో కూడ పనిలేదు. దేశంలో దొరికిన అందమయిన కన్యలను బలవంతంగా హరించి, అంత బలవంతంగానే వారిని సైన్యంలో దిట్టరులైన యువకులతో కలుపుతారు. ఇందులో ఎలిజబెత్ షిఫ్ కథ చాల హృదయ విదారకమయినది.

జీవితంలోగే, మంచి కథ కూడ మంచిచెడుల సంపూర్ణతలోకూడి ఉంటుంది. కాని మానవ నైజ రహస్యములను ప్రదర్శింప దలచుకొన్నప్పటికీ, అందులోని రాక్షసం మాత్రమే సూటిగా ప్రదర్శించడం ఉత్తమ కళాశిల్పికి చెందిన రచనకాదు. అందుచేత, 'మన్మథరాజ్యం' ఆకర్షణీయమైన కథ అయినప్పటికీ, తగిన సంపూర్ణతలేమి, కళాభావం కోల్పోయింది. దీనిని తెలుగులోకి అనువదించిన శ్రీ. దేశపతిరావుగారి శైలి, చాలా సరళమై తగినట్లుగానే వుంది.

నాగార్జున

పిల్లల నవల. రచన: శార్వరి. పబ్లిషర్సు పద్మశ్రీ అండ్ కో, చిత్తూరు. మూల్యం రూ 1—50 లు.

బాల సాహిత్యం నేటిది కాదు. అనాదినుంచీ ప్రపంచంఅంతటా, పిల్లలకోసం కథలు,పద్యాలు, పాటలు వెలిశాయి. లోకంలో, ఎక్కడపుట్టినా ఏవాడు పుట్టినా, బాలసాహిత్యానికంతా ఒకటే ఉద్దేశం. పిల్లలకు వినోదం కలుగాలి. పిల్లలకు సద్భావాలు కలుగాలి. లోకజ్ఞానం వారికు గుర్తెరగాలి. పిల్లల మనస్సులు వికసించాలి. ఎందు కనగా, పిల్లల తరిఫీదులో వినోదంతో కలిపిన శిక్షనే ప్రాధాన్యం వహిస్తున్నది.

శార్వరిగారు కూడ ఇటువంటి సదాశయాలతోనే నాగార్జున చరిత్రను వినోదంగా పిల్లలకు తెలియజేయడానికి పూను కున్నారు. కాని పిల్లల కోసం ఈ కథను రచించకముందు, నాగార్జునుని గూర్చి వేదున్న చరిత్రనంతా సమగ్రంగా ఎరుగవలసిన విధి వారికుంది. కాని ఈ నవలను చదివినప్పుడు ఆ ప్రథమ విధిని వారు నిర్వహించినట్లు తోచదు. అంతే కాదు. మన ప్రాచీన హిందూ దేశ చరిత్రను కూడవిస్మరించి, వారికథారచనకు పూనుకొనినట్లు తోస్తున్నది. ఏలనన, వా రుదహరించిన ఉదయనుడు, మొకిత్యును నామములు, నేటివరకు చరిత్రలో ఎరిగిన శాతవాహన వంశజాలలో కానుపించవు. వారు పేర్కొన్న చతుర సేనుడనురాజుముగధనుఎప్పుడు పాలించాడో ఏచరిత్రకారుడూ నిర్వచింపలేదు.

అయినప్పటికీ సుప్రసిద్ధుడయినవాగార్జునాచార్యుల కథను ఇటువంటి కల్పిత రాజులతో ఆయనగారు కలిపి అల్లినాడు. పసిపిల్లల నవలలో, పసిపిల్లలకు చారిత్రక సత్యం ఎరిగించవలసిన విధి, చారిత్రక నవలా రచయితకు ఎంతయినా ఉంది. రసవంతమయిన కథను శార్వరిగారు సృష్టించినప్పటికీ, చరిత్రలో ఏమాత్రం అతకని కథను శార్వరిగారు వ్రాశారు. నాగార్జునుడుగాక, ఈ కథకు మరొక పేరున నాయకుడున్న, చాల రసవంతమయ్యేది కరి ఇది. నాగార్జునుని యుదంతముగాని, వాటి చరిత్రనుకాని ఎరుగకుండ, నాగార్జుని పేరుతో, కాశీమజిలీకథలను స్ఫురింపజేయు ఈకథను, నవలా రూపమున వెలువరించుటకు ఉపక్రమించడమే అతి సాహసం. కాని ఈ పేరున ఈ గ్రంథమును అచ్చొత్తించి, ప్రచురించిన వారిది అంతకంటె మరీ సాహసం.

అద్వైతగ్రంథకోశము

కాంచీపురంలో ఉపనిషత్ బ్రహ్మేంద్ర మఠాధిపతులుగా ఉండిన ఇష్టసిద్ధీంద్ర సరస్వతీ స్వామి వారి శిష్యులచే ఇది సంకలితము. వెల: రు. 10—00. దేవవాణీ పరిషత్ దేశప్రియ పార్కురోడ్డు కలకత్తా వారిచే ప్రచురింపబడింది శ్రీ కాంచీ కామకోటి జగద్గురుదేవుల కిది సమర్పితమైంది.

అద్వైత సిద్ధాంతము మీద ఉపనిషత్తుల నుండి నేటిదాకా వెలువడిన గ్రంథాల సమగ్రమైన జాబితాలు ఆది రచించినవారిని గూర్చి లఘుచరిత్రలు ఇందులో సంకలితములయినాయి. ఇది ఒకనాడు సాధ్యమయ్యే కృషికాదు. ఆ మూ శాస్త్ర నిష్ణాతుల చిత్రములు కూడా సేకరించి చాలామనోహరంగా దీనిని అచ్చొత్తించినారు. ''కోశవాన్ ఆచార్యః'' అన్న సూక్తిని అనుసరించి యిలాటి అమూల్యకోశం చూచిన తరువాత నైనా జ్ఞానభాండారములయిన ఆయా అద్వైత గ్రంథాలు చదువవలెనని కోరిక యువకులలో రేకెత్తవచ్చు. యావద్భారతాన్ని సమీక్షించి యీ కేటలాగును తయారుచేసి, తమపేరును ప్రకటించుకొని గురుభక్త శేఖరుల కృషికి జోహార్లు.

మృత్యు ముఖంలోనుంచి తప్పించి సంసార సాగరాన్ని తరింపచేయడానికి సన్యాసిసేవను కల్పించారు. శ్రీ కామకోటి శంకరులని యిందులో సంకలన కర్తలు పేర్కొన్నారు. కాని వీరును పరివ్రాజకులని తెలుస్తున్నది. వారికి వందనసమర్పణ చేయడం ఆస్తికుల ధర్మం.

—ఆ. గో.

సాధన మకరంద

కర్త : పరమహంస పరివ్రాజకాచార్య అనుభవానంద స్వాములవారు : గుంటూరు జిల్లా, వెల రూ. 1—00.

స్వాములవారు జ్ఞానసాధనలు వ్రాశారు. స్వానుభవాలు వ్రాశారు. సామాన్య సాధనలూ వ్రాశారు. ఆహార నియమం దాకా వీరు వివరించారు. వచన మచ్చుకు :

''నడత బాగుండాలి. ఇతరుల మనస్సు నొచ్చచేయరాదు. పరనింద ఎవరి మన గొప్ప ఉన్నా అనరాదు.''

''ఈ గృహస్థులకు ఉన్న బాధ్యమే నాలుగు దినాల సన్యాసికి భిక్ష వేస్తే, అ యిక వారి అధికారం ప్రకారం ఉండాలని అలా చెలాయిస్తారు. అలాంటి వారికి లొంగిన వ్యర్థ సన్యాసిని కాదు.''

''నామీద గౌరవంచేత అనేక వందిగాయకులు, పూరికే వస్తారు. నా దగ్గర క్షేమం చేయడం వారికి గౌరవమని వారు వస్తూ వచ్చారు.''

వీరు చాలా పుస్తకాలు వ్రాసి, చాలామంది రాజపోషకులు, రాజపోషకులు, పోషకుల అచ్చు వేయించి వినియోగిస్తున్నారు. అందులో ఇది ఒక గ్రంథం.

గీతా జ్యోతి

కృతికర్త : శ్రీ. రామప్ప, కొత్త చెరువు, గొండ తాలూకా, వెల రూ. 2—50.

ఇది భగవద్గీతకు తెలుగు పద్యానువాదం మీద ఉపన్యాసాలు, వ్యాఖ్యానాలు టిప్పణులు లు తెనిగింపులు వెలకొలదిగ వస్తున్నాయి. తెలుగు నుడికారంతో మూలాన్ని అనువదించడం ఒక కష్టం. అసలు గీతకు సంప్రదాయకు అయిన భావాన్ని తెలిసికోవడం ఒక కష్టం. రెండు కష్టపడకుండానే యీ గ్రంథం లో పోతున్నారు కొంతమంది. ముందుగా ఖ్యాతనాషచేసి గీతా మాధుర్యాన్ని అనుభవ తెచ్చుకుని మీదట నిభాషలోనైనా అనువదించి చెప్పవచ్చు. ఈ అనువాదం చూచాక స్పష ఆ మాట చెప్పవలసి వస్తుంది. మచ్చుకు ''...వ్యాన్'' అన్న శ్లోకానికి వీరి తెనిగింపు —

దుఃఖపడలేన అర్జునా! దుఃఖపడగ
దగనివారికి బాంధవ్య తత్త్వమెంతో
పల్కుచుంటివి బ్రహ్మానుభవుల. దుఃఖ
పడరు చచ్చిన బ్రతికిన ప్రాణులకున.

—శ్రీ క. వేం. సు. దీక్షి







విజయవాడ: వెల్కం టాకీసువద్ద
తెనాలి బ్రాంచి : మెయిన్ రోడ్
వరంగల్ బ్రాంచి : ముఖరంజాహి రోడ్
వైజాగ్ : ఎ. వి. ఎన్. కాలేజీ రోడ్
అనకాపల్లి బ్రాంచి : గుండాలవీధి

తారాబలం - చంద్రబలం

22—3—1964 మొదలు 28—3—1964 వరకు

గ్రహస్థితి

మేషంలో గురుశుక్రులు. మిథునంలో రాహువు. ధనుస్సులో కేతువు. కుంభంలో శని. మీనంలో బు, సూర్య, బుధులు. మిథునంలో కర్కాటక నక్షత్రాలలో చంద్రుడు.

వ్యాపార భవిష్యత్తు

ప్రత్తి నూలు వస్త్రములు: నిలుకడ. బంగారం వెండి వస్తువులు: తేజీ. పసుపు: తేజీ.

మేషం

(అశ్వ, భర, కృత్తి 1 పా.)

వృత్తులలో, ప్రయాణాలలో, తొందరపాటు గూడదు. ఖర్చులకు, కలహాలకు దారితీసే పనులను మానుకొనండి. నిదానంగా అన్నిసమస్యలు దారికి వస్తవి. విరోధులు తమస్థితి తెలుసుకొని వెళ్లగొట్టుకొనేందుకు ప్రయత్నిస్తారు. వృత్తి వ్యాపారాలకు సంబంధించిన పనులలో అనుకూలత లభిస్తుంది. ఉద్యోగస్థులు అధికారులను కొంచెం మన్నికతో ఉండటం మంచిది. ఖర్చులు పెరిగే సమయం. ఇతరుల కివ్వవలసిన డబ్బునుగూర్చి తొందర పెట్టవచ్చు. అప్పుడప్పుడు స్వల్ప అనారోగ్యములతో, అభిప్రాయభేదాలతో కుటుంబ విషయాలు కొంచెం చికాకుపరచగల సమయం. ఓర్పు చాలా అవసరం. ఆరోగ్యం శ్రద్ధగా చూచుకొంటుండాలి. శ్రమతోకూడిన పనులను, ప్రయాణాలను సాధ్యమైనంతవరకు తగ్గించడం మంచిది.

వృషభం

(కృత్తి 2, 3, 4 పా, రోహి, మృగ 1, 2 పా)

మీ గొప్పతనం, మీ విద్యావివేకాలు బాగా రాణించగల సమయం. సాహిత్యమున జయం. సాటివారిలో గౌరవం. పెద్దల సానుభూతి, బంధుపూజ్యత—మొదలగు శుభఫలాలు సమకూరుతవి. ఏదోవిధంగా డబ్బువస్తూఉంటూ పోతూ ఉంటుంది. ఒక్కొక్కప్పుడు అనవసరంగా ఖర్చుచేస్తుంటారు. ఆస్తిపాస్తులను అమ్మకం మార్పుటంచేటపనులు అనుకూలించి ఆదాయం చేకూరుతుంది. ఉద్యోగ వ్యాపారాలు లాభదాయకంగా సాగిపోతుంటవి. శుభములగూర్చి తలపెట్టిన ప్రయాణాలు సంభవిస్తవి. సంతానప్రాప్తి శుభకార్యాలోచనలు సుముఖంగా కలిసిరాగల సూచన లున్నవి.

మిథునం

(మృగ 3, 4 పా. ఆరు, పున 1, 2, 3 పా.)

మాటపట్టింపులకే ప్రాధాన్యతనిచ్చి పనులను భంగంకలిగించుకోవద్దు. వ్యావహారికసమస్యలు రాజీగా పరిష్కారానికి వస్తవి. విరుద్ధభావం గలవారుకూడా ఈ సమయంలో మీ దారికివచ్చి మీమార్గాన్ని అనుసరిస్తారు. ధనసంపాదనమార్గాది విషయాలలో అనుకూలత లభిస్తుంది. విలాసాలకు, కుటుంబానికి విరివిగా ఖర్చు అవుతుంది. వ్యాపారం లాభదాయకంగా సాగుతుంది. ఉద్యోగంలో అధికారుల మెప్పు పొందగలుగుతారు. ... ఇంగ్లాండు అవసరం. కొందరికి తలవని తలంపుగా బదిలీలుగాని సూచనలున్నవి. కుటుంబ విషయాలు ప్రశాంతంగా సాగిపోతుంటవి. శుభవార్తలు అందుతవి.

కర్కాటకం

(పున 4 పా. పుష్య. ఆశ్లే)

ఎప్పటికప్పుడు ఎదురుచూడని ఆటంకాలు సిద్ధమవుతుంటవి. పనులు జరుగుటలో విదానం తప్పదు. విశ్వాసంలేని వ్యక్తుల ప్రవర్తన మీ ప్రశాంతతకు భంగంకలిగించవచ్చు. అనవసర ప్రయాణాలు, ఖర్చులను తగ్గించటం, ఆరోగ్యం శ్రద్ధగా చూచుకోవటం ముఖ్యం. కలహాలకు, కలహాలకు దారితీసే పనులను పాటించకండి. ధనలోపం కనుపించదు. ఏదోవిధంగా మీ అవసరములకు తగిన ఆదాయం సమకూరుతుంది. వ్యాపారంలో క్రమాభివృద్ధి కనుపిస్తుంది. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. విసుగుదల తోస్తుంది. విగ్రహించి మీ బాధ్యతను సక్రమంగా నిర్వహించ గలుగుతారు. సాటివారిలో గౌరవం లభిస్తుంది. కుటుంబంలో సుఖ సంతోషాలు లభిస్తవి.

సింహం

(మఖ పూ ఉత్త 1 పా)

క్రొత్తమార్గాలలో కొంత కలసిరాగల సూచనలు అగుపిస్తవి. కాని వాటి యథార్థస్వరూప స్వభావములను తెలుసుకోకుండా కార్యరంగంలోకి దిగటం మంచిదికాదు. ఇతరుల వలపోలు, సహాయాలు నమ్మతగ్గవికావు. డబ్బుఖర్చుచేసే సందర్భాలలో యోచన అవసరం. మోసాలకు గురికాకండి. తలవనితలంపుగా మీ ఆలోచనలకు తగిన అవకాశములు, ఆదాయం, అందివస్తవి. వ్యాపారం విరివిగా చేయగలుగుతారు. కాని ఆశించినంతగా లాభాలు సమకూరవు. ఉద్యోగములలో కార్యభారం, శ్రమ అధికం. తగినప్రయోజనం పొందగలుగుతారు. నూతనోద్యోగ ప్రయత్నములకు అనుకూల సమయం. శుభవార్తలు అందుతవి. ప్రయాణాములకు కార్యసిద్ధి. కుటుంబ విషయాలు ప్రశాంతంగా సాగిపోచుంటవి.

కన్య

(ఉత్త 2, 3, 4 పా. హస్త, చిత్త 1, 2 పా.)

గ్రహబలం సామాన్యంగా ఉన్నది. తలచిన పనులు ఏదోవిధంగా సానుకూల మవుతవి. కాని ఆశించినంతగా ప్రయోజనం కనుపించకపోవచ్చు. ప్రస్తుతం మీ ఆరోగ్యం, పిల్లల ఆరోగ్యంకూడా అంతబాగుండదు. కళత్ర బంధువర్గంవల్ల కొంత సహాయ సహకారాలు లభిస్తవి. వివాదాలతో నున్న కొన్నిసమస్యలు రాజీగా పరిష్కారానికివస్తవి. ప్రయాణములకు కార్యసిద్ధి యును, గౌరవ ధన లాభములును సమకూరుతవి. ఉద్యోగ, వ్యాపారాలలో సామాన్యానుకూలం. నూతనప్రయత్నములను కొంచెం విరామించటం మంచిది. దైవకార్యాలు నెరవేరుతవి. ధనసంబంధంగా కలహప్రసంగాలు రాగలసూచనలున్నవి. ఓర్పుముగుల అవసరం.

తుల

(చిత్త 3, 4 పా., స్వాతి, విశాఖ 2, 3 పా.)

అన్నివిధాలా స్వస్థత సమకూరుతుంది. తలచిన పనిని సాధించగలుగుతారు. అధికారుల ఆదరాభిమానాలు లభిస్తవి. అందివచ్చిన అవకాశాన్ని వదలలేక వ్యాపారంలో శక్తికిమించిన భారాన్ని పెంచుకోవలసి వస్తుంది. సాధ్యమైనంతవరకు ఋణభారం పెరుగనీయకండి. నూతన వ్యాపారాది పరిశ్రమలలో ప్రస్తుతం ఆదాయం కలసిరాకపోయినా ముందుముందు ఫలితం పొందగలరు. ... మార్పులు రాగలసమయం. ప్రయత్నించటం అవసరం. ఆరోగ్యం శ్రద్ధగా చూచుకొనుట ముఖ్యం. శుభవార్తలు అందుతవి. సుముఖంగా ప్రయాణాలు సాగుతవి. కుటుంబంలో సుఖ సంతోషాల నిమిత్తం ఖర్చులు పెరుగుతవి.

వృశ్చికం

(విశా 4 పా., అనూరాధ, జ్యేష్ఠ)

ఎదురుచూడని ఆటంకాలు, ఆశాభంగాలు సిద్ధమవుతూ మీశక్తిని పరీక్షిస్తుంటవి. అనవసర పగుళ్ళతిప్పట, ధనవ్యయం విశేషంగా ఉంటవి. పరిస్థితుల ననుసరించి మీరు ఎంతతగ్గియున్నా, ఏదోవిధంగా మిమ్ము విమర్శించి వివాదాలకు లాగేవారుంటారు. విభ్రాంతి, విగ్రహం అవసరం. ఆరోగ్యం శ్రద్ధగా చూచుకొనుట ముఖ్యం. వ్యాపారంలో పెట్టుబడులు చాలని లోపం కనుపిస్తుంది. ఉపాయంగా మీ వ్యాపారాన్ని ముందుకు నడిపి స్వల్పలాభాలనుసమకూర్చుకొని కలుగుతారు. ఉద్యోగాలలో విశేషఫలితాన్ని ఆశించ తగినసమయంకాదు. అనుమానపరులను కొంచెం కనిపెట్టి ఉండటం అవసరం. తలవనితలంపుగా ద్రవ్యంసమకూరి కొంత మనశ్శాంతి లభిస్తుంది.

ధనుస్సు

(మూల, పూర్వా షా., ఉత్తరా షా., 1 పా.)

మీకు గ్రహబలం బాగుంది. తలచినపనులు నిరాటంకంగా కొనసాగుతవి. సంఘంలో, సహిత్యంలో మాట చలామణి మర్యాద మన్ననలు బాగుంటవి. మీమూడిమమ్మకాలవల్ల వ్యావహారిక, ఆర్థిక విషయాలలో కొన్నిచిక్కులను ఎదుర్కోవలసివస్తుంది. నమ్మించి మోసగించే వారుంటారు. మెలకువ అవసరం. వ్యాపారం లాభదాయకంగా ముందుకుసాగుతుంది. ఉద్యోగంలో కార్యభారం, శ్రమ అధికం. అధికారుల మన్ననలు గ్రహించి మెలగాలి. నౌకరులకు పనులు వీలుకారులు వీయటంతగదు. అవసరములకు తగిన ఆదాయం సమకూరుతుంది. కుటుంబంలో శుభకార్యాలోచనలు సుముఖంగా సాగుతవి.

మకరం

(ఉషా 2, 3, 4 పా, శ్రవ, ధని 1, 2 పా)

ఇంతకుముందుకన్నా మీపరిస్థితి కొంత మెరుగ్గా కనుపిస్తుంది. ఆశయములకున్నపనులు అనుకూలంగా కలసివస్తవి. వృత్తిమార్గంలో ప్రోత్సాహం, గొప్పవారితో స్నేహం, కోరిన సాయం లభిస్తుంది. తలవనితలంపుగా ద్రవ్యము సమకూరి తొందరలు తీరుతవి. మీ వెన్నువలన వ్యాపారంలో కొంతప్రయోజనాన్ని పొదిస్తారు. ఉద్యోగంలో అభివృద్ధికరమగు మార్పులురాగల సమయం. కొందరికి వేతనాభివృద్ధితో బదిలీ కాగల సూచనలున్నవి. కుటుంబ విషయాలలో సామాన్య ఇబ్బందులు కనుపిస్తున్నా మీ శుభ సంతోషాలకు లోపంరాదు.

కుంభం

(ధని 3, 4 పా., శత, పూ. భా 1, 2, 3 పా.)

గ్రహస్థితినిబట్టి ప్రస్తుతం ఏ సందర్భంగాను విశేషఫలితాన్ని ఆశించతగినసమయంకాదు. సమయోచితంగా వ్యవహరిస్తూ సమయంకొరకు వేచియుండటం మంచిది. సంబంధంలేని వ్యక్తులకు, వ్యవహారాలకు సాధ్యమైనంత దూరంగా ఉండటం మంచిది. ఎదుటివారి మంచికోసం చెప్పినా అట్టిది వికటించి విరోధాలకు దారితీసే అవకాశా లున్నవి. ప్రసంగాలలో విభ్రాంతి అవసరం. ఆరోగ్యం అంతబాగుండదు. నిర్లక్ష్యం పనికిరాదు. అనుకోకుండా ఆదాయం లభిస్తుంది. అదేవిధంగా ఖర్చుఅవుతుంది. అవసరములకు ఎదురుచూడక తప్పదు. బయటపడకుండా సమర్థించుకొంటూ ముందుకుపోగలుగుతారు. ఉద్యోగ వ్యాపారాలు సామాన్యానుకూలతతో సాగిపోతుంటవి. కుటుంబ విషయాలలో కొంత అసంతృప్తి తప్పదు.

మీనం

(పూర్వాభాద్ర 4 పా., ఉత్తరాభాద్ర రేవతి)

మీకు గ్రహస్థితి అంతగా అనుకూలిస్తుందని తోచదు. సాహసించి భారమైన పనులకు దిగకండి. సాధ్యమైనంతవరకు తిప్పటతోకూడిన కార్యకలాపాలను తగ్గించుకొని ఆరోగ్యంశ్రద్ధగా చూచుకొనుట ముఖ్యం. వ్యాపారంలో సమయోచితంగ ముందుకుసాగాలి. విశేషఫలితాన్ని ఆశించి లోతుకుదిగవద్దు. స్పెక్యులేషన్ ఫలించదు. ఉద్యోగంలో జాగ్రతచూపవలసిన సమయం. నౌకరులనునమ్మి మీబాధ్యత మరువకండి. రాబడి ఖర్చులు కూడా విశేషంగ ఉంటవి. ఇతరుల వ్యవహారాలలో తలదూర్చకండి. కుటుంబ విషయాలు ప్రశాంతంగా సాగిపోతుంటవి.

ఎంతో రుచిగా ఉంటుంది

లాక్టోవైటా

అద్భుతమైన ఆహార పానీయం.

VITALONE RESEARCH INSTITUTE PRIVATE LTD. MADRAS-21

"ప్రార్థన" [అజంతా శిల్పం] - లినోకట్. వేలూరి రాధాకృష్ణ

స్వీకారం

నక్షత్రమాల:

రచన: కొంచెల సూర్యనారాయణ, అగిరిపల్లి, కృష్ణాజిల్లా, వెల: 0—37 న. పై.

వైద్యవిద్యార్థి:

గ్రంథకర్త: డా. వై. సూర్యనారాయణరావు, వెల: రు 10, ప్రచురణకర్తలు, ప్రకాశకులు: ఆంధ్ర ఆయుర్వేదబోర్డు, మోతీగల్లి, చార్ మినార్, హైదరాబాదు—2.

విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ-4 వారి పుస్తకములు

1. చదరంగ యోధులు:

(ప్రేమచంద్ కథలు—2)

అనువాదం: వావిరి రామచంద్రరావు, వెల: రు 1—50.

2. వి. ఐ. లెనిన్ సామ్రాజ్యవాదం:

పెట్టుబడిదారీవిధానపు అత్యున్నత దశ:

రచన: వి. ఐ. లెనిన్, వెల: రు 1—75.

3. పాఠ్లాన్ పరిశోధనలు:

రచన: కొడవటిగంటి కుటుంబరావు, వెల: రు 0—75.

4. నాటక ప్రయోగం:

(వ్యాససంపుటి)

రచన: డాక్టర్ గరికిపాటి రాజారావు, వెల: రు 0—40.

5. మరో ఆరు-చిత్రాలు:

రచన: రాచకొండ విశ్వనాథశాస్త్రి, వెల: రు 1—00.

6. 'అతివాద' కమ్యూనిజం: ఒక బాలారిష్టం:

రచన: వి. ఐ. లెనిన్, అనువాదం: వరకాల పట్టాభిరామారావు, టి. యల్. నరసింహారావు, బి. రామచంద్రరావు, వెల: రు 1—75.

7. సోషలిజం: ఊహాజనితమూ, శాస్త్రీయం:

రచన: ఫ్రెడరిక్ ఎంగెల్స్, అనువాదం: కంభంపాటి సత్యనారాయణ, వెల: రు 1—25.

8. ఏం చేయాలి?

రచన: వి. ఐ. లెనిన్, అనువాదం: కంభంపాటి సత్యనారాయణ, వెల: రు 2—25.

జ్యోతిషరత్నావళి:

(ప్రథమభాగము)

గ్రంథకర్త: కూనపులి శేషావతార శాస్త్రి, శ్రీ దుర్గా జ్యోతిషవాస్తు సిద్ధాంతనిలయము, గవర్నరుపేట, విజయవాడ—2., వెల: రు 5—00.

ఇంట రంభలుండ:

రచన: కొడాలి గోపాలరావు, వెల: రు 2—00 ప్రతులకు: ఆంధ్రరత్న బుక్‌డిపో, తెనాలి—2.

శ్రీరామ సాముద్రికము:

రచన: వి. వి. రావు, మూల్యం: రూ 6—00, ప్రకాశకులు: శ్రీ రామా బుక్ డిపో, మెయిన్ రోడ్డు, కాకినాడ.

శోభనపు రాత్రి:

(సాంఘిక నాటకం)

రచన: కొడాలి గోపాలరావు, వెల: రు 2—00, ప్రతులకు: ఆంధ్రరత్నబుక్ డిపో, తెనాలి.

కెన్నెడీ హత్య:

రచన: అంబడిపూడి, వెల: రు 1—00, ప్రతులకు: విజయవాడ మార్కెట్ మ్యాన్, విజయవాడ—3.

శ్రీరామ ప్రభాత సేవ పర్యంక సేవ:

కూర్పు: శ్రీ యర్రా హృషికేశవరావు, భువనపల్లి, వెల: రు 1—00, ప్రచురణ: శ్రీ వేణుగోపాల భజనసమాజం, అగ్రహార గోపవరం (వయా) పెప్పర, ప. గో. జిల్లా.

సౌందర్యలహరి:

(శంకర భగవత్పాద కృతము, ఆంధ్రానువాద పద్యసహితము), అనువాదకుడు: మద్దూరి సాంబయ్య, వెల: రు 1—00, ప్రతులకు: మద్దూరి సాంబయ్య, రామలింగేశ్వరపేట, తెనాలి.

దురాక్రమణ:

(పక్షతవూల)

కృతికర్త: నున్నం వీరరాజకవి, ప్రతులకు: నున్నం వీరరాజ అండు సన్సు, వన్నెలవీధి, విశాఖపట్నం—1.

బాలగీతి:

రచన: చలవాది హనుమంతరావు, బరన్‌పేట, నరసరావుపేట, మూల్యం: 0—75.

అంబికా స్తవ కదంబమ్:

రచన: పన్నాల రాధాకృష్ణశర్మ, వెల: రు 0—25, ప్రతులకు: మాతృశ్రీ గ్రంథమాల, జిల్లెళ్ళమూడి (పొన్నూ), (వయా) బాపట్ల.

ప్రజాస్వామ్య భావనాశక్తి

ది పవర్ ఆఫ్ డెమొక్రాటిక్ ఐడియా మూలందీనికి. రాక్‌ఫెల్లర్ సోదరుల నిధి ప్రత్యేక విషయ పరిశీలనాసంఘం వారి ఆరవ నివేదిక: శ్రీ పి వి. ప్రసాదరావు అనువాదం. క్రౌన్ సైజు 86 పేజీలు. మూల్యం: రూపాయిన్నర. ప్రచురించినది: అద్దేపల్లి అండ్ కో, సరస్వతి పవర్ ప్రెస్, రాజమహేంద్రవరం.

గుంటూరు మండల సర్వస్వం: 1964

సంపాదకుడు: దరువూరి వీరయ్య, వెల: సాదా ప్రతి రు. 12—00, మేలుప్రతి రు. 15—00

THE HINDU COLLEGE MAGAZINE, GUNTUR: 1963-64:

Edited and Published by Sri. P V. Ramana Rao, M.A., Official Principal.

CENSUS OF INDIA, 1961:

Volume XII—Part VI—No 36 Village Survey Monographs of Punjab; Price: Rs. 4.55; Copies can be had from Superintendent of Census Operations, Punjab, Chandigarh.

కృషిపత్రిక

వసంతోత్సవ సంచిక: సంపాదకుడు: ముదిగొండ సుబ్రహ్మణ్యశర్మ, వెల: రు. 3—00, ప్రతులకు: కృష్ణపత్రిక: హైదరాబాద్—1.

శ్రీ శ్రీ నాదెళ్ళ పురుషోత్తమకవివర శతవత్సర జయంత్యుత్సవ సంచిక

ప్రతులకు: నాదెళ్ళ పురుషోత్తమ శాస్త్రి, జగన్నాథపురం, బందరు.

శ్రీ మద్బాదరాయణ ప్రణీత బ్రహ్మ సూత్రములు

(శ్రీ శాంకర శారీరక భాష్య— తదాంధ్రానువాద, విశేషాంశ సమేతము), రచయిత: పాటిబండ సూర్యనారాయణామాత్యులు, మూల్యము: రు. 5—00, ప్రకాశకులు: పాటిబండ ప్రసాదరావు, అడ్వకేటు, అరండల్‌పేట, గుంటూరు.

రిజర్వుబ్యాంకు- దానివిధులు.

కార్యకలాపములు

అనువాదము: డా. బి. సర్వేశ్వరరావు, వెల: రు. 1—00, పోస్టేజి అదనము, పబ్లిషర్స్: రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా, మద్రాసు—1.

కొమరిపాలెంపంచాయితీ సమాచారం

కూర్పు: పి. రామకృష్ణారెడ్డి.

త్రిధాతు సర్వస్వము:

గ్రంథకర్త: ముక్కామల వెంకటశాస్త్రి, బకింగ్‌హామ్‌పేట, విజయవాడ—2, వెల: రు. 6—00.

శ్రీ మద్బాదరాయణ ప్రణీత బ్రహ్మ సూత్రములు

(శ్రీ శంకర శారీరక భాష్య—తదాంధ్రానువాద విశేషాంశ సమేతము) — ద్వితీయాధ్యాయ ప్రథమపాదము.

ఆంధ్రానువాదకులు: పాటిబండ సూర్యనారాయణామాత్యులు, మూల్యము: రు 5—00 ప్రకాశకులు: పాటిబండ ప్రసాదరావు, అడ్వకేటు, అరండల్‌పేట, గుంటూరు.

చికిత్సా సారతంత్రము:

గ్రంథకర్త: రాజీ (రాజ్జి) శ్రీనివాసశాస్త్రి, భారతీయ రసాయనశాల, విజయవాడ—3, మూల్యము: రు. 3—25.

Builders of Modern India
KASTURI RANGA IYENGAR.
By V. K. Narasimhan; with a foreward by Dr. C. P. Ramaswami Aiyar. Published by the Director, Publications Division, Delhi-6.
THE WAY TO END WAR & MAHATMAJI CAN SAVE THE WORLD:
By S. Surya Row; Forward by: Srt. D. Sanjivaiah, Price: Rs. 10. For Copies: Author, Lalita Colony; Visakhapatnam-4 (South India).

పానుపాగింది- వాటిక

రచయిత: కె. శ్యాలన్న, మూల్యము: 50 న. పై. ప్రచురణ, విద్యార్థి సంఘము, ప్రభుత్వోన్నత పాఠశాల, గద్వాల.

పాటిబండ సూర్యనారాయణగారి రచనలు

1. హనుమత్ప్రవరాజము, 2. ఆంధ్ర భగవద్గీత. వెల రు. 1—00.

కోరుమామిడి - మరికొన్ని కథలు

రచన: క్రొవ్విడి లక్ష్మన్న, వెల: మూడు రూపాయలు, ప్రతులకు: దేశికవితామండలి, విజయవాడ—2.

అగ్నిశిఖలు- మంచుజడలు

(కవితాసంపుటి)

రచన: కమ్మిశెట్టి వెంకటేశ్వరరావు, మూల్యము: రెండు రూపాయలు, ప్రతులకు: అమరసాహితి, 14—3—112, గోషామహల్, హైదరాబాద్.

శ్రీ విశ్వేశ్వర గ్రంథాలయము-దాహా బలేంద్రుని గూడెము

ఆరవ సంవత్సర కార్యనివేదిక.

ఆంధ్రాహాలీవుడ్- తెలుగు సినిమా మాసపత్రిక

సంపాదకుడు: ఎన్. రామం, విడి ప్రతి 10 న. పై. కార్యాలయం 16, శివన్‌కోయిల్ దక్షిణ వీధి, మద్రాసు—24.

పీతాలు జిరుపడది - కథల సంపుటి

రచన: పూసపాటి కృష్ణంరాజు, మూల్యం: రు. 2—25, ప్రతులకు: శ్రీ పద్మప్రియ ప్రచురణలు, విశాఖపట్నం—4.

పశు వైద్య రత్నావళి

రచయిత: డా. కె. వెంకటనారాయణ, వెల: రు. 2—00, ప్రతులకు: కోవెన్ పబ్లికేషన్ హౌస్, మెంటేపూడి, వయా: వీరవాసరం, ప. గో. జిల్లా.

గ్రామవాణి- (మాసపత్రిక)

ఆంధ్రప్రదేశ్ సమాచార పౌరసంబంధాల శాఖ డైరెక్టర్ వారి ప్రచురణ, హైదరాబాద్.

కూనలమ్మ పదాలు

రచన: ఆరుద్ర, వెల: ఒక్క రూపాయి, ప్రతులకు: జ్యోతి బుక్సు, విజయవాడ—2.

కలియుగ వైకుంఠము

అనుగర్ల వెంకటేశ్వరస్వామి కళ్యాణము, రచన: ప్రత్తిగోడువు రామవరాజు, వెల: రు: 1—50, ప్రతులకు: ప్రత్తిగోడువు రామవరాజ ఈమని(పొన్నూ), తెనాలి తాలూకా.

హరిహరనాధతత్త్వము

(5 వ పేజీ తరువాయి)

వట్లు తోస్తుంది. మరియొక విశేష మేమంటే తిక్కన మొదట మహాకవి— తరువాత వేదాంతి. ఉపనిషద్వేదాంత వాక్యములను 'మహాకవిత్వదీక్షా విధినంది' ఆయన ప్రపంచించినవాడు. సాకారమూర్తియైన హరిహర నాథుని విరోధాభాసమూలకముగా చమత్కరించి వర్ణిస్తాడు. అంతలోగహనమైనయోగ, సాంఖ్యమార్గంలోకి దివ్వున ఎగిరిపోయి అద్వైతంలో దుర్లభ వగమునంకలవాడు అవుతాడు. తిక్కన సోమయాజిలోకొత్తరకవి— ప్రాచీనబహ్మావాది.

ఆరవప్రశ్న- సోమయాజిద్వేయం ఏమిటో తెలుస్తూనే ఉంది. తనకు సంబంధించినంత వరకూ 'బ్రహ్మానందస్థితి, జనవనమంణరాపత్యము' ఆంధ్రవలికిమై చిపు ఈమోదిముధన సకలవస్తువాహనాదులచేతను, భార్యాపుత్రాదుల చేతను సిద్ధించు లౌకిక మోదమా, లేక ఆత్మ సమ్మోదమా? ఆయన విస్మరించి చెప్పలేదు. నేనును చెప్పజాలను. ఎవరికి వారు వితర్కించుకోవలసిందే. ఇంతే.

భీష్మ ఏకాదశి

(5 వ పేజీ తరువాయి)

శరపంజర ఏకాదశి యనవచ్చును. కాని అది గీతైకాదశి కాదు. భీష్ముడు పడిపోయిననాటినుంచి 58 వ దినమున నిర్యాణము పొందినాడు. అనగా ఆతడు మాఘ కృష్ణపక్ష అష్టమినాడు వరణించినాడు. కాబట్టి మాఘకృష్ణ ఏకాదశి భీష్మఏకాదశి కాదు. మాఘ కృష్ణ అష్టమినాడే ఉత్తరాయణప్రవేశమయినది. దానికోసమే భీష్ముడు కనిపెట్టుకొనియున్నాడు. కాని కృష్ణపక్షములో మరణము కలుగకూడదని శాస్త్రమున్నది. భగవద్గీత "ధూమో రాత్రి స్తథా కృష్ణ షణ్మాసా దక్షిణాయనమ్" అని చెప్పి కృష్ణపక్షములో చనిపోవువారికి పునర్జన్మము కలదని చెప్పుచున్నది. ఈ విషయము భీష్మునికి తెలుసును. ఐనా భీష్ముడు ఆ అష్టమి మానవునకు మొదటి పదిదినములలో వున్నది కాబట్టి అది శుక్లపక్షమైనట్లే తలంచవలెనని సమాధానపడినాడు. కాబట్టి ఈ మార్గశిర శుద్ధ ఏకాదశి, శరపంజర ఏకాదశి కాని, గీతైకాదశి కాదు. భీష్మఏకాదశికూడ కాదు.

—చి. భీమసేనారావు.

శ్రీ కామకోటిజగద్గురు

(7 వ పేజీ తరువాయి)

ఏది ప్రధానము? అని మిమర్శచెన్నున్న సమయం. దేశీయ మహాసభయొక్క నిర్మాణ కార్యక్రమాన్ని ప్రచారం చేయుటకు గాంధిగారికి, అందుకు ఒక నిధినికూడ సేకరిస్తున్నాం. మతపీఠమునందాచార్యులై ఉన్న శ్రీవారిపునీతబుద్ధి వైభవాన్ని, లౌకిక వైదిక వ్యవహార దక్షతను, ఉదార దృక్పథాన్ని గురించి ఈ భారతి నాయకుడు హిందూస్థానాధికారి పతి ఎ. రంగస్వామి అయ్యంగారు, ఎస్. సత్యమూర్తి ప్రభృతులవలన వినియుండడంవల్ల ఈ పర్యటనలో వారిని దర్శించాలని నిశ్చయించుకొన్నారు. ఆ శుభసంఘటనం 1927 అక్టోబరు 15 వ తేదీన సంభవించింది. ఇది భారతదేశ చరిత్రలో ముఖ్య ఘట్టం. పాలఘాటు ప్రాంతంలో నెల్లిచ్చేరి గ్రామంలో మకాం చేసియున్నారు స్వామివారు. అప్పటిపవిత్రమైన గోశాలలో గాంధిగారు ఏకాంతంగా శ్రీవారిని దర్శించేందుకు ఏర్పాట్లు చేయబడ్డాయి. వారివెంట ఒక రిద్దరు మాత్రమే లోపలికి వెళ్ళడానికి అనుమతింపబడింది. పత్రికా ఎలేఖరులకు ప్రవేశం యీయబడలేదు. గాంధి మహాత్ముడు లోనికి వెళ్ళగానే భారతీయ సంప్రదాయంలో స్వామివారికి అభివాదనం చేశారు. అంతకుముందు చిరకాలంనుంచే శ్రీవారు ఖద్దరు కాషాయమేకాని మరొకటి ధరించడం ఆచారం లేదు. శుద్ధ స్వదేశవస్త్ర కాషాయం ధరించివట్టి నేలమీద కూర్చున్న శ్రీ స్వామివారి మూర్తిని చూడగానే గాంధిగారి చూపు పరమ సాత్త్విక తేజో విరాజితమైన ఆముఖమండలంలో లగ్నమయింది. వారి మనస్సు పరమ శాంతిని పొందెను. వారు కొంతసేపు అలా చూస్తూనే ప్రశాంత గంభీరంగా మౌనం ధరించారు. అనంతరం సంస్కృతంతో శ్రీవారు వారిని కుశలప్రశ్నలుచేస్తూ, కూర్చుండుడని ఆజ్ఞాపించారు. గాంధిగారున్నూ క్రిందనే కూర్చుని మరియు తనకు సంస్కృతం మాట్లాడే అలవాటు లేదనిన్నీ హిందీలో ప్రస్తావించడానికి అనుజ్ఞ దయచేయుమని కోరారు. సంస్కృతంలో ఎవరైనా మాట్లాడితే అర్థంచేసుకోగల వన్నారు. హిందీలో గాంధిగారు, సంస్కృతంలో శ్రీవారు ప్రసంగించేసి ఉభయులూపరస్పరాభిప్రాయాలు అర్థంచేసుకున్నారు.

దేవుడు గలడనే విశ్వాసం ప్రధానం చేసికొనియే రాజ్యమైనా వ్యవహరించాలి. అందు కనునైన రాజ్యాంగవ్యవస్థ జరుగాలి. ఆత్మచింతనం ఉపేక్షించి కేవలం మానవశక్తిని, పశుబలాన్ని వినియోగించి యేర్పరచుకునే ఏ రాజ్యాంగమైనా శాంతిభద్రతా రహితమై, నశ్వరమై పోతుంది. ఈ యథార్థాన్ని లోకానికి మీరు బాగా చాటిచెప్పాలి మేము కోరుతున్నా మనియు, హరిజనుల దేవాలయ ప్రవేశం విషయంలో ప్రాచీన శాస్త్ర విశ్వాసంగల ప్రజలు మనదేశంలో ఎక్కువమంది విముఖులుగా ఉన్నారు కాన, బహుజన మనోభావాలకు భిన్నంగా ఏ మార్పు అయినా హింసాత్మకమే అవుతుంది కాన, హింసా విముఖులయి యున్న తామునుదీర్ఘంగా ఈ విషయం ఆలోచించవలసి యున్నదనియు, సత్యము, అహింస, ఆస్తేయము, దానము, ఇంద్రియ నిగ్రహం—అను ఈ అయిదు ధర్మాలు సార్వజనీనములు, సార్వకాలికములు, సర్వసాధారణము లనియు, సర్వప్రకార నీతి మత ధర్మములూ వీని రూపాంతరములే యనియు శ్రీ జగద్గురువులు సెలవిచ్చిరి. ఆ వివాదట పరమార్థములయిన పెక్కు విషయములను గూర్చిన సంభాషణం జరిగింది. ఉభయులూ కొన్ని విషయాలలో భిన్న దృక్పథం గలవారైనా పరస్పర గౌరవ విశ్వాస స్ఫూరకంగాను, పరస్పర ప్రగాఢ స్నేహపురస్సరంగాను సంభాషించుకున్నారు. అంతరమైన ప్రేమతో కూడిన వారి మాటలు వాదోపవాదాలు, ఒకరి నొకరు అర్థం చేసుకొనడానికి అనువుగా హృదయాలను దాచుకోకుండా ఉండే ఒక ఉదాత్తస్థాయిలో జరిగాయి. తన హార్దమైన భావాలను దాచక, జంకక, వెలిబుచ్చడంలో గాంధిగారు ప్రప్రథములు. ఇతరుల అంగీకారా నంగీకారాలలో నిమిత్తంలేకుండా తానుగా నమ్మిన దానిని చెప్పుట వారి స్వభావం. ఎవరైనా తనన్నది కాదన్నా, వ్యసనపడేవారు కారు. అంతేకాక వారి ప్రతివాక్యంలోనూ అంతరమైన ఒక దృఢ నిశ్చయం, కార్యదక్షత ఉట్టిపడుతూ ఉంటుంది.

—శ్రీ క. వే. సుం. దీక్షితులు

శిల్ప ఖండాల విశిష్టత

(5 వ పేజీ తరువాయి)

కొంతసత్యం లేకపోలేదు. అందువల్లనే అంతకు పూర్వపు శిల్పాలలో దేవులు, దేవతలూ మానవ రూపాలలోనే చిత్రింపబడుతూ వచ్చారు. ఈ శిల్పంలో శంఖంధరించి నిలిచిన విష్ణుమూర్తికి ఇతర పంచవ్యూహచిత్రాలకూ ఎక్కువ వ్యత్యాసం లేదు.

ఇంకో విశేష మేమంటే ఆనాడు విష్ణోరు సింబలిజం ఎక్కువగా ప్రచారంలోవున్నట్లు తోస్తున్నది. అందువల్లనే లక్ష్మి నరసింహమూర్తి వక్షస్థలంమీద శ్రీవత్సంగా చిత్రింపబడింది. ఇది బౌద్ధ శిల్పాలలోగల ఆచారం.

నాగార్జునకొండలో 3వ శతాబ్దికి చెందిన శిలాశాసనాలు కొన్ని లభించినాయి. వీటివల్ల పశ్చిమప్రాంతాలనుంచి అనగా ఆభీరదేశంనుంచి వచ్చిన వైష్ణవసాంప్రదాయం క్రమపరిణతి చెందిందీ ప్రాంతంలోనని తెలుస్తున్నది. వాటిలో అష్టభుజస్వామి మొదలైన వైష్ణవ దేవతల నామాలు ఉటంకించబడినాయి. "దేవ ప్రవరదేవస్య, పురాణపురుషస్య నారాయణస్య" వంటి శ్లోకాలవల్ల ఆభీరులు వైష్ణవ భక్తులనే విషయం తేటతెల్లమవుతుంది.

అంతకుముందుకాలానికి చెందిన వైష్ణవ శిల్పాలేవీ శేనందున కొండవాటులో లభించిన ఈ శిల్పాల విలువ ఎంతో ఎక్కువగా గోచరిస్తున్నది. అయితే నాగార్జునకొండ ప్రాంతంలో లభించిన శాసనాలలో అష్టభుజస్వామి వర్ణించబడ్డాడు. కాని ఆమూర్తి ఎక్కడా లభించలేదు. ఈ పలకలో శిల్పాలు విష్ణువును వర, మృగరూపాలలో చిత్రించడమనే దానికి ఆరంభదశ అవుతుంది. కనుక ఈశిల్పంయొక్క ప్రాముఖ్యం వర్ణనాతీతం. దీనిని పురాతత్త్వ పరిశోధకులు, కళోపాసకులు, శిల్పశాస్త్రజ్ఞులు సంతోషంతో స్వీకరిస్తారని, ఆనాటి శిల్పప్రావీణ్యమునకు నమోవాకార్పిస్తారనీ నమ్ముతున్నాను.

మన పంచవర్ష ప్రణాళికలు

(5 వ పేజీ తరువాయి)

అనేకవిషయాలు అనుకూలించాలి. మనకున్న ఆర్థికకష్టాలు తక్కువ. ప్రజలతో విద్యతక్కువ. జనాభా ఎక్కువ. ఇన్నిఇబ్బందు లున్నా మనదేశం పొందిన ప్రగతి ఎంతో గర్వించదగింది.

కర్మిశమలు - ఉత్పత్తి

1961 నాటికూ తొలుతవాస్తే, గత వది సంవత్సరాలకన్నా పంటలు 46 శాతం అభివృద్ధిచెందాయి. పరిశ్రమలు రెండింతలైనాయి. ముడిఇనుము, మెకానికల్ ఇంజనీరింగ్, హెవీ కెమికల్ ఇండస్ట్రీస్ పెరిగాయి. విద్యుచ్ఛక్తి మూడురెట్లు పెరిగింది. అయినా డిమాండు ఎక్కువఅవుతూవుండడంవల్ల—కొరతగానేవుంది. రవాణాసౌకర్యాలు అభివృద్ధి చెందాయి. బొగ్గు, ఉక్కు, సిమెంటు, మొదలైనవి నమ్మర్థిగా ఉత్పత్తి చెయ్యగలిగాం. అత్యయికపరిస్థితి తో నిత్యజీవితావసరాలను తగ్గించి—దేశరక్షణ అవసరాలకు అగ్రతాంబూల మివ్వగలిగాం.

మనకున్న రాబడి

యుద్ధనిధికి ప్రజలు విరాళాలివ్వడంతో వెనుకంజవెయ్యలేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పన్నులు వసూలుచేయడంలో కూడా కృతకృత్యులు కాగలిగారు. మన మొంత ప్రయత్నించినా 200 మందిలో ఇన్‌కంటాక్సు కట్టే వ్యక్తి ఒక్కడు గల ఈ బీదదేశంలో — పన్నుల భారం అధికం కాకుండా చెయ్యడం సాధ్యంకాని పని.

అత్యయికపరిస్థితిలో విదేశమారకం అతిప్రాముఖ్యమైన స్థాన మాక్రమిస్తుంది. ఇంగారం కంట్రోలువల్ల 50 కోట్ల విదేశమారకం లభించింది. మనకు సహాయంచేయదలచిన విదేశ ప్రభుత్వాలు...మనంకూడా కొంత కృషిచేస్తున్నామనీ, కేవలం వారి మీదే ఆధారపడివుగారుకొలేదనీ గ్రహించారు. ఎయిడ్ ఇండియా క్లబ్ వంటిసంస్థలకు, అవసరమైన నమ్మపులు దిగుమతి చెయ్యడంలో ఎంతో తోడ్పడ్డాయి.

ఎగుమతులు

ఎగుమతులవల్లరాబడి రెండవప్రణాళికాంతంలో 633 కోట్లకు పెరిగింది. 1962—63 నాటికి అదే 710కోట్లయింది. సంవత్సరానికి 5శాతం అభివృద్ధి అంటే మేలుగానే తోస్తుంది—కాని చాలదు. పంచదార, మాంగనీసు, తేయాకు, కాఫీ మొదలైనవి ఎగుమతి చెయ్యగల్గి. కనుక దేశంలో వీటివాడుక వీలైనంతవరకు తగ్గిస్తే విదేశమారకం ఆర్జించడానికి వీలవుతుంది.

వ్యవసాయం

మూడో ప్రణాళికాంతానికి 100 మిలియన్ల టన్నుల పంటపండాలని అంచనా వేసుకున్నాం. దీన్ని సాధించడంకోసం వ్యవసాయోత్పత్తిని అనేక విధాల హెచ్చించే ప్రయత్నాలు చేస్తున్నాం. అదివరకున్న ప్రాంతాలుకాక ఈ సంవత్సరం 40 జిల్లాలలో పాకేజీప్రోగ్రాం ఏర్పాటుచెయ్యబడింది. 100 జిల్లాలలో అధరాబు, చోళ్ళు పండించ ... 8 పాకేజీయోజనాలు వేరుశెనగకోసం ప్రత్యేకించారు.

రాష్ట్రాలకు కొద్దికాలపు ఋణాలివ్వడంకోసం 23 కోట్లు కేటాయించబడింది. ఈ ఋణాలు —ఎరువులు, విత్తనాలు కొనుక్కోవడంకోసం వినియోగించబడతాయి. వ్యవసాయానికి సంబంధించిన ఆధునికవిధానాలు బోధించేందుకుగాను —అయిదు వ్యవసాయికకళాశాలలు స్థాపించబడినాయి ఇండియాలో. అందులో ఒకటి ఆంధ్రప్రదేశ్‌లో నెలకొల్పారు. ఇవిగాక, క్రొత్తపద్ధతులు బోధించే శిక్షణతరగతులు అనేకచోట్ల ఏర్పాటుచేశారు.

మనపంటలు

మనదేశంలో వ్యవసాయంచేసే ప్రాంతంలో అయిదోవంతు మాత్రమే— నీటిపారుదలవల్ల సేద్యంచేయబడుతున్నది. తక్కినదంతా వర్షాధారంవల్లనే. గతరెండువత్సరాలలో అతివృష్టి, అనావృష్టి దోషాలవల్ల పంటలు తరిగినాయి. అయినప్పటికీ మనం 10 శాతం బియ్యం, 90 శాతం గోధుమలు దిగుమతి చేసుకొన్నాం. గోధుమపంట 1958—62 లో 20 శాతం పెరిగింది. అదే కాలంలో వరిపంట 6 శాతం మాత్రమే పెరిగింది. కనుక నిల్వచేసేనిమిత్తం మనం ఎక్కువదియ్యం దిగుమతిచేసుకోవలసి వస్తుంది. కాని వరిపంటలో ఎంతో ముందడుగువేసిందని చెప్పుకొనే జపాను 20శాతంబియ్యందిగుమతిచేసుకోవలసివస్తున్నది.

నడుం విరుగుతోంది

ప్లానిటాబ్‌తో కుటుంబ నియంత్రణ చేసికొనండి

PLANITAB
CONTRACEPTIVE OVULES

మున్సిపల్సుపట్టి • సులభమైనది • ఖర్చుతక్కువ
మీ డాక్టరును సంప్రదించండి.
లేదా వివరాలకు మాకు వ్రాయండి—
హిందూ కెమికల్సు లిమిటెడ్, కాన్పూరు.

శూలహరిణి

పరిణామ శూలకు(శూల) కడుపునొప్పులకు ప్రఖ్యాతి గాంచిన ఔషధము.

వ్యాధి లక్షణములు: గర్భగోళములోను, వెన్నెముక యందును భరించరాని నొప్పి, గుండె క్రొగ్గి ముళ్లో నొప్పితో కూడా కొన్ని మంట—పేగులు అరచుట— కడుపు ఉబ్బరము—పులితేపులు—వెక్కిళ్ళు—వాంతులు అజీర్ణ కలుము—అన్నము జీర్ణము కాకపోవుట— ఈ లక్షణములుండును. పై వ్యాధి ఎన్ని సంవత్సరముల నుంచి యున్ననూ, ఎంత సోడా ఉన్న సేవించియున్ననూ, ఏ వయస్సులో యున్ననూ బాగు అగును. ఆపరేషన్ అవసరము లేదు.

రు. 23—00లు ముందుగా పంపి ఆర్డరు చేయవలయును. 15 రోజుల ఔషధం మోతుఖర్చులు లేకుండా పంపెదము. ముందుగా పంపి ఆర్డరు చేయని యెడల రు. 2—లు జాస్తి అగును. అద్రము పువుముగా యుండవలెను.

అనుభవ వైద్యశాల.
వెల్లూరు - 2.
ఫోన్: 71



అల్కా
బ్లేక్ టూత్ పౌడర్
— ఒక ఆయుర్వేద ఉత్పత్తి —
పళ్ళను గట్టిపరచును మరియు ఎదిగే పిల్లలకు మంచిది.

అఫాతి
ఫార్మసూటికల్స్ లిమిటెడ్
స్టేషన్ రోడ్, అహమద్‌నగర్

APL-3442 A TEL

వసంతకుసుమాకరము
మధుమేహము,అతిమూత్రవ్యాధులకు దివ్యౌషధము
పూర్ణచంద్రోదయంమాత్రలు
నరములకుపటుత్వము,బలము కలిగించును.
ఏకోత్తరవృద్ధిమహాలక్ష్మివిలాసరసము
క్షయ,శ్వాసకాసలు,ఉబ్బసముపోగొట్టును.

వేంకటేశ్వర ఆయుర్వేదనిలయం.
చింతలూరు
ఆలమూరుపోస్టు - తూర్పుగోదావరిజిల్లా..
ఆంధ్రదేశమంతటను బ్రాంచిలు,ఏజన్సీలు కలవు.

హైదరాబాద్ బ్రాంచి 712, సెంట్రల్ బ్యాంక్ బిల్డింగ్స్
సికింద్రాబాద్ బ్రాంచి 3517, హిమ్మంగంజ్ రోడ్.

తెలుగు టైపు రైటర్లు

(ప్రకాష్ ఆంధ్ర ముద్రా లేఖిని)

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటువారిచే వాడబడి, తృప్తికరముగా పనిచేస్తున్నట్లు యోగ్యతా పత్రములు పొందినది. గవర్నమెంటు టెక్నికల్ కమిటీవారిచే ఎఫిషియన్సీ టెస్టు చేయబడి నిమిషమునకు 65 మాటల స్పీడువచ్చిన ప్రకాష్ పేటెంటు కీబోర్డుతో టైపురైటర్ల అమ్మకమునకు ప్రవేశపెట్టుటకు సంతసించుచున్నాము.

వివరములకు: ప్రకాష్ మెకానికల్ వర్క్సు

తెలుగు టైపురైటర్ల ఉత్పత్తిదారులు, రాజమండ్రి.



ఎలక్ట్రిక్ ఫ్యానులు

- రొఖిమునకును
- సులభ వాయిదాలపద్ధతిపైనను
- సరసమైన రేట్లకు దొరకును

వివరములకు:

ఆర్.ఎమ్.యస్ & కో (ప్రైవేట్) లిమిటెడ్

10/75, పార్కు రోడ్, విజయవాడ-1



రేడియో

సోమవారం - మార్చి 23
శక 1886 - చైత్ర 3

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉదయం: 6—30సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6—45భక్తిరంజని: ముకుందమాల, 6—55సూక్తిముక్తావళి: బుర్రకథల, 7—00తె. వా., 7—15కమలా రామన్, 8—15లలితసంగీతం, ఎస్. విజయలక్ష్మి, 8—30బాపూరావు:ఖయాల్. మధ్యాహ్నము: 1—00 బాపూ రావు:ఖయాల్, 1—30 లలిత సంగీతము:యెంకిపాటలు: 1—40హిం.వా., 1—50తె. వా., 2—00హైదరాబాద్ బి వలె, 2—20హైదరాబాద్ బి వలె. సాయంత్రము: 6—00స్థానిక ప్రకటనలు, 6—05ప్రాం.వా., 6—15ప్రస్తుతాంశం, 6—20విజయువిపంచి కదంబ కార్యక్రమము, 7—00తె. వా., 7—15 ఖ్యామిగీత్, 7—30హైదరాబాద్ ఏ వలె, 9—30పరిణీత నాటిక (మద్రాసు నుండి రిలే), 10—35వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్ - బి 89.42 మీ

మధ్యాహ్నము: 2—00 వాతావరణసూచన, కమలారామన్, సాయంత్రము: 6—00హైదరాబాద్ ఎ వలె, 6—20గ్రామస్థుల కార్యక్రమము, 7—00తె. వా., 7—15గ్రామస్థుల కార్యక్రమము, 7—30ఎస్. పినాకపాణి, వ్యాఖ్యానం కేశవరావు:వయొలిన్, కోలంక వెంకటరాజు: మృదంగం, 8—40ఎస్. పినాకపాణి, 9—25 విరామసంగీతం, 9—30హైదరాబాద్ ఎ వలె, 10—35వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ-357.1మీ

ఉదయం: 6—30శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—55సూక్తిముక్తావళి 7—00తె. వా., 7—15వతురంగ కదంబ కార్యక్రమము, 7—30ఎమ్. వరసింగరావు: వీణ, 8—15లలితసంగీతం, మధ్యాహ్నము: 12—30కార్మికుల కార్యక్రమము ప్రగతి పథములో సింగరేణి బొగ్గుగనులు ప్రసంగం, 1—00 ఎమ్. వరసింగరావు:వీణ, 1—40హిం.వా., 1—50తె. వా., సాయంత్రము: 6—00స్థానిక ప్రకటనలు, 6—05ప్రాం.వా., 6—15 నేటి విశేషం, 6—20 గ్రామస్థుల కార్యక్రమము మావూరు ప్రసంగం గేయము వచ్చేవానికి రైతుకు సూచనలు, 7—00తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 9—25వాద్యబృందము, 9—30 'పరిణీత' (శరచ్చంద్ర చటర్జీ బెంగాలీ నవలకు రేడియో అనుసరణ). (మద్రాస్ నుండి రిలే), 10—35 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ - ఎ 416.7 మీ

ఉదయం: 6—45మంగళగానం, 7—00 వాద్య సంగీతము, 7—10నేటి కార్యక్రమము వివరణ, వాతావరణసూచన(తమిళము), 7—30 కె. ముత్తులక్ష్మి:వీణ, 8—00మధురగీతము, మధ్యాహ్నము: 1—30గానమంజరి సాయంత్రం 5—30కె. ముత్తులక్ష్మి:వీణ, 8—05పట్టమ్మడై కృష్ణన్, 8—40వేణువు:నిలయవిద్వాంసుడు, 9—00కదంబం, 9—30మొక్కపాటి నాగేశ్వరరావు:వీణ, వి. ఆర్. లక్ష్మీనారాయణన్: మృదంగం, 10—30వాతావరణసూచన ప్రసార సమాప్తి.

మద్రాస్ - బి 211.3 మీ

ఉదయం: 6—45మద్రాసు ఎ వలె, 7—00 తె. వా., 7—15వాద్యగోష్ఠి 7—30 మద్రాస్ ఎ వలె, మధ్యాహ్నము: 1—00కదంబం, 1—40 గీతమంజరి, 1—50తె. వా., సాయంత్రము: 6—00ఆం.వా. 6—35 పట్టమ్మడై కృష్ణన్, 7—00తె. వా. 7—15సంగీతమాల, 7—30 తాళవాద్య కచేరి, 7—50శ్రోతల పరిచయము, 8—00శ్రోతలు కోరిన పాటలు 8—30 మైథిలీ శ్రీనివాసన్, 9—30పరిణీత నాటిక శరత్‌బాబు బెంగాలీ నవలకు రేడియో అనుసరణ, 10—35వాతావరణసూచన, జనగణమన.

కొండజాతివారి శ్రేయస్సుపట్ల కేంద్ర ప్రభుత్వం శ్రద్ధ

—షిల్లాంగ్ సభలో శ్రీ నందా హామీ

షిలాంగ్, మార్చి 20:—

అస్సాంప్రజలకు శ్రేయోదాయకమైనది ఏదీ ప్రభుత్వంచే నిరాకరింపబడదని అస్సాం సరిహద్దు కొండజాతులవారు దృఢంగా విశ్వసించవలసినదిగా నిన్న సాయంత్రం యిచటజరిగిన బహిరంగ సమావేశంలో కేంద్రం దేశీయాంగమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా అస్సాం కొండజాతి ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

అస్సాం కొండజాతివారికి శ్రేయోదాయకమైనది యావద్భారతానికి శ్రేయోదాయకమైనదై ఉండాలి అనికూడా శ్రీ నందా అన్నారు. శ్రీ నందా తమ ప్రసంగంలో యింకా యిలా అన్నారు: వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి సంబంధించిన సమస్యలను కేంద్రప్రభుత్వం ఎప్పుడూ సానుభూతితోనే పరిశీలిస్తుంది. ఈ విషయంలో అస్సాం కొండజాతులవారికి భారత ప్రధాని శ్రీ నెహ్రూ, అస్సాం ముఖ్యమంత్రి శ్రీ చలిహా గార్లకంటే ఆప్తమిత్రులు, శ్రేయోభిలాషులు వుండటం అసంభవం. ఇటీవల సరిహద్దు తగాదా పరిణామాలవల్ల అస్సాం ప్రాంతానికి కీలకస్థాన ప్రాముఖ్యం వచ్చింది. ఇచ్చట జరిగే పరిణామాలకు అఖిలభారత ప్రాముఖ్యం వుంది. పాకిస్తాన్ చైనా ప్రభుత్వాల దురాక్రమణ దుశ్చర్యల ఫలితంగా మనదేశంలో యిప్పుడు ఆత్యయిక పరిస్థితి ఏర్పడింది. తూర్పు పాకిస్తాన్‌నుండి శరణార్థులు మహాప్రవాహంగా అస్సాంకు వలస వస్తున్నారు. ఈ శరణార్థుల రాకవల్ల సంభవించే పరిణామాల ప్రభావాలు దేశమంతటికి వర్తించినా, అస్సాం రాష్ట్రం యిందులో సహజంగా ఎక్కువభాగం పంచుకోవలసి వుంది. ఈ రెండు దురాక్రమణలకు సంబంధించిన కీలక ప్రాంతంలో ఉండటం వల్ల ప్రస్తుతం అస్సాంయొక్క బాధ్యత చాల గురుతరమైనది".

"భారతదేశం యిప్పుడు ఆర్థికాభ్యుదయ సాధన, దేశరక్షణ అనే రెండు క్లిష్ట సమస్యలను పరిష్కరించవలసి వుంది. పాకిస్తాన్, చైనాల శత్రుచర్యలవల్ల ఉత్పన్నమైన ఆత్యయిక పరిస్థితిని జయప్రదంగా ఎదుర్కోవడానికి ఆయత్తపడుతూనే ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడకుండా చూచుకోవలసిన గురుతర బాధ్యత యీనాడు భారతదేశంపై ఉంది.

"శాంతియుత సహజీవనానికి మనం చేసిన సకలప్రయత్నాలు బూడిదలో పోసిన పన్నీరైపోయినవి. ఇరుగు పొరుగునఉన్న శత్రుదేశాలను దృష్టిలో వుంచుకునే బ్రతకడం నేర్చుకోవాలని చైనా మనకు గుణపాఠం నేర్పింది. కనుక మనం నిర్నిద్రంగా సర్వసన్నద్ధులమై ఉండకతప్పదు.

"స్వాతంత్ర్య పరిరక్షణకు ప్రాణావసరములైన ఆయుధసామగ్రి ఉత్పత్తి కార్యక్రమంలో మనం యిప్పుడు నిమగ్నమై ఉన్నాము. ఈ ఉత్పత్తి జయప్రదంగా కొనసాగాలంటే దేశము ప్రజలూ స్థిమితంగా, స్థైర్యంగాఉండకతప్పదు" అని శ్రీ నందా హెచ్చరించారు.

మధ్య లావోస్‌లో తిరిగి పోరాటం

జార్స్ మైదానంలో శిఖరాగ్రచర్చలకు విఘాతం కలిగించవచ్చు

వియంటియేన్, మార్చి 20 :— మధ్య లావోస్‌లో తిరిగి పోరు సంభవించిందని ఒక మితవాది పక్ష సైనిక కార్యాలయం ప్రకటన తెలుపుతున్నది.

గత 48 గంటలలోను వామపక్షంపై పాథెట్ లావో దళాలు, కమ్యూనిస్టు వియత్‌మిన్ పటాలాలుకలిసి మధ్యలావోస్‌లోని కెంగ్‌కాక్‌కు తూర్పున సుమారు 20 మైళ్ళ దూరంలోని బాన్‌నాంగ్ బవాలావోల వద్ద వున్న మితవాది సైనిక స్థానాలపై దాడులు సాగిస్తున్నవని ఈ ప్రకటన తెలుపుతున్నది.

ఈ పోరాటం జార్సు మైదానంలో జరుగనున్న త్రైపాక్షిక శిఖరాగ్ర సమావేశానికి విఘాతం కలిగించవచ్చు ననుకొంటున్నారు. మూడు పక్షాల ప్రతినిధులు రేపు సమావేశమై శిఖరాగ్రసభలో పాల్గొనే నాయకులకు కలిగించదగు రక్షణ ఏర్పాట్ల విషయంగా సప్రందానికి రాగల రనుకొంటున్నారు.

విపణి వీధి

మద్రాసు, మార్చి 21:—

వెండి 1 కిలోగ్రాం	261—00
,, చిల్లర 10 గ్రాములు	2—65
వేరుశనగ కెర్నల్సు కోరమండల్	81—50
వాంటర్‌సీజన్	
వేరుశనగనూనె ఎక్స్ బజార్ ట్యాంకు	
మద్రాసు గోడవునువద్ద	196—00
తిరువుట్యార్రు ఆముదమునూనె	
మద్రాస గోడవున్	5—00
కొబ్బరినూనె(16.06 కె.జి.లు)	7—50
వేరుశనగ కేకు)72 కె.జి)	29—00







Printed and Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-2. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

23.3.64

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, MADRAS

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

Regd. No. A-4

సంపుటి : 29 సంచిక : 71   విజయవాడ   23-3-1964   సోమవారం   6 పేజీలు : 8 న. పై.

'ఆంధ్రప్రభ' చందా వివరాలు

అధికార ఏజంట్లు లేని ప్రదేశాలలో	రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై.
ఒక నెలకు	2—6?	2—90
3 నెలలకు	7—75	8—65
6 నెలలకు	15—50	17—00
ఒక సంవత్సరానికి	31—00	34—00

మేడ రైలు పెట్టెలు

సిడ్నీ, మార్చి 22:— సిడ్నీనగరంలో తిరిగే ఎలెక్ట్రిక్ రైలుబండ్లలో త్వరలోనే రెండుఅంతస్తుల రైలుపెట్టెలను ప్రవేశపెట్టబోతున్నారు. ఈ పెట్టెలలో ఒక్కొక్కదానిలో 132 మంది ప్రయాణించవచ్చు. వీటిలో మామూలు పెట్టెలలోకంటె దాదాపు రెట్టింపుమంది ప్రయాణం చేయవచ్చును గనుక ట్రెయిన్‌లో పెట్టెలసంఖ్య తగ్గి, ప్లాట్‌ఫారములను పొడిగించవలసిన పని తప్పుతుంది. (రాయిటర్)

ఆహార వాణిజ్య పంటలపై వ్యవసాయదారులకు గిట్టింపు ధరలు

లభించునట్లు చూడాలని రాష్ట్ర ప్రభుత్వాలకు ప్లానింగ్ కమిషన్ ఉపసంఘం సూచన

అధికాహారోత్పత్తిసాధనకు సమాజాభివృద్ధి కార్యక్రమం తోడ్పడలేదని ఉపసంఘం అధ్యక్షుడు శ్రీ శ్రీమన్నారాయణ్ విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 22 :—

వ్యవసాయోత్పత్తులను పెంచడానికై రైతులకు తగిన ప్రోత్సాహం యివ్వడానికి, ఉత్పత్తిదారుల, వినియోగదారుల ధరలమధ్య వ్యత్యాసాన్ని తగ్గించడానికి వీలుగా ఆహారధాన్యాలతోపాటు వాణిజ్య పంటలకు సరియైన ధరలను రాష్ట్రప్రభుత్వాలు నిర్ణయించడం అవసరమని వ్యవసాయరంగంపై నేడు ముగిసిన ప్లానింగ్ కమిషన్ ఉపసంఘం సమావేశంలో నొక్కి చెప్పడం జరిగింది.

రెండురోజులుగా జరుగుతున్న ప్లానింగ్ కమిషన్ ఉపసంఘం సమావేశం నేటితో ముగిసింది.

దేశంలో రైతులు దోపిడీకి గురికాకుండా అరికట్టడానికై పెద్ద ఎత్తున ప్రభుత్వ కంట్రోలుక్రింద క్రమబద్ధమైన మార్కెట్లను ఏర్పరచడం అవసరమని సమావేశంలో పాల్గొన్న వారందరు సూచించారు.

ఈ ఉపసంఘంలో ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్తలకు సభ్యత్వంవుంది. ఉపసంఘం అధ్యక్షులైన శ్రీమన్నారాయణ్ సమావేశంలో మాట్లాడుతూ వ్యవసాయోత్పత్తులను పెంచడానికి సమాజాభివృద్ధి కార్యక్రమం అంతగా తోడ్పడలేదని అన్నారు. ఈ సందర్భంలో సమాజాభివృద్ధి కార్యక్రమాన్ని రద్దుచేసేబదులు అభివృద్ధి పరచడం సముచితమని సూచించారు.

ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ సమావేశంలో ప్రసంగిస్తూ రైతులు ఎదుర్కొంటున్న చిక్కులను పరిశీలించి, వీలయినంత త్వరలో యిబ్బందులను తొలగించడానికి వ్యవసాయోత్పత్తుల బోర్డు ప్రయత్నిస్తున్నదని హామీ యిచ్చారు. ప్రభుత్వ అజమాయిషీ క్రింద క్రమబద్ధమైన మార్కెట్లను ఏర్పరచునట్లు రాష్ట్రాలకు నచ్చజెప్పడానికి ప్రయత్నించగలనని శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు. రైతులకు అవసరమైన వస్తువుల సరఫరా యంత్రాంగాన్ని అభివృద్ధి పరచడానికి అవసరమైన చర్యలను తీసికోగలనని శ్రీ స్వరణ్‌సింగ్ హామీ యిచ్చారు.

ప్లానింగ్ కమిషన్ ఉపసంఘం సమావేశంలో వ్యవసాయ మంత్రి డాక్టర్ రామసుభగ్‌సింగ్, సమాజాభివృద్ధిశాఖ మంత్రి శ్రీ యస్. కె. డే, ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ టి. యన్. సింగ్, డాక్టర్ హరేకృష్ణ మెహతాబ్, శ్రీ విభూతిమిశ్ర, శ్రీ దేవకీనందన్ నారాయణ్, మరి కొందరు పార్లమెంటు సభ్యులు పాల్గొన్నారు.

వివిధ రాష్ట్రాలలో అభ్యుదయకరమైన వ్యవసాయ పద్ధతులను, అనుసరించే రైతుల మధ్య సన్నిహిత సంబంధాలు అవసరమని, పశుగణాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం యివ్వాలని, వ్యవసాయాభివృద్ధి కార్యక్రమంలో యిది ఒక భాగంకావాలని ఉపసంఘం సభ్యులు విజ్ఞప్తి చేశారు.

అధికాహారోత్పత్తి సాధనలో సమాజాభివృద్ధి కార్యక్రమం తోడ్పడలేదని, అందుచేత అభివృద్ధి కార్యక్రమాలలో నూతన పద్ధతులలో రూపొందించాలని ఉపసంఘం సభ్యులు సూచించారు.

ప్రతి గ్రామం అవసరాలను దృష్టిలో పెట్టుకోవాలని, దీనిపై ఆధారపడి చతుర్ధ ప్రణాళికను రూపొందించడం అవసరమని సభ్యులు సూచించారు.

ఉపసంఘం సమావేశానికి శ్రీమన్నారాయణ్ అధ్యక్షత వహించారు.

చిత్రజగత్తు!

ఈ కొత్త సంవత్సరంలో కూడా పాతపంచాంగం తోనా?......'

ఉండనీయండి! ఈ రోజుల్లో కొత్తకంటే పాతపంచాంగం అవసరమండి! విషమించిన బ్రతుకులు నెగ్గుకురావడానికి కొత్తకంటే గొప్పదయిన దేదీ లేదు... వయింగా!

ప్రజారోగ్యాన్ని పరిరక్షించినప్పుడే భారతజాతికి ఉజ్వలభవిష్యత్తు

విజయవాడ సభలో కేంద్ర ఆరోగ్య మంత్రిణి సుశీలానయ్యర్ విజ్ఞప్తి

విజయవాడ, మార్చి 22 :—

సామాన్యమానవుని ఆరోగ్యంమీదనే భారతజాతి భవిష్యత్తు ఆధారపడి ఉన్నదని. అతని ఆరోగ్యాన్ని పరిరక్షించడానికి ప్రభుత్వం తలపెటిన జాతీయ కార్యక్రమాల నిర్వహణంలో వైద్యులు ఇతోధికమైన సహకారం అందజేయాలని కేంద్ర ఆరోగ్యమంత్రి డాక్టర్ సుశీలానయ్యర్ నేడు ఇక్కడ ఉద్ఘాటించారు.

"ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పట్టణ శాఖ రజతోత్సవాన్ని ప్రారంభిస్తూ భారత ప్రజలు పరిపూర్ణమైన శారీరక, మానసిక ఆరోగ్యంకలిగి, దేశస్వాతంత్ర్యాన్ని పటిష్ఠతరం చేయడంలో సమర్థవంతంగా తమపాత్రను నిర్వహించగలిగేటట్లు చేయడానికి వైద్యశాఖఉద్యోగులు ప్రైవేట్‌వైద్యులు, ప్రజలు చిత్తశుద్ధితో, నిస్వార్థంగా కృషిచేయాలని ఆమె విజ్ఞప్తిచేశారు.

జనాభాహెచ్చున్నట్టి ప్రస్తుతం ప్రపంచంలో కెల్లా పెద్ద ప్రజాస్వామ్యదేశంగా పరిఢవిల్లుతున్న భారతదేశం, తనప్రజల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకొని, మహత్తరమైన ప్రజాస్వామ్యదేశంగా వర్ధిల్లాలని డాక్టర్ నయ్యర్ ఉద్బోధించారు.

కృష్ణాజిల్లా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హెచ్. ఎస్. రావు సభకు అధ్యక్షత వహించారు.

ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించడంలో ప్రైవేట్‌వైద్యులు నిర్వహించవలసినపాత్ర అత్యంతప్రధానమైనదని, వైద్యవృత్తి అవలంబించిన వ్యక్తులు ఈ విషయాన్ని గమనించి తమ విద్యుక్తధర్మాన్ని నెరవేర్చాలని డాక్టర్ నయ్యర్ విజ్ఞప్తిచేశారు.

మలేరియా, మశూచి, కలరా మొదలైన అంటువ్యాధుల నిర్మూలనకై జాతీయస్థాయిలో బృహత్తరమైన కార్యక్రమాలు నిర్వహింపబడినవని, వాటిఫలితంగా ఈ వ్యాధుల నిర్మూలనంలో కొంతగణనీయమైన అభివృద్ధి జరిగిందని డాక్టర్ నయ్యర్ వివరించారు.

"ఈ వ్యాధుల నిర్మూలనకు ప్రధానంగా జనాభా పెరుగుదలను అదుపులో పెట్టడంతోపాటు, పారిశుద్ధ్యపరిస్థితులను పెంపొందించాలని, ప్రజలకు పుష్టికరమైన ఆహారం సమకూర్చాలని ఆమె అన్నారు. రోగంవచ్చినతర్వాత దాన్ని నయంచేయడానికి ప్రయత్నించడానికిబదులు, ఇటువంటి అంటువ్యాధులు విజృంభించకుండా ముందుగానే తగుజాగ్రత్తలు తీసుకొని వాటిని నివారించడానికి ప్రయత్నించాలని, అంటువ్యాధుల నిర్మూలనంలో ఇది అత్యంత ప్రధానంగా గమనించవలసిన విషయమని డాక్టర్ నయ్యర్ విశదీకరించారు.

డాక్టర్ నయ్యర్ తమప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

"భారతదేశంలోనివైద్యులు ఎవరికీ తీసిపోరు. సాంకేతిక విజ్ఞానంలో వారు అన్నివిధాలా ఆరితేరిన వారే. ఆసియా, ఆఫ్రికా దేశాలలో మనవైద్యులకు మంచి పేరుప్రతిష్ఠలు ఉన్నాయి. భారతదేశం నుంచి తమదేశాలకు వైద్యులను పంపవలసినదిగా వివిధదేశాలనుంచి వస్తున్న విజ్ఞప్తులే దీనికి తార్కాణం. ఆర్థికంగా అభివృద్ధిచెందిన దేశాలలో క్యాన్సర్, మొదలైన భయంకరమైన అంటువ్యాధులు అనేకం నిర్మూలించబడ్డాయి. సమగ్రదృష్టితో నిర్విరామంగా సాగించిన కృషి ఫలితమే ఇది. అందుబాటులో ఉన్న సాధనాలను, సిబ్బందిని వినియోగించుకొనడంద్వారా మనం కూడా ఇటువంటి విజయాన్ని సాధించాలి.

"భారతదేశంలో 10 కోట్లమంది ప్రజలకు మలేరియావ్యాధి సంక్రమించింది. వారిలో 10 లక్షలమంది చనిపోయారు. మరో 10 లక్షలమంది వ్యాధితగ్గిపోయినప్పటికీ దానివల్ల వచ్చే అనంతర ఫలితాలకు గురిఅయారు. దేశవ్యాప్తంగా వివిధప్రాంతాలలో ఈ వ్యాధిని కనిపెట్టి, వెంటనేదాన్ని నివారించడానికి మలేరియా నిర్మూలన పథకం తలపెట్టబడింది.

"వ్యక్తిగతంగా ప్రతి ఒక్కకేసును పరిశీలించి జాగ్రత్తగా చికిత్సచేయాలి. జ్వరంసోకిన ప్రతి వ్యక్తి శరీరంనుంచి నెత్తురు నమూనాలు తీసుకొని పరీక్ష నిమిత్తం వాటిని అధికారులకు పంపాలి. విజయవాడలోను, పరిసరప్రాంతాలలోను ఈ పద్ధతిని అవలంబించడం చాలా అవసరం. వైద్యుడు నిద్రపోకుండా రోగిప్రక్కన గడపాలి. రోగికి చికిత్సచేస్తున్నసమయంలో ఆ వ్యాధి ఇతరులకు సోకకుండా ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాలి. వ్యాధిని కనిపెట్టడం, దాన్నిపూర్తిగా నయంచేయడం వైద్యుల ప్రధాన కర్తవ్యం. కాని ప్రైవేట్‌వైద్యులు చాలామంది ఈ విషయంలో విఫలులైనారు. వ్యాధి ఎక్కడ సోకినదీ ఎప్పటికప్పుడు శ్రద్ధగాకనిపెట్టిచూస్తూ రోగుల నుంచి నెత్తురు నమూనాలు తీసుకొనడానికి స్పెషల్‌సర్వైలెన్స్‌సిబ్బంది పనిచేస్తున్నది.

[మిగతా 3 వ పేజీలో]

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ విజయవాడ శాఖ 25 వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారంనాడు జరిగిన సమావేశంలో కేంద్ర ఆరోగ్యమంత్రి డాక్టర్ సుశీల నయ్యర్ ఉపన్యసించారు.

పి.సి.సి. అధ్యక్షపదవికి శ్రీ బ్రహ్మయ్య తిరిగి ఎన్నిక

(ఆంధ్రప్రభ విలేకరి)   హైదరాబాద్, మార్చి 22:—

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షునిగా శ్రీ గొటిపాటి బ్రహ్మయ్య నేడు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గాంధీభవన్‌లో జరిగిన ప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీసభ్యుల సమావేశంలో శ్రీ బ్రహ్మయ్య పేరును శ్రీ సంజీవరెడ్డి ప్రతిపాదించగా శ్రీ వి. బి. రాజు బలపరిచారు.

అధ్యక్షపదవికి శ్రీ బ్రహ్మయ్యపేరు ఒకటిమాత్రమే సూచించినందున ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ ఎమ్. వి. కృష్ణప్ప హర్షధ్వానాలమధ్య ప్రకటించారు.

శ్రీ బ్రహ్మయ్య పేరును ప్రతిపాదించే ముందు మైకువద్దకు వచ్చి శ్రీ మంతెన వెంకటరాజు ఏదో చెప్పడానికి ప్రయత్నించారు. శ్రీ సంజీవరెడ్డి జోక్యం కలిగించుకొని పేరును ప్రతిపాదించి, బలపరచిన అనంతరం చెప్పదలచుకొన్నది ఏదైనా చెప్పవచ్చునని వారించారు. శ్రీ మంతెన వెంకటరాజు మాత్రం ఒక నిమిషం తనపట్టు విడువకుండా చెప్పడానికి ప్రయత్నించారు. కాని ఏదైనా వున్న పక్షంలో తరువాతచెప్పవచ్చునని అంతాకలిసి గట్టిగాచెప్పడం జరిగింది.

ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికలను నిలుపుదల చేస్తూ విజయవాడ ఓ.సి.కు మున్సిఫ్ జారీచేసిన ఉత్తరువు అందలేదని పి. సి. సి. కార్యాలయంలో విచారించగా తెలిసింది.

అంతకు ముందు శ్రీ బ్రహ్మయ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ సంస్థ ఎన్నికలలో ఏకాభిప్రాయం కానవచ్చిందని, రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ కృష్ణప్పకు కాంగ్రెస్ వాదులందరూ తమ సహకారాన్ని అందజేశారని పేర్కొన్నారు.

రాష్ట్ర కాంగ్రెసులో సమైక్యతా సాధనకు శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, శ్రీ వై. బి. చవన్ ఆసక్తిని ప్రదర్శించినందుకు శ్రీ బ్రహ్మయ్య కృతజ్ఞత వెలిబుచ్చారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షునిగ పున్నంత కాలం కాంగ్రెస్ వారందరినుండి సహకారం అందినదని, అందరు తన్ను గౌరవంగా చూశారని శ్రీ బ్రహ్మయ్య పేర్కొన్నారు.

శ్రీ బ్రహ్మయ్య ప్రసంగం తరువాత ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్ష పదవికి, కార్యవర్గానికి, ఎ. ఐ. సి. సి. కి ఎన్నికలు జరుగగలవని శ్రీ యమ్. వి. కృష్ణప్ప ప్రకటించారు.

అధ్యక్షపదవికి శ్రీ బ్రహ్మయ్య పేరు మాత్రమే ప్రతిపాదించినందున ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు హర్షధ్వానాల మధ్య శ్రీ కృష్ణప్ప ప్రకటించారు. అంతవరకు నిలుచొనివున్న శ్రీ మంతెన వెంకటరాజు సమావేశం నుంచి నిష్క్రమించారు.

తరువాత ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గానికి సభ్యుల నామినేషన్ జరగాలని శ్రీ కృష్ణప్ప కోరారు.

కార్యవర్గ సభ్యులను నామినేట్ చేసే అధికారాన్ని శ్రీ బ్రహ్మయ్యకు అప్పగించాలని సూచిస్తూ శ్రీ సంజీవరెడ్డి తీర్మానాన్ని ప్రతిపాదించగా శ్రీ బ్రహ్మానందరెడ్డి బలపరిచారు.

తీర్మానాన్ని ఏకగ్రీవంగా సమావేశం ఆమోదించింది.

ఎ. ఐ. సి. సి. కి సభ్యులను ఎన్నుకొనవలసిన ప్రతిపాదనపై శ్రీ సంజీవరెడ్డి మాట్లాడుతూ ఆయా జిల్లాల కాంగ్రెస్ నాయకులతో సంప్రతించిన పిమ్మట అందరికి ఆమోదయోగ్యమైన జాబితాను తయారు చేయడం ఉచితమని సూచించారు. ఈవిధంగా ఎ. ఐ. సి. సి. సభ్యులను ఎన్నుకొనడంలో కూడా సభ్యులు ఏకగ్రీవంగా వ్యవహరించగలరని ఆశిస్తున్నానని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

దీనిపై శ్రీ కృష్ణప్ప మాట్లాడుతూ శ్రీ సంజీవరెడ్డి సూచించిన విధంగా జిల్లావారిగా అందరకు ఆమోదయోగ్యమైన సభ్యుల జాబితాను ప్రతిపాదించడానికై సంప్రతింపుల నిమిత్తం కొంత వ్యవధిని యివ్వగలనని ప్రకటించారు.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఎన్నికయిన శ్రీ బ్రహ్మయ్యను సభ్యులు పూలమాలలతో ముంచెత్తివేశారు. మొదట పూలమాల వేసినవారు శ్రీమతి శాంతాబాయి. తరువాత పందలాది ప్రతినిధులు శ్రీ బ్రహ్మయ్యను పూలమాలలతో సత్కరించారు.

సంజీవరెడ్డి అభినందనలు

తరువాత శ్రీ సంజీవరెడ్డి ప్రసంగిస్తూ శ్రీ బ్రహ్మయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నందుకు పి. సి. సి. సభ్యులను అభినందించారు. నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్‌కు సేవచేస్తున్న శ్రీ బ్రహ్మయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకొనడం సముచితమని, ఈవిధంగా ఆయనపట్ల తమకుగల గౌరవ భావాన్ని సభ్యులు వ్యక్తం చేశారని పేర్కొన్నారు.

ఈ సందర్భంలో కాంగ్రెస్ ఎన్నికలు జరుగరాదని కొన్ని ప్రాంతాలలో ముఖ్యంగా శ్రీకాకుళం, నూజివీడులలో పెట్టిన కేసులను ప్రస్తావించి, కాంగ్రెస్ సంస్థ ఎన్నికల వ్యవహారాలపై కోర్టులకు ఎక్కే పద్ధతిని శ్రీ సంజీవరెడ్డి నిరసించారు. కాంగ్రెస్‌వాదుల చర్యలపట్ల శ్రీ బ్రహ్మయ్య తీవ్ర వైఖరి అవలంబిస్తున్నారని, కోర్టులకు ఎక్కిన కాంగ్రెస్ వాదులపై క్రమశిక్షణ చర్య తీసికోవడం జరిగిందని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

శ్రీకాకుళంలో 'స్టే' ఉత్తరువు తొలగించినందున జిల్లా కాంగ్రెస్ ఎన్నికలు జరిగినవని శ్రీ సంజీవరెడ్డి ప్రకటించారు.

ఎన్నికలలో లక్షలాది కాంగ్రెస్ వాదులు పాల్గొని, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏకగ్రీవంగా ఎన్నికలను నిర్వహించడానికి ప్రయత్నిస్తున్న సమయంలో కొందరు కాంగ్రెస్ వాదులు, మండల సాయిలలోకూడా ఎన్నికలను ఉపుదలచేయడానికి ప్రయత్నించడం శోచనీయమని శ్రీ సంజీవరెడ్డి విమర్శించారు.

ప్రజాస్వామ్య విధానాలను అనుసరిస్తున్న కాంగ్రెస్‌వంటి పెద్ద సంస్థలో భేదాభిప్రాయాలు వుండడం సహజమని, అంత మాత్రాన ఏ కొద్దిమందో కలసి ఎన్నికలు జరుగకుండా ప్రయత్నించడం అర్థంలేనిదని అన్నారు.

పూజ్యపాదులు బ్రహ్మయ్య

కాంగ్రెసు సంస్థకు నాలుగు దశాబ్దాలుగా శ్రీ బ్రహ్మయ్య చేసిన సేవను ప్రశంసిస్తూ ఆయన 'పూజ్యపాదులని' శ్రీ సంజీవరెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్‌లో కొత్తగా సభ్యత్వం పొందిన జాబితాలో శ్రీ బ్రహ్మయ్య చేరారని ఆయన అన్నారు.

శ్రీ బ్రహ్మయ్య నాయకత్వాన కాంగ్రెసు సంస్థ మరింత పటిష్ఠం కాగలదన్న ఆశాభావాన్ని శ్రీ సంజీవరెడ్డి వెలిబుచ్చారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ శ్రీ సంజీవరెడ్డి వెలిబుచ్చిన అభిప్రాయాలతో తాను ఏకీభవిస్తున్నానని, కాంగ్రెస్ వృద్ధులలో ఒకరైన శ్రీ బ్రహ్మయ్య ఏకగ్రీవంగా అధ్యక్షపదవికి ఎన్నిక కావడం ప్రశంసనీయమని, ఇది ఆంధ్రుల సాంప్రదాయానికి అనుగుణమని పేర్కొన్నారు.

రాష్ట్ర కాంగ్రెస్‌లో ఏకగ్రీవంగా ఎన్నికయిన సంఘటనలను ప్రస్తావించి, ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరు ప్రకాశం పంతులు ఏకగ్రీవంగా ఎన్నిక కాగలిగారని, అదివిధంగానే స్పీకర్‌గా శ్రీ కాశీశ్వరరావు, శాసనమండలి అధ్యక్షులుగా శ్రీ మాడపాటి హనుమంతరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరించారు.

శ్రీ బ్రహ్మయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకొవడం ద్వారా కాంగ్రెసును మాత్రమేకాక తమ్ము తామే

[మిగతా 3 వ పేజీలో]

దేశంలో మతసామరస్యానికి కార్మికులంతా తోడ్పడాలి

—కేంద్ర హోంమంత్రి శ్రీ నందా విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 22:—

కార్మికులలో పూర్తిగా మత సామరస్యం నెలకొల్పడానికి వారు తమలో వున్న అంతర్ యూనియన్ తగాదాలను నేతం విస్మరించి సహకరించాలని, కేంద్ర హోంమంత్రి శ్రీ జి. ఎల్. నందా దేశంలోని కార్మికులందరికీ నేడు విజ్ఞప్తి చేశారు.

తన ఇంటివద్ద జరిగిన సెంట్రల్ ట్రేడ్ యూనియన్ సంస్థల అడ్‌హాక్‌కమిటీ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ పై విధంగా విజ్ఞప్తిచేశారు.

దేశంలోని పారిశ్రామిక ప్రాంతాలలోమతసామరస్యం కాపాడటానికిగాను అన్ని ట్రేడ్ యూనియన్ సంస్థలసహకారం సంపాదించేందుకు ఈ సమావేశం ఏర్పాటు అయింది.

రాష్ట్రాలస్థాయిన, ఆయా యూనిట్లస్థాయిలోపనిచేసేసంస్థలు,మతసామరస్యానికి తగిన చర్యలను వెంటనే గైకొనాలని, తాము నివసించే ప్రాంతాలలోనూ, పనిచేసే పారిశ్రామిక సంస్థలలోనూ, 'మతకలహాలు' లేకుండా చూడాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

ఈ తరుణంలో పారిశ్రామిక శాంతికిభంగం కలిగితే రక్షణకృషి దెబ్బతింటుందని శ్రీ నందా అన్నారు.

మైసూరు, మార్చి 22 :— మైసూరు నగరంలో పెద్ద కల్పి విమానాశ్రయం ఎద్ద త్వరలోనే ఒక గ్లైడర్ క్లబ్బును నెలకొల్పబోతున్నారు.

రూర్కెలా నగరంలో ప్రశాంత పరిస్థితి

కల్లోల పరిస్థితిని అవకాశంగా తీసుకొని ఆదివాసులు దోపిడీలు సాగిస్తున్నట్లు వార్తలు

(ఆంధ్రప్రభ విలేకరి)

భువనేశ్వర్, మార్చి 22:—రూర్కెలా నగరంలో గత 36 గంటలుగా ఎట్టి సంఘటనలు జరుగలేదు. నగరంలో పరిస్థితిని సైనికులుపూర్తి అదుపులోకి తీసికొనిరాగలిగారు.

నేటిసాయంత్రం మూడు గంటలతో ముగిసిన కర్ఫ్యూ నిబంధనలను ఎంకొ 24 గంటల వరకు పొడిగిస్తున్నారు. ఉదయం నాలుగు గంటలకు కర్ఫ్యూను తాత్కాలికంగా తొలగించినప్పుడు ఒకటి రెండుచోట్ల గృహ దహనాలు దోపిడీలు జరిగినవని సంబల్‌పూర్ మేజిస్ట్రేట్ తెలియజేశారు.

దీనితో వెంటనే తిరిగి కర్ఫ్యూ నిబంధనలను మరింత కట్టుదిట్టంగా అమలు జరపడానికి అధికారులు నిర్ణయించారు.

మత కల్లోలాలు సంభవించిన ప్రాంతాలన్నీ ఆదివాసులనిలయమైన పశ్చిమఒరిస్సాలో వున్నందున, ఆదివాసులు విశృంఖలంగావ్యవహరించడానికి ప్రయత్నిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. కాన్సి, బిర్సా, పాండోష్‌వంటి ప్రాంతాలలో ఆదివాసులు విల్లంబులను స్వేచ్ఛగ ఉపయోగిస్తున్నారని తెలుస్తున్నది.

ఒరిస్సా ప్లానింగ్‌బోర్డు అధ్యక్షుడు శ్రీ బి. పట్నాయక్ నేటిఉదయం రూర్కెలానుంచి యిక్కడకువచ్చారు. విమానాశ్రయంలో కేంద్ర వార్తాసంబంధాల మంత్రి శ్రీ ఎ. కె. సేన్‌ను కలుసుకొని, రూర్కెలా పరిస్థితిని శ్రీ పట్నాయక్ నివేదించారు.

రెండువేల పొన్నల పాలపొడిని తీసికొని రూర్కెలాలో ఎద్దత్తం ఆశ్రయం పొందుతున్నవారి నిమిత్తం ఒరిస్సా ప్రభుత్వానికి చెందిన విమానం రెండుపర్యాయాలు రూర్కెలాకు ప్రయాణం చేసింది.

పట్నాయక్ ప్రకటన

భువనేశ్వర్, మార్చి 22:—రూర్కెలానుండి శరణార్థుల్ని ప్రత్యేకించి తరలించడంపట్ల శ్రీ బి. పట్నాయక్ ఆశ్చర్యాన్ని వెలిబుచ్చారు. అమెరికా, బ్రిటన్‌దేశీయులు మాత్రమే రూర్కెలానుండి తరలివెళ్లారని, అధిక సంఖ్యలోవున్న జర్మన్ పౌరులు మాత్రం అక్కడే వున్నారని ఆయనఅన్నారు.

ఢిల్లీలోని అమెరికా, బ్రిటన్‌రాయబారికార్యాలయోద్యోగులుహోంశాఖ అధికారులను కలుసుకొని ప్రత్యేక విమానంద్వారా తమ దేశీయులను రూర్కెలానుండి తరలించు ఏర్పాట్లు చేసుకున్నారని,హోంశాఖమంత్రిత్వరిగ దీనికి సమ్మతించడం ఆశ్చర్యకరమని శ్రీపట్నాయక్‌అన్నారు.

భద్రతా సంఘంలో పాకిస్తాన్ వాదానికి మరింత బలంచేకూర్చడానికే ఈవిధంగా కొనిపని చేసినట్లు కనిపిస్తున్నదని శ్రీ పట్నాయక్ విమర్శించారు.

రూర్కెలాలోను, ఇతర ప్రాంతాలలోను మతకల్లోలాలకు బీజాలునాటినవారు పరోక్షంగా దేశద్రోహులకు తోడ్పడుతున్నారని ఆయన అన్నారు. పారిశ్రామిక కేంద్రాలలోనే ఈకల్లోలాలు జరగడం గమనార్హమని, పరిశ్రమల ఉత్పత్తినికుంటుపరచడమే విద్రోహులలక్ష్యమని,సరిహద్దులలోని సైనికులను కల్లోలాల ప్రాంతాలకు తరలించడంద్వారాపాకిస్తాన్ దాడికిఈ సంఘటనలు తోడ్పడగలవని శ్రీ పట్నాయక్ విమర్శించారు.

జకార్తా, మార్చి 22:— బోర్నియో సరిహద్దులలో ఇండొనేసియన్ నౌకాదళం సైనికులు కొందరు మలయేసియా సైనికులను వధించి, ఆయుధాలను స్వాధీన పరచుకొన్నారని అంటారా వార్తాసంస్థ ప్రకటించింది.

"ఆయుర్వేదం అభివృద్ధి పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం"

ప్లానింగ్ కమిషన్ సలహాదారు పండిత శివశర్మ విమర్శ

విజయవాడ, మార్చి 22 :—

ఆయుర్వేద వైద్యాభివృద్ధికి ప్రభుత్వం తగినకృషిచేయడం లేదని, ప్లానింగ్‌కమిషన్‌కు ఆయుర్వేద సలహాదారుగావున్న పండిట్ శివశర్మ నేడిక్కడ ఆరోపించారు.

ఆయుర్వేద ప్రాక్టీషనర్లు కోరినప్పటికీ, వారిలో ఐకమత్యంలేదనే సాకుతో కేంద్రఆరోగ్యశాఖఆయుర్వేద కౌన్సిల్‌ను ఏర్పాటుచేయలేదని ఆయన అన్నారు. ఇది కేవలం సమస్యను దాటవేయడమే అవుతుందని, శుద్ధ ఆయుర్వేద విధానం అవలంబించేవారు ఎప్పుడూ కౌన్సిల్ నిర్మాణానికిఅడ్డు గాలేరని పండిట్‌శివశర్మఅన్నారు.

ఇక్కడగల 'అకాడమీ ఆవ్ ఆయుర్వేద' సంస్థ ఏర్పాటుచేసిన పునశ్చరణ తరగతులకు ఆయన ప్రారంభోత్సవం చేశారు.

ఆయుర్వేదానికి తగిన 'స్థాయిని' సంపాదించేందుకు తాను విదేశాలకు వెళ్లాలనుకుంటున్నానని ఆయన అన్నారు.

ఆయుర్వేదం అభివృద్ధిలోకి రాకుండా చేయడానికి జరుగుతున్న ప్రయత్నాలను వివరిస్తూ మద్రాసులోని ఆయుర్వేద కళాశాలలను అల్లోపతి కళాశాలగా మార్చడాన్ని ఆయన పేర్కొన్నారు. ఈమార్పు ప్లానింగ్‌కమిషన్ సలహాకు వ్యతిరేకంగా జరిగిందని ఆయన అన్నారు.

3 వేల సంవత్సరాలనుండి ఈ విధానం అమలులో వున్నదని, మొగలాయీలు, బ్రిటిషువారు కూడా దానిని ప్రోత్సహించినా, జాతీయప్రభుత్వం మాత్రం దానిని నాశనం చేయడానికి ప్రయత్నిస్తున్నదని శ్రీ శివశర్మ అన్నారు.

ప్రభుత్వానికి తగిన ఆసక్తిలేదని చెప్పడానికి 'వ్యాస్' కమిటీనివేదిక ప్రకటించిన పరిసితులను దానికాపీలు ఒకటికూడా అందుబాటులో లేకపోవడాన్ని ఆయన ఉదాహరణగాపేర్కొన్నారు.

ఇండియన్ మెడికల్ అసోసియేషన్, ఇండియన్ మెడికల్ కౌన్సిల్‌లాంటి సంస్థలుఆయుర్వేదానికి వ్యతిరేకంగా పనికట్టుకు చేస్తున్నప్రచారాన్ని ఆయన సవాలుచేశారు.

వివిధ పద్ధతులలో వైద్యాలను సమన్వయపర...

(మిగతా 3 వ పేజీలో)

జమ్మూసమీపాన చేతిబాంబుల ప్రేలుడు

పాక్ విద్రోహుల చర్యవల్ల నలుగురికి తీవ్ర గాయాలు

జమ్మూ, మార్చి 21:— ఇక్కడికి నాలుగు 5 మైళ్లలోగల గజాన్సూ గ్రామంలో ఒక రైతు కుటుంబం నివసించే ప్రదేశంలోనికి పాకిస్తానీ విద్రోహులు రెండు చేతిబాంబులు విసిరిన కారణంగా ఒకస్త్రీతోసహా నలుగురు తీవ్రంగా గాయపడ్డారు.

ఈ సంఘటన నిన్న తెల్లవారుజామున జరిగింది. ఒక రైతుకుటుంబం రాత్రివేళ గాఢంగా నిద్రపోతున్న సమయంలో వారికి సమీపంగా రెండు చేతిబాంబులు ప్రేలినవని,అందువలన వారుతీవ్రంగా క్షతగాత్రులైనారని ఇక్కడ అందిన ఒక వార్తనుబట్టి తెలియవచ్చింది. ఈ ప్రేలుడు ఫలితంగా దాదాపు 12 పశువులు కూడా గాయపడినవని వార్త వివరించింది. ఈ సంఘటన జరిగిన వెంటనే ప్రజలు అక్కడ గుమికూడారని, కానీవారువచ్చే లోపలనె పాకిస్తానీ విద్రోహులుపారిపోయారనిఆవార్త తెలియజేసింది.

విశాఖపట్టణంలో గ్రామీణ విద్యాసంస్థ

త్వరలో నెలకొల్పే సూచన

న్యూఢిల్లీ,మార్చి 22:—ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్టణంలోనూ, ఉత్తరప్రదేశ్‌లోని అల్హాబాద్‌లోనూ మరొకరెండు గ్రామీణ ఉన్నతవిద్యా సంస్థలు త్వరలోనే ఏర్పాటుచేయబడగలవని ఇక్కడ తెలిసింది.

ఇంతవరకూ తృతీయ ప్రణాళికలో ఇలాంటి సంస్థలు నాలుగు ఏర్పాటుచేశారు.

కేంద్ర సహాయంతో ఇంతవరకూ రాష్ట్రాలలో నెలకొల్పిన గ్రామీణ విద్యాసంస్థలసంఖ్య 15 కాగలదు.

మత సామరస్యాన్ని భగ్నం చేసే వ్యక్తులపై తీవ్ర చర్యలు

గైకొనాలని రాష్ట్రాలకు కేంద్రం ఆదేశం

న్యూఢిల్లీ, మార్చి 22:—

కుల, మత సామరస్యాన్ని, శాంతిని భగ్నంచేయడానికి ప్రయత్నించే వ్యక్తులపై తీవ్రమైన చర్యలు గైకొనవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం హెచ్చరిక చేసినట్లు తెలుస్తున్నది.

ఉద్రిక్త పరిస్థితిని రెచ్చగొట్టడంద్వారా కాశ్మీర్‌సమస్యను మరింత తీవ్రతరం చేయడానికి పాకిస్తాన్ సాగిస్తున్న ప్రయత్నాల దృష్ట్యా ఇటువంటి చర్యలు అత్యవసరమని అనుకుంటున్నారు.

పాకిస్తాన్ ఎటువంటి కవ్వింపు చర్యలు సాగిస్తున్నప్పటికీ భారత ప్రజలు ప్రశాంతంగా వ్యవహరిస్తూనైనా, పాకిస్తాన్‌ల సవాలును నిగ్రహంతో ఎదుర్కొనాలని భారతప్రభుత్వం అభిలషిస్తున్నది.దేశంలో శాంతిభద్రతల పరిస్థితిని గురించి నిన్న ఇక్కడ ఉన్నతస్థాయిలో చర్చలు సాగిస్తున్నట్లు తెలుస్తున్నది.

తూర్పు పాకిస్తాన్‌నుంచి ఎడతెరిపిలేకుండా ప్రవాహంలా వచ్చిపడుతున్న కాందిశీకుల విషయాన్ని గురించికూడా భారతప్రభుత్వం ఎన్నో విధాల ఆందోళన చెందుతున్నది. ఈ కాందిశీకులకు సహాయం, పునరావాస సౌకర్యాలు కల్పించడానికి గైకొనవలసిన ఆదనపు చర్యలనుగురించి చర్చలు జరిగినట్లు తెలుస్తున్నది.

[మిగతా 3 వ పేజీలో]

ఎయిర్-కింగ్ ట్రాన్సిస్టరు

జేబులో ఇమిడిపోయే చిన్న జేబు రేడియో. పెద్ద రేడియోలాగ పనిచేస్తుంది. అన్ని ట్రాన్సిస్టర్లు, ... గ్యారంటీ. జపాను తయారీ. ఏ ఇష్టప్రకారం ఎక్కడ నైనా సంగీతం, వార్తలు వక్కెరా వినండి. ప్రపంచ మందలి ప్రతి స్టేషను స్పష్టంగా వినబడునట్లు గ్యారంటీ. వినటానికి సిద్ధంగా పంపబడును. టార్చి "సెల్లు"లో పనిచేస్తుంది. అమెరికన్ మెషిన్, అంద మైనది, తేలికైనది. సబ్బుపెట్టెమాదిరి చిన్న సైజు. 3 సం. ల గ్యారంటీ. డీలక్స్ రకం నం. AM 55 - వెల: రు. 45/50. వి. పి. పి. ఛార్జీలు రు. 4. రేడియోకు లెదర్ కేసు గా. ఫ్రీ.

SULEKHA TRADERS (A-49)
Phapala, ALIGARH.

అమ్మకం నోటీసు

నెల్లూరు, నెల్లూరు సౌత్ డివిజన్, డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసువద్ద 1964 ఏప్రిల్ 24, 25 తేదీలు ఉ. 12 గం. కు నెల్లూరు సౌత్ డివిజన్ డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరుచే గాని, ఆయన నామినీచేగాని, బహిరంగ వేలములో వంటచెరకు ఉత్పత్తులు అమ్మబడును. ... విడిగా వివరములు పాట పెట్టదలచిన వారు నెల్లూరు సౌత్, డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసునుండి స్వయంగాగాని, పోస్టు ద్వారా గాని తెలిసికొనవచ్చును.

కే. సుబ్బన్న,
డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరు,
నెల్లూరు సౌత్, నెల్లూరు.
Ad. 396/64-1.

సంగ్రహ ప్రకటనలు

EDUCATIONAL

ACCOUNT TEST—ANDHRA PRADESH EXECUTIVE OFFICERS.

Subordinate officers Part I, II, P.W.D., Electricity, Local Board Employees and Headmasters under Zilla Parishads. Postal Tuition offered. Prospectus Free. Apply to Account Test Institute, Madras-8.

అమ్మకము

ల్యాండ్‌మాస్టర్ 150 ఎల్.డి. 1958 మోడలు అమ్మబడును. వివరములకు:
డాక్టర్ పి. వి. నరసింహారావు,
రాయునగర్, గన్నవరం, కృష్ణాజిల్లా.

కావలెను

స్వర్ణకార ట్రెయినింగుకు అభ్యర్థులు కావలెను. ఉచితము. నెలసరి ఉచిత వేతనము, రైల్వే ఫేర్ వసతులు. స్టాంపులు పంపుచు ఇంగ్లీషులో వ్రాయండి.
Principal, Modern Railway Telegraph College, Ambala City.

అప్పులు

ఏమి తాకట్టు లేకుండ తేలికైన నెలసరి వాయిదాలలో తీర్చునట్లు డబ్బు ఏర్పాటు చేసెదము. వివరములకు ఇంగ్లీషులో వ్రాయండి.
CITIZEN TRADERS (A.P.)
Bombay-54.

రేడియో

ట్రాన్సిస్టర్ రు. 68/- లకే

అన్ని ట్రాన్సిస్టర్లు గ్యారంటీగా జపాన్ లో తయారు చెయ్యబడినవి. మీరు రోడ్డుమీద నడుస్తూ సంగీతం వినండి. పెద్ద రేడియోలాగ పలుకుతుంది. ఉచితమైన క్యాటలాగుకు ఇంగ్లీషులో వ్రాయండి: బాక్సు నం. 303, ఆంధ్రప్రభ, మద్రాసు-2.

వేలం నోటీసులు

ఇందుమూలముగ తెలియపరచున దేమనగా కందుకూరు స్టేటుబ్యాంక్ ఆఫ్ ఇండియాలో కుదువ పెట్టిన దిగువ బంగారునగ బహిరంగవేలములో 28-3-64 సుమారు సా. 4 గం. కు బ్యాంకు ఆవరణలో అమ్మబడును. గెలుపొందిన పాటదారు వేలం ముగిసిన తరువాత పాట పూర్తి సొమ్ము డిపాజిట్టు చేసి, నగను తీసుకుపోవలెను. బంగారు నగ వివరములు:—
సుమారు 51 గ్రాముల తూకము గల ఒక మెళ్ళో గొలుసు.

(సం) కే. వి. ఎస్. మూర్తి,
ఏజంటు,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కందుకూరు.

రు. 70,000 ఆస్తి అగ్గిపాలు

ఉదయగిరితాలూకా లక్ష్మీపురంలో

నెల్లూరు, మార్చి 22:— ఉదయగిరి తాలూకాలోని దుత్తలూరుకు సమీపమందున్న లక్ష్మీపురం గ్రామంలో అగ్నిప్రమాదం సంభవించి సుమారు రు. 70,000—లు ఖరీదైన ఆస్తి అగ్నిపాలయింది.

ఈ ప్రమాదంలో కరెన్సీ నోట్లు, ధాన్యం, రెండు బండ్లుకూడా కాలిపోయాయి.

అగ్నిమాపక దళాలు శ్రీ మనోహరం ఆధ్వర్యంలో మంటలను ఆర్పాయి. (మ. వి.)

రజక సేవాసంఘం కార్యవర్గం

గుడివాడ, మార్చి 19:— విజయరంపాడు రజక సేవాసంఘం సర్వసభ్య సమావేశం 12 వ తేదీన జరిగింది. కృష్ణాజిల్లా రజక సేవాసంఘం ఉపాధ్యక్షులు శ్రీ మల్లపల్లి అమ్మన్న అధ్యక్షత వహించారు. ఈ సంవత్సరానికి శ్రీ అరబట్టి నారాయణరావును అధ్యక్షులుగాను, శ్రీ కాసా పుల్లయ్యను కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కొలంబోలో నేడే తటస్థరాజ్యాల మహాసభసన్నాహకసమావేశం

బర్మాతోసహా 4 రాజ్యాలు పాల్గొనడం లేదట

కొలంబో, మార్చి 22:—

ఇరవై నాలుగు తటస్థరాజ్యాల ప్రతినిధుల సమావేశం రేపు ఇక్కడ పార్లమెంట్ భవనంలో జరుగనున్నది.

ఈ సంవత్సరం సెప్టెంబరులో జరుగనున్న తటస్థ రాజ్యాల రెండవ శిఖరాగ్ర మహాసభకు ప్రాతిపదికగా తగు సన్నాహాలు చేసే నిమిత్తం ఇప్పుడు 24 తటస్థ రాజ్యాల ప్రతినిధులు రేపు ఇక్కడ సమావేశం కానున్నారు.

అయితే, 1964 లో బెల్ గ్రేడ్ మహాసభలో పాల్గొన్నట్టి 4 దేశాల ప్రతినిధులు ఈ సన్నాహక సమావేశంలో ప్రాతినిధ్యం వహించడం లేదు. ఆదేశాలు ఇవి: బర్మా, మాలీ, బొలీవియా ఈక్వెడార్ లు.

ఈ నాల్గింటిలో బర్మా, మాలీ రిపబ్లిక్ పూర్తి సభ్యత్వం కల దేశాలు. బొలీవియా, ఈక్వెడార్ లు పరిశీలకులను మాత్రమే పంపే హోదా కల దేశాలు.

తటస్థ రాజ్యాల మహాసభకు, లేదా ఏప్రిల్ 10 న జకార్తాలో జరుగనున్న ఆఫ్రికా — ఆసియా దేశాల మహాసభకు సంబంధించినట్టి సన్నాహక సమావేశాలలో పాల్గొనరాదని బర్మా నిశ్చయించుకున్నట్లు తెలుస్తున్నది.

అయితే, శిఖరాగ్ర మహాసభకు బర్మా హాజరవుతున్నదని సమావేశ వర్గాలవారు అంటున్నారు.

రేపటి సమావేశంలో ఒక అధ్యక్షుని ఉపాధ్యక్షుని ఎన్నుకోడం జరుగుతుంది. తరువాత సింహళ ప్రధాని శ్రీమతి బండారనాయకే ప్రారంభోపన్యాసం చేస్తారు.

కైరోలో సింహళ రాయబారి అయిన శ్రీ పిర్నాండోను రాయబారుల సమావేశానికి అధ్యక్షునిగా సింహళం ఏర్పాటు చేస్తున్నది. ఈ అధ్యక్షపదవికి ఏ వైపునుంచి పోటీ ఉండదనే సింహళ అధికార వర్గాలవారు భావిస్తున్నారు.

వివిధ రాజ్యాల ప్రతినిధులు విడిది చేస్తున్న హోటళ్ళలో నేడు చాలా సంచలన వాతావరణం అగపించింది.

నేటి ఉదయం యిక్కడ 'ఇండియాహౌసు'లో భారత ప్రతినిధివర్గ సభ్యులు కూడా తమలోతాము చర్చలు జరుపుకున్నట్లు తెలుస్తున్నది.

వింత వివాహం

ఇండోర్, మార్చి 22:—

ఇటీవల ఒక వరునికి వధువు వేషం వేయించిన యువకునితో వివాహం జరిగిన ఉదంతం ఇక్కడకు తెలియవచ్చింది. మహీద్‌పూర్ సమీపంలోని జర్దా పోలీసు స్టేషనుకు ఈ విషయమై ఫిర్యాదు చేయబడింది.

ముసుగులోఉన్న 'వధువు' తండ్రికి వరుడు సుమారు 1000 రు పాయలు సమర్పించుకున్నాడని, వివాహకాండ అగ్ని సాక్షిగాపూర్తి చేయబడిందనితెలుస్తున్నది.

ప్రభుత్వంచే ధాన్యం సేకరణ ధరనిర్ణయం

పంటల మాసూళ్ళకు ముందుగానే జరగాలని అభ్యర్థన

నెల్లూరు, మార్చి 21:— బియ్యం సేకరణ విషయంలో ధరలు పెంచుతున్నట్లు కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై రాష్ట్ర వ్యవసాయ మంత్రి చేసిన ప్రకటనను గురించి నెల్లూరు కేంద్రసహకార బ్యాంకు అధ్యక్షుడు శ్రీ ఆనం వెంకటరెడ్డి ఆంధ్రప్రభ ప్రతినిధితో ప్రసంగిస్తూ అట్టి పెద్దతి సామాన్య రైతుకంత లాభసాటిగా వుండలేదని, యిట్టి సమయంలో అలా ధరలు పెంచడం వలన ధాన్యం నిలువలు పోసుకున్న అల్పసంఖ్యాకులలోవుండే పెద్ద పెద్ద రైతులకుమాత్రమే ఉపయోగపడకలదని అన్నారు ఎనభై శాతంవరకు వుంటున్న సామాన్యరకం రైతులంతా యీపాటికే తక్కువధరలకు తమ ధాన్యాన్ని అమ్ముకొన్నారనికూడా ఆయన వక్కాణించారు. ఇలా అమ్ముకొన్నవారందరికీ ప్రభుత్వం బోనసు యివ్వడం సమంజసమని ఆయన అన్నారు.

ఆహారధాన్య సేకరణ ధరలను ఎప్పుడో మీదకు వచ్చినతర్వాత కాక పంటల మాసూళ్ళకు ముందుగానే ప్రభుత్వం నిర్ణయించడం చాలా అవసరమనికూడా ఆయన అన్నారు. (మ. వి.)

ఆహారధాన్యాల కొరత తీరడానికి రైతులకు స్వరణ్ సింగ్ సూచనలు

బొంబాయి, మార్చి 22:— "మనంవిదేశాలనుండి మన సొంతసరిపాడకానికి వలసిన ఆహారధాన్య మొత్తంలో నూటికి అయిదువంతులు మాత్రమే దిగుమతి చేసుకుంటున్నాం. ప్రతి ఆహార ధాన్యోత్పత్తిదారు తన ఉత్పత్తిని నూటికి 5 వంతులు పెంచినా లేక ఆహారధాన్య వాడకాన్ని మనం అదేమేరకు తగ్గించినా మన ఆహారసమస్య తేలిగ్గా పరిష్కారం కాగలదు". అని కేంద్ర ఆహారమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నిన్నసాయంత్రం యిచట జరిగిన ఒకసభలో 'ఆహారపరిసి తిప్పె' ప్రసంగిస్తూ అన్నారు.

రైతులు ఆహార ధాన్యోత్పత్తిని పెంచడానికి తగిన అనుకూల వాతావరణాన్ని మనం సృష్టించవలసిన ఆవశ్యకతను ఉద్ఘాటిస్తూ ఆహారధాన్యాలను దాచి, ధరలను పెంచవద్దని ఆహారమంత్రి వర్తకులను కోరారు.

ఉత్పత్తిదారుల సహకార సంఘాలు

ప్రత్తి ఉత్పత్తిదారుకు లాభదాయకంగా ప్రత్తిని విక్రయించేనిమిత్తం ప్రత్తి ఉత్పత్తిదారుల సహకార సంఘాలను ఏర్పాటుచేయడానికి ప్రయత్నించాలని కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ శనివారంనాడు బొంబాయిలో భారతకేంద్ర ప్రత్తి సమితి 89వ సమావేశాన్ని ప్రారంభిస్తూ అన్నారు.

అట్టి సహకార సంఘాలు ప్రత్తిని సరాసరి మిల్లులకు అమ్మగలవని, తద్వారా ఉత్పత్తిదారుకు ఎక్కువ ధర కిట్టేఅవకాశం కాగలదని శ్రీ స్వరణ్ సింగ్ అన్నారు.

"1962—63 వరకు ప్రత్తి ఉత్పత్తిలో దాదాపు నూటికి 80 వంతులు పెరుగుదల కనిపించినప్పటికీ యీ ఉత్పత్తి దేశీయ అభివృద్ధి ప్రణాళికలు ఆశించినట్లుగా అనువర్తిక క్రమాభివృద్ధిని సూచించడంలేదు. ఎకరాకు ప్రత్తి పంటను యితోధికంగా పెంచే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఇందుకుదేశంలోని వివిధ ప్రాంతాలలో అమలుపరచబడుతున్న ప్యాకేజి స్కీములు చాలావరకు తోడ్పడగలవు. కాని రాష్ట్రప్రభుత్వాలు యీపథకాన్ని ఆశించేరీతిగా అమలు పరచకపోవడం చిరాకు కలిగిస్తోంది".

మేలిరకపు ప్రత్తిని ఉత్పత్తి చేయుచున్నందుకు మంత్రి ఇండియన్ సెంట్రల్ కాటన్ కమిటీని అభినందించారు. సరియైన పద్ధతులలో ఉత్పత్తి కొనసాగిస్తే మన బట్టలమిల్లులు విదేశమారక ద్రవ్యాన్ని ఆర్జించే అవకాశాలు బహుళంగా ఉన్నాయనికూడా ఆహారమంత్రి అన్నారు.

రాజమండ్రివద్ద గోదావరిలో ఎన్. సి. సి. శిక్షకుని శవం

(మన విలేఖరి)

రాజమండ్రి, మార్చి 22:— ఇక్కడ ప్రభుత్వ ఆర్ట్సుకాలేజీలో ఎన్. సి. సి. శిక్షకుడుగావున్న శ్రీ కందుల వెంకట రమణారావు శవం గోదావరి నుంచి తీయబడి శవపరీక్షకు పంపబడింది.

గోదావరిలో శవం డెల్టాక్లబ్ వద్ద నదిలో తేలుతూవుండగా కనుగొనబడింది.

గోదావరినదిలోమునిగిపోయినందువ మృత్యువు సంభవించిందని పంచాయతీదార్లు నిర్ణయించారు. పోలీసులు పంచాయతీ జరిపారు.

ఆఖరుదఫా 18 వ తేదీ రాత్రి శ్రీ వెంకటరమనారావు జీవించివుండగా చూడబడ్డాడు.

శవపరీక్ష వివరాలు యింకా తెలియలేదు.

మృత్యుధూళి పతనం తగ్గుదల

మాస్కో, మార్చి 22:— మాస్కోలో జరిగిన అణ్వస్త్ర పరీక్షల నిషేధసంధి తర్వాత అణుధూళి పతనం అనేకవందలసార్లు తగ్గిపోయిందని సోవియెట్ వైద్యవిజ్ఞానపరిషత్తు అధ్యక్షుడు ప్రొఫెసర్ నికొ ఆయ్ బ్లోఖిన్ ఇటీవల 'మెడెల్యా' అనే ఒకపత్రికలో వ్రాసిన వ్యాసంలో పేర్కొన్నారు. అణ్వస్త్రపరీక్షలు భారీయెత్తున కొనసాగి ఉంటే రేడియో ధార్మికధూళి పతనం ఈపాటికి ప్రమాదస్థాయిని దాటిపోయి ఉండేదని ఆయన అన్నారు. అయితే అణ్వస్త్రపాటవ పరీక్షలను కొనసాగించడానికి ప్రాముఖ్యమిచ్చిన నిర్ణయం ఫలితంగా తిరిగి కొంత ప్రమాదాన్ని ఎదుర్కోవలసి రావచ్చునని ప్రొఫెసర్ బ్లోఖిన్ అన్నారు.

యెమెన్ - రష్యా మిత్రత్వ సంధి

మాస్కో, మార్చి 22:— యెమెన్ ప్రెసిడెంట్ అబుల్లా అల్ సలాల్, సోవియెట్ యూనియన్ ప్రెసిడెంట్ శ్రీ లియోనిడ్ బ్రెజ్నేవ్ నిన్న ఇక్కడ ఉభయదేశాలమధ్య మిత్రత్వసంధిపై సంతకాలు చేశారు. తనగౌరవార్థం క్రెమ్లిన్ భవనంలో సోవియెట్ ప్రెసిడెంట్ జరిపిన విందులో యెమెన్ ప్రెసిడెంట్ ఈ విషయాన్ని వెల్లడించారు. ఉభయదేశాలమధ్య ఆర్థిక, సాంకేతిక, సాంస్కృతిక సహాయానికి కూడాఅంగీకారం కుదిరినట్టు యెమెన్ ప్రెసిడెంట్ ప్రకటించారు.

విషపూరితమైన బావినీరు త్రాగి 113 మంది మృతి

ఖార్టూం, మార్చి 22:— పశ్చిమ సూడాన్ లోని మిలేయిట్ లో విషపూరితమైవున్న బావినీటిని త్రాగినందువల్ల 113 మందికి పైగా మరణించినట్లు తెలుస్తున్నది. ఈ సంఘటనను గురించి దర్యాప్తు చేయడానికి ఒక వైద్య నిపుణులబృందంఅక్కడకుబయలుదేరివెడుతున్నది

భీమవరంలో నిరసనవ్రతం

భీమవరం, మార్చి 22:— అదనపు భూమి శిస్తుకు నిరసనగా జరుగుతున్న సత్యాగ్రహం సందర్భంలో మరొకజట్టు, నిన్న ఉదయంనుంచి స్థానిక తాలూకాఫీసుకు యెదుట నిరశనవ్రతం ప్రారంభించారు.

ఈజట్టులో శ్రీ పెనుమత్స సుబ్రహ్మణ్యం (కోరుకొల్లు), శ్రీ పెనుమత్స సుబ్బరాజు (ఎండగండి) శ్రీ వై. ప్రహ్లాదరావు (పట్టణ కమ్యూనిస్టుపార్టీ) వున్నారు. (మ. వి.)

సూర్యాపేటలో వ్యవసాయ పాఠశాల

వచ్చే ఏడాదినుండి ప్రారంభం

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాద్, మార్చి 22:— వచ్చే విద్యా సంవత్సరంనుండి సూర్యాపేటలో ఒక వ్యవసాయ పాఠశాలను ప్రారంభిస్తారు. ఈ పాఠశాలలో వ్యవసాయదారుల పిల్లలకు అభివృద్ధికరమైన వ్యవసాయ పద్ధతులలో శిక్షణ యిస్తారు.

పాఠశాలలో శిక్షణకోర్సు ఆరునెలలకాలం వుంటుంది. శిక్షణకాలంలో ప్రతి విద్యార్థికి 30 రూపాయల చొప్పున స్టైఫండు యిస్తారు.

కేవలం ఉత్తమ వ్యవసాయ పద్ధతులలో శిక్షణ యివ్వడమే లక్ష్యంకాబట్టి శిక్షణకాలం ముగిసిన తరువాత విద్యార్థులకు సర్టిఫికేట్లు కాని, డిప్లొమాలుగాని యివ్వరు.

ఇలాంటి పాఠశాలనే ఒకదానిని కృష్ణా జిల్లాలో ఘంటసాలలో స్థాపిస్తారు. కర్నూలుజిల్లాలోని ఎమ్మిగనూరువద్ద గత రెండు సంవత్సరాలుగా ఒక పాఠశాలను నడుపుతున్న విషయం తెలిసిందే.

విద్యార్థి వసతిగృహాలలో ఆహారపానీయాలవిక్రయం

అమ్మకపు పన్నును తొలగిస్తూ గెజెట్ లో ప్రకటన

హైదరాబాదు, మార్చి 22:— ప్రత్యేకించి విద్యార్థుల కొరకు మాత్రమే నడుపబడే వసతి గృహాలు, కాంటీనులలో అమ్మబడే ఆహార పానీయాల పై అమ్మకపుపన్ను తొలగించబడిందని గెజెటు ప్రకటన తెలియజేయుచున్నది. ప్రభుత్వంచే గుర్తించబడిన అన్ని విద్యాసంస్థల తాలూకు వసతిగృహ, కాంటీనులకు యీ ఉత్తర్వు వర్తిస్తుంది.

నర్సాపురంలో ముగ్గురు విద్యార్థుల మృతి

(మన విలేఖరి)

పాలకొల్లు, మార్చి 22:— ఇక్కడికి సమీపమందున్న నర్సాపురంలో ఒకానొక కాఫీహోటలులో నిన్నఉదయం ఇడ్లీసాంబారు తిన్న ముగ్గురు మొగల్తూరు గ్రామ విద్యార్థులు మరణించారు.

వారంతా మొన్న రాత్రి సినిమా చూడడానికి నర్సాపురం వచ్చారని నిన్న ఉదయం కాఫీహోటలులో తిని యింటికి తిరిగి వెడుతుండగాదారిలో నాలుగు ఫర్లాంగులు వెళ్ళిన తర్వాత ఇద్దరు మరణించారని, మూడవవాడు ఆస్పత్రిలో మరణించాడని తెలుస్తున్నది.

పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కాఫీహోటలు మూసివేయబడింది.

కరువుభత్తెమును రు. 10 లకు పెంచాలి

ప్రభుత్వ ప్రెస్ కార్మికుల అభ్యర్థన

హైదరాబాద్, మార్చి 22:— ప్రభుత్వం తాము ప్రకటించిన కరువుభత్తెం పెంపుదల రూ. 5 లను పదిరూపాయలకు పెంచవలసిందిగా కోరుతూ శుక్రవారంనాడిచట సమావేశమైన గవర్నమెంట్ ప్రెస్ ఎంప్లాయీస్ యూనియన్ ఒక తీర్మానం చేసింది. ఆహారధాన్యాల వ్యాపారం ప్రభుత్వమే చేపట్టాలనీ, ధరలను అదుపులో పెట్టడానికి ప్రభుత్వత కఠిన చర్యలు తీసుకోవాలనీ కూడా వారు ఒక తీర్మానం ద్వారా ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

సాంద్ర వ్యవసాయ కార్యక్రమం

ప్రత్యేక కార్యదర్శిహోదాలో కొత్త ఉద్యోగి నియామకం

న్యూఢిల్లీ, మార్చి 21:— సాంద్ర వ్యవసాయ కార్యక్రమాలను పటుతరం చేసేందుకు ప్రత్యేక కార్యదర్శి హోదాతో డైరెక్టర్ జనరల్ పదవి ఒకటి కొత్తగాఆహారవ్యవసాయ మంత్రిత్వ శాఖలో ఏర్పాటు చేయబడింది.

ఇచట జరిగిన ఒక వ్యవసాయ సభలో యీ విషయాన్ని ప్రణాళికాసంఘ సభ్యుడు శ్రీమన్నారాయణ వెల్లడిస్తూ దేశంలో మూడవ వంతు అనగా సుమారు 1,500 బ్లాకులు వచ్చే మూడు సంవత్సరాలలోను యీ కార్యక్రమం క్రిందకు రాగలవని అన్నారు. ఇందుకొరకు రాష్ట్రప్రభుత్వాలు మరో మూడుకోట్ల రూపాయలను అదనంగా కేటాయించి సాంకేతిక, పరిపాలనాత్మక ఏర్పాట్లను చురుకుగా చేస్తున్నవని కూడా శ్రీమన్నారాయణ అన్నారు.

దేశీయ భాషా నవలలకు కేంద్ర బహుమతి

న్యూఢిల్లీ, మార్చి 21:— హిందీమాతృభాషగా లేని రాష్ట్రములకు చెందిన రచయితలచే రచింపబడిన నవలలు పన్నెండింటికి ఒక్కొక్కదానికి రు. 1,500 చొప్పున బహుమతుల నివ్వడానికి కేంద్రప్రభుత్వ విద్యామంత్రిత్వశాఖ నిర్ణయించింది. ఈ నవలలను పోటీకి పంపడానికి చివరితేదీ జూన్ 30.

ఈ క్రింది భాషావర్గాలలో గత మూడు సంవత్సరాలలోను ప్రకటించబడిన పుస్తకాలు ఈ పోటీలో పాల్గొనడానికి యోగ్యమైనవి. (1) ఉర్దూ, కాశ్మీర్, పంజాబీ, (2) మరాఠీ, గుజరాతీ, (3) బెంగాలీ, ఒరియా, అస్సామీస్ (4) తమిళం, కన్నడం, తెలుగు, మళయాలం.

మొదటి రెండు భాషా వర్గాలకు ఒక్కొక్కదానికి 2 బహుమతులు, చివరిరెండు భాషా వర్గాలకు ఒక్కొక్కదానికి నాలుగు చొప్పున బహుమతులు కేటాయించబడినవి.

కొత్త మద్రాసు గవర్నరు

మైసూరు, మార్చి 22:— మైసూరు గవర్నరు శ్రీ జయచామరాజ వడియార్ ఏప్రిల్ 5 వ తేదిన మద్రాసు గవర్నరుగా పదవిని స్వీకరించ గలరని నేడిక్కడ తెలుస్తున్నది.

దేశరక్షణపట్ల ప్రభుత్వ ఉదాసీన వైఖరి

లోకసభలో పలువురు సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 22:—

చైనా యుద్ధవిరమణ ప్రకటించిన తరవాత దేశరక్షణవిషయంలో భారతప్రభుత్వం అంతకంతకూ ఉదాసీనవైఖరితో ఉంటూవచ్చిందని పలువురు ప్రతిపక్షనాయకులు నిన్న లోకసభలో విమర్శించారు.

దేశాన్ని సైనికంగా మరింత పటిష్టం చేయడానికి సత్వరం గట్టి చర్యలను తీసుకోవాలనికూడా వారు కోరారు.

రక్షణమంత్రిత్వశాఖ పద్దులపై నిన్న లోకసభలో తిరిగి చర్చ కొనసాగింది.

చర్చకు రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ సోమవారంనాడు సమాధానం ఇవ్వనున్నారు.

దేశంలో—ముఖ్యంగా సరిహద్దుప్రాంతాలలో సైనికరహస్యపరిశోధకశాఖను మరింత కట్టుదిట్టం చేయాలని చర్చసమయంలో కాంగ్రెస్ సభ్యులు, ప్రతిపక్ష సభ్యులు కూడా గట్టిగా సూచించారు.

ఇటీవల భారతవైమానికదళానికి చెందిన విమానాలు కూలిపోవడం, అదృశ్యం కావడం మున్నగుసంఘటనలపట్ల కూడా సభ్యులు తీవ్రమైన ఆందోళనను వ్యక్తపరిచారు. ఇందుకుగల కారణాలేమిటో జాగ్రత్తగా విచారించి తెలుసుకోవాలని వారువిజ్ఞప్తిచేశారు.

పి. ఎస్. పి. వర్గ ఉపనాయకుడు శ్రీ హెచ్. వి.కామత్ మాటాడుతూ, ఈ విమానప్రమాద సంఘటనలను గురించి విచారించడానికి సైనిక, వైమానిక నిపుణుల సహాయంతో ఒక పార్లమెంటరీ కమిటీని ఏర్పాటుచేయాలని సూచించారు.

ప్రభుత్వం అనుసరిస్తున్న రక్షణవిధానాన్ని సభ్యులందరిలోకీ శ్రీ ఫ్రాంక్ ఆంథోనీ (నామినేటెడ్) నిశితంగా విమర్శించారు. ప్రభుత్వం ఇప్పుడు అనుసరిస్తున్న రక్షణవిధానం ద్వారా దేశరక్షణ పరికరాలను సమకూర్చుకోడంలో దేశం స్వయంసమృద్ధిని సాధించగలదని భావించడం కేవలం భ్రాంతియే కాగలదని ఆయన అన్నారు.

రక్షణ వ్యవహారాలను పరిశీలించడానికి పార్లమెంటుస్థాయీసంఘం ఒకదానిని నియమించాలని కూడా ఆయన కోరారు.

సోషలిస్టునాయకుడు డాక్టర్ రామమనోహర లోహియా చర్చలో పాల్గొంటూ రక్షణ, విదేశాంగ తదితర విధానాలమధ్య సమన్వయం లోపించినదని అన్నారు.

శ్రీ బకర్ అలీమీరా (కాంగ్రెస్), మాట్లాడుతూ, గూఢచారచర్యలకు ఒడిగట్టే వారికి మరణదండన విధించాలని సూచించారు.

డాక్టర్ హరికృష్ణమెహతాబ్ (కాంగ్రెస్) మాటాడుతూ, సరిహద్దుప్రాంతాల రక్షణ బాధ్యతను కేంద్రం స్వీకరించాలని సూచించారు.

పర్వత సైనికదళాల సంఖ్యను 6 నుంచి పన్నెండుకు పెంచాలని, ఈ దళాలలోనికి సైనికులను 'రిక్రూట్' చేసుకునేటప్పుడు కొండ ప్రాంతాలవారికి ప్రాధాన్యత ఇవ్వాలని మరికొందరుసభ్యులు సూచించారు.

పశ్చిమరాజ్యాలు—అమెరికా, బ్రిటన్ లు అందజేసే ఆయుధసహాయానికి, కాశ్మీర్ సమస్యకు ముడిపెట్టడానికి భారతప్రభుత్వం అనుమతించరాదని కూడా డాక్టర్ హరికృష్ణ మెహతాబ్, శ్రీ కాశీరామ్ గుప్తా ప్రభృతులు గట్టిగాకోరారు.

కాశ్మీర్ లో రాజకీయసుస్థిరతను సాధించడానికి గట్టిగా కృషిచేయాలని కూడా పలువురు సభ్యులు విజ్ఞప్తిచేశారు.

పశ్చిమరాజ్యాలనుండి మనం ఆయుధసహాయాన్ని అంగీకరిస్తూనే కాశ్మీర్ సమస్యను సత్వరం పరిష్కరించుకోడానికి పాకిస్థాన్ ను ఒప్పించేటట్లు అమెరికా, బ్రిటన్ లను ఇండియా కోరాలని కూడా శ్రీ కాశీరామ్ గుప్తా తెలియజేశారు.

శ్రీ కృష్ణ పాల్ సింగ్, శ్రీ యు. ఎం. త్రివేదీ, శ్రీ యశపాల్ సింగ్, శ్రీ వీరేంద్రనాథ్ సింగ్, శ్రీ ఎ. వి. రాఘవన్ ప్రభృతులు కూడా చర్చలో పాల్గొన్నారు.

తరువాత సభతిరిగి సోమవారంనాటికి వాయిదా పడింది.

మానవ సభ్యతనుండి యుద్ధాన్ని శాశ్వతంగా తొలగించాలి

ప్రపంచపౌరులకు శ్రీ చాగ్లా విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 22:— తాత్కాలికంగా యుద్ధాన్ని ఆపుచేయడంకాక, శాశ్వతంగా మానవ చరిత్రనుండి యుద్ధాన్ని నామరూపాలు లేకుండా తుడిచిపెట్టుటకు కృషిచేయవలసిందిగా కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా నిన్న ప్రపంచ పౌరులకు ఒక విజ్ఞప్తిచేశారు.

యునెస్కోతో సహకరించుటకు ఏర్పాటైన భారతజాతీయసమితి ఆరవసమావేశం ప్రారంభ సభకు అధ్యక్షతవహిస్తూ శ్రీ చాగ్లా మానవజాతి అంతా ఒక్కటేఅని యెల్లరూ అంగీకరించినప్పటికీ, జాతి, కుల,వర్గ మత, వర్గవిభేదవిద్వేషాలతో ప్రపంచం యీనాటికీ అనుదిన ప్రళయోన్ముఖంగా పయనించడం చాలా శోచనీయమన్నారు. మనుష్యులను ముఠాలుగాచీల్చి, ఆ ముఠాలకు ఏహోపేర్లు అతికించి, ఆ అతికించిన పేర్లను బట్టి వారి మంచిచెడ్డలను నిర్ణయించడం జరుగుతున్నది."

ప్రపంచంలోని అత్యధికభాగాన్ని పీడిస్తున్న దారిద్ర్య, అజ్ఞానాది సమస్యలను ప్రస్తావిస్తూ విద్యామంత్రి యునెస్కో తలపెట్టినశాంతి, సామరస్య, న్యాయసంస్థాపనా సందేశ వ్యాప్తివల్ల మాత్రమే యీ అరిష్టాలు శాశ్వతంగా తొలగింపబడగలవన్నారు.

లండన్ కు బ్రిటిష్ ప్రధాని పునరాగమనం

లండన్, మార్చి 22:— బ్రిటిష్ ప్రధాని సర్ అలెక్ డగ్లస్ హ్యూమ్, పశ్చిమ ఆఫ్రికాలో పర్యటన ముగించుకుని నిన్న ఉదయం తిరిగి లండన్ కు విచ్చేశారు.

మగటైపిస్టులపై ఆడ టైపిస్టు చేయిచేసుకున్న వైనం

కోఠీ బస్సుస్టాండులో జరిగిన విచిత్ర సంఘటన

హైదరాబాద్, మార్చి 22:— నిన్న సాయంత్రం కోఠీ బస్సు స్టాండువద్ద ఒక ఆడటైపిస్టు హోంశాఖలో పనిచేయుచున్న యిరువురు మగ టైపిస్టులను కొట్టింది.

విద్యాశాఖకు చెందిన సాంఘిక సంక్షేమ విభాగంలో పనిచేయుచున్న యీ 23 ఏళ్ళ యువతి పోలీసులతో యిలా చెప్పింది.

"నన్ను యీ టైపిస్టు లిద్దరూ గత ఆరునెలలుగా వేధిస్తున్నారు. ఈ పోరు పడలేక వళ్ళుమండి. చిట చివరకు వారిని కొట్టాను."

కండక్టరు బస్సును సుల్తాను బజారు పోలీసు స్టేషనుకు తీసుకువెళ్ళి వారి నచట పోలీసులకు అప్పగించాడు.

తదుపరి దర్యాప్తు సాగుతున్నది.

పాకిస్తాన్ లో వయోజన వోటింగ హక్కులకు ఉద్వాసన

పరోక్ష ఎన్నికల బిల్లుకు నిరసనగా జాతీయ అసెంబ్లీలో ప్రతిపక్షాల వాకౌట్

రావల్పిండి, మార్చి 22:— పాకిస్తాన్ లో పరోక్ష ఎన్నికలద్వారా ప్రెసిడెంటును, శాసనసభాప్రతినిధులను ఎన్నుకొనడానికి సంకల్పించిన అధికారబిల్లుకు నిరసన సూచకంగా పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీలో ప్రతిపక్ష సభ్యులు యావన్మంది నిన్న వాకౌట్ చేశారు.

న్యాయశాఖామంత్రి శ్రీ కుర్షిద్ మహమ్మద్ ఈ బిల్లును ప్రవేశపెట్టడంతోనే ప్రతిపక్ష సభ్యులు యావన్మంది సభనుంచి బైటికి వెళ్ళిపోయారు.

నిష్క్రమణకుముందు ప్రతిపక్షనాయకుడు శ్రీ మహమ్మద్ యూసఫ్ ఖటక్ ఒక ప్రకటన చేస్తూ 'పాకిస్తాన్' చరిత్రలో ఇది ఎంతో "దుర్దినం" అని అన్నారు.

"పాకిస్తాన్ ప్రజలకు వయోజన వోటింగు హక్కులు పూర్తిగా నశించిపోయాయి" అని అన్నారు ఆయన.

ఇస్లామిక్ డెమోక్రటిక్ ఫ్రంట్, అవామీలీగ్, జాతీయ అవామీపార్టీలకు చెందిన సభ్యులు, ఇండిపెండెంట్లు యావన్మంది ఈ వాకౌట్ లో పాల్గొన్నారు.

అయితే ప్రతిపక్షసభ్యులు కొద్ది సేపుపోయిన తర్వాత తిరిగి సభలోకివచ్చారు.

ఈ బిల్లును ప్రవేశపెట్టడంలో వయోజన వోటింగ్ హక్కు విషయంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంఘంసిఫార్సులను పూర్తిగా త్రోసిపుచ్చినట్లే అయింది.

ఈ సిఫార్సులను త్రోసిపుచ్చుతూ జాతీయ అసెంబ్లీ ప్రత్యేకకమిటీ సమర్పించిన నివేదికలోని అంశాలను ఆధారంచేసుకుని ప్రభుత్వం ఇప్పుడు ఈ కొత్తబిల్లును రూపొందించింది.

అసెంబ్లీ ప్రత్యేకకమిటీ అధ్యక్షుడు, అధికార పార్టీ ప్రధానకార్యదర్శి అయిన శ్రీ చౌదరీ జహూర్ తన నివేదికను సభవారికి సమర్పించిన సమయంలో ప్రతిపక్షసభ్యులు 'కిరాయి కంచరగాడిదలు నశించాలి' అని నినాదాలుచేశారు.

న్యాయశాఖామంత్రి ప్రవేశపెట్టిన బిల్లులోని ప్రధానాంశాలు ఇవి:

పాకిస్తాన్ రెండువిభాగాలకుకలిపి 80 వేలమంది సభ్యులతో ఒక 'ఎన్నికలకాలేజి' ఏర్పాటు చేయబడుతుంది. రెండువిభాగాలలోను ఇదే సంఖ్యలో ఏర్పాటుచేయబడే ఎన్నికల యూనిట కాలేజి ఈ సభ్యులను ఎన్నుకుంటారు. ఎన్నికల కమిటి గడువు అయిదేళ్లు నిర్ణయించబడింది. మార్షల్ లా క్రింద బాధ్యతాయుతమైనపటి అధికారపదవులు నిర్వహించడానికి అర్హతకోల్పోయిన వ్యక్తులు గాని, రాజ్యాంగంలో 121, 122 సూత్రాలప్రకారం అనర్హులుగా ప్రకటించబడిన వ్యక్తులుగాని ఈ ఎన్నికల కాలేజిలో సభ్యులు కావడానికి వీలులేదు.

ప్రాణాంతకంగా పరిణమించిన ఫిలిం షూటింగ్

బొంబాయి, మార్చి 22:— గతవారంలో ఇక్కడ ఒక చలనచిత్రాన్ని రూపొందిస్తున్నప్పుడు, కందకంలో దూకే ఒకదృశ్యాన్ని చిత్రీకరిస్తున్న సందర్భంలో ఒక సినీనటుని నటన ప్రాణాలకే ముప్పుతెచ్చింది.

1962 అక్టోబరులో, ఈశాన్య సరిహద్దురంగంలో జరిగిన పోరాటానికి సంబంధించిన ఒకదృశ్యాన్ని 'షూటింగ్' చేస్తున్నారు. శత్రువులైన చైనీస్ సైనికుల తుపాకిగుండ్లనుండి తప్పించుకోడానికి ఇద్దరు సైనికులు ఒక కందకంలో దూకవలసిన దృశ్యం అది. శ్రీ డి. దశరథ గైక్వాడ్ అనుసనీనటుడు అలాగే ఒక కందకంలో దూకినట్లు నటించాడు. కానీ అలానటించడంలో అతనికిప్రమాదంసంభవించి తలకుబలమైనదెబ్బ తగిలాయి. అతన్నివెంటనేఆస్పత్రికిచేర్చారు కానీ గంటరాత్రి అతనిమరణించాడు. శ్రీ గైక్వాడ్ వయస్సు 47 సంవత్సరాలు.

శ్రీ నందా యింటిముందు 1000 మంది జనసంఘ నాయకుల నిరాహారదీక్ష

న్యూఢిల్లీ, మార్చి 22:— ఢిల్లీ సహకార స్టోర్సుబిల్లులకేసుతోసంబంధంఉన్నవారందరిపై చర్య తీసుకోవలసిందని కోరుతూ, హేస్టింగ్స్ రోడ్డుమీదగల కేంద్ర దేశీయాంగమంత్రి యింటిముందు వెయ్యి మంది జనసంఘం సేవకులు 24 గంటల సేపు నిరాహారదీక్ష పూనారు.

అక్రమంగా బిల్లుల్ని విక్రయించి, లాభాలను పొందిన వారిలో యీస్టోర్సు తాలూకు మేనేజింగు డైరెక్టరు, జనరల్ సెక్రటరీ మాత్రమేకాక మరికొందరు 'పెద్దలకు' కూడా సంబంధం ఉన్నదని జనసంఘంవారు ఆరోపిస్తున్నారు.

ఇండోర్, ఉజ్జయిని ప్రాంతాలలో పాకిస్తానీ ఏజంట్లు

దుశ్చర్యలకు ఒడిగట్టుతున్నట్లు వార్త

ఇండోర్, మార్చి 22:— ఇండోర్ డివిజన్ లోని కొన్ని ప్రాంతాలలో — ముఖ్యంగా ఉజ్జయిని, ఇండోర్ ఇంకా మరికొన్ని ప్రదేశాలలో పాకిస్తానీ ఏజంటు దుశ్చర్యలకు పూనుకుంటూ తద్వారా చిక్కులు కల్పించడానికి ప్రయత్నిస్తున్నటు తెలుస్తున్నది.

అందువలన ఈ ప్రాంతాలలో అధికారులు ముందుగానే తగుజాగ్రత్తలు తీసుకుంటున్నారు. శాంతి భద్రతలను కాపాడడానికి అవసరమైన చర్యలు గైకొంటున్నారు. అనుమానితులపై ఎక్కువగా నిఘాఉంచుతూ పోలీసు బలాన్ని ఎక్కువ చేసి నిరంతరం జాగ్రత్త వహిస్తున్నట్లు తెలుస్తున్నది.

అయూబ్ ఖాన్ తో ఇరాక్ ప్రెసిడెంట్ సంభాషణలు

కాశ్మీర్ సమస్యకూడా చర్చకు వచ్చినదట

కరాచీ, మార్చి 22:— ఇరాక్ ప్రెసిడెంట్ ఆరిఫ్, పాకిస్తాన్ ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ నిన్న ఇక్కడ తొలిసారిగా సమావేశమై 75 నిమిషాలపాటు సంభాషణలు జరిపారు.

ఉభయ దేశాలకు సంబంధించిన విషయాలతోపాటు కాశ్మీర్, పాలస్తీనా సమస్యలను గురించి కూడా వీరుచర్చించారని పాకిస్తాన్ ప్రతినిధి ఒకరు అన్నారు. ఇరాక్ విదేశాంగమంత్రి సుబీ అబుల్ అహమ్మద్, పాకిస్తాన్ విదేశాంగశాఖ కార్యదర్శి అజీజ్ అహమ్మద్, తదితర సీనియర్ అధికారులు కూడా సంభాషణలో పాల్గొన్నారు. రావల్పిండిలో తిరిగిసంభాషణలు కొనసాగుతాయి. ప్రెసిడెంట్ ఆరిఫ్ మార్చి 26 వ తేదీవరకు పాకిస్తాన్ లో పర్యటిస్తారు.

పోర్టు బ్లయిర్ లో స్వర్గీయ పంత్ ఆస్పత్రి

మూడు విభాగాలకు ఉపరాష్ట్రపతి ప్రారంభోత్సవం

పోర్టుబ్లయర్, మార్చి 22:— భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్ హుస్సేన్ నిన్నఇక్కడ గోవిందవల్లభ్ పంత్ ఆస్పత్రిలో మూడు విభాగాలకు ప్రారంభోత్సవం జరిపారు.

కేంద్రపాలితమైన ఈ ప్రాంతంలోగల తొమ్మిది ఆస్పత్రులలో ఇది ఒకటి.

సుమారు రు. 10 లక్షలవ్యయంతో నిర్మించిన ఈ ఆస్పత్రిలో అన్ని వ్యాధులకు చికిత్సచేయడానికి అవసరమైన పరికరాలు సమకూర్చబడినాయి.

ఈ ఆస్పత్రికి గత ఫిబ్రవరిలో శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ప్రారంభోత్సవం జరిపారు.

ఈ సందర్భంలో ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్ హుస్సేన్ మాట్లాడుతూ రోగులపట్ల సానుభూతి వైఖరిని అవలంబించవలసినదిగా డాక్టర్లను, నర్సులను కోరారు.

అంతకుముందు ఉపరాష్ట్రపతి వ్యవసాయ కేంద్రాన్ని, ఆకాశవాణి కేంద్రాన్ని, ప్రధానమైన డాక్ యార్డ్ ను, అగ్గిపుల్లల ఫ్యాక్టరీని, కుటీర పరిశ్రమలఎంపోరియంను సందర్శించారు. ఈ పర్యటన సందర్భంలో పలుచోట్ల ప్రజలు, వివిధ సంస్థల ప్రతినిధులు ఆయనకు ఘనస్వాగతం ఇచ్చారు.

నిన్నరాత్రి ఉపరాష్ట్రపతిఅధికారికహోదాలో తమ గౌరవార్థం ఏర్పాటు చేసిన విందుకు హాజరైనారు.

రాష్ట్రపతి ఐర్లెండ్ ప్రయాణం

డబ్లిన్, మార్చి 22:— రాష్ట్రపతి రాధాకృష్ణన్ వచ్చే మే నెలలో అధికార హోదాలో ప్రెసిడెంట్ డివేలరాకు అతిథిగా ఐరిలండుకు రాబోతున్నట్లు ఇక్కడ అధికారవర్గాలు ప్రకటించారు.

లేఖలు

తూర్పుగోదావరజిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక

అయ్యా,

ది 15—3—64 ఆంధ్రప్రభలో తూర్పుగోదావరిజిల్లా కాంగ్రెసు అధ్యక్ష ఎన్నికపై శ్రీ రుద్రరాజు రామలింగరాజుగారు యిచ్చిన సవాలు పత్రికాప్రకటన మా కార్యకర్తలకు ఆశ్చర్యకరమైనది. మన నాయకుడు శ్రీ నీలంసంజీవరెడ్డి గారి అడుగుజాడలలోనే ప్రజాసేవకు, కాంగ్రెసు పార్టీకి తమ జీవితాన్ని అంకితంచేసిన శ్రీ పుండవిల్లి సత్యనారాయణమూర్తి గారిపై శ్రీ రాజుగారు చేసిన సవాలు చాలా అసభ్యకరంగా వున్నది.

అట్టి పరిస్థితిలో శ్రీ రామలింగరాజుగారు తూర్పుగోదావరిజిల్లా కాంగ్రెసు అధ్యక్షతకు రాజీఅభ్యర్థిగా శ్రీ కృష్ణంరాజు బహద్దరు గారిని తాము అంగీకరించునట్లుగాను, కొన్నినిబంధనలకు తాము కట్టుబడి పోటీ విరమించుకున్నటు గాను, తమ ప్రకటనలో వుదహరించినారు. శ్రీ పుండవిల్లి సత్యనారాయణమూర్తి గారిపై యిట్టి సవాలు చేయుడం మన జిల్లాలోని కాంగ్రెస్ కార్యకర్తలపై సవాలుగా భావిస్తున్నాము.

శ్రీ రామలింగరాజుగారు స్వర్గీయ శ్రీ కళా వెంకట్రావుగారి అండదండలలో ప్రథమ దఫాను, స్వర్గీయ శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారి సహాయ సంపత్తితో రెండవ దఫాను లెజిస్లేటివు కౌన్సిలుసభ్యులుగా ఎన్నికకాబడినారు. యిప్పుడు రాష్ట్రంలో కాదు వుభయ గోదావరి జిల్లాలలోను విస్తార ప్రజాసేవ, పలుకుబడి ప్రజలలో తమ అంతస్తులు తెలుసుకోవలెనంటే రాజీనామా చేయాలి. శ్రీ పుండవిల్లి సత్యనారాయణ మూర్తి గారిని కూడ లెజిస్లేటివ్ కౌన్సిలు సభ్యత్వానికి రాజీనామా చేయమని కోరుతాము. అప్పుడు అభ్యర్థులుగా ఉభయుల న్యాయ నిర్ణయానికై, ప్రజలలో నిలబడడం సమంజసము యిదే కాంగ్రెస్ కార్యకర్తగా నాసవాలు. నిజంగా శ్రీ రామలింగరాజుగారే కనుక విస్తార ప్రజాసేవకులైతే నిర్భీతితో మా సవాలును నిర్భయముగా స్వీకరించి, పోటీలకు సిద్ధము కావలసినదిగా కోరుచున్నాము.

అంతదాకయెందుకు? శ్రీ రామలింగరాజుగారు తమ స్వంత పి.సి. సి. నియోజకవర్గములో గాని, కోనసీమలోనిఏదైనా పి.సి.సి.నియోజకవర్గములో గాని ముఖ్యంగా కొత్తపేట పి సి. సి. నియోజకవర్గంలో మెజారిటీయైనాకాదు, ఏ ఒక్క రెండు వోట్లు తెచ్చుకున్నా మా సవాలును వోటమిగా స్వీకరిస్తాము.

నరసింహదేవర రంగయ్య,
కాంగ్రెస్ కార్యకర్త, అలమూరు.

పార్టీరహితంగా సత్యాగ్రహం ఆవశ్యకత

అయ్యా,

19—3—64 న హైదరాబాదులో పత్రికా విలేఖరులతో నేను జరిపిన ఇష్టాగోష్టి 21—3—64 'ఆంధ్రప్రభ'లో ప్రచురింపబడినది చూచాను. అప్రచురించబడిన వార్తలోని ఆఖరువాక్యము నేనుచెప్పినభావాన్ని అసంపూర్తిగా తెలిపి అపోహలకు తావిచ్చుటచేత స్పష్టీకరణను తిరిగిచేయుచున్నాను.

ప్రతిపక్షాలుచేయు సత్యాగ్రహ ఉద్యమాలను నేను అభినందించాకగాని నిరసించలేదు. ప్రతి సత్యాగ్రహ ఉద్యమము ప్రజల రాజకీయచైతన్యఅభివృద్ధికి తోడ్పడుతుందని చెప్పాను. అయితే ప్రస్తుతము అదనపు భూమిశిస్తుకు వ్యతిరేకముగా జరుగుచున్న రెండుసత్యాగ్రహాల గురించి నన్ను ఒకవిలేఖరి ప్రశ్నించగా నేను ఇచ్చినసమాధాన సారాంశముఇది: "ఈ సత్యాగ్రహాలు ఇంకా ప్రభావయుతంగా ఉండాలంటే రెండుమార్పులు కావాలి. (1) ఏపార్టీ జెండా కూడా లేకుండానే సత్యాగ్రహము సాగవలెను. లేదా నేనుచేయుచున్నటు అన్నిపార్టీల జెండాలు కట్టగానైనా కట్టి ఉపయోగించవలెను. అప్పుడు ఈ సత్యాగ్రహములో పార్టీ దృష్టి కిమించిన ప్రజా దృష్టి పెరుగగలదు. (2) ఈ సత్యాగ్రహాలలో పాల్గొన్న చున్న శాసనసభ్యులు ఇటీవల తమజీతములలో జరిగిన హెచ్చింపును నిరాకరించి, రు 250 లకు బదులు రు. 150 మాత్రమే తీసుకొనవలెను. ఆటు చేస్తే రైతుల ఆరి కదుస్తీ తిరియడల వారి సానుభూతిక్రియాత్మకంగా కనబడి సత్యాగ్రహమునకు ప్రతిష్ఠ పెరుగగలదు."

గోరా.
విజయవాడ

కాకినాడ-రేణిగుంట ప్యాసింజర్

అయ్యా,

కాకినాడ, బిట్రగుంట ప్యాసింజరు 64 వ రేణిగుంటవరకూ నడిపించవలసినదిగా 1959 సంవత్సరం నుంచి కాకినాడ ప్రజలు దక్షిణ రైల్వే అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

రైల్వే అధికారులు ఎప్పటి కప్పుడు తాత్కాలిక అంగీకారాన్ని తెలియజేస్తూ నమ్మిస్తున్నారు.

1962 జనవరి 3, 4, తేదీలలో మద్రాసులో సమావేశమైన 12 వ జోనల్ టైం టేబిల్ కమిటీ ఈ విషయమై చర్చించి, బిట్రగుంట రేణిగుంట ప్యాసింజరు (440) ను రద్దుచేసి కాకినాడ — బిట్రగుంట ప్యాసింజరును రేణిగుంట వరకూ నడిపే పథకాన్ని ఆమోదించింది.

రైల్వే అధికారులు తాము చేసిన వాగ్దానం క్రియా రూపంలో పెట్టకపోవడం శోచనీయం. ఈ పథకాన్ని సత్వరం అమలు జరుపవలెను లేకపోతే జోనల్ కమిటీని నియమించడం నిష్ప్రయోజనం కదా.

ఈ విషయమై దక్షిణ రైల్వే అధికారులు త్వరలో చర్య తీసుకొనగలరని ఆశించవచ్చునా

ఎస్. ఎస్. కృష్ణాజీ,
(కార్యదర్శి) తూర్పు గోదావరిజిల్లా కాకినాడ పట్టణ ప్రయాణీకుల సంఘం, కాకినాడ.

శ్రీ క్రోధినామ సంవత్సర

అధికచైత్ర శుద్ధ దశమి

1964 మార్చి 23, సోమవారం

శుద్ధ దశమి ప. 11—25 వరకు
పుష్యమి రా. 12—1 వరకు
వర్జ్యం: ఉ 8—44నుండి 10—16 వ

ప్రైవేటు పాఠశాలలను ప్రభుత్వం తప్పకుండా ప్రోత్సహిస్తుంది

హైదరాబాదు సభలో విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు స్పష్టీకరణ

హైదరాబాద్, మార్చి 22:— "ప్రైవేటు విద్యాబోధన ఉండితీరాలి. ప్రభుత్వం తప్పక ప్రైవేటు పాఠశాలలను ప్రోత్సహిస్తుంది" అని విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు నిన్నసాయంత్రం లిటిల్ ఫ్లవర్ సెకండరీ పాఠశాలా వార్షిక బహుమతి ప్రదాన ఉత్సవానికి అధ్యక్షతవహిస్తూ అన్నారు.

"విద్యారంగంలో ప్రైవేటు పాఠశాలలను నిరుత్సాహపరచడం ప్రభుత్వ లక్ష్యంకాదు. సామాన్య పౌరజనానికి అందుబాటులో ఉండేవిధంగా—ప్రధానంగా హైదరాబాద్‌నగర వాసులకు — అధికతరంగా ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సాహించడంమాత్రమే ప్రభుత్వ లక్ష్యం."

"ప్రైవేట్ కళాశాలలలో యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ స్కేళ్ళను అమలుపరిచే విషయమై డి. ఎస్. రెడ్డి కమిటీ నివేదికను ఆమోదించడానికి మంత్రిమండలి నిర్ణయించడంలోనే ప్రభుత్వానికి ప్రైవేటు కళాశాలల విషయంలో గల శ్రద్ధాసక్తులు వెల్లడి అవుతున్నవి. రుసుములను వసూలుచేయడంలో ప్రైవేటు పాఠశాలలు ఒక క్రమాన్ని పాటించేటట్లు చూడాలి" అనికూడా విద్యామంత్రి అన్నారు.

సభా ప్రారంభంలో ప్రొ. పి. వి. రాజగోపాల్ విద్యామంత్రిగా ఉండడానికి శ్రీ రాజుగారికి గల యోగ్యతలను పేర్కొన్నారు.

పంచాయతీఎన్నికలపై ప్రభుత్వ నిర్ణయం

ప్రదేశ్ కాంగ్రెస్ సమర్థన

హైదరాబాద్, మార్చి 21:—పంచాయతీలు, సమితి ఎన్నికలను పాతపద్ధతిక్రిందనే నిర్వహించాలన్న ప్రభుత్వనిర్ణయాన్ని సమర్థిస్తూ ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం నేడు తీర్మానించింది. ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం చివరి సమావేశం నేడు జరిగింది.

ఈ సమావేశానికి శ్రీ బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. శాసనసభ కాంగ్రెస్ నాయకుడు శ్రీ సంజీవరెడ్డి, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, ఇతర మంత్రులు సమావేశానికి హాజరయ్యారు.

పంచాయతీ సమితి అధ్యక్షుని ఎన్నికను ప్రత్యేకంగా నిర్వహించనక్కరలేకుండానే, పంచాయతీల సభ్యులందరు ఓటర్లుగా, సభ్యులలో ఎవరైనా సమితి అధ్యక్షపదవికి పోటీచేయడానికి హక్కు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ జనవరి 18 వ తేదీన ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం తీర్మానించిన విషయం తెలిసినదే. ఇదే సమయంలో పంచాయతీసమితి బ్లాకుల సంఖ్యను 300 లకు తగ్గించాలని కూడా ప్రభుత్వాన్ని అర్థించడం జరిగింది.

ప్రభుత్వం ఈ సూచనలను అన్నిటినీ ఆమోదించలేదు. శాసనసభలో పంచాయతీరాజ్ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి ఇటీవల ప్రసంగిస్తూ వెనుకటి పద్ధతిలో ఎన్నికలను నిర్వహించడానికి నిర్ణయించినట్లు ప్రకటించారు.

ఇకనుంతవ్యవధి లేనందున పంచాయతీసమితి, పంచాయతీల ఎన్నికలలో యిప్పటిపద్ధతి కొనసాగించాలని ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం కోరింది. ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ సమస్యను వివరించారు.

కార్యవర్గ సభ్యుల గ్రూపుఫోటో తీసికొన్న తరువాత సమావేశం ముగిసింది.

ఎన్నికల కార్యక్రమం అనుసరించి రేపు సాయంత్రం ప్రదేశ్ కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. తిరిగి శ్రీ బ్రహ్మయ్యను అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకొనే అవకాశం కలదని తెలుస్తున్నది. ఇదే సమావేశంలోనే ప్రతిజిల్లానుండి ఇద్దరు లేదా ముగ్గురు సభ్యుల చొప్పున ఎ.ఐ.సి.సి. సభ్యులను ఎన్నుకొంటారు.

పి.సి.సి. కార్యదర్శులుగా శ్రీ చొక్కారావు, శ్రీ శీలం సిద్ధారెడ్డి గార్లను నామినేట్ చేయవచ్చునని తెలుస్తున్నది.

మైసూరు ప్రభుత్వ సలహాదారుగా శ్రీ అన్నారావునియామకం

బెంగుళూరు, మార్చి 21:— మైసూరు ప్రభుత్వ దేవాదాయ ధర్మాదాయ శాఖ సలహాదారుగా, తిరుపతి దేవస్థానం చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు పదవివిరమించి రిటైరు అయిన శ్రీ సి. అన్నారావును ప్రభుత్వం నియమించినట్లు నేడు మైసూరు అసెంబ్లీలో రెవిన్యూమంత్రి శ్రీ ఎం. వి. కృష్ణప్ప ప్రకటించారు.

దేవాలయాల సముద్ధరణకు, యాత్రికులకు సౌకర్యాలు కల్పించేందుకు 1964—65 లో ఒకటిన్నర కోట్ల రూపాయలు వెచ్చించడానికి మైసూరు ప్రభుత్వం సంకల్పించింది.

వక్కలగడ్డలో మహిళా శిక్షణ శిబిరం

వక్కలగడ్డ, మార్చి 21 :— చల్లపల్లి పంచాయతీ సమితి వక్కలగడ్డ గ్రామం సమితివారి ఆధ్వర్యాన ఈ నెల 18, 19, 20 తేదీలలో మహిళా శిక్షణ శిబిరము నిర్వహింపబడింది. 12 గ్రామముల మహిళామండలి సభ్యులు ఈ శిబిరంలో పాల్గొన్నారు. గ్రామపంచాయతీఅధ్యక్షులు శ్రీ డి.నాగయ్య అధ్యక్షతను శ్రీ ఎ.వెంకటరత్నము (బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు) ఈ శిబిరానికి ప్రారంభోత్సవం జరిపారు. స్త్రీలకు, పిల్లలకు ఆటలు, భజనల పోటీలు నిర్వహింపబడినవి. శ్రీమతి దుర్గారమణమ్మ, శ్రీమతి పి. శారదాదేవి (హిందీ పండిట్), శ్రీ కాశీనాథుని పూర్ణమల్లికార్జునుడు, శ్రీమతి పి. శీతారామమ్మ, శ్రీమతి మట్టే సీతామహాలక్ష్మి, శ్రీమతి సాధినేని అన్నపూర్ణమ్మ, డాక్టర్ వై. సుబ్రహ్మణ్యం, బ్లాక్ విస్తరణ శాఖాధికారులు ఉపన్యసించారు. ఉపాధ్యాయబృందంకూడా పాల్గొన్నారు. శ్రీమతి ఎ. సావిత్రి నారాయణరావు (బందరు ఆర్. డి. ఓ. సతీమణి) బహుమతిప్రదానం గావించారు. నాటికలు, నృత్యప్రదర్శనములు, యోగాసనములు ప్రదర్శించబడినవి. శ్రీమతి సి. సరోజిని (ముఖ్య సేవిక) వందనసమర్పణతో శిబిరం విజయవంతంగా ముగిసింది.

డాక్టరు ఎస్. బాలపరమేశ్వరరావుకు మంత్రి సుశీలా నయ్యర్ బంగారు పతకం బహూకరించారు.

బియ్యం సేకరణ ధరలు పెంచడానికి కేంద్రం నిర్ణయం

మద్రాసులో మంత్రి శ్రీ ఎ. ఎం. థామస్ ప్రకటన

మద్రాసు, మార్చి 22:— బియ్యం సేకరణ ధరలను పెంచడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించుకున్నది. ఇందుకు అవసరమైన ప్రకటన త్వరలోనే వెలువడగలదని కేంద్ర ఆహారశాఖ స్టేట్‌మంత్రి శ్రీ ఎ. ఎం. థామస్ నేడిక్కడ తెలియజేశారు.

శ్రీ థామస్ నేడిక్కడ పి. టి. ఐ. విలేఖరితో మాట్లాడుతూ ఈ విషయం వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్, మద్రాసు రాష్ట్రాలలో బియ్యం సేకరణ ధరలో రు. 2—లు, మధ్యప్రదేశ్‌లో రు. 1 పెంచడానికి కేంద్రం నిర్ణయించిందని కూడా శ్రీ థామస్ వివరించారు.

సుశీలానయ్యార్ విజ్ఞప్తి

(1 వ పేజీ తరువాయి)

వ్యాధినిర్మూలన కార్యక్రమం ఒకసుస్థిరమైన దశకు చేరుకున్నతర్వాత కూడా ఈ సిబ్బందిని అక్కడే ఉంచడం చాలా అవసరం. వ్యాధి సద్దుమణిగిపోయినప్పటికీ అలక్ష్యంచేసి వూరుకొనడానికి వీలులేదు. సర్వైలెన్స్‌సిబ్బంది ఎప్పటిమాదిరిగానే జాగరూకతవహించి ఉండాలి. ప్రైవేట్ వైద్యులుకూడా ఈ సమయంలోనే తమప్రత్యేకతను రుజువుపరుచుకోవాలి. వ్యాధి సద్దుమణిగిపోయిన ఒక ప్రాంతంలో తిరిగి అది తలయెత్తకుండా ప్రైవేట్‌వైద్యులు కనిపెట్టి చూడాలి. రోగుల శరీరాలనుంచి తీసిన నెత్తురు నమూనాలను (బ్లడ్‌స్లైడ్సు) ఆరోగ్యశాఖ అధికారులకు పంపడానికివైద్యులకుప్రత్యేకమైన కంటైనర్లను అందజేయాలి".

ఆంధ్రప్రదేశ్‌లో మలేరియావ్యాధిని అదుపులో పెట్టగల తరుణం ఆట్టే దూరంలో లేనందుకు డాక్టర్ నయ్యర్ సంతృప్తి ప్రకటించారు. మనదేశంలో తలపెట్టిన మలేరియా నిర్మూలన పథకం అత్యంతబృహత్తరమైనదని, ప్రపంచంలో మరేదేశంలో కూడా ఇంత బ్రహ్మాండమైన కార్యక్రమం తలపెట బడలేదని ఆమె అన్నారు మశూచి నిర్మూలనకు సంబంధించిన జాతీయ కార్యక్రమం కూడా కొంత విజయం సాధించిందని ఆమెచెప్పారు.

డాక్టర్ నయ్యర్ తమప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

"భారతదేశం అంటువ్యాధులపుట్ట. ఈ వ్యాధులనిర్మూలననిమిత్తం టీకాలు వేయవలసిన వారిలో నాటికి 90 మందిని పూర్తిచేయడానికి లక్ష్యం నిర్ణయించారు. వివాహానికి ప్రాథమిక టీకాలకు మారుశాతం, ప్రివెంటివ్ టీకాలకు 50 శాతం నిర్ణయించబడింది. కాని ఆరోగ్యశాఖ సిబ్బంది ఈ లక్ష్యాలను నెరవేర్చలేకపోయారు. దేశం మొత్తంమీద 35.5 శాతం మందికి మాత్రమే టీకాలు వేయబడ్డాయి. అయితే టీకాలు పూర్తిగా వేసిన ప్రాంతాలలో మాత్రం వ్యాధులు సమగ్రంగా నిర్మూలించబడ్డాయి.

"పుట్టిన ప్రతిశిశువుకు టీకాలు వేయడం ఆరోగ్యశాఖ ఉద్యోగులవిధి. కాని శిశుజననాలు చాలావరకు రిజిస్టర్ చేయబడకి పోవడంవల్ల ఈ కార్యక్రమానికి దెబ్బతగులుచున్నది. డాక్టర్లు మంత్రసానులు, నర్సులు ఈ విషయంలో తోడ్పడాలి. ప్రతి శిశుజననం రిజిస్టర్ అయేటట్లు అధికారులకు తోడ్పడాలి. ప్రైవేట్‌వైద్యులు ప్రజలలో టీకాలపట్ల ఆసక్తిని పెంపొందింపజేయాలి. ఈ కార్యక్రమంలో తోడ్పడే నిమిత్తం ప్రైవేట్‌వైద్యులకు వాక్సినేషన్‌సిరప్‌లను ఉచితంగా సప్లయిచేయాలి.

"భారతప్రజలను పట్టిపీడిస్తున్న భయంకరమైన వ్యాధులలో క్షయ మొట్టమొదటిది. దీన్ని నిర్మూలించేనిమిత్తం మరింత సమగ్రమైనసాయిలో ఒకపథకాన్ని రూపొందించడానికి ఆలోచనలు జరుగుతున్నాయి. నాల్గవప్రణాళిక నాటికి ఈ వ్యాధి నిర్మూలనంలో నిర్దిష్టలక్ష్యాలను సాధించగలమని ఆశిస్తున్నాను.

ఈ వ్యాధిసోకినరోగి హైటికివెళ్ళవలసిన అగత్యం లేకుండా ఇంటోనే ఉండి తగుచికిత్సా సౌకర్యాలు పొందేటట్లు ఏర్పాట్లు చేయడం చాలా శ్రేష్ఠమైనది. శానిటోరియమ్‌లో వలెనే ఈ గృహచికిత్సావిధానంవల్ల కూడా గణనీయమైన ఫలితాలు సాధించవచ్చు.

చికిత్సావిధానంలో ఏకఔషధ ప్రక్రియకు బదులు మిశ్రమఔషధ ప్రక్రియ చాలామంచిది. ఈ వ్యాధిని నివారించడంలో ఆధునికవైద్యవిజ్ఞానంలో కొత్తగా వచ్చిన పరిణామాలు ప్రక్రియ లన్నిటినీ వైద్యులు అవగతం చేసుకోవాలి.

"చైనా దండయాత్ర సమయంలో ట్రకోమా" వ్యాధిఫలితంగాను, పుష్టి కరమైన ఆహార లోపంవల్ల మన యువకులలో అనేకమంది యుద్ధరంగంలోకి వెళ్ళడానికి వీలులేకపోయింది. జనాభాలో మూడింట ఒకవంతుమంది ట్రకోమా వ్యాధివల్ల బాధపడుతున్నట్లు అంచనాలు తెలుపుతున్నాయి. ఇటువంటి వ్యాధిసోకకుండా పిల్లలకు ఉదయం,సాయంత్రం ఒకసారి'పోలియోమిక్సిన్' అయింట్‌మెంట్ ఉపయోగించడం మంచిది.'

పుష్టికరమైన ఆహార లోపాన్ని గురించి మాటాడుతూ కుటుంబనియంత్రణతో ఈ సమస్య ముడిపడి ఉన్నదని, దేశంలో మారుమూలల్లో ఉన్న ప్రజలందరికీ ఆరోగ్యవిజ్ఞానాన్ని అందజేయాలని డాక్టర్ నయ్యర్ అన్నారు. పారిశుద్ధ్యాన్ని పెంపొందింపజేయవలసి అగత్యాన్నిగూర్చి ప్రస్తావించి ప్రజలు తమ పాత అలవాటు వదులుకొనేటట్లు చేయాలని, వీధులలో చెత్త, కుళ్ళు పదార్థాలను పారవేసే అలవాట్లను మాన్పించాలని ఆమె అన్నారు.

దేశంలో 80 వైద్యకళాశాలలు ఉన్నప్పటికీ వైద్యులకొరత చాలా ఎక్కువగా ఉన్నదని, కాబట్టి వైద్యవిద్య నభ్యసించిన ప్రతిస్త్రీ, ప్రతియువకుడు మొదటి అయిదేళ్ళ సర్వీసులో రెండేళ్ళ గ్రామీణ వైద్యకేంద్రాలలో పనిచేయాలని డాక్టర్ నయ్యర్ సూచించారు.

ఆయుర్వేదం

(1 వ పేజీ తరువాయి)

డానికి సంబంధించి, డాక్టర్ టి. వి. యస్. చలపతిరావుగారు చేసిన సూచనను ప్రస్తావించి దానిని అమలు చేయడం చాలా చిక్కులతో కూడివున్నదని శ్రీ శివశర్మఅన్నారు. ప్రతివిధానంలో కొన్ని గొప్పవిషయాలు వున్నాయనీ ఆ విధానానికి సంబంధించినంతవరకూ దానిప్రమాణాలు వుంటాయనీ, సమన్వీకరణ ప్రయత్నాలు ఫలించక పోవచ్చుననీ ఆయన అన్నారు. ఆయుర్వేదం శాస్త్రీయమైన విధానమనీ, దానికి ఇతర విధానాలపట్ల అగౌరవం ఏదీలేదనీ ఆయన అన్నారు.

సభకు అధ్యక్షత వహించిన డాక్టర్‌టి.వి.ఎస్ చలపతిరావు మాట్లాడుతూ, తాను డాక్టర్ గోవిందరాజులుగారితో కలిసి ప్రాక్టీసు చేసేసమయంలో ఆయుర్వేద విధానంలోగల గొప్పగుణాలను గురించి తెలుసుకున్నాననీ అల్లోపతి విధానం పనిచేయని కేసులలో ఆయుర్వేదం పనిచేసిందనీ అన్నారు. ఒకస్త్రీ గర్భం ధరించిందీ లేనిదీ తెలుసుకోడానికి వెంటనేఆయుర్వేదం ప్రకారం వీలున్నదనీ, అల్లోపతి ద్వారా తెలుసుకోడానిక చాలా కాలం పడుతుందని డాక్టర్ చలపతిరావు అన్నారు.

వివిధ రకాల వైద్య విధానాలను సమన్వయం చేసేందుకు కలకత్తా వాస్తవ్యుడు డాక్టర్ ధీరేంద్రనాథ్‌ముఖర్జీ ప్రయత్నాలను డాక్టర్ చలపతిరావు పేర్కొన్నారు.

శ్రీ జనస్వామి లక్ష్మీపతి, శ్రీ వి. శాస్త్రాచార్యులుగార్లను కెప్టెన్ జి. శ్రీనివాసమూర్తి మెమోరియల్ బంగారు పతకాలు పండిట్‌శివశర్మ బహూకరించారు. రాష్ట్రంలోని ఆయుర్వేద కళాశాలలలో వారు ప్రథమ, ద్వితీయ విద్యార్థులుగా నిర్ణయింపబడ్డారు.

శ్రీ జటావల్లభుల పురుషోత్తంమాట్లాడుతూ ఆయుర్వేదం వేలాది సంవత్సరాలుగా అమలులో వున్న విధానమనీ దానికి విశిష్టతను తెలియజేశారు,

డాక్టర్ ఎస్. హనుమంతరావు స్వాగతం చెప్పారు. ఆయుర్వేదంలో పరిశోధనలు కొనసాగించడానికి గ్రాంటులు అవసరమని ఆయన అన్నారు.

డాక్టర్ చలపతిరావు'అకాడమీ' కృషిని వివరించే 'బులిటెన్'ను విడుదల చేశారు. తర్వాత డాక్టర్ డి. వి. ఆచార్య (పామర్రు) ప్రసంగించారు.

అసోసియేటెడ్ ఆయుర్వేదిక్ ఫార్మసీస్ (విజయవాడ) పండిట్ శివశర్మకు 'చార్మర్'ను బహూకరించింది.

పంచాయతీరాజ్‌పై వ్యాసరచన పోటీలు

ఢిల్లీ, మార్చి 22:— పంచాయతీరాజ్, సహకారోద్యమాలపై సెకండరీ పాఠశాలలు, హయ్యర్ సెకండరీ పాఠశాలలలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించడానికి కేంద్ర సమాజాభివృద్ధి శాఖవారు ఒక పథకాన్ని తయారు చేశారు. ఈ పథకానికి అయ్యే ఖర్చులో సగం వంతును కేంద్రం భరిస్తుంది.

ఈ పథకాన్ని అమలుజరిపే బాధ్యతమాత్రం రాష్ట్ర ప్రభుత్వాలదేనని కేంద్ర సమాజాభివృద్ధి శాఖ సూచించినట్లు తెలుస్తున్నది.

జడ్జీలపై అసెంబ్లీ ధిక్కారనేరం

ఉత్తరప్రదేశ్ సంఘటనలోరాష్ట్రపతికి జోక్యం కలిగించుకొనే సూచన

లక్నో, మార్చి 21:— ఉత్తరప్రదేశ్‌లో ఏర్పడిన రాజ్యాంగ సంబంధమైన వివాదం సందర్భంగా రాజ్యాంగంలోని 143 సెక్షన్‌ను అనుసరించి రాష్ట్రపతి ఈ వ్యవహారం యావత్తు సుప్రీంకోర్టుకు నివేదించవచ్చునని తెలుస్తున్నది.

ఇద్దరు అలహాబాదు హైకోర్టు న్యాయమూర్తులను సభాహక్కులకు భంగకరంగా ప్రవర్తించినందుకు సభ యెదుట హాజరు పెట్టవలసిందిగా నేడు ఉత్తరప్రదేశ్ విధానసభ చేసిన తీర్మానాన్ని గురించి కేంద్ర న్యాయశాఖకు,అడ్వొకేట్ జనరల్‌కు తెలియజేయబడింది.

(అసెంబ్లీ ధిక్కార నేరమునకు గాను విధానసభ జైలు శిక్ష విధించిన ఒక వ్యక్తిని ఈ న్యాయమూర్తులు బెయిలుపై విడుదల చేశారు.)

ప్రస్తుతం నేపాలులో పర్యటిస్తున్న గవర్నరు శ్రీ బి. దాస్‌కు, మిర్జాపూర్‌లో పర్యటనలోవున్న ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతా కృపలానీకి నూతన పరిణామాలను గూర్చి తెలియజేయబడింది. ముఖ్యమంత్రి పర్యటనను రద్దుచేసుకొని రేపే తిరిగి వస్తున్నారు. గవర్నరుకూడా వెంటనే లక్నోకు బయలుదేరి రావచ్చును. అలహాబాదు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ యం. జె. దేశాయి రేపు ఇక్కడకు రావలసి వున్నది.

అవినీతి నిర్మూలన చర్యలు

రెండేళ్ళలో ఫలించని పక్షాన ప్రజల ధైర్యం సడలగలదని శ్రీ నందా హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 22:—రెండు సంవత్సరాలలోపున అవినీతి నిర్మూలన చర్యలలో గణనీయమైన ఫలితాలను సాధించలేకపోయినట్లయితే ప్రజలు ఆశలు అడుగంటి ధైర్యం సన్నగిల గలదని భారతప్రభుత్వ హోంమంత్రి శ్రీ గుల్జారీలాల్‌నందా నేడుయిక్కడ పేర్కొన్నారు.

తాను ఈగడువును నిర్ణయించడానికిముందు ప్రస్తుత పరిస్థితిని గురించి బాగా ఆలోచించాననీ, అవినీతి నిర్మూలనకు దేశం సమైక్య కృషి సాగించడం అవసరమనీ ఆయన అన్నారు.

అనువ్రతోద్యమ నాయకుడు శ్రీ ఆచార్య తులసిని సన్మానించడానికి లాల్‌ఖిల్లావద్ద జరిగిన బహిరంగసభలో ప్రసంగించినపుడే శ్రీ నందా పైన పేర్కొన్న విధంగాఅన్నారు.

ఈ అవినీతి తక్షణం శస్త్ర చికిత్సచెయ్యని పక్షంలో మరణించేరోగి పరిస్థితిని చేరుకొన్నదని కూడా ఆయన అన్నారు.

పి. సి. సి. ఎన్నికలపై మంతెన వివరణ

హైదరాబాద్, మార్చి22:—పి.సి.సి.సమావేశం అనంతరం శ్రీ మంతెన వెంకటరాజు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, పి.సి.సి.అధ్యక్షుని ఎన్నికలనిలుపుదలచేస్తూ విజయవాడజిల్లామున్సిఫ్‌కోర్టు ఇచ్చిన 'నిలుపుదల' ఉత్తర్వులు దృష్ట్యా నేటి సమావేశం జరగడానికి వీలులేదనితాను ఒకపాయింట్‌ఆఫ్ ఆర్డరును ప్రవేశపెట్టడానికి లేచాననీ తనకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వలేదనీ చెప్పారు.

తాను కొంతసేపు బయటకు వెళ్లి తిరిగి సమావేశానికి వచ్చాననీ, వాకౌటు చేయలేదని శ్రీ రాజు పేర్కొన్నారు.

శ్రీ సంజీవరెడ్డి పత్రికలవారితో మాట్లాడుతూ శ్రీ మంతెన వెంకటరాజు తనతో అంతకుముందు మాట్లాడుతూ, పి. సి.సి. అధ్యక్షుని, కార్యవర్గాన్ని ఏ.ఐ.సి.సి. సభ్యులను నామినేటు చేసే అధికారం తనకు (శ్రీ సంజీవరెడ్డి) ఇస్తూ ఒక తీర్మానాన్ని ప్రతిపాదించ దలచాననిచెప్పినట్లుగా తెలియజేశారు. అలాంటి బాధ్యతను తాను తీసుకోలేననీ ఎన్నికలు మామూలుగా జరగాలని తాను వెంకటరాజుకు తెలిపినట్లు శ్రీ సంజీవరెడ్డి విలేఖరులకు చెప్పారు.

శ్రీ బ్రహ్మయ్య తిరిగి ఎన్నిక

[1 వ పేజీ తరువాయి]

గౌరవించుకొంటున్నామని హర్షధ్వానాల మధ్య శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు.

ఎట్టి అవాంతరాలు లేకుండా ఎన్నికలు నిర్వహించినందుకు రాష్ట్రంలోని కాంగ్రెసువాదులందరి తరపున రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ కృష్ణప్పకు శ్రీ బ్రహ్మానందరెడ్డి కృతజ్ఞత వెలిబుచ్చారు. శ్రీ కృష్ణప్పకు కాంగ్రెసువారిలో అన్నివర్గాలవారు సహకరించడం ప్రశంసనీయమైన విషయమని అన్నారు.

శ్రీ కృష్ణప్ప సహనంతో, న్యాయబద్ధంగా వ్యవహరించిన ఫలితంగానే ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడం సాధ్యమయినదని అన్నారు.

అధ్యక్ష పదవికి ఎన్నికయిన శ్రీ బ్రహ్మయ్యను అభినందిస్తూ శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ, శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు ప్రసంగించారు. శ్రీ బ్రహ్మయ్యకు తమ పూర్తి సహకారాన్ని అందజేయగలమని వారు హామీ యిచ్చారు.

సభ్యుల అభినందనలకు శ్రీ బ్రహ్మయ్య సమాధానమిస్తూ, సభ్యులు తనపట్ల కనపరచిన ఆదరాభిమానాలు, గౌరవభావం— ఫలితంగానే యింతకాలం ఈ బాధ్యతను నిర్వహించగలిగానని, శ్రీ సంజీవరెడ్డి, శ్రీ బ్రహ్మానందరెడ్డి తనతో సహకరించిన ఫలితంగానే కాంగ్రెసు సంస్థలో కొన్ని చిక్కు సమస్యలను పరిష్కరించగలిగానని పేర్కొన్నారు. కాంగ్రెసు వాదులు, పి. సి. సి. సభ్యులు, ఇతర కార్యకర్తలు, సహచరులు తన పట్ల సమానంగా గౌరవాభిమానాలను ప్రదర్శించారని ఆయన అన్నారు.

కాంగ్రెస్ సంస్థ ఎన్నికలలో ఏకాభిప్రాయాన్ని సాధించినందుకు రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ కృష్ణప్పను ప్రశంసించారు. మంత్రి బాధ్యతలు వున్నప్పటికీ ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ఎన్నికల నిర్వహణ బాధ్యతను శ్రీ కృష్ణప్ప సంతోషంగా నిర్వహించారని అన్నారు.

శ్రీ కృష్ణప్ప ''ఆంధ్ర బంధు'' అని, ఆయన తీసికొన్న చొరవ ఫలితంగానే ప్రతి జిల్లాలోను ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగినవని, ఈ విషయంలో దేశానికి ఆంధ్రప్రదేశ్ మార్గదర్శి కాగలదని శ్రీ బ్రహ్మయ్య అన్నారు.

వ్యక్తిగత విభేదాలకు తావులేకుండా కాంగ్రెస్ ఎన్నికలలో ఏకాభిప్రాయాన్ని సాధించినందుకు శ్రీ కృష్ణప్పను అభినందిస్తూ శ్రీ వి. బి. రాజు ప్రసంగించారు. ప్రస్తుతం కాంగ్రెసు సంస్థలో సమైక్యత అవసరమని భావించిన ఫలితంగానే ఎన్నికలలో తన సహకారాన్ని అందజేశాననిగాని దురదృష్టవశాత్తు తన వైఖరిని కొందరు అపార్థం చేసుకున్నారని శ్రీ వి.బి.రాజు అన్నారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో నిర్మొగమోటంగా పూర్తి చర్చకు అవకాశం వుండాలని, మెజారిటీ సభ్యులతో ఏకీభవించడం ప్రజాస్వామిక సంప్రదాయాలలో ఒకటి అని, ఎన్ని భేదాభిప్రాయాలున్నా, మెజారిటీ సభ్యుల అభిప్రాయానికి స్థానం వుండగలదని అన్నారు.

తరువాత ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులయిన శ్రీ పిడతల రంగారెడ్డి, శ్రీ నరోత్తమరెడ్డి శ్రీ పళ్లంరాజు మొదలయినవారు కాంగ్రెసుకు చేసిన సేవను అభినందిస్తూ శ్రీ బ్రహ్మానందరెడ్డి తీర్మానాన్ని ప్రతిపాదించగా, సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు.

ఏ. ఐ. సి. సి. కి సభ్యుల ఎన్నిక

ఆ తరువాత శ్రీ శీలం సిద్ధారెడ్డి ఎ.ఐ.సి.సి.కి 46 మంది పేర్లను ప్రతిపాదించారు. శ్రీ సిద్ధారెడ్డి ప్రతిపాదించిన జాబితాలోని పేర్లివి:

శ్రీకాకుళం జిల్లా : శ్రీ యల్. లక్ష్మణదాసు, శ్రీ పి. యస్. అప్పారావు.

విశాఖపట్టణం : శ్రీ పి. వి. జి. రాజు, శ్రీ సాగి సూర్యనారాయణరాజు.

తూర్పు గోదావరి : శ్రీ యస్. బి. పి. పట్టాభి రామారావు, శ్రీ తోట రామస్వామి, శ్రీ యమ్. వి. సుబ్బరాజు.

పశ్చిమ గోదావరిజిల్లా : శ్రీ అల్లూరి బాపినీడు, శ్రీ జి. జగన్నాథరాజు.

గుంటూరు : శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, ఆలపాటి వెంకట్రామయ్య, శ్రీ వెనిగళ్ల సత్యనారాయణ.

కృష్ణాజిల్లా : శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, శ్రీ యమ్. ఆర్. అప్పారావు.

నెల్లూరు జిల్లా : శ్రీ బి. గోపాలరెడ్డి, శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, శ్రీ ఆనెం సంజీవరెడ్డి.

చిత్తూరు జిల్లా : శ్రీ పి. తిమ్మారెడ్డి, శ్రీ యస్. పి. చెంగల్వరాయనాయుడు.

కర్నూలు : శ్రీ పిడతల రంగారెడ్డి, శ్రీ విజయ భాస్కరరెడ్డి.

అనంతపురం : శ్రీ జె. సి. నాగిరెడ్డి, శ్రీ పి. వి. చౌదరి.

హైదరాబాదు పట్నం : వి. బి. రాజు, శ్రీ బి. వి. గురుమూర్తి.

హైదరాబాదు జిల్లా : డాక్టర్ యమ్. చెన్నారెడ్డి.

వరంగల్ : శ్రీ యస్. రామచంద్రారెడ్డి

నల్లగొండ : శ్రీ రామకృష్ణారెడ్డి.

ఖమ్మంమెట్టు : శ్రీ సిద్ధారెడ్డి.

మహబూబ్ నగర్ : శ్రీ జె. రాజేశ్వరరావు, శ్రీ కె. అచ్యుతరెడ్డి.

కరీంనగర్ : శ్రీ జె. చొక్కారావు, శ్రీ పి. వి. నరసింహారావు.

మెదక్ : శ్రీ యమ్. బాగారెడ్డి.

ఆదిలాబాదు జిల్లా : శ్రీ జె. వి. నరసింగరావు.

నిజామాబాదు : శ్రీ కె. వి. గంగాధర్.

వీరుకాక శ్రీ కె.రాఘురామయ్య, శ్రీ కొండా లక్ష్మణ్, శ్రీ కె.వి. రంగారెడ్డి, శ్రీ కె.పున్నయ్య, శ్రీ టి. యస్. విశ్వనాథరెడ్డి, మీర్ అహమ్మద్ అలీఖాన్, శ్రీ యమ్. వి. కృష్ణారావు, శ్రీ జె. వెంగళరావు, శ్రీమతి డి. యస్. సదాలక్ష్మి, శ్రీమతి రోడామిస్త్రీ.

శ్రీ వి. బి. రాజు జాబితాను ఆమోదించాలని బలపరచారు.

తూర్పు గోదావరి జిల్లాకు చెందిన శ్రీ ఆర్. తిరుపతిరావు మాట్లాడుతూ ఎ. ఐ. సి. సి. కి తన నామినేషన్ పత్రాన్ని నాలుగురోజుల క్రిందట పంపినందున, తన పేరును కూడా జాబితాలో చేర్చాలని కోరారు.

శ్రీ బ్రహ్మయ్య మాట్లాడుతూ సభ్యుల ముందు ఎ. ఐ. సి. కి పంపవలసిన సభ్యుల జాబితా కలదని అన్నారు.

తరువాత సభ్యులలోనే కొంతసేపు సంప్రదింపులు కొనసాగాయి.

శ్రీ సిద్ధారెడ్డి మాట్లాడుతూ జాబితాలో కొంత మార్పు చేశానని నల్లగొండ జిల్లానుండి శ్రీ రామకృష్ణారెడ్డి బదులు శ్రీ నరోత్తమరెడ్డిని ప్రతిపాదించదలచానని ప్రకటించారు.

శ్రీ తిరుపతిరావు లేచి మాట్లాడుతూ తన అసమ్మతిని రికార్డు చేయాలని, ఎ. ఐ. సి. సి. కి తాను పోటీచేయదలచానని స్పష్టంచేశారు.

శ్రీ సంజీవరెడ్డి జోక్యం కలిగించుకొని మాట్లాడుతూ సభ్యులు కోరిన పక్షంలో ఎన్నికలను జరపవచ్చునని సూచించారు. ఎ. ఐ. సి. సి. కి ఎన్నికలు ఏకగ్రీవంగా జరుగగలవని ఆశించానని శ్రీ సంజీవరెడ్డి అన్నారు. ఎ. ఐ. సి. సి. కి నామినేషన్ పత్రాల స్వీకరణ రేపు ఉదయం 10 గంటలవరకు వుండని నిర్ణయించారు. ఉపసంహరణకు గడువు మధ్యాహ్నం ఒంటిగంటకు నిర్ణయించారు. రేపు సాయంత్రం నాలుగు గంటలకు ఎన్నికలు జరుగగలవని శ్రీ కృష్ణప్ప ప్రకటించారు.

తూర్పు గోదావరిజిల్లా విషయంలో మాత్రమే ఏకాభిప్రాయం లేనందున ఆ జిల్లాకు మాత్రమే ఎన్నికలు జరపవచ్చునని శ్రీ వి. బి. రాజు సూచించారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి : ఎన్నికలు జరిపేటప్పుడు, అన్ని జిల్లాలకు జరపడం అవసరం.

దీనిపై శ్రీ తిరుపతిరావు మాట్లాడుతూ తన పేరును ఉపసంహరించుకుంటున్నానని, ఏకగ్రీవంగా జరుగుతున్న ఎన్నికలను తాను వ్యతిరేకించదలచలేదని అన్నారు. అనేక సంవత్సరాలుగా తాను జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడుగా వున్నప్పటికీ ఈ సంవత్సరం ఆ పదవికి కూడా ఎన్నుకోబడలేదని ఈ పరిస్థితులలో కనీసం ఎ. ఐ. సి. సి. సభ్యత్వం రాగలదని ఆశించానని, కాని ఎన్నికలలో ఏకాభిప్రాయం అవసరమని శ్రీ సంజీవరెడ్డి విజ్ఞప్తి చేసిన ఫలితంగా తన పేరును ఉపసంహరించుకుంటున్నానని శ్రీ తిరుపతిరావు అన్నారు.

శ్రీ తిరుపతిరావు తన పేరును ఉపసంహరించుకొనడానికి సంసిద్ధతను వెలిబుచ్చినందుకు హర్షాన్ని వెలిబుచ్చుతూ, శ్రీ సిద్ధారెడ్డి ప్రతిపాదించిన సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు ప్రకటించారు.

ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ఈ సంవత్సరం నిర్వహించిన కార్యకలాపాలను సమీక్షిస్తూ శ్రీ చొక్కారావు నివేదికను సమర్పించారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నికను, ఎ. ఐ. సి. సి. కి సభ్యుల ఎన్నికను నిర్వహించడానికి సహకరించినందుకు రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ కృష్ణప్ప సభ్యులకు కృతజ్ఞత తెలియజేశారు.

ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్‌గా నియమించిన తరువాత తనపై వున్న బాధ్యత గురించి కొంత ఆందోళన చెందానని, శ్రీ కృష్ణప్ప అన్నారు. భువనేశ్వర్‌నుండి ప్రయాణం చేస్తున్న సమయంలో దారిలో తనతో ప్రయాణం చేసిన శ్రీ యస్. బి. పి. పట్టాభి రామారావు ఎన్నికలలో తనకు సహకారం పూర్తిగా అందగలదని హామీ యిచ్చారని పేర్కొన్నారు.

ఆ తరువాత కాంగ్రెస్‌లోని అన్నివర్గాలవారు తనపట్ల ఆదరాభిమానాలు కనపరచారని, ఈ సందర్భంలో శ్రీ వి. బి. రాజు, శ్రీ యస్. రామచంద్రారెడ్డి, డాక్టర్ యమ్. చెన్నారెడ్డి, శ్రీ జె. వి. నరసింగరావుగార్లు సహకరించినందుకుఅభినందిస్తున్నానని శ్రీ కృష్ణప్పఅన్నారు.

శ్రీ సంజీవరెడ్డి నుండి పూర్తి సహకారం అందినదని ఇదేవిధంగా ఇద్దరి ''బ్రహ్మల'' నుండి (శ్రీ బ్రహ్మయ్య శ్రీ బ్రహ్మానందరెడ్డి) తనకు సహకారం లభించిందని, దీనిఫలితంగా తన బాధ్యతలను సులభంగా నిర్వహించగలిగానని శ్రీ కృష్ణప్ప అన్నారు.

కాంగ్రెస్ సభ్యులలో సమైక్యతను సాధించడానికి అన్నిజిల్లాల నాయకులు ప్రయత్నించాలని శ్రీ కృష్ణప్ప విజ్ఞప్తి చేశారు.

పెళ్లి జయప్రదంగా జరిగినందుకు తమ బాధ్యత ఎంతో కలదని పురోహితులు చెప్పుకోవడం సహజమని, కాని వాస్తవ పరిస్థితి పరిశీలించినప్పుడు పెళ్లిలో పాల్గొనే వారిపైనే

[మిగతా 1 వ కాలంలో]

[8 వ కాలం తరువాయి]

బాధ్యత ఎక్కువని, కాంగ్రెస్ ఎన్నికలను నిర్వహించిన తాను పురోహితుని తరగతికి వర్తించేవాడనని శ్రీ కృష్ణప్ప అన్నారు.

ఎన్నికల తరువాత పత్రికా విలేఖరులు కలుసుకొని ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికలను నిలుపుదల చేస్తూ విజయవాడ డిస్ట్రిక్టు మున్సిఫ్ ఉత్తరువు చేసిన విషయం ప్రస్తావించగా, తనకీ విషయం తెలియదని, సమావేశానంతరమే తనకీ విషయం తెలియవచ్చిందని శ్రీ కృష్ణప్ప అన్నారు.

కుటుంబ నియంత్రణమ్
(సంతాన నిరోధిని)
ఆయుర్వేదరీత్యా తయారు చేయబడిన నమ్మకమైన మందు. వరుసగా 3 మాసములు సేవించిన గర్భమురాదు. 3 మాసములకు రు 17లు పోస్టేజీతో.
అన్ని వివరములకు
క్రియాకల్ప ఫార్మసి అండ్ స్టోర్సు (రిజిష్టర్డు)
గాంధీనగరం విజయవాడ.3.

పనామా
సేఫ్టి రేజర్ బ్లేడ్‌లు
శుభ్రంగా, సురక్షితంగా క్షౌరంచేసుకోడానికి



దేశం అంతటా కోట్లాది ప్రజలు సురక్షితంగా, గంట్లు పడకుండా, పరిశుభ్రంగా క్షౌరంచేసుకోడానికి పనామా వాడతారు. మీరు పెట్టే డబ్బుకు మించిన ప్రతిఫలం పొందడానికి పనామా వాడకం ప్రారంభించండి.



BZ/PNA-1 TEL

ఇంటెగ్రల్ కోచీలకు యాక్సిల్ బాక్స్ హౌసింగ్



రోలర్ బేరింగ్ యాక్సిల్ బాక్సు హౌసింగ్‌లను ఇస్కో ఉత్పత్తి చేస్తున్నది. ఇందువల్ల రైలు పెట్టెలు మెత్తగాను, సురక్షితంగాను నడవడానికి వీలవుతున్నది.

మొత్తం బరువు : 180 పౌనులు
ప్రమాణాలు : ఐఆర్‌యస్-యం2.48 గ్రేడ్ 1 క్లాస్ 'సి'
(IRS-M2.48 Grade 1 Class 'C')

కంపెనీకి చెందిన కుల్టీ వర్క్సులోగల యాంత్రిక ఉక్కు ఫౌండ్రీలో బి.యస్.యస్., ఐ.ఆర్.యస్. ప్రమాణాల మేరకు 3 టన్నులవరకు గాని లేదా ఖాతాదారుల కోరిక ప్రమాణాలకుగాని స్టీల్ కేస్టింగ్‌లు తయారుచేసి ఇవ్వగలము.

IISCO
ది ఇండియన్ ఐరన్ & స్టీల్ కంపెనీ లిమిటెడ్.
సేల్స్ డిపార్టుమెంట్
12 మిషన్ రో, కలకత్తా-1
మేనేజింగ్ ఏజంట్లు :
మార్టిన్ బర్న్ లిమిటెడ్.
మార్టిన్ బర్న్ హౌస్, కలకత్తా-1
బ్రాంచీలు :
న్యూ ఢిల్లీ, బొంబాయి, కాన్పూర్, పాట్నా
దక్షిణ ఇండియాలో ఏజంటు :
ది సౌత్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్, మద్రాసు-1

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ఎంప్లాయిమెంటు మరియు ట్రెయినింగ్ డిపార్టుమెంటు
నోటిఫికేషన్

దిగువ సాంకేతిక పనులలో స్టేటులోని ఇండస్ట్రియల్ ట్రెయినింగు ఇన్‌స్టిట్యూట్సు కేంద్రములలో 1—6—64 నుండి ప్రారంభింపబడు కోర్సుకు ప్రవేశం నిమిత్తం అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. డ్రాఫ్ట్స్‌మన్ (సివిల్)	8 ఎలెక్ట్రోప్లేటర్	15 పాటరన్ మేకర్
2. డ్రాఫ్ట్స్‌మన్ (మెకానికల్)	9. ఫిట్టర్	16. ప్లంబర్
3. ఎలక్ట్రీషియన్	10. వైర్‌మన్	17. షీట్ మెటల్ వర్కర్
4. మెకానిక్ (రేడియో)	11. మెషినిస్టు	18. టర్నరు
5. మెకానిక్ (ఇన్‌స్ట్రుమెంట్సు)	12. మెకానిక్ (డి. సి. ఇంజను)	19. వెల్డర్ (గాస్ అండ్ ఎలెక్ట్రిక్)
6. కమ్మరం.	13. మెకానిక్ (మోటారు)	
7. వడ్రంగం	14. వార్బర్	

స్టేటులోని దిగువ ఇండస్ట్రియల్ ట్రెయినింగు ఇన్‌స్టిట్యూట్స్ — కేంద్రములలో ఆ యా అయిటములకు యెదుట తెలిపిన ప్రకారం పైన తెలిపిన పనులకు శిక్షణ యివ్వబడును.

వ. నెం. ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్ — కేంద్రం పేరు	ఇన్‌స్టిట్యూట్‌లో నేర్పబడు పై పనుల వరుస నంబరు.
1. ఆంధ్ర ప్రాంతం	
1. ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్ విశాఖపట్నం	3, 7, 9, 10, 11, 14, 15, 16, 17 18, 19
2. ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్ కాకినాడ	1, 3, 4, 5, 7, 9, 10, 13, 17, 18, 19
3. ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్, విజయవాడ	1, 3, 7, 9, 10, 11, 14, 17, 18, 19
4. ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్, నెల్లూరు.	1, 3, 7, 9, 10, 11, 17, 18, 19
5. ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్, అనంతపురం.	3, 6, 9, 11, 13, 14, 18, 19
6. ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్, తెనాలి.	3, 4, 6, 7, 9, 13, 14, 17, 19
7. ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్, ఏలూరు (ప. గో. జిల్లా)	3, 7, 9, 10, 14, 17, 18, 19
8. ఆంధ్ర జాతీయ కళాశాల ఇండస్ట్రియల్ స్కూలు, మచిలీపట్నం.	2, 9, 19
9. ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్, బొబ్బిలి.	3, 9, 10, 18, 19
10. ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్, చిత్తూరు.	6, 7, 9, 10, 17
11. ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్, డోన్.	6, 7, 9, 10, 17
2. తెలంగాణా ప్రాంతం	
12. ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్, మల్లేపల్లి, హైదరాబాద్	3, 4, 6, 7, 8, 9, 10, 11, 12 13, 14, 16, 17, 18, 19
13. ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్, వరంగల్.	1, 3, 6, 7, 9, 10, 14, 17, 18, 19
14. ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్, నిజామాబాద్.	1, 2, 3, 6, 7, 9, 10, 11, 18
15. ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్, కొత్తగూడెం.	3, 6, 9, 10, 16, 17, 19
16. గవర్నమెంటు పాలిటెక్నిక్, హైదరాబాద్	1
17. అల్లడిన్ టెక్నికల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్, హైదరాబాద్.	3, 6, 7, 9, 13, 18
18. ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్, నల్లగొండ.	7, 9, 10
19. ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్, పెదపల్లి.	6, 7, 9, 10
20. ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్, సంగారెడ్డి.	7, 9, 10, 17

శిక్షణ:— వర్కుషాపు వసతులు గల పారిశ్రామిక సంస్థలలో 6 నెలలు నిర్బంధమైన ఇన్‌ప్లాంట్ ట్రెయినింగు కలుపుకుని, సాంకేతిక పనులకు శిక్షణ, కాలపరిమితి మొత్తం రెండు సంవత్సరములు.

ప్రవేశమునకు అర్హతలు:—పై పనులకు అభ్యర్థులు మెట్రిక్యులేషన్, లేదా ఎస్.ఎస్. ఎల్. సి., ప్రమాణమునకు దిగువ రెండు తరగతులవరకు గాని, దానికి సమానమయిన తరగతి వరకు గానిచదివి వుండవలెను. అయితే, 1. డ్రాఫ్ట్స్‌మన్ (సివిల్) 2. డ్రాఫ్ట్స్‌మన్ (మెకానికల్) 3. ఎలక్ట్రీషియన్, 4. మెకానిక్కు (రేడియో), 5. మెకానిక్ (ఇన్‌స్ట్రుమెంటు) కోర్సులకు మాత్రము అభ్యర్థులు మెట్రిక్యులేషనుగాని, ఎస్. ఎస్. ఎల్. సి. గాని, దానికి సమానమయిన పరీక్షగానీ ప్యాసు కావలెను.

వయఃపరిమితి:— ప్రవేశమునకు అభ్యర్థులు 1—5—64 తేదీ నాటికి 16 సం. లు పూర్తిచేసి, 25 సం. లు మించియుండకూడదు. షెడ్యూల్డు కులాలకు, షెడ్యూల్డు తెగలకు, చెందిన అభ్యర్థులకు 1—5—64 నాటికి గరిష్ఠ వయఃపరిమితి 28 సం. లు. స్టేటులోని మాజీ యుద్ధ సర్వీసువారు, మాజీ గోల్డుస్మిత్‌లు అన్యథా అర్హత కలిగివుండి 1—5—64 నాటికి వరుసగా 36, 35 సం. లు. మించకుండా వున్నచో ప్రవేశమునకు అర్హులు.

రిజర్వేషను:— సీట్లలో 12½ శాతం షెడ్యూల్డు కులాలకు, 5 శాతం షెడ్యూల్డు తెగలకు రిజర్వు చేయబడినవి.

ఒక్కొక్క వృత్తి పనిలోను పై ఇన్‌స్టిట్యూషనులలో ఒక్కొక్క దానిలోను సీట్లలో 10 శాతం ఆడ అభ్యర్థులకు, పై ఇన్‌స్టిట్యూషనులలో ఒక్కొక్క దానిలో మాజీ యుద్ధం సర్వీసు మెన్‌కు 5 సీట్లు రిజర్వు చెయ్యబడినవి.

ట్రెయినింగు ఉచితము. తెలివితేటలు, బీదరికము, ప్రాతిపదికమీద అగిన ట్రెయినీలలో 33.1/3 శాతం మందికి నెలకు రు. 25 స్టయిఫండ్ యివ్వబడును. మాజీసర్వీసుమన్ ట్రెయినీలకు హైదరాబాద్ రాజభవన్, ఎ. పి. పి. డబ్ల్యు. ఎస్. ఆర్. ఫండ్ నుండి రు. 35 వంతున స్టయిఫెండు యివ్వబడును.

దరఖాస్తు ఫారములు, యితర వివరములు ఆ యా ఇన్‌స్టిట్యూషనుల ప్రిన్సిపాల్సునుండి స్థానికంగా వున్న ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజిలనుంచి రిక్విజిషన్ మీద పొందవచ్చును. స్వయంగా గాని, స్వంత అడ్రసు వ్రాసి 15. న. పై. ల పోస్టేజి స్టాంపులు అంటించిన కవరు పంపుతూ దరఖాస్తు మీదగాని పొందవచ్చును. అభ్యర్థులు పూర్తిచేసిన దరఖాస్తు ఫారములను సదరు ఏరియాలోని ఎక్స్చేంజికి ది. 6—4—64 మధ్యాహ్నంలోగా చేరులాగున పంపవలెను.

ఇంటర్వ్యూ తేదీ అభ్యర్థులకు వేరుగా ఆ యా ఇన్‌స్టిట్యూషనుల ప్రిన్సిపాల్సుచే తెలియ పరచబడును. సదరు ఇంటర్వ్యూ సమయమున అభ్యర్థులు వయోనిరూపణ, విద్యార్హతలు, ఒరిజినలులో చూపించవలెను. ఇంటర్వ్యూకు పిలువబడిన అభ్యర్థులు తమ స్వంత ఖర్చులతో హాజరు కావలెను.

ఇతర విద్యార్హతలు సరిగా వున్నయెడల పరిగణింపబడిన, మరియు గవర్నమెంటు సహాయము పొందుతున్న అనాథ శరణాలయముల నుండి వచ్చే బాలబాలికలకు, గోల్డుస్మిత్ బిడ్డలకు, డిఫెన్సు సర్వీసెస్ జవానుల బిడ్డలకు ప్రాధాన్య మివ్వబడును.

చిత్తూరు, డోన్, పెద్దపల్లి, సంగారెడ్డి యందుగల ఇన్‌స్టిట్యూటులు, 1—5—64 నుండి ప్రారంభమగును. ఈ నాలుగు ఇన్‌స్టిట్యూషనులలో అడ్మిషనులు కోరే అభ్యర్థులు తమ దరఖాస్తు ఫారములను ఒక్కొక్క ఇన్‌స్టిట్యూట్ యెదుట తెలిపిన ఎంప్లాయిమెంటు ఆఫీసర్లనుంచి పొంది పూర్తిచేసిన దరఖాస్తులను వారికి పంపవలెను.

ఐ.టి.ఐ. చిత్తూరు : ఎంప్లాయిమెంటు ఆఫీసర్, డిస్ట్రిక్టు ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజి, చిత్తూరు

ఐ. టి. ఐ. డోన్ : రీజనల్ ఎంప్లాయిమెంటు ఆఫీసర్, రీజనల్ ఎంప్లాయిమెంటుఎక్స్చేంజి, కర్నూలు.

ఐ. టి. ఐ. పెద్దపల్లి : ఎంప్లాయిమెంటు ఆఫీసర్, డిస్ట్రిక్టు ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజి, కరీం నగర్.

ఐ. టి. ఐ. సంగారెడ్డి : ఎంప్లాయిమెంటు ఆఫీసర్, డిస్ట్రిక్టు ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజి, సంగారెడ్డి.

దరఖాస్తు ఫారములు నన యికి రిక్విజిషనులు, యితర వివరములు నిమిత్తం హైదరాబాద్ సైఫాబాద్, ఎంప్లాయిమెంటు అండ్ ట్రెయినింగు డైరెక్టర్ అడ్రెసుకు వ్రాయకూడదు.

ఇవి పై ఇండస్ట్రియల్ ట్రెయినింగు ఇన్‌స్టిట్యూట్సు నుంచి ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజిలయందు నుంచి పొందవలెను. అదేవిధంగా పూర్తిచేసిన దరఖాస్తులు హైదరాబాద్ ఎంప్లాయిమెంటు అండ్ ట్రెయినింగ్ డైరెక్టరుకు పంపినచో అవి వెంటనే నిరాకరించబడును.

డైరెక్టరు,
ఎంప్లాయిమెంట్ అండ్ ట్రెయినింగ్, హైదరాబాద్.

బీహారులోని చౌక డిపోలలో చెడిపోయిన గోధుమల అమ్మకం

రాష్ట్ర అసెంబ్లీలో స్వతంత్ర సభ్యుని విమర్శ

పాట్నా, మార్చి 21:— బీహార్ రాష్ట్రంలోని చౌకధరల దుకాణాలలో చెడిపోయిన గోధుమలు అమ్ముతున్నారని స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ టి. పి. బక్షీ నిన్న బీహార్ అసెంబ్లీలో తెలియజేశారు.

చౌకధరల దుకాణాలలో అమ్ముతున్నట్టి చెడిపోయిన గోధుమలను ఒక పొట్లంకట్టి తీసుకుని వచ్చి ఆయన శాసనసభకు సమర్పించారుకూడా.

చౌకదుకాణాల ద్వారా శ్రేష్ఠమైన బియ్యం, గోధుమలు న్యాయమైన ధరలకు అమ్మబడుతున్నవని ఆరోగ్యశాఖామంత్రి శ్రీ అన్సారీ అసెంబ్లీలో తెలియజేసిన సందర్భంలో స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ బక్షీ, అది అసత్యమని చెపుతూ దుకాణాలలో అమ్ముతున్న చెడిపోయిన గోధుమల పొట్లం ఒకటి డిప్యూటీ స్పీకర్‌కు అందజేశారు.

కాశ్మీర్‌పై భద్రతాసంఘ చర్చ వాయిదాపట్ల చాగ్లా హర్షం

న్యూఢిల్లీ, మార్చి 21:— భారతదేశపు అభ్యర్థనను మన్నించి, కాశ్మీర్‌పై చర్చను మే 5వ తేదీ వరకు వాయిదా వేసినందుకు విద్యామంత్రి శ్రీ యం. సి. చాగ్లా నేడు భద్రతా సంఘాన్ని అభినందిస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.

భద్రతాసంఘం సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిన అత్యవసర పరిస్థితి ఏదీ ఏర్పడలేదని ఇండియా చెబుతూవచ్చిన మాటలలోని సత్యాన్ని ఈ వాయిదా బుజువుచేసిందని ఆయన అభిభాషించారు.

చర్చను నిర్నిబంధంగానే వాయిదావేయాలని ఒత్తిడిచేసి, ఇండియా విజ్ఞప్తిని రష్యా, చెకోస్లవేకియాలు పూర్తిగా సమర్థించినందుకు శ్రీ చాగ్లా తమ సంతోషాన్ని వెల్లడించారు.

రాజస్థాన్ లిగ్నైట్‌తో విద్యుచ్ఛక్తి కేంద్రంస్థాపన

న్యూఢిల్లీ, మార్చి 21 :— రాజస్థాన్‌లోని లిగ్నైట్ సంపదను పవర్‌ప్లాంట్ స్థాపనకు వినియోగించే విషయాన్ని గూర్చి ప్రభుత్వం పరిశీలిస్తున్నదని, స్టీలు, గనులు, హెవీ ఇంజనీరింగ్ శాఖల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేటి లోకసభ సమావేశంలో చెప్పారు. బొగ్గు ఉత్పత్తిని గూర్చి అడిగిన పెక్కు ప్రశ్నలకు ఆయన సమాధానం చెప్పారు.

ప్రస్తుత సంవత్సరంలో నిర్ణీత లక్ష్యమైన 690 లక్షల టన్నులకూ, 670నుండి690లక్షల వరకూ బొగ్గు ఉత్పత్తి అయిందని, దేశావసరాలు తీర్చడానికి ఈ ఉత్పత్తి చాలునని మంత్రి అన్నారు.

బొగ్గు ఆవశ్యకత తగ్గడంవల్ల మూడవ ప్రణాళికలో బొగ్గు అంచనా 970 టన్నులనుంచి తగ్గించబడిందని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

ప్రపంచ బ్యాంకు బుణాలతో పరిశ్రమలలోని అభివృద్ధి కేంద్రాలు ఆధునికం చేయబడగలవని, మొత్తం 117 కాలరీలు ఆధునిక పరికరాలు దిగుమతి చేసుకోవడానికి పథకాలు రూపొందించారని పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ డి. తిమ్మయ్య శ్రీమతి సావిత్రి నిగమ్ ప్రశ్నకు సమాధానమిచ్చారు. బొగ్గుగనుల తవ్వకంలో శిక్షణపొందే నిమిత్తం కొందరు గనుల ఇంజనీరులను 'పోలెండ్' పంపే విషయం ప్రభుత్వం పరిశీలిస్తున్నదని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

గత కొద్ది సంవత్సరాలుగా బొగ్గు కొరత ఉన్నదని, కానీ, ఇప్పుడు పరిస్థితి మెరుగయిందని, 'పిట్‌హెడ్' లలో పేరుకున్న బొగ్గు ఒక నెలలో ఉత్పత్తి చేసే మొత్తంనంతేనని, సిబ్బందిని తగ్గించకుండా ప్రభుత్వం చర్య తీసుకొనగలదని, శ్రీ సుబ్రహ్మణ్యం శ్రీ దాజీ ప్రశ్నకు సమాధానం చెప్పారు.

పాక్ గూండాలచే పవిత్ర బైబిల్ ప్రతుల దగ్ధం

న్యూఢిల్లీ, మార్చి 21:— లాహోర్‌లో కొందరు పాకిస్థానీ గూండాలు పవిత్ర బైబిల్ గ్రంథాన్ని అవమానపరచిన ఉదంతం ఒకటి విశ్వసనీయ వర్గాలద్వారా తెలియవచ్చింది.

ఆరుగురు పాకిస్థానీయులు మార్చి 1 వ తేదీన లాహోర్ అనార్కలీ బజారులో గల బైబిల్ సొసైటీకి వెళ్ళి 12 బైబిల్ ప్రతులను అడిగారట. అయితే ఈ దుండగులు దురుద్దేశాన్ని గ్రహించని అమ్మకందారుడు బైబిల్ ప్రతులను తీసుకువచ్చాడు. వెనువెంటనే దుండగులు ఆ పవిత్ర గ్రంథాలను రోడ్డు మీదకు విసిరివేసి వాటిని దగ్ధంచేశారు. అమ్మకందారుడు నివారించబోగా అతనిపై వారు దౌర్జన్యం కూడా చేశారట.

అంతటితో ఆగక ఒక గూండా పిస్తోల్‌తో కాల్పులు జరిపి పుస్తకాల కొట్టులో వున్న ఒకరిని గాయపరిచాడు.

తర్వాత పోలీసులువచ్చి ఇద్దరిని అరెస్టుచేశారు. కాని ఈ సంఘటన స్థానిక క్రైస్తవులలో తీవ్ర భయాందోళన కలిగించినట్లు కూడా తెలుస్తున్నది.

పోర్ట్ బ్లెయిర్‌లో ఉపరాష్ట్రపతికి పౌరసన్మానం

పోర్ట్‌బ్లెయిర్ (అండమాన్స్), మార్చి 22:— భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్ హుస్సేన్‌కు పోర్టు బ్లెయిర్ మునిసిపల్ బోర్డు నిన్న పౌరసన్మానం చేసింది.

ఆయన ఈ సందర్భంలో మాట్లాడుతూ ప్రజలలో ఐకమత్యం సహకారం అవసరమని, అండమాన్ ప్రజలు దూరంగా వున్నప్పటికీ వారి అభివృద్ధికి ప్రభుత్వం ఎటి సహాయాన్నయినా అందజేయగలదని అన్నారు.

ఈ పౌరసన్మానసభకు పదివేలమందిపైగా ప్రజలు వచ్చారు.

రాష్ట్రప్రభుత్వ పారిశ్రామిక విధానంపై అసెంబ్లీలో సభ్యుల తీవ్రవిమర్శ

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 22:—

రాష్ట్రప్రభుత్వం అనుసరిస్తున్న పారిశ్రామిక విధానం సంతృప్తికరంగా లేదని, పరిశ్రమల అభివృద్ధికి, ఏర్పాటుకు అనుగుణమైన వాతావరణాన్ని ప్రభుత్వవిధానం కల్పించడంలేదని నిన్న శాసనసభలో వివిధ రాజకీయ పక్షాలకుచెందిన సభ్యులు విమర్శించారు.

పరిశ్రమల డిమాండ్లపై తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, భారీరకం పరిశ్రమలు మధ్యరకం పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం ప్రాధాన్యంయివ్వాలని శ్రీ వేములపల్లి శ్రీ కృష్ణ (కమ్యూనిస్టు) సూచించారు. కొత్తగా ఏర్పాటవుతున్న పరిశ్రమల నిర్వహణకై పరియైన సిబ్బంది అవసరమని, ప్రభుత్వ రంగంలో పరిశ్రమలను జయప్రదంగా నిర్వహించడానికి కేవలం పరిపాలనానుభవం మాత్రమే కాక, సిబ్బంది నిజాయతీకి ప్రాధాన్యం యివ్వాలని శాసనసభ్యుడు అర్థించారు. ప్రభుత్వ పరిశ్రమలలో అక్రమపద్ధతులను అనుసరించే ఉద్యోగులపై తీవ్రచర్యలు అవసరమని అన్నారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎల్. లక్ష్మణదాసు ప్రసంగిస్తూ, రాష్ట్రంలో గృహపరిశ్రమలను ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. ఖాదీ ఉత్పత్తి, పంపిణీలపై ఖాదీ కమిషన్, ఖాదీ బోర్డుల ఆజమాయిషీ వుండటం ఎందుకని ప్రశ్నించారు. ప్రజ లందరకు అందుబాటులో వుండు విధంగా ఖాదీ ధరను తగ్గించాలని శ్రీ లక్ష్మణదాసు కోరారు.

శ్రీకాకుళం,విశాఖపట్టణం,జిల్లాలలో జనుము ఉత్పత్తిదారులకున్యాయమైనధరసమకూరునట్లు చూడడానికై అక్కడ ప్రభుత్వ రంగంలో జనుప నారమిలును ఒకదానిని ఏర్పరచాలని శ్రీ లక్ష్మణదాసు సూచించారు. ప్రభుత్వ పరిశ్రమలు నష్టానికి గురికావడం ప్రభుత్వోద్యోగుల లోపమేనని విమర్శించారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పరచే బోర్డులలోను కార్పొరేషన్లలోను ప్రతిపక్షాలకు ప్రాతినిధ్యం కల్పించాలన్న తమ అభ్యర్థనను ప్రభుత్వం మన్నించలేదని విమర్శించారు. ప్రభుత్వ పథకాలలోని లోపాలను ఎత్తిచూపని పక్షంలో అర్థికవనరులు వృధా కాగలవని, ప్రభుత్వయంత్రాంగం దారితప్పకుండా వుండడానికి ప్రతిపక్షాలు తోడ్పడగలవని సూచించారు.

పారిశ్రామిక ఎస్టేట్ల నిర్వహణలో లోపాలు

పారిశ్రామిక ఎస్టేట్లలోని వివిధపరిశ్రమలకు అవసరమైన ముడిసరుకును సరఫరా చేయుటలో ప్రభుత్వం విఫలమయినదని, ఎస్టేట్లలోని పారిశ్రామిక యంజనీర్లు నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని శ్రీ తెన్నేటి విమర్శించారు.

కంట్రోలు విధించిన వస్తువుల పంపిణీలో కోటాలు విధించినప్పుడు, కోటాలు సక్రమంగా వినియోగిస్తున్నదీ, లేనిదీ తనిఖీ చేయాలని, లేనిపక్షంలో కోటాలకు సంబంధించిన డబ్బు ప్రభుత్వం లెక్కలలోకి రాకుండా రహస్యంగా వుండిపోగలదని హెచ్చరిక చేశారు.

కోటాలు ఎంతవరకు వినియోగపడుతున్నదీ తనిఖీ చేయనిపక్షంలో బ్లాక్‌మార్కెట్టుదారు ప్రభుత్వం వుండగలదని అన్నారు.

పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్‌కు స్వతంత్ర ప్రతిపత్తి కలదనే సాకుతో సభ్యుల ప్రశ్నలకు మంత్రి సమాధానం యివ్వలేదని వాటాధనం లేకుండా ఒకకంపెనీకిఒకటిన్నరకోట్ల రూపాయల మేరకు పారిశ్రామిక కార్పొరేషన్ ఏవిధంగా గ్యారంటీ యివ్వగలదని శ్రీ తెన్నేటి విశ్వనాథం శ్రీ ధర్మతేజకు చెందిన రిపబ్లిక్ ఫోర్ కంపెనీ, పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్‌లమధ్యకుదిరిన ఒడంబడికపై పరిశీలన అవసరమని అన్నారు. ఖాదీబోర్డును ప్రస్తావించి అందులో [illegible] సభ్యులకు తప్పమిగిలిన వారికిఅందులోవిశ్వాసం లేదని అన్నారు. ఖాదీ బకాయిలు5 లక్షల రూపాయలవరకు వున్నవని, ఇందులో గత సంవత్సరం 2 లక్షలు మాత్రమే వసూలు చేశారని, పేర్కొన్నారు.

సిర్పూరు పేపరుమిల్లు చెల్లించవలసినది 2.95 లక్షల రూపాయలు, విద్యుచ్ఛక్తి పద్దులో 24 లక్షల రూపాయలవరకు బకాయిలుకలవని, రైతులు చెల్లించవలసిన శిస్తుల బకాయీల విషయంలో కఠినంగా వ్యవహరించే ప్రభుత్వం ఈ బకాయీల వసూళ్ళ విషయంలో ఎందుకు కఠినచర్యలు తీసుకోవడంలేదని ప్రశ్నించారు. అజాంజాహిమిల్లు నిర్వహణలో ప్రభుత్వానికి భాగం వున్నప్పటికీ, నాటాలను అమ్మడంద్వారా కంట్రోలును వదులుకొనడానికి సిద్ధపడిందని, రాజమండ్రి పేపరుమిలులో మెజారిటీ షరను తగ్గించుకోడానికి నిర్ణయించారని కాని, ఇదే సమయంలో రెండు సంవత్సరాలుగా కోట్లకొలది విలువ చేయగల యంత్రపరికరాలు వృధాగా పడివున్నవని శ్రీ తెన్నేటి విశ్వనాథం విమర్శించారు.

ఉద్యోగులనుమాటిమాటికీ బదిలీచేయడంవల్ల పరిశ్రమలనిర్వహణ దెబ్బతింటున్నదని శ్రీ కె. బి. నరసప్ప (కాంగ్రెస్) విమర్శించారు. ప్రభుత్వ రంగంలో కనీసం ఒక ప్రధానపరిశ్రమ అయినా నెలకొల్పకపోవడం విచారకరమని అన్నారు.

శ్రీ సి. బాలిరెడ్డి (యు. డి. యఫ్.) మాట్లాడుతూ ప్రైవేటురంగంలో కూడా పరిశ్రమల స్థాపనకు అవకాశం కల్పించాలని, ప్రభుత్వ రంగంలో ఏర్పాటు చేయడంకంటె ప్రైవేట్ పరిశ్రమలలో వాటాలను కలిగి వుండడంద్వారా ప్రభుత్వంకంట్రోలును కలిగివుండవచ్చునని సూచించారు. ఎర్రగుంటవద్ద సిమెంటు ఫ్యాక్టరీని స్థాపించనున్నట్లు గత అయిదు సంవత్సరాలుగా ప్రకటిస్తున్నప్పటికీ యింతవరకు ఫ్యాక్టరీ స్థాపన జరుగలేదని అన్నారు.

ప్రతి ఫిర్కాలోను రైతులకు వ్యవసాయ పరికరాలను సరఫరాచేసే నిమిత్తం ఒక డిపోను ఏర్పరచాలని సూచించారు.

శ్రీ యస్. సుబ్బారెడ్డి (కాంగ్రెస్) ప్రసంగిస్తూ కడప జిల్లాలో పరిశ్రమలు అంటూ లేవని, అక్కడ కనీసం ఒక పంచదారఫ్యాక్టరీనీ నెలకొల్పాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు మాట్లాడుతూ పరిశ్రమలమంత్రి ప్రకటన ప్రోత్సాహకరంగా లేదని అన్నారు. స్వర్ణకారుల సహాయార్థం ప్రభుత్వం తీసికొన్న చర్యలను శ్రీ సర్వేశ్వరరావు సమర్థించారు. కంట్రోలు ధరకు బంగారం సరఫరా చేసేందుకు స్వర్ణకారులకు ఏర్పాట్లు చేయాలని సూచించారు.

సుల్తాన్ సలా ఉద్దీన్ ఒవాసి (మజ్లిస్) ప్రసంగిస్తూ హైదరాబాదు నిరుద్యోగుల విలయం ఏమి అన్నారు. హైదరాబాదు నగరంవద్ద ప్రభుత్వరంగంలో పరిశ్రమలస్థాపనకు అవసరమైన చర్యలను ప్రభుత్వం తీసుకొనుటలేదని విమర్శించారు.

రైతులకు అందుబాటులో వుండునట్లు ఎరువులను సరఫరా చేయాలని కాంగ్రెస్‌సభ్యుడు శ్రీ కె. రామదాసు సూచించారు. సాంకేతిక విద్యాసంస్థలలో శిక్షణపొందిన విద్యార్థులకు తగిన ఉద్యోగాలను ప్రభుత్వం కల్పించడం లేదని, అందుచేతనే యితరరాష్ట్రాలకు వలసవెడుతున్నారని ఆయన అన్నారు.

పారిశ్రామిక అభివృద్ధిలో వివిధప్రాంతాల మధ్య గల వ్యత్యాసాలను తొలగించేనిమిత్తం రాష్ట్రంలో ఎక్కువ పరిశ్రమల స్థాపనకై కేంద్రంపై ఒత్తిడి అవసరమని శ్రీ యస్. రామగోపాలరెడ్డి విజ్ఞప్తిచేశారు. రాష్ట్రంలోని పంచదార ఫ్యాక్టరీలలో పంచదార దిగుబడి యితర రాష్ట్రాలతో పోల్చినప్పుడు చాల తక్కువని ఈ పరిస్థితిని చక్కదిద్దటానికి కమిటీని నియమించాలని కోరారు.

వరంగల్‌లోని అజాంజాహి మిల్లులోని ప్రభుత్వవాటాలను అమ్మడంపట్ల శ్రీ బి. నాగభూషణరావు (యు. డి. యఫ్.) తన వ్యతిరేకతను వెలిబుచ్చారు. దక్షిణఇండియాలో అజాంజాహి మిల్లు చాలపెద్దదని, లాభసాటిగా ఈ పరిశ్రమ నడుస్తున్నదని పేర్కొన్నారు. తరువాత అసెంబ్లీ సమావేశం సోమవారంనాటి ఉదయానికి వాయిదా పడింది.

తూర్పుపాకిస్థాన్ మైనారిటీల హక్కుల పరిరక్షణ

లోకసభలో శ్రీ త్రిదివ్‌కుమార్ చౌదరి అనధికారతీర్మానం

న్యూఢిల్లీ, మార్చి 21:— తూర్పు పాకిస్థాన్‌లోని అల్పసంఖ్యాకవర్గాలవారి ప్రాథమిక మానవ హక్కుల విషయాన్ని ఐక్యరాజ్యసమితిలో భారతప్రభుత్వం వరుసకు తేవాలని స్వతంత్రసభ్యుడు శ్రీ త్రిదివ్‌కుమార్ చౌదరి నిన్న లోకసభలో అన్నారు. ఈ అల్పసంఖ్యాక వర్గాలవారు భారతదేశానికి వలసరావడానికి గల అన్ని ఆటంకాలను, అభ్యంతరాలను ప్రభుత్వం తొలగించాలని కూడా యీసభ్యుడు కోరాడు.

పై కోర్కెలను పేర్కొంటూ శ్రీ చౌదరి లోకసభలో ఒక అనధికార తీర్మానాన్ని ప్రవేశపెడుతూ తూర్పు పాకిస్థాన్ అల్పసంఖ్యాకవర్గాలవారు—హిందువులు, క్రిస్టియనులు, బౌద్ధులు, సంతాలులు, కొండజాతివారు అనుభవిస్తున్న కడగండ్లను కళ్ళుకు కట్టినట్లు వర్ణించి, వారు చిట్టచివరి సర్వనాశనానికి చిట్టచివరకు అవిరళ సమప్రవాహంగా మనదేశంలోకి వలస వస్తున్నారని అన్నారు.

శ్రీ చౌదరి తమ ప్రసంగంలో యింకా యిలా అన్నారు: "ఇటీవలి పాకిస్థాన్ ప్రకటనలలో ప్రభుత్వం వీరి విషయమై అపారమైన సానుభూతిని ప్రకటిస్తున్నప్పటికీ, అసలు యీ సమస్యయొక్క లోతుపాతులు, ఆనుపానులు రాకీయు, అంతర్జాతీయ పరిణామాలు ప్రభుత్వానికి అంతుబట్టినవా అని నాసందేహం. భారతదేశాన్ని, ఐక్యరాజ్యసమితిని దబాయించి జోక్యం కాకుండా చేయడానికి తలపెట్టిన కుట్రలో అయూబ్‌ఖాన్ అల్పసంఖ్యాకవర్గాలవారిని పణపావులనుగా ఉపయోగించుకొంటున్నాడు.

పత్రికా ప్రకటనలను, కాందిశీకుల కథనాలను, హిందూ నాయకుడు, 'బహరాణ్' పత్రికాధిపతి వద్దనుండి వచ్చిన లేఖాంశాలను శ్రీ చౌదరి సభ్యులకు చదివి వినిపించారు. అసి అపహరణ, స్త్రీ మానభంగం, దోపిడి, దహనకాండ యింకా యిలాంటి తూర్పుపాకిస్థాన్ అల్పసంఖ్యాక వర్గాల అనుభవాలని సభ్యుడు ఉద్ఘాటించారు.

"పలు అనువాద పత్రాలు కావలసినవారు రాబడి విడుదలపత్రాలు, పౌరసత్వపు పత్రాలు దాఖలుచేసుకోవాలని ఢాకాలోని డిప్యూటీ హైకమీషనరు పట్టుపడుతున్నారు. ఈనాటి కల్లోల పరిస్థితులలో అట్టిపత్రాలు సంపాదించడం అల్పసంఖ్యాకవర్గాలవారికి సాధ్యమవుతుందా? అని చౌదరి ప్రశ్నించారు.

శ్రీ చౌదరి తీర్మానానికి శ్రీ రఘునాథ్‌సింగ్ (కాంగ్రెసు), శ్రీ హేమ్‌బారువా (పి. ఎస్. పి.) శ్రీ హెచ్. ఎన్. ముఖర్జీ (కమ్యూనిస్టు), శ్రీ హెచ్. పి. చటర్జీ గార్లచే సవరణలు తేబడినవి.

తూర్పు పాకిస్థాన్‌లో అల్పసంఖ్యాకుల దారుణ హత్యలు

శ్రీ మొహియుద్దీన్ ఖండన

శ్రీనగర్, మార్చి 21:— తూర్పు పాకిస్థాన్‌లో అల్పసంఖ్యాకవర్గాలవారి దారుణంగా హత్యచేయడాన్ని పాకిస్థాన్ అనుకూల రాజకీయ సభానాయకుడు శ్రీ మొహియుద్దీన్ కారా నిన్న ఖండించారు.

శ్రీనగర్‌లో ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ తాను పాకిస్థాన్‌కు అనుకూలుడైనప్పటికీ తూర్పు పాకిస్థాన్‌లో అల్పసంఖ్యాక వర్గాలను హత్య చేయడం తనకు అవమానకరంగా ఉన్నదని చెప్పారు. కాశ్మీర్‌లో ప్రశాంతపరిస్థితికి భంగం కలిగించేరీతిలో ప్రజలు వ్యవహరించరాదని విజ్ఞాపన చేశారు.

నానాటికి విషమిస్తున్న కంబోడియా పరిస్థితి

డిగాల్, కృశ్చేవ్‌లకు సిహనాక్ సందేశం

ఫ్నాంపెన్, మార్చి 22 :— కంబోడియాలో పరిస్థితి నానాటికీ క్షీణిస్తున్నదని ప్రెసిడెంట్ డిగాల్, సోవియెట్ ప్రధాని కృశ్చేవ్‌కు పంపిన సందేశంలో కంబోడియా రాజ్యాధినేత ప్రిన్స్ సిహనాక్ హెచ్చరికచేశారు. కంబోడియాకుచెందిన చాంత్రియా అను గ్రామంపై గురువారంనాడు దక్షిణ వియత్నాం విమానం ఒకటి దాడిచేసిన తరువాత ప్రిన్స్ సిహనాక్ ఈసందేశాలను డిగాల్, కృశ్చేవ్‌లకు పంపారు.

కంబోడియా సరిహద్దుల రక్షణకు హామీ యివ్వడానికై వెంటనే సమావేశాన్ని ఏర్పరచాలన్న ప్రతిపాదనను బ్రిటన్, అమెరికాల సమ్మతింపచేయడానికి ప్రయత్నించవలసిందని ప్రిన్స్ సిహనాక్ సోవియెట్ ఫ్రెంచి నాయకులకు విజ్ఞప్తి చేశారు.

కంబోడియా ప్రజలపై "దురాక్రమణచర్యలకు" అమెరికా, దక్షిణ వియత్నాం ప్రభుత్వాలే కారణమని ఆరోపిస్తూ, భద్రతాసంఘానికి ఫిర్యాదుచేయదలచుకున్నట్లు ప్రిన్స్ సిహనాక్ తెలియజేశారు.

ఈ లోగా దక్షిణవియత్నాం ప్రభుత్వం ప్రతినిధులు కొందరు కంబోడియాలో చర్చలనిమిత్తం ఫ్నాంపెన్ నగరానికి వచ్చారు.

దక్షిణ వియత్నాం, అమెరికాలపై తన ఫిర్యాదును వెంటనే చర్చించాలని భద్రతాసంఘాన్ని ప్రిన్స్ సిహనాక్ కోరనున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

భారతదేశంలోనే హెలికాప్టర్ల నిర్మాణం

ఫ్రెంచి సంస్థతో ఒప్పందం

న్యూఢిల్లీ, మార్చి 22:— ఒక ఫ్రెంచి సంస్థతో చేసుకున్న ఒప్పందంప్రకారం భారత వైమానిక దళానికి కావలసిన హెలికాప్టర్లను భారతదేశమే ఉత్పత్తి చేసుకోగలదని తెలుస్తున్నది.

ఈలోపల ఫ్రాన్సునుండి కొన్ని హెలికాప్టర్లను కొనడానికి కొనుగోలు పత్రాలపై సంతకాలు జరిగినవి. సోవియెట్ రష్యాకూడా భారత వైమానికదళ ఉపయోగంనిమిత్తం కొన్ని హెలికాప్టర్లను సప్లయిచేసింది.

బెంగుళూరులోని ప్రభుత్వయాజమాన్యం క్రింద వున్న హిందుస్థాన్ ఎయిర్ క్రాఫ్ట్ ఫ్యాక్టరీవారే హెలికాప్టరునిర్మాణాన్ని చేపట్టగలరు.

రూర్కెలాలో పరిస్థితి

పూర్తిగా అదుపులోకి వచ్చిందని ఒరిస్సా ముఖ్యమంత్రి ప్రకటన

భువనేశ్వర్, మార్చి 22 :— రూర్కెలాలో నేటి మధ్యాహ్నం మూడు గంటలనుండి కర్ఫ్యూ విధించబడడంతో అక్కడిపరిస్థితిపూర్తిగా అదుపులోకి గొనిరాబడిందని ఒరిస్సాముఖ్యమంత్రి శ్రీ బిరేన్ మిత్రా నిన్న సాయంకాలం 'ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా' విలేఖరితో అన్నారు.

కొత్తసంఘర్షణలు జరిగినట్లు వార్తలేవి రాలేదని ఆయన అన్నారు.

రెండు రోజుల క్రితం రూర్కెలాలో సంభవించిన సంఘర్షణలలో 53 మంది మరణించారని, 111 మంది గాయపడ్డారనీ శ్రీ మిత్రా అన్నారు. పరిస్థితి చక్కబరచడంలో ప్రభుత్వాధికారులకు తోడ్పడేనిమిత్తం సైన్యం పిలిపించబడిందనీ, సైనికులు పట్టణంలోని పెక్కు ప్రాంతాలను స్వాధీనం చేసుకున్నారని యిక్కడకు చేరిన వార్తలు తెలుపుతున్నవి.

బజరాజనగర్, రూర్‌ఘగూడాలలో పరిస్థితి పూర్తిగా చక్కబడిందని ఒక ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

పట్టణంలోని మూడు పోలీసు ఠాణా ప్రాంతాలను, పట్టణ ఫ్యాక్టరీ ప్రాంతాలు, రఘునాథ్ పల్లి, స్వాధీనం చేసుకున్నారని తెలుస్తున్నది.

పట్టణం శివార్లలోని ప్రాంతంలో శాంతిరక్షణ బాధ్యతను పోలీసులు స్వీకరించారు. రూర్కెలా ఉక్కుఫ్యాక్టరీలో బహుతక్కువమంది పనిచేస్తున్నారు.

ఒరిస్సా మాజీముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజా లీకా సంఘాధ్యక్షుడు అయిన శ్రీ బిజూపట్నాయక్ సీనియర్ పోలీసుఉద్యోగులతో పట్టణంలో సంఘర్షణలు రేగిన ప్రాంతాన్ని దర్శించారు.

రూర్‌ఘగూడాలో కర్ఫ్యూ మరి 14 గంటలపాటు పొడిగించబడింది.

రూర్‌ఘగూడా, బజరాజనగర్, రాజగంగ్‌పూర్, సంబల్పూర్‌లలో పరిస్థితి పూర్తిగా చక్కబడినటు అధికారరీత్యా తెలుస్తున్నది.

భారతదేశంలోనివసించే ముస్లింలకు రక్షణలేదట

పాకిస్థాన్ వింత ఆరోపణ

కరాచీ, మార్చి 21:— "మేము ఎన్ని ఆక్షేపణలు, నిరసనలు తెలియచేసినప్పటికీ పశ్చిమ బెంగాలులోకి మహమ్మదీయుల ప్రాణాలకూ, ఆస్తులకూ, భద్రత, రక్షణ లేకుండా ఉన్నది" అని పాకిస్థాన్ నిన్న భారతదేశానికి అందజేసిన జాబులో ఆరోపించింది.

మార్చి 16 వ తేదీన కలకత్తాలో జరిగిన సంఘటనను పేర్కొంటూ, నగరంలో శాంతి భద్రతలకు పరిపాలించడంలో ప్రభుత్వాధికారులు విఫలులయ్యారని పైసంఘటన బుజువు చేస్తోందని ఆలేఖలో పాకిస్థాన్ అన్నది.

భారతదేశంలో మహమ్మదీయుల ప్రాణాలకు, ఆస్తులకు భద్రత కలిగించుటకు తగు చర్యలు వెంటనే తీసుకొనవలసిందిగా పాకిస్థాన్ భారతప్రభుత్వాన్ని కోరినటు పాకిస్థాన్ అసోసియేటెడ్ ప్రెస్ వార్త తెలియచేయుచున్నది.

ఇచ "భారత హైకమిషన్ వారికి పాకిస్థాన్ విదేశాంగశాఖవారు యీ ఆక్షేపణ లేఖను అందజేశారు.

మీకు నిజంగా మంచి టీ కావలెనంటే-కొనండి

ముడిస్ రాణి సుపీరియర్ డస్ట్ టీ

కమ్మని రుచిగలిగినది మరియు, ప్రతి ప్యాకెట్‌లోనుంచి ఎక్కువ కప్పులు టీ తయారగునో ముడిస్ టీ త్రాగండి - సొమ్మును ఆదాచేసుకోండి

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

అడ్వర్‌టైజ్‌మెంటు నం. (43) 1963-64

పోటీ పరీక్ష - గ్రూపు 2-బి సర్వీసులు - (బి. ఏ. ప్రమాణం)

దిగువ ఉద్యోగములకు సరాసరి రిక్రూటుమెంటు నిమిత్తం త్వరలో జరుగు పోటీ దరఖాస్తులు 18—4—64 సా. 5 గం. వరకు కోరబడుచున్నవి.

ఉద్యోగం పేరు :	జీతం స్కేలు
1. ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ సర్వీసులో అప్పర్ డివిజన్ గుమాస్తాలు.	రు. 140—10 [illegible]
2. ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ సర్వీసులో లోయర్‌డివిజన్ గుమాస్తాలు.	రు. 100—5— [illegible]
3. ఆంధ్రప్రదేశ్ మినిస్టీరియల్ సర్వీసులో డిపార్టుమెంట్స్ హెడ్స్ ఆఫీసులలో అప్పర్ డివిజన్ గుమాస్తాలు.	రు. 125—5—155—7½— [illegible]
4. ఆంధ్రప్రదేశ్ మినిస్టీరియల్ సర్వీసులో డిపార్టుమెంట్స్ హెడ్స్ ఆఫీసులలో లోయర్ డివిజన్ గుమాస్తాలు. (గ్రాడ్యుయేటు కు స్కేలులో ప్రారంభజీతం రు. 100—)	రు. 80—4—100—5 [illegible]
5. ఆంధ్రప్రదేశ్ ట్రెజరీస్ అండ్ అకౌంట్సు సబార్డినేట్ సర్వీసులో అప్పర్‌డివిజన్ అకౌంటెంట్సు అప్పర్‌డివిజన్ ఆడిటర్లు.	రు. 125—5—155—7½—
6. ఆంధ్రప్రదేశ్ ట్రెజరీస్ అండ్ అకౌంట్ సబార్డినేట్ సర్వీసులో ఆడకమిషనర్లు	రు. 140-5-155-7½-200-10
7. ఆంధ్రప్రదేశ్ ట్రెజరీస్ అండ్ అకౌంట్సు సబార్డినేట్ సర్వీసులో లోయర్‌డివిజన్ అకౌంటెంట్లు (గ్రాడ్యుయేటు కు స్కేలులో ప్రారంభజీతం రు. 100—)	రు. 80—4—100—5 [illegible]

అర్హతలు : దిగువ అర్హతలుగాని, వాటికి సమానమైన అర్హతలు (ఇండియన్ లేదా [illegible] గాని) కలిగివుండవలెను.

1 **సెక్రటేరియట్‌లో అప్పర్ డివిజన్ గుమాస్తాలు :** స్టేటులోని యూనివర్సిటీ నుంచి ఎం. ఏ., ఎం. ఎస్‌సి., ఎం. కాం., బి. ఏ. (ఆనర్సు) బి. ఎస్‌సి., (ఆనర్సు) లేదా (ఆనర్సు) డిగ్రీ, లేదా స్టేటులోని యూనివర్సిటీ నుంచి లా డిగ్రీ, లేదా అప్షనల్ సబ్జెక్టు ఫస్టుక్లాసుతో స్టేటులోని యూనివర్సిటీనుంచి బి. ఏ., బి. ఎస్‌సి., లేదా బి. కాం. డిగ్రీ.

2. **డిపార్టుమెంటు హెడ్ ఆఫీసులలో అప్పర్ డివిజన్ గుమాస్తాలు :** స్టేటులోని యూనివర్సిటీనుంచి ఎం. ఏ., ఎం. ఎస్‌సి., లేదా ఎం. కాం., బి. ఏ. (ఆనర్సు) బి. [illegible] (ఆనర్సు) లేదా బి. కాం. (ఆనర్సు) డిగ్రీ. లేదా స్టేటులోని యూనివర్సిటీనుంచి [illegible] లేదా అప్షనల్ సబ్జెక్టులలో కనీసం సెకండ్ క్లాసుతో స్టేటులోని యూనివర్సిటీనుంచి బి. ఎస్‌సి., లేదా బి. కాం. డిగ్రీ.

సెక్రటేరియట్‌లోను, డిపార్టుమెంట్సు హెడ్సు ఆఫీసులలోను లోయర్ డివిజను గుమాస్తాలు :

స్టేటులోని యూనివర్సిటీనుంచి బి. ఏ., బి. ఎస్‌సి., లేదా బి. కాం. డిగ్రీ.

షెడ్యూల్డు కులాలకు, షెడ్యూల్డు తెగలకు, వెనుకబడిన తరగతులకు చెందిన [illegible] విషయంలో, అప్పర్‌డివిజన్ గుమాస్తాల ఉద్యోగములకు లోయర్ డివిజన్ గుమాస్తాల [illegible] కలిగివున్న చాలును.

అప్పర్ డివిజన్ అకౌంటెంట్లు. అప్పర్ డివిజన్ ఆడిటర్లు. ఆడ కమిషనరు :

స్టేటులోని యూనివర్సిటీలో కామర్సు లేదా ఎకనమిక్సు లేదా లెక్కలలో డిగ్రీ.

లోయర్ డివిజన్ అకౌంటెంట్లు : స్టేటులోని యూనివర్సిటీలో ఓ.ఏ., [illegible] బి. ఎల్. లేదా బి. కాం. డిగ్రీ.

వయస్సు : 1—7—63 తేదీ నాటికి 18 సం. లు పైన 25 సం. లోపు.

గరిష్ఠ వయఃపరిమితి విషయంలో సౌకర్యం యివ్వబడిన వ్యక్తుల తరగతులు కమీ "Instructions etc. to Candidates" లోను Information for Candid[illegible] నిర్దేశింప బడినవి.

రుసుము : చెల్లించవలసిన రుసుము రు. 10 యుద్ధం సర్వీసు చేసినవారు (ఆ ఉద్యోగులు సహా షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు వెనుకబడిన తరగతులు, [illegible] వర్గాలకు చెందిన అభ్యర్థులు రుసుము చెల్లింప నవసరములేదు.

పూర్తి వివరములు, దరఖాస్తు ఫారము, హైదరాబాద్—దక్కన్, ఆంధ్రప్రదేశ్ సర్వీసు కమీషన్ సెక్రటరీనుంచి పొందవచ్చును. ఇందుకుగాను ఉద్యోగం పేరు తెలుపుతూ పూర్వకముగా రిక్విజిషన్ పంపవలెను. స్వంత అడ్రసు వ్రాసి 20 న. పై. పోస్టేజి [illegible] 20×10 సె. మీ. సైజు కవరున్నూ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ [illegible] సెక్రటరీకి చెల్లింపబడేటట్లు 50 న. పై. కు క్రాసుచేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డర్ రిక్విజిషనుకు జతపరచి పంపవలెను. సరియైన ఫారములోలేని రిక్విజిషన్లు గమనింపబడవు.

ఇల్లుదోచిన నేరానికి ఇద్దరికి కఠినశిక్షలు

ఉప్పులూరు కేసులో తీర్పు

విజయవాడ, మార్చి 20:— ఇల్లు పగలగొట్టి దొంగిలించిన నేరానికి జి. ఆదాం, సి. హెచ్ ఆంథోని అనే ముద్దాయిలకు స్థానిక తాలూకా రెండవతరగతి జుడీషియల్ మేజిస్ట్రేట్ శ్రీ బాలిరెడ్డి చెరోసంవత్సరం చిన్న కఠినశిక్ష విధించారు.

ఇక్కడికి సమీపమందున్న ఉప్పులూరులో వుంటున్న ఫాదర్ ఆఫ్ జోలీ అనే క్రైస్తవ మిషనరీ యింట్లో రు. 2000— రొక్కం, రు. 500—లు ఖరీదుచేసే వెండి, బంగారం వస్తువులు ముద్దాయిలు అపహరించారనేది నేరారోపణ. మొదటి ముద్దాయి మిషనరీ ఇంట్లో వంటవాడుగా వుండేవాడు.

రెండవ ముద్దాయి వద్దనుంచి కంకిపాడు పోలీసు సబ్ఇన్స్పెక్టరు దొంగసొత్తును స్వాధీనం చేసుకొన్నారు. విజయవాడ పోలీసు ఇన్స్పెక్టర్ శ్రీ ఉసామొహిద్దీన్ పర్యవేక్షణలో దర్యాప్తు జరిగింది.

రు. 13 వేల ఆస్తి అగ్గిపాలు

పార్వతీపురంలో

బొబ్బిలి, మార్చి 17:— పార్వతీపురం మునిసిపాలిటీలో చేరియున్న జగన్నాథపురంఅనేవీధిలో 13వ తేదీరాత్రి పెద్ద అగ్నిప్రమాదంకలిగి 30 యిండ్లు సుమారు దగ్ధమైనవి. సుమారు రు 1300 నష్టమైనవి. 15మైళ్లదూరంలోనున్న బొబ్బిలి అగ్నిమాపకదళంవారు, దానియజమాని శ్రీ రాజా నాయకత్వంక్రింద వెళ్లి అగ్నినార్పి ప్రజలకు వచ్చేనష్టాన్నిరాకుండా కాపాడారు. (మ.వి.)

గుర్తుతెలియని యువతి శవం

విశాఖ సముద్రపుగట్టున

విశాఖపట్నం, మార్చి 21:— ఇక్కడి మహారాణిపేటవద్ద సముద్రపుగట్టున గుర్తుతెలియని యిరువది అయిదేండ్ల యువతిశవం కనుపించింది.

నీటిగండంవలన మరణం సంభవించి వుండొచ్చని శవపరీక్షలో తేలింది.

ఆత్మహత్య అని పోలీసులు భావిస్తున్నారు. శవం ఎవరిదయినదీ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. స్త్రీ వంటిమీద రెండు బంగారుగాజులు, బంగారపు గొలుసు ఒకటి వున్నాయి.

హత్యానేరానికి జీవితఖైదు

శ్రీకాకుళంజిల్లాజడ్జి తీర్పు

శ్రీకాకుళం, మార్చి 16:— శ్రీకాకుళం జిల్లా అడిషనల్ జిల్లా సెషన్స్‌జడ్జి, యిక్కడ ఒక హత్యకేసులో యాసర్లసింహాచలం అనేముద్దాయికి—302 సెక్షను (ఇండియన్ పీనల్‌కోడు) క్రింద జీవితఖైదు విధించారు. ముద్దాయి తన మామను, బావమరిదిని పొడిచి చంపాడనేది నేరారోపణ.

అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ డి. వై. చౌదరి ప్రాసిక్యూషన్ నిర్వహించారు. క్రిమినల్ శిక్షాస్మృతిలో 157 రూలుక్రింద శ్రీ పెండ్యాల వెంకట్రావు ముద్దాయిల తరఫున నియమింపబడ్డారు. (మ. వి)

పట్టణాభివృద్ధికి ప్రభుత్వ గ్రాంటులు

తాడేపల్లిగూడెం కౌన్సిల్ అభ్యర్థన

తాడేపల్లిగూడెం, మార్చి 17:— "నీటి సరఫరా, మురుగునీటిపారుదల సదుపాయాలు, తక్కువ ఆదాయంగలవారికి గృహనిర్మాణపథకం, వైద్య, విద్యా సదుపాయాలు కలుగజేసే నిమిత్తం స్థానిక మునిసిపాలిటీకి రు 50,00,000లు నాల్గవపంచవర్ష ప్రణాళికలో కేటాయించవలసిందని డాక్టరు కోడే వెంకట్రావు (ఛైర్మన్) అధ్యక్షతను సమావేశమైన మునిసిపలు కౌన్సిల్ ప్రభుత్వాన్నికోరుతూ తీర్మానించింది.

శ్రీయుతులు డాక్టరు కోడే వెంకట్రావు (ఛైర్మెన్), ఈదుపల్లి అప్పలస్వామి (వైస్ ఛైర్మెన్) ఈవి అంజనేయులు, గుండుమోగుల నాగేశ్వరరావు, కర్రి సోమేశ్వరరావు, చేబోలు సాహెబు, యుద్ధనపూడి సూర్యనారాయణమూర్తి, డాక్టరు తేతలి సత్యనారాయణమూర్తి (తహశీల్దార్) సభ్యులుగా ఈ విషయం పరిశీలించడానికి కమిటీ ఏర్పడింది. ప్రస్తుతానికి ఈ మునిసిపాలిటీని పునర్వర్గీకరించవద్దని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది. 1960—1961 సంవత్సరంకు రు 3,47,553 లు, 1961 — 1962 రు. 4,23,942 లు, 1962 — 63 రు 5,13,494 లు ఆదాయం వచ్చింది.

ఈ మునిసిపాలిటీని పునర్వర్గీకరించే నిమిత్తం గతమూడు సంవత్సరాల ఆదాయవ్యయం జమాఖర్చులు పంపవలసిందని డైరెక్టరు ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషను కోరారు.

కొన్నిమునిసిపలు ఆఫీసులలో ఛైర్మన్, కమిషనర్లపట్ల అసభ్యకరమయిన ఆరోపణలు మినిట్సు పుస్తకంలో రికార్డు చేయడంపట్ల డైరెక్టరు ఆఫ్ మునిసిపలు అడ్మినిస్ట్రేషను అభ్యంతరం తెలియజేస్తూ, మినిట్సుపుస్తకం సమావేశపు విధానాలను రికార్డు చేయుటకేనని, పై విధంగా వుపయోగించ రాదని సూచిస్తూ వచ్చినవుత్తరం రికార్డు చేస్తూ యింకొ తీర్మానంగావించారు.

తెలుగునాడు

వెదుళ్ళపల్లి

గ్రామసేవికల శిక్షణకేంద్రం ఆధ్వర్యాన వెదుళ్ళపల్లి గ్రామంలో మహిళలకు అధికారోత్పత్తి శిక్షణ శిబిరం పదిరోజులు నిర్వహింపబడింది. కుమారి సి. కమలాదేవి (శిక్షణకేంద్ర ప్రధానోపాధ్యాయిని) తక్కిన ఉపాధ్యాయినులు శిబిరంలో పాల్గొన్న 30 మంది సభ్యులకు, కంపోస్టు తయారుచేయువిధం, కోళ్ళపెంపకం, పెరటితోటల పెంపకం, అధికారోత్పత్తి సాధన విధానాలు మున్నగువిషయాలను బోధించారు.

విజయపురి

నాగార్జునసారస్వత సాంస్కృతికసమితిసభ శ్రీ కె. రామబ్రహ్మం (సూపరింటెండింగు ఇంజనీర్) అధ్యక్షతను విజయపురి ఉన్నతపాఠశాలలో జరిగింది. నాగార్జునసాగర్‌డామ్ ఛీఫ్‌ఇంజనీర్ శ్రీ ఏ. పి. రంగనాథస్వామి "సంస్కృతి" ప్రథమ సంచికను ఉగాదినాడు ఆవిష్కరించాలు. సమితి అధ్యక్షుడు శ్రీ చివుకుల వెంకటేశ్వర్లు శ్రీమతి ఇందిరాదేవి, శ్రీమతి లలిత గానంచేశారు. సమితి కార్యదర్శి శ్రీ యస్. జె. నరసింహారావు వందన సమర్పణ చేశారు.

బొబ్బిలి

బొబ్బిలిప్రభుత్వబాలికల మాధ్యమికపాఠశాల రెండవ వార్షికోత్సవం శ్రీ చెలికాని అచ్యుతరావు, అధ్యక్షతను జరిగింది ప్రధానోపాధ్యాయిని శ్రీమతి మృదుభాషిణి స్కూలురిపోర్టు చదివారు. ఈ స్కూలుభవన ఆవశ్యకతనుగురించి అధ్యక్షులు మాట్లాడారు. స్థానిక కాలేజీ ప్రిన్సిపాలు శ్రీ జి. సుబ్బిరెడ్డి, మల్టీపర్పస్ హైస్కూలు హెడ్మాష్టరు శ్రీ డి. ఆర్. నాయుడు. రిటైర్డ్ అసిస్టెంట్ ఏ. వి. సంగమేశ్వరరావు బాలికల విద్యాభివృద్ధికి కావలసిన మార్గాలగురించి మాట్లాడారు.

బాలికలు నాట్య, నాటిక ప్రదర్శనలుజరిగాయి.

వేటపాలెం

సామర్లకోటకు సమీపమందున్న వేటపాలెం గ్రామంలో గ్రామపురోభివృద్ధి సంఘం ఏకగ్రీవంగా జిల్లా కాంగ్రెసు అధ్యక్షునిగా ఎన్నికయిన శ్రీ రాజా వత్సవాయి వెంకటకృష్ణంరాజు బహద్దూర్ (ఎం. ఎల్. ఏ.) గౌరవార్థం ఆయనకు విందుచేసి సన్మానించారు.

రేడియో

మంగళవారం - మార్చి 24
శక 1886 - చైత్ర 4

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6—55 సూక్తి ముక్తావళి 7—00 తె. వా., 7—15 ఈ మానవుపాట, ఎమ్. జె. రావు, 7—30 సంగం సంగీత్. 7—45 వనజా ఆరామముదం: వయొలిన్. మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమం సరిహద్దులు నాటిక, 1—30 వాద్యగోష్ఠి, 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ వివరాలు, 2—20 హైదరాబాద్ వివరాలు. సాయంత్రం 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 ప్రస్తుతాంశం 6—20 సుగం సంగీత్, 6—30 వనితావాణి క్లాక్ టవర్ స్కెచ్, 7—00 తె. వా., 7—45 రేడియో వార్తావాహిని, 8—00 మీరు కోరిన పాటలు, 8—30 సీతా కృష్ణస్వామి వీణ, 9—40 హైదరాబాద్ వివరాలు, 10—00 వనజా ఆరామముదం: వయొలిన్.

హైదరాబాద్ - బి 60.42 మీ

మధ్యాహ్నం: 12—30 హైదరాబాద్ వివరాలు 2—0 వాతావరణ సూచన సీతాకృష్ణస్వామి, సాయంత్రం: 6—00 హైదరాబాద్ వివరాలు, 6—20 గ్రామస్థుల రేడియోగోష్ఠి, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—45 హైదరాబాద్ వివరాలు, 9—25 విరామ సంగీతం, 9—30 వి. ఎస్. లక్ష్మీ నారాయణన్ మారెళ్ళ కేశవరావు: వయొలిన్, ఎ. వెంకటేశ్వరరావు: మృదంగం.

విజయవాడ - 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—45 భక్తిరంజని: రామదాస్ కీర్తనలు, 6—55 సూక్తి ముక్తావళి, 7—00 తె. వా., 7—15 చతురంగము, కదంబ కార్యక్రమము, 7—30 మహాలక్ష్మి, 8—15 ప్రాంజలి, 8—30 ఎస్. సి. వి. జగన్నాథాచార్యులు, మధ్యాహ్నం: 1—00 వనితావాణి, మన మధ్యనున్న విదేశీయులతో—పరిచయం, 1—30 లలిత సంగీతం, 1—50 తె. వా., 2—00 లలిత సంగీతం, సాయంత్రం: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 నేటి విశేషం, 6—20 గ్రామస్థుల రేడియోగోష్ఠి, వేసవిలో కూరగాయలు పెంచు విధానము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 సాహిత్యమండలి, తక్కువ ఖర్చుతో రసపోషణ, ప్రసంగం, 8—00 పాంచజన్యం: రూపకం. 8—30 ఉభయ కుశలోపరి. 8—30 ఫిల్మి సంగీతం, 9—25 లలిత సంగీతం, 9—30 రామ నాటకం మేలట్టూరువారి యక్షగానం.

మద్రాస్ - 416.7 మీ

ఉదయం 6—45 మంగళగానం, 7—05 వాద్యగోష్ఠి, 7—55 విరామ సంగీతం, 8—00 మధుర గీతం, మధ్యాహ్నం: 1—30 గానమంజరి, 1—50 గీతమంజరి, సాయంత్రం 5—30 ఎస్. బాలసుబ్రహ్మణ్యం, 7—30 చిత్రగానం, 8—55 విరామ సంగీతం, 9—00 సంగీతసభ, 9—15 దేశభక్తి పాటలు, 10—00 మద్రాస్ వివరాలు.

మద్రాసు - బి 211.3 మీ

ఉదయం: 6—45 మద్రాస్ వివరాలు, 7—00 తె. వా., 7—15 సంగీత మంజరి, మధ్యాహ్నం: 1—00 కదంబం, 1—40 గీతమంజరి, 1—50 తె. వా., సాయంత్రం: 6—35 ఎన్. బాలసుబ్రహ్మణ్యం, 7—00 తె. వా., 7—15 గోటువాద్యం, వయొలిన్ నిలయ విద్వాంసులు 9—40 సంగీతామృతం ఎమ్. ఎల్. వసంత కుమారి.

వెంటనే చదవండి
అద్భుత హాస్యకదలు - బ్రహ్మాండంగా నవ్వించే కొన్ని వందల చిన్న కదలున్న పుస్తకం వెల రూ. 3-50.
చేతిపనులు - పరిశ్రమలకుపయోగించే వెన్నో సులభంగా చేసే మార్గాలు వెల రూ. 3-50.
ఉద్యోగదర్శిని:- అన్నిరకాల ఉద్యోగాలు పొందే మార్గాలు రూ.5-00
అమ్మకరహస్యాలు:- లాభాలకు కావాదారుల నెక్కువచేసే మార్గాలు వ్యాపారపద్ధతులు రూ 6-00
ఆత్మజ్ఞానము:- శరీరానంతరం ఆత్మనుగురించి నగొప్ప కొత్తవిషయాలు రూ 2-50. పోస్టుఖర్చులు ఉచితం క్రింది అడ్రస్సుకు వ్రాస్తే వి.పి.పోస్టులో పంపబడును
దేశసేవ ప్రచురణలు, ఏలూరు. A P

నెర్వెటాల్
నరముల బలహీనతకున్నూ, రక్తపోటునకున్నూ రామబాణము. అనుభవ యుక్తముగా చేయబడినది.
8 ఔ సీసా 5—75 పోస్టేజి 1—74
ఇండియన్ మెడిసిన్ హౌస్,
విజయవాడ-2.

మరొక ఆకర్షణీయమైన సేవింగ్స్ స్కీము
GIANT CASH CERTIFICATES
జెయంట్ క్యాష్ సర్టిఫికెటు
Special Advantages...
రు. 100/— మరియు రు. 1,000/— డినామినేషన్లలో ఉన్నవి.
ఎన్‌కాష్‌మెంట్ టేబిల్స్ ప్రకారం 6 నెలల పిమ్మట ఎప్పుడైనను 7 రోజుల నోటీసుతో నగదు చేసుకొనవచ్చును.
మీ పెట్టుబడి ఆరు నెలల తరువాత పెరుగుట మొదలు పెట్టును. నేడు పెట్టుబడి చేసిన రు. 100/—లు 60 నెలలలో రు. 126—10 కి పెరుగును.
వివరములు
మీ సమీపమునగల బ్రాంచి నుంచి పొందండి.
సిండికేట్ బ్యాంక్ లిమిటెడ్
రిజిస్టర్డు ఆఫీసు మణిపాల్, మైసూరు స్టేట్
......ప్రపంచ విస్తృతమైన బ్యాంకింగుకు

వివిధ ప్రాంతాలలో అదనపు భూమిశిస్తుకు నిరసన సత్యాగ్రహాలు

విజయనగరంలో

విజయనగరం, మార్చి 12:— జాతీయ సత్యాగ్రహసమితి ఆదేశానుసారం, విజయనగరంలో నిన్న సత్యాగ్రహం జరిగింది.

ఒక ప్రముఖవ్యాపారస్థుడు తాలూకా ఆఫీసు వద్ద సత్యాగ్రహంచేయగా అతడిని కస్టడీలో వుంచారు. అంతట ఒక సత్యాగ్రహదళం వూరేగింపుగా తాలూకా ఆఫీసుకువచ్చి సత్యాగ్రహం చేసింది. శ్రీ ఎస్. పైడితల్లినాయుడు (స్వతంత్రపార్టీ), శ్రీ వి. రామారావు, శ్రీకృష్ణ పాల్గొన్నారు. శ్రీ వి. రామారావును పోలీసుల్లు కస్టడీలోకి తీసికొన్నారు.

చింతలపూడిలో

చింతలపూడి, మార్చి 13:— జనసంఘ, కిసాన్‌సమ్మేళన్, స్వతంత్రపార్టీలకు చెందినకొంత మంది ఇక్కడ కలెక్టర్ ఆఫీసువద్ద సత్యాగ్రహం చేశారు.

శ్రీయుతులు కొమరవోలు శ్రీనివాసశర్మ, బరమా నరసింహారావు, వేదాంతం వెంకట సీతారామాచార్యులు, భూపతిరాజు రామభద్రరాజు, డి. ఎస్. పి. శ్రీ కె.ఎన్. రామారావు అనుమతిపై కలెక్టరును కలుసుకొని సంభాషించారు.

వారి కోరికలను ప్రభుత్వానికి అందజేయగలనని కలెక్టర్ వాగ్దానంచేశారు. తరువాత సత్యాగ్రహులను తాత్కాలికంగా పోలీసు స్టేషనులో వుంచారు.

రాజోలులో

రాజోలుతాలూకా ఆఫీసువద్ద 11వ తేదీన తొమ్మిదిమంది సత్యాగ్రహంచేశారు. గోకవరం, కొత్తపల్లి, సీతానగరం గ్రామాలలో జరిగిన సభలలో శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రసంగించారు.

శ్రీ వి. ఎల్. తాతా నాయకత్వానరాజమండ్రి తాలూకాఆఫీసువద్ద ఎనిమిదిమంది సత్యాగ్రహం చేశారు.

రేపల్లెలో

రేపల్లె, మార్చి 19:— అదనపు శిస్తు చట్టవిరద్దుకొరకు సత్యాగ్రహం లోగడ జరిపిన శాసనసభ్యులు శ్రీ కోలటాల సత్యనారాయణ, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ శ్రీ మేకా రామకోటేశ్వరరావు ఎరి ఏడుగురు నిన్నటినుంచి 20వ తేదీవరకు జరిపే నిరాహారదీక్షను తాలూకా ఆఫీసుముందు ప్రారంభించారు.

మచిలీపట్నంలో

మచిలీపట్నం, మార్చి 19.— అఖిలపక్ష కార్యాచరణ సమితి ఆదేశానుసారం 16వ తేదీన బందరు తాలూకా చిన్నాపురం గ్రామమునకు చెందిన 29 మంది రైతులు, కార్మికులు, బంజరు సాగుదార్లు శ్రీకాగిత లక్ష్మీపతి నాయకత్వాన తాలూకా ఆఫీసువద్ద సత్యాగ్రహం చేశారు.

తాడేపల్లిగూడెంలో

తాడేపల్లిగూడెం, మార్చి 14:— సుమారు 33మంది ప్రత్తిపాడు, చుట్టుప్రక్కల గ్రామాల నుంచి వచ్చి, అదనపుశిస్తు విధింపుపట్ల నిరసన తెలియజేస్తూ తహశీల్దారుకు ఒక వినతి పత్రాన్ని సమర్పించారు.

మార్చి 3వ తేదీన అరెస్టుచేసి రిమాండులో ఉంచిన 122 మంది సత్యాగ్రహులలో యింకా 16 గురిని విడుదల చేశారు. మొత్తం 122 మందిపై కొవ్వూరు అదనపు జిల్లా మునసబు మేజిస్ట్రేటుగారి ముందు చార్జిషీటు ఫైలు చేశారు. ప్రస్తుతం 7 గురుమాత్రం యింకా రిమాండులోనే వున్నారు. రిమాండు ఈరోజే ఆఖరు అవటంవల్ల పొడిగించారు. (మ. వి.)

కొత్తపేటలో

అంబాజీపేట, మార్చి 21:— కాంగ్రెసువారితో సహా అన్ని పార్టీలవారు తమ తమ పార్టీ జెండాలతో అధికభూమిశిస్తు వసూలుకు నిరసనగా యిక్కడికి సమీపమందున్న కొత్తపేటలో నిన్న వూరేగింపు జరిపారు.

ప్రజాపార్టీ నాయకులు డాక్టరు అంబరుఖానా శ్రీరామమూర్తి, శ్రీ గోకేటి సూర్యనారాయణరావు ఆధ్వర్యంలో పదకొండుమంది సత్యాగ్రహంలో పాల్గొన్నారు.

కొత్తపేటలో దుకాణాలన్నీ మూసివేసి హర్తాల్ జరిపారు. (మ. వి.)

తణుకులో

తణుకు, మార్చి 21:— శ్రీ ఎం. వెంకటస్వామి నాయకత్వాన యిక్కడ సత్యాగ్రహం చేసిన 11 మందిని పోలీసులు అరెస్టుచేశారు.

నన్నయ అనువాద ప్రతిభకు జోహార్లు

తిరుపతిలో జయంతి

తిరుపతి, మార్చి 21:— శ్రీ వెంకటేశ్వర ప్రాచ్యకళాశాల విద్యార్థివర్ధనీ సభ ఆధ్వర్యంలో నన్నయ జయంతి, యూనివర్సిటీ ఉపాధ్యక్షుడు ఎస్. గోవిందరాజులు అధ్యక్షతను జరిగింది. శ్రీ ఎస్. నాగయ్య స్వాగతం పలికారు. నన్నయ రచనా వైశిష్ట్యాన్ని ఆయన కొనియాడారు.

మూలంలోని విషయాలను తన కాలానికి అనుగుణంగా నన్నయ్య కొన్నిచోట్ల మార్చాడనీ, దీనికి ఆంధ్రులను గురించిన రచనలే సాక్ష్యం అనీ యూనివర్సిటీ కళాశాల ఆంధ్రోపన్యాసకులు శ్రీ జె. చెన్నారెడ్డి అన్నారు. నన్నయ కవితలో అక్షరరమ్యత అగ్రస్థాయి నందుకొన్నదని శ్రీ పంగనామాల బాలకృష్ణమూర్తి వాకొన్నారు. శ్రీ గోవిందరాజులుయిలా ప్రసంగించారు:

"సారస్వతాభివృద్ధికి అనువాదా లవసరం. సంస్కృతభారతాన్ని అనువదించే టప్పుడు నన్నయఅవసరమైనచోట్ల సంస్కృతపదాలనే వాడి భావాన్ని పరిరక్షించారు. అలాగే ఇంగ్లీషులోని గ్రంథాలను తెలుగులోకి అనువదించుకొనేటప్పుడు వైజ్ఞానిక సాంకేతిక పదాలకోసం కృతకభాషను సృష్టించుకొనక మూలంలోవున్నవి వున్నట్లుగా అనుకరించడం మేలు.

మన పాఠశాలల, కళాశాలల పాఠ్యగ్రంథాలలో రామాయణ భారత భాగాలు పఠనీయాలుగా వుంటున్నా అవి విద్యార్థులను ఆకర్షించడంలేదు. దీనికి కారణమేది? బోధనా పద్ధతా? లేక పరీక్షా విధానమా? మన విద్యార్థులకు ప్రాచీన సారస్వతంలో అభిరుచి కలిగించే ఉపాయం చూడడం చాలా అవసరం.

శ్రీ ఇ. గోపాలాచార్యులు వందన సమర్పణ చేశారు. (మ. వి.)

ఆలవిల్లి మల్లవరంలో మంచినీటి పథకాలకు శంకుస్థాపనోత్సవాలు

కాకినాడ, మార్చి 21:— ఇక్కడకు సమీపమందున్న ఆలవిల్లి మల్లవరంలో పాత, కొత్త మల్లవరాల రెండింటికి విడివిడిగా మంచినీటి పథకాలకు జిల్లా పరిషత్తు చేర్మన్ శ్రీ తోట రామస్వామి గురువారం శంకుస్థాపనోత్సవాలు జరిపారు. ఈ రెండుపథకాలకు వరుసగా రు. 30,000, రు. 40,000 మంజూరుకాబడినాయి.

ఆమధ్య మల్లవరంలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయాన్ని ప్రణాళికామంత్రి డాక్టరు యం. చెన్నారెడ్డి దర్శించారు. చేబ్రోలు నుంచి మల్లవరానికి తారురోడ్డు వేయిస్తామని ఆయన అప్పుడు అన్నారు. విద్యుత్తుకూడా ఈ గ్రామానికి మంజూరయింది. కాకినాడ, మల్లవరాలమధ్య బస్సులు వేయబడినాయి. ఈ జిల్లాలోకెల్లా పెద్దచెరువు యీ మల్లవరంలోనే వుండడమువలన మంచినీటిపథకం యీగ్రామానికి మంజూరయింది. మల్లవరం పాత కొత్త అని రెండు భాగాలుగావుంది. శ్రీ శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరాలయం తనకే రావాలని పాతమల్లవరం పంచాయతీ ప్రయత్నిస్తున్నది. అలా జరగడానికి వీల్లేదు ఏమయినా అవుగాక ఆలయం మాకే చెందాలని కొత్తమల్లవరం పంచాయతీ ప్రజలు పట్టుబట్టారు. వివాదాలు పెరిగాయి.

పరిస్థితులను గమనించి, వివాదాలు సమసిపోవడానికి పాత కొత్తల మేలుకలయిక కాంక్షించి మంత్రి డాక్టరు చెన్నారెడ్డి మంచినీటి పథకాన్ని రెండుచేసి చెరొకటి పంచారు.

పిఠాపురం నియోజకవర్గంలో మల్లవరం గ్రామం వుంది. ఆనియోజకవర్గ శాసనసభ్యుడు శ్రీ రావు భావన్న మొన్న ప్రసంగిస్తూ శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరాలయం తనకే రావాలని పాతమల్లవరం పంచాయతీబోర్డు ప్రయత్నించడం, పట్టుపట్టడం, అసమంజస మన్నారు. ఈ ప్రతిపాదనను ప్రతిఘటించా లనికూడా ఆయన వక్కాణించారు.

శ్రీ పసుమర్తి కంచు విగ్రహ స్థాపనావశ్యకత

విజయనగరం, మార్చి 20:— స్థానిక కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో శ్రీ వి. యస్. సత్యనారాయణ అధ్యక్షతను శనివారం సభ జరిగింది. ఇందు స్వర్గీయ పసుమర్తి వీరభద్రస్వామి కంచు విగ్రహం దేవాలయం ఎదురుగా నిర్మించాలని, తీర్మానించారు. శ్రీపూసర్ల సన్యాసిసెట్టి వందన ములు సమర్పించారు. (మ. వి.)

మా కలల పంట కాన్సెల్స్ ఫ్యాన్స్

ఉత్తమం ఉపయోగం
జీవితకాలంలో ఒకే ఒకసారి కొనేది, జీవితకాలం అంతా పనిచేయగల ఫ్యాన్. ఇండియాలో లభ్యమవుతున్న ఫ్యాన్‌లు అన్నింటిలోనికి సుదీర్ఘకాలం పనిచేయగల కాన్సెల్స్ ఫ్యాన్‌లు. అంటే, ఎక్కువమేర గాలి వీచడం, తక్కువ విద్యుచ్ఛక్తి ఖర్చు, దీర్ఘకాలం మన్నిక కలిగివున్న వన్న మాట.
అమ్మకందార్లు:
ఎలెక్ట్రికల్స్ లిమిటెడ్
లక్డీకాపూల్ రోడ్, హైదరాబాద్

ఏప్రిల్ మూడవ తేదీన నెల్లూరుకు శ్రీ కామరాజ్ ఆగమనం

నెల్లూరు, మార్చి 20:— అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్, అఖిలభారత కాంగ్రెస్ కమిటీ కోశాధికారి శ్రీ అతుల్యఘోష్ ఏప్రిల్ మూడవతేదీన మద్రాసునుంచి యిక్కడకు రానున్నారు.

స్థానిక కోఆపరేటివు బ్యాంకువద్ద మూడవ తేదీ సాయంత్రం ఆరుగంటలకు జరుగనున్న బహిరంగసభలో శ్రీ కామరాజ్ ఉపన్యసిస్తారు. శ్రీ కామరాజ్‌కు, యితర ప్రముఖ కాంగ్రెసు నాయకులకూ ఘనస్వాగత మివ్వడానికి శ్రీ ఆనం సంజీవరెడ్డి (ఎం. ఎల్. ఎ.) అధ్యక్షతన ఒక ఆహ్వానసంఘం ఏర్పాటు చేయబడింది.

శ్రీ నీలంసంజీవరెడ్డి, ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి, పబ్లిక్‌వర్క్సుమంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, మున్సిపల్ పరిపాలనా శాఖ మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య, సాంఘిక సంక్షేమ శాఖామంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు, ఏప్రిల్ రెండవతేదీన హైదరాబాద్‌నుంచి వచ్చి, ఇక్కడకు సమీపములోవున్న మహమ్మదుపురం వెడతారు.

అక్కడ నిర్మించబడిన శ్రీమతి దొడ్ల శంకరమ్మ సాంఘిక సంక్షేమ వసతి గృహానికి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు. కొత్తగా నెలకొల్పిన ఎలక్ట్రిక్ దీపాలకు శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు. మంచినీటి సరఫరా పథకానికి శ్రీ ఎం. ఆర్. అప్పారావు ప్రారంభోత్సవం చేస్తారు. సభకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహిస్తారు. తరువాత సినీనర్తకి శ్రీమతి ఇ. వి. సరోజ నృత్య ప్రదర్శన జరుగుతుంది.

మూడవ తేదీన నెల్లూరులో, విస్తృత మంచి నీటి సరఫరా అభివృద్ధి పథకానికి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య ప్రారంభోత్సవం చేస్తారు.

స్టోన్‌హౌస్‌పేటలో నెలకొల్పనున్న కె. సుబ్బరాయులు శెట్టి మున్సిపల్ మార్కెట్‌కు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శంకుస్థాపన చేస్తారు. శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నవాబుపేటలోని ప్రత్తివారి మున్సిపల్ ఎలిమెంటరీ స్కూలుకు ప్రారంభోత్సవం చేస్తారు.

మున్సిపల్ వాటర్‌వర్క్సు ఆవరణలో జరిగే ప్రారంభోత్సవ సభకు శ్రీ నీలంసంజీవరెడ్డి అధ్యక్షత వహిస్తారు.

ఆంధ్రజాతీయకళాశాల పాలకవర్గం

మచిలీపట్నం, మార్చి 19:— ఆంధ్రజాతీయ కళాశాలకౌన్సిలు సభ్యులనుంచి ఈ దిగువ సుదహరించిన పాలకవర్గం ఎన్నుకోబడింది.

కార్యదర్శి: శ్రీ ఎస్. టి. జి. వరదాచార్యులు, సభ్యులు: శ్రీయుతులు పి. వి. రామకృష్ణశాస్త్రి, నాదెళ్ళ పురుషోత్తమ శాస్త్రి, తాడేపల్లి హయగ్రీవరావు, డా. సి. రామస్వామి, ఎం. జగన్నాధరావు, ఎస్. శ్రీధరం, జి. వి. గున్నయ్య, చెట్టి, డా. డి. సుబ్బారావు, శ్రీ ఎన్. మధుసూధనశాస్త్రి, ట్రస్టు: శ్రీ సి. సుబ్రహ్మణ్యేశ్వరరావు ట్రస్టుగా పదవి విరమణ చేసిన శ్రీ సి. హెచ్. నరసింహంకు రు. 300లు గ్రాట్యుయిటీ మంజూరుచేయబడింది.

మరణం

మచిలీపట్నం, మార్చి 19:— శ్రీ ఆర్. వై. ఎల్. నరసింహారావు (60) యిక్కడ 15న మరణించారు. వీరికి భార్య ఇద్దరు కుమార్తెలు, గలరు. ఈయన అడ్వకేటు. కారనేషన్ మిడిల్ స్కూలు కార్యదర్శి.

• • •

ఇచ్ఛాపురం, మార్చి 19:— స్థానిక శాసన సభ్యుడు, సురంగిరాజ్ శ్రీ కీర్తిచంద్రదేవ్ తల్లి శ్రీమతి హీరారాణిదేవి (54) 15 వ తేదీన హృద్రోగంతో యిక్కడ మరణించారు. ఈమె నైనిటాల్‌లోని కాశీపూర్ రాజవంశంలో జన్మించారు. ఈమెకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు వున్నారు.

• • •

శ్రీ ఎ. సుబ్బరామయ్య (63) 14వ తేదీన యిక్కడ మరణించారు. వీరికి భార్య ముగ్గురు కుమారులు గలరు. ఈయన హిందూ కాలేజి జూనియర్ సెకండరీ స్కూలు 'ఆర్' బ్రాంచి

నికోసియా, మార్చి 22:— టర్కిష్ సైప్రియట్ల గ్రామమైన ఘజివెరన్ విషయంలో శాంతియుత పరిష్కారానికి రావడానికి గ్రీకులు, టర్కిష్ సైప్రియట్లు అంగీకరించారని అధికార

ఖమ్మంజిల్లా కాంగ్రెసు నూతన కార్యవర్గం

ఖమ్మం, మార్చి 16:— ఖమ్మంజిల్లా కాంగ్రెస్ కార్యవర్గానికి దిగువపేర్కొన్నవారు ఏకగ్రీవంగా ఎన్నుకోబడినట్లు రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ కత్తుల శాంతయ్య ప్రకటించారు:

అధ్యక్షుడు: శ్రీ లక్కినేని నరసయ్య, ఉపాధ్యక్షులు శ్రీయుతులు హీరాలాల్‌మోరియా, తోటకూర వెంకటప్పయ్య, కార్యదర్శులు: శ్రీయుతులు జలగం కొండలరావు, కె. అనంతరెడ్డి, కోశాధికారి: శ్రీ పిరవెల్లినరసింహారావు, సభ్యులు: శ్రీయుతులు జలగం వెంగళరావు, శీలం సిద్దారెడ్డి, కోటపున్నయ్య, దుగ్గినేని వెంకయ్య, కత్తులశాంతయ్య, కొలిపాక కిషన్‌రావు, పెండ్యాల సత్యనారాయణరావు, యిన్. గోపాలరావు, సంపత్‌కుమార్, వెల్లంపల్లి రామచంద్రయ్య, నాదెళ్ల శంకర్రావు, డి. రామిరెడ్డి, పానుగంటిపిచ్చయ్య, లక్కినేని వెంకటేశ్వరరావు, దమ్మాలపాటి వే

శంఖు: CEMENT. ఏజంట్లు కావలెను పో. బా. నం. 66.
కట్టడపు పనులనిటికి ఎల్లప్పుడూ వాడండి
U. C. C. HYDRALIC SUPER CEMENT
హైడ్రాలిక్ సూపర్ సిమెంటు
REGD. No. 3314/63.
వివరములకు:
యునైటెడ్ కెమికల్ కార్పొరేషన్,
25/25 డిమాంటి 1 వ వీధి, తిరుపూర్ (కోయంబత్తూరు జిల్లా).
గమనిక: దయచేసి ఉత్తరాలు ఇంగ్లీషులోనే వ్రాయండి.

పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

భవిష్యత్తులో మీకు జరుగబోవునదేమి, మీ సరియైన చర్యను గురించి మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, మీ పరిపూర్ణ చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి. జ్యోతిశ్శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, ఆకస్మాత్ ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మావారిగా వ్రాసి రు. 1-25 న. పై. లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. ఛార్జీలు ప్రత్యేకం.) దుష్ట గ్రహములేవైనా వున్నయెడల శాంతిచేయువిధానంకూడా తెలుపగలము. వివరములు మావుపీపై నవంపబడును. మేముపంపిన భోగట్టా మీకు తృప్తిగాలేని యెడల సైకం వాపసుచేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.
PT. DEV DUTT SHASTRI, RAJ JYOTHISHI (A.P.V.)
P.B. 86, JULLUNDUR CITY.

చెవిటివారికి శుభవార్త
స్పెక్టకిల్ హియరింగ్ కరెక్టర్, సైంటిఫిక్ ఫిట్టింగులు
మిక్కిలి నవీనమైన స్పెక్టకిల్ ఎయిడ్స్, చెవివెనుక ఎయిడ్స్, ఇతర ట్రాన్సిస్టర్ నమూనాలతో మీ వినికిడి సమస్యలను అధిగమించండి. మా వినికిడి సాధన సలహాదారు శ్రీ వి. వి. రమణ 1964 మార్చి 25, 26, 27, 28 తేదీలలో హైదరాబాద్‌లో ఉంటారు. వీరిని హైదరాబాద్, నాంపల్లిస్టేషను దగ్గర నియో మైసూర్ కేఫ్‌లో కలుసుకొనండి. మీ వినికిడి లోపాలను పరీక్షించటానికి వీరివద్ద ఆడియోమీటర్ ఒకటి ఉన్నది. ఇంకావివిధమైన వినికిడి సాధనాలు ఉన్నవి. వీటి ఉపయోగాన్ని నిరూపించి చూపి మీకు సరిగ్గా అమిరే రకం సాధనాన్ని వీరు మీకు తెల్పగలరు. సంప్రతింపువేళ ముందుగ ఏర్పరచు కొనవలెను. సంప్రదింపు వేళలు:
మొదటి మూడు రోజులు: ఉ. 8—30 నుంచి మ. 12—30 వరకు, మ. 2—30 నుంచి సా. 6—30 వరకు
ఆఖరు రోజు: ఉ. 8—30 నుంచి మ. 12—30 వరకు మాత్రమే.
మాడరన్ రేడియో కంపెనీ
(హియరింగ్ ఎయిడ్ డివిజన్) మద్రాసు-10.

ఒక పెద్ద వార్త!
హైస్కూళ్లు, కాంట్రీ యజమానులు, నర్సింగ్‌హోమ్‌లు, రెస్టారాంటు వగైరాలకు
ఒక్కటే సరిపోయేప్పుడు రెండు ఎందుకుకొనాలి
కొత్త
ట్విన్-రాపిడ్
'కాంబినెట్'
ఒక యూనిట్‌లో కలుపబడిన 12 పౌ. కెపాసిటీ వాషింగ్ మెషీను మరియు 6 పౌ. కెపాసిటీ హైడ్రో-ఎక్స్‌ట్రాక్టర్
చిన్న హైస్కూళ్లకు వరప్రసాదం
ఈ మెషీను ఉన్న, సిబ్బందిలు హైస్కూళ్లలో కూడ బహు విజయవంతంగా వాడవచ్చును.
వెల రు. 2950/-
Sole Agents for South
William Jacks & Co. Ltd.
National Bank Building, First Line Beach, Madras-1
TWIN RAPID 'COMBINETTE' IS MANUFACTURED IN INDIA BY SNOWHITE LAUNDRY & DRYCLEANING ENGINEERS, CONNAUGHT PLACE, NEW DELHI-1

శ్రేష్టతమమగు రక్షణనిచ్చు 'అల్యూమినియం పెయింటు'
షాలిమార్
లస్ట్రాల్
త్వరలో ఎండి, అటిపచ్చి, శీతోష్ణస్థితికి చెక్కు చెదరని షాలిమార్ లస్ట్రాల్ శ్రేష్ఠతమమగు అల్యూమినియం పెయింటు. మామూలుకన్న ఎక్కువ స్థలమునకు రంగు వేయుటకుపకరించి, ఎండిన తర్వాత ఇది చక్కగా ప్రకాశించును.
షాలిమార్ లస్ట్రాల్ తేమను అరికట్టుటలో చాలా హెచ్చుగా పనిచేస్తూ, తుప్పు మొదలగు వాటిని నిరోధించి, బొబ్బలు, తొక్కలు, నల్లబడటం లేకుండ, హెచ్చు ఉష్ణోగ్రతలుగల చోట్లలో ఉపయోగించ వచ్చును.
షాలిమార్ లస్ట్రాల్ స్టోరేజి టాంకులు, గ్యాసోమీటర్లు, మెషిన్లు, బ్రిడ్జీలు, రెయిలింగ్స్, ఇంటి కప్పులు, గొట్టములు, కిటికీల ఫ్రేములు మొదలగు వాటన్నిటికి ఉపయోగించ వచ్చును.

షాలిమార్ పెయింట్స్
A MEMBER OF THE COURTAULDS GROUP

కీళ్ళ నొప్పిని
పోగొట్టుకోండి ఇదుగో
అమృతాంజనము

శమనం కలిగించె 10 రకాల ఔషధాలు చేరి ఉండడంచేత అమృతాంజన్ అమోఘమైన శ్రమ నివారిణి. అతి వాజూకుగా ఉపయోగించుకోవచ్చు కాబట్టి ఒక సీసా నెలల తరబడి వస్తుంది. 70 ఏళ్ళు కీర్తిపొందిన నమ్మకమైన ఇంటిమందు. అమృతాంజన్ కండల నొప్పులకు, బెణుకు, తలనొప్పి, గుండె జలుబు ఇతర నొప్పులు జలుబులు బాధలకుకూడా అమోఘమైనది. సంసార శాశ్వతయాలు వాతావరణపు మార్పులు నొప్పులు, జలుబులు ఇతర బాధలు, కలిగిస్తాయి. అవసరానికి అనువుగా ఒక అమృతాంజన్ సీసా ఉంచండి.

అమృతాంజన్ 10 రకాల
ఔషధాలు చేరిన మందు

అమృతాంజన్ క్రొత్తగా అట్ట పెట్టెలో వస్తుంది. సీసా 'అలూ' క్యాప్‌తో సీలు చేసి ఉంటుంది.

అమృతాంజన్ లిమిటెడ్
మద్రాసు - బొంబాయి కలకత్తా - ఢిల్లీ

JWT-AM-2550

పాల ప్రాజెక్టు ప్రధాన భవనం

లాలాపేటలో కేంద్ర మంత్రిచే శంకుస్థాపన

హైదరాబాద్, మార్చి 22 :—పాల ప్రాజెక్టు ప్రధాన భవనానికి నిన్న లాలాపేటలో కేంద్ర వ్యవసాయమంత్రి డాక్టర్ రాంసుభాగ్‌సింగ్ శంకుస్థాపన మహోత్సవం జరిపారు. ఈ భవనానికి రు. 12.71 లక్షలు ఖర్చు కాగలవని అంచనా వేశారు.

రు. 5.03 లక్షలు ఖర్చయ్యే ఈ ప్రాజెక్టు కార్యాలయ భవనానికి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇదే సందర్భంలో శంకుస్థాపన జరిపారు. ఈ సందర్భంగా జరిగిన సభకు కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ నాయకులు శ్రీ సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు.

ఈ ప్రాజెక్టులో రెండు విభాగాలుంటాయి. విజయవాడలో పాలతో తయారుచేసే వస్తువుల ఫ్యాక్టరీ ఒక విభాగం. హైదరాబాదులో పాలకేంద్రం మరొక విభాగం.

ఈ రెండు విభాగాలకు రు. 4.5 కోట్లు ఖర్చు అవుతాయి. ఈ రెండు విభాగాలు నాలుగున్నర లక్షల లీటర్ల రోజుకు సరఫరా చేయగలవు (హైదరాబాద్ రెండులక్షల లీటర్లు, విజయవాడ రెండున్నర లక్షల లీటర్లు).

విజయవాడలో ఫ్యాక్టరీ సాలీనా పన్నెండు వందల టన్నుల పాలపొడిని ఉత్పత్తి చేయగలదు.

హైదరాబాద్, మహబూబ్‌నగర్, నల్గొండ, మెదక్, కృష్ణా, గుంటూరు జిల్లాలనుండి రెండు విభాగాలకు పాలు సరఫరా అవుతాయి. వీటి వలన ఈ జిల్లాలో గ్రామాల ఆర్థిక పరిస్థితి మెరుగు కాగలదు. పాల అమ్మకం ద్వారా చెప్పుకోతగినంత అదనపు ఆదాయం లభించగలదు.

గ్రామాలలో పాలు అమ్మేవారికి సరసమైన మార్కెట్ ఏర్పాటు చేయుడానికి పట్టణ ప్రాంతాలలో వినియోగదార్లకు నమ్మకమైన, మంచి పాలు సరఫరా అయ్యేటట్లు చూడడానికి, ఈ ప్రాజెక్టు ఉద్దేశించబడిందని కేంద్రమంత్రి డాక్టర్ రాంసుభాగ్‌సింగ్ వివరించారు.

రాష్ట్రంలో పశుగ్రాసం తయారుచేసే ఫ్యాక్టరీ నెలకొల్పాలని రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ బలరామరెడ్డి చేసిన సూచనను కేంద్రమంత్రి ఆమోదించారు. ఈ సందర్భంగా విదేశాలలో శిక్షణ పొందేందుకు కొందరిని పంపడానికి కేంద్రం సహాయం చేయాలనే సూచనను కూడా కేంద్ర మంత్రి అంగీకరించారు.

పాలక్షేత్రాలను దేశంలో అభివృద్ధిచేయడానికి ఉద్దేశించిన కార్యక్రమం ఆసించినంత కంటె చురుకుగా అమలు జరుగుతున్నదని, లక్షకు మించి జనాభా గల పట్టణాలకు యాభై అయిదు పాల సరఫరా పథకాలను తృతీయ ప్రణాళికాకాలం అంతమయ్యేలోపల నెలకొల్పాలని ప్రభుత్వం సంకల్పించిందని కేంద్రమంత్రి వివరించారు.

శ్రీకాకుళం శాసన సభ్యులచే శ్రీ పున్నయ్యకు సన్మానం

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాద్, మార్చి 22 :— సెషన్సు జడ్జిగా వియమితులయిన శ్రీ కొత్తపల్లి పున్నయ్య గౌరవార్థం శ్రీకాకుళంజిల్లాకు చెందిన శాసన సభ్యులు, యితరప్రముఖులు నిన్న విందు చేశారు.

శ్రీకాకుళం జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు, శ్రీ యల్. లక్ష్మణదాసు, శ్రీ పోతుల గున్నయ్య, శ్రీ వి. సన్యాసినాయుడు, శ్రీ పి. సంగమనాయుడు, శ్రీ ఎ. తవిటయ్య మొదలయినవారు శ్రీ పున్నయ్యను అభినందించారు. శ్రీ యు. సాయనారాయణ నాయుడు శ్రీ పున్నయ్యను పూలమాలాలంకృతుని చేశారు.



శ్రీకృష్ణదేవరాయ ఆంధ్ర భాషానిలయంలో ఇటీవల శ్రీ ఆదిరాజు వీరభద్రరావు చిత్రపట ఆవిష్కరణోత్సవం జరిగినప్పటి ఫోటో

అస్సాంలో పాకిస్తానీల రహస్య ప్రవేశం

అరికట్టడానికి కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు తీవ్రచర్యలు గైకొనగలవని శ్రీ నందా ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 22 :— అస్సాంలో రహస్యంగా చొరబడిన పాకిస్తానీల సమస్యను పరిష్కరించడానికి భారతప్రభుత్వం, అస్సాం ప్రభుత్వం కలిసి కట్టుదిట్టమైన చర్యలను గైకొనగలవని కేంద్ర హోంమంత్రి శ్రీ జి. ఎల్. నందా నిన్న యిక్కడ సూచించారు.

షిల్లాంగునుంచి తిరిగిరాగానే పాలం విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, ''ఈ సమస్య—కనీసంలో చాలమటుకు ఏడాదిలోపుగా పరిష్కారం కాగలదనే విశ్వసిస్తున్నాను'' అని ఆయన అన్నారు.

అస్సాంలో గడిపిన వారం రోజులలోను హోంమంత్రి శ్రీ నందా అస్సాంలో పాకిస్తానీల రహస్య ప్రవేశ సమస్యను పరిష్కరించడమే గాక, గిరిజన నాయకులతో కూడా వారి కోర్కెలపై చర్చలు జరిపారు. అంతేగాక, తూర్పు పాకిస్తాన్‌లో మతకల్లోలాలకు వెంబడినే ఇండియాకు పారిపోయివచ్చిన ముస్లిములు కాని నిర్వాసులను, క్రైస్తవులను కూడా కలుసుకొన్నారు.

అస్సాంపర్యటనలో తనకు కలిగిన అభిప్రాయాలను హోంమంత్రి నేటి సాయంకాలం మంత్రివర్గంలోని తనసహచరులకు తెలియజేశారు.

[illegible]లోని గిరిజననాయకులతో తాను జరి[illegible]లనుగురించి పేర్కొని గిరిజనులలో యింతమందుగా అన్ని తెగలవారి నాయకులను, మిజో కొండప్రాంతంప్రజలనుకూడా తాను కలుసుకొని వారు ఆశిస్తున్న రాజకీయవ్యవస్థను గురించిన అభిప్రాయాలను తెలుసుకున్నానని శ్రీ నందా అన్నారు.

తన అభిప్రాయాలను ఒక క్రమవిధానంలో రూపొందించి, మంత్రివర్గానికి సిఫారసులు చెయ్యడానికి కొంతకాలం పట్ట వచ్చునని ఆయన అన్నారు. ఇప్పుడున్యూఢిల్లీలో పున్నగిరిజననాయకులతో ఇంకా చర్చలు సాగిస్తారా అని ప్రశ్నించగా, తాను అస్సాంలో జరిపిన చర్చలు సమగ్రమైనవనీ, యిక కొత్తగా చర్చలు కొనసాగించవలసిన అవసరం లేదనీ ఆయన అన్నారు.

పాకిస్తాన్‌నుంచి అస్సాంకు కొత్తగా వచ్చిన నిర్వాసుల ఆవేదనను తాను పూర్తిగా గ్రహించానని, పరిస్థితులు చక్కబడిన పిదప తిరిగి పాకిస్తాన్‌కు పోగోరుతారా అని తాను పెక్కుమందిని ప్రశ్నించగా, ఎవరూ అందుకు సమ్మతించలేదనీ, హోంమంత్రి పేర్కొన్నారు. 'మనం ఎన్ని చిక్కులు పడుతున్నప్పటికీ మన కున్నదానిని వారికి కూడా పంచిపెడతాము' అని నేను వారికి హామీయిచ్చానని ఆయన అన్నారు.

అస్సాంలో రహస్యంగా ప్రవేశించిన పాకిస్తానీలను కనీసం నూటికి 80 నుంచి 90 శాతం మందిని ఏడాదిలోపుగా పంపివేయగలమనీ, అయితే, ఈవిషయంలో నిర్దిష్టంగా ఒకగడువుపెట్టేదినిర్ణయించడంసాధ్యంకాదనీహోంమంత్రివివరించారు.

తీవ్రచర్యల ఆవశ్యకత

పాకిస్తాన్‌నుంచి అక్రమంగా అస్సాంలో ప్రవేశించేవారిసమస్యను పరిష్కరించడానికి బందోబస్తు చర్యలను తీసుకోవలసి ఉందని శ్రీ నందా గౌహతిలో పత్రికాప్రతినిధులతో [illegible] అన్నారు[illegible] విషయం'' అనే అభిప్రాయాన్ని పోలీసులకు కలిగించవలసివుంది. గూఢచారి చర్యలతోపాటు దీనికి సమాన ప్రాతినిధ్యంయివ్వాలనీ; ఈ విషయంలో ఏమాత్రం ఔదాసీన్యత తగదనీ, అస్సాంరాష్ట్రం ఏవిధంగానైనా ఈ సమస్యను ముందుగా పరిష్కరించుకోవాలని హోంమంత్రి అన్నారు.

రహస్యంగా ప్రవేశించే పాకిస్తానీలను కనిపెట్టడానికి ప్రస్తుతం తీసుకొనబడుతున్న చర్యలు అసంతృప్తికరంగా వున్నవని, సరిహద్దు రక్షణ సైన్యాన్ని హెచ్చించడంవల్ల ఈ అక్రమప్రవేశాన్ని నిరోధించవచ్చునని ఆయన అన్నారు.

అస్సాం కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ శ్రీ నందాకు ఒక మెమోరాండాన్ని అందజేస్తూ, పాకిస్తానీల రహస్యప్రవేశాన్ని అరికట్టడానికి ఇండియా, పాకిస్తాన్ సరిహద్దునుపూర్తిగా మూసివేసి రహస్యంగా ప్రవేశించినవారిని వెళ్ళగొట్టాలని సూచించింది.

నిత్యావసర వస్తువుల అధిక ధరలు

ఉద్యోగుల సంఘాల సంయుక్త సభ నిరసన

హైదరాబాద్, మార్చి 22 :— నిత్యావసర వస్తువుల అధిక ధరల పట్ల నిరసనసూచకంగా నిన్న సాయంకాలం రాజా ప్రతాపగిరి కోఠీలో ఉద్యోగుల సంఘాల సంయుక్త సమావేశం జరిగింది.

కరువు భత్యాన్ని పది రూపాయలకు హెచ్చించవలసిందిగాను, జ్యుడిషియల్ ఉద్యోగి అధ్యక్షతను కొత్తగా వేతన నిర్ణాయక సంఘాన్ని ఏర్పాటు చెయ్యవలసిందిగాను సమావేశం కోరింది.

శ్రీ పి. వి. రాఘవాచారి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఎన్. జి. వో. లు, ఉపాధ్యాయులూ, నాలుగవ తరగతి ఉద్యోగుల తరపు సారథ్యసంఘం ఈ సమావేశాన్ని ఏర్పాటుచేసింది. ఇటీవల కరువు భత్యంలో చేసిన, అయిదురూపాయలు, ఆరు రూపాయలు మాత్రమే—అంటే చాలినంతగా లేని హెచ్చింపుపట్ల ద్విసభ్యసంఘం చేసిన నిర్ణయం పట్ల నిరసన ప్రకటించడానికి ఈ సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

ఉద్యోగుల కోరికలను శ్రీ తెన్నేటి విశ్వనాథం సమర్థిస్తూ ప్రసంగించారు. కోరికలను సాధించడానికి ఉద్యోగులు సమైక్యతతో వ్యవహరించాలనీ, ప్రభుత్వం వృథాగా చాలా డబ్బు ఖర్చుపెడుతున్నదనీ, ఇతరు లెంత దేశభక్తులో ఉద్యోగులూ అంత దేశభక్తులేననీ, అందువలన వారి పట్ల శ్రద్ధ వహించాలనీ, సర్వీసుల పన్నింటినీ సమన్వయిస్తూ, యావత్తు పరిపాలనాయంత్రాంగాన్ని సవరించాలని శ్రీ విశ్వనాథం వివరించారు.

ఎన్. జి. వో. ల సంఘం తరపున శ్రీ శ్రీరాములు, ఏ. ఎన్. టి. యు. సి. కార్యదర్శి శ్రీ వనాజఖాన్, ఎ. ఎ. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. [illegible]యణరెడ్డి రాష్ట్ర ఉపాధ్యాయుల [illegible]క్షుడు శ్రీ రామచంద్రారెడ్డి కూడా సమావేశంలో మాట్లాడారు.

శ్రీ పావిలాల గోపాలకృష్ణయ్య మాట్లాడుతూ ధరలను ప్రభుత్వం అదుపులో పెట్టలేకపోతున్నందుకు విచారం వెలిబుచ్చారు. ఎన్. జి. ఓ. ల, ఉపాధ్యాయుల, తదితరులకు ఇచ్చే కరువుభత్యాన్ని ప్రభుత్వంహెచ్చించలేకపోతున్నదని విమర్శించారు.

క్రీడాలోకం

రైల్వేలకు హాకీ ఛాంపియన్‌షిప్

న్యూఢిల్లీ, మార్చి 21:— గత 10 రోజుల పాటు ఇక్కడజరిగిన జాతీయ హాకీ ఛాంపియన్‌షిప్‌లో రైల్వేలజట్టు ఛాంపియన్‌షిప్పు సాధించి, రంగస్వామి కప్పు నిలుపుకుంది. నిన్న సాయంత్రం రెండవసారి ఆడిన పైనల్సులో రైల్వేలు, సర్వీసెస్‌జట్టును [illegible] — [illegible] గోల్సుతో ఓడించింది.

మొదటిసారి పోటీ ఎంతో బాగుంది. కాని ఈ పోటీలో ఉభయుజట్లులు దాడులు చేయటానికిబదులు ప్రత్యర్థులు తనమీదదాడులు చేయకుండా ఎదుర్కోటంతో సరిపోయింది. ఉభయజట్ల ఆటగాళ్ళు డస్సినట్టు గుపడ్డారు. ఒకసెమీఫైనలు పోటీ, అందులో పంజాబ్‌మీద [illegible] సార్లు ఆడవలసివచ్చిన రైల్వేజట్టు అలసిపోయారంటే అర్థముంది.

ఈరోజు ఆటలో అసలు గోల్సుచేసే సావకాశమే వచ్చేదికాదు. వచ్చినరెండుగోల్సు పెనాల్టీల వల్ల వచ్చినవే. ఆరెండు పెనాల్టీలు అనుమానమయినవే. పెనాల్టీలు చెరొకటివల్ల, ఎవ్వరికీ అన్యాయం జరుగలేదు.

ఆట [illegible] గోలును ఆవరణలోకి [illegible] తీసుకుపోగా పృథిపాల్ ఆపాడు. తొందరపాటులో పటిల్ బంతిని కొల్పోయాడు. దానికి పెనాల్టీ అనవసరంగా ఇవ్వబడింది. పెనాల్టీ బంతిని హరిపాల్ గోలుచేశాడు.

దీనితర్వాత రైల్వేజట్టు ఎన్నోదాడులు చేసింది. ఒకదానివల్ల గోలువచ్చే సూచనలేదు. కాని ఒకసారి బంతిని, సుందర్ గోలుదగ్గరకు తీసుకెళ్ళి హర్బీందర్‌కు అప్పగించాడు. ఇతడు గోలుచేసే ప్రయత్నంలో దిల్లాన్, దేశ్‌ముఖ్ అడ్డగించారు. అప్పటికి హర్బీదర్ బంతిని గోలులోకి విసిరాడు. గోలుకీపర్ లక్ష్మణ్ బంతిని గోలుకాకుండా ఆపాడు. కాని ఏకారణంవల్లనో, రేఫరీ పెనాల్టీ డిక్లేరు చేశాడు. దానిని మొహిందర్‌లాల్ గోలు చేశాడు.

ఆట గడువు అయిననూ, మరెవ్వరూ గోలు చేయలేదు. అందువల్ల గడువు పొడిగించారు. ఆసమయంలో రైల్వేలుఒకగోలు హర్బీందర్‌సింగ్ ద్వారా చేయగల్గారు. ఆటుతర్వాత రైల్వేలే దాడులు చేయుటం జరిగింది. సర్వీసెస్ గోలుచేసే సావకాశమే రాలేదు.

ఈ గెలుపుతో రైల్వేలు గత 8 సంవత్సరాలలో గెల్వటం ఇది ఆరవసారి.

జట్లు—రైల్వేలు: అ[illegible]నరేష్, పృథిపాల్ సింగ్, అలెగ్జాండర్, మొహిందర్‌లాల్, రాజిందర్ నిహాల్, బలబీర్, ఎర్మన్, హర్బిందర్‌సింగ్, పయారాసింగ్, సుందర్.

సర్వీసెస్: లక్ష్మణ్, దిల్లాన్, పయారాసింగ్, దేశముఖ్, అరవ్‌జిత్‌సింగ్, [illegible]గిజిత్‌సింగ్, జోగేందర్‌సింగ్, హరిపాల్, బందూపటేల్, టోపో.

మచిలీపట్నం రోటరీక్లబ్ కార్యవర్గం

మచిలీపట్నం, మార్చి 19: రోటరీక్లబ్‌కు దిగువనుదహరించిన కార్యవర్గం ఎన్నుకొనబడింది. అధ్యక్షుడు: శ్రీ వై. ఎన్. నారాయణ (మేనేజింగ్ డైరెక్టర్ ఆంధ్రా సైంటిఫిక్ కంపెనీ) ఉపాధ్యక్షుడు: శ్రీ ఎం. జగన్నాథరావు, కార్యదర్శి: శ్రీ జి. వి. గున్నయ్య శెట్టి, సంయుక్త కార్యదర్శి: శ్రీ టి. ఉమామహేశ్వరరావు, కోశాధికారి: శ్రీ బి. రామచంద్రరావు, సార్జెంటు: శ్రీ టి. రాజా, డైరెక్టర్లు: డాక్టర్ టి. టి. వి. సుబ్రహ్మణ్యేశ్వరరావు, శ్రీ ఎం. ఎల్. ఎన్. రావు, డాక్టర్ పి. రామస్వామి, శ్రీ పి. వి. రామకృష్ణ శాస్త్రి, శ్రీ వి. రంగారావు, శ్రీ కె. ఎన్. రామారావు, శ్రీ టి. వెంకటరావు, శ్రీ వి. వరదరాజులు, శ్రీ ఆర్. డి. ఎల్. నరసింహమూర్తి.

ఆ అధిక తెలుపును చూడండి!
మెక్లీన్స్ వల్లనే



ఇట్లు శోధించి చూడండి



1. మీ నాలుక కొనతో మీ పళ్ళమీద తడమండి, జిగటగా అంటుతున్న పొర తగులుతున్నదా
2. ఇప్పుడు బ్రష్‌తో తోమండి, మీరు తడిమితూ నట జలదరించే పరిశుభ్రతగల రుచి మెక్లీన్ వదిలేయుచున్న దనుటకు నిదర్శనం. మీ పళ్లను శుభ్రపరచుచున్నది.
3. [illegible] తెలుపును చూడండి! మెక్లీన్స్ వల్లనే.

మెక్లీన్స్ పసుపురంగుగా వుండే పళ్లను తెల్లగా జేయును.

MTP/I/P/3/63 TEL

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
చిట్ టెండర్ నోటీసు

సీలు వేయుబడిన టెండర్లు మొదటి తరగతి రిజిష్టర్లు అయిన కంట్రాక్టర్లుగాని లేక పెద్ద కంపెనీలనుండి దిగువ నుదహరించిన పనులకొరకు తీసుకొనబడును.

వ.నెం.	పనిపేరు	కంట్రాక్టు సొమ్ము	కంట్రాక్టు పద్ధతి	ధరావతు డబ్బు	టెండర్ ఫారముల ఖరీదు డబ్బు	పనిపూర్తి చేయు కాలము
1.	వరంగల్లుజిల్లా : జనగాం—దుడ్డేడ రోడ్డుపై కొంతభాగము మెటలింగు పనిచేయుట	రు 8,40,000	ఎల్.ఎస్.	రు 21 000	రు 35.70	1 సం.రం
2.	వరంగల్‌జిల్లా : బూర్గంపాడు — ఏటూరు నాగారం రోడ్డుపై మైలు 2/2 మరియు మైలు 2/3 లో వంతెనలు నిర్మించుట	5,00,000	ఎల్.ఎస్.	12,500	37.74	1 సం.రం
3.	వరంగలు జిల్లా: దుడ్డేడ ఆలేరురోడ్డుపై కొంత భాగము మెటలింగు పని చేయుట	1,55,000	ఎల్. ఎస్.	3,875	12.24	1 సం.రం
4.	కరీంనగరు జిల్లా: జగిత్యాల—అర్మూర్ రోడ్డుపై మెటుపల్లి — జగిత్యాల భాగమును బ్లాక్‌టాపింగ్‌చేయుట	2,08,300	ఎల్.ఎస్.	5,208	11.22	1 సం.రం
5.	ఆదిలాబాదుజిల్లా ఉట్నూరు ఇందనపల్లి రోడ్డుపై 7 (యేడు) మధ్యతరగతి వంతెనలు నిర్మించుట	2,61,000	ఎల్.ఎస్.	6,525	31.62	1 సం.రం

1. టెండర్లు ది. 31-3-1964 మధ్యాహ్నము గం. 3—00 (I.S.T.) తీసుకోబడి అదే దినము గం. 3—30 (I.S.T.) తెరువబడును.

2. టెండర్ల దస్తావేజు ఫారము వగైరాలు ది. 25—3—1964 నుండి 30—3—64 వరకు ఆఫీసు పనిచేయు కాలములో (సెలవు దినములు మినహా) పొందవచ్చును. ఇట్టి డబ్బు బ్యాంక్ లేక మెజరీ చలానాద్వారా చెల్లించవలెను. యెట్టి పరిస్థితులలో నైన వాపసు యివ్వబడదు.

3. ఇన్‌కంటాక్సు, సేల్సుటాక్సు సర్టిఫికెట్లు పొందిన కంట్రాక్టర్లు మరియు కంపెనీలే టెండరు దాఖలు చేయువచ్చును.

4. ఎం. డి. ఎస్. ఎస్. మరియు ఇండియన్ స్టాండర్డు కోడ్ ఆఫ్ ప్రాక్టీసు ననుసరించి పని పూర్తి చేయవలయును.

5. టెండరు దాఖలుచేయు ఫర్ములు ఆమారు పూర్తిచేసిన పనుల లిస్టు దాఖలు చేయవలెను.

ఇ. జి. కె. మూర్తి,
సూపరింటెండింగ్ ఇంజనీర్,
పి. డబ్ల్యు. డి., వరంగల్ సర్కిల్, హనమకొండ.

Ad. 305/64-1

మీ మూడవ నేత్రం

మంచి డ్రైవర్లు మూడు కళ్లు వాడుతారు. వెనుక చూపుటద్దమే మూడవ నేత్రం. దారు తొలేటప్పుడు, వెనుక నుంచి వచ్చే బండ్ల మీద కళ్లుంచండి. బండిని కదలించడానికి, లేక మరోదిక్కు త్రిప్పడానికి, లేక ఇతర బండ్లను దాటి పోవడానికి, లేక నిలపడానికి ముందుగానే మీ చూపుటద్దములో చూడండి రెండు కళ్ల కంటె మూడు నేత్రాలతో చూడటం మంచిది

బ్రతుకు....చావు రెండూ రహదారి భద్రతా విధులను అనుసరించుటనుబట్టి వుంటుంది.

ఇది బర్మా - షెల్ వారిచే రహదారి భద్రతకోసం ప్రచురించబడింది.

Aiyars BS 482 TL

Printed and Published by S. V.SWAMY, B.A., on behalf of AndhraPrabha Ltd., and Printed at AndhraPrabha Press and Published at Vijayawada-3. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, MADRAS

ఉదయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY

24.3.64

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

80L095

Regd. No. M.

సంపుటి : 29 సంచిక : 72 విజయవాడ 24-3-1964 మంగళవారం 6 పేజీలు : 8 న. పై.

ఆంధ్రప్రభ చందా వివరాలు

	అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలో రు. న. పై.	పోస్టుద్వారా రు. న. పై.
ఒక నెలకు	2—6[illegible]	2—90
3 నెలలకు	7—7[illegible]	8—65
6 నెలలకు	15—5[illegible]	17—00
ఒక సంవత్సరానికి	31—0[illegible]	34—00

ఆవుల జఠరరసంనుంచి మందులు

మాస్కో, మార్చి 22:— ఆవుల సహజ జఠరరసం విలువైన మందుగా ఉపయోగ పడుతుంది. ఉజ్బెక్ మండల వైద్య పరిశోధనా సంస్థకు చెందిన పరిశోధకుడు హెచ్. వైరు ద్వినోవ్ యీ నిర్ణయానికి వచ్చాడు. పెద్ద కొమ్ములు గల ఆవుల జఠరరసంలో విలువైన విటమిన్లూ, పెప్సిన్, మ్యూరియాటిక్ యాసిడ్ వున్నాయి. కొన్ని రకాల కడుపు నొప్పులతో బాధ పడుతున్నవారు యీ జఠరరసాన్ని తీసుకొన్నట్లయితే కడుపు నొప్పి వెంటనే తగ్గి పోతుంది. స్పర్శ వలన సంక్రమించే కురుపులు నయంచేయడానికి ఇది బాగా ఉపయోగ పడుతుంది. ఆవుల నుండి యీ జఠరరసాన్ని తీసినట్లయితే వాటికి యేలాంటి ప్రమాదమూ సంభవించదు.

యు.పి. అసెంబ్లీ తీర్మానం అమలు జరపకుండా తాత్కాలిక ఉత్తరువు

ఇద్దరు న్యాయమూర్తుల తరఫున దాఖలు చేసిన పిటీషన్‌పై అలహాబాదు హైకోర్టు నిర్ణయం

హైకోర్టు న్యాయమూర్తుల ప్రవర్తనపై చర్చించే అధికారం శాసనసభకు ఎంతమాత్రం లేదని

పిటీషన్‌లో స్పష్టీకరణ

అలహాబాదు, మార్చి 23:—

శాసనసభ హక్కుల ధిక్కారంనేరానికి ఇద్దరు హైకోర్టు జడ్జీలను అసెంబ్లీ ముందు హాజరుపరచాలని ఉత్తరప్రదేశ్ శాసనసభ ఆమోదించిన తీర్మానం అమలుజరపడం తాత్కాలికంగా నిలుపుదల చేస్తూ అలహాబాదు హైకోర్టు ఫుల్‌బెంచి నేడు ఉత్తర్వుజారీచేసింది.

ప్రధాన న్యాయమూర్తి శ్రీ యమ్. సి. దేశాయ్ అధ్యక్షతన 28 న్యాయమూర్తులు హాజరయిన అలహాబాదు హైకోర్టు ఫుల్‌బెంచి ఈ ఉత్తరువు జారీచేయడంతో యిప్పటికే శాసనసభ, న్యాయశాఖల మధ్య తీవ్రరూపం దాల్చిన వివాదం మరింత విషమించింది.

హైకోర్టు జడ్జీలను శాసనసభముందు హాజరు పరచాలని ఒక రాష్ట్ర అసెంబ్లీ తీర్మానించడం అపూర్వం. అలాగే శాసనసభ తీర్మానం అమలు జరగకుండా తాత్కాలికంగా నిలుపుదల చేస్తూ హైకోర్టు ఉత్తరువు చేయడం అసాధారణమైన విషయం.

అసెంబ్లీముందు హాజరు పరచాలని కోరబడిన హైకోర్టు న్యాయమూర్తుల పేర్లు జస్టిస్ నసీరుల్లా, జస్టిస్ సెహగల్. వీరుకాక ఒక లక్నో న్యాయవాదిని కూడా తమముందు హాజరు పరచాలని ఉత్తర ప్రదేశ్ శాసనసభ తీర్మానించింది.

శాసనసభ ఆగ్రహానికి గురి అయిన జస్టిస్ నసీరుల్లా, జస్టిస్ సెహగల్ తరఫున శ్రీ జగదీశ్ స్వరూప్ అను న్యాయవాది దాఖలు చేసుకున్న రిట్‌పిటీషన్‌పై హైకోర్టు ఫుల్‌బెంచి ఈ ఉత్తరువు జారీచేసింది.

మొత్తం 33 మంది న్యాయమూర్తులలోను 28 మంది న్యాయమూర్తులు కోర్టుకు హాజరయ్యారు. ఇంతమంది న్యాయమూర్తులు ఒక హైకోర్టులో ఒకేసారి హాజరయి ఒక పిటీషన్‌ను విచారించడం ఇదే మొదటిసారి.

శాసనసభ తీర్మానం అమలు జరపడం తాత్కాలికంగా నిలుపుదల చేయాలని, ఈ సమయంలో న్యాయమూర్తులు నసీరుల్లా, సెహగల్‌ను అరెస్టు చేయడానికి ఉత్తరువు జారీ చేయరాదని హైకోర్టు తన ఉత్తరువులో స్పష్టం చేసింది.

రిట్‌పిటీషన్ విచారణకు సమ్మతిస్తూ ఉత్తరప్రదేశ్ శాసనసభ స్పీకర్‌కు, యు. పి. ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులను జారీ చేసింది.

రిట్‌పిటీషన్‌ను ప్రతిపాదిస్తూ శాసనసభలో తీర్మానాన్ని ప్రతిపాదించే ముందు, తీర్మానం గురించిన నోటీసు యిద్దరు న్యాయమూర్తులకు అందజేయలేదని శ్రీ జగదీశ్ స్వరూప్ వాదించారు.

రాజ్యాంగం 211 వ నిబంధన క్రింద హైకోర్టు జడ్జీల ప్రవర్తనపై శాసనసభలో చర్చించడానికి అధికారం లేదని, ఈ విషయంలో యు. పి. శాసనసభకు ఎట్టి అధికారంలేదని, రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరించిందని శ్రీ జగదీశ్ స్వరూప్ స్పష్టం చేశారు.

శాసనసభ ఆగ్రహానికి గురి అయిన న్యాయమూర్తులు నజీరుల్లా, సెహగల్ తరఫున శ్రీ జగదీశ్ స్వరూప్ ఈ పిటీషన్‌ను హైకోర్టులో దాఖలు చేశారు.

శాసనసభ శిక్షించిన శ్రీ కేశవసింగ్‌ను విడుదలచేస్తూ న్యాయమూర్తులు నజీరుల్లా, సెహగల్ చేసిన ఉత్తరువు సరియైనదో కాదో చెప్పడానికి అపీలు ఒక్కటే మార్గమని శ్రీ జగదీశ్ స్వరూప్ స్పష్టం చేశారు.

శ్రీ కేశవసింగ్‌ను జామీనుపై విడుదల చేస్తూ హైకోర్టు బెంచి జారీచేసిన ఉత్తరువు శాసనసభ హక్కులకు వ్యతిరేకం కాదని స్పష్టం చేయబడింది.

శాసనసభ హక్కులకు భంగకరంగా వ్యవహరించాడని శ్రీ కేశవసింగ్‌పై అసెంబ్లీ తీసుకున్న చర్య తిరిగి న్యాయస్థానంలో పరిశీలించవచ్చునని, ఈ విషయంలో హైకోరు కు పూర్తి అధికారం కలదని కూడా పిటీషన్‌లో స్పష్టం చేయబడింది.

యు. పి. పరిస్థితిపై లోకసభలో చర్చకు విఫల యత్నం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

ఢిల్లీ, మార్చి 23 :— హైకోర్టు న్యాయమూర్తులను యిరువురిని అసెంబ్లీ ముందు పిలిపించడానికి యు. పి. శాసనసభ చేసిన తీర్మానంపై ప్రభుత్వంనుండి వివిరమైనంత వరకు సమాచారాన్ని సంపాదించడానికి లేదా చర్చకు అవకాశం కల్పించడానికి లోకసభలో సభ్యులు 20 నిమిషాలపాటు విఫల ప్రయత్నం చేశారు.

యు. పి. శాసనసభ, హైకోర్టుల మధ్య ఏర్పడిన వివాదంపై సుమారు 13 కాల్ అటెన్షన్ తీర్మానాలు, వాయిదా తీర్మానాలను ప్రతిపాదించినప్పటికీ చర్చకు స్పీకర్ హుకుం సింగ్ ఎంతమాత్రం అంగీకరించలేదు. పరిస్థితి యిప్పటికే విషమంగా వున్నందున, చర్చలద్వారా మరింత విషమింపచేయడం మంచిది కాదని స్పీకర్ హెచ్చరిక చేశారు.

యు. పి. శాసనసభ తీర్మానంపై తానెట్టి అభిప్రాయాన్ని ప్రకటించలేనని, ఒకవేళ యు.పి. అసెంబ్లీ రాజ్యాంగం నిబంధనలను అతిక్రమిస్తే దీనిపై తీర్పు చెప్పవలసినది సభ కాదని స్పష్టం చేశారు.

సుప్రీంకోర్టు లేదా హైకోర్టు న్యాయమూర్తుల ప్రవర్తన గురించిచర్చించే అధికారం శాసనసభలకు లేదని రాజ్యాంగం స్పష్టంగా నిర్దేశిస్తున్నట్లు శ్రీ మహవీర్ త్యాగి ఎత్తిచూపించేశారు. దీనిపై మాట్లాడుతూ ఈ నిబంధన లోకసభకు కూడా వర్తించగలదని స్పీకర్ అన్నారు.

యు. పి. వ్యవహారంలో కేంద్రం జోక్యం కలిగించుకొనే అధికారం కలదని చెపుతూ రాజ్యాంగంలోని అనేక నిబంధనలను సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ లోహియా, శ్రీ రామ సేవక్ యాదవ్, శ్రీ త్రిదిబ్‌కుమార చౌదరి, శ్రీ వాజ్‌పేయ్ ప్రభృతులు వాదించారు. లోకసభ

[మిగతా 3 వ పేజీలో]



ఇంటి గుట్టు!

రక్షణ పాటవాన్ని పెంపొందించడానికి పంచవర్ష ప్రణాళిక

దీర్ఘకాలిక అవసరాల దృష్ట్యా ప్రభుత్వం రూపొందిస్తున్నట్టులోకసభలో చవన్‌ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 23:—

దేశరక్షణ పాటవాన్ని పటిష్ఠతరం చేసేనిమిత్తం రక్షణమంత్రిత్వశాఖ పంచవర్ష ప్రణాళికను రూపొందిస్తున్నదని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ నేడు లోకసభలో ప్రకటించారు.

తన మంత్రిత్వశాఖ పద్దులపై జరిగిన చర్చకు సమాధానం చెబుతూ గత ఏడాది ఈ రోజులవలెగాక, భారతదేశం ఇప్పుడు తన రక్షణ సమస్యను దీర్ఘకాలిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని పరిష్కరించడానికి అవసరమైన చర్యలు తీసికొనగల స్థితిలో ఉన్నదని శ్రీ చవన్ అన్నారు.

గతయేడాది రక్షణావసరాలమీదనే మన దృష్టిని కేంద్రీకరించవలసి వచ్చిందని, హిమాలయాలపై మంచు కరగడం ప్రారంభించిన తర్వాత చైనావారు తిరిగి ఎప్పుడు దండయాత్ర జరిపేదీ ఇదమిత్థంగా తెలియకపోవడమే దీనికి కారణమని, మన రక్షణకృషి ఇప్పుడు ఆ దశదాటి రెండవదశలో ప్రవేశించిందని శ్రీ చవన్ వివరించారు.

దీర్ఘకాలిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని రక్షణకృషి సాగించడానికి పథకాలు సిద్ధం చేస్తున్నప్పటికీ ప్రస్తుత పరిస్థితిని అలక్ష్యం చేయడం జరుగదని, దీర్ఘకాలిక అవసరాలకు, ప్రస్తుతావసరాలకు మధ్య సమన్వయం సాధించబడుతుందని శ్రీ చవన్ విశదీకరించారు.

భారతదేశానికి ఏర్పడిన ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకొని వాస్తవిక అంచనాలపై రక్షణ పథకాలు రూపొందించబడుతున్నవని ఆయనచెప్పారు.

సరిహద్దులలో పరిస్థితిగతయేడాది ఏవిధంగా ఉన్నదో దాదాపు ఇప్పుడుకూడా అదేవిధంగా ఉన్నది. అయితే చైనా, పాకిస్తాన్‌లమధ్య మైత్రి నానాటికి పెచ్చు పెరుగుతున్న ఫలితంగా పరిస్థితి ఇప్పుడు మరికొంత క్లిష్టరూపం ధరించిందని శ్రీ చవన్ అన్నారు.

"చైనా, పాకిస్తాన్‌లు ఒకరితో ఒకరు చేతులు కలపడంవల్ల తప్పనిసరిగా కొన్ని ప్రమాదాలు ఉన్నాయి. భారతదేశం ఈవిషయాన్ని గమనించకతప్పదు" అని అన్నారు ఆయన. కేవలం ఒక ఉత్తర సరిహద్దుమాత్రమే గాక పాకిస్తాన్‌లో చేరిఉన్న అంతర్జాతీయ సరిహద్దు కూడా భారతదేశానికి గడ్డుసమస్యగా తయారయిందని, మన సైన్యాన్ని ఇప్పుడు అన్నిచోట్లా సర్వసన్నద్ధంగా నిలిపిఉంచవలసి వచ్చిందని ఆయన అన్నారు.

ఇంతకు ముందు చైనాదండయాత్ర అనంతరం ఒక యేడాదివరకు భారతదేశం కొంత ప్రమాదానికి సిద్ధపడి, కేవలం చైనాతోగల సరిహద్దును రక్షించుకోవడంమీదనే ప్రధానంగా తన దృష్టిని కేంద్రీకరించిందని అయితే పాకిస్తాన్ ఇప్పుడు కాశ్మీర్ యుద్ధ విరమణరేఖను, తూర్పు, పశ్చిమ రంగాలలో అంతర్జాతీయ సరిహద్దు రేఖను చెదిరిపోనేటి ఉల్లంఘించడంద్వారా కాల్పులు సాగించడంద్వారాను తీవ్రమైన క్లిష్ట పరిస్థితిని దెచ్చిపెట్టిందని శ్రీ చవన్ వివరించారు.

'మాఫీ' తరగతికి చెందిన సూపర్‌సానిక్ ఫైటర్ విమానం ఇంజన్‌లు, ప్రేములను సమకూర్చుకునే నిమిత్తం(బదలాయింపు పద్ధతిపై) సమైక్య అరబ్ రిపబ్లిక్‌తో ఒప్పందం కుదుర్చుకొనడానికి భారతదేశం ప్రయత్నిస్తున్నదని శ్రీ చవన్ ఈ సందర్భంలో వెల్లడించారు. భారతదేశం ఈ ఒప్పందంపై సంఅరబ్ రిపబ్లిక్‌కు హెచ్. ఎఫ్.—2 విమానాల ప్రేములను సప్లయిచేసి, అరబ్ రిపబ్లిక్ తయారుచేసిన ఇంజన్‌లను సంపాదిస్తుంది.

విశాఖవద్ద ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన తథ్యం

అసెంబ్లీలో మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య హామీ

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాద్, మార్చి 23:—

చతుర్థ ప్రణాళికా కాలంలో విశాఖపట్టణంవద్ద ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన తథ్యమని, ఈవిషయంలో కేంద్రప్రభుత్వం స్పష్టమైన హామీ యిచ్చిందని పరిశ్రమలమంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య నేడు శాసనసభలో ప్రకటించారు.

పరిశ్రమల డిమాండ్‌పై జరిగిన చర్చకు సమాధానమిస్తూ పారిశ్రామికంగా రాష్ట్రం వెనుకబడిందని సభ్యులుచేసిన విమర్శ చాలవరకు సరియైనదేనని మంత్రి అంగీకరించారు.

పరిశ్రమల నిర్వహణలో అనుభవజ్ఞులయిన నిపుణుల జాబితాను రాష్ట్ర ప్రభుత్వం తయారుచేస్తున్నదని, రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి నిపుణుల అనుభవాన్ని వినియోగించుకోడానికై రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని తలపెట్టిందని శ్రీ లక్ష్మీనరసయ్య అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమల స్థాపనకు కేంద్రం ప్రయత్నించడంలేదని ప్రతిపక్ష సభ్యులు చేసిన విమర్శతో తాను ఏకీభవించడం లేదని, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పరిశ్రమల స్థాపనకు ముందుకు వస్తున్నప్పటికీ విద్యుచ్ఛక్తి కొరత ప్రధానమైన అవరోధంగా పరిణమించిందని మంత్రి అన్నారు. విశాఖపట్నం హైదరాబాదు నగరాలవద్ద ఏర్పరచనున్న భారీ పరిశ్రమలవల్ల సమీపంలోనే అనుబంధ పరిశ్రమల స్థాపన జరిగి ఎక్కువ మందికి ఉద్యోగాలు లభించగలవని పరిశ్రమల మంత్రి వివరించారు.

మద్రాసు చాలకాలం క్రిందటే అభివృద్ధిని సాధించివున్నందున, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని మద్రాసు రాష్ట్రం సాధించినదానితో పోల్చడం అన్యాయమని మంత్రి స్పష్టం చేశారు.

విశాఖపట్నం వద్ద ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన తథ్యమని, ఈ ఫ్యాక్టరీ ఏర్పాటు అవునట్లు రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలా ప్రయత్నించగలదని అన్నారు. ఫ్యాక్టరీకి అవసరమైన నీటి సరఫరా, మొదలైన వానిని గురించి సర్వే జరుగుతున్నదని అన్నారు. రాష్ట్రంలో స్థాపించనున్న 18 నూలు మిల్లులలో రెండుమాత్రం వెనుకబడి వున్నవని పేర్కొన్నారు.

భారీ పరిశ్రమల స్థాపన ఒకవైపున జరగాలని, మరొకవైపున తలసరి ఆదాయం పెరగాలని కోరడం పరస్పర విరుద్ధమని, లఘు పరిశ్రమలను అభివృద్ధి పరచడం ప్రభుత్వ విధానమని అన్నారు. భారీ పరిశ్రమలు ఎక్కువగా వున్న బీహార్‌లో తలసరి ఆదాయం ఆంధ్రప్రదేశ్‌లో కంటె తక్కువన్న సంగతి విస్మరించరాదని అన్నారు.

ప్రభుత్వ పారిశ్రామిక విధానంలో పరిహితమని తాను స్పష్టంగా చెప్పలేనని, అంతమాత్రాన ప్రభుత్వ విధానం విఫలమయినట్లు భావించరాదని మంత్రి విజ్ఞప్తి చేశారు.

విద్యుచ్ఛక్తి రేట్లు ఎక్కువని వస్తున్న ఫిర్యాదులను ప్రస్తావించి, లఘు పరిశ్రమలు దీనివల్ల ఎదుర్కొంటున్న చిక్కులు తనకు తెలుసునని పేర్కొన్నారు. 20 హార్స్‌పవర్ల వరకువున్న చిన్న పరిశ్రమలకు విద్యుచ్ఛక్తి రేట్ల విషయంలో చూపుతున్న సదుపాయాన్ని 70 హార్స్‌పవర్ల వరకు వున్న పరిశ్రమలకి వర్తింపచేసే విషయమై కేంద్రంతో ఉత్తర ప్రత్యుత్తరాలు సాగిస్తున్నామని శ్రీ లక్ష్మీనరసయ్య వెల్లడించేశారు.

రిపబ్లిక్ పోర్ట్ కంపెనీకి పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ యిచ్చిన గ్యారంటీని ప్రస్తావించి, 260 లక్షల రూపాయల విలువగల ఆస్తుల హామీని పెట్టుకుని గ్యారంటీ యివ్వడం జరిగిందని వెల్లడించేశారు.

ఖాదీబోర్డు అధ్యక్షపదవి

ఖాదీ బోర్డు అధ్యక్షుడుగా అనధికారిని నియమించడంవల్ల ఏని బాగా జరిగిందని పరిశ్రమల మంత్రి ప్రశంసించారు. ఖాదీ ఉత్పత్తి వ్యవహారాలను బోర్డుకు అప్పగించవలసిందని ఖాదీ కమిషన్‌ను కోరడం జరిగినట్లు తెలియజేశారు.

రాజమండ్రి పేపరు మిల్లును ప్రైవేట్ కంపెనీకి అప్పగించినప్పుడు, రెండుకోట రూపాయల విలువగల యంత్ర పరికరాలక్రింద కొంత భాగాన్ని వాటాలక్రింద మార్చి, మిగిలిన భాగాన్ని అప్పుక్రింద మార్చడం జరిగిందని అన్నారు.

బేరియమ్ కెమికల్స్ ఫ్యాక్టరీకి స్థలం సమకూర్చామని, కడప, కర్నూలు జిల్లాలలో ఏర్పరచే లితోఫోన్ పరిశ్రమలను కేంద్ర ప్రాజెక్టులుగా అమలుజరపడం జరుగుతుందని వివరించారు.

సహకార రంగంలోని చేనేత కార్మికులకు 3700 బేళ్ళ నూలును, బయటవున్నవారికి 1000 బేళ్ళ నూలును ప్రభుత్వం సరఫరా చేస్తున్నదని, సహకారరంగం వెలుపలనున్న చేనేత కార్మికులకు నూలు కోటాను పెంచుటకు తలపెట్టామని అన్నారు.

అంతకుముందు చర్చలో పాల్గొన్న శ్రీ పి. రాజగోపాలనాయుడు మాట్లాడుతూ పరిశ్రమల

[మిగతా 3 వ పేజీలో]

పడవ మునిగి 33 మంది మృతి

కార్వార్, మార్చి 23:— 33 మంది ప్రయాణీకులను తీసుకువెళుతున్న ఒక నాటుపడవ నేటి మధ్యాహ్నం ఇక్కడికి 52 మైళ్ళదూరంలో శారావతినదిలో మునిగిపోయినట్లు ఇక్కడకు చేరినవార్తలు తెలుపుతున్నాయి.

ఈ దుస్సంఘటన హోన్నావర్‌కు కసార్‌గాడ్‌కు మధ్య పడవ ఒక స్తంభానికి గుద్దుకొన్న ఫలితంగా సంభవించినట్లు తెలుస్తున్నది.

ఒక ప్రయాణీకుని శవంమాత్రం కనుపించిందని, ఒక శిశువు రక్షించబడిందని తెలుస్తున్నది. ఈ దుర్ఘటనకు సంబంధించిన ఎట్టి మిగతా వివరాలు అందలేదు.

కలకత్తా, మార్చి 23:— పశ్చిమబెంగాల్‌లో ఇటీవల జరిగిన అల్లర్లలో 274 మంది మరణించారని, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ నేడు శాసనసభలో ప్రకటించారు.

తటస్థవిధానంపై పరిస్థితుల ప్రభావం

తప్పనిసరిగా ప్రతిఫలించాలని కొలంబో సభలో శ్రీమతి సిరిమావో ఉద్ఘాటన

కొలంబో, మార్చి 23:—

తటస్థదేశాల రెండవ మహాసభకు ప్రాతిపదికగా అవసరమైన ఏర్పాట్లు చేసేనిమిత్తం రాయబారుల స్థాయిలో నేడు ఇక్కడ సన్నాహకసమావేశం ప్రారంభమయింది.

సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే రాయబారులను ఆహ్వానిస్తూ తక్కిన అన్ని విధానాలవలెనే తటస్థవిధానంకూడ ప్రపంచంలో అనుక్షణం సంభవిస్తున్న మార్పులకు అనుగుణ్యంగా తన రూపురేఖలు దిద్దుకొనవలెనని, అయితే ఈ పరిణామంలో తటస్థవిధానం ప్రధానలక్ష్యానికి దెబ్బ తగలకుండా శ్రద్ధ వహించాలని ఉద్బోధించారు.

కొన్ని నిర్దిష్టమైన చర్యలద్వారా తటస్థవిధానం తన లక్ష్యాలను ఆచరణలో పెట్టడం వల్ల ఇది సాధ్యం కాగలదని శ్రీమతి సిరిమావో అన్నారు.

సిలన్ పార్లమెంటు భవనంలో ప్రారంభమైన ఈ సమావేశానికి 24 తటస్థ దేశాల రాయబారులు హాజరైనారు. సమావేశం ఉదయం 10 గంటలకు ప్రారంభమయింది. అరగంటసేపు ప్రాథమిక చర్చలు జరిగిన తర్వాత ఇతర దేశాల నుంచి రావలసి ఉన్న ప్రతినిధులకు అవకాశం ఇచ్చే నిమిత్తం మధ్యాహ్నం 3 గంటలకు సమావేశాన్ని వాయిదా వేశారు.

ఉదయం సమావేశంలో కాంగో, గినియా, మొరాకో, సవూదీ అరేబియా, ట్యునీషియా, యెమెన్ ప్రతినిధులు పాల్గొనలేదు. ఈదేశాల ప్రతినిధులు నేడు కొలంబోకు చేరుకోవచ్చునని భావించబడుతున్నది.

అధ్యక్షుని ఎన్నికతో సమావేశకార్యక్రమం ప్రారంభమయింది. కయిరోలోని సింహళరాయబారి శ్రీ శామ్ పి. సి. ఫెర్నాండోను ఏకగ్రీవంగా అధ్యక్షుడుగా ఎన్నుకొన్నారు. భారతప్రతినిధివర్గనాయకుడు శ్రీ బి. కె. కపూర్ ఆయన పేరును ప్రతిపాదించగా ఆఫ్ఘన్ ప్రతినిధి బలపరిచారు.

సరిగ్గా 9—50 గంటలకు ప్రతినిధులు ఒక్కరొక్కరే సమావేశస్థలానికి రావడంప్రారంభించారు. భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ బి. కె. కపూర్ మొట్టమొదట వచ్చారు. తర్వాత ఉదయం సమావేశంలో పాల్గొన్న 17 రాజ్యాల ప్రతినిధులు ఒకరి తర్వాత ఒకరు వచ్చారు.

ప్రపంచంలో ఏకైక మహిళాప్రధాని శ్రీమతి సిరిమావో భండారనాయకే సభాంగణంలో అడుగుపెట్టడంలో ప్రతినిధుల హర్షధ్వానాలు మిన్నుముట్టాయి.

శ్రీమతి సిరిమావో 15 నిమిషాలపాటు సాగించిన తమప్రసంగంలో బెల్‌గ్రేడ్‌సభ తర్వాత ప్రపంచంలో జరిగిన పరిణామాలన్నిటిని పర్యాలోకించి, ఈ సంఘటనలపై తటస్థవిధానం ప్రభావం ఎంతవరకు ఉన్నదీ సంగ్రహంగా వివరించారు.

తటస్థ దేశాల రెండవ శిఖరాగ్రసభను ఏర్పాటు చేయవలసిన అవసరాన్ని సమర్థించవలెనంటే ప్రతినిధులు ప్రధానంగా ఒక విషయాన్ని గుర్తుకు తెచ్చుకోవాలని చెపుతూ 1961 తర్వాత ప్రపంచంలో కొత్తగా అనేకదేశాలు స్వాతంత్ర్యం పొందినవని, ఈ దేశాలన్నీ కూడా తటస్థవిధానం పట్ల తమవిశ్వాసాన్ని స్పష్టంగా ప్రకటించినవని శ్రీమతి సిరిమావో అన్నారు.

యు. పి. అసెంబ్లీ స్పీకర్‌పై కోర్టు ధిక్కారనేరం

అలహాబాదు హైకోర్టుముందువిచారణ

లక్నో, మార్చి 23 :— కోర్టు ధిక్కారం నేరంక్రింద యు. పి. శాసనసభ స్పీకర్ శ్రీ మదన్ మోహన్‌వర్మ, శ్రీ బి. బి. శరణ్, డాక్టర్ జడ్. ఎ. అహమ్మద్ అసెంబ్లీ మార్షల్ తదితరులను శిక్షించాలని రాజ్యాంగం 215 నిబంధనక్రింద అవధ్ బార్ అసోసియేషన్ తరఫున హైదర్ హుసేన్ దాఖల్ చేసిన పిటీషన్‌ను అలహాబాదు హైకోర్టు విచారిస్తుంది. హైకోర్టు లక్నో బెంచి ముందు మొదట ఈ పిటీషన్ దాఖలు చేయబడింది.

హైకోర్టు న్యాయమూర్తులను అరెస్టుచేసి శాసనసభముందు హాజరుపరచాలని తీర్మానించడం కోర్టు ధిక్కారంక్రిందకు రాగలదని పిటీషన్‌లో స్పష్టం చేయబడింది.

చిత్రజగత్తు!



'ఎండాకాలం పూర్తిగా రాలేదు కానీ .... నంపులో నీళ్ళుమాత్రం పూర్తిగా ఇంకిపోయాయి! ఇకముందు స్నానపానాదులు కూడా పొదుపుగానే చెయ్యాలి కాబోలు!...'

బియ్యం వర్తకులకు ఆహారమంత్రి హెచ్చరిక

సరియైన ధరలకు సరఫరా చేయనిచో కఠినచర్యలు తీసుకోగలమని వివరణ

హైదరాబాద్, మార్చి 23 :—

వాడకందారులందరికీ బియ్యం న్యాయమైన ధరలకు సరఫరా చేయడంలో వర్తకులు నక్రమంగా ప్రవర్తించినట్లయితే వారిపై కఠినచర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం వెనుకాడబోదని ఆహార, వ్యవసాయశాఖమంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి నేడు వర్తకులను గట్టిగా హెచ్చరించారు.

హైదరాబాద్, సికింద్రాబాద్‌లలోని దుకాణాలలో ముతకబియ్యం బొత్తిగా లేకుండా ఉంటున్నందున ఆ విషయమై శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ టి. కె. ఆర్. శర్మ, శ్రీ వి. రామచంద్రరావులు ప్రవేశపెట్టిన కాల్ అటెన్షన్ తీర్మానంపై మంత్రి ఒక ప్రకటన చేశారు. పరిస్థితిని గురించి ప్రభుత్వం పూర్తిగా గమనిస్తూనే ఉన్నదని, వాడకందార్లందరికీ ముతకబియ్యం సక్రమంగా సరఫరా అయ్యేటట్లు ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని ఆయన అన్నారు.

కొంతకాలంక్రితం నగరంలోని వర్తకుల సమావేశం ఒకటి తాము ఏర్పాటుచేశామని, ముతకబియ్యం కిలో ఒకటికి 60 న. పై. ల చొప్పున సరఫరాచేయడానికి వారు అంగీకరించారని అయితే తరవాత నగరంలోని మార్కెట్‌లలో ముతకబియ్యం లభ్యంకాకుండా పోయినవని ఆయన వివరించారు. చిల్లరధరలు విపరీతంగా పెరిగిపోయినవని ఆయన అన్నారు. టోకు వర్తకులతో కూడా ప్రభుత్వం ఏర్పాటుజరిపినదని, నగరంలోని 30 రైస్ మిల్లులు 750 బస్తాల ముతకబియ్యం, రు. 59 ల మొదలు రు. 62 ల వరకు ధరచొప్పున 120 పంచదార దుకాణాలకు ఒక్కొక్క దుకాణానికి రోజుకు 6 లేక 7 బస్తాల ప్రకారం సరఫరాచేయడానికి ఏర్పాట్లు చేసిందని ఆయన తెలియజేశారు.

నేటినుంచి ఈ 120 దుకాణాలలోను, ఇవి కాక నగరంలోని 77 చౌక దుకాణాలలోను బియ్యం కిలో ఒకటికి 59 న. పై. ల చొప్పున అమ్మబడుతున్నవని ఆయన అన్నారు.

ఈ దుకాణాలు కూడా సరిపోనట్లయితే మరో రెండు రోజులలో ప్రభుత్వం మరో 150 దుకాణాలను తెరవగలదని శ్రీ బలరామిరెడ్డి వివరించారు. సామాన్య ప్రజల సహాయార్థం ఎన్ని దుకాణాలనయినా తెరవడానికి ప్రభుత్వం సంసిద్ధంగా ఉన్నదని ఆయన అన్నారు. విన కూడా తాము టోకువర్తకులతో పరిస్థితిని

[మిగతా 2 వ పేజీలో]

రావల్పిండి-పెకింగ్ రోడ్డు నిర్మాణయత్నం

ఇండియా అభ్యంతరాలపై ప్రధాని నెహ్రూ ప్రకటన

ఢిల్లీ, మార్చి 23:— రావల్పిండి నుంచి పెకింగ్‌కు రోడ్డును నిర్మించడానికి చైనా, పాకిస్తాన్‌లు చేసుకున్నట్లు తెలియవచ్చిన సంకల్పం పట్ల ఇండియా అభ్యంతరాలు పదేపదే ప్రకటించబడినవని, ఈ అభ్యంతరాలను గురించి విదేశాలకు పూర్తిగా తెలుసునని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో స్పష్టంచేశారు.

ఈ చైనా—పాక్ సంకల్పంవల్ల భారతదేశ భద్రతకు కలుగగల ప్రమాదకరమైన పాతకి బాధకాలనుగురించి డాక్టర్ ఎల్. ఎమ్. సింఘ్వీ మరికొందరు సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ శ్రీ నెహ్రూ పైవిధంగా పేర్కొన్నారు.

ఈ విషయమై భారతదేశం తన అభ్యంతరాలను మిత్రదేశాలకు తెలియ పరిచిందా? అని డాక్టర్ సింఘ్వీ ప్రశ్నించారు.

రావల్పిండి—పెకింగ్ రోడ్డునిర్మాణం పని నిజంగా ప్రారంభమైందా? అని శ్రీ మహవీర్ త్యాగి అడిగారు.

సింకియాంగ్‌నుంచి భారత భూభాగంగుండా పశ్చిమ టిబెట్‌కు రోడ్డును నిర్మించడానికి చైనా తీసుకున్న చర్యదృష్ట్యా, ఇండియా తెల్పే అభ్యంతరాలు వ్యర్థంకావచ్చునని ప్రభుత్వం అనుమానిస్తున్నదా? అని శ్రీ హెచ్. వి. కామత్ ప్రశ్నించారు.

రావల్పిండి—పెకింగ్ రోడ్డు నిర్మాణపని ఇంకా ప్రారంభంకాలేదనీ, చైనా, పాకిస్తాన్‌లు తలపెట్టినట్టు తెలుస్తున్న ఈ రోడ్డును ప్రస్తుతం పాకిస్తాన్ చట్టవిరుద్ధంగా ఆక్రమించుకొనివున్న భారత భూభాగంగుండా వేయవలసివున్నదనీ, అయితే, ఈరోడ్డు ప్రాజెక్టు అమలు దృష్ట్యా అనేక క్లిష్ట సమస్యలతో కూడి వున్నందున పాకిస్తాన్‌కుగాని, చైనాకుగాని దానిని నిర్మించడం అంతసులభంకాదనీ, అయినా నిర్మాణానికి ఆ దేశాలు ప్రయత్నించవచ్చుననీ శ్రీ నెహ్రూ వివరించారు.

అడ్వర్‌టైజ్‌మెంట్ నం. (44)
1963-64
ఆంధ్రప్రదేశ్
పబ్లిక్ సర్వీస్ కమిషన్
గ్రూపు 4 సర్వీసులు (ఎస్.ఎస్.ఎల్.సి. ప్రమాణం) పరీక్ష 1964

ఆంధ్రప్రదేశ్ మినిస్టీరియల్ సర్వీస్, ఆంధ్రప్రదేశ్ జుడిషల్ మినిస్టీరియల్ సర్వీస్, ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ సర్వీసులలో ఉద్యోగముల నియామకము.

డైరెక్టు రిక్రూటుమెంటుద్వారా దిగువ ఉద్యోగముల నియామకమునకు 1964 లో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్‌కమిషనువారే జరుప బడు ఎస్. ఎస్. ఎల్. సి. ప్రమాణం పోటీపరీక్షకు ప్రవేశం నిమిత్తం దరఖాస్తులు కోరబడు తున్నవి.

(1) ఆంధ్రప్రదేశ్ మినిస్టీరియల్‌సర్వీసులోను, ఆంధ్రప్రదేశ్ జుడిషల్ మినిస్టీరియల్ సర్వీసులోను లోయర్ డివిజన్ గుమాస్తాలు.
(ఎ) సెక్యూరిటీ డిపాజిట్ చేయవలసినవి
(బి) సెక్యూరిటీ డిపాజిట్ చేయనవసరము లేనివి.
(2) ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్‌సర్వీసులోను, ఆంధ్రప్రదేశ్ మినిస్టీరియల్‌సర్వీసులోను ఆంధ్రప్రదేశ్ జుడిషల్ మినిస్టీరియల్‌సర్వీసులోను టైపిస్టులు, స్టెనో—టైపిస్టులు.

వయస్సు: 1—7—63 నాటికి 18 సం. లు పైన 25 సం. లోపు.

నియామకమునకు నిర్ణయింపబడిన గరిష్ఠ వయఃపరిమితి షెడ్యూల్డుకులాలకు, షెడ్యూల్డు తెగలకు, లేదా ఏజన్సీ ఏరియాలలో అనాది జాతులకు, వెనుకబడినతరగతులకు చెందిన అభ్యర్థులకు వర్తించదు. అయితే అట్టివారు కళిపినసాధారణ విద్యార్హతల్లకంటె హెచ్చుగా సాధారణ విద్యార్హతలు కలిగివుండి నియామకమునకు అవ్యథా అర్హతకలిగివుండవలెను. కనీససాధారణ విద్యార్హతలుకంటె హెచ్చుగా సాధారణ విద్యార్హతలు కలిగియుండక, పైతరగతులకు చెందిన అభ్యర్థులగరిష్ఠ వయఃపరిమితి పర్వత్రాలయందు మూడుసంవత్సరములకు పెంచబడును.

విద్యార్హతలు: ఎస్.ఎస్. ఎల్. సి. ప్యాసై కాలేజి కోర్సుకు అర్హత, లేదా లోగడ హైదరాబాద్ స్టేటులోని హెచ్.ఎస్.సి, హెచ్.ఎస్.ఎల్.సి. 1వ తరగతిలోగాని, 2 వ తరగతిలోగాని, 3 వ తరగతిలోగాని ప్యాసు, లేదా మద్రాసు, ఆంధ్ర, లేదా ఉస్మానియా యూనివర్సిటీలలో మెట్రిక్యులేషన్ పరీక్ష ప్యాసు, లేదా ఎస్. ఎస్. ఎల్.సి, హెచ్.ఎస్.సి. లేదా హెచ్.ఎస్.ఎల్.సి. కంప్లీటుచేసి, అవసరమైనవన్ని మార్కులు తెచ్చుకొనవలెను. లేదా "Instructions etc. to Candidates" అనెక్సర్-1లో తెలిపిన ప్రకారము పైవాటికి సమానమైన యితరఅర్హతలు.

టెంపరరీ గవర్నమెంట్ ఉద్యోగులు, సివిల్ సప్లయిస్ డిపార్టుమెంటునుంచి డిశ్చార్జి కాబడిన వారు లేదా యింకను పనిచేస్తున్నవారు, యుద్ధం సర్వీసు చేసినవారు (ఐ. ఎన్. ఏ. ఉద్యోగులు సహా) మాజీ—బర్మా గవర్నమెంటు ఉద్యోగులు, డిఫెన్సు డిపార్టుమెంటునుంచి డిశ్చార్జి చేయబడిన సివిలియన్ ఉద్యోగులు, ఇండియా గవర్నమెంటు రేషనింగ్, సప్లయిస్ డిపార్టుమెంటు నుంచి రిట్రెంచి కాబడిన ఉద్యోగులు, ఎస్టేట్సు ఎబాలిషన్ (ట్రిబ్యునల్స్) (విజయనగరం, చిత్తూరు) నుంచి రిట్రెంచి చేయబడిన ఉద్యోగులు, జాగీర్దార్స్ డిపార్టుమెంట్ బోర్డు నుంచి డిశ్చార్జి అయిన ఉద్యోగులు, క్రమబద్ధమైన ప్రతిపదికమీద స్టేటు గవర్నమెంట్ సర్వీసులో యిదివరకేవున్నవారు, వయస్సువిషయములో కొన్ని సౌకర్యములు యివ్వబడుదురు. పాకిస్థాన్‌నుంచి వచ్చిన శరణార్థులు, సైన్యము, నౌకాదళము, వైమానికదళం నుంచి డిమోబిలైజ్ చేయబడినవారు కూడా వయస్సు విషయంలోను విద్యార్హతలలోను కొన్ని సౌకర్యములు యివ్వబడుతారు. పూర్తి వివరములకు కమిషన్ వారి "Instructions etc. to Candidates" చూచుకొనవచ్చును.

ఈ పరీక్షకు ఏజార్డినేట్ సర్వీసులలో వున్నవారు కూడా దరఖాస్తు పెట్టుకొనవచ్చును. వారివిషయంలో ప్రవేశానకు అర్హత సంపాదించడానికిగాని, ట్రాన్సఫరుకుగాని, ఖాయం చేయబడటానికిగాని హెచ్చరేటు జీతమునకు అర్హత పొందటానికిగాని ఇది ఎస్. ఎస్. ఎల్. సి. ప్రమాణంలో సాధారణ విద్యాపరీక్షగా పరిగణింపబడుతుంది.

కమీషను ఆఫీసులో దరఖాస్తులు — 30—4—64 వరకు తీసుకొనబడును.

రుసుము : చెల్లించవలసిన రుసుము రు. 10—యుద్ధం సర్వీసు చేసినవారు (ఐ.ఎన్.ఏ. ఉద్యోగులు సహా) షెడ్యూల్డు కులాలకు, షెడ్యూల్డు తెగలకు, ఏజన్సీ ఏరియాలో అనాది జాతులకు, ఇతర వెనుకబడిన తరగతులకుచెందిన అభ్యర్థులు రుసుము చెల్లించ నవసరములేదు.

పూర్తి వివరములు, దరఖాస్తు ఫారము, ఉద్యోగంపేరు తెలుపుతూ, లిఖిత పూర్వకమైన రిక్వెజిషను మీద 31—3—64నుంచి హైదరాబాద్ స్టేషన్ రోడ్డు, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సెక్రటరీనుంచి పొందవచ్చును. హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్‌కమిషన్ అసిస్టెంట్ సెక్రటరీకి చెల్లింపబడేట్లు 50 న. పై. కు క్రాసుచేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరు, స్వంత అడ్రసుగల, 20 న. పై. స్టాంపులు అంటించిన 25 సెం. మీ. ×10 సెం. మీ. గల కవరు, పెదరు రిక్వెజిషన్ తో జతపరచి పంపవలెను. వ్రాతపూర్వకముగా లేని రిక్వెజిషనులు గమనింపబడవు.

శ్రీ క్రోధినామ సంవత్సర
అధికచైత్ర శుద్ధ ఏకాదశి
1964 మార్చి 24, మంగళవారం
శుద్ధ ఏకాదశి ప. 9—45 వరకు
ఆశ్లేష రా. 11—16 వరకు
వర్జ్యం: ప 12—25 నుండి 1—58 వరకు

గార్హస్థ్య జీవనం

తాను ధర్మపథం తప్పక, ఇతరులను ధర్మపథానువర్తులనుగా జేసే గార్హస్థ్యజీవనం తపస్సుకంటె కూడా గొప్పది. —తిరుక్కురల్.

ఆంధ్రప్రభ

1964 మార్చి 24, మంగళవారం

ఆయుర్వేద భవితవ్యం

విజయవాడలో ఆయుర్వేద అకాడమీఏర్పాటుచేసిన పునశ్చరణ తరగతులకు ప్రారంభోత్సవం చేస్తూ, ప్లానింగు కమిషన్ ఆయుర్వేదసలహాదారు శ్రీ శివశర్మగారు ఆయుర్వేదవైద్యాభివృద్ధికై ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచెయ్యడంలేదని విమర్శించారు. పరిసితులను విచారించి చూచిన మీదట ఈ విమర్శ పూర్తిగా సహేతుకమైనదేనని అంగీకరించకతీరదు.

ఆయుర్వేద వైద్యపద్ధతి పురాతనమైనదనీ, ఇప్పటి కాలానికి పనికిరాదనీ ప్రభుత్వాధినేతలు లోలోపల విశ్వసిస్తూవుండడమే ఈ విరక్తివైఖరికి కారణమని తోస్తుంది. కాని, ఆ మాట బండితనంగా బయటికి చెప్పడానికి వారికి ధైర్యం లేదు. అందుచేత, ఆయుర్వేదాభివృద్ధికోసం ఏదో చేస్తున్నట్టుగా నటించాలని మాత్రమే వారుపిశ్చయించుకొని వుండవచ్చు.

ఆయుర్వేదం ఇప్పటికాలానికి పనికిరాదని నిర్ణయంచెయ్యడానికి వీరెవ్వరు? అలోపతీ వైద్యుల అభిప్రాయమా ఆయుర్వేదం పనిచెడెలను వీరయావికి ప్రమాణంగా తీసుకోవలసినది? ఇంతకంటె వైపరీత్యం వేరొకటి వుండదు. ఆయుర్వేదం తన యోగ్యతను నిరూపించుకోడానికి అలోపతీ అభిమానులకడనా పడిగాపులు పడివుండవలసినది?

అలోపతీవైద్య విధానం నిరంతర పరిశోధనలతో దినదినాభివృద్ధిచెందుతున్నదనీ, ఆయుర్వేద విధానంలో ఈ అభివృద్ధి స్తంభించిపోయిందని విమర్శించడం ఒకపరిపాటి అయిపోయింది. కాని, సరియైన ప్రభుత్వాదరణ లేకపోవడంవల్లనే ఆయుర్వేదం ఇలా వెనుకబడి పోయిందనేది గుర్తించడం అవసరం.

తగిన అవకాశాలు కల్పిస్తే ఆయుర్వేదం ఎందుకు పురోగమించదు? ఈ కాలానికి కూడా చక్కగా పనికివస్తుందని ఎందుకు అనిపించుకోదు? ప్రభుత్వాదరణ లేకపోతే అలోపతిమాత్రం పురోగమించేదా? ప్రభుత్వాదరణలేని లోపాన్ని ఆయుర్వేదానికి సైతం తీర్చేపక్షంలో ఆయుర్వేదం ఇప్పటికీ అద్భుతంగా వికాసం చెందగల దనడంలో సందేహం లేదు.

ఆయుర్వేదంపేరట దేశంలో ఇప్పుడు అశాస్త్రీయధోరణులు చాలా చెలరేగుతున్న మాటనిజం. కాని వాటి నరికటి శాస్త్రీయపద్ధతులలో ఆయుర్వేద విధానాన్ని సువ్యవస్థితంచెయ్యడానికి ప్రభుత్వమే చిత్తశుద్ధితో పూనుకొని పహకరించాలి. ఈ బాధ్యతను తాను సరిగా నిర్వర్తించకుండా ఆయుర్వేదవిధానంలోని లోపాలను ఎంచుతూకూర్చోడం ప్రభుత్వానికి ఎంతమాత్రమూ తగదు.

మూడువేల సంవత్సరాల మంచి దేశంలో అమలులో ఉంటూ, మొగలాయీ ప్రభుత్వం చేత, బ్రిటిష ప్రభుత్వం చేత సైతం ప్రోత్సహింప బడిన ఆయుర్వేద విధానాన్ని నేటి జాతీయప్రభుత్వ వైఖరి వినాశం పాలు చేసేటట్టుగా వున్నదని శ్రీ శివశర్మగారు చాల కఠినంగానే అన్నారు. కాని, ఆ మాటలో నిజమున్నదని అంగీకరించక తప్పదేమో?

ఆయుర్వేదాన్ని గురించిన వ్యాస్‌కమిటీ నివేదికను ప్రభుత్వం ఒకపటాన ప్రచురించకపోవడం, ఎటకేలకు ప్రచురించినా దాని కాపీలు ఎక్కడా లభ్యంకాకపోవడం.—ఈ వైపరీత్యాన్ని ఆయుర్వేదంపట్ల ప్రభుత్వ వైముఖ్యానికి ప్రబల నిదర్శనంగా శ్రీ శివశర్మగారు పేర్కొన్నారంటే ఆశ్చర్యపడవలసిన పనిలేదు. ప్రభుత్వందీనికి ఏమి సంజాయిషీ చెప్పగలుగుతుందో?

అలోపతి వైద్య విధానానికి నయంకాని గడువ్యాధు లెన్నో ఆయుర్వేదవైద్యపద్ధతితో నయం కావడం తానెరుగుదునని డాక్టరు టి. వి. యస్. చలపతిరావుగారు చెప్పారు. ఇటి వైద్యవిధానాన్ని శాస్త్రీయం కాదని త్రోసిపుచ్చడం సాహసమే అవుతుంది. శాస్త్రీయ పద్ధతులలో అది నిరంతరాయంగా సక్రమ వికాసం పొందేటట్టు ప్రభుత్వం గట్టిగా పహకరించడమే ఇప్పుడు ముఖ్యంగా జరిగవలసినది.

ఆయుర్వేదం శుద్ధాయుర్వేదంగానే అభివృద్ధిచెందాలి. మిశ్రమాలు పనికిరావు. మిశ్రమాలు ఆయుర్వేదాన్ని క్షీణింపజేయ్యడానికే ఎక్కువగా ఉపయోగపడుతాయని లోగడ అనుభవం వల్ల స్పష్టంగా తేలిపోయింది. ఈ పరిస్థితులలో శుద్ధాయుర్వేద విధానాభివృద్ధికి తీసుకోవలసిన చర్యలన్నీ ప్రభుత్వం తీసుకోడమే ఆవశ్యకర్తవ్యం.

ఆ చర్యలు ఎటివిగా వుండాలో ప్రభుత్వం వ్యాస్‌కమిటీ నివేదిక వలన తెలుసుకునే వుంటుంది. కాని, ఆ ప్రకారం చెయ్యాలన్న సంకల్పశుద్ధి మాత్రమే లోపించింది. కనుకనే ఆయుర్వేదం పరిసితి ఇప్పటికీ, 'ఎవడికి పుట్టిన బిడ్డరా ఎక్కెక్కి ఏడుస్తున్న' దన్నట్టుగానే ఉన్నది. భారత జాతీయ వైద్యవిధానంపట్ల భారతజాతీయ ప్రభుత్వమే ఈ వైఖరి అవలంబిస్తే ఇక దానికి మారే అవకాశం లేదా?

శుద్ధాయుర్వేదం దేశమంతటా శాస్త్రీయపద్ధతులప్రకారం అభ్యసించబడేటందుకు తగిన ఏర్పాటులు చేయడంతోపాటు, అలా శుద్ధాయుర్వేదం అభ్యసించిన వైద్యులు తమ విజ్ఞానాన్ని ప్రజాసేవకై చక్కగా వినియోగించడానికి చేయవలసిన సదుపాయాలను కూడా ప్రభుత్వం విస్తృత రూపంలో హృదయపూర్వకంగా దట్టుకు వెనుకాడక కల్పించవలసివుంటుంది. అంతవరకూ ఆయుర్వేదం ఈదేశంలో కోలుకొనడం అసంభవం.

తిరుపతి దేవాలయంపై అజమాయిషీ

కేంద్రానికి అప్పగించబోమని సదాలక్ష్మి హామీ

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాద్, మార్చి 23:— తిరుపతి దేవస్థానం నిర్వహణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం క్రిందనే వుండునట్లు చూడగలమని దేవాదాయ మంత్రి శ్రీమతి టి. యస్. సదాలక్ష్మి నేడు అసెంబ్లీలో స్పష్టంగా ప్రకటించారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎ. పర్వేశ్వరరావు ప్రశ్నకు సమాధానమిస్తూ హిందూ దేవాలయాలు, ధర్మసంస్థల నిర్వహణ విషయంలో అన్ని రాష్ట్రాలకు ఒకేవిధమైన నిబంధనలు రూపొందించే ప్రతిపాదనపై రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయాన్ని కేంద్రం కోరిందని డాక్టర్ సి. పి. రామస్వామి మొదలియార్ అధ్యక్షతన హిందూ దేవాదాయ సంస్థల కమిషన్ చేసిన సూచనలతో చాలవరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏకీభవించిందని శ్రీమతి సదాలక్ష్మి తెలియజేశారు.

తిరుపతి దేవస్థానంపై అధికారాన్ని కేంద్రానికి అప్పగించడానికి ప్రయత్నం జరుగుతున్నదని శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య సప్లిమెంటరీ ప్రశ్నల సందర్భంలో తమ అనుమానాన్ని వ్యక్తం చేశారు. దీనికి సమాధానమిస్తూ తిరుపతి దేవస్థానంపై ఆధిపత్యాన్ని కేంద్రానికి యివ్వడానికి ప్రయత్నం జరుగుతున్నట్టు తాను భావించడంలేదని, కాని దేవాలయాల నిర్వహణ విషయంలో దేశమంతటికీ ఒకే నిబంధనావలిని రూపొందించడానికి మాత్రమే కృషి జరుగుతున్నదని శ్రీమతి సదాలక్ష్మి పేర్కొన్నారు.

శ్రీ పి. సుందరయ్య : ఈ సందర్భంలో, ఎట్టి పరిస్థితులలో తిరుపతి దేవస్థానం పరిపాలనా నిర్వహణ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం యితరులకు అప్పగించబోదని హామీ యివ్వగలరా?

శ్రీమతి సదాలక్ష్మి : దయచేసి మరొకసారి ప్రశ్నను చదవండి. నేను వినలేదు.

స్పీకర్ : విద్యాశాఖ మంత్రితో మీరు మాట్లాడుతూ వుండున ప్రశ్నలు ఎలా వినగలుగుతారు?

శ్రీమతి సదాలక్ష్మి : ఆయన ఏదో అడిగినందున వినలేకపోయాను.

తరువాత శ్రీ సుందరయ్య తిరిగి ప్రశ్నించారు.

శ్రీ వావిలాల : దేవాలయం తిరుపతిలోనే వుంటుంది. పరిపాలనా బాధ్యత ఎవరికి అప్పగిస్తారన్నది ప్రధానాంశం.

మంత్రి : దేవాలయం అంటే పరిపాలనా బాధ్యత అన్నదే నా భావం. అక్కడ వున్న చెట్లు, గోడలు గురించి ఆలోచించడంలేదు.

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ ఢిల్లీలోని శ్రీ వెంకటేశ్వర కళాశాలలో 1961—62, 1963—63, 1963—64 లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన విద్యార్థులు— వరుసగా 18, 16, 31 మంది మాత్రమేనని మంత్రి తెలియజేశారు.

ఇంజనీరింగ్ వర్క్ షాపు కార్మికులకు కనీస వేతనాలు

కమిటీ ఏర్పాటుకు చర్యలు తీసికొంటున్నట్లు మంత్రి వెల్లడి

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాద్, మార్చి 23:— ఇంజనీరింగ్ వర్క్ షాపులు, ఆటోమొబైల్ ఇంజనీరింగ్ వర్క్ షాపులు, ఫౌండ్రీలు, ఆఫ్‌సెట్ ప్రింటింగ్ ప్రెస్సులతోపాటు అన్నిరకాల ప్రింటింగ్ ప్రెస్సుల పనివారలకు కనీస వేతనాలను నిర్ణయించడానికై కమిటీలను ఏర్పరచుటకు చర్యలు తీసుకుంటున్నామని కార్మిక మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి శాసనసభలో కార్మికశాఖ డిమాండ్లను ప్రతిపాదిస్తూ తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్‌కు అంతటికీ చిల్లర దుకాణాల చట్టం ఒకదానిని రూపొందించడానికి నిర్ణయించామని, ఈ సందర్భంలో రాష్ట్రం సమర్పించిన ముసాయిదా బిల్లుపై కేంద్రం తన అభిప్రాయాలను తెలియజేసిందని మంత్రి తెలియజేశారు.

35 లక్షల రూపాయల మేరకు కార్మికశాఖ డిమాండ్లను శ్రీ బి. వి. గురుమూర్తి అసెంబ్లీలో ప్రతిపాదించారు.

పరిశ్రమలలో ఉత్పత్తిని పెంచడానికి, ఆరోగ్య పరిస్థితులను పెంపొందించడానికి వీలుగా పారిశ్రామిక రక్షణ, ఉత్పత్తి సంస్థ నొకదానిని హైదరాబాదులో నెలకొల్పడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

కనీసవేతనాలను గురించి మంత్రి ప్రస్తావించినప్పుడు, వ్యవసాయ కార్మికుల గురించి శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రశ్నించారు.

కనీసవేతనాల చట్టం యింకా ఆమోదించలేదని అందుచేత వ్యవసాయ కార్మికుల జీతాల పరిశీలన జరుగలేదని మంత్రి సమాధానమిచ్చారు.

శ్రీ పి.సత్యనారాయణ ప్రసంగించారు. సభలో కోరం లేనందున వెంటనే సభ్యులను రప్పించి కోరంను స్పీకర్ భర్తీచేయించారు. కాని మరి కొంతసేపటికి కొందరు సభ్యులు వెళ్లిపోవడం వల్ల కోరం కొంత ఏర్పడింది. దీనిపై స్పీకర్ అసెంబ్లీని రేపటికి వాయిదా వేశారు.

రాజ్యసభకు కమ్యూనిస్టు అభ్యర్థి

శ్రీ రాజశేఖరరెడ్డి వివరణ

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాదు, మార్చి 23:— రాజ్యసభ సభ్యత్వానికి పోటీచేస్తున్న శ్రీ మోటూరు హనుమంతరావును తమ అభ్యర్థిగా నిలబెట్టలేదని ఆంధ్ర కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ రాజశేఖరరెడ్డి ప్రకటించారు. పార్టీ అభ్యర్థిగా శ్రీ బద్దం ఎల్లారెడ్డిని మాత్రమే నిలబెట్టామని, మరొక అభ్యర్థి అంటూలేరని శ్రీ రాజశేఖరరెడ్డి తన ప్రకటనలో స్పష్టం చేశారు.

రాజ్యసభ సభ్యత్వానికి పోటీచేస్తున్న వారితో ఎవరు కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి అన్న విషయమై ఏర్పడిన అపోహను తొలగించడానికి తాను ఈ ప్రకటన చేయవలసి వచ్చిందని శ్రీ రాజశేఖరరెడ్డి వివరించారు.

ఏలూరు కళాక్షేత్రంలో సంగీత నాటక సదస్సు

ఏలూరు, మార్చి 23:— సంగీత నాటక అకాడమీ సభ్యుడు శ్రీ మజ్జి రామారావు, స్థానిక కళాక్షేత్రం యీమధ్య ఏర్పాటుచేసిన సంగీత నాటక సదస్సు వైభవంగా జరిగినది. సభకు శ్రీ శంకర శ్రీరామారావుగారు అధ్యక్షతవహించారు. వేదపఠనంతో సభ ప్రారంభమయింది. శ్రీ శ్రీరాముల రాఘవయ్యగారు పంచాంగం, శ్రీ పల్లా సుబ్బారావు కావ్యం పఠించారు.

శ్రీయుతులు సామవేదం జానకిరామశర్మ, వై. ఆర్. ప్రసాద్ ప్రసంగించారు. శ్రీయుతులు కె. గోపాలం, కె. సత్యన్నారాయణ (గాత్రం), శ్రీ మంతెన త్యాగరాజా— మృదంగం, భీమేశ్వరరావు—వయొలిన్ కచ్చేరీ జరిగాయి.

మునిసిపల్ చైర్మన్ వరహాసెట్టి సూర్యనారాయణ, కే. శే. పాలిసెట్టి గోవిందరావు చిత్రపటమును కళాక్షేత్రంలో ఆవిష్కరించారు.

ఏకపాత్రాభినయముల పోటీప్రదర్శనములలో మొదటి బహుమతి శ్రీ ఆలపాటి సత్యంగుప్తాకు, ద్వితీయబహుమతి శ్రీ మూర్తికి వచ్చాయి. శ్రీ నిడుముక్కల సుబ్బారావు బహుమతి ప్రదానము గావించారు.

శ్రీ కవులూరి వెంకటేశ్వరరావు వందన సమర్పణ కావించారు.

విజయవాడ, మార్చి 22:— తెలుగు చలన చిత్రాలు ఇప్పుడిప్పుడే జాతీయస్థాయిని అందుకుంటున్నవని, వాటికి "కలరుఫిలిం"ను కేటాయించడం ద్వారా అవి జాతీయ, అంతరాతీయ మార్కెట్టులలోకి ప్రవేశించడానికి అవకాశం కల్పించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ఫిలింఫెన్సు అసోసియేషన్ ప్రధానకార్యదర్శి శ్రీ తురపాటి కుటుంబరావు ఇండియా ప్రభుత్వానికి, ఫిలిం ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు శ్రీ మెహబూబ్‌ఖాన్‌కు టెలిగ్రాములు పంపారు.తూము వెంకటేశ్వరరావు, కోరాడ నరసింహారావు,

ఫిలింపారిశ్రామికుడు శ్రీ జి. కె. మంగరాజు కాలధర్మం

విశాఖపట్నంలో

విజయవాడ, మార్చి 23:— ఫిలిం పరిశ్రమలో ముఖ్యంగా ఆంధ్ర ఫిలింపరిశ్రమలో ప్రసిద్ధికెక్కిన శ్రీ జి. కె. మంగరాజు (67) విశాఖపట్నంలో గతించిన రాత్రిగం. 2—15 లకు కాలధర్మం చెందారు.

ఆయనకు యిద్దరు కుమారులు, ఆరుగురు కుమార్తెలు, మనుమలు, మనుమరాండ్రు వున్నారు.

ఆయన ప్రారంభించిన పరిశ్రమలో 200 కుటుంబాలకు పైగా పనిచేస్తున్నాయి.

జీవితచరిత్ర: శ్రీ మంగరాజు విశాఖపట్నంలో వున్న 'పూర్ణాథియేటరు' ఖామందు. ఆ థియేటరులో ప్రప్రథమంగా టాకీ యంత్రాన్ని యీయన ఏర్పాటు చేయించారు.

పూనాలోని శ్రీ సరస్వతీ సినిమా యజమాని అయిన శ్రీ దాదాభాయి కోడే సహాయంతో 'దశావతారములు' తెనుగుచిత్రం తీశారు. సినీరంగంలో ఎంతోమంది నటులను, దర్శకులను, సాంకేతిక నిపుణులను ప్రవేశపెట్టడానికి శ్రీ మంగరాజా కారకులు.

'సతీసావిత్రి'చిత్రం తెలుగులో తీయడానికి శ్రీ మంగరాజు చాలా సహాయం చేశారు.

ఆంధ్రఫిలింకామర్సుచేంబరుకు శ్రీ మంగరాజు ప్రథమ అధ్యక్షులు. ఆంధ్రప్రాంతానికి ఫిలిముల సరఫరాచేసే కార్యక్రమాన్ని శ్రీ మంగరాజే ప్రప్రథమంగా ప్రారంభించారు. ఇక్కడి గాంధీ నగరంలో యీ కార్యకలాపాల నిమిత్తం ఆయన కార్యాలయమే మొదట ప్రారంభింపబడింది. పూర్ణాపిక్చర్సు ప్రయివేటు లిమిటెడ్ యీయన స్థాపించినదే. యీసంస్థ యిప్పుడు సుమారు 200 చిత్రాలను సరఫరా చేస్తున్నది. ఈసంస్థకు శ్రీ మంగరాజు చేర్మన్‌గా వున్నారు.

షష్టిపూర్తి జరిగింది. అధునాతన సౌకర్యాలతో, అలంకారాలతో శ్రీ మంగరాజు ఆజమాయిషీలోఆయనగృహం ''పూర్ణాభవనం'' విశాఖపట్నంలో నిర్మింపబడింది.

పెక్కుపారిశ్రామిక సంస్థలు శ్రీ మంగరాజు మరణానికి సంతాప సూచకంగా మూయబడినాయి. ఆయన గౌరవార్థం ఇక్కడి సినిమా థియేటర్లు నేటి మాట్నీప్రదర్శనలను ఆపివేశారు.

బియ్యం వర్తకులకు హెచ్చరిక

(1వ పేజీ తరువాయి)

గురించి చర్చించామని, ముతక బియ్యం కొరత కారణంగా మేలురకం బియ్యం ధరలు కూడా పెరిగినవని చెప్పారు. వర్తకులు సక్రమంగా నడుచుకొనట్లయితే పరిస్థితిని అదుపులోనికి తేవడానికి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవలసి వస్తుందని మంత్రి, వర్తకులను హెచ్చరించారు.

న్యాయమైన ధరలకు బియ్యం అమ్మడానికి టోకు వర్తకులు అంగీకరించారని, హైదరాబాద్ వర్తకులు మాట తప్పరని, నిర్ణీత ధరలకు ముతకబియ్యం ప్రజలకు లభించేటట్లు చేయగలరనే తాము ఆశిస్తున్నామని మంత్రి వివరించారు.

అంతకుముందు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య తమ తీర్మానంపై మాట్లాడుతూ ధరలు ఆకాశానికి అంటుతున్నవని అన్నారు. హైదరాబాద్ నగరంలో ముతకబియ్యం ధర నూరు కిలోగ్రాములకు రు. 66 ల చొప్పున నిర్ణయించబడినప్పటికీ రు. 86 మొదలు రు. 88 వరకు అమ్మడం జరుగుతున్నదని, నిజానికి మార్కెట్‌లో బియ్యం దొరకనందున పేదప్రజలు ఎంతో బాధపడుతున్నారని ఆయన వివరించారు.

ప్రభుత్వం, దుకాణాలకు బియ్యం కోటా యిస్తూ ఉండవచ్చునని, అయితే అవి బహిరంగ మార్కెట్‌లో అమ్మడంలేదని, దొంగమార్కెట్‌లో అమ్మడం జరుగుతున్నదని శ్రీ వావిలాల అన్నారు.

నెలనెలకూ బియ్యం ధరలు పెరుగుతున్నవని, పప్పుధరలు కూడా విపరీతంగా పెరిగిపోతున్నవని, ఇప్పుడే పరిస్థితిని చక్కపరచడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకొనవిచో పరిస్థితి మరీ విషమించగలదని శ్రీ వావిలాల హెచ్చరించారు.

అంతకు ముందు శ్రీ విశ్వదరావు, శ్రీ పి. నరసారెడ్డి ప్రవేశపెట్టిన కాల్ అటెన్షన్ తీర్మానంపై కూడా మంత్రి మరో ప్రకటన చేశారు. ఆదిలాబాద్ జిల్లాలోని అడవిలోనుంచి కట్టెల మోపులు తెచ్చుకోడానికి కూలీలను అనుమతించకపోవడంపై వారు కాల్ అటెన్షన్ తీర్మానం ప్రవేశపెట్టారు.

అటవీశాఖను కూడా నిర్వహిస్తున్నట్టి శ్రీ బలరామిరెడ్డి సమాధానం ఇస్తూ వందలమంది కూలీలు ఈవృత్తితో జీవిస్తున్నారనే మాట నిజం కాదని, ఏ కొద్దిమంది మాత్రమో అడవినుంచి కట్టెలు తెచ్చుకుని ఆదిలాబాద్ పట్టణంలో అమ్ముకుంటూ జీవిస్తున్నారని ఆయన అన్నారు. అయితే కొందరు కట్టెలమోపులను పేరుతో విలువైన టేకు కర్రలను రహస్యంగా తెచ్చిఅమ్ముతున్నారని ఆయన తెలియజేశారు. ఈ కూలీ లందరూ కలిసి ఒక సహకార సంఘం ఏర్పాటు చేసుకోవలసి ఉన్నదని, అప్పుడు వారికి ఒక 'కూపు' ఇవ్వడానికి వీలవుతుందని, అయితే ప్రభుత్వం చేసిన ఈ ప్రతిపాదనను కూలీలు నిరాకరించడం జరిగిందని, మరి వారియందు ఆసక్తికల శాసనసభ్యులు వారిని ఇందుకు అంగీకరించేటట్లు చేస్తే తాము సంతోషిస్తామని మంత్రి శ్రీ బలరామరెడ్డి విశదపరిచారు.

ప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ నూతన కార్యవర్గం

అధ్యక్షుడు శ్రీ బ్రహ్మయ్యచే సభ్యులపేరు ప్రకటన

హైదరాబాద్, మార్చి 23:— ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులు— ముప్పయిమంది పేర్లను పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య నిన్నరాత్రి ప్రొద్దుపోయినతరువాత ప్రకటించారు.

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యుల సంఖ్య మొత్తం 33 కాగా, తక్కిన ముగ్గురు సభ్యుల పేర్లను అతిత్వరలోనే ప్రకటించనున్నామని శ్రీ బ్రహ్మయ్య నేడిక్కడ తెలియజేశారు.

అధ్యక్షులు ప్రకటించిన కార్యవర్గసభ్యుల పేర్లు ఇవి:

శ్రీ పి. తిమ్మారెడ్డి, శ్రీ వి.బి. రాజు—ఉపాధ్యక్షులు, శ్రీ కె. విజయభాస్కరరెడ్డి, శ్రీ ఎస్. సిద్ధారెడ్డి, శ్రీ జె.చొక్కారావు—జనరల్ సెక్రటరీలు. శ్రీ యు.సత్యనారాయణమూర్తి—కోశాధికారి.

సభ్యులు: శ్రీ లక్ష్మణదాస్, శ్రీ సాగి సూర్యనారాయణరాజు, శ్రీ పల్లా వెంకటరావు, శ్రీ మూర్తిరాజు, శ్రీ పమిడేశ్వరరావు, శ్రీ కె. వెంగళరెడ్డి, శ్రీ ఎ. సంజీవరెడ్డి, శ్రీ చెంగల్రాయునాయుడు, శ్రీ డి. నారాయణరెడ్డి, శ్రీ టి. రామచంద్రారెడ్డి, శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్, డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య, శ్రీ కె. జనార్దనరెడ్డి, శ్రీ సి.హెచ్. హనుమంతరెడ్డి, శ్రీ జి. గంగారెడ్డి, శ్రీ సి. జగపతిరావ్, శ్రీ ఎస్. నరసింహారెడ్డి, శ్రీమతి శాంతాబాయ్, శ్రీ వి. కూర్మయ్య, శ్రీ ఎం. అంకినీడు, శ్రీ మద్ది సుదర్శనం, డాక్టర్ జి. ఎస్. మేల్కోటే, శ్రీ ఎస్. ఆర్. వెంకటేశం.

జిల్లా జైళ్లలో పరిశ్రమాలయాలు

ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు నిర్ణయం

హైదరాబాద్, మార్చి 22:— జిల్లా జైళ్లలో 'పరిశ్రమాలయాలను' ప్రారంభించడానికి ఖాదీ గ్రామీణ పరిశ్రమలబోర్డు నిశ్చయించింది. ఖైదీలకు లాభదాయకమైన వృత్తులను కల్పించే ఆశయంతో యీ పరిశ్రమాలయాలు ప్రారంభించబడుచున్నవి. హైదరాబాద్, రాజమహేంద్రవరము, విశాఖపట్నం, వరంగల్లు సెంట్రల్ జైళ్లలో యింతకు ముందే పరిశ్రమాలయాలు ప్రారంభించబడినవి. బోర్డునుంచి సహాయాన్ని పొందుచున్న సంఘాలు ఎలా పనిచేయుచున్నదీ తనిఖీ చేయుటకు పలయు పర్యవేక్షక సిబ్బందిని నియమించ డమూ. జిల్లాసిబ్బందినిపునర్వ్యవస్థీకరించటమూ బోర్డువారు చేసిన సూచనలలో ముఖ్యమైనవి. టెండర్లను పిలువకుండానే ఖాదీవస్త్ర సప్లయికి కొనుగోలు ఉత్తరువులు జారీచేయవలసిందిగా బోర్డువారు ప్రభుత్వాన్ని కోరారు.

పరిపాలక సిబ్బందికీ, కార్యనిర్వాహక ఉద్యోగులకూ శిక్షణ నిచ్చు నిమిత్తం బోర్డువారిచే బొలారంలో శిక్షణ కేంద్రం స్థాపించబడింది.

కృష్ణాజిల్లాలోని మాజీవీడులోనూ, గుంటూరు జిల్లాలోని రేపల్లెలోను ఒకటున్న ఉత్పత్తిశక్తిగల యంత్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం 3లక్షల రూపాయలు మంజూరు చేసింది.

గ్రామీణ పరిశ్రమాభివృద్ధి పథకంక్రింద యీబోర్డువారు 73 సహకారసంస్థలను, 236 రిజిస్టర్డు సంస్థలను ఆర్థికసహాయం అందించారు.

మాజీ సైనికోద్యోగులకు, స్వర్ణకారులకు పునరావాస సౌకర్యాలు కల్పించే పథకాలను కూడా బోర్డువారు చేపట్టారు. దంపుడుబియ్యం పరిశ్రమను ముందుగా డబ్బుయిచ్చే పద్ధతిని కుంచింపడానికికూడా బోర్డు నిశ్చయించింది.

త్వరలో ఆంధ్ర, మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధుల సమావేశం

మిలిచిపోయిన సమస్యలను పరిష్కరించు నిమిత్తం

హైదరాబాదు, మార్చి 23:— ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మైసూరు రాష్ట్రాలమధ్య పరిష్కారంకాకుండా మిలిచిపోయిన అన్నిసమస్యలను పరిష్కరించునిమిత్తం త్వరలో ఆయా రాష్ట్ర ప్రభుత్వప్రతినిధుల సమావేశం జరుగగలదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు శాసనసభలో ప్రకటించారు.

''మద్రాసురాష్ట్రానికి సంబంధించినంతవరకు ఆస్తిఅప్పులపంపకపులావాదేవీలుపూర్తియైనవనీ వ్యావసాయిక యంత్రసామగ్రివంటి 22 అంశాల విషయంలో మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలతో పంపుళ్ళకార్యక్రమం పూర్తికాలేదనీ, ముఖ్యమంత్రి అన్నారు.

కాంగ్రెసుసభ్యుడు శ్రీ అయ్యపురెడ్డికి సమాధానంగా ముఖ్యమంత్రియిలాఅన్నారు: ''రాష్ట్ర పునర్నిర్మాణ కార్యక్రమఫలితంగా పూర్వపు హైదరాబాదు రాష్ట్ర ఆస్తి, అప్పులపంపకాలు ఆంధ్రప్రదేశ్,మహారాష్ట్ర,మైసూరురాష్ట్రాల మధ్యమాత్రమే జరుగవలసివున్నది.''

''ఏవో కొద్దిపాటి అంశాల విషయంలో తప్ప యీ రాష్ట్రాలమధ్య పంపుళ్ళు పూర్తియైనవి. మిగిలియున్న అంశాలవిషయమై ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతోను, భారతప్రభుత్వంతోను ఉత్తరప్రత్యుత్తరాలు జరుగుతున్నవి.''

''లోగడ 1962, 63 సంవత్సరాలలో అంతర్రాష్ట్ర సమావేశం సూచించబడింది. కాని కొన్ని కారణాలవల్ల, అప్పట్లో అట్టిసమావేశం సాధ్యంకాలేదు. మిగిలియున్న అన్నిసమస్యలను పరిష్కరించునిమిత్తం తిరిగి యిప్పుడు అట్టి సమావేశానికి సన్నాహాలు జరుగుతున్నవి'' అని ముఖ్యమంత్రి వివరించారు.

మరణవార్త

బాపట్ల, మార్చి 23:— స్థానిక ఉన్నత పాఠశాల మాజీ హెడ్మాస్టరు కొమరవోలు రాజయ్య (80) 18 వ తేదీన ఇక్కడ మరణించారు. వీరికి ముగ్గురు పుత్రులు వున్నారు.

చైనా పట్ల మాస్కో ఎత్తుగడలలో మార్పు

భారత కమ్యూనిస్టుల సంకట పరిస్థితి

న్యూఢిల్లీ, మార్చి 23:— చైనా, సోవియెట్ యూనియన్‌ల మధ్య సిద్ధాంతసంబంధమైన విభేదాలను చక్కదిద్దడానికి ఇటీవల పెకింగ్‌లో పర్యటించిన రుమేనియన్ నాయకులు జరిపిన యత్నాలు విఫలమైనప్పటికీ వచ్చే నెల మాస్కోలో తిరిగి యిటువంటి ప్రయత్నాలు జరిగే సూచనలు కనిపిస్తున్నాయి.

సోవియెట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ 70 వ జన్మదినోత్సవం సందర్భంగా ఏప్రిల్ 17వ తేదీన వివిధ దేశాలకు చెందిన కమ్యూనిస్టు నాయకులు మాస్కోకు రానున్నారని, చైనా, సోవియెట్‌యూనియన్‌ల మధ్య రాజీసాధనకు ఇది మంచి అవకాశంగా వినియోగించబడవచ్చునని తెలుస్తున్నది,

ప్రధాని క్రుశ్చేవ్ స్వయంగా అవంతట తానే ఈవిషయంలో చొరవ తీసుకోవచ్చునని, సిద్ధాంత సంబంధమైన విషయాలతోపాటు సింకియాంగ్ సోవియెట్ ఆసియా రిపబ్లిక్‌లమధ్య సరిహద్దుల నిర్ణయం గురించి కూడా చైనీస్ నాయకులతో ఆయన చర్చలు ప్రారంభించవచ్చునని కమ్యూనిస్టుదేశాలకుచెందిన దౌత్యవర్గాలవారు అన్నారు.

అయితే, సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి పదవికి క్రుశ్చేవ్ రాజీనామా ఇవ్వాలన్న తమ వాదాన్ని అంగీకరించేవరకు రష్యన్ నాయకులతో సంభాషణలకు చైనీస్ ఇష్టపడేదీ లేనిదీ ఇంకా స్పష్టంగా తెలియడంలేదు.

ప్రధాని క్రుశ్చేవ్ రివిజనిష్టు విధానాన్ని అనుసరిస్తున్నట్లు చైనీస్ నాయకులు భారీయెత్తున తిరిగి ఇటీవల ప్రచారం ప్రారంభించినప్పటికీ సోవియెట్ అధికారపత్రికలు గాని, తూర్పు యూరపులోనితర కమ్యూనిస్టు దేశాల పత్రికలుగాని తిరిగి ఎట్టి సమాధానం ఇవ్వకుండా దాదాపు మౌనాన్నే పాటిస్తూవచ్చాయి. చైనా, రష్యానాయకులమధ్య తిరిగి సంభాషణలు ప్రారంభించడానికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడమే దీనికి కారణమని భావించబడుతున్నది.

చైనాపట్ల సోవియెట్ యూనియన్ వైఖరిలో వచ్చిన ఈమార్పు యూరప్, ఆసియా దేశాలలోని కమ్యూనిస్టుపార్టీలకు— ప్రత్యేకించి భారత కమ్యూనిస్టుపార్టీకి—ఒకవిధంగా పెద్ద సంకట పరిస్థితినే తెచ్చిపెట్టిందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. పెకింగ్ కమ్యూనిస్టులు ఇండియాలో వీరిని బలపరుస్తున్న కమ్యూనిస్టుపార్టీ వర్గాలవారు ఇటీవల భారత కమ్యూనిస్టు పార్టీపై సాగించిన దుష్ప్రచారం అందరికీ విదితమే.

భారత కమ్యూనిస్టుపార్టీలో అధ్యక్షుడు శ్రీ ఎస్. ఏ. డాంగే నాయకత్వం క్రింద నడుస్తున్న అధికారవర్గం ఏప్రిల్ 3 వ వారంలో జరుగవలసి ఉన్న పార్టీ జాతీయ కౌన్సిల్ సమావేశంలో అతివాద వర్గీయులను పార్టీనుంచి బహిష్కరించాలని కోరుతూ ఒక తీర్మానం ప్రవేశపెట్టడానికి నిర్ణయించింది.

శ్రీ డాంగేను దుమ్మెత్తిపోస్తూ ఇటీవల కొత్తగా కొన్ని కరపత్రాలు వెలువడడంతో పార్టీనుంచి పెకింగ్ అనుకూలవర్గంవారిని తరిమివేయాలన్న పట్టుదల మితవాదులలో మరింత ఎక్కువయింది. ఈ కరపత్రాలు వెలువరించడంతో కొందరు అతివాదులకుకూడా సంబంధం ఉన్నట్టు అనుమానాలు బైల్దేరాయి.

అయితే అంతర్జాతీయ కమ్యూనిస్టు చదరంగంలో సోవియెట్‌యూనియన్ వేస్తున్న కొత్తఎత్తుల ఫలితంగా భారతకమ్యూనిస్టు పార్టీలో అతివాదవర్గంవారిని బైటికి నెట్టివేయాలన్న ప్రయత్నాలు వాయిదావేయబడినట్టు తెలుస్తున్నది. చైనా, సోవియెట్ యూనియన్‌లు తమ భవిష్యత్‌సంబంధాలవిషయంపై ఒక నిర్ణయానికి వచ్చేవరకు బహుశా యీ ప్రయత్నాలు అలాగే ఉండిపోవచ్చు.

ఈ పరిణామాలదృష్ట్యా పార్టీ జాతీయ కౌన్సిల్ సమావేశం మేనెల మధ్యభాగంలోగాని జరుగకపోవచ్చునని తెలుస్తున్నది. ఈలోగా మాస్కోనుంచి అవసరమైన సలహాలు పొందవచ్చునని డాంగే, ఆయన అనుయాయులు ఆశిస్తున్నారు.

అసెంబ్లీ గ్యాలరీ

...రకరకాలుగా నరులువున్నారు.

అలాగే రకరకాలుగా దొంగలున్నారు. జేబులు కొట్టేసేవారు, పర్సులు కొట్టేసేవారు, నగలు వాణాలు అపహరించేవారు, ఇలాగ ఇదరకాల దొంగల్ని మనం ఎరుగుదుం.

కాని, మనదేశంలో మంగళసూత్రాల దొంగలు కూడా వున్నారట. ఇది కొత్తవిశేషం.

మంగళసూత్రానికి వున్నస్థానం ఈసనదేశంలో మరిదేనికి లేదు. భగవంతుడికి కూడా లేదు. మాంగల్యం భారతస్త్రీకి ప్రాణంకంటె, భగవంతుడికంటె కూడా అధికమైంది. మంగళసూత్రాపహరణ సంఘటన యివాళ శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ప్రస్తావనకువచ్చింది.

1962 వ సంవత్సరం సెప్టెంబరునెల 21వ తేదీన గుంటూరు ఆస్పత్రిలోని ఒకస్త్రీ రోగి మంగళసూత్రాన్ని ఎవరో అపహరించారుట. ఇది నిజమేనా? దర్యాప్తు జరిపారా? దర్యాప్తులో ఏమితేలింది? అని శ్రీ ఎస్. వెంకటస్వామిగారు ప్రశ్నించారు.

మంత్రి శ్రీ శివరామప్రసాద్‌గారు సమాధానం చెప్పారు. చికిత్సానంతరం ఆరోగ్యం మెరుగైనప్పటికి సూత్రం కప్పడలేదని, దర్యాప్తులో అంతుచిక్కలేదని మంత్రిగారు సమాధానంలో తెలిపారు.

ప్రశ్నోత్తరాల సమయం తరువాత పరిశ్రమలశాఖపై గ్రీష్మతాపాలు వీచాయి.

అన్ని గొంతుకల్లో ఒకేస్వరం వినిపించింది. 'మన పారిశ్రామిక విధానం విఫలమైందని' అన్నిగొంతుకలలో యిదేరాగం వినిపించింది.

మన ప్రభుత్వమంత అసమర్థమైన ప్రభుత్వం మరే రాష్ట్రంలోనూ లేదని, మన పారిశ్రామిక ప్రణాళికలు విఫలమైనవని శ్రీ రాజగోపాలనాయుడుగారు విమర్శించారు. శ్రీ రాజగోపాలనాయుడు, అమాయకుడైనట్టు ఉంటారుగాని... విర్లోమాపవాటుంగా, ''నిరాడంబరంగా'' ... తారు. ఆయన ధోరణిలో ఒక విర్మలత్వం కనిపిస్తుంది. ''ఖాదీబోర్డు ఒక ఆటోనమస్ యూనిట్‌గా పూరేగుతున్నది. ఈ బోర్డు నిర్వహణ జమీందారీ సంస్థానాలలో పంపిణీలాగ వున్నది'' అని శ్రీ రాజగోపాలనాయుడుగారు విమర్శించారు.

''సంస్థానాధీశులు పోయారు. కాని సంస్థాదీశులు బయలుదేరారు'' అని శ్రీ కాకాని వెంకటనారాయణరావుగారి అభిభాషణను ఉదహరించి, మన సంస్థల స్వయంనిర్వహణాధికార ప్రతిపత్తి స్వరూపాన్ని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు విమర్శించారు. మన ఇండస్ట్రియల్ డిపార్టుమెంటులో గొప్ప ''ఇండస్ట్రీ'' సాగుతున్నది. ఇది ఉద్యోగుల సంపేజీ ''ఇండస్ట్రీ'' అన్నారు శ్రీ వావిలాల—అన్ని కంపెనీలు నష్టంతో నడుస్తున్నయ్యని, చూడడానికి చాలా ''ఇండస్ట్రీ'' చేస్తున్నారని ఆయన విమర్శించారు.

మన ఆటోనమస్ సంస్థలలో ఆటోనమీ నిరంకుశుల చేజిక్కిందని, ఈ మాత్రం ఆటోనమీ కనుక ప్రజలకు దక్కివుంటే గాంధీగారు వూహించిన స్వరాజ్యంకంటె గొప్పరాజ్యమే చూచివుండేవారని శ్రీ వావిలాలవారు అన్నారు.

పరిశ్రమలశాఖ సెక్రటరీల మార్పును రంగులరాట్నంతో పోల్చారు శ్రీ గోపాలకృష్ణయ్యగారు. మాటిమాటికీ మార్పులు జరుగుతున్నవన్నారు ఆయన. సినీవాక్యాన్ని ఒక దానిని శ్రీ వావిలాలవారు గుర్తుకుతెచ్చారు. ''ఆఫీసర్లకు మిషన్లను నడిపించడం చేతకాదు. మనుష్యులను నడిపించడం చేతవచ్చు'' పరిశ్రమలలో మనుషులను ఆఫీసర్లు మిషన్లను నడిపించేవారికంటే ఎక్కువగా ఉన్నారన్నారు శ్రీ వావిలాల.

మొత్తంమీద పరిశ్రమలశాఖను గురించి వినిపించింది ''విఫలసంగీతం''

కేంద్రప్రభుత్వంవద్దనుంచి మనం ఇతర రాష్ట్రాలవలె పరిశ్రమలను సాధించుకోలేకపోవటాన్ని గురించి ప్రస్తావించుతూ శ్రీ వావిలాల ఒక చక్కని ఉపమానం చెప్పారు.

రాయలసీమలో వాన కరువు వున్నది. ఆకాశంలో కాస్త మబ్బు కనపడగానే రైతులు ఆశతో ఆకాశంవైపు చూస్తారు. కాని, ఇంతగాలివిసురు వచ్చి మబ్బు అటు ఎక్కడికో కొట్టుకొనిపోతుంది. కేంద్రంనుంచి మన పరిశ్రమలసాధన యిలాగ వున్నదన్నారు శ్రీ వావిలాల.

బిలాస్‌పూర్‌లో ప్రశాంత పరిస్థితి

బిలాస్‌పూర్, మార్చి 23:— మధ్యప్రదేశ్‌లో బిలాస్‌పూర్‌జిల్లాలోని చంద్రపూర్‌వద్ద చెదురుమాటుగా రెండుచోట్ల గృహదహనాలు జరగడంతప్పించి జిల్లాలో పరిస్థితి మొత్తంమీద ప్రశాంతంగానే ఉన్నదని బిలాస్‌పూర్ కలెక్టర్ నిన్న ఇక్కడ పత్రికావిలేఖరులకు తెలియజేశారు. జిల్లాలో ఉద్రిక్త పరిస్థితి చెలరేగడాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం ఇక్కడికి పోలీసు దళాలను, హోంగార్డు దళాలను పంపించింది.

నిరాధారవార్తలను నమ్మవద్దని, అట్టి వార్తలను వ్యాపింపజేసేవారిని పోలీసులకు పట్టి అప్పగించాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

నేపాల్‌లో విమానాశ్రయాల నిర్మాణానికి ఇండియా సమ్మతి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

ఢిల్లీ, మార్చి 23:— నేపాల్‌లో అయిదు విమానాశ్రయాలను నిర్మించడానికి భారతదేశం అంగీకరించిందని విదేశవ్యవహారాల సహాయమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ లోకసభలో నేడు ప్రకటించారు. అయిదు విమానాశ్రయాలు కాక గౌచర్ విమానాశ్రయంలో విమానాలు నిలవడానికి అవసరమైన హాంగర్‌నుకూడా నిర్మించడానికి ఇండియా అంగీకరించింది.

ఈ విమానాశ్రయాల నిర్మాణానికి ఆరు లక్షలరూపాయలు మాత్రమే ఖర్చుకాగలవట. ప్రస్తుతం రెండుదేశాలమధ్య ఒడంబడిక కుదరలేదుకాని, ఈ ప్రతిపాదనలపై సంభాషణలు కొనసాగుతున్నాయి.

ఏలూరులో స్వతంత్రపార్టీ 2 వ కన్వెన్షన్ సమావేశం

ఏప్రిల్ 10, 11 తేదీలలో జరుగగలదని ప్రకటన

హైదరాబాద్, మార్చి 23:— ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ రెండవ కన్వెన్షన్ ఏప్రిల్ 10, 11 తేదీలలో పశ్చిమగోదావరిజిల్లా ఏలూరులో జరుగగలదని రాష్ట్రస్వతంత్రపార్టీ కార్యదర్శి శ్రీ జి.హనుమంతరావు నిన్న తెలియజేశారు.

ఏప్రిల్ 1 వ తేదీనుండి రాష్ట్రపార్టీకార్యాలయం ఏలూరునుండి పనిచేయగలదని, ఏప్రిల్ 9 వ తేదీన ఏలూరులో రాష్ట్ర కార్యనిర్వాహకవర్గం సమావేశం జరుగగలదనీ ఆయన అన్నారు.

స్వతంత్రపార్టీసంస్థాపకుడు శ్రీ సి. రాజగోపాలాచారి, జయపూర్‌మహారాణి శ్రీమతి గాయత్రీదేవి, దయాభాయ్‌పటేల్ ప్రభృతులు యీ సమావేశానికి హాజరుకాగలరు.

ప్యాక్టరీవద్ద ప్రశాంత పరిస్థితి

న్యూఢిల్లీ, మార్చి 23:— రూర్కేలావద్ద నేటి ఉదయం పరిస్థితి ప్రశాంతంగా ఉన్నట్టు పశ్చిమజర్మని రాయబార కార్యాలయం ప్రతినిధి చెప్పిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

రూర్కేలా ప్యాక్టరీలోని జర్మన్ సూపరింటెండెంట్ డాక్టర్ రాత్‌తో నేటి ఉదయం టెలిఫోన్‌తో మాట్లాడిన తర్వాత ఈ సమాచారం తెలియవచ్చినదని ఆయన చెప్పారు.

ప్యాక్టరీలో మామూలు ఉత్పత్తికార్యక్రమం కొద్దిరోజులలో పునఃప్రారంభంకాగలదని జర్మన్ సూపరింటెండెంట్ ఆశిస్తున్నట్లు కూడా ఈ ప్రతినిధి తెలియజేశారు.

కాశ్మీర్‌పై ఇండియా వైఖరికి రష్యా సమర్థన

మున్ముందుకూడా నిస్సందేహంగా కొనసాగగలదని మాస్కో అభిజ్ఞవర్గాల వెల్లడి

మాస్కో, మార్చి 23 :—

కాశ్మీర్ విషయంలో ఇండియా అనుసరిస్తున్న వైఖరి పూర్తిగా న్యాయసమ్మతము, సక్రమము అని రష్యా భావించడంచేత ఈ సమస్యపై సోవియట్ యూనియన్ వెనుకటివలె ఇకముందుకూడా ఇండియానే పూర్తిగా బలపరుస్తుందని, ఇందులో అణుమాత్రమైన సందేహం లేదని ఇక్కడ అభిజ్ఞవర్గాలవారు నిన్న నొక్కి వక్కాణించారు.

పాకిస్తాన్‌లోని సోవియట్ రాయబారి కాశ్మీర్ సమస్యపై ఇటీవల చేసిన ఒక ప్రకటనను పాకిస్తాన్ పత్రికలు వక్రభాష్యాలు కల్పించినట్లు, ఇప్పుడు విస్పష్టమైందని కూడా ఈ అభిజ్ఞవర్గాలవారు అన్నారు.

కాశ్మీర్ సమస్యపై సోవియట్ వైఖరి మును పటి వలెనే కొనసాగుతున్నదనే విషయం భద్రతా సంఘంలో చర్చలనుబట్టి ఎవరైనా గ్రహించ వచ్చునని వారు తెలియజేశారు.

భద్రతాసంఘంలో సోవియట్ వైఖరిని ఇండియా నిజంగా, చిత్తశుద్ధితో హర్షిస్తున్న దన్న సంగతి సోవియట్ వర్గాలు గ్రహించినట్లు ఇక్కడ పరిశీలకులు గమనించారని, బ్రిటన్, అమెరికాలు పాకిస్తాన్ అనుకూల వైఖరిని అవలంబించడంతో సోవియట్ వైఖరిపట్ల ఇండియాలో హర్షాతిరేకం ఇనుమడించినట్లు కూడా వారు తెలుసుకున్నారని అభిజ్ఞవర్గాలవారు వివరించారు.

ఆసియా, ఆఫ్రికా దేశాలలో సాగుతున్న భారత వ్యతిరేక ప్రచారాన్ని ఎదుర్కొనడానికి ఇండియా సమర్థవంతమైన చర్యలు గైకొన లేదనికూడా సోవియట్ వర్గాలవారు పేర్కొన్నారు.

కాశ్మీర్ విషయంలో తన న్యాయమైన వాదాన్ని భంగపరచడానికి ప్రయత్నించే అన్ని విదేశ రాజ్యాల 'కుటిల పన్నాగాలను' బట్టబయలుచేసే హక్కు ఇండియాకు పూర్తిగా కలదని కూడా అభిజ్ఞవర్గాలవారు స్పష్టం చేశారు.

కాశ్మీర్ సమస్యపై బ్రిటన్ అనుసరిస్తున్న వైఖరిని గురించి సోవియట్ వ్యాఖ్యాతలు ప్రస్తావించక పోయినప్పటికీ, బ్రిటన్ తన పాతపద్ధతిలో తిరిగి తన వలసదేశాలపై పెత్తనం చెలాయించ డానికి ప్రయత్నిస్తున్నదని పేర్కొంటూ బ్రిటన్ వైఖరిని తీవ్రంగా గర్హించారు.

''న్యూ టైమ్స్'' అనే సోవియట్ పత్రికలో శ్రీ వై. బొచ్‌కరోవ్ అను ఒక సోవియట్ వ్యాఖ్యాత ఒక వ్యాసం వ్రాస్తూ, ఇండియాను—ఇండియా, పాకిస్తాన్ అను రెండు భాగాలుగా విభజించడం ద్వారా బ్రిటన్, ఆర్థికంగా ఆరెండు ప్రాంతాలపై తనకు పెత్తనం ఉండేటట్లు చూసుకోడానికి ప్రయత్నించినదని, సుప్రసిద్ధమైన బ్రిటన్ కుతంత్ర విధానంలో ఇది ఒక భాగమని వ్యాఖ్యానించారు. అయితే ఇండియా 1950 లో తన అధినివేశ ప్రతిపత్తిని పరిత్యజించి రిపబ్లిక్‌గా రూపొందడంతో బ్రిటన్ పన్నిన ఈ పన్నాగం పూర్తిగా ఫలించలేదని కూడా సోవియట్ వ్యాఖ్యాత పేర్కొన్నారు.

దేశవిభజన జరిగిన తదాది కూడా బ్రిటన్, ఇండియాపై తన ప్రాబల్యాన్ని, ఆర్థిక పటుత్వాన్ని అట్టేపెట్టుకోడానికి కాశ్మీర్‌ను ఒకసాధనంగా ఉపయోగిస్తూ వచ్చినదని కూడా కొందరు సోవియట్ పరిశీలకులు విశ్వసిస్తున్నారు.

కాశ్మీర్ సమస్యపై అమెరికా వైఖరినిగురించి కూడా సోవియట్ పరిశీలకులకు ఏమాత్రం సదభిప్రాయం లేదు. పాకిస్తాన్‌కు తన సైనిక సహాయాన్ని అట్టేపెట్టుకుంటూ కీలక ప్రాంతమైన కాశ్మీర్‌పై తన సైనిక ప్రభావాన్ని, ప్రాబల్యాన్ని విస్తృతం చేసుకోడమే అమెరికా ఉద్దేశమని కూడా సోవియట్ పరిశీలకులు భావిస్తున్నారు.

రాజమండ్రి పేపరు మిల్లు వ్యవహారం

రాష్ట్ర శాసనసభలో పరిశ్రమలమంత్రి వివరణ

హైదరాబాదు, మార్చి 22:— రాజమండ్రి పేపరుమిల్లును జాయంట్‌స్టాకుకంపెనీగా మారుస్తూ ప్రభుత్వం తీసుకున్ననిర్ణయానికి వివరాలపై పరిశ్రమలమంత్రి లక్ష్మీనరసయ్య నిన్న శాసనసభలో ప్రకటన చేశారు.

మొట్టమొదట, యీమిల్లు రోజుకు పది టన్నుల కాగితాన్ని ఉత్పత్తిచేయగల ఒక ప్రైవేటు పారిశ్రామికసంస్థ. దీనిని 1948 లో మద్రాసు ప్రభుత్వం 25 లక్షలరూపాయలకుకొన్నది. సాంకేతికనిపుణుల సలహామీద యీ మిల్లు ఉత్పత్తిశక్తిని రోజుకు 60 టన్నులకుపెంచే ఉద్దేశంతో అందుకావలసిన రు 231 లక్షల విలువగల అదనపు యంత్రసామగ్రికొనడానికి 1960లో రాష్ట్రప్రభుత్వం ఒక ఫ్రెంచికంపెనీతో ఒప్పందంచేసుకుంది. అప్పట్లో మొత్తం ఖర్చు రూ 494.81 లక్షలని మదింపువేయబడింది. ఆతరువాతవివరాలకు వచ్చేసరికి నిర్వాహకు అవసరమైన పెట్టుబడి 100 లక్షలు కాకుండానే, పెట్టుబడిమొత్తం రూ 682.13 లక్షలమేరకు పెరిగింది.

ఇంతకుపూర్వం సివిల్ పనుల నిమిత్తం కేటాయించబడిన సొమ్ము యీ అంచనాల దృష్ట్యా ఎందుకూ చాలదనే విషయం స్పష్టమే.

పారిశ్రామిక, ఆర్థికాభివృద్ధి నిమిత్తం ప్రభుత్వం వానికి ఎక్కువ సొమ్మును అనేక పద్దుల క్రింద కేటాయించడం జరుగుతోంది. ప్పటికే ప్రభుత్వానికి ఆర్థిక భారం తలమునకలుగా వుంది. [illegible] కాగిశ్రామిక విధానతీర్మానంలో పైతం కాగితపు శ్రీను ప్రైవేటు రంగానికే కేటాయించడమైనది.

తృతీయ ప్రణాళికా కాలంలో కాగితపుమిల్లులకు కేటాయించబడిన సొమ్ము 4 కోట్లనుండి 3 కోట్ల రూపాయలకు పెంచబడింది. వచ్చే రెండుసంవత్సరాలలోనూఇందుకునిమిత్తంరూ2న్నర కోట్లు వెచ్చించాలి. 1964—65 కు నిజంగా ప్రభుత్వం ప్రత్యేకించగలిగినదిరూ 16 లక్షలు మాత్రమే.

కనుక ప్రణాళికా కాలంలో 5 కోట్ల రూపాయలు. వెచ్చించడం అనేది అసాధ్యమని తేలిపోయింది. పోనీ ఆ అయిదుకోట్ల రూపాయలు ఎలాగో పుట్టించి, వెచ్చించినా అంతటితో మిల్లు పని పూర్తికాదు. నాలుగవ ప్రణాళికలో ఏరోక 1.8 కోట్ల రూపాయలు కావాలి. కాగితపు మిల్లు లాభసాటిగా నడవాలంటే రోజుకు 100 టన్నుల కాగితమైనా ఆమిల్లు ఉత్పత్తి చేయగలిగివుండాలి. మిల్లు ఉత్పత్తి శక్తిని ఆమేరకు పెంచాలంటే మరో మూడుకోట్ల రూపాయలు కావాలి. ఇవన్నీ సమకూరి మిల్లు పనిచేయడం మొదలుపెట్టే టప్పటికి కొన్ని పుష్కరాలు పట్టినా ఆశ్చర్యం లేదు.

రాష్ట్రం యొక్క పరిమితమైన ఆర్థిక వనరులకు దెబ్బ తగులకుండా పేపరు మిల్లును నడపడం ఎట్లాగా అని ప్రభుత్వం ఆలోచించింది

మొత్తం 51 వాటాలు ప్రభుత్వానికి 49 బయటివారికి ఉండేటట్లుగా జాయింట్ స్టాక్ కంపెనీగాఏర్పాటుచేద్దామని ప్రభుత్వం మొదట్లో ఆలోచించింది. కాని తిరిగి ఆలోచిస్తే అది ప్రభుత్వ కంపెనీగానే పరిగణింపబడుతుంది కనుక దానికి ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్ వంటి సంస్థలనుండి ఋణసహాయం లభించదు. పోతే యీ మిల్లును పూర్తిగా ఒక ప్రైవేటు పారిశ్రామికునికి ధారాదత్తం చేయడం రెండో పద్ధతి. పేపరుమిల్లు పళ్ళగుంతాలు పడుతుండగా ప్రధాని కార్యాలయంనుండి మిల్లును జడిలీ చేయాలనే సూచన ఎలవచ్చిందో తెలుపవలసిందిగా ఆదేశిస్తూ ఒక లాకీదు వచ్చింది. కేవలం ఆర్థిక లాభనష్టాలను పురస్కరించుకొని మాత్రమే యీ మార్పును తలపెట్టడమైందని ప్రధాన మంత్రికి తెలియచేశాను. దానిమీద ప్రధాని ఈ ఫైలును ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షునికి పంపి, ఆయన సలహా యిచ్చేవరకు వేచియుండవలసిందని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించారు.

దానిమీద ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షుడు ఈవిషయమై నిర్ణయం తీసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికే వుందని తెలియచేస్తూ ప్రభుత్వం నష్టం మీద వాటాలను యీ మిల్లును అన్యాక్రాంతంచేయరాదని నిర్దేశించారు. ప్రభుత్వం తనవంతు వాటా తక్కువ వుండేటట్లుగా దీన్ని జాయింట్‌స్టాక్ కంపెనీగా ఏర్పాటు చేయవలసిందని ఆయన ఒక సూచన చేశారు.

దానిమీద అప్పటి ముఖ్యమంత్రి సష్టం మీద కాగితపు మిల్లును ప్రైవేటు సెక్టరుకు అప్పచెప్పడం తన ఆశయం కాదని జవాబిచ్చారు. మిల్లును పూర్తిగా కొంటామనీ, ప్రభుత్వానికి తక్కువ వాటాయిస్తూ కొంటామనీ ఎన్నో బేరాలు వచ్చినవి. ప్రభుత్వం కావాలనుకుంటే 15 ఏళ్ల తరువాత మిల్లును స్వాధీనం చేసుకోవడానికి అవకాశమిస్తూ కూడ కొన్ని బేరాలు వచ్చినవి.

చైనాకు తొలి పరాజయం

ఆఫ్రో-ఆసియా సమైక్యతా సంఘం సమావేశంలో

అల్జీర్స్, మార్చి 23:— ఆసియా, ఆఫ్రికా రాజ్యాల సమైక్యతా సంఘం సమావేశంలో చైనాకు తొలిసారిగా నిన్న పరాజయం సంభవించింది. ప్రధాన తీర్మానాలను రూపొందించడానికి సంబంధించిన ప్రత్యేక కమిటీనుంచి చైనా తొలగించబడింది.

కమిటీలో తన పేరు లేనందువల్ల, భారత దేశాన్ని కూడా అందులోనుంచి తొలగించాలని చైనా వాదించింది గాని, సమైక్యతా సంఘం సెక్రటేరియట్ దానికి ఎంతమాత్రం అంగీకరించలేదు. కమిటీలో ఇండియా సభ్యత్వాన్ని యథాతథంగా ఉంచారు.

[7 వ కాలం తరువాయి]

లాభాల ఏర్పాటును మొదలైన విషయాలను ప్రభుత్వం పరిశీలించింది. ఉత్పత్తిని పెంచడానికి పాత యంత్రాలను మార్చడానికి రు. 60 లక్షలు అవసరమని ప్రభుత్వం అభిప్రాయపడింది. సన్నరకాలు నూలు తయారుచేయడానికి అవసరమైన యంత్రాలు అక్కడలేవు. ఆకారణాలవల్ల, తనకు అందులోగల వాటాలను అమ్మివేసి, దానివల్ల వచ్చే సొమ్మును ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ వాటాలను అమ్మడంవల్ల నష్టం రాకుండా చూడాలని ప్రభుత్వం నిర్ణయించింది. వాటాలు కొన్నవారు కంపెనీకిగల అప్పులకు జవాబుదారీ వహించాలని కూడా ప్రభుత్వం భావించినదని ఆయన చెప్పారు.

ఈ వాటాలు కొనడాన్ని గురించి చాలామంది పార్టీల వద్దనుంచి దరఖాస్తులు వచ్చాయని, వారిని అందరినీ నిబంధనలు, వివరాలు అడిగిన తర్వాత తుదినిర్ణయం తీసుకోవబడుతుందని మంత్రి చెప్పారు.

ఆయుర్వేదంపై ప్లానింగ్‌కమిషన్ సలహాదారు పండిత శివశర్మ ఆదివారంనాడు డాక్టర్ లక్ష్మీపతిని బంగారుపతకంతో అలంకరిస్తున్నదృశ్యం

మతసామరస్య సాధనకు ఇండో-పాక్ మంత్రుల చర్చలు

అయూబ్‌ఖాన్‌కు నెహ్రూ ప్రతిపాదన

న్యూఢిల్లీ, మార్చి 23:—

మతసామరస్యసాధనకుగల మార్గాలనుగురించి చర్చించేనిమిత్తం ఇండియా-పాకిస్తాన్‌ల మధ్య మంత్రుల స్థాయిలో సమావేశం జరగాలని ప్రధాని నెహ్రూ ఇటీవల ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌కు వ్రాసిన లేఖలో సూచించినట్లు తెలియవచ్చింది.

ఈ లేఖకు సంబంధించిన వివరాలు ఈ పత్రికలో ఇంతకుముందే వెల్లడించబడ్డాయి. అయితే ప్రధాని నెహ్రూ మంత్రుల స్థాయిలో సమావేశం జరగాలని ఆ లేఖలో సూచించినట్లు తాజాగా అందిన వార్తలను బట్టి నేడు తెలియవచ్చింది.

ప్రభుత్వంతో సంప్రతింపులు జరిపే నిమిత్తం గతవారం ఇక్కడికి వచ్చిన భారత హైకమిషనర్ శ్రీ జి. పార్థసారథిద్వారా ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌కు శ్రీ నెహ్రూ ఈ లేఖ పంపించారు.

మత సామరస్యం నెలకొని, తూర్పు పాకిస్తాన్ నుంచి మూక ఉమ్మడిగా వచ్చిపడుతున్న కాందిశీకుల ప్రవాహాన్ని అరికట్టగలిగినట్లయితే,ఉభయ దేశాలవారినిఎదుర్కొంటున్న ప్రధానసమస్యలపై సంప్రతింపులు తప్పనిసరిగా కొన్ని సత్ఫలితాలకు దారితీయవచ్చునని శ్రీ నెహ్రూ విశ్వసిస్తున్నారు.

ఉభయదేశాలమధ్య ఉద్రిక్త పరిస్థితిని నివారించడానికి శక్తివంచనలేకుండా కృషిచేయవలసినదిగా ఇండియా, పాకిస్తాన్‌లకు భద్రతా సంఘం సభ్యులు చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని ప్రధాని నెహ్రూ ఈ లేఖవ్రాసినట్లు భావించబడుతున్నది.

ఉత్తర ప్రదేశ్‌లో ధిక్కారం కేసులో రాజ్యాంగ వివాదం

ఎలాంటి చర్య తీసుకోవలదని రాష్ట్రప్రభుత్వానికి కేంద్రం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 22:— ఉత్తరప్రదేశ్‌లో ఏర్పడిన అసాధారణ పరిస్థితిపై న్యాయ సంబంధమైన పరిస్థితి స్పష్టపడేవరకు ఎలాంటిచర్య తీసుకోవలదని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరడానికి నేడు ఇక్కడ జరిగిన కేంద్ర మంత్రి మండలి అత్యవసర సమావేశంలో నిర్ణయించబడింది.

ఉత్తరప్రదేశ్ శాసనసభ, అలహాబాదు హైకోర్టుమధ్య సంభవించిన వివాదంసందర్భంగా ఏర్పడిన పరిస్థితిపట్ల కేంద్రమంత్రిమండలి ఆందోళన వ్యక్తపరచింది. ఇట్టి సంఘటన ఇంతకు ముందెన్నడూ దేశంలో ఏ రాష్ట్రంలోనూ సంభవించలేదు.ఈవిషయంపై కేంద్రహోంమంత్రిత్వశాఖ నేడు నిర్విరామంగా కూలంకషంగా పరిశీలన జరిపిన అనంతరం ప్రథమ చర్యగా అడ్వొకేట్ జనరల్ అభిప్రాయానికై పంపింది.

ఈ సమస్యలో రెండు విషయాలున్నవి. ఒకటి — శాసనసభ హైకోర్టువలె ఒక సోషలిస్టు సభ్యునిపై సభాధిక్కారం క్రింద చర్య తీసుకోవటం — రెండవది : అలా అసెంబ్లీ శిక్ష విధించిన వానికి అలహాబాదు హైకోర్టు బెయిలు ఇవ్వటం కారణంగా అసెంబ్లీ హైకోర్టు న్యాయమూర్తులను సభ యెదుట హాజరుపెట్ట వలసిందిగా కోరుతూ తీర్మానించటం ఈవిధంగా అసాధారణమైన రాజ్యాంగ సమస్య ఉత్పన్నమైంది. శాసనసభ, హైకోర్టు అభిప్రాయాలలో ఏది సక్రమమైనదో సుప్రీంకోర్టు పరిశీలించవలసివున్నదా అనే విషయం ముందుగా నిర్ణయించవలసివుంది.

వివాదం ఏర్పడిన అంశంపై రాష్ట్రపతి రాజ్యాంగంలోని 143 సెక్షన్‌ను అనుసరించి, సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

నర్సీపట్నంలో అగ్నిప్రమాదం

ఇరువురి మృతి

హైదరాబాద్, మార్చి 23:— విశాఖపట్నం పోలీసుస్టేషన్ ప్రాంతంలోని నర్సీపట్నం గ్రామంలో గత శనివారంనాడు జరిగిన అగ్ని ప్రమాదంలో ఇరువురువ్యక్తులు మరణించారు. 340 తాటాకు గుడిసెలు తగులబడినాయి.

వాషింగ్టన్, మార్చి 22:— తూర్పు జర్మనీపై కూల్చివేయబడిన అమెరికన్ వైమానికులలో యింకా మిగిలిన యిద్దరిని కూడా త్వరలోనే విడుదల చేయనున్నామని రష్యా నేడు అమెరికాకు తెలియజేసింది.

పోలీసు ఐ. జి. పై ఆరోపణల కేసు

హైదరాబాదు నగర మేజస్ట్రేటు కోర్టులో మంత్రి శ్రీ శివరామప్రసాద్ సాక్ష్యం

హైదరాబాద్, మార్చి 23:— పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ ఎ. కె. కె. నంబియార్‌కు తాను ఎట్టి చేబదుళ్ళు ఇవ్వలేదని, అంత పెద్ద మొత్తాన్ని (35 వేల రూపాయలు) ఆయన తనకు ఎంత స్నేహితుడైనా, అధికారిఐనా చేబదులుగా ఇవ్వబోనని ఆరోగ్యశాఖామంత్రి శ్రీ వై. శివరామప్రసాద్ నేడు మూడవ నగర మేజిస్ట్రేటు శ్రీ వి. ఎ. యాదగిరిరావుకుచెప్పారు.

పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ క్రిమినల్ బెదిరింపు కేసు విషయంలో మూడవ నగర మేజిస్ట్రేటుకోర్టులో సాక్ష్యమిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

ఈ కేసు విషయంలో ప్రస్తుతం సస్పెన్షనులోవున్న నిజామాబాద్ డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ మల్లికార్జునరావు, పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్‌పై కొన్ని ఆరోపణలు చేస్తూ అప్పటి ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్యకు, పబ్లిక్‌వర్క్సుమంత్రి స్వర్గీయ అల్లూరి సత్యనారాయణరాజుకు 1960 డిసెంబరు 23 వ తేదీన లేఖలు వ్రాశారు. ఈ ఉత్తరాల ప్రతులు ఇన్‌స్పెక్టరు జనరల్‌కు కూడా సంపబడి, అందులోని ఆరోపణల పర్యవసానంగానే ఈ కేసు దాఖలు అయింది.

స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ బి. రామచంద్రరావు అడిగిన ప్రశ్నలకు శ్రీ శివరామప్రసాద్ సమాధానమిస్తూ ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ ఎ. కె. కె. నంబియార్‌ను తానెరుగుదునని, అయితే తానెట్టి చేబదుళ్ళను ఆయన కివ్వలేదని అన్నారు.

ఇన్‌స్పెక్టరు జనరల్ 35 వేల రూపాయల చేబదులు తీసుకున్న విషయం నిజమేనా అన్న ప్రశ్నకు మంత్రి ''కాదు'' అని గట్టిగా చెప్పారు.

బేగంపేటలో ఒక ఇల్లును కొనడానికి ఆయన తనవద్ద 35 వేల రూపాయలు అప్పుగా తీసుకొన్నమాట వాస్తవంకాదని కూడా ఆయన చెప్పారు.

ఇన్‌స్పెక్టరు జనరలు ఆ మొత్తానికి ఒక రసీదు పంపారా అని ప్రాసిక్యూటరు ప్రశ్నించగా, 'అసలు అప్పు ఇవ్వకపోతే, దానికి రసీదు ఎట్లా వస్తుంది ? నేనెప్పుడూ ఆయనకు ఏవిధమైన అప్పులూ ఇవ్వలేదు'' అని మంత్రిమళ్ళీ అన్నారు.

తాను ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలో చేరకముందు ఆంధ్రబ్యాంకు డైరెక్టర్లబోర్డు అధ్యక్షుడినని, ఇన్‌స్పెక్టరు జనరల్‌కు 1960లో 5 వేల రూపాయలకు ఒక ఓవర్‌డ్రాఫ్టును మంజూరు చేయవలసిందని బ్యాంకు అధికారులకు తానెప్పుడూ సిఫార్సు చేయలేదని కూడా సాక్షి శ్రీ శివరామప్రసాద్ అన్నారు.

స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటరు అడిగిన చివరిప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ తాను చల్లపల్లి రాజానని, ఆరోగ్య, వైద్యశాఖల మంత్రి నని అన్నారు. ఈ కేసు విషయంలో ఆయనను రాష్ట్ర సి. ఐ. డి. క్రైంబ్రాంచి డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ యస్. రామచంద్రన్ ఎగ్జామిన్ చేశారు.

ముద్దాయి తరఫున న్యాయవాది శ్రీ యస్. మాల కొండారెడ్డి క్రాసు పరీక్ష జరిపారు. ఆయన ప్రశ్నలకు శ్రీ శివరామప్రసాద్ సమాధానమిస్తూ తాను ఇన్‌స్పెక్టర్ జనరల్‌కు 35 వేల రూపాయల ఋణాన్ని ఇచ్చినట్లు ఆరోపణలున్న ఆకాశ రామన్న ఆర్జీని డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ యస్. రామచంద్రన్ తనకు చూపలేదని, ఆంధ్ర బ్యాంకు డైరెక్టర్లబోర్డు అధ్యక్షుని హోదాలో ఇన్‌స్పెక్టరు జనరలుకు 5 వేల రూపాయల ఓవర్‌డ్రాఫ్ట్ ఇప్పించడానికి తాను సహాయం చేశానన్న విషయానికి సంబంధించిన ఆకాశరామన్న ఆర్జీలను కూడా తనకు చూపలేదని, ఆయన కేవలం కొన్ని ప్రశ్నలడిగారని, వాటికి తాను సమాధానమిచ్చానని అన్నారు.

న్యాయవాది : అటువంటి ఆకాశరామన్న ఆర్జీలు వచ్చినపుడు మీరు క్రిందివారిపై ఎట్టి చర్యలు తీసుకుంటారో దయచేసి చెపుతారా ?

మంత్రి : అటువంటివాటిని మేము మామూలుగా చెత్తబుట్టలో పారేస్తాం.

అధికారి కూడా ఐన ఒక స్నేహితునికి ఋణమివ్వాలని మీరనుకున్నారా అని ప్రశ్నించగా, ''స్నేహితుడైతే ఫరవాలేదు. కాని సాధారణంగా నేను అంత పెద్ద మొత్తాన్ని చేబదులుగా—ఆయన అధికారి ఐనా, స్నేహితుడైనా కూడా—ఇవ్వజాల''నని మంత్రి చెప్పారు.

ప్రాసిక్యూషన్ సాక్షులలో ఒకరైన మద్రాసులోని అవినీతి నిరోధక శాఖ డైరెక్టరు శ్రీ యం. బి. కృష్ణయ్య చెట్టిని కోర్టుకు హాజరుపరచాలని పెట్టుబట్టనని ఈ దశలో శ్రీ మాల కొండారెడ్డి కోర్టుకు తెలిపారు.

శ్రీ బి. రామచంద్రరావు తాను శ్రీ చెట్టిని ప్రాసిక్యూషన్ సాక్షిగా రప్పించ బోతున్నానని ఇందుకుగల కారణాలను వివరిస్తూ, విచారణను ఏప్రిల్ రెండవ వారానికి వాయిదా వేయించవలసిందిగా కోరారు.

తరువాత మేజస్ట్రేటు కేసు విచారణను ఏప్రిల్ 8 వ తేదీకి వాయిదా వేశారు.

మతసామరస్య సాధనకై వివిధ పార్టీల సహకారం

పార్లమెంటు సభ్యులతో శ్రీ నందా చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 23:—

తూర్పు పాకిస్తాన్‌లో జరిగిన మతకలహాల దృష్ట్యా, మన దేశంలో ఏర్పడిన మత సమస్యను ఎదుర్కొనే విషయంలో నిర్దిష్టమైన చర్యలు తీసుకునే విషయంలో ప్రభుత్వంతో ప్రతిపక్షాలు ఇవ్వగల సహాయాన్ని గురించి నేడు జరిగిన అఖిలపక్ష సమావేశంలో చర్చించారు.

ఈ సమావేశాన్ని కేంద్ర హోంమంత్రి శ్రీ నందా, కొన్నిరాష్ట్రాలలోని మతైక్యపరిస్థితిని సమీక్షచేసే నిమిత్తం పరిస్థితిని ఎదుర్కోవడానికి పార్లమెంటులోని వివిధ పార్టీల నాయకుల సలహాపొందేనిమిత్తం ఏర్పాటుచేశారు.

ఈ సమావేశానికి శ్రీయుతులు భూపేష్ గుప్త, హిరేన్‌ముఖర్జీ (కమ్యూ), ఎన్. జి. రంగా, ఎం. ఆర్. మసానీ (స్వతంత్రపార్టీ), రఘునాథ్‌సింగ్, మహావీర్‌త్యాగి (కాంగ్రెసు), ఆర్. వి. బడే (జనసంఘం), వాజ్‌పాయ్ (పి. ఎస్. పి.), డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా (సోషలిస్టు), ఫ్రాంక్ ఆంథోనీ, ప్రకాశ్‌వీర్ శాస్త్రి ప్రభృతులు హాజరైనారు.

శ్రీ నందా సమావేశం ప్రారంభంలో కాందిశీకులు ఎక్కువగా పాకిస్తాన్ ప్రాంతంనుంచి రావడాన్ని ప్రస్తావించి ఇది జాతీయ అత్యవసర సమస్యగా పరిణమించిందనీ, మతసామరస్యం పెంపొందించడానికి నాయకులు ప్రభుత్వంతో సహకరించాలని విజ్ఞప్తిచేశారు.

నేటి సమావేశం చర్చలు పూర్తిగాకముందే వాయిదాపడింది.

ఈ సమావేశంలో మాట్లాడిన పార్లమెంటు సభ్యులు ఈ సమస్యను జాతీయ సమస్యగా పరిగణించాలనీ, పార్టీ రాజకీయాలు లేకుండా సమస్యను పరిష్కరించడానికి కృషిచేయాలనీ అన్నారు.

శ్రీ మహావీర్‌త్యాగి (కాం) మాట్లాడుతూ తమ తమ ప్రాంతాలలో మతసామరస్యానికి ఆ యా జిల్లా మేజిస్ట్రేట్లను బాధ్యులుగా చేయాలని అన్నారు. డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా మాట్లాడుతూ మతకలహాల సందర్భంగా జరిగిన సంఘటనల వివరాలు పూర్తిగా ప్రచురించాలని అన్నారు. శ్రీ వాజ్‌పాయ్ ప్రసంగిస్తూ అన్ని రాజకీయపక్షాలు కలిసి ఒక విధానాన్ని రూపొందించాలని అన్నారు.

శ్రీ నందా, పౌరసంఘాలు ఏర్పాటుచేయాలనే సూచనను బలపర్చినట్లు తెలిసింది. ఆ సంఘాలలో ప్రజాప్రతినిధులను కూడా చేర్చాలని ఆయన సూచించారట. సంఘటనలు ఏవైనా జరుగుతున్నట్లు తెలిస్తే వారు పోలీసులకోసం ఎదురు చూడకుండా వెంటనే ఆ ప్రాంతాలకు వెళ్లడానికి సిద్ధంగా వుండాలని ఆయన కోరారు.

ప్రభుత్వం తీసుకునే చర్యలతో ప్రజలు కూడా పూర్తిగా సహకరించాలనీ, కలకత్తాలో ప్రజలు చూపిన పట్టుదల, సమరసభావంవల్లనే పరిస్థితిని స్వల్పకాలంలో అదుపులోనికి తేవడం సాధ్యమైనదని శ్రీ నందా అన్నారు.

పాకిస్తాన్ ఎలాంటి కవ్వింపుచర్యలు జరిపినా, భారతదేశంలో ఏ ప్రాంతంలోనూ కూడా మత కలహాలు చెలరేగకూడదని ఆయన విజ్ఞప్తిచేశారు. ఇతర కారణాలు అలావుంచి, రక్షణకృషి, అభివృద్ధి కార్యక్రమాలు దెబ్బతినకుండా వుండటానికి దేశంలో మతసామరస్యం అవసరమనీ, ఇతరదేశాల సానుభూతిని, మంచితనాన్ని పొందడానికి కూడా అది తోడ్పడుతుందనీ శ్రీ నందా వక్కాణించారు.

ఇండియా వచ్చిన పాకిస్తాన్ కాందిశీకులకు పూర్తిసహాయం ఇవ్వబడుతుందని ఆయన పునరుద్ఘాటించారు.

శ్రీమతి రేణుచక్రవర్తి (కమ్యూ) మతకలహాలు ప్రారంభంకాగల సూచనలు కనిపించినట్లయితే గూండాలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

మతకలహాలు జరిగిన ప్రాంతాలలో అన్ని పార్టీలకు సంబంధించిన నాయకులు పర్యటించాలని ఆమె సూచించారు.

మతసంఘర్షణల ఫలితంగా 200 మంది మరణం

లోకసభలో శ్రీ నందా వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 23: - నిన్న సాయంత్రం వరకు యిచటకు చేరిన వార్తలనుబట్టి పశ్చిమ బెంగాల్, బీహార్, ఒరిస్సా, మధ్యప్రదేశ్‌లలో మత సంఘర్షణలవల్ల మరణించిన వారిసంఖ్య 200 వరకు ఉంటుంది. పరిస్థితులు విషమించకుండా ఉండేందుకు వలయు వివిధనివారణచర్యలు తక్షణమే గైకొనబడినవని నేడు లోకసభలో దేశీయాంగమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ప్రకటించారు. ఈ సంఘర్షణలతాకిడి బాగాతగిలిన రూర్కేలా, జంషెడ్పూర్‌లలో కూడ నిన్న ఉదయానికి పరిస్థితులు బాగా అదుపులోనికి తీసుకొని రాబడినవని శ్రీ నందా వెల్లడించారు.

న్యూయార్కు ప్రతి

న్యూయార్కు, మార్చి 23:—

క్రితం క్లోజింగ్	33.70
నేటి ఓపెనింగ్	33.60

ఉక్కు ఫ్యాక్టరీ

(1 వ పేజీ తరువాయి)

స్థాపనకు అవసరమైన వాతావరణాన్ని కల్పించుటలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమయినందున, భారీ పరిశ్రమల స్థాపనలో కేంద్రంపై ఆధారపడవలసి వస్తున్నదని విమర్శించారు. జపాన్ దేశంలోవలె తక్కువ పెట్టుబడితో పరిశ్రమల స్థాపించుటకు ప్రోత్సాహం యివ్వాలని సూచించారు.

రాజకీయ కారణాలను పురస్కరించుకొని తమకు నచ్చినవారికి సబ్సిడీలు యిచ్చుటకు వీలుగా ఖాదీబోర్డు ఒక జమీందారీగా మారిపోయిందని శ్రీ రాజగోపాలనాయుడు విమర్శించారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రసంగిస్తూ ప్రభుత్వం అసమర్థతకు పరిశ్రమలశాఖ చక్కని నిదర్శనమని అన్నారు. ప్రభుత్వరంగంలో పరిశ్రమలు జయప్రదంగా నిర్వహించబడక పోవడానికి కారణం ప్రభుత్వ యంత్రాంగంలోని లోపాలే కారణమని అన్నారు.

పరిశ్రమల జాతీయకరణ విధానాన్ని విఫలం చేయడమే ప్రభుత్వ యంత్రాంగం లక్ష్యంగా కనిపిస్తున్నదని శ్రీ వావిలాల ఆరోపించారు. పరిశ్రమల సలహా సంఘాలు సమర్థవంతంగా నిర్వహించునట్లు చూడాలని సూచించారు.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు (కమ్యూనిస్టు) చర్చను ముగిస్తూ ప్రభుత్వ పరిశ్రమల విధానం పూర్తిగా విఫలమయినదని విమర్శించారు. ప్రభుత్వ రంగంలోని పరిశ్రమలు అన్నీ నష్టంతో నడుస్తున్నట్లు లెక్కలు చూపుతున్నారని ఆరోపించారు.

పారిశ్రామిక ఎస్టేట్లలోని పరిశ్రమలకు అవసరమైన ముడి సరకులను ప్రభుత్వం సరఫరా చేయడంలేదని శ్రీ వెంకటేశ్వరరావు ఆరోపించారు.

ఆ తరువాత మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య చర్చకు సమాధానమిచ్చారు. మంత్రి ప్రసంగం అనంతరం ప్రతిపక్ష సభ్యుల కోత తీర్మానాలను వోటుకు పెట్టగా వీగిపోవడం జరిగింది. తరువాత పరిశ్రమలశాఖ డిమాండ్లను అసెంబ్లీ ఆమోదించింది.

"ముముక్షువు" పత్రికా సంపాదకుని మృతి

పెదముక్తేవి, మార్చి23 :— ''ముముక్షువు'' పత్రికా సంపాదకులును, శ్రీ శ్రీ శ్రీ సీతారామ యతీంద్రులవారి (పూర్వాశ్రమంలో)సోదరులును అయిన శ్రీమాన్ ముక్తేవి ఉడయవర్ విన్నరాశ్రమంలో పెదముక్తేవిలోని శ్రీకృష్ణాశ్రమంలో వారి 50 వ ఏట పరమపదించారు.

అజాంజాహిమిల్లు వాటాల అమ్మకానికి ప్రభుత్వ నిర్ణయం

రాష్ట్రశాసనసభలో పరిశ్రమల మంత్రిచే కారణాల వివరణ

హైదరాబాద్, మార్చి23:— వరంగల్‌లోని అజాంజాహిమిల్లులో ప్రభుత్వానికిగల ఈక్విటీ వాటాలను అమ్మాలని తీసుకున్న నిర్ణయానికిగల కారణాలను రాష్ట్ర పరిశ్రమలమంత్రి డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య రాష్ట్ర శాసనసభలో వివరించారు.

శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు (కమ్యూ) ఈ మిల్లు వాటాల అమ్మకంపై ప్రతిపాదించిన ఒక కాల్ అటెన్షన్ మోషన్‌పై మాట్లాడుతూ అది ఒక జాయింటుస్టాక్ కంపెనీ అనీ పూర్వపు హైదరాబాద్ ప్రభుత్వానికి 36 శాతం వాటాల్ని వుండేవని మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య తెలియజేశారు.

ఆ కంపెనీ పెట్టుబడిగా నూరురూపాయలు విలువగల 72,000 ల వాటాలు వున్నాయి. అందులో పూర్వపు హైదరాబాద్ ప్రభుత్వం 26,380 వాటాలను కలిగివుండేది. అంటే 36 .6 శాతం వాటాలు కలిగివుంది. ప్రిఫరెన్సు వాటాల పెట్టుబడి లనేది ల సంస్థలో లేదు అని మంత్రి తెలియజేశారు.

గతసంవత్సరం 4,669 అదనపు వాటాలు మార్కెట్‌ధరకు రు. 62 నుంచి రు. 72 వరకు రేటుమీద స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ ద్వారా కొనబడ్డాయి. ప్రభుత్వం తాను నిర్వహించే సంస్థలలో 51 శాతం వాటాలను కలిగివుండాలని అనుకున్న నిర్ణయాన్నిబట్టి అలా కొనడం జరిగింది. ఇటీవల కొన్నవాటాలతో కలిపి మొత్తం 43.10 శాతం వాటాలు అజాంజాహి మిల్లులో ప్రభుత్వానికి లభించాయి. కంపెనీకి రు. 0.03 లక్షలు 1960—61 లోనూ, రు. 2.55 లక్షలు 1961—62 లోనూ, రు. 18.11 లక్షలు 1962—63 లోనూ లాభించాయి అని కూడా మంత్రి వివరించారు.

కంపెనీకి నష్టంరావడానికిగల కారణాలు, కంపెనీలో ఉత్పత్తి అయ్యే వస్తువులపైగల

(మిగతా 2 వ కాలంలో)

కోరంలేని కారణంగా లోక్‌సభ వాయిదా

న్యూఢిల్లీ, మార్చి 23:— కావలసినంతగా కోరం లేనికారణంగా నిర్ణీతకాలానికంటె 30 నిమిషాలు ముందుగానే నేటి సాయంత్రం లోకసభను వాయిదా వేయవలసివచ్చింది.

రవాణా,కమ్యూనికేషన్ల శాఖఉపమంత్రి అహ్మద్ మొహియుద్దీన్, తన మంత్రివర్గానికి సంబంధించిన పద్దులపై జరుగుతున్న చర్చలో జోక్యం కలిగించుకోవడానికి లేవగా, ప్రతిపక్ష సభ్యుడు ఒకరు లేచి సభలో కోరంలేని విషయాన్ని స్పీకరు దృష్టికి తీసుకువచ్చారు.' కోరం'గంట మ్రోగించబడింది.

డిప్యూటీస్పీకరు శ్రీ కృష్ణమూర్తి మాట్లాడుతూ, నేడు కోరం గంటను మ్రోగించడం నాల్గవసారి అనీ, సభ్యులకోసం వేచివుండటం అసభ్యమనీ సభను రేపటికి వాయిదా వేశారు.

లోకసభలో విఫలయత్నం

(1 వ పేజీ తరువాయి)

స్పీకర్‌ను కూడా తనముందు హాజరుకావాలని రాష్ట్ర శాసనసభ నిర్ణయించే అవకాశం ప్రసక్తే ఆశ్చర్యం లేదని శ్రీ వాజ్‌పాయ్ వ్యాఖ్యానించారు.

హోంమంత్రి శ్రీ నందా యు. పి. పరిస్థితిపై క్లుప్తంగా ప్రకటన చేశారు. యు. పి. శాసనసభ నిర్ణయం గురించి తమకు సమాచారం అందిన వెంటనే, ఈ సమస్యను పరిశీలించవలసిందని అటార్నీ జనరల్‌ను కోరడానికి నిశ్చయించామని శ్రీ నందా తన ప్రకటనలో తెలియజేశారు. ఈ విషయంలో సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరడం ఎంతవరకు సబబుగా గలదో తెలియజేయాలని కూడా అటార్నీ జనరల్‌ను కోరినట్లు శ్రీ నందా పేర్కొన్నారు.

యు. పి. లో ఏర్పడిన పరిస్థితిపట్ల చాలమంది సభ్యులు ఆందోళన వెలిబుచ్చారు. కనీసం హైకోర్టు జడ్జీలు అరెస్టు కాకుండా చూస్తామని హామీ యివ్వాలని శ్రీ వాజ్‌పాయ్ చేసిన విజ్ఞప్తికి కూడా స్పష్టమైన సమాధానం రాలేదు.

యు. పి. శాసనసభ నిర్ణయాన్ని హోంమంత్రి నిలుపుదల చేయగూడదా అని శ్రీ ఆచార్య కృపలానీ ప్రశ్నించారు. కాని ఈ ప్రశ్నకు స్పీకర్ అనుమతి యివ్వలేదు.

ఆయుర్వేదవైద్యులు తప్పక చదువతగినది

రోగనిదాన పరికరములు

ఆయుర్వేద సిద్ధాంతరీత్యా ఆధునిక పరికరముల ప్రయోజనము తెలుసుకొనుటకు ''రోగ నిదాన పరికరములు'' అను గ్రంథము ప్రకటించితిమి. ప్రతి ఆయుర్వేద వైద్యుడు చదువవలెను.

థర్మామీటర్, ఫారన్‌హీట్ థర్మామీటర్, సెంటిగ్రేడ్ థర్మామీటర్, యూని—ఆరల్ స్టెతస్కోపు, బైనా—ఆరల్ స్టెతస్కోపు, స్ఫిగ్మోమనోమీటర్ (బ్లడ్‌ప్రెషర్) పెర్కషన్, నాసల్ స్పెకులమ్, వాజినల్ స్పెకులమ్, ఇయర్ స్పెకులమ్, ఆరోస్కోపు, పెన్‌లైట్, హెడ్‌మిర్రర్, ఎక్స్‌రే మొదలగు 25 యంత్రములు వినియోగించుకొను విధము చిత్రపటములతో సహా ముద్రింపబడినది. పై యంత్రములు ఆయుర్వేదరీత్యా సమన్వయ పరుపబడినవి. నేడే ప్రతికి ఆర్డరు పంపండి.

వెల : రు 2 లు. పోస్టేజి అదనము.

క్రియాకల్ప ఫార్మశీ అండ్ స్టోర్సు,
గాంధీనగరం - విజయవాడ-3.





రాత్రింబగళ్లు ఉపయోగకరమైన సరిక్రొత్త.

ఖీరా వారి 3 వస్తువులుగల సోఫా-బెడ్ సెట్

కే-ప్లాన్ ఫర్నిచర్

ఇదిగో ఖీరావారి సరిక్రొత్త తయారు ! దీనిని పగలు సోఫా సెట్‌గా వాడవచ్చును, రాత్రి అదనపు మంచముగా వాడవచ్చును. ఎలా వాడినా అది ఎంతో సౌఖ్యముగా ఉంటుంది. ఖీరావారి ఈ సోఫా-బెడ్ సెట్ సరసమైన ధరలో అభిస్తోంది ... మీ అవసరమునుబట్టి ఎంతో అనువైనది. ఇది యింట్లో చోటును మిగుల్చుతుంది. అతిథులు వచ్చినప్పుడు దీనిని మంచముగా మార్చి మీరు కాలక్షేపము చేయవచ్చును. దీని ఉపయోగమునకు మీరు ఆశ్చర్యపోతారు !

సోఫా-బెడ్, సైజు: 6 అ. x 3 అ. సైజ్ నెం. 6315 ఎ.
ఆనుకొను చేతులు లేకుండా.
దానికి సరిపడు సోఫా కుర్చీలు.
ఇంకా : సైజ్ నెం. 6315ఎ.
క్రోమియమ్ పూయబడిన గొట్టాలు అమర్చే చేతులుగలవి; 6315బి. పెయింటు వేయబడిన గొట్టాల చేతులుగలవి.

జయానంద్ ఖీరా అండ్ కంపెనీ ప్రయివేట్ లిమిటెడ్ బొంబాయి 54

Khira

భారతదేశమంతటా ఖీరావారి అధికారము పొందిన డీలర్లవద్ద లభిస్తోంది

IWT.JK 1274

అధికారము పొందిన డీలర్లు అండ్ స్టాకిస్టులు.
విజయవాడ : శ్రీరామా కార్పొరేషన్, ఏలూరు రోడ్డు, పో. బా. నం. 303, మరియు పోర్టుగేటు, రాజమండ్రి: విశాఖపట్నం : కెవిఁయర్ ఏజన్సీస్, మెయిన్ రోడ్డు.

బాపట్లసమితి ఉపాధ్యాయసంఘం కార్యవర్గం

బాపట్ల, మార్చి 22:— బాపట్ల సమితి ప్రాథమికోపాధ్యాయులు గత సోమవారం ఇచ్చట జరుపుకొన్న సభలో 1964—65 సంవత్సరమునకు వారి సంఘానికి యీ క్రింది కార్యవర్గాన్ని యెన్నుకొన్నారు.

శ్రీ యన్. అరుణరావు అధ్యక్షుడు, శ్రీ యన్. ప్రకాశం ఉపాధ్యక్షుడు, శ్రీ వి. జీవన్ కార్యదర్శి, శ్రీ యన్. శ్రీరామరెడ్డి సహాయ కార్యదర్శి, యింకా 11 మంది సభ్యులు.

కొవ్వూరుతాలూకా ఎన్. జి. ఓ. ల నిరసన

కొవ్వూరు, మార్చి 23:— తాలూకా ఎన్. జి. వో ల సంఘం, ఉపాధ్యాయ సంఘంస్థానిక సంస్థలలోని నాలుగవ తరగతి ఉద్యోగులసంఘం సంయుక్తంగా శుక్రవారం యిక్కడ నిరసనదినం జరిపారు.

కరువుభత్యం, పెంచాలనీ జీతాలలోవుంటున్న వ్యత్యాసాలు తొలగించాల.., ఉద్యోగ నిబంధనలను సంస్కరించాలనీ తీర్మానాలు జరిగాయి. (మ. వి.)

బోర్డు ఆయుర్వేద పరీక్షల గైడ్

1964 మే 30, 31 తేదీలలో పరీక్షలు జరుగును. ఫీజులు ఏప్రిలు 15 నుండి పంపుకొనవచ్చును. దరఖాస్తులు రిజిస్ట్రార్ పంపుతున్నారు. చేరనివారు వ్రాయవచ్చును.

గైడులో సిలబసు, పాఠ్యగ్రంథములననుసరించిన ప్రశ్నలు, సమాధానములు.
జరిగిన 6 పరీక్షలకు చెందిన ప్రశ్నలు—సమాధానములు గలవు.
బోర్డు పరీక్షలకు అన్ని విధముల ఉపయుక్తమైనది.
ప్రతి రు. 6 లు, పోస్టేజి అదనము.

శ్రీ యాకల్ప ఫార్మశీ అండ్ స్టోర్సు.
గాంధినగరం, విజయవాడ—3.

సంగ్రహ ప్రకటనలు

రబ్బర్ స్టాంపు

రబ్బర్ స్టాంపు తయారు చెయ్యటం పోస్టు ద్వారా నేర్పబడును. తమిళంలోగాని, ఇంగ్లీషులో గాని వ్రాయండి.

N. S. Subramaniam, 1, Main Road, Villapuram, Madurai-12 (S. I.)

ట్రెయినింగు

రైల్వే, పోస్టల్, ఆర్మీ డిపార్టుమెంటులలో నెలకు రు. 120 నుండి రు. 225 వరకు జీతము పొందుటకు టెలిఫోన్ ఆపరేటర్లుగను, టెలిగ్రాఫిస్టులుగను, వైర్‌లెస్ ఆపరేటర్లుగను ట్రెయినింగ్ యివ్వబడును. (S.S.L.C. Matric XIIth Class Pass,Fail or appear) విద్యార్థిని, విద్యార్థులు కావలెను. వివరములకు రు. 1—00 ఎం. ఒ. పంపవలెను.

T. APPARAO, U. T. T. COLLEGE, Nandyal, Kurnool (Dt.)

అమ్మకమునకు

చెడిపోయిన, పనికిరాని సరుకులు, కార్బన్ బ్లాక్, రసాయనములు, వాటర్ ప్రూఫు గుడ్డ, నైలన్/రేయన్ తాడు, హై—టెన్సైల్ తీగలు, చిత్తుకాగితం, ఎయిర్‌బ్యాగ్, రబ్బరువేస్టు వగైరా పెద్ద మొత్తములు అమ్మకమునకు. మద్రాస్ రబ్బర్ ఫ్యాక్టరీ—పర్చేజ్ డిపార్టుమెంట్ భూత్ బిల్డింగ్సు, మద్రాసు—2, ఫోన్ 84243

పుస్తకములు

తెలుగులో కొత్తకాటేజి ఇండస్ట్రీస్ పుస్తకం. దీనిలో వివిధ చిన్న తరహా లాభసాటి పరిశ్రమలు వివరింపబడ్డవి. 854 పేజీలు. రు 13—50 ఇంగ్లీషులో రు 10—50 పోస్టేజి రు. 1—61

COTTAGE INDUSTRY (P.N. 90) P.B. 1262. Jumna Road. Delhi.

LEGAL NOTICE

COURT OF SMALL CAUSES, MADRAS.

S. C. No. 6800 of 1963

The Bombay Company (Private) Ltd. .. Plaintiffs.

Vs

M/s. United Mica Industries, Gudur, and three others. .. Defendants.

To

N. S. Reddy, 3rd Defendant.
P. R. D. Reddy, 4th Defendant, Partners of United Mica Industries, Gudur.

THE above suit for the recovery of Rs. 869.85 nP. due from the defendants on dealings is posted for hearing on 28-3-1964 at 11 A.M. before H. H. the Second Judge. Failing defendants appearance the suit will be heard exparte.

K. C. JACOB & S. K. L RATAN,
Counsel for Plaintiffs.

నోటీసు

విజయవాడ ... కోర్టులో

P OS 1/64

శెట్టు భోగలవాల్ ధర్మదాసు ఫరం బాంకర్సు: వారి వెంకటేశ్వర రరైసుమిల్లు కంట్రాక్టర్సు కంపెనీ విడుదోలు: యింకా 17 మంది.

ప్రతివాదులు.

వాది పెద్ద ప్రతివాద్ల కంట్రాక్టర్సు కంపెనీ వారు వ్యాపారము నిమిత్తం వాదివద్ద ది. 20—12—62 వ తేదీన రు.10,000—00 ప. పై. లుటున్నా, ది. 14—2—63 వ తేదీ రు. 10,000 కున్న పై కంపెనీ కంట్రాక్టర్సు ఫరంవారు వాది ఫరంకు వ్రాసి యిచ్చిన 29—12—61వ తేదీ పార్టనర్‌షిప్ లెటరు ప్రకారం పై కంపెనీఫరం మేనేజింగు పార్టనర్సుఅయిన బొమ్మారెడ్డి గంగిరెడ్డి, కె. శివరామకృష్ణయ్యగార్లు ప్రోనోట్లను వ్రాయించి యిచ్చినారు. సదరు రెంటు ప్రోనోట్ల బాకీ అసలు ఫాయిదాల క్రింద వసు కంపెనీవారు యిచ్చిన వసూళ్ల పోను శేషించిన బాకీ అసలు ఫాయిదాలు రు. 1,7881—00 న. పై. లకు, వసు సెంబరున దావా దాఖలు చేయగా ప్రతివాద్లకు నోటీసులు కొంతమంది పుచ్చుకొని యున్నారు. 6 వ ప్రతివాది తమ్మె క్రిష్ణవేణికుమారి, 13. కనగాల రామకృష్ణయ్య, 14. కొల్లి క్రిష్ణారెడ్డి, 16 పీరమాచనేని చౌదరి, 18 కలపాల అప్పారావు గార్లు నోటీసులు పుచ్చుకొనకుండ ఎగ్గాయిండు చేయుచున్నందున పేపరులో ప్రచురించుటకుగాను ది. 6—4—64కు వేయబడినది. ఆరోజు పుదయం 10గంటలకు పై కోర్టుకుహాజరయి, మీకుగల ఆక్షేపణలు కోర్టువారికి మనవిచేసుకొనవలయును. లేనిచో మీ పరోక్షమందు యెక్సుపార్టీ డిక్రీపాస్ చేయబడును.

C. V. S. RAMAKRISHNA,
వాది తరపు అడ్వకేటు, విజయవాడ.

ప్రకటన

మద్రాసు వచ్చినప్పుడు మైలాండ్సులో బసచేయండి. అత్యుత్తమమైన భోజనము, వసతి. ఐస్ హౌస్ రోడ్, ట్రిప్లికేన్, మద్రాసు—5.

టెండరు నోటీసు

డోకిపర్రు పంచాయతీ

కృష్ణాజిల్లా, డోకిపర్రు పంచాయతీ తాలూకు యీ క్రింది వివరింపబడిన పనులు చేయుటకు గాను పంచాయతీ కార్యనిర్వహణాధికారిచే ది 30—3—64 వతేది మధ్యాహ్నము 2 గంటల లోగా సీల్డు టెండర్లు తీసుకొనబడును. సదరు టెండర్లు అదేతేదీన 2—30 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. ప్రతి టెండరు దారు 5% డిపాజిటు చెల్లించి రశీదు టెండరుతో జతపరచవలయును. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

1. పంచాయతీ ఆఫీసు బిల్డింగు రిపేరుచేయుట.
   ఎస్టిమేటు మొత్తము రూ. 4,400—
   ధరావతు రూ. 220—
2. సోమయ్య చెర్వుకు రివిట్‌మెంటు బాగు చేయుట.
   ఎస్టిమేటు మొత్తము రూ. 1200—
   ధరావతు రూ. 60—

(సం) యు. నాగేశ్వరరావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ప్రకటన

ఇందుమూలముగా తెలియచేయున దేమనగా మాక్లయింటు శ్రీతాడిమళ్ల సత్యనారాయణశర్మ, మకాం లాలాపేట, సికింద్రాబాదుగారి మూడవ కుమారుడు శ్రీ తాడిమళ్ల సుబ్రహ్మణ్యబ్రహ్మాజీరావు సుమారు 2 సం. లనుండి కొన్ని దురభ్యాసములకులోనై, మాయమాటలు చెప్పుట యితరులనుండి దగాచేసి కొంతసైకము తీసికొనుట వగైరాచర్యలు జరుపుచున్నాడు. అతను తన మామ శ్రీ అత్తిలి సుబ్రహ్మణ్యంతో మా క్లయింటువద్దకువచ్చి స్టాంపులు అంటించిన కాగితములపై సంతకములు చేయించుకొని పారిపోయిన సంగతి ది 30—12—63 వ తేదీని నిడదవోలు పోలీసులకు, ది 23—1—64 వ తేదీ ఆంధ్రప్రభలో ప్రచురించియున్నారు. లోగడ 7—8—62 న మాక్లయింటు జబ్బుతోనుండి, పరిమ్మైన వ్యక్తులలో లేనిసమయములో సదరు బ్రహ్మాజీరావుకొన్నిదస్తావేజులుకూడ వ్రాయించుకొని రిజిస్టరీ చేయించినట్లు తెలియవచ్చినది. చిరకాలమునుండి మాక్లయింటు శ్రీరామాలయమునకు కైంకర్యముచేసియున్న భూమికూడ వ్రాయించుకొనివారిరైతులను బాధించుచున్నట్లు తెలిసినది. ది 17—1—64 రాత్రి 9 గం. లకు మాక్లయింటుభార్య లక్ష్మమ్మను మోసపుచ్చి, మనస్సుమార్చి యింటినుండి, వారికి చెప్పకుండా తీసికొనివెళ్ళి, ఆమెచే ది 3—3—64 న ఒక అక్రమదస్తావేజు రిజిస్టరీచేయించినట్లు యిప్పుడే తెలియవచ్చినది. అందులోని యిల్లు, దొడ్డి సామానుతోసహా మాక్లయింటుభార్య శ్రీమతి లక్ష్మమ్మగారు యిదివరలో ది 17—1—64 న మాక్లయింటు రెండవకుమారుని భార్య శ్రీమతి అరవిందకుమారికి సమస్త హక్కుభుక్తములతో దానపట్టా వ్రాయించి, రిజిస్టరీ చేసియున్నది. దానిలోని భూమి ఆర్.ఎస్. నం. 332 ఆఫ్ తాడిమళ్ల యు 3—23 సెంట్లలో 2—42 లు మాక్లయింటు ఆభూమిదావాలో వుండగా వారి భార్యపేర వ్రాసిన దస్తావేజుచెల్లదని దానిలో 1/3 వంతు 1—7 2/3 సెంట్లు మాత్రమేమాక్లయింటుకు చెల్లునని లోగడ కోర్టువారు తీర్పుయిచ్చియున్నారు. గాన మాక్లయింటుభార్య లక్ష్మమ్మగారిచే ది 3—3—64 న వ్రాయించుకొన్న దస్తావేజులు చెల్లనేరవు. అట్టి రిజిస్ట్రీలు చెల్లనేరవని ఆయా వ్యక్తులకున్నూ, యితనికి మాక్లయింటు రిజిస్టరీనోటీసులుయిచ్చి తగుచర్య తీసికొనుచున్నారు. అట్టి దస్తావేజులుగాని, స్టాంపులపైన సంతకముచేసిన కాగితములుగాని ఎంతమాత్రము చెల్లనేరవు. అట్టివానినిచూపి, అతడు ఎవరినైనా కొనమనిగాని, డబ్బుయివ్వమనిగాని కోరినయెడల దానికి మాక్లయింటుగాని, వారి ఆస్తులపైగాని ఎట్టి బాధ్యత హక్కు లేదని యెల్లరకు యిందుమూలముగా తెలియపరచడమైనది.

ఎమ్. రాంమోహనరావు,
బి. జానకిరామారావు,
ఎమ్. వీరభద్రరావు,
ఎడ్వొకేట్లు,
3242, రాష్ట్రపతిరోడ్డు, సికింద్రాబాద్.



అమ్మకంపన్ను నుంచి పుస్తకాలు, పత్రికలు మినహాయింపు

ఇది ఏప్రిల్ 1 నుంచి అమలులోనికి రానున్నట్లు ప్రభుత్వం ప్రకటన

హైదరాబాద్, మార్చి 23:— అన్ని పుస్తకాలను పత్రికలను 1964 ఏప్రిల్ 1 లగాయతు అమ్మకంపన్ను విధింపునుంచి మినహాయిస్తూ రాష్ట్రప్రభుత్వం ఒక ప్రకటన జారీచేసింది.

నేడు రాష్ట్ర శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీఎ. పర్వేశ్వరరావు (సి. డి. ఎల్. ఎఫ్.) ప్రభృతుల ప్రశ్నలకు సమాధానం ఇస్తూ ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ఈ విషయం తెలియజేశారు.

ఇది — అది అని లేకుండా అన్నిరకాల పుస్తకాలను అమ్మకంపన్ను విధింపునుండి మినహాయించడం జరిగినదని ముఖ్యమంత్రి విస్పష్టం చేశారు.

శ్రీ సలాహుద్దీన్ (మజ్లిస్): సమాచార, ప్రజాసంబంధాల శాఖలో ఆంధ్రప్రదేశ్ పత్రిక ఉర్దూ ప్రతులలో ఎక్కువభాగం వార్తాపత్రికల ఏజెంట్లకు ఇవ్వకుండా చిత్తు కాగితాల క్రింద అమ్మబడుతున్నాయి.

ముఖ్యమంత్రి: పత్రికను సరఫరా చేయడం లేదని విచారడుగుతున్నారు. అది వేరే ప్రశ్న.

హైదరాబాద్ పాఠశాలలలో ప్రవేశంకోరే వారందరికీ ప్రవేశం కల్పించబడుతున్నదని డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు (కాంగ్రెస్) అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు తెలియజేశారు.

స్వర్ణకారుల పిల్లలకు 11 వ తరగతి వరకు ఉచితంగా చదువుకునే సౌకర్యాలు కల్పించబడినవని, అయితే అట్టి పిల్లల తండ్రి ఉపాధి కోలుపోయినట్లు, ఏడాదికి రు. 1800 లకు తక్కువ ఆదాయం కలవాడైనట్లు వారు ఒక సర్టిఫికేటును హాజరు పరచవలసి ఉన్నదని శ్రీ పి. రాజగోపాలనాయుడు (స్వతంత్ర) ప్రశ్నకు సమాధానం ఇస్తూ విద్యామంత్రి వివరించారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యకు (ఇండి) జవాబిస్తూ విద్యామంత్రి, ఇండియాలో ఇంజనీరింగ్, వైద్య, వ్యవసాయ, పశువైద్య శాస్త్రాలు చదువుకునే విద్యార్థులు సాధారణమైన శక్తిసామర్థ్యాలను మించి ఉన్నవారైనట్లయితేవారికి వడ్డీ లేకుండా ఋణాలు ఇవ్వబడినవని, అయితే తగినంతగా సాధనాలు లేనందున ఈకార్యక్రమం ఇంకా సక్రమంగా సాగించడానికి వీలుపడలేదని అన్నారు.

శ్రీ సి. డి. నాయుడు (స్వతంత్ర) ప్రశ్నకు జవాబిస్తూ శ్రీపి. వి. జి రాజు, పి. యు. సి. ని రద్దుచేసి దానిస్థానంలో తిరిగి ఇంటర్మీడియెట్ కోర్సును ప్రవేశపెట్టే విషయం ప్రభుత్వం పరిశీలిస్తున్నదని తెలియజేశారు.

శ్రీ ఎన్. వెంకటస్వామికి (సి. డి. ఎల్. ఎఫ్.) సమాధానం ఇస్తూ ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ శివరామప్రసాద్, శ్రీమతి పి. ఆదెమ్మ అనే ఆమె ఆస్పత్రిలో ప్రసవించిన అనంతరం ఆమె మంగళసూత్రం కనుపించడం లేదని చెప్పబడే విషయమై పోలీసులు దర్యాప్తు చేశారని, కానీ ఆచూకీ తెలియనందున కేసు అంతటితో సమాప్తం చేయడం జరిగిందని తెలియజేశారు.

శ్రీ వావిలాల: ఇలాంటి సంఘటనే మరొకటి ఇటీవల ఉస్మానియా ఆస్పత్రిలో కూడా జరిగినట్లు తెలియవచ్చింది. మరి ఇకముందైనా ఇట్టివి నిరోధించడానికి ప్రభుత్వం ఎట్టి చర్యలు తీసుకుంటున్నది?

మంత్రి: రెండవ సంఘటనను గురించి శ్రీ వావిలాల ఒక కాల్ అటెన్షన్ తీర్మానం ప్రవేశపెట్టారు. దానికి నేను సమాధానం ఇస్తాను. సాధారణంగా స్త్రీల వంటిమీద నగలన్నీ తీసి వాటిని భద్రపరచడం జరుగుతున్నది. కానీ 'మంగళసూత్రం' పవిత్రమైనది కావడంవల్ల వంటిమీది నుంచి తీయడానికి వీలులేదు. అప్పుడప్పుడు ఎవరో వాటిని దొంగిలించడంజరుగుతున్నది.

పరిశ్రమల మంత్రి డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య, శ్రీ పి. సత్యనారాయణకు (సి. డి. ఎల్. ఎఫ్.) సమాధానం ఇస్తూ, గనులలో దిగి పనిచేసే కొందరు కార్మికులకు ఉచితంగా శిరస్త్రాణాలు సరఫరా చేయవలసినదిగా గనుల చీఫ్ ఇన్‌స్పెక్టర్, సింగరేణి బొగ్గు గనుల కంపెనీ మేనేజిమెంటు వారికి సలహా ఇచ్చారని, అవిధంగానే ఇప్పటి వరకు 500 శిరస్త్రాణాలు కార్మికులకు సరఫరా చేయబడిన వని, 'స్టాకు' వచ్చిన తరవాత ఇంకా అట్టివి కార్మికులకు సప్లయ్ చేయడం జరుగుతుందని వివరించారు.

శ్రీ కె. బుచ్చయ్యకు (సి. డి. ఎల్. ఎఫ్.) జవాబిస్తూ పరిశ్రమల మంత్రి, తృతీయ ప్రణాళికా కాలంలో సింగరేణి బొగ్గు గనుల విస్తరణ కార్యక్రమాన్ని గురించి వివరించారు.

ఆంధ్రప్రదేశ్‌లోని బొగ్గుగనుల నుండి రాష్ట్ర పరిశ్రమలకు అవసరమైన బొగ్గును కేటాయించడానికి కేంద్రం ... మంత్రి తెలియజేశారు. ... రాష్ట్ర ప్రభుత్వం కృషి ఫలితంగా సింగరేణి బొగ్గు గనులకు ...

రాలు తీర్చడానికి డిప్యూటీ కోల్ కంట్రోలర్ (కలకత్తా) సమ్మతించారని ఆయన అన్నారు.

వెనుకబడిన తనాన్ని గురించి నిర్ణయించేటప్పుడు కులం ప్రాతిపదికగా కాక, ఆర్థికపరిస్థితి ప్రాతిపదికగానే వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి పరిగణనలోనికి తీసుకోవాలని ప్రభుత్వం నిశ్చయించిందని పంచాయితీ నిషేధశాఖ మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు శ్రీపి. రాజగోపాలనాయుడికి తెలియచేశారు.

మునిసిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య, శ్రీ ఎన్. వెంకటస్వామికి సమాధానం ఇస్తూ హైదరాబాద్‌లోని గాంధి భవన్ ట్రస్ట్, ధర్మకార్యాలకు ప్రజోపయోగకరమైన పనులకు ఉద్దేశించబడిన సంస్థ కనుక తాము కార్పొరేషన్‌కు ఎట్టి ఆస్తిపన్నుచెల్లించనక్కరలేదని గాంధిభవన్ మేనేజింగ్ ట్రస్టీ వాదన చేస్తున్నాడని, ఈవిషయం ఇప్పుడు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని చెప్పారు.

యుద్ధ విరమణ శ్రేణి వద్ద పాక్ కాల్పులు

భద్రతాసంఘం సమావేశం జరిగే వరకు సంభవమని శ్రీ మీనన్ హెచ్చరిక

జమ్మూ, మార్చి 23:—"కాశ్మీర్‌సమస్యపై చర్చకు భద్రతా సంఘం తిరిగి మే అయిదవ తేదీని సమావేశం జరిపేలోపుగా జమ్మూ — కాశ్మీర్ యుద్ధవిరమణ శ్రేణిలో సంఘర్షణలు జరగవచ్చునని మాజీ భారత రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నిన్న హెచ్చరించారు.

పాకిస్తాను ఇండియాను బెదరించడానికి పశ్చిమ రాజ్యాలదే బాధ్యత అన్నారు. ఇంపీరియలిస్టులు తప్పుకుంటే పాకిస్తాన్ ఏవిధంగాను బెదిరించజాలదని ఆయన అన్నారు.

కాశ్మీర్ ఇండియాలో అంతర్భాగమనే మాటకు యిక తిరుగులేదనీ, ఈ విషయంలో కాశ్మీర్ ప్రజలు చేసుకొన్న నిర్ణయాన్ని మార్చే అధికారం పార్లమెంటుకు కూడా లేదనీ ఆయన అన్నారు.

పాకిస్తాన్‌ను ప్రోత్సహిస్తూ ఇండియాకు చిక్కులు కలిగిస్తున్న రాజ్యాలు ఇండియాపట్ల స్నేహభావంతో ప్రవర్తించడంలేదన్నారు. నష్టపడ్డ ప్రాంతాన్ని తిరిగి స్వాధీనం చేసుకొనడానికి యిక యుద్ధం చెయ్యరాదనే ఇండియా నిశ్చయించుకొన్నప్పటికీ పాకిస్తాన్ ఇండియా మనుగడకే ముప్పు తెచ్చిపెడుతున్నదని, ఒకవేళ పాకిస్తాన్ భారత భూభాగంలో ప్రవేశించడానికి కొత్త ప్రయత్నాలు చేస్తే స్వీయరక్షణకై మనం యుద్ధవిరమణ శ్రేణిని దాటవలసి వుంటుందనీ శ్రీ మీనన్ హెచ్చరించారు.

కాశ్మీర్ ప్రధాని శ్రీ సాదిక్ బసలో నేషనల్ కాన్ఫరెన్స్‌కు చెందిన శాసనసభ సభ్యుల నుద్దేశించి ప్రసంగిస్తూ పాకిస్తాన్, మరి కొన్ని రాజ్యాలు ఇండియా చిక్కులలో వున్నట్లు భావిస్తున్నందున రాబోయే మాసాలలో కాశ్మీర్ విషయంలో కొత్త చిక్కులు ఎదురుకావచ్చు" నని ఆయన అన్నారు.

జమ్మూ—కాశ్మీర్ హైకోర్టులో ప్రభుత్వోద్యోగాలనుంచి తప్పించబడిన 97 మంది ఉద్యోగుల తరపున రేపు వాదించడంకోసం శ్రీ వి. కె. కృష్ణ మీనన్ నేడు వచ్చారు.

పదవులనుంచి తొలగించబడిన ఉద్యోగులు, మాజీ ఆర్థిక మంత్రి శ్రీ డోగ్రా, ప్రధాని శ్రీ సాదిక్ ఆయనను విమానాశ్రయం వద్ద కలుసుకొన్నారు.

ఆతర్వాత శ్రీ మీనన్, శ్రీ సాదిక్‌లు కాశ్మీర్‌లోని ప్రస్తుత రాజకీయ పరిస్థితిని గురించి చర్చించారు.

కాశ్మీర్‌లో రాజకీయ పరిస్థితులు

నేషనల్ కాన్ఫరెన్స్ వర్కింగ్ కమిటీ చర్చ

జమ్మూ, మార్చి 22:— కాశ్మీర్‌లోని తాజా రాజకీయ పరిస్థితిని గురించి నేషనల్ కాన్ఫరెన్సు కార్యవర్గం నేడు కాన్ఫరెన్సు అధ్యక్షుడు శ్రీ బక్షీగులాం మహమ్మద్ ఇంటిలో 150 నిమిషాల పాటు అత్యవసర సమావేశం జరిపింది. ... ప్రధాని శ్రీ సాదిక్, ఆర్థిక మంత్రి శ్రీ త్రిలోచన్ దత్తు కూడా హాజరైనారు.

కాశ్మీర్ ప్రజలు స్వయం నిర్ణయాధికారం యివ్వాలంటూ కాశ్మీర్ కార్యాచరణ సంఘం చేసిన తీర్మానాన్ని, దానిని శ్రీ మౌలానా సయ్యద్ మసూదీ ఆమోదించడాన్ని గురించి కార్యవర్గం చర్చించింది. దీనిపై శ్రీ బక్షీ, సాదిక్‌లు భిన్నాభిప్రాయాలను వెలువరించారు.

కార్యాచరణ సంఘం తీర్మానం తీవ్రమైనదని, జాతీయ వ్యతిరేక వర్గాల వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని శ్రీ బక్షీ సూచించగా, కార్యాచరణ సంఘం విషయంలో అంతా ఆలజడి ఏదీ నగత్యంలేదనీ, వారిపల ఏదైనా ప్రమాదం ఏర్పడేవరకు వేచివుండదగునని అన్నారు.

ఈ తీర్మానాన్ని ఆమోదించకుండానే కార్యవర్గం సమావేశం ముగిసిన ఏ ఆర్డర్ ముగిసింది.

హిందుస్థానీ కర్ణాటక సంగీత సంప్రదాయాలు

ఇచ్చిపుచ్చుకునే పద్ధతిలో వర్ధిల్లాలని సూచన

విజయవాడ, మార్చి 23:— హిందుస్థానీ, కర్ణాటక సంప్రదాయాలు రెండూ ఇచ్చిపుచ్చుకునే పద్ధతిలో వర్ధిల్లవలెననీ, ఔత్తరాహులు కర్ణాటక సంగీతాన్ని, దాక్షిణాత్యులు ఉత్తరాదివారి సంగీతాన్ని విని ఆనందించడం నేర్చుకోవాలనీ నిన్న విజయవాడ రామమోహన్ గ్రంథాలయ భవనంలో జరిగిన తాన్‌సేన్ వర్ధంతిసభకు అధ్యక్షతవహిస్తూ శ్రీ నీలంరాజు వెంకటశేషయ్యగారన్నారు.

విజయవాడ కనకదుర్గా కళాసమితివారు ఏర్పాటుచేసిన పై సభలో మాట్లాడుతూ శ్రీ వెంకట శేషయ్యగారు ఇంకా ఇలా అన్నారు: "రెండు మూడు శతాబ్దాలనుంచి హిందుస్థానీ, కర్ణాటక సంగీత సంప్రదాయాలు వేర్వేరుగా వర్ధిల్లినా, శారంగదేవుని సంగీత రత్నాకరంనాటి వరకు ఉత్తర, దక్షిణ భారతాలకు కూడా ఒకే శాస్త్రం వర్తించినట్టు చరిత్రనుబట్టి తెలుస్తున్నది.

"ఒకే తల్లి బిడ్డలవంటి ఈ రెండు సంగీత సంప్రదాయాలకు పరిపూర్ణ సాహిత్యం అవసరం. ఔత్తరాహ గాయకులు కర్ణాటక గానాన్ని, దక్షిణదేశ విద్వాంసులు హిందుస్థానీ సంగీతాన్ని కూడా అభ్యసించడం అభిలషణీయం. ఇందువల్ల ఉభయులకు మేలు చేకూరుతుంది. రెంటిలోని మంచిని గ్రహించడానికి వీలౌతుంది. ఇదేవిధంగా శ్రోతలు కూడా ఉభయ సంప్రదాయాలను విని ఆనందించగలిగి వుండాలి. భావ సమైక్యతకిది సాయపడ గలదు."

తాన్‌సేన్, త్యాగరాజుల జీవితాలకు సంబంధించిన రెండు అద్భుత సంఘటనల నుదహరించి, స్వార్థరహితులైన కళాకారులకు సార్వభౌములను కూడా లెక్కచేయుడని, తన కళకే సార్వభౌమిత్వాన్ని సాధించగలడని, ఏ కాలంలోనైనా కళకు స్వాతంత్ర్యం అవసరమని, అందుకు ప్రజలూ ప్రభుత్వం కూడా తోడుపడాలని అధ్యక్షులన్నారు.

సమితి కార్యదర్శి శ్రీ కృష్ణమూర్తి వందన సమర్పణ పిదప, శ్రీ ముస్తాబ్ అలీ సితార్ (ఏడుసు 11 ఏళ్లు) వాద్యంలో తన నైపుణ్యాన్ని ప్రదర్శించి శ్రోతలను ముగ్ధులను గావించారు. ప్రక్కవాద్యం తబలాను శ్రీ దిలావర్ హుస్సేన్ (ఏడుసు 16 ఏళ్లు) వాయించారు.

శ్రీ అవసరాల సూర్యారావు మృతికి సంతాపం

రాజమండ్రి, మార్చి 23:— శ్రీ అవసరాల సూర్యారావు మృతికి శ్రీ పఢాల రామారావు తమ సంతాపాన్ని యిలా తెలియచేస్తున్నారు:—

"ఆంధ్రప్రభ ఉపసంపాదకునిగా పనిచేస్తున్న శ్రీ అవసరాల నాకు గురుతుల్యుడు.

ఆయన 'ఆకాశదీపాలు' కథలో మొపాసా కోవలోకి వస్తాయి. 'పంజరం' నాటకరచనతో ఆంధ్రనాటక రంగానికి కొత్త కాంతిని ప్రసాదించారు. ఆయన గేయాలుఏట్సు కవితతో పోల్చవచ్చు. ఆయన అనువదించిన ముల్కరాజు ఆనంద్ "కూలీ" ఆయన రచనలకు మచ్చుతునక. శ్రీ పింగళితో కృషిచేసి సమగ్ర పలనాటి వీరచరిత్రను ఆంధ్రావనికి అందించిన సారస్వతోపాసకుడాయన. గురజాడవారి రచనలను రేయింబవళ్ళు కృషిచేసి వరుసగా ఏడు సంపుటాలను అందించాడు. గురజాడవారి కన్యాశుల్కం అసలు గ్రాంధికంలో వ్రాయబడిం ది అన్ని ఇంగ్లీషులో ప్రచురించడం పాశ్చాత్యులముందు మన ఆంధ్ర సారస్వత హీనతను ప్రదర్శించినట్టే అవుతుందని కొందరు లేవదీసిన వితండవాదనలన్నీ శ్రీ అవసరాల ఎదుర్కొని దాని అమూల్యతను కాపాడారు.

ముక్కుపచ్చలారని ముద్దుబిడ్డలను ఇలా విడిచి పిన్నవయస్సులోనే ఆయన వెళ్ళిపోయారు. ఆయన ఆత్మ శాంతించుగాక! ఆ భార్యాపిల్లల భవిష్యాన్ని ఆంధ్రప్రజలు మరవకుందురుగాక!

తీరని లోటు

కాకినాడ, మార్చి 23:— శ్రీ జ్ఞానానంద యిలా వ్రాస్తున్నారు. శ్రీ అవసరాల సూర్యారావు హఠాన్మరణం ఆంధ్ర పభ పత్రికా ముఖాన చదివి నిశ్చేష్టితుడనయ్యాను. మానవతా వాదులైన శ్రీ సూర్యారావుగారి అకాలమరణం తెలుగు సాహిత్యరంగానికి తీరనిలోటు.

పశ్చిమ ఒరిస్సాలో పోలీసు కాల్పులు

అయిదుగురు గాయపడినట్టు వార్త

భువనేశ్వర్, మార్చి 23:— పశ్చిమ ఒరిస్సాలోని పారిశ్రామిక పట్టణమైన రాజ్‌గంగ్‌పూర్‌లో నిన్నరాత్రి అల్లరి మూకలు ఒక యింటికి నిప్పుపెట్టడానికి ప్రయత్నిస్తుండగా పోలీసులు కాల్పులు జరిపినట్టు నేటి ఉదయం ఇక్కడికి చేరిన అధికారవార్తలు తెలుపుతున్నవి.

అయిదుగురికి గాయాలు తగిలాయి.

కాల్పులలో ఎవరైనా చనిపోయినట్టు, అధికారరీత్యా ఇంతవరకు ఎట్టి సమాచారం తెలియలేదు.

రూర్కెలాలో కాల్పులు

ఒకని మృతి, ముగ్గురికి గాయాలు

భువనేశ్వర్, మార్చి 23:— రూర్కెలా నగరంలో నిన్నరాత్రి కర్ఫ్యూవిధించిన ప్రాంతంలో అల్లరి చర్యలకు తలపడిన గుంపులను చెదరగొట్టడానికి సైనికులు కాల్పులుజరపగా ఒక వ్యక్తి మరణించినట్టు, ముగ్గురికిగాయాలు తగిలినట్టు నిన్న అర రాత్రితర్వాత ఇక్కడికి చేరిన అధికార వార్తలు తెలుపుతున్నవి.

కర్ఫ్యూ ప్రాంతంనుంచి వైదొలగిపోవలసినదిగా సైనికులు చేసిన హెచ్చరికలను అల్లరి మూకలుపాటించకపోవడంతో కాల్పులుజరిగాయి.

సైనికులు మొత్తం 7 సార్లు కాల్పులు జరిపారని, తర్వాత అల్లరి మూకలు అక్కడినుంచి కదిలి వెళ్ళిపోయాయని ఈ వార్తలు వివరించాయి.

రూర్కెలాలోను, పరిసరప్రాంతాలలోను అల్లర్లలో చనిపోయిన వారిసంఖ్య 62 వరకుపెరిగింది. కొత్తగా తొమ్మిదిమంది చనిపోయినట్టు, నిన్న వార్తలు చేరాయి.

రూర్కెలాలో శాంతి, భద్రతల పరిరక్షణ బాధ్యతను స్వీకరించిన సైనికసిబ్బంది నిన్నటినుంచి సమీపప్రాంతమైన బిస్రాలో అధికారాలు స్వీకరించింది.

రూర్కెలాలో నిన్న పగలు ఎటువంటిసంఘటన జరుగలేదు. పాతపట్నంలో మాత్రం సైనికులు రెండుస్థలాలలో రెండుసార్లు కాల్పులు జరిపారు. ఎవరికీ ఎట్టినష్టాలు సంభవించలేదు.

సుందర్‌ఘర్‌లో లూటీలు, గృహదహనాలు

పట్టణంలో కర్ఫ్యూవిధింపు

భువనేశ్వర్, మార్చి 23:— సుందర్‌ఘర్ జిల్లాకేంద్రస్థానమైన సుందర్‌ఘర్ పట్టణంలో లూటీలు, గృహదహనాలు పెచ్చుపెరిగిపోవడాన్ని పురస్కరించుకొని నిన్నరాత్రి నుంచి అక్కడ కర్ఫ్యూ విధించబడినట్టు అధికారవార్తలు వెల్లడిస్తున్నాయి.

పంచదార కోటా తగ్గింపు

రాష్ట్రాలకు శ్రీ థామస్ హెచ్చరిక

మద్రాసు, మార్చి 23:— ఈ సంవత్సరం పంచదార ఉత్పత్తి, యింతకుముందు అంచనా వేయబడిన 27 లక్షల టన్నులకు తగ్గినట్లయితే రాష్ట్రాలకు పంచదార పంపకంకోటాలు బహుశః తగ్గవచ్చునని కేంద్ర ఆహార ఉపమంత్రి శ్రీ ఏ. థామస్ నిన్న పత్రికా విలేఖరులతో అన్నారు.

పండుగలూ, పబ్బాల కొరకు సంవత్సరం పొడవునా అదనంగా విడుదల చేయబడుతున్న లక్ష టన్నుల పంచదారతో కలుపుకుని యిప్పుడు నెలకు 1,90,000 టన్నుల పంచదార విడుదల చేయబడుతున్నది.

ఈ సంవత్సరం పంచదార ఉత్పత్తి 26, 27 లక్షల టన్నులుండ గలదని అంచనా. ఈ అంచనాకు ఉత్పత్తి ఏమాత్రం తగ్గినా రాష్ట్రాలకు కోటా ప్రకారం పంచదార అందచేయడం సాధ్యం కాకపోవచ్చును.

ఎగుమతి కుద్దేశింపబడిన మూడు లక్షల టన్నులపంచదారలోమూరెండున్నరలక్షలే ఎగుమతి అయ్యే సూచనలు కనపడుతున్నందున మిగిలిన 50 వేల టన్నుల పంచదార దేశంలో వాడకానికి ఉపయోగించుకోవచ్చునని కూడా శ్రీథామస్ అన్నారు.

ఇంజనీర్ కొండలరావు విజయవాడలో సన్మానం

విజయవాడ, మార్చి 23:— ... నీరింగ్ కార్పొరేషన్‌లో మెకానికల్ ... పనిచేస్తున్న శ్రీ కరిపురపు కొండలరావు కేంద్రప్రభుత్వంతరుపున రష్యాలో సంవత్సరాలు ప్రత్యేక శిక్షణ పొంది, తిరిగి వచ్చిన సందర్భంలో ... వార్డు కమలానెహ్రూ గ్రంథాలయం పేట పాలకవర్గం ఇటీవలం తేనీటివిందు ...

సన్మానసభకు పురపాలక సంఘాధ్యక్షులు యన్. ఎ. ఖుద్దూస్ అధ్యక్షత వహించారు. శ్రీయుతులు జి. యన్. రాజు, ... చైతన్య, గుడివాడ పెర్రాజు, పి. ... మూర్తి, కృష్ణమూర్తి, శ్రీమతి ... కొండలరావును కొనియాడుతూ ప్రసిద్ధ ఇంజనీరుగా పేరుపొందాలని ఆశిస్తూ ప్రసంగించారు.

శ్రీ బెల్లాని దుర్గారావు వందన సమర్పణ చేశారు.

పట్నాల అప్పారావుగారి జాతీయ గీతంతో ముగిసినది.

ఢిల్లీ, మార్చి 23:— పాకిస్తాన్ దినోత్సవం సందర్భంగా ప్రెసిడెంట్ ఎస్. రాధాకృష్ణన్ పాక్ ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్‌కు అభినందన సందేశం పంపించారు.





రేడియో

బుధవారం - మార్చి 25
శక 1886 - చైత్ర 5

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6—45 భక్తిరంజని: కృష్ణకర్ణామృతగానం, 6—55 సూక్తిముక్తావళి, 7.00 తె. వా., 7—15 సి. హెచ్. సీతాంబరాచారి 7—45 సి. ఎస్. రామలింగం: సితార్, 8—15 లలితసంగీతం, 8—30 ఆర్. రాధ, ఆర్. నాగలక్ష్మి. మధ్యాహ్నం: 1—00 మహిళాసమాజం, పుష్టికి పదార్థములు, ఆహారము—విహారము డాక్టర్ సలహాలు, 1—30 రవిశంకర్: సితార్, 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ బి ఎలో, 2—20 హైదరాబాద్ బి ఎలో, సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు, 6—15 ప్రస్తుతాంశం 7—00 తె. వా., 7—30 హైదరాబాద్ బిఎలో, 8—00 జేబుదొంగ నాటిక, 8—30 సి. ఎస్ రామలింగం: సితార్, 10—15 సి. ఎస్. రామలింగం: సితార్.

హైదరాబాద్ - బి 89.42 మీ

మధ్యాహ్నం: 2—00 వాతావరణ సూచన, ఎ. కె. సి. నటరాజన్: క్లారినెట్, సాయంత్రము: 6—00 హైదరాబాద్ ఎ ఎలో, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 సి. హెచ్. సీతాంబరాచారి, 8—00 హైదరాబాద్ ఎ ఎలో 8—30 వీణాయుగళం: నిలయవిద్వాంసులు, 9—25 వివిధసంగీతం, 10—00 ఆర్. రాధ, ఆర్. నాగలక్ష్మి.

విజయవాడ - 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—45 భక్తిరంజని, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 చతురంగం, కదంబ కార్యక్రమము, 7—30 వేదుల సుబ్బులక్ష్మి: వయొలిన్, 8—15 లలితసంగీతం, 8—30 హైదరాబాద్ ఎలో, మధ్యాహ్నము: 12—30 కార్మికుల కార్యక్రమము: వీరవరంవరాగాలిపళ్ళ భారత వర్షం—పంజాబ్, 1—00 మహిళాసమాజం, 1—30 ఫిల్మ్ సంగీతం, 1—50 తె. వా., సాయంత్రము: 6—00 స్థానికప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 నేటివిశేషం, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, పెరటి కూరగాయలు, నారదం పురాణం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—45 లలిత సంగీతం, 8—00 నాటిక, 8—30 వాద్య బృందము, 9—25 మణిమాల, 9—45 లలిత సంగీతము, 10—00 వేదుల సుబ్బులక్ష్మి: వయొలిన్.

మద్రాస్ - ఎ 416.7 మీ

ఉదయం: 6—45 మంగళగానం, 7—05 ... 7—30 ... ఎస్. వెంకటరామయ్య వయొలిన్, 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 1—30 గానమంజరి, 1—50 వాతావరణ సూచన, గీతమంజరి, సాయంత్రము: 5—30 ఎమ్. మురుగేశన్: వయొలిన్, 8—00 టి. ఆర్ రామనాథ భాగవతార్, 8—30 మద్రాస్ బిఎలో, 8—55 వాద్యసంగీతం, 9—00 టి. ఆర్. రామనాథభాగవతార్, 9—30 పదం, జావళి: టి. బృంద, టి. ముక్త, 10—30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మద్రాస్ - బి 211.3 మీ

ఉదయం: 6—45 మద్రాస్ ఎఎలో, 7—00 తె. వా., 7—15 వాద్యగోష్ఠి, మధ్యాహ్నం: 12—00 కార్మికుల కార్యక్రమము, 1—00 కదంబం, 1—40 గీతమంజరి, 1—50 తె. వా., సాయంత్రము: 6—50 కదంబం, 7—00 తె. వా., 7—15 బృందగానం, 7—30 ఎస్. పి. రాము, ఎస్. పి. శారద, 7—45 విజ్ఞాన వీధులు సమీక్ష, 8—00 జేబుదొంగ నాటిక, 8—30 ఎస్. పి. రాము, ఎస్. పి. శారద, 10—35 ప్రసార సమాప్తి.

ప్రాథమిక ఆరోగ్యకేంద్ర భవన ప్రారంభం

వరంగల్, మార్చి 20:— అదనపు భూమి శిస్తునుగురించి ప్రతిపక్షాల నాయకులు చేస్తున్న ప్రచారాలకు వివాదాలకు ప్రజలు మోసపోకూడదని బుధవారంనాడు నర్సంపేట తాలూకాలోని గిరాయిలో ప్రాథమిక ఆరోగ్యకేంద్ర భవనానికి ప్రారంభోత్సవం జరుపుతూ రెవిన్యూమంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి హెచ్చరించారు. ప్రతిపక్షాల ఆందోళనకు ఆస్కారంలేదని, ప్రజాదరణ అవసరంలేదనిఆయన వక్కాణించారు.

ప్రజల వినియోగార్థం ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి పథకాలను ప్రారంభించిందని వాటి ప్రయోజనాలను ప్రజలంతా పుష్కలంగా అనుభవించాలని కూడా మంత్రి వక్కాణించారు.

సభాగతులకు శ్రీ ఇ. అక్కారెడ్డి స్వాగతం పలికారు. జిల్లాపరిషత్తు చేర్మన్ శ్రీ పి. ధర్మారెడ్డి సభకధ్యక్షత వహించారు. జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వి. వెంకటరెడ్డి కలెక్టరు శ్రీ కె. సుబ్బారావు ప్రభృతులు ప్రసంగించారు.

ఖురదారోడ్‌లో దివ్యజీవన మండలి వార్షికోత్సవము

ఖురదారోడ్, మార్చి 16:— శ్రీ స్వామి శివానందసరస్వతీమహరాజ్ దివ్యజీవనసంఘ స్థానిక శాఖ వార్షికోత్సవం సౌత్ ఈస్టు ఇన్‌స్టిట్యూటు ఆవరణలో జరిగింది.

సభకు శ్రీ ఎన్. సి. మహాపాత్రో (డివిజనల్ అక్కౌంట్సు ఆఫీసర్) అధ్యక్షత వహించారు ఆధ్యాత్మికతత్వమునుగూర్చి ఆయన ప్రసంగించారు. ప్రార్థనా గీతములు, శ్రీ పేరిసూర్యనారాయణ గానముచేశారు. శాఖాధ్యక్షులైన శ్రీ వెంకట నరసింహం, మహిళాశాఖాధ్యక్షురాలైన శ్రీమతి తాత శ్యామలాంబ, కార్యదర్శి శ్రీ నాగ ఏరపు వెంకటరమణమూర్తి, కార్యదర్శిని శ్రీమతి శివరమాపాణి సభలో పాల్గొన్నారు.

పెరిగిపోతున్న ధరవరలను అరికట్టాలి

నెల్లూరుసభలో అభ్యర్థన

నెల్లూరు, మార్చి 22:— ఎన్. జి. వో. ల సంఘం, అయిదవతరగతి ఉద్యోగులసంఘం, జిల్లా ఉపాధ్యాయ ఫెడరేషన్, నెల్లూరు మునిసిపల్ ఉపాధ్యాయులసంఘం సంయుక్తాధ్వర్యాన స్థానిక పురమందిరంలో మొన్న సభ జరిగింది.

విపరీతంగా పెరిగిపోతున్న ధరవరలను అరికట్టాలని, కరవుభత్యం అయిదునుంచి పది రూపాయలకు పెంచాలని కోరుతూ సభ తీర్మానించింది శ్రీయుతులు కె. సుందరరాజారావు, ఎస్. రామకృష్ణయ్య (యం. ఎల్. సి.) వి. అనంత రామయ్య, వై. శివరామమూర్తి, ప్రభృతులు తీర్మానానికి అనుకూలంగా ప్రసంగించారు.

ధరవరలను అదుపులో వుంచేందుకు మార్గాలను సూచించవలసిందిగా శ్రీయుతులు పి. సి. రెడ్డి, పి. లక్ష్మణగుప్త (మునిసిపల్ చైర్మన్), ప్రభుత్వోద్యోగులను, ఉపాధ్యాయులను కోరారు. (మ. వి.)

'తెలుగుభాషాచరిత్ర' ఆవిష్కరణ

గుంటూరు, మార్చి 18:— తెలిసిన విషయంనుంచి తెలియని విషయాన్ని తెలుసుకోటానికి చేసేప్రయత్నం, పరిశోధన. భాషావిషయం కూడా అంతే. "తెలుగుభాషాచరిత్ర" అను ఆ గ్రంథం ఇట్టి శ్రేణికి చెందిందే అని శ్రీ మొక్కపాటి నరసింహశాస్త్రి గుంటూరు బ్రహ్మానందమఠములో ఉగాదినాడు జరిగిన సభలో అధ్యక్షస్థానంనుంచి పలికినారు. గ్రంథాన్ని అచ్చువేసిన 'బుక్ ఆఫ్ ఇండియా'ను గ్రంథకర్త శ్రీ టి. భాస్కరరావును ఆయన అభినందించారు.

"గ్రంథాన్ని శ్రీ జమ్ములమడక మాధవరామశర్మ ఆవిష్కరించారు. పవిసకాలంలో పాశ్చాత్యులు ద్రావిడ భాషావాదాన్ని బయలుదేర దీశారని ఆ గ్రంథంగూడా ఆ పరంపరలో చేరుతుందని ఆ వాదానికి అనుగుణంగా, సులభంగా, సుస్పష్టంగా 'తెలుగుభాషచరిత్ర' రచనసాగిందనీచెప్పుతూ సంస్కృత సంప్రదాయవిశేషాన్ని ఆయన ప్రశంసించారు. శ్రీయుతులు వావిళాల సోమయాజులు, చతుర్వేదుల సత్యనారాయణశాస్త్రి, శ్రీ జంధ్యాల పాపయ్యశాస్త్రి ప్రసంగించారు.

బుక్స్ ఆఫ్ ఇండియా సంస్థవారిపక్షాన శ్రీ అలపాటి వెంకటరావు గ్రంథకర్త శ్రీ టి. భాస్కరరావును, శ్రీ మాధవరామశర్మను ఉపన్యాసకులకు సన్మానించారు.

శ్రీ భాస్కరరావు కృతజ్ఞత చెప్పారు. సామాన్య పాఠకునికి ఆన గ్రంథం సంతృప్తిని గలిగించగలదని చెప్పి గ్రంథంలోని 'ముందుమాట'ను చదివి శ్రీ భాస్కరరావు వినిపించారు. (మ. వి)

రేపాలలో లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

రేపాల, మార్చి 16:— నల్లగొండజిల్లా హుజూర్‌నగర్‌తాలూకా రేపాలగ్రామంలో గత నెల 23 వ తేదీనుండి ఈనెల ఏడవతేదీవరకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు జరిగాయి.

ఈ సందర్భంలో స్థానిక 'గ్రామవెలుగు నాట్యమండలి' నాలుగురోజులు సప్తమవార్షిక నైజాంవిక మహోత్సవాలు ప్రదర్శనలు నిర్వహించింది. శ్రీయుతులు చింతలపాటి బుచ్చివెంకటేశ్వర శర్మ, మామిడిపూడి ఆనందం, ఎ. ఆర్. కృష్ణ, పి. శ్రీరామశాస్త్రి, కోదాటి రంగారావు, డి. విశ్వనాథరాయణ, అక్కిరాజువాసుదేవరావు, తిమ్మరాజు సీతారామారావు, కోదాటి నారాయణరావు ప్రభృతులు ఉపన్యసించారు.

వివిధ నాటకసమాజాలు 'అగ్గిగుండేలు', 'ఏకలవీరసమ్మకు, 'స్వార్థత్యాగులు', 'తోడునీడ', 'బొంకిరి' 'అగ్నిపరీక్ష', 'ప్రేమసాగరమథనం', మొదలగునాటికలు, నాటకాలు యితర వినోద ప్రదర్శనలు జరిగాయి.

మాధవపెద్దివెంకట్రామయ్య స్మారక కళామందిరం

నిడుబ్రోలు, మార్చి 19:— 'గురుతుల్యులు స్వర్గీయ మాధవపెద్ది వెంకట్రామయ్య స్మృతి చిహ్నంగా నిర్మించబడుతున్న "శ్రీ వెంకట్రామ కళామందిరం"కు శంకుస్థాపనచేసే అవకాశం గలగడం నా అదృష్టం, అని గతమంగళవారం ఇచ్చటికి సమీపంలోవున్న బ్రాహ్మణ కోడూరులో స్వర్గీయ మాధవపెద్ది వెంకట్రామయ్య స్మారక కళామందిరానికి శంకుస్థాపన చేస్తూ శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు అన్నారు. ఇచ్చట జరిగిన వివిధ నాటక, నాటిక, ఏకపాత్రాభినయ పోటీలలో గెలుపొందిన కళాకారులకు శ్రీ వెంకటేశ్వరరావు బహుమతులు పంచారు.

ఈ నాటక కళామందిరం నిర్మాణానికి గ్రామస్థులు రు. 5,000 విరాళం ఇచ్చారు. సభకు గుంటూరు హిందూ కాలేజి కమిటీ అధ్యక్షులు శ్రీ మాధవపెద్ది హనుమంతరావు అధ్యక్షత వహించారు. శ్రీ దాసరి తిరుమలరావు, శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావుకు సన్మానపత్రం సమర్పించారు. శ్రీయుతులు రామినేని భీమారావు, వాడ్రేవు సత్యనారాయణ ప్రసంగించారు. శ్రీ చిన్నం హనుమయ్య, శ్రీ శివస్వామి పద్యాలు చదివారు. శ్రీ తాళ్ళూరి కృష్ణమూర్తి వందన సమర్పణ చేశారు.

దుర్యోధన ఏకపాత్రాభినయ పోటీలలో నిడుబ్రోలు పి. బి. యన్. కళాశాల లైబ్రేరియన్ శ్రీ కట్నూరి బాపయ్య చౌదరి ప్రథమ బహుమతి పొందారు.

క్షయరోగుల వినియోగార్థం ఆటవస్తువుల బహూకరణ

విశాఖపట్నం, మార్చి 21:— స్థానిక క్షయ ఆస్పత్రిలోని రోగుల వినియోగం నిమిత్తం యిక్కడి రెడ్‌క్రాసు శాఖ రెండు, 'కేరం బోర్డు'లను బహూకరించింది. ఆస్పత్రి సూపరింటెండెంటు డాక్టరు టి. ఆంజనేయులు నాయుడుకు రెడ్‌క్రాసు శాఖ కోశాధికారి శ్రీ కంచర్ల రామకృష్ణారావు అందజేశారు. (మ. వి.)

ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో గత శుక్రవారంనాడు ప్రెసిడెంట్ డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ రాష్ట్రకవి మైథిలీశరణ్ గుప్తకు శాలువను బహూకరించినప్పటి చిత్రం

సమితులు పరిశ్రమలు నిర్వహించాలి

తాడేపల్లిగూడెంలో సూచన

తాడేపల్లిగూడెం, మార్చి 17:: 20లక్షల రూపాయల పెట్టుబడితో ప్రతిసమితి, ఒక మధ్యరకం పరిశ్రమ నిర్వహించినట్లయితే అన్ని సమితులకు ఆర్థికస్థాయి పెరుగుతుందని, ప్రజాస్వామికం విజయవంతం చేసేందుకు పంచాయతీ సమితుల అధ్యక్షులంతా న్యాయంగా, ఉత్సాహంతో పనిచేయాలని శ్రీ చింతలపాటి వరప్రసాదమూర్తిరాజు గణపవరం పంచాయతీసమితి నిర్మించిన సమావేశం హాలుకు ప్రారంభం చేస్తూ అన్నారు.

శ్రీ తుమ్మలపల్లి వీరభద్రరావు, శ్రీ యన్. మృత్యుంజయరావు, శ్రీ జె. వెంకట్రామయ్య శ్రీ వి. కె. డి. వి. సత్యనారాయణరాజు, శ్రీ మూర్తిరాజు ప్రసంగించారు.

శ్రీయుతులు యన్. గోపాలకృష్ణమూర్తి (జిల్లా ప్రజాసంబంధశాఖాధికారి) తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి ప్రభృతులు కూడానమావేశంలో పాల్గొన్నారు.

శ్రీ సురేంద్రనాథ్ (బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసరు) వందన సమర్పణ గావించారు.

దివ జ్ఞానసమాజంలో శ్రీ జాన్ కోట్స్ ప్రసంగం

విజయవాడ, మార్చి 21:— దివ్యజ్ఞానసమాజం యూరోపియన్ ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ జాన్ కోట్స్, స్థానిక దివ్య జ్ఞాన సమాజ భవనంలో ఇటీవల సమాజ విధానాన్ని ఆవిష్కరించారు.

సభకు శ్రీ ఎ. సూర్యనారాయణ మూర్తి అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ యన్. సి. రామానుజాచార్యులు సభాగతులకు స్వాగతం చెప్పారు.

మనం ప్రపంచిక జీవితాన్ని యథాతథంగా అర్థం చేసుకోవాలి, దివ్యజ్ఞాన సమాజ భవితవ్యం, సభ్యుల త్యాగం, అంగీకారం పైన ఆధారపడి వుంటుందని శ్రీ కోట్స్ అన్నారు.

తరువాత బెజవాడ మెడికల్ అసోసియేషన్ హాలులో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యాన జరిగిన సభలో శ్రీ కోట్స్ ఉపన్యసించారు. ఈ సభకు శ్రీ కె. యస్. రామన్ అధ్యక్షత వహించారు.

శాశ్వతమైన జీవ ప్రసారాన్ని ఆనందమయం చేసి ప్రపంచాన్ని వైభవోపేతంగా పునర్నిర్మించడం మానవుడికి సాధ్యమౌతుంది. దీనికి నిరంతరం కృషి జరగాలి అని శ్రీ కోట్స్ వచించారు.

రాజమండ్రిలో స్వతంత్రపార్టీ సత్యాగ్రహం

రాజమండ్రి, మార్చి 19:— జాతీయ సత్యాగ్రహ సమితి ఆధ్వర్యాన నిన్న సాయంత్రం శ్రద్ధానంద ఘాటులో శ్రీ పైండా వెంకట నారాయణ అధ్యక్షతన ఒక బహిరంగసభ జరిగింది.

రాష్ట్ర స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ గౌతు లచ్చన్న ఇక్కడుండి ఈ సత్యాగ్రహ సమితి 'పల్లెలలోకి ఈ సత్యాగ్రహ దళాలను పంపి అదనపు భూమిపన్ను కట్టవలదని రైతాంగానికి బోధిస్తూ గ్రామమునసబుల ఇళ్ళ వద్ద పికెటింగు చేయగలదని చెప్పారు. శ్రీ జి. వి. ఎల్. నరసింహారావు సత్యాగ్రహానికి సానుభూతి చూపవలసిందని కోరారు.

డాక్టర్ ఏ. బి. నాగేశ్వరరావు ప్రజలంతా సత్యాగ్రహాన్ని బలపర్చాలని అభ్యర్థించారు. శ్రీ ఈదర కొండలరావు వందన సమర్పణ చేశారు.

పిఠాపురంరాజా కళాశాల వార్షికోత్సవం

కాకినాడ, మార్చి 21:— పిఠాపురం రాజా ప్రభుత్వ కళాశాల వార్షికోత్సవం గురువారంనాడు వర్తకంపన్నుల డిప్యూటీ కమిషనరు శ్రీ టి. వేదాంతం అధ్యక్షతను జరిగింది. కాలేజి ఉపాధ్యాయుడు శ్రీ ఆర్. కృష్ణమూర్తి స్వాగతం చెప్పారు.

ఆయా పోటీలలో నెగ్గిన విద్యార్థులకు యోగ్యతాపత్రాలను డిప్యూటీకమిషనరు సతి డాక్టరు (శ్రీమతి) టి. అచ్యుతం బహూకరించారు. (మ. వి.)

గూడూరులో 5 మంది అరెస్టు

గూడూరు, మార్చి 21:— అదనపుభూమి శిస్తుకు రాజ్యాంగచట్ట సవరణకు, నిరసనగా నిన్న యిక్కడ హర్తాళ్ జరిగింది.

తాలూకా ఆఫీసువద్ద సత్యాగ్రహం జరిపినందుకు శ్రీయుతులు వాకాటి రమణారెడ్డి, వి. శేషగిరిరావు, అచ్యుతరామయ్య, హరిరామయ్య పద్మనాభం అరెస్టు చేయబడ్డారు. (మ. వి.)

'మహిళాసంఘాలు, నర్సరీ పాఠశాలలు నెలకొల్పాలి'

గుడివాడసభలో సూచన

గుడివాడ, మార్చి 19:— భారతీయ గ్రామీణ మహిళాసంఘం కృష్ణాజిల్లా కార్యాలయానికి ఉగాదినాడు స్థానిక శ్రీనివాసమహల్‌లో శ్రీమతి కొమ్మరాజు పద్మావతీదేవి ప్రారంభోత్సవంచేశారు. భారతీయ గ్రామీణ మహిళాసంఘం, కృష్ణాజిల్లా చైర్మన్ శ్రీమతి ముసునూరి కస్తూరిదేవి స్వాగతం పలికారు. ప్రారంభోత్సవసభకు విజయవాడ మాంటిసోరి స్కూలు ప్రిన్సిపాల్ శ్రీమతి వి. కోటేశ్వరమ్మ అధ్యక్షత వహించారు.

శ్రీమతి కస్తూరిదేవి ప్రసంగిస్తూ స్త్రీల రాజకీయ, ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక అభివృద్ధికి కృషిచేయడం యీసంఘం లక్ష్యమనీ స్థానిక మహిళాసంఘాలన్నీ దీనికి అనుబంధ సంస్థలుగా చేరవచ్చుననీ అన్నారు. శ్రీమతి సూరపనేని మనోరమాదేవి, శ్రీమతి పుద్దిరంగ నాయకమ్మ, శ్రీమతి ఎర్నేని శేషమాంబ కూడా ప్రసంగించారు.

సభాధ్యక్షురాలు శ్రీమతి కోటేశ్వరమ్మ దేశ జనాభాలో సగంభాగమైన మహిళలు ఇట్టి సంఘాలద్వారా సమైక్య కృషిచేయాలని భారతీయ గ్రామీణ మహిళామండలి తిరువూరు తిరువూరు ప్రాంతంలో లోక కార్యక్షేత్ర కార్యక్రమాలు నడుపబడుతున్నాయని చెప్పారు. మహిళాసంఘాలు విరివిగా నర్సరీ స్కూళ్ళను ప్రారంభించాలని ఆమె సూచించారు. శ్రీమతి కస్తూరిదేవి వందన సమర్పణ చేశారు.

సంస్కృత, హిందీ విద్యాలయ వార్షికోత్సవం

భీమవరం, మార్చి 22:— స్థానిక ఆంధ్ర సంస్కృత హిందీ విద్యాలయ చతుర్థ వార్షికోత్సవం ఆంధ్ర సారస్వతపరిషత్ హైదరాబాద్‌లో జూలైలో జరుపబోవు పరీక్షలకు బోధన తరగతులకు ప్రారంభోత్సవం యిచ్చట జరుపబడినది. శ్రీ వై. విఠల్‌రావు ఈ సభకు అధ్యక్షత వహించారు.

గౌరవకార్యదర్శి శ్రీ యన్. వి. కె. సుబ్బరాజు ఈవిద్యాలయం నాలుగు సంవత్సరాలుగా చేసిన కృషిని వివరించారు. ఆంధ్ర సారస్వత పరిషత్, హైదరాబాద్ 'విశారద' పరీక్షలో ఉత్తీర్ణులైనవారు హైస్కూళ్ళలో తెలుగు పండితులుగా పనిచేయుటకు అర్హులుగా ప్రభుత్వం గుర్తించినట్లును, అందువలన ఈ సంస్థ ఆవశ్యకతను వివరించారు.

శ్రీయుతులు కలిదిండి నరసింహరాజు, యం. వి. ప్రభాకరరావు, పండిత చిరంజీవి, సూర్యనారాయణ రాజు, తెలుగుపండితుల కొరతను వివరించి, ఈవిద్యానిలయ సేవను ప్రశంసించారు.

శ్రీ గన్నాబత్తుల నారాయణమూర్తి పరీక్షలలో ఉత్తీర్ణులైనవారికి యోగ్యతా పత్రప్రదానం గావించారు. (మ. వి.)

గడియారం అపహరణ

ఎర్రుపాలెం స్కూలులో

ఎర్రుపాలెం, మార్చి 22:— ఎర్రుపాలెం జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలో దొంగలుపడి రు. 200 ఖరీదైన గోడగడియారమును, రేడియో స్వీకరును యీమధ్య దొంగిలించినారు. ఈ సందర్భంలో మధిర పోలీసులు దర్యాప్తు చేయుచున్నారు. ఇట్టి దొంగతనములు ఇతర స్కూళ్ళలోగూడా జరుగుచున్నట్లు తెలియుచున్నది (మ. వి.)

విస్సన్నపేటలో గ్రామసహాయకుల శిక్షణ శిబిరం

విస్సన్నపేట, మార్చి 19:— విస్సన్నపేట పంచాయతీ సమితి ఆధ్వర్యాన కృష్ణారావుపాలెం గ్రామంలో స్త్రీ సహాయకుల శిక్షణ శిబిరం నిర్వహింప బడింది. శ్రీమతి కె. సావిత్రమ్మ (సమితి స్థాయీ సంఘం సభ్యురాలు) జెండా ప్రతిష్ఠాపన చేశారు. తరువాత శ్రీ కరెడ్ల వెంకటేశ్వర్లు (బ్లాకు డెవలపుమెంటు ఆఫీసరు) శిక్షణ శిబిరానికి ప్రారంభోత్సవం చేశారు. శ్రీమతి పాల నారాయణమ్మ అధ్యక్షత వహించారు. శ్రీ కరెడ్ల వెంకటేశ్వర్లు సమితి అధ్యక్షుడు శ్రీ వి. బి. వెంకట్రావు, శ్రీ పాల పుల్లారెడ్డి, కుమారి కె. వి. సుబ్బమ్మ, శ్రీమతి యన్. విమల ప్రసంగించారు.

శ్రీమతి విట్నూరి సోమమ్మ వందన సమర్పణ చేశారు.

ఎన్. జి. ఓ. జీతం అభివృద్ధి సమస్య

కోర్టుద్వారా పరిష్కరింపబడగలదట

కాకినాడ, మార్చి 22:— జీతాల విషయంలో ఉత్పన్నమవుతున్న సమస్యలను కోర్టుల ద్వారా తాము పరిష్కరించుకోవలసిన అగత్యం చివరికి వస్తున్నదని, ఈవిషయమై అనుభవజ్ఞులు విపులుల కూడా యిట్టి సలహానే అందిస్తున్నారని రాష్ట్ర ఎన్. జీ. వో. ల సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ ఎల్. బి. రామకృష్ణారావు వక్కాణించారు.

ఎన్.జీ. వోలు, సెకండరీ ఎలిమెంటరీటీచర్లు, పంచాయతీరాజ్, నాల్గవతరగతి ఉద్యోగులు తమ జీతాల సందర్భంలో ప్రభుత్వం ఎట్టి సముచిత నిర్ణయాన్ని చేయనందుకు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనదిన ప్రదర్శనల సందర్భంలో జరిగిన సభలో ఆయన అలా వక్కాణించారు.

ఈ సభకు ఎన్. జి. వో. ల జిల్లా సంఘాధ్యక్షుడు శ్రీ వి. వి. సీతారామయ్య అధ్యక్షత వహించారు. పట్టణశాఖ అధ్యక్షుడు శ్రీ కె. రామమూర్తి, కార్యదర్శి శ్రీ వై. రామచంద్రమూర్తి, పంచాయతీరాజ్ సిబ్బంది సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ వి. సి. హెచ్. శర్మ యింకా ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు సభలో పాల్గొన్నారు.

ప్రభుత్వ సంస్థలలోను ప్రభుత్వ సహాయక సంస్థలలోను పనిచేస్తున్న వారు ఉపాధ్యాయ సంఘాలు, యివన్నీ ఒకే సంఘంగా త్వరలోనే రూపొందింపబడగలవని రాష్ట్ర ఎన్. జి. వో. ల సంఘం ఉపాధ్యక్షుడు వక్కాణించారు.

పెద్ద హోదాలవారితో జీతాల కమిషన్‌ను వేయాలని దీనికి హైకోర్టు జడ్జి అధ్యక్షుడుగా వుండాలని చేర్మన్ శ్రీ రామకృష్ణారావు వక్కాణించారు. (మ. వి.)

పాక్ సేనల దౌర్జన్యానికి ఖమ్మంముస్లింల నిరసన

ఖమ్మం, మార్చి 20:— ఖమ్మం 'నేషనల్ ముస్లిం ఫోరమ్' సమావేశం యీమధ్య శ్రీ సికిందర్ మొహసిన్ అధ్యక్షతన ఇక్కడ జరిగింది. తూర్పుపాకిస్తాన్‌లో ఇటీవల భారత సరిహద్దుల్లో పాక్‌సేనల సన్నాహాన్ని తీవ్రంగా నిరసిస్తూ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. జమ్మూలో పాక్‌సేనలు భారతసేనలపై దాడిచేస్తూ ఘోరమైన కాల్పులు జరిపించి భారత భూభాగంలోకి ప్రవేశించడాన్ని కూడా తీవ్రంగా ఫోరంసభ్యులు నిరసించారు. జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో ఇటీవల ఏర్పడిన నూతన ప్రభుత్వాన్ని అభినందించారు. (మ. వి.)

విజయనగరంలో పొట్టి శ్రీరాములు జయంతి

విజయనగరం, మార్చి 20:— స్వర్గీయ పొట్టి శ్రీరాములు జయంత్యుత్సవం, మొన్న సేవా సమితి ఆధ్వర్యాన స్థానిక ప్రకాశం పార్కులో జరిగింది. సభకు శ్రీ నారాయణం విశ్వనాథం అధ్యక్షత వహించారు. శ్రీయుతులు వసంతరావు బ్రహ్మాజీరావు, పేరి నరసింహశాస్త్రి, డి. వెంకటేశ్వరరావు, పసుమర్తి సుబ్బారావు, పి. ఎస్. నారాయణరావు, వేదురుమూడి వెంకట్రావు ప్రసంగించారు. శ్రీ చెళ్ళపిళ్ళ బ్రహ్మాజీరావు వందన సమర్పణ చేశారు. (మ. వి.)

వాణిజ్య నిర్వహణలో శిక్షణ

మచిలీపట్నం, మార్చి 19:— హైదరాబాద్‌లోని కేంద్ర—చిన్నతరహా పరిశ్రమల సర్వీస్ ఇన్‌స్టిట్యూట్‌వారు, కృష్ణాజిల్లా వాణిజ్య మండలి హాలులో స్థానిక చిన్న పరిశ్రమదారుల ప్రయోజనార్థం వాణిజ్య నిర్వహణపై సాయంకాలపు తరగతులు నిర్వహిస్తున్నారు.

ఈ సందర్భంగా ఇక్కడకు వచ్చిన శ్రీ పి. నరసయ్య (ఇన్‌స్టిట్యూట్ డైరెక్టరు)కు సన్మానపత్రం సమర్పింపబడ్డది. శ్రీ ఎం. జగన్నాధరావు (ఛెంబర్ అధ్యక్షులు) అధ్యక్షత వహించారు. శ్రీ వై. ఎస్. నారాయణ (ఆంధ్రా సైంటిఫిక్ కంపెనీ జనరల్ మేనేజర్) స్వాగతం చెప్పారు. చేంబరు కార్యదర్శి శ్రీ ఆర్. ఆర్. డి. ఎల్. నరసింహమూర్తి (రోటరీ అధ్యక్షుడు) స్వాగత పత్రం సమర్పించారు.

శ్రీ నరసయ్య అప్రంటిస్ కోర్సులో పాల్గొంటున్నవారిని పరిచయం చేశారు. బందరులో చిన్న పరిశ్రమల వ్యాప్తికి మంచి అవకాశాలున్నాయని వివిధ అంశాలపై తగు శిక్షణ నివ్వటానికి తమ శాఖ సిద్ధంగావున్నదని ఆయన అన్నారు.

ముఖ్యంగా 'బ్లూప్రింటు రీడింగు' కోర్సు పారిశ్రామికరంగంలో పనివారలకు వరప్రదాయని వంటిదంటూ, తగిన డిమాండు వుంటే ఇందు మూడు నెలల కోర్సు నడపగలమన్నారు. శ్రీ పి. మురళీనారాయణవందనసమర్పణచేశారు.

'ప్రపంచ సుహృద్భావ వారోత్సవం'

విజయవాడ, మార్చి 20:— స్థానిక రోటరీ క్లబ్ ఆధ్వర్యాన మార్చి 16 వ తేదీన ప్రపంచ సుహృద్భావ వారోత్సవం జరిగింది. రోటరీక్లబ్ అధ్యక్షుడు శ్రీ పి. జి. షాన్‌బాగ్ అధ్యక్షత వహించారు. జర్మనీ, స్వీడన్, ఇటలీ, అమెరికా, కెనడా, రష్యా, జపాన్, బర్మా, మలయా దేశాలకు ప్రాతినిధ్యంవహిస్తూ క్లబ్‌సభ్యులు శ్రీయుతులు టి. జి. పెల్హాం, ఫాదర్ పి. రిమోండి, కాన్స్, జి. కామరాజ్, ఆర్. వి. రంగారావు, జి. వి. చలపతిరావు, కె. వెంకటేశ్వరరావు, డాక్టర్ పి. కె. రావు ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ టి. ఆర్. శ్రీనివాసన్ వందన సమర్పణచేశారు.

నెల్లూరు రోటరీక్లబ్‌లో

నెల్లూరు, మార్చి 20:— స్థానిక రోటరీ క్లబ్‌లో 18 వ తేదీన ప్రపంచ సుహృద్భావ వారోత్సవం జరిగింది. క్లబ్ ఉపాధ్యక్షుడు శ్రీ వి. వీరరాఘవరెడ్డి అధ్యక్షత వహించారు.

సోవియెట్ రష్యా, అమెరికా, చైనా, దక్షిణ ఆఫ్రికా, పశ్చిమజర్మనీ, మలేసియా, పాకిస్తాన్‌లకు ప్రాతినిధ్యంవహిస్తూ క్లబ్‌సభ్యులు శ్రీయుతులు వై. వెంకటేశ్వర్లు, జి. బాలకృష్ణారెడ్డి, డాక్టర్ పి. సి. రెడ్డి, జె. వెంకట్రామరెడ్డి, ఆర్. ఎల్. రెడ్డి, డాక్టర్ కె. మోహనరావు, సి. రామకృష్ణ ప్రసంగించారు.

తరువాత నూతన పంవత్సరానికి కార్యవర్గం ఎన్నుకోబడింది.

అధ్యక్షుడు: శ్రీ ఆర్. ఎల్. రెడ్డి, ఉపాధ్యక్షుడు: శ్రీ ఎస్. చంగల్రాయరెడ్డి, డాక్టర్ రఘునాథసింగ్, కార్యదర్శి: శ్రీ పి. వి. సుబ్బయ్య, సంయుక్తకార్యదర్శి: శ్రీ సి. ఎల్. శాస్త్రి, కోశాధికారి: శ్రీ ఎ. దశరథరామరెడ్డి, సార్జెంట్: శ్రీ డి. శేషారెడ్డి, డైరెక్టర్లు: శ్రీ ఇ. పట్టాభిరెడ్డి, శ్రీ సుబ్బరామయ్య, ఎన్. మందర్‌చెట్టి.

విజయనగరం క్లబ్

విజయనగరం, మార్చి 20:— స్థానిక రోటరీ క్లబ్ వార్షికోత్సవం గతసోమవారం జరిగింది. క్లబ్ గౌరవాధ్యక్షుడు శ్రీ మాటూరి సూర్యప్రకాశం అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ యు. కృష్ణమోహన్ నివేదిక చదివారు.

తరువాత నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది: అధ్యక్షుడు: శ్రీ ఎన్. కె. జగన్నాధరావు, ఉపాధ్యక్షుడు శ్రీ యు. కృష్ణమోహన్, కార్యదర్శి: శ్రీ గోవిమిర్యాని, కోశాధికారి: శ్రీ వై. వెంకట్రావు, సార్జెంటు: శ్రీ ఎం. ఎస్. కామేశ్వరరావు, సభ్యులు: శ్రీయుతులు ఎం. రామమోహనరావు, ఎస్. ఎస్. గౌనిక, వి. సత్యనారాయణ, ఎం. ఎస్. ప్రకాశం.

విశాఖపట్నం క్లబ్‌లు

విశాఖపట్నం, మార్చి 20:— ప్రపంచ సుహృద్భావ వారోత్సవం" స్థానిక రోటరీక్లబ్‌లో కూడా జరిగింది. సభకు క్లబ్ అధ్యక్షుడు శ్రీ జి. ఎస్. కె. ఆర్య అధ్యక్షత వహించారు. క్లబ్ అంతర్జాతీయ వ్యవహారాల చైర్మన్ శ్రీ కె. జగన్నాథరావు ఈఉత్సవం ఆశయాలనుగూర్చి వివరించారు. ఉత్సవానికి హాజరయిన విదేశీయులలో, కాల్టెక్స్ఆయిల్ రిఫైనరీసంస్థ జనరల్ మానేజర్ శ్రీ హెచ్. ఆర్. టెట్స్‌వర్, అమెరికన్ శాంతిదళంలోని కొందరు మహిళలుకలరు. పోలిష్, కెనడా, జర్మన్, బ్రిటిష్‌దేశస్థులు కూడా కొందరు ప్రసంగించారు. ఆంధ్రవిశ్వవిద్యాలయంలో విద్యనభ్యసిస్తున్న నేపాల్, సిలోన్, ఫిజీదీవులు, ఇండొనీసియా, మారిటియస్, మలేసియా విద్యార్థులు కొందరు తమజాతీయగీతాలను గానంచేశారు.

ఇస్రాయిల్‌లోని జీవనవిధానాలను వివరించే చిత్రకళా ప్రదర్శన జరిగింది. శ్రీ కె. వి. రత్నం వందన సమర్పణ చేశారు.

స్వర్ణకారులకు ఋణ సహాయం

ప్రభుత్వ నిర్ణయంపట్ల శ్రీ గోవిందాచారి హర్షం

హైదరాబాద్, మార్చి 22:— స్వర్ణకారులకు వైయక్తికంగా యిచ్చే గరిష్ఠ రుణ పరిమితిని రూ. 500నుండి రూ. 3,000 పెంచడానికి నిర్ణయించినందుకు స్వర్ణకారకసంఘ అధ్యక్షుడు శ్రీ ఎం. గోవిందాచారి నేడు తమ హర్షాన్ని వెలిబుచ్చారు.

వెండి, బంగారు పనివారి సంఘాధ్యక్షుడు స్వర్ణకారుల పునరావాస సమితి సభ్యుడు నయిన శ్రీ వై. ఎస్. రావుగూడ ప్రభుత్వ నిర్ణయంపట్ల తమ సంతోషాన్ని తెలియజేశారు.

నర్సాపురంలో ముగ్గురు విద్యార్థుల మృతి

(మన విలేఖరి)

పాలకొల్లు, మార్చి 22:— ఇక్కడికి సమీపమందున్న నర్సాపురంలో ఒకానొక కాఫీహోటలులో నిన్నఉదయం ఇడ్లీసాంబారు తిన్న ముగ్గురు మొగల్తూరు గ్రామ విద్యార్థులు మరణించారు.

వారంతా మొన్న రాత్రి సినిమా చూడడానికి నర్సాపురం వచ్చారనీ నిన్న ఉదయం కాఫీహోటలులో తిని యింటికి తిరిగి వెడుతుండగాదారిలో నాలుగు ఫర్లాంగులు వెళ్ళిన తర్వాత యిద్దరు మరణించారని, మూడవవాడు ఆస్పత్రిలో మరణించాడని తెలుస్తున్నది.

పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాఫీహోటలు మూసివేయబడింది.

కాకినాడ, మార్చి 13:— శ్రీ సంకా వెంకటేశ్వరరావు, శ్రీ చింతపల్లి అప్పారావు, శ్రీనీలపల్లి వీరభద్రరావు, శ్రీ మహమ్మద్ ఉస్మాన్‌లనాయకత్వాన 11 మంది స్త్రీలతోసహా 64 మంది ఇక్కడ ప్రదర్శనలు జరిపారు. రామారావుపేట లోని 27, 28 వార్డులలో ఇళ్ళ స్థలాలకు పట్టాలను విడుదలచెయ్యాలని కోరుతూ శ్రీ సంకా వెంకటరావు, శ్రీ మహమ్మద్‌హుసేన్, రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్‌కు విజ్ఞాపనపత్రం సమర్పించారు.

హింద్ రేడియోలు



5 వాల్వులు — రు. 125/-
3 బ్యాండు
అపైన
ప్రపంచమందలి శక్తివంతమైన స్టేషన్లను చక్కగా, పూర్తి నాణ్యంతో వినిపించును. మనదేశపు మధ్యమ తరగతి శ్రోతల కొరకు ప్రత్యేకించి డిజైను చేయబడినవి.
ప్రత్యేక లక్షణములు
- అందమైనవి
- పటుతరమైనవి
- పొదుపైనవి
- చిక్కు లేనివి

డిస్ట్రిబ్యూటర్లు:
మెస్సర్స్. రేడియో కేంద్ర కార్పొరేషన్ పార్కు రోడ్, విజయవాడ—1. (ఆం. ప్ర.)
మెస్సర్స్. ఆంధ్ర రేడియో అండ్ ఎలెక్ట్రిక్ కం., హైరోడ్, చిత్తూరు (ఆం. ప్ర.)
మెస్సర్స్. వెంకటేశ్వర సేల్స్ ఎంపోరియం, మెయిన్ రోడ్, పాలకొల్లు (ప. గో. జిల్లా) (ఆం. ప్ర.)
మెస్సర్స్. రేడియోహోం, మెయిన్ రోడ్, విశాఖపట్నం, (ఆం. ప్ర.)
మెస్సర్స్. ఇండో ఫ్రెంచ్ ట్రేడింగ్ కం., అమలాపురం (తూ. గో. జిల్లా) (ఆం. ప్ర.)
తయారు చేసేవారు:
హింద్ రేడియో (ప్రైవేట్) లి., కలకత్తా—12.

త్వరితమైన, నిరపాయమైన, నిశ్చయమైన
గృహస్థ దగ్గు నివారిణి

Alembic
గ్లైకోడిన్
టెర్ప్-వసాకా
ఎండు, కొరింత, వదలని దగ్గులకు
విశ్వసనీయమైన రక్షకమైన గృహవైద్యము
A 64 278 R · TEL EVEREST

రస్టన్
విద్యుచ్ఛక్తికి
శ్రేయోభివృద్ధికి
హారిజంటల్ అండ్ వర్టికల్ ఇంజనులు
ఇండియాలో తయారు


IHR 5½ b.h.p. 550 r.p.m.


IVTH 7½ b.h.p. 1500 r.p.m.

మీరు యెల్లప్పుడు సమృద్ధిగా...సంవత్సరమంతా రస్టన్ ఇంజనులో... విద్యుచ్ఛక్తి, శ్రేయోభివృద్ధి అంతా మీదే. ఇది మొదలు మీరు ప్రకృతి కటాక్షముపై ఆధారపడ నక్కరలేదు. మీకు విద్యుచ్ఛక్తి కొరత లేకుండవు. మీ వద్ద రస్టన్...సంపూర్ణ విశ్వాస ముంచదగిన రస్టన్ మొదలుగా విద్యుచ్ఛక్తి రస్టన్ మీ వద్ద వున్నచో... రస్టన్‌తో మీరు నీరు భూములకు పంట పొలములుగా మార్చి నిండుపంటలు పొందవచ్చును. మీ వ్యావసాయిక పారిశ్రామిక ఫలితము నమ్మకముగా పొందగలరు. నేర్పుగ, పొదుపుగ, నమ్మకముగ పనిచేసె రస్టన్ హారిజాంటల్. మరియు వర్టికల్ ఇంజనులు అనేక విధములైన వ్యావసాయిక, పారిశ్రామిక ప్రయోజనములకొఱకు వాడవచ్చును. గ్రీవ్స్ వారుచేసే అమ్మకం-తరువాత-సర్వీసుతో రస్టన్ ఇంజనులు మీ యింటిముందుకు విద్యుత్ శ్రేయోభివృద్ధి తేగలవు.

ఇంజనుల వివరములు: హారిజాంటల్ 5½-18 bhp వర్టికల్ (నీటితో చల్లబడునవి-గాలితో చల్లబడునవి) 5-75 bhp

గ్రీవ్స్ కాటన్ అండ్ కంపెనీ లి
10 సెకండ్ లైన్ బీచి మద్రాస్ 1
ఇండియా హౌస్ ట్రిచి రోడ్ కోయంబత్తూరు

GC/63-5 TEL

సభలు-సమావేశాలు

స్త్రీ సంక్షేమశాఖ అసిస్టెంట్ డైరెక్టర్, ఆధ్వర్యాన విజయవాడలో ఏప్రిల్ 5, 6, 7 లలో జిల్లాలోని గ్రామసేవికలు, ముఖ్యసేవికల ఉపయోగార్థం జిల్లాస్థాయి సెమినార్ జరుగును.

కొండపల్లిలోని శ్రీ కమీబీబాబా ఆశ్రమంలో 16వ వార్షికోత్సవము 1964 మార్చి 27, 28, 29 తేదీలలో జరుగును.

తూర్పు మరియు ఆగ్నేయ రైల్వేలు

పార్సెళ్ళకు ఛార్జీలు

1964 ఏప్రిల్ 1 నుంచి 500 కిలోమీటర్ల వరకు దూరాలకు అన్నిపార్సెళ్ళ ట్రాఫిక్‌కు ప్రయాణపుఛార్జీలు విధిగా ముందుచెల్లించవలెను. రై. ఆర్. సి. ఏ. కోచింగ్ టారిఫ్ నం. 18 యొక్క 130 వ రూలులో ప్రకటింపబడిన సామాన్యమీద కూడ, అవి ఎంతదూరమునకు బుక్‌చేయబడినను, ప్రయాణ తప్పని సరిగా ముందుగ చెల్లించవలెను.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు, తూర్పు రైల్వే.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు, ఆగ్నేయ రైల్వే.

ఇండియన్ ఆర్డనెన్స్ ఫ్యాక్టరీలు

బొంబాయి సమీపమున అంబర్‌నాథ్, ఆర్టిజాన్ ట్రెయినింగ్ స్కూలునందు ఇరువది అయిదుమంది డ్రాఫ్ట్స్‌మెన్ ట్రెయినీలు కావలెను. ఖాళీలలో 12½% షెడ్యూల్డు కులముల అభ్యర్థులకును, 5% షెడ్యూల్డు తెగల అభ్యర్థులకును రిజర్వు చేయబడి యున్నవి.

జీతము: రు. 105—115—125 ఆ పైన మామూలు డియర్‌నెస్ అలవెన్సు.

బస: ఉన్నచో ఏర్పర్చబడును. అద్దె ఎగ్జైరా చారి చేయబడును.

వయస్సు: 1—9—64న వయస్సు 25 సంవత్సరములు నిండియుండకూడదు. ఎగువ వయోపరిమితి షెడ్యూల్డు కులముల/తెగల వారికి 5 సంవత్సరముల వరకును, నిర్వాసితులకు (displaced persons) సంవత్సరములవరకును సడలింపబడవచ్చును.

అర్హతలు: మెట్రిక్యులేట్ అయియుండి మ్యాథమాటిక్సు నందు మంచి పరిజ్ఞానము ఫిజిక్సు, కెమిస్ట్రీ లందు ప్రాథమిక పరిజ్ఞానము కలిగియుండవలెను. ఫిట్టింగ్, టర్నింగ్, మిల్లింగ్ గ్రైండింగ్ వగైరావంటి వివిధ వృత్తులలో పేరొందిన టూల్‌రూమ్ లేక మెషిన్‌షాపులో రెండు సంవత్సరములకు తక్కువగాని ప్రాక్టికల్ అనుభవము/ట్రెయినింగు కలిగియుండవలెను. ఇందు కనీసము 75% నుంచి 80% కాలము ప్రాక్టికల్ వర్కు/ట్రెయినింగ్‌నందు గడపబడి యుండవలెను. మంచి ప్రాక్టికల్ అనుభవము, మెకానికల్ డ్రాయింగునందు అభినివేశముగల అభ్యర్థుల విషయమున విద్యార్హత సడలింపబడవచ్చును

రిక్రూట్ మెంటు, ట్రెయినింగు కాలము

(1) రిక్రూట్‌మెంట్ (2) ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలవద్ద అనగా మెటల్ అండ్ స్టీల్ ఫ్యాక్టరీ ఇషాపూర్, రైఫిల్ ఫ్యాక్టరీ, ఇషాపూర్, గన్ అండ్ షెల్ ఫ్యాక్టరీ, కాస్సిపూర్, ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ, డెహ్రాడూన్, కోర్డింగ్ ఫ్యాక్టరీ, షహజహాన్‌పూర్, ఆర్డనెన్స్ ఫ్యాక్టరీ, కాన్పూరు, స్మాల్ ఆరమ్స్ ఫ్యాక్టరీ, కాన్పూర్, హార్నెస్ అండ్ శాడ్లరీ ఫ్యాక్టరీ, కాన్పూర్, ఆర్డనెన్స్ పారాష్యూట్ ఫ్యాక్టరీ, కాన్పూర్, ఆర్డినెన్స్‌ఫ్యాక్టరీ, మురాద్ నగర్, ఆర్డనెన్స్ కేబిల్ ఫ్యాక్టరీ, చండీగర్, ఆర్డనెన్స్ ఫ్యాక్టరీ, కాట్నీ, గన్‌కారేజి ఫ్యాక్టరీ, జబల్‌పూర్, ఆర్డనెన్స్ ఫ్యాక్టరీ, ఖమేరియా, ఆర్డనెన్స్ ఫ్యాక్టరీ, భూసావల్, అమ్యునిషన్ ఫ్యాక్టరీ, కిర్కీ, హై ఎక్స్‌ప్లోజివ్సు ఫ్యాక్టరీ, కిర్కీ, మెషిన్ టూల్ ప్రోటోటైపు ఫ్యాక్టరీ, అంబర్‌నాద్, ఆర్డనెన్స్‌ఫ్యాక్టరీ, అంబర్‌నాద్, మ్యా ఎక్స్‌ప్లోజివ్స్ ఫ్యాక్టరీ, బండారా, కోర్డింగ్‌ఫ్యాక్టరీ, ఆవడి, మరియు కాన్సెంట్ ఫ్యాక్టరీ, అరువాన్ కాడులందు 5—5—64న డ్రాయింగు (హాండ్ స్కెచింగ్, వర్కుషాపు ప్రాక్టీసు, లెక్కలు, ఆల్జీబ్రా, జామెట్రీ మరియు ఎలిమెంటరీ ఫిజిక్సు, కెమిస్ట్రీలందు జరుపబడు లిఖిత టెస్టు మరియు (బి) అంబర్‌నాథ్ వద్ద జరుపబడు ఇంటర్‌వ్యూ, సైకో—టెక్నికల్ టెస్టు, వైద్యపరీక్ష ఆధారముగ చేయబడును. సెలెక్టు కాబడిన అభ్యర్థులు అంబర్‌నాథ్ నందలి ఆర్టిజాన్ ట్రెయినింగుస్కూలునందు 1—9—64 చేరవలెను. ఈతేదీనుంచి ట్రెయినింగు ఆరంభమగును. బయటివారికి ఈ టెస్టుల సందర్భపు ప్రయాణములకు ఎట్టి ట్రావెలింగ్ అలవెన్సును చెల్లింపబడదు. (2) ట్రెయినింగ సాధారణముగ ఒక సంవత్సరము ఉండును. (3) వయసు, విద్యార్హతలు, ప్రాక్టికల్ అనుభవము వగైరా పూర్తి వివరములతో దరఖాస్తుల సాదా కాగితంలో ఆ కాగితానికి దరఖాస్తుదారునిచే సంతకము చేయబడిన ఆతనియొక్క పాస్‌పోర్టు సైజు ఫోటోగ్రాఫును అంటించి, ప్రిన్సిపాల్, ఆర్టిజాన్, ట్రెయినింగు స్కూల్, మెషిన్‌టూల్ ప్రోటోటైప్ ఫ్యాక్టరీ, అంబర్‌నాద్ కు 17—4—64 దాటకుండ దాఖలు చేయవలెను. దరఖాస్తుదారు లిఖితపరీక్షకు తాను ఏ సెంటరుకు కూర్చొనదలచినది కూడ తెల్పవలెను. దిగువ తెల్పినవి ప్రతి దరఖాస్తుతోను చేర్చిపంపవలెను. (ఏ) ప్రిన్సిపాల్ ఆర్టిజాన్ ట్రెయినింగు స్కూల్, మెషిన్ టూల్ ప్రోటోటైప్ ఫ్యాక్టరీ, అంబర్‌నాథ్ పేర రు. 5/— (షెడ్యూల్డు కులము—తెగల అభ్యర్థులకు రు 1—25 న.పై.) లకు పోస్టల్ ఆర్డరు. ఈ మొత్తము వాపసు చేయబడదు. (బి) వయస్సును గురించిన సంతృప్తికరమైన సాక్ష్యాధారము. (సి) విద్యార్హతలు, అనుభవము వగైరాను చూపు సర్టిఫికెటు యొక్క సరి పై చేయబడిన కాపీలు. (డి) నిర్వాసితుడైనచో కాందిశీక రిజిస్ట్రేషన్ సర్టిఫికెటు, షెడ్యూలు కులము తెగల అభ్యర్థులైనచో కావలసిన సర్టిఫికెటు. (ఇ) ఉద్యోగములో వుండి అభ్యర్థికి బంధువులు కానట్టి ఇద్దరు గెజెటెడ్ ఆఫీసర్ల నుంచి శీలపు సర్టిఫికెటు.

DA 1 (1844)/63.

నెహ్రూ దుస్సాహసానికి ఒడిగట్టుతున్నారట

: x :

కాశ్మీర్‌పై ఇండియా దురాక్రమణ వైఖరి అనుసరిస్తున్నదని శ్రీ భుట్టో ఆరోపణ

న్యూయార్కు, మార్చి 23:—

కాశ్మీర్ విషయమై ఇండియా గత పదిహేనేండ్లలోను 'చెంఘిజ్ ఖాన్‌కూడా అనుసరించనటి దారుణవిధానాన్ని' అనుసరిస్తూ వచ్చినదని, భారత ప్రధాని నెహ్రూ 'దుస్సాహసమైన చర్యకు' 'పచ్చి దురాక్రమణ' విధానానికి ఒడిగట్టుతున్నారని పాకిస్తాన్ విదేశాంగ మంత్రి జడ్. ఎ భుట్టో నిన్న తన ఇచ్చవచ్చినట్లు ఆరోపణలు చేశారు.

శ్రీ భుట్టో నిన్న రాత్రి ఇక్కడ ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో ప్రసంగించారు.

ఇటీవల చైనీస్ ప్రధాని చౌ ఎన్—లైను కలుసుకున్న సమయంలో తాము, ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ కమ్యూనిస్టు చైనాతో సైనిక ఒడంబడిక చేసుకున్నారనే వార్తను ఆయన ఖండిస్తూ, అలాంటి ఒడంబడిక ఏదీ చేసుకోలేదని అన్నారు.

ఇటీవల ప్రధాని నెహ్రూ చేసిన ప్రకటనను గురించి శ్రీ భుట్టో ప్రస్తావించారు. "అవసరమైతే యుద్ధవిరమణ శ్రేణిని ఉల్లంఘిస్తామని భారత ప్రధాని చేసిన ప్రకటన దుస్సాహసంతో కూడిన పచ్చి దురాక్రమణ' విధానం మాత్రమే. గత 15 ఏండ్లలోను ఇండియా కనీసం 15 సార్లకు తక్కువలేకుండా దురాక్రమణ' జరిపింది. అందుచేత మేం చాల జాగ్రత్తగా, మెలకువగా ఉండవలసిన పరిస్థితి ఏర్పడింది" అని వివరించారు శ్రీ భుట్టో.

ఇండియాతో ఏదైనా ఘర్షణ వచ్చే యెడల పాకిస్తాన్‌ను కమ్యూనిస్టు చైనా బలపరిచే అవకాశం ఇటీవల చౌ ఎన్—లైతో సంభాషణలు జరిపిన ఫలితంగా చేకూరినట్లు భావించవచ్చునా? అని ప్రశ్నించగా అందుకు శ్రీ భుట్టో ఇలా సమాధానం ఇచ్చారు:

"అలాంటి పరిస్థితే కనుక సంభవిస్తే మేమూ ఇండియావలెనే రెచ్చగొట్టే వైఖరిని చేపట్టవలసి ఉంటుంది. నిజం చెప్పాలంటే ఇండియా రెచ్చగొట్టే చర్యలకు పూనుకుంటున్నది. పాకిస్తాన్‌ను ధ్వంసం చేయడానికి సవాలు చేస్తున్నది. పాకిస్తాన్‌పై దాడి చేయడానికి, యుద్ధవిరమణ శ్రేణిని అతిక్రమించడానికి ప్రయత్నిస్తున్నది. దీనినిబట్టి ఇండియాయే ఏదో ఒక సహాయం వైపు మొగ్గి అటి సహాయంపై ఆధారపడుతున్నట్లు కనుపిస్తున్నది. అట్టి సహాయం, మద్దతు మాకూ ఉన్నట్లయితే మేం కూడా రొమ్ములు విరుచుకుని ఇండియావలెనే జాత్యహంకారంతో విర్రవీగేవాళ్లమే. కానీ మేంవాస్తవానికి అలా చేయలేదు. వ్యవహారాన్ని మిత్రరాజ్య సమితి ముందు పెట్టాము. న్యాయ సమ్మతంగా పరిష్కారం కావాలని కోరాం. మేము బలప్రదర్శన ద్వారా కాక సిద్ధాంతాలపైననే మా వాదాన్ని కొనసాగిస్తున్నాం. ఇలాంటి వ్యవహారాలలో చైనా — పాకిస్తాన్‌ల మధ్య ఎట్టి ఒడంబడిక జరగలేదు. ప్రపంచ అభిప్రాయాన్ని మరలించడానికై ఇది ఇండియా చేస్తున్న దుష్ప్రచారం మాత్రమే." అని పాక్ విదేశాంగమంత్రి వివరించారు.

మరికొన్ని ప్రశ్నలకు సమాధానం ఇస్తూ శ్రీ భుట్టో, ఇటీవల సంవత్సరాలలో పాకిస్తాన్‌కు పెకింగ్‌తోగల సంబంధాలపట్ల అపోహలు కల్పించడం జరుగుతూ వచ్చినదని అన్నారు. ఇరుగు పొరుగు దేశాలన్నిటితో స్నేహ సంబంధాలు నెలకొల్పుకొనడమే తమ అభిమతమని, ఇట్టి విధానాన్నే చైనాపట్ల అనుసరిస్తున్నామని ఆయన తెలియజేశారు.

పాక్ రక్షణ బలాలను గురించి పేర్కొంటూ శ్రీ భుట్టో, ఇండియానుంచి ఎట్టి దురాక్రమణ వచ్చినప్పటికీ ఎదుర్కొగల సైనికబలం తమకు కలదని, పాకిస్తాన్‌పై కనుక సాయుధ దాడి జరిగినట్లయితే దానిని జయప్రదంగా ఎదుర్కొనే శక్తి పాకిస్తాన్‌కు కలదని వివరించారు.

బుడాపెస్ట్ అంతర్జాతీయ వాణిజ్య ఉత్సవాలు

ఇండియాచే పారిశ్రామికవస్తు ప్రదర్శనశాల ఏర్పాటు

హైదరాబాద్, మార్చి 22:— మే 15 నుండి 24 వరకు బుడాపెస్ట్‌లో జరగనున్న అంతర్జాతీయ వాణిజ్య ఉత్సవాలలో ఇండియా కూడా ఒక పారిశ్రామిక వస్తుప్రదర్శనశాలను ఏర్పాటు చేయనున్నది.

ఈ విషయం హంగరీలోని భారత రాయబారి శ్రీ ఎస్. వి. పటేల్ నిన్న ఇక్కడ తెలియజేశారు.

ఆయన నిన్న ఇక్కడ ఆంధ్రప్రదేశ్ వాణిజ్య, పరిశ్రమలమండలి సమావేశంలో ప్రసంగించారు.

ఇప్పుడు కొత్తగా ఏర్పాటు చేసుకున్న మూడేండ్ల ఒప్పందం ప్రకారం ఇండియా—హంగరీలమధ్య రు. 16 కోట్లమేరకు వర్తకం జరిగే అవకాశం కలదని ఆయన అన్నారు. పలు రకాల భారతీయ వస్తువులపట్ల హంగరీ ప్రభుత్వము మిక్కిలి ఆసక్తి చూపుతున్నదని కూడా ఆయన తెలియజేశారు.

మైకామెన్స్ లేబర్ వెల్ ఫేర్ ఫండ్

ఆంధ్రప్రదేశ్, నెల్లూరు.

అయిదుగురు గ్రేడ్—1 అసిస్టెంట్‌సర్జన్లు కావలెను. తప్పక ఉండవలసిన అర్హతలు: ఎం. బి. బి. ఎస్., డి. ఎం. అండ్ ఎస్., మరియు ఎల్. ఎం. పి., స్త్రీలుకూడ అర్హులు. ఎం. బి. బి. ఎస్. అర్హతలుగల అభ్యర్థులకు జీతము రు. 325—25—500—30—590—ఇబి—30—800 ఆపైన కనీసము రు 150—గరిష్ఠము రు 400, ఉండునట్లు జీతమున 25% ఎన్. పి. ఏ. ఉద్యోగములు 2 తరగతి గెజిటెడ్. నియామకములు యూనియన్ పబ్లిక్‌సర్వీస్ కమిషన్‌వారు ఏకీభవించుటకు లోబడి యుండును. డి. ఎం. అండ్ ఎస్., ఎల్. ఎం. పి. అర్హతలుగల అభ్యర్థులకు జీతము రు. 150—25/2—400) బహుశః సవరింపబడి ఆర్డర్లు వచ్చినవెంటనే వర్తింపజేయబడవచ్చును) ఆపైన 30—6—1959కిపూర్వము ఉండినవే అప్పుడప్పుడు సవరింపబడి యుండగల కేంద్రప్రభుత్వపు రేట్లమీద డి. ఏ., ఆపైన నెలకు రు. 50—ల చొప్పున ఎన్. పి. ఏ. డి. ఎం. ఎస్., ఎల్. ఎం. పి. అభ్యర్థుల నియామకములు తాత్కాలికమైనవి. యూనియన్ పబ్లిక్‌సర్వీస్‌కమిషన్‌నామినీలు చేరువరకుఉండును. ఒకరికన్న ఎక్కువమంది బ్రతికియున్న భార్యలు కలిగిన ఏ అభ్యర్థిగాని, బ్రతికియున్నభార్యను కలటి పురుషుని వివాహమాడియున్న ఏ అభ్యర్థి నిగాని నియామకమునకు అర్హులుకారు. వయసు నియమింపబడునాటికి 40 సంవత్సరములపై బడియుండకూడదు. ఈ వయోపరిమితిలో అర్హతగల అభ్యర్థులు లభించనిచో సడలింపబడవచ్చును. వ్యక్తుల విషయమున అధికృత (మెరిట్)నుబట్టి హెచ్చుఆరంభవేతనము మంజూరుచేయుట గమనింపబడవచ్చును. ఇప్పుడు పనితో ఉన్నవారు దరఖాస్తులను తమ అధికారులద్వారా పంపవలెను. దరఖాస్తులు సాదాకాగితంమీద దిగువ వివరములు కలిగియుండవలెను.

1. అభ్యర్థి పేరు (విడి అక్షరములు).
2. తండ్రిపేరు.
3. పుట్టిన తేదీ.
4. పురుషుడు లేక స్త్రీ.
5. అభ్యర్థి షెడ్యూల్డు కులము లేక షెడ్యూల్డు తెగకు చెందియున్నచో అభ్యర్థి ఏకులమునకు చెందినది.
6. ప్రస్తుతపు అడ్రసు.
7. విద్యార్హతలు.
8. వృత్తి—సాంకేతిక అర్హతలు.
9. ప్రస్తుతము ఉద్యోగము చేయుచున్నాడా? అయితే ఎక్కడ?
10. ఉద్యోగము చేయుచుండినచో దరఖాస్తు పెదరుఅధికారిద్వారాపంపినవైనను తెల్పుము.
11. ఉద్యోగముచేయుచుండనిచో పూర్వానుభవమును తెల్పుము.
12. వెనుకటి ఉద్యోగములను అతడు/ఆమె ఏ పరిస్థితులలో వదిలిపెట్టవలసివచ్చినది.
13. వెనుకటి ఉద్యోగములలో అతడు/ఆమె తీయుచుండిన వేతనాది వివరములు.
14. నిర్ణీత అర్హతలకుపైబడి ఏమైన కలిగియున్న విశేషార్హతలు, ఇందుకు సంబంధించిన ఇతర వివరములు.
15. వర్తమానములు పంపుటకు అడ్రసు.

దరఖాస్తులు రిజిస్టర్డు పోస్టులో, అక్నాలెడ్జ్ మెంట్‌డ్యూగ, 9"×4" కవరులో కవరుమీద "గ్రేడ్—1 అసిస్టెంట్‌సర్జన్ ఉద్యోగమునకు దరఖాస్తు" అనివ్రాసి చైర్మన్, మైకామెన్స్ లేబర్ వెల్ ఫేర్‌ఫండ్, ఆంధ్రప్రదేశ్, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ అను అడ్రసుకు 31—3—'64 నాటికి పంపవలెను. ఇంటర్‌వ్యూకు పిలువబడినచో అభ్యర్థులు స్వంతఖర్చుమీద హాజరుకావలసియుండురు.

DA-6 (88)/63

కంబోడియా సమస్యపై జెనీవా సమావేశం

తమ ప్రతిపాదనకు సమాధానం యివ్వాలని బ్రిటన్‌కు రష్యా సూచన

మాస్కో, మార్చి 22:— కంబోడియాపై జెనీవా మహాసభ ఏర్పాటు చేయాలన్న తమ ప్రతిపాదనకు సమాధానం యివ్వవలసిందని సోవియెట్ యూనియన్ తిరిగి బ్రిటన్‌ను కోరింది. తమ ప్రతిపాదనకు ఆలస్యం లేకుండా సమాధానం పంపాలని సోవియెట్ విదేశాంగశాఖ తన ప్రకటనలో సూచించింది.

తమదేశం తటస్థ ప్రతిపత్తి రక్షణకు అంతర్జాతీయ సమావేశం జరపాలని కంబోడియా చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని సోవియెట్ యూనియన్ ఈ ప్రతిపాదన చేసింది.

అంతర్జాతీయ సమావేశం అవసరమని సూత్రప్రాయంగా బ్రిటన్ ఆమోదించింది. కాని ఇందుకు అవసరమైన సన్నాహాలు అవసరమని యిదివరకే స్పష్టంచేసింది.

కాంగోలో సమితి సేనల వ్యయం

తనవాటా చెల్లించబోనని రష్యాచే విస్పష్ట ప్రకటన

మిత్రరాజ్యసమితి, మార్చి 22:—కాంగోలో సమితి సేనల కార్యకలాపాలకు అయ్యే ఖర్చును తాము ఎంతమాత్రం భరించబోమని సోవియెట్ యూనియన్ తిరిగి స్పష్టం చేసింది. సమితి సేనల నిర్వహణ కయ్యే ఖర్చును సభ్యత్వదేశాలు భరించాలన్న నిర్ణయాన్ని రష్యా మొదటినుండీ వ్యతిరేకిస్తూ వచ్చింది.

రష్యా వెంటనే తనవాటా మొత్తం చెల్లించని పక్షంలో త్వరలోనే జనరల్ అసెంబ్లీలో వోటింగు హక్కుపై తీవ్ర వివాదం తలయెత్తే ప్రమాదం వుంది. కాంగోలో సమితి సేనల చర్యలన్నిటిని భద్రతా సంఘం ఆమోదించాలని సోవియెట్ యూనియన్ పట్టుబడుతూవుంది. బకాయీల చెల్లింపు విషయంలో తాము 'వొత్తిడికి' ఎంతమాత్రం లొంగబోమని సోవియెట్ యూనియన్ స్పష్టం చేసింది.

కాంగోలో సమితి సేనల నిర్వహణ ఖర్చులో సోవియెట్ యూనియన్ యింతవరకు 5.2 కోట్ల డాలర్లను చెల్లించవలసివుంది. ఈ మొత్తాన్ని చెల్లించని పక్షంలో రష్యాకు వోటింగు హక్కు లేకుండా చేయడానికి కొన్ని రాజ్యాలు ప్రయత్నించవచ్చుననే వదంతులు వ్యాపించాయి.

ఇటీవల రష్యా తన బకాయీలను చెల్లించగలదనే వదంతులు కూడా వ్యాపించాయి. కాని సోవియెట్ యూనియన్ తిరిగి తన వైఖరి నిన్న స్పష్టం చేయడంతో ఈ వదంతులు నిరాధారమని తేలింది.

మలేసియా సమస్యపై మరొక శిఖరాగ్ర సభకు టుంకు షరతులు

కౌలాలంపూర్, మార్చి 22:—తమ షరతులకు ఇండోనేసియా అంగీకరించేపక్షంలో శ్రీ సుకర్నో ఇండోనేసియాలతో మరొక శిఖరాగ్రసమావేశం జరపడానికి మలేసియా అంగీకరించ గలదని మలేసియాప్రధాని శ్రీ టుంకుఅబ్దుల్‌రహమాన్ నేడు యిక్కడ పేర్కొన్నారు.

బోర్నియోలోని సాబాసారవాక్‌లనుంచి తమ సైనికులను, గెరిల్లాలను ఇండోనేసియా ముందుగా ఉపసంహరించడం ఆ షరతులలో ఒకటి.

శ్రీ టుంకు ఏప్రిల్ 25న జరగబోయే జనరల్ ఎన్నికలకు తన నామినేషన్ పత్రాలుదాఖలు చెయ్యడానికి కెదా వెళ్ళి అక్కడనుంచి తిరిగివచ్చిన పిమ్మట పత్రికా ప్రతినిధులతో సంభాషించిన సందర్భంలోనే ఈ విధంగాఅన్నారు.

శిఖరాగ్ర చర్చలు కొత్త ఎన్నికలకుపూర్వమే జరగగలవా అని ప్రశ్నించగా ప్రభుత్వంప్రజల నుంచి మరొకసారి అధికారం పొందవలసిఉన్నందున త్యంలేదనీ ఋంతకుపూర్వమే వారు (ప్రభుత్వ చర్యను సమర్థించారనీ ఆయన అన్నారు.

శ్రీనగర్‌లో విద్యార్థుల ప్రదర్శన

రాష్ట్రంలో ప్లెబిసైట్ జరగాలని కోరుతూ

శ్రీనగర్, మార్చి 22:— కొన్ని స్థానిక కళాశాలలకు చెందిన విద్యార్థుల బృందం ఒకటి కాశ్మీరులో ప్లెబిసైట్ జరపాలని, షేక్ అబ్దుల్లాను విడుదలచేయాలని కోరుతూ నిన్న ఒక ఊరేగింపు జరిపారు.

వీరు ఇలా ప్రదర్శనలు జరపడం ప్రారంభించి నిన్నటికి రెండురోజులు.

తరువాత వారు మిత్రరాజ్యసమితి పరిశీలకుల ప్రధాన కార్యాలయానికి వెళ్ళి కాశ్మీర్‌లో న్యాయమైన ప్లెబిసైట్ జరపాలని కోరుతూ చేసిన ఒక తీర్మానాన్ని వారికి అందజేశారు.

అద్యతనభావిలో శ్రీ క్రుశ్చేవ్ హంగరీ సందర్శన

బుడాపెస్ట్, మార్చి 22:— సోవియెట్ ప్రధాని శ్రీ నికితా క్రుశ్చేవ్, అద్యతనభావిలో అధికారికంగా హంగరీ సందర్శించనున్నారని నిన్న ఇక్కడ ఒకప్రకటన తెలియజేసింది.

హంగరీ కమ్యూనిస్టుపార్టీ, ప్రభుత్వాల ఆహ్వానంపై శ్రీ క్రుశ్చేవ్ సాధ్యమైనంత త్వరలో హంగరీలో అధికారిక పర్యటన జరపనున్నారని హంగరీ వార్తాసంస్థ తెలియజేసింది.

రష్యా—చైనాలమధ్య సిద్ధాంతరీత్యా ఏర్పడిన విభేదాలను పురస్కరించుకుని నూతన ప్రతిపాదనలను గురించి చర్చించడానికి కమ్యూనిస్టు శిఖరాగ్ర మహాసభ జరిగే అవకాశాలు ఏమైనా కలవేమో పరిశీలించడానికి శ్రీ క్రుశ్చేవ్ బుడాపెస్ట్ పర్యటనకు సంబంధం కలదని మాస్కోనుంచి వచ్చిన ఇటీవలి వార్తలు తెలుపుతున్నాయి.

భారత, ఈజిప్ట్ దేశాలమైత్రి

యు. ఎ. ఆర్. రాయబారి ప్రశంస

న్యూఢిల్లీ, మార్చి 21— "యునైటెడ్ అరబ్‌రిపబ్లిక్, భారతదేశాలమధ్య పెంపొందిన స్నేహబాంధవ్యాలను యితరదేశాలుకూడ ఎర స్వరంఅలవరచుకొన్నచో ఎంతో ప్రయోజనకరంగా ఉండగలదు" అని భారతదేశంలోని యునైటెడ్ అరబ్‌రిపబ్లిక్‌రాయబారి శ్రీఅహ్మద్‌హసన్ఎల్—ఫికే భారత—యునైటెడ్ అరబ్‌రిపబ్లిక్ మైత్రీసంఘంవారు తన వీడ్కోలు సందర్భంగా ఏర్పాటుచేసినసభలో ప్రసంగిస్తూ అన్నారు.

భారతదేశంలో అయిదేళ్ళరాయబారిగా పనిచేసి పదవీవిరమణం చేయుచున్న శ్రీ ఎల్—ఫికే యింకా యిలా అన్నారు: "మనరెండుదేశాలమధ్య గలమైత్రి మనఉభయులమంచికేకాక, ఆసియా, ఆఫ్రికాదేశాలన్నిటిశ్రేయస్సునకూఅంతేకాదుఅంతర్జాతీయశాంతి అభ్యుదయములకు దోహదంచేయగలదు. భారతదేశంలో కడపిన యీ అయిదేళ్ల కాలంతోనూ ప్రతిక్షణమూ నాకు అపారమైన ఆనందాన్ని కలిగించింది. ఈ దేశముయొక్క బహుముఖమైన సాంస్కృతికరామణీయకత నన్ను ముగ్ధునిగా చేసింది."

"మీ కష్టసుఖాలలో, లాభనష్టాలలో, వాద భేదాలలో నేనుకూడ పాలుపంచుకున్నాను. మీకూ మీదేశానికి బహుముఖ అభ్యుదయాన్ని, ఆనందోత్సాహాలను నేను మనస్ఫూర్తిగా ఆకాంక్షించుచున్నాను.

అంతర్జాతీయరంగంలో మనదేశాలు రెండూ ఒకేవిధమైన అలీనవిధానానికి కట్టుబడియున్నవి. అలీనవిధానం అనేది సమన్వయమార్గంకాని, వ్యతిరేక దృక్పథంకాదు. 1956 లో మాపై సూయజ్‌కాలువ తగాదాసందర్భంగా జరిగిన దురాక్రమణ కాలంలో భారతదేశం తక్షణమే అసందిగ్ధంగా అందించిన చేయూతను ఈజిప్టు పౌరుడెవడూ ఎన్నటికీ మరచిపోలేడు. సోషలిస్టు గమ్య సాధనలో మన ఉభయదేశాలమధ్య ఎంతో సామ్యంఉంది."

సమితిలో చైనాకు సభ్యత్వం లభించే అవకాశం ఇంతలో లేదు

—శ్రీ డీన్ రస్క్ ప్రకటన

వాషింగ్టన్, మార్చి 23 :—

మిత్రరాజ్యసమితిలో కమ్యూనిస్టుచైనాకు సభ్యత్వం లభించే అవకాశం ఇంతలో ఉండకపోవచ్చునని అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్‌రస్క్ నిన్న ఇక్కడ అన్నారు.

టెలివిజన్‌గోష్ఠిలో ప్రసంగిస్తూ, పెకింగ్ ప్రభుత్వాన్ని ఫ్రాన్స్ గుర్తించడంవల్ల మిత్రరాజ్య సమితిలో కొమింటాంగ్‌చైనాకు అనుకూలంగా మద్దతుప్రకటించి ఉన్న మెజారిటీ దేశాలకు ఇబ్బంది కలుగుతుందని తాను భావించడంలేదని శ్రీ రస్క్ స్పష్టంచేశారు.

ప్రపంచ ఆరోగ్యసంస్థలో చైనా సభ్యత్వాన్ని ఫ్రాన్స్ ఇటీవల బలపర్చినప్పటికీ, మిత్రరాజ్య సమితిలో చైనాకు సభ్యత్వం కల్పించేవిషయం పట్ల ఫ్రెంచిప్రభుత్వం ఎటువంటివైఖరి అవలంబించబోయేదీ సూచనప్రాయంగా కూడా ఇంతవరకు వెల్లడికాలేదని, ఏది ఏమైనా సమితిలో కమ్యూనిస్టుచైనాకు ఇంతలో సభ్యత్వం లభించే అవకాశంలేదని శ్రీ రస్క్ అన్నారు.

1962–63 లో చేపల ఎగుమతుల పెరుగుదల

న్యూఢిల్లీ, మార్చి 23:—1932—62లో భారతదేశం విదేశాలకు 408 లక్షల రూపాయల విలువగల చేపలను, మత్స్యసంబంధమైన పదార్థాలను ఎగుమతిచేయగల్గింది. 1932—33 తో పోల్చినప్పుడు చేపల ఎగుమతులు బాగా పెరిగినవని పరిశీలనలో తేలింది.

1962 లో సుమారు 975 లక్షల టన్నుల చేపలను పట్టుకోవడం జరిగింది. చేపలను పట్టుకోవడంలో ప్రస్తుతం ఆధునికపద్ధతులను విరివిగా ఉపయోగిస్తున్నారు. ఉదాహరణకు దేశమంతటా సముద్ర తీరాలలో మర యంత్రములు అమర్చిన 2/50 పడవలు పనిచేస్తున్నాయి. ఒక్క 1963 లోనే సుమారు 250 పడవలకు యంత్రాలను అమర్చడం జరిగింది.

దేశంలోనే మెరీన్ ఇంజన్ల ఉత్పత్తి యిటీవల ప్రారంభమయింది. ఈసంవత్సరంలో సుమారు 100 మెరీన్ ఇంజన్ల ఉత్పత్తి చేయవచ్చునని తెలుస్తున్నది.

ప్రతిపక్షంచే పుదుచ్చేరి శాసనసభ సమావేశాల బహిష్కరణ

పుదుచ్చేరి, మార్చి 22:— కాంగ్రెసేతర శాసనసభ్యులెల్లరకు భద్రత, రక్షణ కల్పించే విషయమై హామీ యివ్వబడేవరకు బడ్జెట్ సమావేశాన్ని బహిష్కరించుటకు పుదుచ్చేరి శాసనసభ ప్రతిపక్షం పీపుల్సుఫ్రంట్ సభ్యులు నిన్న నిశ్చయించారు.

తమ యీ నిర్ణయం పుదుచ్చేరి శాసనసభ స్పీకరుకూ, గవర్నరుకూ తెలియచేయబడిందని ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి. సుబ్బయ్య తెలియజేశారు.

శ్రీ సుబ్బయ్య తమ ప్రకటనలో యింకా యిలా తెలియజేశారు.

"శాసనసభ్యురాలైన నాభార్య సరస్వతి శుక్రవారం సమావేశానంతరం యింటికి వెళుతుండగా దారిలో కొందరు స్త్రీలు ఆమెను అటకాయించి దుర్భాషలాడారు. శాసనసభలో ఆమె ముఖ్యమంత్రి విధానాలను విమర్శించినందుకు వారు ఆమెపై అట్టి దౌర్జన్య చర్యలకు దిగారు."

విద్యావనం కార్యవర్గం

విజయవాడ

విజయవాడ, మార్చి 22:— శ్రీ అల్లూరి రామరాజు అధ్యక్షతన విద్యావనం పూర్వ విద్యార్థుల సంఘ సమావేశం యిక్కడి సర్వోదయ విద్యాపీఠం మాచవరంలో జరిగినది.

ఇందు యీ క్రింది కార్యవర్గాన్ని యెన్నుకొన్నారు. అధ్యక్షుడు: శ్రీ కొల్లి వెంకటేశ్వర రెడ్డి (చీరాల), ఉపాధ్యక్షులు: శ్రీయుతులు యనమదల పుల్లయ్యారావు, వై. అర్జునరావు, కార్యదర్శి: శ్రీ వై. నారాయణరావు (జగ్గయ్యపేట), సహాయ కార్యదర్శులు: శ్రీయుతులు అడవి వెంకటేశ్వరరావు (కైకలూరు), మన్నే ఆదిశేషయ్య (అప్పికట్ల), కోశాధికారి: శ్రీ ఏ. గోపాలరావు, యింకా 13 మంది సభ్యులు.

ఆ ఉద్యమమునకు ఉత్తేజము కలిగించు నిమిత్తము మరొకసారి మాతృసంస్థయైన విద్యావనము (పామర్రు)లో వేసవి శిబిరంలో విద్యావనం పూర్వవిద్యార్థి సంఘ హిందీ మహాసభలు భారీ ఎత్తున జరిపించుటకు పలువురు జాతీయ నాయకులను ఆహ్వానించుటకు సమావేశము తీర్మానించింది.

గుంటూరు జిల్లాలో భూమిశిస్తుల వసూలు

తృప్తికరంగా ఉన్నాయని కలెక్టరు ప్రకటన

బాపట్ల, మార్చి 20:—గుంటూరుజిల్లా కలెక్టరు శ్రీవి. శివపావారి, జిల్లాలో భూమిశిస్తుల వసూళ్ళు సంతృప్తికరంగా జరుగుచున్నవని అన్నారు.

గుంటూరుజిల్లాలో ఈపుని పంచాయతిసమితి, వేటపాలెం పంచాయతిసమితిలు ప్రథమ ద్వితీయ ఆదర్శ సమితులుగా నిర్ణయింపబడ్డవని అన్నారు.

ప్రథమ ఆదర్శ గ్రామంగా పంగులూరిసమితిలోని రామచంద్రపురం గ్రామం, రెండవ ఆదర్శ గ్రామంగా దెండ్ల సమితిలోని గోవిందపురం గ్రామం యెన్నిక చేయబడ్డాయన్నారు.

(ఎం. ఎ.)

దక్షిణాఫ్రికాలో జాతి విచక్షణ

దర్యాప్తు జరుపుతున్న సమితి పరిశీలకబృందంలో భేదాభిప్రాయము

వాషింగ్టన్, మార్చి 22:— దక్షిణాఫ్రికాలో జాతి విచక్షణ ఫలితంగాఏర్పడినపరిస్థితినిగురించి దర్యాప్తు జరుపుతున్న మిత్రరాజ్యసమితి పరిశీలక బృందంలో భేదాభిప్రాయాలు ఏర్పడిన కారణంగా యుగోస్లావియా ప్రతినిధి శ్రీ జోసెఫ్ జెర్జియా రాజీనామా ఇచ్చినట్లు 'టాంజుంగ్' వార్తాసంస్థ నిన్న ప్రకటించింది.

దక్షిణాఫ్రికాలోని రాజకీయ ఖైదీలందర్నీ వెంటనే విడుదల చేయించడానికి సమితి పరిశీలక బృందం ఒక ప్రతిపాదన చేయాలని శ్రీ జెర్జియా కోరడట. దక్షిణాఫ్రికాలోని అన్నిజాతులమధ్య సామరస్య సాధనకు ఒక ప్రాతిపదిక కల్పించడానికి శ్వేత, శ్వేతేతర జాతి నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేయాలనికూడా శ్రీ జెర్జియా కోరినట్టు టాంజుంగ్ వార్తాసంస్థ తన ప్రకటనలో వివరించింది. ఈ పరిశీలక బృందంలో మొత్తం అయిదు దేశాలు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి.

భద్రతాసంఘం ఈవిషయాలపై ఈనెలలోనే తగు నిర్ణయాలు గైకొనాలని దక్షిణాఫ్రికా ప్రభుత్వం వాటిని అంగీకరించకపోయినపక్షంలో భద్రతాసంఘం కొన్ని నిర్దిష్టమైన చర్యలు గైకొనాలని శ్రీ జెర్జియా వాదించారట.

బాపట్లలో అభివృద్ధి కార్యక్రమాలకు కమిటీ ఏర్పాటు

బాపట్ల, మార్చి 21:—శ్రీ కాకుమాను భావ నారాయణ అధ్యక్షతన నిన్న స్థానిక పురపాలక సంఘం అత్యవసర సమావేశం జరిగింది. నాల్గవ ప్రణాళికలో పట్టణంలో అభివృద్ధి పథకాలను అమలు జరపడానికిగాను శ్రీయుతులు కాకుమాను భావనారాయణ, అధ్యక్షులు, శ్రీ ... సెట్టి రామయ్య, ఉపాధ్యక్షులు, మున్సిపల్ కమిషనర్ యన్. జార్జి, శ్రీమతి కర్లపూడి కమలాదేవి (కౌన్సిలర్లు) పి. డబ్ల్యు. డి., హెల్త్ అసిస్టెంటు యింజనీర్లు, జిల్లా విద్యాశాఖాధికార్లలో ఒకకమిటీ ఏర్పాటు చేయబడింది.

మరియొక తీర్మానంలో పట్టణంలో షెడ్యూలు కులాలవారికి 30 ఎకరాల గృహ నిర్మాణానికి అదనంగా అయ్యేఖర్చులో నూటికి ఇరవై వంతులు ఖర్చు భరించవలెనని కౌన్సిల్ తీర్మానించడమైనది.

ఉత్తేజకరమైన సన్నివేశాలు
ఉత్సాహకరమైన హాస్యం
రఘురామ్ ఫిలిమ్స్
నిర్మాత దర్శకుడు: కె. హేమాంబరధరరావు
కలవారి కోడలు


BIECCO
బిక్కో మోటార్లు
పొలములకు, కార్ఖానాలకు దివ్యమైనవి
స్క్వరల్ కేజ్ ఇన్‌డక్షన్ మోటార్లు: స్క్రీన్ ప్రొటెక్టెడ్ మరియు డ్రిప్ - ప్రూఫ్ రకములవి, 250 హెచ్. పి. వరకు
స్క్వరల్ కేజ్ ఇన్‌డక్షన్ మోటార్లు: పూర్తిగా మూయబడినవి, ఫేన్ కూల్డ్ రకములవి, 50 హెచ్. పి. వరకు
స్లిప్‌రింగ్ ఇన్‌డక్షన్ మోటార్లు: స్క్రీన్ ప్రొటెక్టెడ్ మరియు డ్రిప్ - ప్రూఫ్ రకములవి, 250 హెచ్. పి. వరకు
ది ఎలెక్ట్రిక్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ, వుల్వర్‌హేమ్‌టన్, ఇంగ్లండ్‌వారి సహాయముతో
ది బ్రిటిష్ ఇండియా ఎలెక్ట్రిక్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్, కలకత్తా, వారు
భారతదేశములో తయారుచేస్తున్నారు
VOLTAS ఏకైక డిస్ట్రిబ్యూటర్లు వోల్టాస్ లిమిటెడ్
డీలర్లు: భాస్కర్ యింజనీరింగ్ కంపెనీ, విజయవాడ. హిందూస్థాన్ యింజనీరింగ్ కంపెనీ, విజయవాడ. కనకదుర్గా మిల్ స్టోర్సు, విజయవాడ, కుసుమ హరనాథ్ ఇంజనీరింగ్ కంపెనీ, విజయవాడ. ఆటో డీసెల్ వర్క్సు, తాడేపల్లిగూడెం. యింజనీరింగ్ కంపెనీ, ఏలూరు. ఉమా ఎలెక్ట్రికల్ సేల్సు, నెల్లూరు. యింజనీరింగ్ కంపెనీ, రాజమండ్రి. గాంధీ మిల్‌స్టోర్స్,

డన్‌లప్ హైవే అతిబరువుతో ఎక్కువ మైళ్లు తిరగడానికి
మిక్కుటమైన బరువు మోస్తూ దూరభారం వెళ్లవలసిన ట్రక్కులకు డన్‌లప్ హైవే ట్రక్కు మరియు బస్ టైరులు వేసుకుంటే వాటి ట్రెడ్ మొదటిసారిగా అరిగే లోపునే చాలా ఎక్కువ దూరం ప్రయాణానికి ఉపకరించగలవు. ఈ టైర్లు అరిగిన తర్వాత మళ్లీ కొత్తవాటిలాగా అయ్యేటట్లు రీట్రెడ్ చేయడానికి అనువుగా కేసింగ్ వుంటుంది కనుక ఈ టైర్లు తిరిగి వేలకొలది మైళ్ల ప్రయాణాని కుపకరించగలవు.
డన్‌లప్ హైవే ఎక్కువ మైళ్లు ప్రయాణానికి
DGC-32A TE

Printed and Published by S. V.SWAMY B.A. on behalf of AndhraPrabha Ltd. and Printed at Andhra Prabha Press and Published atVijayawada-3. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

25. 3. 64

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, MADRAS

ఉదయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

★ ★ Regd. No. A-4

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య ౪౦౭౦౯౮

సంపుటి : 29 సంచిక : 73 విజయవాడ 25-3-1964 బుధవారం 6 పేజీలు : 8 న. పై.

ఆంధ్రప్రభ చందా వివరాలు

అధికార విక్రయకర్తలుగల ఏజెంట్లున్న ప్రదేశాలలో	రు. న. పై.	పోస్టుద్వారా రు. న. పై.
ఒక నెలకు	2—65	2—90
3 నెలలకు	7—75	8—65
6 నెలలకు	15—50	17—00
ఒక సంవత్సరానికి	31—00	34—00

ప్లాస్టిక్ బంగళా

అమ్‌స్టర్‌డాం, మార్చి 24— అమ్‌స్టర్‌డాంలోని ఫొకర్ విమానాల కంపెనీవారు ఒక ప్లాస్టిక్ బంగళా నమూనా తయారుచేశారు. దీని ఖరీదు 20,000 ఎప్. ఎల్ ఇతర పరిశ్రమలవారికి దీనిపట్ల అభిరుచి కలిగించాలని వీరు ప్రయత్నిస్తున్నారు. ఒక హాలు, మూడు గదులు, ఒక స్నానాలగది ఈ బంగళాలో వున్నవట.

యు. పి. అసెంబ్లీ వివాదాన్ని సుప్రీమ్‌కోర్టుకు నివేదించే సూచన

రాష్ట్రపతి అట్టి చర్య గైకొనవచ్చునని లోకసభలో హోంమంత్రి శ్రీ నందా ప్రకటన

ప్రస్తుత దశలో ఈ వివాదంపై పార్లమెంటుకు జోక్యంచేసుకొనే అధికారంలేదనిస్పీకర్ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 24:— ఉత్తరప్రదేశ్‌లో శాసనసభకు, న్యాయశాఖకు మధ్య సాగుతున్న వివాదంపై లోకసభలో నేడు తిరిగి చర్చ జరిపించడానికి ప్రయత్నాలు జరిగాయి. అయితే స్పీకరు శ్రీ హుకుమ్‌సింగ్ నిన్న తాను ప్రకటించిన రూలింగుకే కట్టుబడి అటువంటి ప్రయత్నాలకు ఎంతమాత్రం అవకాశం ఇవ్వలేదు.

దీనికిముందు హోంమంత్రి శ్రీ నందా ఒక ప్రకటన చేస్తూ భారతరాజ్యాంగంలో 143 వ సూత్రం ప్రకారం అటార్నీ జనరల్ తన అభిప్రాయాన్ని తెలియజేసినవెంటనే రాష్ట్రపతి ఈ వివాదాన్ని సుప్రీమ్‌కోర్టుకు నివేదించవచ్చునని సూచించారు.

ఉత్తరప్రదేశ్‌లో రాజ్యాంగ యంత్రాంగానికి భంగం వాటిల్లినదని పేర్కొంటూ శ్రీయుతులు నాథ్‌పాయ్ (పి. ఎస్. పి.) ఫ్రాంక్ ఆంథోని ఈ వివాదంపై సభలో చర్చజరిగితీరాలని పట్టుపట్టారు.

45 నిముషాలసేపు తీవ్ర వాదోపవాదాల అనంతరం స్పీకరు ఒక ప్రకటన చేస్తూ, ప్రస్తుత దశలో పార్లమెంటుకు ఈ వివాదంలో జోక్యం చేసుకునే అవకాశం లేదని గట్టిగా తాను విశ్వసిస్తున్నానని పేర్కొన్నారు.

దీనికి ముందు హోంమంత్రి శ్రీ జి. ఎల్. నందా ఒక ప్రకటనచేస్తూ, భారత రాజ్యాంగంలో 143 వ సూత్రం ప్రకారం అటార్నీ జనరల్ తన అభిప్రాయాలను తెలియజేసిన వెంటనే రాష్ట్రపతి ఈ వివాదాన్ని సుప్రీంకోర్టుకు నివేదించే అవకాశం కలదని సూచించారు.

న్యాయమూర్తులపై ఉన్నత న్యాయస్థానాలే తీర్పుయివ్వాలని పార్లమెంటుకుకూడా అటువంటి అధికారం లేదని న్యాయశాఖామంత్రి శ్రీ అశోక్‌సేన్ ఈ వివాదంపై తన అభిప్రాయాలను వివరిస్తూ ఒక ప్రకటన చేయడంతో సభలో తీవ్ర వాదోపవాదాలు చెలరేగాయి. న్యాయశాఖమంత్రి చేసిన ప్రకటనకు కొందరు సభ్యులు హర్షం ప్రకటించారు. అయితే, శ్రీయుతులు ఆర్. కె. ఖాడిల్కర్, రామనాథన్ చెట్టియార్, ఆర్. ఎస్. పాండే తదితర కాంగ్రెసు సభ్యులు కొంతమంది ఈవిషయంలో న్యాయశాఖామంత్రి వ్యక్తిగతంగా అభిప్రాయాలను ప్రకటించడానికి గల హక్కునుగురించి అభ్యంతరాలు ప్రకటించారు.

శ్రీ చెట్టియార్ పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తి, దానికి చేసిన ప్రయత్నాలు విఫలం కావడంతో న్యాయశాఖామంత్రి శాసనసభ సర్వసత్తాక ప్రతిపత్తిని సందేహించే ధోరణిలో ప్రసంగించారంటూ గట్టిగా కేకలు వేశారు.

ప్రశ్నల సమయం పూర్తియైన వెంటనే నిన్నటినుంచి యిప్పటివరకు చాల క్రొత్త సంఘటనలు జరిగాయనీ, వీటి దృష్ట్యా సభలో చర్చ అవసరమనీ శ్రీనాథ్‌పాయ్ అన్నారు. "ఈ సభలోని ప్రతి ఒక్కరూ యీ విషయమై చాల ఆందోళనపడుతున్నారు. ఇది చాలా అపూర్వమైన విషయం. కేంద్రప్రభుత్వ సంరక్షణలో ఉన్న రాజ్యాంగచట్టం అపకీర్తి పాలైంది. మన అధికారాన్ని మనం చేజేతులా వదులుకోలేం. రాజ్యాంగ చట్టానుగుణంగా రాష్ట్రాలలో పరిపాలన సాగకపోతే రాజ్యాంగచట్టం ప్రకారం హైకోర్టు లు హెబియస్‌కార్పస్, మాండమస్ ఉత్తరువులను జారీచేయవచ్చును. రాజ్యాంగ చట్టంలోని 21 వ విభంధన "న్యాయశాస్త్ర సమ్మతమైన పద్ధతిద్వారా తప్ప, ఏ వ్యక్తియొక్క ప్రాణమును కాని, వ్యక్తిగత స్వాతంత్ర్యాన్నికాని అపహరించరాదు" అని శాసిస్తున్నది.

తటస్థరాజ్యాల శిఖరాగ్రసభ

కయిరోలో జరుగగలదట

కొలంబొ, మార్చి 24:— తటస్థ రాజ్యాల శిఖరాగ్ర సభ కయిరోలో జరుగగలదని దీనికి యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ హర్షం వెలిబుచ్చిందనీ యిక్కడి సమాచార వర్గాలవారు అన్నారు.

విన్నట సమావేశంలో నేపాల్ ఈ శిఖరాగ్ర సభ ఢిల్లీలో జరగాలని సూచించింది. కొన్ని రాజ్యాలు ఈ సూచనపట్ల సుముఖత్వం చూపినవట. అయితే భారతప్రతినిధివర్గం యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌కు, ఇండియాకు మధ్యగల స్నేహపూర్వక సంబంధాల దృష్ట్యా కయిరోలో జరగాలన్న ప్రతిపాదనకే తాము మద్దతిస్తున్నామన్నట.

రాజావార్త

సుప్రీంకోర్టుకు నివేదించడానికి కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 24:— ఉత్తరప్రదేశ్‌లో శాసనసభకు, అల్హాబాద్ హైకోర్టుకు మధ్య ఏర్పడిన వివాదాన్ని సుప్రీంకోర్టుకు నివేదించడానికి భారతప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

సుప్రీంకోర్టు నిర్ణయం కేవలం ఇప్పుడు యు. పి. లో ఏర్పడిన రాజ్యాంగ వివాదాన్ని పరిష్కరించడమే మాత్రమేగాక ఇకముందు శాసనసభలకు, న్యాయనిర్వహణ శాఖకు మధ్య ఇలాంటి వివాదాలు ఏర్పడకుండా కూడా వివారిస్తుంది.

తణుకు మేజస్ట్రేటుపై సభాహక్కుల తీర్మానం

శ్రీ ఎస్. ఆర్. దాట్లకు శిక్ష విధించిన విషయాన్ని స్పీకర్‌కు తెలియజేయలేదని శాసనసభలో సభ్యుల ఆరోపణ

హైదరాబాద్, మార్చి 24:— శాసనసభ సభ్యుడైన శ్రీ ఎస్. ఆర్ దాట్ల (సి. డి ఎల్. ఎఫ్) కు విధించిన శిక్ష సంగతిని స్పీకర్‌కు తెలియజేయనందుకు పశ్చిమ గోదావరిజిల్లా, తణుకు అడిషనల్ డిస్ట్రిక్టు మేజిస్ట్రేట్‌పై శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య నేడు అసెంబ్లీలో సభాహక్కుల తీర్మానాన్ని ప్రతిపాదించారు.

ఇది అత్యంత ప్రధానమైన సమస్య అని, ఈవిషయం అంతటిని అసెంబ్లీ పరిశీలించగలదని స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ప్రకటించారు.

ప్రశ్నోత్తరాల కార్యక్రమం ముగిసిన వెంటనే స్పీకర్ ఒక ప్రకటన చేస్తూ ఇండియన్ పీనల్‌కోడ్ ప్రకారం, భారత రక్షణ నిబంధనల క్రింద మార్చి 9 వ తేదీన తణుకులో అరెస్టు చేయబడిన శాసనసభ్యుడు శ్రీ ఎస్. ఆర్. దాట్ల (అత్తిలి నియోజకవర్గం) కు మార్చి 21 వ తేదీన తణుకు, అడిషనల్ డిస్ట్రిక్ మేజిస్ట్రేట్ శిక్ష విధిస్తూ మూడు నెలలపాటు సాధారణ ఖైదు పూచీకత్తు క్రింద500 రూపాయలు సెక్యూరిటీ బాండు చెల్లించాలని, లేనిచో మూడు నెలలు స్వల్ప జెయిలుశిక్ష అనుభవించాలని ఆదేశించారని, శాసనసభ్యుడు బాండు ఇవ్వడానికి నిరాకరించడంతో ఆయనను జెయిలుకు పంపించారనిచెప్పారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ సుందరయ్య ప్రసంగిస్తూ శ్రీ దాట్ల తన శిక్షకు వ్యతిరేకంగా అప్పీలు చేశారని, ఆయనను బెయిల్‌మీద విడుదల చేశారని, స్పీకర్‌కు ఈ సమచారాన్ని అందజేయడం ఎందుకు జరగలేదో చాలా ఆశ్చర్యంగా ఉన్నదని అన్నారు. అనంతపూర్‌లో శ్రీ టి. నాగిరెడ్డికి కూడా 7 రోజులు శిక్ష విధించారని ఆయన అన్నారు.

శ్రీ ఎస్. ఆర్. దాట్లకు శిక్ష విధించిన సమాచారాన్నితెలియజేస్తూ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ నుంచి నిన్న సాయంత్రమే తనకు లేఖ వచ్చిందని స్పీకర్ చెప్పారు. శ్రీ నాగిరెడ్డిని గురించి తమకేమీ సమాచారం అందలేదని ఆయన అన్నారు.

మన నిబంధనలప్రకారం శిక్ష విధించిన మేజిస్ట్రేట్ వెంటనే ఆవిషయాన్ని స్పీకర్‌కు తెలియజేయవలసిఉన్నదని శ్రీ సుందరయ్య అన్నారు. శ్రీ తెన్నేటి విశ్వనాథం మాట్లాడుతూ ఇటువంటిసమాచారాన్ని పోలీసుఇన్‌స్పెక్టర్ జనరల్ తెలియజేయవలసిన అవసరం లేదని, శిక్ష విధించిన మేజిస్ట్రేట్ మీదనే ఆ బాధ్యత ఉన్నదని అన్నారు.

స్పీకర్: అవును, నిజమే. కాని, వారు అవిధంగా చేయలేదు. సభ్యులు ఈవిషయంలో తమకుతోచిన ఎట్టి చర్య అయినా తీసుకోవచ్చు. ప్రస్తుతం ఉత్తరప్రదేశ్ శాసనసభలో కూడా ఇవేవిషయాలు సభ్యులదృష్టి ని ఆకర్షిస్తున్నాయి. దీన్ని విస్మరించేస్తే పరిస్థితి అదేవిధమైన రూపం ధరించవచ్చు. సభ్యులకు అంత ఆసక్తి లేకపోయినట్లయితే స్వయంగా నేనే ఈవిషయాన్ని పరిశీలిస్తాను.

శ్రీ తెన్నేటి: ఈ ప్రశ్న వేరు. మాకు ఆసక్తి ఉండడంచేత దీనిని సభలో ప్రతిపాదించాం. పోలీసు మాన్యుయల్‌బట్టి చూచినా, శిక్షవిధించే మేజిస్ట్రేట్ స్పీకర్‌కు తెలియజేయవలసిఉన్నది.

శ్రీ సుందరయ్య: ఇది స్పష్టంగా స్పీకర్ హక్కులకు భంగకరమైన విషయం. కనుక తగిన చర్య తీసుకోవలసిఉన్నది.

స్పీకర్: కానీ, సభవారు ఒక నోటీసు జారీచేసినప్పుడు మేజిస్ట్రేట్ హైకోర్టుకు వెడతారు.

శ్రీ తెన్నేటి: ఈ వ్యవహారంలో ముఖ్యమంత్రి జోక్యం కలిగించుకుని తగిన చర్య తీసుకోవ్వండి.

స్పీకర్: ఈవ్యవహారంలో ముఖ్యమంత్రి అయినా, లేక ప్రతిపక్షనాయకుడైనా ఒక్కటే. మేజిస్ట్రేట్ హైకోర్టుకు విధేయుడు. జీతానికి సంబంధించినంతవరకు మాత్రమే ఆయనకు ప్రభుత్వంతో సంబంధం. ఈవిషయంపై ఏ సభ్యుడైనా ఒక నోటీసు ఇస్తే దానిని పరిశీలించేటట్లు చూస్తాను.

శ్రీ సుందరయ్య: మేజిస్ట్రేట్‌లు ప్రభుత్వ అధీనంలో లేరని, హైకోర్టు అధీనంలో మాత్రమే ఉన్నారని మీరు చెపుతున్నారు.

స్పీకర్: మేజిస్ట్రేట్ అని చెప్పడంలో నా ఉద్దేశ్యం న్యాయశాఖ అని.

శ్రీ సుందరయ్య:న్యాయమూర్తులైనా సరే దేశంలో చట్టానికి భిన్నంగా ప్రవర్తించడానికి వీలులేదు. ఒక మేజిస్ట్రేట్ అలా భిన్నంగా ప్రవర్తించినప్పుడు తగు చర్య తీసుకోవలసినదే.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి : ప్రభుత్వానికి ఎట్టి సమాచారమూ అందలేదు. మరి ఈ సమాచారం శ్రీ సుందరయ్యకు ఎలా తెలిసిందో నాకు తెలియదు. బహుశా ఆయన టెలిఫోన్‌లో మాట్లాడి ఉండవచ్చు.

శ్రీ సుందరయ్య: నాకు టెలిగ్రాం వచ్చింది.

ముఖ్యమంత్రి: మేజిస్ట్రేట్ ఎప్పుడు శిక్ష విధించినదీ, స్పీకర్‌కు తెలియజేసినదీ లేనిదీ నేను విచారించి తెలుసుకుంటాను.

శ్రీ వంకా సత్యనారాయణ: నేను తణుకునుంచి ముఖ్యమంత్రికి ఒక టెలిగ్రాం ఇచ్చాను. మరి అది ఆయనకు అందలేదా?

స్పీకర్: ఆయనకు ఎన్నో టెలిగ్రాంలు అందుతుంటాయి. కాని అవి ఆయన గమనికలోనికి రాకపోవచ్చు.

ఈ దశలో శ్రీ వావిలాల తమ సభా హక్కుల తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

చిత్రజగత్తు!

'రెండేళ్లలో అవినీతినీ, లంచగొండితనాన్నీ రూపుమాపుతానని నందా గారు మళ్ళీ అంటున్నారు:...'

'ఏం భయపడక; రెండేళ్ళ తర్వాత కూడా అదేమాట అంటారు!...'

అమెరికా రాయబారిపై హత్యాయత్నం

జాపనీస్ యువకుని చర్య

టోకియో, మార్చి 24 :— జపాన్‌లోని అమెరికా రాయబారి శ్రీ ఎడ్విన్ ఓ. రీస్ చౌయెర్‌పై నేటి మధ్యాహ్నం ఇక్కడ ఒక జాపనీస్ యువకుడు కత్తితో పొడిచాడు.

రాయబారిని వెంటనే ఆసుపత్రికి తీసుకువెళ్ళినట్లు, ఆయనకు ప్రమాదం ఏమీలేదని అక్కడి వైద్యులు చెప్పినట్లు అమెరికా రాయబార కార్యాలయం ప్రతినిధి పత్రికావిలేఖరులకు చెప్పారు.హత్యాప్రయత్నానికితలపడినయువకుడిని వెంటనే అరెస్టు చేశారు. ఇతనిపేరు కుజావా షియా, 19 సంవత్సరాల వయస్సు. ఇతడు జపాన్‌లోని తీవ్ర అతివాదపక్షానికి చెందిన యువకుడని అంటున్నారు.

కుంబీర్‌గ్రామ్ విమానాశ్రయం వద్ద ఇరువురి అరెస్టు

సరైన అనుమతి పత్రాలు లేని కారణంగా

సిల్చార్, మార్చి 24:— కుంబీర్‌గ్రామ్ విమానాశ్రయాన్ని ఫోటోలు తీయడానికి ప్రయత్నించినందుకుగాను ఇరువురు యువకులను గత వారంలో అరెస్టు చేశారు. ఈ ప్రాంతాన్ని నిషేధప్రాంతంగా ప్రకటించారు.

ఈ గ్రామం ఇక్కడకు 15 మైళ్ళదూరంలో వుంది. ఆ యువకులపేర్లు ఇర్మన్‌అలీ, మొయినుల్ హక్.

వారివద్ద సరైన అనుమతి పత్రాలు ఏవీ లేవని పోలీసులు తెలియజేశారు. వారిని ఆతర్వాత ఒక మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచగా ఆయన బైలులో రిమాండుసందు పుంచమని ఉత్తర్వు చేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో బియ్యం సేకరణధర

మణుగుకు రెండురూపాయలు పెంచినట్లు కేంద్రప్రభుత్వ ప్రకటన

(ఆంధ్రప్రభ విలేఖరి)

ఢిల్లీ, మార్చి 24:—ఆంధ్రప్రదేశ్,మద్రాస్ రాష్ట్రాలలో బియ్యంసేకరణధర మణుగుకు రెండురూపాయలవంతున పెంచడానికి నిర్ణయించినట్లు కేంద్రప్రభుత్వం ప్రకటించింది. మధ్యప్రదేశ్, అస్సాం రాష్ట్రాలలో మాత్రం మణుగుకు ఒక రూపాయిమేరకు మాత్రం ధర పెంచడానికి నిర్ణయించారు.

గతనెలలో జరిగిన రాష్ట్ర ఆహారమంత్రుల సమావేశంలో తీసికొన్న నిర్ణయాన్ని అనుసరించి బియ్యంసేకరణ ధర పెంచడానికి ప్రభుత్వం అంగీకరించింది. ప్రస్తుతం ప్రభుత్వం నిర్ణయించిన బియ్యంసేకరణ ధరలు అవాస్తవికంగా వున్నవని, కొన్నిరాష్ట్రాలలో మందకొడిగా బియ్యంసేకరణ కొనసాగడానికి యిది కొంత వరకు కారణమని భావిస్తున్నారు.

ఆ యా రాష్ట్రాలలో సవరించిన రేట్లను అనుసరించి బియ్యం సేకరణ ధరలు ఈ క్రింది విధంగా అమలులోకి రాగలవు.

ఆంధ్రప్రదేశ్ : రు. 19—50(ఒక్కుళ్ళు), మద్రాసు (కట్టాయ్‌సంబా) రు. 19—25 మధ్యప్రదేశ్ (గుర్మాడియా) రు. 17—00 ఉత్తరప్రదేశ్ (గ్రేడ్—4) రు. 17—00 అస్సాం (ముతకరకం) రు. 19—30.

ఇతరరకాల బియ్యం ధరలలో కూడామార్పులు చేశారు.

మద్రాసు, మార్చి 24:— మద్రాసు శాసనసభ్యుల జీతాలు నూరురూపాయల వంతున పెంచడానికి అనుమతించేబిల్లు, అసెంబ్లీ ఆమోదించింది. వచ్చేనెలనుండి శాసనసభ్యులందరకు 150 నుండి 250 రూపాయలవరకు జీతాలు పెరుగుతాయి.

దీనివల్ల ప్రతిఏటా అదనంగా 3,09,000 రూపాయలు ఖర్చుకాగలవని అంచనా వేయబడింది.

వినోబాభావే అస్వస్థత

నాగపూర్, మార్చి 24:— సర్వోదయ నాయకుడు ఆచార్య వినోబాభావే నేటి ఉదయం మహదాలా గ్రామంలో అస్వస్థతకు గురియై తిరిగి కోలుకుంటున్నట్లు నేటిరాత్రి ఇక్కడకు చేరినవార్తలు తెలుపుతున్నవి.

శ్రీ భావే నాగపూర్-భండారా జిల్లాల సరిహద్దు గ్రామమైన మహదాలాలోపర్యటిస్తూ అస్వస్థతకు గురయ్యేనట్లు ఇక్కడి సర్వోదయ కార్యాలయానికి తెలిసింది.

ఆయన నేటి ఉదయం భండారా జిల్లాలోని ఒక గ్రామంనుంచి నాగపూర్‌జిల్లాలోకి రావలసివుంది.

శ్రీ భావే నేటి ఉదయం బాగా అలసటచెంది పక్కమీద నుంచి కూడా లేవలేకపోయారు. ఒక గంట తరువాత కొంచెం కోలుకొని మళ్ళీ లేవ ప్రయత్నించి విఫలమయ్యారు. అప్పటినుంచి ఆయన పరిస్థితి కొంత ప్రమాదంగా పరిణమించింది. కాని నేటిరాత్రి ఇక్కడకు చేరిన వార్తలనుబట్టి శ్రీ భావే మళ్ళీకోలుకుంటున్నట్లు తెలుస్తున్నది.

"సత్యాగ్రహం విఫలం కాక తప్పదు"

శాసనసభ పార్టీసమావేశంలో శ్రీ సంజీవరెడ్డి ఉద్ఘాటన

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాద్, మార్చి 24:— అదనపు భూమిశిస్తుకు వ్యతిరేకంగా సాగుతున్న సత్యాగ్రహోద్యమంపై ప్రతిపక్షాలతో వివాదాన్ని రాజీగా పరిష్కరించుకొనడానికి అవకాశాలు లేవని శ్రీ సంజీవరెడ్డి శాసనసభ కాంగ్రెస్‌పార్టీ సమావేశంలో చేసిన ప్రసంగాన్నిబట్టి స్పష్టమయింది.

ఇటీవల కమ్యూనిస్టు నాయకులు అదనపు భూమిశిస్తు వివాదంపై తన్ను కలుసుకొని చర్చించినప్పుడు సత్యాగ్రహంవిషయంలో వారిలో వారికి తీవ్రవిభేదాలు కలవని స్పష్టమయినదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

భూమిశిస్తు నిర్ణయం విషయంలో — రాష్ట్రంలో భూముల పర్గీకరణవల్ల రైతులకు కలిగిన యిబ్బందులు తెలుసుకోడానికి కాంగ్రెస్ శాసనసభ్యులు అందరు తమ తమ నియోజకవర్గాలలో పర్యటించాలని శ్రీ సంజీవరెడ్డి విజ్ఞప్తిచేశారు. రైతుల యిబ్బందుల గురించి రెవిన్యూబోర్డు ప్రథమసభ్యుడు శ్రీ కె. యస్. అనంతరామన్, ఇరిగేషన్ ఛీఫ్‌ఇంజనీర్‌లతోకలసి ఏర్పాటుచేసిన కమిటీకి తెలియజేయాలని శ్రీ సంజీవరెడ్డి సూచించారు.

సత్యాగ్రహంపట్ల ప్రజలలో సానుభూతి తక్కువనీ, ఈ ఉద్యమం త్వరలోనే చల్లారిపోగలదని శ్రీ సంజీవరెడ్డి ఉద్ఘాటించారు.

యునైటెడ్ డెమాక్రటిక్ ఫ్రంట్ వారు నియమించిన శ్రీ వై. ఆదినారాయణరెడ్డి రాజ్యసభకు పోటీచేసేవారిలో ఒకరుగా కాంగ్రెస్ అభ్యర్థిగా పరిగణించగలమని, ఈ విషయం కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌నాడార్‌కు తెలియజేశానని శ్రీ సంజీవరెడ్డి ప్రకటించారు.

హైదరాబాదు, మార్చి 24:— కడపజిల్లాలోని ప్రొద్దుటూరు సర్కిల్‌కు చెందిన అరకట వేముల గ్రామవాస్తవ్యుడు శ్రీ రామసుబ్బారెడ్డిని చెంగలమర్రిలోని హోటల్‌లో సోమవారం హత్య చేశారని యిక్కడకు వార్త చేరింది.

ఢాకా యూనివర్సిటీ మూసివేత

ఢాకా, మార్చి 24:— కొద్దిరోజులుగా విద్యార్థుల ప్రదర్శనలు సాగిస్తున్నందున ఢాకా యూనివర్సిటీని కాలనిర్ణయం లేకుండా మూసివేయుడానికి అధికారులు నిర్ణయించారు. ఆదివారంనాడు గవర్నర్ స్నాతకోత్సవ సమావేశంలో ప్రసంగిస్తున్నప్పుడు విద్యార్థులు పెద్దఎత్తున ప్రదర్శనలు సాగించారు.

ఇంతవరకు 200 మంది విద్యార్థులను పోలీసులు అరెస్టుచేశారు.

పోలీసులచే బాష్పవాయు ప్రయోగం

ఢాకా, మార్చి 22:— పోలీసు బందోబస్తుతో ఉన్న ఢాకా విశ్వవిద్యాలయ కర్జన్ హాలులో తూర్పు పాకిస్తాన్ గవర్నరు శ్రీ ఎం. ఖాన్ వార్షికస్నాతకోపన్యాసంయిస్తూ వుండగా శాంతి నెలకొల్పునిమిత్తం పోలీసులు బాష్పవాయు ప్రయోగంచేసి, చాలమంది విద్యార్థులను నిర్బంధంలోకి తీసుకోవలసివచ్చింది.

పాకిస్తానీ సైనికులను కూడ విశ్వవిద్యాలయ ఆవరణలో కాపలా వుంచవలసివచ్చినది.

విద్యార్థులు ఒక మూలావారు ఢాకా విశ్వవిద్యాలయ సెంట్రల్ స్టూడెంట్స్‌యూనియన్ వారి ఆదేశంకొరకు ఎల్లజెండా ప్రదర్శనం చేయడంతో ఆగాధా ప్రారంభమైంది.

కాశ్మీర సరిహద్దు దాటి పాక్ రజాకార్ల దాడి

భారత గస్తీసైనికుల కాల్పులలో 24 మంది మరణం

న్యూఢిల్లీ, మార్చి 24:— కాశ్మీర్ యుద్ధవిరమణ శ్రేణికడ గతరాత్రి జరిగిన సంఘర్షణలలో భారతీయ గస్తీదళం సైనికులు 24 మంది పాకిస్తాన్ రజాకారులను వధించినట్లు యిక్కడకు వర్తమానం చేరింది.

పాకిస్తాన్ రజాకారులు అయిదుగురు దరించి యుద్ధవిరమణశ్రేణిదాటి సైనిమమైగా భారత భూభాగంలోకి చొచ్చుకొనివచ్చిన తరువాత మన గస్తీ సైనికులు వారిని ఎదుర్కొని సవాల్ చేశారు.

మొదట రజాకారులే కాల్పులు సాగించగా, భారతసైనికులు ఎదురుకాల్పులు సాగించారని, ముష్కరులు [illegible] కాల్పులు జరిగిన ప్రాంతాన్ని తరువాత గాలించగా 24 మంది రజాకారుల శవాలు కనిపించాయి.

ఈ సందర్భంలో భారత గస్తీసైనికులకు ఆరు సర్వీస్ రైఫిలు, మూడు సామానాలు తుపాకులు, ఒక బాయినెట్, కొన్ని చేతిబాంబులు దొరికాయి.

[illegible] ఈ సంఘటన జరిగింది.

ఆర్. ఎస్. ఎస్. నాయకుడు శ్రీ గోల్వాల్కర్ అరెస్టు

పాట్నా, మార్చి 24 :— రాష్ట్రీయ స్వయంసేవక్‌సంఘ నాయకుడు శ్రీ ఎం. ఎస్. గోల్వాల్కర్‌ను దేశరక్షణచట్టంక్రింద గతరాత్రి పోలీసులు అరెస్టు చేశారు.

ఆయన హజారీబాగ్‌నుంచి కారులో రాంచి వెళుతుండగా ఈ అరెస్టు జరిగిందని ఇక్కడకు అందిన సమాచారం తెలియజేస్తున్నది.

ఆయన ప్రస్తుతం బీహార్ రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. రాంచీలో ఒక బహిరంగ సభలో మాటాడేందుకు ఆయన వెడుతుండగా ఈ అరెస్టు జరిగింది.

లోకసభలో ప్రస్తావనకు స్పీకరు నిరాకరణ

న్యూఢిల్లీ, మార్చి 24:— ఆర్. ఎస్. ఎస్. నాయకుడు శ్రీ ఎం. ఎస్. గోల్వాల్కర్ అరెస్టుపై స్వతంత్రపార్టీ సభ్యుడు ఆచార్య ఎన్. జి. రంగా ఒక కాల్ అటెన్షన్ తీర్మానాన్ని ప్రవేశపెట్టడానికి లోకసభ స్పీకరు శ్రీ హుకుమ్‌సింగ్ తమ ఛాంబర్‌లో నేడు అనుమతి నిరాకరించారు.

ఈ విషయాన్ని తిరిగి పరిశీలించవలసినదిగా లోకసభలోని స్వతంత్రపార్టీనాయకుడు స్పీకరుకు ఒక లేఖ వ్రాశారు. ఆ లేఖమీద అనేకమంది సభ్యులు సంతకాలు చేశారు.

పూర్వపు సంప్రదాయాన్ని అనుసరించి తాను అనుమతిని నిరాకరించానని, సభలో సభ్యుడు కాని వ్యక్తి అరెస్టు అయినారని, ఆయన ఎంత గొప్పవాడైనా సరే ఆ విషయం చర్చించడానికి తాను నిరాకరించడం జరిగిందనీ స్పీకరు సభలో ప్రకటించారు.

(సభాపతి రేణావ్రవర్తి (కమ్యూ— ప. బెంగాల్) ఆచార్య రంగా తీర్మానాన్ని బలపరుస్తూ చర్చకు అనుమతించని విషయాన్ని సభలో ప్రస్తావించు రానివ్వకుండా వుండాల్సిందని అన్నారు.

స్పీకరు : ఈ సమస్యను నేను ప్రస్తావించడానికి కారణం చాలామంది సభ్యులు ఈ సమస్యపై చర్చజరగాలని కోరినందున వారికి ఆ విధంగా చెప్పవలసి వచ్చింది. [illegible]

షిల్లాంగ్‌లోని పాక్ కార్యాలయం సాగిస్తున్న విద్రోహ చర్యలు

శ్రీ నందా వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 24:— షిల్లాంగ్‌లోని పాకిస్తాన్ అసిస్టెంటు కమీషనర్ కార్యాలయం ఉద్యోగులు విద్రోహకర చర్యలతో సంబంధం కలిగివున్నట్లు దర్యాప్తులో తేలిందని హోంమంత్రి శ్రీ నందా కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యవర్గ సమావేశంలో నేడు వెల్లడించేశారు. అస్సాంలో యిటీవల పర్యటించివచ్చిన హోంమంత్రి ఈ విషయాన్ని నేడు సభ్యులకోరికపై వెల్లడించేశారు.

కొందరు పాకిస్తాన్ పౌరులు దేశంవదలిపెట్టి వెళ్ళిపోవాలని నోటీసులు జారీచేయడం జరిగిందని హోం కార్యదర్శి శ్రీ రఘునాథసింగ్ వెల్లడించేశారు.

శ్రీ నందా ఈ విషయాన్ని [illegible] పాకిస్తాన్ కార్యాలయాన్ని వెంటనే మూసివేయాలనికాంగ్రెస్‌సభ్యులుకోరినట్లు తెలుస్తున్నది.

న్యూఢిల్లీ, మార్చి 24:— ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణాజిల్లాలో ధాన్యంపంటను సేకరణ కుండా నిరోధించడానికి ఒక ప్రయోగాత్మక పథకాన్ని కేంద్రం పంపిచారుచేసేటట్లు నేడు లోకసభలో [illegible] సింగ్ ప్రకటించారు.

పొగాకు నిల్వలపై పరపతి సౌకర్యాలు

కల్పించగలమని మంత్రి హామీ

హైదరాబాదు, మార్చి 24:—రైతులవద్ద వున్న పొగాకునిల్వల హామీపై పరపతి సౌకర్యాలను కల్పించడానికి ప్రభుత్వం ప్రయత్నించగలదని వ్యవసాయమంత్రి శ్రీ బలరామిరెడ్డి నేడు శాసనసభ్యుడు శ్రీ గణపా రామస్వామి నాయకత్వాన తన్ను కలుసుకొన్న పొగాకు ఉత్పత్తిదారుల ప్రతినిధివర్గ సభ్యులకు హామీయిచ్చారు.

సోవియెట్ యూనియన్, జపాన్, చెకోస్లొవేకియా, మొదలైన దేశాలకు పొగాకును అమ్మినప్పుడు వీలయినంతవరకు పొగాకు నిల్వలు ఖర్చుఅగునట్లు చూడగలమని మంత్రి అన్నారు. అప్పటికే మిగిలివున్న పొగాకును రైతులు స్వయంగాగాని, వర్తకులద్వారాగాని గ్రేడింగ్ చేయాలని, తరువాత పరపతి సౌకర్యాలను కల్పించగలమని మంత్రి హామీయిచ్చారు.

బియ్యంఎగుమతులు

హైదరాబాదు, మార్చి 24:— గతనెల ఫిబ్రవరి 19 వరకు ప్రభుత్వం వారు క్రింద రాష్ట్రం నుండి 0380 టన్నుల బియ్యం యితర రాష్ట్రాలకు ఎగుమతి చేశారు. ప్రైవేట్ వర్తకులు 38322 టన్నులవరకు ఇదేసమయంలో బియ్యాన్ని ఎగుమతి చేశారు.

1963 లో మొత్తంమీద ప్రభుత్వం—15,69,32టన్నులబియ్యాన్ని ఎగుమతిచేయగా వర్తకులు 3,58,94టన్నుల బియ్యాన్ని ఎగుమతి చేయగలిగారు.

రాష్ట్ర శాసనసభలో నేడు వ్యవసాయ మంత్రి శ్రీ బలరామిరెడ్డి ఈ వివరాలను యిచ్చారు.

పశ్చిమబెంగాల్‌లో పాక్ మాజీఅధికారికి ఉద్యోగం

అసెంబ్లీలో వాగ్యుద్ధం

కలకత్తా, మార్చి 24:— ఒక మాజీ పాకిస్తాన్ ప్రభుత్వోద్యోగిని భారతదేశానికి వచ్చిన రెండున్నర నెలలలోపునే పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంలో ఉన్నతోద్యోగిగా నియమించినవిషయం నేడు రాష్ట్ర శాసనసభలో తుపాను రేకెత్తించింది.

ప్రజాసోషలిస్టుపార్టీ సభ్యుడు శ్రీ కె. కె. మైత్రా అడిగిన అనుబంధప్రశ్నలకు ఆహారమంత్రి శ్రీ యస్. బెనర్జీ సమాధానమిస్తూ, ఆ పాకిస్తాన్‌అధికారి భారతీయ పౌరసత్వపత్రాన్ని దాఖలు చేశాడని, దాన్ని ఆయన ఎలా సంపాదించిందీ తనకు తెలియదనీ అన్నారు.

తరువాత ప్రశ్నలకు మంత్రి సమాధానాలు అసందిగ్ధంగా వున్నందుని కాంగ్రెసు, ప్రతిపక్షాల సభ్యులమధ్య తీవ్ర వాదోపవాదాలు చెలరేగాయి.

ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ కలుగజేసుకొని ఆ అధికారిని పాకిస్తాన్ ప్రభుత్వం 1959 లో ఖోర్‌కు జిల్లా జడ్జిగా బదిలీచేసినప్పుడు ఇండియాకు పచ్చారని, ఆయనను పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం 1960 ఏప్రిల్ 27 వ తేదీన ఆహార నిల్వలశాఖ డిప్యూటీ డైరెక్టరుగా నియమించిందని, ఆయన ఏనెలలో ఇండియాకు వచ్చింది తెలియదని అన్నారు.

తరువాత ప్రతిపక్షాలవారికి వచ్చువెప్పుడానికి ముఖ్యమంత్రి సమాధానాలపైలును ప్రతిపక్ష నాయకుడైన శ్రీ జ్యోతిబాసుకు అందజేశారు.

ఆయన ఫైలు చూస్తూ ఆ అధికారి 1960 డిసెంబరు 29 వ తేదీన వచ్చినటు, ఏప్రిల్ 27 వ తేదీన ఉద్యోగంలో నియమితులైనట్లు ఫైలులోనే వున్నదని తెలిపారు.

తరువాత ఈ విషయం గురించి సాకల్యంగా పరిశీలించి వివరాలను సభ్యులకు తెలుపవలసిందని ఆయన ముఖ్యమంత్రిని కోరారు.

శ్రీ కాశీ కాంత మైత్ర రాష్ట్రభద్రత దృష్ట్యా ఒక పాకిస్తాన్ అధికారిని, అతను భారతీయ పౌరసత్వాన్ని సంపాదించినప్పటికీ ఇలా నియమించడాన్ని తాను తీవ్రంగా ఆక్షేపిస్తున్నా అన్నారు.

తరువాత స్పీకరు శ్రీ కె. సి. బాసు దానిపై ఎట్టి చర్చకు అనుమతించలేదు.

కలకత్తా, మార్చి 24:— ఒక పాకిస్తానీ పోలీసుదళం ఇటీవల తూర్పుపాకిస్తాన్ సరిహద్దు సమీపానవున్న పశ్చిమ దినాజ్‌పూర్ జిల్లాలోని గంగారాంపూర్‌లో ఒక భారతీయుని గృహ ప్రాంగణంలో దిగినటు పశ్చిమబెంగాల్ శాసనసభలో కాంగ్రెసుపార్టీ డిప్యూటీ లీడర్ శ్రీ బిజేష్‌చంద్రసేన్ నేడు వెల్లడించారు.

1. కాశీ, కాశ్మీర్, ద్వారకలు సంపూర్ణ ఉత్తరదేశ యాత్ర.
2. సంపూర్ణ రామేశ్వర యాత్ర.
3. బదరీ కాశ్మీర్ 30 రోజుల స్పెషల్ ప్రోగ్రాం.
వివరములకు :—
శ్రీ సీతారామ యాత్రా స్పెషల్
తిరుపతి — చిత్తూరుజిల్లా.

కాశీ, కాశ్మీర్, బదరీ యాత్రలు
36 వ పర్యాయము 65 రోజులు
బదరిలో ప్రథమ జ్యోతి దర్శనం.
శ్రీరామా యాత్రాసర్వీస్
ది. 16—4—'64 రాజమండ్రినుండి ఒక టూరిస్టుకారు బనతాకోచ్ బయలుదేరును.
వివరములకు :
చిన్నమురాజు వెంకటసుబ్బరాజు
పోడూరు (వయా) మార్టేరు,
ప. గో. జిల్లా.

ప్రకటన

ఇందుమూలముగా ప్రకటించుట యేమనగా ఆంధ్రప్రదేశ్, పశ్చిమ గోదావరిజిల్లా, తణుకు తాలూకా, రేలంగి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలకు సంబంధించి, సదరు పాఠశాలకు సంక్రమించిన తణుకు తాలూకా తిరుపతిపురం గ్రామంలోని పల్లపు భూములు ఫ్ర 1374 వ ఫసలీనుండి ఫ్ర 1378 వ ఫసలీ వరకు అనగా 5 సంవత్సరములు ఫలు చేసుకునే హక్కు తిరుపతిపురం గ్రామములోని రామాలయంవద్ద ది. 6—4—1964 న సాయంత్రం 3 గంటలకు శ్రీ కొవ్వూరు జిల్లా పరిషత్ అసిస్టెంటు యింజనీరు వారిచే బహిరంగ వేలముపాట వేయబడును. వేలం షరతులు వగైరాలు శ్రీ పశ్చిమగోదావరి జిలా పరిషత్‌కు కార్యాలయము ఏలూరునుండిగాని, లేక శ్రీ కొవ్వూరు జిల్లాపరిషత్ అసిస్టెంట్ ఇంజనీరు వారి కార్యాలయమునుండిగాని పొందవచ్చును.

అసిస్టెంటు ఇంజనీరు,
జిల్లా పరిషత్తు, కొవ్వూరు,
ప. గో. జిలా., ఆం. ప్ర.

ఆగ్నేయ రైల్వే
Short Notice Tender
No. SER/MYD/13/64

వాల్తేరు వందలి కొత్త మార్షలింగ్‌యార్డు నిర్మాణమువ "సెక్షన్ IX లో డిస్పాచ్‌యార్డు మరియు ఎక్స్చేంజియార్డులో (బ్రిడ్జిల నిర్మాణము)" పకు అనుభవముగల కంట్రాక్టర్ల వద్దనుంచి నిర్ణీత ఫారమువ సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

టెండర్లు క్రిందు తెలిపినవారిచే వారి ఆఫీసు నందు 10—4—'64 సా. 3—0 గం. వరకు తీసుకొనబడి అదేదినమువ సా. 3—30 గం. లకు తెరువబడును.

ధరావతు సొమ్ము డిపాజిట్టు రు. 12,840 పూర్తి వివరములతో టెండరుఫారములు ప్రతిసెట్టుకు రు. 5ల ప్రకారం చెల్లించి (వాపసు చేయబడదు) 9—4—1964 వరకు ఆఫీసు రోజులలో ఏ పోస్టాఫీసు దిగువ తెల్పినవారినుండి పొందవచ్చును. ఈ మొత్తము ఈ రైల్వే చీఫ్ కాషియర్, గార్డెన్‌రీచ్, కలకత్తా—43కు గాని, ఈ రైల్వేలో ఏ స్టేషనుమాస్టరుకుగాని, స్వయముగాగాని, పోస్టలార్డరుద్వారాగాని చెల్లించి ఆ రసీదును డాక్యుమెంట్ల కొరకు దిగువ వారికి పంపవలెను.

ఇంజనీర్-ఇన్-చీఫ్,
వాల్తేరు.

దండకారణ్య - బొలాంగిర్ - కిరిబురు రైల్వే ప్రాజెక్టులు
Tender Notice No. KB/5J/64
Dated 16-3-64

డి. బి. కె. రైల్వే ప్రాజెక్టులు, జగదల్‌పూర్ కన్‌స్ట్రక్షన్ డిస్ట్రిక్టులో జగదల్‌పూర్ స్టేషన్ యార్డు వద్ద మట్టిపని, సర్వీస్ బిల్డింగులు, ఇతర చిల్లరపనుల నిర్వహణకు అనుభవముగల కంట్రాక్టరులనుంచి నిర్ణీత ఫారములలో సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.
2. పని సుమారు విలువ రు. 7,18,000—
3. టెండర్లు 22—4—64 మ. 3 గం.వరకు తీసుకొనబడి అదేరోజు మ. 3—30 గం. కు దిగువ సంతకందారు ఆఫీసులో తెరవబడును.
1. డిపాజిటు చేయవలసిన ధరావతు సొమ్ము రు. 3,590—
2. టెండరుతో చెల్లించవలసిన సెక్యూరిటీ డిపాజిట్టు రు. 10,770—
4. కంట్రాక్టు షరతులతో టెండరు ఫారములు దిగువ సంతకందారు ఆఫీసునుంచి ఆఫీసు రోజులలో 21—4—64 వరకు రు. 10— చెల్లించి (పదిరూపాయలు — ఈ సొమ్ము వాపసు చేయబడదు.) పొందవచ్చును. పదిరూసొమ్ము జగదల్‌పూరు డి. బి. కే. రైల్వే ప్రాజెక్టులు, డివిజనల్ పేమాస్టరుకు స్వయంగాగాని, మనీఆర్డరుద్వారాగానిచెల్లించి వసూలురసీదు టెండరు డాక్యుమెంట్ల పత్రముయి కొరకు ఈ ఆఫీసుకు పంపవలెను.

డిప్యూటీ చీఫ్ ఇంజనీరు,
దండకారణ్య — బొలాంగిర్ — కిరిబురు
రైల్వే ప్రాజెక్టులు, జగదల్‌పూర్ (ఎం.పి.)

బీహారు శాసనసభచే రెండవ సప్లిమెంటరీబడ్జెట్ ఆమోదం

పాట్నా, మార్చి 23 :— 1963-64 సంవత్సరమునకు బీహారురాష్ట్ర శాసనసభ రు. 39.40 కోట్ల మేరకు రెండవ సప్లిమెంటరీ బడ్జెట్టును ఒకరోజు చర్చ అనంతరం నేడు ఆమోదించింది.

శ్రీ క్రోధినామ సంవత్సర
అధికచైత్ర శుద్ధ ద్వాదశి
1964 మార్చి 25, బుధవారం
శుద్ధ ద్వాదశి ఉ. 8—44 వరకు
మఘ రా. 11—10 వరకు
వర్జ్యం: ఉ 11—19 నుండి12—54 వరకు

గృహస్థధర్మం

దేవ, పితృ, అతిథి పూజనం గృహస్థ ధర్మం. లోకాపవాదానికి భయపడుతూ ఐహిక సంపత్తును పంచి పెట్టి, ఇతరులతోపాటుగా దానిని సంతోష పూర్వకంగా అనుభవించేవాని వంశం ఎన్నటికీ విచ్ఛిన్నం కాదు. — తిరుక్కురల్.

ఆంధ్రప్రభ
1964 మార్చి 25, బుధవారం

దేశరక్షణ

మన దేశరక్షణ సన్నాహానికి పంచవర్ష ప్రణాళిక యొకటి రూపొందించబడుతున్నదని రక్షణమంత్రి శ్రీ చవన్ లోకసభలో ప్రకటించారు. అంటే, రక్షణకు సంబంధించిన తక్షణ సమస్యలు ఉపేక్షించబడుతున్నవని అర్థంకాదు. తక్షణసమస్యల నెదుర్కొడానికి తీసుకోవలసిన జాగ్రత్తలపట్లకూడా ప్రభుత్వం అప్రమత్తంగానే ఉన్నదని అభయహస్తమిచ్చారాయన.

నిజమే; తక్షణసమస్య లెంత మాత్రం ఉపేక్షించదగినవిగా లేవు. చైనా తన దండయాత్రను ప్రస్తుతం విరమించినట్లుగా నే ఉన్నా, ఉత్తరక్షణంలో ఏమి చేసుందో ఎవ్వరూ చెప్పలేరు. చైనా మద్దతుతో పాకిస్తాన్ తెగబడి సరిహద్దులలో రోజు రోజుకూ క్రొత్త సమస్యలను కల్పిస్తున్నది. దీని పరిణామం ఏ రూపం దాలుస్తుందో చెప్పడం కష్టం. ఇటు పాకిస్తాన్ దాడికి, అటు చైనా దాడికి ఏకకాలంలో కాచుకోవలసిన క్లిష్ట పరిస్థితి ఇప్పుడు పూర్వంకంటె తీవ్రరూపం ధరించింది.

భారత దేశాన్ని లొంగదీసుకోడానికి చైనా పాకిస్తానులు మైత్రి కట్టి కుట్రచేస్తున్నాయి. పాకిస్తానుకు చైనాతో ఈ మైత్రి బ్రిటన్, అమెరికాలకు ఇష్టంలేకపోయినా, పాకిస్తానును మాత్రం గట్టిగా ఏమీ అనలేక, పైపెచ్చు లాలించడానికి ప్రయత్నిస్తూ, వీలైనంతవరకు భారత దేశంపై ఒత్తిడితెచ్చి కాశ్మీరు సమస్యను పాకిస్తానుకు అనుకూలంగా పరిష్కరింపజెయ్యాలనే చూస్తున్నవి. కాని, భారత దేశం ఈ బెదిరింపులకు ఏనాటికీ లొంగబోవడం లేదు.

చైనా, పాకిస్తానులతో వచ్చిన వివాదాల విషయంలో భారత దేశానికి సునిశ్చితమైన అభిప్రాయాలున్నాయి. వాటినది మార్చుకొని చైనా పాకిస్తానులకు దాసోహమనడం ఎన్నటికీ జరిగనేరదు. చైనా పాకిస్తానుల కుట్రఫలితంగా ఏ ఉపద్రవాలు వచ్చిపడినా వాటిని ధీరత్వంతో ఎదుర్కొడానికే కృతనిశ్చయమై ఉన్నది. మన రక్షణ బలాలు త్వరితంగా ఎంతో బలిష్ఠమైతే తప్ప ఈ సంకల్పం నెరవేరడం పొసగదు.

అందుచేతనే దీర్ఘకాలిక ప్రణాళికలతోపాటు, స్వల్పకాలిక ప్రణాళికలకు కూడా ప్రస్తుతపరిస్థితులలో విశేష ప్రాధాన్యం ఉన్నది. ఏ ప్రణాళికలైనా అనుకున్నవి అనుకున్నట్లు నిర్విఘ్నంగా పటిష్ఠంగా కొనసాగడం అవసరం. దురదృష్టవశాత్తూ ఇటీవల ఈ కార్యక్రమాల్లో జరిగిన కొన్ని లోపాలను ఆడిట్ శాఖవారు ఎత్తిచూపడం జరిగింది. ఉదాహరణకు-రవాణా విమానాల నిర్మాణం కోసమై అనేక వ్యయప్రయాసలుపడి యంత్రసామగ్రిని దిగుమతి చెయ్యగా, ఫ్యాక్టరీకి కావలసిన భవనాలు తయారుకాక ఆయంత్ర సామగ్రి వృధాగా ఉండిపోవలసి వచ్చిందట.

అల్లే. విమానాల మరమ్మతు కోసమని నెలకొల్పబడిన ఒక డిపోలో సరియైన ఏర్పాటులు లేకపోయిన హేతువుచేత మరమ్మతుకై వెళ్లిన విమానాలు ఎంత కాలానికీ మరమ్మతు కాకపోవడం మరియొక విపాదపరిస్థితి. ఏడుసంవత్సరాల క్రిందట దిగుమతి చేయబడిన రెండు బాయిలరు ఇప్పటికీ స్థాపన కాకుండా ఒకమూల పడివుండడ మనేదికూడా అటువంటిదే.

దేశం ఒక మహా విపత్తు నెదుర్కోవలసివున్న తరుణంలో ఇటువంటి అవకతవకలు జరగనివ్వడం కడు శోచనీయం. అలవిగాని సందర్భంలో ఇట్టి లోపాలు జరగాయంటే అది క్షమార్హమే ఉదాహరణకు, కొత్తగా నిర్మాణం కావలసిన ఆరు ఆయుధకర్మాగారాలలోనూ, మూడు కర్మాగారాలకు విదేశీ సహాయం అనుకున్న ప్రకారం అందకపోవడంవల్ల వాటికోసం బడ్జెటులో కేటాయించినకోట్లకొలది ధనం ఖర్చుకాకుండా ఉండిపోవలసి వచ్చిందని రక్షణమంత్రి తెలియజేశారు. రక్షణబలసంపత్తిని వృద్ధిచేసుకొనే కార్యక్రమం ఎటి చిక్కులతో కూడినదో దీనినిబట్టి అవగాహన చేసుకోవచ్చు.

ఏమైనప్పటికీ దృఢసంకల్పం, కార్యోత్సాహం, అప్రమత్తత, నిర్మాణదక్షత్వం ఉంటే ఎంతటి దుర్ఘట కార్యాన్నయినా సాధించలేకపోము. సాధించితీరవలసినదే గత్యంతరం లేదు. బయటిదేశాలనుంచి సహాయం మన గౌరవానికి భంగకరంకాని షరతులతో మాత్రమే మనం స్వీకరించగలం. దేశం అమ్ముడుపోవలసివచ్చే పరిస్థితిలో తీసుకునేసహాయం మహా ప్రమాదకరం.

పశ్చిమ దేశాలనుండి తీసుకునే సహాయం చైనా దురాక్రమణను ఎదుర్కొనడానికి మాత్రమే వినియోగపడాలన్న షరతును గురించి ప్రస్తావిస్తూ శ్రీ చవన్, పర్వత సైనికదళాల నిర్మాణానికయ్యే మొత్తం ఖర్చు రు. 200 కోట్లలోనూ పశ్చిమ రాజ్యాలుచేసే సహాయం 15 శాతం మాత్రమేనని చెప్పారు అనగా, ఆ నిర్మాణ వ్యయంలో 85 శాతం మన స్వశక్తితో మనం భరించినది. ఇట్టి సందర్భంలో ఆ పర్వతసైనికబలంలో 85 శాతాన్ని పాకిస్తాన్ దురాక్రమణ నెదుర్కొడానికై మనం వినియోగించుకుంటే, అందు ఎవరైనా ఆక్షేపించేది ఏముటుంది?

స్పష్టీకరణ

తిరుపతి దేవస్థానాన్ని రాష్ట్ర నిర్వహణాధికారంనుంచి తప్పించి కేంద్ర యాజమాన్యం కిందికి మార్చవచ్చునని నిన్న రాష్ట్ర శాసనసభలో కొందరు ప్రతిపక్ష సభ్యులు వెల్లడించిన అనుమానాలు నిరాధారాలని గట్టిగా నమ్ముతున్నాము.

డాక్టరు సి. పి. రామస్వామి అయ్యరు అధ్యక్షతకింద లోగడ కేంద్రప్రభుత్వం నియమించిన విచారణ సంఘానికి, తిరుపతి దేవస్థానం నిర్వహణకూ ఏవిధమైన సంబంధం లేదు. హిందూ దేవాదాయాల సక్రమపరిపాలన, పోషణలను గురించీ, వాటి ఆదాయాల పెంపుదలను గురించీ తగుసూచనలు చెయ్యడమే రామస్వామయ్యరుకమిటీ నియామకంలోని ముఖ్యోద్దేశం.

అయితే, ఆకమిటీ చేసిన సూచనల ఫలితంగా, యావద్భారతంలోని హిందూదేవాదాయాల విషయంలో అన్నిరాష్ట్రాలకు సంబంధించి ఒకే విధమైన విధానాలను రూపొందించడానికి కేంద్రం సంకల్పించి ఉండవచ్చు. ఆ విషయంలో రాష్ట్రప్రభుత్వాల అభిమతాలను కేంద్రం అడిగి ఉండవచ్చు. అంతకుమించి, తిరుపతి దేవస్థానం యాజమాన్యాన్ని మార్చడానికి ప్రత్యక్షంగానో, ప్రచ్ఛన్నంగానో కేంద్రం యత్నిస్తున్నదని మే మనుకోము.

తిరుపతి దేవస్థానం నిర్వహణలో అభివృద్ధికి ఇంకా ఎన్నో అవకాశాలున్నాయి. మొత్తంమీద ఈ సంస్థ నిర్వహణ యావద్భారత దేశానికే ఆదర్శప్రాయంగా పేర్కొనదగింది. విశేషించి, గడచిన రెండుమూడు దశాబ్దాలలో జరిగిన అభివృద్ధి అసాధారణమని చెప్పినా అతిశయోక్తి అనిపించుకొనదు. రామస్వామి అయ్యరు కమిటీవారు సైతం ఈ విషయాన్ని గమనించి ఉండకపోరు.

అలాంటి పరిస్థితులలో రాష్ట్రయాజమాన్యాన్ని రద్దుచేసి, తిరుపతి దేవస్థానంపైన కేంద్రం పెత్తనం వహించడానికి గాని, అన్యరాష్ట్రాలవారందులో జోక్యం కలగజేసుకోడానికిగాని కారణ మెంతమాత్రం కవిపించదు.

ఏమైనప్పటికీ, ఈ విషయంలో రాష్ట్రప్రభుత్వం అప్రమత్తంగా మెలగగలదనీ, ఎటి సందర్భంలోనైనా కేంద్రప్రభుత్వ యాజమాన్యానికి అంగీకరించదనీ దేవాదాయశాఖ మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి ఆపందిగంగా నుడివినందుకు హర్షిస్తున్నాము.

రాష్ట్రంలోని మిగిలిన జిల్లాలలో బస్సురూట్లు

జాతీయం చేయడమే ప్రభుత్వ ఉద్దేశ్యమని అసెంబ్లీలో మంత్రి గురుమూర్తి ప్రకటన

హైదరాబాద్, మార్చి 24:— రాష్ట్రంలో శేషించిన అన్ని జిల్లాలలోను బస్సురూట్లను జాతీయం చేయడమే ప్రభుత్వ, రోడురవాణా కార్పొరేషన్‌ల ఉద్దేశ్యమని, అయితే రాష్ట్రంనుండి, కేంద్రంనుండి లభించే సాధన సంపత్తులపైన, శకటాలు లభ్యంకావడంపైన ఈ పని ఆధారపడి ఉంటుందని కార్మిక, రవాణాశాఖమంత్రి శ్రీ బి. వి గురుమూర్తి నేడు శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు.

రాష్ట్రంలో బస్సురూట్ల జాతీయకరణ ఎప్పుడు పూర్తి అయ్యేది సరిగ్గా తారీఖు చెప్పడం సాధ్యం కాదని కూడా ఆయన తెలియజేశారు.

బస్సురూట్లను జాతీయంచేయడంలో మొదట ఏ జిల్లాను స్వీకరించవలసినది, ఏ క్రమం ప్రకారం కార్యం నిర్వహించవలసినది మున్నగు విషయాలను కార్పొరేషన్ నిర్ణయిస్తుందని ఆ ప్రతిపాదనలను ప్రభుత్వం ఆమోదించవలసి ఉంటుందని ఆయన అన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : సుప్రీం కోరు తీర్పు దృష్ట్యా కర్నూలు రూట్లలో బస్సులు ఉపసంహరించబడినాయి. జాతీయం చేసే విషయంలో సుప్రీంకోర్టు ఎట్టి ప్రతికూల అభిప్రాయాన్నివ్యక్తం చేయలేదు కనుక, ప్రాథమిక పనులన్నీపూర్తి అయినప్పుడు కర్నూలు బస్సు రూట్లను జాతీయంచేయాలని ప్రభుత్వం వాంచిస్తున్నదా ?

స్పీకర్ శ్రీ సుబ్బారెడ్డి : ఇలాంటి ప్రశ్నలు అడగడం మంచిది కాదనుకుంటాను. సభ్యులు తమ ఇష్టప్రకారం ప్రశ్నలు అడగవచ్చు. మంత్రులు తమ ఇష్టప్రకారం సమాధానాలు చెప్పవచ్చు. అయితే ఇక్కడ అందజేసిన సమాచారాన్ని సభ అనుమతికూడా లేకుండానే న్యాయస్థానాలు వినియోగించుకోడం జరుగుతున్నది. ఉదాహరణకు శ్రీ విశ్వేశ్వరరావు అడిగిన ఒక ప్రశ్నకు అప్పటి ముఖ్యమంత్రి చెప్పిన సమాధానాన్ని సభ అనుమతిలేకుండానే సుప్రీంకోర్టు వినియోగించుకున్నది.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : సమాధానాలు చెప్పేటప్పుడు మంత్రులు తమ జాగ్రత్తలో తాము ఉండాలి. అది వారికి సంబంధించిన విషయం. కాని ప్రశ్న అడిగే హక్కును మేం ఎలా వదలుకోగలం ?

స్పీకర్ : ప్రశ్నలు అడిగే హక్కు సభ్యులకు కలదనే విషయాన్ని నేను కాదనను. కాని రాష్ట్రప్రయోజనాలకు, ప్రజాశ్రేయస్సుకు భంగకరమైన ప్రశ్నలు అడగరాదని నేను భావిస్తున్నాను.

శ్రీ తెన్నేటి : ప్రశ్న అడిగేటప్పుడు, తాము అడిగే ప్రశ్న కోర్టుదాకా పోతుందని ఎవరూ వూహించరు.

స్పీకర్ : సరే, బావుంది. మీ ఇష్టంవచ్చిన ప్రశ్న మీరు అడగండి — ఏమండీ, వావిలాల గారూ ! ఏమిటి మీ ప్రశ్న ?

శ్రీ వావిలాల : కర్నూలు జిల్లాలో రద్దుచేసినటువంటి బస్సు రూట్లను తిరిగి ఎప్పుడు జాతీయం చేస్తారు ?

మంత్రి శ్రీ గురుమూర్తి : ఈవిషయంపై కార్పొరేషన్, న్యాయశాస్త్రానికి సంబంధించిన అంశాలపై అభిప్రాయాలను తీసుకున్నది. తిరిగి కర్నూలు బస్సురూట్లను జాతీయం చేయడమా లేక మరొక జిల్లాలో రూట్లను జాతీయం చేయడమా — ఏది చేపట్టవలెనన్న విషయం యోచించబడుతున్నది. ఈలోగా కార్పొరేషన్ హైదరాబాద్‌తో కడప, అనంతపురం, నెల్లూరుకు సంబంధించినట్టి ఎక్కువ దూరంగల రూట్లవిషయంలో తన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నది. జాతీయకరణ పథకాన్ని విడిచిపెట్టడ మనేది జరగదు. ఇతర జిల్లాల విషయంలో ఇంతవరకు కార్పొరేషన్ జాతీయకరణకు ఏర్పాట్లు రూపొందించలేదు.

కార్పొరేషన్ ఏ పథకాన్ని చేపట్టినప్పటికీ, దానిపై కోర్టుకు వెళ్ళి నిలుపుదల ఉత్తర్వులు తీసుకునివచ్చే ధోరణి కనుపిస్తున్నదని, ఇది రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ తెలిసిన విషయమేనని మంత్రి అన్నారు.

ఒక బస్సు రూట్‌ను ఎప్పుడు జాతీయం చేసేది కార్పొరేషన్ చెప్పజాలకుండా ఉన్నదని స్పీకర్ కూడా అన్నారు. ఏదో ఒక జిల్లాను స్వీకరించడం, అంతలోనే మరెవరో కోర్టుకు వెళ్ళి నిలుపుదల ఉత్తర్వు తీసుకురావడం దాంతో అక్కడ బస్సురూట్ల జాతీయకరణ రెండేండ్లో మూడేండ్లో ఆలస్యం కావడం జరగవచ్చునని స్పీకర్ వివరించారు.

వర్క్‌షాపులు

రవాణా జాతీయం చేసిన అన్ని జిల్లాలలోను వర్కుషాపులు నెలకొల్పబడినవని, రోజువారీ పనులకు కావలసిన ఏర్పాట్లు చిన్న చిన్న మరమ్మత్తు సౌకర్యాలు ఈ డిపోలలో లభ్యమవుతున్నవని మంత్రి శ్రీ గురుమూర్తి శ్రీ ఎస్. వేమయ్యకు తెలియజేశారు.

బస్సులను పూర్తిగా బాగుచేయడం, ఇంకా పెద్ద పెద్ద మరమ్మతులు మొదలయిన పనులు హైదరాబాద్‌లోని కేంద్ర వర్కుషాపులో జరుగుతున్నవని, బస్సులను క్లీన్ చేయడానికి, మరమ్మతు చేయడానికి వీలయిన ఒక చిన్న ప్రాంతీయ వర్కుషాపు విజయవాడలో కూడ కలదని ఆయన తెలియజేశారు.

అన్ని ఏర్పాట్లు, సౌకర్యాలుగల ఒక వర్కుషాపు విజయవాడవద్ద నిర్మాణం పూర్తి కావచ్చిందని, సెప్టెంబరు నాటికి ఇది అన్ని విధాల తయారు కావచ్చునని భావిస్తున్నామని ఆయన అన్నారు.

హైదరాబాద్ — అనంతపూర్, హైదరాబాద్ — కడప మధ్య నేరుగా ఎక్స్‌ప్రెస్ బస్ సర్వీసులను పగటిపూట నడపడానికి రోడ్డు రవాణా కార్పొరేషన్ సంకల్పించినదని మంత్రి శ్రీ గురుమూర్తి, శ్రీ అయ్యపురెడ్డికి తెలియజేశారు.

వనపర్తి — కర్నూలు మధ్య రోడ్డు అధ్వాన్నంగా ఉన్నందున రాత్రి సర్వీస్‌లు నడపడం మంచిదికాదని కార్పొరేషన్ భావించినదని ఆయన అన్నారు.

శ్రీ పి. వి. కృష్ణారెడ్డికి (ఎస్. డి.) సమాధానం ఇస్తూ మంత్రి, కర్నూలు జిల్లాలో కార్పొరేషన్, మొత్తం రు. 88,58,011 లు పెట్టుబడి పెట్టిందని తెలియజేశారు. 1963 అక్టోబరు నాటికి కార్పొరేషన్‌కు రు. 8,93,746 లు నష్టం సంభవించినదని, ఈ నష్టానికిగల కారణాలను గురించి రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని అన్నారు.

బస్సురూట్లు జాతీయం చేయబడిన ప్రతి జిల్లాలోను, కార్పొరేషన్‌కు సంబంధించిన న్యాయశాస్త్ర వ్యవహారాలను పరిశీలించడానికి స్థాయీ సలహా సంఘాలను ఇంకా కార్పొరేషన్ నియమించలేదని మంత్రి శ్రీ గురుమూర్తి, శ్రీ సర్వేశ్వరరావుకు వివరించారు. సలహా సంఘాలను కృష్ణా, పశ్చిమ గోదావరి, గుంటూరు, నిజామాబాద్, వరంగల్ జిల్లాలలో నియమించే ఒక ప్రతిపాదనను కార్పొరేషన్ పరిశీలిస్తున్నదని చెప్పారు. ప్రతి జిల్లాకలెక్టరు, ఆ జిల్లా జడ్జితో సంప్రతించి అడ్వకేట్ల పేర్ల జాబితా ఒకదానిని తయారు చేశారని, అడ్వకేట్లను ఒక అధ్యక్షుడు, ప్రధాన కార్యనిర్వహణాధికారి, మరొకరు కల ఒక కమిటీ ఇంటర్వ్యూ చేసిందని మంత్రి వివరించారు.

సరఫరా సమయంలో నూటికి 24 వంతుల విద్యుచ్ఛక్తి నష్టం

ప్రభుత్వం చాలా ఆందోళన చెందుతున్నట్లు శాసనసభలో మంత్రి శ్రీ సుబ్బారెడ్డి ప్రకటన

హైదరాబాదు, మార్చి 24:—"సరఫరాల సమయంలో నూటికి 24 వంతుల విద్యుచ్ఛక్తి నష్టం కావడం విషయమై ప్రభుత్వం చాలా ఆందోళన చెందుతున్నది. 220 కి. వా. లైను వల్ల నూటికి 6, 7 వంతులకంటె యెక్కువ విద్యుచ్ఛక్తి నష్టం కావడానికి వీల్లేదు. మిగిలిన నష్టమంతా పెద్ద పెద్ద పారిశ్రామికులు, చిన్న చిన్నవ్యవసాయదారుల చౌర్యంవల్ల సంభవించి యుంటుంది. అట్టి దొంగలను పట్టి శిక్షించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. ఈ దొంగతనాలనుపట్టుకోవడంలో శాసనసభ్యులు, రైతులు కూడ ప్రభుత్వంతో సహకరించవలసిందని కోరుతున్నాను" అని పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నేడు శాసనసభలో ప్రశ్నోత్తర సమయంలో తెలియచేశారు.

ఇట్టి దొంగతనాలకు విద్యుచ్ఛక్తి శాఖలోని ప్రభుత్వోద్యోగులే బాధ్యులని కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎం. హరిశ్చంద్రప్రసాదు అన్నమీదట, యీ ఆరోపణ నిజమైన యెడల అట్టి ఉద్యోగులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోనగలదని పబ్లిక్‌వర్క్సు మంత్రి హామీ యిచ్చారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ అయ్యపురెడ్డికి సమాధానంగా శ్రీ సుబ్బారెడ్డి యిలా అన్నారు. "మాచ్‌ఖండ్‌లో ఉత్పత్తి అయ్యే మొత్తం విద్యుచ్ఛక్తి 1,44,750 కిలోవాట్లు. ఇంతకుమించి యీ ప్రాజెక్టులో ఎక్కువవిద్యుచ్ఛక్తి ఉత్పత్తి కాజాలదు. ఈ ప్రాజెక్టునుండి ఒరిస్సా యెక్కువ ప్రయోజనాన్ని పొందవచ్చును. కాని ప్రస్తుతంలో ఒరిస్సాకు అవసరంలేకపోవుటచే, ఆ ప్రభుత్వం యిందువల్ల ప్రయోజనం పొందడంలేదు. మాచ్‌ఖండ్ ప్రాజెక్టునుండి ఒరిస్సాప్రభుత్వం తన వాటాను తాను కోరేనాటికి ఆంధ్రప్రదేశ్ తన అవసరాలకుసరిపడువిద్యుచ్ఛక్తిని తాను స్వంతంగా ఉత్పత్తి చేసుకోకలిగి ఉండాలి."

వంకా సత్యనారాయణ (సి. డి. ఎల్. ఎఫ్.)కు జవాబుగా శ్రీ సుబ్బారెడ్డి యిలా చెప్పారు. "విద్యుచ్ఛక్తి శాఖలో 1—11—1956 తరువాతనియమింపబడినడిప్యూటీ చీఫ్ అకౌంటెంట్ల అకౌంటెంట్ల ఉద్యోగాలను యింతవరకు క్రమపరచి ఖాయంచేయలేదు. విద్యుచ్ఛక్తి చీఫ్ ఇంజనీరు అకౌంటెంట్లు, డిప్యూటీ చీఫ్ అకౌంటెంట్ల ఉద్యోగాలను గురించి కొన్ని వివరాలు అడిగియున్నారు. ఈవిషయం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. ఈవిషయమై ప్రభుత్వం త్వరలోనే ఒక నిర్ణయానికి రాగలదు.

శ్రీ ఏ. రామచంద్రారెడ్డి (సి. డి. ఎల్. ఎఫ్.) ప్రశ్నకు సమాధానంగా మంత్రి యిలా అన్నారు: "పెట్టుబడి మొత్తంలో నూటికి పదివంతులు నికరంగా తిరిగి వచ్చే పద్ధతిలో వ్యావసాయిక ప్రయోజనాల నిమిత్తం విస్తరణ పథకాలను విద్యుచ్ఛక్తిబోర్డు మంజూరుచేస్తున్నది. క్రొత్త పథకాల విషయంలో 1963 మే నెలలో ప్రతిఫలంరేటు నూటికి 15 వంతులకు పెంచబడింది. అక్టోబరులో యీరేటు 12 న్నర శాతానికి తగ్గించబడింది.

1963 అక్టోబరు మొదటి తేదీనాటికి మంజూరు కాకుండా నిలిచియున్న అన్ని పథకాలను నూటికి పదివంతుల ప్రతిఫలం రేటు మీదనే మంజూరు చేయవలసినదిగా బోర్డు ఆదేశించియున్నది.

కర్నూలు — కడప కాలువ అభివృద్ధి పథకం కొరకు కేటాయింపబడిన సొమ్ములో 1963 డిసెంబరు నాటికి ఖర్చుకాకుండా మిగిలిపోయిన సొమ్ము రూ. 6,71,178 అని మంత్రి సుబ్బారెడ్డి శ్రీ అయ్యపురెడ్డికి తెలియచేశారు. పనుల మీద వెచ్చించబడకుండా మిగిలిపోయిన సొమ్ము రూ. 51,207 అనికూడ మంత్రి అన్నారు.

—9—62 తేదీ ప్రభుత్వ ఉత్తరువులో పేర్కొనబడిన జీతపుస్కేళ్ల నే గ్రామీణ వైద్యోద్యోగులకు యికముందుకూడ వర్తింపచేయు విషయాన్ని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని కాంగ్రెసు సభ్యుడు శ్రీ పరకాల శేషావతారం ప్రశ్నకు సమాధానంగా ప్రణాళికా పంచాయతీరాజ్ మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి తెలియచేశారు. ఈ సమస్యను ఎలా పరిష్కరించాలా అని పంచాయతీరాజ్ శాఖవారు, ఆర్థికశాఖవారు, ఇండియన్ మెడిసిన్ శాఖవారు ఆలోచిస్తున్నారనికూడ శ్రీ చెన్నారెడ్డి వెల్లడించారు.

ఇప్పుడున్న జీతాల స్కేళ్ల ప్రకారమే పట్టభద్రులైన గ్రామస్థాయి సేవకులకు రు. 100 ప్రారంభ వేతనం యివ్వడానికి ప్రభుత్వం నిశ్చయించిందనీ, ఆమేరకు త్వరలో ఉత్తరువులు జారీచేయబడగలవనీ శ్రీ చెన్నారెడ్డి స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ మారారెడ్డికి తెలియచేశారు.

ఆలస్యంగా మంజూరు కావడంవల్ల, యీ సంవత్సరం కొన్ని మంచినీటి సరఫరా పథకాలు చేపట్టబడలేదనీ, అందుకొరకై కేటాయింపబడిన సొమ్మునకు కాలాతిక్రమణదోషం పట్టదనీ ప్రణాళికామంత్రి కాంగ్రెసు సభ్యుడు శ్రీ పి. సింగారయ్యకు తెలియచేశారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రభృతుల ప్రశ్నలకు సమాధానంగా శ్రీ చెన్నారెడ్డి యిలా అన్నారు: "రక్షణ కార్మిక బ్యాంకుల కార్యక్రమం పూర్తిగా తృప్తికరంగా లేదు. ఈ నిధులను ఎలా వినియోగించాలిసిందీ తెలియచేసే విస్పష్ట ఆదేశాలు ఏమీ లేవు. గ్రామాలలో స్వంత భూమి లేని కార్మికులకు మామూలు కూలీ చెల్లింపుల క్రింద యీ నిధులు ఉపయోగించబడుతున్నవి.

ఈ సంస్థ చే సేకరింపబడిన రూ. 2,21,300 రూపాయలలోను 1,55,441 రూపాయలు యీ శాఖవారి పనుల నిమిత్తం నియోగింపబడిన కూలీలకు చెల్లించబడినట్లు యిప్పటికి అందిన లెక్కలు తెలియచేయుచున్నవని కూడ శ్రీ చెన్నారెడ్డి అన్నారు.

రెండవ బాండుంగ్ సభకు ఏర్పాట్లు

చైనీస్ ప్రభుత్వం సిద్ధంగా వున్నట్లు చైనీస్ ఉపప్రధాని ప్రకటన

పెకింగ్, మార్చి 23:— చైనీస్ ఉపప్రధాని శ్రీ చెన్‌యీ నేడు పాకిస్తాన్ జాతీయ దినోత్సవం సందర్భంగా పెకింగ్‌లో పాకిస్తాన్ రాయబారి మేజర్ జనరల్ నవాబాద రజా చేసినవిందులో ప్రసంగిస్తూ, కొన్ని ఆసియా, ఆఫ్రికా రాజ్యాలతో కలిసి రెండవ ఆఫ్రో ఆసియన్ (బాండుగ్) సభ జరిపించడానికి చైనీస్ ప్రభుత్వం చైనీస్ ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

"అటువంటి సమావేశం జరిపించడం వల్ల ఇంపీరియలిజానికి వ్యతిరేకంగా ఆసియా, ఆఫ్రికా దేశాలసమైక్యతమరింతగాబలపడగలదని ఆసియా, ఆఫ్రికా దేశాలమధ్య స్నేహసామరస్యాలు పెంపొందగలవని, ప్రపంచ శాంతికి దోహదకారి కాగలదని మేము విశ్వసిస్తున్నాము" అని ఆయన అన్నారు.

ఇండోనీషియా, మరికొన్ని రాజ్యాలతోపాటు రెండవ ఆసియా, ఆఫ్రికా రాజ్యాల సమావేశం జరిపించడానికి పాకిస్తాన్ సంకల్పించుకున్నదని కూడా ఆయన అన్నారు.

సెషన్స్ జడ్జి ఉద్యోగాలకు దరఖాస్తులు

238 అందినట్లు ముఖ్యమంత్రి వెల్లడి

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాదు, మార్చి 24:— రాష్ట్రంలో జిల్లా సెషన్స్‌జడ్జి ఉద్యోగాలలో నాలుగుశాఖలకు 238 దరఖాస్తులు వచ్చినవని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అసెంబ్లీలో వెల్లడిచేశారు.

శ్రీ సర్వేశ్వరరావుప్రశ్నకు వ్రాతపూర్వకమైన సమాధానమిస్తూ మూడుఖాళీలవిషయంలో హైకోర్టు సిఫార్సులు చేసిందని ప్రభుత్వం కూడా సిఫార్సులను ఆమోదించిందని అన్నారు.

శ్రీ యన్. ప్రసాదరావుప్రశ్నకు సమాధానమిస్తూ ఖమ్మంజిల్లాలో 1963 లో పంటలు చెడిపోలేదని కలెక్టర్ నివేదిక పంపినట్లు రెవిన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి తెలియజేశారు.

శ్రీ సర్వేశ్వరరావు అడిగిన మరొకప్రశ్నకు సమాధానమిస్తూ బోధన్‌కు చెందిన మునిసిపాలిటీ విద్యుచ్ఛక్తిసంస్థనుమాత్రమే ప్రభుత్వం స్వాధీనపరచుకొన్నదని పబ్లిక్‌వర్క్సుమంత్రి శ్రీ సుబ్బారెడ్డి తెలియజేశారు.

1963 సంవత్సరంలో వరంగల్ జిల్లాలో 44 హత్యలు జరిగినవని, 1964 లో ఫిబ్రవరి వరకు మూడుహత్యలు జరిగాయని హోంమంత్రి మీర్ అహమ్మద్ అలీఖాన్ వెల్లడిచేశారు. ఇతర జిల్లాలకంటె వరంగల్ జిల్లాలో హత్యలు ఎక్కువ జరగడంలేదని కమ్యూనిస్టుసభ్యుడు శ్రీ మోహనరావు అడిగినప్రశ్నకు సమాధానంగా మంత్రి తెలియజేశారు.

శ్రీ సత్యనారాయణ (కమ్యూనిస్టు) ప్రశ్నకు సమాధానమిస్తూ సింగరేణి గనులలో 1958—62 సంవత్సరాలలో 621 దొంగతనాలు జరిగినవని దొంగిలింపబడిన వస్తువులవిలువ 42246 రూపాయలని మంత్రి పేర్కొన్నారు.

తూర్పుపాకిస్తాన్ సరిహద్దులలో శాంతి రక్షణ చర్యలు

బెంగాల్ హోంమంత్రి వివరణ

కలకత్తా, మార్చి 24:— పశ్చిమబెంగాల్ సరిహద్దులలో పాకిస్తానీలు గెరిల్లాచర్యలు కొనసాగిస్తున్నట్లు తమకు స్పష్టమైన సమాచారం అందలేదని రాష్ట్ర శాసనమండలిలో హోంమంత్రి శ్రీ అర్ధేందు నాస్కర్ వెల్లడిచేశారు. సరిహద్దులలో శాంతిభద్రతల రక్షణ నిమిత్తం పశ్చిమబెంగాల్ ప్రభుత్వం యిప్పటికే ఒక పోలీసు పటాలాన్ని ఏర్పాటుచేసిందని, త్వరలోనే మరొకపటాలాన్ని ఏర్పరచగలదని ఆయన అన్నారు.

సరిహద్దుల పొడవునా పాకిస్తానీలు కందకాల త్రవ్వకం కొనసాగిస్తున్నమాట నిజమేనని హోంమంత్రి ధ్రువపరిచారు.

బెంగాల్‌లో అక్రమంగా ప్రవేశించినవారికి గతమూడుసంవత్సరాలలోను 2933 మంది పాకిస్తానీలపై చర్యలు తీసికొన్నట్లు మంత్రి వెల్లడిచేశారు.

ప్రెసిడెంట్ అయూబ్‌కు ప్రధాని నెహ్రూ లేఖ

వివరాలు వెల్లడించడానికి విదేశాంగప్రతినిధి నిరాకరణ

న్యూఢిల్లీ, మార్చి 24:— పాకిస్తాన్ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌కు భారత ప్రధాని నెహ్రూ ఇటీవల ఒక లేఖ వ్రాశారని విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ తెలియజేశారు.

పాకిస్తాన్‌లోని భారత హైకమిషనర్ శ్రీ జి. పార్థసారథి ఇటీవల ఢాకానుంచి కరాచీకి వెడుతూ న్యూఢిల్లీకి వచ్చిన సందర్భంలో ప్రధాని వ్రాసిన లేఖ ఆయనద్వారా పంపబడినదని, ఆయన ఈ లేఖను మార్చి 20 వ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌కు అందజేశారని ప్రతినిధి వివరించారు.

అయితే జవాబు వచ్చేటంతవరకూ ప్రధాని నెహ్రూ వ్రాసిన లేఖలోని అంశాలు తాము వెల్లడించజాలమని విదేశ వ్యవహారాల ప్రతినిధి అన్నారు.

మత సామరస్యాన్ని నెలకొల్పడానికై ఉభయ దేశాల హోంమంత్రుల సమావేశం తక్షణమే ఏర్పాటు కావాలని లోగడ ఇండియా చేసిన సూచననే శ్రీ నెహ్రూ తిరిగి తమ లేఖలో తెలియజేసి ఉంటారని ఇక్కడ పరిశీలకులు వూహాగానాలు చేస్తున్నారు.

ఖుల్నా, కలకత్తాలలో కలహాలు సంభవించినప్పుడే హోంమంత్రుల సమావేశానికి అంగీకరించాలని ఇండియా సూచించడం జరిగింది. అయితే ఈ సూచననే కాక, ఉభయదేశాల అధినేతలు ఒక సంయుక్త ప్రకటన ద్వారా ప్రజలకు అభ్యర్థన చేయాలన్న రాష్ట్రపతి రాధాకృష్ణన్ సలహాను కూడా లోగడ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ తిరస్కరించడం జరిగింది.

కాశ్మీర్ సమస్యను పాకిస్తాన్ భద్రతా సంఘంలో చర్చకు పెట్టడం కూడా జరిగింది.

సైగాన్ దగ్గర బస్సుకు ప్రమాదం

సైగాన్, మార్చి 24 :— సైగాన్‌కు నైఋతిదిశను 25 మైళ్ళదూరంలో విలాగావ్ వద్ద నిన్న కమ్యూనిస్టు దౌర్జన్యవాదులు అమర్చిన మందుగుండులపైనుంచి బస్సు వెళ్ళినప్పుడు ప్రేలిపోవడంతో ఆరుగురు పిల్లలు సహా 22 మంది ప్రయాణీకులు మరణించారు.

కయిరోలో జనరల్ జె. ఎన్. చౌధురి

కయిరో, మార్చి 24 :— భారత సైన్యాధ్యక్షుడు జనరల్ జె. ఎన్. చౌధురీ నిన్న ఈజిప్షియన్ సైనిక కళాశాలను దర్శించారు.

సూయజుకాలువ మండలంలో ఆయన పర్యటన చేశారు కూడా

అసెంబ్లీ గ్యాలరీ

ఇవాళ శాసనసభలో లోపల హడావుడికంటే బయట హడావుడి ఎక్కువగా కనుపించింది. రేపో మాపో జరుగనున్న రాజ్యసభ ఎన్నికల గింగురులు వినిపిస్తూనే వున్నవి. ఒక తిరునాళ్ల సందడి వాతావరణం, చుట్టూ సముద్రంలాగా— లోపల దీవిలాగ శాసనసభ కార్యక్రమం.

ప్రశ్నోత్తరాల సమయం కొన్ని మండకొడిగా సాగింది. శ్రీ దాట్ల ఎరెస్టు సమాచారాన్ని సభాధ్యక్షులు సభలో ప్రకటించినప్పుడు కాస్త చర్చ, కొద్దిపాటి వాగ్వాదం, కలిగి సభ రేవరేవలాడింది. ఇన్‌స్పెక్టర్—జనరల్ ద్వారా ఈ సమాచారం అందిందని సభాధ్యక్షులు అన్నారు. కాని ప్రతిపక్ష సభ్యులు శ్రీ సుందరయ్యగారు శ్రీ విశ్వనాథంగారు, శిక్ష విధించిన మేజిస్ట్రేట్‌గారు వెనువెంటనే సమాచారాన్ని స్పీకర్‌గారికి అందచేయాలని, నిబంధనల ప్రకారం అది ఆయన విధ్యుక్త ధర్మమని, కాని యిప్పుడు మేజిస్ట్రేట్‌గారు ఈ సమాచారం అందచేయకపోవడం నిబంధనలకు విరుద్ధంగా వున్నదని అన్నారు. స్పీకర్‌గారు ఈ అభిప్రాయాన్ని పరిశీలిస్తామని అన్నారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు కార్మిక ఉద్యోగ శాఖల పద్దులపై మాట్లాడారు. శ్రీ విశ్వనాథంగారు పూజ్యులు. శిష్టుని వంటివారు. ఆయన ప్రతిపక్షంలో వున్నప్పటికీ, ఆయన ప్రభుత్వ విధానాలను ఎంత నిశితంగా విమర్శిస్తూన్నప్పటికీ, ఒక అగ్రజుడైన అన్నగారు తమ్ముడికి మంచికోసం సలహా యిస్తున్నట్టుగా వుంటుంది. చల్లగా, తియ్యగా; మనోజ్ఞమైన ఉపన్యాసంతో మాట్లాడతారు శ్రీ విశ్వనాథంగారు. తేనెవంటిది ఆయన వాగ్ధార.

కొబ్బరి పాల తళతళల సెలయేరు వంటిది శ్రీ విశ్వనాథంగారి తెలుగు శైలి. ఇవాళకూడా శ్రీ విశ్వనాథంగారు తమ సరళ మధుర శైలిలో మాట్లాడుతూ, కార్మిక, ఉద్యోగ సాధక విధానాలపై ప్రభుత్వం వారికి ఎన్నో నిర్మాణాత్మకమైన సలహాలు యిచ్చారు. ప్రతి పారిశ్రామిక సంస్థలలో, ఆ సంస్థలవారు నియమించే కార్మిక సంక్షేమ ఉద్యోగులకు స్వాతంత్ర్యం వుండడానికి వీలులేని పరిస్థితులు వున్నవని, ప్రభుత్వంవారే ఇందుకోసం ఒక ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటుచేయడం సమంజసంగా ఉండగలదని శ్రీ విశ్వనాథంగారు సలహా యిచ్చారు.

పారిశ్రామిక సంస్థలవారే ఏర్పాటుచేసే కార్మిక సంక్షేమ ఉద్యోగులు ఆ సంస్థల యంత్రాంగం తొత్తుగా మాత్రంగా వారి పోతూవున్నారని శ్రీ విశ్వనాథం అన్నారు.

శ్రీ పరచా సత్యనారాయణగారు మాట్లాడుతూ, జీవవ్యయ సూచికలోని అంకెల గారడిని విమర్శించారు.

వేములపల్లి శ్రీకృష్ణగారు ప్రస్తుత కార్మిక విధానంపై తమ విమర్శలో నిప్పులవర్షం కురిపించారు. శ్రీకృష్ణగారు మాట్లాడుతూ వున్నప్పుడు సింహగర్జన సభాభవనంలో మారుమ్రోగుతుంది. 'ప్రభుత్వం పారిశ్రామిక ఆయస్కాంతాలను పరిపాలిస్తున్నదా? లేక ఈ పారిశ్రామిక ఆయస్కాంతాలు ప్రభుత్వాన్ని పరిపాలిస్తున్నారా?' అని శ్రీకృష్ణగారు ప్రశ్నించారు. ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ ద్వారా కార్మికులకు జరుగుతున్నది అన్యాయమే కాని న్యాయంకాదని శ్రీకృష్ణ పిడుగులు కురిపించారు.

జోర్డాన్ నదీజలాల వివాదంలో అరబ్ దేశాలకు నెహ్రూ హామీ

లోకసభలో శ్రీ దినేష్‌సింగ్ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 24:— జోర్డాన్ నదీజలాల వివాదంలో భారతదేశం ఎప్పటిమాదిరిగానే అరబ్‌దేశాల వాదాన్ని సమర్థించ గలదని ప్రధాని నెహ్రూ అరబ్‌దేశాల రాయబారులకు హామీ ఇచ్చినట్లు విదేశవ్యవహారాలశాఖ ఉపమంత్రి శ్రీ దినేష్‌సింగ్ లోకసభలో నిన్న ఒక ప్రకటనచేస్తూ పేర్కొన్నారు.

శ్రీ హెచ్. సి. మాథుర్, తదితర సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెపుతూ, జోర్డాన్ నదీజలాలను మళ్లించడానికి ఇజ్రాయల్ సాగిస్తున్న ప్రయత్నాలఫలితంగా సంభవించగల ప్రమాదాన్ని గురించి వివరించేనిమిత్తం జనవరి 4 వ తేదీన అరబ్ దేశాలకు చెందిన 8 మంది రాయబారులు తనను కలిసికొన్న సందర్భంలో శ్రీ నెహ్రూ వారికి ఈ హామీ ఇచ్చారని శ్రీ దినేష్‌సింగ్ తెలియజేశారు.

ఇజ్రాయల్ కూడా తన అభిప్రాయాలను భారతప్రభుత్వానికి తెలియజేసిందా అని, పశ్చిమ ఆసియాలో శాంతిపరిరక్షణ దృష్ట్యా ఉభయ దేశాలు ఈ వివాదంపై ఒక రాజీకి రావడం మంచిదని భారతప్రభుత్వం సలహా ఇవ్వగలదా అని శ్రీ హెచ్. వి. కామత్ ప్రశ్నించారు.

శ్రీ దినేష్ సింగ్ దీనికి సమాధానం చెపుతూ ఇజ్రాయల్‌కూడా తనవాదాన్ని భారతప్రభుత్వానికి తెలియజేసిందని, ఈ వివాదం శాంతియుతంగానే పరిష్కారంకాగలదనిఆశిస్తున్నామని అన్నారు.

మరొక సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానం చెపుతూ ఈ వివాదాన్ని ఇజ్రాయల్ అరబ్ దేశాలవారే పరిష్కరించుకోవాలని, భారతదేశం ఇందులో జోక్యం చేసుకొనడం సముచితం కాజాలదని శ్రీ దినేష్ సింగ్ అన్నారు

ఎర్నాకులానికి ఉపరాష్ట్రపతి రాక

ఎర్నాకులం, మార్చి 24 :— భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీరుహుస్సేన్ నేడు యిక్కడకు మద్రాసునుండి వచ్చారు.

ఎర్నాకులం జిల్లా కలెక్టరు శ్రీ పి. వి. గోపాలన్ నాయర్ రైల్వే డివిజనల్ సూపరింటెండెంటు మున్నగువారు ఆయనను కలుసుకున్నారు.

అక్కడీవులు, అమినీ దీవులు, అయిదు రోజులపాటు దర్శించడం కోసం ఆయన యిక్కడకు వచ్చారు.

బలప్రయోగంద్వారా సరిహద్దు వివాదాల పరిష్కారం: అల్జీర్స్ సభలో చైనా సమర్థన

అల్జీర్స్, మార్చి 24:—

సరిహద్దు వివాదాల పరిష్కారానికి బలప్రయోగాన్ని చైనా నేడు సమర్థిస్తూ భారత దేశాన్ని ఇంపీరియలిస్టులతోను, పాత, కొత్త వలసవాదులతోను పోల్చింది.

భారత–చైనా, సరిహద్దు వివాదాన్ని శాంతియుతంగా ముఖాముఖి చర్చల ద్వారా పరిష్కరించుకొనడానికి చైనా కట్టుబడి వున్నదని చెబుతూ చైనీస్ ప్రతినిధివర్గ నాయకురాలు మిసెస్ కువోషీన్ ఆఫ్రేషియన్ సమైక్యసాధక సంఘ సమావేశంలో ఇలా అన్నారు.

''ప్రాదేశిక వివాదాలను బలప్రయోగం ద్వారా పరిష్కరించుకోరాదనే మోసపు నినాదం చేస్తూ ఆఫ్రేషియన్ ప్రజలను, ఇంపీరియలిస్టులు, పాత కొత్త వలసవాదులు సాగించే దురాక్రమణకు లొంగిపోవలసినదిగా ఎవరైనా చెబితే చైనీస్ ప్రజలు వెంటనే అందుకు నిరాకరిస్తారు. ఒక్కసారికాదు, వెయ్యిసార్లు నిరాకరిస్తారు.

''మా సామ్రాజ్య విస్తరణ కాంక్ష, జాతీయాహంకారం — ఏనాడో ఇంపీరియలిస్టులకు, పాతకొత్తల వలసవాదులకు, మీకూ మధ్య తేడా యిది అని సూచించే అవకాశం లేకుండా చేసింది అని కూడా చెబుతాము'' అని ఆమె అన్నారు.

ఏచ్చే సమావేశం స్థానంపై వాగ్వివాదం

ఆరవ ఆఫ్రేషియన్ సమైక్య సాధక సంఘ సమావేశంలో పాల్గొంటున్న సోవియెట్, చైనీస్ ప్రతినిధులు వచ్చే సంవత్సరారంభంలో నాలుగవ ద్వివార్షిక సమావేశం జరుగదగు పాపంపై వాదోపవాదాలు సాగించారు.

ఉత్తర కొరియా, ఉత్తర వియత్నామ్ రాజధాని నగరాలు రెంటిలోను దేనినో ఒకదానిని ఎన్నుకోవాలని చైనా సూచించగా రష్యా వ్యతిరేకించింది. ఈ రెండూగాక మరేచోటు నైనా తాము సమర్థిస్తామని రష్యా అన్నది.

సమావేశం ఇండియాలో జరిపితే తాము సంతోషంగా ఆతిథ్యమీయగలమని ఇండియా చెప్పిందని, అయితే యింతకుముందే కీన్యా పంపిన ఆహ్వానాన్ని వ్యతిరేకించదలచుకోలేదని అభిజ్ఞవర్గాలవారు అన్నారు.

అయితే యింతకుముందు సమావేశాలన్నీ ఆఫ్రికాలో జరిగివున్నందున యిది ఆసియాలో జరిపించాలని కొందరు ప్రతినిధులు తలపోస్తున్నారట.

సింహళంనుంచి రెండు ప్రతినిధివర్గాలు వచ్చినందున దేని ప్రాతినిధ్యాన్ని అంగీకరించేదీ ప్రత్యేక ఉపసంఘం నిర్ణయించాలని కౌన్సిల్ ప్రధాన ఉపసంఘం నిర్ణయించింది.

ఇదే సమయంలో ఆఫ్రేషియన్ రాజ్యాల మధ్య సరిహద్దు వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలనే సూచనకు పెక్కు ప్రతినిధివర్గాలు అనుకూలంగా వున్నట్లు తోస్తుంది.

అల్జీరియా ప్రెసిడెంట్ బెన్‌బెల్లా, భారత ప్రతినిధివర్గ నాయకుడు డాక్టర్ తారాచంద్ నిన్న తమ ప్రసంగాలలో ఈ ధోరణినే వ్యక్తీకరించారు.

సమైక్య సాధక సంఘం సెక్రటరీ జనరల్ శ్రీ యూసుఫ్ సిబై బాండుంగ్ సభ సూచించిన పది సూత్రాలు, శాంతియుత సహజీవన సూత్ర పంచకం ప్రాతిపదికగా ఆఫ్రేషియన్‌రాజ్యాలు తమవివాదాలను శాంతియుత రాయబారాల ద్వారా పరిష్కరించుకోవాలని విజ్ఞాపన చేశారు.

రష్యావైఖరిపై విమర్శ

నేటి సమావేశంలో చైనీస్ ప్రతినిధివర్గ నాయకురాలు మిసెస్ కువోషీన్ శాంతియుత సహజీవనంపై రష్యాకు గల అభిప్రాయాలను తీవ్రంగా విమర్శించింది.

సరిహద్దు వివాదాల పరిష్కారానికి రష్యా యిటీవల చేస్తూ వచ్చిన అభివృద్ధి నిరోధక వైఖరిని కూడా ఆమె అన్నది.

జడ్జీల అరెస్టుకు స్పీకర్ వారంటు

లక్నో, మార్చి 23:— గత శనివారం విధాన సభ తీర్మానించినట్లు అలహాబాద్ హైకోర్టుకు చెందిన యిద్దరు న్యాయమూర్తులను అరెస్టు చేయవలసిందని స్పీకరు శ్రీ మదన మోహన్ వర్మ నేడు వారెంటు జారీ చేశారు.

నేటి అర్ధరాత్రి 190 నిముషాలపాటు జరిగిన మంత్రివర్గ సమావేశానంతరం ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు ఈ విషయాన్ని వెల్లడించారు.

ఈ ఉత్తరువును అమలుజరపడానికి విధాన సభ మార్షలు పోలీసుల సహాయాన్ని తీసుకుంటారా అని ప్రశ్నించగా ఆ విషయం తనకు తెలియదని ఆ ప్రతినిధి అన్నారు.

ఈ తీర్మానం అమలును ఆపుచేస్తూ అలహాబాదు హైకోర్టు ఇచ్చిన స్టే ఉత్తరువుమీదకు ఆయనదృష్టిని మళ్ళించగా, ఆ ఉత్తరువు అపూర్వకమైన పోటీసేదీ ఇంతవరకూ అందలేదని ఆయన అన్నారు.

ఈ పరిస్థితి నెదుర్కొనడానికి మంత్రివర్గం ఏదైనా నిర్ణయం తీసుకున్నదా అని ప్రశ్నించగా ఏవో కొన్ని తాత్కాలిక నిర్ణయాలు తీసుకోబడిన వని సమాధానమిచ్చారు.

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ బనారసీ దాస్ పత్రికా విలేఖరులు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం చెపుతూ ఈ సమస్యకు సంబంధించిన వివిధ అంశాలను మంత్రివర్గం పరిశీలించిందని, ఈ సున్నితమైన ఈ పరిస్థితినుంచి బైట పడటానికి త్వరలోనే ఒక పరిష్కారం సాధ్యంకాగలదని ఆశిస్తున్నామని అన్నారు.

సమావేశానంతరం ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతా కృపలానీ చాలా అలసిపోయినట్లు కన పడ్డారు. పత్రికా విలేఖరులు ఆమెను ప్రశ్నించడానికి ప్రయత్నించగా ప్రధాన కార్యదర్శి శ్రీ కె. కె. దాస్ ఆమెవరమైన సమాచారాన్ని అందజేయలేనని చెప్పారు.

పత్రికా విలేఖరులు పదేపదే అడిగిన ప్రశ్నకు శ్రీ దాస్ సమాధానం చెపుతూ పార్లమెంటుకు, న్యాయశాఖకు మధ్య బ్రిటన్‌లో గత ఆరు వందల సంవత్సరాలుగా సంఘర్షణ కొనసాగుతూనే వున్నది, అయితే ఏటువంటి వివాదం ఉత్పన్నమైనా దానికి ఏదో ఒకవిధంగా పరిష్కారం జరుగుతూనే ఉన్నదని చెప్పారు.

ప్రస్తుత వివాదంలో ప్రెసిడెంట్ జోక్యం చేసుకొనే అవకాశం ఉన్నదా అని ప్రశ్నించగా వివాద పరిష్కారానికి అది ఒక మార్గం కావచ్చునని శ్రీ దాస్ అన్నారు.

మార్చి 22వ తేదీన శాసనసభ చేసిన తీర్మానంతో సహా కొన్ని పత్రాలు కేంద్ర హోంమంత్రిత్వశాఖకు పంపబడినవని ఆయన అన్నారు.

వెంటనే తుది నిర్ణయం జరుగగల అవకాశం ఉన్నట్లు తాను భావించక పోతున్నప్పటికీ రాజ్యాంగ సంబంధమైన ఈవివాదం త్వరలోనే పరిష్కారం కాగలదని ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

భారత మంత్రుల హత్యకు పాక్ గూఢచారులకుట్ర

కలకత్తా పోలీసుల అభియోగ పత్రంలో వెల్లడైన విశేషాలు

కలకత్తా, మార్చి 23:— భారత దేశంలో కొందరు మంత్రులను హత్యచేయడానికి, సైనిక రహస్యాలను సేకరించడానికై భారతీయులను నియమించుకోడానికి ముగ్గురు పాకిస్తాన్ గూఢచారులు చేసిన అద్భుతావహ ప్రయత్నాలను కలకత్తా పోలీసులు నేడు వెల్లడించారు.

ఎనిమిది నెలల పరిశోధనానంతరం చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ కోర్టులో ఈ ముగ్గురిపై చార్జి—షీట్లను దాఖలు చేశారు.

ఈ ముగ్గురిలో మొదటిదోషి అజీజుల్ ఇస్లాం ను గత సంవత్సరం ఆగస్టు నెలలో అరెస్టు చేశారు. అతనిచ్చినసమాచారాన్నిబట్టి ఆ తర్వాత మిగిలిన ఇద్దరినికూడా అరెస్టు చేశారు.

మొదటిముద్దాయి అజీజుల్ ఇస్లామ్ 1958 నుంచి 1963వరకు ఆరుపేర్లతోసంచరించి, భారతదేశంలో వివిధ ప్రాంతాలలో సంబంధాలను ఏర్పరచుకున్నాడు. ఉత్తర ప్రదేశ్‌కు చెందిన అర్షద్ ఫరూకీ, బికనీర్‌కు చెందిన చంపాలాల్ మల్‌లు మిగతాఇరువురుముద్దాయిలు.

తీవ్రపరిశోధనానంతరం పోలీసులు కొన్ని రహస్యపత్రాలను కూడా వశం చేసుకున్నారు.

పోలీసుల కథనం ప్రకారం మొదటిముద్దాయి ట్రాంబే అణుశక్తి కర్మాగారంలో పరిశోధన చేస్తున్న ఒక యువకునితో సంబంధం ఏర్పరచుకున్నాడు.

ఇండియాలో కొందరు మంత్రులను హత్య చేయడానికి ఒక విదేశీ సంస్థలో కొందరు భారతీయులను చేర్చుకోడానికి కూడా అతను ప్రయత్నించి, కొన్ని ఆయుధాలను కూడా దొంగతనంగా చేరవేశాడు.

రెండవ ముద్దాయి ప్రస్తుత అత్యయిక పరిస్థితిలో కలకత్తా రేవులోకి దిగుమతిచేసిన ఆయుధాలసంఖ్య, వాటి ప్రమాణ్యాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించాడు.

మూడవముద్దాయిని తన పెట్టుబడిదారునిగా రెండవ ముద్దాయి రంగంలోకి లాగాడని కూడా పోలీసులు ఆరోపిస్తున్నారు. మూడవ ముద్దాయి నివాస గృహం నుంచి అతనికి తూర్పు పాకిస్తాన్‌తోగల సంబంధాన్ని తెలిపే రహస్య పత్రాలనుకూడా స్వాధీనం చేసుకున్నారు.

రెండవ ముద్దాయి నెలకు రూ3,200 ల జీతం, ఉచితంగా ఒక కారు వసతివున్న ఉద్యోగానికి రాజీనామా ఇచ్చి ఆయుధోత్పత్తికి సంబంధించిన ఒక కంపెనీలో ఉద్యోగం కోసం కూడా ప్రయత్నించాడని తెలుస్తున్నది.

చైనా దురాక్రమణానంతరం భారతసైన్యం పునర్వ్యవస్థీకరణకు సంబంధించిన సమాచారాన్ని, వివిధ ప్రాంతాల ఫోటోలను, నెగెటివ్‌లను తన అధికారుల అనుజ్ఞ లేకుండానే వారిపేరుతో సేకరించాడు.

అతనితా కష్టపడి కరాచీకి పలాయనం చిత్తగించ బోతుండగా పోలీసులుఅరెస్టు చేశారు.

మొదటి ముద్దాయి అజీజుల్ ఇస్లాం విదేశీయుల చట్టం క్రింద ఒక కేసు సందర్భంగా ప్రస్తుతం ఎరవాడ సెంట్రల్ జైలులోవున్నాడు. అతన్ని ఏప్రిల్ 20వ తేదీన కలకత్తాకోర్టులో హాజరు పరచవలసిందిగా మేజిస్ట్రేటు ఒక వారంటును జారీచేశారు. మిగతా ఇద్దరు ముద్దాయిలు జైలుమీద వున్నారు.

ఆంధ్రప్రదేశ్‌కు తూర్పు పాక్ శరణార్థులు

నాగార్జునసాగర్ వద్ద త్వరలోనే రెండు శిబిరాలు ఏర్పాటు

(ఆంధ్రప్రభ విలేఖరి)

న్యూఢిల్లీ, మార్చి 24:— తూర్పుపాకిస్తాన్ నుండి వచ్చిన శరణార్థులలో కొందరకు పునరావాససౌకర్యాలను కల్పించడానికి మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాల ముఖ్యమంత్రులు సుముఖతను వెలిబుచ్చారు.

శరణార్థుల పునరావాససౌకర్యాలనిమిత్తం నిర్దిష్టమైన ప్రతిపాదనలు చేయాలన్న ప్రధాని నెహ్రూ లేఖకు ఈ నాలుగురాష్ట్రాల ముఖ్యమంత్రులు సమాధానాలను పంపారని తెలుస్తున్నది. శరణార్థులకు పరిశ్రమలలోను, వ్యవసాయ రంగంలోను పునరావాససౌకర్యాలను కల్పించడానికి 4రాష్ట్రాల ముఖ్యమంత్రులు అంగీకరించారు.

ఇతర రాష్ట్రాలనుండి కూడా త్వరలోనే ప్రధానికి సమాధానాలు రాగలవని కూడా తెలుస్తున్నది.

తూర్పుపాకిస్తాన్‌నుండి వస్తున్న శరణార్థుల సంఖ్య 164000 కు అందుకున్నది. అనేక రాష్ట్రాలలో శరణార్థుల శిబిరాలను ఏర్పాటు చేస్తున్నారు. మధ్యప్రదేశ్‌లో, మానావద్ద కురుద్‌వద్ద శిబిరాలను ఏర్పాటుచేశారు. ఇది కాక మరొక శిబిరాన్ని కూడా మధ్యప్రదేశ్‌లో ఏర్పాటు చేస్తున్నారు.

ఇంతవరకు దండకారణ్య ప్రాంతానికి 40 వేలమంది శరణార్థులను పంపారు. తావా, ఛత్రకోటవద్ద మరి రెండుశరణార్థుల శిబిరాలను ఏర్పాటుచేయడానికి ప్రయత్నాలుజరుగుతున్నాయి.

దండకారణ్య రైల్వేప్రాజెక్టులో శరణార్థులకు ఉద్యోగాలను కల్పిస్తారు. మహారాష్ట్రప్రభుత్వం చాందాజిల్లాలో అనేకశరణార్థుల శిబిరాలను ఏర్పాటుచేయడానికి నిర్ణయించింది. ఈ శిబిరాలలో 10 వేలమంది శరణార్థుల కుటుంబాలకు వసతి కల్పించడానికి మహారాష్ట్రప్రభుత్వం అంగీకరించింది.

ఆంధ్రప్రదేశ్‌లో త్వరలోనే మూడుశరణార్థుల శిబిరాలను ఏర్పాటుచేస్తారు. ఈ శిబిరాలలో ప్రస్తుతానికి 1000 మంది కుటుంబాలకు వసతి కల్పిస్తారు. నాగార్జునసాగర్ డాం వద్ద, ప్రాజెక్టుకాలువ సమీపంలో రెండు శిబిరాలను ఏర్పాటుచేస్తారు. మూడవశిబిరాన్ని అదిలాబాద్‌లో నెలకొల్పుతారు. వచ్చేనెలలోనే శరణార్థులందరకు ఆంధ్రప్రదేశ్ వసతి కల్పించగలదని తెలుస్తున్నది.

కోరాపుట్టిజిల్లాలో ఒరిస్సాప్రభుత్వం యిప్పటికే అయిదువేలమంది శరణార్థుల నిమిత్తం ఒకశిబిరాన్ని నెలకొల్పింది. వీరందరకు భూములను యిచ్చి పునరావాససౌకర్యాలను కల్పించడానికి ఒరిస్సా ప్రభుత్వం నిర్ణయించింది.

బీహార్‌రాష్ట్రంలో చంపారన్ జిల్లాలో 1000 కుటుంబాలకు పునరావాస సౌకర్యాలను కల్పిస్తారు. త్వరలోనే మరినాలుగువేల కుటుంబాలకు వసతి కల్పించవచ్చునని తెలుస్తున్నది.

నిర్వాసులకు పునరావాస కల్పన

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యవర్గం చర్చ

న్యూఢిల్లీ, మార్చి 24:— నిర్వాసుల పునరావాస కల్పన సమస్య, అస్సాంలో రహస్యంగా పాకిస్తానీల ప్రవేశం సమస్య నేడు యిక్కడ జరిగిన కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ కార్యవర్గం సమావేశంలో చర్చించబడ్డాయి.

ముగ్గురు కేంద్రమంత్రులు — శ్రీ జి. ఎల్. నందా, శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, శ్రీ స్వరణ్ సింగ్‌లు ప్రత్యేకాహ్వానంపై సమావేశానికి వచ్చారు. నిర్వాసుల పునరావాసకల్పనకు తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు.

పశువుల భీమా నమూనా పథకం

ప్రభుత్వం పరిశీలిస్తున్నదని లోకసభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 24:— పశువుల భీమాకు సంబంధించిన ఒక నమూనా పథకాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని నేడు లోకసభలో శ్రీ డి. ఎస్. పాటిల్‌కు కేంద్ర వ్యవసాయమంత్రి డాక్టర్ రామ్‌సుభాగ్‌సింగ్ తెలియజేశారు.

సికిందరాబాద్ కంటోన్మెంట్ ఎన్నికలు

కాంగ్రెసు విజయం

హైదరాబాద్, మార్చి 24:— సికిందరాబాద్ కంటోన్మెంటుబోర్డుకు జరిగిన ఎన్నికలలో ఏడు స్థానాలలోనూ కాంగ్రెసుపార్టీ అభ్యర్థులు గెలుపొందారు.

కాంగ్రెసు అభ్యర్థులను ఇండిపెండెంటు అభ్యర్థులుగా పోటీచేసేందుకు నగర కాంగ్రెసు కమిటీ అనుమతించింది.

2 వ వార్డు : పోలైన వోట్లు : 9,329

శ్రీ ఆర్. ఎం. మేఘరాజ్ (వి)	1,367.
శ్రీ శివనారాయణ్	7,505
శ్రీ బి. ముత్యాలు	7,327
శ్రీ జి. ఎం. అంజయ్య	1,180
శ్రీ ఏన్. జగన్నాధ్	1,100
శ్రీ ఏ. రామచందర్	749
శ్రీ నారాయణ్	609
శ్రీ బి. ఆర్. ఎల్లేశ్వరరావు	544
శ్రీ రాజమల్లయ్య	488
శ్రీ కె. పుల్లయ్య	4151

శ్రీ మేఘరాజ్, శ్రీ శివనారాయణ్‌లు గెలిచారు.

3 వ వార్డు : పోలైన వోట్లు 8,425.

శ్రీ దేవరాజన్ (వి)	2,829
శ్రీ శంకరయ్య	2,760
శ్రీ పి. ఆర్. రాజలింగం	1,449
శ్రీ చొక్కలింగం	1,387

శ్రీ దేవరాజన్, శ్రీ శంకరయ్య గెలుపొందారు.

ప్రస్తుతంవున్న బోర్డులో సభ్యులుగావున్న 5 గురిలోనూ ఇరువురుమాత్రమే గెలిచారు.

మొదటి వార్డుకు శ్రీ ఎం. కృష్ణారెడ్డి, నాలుగవ వార్డుకు శ్రీ బాలయ్య, 5 వ వార్డుకు (రిజర్వుడు) శ్రీ పి.జగన్నాథంగార్లు పోటీలేకుండా ఎన్నికైనట్లు ప్రకటించబడింది.

న్యూఢిల్లీ, మార్చి 24:— అఖిలభారత షెడ్యూలు కులాల, షెడ్యూలు తరగతుల రైల్వే పనివారల సంఘానికి గుర్తింపును నిరాకరించినట్లు నేడు లోకసభలో రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి నేడు తెలియజేశారు.

ఇండియాపై విద్వేషం రెచ్చగొడుతూపాక్ సైన్యానికి అయూబ్ ఖాన్ ఉద్బోధ

రావల్పిండి, మార్చి 23:—

ఇండియానుంచి వచ్చే సైనిక దాడి నెదుర్కొనడానికై పాకిస్తాన్ సాయుధదళాలు అనుక్షణం అప్రమత్తతో మెలుగుతూ, నూతన యుద్ధతంత్ర రీతులను అభివృద్ధి చేసుకోవాలని ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ నేడిక్కడ ఉద్బోధించారు.

నేడు పాకిస్తాన్ దినోత్సవం సందర్భంగా ఫీల్డు మార్షల్ దుస్తులు ధరించి, త్రివిధ బలాల సైనిక వందనం స్వీకరించిన పిదప ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

పాకిస్తాన్‌లో పర్యటనకు వచ్చిన ఇరాక్ ప్రెసిడెంటు ఆరీఫ్, ఫీల్డు మార్షల్ అయూబ్ ఖాన్ ప్రక్కనే నిల్చొని వుండగానే పాకిస్తాన్ పట్ల ఇండియా శాశ్వత శత్రుత్వం గురించి, పాకిస్తాన్ సమైక్యతకు భంగం వాటిల్లేవిధంగా ఇండియానుంచి నానాటికి అధికమవుతున్న సైనికదాడి భయాన్ని గురించి ఆయన ప్రసంగించారు.

ప్రెసిడెంటు ఆరీఫ్ పాకిస్తాన్ పర్యటనానంతరం ఇండియా సందర్శించనున్నారు.

వీరిరువురూకూడా సైనిక వందనం స్వీకరించి, జీపులో పెరేడును సందర్శించారు.

శత్రువుల గుండెలు చీల్చి చెండాడడానికి యుద్ధ మార్గాలను సన్నద్ధం చేసుకోవాలని ప్రజల సుద్బోధిస్తూ పవిత్ర కొరాన్‌లోగల ఒక ప్రార్థనతో పెరేడు ప్రారంభమైంది.

పాకిస్తాన్ ప్రెసిడెంటు సాయుధ దళాల నుద్దేశించి ప్రసంగిస్తూ పాకిస్తాన్ అవతరించినప్పటినుంచీ కూడా అది ఇండియాతో శాంతి, స్నేహాలతో మెలగాలనే కాంక్షిస్తూ వచ్చింది, కాని ఇండియా దీన్ని గుర్తించలేదని ఆరోపించారు.

మతకలహాలవల్ల సంభవించిన నష్టం వివరాలు

లోకసభలో శ్రీ నందా ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 23:—గతవారంలో,పశ్చిమ బెంగాల్, బీహార్, ఒరిస్సా, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో సంభవించిన మతకలహాలలో 208 మంది మరణించినట్లు నిన్న సాయంత్రంవరకూ అందిన సమాచారంవల్ల తెలుస్తున్నదని, హోంమంత్రి శ్రీ జి. ఎల్. నందా నేడు లోకసభలో తీవ్రమైన విచారం ప్రకటించారు.

ఈ సంఘటనలు ముఖ్యంగా తూర్పు పాకిస్తాన్‌నుంచి వచ్చిన కాందిశీకులను మధ్యప్రదేశ్‌లోని రాయపూర్ శిబిరానికి రైలులో తీసుకువెడుతుండగా జరిగినవని మంత్రి తెలియజేశారు.

ప్రతి సందర్భంలోనూ చర్యతీసుకున్నామనీ, తిరిగి అలాంటి సంఘటనలు జరగకుండా చర్య తీసుకొనబడిందనీ ఆయన అన్నారు.

జంషెడ్‌పూర్, రూర్కేలా ప్రాంతాలలో కూడా మార్చి 22 ఉదయానికి పరిస్థితి అదుపులోకి వచ్చిందని ఆయన తెలియజేశారు.

శ్రీ హేంబారువా, మరికొందరు ప్రతిపక్ష సభ్యులు నేడు లోకసభలో ఒక కాల్ అటెన్షన్ నోటీసును ప్రతిపాదించారు.

తూర్పుపాకిస్తాన్‌లో మైనారిటీల దుస్థితి, కొందరు వ్యక్తులలో ఉద్రేకాన్ని రెచ్చగొట్టిందనీ, మతకలహాలకు దోహదమిచ్చిందనీ, శ్రీ నందా తన జవాబులో పేర్కొన్నారు.

రాష్ట్రప్రభుత్వాలకు కేంద్రప్రభుత్వం ఈ విషయంలో అవసరమైన పూర్తి సహాయం ఇస్తున్నదనీ అల్లరులను త్వరితగతిని అణచివేయడానికి తోడ్పడుతున్నదని శ్రీ నందాఅన్నారు.

అల్లరులను అణచడానికి ఖచ్చితమైనచర్యలు తీసుకోవలసినదిగా రాష్ట్రప్రభుత్వాలకు సలహా ఇవ్వబడిందనీ, ముందుజాగ్రత్తచర్యలు తీసుకోవలసినదిగా కోరామనీ శ్రీ నందా పేర్కొన్నారు.

రూర్కేలాలో ఒరిస్సా 2 సార్లు, జంషెడ్‌పూర్‌లో బీహార్ 16 సార్లు పోలీసులు కాల్పులు జరిపారని ఆయన రాష్ట్రప్రభుత్వాల చర్యను వివరిస్తూ తెలియజేశారు. జంషెడ్‌పూర్ కాల్పులలో నలుగురు మరణించారు. 27 మంది గాయపడ్డారు.

ఒరిస్సాలోనూ, బీహారులోనూ అదనపుసైన్యం, పోలీసుసిబ్బంది ఏర్పాటు చేయబడ్డారు. ఈ రాష్ట్రాల్లలో చాలామందిని ముందుజాగ్రత్త కోసం అరెస్టుచేశారు.

రాయపూర్‌లోనూ, జంషెడ్‌పూర్‌లోనూ చాలామంది ముస్లింలను రక్షితప్రాంతాలకు తరలించారు. వివిధప్రాంతాలలో సంయుక్త శాంతి సంఘాలు ఏర్పాటుచేయాలని నిర్ణయించబడిందనీ, అధికారులు శాంతిభద్రతలు కాపాడటానికి ఈ కమిటీలు తోడ్పడుతాయనీ ఆయన వివరించారు.

వివిధ కార్మికసంస్థల ప్రతినిధులతో తాను జరిపిన సమావేశం వివరాలు ఆయన తెలియజేశారు. గతవారంలో జరిగినఅల్లరులువాలా పేరాన్ని కలుగచేశాయనీ, కొందరు దుష్టుల మూలంగా, శాంతిప్రియదేశమైన ఇండియా పేరు ప్రతిష్ఠలు దెబ్బతినడమేగాక, అమాయకులైన ప్రజలు చాలాబాధలకు గురిఅయినారనీ తాయన తన సమాధానంలో వివరించారు.

దేశంలో మతసామరస్యాన్ని కాపాడటానికివివిధ రాజకీయపార్టీల నాయకుల సహకారాన్ని నేను కోరుతున్నానని ఆయన అన్నారు.

ప్రభుత్వ కార్మిక విధానంలో మార్పులు అవసరం

శాసనసభలో పలువురు సభ్యుల సూచన

(ఆంధ్రప్రభ విలేఖరి) హైదరాబాద్, మార్చి 24:—

పారిశ్రామికశాంతికి ప్రాధాన్య మివ్వవలసిన ఆధునిక పరిసితుల కనుగుణంగా ప్రభుత్వ కార్మికవిధానాన్ని రూపొందించాలని శాసనసభలో కార్మికశాఖడిమాండ్లపై చర్చలోపాల్గొన్న పలువురు సభ్యులు సూచించారు.

కమ్యూనిస్టుసభ్యుడు శ్రీ పి. సత్యనారాయణ తన ప్రసంగాన్ని నేడు తిరిగి కొనసాగిస్తూ కంట్రాక్టుకూలీల పరిస్థితి పరిశీలన నిమిత్తం ఏర్పరచిన కమిటీ అధ్యక్షుడు రాజీనామా యిచ్చారని, కొత్త అధ్యక్షుడు కూడా రాజీనామా యిచ్చినట్లు తెలిసిందని అన్నారు. వేతనసర్ణాయక సంఘాలు నిర్ణయించిన జీతాలను యజమానులు చెల్లించడంలేదని శ్రీ సత్యనారాయణ ఆరోపించారు.

ఫ్యాక్టరీలలో కార్మిక సంక్షేమ కేంద్రాలను ఏర్పరచడం నిర్బంధంచేయాలని, ప్రభుత్వానికి చెందిన సింగరేణిగనులవద్దకూడా సంక్షేమ కేంద్రస్థాపన యింతవరకు జరుగలేదని విమర్శించారు. ప్రభుత్వం రాష్ట్రంలో జీవనవ్యయ సూచికపై సేకరిస్తున్న వివరాలు వాస్తవిక పరిస్థితికి సంబంధంలేనివని శ్రీ సత్యనారాయణ విమర్శించారు.

శ్రీ కంచెర్ల శ్రీరామమూర్తి (కాంగ్రెస్) మాట్లాడుతూ పారిశ్రామిక కేంద్రంగా విశాఖపట్టణానికి ఉజ్వలభవిష్యత్తు కలదని, రాష్ట్ర కేంద్రప్రభుత్వాలు పరిశ్రమలస్థాపనకు అనేక పథకాలను రూపొందించినవని ప్రశంసించారు. కాని విశాఖపట్టణం ప్రాంతంలో స్థాపించే పరిశ్రమలలో స్థానికులను చేర్చుకొనకుండా యితర ప్రాంతాలవారికి ప్రాధాన్యం యివ్వడం విచారకరమని అన్నారు.

విశాఖపట్టణం ప్రాంతీయులకు నూతన పరిశ్రమలలో ఉద్యోగావకాశాలు కల్పించనిపక్షంలో ఆందోళన బయలుదేరగలదని శ్రీ శ్రీరామమూర్తి హెచ్చరికచేశారు.

శ్రీ తెన్నేటివిశ్వనాథం ప్రసంగిస్తూ ప్రభుత్వ కార్మికవిధానం రెచ్చగొట్టేవిధంగా వున్నదని, కార్మికులపట్ల వ్యవహరించుటలో ప్రభుత్వం యితరులకు ఆదర్శంగా వుండాలని విజ్ఞప్తిచేశారు. స్వాతంత్రంవచ్చి 16 సంవత్సరాలయినప్పటికీ ప్రభుత్వ కార్మికవిధానంలో మార్పులు రాకపోవడం విచారకరమని అన్నారు.

ప్రైవేట్‌పరిశ్రమలలో కార్మికసంక్షేమ వాధికారులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించడంలేదని, యజమానుల పలుకుబడిక్రింద వీరువున్నందున కార్మికుల సంక్షేమం నిమిత్తం వీరు కృషిచేయడంలేదని విమర్శించారు.

ప్రభుత్వ విధానంలో మార్పులు అవసరం

కార్మికులపట్ల ప్రభుత్వవిధానంలో మార్పు అవసరమని, అన్నిరంగాలలోను కార్మికుల ప్రాధాన్యం నేడుపెరుగుతున్నదని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ జి. సంజీవరెడ్డి సూచించారు. పారిశ్రామికతగాదాలను అన్నిటిని ట్రిబ్యునళ్ళకు పంపేపద్ధతిని విరమించాలని సలహాయిచ్చారు.

యజమానులు కార్మికులపట్ల కక్షతోవ్యవహరిస్తూ ఉన్నతన్యాయస్థానాలవరకు వెడుతున్నందున కార్మికులకు న్యాయసలహాసౌకర్యాన్ని ప్రభుత్వం సమకూర్చాలని శ్రీ జి. సంజీవరెడ్డి విజ్ఞప్తిచేశారు.

అన్నిపరిశ్రమలలోను కరువుభత్యాన్ని జీవనవ్యయసూచిక ననుసరించి నిర్ణయించడం సముచితమని అన్నారు.

కార్మికులకుమధ్య పరిహారం చెల్లించేసమయంలో లంచములేని ఆలస్యం జరుగుతున్నదని శ్రీ యస్. వేమయ్య విమర్శించారు. కార్మికసహకార సంస్థలను వీలయినంతవరకు ప్రభుత్వం ప్రోత్సహించడం అవసరమని సూచించారు.

రిట్రెంచ్‌మెంట్ తగదు

అత్యవసరపరిస్థితి సమయంలో కార్మికులను తగ్గించడంకాని, లాకౌట్లుకాని వుండరాదని శ్రీ టి. అంజయ్య (కాంగ్రెస్) సూచించారు. రిట్రెంచ్‌మెంటుకు, లాకౌట్లకు పూనుకొనేవారిపై తీవ్రచర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి శ్రీ అంజయ్య విజ్ఞప్తిచేశారు.

శ్రీ సి. డి. నాయుడు (స్వతంత్రపార్టీ) ప్రసంగిస్తూ పారిశ్రామిక వివాద చట్టంలోని లోపాలను సవరించాలని, కార్మికన్యాయస్థానాలను విరివిగా నెలకొల్పాలని సూచించారు. పారిశ్రామికవివాదాలను పరిష్కరిస్తున్నప్పుడు రాజకీయవిచక్షణకు స్థానం యివ్వరాదని అన్నారు.

శ్రీ యమ్. యమ్. హషీమ్ (కాంగ్రెస్) మాట్లాడుతూ హైదరాబాదులో ఆరోగ్యశాఖకు చెందిన నాలుగవతరగతి ఉద్యోగులు గత నెలరోజులుగా సమ్మెసాగిస్తున్నప్పటికీ, ప్రభుత్వం ఏమీవాట్టనట్లు వ్యవహరిస్తున్నదని విమర్శించారు. లైసెన్సులనురద్దుచేసిన రిక్షాకార్మికులకు యితరవిధాలా ప్రభుత్వం సహాయంచేయాలని కోరారు.

అజ్జాంసాహిమిల్లులో పారిశ్రామికసంబంధాలు సంతృప్తికరంగా లేవని శ్రీ బి. నాగభూషణరావు (యు. డి. యఫ్.) అన్నారు. న్యాయస్థానాలకు నివేదించ నవసరం లేకుండానే వీలయినంతవరకు పారిశ్రామిక వివాదాలను ప్రభుత్వం పరిష్కరించాలని సూచించారు.

శ్రీ బి. ధర్మభిక్షం (కమ్యూనిస్టు) మాట్లాడుతూ ఏదైనా లారీప్రమాదం జరిగినప్పుడు వెంటనే ఎవరిపైన నేరారోపణ చేయాలన్న తాపత్రయంతో పోలీసులు వ్యవహరిస్తారని, కార్మికశాఖకూడా యిదేవిధంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు.

శ్రీ వి. కె. ఆదినారాయణరెడ్డి (కమ్యూనిస్టు) మాట్లాడుతూ తమకోర్కెలనుచెల్లించనిపక్షంలో సమ్మెప్రారంభించగలమని తుంగభద్ర డాం కార్మికులు నోటీసు యిచ్చారని పేర్కొన్నారు.

మద్రాసులోకంటె ఆంధ్రలో జీవనవ్యయం ఎక్కువకాబట్టి, కరువుభత్యాన్ని మన రాష్ట్రాల పరిస్థితిని అనుసరించి నిర్ణయించాలని శ్రీ కృష్ణ (కమ్యూనిస్టు) సూచించారు.

పి. సి. సి. సభ్యుడు శ్రీ వెంకటరాములు మృతి

హైదరాబాద్ - వరంగల్ వ్యాన్ ప్రమాదంలో

హైదరాబాద్, మార్చి 23:—ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు శ్రీ వెంకటరాములు, ప్రదేశ్ కాంగ్రెసుకమిటీ సమావేశంలో పాల్గొని జనగాం వెడుతుండగా నిన్నరాత్రి జరిగిన వ్యాన్ ప్రమాదంలో మరణించారు.

వరంగల్ జిల్లా పరిషత్ చైర్మన్, శ్రీ ఇ. వెంకటరావు నరసయ్య, పరకాల వాస్తవ్యులు శ్రీ ధర్మారెడ్డి, వ్యాను డ్రైవరు ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. వారిని చికిత్స కోసం ఉస్మానియా ఆస్పత్రిలో చేర్చారు.

ఈ ప్రమాదం నగరానికి 11 మైళ్ళదూరంలో హైదరాబాద్—వరంగల్ రోడ్డుమీద రాత్రి 10—30 గంటలకు జరిగింది.

రోడ్డుమీద మలుపు తిరుగుతుండగా వ్యాన్ ఒక గోతిలో బోల్తాపడిందని చెప్పబడుతున్నది.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ నాయకుడు శ్రీ ఎన్. సంజీవరెడ్డి, పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ జి. బ్రహ్మయ్య, రెవిన్యూమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి, పలువురు కాంగ్రెసువాదులు ఆస్పత్రికివెళ్ళి గాయపడినవారిని చూసి పరామర్శించారు.

కాకినాడ జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంటు అరెస్టు : విడుదల

కాకినాడ, మార్చి 23:— కాకినాడ ఆస్పత్రిలో ప్రవేశంకోరిన ఒక రోగివద్ద నూరురూపాయలు లంచం పుచ్చుకున్నాడనే ఆరోపణపై జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంటు డాక్టర్ పి. ఎన్. రావును అవినీతినిరోధకశాఖ పోలీసు డి.ఎస్. పి. అరెస్టుచేసి నేడు బెయిలుమీద విడుదలచేశారు.

తాను 25 రూపాయలు వైద్యసలహాకు రుసుంక్రింద తీసుకున్నట్లుగా డాక్టర్ పి. ఎన్. రావు తెలియజేసినట్లు తెలుస్తున్నది.

కాకినాడ, మార్చి 25:— నేత్రవైద్య నిపుణుడు డాక్టర్ పి. సూర్యనారాయణ నేడిక్కడ మరణించారు.

బెంగాల్ శాసన సభ్యుల నిరాహార దీక్ష విరమణ

కలకత్తా, మార్చి 24:— పశ్చిమబెంగాల్ శాసనసభలోని ప్రతిపక్షాలకు చెందిన 60 మంది శాసనసభ్యులు నిన్న సాయంత్రం ప్రారంభించిన నిరాహారదీక్షను 24 గంటలతర్వాత నేటి సాయంత్రం విరమించారు.

జనవరి మాసంలో కలకత్తాలో జరిగిన అల్లర్లసందర్భంగా పోలీసుల కాల్పులవల్ల కళాశాల విద్యార్థి మరణించిన ఉదంతంపై న్యాయవిచారణ జరపాలని చేసిన డిమాండును ప్రభుత్వం అంగీకరించనందుకు నిరసనగా వారు నిరాహారదీక్ష పూనారు.

శ్రీ రంగారెడ్డి ఎన్నికపై పిటిషన్ త్రోసివేత

హైదరాబాద్, మార్చి 23:— నల్గొండ జిల్లాలోని, నగరం నియోజకవర్గం నుంచి శ్రీ ఎ. రంగారెడ్డి, ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఎన్నిక కావడం చెల్లనేరదని సవాలు చేస్తూ, శ్రీ బి. నరసింహారెడ్డి దాఖలు చేసిన ఎన్నికల పిటిషన్‌ను, ఎన్నికల ట్రిబ్యునల్ త్రోసివేసింది.

ఎన్నికల ట్రిబ్యునల్ జడ్జి శ్రీ ఎస్. ఓబుల రెడ్డి తన తీర్పును నేటిరాత్రి 9 గంటలకు ప్రకటించారు. అంతకుముందు బ్యాలెట్‌పత్రాలు కోర్టువారి ప్రత్యక్ష అజమాయిషీక్రింద, అభ్యర్థుల సమక్షంలో, వారి ఏజెంట్లు, న్యాయవాదుల సమక్షంలోనూ లెక్కించారు.

శ్రీ రంగారెడ్డి (కాం.) రాష్ట్ర శాసన సభకు, శ్రీ నరసింహారెడ్డి (కమ్యూ.) పై 101 వోట్ల మెజారిటీతో, గత జనరల్ ఎన్నికలలో గెలుపొందారు. నేడు తిరిగి జరిగిన వోట్ల లెక్కింపులో కాంగ్రెసు అభ్యర్థికి 127 వోట్లు ఎక్కువ వచ్చాయి.

ఈ లెక్కింపు కార్యక్రమం ఉదయం 9 గంటలకు ప్రారంభమైంది.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, మార్చి 24:—

క్రితం క్లోజింగ్	33.60
నేటి ఓపెనింగ్	33.60

సైప్రస్‌పై మధ్యవర్తి

అంకారా, మార్చి 23:— సైప్రస్ వివాదంలో మధ్యవర్తిగా స్టాక్‌హోమ్‌లోని ఫిన్లెండు రాయబారి శ్రీ సాకారి టుయోమియోజాను ఆమోదించవలసిందని సమితి ప్రధాన కార్యదర్శి ఉ థాంట్ టర్కీని అడిగినట్లు టర్కీ విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు నేడిక్కడ వెల్లడించారు.

పంచాయతీ ఎన్నికల నిబంధనలు

గెజెట్ ప్రకటన

హైదరాబాద్, మార్చి 24:— 1964వ సంవత్సరపు గ్రామ పంచాయతీల చట్టాన్ని అనుసరించి గ్రామ పంచాయతీలకు సభ్యులు సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, ఎన్నికకు సంబంధించిన నిబంధనలను నేడు రాష్ట్ర ప్రభుత్వము గెజెట్‌లో ప్రకటించింది. ఆ చట్టంలో నోటీసులను, నామినేషన్ల నికర జాబితాను తెలుగులో ప్రకటించడానికి అవకాశంవుంది.

సత్తెనపల్లి, మార్చి 23:— సత్తెనపల్లి పంచాయతీసమితిలోని గోళ్ళపాడు గ్రామపంచాయతీని ఉత్తమపంచాయతీగా నిర్ణయించి వెయ్యిరూపాయల బహుమతి ఇచ్చుటకు ప్రభుత్వమువారు నిర్ణయించిరి.

నర్సువద్ద లంచంతీసుకుంటున్న ఉద్యోగి పట్టివేత

హైదరాబాద్‌లో అవినీతినిరోధకశాఖ ఉద్యోగుల చర్య

హైదరాబాద్, మార్చి 24:—తన పలుకుబడిని ఉపయోగించి పెద్ద ఉద్యోగం ఇప్పిస్తానని ఒకనర్సువద్ద రు 200 లు లంచంతీసుకుంటుండగా పకీరయ్య అనే, బి. సత్యనారాయణను నేడు అవినీతి నిరోధకశాఖ ఉద్యోగులు పట్టుకున్నారు.

శ్రీ సత్యనారాయణ మెడికల్ డైరెక్టరు కార్యాలయంలో పనిచేస్తున్నాడు.

ప్రమోషన్లు, బదిలీలు, నియామకాలకోసం తనకు రు. 200 లు పంపమని ఆయన 80 మంది నర్సులకు పెట్టిగాములు, ఉత్తరాలు వ్రాశాడని తెలుస్తున్నది.

భీమవరంలో 12 చౌక డిపోల ఏర్పాటు

భీమవరం, మార్చి 24:— భీమవరం వాణిజ్య మండలి సహకారంతో రైసుమిల్లర్ల సంఘం 12 చౌకబియ్యం దుకాణాలు పట్టణంలోని వివిధ ప్రాంతాలలో ప్రారంభించింది.

రోజుకు 60 నుంచి 70 బస్తాల బియ్యం అమ్ముతున్నారు. జిల్లాకలెక్టరు శ్రీ జి. ఆర్. నాయర్ నిర్ణయించిన ధరకి ఈ దుకాణాలలో బియ్యం అమ్ముతున్నారు.

రైసుమిల్లర్లసంఘం అధ్యక్షుడు శ్రీ కురుపేటి నాగభూషణం మాట్లాడుతూ ఆహార పరిస్థితిని మెరుగుపర్చడానికి తమసంఘం ప్రభుత్వంతో సహకరించడానికి సిద్ధంగా వున్నదని అన్నారు.

అవినీతి ఆరోపణపై ఇద్దరు గిడ్డంగి ఉద్యోగుల సస్పెన్షన్

హైదరాబాద్, మార్చి 24:— నాంపల్లిలోని కేంద్ర గిడ్డంగుల కార్పొరేషన్ గిడ్డంగికి చెందిన ఒక గెజిటెడ్ ఉద్యోగి, ఒకగుమాస్తా దొంగసర్టిఫికెట్లను జారీచేశారనే ఆరోపణలపై దర్యాప్తుకులోబడి సస్పెండ్‌చేయబడ్డారని నేడిక్కడ అధికారరీత్యా తెలిసింది.

ఇలాంటి సర్టిఫికెట్లు పదిమందికి ఇవ్వబడినట్లుగా ఆరోపించబడింది.

సెంట్రల్ క్రైంఇన్వెస్టిగేషన్ పోలీసులు, న్యూఢిల్లీలోని కేంద్ర గిడ్డంగుల కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఫిర్యాదుపై దర్యాప్తు ప్రారంభించారు. పోలీసు అధికారులు శ్రీ ఆర్. కె. మునిస్వామి, శ్రీ ఆర్. వి. సుబ్బారావుగారలు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

జాక్సన్ విల్‌లో నీగ్రోలపై దౌర్జన్యాలు

ఒక మహిళ మృతి: నలుగురికి గాయాలు

జాక్సన్‌విల్ ఫ్లారిడా, మార్చి 24:—

నిన్నరాత్రి ఇక్కడ ఆకస్మికంగా చెలరేగిన జాతివిద్వేష కల్లోలంలో ఒక నీగ్రో వనితను రివాల్వర్‌తో కాల్చి చంపివేశారు.

పెక్కుచోట్ల హోటళ్ళలోను, పానశాలలలోను పెట్రోలు బాంబులు ప్రేలాయి.

ఈ అల్లర్ల సందర్భంగా పోలీసులు 200 మందిని అరెస్టు చేశారు.

జాక్సన్‌విల్ నగరంలో మూడేళ్ళ తర్వాత జాతి కలహాలు తిరిగి తలయెత్తడం ఇదే ప్రథమం.

హత్యచేయబడిన నీగ్రో యువతిపేరు జెన్నీ ఛాపెల్. ఈమె వయస్సు 36 సంవత్సరాలు. కారులో వెళుతున్నవ్యక్తి ఎవరో ఈమెను రివాల్వర్‌తో కాల్చారని పోలీసులు అన్నారు. తుపాకి గుండు ఈమెకడుపులోనుంచి దూసుకుపోయింది.

ఒక హోటలుముందు నిల్చునివున్న ఒక శ్వేత జాతీయుడిని రివాల్వర్‌తో కాల్చి చంపివేశారు. రివాల్వర్‌ను అతని శిరస్సుకు గురిపెట్టి కాల్చారు. మరొక శ్వేతజాతీయుడిని ఒక చెట్టుకుకట్టి అతన్ని చిత్రహింస చేసినట్లు పోలీసులు చెప్పారు. ఒక నీగ్రో యువకుడు కాల్చిన రివాల్వర్‌గుండు తగిలి ఒక శ్వేతజాతి నావికుడికి, ఒక నీగ్రో నావికుడికి గాయాలు తగిలాయి. వీరు కారులో వెళుతుండగా నీగ్రో జాతీయుడు వారిపై రివాల్వర్ ప్రేలాడు.

నగరంలో నీగ్రోలు నివసించే ప్రాంతంలో దాదాపు పది హోటళ్ళలో పెట్రోలు బాంబులు ప్రేల్చారు.

పోలీసులు దీనికి ముందు వరుసగా జరిగిన అనేక ప్రదర్శనలను చెదరగొట్టి 215 మందిని అరెస్టు చేశారు.

జెంషెడ్‌పూర్‌లో ప్రశాంత పరిస్థితి

పాట్నా, మార్చి 24:— వారంరోజులుగా మతకల్లోలాలతో అట్టుడికిపోయిన జంషెడ్‌పూర్ నగరంలో రెండురోజులుగా ప్రశాంత పరిస్థితి ఏర్పడింది. ఈరోజుకూడా ఎట్టిసంఘటనలు జరుగలేదని అధికారులు వెల్లడిచేశారు.

అయితే సింగ్‌భూమ్‌జిల్లాలో గిరిజనులు నివసించే ప్రాంతాలలో చెదురుమదురుగా కొన్ని సంఘటనలు జరిగినట్లు వార్తలు చేరాయి. అన్నిప్రాంతాలలోను శాంతిభద్రతల రక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు.

మూడురోజులుగా జంషెడ్‌పూర్‌లో వుంటూవున్న బీహారు ముఖ్యమంత్రి శ్రీ కృష్ణవల్లభ సహాయ్ నేడు పాట్నాకు బయలుదేరివెళ్ళారు.

ఉద్యోగావకాశాల పరిస్థితులలో అభివృద్ధి

ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజీల సమాచార వివరాలు

హైదరాబాదు, మార్చి 23:— 1964 జనవరినెలలోకంటె ఫిబ్రవరి నెలలో రాష్ట్రంలో ఉద్యోగపరిస్థితి మొత్తంమీద మెరుగుదలను సూచిస్తున్నది.

తెలియచేయబడిన ఖాళీల సంఖ్యలు, ఆ స్థానాలను తిరిగి క్రొత్తవారితో భర్తీచేయడం అభివృద్ధ్యున్ముఖంగా అనుకూలాభోరణులను సూచిస్తున్నవి.

హైదరాబాదు నగరంలో జనవరిలో కంటె ఫిబ్రవరి నెలలో జరిగిన మెరుగుదల కొట్టవచ్చినట్లు కనుపిస్తోంది.

నిజామాబాదు, విశాఖపట్నం జిల్లాలలో పరిస్థితులు కొంత అభివృద్ధిని సూచిస్తున్నవి. విజయవాడలో యీ అభివృద్ధి మరీ స్పష్టంగా కనిపిస్తున్నది. వరంగల్లు పరిస్థితికూడ ఆశాజనకంగానే ఉంది.

జనవరినెలలోఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజీలలో 17,657 మంది పేర్లు రిజిస్టరు కాగా, ఫిబ్రవరిలో 74,291 మంది పేర్లు రిజిస్టరైనవి. జనవరిలో నమోదుచేయబడిన ఖాళీలు 3,305. ఫిబ్రవరిలోనమోదుచేయబడిన ఖాళీలు 3,313. జనవరి నెలలో 2,913మందికి స్థానం కల్పించబడగా ఫిబ్రవరిలో 3,?44 మందికి స్థానం కల్పించబడింది.

జనవరి నెలలో 1,31,784 మంది వ్యక్తులు రిజిస్టరులో ఉండగా, 29—2—64 వ తేదీన 1,30,34? మంది మాత్రమే ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజి రిజిస్టరులో రిజిస్టరై యున్నారు.

తక్కువరకంనూలుపై అదనపు సుంకం

చేనేత పరిశ్రమకు దెబ్బకాగలదని ప్రభుత్వానికి విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 24 :— తక్కువ రకపు నూలుపై విధించుటకు తలపెట్టబడిన ఎక్సైజు సుంకము చేనేత పరిశ్రమ అభివృద్ధికి తీవ్రమైన దెబ్బగా పరిణమించగలదని, ఆ పన్నును ఉపసంహరించుకోనవలసినదని కేంద్రప్రభుత్వమునకు నచ్చచెప్పవలసిందని గుంటూరు జిల్లా చేనేత కాంగ్రెసువారు నిన్న సమర్పించబడిన ఒక నివేదిక ద్వారా రాష్ట్రప్రభుత్వాన్ని కోరారు.

అధ్యక్షుడు శ్రీ అక్కల కోటయ్య కార్యదర్శి శ్రీ ఆర్. భవానిర్చిగార్లు యీ నివేదికను ముఖ్యమంత్రికి పరిశ్రమల మంత్రికి అందచేశారు.

చేనేత పరిశ్రమాభివృద్ధి కొరకై రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు గొప్పపథకాలను ప్రకటిస్తూ, చేనేత పరిశ్రమ సంరక్షణ కార్యక్రమంలో వారు కనబరుచుచున్న శ్రద్ధాసక్తులను పురస్కరించుకుని యీ నివేదిక ప్రభుత్వానికి చేనేత పనివారి కృతజ్ఞతను తెలియజేస్తున్నది.

ఈ క్రొత్త ఎక్సైజు రుసుము విధింపువల్ల నూలుధర పెరిగి, వస్త్రోత్పత్తి కుంటుపడగలదని యీ నివేదిక స్పష్టంగా తెలియజేస్తుంది. చేనేత వస్త్రం వాడకందారులకు రిబేటువల్ల చేకూరిన లాభం యీ క్రొత్త రుసుమువల్ల వ్యర్థమై పోతుందని యీ నివేదిక స్పష్టీకరించింది.

ఈ అదనపు ఎక్సైజు సుంకాన్ని నూలుమీద విధించడంకంటె మిల్లుబట్టలపై విధించి, రాబడిని పెంపొందించుకోవడం మంచిదని యీ నివేదికలో ప్రభుత్వానికి సలహా యివ్వబడింది.



ఇండియన్ మెడికల్ అసోసియేషన్ విజయవాడ బ్రాంచివారు మార్చి 22 వ తేదీని రైలుస్టేషన్‌లో కేంద్ర ఆరోగ్య శాఖామంత్రి డాక్టర్ సుశీలానయ్యర్‌కు వీడ్కోలిస్తున్నప్పటి చిత్రం

హైదరాబాదులో బియ్యంధరల నిర్ణయం

నగరంలో క్రమంగా సరఫరాకు ఏర్పాటు

హైదరాబాద్,మార్చి 24 — హైదరాబాద్‌లో శ్రేష్ఠమైన వివిధ రకాల బియ్యం ధరలు నిర్ణయించబడినాయి.

వివిధ జిల్లాలకు చెందిన టోకు వర్తకులు నగరంలో వ్యాపారస్థులు రైస్ మిల్లర్లు, అధికారులు నిన్నరాత్రి ఇక్కడ ఆహార, వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి నివాసభవనంలో ఒక సమావేశం జరిపి ఆ సమావేశంలో బియ్యం ధరలు నిర్ణయించడం జరిగింది.

కరీంనగర్ బియ్యంధర కిలోగ్రాం 65 న.పై.ల చొప్పున మహబూబ్ నగర్ బియ్యం ధర కిలోగ్రాం 70 న. పై. చొప్పున నిర్ణయించబడింది.

సమావేశం అనంతరం మంత్రి శ్రీ బలరామిరెడ్డి ఆంధ్రప్రభ విలేఖరితో మాట్లాడుతూ తెలంగాణాలోని వివిధజిల్లాలనుండి 8 వేల బస్తాల మేలురకం బియ్యాన్ని ప్రభుత్వం సేకరించిపెట్టిందని, నేడే నగరంలో ఈ బియ్యం విడుదల చేస్తామని, కంపదారి అమ్మే 120 దుకాణాలలోను బుధవారంనుంచి ఈ బియ్యం ప్రజలకు లభ్యం కాగలవని తెలియజేశారు.

ఈ దుకాణాలలో బియ్యం సక్రమంగా ప్రజలకు అమ్ముతున్నదీ, లేనిదీ హైదరాబాద్ జిల్లా కలెక్టరు మూడునాలుగు జీపులతో ప్రత్యేక సిబ్బందిని నియమించుకుని వెళ్ళి స్వయంగా తనిఖీ చేయనున్నారనికూడా మంత్రి తెలియజేశారు.

మొత్తం బియ్యం సరఫరా విషయంలో ఏర్పడిన చిక్కును కూడా మరో 10 రోజులలో పరిష్కరించడం జరుగుతుందని ఆయన అన్నారు. మహబూబ్‌నగర్ ఇతర తెలంగాణా జిల్లాలనుండి రెండవపంట రాగలదని అప్పుడు ధరలు కూడా తప్పక తగ్గుతాయని ఆయన వివరించారు.

విశాఖ రేవుకు ట్రస్టీలబోర్డు ఏర్పాటు

ఫిబ్రవరి 29 నుండి అమలులోకి రాగలదని ప్రకటన

హైదరాబాదు, మార్చి 23:— ఫిబ్రవరి 29 నుండి అమలులోకి వచ్చే విధంగా కేంద్రప్రభుత్వం విశాఖపట్నరేవు పోరుకు మొట్టమొదటి ట్రస్టీల బోర్డును ఏర్పాటుచేసింది.

ఆ బోర్డులో యీ క్రిందివారు సభ్యులు: డిప్యూటీ కలెక్టర్ ఆఫ్ కస్టమ్సు విశాఖపట్నము, చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్ ఆగ్నేయ రైల్వే, కమోడర్ యీస్టుకోస్టు, విశాఖపట్నం జిల్లాకలెక్టరు, విశాఖపట్నం మునిసిపల్ కమిషనర్ శ్రీ ఎం. వి. భద్రం, కార్మికనాయకుడు, శ్రీ ఏ. వి. భానోజీరావు ఎం. ఎల్. ఏ. (చేంబర్ ఆఫ్ కామర్సు), శ్రీ కె. ఎస్. దత్ ఫెడరేషన్ ఆఫ్ చేంబర్ ఆఫ్ కామర్సు, శ్రీ జి. రామయ్య, శ్రీ టి. ఎస్. ఎస్. రాజు, విశాఖపట్నం పురపాలక సంఘ అధ్యక్షుడు.

పశ్చిమ జర్మనీకి సోవియట్ లేఖ

మాస్కో, మార్చి 24:— ఉభయజర్మనీలను గురించి మాట్లాడే హక్కు బాన్ ప్రభుత్వానికి లేదని స్పష్టంచేస్తూ, సోవియట్ ప్రభుత్వం ఇటీవల పశ్చిమజర్మనీకి ఒక లేఖ పంపినట్లు టాస్ వార్తాసంస్థ నిన్న వెల్లడించింది.

ఈ హక్కులను సమర్థిస్తూ, పశ్చిమ జర్మనీ ప్రభుత్వం ఫిబ్రవరి 21 వ తేదీన సోవియట్ ప్రభుత్వానికి ఒక లేఖ పంపినట్లు అయితే, సోవియట్ విదేశాంగశాఖ దాన్ని తీసుకొని పంపించినట్లు టాస్ వార్తాసంస్థ తెలియజేసింది.

బ్రిటిష్ రాణిని హత్యచేస్తామని బెదిరింపులు

మాంట్రియల్, మార్చి 24:— బ్రిటిష్ రాణి ఎలిజబెత్ వచ్చే శరత్కాలంలో క్విబెక్ దర్శించినట్లయితే ఆమెను చంపివేస్తామని అజ్ఞాత ఫ్రెంచి కెనడియన్ క్విబెక్ విమోచన సైన్యం నేడు బెదిరించింది.

రావల్పిండిలో ఇరాక్ ప్రెసిడెంట్

రావల్పిండి, మార్చి 23:— ఇరాక్ ప్రెసిడెంట్ ఆరిఫ్ నిన్న [illegible] పాకిస్తాన్ [illegible] కోసం విచ్చేశారు.

పాక్ నౌకాదళం అభివృద్ధికి అమెరికా పథకం

—లోకసభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, మార్చి 24:—

అమెరికాప్రభుత్వం పాకిస్తాన్‌కు తొలి సబ్‌మెరీన్‌ను సప్లయి చేయనున్న విషయం భారతప్రభుత్వానికి తెలుసునని రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ డి ఆర్. చవన్ నిన్న లోకసభలో ప్రశ్నోత్తరాల సమయంలో వెల్లడించారు.

ఈ సబ్‌మెరీన్ వ్యవహారాన్ని గురించి ఇటీవల పత్రికలలో వెలువడుతున్న వార్తలను రక్షణశాఖ ఉపమంత్రి పై విధంగా ధ్రువీకరించడంతో అనేక అనుబంధ ప్రశ్నలకు అది అస్కారం ఇచ్చింది.

ఇండియా పాకిస్తాన్‌లమధ్య సంఘర్షణ సంభవించే పరిస్థితి ఏర్పడిన పక్షంలో పాకిస్తాన్ ఈ సబ్‌మెరీన్‌ను భారత దేశానికి వ్యతిరేకంగా వినియోగించబోదని అమెరికా ప్రభుత్వంనుంచి స్పష్టమైన హామీ పొందడానికి భారత ప్రభుత్వం ప్రయత్నించినదా అని అనేకమంది సభ్యులు ప్రశ్నించారు.

రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ ఈ సందర్భంలో మాట్లాడుతూ ఈ విషయంపై విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ తో సమాలోచనలు జరపాలని కాబట్టి ఈ ప్రశ్నకు సమాధానం చెప్పడానికి ముందుగా నోటీసు ఇవ్వాలని కోరారు.

అయితే శ్రీ నెహ్రూ పాకిస్తాన్ ఈ సబ్‌మెరీన్‌ను భారతదేశానికి వ్యతిరేకంగా ఉపయోగించ దనే తాను అనుకుంటున్నానని శ్రీ టి. కె. చౌధురికి తెలియజేశారు.

భారత ప్రభుత్వానికి తెలిసినంత వరకు పాకిస్తాన్ ఈ సబ్‌మెరీన్‌ను శిక్షణ కార్యక్రమాలకు వినియోగించ వచ్చునని భావిస్తున్నదని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవన్ శ్రీ వాజపేయికి తెలియజేశారు. అయితే పాకిస్తాన్ కొత్తగా ఈ సబ్‌మెరీన్‌ను సమకూర్చుకోవడం వల్ల పాక్ నౌకాదళం శక్తి కొంత పెరిగేమాట వాస్తవమేనని, భారత ప్రభుత్వం ఈ విషయాన్ని గమనించవలసి ఉంటుందని ఆయన అన్నారు.

సబ్‌మెరీన్‌లను ఉత్పత్తి చేయడం గాని, వాటిని ఉపయోగించడం గాని చేయబోమని భారత ప్రభుత్వం లోగడ ప్రకటించిన విధానాన్నే అనుసరించడానికి నిర్ణయించుకొన్నదా అని ఒక సభ్యుడు ప్రశ్నించగా, భారత నౌకాదళం నిమిత్తం కొన్ని జలాంతర్గాములను కొనుగోలు చేసేవిషయం ప్రభుత్వ పరిశీలనలో కలదని రక్షణశాఖ ఉపమంత్రి తెలియజేశారు. జలాంతర్గామి వ్యతిరేక కార్యక్రమంతో భారత నౌకాదళానికి తగు శిక్షణ ఇవ్వడానికి ఈ జలాంతర్గాములు వినియోగించబడతాయి.

అమెరికానుంచి సబ్‌మెరీన్‌లను పొందడానికి ఎటువంటి షరతులు ఉంటాయని శ్రీ మహావీర్ త్యాగి ప్రశ్నించగా షరతులు అవతలివక్షంవారే విధించవలసి ఉంటుందని రక్షణమంత్రి చెప్పారు.

ఇండియా విదేశాంగ విధానానికి భంగం కలుగని పద్ధతిలో, మనకు అవమానకరమైన షరతులకు తల వొగ్గ వలసిన అగత్యం లేకుండా స్వీడన్ మొదలైన మిత్ర దేశాలనుంచి జలాంతర్గాములను సంపాదించడానికి రక్షణమంత్రిత్వశాఖ ప్రయత్నించ గలదా అని శ్రీ వాజపాయి ప్రశ్నించారు.

శ్రీ చవన్ దీనికి సమాధానం చెపుతూ ఇతర దేశాలను గురించి యోచించడంలేదని అన్నారు.

ఆగ్నేయ ఆసియాలో అమెరికా తన సప్తమ నౌకాదళానికి కొంత వెసులుబాటు కల్పించడానికి గాను అమెరికా ప్రభుత్వం పాకిస్తాన్ నౌకాదళం పాటవాన్ని పెంపొందించడానికి ప్రయత్నిస్తున్న దన్న విషయం నిజమేనా అని, ఒకవేళ ఇది నిజమే అయితే ఏదంతలో అమెరికా ప్రభుత్వం ఈ కార్యక్రమంలో ఒక భాగంగా పాకిస్తాన్‌కు మొట్టమొదట జలాంతర్గామిని సప్లయి చేస్తున్నదన్న విషయాన్ని భారత ప్రభుత్వం గమనించి తగు చర్యలు గైకొనగలదా అని శ్రీ హెచ్. వి. కామత్ ప్రశ్నించారు.

ఏదాని నెహ్రూ ఈ సందర్భంలో జోక్యం చేసుకుంటూ పాకిస్తాన్ అదనంగా ఒక జలాంతర్గామిని సమకూర్చుకున్నంత మాత్రంలో దాని నౌకాదళశక్తి ఏవిధంగాను దానా ఇనుమడించదని అన్నారు.

శిక్షణ కార్యక్రమాల నిమిత్తం ఒక జలాంతర్గామిని సమకూర్చుకోవాలని భారత ప్రభుత్వం నిశ్చయం తీసుకున్నప్పటికీ, దానివల్ల ఎంత వరకు ప్రయోజనం ఉంటుందో అనుమానాస్పదమైన విషయమే. మిగతా విషయాలమాట ఎలా ఉన్నా ఒక విమానాన్ని కొనడానికి, లేదా ఒక జలాంతర్గామిని కొనడానికి ఖర్చుపెట్టవలసిన డబ్బు ఈ రెండింటిలో ఏది ఎక్కువ ఉపయోగపడుతుందనే విషయాన్ని కూడా పరిశీలించవలసినదని అని ఆయన అన్నారు.

ఉంటుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారమైతే జలాంతర్గామికంటె విమానమే ఎక్కువ ఉపయోగం.

తూర్పుకోస్తా రక్షణకు చర్యలు

అండమాన్ దీవులలో పోర్టు బ్లెయిర్‌వద్ద నౌకాదళం అభివృద్ధికి తలపెట్టిన చర్యలు ఇండియా తూర్పుకోస్తా రక్షణనిమిత్తం ఉద్దేశించబడినవని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ లోకసభలో నిన్న ప్రకటించారు.

శ్రీ ఎస్. హన్స్యా, తదితరసభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్తూ ఈ స్థావరం నిర్మాణం ఎప్పటికి పూర్తి అయేదీ చెప్పజాలనని, క్రమానుగతంగా స్థావరం అభివృద్ధిచేయబడుతుందని శ్రీ చవన్ వివరించారు.

అండమాన్ దీవులను నౌకాస్థావరంగా అభివృద్ధి చేయడంవల్ల పాక్‌ప్రభుత్వం ఆగిన దైన ప్రకటించిన విషయం భారతప్రభుత్వం గమనించినదా అని, శ్రీ టి. కె. చౌధురి ప్రశ్నించారు. పాకిస్తాన్‌జాతీయులసెంబ్లీలో ఇటీవలఈవిషయం ప్రస్తావనకు వచ్చిందని కూడా ఆయన అన్నారు. శ్రీ చవన్ దీనికి సమాధానం చెపుతూ పాకిస్తాన్ ఆధిక్షేపణ గురించి ప్రభుత్వానికి ఏటి సమాచారం తెలియదని చెప్పారు.

పోర్టు బ్లెయిర్‌వద్ద నౌకాస్థావరం మన స్వశక్తిపైనే అభివృద్ధి చేయబడుతుందని, ప్రస్తానికి విదేశసహాయం స్వీకరించే ఉద్దేశం లేదని ఆయన స్పష్టంచేశారు.

విశాఖపట్టణంవద్ద నౌకా స్థావరం

విశాఖపట్టణంవద్ద నౌకాస్థావరం, డాక్‌యార్డ్ నిర్మాణానికి సంబంధించిన పథకాన్ని దశలవారీగా నిర్వహించడానికి ప్రభుత్వం సూత్రరీత్యా ఆమోదించిందని రక్షణమంత్రి ప్రకటించారు. అయితే తూర్పు కోస్తాలో ప్రస్తుతానికి మరొక స్థావర నిర్మాణం అవసరమని ప్రభుత్వం భావించడంలేదని ఆయన అన్నారు.

తూర్పుపాకిస్తాన్‌లో దౌర్జన్యాలుచెలరేగినా...

సహనం కోల్పోవక శాంతిని కాపాడాలని భారతప్రజలకు శ్రీ నందా విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 24:—

తూర్పు పాకిస్తాన్‌లోని అల్పసంఖ్యాక వర్గాలవారిని అచటి ప్రభుత్వం యెంతటి దారుణహింసకు గురిచేసి, అవమానించినప్పటికీ మనం మాత్రం స్థైర్యాన్ని, శాంతిని విధిగా పాటించవలసి వున్నదని కేంద్ర దేశీయాంగమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా గత రాత్రి భారతీయులకు ఆలిండియారేడియోద్వారా ఒక ప్రత్యేకవిజ్ఞప్తిని అందజేసియున్నారు.

శ్రీ నందా తమ విజ్ఞప్తిలో యింకా యిలా అన్నారు: తూర్పు పాకిస్తాన్‌నుండి వలసవచ్చే శరణార్థులు క్రోధావిష్టులై ఉండడం సహజం. వారిలోపాటు మనంకూడా స్థైర్యాన్ని కోల్పోతే మనకు మిగిలేది అప్రతిష్ఠ తప్ప మరేమీలేదు. మనం అప్రతిష్ఠపాలుకావడం శత్రువుకెంతో బలం. ఈ తరుణంలో మనం ఐక్యంగా సుస్థిరులమై, సంయమంతో ప్రవర్తించడం జాతిమొత్తానికే శ్రేయోదాయకం కాగలదు.

మనసంయమం మనకు కవచం కాగలదు. అందువల్ల మనబలం యిబ్బడి ముబ్బడి కాగలదు. ఈ క్లిష్టసమయంలో దేశంలో ఏమూలనైనను శాంతిభద్రతలకు ప్రమాదం వాటిల్లితే అది మనకు ప్రాణాంతకమైన ఘాతగా పరిణమించగలదు. అందువల్ల మన రక్షణశక్తి బలహీనమవుతుంది.

తూర్పు పాకిస్తాన్‌లో అల్పసంఖ్యాకవర్గానికి చెందినవారు వేలాది మనదేశంలో ప్రవేశించారు. ఇంకా ప్రవాహంగా వస్తూనే ఉన్నారు. వారిని ఓదార్చి, అదరించి, వారికి సకల పునరావాసౌకర్యాలను కలుగచేయడం మానవతాదృష్ట్యా మన కనీసధర్మం.

ఈ సంఘర్షణలను ఎదుర్కోవడంలో మన శక్తియుక్తులు, దెబ్బతిని పరిపాలనాపాటవం సడలినట్లు కనిపిస్తున్నది. ఈ మత కల్లోలాలవల్ల దేశంయొక్క ఆర్థిక జీవనం కుంటుపడింది. దేశరక్షణ కార్యక్రమమార్గంలో ఎన్నో ఆటంకాలు, అవరోధాలు ఏర్పడ్డవి."

ఇండియాచే గోవా ఆక్రమణ

బాహాటమైన దండయాత్రఅని అడ్‌లాయ్ సీవెన్‌సన్ విమర్శ

ప్రిన్స్‌టన్, న్యూ జెర్సీ, మార్చి 24 :— మిత్రరాజ్యసమితిలోని అమెరికన్ ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ అడ్‌లాయ్ స్టీవెన్‌సన్ నిన్న ప్రిన్స్‌టన్ విశ్వవిద్యాలయంలో ప్రసంగిస్తూ, గోవాను ఇండియా స్వాధీనం చేసుకొనడాన్ని 'బాహాటమైన దండయాత్రగా' పేర్కొన్నారు.

''యుద్ధ విరమణ విధానం శాంతియుతమైన మార్పు'' అనే శీర్షికపై హోవర్ షెల్డ్ స్మారకోపన్యాసం యిస్తూ, భద్రతాసంఘం తొలి సారిగా సమావేశమైన సమయంలో సోవియట్ యూనియన్ టర్కీ, ఇరాక్‌ల సరిహద్దులలో తన సేనలు కేంద్రీకరించుకొని ఉన్న నీ, అయితే, ఒక్కకాల్పు అయినా జరపకుండా సోవియట్ సేనలు వైదొలగినవని అన్నారు.

ఆ రోజుకు పీదవ కనీసం రెండు, లేక అంతకు మించిన రాజ్యాల సాయుధబలాలు సంఘర్షణలకు పూనుకున్న సందర్భాలు ఇరవై దాటినవని ఆయన అన్నారు.

వీటిలో ఎనిమిది అక్షరాలా దండయాత్రలేనని ఒకటి అసమబల దండయాత్ర అనీ అన్నారు. అదే గోవాపై ఇండియా దండయాత్ర అని ఆయన పేర్కొన్నారు.

1961 లో గోవాపై ఇండియా చర్య తీసుకున్నప్పుడే భద్రతాసంఘంలో శ్రీ స్టీవెన్‌సన్ తీవ్రంగా విమర్శించారు. పాశ్చాత్యరాజ్యాలు అప్పుడు ప్రతిపాదించిన తీర్మానాన్ని రష్యా వీటో చేసింది. ఇండియా, అమెరికాలమధ్య సంబంధాలు క్లిష్టరూపం ధరించాయి. ఆ తర్వాత ప్రెసిడెంట్ కెన్నడీ పరిస్థితిని చక్కబరచడం సమితి లో శ్రీ స్టీవెన్‌సన్ ప్రసంగాలు గ్రంథరూపంలో ప్రచురించబడినప్పుడు ఈ ప్రసంగం వదిలివేయడం జరిగింది.

శనివారం ఉదయం రష్యా చేసిన ప్రకటనను కూడా శ్రీ స్టీవెన్‌సన్ పేర్కొని ''సమితికి బాకీవున్న విరాళాలను సోవియట్ కూటం రాజ్యాలు చెల్లించకపోతే ఈసారి జనరల్ అసెంబ్లీ సమావేశంలో వాటికి వోటుహక్కు ఉండబోదు'' అని కూడా శ్రీ స్టీవెన్‌సన్ సూచించారు.

పశ్చిమ బెంగాల్ అల్లర్లలో 274 మంది హత్య

రాష్ట్రశాసనసభ డిలీలో ముఖ్యమంత్రి శ్రీ సేన్ ప్రకటన

కలకత్తా, మార్చి 24:— పశ్చిమ బెంగాల్‌లో ఇటీవల జనవరినెలలో జరిగిన మత కలహాలలో మొత్తం 274 మంది చనిపోయారని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ నిన్న రాష్ట్ర శాసనమండలిలో ప్రకటించారు.

ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకు వ్రాతపూర్వకంగా సమాధానం చెపుతూ వీరిలో 217 మంది మతకలహాలలో చనిపోయారని, మిగతా 57 మంది పోలీసు కాల్పులలో చనిపోయారని ముఖ్యమంత్రి వివరించారు.

భూటాన్ పంచవర్ష ప్రణాళిక పరిశీలన

న్యూఢిల్లీ, మార్చి 23 :— భూటాన్ అభివృద్ధి ప్రణాళిక అమలు జరపడంలో సాధించిన జయాపజయాలను పరిశీలించు నిమిత్తం ప్రణాళికాసంఘ బృందం ఒకటి త్వరలో భూటాన్‌కు వెళ్ళనున్నదని శ్రీ ఆర్. హెచ్. యాదవ్‌కు ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ వ్రాతపూర్వకంగా తెలియచేశారు.

3 వేలమంది శరణార్థులకు మరొక శిబిరం ఏర్పాటు

మల్కన్‌గిరిలో జరుగుతున్నట్లు పునరావాస ఉపమంత్రి ప్రకటన

రాయపూర్, మార్చి 23 :— ఒరిస్సాలోని మల్కన్‌గిరి ప్రాంతంలో తూర్పుపాకిస్తాన్ శరణార్థుల నిమిత్తం నాలుగవ తాత్కాలిక శిబిరాన్ని ప్రారంభించడానికి దండకారణ్య పునరావాసపథక అధికారులు నిశ్చయించారని కేంద్ర పునరావాస ఉపమంత్రి శ్రీ పి. ఎస్. నాస్కార్ నిన్న ప్రకటించారు.

ఈ శిబిరంలో 3,000మంది శరణార్థులకు పునరావాసం కల్పించవచ్చును. ఈ శిబిరంకోసం ప్రస్తుతానికి వంద ఎకరాల స్థలానికిపైగా కేటాయించవలసిందని ఒరిస్సా ముఖ్యమంత్రిని కోరాని కేంద్ర ఉపమంత్రి వెల్లడించారు.

కురుద్‌వద్ద బడాడేరా గ్రామంలో ఏర్పాటు చేయబడుతున్న తాత్కాలిక శిబిరంలో 40 వేల మందిశరణారులకు వసతికల్పించబడిందనీ, శరణార్థులు శాంతిప్రియులు, సహకారశీలురుగా తమకు కనుపించారనీ నాస్కార్ అన్నారు.

లఘుపరిశ్రమల పరిశోధనకు కేంద్రంగా కాకినాడ నిర్ణయం

ఫోర్డు సంస్థచే పథకంకోసం రు. 30 లక్షలు మంజూరు

కాకినాడ, మార్చి 24 :—

ఫోర్డు ఫౌండేషన్, హైదరాబాదులోని లఘుపరిశ్రమల విస్తరణ శిక్షణ కేంద్రం, వీటి సంయుక్త ఆధ్వర్యంలో లఘు పరిశ్రమలకు సంబంధించిన పరిశోధన పథక కేంద్రం స్థాపనార్థం కాకినాడ పట్టణం ఎన్నుకోబడింది.

ఈ విషయాన్ని డాక్టరు ఇ. డాన్‌బెగ్ (సెచ్ ఆర్. డి. సి. అధ్యక్షుడు, అమెరికా) యిక్కడ ఆదివారం ప్రకటించారు.

అన్ని హంగులు అనుకూలంగా వుండడం చేత దక్షిణ దేశంలో కల్ల కాకినాడ ఎన్నికచేయబడిందని, యీ ప్రాంతాలలో వుండే అవకాశాలు వినియోగానికి, పారిశ్రామికులలో ఉత్సాహం రెకెత్తించడానికి కాకినాడ ఉచితమైన కేంద్రంగా పుంటుందని కూడా ఆయన వక్కాణించారు.

ఇక్కడి గోదావరి ఎక్స్‌పోర్టుసంఘం ఆధ్వర్యాన జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఆంధ్రబ్యాంకు డైరెక్టరు శ్రీ రేపాక సత్యనారాయణ సమావేశానికి అధ్యక్షత వహించారు. హైదరాబాద్‌లోని లఘుపరిశ్రమల విస్తరణ శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. ఎస్. జై కూడా సభనలంకరించారు.

ఈ పరిశోధన పథక నిమిత్తం కాకినాడను కేంద్రంగా ఎన్నుకొనినందుకు పోర్టు పంచ మ స్థానిక వర్తకుల ప్రముఖుడు శ్రీ టి. సన్యాసిరావు విరివిగా అభినందించారు.

ఈ కేంద్రం స్థాపనకు పోర్డు ఫౌండేషను ముప్పయిలక్షల రూపాయలు మంజూరుచేసింది. [illegible] తమ ఆమోదం

కాను విడిచి మనదేశంలో ఈ కార్యకలాపాలుసాగించేందుకు పూనుకొన్న డాక్టరు డాన్‌బెగ్‌ను ఆయన పరిపూర్ణా అభినందించారు.

లఘుపరిశ్రమల విస్తరణ శిక్షణ కేంద్రం, కాకినాడ లయన్ సంయుక్తంగా పథకం ఆరంభించి సత్ఫలితాలను సాధించి తీరగలవని ఆర్. ఎస్. జై చమత్కరించారు.

ఈ సందర్భంలో జరిగిన ప్రశ్నోత్తరాల గోష్ఠిలో శ్రీయుతులు రేపాక సత్యనారాయణల, వి. సన్యాసిరావు, శర్మ (ఆంధ్రాబ్యాంక్) ఎన్. విజయభాస్కర్ (ఆంధ్రప్రభ ప్రతినిధి), డాక్టరు డాన్‌బెగ్, జై ప్రభృతులు పాల్గొన్నారు.

ప్రస్తుతం భారత ప్రభుత్వం ఆర్థిక విధానంలో మార్పులను అనుసరించకపోయినట్లయితే యింకా పరిశ్రమలు విరివిగా అభివృద్ధి చెందివుండేవని శ్రీ రేపాక అన్నారు.

దేశవ్యాప్తంగా లఘుపరిశ్రమలు స్థాపించబడినట్లయితే భారతదేశంలో నిరుద్యోగ సమస్య రూపుమాపలేకుండా నాశనం కాగలదనీ, జీనిలో అయిదవ ప్రణాళికాంతానికి దేశంలో నిరుద్యోగుల సంఖ్య తగ్గించుకోగలమనీ శ్రీ జై అన్నారు.

ఇక్కడి వారి శాఖకు సంఘం డాక్టరు డాన్‌బెగ్, శ్రీ జైల గౌరవార్థం [illegible] విందు ఇచ్చింది.

అసెంబ్లీ నిర్ణయాన్ని అమలు జరుపుతాను

యు. పి. స్పీకరు ప్రకటన

లక్నో, మార్చి 23:— ''నేను శాసనసభ సేవకుణ్ణి. నా వ్యక్తిగత స్వాతంత్ర్యం పోయినప్పటికీ శాసనసభ గౌరవాన్ని కాపాడటానికి దాని నిర్ణయం అమలుజరుగుతుంది'' అని శాసనసభ స్పీకరు శ్రీ మదనమోహనవర్మ నేడు సభలో ప్రకటించారు.

''నేను సభవారి నిర్ణయాన్ని అమలుజరపలేకపోయినట్లయితే, నా పదవికి రాజీనామా చేస్తాను. న్యాయమూర్తులు నాకు వ్యతిరేకంగా ఏమిచేసినా, నేను సభానిర్ణయాన్ని బొప్పుకొనవలసి వుంది. దానికి కారణం నేను సభాసేవకుణ్ణి అని ఆయన అన్నారు.

నేడు అంతా ఉద్రిక్తస్థాయిలో సమావేశాల చర్చలు ఈ విషయంలో కొనసాగినాయి.

సంగ్రహ ప్రకటనలు

పుస్తకములు

స్వయంశిక్షకమైన పరిశ్రమపాదాలు 300 ఉపాదిన్ హోం ఇండస్ట్రీస్ బుక్కు పరిపూరకరు. 10— శే. మనూభాయ్ అండ్ కో ఆనంద్ (ఎస్. జి).

ఏజంట్లు కావలెను

స్టోవులు, షర్టులకు ఏజంట్లు కావలెను. రు. 500/— జీతము లేదా ... దినం. ...

JINDALLS: ...HIANA.

సుమారు నాగిరెడ్డి ... ఏజంట్లు కావలెను. ...

స్టార్ కంపెనీ.

పోస్టు బాక్సు 51—... .

EDUCATIONAL

ACCOUNT TEST—ANDHRA PRADESH EXECUTIVE OF Subordinate officers Part I, II, P.W.D., Electricity, Local Board Employees and Headmasters under Zilla Parishads. Postal Tuition offered. Prospectus Free. Apply to Account Test Institute, Madras-8.

కావలెను

టెక్నికల్‌కు సరిసమానమైన విద్యార్హతగల స్త్రీ, పురుషుల నుండి టెలిగ్రాఫ్ మిస్ట్రెస్, సిగ్నలర్స్, వైర్‌లెస్ ఆపరేటర్స్, టెలిఫోన్ ఆపరేటర్సుగా ట్రెయినింగ్‌పొందుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి. ట్రెయినింగు పూర్తిచేసినవారు టెలిగ్రాఫ్, టెలిఫోన్, రైల్వే, పోలీసులగు శాఖలలో ఉద్యోగములు సంపాదించవచ్చును. వివరములకు 25 న. పై. పంపుడు.

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్సు, ... కోటిపల్లి ... రాజమండ్రి—2.

సైకిళ్లు

ఏయిర్‌కింగ్ సైకిళ్ళు వాయిదాల మీద కొనండి. ఇప్పుడు రు. 60 లు ఆ పైన నెలకు రు. 20 ల చొప్పున 7 నెలలు ఇంగ్లీషులో మాత్రమే వ్రాయండి:

UNITED INDUSTRIES (101). BOMBAY-54

అమ్మకము

టిప్పర్ లారీలు 1942 మోడల్ 3 టన్నుల డాడ్జిలు 15. 1951 మోడల్ షెవర్లెట్‌లు 2, 1950 మోడల్ బెడ్‌ఫర్డ్‌లు 2; 1942 మోడల్ ఫోర్డ్‌సన్ - అన్నియు సెల్ఫ్‌ లోడర్లతో నడుచునవి, మంచి రన్నింగ్ కండిషనులో ఉన్నవి. ఇతర వివరములకు బండ్లు తనిఖీకి కొనువారికి వ్రాయండి.

ఆంధ్ర సివిల్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ, విజయపురి సౌత్ పో. ఆ., (వయా) మాచెర్ల, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. తంతి: "CIVIL"

టెండరు

ఆంధ్ర విశ్వవిద్యాలయము, వాల్తేరు.

No. AA2/7921/64 Dated 17-3-64

వాల్తేరు, ఆంధ్ర యూనివర్సిటీ, యింజనీరింగ్ ఏరియాలో హాస్టల్ బాకులకు పోయే రోడ్లకు ప్రత్యేక మరమ్మతులు చేసేందుకు సీలు టెండర్లు వాల్తేరులోని ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రారుగారిచే 15-4-64 సా. 4 గం. వరకు తీసుకోబడును. షెడ్యూల్సు, స్పెసిఫికేషనులు వాటి ఖరీదు క్రింద రు. 2— చెల్లించి దరఖాస్తుమీద రిజిస్ట్రారునుంచి పొందవచ్చును.

ఏ. ఎస్. సీతారామయ్య, అసిస్టెంటు రిజిస్ట్రారు (అకౌంట్సు), యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు.

కావలెను

వి టి హైస్కూల్: స్కూలు, రాజమండ్రి

ఒక గుమాస్తా కావలెను. రూల్సుప్రకారం జీతం యివ్వబడును. లెక్కలు వ్రాయుగలిగి తగినంత సెక్యూరిటి యివ్వవలెను. 10—4—64 లోగా సెక్రటరీ అండ్ కరస్పాండెంటుకు దరఖాస్తులు పంపుతూ ఒక కాపీ, రాజమండ్రి డిస్ట్రిక్టు ఎడ్యుకేషనల్ ఆఫీసరుకు పంపవలెను.

అమ్మకము

డబుల్ డ్రమ్ము 50 హెచ్. పి. ఎలెక్ట్రిక్ విన్చ్, కటిగిన పది టన్నుల వించ్, ఉపయోగించబడిన పాత 7/8 హెక్సాగనల్ డ్రిల్ స్టీల్ రాడ్‌లు, 5'—3'' పొడవుకి 1,200 లు, 2'—7'' పొడవుకి 3,800 ఉపయోగింపబడిన లారీ టైర్లు 40. ఇతర వివరములకు సరుకును తనిఖీ చేసుకొనుటకు దిగువ వారికి వ్రాయండి. ఆంధ్ర సివిల్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ, విజయపురి సౌత్ పో. ఆ., వయా మాచెర్ల, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. తంతి : "CIVIL"

వేలం ప్రకటన

నిడుబ్రోలు పంచాయితీ

గుంటూరు జిల్లా, నిడుబ్రోలు పంచాయతీ రోజువారి మార్కెట్టులో 1964—65 సం. నకు ఫీజు వసూలు చేసుకునే హక్కును మరియు యీ క్రింది తెలియజేసిన వివరములు ది. 28—3—1964 తేదీ ఉదయం 10 గంటల నుండి నిడుబ్రోలు పంచాయితీ ఆఫీసువద్ద బహిరంగవేలం జరుపబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది. వేలం షరతులు, ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలములందు తెలిసికొనవచ్చును.

1. 1964—65 సం. నకు పంచాయతీ రోజువారీ మార్కెట్టులో ఫీజు వసూలు చేసుకొనే హక్కు :

డిపాజిట్టు	రు. 300—
2. పాత వార్తాపత్రికలు	రు. 5—
3. కంపోసు	రు. 25—

(సం) ఎం. నాగేశ్వరరావు, బి. కాం., కార్యనిర్వహణాధికారి.

టెండరు నోటీసు

పంచాయతి సమితి, సంతమాగులూరు

గుంటూరు జిల్లా

ఈ దిగువ సూచించబడిన పనికిగాను ది. 30—3—64 నేదుమధ్యాహ్నము 3 గం. వరకు సంతమాగులూరు పంచాయతీ సమితి ఆఫీసులో బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరువారిచేగాని, వారి అనుమతి పొందినవారిచేగాని, సంతమాగులూరు పంచాయతీ సమితియందు రిజిస్టరు కాబడిన కంట్రాక్టరుల నుండి సీలు వేసిన టెండర్లు తీసుకొనబడును.

సదరు టెండర్లు ఆ రోజుననే సాయంత్రము 4—30 గం. కు తెరువబడును. 27-3-64 నుండి 29—3—64 వరకు ఆఫీసు పనిచేయు దినములలో ఆఫీసు పనిచేయు గంటలలో టెండరు పెట్టదలచుకొన్నవారు లిఖితపూర్వకమైన దరఖాస్తుతోపాటు టెండరు డాక్యుమెంట్లు సెట్టు ఖరీదుకు పంచాయితీ సమితి ఫండ్సు సంతమాగులూరుకు జమకట్టబడిన ట్రెజరీ చలానను పంపినయెడల టెండరు డాక్యుమెంట్లు సప్లయి చేయబడును.

కృత్రిమ గర్భోత్పత్తి కేంద్ర నిర్మాణము :

టెండరు డాక్యుమెంటుఖరీదు రు. 10.20

డిపాజిట్టు రూ. 235.00

పని పూర్తి చేయు కాలము : 4 నెలలు.

(సం) పి ఆర్. బావాజీ, నిర్వహణాధికారి, పంచాయితీ సమితి, సంతమాగులూరు.

టెండరు ప్రకటన

నాగార్జునసాగర్ ఎడమ కాలువ, ఆంధ్రప్రదేశ్

నాగార్జునసాగర్ ఎడమ కాలువకు సంబంధించిన ఈ క్రింద యివ్వబడిన పనికి రిజిస్టర్డు కాంట్రాక్టరులనుండియు, మరియు యింజనీరింగ సంస్థలనుండియు, సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. పూర్తి వివరములు, టెండరుపెట్టి కట్టు స్థానములు మొదలగునవి పబ్లిక్ వర్క్సుశాఖ సూపరింటెండింగు ఇంజనీరు, నాగార్జునసాగర్ ఎడమ కాలువసర్కిల్‌మిర్యాలగూడ కార్యాలయమునందు క్రింద ఇవ్వబడిన పనికై సెట్టు ఒకటికి రు. 43-86 అమ్మకపు పన్నుతో సహా బ్యాంకు డ్రాఫ్టు రూపములో పే అండ్ అకౌంట్స్ ఆఫీసరు, మిర్యాలగూడ వారి పేరున చెల్లించి 9—4—1964 తేదీ తరువాత కార్యాలయము పనిచేయుదినములలో ఉదయము 11—00 గం. నుండి సాయంత్రము 4—30 గం. వరకు పొందవచ్చును.

టెండరు పత్రములు కోరుతూ వచ్చే దరఖాస్తులు పై కార్యాలయమునకు 2—4—1964 తేదీ లోగా చేరవలయును. బ్యాంకు డ్రాఫ్టు లేకుండా పంపిన దరఖాస్తులు తిరస్కరించబడును.

టెండర్లు 27—4—64 తేదీ 3—00 గం. వరకు స్వీకరింపబడి, అదేరోజు సాయంత్రము 4—00 గం. తెరువబడును.

1. చెయిన్ 1951 వద్ద 37 లో బట్రస్ టైపు అండర్ టనల్ Buttres type under tunnel) కట్టడము.

పనిపూర్తి చేయువలసిన గడువు: 24 మాసములు

బయానా ధనము రూ. 22,079

కంట్రాక్టు పద్ధతి : లంప్ సం

టెండరుతో పాటు దాఖలు చేయవలసిన కాగితములు:

1. [illegible]
2. టెండరు [illegible] కలిగియున్న మిషనరీల పట్టిక.
3. ఇదివరలో టెండరుదారు పూర్తిచేసిన పనుల పట్టిక వాటి విలువలు, మరియు గడువు.
4. టెండరుదారుచే పనిచేయించువారి పేరు, వారి నిపుణుల జాబితా.

టెండరు పత్రములకై చెల్లించిన సొమ్ము ఏ పరిస్థితులలో నైనను తిరిగి ఇవ్వబడదు.

(సం) ఆర్. జి. బోర్‌గాంకర్, నాగార్జునసాగర్ ఎడమ కాలువ సర్కిల్, మిర్యాలగూడ

మంచి కారట్క్



బ్లేడులు తక్కువధర 4 న.పై మాత్రమే

అన్నిచోట్ల దొరకును

ఓరియంట్ కాస్మెటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు

OC/64.1TG.

రేడియో

బుధవారం - మార్చి 26

శక 1886 - చైత్ర 6

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉదయం 6—30 ప్రారంభం, కార్యక్రమ వివరణ, 6—45 భక్తిరంజని, 6—55 మాక్షముక్తావళి, 7—00 తె. వా., 7—15 ఈ మాసపుపాట, 7—30 లలితసంగీతం : శ్రీ. శ్యామసుందరి, 7—45 నాదస్వరం, 8—15 విజయవాడవళి, 8—30 విజయవాడ వళి, 9—0 వాతావరణసూచన. మధ్యాహ్నం 12—30 కార్మికుల కార్యక్రమం 1—30 లలితసంగీతం : శ్రీ. శ్యామసుందరి, 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ 5 వళి, 2—20 హైదరాబాద్ బి వళి, సాయంత్రం 6—00 స్థానిక ప్రకటనలు, 6—0 ప్రాంతీయ వా., 6—15 ప్రస్తుతాంశం 7—00 తె. వా., 7—30 హైదరాబాద్ బి వళి, 7—45 రాగం, తానం, పల్లవి, 8—40 నాటక సంగీతం, 8—45 ఎల్. రాయప్ప : క్లారినెట్, 9—30 అఖిల భారత నాటక కార్యక్రమము, 10—35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్ - బి 89.42 మీ

ఉదయం 6—30 హైదరాబాద్ ఎ వళి, 8—00 హైదరాబాద్ ఎ వళి, మధ్యాహ్నం 12—30 హైదరాబాద్ ఏ వళి, 1—00 యువవాణి ఎరలక్ష్మి, 1—30 హైదరాబాద్ ఎ వళి, 2—00 వాతావరణ సూచన, యువవాణి ఎరలక్ష్మి, సాయంత్రం 6—00 హైదరాబాద్ ఎ వళి, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 రాష్ట్ర వికాసవేదిక : గోష్ఠి, 7—45 హైదరాబాద్ ఎ వళి, 8—45 ఆంధ్ర దేశపు జానపద గేయాలు, 9—25 విరావ సంగీతం, 9—30 హైదరాబాద్ ఎ వళి, 10—35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ - 357.1 మీ

ఉదయం 6—30 ఆటోడియం, 6—35 ప్రసార విశేషాలు, 6—45 భక్తిరంజని : అన్నమాచార్య కీర్తనలు, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 చతురంగం : కదంబ కార్యక్రమము, 7—30 కె. కల్యాణ్ : వేణువు, 8—15 ప్రాంజలి, 8—30 జి. కె. మంత్రిత్వ్యం: మధ్యాహ్నం 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 జి. కె. సుబ్రహ్మణ్యం, 1—30 ఫిల్మ్ సంగీతం, 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, సాయంత్రం 3—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వా., 6—15 నేటివిశేషం, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, 7—30 రాష్ట్ర వికాసవేదిక : గోష్ఠి, 7—45 రాగం, తానం, పల్లవి, 8—40 లలితసంగీతం, 9—25 అఖిల భారత నాటక కార్యక్రమము, వాతావరణ సూచన,

మద్రాసు - ఎ 416.7 మీ

ఉదయం 6—45 మంగళవాద్యం, 7—05 వార్తలు, 7—30 పుత్తుక్కాడు కె. కల్యాణ సుందరం, 8—00 వాద్యగోష్ఠి, 8—15 మహిళామండలి, 1—30 ఆంజనేయ, 1—50 గీతమంజరి, సాయంత్రం 5—30 కాళహస్తి బాలకృష్ణయ్య : నాదస్వరం, 8—15 గీతమంజరి, 8—40 హాస్యసంగీతం, 9—00 దేవకీరంగప్ప, 9—30 అఖిలభారత నాటక కార్యక్రమము, 10—30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మద్రాస్ - బి 211.3 మీ

ఉదయం 6—45 మద్రాస్ ఎ వళి, 7—00 తె. వా., 7—15 సంగీతమంజరి, 7—30 మద్రాస్ ఎ వళి, మధ్యాహ్నం 1—00 కదంబం, 1—40 గీతమంజరి, 1—50 తె. వా., సాయంత్రం 6—35 పుత్తుక్కాడు కె. కల్యాణ సుందరం : వయొలిన్, 7—00 తె. వా., 7—15 వీణ, వేణువు, 7—30 దేవకీరంగప్ప, 7—45 రాగం, తానం, పల్లవి: ఎస్. డి. రామనాథన్, ఆర్. ఎస్. గోపాలకృష్ణన్ : వయొలిన్, మధురై ఎస్. కృష్ణఅయ్యంగార్ : మృదంగం, 8—30 శ్రోతలు కోరినపాటలు, 9—30 అఖిలభారత నాటక కార్యక్రమము, 10—35 ప్రసారసమాప్తి.

'సువర్ణధార' కావ్యావిష్కరణ

హైదరాబాద్, మార్చి 21 :— శ్రీ ముదిగొండ వీరభద్రమూర్తిచే రచింపబడిన సువర్ణధార (తెలుగు పద్య సంకలనం) అను మహాకావ్యమును న్యాయశాఖా మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నిన్న సాయంత్రం కృష్ణ దేవరాయాంధ్ర భాషానిలయంలో శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మగారి అధ్యక్షతను జరిగిన సభలో ఆవిష్కరించారు.

ఈ మహాకావ్య జనకుడైన శ్రీ వీరభద్రమూర్తిని అభినందిస్తూ, న్యాయశాఖామంత్రి కావ్యమంతా భక్తిరసబంధురమై మనోహరంగా ఉందని ప్రశంసించారు.

శంకరభగవత్పాదకృత'సువర్ణ ధార' ఆంధ్రీకరణంతో సువర్ణ ధార మొదలౌతుంది. ఆ తరువాత శివపంచస్తవి అనువాదం వస్తుంది. పుష్పదంతుడు, బిల్హణుడు, మల్హణుడు, హలాయుధుడు, దండి సంస్కృతంలో శివపరిస్తవాన్ని కీర్తిస్తూ వ్రాసిన శ్లోకాల తెలిగింపే శివ పంచస్తవిగా రూపొందింది.

ఇవికాక, ఉద్భటుని ఉపనయనము, మార్కండేయుడు, గిరి పుత్రి కల్యాణ ప్రబంధము, అనే స్వతంత్ర కృతులుగూడ యీ సువర్ణ ధారలో అనుబంధములుగా చేర్చబడినవి.

తెలుగుభాషకు శ్రీ వీరభద్రమూర్తి చేసిన సేవను ప్రశంసిస్తూ, శ్రీయుతులు విశ్వనాథ సత్యనారాయణ, శివశంకరస్వామి, దివాకర వెంకటావధాని, వడ్లమూడి గోపాలకృష్ణయ్య, కప్పగంతుల లక్ష్మణశాస్త్రి, గౌరణ మాటాడారు. ముఖ్యమంత్రి శ్రీ సందేశాన్ని పంపారు.

శ్రీ కృష్ణ దేవరాయ ఆంధ్రభాషా నిలయ కార్యదర్శి వందన సమర్పణతో సభ ముగిసింది.

కృష్ణాజిల్లాలో ఉత్తమ సమితి గన్నవరం

15,000 బహుమానం

బందరు, మార్చి 23:— కృష్ణాజిల్లాలో 1963—64 కు సమితులలో ఉత్తమశ్రేణికి చెందిందిగా ప్రథమ బహుమతి గన్నవరం పంచాయతీసమితి వచ్చింది. దీని అధ్యక్షులు డాక్టర్ రాయలు (కమ్యూనిస్టు), జిల్లా స్థాయి ఉత్తమ పంచాయతీగా మోటూరు గ్రామం ఎన్నికయింది. దీనికి రు. 5,000బహుమానమువచ్చింది. మిగతా ఒక్కొక్క సమితికి ఒక్కొక్క గ్రామపంచాయతీ ప్రథమ బహుమతి రు. 1000 అందుకునవి. బందరు:— పోలవరం, కూచిపూడి:— మొవ్వ అవనిగడ్డ:— పులిగడ్డ, బంటుమిల్లి:— అర్తమూరు, చల్లపల్లి:— మంగళాపురము, గుడివాడ:— వెంట్రప్రగడ, పామర్రు:— గుడ్లవల్లేరు, మండవల్లి:— భైరవపట్నం, మోటూరు:— మోటూరు, కైకలూరు:— కోరుకొల్లు, జగ్గయ్యపేట:— జగ్గయ్యపేట, కంచికచర్ల:— వీరులపాడు, గొలపూడి:— పటమట, నందిగామ:— బండిపాలెం, తోట్లవల్లూరు:— గొడవర్రు, మైలవరం:— వెలవడం, రామిరెడ్డిపల్లి:— గుమ్మడిదుర్రు, నూజివీడు:— ఆకిరిపల్లి, వీరవల్లి:— వీరవల్లి, ముసునూరు:— మునునూరు, విస్సన్నపేట:— నర్సాపురం, తిరువూరు:— కనుమూరు, ఉయ్యూరు:— చలివేంద్రపాలెం, గన్నవరం:— మానికొండ. (మ. వి.)

కృష్ణాజిల్లా పరిషత్ చాగంటిపాడువద్ద వంతెన

బందరు, మార్చి 23:— కృష్ణా యిూస్టు బ్యాంకు కెనాలుపై, చాగంటిపాడువద్ద వంతెన కట్టుటకు ప్రభుత్వము అనుమతించింది.

దానికగు రు. 1,25,000—లో గవర్నమెంటు గ్రాంటు రు. 62,500—, జిల్లా పరిషత్ భరించేది రు. 31,250— మిగతా రు. 31,250— ఆ ప్రాంతీయ వసూళ్లతో భరీ చేయబడును.

హోమియోకళాశాలకు విరాళం

గుడివాడ హోమియో కళాశాలకు జిల్లా పరిషత్ రు. 15,000— విరాళమిచ్చుటకు ప్రభుత్వం అనుమతించింది. (మ. వి.)

కఱవుభత్యం పెంచాలి

గూడూరు ఎన్. జి. ఓ. ల సంఘం అభ్యర్థన

గూడూరు, మార్చి 23:— గూడూరు తాలూకా నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సర్వసభ్య సమావేశం ఇటీవల జిల్లాపరిషత్ హయ్యర్ స్కూలు హెడ్మాస్టరు శ్రీ యం. సుబ్రహ్మణ్యం ఆధ్వర్యాన జరిగింది.

గూడూరు తాలూకా నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి శ్రీ కె. సీతారామయ్య తన ప్రసంగంలో కరువుభత్యం కనీసం రూ. 10 లు పెంచాలని ప్రభుత్వకమిటీ నివేదికలో లోటుపాట్లు పున్నందున హైకోర్టు న్యాయమూర్తి ఆధ్వర్యాన వేరొక కమిటీని నియమించి, మూడుమాసముల లోపుగా వారి నివేదికను ప్రభుత్వమునకు సమర్పించే ఏర్పాట్లు గావించాలని సూచించారు. కరువుభత్యాన్ని 10 రూపాయలు పెంచాలని ముఖ్యమంత్రికి, ఇతర అధికారులకు ఎన్. జి. వో. ల సంఘం తంతులు పంపింది. (మ. వి.)

విజయవాడలో ఇండియన్ మెడిసిన్ సంఘ రజతోత్సవం

(మన విలేఖరి)

విజయవాడ, మార్చి 23:— ఇక్కడి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రజతోత్సవ సందర్భంలో విశాఖపట్నంలోని ఆంధ్ర మెడికల్ కాలేజీలో 'న్యూరోసర్జరీ' ప్రొఫెసరుగావున్న డాక్టరు ఎస్. బాలపరమేశ్వరరావుకు, డాక్టరు యల్లాప్రగడ సుబ్బారావు మెమోరియల్ స్వర్ణపతకాన్ని యిచ్చి, కేంద్ర ఆరోగ్యమంత్రి డాక్టరు సుశీలానయ్యర్ నిన్న సన్మానించారు.

ఈ పతకాన్ని లెడర్లే లేబొరేటరీసంస్థ బహూకరించింది. వైద్యంలోను, శస్త్రచికిత్సలోను డాక్టరు సుబ్బారావు చేసిన పరిశోధన విశేషాలను ఉగ్గడించి, ఆయన జీవిత విశేషాలను సంస్మరించి, వైద్యశాఖకు ఆయన చేసిన అగణిత సేవా విశిష్టతనుగూర్చి డాక్టరు బి. వి. కుటుంబరావు ప్రసంగించారు.

తెరచ్చిత్రాల సహకారంతో 'స్పయినల్ కంప్రెషన్' అనే విషయంపై డాక్టరు యల్లాప్రగడ సుబ్బారావు సంస్మరణోపన్యాసాన్ని డాక్టరు పరమేశ్వరరావు వినిపించారు.

సాయంత్రం కుమారి రమణ బృందం సంగీత కచేరీ జరిగింది. శ్రీ నేరెళ్ల లక్ష్మణరావు అనుకరణ ప్రదర్శన జరిగింది.

ఆపిమ్మట శాస్త్రగోష్ఠి జరిగింది. డాక్టరు పిన్నమనేని వెంకటేశ్వరరావు సమీక్షకునిగా వ్యవహరించారు. గుంటూరు మెడికల్ కాలేజీ అధ్యాపకులుగా వుంటున్న డాక్టరు జి. జె. జోసెఫ్, డాక్టరు సి. సాంబశివరావు, డాక్టరు సత్యభామారెడ్డి, వరుసగా 'ఫిజియోలజీ', 'మెడిసిన్', 'గైనకొలజీ' విషయాలగూర్చి ప్రసంగించారు. ఆ కాలేజీలోనే శిశుచికిత్సాశాఖ అధ్యక్షుడుగా వుంటున్న డాక్టరు కె. ఆర్. దీక్షిత్ శిశురోగాలను గురించి ప్రసంగించారు.

శ్రీ బందా కనకలింగేశ్వరరావు చిత్రనళీయం నాటకరంగాలు కొన్ని ప్రదర్శించారు.

కేన్సర్‌కురుపు వగైరా విషయాలగూర్చిన చిత్రాల ప్రదర్శనలు జరిగాయి.

ఒంగోలు, మార్చి 23:— స్థానిక త్యాగరాజ మందిరం ఆవరణలో జనాబ్ మీరాసాహెబ్ వయొలిన్ (సోలో) కచేరి జరిగింది. వీరు పద్మశ్రీ ద్వారం వెంకటస్వామినాయుడు శిష్యులు. ఈ కార్యక్రమమునకు డా. గంజాం రామచార్యులు గారధ్యక్షతవహించిరి. శ్రీ చిల్లర భవానీశంకరరావు శ్రీ మీరా సాహెబ్ వాద్యనిపుణతను ప్రశంసించారు. శ్రోతలు శ్రీ మీరాసాహెబును రు. 116 లు బహూకరించి సన్మానించారు.

అనాథ బాలికలకు మహిళాసంఘం సేవ

విశాఖ కలెకరు ప్రశంస

(మన విలేఖరి)

విశాఖపట్నం, మార్చి 23:— స్థానిక ఎ. ఎస్. ఆర్. మహిళాసంఘం ఆధ్వర్యంలో నడుస్తున్న సరస్వతీ మహిళా విద్యాలయం వారి కోత్సవం జిల్లా కలెక్టరు శ్రీ కె. బి. విద్యాసాగర్ అధ్యక్షతన జరిగింది. అనాథలకు యీసంస్థ చేస్తున్న సేవను ఆయన అభినందించారు. ఈ విద్యాలయంలో 25 మంది అనాథలకు ఉచితంగా విద్యాప్రదానం జరుగుతున్నది. మహిళాసంఘం స్త్రీల ఆర్థికాభివృద్ధి నిమిత్తం విరివిగా గృహపరిశ్రమలు స్థాపించవచ్చునని కలెక్టరు సూచించారు.

1963 లో శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్ చేయూతవలన కేంద్ర సాంఘిక సంక్షేమసంఘం మంజూరుచేసిన 'గ్రాంటు'తో యీసంస్థ స్థాపింపబడిందని, 1960 నుంచి అనాథబాలికలకు సెకండరీవిద్యా సౌకర్యం కల్పింపబడిందని, సంఘం అధ్యక్షురాలు శ్రీమతి సి. వెంకటరమణమ్మ అన్నారు. ఆపిమ్మట కేంద్ర సాంఘిక సంక్షేమశాఖ సాయంతో మెట్రిక్యులేషన్ తరగతుల ప్రారంభింపబడా యన్నారు. 15 మందికి ఉచిత భోజన నివాససౌకర్యం వుందన్నారు. మహిళా విద్యాలయం ప్రధానోపాధ్యాయుడు శ్రీ వి. వి. ఆర్. ఎస్. నారాయణ, శ్రీ ఆర్. లక్ష్మీనారాయణ కూడా ప్రసంగించారు.

విచిత్రవేషధారణలో టి. విమల, ఎస్. దేవకటాక్షం అనేవారికి వరుసగా ప్రథమ, ద్వితీయ బహుమతులు వచ్చాయి. బి. కానే, బి. కామేశ్వరి, ఎస్. లలిత అనేవారికికూడాబహుమతులీయబడినాయి. శ్రీ ఎస్. కె. హరి నిర్ణేతగా వున్నారు. ఎస్. దేవకటాక్షం యింకా ఎన్నో బహుమతులను సాధించుకొన్నది. కుమారి యం. వి. రత్నం నృత్య ప్రదర్శన జరిగింది. కార్యదర్శిని శ్రీమతి డి. లలితాంబ వందన సమర్పణ కావించారు.

కొవ్వూరులో 7 మంది సత్యాగ్రహులకు ఖైదు శిక్షలు

తలకు వారం చొప్పున

కొవ్వూరు, మార్చి 23:— ఆదనపు భూమి శిస్తుకు నిరసనగా 19 వ తేదీని సత్యాగ్రహం చేసిన నేరానికి పేరిచర్ల కృష్ణంరాజు, వంద్యాల వెంకటసత్యనారాయణరాజు, సూర్యనారాయణ రాజు, భగవాన్‌రాజు, రౌతు వెంకటరత్నం, రుద్రరాజు వరసింహరాజు (వీరంతా గణరవరం వాస్తవ్యులు) ఇందుకూరి సుబ్బరాజు (పడమటవిప్పర్రు) అనే ఏడుగురుకు తలొక వారం ఖైదు విధిస్తూ స్థానిక మున్సిఫ్ మేజిస్ట్రేట్ శ్రీ సి. రంగప్ప తీర్పు చెప్పారు. (మ. వి.)

ప్రపంచ సుహృద్భావ వారోత్సవం

కాకినాడ రోటరీక్లబ్‌లో

కాకినాడ, మార్చి 23:— "అంతరిక్షయానం అణుశక్తి శాస్త్రాభివృద్ధివలన ప్రపంచం నానాటికి చిన్నదవుతున్నది. అందువల్ల ప్రజలలో ఐకమత్యమూ సుహృద్భావమూ పెంపొందుతున్నాయి. వివిధ దేశ నాయకులు కలసికొనడం కన్న, ప్రజలకే విదేశాలకు వెళ్ళి అక్కడ నివసించేవారిని గూర్చి తెలుసుకొనడానికి ఎక్కువ అవకాశాలు యిస్తే, పరస్పరసుహృద్భావం పెంపొంది, శాంతి, స్నేహం అభివృద్ధి కాగలవు" అన్నారు కలెక్టర్ శ్రీ రాం. కె. వేపా, స్థానిక రోటరీక్లబ్‌లో గతరాత్రి ప్రపంచ సుహృద్భావ వారోత్సవ సమావేశంలో ప్రసంగిస్తూ.

ఈ సమావేశానికి డాక్టర్ కె. రామచంద్రరావు అధ్యక్షత వహించారు. డాక్టర్ చంద్రరావు, ప్రపంచ సుహృద్భావ సాధనకు రోటరీక్లబ్ కృషిని గూర్చి వివరించారు.

డాక్టర్ హోవర్డ్ సాండర్స్, డాక్టర్ రాబర్ట్ హెస్లెర్, డాక్టర్ రోహిట్ హిగ్గిన్స్, శ్రీ జాన్ రిన్ ట్సేన్ (ప్రభుత అమెరికన్లు) శ్రీ పి. వివేకానందమూర్తి, శ్రీ పి. హెచ్. ఎన్. బి. శర్మ, శ్రీ నగరాజారావు, శ్రీ టి. కె. బి. శాస్త్రి కూడ ఈ సమావేశానికి హాజరయినారు. (మ. వి.)

ప్రణాళికావిజయానికి 'కుటుంబ నియంత్రణ' ఆవశ్యకత

(మన విలేఖరి)

రాయవరం, మార్చి 23:— పంచవర్ష ప్రణాళికలు సఫలం కావాలంటే, కుటుంబ నియంత్రణను గూర్చి విరివిగా ప్రచారం చేయాలని డాక్టర్ రాం. కె. వేపా అనపర్తి పంచాయతీ బోర్డు సమావేశం హాలుకు ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు. సమితి అధ్యక్షుడు శ్రీ ఉండవల్లి సత్యనారాయణమూర్తి సభకు అధ్యక్షత వహించారు.

బి. డి. ఓ. శ్రీ కృష్ణశాస్త్రి అతిథులకు స్వాగతం చెప్పారు. పంచాయతీ అధ్యక్షుడు శ్రీ కె. దొరయ్యరెడ్డి వందన సమర్పణ చేశారు.

కృష్ణాజిల్లా స్వర్ణకారులకు ఉపాధికల్పన కార్యక్రమం

బందరు, మార్చి 23:— జిల్లాపరిషత్తు చైర్మన్ శ్రీ వాగంటి అంకినీడు అధ్యక్షతను జిల్లా స్వర్ణకారుల ఉపాధికల్పనసంఘం విజయవాడలో సమావేశమయింది.

కుటుంబానికి రు. 500—లు చొప్పున వంద కుటుంబాలకు రు. 50,000—లును కుటుంబం ఒకటి ఒకటి చొప్పున 50 కుటుంబాలకు రు. 12,500—లు ఖరీదైన కుట్టు మిషనులను యోగ్యతలను పరీక్షించి యివ్వడానికి నిర్ణయం జరిగింది.

ప్రభుత్వపరంగా నిత్యావసర వస్తువుల సరఫరా జరగాలి

ఎన్. జి. ఓ. ల అభ్యర్థన

తాడేపల్లిగూడెం, మార్చి 22:— ప్రస్తుత ధరలదృష్ట్యా ఉద్యోగుల జీతభత్యాలను పునర్వ్యవస్థీకరించుటకు ఒక హైకోర్టు జడ్జి అధ్యక్షతను కమిటీని నియమించుటకు ప్రభుత్వాన్ని కోరుతూ 20వ తేదీన శ్రీ ఎ. చక్రధరరావు (అసిస్టెంటు కమర్షియల్‌టాక్సు ఆఫీసరు) అధ్యక్షతను యిక్కడ సమావేశమయిన తాలూకా యన్. జి. ఓల అసోసియేషన్ నాల్గవ తరగతి ఉద్యోగుల సంయుక్త సమావేశం తీర్మానించింది.

ఉద్యోగులందరికి 1963 ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి వ్యత్యాసము లేకుండ కరువు భత్యం నెలకు రు 10— వంతున పెంచవలసిందని, నిత్యజీవితావసర వస్తువులను ప్రభుత్వమే ఉద్యోగులకు తక్కువధరలకు సరఫరా చేయించవలసిందనికోరింది. శ్రీయుతులు ఎ. చక్రధరరావు, పి. వి. లక్ష్మణరావు, యస్. సిద్ధయ్య, యస్. కాదంబరరావు, ఎవాదిరెడ్డి నరసింహమూర్తి (నాల్గవతరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు) ప్రభుత్వోద్యోగుల ఆర్థిక యిబ్బందులగురించి మాట్లాడారు.

కొత్త కార్యవర్గం ఎన్నుకోబడింది: శ్రీయుతులు యస్. కాదంబరరావు (అధ్యక్షుడు), పి. సాంబమూర్తి (ఉపాధ్యక్షుడు), యం. కె. విశ్వనాథం) కార్యదర్శి), డి. హెచ్. హనుమంతరావు (సహాయకార్యదర్శి), నాగేశ్వరరావు (కోశాధికారి)

యలమంచిలిలో

యలమంచిలి, మార్చి 23:— ఎన్. జి. వోలు ఉపాధ్యాయులు, నాల్గవతరగతి ఉద్యోగుల సంయుక్త సమావేశం ఇక్కడ 20 వ తేదీన శ్రీ బి. కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగింది.

క్షామే కరువుభత్యం 10 రూపాయలు పెంచాలని, వేతననిర్ణయాలలోవున్న లోపాలను పరిశీలించడానికి ఒక కమిషనును ఏర్పాటు చేయాలని, ఈ సమావేశం ప్రభుత్వానికి తంతి ద్వారా తెలియజేసింది. శ్రీ డి. నాగరాజు, శ్రీ పి. లక్ష్మణమూర్తి ప్రసంగించారు.

బొబ్బిలికి మున్సిపల్ ప్లానింగ్ కమిటి

బొబ్బిలి, మార్చి 23:— నాలుగవప్రణాళికలో పట్టణ ప్రాంతాల అభివృద్ధిపై జీ. వో ననుసరించి బొబ్బిలికి మున్సిపల్ ప్లానింగ్‌కమిటీ, మున్సిపల్‌కౌన్సిల్ అత్యవసర సమావేశంలో ఏర్పాటుచేయబడింది.

సమావేశానికి శ్రీ ఎ. గంగయ్య అధ్యక్షత వహించారు.

నాలుగవప్రణాళికలో అమలుజరుగగల పథకాలకు రు 23,47,500 లు మంజూరుచేస్తూ, ప్రభుత్వం త్వరలో నిధులను కేటాయించాలని విజ్ఞప్తిచేస్తూ సమావేశం తీర్మానించింది.

రు 16 లక్షలు ఖర్చుకాగల మంచినీటి సరఫరా పథకం, రు 250,000ఖర్చుకాగలమురుగు నీటిపథకం యిందులో ప్రధానాంశాలు.

మహిళలకు గ్రామ సహాయక శిక్షణ శిబిరం

బాపట్ల, మార్చి 22:— బాపట్ల పంచాయతీ సమితి ఆధ్వర్యమున పంచాయతీవారిపాలెం గ్రామంలో మహిళల గ్రామ సహాయక శిక్షణ శిబిరం నిర్వహింపబడింది.

ఈ సందర్భములో జరిగిన సభకు శ్రీ మంతెన వెంకట్రాజు అధ్యక్షత వహించారు. శ్రీ షేక్ యుగ్నేం, (సమితి అధ్యక్షులు) శిబిరాన్ని ప్రారంభించారు. శ్రీమతులు పుటుకూరి లక్ష్మీకాంతమ్మ, కమునవరి వరలక్ష్మమ్మ, మంతెన సత్యవతి దేవి ప్రజాధికలలో స్త్రీలపాత్ర గూర్చిమునన్నసించారు. బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ వై. శివరామకృష్ణయ్యసాంఘిక విస్తరణ శాఖాధికారి శ్రీ చక్రధరరావు మిగతా విస్తరణాధికారులు కార్యక్రమాలలో పాల్గొన్నారు. (మ. వి.)

కపట భక్తునికి 6 నెలలు ఖైదుశిక్ష

భద్రాచలం, మార్చి 22:— శ్రీ రామాలయ ఎగ్జిక్యూటివు అధికారి శ్రీ వాదిరెడ్డి మాధవరావు ఆంధ్రప్రభ ప్రతినిధితో మాట్లాడుతూ 'భద్రాద్రి రామాలయ ఉద్ధరణనిధికి' అంటూ దొంగ రశీదులు యిస్తూ పశ్చిమగోదావరి జిల్లాలోనూ, కృష్ణాజిల్లాలోనూ సొమ్ము వసూలుచేసి అపహరించిన రావి రాములు అనువానికి యిటీవల ఏలూరు అడిషనల్ జిల్లా మునసబు మేజిస్ట్రేటు ఆరు నెలలు కఠినశిక్ష విధించారని అన్నారు. భక్తులు శ్రీరామునికి నేరుగా మనియార్డరుద్వారా ఎగ్జిక్యూటివు అధికారిపేర పంపవలసినదిగా కోరుతూ మోసగాండ్లను పోలీసులకు అప్పగిస్తూండవలసినదని హెచ్చరించారు.

రేపల్లెలో హర్తాళ్

రేపల్లె, మార్చి 21:— శ్రీ కొరటాల సత్యనారాయణరావు (ఎం. ఎల్. ఎ), శ్రీ మేకా రామకోటేశ్వరరావు వారి ఏడుగురు మొన్నటినుంచి తాలూకాఆఫీసువద్ద సాగిస్తున్న నిరాహార దీక్షకు సానుభూతిగా నేడు పట్టణంలో పూర్తి హర్తాళ్ జరిగినది.

సత్తెనపల్లిలో

(మన విలేఖరి)

సత్తెనపల్లి, మార్చి 23:— జాతీయ సత్యాగ్రహ సమితి, రాష్ట్ర వర్తకసంఘం, అఖిలపక్ష కార్యాచరణకమిటి ఆదేశానుసారం రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన హర్తాళ్ ఇక్కడ కూడా జరిగింది.

శ్రీ ఎస్. రజనీకాంత్ స్మారకసభ

ఇక్కడ ఇటీవల జరిగిన శ్రీ యస్. రజనీకాంత్‌స్మారకసభకు శ్రీ బట్టుహరిబాబు అధ్యక్షత వహించారు.

శ్రీ రజనీకాంత్ కథారంగంలో చేసినకృషిని ప్రశంసిస్తూ శ్రీ పొన్నూరు సత్యనారాయణ, శ్రీ మోటుపల్లి లక్ష్మీకాంతరావు, శ్రీ దామెర్ల గౌరిశంకర్ శ్రీ ఎస్. మధుసూదనరావు ప్రభృతులు ప్రసంగించారు.

విశాఖలో వివిధ దేశ నాణెముల ప్రదర్శన

కెనరాబ్యాంకు కార్యక్రమం

విశాఖపట్నం, మార్చి 23:— ఇక్కడ జరుగుతున్న వాణిజ్య పారిశ్రామిక ప్రదర్శనలో, కెనరా బ్యాంకు ఏర్పాటుచేసిన 'పెవిలియన్' బహుళ ప్రజాదరణ పొందుతున్నది.

ఇందులో సుమారు 40 దేశాలలో చెలామణి అవుతున్న నాణెములను, కరెన్సీనోట్లను ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో వుంచిన కరెన్సీనోట్లు, నాణాలవిలువ సుమారు రెండులక్షలరూపాయలు. ప్రస్తుతం చెలామణి అవుతు న్న ఇండియా కరెన్సీ నోట్లు రు 10,000, రు 5,000, రు 1,000 లు విలువగలవి కూడా యిందులో ప్రదర్శించారు. ఈ కరెన్సీనోట్లవిలువ సుమారు 32,000 రూపాయలు.

ఈ నోట్లను, వాని ముద్రణలోవున్న సాధక బాధకాలను, సరియైననోట్లను ఎలా గుర్తుపట్టాలో బ్యాంకులోని ఒక ఆఫీసర్ శ్రీ రావు ప్రేక్షకులకు విపులంగా చెబుతున్నారు.

ఒక ముద్రణాయంత్రం, ఒక కూడిక యంత్రం, ఫోర్జరీచేయబడినచెక్కులను కనిపెట్టే యంత్రం కూడా ప్రదర్శనలో వున్నాయి.

వివిధప్రదర్శనల్లో ఈ బ్యాంకుకు లభించిన పతకాలను, బహుమతులను కూడా ఈ ప్రదర్శనలో వుంచారు.

ప్రజలకు బ్యాంకులనుగూర్చి, బోధపరచడానికి కెనరా బ్యాంకుచేస్తున్నకృషి అభినందనీయం. (మ. వి.)

జయదేవ కావ్యం కృతి సమర్పణ

అలమూరు, మార్చి 22:— అలమూరు హరింజిజిల్లా పరిషత్తు హయ్యరు సెకండరీ పాఠశాలాంధ్రోపాధ్యాయులు శ్రీ విష్ణుభట్ల కృష్ణమూర్తిశాస్త్రి తనగురువు శ్రీ దువ్వూరి వేంకటరమణశాస్త్రికి "జయదేవ" గ్రంథం యిక్కడికి సమీపమందున్న పెనికేరులో కృతి యిచ్చారు. శ్రీ వెంపరాల సూర్యనారాయణశాస్త్రి అధ్యక్షతను సాయంత్రం సభ జరిగింది.

కృతికర్త కృతిభర్తకు నూతన వస్త్రములు, అర్ఘ్యపాద్యాదులు యిచ్చి సత్కరించారు. కృతిభర్త శిష్యునికి నూతనవస్త్రములిచ్చి నాశీర్వదించారు. హయ్యరు సెకండరీస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ సంగీత రామమూర్తి జయదేవ కావ్యావిష్కరణచేశారు.

పద్మావతీ జయదేవుల దాంపత్య విశేషమును, జయదేవుల గీతగోవిందకావ్య వైశిష్ట్యమును, వివరించి కృతికర్త కావ్యములో ప్రదర్శించిన భక్తి వైశిష్ట్యమును, కవితా మాధురిని అధ్యక్షులు సమీక్షించారు.

శ్రీ ఇంద్రకంటి హనుమచ్ఛాస్త్రి ప్రసంగిస్తూ ధర్మబద్ధమైన శాస్త్రమే ఆదరపాత్రమై నిల్చున్నారు. రాజమండ్రి యువతి సంస్కృత కళాశాల వైస్ ప్రిన్సిపాల్, వై. పల్లికొర్తన్నరావు మాట్లాడుతూ కృతిభర్త బోధనా వైపుణీయే తమకే కళాపూర్ణోదయము సంస్కృతీకరించ జేసెనని అన్నారు.

అనకాపల్లిలో బాలానందసంఘ వార్షికోత్సవం

అనకాపల్లి, మార్చి 22:— అనకాపల్లి 'రామాబాలానందం సంఘం' ఆరవ వార్షికోత్సవము, శ్రీ పొట్టి శ్రీరాములు జయంతిని యీ మధ్య జరిగినవి. ఆ సందర్భంలో బాలబాలికలకు ఆటలు, వ్యాస రచన, చిత్రలేఖనము, దస్తూరీ, ముగ్గులు, కథారచన, పద్యపఠనములలో పోటీలు నిర్వహించారు. సుమారు 400 మంది బాలబాలికలు ఈ పోటీలలో పాల్గొన్నారు. 176 మందికి ప్రథమ, ద్వితీయ బహుమతులు లభించాయి.

16 వ తేదీన ఉడ్‌పేటఎలిమెంటరీ స్కూలులో జరిగిన ఈ వార్షికోత్సవ, జయంతి కార్యక్రమములకు పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ దాడి భోగలింగనాయుడు అధ్యక్షత వహించారు. సంఘ ఉపాధ్యక్షులు శ్రీ విస్సకోట సన్యాసేశ్వరరావు సభనుప్రారంభించారు. మ్యునిసిపల్ కమీషనరు శ్రీయుతులు శంకరరావు దేశాయ్, వాసా సుబ్రహ్మణ్యశాస్త్రి ఉపన్యసించారు. వర్తక సంఘాధ్యక్షులు శ్రీ తాటికొండ నూకయ్యశెట్టి పోటీలలో గెలిచిన బాలబాలికలకు బహుమతులు పంచి పెట్టారు. ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ఏ. శర్మ సంఘవార్షిక నివేదిక చదివారు.

తదనంతరం బాలబాలికలు శ్రీ కె. ఏ. శర్మ రచించిన 'ఆడుతాం! పాడుతాం!' — అను బృందగానము శ్రీ అలపర్తి వెంకట సుబ్బారావు రచించిన 'చివరకుమిగిలేదే'అను నాటిక ప్రదర్శించారు.

శ్రీ రొండా నారపరెడ్డికి మద్దిపాడులో సన్మానం

ఒంగోలు, మార్చి 23:— గుంటూరుజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రొండా నారపరెడ్డికి, మద్దిపాడు పంచాయతీసమితి సన్మానం చేసింది.

ఈ సందర్భంలో జరిగినసభకు శ్రీ రామసాని సేతురామయ్య అధ్యక్షత వహించారు. శ్రీయుతులు గుండ్లపల్లి ఆదినారాయణ, నందిగామ రామకోటేశ్వరరావు ప్రసంగించారు.

శ్రీ యం. పున్నయ్యచౌదరిగారు వందన సమర్పణ చేశారు.

ఒంగోలులో

ఒంగోలు, మార్చి 23:— గుంటూరుజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రొండా నారపరెడ్డికి స్థానిక జయరాంటాకీసులో, శ్రీ కర్పంసుబ్బారావు అల్పాహారవిందు చేశారు. ఈ సందర్భములో జరిగిన సభకు శ్రీ కోట విశ్వనాథం అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు దేవరపల్లిపోలిరెడ్డి, ఆదిపూడి వెంకట సుబ్బారావు, శృంగారపు సీతారామయ్యనాయుడు, వరదా నారాయణరావు (చైర్మన్) ప్రసంగించారు. (మ. వి)

సామర్లకోట సమీపములోని వుండూరు గ్రామములో సామర్లకోట పంచాయతీసమితి అధ్యక్షులు శ్రీ చెలికాని వెంగళరావు అధ్యక్షతను తాలూకా హరిజన సమావేశము జరిగింది. హరిజనోద్ధరణను గురించి అధికార అనధికారులు పలువురు ప్రసంగించారు. (మ. వి.)

ప్రసిద్ధ ఫిలిం పారిశ్రామికుడు, విశాఖపట్నంలోని 'పూర్ణథియేటరు' వ్యవస్థాపకుడు అయిన స్వర్గీయ జి. కె. మంగరాజు

హౌసింగ్ బోర్డుకు సబ్సిడీ తగ్గింపు

గెజెటులో ప్రకటన

హైదరాబాద్, మార్చి 23:— రాష్ట్ర గృహనిర్మాణ సంఘానికి ఇచ్చేసబ్సిడీని తగ్గించి 1964—65 బడ్జెట్లులో అందునిమిత్తం కేటాయించబడిన సొమ్ముమేరకే గృహపథకాలపై ఖర్చును పరిమితంచేయవలసిందని ఆదేశిస్తూ ప్రభుత్వం ప్రకటించింది.

గృహనిర్మాణసంఘ చట్టంక్రింద 1963-64 సంవత్సరానికి సవరించబడిన అంచనామేరకు పరిపాలనావ్యయంనిమిత్తం సబ్సిడీగా నమోదు చేయబడిన రూ. 9,04,100లను 1964—65 బడ్జెట్లు సంవత్సరానికి బడ్జెటు అంచనా క్రింద నమోదుచేయబడిన రూ. 9,19,499 రూపాయలను క్రమంగా రూ. 7,63,500 లు రు 7,98,200కు తగ్గించడమైనదనినేడు గెజెటులో ప్రకటించబడిన వార్షిక గృహనిర్మాణ కార్యక్రమం తెలియచేసింది.

కూకటపల్లివద్ద ఉపనగరికా నిర్మాణానికీ, ముకరంజాహిరోడ్డుమీద అనేక అంతస్థుల భవన నిర్మాణానికీ, హౌసింగుబోర్డువారికి కావలసిన రు. 66.5లక్షలరూపాయలనుఅప్పుగా యిప్పించవలసిందని లైఫ్ ఇన్‌సూరెన్సు కార్పొరేషన్‌వారిని కోరే విషయం ఆమేరకు బోర్డువారి నుండి తీర్మానము, అసలు నిర్మాణానికి సంబంధించిన వికరమైన సూచనలు అందిన తరువాత ప్రభుత్వం చేపట్టగలదనికూడ యీ ప్రకటన వెల్లడి చేస్తున్నది.

1964-65సంవత్సరానికిసృష్టించే కొత్త ఉద్యోగాలు ఆ సాలుకు ప్రభుత్వం మంజూరుచేసిన ఉద్యోగాల సంఖ్యకు పరిమితమై ఉండాలని కూడా ప్రభుత్వం ఆదేశించింది.

1964—65 సంవత్సరంలో మధ్యతరగతి రాబడి వర్గానికి గృహనిర్మాణ పథకానికి ఋణ సహాయం చేసే విషయం భారతప్రభుత్వం లైఫ్ ఇన్సూరెన్సుకార్పొరేషన్‌నిధులనుండికేటాయించే నికరమొత్తంమీద ఆధారపడి వుంటుంది అనికూడ యీ ప్రకటన తెలియచేస్తోంది.

తక్కువరాబడి వర్గాలకు గృహనిర్మాణ పథకాలు

తృప్తికరంగా అమలుజరుగుతున్నట్లు వార్షిక నివేదిక వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 23:— తక్కువ రాబడి వర్గాలకు ఉద్దేశింపబడిన గృహనిర్మాణ పథకాల అమలులో క్రమస్థాయి అభివృద్ధి కనపడుతున్నది. గతసంవత్సరాంతానికి మూడు లక్షల నివాసవసతి గృహనిర్మాణం పూర్తి అయింది.

గృహనిర్మాణ పునరావాస మంత్రిత్వ వార్షిక నివేదికవల్ల యీ క్రింది అంశాలు తెలియవచ్చినవి:

"140 కోట్ల రూపాయల వ్యయంతో 7 ఏళ్ళ గృహనిర్మాణపథకం ప్రారంభించబడింది. ఇందువల్ల ప్రభుత్వోద్యోగుల గృహవసతి సమస్య చాలవరకు పరిష్కరించబడుతుందని ఆశించబడుతున్నది. ఈ గృహనిర్మాణ పథక కార్యక్రమం క్రింద సుమారు 14,000 యిళ్ళు నిర్మింపబడగలవు.

ప్రభుత్వ కార్యాలయాలు యిసుమిక్కిలిగా వున్న ఢిల్లీ, క్రొత్తఢిల్లీలలో 23.90 లక్షల చదరపుటడుగుల మేరకు గృహనిర్మాణానికి అనుజ్ఞ యీయబడినది. ప్రభుత్వ కార్యాలయాల కోసం మొత్తం 51.92 లక్షల చదరపుటడుగుల కట్టడాలు కావలసివున్నది.

రాజ్యసభకు మహదేవ్‌సింగ్ అభ్యర్థిత్వం

బలపరచడానికి స్వతంత్రపార్టీ షరతులు

హైదరాబాదు, మార్చి 24:— 17 వ రాజ్యాంగ సవరణను వ్యతిరేకిస్తూ, ఆమేరకు లిఖితపూర్వకంగా వ్రాసియిచ్చి, పత్రికా ప్రకటన చేయుటకు ఒప్పుకున్నట్లయితే రాజ్యసభ యెన్నికలో శ్రీ మహదేవ్‌సింగ్ అభ్యర్థిత్వాన్ని బలపరచడానికి ఆంధ్రప్రదేశ్ శాసనసభా స్వతంత్రపార్టీవారు నిన్న నిశ్చయించారు.

ఇందుకు ఒప్పుకొనక, పత్రికా ప్రకటన చేయుటకు ఆయన నిరాకరించినట్లయితే శ్రీ తెన్నేటి విశ్వనాథం నాయకత్వాన నేషనల్ డెమాక్రటిక్ పార్టీవారిచే ప్రతిపాదించబడిన శ్రీ ఇ. భవానీ ప్రసాద్ అభ్యర్థిత్వాన్ని బలపరచుటకు నిర్ణయించబడింది.

సభలు - సమావేశాలు

బాపట్ల, రోటరీక్లబ్ ప్రపంచ సహకారసప్తాహం వారం ది. 24—3—64 శ్రీ వి. శ్రీనివాసాచారి, గుంటూరుజిల్లా కలెక్టరు ప్రారంభిస్తారు. జపాను వ్యవసాయ పరిశీలకబృందం సమావేశంలో పాల్గొంటారు. సమావేశం శ్రీ సరస్వతి మెమోరియల్ బాలికాపాఠశాలలో సాయంత్రం 7 గంటలకు జరుగుతుంది. (మ. వి.)

బోర్డు ఆయుర్వేద పరీక్షల గైడ్

1964 మే 30, 31 తేదీలలో పరీక్షలు జరుగును. ఫీజులు ఏప్రిల్ 15 నుండి పంపుకొనవచ్చును. దరఖాస్తులు రిజిస్ట్రార్ పంపుతున్నారు. చేరనివారు వ్రాయవచ్చును.

గైడులో సిలబసు, పాఠ్యగ్రంథములననుసరించిన ప్రశ్నలు, సమాధానములు.

జరిగిన 6 పరీక్షలకు చెందిన ప్రశ్నలు—సమాధానములు గలవు.

బోర్డు పరీక్షలకు అన్ని విధముల ఉపయుక్తమైనది.

వెల రు. 6 లు, పోస్టేజి అదనము.

శ్రీ యాకల్ప ఫార్మశీ అండ్ స్టోర్సు, గాంధీనగరం, విజయవాడ—3.

మొలలను అణచివేసే కొత్త విధానం

దురదను పోగొట్టి— త్వరితంగా నొప్పిని నివారించును.

శాస్త్రజ్ఞులు, విజ్ఞానం ఒక కొత్త ఔషధమును కని పెట్టినది. దానికి నొప్పి లేని కొత్త విధంగా మొలలను అణచుటకు, దురదను నెత్తురు కారుటను నిలిపి, కొత్తపడి పోగొట్టుటకు ఆశ్చర్యకరమైన శక్తి గలదు. శాస్త్రజ్ఞ పర్యవేక్షణయందు కోతపడు ఈ విధంగా జబ్బును నరచినవి — నొప్పి, దురద త్వరలో నివారించినది. మెల్లగా నొప్పి పోవుచున్నపుడు మొలలు అణగి పోవుట సంభవించింది.

అన్నిటిని మించిన ఆశ్చర్యకరకర విషయమేమనగా 10-20 ఏళ్లనుంచి వుంటున్న వ్యాధుల సందర్భంలో ఈ నివారణ ఫలించినది.

ఈ రహస్యం, ఒక కొత్త నివారణపదార్థం బయో-డైన్ ఒక లోకప్రసిద్ధమైన పరిశోధనా సంస్థ కనిపెట్టినది.

ఈ కొత్త నివారణ పదార్థం ఆయింట్మెంటు రూపంలో సమర్పించబడినది. దాని పేరు ప్రిపరేషన్ హెచ్. మొలలను పూర్తిగా అణచి వేయుటకు కోతను నరచి పాటు, ప్రిపరేషన్ హెచ్, త్వరితగతి వాటిని నొప్పి లేకుండా నివారించివేస్తుంది.

మీరు మూలవ్యాధివల్ల బాధపడుచున్న యెడల ప్రిపరేషన్ హెచ్ గురించి ఉచిత చిన్న పుస్తకం కోసం (ఇంగ్లీషు, తెలుగు, భాషలలో లభించును.) నేడే ఈ చిరునామాకు వ్రాయండి : — డిపార్ట్‌మెంట్, 23 జ్యాన్ మేనర్స్ అండ్ కం. లిమిటెడ్, పోస్టు బాక్సు నం 978, బొంబాయి - 1.

ప్రిపరేషన్ హెచ్

హమామ్ - సొగసైన అద్భుతమైన మన సబ్బు

HAMAM the family soap

మరింత ఆరోగ్యవంతమైనది కుటుంబము పొందించే సబ్బు - హమామ్ టాటా ఉత్పత్తి

లార్డ్స్

Lord's

మిఠాయిలు, టాఫీలు

జేమ్స్ లార్డ్ అండ్ సన్స్ లిమిటెడ్, కలకత్తా—31.

JL-14-TEL

అవును మరి, నేను కొత్త విజయ్ ఆటోమాటిక్ ఇస్త్రీపెట్టెను ఉపయోగిస్తాను

విజయ్ - సులభంగా ఉపయోగించుకునేందుకు వీలైన కొత్త ఇస్త్రీపెట్టె (రిజిస్టర్డు నెం. 118443)



కొత్త విజయ్ ఆటోమాటిక్‌తో, ఇస్త్రీ చెయ్యడమంటేనే సరదా అనిపిస్తుంది. నాకిప్పుడు ఎక్కువ విశ్రాంతి లభించడమేకాక, ఇంకెప్పుడు బట్టలు చెడిపోతాయనే బెంగకూడా తప్పింది. కొత్త విజయ్ ఎలెక్ట్రిక్ ఇస్త్రీపెట్టె వాటంగా అమర్చబడ్డ మీట తిప్పినంతనే రేయాన్, సిల్కు, వుల్సు, నూలు లేక లినెన్ మొదలైన ఏ దుస్తులకైనా సరియైన వేడిని అతి త్వరితంగా అందిస్తుంది. ఇంతేకాకుండా నా కొత్త విజయ్ నిర్మాణ లోపాలకు ఒక సంవత్సరం గ్యారంటీకూడా ఇవ్వబడింది.

Vijay

ఉషా నేషనల్ వారి సాంకేతిక సహాయంతో తయారుచేయబడింది.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు: ఓబుల్‌రెడ్డి ఏజెన్సీస్ ధన్ బిల్డింగ్, మద్రాస్-2

SP-OBA-14

పాకిస్తానీ ఏజంట్ల కుట్ర ఫలితమే రూర్కేలా అల్లర్లు

ఒరిస్సా అసెంబ్లీలో శ్రీ పట్నాయక్ ప్రకటన

భువనేశ్వర్, మార్చి 24:— భారత దేశంలోని ప్రధాన పారిశ్రామిక కేంద్రాలలో కల్లోల పరిస్థితులు కల్పించి తద్వారా ఉత్పత్తిని కుంటుపరచడానికి పాకిస్తానీ ఏజంటులు కుట్ర పన్నుతున్నారని. ఇటీవల రూర్కేలాలో జరిగిన అల్లర్లు ఆ కుట్రలో ఒక భాగమేనని, ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి శ్రీ బిజూ పట్నాయక్ నిన్న రాష్ట్ర శాసనసభలో తెలియజేశారు.

శ్రీ పట్నాయక్ రూర్కేలా ప్రాంతంలో పర్యటించి నిన్న ఇక్కడికి తిరిగి వచ్చారు.

కీలక ప్రదేశాలన్నిటిలోను శత్రువుల ఏజంట్లు పనిచేస్తున్నట్లు తాము కనుగొన్నామని ఆయన అన్నారు.

పాకిస్తానీ ఏజంట్లు మాయలకు లోనై వారి కోసం పనిచేసే 'అవాంఛనీయ ధోరణులు' రాష్ట్రంలో ప్రబలినవని ఆయన పేర్కొన్నారు.

''ఆర్. ఎస్. ఎస్., జనసంఘంలాంటి వాళ్ళు మన సమాజంలో ఉన్నారు. ఉద్దేశపూర్వకంగానో లేక ఉద్దేశ రహితంగానో వారు పాకిస్తాన్‌కు సాధనాలుగా ఉపయోగపడుతూ పాకిస్తానీ ఏజంట్ల దుష్ప్రచారాన్ని అమలుపరుస్తున్నారు. ఈ ప్రచారం కొనసాగించడానికి వారికి నిరంతరం ఆర్థిక సహాయం లభిస్తున్నది'' అని శ్రీ పట్నాయక్ వివరించారు.

పాకిస్తానీ ఏజంట్లు రెచ్చగొట్టే చర్యలు చాల సులభంగా ఉంటున్నవని ఆయన అన్నారు. ముస్లింలు ఒక హిందువును హత్యచేశారనో లేక ఒక హిందూ దుకాణాన్ని తగులబెట్టారనో లేక హిందువులకు విషం పెట్టారనో వారు వదంతులు వ్యాపింపజేయడం ప్రారంభిస్తున్నారని ఆ తరవాత ముస్లింలు తుపాకులతోను, మందుగుండు సామగ్రి, బాంబులతోను హిందువులపై దాడిజరపడానికి సన్నద్ధులై ఉన్నట్లు మరికొన్ని కొత్త పుకార్లు పుట్టిస్తున్నారని, ఇలా ఒకటి రెండు దుకాణాలు తగుల బెట్టడమో లేక ఒకరిద్దరిని కత్తితో పొడవడమో జరిగిపోతూ అలా వరసగా కల్లోలానికి ప్రజా సమూహం దౌర్జన్య కాండకు పూనుకోడానికి వారు దోహదం చేస్తున్నారని శ్రీ పట్నాయక్ తెలియజేశారు.

ప్రధాన పరిశ్రమలలో ఉత్పత్తిని భగ్న పరచాలన్న ఉద్దేశంతోనే పాకిస్తానీ ఏజంట్లు కుట్ర పన్నుతున్నారని, రూర్కేలాలో కల్లోలం ఆ కుట్రలో ఒక భాగమేనని ఆయన విస్పష్టం చేశారు.

పాకిస్తాన్ మనపై ప్రత్యక్షంగా దాడి జరపకుండా ఇలా దొంగచాటుగా మన ప్రజలను ఉద్రిక్త పరిచి మన దేశం నడిబొడ్డులో అల్లర్లు రేకెత్తించడానికి ప్రయత్నిస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తున్నదని శ్రీ పట్నాయక్ అన్నారు.

ప్రస్తుత కల్లోల పరిస్థితి పూర్తిగా సమసిపోవడానికి ప్రజలు నిర్భయంగా శాంతిగా జీవించడానికి ఈ తరుణంలో ప్రభుత్వం చాలా జాగ్రత్తగా తగు చర్యలు తీసుకోవాలని ఉన్నదని ఆయన తెలియజేశారు.

రూర్కేలా ప్రాంతంలో ప్రశాంత పరిస్థితి

ఒరిస్సా హోంశాఖ ప్రకటన

భువనేశ్వర్, మార్చి 24:— రూర్కేలా, దాని పరిసర ప్రాంతాల శాంతి, భద్రతల పరిరక్షణ బాధ్యతను సైనిక సిబ్బంది స్వీకరించిన తరవాత అక్కడ పరిస్థితి నిన్న మొత్తంమీద ప్రశాంతంగానే ఉన్నదని ఒరిస్సా ప్రభుత్వం హోంశాఖ ... ప్రొద్దుపోయిన తరవాత జారీ చేసిన ఒక పత్రికా ప్రకటన తెలియజేసింది.

... ... గూడా, సుందరఘర్, బజరాజ్‌నగర్, బెల్పహార్ ప్రాంతాలలో కూడా పరిస్థితి ప్రశాంతంగానే ఉన్నదని పత్రికా ప్రకటన వివరించింది.

జర్సాగూడాలో 'కర్ఫ్యూ' కొంత సడలించబడింది.

రూర్కేలాలో కూడా 'కర్ఫ్యూ' ఉత్తర్వులు మధ్యాహ్నం 3 గంటనుండి 1 గంటవరకు ప్రజలు మార్కెట్‌కు వెళ్ళడానికి వీలుగా సడలించబడినాయి. ఇలా కర్ఫ్యూ తొలగించబడిన సమయంలో ఒక కత్తిపోటు సంఘటన, ఒక గృహదహనం సంఘటన జరిగినట్లు తెలుస్తున్నది.

రాష్ట్రంలోని తక్కిన ప్రాంతం అంతటా పరిస్థితి ప్రశాంతంగానే ఉన్నట్లు అధికారికంగా తెలియచేయబడింది.

ఒరిస్సా ముఖ్యమంత్రి ప్రకటన

భువనేశ్వర్, మార్చి 24:—రూర్కేలాలోను, దాని పరిసర ప్రాంతాలలోను మొత్తంమీద పరిస్థితి అదుపులోనికి వచ్చినదని ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిరేన్ మిత్రా నిన్న రాష్ట్ర శాసనసభలో తెలియజేశారు.

రూర్కేలా, దాని పరిసర ప్రాంతాల శాంతి, భద్రతల పరిరక్షణ బాధ్యతను సైనిక సిబ్బంది స్వీకరించినదని, అక్కడ సైనిక సిబ్బంది చాల కట్టుదిట్టంగా కాపలా కాస్తున్నదని ఆయన అన్నారు.

పశ్చిమ ఒరిస్సాలోని కల్లోలిత ప్రాంతాల తాజా పరిస్థితిని గురించి ముఖ్యమంత్రి శ్రీ మిత్రా నిన్న శాసనసభలో ఒక ప్రకటనచేశారు.

రూర్కేలా ఉక్కు కర్మాగారం నూటికి 80 వంతుల ఉద్పాదక శక్తితో పనిచేస్తున్నదని, ఎరువుల ఫ్యాక్టరీ మాత్రం యథాప్రకారం పనిచేస్తున్నదని ఆయన తెలియజేశారు.

రూర్కేలా ప్రాంతంలో మృతులసంఖ్య

రూర్కేలాలోను, దాని శివార్లలోను అల్లర్లలో మరణించినవారి సంఖ్య 62 మంది అని, ఇప్పటివరకు రూర్కేలాలో 278 మందిని అరెస్టుచేయడం జరిగిందని ఆయన వివరించారు.

ఉదిత్‌నగర్‌లో (రూర్కేలా పాతబస్తీ) సైనిక కాపలా సిబ్బంది నిన్న సాయంత్రం 4—45 గంటలకు కర్ఫ్యూ ప్రాంతంనుండి తొలగిపోవడానికి నిరాకరించిన అల్లరి మూకపై కాల్పులు జరపగా ఒకరు మరణించారని, ముగ్గురు గాయపడ్డారని తెలియజేశారు. సైనిక సిబ్బందిపై ఒక చేతిబాంబు విసరబడినట్లు వార్త వచ్చిందని, అయితే ప్రాణనష్టం ఏమీ జరగలేదని ఆయన అన్నారు. దండకారణ్యంలోని బెయిల్‌దిలా —కిర్బురూ రైల్వే కాలనీలో సలుగురు హత్యచేయబడినట్లు తెలియవచ్చిందని చెప్పారు.

సుందరఘర్ నగరంలో గృహదహనాల సంఘటనలు ఆరు జరిగినట్లు తెలిసిందని, నగరంలో కర్ఫ్యూ విధించబడినదని, పరిస్థితి ఉద్రిక్తంగనే ఉన్నప్పటికీ మొత్తంమీద ప్రశాంతంగనే ఉన్నదని తెలియజేశారు.

రూర్కేలా కల్లోలిత ప్రాంతాల నుండి తొలగించబడిన ప్రజలకు సురక్షిత ప్రదేశాలలో రెండు శిబిరాలు ఏర్పాటు చేయబడినవని, టవున్ పోలీసు స్టేషన్‌లో మూడువేలమందికి ఆశ్రయం ఇవ్వబడినదని చెప్పారు.

రాజ్‌గంగపూర్ పోలీసులు, గృహదహనానికి ప్రయత్నిస్తున్న అల్లరి మూకపై మొన్న రాత్రి కాల్పులు జరిపారని, దానిఫలితంగా 5 మంది గాయపడ్డారని, ఎంతమంది మరణించినదీ ఇంకా తెలియరాలేదని అన్నారు.

కలింగ, ఇమ్మాబహాల్‌లలో పరిస్థితి నిన్న మరీ విషమించినదని, పరిస్థితిని అదుపులో పెట్టడానికి అక్కడ శాంతి, భద్రతల పరిరక్షణ బాధ్యతలను సైనిక సిబ్బందికి అప్పగించబడినదని శ్రీ మిత్రా తెలియజేశారు.

సంబల్‌పూర్ జిల్లాలో పరిస్థితి కొంత మెరుగైందని ఆయన అన్నారు. ఈ జిల్లాలో అల్లర్లు ప్రారంభమైన తరవాత ఇద్దరు మాత్రమే మరణించారని, మొత్తం 94 మందిని అరెస్టు చేయడం జరిగిందని ఆయన చెప్పారు.

శత్రువుల అనుయాయులు కొందరు ముందుగా పథకం వేసుకొని దుస్సాహసంతో లేనిపోని వదంతులు వ్యాపింపజేయడం ప్రారంభించినందువల్లనే రూర్కేలా, రాజ్‌గంగపూర్, ఝుర్సాగూడా, బ్రజరాజ్‌నగర్, మున్నగు ప్రాంతాలలో మార్చి 18, 19 తేదీలలో అల్లర్లు ప్రారంభమైనవని, పరిస్థితిని చక్కబరచడంలో సివిల్ అధికారులకు సహాయంగ 20 వ తేదీ సైనిక సిబ్బందిని పిలిపించవలసివచ్చినదని, 21 ఉదయం రూర్కేలా ప్రాంతం పరిరక్షణ బాధ్యతను సైనిక సిబ్బంది స్వీకరించినదని ఆయన వివరించారు.

ఉక్కు, ఎరువుల ఫ్యాక్టరీ, ఉక్కు కర్మాగారం ప్రాంతాలలో తప్ప రూర్కేలాలోని తక్కిన ప్రాంతంలో మార్చి 21 మధ్యాహ్నం 3 గంటలకు, 24 గంటలపాటు కర్ఫ్యూ విధించబడినదని పరిస్థితి కొంత మెరుగైనప్పటికి మరల 22 వ తేదీనాడు కూడా కర్ఫ్యూ పొడిగించబడినదని, ఇప్పుడక్కడ సైనిక, పోలీసు సిబ్బంది సహాయం కొనసాగుతూనేఉన్నదని శ్రీ మిత్రా తెలియజేశారు.

అల్లరులలో మొత్తం 70 మంది మృతి

పశ్చిమ ఒరిస్సాలోని కల్లోలిత ప్రాంతాలలో జరిగిన అల్లరులలో మరణించినవారు 62 మంది అని ఇంతకుముందు ప్రకటించబడింది.

అయితే మొన్నరాత్రి రాజ్‌గంగపూర్‌లో ఒక మూకను చెదరగొట్టడానికి పోలీసులు కాల్పులు జరపగా మరి 8 మంది నిహతులైనారని, వారితో కలుపుకొని మృతుల సంఖ్య 80 కి పెరిగినదని ఇక్కడ అందిన అధికార వార్తలు తెలియజేశాయి.

జెంషెడ్‌పూర్‌లో నిన్న ప్రశాంత పరిస్థితి

జంషెడ్‌పూర్, మార్చి 24:— జెంషెడ్‌పూర్‌లోను, దాని పరిసర ప్రాంతమైన ఆదిత్యపూర్‌లోను పరిస్థితి నిన్న ప్రశాంతంగనే ఉన్నట్లు అధికారికంగా తెలియజేయబడింది.

మొన్నటినుంచి ఈ ప్రాంతంలో శాంతి, భద్రతల పరిరక్షణలో పౌర అధికారులకు సైనిక సిబ్బంది సహాయపడుతున్నది.

24 గంటలపాటు విధించబడిన 'కర్ఫ్యూ'లో ప్రజల అవసరాలకుగాను 2 గంటలు సడలించబడినాయి.

వేలము నోటీసు

ఈ దిగువ సుదహరించిన స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు తాలూకు లారీలు (ఒక్కొక్కటి 3 టన్నులు) (శ్రీకాకుళం పవర్ స్టేషన్ ఆవరణలో 24—4—64 న సాయంత్రం 3—00 గంటలకు వేలం వేయబడును. వాటియొక్క వివరములు తెల్సు కొరవలెను డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ ఆఫీసులో సందర్శించవచ్చును.

వేలమువేయు లారీలు ... ... అసిస్టెంట్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్) (శ్రీకాకుళం) వారిని కలిసిన పూర్తి వివరములు పొందగలరు.

లారీలు వివరములు:

జెడ్ ఫోర్డ్ తయారు, 3 టన్నుల కెపాసిటీ, మొత్తం 2 లారీలు.

డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, ప్రకాశం.

చిన్న కమతాలలో ఉత్పత్తి పెంపుదల

భారత కృషిక్ సమాజ్ వారి పటిష్ఠ ప్రణాళిక

న్యూ ఢిల్లీ, మార్చి 23:— భారత కృషిక్ సమాజ్ వారిచే ఏర్పాటుచేయబడిన జాతీయ రైతు మహాసభ నిన్న నిచట జరిగిన చివరి సమావేశంలో చిన్న కమతాలలో అత్యధిక ఉత్పత్తిని సాధించేందుకు పటిష్ఠ కార్యక్రమాన్ని రూపొందించింది.

ఈ కార్యక్రమంలో యీ క్రింది విషయాలు నిబంధింపబడియున్నవి: ''కనిష్ఠ భూపరిమితి నిర్ణయం, మిగిలిపోయిన వ్యావసాయిక కార్మికులకు పారిశ్రామిక రంగంలో తావు కల్పించుట, ఉత్పత్తి సామర్థ్యాన్నిబట్టి అప్పులిచ్చుట, ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ ఉపకరణములు, క్రిమి సంహార ద్రవ్యములు — మున్నగువాని నిమిత్తం సబ్సిడీలివ్వుట, సహకార సంఘాలు విస్తృత ఆర్థిక సహాయం, చిన్నకమతందారు సంఘాలుగా ఏర్పడడానికి అనుకూలంగా ఉన్న నిబంధనలను సడలించుట, చిన్నకమతాల యాంత్రీకరణము, సన్నకారు రైతుల ఉపయోగం నిమిత్తం ట్రాక్టర్ స్టేషనుల ఏర్పాటు, మిగులుభూములను, బంజరు భూములను చిన్న రైతులకు, కౌలుదారులకు పంచుట, చిన్నరైతులకు, వారి సంతానానికి ప్రత్యేకశిక్షణకార్యక్రమాలఏర్పాట్లు మున్నగునవి.''

తీర్మానాన్ని ప్రవేశపెడుతూ గ్యాని జైల్‌సింగ్ యిలా అన్నారు: ''భూ కమతాలపై గరిష్ఠ పరిమితిని విధించడం సరియైనపద్ధతి. ఈ విధానాన్ని నిర్ణయించే వారికి, యీ విధానాన్ని తల్లక్రిందులు చేయడంవల్ల దేశంయొక్కవ్యావసాయిక ఆర్థికసౌష్ఠవం నిర్వీర్య మౌతుందనితెలియదు''.

జపాను పద్ధతి వరిసాగులోని ముఖ్య లక్షణాలను, పద్ధతులను రైతులలోకంలో బాగా ప్రచారం చేయాలని, జపాను ప్రభుత్వ కర్షక క్షేత్రాలలో రైతులకు శిక్షణ నివ్వాలని మరొక తీర్మానంద్వారా యీ సభ కోరింది.

దేశంలో యిప్పుడు ఉపలభ్యమాన మౌతున్న వ్యావసాయికోత్పత్తి, ఆహార సమృద్ధి విషయాలపై భారత కృషిక్ సమాజ్ మరొక తీర్మానంద్వారా తన తీవ్ర ఆందోళనను వెల్లడించింది.

పారిశ్రామిక కార్మికులతో సమంగా రైతులను కూడ చూడవలసిందని యీ మహాసభ కోరింది. ప్రభుత్వం సబ్సిడీలనిమిత్తం 100 కోట్ల రూపాయలను ప్రత్యేక నిధిగా ఉంచాలనీ, ఏటేటలో యీ నూరుకోట్ల రూపాయలను భారత కృషిక్ సమాజ్ తిరిగి ప్రభుత్వానికి చెల్లించగలదనీ మరో తీర్మానం తెలియచేస్తున్నది.

ఆహారధాన్యాల దిగుమతిని కనిష్ఠ పరిమితికి నియమించడానికి, వ్యావసాయికోత్పత్తిలో గరిష్ఠ పరిమితిని సాధించడానికి యింతకంటె మరొకమార్గం లేదని కూడ యీ సమావేశం అభిప్రాయపడుతున్నది.

భారతదేశానికి అమెరికా ఆర్థిక సహాయం

శ్రీ డీన్ రస్క్ స్పష్టీకరణ

వాషింగ్టన్, మార్చి 23:— భారతదేశంలో జరిగే సంఘటనలమీద అమెరికా భవిష్యత్తు ఆధారపడినందున దానికి ఇతోధిక ఆర్థిక సహాయాన్ని కొనసాగించవలసిందేనని అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్‌రస్క్ నేడిక్కడ ఉద్ఘాటించారు.

ప్రతినిధులసభ విదేశ వ్యవహారాల సంఘంలో ఆయన మాట్లాడుతూ భారతదేశం పశ్చిమ రాజ్యాల సహకారంతో ముందుకు పురోగమిస్తున్నదని, కమ్యూనిస్టు చైనానుంచి దానికి ఒత్తిడి ఎక్కువ అవుతున్నదని అన్నారు.

ఇండియా, పాకిస్తాన్‌లు తమ విభేదాలను కడకు పరిష్కరించుకోగలవన్న ఆశాభావాన్ని శ్రీ రస్క్ వ్యక్తంచేస్తూ, అలా జరిగినపుడు కమ్యూనిస్టేతర ప్రపంచానికి అదొక ముఖ్య విశేషం కాగలదన్నారు.

ఇండొనేసియా మలేసియాల మధ్య శాంతియుత ఒప్పందం కుదిరితే తప్ప ఇండొనేసియాకు ఆర్థిక సహాయం చేయడం సబబని కూడా శ్రీ రస్క్ స్పష్టంచేశారు.

కమ్యూనిస్టు నాయకత్వానగల వియట్‌కాంగ్ విప్లవాన్ని అణిచివేయడానికి దక్షిణవియత్నాంకు సాధ్యమైనంత పూర్తి మద్దతు నివ్వడానికే అమెరికా నిర్ణయించిందని కూడా ఆయన విశదంచేశారు.

సైప్రస్ విషయాన్ని ప్రస్తావించి, సైప్రస్ సంక్షోభం అమెరికాకు తీవ్రఆందోళన కలిగించే విషయమని, గ్రీకు టర్కీల మధ్య వాతావరణం కలుషితం కావడం కొనసాగేవరకూ, సైప్రస్ ప్రజలలో భయాందోళనలున్నంతకాలమూ, స్వేచ్ఛా ప్రపంచానికి ప్రమాదమేనని శ్రీ డీన్‌రస్క్ ఉద్ఘాటించారు.

ఎస్. ఎస్. ఎల్. సి. ప్రశ్నపత్రాలు వెల్లడైనట్లు ఆరోపణ

మద్రాసు శాసనసభలో వాయిదా తీర్మానానికి స్వీకరించే అనుమతి నిరాకరణ

మద్రాసు, మార్చి 23:— ఇప్పుడు జరుగుతున్న ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షా ప్రశ్నాపత్రాల వెల్లడిని పురస్కరించుకుని డి. ఎం. కె. ప్రతిపక్ష నాయకుడు రెండవపర్యాయంతెచ్చిన వాయిదా తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టడానికి నేడు మద్రాసు రాష్ట్ర శాసనసభలో స్పీకరు శ్రీ ఎస్. చెల్లపాండియన్ అనుమతినీయ నిరాకరించారు.

గతశనివారంనాటికిమల్లెనే నేడుకూడ ప్రతిపక్షం ... యీ విషయాన్ని అల్పవ్యవధి ప్రశ్నగా సభలో అడుగవచ్చునని స్పీకరు అన్నారు.

పరీక్షానిర్వహణాధికారులతో సంప్రదించిన పిమ్మట ప్రశ్నలు యేవిధంగానూ వెల్లడికాలేదని రూఢియైనదనీ, ఆ సంగతి తాను పూర్తిగా విశ్వసిస్తున్నానని ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం అన్నతరువాత స్పీకరు పై విధంగా తీర్పుయిచ్చారు.

సోషల్‌స్టడీస్ ప్రశ్నపత్రం నిర్ణీతతేదీకి ముందుగా వెల్లడైందనీ, అందువల్ల విద్యార్థి ప్రపంచంలో తీవ్రమైన అలజడి బయలుదేరిందనీ, ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షా ప్రశ్నాపత్రాలను రహస్యంగా ఉంచడంలో ప్రభుత్వం విఫలమైందనీ ఆరోపిస్తూ ప్రతిపక్షనాయకుడు ఒక తీర్మానంతెచ్చారు.

దానికి ముఖ్యమంత్రి పై విధంగా సమాధానం చెప్పిన అనంతరం స్పీకరు యీ విషయాన్ని అల్పవ్యవధి ప్రశ్నగా సభలో అడుగవచ్చునని తీర్పు యిచ్చారు.

దేశంలో తొమ్మిది గోధుమ మండలాల ఏర్పాటు

లోకసభలో శ్రీ స్వరణ్‌సింగ్ ప్రకటన

ఢిల్లీ, మార్చి 23:— దేశంలో గోధుమల సరఫరాను అభివృద్ధిపరిచి, ధరల పరిస్థితిని మెరుగుపరచడానికి వీలుగా తొమ్మిది గోధుమ మండలాలుగా దేశాన్ని విభజించినట్లు ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ లోకసభలో నేడు ప్రకటించారు. ఆయా మండలాల మధ్య గోధుమల రవాణాను చాలవరకు నిషేధించడానికి కేంద్రం నిర్ణయించింది.

ప్రత్యేక పరిస్థితులలో మాత్రమే కేంద్రం అనుమతితో ఒక మండలంనుండి మరొక మండలానికి గోధుమ రవాణాకు అనుమతిస్తారు. అయితే ప్రైవేటు వర్తకులకుకాక, ప్రభుత్వావసరాలను దృష్టిలో పెట్టుకొని మాత్రమే ఆయా మండలాల మధ్య గోధుమల సరఫరాకు కేంద్రం అనుమతించగలదు.

ప్రభుత్వం తీసికొన్న ఈ చర్య ఫలితంగా దేశంలో గోధుమల సరఫరా మాత్రమే కాక, ధరల పరిస్థితి కూడా మెరుగుకాగలదని ఆహార మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు.

ఆహారమంత్రి ప్రకటన ప్రకారం ఈక్రింది విధంగా గోధుమ మండలాలు విభజించబడ్డాయి.

(1) పంజాబు — ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్ కేంద్ర పాలిత ప్రాంతాలు. (2) ఉత్తరప్రదేశ్, (3) రాజస్తాన్, (4) మధ్యప్రదేశ్, (5) బీహార్, (6) మహారాష్ట్ర, (7) గుజరాత్, (8) ఆంధ్ర, మైసూరు, మద్రాసు, కేరళ, పుదుచ్చేరి.

(9) బెంగాల్, ఒరిస్సా, అస్సాం, మిగిలిన కేంద్ర పాలిత ప్రాంతాలు.

ఇందులో పంజాబునుండి కాశ్మీర్‌కు, మహారాష్ట్రనుండి గోవాకు గోధుమల సరఫరాకు అనుమతిస్తారు.

డోర్నకల్ — ఖమ్మం జంట రైలు మార్గం

ఖమ్మం, మార్చి 24:— డోర్నకల్ నుంచి ఖమ్మం వరకూ నిర్మించబడిన జంట రైలు మార్గానికి నిన్న శ్రీ పి. బి. బజారా (రైల్వే సేఫ్టీ ఎడిషనల్ కమిషనర్, బొంబాయి) ప్రారంభోత్సవం చేశారు. ఈ జంట రైలుమార్గంపై ప్యాసింజర్, ఎక్స్‌ప్రెస్ రైళ్ళు కూడా వెళ్ళుటకు అనుమతి ఇవ్వబడింది. ఉత్సవానికి సెంట్రల్ రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ ఎస్. వై. మనోహర్, కన్‌స్ట్రక్షన్ డిప్యూటీ చీఫ్ శ్రీ ఎం. రామచంద్రన్, డివిజనల్ సిగ్నల్ టెలికమ్యూనికేషన్ ఇంజనీర్ శ్రీ పి. కె. బాలకిషన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డబ్లింగ్ శ్రీ ఎస్. వి. లింగం హాజరయినారు.

అజాంజాహిమిల్స్ కార్మికతగాదా

హైదరాబాద్, మార్చి 24:— వరంగల్‌లోని అజాంజాహిమిల్లు యజమానులకూ, పనివారికీ మధ్య ఏర్పడిన తగాదాను మధ్యవర్తి పరిష్కారంనిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం నివేదించింది.

ఆదిలాబాదు గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా

హైదరాబాదు, మార్చి 23:— ఆదిలాబాదు జిల్లాలోని భుక్తూర్, చెన్నూల్ గ్రామాలను రూ. 1,22,300 వ్యయంతో విద్యుచ్ఛక్తి సరఫరాను విస్తరింపచేయు సూచనకు విద్యుచ్ఛక్తి బోర్డు చీఫ్ ఇంజనీరు ఆమోదించారు.

రాజమండ్రిలో స్మారకసభ

ఆంధ్రభోజ శ్రీరావు వెంకట కుమార మహీపతి సూర్యారావు బహదూర్ (పిఠాపురం మహారాజా) నిర్యాణమునకు సంతాప సూచకంగా శ్రీ వీరేశలింగాస్తిక ఉన్నతపాఠశాలలో ఉపాధ్యాయుల సంఘం అధ్వర్యానతొమ్మిదవ తేదీ ఉదయం సమావేశం జరిగింది.

శంఖవరంలో

శంఖవరం, మార్చి 16:— పిఠాపురం మహారాజా మృతికి సంతాపసభ ఇక్కడకూడా జరిగింది. సభకు శ్రీ ఎ. ఎస్. మోహనదాసు అధ్యక్షత వహించారు. మహారాజావారి దాతృత్వము, సారస్వత సేవలగూర్చి శ్రీ ద్విభాష్యం వెంకటరావు మాట్లాడారు. శ్రీ రాజావారి ఆత్మశాంతికి ప్రార్థించారు. సభవారు రాజావారి కుటుంబమునకు సానుభూతి తెలియజేశారు.



సఫి
రక్తమును శుద్ధిపరిచేది
అది ... క్రమపరచును ... గ్యమైన ధాతువుల పెరుగుదలను పెంపొందించును, అంటువ్యాధులను నిరోధించును.

Hamdard ఢిల్లీ, ...



రిన్‌తాన్ తాంబూల మాత్రలు
వడిశము, కఫము, అజీర్ణము, వికిని, హరించు; శ్రేష్ఠమైన సువాసన గలవి.......
యూనివర్సల్ కెమికల్ ఇండస్ట్రీస్, మద్రాస్-7

ఏ దృష్టిలోనైనా చూడండి...

అనుష్ఠానమే లెక్కలోకి వచ్చేది

ప్రీమియర్ టైర్లు భారతదేశమందలి అసాధారణ రోడ్లమీద అవకతవకలున్ను వాతావరణ స్థితిగతులున్ను నిలుచునట్లు అత్యంత శ్రేష్ఠంగా నిర్మించబడినవి. ఇదియెల్ల అపారమైన పరిశోధన మరియు టైర్ నిర్మాణంలో వృద్ధిగాంచబడిన సాంకేతిక పరిజ్ఞానముల ఫలితం. ఈసాంకేతిక పరిజ్ఞానం ప్రపంచమందు అధునాతన పరిశోధన స్థానాలలో ఒకటి అని ప్రసిద్ధి చెందిన యు. ఎస్. రబ్బర్, కంపెనీ యు. ఎస్. ఎ. వారిచేత సమకూర్చబడినది.

ప్రీమియర్ టైర్స్ ... యు. ఎస్. రబ్బర్, యు. ఎస్. ఎ.

PT-106/64

ప్రీమియర్ టైర్స్ లి.

THY.53 TEL



రాని సువాసన మనోహరమైనది కుటుంబము వాంఛించే సబ్బు —హమామ్— టాటా ఉత్పత్తి

ఉత్తమ ఇంజనీరింగ్ పనితనంగల ఆటోమోటివ్ ఉపభాగములు

పరిశోధన ప్రమాణంలో ప్రసిద్ధిచెందియున్నవి

ది ఆంధ్రా వర్క్‌షాప్స్ లిమిటెడ్
ఫ్యాక్టరీలు: మెంగుళూరు, నాగపూరు.

CW-556

Printed and Published by S. V. SWAMY B.A. on behalf of Andhra Prabha Ltd. and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

26.3.64

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, MADRAS

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఉదయం

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

★ ★ Regd. No. A-4

సంపుటి : 29 సంచిక : 74 విజయవాడ 26-3-1964 గురువారం 6 పేజీలు : 8 న. పై.

'ఆంధ్రప్రభ' చందా వివరాలు

అధికార నియుక్తులగు ఏజెంట్లుగల ప్రదేశాలలో-	రూ. న.పై.	పోస్టుద్వారా రూ. న.పై.
ఒక నెలకు	2—65	2—90
3 నెలలకు	7—75	8—65
6 నెలలకు	15—50	17—00
ఒక సంవత్సరానికి	31—00	34—00

జేబులో టెలివిజన్

బెర్లిన్, పశ్చిమ జర్మనీ, మార్చి 25:—ట్రాన్సిస్టర్ రేడియో సైజులో వుండే టెలివిజన్ సెట్లులను త్వరలోనే పశ్చిమ జర్మనీ మార్కెట్‌లో ప్రవేశపెట్టనున్నారు. కూడా తీసుకుపోవడానికి వీలుగావుండే ఈ సెట్టు సహాయంతో ఒక గోడకు కాంతివంతమైన తెర అమర్చి ప్రోగ్రాములు చూడవచ్చు. ఒక సెట్టు మీద సెక్కు గదులలో గోడలకు తెరలమర్చి గదులన్నింటినుంచికూడా చూడవచ్చును.

వ్యక్తిగతంగా సాగుచేస్తున్న భూములకు తగు నష్టపరిహారం

17వ సవరణబిల్లుకు ముఖ్యమైనమార్పు సూచిస్తూ పార్లమెంటు ఉభయసభలకమిటీ సిఫారు

స్వాధీనంచేసుకున్న భూములకు మాత్రమేగాక వాటిలోని భవనాలకుకూడా మార్కెట్ విలువకు తగ్గకుండా పరిహారం యివ్వాలని సూచన

"కెరెంటు ఎక్కువగా వాడితే పైసు వేస్తారట. పొదుపుగా వాడమన్నారు!"
"...లు మనలాంటివాళ్ళకే ... మీటరు లేకుండా భూమిలో తీగెలులాగి.... ఫ్యాక్టరీలు, మిల్లులూ నడిపేవాళ్ళకి చెప్పగలరా! పట్టుకోగలరా!"

న్యూఢిల్లీ, మార్చి 25:— భూకమతాల గరిష్ఠ పరిమితి పరిధిలో ఉండి, వ్యక్తిగతంగా సాగుచేసుకుంటున్న భూములను ఎటువంటి భూసంస్కరణల చట్టంక్రిందనైనా స్వాధీనం చేసుకోదలచిన సందర్భంలో తగు పరిహారం చెల్లించాలని రాజ్యాంగం 17 వ సవరణబిల్లుపై పరిశీలన జరిపిన పార్లమెంటు ఉభయ సభల సంఘం సిఫార్సుచేసింది.

మార్కెట్ విలువకు ఎంతమాత్రం తగ్గకుండా ఈ పరిహారాన్ని నిర్ణయించాలని, స్వాధీనం చేసుకొన దలచిన భూములకు మాత్రమే గాక, వాటిలో వుండే భవంతులు, తదితర నిర్మాణాలకు కూడా పరిహారం చెల్లించాలని కమిటీ సిఫారసు చేసింది.

భూ సంస్కరణల చట్టాలలో మామూలుగా మాత్రమే పేర్కొనబడి ఉన్న రైత్వారీ సెటిల్మెంట్ భూములు, తదితర భూములకు సంబంధించిన భూసంస్కరణలకు రాజ్యాంగబద్ధమైన రక్షణ కల్పించడం ఈ సవరణలక్ష్యం.

కమిటీ నేడు తన నివేదికను లోకసభకు సమర్పిస్తూ సవరణబిల్లులో ప్రతిపాదించిన ప్రధానమైన మార్పుకు సంబంధించి ఈ క్రింది అభిప్రాయాలు ప్రకటించింది:

"ఏ ఎస్టేట్‌నైనా ప్రభుత్వం స్వాధీనపర్చుకోడానికి శాసనరీత్యా ఒక నిబంధన ప్రవేశపెట్టదలిస్తే, అటువంటి చట్టంలో ఏ భూమియైనా ఒక వ్యక్తి స్వంతసేద్యంక్రింద ఉంటే, అమలులో ఉన్న ఏ శాసనం ప్రకారమైనా అతనికి వర్తించే గరిష్ఠ పరిమితి క్రిందకువచ్చే ఏభూమినిగాని, ఆ భూమిలోగల భవనాన్నిగాని, నిర్మాణాన్నిగాని, మార్కెట్ విలువకంటె తక్కువకాని రేటున పరిహారం చెల్లించే నిబంధనకు అవకాశం ఉండాలని కమిటీ అభిప్రాయపడుతున్నది."

రాజ్యాంగం 31—ఎ నిబంధనను సవరించడంద్వారానే సాగుచేసుకుంటున్న భూములకు నష్టపరిహారం యివ్వడానికి వీలవుతుంది. 31—ఎ నిబంధనలో రాజ్యాంగంలో గ్యారంటీ చేయబడిన ప్రాథమిక హక్కులలో ఒకటిఅయిన ఆస్తిహక్కుకు భంగం కలిగించబోని భూసంస్కరణల శాసనాలు ఏమిటో వివరించడం జరిగింది.

గతసంవత్సరం మేనెలలో ప్రతిపాదించిన సవరణబిల్లులో ఇప్పుడున్న 20 భూసంస్కరణల శాసనాలతోపాటు మరి 124 భూసంస్కరణల శాసనాలకు రక్షణ కల్పించడానికి ప్రయత్నం జరిగింది. కాని పార్లమెంటుసంఘం మాత్రం వీటిలో 36 శాసనాలకుమాత్రం రక్షణ కల్పించవలెనని నిర్ణయించింది.

కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం జారీచేసిన భూ సంస్కరణల శాసనానికి రక్షణ కల్పించడానికి పార్లమెంటుసంఘం అంగీకరించలేదు. దీనికి కమ్యూనిస్టు సభ్యులు శ్రీ పి. రామమూర్తి, శ్రీ వి. వి. రాఘవన్ అసమ్మతి తెలిపారు.

పార్లమెంటుసంఘం ఆమోదించిన శాసనాలలో ఆంధ్ర అమలుజరిపిన మూడు శాసనాలు, 1950 లో హైదరాబాదు ప్రభుత్వం అమలుజరిపిన కౌలుదారీచట్టం వున్నాయి.

గతసంవత్సరం సెప్టెంబరులో ఏర్పాటుచేసిన పార్లమెంటు ఉభయసభల సంఘం 14 సార్లు సమావేశమయి రెండులక్షల ప్రతిపాదనలను విజ్ఞప్తులను పరిశీలించింది. ఇన్ని విజ్ఞప్తులను యింతవరకు ఏ ఉపసంఘం పరిశీలించలేదు.

కమ్యూనిస్టు పార్టీలోని చైనా అనుయాయుల విద్రోహ ప్రచారం

అణచివేయడానికి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకునే సూచన

(ఆంధ్రప్రభ విలేఖరి) న్యూఢిల్లీ, మార్చి 25—: కమ్యూనిస్టు పార్టీలో అతివాదవర్గం జాతీయప్రయోజనాలకు విరుద్ధంగా సాగిస్తున్న విద్రోహ ప్రచారాన్ని అరికట్టడానికి భారత ప్రభుత్వం తీవ్రచర్యలు తీసుకోవాలని నిశ్చయించింది.

పార్టీలో పెకింగ్ భక్తులు రహస్యంగా పంచిపెడుతున్న ఒక కరపత్రం యిటీవల ప్రభుత్వానికి లభించినప్పుడు వీరి విద్రోహ ప్రచారం ఎంతవరకు పోయిందో వెల్లడయింది.

భారతదేశంపై చైనా ఎన్నడూ దురాక్రమణ చేయలేదని, 1962 అక్టోబరులో జరిగిన సరిహద్దు సంఘర్షణలు ఇండియాలోని అభివృద్ధి నిరోధకశక్తులు సాగించిన రెచ్చగొట్టే చర్యల ఫలితమేనని పెకింగ్ భక్తులు తమ కరపత్రంలో ఉల్లేఖించారు.

శ్రీ యమ్. బసవపున్నయ్య, శ్రీ పి. రామమూర్తి, శ్రీ హెచ్. యస్. సూర్జిత్ సంతకాలతో 40 పేజీలు గలపుచేసిన ఈ కరపత్రం 1964 ఫిబ్రవరి 15 వ తేదీన రహస్యంగా కొందరు సభ్యులకు మాత్రమె పంచిపెట్టబడింది. పార్టీసభ్యుల నుద్దేశించి వ్రాసిన ఈ లేఖలో పార్టీ నాయకత్వంతో అనేక సిద్ధాంతసమస్యలపై తమకు తీరని విభేదాభిప్రాయాలు వున్నవని వీరు స్పష్టం చేశారు.

ఈ కరపత్రాన్ని పార్టీలో అందరు సభ్యులకు పంచిపెట్టలేదు. కేవలం తాము ఎన్నుకొన్న 50 మంది పార్టీసభ్యుల నుండి వారి అభిప్రాయాలను కోరుతూ కరపత్రాన్ని పంచిపెట్టారు. ఎట్టి పరిస్థితులలోను మితవాదవర్గ నాయకుల చేతుల్లోకి కరపత్రం పడకుండా చూడవలసిందని ఈ ముగ్గురు నాయకులు తమ భక్తులకు హెచ్చరికచేశారు.

కలకత్తాలో చైనా గూఢచారదళం ఒకటి పాకిస్తానీలతోకలసి పనిచేస్తున్నట్లు యిటీవల వెల్లడయిన తరువాత కమ్యూనిస్టుపార్టీలో అతివాదవర్గం జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేకంగా విద్రోహప్రచారానికి దిగడం హోంశాఖను మరింత ఆందోళనపరుస్తున్నది. కలకత్తాలో చైనాకు అనుకూలంగా గూఢచారచర్యలు సాగిస్తున్నవారు డబ్బుకోసం ఈ పని చేయటం లేదనీ 'కమ్యూనిజం' నిమిత్తం ఎట్టి త్యాగాలకయినా సిద్ధంకావాలని పెకింగ్ ప్రోత్సహించిన ఫలితంగా వీరు యిట్టి నిష్కృష్ట కార్యక్రమానికి దిగారని తెలుస్తున్నది.

జాతీయ నాయకులపైన, కమ్యూనిస్టుపార్టీ మితవాదవర్గ నాయకులపైన అతివాదవర్గంవారు నీచమైన ప్రచారాన్ని సాగిస్తున్నారు.

ప్రస్తుతంవున్న ప్రభుత్వం సామ్రాజ్యవాదులకు, పెట్టుబడిదారులకు అనుకూలమని, అందుచేత ఎట్టిపద్ధతులనయినా అనుసరించి ఈ ప్రభుత్వాన్ని కూలదోయాలని ఈ కరపత్రంలో స్పష్టంగా ఆదేశించబడింది. నెహ్రూ ప్రభుత్వం దేశంలో భూస్వామ్య విధానాన్ని, పెట్టుబడిదారీ విధానాన్ని బలపరుస్తున్నదని, సామ్రాజ్యవాదులకు అనుకూలంగా తన విధానాలను రూపొందించిందని బాహాటంగా ఆరోపించడం జరిగింది.

జాతీయసమితిలోని మెజారిటీ సభ్యులను తమ వైపుకు త్రిప్పుకోడానికి ఈ కరపత్రం రూపొందించినట్లు తెలుస్తున్నది. నెహ్రూ ప్రభుత్వంతో సహకరించడంవల్ల ఎట్టి ప్రయోజనం లేదని స్పష్టం చేయడమే అతివాదనాయకుల లక్ష్యం.

నెహ్రూ ప్రభుత్వంపై ఇంత బాహాటంగా విమర్శలు ఆరోపణలు చేసిన అతివాద కమ్యూనిస్టులు సరిహద్దు వివాదం పరిష్కారానికి, కొలంబోరాజ్యాలు రూపొందించిన ప్రతిపాదనలు గురించి మౌనంవహించడం ఆశ్చర్యంగా వుంది.

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం అంతటా ఆవరించిన ఆధునిక రివిజనిజాన్ని ఎదుర్కోవడానికి తాము గట్టిగా ప్రయత్నించగలమని పెకింగ్ భక్తులు తమ అనుచరులకు హామీ యిచ్చారు.

కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్‌తో వివాదం పరిష్కరించుకొనకుండా భారత ప్రభుత్వం శత్రుభావంతో వ్యవహరిస్తున్నందుకు అతివాదసోదరులు ఆగ్రహాన్ని ప్రకటించారు. పాకిస్తాన్‌తో పెకింగ్ సన్నిహిత సంబంధాలు పెట్టుకోవడంతో పెకింగ్ కుసుమములలో మెలగుతున్న వీరు తమ వైఖరిని మార్చుకొన్నారు. పాకిస్తాన్‌పట్ల కమ్యూనిస్టుపార్టీలోని అతివాదవర్గం వైఖరిలో మార్పు వచ్చినదని దీన్నిబట్టి తెలుస్తున్నది.

యు. పి. పరిస్థితిపై నెహ్రూతో లోకసభ స్పీకర్ చర్చ

న్యూఢిల్లీ, మార్చి 25:— యు. పి. సభ, న్యాయశాఖల మధ్య ఏర్పడిన వివాదంపై లోకసభ స్పీకర్ సర్దార్ హుకుంసింగ్ ప్రధాని నెహ్రూను కలుసుకొని చర్చించారు. ఈ వివాదం యిప్పటివలెనే కొనసాగేపక్షంలో రాజ్యాంగం 143 నిబంధన ననుసరించి సుప్రీంకోర్టుకు నివేదించడంతప్ప కేంద్రప్రభుత్వానికి మరొక మార్గం లేదని స్పష్టంగా చెప్పవచ్చు.

అటార్నీజనరల్ సలహా అనుసరించే సుప్రీంకోర్టు అభిప్రాయం నిమిత్తం నివేదించవలసి వుంటుంది. అటార్నీజనరల్ శ్రీ సి. కె. దఫ్తారీ యిప్పటికే శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రిని కలుసుకొని మాట్లాడారు.

హోంమంత్రి శ్రీ నందా బీహార్‌నుండి రేపు తిరిగిరాగానే అటార్నీ జనరల్‌సిఫార్సులపై చర్చ తీసుకుంటారు.

కామన్వెల్తుప్రధానుల సమావేశం

నెహ్రూతో బ్రిటిష్‌ప్రధాని ఉత్తర ప్రత్యుత్తరాలు

న్యూఢిల్లీ, మార్చి 25:— వచ్చే జూలైలో కామన్వెల్తు ప్రధానుల సమావేశాన్ని ఏర్పాటుచేసే విషయమై శ్రీ నెహ్రూతో బ్రిటిష్ ప్రధాని ఉత్తరప్రత్యుత్తరాలు జరిపారని విదేశవ్యవహారాల శాఖ ప్రతినిధి నేడు వెల్లడిచేశారు.

ప్రధాని నెహ్రూ స్వయంగా ఈ సమావేశానికి హాజరుకాగలరా అని ఒక విలేఖరి ప్రశ్నించగా ఇంతవరకు సమాధానం పంపలేదని అన్నారు.

వాషింగ్టన్, మార్చి 25:— జనరల్ డగ్లస్ మెకార్థరుకు నిన్న అత్యవసరంగా శస్త్రచికిత్స చేసినమీదట ఆయన పరిస్థితి క్లిష్టంగావున్నట్లు తెలుస్తున్నది. జనరల్ మెకార్థర్ వయస్సు 84 సంవత్సరాలు.

పొగాకు వాణిజ్యంపై కంట్రోలు

ప్రభుత్వం ప్రయత్నించగలదని మంత్రి శ్రీ బలరామిరెడ్డి వివరణ

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాద్, మార్చి 25:— పొగాకును తప్పనిసరిగా ఉత్పత్తి చేయవలసిన ఎస్తువులలో ఒకటిగా ప్రకటించి, దాని వాణిజ్యంపై కంట్రోలు విధించడానికి ప్రభుత్వం తప్పక ప్రయత్నించగలదని ఆహార వ్యవసాయశాఖా మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి నేడు శాసనసభలో తెలిపారు.

సముచితమైన ధరలకు పొగాకు కొనేవారు లేనందున బాగా పేరుకుపోయిన పొగాకు నిల్వలపై గంటసేపు జరిగిన చర్చకు మంత్రిసమాధానమిస్తూ, ఆ పరిశ్రమకు సహాయం చేయడానికి ప్రభుత్వం ఇక శక్తివంచనలేకుండా కృషి చేయగలదని, కాఫీబోర్డు వలెనే పొగాకుకు కూడా ఒక బోర్డును ఏర్పాటు చేయడానికి కేంద్రాన్ని ఒత్తిడిచేయగలమని అన్నారు.

తానిటీవల గుంటూరు వెళ్ళినప్పుడు అక్కడి పొగాకు వర్తకులు ఎక్కువ గ్రేడు పొగాకుకంటె తక్కువగ్రేడు పొగాకునే కొంటామని ఏకగ్రీవంగా చెప్పారన్నారు.

మంత్రి ఇటీవల ఢిల్లీ వెళ్ళినప్పుడు శ్రీ మనూభాయ్‌షాను ఇతర కేంద్రప్రభుత్వాధికారులను కలుసుకొని ఈ సమస్యను చర్చించారు. వారు తక్కువ గ్రేడు పొగాకునే రైతులు పండించాలని సూచించారు.

రెండు గ్రేడుల పొగాకును తప్ప పండించడం సాధ్యంకాదని మంత్రి సర్దుజెప్పినపిదప రాష్ట్రముతో సర్దుబాటుకు ఒక పర్యటనకు గుంటూరు... పంపడానికి వారు అంగీకరించారు. రెండు గ్రేడుల పొగాకును ఏ... అమ్మాలో వీరు పరిశీలిస్తారు.

పొగాకు కమిటీ, ఎగుమతుల అభివృద్ధి మండలి, ప్రభుత్వం వర్తకులు విడివిడిగా పనిచేస్తున్నందున పొగాకు పండించే రైతులకు లాభం రావడంలేదన్నవిషయాన్ని మంత్రి అంగీకరించారు.

మన పొగాకు మార్కెటింగుకై విదేశాలకు ప్రతినిధి వర్గాలను పంపడానికి కూడా కేంద్రం అంగీకరించింది. కొన్ని కొత్త దేశాలు మన పొగాకు కొనుగోలు చేయడానికి సుముఖంగా వున్నాయి.

(మిగతా 5 వ పేజీలో)

జడ్జిల అజమాయిషీకి అవకాశం కల్పిస్తూ యు.పి. అసెంబ్లీతీర్మానం

లక్నో, మార్చి 25 :— అలహాబాదు హైకోర్టు న్యాయమూర్తులు యిరువురు, న్యాయవాది శ్రీ బి. సోలమన్ తమముందు హాజరై సభాహక్కుల ధిక్కారం విషయమై సంజాయిషీ చెప్పుకోడానికి అవకాశం యిస్తూ ఉత్తర ప్రదేశ్ శాసనసభ నేడొక తీర్మానం ఆమోదించింది.

మార్చి 21 వ తేదీన చేసిన తీర్మానంపై తుది నిర్ణయం చేసేముందు శాసనసభకువచ్చి స్వయంగా న్యాయమూర్తులు సంజాయిషీ చెప్పుకోడానికి ఈ తీర్మానం అవకాశం కల్పిస్తున్నది.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ బి.బి. శరణ్ ప్రతిపాదించిన తీర్మానాన్ని మూజువాణీవోటుద్వారా ఆమోదించారు. తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు సభలో తీవ్ర వాగ్వివాదాలు జరిగి అలజడి జరిగింది. తరువాత చర్చ ముగించాలని డిప్యూటీమంత్రి శ్రీ యస్. పి. శర్మ ప్రతిపాదించారు.

మార్చి 21 వ తేదీన ఆమోదించిన తీర్మానంలో అలహాబాదు హైకోర్టు న్యాయమూర్తులు యిరువురు, న్యాయవాది సోలమన్‌ను నిర్బంధించి శాసనసభముందు హాజరుపరచాలని స్పష్టం చేయబడింది. సభాహక్కుల ధిక్కారం నేరానికి ఉత్తరప్రదేశ్ శాసనసభ ఈ తీర్మానం చేసిన విషయం తెలిసినదే.

శివపోస్టు హైకోర్టు విదలిపెట్టిన సోషలిస్టు కార్యకర్త శ్రీ కేశవసింగ్‌ను తిరిగి అరెస్టు చేయాలని కూడా శాసనసభ తీర్మానించింది.

ఇది యిలా వుండగా న్యాయవాది సోలమన్‌ను నిర్బంధించి తమముందు హాజరుపరచాలని యిది వరకు ఉత్తరప్రదేశ్ శాసనసభ ఆమోదించిన తీర్మానం అమలుజరుగకుండా అలహాబాదు హైకోర్టు నేడు తాత్కాలిక ఉత్తరువు జారీ చేసింది. న్యాయమూర్తుల విషయంలో ఒక "స్టే" ఉత్తరువును హైకోర్టు జారీచేసిన విషయం తెలిసినదే.

అలహాబాదు హైకోర్టు ఫుల్‌బెంచిలో 24 మంది న్యాయమూర్తులు నేడు హాజరయ్యారు. ప్రధాన న్యాయమూర్తి యమ్. సి. దేశాయ్ లేనందున సీనియర్ న్యాయమూర్తి శ్రీ భార్గవ అధ్యక్షత వహించారు.

(తొలి వార్తలు 2 వ పేజీలో)

రేడియోలో నెహ్రూ ప్రసంగం

న్యూఢిల్లీ, మార్చి 25:— ప్రధాని శ్రీ నెహ్రూ రేపురాత్రి 8—30 గంటలకు భారత ప్రజల నుద్దేశించి రేడియోలో ఆకాశవాణి అన్ని కేంద్రాల నుంచి యిది ప్రసారం చెయ్యబడుతుంది.

1963 లో ఉత్తమ చలనచిత్రాల ఎన్నిక

'నర్తనశాల' చిత్రానికి ఆలిండియా మెరిట్ సర్టిఫికెట్: 'లవకుశ'కు రజత పతకం

న్యూ ఢిల్లీ, మార్చి 25:— 1963లో ఉత్తమ ఫీచర్ చిత్రాలుగా కేంద్ర రాష్ట్రపతి అవార్డుల సంఘం ఎన్నుకొన్న చిత్రాలలో రాష్ట్రపతి స్వర్ణ పతకం 'షెహర్ ఔర్ సప్నా' అనే చిత్రానికి లభించింది. ఈ చిత్ర నిర్మాతకు 20 వేల రూపాయలు నగదు బహుమతి, దర్శకునకు 9,000 రూపాయలు లభిస్తాయి. రెండవ ఉత్తమచిత్రంగా 'ఆలిండియా మెరిట్ సర్టిఫికెట్' పొందినది 'నర్తనశాల' తెలుగుచిత్రం. నిర్మాతలకు పది వేల రూపాయలు, దర్శకునకు 2,500 రూపాయలు నగదు బహుమతు లివ్వబడతాయి.

మూడవ బహుమతి బెంగాలీ భాషలో శ్రీ సత్యజిత్ రాయ్ నిర్మించిన'మహానగర్'కుయివ్వబడింది. దీనికి ఆలిండియా మెరిట్ సర్టిఫికెట్ ఇస్తారు.

ఈ సంవత్సరం అవార్డులకు 128 చిత్రాలు ప్రవేశపెట్టబడ్డాయి. వీటిలో 70 ఫీచర్ చిత్రాలు. 15 విద్యాచిత్రాలు. మూడు పిల్లల చిత్రాలు. మిగిలినవి డాక్యుమెంటరీ చిత్రాలు.

'నర్తనశాల' తెలుగుచిత్రం నిర్మాతలు, రాజ్యం పిక్చర్సువారు.

శ్రీ కమలాకర కామేశ్వరరావుగారు దర్శకుడు. కథా రచయితలకు సంబంధించి సంతవరకు ఆలిండియా అవార్డులకు కేంద్ర కమిటీ ఏ చిత్రాన్ని సిఫారసుచెయ్యలేదు.

పిల్లల చిత్రాలలో 'పాంచ్ పుథిలియన్' అనే హిందీ చిత్రం ఆలిండియా మెరిట్ సర్టిఫికెట్‌కు సిఫారసు చెయ్యబడింది.

డాక్యుమెంటరీ చిత్రాలలో రాష్ట్రపతి స్వర్ణ పతకం, 4,000 రూపాయల నగదు బహుమతి 'సాంగ్ ఆఫ్ స్నో' అనే చిత్రానికి యివ్వబడింది. దీని దర్శకునకు వెయ్యి రూపాయల బహుమతి ఇస్తారు. ఆలిండియా మెరిట్ సర్టిఫికెట్ "మాల్వా" అనే చిత్రానికి లభించింది. నిర్మాతకు 2,000 రూపాయలు,దర్శకునకు 500 నగదు బహుమతులు లభిస్తాయి. 'భారతదేశంలో జైన దేవాలయాలు' చిత్రానికి ఆలిండియా మెరిట్ సర్టిఫికెట్ యివ్వబడింది. వీటి నన్నిటినీ డివిజన్ నిర్మించింది.

ఫిలింస్ డివిజన్ నిర్మించిన'ఇండియన్ ఓషన్ ఎక్స్పెడిషన్' విద్యాచిత్రం ఆలిండియా మెరిట్ సర్టిఫికెట్‌కు ఎన్నికైంది.

ప్రాంతీయ బహుమతులకు 'బంధన్' హిందీ చిత్రం 'హ అజామార్గ్ ఎకలా' మరాఠీచిత్రం 'ఉత్తరఫల్గుని' బెంగాలీ చిత్రం, 'మణిరాందేవన్' అస్సామీస్ చిత్రం, 'నానుం ఒరుపెణ్' తమిళ చిత్రం, 'లవకుశ' తెలుగుచిత్రం'సంత తుకారాం' కన్నడచిత్రం, 'నినమనిజకల్పద్రుకల్' మలయాళ చిత్రం రాష్ట్రపతి రజత పతకాలకు ఎన్నికైనాయి.

మేరీ మహబూబ్, గుఫ్రా (హిందీ) 'తెమెయో ఘర్' మరాఠీ, 'జీవో చుమాన్‌జేవో' (గుజరాతీ), 'సాత్ పాకే బంధం' 'జతుగృహ' (బెంగాలీ) 'నారి' (ఒరియా), 'కర్పగం' 'కర్ణన్' (తమిళం) 'అమరశిల్పి జక్కణ్ణ', 'మూగమనసులు' (తెలుగు), మంగళ ముహూర్త (కన్నడ), 'డాక్టర్ కలపాం కామినియం'

[మిగతా 5 వ పేజీలో]

పంజాబ్ విధానసభ క్రొత్త స్పీకరుగా శ్రీ హర్‌బన్స్‌లాల్

చండీఘర్, మార్చి 25 :— కాంగ్రెసు ఎం. ఎల్. ఏ. శ్రీ హర్‌బన్స్‌లాల్‌ను పంజాబు విధానసభ నేడు క్రొత్త స్పీకరుగా అత్యధిక మెజారిటీతో ఎన్నుకుంది.

ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్ యీయన పేరును ప్రతిపాదించగా, హోంమంత్రి శ్రీ మోహన్‌లాల్ బలపరిచారు.

మలేసియా వివాదం

ఫిలిప్పీన్స్ పథకానికి ఇండొనేసియా సమ్మతి

బాంగ్‌కాక్, మార్చి 25:— మలేసియా వివాదాన్ని పరిష్కరించడానికి ఫిలిప్పీన్స్ ప్రభుత్వం రూపొందించిన పథకాన్ని సూత్రప్రాయంగా తమ ప్రభుత్వం ఆమోదించినట్లు ఇండొనేసియా విదేశాంగమంత్రి డాక్టర్ సుబాండ్రియో ప్రకటించారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయానికి రు. 15 లక్షల గ్రాంట్లు

—మంత్రివర్గ నిర్ణయం

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాదు, మార్చి 25:— రాష్ట్రంలో నెలకొల్పనున్న నూతన వ్యవసాయ విశ్వవిద్యాలయానికి 15 లక్షల రూపాయలను మంజూరు చేయాలని మంత్రివర్గం నేడు నిర్ణయించింది.

ఇందులో పశువైద్య, వ్యవసాయ కళాశాలలలో ఉస్మానియా యూనివర్సిటీ కార్యక్రమం నిమిత్తం యిచ్చిన అయిదు లక్షల రూపాయలు కూడా చేరివుంది.

విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ పేరును తెలంగాణా ప్రాంతీయ సంఘం సూచించగలదు. వ్యవసాయోత్పత్తులను పెంచే నిమిత్తం ... జిల్లాలలో వ్యవసాయ కార్యక్రమాలపై ... జిల్లానపరిషత్... చేయడానికి డిప్యూటీ డైరెక్టర్‌హోదాగల వ్యవసాయాధికారులను నియమించడానికి మంత్రివర్గం నిర్ణయించింది. ఈ ముగ్గురు అధికారులు ... జిల్లా కలెక్టర్‌తో సహకరిస్తారు.

శ్రీ రామసుబ్బసింగ్ కమిటీ సూచనలు అనుసరించి మంత్రివర్గం ఈ నిర్ణయం తీసుకున్నది. వ్యవసాయ కార్యక్రమాలను సమన్వయపరచడానికి ఈ కమిటీ అనేక సూచనలు చేసింది. ... హోదాగల ఉద్యోగులందరు ... వ్యవసాయాధికారులు ... పేరుతో ...

కాశీ, బదరీనాథ్, బ్రహ్మకపాల, కేదారనాథ్ కాశ్మీర్, పంచద్వారకలు
65 రోజులు ము. యాత్రలు 80 క్షేత్రములు
2—5—64 తేదీన తిరుపతినుండి ప్రారంభమగును.

... యాత్రలు ... సెప్షల్‌టూరిస్టు ... రూ. 60/— ...

శ్రీ వివేకానంద యాత్రా స్పెషల్ సర్వీస్,
(ప్రొ: ... రెడ్డి, 211, ...) ...

ధూమపానమునకు, బహూకరించుటకు మంచి ఆహ్లాదకరమైనవి

పనామా



పనామా

ఇవి చివరి పీల్పువరకూ మంచివి

ప్రత్యేకతతో చేయువారు:
గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి - 56

భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ

GT (P) 634 Tl   Greens' Advtg

ఆగ్నేయ రైల్వే
విశాఖపట్నం టౌన్ స్టేషన్ మూసివేత

ఈ రైల్వేయొక్క వాల్తేరు డివిజన్‌లోని విశాఖపట్నం టవున్ స్టేషను 1—4—64 నుంచి ప్రయాణీకుల మరియు వారి లగేజి బుక్కింగుకు మూసివేయబడును.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.

అది కొత్తది!
అది విశిష్టమైనది!
సువాసన
ఫినైల్
రీగల్ శానిజెరం

బంగళాలు, భోజనశాలలు, హోటళ్ళు, పబ్లిక్ రవాణాబండ్లు, థియేటర్లు, జబ్బు గదులు, నర్సింగ్ హోంలు, వగైరాల లోపలి భాగములకు వాడుటకు ఆహ్లాదకరమైన పరిమళముగల అంటుదోషహర ద్రవము, పటువైన క్రిమిహారిణి, పరిశుభ్రపరచునది. ఆహ్లాదకరము ప్రశాంతముగు వాతావరణానికి దీనిని నేడే వాడి చూడండి.

750 ఎం. ఎల్ (24 ఔ) సీసాలలోను, 4 లీటర్ ప్లాస్టికు టిమ్ములలోను, 20 లీటర్ డ్రమ్ములలోను లభిస్తున్నది.

ధరలు సరసము:

ప్రతి టవునులోను సౌ కిస్టు డిస్ట్రిబ్యూటర్లు కావలెను.

వివరములకు:
కృష్ణా, గోదావరి జిల్లాలకు డిస్ట్రిబ్యూటర్లు:
మెస్సర్స్, శేఖర్ ఎంటర్ ప్రైజెస్
ఇస్లాంపేట, శేకర్ జమీందార్ వీధి,
విజయవాడ-2, ఏలూరు,
ఉత్పత్తిదారు:
రీగల్ ప్రొడక్ట్స్ (ప్రైవేట్) లిమిటెడ్,
మద్రాసు—14.



ఉన్మాద చికిత్స

మనోహర్‌లాల్ మిశ్రా

శూలహారిణి



పరిణామ శూలలకు (శేక) కడుపునొప్పులకు ప్రసిద్ధిగాంచిన ఔషధము. ఇట్టి శూలహారిణిని కనిపెట్టి నటువంటి, కడుపు నొప్పులకు స్పెషలిస్టు గాన్లైన డాక్టరు పి. సుబ్రహ్మణ్యం గారు 1964 మార్చి నెలలో యీ క్రింది విధముగా మకాం చేసెదరు.

ఉదయం 8 గంటలు మొదలు సాయంత్రం 3 గంటల వరకు రోగులను పరీక్షించెదరు.

1. **విజయవాడ:** 28 వ తేది: మాడరన్ కేఫ్ గవర్నరుపేట.
2. **గుంటూరు:** 29 వ తేది: ఉడిపి శ్రీ కృష్ణా లంచ్‌హోమ్, స్టేషన్‌రోడ్.
3. **తెనాలి:** 30 వ తేది: శ్రీ కన్యకాపరమేశ్వరి సత్రం.
4. **ఒంగోలు:** 31వ తేది: పెండాలవారిసత్రం, హార్డింజివీధి.

హెడ్డాఫీస్:
అనుభవ వైద్యశాల
నెల్లూరు - 2.

SWASTIK

ఇంటికి వచ్చేటప్పుడు
Parry's పారీస్
మిఠాయిలు మరచిపోవద్దు

మీరెంతైనా ఆనందిస్తారు
పారీస్
ఆరచర్డ్ ఫ్రూట్స్
తయారీ
పారీస్ కన్ఫెక్షనరీ లిమిటెడ్, మద్రాసు
JWT/PRS-2289

శ్రీ క్రోధినామ సంవత్సర
అధిక చైత్ర శుద్ధ త్రయోదశి
1964 మార్చి 26, గురువారం
శుద్ధ త్రయోదశి ఉ. 7—53 వరకు
పుబ్బ రా. 11—15 వరకు
వర్జ్యం: ఉ 7—11 నుండి 8—47 వరకు

ఇంటి అందచందాలు
ఇల్లాలి శీలమే ఇంటికి అందం. యోగ్యమైన సంతానం ఆ అందాన్ని ఇనుమడింపజేసే అలంకారాలు. —తిరుక్కురల్.

ఆంధ్రప్రభ
1964 మార్చి 26, గురువారం

పెరుగుతున్న బాధ్యతలు

తూర్పు పాకిస్తాన్‌నుండి వచ్చిన శరణార్థుల సంఖ్య ఇప్పటికి లక్ష అరవై వేలు దాటినట్లు తెలుస్తున్నది. ఇంక కొలదిదినాలలో రెండులక్షలు దాటినా ఆశ్చర్య పడవలసిన పనిలేదు.

మైనారిటీవర్గాలకు అభయమిచ్చే బాధ్యతను పాకిస్తాన్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. అందుచే ఆ వర్గాల వారు తప్పనిసరిగా భారతదేశానికి శరణార్థులుగా చేరుకోవలసిన వారైనారు. వారికి ఆశ్రయమిచ్చే బాధ్యత అనివార్యంగా భారతప్రభుత్వంపై పడింది.

పదిహేను సంవత్సరాల క్రిందట జరిగిన దేశ విభజనపు దుష్ఫలితాల అవశేషమిది. ఘోరమైన సంఘటనలతో పాటుగా జనాభా మార్పులు అప్పట్లో చాల పెద్దయెత్తున జరిగాయి. ఎట్టకేలకు సమస్య అంతటితో పరిష్కారమయిందనుకున్నాము గాని కాలేదు. మానినటుకనిపించిన రాచకురుపు మరల చెలరేగినటయింది. శరణార్థులపట్ల ఆనాటి బాధ్యతనే ఈ నాడుకూడా భారతప్రభుత్వం తిరిగి వహించకే ట్లు మన్నకుండగలదు?

శరణార్థులకు పునరావాస కల్పన చెయ్యడంలో మన ఆంధ్రప్రదేశంకూడా కొంత పాలు పంచుకోవలసివచ్చింది. సుమారు వెయ్యి కుటుంబాలకు ఈ విధమైన సౌకర్యాలు ఇప్పుడు ఏర్పాటు చెయ్యబడుతున్నాయి. నాగార్జునసాగరం ఆనకట్టవద్ద 500 కుటుంబాలు, కొలువలవెంట 300 కుటుంబాలు, ఆదిలాబాదు జిల్లాలో 200 కుటుంబాలు నివాసం ఏర్పరచుకోగలవు.

ఒరిస్సా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, బీహారు, ఉత్తరప్రదేశ్ మున్నగు ప్రాంతాలలో కూడా ఇట్లే వేర్వేరు స్థలాలలో శరణార్థులకు శిబిరాలు ఏర్పాటవుతున్నాయి. ఆయాతావులలోగల సౌకర్యాలనుబట్టి, వ్యావసాయిక, పారిశ్రామిక పథకాలద్వారా వీరికి జీవనోపాధులను కల్పన చెయ్యడం జరుగుతుంది.

ఇదంతా ఎంత వ్యయబహుళమైన కార్యక్రమమో విస్తరించి చెప్పవలసిన పనిలేదు కాని, ఎంత ఖర్చు అయినప్పటికీ భరించి కొనసాగించి తీరవలసినదే. అశేష భారతప్రజానీకం హర్షించే కార్యక్రమమిది. సరిగానిర్వర్తించకపోతే భారతప్రజ ఆగ్రహించగల కార్యక్రమంకూడ.

భారతప్రభుత్వానికి ఈబాధ్యతే కాక, ఇంకొక బాధ్యత కూడా వచ్చిపడింది.— తూర్పు పాకిస్తాన్ నుంచి అక్రమంగా భారతదేశంలో ప్రవేశించిన ముస్లిములను తిరిగి తూర్పుపాకిస్తాన్‌లోకి వెడలనడపవలసిన బాధ్యత ఈ అక్రమ ప్రవేశాలు ఇప్పుడు క్రొత్తగా జరిగినవి కాదు. చాల కాలంనుంచి జరుగుతూవచ్చాయి. ఇదికూడా పాకిస్తాన్ పన్నిన కుట్రలో ఒక భాగమే. వీరిని త్వరగా తిరిగి పాకిస్తానుకుపంపి వెయ్యకపోతే వీరివలన మనకు చాల చిక్కులు ఏర్పడేమాట నిశ్చయం.

కనీసం 1965 మార్చినాటికైనా వీరికి ఉద్వాసం చెప్పడం అవసరమని అస్సాం రాష్ట్ర కాంగ్రెసు సంఘం కోరుతూవున్నది. దేశవ్యవహారాలమంత్రి శ్రీ నందా కూడా దీని అవసరం గుర్తించి ప్రత్యేకమైన ఏర్పాట్లు ఇందుకొరకు చేయ నిశ్చయించారు. తాము అక్రమంగా పాకిస్తాన్‌నుండి ప్రవేశించలేదని వివదించేవారి కేసులు విచారించడానికై ఒక ట్రిబ్యునల్ నియమించబడుతుంది.

పాకిస్తాన్ ఇదివరకే ఈ సమస్యపై ఖోలెడు దుష్ప్రచారం సాగిస్తూవున్నది. ఆ ముస్లిములు భారతపౌరులేనవి. పాకిస్తాన్ పౌరులనే మిషతో వారిని భారత ప్రభుత్వం వెడలగొట్టజూస్తున్నదనీ దాని కుటిలప్రచారం. అయినప్పటికీ భారత ప్రభుత్వం విస్సంకోచంగా గట్టిపూనిక వహించి. సాధ్యమైనంతత్వరలో వారికి ఉద్వాసం చెప్పే చర్యలు తీసుకోడం అత్యంతావశ్యకం.

సరిహద్దుల బందోబస్తుకు కూడా గట్టిఏర్పాట్లు ఇకమీద చేయవలసివున్నది. పాకిస్తాన్ సామవచనాలను లక్ష్యపెట్టుతుందనేమాట కల. దాని కుటిలనీతికి ప్రతిక్రియ కార్యరూపంలో మనం చేసి చూపవలసినదే.

గ్రామీణ ప్రజల పునరుజ్జీవనానికి సమాజాభివృద్ధి కార్యక్రమాలు
అవసరమని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అభిభాషణ

హైదరాబాద్, మార్చి 24:— సమాజాభివృద్ధి కార్యక్రమాలు తాము ఆశించినంతగా పూర్తిగా విజయవంతం కాలేదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, కేంద్ర సమాజాభివృద్ధి శాఖ ఉపమంత్రి శ్రీ బియస్. మూర్తి అంగీకరించారు.

దేశపునర్నిర్మాణానికి గ్రామీణ ప్రాంతాలను పునరుజ్జీవింప చేయడానికి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలనికూడా వీరు పుద్ఘాటించారు.

ఇటీవలనే ముస్సోరి నుంచి హైదరాబాద్‌కు మార్చబడిన సమాజాభివృద్ధి జాతీయసంస్థలో 34 వ పునశ్చరణ తరగతులను శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభించారు. ఈ సంస్థ భవనాలను రాజేంద్రనగర్‌లో నిర్మించనున్నారు.

ఇటువంటి ముఖ్యమైన సంస్థను హైదరాబాద్‌కు మార్చినందుకు ముఖ్యమంత్రి భారత ప్రభుత్వానికి కృతజ్ఞత తెలిపారు. సమాజాభివృద్ధి కార్యక్రమాలను భారతదేశంలోని మారుమూల గ్రామాలన్నిటికి విస్తరింప చేయాలని కూడా ముఖ్యమంత్రి అన్నారు.

బ్లాకులలో అవసరమైన వారి కన్నా ఎక్కువ అధికారులున్నారన్న ఫిర్యాదును శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రస్తావించి ప్రభుత్వం ఈ సందర్భంగా తగు చర్యలు తీసుకోడానికి ప్రయత్నిస్తున్నదన్నారు.

గ్రామీణులకు సంబంధించిన సమస్యలను తగిన సానుభూతితో పరిశీలించాలని ఆయన శిక్షణపొందే అభ్యర్థుల కుద్బోధించారు.

ఈ ఉత్సవానికి అధ్యక్షత వహించిన శ్రీ బి. యస్. మూర్తి ప్రసంగిస్తూ మన గ్రామాలలో నదులు, ప్రాజెక్టులు వంటి ఎన్ని నీటివనరులున్నా, గ్రామీణులకు మంచినీరు లభించడంలేదని ఇందుకుగల కారణాలను కడు జాగ్రత్తగా పరిశీలించాలని అన్నారు.

అధికారులు ప్రజలకు రాజకీయ పరిపాలనకు మధ్య వారధి వంటి వారని, అధికారులలో ఈ దేశం తమదని, దీనికై కొంత సేవచేయాలనే భావం ఉద్దీప్తంకావాలని ఆయన ఉద్బోధించారు.

రాష్ట్ర ప్రణాళికలు, పంచాయతి రాజ్య శాఖలమంత్రి డాక్టర్ యం. చెన్నారెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో ప్రజాస్వామ్యాన్ని రూపొందించడానికి పంచాయతీరాజ్ ఒక ముఖ్య విశేషమని, ఈ సంస్థ సుశిక్షణను గరపగలదనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఈ సంస్థ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ యస్. సి. దూబె ప్రారంభంలో ఆహూతులకు స్వాగతమిస్తూ ఈసంస్థ కాలక్రమేణ ఒక అంతర్జాతీయ సంస్థగా అభివృద్ధి చెందగలదని, 1958 లో దీనిని నెలకొల్పినప్పటినుంచి జరిగిన పనిని సమీక్షించారు.

నేటినుంచి ప్రారంభమవుతున్న ఈ శిక్షణ కోర్సులో దేశంలోని అధికార, అనధికార, విశ్వవిద్యాలయాల ప్రతినిధులు 40 మంది పాల్గొంటున్నారని, థాయ్‌లెండునుంచి కూడా ఒకరు పాల్గొంటున్నారని ఆయన తెలిపారు.

వైస్ ప్రిన్సిపాల్ శ్రీ టి. ఆర్. సతీష్‌చంద్రన్ వందన సమర్పణ చేశారు.

శాసనమండలి అధ్యక్షులు శ్రీ మాడపాటి హనుమంతరావు, ప్రధానకార్యదర్శి శ్రీ యం. పి. పాయ్, రెవిన్యూ బోర్డు ప్రథమ సభ్యుడు శ్రీ కె. యస్. అనంతరామన్‌కూడా ఈ ప్రారంభోత్సవానికి విచ్చేశారు.

శ్రీ శాస్త్రితో చెస్టర్ బౌల్సు సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 24:— ఇండియాలో అమెరికారాయబారి శ్రీ చెస్టర్‌బౌల్సు నిన్న కేంద్ర మంత్రి శ్రీ శాస్త్రిని కలుసుకున్నారు.

న్యూస్‌ప్రింటు దిగుమతులు ఏటా నూటికి 20 వంతులు పెరగాలి

ప్రస్తుతం దేశంలోని వార్తాపత్రికల నెదుర్కొంటున్న న్యూస్‌ప్రింటు కొరతను, అందుకు ప్రభుత్వం గైకొనుచున్న చర్యల మంచిచెడలను పరామర్శిస్తూ ఇండియన్ అండ్ ఈస్టరన్ న్యూస్‌పేపరు సొసైటీ కార్యదర్శి శ్రీ ఆర్. డి. సేఠ్ వ్రాసిన వ్యాసమును యీ దిగువ ప్రచురించుచున్నాము.—సం

గత ఇరువది నెలలుగా న్యూస్‌ప్రింటు కొరతిల్లో దైనిక వార్తాపత్రికలు ఎదుర్కొనుచున్న కడగండ్లను పాఠకులకు విశదీకరింపవలసియున్నది.

విదేశీ మారకద్రవ్యం కొరతవల్ల న్యూస్‌ప్రింట్ దిగుమతులవు పెంచడానికి వీలులేకపోయిందని ప్రభుత్వవాదం.

వార్తాపత్రికా పారిశ్రామికులతో సంప్రతించి మొట్టమొదటిసారిగా పుటల సంఖ్యపై పరిమితులను విధించినప్పుడు ప్రభుత్వం రెండు ప్రాథమిక సూత్రాలను ఆమోదించింది. ఒక పత్రికకు న్యూస్‌ప్రింటు కోటాను నిర్ణయించేటప్పుడు 1957 సంవత్సరంలో ఆ పత్రిక వాడిన సగటు పుటలు, అసలు ఆ పత్రిక యొక్క నికరమైన సర్క్యులేషను, యీ రెంటినీ ఆధారంగా తీసుకొని మాత్రమే ఆ పత్రికకు న్యూస్‌ప్రింటు కోటాను నిర్ణయించవలెననియే ఆ ప్రాథమిక సూత్రాల సారాంశం. ఆ పత్రిక మొత్తం వాడకపు దిగుమతి న్యూస్‌ప్రింటులో నూటికి పది వంతులకు మాత్రమేనేనిపా న్యూస్‌ప్రింట్‌వాడకం పరిమితమై ఉండాలి. (అప్పట్లో నీపా న్యూస్‌ప్రింట్ ధర మెట్రిక్‌టన్ను 1కి 55 పౌన్లు. నేడు 80 పౌన్లు) 1962 లో ఎంత కఠిన నిర్బంధచర్యలు తీసుకొవడం మొదలుపెట్టేవరకు ప్రభుత్వానికి ఈ ప్రాథమిక సూత్రాలే మార్గదర్శకంగా ఉండేవి.

ఇటీవలి కాలంలో డాలరు ప్రాంతంతోసహా స్టెర్లింగు ప్రాంతంనుండి న్యూస్‌ప్రింటు కొనుగోలు తగ్గిపోయింది. ఏజీ ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి నిర్ణయించిన సాలుసరి ఆరుకోట్ల రూపాయల నగదు చెల్లింపు మొత్తమన్నా ఇప్పుడు ఇందు నిమిత్తం కేటాయించబడడంలేదు. రూపాయి ప్రాంతంనుండి దిగుమతి యైన న్యూస్‌ప్రింట్ నీపా ఉత్పత్తి యీ రెంటితోపాటు సాలుసరి ఆరుకోట్ల రూపాయల కేటాయింపుకూడ కొనసాగుతూ ఉన్నట్లయితే, పరిస్థితి చాలా మెరుగుగా సుఖంగా ఉండేది. నగదు చెల్లింపు ప్రాంతాల నుండి దిగుమతులు ఒకప్రక్క నానాటికీ తగ్గుతున్నప్పటికీ నానాటికీ పెరుగుచున్న వార్తాపత్రికలకు వలయు న్యూస్‌ప్రింటు దిగుమతి మాత్రం కొన్ని టన్నుల మేరకే పరిమితం కాబడింది.

గత రెండు ఏళ్ళలోను సర్క్యులేషన్ పెరుగుదలక్యూ, అసలు నిర్ణయించబడిన కోటాలకు మధ్య పెరిగిన అగాధమూ, పెరుకున్న కొరతలూ రికలసి విలువలను పిండి పిప్పిచేసినవి. అందువల్ల అనేక వార్తాపత్రికలు తెల్లకాగితాన్ని వాడటమో, లేక వారి వారి నీపా న్యూస్‌ప్రింటు కోటాలను నిర్ణీత కాలానికిముందుగానే వాడుకుని చేతులు కడుక్కోవడమో జరుగుతున్నది.

1962 జులై వరకు ప్రభుత్వం జారీచేసిన ప్రకటనల మేరకు న్యాయంగా రావలసిన నిర్ణీత కోటాలుసైతం పంపిణీచేయబడటంలేదు. ఈక్లిష్ట పరిస్థితి అంతకంతకు ముంచుకు మూసుకు వస్తూంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకుంది. ఇండియన్ అండ్ ఈస్టరన్ న్యూస్‌పేపర్ సొసైటీ వారు ప్రభుత్వానికి యీ విధంగా నివేదించుకున్నారు.

"భారతదేశంలోని వార్తాపత్రికల అత్యల్ప ప్రచారాన్నికూడా మనం పరిగణనలోకి తీసుకోవాలి. 1952వ సంవత్సరంలో 330 దిన పత్రికల సరాసరి సర్క్యులేషను 25. 26 లక్షల ప్రతులని ప్రెస్ కమిషన్‌వారు మదింపువేశారు. వార్తాపత్రిక రిజిస్ట్రారువారి వార్షిక నివేదికననుబట్టి యీ సర్క్యులేషను 1960 సంవత్సరంలో 46.33 లక్షలకు పెరిగింది. అనగా 8 సంవత్సరాలలో సర్క్యులేషను 21 లక్షల ప్రతులు పెరిగింది. కాని, యీ పెరుగుదల ప్రెస్ కమిషను వారి అంచనాలకు చాలా తక్కువ. 1954 సంవత్సరంలో ప్రెస్‌కమిషన్‌వారు సర్క్యులేషను వెంటనే 23 లక్షల ప్రతులకు పెరుగగలదని ఆశించారు. వార్తాపత్రికల వెల తుంక్కువవడనం, వార్తాపత్రికలను పాఠకులకు అందజేయడంలో సరియైన ఏర్పాట్లు లేకపోవడం మున్నగు కారణాలు వార్తాపత్రికా పాఠకుల సంఖ్యను కుంచించి, కుదిస్తున్నాయని ప్రెస్ కమిషనువారు పేర్కొన్నారు. దానికి తోడు న్యూస్‌ప్రింటు దిగుమతులపై ఆంక్షలను విధించడం న్యూస్‌ప్రింటు వాడకాన్ని నియమించుటవంటి ప్రభుత్వవిధానాలుకూడ సర్క్యులేషన్ ఎక్కువరాకపోవడానికి బాగాతోడ్పడ్డవని బాహాటంగా చెప్పవచ్చు.

వెనుకబడిన దేశాలలో పత్రికా సమస్యలను చర్చించడానికి యిటీవల జరిగిన రెండు యునెస్కో గోష్ఠులలోను యీ దేశాలలో పత్రికలు బాగా అభివృద్ధి పొందకపోవడానికి ముఖ్య కారణాలు న్యూస్‌ప్రింటు కొరత, న్యూస్‌ప్రింటు ఖరీదు హెచ్చింపు అని పేర్కొనబడింది.

"ఈ కొరత నివారణ చర్యగా యీ పరిశ్రమకు కావలసిన విదేశ మారకద్రవ్యాన్ని ప్రభుత్వం పుష్కలంగా అందచేయాలి. వార్తాపత్రికా పరిశ్రమాభివృద్ధికి వలయు మారక ద్రవ్యాన్ని సమకూర్చడమేకాక ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం యివ్వాలి. తృతీయ ప్రణాళికా కాలంలో నిర్ణయింపబడిన దేశీయ న్యూస్‌ప్రింటు ఉత్పత్తిని సాధించే అవకాశం యిప్పుడు పూర్తిగా అంతరించినందున న్యూస్‌ప్రింటు దిగుమతుల నిమిత్తం పుష్కలంగా విదేశీమారకద్రవ్యాన్ని సమకూర్చవలసిన అవసరం మరింత ఎక్కువైంది."

"పెద్దదిగాని, చిన్నదిగాని ఏ వార్తాపత్రికయొక్క సర్క్యులేషన్ను కుదించి, కుంచించడానికి ప్రయత్నించకూడదు. అనుదినము పెరుగుతున్న లఘుకసంఖ్యాక పాఠకజనాన్ని యిప్పటికే వార్తాపత్రికలు సమృద్ధిగాఉత్పత్తియై సంతృప్తిపరచలేకపోతున్నవి. అదీకాక ఉత్పత్తి ఖర్చుల పెరుగుదల, వేతనాల పెంపుదలవల్ల సంప్రాప్తించే అదనపుఖర్చును తట్టుకోలేక వార్తాపత్రికలు తల్లక్రిందులవుతున్నవి. ప్రభుత్వం విధించిన అనేక నియమ నిబంధనలవల్ల, జారీచేసిన బహువిధ నిషేధాలవల్ల వార్తాపత్రికల ఆర్థిక స్వాయి సౌష్ఠవాలు చాలవరకు దెబ్బతిన్నవి. ఇందువల్ల వార్తాపత్రికా పరిశ్రమయొక్క మనుగడకే తీవ్ర విపత్తు వచ్చిపడింది.

"ఈ సంవత్సరం న్యూస్‌ప్రింట్ దిగుమతులు సుమారు 90 వేల టన్నులు. ఈ న్యూస్‌ప్రింట్ వార్తాపత్రికలకు ఏమాత్రమూ చాలదని మేము విన్నవించుకుంటున్నాము. ఈ పరిశ్రమ మొత్తం దిగుమతి న్యూస్‌ప్రింట్‌మీదనే ఆధారపడి వుండడంవల్ల వచ్చే ఆర్థిక సంవత్సరానికి కేవల వార్తాపత్రికా పరిశ్రమకు విదేశాలనుండి కనీసం లక్షా పదివేల టన్నులు, నీపా 25,000 టన్నులు కావలసివున్నది. న్యూస్‌ప్రింట్ దిగుమతి మొత్తం ఏటా నూటికి 20 వంతుల చొప్పున పెరగాలి.

"1962 మే 1వ తేదీ ప్రకటనలోని నిబంధనలమేరకు 1962 జూలై 30 వ తేదిన ఉన్న సర్క్యులేషన్ స్థాయిని ప్రాతిపదికగా ఆమోదించి, ఆ ప్రకారం న్యూస్‌ప్రింట్ పంపకం జరిగేటట్లు చూడాలి. 1962—63 సంవత్సరంలో 20 రోజుల వాడకాన్ని మంజూరుచేసి, దరిమిలా ఉపసంహరించుకున్న ప్రభుత్వ నిర్ణయాన్ని పునః పరిశీలించాలి.

"విదేశాలనుండి దిగుమతి అయ్యే న్యూస్‌ప్రింట్ ధరలలో 63 పౌన్లనుండి 51 పౌనులకు తగ్గుదల కనిపించినప్పటికీ అందువల్ల 1962—63 విదేశీ మారకద్రవ్య నిలవలలో పత్రికలకు ఎట్టి ప్రయోజనమూ చేకూరలేదు.

"ఎస్. టి. సి. వారు చిన్న వార్తాపత్రికలకు వలయు న్యూస్‌ప్రింటునే నిలువ చేయాలిగాని, యితర వార్తాపత్రికలు కూడ అమ్మకమన్నుకు లోనైన తమ నిలవలనుండియే కొనితీరాలని పట్టుబట్టకూడదు.

"ఎస్.టి.సి. వారు అవసరమైనచోట్ల పెద్ద కంట్రాక్టులు ఏర్పాటుచేస్తూ, వార్తాపత్రికలకు అవసరమైన న్యూస్‌ప్రింటును దిగుమతి చేసుకునే వ్యవహారాన్ని లయా వార్తాపత్రికలకే వదలాలి."

1963 ఏప్రిల్, అక్టోబరు నెలలలో ప్రకటించబడిన దిగుమతి విధానాలలో యితర ముడివస్తువుల దిగుమతి నియమ నిబంధన షరతులలో కొంత సడలింపు కనిపిస్తున్నది. కాని న్యూస్‌ప్రింట్ విషయంలో మాత్రం పరిసితులు మరింత బిగిసినవి.

విదేశీ మారకద్రవ్య (నగదు చెల్లింపు) పరిస్థితి చాలవరకుబాగుపడిందని యిటీవల ప్రభుత్వం చేసిన ప్రకటన వార్తాపత్రికా పరిశ్రమపట్ల మాత్రం నిరర్థకమైనట్లు కనిపిస్తున్నది.

వార్తాపత్రికల ధరను పెటికీ మాటిసి పెంచడానికి వీల్లేదు. అవి అంతే. కాగా ఉత్పత్తి ఖర్చులు, వేతనాలబిల్లు యీ రెంటికీ అడ్వర్టయిజుమెంటు రాబడినుండి సర్దుకోవాలి. ఈ అడ్వర్టయిజుమెంటు రాబడి తిరిగి వార్తాపత్రికల సర్క్యులేషన్‌మీద ఆధారపడివుంటుంది.

1961 నుండి తగ్గిపోతున్న సరాసరి పుటల సంఖ్యతో, ఘనీభవించిన సర్క్యులేషన్‌తో చాలా వార్తాపత్రికల పరిస్థితి యిప్పుడు చాలా విషమ, విషాదకర దశకు చేరుకుంటున్నది.

తెలుగు టైపురైటర్ సమగ్ర నిర్మాణం
రెండుమూడు నెలలలో జరగాలని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఉత్తర్వులు

హైదరాబాద్, మార్చి 25:—

తెలుగు టైప్‌రైటరును రెండుమూడు నెలలలో సమగ్రంగా పరిపూర్తి చేయవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఉత్తర్వులు జారీచేశారు

ఇక మీదుదిఎట్టి కాలవిలంబన లేకుండా, ఈ విషయాన్ని త్వరితగతిలో ముగించేటట్లు చేయడానికి కొద్ది రోజుల క్రిందట ఉత్తర్వులు జారీచేశానని అసెంబ్లీలో ముఖ్యమంత్రి నేడు వివరించారు.

శ్రీ పి. రాజగోపాలనాయుడు (స్వతంత్ర) వేసిన ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ ప్రస్తుతం ప్రభుత్వానికి 14 తెలుగు టైపురైటర్లు ఉన్నాయనిచెప్పారు. తెలుగు అధికారభాషగా సంపూర్తిగా అమలుపరిచేనాటికి ఎన్నితెలుగు టైపు రైటర్లు కావలసివచ్చేదీ ఈదశలో చెప్పడంకష్టమన్నారు. ఈ విషయం అనేక అంశాలపై ఆధారపడి ఉంటుందనీ, ప్రస్తుతం ప్రభుత్వ కార్యాలయాలలో వాడుతున్న ఇంగ్లీషు టైపు రైటర్ల సంఖ్యదృష్ట్యా పదివేల తెలుగు టైపు రైటర్లు, తెలుగు అధికారభాషగా పూర్తిగా అమలులోకి వచ్చేనాటికి, కావలసివుస్తాయని అంచనా వేశారన్నారు. 1962—63లో ప్రభుత్వం తెలుగు టైపు రైటర్లను కొనుగోలు చేయలేదని చెప్పారు.

అనేక అనుబంధ ప్రశ్నలకు ముఖ్యమంత్రి సమాధానమిచ్చారు. సాంకేతికకమిటీ చేసినసూచనల ప్రకారం ఏర్పాటుచేసిన కీ బోర్డుతో ఆదర్శప్రాయమైన టైపురైటర్‌ను సంపాదించడానికి ప్రభుత్వం నిర్ణయించినదని చెప్పారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. సుందరయ్య: సాంకేతిక కమిటీని ప్రభుత్వం ఎప్పుడు ఏర్పాటు చేసింది? అకమిటీ సిఫారసులను ఎప్పుడు సమర్పించింది? తెలుగు టైప్ రైటర్‌ను రూపొందించడానికి ప్రభుత్వానికి ఎన్ని శతాబ్దాలు పట్టవచ్చు?

ముఖ్యమంత్రి:—
(స్మైళ్ళుచూస్తూ) ఏయేతేదీలో చెప్పడానికి కొంత వ్యవధిఅవసరం.

అత్యవసర చర్యలు తీసుకోవలసిందిగా రెండుమూడు రోజుల క్రిందటే నేను ఉత్తర్వులు జారీచేశాను. ఇక కాలవిలంబన జరుగదని సభకు నేను హామీ ఇస్తున్నాను.

శ్రీ వావిలాల: 1953 లో ఆంధ్రరాష్ట్రం ఏర్పడినప్పటినుంచి ఎన్ని సాంకేతిక కమిటీలు ఏర్పాటు చేయబడ్డాయి?

స్పీకరు శ్రీ బి.వి. సుబ్బారెడ్డి: ఇక ప్రభుత్వం కాలవిలంబన చేయదనే భావం.

శ్రీ తెన్నేటి విశ్వనాథం: ముఖ్యమంత్రి ఇచ్చిన హామీకి ప్రభుత్వం కట్టుబడి ఉండి ఈ వ్యవహారమంతా రెండుమూడు నెలలలో పూర్తి అయేటట్లు చూడాలి.

ఈ సందర్భంగా ఆలస్యం జరిగినదని ముఖ్యమంత్రి అంగీకరించారు. మంత్రివర్గం రెండుమూడుసార్లు ఈ సంగతినిగురించి పరిశీలించినదనీ, సాంకేతిక విషయాలు తెలిసినమంత్రి లేరుగనుక దీనిని సాంకేతిక కమిటీకి నివేదించవలసివచ్చినదనీ ముఖ్యమంత్రి వివరించారు.

నిపుణకమిటీని గురించి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి, శ్రీ అయ్యపురెడ్డి ఇంకో నలుగురు వేసిన ప్రశ్నకు శ్రీ బ్రహ్మానందరెడ్డి సమాధానమిస్తూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకోసం రాష్ట్ర ప్రభుత్వం వేచియున్నదని చెప్పారు.

ఈవిషయంపై కొన్ని వివరాలను రాష్ట్ర ప్రభుత్వం కోరినదనీ, అవినీతినిరోధకశాఖ చేసిన సిఫారసులను ప్రభుత్వం ఎన్నడూ త్రోసివేయలేదనీ ముఖ్యమంత్రి తెలియజేశారు.

శ్రీ గౌతులచ్చన్నకు సమాధానమిస్తూ అవినీతి నిరోధకశాఖ కొంతవరకు అవినీతిని నిర్మూలించగలదని ముఖ్యమంత్రి తెలియజేశారు.

జనరల్ జె. ఎన్. చౌదరి స్వదేశాగమనం
ఈజిప్టులో వారంరోజుల పర్యటన అనంతరం

బొంబాయి, మార్చి 25:— ఒక వారం రోజులపాటుయునైటెడ్ అరబ్‌రిపబ్లిక్‌లో పర్యటించిన అనంతరం భారతసైనికయుద్ధతంత్ర కార్యాలయాధ్యక్షుడు జనరల్ జె. ఎన్. చౌధురి నేటి ఉదయం ఎయిర్ ఇండియావారి బోయింగ్ విమానంలో బొంబాయికి వచ్చారు.

కొంచెంసేపు శాంతాక్రజ్ విమానాశ్రయంలో ఆగి ఢిల్లీకి వెళ్ళారు.

విమానాశ్రయంలో పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ జనరల్ చౌదరి యునైటెడ్ అరబ్‌రిపబ్లిక్ మనదేశంయెడల గాఢమైత్రి కలిగి ఉందనీ, ఆదేశీయులకు మన ప్రధానిపట్ల అపారభక్తి గౌరవాలు కలవనీ తెలియచేశారు. ఈజిప్టులో జనరల్ చౌధురి సైనికస్థావరాలను, రక్షణోత్పత్తి యంత్రాగారాలను మాత్రమేకాక అశ్వన్‌డామ్, సూయజ్ కాలువలను కూడా చూచారు.

[8 వ కాలం తరువాయి]

మార్షలు నాదేశించామని, కమిషనరు దొరకనందున వారంటును నేటి ఉదయం అమలుజరుపమని ఆదేశించామని స్పీకరు తెలిపారు.

గతరాత్రి హైకోర్టు నోటీసు గురించి పోలీసు వైర్లెస్ సందేశం ఒకటి టెలిఫోను ద్వారా వచ్చిందని, దాన్ని వినడానికి తాను నిరాకరించానని ఆయన చెప్పారు.

ఆ సందేశాన్ని ముఖ్యమంత్రి ద్వారా తీసుకురావలసిందని తాను పోలీసులకు చెప్పినట్లు ఆయన తెలుపగానే సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

శ్రీ వర్మ హైకోర్టు ఉత్తరువును సభకు చదివి వినిపించి, ఈ ఉత్తరువు అందిన తరువాత మార్షల్‌ను వెనక్కుపిలుపించుదామనుకున్నాననీ, కాని సభ అభిప్రాయాన్ని కనుగొనడానికి దానితో సంప్రదించ నిర్ణయించానని అన్నారు.

మార్షలు కమిషనర్‌ను నేటి మధ్యాహ్నం కలుసుకున్నాక మళ్ళీ 5 గంటలకు కలుసుకొమ్మన్నారని "కమిషనర్ వీలైనంత సహాయం చేయగలనని నాకు హామీ ఇచ్చారు" అని శ్రీ వర్మ చెప్పారు.

మార్షలు వారంటును అమలుజరపడాన్ని గురించి ప్రతిపక్ష సభ్యులు ప్రశ్నించగా ఆ విషయం రేపు చర్చించబడుతుందని స్పీకరు అన్నారు.

మార్షల్‌ను అరెస్టుచేసినట్లు వదంతులు

మార్షలు అరెస్టయినట్లు వచ్చిన వార్తలు నిజమేనా అని ఒక సభ్యుడు ప్రశ్నించగా, మార్షలు శాసనసభ ఉత్తరువు నమలుజరుపడానికి వెళ్ళారని, ఆ తర్వాత ఆయన్ను అరెస్టు చేసిందీ లేనిదీ తనకు తెలియదని శ్రీ వర్మ చెప్పారు.

కాంగ్రెసు శాసనసభాపార్టీ సమావేశం

కాంగ్రెసు శాసనసభాపార్టీ నేటి ఉదయం మళ్ళీ రహస్య సమావేశం జరిపి కూడా ఎట్టి నిర్ణయానికి రాలేకపోయిందని తెలుస్తున్నది.

తరువాత ముఖ్యమంత్రి శ్రీమతి కృపలాని తన మంత్రివర్గ సభ్యులతోను, ప్రతిపక్ష నాయకులతోను సుదీర్ఘమైన చర్చలు జరిపారు.

అటార్నీ జనరల్‌తో శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి సమాలోచనలు

న్యూఢిల్లీ, మార్చి 25:— ఉత్తరప్రదేశ్‌లో శాసనసభకు, హైకోర్టుకు మధ్య ఏర్పడిన వివాదానికి సంబంధించిన వివిధ అంశాలను గురించి పోర్టుపోలియోలేని కేంద్ర మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నిన్న అటార్నీ జనరల్ శ్రీ సి. కె. దఫ్తరీతో సమాలోచనలు జరిపారు.

తాజా సంభాషణలను గురించి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీమతి సుచేత కృపలానీతో ఆయన టెలిఫోన్ ద్వారా సంభాషణలు జరిపినట్లు తెలుస్తున్నది.

లోక్‌సభలో తీవ్రవాదోపవాదాలు

న్యూఢిల్లీ, మార్చి 25:— ఉత్తరప్రదేశ్ శాసనసభకు, హైకోర్టుకు మధ్య సాగుతున్న వివాదంపై లోకసభలో నిన్న తిరిగి చర్చలేవనెత్తడానికి ప్రయత్నాలు జరిగాయి. అయితే స్పీకర్ శ్రీ హుకుమ్‌సింగ్ అందుకు ఎంతమాత్రం అవకాశం యివ్వలేదు.

45 నిమిషాలసేపు తీవ్రవాదోపవాదాల అనంతరం స్పీకర్ ఒక ప్రకటన చేస్తూ ప్రస్తుత దశలో పార్లమెంటుకు ఈ వివాదంలో జోక్యం చేసుకొనే అవకాశంలేదని తాను విశ్వసిస్తున్నానని పేర్కొన్నారు.

(ఈ చర్చకుసంబంధించిన వివరాలను ఆంధ్రప్రభ నిన్ననే చాలావరకు ప్రకటించింది. మిగతా వివరాలను నేటిక్కడపొందుపరుస్తున్నాము.—సం)

ప్రశ్నలసమయం పూర్తిఅయిన వెంటనే శ్రీ వాజ్‌పాయ్ ప్రసంగిస్తూ ఉత్తరప్రదేశ్‌లో మొన్నటినుంచి ఇప్పటివరకు చాలా క్రొత్త సంఘటనలు జరిగాయని, వాటిదృష్ట్యా సభలో చర్చ అవసరమని వాదించారు.

ఈ సభలోని ప్రతిఒక్కరూ ఈ విషయమై చాలా ఆందోళనచెందుతున్నారు. ఇది చాలా అపూర్వమైన విషయం. కేంద్రప్రభుత్వ సంరక్షణలో ఉన్న రాజ్యాంగచట్టం అపకీర్తిపాలయింది. మన అధికారాన్ని మనం చేజేతులా వదలుకొనలేము. రాజ్యాంగచట్టానుగుణంగా రాష్ట్రంలో పరిపాలన సాగుతూ ఉండాలి. రాజ్యాంగచట్టంప్రకారం హైకోర్టులు హెబియస్‌కార్పస్, మాండమస్ ఉత్తర్వులను జారీ చేయవచ్చును. రాజ్యాంగచట్టంలోని 21వ నిబంధన "న్యాయశాస్త్ర సమ్మతమైన పద్ధతి ద్వారా తప్ప, ఏ వ్యక్తియొక్క ప్రాణాలనుగాని, వ్యక్తిగత స్వాతంత్ర్యాన్ని గాని అపహరించరాదని శాసిస్తున్నది" అని అన్నారు.

యు. పి. అసెంబ్లీని రద్దుచేయాలి

శ్రీ వాజ్‌పాయ్ తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఇంకా ఇలా అన్నారు:

"ఉత్తరప్రదేశ్‌లో జరిగిన సంఘటనలవల్ల ప్రభుత్వానికి, రాజ్యాంగానికి చట్టపరిపాలనకు ప్రమాదం వాటిల్లింది. ఈ పరిస్థితులలో ఉత్తరప్రదేశ్ శాసనసభను రద్దుచేయవలసి ఉంది. రాజ్యాంగం అధికారాన్ని నిలబెట్టడానికి తగుచర్యలు గైకొనవలసినదిగా రాష్ట్ర గవర్నర్‌కు అవసరమైన ఆదేశాలు ఇవ్వడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమయిందికనుక, నేను ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానాన్ని అంగీకరించాలని కోరుతున్నాను.

శ్రీరామ్‌సేవక్ యాదవ (సోషలిస్టు) మాట్లాడుతూ ఇలా అన్నారు:

"పరిస్థితిలో కొత్తపరిణామం ఏర్పడింది. హైకోర్టు స్టేఉత్తర్వుజారీచేసింది. అలా బాద్ హైకోర్టు అక్కడి బెంచి న్యాయమూర్తులిద్దరిపై స్పీకర్ అరెస్టు వారంట్‌లు జారీచేశారు. నిజానికి న్యాయశాఖ ఇచ్చే ఆదేశాలను కార్యనిర్వాహకశాఖ శిరసావహించాలి. అటువంటి బాధ్యత దానిమీద ఉంది. కాని ఆ ప్రకారం జరుగలేదు. ఇది రాజ్యాంగానికి భంగంకలిగించినట్లే అయింది."

ఈ వివాదంపట్ల రాష్ట్ర మంత్రివర్గంలో కూడా భేదాభిప్రాయాలు ఏర్పడినవని ఆయన అన్నారు.

స్పీకర్: మంత్రివర్గంలో విభేదాలు ఏర్పడితే దానికి నే నేంచేయగలను?

శ్రీ యాదవ్ రాజ్యాంగంలోని 355,356 సూత్రాలను ఉదాహరిస్తూ కేంద్రం ఈ విషయంలో జోక్యంచేసుకొని ఉండవలసిందని అన్నారు.

శ్రీ ఫ్రాంక్ ఆంథొనీ (నామినేటెడ్) శ్రీ వాజ్‌పాయ్ వాదాన్నిసమర్థిస్తూ రాజ్యాంగంలోని 226 వ సూత్రంప్రకారం హైకోర్టులు ఏవ్యక్తికయినా, లేక ఏ అధికారసంస్థకైనా రిట్‌లు జారీచేయగల అధికారాలు కలిగిఉన్నవని, శాసనసభలు కూడా ఈ సూత్రంక్రిందకే వస్తాయని అన్నారు. రాజ్యాంగం అధికారాన్ని నిలబెట్టాలి. లేకపోతే మొత్తం న్యాయశాఖ అప్రతిష్ఠపాలౌతుంది.

శ్రీ యు. ఎమ్. త్రివేది (జనసంఘ్) మాట్లాడుతూ శాసనసభ, లేక హైకోర్టు తన అధికారాన్ని మించి ప్రవర్తించి ఉండవచ్చు. ఏదిఏమైనా ఈ విషయంలో తగుచర్యలు గైకొనవలసినబాధ్యత ఈ శాఖపై ఉంది. కాబట్టి ఈ వివాదాన్ని సభలో చర్చించాలని ఆయన అన్నారు.

న్యాయశాఖామంత్రి శ్రీ సేన్ అభిప్రాయం

న్యాయశాఖామంత్రి శ్రీ అశోక్‌సేన్ వ్యక్తిగతంగా తన అభిప్రాయాన్ని ప్రకటిస్తూ, ఈ వివాదంలోని మంచిచెడ్డలు ఎటువంటివైనప్పటికీ ప్రధానంగా న్యాయమూర్తుల అధికార ప్రతిపత్తిపై మీమాంసకు అవకాశం ఇచ్చిన పరిస్థితి తన కెంతో ఆందోళన కల్గిస్తున్నదని అన్నారు. అటార్నీ—జనరల్ సలహాలకోసం ఈ వివాదాన్ని ఆయనకు నివేదించాలని, ఆయన తన అభిప్రాయాలు తెలియజేసేవరకూ దీన్ని గురించి సభలో చర్చించడం సముచితంకాదని ఆయన అన్నారు.

ఈ వివాదంపై పార్లమెంటుకు చర్చజరిపే అధికారం ఉన్నదీ లేనిదీ అటార్నీ జనరల్ ఇచ్చే సలహాపై ఆధారపడి ఉంటుంది. అయితే, మామూలు సంప్రదాయం ప్రకారం ఒక న్యాయమూర్తిని విచారించే అధికారం ఉన్నత న్యాయస్థానాలకు మాత్రమే ఉంటుంది. శాసనసభకు ఆ విషయంలో ఎటువంటి అధికారంలేదు. ఎంతటి ఉన్నతస్థానంలో ఉన్న వ్యక్తికయినా ఒక న్యాయమూర్తిని నియమించే అధికారం ఎంతమాత్రంలేదు.

"మన న్యాయమూర్తుల అధికార ప్రతిపత్తికి భంగంవాటిల్లే చర్యలను ఈ దేశం ఏంతమాత్రం సహించబోదు'' (హర్షధ్వానాలు)

ఒక కాంగ్రెస్‌సభ్యుడు: మరి శాసనసభల మాట ఏమిటి?

శ్రీ సేన్ దీనికి సమాధానంఇస్తూ న్యాయమూర్తులను విచారించే అధికారం పార్లమెంటుకు కూడా లేదని వ్యక్తిగతంగా తానుభావిస్తున్నానని అన్నారు. శాసనసభలు ఆమోదించిన అనేక చట్టాలను కోర్టులు చెల్లనేరవని త్రోసిపుచ్చాయి. ఒక శాసనసభ తన అధికారానికి లోబడి ప్రవర్తించినదీ లేనిదీ తీర్పుచెప్పే అధికారం ఎవరికి ఉన్నదని ప్రశ్నలు వచ్చాయి. అటువంటి అధికారం కోర్టులకు మాత్రమే ఉంది. "మరెవరికీ అటువంటి అధికారం ఉన్నట్లు ఈ దేశప్రజలకు తెలియదు" అని అన్నారు శ్రీ సేన్.

ఈ వివాదాన్ని అటార్నీ జనరల్ పరిశీలిస్తున్న సమయంలో సభలో దాన్నిగురించి చర్చించరాదని కొందరుసభ్యులు వెల్లడించిన అభిప్రాయంతో ఆయన ఏకీభవించారు.

గందరగోళం

శ్రీ సేన్ తాను వెల్లడించిన ఈ అభిప్రాయాలు వ్యక్తిగతమైనవి మాత్రమే అని చెప్పినప్పుడు సభలో పెద్దగందరగోళం జరిగింది. అనేకమందిసభ్యులు లేచినుంచుని ఒకేసారి మాట్లాడడం ప్రారంభించారు. అరుపులు, పెడబొబ్బలు యథేచ్ఛగా సాగిపోయాయి. ఈ గొడవలో ఎవరు ఏమిమాటాడినదీ ఎవరికీ వినిపించలేదు.

గందరగోళం మరీ మరీ రెచ్చిపోవడంతో స్పీకరు జోక్యంచేసుకుంటూ పరిస్థితిని అదుపులో పెట్టడానికి తానెన్నిసార్లో ప్రయత్నించానని, కాని సభ్యులు తనకు అవకాశం ఇవ్వలేదని, సభ్యులు తనమాట వినకపోయినట్లయితే సభను వాయిదా వేయవలసి వస్తుందని హెచ్చరించారు.

శ్రీ ఆర్. ఎస్. పాండే (కాంగ్రెస్) ఒక పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తుతూ న్యాయశాఖామంత్రి శ్రీ సేన్ వ్యక్తిగతాభిప్రాయాలు వెల్లడించడంపట్ల అభ్యంతరం ప్రకటించారు. న్యాయశాఖామంత్రిగా ఆయన అభిప్రాయాలు ప్రకటించాలేగాని, వ్యక్తిగతహోదాలో అభిప్రాయాలు ప్రకటించడానికి ఆయనకు హక్కు ఉన్నదా అని శ్రీ పాండే ప్రశ్నించారు.

శ్రీ చెట్టియార్, [illegible] మాట్లాడడానికి ప్రయత్ని[illegible] స్పీకర్ అందుకు అనుమతించలేదు.

శ్రీ ఎస్. ఎమ్. మూర్ (కాంగ్రెస్) ప్రతిపక్ష సభ్యులే 'దీన్ని' (బహుశా అంతరాయాలుకావచ్చు) లేవనెత్తారని ఆరోపించడంలో కాంగ్రెస్‌వాదులకు, ప్రతిపక్ష సభ్యులకు మధ్య కొంత వాదోపవాదాలు జరిగాయి.

పరిస్థితి కొంత సద్దుమణిగిన తర్వాత స్పీకర్ ఒక ప్రకటన చేస్తూ, ఉభయపక్షాల వాదోపవాదాలు విన్నతర్వాత కూడా ఈ వివాదంపై ప్రస్తుతదశలో చర్చజరిపే అధికారం పార్లమెంటుకు ఉన్నట్లు తాను విశ్వసించలేకపోతున్నానని, ప్రభుత్వం ఈ వివాదాన్ని అవసరమైన సలహాల నిమిత్తం అటార్నీ—జనరల్‌కు నివేదించిందని అన్నారు.

శ్రీ ఎన్. ఎమ్. బెనర్జీతోసహా అనేకమంది సభ్యులు జడ్జీల అరెస్టుకు వారంటు జారీచేయబడిన విషయాన్ని గుర్తుకుతెచ్చారు 'జడ్జీలను మార్షల్ అరెస్టు చేయబోతున్నాడు.''

స్పీకర్: మార్షల్ అవిధంగా చేయబోతున్నట్లయితే అతన్ని వారించే అధికారం మనకులేదు.

స్పీకర్ ఇంకా ఇలా అన్నారు:

'అరెస్టువారంట్‌పై ఉత్తరప్రదేశ్ శాసనసభ స్పీకర్ సంతకంచేశారని అంటున్నారు. శాసనసభ ఒకనిర్ణయంగైకొన్న తర్వాత వారంట్ మీద సంతకంచేయడాన్ని స్పీకర్ ఎలా నిరాకరించగలరు? సభ నిర్ణయాన్ని స్పీకర్ ఆచరించాలి''

ఇతరవివాదాలలోకి వెళ్ళడం తనకు ఇష్టంలేదని చెపుతూ, న్యాయశాఖ సర్వస్వతంత్రమైనదని, అత్యున్నతస్థానంలో అధిష్ఠింపచబడినదని అనడంలో ఎట్టిసందేహం లేదని పేర్కొన్నారు.

''అయితే శాసనసభ కూడా సర్వసత్తాక ప్రతిపత్తి కలిగినది. ఈ సంఘర్షణను ఏదోఒకవిధంగా మనం పరిష్కరించాలి. దీనికి కొంతవ్యవధి, నిగ్రహం అవసరం'' అని అన్నారు ఆయన.

అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన

లక్నో, మార్చి 24:— ఉత్తరప్రదేశ్‌లో న్యాయశాఖకు, శాసనసభకు మధ్య ఏర్పడిన తీవ్ర వివాదఫలితంగా ఉత్పన్నమైన రాజ్యాంగ క్లిష్ట పరిస్థితి పరిష్కారానికి రాష్ట్రపతిని కోరాలని నేడు రాష్ట్ర విధానసభలో చేసిన ప్రయత్నాలన్నీ నిష్ఫలమయ్యాయి.

ముఖ్యమంత్రి శ్రీమతి సుచేత కృపలాని నేడు సూచించినట్లు ఈ విషయాన్ని సభ రేపు చర్చిస్తుంది.

ఈ విషయం చాలా సునిశితమైంది, తీవ్రమైందని, ఉద్రిక్తులైన సభ్యులు ప్రశాంత వాతావరణంలో పరిశీలించాలని ఆమె అన్నారు.

ఈ విషయంలో మనం త్వరపడి ఎటి నిర్ణయానికి రాకూడదని శ్రీమతి కృపలానీ అభిభాషించారు.

శాసనసభ గౌరవాన్ని, ప్రజాస్వామ్య ఆదర్శాలను దృష్టిలో వుంచుకొని ఈ సమస్యా పరిష్కారానికి కృషిచేస్తున్నానని, ఆమోదయోగ్యమైన పరిష్కారం కుదిరేవరకూ మనం మళ్ళీ ఆలోచించడానికి తగినంత వ్యవధి తీసుకుందామని ఆమె అన్నారు.

ఇంతకుముందు స్పీకరు శ్రీ మదనమోహన్ వర్మ ఇద్దరు జడ్జీల అరెస్టు వారెంటు అమలుకు సంబంధించిన పరిస్థితిని సభకు తెలిపారు.

వారెంటు సందర్భంగా లాంఛనాలన్నీ గత అర్ధరాత్రి 12-4 గంటలకేపూర్తయ్యాయని, లక్నో డివిజను అసిస్టెంటు కమిషనరు సహాయంతో వారంటు నమలు జరుపవలసిందిగా

(మిగతా 6 వ కాలంలో)

బ్రిటిష్ మంత్రికి మందలింపు

లండన్, మార్చి 25:— బ్రిటిష్ ప్రభుత్వ వైజ్ఞానిక, విద్యాశాఖ మంత్రి కౌన్సిల్ లార్డ్ ప్రెసిడెంట్ అయిన శ్రీ క్వింటిన్ హాగ్ పార్లమెంటరీ సభాహక్కులను ఉల్లంఘించినందుకు కామన్సుసభ స్పీకర్ సర్ హారీ హిల్టన్ ఫోస్టర్‌చే మందలించబడ్డారు.

శ్రీ హాగ్ క్రిందటి గురువారం చాదాంలో ప్రసంగిస్తూ లేబర్‌పార్టీ పార్లమెంటరీ సభ్యులు 'విధ్వంసకచర్యలలో పాల్గొంటూ వుంటారు' అని వ్యాఖ్యానించారు.

సభాహక్కుల కమిటీకి ఈవిషయం నివేదించడానికి కామన్సు సభ వెంటనే ఆమోదించింది.

ఇండియన్‌యూనియన్లో కాశ్మీర్ పూర్తి విలీనీకరణ

భద్రతాసంఘం దానికి అభ్యంతరం చెప్పలేదని శ్రీ లాల్‌బహదూర్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 25:— భారతదేశంలో కాశ్మీర్‌ను పూర్తిగా విలీనంచేసే కార్యక్రమాన్ని కొనసాగించడానికి భద్రతాసంఘం ఏటి సూచన చెయ్యలేదని పోర్టుఫోలియోలేనిమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి లోకసభలో శీఘ్రప్రకటించగానే అన్ని వరాల సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

జమ్మూ కాశ్మీర్‌ల విలీనీకరణ కార్యక్రమాన్ని కొనసాగించరాదని భద్రతాసంఘం ఇండియాకు తెలియజేసినట్లు పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ భుట్టో చేసిన ప్రకటన నిజమేనా అని శ్రీ ఇంద్రరాజ్ మల్‌హోత్రా ప్రశ్నించగా శ్రీ శాస్త్రి "భద్రతాసంఘం అటువంటి సూచనను దేనినీ చెయ్యలేదు. పాకిస్తాన్ విదేశాంగమంత్రి తన యిష్టంవచ్చినవిధంగా ఏమైనా ప్రకటించుకో వచ్చు" నన్నారు.

"ప్రధాని" ముఖ్యమంత్రిగాను, 'సదర్ ఇ-రియాసత్'ను గవర్నర్‌గాను మార్చడానికి నిర్దేశింపబడిన బిల్లును ఆమోదింపజేయడానికి శ్రీ జి. ఎం. సాదిక్—దృఢంగా సంకల్పించుకొని వున్నారనీ, ఆ బిల్లుకు కేవలంహోదాలో మార్పు మాత్రమేగాక ఇంకా ఎక్కువప్రాధాన్యం కలదని అన్నారు.

స్వతంత్ర కాశ్మీర్‌కోసం జరుగుతున్న 'ఆందోళన' మాటేమి అని శ్రీ యశ్‌పాల్‌సింగ్ ప్రశ్నించగా ఆటువంటి ఆందోళన ఏదీలేదని సభ్యులు ఆక్షేపణచెప్పారు. అటువంటి ఆందోళన ఏమీలేదని శ్రీ శాస్త్రి కూడా అన్నారు.

పూర్తి విలీనీకరణకు వ్యతిరేకి అయిన షేక్ అబ్దుల్లా అభిప్రాయాన్ని ప్రభుత్వం తెలుసుకొన్నదా అని శ్రీ హెచ్. వి. కామత్ (పి. ఎస్. పి.) ప్రశ్నించగా షేక్ అబ్దుల్లా జైలులో వున్నందున తాముకనుసుకొనలేదని శ్రీ శాస్త్రి అన్నారు.

భారత సైనికులు ఖురాన్‌ను అపవిత్ర పరచలేదు

పాకిస్తాన్ పత్రికలలో వార్త నిరాధారమని అధికార ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 24:— కాశ్మీర్‌లో భారత సైనికులు 'ఖురాన్'ను అపవిత్రపరచారని ఇటీవల పాకిస్తాన్ పత్రికలలో ప్రచురింపబడిన వార్తలు పూర్తిగా అబద్ధమని నేడు అధికారులు తెలియజేశారు. ఈ ఆరోపణలపై దర్యాప్తు జరుపగా అబద్ధమని తేలాయనీ, కేవలం దురుద్దేశంతో ఈ ప్రచారం కొనసాగించినదనీ ఈ దర్యాప్తులో తేలింది.

కేరళనుండి రాజ్యసభకు ఎన్నికలు

త్రివేండ్రమ్, మార్చి 25:— కేరళ శాసన నియోజకవర్గంనుండి రాజ్యసభకు శ్రీ సి. గోవిందన్‌నాయర్ (కాంగ్రెస్), శ్రీ కె. దామోదరన్ (కమ్యూనిస్టు), శ్రీ సాలై మహమ్మద్ షరీఫ్ (ఇండిపెండెంట్) ఎన్నికయ్యారు.

మరొక కాంగ్రెస్ అభ్యర్థి శ్రీమతి అన్నీ మస్కరీన్ ఓడిపోయింది.

రూర్కెలాలో ప్రశాంత పరిస్థితి

కల్లోలితప్రాంతాలలో ముఖ్యమంత్రి పర్యటన

... మార్చి 24:— గత నాలుగు రోజుల ... ఇతర పట్టణాలలోనూ, ఎలాంటి మతకలహాలూ జరుగలేదని ఇక్కడకు అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

ముఖ్యమంత్రి శ్రీ బిరేన్‌మిత్ర, హోంమంత్రి శ్రీ నీలమణి రౌత్ రాయ్‌లు ఇతర ఉన్నతాధికారులతో కలిసి ఆ ప్రాంతాలలో పర్యటిస్తున్నారు.

రూర్కెలాతో సహా చాలా ప్రాంతాలలో సైనికుల కాపలా కొనసాగుతున్నది.

పొగాకుపై కంట్రోల్

[1 వ పేజీ తరువాయి]

పొగాకును తప్పనిసరి వస్తువుగా ప్రకటించడానికై మార్చి 26 వ తేదీని శాసన సభలో ఒక ఏకగ్రీవ తీర్మానాన్ని ప్రవేశపెడతారు.

కనీస ఎగుమతి ధరలో మాటికి 80 వంతు లన్నా రైతుకు రావాలని మంత్రి ఉద్ఘాటించారు.

ఇంతకుముందు శ్రీ జి. రామస్వామిరెడ్డి (కాంగ్రెసు) చర్చను ప్రారంభిస్తూ మధ్యవర్తులే భాగ్యవంతులవుతున్నారనీ, ప్రస్తుతం రైతులవద్ద కనీసం 5 వేల టన్నుల పొగాకు అలాగే పడివున్నదని అన్నారు. పొగాకుకు ఒక బోర్డును ఏర్పాటు చేయాలని ఆయన సిఫార్సు చేస్తూ, పొగాకుకు నిర్ణయించే కనీస గరిష్ఠ ధరలవల్ల రైతుకు చాల కొంచెం లాభమే వుంటుందనీ, మన పొగాకుకు విదేశాలలో ధరవచ్చే అవకాశాన్ని పరిశీలించడానికి ఒక నిపుణ ఉద్యోగిని నియమించాలనికూడ ఆయన అన్నారు.

శ్రీ శ్రీకృష్ణ (సి.డి.యల్. యఫ్.) స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ సాధ్యమైనంతవరకు పొగాకును రైతులవద్ద నుంచే నేరుగా కొనాలన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ తెన్నేటి విశ్వనాధం ఒక బోర్డును నెలకొల్పాలన్నారు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు (సి. డి. యల్. ఎఫ్.) పొగాకు ధరలు వర్తకుల దయా దాక్షిణ్యాలమీద ఆధారపడివున్నాయనీ, ఋణ సౌకర్యాలు, గోదాముల సౌకర్యాలు కల్పించాలని అన్నారు.

చర్చ తరువాత శాసనసభను రేపు ఉదయం 8—30 గంటలకు వాయిదా వేశారు.

(8 వ కాలంతరువాయి]

వుంచి, అతనిపై కిరోసిన్ పోసి అగ్గిపుల్ల వెలిగించి తగులపెట్టడానికి యత్నించారని అంటూ శ్రీ సుందరయ్యగారు పోలీసుల చిత్రహింసలను విమర్శించారు.

ఈ ఆరోపణ నిజంకాదని, ముఖ్యమంత్రి అన్నారు. 'బీడి' ముట్టించుకుంటూ వుండగా, కిరసనాయిల్ వలికి చొక్కా భుజంమీద పడి కాస్త గాయాలు తగిలినవని, ఆ తరువాత అతన్ని ఆస్పత్రికి చేర్చి చికిత్స చేయించారని, దర్యాప్తు కూడా జరుపుతున్నారని ముఖ్యమంత్రిగారు అన్నారు.

మొదటి మాటగాను, కడపటి మాటగాను ఇవాళ శాసనసభలో చెప్పదగిన ముఖ్య విశేషం శ్రీ తరిమెల నాగిరెడ్డిగారు రివాళ సభకు హాజరయ్యారు. మాట్లాడారు. పిడుగులాంటి ఆయన గొంతుక వినిపించింది. ప్రతిపక్షాల బెంచిలు కళకళ లాడాయి. నాగిరెడ్డిగారు లేకపోతే ప్రతిపక్షాల బెంచీలలో ఏదో వెలితి తోచింది. ఇవాళ నిండుగా వున్నట్లున్నది.

ప్రజలతో జరిపే ఉత్తర ప్రత్యుత్తరాలలో తెలుగువాడకం

—అసెంబ్లీలో శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరణ

హైదరాబాద్, మార్చి 25:— ప్రజలతో జరిపే ఉత్తర ప్రత్యుత్తరాలలో తెలుగు విరివిగా వాడేందుకు ప్రభుత్వం శాయశక్తులా కృషిచేస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేటి సాయంకాలం రాష్ట్ర అసెంబ్లీలో ప్రకటించారు.

ప్రభుత్వం, మంత్రులు, ప్రధానకార్యాలయం సిబ్బంది పద్దుల క్రింద రు 77,11,000 లు, రాష్ట్ర లెజిస్లేచర్‌పద్దు క్రింద రు 31,53,200 ల మేరకు తనశాఖల బడ్జెట్ ప్రతిపాదనలను ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రవేశపెట్టారు.

శాసనాలకు, న్యాయవిషయాలకు, పరిపాలనకు సంబంధించిన పారిభాషికపదాలపట్టిక ముద్రణ జరిగినదనీ, ఈ పట్టిక ప్రతులు రాష్ట్రంలో అన్ని తాలూకా ఆఫీసులకు, అన్ని బ్లాక్ కార్యాలయాలకు సరఫరాచేయబడినవనీ వివరించారు.

చట్టాలు, స్మృతులు మొదలగువాటిని తెలుగులోకి తర్జుమా చేయడానికి ఉత్తర్వులు జారీచేయబడినవనీ, తెలుగులో ఉత్తరాలు, విజ్ఞప్తులు మొదలగువాటి నమూనా ముసాయిదాలతో కూడి ఉన్న ఒక చిన్న పుస్తకాన్ని ముద్రించడానికి చర్యతీసుకోబడినదనీ, తెలుగుపర్యాయపదాలతో సహా అధికారపారిభాషికప్రయోగాలువున్న పుస్తకం, తెలుగు షార్ట్‌హాండ్ మాన్యుయల్, దాని "కీ" ఇవన్నీ అచ్చుఅవుతున్నవనీ, తెలుగు టైపురైటర కీబోర్డుకు తుదిరూపాన్నివిద్దే అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదనీ, తెలంగాణా ప్రాంతీయ సంఘం చేసిన సిఫార్సుల ... మంత్రి వివరించారు.

వివిధ నిర్వాహణశాఖలు జనరల్ పరిపాలన (సర్వీసుల) శాఖకు అందజేస్తున్నసర్వీస్‌పై కృతను సెక్రటేరియెట్‌లో వ్యవస్థ, పద్ధతుల డివిజన్ పరిశీలిస్తున్నదనీ, ఇలా అందజేయడం ఎంతవరకు అవసరమనే అంశాన్ని కూడా ఆ డివిజన్ యోచిస్తున్నదనీ, ప్రభుత్వం ఆమోదించిన రూపంలో పరిపాలనా సంస్కరణల కమిటీచేసిన సిఫారసులను అమలుపరచడానికి తీసుకోవలసిన చర్యలను కూడా ఈ డివిజన్ చూస్తున్నదనీ ముఖ్యమంత్రి వివరించారు.

క్రమశిక్షణచర్యల విచారణకు ఏర్పడిన ట్రిబ్యునల్ పక్షపాతరహితంగా వ్యవహరిస్తున్నదనీ, 1963 లో 33 సందర్భాలలో విచారణను ట్రిబ్యునల్ పూర్తిచేసి నివేదికలను ప్రభుత్వానికి అందజేసినదనీ వివరించారు.

ఈ ట్రిబ్యునల్ ఇకముందుకూడా ఉండాలనీ, నిఘాసంఘం ఏర్పాటునుగురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నదనీ ముఖ్యమంత్రి తెలియజేశారు.

అవినీతినిర్మూలనసంఘాన్ని గురించి ప్రస్తావిస్తూ 1961 ఫిబ్రవరిలో ఇదినెలకొల్పబడినదనీ ప్రధానకార్యదర్శికి దీనిపై ప్రత్యక్ష అధికారం కలదనీ, జిల్లాస్థాయిలలో ఈ సంఘం ఉద్యోగులు ఆధునికపద్ధతులను ఉపయోగిస్తూ అవినీతినిర్మూలనకు కృషిచేస్తున్నారనీ ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

వివిధశాఖలు తనకు పంపిన విషయాలను విచారించడమేగాక, వివిధ ఆధారాలనుండి రహస్యంగా సమాచారాన్ని సేకరించి ఈ సంఘంవిచారణ జరుపుతున్నదనీ ముఖ్యమంత్రి వివరించారు.

అవినీతి నిర్మూలన కార్యక్రమంలో వివిధ శాఖల అధిపతులు బాధ్యతతో వ్యవహరించునట్లు చేయుడానికై వివిధ శాఖలలో విడివిడిగా అవినీతి నిరోధక కమిటీలను ఏర్పరచడం జరిగింది. ఈ కమిటీలకు సెక్రటరీలుకాని, డిప్యూటీ కార్యదర్శులుకాని అధ్యక్షులుగా వుంటారు. ఈ కమిటీలు ఆ యా శాఖల నిర్వహణ పద్ధతినిగురించి తగిన సమాచారాన్ని అందజేస్తూ అవినీతి నిరోధక సంస్థకు తోడ్పడగలవు.

వివిధ శాఖలలో వున్న అవినీతిని తగ్గించడానికై అవినీతినిరోధకసంస్థ దర్యాప్తును సాగిస్తున్నది. అవినీతి నిరోధక సంస్థ బాధ్యతలు ఎక్కువయినందున ఇతర డిపార్టుమెంటులనుండి సీనియర్ ఉద్యోగులను ఇందులో నియమించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రతిరాష్ట్రంలోను సమర్థవంతమైన అవినీతి నిరోధక సంస్థను ఏర్పాటు చేయడం కేంద్ర ప్రభుత్వ ఆశయం.

సమాచారశాఖ గురించి ప్రస్తావించి "ఆంధ్రప్రదేశ్" పత్రిక తెలుగులో 14 వేల కాపీలు అమ్ముడుపోతున్నవని ముఖ్యమంత్రి వివరించారు. 1964—65 లో కర్నూలు, ఆదిలాబాద్ జిల్లాలలో సమాచార కేంద్రాలను స్థాపించనున్నామని ముఖ్యమంత్రి తెలియజేశారు.

డాక్యుమెంటరీ ఫిల్ములు

రాష్ట్ర సమాచారశాఖవారు తయారుచేసే డాక్యుమెంటరీ ఫిల్ములను సినిమాథియేటర్లన్నిటా ప్రదర్శింపచేయడానికి ఏర్పాట్లు జరిగినవని ముఖ్యమంత్రి అన్నారు. గ్రామ పాలంటీర్ల దళం'పై ఒక డాక్యుమెంటరీ తయారయినదనీ, ఏప్రిల్‌నాటికి అన్ని థియేటర్లలోను దీనిని ప్రదర్శించనున్నామని తెలియజేశారు.

1964—65 లో సుమారు ఆరు డాక్యుమెంటరీఫిల్ములనుతయారుచేయడానికిప్రభుత్వం పూనుకొనగలదని అన్నారు. కూచిపూడి నృత్య విధానంపై ఒక డాక్యుమెంటరీని తయారుచేయడానికి భారత ప్రభుత్వం నిర్ణయించిందని ముఖ్యమంత్రి వెల్లడిచేశారు.

హైదరాబాదులో పౌరరక్షణ శిక్షణసంస్థ పేరిట ఒక కొత్తసంస్థను ఒకదానిని ఏర్పరచడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సంస్థలో పౌరరక్షణ అధికారులకు తగిన శిక్షణ యిస్తారు.

రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం తీసికుంటున్న చర్యలు గురించి ముఖ్యమంత్రి అనేక వివరాలను అందజేశారు.

సభాహక్కుల తీర్మానాలు

ఉపసంహరణకు స్పీకర్ అనుమతి

హైదరాబాద్, మార్చి 25:— తణుకు, అనంతపురం అడిషనల్ డిస్ట్రిక్ట్ మునిసిఫ్ మేజిస్ట్రేట్లపై, ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. సుందరయ్య, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు ప్రతిపాదించిన సభాహక్కుల తీర్మానాలను ఉపసంహరించుకోడానికి నేడు అసెంబ్లీలో స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అనుమతించారు.

తణుకునుంచి, అనంతపురంనుంచి సమాచారాలు తమకు అందినవని స్పీకరు చెప్పారు. శాసనసభ్యుడు శ్రీ ఎస్. ఆర్. దాట్లకు శిక్ష విధించబడినట్లు తర్వాత మార్చి 31 వరకూ జైలుపై విడుదలచేయబడినట్లు తణుకు మేజిస్ట్రేటు వ్రాశారన్నారు. శ్రీ టి. నాగిరెడ్డి శిక్ష విషయం అనంతపురం మేజిస్ట్రేటు వివరించారు. అసెంబ్లీ సభ్యుల అరెస్టులు, శిక్షల విషయం సకాలంలో స్పీకరుకు తెలియపర్చాలని, న్యాయశాఖాధికారులను ఆదేశించాలని హైకోర్టు రిజిస్ట్రార్‌కు ప్రభుత్వం వ్రాయగలదని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారన్నారు.

తణుకునుండి ఈ ఉదయం టెలిగ్రాం అందినదని శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు.

సభాహక్కుల తీర్మానాల విషయంలో స్పీకరు ఏమిచేశారో తెలుసుకోదలిచామని శ్రీ సుందరయ్య అన్నారు.

తణుకు, అనంతపురం, ఎ. డి. ఎం. ఎం. లపై సభాహక్కుల తీర్మానాలకై రెండు నోటీసులను శ్రీ సుందరయ్య ఇచ్చారని, అసెంబ్లీలో నిన్న నోటిమాటగా నోటీసు ఇచ్చిన శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య తణుకు ఎ. డి. ఎం. ఎం. పై లిఖితపూర్వకంగా ఒక నోటీసు యిచ్చారని స్పీకర్ చెప్పారు.

శాసనసభ్యుల హక్కుల విషయంలో ఉదాసీనవైఖరిని వ్యక్తపరిచే అధికారులను మేలుకొల్పడానికి ప్రధానంగా ఈ తీర్మానాలు ఉద్దేశించబడినవని శ్రీ సుందరయ్య చెప్పారు. రాజ్యాంగంలో నిర్దేశించబడిన పరిమితులలో సర్వస్వతంత్రాధికారంగల సంస్థగా పనిచేయవలసిన అసెంబ్లీని, ప్రభుత్వం ఆఫీసర్లు, ప్రజలు గౌరవించాలని దాని హక్కులను సంరక్షించి తీరాలని అన్నారు. సభాహక్కుల విషయంలో అసెంబ్లీ నిబంధనలు అమలుజరిగేటట్లు హైకోర్టుకు నచ్చచెప్పడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోగలదని ఆశిస్తున్నా నన్నారు.

ఇటువంటి లోపాలు తిరిగి జరుగకుండా ప్రభుత్వం చర్యతీసుకోదలచిందా, లేదా అనే విషయం తెలుసుకోదలిచామని నేషనల్ డెమొక్రాట్స్ నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాధం అడిగారు.

స్పీకర్ : ఏమిచర్య తీసుకోవలసి ఉంటుంది ? మేజిస్ట్రేట్లు న్యాయశాఖ క్రిందకు వస్తారు.

శ్రీ తెన్నేటి : న్యాయశాస్త్ర సంబంధమైన విషయాలలో వారు హైకోర్టుకు సబార్డినేట్లు ఆయినప్పటికీ ప్రభుత్వం పరిపాలనా సంబంధమైన చర్య తీసుకోవచ్చు. వారిపై డిసిప్లినరీ కంట్రోల్ పోలీసుశాఖ చేతిలో ఉన్నదిగా.

స్పీకర్:—నాకు ఈ విషయం స్పష్టంగా తెలియదు.

శ్రీ ఆర్. దశరథరామరెడ్డి:— అసలు ఇది హక్కుల తీర్మానంక్రిందకు రాగలదో లేదో తెలుసుకోవాలి. సభ్యులు ప్రస్తావించే హక్కులు కామన్స్‌సభ సాంప్రదాయం అనుసరించి— పేర్కొనబడుతున్నవా లేదమన శాసనసభ రూపొందించిన నిబంధనల అనుసరించి ఇది జరుగుతున్నదా అన్నది ప్రధాన సమస్య.

స్పీకర్:— కామన్స్‌సభ సాంప్రదాయాల నుండి ఉదహరించలేదని మీరు అభిప్రాయపడుతున్నారు. శాసనసభ్యుల అరెస్టు జరిగినప్పుడు అనుసరించవలసిన పద్ధతి గురించి ప్రభుత్వం ఉత్తరువులను జారీచేసింది.

శ్రీ దశరథరామరెడ్డి:— అలాంటి పరిస్థితులలో ప్రభుత్వ ఉత్తరువులను ఉల్లంఘించినట్లే కాగలదు. హక్కుల ఉల్లంఘన ప్రసక్తి అప్పుడు వుండదు.

ఈ సందర్భంలో 'మేయో' 'పార్లమెంటరీ విధానం' గ్రంథంనుండి కొన్నిభాగాలను స్పీకర్ ఉదాహరించారు.

స్పీకర్:—ఇది సభ హక్కులకు సంబంధించినదే.

శ్రీ బ్రహ్మానందరెడ్డి:— సభ్యులు వెలిబుచ్చిన అనుమానాలపై వెంటనే నిర్ణయం తీసికోవలసిన అవసరం లేదు. హైకోర్టు రిజిస్ట్రార్‌తో, క్రింది ఉద్యోగులను సరిగా వ్యవహరించునట్లు చెప్పవలసిందని తెలియజేస్తాను.

ఇకముందు యిలాంటి సంఘటనలు జరుగకుండా ప్రభుత్వం చూడగల దని ముఖ్యమంత్రి హామీ యిచ్చారు.

స్పీకర్:—నిబంధనలు అనుసరించవలసిన బాధ్యత మేజిస్ట్రేట్లపై వుంది.

ముఖ్యమంత్రి:—ఈ విషయాన్ని పరిశీలిస్తాను.

శ్రీ సుందరయ్య:—సభాహక్కుల గురించి రాజ్యాంగంలో స్పష్టంగా పేర్కొనడం జరిగింది.

ముఖ్యమంత్రి:— ఇది మీ అభిప్రాయం కావచ్చు. మీరుమాత్రమే సరిగా వ్యవహరిస్తున్నారనుకోవడం పొరపాటు.

శ్రీ తెన్నేటి:—సభాహక్కులకు ఈ వివాదం సంబంధించినదా అన్న అనుమానంతో ముఖ్యమంత్రి వాదిస్తున్నారు. ముఖ్యమంత్రిప్రకటన మరింత వివాదాన్ని సృష్టించవచ్చు.

ముఖ్యమంత్రి:— నా ప్రకటన స్పష్టంగా వుంది. ఇక్కడ అనుమానాలకు తావులేకుండా చేశాను. తమక్రింది ఉద్యోగులు సరిగా వ్యవహరించునట్లు చూడాలని హైకోర్టు రిజిస్ట్రార్‌కు తెలియజేయగలనని నేను చెప్పాను. నేను సమస్యను మరింత గందరగోళపరచడానికి ప్రయత్నించడంలేదు. సభాహక్కుల విషయంలో మన పద్ధతినే అనుసరించడం మంచిది.

శ్రీ సుందరయ్య:— సభాహక్కుల గురించి ఎక్కడనుండి ఈ అనుమానాలు వచ్చాయి ? ఇప్పుడు మనముందున్న సమస్య హక్కులకు సంబంధించినదా కాదా అన్నది వేరే విషయం. కాని సభాహక్కుల గురించి ఎట్టి అనుమానాలు వుండకూడదు.

శ్రీ లచ్చన్న:— సభాహక్కులకు భంగం కలిగిందని బుజువయింది కాబట్టి, నిర్ణయాన్ని ఆలస్యం చేయరాదు.

శ్రీ కె. యల్. నరసింహారావు:— ఆంధ్రప్రదేశ్ ఏర్పడకముందు నన్ను అరెస్టుచేసినప్పుడు స్పీకర్‌కు తెలియజేయలేదు. అప్పుడు సభాహక్కులసంఘానికి నా సమస్యను నివేదించారు. ఆంధ్రప్రదేశ్ అవతరణవరకు ఆ కమిటీనిర్ణయం చేయలేదు. ఆంధ్రప్రదేశ్ అవతరణ జరిగిన అనంతరం సబ్‌ఇన్‌స్పెక్టర్‌ను పిలిపించి, శాసనసభలో మందలించడం జరిగింది. అందుచేత ప్రస్తుతం సభాహక్కులకు భంగం కలిగిందనడంలో సందేహంలేదు.

ఈ సందర్భంలో శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రసంగించడానికి ప్రయత్నించారు. ఈ సందర్భంలోస్పీకర్ జోక్యం కలిగించుకొని సభాహక్కుల విషయంలో తనకు అనుమానం లేదని స్పష్టం చేశారు.

సభాహక్కుల విషయంలో తనకు కూడా ఎట్టి అనుమానం లేదని, అయితే అనుసరించవలసిన పద్ధతి గురించే తనకు అనుమానం కలదని ముఖ్యమంత్రి వివరించారు.

సభాహక్కుల గురించి ముఖ్యమంత్రి అనుమానాన్ని వ్యక్తం చేశారని శ్రీ నాగిరెడ్డి అన్నారు. దీనికి సమాధానమిస్తూ అనుమానాన్ని వ్యక్తం చేసినది శ్రీ దశరథరామిరెడ్డి అని స్పీకర్ అన్నారు.

శ్రీ నాగిరెడ్డి:—సభాహక్కుల భంగం గురించి ముఖ్యమంత్రికి స్పష్టమైన అభిప్రాయం లేదు.

స్పీకర్:—సభాహక్కుల భంగం గురించి నేను రూలింగ్ యిస్తాను.

శ్రీ సుందరయ్య:— హక్కుల సమస్య ముఖ్యం కాదు. ఇకముందు యిలాంటి సంఘటనలు జరుగకుండా చూడవలసిందని హైకోర్టు రిజిస్ట్రార్‌కు ప్రభుత్వం తెలియజేయడం చాలు.

ముఖ్యమంత్రి:— రిజిస్ట్రార్‌కు ఈవిషయం తెలియజేయగలనని హామీయిస్తున్నాను.

తరువాత కొంతసేపు చర్చఅనంతరం హక్కుల తీర్మానాల ఉపసంహరణకు స్పీకర్ అనుమతించారు.

ఉరవకొండకు మంచినీటి సరఫరా సౌకర్యం

మంత్రి హామీ

హైదరాబాదు, మార్చి 24:— అనంతపురం జిల్లాలోని ఉరవకొండ పట్టణంలో మంచినీటి సౌకర్యం కలిగించడానికై ప్రభుత్వం మూడు లక్షల రూపాయలను కేటాయించగలదని పంచాయితీరాజ్, ప్లానింగ్‌మంత్రి శ్రీ చెన్నారెడ్డి శ్రీ నందా నారాయణప్ప నాయకత్వాన వచ్చిన ప్రతినిధివర్గానికి హామీయిచ్చారు.

1964—65 ... గలమని, వీలయినంతత్వరలో ఉరవకొండనగరానికి నీటిసరఫరా సౌకర్యాన్ని కలిగించగలమని మంత్రి ప్రతినిధులతో చెప్పారు.

జమ్మూ-కాశ్మీర్ రాజ్యాంగ సవరణబిల్లు

శ్రీనగర్, మార్చి 24:— రాష్ట్ర అధినేత పేరును, ప్రభుత్వ అధినేత పదవుల పేర్లను మార్చడానికి వీలుకలుగచేసే ఒక బిల్లును రాష్ట్ర శాసనసభ ప్రస్తుత సమావేశంలో ప్రవేశపెట్టగలదని భావించబడుతున్నది.

శాసనసభలో ప్రవేశపెట్టిన తర్వాత ఈ బిల్లు సెలక్టు కమిటీకి పంపబడవచ్చును. సెలక్టు కమిటీ తన నివేదికను వచ్చే సారి శాసనసభ సమావేశం అయేనాటికి ప్రభుత్వానికి సమర్పిస్తుంది.

కాశ్మీర్ అసెంబ్లీహాలులో బాంబు ప్రేలుడు

జమ్మూ, మార్చి 24:— రాష్ట్ర శాసనసభ హాలులో నేటిరాత్రి గం. 11 లకు ఒక బాంబు ప్రేలుడు సంభవించింది.

ఈ ప్రేలుడును గూర్చి పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

భట్నగర్ స్మారక బహుమతులు

న్యూఢిల్లీ, మార్చి 24:— 1960—62 సంవత్సరాలలో, విజ్ఞానశాస్త్రవిషయాలలో ప్రవీణతను చూపినందుకు ఈ క్రిందివారికి శాంతి స్వరూప్ భట్నగర్ బహుమతులు లభించినట్లు నేడు ప్రకటించారు.

ఈ బహుమతులను విజ్ఞాన, పరిశ్రమల పరిశోధక మండలి ఆమోదించింది. 1960 భౌతికశాస్త్రం: డాక్టర్ ఎం. జి. కె. మీనన్, రసాయనశాస్త్రం: డాక్టర్ టి. ఆర్. గోవిందాచారి, జీవశాస్త్రం: ఆచార్య టి. ఎస్. సదాశివన్, ఇంజనీరింగ్: శ్రీ హెచ్. ఎన్. సేత్నా. 1961: శ్రీ జి. ఎన్. రామచంద్రన్, డాక్టర్ శ్రీమతి అసిమా ఛటర్జీ, డాక్టర్ ఎం. ఎస్. స్వామినాథన్, డాక్టర్ ఆర్. బి. అరోరా. 1962: డాక్టర్ ఎస్. సి. భట్టాచార్య, శ్రీ ఎం. ఎం. సూరి.

ఈ బహుమతులుపొందినవారికిపదివేల రూపాయలు చొప్పున రొక్కంగా ఇవ్వబడుతుంది.

చలనచిత్రాల ఎన్నిక

(1 వ పేజీ తరువాయి)

(మలయాళం) చిత్రాలు యోగ్యతాపత్రాలు యివ్వబడినవి.

కేంద్ర, రాష్ట్ర 'అవార్డ్ కమిటీ సిఫార్సు'లపై భారత ప్రభుత్వం ఈ అవార్డులను ప్రకటించింది. మార్చి 2 వ తేదీ నుంచి 24 వ తేదీ వరకు కమిటీ న్యూఢిల్లీలో సమావేశమైంది.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, మార్చి 24:—

క్రితం క్లోజింగ్	33.85
నేటి ఓపెనింగ్	33.60

హైదరాబాద్, ఆంధ్ర మహిళా సభలో ఇ. ఎస్. ఎల్. సి., హెచ్. ఎస్. సి. విద్యార్థినులకు వీడ్కోలు జరిగిన సందర్భంలో ఏర్పాటైన ప్రదర్శనలలో పి. కామేశ్వరి ఎరుకుల సాని వేషంతో ప్రేక్షకులను ఆనందింపచేసినప్పటి చిత్రం

కేరళ అసెంబ్లీలో పి. యస్. పి కమ్యూనిస్టు సభ్యుల వాకౌట్

తిరువేంద్రం, మార్చి 25:— కేరళసభలో ప్రజాసోషలిస్టు పార్టీ సభ్యుడు శ్రీ కె. చంద్రశేఖరన్, కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ యన్.గోపాల్ కురూప్ ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానాలను స్పీకరు త్రోసిపుచ్చినందున ప్రజాసోషలిస్టు, కమ్యూనిస్టుపార్టీల సభ్యులు నేడు వాకౌట్ చేశారు.

డాంగే లేఖలపై కమ్యూనిస్టుపార్టీలో కల్లోలం

న్యూఢిల్లీ, మార్చి 25:— జైయిల్‌నుంచి తనను విడుదలచేసినట్లయితే తన సహకారాన్ని అందజేయగలనని హామీయిస్తూ శ్రీ ఎస్. ఎ డాంగే 20 సంవత్సరాల క్రితం అప్పుడు అధికారంలోఉన్న ప్రభుత్వానికి వ్రాసినటుగా చెప్పబడుతున్న కొన్ని లేఖల విషయంపై భారత కమ్యూనిస్టుపార్టీలో ప్రస్తుతం తీవ్రకలోలమేఘాలు ముసురుకుంటున్నాయి.

పార్టీ కేంద్ర సెక్రటేరియట్ ఇటీవల ఒక ప్రకటన చేస్తూ ఈ లేఖలు కేవలం 'ఫోర్జరీ'లు మాత్రమేనని, నిజానికి ఆటువంటి లేఖలు ఎన్నడూ వ్రాయబడలేదని స్పష్టంచేసింది.

ఈ ప్రకటన జరిగినది మొదలుకొని అనేకమంది పార్లమెంటుసభ్యులు ఆదితరులు జాతీయ దారిత్రకపత్రాలు భద్రంచేయబడిన కార్యాలయభవనానికి వెళ్ళి పాతడాక్యుమెంట్లకోసం గాలింపుసాగించినట్లు తెలుస్తున్నది. వారిలో కొందరు వెల్లడించిన సమాచారం ప్రకారం నిజంగా కొన్ని లేఖలు అటువంటివి కనిపించాయట. వాటిలో అధమం నాలుగు లేఖలు డాంగే దస్తూరీలో ఉన్నట్టు తెలుస్తున్నది.

కమ్యూనిస్టుపార్టీలో శ్రీ డాంగే నాయకత్వాన్ని వ్యతిరేకిస్తున్న వర్గంవారికి ఈ లేఖలకు సంబంధించిన వార్తలు కొత్త వూపిరి కల్పించినట్టు కూడా తెలుస్తున్నది. అతివాదవర్గీయులమని చెప్పుకుంటున్న ఈ వర్గంవారు పార్టీనాయకత్వంలోపూర్తిమార్పు తీసుకునిస్తే తప్ప తాము పూరుకొనేది లేదని బాహాటంగా ప్రకటిస్తున్నారు కూడా.

పార్టీని 'సెక్టేరియన్' దోరణిలో నడుపుతున్నారని అంటూ గతంలో కూడా ఈ వర్గం వారు డాంగేను, ఆయన అనుయాయులను విమర్శిస్తూవచ్చారు. అవుతో సంప్రతించకుండా పార్టీ సెక్రటేరియట్ ఇప్పుడు ఇటువంటి ప్రకటనచేయుడంవల్ల మొత్తంపార్టీ దానికి బాధ్యతవహించవలసినపరిస్థితిని సృష్టించినట్లు అయిందని ఇప్పుడు వీరు వాదిస్తున్నారు.

శ్రీ డాంగే నాయకత్వంవహిస్తున్న మితవాదవర్గంలో అనేకుగలరాజకీయ, సిద్ధాంతసంబంధమైన కారణాలను ప్రధానంగా దృష్టిలో ఉంచుకొని కొందరు అతివాద వర్గనాయకులు చర్యలు సాగించినట్టు తెలుస్తున్నది. వారిలో ఒక నాయకుడు కొన్నిరాష్ట్రాలకు వెళ్లి అతివాదవర్గాన్ని సమర్థించే పార్టీసభ్యులతో సమాలోచనలు జరిపారుకూడా.

పార్టీనాయకత్వాన్ని మార్చడానికి సంఘటిత కృషి జరగాలని ఈ వర్గంవారు నిర్ణయించినట్టు భావించబడుతున్నది. ఈ సందర్భంలో 'సెంటరిస్టు'వర్గంవారితోపాటు, మితవాదవర్గానికి చెందినవారుకూడా శ్రీ జ్యోతిబాసు, శ్రీ ఇ. ఎమ్. ఎస్. నంబూద్రిపాద్ మొదలైనవారు తమను బలపర్చవచ్చునని వారు ఆశిస్తున్నారు.

ప్రజాస్వామ్యపూర్వకమైన పార్టీపద్ధతులలో తమకు న్యాయంజరుగకపోయిన పక్షంలో, పార్టీని విడిచిపెట్టడంతప్ప గత్యంతరంలేదని పార్టీప్రతినిధి ఒకరు అన్నారు.

దీనికితోడు, పార్టీ లోపల్లోపల తీవ్రస్థాయిలో ప్రచారం జరుగుతూ ఉంది. పార్టీ కేంద్ర కార్యవర్గాన్ని, జాతీయకౌన్సిల్‌ను వెంటనే సమావేశపర్చాలని కోరేసూచనలు కూడా కనిపిస్తున్నాయి.

సెక్రటేరియట్ సమావేశం ముగిసిన వెంటనే ఈ నెలలో మాస్కోకు వెళ్లిన పార్టీ ఆధ్యక్షుడు శ్రీ డాంగేకు ఈపరిణామాలనుగూర్చి తెలియజేసినట్టు, ఈ వారాంతానికి ఆయన ఇక్కడికి తిరిగి రానున్నట్టు తెలుస్తున్నది.

యు. పి. శాసనసభ చర్చ వివరాలు

పరిశీలనకై ఢిల్లీకి రికార్డులను పంపుతున్నట్లు వార్త

ఢిల్లీ, మార్చి 25:— ఉత్తరప్రదేశ్ శాసనసభ చర్చవివరాలున్న రికార్డులు యింకా కేంద్ర ప్రభుత్వానికి చేరలేదు. న్యాయశాఖ, శాసనసభల మధ్య ఏర్పడిన వివాదంలో అటార్నీజనరల్ పరిశీలన నిమిత్తం ఈ రికార్డులను పంపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

అసెంబ్లీ గ్యాలరీ

సభా హక్కులకు సంబంధించిన ఒక సంశయ మేఘం యిట్టే యివాళ శాసనసభలో తటుక్కున దట్టంగా కమ్ముకునివచ్చి కాసేపు ఉభయ పక్షాల మధ్య వాగ్వాద వర్షాన్ని ఉరుములతో కురిపించి, ముఖ్యమంత్రిగారు ఇడకు హామీ పవనాన్ని సముదాయించేసరికి విచ్చిపోయి మళ్ళీ ఆకాశం నిర్మలమైంది. ఇద్దరు సభ్యుల అరెస్టుల సమాచారాన్ని ఇద్దరు మేజిస్ట్రేట్లు నిర్ణీతమైన కాలంలో స్పీకరుగారికి అందజేయక పోవడాన్ని పురస్కరించుకుని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు, శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యగారు, తీసుకువచ్చిన సభాహక్కుల తీర్మానాలనుండి ఈ అనుమాన మేఘగర్జనం, వాగ్వాద వర్షధారలు ఉత్పన్నమయ్యాయి. అటు దారి, ఇటు దారి, ఉభయ పక్షాలవారి చర్చ ఘాటుఘాటుగా నడిచి ఒక పతక స్థాయికి వచ్చింది.

ఈ విధమైన సంఘటనలు యికముందు పునరావృత్తం కాకుండా వుండేందుకు వారు తగిన కట్టుదిట్టాలు చేయాలని హైకోర్టు రిజిస్ట్రార్ గారిని కోరగలిగామని ముఖ్యమంత్రిగారు హామీ యిచ్చారు. మబ్బు విచ్చిపోయింది.

సభలో ఎంతటి క్లిష్ట విషయం గూర్చి చర్చ జరుగుతున్న సమయంలోనైనా మంత్రిగారు ఎంతో నిబ్బరంతో నిదానంతో వ్యవహరిస్తారు. ఒక మంచి ఉన్నత స్థాయికి చెందిన న్యాయవాది లాగా, ఎంతటి చిక్కుముడినైనా అతి సులువుగా విప్పగలరు. ఆయన సమాధానం చెప్పే రీతికూడా ఒక సామాన్య రైతుకుకూడా అర్థమయ్యేటట్టు అతి నిరాడంబరంగా ఉంటుంది. సూటిగా, ముక్తసరిగా, డొంక తిరుగుడు లేకుండా ఉంటాయి ముఖ్యమంత్రిగారి సమాధానాలు.

ఇవాళ శాసనసభలో ఒక కాల్ఎటెన్షన్ తీర్మానంపై చర్చ జరుగుతున్నప్పుడు 'రోషోమోన్' అనే ఒకజపానీస్ చిత్రం జ్ఞాపకం వచ్చింది. సత్యాన్ని మానవుడు సంపూర్ణంగా చూడలేడు. సత్యాన్ని ఒక ప్రక్కనుండి మాత్రమే చూడగలడు అన్నది 'ఈ రోషోమోన్' చిత్రంలోని ఇతివృత్తానికి ముఖ్యసూత్రం. భద్రాచలం పోలీసు స్టేషనులో జరిగినట్టు చెప్పబడుతున్న ఒక ఉదంతాన్ని పురస్కరించుకొని శ్రీ సుందరయ్యగారు ఈ కాల్ ఎటెన్షన్ నోటీసును ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొని వచ్చారు.

ఒక వ్యక్తిని మూడు రోజులపాటు లాకప్‌లో

[మిగతా 1 వ కాలంలో]

మతకల్లోలాల నివారణ చర్యలు

రాజకీయపక్షాల నాయకులతో శ్రీ నందా సంప్రదింపులు

న్యూఢిల్లీ, మార్చి 25:— మతకల్లోలాలను నివారించడానికి తీసుకోవలసిన చర్యలను గురించి పార్లమెంటులోని వివిధరాజకీయపక్షాల నాయకులతో నిన్న యిక్కడ హోం మంత్రి శ్రీ నందా ఇంకా సంప్రదింపులను జరిపారు.

పార్లమెంటు సభ్యుల సూచనలను త్వరలో ప్రకటిస్తారు.

అరబ్ రిపబ్లిక్ తొలి వైస్-ప్రెసిడెంట్

కయిరో, మార్చి 25:— యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ నాసర్ కొత్త మంత్రి వర్గాన్ని ఏర్పాటుచెయ్యవలసినదిగా శ్రీ ఆలీ సబ్రీని కోరడమేగాక, ఫీల్డ్ మార్షల్ అబ్దుల్ హకీం అమెర్‌ను తొలి వైస్ ప్రెసిడెంటుగా నియమిస్తూ ఒక ఉత్తరువుచేశారు. దీనినిబట్టి ఏమైనా వివరీతపరిస్థితులు ఏర్పడితే పార్లమెంటు కొత్త ప్రెసిడెంటును ఎన్నుకొనేలోపుగా వైస్ ప్రెసిడెంట్ 60 రోజులపాటు తాత్కాలికంగా అధ్యక్షుడుగా వ్యవహరించవచ్చు.

కార్మిక శాఖ డిమాండ్లకు అసెంబ్లీ ఆమోదం

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాదు, మార్చి 25:— రాష్ట్ర శాసనసభలో కార్మికమంత్రి శ్రీ గురుమూర్తి నేడు ప్రసంగిస్తూ ఐ. యు. టి. యు. సి.తో పారిశ్రామిక ఒడంబడిక కుదిరిందని ప్రకటించారు. కార్మికశాఖ పద్దులపై చర్చకు సమాధానమిస్తూ మంత్రి ఒడంబడిక విషయాన్ని వెల్లడి చేశారు.

ఈ ఒడంబడిక అనుసరించి 650 మంది కార్మికులను రిట్రెంచిచేయాలన్న ప్రతిపాదనను యజమానులు ఉపసంహరించుకుంటారు.— అయిదు సంవత్సరాలపాటు ఒడంబడిక అమలులో వుంటుంది. కార్మికులందరకు ప్రతిసంవత్సరం ఒకనెల మూలవేతనాన్ని మాత్రమే బోనస్‌గా చెల్లిస్తారు.

కార్మికుల వేతనాలను నిర్ణయించుటలో వేతన నిర్ణాయక సంఘాల క్రిందకువచ్చే పరిశ్రమలు, కనీసవేతనాలచట్టం క్రిందకు వచ్చే పరిశ్రమలుగా రెండువిభాగాలు చేయడం జరిగిందని మంత్రి తన ప్రసంగంలో పేర్కొన్నారు.

రాష్ట్రంలో వేతననిర్ణాయక సంఘాలు నిర్ణయించిన జీతాలస్కేళ్లను సిమెంటు, టెక్స్టైల్స్, యితర పరిశ్రమలలో అమలుజరిగిన వని మంత్రి పేర్కొన్నారు.

కంట్రాక్టు కూలీలు, అవారీల విషయంలో రెండు సలహాసంఘాలను ప్రభుత్వం ఏర్పరచిందని, మొదటిసంఘం నివేదిక సమర్పించుటలో ఆలస్యం జరిగిందని అన్నారు.

కార్మిక సంక్షేమాధికారులు పరిశ్రమల యజమానుల ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నారనుట నిజంకాదని అన్నారు.

మంత్రి ప్రసంగం అనంతరం కార్మికశాఖ డిమాండ్లను అసెంబ్లీ ఆమోదించింది.

పరిపాలన సంస్కరణల సంఘం ఏర్పాటు

అనధికారులతో వారం పది రోజులలో జరుగగలదని ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, మార్చి 25:—

"అనధికారులతో కూడిన ఒక పరిపాలనాసంస్కరణల సంఘాన్ని వారం పదిరోజులలో ప్రభుత్వం నియమిస్తుంది. అందులో కొంతమంది అధికారులుకూడా ఉంటారు. ఆ సంఘం తన నివేదికను అయిదారు మాసాలలో సమర్పించవలసి ఉంటుంది."

ఈ విషయాన్ని ఈ రోజున ఇక్కడ అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలసమయంలో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు. టోటెన్‌హాం పద్ధతిని ప్రవేశ పెట్టే ప్రతిపాదన ఏమీలేదని శ్రీ రామచంద్రరావ్ దేశపాండేకు (స్వ. పా) ముఖ్యమంత్రి తెలియజేశారు. అయితే, ప్రస్తుత విధానాలను మెరుగు పర్చడానికి సూచనలుచేయడానికి ఉద్దేశించబడే పరిపాలనాసంస్కరణలసంఘం టోటెన్‌హాం పద్ధతిని కూడా పరిశీలించగలదని అన్నారు.

స్వర్గీయ పొట్టి శ్రీరాములు స్మృతిచిహ్నంగా మౌనాన్ని పాటించే విషయమై ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వదలచుకోలేదనీ, ఏటా జనవరి ముప్పైన మృతవీరులనందరినీ స్మరించడం జరుగుతుందని శ్రీ పోతుల గున్నయ్యకు (కాం) మంత్రి చెప్పారు.

తెలంగాణా ప్రాంతీయసంఘానికిఎగ్జిక్యూటివ్ అధికారాలు లేవని, విద్యుచ్ఛక్తి, రోడ్లు వంటి కొన్ని పనులకు ఆ సంఘం సిఫార్సుచేస్తుందని, వాటిని ఆమోదించడం అమలుపరచడం జరుగుతుందని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యకు (స్వ) ముఖ్యమంత్రి తెలియజేశారు.

నాలుగవతరగతి ఉద్యోగుల విర్మీత ప్రయాణపు అలవెన్సును ప్రభుత్వం పెంచదలచుకోలేదని శ్రీ డి. సీతారామయ్యకు (సి. డి. ఎల్. ఎప్) ముఖ్యమంత్రి చెప్పారు. ఆ ఉద్యోగుల విజ్ఞాపన అందిన పిమ్మట ఈ విషయంలో ఏమీచేయదలిచారని మద్రాస్, మైసూరు ప్రభుత్వాలను రాష్ట్ర ప్రభుత్వం అడిగిందని,ఏమీ చేయడంలేదని వారు సమాధానం పంపారని చెప్పారు. ఈ విషయం జాయింట్ సిబ్బంది కౌన్సిల్‌లో కూడా తేబడిందని, వివిధశాఖలనుంచి వివరాలు సేకరించగలనని అక్కడ ప్రధానకార్యదర్శి వాగ్దానంచేశారని అన్నారు.

శ్రీ వి. సత్యనారాయణ, శ్రీ స్వర్ణ వేమయ్య, శ్రీ వి. విశ్వేశ్వరరావులకు సమాధానమిస్తూ ఈ అలవెన్సులను నిర యించబడిన అనంతరం ధరలు పెరిగినమాట నిజమేనని ముఖ్యమంత్రి అంగీకరించారు.

ప్రణాళికలో ప్రత్యేకంగా చేర్చిన పథకాలకయ్యే పెట్టుబడి ఖర్చుకు లభ్యపడే నిధులను దృష్టిలో నిడుకొని ఆ యా సంవత్సరపు బడ్జెట్ అంచనాలను ఖరారుచేసే సమయంలో బహిరంగమార్కెట్ లో ఏటా సేకరించవలసిన అప్పుల విషయం నిర్ణయించడం జరుగుతూ ఉంటుందని శ్రీ ఎ. సర్వేశ్వరరావుకు (సి. డి. ఎల్. ఎఫ్.) ముఖ్యమంత్రి తెలియజేశారు.

నాన్ గెజిటెడ్ ఆఫీసర్ల, ఉపాధ్యాయుల జీతాల స్కేళ్ళను 1959, 61 లలో సవరించినందున వాటిని ఇంకా పెంచే ప్రతిపాదన ఏమీలేదని శ్రీ కె. అప్పలనాయుడుకు (కాం) ముఖ్యమంత్రి చెప్పారు. వాటిలోని అసంగతాలను సర్దుబాటు చేయడం జరిగిందన్నారు. సెక్రటేరియట్, నాన్ సెక్రటేరియట్ శాఖల వేతనాలలో గల ప్రస్తుత తేడాను ఆయన సమర్థించారు. ప్రతి రాష్ట్రంలోనూ ఈ రకం తేడాలు ఉన్నవని, ఉద్యోగాలలోకి తీసుకోవడంలోనే అట్టి తేడా ఉన్నదని, సెక్రటేరియట్ లో ఉద్యోగానికి పట్టభద్రుడే అర్హుడని, ఇతర శాఖలలో ఉద్యోగాలకు మెట్రిక్యులేట్లను కూడా తీసుకుంటారని, ముఖ్యమంత్రి వివరించారు.

1953 సెప్టెంబరు 30 నాటికి అవిభక్త మద్రాసు రాష్ట్రంలో బహిరంగ మార్కెట్‌లో సేకరించిన అప్పులు, కేంద్రప్రభుత్వం నుండి లభించిన అప్పుల ను తాత్కాలికంగా మద్రాసు, ఆంధ్ర, మైసూరులకు కేటాయించడం జరిగిందని శ్రీ వజ్రవేలు చెట్టికి (సి. డి. ఎల్. ఎఫ్) ముఖ్యమంత్రి చెప్పారు.

ఆంధ్రకు రు. 33.16 కోట్లు,మద్రాసుకు రు. 59.64 కోట్లు, మైసూరుకు రు. 1.11 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు.

వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వోద్యోగులకు అడ్వాన్సులు యిచ్చే ప్రశ్నను ప్రభుత్వం తిరిగి పరిశీలించగలదని, శ్రీ కె. గోవిందరావుకు (సి. డి. ఎల్. ఎఫ్.) ముఖ్యమంత్రి తెలియజేశారు.

బాగా పనిచేస్తున్న సహకార లిఫ్టు ఇరిగేషన్ సంఘాలకు ప్రాథమిక భూమి తనఖా బ్యాంకుల ద్వారా దీర్ఘకాలపు అప్పులను ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్రభూమి తనఖాబ్యాంక్ (హైదరాబాద్) ఇచ్చేందుకు ఉద్దేశించబడిన ప్రతిపాదనను సహకార సంఘాల రిజిస్ట్రారు పరిశీలిస్తున్నారని శ్రీ కె మారారెడ్డికి (స్వ. పా.) ముఖ్యమంత్రి చెప్పారు.

హైదరాబాద్‌లోని ప్రభుత్వోద్యోగుల వినియోగదారుల సహకార స్టోర్సులో 1963 ఏప్రిల్ లో దొంగతనం జరిగి అపహరింపబడిన 11,000 వేల రొక్కం ఆచోకీతెలియరాలేదని, ఇంకా దర్యాప్తు జరగాలని సిటీ మెజిస్ట్రేట్ ఉత్తర్వుచేశారని శ్రీ టి. కె. ఆర్. శర్మకు (ఎన్. డి.) ముఖ్యమంత్రి చెప్పారు.

హైదరాబాద్ అగ్రికల్చరల్ కో ఆపరేటివ్ అసోసియేషన్ వ్యవహారాలను చక్కపరచే విషయంలో తగు చర్య తీసుకునే అధికారం సహకార సంఘాల రిజిస్ట్రారుకు ఇవ్వబడిందని శ్రీ కె. రాజమల్లుకు (కాం) శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు.

శాస్త్రీయ సంగీతాన్ని బహుళ ప్రచారంలోకి తెచ్చే సందర్భంగా సాంకేతిక విద్యాశాఖ డైరెక్టర్ సమర్పించిన ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నవని శ్రీ పి. వి. సత్యనారాయణరాజుకు (కాం) విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు చెప్పారు.

జాతీయ క్రమశిక్షణ పథకం క్రింద ఆంధ్రప్రదేశ్‌లో ట్రెయినింగు కేంద్రాన్ని నెలకొల్పే విషయాన్ని శ్రద్ధగా ప్రభుత్వం పరిశీలిస్తున్నదని శ్రీ పెటబావయ్యకు (కాం) విద్యామంత్రి చెప్పారు.

తెలంగాణా ప్రాంతంలోని హైస్కూళ్ళలో సైన్సు, లెక్కల ఉపాధ్యాయుల కొరత కలదని శ్రీ కె. గురుస్వామిరెడ్డికి (సి. డి. ఎల్. ఎఫ్) విద్యామంత్రి చెప్పారు.

ఈ కొరతను తీర్చడానికి ఆంధ్రప్రాంతం నుంచి వ్యక్తులను నియమించాలని ప్రభుత్వం ఉత్తర్వు చేసిందన్నారు.

ఎస్. ఎస్. యల్. సీ వరకు బాలికలకు ఉచిత విద్య

1964—65 నుండి ఎస్. ఎస్. ఎల్. సి. వరకూ బాలికలకు ఉచితవిద్య గరపబడుతుందని శ్రీ ఎన్. వెంకటస్వామికి విద్యామంత్రి చెప్పారు. నాలుగవ ప్రణాళికలో బాలురకు ఉచిత విద్యాసౌకర్యం కలుగజేసే విషయం పరిశీలనలో కలదన్నారు.

పంచాయితీ సమితులు, బ్లాకులు ఏర్పాటు చేసిన ఫలితంగా ఏర్పడిన పరిస్థితిదృష్ట్యా, రాష్ట్రములోని రేంజ్ హెల్తు ఇనస్పెక్టర్ల ఉద్యోగాలను రద్దుచేసే ప్రసక్తి ప్రభుత్వం పరిశీలనలో కలదని శ్రీ పి. నారాయణరెడ్డికి (స్వ. పా.) ఆరోగ్య మంత్రి శ్రీ శివరామప్రసాద్ చెప్పారు. అయితే హెల్తు యినస్పెక్టరు ఇతరశాఖలలో చేరవచ్చుకోగలరన్నారు.

కల్తీ ఆహార పదార్థాల నమూనాలు పరీక్ష చేయడం విషయంలో మొదటి తరగతి పంచాయితీల అవసరాలను హైదరాబాద్ లోని ప్రివెంటివ్ మెడిసన్‌సంస్థ తీర్చలేకుండాఉన్నందున దానిని ప్రభుత్వం అభివృద్ధిపర్చదలచిందని శ్రీ సత్యనారాయణ రాజుకు ఆరోగ్య మంత్రి చెప్పారు.

ప్రస్తుత గృహనిర్మాణ వ్యవహారాల బోర్డును ప్రభుత్వం పునర్నిర్మించదలచిందని శ్రీ అయ్యపురెడ్డికి (కాం) మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య చెప్పారు.

ఆంధ్రలోని 49 మునిసిపాలిటీలలో 41, తెలంగాణాలోని 23 సిటీ మున్సిపాలిటీలలో తొమ్మిది స్వయంపోషకంగా ఉన్నవని డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావుకు (కాం) మున్సిపల్ పరిపాలనా శాఖమంత్రి చెప్పారు.

భవనాలలోని 'ఫ్లాట్ ఓనర్ షిప్' పద్ధతిని దుర్వినియోగపర్చడాన్ని నివారించడానికి శాసనం చేయాలని, రాష్ట్రానికి ఇండియా ప్రభుత్వం సలహా యిచ్చిందని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యకు (స్వ) మున్సిపల పరిపాలనాశాఖ మంత్రి చెప్పారు. ఈ విషయం ప్రభుత్వం పరిశీలనలో కలదన్నారు.

ఖమ్మంలో నీటిసరఫరా అభివృద్ధి పథకం

ఖమ్మం పట్టణంలో నీటి సరఫరాలు అభివృద్ధి పర్చడానికి రు. 14 లక్షల ఖర్చుతో ఒక పథకం చేపట్టబడిందని, శ్రీ ఎస్. ప్రసాదరావుకు (సి. డి ఎల్. ఎఫ్) మంత్రి చెప్పారు. ఇండియా ప్రభుత్వం నుంచి సాంకేతిక మంజూరు లభింపగానే పరిపాలనా సంబంధమైన మంజూరు లభ్యపడగలదని మంత్రి అన్నారు. ఇందుకు అప్పుడు అయిదు లక్షల రూపాయలు మంజూరు చేయబడిందని తృతీయ ప్రణాళిక ఆఖరుకు ఈ పథకం పూర్తి కావచ్చుని అన్నారు.

జొన్నవాడ దేవస్థానం విషయంలో శ్రీ వేమయ్య అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, అందుకు సమాధానం సభకు సమర్పించబడిందని దేవాదాయశాఖా మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి చెప్పారు.

ఆ సమాధానం అక్కడ లేదని, కొందరు సభ్యులు పేర్కొన్నారు. ఆ సమాధానం 'హౌస్

రాంచీ జిల్లాలో మామూలు పరిస్థితి

రాంచీ, మార్చి 25:— ఒరిస్సాలోని సుందర్‌ఘర్ జిల్లా సరిహద్దులోని గెరా, సెన్మార్ గ్రామాలలో విల్లమ్ములను ధరించిన ఆదివాసి గుంపుల వల్ల సంభవించిన కొన్ని విధ్వంసక చర్యలు మినహా రాంచీ జిల్లాలో అంతటా పరిస్థితి మామూలు స్థాయిలోనే ఉన్నదని నిన్న ఇక్కడకు సమాచారం అందింది. ఆ అల్లరిగుంపులు కొండలలోకి పారిపోయినట్లు కూడా తెలియచేయబడింది.

దుండగుల బారికిగురైన గ్రామాలకు పోలీసు దళాలను పంపారు. ఆ ప్రాంతంలో బీహార్ సహకారాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ బాగే పర్యటన చేసి ఉన్నారు.

రాంచీ పట్టణంలో పరిస్థితి మామూలుగానే ఉన్నది.

జంషెడ్‌పూర్ స్థితి

పశ్చిమబెంగాల్ ప్రాంతాలలోని చాలామంది అల్పసంఖ్యాకవర్గాలవారిని భద్రతా ప్రదేశాలలోని రెండు శిబిరాలకు తరలించారని జంషెడ్‌పూర్‌నుంచి పి. టి. ఐ. విలేఖరి వార్తనంపారు. వారిలో కొందరు స్వగృహాలకు తిరిగి పంపుతున్నారని అధికార వార్తలవల్ల తెలిసిందని, నిన్నటినుంచి జంషెడ్‌పూర్‌లో కర్ఫ్యూ కాలపరిమితిని మరికొంత సడలించడం జరిగిందని, అయితే కర్ఫ్యూ ఉత్తర్వు మార్చి 26 వరకూ పొడిగించారని కూడా అనిపిస్తున్నారు.

సైనికుల గస్తీచర్యలు

రూర్కేలా, జర్సుగూడా, సుందర్‌ఘర్, రాజ్‌గంగ్‌పూర్ పట్టణాలలో సైనిక, సాయుధ పోలీసు దళాలు ఇంకా గస్తీ చర్యలను కొనసాగిస్తున్నవని కటక్‌నుంచి పి. టి. ఐ. విలేఖరి వ్రాస్తున్నాడు. కొన్ని గంటలు మినహా ఈ పట్టణాల్లో కర్ఫ్యూ ఇంకా అమలులోనే ఉన్నదని కూడా తెలియజేస్తున్నాడు.

పశ్చిమ బెంగాలులో 30వేలమంది పాకిస్తానీలు

కలకత్తా, మార్చి 25:— 1964 జనవరి ఒకటవ తేదీనాటికి పశ్చిమ బెంగాలులో ప్రయాణ అనుమతి యోగ్యపత్రాలుగల పాకిస్తానీలు దాదాపు 30 వేలమంది ఉన్నారని పశ్చిమబెంగాల్ జైళ్ల మంత్రి శ్రీ జగన్నాథ్‌కోలే నేడు శాసనసభలో తెలియచేశారు.

ప్రయాణఅనుమతి యోగ్య పత్రాలులేకుండా అదే తేదీనాటికి పశ్చిమ బెంగాలులో దాదాపు 4,720 మంది ఉన్నారనీ, వారి విషయమై ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటున్నదనీ శ్రీ కోరే పి. ఎస్. పి. సభ్యుడు శ్రీ నరేంద్ర నాథ దాస్ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

'టేబుల్' మీద ఉన్నదీ, లేనిదీ, అసెంబ్లీ సిబ్బందిచే స్పీకరు వెతికించారు. అది అక్కడ ఉంచబడనట్లు కనుగొనబడింది.

స్పీకరు మంత్రిని ఉద్దేశించి : టేబుల్‌పై ఉండకుండానే అక్కడ ఉంచినట్లు మీరు చెబుతున్నారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి : ఈ రోజున అక్కడ ఉంచబడని పక్షంలో రేపు వుంచగలరు.

శ్రీ పి. సుందరయ్య : అటువంటి ఎందర్పులలో స్పీకరు చర్య తీసుకోవాలి.

స్పీకరు: ఇది సహించరాని **విషయం.**

ఆర్. ఎస్. ఎస్. నాయకునిపై రాష్ట్ర బహిష్కరణ ఉత్తరువు

పాట్నా, మార్చి 25:— హజారీబాగ్‌నుండి రాంచీకి సోమవారంరాత్రి కారులో వెడుతుండగా పోలీసులచే నిర్బంధించబడిన రాష్ట్రీయస్వయంసేవక్‌సంఘనాయకుడు శ్రీ ఎం. ఎస్. గోల్వాల్కర్ గతరాత్రి విడుదలచేయబడ్డారనీ, ఆయన పై బీహారు రాష్ట్రంలో ప్రవేశింపరాదనే నిషేధాజ్ఞ జారీచేయబడిందని యిచటకుచేరిన విశ్వసనీయవార్తలు తెలియజేస్తున్నవి.

హజారీబాగ్ డిప్యూటీకమీషనరుచే శ్రీ గోల్వాల్కర్‌పై రాష్ట్ర బహిష్కరణోత్తరువు జారీచేయబడింది. శ్రీ గోల్వాల్కర్ గతరాత్రి బొంబాయి మెయిలులో హజారీబాగ్‌నుండి బయలుదేరారు. ఆయన బొంబాయివెళ్ళేదీ లేక నాగపూర్‌కు వెళ్ళేదీ తెలియదు.

జపాన్ హోంమంత్రి రాజీనామా

అమెరికన్ రాయబారిపై జరిగిన హత్యాప్రయత్నం కారణంగా

టోకియో, మార్చి 25:— జపాన్‌లోని అమెరికన్‌రాయబారిపై నిన్న జరిగిన హత్యాప్రయత్నానికి రాజకీయంగా బాధ్యత తనదేనని ఒప్పుకొంటూ జాపనీస్ హోంమంత్రి శ్రీ తకాషి కయాకావా నేడు రాజీనామా యిచ్చారు.

కత్తిపోటు దెబ్బతిన్న అమెరికన్‌రాయబారి యిప్పుడు 'కులాసాగా' వున్నారనీ, నేటిరాత్రిగాని, రేపుగాని ఆసుపత్రినుంచి విడుదల కావచ్చుననీ తెలుస్తున్నది.

తామరకు లిచెన్‌సా

సుప్రసిద్ధమైన జర్మన్ విధానం ప్రతిచోటా డాక్టర్లు సిఫారసు చేస్తారు. ఈ క్రిందివాటికి నిరపాయకరమూ అమోఘము అగు శీఘ్రమైనది

- పుళ్లు
- కాలివ్రేళ్ల మధ్యపాసిన పు
- మడమపగుళ్లు
- చాకలి గజ్జి
- మొటిమలు ఇంక ఇతర చర్మరోగములు

అసలు జర్మన్ సూత్రాన్ని అనుసరించి ఇండియాలో పేరిచే తయారు చేయబడును

ది డాలర్ కంపెనీ

337, తంబుచెట్టి స్ట్రీటు, మద్రాసు-1

పెద్ద కెమిస్టులు అందరివద్ద లభించగలదు

33DOL-1 TG

"మా రాష్ట్రంమీద మాకు అభిమానం లేదా? మానవత్వానికి భంగకరంగా ప్రవర్తించాలా!"

ఎన్. టి. రామారావు

మన రాజధాని హైదరాబాదు చిత్రపరిశ్రమాభివృద్ధిపట్ల నాం ప్రస్తావన 1 ఏప్రిల్ 1964 'నటన' పత్రికలో చదవండి. కాపీలకై పాఠకులు, ఏజెంట్లు ముందుగా రిజర్వుచేసుకోండి

వివరాలు : 'నటన' హైదరాబాదు—20.

తామర,గజ్జి,తదితర చర్మవ్యాధులకు శక్తివంతముగాపనిచేయు

రింగోజోన్

ఆయింట్‌మెంట్ లేక లోషను

RINGOZONE

జాన్ కెమికల్ కంపెనీ, బొంబాయి-13

సంగ్రహ ప్రకటనలు

కావలెను

స్త్రీగ్రాఫ్ ట్రెయినింగుకు అభ్యర్థులు కావలెను. ఉచితవసతి. వెయిటింగ్ ఉచిత వేతనము, రైల్వేలో సదుపాయము... నిబంధనలు ఇంగ్లీషులో వ్రాయండి

Principal, Modern Railway Telegraph College, Ambala City.

ఇల్లు అమ్మకము

గుంటూరు, పొత్తూరివారి తోట 1 వ లైనులో ఉన్న లింగిసెట్టి రామయ్యగారి యిల్లు అమ్మబడును. వివరములకు :

యల్. వి రమణయ్య

క్లర్క్, విజయవాడ మునిసిపాలిటి

ఔషధములు

నారసింహ లేహ్యం

మేహ రోగాలు హరించి, రక్త వీర్యవృద్ధిని చేయును. 20 తు. రు. 3—50 పోస్టేజీ ప్రత్యేకం వి.పి.పి. అండుకో, పెరిదేపి, నెల్లూరు జిల్లా

ప్రకటనలు

జాండ్రపేట గ్రామ పంచాయతి

ది 27—3—64 మధ్యాహ్నము 2 గం. నుండి గుంటూరుజిల్లా బాపట్లతాలూకా జాండ్రపేట గ్రామపంచాయతి తాలూకు మార్కెట్లు, బండ్లస్థానము, జంతువధశాలలలో రుసుములు వసూలుచేసుకొను హక్కును బహిరంగముగా పంచాయతీ కార్యాలయములో వేలంవేయబడును. వివరములు పంచాయతి పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

(సం) ఎస్. నరశింహులు,
కార్యనిర్వహణాధికారి.

గన్నవరంతాలూకా నాగవరప్పాడు గ్రామకాపురస్థులు, శ్రీ శీతేపల్లి వెంకటశీతారామయ్య, నా క్లయింట్లగు తన తల్లి, భార్య యొక్క మనవర్లి వగైరాల హక్కులు భంగపర్చు దురుద్దేశంతో రా. పుష్పాలకు పశవర్తిమై తన అస్తులను లాలూచీగా అన్యాక్రాంతపర్చు ప్రయత్నంలో నున్నట్లు తెలిసినది. క్రయ, తాఖా, దీర్ఘకవుళ్లు వగైరా అన్యాక్రాంతములు చెల్లవనిన్నీ నా క్లయింట్ల హక్కులను బాధింపవనిన్నీ యిందుమూలంగా తెలియచేయడమైనది.

ఉండేరు సత్యనారాయణ,
అడ్వకేటు, విజయవాడ

టెండరు

వెలిగండ పంచాయత్ సమితి బ్లాక్

కనిగిరి తా., నెల్లూరు జిల్లా.

Chit Notice No. 4/1963-64
Dated 17-3-64

నాగిరెడ్డిపల్లివద్ద ప్రయిమరీహెల్తుసెంటర్ బిల్డింగు నిర్మాణమునకు సీల్డు టెండర్లు వెలిగండ్ల బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్సుచే 10—4—64 ప. 3 గం.వరకు వెలిగండ్ల పంచాయతీసమితిలోను, హైవేస్‌డిపార్టుమెంటులోను, పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంటులోను, జిల్లాలోని జిల్లాపరిషత్‌లోను తమపేర్లు నమోదు చేయించుకున్న రిజిస్టర్డు కంట్రాక్టర్ల నుంచి తీసుకొనబడి అదేరోజు సా. 4—30 గం. కు తెరవబడును.

1. నాగిరెడ్డిపల్లిలో ప్రయిమరీహెల్తుసెంటర్ బిల్డింగు నిర్మాణం.

ఎస్టిమేటు : రు. 38,000
కంట్రాక్టువిధము : ఎల్. ఎస్.
ధరావతు సొమ్ము డిపాజిటు : రు. 760—
షెడ్యూలు ఖరీదు : రు. 10—20.
టెండరు కాలపరిమితి : 6 నెలలు.

2. టెండరు షెడ్యూలు పైన తెలిపిన ప్రకారం సదరు ఖరీదు రూపాయకు 2వ.పై. అంతున అమ్మకంపన్నుతోకలిపి చెల్లించి7—4—64 నుంచి 9—4—64వరకు ఆఫీసువేళలలో వెలిగండ్ల పంచాయత్‌సమితి ఆఫీసు హెడ్ క్లార్కునుంచి పొందవచ్చును. సదరుమొత్తములుమొందుగా రెండువిడివిడిచలానులద్వారా "Panchayat Samithi General Funds, Veligandla" and "XII-A Sales tax (central tax)" హెడ్‌క్రిందనున్న ఎదురుగా చెల్లించి దరఖాస్తుమీద టెండరు షెడ్యూలు పొందవలెను.

3. టెండరు షెడ్యూల్సుకు దరఖాస్తులు 6—4—64 వరకు తీసుకొనబడును.

4. పైన తెలిపినప్రకారం ధరావతుసొమ్ము డిపాజిటు కనిగిరి సబ్ ట్రెజరీలో "Veligandla Panchayat Samithi General Funds" కు చెల్లించి సదరు చలాను టెండరు షెడ్యూల్సుకు జతపరిచి పంపవలెను.

(సం) ఎస్. మాలెకొండయ్య,
బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు.

In the Court of the Visakhapatnam Estates Abolition Tribunal District Court—T.O.P. 43/64

1. ఎ. ఎస్. పి. నరశింగరావు,
2. ఎ. వి. ఎల్. నారాయణస్వామి—పిటీషనర్లు.
1. శ్రీమతి పూసపాటి అచ్యుతయ్యమ్మ వగైరా రెస్పాండెంట్లు

పైనెంబరు పిటీషనున్ను భీమునిపట్నం తా. నరసాపురం అగ్రహారం శ్రీ గిడ్డువేంకట వారు తీవికోగా అందుకుగాను యిచ్చిన కాంపెన్సేషన్ మొత్తములో 1 వ పిటీషనరు రు. 11,780—00 లున్నూ, 2 వ పిటీషనరు, రు. 3,820—00 లున్నూ రాబట్టుకొనుటకు పై నెంబరు పిటీషను దాఖలుచేసియున్నందున యెవరికిఎట్టి ఆక్షేపణలున్నయెడల 1—4—64 తేదిని పగలు 11 గంటలకు హాజరయి మనవి చేసుకోవలయును.

M. R. R. MADHAVA RAO,
Petitioners' Advocate.

విశాఖపట్నం, 16—3—64.

పాలిసీ పోయినది

లైఫ్ ఇన్స్యూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

(1956 జీవితభీమా కార్పొరేషన్ అక్టు క్రింద స్థాపించబడింది)

మచిలీపట్టణం డివిజనల్ ఆఫీసు.

నోటీసు

క్రొంటమనేని బసవపున్నయ్యగారి జీవితముపై మచిలీపట్టణం డివిజనల్ ఆఫీసుచే జారీచేయబడిన 12849882 నంబరు పాలిసీపోయినదని తెలుపబడినందున యీ తేదీ లగాయితు ఒక నెలలోగా మాకెట్టి ఆక్షేపణలు చేరనిచో డూప్లికేటు పాలిసీ జారీచేయబడునని యిందుమూలముగా తెలియపరచడమైనది.

(సం) పి. ఎస్. సుందరం
డివిజనల్ మేనేజరు.

మచిలీపట్టణం, 26—3—64.

నోటీసు

నల్లగొండ సబార్డినేట్ జడ్జి కోర్టులో

ఓ. ఎస్. నం. 18 ఆఫ్ 1964.

కొణుదుల కొండారెడ్డి—వాది.

ఎదిరి

స్టేటు మరియు ఇతర 13గురు—ప్రతివాదులు చవ్వా ఈశ్వరరెడ్డికి, సన్ ఆఫ్ రంగారెడ్డి, పిలాయి, జమ్మలమడుగు తా., బైరెడ్డి నారాయణరెడ్డికి సన్ ఆఫ్ బి. సి. వెంకటరెడ్డి, జంబులదిన్నె, అర్వ రామిరెడ్డికి సన్ ఆఫ్ చెంచిరెడ్డి, జంగలపల్లి., బైరెడ్డి వెంకటరామిరెడ్డికి, సన్ ఆఫ్ పెదసుబ్బారెడ్డి, ఆర్/ఒ. పెద్దముడియం, కడసాని శివరామిరెడ్డికి సన్ ఆఫ్ రామలింగారెడ్డి, ఆర్/ఒ, గజగొడూరు, కడసాని మునిరెడ్డికి, సన్ ఆఫ్ సుబ్బారెడ్డి, ఆర్/ఒ జంగలపల్లి.

లెక్కల పరిష్కారం నిమిత్తం పైన తెలిపిన వాది దావాచేసినందున, ఈ కోర్టులో మీరు స్వయంగాగాని, దావాకు సంబంధించిన ముఖ్య ప్రశ్నలకు సమాధానము చెప్పగలిగిన క్రమముగా ఇన్‌స్ట్రక్టు చేయబడిన ప్లీడరుద్వారాగాని, అట్టి ప్రశ్నలకు సమాధానము చెప్పగల మరియొక వ్యక్తితోగాని, క్లెయిముకు సమాధానంచెప్పే నిమిత్తం 28—3—64 ఉ. 10—30 గం.కు హాజరుకావలసిందిగా యిందుమూలముగ మీకు సమను ఇవ్వబడినది. దావా తుదిపరిష్కారముకు గాను మీరు హాజరయేందుకు తేదీ నిర్ణయింపబడినందున, ఆరోజు మీరు మీ డిఫెన్సుకు ఆధారపడే అందరు సాక్షులను, డాక్యుమెంట్లను హాజరుపెట్టవలెను.

పై తేదీన మీరు హాజరుకానియెడల మీ పరోక్షమున దావా విచారింపబడి తీర్మానింపబడునని మీకు యిందుమూలముగా తెలియపరచడమైనది.

పై తేదీలోగా సర్వీసుకు మీరు అడ్రెసు దాఖలుచేయనియెడల మీ డిఫెన్సు కొట్టివేయబడునని కూడా తెలుసుకునేది.

(సం) ఎ. వేణుగోపాలరావు,
వాదితంపు అడ్వకేటు.

నల్లగొండ, 3—3—64.

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా, గన్నవరం తాలూకా, కపిలేశ్వరపురంలో వేంచేసియున్న శ్రీ రఘునాయకస్వామివారి దేవస్థానముయొక్క సింహద్వారమునకు అభివృద్ధి పనుల నిమిత్తము మంజూరు కాబడిన పనికి, హిందూ దేవాదాయ ధర్మాదాయ అసిస్టెంటు కమీషనరు బందరు, వారిచే ది 4—4—1964 వ తేదీన మధ్యాహ్నము 2 గం. లోగా సీలు టెండరు తీసుకొనబడును. సదరు టెండర్లు అదేతేదీన 2—30 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. ప్రతి టెండరుదారు 5 పర్సెంటు డిపాజిటు చెల్లించి రసీదు టెండరుతో జతపరచవలయును. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

1. శ్రీ రఘునాయకస్వామివారి దేవస్థానము యొక్క సింహద్వారము అభివృద్ధి చేయుటకు.

ఎస్టిమేటు	రు. 3870—
ధరావతు	రు. 193—50

(సం) వాసిరెడ్డి నారాయణప్రసాద్,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, కపిలేశ్వరపురం.

తుపాకి కాల్పునకు కోయవాని మరణం

పోలవరంప్రాంతంలో ఒకని అరెస్టు

(మన విలేఖరి)

కొవ్వూరు, మార్చి 25 :— పశ్చిమ గోదావరిజిల్లా, పోలవరం శివారు మామిడిగొంది గ్రామం సమీపమందున్న అడవిలో శుక్రవారం రాత్రి మండా పండయ్య అనే అసామీ జోడే ముత్యాలు అనే అతనిని తుపాకితో కాల్చాడని, తత్ఫలితంగా అతడు వెంటనే మరణించాడని ఆరోపింపబడింది.

పైన పేర్కొన్న యిద్దరితోసహా మొత్తం అయిదుగురు కోయలు ఏదుపందివేటకని అడవికి వెళ్ళారనీ, ఆ వేట సందర్భంలో జోడే ముత్యాలు డొంకలో కూర్చుని ఉండగా, అతనిపై పండయ్య తుపాకి కాల్చాడనీ తెలియవచ్చింది.

మరునాడుముత్యాలు శవదహనంచేయబడింది.

ఈ వార్త తెలియడంతోనే పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఆంజనేయులు, సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ ఇ. శ్రీనివాసరావు (కొవ్వూరు) మామిడిగొంది వెళ్ళి లైసెన్సులేని తుపాకిని పండయ్య వద్దనుంచి స్వాధీనం చేసుకుని అతనిని అరెస్టు చేశారు.

జూన్ 1 వ తేదీవరకు దాస్ కమిషన్ గడువు పొడిగింపు

న్యూఢిల్లీ, మార్చి 25:— పంజాబు ముఖ్యమంత్రిపై చేయబడిన నేరారోపణలను విచారించుచున్న దాస్ కమిషన్‌కు యివ్వబడిన గడువు 1964 జూన్ 1 వ తేదీ వరకు పొడిగించబడినదని దేశీయాంగశాఖ ఉపమంత్రి శ్రీ జె. ఎల్. హాతీ నేడు లోకసభలో ప్రకటించారు.

ఇప్పటివరకు జరిగిన పనిని పరిగణనలోనికి తీసుకొనియూ, కమిషన్‌తో సంప్రతించియూ యీ గడువు హెచ్చింపు యివ్వబడిందని శ్రీ ఎ. వి. రాఘవన్‌కు శ్రీ హాతీ వ్రాతపూర్వకంగా తెలియచేశారు.

షిల్లాంగ్‌లో పాక్ హైకమిషన్ కార్యాలయమును మూసివేతసమస్య

ప్రభుత్వం పరిశీలిస్తున్నదని లోకసభలో నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 25:— షిల్లాంగ్‌లోని పాక్ అసిస్టెంట్ హైకమిషన్ కార్యాలయం గూఢచారి కార్యకలాపాలను సాగిస్తున్న వార్తలను గురించి, కార్యాలయాన్ని మూసివేసే సమస్యను గురించి విదేశవ్యవహారాల మంత్రిత్వశాఖ శ్రద్ధతో పరిశీలిస్తున్నదని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో ప్రకటించారు.

ప్రశ్నోత్తరాల సమయం ముగిసిన వెంటనే సభ్యులు కొందరు ఈవిషయంపై వాయిదా తీర్మానాలు, కాల్ అటెన్షన్ తీర్మానాలకు నోటీసు ఇచ్చారని స్పీకర్ తెలియజేసిన మీదట శ్రీ నెహ్రూ ఈ ప్రకటన చేశారు.

షిల్లాంగ్‌లోని పాక్ అసిస్టెంట్ హైకమిషన్ కార్యాలయం గూఢచారి కార్యకలాపాలలో పాల్గొంటున్నట్లు సమాచారంతెలియవచ్చిందని హోమ్ మంత్రి శ్రీ నందా నిన్న ఒక ప్రకటనలో పేర్కొన్నట్లు వెలువడిన వార్తలపై సభ్యులు ఈ తీర్మానాలు ప్రతిపాదించారు.

షిల్లాంగ్‌లోని పాక్ అసిస్టెంట్ హైకమిషన్ కార్యాలయంగూఢచారిచర్యలలోపాల్గొంటున్నట్లు హోమ్‌మంత్రి శ్రీ నందా తన ప్రకటనలో పేర్కొన్నారని శ్రీ ఎస్. ఎన్. ద్వివేది అనగా, విదేశవ్యవహారాల మంత్రిత్వశాఖ ఈవిషయాన్ని పరిశీలిస్తున్నదని ప్రధాని నెహ్రూ చెప్పారు.

షిల్లాంగ్‌లో పాక్ అసిస్టెంటు హైకమిషన్ కార్యాలయం సాగిస్తున్న గూఢచారి చర్యలను అరికట్టడానికి ప్రభుత్వం ఎట్టి చర్యలు గైకొన్నదని, శ్రీ ఆర్. ఎస్. ఎస్. బెనర్జీ ప్రశ్నించారు. కార్యాలయాన్ని మూసివేయించడానికి ప్రభుత్వం యోచిస్తున్నదా అని కూడా ఆయన అడిగారు.

శ్రీ నెహ్రూ దీనికి సమాధానం చెపుతూ ఈవ్యవహారం అంతటిని విదేశవ్యవహారాలమంత్రిత్వశాఖ పరిశీలిస్తున్నదని, ప్రస్తుతానికి ఇతర వివరాలేమీ తాను చెప్పజాలనని అన్నారు.

శ్రీ హేమ్‌బారువా ప్రసంగిస్తూ రాజషాహిలోని భారత అసిస్టెంటు హైకమిషన్ కార్యాలయాన్ని మూసివేస్తున్న సమయంలో షిల్లాంగ్‌లోని పాక్ అసిస్టెంట్ హైకమిషన్ కార్యాలయాన్ని మూసివేయించడానికి భారత ప్రభుత్వం చర్యలు గైకొనగలదా అని తాను ప్రశ్నించాననీ, శ్రీ నెహ్రూ అప్పుడు దానికి సమాధానం చెప్పుతూ, ప్రభుత్వం పరిస్థితిని కనిపెట్టి చూస్తున్నదని, తగిన అదనులో అవసరమైన చర్యలు గైకొనగలదని హామీ ఇచ్చారని, లోకసభకు ఆనాడు ఇచ్చిన హామీని ప్రధాని నెహ్రూ మరచిపోయారేమో తెలుసుకొనగోరుతున్నానని అన్నారు. పాక్ అసిస్టెంట్ హైకమిషన్ కార్యాలయాన్ని మూసివేయడానికి ప్రస్తుతం అది సాగిస్తున్న చర్యలు చాలవా అని కూడా ఆయన ప్రశ్నించారు.

శ్రీ త్యాగి మాట్లాడుతూ హోమ్ మంత్రి శ్రీ నందా నిన్న కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ సమావేశంలో షిల్లాంగ్‌లోని పాక్ అసిస్టెంట్ హైకమిషన్ కార్యాలయం గూఢచారి చర్యలు సాగిస్తున్నట్లు ప్రకటన చేయలేదనిఅటువంటి వార్తలు పత్రికలకు చేరినవని మాత్రమే ఆయన అన్నారని అన్నారు.

ప్రభుత్వం ఈవిషయాన్ని పరిశీలిస్తున్నది కనుక దీనిపై వాయిదా తీర్మానాలను గాని, కాల్ అటెన్షన్ తీర్మానాలనుగాని అనుమతించజాలనని స్పీకర్ ప్రకటించారు.

చిన్న మొత్తాల పొదుపులు పెద్ద పెట్టుబడిగా పెరుగుటకు

బ్యాంక్ ఆఫ్ బరోడాలో పెట్టండి

సేవింగ్స్ అకౌంటుల మీద **3%** వడ్డీ (నూటికి రు. 3 లు)

ఫిక్సెడ్ డిపాజిట్‌లమీద కాలపరిమితినిబట్టి **5%** వడ్డీ (నూటికి రు. 5 లు)

బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్‌లో సేవింగ్స్ అకౌంట్ ప్రారంభించి మీకు అత్యవసరమైన వస్తువులకు సొమ్ము ఆదా చేసుకొనే అవకాశం పొందడానికి ఒకే ఒక్క రూపాయి చాలు. దీంతో బాటే మా సేవింగ్స్ అకౌంట్ కల్గించే ఇతర సౌకర్యాలన్నీ పొందగలరు ... నూటికి రూ 3లు వడ్డీ...సంవత్సరంలో 104 పర్యాయాలు డబ్బు తీసుకోవచ్చు...అల్లా తీసుకొనే డబ్బుకు పరిమితి లేదు...ముందు సూచన అవసరం లేదు! ఈ సౌకర్యాలన్నీ 14 సంవత్సరాల వయస్సు పైబడిన వారందరూ పొందగలరు!

బరోడా బ్యాంక్ ఫిక్సెడ్ డిపాజిట్ మొత్తంమీద మీరు నిరంతర ఆదాయాన్ని సంపాదించుకోవచ్చు. ఇది 1 మొదలు 5 సంవత్సరాల కాలపరిమితికే అనుమతింపబడును. సాలీనా వడ్డీ రెండు దఫాలు చెల్లింపబడును. జూన్ 30 మరియు డిసెంబరు 31 తేదీలలో. 5 సంవత్సరాలకు, దానికి పైబడిన ఫిక్సెడ్ డిపాజిట్‌ల మీద వడ్డీ అధికము, సాలీనా నూటికి రూ 5 లు.

సొమ్ము బదలాయింపులు ఉచితము ఇండియాలో బరోడా బ్యాంక్ నుండి మీ అకౌంట్ సొమ్మును అకౌంటుగల మరో వ్యక్తికి బదలాయించ దలచుకుంటే ఏ అదనపు వార్షిక రుసుములు లేకుండా రోజుకు ఒక్కసారి పెద్ద బ్రాంచీలలో 10,000రూ.లు, చిన్న బ్రాంచీలలో రూ. 2,000 ల వరకు బదలాయించవచ్చు. మా బ్రాంచీలు ఉన్నచోట్ల చెక్కులు, డిమాండు డ్రాఫ్టులు, హుండీలు తదితరములు మా ఖాతాదారులకు ఉచితముగా వసూలు చేయబడును.

పూర్తి వివరాలకు మీ దగ్గరి బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్ వారి బ్రాంచిలో అడగండి

మేము అందచేసే అన్ని సౌకర్యములను గురించిన 'మీ సేవే మా లక్ష్యం' అన్న ఉచిత పుస్తకము కావాలని వ్రాయండి

బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్

(స్థాపితము : 1908) హెడ్ ఆఫీస్ : బరోడా

బ్రాంచీలు : ఇండియాలో 200 పైన బ్రాంచీలుగాక తూర్పు పాకిస్తాన్, లండన్, తూర్పు ఆఫ్రికా, మారిషస్ మరియు ఫిజీ దీవులలో గలవు.

తెల్ల మచ్చలకు ఉచిత వైద్యము

శక్తివంతమైన మా ఆయుర్వేద ఔషధము **SAMRAJU** తెల్ల మచ్చలన్నింటిని కొద్ది రోజులలో తొలగించును. సాంఘిక సంక్షేమం కొరకు 1000 రోగులకు ఒక్కొక్క పాకెట్ ఉచితముగా యివ్వబడును. వెంటనే వ్రాయండి.

SHRI NATH CHIKITSALAYA (G), P.O. Lal Bigha (Gaya).

అడ్వర్ టైజ్ మెంట్ నం. (44) 1963-64

ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

గ్రూపు 4 సర్వీసులు (ఎస్.ఎస్.ఎల్.సి. ప్రమాణం) పరీక్ష 1964

ఆంధ్ర ప్రదేశ్ మినిస్టీరియల్ సర్వీస్, ఆంధ్రప్రదేశ్ జుడిషల్ మినిస్టీరియల్ సర్వీస్, ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ సర్వీసులలో ఉద్యోగముల నియామకము.

షెడ్యూలు ప్రకారము ఎంపికద్వారా దిగువ ఉద్యోగముల నియామకమునకు 1964 లో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసుకమిషనుచే జరుప బడు ఎస్. ఎస్. ఎల్. సి. ప్రమాణం పోటీపరీక్షకు ప్రవేశం నిమిత్తం దరఖాస్తులు కోరబడుతున్నవి.

(1) ఆంధ్రప్రదేశ్ మినిస్టీరియల్ సర్వీసులోను, ఆంధ్రప్రదేశ్ జుడిషల్ మినిస్టీరియల్ సర్వీసులోను లోయర్ డివిజన్ గుమాస్తాలు.

(ఏ) సెక్యూరిటీ డిపాజిట్ చేయవలసినవి

(బి) సెక్యూరిటీ డిపాజిట్ చేయనవసరములేనివి.

(2) ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ సర్వీసులోను, ఆంధ్రప్రదేశ్ మినిస్టీరియల్ సర్వీసులోను ఆంధ్రప్రదేశ్ జుడిషల్ మినిస్టీరియల్ సర్వీసులోను టైపిస్టులు, స్టెనో-టైపిస్టులు.

వయస్సు: 1-7-63 నాటికి 18 సం. లకు పైన 25 సం. లోపు.

నియామకమునకు విర్ణయింపబడిన గరిష్ట వయఃపరిమితి షెడ్యూల్డు కులాలకు, షెడ్యూల్డు తెగలకు, లేదా ఏజన్సీ ఏరియాలలో ఆదిమ జాతులకు, వెనుకబడిన తరగతులకు చెందిన అభ్యర్థులకు వర్తించదు. అయితే అట్టివారు జనసాధారణ విద్యార్హతలకంటె హెచ్చుగా సాధారణ విద్యార్హతలు కలిగివుండి నియామకమునకు అన్యథా అర్హతకలిగివుండవలెను. జనసాధారణ విద్యార్హతలకంటె హెచ్చుగా సాధారణ విద్యార్హతలు కలిగియుండక, పై తరగతులకు చెందిన లగరిష్ఠ వయఃపరిమితి సడలింపు వర్తించదు.

అర్హతలు: ఎస్.ఎస్. ఎల్. సి. ప్యాసై ఉండవలెను. లేదా లోగడ హైదరాబాద్ స్టేటులోని హెచ్.ఎస్.సి. హెచ్.ఎస్. ఎల్.సి. 1వ తరగతిలోగాని, 2వ తరగతిలోగాని, 3వ తరగతిలోగాని ప్యాసు, లేదా మద్రాసు, ఆంధ్ర, లేదా ఉస్మానియా యూనివర్సిటీలలో మెట్రిక్యులేషన్ పరీక్ష ప్యాసు, లేదా ఎస్. ఎస్. ఎల్.సి, హెచ్. ఎస్. సి. లేదా హెచ్. ఎస్. ఎల్. సి. కంప్లీటుచేసి, అవసరమైనన్ని మార్కులు తెచ్చుకొనవలెను. లేదా "Instructions etc. Candidates" అనెక్సర్-1లో తెలిపినప్రకారం పైవాటికి సమానమైన యితరఅర్హతలు.

టెంపరరీ గవర్నమెంటు ఉద్యోగులు, సివిల్ సప్లయిస్ డిపార్టుమెంటునుంచి డిశ్చార్జి కాబడినవారు లేదా యింకను పనిచేస్తున్నవారు, యుద్ధం సర్వీసు చేసినవారు (ఐ. ఎస్. ఏ. ఉద్యోగులు సహా) మాజీ-బర్మా గవర్నమెంటు ఉద్యోగులు, డిఫెన్సు డిపార్టుమెంటునుంచి డిశ్చార్జి చేయబడిన సివిలియన్ ఉద్యోగులు, ఇండియా గవర్నమెంటు రేషనింగ్, సప్లయిస్ డిపార్టుమెంటు నుంచి రిట్రెంచి కాబడిన ఉద్యోగులు, ఎస్టేట్సు ఎబాలిషన్ (ట్రిబ్యునల్సు (విజయనగరం, చిత్తూరు) నుంచి రిట్రెంచి చేయబడిన ఉద్యోగులు, జాగీర్దార్సు డిటోసెటిల్ మెంట్ బోర్డు నుంచి డిశ్చార్జి అయిన ఉద్యోగులు, క్రమబద్ధమైన (సాలివడికమీద స్టేటు గవర్నమెంట్ సర్వీసులో యిదివరకేవున్నవారు, వయస్సు విషయములో కొన్ని సౌకర్యములు యివ్వబడుదురు. పాకిస్థాన్ నుంచి వచ్చిన శరణార్థులు, సైన్యము, నౌకాదళము, వైమానికదళం నుంచి డిమోబిలైజ్ చేయబడినవారు కూడా వయస్సు విషయంలోను విద్యార్హతలలోను కొన్ని సౌకర్యములు యివ్వబడతారు. పూర్తి వివరములకు కమీషన్ వారి 'Instructions etc. to Candidates" చూచుకొనవచ్చును.

ఈ పరీక్షకు పర్మనెంట్ సర్వీసులలో వున్నవారు కూడా దరఖాస్తు పెట్టుకొనవచ్చును. వారివిషయంలో ప్రమోషన్‌కు అర్హత సంపాదించడానికిగాని, ట్రాన్స్‌ఫరుకుగాని, ఖాయం చేయబడటానికిగాని హెచ్చురేటు జీతమునకు అర్హత పొందటానికిగాని ఇది ఎస్. ఎస్. ఎల్. సి. ప్రమాణంలో సాధారణ విద్యాపరీక్షగా పరిగణించబడును.

కమిషను ఆఫీసులో దరఖాస్తులు 20-4-64 వరకు తీసుకోబడును.

రుసుము: చెల్లించవలసిన రుసుము రు.10-యుద్ధం సర్వీసు చేసినవారు (ఐ.ఎస్.ఏ. ఉద్యోగులు సహా) షెడ్యూల్డు కులాలకు, షెడ్యూల్డు తెగలకు, ఏజన్సీ ఏరియాలో ఆదిమజాతులకు, ఇతర వెనుకబడిన తరగతులకు చెందిన అభ్యర్థులు రుసుము చెల్లించ నవసరములేదు.

పూర్తి వివరములు, దరఖాస్తు ఫారము, ఉద్యోగం పేరు తెలుపుతూ, చిరునామా వ్రాసిన పూర్యాకవరుమీద 31-3-64 నుంచి హైదరాబాద్-ఎక్సిస్, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సెక్రటరీనుంచి పొందవచ్చును. హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్‌కమిషన్ అసిస్టెంట్ సెక్రటరీకి చెల్లింపబడేట్లు 50 న. పై. కు క్రాసుచేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరు, స్వంత అడ్రసువ్రాసి, 20 న. పై. స్టాంపులు అంటించిన 25 సెం. మీ. × 10 సెం. మీ. గల కవరు, పెదరు రిక్వెస్ట్‌తో జతపరిచి పంపవలెను. వ్యక్తిగా దావములో లేని రిక్వెస్టులు గమనింపబడవు.

శ్రీ అవసరాల సూర్యారావు మృతికి సంతాపం

విజయనగరంలో

విజయనగరం, మార్చి 24 :— ఇక్కడి రావూస్ ట్యుటోరియల్ కాలేజీలో మొన్న శ్రీ అవసరాల సూర్యారావు ఆకస్మిక మరణానికి సంతాప సూచకంగా సంగీత కళాశాల అధ్యక్షులు శ్రీ ద్వారం భావనారాయణరావు అధ్యక్షతన సభ జరిగింది.

శ్రీ ఉపాధ్యాయుల సూర్యనారాయణరావు ప్రసంగిస్తూ, స్వర్గీయ శ్రీ సూర్యారావు ఆయన ,,అవసానకాలం గుర్తెరిగారా''?అన్నట్లుగా,తివారం పనిగట్టుకు ఇక్కడగల తన మిత్రులందరిఇండ్లకు పోయి పలుకరించడం చాలా విడ్డూరంగా అనిపిస్తోందన్నారు. అంతేకాక, శ్రీ సూర్యారావు ఆయనతో ప్రప్రథమంగా వైరాగ్యప్రవృత్తి ఉట్టి పడేలా ప్రసంగిస్తే, కొంత విభ్రాంతి చెందారన్నారు. శ్రీ శ్రీరంగం నారాయణబాబుకూడా ప్రసంగించారు.

మహిళాసమాజంలో

విజయనగరం విజయ మహిళా సమాజము (లేడీస్ రిక్రియేషన్ క్లబ్) శ్రీమతి లక్ష్మీమహంతి అధ్యక్షతన మొన్న సాయంత్రం సమావేశమై, సుప్రసిద్ధ నాటక రచయిత, విమర్శకులు అయిన శ్రీ అవసరాల సూర్యారావు అకాల మరణమునకు తమ గాఢ సంతాపాన్ని వెల్లడిస్తూ తీర్మానించి, ఆయన కుటుంబమునకు సానుభూతి తెలియజేస్తూ తీర్మానించారు.

కౌముదీ పరిషత్తులో

విజయనగరం, మార్చి 24 :— స్థానిక సాహిత్యసంస్థ కౌముదీ పరిషత్తు మొన్న సమావేశమై శ్రీ అవసరాల సూర్యారావుమృతికి సంతాప తీర్మానం కావించి ఆయన ఆత్మశాంతికై కొన్ని క్షణకాలం మౌనం పాటించింది. శ్రీఅవసరాలసాహిత్యసేవను గురించి శ్రీ వసంతరావు వెంకటరావు ఉగ్గడించారు.

శ్రీ విడియాల చంద్రశేఖరరావు సంతాపం

బందరు, మార్చి 24 :— శ్రీ అవసరాల సూర్యారావు మృతికి కృష్ణాజిల్లా పెన్ అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు విడియాల చంద్రశేఖరరావు సానుభూతి ప్రకటించారు.

రాంషా, సోమసుందర్‌ల శ్రద్ధాంజలి

శ్యామలకోట, మార్చి 24 :— శ్రీయుతులు రాంషా, సోమసుందర్ తమ సంతాపాన్ని ప్రకటించారు.

విజయవాడలో

విజయవాడ, మార్చి 24 :— ఇక్కడి నవతా సాహితీ సమితి శ్రీ కప్పగంతుల మురళీకృష్ణ అధ్యక్షతన ఆంధ్రప్రభఉపసంపాదకులు, ప్రసిద్ధ రచయిత శ్రీ అవసరాల సూర్యారావు ఆకస్మిక మరణానికి సంతాపం ప్రకటించి, వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ తీర్మానించారు.

శ్రీకాకుళంలో రెవిన్యూ ఉద్యోగుల క్రీడోత్సవాలు

శ్రీకాకుళం, మార్చి 24:— శ్రీకాకుళంజిల్లా పదకొండవ రెవిన్యూసంఘం ఆటలపోటీలు మొన్న ఇక్కడ పబ్లిక్ సర్వీస్ స్కూలు మైదానంలో కలెక్టర్ పి. వి. రామస్వామి నాయుడు, శిరస్తాదార్ శ్రీ సీతారామమూర్తి, తహశీల్దార్ శ్రీ వరసింహం ల ఆధ్వర్యంలో జరిగాయి. శ్రీ జే. వి. సోమయాజులు ప్రార్థన చేశారు. రెవిన్యూస్టాఫ్ కవాత్ విన్యాసాలు జరిగాయి. కలెక్టర్ శ్రీ ఎస్. కె. మురళీధరరావు వందనం స్వీకరించారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు జిల్లా సూపరింటెండెంట్ శ్రీ జి. హనుమంతనాయుడు అధ్యక్షత వహించారు. శ్రీ మురళీధరరావు మాట్లాడుతూ, అభ్యుదయ కార్యకలాపాలలో రెవిన్యూశాఖకాకం ప్రతిబింబిస్తూ ఉంటుంది. ప్రజాభ్యుదయంకోసం తమ జీవితాన్ని రెవిన్యూ వారు సద్వినియోగించాలన్నారు.

శ్రీమతి విజయలక్ష్మి మురళీధరరావు క్రీడలో నెగ్గినవారికి బహుమతులు పంచారు.

బాపట్ల సమితిలో అభివృద్ధి కార్యక్రమాలకు గ్రాంట్లు మంజూరు

(మన విలేఖరి)

బాపట్ల, మార్చి 23:— బాపట్ల పంచాయితీ సమితి ఇటీవల షేక్ మగ్దూం అధ్యక్షతన సమావేశమై దిగువ తీర్మానాలు చేశారు.

కంతేటివారిపాలెం, అల్లూరు గ్రామాలలో వాన్‌సబ్సిడైజ్‌డు ఆయుర్వేద వైద్యశాలను స్థాపించుట, కప్పలవారిపాలెంలో మంచినీరు రు.50,000 ల ఖర్చుతో కాలిబాడిక వంతెన నిర్మించుట, ఆరుమండలాలనుంచి బోడిపాలెం గ్రామంలోనికి పోవు 2130 అడుగుల పొడవుగల ఖర్చుతో నిర్మించుట, రు.30,000ల ఖర్చుతో వెటలు రోడ్డు రు. 20,000 ల కొమరి గ్రామమునందురు.30,000ల ఖర్చుతో చోడిపాళెం గ్రామంలోను, 50 వేల ఖర్చుతో పంతెనవారిపాలెంలోను, జిల్లెళ్లమూడి గ్రామమందు రు. 40,000ల ఖర్చుతో, అల్లూరు గ్రామమునందును మంచిసీటి పథకం అమలు పరచుట. ఖాజీపాలెం గ్రామమునందు రు. 15,000 ఖర్చుతో ఒక గ్రామీణ పశువైద్యశాలను నిర్మించుట, వెదుళ్లపల్లి గ్రామములో రు. 11,400 ఖర్చుతోను, క్రొత్తసంగయపాలెంలో రు 11,400 ఖర్చుతోను పాఠశాల భవనాలు నిర్మించుట.

తెనాలి, మార్చి 24:— తెనాలి పాలిటెక్నిక్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ వి. జి. మోహన్ రాజ్ షష్టిపూర్తి ఉత్సవం కాలేజీ పుపాధ్యాయసంఘం ఆధ్వర్యాన జరిగింది. సభకు శ్రీ ముక్కపూడి హరిశ్చంద్రప్రసాద్ అధ్యక్షత వహించారు. శ్రీ ఆర్. యన్. కె. శర్మ ప్రార్థన చేశారు. దివ్యజీవనసంఘం అధ్యక్షుడు డాక్టర్‌డి. గోపాల కృష్ణమూర్తి స్వాగతపత్రం సమర్పించారు. శ్రీ యన్. యస్. వి. రావు సందేశములు చదివారు. శ్రీయుతులు యం. తిమ్మరాజు, బి. బి. రామయ్య, వి. విశ్వేశ్వరరావు, జి. చలపతిరావు టి. రామచంద్రరావు, కె. రామచంద్రరావు ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ యం.ఎస్. కృష్ణమూర్తి వందనసమర్పణ చేశారు.

కృష్ణాజిల్లా కేంద్ర గ్రంథాలయ భవనం

బందరులో సేకరణకు సన్నాహం

బందరు, మార్చి 24:— బందరులోని జిల్లా కేంద్ర గ్రంథాలయానికి కావలసిన భవనము కొనటంగాని, క్రొత్తగా నిర్మించేందుకుగాని కావలసిన చర్యలు తీసుకునేందుకు అధ్యక్షునకు అధికారమిస్తూ నేటి మధ్యాహ్నం కృష్ణాజిల్లా లోకలు లైబ్రరీ అథారటీ సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఇందుకు రు. 1,00,000 మంజూరు చేశారు. జిల్లా గ్రంథాలయ అథారటీ అధ్యక్షులు శ్రీ కలపాల సూర్యప్రకాశరావు సభకు అధ్యక్షత వహించారు.

1960లో జిల్లా లైబ్రరీ అథారటీ, విజయవాడలో ఠాగూరు స్మారక గ్రంథాలయ భవనం నిర్మాణానికి అంగీకరిస్తూ, అందుకు కావలసిన రు.50,000 లైబ్రరీ సెస్సును, విజయవాడ మున్సిపాలిటీవద్ద వుంచివున్నారు. మొత్తం లక్ష రూపాయల ఖర్చుతో సదరు భవనాన్ని మున్సిపాలిటీ వారు కట్టదలచిరి. కాలసుండి సేకరించవలసిన స్థలములో నిర్మింపవలసి యున్నది. కానీ, అందు విషయమై యింతవరకూ ఎట్టి చర్యలూ తీసుకోబడియుండనందున మున్సిపాలిటీవద్ద నిల్వయున్న రు. 50,000 సెస్సు ధనము తమ ఖాతాకు జమ కట్టవలసిందిగాను, లైబ్రరీ భవన నిర్మాణానికి కేటాయించిన స్థలము తమ స్వాధీనము చేయవలసినదిగాను, మున్సిపాలిటీని కోరుతూ తీర్మానించారు. తామే విజయవాడలో లైబ్రరీ భవన నిర్మాణ నిర్వహణకు పూనుకోదల్చుకున్నారు ముదినేపల్లి, బంటుమిల్లి, రుద్రపాక, మండవల్లి, అంగలూరు గ్రామాల్లో బ్రాంచి గ్రంథాలయాలు విజయవాడ గవర్నరు పేటలో మహిళా గ్రంథాలయాన్ని క్రొత్తగా స్థాపించుటకు నిర్ణయించారు.

సభ్యులు చేసిన సూచనల ప్రకారం కొడాలి, కంభంపాడు, మానికొండ, వల్లూరు, గ్రామాలలో లైబ్రరీ స్థాపనకు సంబంధించి తీర్మానించారు. ముదునూరు బ్రాంచి గ్రంథాలయములో పిల్లల రిక్రియేషను సౌకర్యములు కల్పించుటకు రు 1,000లు యలమర్రు లైబ్రరీ భవనం మరమ్మత్తుకు రు 4,500 లు మంజూరు చేశారు.

1964—65 బడ్జెటు అంచనాలు కార్యదర్శి శ్రీ వి. చంద్రశేఖరరావుప్రవేశపెట్టగా క్యాపిటల్ ఖాతానుండి క్రొత్తగాకొనుగోలు చేయబోయే గ్రంథాలయానికి రు 2,500 లు కేటాయింపుచేర్చి (రు 7,500 ఆగ్రామస్తులే భరించే పద్ధతిని) ఏకగ్రీవంగా ఆమోదించారు.

బడ్జెట్టు వివరాలు :— ప్రారంభ నిల్వ రు 1,34,448—27, ఆదాయములు రు. 4,30,500—00, ఖర్చులు రు 5,58,000 పోను అంతిమనిల్వ రు 6,948—27 న. పై. చూపబడింది.

జమలో గ్రంథాలయ సెస్సు రు 160000 ఆదాయం. అంతేమొత్తం ప్రభుత్వ గ్రాంటుగాను, విజయవాడమునిసిపాలిటీనుండి ఠాగూరుమెమోరియల్ భవనం నిమిత్తం మినహాయించిన రు. 50 వేలు ఈ విజయవాడ సెస్సుకు ప్రభుత్వం నుండి రావలసిన రు 50 వేలు కూడా చేర్చి జమలో చూపబడింది.

ఖర్చులో సిబ్బంది జీతాలకు రు 140 వేలు టి ఏ లకు రు 15 వేలు, అద్దెలు రు 18 వేలు, స్టేషనరీ ప్రింటింగుకు 10 వేల, కంటింజెన్సీకి 10 వేలు, పుస్తకాలు కొనుగోలుకు లక్ష రూపాయలు, మోటారు వ్యాను కొనుగోలుకు రు 25 వేలు బందరులోజిల్లా గ్రంథాలయ భవనానికి లక్ష, విజయవాడ ఠాగూరుస్మారక భవనానికి రు 50వేలు, నందిగామ గ్రంథాలయానికి 5వేలు కొనూరు బ్రాంచి రూ 2,500 గ్రంథాలయాలకు గ్రాంటులు రు 26,000 కేటాయింపులో ముఖ్యమైనవి.

బడ్జెట్టు ప్రవేశపెడుతూ, విజయవాడలో రిఫరెన్సు గ్రంథాలయం ప్రారంభించబోతున్నదన్నారు

మానవ జీవితంలో రాజయోగ ప్రాముఖ్యత

శ్రీ తటవర్తి వెంకటరత్నం రాజయోగి ప్రబోధము

విజయవాడ, మార్చి 23 :— ''మానవుడు ప్రాణశక్తితో వెలుగొందుతూ ఉంటాడు. ప్రాణము వాయువుపుమీద ఆధారపడి ఉంటుంది. అందువలన ఆ వాయువులు సక్రమమార్గంలో నడవటమే ప్రాణాయామసిద్ధి. ప్రాణాయామ అభ్యాసం తర్వాత మనస్సు ప్రధానస్థానాన్ని పొందుతుంది. మనస్సు నిశ్చల స్థితిని పొంది విజ్ఞానాన్ని పొంద టానికి రాజయోగం రాజబాటవంటిది. మానవుడు విజ్ఞాన్ని పొంది నపలో నిరంతరం ప్రవహించుచున్న ఆనందాన్ని పొందగల్గుతాడు.

ఆహార విహారాలు, ప్రపంచ విషయాలు, విజ్ఞానం, ఆనందం, స్థితప్రజ్ఞత అనేటివి మానవజాతి కోరుతుంది. వీనిని సక్రమమార్గంలో పొంది లోకకల్యాణం గావించటమే యోగశాస్త్రంలోని షట్చక్ర నిరూపణ తెల్పుతుంది.

మానవునిలోగల అజ్ఞానాన్ని రూపుమాపి, జ్ఞానం, ఐశ్వర్యం, ఆరోగ్యం, స్వశక్తి, స్థితప్రజ్ఞత మొందశ్రైనవి సాధించడానికి పూర్వ్యరేతస్కత్వం' అనేది మన ఋషులు కనుగొన్నారు. దానిని భారత దేశంలో విర్చి, స్థితప్రజ్ఞులైన భారతవీరులను సృష్టించుటే యోగశాస్త్రముయొక్క, భారతీయ వేద, విజ్ఞాన ధర్మపరిషత్తు మహాసభ యొక్క ఆశయం.'' అని శ్రీ వెంకటరత్నం రాజయోగి వోరియంటల్ కాలేజీలో జరిగిన మహాసభలో ప్రబోధించారు.

సభకు ఉపన్యాస చక్రవర్తి శ్రీ ప్రభాకర ఉమామహేశ్వర పండితులు అధ్యక్షత వహించారు ఉభయ యోగిగారి సిద్ధవర్చాల్సి గూర్చి శ్రీ ఆమదాలపల్లి సీతారామయ్య, శ్రీ కె. పి. ఎస్. కృష్ణ భగవాన్, ఉప్పులూరి మార్కండేయులు, ప్రభాకర లక్ష్మీనారాయణ, పెండ్యాల వ్రగడ రాధాకృష్ణ శర్మ మున్నగువారు బహు విధాలుగా ప్రశంసించారు.

రూర్కెలాలో ఇటీవల శ్రీ వేదాంతం సత్యనారాయణశర్మ (ఉషాపాత్రధారి) కూచిపూడి నాట్యప్రదర్శనం గావించారు

దాళ్వాపంట వచ్చేవరకు ధాన్య సేకరణ విరమణ

అవసరమని విజ్ఞప్తి

తాడేపల్లిగూడెం, మార్చి 24 :— ''పచ్చి బియ్యానికి కేరళలో మంచి ధర ఉన్నందువల్ల 'అక్కుళ్ళు' ధర బస్తాకు రూపాయి పెరిగింది. ప్రభుత్వం ఎంతసేపు సేకరించవలసిన మొత్తం పట్లనే శ్రద్ధ చూపుతోందికాని, రాష్ట్రంలోని వినియోగదార్ల అవస్థలు గుర్తించడం లేదు. సేకరణకు పనికివచ్చే ధాన్యం రకాలలో దాళవాపంట (యిచట పనికిరానిది) సరిహద్దులలో మార్కెటుకు రానున్నది. కనుక, ఏప్రిల్, మే నెలలు ప్రొక్యూరుమెంటు ఆపుచేసే రాష్ట్రం బయటకు రవాణా, నిరోధిస్తే ధరలు తగ్గే అవకాశం ఉంటుందను కుంటున్నారు.

అక్కుళ్ళు (స్థానికంగా) రు.29, సన్నకృష్ణ కాటుకలు రు. 31—25, అక్కుళ్ళు పచ్చి బియ్యం రు. 43—25, (ఎగుమతి) అక్కుళ్ళు రు. 53—50, ఉప్పుడుబియ్యం అక్కుళ్ళు రు. 49 చొప్పున అమ్ముతున్నారు.

అపరాలు: పెసలు 100 కె. జి. రు. 73, మినుములు రు. 70 నుండి 85, కందులు రు. 64, ఆవాలు రు. 42 నుండి 43, జొన్నలు రు. 38 నుండి 39, సెనగలు 50 కె. జి. రు. 43, ధనియాలు 40 కె. జి. రు. 50 నుండి 52, పునాస మామిళ్లు 77 కె. జి. రు. 90 వేరుశనగ 44 కె. జి. రు. 27—50 నుండి, రు. 28, బెల్లం 3 మణుగు) రు. 20 నుండి 26 చొప్పున ధరలు వున్నాయి.

శ్రీకాకుళంలో శిశు చికిత్సా కేంద్రం స్థాపనకు అవకాశాలు

శ్రీకాకుళం, మార్చి 23:— ప్రపంచఆరోగ్య నిర్వాహణసభ్యులు ఆంధ్రప్రదేశ్ శిశుసంక్షేమ శాఖను రీజనల్ సలహాదారులు డాక్టరు ఎ. ఎం. గేడే-విశాఖ, కె. జి. హెచ్. హాస్పిటల్ డాక్టరు శ్రీమతి లావణ్యముఖర్జీ హైదరాబాద్ నిలోఫర్ హాస్పిటల్ డాక్టరు శ్రీమతి హరిశ్చంద్ర శ్రీకాకుళంవచ్చి జిల్లా వైద్యశాఖాధికారి డాక్టరు ఇ. జి.శాస్త్రితో చర్చలు జరిపారు.

జిల్లా శిశు సంక్షేమ కేంద్రాలు నెలకొల్పే అవకాశాలను పార్వతీపురం, సాలూరు, టెక్కలి తాలూకా కేంద్రాలలో పీడియాట్రిక్ కేంద్రాలు నెలకొల్పే అవకాశాలనుగూర్చి చర్చించారు. శ్రీకాకుళం— హెడ్‌క్వార్టర్సు హాస్పిటల్‌లోకూడా ఇటువంటి కేంద్రం నెలకొల్పి ప్రవీణులైన డాక్టరులను నియమించినట్లయితే హెచ్చుమందికి అందుబాటులో ఉండగలదని వారు సూచించారు.

మచిలీపట్నంలో శ్రీ నేదునూరి కృష్ణమూర్తిగాత్ర కచేరీ

మచిలీపట్నం, మార్చి 24:— నిన్నసాయంకాలం, స్థానిక జిల్లా కాంగ్రెసు భవనంలో శ్రీ సరస్వతీ కళాసమితి ఆధ్వర్యాన విజయవాడ ప్రభుత్వ సంగీతకళాశాల ప్రిన్సిపాల్ శ్రీ నేదునూరి కృష్ణమూర్తి గాత్ర సంగీతకచేరీ జరిగింది. శ్రీ తిరుపతి పన్నారావు(తాడేపల్లిగూడెం) వయోలిన్, శ్రీజంధ్యాల జనార్ధనశాస్త్రి (తెనుకు మృదంగం, శ్రీ టి. వి. సుబ్బారావు కంజీర వాయించారు. సభాంతమున శ్రీ భావరాజు నరసింహారావు(కార్యదర్శి) వందన సమర్పణచేశారు.

తెనుకు బహుళార్థసాధక పాఠశాల వార్షికోత్సవం

తెనుకు, మార్చి 24:— తెనుకు పరిషత్ బహుళార్థ సాధక పాఠశాల వార్షికోత్సవం జిల్లా పరిషత్ కార్యదర్శి శ్రీ డి. రామదాసు అధ్యక్షతన జరిగింది. హెడ్‌మాస్టర్ శ్రీ కర్రి పుల్లయ్య నాయుడు నివేదిక చదివారు. శ్రీయుతులు డి. రామదాసు, పి. వి. రమణయ్య, పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపాల్ వి. జి. మోహన్‌రాజ్, డాక్టర్ తేతలి సత్యనారాయణ ప్రసంగించారు. సెంట్రల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీ పి. బి. రంగారెడ్డి బహుమతులు పంచిపెట్టారు.

రేపల్లెలో ప్రాథమికోపాధ్యాయ సంఘం కార్యవర్గం

రేపల్లె, మార్చి 24 :— రేపల్లె మునిసిపాలిటీ ప్రాథమికోపాధ్యాయ సంఘ సమావేశం నిన్న శ్రీ కె. భాస్కరరావు అధ్యక్షతన జరిగింది. దిగువ కార్యవర్గం ఎన్నుకోబడింది. అధ్యక్షుడు, శ్రీ జె. విల్సన్ ఉపాధ్యక్షుడు: శ్రీ జి. వి. కృష్ణ రావు, కార్యదర్శి: శ్రీ బి. రామలింగయ్య, సహాయకార్యదర్శి: శ్రీ యస్ చంద్రమౌళి, కోశాధికారి: శ్రీ యస్. మాణిక్యమ్మ.

అదనపు భూమిశిస్తుకు వ్యతిరేకంగా 43 చోట్ల సత్యాగ్రహం

17 మంది అరెస్టు

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాద్, మార్చి 24:— అదనపు భూమిశిస్తుకు వ్యతిరేకంగా రాష్ట్రమంతటా నిన్న 43 కేంద్రాలలో సత్యాగ్రహం జరిగింది. ఖమ్మం, నల్లగొండ, మెదక్, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, వరంగల్, విశాఖపట్టణం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, నెల్లూరు, కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాలలో సత్యాగ్రహంజరిగినట్లు వార్తలువచ్చాయి.

దేశరక్షణ నిబంధనలక్రింద ఈ సందర్భంగా 17 మందిని అరెస్టుచేసి నిర్బంధంలో వుంచారు.

జాతీయ సత్యాగ్రహ సమితి తరపున అయిదు కేంద్రాలలో సత్యాగ్రహం జరిగింది. పరకాలవద్ద ఇద్దరు, సోంపేటవద్ద 11 మందిని రక్షణ నిబంధనల క్రింద అరెస్టు చేశారు.

ముఖ్యమంత్రితో చర్చకు శ్రీ గోరా సన్నాహం

విజయవాడ, మార్చి 23:— కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజనాడార్, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, మాజీముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డితో మంత్రుల నిరాడంబరాన్నిగూర్చి ఏప్రిల్ నాలుగవతేదీన విజయవాడలో చర్చించడానికి గోరకు అధికారమిస్తూ ఆంధ్రప్రదేశ్ సత్యాగ్రహసమాజ కార్యవర్గం నిన్నటసాయంటలో సమావేశమై తీర్మానించింది.

కాంగ్రెసు అధ్యక్షునితో మాట్లాడిన తర్వాత ఇతర పక్షాల అధ్యక్ష కార్యదర్శులతో కూడా ప్రజా ప్రతినిధుల నిరాడంబర ప్రవర్తనగురించి సంప్రతించవలసిందిగా శ్రీగోరానుకార్యవర్గం కోరింది. ఈ నెల 13వతేదీ శ్రీ గోరా ముఖ్యమంత్రితో సంప్రతించి, మార్చి 20వ తేదీన ప్రారంభించవలసిన సత్యాగ్రహం వాయిదావేస్తూ చేసిన నిర్ణయాన్ని సత్యాగ్రహసమాజ్ ఆమోదించింది.

సమావేశానికి శ్రీయుతులు గోరా, లవణం, కావా, తులసీసోమేశ్వరరావు, సి. నరసింహ అప్పారావు, బి. రాధాకృష్ణరావు, కె. జగ్గయ్య, కె. వేలాయుధరాజు, శ్రీమతులు గోపరాజు సరస్వతి, సింగరాజు శకుంతలమ్మ హాజరైనారు. ముఖ్యమంత్రితో తనకు జరిగిన సంభాషణలను శ్రీ గోరా సమావేశంలో వివరించారు.

విజయవాడ పట్టణ ఉపాధ్యాయుల సమావేశం

విజయవాడ, మార్చి 23:—

విజయవాడపట్టణ ఉపాధ్యాయుల సమావేశం శ్రీ వి.వి.కృష్ణారావు అధ్యక్షతన గంధినగరంలోని హిందూహైస్కూలులో మార్చి, 14వ తేదీన జరిగింది. శ్రీ పి. శ్రీరామమూర్తి (ఎం.ఎల్.సి.)ఉపాధ్యాయులసమస్యలపై సంఘం చేస్తున్న కృషిని వివరించారు. శ్రీ దుర్గామల్లేశ్వర ఓరియంటల్ హైస్కూలు హెడ్‌మాస్టరు శ్రీ కె. బి. సుబ్రహ్మణ్యంకూడా ప్రసంగించారు.

మున్సిపల్ సెకండరీ స్కూళ్లను జిల్లా పరిషత్తులకు అనుబంధంచేయవద్దని, ఎయిడెడ్ సెకండరీ స్కూళ్ల టీచర్లకు ప్రతినెలా జీతాలు సక్రమంగా అందజేయాలని, సెకండరీస్కూళ్ల బడిదినాలు 200గా వుంచాలని, పే కమీషన్‌ను ఏర్పాటుచేయాలని రాష్ట్రప్రభుత్వాన్నికోరుతూ తీర్మానించారు. ఉపాధ్యాయునియోజకవర్గాలను రద్దుచేయవద్దని కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రేడియో

శుక్రవారం - మార్చి 27

శక 1886 - చైత్ర 7

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6—40 భక్తిరంజని: ఉస్మాన్ పాటలు, 6—55 సూక్తిముక్తావళి: ఖలీఫ్ —శ—షరీఫ్, 7—00 తె. వా., 7—15 గాంధీమార్గం 7—40 వాద్యస్వరం, 7—45 వి. యు. రాయచూర్‌కర్: ఖయాల్, 8—15 లలిత సంగీతం, 8—30 మందా సావిత్రీదేవి, 9—00 వాతావరణ సూచన, మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 వనితావాణి, 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ బి వలె, 2—20 హైదరాబాద్ బి వలె, సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయవార్తలు, 6—15 ప్రసారాలు, 7—00 తె. వా., 7—30 హైదరాబాద్ బి వలె, 7—45 కర్నాటక సంగీతకచేరీ (మద్రాస్ నుండి రిలే), 9—30 నాటిక, 9—45 వి. యు. రాయచూర్‌కర్: ఖయాల్, 10—35 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి 89.42 మీ

మధ్యాహ్నం: 12—30 హైదరాబాద ఎ వలె, 2—00 వాతావరణ సూచన, వాద్య కదంబం, సాయంత్రము: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—20 గ్రామస్థుల కార్యక్రమము 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 జయభేరి రూపకం (మద్రాస్ నుండి రిలే), 7—45 హైదరాబాద ఎ వలె, 9—25 విరామసంగీతం, 9—30 హైదరాబాద్ ఎ వలె, 9—45 మందా సావిత్రీదేవి, 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ - 357.1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—45 భక్తిరంజని, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 గాంధీమార్గము, (హైదరాబాద్‌నుండి రిలే), 7—40 ఎస్. పి. భానుమతి, 8—15 లలితసంగీతం, (హైదరాబాద్‌నుండి రిలే), 8—30 హైదరాబాద్ వలె, మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమం, కార్మిక సమాచారసంపుటి గోష్ఠి, 1—00 వనితావాణి, ఉస్మాన్ పండుగ ప్రాముఖ్యం, ప్రసంగం 1—40 హి. వా., 1—50 తె. వా., 2—00 వాతావరణ సూచన, సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 నేటివిశేషం, 6—20 గ్రామస్థుల కార్యక్రమం, వెనుకబడిన వర్గాల సంక్షేమ కార్యక్రమము, రూపకం, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమం, కస్టైన్ రావుతో పరిచయం, 7—30 జయభేరిరూపకం (మద్రాస్‌నుండి రిలే), 7—45 సంగీత కచేరీ, (మద్రాస్ నుండి రిలే), 9—25 స్వరలహరి, 9—30 కోరికలపత్యం నాటిక, 9—45 ఎస్. పి. భానుమతి, 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ - ఎ 416.7 మీ

ఉదయం: 6—45 మంగళగానం, 7—00 గాంధీ అంజలి, 8—00 మధురగీతం, మధ్యాహ్నము: 1—00 హిందుస్థానీ సంగీతం, గంగూబాయ్ హంగల్, 1—30 గానమంజరి, 1—50 గీతమంజరి, సాయంత్రము: 5—40 విజయలక్ష్మి నటరాజన్, 7—45 మద్రాస్ బి వలె, 8—55 విరామసంగీతం, 9—00 వాద్యగోష్ఠి, 9—15 కదంబం, 9—30 లలితసంగీతం, 9—45 సంగీతామృతం, టి. వి. సుబ్బారావు వాయిద్యం,

(మిగతా 5 వ కాలంలో)

[6 వ కాలం తరువాయి]

10—00 చిత్రగానం, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ - బి 211.3 మీ

ఉదయం 6—45 మద్రాస్ ఎ వలె, 7—00 తె. వా., 7—15 సంగీతమంజరి, మధ్యాహ్నం: 1—40 గీతమంజరి, 1—50 తె. వా., సాయంత్రము: 6—35 విజయలక్ష్మి నటరాజన్, 7—00 తె. వా., 7—15 సంగీతమాల, 7—30 జయభేరి రూపకం, 7—45 వెంబై వైద్యనాథ భాగవతార్: ట్యాగ్ గోపాలకృష్ణన్: వయొలిన్, టి. వి. గోపాలకృష్ణన్: మృదంగం, 9—40 విరామసంగీతం, 10—35 ప్రసార సమాప్తి.

జర్మెక్స్

చర్మ వ్యాధులకు

ఎగ్జిమా, ఏనుగు దురద, తామర, మొటిమలు, ఉడుకు బొబ్బలు, పుండు నివారించగలదు.

ఫిలిప్స్ ఓరియంటల్ ల్యాబ్ & ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్, మద్రాసు.



ఏజంట్లు కావలెను

100 మైళ్ల లోపున ఉన్న యేజంట్లకు 50 Kg గల బస్తా 1 కి రు. 6-08 చొప్పున సప్లై చేయబడును. శ్రేష్ఠమైన రకం—ధర సరసం. నేడే మా కంపెనీతో యేజంట్లుగా నమోదు చేయించుకోండి.

వివరాలకు:— ఫోన్: 2865.

సౌత్ ఇండియా హైడ్రాలిక్ సిమెంటు కంపెనీ

7, దాదుబాయి కట్ సై ఎక్స్‌టెన్షన్,

గాంధీ రోడ్డు (గాంధీ థియేటర్ సమీపంలో)

సేలం—1. (మద్రాసు రాష్ట్రం)

వనస్పతికి న్యాయమైన ధర

వనస్పతి మ్యాన్యుఫేక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారితో సంప్రదించి భారత ప్రభుత్వమువారు వనస్పతికి యిక్రింద చూపబడిన విధముగా గరిష్ఠ ప్రమాణపు ధరలను నిర్ణయించేరు.

జోన్ 'బి' — ఆంధ్ర ప్రదేశ్, మద్రాసు, పుదుచ్చేరి, మైసూర్, కేరళ మరియు లక్కడీవి, మినికోయ్ మరియు అమినదీవి ద్వీపములు.

ఈ ధరలు 17 వ మార్చి, 1964 నుండి అమలులోకి వచ్చేయి

డబ్బా ప్యాకింగులో (నికర బరువు - కిలోగ్రాములు)	చిల్లర ధర.
16.5	రు. 49.01
8.0	రు. 25.20
4.0	రు. 13.40
2.0	రు. 7.00
1.0	రు. 3.60
0.50	రు. 1.81
0.25	రు. 0.92
విడిగా - కిలోగ్రాము	-30 గంటలకు భారత

*ఈ ధరలలో రవాణా ఖర్చులు చేర్చబడినవి. కాని అక్ట్రాయ్ మరియు ఇతర స్థానిక పన్నులు, అమ్మకపు పన్ను చేర్చబడలేదు.

పీటికంటె ఎక్కువ ధర చెల్లించకండి

ది వనస్పతి మ్యాన్యుఫేక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఇండియా హౌస్, ఫోర్ట్ స్ట్రీట్, బొంబాయి - 1

JWT/VMA/1100



ఇండియా ఫాన్లు

మీ జీవితానికి హాయి నిస్తాయి

అనితరోత్తమమైన నాణ్యత, అధికమైన గాలివాటం గలిగి ఎనలేని సర్వీసు సంతృప్తి నిచ్చే ఇండియా ఫాన్లు తక్కువ ఎలెక్ట్రిక్ కరెంటు ఖర్చుతో గరిష్ఠమైన వాయు ప్రసారాన్ని, సంవత్సరాల తరబడి చిక్కు పెట్టని సర్వీసును ఇచ్చేందుకు మేలురకం సరుకులతో బలిష్ఠంగా నిర్మించబడ్డవి. రెండు చివరలను డబుల్ బాల్ బేరింగ్స్ అమర్చబడ్డవి. రెండు సంవత్సరాల ఉచిత సర్వీసు వారంటీక్రింద గ్యారంటీ ఇవ్వబడ్డవి!

మోడెళ్లు: ఇండియా • రోటాన్ • బెహాలా • బెహాలా డీలక్స్ • బెహాలా స్పీడ్‌మాస్టర్ • రంజిత్ డీలక్స్ • క్యాబిన్ • కాబిన్ • పెడెస్టల్

SYMBOL OF IEW SUPERIORITY

ఇండియా ఎలెక్ట్రిక్ వర్క్స్ లిమిటెడ్

(భారత ప్రభుత్వ నిర్వహణలో)

బెహాలా, కలకత్తా—34. ఫోన్: 45—4621 (8 లైన్లు)

మద్రాసు ఆఫీసు: 101/102 ఆర్మీనియన్‌వీధి, మద్రాసు-1.

బ్రాంచీలు: బొంబాయి, పాట్నా, ఢిల్లీ, కాన్పూరు.

PRO/IEW-105

సాంఘిక భద్రతా పథక ప్రయోజనాలు

ఇంకా ఎక్కువమందికి సమకూర్చ దలిచామని శ్రీ సంజీవయ్య వివరణ

న్యూ ఢిల్లీ, మార్చి 25:— సాంఘిక భద్రతకై ప్రభుత్వం రూపొందించిన పథక ప్రయోజనాలు ఇంకా ఎక్కువమంది ప్రజలకు సమకూర్చడానికి వీలుగా ఆ పథకాన్ని ప్రభుత్వం విస్తరింపజేస్తుందని నిన్న ఇక్కడ కేంద్ర కార్మికమంత్రి శ్రీ డి. సంజీవయ్య తెలియజేశారు.

అలా జరుగనిపక్షంలో ఎక్కువమంది ప్రజల అవసరాలను తీర్చడానికి వీలుపడజాలదని ఆయన అన్నారు.

భారతీయ డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్‌వారు, శ్రీ సంజీవయ్య, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ గౌరవార్థం ఏర్పాటుచేసిన సన్మానసభలో కేంద్రమంత్రి ప్రసంగించారు.

గ్రామీణ ప్రాంతాలలో పరిశ్రమలు నెలకొల్పడం ద్వారా నిరుద్యోగసమస్యనూ, చాలినంత వృత్తులు లేనిస్థితినీ పరిష్కరించవీలుపడగలదని శ్రీ సంజీవయ్య చెప్పారు.

భువనేశ్వర్ తీర్మానాన్ని కాంగ్రెసుఅధ్యక్షుడు పూర్తిగా అమలుపర్చగల రని ఆశిస్తున్నామన్నారు.

శ్రీ జగ్‌జీవన్‌రామ్ కూడా మాట్లాడారు.

నిర్వాసులకు హెచ్చు శిబిరాలు

వివిధరాష్ట్రాలలో ఏర్పాట్లు

న్యూఢిల్లీ, మార్చి25:— తూర్పుపాకిస్థాన్ నుండి వచ్చే నిర్వాసుల నిమిత్తం వివిధ రాష్ట్రాలలో మరింతగా శిబిరాలను తెరుస్తున్నారు. వీరి సంఖ్య 1,64,000 దాక ఉన్నది. దాదాపు 71,000మంది పశ్చిమబెంగాల్‌లోకి, 80,000 మేరకు అస్సాంలోకి, 13,000దాక త్రిపురలోకి ఈ శరణార్థులు చేరుకున్నారు.

మధ్యప్రదేశ్‌లోని కురవాద్ సమీపాన మరొక శిబిరాన్ని తెరిచారు. ఆ ప్రాంతంలోనే మూడవ శిబిరాన్ని నెలకొల్పుతున్నారని తెలుస్తున్నది. ఇంత వరకు దండకారణ్య శిబిరాలకు 40,000మంది నిర్వాసులు చేరుకున్నారు.

పదివేలమంది కుటుంబాల నిమిత్తం చాందా జిల్లాలో శిబిరాలను తెరవడానికి మహారాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. ఒకటి చాందాలో, మరొకటి భద్రావతిలో తెరుస్తారు.

మధ్యప్రదేశ్ ప్రభుత్వం తవలో ఒకటి, ఛత్రకోటలో మరొకటి శిబిరాలను తెరుస్తున్నది. దండకారణ్య రైల్వే ప్రాజెక్టువారు మరి అయిదు శిబిరాలను మధ్యప్రదేశ్‌లోని విభిన్నప్రాంతంలో తెరుస్తున్నారు. ఈ శిబిరాలలోని నిర్వాసులకు రైల్వే ప్రాజెక్టులో ఉద్యోగావకాశాలను కలుగజేస్తారు.

చంపరాన్ జిల్లాలోని బెట్టాయ్‌లో వెయ్యి కుటుంబాలకు ఒక శిబిరం తెరవడానికి సన్నాహాలు దాదాపు పూర్తి కావచ్చినవి. అయిదువేల కుటుంబాలకు అక్కడ వసతులు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. అందుకై మూడు లక్షల రూపాయలను రాష్ట్రప్రభుత్వానికి కేటాయించడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్‌లో శిబిరాల ఏర్పాటు

వరుసగా 500, 300, 200 కుటుంబాలకు ఉపయోగపడే మూడు శిబిరాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్నది. మొదటి శిబిరం నాగార్జునసాగర్ డాం స్థలంలో, రెండవ శిబిరం డాం కాలువల పొడుగునా, మూడవ శిబిరం ఆదిలాబాద్ జిల్లాలో ఏర్పాటు చేస్తారు. ఆదిలాబాద్ జిల్లాలో వందశిబ్బు సిద్ధంగా సమకూరుతాయి. వచ్చేనెల ప్రారంభంలో ఈ శిబిరాలకు కుటుంబాలను తరలిస్తారని అనుకుంటున్నారు.

కోరాపుట్ జిల్లాలో అయిదువేల కుటుంబాల [illegible]నికి ఒరిస్సా ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నది.

ఆకాలీదళ నాయకునిచే మత కలహాల ఖండన

అమృతసర్, మార్చి 25:— అకాలీదళ్ అధ్యక్షుడు శ్రీ సంత్‌ఫతేసింగ్ నిన్న ఒక ప్రకటన చేస్తూ, రూర్‌కేలా, జంషెడ్‌పూర్, తదితర ప్రాంతాలలో సంభవించిన మత కలహాలపట్ల ఆందోళనను వ్యక్తపరిచారు. దుండగుల చర్యలను ఖండించారు. ఈ నాటి పరిస్థితిలో దేశంలో ప్రశాంత వాతావరణం నెలకొనబడడం ఎంతైనా అవసరమన్నారు. దేశంలో నివసించే వివిధ మత విశ్వాసాలు గలవారు శాంతియుతంగా, సఖ్యతతో సహనంతో ఏకకుటుంబంగా జీవించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

శాంతిస్థాపనకు అధికారులకు తోడ్పడాలని, మత విద్వేషాన్ని ప్రోత్సహించరాదని సిక్కులకు విజ్ఞప్తి చేశారు.

మత విద్వేషాలను రెచ్చగొడుతూ పాకిస్థాన్ నుంచి అల్పసంఖ్యాక వర్గాలను ఇవతలకు నెట్టివేసే పాకిస్తాన్ పాలకుల ధోరణిపట్ల ఆయన విచారాన్ని వ్యక్తపరిచారు. శరణార్థులకు పునరావాస సౌకర్యాలు కలుగచేయడంలో ఇండియా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలను తీసుకోవాలని అభ్యర్థించారు. శరణార్థులకు ఆర్థిక సహాయం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

డబ్లిన్, మార్చి 25:— బహుశా ఏప్రిల్ మాసారంభంలో ఐరిష్ ప్రభుత్వం సైప్రస్‌కు 600 మంది సైనికులను పంపగలదని నిన్నరాత్రి యిక్కడ ప్రకటించబడింది.

అరవింద ఘోష్ జన్మదినోత్సవం

ప్రత్యేక తపాలాబిళ్ళ విడుదల

న్యూఢిల్లీ, మార్చి 22 :— 1964 వ సంవత్సరంలో తంతి–తపాలాశాఖవారు 8 ప్రత్యేక తపాలాబిళ్ళలను విడుదలచేయగలరని యిటీవల వెలువడిన ఒక అధికారిక పత్రికా ప్రకటన తెలియజేస్తున్నది.

ఆ తపాలాబిళ్ళల విడుదల కార్యక్రమం క్రిందివిధంగా ఉండగలదు.

రాజా రామమోహనరాయ్ — 192 వ జన్మదినోత్సవం 22—5—1964.

సర్ అశుతోష్ ముఖర్జీ — శత జన్మదిన జయంతి — 29—6—1964.

అరవిందఘోష్ — 92 వ జన్మదినోత్సవం 15—8—1964.

విలియం షేక్స్పియర్ — సెప్టెంబరు, 1964.

దేశబంధు చిత్తరంజన్‌దాస్ — 94 వ జన్మదినోత్సవం 5—11—1964.

బాలల దినోత్సవం 14—11—1964.

అంతర్జాతీయ సంస్థా త్రైవార్షిక సాధారణ సమితి సమావేశం — నవంబర్, 1964.



విదేశీ సహాయవిధానాలలో తగు మార్పులకై యోచన

శ్రీ వి. కె. ఆర్. వి. రావు కమిటీ సూచనలు

న్యూఢిల్లీ, మార్చి 25:—

విదేశీ సహాయ సత్వర వినియోగానికి వీలుగా, అందుకై అనుసరించే పద్ధతులలో పెక్కు మార్పులను ప్లానింగ్‌కమిషన్ సభ్యుడు డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు అధ్యక్షతన నియమింపబడిన సంఘం సూచించిందని తెలుస్తున్నది

ఈమార్పులు అమలు పర్చడం జరిగేపక్షంలో ప్రాజెక్టులు త్వరితంగా నిర్మాణం జరగడానికి, వీటి వల్ల ప్రయోజనాలను శీఘ్రగతిని సాధించడానికి వీలుపడుతుంది.

ఏ ఒక ప్రాజెక్టుకైనా కావలసిన దేశీయపరికరాలు లభ్యపడేవిషయంలో సాంకేతిక విభాగానికి చెందిన ఉత్తరప్రత్యుత్తరాలను శీఘ్రగతిని పరిష్కరించడంవంటివి ఈమార్పులలో ఉంటవి. విదేశసహాయం త్వరితగతిని సమకూర్చడానికి వీలుగా విదేశీ సహాయాన్ని ఇచ్చే దేశాలు అవి అనుసరించే పద్ధతులలో కొన్ని మార్పులు చేయాలన్న సూచన కూడాఉన్నది.

మిత్రదేశాలుఇండియాకు యిచ్చే సహాయంలో విశేషభాగం ప్రాజెక్టులకేఉద్దేశించబడిఉంటున్నది. కొన్ని ప్రాజెక్టులు చాలా పెద్దవి కావడంతో సహాయ ఒప్పందంజరగడానికి, దానిపూర్తి వినియోగానికి మధ్య చాలా కాలయాపన జరగడం సంభవిస్తుంది. ఏప్రాజెక్టుకైనా గానీ, ముడిపదార్థాలు పరికరాలు దిగుమతికిగానీ వినియోగించుకోడానికి వీలుగా మరింతగా సహాయం జరగాలని మిత్రదేశాలను ఇప్పుడుఇండియాకోరుతున్నది. ఈ కోరికను వారు ఆమోదించి, విదేశసహాయం చేసే పద్ధతులలో ఆ దేశాలు కొన్ని మార్పులను అమలుపర్చేపక్షంలో ఆ దేశాలు మనకు ఇచ్చే సహాయాన్ని త్వరితగతిని వినియోగించుకోడానికి వీలుపడగలదని ఇక్కడ భావిస్తున్నారు.

కొచ్చిన్‌లో ద్వితీయ నౌకా నిర్మాణ కేంద్రం ఏర్పాటు

జపాన్ సంస్థతో ఒప్పందం చేసుకోడానికి వచ్చేనెలలో నిపుణుల బృందం ప్రయాణం

న్యూఢిల్లీ, మార్చి25:—కొచ్చిన్‌లో ద్వితీయ నౌకా నిర్మాణకేంద్రం నెలకొల్పే విషయంలో జపాన్‌లోని ఒక ప్రసిద్ధ కంపెనీతో ఒప్పందం చేసుకోడానికి వచ్చేనెల మధ్యభాగంలో నిపుణుల బృందం ఒకటి ఆ దేశాన్ని సందర్శిస్తుందని నిన్న లోకసభలో కేంద్రమంత్రి శ్రీ రాజ్‌బహదూర్ తెలియజేశారు.

గత అక్టోబరులో జపానీయబృందం ఇండియాను సందర్శించిన పిమ్మట సమాలోచనలలో కొన్ని ఇబ్బందులు తలెత్తినమాట నిజమేననీ, ఒప్పందం చేసుకోడానికి గల చిక్కులన్నీ ఇప్పుడు తీరినవనీ మంత్రి చెప్పారు.

రవాణాశాఖ డిమాండుపై చర్చకు శ్రీ రాజ్ బహదూర్ సమాధానమిస్తూ, ఆ శాఖ సాధించిన విజయాలను వివరించారు. ఆ డిమాండ్లను సభ వారు ఆమోదించారు.

దేశంలోని ఏరులలో కాలువలలో రవాణా అవకాశాల పూర్తి వినియోగానికి వీలుగా పథకాలను రూపొందించడానికి ఒక డైరెక్టరేట్‌ను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి ప్రకటించారు. ఆ శాఖను ఉన్నతయోగ్యతలు గల నిపుణులు నిర్వహిస్తారన్నారు.

నూరుకోట్ల రూపాయల ఖర్చుతో ఉత్తరప్రదేశ్‌లోని బారిల్లీనుంచి, అస్సాంలోని ఎమిన్ గాన్ వరకూ హిమాలయపర్వతశ్రేణుల [illegible] కొని రోడ్డును నిర్మించే పథకాన్ని ప్రభుత్వం ఆమోదించిందని శ్రీ రాజ్‌బహదూర్ ప్రకటించారు. త్వరలో ఈ రోడ్డునిర్మాణాన్ని పూర్తి చేయడానికి తీవ్రకృషి జరుగగలదన్నారు.

రాజస్థాన్ కాలువ పొడుగునా 425 మైళ్ళ రోడ్డును ప్రభుత్వం నిర్మించదలచిం దన్నారు.

మద్రాసులో ఈస్టుకోస్టు రోడ్డు నిర్మాణ పథకాన్ని నాలుగవ ప్రణాళికలో చేర్చడానికి కృషి జరుగగలదన్నారు.

వాహనాలకు అంతర్రాష్ట్రరవాణాకై పర్మిట్లు ఇవ్వడానికి అంతర్రాష్ట్రరవాణా కమిషన్‌కు అధికారమిచ్చే ప్రతిపాదన ఏదీ లేదన్నారు.

బరౌనీపుల్‌వారియా రోడ్డు త్వరితంగాపూర్తి చేసేనందుకు రోడ్డు రవాణా సంస్థను ప్రస్తుతించారు.

దేశంలో ఆటోమొబైల్సు ఉత్పత్తి బాగా అభివృద్ధి చెందుతున్న దన్నారు.

విదేశీయానానికై ఉద్దేశించబడిన మరి పందొమ్మిది పెద్ద నౌకలను సంపాదించదలిచామనీ, ఆ పని జరిగినట్లో అంతర్జాతీయ వాణిజ్యంలో ఎక్కువ భాగాన్ని ఇండియా నౌకలు నిర్వహించే స్థితిలో ఉండగలవనీ అన్నారు.

దేశంలో వినోదయాత్ర అభివృద్ధినిమిత్తం ఝా కమిటీ చేసిన ప్రధాన సిఫార్సులలో దాదాపు నలభై వరకూ అమలు పర్చడం జరిగిందనీ, మిగిలిన వాటిని పరిశీలిస్తున్నారని శ్రీ రాజ్‌బహదూర్ అన్నారు.

పౌర విమానశాఖ ఉద్యోగుల వేతనాల స్వరూపాన్ని పరిశీలించడానికి ఒక సంఘాన్ని ప్రభుత్వం నియమించిందని కేంద్రమంత్రి చెప్పారు. పదవీ విరమణ చేసిన, లేదా పనిచేస్తున్న హైకోర్టు జడ్జి ఆధ్వర్యాన ఈ కమిటీ పనిచేస్తుం దన్నారు.

ఇండియన్ మెడిసిన్ బోర్డులో సభ్యత్వం

అసెంబ్లీలో ఆరోగ్యమంత్రి శ్రీ శివరామప్రసాద్ వివరణ

హైదరాబాద్, మార్చి25:— భారత వైద్య బోర్డులో, ప్రజాశ్రేయస్సు దృష్ట్యా, ఒకరు ఇరవై సంవత్సరాలకు మించి సభ్యుడుగా ఉండవలసిన అవసరం ఉందని ప్రభుత్వం భావించే పక్షంలో ఎట్టి అభ్యంతరం లేక నిషేధం లేదని ఆరోగ్యమంత్రి శ్రీ శివరామప్రసాద్ నిన్న రాష్ట్ర అసెంబ్లీలో ప్రకటించారు.

డాక్టర్ నాగప్ప (కాంగ్రెస్) ప్రభుత్వదృష్టికి తీసుకువస్తూ వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ భారత వైద్యసంఘంలో అనధికారులు, అధికారులు సభ్యులుగా ఉండేందుకు వెనుకటి హైదరాబాద్ ప్రభుత్వ నిబంధనలు అనుమతిస్తాయని మంత్రి పేర్కొన్నారు.

రిజిస్టరుకాని మెడికల్ ప్రాక్టిషనరును భారత వైద్య బోర్డులో సభ్యుడుగా నియమించడంపై డాక్టర్ నాగప్ప ప్రశ్నవేశారు.

దొర్నాదల గ్రామంలో మశూచివల్ల మరణాలు

గుంటూరుజిల్లా నరసారావుపేట తాలూకా దొర్నాదల గ్రామంలో మశూచివల్ల వందమంది మరణించలేదని ఆరోగ్యమంత్రి శ్రీ శివరామప్రసాద్, శ్రీ పావిలాల గోపాలకృష్ణయ్య (ఇండిపెండెంటు) ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తూ వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు. జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలలో పన్నెండుమందికి మాత్రం మశూచి సోకినదనీ, ఒక్కరు మాత్రం మరణించారని మంత్రి వివరించారు.

ఆ గ్రామంలో మశూచి కనిపించినదని తెలిసిన వెంటనే ఆరోగ్యశాఖ సిబ్బంది ఆగ్రామానికి వెళ్ళారనీ, వ్యాధి వ్యాపించకుండా టీకాలు వేయడం మొదలగు అవసరమైన చర్యలు తీసుకున్నారనీ, గుంటూరుజిల్లా జనాభా 30.73 లక్షలలో 14.30 లక్షలకు జాతీయ మశూచి నిర్మూలన కార్యక్రమం క్రింద ఇంటింటా టీకాలు వేయడం జరిగినదనీ మంత్రి తెలియజేశారు.

మశూచి వ్యాధి జిల్లాలో ఎక్కడ కనుపించినా వెంటనే నివారణ చర్యలు తీసుకో వలసిందిగా ఆరోగ్యశాఖ సిబ్బందికి ఆదేశాలు పంపడం జరిగినదనీ, మార్చి 14 వ తేదీతో అంతమయ్యే వారంలో ఆజిల్లాలో ఇరువురు మరణించినటు నివేదిక అందినదని మంత్రి వివరించారు.

దేవరకొండ తాలూకాలో పంటల సతి బాగుగా లేదని విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 25:— నల్గొండ జిల్లా దేవరకొండ తాలూకాలో పంటలు పాడయి పోయినందున శిస్తులో కొంత సహాయం రైతులకు చేయవలసిందిగా శ్రీ జి. నారాయణరెడ్డి రెవిన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డికి విజ్ఞాపన చేశారు.

పెట్రోల్ కంపెనీల జాతీయకరణ

నాసర్ ఉత్తరవు

కయిరో, మార్చి 25:— షెల్, ఆంగ్లో—ఈజిప్షియన్ ఆయిల్ ఫీల్డ్స్ కంపెనీలను జాతీయంచేస్తూ ప్రెసిడెంట్ నాసర్ నిన్న రాత్రి ఉత్తరువుచేశారని మిడిల్ ఈస్ట్ న్యూస్ ఏజన్సీ ప్రకటించింది.

గత ఆగస్టులో యునైటెడ్ ఆరబ్ రిపబ్లిక్ గనులను జాతీయంచేసి, ప్రయివేటు గనుల కంపెనీల లైసెన్సులను రద్దుచేసినపుడు నాసె గనులను అందులో చేర్చలేదని ఆరబ్ రిపబ్లిక్ పెట్రోలియమ్‌శాఖామంత్రి అన్నారు.

ఢిల్లీలో 'దైవశాసనం' నాటకప్రదర్శన

న్యూఢిల్లీ, మార్చి24:—ఇక్కడ దక్షిణభారతినటీనట సమాఖ్య సభ్యులు 14 వ తేదీ సాయంత్రం సప్రూ హౌసులో ''దైవశాసనం'' తెలుగు నాటకాన్ని ప్రదర్శించారు. ఢిల్లీ నాట్యసంఘం వార్షిక నాటకపోటీల సందర్భంగా ఈ ప్రదర్శనం ఏర్పాటైంది. శ్రీ భమిడిపాటి రాధాకృష్ణ వ్రాసిన ఈ నాటకమునకు శ్రీ న్యాయపతి రాఘవేంద్రరావు దర్శకత్వం వహించారు.

వందలాది స్థానిక ఆంధ్రులు, ఆంధ్రేతరులతో హాలు కిటకిటలాడిపోయింది. ఈ నాటకం విశేషంగా ప్రజాదరణం పొందింది. పాత్రధారుల నటనా కౌశల్యం రంగస్థల అలంకరణ మొదలైనవి స్థానిక దినపత్రికల ప్రశంస లందుకొన్నాయి.

నాటకంలో శ్రీయుతులు న్యాయపతి రాఘవేంద్రరావు, కె. వి. రామమూర్తి, ఎం. ఎస్. ప్రసాదరావు, ఎస్.ఎ. ఎల్. నరసింహం, ఎస్. ఎస్. ప్రసాద్, కె. వి. సుబ్రహ్మణ్యం, శాస్త్రి, వై. అర్జునరావు, శ్రీమతి సుభద్ర కుమారి దేశరాజు అరుణ పాల్గొన్నారు.

ఇండియాలో ఫ్రెంచి ఫిలిం ఉత్సవాలు జరిపే సూచన

హైదరాబాద్, మార్చి 25:— ఫ్రెంచి ఫిలిం ఉత్సవాలు ఈ దేశంలో ఏర్పాటుచేసే అవకాశం కలదని విద్యాశాఖకార్యదర్శి శ్రీ ఎల్. ఎస్. గుప్తా నిన్న ఇక్కడ తెలియజేశారు.

పదిరోజులపాటు జూబిలీహాలులోసాగిన ఫ్రెంచ్ కళాప్రదర్శన నిన్నటితో సమాప్తమయింది. ఫ్రెంచిరాయబారి ఇటీవల ఇక్కడికి వచ్చినప్పుడు ఈ సూచనచేశారని శ్రీ గుప్తా వివరించారు.

వాస్తవికచిత్రరచనకు భారతదృశ్యాలు, వాతావరణం ఎంతగానో సహాయకారి కాగలవని ఫ్రెంచ్ కళాప్రదర్శన ప్రతినిధి శ్రీ షార్‌పెంటియార్ తెలియజేశారు.

ఈ ప్రదర్శనకు అవకాశం కల్పించిన ఫ్రెంచ్ సాంస్కృతిక వ్యవహారాలశాఖను రాష్ట్ర లలితకళా అకాడమీ అధ్యక్షుడు శ్రీ నరోత్తమరెడ్డి అభినందించారు.

హైదరాబాద్‌లో మేజర్ జనరల్ దామ్లే

హైదరాబాద్, మార్చి 25:— ఇక్కడ ప్రాథమిక సైనికశిక్షణ పొందుతున్న ఆఫీసర్లను దక్షిణకమాండ్ వైద్యసర్వీసుల డిప్యూటీ డైరెక్టరు, మేజర్‌జనరల్ పి. ఆర్. దామ్లే నిన్న తనిఖీచేశారు. సైనికఆసుపత్రినికూడా తనిఖీచేశారు. సైనికులబిడ్డలకోసం ఏర్పాటుచేసిన పాఠశాలను చూచారు.

జీతాలు సక్రమంగా అందని శ్రీకాకుళం తపాలా ఉద్యోగులు

శ్రీకాకుళం, మార్చి 24 :— పార్వతీపురంలో యిటీవల పోస్టల్ ఉద్యోగుల సమావేశం జరిగింది. సంఘ కార్యదర్శి తన ప్రసంగంలో శ్రీకాకుళం డివిజన్‌లో ఎక్స్‌ట్రాడిపార్టుమెంటల్ ఉద్యోగులు సుమారు 200 మందికి ప్రభుత్వం ఉత్తర్వుల ప్రకారం వేతనాలు యివ్వబడటం లేదనీ, అంతే నెలకు పదివేలరూపాయలు ఈ ఉద్యోగులు పోగొట్టుకుంటున్నారని 1960 నుండి వారికి వేతనాలు యివ్వాలని అన్నారు.

ముఖ్యమంత్రి పర్యటన

హైదరాబాదు, మార్చి 25:— ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మార్చి 31 న తిరుమలకు బయలుదేరుతారు. ఏప్రిల్ 2 న నెల్లూరు వెడతారు. మరునాడు నెల్లూరులో ఒకబహిరంగ సభలో ప్రసంగిస్తారు. ఏప్రిల్ 4 న విజయవాడ చేరుకుంటారు. అక్కడ ఉదయం తమిళ ఉన్నతపాఠశాలలో జరిగేకార్యక్రమంలో పాల్గొంటారు. సాయంకాలం మునిసిపాలిటీ ఉత్సవాలలో పాల్గొని రాత్రి ఖాజీపేటకు బయలుదేరుతారు.

ప్రభుత్వ ఆయుర్వేద బోర్డు పరీక్షా ఫలితాలు

బి. క్లాసు

హైదరాబాద్, మార్చి 25 :—ఆయుర్వేదం హోమియోపతి బోర్డు 1964 జనవరి నెలలో జరిపిన ఆయుర్వేదం 'బి' క్లాసు పరీక్షా ఫలితాలు యీ క్రింద ప్రకటింపబడినాయి.

ప్రథమ గతి (ప్రతిభ ననుసరించి)

[illegible] (243) [illegible] (128) [illegible] (191) [illegible] వెంకటేశ్వర్లు [illegible]

II వ తరగతి

4 22 35 36 40 52 59 75 113 117 120 22 24 30 37 45 46 70 72 80 88 200; 02 11 16 22 44 45 50 51 52 63; 307 08 10 19 20 60 63 65 66 75 76 80 85 87 88; 434 44 45 55 66 68.

పూర్తిచేసినవారు

7 10 11 16 17 18 20 23 29 37 46 47 53 54 57 60 61 62 66 73 74 80 83 85 89 90 94 96 97 99; 102 04 05 07 09 10 14 15 18 29 31 38 43 56 57 59 62 64 65 68 74 75 76 77 78 82 89 97 99; 204 06 10 12 14 17 18 27 30 31 32 33 34 38 39 40 47 48 49 56 58 59 66 70 71 79 81 83 85 87 88 90 96; 322 25 27 28 34 35 36 40 46 47 54 55 64 89 90 99; 400 01 05 06 07 10 19 20 24 25 26 28 29 35 37 38 40 41 42 43 51 54 57 60 62 63 64 69 73 77.

1. మూల సిద్ధాంతములు

13 14 19 25 38 44 51 63 72 87 92 93; 100 03 06 11 16 35 41 44 47 48 51 52 54 58 63 69 71 73 84 86 87 93 95 96; 203 05 07 08 13 19 21 24 37 41 43 53 62 64 68 69 73 75 77 78 86 91 92 94 99; 303 05 13 14 15 16 38 49 52 77 81 82 83 86 91 93 408 09 13 16 17 27 30 31 33 36 47 49 53 65 70 74 76 79 80.

2 స్వస్థవిజ్ఞానము

3 13 32 34 51 58 65 67 72 76 79 87 88 93 95 100 03 06 11 12 16 25 26 35 36 40 41 44 47 48 51 53 58 63 66 69 73 84 87 92 93 94 95 201 05 07 09 15 21 24 25 26 35 37 53 61 62 64 67 73 75 78 99 305 06 11 13 16 30 48 67 68 71 77 81 82 83 86 408 13 18 49 53 75 76 80.

3 ద్రవ్య విజ్ఞానము

2 3 5 8 13 30 38 58 63 64 71 72 78 81 86 87 92 93 95 103 11 12 16 21 25 26 35 36 40 44 50 52 58 63 67 69 73 87 93 95 96 201 03 07 15 19 21 25 26 28 37 41 43 46 54 74 76 77 78 82 91 92 300 06 13 14 15 17 18 21 26 67 68 71 72 73 77 81 83 84 86 91 95 96 402 08 09 12 13 14 16 27 30 32 33 49 50 56 76 78 79 480.

4 రోగ విజ్ఞానము

3 34 42 51 58 67 70 87 92 93 98 103 16 21 23 25 26 32 33 35 40 47 51 63 73 92 95 221 24 28 35 55 61 64 67 72 77 78 94 98 99 309 13 15 16 17 21 44 48 49 53 67 71 81 84 86 95 96 414 16 17 27 36 49 59 67 74 75 476.

5 ప్రసూతి విజ్ఞానము

14 24 25 26 48 51 56 64 68 92 100 06 25 26 34 40 44 48 51 58 63 69 71 86 93 96 207 08 24 35 37 43 46 64 69 73 75 82 338 53 58 67 68 71 77 82 83 93 408 09 21 22 27 61 65 480.

6. ప్రతిపత్తి విజ్ఞానము

1 3 13 25 41 42 55 65 67 70 78 86 87 93 95 100 03 06 11 12 16 25 26 27 35 36 40 44 47 48 51 58 61 66 69 73 81 83 87 92 93 98 201 05 07 15 24 35 37 43 46 61 64 65 73 75 76 77 91 94 97 98 99 303 05 06 09 11 13 14 15 17 18 21 52 67 68 71 77 82 83 84 86 402 08 13 14 17 27 30 49 65 76 79.

కోనసీమలో మత్స్య పరిశ్రమాభివృద్ధికి బృహత్ ప్రణాళిక

ఏప్రిల్ 8 న ముఖ్యమంత్రిచే ప్రారంభోత్సవం

హైదరాబాద్, మార్చి 25 :— కోనసీమలో మత్స్య పరిశ్రమాభివృద్ధికి ఉద్దేశించిన బృహత్ ప్రణాళికకు ఏప్రిల్ 8 వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం జరుపుతారు.

కోనసీమలో మత్స్యపరిశ్రమాభివృద్ధికి హెచ్చుగా అవకాశాలు కలవు. ఈ పరిశ్రమఅభివృద్ధికి కోనసీమ జాలర్ల సహకారకేంద్రసంఘం యాభై ఆరు లక్షల రూపాయలు ఖర్చయ్యే ఒక బృహత్ ప్రణాళికను రూపొందించింది.

చీరాల మునిసిపల్ కంట్రాక్టర్ల సంఘం గత ఆదివారం సమావేశమై 1964—65 సంవత్సరానికి దిగువ కార్యవర్గాన్ని ఎన్నుకున్నది: అధ్యక్షుడు: శ్రీ బి. కోటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు: శ్రీ గాదిరెడ్డి వెంకటేశ్వర్లు, కార్యదర్శి: శ్రీ ఎస్. ఎ. బషీద్ సాహెబ్, కోశాధికారి: శ్రీ నీలకంఠం సుబ్బారావు.





Printed and Published by S. V. SWAMY B.A. on behalf of Andhra Prabha Ltd. and Printed at AndhraPrabha Press and Published at Vijayawada-3, Editor: NEELAMRAJU VENKATASESHAIAH.

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, MADRAS ఉదయం
THE LARGEST CIRCULATED TELUGU DAILY
★★ Regd. No. A-4

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకటశేషయ్య ౪౦౨౦౧

సంపుటి : 29 సంచిక : 75 విజయవాడ 27-3-1964 శుక్రవారం 8 పేజీలు : 8 న. పై.

'ఆంధ్రప్రభ' చందా వివరాలు

ఏజంట్ల ద్వారా (ప్రదేశాలలో)	రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై.
ఒక నెలకు	2—65	2—90
3 నెలలకు	7—75	8—65
6 నెలలకు	15—50	17—00
ఒక సంవత్సరానికి	31—00	34—00

ఎలెక్ట్రానిక్ కన్ను

లండన్, మార్చి 25 :— చీకటిలో చూడడానికి ఉపయోగపడే ఎలెక్ట్రానిక్ కన్ను యిప్పుడు బ్రిటన్‌లో లభిస్తున్నది. ఇందులో 120 అంగుళాల నిడివి. మూడుముప్పావు అంగుళాల వ్యాసంకల గొట్టం దీనినుంచి ప్రసరించే వెలుతురును 10,00,000 రెట్లు ఎక్కువ చేస్తుంది. ప్రపంచంలో తయారైన యిటువంటి పరికరాలలో యిదే మొదటిదట.

సుప్రీంకోర్టుకు యు.పి. శాసనసభ, హైకోర్టుల వివాదం ప్రతిపాదన

న్యాయశాస్త్ర సంబంధమైన అయిదు అంశాలపై స్పష్టీకరణలను కోరుతూ రాష్ట్రపతి చర్య

వారంలోపల ఇండో-పాక్ మంత్రులచర్చలు

("ఆంధ్రప్రభ" ప్రతినిధి)

న్యూఢిల్లీ, మార్చి 26:— ఇండియా, పాకిస్తాన్‌లలో మత సామరస్యాన్ని పునస్థాపించే నిమిత్తము తీసుకోవలసిన చర్యలను గురించి చర్చించడానికి ఉభయదేశాల దేశీయ వ్యవహారాల శాఖా మంత్రులు ఇక్కడ వారం రోజుల లోపల సమావేశం కానున్నట్లు తెలుస్తున్నది.

ప్రధాని శ్రీ నెహ్రూ చేసిన సూచనను ప్రెసిడెంటు అయూబ్‌ఖాన్ అంగీకరించడంతో, ఈ సమస్యను ఉభయ పక్షాలు కలిసి పరిష్కరించాలని భారతదేశం నిర్విరామంగా చేస్తున్నకృషి ఫలవంతమైనది.

ప్రధాని నెహ్రూ గతవారం పాకిస్తాన్ ప్రెసిడెంటుకు వ్రాసిన లేఖలో ఇండియా, పాకిస్తాన్‌లలో మతోద్రిక్తతను తొలగించడానికిఉభయ దేశాల మధ్య మంత్రి స్థాయిలో సమావేశం జరగాలని సూచించారు. "ఇండియాకు అసంఖ్యాకంగా వలస వస్తున్న వారిని సాదరంగా ఆహ్వానించి, వారికి పునరావాస సౌకర్యం కల్పించవలసిన బ్రహ్మాండమైన బాధ్యతలు కేవలం మా మీదవున్నందున మాత్రమేగాక, ఈ పరిస్థితి మొత్తం మానవజాతికి సంబంధించిన విషాదకరసమస్య కాగలదు కూడా గనుక" ఈ సమావేశాన్ని వాంఛిస్తున్నట్లు శ్రీ నెహ్రూ తెలిపారు.

ఉదయం పాకిస్తాన్ హైకమిషనరు శ్రీ అర్షదహుస్సేన్ ప్రధానమంత్రికిపాకిస్తాన్ ప్రెసిడెంట్ సమాధానాన్ని [illegible] లేఖలో శ్రీ నెహ్రూ సూచనను పాకిస్తాన్ ప్రెసిడెంటు ఆమోదించారు.

(మిగతా 3 వ పేజీలో)

కేంద్రానికి అటార్నీ జనరల్ అందజేసిన సలహా ప్రకారం ఈ నిర్ణయం జరిగినదట

(ఆంధ్రప్రభ ప్రతినిధి) న్యూఢిల్లీ, మార్చి 26:—

ఉత్తరప్రదేశ్ రాష్ట్ర శాసనసభకు, రాష్ట్ర హైకోర్టుకుమధ్య వాటి వాటి అధికారాలు, అధికారపరిమితుల విషయంలో ఏర్పడిన వివాదాన్ని పురస్కరించుకుని న్యాయశాస్త్రానికి సంబంధించిన అయిదు అంశాలపై రాష్ట్రపతి నేడు సుప్రీంకోర్టును స్పష్టీకరణలను కోరారు.

ఇట్టి వివాదం సంభవించినప్పుడు విషయాన్ని సుప్రీంకోర్టుకు నివేదించడానికి రాజ్యాంగంలోని 143 వ సూత్రం అవకాశం కల్పిస్తున్నది.దానిని బట్టే రాష్ట్రపతి ఈ విషయాన్ని సుప్రీంకోర్టుకు నివేదించటం జరిగింది.

ఇలా నివేదించే విషయమై హోం వ్యవహారాల స్టేట్‌మంత్రి శ్రీ జె. ఎల్. హాథీ నేటిసాయంత్రం లోకసభలో సంగ్రహంగా ఒక ప్రకటన చేశారు.

శాసన సభా హక్కులను ఉల్లంఘించడనే నేరంపై ఉత్తర ప్రదేశ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ తనపై విధించిన కారాగారవాస శిక్ష న్యాయశాస్త్ర సమ్మతం కాదని సవాలుచేస్తూ సోషలిస్టు సభ్యుడు శ్రీ కేశవసింగ్ ఉత్తర ప్రదేశ్ హైకోర్టు లక్నోబెంచ్‌కి ఒకపిటీషన్ పెట్టుకున్నారు. ఈ పిటీషన్‌ను అనుమతించి, దీనిపై [illegible] సుప్రీం కోర్టు పరిశీలించి ఆ విషయం రాష్ట్రపతికి నివేదిస్తుంది.

ఇక రాష్ట్రపతి, సుప్రీం కోర్టు అభిప్రాయాన్ని కోరిన రెండవ అంశం, ఇరువురు హైకోర్టు న్యాయమూర్తులు— శ్రీ నజరుల్లాబేగ్, శ్రీ జి. డి. సెహగల్, పిటిషన్ న్యాయవాది తమ చర్యల ద్వారా రాష్ట్ర శాసన సభా హక్కులను ధిక్కరించారా అన్నది.

మూడవ అంశం, పిటిషన్ అనుమతించిన తరవాత రాష్ట్ర అసెంబ్లీ గైకొన్న చర్య. ఇద్దరు న్యాయమూర్తులను, పిటిషనరు తరుపు న్యాయవాదిని తన ముందు హాజరు కమ్మని లేదాసంజాయిషీ చెప్పమని కోరే అధికారం రాష్ట్ర అసెంబ్లీకి కలదా అన్న విషయం నిర్ణయించవలసి ఉన్నది.

ఇక నాలుగవ అంశం— ఇద్దరు న్యాయమూర్తులనుండి, న్యాయవాదినుండి పిటిషన్‌లు అనుమతిస్తూ, అసెంబ్లీ తీర్మానాన్ని అమలు పరచకుండా అసెంబ్లీ స్పీకర్‌ను నిరోధించే అధికారం [illegible] హైకోర్టు ఫుల్ బెంచ్‌కి కలదా అన్న అంశం.

పోతే సుప్రీంకోర్టు పరిశీలించవలసిన [illegible]

(మిగతా 3 వ పేజీలో)

మంత్రాలకు చింతకాయలు...



రాష్ట్ర శాసనసభ కాంగ్రెసుపార్టీ సమావేశంలో మాట్లాడుతూ శ్రీ నీలం సంజీవరెడ్డిగారు "సత్యాగ్రహం విఫలంకాక తప్పదు" అన్నారట

ఇండియాకు ఇరాక్ అధ్యక్షుని ఆగమనం

రాష్ట్రపతిచే స్వాగతం

న్యూఢిల్లీ, మార్చి 26 :— భారత, ఇరాక్ దేశాల మధ్యగల గాఢ స్నేహబాంధవ్యాలను పరామర్శిస్తూ, తన యీ యాత్రవల్ల యీ సంబంధాలు మరింత దృఢపడగలవని ఇరాక్ అధ్యక్షుడు ఫీల్డుమార్షల్ సలాం మహమ్మద్ ఆరిఫ్ నిన్న పాలం విమానాశ్రయంలో తనకు స్వాగతమిస్తూ రాష్ట్రపతి రాధాకృష్ణన్ చేసిన ప్రసంగానికి సమాధానంగా అన్నారు.

రాష్ట్రపతి తమ ప్రసంగంలో ఇరాక్‌లో శాంతి స్థైర్యాలను నెలకొల్పి, దేశమునంతనూ సమైకరించినందుకు ఫీల్డుమార్షల్ ఆరిఫ్‌ను అభినందించారు.

ఆరురోజుల అధికారిక పర్యటనపై ఢాకానుండి విచ్చేసిన ఇరాక్ అధ్యక్షునకు రాష్ట్రపతి రాధాకృష్ణన్, కేంద్ర మంత్రివర్గ సభ్యులు, ఉన్నతోద్యోగులు, రాయబార కార్యాలయోద్యోగులు అనేక

[మిగతా 3 వ పేజీలో]

దేశంలో వివిధ మత వర్గాలమధ్యసామరస్యం

పెంపొందించడానికి కృషి చేయవలసినదిగా ప్రజానీకానికి ప్రధాని నెహ్రూ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 26:—

దేశంలోని వివిధ మతవర్గాలమధ్య స్నేహ, సామరస్యపూర్వకమైన వాతావరణాన్ని పెంపొందించుకోవాలని ప్రధాని నెహ్రూ నేటి రాత్రి ఆకాశవాణిద్వారా భారతప్రజలకు ఒక విజ్ఞప్తి చేశారు.

తూర్పుపాకిస్తాన్‌లో ఇటీవల సంభవించిన సంఘటనలను పురస్కరించుకుని ప్రజలు కోపోద్రిక్తులు కారాదని, ద్వేషాన్ని వహించరాదనికూడా ఆయన కోరారు.

అస్వస్థత నుంచి కోలుకున్నతరవాత శ్రీ నెహ్రూ ఆకాశవాణిద్వారా ప్రజలకు అందజేసిన మొదటి సందేశం ఇది.

భారత, పాకిస్తాన్‌ల హోంమంత్రుల సమావేశం బహుశః ఢిల్లీలో జరగగలదని కూడా శ్రీ నెహ్రూ సూచించారు. ఈ హోంమంత్రులసమావేశం ఉభయ దేశాల ప్రజల పైన ప్రయోజనాత్మకమైన ప్రభావం కలిగించగలదనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

మతసామరస్యం లోపించడంమూలంగాతూర్పు పాకిస్తాన్‌లోను, ఇండియాలోను అనేక మరణాలు సంభవించినవని, వివిధ వర్గాల ప్రజల మధ్యభయం, విద్వేషంఉత్పన్నమైనవని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు. ఇదిమనందరికీ కూడా చాలా బాధాకరమైన భావనలని, దీనికి పూర్తిగా స్వస్తి చెప్పనట్లయితే ఇది అత్యంత ప్రమాదకరమైన పరిణామాలకు తోవ తీయగలదని ప్రధాని నెహ్రూ గట్టిగా హెచ్చరించారు.

మత కల్లోలం అనేది మన విధానానికీ, మన భవిష్యత్తుకూ కూడాపూర్తిగావిరుద్ధము, ప్రతిబంధకము అని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు. కనుక ఇట్టి దోరణిని శత విధాల పోరాడి అంతమొందించాలని ఆయన ప్రజలకు, ఉద్విగ్నపూరితమైన విజ్ఞప్తి చేశారు.

"విద్వేషము, అసహనము ప్రాతిపదికగానే పాకిస్తాన్ అవతరించింది. మరి మనం అట్టి వైఖరికి ఎంతమాత్రం తావు ఇవ్వ కూడదు. అది మనకు—మన విధానానికి తప్పక [illegible] కాగలదు". అని శ్రీ నెహ్రూ తమ ప్రసంగంలో వివరించారు.

[మిగతా 4 వ పేజీలో]



[illegible] ప్రచురణ: [illegible] మొగల్‌రాజపురం, విజయవాడ-2

సంగ్రహ ప్రకటనలు

అప్పులు

మేము తాకట్టు లేకుండ తేలికైన నెలసరి వాయిదాలలో తీర్చునట్లు డబ్బు ఏర్పాటు చేసెదము. వివరములకు ఇంగ్లీషులో వ్రాయండి.

CITIZEN TRADERS (A.P.)
Bombay-34.

ఏజంట్లు కావలెను

స్టాకిస్టులు, పర్మినెంటు ఏజంట్లు కావలెను, రు. 500/- వరకు రాబడి. టూరింగు అవకాశం. కొంటేర్లు ఉచితం.

JINDALLS. [illegible]HIANA.

రబ్బర్ స్టాంపులకు ఆర్డర్లు సేకరించి పంపుటకు సామర్థ్యముగల ఏజంట్లు కావలెను. మంచి కమీషన్ యివ్వబడును. ప్రభాత రబ్బర్ స్టాంప్ వర్క్సు, గుడియాత్తం అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

కావలెను

ఆంధ్రప్రదేశ్‌లో ఒక రోలర్ ఫ్లోర్‌మిల్లు హెచ్.టి. ఎక్విప్‌మెంటు, ఇండస్ట్రియల్ స్టైపు ఎలక్ట్రిక్ మోటార్లు హాండిల్ చేయుగలిగి, కనీసము 5 సం. ల అనుభవము, అర్హతలుగల ఎలక్ట్రిక్ సూపర్‌వైజర్, అనుభవముగల ఒక స్విచ్‌బోర్డు అటెండెంటు కావలెను. బాక్సు నం. 1984, కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ—3.

ట్రెయినింగు

మంచి ఉద్యోగ అవకాశములుగల టెలిగ్రాఫిస్టులుగను, సిగ్నలర్లుగను, అసిస్టెంటు స్టేషను మాస్టర్లుగను, టెలిఫోన్ ఆపరేటర్లుగను ట్రయినింగు యివ్వబడును. పూర్తి వివరములు, దరఖాస్తు ఫారమునకు, విద్యార్హతలు తెలుపుచూ 10 న.పై. స్టాంపు పంపవలయును.

A.T. & W.T. COLLEGE,
Pothurivarithota — Guntur-1

టెండరు నోటీసులు

నర్సరావుపేట మునిసిపాలిటీ

1964—65 సంవత్సరమునకు కావలసిన వస్తువులు సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు ది. 30—3—64 తేదీ సోమవారము సాయంత్రము 4 గంటలలోగా యీ క్రింద చూపబడిన ధరావత్తు సొమ్ము చెల్లించి శ్రీ కమీషనరు వారికి దాఖలు చేయవలెను. టెండరు ఫారము మునిసిపల్ ఆఫీసు పనివేళలందు రు. 1—00 చెల్లించిన యెడల జారీచేయబడును. ఇందుకు సంబంధించిన వివరములు నిబంధనలు ఆఫీసు యందు పొందవచ్చును.

1. మిసిలేనియస్ వస్తువులు.
   ధరావత్తు. రు. 50—00
2. వాటరు సప్లయి వస్తువులు
   ధరావత్తు. రు. 50—00

శ్రీ [illegible]
[illegible]
కమీషనరు.

మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్

గవర్నమెంటు రేటు కంట్రాక్టుకు 116" నుంచి 120" వీల్‌బేస్ చాసిస్ కొనుగోలుకు, మరియు దిగువ తెలిపిన స్పెసిఫికేషనుల ప్రకారం చాసిస్‌మీద అంబ్యూలెన్సువాన్ కంప్లీట్ బాడి నిర్మాణమునకు సీల్డు టెండరు కోరబడుచున్నవి.

తగిన ఎం. ఎస్. షీటలో కంప్లీట్ బాడి నిర్మించవలెను. అందులో రెండు ఫోల్డింగు స్ట్రెచర్లు, ఒక వాష్‌హాండ్ బేసిన్, ఒక ఎలక్ట్రిక్ సీలింగు ఫాను, ఒక ఎలక్ట్రిక్ రూఫ్‌లాంపు, అంబ్యులెన్సు కంపార్టు మెంటులో నలుగురు కూర్చొనడానికి వసతి, ఒక చిన్న మందుల పెట్టె ఏర్పాటు వుండవలెను.

డ్రైవర్ కాబ్‌కు సీల్డో ఫోం కూషన్లు, వెనుక ఆనుకొనడానికి ఏర్పాటు వుండి, డ్రైవరుతోసహా ముగ్గురు మనుష్యులు కూర్చొనడానికి వసతి కల్పించవలెను.

కాబ్‌కు,వాన్‌కు, ఫొరింగు రబ్బరు మాటింగ్సు అమర్చవలెను. వానుకు కాబ్‌కు లోపలిభాగం యూనిఫ్ మేలిరకం తెల్లని ఎనామిల్‌తో పెయింటు చేయవలెను.

బాడి అంతటికీ బయటిభాగం డ్యూకో(క్రీంతో పెయింటుచేసి, కాబ్ ముందుభాగంపైన ఒక లైటు ఏర్పాటు చేయవలెను. లాంపుగ్లాసుమీద 'రెడ్‌క్రాస్' గుర్తు పెయింటు చెయ్యవలెను. లోపలినుంచి, బయటినుంచి, వెనుకవైపు తలుపులు బిగించడానికి తగిన తాళం ఏర్పాటు చేయవలెను.

టెండర్లు 30—3—64 మ. 2 గం. వరకు తీసుకోబడును. విర్ణీత గడువుదాటినతరువాతవచ్చే టెండర్లు నిరాకరించబడును. టెండర్లు ఆరోజు హాజరైన టెండరుదారుల సమక్షమున డిప్యూటీ కమీషనరు ఆఫీసులో తెరువబడును.

ఏ టెండరునుగాని, అన్ని టెండర్లనుగాని ఎట్టి కారణములు తెలుపకుండానే నిరాకరించుటకు కమీషనరుకు హక్కు కలదు.

డిప్యూటీ కమీషనరు.

విశాఖపట్టణంలో చౌకడిపోలకై అభ్యర్థన

కలెకరు హామీ

విశాఖపట్నం, మార్చి 26:— ఆహారధాన్యాల ధరలు పెరిగిపోయిన కారణంగా విశాఖపట్నంలో తక్షణం 50 చౌకడిపోలను ఏర్పాటుచేయాలని పట్టణ కాంగ్రెసుకమిటీ అధ్యక్షుడు కార్యదర్శి మండల కాంగ్రెసుకమిటీల అధ్యక్షులుగల ప్రతినిధివర్గం సోమవారంనాడు కలెక్టర్‌ను కోరింది. సహకారసంఘముల ద్వారా నగరంలో చౌకడిపోలు త్వరలో ప్రారంభించ గలవని కలెక్టరు వారికిహామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది. (ప. ప)

శ్రీ క్రోధినామ సంవత్సర
అధిక చైత్ర శుద్ధ చతుర్థి
1964 మార్చి 27, శుక్రవారం

శుద్ధ చతుర్థి ఉ. 7—20 వరకు
ఉత్తర రా. 11—34 వరకు
వర్జ్యం: ఉ 6—22 నుండి 8—8 వరకు

హృదయ కారుణ్యం

హృదయంలో కరుణ ఉన్నప్పుడు దాన్ని అణగించడానికి ఏ గడియా ఉండదు. ఇతరుల కష్టం వినడంతోనే కన్ను ఏమాత్రం చెమర్చినా అది హృదయంలో వికారుణ్యాన్నిలో కానికిచాటుతుంది.
— తిరుక్కురళ్.

ఆంధ్రప్రభ
1964 మార్చి 27, శుక్రవారం

జాప్యాలు పోవాలి!

తెలుగు టైపురైటరును రెండు మూడు నెలలలో చక్కదిద్ది సిద్ధం చేయవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు నాలుగైదురోజులక్రిందట ఉత్తరువులు జారీచేసినటు ప్రకటించబడింది. ఇకనైనా ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగుతుందని ఆశించవచ్చునా?

1953 లో ఆంధ్ర రాష్ట్ర నిర్మాణమైనప్పటి నుంచీ జరుగుతూవున్న ప్రయత్నమిది. ఏండ్లుగ్గిరున తిరిగి వస్తున్నాయి కాని ప్రయత్నం పూర్తికావడమనేది మాత్రం సంభవించలేదు. మంత్రివరానికి ఎప్పటికప్పుడు ఏవో సంశయాలు రావడం. విషయాన్ని టెక్నికల్ కమిటీ విచారణకు పంపడం జరుగుతూ వచ్చింది. పర్యవసానం కటి కాలయాపన.

ఇదంతా శ్రీ బ్రహ్మానందరెడ్డి గారికి బాగా తెలుసు. ఇలా కావడం మీ బాగుండలేదని కూడా వారు గుర్తించారు. అందుచేతనే ఇక ఈ దాగుడుమూతలాటకు స్వస్తి చెప్పనిశ్చయించి, రెండు మూడు నెలలో పని [illegible]ంచారు. [illegible]యింది.

ఇక కాసే[illegible] గా వారు చెపుతూవున్నందువల్ల, ఈ పర్యాయం ఆశయసిద్ధి నిశ్చయమే కావచ్చు.

టైపురైటరు స్వరూపం ఇదమిత్థంగా త్వరలో నిర్ణీత మైతేతప్ప. దానినిబట్టి వేలకొలదిగా వాటిని తయారు చేయించడానికి వీలుపడదు. ప్రభుత్వానికి ప్రస్తుతం వున్న టైపురైటర్లు 14 మాత్రమేనట. అన్ని ఆఫీసుల్లోనూ వాటిని ప్రవేశపెట్టించాలంటే ఏ 10 వేలో నిర్మాణం కావాలి. దీనికికూడా కొంత కాలవ్యవధి కావలసివుంటుంది. కాని, టైపురైటరు విషయమై నిర్ణయమనేదే గెకొనకపోతే, నిర్మాణం ఎలా సాధ్యపడుతుంది?

శ్రీ బ్రహ్మానందరెడ్డిగారి షణ్యమాలవి, ఇక నైనా ఈ అనిశ్చయస్థితి తొలగిపోగలదని ఆశిస్తున్నాము. తెలుగు టైపురైటరు ప్రభుత్వకార్యాలయాల్లో విరివిగా వాడుకలోకివస్తే తప్ప, ప్రభుత్వవ్యవహారాలు తెలుగులో విస్తృతంగా నడిచే పదవకాశాలు ఏర్పడజాలవు.

శాసనసభలు, న్యాయస్థానాలు, ప్రభుత్వ కార్యాలయాలు, మున్నగువాని వ్యవహారాలకు కావలసిన పారిభాషిక పదాలు, ప్రయోగాలు మున్నగువాని ప్రచురణకు గైకొనవలసిన చర్యలు కూడా ఇంతప్రాముఖ్యం కలవే. పారిభాషిక పదకోశపత్తులు సిద్ధమైనాయనీ, అన్నితాలూకా కచ్చేరీలకూ, బ్లాకు డెవలప్మెంటు ఆఫీసులకూ సప్లయిచేయబడినాయనీ ముఖ్యమంత్రి చెప్పారు సంతోషమే. కాని, పూర్తికావలసిన పని ఇంకా చాలా ఉన్నది.

పలురకాల చట్టాలు మొదలైనవి తెలుగులోనికి తర్జుమా కావలసివున్నాయి. పరిపాలనా వ్యవహారాలకు సంబంధించిన ఉత్తరప్రత్యుత్తరాల నమూనాలు కొన్ని తయారు చేయించబడినవే కాని, ముద్రించబడలేదు. అలాగే తెలుగు సంక్షిప్తలేఖనపు పాఠ్యగ్రంథంకూడా ఇంకా ముద్రణావస్థలోనే ఉన్నది. ఈ అన్నిటి విషయంలో కూడా తగిన ఉత్తరువులు జారీచేసినట్లు ముఖ్యమంత్రి చెప్పారు. ఉత్తరువులు ఉత్తరువులుగానే నిలిచిపోక వెంటనే కార్యరూపం దాల్చడమే కావలసినది.

చిరకాలంనుంచీ ఒక విచిత్రమైన పరిస్థితిలో మనం ఉంటున్నాము. పెక్కు విషయాలలో ఒక శాసనసభా సమావేశంలో ఇచ్చిన జవాబులే తరువాతిసమావేశాల్లో కూడా దాదాపు అదేమాదిరిగా ఇవ్వడం తరుచు జరుగుతూ వుంటుంది. ప్రభుత్వకార్యకలాపాలు ఈ విషవలయంలోంచి బయటపడడం చాల అవసరం. శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారైనా దీనిని ఛేదించగలిగితే ఆంధ్ర ప్రజానీకం ఎంతో సంతోషిస్తుంది.

అల్జీర్స్ సభలో చైనీస్ ప్రతినిధి అక్రమ ప్రవర్తన

సోవియెట్ ప్రతినిధి ప్రసంగిస్తున్న సమయంలో

అల్జీర్స్, మార్చి 26:— ఆఫ్రో ఏషియన్ సమైక్యసాధకసంఘం నిన్న సమావేశమైనపుడు సోవియెట్ ప్రతినిధివర్గనాయకుడు ప్రసంగిస్తూవుండగా చైనీస్ ప్రతినిధివర్గం ఉపనాయకుడు వేదిక దగ్గరకు పరుగెత్తి అభ్యంతరం చెప్పడంతో గందరగోళం జరిగింది.

సమావేశానికి అధ్యక్షత వహించిన అల్జీరియన్ ప్రతినిధి శ్రీ మహమ్మద్ యాజీద్ చైనీస్ ప్రతినిధి సభ్యత్వపట్ల గౌరవంచూపి, మర్యాదగా ప్రవర్తించనిపక్షంలో సమావేశాన్ని నిలిపివేస్తానని బెదిరించారు.

రెండురోజులక్రితం చైనీస్ ప్రతినిధి ప్రసంగిస్తూ సోవియెట్ విధానాలకు సంబంధించిన పరిస్థితిని తారుమారుచేసి చెప్పాడని సోవియెట్ ప్రతినిధి అనగానే చైనీస్ ప్రతినిధి అరిచి, కేకలువేస్తూ అల్లరి ప్రారంభించాడు.

చైనీస్‌జోక్యాన్ని కామెరూన్స్ ప్రతినిధి బలపరిచారు.

చైనీస్ ఆరోపణలు నిజంకావనీ, సరిహద్దు వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్న రష్యావాదం శాంతియుత సహజీవనంలో విశ్వాసం—సామ్రాజ్యవాదానికి, వియోకలోనియలిజానికీ లొంగిపోవడం కాదని సోవియెట్ ప్రతినిధి అన్నారు.

రాష్ట్రంలో శాసనసభలకూ న్యాయశాఖకూ మధ్య మైత్రీభావం

ప్రధాన న్యాయమూర్తి శ్రీ చంద్రారెడ్డి ప్రశంస

కరీంనగర్, మార్చి 26:— రాష్ట్రంలో లెజిస్లేటివ్, న్యాయశాఖల మధ్య మైత్రీపూర్వక సంబంధాలున్నందుకు ప్రధాన న్యాయమూర్తి శ్రీ చంద్రారెడ్డి సోమవారం ప్రశంసించారు.

జిల్లాకోర్టుకొత్త భవనానికి శ్రీ చంద్రారెడ్డి శంకుస్థాపనమహోత్సవం జరుపుతూ చట్టబద్ధమైన పరిపాలన నెలకొల్పేందుకు ప్రభుత్వోద్యోగులు, న్యాయశాఖ ఉద్యోగులు కృషిచేయాలని ఉద్బోధించారు.

న్యాయశాఖ నిర్వహణశాఖ మధ్యనున్న స్నేహపూర్వక వాతావరణం భవిష్యత్‌లో మంచి అభివృద్ధి సాధనకు మున్సూచన అని పేర్కొన్నారు.

న్యాయశాఖమంత్రి శ్రీ నరసింహారావు ప్రసంగిస్తూ కోర్టు భవనాలను నిర్మించడానికి ఈ సంవత్సరం ఇరవై అయిదు లక్షల రూపాయలు కేటాయించబడిన వన్నారు. ఈ మొత్తంలో పదునెనిమిది లక్షలరూపాయలు హైదరాబాద్ నగరంలో ఖర్చుపెట్టబడతాయన్నారు.

జిల్లా, సెషన్సు జడ్జి శ్రీ ఎ. ఎల్. నరసింహారావు అభినందనలు తెలిపారు.

పట్టణ మునిసిపాలిటీ ప్రధానన్యాయమూర్తికి సన్మానపత్రాన్ని సమర్పించింది.

భీమునిపట్నం జనపనార ఎగుమతి

మంత్రి బలరామిరెడ్డి ప్రకటన

హైదరాబాద్, మార్చి 26 :— సాలుకు 1,40,000 బేళ్ళ భీమునిపట్నం జనపనార రాష్ట్రేతరప్రాంతాలకు ఎగుమతిచేయబడుతున్నదని వ్యవసాయమంత్రి శ్రీ బి. బలరామిరెడ్డి నేడు రాష్ట్ర శాసనసభలో కాంగ్రెసు సభ్యుడు శ్రీ భాట్టం శ్రీరామమూర్తి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

చిటి వలస, నెల్లిమర్ల జనపనార మిల్లులు సాలీనా క్రమంగా 60,000, 40,000 బేళ్ళ జనపనారనువినియోగించుచున్నవి. 1962—63 సంవత్సరంలో శ్రీకాకుళంజిల్లా 87,000 ఎకరాలలోను 1,74,000 బేళ్ళు విశాఖపట్నం జిల్లాలో 30,400 ఎకరాలలో 63,8[illegible] బేళ్ళు జనపనార ఉత్పత్తి య్యెనదని కూడా వ్యవసాయ మంత్రి తెలియజేశారు.

తెలంగాణాలో వతందారీ పద్ధతి రద్దుకై యోచన

ప్రభుత్వం పరిశీలించగలదని అసెంబ్లీలో మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ప్రకటన

హైదరాబాద్, మార్చి 26:— తెలంగాణాలోని వతందారీ పద్ధతిని (గ్రామాధికారులు) రద్దుచేయడానికి తగు శాసనాన్ని తెచ్చే విషయాన్ని ప్రభుత్వం పరిశీలించగలదని నేడిక్కడ అసెంబ్లీలో రెవిన్యూమంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి ప్రకటించారు.

సుప్రీంకోర్టు తీర్పు దృష్ట్యా రద్దయిన గ్రామాధికారుల వారసత్వ పద్ధతి స్థానే ప్రత్యామ్నాయ గ్రామపరిపాలనా వ్యవస్థను రూపొందించడానికి ఉద్దేశించబడిన ఉన్నిథన్ కమిటీసిఫార్సులను ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలిస్తున్నదని శ్రీ రామచంద్రరావు దేశ్‌పాండేకు (స్వ. పా.) మంత్రి తెలియజేశారు.

వివిధశాసనాలక్రింద అప్పగించబడిన కొన్ని న్యాయశాస్త్ర సంబంధమైన విధులను సవ్యంగా రెవిన్యూ ఆఫీసర్లు నిర్వహించలేకపోతున్నారనే విషయాన్ని ప్రభుత్వం అంగీకరించ జాలదని, అయితే సభ్యులు వ్యక్తపరిచిన అభిప్రాయాల దృష్ట్యా, న్యాయశాస్త్రసంబంధమైన విధులను కోర్టులకు అప్పగించడం వాంఛనీయమా కాదా అనే విషయాన్ని ప్రభుత్వం పరిశీలించగలదని శ్రీ పి. మహేంద్రనాథ్‌కు (కాం) రెవిన్యూమంత్రి చెప్పారు. ఇందుకు సంబంధించిన వివరాలన్నిటినీ కూలంకషంగా ప్రభుత్వం పరిశీలిస్తుందన్నారు.

గ్రామ చావిడులను పంచాయతీలకు అప్పగించరాదని నిర్ణయించడం జరిగిందన్నారు.

అక్రమసాగులపై పెనాల్టీలు

అక్రమసాగులపై విధించే గరిష్ఠ పెనాల్టీలను పదిరెట్లకు తగ్గించడానికి, పెనాల్టీ మొత్తాన్ని యాభై శాతంకు మించి తగ్గించకుండా ఉండే అధికారం కూడా అప్పెలేట్ అధికారులకు ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయించిందని శ్రీ జి. రామారావుకు (సి. డి. ఎల్. ఎఫ్.) రెవిన్యూమంత్రి చెప్పారు.

నాలుగవ ప్రణాళికా రచనకు ఉద్దేశించిన పరిశీలక బృందాలతో కలిసి పనిచేయడానికి వీలుగా మూడు యూనివర్సిటీలలోని ఆర్థు లైన కొందరు ప్రొఫెసర్లనూ, రీడర్లనూ ప్రభుత్వం నియమించ దలచిందని శ్రీ పి. రాజగోపాలనాయుడుకు (స్వ. పా.) మంత్రి శ్రీ చెన్నారెడ్డి చెప్పారు. ప్లానింగ్ శాఖ ఎకనామిక్సు — రిసోర్సెస్ విభాగ డైరెక్టర్‌గా యూనివర్సిటీలలో పనిచేసే ఒక అర్హుడైన ప్రొఫెసర్‌నుగానీ, రీడర్‌నుగానీ ప్రభుత్వం తీసుకోవా లనుకున్నదని, అయితే తగిన అభ్యర్థి లభ్యపడనందున వేరే ఏర్పాటు జరిగిందని మంత్రి పేర్కొన్నారు.

యూనివర్సిటీలనుంచి కొందరు అభ్యర్థులు, ప్లానింగ్ శాఖకు చెందిన శ్రీ ఈశ్వరాజన్ ఎదుట ఇంటర్వ్యూకు హాజరయారని, కాని ఆశించిన ఫలితం చేకూరలేదని అనుబంధప్రశ్నలకు సమాధానంగా మంత్రి చెప్పారు.

యూనివర్సిటీ ప్రొఫెసర్లను అవమానించినట్లు కాదా అని పెక్కుమందిసభ్యులు ప్రశ్నించగా కొందరు కొన్ని పదవులకు తగకపోవచ్చని మంత్రి అన్నారు.

తృతీయ ప్రణాళికలో అదనపు చిన్ననీటివనరుల నిర్మాణానికి రు. 28.26 కోట్లు కేటాయించబడిందని, ఇందులో కేంద్రప్రభుత్వ అదనపు సహాయం ఏడుకోట్ల రూపాయలుకూడ చేరి ఉన్నదని శ్రీ ఎస్. ప్రసాదరావుకు (పి. డి. ఎల్. ఎఫ్.), మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి చెప్పారు. 1863—64 కు ఏడుకోట్లు కేటాయించారన్నారు.

యేలేరు ప్రాజెకు

తూర్పుగోదావరిజిల్లాలోని యేలేరు ప్రాజెక్టుకు సంబంధించిన ప్లానులను, ఎస్టిమేట్లను కేంద్ర జలవిద్యుత్ కమిషన్‌కు 1960 జూలైలో పంపారని, వాటిపై కమిషన్‌నుంచి వచ్చిన వ్యాఖ్యలను చీఫ్ ఇంజినీర్ పరిశీలిస్తున్నారని, సాంకేతిక అనుమతి రాగానే, పరిపాలనా మంజూరు జరిగి, పథకాన్ని చేపట్టడం జరుగుతుందని శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్‌కు (కాం) పబ్లిక్ వర్క్సుమంత్రి చెప్పారు.

రాజమండ్రి సమీపాన గోదావరినదిపై రైలు — రోడ్డు వంతెనతో కలిపి బారేజీని నిర్మించే ప్రతిపాదన ఏదీ ప్రభుత్వం పరిశీలనలో లేదని, బారేజీ నిర్మాణానికి ఉద్దేశించబడిన ఎస్టిమేట్‌ను ప్రభుత్వం రూపొందిస్తున్నదని శ్రీ శ్యామసుందరరావు, శ్రీ వి. సత్యనారాయణకు (పి. డి. ఎల్. ఎఫ్.) మంత్రి తెలియజేశారు.

వంశధారపై రిజర్వాయరు

సాలూరు తాలూకాలోని వంశధారపై రిజర్వాయర్‌ను ప్రభుత్వం నిర్మించదలచిందని శ్రీ జి. సూర్యనారాయణకు (కాం) మంత్రి చెప్పారు. ప్రణాళికలో ఈపనిని చేర్చని కారణాన పరిపాలనా అనుమతి ఇంకా లభించలేదన్నారు.

ఇంతవరకూ రాష్ట్రంలో వేసిన కొత్త రైల్వే మార్గాలకు సంబంధించిన వివరాలను సేకరిస్తున్నారని, వాటిని సభకు వేరే సమర్పిస్తామని శ్రీ అయ్యపురెడ్డికి మంత్రి చెప్పారు.

రెండు నెలల క్రితమే ప్రశ్న పంపినప్పుడు సమాచారాన్ని ఎందుకు రాబట్టలేకపోయారని స్పీకర్ శ్రీ సుబ్బారెడ్డి అన్నారు. ఈవిషయమై మంత్రిని శ్రీ సుందరయ్యకూడా ప్రశ్నించారు.

అవసర సమాచారాన్ని సమకూర్చనందుకు బాధ్యులెవరో విచారిస్తామని మంత్రి చెప్పారు.

నాగార్జునసాగర్ 'డాం' నిర్మాణం పూర్తికాగానే, ఆప్రాంతంలో మత్స్యకేత్రాన్ని అభివృద్ధి పరుస్తారని శ్రీ వేమయ్యకు వ్యవసాయ మంత్రి శ్రీ బలరామిరెడ్డి చెప్పారు.

రాష్ట్రంలో 7,842 టాక్సీలు ఉన్నవని శ్రీ అయ్యపురెడ్డికి రవాణామంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి చెప్పారు. నగరంలో టాక్సీలసంఖ్యను పెంచే సమస్యనూ, హెచ్చు టాక్సీరేట్లను అడిగే డ్రైవర్లను శిక్షించేసమస్యనూ ప్రభుత్వం పరిశీలిస్తుందన్నారు.

భీమిలిపట్నం జనపనారబేళ్ళు దాదాపు 140,000 ఏటా రాష్ట్రేతర ప్రాంతాలకు ఎగుమతి అవుతున్నవని శ్రీ భాట్టం శ్రీరామమూర్తికి (కాం) మంత్రి శ్రీ బలరామిరెడ్డి చెప్పారు.

1963 లో విజయవాడలో వ్యభిచార గృహాలపై జరిగిన దాడులలో 396 మందిని అరెస్టు చేశారని, అందులో 389 గురు శిక్షించబడ్డారని, గుంటూరులో 568 మందిని అరెస్టుచేశారని, 517 గురు శిక్షించబడ్డారని, అరెస్టయినవారందరూ స్త్రీలేనని శ్రీ పిచ్చయ్యకు (సి. డి. ఎల్. ఎఫ్.), హోమ్‌మంత్రి శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్ చెప్పారు.

శ్రీ పిచ్చయ్య: కుటుంబస్త్రీలు ఎందరున్నారు?

మంత్రి: ఆ సమాచారం నావద్ద లేదు.

శ్రీ సుందరయ్య: ఆ ప్రశ్న అడగరాదు.

వారితో స్పీకర్ ఏకీభవించారు.

మునిసిపల్ కార్పొరేటర్‌పై పరువునష్టం దావా

ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్ సాక్ష్యం

హైదరాబాద్, మార్చి 26 :— ఆకాశవాణి హైదరాబాదు కేంద్రంలో ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్, శ్రీ ఎం. సరోష్ ఆరవ సిటీ మేజిస్ట్రేటు శ్రీ వి. రామనారాయణరెడ్డి సమక్షంలో మొన్న సాక్ష్యంచెపుతూ, తనను గురించి ప్రస్తావించకపోతే ఉరుదు సాహిత్యం అసంపూర్తిగానే ఉంటుందని పేర్కొన్నారు.

శ్రీ హుస్సేన్ అలీ అఫ్సర్ తరఫున సాక్ష్యం ఇచ్చారు. శ్రీ అఫ్సర్ పాఠశాల ఉపాధ్యాయుడు. కవిగా పేరొందారు.

మునిసిపల్ కార్పొరేటర్ శ్రీ జె. అఫ్సర్ ఉరుదు దినపత్రిక "సియాసత్" లో ఒక లేఖను లేఖల కాలంలో ప్రకటించారని, జనవరి 26 వంటి జాతీయ ప్రాధాన్యం గల రోజులలో ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం ప్రఖ్యాత కవులకు అవకాశం ఇవ్వడం లేదని ఆ లేఖలో ఆరోపణ చేశారనీ, ఆ పత్రికలో ప్రకటించిన లేఖలో ఉదాహరించిన సంగతులు కవిగా తన హోదాను కించపరుస్తున్నవని, శ్రీ హుస్సేన్ అలీ అఫ్సర్ ఫిర్యాదు చేశారు.

ప్రథమంలో శ్రీ హుస్సేన్ అలీఅఫ్సర్ సియాసత్ సంయుక్త సంపాదకునిపైకూడా పరువునష్టం దావా వేశారు.

అయితే, మేజిస్ట్రేటు సంయుక్త సంపాదకుని ఈ దావానుండి తొలగించారు. ఈ తీర్పుపై రివిజను పిటిషన్ దాఖలుచేస్తే అప్పెలేటుకోర్టు కొట్టివేసింది. ఇక ఒక్క ముద్దాయిని గురించి మాత్రమే విచారణ జరుగుతున్నది.

చీఫ్ పరీక్షలో సాక్షి శ్రీ ఎం. సరోష్ ఇలా చెప్పారు:— పిల్లలకు నాటకాలు, పెద్దలకు కథలు రచిస్తాను. ఫిర్యాది పట్ల నేను పక్షపాతంతో, వ్యవహరించలేదు. రచనలనుఆమోదించడంలోను త్రోసిపుచ్చడంలోను నేను స్వతంత్రుడను కాదు.

కళాకారులకు ఆకాశవాణి కేంద్రానికి మధ్య జరిగిన ఒడంబడికలను స్టేషన్ డైరెక్టరు శ్రీ వి. కృష్ణమూర్తి ఆమోదించారనీ, ఉరుదులో శ్రీ కృష్ణమూర్తి రచనలు చేయలేరనీ, ఆయన ఉరుదు కవి కాదనీ, అయితే, ఉరుదు మాట్లాడగలరనీ, క్రాస్ పరీక్షలో సాక్షి తెలియజేశారు.

కోర్టు వేసిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, ఉరుదు కవిత్వాన్ని శ్రీ కృష్ణమూర్తి గ్రహించగలిగినదీ, లేనిదీ తాను చెప్పలేనన్నారు.

అయితే, 'జనవరి 26'' గేయాన్ని మాపిజాలు ప్రకారం ఏడు, ఎనిమిది రోజుల ముందుగానే ప్రసారం చేయడం జరిగిందని, సాక్షి అంగీకరించాడు. జనవరి 26 న ప్రసారం చెయ్యాలసిన ఫిర్యాది రచించిన గేయం ప్రసారం చేయబడుతుందని ప్రోగ్రాం జర్నల్‌లో ప్రకటించబడలేదని చెప్పారు.

ఆకాశవాణి హైదరాబాదుకేంద్రం విధానంపై 'సియాసత్' లో ప్రకటించిన విమర్శను గురించి తనకు తెలుసునన్నారు. ఈ విమర్శ కారణంగా ఆ పెత్తనంనుంచి తనను తొలగించలేదనీ, ఫిర్యాది రచించిన గేయం ప్రసారం అయిన పిమ్మట కూడా ఉరుదు కవిత్వం సెక్షన్‌లోనే ఉన్నాననీ, మూడు నెలలక్రిమ్మట మార్పు జరిగిందని తెలియజేశారు.

చిత్రజగత్తు!



'ఆ కుర్రాడికి గోర్నమెంటువాళ్ళు యిచ్చేది పదిహేనురూపాయలు జీతం మాట నిజమే: గానీ, రోజుకి పది ఐదులు పైట ఆదాయం వస్తున్నా వస్తుంది: అలాంటివాడు నీకు అల్లుడైతే నీ వంట పండుతుంది!!'

పోల్‌లో విద్యార్థుల ప్రదర్శనలు

ఇతర ప్రాంతాలకుకూడా విస్తరణ

పోల్, మార్చి 26:— జపాన్‌తో సామాన్య సంబంధాలు పెట్టుకొనడానికి దక్షిణ కొరియా సాగిస్తున్న రాయబారాలకు వ్యతిరేకంగా విద్యార్థులు ప్రారంభించిన అల్లరులు కొరియాలోని ఇతర ప్రాంతాలకు కూడా విస్తరించాయి.

పోల్ నగరంలో నిన్న జరిగిన ప్రదర్శనలో 20,000 మంది విద్యార్థులు పాల్గొని వుంటారని పోలీసులు నేడు అంచనా వేశారు. తమపై రాళ్ళు రువ్విన 1000 మంది ప్రదర్శకులపై పోలీసులు బాష్పవాయువు గ్రెనేడ్లను ప్రయోగించారు.

దక్షిణ కొరియాలోని పూసాన్, టేగోలకు కూడా ఈ అల్లరులు వ్యాపించాయి.

పూసాన్ ఫిషరీస్ కాలేజీకిచెందిన సుమారు 300 మంది విద్యార్థులు పబ్లిక్ పరీక్షకు రక్షణ కోరుతూ ఒక ప్రదర్శన జరిపారు.

టేగూ ప్రదర్శనలో 1000 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరు కొరియా— జపాన్ సంభాషణలను నిలిపివేయాలని, నిన్నటి సంఘర్షణలలో అరెస్టయిన విద్యార్థులను విడుదలచెయ్యాలని కోరారు.

కలకత్తాలో ఒక ఇంటిపై పోలీసుదాడి

బాంబుల తయారీకి వినియోగించే పేలుడుసామగ్రి బోలెడంత పట్టుబడినట్టు వార్త

కలకత్తా, మార్చి 26 :— కలకత్తా తూర్పు శివారులోని ఒక ఇంటిపై నిన్నరాత్రి దాడి జరిపిన సందర్భంలో బాంబులను తయారుచేయడానికి వినియోగించే రసాయన ద్రవ్యాలు, తదితర సామగ్రి బోలెడంత పట్టుబడినట్లు పోలీసులు ప్రకటించారు.

దాదాపు ఒక మణుగు తుపాకిమందు, రెండు సేర్ల పొటాషియం క్లోరేట్, 18 అంగుళాల పొడవుగల ఒక స్టీల్‌బాంబు, బాంబులకు వినియోగించే 20 ఫ్యూజ్ పైపులు, ఒక పెద్ద స్టైజ బాంబు, బోలెడన్ని చిన్నమేకులు, తదితర చిల్లర సామగ్రి పోలీసులకు దొరికింది. ఇంటి యజమాని మైనారిటీ జాతికి చెందినవాడని, అతని ఆచూకీ తెలియడం లేదని పోలీసులు అన్నారు. దర్యాప్తు సాగుతున్నది.

తిరుపతి యాత్రికులకు మరింతగా సౌకర్యం

కలుగజేయడం అవసరమని రాష్ట్రశాసనసభ అంచనాలకమిటీ సిఫార్సు

హైదరాబాద్, మార్చి 26 :— జీవనవ్యయం పెరిగిన కారణంగా తిరుమల, తిరుపతి దేవస్థానాలకు సంబంధించిన వివిధ శాఖలలో పనిచేసే వారి జీతాల స్కేళ్ళను పెంచే సమస్యను ధర్మకర్తల బోర్డు పరిశీలించాలని, ఆ దేవస్థానాలపై 1963—64 నివేదికలో రాష్ట్ర శాసనసభా అంచనాల కమిటీ సిఫార్సు చేసింది.

ఈ నివేదికను ఈ రోజున అసెంబ్లీకి కమిటీ చైర్మన్ శ్రీ టి. వి. రాఘవులు సమర్పించారు. దేవస్థానాల పరిపాలనను ఇంకా వికేంద్రీకరించి, యాత్రికులకు మరింతగా సౌకర్యాలు కలుగజేయాలని నివేదికలో సిఫార్సు చేశారు.

డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ఉద్యోగాన్ని సృష్టించాలని సిఫార్సు చేశారు. రవాణా, వసతులు, అకౌంట్లు, ఇంజనీర్, ఆరోగ్యం వంటి విభాగాలను ఏర్పాటుచేసి, ఒక్కొక్క విభాగాన్ని ఒక ఆఫీసర్ అధీనంలో ఉంచా లన్నారు.

దేవస్థానాల ఇంజనీరింగు [illegible] శ్రద్ధ తీసుకోవడానికి వీలుగా తిరుపతి కేంద్రంగా దేవస్థానాలకై ప్రత్యేకంగా ఇంజనీర్ డైరెక్టర్‌ను నియమించడం అవసరమని కమిటీ అభిప్రాయపడింది. దేవస్థానాలక్రింద జరిగే నిర్మాణపు, నిర్వహణపు పనులను సమర్థుడైన, అనుభవజ్ఞుడైన ఇంజనీర్ ఆధీనంలోకి తేవా లన్నారు.

దేవస్థానాల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బ్రైడల్ వంటి వాటికి, అందుకు సంబంధించిన చట్టాన్ని సవరించాలని సిఫార్సు చేశారు. ఐ. ఏ. ఎస్. హోదాగల ఆఫీసర్లను ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగా ప్రభుత్వం పంపవచ్చునని, మూడేళ్ళకు మించి వరుసగా అట్టివారు ఈ పదవిలోఉండరాదని పేర్కొన్నారు.

పర్మిట్లు వంటి వాటిని ఇచ్చే విషయంలో దేవస్థానాల ట్రాన్స్‌పోర్టును, స్టేట్ రోడ్డు ట్రాన్సుపోర్టు కార్పొరేషనుతో సమానస్థాయిలో గుర్తించాలని శ్రీశైలం, తిరుపతి రూటును దేవస్థానాలకు తిరిగి ఇచ్చివేయాలని, రద్దీ సమయాలలో యాత్రికుల అవసరాలు రోడ్డు రవాణా కార్పొరేషను సహకారంతోపూర్తిగా తీర్చడానికి పూనిక వహించాలని రాష్ట్రప్రభుత్వాన్ని కమిటీ కోరింది.

రెండవ ఘాట్‌రోడ్డు నిర్మాణావసరాన్ని తిరిగి ప్రభుత్వం పరిశీలించి, అవసరమని భావిస్తే ఆ పనిని చేపట్టడానికి దేవస్థానాన్ని అనుమతించాలని సిఫార్సు చేశారు.

శ్రీ వెంకటేశ్వరస్వామి ప్రసాదం అనిచెబుతూ, దొంగతనంగా జరిపే విక్రయాలను నివారించడానికి అవసరమైతే శాసనంద్వారానైనా గట్టి చర్యలు తీసుకోవా లన్నారు.

హుండీ వసూళ్ళ లెక్కింపు పనిని నిర్వహించే సందర్భంగా ఎక్కువమంది యితరులు కూడా పాల్గొనేటట్లు చూడాలి. ఎప్పటి కప్పుడు అందిన ఫిర్యాదుల విషయంలో ప్రభుత్వంగానీ, కమీషనరుగానీ ఎక్కువగా పట్టించుకోవడం జరుగలేదని పేర్కొనబడింది.

దేవస్థానాలలోని వివిధ తరగతుల ఉద్యోగాలకు వ్యక్తులను తీసుకోవడానికి ప్రత్యేకపు నిబంధనలు ఉండాలని, ఉద్యోగాలకు నియమించే టప్పుడు వాటిని గురించిన ప్రకటన బాగా చేయాలని, రాష్ట్ర యూనివర్సిటీల పట్టభద్రులకు ప్రాధాన్యం ఇవ్వాలని, ఉద్యోగుల జీతాల స్కేళ్ళను సవరించడం అవసరమని కమిటీ అభిప్రాయపడింది. తక్కువ జీతాలు ముట్టేవారికి ఒక రకం బోనసును, ఇచ్చే విషయాన్ని దేవస్థానం పరిశీలించాలనికూడా పేర్కొన్నారు.

ప్రత్యేకఅకౌంట్సు సెక్షన్ఉండాలని, ప్రభుత్వ సంస్థల అకౌంట్లు మాదిరిగానే దేవస్థానాల అకౌంట్లు ఆడిట్ జరిగేందుకు వీలుగా చట్టాన్ని సవరిస్తే బాగుంటుం దన్నారు.

రద్దీ సమయంలో తగు వసతి సౌకర్యాలను కలుగజేయాలని యాత్రికుల అవసరం నిమిత్తం తిరుపతి, తిరుమలలో స్నానాలను, వాటికి నడుపాయాలను కలుగజేయాలని కమిటీ సిఫార్సు చేసింది. యాత్రికులపట్ల ఆదరణతో మర్యాదగా దేవస్థానాల సిబ్బంది వ్యవహరించేటట్లు చూడాలని అవసరమైతే అందుకై తగు తరగతులను నిర్వహించవచ్చునని సూచించబడింది.

ఈ దేవస్థానాల అంతస్థు నానాటికీ పెరుగుతున్నందుకు సంతోషాన్ని వెలిబుస్తూ, ఆధ్యాత్మిక, సాంస్కృతిక అభివృద్ధికి పండితుల పోషణవంటి వాటికి నిధులను ఎక్కువగా వినియోగించడం అవసరమని, ప్రధాన ఉపనిషత్తులు, వేదాలభాష్యాలు వంటి వాటిని విరివిగా వివిధ భాషలలో అచ్చువేసి నామమాత్రపు ధరలకు అన్ని కేంద్రాలలో అందజేయడం ద్వారా వేద వాఙ్మయాన్ని బహుళ ప్రచారంలోకి తేవాలని కమిటీ సూచించింది. అనాథ శరణాలయాలకు ఎక్కువగా విరాళను సమకూర్చాలని కమిటీ అభిప్రాయపడింది.

కాశ్మీర్‌పై తీర్మాన ప్రతిపాదనకు పాకిస్తాన్ తాపత్రయం

ఆఫ్రేషియా సమైక్యతా సాధకమండలి సమావేశంలో

అల్జీర్స్, మా[illegible] సమైక్యతా సాధ[illegible] కాశ్మీరు సమస్యపై ఒక తీర్మానాన్ని ఆమోదింపచేయడానికి పాక్ ప్రతినిధివర్గం తీవ్రమైన ఒత్తిడి తీసుకువస్తున్నదని, అయితే వారి ప్రయత్నాలు ఫలించే అవకాశంలేదని సమావేశవర్గాలవారు నిన్న ఇక్కడ అన్నారు.

ఆసియా, ఆఫ్రికా దేశాలమధ్య సరిహద్దు వివాదాలకు సంబంధించిన విషయాలను ఎంతమాత్రం చర్చకుతీసుకురాకూడదని సమావేశం భావిస్తున్నదని వారు అన్నారు.

సభ్యదేశాలమధ్య అపరిష్కృతంగా నిలిచి ఉన్న సమస్యలపై వాదోపవాదాలకు ఈ సమావేశం ఒకవేదిక కారాదని ఘనా, రష్యాలతోసహా వివిధ దేశాల ప్రతినిధివర్గాలు సూచించాయి. అల్జీరియా ప్రతినిధివర్గం దీన్నిగట్టిగా బలపరిచింది.

ఇది ఇలా ఉండగా, సమైక్యతాసాధక మండలి సెక్రటేరియట్ నిన్న సమావేశంలో చర్చకువచ్చే తీర్మానాలను జాగ్రత్తగా పరిశీలించడానికి ఆరుగురు సభ్యులతో ఒక వడపోతసంఘాన్ని ఏర్పాటు చేసింది. సమావేశంలో చర్చకుప్రతిపాదించే తీర్మానాలను రూపొందిస్తున్న ముసాయిదాసంఘం సభ్యదేశాలలో యే ఒక్కరికైనా ఆగ్రహం కలిగించే ఎటువంటి తీర్మానాన్ని సమోదుచేయకుండా తగుశ్రద్ధ వహించడంకోసమే ఈ కమిటీ ఏర్పాటుచేయబడింది.

ప్రధానంగా రష్యా, చైనాలు, ఇండియా, పాకిస్తాన్‌లు సమావేశం తీర్మానాలలో పరస్పరారోపణలకు అవకాశం ఇచ్చే అంశాలను ప్రవేశపెట్టడానికి ప్రయత్నించవచ్చుననేభయాన్ని పురస్కరించుకొని ఈ కమిటీ ఏర్పాటుచేయబడింది.

వడపోతసంఘంలో ఇండియా, అల్జీరియా, మాలి, టాంగనీకా, ఇరాక్, ఇండొనేసియా దేశాలకు ప్రాతినిధ్యం ఇవ్వబడింది.

సమావేశంలో నిన్న ఉదయం దాదాపు 60 దేశాల ప్రతినిధివర్గాలనాయకులు ప్రారంభోపన్యాసాలు గావించారు. తర్వాత మధ్యాహ్నం రాజకీయ సంబంధమైన, సంస్థాగతమైన విషయాలపై వివిధ కమిటీలు చర్చలు జరిపాయి.

భారతప్రతినిధులు నిన్న అల్జీరియా మంత్రివర్గంలో వ్యవహారాలకు సంబంధించినమంత్రి శ్రీ ఔషిక్ మెదానీని కలిసికొని భారతదేశంలో వివిధ మతాలకు చెందిన ప్రజలపరిస్థితిని గురించి, ఈ విషయంపై పాక్ ప్రతినిధి చేసిన ఆరోపణలను గురించి చర్చలు జరిపారు. భారతదేశం అనుసరిస్తున్న మతప్రమేయంలేని లౌకికరాజ్యాంగవిధానాన్ని అల్జీరియా సమర్థిస్తున్నదని భారతప్రతినిధివర్గానికి శ్రీ మెదానీ విశదంచేసినట్లు తెలుస్తున్నది.

జంషెడ్‌పూర్‌లో శాంతిస్థాపన కృషి

జంషెడ్‌పూర్, మార్చి 26:— కేంద్ర హోంమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నిన్నరాత్రి జంషెడ్‌పూర్‌లో ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ నగరంలో ప్రజలమధ్య మతసామరస్య సాధనకు శాయశక్తులా సహకరించవలసిందని కోరారు. మార్చి 24 న జంషెడ్‌పూర్‌లో ముగు రుసిపోతులకావడాన్నిబట్టి అక్కడ మామూలుపరిస్థితులు ఏర్పడలేదనే చెప్పవలసివుంటుందని, ప్రభుత్వం పరిస్థితిని చక్కబరచడానికి తగుచర్యలు తీసుకొంటున్నప్పటికీ శాంతిస్థాపన కృషిచెయ్యవలసిన బాధ్యతకూడా నగరప్రజలపై ఎక్కువగా కలదని ఆయన అన్నారు.

అసెంబ్లీ గాలరీ

"మన యావదాంధ్రులకు ఇష్టదైవతమైన శ్రీ తిరుపతి వెంకటేశ్వరస్వామివారి ఆదర్శాన్ని మన మంత్రులు అనుసరిస్తే బాగుంటుంది. వెంకటేశ్వరస్వామివారి వలెనే మన మంత్రులు కూడా ప్రజలకు ధర్మదర్శనం ఏర్పాటు చేయడం సముచితం. మంత్రులంటే వారు మనకు అందకుండా ఎక్కడో ఉంటారుఅని ప్రజలు భావించరాదు" అని శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు ఇవాళ శాసనసభలో సాధారణ పరిపాలనశాఖ పద్దులపై చర్చలో మాట్లాడుతూ ఒక చల్లని సలహా యిచ్చారు.

పెద్దలమాట చద్దిమూటవలె చల్లనిది అంటారు. అలాంటిది శ్రీ విశ్వనాథంగారిమాట! "అయ్యా, ఇప్పుడు మంత్రులందరూ ధర్మదర్శనమే ఏర్పాటు చేస్తూవున్నారండీ! ప్రజలుకాని, పార్టీలపెద్దలుకాని, లేక ఇతర వ్యక్తులుకాని యెవరైనా సరే, వారిని కలుసుకోడానికి ఏవిధమైన అడ్డు లేదండీ.

పార్టీ పర్యటనకు వెళ్ళినప్పుడు కూడా మంత్రులు ప్రజలను, పార్టీల పెద్దలను ఇతర వ్యక్తులను కలుసుకుని వారి విన్నపాలు, విజ్ఞప్తులు ఆలకిస్తూ వున్నారండీ" అని శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు చెప్పిన సలహాకు ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారు మరింత చల్లని 'ఐస్‌క్రీమ్' సమాధానం చెప్పారు. ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రులు జవాబులు చెబుతూవున్న తీరును శ్రీ విశ్వనాథంగారు విమర్శించారు. చాలాకాలం క్రితం ఇచ్చిన ప్రశ్నలకుకూడా 'నో' అనే జవాబులే వస్తాయని ఆయన అన్నారు.

'స్పీకరుగారు తమ సభాధ్యక్షత అనవసరమైనా కూడా ఒక సారి వినుగెత్తి "ఎన్నిసార్లు అడిగినా ఒకే జవాబుకూడా, ఎందుకు అడుగుతారు?" అన్నారని శ్రీ విశ్వనాథంగారు అన్నారు. ఇందుకు ఒక ఉదాహరణను చెబుతూ, ఇదే సమావేశంలో ఒకసారి శ్రీ రాజగోపాలనాయుడుగారు, ఒక పోలీసు అధికారి ఒక స్త్రీ నెత్యాగిసాని అద్దెకున్న ఫోటోను చూపారని అప్పుడుకూడా ఆరోపణ నిరాధారమైనదని మంత్రిగారు శ్రీ వి. నరసింహారావుగారు త్రోసివేశారని, ఫోటో స్పష్టంగా లేదని అనడం జరిగిందని శ్రీ విశ్వనాథంగారు అన్నారు.

ఆఫీసర్లు కూడా మానవులేకదా. సభ్యులు ఎలా ఎలా ప్రశ్నలు వేస్తారు ఏవరెవరు కాదనడానికి వీలుగా మంత్రి సమాధానాలు రూపొందించడంకూడా జరుగుతూ వుంటుంది" అని శ్రీ విశ్వనాథంగారు ఒక వాజూకైన విసురు విసిరారు.

ఒక సబ్‌ఇన్స్‌పెక్టర్ ర్యాంకి పోలీసు అధికారి ఒక వెర్రి అప్పు పెట్టిన సంఘటనకూడా ఉదహరిం[illegible]భ్యులను, [illegible]

శ్రీ కాకాని వెంకటరత్నంగారి ప్రసంగం కవిత "ముక్త్యాయింపు" ను గురించి శ్రీ విశ్వనాథంగారు అభివర్ణించినట్టుగా ఎక్కువమంది సభ్యుల ప్రసంగాలలో ఎక్కువగా ధ్వనించిన అనంత ప్రస్తుతి, "అంచం! అంచ అంతా అంచం!" అనే రాగమే! ఈ అవినీతి ఎంత పెరిగి పోయింది అంటే చెరువులో నాచు బాగా పెరిగి పోయిందని మనము మునమంచినీ కోసం దిండె ముంచినప్పటికి దిండె మునగనంత ఈ అవినీతి నాచు పేరుకుని పోయిందనిపూజ్యశ్రీ విశ్వనాథంగారు ఉపమానించారు. "ఏ చేపు, సమలతో జాప్యం ఆలస్యం, అలసత్వం హెచ్చుమంది సభ్యుల ప్రసంగాలలో విమర్శలు వినిపించాయి.

"ఈ పరిస్థితులు చక్కబడటంమనం కాకపోయినా మనమనుమల తరంలో నైనా చేస్తామా?" అని నిస్పృహను కూడా కొందరు వ్యక్తం చేశారు. శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యగారు మాట్లాడుతూ మన రాష్ట్రంలో తెలుగును పరిపాలన భాషగా అమలుచేయడానికి శీఘ్రతర చర్యగైకొనాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంపై ఢిల్లీ పెటకాన్ని ఆయన విమర్శించారు. ఢిల్లీలో వున్నవారు 'అకాశం' నుంచి డిపడ్డవారని అనుకోవడం పొరపాటని ఆయన అన్నారు.

ఇవాళ శాసన సభలో, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారుచెప్పిన సమాధానం ఎంతోగంభీరంగా ఉన్నది. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాకు తగినట్టుగా ఎంతో తీవిగా, నిండుగా వినిపాదిగా ఎంతో సహేతుకంగా సమాధానం చెప్పారు శ్రీ బ్రహ్మానందరెడ్డి. అవినీతి నిరులనగురించి ఆయన తమ ప్రసంగసందర్భంలో చెప్పిన ఒక ముక్కమాత్రం ప్రత్యేకంగా గమనార్హం. "అవినీతి నిరోధక సంఘాలపై ఎవరినో ఒకరిని విజిలెన్స్ కమీషనర్‌గా నియమించినంతమాత్రమున అవినీతిని రూపుమాపగలమని అనుకోవడం పొరపాటు ఇలాగ రెండేళ్ళలో అవినీతిని రూపుమాపగలమని అనుకుంటే యిందులో నాకైతే నమ్మకంమాత్రం లేదు సుమండీ" అన్నారు ముఖ్యమంత్రి.

ఇవాళ శాసన సభలో శ్రీ విశ్వనాథంగారి ప్రసంగ సందర్భంలో ప్రస్తావనకు వచ్చిన మరొక ముఖ్య విశేషం మన రాష్ట్ర సమాచారశాఖలో "గోల్‌మాల్" జరుగుతూ వున్నట్టు తెలుస్తున్నది. కొంతమొత్తం డబ్బుకు అవి లెక్కలు అంతే - లేదట మరి.

డాక్టర్ రావుపై చర్యకు కాకినాడ వైద్యకళాశాల విద్యార్థుల నిరసన

కాకినాడ, మార్చి 26 :— కాకినాడ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి. [illegible] రావుపై అవినీతి, లంచగొండితనం ఆరోపణలపై జరిపిన చర్యకు నిరసనగా కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీ విద్యార్థులు నేడు సమ్మె చేశారు. డాక్టర్ రావుపట్ల సానుభూతిని ప్రకటిస్తూ జనరల్ ఆసుపత్రి సలహాసంఘం తీర్మానించే[illegible]

కాకినాడ, మార్చి 26 :— నిన్న మధ్యాహ్నం ఇక్కడ కచేరీ పేటలో నిప్పంటుకొని 20 పూరిళ్ళు దగ్ధమయ్యాయి. శ్రీ ఎం. సత్తిరాజు అనే ఆయనకు చెందిన రు. 500 ల కరెన్సీనోట్లు, కా[illegible] అగ్గిపాలు అయినవి. ఒక స్త్రీ తీ[illegible] పడింది. ఆమెను జనరల్ [illegible]

ఇండియాకు అమెరికా సైనిక సహాయం

వచ్చే ఏడు కూడా కొనసాగగలదట

("ఆంధ్రప్రభ" ప్రతినిధి)

వాషింగ్టన్, మార్చి 25:— ఇండియా, పాకిస్తాన్‌లకు వచ్చేసంవత్సరంలో కూడా అమెరికా సైనిక సహాయాన్ని అందజేయగలదని రక్షణ మంత్రి శ్రీ మెక్‌నమారా నేడు ప్రతినిధులసభ విదేశీ వ్యవహారాల సంఘానికి తెలిపారు.

భారత పర్వతారోహక దళాలను ఆధునికీకరణం చేయడానికి, ఇంకా ఇతర విధాల సహాయం చేయడానికి అమెరికా తలపెట్టింది.

గత సంవత్సరంలో అమెరికా ఇండియాకు కొన్ని రాడార్, కమ్యూనికేషన్ల యంత్రాలను [illegible] ఇతర [illegible] విరివిగా [illegible] వున్నదని రక్షణమంత్రి అన్నారు. "భారత సైనికదళాలకు బ్రిటన్, ఇతర కామన్వెల్త్ దేశాలు కూడా తమ సహాయాన్ని కొనసాగించగలవనే మేము విశ్వసిస్తున్నాము" అని శ్రీ మెక్‌నమారా అన్నారు.

కాశ్మీర్‌లో పాకిస్తానీల ఘాతుకత్వం

సరిహద్దుదాటి ఒక యువకుని శిరస్సును ఖండించుకొని పోయినట్లు వార్త

(ఆంధ్రప్రభ విలేఖరి)

జమ్మూ, మార్చి 25:— జమ్మూకు 48 మైళ్లదూరంలో నేష్‌రావద్ద ధినగ్ అను గ్రామంపై సాయుధులైన పాకిస్తానీలు కొందరు యుద్ధవిరమణశ్రేణి అతిక్రమించి దాడి చేశారని వార్త వచ్చింది.

ఈ దాడిలో పాకిస్తానీలు రూపలాల్ అను 18 సంవత్సరాల యువకుని శిరస్సు ఖండించుకొని తీసికొనివెళ్లారని తెలుస్తున్నది. పొరుగు గ్రామానికి చెందిన రూపలాల్ గడ్డి కోసుకొని రావడానికి వెళ్లగా పాకిస్తానీల కిరాతకత్వానికి బలిఅయ్యాడు.

రూపలాల్ వెంటవచ్చిన అతనిమిత్రుడు, బాగో, పాకిస్తానీలనుండి ప్రాణాలతో బయటపడ్డాడు. దాడి అనంతరం పాకిస్తానీలు రూపలాల్ శిరస్సుతో తమ భూభాగంలోకి పారిపోయారు.

లండన్‌లో శ్రీ భుట్టో ప్రగల్భాలు

లండన్, మార్చి 25 — భారతదేశం దాడి చేసితే దానిని తిప్పికొట్టగల శక్తి తమ దేశానికి ఉన్నదని పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ జుల్ఫికర్ అలీ భుట్టో నేడిక్కడ అన్నారు.

ఆయన నేడిక్కడ ఇండియా పాకిస్తాన్ సంబంధాలు గురించి, కాశ్మీర్ సమస్య గురించి పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ పై విధంగా అన్నారు. బ్రిటిష్ కామన్వెల్తు వ్యవహారాల మంత్రి శ్రీ డంకన్ శాండిస్‌తో ఆయన నేడు చర్చలు జరిపారు.

భారత భూభాగం రక్షణకు అవసరమైతే యుద్ధ విరమణ శ్రేణి నతిక్రమించగలమని కేవల భారత ప్రధాని నెహ్రూ చేసిన ప్రకటనకు తామేమి బెదరమని కూడా శ్రీ భుట్టో అన్నారు. "భారతదేశం దురాక్రమణ జరుపగలదనే ఉద్దేశంతోనే మేము మా సైనిక శక్తిని పెంపొందించుకోడానికి ప్రయత్నించాము. భారత దేశం గనుక అట్టి దుస్సాహసానికి ఒడిగడితే, దాడిని ఎదుర్కొని తిప్పికొట్టగల శక్తి మాకున్నది" అని పాకిస్తాన్ విదేశాంగ మంత్రి చెప్పారు.

విమానం కొనుగోలుకు రాష్ట్రప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, మార్చి 25:— మూడు లక్షల రూపాయల విలువగల 'మోరవ' అనే విమానాన్ని కొనడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విమానంలో ఐదుగురు కూర్చొనడానికి వీలువుంటుంది. రెండుఇంజనులు వుంటాయి. ఇది 125 మైళ్ళవేగంతో ప్రయాణం చేస్తుంది. దీనిని నిర్వహించడానికి అయేఖర్చు తక్కువే—మైలుకు ఒక రూపాయి మాత్రం ఖర్చవుతుందని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలియజేశారు. ఇది ప్రజలకుకూడా [illegible] ఉపయోగించుకునేందుకున్నారు.

ఇలాంటి విమానాలను మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్ ప్రభుత్వాలు వాడుతున్నాయి. ఈ విమానాన్ని గతవారంలో ఇక్కడ ప్రదర్శించారు.

ఇరాక్ అధ్యక్షుడు

(1 వ పేజీ తరువాయి)

...ది బ్రహ్మాండమైన స్వాగత మిచ్చారు.

ఇరాక్ అధ్యక్షుడు తన ప్రసంగంలో యిలా అన్నారు:

"మాకు పరమ మిత్రమూ, ప్రపంచ సంస్కృతులకు ఎంతగానో సంపన్నంచేసిన దేశమైన భారత రిపబ్లిక్కు రావడం నా కెంతో ఆనందంగా ఉంది. మన ఉభయ దేశాలమధ్య గల స్నేహ సంబంధాలు యీనాటివికావు. వివిధ దేశాలనుండి వివిధ శాఖలలో మహాపండితులైనవారు అనేక మంది బాగ్దాద్ నగరానికి వచ్చేవారు. ఆరోజుల్లో భారతదేశంనుండి ఘన వైద్యులు బాగ్దాదు నగరం దర్శిస్తూ ఉండేవారు. నా యీ రాకవల్ల ప్రాచీన సంబంధాలు మరింత దృఢతరం కాగలవని విశ్వసిస్తున్నాను. మా దేశము యొక్క, ప్రభుత్వముయొక్క హార్దికపూర్వక శుభాకాంక్షలను మీకు, మీ పౌరులకూ అందజేస్తున్నాను."

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, మార్చి 26:—
ం 33.85
33.60

అదనపు భూమిశిస్తు ఆదాయంలో 20 లక్షల వరకు తగ్గించే సూచన

మంత్రుల జీతాల పద్దుపై చర్చకుసమాధానం ఇస్తూ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిప్రకటన

సత్యాగ్రహం విరమించవలసిందిగా అఖిలపక్ష కార్యాచరణ సంఘానికి మరొకసారి విజ్ఞప్తి

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 26:—

అదనపు భూమిశిస్తు విధింపు చట్టంలో చెప్పుకోదగ్గ మార్పులను వేటినీ చేయాలనే సంకల్పం ప్రభుత్వానికి లేకపోయినప్పటికీ, చట్టంలోని అసంగతాలను సరిచేయడంద్వారా, అదనపు భూమిశిస్తు ద్వారా రాగలదనుకొంటున్న రు. 4.80 కోట్లలో రు 10 లక్షలనుంచి రు. 20 లక్షలమేరకు ఆదాయం తగ్గుదల సంభవించేపక్షంలో భరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని నేడిక్కడ శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు.

శాసన సభలు, మంత్రులు మొదలగువారికి సంబంధించిన డిమాండ్లపై జరిగిన చర్చకు ముఖ్యమంత్రి సమాధానం యిచ్చారు. ఈడిమాండ్లను సభవారు ఆమోదించారు. కోత తీర్మానాలన్నీ మూజువాణీ వోటుద్వారా వీగిపోయినవి.

అదనపు భూమిశిస్తు ద్వారా రు. 4.80 కోట్ల ఆదాయం రాగలదని, పదే పదే ఎందుకు చెబుతున్నారని, ఆ సంఖ్యకు గల "పవిత్రత" ఏమిటని తరుచు ప్రశ్నిస్తున్నారని, అదనపు భూమిశిస్తు ద్వారా ఎనిమిది కోట్లనుండి పదికోట్ల రూపాయల వరకూ ఆదాయం రాగలదని జరిగే ప్రచారాన్ని ఖండించడానికే, తాను పై విషయాన్ని పదే పదే చెప్పడం సంభవిస్తున్నదని శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరించారు.

కొన్ని పత్రికలలో ప్రచురితమైన తన ఇంటర్వ్యూకు సంబంధించిన వార్తను పేర్కొంటూ ఆ వార్త సమగ్రమైనదిగా లేదని, రెండున్నర ఎకరాల మాగాణిగాని, అయిదు ఎకరాల మెట్టగాని లేని వారికి బంజరు భూములను ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని, "ఆక్షేపణలేని భూములకు" పట్టాలు ఎందుకు జారీ చేయకూడదని ప్రభుత్వం యోచిస్తున్నదనిముఖ్యమంత్రిపేర్కొన్నారు.

అదనపు భూమిశిస్తు చట్టానికి అన్వయం చెప్పే విషయంలో ఏమైనా లోపాలుంటే వాటిని కలెక్టర్లు దృష్టికి గాని, ప్రభుత్వ దృష్టికిగాని, తీసుకురావచ్చునన్నారు. జాతీయ సత్యాగ్రహ సమితి ప్రారంభించిన సత్యాగ్రహంభిన్నమైనదనిచెబుతూ 'ప్రతిష్ఠ' కు సంబంధించిన విషయంగా పరిగణించకుండా సత్యాగ్రహాన్ని విరమించాలని అఖిలపక్ష కార్యాచరణ సంఘానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వానికి కూడా 'ప్రతిష్ఠ' అడ్డుతగులబోదని ముఖ్యమంత్రి హామీ యిచ్చారు.

సభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సాధ్యమైనంత త్వరలో సమాచారం అందజేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని, ఆయన అన్నారు. అయితే సభ్యులు అడిగే ప్రశ్నల స్వభావంపైన, సమాచారాన్ని అందజేసే కాలవ్యవధి ఆధారపడి ఉంటుందని చెప్పారు. సభ్యులడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా తప్పించుకునే ఉద్దేశం ప్రభుత్వానికి ఎప్పుడూ లేదని తెలియజేశారు.

కాల్ అటెన్షన్ తీర్మానాల విషయంలో కూడా సమాచారాన్ని సేకరించడానికి ప్రభుత్వానికి చాలా తక్కువవ్యవధి ఇవ్వడం జరుగుతున్నదని, దాని ఫలితంగా ఆలస్యం జరగడం సంభవిస్తున్నదని, ముఖ్యమంత్రి అన్నారు.

సమాచారాన్ని సేకరించవలసినదిగా అధికారులను అడిగేటప్పుడు, అనుబంధప్రశ్నలు కూడా రావచ్చుననే ఉద్దేశంతో వారు అందజేసే సమాచారం అందుకు అనుగుణంగా కూడా ఉండేటట్లు చూడడం జరుగుతున్నదని ఆయన తెలియజేశారు.

శాసనసభముందు సత్యాగ్రహం చేసిన మహిళా సత్యాగ్రహుల విషయంలో, ఆడకాన్‌స్టేబుళ్ళు ఉండగా మగకాన్‌స్టేబుళ్ళను పనికి పురమాయించడం జరిగిందన్న ఆరోపణను గురించి ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి, అట్టిపరిస్థితిలో ఆడపోలీసులు పనికి పురమాయించబడినప్పటికీ, మగ పోలీసులు కూడా ఎప్పుడైనా రక్షణకోసం వెనుక ఉండవలసి ఉన్నదని తెలియజేశారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : సభవారికి అందజేసిన ఫోటోగ్రాపును ముఖ్యమంత్రి చూచారా?

ముఖ్యమంత్రి : నేను ఆ బొమ్మ చూడలేదు. కానీ నేను విచారణచేసి తెలుసుకున్నాను.

ఎన్. జి. వోలకు జీతాలు కాస్త హెచ్చించినంత మాత్రాన వారిసమస్య పరిష్కారం కాదాందని, అది ఒక 'విషవలయం'లాంటిదని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

వారికి జీతం పెరిగిన తక్షణమే ధరలు పెరుగుతవని, ఇలాంటి విషయాలలో రాష్ట్రాలను ఆదుకోవలసినదిగా కేంద్రాన్ని పదేపదే కోరడం జరిగిందని ఆయన వివరించారు.

రాష్ట్ర అధికారాలకు కేంద్రం భంగం కలిగించే విషయమై ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి, ఇట్టి ధోరణిని రాష్ట్రం ప్రతిఘటిస్తుందని తెలియజేశారు.

ఇదివరకే అమ్మకంపన్ను విషయంలో ప్రతిఘటించడం జరిగిందని అన్నారు.

విద్యావిషయాన్ని కేంద్ర, రాష్ట్రాలకు సంబంధించిన ఉమ్మడి జాబితాలో చేర్చాలన్న కేంద్రం ప్రతిపాదనను రాష్ట్రం ప్రతిఘటించగలదని ఆయన అన్నారు.

ప్రజాప్రతినిధుల అభిప్రాయాలకు తగిన విలువ ఉండేటట్లు విశ్వవిద్యాలయాల పరిపాలనను ఏర్పరచడానికి ఒకబిల్లు ప్రవేశపెట్టవలసి ఉన్నదని కూడా ముఖ్యమంత్రి తెలియజేశారు.

అవినీతి ప్రబలంగా ఉన్నదనే విషయం ఎవరూ కాదనరని ముఖ్యమంత్రి చెప్పారు. అంతే ఉన్నదని గుర్తించినంతమాత్రాన, లేదా ఉపన్యాసాలు ఇచ్చినంతమాత్రాన అవినీతిని నిర్మూలించడం సాధ్యంకాదని ముఖ్యమంత్రి వివరించారు.

పరిపాలనా వ్యవహారాలలో జాప్యాన్ని తొలగించాలని, పరిపాలనా సంస్కరణ సంఘాలు ఏర్పాటు అయినప్పటికీ కూడా వీటిని పూర్తిగా తొలగించడం సాధ్యంకాలేదని ఆయన అన్నారు.

ఎంతో దీర్ఘకాలం పోరాడి అవినీతిని తొలగించవలసి ఉన్నదని, అవినీతి నిరోధకశాఖ ఏర్పాటయిన రెండేండ్లనుంచి, వారు పట్టుకున్న అవినీతిపరులను శిక్షించడంలో ప్రభుత్వం ఒక్కసారి కూడా విఫలం కాలేదని ముఖ్యమంత్రి విశదపరిచారు.

రాజ్యసభకు ఎన్నికలు

జమ్మూనుంచి ఇద్దరి ఎన్నిక

జమ్మూ, మార్చి 26:— జాతీయమహాసభ నుంచి రాజ్యసభకు శ్రీ పి. మెహతా, శ్రీ మీర్ ఘులామ్ మొహమ్మద్‌లు నేడు ఎన్నికైనారు.

పశ్చిమబెంగాల్‌నుంచి 5గురు ఎన్నిక

కలకత్తా, మార్చి 26:— పశ్చిమబెంగాల్ శాసనసభనుంచి ఈ క్రింది ఐదుగురు అభ్యర్థులు నేడు ఎన్నికయ్యారు.

శ్రీ భూపేష్‌గుప్తా (కమ్యూనిస్టు), డాక్టర్ ఫూల్‌రాణిగుప్తా, మొహమ్మద్ ఇషాక్, శ్రీ ధర్మదాస్‌సరోగి (కాంగ్రెసు అభ్యర్థులు), శ్రీ ద్విజేంద్రలాల్ సేన్‌గుప్తా (ఇండిపెండెంటు).

రాజస్థాన్‌నుంచి ముగ్గురుసభ్యుల ఎన్నిక

జయపూర్, మార్చి 26:— రాజస్థాన్ విధాన్ సభనుంచి శ్రీ సాదిక్ అలీ, శ్రీ శాంతిలాల్ కొఠారి (కాంగ్రెసు అభ్యర్థులు), ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ దేవీశంకర్ వ గాండవాలు నేడు రాజ్యసభకు ఎన్నికయ్యారు.

రాజ్యసభకు శ్రీ సంజీవయ్యా ఎన్నిక

హైదరాబాద్, మార్చి 26:— **ఆంధ్రప్రదేశ్ శాసనసభ నుంచి రాజ్యసభకు నేడు జరిగిన ఎన్నికలలో కాంగ్రెసుపార్టీకి నాలుగుస్థానాలు లభించాయి.**

కాంగ్రెసు అభ్యర్థులు శ్రీయుతులు డి. సంజీవయ్య, నార్ల వెంకటేశ్వరరావు, శ్రీమతి సీతాయుధవీర్, కుమారి మేరీనాయుడు గారలు ఎన్నికైనారు. వీరు నలుగుర్నీ కాంగ్రెసుపార్టీ ప్రతిపాదించింది.

మొత్తం ఆరుస్థానాలకు నేడు ఎన్నికలు జరిగాయి. ఆరవస్థానం అధికార కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి శ్రీ బద్దం ఎల్లారెడ్డికి లభించింది.

మొత్తం 299 వోట్లకుగాను 196 వోట్లు పోలు అయినాయి. నాలుగువోట్లు మురిగిపోయినట్లు ప్రకటించారు.

శాసనసభలోని ప్రతిపక్షాలలో రెండవ పెద్ద పార్టీ అయిన యునైటెడ్ డెమోక్రాటిక్‌పార్టీ బలపరిచిన శ్రీ వై. ఆదినారాయణరెడ్డి ఐదవ కాంగ్రెసు అభ్యర్థిగా రెండవసారి జరిగిన వోట్ల లెక్కింపులో గెలుపొందారు.

శాసనసభలోని కమ్యూనిస్టుపార్టీలోగల మాస్కో, పెకింగ్ వర్గాలు రెండూ ఇరువురు అభ్యర్థులను పోటీకిపెట్టాయి. మాస్కోవర్గానికి చెందిన శ్రీ బద్దం ఎల్లారెడ్డి గెలుపొందారు. పెకింగ్‌వర్గానికి చెందిన శ్రీ ఎం. హనుమంతరావు వోడిపోయారు.

స్వతంత్రపార్టీ ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ బి. ఎస్. మహదేవ్‌సింగ్‌ను బలపరిచింది. ఆయనకు 19 వోట్లు లభించాయి.

శ్రీ ఇ. భవానీప్రసాద్‌ను నేషనల్ డెమోక్రాటిక్‌పార్టీ ప్రతిపాదించింది. ఆయనకు ఆరువోట్లు వచ్చాయి. శ్రీయుతులు అతాఉర్ రెహ్మాన్, బి. శ్యామసుందర్, లంక సత్యం, భవానీ ప్రసాద్ గారలకు డిపాజిట్లు పోయాయి.

రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీలో చీలికలు

రాజ్యసభ ఎన్నికలలో బయటపడిన వైనం

హైదరాబాద్, మార్చి 26:— రాష్ట్ర శాసనసభలోని ప్రధాన ప్రతిపక్షమైన కమ్యూనిస్టుపార్టీ నేడు రెండువర్గాలుగా చీలిపోయింది. ఈ పార్టీలో 52 మంది సభ్యులు వున్నారు.

పెకింగ్‌వర్గానికిచెందిన శ్రీ పి. సుందరయ్య పార్టీ నిర్ణయాన్ని వ్యతిరేకించి, తన స్వంత అభ్యర్థిగా శ్రీ ఎం. హనుమంతరావును రాజ్యసభ ఎన్నికలలో పోటీకి నిలబెట్టారు.

మాస్కోవర్గం (అధికారపక్షం) అభ్యర్థి శ్రీ బద్దం ఎల్లారెడ్డికి ఈ ఎన్నికలలో 36 మొదటి వోట్లు వచ్చాయి. తిరుగుబాటువర్గం అభ్యర్థి శ్రీ హనుమంతరావుకు 25 వోట్లు వచ్చాయి.

పార్టీ ఈ ఎన్నికలలో ఇచ్చిన తీర్పుప్రకారం ప్రతిపక్షనాయకుడు శ్రీ పి. సుందరయ్య తన పదవికి రాజీనామా చేయవలసి వుంటుందని, భారత కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధి ఒకరు నేడు తెలియజేశారు.

నాయకుల స్థాయినుంచి కార్యకర్తలవరకూ అందరూ రెండువర్గాలుగా విడిపోయారు. ఒక వర్గంవారితో ఒకరు మాట్లాడుకోవడం కూడా మానివేశారు.

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ ఎన్. రాజశేఖరరెడ్డి పార్టీనిర్ణయాన్ని వ్యతిరేకించి తిరుగుబాటువర్గం అభ్యర్థికి వోటుచేసిన వారిపై క్రమశిక్షణచర్య తీసుకుంటామని హెచ్చరికచేశారు.

శ్రీ సుందరయ్య తనను బలపరిచే సభ్యులు రెండవ వోటును—స్వతంత్రపార్టీ ప్రతిపాదించిన అభ్యర్థికి వేయమని కోరారనీ, అధికారపక్షం సభ్యులుమాత్రం వారి రెండవవోటును శ్రీ సుందరయ్య అభ్యర్థికే వేశారనీ, కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధి ఒకరు వ్యాఖ్యానించారు.

ఎన్నికల పొత్తుకోసం శ్రీ సుందరయ్య స్వతంత్రపార్టీవారితో బేరాలు ఆడినట్లు స్పష్టం అయిందనీ, దానికి తగిన ఫలితం శ్రీ సుందరయ్య అనుభవించారని ఆ ప్రతినిధి అన్నారు.

అధికారపక్షంవారితో శ్రీ సుందరయ్య చర్చించడానికి నిరాకరించారని కూడా ఆ ప్రతినిధి తెలియజేశారు.

రెండవ ప్రాతినిధ్యపువోటు విషయం ఎన్నిసార్లు అడిగినా ఆయన శ్రీ రాజశేఖరరెడ్డికి చెప్పలేదని ఆయన అన్నారు.

శ్రీ సుందరయ్య, ఆయనను బలపరిచే సభ్యులూ జరిపిన ప్రచారాన్ని గురించి చెప్తూ, సుందరయ్యగారి కమ్యూనిస్టుపార్టీకి వోటు చేయమని ప్రచారం చేశారని ఆ ప్రతినిధి అన్నారు.

శ్రీ సుందరయ్య అన్నిస్థాయిలలోనూ ఇదే విధంగా ప్రచారం చేస్తున్నారనీ, సవాలును ఎదుర్కోవడానికి మేము సిద్ధంగా వున్నామనీ, శ్రీ సుందరయ్య, ఆయనవర్గం ఎంతత్వరగా పార్టీనుంచి వైదొలిగితే అంతమంచిదని ఆ ప్రతినిధి అన్నారు.

కృష్ణాజిల్లా జగ్గయ్యపేటలో జాతీయ సత్యాగ్రహ సమితి అఖిలపక్ష కార్యాచరణ సమితి సంయుక్తంగా యిచ్చిన పిలుపును అందుకుని 20వ తేదీని దుకాణములన్నీ సంపూర్ణ హర్తాళ్ చేశాయి.

విజయవాడ భవానీపురం యోగాశ్రమంలో శ్రీ శ్రీ శ్రీ పరమహంస పరివ్రాజకాచార్య రామానందస్వామి జన్మదినోత్సవము, 30 వ తేది సోమవారం ఉదయం జరుపబడును. స్వామివారు ఉదయం 8—30 గం.కు సాయంత్రం 3 గంటలకు ఉపన్యసించెదరు.

పంచాయతీ ఎన్నికలను నవంబరు వరకూ వాయిదా వెయ్యాలి

—శ్రీ సుందరయ్య విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 26:—

నవంబరువరకూ పంచాయతి ఎన్నికలు వాయిదా వేయాలని ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. సుందరయ్య నేడు శాసనసభలో విజ్ఞప్తిచేశారు.

శాసన సభలు, మంత్రులు మొదలగువారికి సంబంధించిన డిమాండ్లపై చర్చను శ్రీ సుందరయ్య ప్రారంభించారు.

ఉన్నతాధికార సంఘం సిఫారసులను అమలుచేసేందుకు కొత్త పంచాయతీలుగా గ్రామాల పునర్విభజనకు కొత్త సమితులను ఏర్పాటు చేయుటకు ఎన్నికలు వాయిదా వేయడం తోడ్పడుతుందని శ్రీ సుందరయ్య అన్నారు. ఇలా కొన్ని నెలలు వాయిదా వేయడంవల్ల నష్టం ఏమీ వుండదని ఆయన చెప్పారు. పాత పంచాయితీలకు ఎన్నికలు జరపడంవల్ల పాతపంచాయితీ చట్టంలోని లోపాలను శాశ్వతంగా కొనసాగించేటట్లు చేయడమే అవుతుందని ఆయనఅన్నారు.

సత్యాగ్రహం విషయాన్ని ప్రస్తావించి ముఖ్యమంత్రి ప్రకటన ఆశాజనకంగా వున్నదనీ, కార్యాచరణ సంఘం నాయకులతో జరిపిన చర్చలతో పోల్చిచూస్తే ప్రభుత్వవైఖరి అభివృద్ధికరంగా వున్నదనీ, ముఖ్యమంత్రి ఈ విషయంలో అధికార ప్రకటన ఏదైనా చేస్తారేమో తాను తెలుసుకోగోరుతున్నాననీ శ్రీ సుందరయ్య అన్నారు.

బంజర్ల పంపిణీ విషయంలో ప్రభుత్వ విధానం ప్రోత్సాహకరంగా ఉన్నదని శ్రీ సుందరయ్య తన హర్షాన్ని ప్రకటించారు.

శాసనసభకు నిబంధనలు, ఉత్తర్వులు అందచేయడంలో ఆలస్యం జరుగుతున్నదనీ, సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు ఇచ్చే సమాధానాలు చాలా తప్పుగానూ, అస్తవ్యస్తంగానూ వుంటున్నాయనీ, ఇలాంటి ఆలస్యాలు, తప్పుడు సమాచారాలు, నివేదికలు, ప్రభుత్వ పరిపాలనా నివేదికలు ఆర్థిక గణాంకశాఖ అందజేసే రివ్యూలు శాసనసభ్యులకు అత్యవసరపరిస్థితి పేరులో సకాలంలో అందుబాటుచేయకపోవడం సభ్యుల హక్కులకు భంగం కలిగిస్తున్నదని శ్రీ సుందరయ్య వివరించారు.

సమర్థతను పెంపొందించడానికి ప్రతిశాఖ కూడా శాసనసభ్యులతో ఒక సలహాసంఘం వేయాలని ఆయన సూచించారు.

శాసనసభ సచివాలయాన్ని ప్రత్యేకశాఖగా విడదీయాలని ఆయన పునరుద్ఘాటించారు.

ఎన్. జి. వోల జీతాలు

ఎన్. జి. వోల జీతాలను ప్రభుత్వం జీవన వ్యయసూచితో ముడిపెట్టాలని శ్రీ సుందరయ్య సూచించారు. మంత్రులకు, మాజీ మంత్రులకు, హైకోర్టు జడ్జీలకు జీతాలు సేకరించాలనే ప్రతిపాదన [illegible] హైదరాబాద్ అభివృద్ధిచెందుతున్న నగరం. హైదరాబాద్‌లోని ఖాళీస్థలాల నన్నింటినీ ప్రభుత్వం ఎప్పుడో స్వాధీనం చేసుకొని వుండాల్సింది. గొప్పవారికి చౌకగా భూములు ఇవ్వడం దేనికి ? వారు ఎక్కువధరలు పెట్టి కొనగలరుకదా ? అని ఆయన ప్రశ్నించారు.

తెలుగును అధికారభాషగా చేయడంలో రాష్ట్రప్రభుత్వం ఏమీ చేయలేదనీ పరిసర రాష్ట్రాలు ఈ విషయంలో బిల్లులను ఆమోదించాయనీ శ్రీ సుందరయ్య వివరించారు.

హిందీలో యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషన్ పరీక్షలు నిర్వహిస్తే, ఇతరప్రాంతాల వారికి ఇబ్బంది కలుగకుండా ప్రతిప్రాంతానికీ కేంద్ర సర్వీసులలో కోటాలు నిర్ణయించాలనీ పరీక్షలను ప్రాంతీయ భాషలలోజరపాలనీ ఆయన సూచించారు. కేంద్ర సర్వీసుల [illegible] పెంచే ప్రతిపాదనను ఆయన వ్యతిరేకించారు. అందువల్ల ఢిల్లీలో పరిపాలన కేంద్రీకృతం కాగలదన్నారు.

నగరంలోని విమానకర్మాగారాన్ని, టంకశాలను తరలించే ప్రతిపాదనలను ఆయన విమర్శించారు. యూనివర్సిటీల చట్టానికి ఆయన ఒక సవరణ సూచించారు. యూనివర్సిటీల వైస్‌చాన్సెలర్ల కార్యకలాపాలపై శాసనసభకు అజమాయిషీ వుండాలన్నారు.

రాష్ట్రపతి చర్య

(1 వ పేజీ తరువాయి)

...మైన అయిదవ అంశం, ఇట్టి వివాదాలకు శాశ్వతంగా స్వస్తిచెప్పే విషయం. సభాహక్కులను ధిక్కరించారనే ఆరోపణపై తనకు శాసనసభ శిక్ష విధించగా, సభానిర్ణయాన్ని సవాలుచేస్తూ ఒకరు పెట్టుకున్న పిటిషన్‌ను విచారించి తీర్పు ఇచ్చే అధికారం ఒక న్యాయమూర్తికి కలదా అలా అయితే ఆయన కూడా ఒక నేరంచేసినవాడు అవుతున్నాడా ? మరి అట్టి న్యాయమూర్తిపై విచారణజరిపే అధికారం శాసనసభకు ఉన్నదా ?—ఈ విషయాలన్నీ విస్పష్టం చేయవలసి ఉన్నది.

ఈ విషయంపై భారత ప్రభుత్వం, అటార్నీ జనరల్ శ్రీ సి. కె. దప్తరీ అభిప్రాయాన్ని కోరగా ఆయన ఇచ్చిన సలహాపై, రాష్ట్రపతి ఇలా సుప్రీంకోర్టును కోరడం జరిగినదని తెలుస్తున్నది.

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంనుండి కేంద్రప్రభుత్వానికి ఎట్టి లేఖ అందినదీ లేనిదీ చెప్పజాలమని అధికార ప్రతినిధి ఒకరు అన్నారు. అయితే నిన్న యు. పి. రాష్ట్ర శాసనసభ చేసిన తీర్మానం దృష్ట్యా కేంద్రం ఇట్టిచర్య తీసుకోడానికి **అవకాశం చిక్కినదని భావిస్తున్నారు.**

ఇండో - పాక్ మంత్రుల చర్చలు

[1 వ పేజీ తరువాయి]

దీనితో పాకిస్తాన్‌వైఖరిలో [illegible] మైన మార్పు వచ్చినట్లు కనబడుతున్నది.

పాకిస్తాన్ ప్రెసిడెంటు సమాధానం అందీ అందగానే విదేశాంగ వ్యవహారాలమంత్రిత్వశాఖ కరాచీలోని ఇండియా హైకమిషనరు శ్రీ జి. పార్థసారథితో సంబంధాలు పెట్టుకొని, పాకిస్తాన్‌అధికారులతో సంప్రదించి ఈ మంత్రుల స్థాయి సమావేశానికి తేదీని నిర్ణయించవలసినదని కోరింది.

మంత్రుల చర్చలు న్యూ ఢిల్లీలో జరుగుతాయి.

ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ మార్చి 19 వ తేదీన ఫీల్డు మార్షల్ అయూబ్ ఖాన్‌కు వ్రాసిన లేఖను, దానికి పాక్ ప్రెసిడెంటు 23 వ తేదీ సమాధానాన్ని నేడిక్కడ పత్రికలకు విడుదల చేశారు.

ఇండియా, పాకిస్తాన్‌లలో మతసామరస్య సాధనకు ఉభయ దేశాధిపతులు సంయుక్తంగా విజ్ఞప్తి చేయాలని, ఆతరువాత ఉభయ దేశాల కేంద్ర హోం మంత్రుల సమావేశం జరగాలని భారత రాష్ట్రపతి డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ గత జనవరి 16వ తేదీన ప్రెసిడెంటు అయూబ్ ఖాన్‌కు ఒక సూచన చేశారు.

ప్రప్రథమంగా శాంతి భద్రతలను [illegible] నెలకొల్పాలని [illegible] పాకిస్తాన్ ఈ ప్రతిపాదనను మొదట త్రోసిపుచ్చింది.

పాకిస్తాన్ ప్రెసిడెంటు ప్రధాని నెహ్రూకు తాజాగా వ్రాసిన లేఖలో పాకిస్తాన్ నిర్ణయాన్ని పునరుద్ఘాటిస్తూ, **భారతదేశంలో ఇటీవల జరిగిన మత కలహాలను ఏకరువుపెట్టారు.**

విజయకుమారి సౌందర్య రహస్యం

'నాచర్మసౌందర్యం కోసం రోజూ లక్స్ వాడుచున్నాను'

సౌందర సినీతార విజయకుమారి ఇలా అంటున్నారు: నేను రోజూ వాడే సౌందర్య సాధనను మీరు కూడా ఎందుకు వాడి చూడగూడదు? లక్స్ యొక్క సమృద్ధయిన మీగడ వంటి నురుగ ఎంతో శుద్ధమైనది, సౌమ్యమైనది...మీ చర్మసౌందర్యానికి చాలా గుణకారి. దాని పరిమళం ఆకర్షణీయం. లక్స్ వల్ల మీ చర్మసౌందర్యం అతిమనోహరం.

లక్స్ టాయిలెట్-సబ్బు-సినీమాతారలకు సౌందర్యము నిచ్చే సబ్బు

తెల్లుపులోను, నాలుగు వానవెల్లి రంగులలోను వున్నది

LTS. 77-xxx TL   హిందూస్థాన్ లీవర్ తయారీ

భవిష్యత్తు మిణుకు మిణుకు ప్రకాశిస్తుంది — ఎక్కడ?

ఇల్లుమీద ఎదురుగా కాగితాలు అక్షరాలు బొమ్మలు చిత్రాలతోనిండి ఉన్నాయి. ప్రబోధము ప్రోత్సాహము లోపించినప్పుడు మందకొడిగా కన్పించవచ్చు. భావ పరంపరలకు సౌకర్యమైన ఉల్లేఖన ప్రమాణము ఈ కాగితాల దొంతరే. భావ ప్రకాశానికి గాని కల్పనకుగాని, సృష్టికిగాని ప్రాతిపదిక రూపొందేది ఈ కాగితంమీదే. కాగితము మీది అంకెలో, అక్షరాలో, చిత్రవిన్యాసాలో లేక పట్టికగీతలో ఏవైనా సరే ఆత్మవిశ్వాసానికి నేడు అన్నిరంగాలలో ఉత్తరప్రత్యుత్తరాల వ్యాపారానికి కాగితం నిస్సంశయంగా ముఖ్యపాత్రను వహిస్తుంది. నేడు దేశంలో నానాటికి పెరుగుతున్న అవసరాలకు అనుగుణ్యంగా శేషశాయి వారి ఒకే విశిష్టతగల—అచ్చు, వ్రాతకాగితాలు మార్కెట్‌లో లభిస్తున్నాయి.

శేషశాయి పేపర్ అండ్ బోర్డ్సు లిమిటెడ్,
పళ్లిపాళెం, సేలం జిల్లా, దక్షిణ ఇండియా

మేనేజింగ్ ఏజెంట్స్:
శేషశాయి, పార్సన్స్ & వ్హైట్‌మోర్ (ప్రైవేట్) లిమిటెడ్

SPB
విశిష్టతా చిహ్నము

శ్రీమతి గోపీచంద్‌కు సాహిత్య అకాడమీ బహుమతి ప్రదానం

హైదరాబాద్ సభలో

హైదరాబాద్, మార్చి 26:— స్వర్గీయ గోపీచంద్ రచించిన "పండిత పరమేశ్వరశాస్త్రి వీలునామా" కు కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతి లభించిన సందర్భంగా యిక్కడ 29 వ తేదీ సాయంత్రం ఆరుగంటలకు ఆంధ్ర సారస్వత పరిషత్ ఆవరణలో వివిధ సాహిత్య సంస్థల ఆధ్వర్యాన సభ జరుగుతుంది.

డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి ఈ బహుమతిని శ్రీమతి గోపీచంద్‌కు అందజేస్తారు. పలువురు ప్రసిద్ధ కవులు ఈసభలో పాల్గొంటారు.

మంత్రుల పర్యటనకార్యక్రమాలు

హైదరాబాద్, మార్చి 26— న్యాయశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఈనెల 28 న కారులో హన్మకొండ వెడతారు. మర్నాడు మంథెన తాలూకాను సందర్శిస్తారు.

రెవిన్యూమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి 28 న కారులో కర్నూలుకు బయలుదేరుతారు. మర్నాడు అనంతపురంవెళ్ళి 30 వ తేదీకి కర్నూలుకు చేరుకుంటారు. మార్చి 31 కి హైదరాబాద్‌కు తిరిగివస్తారు.

నన్ బ్రాండ్
సెపరేటర్లు
నరసమైన రేట్లకు దొరకును.
వివరములకు:
కృష్ణా ట్రేడింగ్ కంపెనీ,
బషీర్‌బాగ్, లిబర్టీ సినిమా వద్ద,
హైదరాబాద్.
ఫోన్: 36124 అండ్ 41420

ఆగ్నేయ రైల్వే

విశాఖపట్నం టౌన్ స్టేషన్ మూసివేత

ఈ రైల్వేయొక్క వాల్తేరు డివిజన్‌లోని విశాఖపట్నం టవున్ స్టేషను 1—4—64 నుంచి ప్రయాణికుల మరియు వారి లగేజి బుక్కింగుకు మూసివేయబడును.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.



విజయవాడ— ఢిల్లీ అండ్ ఆంధ్ర సైకిల్ కంపెనీ.
విశాఖపట్టణం—రాయ్ అండ్ కంపెనీ.
విజయనగరం—సిటీ ఎంపోరియం.
శ్రీకాకుళం—శ్రీవెంకటేశ్వర సైకిల్‌మార్టు.
ఇతర పట్టణములకు దరఖాస్తులు పంపండి.
హిందూస్తాన్ సైకిల్ మార్టు,
6 వాటర్‌లూ వీధి, కలకత్తా—1.

ప్రకటన

ఇందుమూలముగా ప్రకటించుట యేమనగా ఆంధ్రప్రదేశ్, పశ్చిమ గోదావరిజిల్లా, తణుకు తాలూకా, వేలంగి జిలా పరిషత్ ఉన్నతపాఠశాలకు సంబంధించి, సదరు పాఠశాలకు సంక్రమించిన తణుకు తాలూకా తిరపతిపురం గ్రామంలోని పల్లపు భూములు స్వ 1374 వ ఫసలీనుండి స్వ 1378 వ ఫసలీ వరకు అనగా 5 సంవత్సరములు సాగు చేసుకునే హక్కు తిరుపతిపురం గ్రామములోని రామాలయంవద్ద ది. 6—4—1964 న సాయంత్రం 3 గంటలకు శ్రీ కొవ్వూరు జిల్లా పరిషత్ అసిస్టెంటు యింజనీరు వారిచే బహిరంగ వేలముపాట వేయబడును. వేలం షరతులు వగైరాలు శ్రీ పశ్చిమగోదావరి జిలా పరిషత్‌కు కార్యాలయము ఏలూరునుండిగాని, లేక శ్రీ కొవ్వూరు జిల్లాపరిషత్ అసిస్టెంట్ ఇంజనీరు వారి కార్యాలయమునుండిగాని పొందవచ్చును.

అసిస్టెంటు ఇంజనీరు,
జిల్లా పరిషత్తు, కొవ్వూరు,
ప. గో. జిలా., ఆం. ప్ర.

ఆగ్నేయ రైల్వే

Short Notice Tender
No. SER/MYD/13/64

వాల్తేరు నందలి కొత్త మార్షలింగ్‌యార్డు సందర్భముగ "సెక్షన్ 19 లో డిస్పాచ్‌యార్డు మరియు ఎక్స్‌చేంజియార్డులో ఓడ్జిల నిర్మాణము" నకు అనుభవముగల కంట్రాక్టర్ల వద్దనుంచి నిర్ణీత ఫారమున సీలువేసిన టెండర్లు కోరబడుతున్నవి.

టెండర్లను దిగువ తెలిపినవారిచే వారి ఆఫీసులందు 10—4—'64 సా. 3—0 గం. వరకు పుచ్చుకొనబడి అదేదినమున సా. 3—30 గం. లకు తెరువబడును.

ధరావతు సొమ్ము డిపాజిట్టు రు. 12,840 పూర్తి వివరములతో టెండరుఫారములు (తిరిగి మరొకరికి మార్పుకొనగూడదు) రు. 5 లు చెల్లించి (వాపసు చేయబడదు) —4—1964 వరకు ఆఫీసు రోజులలో ఏ పనైనను దిగువ తెల్పినవారినుండి పొందవచ్చును. ఈ మొత్తమును ఈ రైల్వే చీఫ్ ... యర్, గార్డెన్‌రీచ్, కలకత్తా—43కు గాని, రైల్వేలో ఏ స్టేషనుమాస్టరుకుగాని, స్వయముగాగాని, ... ద్వారాగాని చెల్లించి రసీదును దాఖలు ... పంపవలెను.

ఇంజనీర్-ఇన్-చీఫ్,
వాల్తేరు.

"పి. సి. సి. అధ్యక్షుని ఎన్నిక రద్దుచేయాలి"

కాంగ్రెసుఅధ్యక్షునికి మంతెన వెంకట్రాజులేఖ

హైదరాబాద్, మార్చి 26:— గత ఆదివారం జరిగిన ప్రదేశ్‌కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష ఎన్నిక చెల్లనేరదని ప్రకటించవలసినదిగా రాష్ట్రకాంగ్రెస్ ప్రముఖ నాయకులలో ఒకరైన శ్రీ మంతెన వెంకట్రాజు కాంగ్రెసుఅధ్యక్షుడు శ్రీ కామరాజ్‌కు విజ్ఞప్తి చేశారు.

విజయవాడ డిస్ట్రిక్ట్ మున్సిఫ్ జారీచేసిన స్టే ఉత్తర్వుకు విరుద్ధంగా పి. సి. సి. అధ్యక్షుని ఎన్నిక సమావేశం జరిగిందని ఆయన అన్నారు.

కాంగ్రెస్‌పార్టీ నిబంధనావళి ప్రకారం పి. సి. సి. సర్వసభ్య సమావేశాన్ని కార్యవర్గంతో సంప్రతించి ఏర్పాటుచేయవలసిఉండగా, ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ ఎమ్. వి. కృష్ణప్ప అట్టి సూత్రాన్ని పాటించకుండానే, తనకు తానై ఈ సమావేశాన్ని ఏర్పాటుచేశారని కూడా ఆయన అన్నారు.

కాంగ్రెస్ అధ్యక్షునికి 15 వందల పదాలతో కూడిన ఒక లేఖ పంపుతూ శ్రీ మంతెన వెంకట్రాజు ఈ సమావేశాన్ని చట్టవిరుద్ధమైనదిగా ప్రకటించడానికి దోహదం ఇవ్వగల అయిదు నిర్దిష్టమైన ఆరోపణలను పేర్కొన్నారు.

శ్రీ మంతెన వెంకట్రాజు ఇలా అన్నారు: "కాంగ్రెస్‌పార్టీ సభ్యత్వంలో ఎక్కువభాగం దొంగసభ్యత్వం అనే విషయం ప్రతి ఒక్కరికీ తెలిసినదే. ఈ దొంగసభ్యత్వం ప్రాతిపదికపై ఇప్పుడు జరిపిన ఎన్నికలు సక్రమమైనవని భావించడానికి అవకాశంలేదు."

గత ఆదివారంనాడు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటుచేసి శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యను తిరిగి అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్న విషయం పాఠకులకు విదితమే. ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ ఎమ్. వి. కృష్ణప్ప (మైసూరు రెవెన్యూమంత్రి) ఈ ఎన్నికను నిర్వహించారు.

శ్రీ మంతెన వెంకట్రాజు అధ్యక్షుని ఎన్నిక తతంగం అంతా "మూడు నిమిషాలలో" పూర్తిచేశారని అన్నారు.

సమావేశంలో తాను ఒక పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తడానికి ప్రయత్నించగా కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ నాయకుడు తనని నిరోధించారని, సమావేశంలో హాజరై ఉన్న రిటర్నిగ్ ఆఫీసరు శ్రీ కృష్ణప్ప ఏదీ మాటాడకుండా మౌనంగా ఉండిపోయారని కూడా శ్రీ వెంకట్రాజు ఫిర్యాదు చేశారు.

శ్రీ మంతెన వెంకట్రాజు కాంగ్రెస్‌అధ్యక్షునికి వ్రాసిన లేఖ దోరణి, అందులోని అంశాలు ప్రస్తుత రాష్ట్ర నాయకత్వంపై 'ప్రత్యక్ష దండయాత్ర' సాగించిన పద్ధతిలో ఉన్నాయి.

కాంగ్రెస్ అధ్యక్షునికి వ్రాసిన లేఖలో శ్రీ వెంకట్రాజు ఇలా పేర్కొన్నారు:

"ఇది నా విధ్యుక్త ధర్మంగాను, బాధ్యతగాను గుర్తించి ఈ దిగువ విషయాలు మీ దృష్టికి తెస్తూ అవసరమైన చర్య గైకొన వలసినదిగా కోరుతున్నాను.

"కాంగ్రెస్ సంస్థతో గత నలభై సంవత్సరాలుగా సంబంధ బాంధవ్యాలు కలిగి, సంస్థలో బాధ్యతాయుతమైన పదవులు నిర్వహిస్తూ, కాంగ్రెస్‌పార్టీ నిర్వహించిన అన్ని ఉద్యమాలలో పాల్గొంటూ వచ్చిన నేను, పార్టీ ప్రస్తుత పరిస్థితి, ప్రజాస్వామ్య సిద్ధాంతాలు, సంప్రదాయాలు, సభ్యులవిశ్వాసానే తుడిచిపెట్టి వేస్తున్న అత్యంత నిరాశాజనకమైన ప్రస్తుత పతనస్థితిని చూసి ఎంతో ఆవేదన పడుతున్నాను.

"ఇటీవల జరిగిన ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎన్నికలు ఈ పతనావస్థకు ప్రత్యక్షమైన నిదర్శనం. ఇటు పార్టీలోను, ప్రభుత్వం లోను అధికారంలో ఉన్న కాంగ్రెస్‌వాదులు కాంగ్రెస్ నిబంధనావళిని, అందులో పేర్కొనబడిన సూత్రాలను చిత్తుకాగితాల క్రింద జమకట్టి పార్టీ సభ్యులను భయపెట్టడంద్వారాను, లేనిపోని ఆశలు కల్పించడంద్వారాను వారిని తమ ప్రాబల్యం క్రిందికి తీసుకురావడానికి తమ అధికారాన్ని వినియోగించుకొనడం జరుగుతున్నది.

"అఖిలభారత కాంగ్రెస్ కమిటీకి చేసుకొన్న అప్పీళ్లు ఆశించిన ఫలితాలు సాధించలేకపోయాయి. దీని ఫలితంగా నష్టపోయిన సభ్యులలో మరింత నిరాశ పెచ్చుపెరిగిపోయి, కాంగ్రెస్ కార్యక్రమాన్ని ఉత్సాహంగాను, ధైర్యంగాను నిర్వహించడం వారికి దుస్తరమైపోతున్నది.

"22 వ తేదీ సాయంత్రం 4 గంటలకు సమావేశం ప్రారంభమైనప్పుడు పత్రికలలో ప్రకటించబడిన ఈవిషయాన్ని ప్రస్తావనకు తేవడానికి నేను ప్రయత్నించాను. కాని శ్రీ సంజీవరెడ్డి నాకు మాట్లాడే అవకాశం ఇవ్వడానికి నిరాకరిస్తూ శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యపేరును అధ్యక్షపదవికి ప్రతిపాదించారు. పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తడానికి, సమావేశంలో మాట్లాడడానికి నేను చేసిన ప్రయత్నాలు విఫలమైనాయి. ఎన్నికను నిర్వహిస్తున్న ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్ మౌనంగా ఉండిపోయారు. దానితో నేను విసుగెత్తిపోయి నిరసనసూచకంగా సమావేశంనుంచి బైటికి వచ్చేశాను.

"కోర్టు ఉత్తర్వుల ప్రకారం సమావేశాన్ని వాయిదా వేయడం వల్ల ఉత్తమ ప్రజాస్వామ్య సంప్రదాయాలను పరిరక్షించడానికి, న్యాయశాఖపట్ల గౌరవప్రపత్తుల ప్రకటనకు అవకాశం ఉండగా, ఈ నాయకులు ఇటువంటి వైఖరి దేనికి అవలంబించ వలసి వచ్చిందో నాకు ఎంతమాత్రం అవగతం కావడంలేదు.

"పార్టీలో వేళ్ళు నాటుకుంటున్న ప్రజాస్వామ్య వ్యతిరేకమైన విలక్షణాలన్నిటినీ ప్రస్తుతం మీముందు ఏకరువుపెట్టడం నాకు ఇష్టంలేదు.

"న్యాయ నిర్వహణలో జోక్యానికి ప్రయత్నాలు పెచ్చుపెరగడంతో ఈ విలక్షణాలు రానురానుమరింత హేయమైనరూపం ధరిస్తున్నాయి. ఇటువంటి విలక్షణాలను ప్రతిబింబిస్తున్న సంఘటనను మీదృష్టికి తేవడానికే నేను ఈలేఖ వ్రాస్తున్నాను.

"కొత్త ప్రెసిడెంటును, కార్యవర్గాన్ని, ఎ. ఐ. సి. సి. సభ్యులను ఎన్నుకొనే నిమిత్తం ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్ మార్చి 22 వ తేదీన పి. సి. సి. సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటుచేశారు. దానికి ముందురోజున, మార్చి 21 వ తేదీన స్థానిక జిల్లాకు చెందిన ఒక సభ్యుడు తన నియోజకవర్గంలో ప్రతినిధుల ఎన్నికలు పూర్తి కానందువల్లను, పార్టీ స్థానాలలో ఒకదానికి తాను పోటీ చేయాలని సంకల్పించినందువల్లను, తనకు అట్టి అవకాశం లభించడానికి వీలుగా, తన నియోజకవర్గంలో ప్రతినిధుల ఎన్నికలు పూర్తి అయే వరకు ఈ ఎన్నికలు నిలుపుచేయాలని కోరుతూ కోర్టువారికి ఒక స్టే పిటిషన్ దాఖలుచేశారు.

"పిటిషన్‌పై తుది పరిష్కారం జరిగే వరకు ఎన్నికలు తాత్కాలికంగా నిలుపుదల చేయాలని కోర్టు స్టే ఉత్తర్వులు జారీ చేసింది.

"పి. సి. సి. అధ్యక్షునికి, ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్‌కు పి. సి. సి. పేరిట టెలిగ్రాములద్వారా ఈ ఉత్తర్వులు తెలియజేయబడ్డాయి. పి. సి. సి. ఆఫీసు కార్యదర్శి ఈ టెలిగ్రాములు తీసుకున్నారు.

"12 వ తేదీ ఉదయం ఈ స్టే ఉత్తర్వుల సంగతి అన్ని పత్రికలలోను ప్రకటించ బడింది. కాని ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ ఎమ్. వి. కృష్ణప్ప, పి. సి. సి. ప్రెసిడెంట్ శ్రీ జి. బ్రహ్మయ్య, కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ నాయకుడు శ్రీ ఎన్. సంజీవరెడ్డి, ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ఈ స్టే ఉత్తర్వులను అలక్ష్యంచేసి, లోగడ ప్రకటించిన ప్రకారం 22 వ తేదీ సాయంత్రం ఎన్నిక కార్యక్రమాన్ని పూర్తి చేయించారు. స్టే ఉత్తర్వులు పి. ఆర్. వో. కు గాని, పి. సి. సి. ప్రెసిడెంట్‌కు గాని అందలేదన్న సాకుతో ఈ తతంగం నిర్వహించబడింది.

"ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి అందిన టెలిగ్రాములు బైటికిపొక్కకుండా కప్పిపుచ్చబడ్డాయి. ఈవిషయం సుస్పష్టమే. పత్రికలలో స్టే ఆర్డర్‌లకు సంబంధించిన వార్తలు చూసినతర్వాత నిజానిజాలు తెలుసుకోవడం ఈ నాయకులకు కష్టమైన విషయం ఏమీ కాదు. కర్నూలు బస్సురూట్ల వివాదంపై తీర్పులో సుప్రీమ్‌కోర్టు తనపై కొన్ని అభిశంసనలు ప్రకటించిన వార్త పత్రికలలో వెలువడగానే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా ఇచ్చిన ప్రస్తుత కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుడు శ్రీ సంజీవరెడ్డి అన్ని ప్రముఖ దినపత్రికలలో ఈ స్టే ఆర్డర్‌లకు సంబంధించి ప్రకటించబడిన వార్తలను ఎంతోసదుపాయంగా అలక్ష్యం చేయడం నిజానికి చాలా ఆశ్చర్యం కల్గిస్తున్నది.

ఆయన తన లేఖలో ఇంకా ఇలా వివరించారు:

"సమావేశం వాయిదా వేసినంతమాత్రాన అధ్యక్షపదవికి శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యను నిర్ణయించడానికి ఎట్టి అవరోధమూ ఉండబోదు. వాస్తవానికి ఆయన ఇప్పుడు అధ్యక్షుడే. కోర్టు నిలుపుదల ఉత్తర్వులను తొలగించుకుని, తిరిగి ఎన్నికలు జరిగేదాకా ఆయన అధ్యక్షుడుగానే ఉండగలరు. ఎన్నికలలో తిరిగి ఆయనే అధ్యక్షుడుగా ఎన్నుకోబడతారనడంలో ఎట్టిసందేహం లేదు.

"మార్చి 22 వ నేను పత్రికలలో వార్త చూచినతరవాత ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ కృష్ణప్పతో ఫోనుద్వారా మాట్లాడడానికి ప్రయత్నించాను. కానీ ఆయన బెంగుళూరు వెళ్ళినట్లు ఎవరో చెప్పారు. తరవాత ప్రదేశ్ కాంగ్రెస్ కార్యాలయంలో అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యతో మాట్లాడడానికి ప్రయత్నించాను. అయితే ఆయన పి. సి. సి. కార్యాలయంలోకాని, ఇంటివద్దకాని దొరకలేదు. ఎవరూ నాకు దొరకలేదు. బహుశః సమావేశం వాయిదా పడి ఉంటుందని ఈ నాయకులంతా వెళ్ళిపోయి ఉంటారని అనుకున్నాను. తీరా మధ్యాహ్నం నేను పి. సి. సి. కార్యాలయానికి ఫోనుచేసి మాట్లాడగా సమావేశం నాటి సాయంత్రం 4 గంటలకు జరగనున్నట్లు నాకు చెప్పారు. నేను వెంటనే సమావేశ స్థలానికి వెళ్ళాను. అయితే ఇంతకుముందు నేనుచెప్పినట్లు ఈ విషయంలో నాకు ఎంతమాత్రం అవకాశం యివ్వబడక, అధ్యక్షుని ఎన్నిక, కార్యవర్గంఎన్నిక— అంతా మూడు నిముషాలలోజరిగిపోయింది.

"కాంగ్రెసు సభ్యత్వంలోఎక్కువభాగం దొంగ సభ్యత్వం అని అందరికీ తెలిసినదే. మరి దొంగ సభ్యత్వంపై నిర్వహించబడిన ఈ ఎన్నికలు న్యాయంగా, సక్రమంగా ఉంటవనికూడా ఎవర్నూ అనుకోజాలరు.

"పార్టీలో ఇట్టి సభ్యత్వాన్ని, ఎన్నికలనుకాంగ్రెస్ అధిష్ఠానవర్గం అనుమతించినట్లయితే అది పార్టీ సామర్థ్యాన్ని, ధైర్యస్థైర్యాలను భంగపరచడమే కాగలదు. మరి మనం న్యాయశాఖను, న్యాయశాఖ ఉత్తర్వులను అలక్ష్యం చేయడానికి యత్నించినట్లయితే ప్రజల మనస్సులలో మనం ఎట్టి అభిప్రాయాలను రేకెత్తించినవారం అవుతాం?

"అధికారంలో ఉన్నపార్టీ ఉన్నత ప్రజాస్వామ్య సంప్రదాయాలను నెలకొల్పవలసిఉన్నదని, ప్రజాస్వామ్య జీవిత విధానంలో ప్రజల విశ్వాసాన్ని పటిష్ఠం చేయడానికి న్యాయశాఖపట్లగౌరవం చూపవలసి ఉన్నదని—నేను భావిస్తూ నా అభిప్రాయాలతో మీరు ఏకీభవిస్తారని అనుకుంటున్నాను."

ఎన్నికలు న్యాయవిరుద్ధమైనవని తెలుపుతూ శ్రీ వెంకట్రాజు తన లేఖలోఅందుకు ఈ క్రింది కారణాలను పేర్కొన్నారు.

"సివిల్ కోర్టు నిలుపుదల ఉత్తర్వులను అలక్ష్యంచేసి సమావేశం జరపబడింది. సమావేశాన్ని పి. ఆర్. ఒ. తమకై తామే తేదీ నిర్ణయించి ఏర్పాటు చేయడం జరిగింది. నియమావళిలోని 17 వ సెక్షను ప్రకారం వర్కింగ్ కమిటీయే తేదీ నిర్ణయించవలసి ఉన్నది, లేదా పి. సి.సి. కార్యవర్గంతో సంప్రతించిన మీదటనే పి. ఆర్. ఒ. తేదీ నిర్ణయించవలసిఉన్నది. అలా జరగలేదు. తేదీ నిర యిస్తూ టైమ్‌టేబిల్‌ను కార్యవర్గ సభ్యుల, ఎ. ఐ. సి.సి. సభ్యుల ఎన్నికకు నామినేషన్లు దాఖలు చేసేతేదీ, పరిశీలన, ఉపసంహరణ గడువు నిర్ణయిస్తూ పి. ఆర్. ఓ. ఒక ప్రచురణ చేయడం జరగ లేదు. ఇతరులు కూడా నామినేషన్లు దాఖలు చేసినప్పటికీ నాటిని అలక్ష్యంచేసి ఎ. ఐ. సి. సి. సభ్యుల 46 మంది పేర్ల జాబితాను ఒకే వ్యక్తి ప్రతిపాదించడం జరిగింది. ఏకగ్రీవంగా జరిగినదని చెప్పబడే ఈ 42 మంది సభ్యుల ఎన్నిక కూడా సమావేశానికి హాజరైన ప్రతినిధులకు సరిపడే నిష్పత్తిలో ఎన్నుకోడం జరగక, అంతకుమించిన సంఖ్యను ఎన్నుకోవడం జరిగింది.

"కనుక మీరు పై అంశాలన్నిటినీసాకల్యంగా పరిశీలించి ఎన్నికలు చెల్లనేరవని ప్రకటిస్తారని ఆశిస్తున్నాను. అంతేకాక తిరిగి న్యాయంగా సక్రమంగా ప్రజాస్వామ్యపద్ధతిలో ఎన్నికలు జరగడానికి సరియైన తేదీని, ఎన్నికలకు సంబంధించిన టైంటేబిల్‌ను నిర్ణయిస్తారని ఆశిస్తున్నాను."

తటస్థ రాజ్యాల ద్వితీయ సమావేశం

సుమారు 70 దేశాల అభిప్రాయాలు తెలుసుకొనడానికి యత్నం

కొలంబో, మార్చి 26:— ఈ సంవత్సరం అక్టోబర్‌నెల మొదటి వారంలో జరపదలచుకొన్న తటస్థరాజ్యాల ద్వితీయసమావేశంలో తాముపాల్గొన దలచినదీ లేనిదీ తెలియజేయవలసినదిగా సుమారు 70 దేశాలు కోరబడగలవని తెలుస్తున్నది.

అంగోలా తాత్కాలిక ప్రభుత్వానికి, అక్టోబర్‌లోపుగా స్వాతంత్ర్యం లభిస్తే బ్రిటిష్ గయానాకు కూడా ఆహ్వానాలు అందజేయబడవచ్చునునుకొంటున్నారు.

వస్త్రపరిశ్రమ అభివృద్ధికి జపాను సహాయం

న్యూఢిల్లీ, మార్చి 26:— వస్త్రపరిశ్రమకు సంబంధించిన యంత్రాలను కొనుగోలు చేయడానికి ఒకటిన్నరకోట్ల డాలర్లు అంటే దాదాపు ఎనిమిదికోట్లరూపాయలు ఇండియాకు అప్పుగా ఇవ్వడానికి జపానుప్రభుత్వం యోచిస్తున్నది.

నేడు లోకసభలో శ్రీ వారియర్ వేసినప్రశ్నకు సమాధానమిస్తూ ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి ఈ సంగతి తెలియజేశారు.

ధోబీఖానాలపథకాలను మునిసిపాలిటీలు అమలుపరచలేదు

అసెంబ్లీలో మంత్రి శ్రీ ఆలపాటి వివరణ

హైదరాబాద్, మార్చి 26:— తృతీయ ప్రణాళికలో ధోబీఖానాల నిర్మాణానికి ప్రభుత్వం లక్ష రూపాయలు కేటాయించినదనీ, అయితే ఏ మునిసిపాలిటీ ఈ పథకాన్ని ఇంతవరకు అమలు పరచలేదనీ మునిసిపల్ పరిపాలన శాఖ మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య నేడు రాష్ట్ర అసెంబ్లీలో శ్రీ ఎ. సర్వేశ్వరరావు (సి. డి. ఎల్. ఎఫ్.) వేసిన ప్రశ్నకు ఇచ్చిన వ్రాతమూలక సమాధానంలో తెలియజేశారు.

అక్రమ తూకాలు, కొలతలు

అక్రమతూకాలు కొలతలు మొదలగునవిజరిపిన సందర్భాలలో నూటపదికేసులు 1963లో దాఖలు చేయబడినవనీ, వీటిలో 54 కేసులలో అయిదు రూపాయలు మొదలు నూటపదిరూపాయలవరకు జరిమానా విధించబడినదనీ పరిశ్రమలమంత్రి డాక్టర్ లక్ష్మీనరసయ్య శ్రీ ఎం.పిచ్చయ్య (సి.డి. ఎల్. ఎఫ్.) వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ తెలియజేశారు.

ఆసుపత్రులు

తృతీయప్రణాళికలో 14 సుఖవ్యాధి చికిత్సాలయాలు నెలకొల్పాలనే ప్రతిపాదన కలదనీ, 1961—62 లో మూడు చికిత్సాలయాలను ప్రారంభించడం జరిగినదనీ, నిధులకొరతవల్ల తరువాత చికిత్సాలయాలు ఏర్పాటుచేయడం జరగలేదనీ ఆరోగ్యమంత్రి శ్రీ శివరామప్రసాద్ శ్రీ సర్వేశ్వరరావు వేసిప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు.

ద్వితీయప్రణాళికా కాలంలో 18 సుఖవ్యాధి చికిత్సాలయాలు, 19 దంత వైద్యశాలలు నెలకొల్పబడ్డాయనీ, తృతీయప్రణాళికలో దంత వైద్యశాలలు నెలకొల్పాలనే ప్రత్యేకపథకం ఏదీ లేదనీ, ద్వితీయప్రణాళికా కాలంలో నెలకొల్పబడిన మూడు దంతవైద్యశాలలు తృతీయ ప్రణాళిక మొదటిసంవత్సరంలో స్థాపించబడినవని మంత్రి వివరించారు.

వల్లూరుగడ్డ రోడు బ్రిడ్జి

రు. 3.85 లక్షల ఖర్చుతో విజయనగరం వద్ద వల్లూరుగడ్డ రోడ్డుబ్రిడ్జి నిర్మించాలని ప్రభుత్వం సంకల్పించినదనీ, నిధులకొరతవల్ల పని ప్రారంభించలేదనీ, తృతీయప్రణాళిక మిగిలిన కాలంలో లేక చతుర్థప్రణాళిక ప్రారంభంలో ఈ కార్యక్రమాన్ని అమలుపరచాలని ప్రభుత్వం సంకల్పించినదనీ పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ సుబ్బారెడ్డి శ్రీ జి. సూర్యనారాయణ (కాంగ్రెస్) వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు.

విశ్వవిద్యాలయాలలో ఉత్తీర్ణులశాతం

రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయాలలో పి. యు. సి., బి. ఏ., బి. ఎస్‌సి., డిగ్రీల పరీక్షలలో ఈ సంవత్సరం ఉత్తీర్ణుల శాతం ఎంతో విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు శ్రీ సర్వేశ్వరరావు వేసినప్రశ్నకు సమాధానమిస్తూ ఇలా తెలియజేశారు:

ఉస్మానియా: పి. యు. సి. 52.78 శాతం. బి. ఏ. 48.6 శాతం. బి. ఎస్‌సి: 47 శాతం.

ఆంధ్ర: పి. యు. సి: 42.7 శాతం. బి. ఏ: 39 శాతం. బి. ఎస్‌సి: 44.9 శాతం.

పి. యుసి. 34.3 శాతం. బి. ఏ: 51.8 శాతం. బిఎస్‌సి: 38.95 శాతం.

అత్యధిక శాతం గడించిన కళాశాలలు

ఆంధ్ర లయోలా కళాశాల, విజయవాడ. సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల, వాల్తేరు. సెయింట్ థెరిసా మహిళాకళాశాల, ఏలూరు. ఎస్. పి. మహిళాకళాశాల, తిరుపతి. కావలి కళాశాల, నిజాం కళాశాల, హైదరాబాద్, ఆర్ట్సు అండ్ సైన్సు కళాశాల, సికింద్రాబాద్.

చైబాసాలో కర్ఫ్యూ విధింపు

దోపిడులు, ఉద్రిక్త పరిస్థితుల కారణంగా

పాట్నా, మార్చి 26 :— సింగ్‌భూమ్ జిల్లా ముఖ్య పట్టణమైన చైబాసాలో దోపిడీలు, విధ్వంసక చర్యలు జరుపడంతో నిన్న రాత్రినుంచి నేటి ఉదయం వరకు కర్ఫ్యూ ప్రకటించబడినట్లు చైబాసాలోని పి. టి. ఐ. విలేఖరి నేడు తెలుపుతున్నాడు.

కొన్ని ప్రాంతాలలోని ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్ళిపో నారంభించిన సమయంలో శాంతి సంఘాలు ప్రజలను శాంతిగా వుండవలసిందని విజ్ఞాపన చేస్తూ పట్టణంలో పర్యటించసాగినవి.

చైబాసా పరిసరాలలోకూడా కొన్ని విధ్వంసక చర్యలు జరిగినట్లు వార్తలు వచ్చాయి. సాయుధ పోలీసు సైనిక గస్తీదళాలు కీలక స్థానాలలోను నిలుపబడినవి.

రాంచి నుంచి కేంద్ర రిజర్వు పోలీసు సభ్యులు 500 మందికి పైగా నిన్న పిలిపించబడ్డారు. వీరు సిండిగా సబ్ డివిజనులోని కల్లోలిత ప్రాంతాలకు పంపబడ్డారు.

శ్రీ జోషీ విజ్ఞాపన

ప్రజా సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎం. జోషి నాగపూర్‌నుంచి ఈ ప్రాంతాలలోని శాంతిభద్రతల పరిస్థితులను ... చేస్తూ, వివిధ వర్గాలమధ్య ఏర్పడివున్న ఉద్రిక్తతను తొలగించవలసిందని కోరారు.

శ్రీ జోషి నిన్న రాంచీలో ఆచార్య వినోబా భావేను కలుసుకుని యిటీవల జరిగిన సంఘర్షణలను గురించి వివరించారు.

నిజామాబాద్ వార్తలు

నిజామాబాద్, మార్చి 26 :— పశ్చిమ బెంగాల్ సాంస్కృతిక బృందంవారు గత శుక్రవారంనాడు సర్గపల్లి గాడితో నృత్యనాటకాన్ని ప్రదర్శించారు. కలెక్టరు శ్రీ రామన్ అధ్యక్షత వహించారు.

* * *

జిల్లా సహకార సంఘ సమావేశం గత శనివారంనాడు కలెక్టరు శ్రీ రామన్ అధ్యక్షతన జరిగింది. వివిధ పథకాలకు కేటాయించిన మొత్తాలను పూర్తిగా వినియోగించాలని అధికారులను కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. పథకాలు చేపట్టడంలో జరిగే జాప్యాన్ని విమర్శించారు.

* * *

పరిషత్తు మహిళా సంక్షేమ స్టాండింగు కమిటీ శ్రీ రామన్ అధ్యక్షతనసమావేశమయింది. జిల్లాలోని వివిధ మహిళా సంక్షేమ పథకాల లక్ష్యాలను సాధించితీరడానికి తగు చర్యలను తీసుకోవాలని మహిళా సంక్షేమశాఖ అసిస్టెంట్ ఆఫీసర్‌ను కోరారు.

POWER CABLES
ఇన్సులాస్ట్ కేబుల్స్ యొక్క ఇన్సులేషన్ చాల కాలము మన్నుతుంది
గృహములలో మరియు వర్క్‌షాపులలో ఉపయోగమునకు హెచ్చు నాణ్యమైన కేబుల్స్ లభిస్తున్నాయి
తయారీదారులు :
పవర్ కేబుల్స్ ప్రైవేట్ లిమిటెడ్
... బిల్డింగ్,
... రోడ్, బొంబాయి-1

శూలహారిణి



పరిణామ శూలలకు (లేక) కడుపునొప్పులకు ప్రసిద్ధిగాంచిన ఔషధము. ఇట్టి శూలహారిణిని కనిపెట్టినటువంటి, కడుపు నొప్పులకు స్పెషలిస్టు గారైన డాక్టరు పి. సుబ్రహ్మణ్యం గారు 1964 మార్చి నెలలో యీ క్రింది విధముగా మకాం చేసెదరు.

ఉదయం 8 గంటలు మొదలు సాయంత్రం 6 గంటల వరకు రోగులను పరీక్షించెదరు.

1. విజయవాడ: 28 వ తేది: మాడరన్ కఫే, గవర్నరు పేట.
2. గుంటూరు: 29 వ తేది: ఉడిపి శ్రీ కృష్ణ లంచ్‌హోమ్, స్టేషన్‌రోడ్.
3. తెనాలి: 30 వ తేది: శ్రీ కన్యకాపరమేశ్వరి సత్రం.
4. ఒంగోలు: 31 వ తేది: పెండాలవారి సత్రం, పార్కింజివీధి.

హెడ్ ఆఫీస్:
అనుభవ వైద్యశాల
నెల్లూరు - 2.

SWASTIK

సాంఘిక భద్రతాపథకం అంచెలవారీగ అమలు

లోకసభలో శ్రీ కృష్ణమాచారి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 26:— సాంఘిక భద్రతాసమస్యను దశలవారీగా పరిష్కరించడానికి ప్రభుత్వం సంకల్పించినదని నేడు లోకసభలో ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి ప్రకటించారు.

సాంఘికభద్రతా సమస్యను సమగ్రంగా పరిష్కరించడానికి చాలినన్ని ఆధారాలు ప్రభుత్వానికిలేవా అని శ్రీ హెచ్.వి.కామత్ ప్రశ్నించారు.

సాంఘికభద్రతా సమస్య చాలా పెద్దసమస్య అనీ, అయినప్పటికీ దానిని ధైర్యంతో పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదనీ, సాధ్యపడితే దశలవారీగా పరిష్కరించాలనే ప్రతిపాదన కలదనీ ఆర్థికమంత్రి వివరించారు.

సాంఘికభద్రతా పథకాన్ని ఇప్పుడు కార్మికశాఖ చేపట్టినదనీ, ఆ పథకాన్ని పూర్తిగా గాని, దశలవారీగా కొంత కొంత భాగాన్నిగాని అమలు పరచడంలో ఆశాఖకుపూర్తిసహాయం చేయాలని మంత్రి వివరించారు.

వృద్ధాప్యపెన్షన్లు ఇచ్చేందుకు ఒకపథకాన్ని ప్రభుత్వంగట్టిగా యోచిస్తున్నదని ఉపమంత్రిణి శ్రీమతి తారకేశ్వరిసిన్హా సభలో తెలియజేశారు.

కేంద్ర రాష్ట్రప్రభుత్వోద్యోగుల సాంఘిక భద్రతకు తీసుకోవలసిన చర్యలకు సంబంధించిన విషయాలను, పెన్షన్లు, తదితరసౌకర్యాల సందర్భంగా ఉద్యోగులందరికీ, కుటుంబాలకు సంబంధించిన విషయాలను, ఉద్యోగులకమిటీ పరిశీలించనున్నదని శ్రీమతి సిన్హా శ్రీ హెచ్. సి. మాథుర్ వేసినప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు.

'మంత్రులు ప్రజలకు ధర్మదర్శనం ఇవ్వాలి'

శ్రీ విశ్వనాథం సూచన

హైదరాబాద్, మార్చి 26:— మంత్రులు పర్యటనలో వున్నప్పుడు ప్రజలకు శ్రీ వెంకటేశ్వరస్వామివారివలె 'ధర్మదర్శనం' ఇవ్వాలని శ్రీ తెన్నేటి విశ్వనాథం నేడు శాసనసభలో విజ్ఞప్తి చేశారు.

శాసనసభలో, మంత్రులు మొదలగువారికి సంబంధించిన డిమాండ్లపై జరిగిన చర్చలో మాట్లాడుతూ, మంత్రులు ప్రజలకు అందకుండా పోతున్నారని తరుచుగా వినిపిస్తూవుండనీ, మంత్రులను చూడటానికి ప్రయత్నిస్తే వారిని పోలీసులు బయటకు పంపుతారనీ, వారు ఏదైనా జండాను పుచ్చుకువెడుతుంటే అది రాజకీయ విప్లవం ప్రారంభించినట్లు భావించుతారనీ, రెవిన్యూమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి పర్యటన సందర్భంలో అలా జరిగిందనీ శ్రీ విశ్వనాథం అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి జవాబు చెప్తూ, మంత్రులు రోజుకు 14 గంటలు పని చేస్తున్నారంటే అందులో 10 గంటలు ఇంటర్వ్యూలకే పోతుందని అన్నారు. మంత్రులు ధర్మదర్శనం ఇవ్వకపోతే ఇక వారు ఏమీ చేసినట్లూ కాదని కూడా ఆయన అన్నారు.

న్యూఢిల్లీ, మార్చి 26:— అరబ్ రిపబ్లిక్కులో వారంరోజుల పర్యటనానంతరం భారత సైనిక యుద్ధతంత్ర కార్యాలయాధ్యక్షుడు జనరల్ జె. ఎన్. చౌధురి నిన్న ఇంటికి తిరిగి వచ్చారు. పాలం విమానాశ్రయం వద్ద అరబ్ రిపబ్లిక్ రాయబారి, భారత సైనిక సిబ్బంది ఉప ప్రధానాధికారి తదితరులు ఆయనకు స్వాగతం యిచ్చారు.

చట్టవిరుద్ధంగా నీటి వనరులవినియోగంపై పెనాల్టీలు

శాసనసభలో

మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి వివరణ

(ఆంధ్రప్రభ విలేఖరి)

హైదరాబాద్, మార్చి 26:—అసలు ఆయకట్టుదారులకు నీరు సరఫరా అవడానికి వీలుగా, చట్టవిరుద్ధంగా నీటి సరఫరాను వినియోగించుకొంటున్నవారిపై అపరాధసుంకాన్ని విధించినట్లు రెవెన్యూమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి నేడు శాసన సభలో ఒక కాల్ అటెన్షన్ తీర్మానానికి జవాబిస్తూ తెలిపారు.

ఇలా అక్రమ చర్యలకు దిగిన వారిపై మొదట ఎక్కువగా అపరాధ సుంకాలు విధించామని, తరువాత శాసన సభ్యుల ప్రతినిధివర్గం విజ్ఞప్తిపై ఆ మొత్తాన్ని పది నుంచి ఐదు వంతులకుతగ్గించామని కూడా ఆయన అన్నారు.

చిత్తూరు జిల్లాలో కరువు ప్రాంతాలైన మదనపల్లి, వాయల్పాడు వంటి తాలూకాలలోని పోరంబోకు భూముల నిరభ్యంతర భాగాలనుసాగు చేసిన వారిపై విధించిన అపరాధ సుంకాల విషయాన్ని మంత్రి ప్రస్తావించి సాధారణంగా అటువంటి భూములసాగుపై పెనాల్టీవిధించబడదని, మరి ఏ పరిస్థితులలో ఎట్టిప్రాతిపదికపైన పెనాల్టీని విధించారో తెలియదని అన్నారు.

చిత్తూరు కలెక్టరు వద్దనుంచి తనకు చేరిన నివేదిక ప్రకారం పోరంబోకుభూముల నిరభ్యంతరకర భాగాల సాగుపై ఎట్టి పెనాల్టీలు విధించలేదని, అభ్యంతరంవున్నభూములను సాగు చేసినవారిపైనే 1372 ఫసలీకి పెనాల్టీ విధించబడినట్లు తెలుస్తున్నదని ఆయన వివరించారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ డి. సీతారామయ్య ఈ కాల్ అటెన్షన్ తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు.

ఎన్నికల వ్యయం తగ్గించడానికి చర్యలు

లోకసభలో న్యాయశాఖామంత్రి శ్రీ సేన్ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 26:— ఎన్నికల చట్టాన్ని సూక్ష్మీకరించేందుకు తగుసూచనల నివ్వవలసిందిగా ఛీఫ్ ఎలక్షన్ కమిషనర్ కోరబడ్డారని నిన్న లోకసభలో కేంద్ర న్యాయశాఖామంత్రి శ్రీ అశోక్‌సేన్ తెలియచేశారు. కమిషనర్ నివేదిక అందిన వెంటనే, ఆవిషయమై పార్లమెంటులో చర్చజరుగగలదనికూడ శ్రీ సేన్ తమపద్దుపై జరిగినచర్చకు సమాధానమిస్తూ అన్నారు.

ఎన్నికలు పార్టీవిభేదాలకు అతీతంగా ఉండాలనీ, ఎన్నికలచట్టంలో తలపెట్టబడిన మార్పులను పాక్షిక దృక్పథంతో చూడవలదని శ్రీ అశోక్ సేన్ సభ్యులకు విజ్ఞప్తిచేస్తూ "ఇంతవరకు మనం యీప్రయత్నంలోకృతకృత్యులమైనామనితెలియచేయడానికి నేనుగర్విస్తున్నాను. వయోజనయెన్నికపద్ధతివిజయానికి కీలకమిదే" అని ఉద్ఘాటించారు.

ఎన్నికలు తక్కువఖర్చుతో జరిగేవిధంగా చూడాలని సభ్యులు చేసినసూచనలను ప్రస్తావిస్తూ న్యాయశాఖామంత్రి ఎన్నికలవ్యయాన్ని తగ్గిస్తూ ఒక చట్టంచేసినంతమాత్రాన చాలదన్నారు. అభ్యర్థులను ఓటరులను దగ్గరకు చేర్చేభారాన్ని, అందుకువలయు వసతిసౌకర్యాలను ప్రభుత్వమే కల్పిస్తే యీ ఖర్చులు చాలవరకు తగ్గగలవు. ఎన్నికల ఖర్చులు తగ్గనంతవరకు ఒకమాదిరి ఆదాయంగలవారు ఎన్నికలకు నిలబడి జయించడంసాధ్యంకాదని కూడ ఆయన అన్నారు. ఎవరో మరికొద్దిమందితప్ప యెక్కువమంది యింతకర్చుతో కూడిన ఎన్నికల వ్యవహారంలో తలదూర్చడానికి జంకడం సహజం ఎవరు ఎక్కువ సొమ్ము చెల్లిస్తేవారు గెలిచేపద్ధతిగావున్న యెన్నికల పద్ధతికి వ్యష్టి చెప్పారు.

కాశ్మీర్ రాజ్యాంగం సవరణ బిల్లు

అసెంబ్లీచే సెలెక్టుకమిటీకి నివేదన

జమ్మూ, మార్చి 26:—సదర్—ఇ—రియాసత్‌ను గవర్నరు అనీ, ప్రధానమంత్రిని ముఖ్యమంత్రి అనీ వ్యవహరించడానికి, తదితర మార్పులను పొందుపరచడానికి సంబంధించినరాజ్యాంగం (జమ్మూ—కాశ్మీర్) ఆరవ సవరణ బిల్లును నేడు కాశ్మీర్ అసెంబ్లీ సెలెక్టు కమిటీ పరిశీలనకు నివేదించింది.

ఈ సెలెక్టు కమిటీలో ప్రధాని జి. ఎమ్. సాదిక్ అధ్యక్షుడుగాను, బక్షీ గులాం మహమ్మద్, జనసంఘ నాయకుడు ప్రేమ్‌నాథ్ డోగ్రా ప్రభృతులు సభ్యులుగాను వుంటారు.

ఈ బిల్లుప్రకారం తక్కిన రాష్ట్రాల విషయంలోవలెనే రాష్ట్రపతి కాశ్మీర్‌కు ఒక గవర్నరును నియమిస్తారు. ప్రస్తుతం సదర్—ఇ—రియాసత్‌ను లెజిస్లేటివ్ అసెంబ్లీ ఎన్నుకుంటున్నది. ఆయనను రాష్ట్రపతి గుర్తిస్తున్నారు.

అదనపుభూమిశిస్తు వ్యతిరేక సత్యాగ్రహం

మార్చి 25 తేదీ వివరాలు

హైదరాబాద్, మార్చి 26:— అదనపు భూమిశిస్తుచట్టానికి వ్యతిరేకంగా రాష్ట్రంలో కొనసాగుతున్న సత్యాగ్రహం నిన్న 15 జిల్లాలలోని 37 కేంద్రాలలో జరిగింది. దేశరక్షణ నిబంధనల క్రింద 38 మందిని అరెస్టుచేశారు.

జాతీయ సత్యాగ్రహసమితికి చెందినవారు చిత్తూరులో సత్యాగ్రహం జరిపారు. ఎనుగుర్ని అరెస్టుచేశారు.

నెహ్రూ విజ్ఞప్తి

[1 వ పేజీ తరువాయి]

చైనా, పాకిస్తాన్ ప్రమాదాలతోపాటు, ఈ నాడు భారత జాతి ఎన్నో గడ్డు సమస్యలను ఎదుర్కోవలసివున్నదని, పాకిస్తాన్ నుండి ప్రవాహంలా వస్తున్న శరణార్థులకు పునరావాస సౌకర్యాలు కల్పించవలసిన సమస్య పెద్ద సమస్యఅయినదని, వీటన్నిటినీ మించి ధరల పెరుగుదలసమస్య ఒకటి మనపైన కూర్చున్నదని ప్రధాని వివరించారు.

భారత దేశం పెక్కు మతాలకు చెందిన ప్రజలతో కూడిన దేశం అని, పరస్పర సామరస్యంతోను, ఒకరిఅలవాట్లను ఒకరు, ఒకరి విశ్వాసాలను ఒకరు గౌరవించుకుంటూను మనం జీవించవలసి ఉన్నదని, లేనట్లయితే మనం ఒక ఐక్యమైన, మహాజాతిని నిర్మించుకోజాలమనినెహ్రూ ఉద్బోధించారు.

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటుచే డిబెంచర్లు గ్యారంటీ చేయబడినవి
ఆంధ్రప్రదేశ్ కో ఆపరేటివ్ సెంట్రల్ లాండ్ మార్టిగేజి బ్యాంక్ లిమిటెడ్
3-4-1081/82 కాచిగూడ, హైదరాబాద్—27. (ఆంధ్రప్రదేశ్)
Telephone No. 41613 Telegrams: "ANMORBANK"
ప్రెసిడెంటు: శ్రీ కే. వెంగళరెడ్డి, బి ఏ, ఎం పి.
చెల్లించిన షేరు మూలధనం: రు. 139 లక్షలు
రిజర్వులు: రు. 48 లక్షలు పైగా
22 సీరీస్ డిబెంచర్లు

సెట్	కాల పరిమితి	మొత్తం	వడ్డీ రేటు	జారీ చేయు ధర
1.	8 సం. లు	రు. 100 లక్షలు	4.50%	99%
2.	15 డిటో	రు. 150 డిటో	4.75%	98%

చందాల జాబితా 23—3—64 నుంచి ప్రారంభింపబడి 31—3—64 తేదిగాని, యీలోగా రు. 250 లక్షలు చేరినచో నోటీసు యివ్వకుండ అంతకు లోపుగా గాని ముగింపబడును.
ఈ డిబెంచర్లు
1. అసలు, వడ్డీ, తిర్పులకు పూర్తిగాను, దేశీరముగాను ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటుచే గ్యారంటీ యివ్వబడినవి.
2. అవి ట్రస్టు సెక్యూరిటీలు, ఇన్స్యూరెన్సు, మరియు బ్యాంకింగ్ కంపెనీస్ ఆక్టుల క్రింద అప్రూవుడు సెక్యూరిటీలుకూడా.
3. ఇన్‌కంటాక్సు అసలుచోట మినహాయింపబడదు.
4. డిబెంచరు ట్రాన్సుఫర్ డీడ్ స్టాంపుడ్యూటీనుంచి మినహాయింపబడింది.
5. ఈ డిబెంచర్ల సొమ్ము తీర్చేనిమిత్తం బ్యాంకు ఒక సింకింగ్‌ఫండు నిర్మించును.
దరఖాస్తుతో పూర్తిసొమ్ము హైదరాబాద్, మద్రాసు లేదా బొంబాయిలో ఏ బ్యాంకుమీదనైనా చెక్కుద్వారాగాని, డ్రాఫ్టు ద్వారాగాని చెల్లింపవచ్చును. ఇతర వివరములు, దరఖాస్తు ఫారములు సెక్రటరీ నుంచిగాని, ది బ్రోకరు నుంచిగాని పొందవచ్చును.
ఎం. దత్తాత్రేయులు, సెక్రటరీ.

ప్రకటిస్తున్నాము
ఎవరెడీ
బార్చి పోటీలో
బహుమతులు గెలుపొందినవారు
ప్రథమ బహుమతి — రూ. 10,000
వల్లభ్‌జీ ఖేట్సీ షా, 7 చర్చ్‌గేట్ మేన్షన్, బొంబాయి-1.
రెండవ బహుమతి — రూ. 4,000
(ఐదుగురు పంచుకున్నారు)
తారాబెన్ శంకర్‌బాయి పటేల్, ...
c/o. బి. డి. పటేల్, ... దవాడి చౌక్, సూరత్.
బి. డి. పటేల్, ... దవాడి చౌక్, సూరత్.
కల్యాణి పత్రాపి, 19 గణేష్ ప్లేస్, న్యూ ఢిల్లీ-1
మిసెస్ ప్రతిభా గజానన్ కస్తూరి, c/o. శ్రీ జి. కస్తూరి, ... సదాశివపేట్ ...
సమర్థ గోఖలే రోడు, విద్యానగర్, ...
శైలేంద్రనాథ్ కర్మకార్, గ్రామం : ..., పోస్ట్ : ..., జిల్లా : ...
మూడవ బహుమతి — రూ. 1,000
మిస్ మహనాజ్ ఫత్మా ఆలావి, 11 ... రోడ్, ఫతేపూర్ (ఉ.ప్ర.)
పోటీ ముగింపు తేదీ అయిపోగానే నిర్ణాయక సంఘ సభ్యులు ... 12 కారణాలనుండి ప్రాముఖ్యత క్రమాన్ని యీ విధంగా నిర్ణయించిరి:
12, 5, 3, 1, 11, 6, 4, 10, మరియు 7
యోగ్యతా బహుమతులను పొందిన 2000 మందికి పోస్టుద్వారా తెలుపబడును.
UNION CARBIDE
యూనియన్ కార్బయిడ్ ఇండియా లిమిటెడ్
1 & 3 గ్లానర్స్ రోడ్, కలకత్తా - 1
JWTUC 1607

1965 సెప్టెంబరునుండి కేంద్ర పబ్లిక్ సర్వీసు పరీక్షలకు హిందీ

ఐచ్ఛికభాషగా నిర్ణయించడానికి ముఖ్యమంత్రుల షరతులు

న్యూఢిల్లీ, మార్చి 26:— 1965 సెప్టెంబరునుండి యు. పి. ఎస్. సి. పరీక్షలకు హిందీని ఐచ్ఛికభాషగా ప్రవేశపెట్టాలని యూనియన్ కేంద్ర దేశీయాంగమంత్రితో ముఖ్యమంత్రులు సమావేశమైనప్పుడు తీసుకున్ననిర్ణయం నిన్న లోక్‌సభలో అనేకప్రశ్నలకు గురియైనది.

అఖిలభారత, ఉన్నత కేంద్రఉద్యోగపరీక్షలకు హిందీని ప్రత్యామ్నాయభాషగా ప్రవేశపెట్టడానికి, హిందీభాషావ్యాప్తికి తీసుకోవలసిన చర్యలనుగురించి ముఖ్యమంత్రులు చర్చించారని శ్రీ ఎన్. పాండే అడిగినప్రశ్నకు సమాధానంగా కేంద్ర దేశీయాంగ ఉపమంత్రి శ్రీ జె. ఎల్. హాథీ చెప్పారు.

''ప్రస్తుతం హిందీవ్యాప్తికొరకు తీసుకొనబడుతున్న చర్యలను పటిష్ఠంచేయాలనీ, అందునిమిత్తం కేంద్రప్రభుత్వం ఇతోధికంగాసొమ్మును మంజూరుచేయాలనీ ముఖ్యమంత్రులంతా ఏకగ్రీవంగా అమోదించారు.

1965 సెప్టెంబరులోపుగా హిందీలోను ఇంగ్లీషులోను వ్రాయబడిన సమాధానపత్రాలను దిద్దడంలో ఒకేవిధమైన పద్ధతులను ప్రభుత్వం ప్రవేశపెట్టగలిగినట్లయితే హిందీని ప్రభుత్వ పరీక్షలలో ఐచ్ఛికభాషగా చేయడానికి తమకు ఆక్షేపణలేదని ముఖ్యమంత్రులు తెలియజేశారు.

1965 సెప్టెంబరునుండి హిందీని కేంద్ర పరీక్షభాషగా ప్రవేశపెట్టడానికి హిందీవాళ్ళు భాషగాలేని రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఆక్షేపణలు ఏవైనా తెలియచేశారా, తెలియచేసినట్లయితే ఆ ఆక్షేపణలదృష్ట్యా ప్రభుత్వం తన విధానంలో మార్పులేమైనా చొప్పించగలదా అని శ్రీ ఆర్. రామనాథన్‌చెట్టియార్ అడిగినప్రశ్నకు సమాధానంగా శ్రీ హాతి యిలా అన్నారు: ''ఈ పద్ధతికి ఉభయవర్గాలవారు కొన్ని ఆక్షేపణలు తెలియచేశారు. హిందీమాతృభాషగా గలవారు ఈపరీక్షలలో అన్యభాషీయులకంటె బాగా వ్రాయగలరని హిందీమాతృభాషగాలేని రాష్ట్రాల ముఖ్యమంత్రులు అభిప్రాయపడ్డారు. హిందీలో పరిభాషా సాంకేతికపారిభాషికపదాలు, గ్రంథాలు లేకపోవడం వల్ల తమరాష్ట్రాల విద్యార్థులు తృప్తికరంగా జవాబు వ్రాయలేకపోవచ్చునని హిందీమాతృభాషగాగల రాష్ట్రాలవారు తమ ఆందోళనను వ్యక్తపరిచారు.

ఎవరికీ నష్టంలేనిపద్ధతిలో, అందరికీసమ్మతమైనవిధానాన్ని రూపొందించాలని చిట్టచివరకు నిర్ణయించబడింది.

ముఖ్యమంత్రులకు … నిమిత్తం కేంద్రప్రభుత్వం … ఈ విధానాన్ని రూపొందించ … కేంద్ర పబ్లిక్‌సర్వీస్ కమిషనుయొక్కయు రాష్ట్ర సర్వీస్ కమిషనులయొక్కయు అభిప్రాయాలు పరిగణనలోనికి తీసుకోబడగలవు.''

ఏవిధమైన ఏర్పాట్లుజరక్కుండానే 1965 సెప్టెంబరును తుదిగడువుగా నిర్ణయించడం 'తెలివిగల పనియేనా' అని శ్రీ ఎన్. జి. రంగా ప్రశ్నించారు.

ప్రభుత్వం తెలివితక్కువతనంగా ప్రవర్తించిందనే ఆరోపణను శ్రీ హాతి ఖండించారు.

యు. పి. ఎస్. సి. పరీక్షలకు హిందీని ఐచ్ఛికభాషగా నిర్ణయించేటప్పుడు ఇతరదేశీయభాషలను ప్రవేశపెట్టే విషయంకూడా పరిశీలించాలని పార్లమెంటరీకమిటీచేసిన సిఫార్సును ప్రభుత్వం యెందుకు లక్ష్యపెట్టలేదని శ్రీ హిరేన్‌ముఖర్జీ అడిగినప్రశ్నకు సమాధానంగా శ్రీ హాతి— యీ విషయాన్ని ముఖ్యమంత్రులు చర్చించారని, ప్రాంతీయభాషలకుస్థానం అఖిలభారత పరీక్షలలో స్థానంకల్పిస్తే వాటి అఖిలభారతస్వభావానికి దెబ్బతగలగలదని వారు అభిప్రాయపడ్డారని తెలియచేశారు.

గోధుమ, బియ్యం గరిష్ఠ ధరల నిర్ణయ సమస్య

ఢిల్లీలో అధికారుల చర్చ

న్యూఢిల్లీ, మార్చి 26:— గోధుమకు బియ్యానికీ గరిష్ఠధరలు నిర్ణయించే సమస్యను మంగళవారం ఇక్కడ సమావేశమైన రాష్ట్రాల ఆహార—సివిల్ సప్లయిస్ అధికారులు వివరంగా చర్చించినట్టు తెలుస్తున్నది. ఈ సభకు కేంద్ర ఆహారశాఖ కార్యదర్శి శ్రీ శంకర్ అధ్యక్షత వహించారు. గరిష్ఠధరలను నిర్ణయించే సందర్భంగాఅనుసరించవలసినపద్ధతులనుగురించి నిర్ణయాలను అమలుపర్చే యంత్రాంగాన్ని గురించి కూడా చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్రప్రభుత్వాల ప్రతిపాదనలను ఈ నెలాఖరుకు పంపాలని కేంద్ర ఆహారశాఖ కోరిందికి. కట్టుదిట్టంగా తనిఖీవంటివి జరగడానికి వీలుగా, ఈ సందర్భంగాజరిగే నిర్ణయాలను అమలుపర్చే యంత్రాంగాన్ని పటిష్టవంతంచేసుకోడంలో రాష్ట్రప్రభుత్వాలకు సహాయం ఇచ్చే విషయాన్ని పరిశీలించగలమని కేంద్రప్రభుత్వం రాష్ట్రాలకు సందేశమిచ్చినట్టు తెలుస్తున్నది. ఆయా రాష్ట్రప్రభుత్వాలు వారి అవసరాలను వివరిస్తూ తమ ప్రతిపాదనలను కేంద్రానికి పంపాలని కోరడం జరిగింది.

ఆహారధాన్యాల వ్యాపారస్థులకు సంబంధించిన కొత్తలైసెన్సింగ్ ఉత్తర్వులను ఆంధ్ర, పశ్చిమబెంగాల్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, మద్రాసు, గుజరాత్, మైసూర్‌రాష్ట్రాలు జారీచేశాయి. త్వరలో ఇతర రాష్ట్రాలు ఆ ఉత్తర్వులను చేయనున్నాయి. కేంద్రపాలిత ప్రాంతాలైన మణిపూర్, గోవా, ఢిల్లీ, త్రిపుర, పుదుచ్చేరిలలో కొత్త ఉత్తర్వులను జారీచేశారు. కొత్త లైసెన్సింగ్ ఉత్తర్వు ఫలితంగా ఉత్పన్నమైన సమస్యలను కూడా అధికారులు పరిశీలించారు.

రాష్ట్రాలకు కేటాయించిన బెల్లంకోటాల రవాణా సమస్యను కూడా పరిశీలించడం జరిగింది. ఆయా రాష్ట్రాలలోని బెల్లంనిల్వలను, వాటి ధరవరలను కట్టుదిట్టంగా కనిపెడుతూ ఉండాలనీ, ఏప్రిల్—సెప్టెంబర్ మధ్య వినియోగదార్లకు సరఫరా సక్రమంగా అయ్యేటట్లు శ్రద్ధవహించాలని రాష్ట్రప్రభుత్వాలను కోరడం జరిగింది. చక్కెర పంపిణీకి సంబంధించిన సమస్యలను కూడా పరిశీలించారు.

ఎన్ని కష్టనష్టాలనైనా ఎదుర్కొని అల్పసంఖ్యాక వర్గాలను రక్షించాలి

హోం మంత్రి శ్రీ నందా విజ్ఞప్తి

జంషెడ్‌పూర్, మార్చి 26:— **ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా అల్పసంఖ్యాక వర్గాలను రక్షించాలనీ, శాంతిపరిస్థితికి భంగం కలుగజేయకూడదనీ కేంద్ర హోంమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నిన్న ఇక్కడ ప్రజలకు విజ్ఞాపన చేశారు.**

మత ప్రసక్తిలేని భారత ప్రభుత్వ విధానాన్ని పరిరక్షించాలనీ, మత కల్లోలాలను రెచ్చగొట్టే ప్రముఖులు ఇండియాకు వ్యతిరేకంగా సంచరిస్తున్న పాకిస్తాన్ ఎత్తుగడలకు సహాయపడుతున్నారనీ, తద్వారా చైనాకు కూడా వారు తోడ్పడుతున్నారనీ కేంద్రమంత్రి విమర్శించారు.

రాంచీనుంచి శ్రీ నందా నిన్న మధ్యాహ్నం ఇక్కడికి వచ్చారు. నగరంలోని వివిధ ప్రాంతాలను సందర్శిస్తూ, హిందువులను ముస్లిములను కలుసుకుని సంభాషిస్తూ శ్రీ నందా ఈ సంగతులు తెలియజేశారు.

మత కలహాలు మన శత్రువులకు మాత్రం సహాయకారిగా ఉన్నాయనీ, పరిస్థితులు ఇలాగే ఉంటే మనదేశ స్వాతంత్ర్యానికే ముప్పు తెచ్చిపెట్టినవారు కాగలరని కేంద్రమంత్రి హెచ్చరించారు.

అల్పసంఖ్యాకవర్గాలనురక్షించడానికి ప్రభుత్వం శక్తివంచన లేకుండా పాటుపడుతుందనీ, దేశశ్రేయస్సు దృష్ట్యా ప్రజలు కూడా ప్రభుత్వంతో సహకరించాలని శ్రీ నందా విజ్ఞాపన చేశారు.

బీహార్ ముఖ్యమంత్రి శ్రీ కె. బి. సహాయ్ కూడా శ్రీ నందా వెంటవచ్చారు. ప్రధాన అధికారులను కలుసుకున్నారు. శాంతి పరిస్థితిని కాపాడడానికి తీసుకోవలసిన చర్యలను గురించి చర్చించారు.

నెల్లూరులో "సత్యమేవజయతే" ప్రదర్శన

నెల్లూరు, మార్చి 24:— ఈనెల 22 వ తేదీన స్థానిక రంగమహల్ థియేటర్‌లో బాలల ఫిలింసంఘం నిర్మించిన మొదటిచిత్రం ''సత్యమేవ జయతే'' ప్రదర్శింపబడింది. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ బి. స్వామినాథ్ ప్రారంభోత్సవం చేశారు. సమావేశానికి 'మందాకిని' సంపాదకుడు శ్రీ మారేపూరు కోదండరామిరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీదేవాచార్య రామస్వామి ప్రసంగించారు. ఆహూతులకు థియేటర్ యాజమానులు శ్రీ శేషరెడ్డి, శ్రీ అంజిరెడ్డి, 'పద్మపిక్చర్స్' ప్రతినిధి శ్రీ సుబ్రహ్మణ్యం స్వాగతం చెప్పారు.

ప్రభుత్వ సంస్థల లాభాలపై గరిష్ఠ పరిమితి

విధించాలని లోకసభకు పబ్లిక్ అక్కౌంట్సుకమిటీ సూచన

న్యూఢిల్లీ, మార్చి 25:— ప్రభుత్వం నిర్వహించే సంస్థలలో లాభాలపై గరిష్ఠపరిమితిని నిర్ణయించాలని పబ్లిక్ అక్కౌంట్సు కమిటీ తన 23 వ నివేదికలో సిఫారసు చేసింది.

ఈ నివేదికను లోకసభకు కమిటీ చైర్మన్ శ్రీ మహావీర్‌త్యాగి నేడు సమర్పించారు.

ఈ సంస్థలు, ప్రభుత్వానికి ఎక్కువ డివిడెండ్లు ఇస్తూ, రిజర్వులను భవిష్యత్తులో వాటి విస్తరణకు తోడ్పడాలనే ప్రధానసూత్రంతో కమిటీ ఏకీభవించింది. ఐతే ధరలనిర్ణయ విధానాలు పరోక్షపన్నులు పెరిగేందుకు దోహదం కలిగించకుండా వుండాలనీ, పన్నులు విధించే అధికారం విశేషంగా పార్లమెంటుదే అయివున్నదనీ ఈ నివేదిక పేర్కొన్నది.

లాభాల గరిష్ఠపరిమితిశాతాన్ని పార్లమెంటు ఆమోదంతో నిర్ణయించాలనీ ఈ శాతం పరిశ్రమలనుబట్టి మారుతూ వుండేవిధంగా పరిశీలించాలనీ ఈ నివేదికలో తెలియజేయబడింది.

ఎరువుల ధరల విషయంలో ప్రభుత్వం తన విధానం వెంటనే పునఃపరిశీలించాలనీ, 'రిజర్వు ఫూల్సు' ఎక్కువ లాభాలు గడించేందుకు తోడ్పడినదనీ అందుచేత దానిని ఏర్పాటుచేసిన మూలసూత్రమే దెబ్బతిన్నదనీఈకమిటీతెలియజేసింది.

శ్రీ సంజీవరెడ్డి, శ్రీ బ్రహ్మయ్యల పర్యటన కార్యక్రమం

హైదరాబాద్, మార్చి 26:— శ్రీ నీలం సంజీవరెడ్డి, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ఈ నెల 30 న వేములవాడ వెడతారు. దేవస్థానం, సత్రంకు శ్రీ సంజీవరెడ్డి శంకుస్థాపన చేస్తారు. ఉదయం సిరిసిల్లలో కాంగ్రెసు కార్యకర్తల సభలో వారుభయులు ప్రసంగిస్తారు. ఆరాత్రికే హైదరాబాద్‌కు తిరిగి వస్తారు.



శ్రీ అవసరాల సూర్యారావు

శ్రీ అవసరాల సూర్యారావు మృతికి సంతాపం

తణుకులో

తణుకు, మార్చి 25:— స్థానిక 'ఆంధ్ర సుగర్' సిబ్బంది సంఘం, 'అక్కావాంబా టెక్స్‌టైల్స్' సిబ్బంది సంఘం సంయుక్త ఆధ్వర్యాన శ్రీ అవసరాల సూర్యారావుమృతికి సంతాపసభ మొన్న యిక్కడ శ్రీ ఎం. భావనాచారి అధ్యక్షతన జరిగింది.

''పిఠాపురంలో జరిగిన పిఠాపురం మహారాజా స్మారకసభలో (శ్రీ సూర్యారావు), మహారాజా సారస్వతసేవా తత్పరతను ఉగ్గడించి, జోహార్లర్పించి 'ఇక నేను వెడుతున్నాను' అని వేదిక దిగి వెళ్ళిపోయారు.

ఇప్పుడు ఆయన తిరిగి రాని లోకాలకే తరలిపోయారు. ఒక చేతితో కలాన్ని, ఒక చేతిలో ఖడ్గాన్ని దాల్చి సంఘ పురోభివృద్ధికి కృషిచేసిన ధీరుడు శ్రీ సూర్యారావు, అని అధ్యక్షులు ఉగ్గడించారు. శ్రీయుతులు పెనుమత్స భాస్కరరాజు, కె. పెదవెంకన్న, షాహెబ్ కూడా ప్రసంగించారు. శ్రీ అవసరాల మృతికి సంతాపం ప్రకటించి ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు.

శ్రీకాకుళంలో

శ్రీకాకుళం, మార్చి 25:— ఆంధ్రప్రభ ఉప సంపాదకులు, నాటక రచయిత శ్రీ అవసరాల సూర్యారావు ఆకస్మిక మరణానికి లలితకళాసమితి సంతాపతీర్మానం ప్రకటించింది. అధ్యక్షత వహించిన శ్రీ జె. వి. సోమయాజులు, నటరాజ కళాసమితి కార్యదర్శి శ్రీ వెంకటప్రగడ శివరావు, సూర్యారావు గుణగణాలను గురించి చెప్పి, ఆయన వ్రాసిన 'పంజరం' నాటకం సంఘంలో చైతన్యం కలిగించిందని చెప్పారు. జూనియర్ నటరాజ రామకృష్ణ (హైదరాబాద్) సూత్రధారి సంపాదకుడు కృష్ణ … కూడా సభకు హాజరయ్యారు.

శ్రీ కె. వెంకటేశ్వరరావు సంతాపం

వాల్తేరు, మార్చి 26:— ఆంధ్ర విశ్వవిద్యాలయం నాటకశాఖ ప్రయోక్త శ్రీ కె. వెంకటేశ్వరరావు ఇలా వ్రాస్తున్నారు:

''మిత్రుడు శ్రీ అవసరాల సూర్యారావు అస్తమయం పేపర్లో చదివి విభ్రాంతుడ నయ్యాను. సూర్యారావు రచించిన ''పంజరం'' (నాటకం) ఆధునిక నాటకరంగ చరిత్రలో విశిష్టస్థానాన్ని సంపాదించుకుంది. ఆలోచింపచేసే నాటకం వ్రాయాలనే ఎదుర్పు కలిగిన కొద్దిమంది రచయితల్లో శ్రీ సూర్యారావు ఒకరు. కనుకనే ఏడు, ఎనిమిది సంవత్సరాలుగా ఏ నాటకం వ్రాయలేదు.

ప్రముఖ నాటక రచయితలు సినిమాల్లో చేరి మమ్మల్ని (సాంఘిక నాటక సమాజాల్ని) మరచిపోయిన నేటి పరిస్థితుల్లో శ్రీ సూర్యారావు గతించడం మాకు పెద్దదెబ్బ.

నా సానుభూతిని వారి భార్య, పిల్లలకు అందచేస్తున్నాను. ఈ సందర్భంలో నాటక సంస్థలు పెట్టేవాళ్ళు, కళాకారులు వారి కుటుంబానికి తగు సహాయం చేయాలని అర్థిస్తున్నాను.

భగవంతుడు వారి ఆత్మకు శాంతి చేకూర్చుగాక!''

విజయవాడలో

విజయవాడ, మార్చి 26:— శ్రీ … శర్మ యిలా వ్రాస్తున్నారు:

''అభ్యుదయ సాహిత్యరంగంలో శ్రీ అవసరాల సూర్యారావు అనన్యమైన కృషిచేసిన మహనీయులు. ఆంధ్రసాహిత్యానికీ, అటు పత్రికాలోకానికీ వీరి మృతి తీరని లోటును కల్పించింది. మరచిపోలేని వ్యక్తిగా నిలిచిపోయారు శ్రీ సూర్యారావు.''

సాంప్రదాయ సిద్ధమైన పరిశ్రమల అభివృద్ధి

ప్లానింగ్ కమిషన్ డిప్యూటీ చైర్మన్ శ్రీ అశోక మెహతా విశదీకరణ

న్యూఢిల్లీ, మార్చి 26:— **వ్యవసాయ కృషిద్వారా లభ్యమవడే ముడిపదార్థాలను వినియోగించుకోడానికి వీలుపడే సాంప్రదాయసిద్ధమైన పరిశ్రమలపట్ల ఇండియాలో మరింతగా శ్రద్ధవహించడం జరుగుతున్నదని, భారత దేశ పరిస్థితులదృష్ట్యా చూస్తే ఈ రకం పరిశ్రమలు అతిముఖ్యమైనవి కావడమే ఇందుకు కారణమని నిన్న ఇక్కడ ప్లానింగ్ కమిషన్ డిప్యూటీచైర్మన్ శ్రీ అశోక మెహతా ఉద్ఘాటించారు.**

గ్రామీణ ప్రాంతాలలో అనుబంధపరిశ్రమల టెక్నాలజీపై ఏర్పాటైన సదస్సుకు శ్రీ మెహతా ప్రారంభోత్సవం చేశారు. వచ్చే పదేళ్ళలో ఇండియాలో రసాయనిక పరిశ్రమలు అభివృద్ధి చెందనున్నవని, వ్యవసాయ ముడిపదార్థాలపై ఆధారపడిన పరిశ్రమల అభివృద్ధి విషయంలో మనం సాధించగల విజయాలపై, కెమికల్ పరిశ్రమల అభివృద్ధి పరిమితం … సంభవించి ఆయన పేర్కొన్నారు.

ఉత్పత్తుల అభివృద్ధి సమస్యను గురించి ప్రస్తావిస్తూ అనేక విషయాలను ఆయన విశదీకరించారు. వ్యవసాయ ఉత్పత్తిదారులకు అప్పుల సరఫరా, గ్రామాలలో తగినంతగా వృత్తుల అవకాశాలులేక, పట్టణాలకు చేరుకునే విద్యావంతులైన యువకులు వంటి అనేక సమస్యలను ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. సాంప్రదాయసిద్ధమైన వృత్తులలో గ్రామాలలో నివసించేవారి నైపుణ్యాలను వినియోగించుకోడానికి గల ఆర్థికశాస్త్ర శాఖల పరిశీలన జరగాలని కూడా అన్నారు.

టెక్నాలజీని త్వరితగతిని అభివృద్ధి చేసుకోవడం ఎంతైనా అవసరమని శ్రీ మెహతా చెప్పారు. ఎంతోకాలంగా ప్లానింగ్ కమిషను ఈ సమస్య ఎదుర్కొంటూ వస్తున్నదని, విద్యుచ్ఛక్తి, సాంకేతిక పరిజ్ఞానం … కొరత … అవరోధంగా తయారవుతున్నవన్నారు. అయితే, ఈ సందర్భంగా ముందంజవేయడానికి తగు పునాదులు పడిన వన్నారు.

దేశావసరాలకు కావలసిన సాంకేతిక పరిజ్ఞానం వంటి విషయాలకై ఒక సమిష్టి ఏర్పాటు కావడం అవసరమన్నారు. ఈ సమస్య పరిష్కారానికి ఒక పరిశీలక బృందాన్ని ఈ సదస్సు ఏర్పాటు చేయగలదని ఆశిస్తున్నా మన్నారు.

ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ … స్వాగతం చెప్పారు.

హెచ్చుధరలు: ఉత్పత్తులు

హైదరాబాద్, మార్చి 26:— వ్యవసాయ ఉత్పత్తులలోతగ్గుదల హెచ్చుధరలకు ప్రధాన కారణమని ప్రముఖబొంబాయి స్టాక్ షేర్ బ్రోకరు శ్రీ ఐ. వి. సుబ్రహ్మణ్యం నిన్న యిక్కడ పేర్కొన్నారు. తక్కువ వడ్డీకి రైతులకు అప్పులు లభ్యపడటంవంటి సదుపాయాలులేకపోవడంకూడా అందుకు కొంత కారణం కావచ్చన్నారు.

ఆర్థికం, పెట్టుబడులు వంటి సమస్యలపై ఆయన రాష్ట్ర వాణిజ్యమండలి ఫెడరేషన్‌తో చర్చలు జరిపారు. ఫెడరేషను అధ్యక్షుడు శ్రీ ఎన్. రామాచార్ స్వాగతం చెప్పారు.

కుమారి శ్యామల భరతనాట్య ప్రదర్శనాలు

హైదరాబాద్, మార్చి 26:— రవీంద్ర భారతిలో ఇక్కడ ఆదివారంనాడు కుమారి శ్యామల భరతనాట్య ప్రదర్శనాలు జరిగాయి. సౌత్ ఇండియన్ కల్చరల్ అసోషియేషన్‌వారు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు ప్రదర్శనాలను ప్రశంసించారు. అసోసియేషను తరఫున ఒక … విద్యామంత్రి బహూకరించారు.

సంఘాధ్యక్షుడు శ్రీ … శ్రీనివాసాచారి, కార్యదర్శి శ్రీ వి. వి. ఎస్. మణి ప్రసంగించారు.

పార్లమెంటుసభ్యుల జీతభత్యాలు పెంచే ప్రతిపాదన

కాంగ్రెస్ పార్లమెంటరీ కార్యవర్గం సూత్రంగా ఆమోదించినట్లు వార్త

న్యూఢిల్లీ, మార్చి 26:— కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యవర్గం ఇష్టాగోష్ఠి సమావేశంలో నిన్న పార్లమెంటు సభ్యుల జీతాలను పెంచాలన్న ప్రతిపాదనకు సుముఖాభిప్రాయం వ్యక్తపరచినట్టు తెలుస్తున్నది.

సభ్యులజీతాలను రు. 400 నుంచి రు. 500 లకు, రోజువారీ భత్యాన్ని రు. — నుంచి రు. 31 లకు పెంచాలన్న ప్రతిపాదనను సభ్యులు స్థూలంగా ఆమోదించారు.

తటస్థ రాజ్యాల సన్నాహక సభ

ఇండియా నిర్వహిస్తున్న బాధ్యతకు ఇతర రాజ్యాల ప్రశంస

కొలంబో, మార్చి 25:— తటస్థ రాజ్యాల సభకు ముందుగా యిక్కడ యిప్పుడు జరుగుతున్న సన్నాహక సమావేశం ఆహ్వానితుల జాబితాను సిద్ధం చేయడంలో భారత ప్రతినిధివర్గం చేసిన కృషిని సమావేశ వర్గాలవారు హర్షించారు.

తటస్థ రాజ్యాల సభకు ఆహ్వానించదగు దేశాల జాబితా తయారు చెయ్యడానికి ఒక ఉపసంఘాన్ని ఏర్పాటు చెయ్యాలని సింహళం సూచించింది. కాని, సమావేశం నేటి ఉదయం తామే ఈ విషయాన్ని పరిశీలించాలని నిర్ణయించింది. భారత ప్రతినిధి ఈ సందర్భంలో ఇండియా వైఖరిని వివరిస్తూ, జాబితా విషయంలో సత్వర నిర్ణయం చెయ్యడానికి తోడ్పడినట్టు సమావేశ వర్గాలవారు.

స్వతంత్ర రాజ్యాల పరిస్థితి పరిశీలించడానికై నియమించబడిన ఉపసంఘానికి ఇండియా అధ్యక్షత వహించింది. ఈ ఉపసంఘం చేసిన సిఫారసులు స్వల్పమైన మార్పులతో అంగీకరించబడినవి కూడా.

ఇండియా ప్రతిపాదించిన ఎజెండాను కొన్ని దేశాల ప్రతినిధులు సమర్థించారు. ఎజెండా నిర్ణయకసంఘం నేటిరాత్రి సమావేశమై తమ తుది సిఫారసులను రేపు సమావేశం ప్రారంభమయ్యే లోపుగా చేస్తుంది.

ఎజెండా విషయంలో ఇండొనీషియా కూడా కొన్ని ప్రతిపాదనలు చేసింది.

సమావేశానికి వెనిజులాను ఆహ్వానించడానికి క్యూబా ప్రతికూల్యం వెలిబుచ్చింది. అయితే, మిగిలిన వారు వెనిజులాను ఆహ్వానించాలని నిర్ణయించడంవల్ల క్యూబా తన ఆక్షేపణను 'రికార్డు' చెయ్యమని కోరింది.

తటస్థరాజ్యాల సభ కైరోలో జరగాలని సింహళం ప్రతిపాదించింది. దానిని ఇండియా సమ



ఎల్. ఐ. సి. డబ్బును నాటుతుంది

దేశ ఆర్థిక క్షేత్రంలో మొక్కలు నాటుతుంది. ఎల్. ఐ. సి. పెరిగి పెద్దవై రేపటి మహోజ్వల సౌభాగ్యసంపదను యిచ్చే మొక్కలు.

ఎల్. ఐ. సి. రోజుకు దాదాపు రు 30 లక్షలు పరిశ్రమలు, వ్యవసాయం, రైల్వేలు, రవాణా, విద్యుచ్ఛక్తి, ఇంకా అనేక వాటిలో పెట్టుబడి పెట్టుతోంది. ఈ పెట్టుబడుల వృద్ధి ప్రభావంవల్ల కలిగేవి — ఎక్కువ ఉపాధులు, అధిక రాబడులు, అధిక ఆహారోత్పత్తి — విజానికి ప్రతివారికీ అధిక జీవనప్రమాణం.

ఒక్కమాట జ్ఞాపకముంచుకోండి. మీరు భీమా చేసినప్పుడు లేదా మీ రిదివరకే పట్టాదార్లునిగా వున్నచో మీ ప్రీమియములు రెండు విధాల తోడ్పడుతాయి. ఒకటి — మిమ్మి, మీ కుటుంబాన్ని రక్షించడంలోను, రెండవది — దేశం మొత్తంమీద ఆర్థికపరిస్థితులను మెరుగు పరచుటలోను.

సూక్ష్మంగా కొన్ని ఎల్. ఐ. సి. పెట్టుబడులు	
తోట పరిశ్రమలు	రు. 240 లక్షలు
రబ్బరు వస్తువులు	రు. 253 లక్షలు
బొగ్గు	రు. 316 లక్షలు
రంగులు, రసాయనములు & ఔషధాలు	రు. 323 లక్షలు
బ్యాంకులు	రు. 462 లక్షలు
నూలు వస్త్రాలు	రు. 1,216 లక్షలు

ఎల్. ఐ. సి. - ప్రగతి పథంలో మీ సహచారి

అసెంబ్లీలో కాల్ అటెన్షన్ తీర్మానాలు

హైదరాబాద్, మార్చి 25:— బి. రాజయ్య అనే వ్యక్తిని భద్రాచలం పోలీసు స్టేషన్‌కు చెందిన సబ్—ఇన్‌స్పెక్టరూ హెడ్‌కానిస్టేబులూ హింసపెట్టారనే ఆరోపణ నిరాధారమైనదని ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నేడు శాసనసభలో ప్రకటించారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. సుందరయ్య ఈ విషయమై ఒక కాల్ అటెన్షన్ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ స్వతంత్రభారతదేశంలో పోలీసులు సమాచారం రాబట్టేందుకు ఇలా ప్రవర్తించడం వాంఛనీయం కాదనీ, ఇది ఆందోళన కలిగిస్తున్నదనీ అన్నారు. శ్రీ మహ్మద్ తహసీల్ (కమ్యూ) ఈ తీర్మానాని బలపరిచారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ తీర్మానానికి సమాధానంచెప్తూ, రాజయ్య ఒక సైకిలు దొంగతనం కేసులో పోలీసు స్టేషనుకు వెళ్ళాడని, అక్కడ కిరసనాయిలుదీపంతో బీడీ కాల్చుకుంటూ వుండగా కిరసనాయిలు అతడి బట్టలపై బడి నిప్పంటుకున్నదని దానిఫలితంగా స్వల్పంగా పైపైన అక్కడక్కడా గాయాలు అయినవనీ, వెంటనే చికిత్స చేయబడినదనీ రాజయ్య జిల్లా పోలీసు సూపరింటెండెంట్‌కు ఫిర్యాదు చేసినట్లు దానిని సబ్‌డివిజనల్ మేజిస్ట్రేట్ కు పంపబడిందనీ ఈవిషయం పోలీసులు, మేజిస్ట్రేటూ దర్యాప్తు చేస్తున్నారనికూడా ముఖ్యమంత్రి చెప్పారు.

భీమవరంలో సత్యాగ్రహులకు భోజనసదుపాయ సమస్య

భీమవరంలో సత్యాగ్రహులకు భోజనానికి తగినంతసొమ్ము ఇవ్వడంలేదని శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రతిపాదించిన మరొక కాల్ అటెన్షన్ తీర్మానానికి సమాధానం చెప్తూ సానిక మేజిస్ట్రేట్లు ఆయా సందర్భాలనుబట్టి నిబంధనలు మార్చవచ్చుననీ, వారికి ఇచ్చే సొమ్మును యాభై నయాపైసలనుంచి 62 నయాపైసలకు ప్రభుత్వం పెంచుతుందని ముఖ్యమంత్రి తెలియజేశారు. శ్రీ తెన్నేటి విశ్వనాథం ఈ విషయాన్ని ఢిల్లీ గాంధార్యా తెలియజేయమని ముఖ్యమంత్రిని కోరారు.

అనంతపురంలో బాష్పవాయు ప్రయోగం

మార్చి 19 న ఒక పోలీసు వ్యానులో ప్రదర్శకులను అనంతపురం తాలూకా ఆఫీసు ఆవరణ నుంచి తీసుకువెడుతుండగా దానిని అడ్డగించారని కొందరు తోవకు అడ్డంగా నిలిచారనీ, వారిని త్రోవలో నుంచి తొలగించడానికి చేసిన అన్ని ప్రయత్నాలు విఫలంకాగా, పోలీసులు మైకు ద్వారా ముందుగా తెలియజేసి జనసమూహాన్ని చెదరగొట్టడానికి బాష్పవాయువును ఉపయోగించారని ముఖ్యమంత్రి మరొక కాల్ అటెన్షన్ తీర్మానానికి సమాధానం చెప్తూ తెలియజేశారు.

శ్రీ ఏ. కె. ఆదినారాయణ రెడ్డి (కమ్యూ) తాను పవేశపెట్టిన తీర్మానంపై మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు శాఖ కార్యదర్శి మరికొందరు తాలూకా ఆఫీసు వద్ద నిరాహారదీక్ష కొనసాగిస్తుండగా పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారనీ సత్యాగ్రహులను పోలీసులు తమచర్యను సమర్థించుకోడానికి ఆ తర్వాత వాళ్ళ ఇంటివద్ద అరెస్టు చేశారని అన్నారు.

ముఖ్యమంత్రి తన జవాబులో పోలీసులు దురుసుగా ప్రవర్తించలేదనీ, పంచేసినా త్రోవలో అడ్డంగా నిలిచి వారిని చెదరగొట్టే వ్యానును పోనివ్వడానికి చేసినదేనని అన్నారు.

ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ టి. నాగిరెడ్డి మాట్లాడుతూ తాను సబ్‌జైలువద్దనుంచి ప్రతిదీ చూస్తున్నాననీ ముఖ్యమంత్రి చెప్పిన విషయంలో నిజంలేదనీ అన్నారు. దానిని రికార్డు చేయకూడదనీ, బహిరంగ విచారణ జరపాలని ఆనాడు అరెస్టు అయిన సత్యాగ్రహులకు మర్నాడు మధ్యాహ్నం మూడు గంటలవరకూ తిండిపెట లేదనీ ఆయన అన్నారు.

ఉస్మానియా ఆస్పత్రిలో వైద్యసదుపాయం

ఉస్మానియా ఆస్పత్రిలో శ్రీమతి సరోజిని అనే ఆమెకు సరిగా వైద్యచికిత్స చేయని కారణంగా మరణించినదనే విషయంపై శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఇండి) ఒక తీర్మానం ప్రతిపాదించారు.

ఈ కాల్ అటెన్షన్ తీర్మానానికి సమాధానం చెప్తూ ఆరోగ్యవైద్యశాఖా మంత్రి శ్రీ వై. శివరామప్రసాద్ శ్రీమతి పి. సరోజిని, అనే ఆమె ఫిబ్రవరి 18 న వంటచేస్తుండగా సంభవించిన తీవ్రమైన గాయాలతో చికిత్సనిమిత్తం చేరింది. సరైన చికిత్స చేయబడింది. కాని ఆమెభర్త శ్రీ లాజరస్ సరైనచికిత్సజరగటంలేదని నావద్దకు వచ్చి ఫిర్యాదు చేశారు. నేను వెంటనే ఆస్పత్రి అధికారులను ఈకేసులో జాగ్రత్త చర్యలు తీసుకోమని కోరాను" అని ఆ కేసువివరాలను, చికిత్స వివరాలను తెలియజేశారు.

ఆమె ఫిబ్రవరి 26 న రాత్రి 7 గంటలకు మరణించింది. ఆమెకు శ్రద్ధగా చికిత్స చేయబడింది. నిర్లక్ష్యం అనేది జరగలేదు అని కూడా ఆయన తెలియజేశారు. ఆస్పత్రిలో మామూలుగా అనుసరించే పద్ధతిప్రకారం ఆస్పత్రి సిబ్బంది ఆమె వంటిపై నగలు—, నాలుగు ఉత్కెలు, ముక్కుపుడక తీశారు. వాటిని ఆమె మరణానంతరం, ఆమెభర్తకు ఇచ్చివేశారు. మంగళసూత్రం ఎత్తుకుపోయినట్లు ఆరోపించబడింది. అది దొరకలేదు అని ఆయన అన్నారు.

పశ్చిమగోదావరిజిల్లాలో ఎరువుల అక్రమరవాణా

నిడదవోలు— తాడేపల్లిగూడెం మధ్య అమ్మోనియం సల్ఫేటు 4 వేల బస్తాలు బోటుమీద రవాణా అయినట్లు ఏప్రిల్ 14 న ప్రభుత్వానికి తెలిసిందనీ ఈ కేసులో ఎవరి పలుకుబడికి ప్రభుత్వం లొంగదనీ, ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ ఏ. బలరామరెడ్డి శ్రీయుతులు వి. గోపాలకృష్ణయ్య, వి. విశ్వేశ్వరరావు గారలు ప్రతిపాదించిన ఒక కాల్ అటెన్షన్ తీర్మానానికి సమాధానం చెప్తూ తెలియచేశారు.

ఈ సభ్యులు తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ఎరువులు ఎం.ఆర్.దీ ఫ్యాక్టరీకి చెందినవనీ, దావునగల జిల్లాలలో చీకటిబజారు వ్యాపారం బాగా జరుగుతున్నదనీ మార్చి 14 వ తేదీన జరిగిన ఉదంతాన్ని వివరించారు. మంత్రి తన సమాధానంలో తమకు సమాచారం అందగానే తనశాఖ అధికారిని పంపినదనీ, ఈవిషయంపై వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టరు దర్యాప్తు జరుపుతున్నారనీ తెలియజేశారు.

చిన్నకార్ల కోటాలపై తీర్మానం

అంబాసిడర్, ఫియట్, స్టాండర్డు కార్లకు ప్రభుత్వకోటా మూడునెలలకు ఐదు చొప్పున వున్నదనీ మంత్రులకు, న్యాయమూర్తులకు, పబ్లిక్‌సర్వీసు కమిషన్ సభ్యులులాంటివారికి మాత్రమే ఈ కోటాలనుంచి కేటాయింపులు జరుగుతాయనీ, అందుచేత చీకటి బజారు వ్యాపారము జరిగే అవకాశంలేదనీ కార్మిక రవాణాశాఖ మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి, శ్రీ విశ్వేశ్వరరావు ప్రతిపాదించిన కాల్ అటెన్షన్ తీర్మానానికి సమాధానం చెప్తూ తెలియచేశారు.

ప్రభుత్వ డిస్క్రిషనరీ కోటాను పెంచమని కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తిచేయబడిందనీ, పరిస్థితి చక్కబడినతర్వాత కోటా హెచ్చించబడగలదని హామీ ఇవ్వబడిందనీ మంత్రి చెప్పారు. ఈ కార్లకు ఎక్కువ గిరాకీ వున్నమాట వాస్తవమని మంత్రి అంగీకరించారు.

వ్యవసాయ-కార్మికులు సంఘటితంకావాలి

హైదరాబాద్ సభలో శ్రీ సంజీవయ్య విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 25:— పారిశ్రామిక కార్మికులమాదిరిగానే, వ్యవసాయ కార్మికులు కూడా సంఘటితం కావాలని, కేంద్రప్రభుత్వ కార్మికమంత్రి శ్రీ డి. సంజీవయ్య నేటిరాత్రి ఇక్కడ జరిగిన ఒక సభలో అన్నారు.

కార్మిక విద్యాకేంద్రంలో శిక్షణపొందిన వారికి సర్టిఫికెట్లు ఇచ్చేనిమిత్తం కేంద్ర సహకార యూనియన్‌హాలులో ఏర్పాటైన ఒకసభలో శ్రీ సంజీవయ్య స్వాగతోపన్యాసం ఇచ్చారు. కార్మికుల పరిస్థితిని సత్వరం అభివృద్ధి చేయడానికి తగినచర్యలు అమలుజరపాలని శ్రీ సంజీవయ్య అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో 14 వేలమంది కార్మికులు ఇంతవరకూ శిక్షణపొందారన్న విషయానికి ఆయన సంతోషం ప్రకటించారు. దేశంలో ఆంధ్రప్రదేశ్ ఈ విషయంలో ప్రథమస్థానం సంపాదించింది. తర్వాత ఢిల్లీ వస్తుంది. అక్కడ 12 వేలమంది శిక్షణపొందారు. ఈ సమావేశానికి రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి అధ్యక్షతవహించారు.

కార్మికశాఖ కమిషనర్ శ్రీ భరత్‌చంద్ ఖన్నా స్వాగతం చెప్పారు.

శ్రీ సంజీవయ్య తన ప్రసంగంలో దేశంలోని కార్మికులలో ఇంతవరకూ లక్షమందికి పైగా శిక్షణపొందారని, తృతీయ ప్రణాళికలో మిగిలిన కాలంలో మరో 90 వేలమంది కార్మికులకు శిక్షణ ఇవ్వడానికి ప్రభుత్వం సంకల్పించినదనీ, చతుర్థ ప్రణాళికలో ఐదులక్షలమంది కార్మికులు శిక్షణ పొందగలరనీ అన్నారు. కొంతమంది కార్మికులు సహకార వినిమయ సంఘాలు, చౌకధర దుకాణాలు పెట్టుకోవడానికి ఇష్టత చూపనందున సంజీవయ్య తన విచారాన్ని ప్రకటించారు. కార్మికులలో విద్యాభివృద్ధి ఎక్కువగా జరగాలనడానికి ఇదే నిదర్శనమనీ, వారికి తమ బాధ్యతలు తెలియడానికి ఈ తరగతులు ఎక్కువ తోడ్పడుతాయని కేంద్రకార్మికమంత్రి అన్నారు. దేశం క్లిష్టపరిస్థితులలోవున్న ఈ సమయంలో కార్మికులు తప్పుత్రోవలో పడకుండా ట్రేడ్ యూనియన్ నాయకులు చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దేశం ఆర్థికంగా పటిష్టంగా వుండటానికి ఉత్పత్తులు ఎక్కువ కావాలనిఆయన అన్నారు.

నెల్లూరుజిల్లాలో చౌకధరదుకాణాలు

మరికొంతకాలం కొనసాగించాలని శాసనసభ్యుల విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 25:— నెల్లూరు జిల్లాలోని పట్టణ ప్రాంతాలలో చౌకధర దుకాణాలను మరికొంతకాలం కొనసాగించమని రాష్ట్ర ఆహార వ్యవసాయమంత్రికి ఆ జిల్లా కాంగ్రెసు నాయకులు కొందరు నేడు విజ్ఞప్తి చేశారు. వీరిలో ఏడుగురు శాసనసభ్యులు, నెల్లూరు సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంక అధ్యక్షుడు కూడా వున్నారు.

గత నవంబరులో 205 చౌకధర దుకాణాలు నెల్లూరు జిల్లాలో ప్రారంభించబడాయి. ప్రభుత్వము ఏప్రిల్ 1 నుంచి ఈ దుకాణాలు మూసివేయాలని అనుకున్నట్లు తెలిసింది. ఈ దుకాణాలు ప్రజలకు చాలా ఉపయోగకరంగా వున్నాయి. ఈ దుకాణాలు మూసివేస్తే బీదవర్గానికి చెందిన వారు చాలా ఇబ్బంది పడుతారని రాయబారవర్గం మంత్రిగారికి తెలియజేసింది.

నెల్లూరు సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంక్ ప్రెసిడెంట్ శ్రీ ఆనం వెంకటరెడ్డి, శ్రీ ఆనం సంజీవరెడ్డి శ్రీ పి. సిద్ధయ్యనాయుడు, శ్రీ అల్లం కృష్ణయ్య, శ్రీ ఎం. మునుస్వామి, శ్రీ వాగంటి రోశయ్య నాయుడు ఈవిజ్ఞప్తిపై సంతకాలు చేశారు.

ఆచార్య భావే ఆరోగ్యంలో అభివృద్ధి

నాగపూర్, మార్చి25:— సర్వోదయనాయకుడు ఆచార్య వినోబాభావే నేటి ఉదయం తన పాదయాత్రల కార్యక్రమాలన అనుకున్నప్రకారం నిర్వర్తించారు. పదిమైళ్ళు నడిచి రావ్‌టేక్ గ్రామం చేరుకున్నారు.

ఆయన నిన్న బాగా అలసటచెందారు. అందుచేత ఆయన నిన్న సాయంత్రం పాదయాత్ర కార్యక్రమాన్ని పూర్తిచేయలేకపోయారు. కారులో ఆయనను ఆహాదులకు తీసుకువచ్చారు. అక్కడే ఆయన నిన్నరాత్రి అంతా గడిపారు.

బెంగుళూరులో టెలిఫోన్ల ఉత్పత్తి

బెంగుళూరు, మార్చి 25:— 1949 లో ఉత్పత్తులను ప్రారంభించిన ఇండియన్ టెలిఫోన్ పరిశ్రమల సంస్థ ఇప్పటికి పదిలక్షల టెలిఫోన్లు ఉత్పత్తి చేసింది.

సైప్రస్‌లో సమితి సైన్యం చర్యలు

ఈ వారాంతంలోపుగానే ప్రారంభం కాగలవని జనరల్ జ్ఞాని ప్రకటన

నికోషియా, మార్చి 25:— జెనీవాలో శ్రీ ఉథాంట్‌తో చర్చలకుపిమ్మట నిన్నరాత్రి ఇక్కడకువచ్చిన సమితి సేనానాయకుడు జనరల్ ప్రేమ్‌సింగ్ జ్ఞాని విమానాశ్రయంవద్ద పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ సైప్రస్‌లో సమితి సైన్యాలచర్యలు ఈవారాంతం లోపుగానే ప్రారంభం కావచ్చునని భావిస్తున్నాను అన్నారు.

జెనీవానుంచి బయలుదేరడానికిపూర్వం సమితి సైన్యం సైప్రస్‌లో తీసుకోదగు చర్యల సందర్భంగా కొన్ని హామీలను పొందడానికి ఆయన ఆతృతపడినట్లు అక్కడి సమితి వర్గాలవారు అన్నారు.

సైప్రస్‌కు వచ్చిన కెనెడియన్ సైన్యం విషయంలో శ్రీ ఉథాంట్, కెనెడియన్ విదేశాంగ మంత్రి శ్రీ పాల్ మార్టిన్‌లు జనరల్ జ్ఞానికి కొన్ని హామీలను యిచ్చినట్లు ఈ వర్గాలవారు పేర్కొన్నారు.

గ్రీస్, టర్కిష్ మండలాల మధ్యగల సరిహద్దు (గ్రీన్‌లైన్) ను దాటేవారిని సోదాచేసే అధికారం తన సైనికులకు ఉండాలని ఆయన పట్టుపట్టినట్లు విదితమవుతున్నది.

దీనికి ప్రెసిడెంట్ మకారియోస్ అంత సుముఖంగా లేరనీ అసలు ఆ సరిహద్దు నేరదు చెయ్యాలని అభిలషిస్తున్నారనీ అనుకొంటున్నారు.

జనరల్ జ్ఞాని నికోసియాకు బయలుదేరడానికి ముందు సమితి యూరోపియన్ ప్రధాన కార్యాలయాధికారి శ్రీ పియర్ స్పినెల్లీని, జెనీవా నిరాయుధీకరణ సమావేశంలో పాల్గొంటున్న కెనడా ప్రతినిధి జనరల్ బర్న్స్‌ను, సైప్రస్ వివాద పరిష్కారానికి మధ్యవర్తిగా నియమించ బడిన శ్రీ సకారీ తుమియోజాని కూడా కలుసుకొన్నారు.

తుమియోజా మధ్యవర్తిత్వానికి సైప్రస్ గ్రీస్‌ల ఆమోదం

జెనీవా, మార్చి24:— సైప్రస్‌లో గ్రీకులకు మధ్య ఏర్పడిన వివాదంలో ఫిన్నిష్ దౌత్యమంత్రి శ్రీ సకరీ తుమియోజా మధ్యవర్తిగానియమించడానికి సైప్రస్, గ్రీస్‌లు నేటిరాత్రి తమ ఆమోదం తెలియజేశారు.

బ్రిటన, టర్కీలు యింతకుముందే అంగీకరించాయి.

గ్రీస్ ఆమోదాన్ని గురించి గ్రీక్ విదేశాంగ మంత్రి శ్రీ స్టావంకిస్ కోస్టోపోలస్ ఏథెన్సులో ఒక ప్రకటన చేస్తూ గ్రీక్ ప్రభుత్వం, ప్రెసిడెంట్ మకారియోస్ స్వీడన్‌లోని ఫిన్నిష్ రాయబారిని మధ్యవర్తిగా నియమించడానికి అంగీకరించారన్నారు.

గ్రీస్, సైప్రస్‌ల ఆమోదంకోసమే జెనీవాలో శ్రీ ఉథాంట్ నిరీక్షిస్తున్నారు. దీనికోసమే ఆయన న్యూయార్కుకు తన తిరుగు ప్రయాణాన్ని ఒకరోజు వాయిదా వేసుకొన్నారు.

జంషెడ్పూర్ అల్లరుల వివరాలు

బీహార్ అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన

పాట్నా, మార్చి 25:— ఇటీవల జంషెడ్పూర్ అల్లరులలో 162 మంది ముస్లిములు, ఇద్దరు హిందువులు మరణించారని బీహార్ ముఖ్యమంత్రి శ్రీ కె. బి. సహాయ్ నేడు శాసనసభలో తెలిపారు.

ఒక హిందువునితోసహా 61 మంది గాయపడ్డారని, పోలీసు కాల్పులలో ఐదుగురు హిందువులు, ఇద్దరు ముస్లిములు మరణించారని కూడా ఆయన అన్నారు.

తూర్పుపాకిస్తాన్ శరణార్థులను తీసుకు వస్తున్న ప్రత్యేక రైలు మార్చి 19 వ తేదీన టాటానగర్‌కు రాగానే ఈ కల్లోలపరిస్థితికి నాంది జరిగింది. రైలు స్టేషన్‌లోవున్న జనం శరణార్థుల దయనీయస్థితిని చూచి, కోపోద్రిక్తులై స్టేషన్‌నుంచి తిరిగివెళుతూ త్రోవలో రెండు ముస్లిం షాపులను దగ్ధం కావించారని ముఖ్యమంత్రి తెలిపారు.

ఆ మర్నాడు కొన్నిసంఘటనలు జరిగినవి. అదే రోజున సాక్చిప్రాంతంలో నివసిస్తున్న ముస్లిములు ప్రక్కనేవున్న ఒక హిందూగ్రామంపై దాడిజరిపారు. కాని పోలీసులు కలుగజేసుకొని కాల్పులుజరిపి చెదరగొట్టారు. మార్చి 21 వ తేదీనుంచి ఆది ఇతరప్రాంతాలకుకూడా ప్రాకింది.

ఈ కల్లోలాలలో 92 ముస్లిముల గృహాలు, 56 హిందూగృహాలు దగ్ధంఅయ్యాయి.

విరాట్‌నగర్ - జనకపూర్ రహదారి

నిర్మాణం చేపటడానికి చైనీయుల సాముఖ్యం

ఖాట్మండూ, మార్చి 25:— 100 కిలోమీటర్ల పొడుగుగల విరాట్ నగర్—జనకపూర్ రహదారి నిర్మాణాన్ని చైనాప్రభుత్వం చేపట్టవచ్చునని నిన్నటి స్థానిక వార్తాపత్రిక ఒకటి తెలియజేస్తున్నది.

ఈ పనిని చేపట్టేందుకు చైనావారు తమ సాముఖ్యాన్ని విస్పష్టంగా తెలియజేశారనీ, యిటీవలనే చైనా బృందం ఒకటి యీ మార్గాన్ని పర్యవేక్షించిందనీ, ప్రభుత్వం వారి నివేదిక కోసం ఎదురు చూస్తున్నారని యీ వార్త తెలుపుతుంది. చైనావారు నిజంగానే ఈ రహదారి నిర్మాణానికి పూనుకుంటే యిది రెండవ రోడ్డు నిర్మాణకార్యక్రమం కాగలదు. ఖాట్మండూ, కోదారి రహదారి నిర్మాణంలో చైనా యిప్పటి కప్పుడే నేపాలుకు సహకరిస్తున్నది. ఈ రహదారి అంతా పూర్తి అయిన తరువాత ఖాట్మండూను లాసా నగరంతో కలుపగలదు.

శాసనసభ్యులకు ముఖ్యమంత్రి విందు

బడ్జెట్ సమావేశం సందర్భంగా

హైదరాబాద్, మార్చి 25:— బడ్జెట్ సమావేశం సందర్భంగా శాసనసభ్యులకు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేటిరాత్రి తన నివాసమైన 'ఫెయిర్‌లాన్సు' లో విందు చేశారు. ఈ విందుకు జంటనగరాలలోని ప్రముఖులు పలువురు హాజరైనారు.

కేంద్రమంత్రి శ్రీ డి. సంజీవయ్య, లెజిస్లేచర్ కాంగ్రెస్‌పార్టీ నాయకుడు శ్రీ ఎన్. సంజీవరెడ్డి, శాసనసభ స్పీకరు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, శాసనమండలి అధ్యక్షుడు శ్రీ ఎం. హనుమంతరావు, పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, ప్రభుత్వశాఖల కార్యదర్శులు, వివిధశాఖల అధిపతులు ఈ విందుకు హాజరైనారు.

విందు అనంతరం ప్రముఖ సినీమాతార శ్రీమతి రాజసులోచన నృత్యప్రదర్శన జరిగింది.

శివలింగాపహరణం: 6 మంది బాలురఅరెస్టు

మహారాష్ట్ర శాసనసభలో హోంమంత్రి వెల్లడి

బొంబాయి, మార్చి 25:— ఫిబ్రవరి 28 వ తేదీన పూనానగరంలో ఒజాపతేబాగ్‌దగ్గర రోడ్డుమధ్యనున్న ఒకశివలింగము, నందిచంద్రవంక, నక్షత్రము చిత్రించబడిన ఆకుపచ్చ గుడ్డతో కప్పబడి కనుపించినదనీ, ఆ గుడ్డమీద 'పాకిస్తాన్ జిందాబాద్' అని మరాఠీభాషలో ముద్రించబడి వున్నదని మహారాష్ట్ర శాసనసభలో రాష్ట్ర హోంమంత్రి శ్రీ డి. ఎస్. దేశాయ్ తెలియచేశారు. ఈ సంఘటన స్థానిక హిందువులలో కొద్దిపాటి సంచలనం కలిగించిందనీ, భారతశిక్షాస్మృతికింద కేసురిజస్టరైనదనీ, దర్యాప్తు జరుగుతున్నదనీ, యింతవరకు ఎవరినీ అరెస్టు చేయలేదనీ, నేరస్థులు న్యాయశాస్త్రానుసారంగా శిక్షింపబడగలరనీ హోంమంత్రి శ్రీ కె. ఎస్. దోంగ్రే ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

కాంగ్రెసుసభ్యుడు శ్రీ ఎల్. డి. భిసర్దేవ్ అడిగిన ఒకప్రశ్నకు సమాధానంగా హోంమంత్రి యిలా అన్నారు: "ఫిబ్రవరి23వ తేదీ ప్రాంతంలో అహమ్మద్‌నగర్‌లోని బాలివాడ ప్రాంతంలోని మహాదేవ దేవాలయంలోని శివలింగము దొంగిలించబడింది. ఈ వార్త తెలిసిన వెంటనే పోలీసులు దర్యాప్తు ప్రారంభించి యీ సంఘటనతో సంబంధంగల ఆరుగురు ముస్లింబాలురను అరెస్టు చేశారు. వారిలో ఒకరివద్ద దొంగిలింపబడిన శివలింగము దొరికింది. దర్యాప్తు అయిన తరువాత వీరిపై స్థానిక న్యాయస్థానంలో విచారణ నడుస్తున్నది.

ఈ సంఘటన నగరంలో సంచలనం కలిగించింది. జిల్లా అధికారులు తక్షణ నివారణచర్యలు గైకొని శాంతిభద్రతలకు భంగంవాటిల్లకుండా జాగ్రత్తపడ్డారు.

జిల్లామాజిస్ట్రేటు, జిల్లాపోలీసుసూపరింటెండెంటు ఉభయకులాలకు చెందిన స్థానిక నాయకులను కలుసుకొని వారిసహకారాన్ని అర్థించి తీసుకున్న చర్యలఫలితంగా నగరం ప్రశాంతంగా వుంది.''

భువనేశ్వర్ కాంగ్రెస్ తీర్మానం

అమలుకు కమిటీ నియామకం

న్యూఢిల్లీ, మార్చి 2:— భువనేశ్వర్ సమావేశంలో ప్రజాస్వామిక సోషలిజంపై ఆమోదింపబడిన తీర్మానం అమలుజరిపే విషయమై పరిశీలనకు ఐదుగురు సభ్యులతో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్ ఒక సంఘాన్ని నియమించారు.

శ్రీయుతులు యు.ఎన్. ధేబర్, సాదిక్ ఆలీ, ఎస్. ఎన్. మిశ్రా, సి. సుబ్రహ్మణ్యం, బి. ఆర్. భగత్‌లు ఈ సంఘంలో సభ్యులుగా నియమితులైనారు.

డాక్టర్ జాకిర్ హుస్సేన్

పగడపుదీవులలో పర్యటనప్రారంభం

కావరత్తిదీవి, మార్చి 25:— ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుసేన్ నేటి ఉదయం ఇక్కడకు వచ్చారు. ఆయనఅరేబియన్ సముద్రంలోగల పగడపు దీవులలో నాలుగురోజులు పర్యటిస్తారు.

ఆయనకు వేలాది స్త్రీలు, పురుషులు, బాలలు సంప్రదాయానుగుణమైన రంగురంగుల దుస్తులు ధరించి స్వాగతం చెప్పారు.

ఐ. ఎన్. ఎస్. కావేరీనుంచి ఆయన ఒక మోటారుబోటులో ఇక్కడకు వచ్చారు.

ఆయనవెంట కమెడోర్ బి. ఎస్. కపూర్, దీవుల అడ్మినిస్ట్రేటరు శ్రీరాముస్ని గారలు వున్నారు.

బాంబు ప్రేలుడు గురించి కాశ్మీర్ అసెంబ్లీలో సభ్యుల ప్రశ్నల వర్షం

జమ్మూ, మార్చి 25:— గతరాత్రి శాసనసభాభవనంలో జరిగిన ప్రేలుడు గురించి నేటి ప్రశ్నోత్తరాల సమయంలో అనుబంధ ప్రశ్నల వర్షం కురిసింది.

ప్రజలలో కల్లోలాన్ని సృష్టించడానికి విధ్వంసకచర్యలకు పాల్పడుతున్న సంఘవిద్రోహక శక్తులను పరిమార్చడానికై తీవ్రమైన చర్యలు తీసుకోవాలని స్పీకరు శ్రీ జి. యం. రాజ్‌పూరీ ప్రభుత్వాన్ని కోరారు.

శాసనసభాభవనం వెనుక గోడవద్ద ఈ బాంబును అమర్చారు. బాంబు ప్రేలుడుఫలితంగా స్పీకరు విశ్రాంతిగది కిటికీలు దెబ్బతిన్నాయి. అయితే ఎవరూ గాయపడలేదు.

ప్రేలుడు జరిగిన ప్రాంతంలో పరిశోధన జరుపగా, ఎక్కువ బాంబులు పాకిస్తాన్‌లో తయారైనట్లుతెలిసిందని రాష్ట్రమంత్రులు శ్రీ సయ్యద్‌మీర్‌ఖాసిమ్, శ్రీ త్రిలోచనదత్తా తెలిపారు.

న్యూఢిల్లీ, మార్చి 25:— ఇండియాలో యుగోస్లేవియా రాయబారి డాక్టర్ రాడివోజ్ ఉవాలిక్ నేడు, భారత ప్రభుత్వ విదేశాంగశాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ రాజేశ్వర్‌దయాళ్‌ను కలుసుకున్నారు.

తృతీయప్రణాళికాంతానికి దేశంలో లక్షపోస్టాఫీసులు

లోకసభలో కేంద్రమంత్రి శ్రీ భగవతి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 25:— తృతీయ ప్రణాళికలో నిర్దేశించిన అన్నిలక్ష్యాలను తంతి, తపాలా శాఖ సాధించగలదని ఆశిస్తున్నామని, అంతేగాక కొన్ని విషయాలలో లక్ష్యాలు అధిగమింపబడగలవని రవాణా, కమ్యూనికేషన్ల ఉపమంత్రి శ్రీ బి. భగవతి నేడు లోకసభలో తెలిపారు.

తృతీయ ప్రణాళికాంతానికి దేశంలో లక్ష పోస్టాఫీసులు పనిచేస్తుండగలవని, బ్రిటన్, అమెరికా, కెనడా, జపాన్‌వంటి అభివృద్ధిచెందిన దేశాలతో పోల్చిచూసినపుడు ఇది సంతృప్తికరంగానే వుంటదని కూడా ఆయన అన్నారు.

శ్రీ గౌతు లచ్చన్న విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 25:— మార్చి 30వ తేదీన పార్లమెంటు ఎదుట ప్రదర్శనలు జరపడానికి వెడుతున్న రైతుయాత్రలో పాల్గొనవలసినదిగా రాష్ట్ర స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ గౌతు లచ్చన్న నేడు రైతులకు, వ్యవసాయ కార్మికులకు ఇతరులకు విజ్ఞప్తి చేశారు.

పాలయొక్క గుణములుగలిగి

క్యాడ్‌బరీస్ మిల్క్ చాక్‌లెట్

మిఠాయిని మించినది ... ఆహారము!



ఓరియంట్ జనరల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, కలకత్తా-11

డిస్ట్రిబ్యూటర్లు:
మైసూరుకు హిందూస్తాన్ డీలర్స్ లిమిటెడ్, కెంపెగౌడరోడ్, బెంగుళూరు-9. ఫోన్: 70272,
ఆంధ్రప్రదేశ్‌కు బ్రాంచీలు 4—3—339, సుల్తాన్ బజార్, హైదరాబాదు—1.
మరియు రాంపాల్‌వీధి, విజయవాడ—1, ఫోన్: 29..

వాయిదాల కొనుగోలు (Hire purchase) షరతులకు ఈ కింది డీలర్లను సంప్రదించండి.
మోడరన్ డీలర్స్ ప్రైవేట్ లిమిటెడ్, కెంపెగౌడరోడ్, బెంగుళూరు-9, ఫోన్: 70272., ఆర్. ఎం. ఎస్. అండ్ కంపెనీ, ప్రైవేట్ లిమిటెడ్ 10—..., పార్కురోడ్డు, విజయవాడ, ఫోన్: 1024. హైదర్‌పర్శేఖ్ (ప్రమోటర్స్), బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఎదురుగా, బ్యాంకువీధి, సుల్తాన్‌బజార్, హైదరాబాద్, ఫోన్: 44118.

అందానికి అతి కొత్తవి మన్నికకు పేరైనవి బిన్నీ బట్టలు!



పెడిగ్రీ

అంటీ-క్రీజ్ సూటింగ్

ఉష్ణదేశాలకు ప్రత్యేకమైన సూటింగ్-ముడతలు పొనిది నూలు మరియు రెయాన్ మేళవంతో తయారైంది. రకరకాల ముద్దులొచ్చే రంగులలోను దూపు చాయలలోను లభిస్తాయి.

గమనిక: జాగ్రత్తగా ఉతకడం బట్టకు రంగుకూ రక్ష—ఉడకపెట్టవద్దు. రెంటికి అపాయము.

BINNY'S FABRICS
BINNY & CO. LIMITED, MADRAS

మీకు కావలసిన బిన్నీ బట్టలను అనుమతింపబడి ఈ పైను బోర్డును ప్రదర్శించే బిన్నీ స్టాకిస్టులవద్ద కంట్రోలు ధరలకు కొనండి.

టొరెన్షా

టొరెన్షా ఫైన్ టస్సార్ సూటింగ్

దిగుమతికావింపబడిన ప్రత్తితో తయారైనది రోజుక్రమానం ధరించినా లావణ్యంగా ఉంటుంది. టొరెన్షా మెర్సిరైజ్డ్ కావింపబడి 'శాన్‌ఫొరైజ్డ్' విధానంలో ముందు తడపబడి చలుపచేసినదిగాను రకరకాల రంగుల లోను లభిస్తుంది.

ఇతర బిన్నీ బట్టలలాగే పెడిగ్రీ మరియు టొరెన్షా చాలాకాలం మన్నుతాయి. అందాలు చిందుతూ ఏళ్లతరబడి మన్నుతాయి. మీ సొమ్ముకు మంచి ప్రతిఫలము.

ది బకింగ్‌హామ్ & కర్నాటిక్ కంపెనీ లిమిటెడ్ • బిన్నీ & కంపెనీ లిమిటెడ్ మద్రాసు వారి వి

రేడియో

శనివారం - మార్చి 28
శక 1886 - చైత్ర 8

హైదరాబాద్ - ఎ 405.4 మీ

ఉదయం: 6—30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6—45 భక్తిరంజని, 6—55 మార్కెట్ ధరలు, 7—00 తె. వా., 7—15 కీర్తనలు, 7—30 బృందగానం, 7—45 సుగమసంగీత్, మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము, తిగాదా పరిష్కారం నాటిక, 1—00 రేడియో కళాశాల, 1—30 నీహారిక: సంగీతం, 1—50 తె. వా., 2—00 హైదరాబాద్ వివిధ, 2—20 హైదరాబాద్ వివిధ, 5—30 బాలానందం, సాయంత్రము 6—00 ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 [illegible], 7—00 తె. వా., 7—30 హైదరాబాద్ వివిధ, 7—40 చిత్ర గీతాలు, 8—10 హైదరాబాద్ వివిధ, 8—40 వీణా సంగీతం, 8—45 పరిచయపత్రం, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము, సంధ్యాకుర్కి, ఉస్తాద్ అహ్మద్ (ఢిల్లీ నుండి రిలే), 11—05 వాతావరణ సూచన.

హైదరాబాద్ - బి 89.42 మీ

మధ్యాహ్నం: 12—30 హైదరాబాద్ ఎ వలె, 2—00 వాతావరణ సూచన, ట. సుశీల: వీణ, 3—30 హైదరాబాద్ ఎ వలె, సాయంత్రము: 6—00 హైదరాబాద్ ఎ వలె, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 సాహిత్య వ్యాసంగం బాలాంత్రపు వెంకటరావు గారితో పరిచయం, 7—45 హైదరాబాద్ ఎ వ., 8—00 టి. సులోచన: వీణ, 9—25 విరామ సంగీతం, 9—30 హైదరాబాద్ ఎ వలె.

విజయవాడ - 5..1 మీ

ఉదయం: 6—30 శుభోదయం, 6—35 ప్రసార విశేషాలు, 6—45 భక్తిరంజని: శ్రీ వెంకటేశ్వర సుప్రభాతం, 6—55 మార్కెట్ ముక్కాళి, 7—00 తె. వా., 7—15 సంగీత శిక్షణ, 7—30 వాద్యబృందము, 8—15 ప్రాంజలి, 8—30 వి. ఒ. కనకదుర్గ, మధ్యాహ్నము: 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 రేడియో కళాశాల, 1—30 వార్తలు—వ్యాఖ్యలు, 1—50 తె. వా., 2—00 బొమ్మరిల్లు, మిగతా విశేషాలు: నాటిక సాయంత్రము: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 నేటివిశేషం, 6—20 గ్రామస్థుల కార్యక్రమము, సీతారాపేరు, రంగారావు, 7—00 తె. వా., 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 సాహిత్య వ్యాసంగము బాలాంత్రపు వెంకటరావు గారితో పరిచయం, 7—45 [illegible], 8—00 [illegible], 8—40 లలిత [illegible] భారత సంగీత కార్యక్రమము, సంధ్యాకుర్కి, ఉస్తాద్ అహ్మద్ (ఢిల్లీ నుండి రిలే), 11—00 వాతావరణ సూచన.

మద్రాసు - ఎ 416.7 మీ

ఉదయం: 6—45 మంగళగానం, 7—05 వాద్యసంగీతం, 7—30 నైవేద్యంపరశ్వతి, 8—00 మధురగీతం, మధ్యాహ్నం: 1—00 కదంబం, 1—30 గానమంజరి, 2—10 వాద్యగోష్ఠి, 2—20 వి. ఆవనూరు, సాయంత్రము: 5—30 కమలాపాగాదన్: వయొలిన్, 7—30 శ్రీనివాస రాఘవన్, వి. ఎల్. వేదగిరి, వయొలిన్, టిచిందంకృష్ణన్: మృదంగం, 8—40 [illegible], 9—00 [illegible], 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము, సంధ్యాకుర్కి, ఉస్తాద్ అహ్మద్ (ఢిల్లీ నుండి రిలే), 11—00 వాతావరణ సూచన.

మద్రాసు - బి 211.3 మీ

ఉదయం: 6—40 ఆం. వా., 6—45 మద్రాస్ ఎ వలె, 7—00 తె. వా., 7—15 సుప్రభాతం, ఆధునిక సంస్కృతి [illegible] శంకరలింగశాస్త్రి ప్రసంగము, 7—30 మద్రాస్ ఎ వలె, 8—00 ఆం. వా., మధ్యాహ్నం: 1—00 మద్రాస్ ఎ వలె, 1—40 గీతమంజరి, 1—50 ఆం. వా., సాయంత్రము: 6—35 కమలాపాగాదన్: వయొలిన్, 7—00 తె. వా., 7—15 సంగీతమాల, 8—30 నైవేద్యంపరశ్వతి, 9—40 విరామ సంగీతం.

తాడేపల్లిగూడెంలో ఇండియన్ ఆయిల్ కంపెనీ బంకు ప్రారంభం

తాడేపల్లిగూడెం, మార్చి 24:— ఇండియన్ ఆయిల్ కంపెనీవారి పెట్రోలు, డీసిల్ ఆయిల్ బంకు శ్రీ ఈవి ఆంజనేయులు (మునిసిపల్ కౌన్సిలరు) మొన్న ప్రారంభించారు.

శ్రీ పురుషోత్తమ లాల్‌కేడియా (పుడుప్స్ పాట్స్, ఫెర్టిలైజర్సు) ఈ సందర్భంలో జరిగిన సమావేశంకు అధ్యక్షత వహించారు. శ్రీ శాసం సూర్య సోమశేఖరం (భాస్కర కార్పొరేషన్ భాగస్వామి) అతిథులను సత్కరించారు. (మ. వి.)

చీపురుపల్లి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు పాలకవర్గం

చీపురుపల్లి, మార్చి 24:— స్థానిక కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు సర్వసభ్య సమావేశం కొత్త పాలకవర్గాన్ని 20వ తేదీని ఎన్నుకొంది. శ్రీయుతులు పులిసిరి సత్యనారాయణ, పులిసిరి బాలకామేశ్వరరావు, సూరు ఆదినారాయణ, అంధవరపు అనంతం, కెందూరి శ్రీహరిరావు, కర్నపువారాయణుడు, సంకరావు అశిరినాయుడు, కొంచాడ [illegible], అడ్డూరు అప్పయ్య.

సభలు-సమావేశాలు

నెల్లూరు [illegible] సపూజ యాజమాన్య [illegible] 4 తేదీ శనివార సా 5—30 [illegible] పురమందిరమున కవికోకిల దువ్వూరి [illegible] జరుగుతుంది. శ్రీ నార్ల వెంకటేశ్వరరావు అధ్యక్షత వహిస్తారు, శ్రీ [illegible] డాక్టర్ గూడూరు వెంకటాచలం, డాక్టర్ [illegible] రాధాకృష్ణమూర్తి, శ్రీ దువ్వూరి [illegible] పాల్గొంటారు.

"భారతీయులు స్వీయ సంస్కృతిని విస్మరింపరాదు"

శ్రీ జాన్ కోట్సు హితవు

(మన విలేఖరి)

విశాఖపట్నం, మార్చి 25:— భారతదేశంలోని ఆధ్యాత్మికవ్యవస్థను విక్కిలి ప్రశంసిస్తూ, భారతీయులు పాశ్చాత్యసంస్కృతి సంప్రదాయల వైపు మొగ్గుచూపుతున్నందుకు ఆశ్చర్యం ప్రకటిస్తూ, దివ్యజ్ఞానసమాజం (యూరోపియన్ ఫెడరేషన్) అధ్యక్షుడు శ్రీ జాన్ కోట్స్, ఇక్కడ లయన్స్‌క్లబ్‌లో గతసోమవారం ఉపన్యసించారు.

మానవత భవిష్యత్తు గూర్చి ఆయన ఉపన్యసిస్తూ, శాస్త్రపరిజ్ఞానం దినదినాభివృద్ధి చెందుతున్నప్పటికీ, అది ప్రజలలోని నైతికధర్మాలతో పరిణామగడం లేదన్నారు.

భారతీయసంప్రదాయాలను విస్మరించరాదని ఆయన శ్రోతలకు హితవుచెప్పారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయంలో — న్యూక్లియర్ ఫిజిక్సు ప్రొఫెసర్ స్వామిజ్ఞానానందను కలిసికొన్నందుకు చాలా సంతోషపడ్డానని, ఆయనకు శాస్త్రపరిజ్ఞానంతోపాటు అద్భుతమైన ఆధ్యాత్మిక చింతన కూడా అలవడిందని, శ్రీ కోట్స్ అభినందించారు. శ్రీ శంకరరావు, డాక్టర్ ఎల్. సూర్యనారాయణ, శ్రీ జి. జె. రావు ప్రభృతులు ప్రసంగించారు.

తరువాత స్థానిక దివ్యజ్ఞాన సమాజం సభ్యులు శ్రీ జాన్ కోట్స్‌కు విందుచేశారు.

"ప్రభుత్వ ప్రణాళికలు భూస్వాములకే లాభదాయకం"

చీరాలసభలో జాతీయ సత్యాగ్రహ సమితి సభ్యుల విమర్శ

చీరాల, మార్చి 24:— జాతీయ సత్యాగ్రహ సమితి ఆధ్వర్యాన గత ఆదివారం యిక్కడ జరిగిన బహిరంగసభకు శ్రీ తాడికొండ రమణయ్య అధ్యక్షత వహించారు.

శ్రీ కొల్లిమర్ల వెంకటేశ్వర్లు, ప్రభుత్వ ప్రణాళికలు పెద్ద భూస్వాములకూ కాంగ్రెసు పార్టీవారికి మాత్రమే లాభదాయకంగా వున్నవని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి ప్రసంగిస్తూ రాజ్యాంగ చట్టం 17వ సవరణ, అధికధరలు, అదనపు భూమి శిస్తులపై తమ ఉద్యమాన్ని ప్రజలు ప్రభుత్వానికితెలియజేసి, వాని ఉపసంహారణకు పాటుపడాలని చెప్పారు.

బాపట్ల తాలూకా స్వతంత్రపార్టీ కార్యదర్శి శ్రీ మద్దెల రామమూర్తి, ప్రభుత్వం బంజరు [illegible] పేదలకు పంచాలన్నారు. వేదు విద్యపై అవిద్య తవప్రభావం [illegible] కూడా ఆయన విమర్శించారు.

శ్రీ టి. రామాచారి, ఉప్పునుంచి బియ్యం వరకు జాతీయం చేసేది 'నెహ్రూ సోషలిజం'అని విమర్శించారు. శ్రీ వసుపులేటి కోటేశ్వరరావు కూడా మాటాడారు.

సోమవారం ఉదయం, కిసాన్ సమ్మేళన్, జనసంఘ్ స్వతంత్రపార్టీలు డిప్యూటీ తహసీల్దార్ ఆఫీసుకు వూరేగింపుగా వెళ్ళారు.

శ్రీయుతులు మద్దెల రామమూర్తి, మన్నవ బాపయ్య, ముద్దన సీతారామయ్య, తిరుమలసెట్టి వెంకటేశ్వర్లు, రాయని చెంచుపున్నయ్య, మండవ చౌదరి, పులికొండం వెంకటేశ్వర్లు గుప్త శాంతియుతంగా సత్యాగ్రహం చేశారు.

వీరు డిప్యూటీ తహసీల్దారును కలసికొని విజ్ఞాపన పత్రం సమర్పించగా, వారి కోర్కెలను ప్రభుత్వానికితెలియజేయగలనని ఆయనవాగ్దానం చేశారు.

భద్రాచలం మూడవతరగతి తపాలా ఉద్యోగుల సంఘం కార్యవర్గం

భద్రాచలం, మార్చి 24:— అఖిలభారత తపాలాశాఖ మూడవతరగతి శిబ్బంది సంఘం, (భద్రాచలం సబ్-డివిజను) సభ్యుల సమావేశం 22 వ తేదీన శ్రీ యం. రామమూర్తిరాజు అధ్యక్షతన జరిగింది.

శ్రీ మాదిరెడ్డి మాధవరావు స్వాగతంచెప్పారు.

అఖిలభారత తపాలాపనివారలమూడవ తరగతి సంఘ రాష్ట్రకార్యదర్శి శ్రీ టి. జయంతు, ఉపాధ్యక్షుడు శ్రీ సి.హెచ్. సుబ్రహ్మణ్యం, ఖమ్మం బ్రాంచి కార్యదర్శి శ్రీ సి. హెచ్. కృష్ణమూర్తి, సుప్రీం కౌన్సిలర్ కె. వి. యస్. శేషాచారి, కొత్తగూడెం టెలిగ్రాఫ్ సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ కె. యస్. ఆర్. ఆంజనేయులు కూడా సమావేశానికి వచ్చారు.

అడ్‌హాక్ కార్యదర్శి శ్రీ రామశేషగిరిరావు, వరంగల్లు డివిజన్ పోస్టల్ సూపరింటెండెంటు శ్రీ పి. వాసుదేవాచార్యులు ప్రసంగించారు.

ఉపాధ్యక్షుడు శ్రీ సి. హెచ్. సుబ్రమణ్యం, డివిజనల్ కార్యదర్శి శ్రీ సి. హెచ్. కృష్ణమూర్తి, సుప్రీంకౌన్సిలర్ శ్రీ కె. వి. యస్. శేషాచార్యులు యస్. జి. జి. ఓల కార్యదర్శి శ్రీ దూబరాజా ప్రసంగించారు.

1964—65 సం. నకు దిగువ కార్యవర్గం ఎన్నుకోబడింది:

శ్రీ పి. నారాయణరావు (అధ్యక్షుడు), శ్రీ యం. రామమ్మూర్తిరాజు, శ్రీ యస్.వి. సుబ్బారావు (ఉపాధ్యక్షులు), శ్రీ సి. హెచ్. రామశేషగిరిరావు (కార్యదర్శి), శ్రీ జి. పరశురాముడు, యస్. సుబ్రహ్మణ్యం (సహాయకార్యదర్శులు), శ్రీ టి. వి. జి. ఆర్. కృష్ణమూర్తి (ఆర్గనైజింగ్ కార్యదర్శి), శ్రీ జి. వి. జగన్నాథాచార్యులు (కోశాధికారి), శ్రీ యం. యస్. రామారావు (సహాయ కోశాధికారి), శ్రీ టి. వెంకటేశ్వరరావు (ఆడిటరు) మరి 12 మంది కార్యవర్గ సభ్యులు.

అఖిలభారత సమావేశానికి ప్రతినిధిగా శ్రీ టి. వి. జి. ఆర్. కృష్ణమూర్తిని, రాష్ట్ర సమావేశానికి ప్రతినిధిగా శ్రీ పి. జగన్‌మోహనరావును ఎన్నుకొన్నారు.

సుప్రీంకౌన్సిలర్‌గా శ్రీ సి. హెచ్. రామశేషగిరిరావు ఎన్నుకోబడ్డారు.

మలేరియా నిర్మూలనకు మురుగు నివారణ

పథకం విశాఖకు వెంటనే అవసరమని ఉన్నతాధికారుల సూచన

(మన విలేఖరి) విశాఖపట్నం, మార్చి 25:—

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులు నిన్న యిక్కడసమావేశమై, జాతీయ మలేరియా నిర్మూలన కార్యక్రమంలో సాధించిన అభివృద్ధిని సమీక్షించారు.

సరియైన మురుగునీటి పారుదల వసతిలేకపోవడంవలన, నీరు ఒకచోటనే నిలచిపోతున్నదని, అందువల దోమలు ఎక్కువగా పెరుగుతున్నాయని ఆరోగ్యశాఖ కార్యదర్శి శ్రీ ఎ. కృష్ణస్వామి అన్నారు.

విశాఖపట్నంలో మురుగునీటి పథకానికి అత్యధిక ప్రాముఖ్యమివ్వాలని, యిటువంటి పథకాలకు సాధారణంగా ప్రభుత్వ ఋణసహాయం అవసరమని కూడ ఆయన అన్నారు. విశాఖపట్నం మున్సిపాలిటీవద్ద మురుగునీటిపథకంనిధి సుమారు 14 లక్షలరూపాయలనుంచి 17 లక్షలరూపాయలవరకూ వున్నది. మురుగునీటి పథకాన్ని గురించిన ప్రాథమిక పరిశోధనలు అప్పుడే ప్రారంభమయాయి. మూడవ పంచవర్ష ప్రణాళికలోని మిగిలిన రెండుసంవత్సరాలలోనూ ఈ పథకంపై 20 లక్షలరూపాయలకన్న ఎక్కువ ఖర్చుపెట్టడానికి ప్రభుత్వం సిద్ధపడివుండలేదు.

ప్రారంభంలో స్థానిక మున్సిపల్ చైర్మన్ శ్రీ టి. ఎన్. ఎన్. రాజు మురుగునీటిపథకం ఆవశ్యకతను నొక్కివక్కాణించారు. రాష్ట్రప్రభుత్వం ఈ పథకానికి ఆర్థికసహాయం చేయదని, జీవితభీమాసంస్థనుంచి 50 లక్షలరూపాయల ఋణం సాధించిపెట్టగలనని మున్సిపల్ పరిపాలనమంత్రి ఇటీవల వాగ్దానం చేశారని ఆయన చెప్పారు.

కార్యక్రమాల సమీక్షణ

ప్రజారోగ్యశాఖ డైరెక్టరు శ్రీ ఘులాం మహమ్మద్ మాట్లాడుతూ, మలేరియా నిర్మూలన కార్యక్రమం 1962 లో మందు చల్లే విధానంతో ప్రారంభించబడిందని, మరునాటి సంవత్సరం సర్వేకార్యక్రమం ప్రారంభమైందని, కేంద్రానికి పది లక్షల జనాభా చొప్పున 33 కేంద్రాలలో "అంటీ లార్వీ" నిర్మూలన పద్ధతి అమలుజరుగుతున్నదని వివరించారు.

ఈ కార్యక్రమాన్ని గుంటూరు, విజయవాడ, విశాఖపట్నం మొదలైన పట్టణాలలో విజయవంతంగా అమలుజరుపడానికి చాలా చిక్కులున్నాయని, విశాఖపట్నానికి సంబంధించిన సమస్య ప్రత్యేకమైనదని, అందువలన ఈ సమావేశానికి కేంద్రం ఈ పట్టణం ఎన్నుకోబడిందని ఆయన చెప్పారు.

జాతీయ మలేరియా నిర్మూలన కార్యక్రమం [illegible] కార్యక్రమాన్ని గూర్చి విశదీకరించారు. మొత్తం 391 కేంద్రాలలోనూ 288 కేంద్రాలు మందుజల్లని దశకు చేరుకున్నాయని ఆయన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లోని 33 కేంద్రాలలో 27 కేంద్రాలు యిటువంటి స్థాయికి చేరుకున్నాయి. దేశం మొత్తంమీద 80కేంద్రాలలో పూర్తిగా మలేరియా నిర్మూలింపబడిందని చెప్పవచ్చును.

క్రిమిసంహారక మందులకుకూడా తట్టుకుని బ్రతుకగల కొన్ని దోమ లున్నాయని, విశాఖపట్నంలో మంచినీటి బావులలోకూడా దోమలు పెరుగుతున్నట్లు నిదర్శనా లున్నాయని డాక్టర్ రే చెప్పారు.

దోమలకు కంచుకోట

దేశంలో కనుగొనబడిన మొత్తం 60,000 మలేరియా కేసులలోనూ, విశాఖపట్నంలోని ప్రత్యేకంగా 3,000 కేసులని, విశాఖపట్నం, గుంటూరు, విజయవాడలలో దోమల పెరుగుదలను అరికట్టకపోయినట్లయితే, యావదాంధ్ర ప్రజల ఆరోగ్యమే ప్రమాదానికి గురికాగలదని, ఆంధ్రప్రదేశ్‌లో యిట్టి పరిస్థితులు కొనసాగితే మద్రాసురాష్ట్రానికికూడా మలేరియా వ్యాపించగలదని డాక్టర్ రే హెచ్చరించారు.

రాష్ట్రంలో మలేరియా వ్యాధివ్యాప్తి, దాని నిరోధం, వ్యాధి చికిత్స పీటినిగూర్చి ప్రజారోగ్య శాఖ సహాయ డైరెక్టర్ డాక్టర్ లక్ష్మణాచార్యులు విపులంగా చెప్పారు.

ఈ బృహత్ కార్యక్రమంలో రైల్వేశాఖకూడా పాల్గొనకముందు, పాల్గొన్న తరువాత రైల్వే శాఖ తీసుకున్న మలేరియా నివారణ చర్యలను గూర్చి ఒక ఆగ్నేయరైల్వే ప్రతినిధి వివరించారు.

ప్రస్తుతం అమలుజరుపుతున్న 'అంటీలార్వీ' మలేరియా నిర్మూలన పద్ధతి లాభదాయకంగా వున్నదా ? అని ఒక రైల్వే ఉన్నతాధికారి సందేహం వెలిబుచ్చారు.

విశాఖపట్నం రేవు ప్రాంతంలో తీసుకుంటున్న మలేరియా నిర్మూలన చర్యలను గూర్చి రేవు వైద్యాధికారి డాక్టర్ సీతాంబరరావు వివరించారు.

పాలకొల్లు హిందీ ప్రేమీమండలి వార్షికోత్సవం

పాలకొల్లు, మార్చి 24:— పాలకొల్లు హిందీ ప్రేమీమండలి 21 వ వార్షికోత్సవం, స్థానిక పంచాయతీసమితి అధ్యక్షులు శ్రీ అల్లూరి తిరుపతిరాజు అధ్యక్షతన పెదగోపురంలో ఇటీవల జరిగింది.

శ్రీ ఈరంకి సూర్యనారాయణ (ప్రేమీమండలి కార్యదర్శి) వార్షిక నివేదిక చదివారు. పురపాలకసంఘం ఉచితంగా ఇచ్చిన స్థలంలో మండలి భవనం నిర్మించేనిమిత్తం విరాళాలివ్వవలసిందని ఆయన విజ్ఞప్తిచేశారు.

శ్రీయుతులు కలిగ శంభుప్రసాద్, డాక్టర్ వల్లూరి సూర్యప్రకాశం, నందుల బుచ్చిరామయ్య, వంగల వెంకటాచార్య, డి. అచ్యుతరామయ్య, పి. శ్రీనివాస, శ్రీమతి కె. అలివేలుమంగతాయారు ప్రసంగించారు.

గతసంవత్సరం ఆగస్టు, ఫిబ్రవరి నెలలలో జరిగిన పరీక్షలలో ఉత్తీర్ణులైనవారికి పాలకొల్లు సమితి బ్లాక్‌డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ కోసూరి రామభద్రరాజు సర్టిఫికెట్లు యిచ్చారు. శ్రీ ఈరంకి సూర్యనారాయణ వందన సమర్పణ చేశారు. (మ. వి.)

వివిధ ప్రాంతాలలో ఎన్. జి. వో ల ఆందోళన

శ్రీకాకుళంలో

శ్రీకాకుళం, మార్చి 24:— ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఓ. ల సంఘం, అధ్యాపకులయూనియన్, ప్రాథమిక ఉపాధ్యాయుల ఫెడరేషన్, నాల్గవతరగతి ఉద్యోగులసంఘం సంయుక్త ఆధ్వర్యాన 20వ తేదీన యిక్కడసభ జరిగింది.

ఎన్. జి. ఓ. లకు కరవుభత్యం రు. 10 లు వెంటనే పెంచాలని, పేకమిషన్‌ను నియమించాలని వీరు ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. సభకు శ్రీ కూర్మాచార్యులు (ఎం. ఎల్. ఏ.) అధ్యక్షత వహించారు.

ఉండ్రాజవరంలో

ఉండ్రాజవరం, మార్చి 24: తణుకుతాలూకా ఉండ్రాజవరం ఫిర్కా ఉద్యోగుల సమావేశం స్థానిక ఎలిమెంటరీస్కూలులో జరిగింది. శ్రీ వైనేపల్లి సత్యనారాయణ (రెవిన్యూ ఇన్‌స్పెక్టరు) అధ్యక్షత వహించారు.

ఉద్యోగుల వేతనములను గురించి ద్విసభ్య సంఘం ప్రకటించిన నివేదికపట్ల వీరు తమ నిరసన ప్రకటించారు. శ్రీయుతులు టి.వి.ఎస్. సుబ్బారావు, వై. సూర్యనారాయణ, ఇంగువ సీతారామయ్య, కె. వెంకటరత్నం, యస్. సుబ్బారావులు ప్రసంగించారు.

ప్రభుత్వం యిస్తున్న కరువుభత్యం, ఉద్యోగుల కష్టనష్టాలు పరిశీలించడానికి హైకోర్టు న్యాయమూర్తి అధ్యక్షుడుగా ఒకసంఘం నియమించాలని ఇందులో ప్రభుత్వానికి ఉద్యోగులకు [illegible] కోరుతూ తీర్మానించారు.

తరవాత శ్రీ టి. వి. [illegible] అధ్యక్షుడుగా, శ్రీ ఇ. రామం, శ్రీ వై. సూర్యనారాయణ ఉపాధ్యక్షులుగా, శ్రీ జి. పుల్లయ్య ప్రధాన కార్యదర్శిగా, శ్రీ కె. వెంకటరత్నం, శ్రీ యస్. సుబ్బారావు కార్యదర్శులుగా నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది.

రేపల్లెలో

(మన విలేఖరి)

రేపల్లె, మార్చి 14:— రేపల్లె తాలూకా సెకండరీ 'టీచర్సు యూనియన్ ప్రాథమికోపాధ్యాయసంఘం ఎన్. జి. జి. వో. అసోసియేషన్ నాల్గవతరగతి ఉద్యోగుల సంఘం సమష్టి సమావేశం స్థానిక కో ఆపరేటివ్ అర్బన్‌బ్యాంకులో ఇటీవల జరిగింది. సమావేశానికి శ్రీ ఎ. సాంబశివరావు అధ్యక్షత వహించారు.

ప్రభుత్వం ఆమోదించిన ద్విసభ్యసంఘం సిఫార్సులపట్ల నామమాత్రమైన కరువుభత్యం హెచ్చింపుపట్ల నిరసన తెలుపుతూ పలువురు ప్రతినిధులు ప్రసంగించారు.

తాత్కాలికంగా కరువుబత్తెమును రు. 10—చొప్పున, 1663సం. జూలై ఒకటవతేదీనుండి పెంచాలని, హైపవర్ పేకమిషన్‌ను హైకోర్టు జడ్జి అధ్యక్షతను వెంటనే ఏర్పరచాలని తీర్మానించారు.

బొబ్బిలిలో

బొబ్బిలి, మార్చి 23:— ఆంధ్రప్రదేశ్ నాన్‌గెజెటెడ్ ఉద్యోగుల సంఘం, ప్రాథమికోపాధ్యాయసంఘం, ఆంధ్ర టీచర్స్ గిల్డు, బొబ్బిలి నాల్గవతరగతి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం సంయుక్త ఆధ్వర్యాన బొబ్బిలి కళామందిరంలో బహిరంగసభ జరిగింది. శ్రీయుతులు కె.సి.ఆర్. ప్రభాకర్, ఆరి గింగయ్య (మునిసిపల్ చైర్మన్) డి. ఆర్. నాయుడు (హైస్కూలు హెడ్మాస్టరు) బి. సీతాపతిరావు, వి. సర్వేశ్వరరావు ప్రసంగించారు. అధ్యక్షులు శ్రీ వెంగమేశ్వరరావు ప్రతిపాదించిన తీర్మానాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ప్రస్తుతం యిస్తున్న డి. ఏ. హాస్యాస్పదంగా వున్నదనియు, వెంటనే కరువుభత్యం పదిరూపాయలకు హెచ్చించాలని, ఉన్నత స్థాయిని ఒక పేకమిషన్ ఏర్పాటు చేయాలని తీర్మానించారు. నాన్‌గెజెటెడ్ ఉద్యోగుల అధ్యక్షుడు వందనసమర్పణచేశారు.

నాలుగవతరగతి తపాలా ఉద్యోగుల కార్యవర్గం

భద్రాచలం, మార్చి 24:— అఖిలభారత తపాలాశాఖ నాలుగవతరగతి ఉద్యోగుల సమావేశం శ్రీ కె. ఎ. శేషాచార్యులు అధ్యక్షతన మొన్న ఇక్కడ జరిగింది. 1964—65 సంవత్సరానికి కార్యవర్గం ఎన్నుకోబడింది:—

అధ్యక్షుడు శ్రీ ఎం. డి. సరస్వతిరావు, ఉపాధ్యక్షులు: శ్రీయుతులు కన్నయ్యనాయుడు, వైదికి, కార్యదర్శి: శ్రీ బి. వీరయ్య, సహాయ కార్యదర్శులు: శ్రీయుతులు ఎం. చంద్రం, జి. కోటయ్య, కోశాధికారి: పి. శివకయ్య, సహాయ కోశాధికారి: శ్రీ వెంకయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి: శ్రీ వి. ఎల్లాజి, ఆడిటర్: శ్రీ వై. జాన్‌సూర్యం, కార్యవర్గ సభ్యులు: శ్రీయుతులు టి. రామచంద్రరావు, కె. భద్రం, కె. అప్పన్న, ఎం. లక్ష్మీపతిరావు, పి. వెంకటేశ్వరరావు.

నిడదవోలులో బియ్యం దొరకక ప్రజల అగచాట్లు

చౌకడిపోలకోసం అభ్యర్థన

నిడదవోలు, మార్చి 25:— నిడదవోలులో ఇటీవల సామాన్య ప్రజానీకానికి, కూలీలకు బియ్యం దొరకక నానా అగచాట్లు పడుతున్నారు. ప్రభుత్వ బియ్యం సేకరణవిధానం మూలంగాను, లైసెన్సువిధానం మూలంగాను, చిల్లరవర్తకులు బియ్యం అమ్మకం సిట్టుబాటుగా లేదని చిల్లరవర్తకులు బియ్యం అమ్మడం మానివేశారు. స్థానిక పంచాయతీబోర్డు ఈ పరిస్థితి నంతను జిల్లాకలెక్టరుకు, రెవిన్యూ డివిజనలు ఆఫీసరుకు మంత్రులకు, జిల్లా సప్లయి ఆఫీసరుకు తంతుల మూలంగా పరిస్థితిని తెలియజేసి, వెంటనే చౌకడిపోలను తెరువవలసిందిగా కోరారు.

గ్రామంలోని జట్టు కార్మికులు, ఇతరులు తమకు బియ్యం దొరకడంలేదని ఆందోళన చేసిన ఫలితంగా స్థానిక వర్తకులు, రైసుమిల్లర్లు కలిసి గ్రామంలో కొన్నిచోట్ల చౌకడిపోలను పెట్టి ప్రభుత్వం జిల్లా కలెక్టరు నిర్ణయించిన ధరలకు అమ్మడానికి నిర్ణయించుకొని ఆవిధంగా అమ్ముతున్నారు.

జిల్లా కలెక్టరు వెంటనే గ్రామంలో చౌకడిపోలు పెట్టి పరిస్థితిని చక్కబరిస్తే తప్ప ప్రజల పరిస్థితి దుర్భరం కాగలదు. (మ. వి.)

కొవ్వూరు, మార్చి 25:— కొవ్వూరు తాలూకానుంచి పంచాయతీరాజ్ ఉద్యోగులు కొవ్వూరులో తమ సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. శ్రీయుతులు ఏ. ద్వారకా వెంకటేశ్వర్లు (అధ్యక్షుడు), కె. ఎస్. రామారావు (కార్యదర్శి), ఎస్. ఆంజనేయులు (కోశాధికారి), ఈసమావేశానికి పశ్చిమగోదావరిజిల్లా పంచాయతీరాజ్ సంఘం అధ్యక్షుడు శ్రీ కలగర సూర్యనారాయణ అధ్యక్షత వహించారు.

అణుశక్తి విజ్ఞానంలో వచ్చిన పరిణామాలు

లయన్స్‌క్లబ్‌లో ప్రసంగం

మచిలీపట్నం, మార్చి 24:— డాక్టర్ సి. ఎస్. వెంకటేశ్వరన్ (ఆంధ్రా సైంటిఫిక్‌కంపెనీ), లయన్సుక్లబ్ సమావేశంలో ప్రసంగించారు. అణుశాస్త్రంలో కలిగిన పరిణామాలను, తత్సంబంధమైన శాస్త్రీయ విషయాలను, పదార్థవిజ్ఞానశాస్త్రంలో 1894 నుండి గత 70 సంవత్సరాలలో జరిగిన మహత్తర పరిశోధనలను గూర్చి ఆయన వివరించారు.

శ్రీ వెంకటేశ్వరన్ కేరళ ప్రభుత్వ మాజీ విద్యాశాఖ డైరెక్టరు. 'బందరుజంక్షన్' పట్టణ లయన్స్‌క్లబ్ ఉపాధ్యక్షుడు.

సమావేశానికి డాక్టర్ డి. సుబ్బారావు అధ్యక్షత వహించారు. శ్రీ కె. నారాయణస్వామి (కార్యదర్శి) వందనసమర్పణ చేశారు.

దేవరాపల్లిలో 2 లక్షల ఆస్థి అగ్నిపాలు

దేవరాపల్లి, మార్చి 25:— విశాఖజిల్లా దేవరాపల్లి గ్రామంలో 21 వ తేదీని అగ్నిప్రమాదం సంభవించినపుడు సుమారు 1000 యిండ్లు దగ్ధమయాయి. సుమారు రెండులక్షలరూపాయల విలువగల ఆస్తులు నష్టమైనవి. వంటలొమ్మపొదనములుగాని, నీరుగాని లేనందున గ్రామం మూడుపంతులు అగ్నిపాలయింది.

కొవ్వూరు తాలూకా యాదవోలు శ్రీ కొత్త అప్పులరామయ్య మెమోరియల్ హయ్యర్ ఎలిమెంటరీపాఠశాల 20 వ వార్షికోత్సవం శ్రీ కొత్త సీతారామలక్ష్మణస్వామి అధ్యక్షతను జరిగింది.

కిర్లోస్కర్ ఎస్ డబ్ల్యు-2 పంపింగ్ సెట్లు

కిర్లోస్కర్ బ్రదర్సు లిమిటెడ్,
338/2అండ్ 3, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్.
హెడ్డాఫీసు: కిర్లోస్కర్‌వాడి, జిల్లా: సాంగ్లి (మహారాష్ట్ర)

the 'SNOWHITE' Laundry Advisory Service

"స్నోవైట్" లాండ్రీ అడ్వయిజరీ సర్వీస్

పెద్ద, చిన్న లాండ్రీలకు
హోటళ్ళకు – ఆసుపత్రులకు – నౌకలకు
ముఖ్యముగ
లాభకరమైన లాండ్రీ వ్యాపారంలో కొత్తగా చేరినవారికి
పూర్తి లాండ్రీ [illegible]ను
ప్లాను చేసి
సప్లయి చేసి
నిర్మించి పెట్టుటలో ప్రత్యేకత వహించియున్నాము



లాండ్రీ ప్లానింగ్‌తో ఆదర్శంలోనికివచ్చే మాసిన గుడ్డలు ఉతుకు యంత్రంనుంచి ఇస్త్రీతోమేవానికి, అపిమ్మట చలవబట్టల స్టోరుకు లాండ్రీ ద్వారా నిరంతరంగా నడచురీతిని లాండ్రీవని సాఫీగా సాగేట్లు ఏర్పాటు చెయ్యడం. కనీసపు కదలిక, కష్టంతో సంపూర్ణమైన ఉత్పత్తికాఖగ తయారగునట్లు యంత్రాలను ఏర్పరచవలెను.

ప్లానింగ్ దృష్ట్యా యంత్రములు సెలకొల్పబడిన వెనువెంటనే అదా ఆరంభం కావలెను; కొనుగోలు పెట్టబడి బట్టు బహుకొద్దికాలంలోనే తిరిగి రాగలదని వందలాది నిర్మాణముల అనుభవం ఋజువుపరచియున్నది.

స్నోవైట్ యంత్రములు శిక్షణ విషయంలో కనీసపు అవసరాలతో, నిపుణతనొందని పనివారిచే సులభంగా నడుపబడదగినట్లు డిజైను చేయబడినవి.

మా టెక్నికల్ రిప్రెజెంటేటివు సంతోషంగా మీవద్దకువచ్చి మీ లాండ్రీ సమస్యలను మీతో చర్చింతగలరు. మేము మా సూచనలను మీ పరిశీలనకై మీకు ఏవిధమైన బాధ్యతయును లేకుండ పంపగలము.

Ask Jacks about it

William Jacks & Co. Ltd.

National Bank Building, First Line Beach, Madras-1

Mr. R. G. Kurup, one of the senior Laundry Experts of our Principals, M/s Snowhite Laundry and Drycleaning Engineers, New Delhi (manufacturers of Laundry Machines, Drycleaning Machines, Hydro-Extractors, Ironing Machines, Steam Presses etc.) is at Madras these days and can be contacted through us. He will be pleased to suggest you a suitable laundry set-up to meet your specific requirements.

GAYWAYS/88/666



విపణి వీధి

మద్రాసు, మార్చి 26:—

వెండి 1 కిలోగ్రాం	259—00
,, చిల్లర 10 గ్రాములు	2—62
వేరుశనగ కెర్నల్సు కోరమండల్ వాంటర్‌పేనట్సు	82—00
వేరుశనగనూనె ఎక్స్‌ప్రెస్ జు పన్నుతో మద్రాసు గోడవునువద్ద	198—00
తిరువుళ్ళూరు ఆముదపుఎక్సు మద్రాసు గోడవున్	155—00
కొబ్బరినూనె(16.06 కె.జి.ఎస్)	47—50
వేరుశనగ కేకు)72 కె.జి)	29—25

సత్తెనపల్లిలో హర్తాళ్

సత్తెనపల్లి, మార్చి 25:— జాతీయ వర్తకగ్రహసమితి పిలుపునందుకొని ఇక్కడ హర్తాల్ జరిగినది. వాణిజ్యమండలి ప్రధానకార్యదర్శి కోశాధికారి శ్రీ కూనాగు వెంకట శేషయ్య ఉపాధ్యక్షులు శ్రీ దేసు గురవయ్యల నాయకత్వాన వ్యాపారసంస్థలు అన్నీ మూసి వేయబడినవి. సాయంత్రం జరిగిన సభకు తాలూకా స్వతంత్రపార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ యుల్లేడి వెంకటేశ్వరరావు చౌదరి అధ్యక్షత వహించారు. జిల్లా జనసంఘ ప్రధానకార్యదర్శి శ్రీ టి. రామాచార్యులు మాట్లాడుతూ నేటి కాంగ్రెసు ప్రభుత్వమునకు వోట్లు, నోట్లు మాత్రమే కావలెను, కాని ప్రజాసమస్యలు పట్టలేదని, 17 వ రాజ్యాంగ సవరణద్వారా సొంత్తు సవాజ స్వేచ్ఛనే నాశనం చేయజూస్తున్నదని అన్నారు. అధికభూమిసిస్తు, బంగారం కంట్రోలు పద్ధతులను విమర్శించారు. స్వతంత్రపార్టీ తరుపున శ్రీ ఉడతా వెంకటేశ్వర్లు, తాలూకా జనసంఘం అధ్యక్షులు శ్రీ నందిరాజు శ్రీహరిరావు, శ్రీ కూనాగు వెంకటశేషయ్య, తాలూకా కన్వీనర్ శ్రీ శిఖాకొలను మల్లికార్జునరావు సభలో పాల్గొన్నారు. (ఎ. వి.)

ప్రభుత్వం కన్నుగప్పి అజ్ఞాతంగా నివసిస్తున్న పాకిస్తాన్ జాతీయులు

రాజస్థాన్‌నుంచి అనేకమంది గెంటివేత

జయపూర్, మార్చి 26:— రాజస్థాన్‌లో ప్రభుత్వం కన్నుగప్పి చట్టవిరుద్ధంగా నివసిస్తున్న పాకిస్తాన్ జాతీయులు 363 మందిని 1963 లో స్వదేశానికి తిప్పి పంపించివేసినట్టు అధికారరీత్యా నేడు ఇక్కడ తెలియవచ్చింది. 1962 లో 334 మందిని రాజస్థాన్‌నుంచి పంపించివేశారు.

ఈ పాకిస్తానీయులలో చాలామంది సరియైన ప్రయాణపత్రాలమీదనే వచ్చారని, కాని 'వీసా'లలో పేర్కొనబడిన గడువుకుమించి భారతదేశంలో ఉండిపోవడంవల్ల వారిని తిరిగి పాకిస్తాన్‌కు పంపించివేసినట్టు అధికారవర్గాలవారు వివరించారు.

ఈ పాకిస్తాన్ జాతీయులలో చాలామంది తమ నివాసస్థానాలను మార్చుకుని అజ్ఞాతంగా నివసిస్తూ వచ్చారట. ప్రయాణ పత్రాలను దాచివేసి చట్టవిరుద్ధంగా వీరు నివాసం సాగిస్తున్నట్టు పోలీసు దర్యాప్తులో తేలింది.

కొందరు పాకిస్తాన్ జాతీయులు తాము భారత జాతీయులమని నిరూపించుకొనడానికి జనరల్ ఎన్నికలవోటర్ల జాబితాలలోను, మున్సిపల్ వోటర్ల జాబితాలలోను తమ పేర్లు నమోదు చేసుకున్నారు కూడా.

వీరిలో కొందరు భారత జాతీయులను వివాహం చేసుకొన్న సంఘటనలు కూడా తెలియవచ్చాయి.

ప్రభుత్వం కన్నుగప్పి రహస్య జీవనం సాగిస్తున్న పాక్ జాతీయులలో కొందరిజాడ ఇంకా తెలియలేదు. వీరికోసం తీవ్రమైన గాలింపు సాగుతున్నది. సరిహద్దులుదాటి కొత్తగా భారత భూభాగంలో ప్రవేశించే పాక్ జాతీయులను జాగ్రత్తగా కనిపెట్టి చూడాలని సరిహద్దు పోలీసులకు ప్రత్యేకమైన ఉత్తర్వులు కూడ జారీచేయబడ్డాయి.

సరిహద్దు ప్రాంతాలలో దొంగ రవాణా కార్యక్రమాలు, గూఢచారి చర్యలు సాగించే జాతీయ విద్రోహుల విషయంలో కూడా రాజస్థాన్ ప్రభుత్వం గట్టిచర్యలు గైకొంటున్నది. 1963 లో ఇటువంటి విద్రోహులు దాదాపు 41 మందిని ప్రభుత్వం అరెస్టుచేసింది.

తలపండిన గజదొంగకు రెండేండ్లు కఠిన ఖైదు

విజయనగరం, మార్చి 25:— లోగడ 20 దఫాలు శిక్ష లుపడినా, చౌర్యవృత్తిపై మోజ తీరని అరవై సంవత్సరాల వయసుగలిగిన కొండ[illegible] వెలస సత్యం అనే తలపండిన గజదొంగకు స్థానిక అదనపు జిల్లామున్సిఫ్ మేజిస్ట్రేటు శ్రీ జె. నరసింహారావు, ఇ. పి. కో. 457, 380, 411 సెక్షనులక్రింద రెండుసంవత్సరాలు కఠినశిక్ష విధిస్తూ మొన్న తీర్పుచెప్పారు.

రు. 4,000 ల ఆస్తి చోరీ

విజయనగరం, మార్చి 25:— ఇక్కడ కంటోన్మెంటు ప్రాంతానగల ఒక బంగళాలో గతవారం సుమారునాలుగువేలరూపాయల విలువ గల వెండి, బంగారం, బట్టల దొంగతనం జరిగింది. కిటికీగడలు కోసి దొంగ లోనప్రవేశించాడు. పోలీసువారు దర్యాప్తుచేస్తున్నారు.

యువకర్షక క్లబ్ వార్షికోత్సవం

కొవ్వూరు, మార్చి 25:— కలవచర్లలోని శ్రీ వెంకటేశ్వర యువకర్షక క్లబ్‌వార్షికోత్సవం నిడదవోలు పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ పి. కాశీవిశ్వనాథం అధ్యక్షతనజరిగింది

కలవచర్ల పంచాయతీ అధ్యక్షుడు శ్రీ వి. వి. సుబ్బారావు, ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీ ఎ. సుబ్రహ్మణ్యం, విస్తరణాధికారి శ్రీ బేకన్, వ్యవసాయ విస్తరణాధికారి శ్రీ జి. ఎన్. రామారావు, విలేజి లెవెల్ వర్కర్ శ్రీ ఎస్. బాబూ రాజేంద్రప్రసాద్ ప్రసంగించారు.

షేక్ అబ్దుల్లాను వెంటనే విడుదల చేయాలట

శ్రీ మసాని ఉద్ఘాటన

జయపూర్, మార్చి 26:— షేక్ అబ్దుల్లాను ఇక ఏట్టి ఆలస్యం లేకుండా వెంటనే విడుదల చేయాలని స్వతంత్రపార్టీ కార్యదర్శి శ్రీ ఎమ్. ఆర్. మసానీ నిన్న ఇక్కడ ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ అన్నారు.

అబ్దుల్లాను విడుదల చేయడంలో ఎంత ఆలస్యం జరిగితే, జమ్మూ—కాశ్మీర్‌లో సంక్షోభం అంత పెచ్చుపెరుగుతుందని ఆయన అన్నారు. కాశ్మీర్‌లో తిరిగి ఎన్నికలుకూడా జరపాలని, మెజారిటీ స్థానాలు సంపాదించిన పార్టీ నాయకత్వం క్రింద కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.

సరిహద్దులో చైనీస్ ప్రమాదాన్ని గురించి ప్రస్తావించి, భారతదేశం ఒంటరిగా ఈ ప్రమాదాన్ని ఎదుర్కొనలేదని, కాబట్టి కొన్ని మిత్రరాజ్యాల సహాయ సహకారాలు పొందాలని శ్రీ మసానీ అన్నారు.

"భారతదేశం ఒకేసారి చైనా, పాకిస్తాన్‌లను రెండింటినీ ఎదుర్కొనజాలదు. ఈ రెండింటిలో ఏదో ఒకదాన్ని మనం ఎన్నుకోవాలి. ఇండియా, పాకిస్తాన్ దేశాలు మిత్రభావంతో మెలగడం అత్యవసర మన్నది సుస్పష్టమే" అని అన్నారు ఆయన.

కాంగ్రెసునుండి ముగ్గురు సభ్యుల రాజీనామా

నిడదవోలు మండలం

నిడదవోలు, మార్చి 25:— నిడదవోలు మండలకాంగ్రెసు ఎన్నికలు ఆదిలో ప్రకటించిన రీతిగా జరుగలేదనే కారణంచేత, అసిస్టెంటు రిటర్నింగు ఆఫీసరుచర్యకు తమ అసమ్మతిని తెలియజేస్తూ, మండల కాంగ్రెసులో తమకుగల సభ్యత్వా[illegible] ఎ. వి. వి. ఆర్. ఆంజనేయులు, ముదునూరి నారాయణరాజు రాజీనామాలిచ్చారు. ఈ విషయం వీరు రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులకు లేఖ ద్వారా తెలియజేశారు. (మ. వి)

రాజమండ్రిలో చిత్రకారునకు సత్కారం

రాజమండ్రి, మార్చి 25:— 'వీర పృథ్వీరాజ్' నాటకానికి ముఖచిత్రాన్ని రచించి యిచ్చిన చిత్రకారుడు శ్రీ పోలాప్రగడ కళాకార్ ప్రతిభను అభినందిస్తూ, ఆ నాటక రచయిత శ్రీ జె. వి. దాస్ 22 వ తేదీన యిక్కడి లక్ష్మీకేఫ్‌లో సన్మానం చేశారు. సభకు శ్రీ ఎం. సీతారామయ్య అధ్యక్షత వహించారు.

రక్షణనిధి సేకరణార్థం శ్రీ సంజీవరెడ్డి సమక్షంలో తన నాటకం ప్రదర్శించబడిందని నాటకకర్త అన్నారు. తన గ్రంథాన్ని శ్రీ పోతుల శాయన్న వంతులుకు ఆయన కృతి యిచ్చారు. శ్రీ పోలాప్రగడ కళాకార్‌ను రచయిత శాలువతో సత్కరించారు. శ్రీయుతులు చామకూర శ్రీనివాసరావు, పడాల రామారావు,సూరంపూడిబాలకృష్ణ, ఐ. అప్పన్నశాస్త్రి, చిత్రకారుని ప్రశంసించారు. శ్రీయుతులు కొండపల్లి భాస్కరరావు, విశ్వేశ్వరరావు, ఎ. వి. రెడ్డి, అద్దంకి వెంకటేశ్వరరావుకూడా ప్రసంగించారు.

ప్రయివేటురంగంలో నూనె కంపెనీలు

లోకసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 26:— ప్రయివేటు రంగంలో నూనె కంపెనీలు ప్రస్తుత ఉత్పత్తి శక్తిని విస్తరింపజేసే అవకాశం ఉండకపోవచ్చునని పెట్రోలియంశాఖమంత్రి శ్రీ హుమయూన్ కబీర్ నిన్న శ్రీ డి. సి. శర్మ, శ్రీ హెచ్. సి. మాథుర్ లోకసభలో వేసినప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు.

ప్రభుత్వరంగంలోనే విస్తరణ జరగాలని ప్రభుత్వ అభిప్రాయమనీ, ప్రభుత్వమే స్వంత నూనెశుద్ధికర్మాగారాలను ప్రారంభిస్తున్నందున ఈ పద్ధతి అవలంబించవలసి వస్తుందని మంత్రి వివరించారు.

నేడే చూడండి!
పూర్ణా - విశాఖపట్నం
శ్రీనివాస్ - విజయవాడ
శాంసన్
(ఈస్ట్‌మన్ కలర్)
దారాసింగ్, అమిత, ఫిరోజ్, ముంతాజ్, కింగ్‌కాంగ్
4గురు మల్లయోధులు
పాండురంగా - భీమవరం
వెంకటేశ్వర - గుంటూరు
—పూర్ణా ప్రొడక్షన్స్ రిలీజ్



శ్రీ అక్కినేని నాగేశ్వరరావు
అమెరికా పర్యటన శుభమగుగాక !
తెలుగులో ప్రప్రథమముగా
ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించబడి
భారత ప్రభుత్వంచే
యోగ్యతాపత్రం పొందిన
విక్రమ్ ప్రొడక్షన్స్
అమరశిల్పి జక్కన్న
నేటినుండి ప్రదర్శించుచున్నామని తెలియజేయుటకు సంతసించుచున్నాము.
ఇట్లు
లీలామహల్, విజయవాడ

Printed and Published by S. V.SWAMY, B.A., on behalf of AndhraPrabha Ltd., and Printed at AndhraPrabha Press and Published at Vijayawada-2. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.